ఉప వేదాంగాలు

సూత్ర+తాత్పర్య

శ్రీభాష్యం



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్థం TTD(తిరుమల తిరుపతి దేవస్థానం) వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ లో eBOOK(PDF) అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(www.google.co.in), మైక్రోసాఫ్ట్ సైట్ (www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇంట్లో ఆధ్యాత్మిక గ్రంధాలయం ఉండాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) TTD(తిరుమల తిరుపతి దేవస్థానం) వెబ్ సైట్: http://ebooks.tirumala.org
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సాయి రామ్ సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో TTD(తిరుమల తిరుపతి దేవస్థానం) సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

TTD(తిరుమల తిరుపతి దేవస్థానం)

http://ebooks.tirumala.org



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖


మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీభగవద్రామానుజమునిభిరనుగృహీతం శారీరకమీమాంసాభాష్యమ్

శ్రీభాష్యమ్



పాలవంచ తిరుమల గుదిమెళ్ళ వేంకటలక్ష్మీనృసింహాచార్యులు



శ్రీభగవద్రామానుజమునిభిరనుగృహీతం శారీరకమీమాంసాభాష్యమ్

శ్రీభాష్యమ్

కందాడై శేషాచార్యులవారి ఆంధ్రానువాద సహితము



శ్రీ భాష్యరచన రామానుజాచార్యులు

1. కురుత్తాళ్వాన్
2. యంబారు.
3. ముదలియాండాన్
4. అరుళాళ ప్పెరుమాళ్ యెంబెరుమానార్

సంపాదకులు

పాలవంచ తిరుమల గుదిమెళ్ళ వేంకటలక్ష్మీనృసింహాచార్యులు

శ్రీభాష్యము - ఆంధ్రానువాదసహితము

ప్రథమముద్రణము
2003
1000 ప్రతులు

మూల్యము : రూ 1000

ముద్రణము :
వేంకటలక్ష్మీనృసింహ ప్రెస్, మచిలీపట్టణము.

ప్రతులకు :
పాలవంచ తిరుమల గుడిమెళ్ళ వేంకటలక్ష్మీనృసింహాచార్యులు
23/329, ఐచ్చుపేట, మచిలీపట్టణము 521 001
(08672) 224327

తొలిపలుకు

గ్రంధకాలక్షేపపరులగు భాగవతోత్తములకొక విజ్ఞప్తి. మన పూర్వాచార్యులందరును ద్రవిడదేశమునందే అవతరించి ఆదేశభాషయగు ద్రవిడముననే సకలమతగ్రంధములనున్ను రచించిరి. ఆంధ్రదేశవాస్తవ్యులమగు మనకు ద్రవిడభాష చదివి దానియందలి పరిపూర్ణజ్ఞానమును సంపాదించుకొనుటయేగాక సంస్కృతభాషామిశ్రిత మగు మణిప్రవాళశైలిలో రచింపబడిన ఆవ్యాఖ్యానముల తెలుగుట దుర్లభముగ నున్నది. ఈ గ్రంధములకే ఉభయవేదాన్త గ్రంధములని ప్రసిద్ధి గలదు. సంస్కృతద్రవిడభాషలయందు మాత్రమే గాక వేదాన్తశాస్త్రమునం దును కొంత పరిశ్రమ జేయక వీనిని అవగాహనమొనర్చుకొనుట దుర్లభము. మన సంప్రదాయమున భాష్యభగవ ద్విషయములు సంస్కృతద్రవిడభాషలయందు చాల గొప్పవి. వీని రెంటికిని మూలము క్రిందనే అర్థమున్ను అనువాదరూపముగ నేర్పఱచినచో ప్రత్యేక శ్రమలేకున్ననూ సంప్రదాయస్థులెల్లరకును ప్రయోజనకరములగునను తలంపుతో మూలముతో గూడిన అనువాదమును వ్రాసి అచ్చొత్తించుట జరుగుచున్నది. ఈ సదవకాశము నెల్ల రును వినియోగించుకొని దాసుని శ్రమను సార్థకపఱచగలరని ఆశింతును.

సంస్కృతవేదాన్తమున భగవద్రామానుజులు రచించిన శ్రీ భాష్యగ్రంధమనబడు బ్రహ్మసూత్రవ్యాఖ్యానము చాల గొప్పది. నాల్గువేదములలోని సారమును శ్రీవేదవ్యాసమహర్షి 545 బ్రహ్మసూత్రములుగ నొనర్చిరి. వానికి భగవద్రామానుజులు నాల్గు అధ్యాయములుగను ఒక్కొక్క అధ్యాయమును నాల్గు పాదములుగను ఒక్కొక్క పాదమున గల కొన్ని సూత్రములను కూర్చి మొత్తము 156 అధికరణములుగను విభజించిరి. ఇట్లు మొత్తము శ్రీభాష్యగ్రంధ ముగ నేర్పడినది. ఇందు మొదటి అధ్యాయమునను రెండవ అధ్యాయపు మొదటి పాదమునను అనగా మొత్తము 5 పాదములందు భగవన్మతస్థాపనమొనర్చుటచే దీనికి 'కారణత్వ' అధ్యాయమను పేరు గల్గెను. వేదసమ్మతమగు భగవన్మతమును తెల్పిన తరువాత రెండవ అధ్యాయమున ద్వితీయపాదమున నింతకు పూర్వమే దేశవ్యాప్తమైన సాంఖ్యవైశేషికాదిమతదోషములను, 3,4, పాదములచే నా దోషములకు తమ మతమునందును అవకాశముండవ చ్చునే అనుటకు ఆక్షేపమును తెల్పుటచే స్వమతదోషనివారణమనియు అబాధ్యత్వాధ్యాయమనియు పేరుగలిగెను. మూడవ అధ్యాయమున మోక్షోపాయములగూర్చి విచారించుటచే ఉపాసనాధ్యాయమనియు, ఉపాయాధ్యాయమని యు పేర్లు గలిగెను. నాల్గవ అధ్యాయమున మోక్షస్వరూపమును గూర్చిన వివరణమొనర్చుటచే ఉపేయాధ్యాయ మనియు, ఫలాధ్యాయమనియు పేర్లు గలిగెను.

ఈ బ్రహ్మసూత్రములకు మొదట బోధాయనమహర్షి వృత్తి అనబడు వ్యాఖ్యానమునొనర్చెను. ప్రతిమాన వుడు తన వర్ణాశ్రమధర్మానుగుణముగ ననుష్ఠించుచూ నందుమూలమున అర్థపంచకమనెడి తత్త్వజ్ఞానమును సంపాదించి ఆపై శ్రోత్రియుడును బ్రహ్మజ్ఞానియునగు ఆచార్యుని ఆశ్రయించి, సాధనసప్తకానుష్ఠానపూర్వకముగ పరబ్రహ్మధ్యానపరుడై ధ్యానింపగా ధ్యానింపగా తుదకు బ్రహ్మ సాక్షాత్కారము లభించి బ్రహ్మను ప్రేమించి వనిచే ప్రేమింపబడి పరస్పరప్రీతిమూలముగ చేతనుని పూర్వజన్మల కర్మనశించుటచే జన్మలులేనివాడై శరీరావసాన మున "స్వేన రూపేణ అభినిష్పద్యతే" అన్నట్లు స్వస్వరూపావిర్భావమునొంది మోక్షము సిద్ధించినవాడగును.

ఇట్లు తెల్పబడిన గ్రంధము చాల విస్తృతమైనదగుటచే సులభగ్రాహ్యముగా శ్రీ ద్రమిడాచార్యులవారు దీనికి ద్రమిడభాష్యమునేర్పఱచిరి. ఆపై నీ సద్విషయముల మనసున ధరించియుండునట్లు శ్రీ టంకాచార్యులవారు ఈ సూత్రములకు కొన్ని కారికలను రచించిరి.

ఇట్లు కొంతకాలము జరుగ శ్రీ శంకరాచార్యులవతరించి 'అహం బ్రహ్మాస్మి', 'తత్త్వమసి శ్వేతకేతో', 'అయమాత్మా బ్రహ్మ', 'ఇదం సర్వం యదయమాత్మా' ఇత్యాదులకు మహావాక్యములని పేరుపెట్టి పూర్వా

పరపంబంధముల విచారింపకయే జీవాత్మపరమాత్మలు ఒకటేయను జ్ఞానమే బ్రహ్మైక్యరూపమోక్షమును లభించుసాధనమని వాదించుచు, భేదజ్ఞానోపోద్బలకములగు వర్ణాశ్రమాచారకర్మానుష్ఠానములు ఈబ్రహ్మజ్ఞానమునకు విరుద్ధములగుటచే వాటిని మొదటికే ఖండించి స్వమతస్థాపనకై సూత్రభాష్యమును రచించిరి.

క్రమముగ నీ మతము వృద్ధియగు కొలది బోధాయనమతము క్షీణించి తన్మతగ్రంధములును నశించెను. ఈ మధ్యకాలమున నుండువారును మారకయుండక శ్రీనింబార్కాచార్యులు ద్వైతాద్వైతమనుపేరునను శ్రీవల్లభాచార్యులు శుద్ధాద్వైతసిద్ధాన్తమనుపేరునను, శ్రీమధ్వాచార్యులు ద్వైతసిద్ధాన్తమనుపేరునను వ్యాప్తమొనర్చిరి.

అపై కొంత కాలమునకు శ్రీరామానుజులవతరించి బోధాయనసిద్ధాన్తము రూపుమాయుటకు చింతించి బోధాయనవృత్త్యనుగుణముగ తమపూర్వజన్మసంస్కారముచే విశిష్టాద్వైతసిద్ధాన్తమనుపేర బ్రహ్మసూత్రములను వ్యాఖ్యానించిరి. సూక్ష్మచేతనాచేతనవిశిష్టుడగు పరబ్రహ్మమే స్థూలచేతనాచేతనవిశిష్టుడనియు, నాతడు నారాయణుడే ననియు సిద్ధాన్తీకరించిరి. ఈసిద్ధాన్తము సర్వశ్రుతిసమ్మతమగుటచే అన్ని మతములవారును భగవద్రామానుజులకాలమున వారివాశ్రయించి తరించిరి.

శ్రీ శంకరాచార్యులురచించిన ప్రస్థానత్రయమనబడు ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములు, శ్రీభగవద్గీతల వ్యాఖ్యలందంతటను కర్మానుష్ఠానమును పూర్తిగా నిషేధించిరి. కాని యామతస్థులు కర్మానుష్ఠానము మానుటకిచ్చగించనివారగుటచే భగద్రామానుజులకాలమున కర్మానుష్ఠానముకనుకూలముగనున్న వీరి మతమునే వారును అవలంబించిరి.

భగవద్రామానుజమతమున శ్రోత్రియుడును బ్రహ్మనిష్ఠుడునగు నాచార్యునాశ్రయించి పంచసంస్కారముల బొందుట సమాశ్రయణము. అట్టి ఆచార్యుని సదోప్రధనలను సదనుష్ఠానమున్ను లభించుట, లభింపజేయుటలు శిష్యాచార్యకృత్యములు. ఈవిషయమును 'ఆచార్యస్తు తే గతిం వక్తా', 'ఏవమాచార్యవాన్ పురుషో వేద, గంధారా గంధారా ఇతి గంధారానేవ గచ్ఛేత్' ఇత్యాదిశావుల ఉపనిషత్తులును, "ఆచార్యః కస్మాత్ ఆచారానాచినోతి ఆచారానాచరతి ఆచారానాచరతి వా ఆచారాః శాస్త్రార్థాః" అని వేదనిఘంటుకారులగు శ్రీ యాస్కాచార్యులును, "ఆచినోతి హి శాస్త్రార్థాన్ ఆచారే స్థాపయత్యపి । స్వయమాచరతే యస్మాత్తస్మాదాచార్య ఉచ్యతే ।।" అని స్మృతికారులును, అఱియాతనవడైయ వఱివిత్త ఆచార్యకృత్యత్త్తైయుమ్ అనగా తెలియని వాటిని తెలియపఱచుట ఆచార్యకృత్యమని మన పూర్వాచార్యులును తెలిపిరి. ఆచార్యులనగా తప్తచక్రాంకనములనొనర్చియు, మంత్రమంత్రార్థములనను గ్రహించినవారు. ఆచార్యాభిమానమే మోక్షోపాయమని శ్రీవచనభూషణ దివ్యశాస్త్రమున శ్రీ పిళ్ళైలోకాచార్యులవారనుగ్రహించియుండిరి. శ్రీ రామానుజసిద్ధాన్తమున చెప్పునదియు, చేయునదియు నొక్కటియేయగుటచేతను, కర్మజ్ఞానములకంగాంగిభావము అంగీకరింపబడుటచేతను, కర్మానుష్ఠానము ద్వారా జ్ఞానోత్పత్తియగుటచే కర్మజ్ఞానములకు విరోధములేదు. మోక్షమునకు జ్ఞానమే ప్రధానము. అది ఆచార్యాభిమానముచే లభించునది. వర్ణాశ్రమాచారములతో పనిలేక ఛండాలుడైనను జ్ఞానవంతుడగుచో వానినాదరించవలసినదే. ఇట్లు సర్వశాస్త్రతాత్పర్యమును లభించి తరించుటకిదియే చరమోపాయమగుటచే నెల్లరును దీనినెఱిగి, నాచరించి తరించగలందురకై నాశించుచున్నాము.

ఇట్లు,
భగవద్భాగవతాచార్యచరణరేణువు,
వేంకటలక్ష్మీనృసింహదాసః

ఆమోదము

ప్రియభాగవతోత్తములారా,

భగవద్రామానుజమునీన్ద్రులు బాదరాయణమహర్షివిరచితములైన బ్రహ్మసూత్రములకు శ్రీబోధాయనమహర్షి విరచితబ్రహ్మసూత్రవృత్తిననుసరించి భాష్యమునను గ్రహించినారు. దీనికి శ్రీభాష్యమని ప్రసిద్ధవ్యవహారము. శ్రీభాష్యకారులు శ్రీభాష్యమునేకాక బ్రహ్మసూత్రములకు వేదాన్తదీపము, వేదాన్తసారము అను మరిరెండు లఘు, లఘుతరవ్యాఖ్యలనుకూడ కృపజేసినారు.

శ్రీభాష్యమునకు అనేకవ్యాఖ్యానములుగలవు. వాటిలో శ్రీసుదర్శనసూరి విరచితమైన 'శ్రుతప్రకాశికా' అను విస్తృతవ్యాఖ్య పఠనపాఠనక్రమములలో ఉన్నది. దీనికి శ్రీరంగరామానుజమునీన్ద్రులు 'భావప్రకాశికా' అను వ్యాఖ్యను రచించినారు. శ్రీసుదర్శనసూరి శ్రుతప్రకాశికనేకాక 'శ్రుతప్రదీపికా' అనుపేరుతో శ్రీభాష్యమునకు సంగ్రహవ్యాఖ్యానమును కూడా అనుగ్రహించినారు. శ్రీరంగరామానుజమునులు 'మూలభావప్రకాశికా' అనుపేరుతో శ్రీభాష్యవ్యాఖ్యానమును రచించినారు. శ్రీమద్వేదాన్తదేశికులవారు 'తత్త్వటీకా' అనుపేరుగల బృహత్తరశ్రీభాష్యవ్యాఖ్యను కటాక్షించినారు. కాని అది సమగ్రముగ దొరకుటలేదు. వీరు దీనినేకాక 'అధికరణసారావళి' అనుపేర శ్లోకరూపములో శ్రీభాష్యాధికరణముల సారమును ప్రవచించినారు. దీనివ్యాఖ్యను వారి తిరుక్కుమారులైన శ్రీకుమారవరదాచార్యస్వామివారు ప్రసాదించినారు. ఇట్లే శ్రీమేఘనాధారిసూరి 'నయప్రకాశికా' అనువ్యాఖ్యను శ్రీవరదనారాయణభట్టారకులు 'వేదాన్తన్యాయసుదర్శనము'ను వ్యాఖ్యను రచించినారు. ఇన్ని వ్యాఖ్యలతోబాటు శ్రీరఙ్గరామానుజమునీన్ద్రుల 'విషయవాక్యదీపిక'ను కూడా కలిపి దశవ్యాఖ్యాసమేతముగా శ్రీభాష్యమును శ్రీమాన్ అ.అనన్తాచార్య-శ్రీమాన్ అ.కృష్ణమాచార్య అను విద్వన్మణులు గతశతాబ్దమున ముద్రింపనారంభించి జిజ్ఞాసాధికరణాన్తము మాత్రమే ముద్రించినారు. అంతటితో అది ఆగిపోయినది. తర్వాత దానిని యెవ్వరును కొనసాగించినట్లులేదు.

ఇవికాక అద్వైతవిద్వన్మణి శతాధికగ్రన్థప్రణేతయైన శ్రీఅయ్యప్పదీక్షితులవారు శ్రీభాష్యకారుల సిద్ధాన్తము ననుసరించి బ్రహ్మసూత్రములకు 'నయమయూఖమాలికా' అను వ్యాఖ్యను ప్రవచించినారు. ఇదిముద్రితమైనది. శ్రీవాధూల శ్రీనివాసాచార్యులవారును 'శ్రీభాష్యప్రకాశికా' అను వ్యాఖ్యను విరచించినారు. ఇంకొకవిశేషమేమనగా శ్రీమహావిద్వాన్ ఉ.వే.శ్రీమాన్ కున్దపాకం శ్రీనివాసాచార్యస్వామివారు గతశతాబ్దప్రారంభమున శ్రీభాష్యమును స్రగ్ధరావృత్తమున శ్లోకరూపమున పరివర్తనగావించి, దానికి వ్యాఖ్యనుగూడ వారే అనుగ్రహించినారు. దురదృష్టవశమున నదియు జిజ్ఞాసాధికరణాన్తమే ముద్రితమైనది. వైఖానసశ్రీనివాసాచార్యులవారు 'లక్ష్మీవిశిష్టాద్వైతభాష్యము'ను ప్రసాదించినారు.

శ్రీభాష్యమును ఆంగ్లమున ననువదించిన పాశ్చాత్యపండితుడు థీబో మహాశయుడు బ్రహ్మసూత్రముల భావమును శ్రీభాష్యము అనుసరించినట్లు తక్కిన భాష్యములు అనుసరించలేకపోయినవని ఇతని ఆశయము. శ్రీవదూరు రంగనాథాచార్యులుగారు శ్రీభాష్యమును హిందీభాషలోనికి అనువదించినారు. ఇదియు కొంతవరకే ముద్రితమైనది. ఇక మన ఆన్ధ్రభాషలో శ్రీభాష్యము ననువదించినవారు శ్రీమాన్ కందాడ శేషాచార్యులవారు. వీరు మన సంప్రదాయమునకు సంబంధించిన అనేక సంస్కృతద్రావిడగ్రన్థములను అనువదించి ప్రచురించినారు. కాని వీరికిగాని వీరిగ్రన్థములకుగాని రాదగినంత ఆదరణ ఎందుచేతనో లభింపలేదు.

ప్రస్తుతము ఉ.వే.ప్ర.శ్రీమాన్ పాలవంచ తిరుమల గుదిమెళ్ళ వేంకటలక్ష్మీనృసింహాచార్యులవారు సరళమైన శైలిలో శ్రీభాష్యమును ఆన్ధ్రీకరించినారు. అవసరమైన స్థలములలో 'శ్రుతప్రకాశిక'లోని అంశములనుకూడా చేర్చినారు. ఇది ముద్రితమై త్వరలో శ్రీవైష్ణవుల కరకమలముల నలంకరింపనున్నది. దాదాపు వేయిపేజీలుగల వీరి మూలముతోకూడిన యీ అనువాదము కవిశార్దూలకేసరి మహామహోపాధ్యాయ ఉ.వే.శ్రీమాన్ శ్రీ న.చ. రఘునాథాచార్య స్వామివారి ప్రవచనసరళిననుసరించినట్లున్నది. శ్రీమాన్ నరసింహాచార్యులవారు న్యాయవేదాన్తమహావిద్వాంసులు

కులపతులు ఉ.వే.శ్రీమాన్ తె.కం.గోపాలాచార్యస్వామివారికి ప్రియతమశిష్యులు. వీరిదివరకే భగవద్గీత, శ్రీవిష్ణుసహస్రనామ వ్యాఖ్యలను తిరుమన్నార్గ, శ్రీవచనభూషణాది ద్వాదశరహస్యములను, ఆళ్వారాచార్యచరిత్రలను, ఆళ్వార్లనుగ్రహించిన నాలాయిరదివ్యప్రబన్ధములను చక్కని నిలుపుదల గుర్తులతోను అవసరమైన స్థలములలో పదవిభాగముతోను పాఠక్రమానుసారముగ మూలస్థపదములకు క్రిందివరుసలో తెలుగు అర్థములను వ్రాసి ప్రచురించుటయేగాక ఊరూర సంచారముగావించి పదేసిరోజులలో వాటిని ఉపదేశించి జగమెరిగిన దేశికోత్తములైనారు. వీరి సొంత వ్యాన్ 'శ్రీపరాంకుశమ్' వీరికి ప్రచారరథము. వీరు సహృదయులు. మితభాషి. ప్రియభాషి. వీరు ప్రచురించిన గ్రన్థములలో అర్థముతో నాలాయిరదివ్యప్రబన్ధములు ఈ శ్రీభాష్యాంధ్రానువాదము శిరోరత్నములు. శ్రీభాష్యము పేరుచెప్పినంతనే కంగారుపడువారు ఇక అట్లు కంగారుపడనవసరము లేదు. ఆన్ధ్రభాషలో ప్రవేశముకలవారందరును వీరి ఈ అనువాదమును శ్రద్ధగా రెండుమూడు పర్యాయములు చదివినచో శ్రీభాష్యకారుల ఆశయము స్పష్టముకాగలదు. ఎప్పుడో శ్రీభాష్యకాలక్షేపముసేవించి వృత్త్యంతరములలో నున్నవారికి ఇది మరింత మహోపకారము. ధైర్యసాహసములతో ఇంతటి ఉద్గ్రన్థమును మనకందించుచున్న శ్రీమాన్ పా.తి.గు. వేం.ల.నరసింహాచార్యస్వామివారికి నమోవాకం ప్రశాస్మహే. భాగవతోత్తములు ఈగ్రన్థమును ఆదరింతురుగాక.

ఇట్లు విన్నవించు భక్తాంఘ్రిరేణువు
కె.యస్. రామానుజాచార్యులు, నెల్లూరు.

మహామహోపాధ్యాయ శ్రీ.ఉ.వే.శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారి మంగళాశాసనములు

భగవద్రామానుజులవారి బ్రహ్మసూత్రభాష్యమునకు కాశ్మీరులో సరస్వతీభాండారములో సరస్వతీదేవి స్వయముగ శ్రీభాష్యమని నామధేయమును ఉంచినది. ఇతరభాష్యములకు వేటికిని శ్రీభాష్యమనుపేరులేదు. వాటికి సూత్రభాష్యములని మాత్రమే పేర్లు. విశిష్టాద్వైతపరముగ భగవద్రామానుజులు కృపజేసిన భాష్యమే శ్రీభాష్యము. 'భాష్యే ద్వే శ్రీమహచ్ఛబ్దభూషితే శేషభాషితే' అని, పతంజలివ్రాసిన అష్టాధ్యాయివివరణమునకు మహాభాష్యమనిపేరు, భగవద్రామానుజులు రచించిన భాష్యమునకు శ్రీభాష్యమనిపేరు.

బ్రహ్మసూత్రములకు మరికొన్ని భాష్యములున్నవికాని అన్నిటిలో సమగ్రమగు వివరణము నిచ్చినది శ్రీభాష్యమే. దీనిని, భగవద్విషయమును ఉభయవేదాన్తములందురు. ఈ రెండిటిని అధ్యయనము జేసినవారు ఉభయవేదాన్తప్రవర్తకులని వ్యవహరింపబడుచున్నారు. దీనికి వెనుక ఆంధ్రములో శ్రీమాన్ కందాడ శేషాచార్యులవారు అనువాదమును కృపజేసిరి. అది నిర్మూలము. దానికంటె సమగ్రముగ స్పష్టముగ సమూలముగ శ్రీమదుభయవేదాన్త ప్రవర్తకులు శ్రీమదిత్యాది శ్రీమాన్ పాలవంచ తిరుమల గుదిమెళ్ళ వేంకటలక్ష్మీనృసింహాచార్యస్వామివారు వివరణమును కృపజేసినారు.

ఇది మనకు శ్రీభాష్యమునుగూర్చి స్పష్టమైన నిర్దుష్టమైన అభిప్రాయమును కల్గింప గలదు. వీరింతకుముందు ద్రావిడవేదాన్తమున వెన్నో గ్రన్థములను రచించినారు. ప్రస్తుతము బ్రహ్మసూత్రభాష్యమగు శ్రీభాష్యమునుగూడ ఆంధ్రమున నందరకు నందుబాటులోనుండునట్లు అనువదించి ప్రకటించినారు. ఆంధ్రపాఠకలోకమునకు ఇది మహోపకారకము. వీరి గ్రన్థములు తత్త్వజిజ్ఞాసువులకు మహోపకారకములైయున్నవి.

ఈ శ్రీభాష్యమునుగూడ నందరు అధ్యయనముజేసి సంస్కృతవేదాన్తమునుగూడ స్పష్టముగ తెలియగలరని ఆశించుచున్నాను. మేమిరువురము కులపతులు శ్రీఉ.వే.శ్రీమాన్ తె.కం.గోపాలాచార్యస్వామివారి శిష్యులమగుటచే సతీర్థులము. వీరు చేయుచున్న కృషిని యెవ్వరైనను అభినందింపక తప్పదు. శ్రియఃపతి ఈ శ్రీభాష్యమును బహుళ ప్రచారమున నుండునట్లు అనుగ్రహింపగలడని విజ్ఞాపనము చేసికొనుచున్నాను.

ఇట్లు,
శ్రీభాష్యం అప్పలాచార్యులు, విశాఖపట్నం

శ్రీభాష్యప్రశస్తి

భగవద్రామానుజులు ప్రసాదించిన బ్రహ్మసూత్రభాష్యమునకు శ్రీభాష్యమనిపేరు. శ్రీరామానుజులు శేషాంశ సంభూతులని శ్రీవైష్ణవసంప్రదాయస్థులందరును వారి అప్రతిమ ప్రభావమునుబట్టియు గంభీరవాగ్వైఖరినిబట్టియు నాటినుండి నేటివరకును విశ్వసించు చున్నారు. వ్యాకరణసూత్ర-వార్తికములపై విస్తృతవ్యాఖ్యనువ్రాసిన పతంజలిమహర్షినిగూడ శేషాంశసంభూతుడని వైయాకరణులు నేటికిని భాషించుచున్నారు.

ఈ ఉభయభాష్యముల వైభవమును గుర్తించిన ఒక మహానుభావుడు భాష్యములలోని ప్రసన్న గంభీరతను గుర్తించి, ఆదిశేషుడే పతంజలిరూపమున అవతరించి మొదటవ్యాకరణ మహాభాష్యమును రచించెననియు, పిదప భగవద్రామానుజరూపమున అవతరించి బ్రహ్మ సూత్రములపై శ్రీభాష్యమును రచించెననియు తన హృద్గత గౌరవభావమును స్ఫురింప జేయుచూ ఈక్రింది ఆభాణకరూపమైన ఒక శ్లోకఖండమును వాక్రుచ్చినాడట, ఆ సూక్తి ఇది- 'భాష్యే ద్వే శ్రీ-మహత్-శబ్ద భూషితే శేషభాషితే' వ్యాకరణమహాభాష్యము, ఈ శ్రీభాష్యము, రెండును ఆదిశేషుని రచనలేనని దీని తాత్పర్యము.

వ్యాసుడు రచించిన బ్రహ్మసూత్రములపై అతని శిష్యపరంపరలోనివారే యగు బోధాయన-టంక-ద్రవిడ-గుహదేవాదులు సంగ్రహరూపముననను విస్తరరూపముననను పలు వ్యాఖ్యలు ప్రసాదించియున్నారు. వాటిలో ప్రాధాన్యము నొందినది బోధాయనరచితమైన 'వృత్తి' అను వ్యాఖ్యానము.

ఆర్షములై వ్యాసశిష్యపరంపరాప్రాప్తములైన ఆ వ్యాఖ్యలను కాదని, స్వబుద్ధిబలముతో అర్వాచీనులైన కొందరు మహానుభావులును బ్రహ్మసూత్రభాష్యములను రచించుచు పూర్వ వ్యాఖ్యానములను ఖండించియున్నారు. ఇట్టి అర్వాచీన భాష్యములలో శంకరభాష్యము మొదటిదికాగా, దానినిగూడ ఖండించి, బ్రహ్మ సగుణమనియు మిథ్యావాదము సరికాదనియు తీవ్రముగ నాక్షేపించుచు భాస్కరాచార్య-యాదవప్రకాశాదులచే తమతమ భాష్యములు ఆవిష్కరింపబడినవి.

ఇట్లు బ్రహ్మసూత్రములపై యెవరికి తోచినట్లు వారు తమతమ భావములను ఆవిష్కరించుటచే ప్రాచీనబోధాయనాదులుపేర్కొనిన బ్రహ్మసూత్రార్థతత్త్వము మరుగున పడిపోగా ఆసేతుశీతాచలముపర్యటించి కాశ్మీరములోని సరస్వతీభాండాగారమున నుండిన బోధాయనవృత్తిని సంపూర్ణముగా అవగాహనచేసుకొని శ్రీరామానుజుల వారు పూర్వవ్యాఖ్యానానుసారము వ్యాసాభిమతమైన సూత్రార్థములు విపులముగా ప్రామాణికముగా అర్వాచీన వివిధభాష్యములలో గల అస్వారస్యములనెత్తిచూపుతూ శ్రీభాష్యగ్రన్థరూపమున ప్రసాదించిరి. వారే తమ శిష్యులైన శ్రీవత్సచిహ్నమిశ్ర-గోవిందమిశ్రాదులకు స్వభాష్యమును ఉపన్యాస రూపమున ప్రసాదించిరి. కాశ్మీరశారదాపీఠములోని సరస్వతీదేవియే స్వయముగా ఈ శ్రీభాష్య గ్రన్థమును సంపూర్ణముగా విని దీనికి 'శ్రీభాష్యము' అని నామకరణమొనర్చి శిరస్సునందు ఉంచుకొని శ్లాఘించినది. దీనిపై శ్రీరామానుజులవారి శిష్యులు ప్రశిష్యులుగూడ వివరణము అను పేరుతో కొన్నివ్యాఖ్యలను వ్రాసియున్నారు. ఎందరు ఎన్ని వ్యాఖ్యలు వ్రాసినను అందలి నిగూఢార్థరత్నములను పూర్తిగా తాము అవగాహించలేకపోయితిమనియు, ఇంకను పెద్దలవలన వినవలసియుండునవియు, ఆరామానుజులవారు గ్రన్థప్రతిపాద్యులైన జగత్కారణభూతుడగు శ్రీమన్నారాయణుడును మాపై పూర్ణకటాక్షమును ప్రసరింపజేసినపుడుగాని శ్రీభాష్యార్థరహస్యమును గ్రహింపలేమనియు ప్రార్థించి యున్నారు. శ్రీశ్రుతప్రకాశాచార్య స్వామివారు వ్రాసిన ఈసూక్తియే ఇందులకు ప్రమాణము. '... తద్భాష్యమ్, స చ భాష్య కృత్, స చ హరిః, సమ్యక్ ప్రసీదంతు నః' అనునదియే ఆసూక్తి. మరియు ఆస్వామివారే 'కః కృత్స్నం వేత్తి భాష్యార్థమ్? శ్రుతాంశస్థితయే కృతిః ...' అని వాపోయిరి. పూర్తిగా శ్రీభాష్య అర్థమును గ్రహింపనెవరితరము?

గురుముఖతః విన్న పారాంశమును విన్నంతవరకు మరచిపోకుండ నిలుపుకొనుటకే ఈ లఘుటీకలను వ్రాసుకొనుచుంటినిగాని, ఇది సంపూర్ణ వ్యాఖ్యానముకాదని చెప్పుకొనిరి.

వ్యాకరణమహాభాష్యములోని కొంతభాగమును అక్కడక్కడ అతిగహనమైనందున తమకు అంతుపట్టని సందర్భములలో పెద్దపెద్ద గుండుసున్నాలను (0 0 0 0) ఈరీతిగ పెట్టుచు భాష్యాధ్యయనముచేసిన పెద్దలు పూర్వము తమ బుద్ధిసంకోచమును, ప్రకటించుకొనిరట. మహాభాష్యములోని ఆదుర్బోధములై పూర్ణానుస్వారాంకితములైన భాగములను ఇప్పటికినీ కుండలితగ్రన్థము అనుచున్నారు. శ్రీహర్షుడు నైషధకావ్యమున రెండవసర్గములో 'ఫణిభాషిత భాష్యఫక్కికావిషయమాకుండలనామవాపితా' అని ఒక శ్లోకమున చెప్పియున్నాడు.

భగవద్రామానుజ భాష్యస్థితియు అంతే, ఎన్నోసార్లు తమ ఆచార్యులైన శ్రీభాష్య సింహాసనాధిపతులగు శ్రీనడాధూర్ వరదదేశికులవద్ద శ్రీభాష్యార్థములనువిన్న శ్రుతప్రకాశికా చార్యులవారుగూడ అహికుండలాధికరణమువద్ద 'అస్య పృథగధికరణత్వే నిదానం శ్రోతవ్యమ్.' '... తతో భూయ ఇతిశబ్దయోః అర్థశ్చ శ్రోతవ్యః' అనివ్రాసి, ఇంకను నేను ఆచార్యులవద్ద పునః పునః వినిగాని నిగూఢార్థములను తెలుసుకొనుటకు వీలుకాదు, అని నిర్ధారించుకొనిరి. అంతటివారికే ఈభాష్యార్థసారము ఎన్నిసార్లువిన్ననూ దుర్జ్ఞేయమైనపుడు సామాన్యులవిషయమునుగూర్చి చెప్పవలెనా??

తర్కవ్యాకరణమీమాంసాదిశాస్త్రములను పఠించినవారికిమాత్రమే శ్రీభాష్యగ్రన్థా ధ్యయనాధికారము లభించును. అధికారమారీతిలో లభించినను సంపూర్ణార్థావగాహనము సంశయగ్రస్తమే. ఇక అస్మదాదులకు, శాస్త్రప్రవేశరహితులకు, సంస్కృతభాషాపరిజ్ఞానము లేనివారికిని మార్గమేది. అన్నచో--- శ్రీశ్రుతప్రకాశికాచార్యులవారు చెప్పినట్లు 'తద్భాష్యమ్ స చ భాష్యకృత్, స చ హరిః, సమ్యక్ప్రసీదంతు నః' అని అనుసంధించుకొనుచు శ్రీకోశమును వ్యాసపీఠముపై మంచుకొని దీర్ఘప్రణామమును చేయుటయే యుక్తమేమో!!

ఆ భాష్యకరులు ఇపుడు లేరు. ఆ శ్రీహరి మనకు ప్రత్యక్షముకాడు. మనకు సుబోధక మగునట్లు మరిచెప్పగలవారు లేరు. కేవలము వారిఅనుగ్రహమాత్రమున్నచో ఏకొందరికో భాగ్య వంతులకు సుబోధకముకావచ్చును.

శ్రీభాష్యమింతటి గహనతమ గ్రన్థమైననూ పలువురు ఇప్పుడునూ సంస్కృత-ఆన్ధ్ర- ఆంగ్లాదిభాషలలో వ్యాఖ్యలువ్రాయుచునేయున్నారు.

సముద్రపులోతునుగాని అవలిఒడ్డునుగాని మనము గుర్తింపలేము. అయినను సముద్ర మును చూడబోవుదుము, పర్వదినములలో స్నానముచేయగోరుదుము. అట్టిదే మనము శ్రీభాష్యార్థజిజ్ఞాసతోచేయు అధ్యయన ప్రయత్నము. శ్రవణముచే కొంతపుణ్యము లభించునేమో గాని, అర్థమైనదని చెప్పగల ధైర్యము మాత్రము నిజముగా మనకు ఉండదు. పూర్వాచార్యులే గ్రన్థగౌరవమును గుర్తించి మేము భాష్యవేత్తలమని ధీమాగా చెప్పలేకపోయిరిగదా! ద్రవిడదివ్యప్రబన్ధకాలక్షేపములుమాత్రము నిష్ఠయున్నను లేకున్నను నుగ్రహములు కావచ్చును. శ్రీభాష్యకాలక్షేపముమాత్రము సముద్రస్నానమువలె పుణ్యప్రదము అనియే భావింపదగును.

తలస్పర్శిజ్ఞానమేర్పడకున్నను విశిష్టాద్వైతసిద్ధాన్తముపై ఆపాతప్రతీతికై వ్యాఖ్యానములో అనువాదములో కొంతఉపయోగపడగలవని ఆశించుటలో తప్పులేదు. హిందీభాషలోను, ఆంగ్లభాషలోను భాష్యమును పూర్తిగా కొందరు అనువదించిరట. ఆంధ్రభాషలోను విశాఖపట్టణములోనుండిన పరవస్తువంశీయులైన మహామహోపాధ్యాయ వేంకటరంగాచార్యస్వామివారి కుమారులగు జగన్నాథాచార్యస్వామివారు ఒక అనువాదమును శ్రీభాష్యమునకు వ్రాసిరట. అదికొంతభాగమే ముద్రితమైనది. పిమ్మట శ్రీమాన్ కందాడై శేషాచార్యులవారి వివరణము వచ్చినది. అందును భాష్యము మూలములేదు. ఇపుడు అదియును దుర్లభమే.

ప్రస్తుతము ఆ శేషాచార్యులవారి ఆంధ్రవివరణము పాఠకుల గ్రహణశక్తికనుకూలముగా కొద్దిమార్పులతో శ్రీ.ఉవే శ్రీమాన్ పాలవంచ తిరుమల గుదిమెళ్ళ వేంకటలక్ష్మీనృసింహాచార్యస్వామివారు ప్రకటించుచున్నారు. శ్రీశేషాచార్యులవారి ఆంధ్రగ్రన్థములో శ్రీభాష్యము మూలములేదు. ఇందు మూలముగూడనుండుట విశేషము. ఇందులకై వీరు చాలాశ్రమించి మూలముతోగూడిన ఆంధ్రానువాదమహాగ్రన్థమును పరిష్కరించి వివరించి ముద్రించుట అతి సాహసమే. విషయవిభాగముచేయవలెను, ప్రమాణములకు ఆకరములుచూపవలెను. కండ్లలో వత్తులుపెట్టుకొని పరిశీలించుచూ ముద్రణదోషాదులు పరిహరింపవలెను. ఈ గ్రన్థవివరణములో అట్టిమంచిపనులు చాలా జరిగినవి. ఆళ్వార్ల అనుగ్రహమువలె శ్రీభాష్యకారుల దివ్యకృపగూడ వీరిపై ప్రసరించుగాకయని ప్రార్థింతును.

ఈఆంధ్రవివరణము పాఠకులకు కరదీపిక కాగలదు- స్వస్తి.

అవిస్తృతాః సుగంభీరాః రామానుజమునేర్గిరః।
దర్శయంతు ప్రసాదేన స్వంభావ మఖిలం దృఢమ్ ॥

ఇట్లు,
శ్రీరామానుజదాసుడు,
శ్రీ.న.చ. రఘునాథాచార్యః, వరంగల్-2

శ్రీమతే రామానుజాయ నమః

ఉభయవేదాన్త ఆచార్యపీఠ విద్యాపీఠులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయరుస్వామివారి

మంగళాశాసనములు

పూర్వాచార్యులు అందించిన సంప్రదాయానికి దార్శనిక సైథవాన్ని సంతరించిన అపూర్వగ్రంథరత్నము, శ్రీభగవద్రామానుజుల వారనుగ్రహించిన శ్రీభాష్యము. ఈ గ్రంథము దేశ - విదేశాలలో వివిధ భాషానువాదముగాను, తత్త్వవిశ్లేషణముగాను విశేష ప్రాచుర్యాన్ని పొంది ఉన్నది. దీనిని 'తిబో' మొదలగు పాశ్చాత్య విద్వాంసులు కూడా అనువదించారు. ఈ గ్రంథ రత్నానికి తెలుగు భాషలో ఇది వరకే ఒకటి- రెండు అనువాదములు సంపూర్ణంగాను, అసంపూర్ణంగాను ఏర్పడి ఉన్నాయి. ప్రస్తుతం, కులపతులు న్యాయవేదాన్త విద్వాన్ శ్రీ ఉవే.శ్రీమాన్ తె.కం. గోపాలాచార్యస్వామివారి సన్నిధిలో ద్రావిడ వేదాన్తాన్ని అధికరించిన శ్రీ ఉ.వే.శ్రీమాన్ పా.తి.గు. వేంకట లక్ష్మీనరసింహాచార్యస్వామి, గతంలో తెలుగులో లభించిన ఆంధ్ర శ్రీభాష్యాన్ని, మూలంతో చేర్చి ముద్రించ బూనుకోవడం ముదావహము. ఈ అనువాదము, ఆంధ్రులయిన వేదాన్త జిజ్ఞాసువులకు చిరపరిచితమైన 'వేదాంత రత్న' శ్రీమాన్ కందాళై శేషాచార్యస్వామివారి అనువాద గ్రంథమేనని మా పరిశీలనలో తెలిసిన విషయము. ఆ అనువాదమునే కొలది పదముల మార్పుతో యథాతథముగా వీరు ప్రకాశింపజేయుచున్నారని మా విశ్వాసము. అయితే... కందాళై వారి ప్రాచీన గ్రంథములో అనువాదమే తప్ప మూలము ముద్రించలేదు. వీరు ఆలోటును తీరుస్తూ ఆ అనువాదమునకు మూలభాష్యమునుకూడ చేర్చి ఎంతో శ్రమకోర్చి ముద్రించు చున్నారు.

ఈ గ్రంథప్రకాశనం ద్వారా శ్రీ వైష్ణవలోకానికి వీరు చేయుచున్న ఉపకారానికి మేమెంతో ఆనందించుచున్నాము.

వేదాన్త జిజ్ఞాసువులయిన ఆంధ్రులు, వీరి కృషిని, శ్రమను సాదరంగా స్వీకరించగలరని ఆశిస్తూ.... అనేకానేక మంగళాశాసనములను చేయుచున్నాము. ——————————శ్రీరామానుజార్య దివ్యాజ్ఞా వర్ధతాం ! అభివర్ధతామ్.

విజ్ఞాపనము

లక్ష్మీనాథసమారమ్భాం నాథయామునమధ్యమామ్ । అస్మదాచార్యపర్యన్తాం వన్దే గురుపరంపరామ్ ॥
సమ్యఙ్న్యాయకలాపేన మహతా భారతేన చ । ఉపబృంహితవేదాయ నమో వ్యాసాయ విష్ణవే ॥

ఈ చరాచరజగత్తుకంతకు సృష్టి,స్థితి,లయకారకుడైన భగవంతుడు బాదరాయణుడుగా నవతరించి సంకీర్ణముగానున్న వేదరాశినంతను ఋక్,యజుస్,సామ,అథర్వలుగా విభజించి వేదశీర్షములయిన ఉపనిషత్తులసారమును సూత్రములుగా రచించి బ్రహ్మప్రతిపాదకశాస్త్రముగా లోకమునకందించి మహోపకారమునొనరించెను. సర్వేశ్వరుడైన పరమాత్మను గురించి, చేతనాచేతనసంఘాతరూపమయిన జగత్తును గురించి, కర్మవశమున జననమరణరూపమయిన సంసారదుఃఖము ననుభవించుచున్న జీవులు ఏవిధముగ పరమానందభరితుడయిన పరమాత్మను పొందగలరను ఉపాయమును గురించి, బ్రహ్మవిద్యలనబడు ఉపాసనలను, ముక్తినొందిన జీవునియొక్క ఐశ్వర్యమును గూర్చియు ఈ బ్రహ్మసూత్రములు తెలియజేయుచున్నవి. ఉపనిషద్గమ్యమగు ఒక్కొక్క విషయమును వివరించుచు అధికరణములుగా ఏర్పఱచబడినవి. పరమాత్మను తెలియజేయు ఈవేదాంతశాస్త్రము శారీరకమీమాంసాశాస్త్రముగా వ్యవహరింపబడుచున్నది. ఇది నాల్గు అధ్యాయములుగాను, 16 పాదములుగాను, 156 అధికరణములుగాను విభజింపబడిన 545 సూత్రములతో కూడియున్నది. ఇందలి మొదటి అధ్యాయమునకు సమన్వయాధ్యాయమని, రెండవ అధ్యాయమునకు అవిరోధాధ్యామని, మూడవ అధ్యాయమునకు సాధనాధ్యామని, నాల్గవ అధ్యాయమునకు ఫలాధ్యాయమని వ్యవహారము కలదు.

ప్రతి అధ్యాయమునందు నాలుగు పాదములు కలవు. ఇందు ప్రథమాధ్యాయమున మొదటిపాదమునకు అయోగవ్యవచ్ఛేదకపాదమని, రెండవపాదమునకు అన్యయోగవ్యవచ్ఛేదకపాదమని, మూడవపాదమునకు స్పష్టజీవాదిలింగకపాదమని, నాల్గవపాదమునకు స్పష్టతరజీవాదిలింగకపాదమనియు పేర్లు. ద్వితీయాధ్యాయమున మొదటిపాదమునకు స్మృతిపాదమని, రెండవపాదమునకు తర్కపాదమని, మూడవపాదమునకు వియత్పాదమని, నాల్గవపాదమునకు ప్రాణపాదమనియు పేర్లు. తృతీయాధ్యాయమున మొదటిపాదమునకు జీవదోషపాదమని, రెండవపాదమునకు ఉభయలింగపాదమని, మూడవపాదమునకు గుణోపసంహారపాదమని, నాల్గవపాదమునకు అంగపాదమని ప్రతీతి కలదు. చతుర్థాధ్యాయమున మొదటిపాదమునకు ఆవృత్తిపాదమని, రెండవపాదమునకు ఉత్క్రాంతిపాదమని, మూడవపాదమునకు గతిపాదమని, నాల్గవపాదమునకు ముక్తిపాదమని ప్రసిద్ధి శ్రుతప్రకాశికాదివ్యాఖ్యానములయందు కలదు.

సర్వవేదాంతవాక్యములను బ్రహ్మయందు సమన్వయపఱచుటచే ప్రథమాధ్యాయమునకు సమన్వయాధ్యాయమని పేరు. దీనియందలి మొదటిపాదమునందు సర్వజ్ఞత్వ,సత్యసంకల్పత్వాది అపరిమితోదారగుణములచే తనకంటె ఇతరములయిన చేతనాచేతనములకన్న విలక్షణుడైన పరబ్రహ్మ పురుషోత్తముడు శ్రీమన్నారాయణుడేనని వేదాంతవాక్యములు ప్రతిపాదించుచున్నవని తెలియజేయబడినది. రెండు,మూడు,నాల్గుపాదములందు అస్పష్ట,స్పష్ట,స్పష్టాస్పష్టజీవలింగకములయిన వాక్యములచేత ప్రతిపాదింపబడినది కళ్యాణగుణాకరుడైన బ్రహ్మమేనని ప్రతిపాదింపబడినది. రెండవ అధ్యాయమున పరమతములునిరాకరింపబడుటచే నది అవిరోధాధ్యామని పిలువబడెను. దీనియందు మొదటిపాదమున కపిలాదిస్మృతుల చేత ప్రతిపాదింపబడిన ప్రధానమనబడు ప్రకృతి జగత్కారణముగాదని నిరాకరింపబడినది. రెండవపాదమున పరమాణువులు జగత్తునకు కారణములను వైశేషికమతము, బౌద్ధులయిన సౌగత-సౌత్రాంతిక-యోగాచార-మాధ్యమికుల మతములు, జైనులు, వేదబాహ్యులునగు కాపాల-కాలాముఖ-పాశుపత-శైవుల మతములు నిరాకరింపబడినవి. ఇలాగే పాంచరాత్రము కూడ వేదవిరుద్ధము, అప్రామాణికమను శంకయు నిరాకరింపబడినది. మూడవపాదమున వేదాంతమతమునందలి ఆక్షేపములకు సమాధానమీయబడినది. ఆకాశాదుల ఉత్పత్తిని, జీవుల ఉత్పత్తిని చెప్పెడి శ్రుతివాక్యములు పరిశీలింపబడినవి. జ్ఞానము, కర్తృత్వమును స్వభావముగా గల్గుట జీవుని స్వరూపము, జీవులనేకులనియు, జీవకర్తృత్వము భగవదధీనమయినదనియు, శ్రుతులననుసరించి వివరింపబడినది. నాల్గవపాదమున జీవునికి ఉపకరణములయిన ఇంద్రియములకు, ప్రాణమునకు ఉత్పత్తి పరబ్రహ్మమునుండియనిచెప్పెడు శ్రుతివాక్యములు పరిశీలింపబడినవి. ఈవిధముగ మొదటి

రెండు అధ్యాయములయందు ఎనిమిదిపాదములచే బ్రహ్మస్వరూపము నిరూపింపబడినది. తృతీయాధ్యాయమున పర బ్రహ్మమును పొందుటకు ఉపాయములనబడు భగవదుపాసనములవిధానము చెప్పబడెను. ఇందు మొదటిపాదమున ఈ లోకమునుండి మరియొకలోకమునకు, ఒకదేహమునుండి మరియొకదేహమునకు పోయెడి జీవునికుండు జాగ్రత్-స్వప్న-సుషుప్తి-మూర్ఛారూపములయిన అవస్థలు చెప్పబడినవి. రెండవపాదమున భగవంతునియందు దోషములు లేకపోవుట-కళ్యాణగుణములు ఉండుటయనబడు నిఖిలహేయప్రత్యనీక-కళ్యాణైకతానత్వము, ప్రాకృతికములై కర్మసంబంధమును కల్గించు సత్త్వ-రజస్తమోగుణములు లేకపోవుటయనబడు అపహతపాప్మత్వము అనెడిరెండుధర్మములు వివరింపబడినవి. ఇంకనూ పరబ్రహ్మముతో సమానమయినవారుగానీ అధికులయినవారుగానీ వేరెవరూ లేరని, పరమపురుషుడయిన భగ వంతుని పొందుటయే పరమపురుషార్థరూపమగు ముక్తియని తెలియజేయబడినది. మూడవపాదమున సద్విద్య, భూమవి ద్య, దహరవిద్య, ఉపకోసలవిద్య, శాండిల్యవిద్య, వైశ్వానరవిద్య, ఆనందమయవిద్య, అక్షరవిద్య, అక్షివిద్య, ఉద్గీథవిద్య, ప్రతర్దనవిద్య, నాచికేతవిద్య మొదలగు బ్రహ్మవిద్యలన్నిటిచేత చేయబడు ఉపాసనకు బ్రహ్మప్రాప్తియే ఫలమని నిరూపిం పబడినది. నాల్గవపాదమున కర్మ-జ్ఞానములకు అంగాంగిభావము వివరింపబడినది. చతుర్థాధ్యాయమున మొదటిపాద మున విద్యాస్వరూపవిశోధనపూర్వకముగ బ్రహ్మవిద్యకు ఫలము ముక్తియేనని ప్రతిపాదింపబడినది. బ్రహ్మవిద్యోపాసనము వలన జీవునకు ప్రారబ్ధ,సంచితకర్మలు విద్యామాహాత్మ్యముచేత నశించునని, బ్రహ్మవిద్యోపాసనకు తరువాత చేసిన పుణ్యపాపరూపమయినకర్మలయందలి పుణ్యము ముక్తుని స్నేహితులను, పాపము ముక్తుని శత్రువులను చేరునని నిరూ పింపబడినది. రెండవపాదమునందు ముక్తినొందెడి జీవుని ఉత్క్రమణప్రకారము, దక్షిణాయన-ఉత్తరాయణములలో మర ణించుచో వచ్చు ఫలమును వివరింపబడినది. మూడవపాదమున బ్రహ్మోపాసకుడయినజీవుడు దేహమును వదలిన పిదప బ్రహ్మలోకమును పొందుమార్గము, ఆమార్గమున ఆయాలోకములకధిపతులగు అర్చిరాది ఆతివాహికులవలన ఊర్ధ్వలోక ప్రాప్తియు, కర్మసంబంధమువలన కల్గునట్టి ఈసంసారమునకు తిరిగి రాకుండుటయనబడు అపునరావృత్తియు, జగత్తును సృష్టించునట్టి శక్తితప్ప మిగిలిన ముక్తైశ్వర్యమును, బ్రహ్మానందానుభవమును వివరింపబడినవి. ఈవిధముగ బ్రహ్మ సూత్రములనబడు ఈశారీరకమీమాంసాశాస్త్రమున బాదరాయణులు వేదాంతవేద్యుడయిన పరమపురుషుని స్వరూపరూప గుణవిభూతి ఐశ్వర్యములను వివరించి ముముక్షుజనులకు మహోపకారమునొనర్చినారు.

ఈశారీరకమీమాంసాశాస్త్రమునకు భగవద్రామానుజులు శ్రీభాష్యమనువ్యాఖ్యానమును రచించి వేదాంతవేద్యుడ యిన పరమపురుషుడు శ్రీమన్నారాయణుడేనని విశిష్టాద్వైతవేదాంతసిద్ధాంతమును స్థిరపరచి తత్త్వయాథాత్మ్యజ్ఞాన మును కృపజేసినారు. 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయమ్' అను ఛాందోగ్యశ్రుతి సృష్టికి పూర్వము బ్రహ్మ ఒక్కడే యుండెనని తెల్పుచున్నది. 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయ' అను ఛాందోగ్యవచనము పరబ్రహ్మమే తన సంకల్పశక్తిచే ఈప్రపంచరూపమున్ను ధరించెనని వివరించుచున్నది. 'యతో వా ఇమాని భూతాని జాయంతే యేన జాతాని జీవంతి యత్ ప్రయంత్యభిసంవిశంతి తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మేతి' అను తైత్తిరీయవాక్యము పరబ్రహ్మమనగా జగత్తుయొక్క సృష్టి,స్థితి,లయములకు కారణమైనదని ప్రతిపాదించుచున్నది. సృష్టికి ముందు జగత్తునకంతకు ఆశ్రయమై యున్న పరబ్రహ్మము, సృష్టియనంతరము జగదంతర్యామిగనున్న పరబ్రహ్మము రెండును ఒక్కటియేననునదియే ఉపని షద్గమ్యమగు సిద్ధాంతము. చిత్,అచిత్,ఈశ్వరుడు అను మూడు తత్త్వములు శాశ్వతములు. ఇందు అచిత్ అనగా ప్రకృతి. దీనికి జ్ఞానములేదుకనుక జడమని వ్యవహారము. దీనికి స్వరూపమునందు సంకోచవ్యాకోచరూపములగు పరిణామము కలదు. చిత్ అనగా చేతనుడయిన జీవుడు. ఇతడు జ్ఞాత, కర్త, భోక్త. అచేతనమయిన ప్రకృతిని శరీరముగా ధరించియుం డుటచే దానికి ఆత్మయగుచున్నాడు. ఈశ్వరుడు సర్వజ్ఞుడు, సర్వశక్తికలవాడు, ఆనందస్వరూపుడు, కర్మసంబంధములేని వాడు, జడమయిన అచిత్తును, చేతనులయిన జీవులను తనయందు అంశగాగలిగియున్నవాడు. తనయందు నామ రూపవిభాగమునకు వీలుపడనివిధముగానున్న చేతనాచేతనములను సృష్టికాలమున తనసంకల్పముచే బయల్పరచి వానిలో తాను అంతరాత్మగా ప్రవేశించియుండి ఎల్లకాలములయందును ధరించి,పోషించి,నియమించుచున్నాడు. ప్రళయ

కాలమున వాని నామరూపవిభాగమును తొలగించి సూక్ష్మరూపమున తనయందుంచుకొని రక్షించుచుండును. కనుక చేతనాచేతనముల సూక్ష్మావస్థను ప్రళయమని, స్థూలావస్థను సృష్టియని తెలియవలెను. ప్రళయమున సూక్ష్మచేతనాచేతనుడయిన పరమాత్మయే సృష్టియందలి స్థూలచేతనాచేతనవిశిష్టుడయిన పరమాత్మయను స్థూల-సూక్ష్మచిదచిద్విశిష్టాద్వైతజ్ఞానమే శ్రుతిశతసమధిగమ్యమయిన సిద్ధాంతము. దీనినే వివరించుచు భగవద్రామానుజులు వారి ఆచార్యులయిన శ్రీయామునాచార్యులవారి ఆశయమును పూర్తిచేయుటకై శ్రీభాష్యమను ఈ శారీరకమీమాంసాభాష్యమును ముముక్షుజనులకు అనుగ్రహించిరి.

కాంచీపురమున వేంచేసియున్న భగవద్రామానుజులను శ్రీరంగమునవున్న తనయొద్దకు గొనిరమ్మని యామునాచార్యులవారు తమశిష్యులయిన పెరియనంబిగారిని పంపి, వారువచ్చునంతలోనే పరమపదించిరి. రామానుజులు శ్రీరంగమునకేగి యామునులను సేవించుతరి, వారిచేతిన మూడువేళ్ళు ముడుచుకొనియుండుటను జూచి, అక్కడివారిశిష్యులను దానికి కారణమడుగగా వారు 1)వ్యాసపరాశరులొనర్చిన యుపకారమునకు కృతజ్ఞతగ వారిరువురి తిరునామములను ఎవరికయిన నేర్పఱచుట, 2) నమ్మాళ్వార్లయందలి ప్రేమాతిశయమున వారి ప్రబంధమునకు వ్యాఖ్యానమొనర్పజేయుట, 3) బ్రహ్మసూత్రములకు విశిష్టాద్వైతపరమగు భాష్యమును రచింపజేయుట యను మూడు కోర్కెలు యామునులవారికి ఉండినట్లు వారి ఉపన్యాసకాలమున నపుడపుడు వారు ఉట్టంకించుచుండెడివారని తెలియజేయగా, భగవద్రామానుజులు తానామూడు కోర్కెలను పూర్తిజేయగలవాడనని ప్రతినయొనర్చినంతనే యామునులచేతివేళ్ళు మూడును విడివడినవని సంప్రదాయస్థులగు అభిజ్ఞులు ప్రవచింతురు. ఈవిధముగ భాష్యరచనకై ఆరంభించిన రామానుజులు బ్రహ్మసూత్రమునకు ఇదివరకే బోధాయనులను పూర్వాచార్యులచే వృత్తియనబడు వ్యాఖ్యానమునొనరించియున్నట్లు, అది కాశ్మీరమునందలి శారదాపీఠమున భద్రపఱచబడియుండినదని ఎఱిగి, తమకత్యంతప్రియులగు కూరేశమిశ్రులను, దాశరథిని గొని కాశ్మీరమునకు పోయి బోధాయనవృత్తిని పరిశీలించి, యిరువదివేలశ్లోకములుగాగలఆగ్రంథమును కూరేశమిశ్రులచేనవధరింపజేసి, శ్రీరంగమునకు తిరిగివచ్చి, శ్రీకూరేశమిశ్రులసహకారముతో శ్రీభాష్యమును రచించి, తమనాశ్రయించిన శిష్యులకందరికి ఉపదేశించి కృతకృత్యులైరి. అంతకుముందు పూర్వాచార్యులు సంప్రదాయార్థములను అత్యంతాదరణీయములగుటచే యావజ్జీవము పరిశీలించి, ఒకేఒక శిష్యునికే ఉపదేశించుచుండిరి. వారు ఒకరికి, వారొకరికి యట్లు పరమరహస్యముగా సంప్రదాయప్రవర్తన జరుగుచుండెడిది. దీనిచే లోకులకు గలుగుయనర్థమును తలచి, పరమకారుణికులగు ఎంబెరుమానార్లు లోకులెల్లరును తరించునట్లు. సంప్రదాయమును ఆశ్రితులకెల్లరకు యోగ్యతననుసరించి అనుగ్రహింపుడని ఆనతిచ్చి, తానును తమశిష్యులలో అత్యంతసమర్థులగు 74మంది శిష్యులను భాష్యాధికారులనొనరించి సింహాసనాధిపతులుగ జేసిరి. ఈరామానుజార్యదివ్యాజ్ఞను వారందరు ప్రవర్తింపజేసి ఆచార్యకటాక్షమునకు పాత్రులైరి. సకలజనోద్ధారకమయిన ఈభగవత్సిద్ధాంతమును లోకమున ప్రవర్తింపజేయుటకు రామానుజులు పడిన శ్రమను గుర్తింపజేయుటకై శ్రీరంగనాథులే ఈసిద్ధాంతమునకు రామానుజదర్శనమని పేరుపెట్టి, అనుగ్రహించిరని శ్రీమనవాళమహామునులు ఉపదేశరత్నమాలయను గ్రంథమున 'ఓరాణ్ వళియాయ్ ఉపదేశిత్తార్ మున్నోర్. ఏరార్ ఎతిరాశర్ ఇన్నరుళాల్ పారులగిల్ ఆశైయుడైయోర్కెల్లాం అరియర్కాళ్ కూ ఱుమెన్ను పేశి వరంబఱుత్తార్ పిన్ ॥ ఎంబెరుమానార్ దరిశనమెన్నే ఇదుక్కు నమ్పెరుమాళ్ పేరిట్టు నాట్టివైత్తార్ । అమ్బువియోర్ ఇన్దత్తరిశనత్తై ఎమ్బెరుమానార్ వళర్త అన్దచ్చెయల్ అఱిగైక్కా ॥' అని వివరించిరి. అట్లే ముముక్షువులెల్లరును భగవద్రామానుజదివ్యోపదేశమయిన 'శ్రీభాష్యం, ద్రవిడాగమప్రవచనం, శ్రీశస్థలేష్వన్వహం కైంకర్యం, యదుశైలనిత్యనివసతిః, సార్థద్వయోచ్చారణం, యద్వా భాగవతాభిమాననివసతిః' అను ఈ ఆరు సులభతరుణోపాయములనాచరించి ఆచార్యాభిమానమును పొంది, శ్రియఃపతులకృపాకటాక్షమునకు పాత్రులుగాగలందులకు ప్రార్థన.

యో నిత్యమచ్యుతపదాంబుజయుగ్మరుక్మవ్యామోహతస్తదితరాణి తృణాయ మేనే ।
అస్మద్గురోర్భగవతోస్య దయైకసింధో రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే ॥

ఇట్లు, భగవద్భాగవతాచార్యచరణరేణువు, యతిరాజసంపత్కుమారదాసః

శ్రీమతే రామానుజాయ నమః

కృతజ్ఞతా పూర్వక అభినన్దనాభివన్దనలు

శ్రియఃపతి సంకల్పముచే కులపతులు శ్రీ.ఉ.వే.శ్రీమాన్ తె.కం. గోపాలాచార్యులస్వామివారి కృపాపాత్రుడనై స్వరూపజ్ఞుడనైన తర్వాత వారి ఆజ్ఞానుగుణముగ దేశమున నెల్లరలను సంప్రదాయప్రచారమొనర్చెడి దాసునికి ఉభయవేదాన్త గ్రన్థములు సంస్కృతద్రవిడములో నున్నవానిని సంప్రదాయ సౌకర్యముగ భాషాదౌర్లభ్యము తీరునట్లొనర్పు తలంపుతో ముందుగా నాలాయిరదివ్యప్రబన్ధములను మూలపదము క్రిందనే తెలుగున వర్థమునచ్చొత్తించి లోకమున ఉపదేశ,ఉపన్యాసరూపముగ ఒక్కొక్కచోట పదిరోజులలో ప్రచారమొనర్చుటచే కలిగిన అనుభూతిని పురస్కరించుకొని ద్వాదశరహస్యములకు, ఆచార్యహృదయమునకు అర్థవ్యాఖ్యలొనర్చుట జరిగి సులభముగ ప్రచారమగుచున్నది.

సంస్కృత వేదాన్తమున భగవద్రామానుజులచే రచింపబడిన శ్రీ భాష్యము పేరువిన్న మాత్రముననే గుబులు పుట్టించెడి దానిని అనువాదమొనర్చుతలంపు గల్గినది. ఇందులకు కారణము భగవద్రామానుజులే వారి సన్నిహితులకు హితమొనర్చెడిచో 'శ్రీభాష్యమ్' అని ప్రారంభించియుండుటయే. దీనిని ఆంధ్రీకరింపదలచుట సులభముగుపనికాదు. ఇట్టి తరి దాసునికి పెన్నిధి దొరికినట్లు లోగడ శ్రీమాన్ కందాడ శేషాచార్యస్వామివారి ఆంధ్రీకరణగ్రంథము లభించినది. దానితో మూలమును చేర్చిన చాలునని పించినది. అతిస్వల్పముగు పదములమార్పుతో ఆంధ్రీకరణమొనర్చితిని. ఆంధ్రీకరణముననే వచ్చెడి పారిభాషికపదములను సులభముగ తెలుసుకొనుటకై వాని అర్థమును చిన్నబ్రాకెట్ లలోను, శ్రుతప్రకాశికలోని వివరణములను పెద్ద బ్రాకెట్లలోను జతకూర్చితిని. దానితో మూలమును కూర్చుయత్నమున నా పెద్ద కుమారుడు శ్రీరస్తు చిరంజీవి డా. యతిరాజసంపత్కుమారులు, న్యాయవిద్యాప్రవీణ, తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠమున న్యాయశాస్త్రాధ్యాపకునిగానున్న యాతని సహకారముపూర్తిగాలభించినది. అతనికనేకానేకముగుమంగళాశాసనములు.

ఈ ప్రయత్నమంతయు రెండు సంవత్సరములకాలము కృషియైనది. 1/4 డెమ్మీ పేపరుసైజులో దాదాపు వేయి పేజీల గ్రన్థమైనది. దీనిని అచ్చొత్తించుటకై అధిక ధనవ్యయమగుచుండుటచే సంప్రదాయాభిలాషులను ఆర్థికసాయమునకై సమకూర్చుకొనవలసివచ్చినది. విషయము తెల్పినంతనే అచ్చునకు తమవంతు ద్రవ్యసహాయమొనర్చినవారల పేర్లను కైంకర్యపరుల తిరునామముల లిస్టులో శ్రీకోశమునకు చివరగా నచ్చొత్తించుట జరిగెను. వారలెల్లరకును కృతజ్ఞతాపూర్వక అభినందనలు తెల్పుచున్నాను.

మరియు నీ ఉద్యమమునకు పెద్దల ఆదరణ గావలసియుండుటచే ప్రార్థించగనే నత్యంతసహృదయముతో మంగళాశాసనములు లభింపజేసిన శ్రీ ఉ.వే.శ్రీమాన్ వాచస్పతి, డా. కిడాంబి శ్రీనివాస రామానుజాచార్యస్వామివారు, రిటైర్డు ప్రిన్సిపాల్ ఓరియంటల్ కాలేజ్, వెల్లూరు; మహామహోపాధ్యాయ శ్రీ.ఉ.వే.శ్రీమాన్ శ్రీభాష్యమ్ అప్పలాచార్యస్వామివారు, విశాఖపట్నం; మహామహోపాధ్యాయ, కవితార్కికకేసరి, శాస్త్రరత్నాకర, శ్రీ ఉ.వే.శ్రీమాన్ K.N.C. రఘునాథాచార్యస్వామివారు వరంగల్; జగదాచార్యులుగ ప్రసిద్ధిపొందిన ఉభయవేదాన్తాచార్యపీఠం శ్రీరంగం విద్యాపాలకులు శ్రీ.ఉ.వే. శ్రీమాన్ శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజియ్యర్ స్వామివారలకు కృతజ్ఞతాపూర్వక అభివందనములు సమర్పించుచున్నాడను.

ఇట్లు
భాగవత విధేయుడు,
వేంకటలక్ష్మీనృసింహదాసః

అధికరణపాఠః

1. జిజ్ఞాసాధికరణమ్ (1-1-1)
2. జన్మాద్యధికరణమ్ (1-1-2)
3.శాస్త్రయోనిత్వాధికరణమ్ (1-1-3)
4. సమన్వయాధికరణమ్ (1-1-4)
5. ఈక్షత్యధికరణమ్ (1-1-5)
6. ఆనందమయాధికరణమ్ (1-1-6)
7. అన్తరధికరణమ్ (1-1-7)
8. ఆకాశాధికరణమ్ (1-1-8)
9. ప్రాణాధికరణమ్ (1-1-9)
10. జ్యోతిరధికరణమ్ (1-1-10)
11. ఇంద్రప్రాణాధికరణమ్ (1-1-11)

ప్రథమస్యాధ్యాయస్య ప్రథమః పాదః॥

ప్రథమాధ్యాయః -ద్వితీయపాదః

12. సర్వత్రప్రసిద్ధ్యధికరణమ్ (1-2-1)
13. అత్రధికరణమ్ (1-2-2)
14. అన్తరాధికరణమ్ (1-2-3)
15. అన్తర్యామ్యధికరణమ్ (1-2-4)
16. అదృశ్యత్వాది గుణకాధికరణమ్ (1-2-5)
17. వైశ్వానరాధికరణమ్ (1-2-6)

ప్రథమాధ్యాయస్య ద్వితీయః పాదః॥

ప్రథమాధ్యాయః - తృతీయపాదః

18. ద్యుభ్వాద్యధికరణమ్ (1-3-1)
19. భూమాధికరణమ్ (1-3-2)
20. అక్షరాధికరణమ్ (1-3-3)
21. ఈక్షతికర్మాధికరణమ్ (1-3-4)
22. దహరాధికరణమ్ (1-3-5)
23. ప్రమితాధికరణమ్ (1-3-6)
24. దేవతాధికరణమ్ (1-3-7)
25. మధ్వధికరణమ్ (1-3-8)
26. అపశూద్రాధికరణమ్ (1-3-9)
ప్రమితాధికరణశేషమ్ (6)
27. అర్థాంతరత్వాది వ్యపదేశాధికరణమ్ (1-3-10)

ప్రథమస్యాధ్యాయస్య తృతీయః పాదః ॥

ప్రథమాధ్యాయః -చతుర్థపాదః

28. అనుమానికాధికరణమ్ (1-4-1)
29. చమసాధికరణమ్ (1-4-2)
30. సంఖ్యోపసంగ్రహాధికరణమ్ (1-4-3)
31. కారణత్వాధికరణమ్ (1-4-4)
32. జగద్వాచిత్వాధికరణమ్ (1-4-5)
33. వాక్యాన్వయాధికరణమ్ (1-4-6)
34. ప్రకృత్యధికరణమ్ (1-4-7)
35. సర్వవ్యాఖ్యానాధికరణమ్ (1-4-8)

ప్రథమస్యాధ్యాయస్య చతుర్థః పాదః ॥

ద్వితీయాధ్యాయః - ప్రథమపాదః

36. స్మృత్యధికరణమ్ (2-1-1)
37. యోగప్రత్యుక్త్యధికరణమ్ (2-1-2)
38. విలక్షణత్వాధికరణమ్ (2-1-3)
39. శిష్టాపరిగ్రహాధికరణమ్ (2-1-4)
40. భోక్త్రాపత్త్యధికరణమ్ (2-1-5)
41. ఆరంభణాధికరణమ్ (2-1-6)
42. ఇతరవ్యపదేశాధి కరణమ్ (2-1-7)
43.ఉపసంహారదర్శనాధికరణమ్ (2-1-8)
44. కృత్స్నప్రసక్త్యధికరణమ్ (2-1-9)
45. ప్రయోజనవత్వాధికరణమ్ (2-1-10)

ద్వితీయాధ్యాయః - ద్వితీయపాదః

46.రచనానుపపత్త్యధికరణమ్ (2-2-1)
47. మహద్దీర్ఘాధికరణమ్ (2-2-2)
48. సముదాయాధికరణమ్ (2-2-3)
49. ఉపలబ్ధ్యధికరణమ్ (2-2-4)
50. సర్వథానుపపత్త్యధికరణమ్ (2-2-5)
51. ఏకస్మిన్నసంభవాధికరణమ్ (2-2-6)
52. పశుపత్యధికరణమ్ (2-2-7)
53. ఉత్పత్త్యసంభవాధికరణమ్ (2-2-8)

ద్వితీయస్యాధ్యాయస్య ద్వితీయః పాదః ॥

ద్వితీయాధ్యాయః - తృతీయపాదః

54. వియదధికరణమ్ (2-3-1)

55 తేజో ధికరణమ్ (2-3-2)

56 ఆత్మాధికరణమ్ (2-3-3)

57. జ్ఞాధికరణమ్ (2-3-4)

58. కర్త్రధికరణమ్ (2-3-5)

59 పరాయత్తాధికరణమ్ (2-3-6)

60 అంశాధికరణమ్ (2-3-7)

ద్వితీయస్యాధ్యాయస్య తృతీయః పాదః॥

ద్వితీయాధ్యాయః - చతుర్థపాదః

61 ప్రాణోత్పత్త్యధికరణమ్ (2-4-1)

62. సప్తగత్యధికరణమ్ (2-4-2)

63. ప్రాణాణుత్వాధికరణమ్ (2-4-3)

64. వాయుక్రియాధికరణమ్ (2-4-4)

65 శ్రేష్ఠాణుత్వాధికరణమ్ (2-4-5)

66. జ్యోతిరాద్యధిష్ఠానాధికరణమ్ (2-4-6)

67. ఇంద్రియాధికరణమ్ (2-4-7)

68. సంజ్ఞామూర్తిక్లప్త్యధికరణమ్ (2-4-8)

ద్వితీయస్యాధ్యాయస్య చతుర్థః పాదః.

తృతీయాధ్యాయః - ప్రథమపాదః

69 . తదంతరప్రతిపత్త్యధికరణమ్ (3-1-1)

70. కృతాత్యయాధికరణమ్ (3-1-2)

71. అనిష్టాదికార్యధికరణమ్ (3-1-3)

72 తత్స్వాభావ్యాపత్త్యధికరణమ్ (3-1-4)

73. నాతిచిరాధికరణమ్ (3-1-5)

74. అన్యాధిష్ఠితాధికరణమ్ (3-1-6)

తృతీయస్యాధ్యాయస్య ప్రథమఃపాదః।

తృతీయాధ్యాయః - ద్వితీయపాదః

75. సంధ్యాధికరణమ్ (3-2-1)

76 తదభావాధికరణమ్ (3-2-2)

77. కర్మానుస్మృతిశబ్దవిధ్యధికరణమ్ (3-2-3)

78. ముగ్ధాధికరణమ్ (3-2-4)

79. ఉభయలింగాధికరణమ్ (3-2-5)

80. అహికుండలాధికరణమ్ (3-2-6)

81. పరాధికరణమ్ (3-2-7)

82. ఫలాధికరణమ్ (3-2-8)

తృతీయాధ్యాయస్య ద్వితీయపాదః సమాప్తః॥

తృతీయాధ్యాయః -తృతీయపాదః

83. సర్వవేదాన్తప్రత్యయాధికరణమ్ (3-3-1)

84. అన్యథాత్వాధికరణమ్ (3-3-2)

85. సర్వాభేదాధికరణమ్ (3-3-3)

86. ఆనందాద్యధికరణమ్ (3-3-4)

87. కార్యాఖ్యానాధికరణమ్ (3-3-5)

88. సమానాధికరణమ్ (3-3-6)

89. సంబంధాధికరణమ్ (3-3-7)

90. సంభృత్యధికరణమ్ (3-3-8)

91. పురుషవిద్యాధికరణమ్ (3-3-9)

92. వేధాద్యధికరణమ్ (3-3-10)

93. హాన్యధికరణమ్ (3-3-11)

94.సామ్పరాయాధికరణమ్ (3-3-12)

95. అనియమాధికరణమ్ (3-3-13)

96. అక్షరధ్యధికరణమ్ (3-3-14)

97. అంతరత్వాధికరణమ్ (3-3-15)

98. కామాద్యధికరణమ్ (3-3-16)

99. తన్నిర్ధారణానియమాధికరణమ్ (3-3-17)

100. ప్రదానాధికరణమ్ (3-3-18)

101. లిఙ్గభూయస్త్వాధి కరణమ్ (3-3-19)

102. పూర్వవికల్పాధికరణమ్ (3-3-20)

103. శరీరేభావాధికరణమ్ (3-3-21)

104. అఙ్గావబద్ధాధికరణమ్ (3-3-22)

105. భూమజ్యాయస్త్వాధికరణమ్ (3-3-23)

106. శబ్దాదిభేదాధికరణమ్ (3-3-24)

107. వికల్పాధికరణమ్ (3-3-25)

108. యథాశ్రయభావాధికరణమ్ (3-3-26)

తృతీయాధ్యాయస్య తృతీయః పాదః ॥

బ్రహ్మసూత్రపాఠః

1. జిజ్ఞాసాధికరణమ్ (1-1-1)
1. అథాతో బ్రహ్మజిజ్ఞాసా (1-1-1)
2. జన్మాద్యధికరణమ్ (1-1-2)
2. జన్మాద్యస్య యతః (1-1-2)
3.శాస్త్రయోనిత్వాధికరణమ్ (1-1-3)
3. శాస్త్రయోనిత్వాత్ (1-1-3)
4. సమన్వయాధికరణమ్ (1-1-4)
4. తత్తు సమన్వయాత్ (1-1-4)
5. ఈక్షత్యధికరణమ్ (1-1-5)
5. ఈక్షతేర్నాశబ్దమ్ (1-1-5)
6. గౌణశ్చేన్నాత్మశబ్దాత్ (1-1-6)
7. తన్నిష్ఠస్య మోక్షోపదేశాత్ (1-1-7)
8. హేయత్వావచనాచ్చ (1-1-8)
9. ప్రతిజ్ఞావిరోధాత్ (1-1-9)
10. స్వాప్యయాత్ (1-1-10)
11. గతిసామాన్యాత్ (1-1-11)
12. శ్రుతత్వాచ్చ (1-1-12)
6. అనందమయాధికరణమ్ (1-1-6)
13. ఆనందమయోభ్యాసాత్ (1-1-13)
14. వికారశబ్దాన్నేతి చేన్న ప్రాచుర్యాత్ (1-1-14)
15. తద్ధేతువ్యపదేశాచ్చ (1-1-15)
16. మాంత్రవర్ణికమేవ చ గీయతే (1-1-16)
17. నేతరోऽనుపపత్తేః (1-1-17)
18. భేదవ్యపదేశాచ్చ (1-1-18)
19. కామాచ్చ నానుమానాపేక్షా (1-1-19)
20. అస్మిన్నస్య చ తద్యోగం శాస్తి (1-1-20)
7. అన్తరధికరణమ్ (1-1-7)
21. అన్తస్తద్ధర్మోపదేశాత్ (1-1-21)
22. భేదవ్యపదేశాచ్చాన్యః (1-1-22)
8. ఆకాశాధికరణమ్ (1-1-8)
23. ఆకాశస్తల్లింగాత్ (1-1-23)
9. ప్రాణాధికరణమ్. (1-1-9)
24. అత ఏవ ప్రాణః 1-1-24
10. జ్యోతిరధికరణమ్ (1-1-10)
25. జ్యోతిశ్చరణాభిధానాత్ 1-1-25
26. ఛందోऽభిధానాన్నేతి చేన్న తథా చేతోऽర్పణనిగమాత్ తథా హి దర్శనమ్ 1-1-26
27. భూతాదిపాదవ్యపదేశోపపత్తేశ్చైవమ్. 1-1-27.
28. ఉపదేశభేదాన్నేతి చేన్న ఉభయస్మిన్నప్యవిరోధాత్. 1-1-28.
11. ఇంద్రప్రాణాధికరణమ్ (1-1-11)
29. ప్రాణస్తథానుగమాత్. 1-1-29.
30. న వక్తురాత్మోపదేశాదితి చేదధ్యాత్మసంబంధభూమా హ్యస్మిన్. 1-1-30.
31. శాస్త్రదృష్ట్యా తూపదేశో వామదేవవత్. 1-1-31.

ప్రథమస్యాధ్యాయస్య ప్రథమః పాదః॥

ప్రథమాధ్యాయః - ద్వితీయపాదః

12. సర్వత్రప్రసిద్ధ్యధికరణమ్ (1-2-1)
33. సర్వత్ర ప్రసిద్ధోపదేశాత్. 1-2-1.
34. వివక్షితగుణోపపత్తేశ్చ. 1-2-2.
35. అనుపపత్తేస్తు న శారీరః. 1-2-3.
36. కర్మకర్తృవ్యపదేశాచ్చ. 1-2-4.
37. శబ్దవిశేషాత్. 1-2-5.
38. స్మృతేశ్చ. 1-2-6.
39. అర్భకౌకస్త్వాత్తద్వ్యపదేశాచ్చ నేతి చేన్న నిచాయ్యత్వాదేవం వ్యోమవచ్చ. 1-2-7.
40. సంభోగప్రాప్తిరితి చేన్న వైశేష్యాత్. 1-2-8.
13. అత్రధికరణమ్. (1-2-2)
41. అత్తా చరాచరగ్రహణాత్. 1-2-9.
42. ప్రకరణాచ్చ 1-2-10
43. గుహాం ప్రవిష్టావాత్మానౌ హి తద్దర్శనాత్ 1-2-11.
44. విశేషణాచ్చ 1-2-12
14. అన్తరాధికరణమ్. (1-2-3)
45. అన్తర ఉపపత్తేః. 1-2-13.
46. స్థానాదివ్యపదేశాచ్చ. 1-2-14.
47. సుఖవిశిష్టాభిధానాదేవ చ. 1-2-15.

48. అత ఏవ చ స బ్రహ్మ. 1-2-16.
49. శ్రుతోపనిషత్కగత్యభిధానాచ్చ. 1-2-17.
50. అనవస్థితేరసంభవాచ్చ నేతరః. 1-2-18.
15. అన్తర్యామ్యధికరణమ్. (1-2-4)
51. అన్తర్యామ్యధిదైవాధిలోకాదిషు తద్ధర్మవ్యపదేశాత్. 1-2-19.
52. న చ స్మార్తమతద్ధర్మాభిలాపాచ్ఛారీరశ్చ. 1-2-20.
53. ఉభయేఽపి హి భేదేనైనమధీయతే. 1-2-21.
16. అదృశ్యత్వాదిగుణకాధికరణమ్. (1-2-5)
54. అదృశ్యత్వాది గుణకో ధర్మోక్తేః. 1-2-22.
55. విశేషణభేదవ్యపదేశాభ్యాం చ నేతరౌ. 1-2-23.
56. రూపోపన్యాసాచ్చ. 1-2-24.
17. వైశ్వానరాధికరణమ్. (1-2-6)
57. వైశ్వానరస్సాధారణ శబ్దవిశేషాత్. 1-2-25.
58. స్మర్యమాణమనుమానం స్యాదితి. 1-2-26.
59. శబ్దాదిభ్యోఽన్తఃప్రతిష్ఠానాచ్చ నేతి చేన్న తథా దృష్ట్యుపదేశాదసంభవాత్పురుషమపి చైనమధీయతే. 1-2-27.
60. అత ఏవ న దేవతా భూతం చ 1-2-28
62. అభివ్యక్తేరిత్యాశ్మరథ్యః 1-2-30
63. అనుస్మృతేర్బాదరిః 1-2-31
64. సంపత్తేరితి జైమినిః తథా హి దర్శయతి1-2-32
65. ఆమనన్తి చైనమస్మిన్ 1-2-33

ప్రథమాధ్యాయస్య ద్వితీయః పాదః॥

ప్రథమాధ్యాయః - తృతీయపాదః

18. ద్యుభ్వాద్యధికరణమ్ (1-3-1)
66. ద్యుభ్వాద్యాయతనం స్వశబ్దాత్ (1-3-1)
67. ముక్తోపసృప్యవ్యపదేశాచ్చ 1-3-2
68. నానుమానమతచ్ఛబ్దాత్ప్రాణభృచ్చ. 1-3-3.
69. భేదవ్యపదేశాత్. 1-3-4.
70. ప్రకరణాత్. 1-3-5.
71. స్థిత్యదనాభ్యాం చ. 1-3-6.
19. భూమాధికరణమ్. (1-3-2)
72. భూమా సమ్ప్రసాదాదధ్యుపదేశాత్. 1-3-7.
73. ధర్మోపపత్తేశ్చ 1-3-8
20. అక్షరాధికరణమ్ (1-3-3)
74. అక్షరమంబరాన్తధృతేః 1-3-9
75. సా చ ప్రశాసనాత్ 1-3-10
76. అన్యభావవ్యావృత్తేశ్చ1-3-11
21. ఈక్షతికర్మాధికరణమ్. (1-3-4)
77. ఈక్షతికర్మవ్యపదేశాత్సః. 1-3-12.
22. దహరాధికరణమ్. (1-3-5)
78. దహర ఉత్తరేభ్యః. 1-3-13.
79. గతిశబ్దాభ్యాం తథా హి దృష్టం లిఙ్గం చ. 1-3-14.
80. ధృతేశ్చ మహిమ్నోఽస్యాస్మిన్నుపలబ్ధేః1-3-15.
81. ప్రసిద్ధేశ్చ 1-3-16.
82. ఇతరపరామర్శాత్స ఇతి చేన్నాసంభవాత్ 1-3-17
83. ఉత్తరాచ్చేదావిర్భూతస్వరూపస్తు 1-3-18.
84. అన్యార్థశ్చ పరామర్శః. 1-3-19.
85. అల్పశ్రుతేరితి చేత్తదుక్తం. 1-3-20.
86. అనుకృతేస్తస్య చ. 1-3-21.
87. అపి స్మర్యతే. 1-3-22.
23. ప్రమితాధికరణమ్. (1-3-6)
88. శబ్దాదేవ ప్రమితః. 1-3-23.
89. హృద్యపేక్షయా తు మనుష్యాధికారత్వాత్. 1-3-24.
24. దేవతాధికరణమ్. (1-3-7)
90. తదుపర్యపి బాదరాయణస్సంభవాత్. 1-3-25.
91. విరోధః కర్మణీతి చేన్నానేక ప్రతిపత్తేర్దర్శనాత్. 1-3-26.
92. శబ్ద ఇతి చేన్నాతః ప్రభవాత్ప్రత్యక్షాను మానాభ్యామ్. 1-3-27.
93. అత ఏవ చ నిత్యత్వమ్ 1-3-28.
94. సమాననామరూపత్వాచ్చావృత్తావప్యవిరోధో దర్శనాత్ స్మృతేశ్చ 1-3-29.
25. మధ్వధికరణమ్ (1-3-8)
95. మధ్వాదిష్వసంభవాదనధికారమ్ జైమినిః. 1-3-30.
96. జ్యోతిషిభావాచ్చ. 1-3-31.
97. భావం తు బాదరాయణోఽస్తి హి.1-3-32.
26. అపశూద్రాధికరణమ్ (1-3-9)
98. శుగస్య తదనాదరశ్రవణాత్తదాద్రవణాత్సూచ్యతే హి 1-3-33.

99. క్షత్రియత్వగతేశ్చ. 1-3-34.
100. ఉత్తరత్ర చైత్రరథేన లిఙ్గాత్. 1-3-35.
101. సంస్కారపరామర్శాత్తదభావాభిలాపాచ్చ. 1-3-36.
102. తదభావనిర్ధారణేచ ప్రవృత్తేః. 1-3-37.
103. శ్రవణాధ్యయనార్థ ప్రతిషేధాత్. 1-3-38.
104. స్మృతేశ్చ. 1-3-39.
ప్రమితాధికరణశేషమ్ (6)
105. కంపనాత్. 1-3-40.
106. జ్యోతిర్దర్శనాత్ 1-3-41.
27. అర్థాంతరత్వాది వ్యపదేశాధికరణమ్. (1-3-10)
107. ఆకాశోర్థాన్తరత్వాదివ్యపదేశాత్. 1-3-42.
108. సుషుప్త్యుత్క్రాన్త్యోర్భేదేన. 1-3-43.
109. పత్యాదిశబ్దేభ్యః.1-3-44.
ప్రథమస్యాధ్యాయస్య తృతీయః పాదః ॥

ప్రథమాధ్యాయః - చతుర్థపాదః
28. ఆనుమానికాధికరణమ్ (1-4-1)
110. ఆనుమానికమప్యేకేషామితి చేన్న
శరీరరూపకవిన్యస్తగృహీతేర్దర్శయతి చ.1-4-1.
112. తదధీనత్వాదర్థవత్.1-4-3.
113. జ్ఞేయత్వావచనాచ్చ 1-4-4
114. వదతీతి చేన్న ప్రాజ్ఞో హి ప్రకరణాత్ 1-4-5
115. త్రయాణామేవ చైవముపన్యాసః ప్రశ్నశ్చ 1-4-6
116. మహద్వచ్చ. 1-4-7.
29. చమసాధికరణమ్. (1-4-2)
117. చమసవదవిశేషాత్. 1-4-8.
118.జ్యోతిరుపక్రమా తు తథా హ్యధీయత ఏకే. 1-4-9.
119. కల్పనోపదేశాచ్చ మధ్వాదివదవిరోధః 1-4-10
30. సంఖ్యోపసంగ్రహాధికరణమ్ (1-4-3)
120. న సంఖ్యోపసంగ్రహాదపి నానాభావాదతిరేకాచ్చ.
1-4-11.
121. ప్రాణాదయో వాక్యశేషాత్.1-4-12.
122. జ్యోతిషైకేషామసత్యన్నే. 1-4-13.
31. కారణత్వాధికరణమ్. (1-4-4)
123. కారణత్వేన చాకాశాదిషు యథావ్యపదిష్టోక్తేః.
1-4-14.
124. సమాకర్షాత్. 1-4-15.
32. జగద్వాచిత్వాధికరణమ్. (1-4-5)
125. జగద్వాచిత్వాత్.1-4-16.
126. జీవముఖ్యప్రాణలిఙ్గాన్నేతి చేత్తద్వ్యాఖ్యాతమ్.
1-4-17.
127. అన్యార్థం తు జైమినిః ప్రశ్నవ్యాఖ్యానాభ్యామపి
చైవమేకే. 1-4-18.
33. వాక్యాన్వయాధికరణమ్. (1-4-6)
128. వాక్యాన్వయాత్. 1-4-19.
129. ప్రతిజ్ఞాసిద్ధేర్లింగమాశ్మరథ్యః. 1-4-20.
130. ఉత్క్రమిష్యత ఏవంభావాదిత్యౌడులోమిః.1-4-21.
131. అవస్థితేరితి కాశకృత్స్నః. 1-4-22.
34. ప్రకృత్యధికరణమ్ (1-4-7)
132. ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృష్టాంతానుపరోధాత్. 1-4-23.
133. అభిధ్యోపదేశాచ్చ. 1-4-24.
134. సాక్షాచ్చోభయామ్నానాత్ 1-4-25
135. ఆత్మకృతేః 1-4-26.
136. పరిణామాత్ 1-4-27.
137. యోనిశ్చ హి గీయతే 1-4-28.
35. సర్వవ్యాఖ్యానాధికరణమ్ (1-4-8)
138. ఏతేన సర్వే వ్యాఖ్యాతాః 1-4-29
ప్రథమస్యాధ్యాయస్య చతుర్థః పాదః ॥

ద్వితీయాధ్యాయః - ప్రథమపాదః
36. స్మృత్యధికరణమ్. (2-1-1)
139. స్మృత్యనవకాశదోషప్రసంగ ఇతి చేత్
నాన్యస్మృత్యనవకాశదోషప్రసంగాత్. 2-1-1
140. ఇతరేషాం చానుపలబ్ధేః 2-1-2.
37. యోగప్రత్యుక్త్యధికరణమ్ (2-1-2)
141. ఏతేన యోగః ప్రత్యుక్తః 2-1-3
38. విలక్షణత్వాధికరణమ్ (2-1-3)
142. న విలక్షణత్వాదస్య తథాత్వం చ శబ్దాత్ 2-1-4.
143. అభిమానివ్యపదేశస్తు విశేషానుగతిభ్యామ్ 2-1-5.
144. దృశ్యతే తు 2-1-6.
145. అసదితి చేన్న ప్రతిషేధమాత్రత్వాత్ 2-1-7.
146. అపీతౌ తద్వత్ప్రసంగాదసమంజసమ్ 2-1-8.

147. న తు దృష్టాన్తభావాత్ 2-1-9.
148. స్వపక్షదోషాచ్చ. 2-1-10.
149. తర్కాప్రతిష్ఠానాదపి. 2-1-11.
150. అన్యథాఽనుమేయమితి చేదేవమప్యనిర్మోక్ష
ప్రసంగః. 2-1-12.
39. శిష్టాపరిగ్రహాధికరణమ్ (2-1-4)
151. ఏతేన శిష్టాపరిగ్రహా అపి వ్యాఖ్యాతాః. 2-1-13.
40. భోక్త్రాపత్త్యధికరణమ్ (2-1-5)
152. భోక్త్రాపత్తేరవిభాగశ్చేత్స్యాల్లోకవత్ 2-1-14.
41. ఆరంభణాధికరణమ్ (2-1-6)
153. తదనన్యత్వమారంభణశబ్దాదిభ్యః 2-1-15
154. భావే చోపలబ్ధేః 2-1-16.
155. సత్త్వాచ్చావరస్య. 2-1-17.
156. అసద్వ్యపదేశాదితి చేన్న ధర్మాంతరేణ
వాక్యశేషాద్యుక్తేశ్శబ్దాంతరాచ్చ. 2-1-18.
157. పటవచ్చ 2-1-19.
158. యథా చ ప్రాణాదిః 2-1-20.
42. ఇతరవ్యపదేశాధి కరణమ్ (2-1-7)
159. ఇతరవ్యపదేశాద్ధితాకరణాదిదోషప్రసక్తిః. 2-1-21.
160. అధికం తు భేదనిర్దేశాత్. 2-1-22.
161. అశ్మాదివచ్చతదనుపపత్తిః 2-1-23.
43.ఉపసంహారదర్శనాధికరణమ్ (2-1-8)
162. ఉపసంహారదర్శనాన్నేతి చేన్న క్షీరవద్ధి. 2-1-24
163. దేవాదివదపి లోకే 2-1-25.
44. కృత్స్నప్రసక్త్యధికరణమ్ (2-1-9)
164. కృత్స్నప్రసక్తిర్నిరవయవత్వ శబ్దకోపో వా.
2-1-26.
165. శ్రుతేస్తు శబ్దమూలత్వాత్ 2-1-27.
166. ఆత్మని చైవం విచిత్రాశ్చ హి. 2-1-28.
167. స్వపక్షదోషాచ్చ 2-1-29.
168. సర్వోపేతాచతద్దర్శనాత్ 2-1-30.
169. వికరణత్వాన్నేతి చేత్తదుక్తం 2-1-31.
45. ప్రయోజనవత్త్వాధికరణమ్. (2-1-10)
170. నప్రయోజనవత్త్వాత్ 2-1-32.
171. లోకవత్తు లీలాకైవల్యమ్ 2-1-33.
172. వైషమ్య నైర్ఘృణ్యే న సాపేక్షత్వాత్తథా హి
దర్శయతి.2-1-34.
173. న కర్మవిభాగాదితి చేన్నానాదిత్వాదుపపద్యతే
చాప్యుపలభ్యతే చ. 2-1-35.
174. సర్వధర్మోపపత్తేశ్చ 2-1-36.

ద్వితీయాధ్యాయః - ప్రథమపాదః

ద్వితీయాధ్యాయః - ద్వితీయపాదః

46.రచనానుపపత్త్యధికరణమ్. (2-2-1)
175. రచనానుపపత్తేశ్చ నానుమానం ప్రవృత్తేశ్చ.2-2-1.
176. పయోఽమ్బువచ్చేత్తత్రాపి. 2-2-2.
177. వ్యతిరేకానవస్థితే శ్చానపేక్షత్వాత్ 2-2-3.
178. అన్యత్రాభావాచ్చ న తృణాదివత్.2-2-4.
179. పురుషాశ్మవదితి చేత్తథాపి 2-2-5.
180. అఙ్గిత్వానుపపత్తేశ్చ 2-2-6
181. అన్యథానుమితౌ చ జ్ఞశక్తివియోగాత్ 2-2-7.
182. అభ్యుపగమేప్యర్థాభావాత్. 2-2-8.
183. విప్రతిషేధాచ్చాసమంజసమ్. 2-2-9.
47. మహద్దీర్ఘాధికరణమ్ (2-2-2)
184. మహద్దీర్ఘవద్వా హ్రస్వపరిమండలాభ్యామ్.
2-2-10
185. ఉభయథాపి న కర్మాతస్తదభావః. 2-2-11
186. సమవాయాభ్యుపగమాచ్చ సామ్యాదనవస్థితేః
2-2-12
187. నిత్యమేవ చ భావాత్ 2-2-13.
188. రూపాదిమత్త్వాచ్చ విపర్యయో దర్శనాత్ 2-2-14
189. ఉభయథా చ దోషాత్ 2-2- 15.
190. అపరిగ్రహాచ్చాత్యన్తమనపేక్షా 2-2-16
48. సముదాయాధికరణమ్ (2-2-3)
191. సముదాయ ఉభయహేతుకేపి తదప్రాప్తిః. 2-2-17
192. ఇతరేతరప్రత్యయత్వాదుపపన్నమితి చేన్న
సంఘాతభావానిమిత్తత్వాత్ 2-2-18
193. ఉత్తరోత్పాదే చ పూర్వనిరోధాత్. 2-2-19.
194. అసతి ప్రతిజ్ఞోపరోధో యౌగపద్యమన్యథా
2-2-20.
195. ప్రతిసంఖ్యా ప్రతిసంఖ్యానిరోధాప్రాప్తిరవిచ్ఛేదాత్
2-2-21.

196. ఉభయథా చ దోషాత్. 2-2-22.
197. ఆకాశే చావిశేషాత్. 2-2-23.
198. అనుస్మృతేశ్చ 2-2-24
199. నాసతో దృష్టత్వాత్. 2-2-25.
200. ఉదాసీనానామపి చైవం సిద్ధిః 2-2-26.
49. ఉపలబ్ధ్యధికరణమ్ (2-2-4)
201. నాభావ ఉపలబ్ధేః 2-2-27.
202. వైధర్మ్యాచ్చ న స్వప్నాదివత్. 2-2-28.
203. న భావోఽనుపలబ్ధేః 2-2-29.
50. సర్వథానుపపత్త్యధికరణమ్ (2-2-5)
204. సర్వథానుపపత్తేశ్చ 2-2-30.
51. ఏకస్మిన్నసంభవాధికరణమ్ (2-2-6)
205. నైకస్మి న్నసంభవాత్ 2-2-31.
206. ఏవం చాత్మాకార్త్స్న్యమ్ 2-2-32.
207. న చ పర్యాయాదప్యవిరోధో వికారాదిభ్యః. 2-2-33.
208. అంత్యావస్థితేశ్చోభయనిత్యత్వాదవిశేషః 2-2-34.
52. పశుపత్యధికరణమ్ (2-2-7)
209. పత్యురసామఞ్జస్యాత్ 2-2-35.
210. అధిష్ఠానానుపపత్తేశ్చ 2-2-36.
211. కరణవచ్చేన్న భోగాదిభ్యః 2-2-37.
212. అన్తవత్త్వమసర్వజ్ఞతా వా 2-2-38.
53. ఉత్పత్త్యసంభవాధికరణమ్ (2-2-8)
213. ఉత్పత్త్యసంభవాత్ 2-2-39.
214. న చ కర్తుః కరణమ్ 2-2-40.
215. విజ్ఞానాదిభావే వా తదప్రతిషేధః 2-2-41.
216. విప్రతిషేధాచ్చ 2-2-42

ద్వితీయస్యాధ్యాయస్య ద్వితీయః పాదః ॥

ద్వితీయాధ్యాయః - తృతీయపాదః

54. వియదధికరణమ్ (2-3-1)
217. న వియదశ్రుతేః. 2-3-1.
218. అస్తి తు 2-3-2.
219. గౌణ్యసంభవాచ్ఛబ్దాచ్చ 2-3-3.
220. స్యాచ్చైకస్య బ్రహ్మశబ్దవత్ 2-3-4.
221. ప్రతిజ్ఞాఽహానిరవ్యతిరేకాత్ 2-3-5.
222. శబ్దేభ్యః 2-3-6
223. యావద్వికారం తు విభాగో లోకవత్ 2-3-7.
224. ఏతేన మాతరిశ్వా వ్యాఖ్యాతః 2-3-8.
225. అసంభవస్తు సతోఽనుపపత్తేః 2-3-9.
55. తేజోఽధికరణమ్ (2-3-2)
226. తేజోఽత స్తథాహ్యాహ 2-3-10.
227. ఆపః 2-3-11.
228. పృథివీ 2-3-12.
229. అధికారరూపశబ్దాంతరేభ్యః 2-3-13.
230. తదభిధ్యానాదేవ తు తల్లింగాత్సః 2-3-14.
231. విపర్యయేణ తు క్రమోఽత ఉపపద్యతే చ 2-3-15.
232. అంతరా విజ్ఞానమనసీ క్రమేణ తల్లింగాదితి చేన్నావిశేషాత్ 2-3-16.
233. చరాచరవ్యపాశ్రయస్తు స్యాత్తద్వ్యపదేశోఽభాక్త స్తద్భావభావిత్వాత్ 2-3-17.
56. ఆత్మాధికరణమ్. (2-3-3)
234. నాత్మా శ్రుతేర్నిత్యత్వాచ్చ తాభ్యః 2-3-18.
57. జ్ఞాధికరణమ్ (2-3-4)
235. జ్ఞోఽత ఏవ 2-3-19.
236. ఉత్క్రాంతి గత్యాగతీనామ్ 2-3-20.
237. స్వాత్మనా చోత్తరయోః 2-3-21.
238. నాణురతచ్ఛ్రుతేరితి చేన్నేతరాధికారాత్ 2-3-22.
239. స్వశబ్దోన్మానాభ్యాం చ 2-3-23.
240. అవిరోధశ్చందనవత్ 2-3-24.
241. అవస్థితివైశేష్యాదితి చేన్నాభ్యుపగమాద్ధృది హి 2-3-25.
242. గుణాద్వా లోకవత్ 2-3-26.
243. వ్యతిరేకో గంధవత్తథా చ దర్శయతి 2-3-27.
244. పృథగుపదేశాత్ 2-3-28.
245. తద్గుణసారత్వాత్తద్వ్యపదేశః ప్రాజ్ఞవత్ 2-3-29.
246. యావదాత్మభావిత్వాచ్చ న దోషస్తద్దర్శనాత్ 2-3-30.
247. పుంస్త్వాదివత్త్వస్య సతోఽభివ్యక్తియోగాత్ 2-3-31.
248. నిత్యోపలబ్ధ్యనుపలబ్ధిప్రసక్తోఽన్యతరనియమో వాన్యథా 2-3-32.
58. కర్త్రధికరణమ్ (2-3-5)

249. కర్తా శాస్త్రార్థవత్త్వాత్ 2-3-33.
250. ఉపాదానాద్విహారోపదేశాచ్చ 2-3-34.
251. వ్యపదేశాచ్చ క్రియాయాం న చేన్నిర్దేశవిపర్యయః 2-3-35.
252. ఉపలబ్ధివదనియమః 2-3-36.
253. శక్తివిపర్యయాత్ 2-3-37.
254. సమాధ్యభావాచ్చ 2-3-38.
255. యథా చ తక్షోభయథా 2-3-39.

59. పరాయత్తాధికరణమ్ (2-3-6)

256. పరాయత్తు తచ్ఛ్రుతేః 2-3-40.
257. కృతప్రయత్నాపేక్షస్తు విహితప్రతిషిద్ధా-వైయర్థ్యాదిభ్యః 2-3-41.

60. అంశాధికరణమ్ (2-3-7)

258. అంశో నానావ్యపదేశాదన్యథా చాపి దాశకితవాదిత్వమధీయత ఏకే 2-3-42.
259. మంత్రవర్ణాత్ 2-3-43.
260. అపి స్మర్యతే 2-3-44.
261. ప్రకాశాదివత్తు నైవం పరః 2-3-45.
262. స్మరంతి చ 2-3-46.
263.అనుజ్ఞాపరిహారౌ దేహసంబంధాజ్జ్యోతిరాదివత్ 2-3-47.
264. అసంతతేశ్చావ్యతికరః 2-3-48.
265. ఆభాస (సా) ఏవ చ 2-3-49.
266. అదృష్టానియమాత్ 2-3-50.
267. అభిసంధ్యాదిష్వపి చైవమ్ 2-3-51.
268. ప్రదేశభేదాదితి చేన్నాంతర్భావాత్ 2-3-52.

ద్వితీయస్యాధ్యాయస్య తృతీయః పాదః॥

ద్వితీయాధ్యాయః - చతుర్థపాదః

61. ప్రాణోత్పత్త్యధికరణమ్ (2-4-1)

269. తథా ప్రాణాః 2-4-1.
270. గౌణ్యసంభవాత్తత్ప్రాక్ఛ్రుతేశ్చ 2-4-2.
271. తత్పూర్వకత్వాద్వాచః 2-4-3.

62. సప్తగత్యధికరణమ్ (2-4-2)

272. సప్తగతేర్విశేషితత్వాచ్చ 2-4-4.
273. హస్తాదయస్తు స్థితేఽతో నైవమ్ 2-4-5.

63. ప్రాణాణుత్వాధికరణమ్ (2-4-3)

274. అణవశ్చ 2-4-6.
275. శ్రేష్ఠశ్చ 2-4-7.

64. వాయుక్రియాధికరణమ్ (2-4-4)

276. న వాయుక్రియే పృథగుపదేశాత్ 2-4-8.
277. చక్షురాదివత్తు తత్సహ శిష్ట్యాదిభ్యః 2-4-9.
278. అకరణత్వాచ్చ న దోషస్తథా హి దర్శయతి 2-4-10.
279. పంచవృత్తిర్మనోవద్వ్యపదిశ్యతే 2-4-11.

65. శ్రేష్ఠాణుత్వాధికరణమ్ (2-4-5)

280. అణుశ్చ 2-4-12.

66. జ్యోతిరాద్యధిష్ఠానాధికరణమ్ (2-4-6)

281. జ్యోతిరాద్యధిష్ఠానం తు తదామననాత్ప్రాణవతా శబ్దాత్ 2-4-13.
282. తస్య చ నిత్యత్వాత్ 2-4-14.

67. ఇంద్రియాధికరణమ్ (2-4-7)

283. త ఇంద్రియాణి తద్వ్యపదేశాదన్యత్ర శ్రేష్ఠాత్ 2-4-15
284. భేదశ్రుతేర్వైలక్షణ్యాచ్చ 2-4-16.

68. సంజ్ఞామూర్తిక్లృప్త్యధికరణమ్ (2-4-8)

285. సంజ్ఞామూర్తిక్లృప్తిస్తు త్రివృత్కుర్వత ఉపదేశాత్ 2-4-17.
286. మాంసాది భౌమం యథా శబ్దమితరయోశ్చ 2-4-18.
287. వైశేష్యాత్తు తద్వాదస్తద్వాదః 2-4-19

ద్వితీయస్యాధ్యాయస్య చతుర్థః పాదః.

తృతీయాధ్యాయః - ప్రథమపాదః

69 . తదంతరప్రతిపత్త్యధికరణమ్ (3-1-1)

288. తదనంతరప్రతిపత్తౌ రంహతి సంపరిష్వక్తః ప్రశ్ననిరూపణాభ్యామ్ 3-1-1.
289. త్ర్యాత్మకత్వాత్ భూయస్త్వాత్. 3-1-2.
290. ప్రాణగతేశ్చ 3-1-3.
291. అగ్న్యాదిగతిశ్రుతేరితి చేన్న, భాక్తత్వాత్. 3-1-4.
292. ప్రథమే శ్రవణాదితి చేన్న, తా ఏవ హ్యుపపత్తేః. 3-1-5.

293. అశ్రుతత్వాదితిచేన్న ఇష్టాదికారిణాం ప్రతీతేః 3-1-6.

294. భాక్తం వా నాత్మవిత్త్వాత్తథా హి దర్శయతి 3-1-7.

70. కృతాత్యయాధికరణమ్ (3-1-2)

295. కృతాత్యయేనుశయవాన్ దృష్టస్మృతిభ్యాం యథేతమనేవం చ 3-1-8.

296. చరణాదితి చేన్న తదుపలక్షణార్థేతి కార్ష్ణాజినిః 3-1-9.

297. ఆనర్థక్యమితి చేన్న తదపేక్షత్వాత్ 3-1-10.

298. సుకృతదుష్కృతే ఏవేతి తు బాదరిః 3-1-11.

71. అనిష్టాదికార్యధికరణమ్ (3-1-3)

299. అనిష్టాదికారిణామపి చ శ్రుతం. 3-1-12.

300.సంయమనేత్వనుభూయేతరేషామారోహావరోహౌ తద్గతిదర్శనాత్. 3-1-13.

301. స్మరన్తి చ. 3-1-14.

302. అపి చ సప్త. 3-1-15.

303. తత్రాపి తద్వ్యాపారాదవిరోధః. 3-1-16.

304. విద్యాకర్మణోరితి తు ప్రకృతత్వాత్. 3-1-17.

305. న తృతీయే తథోపలబ్ధేః. 3-1-18.

306. స్మర్యతేపి చ లోకే. 3-1-19.

307. దర్శనాచ్చ. 3-1-20.

308. తృతీయశబ్దావరోధస్సంశోకజస్య. 3-1-21.

72. తత్స్వాభావ్యాపత్త్యధికరణమ్. (3-1-4)

309. తత్స్వాభావ్యాపత్తి రుపపత్తేః. 3-1-22.

73. నాతిచిరాధికరణమ్. (3-1-5)

310. నాతిచిరేణవిశేషాత్. 3-1-23.

74. అన్యాధిష్ఠితాధికరణమ్ (3-1-6)

311. అన్యాధిష్ఠితే పూర్వవదభిలాపాత్ 3-1-24.

312. అశుద్ధమితి చేన్న శబ్దాత్. 3-1-25.

313. రేతస్సిగ్యోగోఽథ. 3-1-26.

314. యోనేశ్శరీరమ్ 3-1-27.

తృతీయస్యాధ్యాయస్య ప్రథమఃపాదః।

తృతీయాధ్యాయః - ద్వితీయపాదః

75. సంధ్యాధికరణమ్ (3-2-1)

315.సన్ధ్యే సృష్టిరాహ హి. 3-2-1.

316. నిర్మాతారం చైకే పుత్రాదయశ్చ 3-2-2.

317. మాయామాత్రం తు కార్త్స్న్యేనానభివ్యక్తస్వరూపత్వాత్ 3-2-3.

318. పరాభిధ్యానాత్తు తిరోహితం తతో హ్యస్య బంధవిపర్యయౌ 3-2-4.

319. దేహయోగాద్వా సోఽపి 3-2-5.

320. సూచకశ్చ హి శ్రుతే రాచక్షతే చ తద్విదః 3-2-6.

76. తదభావాధికరణమ్ (3-2-2)

321. తదభావో నాడీషు తచ్ఛ్రుతేరాత్మని చ 3-2-7.

322. అతః ప్రబోధో స్మాత్ 3-2-8.

77. కర్మానుస్మృతిశబ్దవిధ్యధికరణమ్ (3-2-3)

323. స ఏవ తు కర్మానుస్మృతిశబ్దవిధిభ్యః 3-2-9.

78. ముగ్ధాధికరణమ్ (3-2-4)

324. ముగ్ధేఽర్ధసంపత్తిః పరిశేషాత్ 3-2-10.

79. ఉభయలింగాధికరణమ్ (3-2-5)

325. న స్థానతోఽపి పరస్యోభయలిఙ్గం సర్వత్ర హి 3-2-11.

326. భేదాదితి చేన్న ప్రత్యేకమతద్వచనాత్ 3-2-12.

327. అపి చైవమేకే 3-2-13.

328. అరూపవదేవ హి తత్ప్రధానత్వాత్ 3-2-14.

329. ప్రకాశవచ్చా వైయర్థ్యాత్ 3-2-15.

330. ఆహ చ తన్మాత్రమ్ 3-2-16.

331. దర్శయతి చాథో అపి స్మర్యతే. 3-2-17.

332. అత ఏవ చోపమా సూర్యకాదివత్ 3-2-18.

333. అంబువదగ్రహణాత్తు న తథాత్వమ్ 3-2-19.

334. వృద్ధిహ్రాసభాక్త్వమంతర్భావాదుభయసామంజస్యాదేవందర్శనాచ్చ 3-2-20.

335. ప్రకృతైతావత్త్వం హి ప్రతిషేధతి తతో బ్రవీతి చ భూయః 3-2-21.

336. తదవ్యక్తమాహ హి 3-2-22.

337. అపి సంరాధనే ప్రత్యక్షానుమానాభ్యామ్ 3-2-23.

338. ప్రకాశాదివచ్చావైశేష్యం ప్రకాశశ్చ కర్మణ్యభ్యాసాత్ 3-2-24.

339. అతోఽనన్తేన తథా హి లిఙ్గమ్ 3-2-25.

80. అహికుండలాధికరణమ్ (3-2-6)

340. ఉభయవ్యపదేశాత్త్వహికుణ్డలవత్ 3-2-26.
341. ప్రకాశాశ్రయవద్వా తేజస్త్వాత్ 3-2-27.
342.పూర్వవద్వా 3-2-28.
343. ప్రతిషేధాచ్చ 3-2-29.
81. పరాధికరణమ్ (3-2-7)
344. పరమతస్సేతూన్మాన సంబంధభేదవ్యపదేశేభ్యః 3-2-30.
345. సామాన్యాత్తు 3-2-31.
346. బుద్ధ్యర్థః పాదవత్ 3-2-32.
347. స్థానవిశేషాత్ప్రకాశాదివత్ 3-2-33.
348. ఉపపత్తేశ్చ 3-2-34.
349. తథాన్యప్రతిషేధాత్ 3-2-35.
350. అనేన సర్వగతత్వమాయామశబ్దాదిభ్యః 3-2-36.
82. ఫలాధికరణమ్ (3-2-8)
351. ఫలమత ఉపపత్తేః 3-2-37.
352. శ్రుతత్వాచ్చ 3-2-38.
353. ధర్మం జైమినిరత ఏవ 3-2-39.
354. పూర్వం తు బాదరాయణో హేతువ్యపదేశాత్ 3-2-40.

తృతీయాధ్యాయస్య ద్వితీయపాదః సమాప్తః।।

తృతీయాధ్యాయః - తృతీయపాదః

83. సర్వవేదాన్తప్రత్యయాధికరణమ్ (3-3-1)
355. సర్వవేదాన్తప్రత్యయంచోదనాద్యవిశేషాత్. 3-3-1.
356. భేదాన్నేతి చేదేకస్యామపి. 3-3-2.
357.స్వాధ్యాయస్యతథాత్వేహిసమాచారే ధికారాచ్చసవవచ్చతన్నియమః.3-3-3.
358.దర్శయతి చ. 3-3-4.
359. ఉపసంహారోఽర్థాభేదాద్విధిశేషవత్సమానే చ. 3-3-5.
84. అన్యథాత్వాధికరణమ్ (3-3-2)
360. అన్యథాత్వం శబ్దాదితి చేన్నావిశేషాత్. 3-3-6.
361. న వా ప్రకరణభేదాత్పరో వరీయస్త్వాదివత్. 3-3-7.
362. సంజ్ఞాతశ్చేత్తదుక్తమస్తి తు తదపి 3-3-8.
363. వ్యాప్తేశ్చసమఞ్జసం. 3-3-9.
85. సర్వాభేదాధికరణమ్. (3-3-3)
364. సర్వాభేదాదన్యత్రేమే. 3-3-10.
86. ఆనందాద్యధికరణమ్. (3-3-4)
365. ఆనందాదయః ప్రధానస్య. 3-3-11.
366. ప్రియశిరస్త్వాద్యప్రాప్తిరుపచయాపచయౌ హి భేదే. 3-3-12.
367. ఇతరే త్వర్థసామాన్యాత్. 3-3-13.
368. ఆధ్యానాయ ప్రయోజనాభావాత్ 3-3-14.
369. ఆత్మశబ్దాచ్చ 3-3-15.
370. ఆత్మగృహీతిరితరవదుత్తరాత్ 3-3-16.
371. అన్వయాదితిచేత్స్యాదవధారణాత్. 3-3-17.
87. కార్యాఖ్యానాధికరణమ్. (3-3-5)
372. కార్యాఖ్యానాదపూర్వమ్. 3-3-18.
88. సమానాధికరణమ్. (3-3-6)
373. సమాన ఏవం చాభేదాత్. 3-3-19.
89. సంబన్ధాధికరణమ్ (3-3-7)
374. సంబన్ధాదేవమన్యత్రాపి. 3-3-20.
375. న వా విశేషాత్. 3-3-21.
376. దర్శయతి చ. 3-3-22.
90. సంభృత్యధికరణమ్. (3-3-8)
377. సంభృతిద్యువ్యాప్త్యపి చాతః 3-3-23.
91. పురుషవిద్యాధికరణమ్. (3-3-9)
378. పురుషవిద్యాయామపిచేతరేషామనామ్నానాత్. 3-3-24.
92. వేధాద్యధికరణమ్ (3-3-10)
379. వేధాద్యర్థభేదాత్. 3-3-25.
93. హాన్యధికరణమ్ (3-3-11)
380. హానౌ తూపాయనశబ్దశేషత్వాత్కుశాచ్ఛందస్తుత్యుపగానవత్తదుక్తమ్ 3-3-26.
94.సామ్పరాయాధికరణమ్. (3-3-12)
381. సామ్పరాయే తర్తవ్యాభావాత్తథా హ్యన్యే. 3-3-27.
382. ఛందత ఉభయావిరోధాత్ 3-3-28.
383. గతేరర్థవత్త్వముభయథాన్యథా హి విరోధః 3-3-29.
384. ఉపపన్నస్తల్లక్షణార్థోపలబ్ధేః లోకవత్ 3-3-30
385. యావదధికారమవస్థితిరాధికారికాణామ్. 3-3-31.
95. అనియమాధికరణమ్. (3-3-13)

386. అనియమస్సర్వేషామవిరోధశ్శబ్దానుమానాభ్యామ్. 3-3-32.

96. అక్షరధ్యధికరణమ్. (3-3-14)

387. అక్షరధియాంత్వవరోధస్సామాన్యతద్భావాభ్యామేవ పదవత్తదుక్తం.3-3-33.

388. ఇయదామననాత్. 3-3-34.

97. అంతరత్వాధికరణమ్. (3-3-15)

389. అంతరాభూతగ్రామవత్స్వాత్మనో న్యథాభేదాను- పపత్తిరితి చేన్నోపదేశవత్.3-3-35.

390. వ్యతిహారో విశింషన్తి హీతరవత్. 3-3-36.

391. సైవ హి సత్యాదయః 3-3-37.

98. కామాద్యధికరణమ్. (3-3-16)

392. కామాదీతరత్రతత్రచాయతనాదిభ్యః. 3-3-38.

393. ఆదరాదలోపః. 3-3-39.

394. ఉపస్థితే తస్తద్వచనాత్. 3-3-40.

99. తన్నిర్ధారణానియమాధికరణమ్. (3-3-17)

395. తన్నిర్ధారణానియమస్తద్దృష్టేః పృథగ్ఘ్య ప్రతిబన్ధః ఫలమ్. 3-3-41.

100. ప్రదానాధికరణమ్. (3-3-18)

396. ప్రదానవదేవ తదుక్తమ్. 3-3-42.

101. లిఙ్గభూయస్త్వాధి కరణమ్. (3-3-19)

397. లిఙ్గభూయస్త్వాత్తద్ధిబలీయస్తదపి. 3-3-43.

102. పూర్వవికల్పాధికరణమ్ (3-3-20)

398. పూర్వవికల్పః ప్రకరణాత్స్యాత్క్రియా మానసవత్ 3-3-44.

399. అతిదేశాచ్చ 3-3-45.

400. విద్యైవ తు నిర్ధారణాద్దర్శనాచ్చ 3-3-46.

401. శ్రుత్యాదిబలీయస్త్వాచ్చ న బాధః. 3-3-47.

402. అనుబన్ధాదిభ్యః ప్రజ్ఞాన్తర పృథక్త్వవద్దృష్టశ్చ తదుక్తమ్.3-3-48.

403. నసామాన్యాదప్యుపలబ్ధేర్మృత్యువన్నహిలోకాపత్తిః. 3-3-49.

404. పరేణ చ శబ్దస్య తాద్విధ్యం భూయస్త్వాత్త్వనుబన్ధః. 3-3-50.

103. శరీరేభావాధికరణమ్ (3-3-21)

405. ఏక ఆత్మనశ్శరీరేభావాత్. 3-3-51.

406. వ్యతిరేకస్తద్భావభావిత్వాన్నతూపలబ్ధివత్. 3-3-52.

104. అఙ్గావబద్ధాధికరణమ్ (3-3-22)

407. అఙ్గావబద్ధాస్తునశాఖాసు హి ప్రతివేదమ్. 3-3-53.

408. మన్త్రాదివద్వా విరోధః. 3-3-54.

105. భూమజ్యాయస్త్వాధికరణమ్ (3-3-23)

409. భూమ్నః క్రతువజ్జ్యాయస్త్వం తథా హి దర్శయతి 3-3-55.

106. శబ్దాదిభేదాధికరణమ్ (3-3-24)

410. నానాశబ్దాదిభేదాత్. 3-3-56.

107. వికల్పాధికరణమ్ (3-3-25)

411. వికల్పోఽవిశిష్టఫలత్వాత్. 3-3-57.

412. కామ్యాస్తు యథాకామం సముచ్చీయేరన్నవా పూర్వహేత్వభావాత్. 3-3-58.

108. యథాశ్రయభావాధికరణమ్. (3-3-26)

413. అంగేషు యథాశ్రయభావః. 3-3-59.

414. శిష్టేశ్చ. 3-3-60.

415. సమాహారాత్. 3-3-61.

416. గుణసాధారణ్యశ్రుతేశ్చ. 3-3-62.

417. న వా తత్సహభావాశ్రుతేః 3-3-63.

418. దర్శనాచ్చ 3-3-64.

తృతీయాధ్యాయస్య తృతీయః పాదః ।।

తృతీయాధ్యాయః - చతుర్థపాదః

109. పురుషార్థాధికరణమ్ (3-4-1)

419. పురుషార్థోఽతశ్శబ్దాదితి బాదరాయణః 3-4-1.

420. శేషత్వాత్పురుషార్థవాదో యథాన్యేష్వితి జైమినిః 3-4-2.

421. ఆచారదర్శనాత్ 3-4-3.

422. తచ్ఛ్రుతేః 3-4-4.

423. సమన్వారమ్భణాత్ 3-4-5.

424. తద్వతో విధానాత్ 3-4-6.

425. నియమాత్. 3-4-7.

426. అధికోపదేశాత్తు బాదరాయణస్యైవం తద్దర్శనాత్ 3-4-8.

427. తుల్యం తు దర్శనమ్ 3-4-9.

428. అపార్వ్యత్రికీ 3-4-10.
429. విభాగశ్శతవత్ 3-4-11.
430. అధ్యయనమాత్రవతః 3-4-12.
431. నావిశేషాత్ 3-4-13.
432. స్తుతయేవా నుమతిర్వా 3-4-14.
433. కామకారేణ చైకే 3-4-15.
434. ఉపమర్దం చ 3-4-16.
435. ఊర్ధ్వరేతస్సు చ శబ్దే హి 3-4-17.
436. పరామర్శం జైమినిరచోదనాచ్చాపవదతి హి 3-4-18.
437. అనుష్ఠేయం బాదరాయణః సామ్యశ్రుతేః 3-4-19.
438. విధిర్వా ధారణవత్ 3-4-20.
110. స్తుతిమాత్రాధికరణమ్ (3-4-2)
439. స్తుతిమాత్రముపాదానాదితిచేన్నాపూర్వత్వాత్ 3-4-21.
440. భావశబ్దాచ్చ 3-4-22.
111. పారిప్లవార్థాధికరణమ్ (3-4-3)
441. పారిప్లవార్థా ఇతి చేన్న విశేషితత్వాత్ 3-4-23.
442. తథా చైకవాక్యోపబంధాత్ 3-4-24.
112. అగ్నీన్ధనాధికరణమ్. (3-4-4)
443. అత ఏవ చాగ్నీన్ధనాద్యనపేక్షా. 3-4-25.
113. సర్వాపేక్షాధికరణమ్ (3-4-5)
444. సర్వాపేక్షా చ యజ్ఞాది శ్రుతేరశ్వవత్. 3-4-26.
114. శమదమాద్యధికరణమ్ (3-4-6)
445. శమదమాద్యుపేతస్స్యాత్తథాపి తు తద్విధే స్తదంగతయా తేషామవశ్యానుష్ఠేయత్వాత్ 3-4-27.
115. సర్వాన్నానుమత్యధికరణమ్ (3-4-7)
446. సర్వాన్నానుమతిశ్చ ప్రాణాత్యయే తద్దర్శనాత్ 3-4-28.
447. అబాధాచ్చ 3-4-29.
448. అపి స్మర్యతే 3-4-30
449. శబ్దశ్చాతో కామకారే 3-4-31.
116. విహితత్వాధికరణమ్ (3-4-8)
450. విహితత్వాచ్చాశ్రమకర్మాపి 3-4-32.
451. సహకారిత్వేన చ 3-4-33.
452. సర్వథాపితత ఏవోభయలింగాత్ 3-4-34.
453. అనభిభవం చ దర్శయతి 3-4-35.
117. విధురాధికరణమ్ (3-4-9)
454. అన్తరా చాపి తు తద్దృష్టేః 3-4-36.
455. అపి స్మర్యతే 3-4-37.
456. విశేషానుగ్రహశ్చ 3-4-38.
457. అతస్త్వితరజ్జ్యాయో లింగాచ్చ 3-4-39.
118. తద్భూతాధికరణమ్ (3-4-10)
458. తద్భూతస్య తు నాతద్భావో జైమినేరపి నియమాతద్రూపాభావేభ్యః 3-4-40.
459. న చాధికారికమపి పతనానుమానాత్తదయోగాత్ 3-4-41.
460. ఉపపూర్వమపీత్యేకే భావమశనవత్తదుక్తమ్ 3-4-42.
461. బహిస్తూభయథాపి స్మృతేరాచారాచ్చ 3-4-43.
119. స్వామ్యధికరణమ్ (3-4-11)
462. స్వామినః ఫలశ్రుతేరిత్యాత్రేయః 3-4-44.
463. ఆర్త్విజ్యమిత్యౌడులోమిస్తస్మై హి పరిక్రియతే. 3-4-45.
120. సహకార్యంతరవిధ్యధికరణమ్ (3-4-12)
464. సహకార్యంతరవిధిః పక్షేణతృతీయం తద్వతోవిధ్యాదివత్. 3-4-46.
465. కృత్స్నభావాత్తు గృహిణోపసంహారః 3-4-47.
466. మౌనవదితరేషామప్యుపదేశాత్ 3-4-48.
121. అనావిష్కారాధికరణమ్ (3-4-13)
467. అనావిష్కుర్వన్నన్వయాత్ 3-4-49.
122. ఐహికాధికరణమ్ (3-4-14)
468. ఐహికమప్రస్తుతప్రతిబంధే తద్దర్శనాత్ 3-4-50.
123. ముక్తిఫలాధికరణమ్ (3-4-15)
469. ఏవం ముక్తిఫలానియమస్తదవస్థావధృతేః తదవస్థావధృతేః 3-4-51.

తృతీయాధ్యాయస్య చతుర్థః పాదః

చతుర్థాధ్యాయః - ప్రథమపాదః

124. ఆవృత్త్యధికరణమ్ (4-1-1)
470. ఆవృత్తిరసకృదుపదేశాత్ 4-1-1.
471. లింగాచ్చ 4-1-2.

125. ఆత్మత్వోపాసనాధికరణమ్ (4-1-2)

472. ఆత్మేతి తూపగచ్ఛంతి గ్రాహయన్తి చ 4-1-3

126. ప్రతీకాధికరణమ్ (4-1-3)

473. న ప్రతీకే నహి సః 4-1-4

474. బ్రహ్మదృష్టిరుత్కర్షాత్ 4-1-5

127. ఆదిత్యాదిమత్యధికరణమ్ (4-1-4)

475. ఆదిత్యాదిమతయశ్చాఙ్గ ఉపపత్తేః 4-1-6

128. ఆసీనాధికరణమ్ (4-1-5)

476. ఆసీనస్సంభవాత్. 4-1-7.

477. ధ్యానాచ్ఛ 4-1-8

478. అచలత్వం చాపేక్ష్య 4-1-9

479. స్మరన్తి చ. 4-1-10

480. యత్రైకాగ్రతా తత్రావిశేషాత్. 4-1-11.

129. అప్రయాణాధికరణమ్ (4-1-6)

481. ఆప్రయాణాత్తత్రాపి హి దృష్టమ్ 4-1-12.

130. తదధిగమాధికరణమ్ (4-1-7)

482. తదధిగమ ఉత్తరపూర్వాఘయోరశ్లేషవినాశౌ
తద్వ్యపదేశాత్ 4-1-13.

131. ఇతరాధికరణమ్ (4-1-8)

483. ఇతరస్యాప్యేవమసంశ్లేషః పాతే తు 4-1-14.

132. అనారబ్ధకార్యాధికరణమ్ (4-1-9)

484. అనారబ్ధకార్యే ఏవ తు పూర్వే తదవధేః 4-1-15.

133. అగ్నిహోత్రాద్యధికరణమ్ (4-1-10)

485. అగ్నిహోత్రాది తు తత్కార్యాయైవ తద్దర్శనాత్
4-1-16.

486. అతోఽన్యాపి హ్యేకేషాముభయోః 4-1-17

487. యదేవ విద్యయేతి హి 4-1-18

134. ఇతరక్షపణాధికరణమ్ (4-1-11)

488. భోగేనత్వితరే క్షపయిత్వా థ సంపద్యతే
4-1-19

ఇతి చతుర్థాధ్యాయస్య ప్రథమః పాదః

చతుర్థాధ్యాయః - ద్వితీయపాదః

135. వాగధికరణమ్. (4-2-1)

489. వాఙ్మనసి దర్శనాచ్ఛబ్దాచ్ఛ. 4-2-1.

490. అత ఏవ సర్వాణ్యను. 4-2-2.

136. మనోఽధికరణమ్. (4-2-2)

491. తన్మనః ప్రాణ ఉత్తరాత్. 4-2-3.

137. అధ్యక్షాధికరణమ్ (4-2-3)

492. సోఽధ్యక్షే తదుపగమాదిభ్యః. 4-2-4.

138. భూతాధికరణమ్ (4-2-4)

493. భూతేషు తచ్ఛ్రుతేః 4-2-5.

494. నైకస్మిన్ దర్శయతో హి. 4-2-6.

139. అసృత్యుపక్రమాధికరణమ్ (4-2-5)

495. సమానా చాసృత్యుపక్రమాదమృతత్వం
చానుపోష్య 4-2-7

496. తదాపీతేస్సంసారవ్యపదేశాత్ 4-2-8.

497. సూక్ష్మం ప్రమాణతశ్చ తథోపలబ్ధేః 4-2-9

498. నోపమర్దేనాతః 4-2-10.

499. అస్యైవ చోపపత్తే రూష్మా 4-2-11

500. ప్రతిషేధాదితిచేన్న శరీరాత్స్పష్టోహ్యేకేషామ్
4-2-12

501. స్మర్యతే చ 4-2-13

140. పరసంపత్త్యధికరణమ్ (4-2-6)

502. తాని పరే తథాహ్యాహ 4-2-14

141. అవిభాగాధికరణమ్ (4-2-7)

503. అవిభాగో వచనాత్ 4-2-15.

142. తదోకోధికరణమ్ (4-2-8)

504. తదోకో గ్రజ్వలనం తత్ప్రకాశితద్వారో
విద్యాసామర్థ్యాత్తచ్ఛేషగత్యనుస్మృతియోగాచ్ఛ
హార్దానుగృహీతశ్శతాధికయా 4-2-16

143. రశ్మ్యనుసారాధికరణమ్ (4-2-9)

505. రశ్మ్యనుసారీ 4-2-17

144. నిశాధికరణమ్ (4-2-10)

506. నిశి నేతి చేన్న సంబంధస్య
యావద్దేహభావిత్వాద్దర్శయతి చ 4-2-18

145. దక్షిణాయనాధికరణమ్ (4-2-11)

507. అతశ్చాయనేఽపి దక్షిణే 4-2-19

508. యోగినః ప్రతిస్మర్యతే స్మార్తేచైతే 4-2-20

ఇతి చతుర్థాధ్యాయస్య ద్వితీయః పాదః

చతుర్థాధ్యాయః - తృతీయపాదః

146. అర్చిరాద్యధికరణమ్ (4-3-1)
509. అర్చిరాదినా తత్ప్రథితేః 4-3-1.
147. వాయ్వధికరణమ్ (4-3-2)
510. వాయుమబ్దాదవిశేషవిశేషాభ్యామ్ 4-3-2.
148. వరుణాధికరణమ్ (4-3-3)
511. తటితోఽధివరుణస్సంభవాత్ 4-3-3.
149. అతివాహికాధికరణమ్. (4-3-4)
512. అతివాహికాస్తల్లిఙ్గాత్. 4-3-4.
513. వైద్యుతేనైవ తత స్తచ్ఛ్రుతేః. 4-3-5.
150. కార్యాధికరణమ్. (4-3-5)
514. కార్యం బాదరిరస్య గత్యుపపత్తేః-4-3-6.
515. విశేషితత్వాచ్చ4-3-7
516. సామీప్యాత్తు తద్వ్యపదేశః 4-3-8
517. కార్యాత్యయే తదధ్యక్షేణ సహాతః పరమభిధానాత్ 4-3-9
518. స్మృతేశ్చ 4-3-10
519. పరం జైమినిర్ముఖ్యత్వాత్ 4-3-11
520. దర్శనాచ్చ 4-3-12
521. న చ కార్యే ప్రత్యభిసన్ధిః 4-3-13
522. అప్రతీకాలమ్బనాన్నయతీతి బాదరాయణ ఉభయథా చ దోషాత్తత్క్రతుశ్చ 4-3-14
523. విశేషం చ దర్శయతి 4-3-15

చతుర్థాధ్యాయః - చతుర్థపాదః

151. సంపద్యావిర్భావాధికరణమ్ (4-4-1)
524. సంపద్యావిర్భావ స్స్వేన శబ్దాత్ 4-4-1
525. ముక్తః ప్రతిజ్ఞానాత్ 4-4-2
526. ఆత్మా ప్రకరణాత్ 4-4-3
152. అవిభాగేన దృష్టత్వాధికరణమ్ (4-4-2)
527. అవిభాగేన దృష్టత్వాత్ 4-4-4
153. బ్రాహ్మాధికరణమ్. (4-4-3)
528. బ్రాహ్మేణ జైమినిరుపన్యాసాదిభ్యః.4-4-5.
529. చితితన్మాత్రేణ తదాత్మకత్వాదిత్యౌడులోమిః. 4-4-6.
530. ఏవమప్యుపన్యాసాత్పూర్వభావాదవిరోధం బాదరాయణః.4-4-7.

154. సంకల్పాధికరణమ్. (4-4-4)
531. సంకల్పాదేవ తచ్ఛ్రుతేః. 4-4-8.
532. అత ఏవ చానన్యాధిపతిః 4-4-9.
155. అభావాధికరణమ్. (4-4-5)
533. అభావం బాదరిరాహ హ్యేవమ్. 4-4-10.
534. భావం జైమినిర్వికల్పామననాత్. 4-4-11.
536. తన్వభావే సంధ్యవదుపపత్తేః. 4-4-13.
537. భావే జాగ్రద్వత్. 4-4-14
538. ప్రదీపవదావేశస్తథా హి దర్శయతి 4-4-15
539. స్వాప్యయసంపత్త్యోరన్యతరాపేక్షమావిష్కృతం హి 4-4-16
156. జగద్వ్యాపారవర్జాధికరణమ్ (4-4-6)
540 జగద్వ్యాపారవర్జం ప్రకరణాదసన్నిహితత్వాచ్చ 4-4-17.
541. ప్రత్యక్షోపదేశాన్నేతి చేన్నాధికారికమణ్డలస్థోక్తేః 4-4-18
542. వికారావర్తి చ తథాహి స్థితిమాహ. 4-4-19.
543. దర్శయతశ్చైవం ప్రత్యక్షానుమానే. 4-4-20.
544. భోగమాత్రసామ్యలిఙ్గాచ్చ. 4-4-21.
545.అనావృత్తిశ్శబ్దాదనావృత్తిశ్శబ్దాత్. 4-4-22.

చతుర్థస్యాధ్యాయస్య చతుర్థః పాదః ।
సమాప్తశ్చాధ్యాయః । శాస్త్రం చ పరిసమాప్తమ్ ॥

మహాచార్యప్రణీతః

శారీరకాధికరణార్థసఙ్గ్రహః

శ్రియఃపతిః పరమకారుణికో భగవాన్ సర్వేషాం పురుషాణాముపాదిత్సితజిహాసితేష్టానిష్ట తత్సాధనానాం త్యాజ్యోపాదేయవిభాగార్థం 'హర్తుం తమస్సదసతీ చ వివేక్తుమీశో మానం ప్రదీపమివ కారుణికో దదాతి' ఇత్యుక్తరీత్యా వేదాన్తాఖ్యప్రమాణం ప్రదాయ, అవతారాదిముఖేన తద్విషయజ్ఞానం చ ఉపపాదయత్. తచ్చ 'నారాయణాత్సముత్పన్నం జ్ఞానం కృతయుగే స్థితమ్' ఇతి కృతయుగే తథైవావర్తత. అనన్తరం తస్మిన్ 'కిఞ్చిత్తదన్యథాభూతం త్రేతాయాం ద్వాపరే ఖిలమ్' ఇత్యుక్తరీత్యా ఖిలే సతి "సఙ్కీర్ణబుద్ధయో దేవా బ్రహ్మరుద్రపురస్సరాః. శరణ్యం శరణం జగ్ముర్నారాయణ-మనామయమ్.. తైర్విజ్ఞాపితకార్యస్తు భగవాన్ పురుషోత్తమః. అవతీర్ణో మహాయోగీ సత్యవత్యాం పరాశరాత్.. ఉత్సన్నాన్ భగవాన్ వేదాన్ ఉజ్జహార హరిస్స్వయమ్. చతుర్ధా వ్యభజత్ తాంశ్చ చతుర్వింశతిధా పునః.. శతధా చైకధా చైవ తథైవ చ సహస్రధా. కృష్ణో ద్వాదశధా చైవ పునస్తస్యార్థవిత్తయే. చకార బ్రహ్మసూత్రాణి యేషాం సూత్రత్వమఞ్జసా." ఇత్యుక్తరీత్యా నష్టజ్ఞానైః బ్రహ్మరుద్రాదిభిరర్థితో భగవాన్ వ్యాసరూపేణావతీర్య వేదానుద్ధృత్య, తాన్ విభజ్య, తదర్థజ్ఞానాయ సూత్రాణి ప్రణయిష్యన్, పూర్వభాగవైశద్యార్థం స్వశిష్యేణ జైమినినా సూత్రాణాం ప్రణీతత్వాత్, తదఙ్గీకృత్య, ఉత్తరభాగవైశద్యార్థం బ్రహ్మసూత్రాణి స్వయమేవ చకార. ఏవఞ్చ 'అథాతో ధర్మజిజ్ఞాసా' ఇత్యారభ్య 'అనావృత్తిశ్శబ్దాత్ అనావృత్తిశ్శబ్దాత్' ఇత్యేవమన్తం భాగద్వయాత్మకవేదార్థైక్యకప్రబన్ధవ్యాఖ్యానతయా ఏకం శాస్త్రమ్. ఉక్తం చ వృత్తికృతా బోధాయనేన 'సంహితమేతచ్ఛారీరకం జైమినీయేన షోడశలక్షణేనేతి శాస్త్రైకత్వసిద్ధిః' ఇతి. తత్ర జైమినీయేన పశుపుత్రవృష్ట్యన్నస్వర్గాద్యైహికాముష్మికఫలసాధనం ధర్మో నిరూప్యతే.

తత్ర ప్రథమేఽధ్యాయే వేదస్య విధ్యర్థవాదమన్త్రనామధేయాత్మకస్య ప్రవర్తననివర్తనప్రాశస్త్యజ్ఞాపనానుష్ఠేయార్థ ప్రకాశనధాత్వర్థావచ్ఛేదముఖేన ధర్మే ప్రామాణ్యం నిరూపితమ్. ద్వితీయే శబ్దాన్తరాభ్యాసపఙ్క్త్యాగుణప్రక్రియా నామధేయభేదాత్ కర్మభేదో నిరూపితః. తృతీయే శ్రుతిలిఙ్గాదిభిః అఙ్గం విచారితమ్. చతుర్థే క్రత్వర్థపురుషార్థనిరూపణపూర్వకం ప్రయుక్తిః నిరూపితా. పఞ్చమే శ్రుత్యాదిభిః క్రమో నిరూపితః. షష్ఠే తు అధికారీ. సప్తమే సామాన్యాతిదేశః, అష్టమే విశేషాతిదేశః నవమే.హః, దశమే బాధః, ఏకాదశే తన్త్రమ్, ద్వాదశే ప్రసఙ్గః. తతః పరమధ్యాయచతుష్టయేన సఙ్కర్షసఞ్జితేన దేవతాస్వరూపం నిరూపితమ్. ఏవం జైమినీయేన పూర్వభాగప్రతిపాద్యం కర్మ నిరూపితమ్.

తతః శారీరకేణాధ్యాయచతుష్టయేన ఉత్తరభాగప్రతిపాద్యం బ్రహ్మ నిరూప్యతే. తత్ర పూర్వద్వికేన చేతనాచేతనవిలక్షణం నిఖిలజగదేకకారణం బ్రహ్మస్వరూపం నిరూప్యతే. ఉత్తరద్వికేన సోపాసనం ఫలం నిరూప్యతే. తత్ర సమన్వయాఖ్యే ప్రథమేఽధ్యాయే వాక్యతాత్పర్యపర్యాలోచనయా బ్రహ్మణః కారణత్వం నిరూప్యతే. తత్ర అయోగవ్యవచ్ఛేదాఖ్యే ప్రథమపాదే బ్రహ్మ కారణమేవేతి సమర్థ్యతే. తత్ర ప్రథమం చతుస్సూత్ర్యా శాస్త్రస్య అనారమ్భణీయత్వశఙ్కా నిరాక్రియతే. తత్ర

1. జిజ్ఞాసాధికరణే-- ప్రథమే వృద్ధవ్యవహారాదన్యత్ర అద్యవ్యుత్పత్త్యసమ్భవాత్, వ్యవహారే చ కార్యపరతయైవ వ్యుత్పత్తేః సర్వశబ్దానాం కార్యార్థబోధతయా సిద్ధవస్తుబోధనాసమ్భవాత్ సిద్ధరూపే బ్రహ్మణి వేదాన్తానాం ప్రామాణ్యం నాస్తీత్యప్రామాణికమిదం బ్రహ్మవిచారరూపం శాస్త్రమనారమ్భణీయమిత్యాశఙ్క్య, అమ్బాదిశబ్దానాం అఙ్గులినిర్దేశపూర్వకం బహుప్రయోగేణ సిద్ధవ్యుత్పత్తిస్సమ్భవతీతి వృద్ధవ్యవహారాదన్యత్రాపి శబ్దానామాద్యవ్యుత్పత్తిసమ్భవాత్. 'పితా తే సుఖమాస్తే' ఇత్యాది వృద్ధవ్యవహారే చ సిద్ధవ్యుత్పత్తిసమ్భవాత్, శబ్దానాం సిద్ధవస్తుబోధనసామర్థ్యాత్ వేదాన్తవాక్యానాం సిద్ధరూపే బ్రహ్మణి ప్రామాణ్యమస్తీతి తద్విచారరూపం శాస్త్రమారమ్భణీయ మిత్యుక్తమ్.

2. **జన్మాద్యధికరణే--** యద్యపి శబ్దానాం పరినిష్పన్నవస్తుబోధనశక్తిరస్తి, తథాపి లక్షణతః ప్రతిపన్నస్యైవ శబ్దబోధ్యత్వాత్, విశేషణానాం విశేష్యబోధకత్వేవ జగజ్జన్మాదీనాం విశేషణతయా బ్రహ్మలక్షణత్వాసమ్భవాత్, పూర్వప్రతిపన్నాకారాన్తరాసమ్భవేన తేషాముపలక్షణతయా వా తదసమ్భవాచ్చ బ్రహ్మ న వేదాన్తవేద్యమిత్యాశఙ్క్య, అవిరుద్ధవిశేషణానాం విశేష్యాభేదకత్వేన, సర్వజ్ఞాదేః పూర్వప్రతిపన్నా కారాన్తరస్య సమ్భవేన, చ జన్మాదీనాం విశేషణతయా ఉపలక్షణతయా చ బ్రహ్మలక్షణత్వసమ్భవేన బ్రహ్మ వేదాన్తవేద్యమిత్యుక్తమ్.

3. **శాస్త్రయోనిత్వాధికరణే--** యద్యపి బ్రహ్మ లక్షణతః ప్రతిపత్తుం శక్యం తథాపి కారణభూతస్య బ్రహ్మణః అనుమానవేద్యత్వేన, ప్రమాణాన్తరాగోచరస్యైవ శాస్త్రవేద్యత్వేన, బ్రహ్మ న వేదాన్తవేద్యమిత్యాశఙ్క్య, సామాన్యతో దృష్టానుమానస్య జీవవిలక్షణ విషయత్వాభావేన బ్రహ్మణః ప్రమాణాన్తరాగోచరత్వేన బ్రహ్మ వేదాన్తవేద్యమిత్యుక్తమ్.

4. **సమన్వయాధికరణే--** యద్యపి ప్రమాణాన్తరాగోచరం బ్రహ్మ తథాపి బ్రహ్మణః ప్రవృత్తినివృత్తిరూపత్వాభావేన ప్రయోజనరూపత్వాభావాత్ శాస్త్రప్రమాణత్వం న సమ్భవతి ఇత్యాశఙ్క్య, సిద్ధరూపస్యాపి అనవధికాతిశయానన్ద రూపతయా నిరతిశయపురుషార్థత్వాత్ బ్రహ్మణః శాస్త్రప్రమాణకత్వం సమ్భవతీత్యుక్తమ్. ఏవం చతుస్సూత్ర్యా వేదాన్తవాక్యానాం బ్రహ్మణి ప్రామాణ్యసమర్థనరూపం పరీక్ష్య స్థాపనం తత్పరికరస్థాపనఞ్చ కృతమ్.

అథ ప్రమేయవిశేషపరీక్షా క్రియతే.

5. **ఈక్షత్యధికరణే--** 'సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్' ఇత్యత్ర సచ్ఛబ్దవాచ్యస్య ఇదంశబ్దవాచ్యమచేతనం ప్రతి కారణత్వేన కారణస్య చ కార్యసాజాత్యావశ్యమ్భావాదచేతనం ప్రధానమేవ సచ్ఛబ్దప్రతిపాద్యం కారణమిత్యాశఙ్క్య, ఈక్షతిశ్రవణాత్ చిదచిచ్ఛరీరకస్య పరస్య సర్వసాలక్షణ్యసమ్భవాచ్చ సచ్ఛబ్దవాచ్యః పరమాత్మేత్యుక్తమ్.

6. **ఆనన్దమయాధికరణే--** 'తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాదన్యోఽన్తర ఆత్మాఽఽనన్దమయః' ఆనన్దమయః ప్రత్యగాత్మా శారీర ఇతి జీవాసాధారణ శరీరసమ్బన్ధశ్రవణాదిత్యాశఙ్క్య, నిరతిశయదశాశిరస్కాభ్యస్య మానానన్దయోగాత్, పరమాత్మని చిదచిద్వస్తుశరీరతయా శారీరత్వసమ్భవాచ్చ ఆనన్దమయః పరమాత్మేతి సిద్ధాన్తితమ్.

7. **అన్తరధికరణే --** యద్యపి శరీరమాత్రేణ సమ్బన్ధమాత్రం పరమాత్మని సమ్భవతి తథాపి కరచరణాదియుక్తశరీర విశేషేణ ఉపకరణోపకరణిభావలక్షణసమ్బన్ధస్య జీవాసాధారణత్వాత్, అన్తరాదిత్యవిద్యాయాం 'హిరణ్యశ్మశ్రుః' ఇత్యాదినా శరీరవిశేషసమ్బన్ధశ్రవణాచ్చ, ఆదిత్యమణ్డలాన్తర్వర్తినో జీవత్వావగమాత్ 'స యస్చాయం పురుషే యశ్చాసావాదిత్యే స ఏకః' ఇత్యానన్దమయస్య ఆదిత్యమణ్డలాన్తర్వర్తినశ్చ ఏకత్వావగమాత్ , ఆనన్దమయో జీవ ఏవేత్యాశఙ్క్య, అన్తరాదిత్య విద్యాయామేవ అపహతపాప్మత్వాదీనాం జీవేష్వసమ్భావితధర్మాణాం శ్రవణాత్ పరమాత్మనోఽపి కరచరణాదియుక్తాప్రాకృత నిత్యవిగ్రహసద్భావాచ్చ ఆదిత్యమణ్డలాన్తర్వర్తీ పరమాత్మేతి ఆనన్దమయోఽపి తదభిన్నః పరమాత్మేతి సిద్ధాన్తితమ్.

8. **ఆకాశాధికరణే --** 'సర్వాణి హ వా ఇమాని భూతాని ఆకాశాదేవ సముత్పద్యన్తే' ఇతి ఆకాశశబ్దేన అభిధానాత్ ఆకాశ ఏవ కారణమిత్యాశఙ్క్య సర్వాణి భూతానీతి సర్వశబ్దవాచ్యచేతనాచేతనాత్మకప్రపఞ్చం ప్రతి ఆకాశస్య కారణత్వాసమ్భవాత్, ఆ సమన్తాత్ కాశత ఇతి వ్యుత్పత్త్యా ఆకాశశబ్దస్య పరమాత్మపరత్వోపపత్తేః ఆకాశశబ్దవాచ్యః పరమాత్మేతి సిద్ధాన్తితమ్.

9. **ప్రాణాధికరణే --** కృత్స్నస్య భూతజాతస్య ప్రాణాయత్తస్థితికత్వేన ప్రసిద్ధప్రాణో జగత్కారణ మిత్యాశఙ్క్య, శిలాకాష్ఠాదిషు చేతనస్వరూపే చ తదసమ్భవాత్, ప్రాణయతీతి వ్యుత్పత్త్యా బ్రహ్మణః ప్రాణం ప్రత్యపి ప్రాణత్వేన, తదసాధారణనిఖిలజగత్ప్రవేశనిష్క్రమణలిఙ్గాచ్చ ప్రాణశబ్దవాచ్యః పరమాత్మేత్యుక్తమ్.

10. **జ్యోతిరధికరణే--** 'అథ యదతః పరో జ్యోతిర్దీప్యతే' ఇతి వాక్యే జ్యోతిశ్శబ్దశ్రవణాత్ స్వవాక్యే విరోధిలిఙ్గా భావాచ్చ ప్రసిద్ధజ్యోతిరేవ కారణమిత్యాశఙ్క్య, స్వవాక్యే విరోధిలిఙ్గాభావేఽప్యుపక్రమవాక్యే సర్వభూతపాదత్వరూపవిరోధి లిఙ్గశ్రవణాత్ జ్యోతిశ్శబ్దవాచ్యః పరమాత్మేతి సిద్ధాన్తితమ్.

11. ఇన్ద్రప్రాణాధికరణే-- 'ప్రతర్దనో హ వై దైవోదాసిః' ఇతి వాక్యే 'మాముపాస్వేతి' హితతమోపాసన కర్మతయోక్తస్య ఇన్ద్రశబ్దేనోపదేశాత్ ఉపక్రమ ఏవ త్వాష్ట్రహననరూపలిఙ్గదర్శనాచ్చ హితతమోపాసనకర్మతయోక్తః ప్రసిద్ధేన్ద్ర ఏవేత్యాశఙ్క్య, బహుషు వాక్యేషు పరమాత్మలిఙ్గదర్శనాత్ మహావాక్యాపేక్షయా ఉపక్రమస్య దుర్బలత్వాచ్చ ఇన్ద్రశబ్దనిర్దిష్టః ఇన్ద్రశరీరకః పరమాత్మేతి సిద్ధాన్తితమ్.

ఇతి ప్రథమస్యాధ్యాయస్య ప్రథమః పాదః.

ఏవం ప్రథమపాదే చిదచిద్విలక్షణకారణాస్థిత్వరూపాయోగవ్యవచ్ఛేదః కృతః. అథ త్రిపాద్యామన్యయోగ-వ్యవచ్ఛేదః క్రియతే. తత్ర అస్పష్టజీవాదిలిఙ్గకపాదే ద్వితీయే

12. సర్వత్రప్రసిద్ధ్యధికరణే 'సర్వం ఖల్విదం బ్రహ్మ' ఇతి వాక్యే సర్వమిదం బ్రహ్మ ఇతి చతుర్ముఖాదిస్థావరాన్తసర్వతాదాత్మ్యోపదేశాత్ చతుర్ముఖాదితాదాత్మ్యస్య జీవేష్వపి సమ్భవాత్, బ్రహ్మశబ్దనిర్దిష్టో జీవ ఏవ ఇత్యాశఙ్క్య, 'తజ్జలాన్' ఇతి హేతుతయా జన్మాదీనాం ప్రసిద్ధవదుపదేశాత్ తేషాం చ పరమాత్మసమ్బన్ధితయా ప్రసిద్ధేః, సర్వశరీరకస్య పరస్య సర్వతాదాత్మ్యోపపత్తేశ్చ బ్రహ్మశబ్దనిర్దిష్టః పరమాత్మేతి సిద్ధాన్తితమ్.

13. అత్రధికరణే -- 'యస్య బ్రహ్మ చ క్షత్రఞ్చోభే భవత ఓదనః' ఇత్యాదివాక్యే కర్మనిమిత్తభోక్తృత్వ శ్రవణాదత్తా జీవ ఏవేత్యాశఙ్క్య, మృత్యూపసేచనత్వసామర్థ్యసిద్ధచరాచరాదనస్య జగదుసంహారరూపత్వాత్ తస్య చ పరమాత్మాసాధారణత్వాత్ అత్తా పరమాత్మేత్యుక్తమ్.

14. అన్తరాధికరణే -- 'య ఏషోऽక్షిణి పురుషో దృశ్యతే' ఇత్యాదివాక్యే చక్షుష్యవస్థితస్య ప్రసిద్ధవన్నిర్దేశాత్ తత్ప్రసిద్ధేశ్చ ప్రత్యక్షయుక్త్యాగమైః ప్రతిబిమ్బజీవాదిత్యాదిషూపపత్తేః, అక్షిపురుషస్తేష్వన్యతమః ఇత్యాశఙ్క్య, సంయద్వామత్వాదీనాం పరమాత్మన్యేవోపపత్తేః, తస్య చ చక్షుష్యవస్థానస్య 'యశ్చక్షుషి తిష్ఠన్' ఇత్యాదిషు ప్రసిద్ధత్వాత్ అక్షిపురుషః పరమాత్మేత్యుక్తమ్.

15. అన్తర్యామ్యధికరణే -- 'యః పృథివ్యాం తిష్ఠన్' ఇత్యాదివాక్యోక్తోऽన్తర్యామీ 'ద్రష్టా శ్రోతా' ఇతి వాక్యే కరణాయత్త జ్ఞానత్వావగమాత్ యోగవిశేషయుక్తో జీవ ఏవేత్యాశఙ్క్య, ఏతేనైవ వాక్యేన సర్వనియమనస్య పరమాత్మధర్మస్య వ్యపదేశాత్ ద్రష్ట్రాదిశబ్దానాం రూపాదిసాక్షాత్కారపరతయా తేషాం పరమాత్మన్యుపపత్తేశ్చ అన్తర్యామీ పరమాత్మేత్యుక్తమ్.

16. అదృశ్యత్వాదిగుణకాధికరణే - 'అథ పరా యయా తదక్షరమధిగమ్యతే' ఇత్యాదివాక్యే 'అద్రేశ్యమ్' ఇత్యాదినా నిషిధ్యమానస్య పృథివ్యాద్యచేతనగతదృశ్యత్వాదేః పృథివ్యాదిసజాతీయసూక్ష్మచిదుపస్థాపకత్వాదక్షరం ప్రధానమ్. అక్షరాత్పరతః పరశ్చ జీవ ఏవేత్యాశఙ్క్య, సర్వజ్ఞత్వాదీనాం పరమాత్మధర్మాణాం ప్రతిపాదనాదక్షరః పరమాత్మా 'అక్షరాత్పరతః పరః' ఇతి అక్షరాదవ్యక్తాత్పరో యః ప్రత్యగాత్మా తస్మాదపి పరః పరమాత్మేతి సిద్ధాన్తితమ్.

17.వైశ్వానరాధికరణే-- 'ఆత్మానమేవేమం వైశ్వానరమ్' ఇత్యాదివాక్యే వైశ్వానరశబ్దస్య జాఠరభూతతృతీయదేవతా-పరమాత్మస్వవిశేషేణ ప్రయోగదర్శనాత్ పరమాత్మేత్యనిర్ణయ ఇత్యాశఙ్క్య సాధారణస్య వైశ్వానరశబ్దస్య ముముక్షుభిః పృచ్ఛ్యమానత్వాదిభిః పరమాత్మలిఙ్గైః విశేష్యమాణత్వాత్ పరమాత్మేతి శక్యనిర్ణయ ఇతి సిద్ధాన్తితమ్.

ఇతి ప్రథమస్యాధ్యాయస్య ద్వితీయః పాదః.

ఏవమ్ అస్పష్టజీవాదిలిఙ్గకాని వాక్యాని నిరూపితాని. తృతీయే స్పష్టజీవాదిలిఙ్గకపాదే

18. ద్యుభ్వాద్యధికరణే-- 'యస్మిన్ద్యౌః' ఇత్యాదివాక్యే 'సంహతా యత్ర నాడ్యః' ఇతి నాడీసమ్బన్ధశ్రవణా ద్ద్యుభ్వాద్యాయతనం జీవ ఇత్యాశఙ్క్య , 'అమృతస్యైష సేతుః' ఇత్యమృతోపాయత్వస్య పరమాత్మాసాధారణస్య శ్రవణాత్, హృదయద్వారా నాడీసమ్బన్ధస్య పరమాత్మన్యుపపత్తేశ్చ ద్యుభ్వాద్యాయతనం పరమాత్మేతి సిద్ధాన్తితమ్.

19. భూమాధికరణే-- 'తరతి శోకమాత్మవిత్' ఇతి ప్రక్రాన్తస్యాత్మోపదేశస్య ప్రాణపర్యవసాయిత్వాత్, ప్రాణాదూర్ధ్వం చ అస్తి భగవః ప్రాణాద్భూయ' ఇత్యాది ప్రశ్నప్రతివచనాభావేన ప్రకరణస్యావిచ్ఛిన్నత్వాత్, ప్రాణశబ్దనిర్దిష్టః ప్రత్యగాత్మైవ 'యత్ర నాన్యత్పశ్యతి' ఇత్యాదివాక్యే భూమశబ్దనిర్దిష్ట ఇత్యాశఙ్క్య 'ఏష తు వా అతివదతి యస్సత్యేనాతివదతీ'తి ప్రాణశబ్దనిర్దిష్టాత్ ప్రత్యగాత్మనో పి సత్యశబ్దవాచ్యస్య భూమ్నో ధికతయా నిర్దేశాద్భూమా పరమాత్మేతి సిద్ధాన్తితమ్.

20. అక్షరాధికరణే-- ' ఏతద్వై తదక్షరమ్' ఇత్యాదివాక్యే అక్షరశబ్దస్య ప్రధానే జీవే చ ప్రయోగదర్శనాత్ అక్షరశబ్దవాచ్యః తయోరన్యతరః ఇత్యాశఙ్క్య, కాలత్రయవర్తి వికారాశ్రయస్య ఆకాశశబ్దవాచ్యస్య ప్రధానస్యాప్యాధారతయా నిర్దిష్టోऽక్షరః పరమాత్మేతి సిద్ధాన్తితమ్.

21.ఈక్షతికర్మాధికరణే-- 'యః పునరేతం త్రిమాత్రేణోమిత్యనేనైవాక్షరేణ పరమపురుషమభిధ్యాయీత' ఇత్యాదివాక్యే 'పరాత్పరం పురిశయం పురుషమీక్షత' ఇతి ఈక్షతికర్మతయా నిర్దిష్టః పురుషః ద్విమాత్రముపాసీనస్య అన్తరిక్షలోకప్రాప్తిమభిధాయ, త్రిమాత్రముపాసీనస్య ప్రాప్యతయోక్తస్య బ్రహ్మలోకస్య అన్తరిక్షలోకాత్ పరత్వేన చతుర్ముఖలోకత్వాచ్చ చతుర్ముఖ ఇత్యాశఙ్క్య, 'యత్తచ్ఛాన్త మజరమమృతమ్' ఇత్యాదినా ఈక్షతికర్మణః పరమాత్మత్వేన వ్యపదేశాత్ పరమవ్యోమ్నోऽప్యన్తరిక్షాత్ పరత్వసమ్భవాచ్చ పరమాత్మేత్యుక్తమ్.

22. దహరాధికరణే-- 'దహరోऽస్మిన్నన్తర ఆకాశః ' ఇత్యాదివాక్యే ఆకాశశబ్దస్య భూతాకాశే ప్రసిద్ధిప్రాచుర్యాత్ అన్వేష్టవ్యాన్తరాభావాచ్చ దహరాకాశో భూతాకాశ ఇత్యాశఙ్క్య, ఉత్తరవాక్యేషు దహరాకాశసమ్బన్ధితయా అపహతపాప్మత్వాదిప్రతిపాదనాత్ తేషామేవాన్వేష్టవ్యత్వాచ్చ దహరాకాశః పరమాత్మేతి సిద్ధాన్తితమ్.

23. ప్రమితాధికరణే-- అఙ్గుష్ఠమాత్రః పురుషః ఇత్యాదివాక్యే అఙ్గుష్ఠమాత్రత్వశ్రవణాత్ 'అఙ్గుష్ఠమాత్రో రవితుల్య రూపః' ఇత్యాదిషు జీవస్యాఙ్గుష్ఠరూపత్వశ్రవణాత్ అఙ్గుష్ఠప్రమితో జీవ ఇత్యాశఙ్క్య, 'ఈశానో భూతభవ్యస్య' ఇతి భూతభవ్యేశానత్వశ్రవణాత్ అఙ్గుష్ఠప్రమితత్వస్య హృదయోపాధికస్య పరమాత్మన్యుపపత్తేః అఙ్గుష్ఠమాత్రః పరమాత్మేత్యుక్తమ్.

24. దేవతాధికరణే-- దేవాదీనాం నిర్దుఃఖానాం అశరీరత్వేన అర్థిత్వసామర్థ్యయోరభావేన బ్రహ్మవిద్యాయామధికారో నాస్తీత్యాశఙ్క్య, సృష్టిప్రకరణేషు ఉపాసనప్రకరణేషు చ అర్థవాదే శరీరప్రతిపాదనాత్ తాపత్రయాభిభూతత్వాచ్చ అర్థిత్వసామర్థ్యయోః సమ్భవాత్ తేషామప్యధికారోऽస్తీతి సిద్ధాన్తితమ్.

25. మధ్వధికరణే -- వస్వాదీన్ ప్రతి వస్వాదీనాం ఉపాస్యత్వాయోగాత్ మధ్వాదివిద్యాసు వస్వాదీనామనధికార ఇత్యాశఙ్క్య, వస్వాదిశరీరకబ్రహ్మణ ఏవోపాస్యత్వాత్, కల్పాన్తరే వస్వాదిత్వస్య ప్రాప్యత్వసమ్భవాచ్చ, మధ్వాదివిద్యాసు వస్వాదీనామధికారో స్తీతి సిద్ధాన్తితమ్.

26. అపశూద్రాధికరణే -- రైక్వేణ జానశ్రుతిం శూద్రేత్యామన్త్ర్య తస్మై బ్రహ్మవిద్యాయా ఉపదిష్టత్వాత్ శూద్రాదీనామపి బ్రహ్మవిద్యాయామధికారోऽస్తీత్యాశఙ్క్య, శూద్రశబ్దస్య శోచిత్వవాచకత్వాత్ శూద్రాదీనామధ్యయననిషేధేన సామర్థ్యాభావాచ్చ, న శూద్రాదీనామధికారః ఇత్యుక్తమ్.

27. అర్థాన్తరత్వాదివ్యపదేశాధికరణే --. 'ఆకాశో హ వై నామరూపయోర్నిర్వహితా' ఇత్యాదివాక్యే ఆకాశబ్దనిర్దిష్టో ముక్తాత్మా 'అశ్వ ఇవ రోమాణి' ఇత్యనన్తరవాక్యే ముక్తస్య ప్రకృతత్వాదిత్యాశంక్య, 'నామరూపయోర్నిర్వహితా' ఇతి నామరూపనిర్వోఢృత్వస్య పరమాత్మాసాధారణస్య శ్రవణాత్ 'బ్రహ్మలోకమభిసమ్భవాని' ఇతి పరమాత్మనోऽప్యనన్తర-ప్రకృతత్వాచ్చ, ఆకాశః పరమాత్మేతి రాద్ధాన్తితమ్. ఇతి ప్రథమాధ్యాయస్య తృతీయపాదః..

ఏవం స్పష్టజీవాదిలిఙ్గకాని వాక్యాని నిరూపితాని. చతుర్థే స్పష్టతరజీవాదిలిఙ్గకపాదే

28. ఆనుమానికాధికరణే -- 'ఇన్ద్రియేభ్యః పరా హ్యర్థా అర్థేభ్యశ్చ పరం మనః' ఇత్యాదివాక్యే 'మహతః పరమవ్యక్తం అవ్యక్తాత్పురుషః పరః' ఇతి తన్త్రసిద్ధప్రక్రియాప్రత్యభిజ్ఞానాత్ తన్త్రసిద్ధమబ్రహ్మాత్మకమవ్యక్తశబ్దవాచ్యం ప్రధానమిత్యాశఙ్క్య ' ఆత్మానం రథినం విద్ధి' ఇత్యాదినా రథిరథాదిభావేన రూపితాత్మశరీరాదిషు రథత్వేన రూపితస్య శరీరస్య ఇహ అవ్యక్తశబ్దేన గ్రహణాత్ న అబ్రహ్మాత్మకం ప్రధానమభిధీయత ఇతి సిద్ధాన్తితమ్.

29. చమసాధికరణే-- 'అజామేకాం' ఇత్యాదివాక్యే 'ప్రజాస్సృజమానామ్' ఇతి స్వాతన్త్ర్యేణ స్రష్టృత్వాదిప్రతీతేరజాశబ్దేన అబ్రహ్మాత్మికా ప్రకృతిరభిధీయతే ఇత్యాశఙ్క్య, అబ్రహ్మాత్మకాజాగ్రహణే విశేషహేత్వ-భావాత్, 'అణోరణీయాన్' ఇత్యాది శాఖాన్తరవాక్యేన అజయోః బ్రహ్మాత్మకత్వావగమాత్, బ్రహ్మాత్మకప్రకృతిరేవాజా-శబ్దేనోచ్యత ఇత్యుక్తమ్.

30. సఙ్ఖ్యోపసంగ్రహాధికరణే -- 'యస్మిన్పఞ్చ పఞ్చజనా' ఇతి వాక్యే పఞ్చశబ్దవిశేషితాత్ పఞ్చజనశబ్దాత్ పఞ్చవింశతితత్త్వప్రతీతేః ఇదం వాక్యం తన్త్రసిద్ధతత్త్వప్రతిపాదకమిత్యాశఙ్క్య, యస్మిన్ప్రతిష్ఠిత ఇతి యచ్ఛబ్దనిర్దిష్ట-బ్రహ్మాశ్రయతయావగతానాం పఞ్చజనానాం తన్త్రసిద్ధతత్త్వేభ్యః పృథగ్భావాన్నేదం తన్త్రసిద్ధతత్త్వప్రతిపాదకమిత్యుక్తమ్.

31. కారణత్వాధికరణే -- 'సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్' 'అసద్వా ఇదమగ్ర ఆసీత్' ఇత్యాదిషు ఏకస్మాత్సృష్టేః అమ్నానాత్ బ్రహ్మైకకారణత్వం నిశ్చేతుమశక్యమిత్యాశఙ్క్య 'తస్మాద్వా ఏతస్మాదాత్మనః' ఇత్యాదిషు సార్వజ్ఞాదిగుణ-యుక్తస్యైవ కారణత్వేనోక్తత్వాత్ సదాదిశబ్దానామపి తత్పరత్వోపపత్తేః బ్రహ్మైకకారణత్వం నిశ్చేతుం శక్యమితి స్థితమ్.

32. జగద్వాచిత్వాధికరణే-- 'యో వై బాలాక ఏతేషాం పురుషాణాం కర్తా' ఇత్యాదివాక్యే 'యస్య చ ఏతత్కర్మ' ఇతి కర్మసమ్బన్ధశ్రవణాత్ వేదితవ్యతయోక్తం న బ్రహ్మ కిన్తు జీవ ఇత్యాశఙ్క్య, క్రియత ఇతి వ్యుత్పత్త్యా శబ్దస్య జగద్వాచిత్వాత్ జగత్కారణభూతః పరమాత్మైవ వేదితవ్యతయోపదిష్ట ఇత్యుక్తమ్.

33. వాక్యాన్వయాధికరణే-- న వా అరే పత్యుః కామాయ పతిః ప్రియో భవతి ఆత్మనస్తు కామాయ పతిః ప్రియో భవతి' ఇత్యాదివాక్యే 'ఆత్మా వా అరే ద్రష్టవ్య ఇతి ద్రష్టవ్యతయోక్త ఆత్మా తన్త్రసిద్ధపురుషః. తస్యైవ ఆదిమధ్యావసానేషు ప్రతిపాదితత్వాత్' ఇత్యాశఙ్క్య 'అమృతత్వస్య తు నాశాస్తి' ఇత్యాదినా అమృతత్వప్రాప్తిహేతుతయా ఉపాస్యత్వకారణత్వాదిప్రతిపాదకవాక్యానాం పరమాత్మపరత్వ ఏవాన్వయసామఞ్జస్యాద్ ద్రష్టవ్యతయోక్తః పరమాత్మేతి సిద్ధాన్తితమ్.

34. ప్రకృత్యధికరణే -- లోకే నిమిత్తోపాదానయోః భేదదర్శనాత్ సర్వజ్ఞం బ్రహ్మ నిమిత్తమాత్రం న ఉపాదాన మిత్యాశఙ్క్య, సర్వశక్తేః బ్రహ్మణః ఉభయవిధకారణత్వోపపత్తేః, 'బ్రహ్మ వనమ్' ఇత్యాదిషు ఉభయవిధకారణత్వ-ప్రతిపాదనాచ్చ బ్రహ్మ ఉపాదానమపీత్యుక్తమ్.

35. సర్వవ్యాఖ్యానాధికరణే -- పూర్వాధికరణానుదాహృతవాక్యవిశేషేషు యేషు జగత్కారణత్వమాత్రం శ్రుతమ్, న తు ఈక్షణవిశేషాదయః పరమపురుషాసాధారణా ధర్మాః శ్రుతాః, తేషు యథాప్రతిపన్నవస్త్వభ్యుపగమే విరోధాభావాత్ న పరమాత్మపరత్వమిత్యాశఙ్క్య, పరబ్రహ్మాసాధారణధర్మాన్తరాశ్రవణేऽపి జగత్కారణత్వస్య ఈక్షణవిశేషాదివత్ పరమపురుషాసాధారణ్యస్య పూర్వైరధికరణైర్నిర్ణీతత్వాత్ జగత్కారణత్వమేవ చిదచిద్విలక్షణసర్వవిధకారణభూత పరబ్రహ్మశబ్దవాచ్యదేవతావిశేషపరత్వసాధకమితి శేష్వపి వాక్యేషు స ఏవ ప్రతిపాద్యత ఇతి సిద్ధాన్తితమ్.

ఇతి ప్రథమాధ్యాయస్య చతుర్థః పాదః..

ఏవం ప్రథమాధ్యాయే చిదచిద్విలక్షణం బ్రహ్మ నిఖిలజగదేకకారణమిత్యుక్తమ్. అనన్తరం అస్యైవార్థస్య సమ్భావితసమస్తప్రకారదుర్ధర్షణత్వఖ్యాపనాయ ద్వితీయః అవిరోధాధ్యాయః ఆరభ్యతే. తత్ర ప్రథమే స్మృతిపాదే స్వపక్షే కారణవిషయే పరోక్తదూషణపరిహారః క్రియతే. తత్ర ప్రథమే

36. స్మృత్యధికరణే-- వేదాన్తవాక్యానాం బ్రహ్మకారణత్వపరత్వే మహర్షిప్రణీతాయాః సాఙ్ఖ్యస్మృతేః నిరవకాశప్రసఙ్గాత్ ప్రధానమేవ జగత్కారణమిత్యాశఙ్క్య మన్వాదిమహర్షిప్రణీతానాం బహ్వీనాం స్మృతీనామనవకాశదోష ప్రసఙ్గాత్ బ్రహ్మైవ కారణమిత్యుక్తమ్.

37. యోగప్రత్యుక్త్యధికరణే-- యోగస్మృతేః సర్వవేదప్రవర్తనాధికృతహిరణ్యగర్భప్రణీతత్వాత్ తదనురోధేన వేదాన్తార్థనిర్ణయః కార్య ఇత్యాశఙ్క్య హిరణ్యగర్భస్యాపి క్షేత్రజ్ఞభూతస్య రజస్తమోఽభిభవసమ్భవాత్ తదుక్తపురాణాన్తరవత్ యోగస్మృతిరపి తన్మూలేతి న తయా వేదాన్తోపబృంహణం కార్యమిత్యుక్తమ్.

38. విలక్షణత్వాధికరణే-- అచేతనస్య జగతః సర్వజ్ఞాత్ బ్రహ్మణో విలక్షణత్వాత్ విలక్షణయోః కార్యకారణభావాసమ్భవాచ్చ అచేతనం ప్రధానమేవ జగత్కారణమిత్యాశఙ్క్య విలక్షణానామపి గోమయవృశ్చికాదీనాం కార్యకారణభావదర్శనాత్ బ్రహ్మైవ జగత్కారణమిత్యుక్తమ్.

39. శిష్టాపరిగ్రహాధికరణే-- కణాదాక్షపాదబుద్ధాదీనాం పరమాణుకారణవాదే సంవాదాత్ తత్పక్షానురోధేన కారణం వ్యక్తమిత్యాశఙ్క్య తావన్మాత్రసంవాదేఽపి తర్కమూలకత్వావిశేషాత్ పరమాణుస్వరూపేఽపి క్షణికత్వాదవాన్తరవివాదసంభవాచ్చ, తేఽపి పక్షా అనాదరణీయా ఇత్యుక్తమ్.

40. భోక్త్రాపత్త్యధికరణే-- చిదచిద్వస్తుశరీరకస్య బ్రహ్మణః కారణత్వే సశరీరత్వాత్ సుఖదుఃఖభోక్తృత్వప్రసంగ ఇత్యాశఙ్క్య సుఖదుఃఖానుభవస్య కర్మనిమిత్తత్వాత్ అకర్మవశ్యస్య న సుఖదుఃఖభోక్తృత్వప్రసఙ్గ ఇత్యుక్తమ్.

41. ఆరమ్భణాధికరణే-- బుద్ధిశబ్దాన్తరాదిభిః కార్యకారణయోరన్యత్వాత్ బ్రహ్మణోఽన్యజ్జగదిత్యాశంక్య 'వాచారమ్భణమ్' ఇత్యాదిభిః కార్యకారణయోరనన్యత్వప్రతిపాదనాత్, బుద్ధిశబ్దాన్తరాదీనాం అవస్థానపరత్వేనోపపత్తేశ్చ బ్రహ్మణోఽనన్యత్ జగదిత్యుక్తమ్.

42. ఇతరవ్యపదేశాధికరణే-- జగద్బ్రహ్మణోరనన్యత్వే జీవస్యాపి బ్రహ్మణోఽనన్యత్వాత్ హితరూపజగదకరణాహిత- రూపజగత్కరణాదిదోషప్రసఙ్గః ఇత్యాశఙ్క్య, 'య ఆత్మని తిష్ఠన్' ఇత్యాదిభిః జీవబ్రహ్మణోః భేదవ్యపదేశాత్ న హితాకరణాదిదోషప్రసక్తిః ఇత్యుక్తమ్.

43. ఉపసంహారదర్శనాధికరణే-- కులాలాదీనాం ఘటాదినిర్మాణశక్తానామపి ఉపకరణసాపేక్షత్వదర్శనాత్ బ్రహ్మణః ఉపకరణరహితస్య కారణత్వం న సంభవతి ఇత్యాశఙ్క్య, క్షీరాదీనాముపకరణరహితానామపి దధ్యాద్యారమ్భకత్వదర్శనేన విచిత్రశక్తేః బ్రహ్మణః ఉపకరణరహితస్యాపి జగదారమ్భకత్వం సంభవతీత్యుక్తమ్.

44. కృత్స్నప్రసక్త్యధికరణే -- నిరవయవస్య బ్రహ్మణః కారణత్వే కృత్స్నస్యాపి బ్రహ్మణః ఏకకార్యోపయుక్తత్వప్రసఙ్గాత్ బ్రహ్మకారణత్వమసమఞ్జసమిత్యాశఙ్క్య, బ్రహ్మణః నిరవయవత్వస్య విచిత్రజగత్కారణత్వస్య చ శ్రుతిప్రతిపన్నత్వాత్, శ్రుతిప్రతిపన్నస్యార్థస్య యుక్త్యా బాధాయోగాచ్చ, బ్రహ్మకారణత్వం సమఞ్జసమిత్యుక్తమ్.

45. ప్రయోజనవత్త్వాధికరణే -- బ్రహ్మణః అవాప్తసమస్తకామస్య ప్రయోజనాభావాత్ జగత్స్రష్టృత్వం న సంభవతీత్యుక్తే అవాప్తసమస్తకామస్యాపి లీలారూపప్రయోజనసంభవాత్ స్రష్టృత్వం సంభవతీతి పరిహారః.

ఇతి ద్వితీయాధ్యాయస్య ప్రథమపాదః..

ఏవం స్వపక్షే పరైరుద్భావితా దోషాః పరిహృతాః. అనన్తరం స్వపక్షరక్షణాయ పరపక్షాః ప్రతిక్షిప్యన్తే ద్వితీయేన తర్కపాదేన. తత్ర

46. రచనానుపపత్త్యధికరణే-- ప్రధానస్యాచేతనత్వాత్, అచేతనానాం చేతనాధిష్ఠితానామేవ కార్యారమ్భకత్వస్యాన్వయ వ్యతిరేకాభ్యాం నిశ్చితత్వాత్ కేవలప్రధానకారణవాదే జగద్రచనా న సంభవతీత్యుక్తమ్.

47. మహద్దీర్ఘాధికరణే-- పరమాణూనాం నిరవయవత్వేన ప్రదేశభేదమనపేక్ష్య సంయుజ్యమానానామధిక పరిమాణద్రవ్యారమ్భకత్వానుపపత్త్యాదిభిః కాణాదపక్షోఽపి అసమఞ్జస ఇత్యుక్తమ్.

48. సముదాయాధికరణే-- బౌద్ధాః ప్రతిక్షిప్యన్తే. క్షణికానాం పరమాణ్వాదీనాం కార్యారమ్భకత్వానుపపత్త్యాదిభిః వైభాషికసౌత్రాన్తికపక్షావపి అసమఞ్జసావిత్యుక్తమ్.

49. ఉపలబ్ధ్యధికరణే-- యోగాచారాభిమతం జ్ఞానానామర్థశూన్యత్వమాశఙ్క్య, జ్ఞాతురర్థవిశేషసిద్ధిరూపతయైవ జ్ఞానస్యోపలబ్ధేః, స్వాప్నజ్ఞానవత్ బాధాదర్శనాచ్చ తదయుక్తమిత్యుక్తమ్.

50. సర్వథానుపపత్త్యధికరణే-- సత్త్వాసత్త్వయోరవస్థావిశేషరూపత్వాత్ అసదితి ప్రతిజ్ఞాయామపి సదితి ప్రతిజ్ఞాయామివ మాధ్యమికాభిమతతుచ్ఛత్వానుపపత్తేః తన్మతమనుపపన్నమిత్యుక్తమ్.

51. ఏకస్మిన్నసంభవాధికరణే-- కృత్స్నం జగత్ సత్త్వాసత్త్వాదిభిః అనేకాన్తమితి జైనమతమాశఙ్క్య, ఏకస్మిన్ వస్తుని సత్త్వాసత్త్వాదీనాం విరుద్ధధర్మాణామనుపపత్తేః తదపి అనాదరణీయమిత్యుక్తమ్.

52. పశుపత్యధికరణే-- వేదవిరుద్ధత్వాత్ అసామఞ్జస్యాచ్చ పశుపతిమతమనాదరణీయమ్ ఇత్యభాణి.

53. ఉత్పత్త్యసంభవాధికరణే-- 'వాసుదేవాత్ సఙ్కర్షణో నామ జీవో జాయత' ఇత్యాదిషు వేదవిరుద్ధస్య జీవోత్పత్త్యాదేః ప్రతిపాదనాత్ పాఞ్చరాత్రతన్త్రమప్రమాణమితి ఆశఙ్క్య, జీవాదిశబ్దానాం జీవాద్యభిమానిపరబ్రహ్మవ్యూహపరత్వేన జీవోత్పత్తిప్రతిపాదనపరత్వాభావాత్ పరమాప్తనారాయణప్రణీతత్వాత్ పాఞ్చరాత్రశాస్త్రమపి ప్రమాణమిత్యుక్తమ్.

ఇతి ద్వితీయాధ్యాయస్య ద్వితీయపాదః.

ఏవం పరపక్షాః ప్రతిక్షిప్తాః. అథ స్వపక్షస్య నిర్దోషత్వఖ్యాపనాయ చిదచిదాత్మకప్రపఞ్చస్య కార్యతాప్రకారో విశోధ్యతే అనన్తరపాదద్వయేన. తత్ర తృతీయే

54. వియదధికరణే--ఛాన్దోగ్యే అగ్న్యాదీనామివోత్పత్త్యశ్రవణాత్ వియన్నోత్పద్యత ఇత్యాశఙ్క్య 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సమ్భూతః' ఇత్యాదౌ ఆకాశస్యాప్యుత్పత్తిశ్రవణాత్, ఛాన్దోగ్యేఽపి ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞానేన వియదాదేరపి కార్యత్వావగమాచ్చ వియదుత్పద్యత ఇత్యుక్తమ్.

55. తేజోఽధికరణే-- 'వాయోరగ్నిః' ఇత్యాదిషు వాయ్వాదిభ్య ఏవ అగ్న్యాదీనాముత్పత్తిశ్రవణాత్ కేవలవాయ్వాదిభ్య ఏవ అగ్న్యాద్యుత్పత్తిరిత్యాశఙ్క్య 'తేజ ఐక్షత ఆప ఐక్షన్త' ఇత్యాదిభిః బ్రహ్మాసాధారణభూతేక్షణశ్రవణాత్ తత్తచ్ఛరీరాత్ బ్రహ్మణ ఏవ అగ్న్యాదీనాముత్పత్తిరిత్యుక్తమ్.

56. ఆత్మాధికరణే-- 'తోయేన జీవాన్ విససర్జ భూమ్యామ్' ఇత్యాదివాక్యేషు జీవానాముత్పత్తిప్రతిపాదనాత్ ఆత్మోత్పద్యత ఇత్యాశఙ్క్య 'న జాయతే మ్రియతే వా విపశ్చిత్' ఇత్యాదిషు జీవస్యోత్పత్తినిషేధాత్, ఉత్పత్తివాదినాం దేహసమ్బన్ధాభిప్రాయత్వాత్ ఆత్మా నోత్పద్యత ఇత్యుక్తమ్.

57. జ్ఞాధికరణే-- 'యో విజ్ఞానే తిష్ఠన్' ఇత్యాదినా జ్ఞానమాత్రత్వవ్యపదేశాత్ జ్ఞానమాత్రస్వరూప ఆత్మా ఇత్యాశంక్య, 'విజ్ఞాతారమరే కేన విజానీయాత్' ఇత్యాదిషు జ్ఞాతృత్వప్రతిపాదనాత్, జ్ఞానస్యాపృథక్సిద్ధధర్మతయా తచ్ఛబ్దేన జ్ఞాతుర్వ్యపదేశోపపత్తేశ్చ జ్ఞాతైవాత్మేత్యుక్తమ్.

58. కర్త్రధికరణే-- 'ప్రకృతేః క్రియమాణాని' ఇత్యాదిషు గుణానామేవ కర్తృత్వప్రతిపాదనాత్ ఆత్మా న కర్తా ఇత్యాశఙ్క్య 'స్వర్గకామో యజేత' ఇత్యాదీనాం భోక్తారమేవ కర్మసు నియుఞ్జానానాం శాస్త్రాణామర్థవత్త్వాత్ 'ప్రకృతేః క్రియమాణాని' ఇత్యాదీనాం జీవస్య సాంసారికకర్మకర్తృత్వస్య గుణసంసర్గాయత్తత్వప్రతిపాదనపరత్వాచ్చ, ఆత్మా కర్తేత్యుక్తమ్.

59. పరాయత్తత్వాధికరణే-- జీవస్య స్వప్రవృత్తిశక్త్యభావే విధినిషేధశాస్త్రానర్థక్యప్రసఙ్గాత్ జీవస్య కర్తృత్వం స్వాతన్త్ర్యేణేత్యాశఙ్క్య 'అన్తః ప్రవిష్టః' ఇత్యాదిభిః పరమాత్మాధీనత్వశ్రవణాత్, తదధీనత్వేఽపి ప్రథమప్రవృత్తౌ చేతనస్య స్వతన్త్రతయా శాస్త్రానర్థక్యాభావాచ్చ పరాధీనమేవ కర్తృత్వమిత్యుక్తమ్.

60.అంశాధికరణే-- 'జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశౌ' ఇత్యాదివాక్యే జీవబ్రహ్మణోర్భేదదర్శనాత్ పరమపురుషాదత్యన్తభిన్నో జీవః. అథ వా 'తత్త్వమసి' ఇత్యాదివాక్యేషు జీవబ్రహ్మణోరైక్యోపదేశాత్ అవిద్యోపహితం బ్రహ్మైవ జీవ ఇత్యాశఙ్క్య నానాత్వవ్యపదేశాత్, ఐక్యోపదేశాచ్చ అత్యన్తం భేదస్వరూపైక్యయోరనుపపన్నత్వాత్ అవిద్యోపహితబ్రహ్మణ ఏవ జీవత్వే సుఖదుఃఖభోగవ్యతికరప్రసఙ్గాచ్చ పరమాత్మనో విశేషణతయాంశో జీవ ఇత్యుక్తమ్.

ఇతి ద్వితీయాధ్యాయస్య తృతీయపాదః.

ఏవం వియదాదీనాముత్పత్తిర్నిరూపితా. అనన్తరం జీవోపకరణానాముత్పత్తిర్నిరూప్యతే చతుర్థేన ప్రాణపాదేన. తత్ర

61. **ప్రాణోత్పత్త్యధికరణే--** 'అసద్వా ఇదమగ్ర ఆసీత్' ఇత్యాదివాక్యే ప్రాణశబ్దనిర్దిష్టానామిన్ద్రియాణాం ప్రళయకాలేఽపి అవస్థానప్రతీతేరిన్ద్రియాణి నోత్పద్యన్త ఇత్యాశంక్య 'ఏతస్మాజ్జాయత' ఇత్యాదివాక్యే ఇన్ద్రియాణాముత్పత్తిశ్రవణాత్, ' అసద్వా' ఇత్యాదివాక్యే ప్రాణశబ్దస్య పరమాత్మపరత్వాచ్చ ఇన్ద్రియాణ్యుత్పద్యన్త ఇత్యుక్తమ్.

62. సప్తగత్యధికరణే-- 'సప్త ఇమే లోకాః యేషు చరన్తి' ఇత్యాదివాక్యే సప్తానామేవ జీవేన సహ గతిశ్రవణాత్ సప్తైవ ఇన్ద్రియాణీత్యాశఙ్క్య 'దశేమే పురుషే ప్రాణాః ఆత్మైకాదశ' ఇత్యత్ర ఏకాదశశ్రవణాత్ హస్తాదీనామపి దేహస్థజీవోపకరణత్వావిశేషాత్ ఏకాదశేత్యుక్తమ్.

63. ప్రాణాణుత్వాధికరణే-- 'సర్వ ఏవ సమాః సర్వే నన్తాః' ఇత్యాదినా ఆనన్త్యశ్రవణాత్ ఇన్ద్రియాణి విభూని ఇత్యాశఙ్క్య 'ప్రాణమనూత్క్రామన్తం సర్వే ప్రాణాః అనూత్క్రామన్తి' ఇతి ఉత్క్రాన్తిశ్రవణాత్, ఉత్క్రాన్తికాలే పార్శ్వస్థైః అనుపలభ్యమానత్వాత్ ఆనన్త్యశ్రుతేశ్చ ఉపాసనార్థకార్యానన్త్యపరత్వాచ్చ అణూనీత్యుక్తమ్.

64. వాయ్వధికరణే-- 'యః ప్రాణస్స వాయుః ' ఇత్యుపదేశాత్ ప్రాణో వాయుః. యద్వా ఉచ్ఛ్వాసాదిషు ప్రాణప్రసిద్ధేః వాయుక్రియైవ ప్రాణ ఇత్యాశఙ్క్య 'ఏతస్మాజ్జాయతే ప్రాణః ' ఇత్యాదివాక్యే పృథగుపదేశాత్ అవస్థావిశేషాపన్నస్యైవ వాయోః ప్రాణత్వేన 'యః ప్రాణః స వాయుః ' ఇత్యుపదేశోపపత్తేః, ప్రాణస్స్పన్దతే ఇతి క్రియావతి ప్రాణప్రసిద్ధేశ్చ న వాయుక్రియే ప్రాణ ఇత్యుక్తమ్.

65. శ్రేష్ఠాణుత్వాధికరణే-- 'సర్వం హి ఇదం ప్రాణేనావృతమ్' ఇత్యాదిశ్రవణాత్ ప్రాణో విభుః ఇత్యాశఙ్క్య, 'తముత్క్రామన్తం ప్రాణోఽనూత్క్రామతి' ఇత్యుత్క్రాన్తిశ్రవణాత్ సర్వం హి ఇదమిత్యాదివాక్యస్య సర్వేషాం ప్రాణాధీనజీవనత్వప్రతిపాదనపరత్వాత్ అణుత్వమిత్యుక్తమ్.

66. **జ్యోతిరాద్యధిష్ఠానాధికరణే--** జీవస్య అగ్న్యాదిదేవతానాఞ్చ ప్రాణవిషయమధిష్ఠానం స్వాధీనం నైరపేక్ష్యప్రతీతేః ఇత్యాశఙ్క్య, 'యస్యాగ్నిశ్శరీరమ్' ఇత్యాదావగ్న్యాదీనాం పరమాత్మాధీనస్వరూపత్వప్రతిపాదనాత్ తేషామధిష్ఠానం పరమాత్మాధీనమిత్యుక్తమ్.

67. **ఇన్ద్రియాధికరణే--** సర్వేషాం ప్రాణశబ్దవాచ్యత్వాత్ జీవోపకరణత్వావిశేషాచ్చ సర్వే ప్రాణాః ఇన్ద్రియాణీత్యాశఙ్క్య, 'ఇన్ద్రియాణి దశైకఞ్చ' ఇత్యాదిషు ముఖ్యప్రాణవ్యతిరిక్తానామేవ ఇన్ద్రియత్వవ్యపదేశాత్ 'ఏతస్మాజ్జాయతే ప్రాణః' ఇత్యాదివాక్యే పృథఙ్నిర్దేశాచ్చ ముఖ్యప్రాణవ్యతిరిక్తానీన్ద్రియాణీత్యుక్తమ్.

68. సంజ్ఞామూర్తిక్లృప్త్యధికరణే-- 'అనేన జీవేన ఆత్మనానుప్రవిశ్య' ఇతి నామరూపవ్యాకరణస్య జీవకర్తృత్వశ్రవణాత్ వ్యష్టిసృష్టిః హిరణ్యగర్భకర్తృకేత్యాశఙ్క్య 'నామరూపే వ్యాకరవాణి తాసాం త్రివృతం త్రివృతమేకైకాం కరవాణి' ఇతి త్రివృత్కుర్వత ఏవ నామరూపవ్యాకరణోపదేశాత్ త్రివృత్కరణస్య హిరణ్యగర్భకర్తృకత్వానుపపత్తేః 'అనేన జీవేన' ఇతి జీవశరీరకపరమాత్మపరత్వాచ్చ, హిరణ్యగర్భశరీరకపరమాత్మకర్తృకజీవశబ్దస్య ఏవ వ్యష్టిసృష్టిరిత్యుక్తమ్.

ఇతి ద్వితీయాధ్యాయస్య చతుర్థపాదః.

ఏవమాద్యేన విషయద్వికాభిఖ్యేన అధ్యాయద్వయేన చేతనాచేతనవిలక్షణం నిఖిలజగదేకకారణం బ్రహ్మేతి స్థాపితమ్. విషయద్వికాభిఖ్యేనానన్తరాధ్యాయద్వయేన బ్రహ్మప్రాప్త్యుపాయై: సహ తత్ప్రాప్తిప్రకార: చిన్త్యతే. తత్ర తృతీయే ఉపాసనాధ్యాయే ఉపాయభూతముపాసనం చిన్త్యతే. తత్ర జీవదోషపాదే ప్రథమే జాగ్రదాద్యవస్థస్య జీవస్య దోషా:, ఉభయలిఙ్గపాదే ద్వితీయే పరమాత్మనో నిర్దోషకల్యాణగుణాకరత్వం చ ఉపాసనారమ్భాయ ప్రాప్యవ్యతిరిక్తవైతృష్ణ్య జననార్థం, ప్రాప్యతృష్ణా జననార్థం చ ప్రతిపాద్యతే. తత్ర

69. తదన్తరప్రతిపత్త్యధికరణే-- దేహాద్దేహాన్తరం గచ్ఛన్ జీవ: తత్ర తత్ర భూతసూక్ష్మాణాం సులభత్వాత్ తైరసంపరిష్వక్త ఏవ గచ్ఛతీత్యాశఙ్క్య, 'వేత్థ యథా' ఇత్యాదిప్రశ్నప్రతివచనాభ్యాం భూతసూక్ష్మసంపరిష్వక్త ఏవ గచ్ఛతీత్యుక్తమ్.

70. కృతాత్యయాధికరణే-- లోకాన్తరాత్ప్రత్యవరోహన్ జీవ: 'ప్రాప్యాన్తం కర్మణా' ఇత్యాదిభి: లోకాన్తరే కృత్స్నకర్మఫలానుభవస్యోక్తత్వాత్ కర్మశేషరహిత ఏవ ప్రత్యవరోహతీత్యాశఙ్క్య 'తద్య ఇహ రమణీయ చరణా' ఇత్యాదిభి: ప్రత్యవరూఢానాం పుణ్యపాపసమ్బన్ధశ్రవణాత్ 'ప్రాప్యాన్తమ్' ఇత్యాదేశ్చ ఫలదానప్రవృత్తకర్మవిషయత్వాచ్చ, కర్మశేషసహిత ఏవ ప్రత్యవరోహతీత్యుక్తమ్.

71. అనిష్టాదికార్యధికరణే-- 'యే వై కే చ అస్మాల్లోకాత్ ప్రయన్తి చన్ద్రమసమేవ తే సర్వే గచ్ఛన్తి' ఇతి అవిశేషేణ సర్వేషాం గతిశ్రవణాత్ పాపకారిణోఽపి చన్ద్రమసం గచ్ఛన్తీత్యాశఙ్క్య, 'అథ య ఇమే గ్రామ ఇష్టాపూర్తే దత్తమిత్యుపాసతే' ఇత్యుక్త్వా, 'తే ధూమమభిసంభవన్తి' ఇత్యాదినా ఇష్టాదికారిణామేవ పితృయాణవచనాత్, 'చన్ద్రమసమేవ తే సర్వే గచ్ఛన్తి' ఇతి వచనస్యాపి ఇష్టాదికారివిషయతయా నేయత్వాత్ పాపకారిణశ్చన్ద్రమసం న గచ్ఛన్తీత్యుక్తమ్.

72. తత్స్వాభావ్యాపత్త్యధికరణే-- 'అథైతమేవాధ్వానం పునర్నివర్తన్తే యథేతమాకాశమ్ ఆకాశాద్వాయుం వాయుర్భూత్వా ధూమో భవతి' ఇత్యాదివాక్యే జీవస్యాకాశాద్యవస్థాపత్తి: శ్రద్ధావస్థస్య సోమభావవదవిశేషాత్ ఆకాశాదిశరీరకత్వాపత్తిరిత్యాశఙ్క్య, సోమభావ ఇవ ఆకాశాదౌ సుఖదు:ఖభోగాభావేన తచ్ఛరీరకత్వానుపపత్తే: ఆకాశాద్యాపత్తిర్నామ తత్సంయోగకృత తత్సాదృశ్యాపత్తిరిత్యుక్తమ్.

73. నాతిచిరాధికరణే-- జీవస్యాకాశాదిప్రాప్తౌ తత్ర తత్రావస్థానే కాలవిశేషనియమో నాస్తి విశేషహేత్వభావాదిత్యాశఙ్క్య, వ్రీహ్యాదిప్రాప్తౌ 'అతో వై ఖలు దుర్నిష్ప్రపతర'మితి విశిష్య కృచ్ఛ్రనిష్క్రమణత్వాభిధానాదాకాశాదిప్రాప్తావచిరేణ నిష్క్రామతీత్యుక్తమ్.

74. అన్యాధిష్ఠితాధికరణే-- 'మేఘో భూత్వా వర్షతి త ఇహ వ్రీహియవా ఓషధివనస్పతయస్తిలమాషా జాయన్త' ఇత్యాదివాక్యే 'దేవో జాయత' ఇత్యాదివత్ జాయన్త ఇతి వచనాదాత్మనో వ్రీహ్యాదిశరీరా జాయన్త ఇత్యాశఙ్క్య, ఆకాశాదిమేఘపర్యన్తవత్ కేవలతద్భావాపత్తివచనాదన్యాధిష్ఠితేషు సంశ్లేషమాత్రమిత్యుక్తమ్.

ఇతి తృతీయాధ్యాయస్య ప్రథమ: పాద:..

75. సన్ధ్యాధికరణే-- 'న తత్ర రథా న రథయోగా న పన్థానో భవన్తి' ఇత్యాదినా 'స హి కర్తే'తి ప్రకృతస్య జీవస్య కర్తృకత్వశ్రవణాత్ స్వాప్నార్థసృష్టిస్తస్యైవ ఇత్యాశఙ్క్య జీవస్య సంసారదశాయాం సత్యసంకల్పత్వాద్యనావిర్భావేన విచిత్రార్థసృష్ట్యశక్తత్వాత్ 'య ఏషు సుప్తేషు జాగర్తి' ఇత్యాదౌ స్వాప్నసృష్టే: పరమాత్మకర్తృకత్వావధరణాత్ స్వాప్నసృష్టి: పరమాత్మకర్తృకైవేత్యుక్తమ్.

76. తదభావాధికరణే-- 'తత్ యత్రైతత్పురుషస్సుప్త' ఇత్యాదివాక్యేషు 'నాడీషు సుప్త: ', 'పురీతతి శేతే', 'సతా సోమ్య తదా సమ్పన్న:' ఇతి నాడీపురీతద్బ్రహ్మణో సుషుప్తిస్థానత్వశ్రవణాత్, యుగపజ్జీవస్యానేకత్ర వృత్త్యసమ్భవాచ్చ,

తేషాం సుషుప్తిస్థానత్వం వికల్పేనేత్యాశఙ్క్య త్రయాణాం సుషుప్తిస్థానత్వశ్రవణాత్, ప్రాసాదఖట్వాపర్యఙ్కవత్ నాడ్యాదీనాం కార్యాభేదాత్సముచ్చయే సమ్భవతి సాక్షికబాధగర్భవికల్పాసమ్భవాత్ సముచ్చయేనైవ స్థానత్వమిత్యుక్తమ్.

77. కర్మానుస్మృతిశబ్దవిధ్యధికరణే-- సుషుప్తౌ సర్వోపాధివినిర్ముక్తస్య సతాసమ్పన్నస్య ముక్తాదవిలక్షణత్వాత్ ప్రబోధసమయే తదన్య ఏవ ఉత్తిష్ఠతీత్యాశఙ్క్య పూర్వకృతపుణ్యాపుణ్యయో: తేనైవానుభావ్యత్వాత్ 'య ఏవాహం సుప్త: స ఏవ ప్రబుద్ధోऽస్మీతి' ప్రత్యభిజ్ఞానాత్, స్వాపమాత్రేణ ముక్తత్వే మోక్షశాస్త్రానర్థక్యప్రసఙ్గాచ్చ సుప్త ఏవోత్తిష్ఠతీత్యుక్తమ్.

78.ముగ్ధాధికరణే-- స్వాపాదిష్వేవ మూర్ఛాప్రసిద్ధ్యుపపత్తే: అవస్థాన్తరకల్పనే ప్రమాణాభావాచ్చ సుషుప్త్యాదిష్వన్యతమావస్థైవ మూర్ఛేత్యాశఙ్క్య, జ్ఞానప్రసరాభావేన జాగరస్వప్నయోరనన్తర్భావాత్ హేతువైషమ్యాకారవైషమ్యాభ్యాం సుషుప్తిమరణయోరనన్తర్భావాచ్చ పారిశేష్యాత్ మరణార్థసమ్పత్తి రూపావస్థాన్తరం మూర్ఛేత్యుక్తమ్.

79. ఉభయలిఙ్గాధికరణే-- జాగ్రత్స్వప్నసుషుప్త్యాదిస్థానేషు తత్తత్ స్థానప్రయుక్తా: జీవస్య యే దోషా: తే పరమాత్మనోऽపి సమ్భవన్తి తత్రావస్థానాదిత్యాశఙ్క్య, 'అపహతపాప్మా', 'నిరవద్యం నిరఞ్జనమ్' ఇత్యాదిభి: ఉభయలిఙ్గత్వశ్రవణాత్ తత్ర స్థితస్యాపి న దోషస్పర్శ ఇత్యుక్తమ్.

80. అహికుణ్డలాధికరణే-- అచిద్వస్తునో బ్రహ్మరూపత్వమ్ అహికుణ్డలవదవస్థాభేదేన, అథ వా ప్రభాప్రభావతోరివ ఏకజాతియోగేన ఇత్యాశఙ్క్య, పక్షద్వయస్యాప్యనుపపన్నత్వాత్ జీవవదంశాంశి భావేనేత్యుక్తమ్.

81. పరాధికరణే-- 'ఏష సేతుర్విధరణ: ' ఇతి పరబ్రహ్మణ: సేతుత్వవ్యపదేశాత్ సేతుశబ్దస్య చ కూలాన్తరప్రాప్తిహేతౌ ప్రసిద్ధేరతోऽన్యత్ ప్రాప్యమస్తీత్యాశఙ్క్య, 'సినోతి బధ్నాతి స్వస్మిన్నసఙ్కీర్ణం సర్వం చిదచిద్వస్తుజాతమితి' వ్యుత్పత్త్యా సేతుశబ్దస్య అసఙ్కీర్ణధారణపరత్వాత్, 'యస్మాత్పరం నాపరమస్తి' ఇత్యాదినా పరాన్తరనిషేధాచ్చ, బ్రహ్మణోऽన్యత్ప్రాప్యం నాస్తీత్యుక్తమ్.

82. ఫలాధికరణే-- 'యజేత స్వర్గకామః' ఇత్యాది శాస్త్రం స్వర్గకామకర్తవ్యతయా యాగాద్యభిధానాన్యథానుపపత్త్యా అపూర్వద్వారేణ ఫలసాధనత్వమవగమయతీతి ధర్మ ఏవ ఫలప్రద ఇత్యాశఙ్క్య, అన్నాదో వసుదానః, ఏష హి ఏవ ఆనన్దయాతీత్యాదిభిః తత్తత్కర్మభిః ఆరాధితస్య పరమాత్మన ఏవ భోగాపవర్గరూపసకలఫలప్రదత్వశ్రవణాత్, శ్రుతాపూర్వాది కల్పనాయోగాచ్చ పరమాత్మైవ ఫలప్రద: ఇత్యుక్తమ్.

ఇతి తృతీయాధ్యాయస్య ద్వితీయపాద:.

బ్రహ్మోపాసనేచ్ఛాజననార్థం జీవస్య దోషత్వం పరస్య కల్యాణగుణాకరత్వం చోక్తమ్. అథ గుణోపసంహారపాదే తృతీయే బ్రహ్మోపాసనానాం గుణోపసంహారవికల్పనిర్ణయార్థం విద్యాభేదాభేదచిన్తా క్రియతే. తత్ర

83. సర్వవేదాన్తప్రత్యయాధికరణే అనేకాసు శాఖాసు శ్రూయమాణాయా: వైశ్వానరవిద్యాదికాయా: కిమేకవిద్యాత్వం ఉత నేతి సంశయే, అవిశేషపునశ్శ్రవణస్య ప్రకరణాన్తరస్య చ భేదకత్వాత్ శాఖాన్తరే తయో: అవర్జనీయత్వాచ్చ విద్యాభేద ఇత్యాశఙ్క్య, 'వైశ్వానరముపాస్తే' ఇతి చోదనాయా: అవిశిష్టత్వాత్, ధ్యేయైక్యాత్ ఆఖ్యారూపావిశేషాత్, అవిశేషపునశ్శ్రవణాదే: ప్రతిపత్తృభేదనిబన్ధనత్వాచ్చ న విద్యాభేద ఇత్యుక్తమ్.

ఏవం చోదనాద్యవిశేషాద్విద్యైక్యముక్తమ్. అత: పరం కాశ్చన విద్యా అధికృత్య చోదనాద్యవిశేషోऽస్తినాస్తి వేతి విచార్యతే తత్ర

84. అన్యథాత్వాధికరణే-- ఛాన్దోగ్యవాజసనేయకయో: 'దేవా ఉద్గీథమాజహ్రు: అనేనైనాభిహనిష్యామ' ఇత్యాదినా 'దేవా.చు: హన్తాసురాన్ యజ్ఞ ఉద్గీథేనాత్యయామ' ఇత్యాదినా ఆమ్నాతయోరుద్గీథవిద్యయోరర్థ్యస్తప్రాణభావ ఉద్గీథవిషయత్వాత్ రూపాద్యవిశేషాదేకవిద్యాత్వమిత్యాశఙ్క్య ఛాన్దోగ్యే 'ఓమిత్యేతదక్షరముద్గీథముపాసీత' ఇతి ప్రస్తుతస్యైవ ప్రణవస్య ప్రాణదృష్ట్యా ఉపాస్యత్వాత్, వాజసనేయకే తు కృత్స్నోద్గీథవిషయత్వాచ్చ రూపభేదాద్విద్యాభేద ఇత్యుక్తమ్.

85. సర్వాభేదాధికరణే-- ఛాన్దోగ్యే కౌషీతకీశాఖాయాఞ్చ జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యగుణేన ప్రాణోపాసనం విధీయతే. తత్ర ఛాన్దోగ్యే వసిష్ఠత్వాదిగుణాన్వితతయా ఉపాస్యత్వాత్ ఇతరత్ర తద్విధురతయా ఉపాస్యత్వాత్ రూపభేదాద్విద్యాభేద: ఇత్యాశఙ్క్య, కౌషీతకివాక్యే వసిష్ఠత్వాదీనాం ప్రాణసమ్బన్ధిత్వానుక్తావపి తత్సమ్బన్ధినాం వాగాదీనాం ప్రాణాయత్తస్థితిత్వాదిప్రతిపాదనేన వసిష్ఠత్వాదీనాం ప్రాణసమ్బన్ధస్యార్థసిద్ధత్వాత్ రూపభేదాభావాద్విద్యైక్యముక్తమ్.

86. ఆనన్దాద్యధికరణే-- అన్యప్రకరణే శ్రుతానాం అన్యత్రోపసంహారే ప్రమాణాభావాత్ ఆనన్దాదయ: న సర్వవిద్యానుయాయిన: ఇత్యాశఙ్క్య, సర్వవిద్యాసు గుణినో బ్రహ్మణ ఏకత్వాత్ గుణానాఞ్చ గుణ్యపృథగ్భావాదానన్దాదీనాం స్వరూపనిరూపకత్వాచ్చ ఆనన్దాదయ: సర్వవిద్యానుయాయిన ఇత్యుక్తమ్.

87. కార్యాఖ్యానాధికరణే-- ఛాన్దోగ్యవాజసనేయకయో: 'స హోవాచ కిం మే వా స' ఇత్యాదౌ 'తస్మాదశిష్యన్నాచామేదశిత్వాచాచామేత' ఇత్యాదౌ చ ఆచమనే విధిప్రత్యయశ్రవణాత్ ప్రాణవిద్యాఙ్గమాచమనాన్తరం విధేయేత్యాశఙ్క్య 'కిం మే వాస:' 'అద్భి: పరిదదతి' ఇత్యాదిభి: ఉపక్రమోప సంహారయో: వాక్యస్య అపాం ప్రాణవాసో దృష్టిపరత్వప్రతీత్యా ఆచారప్రాప్తమాచమనమనూద్య ఆచమనీయాస్వప్సు ప్రాణవాసస్త్వానుసన్ధానం విధీయతేత్యుక్తమ్.

88. సమానాధికరణే-- వాజసనేయకే అగ్నిరహస్యే బృహదారణ్యకే చ శాణ్డిల్యవిద్యామ్నాయతే. తత్ర అగ్నిరహస్యే సత్యసఙ్కల్పత్వాదివిశిష్ట: ఉపాస్య: ఇతరత్ర వశిత్వాదిగుణక ఇతి రూపభేదాద్విద్యాభేద ఇత్యాశఙ్క్య, ఉభయత్రాపి మనోమయత్వాదికే సమానే సతి వశిత్వాదేశ్చ సత్యసఙ్కల్పత్వగుణాదభిన్నత్వాత్ రూపభేదాభావాత్ న విద్యాభేద ఇత్యుక్తమ్.

89. సమ్బన్ధాధికరణే-- బృహదారణ్యకే 'తద్యత్సత్యమసౌ స ఆదిత్య:' ఇత్యాదినా ఆదిత్యమణ్డలే అక్షిణి చ సత్యస్య బ్రహ్మణో వ్యాహృతిశరీరత్వేన ఉపాసనముక్త్వా 'తస్యోపనిషదహ'రిత్యధిదైవతం 'తస్యోపనిషద హరిత్యధ్యాత్మమ్'ఇతి ద్వే రహస్యనామనీ ఉపాసనవిషయతయామ్నాయేతే. తత్ర వ్యాహృతిశరీరకస్య సత్యస్య ఉభయత్రాపి ఉపాస్యత్వేన రూపభేదాభావేన విద్యైక్యాత్ నామద్వయమపి స్థానవిశేషానియమేన ఉభయత్రాప్యనుసన్ధేయ మిత్యాశఙ్క్య, బ్రహ్మణ ఏకత్వేఽపి ఏకత్ర ఆదిత్యమణ్డలస్థానతయా అన్యత్ర అక్ష్యాధారతయా ఉపాస్యత్వేన రూపభేదాద్విద్యాభేదే స్థానవిశేష- వ్యవస్థయైవ నామద్వయమను సన్ధేయమిత్యభిహితమ్

90. సంభృత్యధికరణే-- బ్రహ్మజ్యేష్ఠావీర్యాసంభృతానీతి వాక్యావగతయో: బ్రహ్మణి జ్యేష్ఠానాం వీర్యాణాం సంభృతిద్యువ్యాప్త్యోశ్చ ఇతరవిద్యావిశేషమనారభ్యాధీతత్వాత్ సంభృతిద్యువ్యాప్తీ సర్వవిద్యాసు ఉపసంహార్యే ఇత్యాశఙ్క్య హృదయాద్యల్పస్థానవిషయాసు ద్యువ్యాప్తే: ఉపసంహర్తుమశక్యత్వాత్ సంభృతేశ్చ తత్సాహచర్యాత్ తయోర్న సర్వత్రోపసంహార ఇత్యుక్తమ్.

91. పురుషవిద్యాధికరణే-- ఛాన్దోగ్యే తైత్తిరీయకే చ ఆమ్నాతయో: పురుషవిద్యయోరైక్యమాశఙ్క్య రూపభేదాత్ విద్యాభేద ఇత్యుక్తమ్.

92. వేధాద్యధికరణే-- 'శుక్రం ప్రవిధ్య' ఇత్యాది మన్త్రాణాం విద్యాఙ్గత్వమాశఙ్క్య, అన్యత్ర లిఙ్గాదిభి: వినియోగాత్ న విద్యాఙ్గత్వమిత్యుక్తమ్.

93. హాన్యధికరణే-- 'పుణ్యపాపే విధూయ', 'సుహృదస్సాధు కృత్యామ్' ఇత్యాదిషు ఆమ్నాతానాం హానాదిచిన్తనానాం వికల్పేనానుష్ఠానమిత్యాశఙ్క్య, ఉపాయనస్య హానిశేషత్వాత్సముచ్చయేనైవ సర్వత్రానుష్ఠానమిత్యుక్తమ్.

94. సామ్పరాయాధికరణే-- ఉపాసకస్య దేహవియోగకాలే, అర్చిరాదిమార్గే చ కర్మనాశ ఇత్యాశఙ్క్య దేహవియోగానంతరం ఉపాసనఫలవ్యతిరేకేణ అనుభావ్య యోగాభావాత్ కృత్స్నకర్మణామపి దేహవియోగ కాల ఏవ నాశ ఇత్యుక్తమ్.

95. అనియమాధికరణే-- ఉపకోసలవిద్యాసు ఆమ్నాతార్చిరాదిగత్యా తన్నిష్ఠానామేవ బ్రహ్మప్రాప్తి రిత్యాశఙ్క్య, 'యే చేమేఽరణ్యే శ్రద్ధాం సత్యం' ఇత్యాదిషు శ్రుతిస్మృతిషు సర్వబ్రహ్మనిష్ఠానామర్చిరాదిగతిప్రతిపాదనాత్ సర్వేషామర్చిరాది- గత్యైవ బ్రహ్మప్రాప్తిరిత్యుక్తమ్.

96. అక్షరధ్యధికరణే -- అస్థూలత్వాదీనాం స్వప్రకరణశ్రుతవిద్యామాత్రసమ్బన్ధ ఇత్యాశఙ్క్య, వ్యావృత్తబ్రహ్మ స్వరూపప్రతిపత్తేరస్థూలత్వాదిభి: వినా అసమ్భవాదానన్దాదివత్ తేషామపి సర్వవిద్యానుయాయిత్వమిత్యుక్తమ్.

97. అన్తరత్వాధికరణే-- బృహదారణ్యకే ఉషస్తికహోళప్రతివచనశ్రుత్యో: విద్యాభేద ఇత్యాశఙ్క్య, ప్రశ్నైకరూప్యాత్ విధివదైక్యాచ్చ విద్యైకేత్యుక్తమ్.

98. కామాద్యధికరణే-- ఛాన్దోగ్యవాజసనేయకయో: ఆమ్నాతా దహరవిద్యా భిద్యత ఇత్యాశఙ్క్య, రూపైక్యాద్విద్యా న భిద్యత ఇత్యుక్తమ్.

99. తన్నిర్ధారణానియమాధికరణే-- ఉద్గీథాద్యాశ్రయాణ్యుపాసనాని కర్మసు నియమేనానుష్ఠేయా నీత్యాశఙ్క్య, పృథక్ఫలత్వేన గోదోహనాదివదనియమేన అనుష్ఠేయానీత్యుక్తమ్.

100. **ప్రదానాధికరణే**-- దహరవిద్యాయాం గుణచిన్తనే దహరచిన్తనం నానువర్తవర్తనీయమిత్యాశఙ్క్య, దహరమాత్రాద్గుణ విశిష్టదహరస్య భిన్నత్వేన విశిష్టానుసన్ధానసిధ్యర్థం గుణచన్తనే దహరచిన్తన మావర్తనీయమిత్యుక్తమ్.

101. **లిఙ్గభూయస్త్వాధికరణే**-- తైత్తిరీయకే నారాయణానువాకస్య ప్రకృతదహరవిద్యోపాస్యవిశేష నిర్ధారణత్వమాశఙ్క్య భూయసీషు విద్యాసు శ్రుతానక్షరాదీననూద్య, నారాయణత్వవిధానాత్ సర్వవిద్యోపాస్య విశేషనిర్ధారణత్వమిత్యుక్తమ్.

102. పూర్వవికల్పాధికరణే-- బృహదారణ్యకే 'మనశ్చితో వాక్చిత' ఇత్యాదినా అభిహితమనశ్చితాదయోఽగ్నయ: క్రియామయక్రత్వనుప్రవేశిన ఇత్యాశఙ్క్య, 'తే హైతే విద్యాచిత ఏవ' ఇతి విద్యార్థచితత్వవచనాత్ విద్యామయ- క్రత్వనుప్రవేశిన ఇత్యుక్తమ్.

103. **శరీరేభావాధికరణే**-- ఉపాసనదశాయాం జీవస్య కర్తృత్వాద్యాకారేణ అనుసన్ధానమిత్యాశఙ్క్య అపహతపాప్మత్వా- ద్యాకారేణైవ అనుసన్ధానం కర్తవ్యమ్. అపహతపాప్మత్వాద్యాకారస్యైవ ప్రాప్యత్వేన ప్రాప్తేశ్చ యథోపాసన- భావ్యత్వాదిత్యుక్తమ్.

104. **అఙ్గావబద్ధాధికరణే**-- ఉద్గీథోపాసనాని యాసు శాఖాసు తాస్వేవ తేషామనుసన్ధానమిత్యాశఙ్క్య సామాన్యేనోద్గీథాదిసమ్బన్ధితయా విహితత్వాత్ సర్వత్రోద్గీథాదేస్సన్నిహితత్వాచ్చ సర్వశాఖాసూద్గీథాద్యుపాసనాని సమ్బధ్యేరన్నిత్యుక్తమ్.

105. భూమజ్యాయస్త్వాధికరణే-- త్రైలోక్యశరీరకవైశ్వానరోపాసనే ద్యుమూర్ధత్వాదీనాం వ్యస్తోపాసనం వ్యస్తస్య సమస్తస్య చ ఉపాసనం వా కర్తవ్యమిత్యాశఙ్క్య, 'మూర్ధా తే వ్యపతిష్యత్' ఇతి వ్యత్యస్తోపాసనే ప్రత్యవాయకథనాత్ సమస్తోపాసనమిత్యుక్తమ్.

106. శబ్దాదిభేదాధికరణే-- సద్విద్యాదహరవిద్యాదీనామైక్యమాశఙ్క్య, శబ్దాదిభేదాద్విద్యాభేద ఇత్యుక్తమ్.

107. వికల్పాధికరణే-- ఫలవిశేషార్థం విద్యానాం సముచ్చయ ఇత్యాశఙ్క్య, బ్రహ్మప్రాప్తిరూపఫలే విశేషాభావా- ద్విద్యానాం వికల్ప ఏవ ఇత్యుక్తమ్.

108. **యథాశ్రయభావాధికరణే**-- పూర్వప్రకృత ఏవ ఉద్గీథాదివిద్యానామనుష్ఠాననియమ: కైశ్చిల్లిఙ్గైరాక్షిప్య, సమాహిత:.

ఇతి తృతీయాధ్యాయస్య తృతీయపాద:..

ఏవం విద్యైక్యనానాత్వే చిన్తితే. సమనన్తరం అఙ్గపాదేన విద్యాఙ్గచిన్తనం క్రియతే.

109. పురుషార్థాధికరణే-- విద్యాఙ్గాత్కర్మణః పురుషార్థ ఇత్యాశఙ్క్య, 'తమేవం విద్వానమృత ఇహ భవతి' ఇతి శ్రవణాత్, కర్మాఙ్గాత్ వేదనాత్పురుషార్థావాప్తిరిత్యుక్తమ్.

110. స్తుతిమాత్రాధికరణే-- 'స ఏష రసానాం రసతమః పరార్ధ్యోఽష్టమో య ఉద్గీథ' ఇత్యాదివాక్యానాముద్గీథాది స్తుతిపరత్వమాశఙ్క్య, రసతమత్వాదీనాం ప్రమాణాన్తరాప్రాప్తత్వాత్ ఉద్గీథాదిషు రసతమత్వాది దృష్టివిధానార్థానీత్యుక్తమ్.

111. పారిప్లవాధికరణే-- 'ప్రతర్దనో హ వై దైవోదాసిః' ఇత్యాద్యాఖ్యానానాం 'ఆఖ్యానాని శంసన్తి' ఇతి శంసనార్థత్వమాశఙ్క్య 'మనుర్వైవస్వత' ఇత్యాదినా శంసనే వినియుక్తానామాఖ్యానానాం విశేషితత్వాత్ 'ప్రతర్దన' ఇత్యాది ఆఖ్యానాని విద్యాశేషభూతానీత్యుక్తమ్.

112. అగ్నీన్ధనాద్యధికరణే--ఊర్ధ్వరేతస్సు ఆశ్రమేషు యజ్ఞాద్యభావాత్ అఙ్గికా బ్రహ్మవిద్యా తేషాం న సంభవతీత్యాశఙ్క్య, 'యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి', 'ఏతమేవ వా ప్రవ్రాజినో లోకమిచ్ఛన్తః ప్రవ్రజన్తి' ఇత్యాదిశ్రుతేః తేషామపి బ్రహ్మవిద్యావగమాత్ తేషాం విద్యా అగ్నీన్ధనాద్యనపేక్షేత్యుక్తమ్.

113. సర్వాపేక్షాధికరణే-- యద్యూర్ధ్వరేతసాం విద్యా యజ్ఞాద్యనపేక్షా తర్హి గృహస్థేష్వపి యజ్ఞాద్యనపేక్షేత్యాశఙ్క్య, 'యజ్ఞేన దానేన తపసానాశకేన' ఇతి శ్రుతేః యజ్ఞాద్యపేక్షైవేత్యుక్తమ్.

114. శమదమాద్యధికరణే-- యజ్ఞాదీనాం ప్రవృత్తిస్వరూపత్వాత్ శమాదీనాం నివృత్తిరూపత్వేన తద్విరోధిరూపత్వాత్ శమాదీనాం విద్యాఙ్గత్వం న సంభవతీత్యాశఙ్క్య, విషయభేదేన విరోధాభావాత్ 'శాన్తో దాన్త' ఇత్యాదిశ్రవణాచ్చ శమాదీనామఙ్గత్వమస్తీత్యుక్తమ్.

115. సర్వాన్నానుమత్యధికరణే-- ప్రాణవిద్యాధికారిణాం సర్వాన్నానుమతిః సర్వదేత్యాశఙ్క్య, బ్రహ్మవిద్యానిష్ఠానామపి ప్రాణాత్యయ ఏవ సర్వాన్నానుమతిదర్శనాత్ అన్యేషామపి సర్వాన్నానుమతిః ప్రాణాత్యయ ఏవేత్యుక్తమ్.

116. విహితత్వాధికరణే-- వేదాఙగకర్మణామ్ ఆశ్రమాఙ్గత్వం నాస్తీత్యాశఙ్క్య, విద్యాఙ్గానామేవ ఆశ్రమాఙ్గతయా విహితత్వాత్ ఆశ్రమాఙ్గత్వమపీత్యుక్తమ్.

117. విధురాధికరణే-- విధురాదీనాం బ్రహ్మవిద్యాయామధికారో నాస్తీత్యాశఙ్క్య, రైక్వాదీనామనాశ్రమిణా మపి బ్రహ్మవిద్యానిష్ఠత్వదర్శనాత్ విధురాణామపి అధికారోఽస్తీత్యుక్తమ్.

118. తద్భూతాధికరణే-- నైష్ఠికాద్యాశ్రమేభ్యః ప్రచ్యుతానాం విధురాదివత్ బ్రహ్మవిద్యాయామధికారో నాస్తీత్యాశఙ్క్య, నైష్ఠికాద్యాశ్రమభ్రష్టానాం పతితత్వాత్ నాధికార ఇత్యుక్తమ్.

119. స్వామ్యధికరణే-- ఉద్గీథాదివిద్యానాం యజమానకర్తృకత్వం 'యదేవ విద్యయా కరోతి' ఇత్యాదినా తత్కర్తృకత్వప్రతీతేరిత్యాశఙ్క్య, కర్మాఙ్గాశ్రయత్వాత్ ఉద్గీథాద్యుపాసనస్య కర్మవత్ ఋత్విక్ కర్తృకత్వమేవేత్యుక్తమ్.

120. సహకార్యన్తరవిధ్యధికరణే-- 'బాల్యం చ పాణ్డిత్యం చ నిర్విద్యాథ మునిర్భవతి' ఇత్యత్ర మౌనమనూద్యత ఇత్యాశఙ్క్య, సహకార్యన్తరత్వేన విధీయత ఇత్యుక్తమ్.

121. అనావిష్కారాధికరణే-- 'పాణ్డిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్' ఇతి బాల్యశబ్దేన కామచారికమపి ఉపాదేయతయా విధీయత ఇత్యాశఙ్క్య, న విరతో దుశ్చరితాత్'ఇత్యాదినా నిషేధాత్ స్వమహిమానావిష్కరణమాత్రమేవ విధేయమిత్యుక్తమ్.

122. ఐహికాధికరణే-- ఐహికఫలవిద్యానాం స్వసాధనభూతకర్మానుష్ఠానానన్తరమ్ ఉత్పత్తిరిత్యాశఙ్క్య, ప్రతిబన్ధాభావే అనన్తరముత్పత్తిః తద్భావే తద్విగమ ఇత్యుక్తమ్.

123. ముక్తిఫలాధికరణే-- ముక్తిఫలవిద్యాఙ్గకర్మణాం ప్రబలత్వేన తస్యా న ప్రతిబన్ధః సంభవతీతి తాసాం విద్యానాం స్వసాధనానుష్ఠానానన్తరమేవ ఉత్పత్తిః సంభవతీత్యాక్షిప్య తేషామపి బ్రహ్మవిదపచారైః ప్రతిబన్ధసంభావాత్ పూర్వవదనియమ ఇత్యుక్తమ్.

ఇతి తృతీయాధ్యాయస్య చతుర్థపాదః..

ఏవమఙ్గైస్సహ విద్యానిరూపణానన్తరం చతుర్థేన ఫలాధ్యాయేన విద్యాఫలం చిన్త్యతే. తత్ర ప్రథమే **ఆవృత్తిపాదే** విద్యాస్వరూపశోధనపూర్వకం దేహావస్థితిసమయే సమ్భవద్విద్యాఫలం చిన్త్యతే. యద్యపి చతుర్థః ఫలనిరూపణపర ఏవ తథాపి భక్తిరూపాపన్నజ్ఞానస్య ప్రీతిరూపతయా ఫలకోటినివేశజ్ఞాపనార్థం అస్యేదం సాధనమితి సాధ్యసాధనసమ్బన్ధ-జ్ఞాపనార్థఞ్చ విద్యాస్వరూపమత్ర విశోధ్యతే. తత్ర

124. ఆవృత్త్యధికరణే-- 'బ్రహ్మవిదాప్నోతి' ఇతి వేదనమాత్రస్యైవ విధానాత్ అసకృదావృత్తౌ ప్రమాణాభావాచ్చ సకృత్కృతమేవ వేదనం శాస్త్రార్థ ఇత్యాశఙ్క్య 'మనో బ్రహ్మ' ఇత్యాదిషు ఏకవిషయే వేదనోపాసనశబ్దయోః ప్రయోగాదవగతోపాసనశబ్దపర్యాయత్వేన వేదనశబ్దేన ఉపదేశాత్ ఉపాసనశబ్దస్య అసకృదావృత్తజ్ఞానవాచిత్వాత్ అసకృదావృత్తమేవ వేదనం శాస్త్రార్థ ఇత్యుక్తమ్.

125. ఆత్మత్వోపాసనాధికరణే-- జీవబ్రహ్మణోర్భిన్నత్వాత్ జీవాదన్యత్వేన బ్రహ్మోపాస్యమిత్యాశఙ్క్య, 'త్వం వా అహమస్మి' ఇత్యాదిషు పూర్వోపాసకైః బ్రహ్మణోహమితి అనుసన్ధానదర్శనాత్ అర్థాన్తరభూత స్యాపి తస్యాత్మనః అన్తర్యామిత్వేన అహమిత్యనుసన్ధనస్యావిరుద్ధత్వాచ్చ ఆత్మత్వేనోపాసనమిత్యుక్తమ్.

126. ప్రతీకాధికరణే-- ప్రతీకోపాసనేపి బ్రహ్మణ ఏవోపాస్యత్వాత్ ఆత్మత్వేనోపాసనం కర్తవ్యమిత్యా శఙ్క్య, ఉత్కృష్టే నికృష్టదృష్ట్యయోగేన బ్రహ్మణో దృష్టివిశేషణత్వేన ప్రతీకానామేవ ఉపాస్యత్వాత్ న ఆత్మత్వేనోపాసనమిత్యుక్తమ్.

127. ఆదిత్యాదిమత్యధికరణే-- ఉద్గీథాదీనాం ఫలసాధనతయోత్కృష్టత్వాదాదిత్యాదిషు ఉద్గీథాదిదృష్టిః కార్యేత్యాశఙ్క్య ఆదిత్యాదిదేవతారాధనద్వారేణైవ కర్మణాం ఫలసాధనత్వేన ఆదిత్యాదీనామేవ ఉత్కృష్టత్వాదుద్గీథా దావాదిత్యాదిదృష్టిః కార్యేత్యుక్తమ్.

128. ఆసీనాధికరణే-- ఏవమనుతిష్ఠేదితి విశేషాభిధానాభావాత్ ఆసీనః శయానస్తిష్ఠన్ గచ్ఛన్ వా అనుతిష్ఠేదిత్యాశఙ్క్య ఆసీనస్యైవ ధ్యానాపేక్షితైకాగ్రచిత్తతాసమ్భవాత్ ఆసీన ఏవానుతిష్ఠేదిత్యుక్తమ్.

129. ఆప్రయాణాధికరణే-- ఏకస్మిన్నే వాహని శాస్త్రార్థస్య కృతత్వాత్ తావతైవ పరిసమాపనీయముపా సనమిత్యాశఙ్క్య 'స ఖల్వేవం వర్తయన్యావదాయుష'మితి శ్రవణాదామరణాత్ అనువర్తనీయమిత్యుక్తమ్.

130. తదధిగమాధికరణే-- 'ఏవం విది పాపం కర్మ నశ్లిష్యతే', 'సర్వే పాప్మానః ప్రదూయన్త' ఇత్యాదివాక్యోక్త కర్మణామశ్లేషవినాశౌ 'నాభుక్తం క్షీయతే కర్మ' ఇత్యాదినా విరోధాన్నోపపద్యేతేత్యాశఙ్క్య నాభుక్తవచనస్య కర్మణాం ఫలజనకశక్తిదార్ఢ్యవిషయత్వాత్ అశ్లేషవినాశశ్రుత్యోర్విద్యయా ఉత్పత్స్యమానకర్మశక్తిప్రతిబన్ధోత్పన్న కర్మశక్తివినాశకరణ విషయత్వాచ్చ విరోధాభావాదుపపద్యేతే ఇత్యుక్తమ్.

131. ఇతరాధికరణే-- సుకృతస్య శాస్త్రీయత్వాత్ తత్ఫలస్య కేషాఞ్చిదిష్టత్వదర్శనాచ్చ పుణ్యస్య విద్యా న విరోధ ఇతి తదశ్లేషవినాశానన్త ఇత్యాక్షిప్య విద్యాఫలవిరోధిసామ్యాత్ 'సుకృతదుష్కృతే ధూనుత' ఇతివ్యపదేశాచ్చ సుకృతస్యాపి అశ్లేషవినాశావుక్తౌ.

132. అనారబ్ధకార్యాధికరణే-- 'సర్వే పాప్మానః ప్రదూయన్త' ఇత్యవిశేషేణ శ్రవణాత్ ఆరబ్ధకార్యయోరపి అశ్లేషవినాశావిత్యాశఙ్క్య 'తస్య తావదేవ చిరం' ఇత్యాదిశ్రవణాదనారబ్ధకార్యయోరేవేత్యుక్తమ్.

133. అగ్నిహోత్రాద్యధికరణే-- అశ్లిష్టఫలతయోక్తపుణ్యవదగ్నిహోత్రాద్యాశ్రమధర్మాణామపి పుణ్యత్వావిశేషాత్ ఫలాశ్లేషావశ్యంభావేన నిష్ఫలేऽనుష్ఠానే ఇచ్ఛాయా: అసమ్భవాత్ అగ్నిహోత్రాదీనా మననుష్ఠానమిత్యాశఙ్క్య 'తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి' ఇత్యాదావగ్నిహోత్రాదీనాం విద్యోత్పత్త్యర్థత్వస్య శ్రుతత్వాత్ ఫలాశ్లేషాసమ్భవేన విద్యాఖ్యకార్యనిష్పత్తయే తాన్యనుష్ఠేయానీత్యుక్తమ్.

134. ఇతరక్షపణాధికరణే-- ప్రారబ్ధకర్మణ: ఏకశరీరావసానతామాశఙ్క్య తస్య భోగేనైవ క్షపయితవ్యతానియమేన ఏకశరీరావసాననియమో నాస్తీత్యుక్తమ్.

ఇతి చతుర్థాధ్యాయస్య ప్రథమపాద:.

ద్వితీయే ఉత్క్రాన్తిపాదే ఉత్క్రాన్తిప్రకారశ్చిన్త్యతే. తత్ర

135. వాగధికరణే-- 'వాఙ్మనసి సమ్పద్యత' ఇత్యత్ర వాగ్వృత్తేర్మనసి సమ్పత్తిరిత్యాశఙ్క్య, వాక్ఛబ్దస్య వాగ్వృత్తివాచిత్వాభావాత్ ఇన్ద్రియస్యైవ మనసిసమ్పత్తిరిత్యుక్తమ్.

136. మనోऽధికరణే 'మన: ప్రాణ' ఇత్యాదివాక్యేన మనస: ప్రాణే లయ ఇత్యాశఙ్క్య, ప్రాణస్య మన:ప్రకృతిత్వాభావాత్ ప్రాణేన సంయోగమాత్రమిత్యుక్తమ్.

137. అధ్యక్షాధికరణే-- 'ప్రాణస్తేజసి' ఇతి శ్రవణాత్ ప్రాణస్య తేజసి సమ్పత్తి: ఇత్యాశఙ్క్య 'ఆత్మానమన్తకాలే సర్వే ప్రాణా: అభిసమాయన్తి' ఇతి జీవోపగమశ్రవణాత్ జీవేన సంయుజ్య తేన సహ తేజస్సమ్పత్తావపి 'ప్రాణస్తేజసి' ఇతి నిర్దేశోపపత్తేశ్చ ప్రాణో జీవేన సంపద్యత ఇత్యుక్తమ్.

138. భూతాధికరణే-- 'ప్రాణస్తేజసి' ఇతి శ్రవణాత్ జీవేన సంయుక్తస్య ప్రాణస్య తేజోమాత్రేణ సంపత్తిరిత్యాశఙ్క్య, 'పృథ్వీమయ ఆపోమయ:' ఇత్యాదినా పఞ్చరతో జీవస్య సర్వభూతమయత్వశ్రుతే: భూతాన్తరసంసృష్టతేజసి సమ్పత్తిరిత్యుక్తమ్.

139. ఆసృత్యుపక్రమాధికరణే-- 'అథ మర్త్యోऽమృతో భవతి' ఇత్యాదివాక్యే 'బ్రహ్మ సమశ్నుతే' ఇతీహైవామృతత్వవచనాత్ విదుష ఉత్క్రాన్తిర్నాస్తీత్యాశఙ్క్య, 'తయోర్ధ్వమాయన్నమమృతమేతి' ఇతి విదుషోऽప్యుత్క్రాన్తే: దర్శనాత్. 'అథ మర్త్య' ఇత్యాదిశ్రవణస్యాదగ్ధదేహసమ్బన్ధస్య ఉత్తరపూర్వాఘయో: అశ్లేషవినాశరూపామృతత్వ ప్రతిపాదన- పరత్వాచ్చ విదుషోऽప్యుత్క్రాన్తిరస్తీతి సా చ నాడీప్రవేశాత్ విద్వదవిదుషో: సమానేత్యుక్తమ్.

140. పరసమ్పత్త్యధికరణే-- జీవసంయుక్తాని తేజ:ప్రభృతిభూతాని యథాకర్మ యథావిద్యం చ స్వకార్యాయ గచ్ఛన్తీత్యాశఙ్క్య, 'తేజ: పరస్యాం దేవతాయామ్' ఇత్యాదిశ్రవణాత్ తాని పరమాత్మని సమ్పద్యన్త ఇత్యుక్తమ్.

141. అవిభాగాధికరణే-- తేజ:ప్రభృతీనాం సర్వకారణభూతే పరమాత్మని లయ ఇత్యాశఙ్క్య, 'మనసి సమ్పద్యత' ఇతి అస్యానుషఙ్గాత్ తస్య చ సంయోగవాచిత్వాత్ పరమాత్మని తేషాం సంయోగ ఇత్యుక్తమ్.

142. తదోకోऽధికరణే-- నాడీనాం దుర్వివేచత్వాత్ 'తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి' ఇతి మూర్ధన్య నాడ్యోర్ధ్వగమనమనియతమిత్యాశఙ్క్య, పరమాత్మప్రసాదేన ప్రకాశితద్వారత్వాత్ మూర్ధన్యనాడ్యోర్ధ్వగమనం నియతమిత్యుక్తమ్.

143. రశ్మ్యనుసారాధికరణే-- 'అథైతైరేవ రశ్మిభిరూర్ధ్వమాక్రమత' ఇతి వాక్యేనోక్తం రశ్మ్యనుసారేణైవ గమనం న నియతమ నిశి మృతస్య రశ్మ్యనుసారాసమ్భవాదిత్యాశఙ్క్య, నిదాఘసమయే నిశ్యపి ఉష్మోపలమ్భాత్ రశ్మిసద్భావావ- గమాత్ రశ్మ్యనుసారేణైవ గమనమిత్యుక్తమ్.

144. నిశాధికరణే-- 'దివా చ శుక్లపక్షశ్చ' ఇత్యాదౌ 'విపరీతం తు గర్హితమ్' ఇతి నిశి మరణస్య గర్హితత్వాత్ అధోగతిహేతుత్వాచ్చ నిశి మృతస్య బ్రహ్మప్రాప్తిర్నాస్తీత్యాశఙ్క్య, విదుష ఉత్తరపూర్వాఘయో: అశ్లేషవినాశాత్

ఆరబ్ధకార్యయోరనుభవేన వినష్టత్వాచ్చ, బన్ధహేత్వభావాత్ 'విపరీతం తు గర్హితమ్' ఇత్యస్యావిద్వద్విషయత్వాచ్చ నిశి మృతస్యాపి బ్రహ్మప్రాప్తిరస్తీత్యుక్తమ్.

145. దక్షిణాయనాధికరణే-- 'అథ యో దక్షిణే ప్రమీయత' ఇతి వాక్యే దక్షిణాయనమృతస్య చన్ద్రప్రాప్తిశ్రవణాత్ చన్ద్రం ప్రాప్తానాం 'అథైతమేవాధ్వానం పునర్నివర్తన్త' ఇతి పునరావృత్తిశ్రవణాత్ దక్షిణాయనమృతస్య బ్రహ్మప్రాప్తి-ర్నాస్తీత్యాశఙ్క్య, అవిదుషామేవ చన్ద్రం ప్రాప్తానాం పునరావృత్తి:, విదుషాం తు చన్ద్రం ప్రాప్తానాం 'తస్మాద్ బ్రహ్మణో మహిమానమాప్నోతి' ఇతి వాక్యవిశేషాత్ బ్రహ్మప్రాప్తిశ్రుతే:, దక్షిణాయనమృతానామపి బ్రహ్మప్రాప్తిరస్తీత్యుక్తమ్.

ఇతి చతుర్థాధ్యాయస్య ద్వితీయ: పాద:.

ఉత్క్రాన్తిశ్చిన్తితా. అథ తృతీయేన గతిపాదేన మార్గశ్చిన్త్యతే.

146. అర్చిరాద్యధికరణే-- ఛాన్దోగ్యే కౌషీతకిప్రభృతిషు బహుధారామ్నాత్ బ్రహ్మవిదామర్చరాదినైవ గతిరితి నియమోనాస్తీత్యాశఙ్క్య సర్వత్రాపి అర్చరాదిమార్గైకత్వ ప్రత్యభిజ్ఞానాత్ ఏక ఏవ మార్గ: ఇతి తేనైవ సర్వే గచ్ఛన్తీత్యుక్తమ్.

147. వాయ్వధికరణే-- ఛాన్దోగ్యే వాజసనేయకే చ ఆదిత్యాత్పూర్వమభిహితయో: వాయుదేవలోకయో: శ్రౌతక్రమావిశేషాదనియమేన ప్రాప్తిరిత్యాశఙ్క్య వాయుదేవలోకశబ్దాభ్యాం సామాన్యవిశేషరూపాభ్యా మేకస్యైవ ప్రతిపాదనార్థభేదాభావేన నానియమనేన ప్రాప్తిరిత్యుక్తమ్.

148. తటిదధికరణే-- కౌషీతకినాం 'స వాయులోకం స వరుణలోకం' ఇత్యాదివాక్యే వాయోరనన్తర నిర్దిష్టానాం వరుణాదీనాం యథాపాఠం తత్రైవ నివేశేత్యాశఙ్క్య తటిద్వరుణయోర్మేఘోదరోపరి అథో భావావస్థానరుపసమ్బన్ధాత్ తటితోకనన్తరం వరుణాదీనాం నివేశ ఇత్యుక్తమ్.

149. అతివాహికాధికరణే-- అర్చిరాదిప్రతిపాదకవాక్యానాం లౌకికమార్గోపదేశసరూపత్వాత్ అర్చిరాదయో మార్గచిహ్నభూతా: అథవా అహరాదీనాం మార్గచిహ్నత్వానుపపత్తే: లోకశబ్దశ్రవణాత్ తే భోగభూమయ ఇత్యాశఙ్క్య 'తత్పురుషోకమానవస్స ఏనాన్ బ్రహ్మ గమయతీత్యుపసంహారే గమయితృత్వశ్రవణాత్ పూర్వమప్యవిశేషేణైవ శ్రుతానాం తదేవ న్యాయ్యమితి అర్చిరాదికా అతివాహికా ఇత్యుక్తమ్.

150. కార్యాధికరణే-- హిరణ్యగర్భముపాసీనాన్ అతివాహికా గమయన్తి. తస్యైవ దేశకాలవిశేషవత్తయా తత్ప్రాప్త్యర్థగత్యుపపత్తేరితి బాదరిమతమనూద్య 'స ఏనాన్ బ్రహ్మ గమయతి' ఇతి బ్రహ్మశబ్దస్య పరమాత్మన్యేవ ముఖ్యవృత్తత్వాత్ పరమాత్మనస్సర్వగతత్వేపి నిరవశేషావిద్యానివృత్త్యర్థం దేశవిశేషగత్యుపపత్తే:, పరమేవ బ్రహ్మోపాసీనాన్ నయన్తీతి జైమినిమతేనాపోహ్య 'తద్య ఇత్థం విదు: యే చేమేఽరణ్యే శ్రద్ధాం సత్యం చ ఇత్యుపాసతే తే అర్చిషమభిసమ్భవన్తి' ఇతి పఞ్చాగ్నివిద్యానిష్ఠానాం పరబ్రహ్మోపాసకానాఞ్చ అర్చిరాదిశ్రవణాత్ ప్రతీకాలమ్బన-వ్యతిరిక్తాన్నయతీతి స్వమతముపన్యస్తమ్.

ఇతి చతుర్థాధ్యాయస్య తృతీయపాద:..

ఏవమర్చిరాదిగతిర్నిరూపితా. అథ చతుర్థే ముక్తిపాదే ముక్తైశ్వర్యప్రకారశ్చిన్త్యతే. .తత్ర

151. సమ్పద్యావిర్భావాధికరణే-- 'పరం జ్యోతిరుపసమ్పద్య స్వేన రూపేణాభినిష్పద్యత' ఇత్యభినిష్పత్తి శ్రవణాత్ సాధ్యేన రూపేణ ముక్తస్సమ్పద్యత ఇత్యాశఙ్క్య 'స్వేన రూపేణ' ఇతి స్వాభావికత్వశ్రవణాత్, అభినిష్పత్తిశబ్దస్య అభివ్యక్తావపి ప్రయోగాత్, స్వాభావికరూపేణావిర్భవతీత్యుక్తమ్.

152. అవిభాగేనదృష్టత్వాధికరణే-- 'నిరఞ్జన: పరమం సామ్యముపైతి' ఇతి ముక్తస్య సామాన్యప్రతిపత్తి శ్రవణాత్ పృథగ్భూతస్యైవ సామ్యసమ్భవాత్ ముక్త: స్వస్మాత్పృథగ్భూతమేవ పరమాత్మానమనుభవతీత్యాశఙ్క్య

ప్రత్యగాత్మస్వరూపస్య బ్రహ్మప్రకారతైకస్వభావాత్ తస్య నిరస్తావిద్యాతిరోధానతయా యాథార్థ్యేన దృష్టత్వాత్, ప్రకారభూతస్యాపి గుణాష్టకయోగేన పరమాత్మత్వసమ్భవాచ్చ, అవిభాగేనానుభవతీత్యుక్తమ్.

153. బ్రాహ్మాధికరణే-- 'స్వేన రూపేణాభినిష్పద్యత' ఇత్యత్ర అభినిష్పద్యతయోక్తం కిం అపహత పాప్మత్వాదికమేవ ఉత జ్ఞానమాత్రమేవ, ఉతోభయమితి విషయే ముక్తమధికృత్య అపహతపాప్మత్వా ద్యుపన్యాసాత్ తేనైవ రూపేణ ఆవిర్భవతీతి జైమినిమతమనూద్య 'విజ్ఞానఘన ఏవ' ఇత్యాదిషు జ్ఞానమాత్రమేవాస్య స్వరూపమిత్యవగమాత్, అపహతపాప్మత్వాదిశబ్దానాం శోకాద్యభావపరత్వాచ్చ, జ్ఞానమాత్రస్వరూపేణావిర్భవతి ఇత్యౌడులోమిమతముపన్యస్య పక్షద్వయోఽప్యన్యతరశ్రుతిబాధాత్ 'విజ్ఞానఘన ఏవ' ఇత్యవధారణస్య ఏకదేశజడత్వశఙ్కాపి ఉదాసపరత్వేన గుణాన్తరప్రతిక్షేపకాభావాత్ ఉభయరూపేణ ఆవిర్భవతీతి స్వమతేన మతద్వయం ప్రతిక్షిప్తమ్.

154. సఙ్కల్పాధికరణే-- సత్యసఙ్కల్పత్వేన వ్యవహ్రియమాణానాం రాజ్ఞాం కార్యనిష్పాదనే ప్రయత్నసాపేక్షత్వ దర్శనాత్ ముక్తస్యాపి ప్రయత్నసాపేక్షైవ పిత్రాదిసృష్టిరిత్యాశఙ్క్య 'సఙ్కల్పాదేవాస్య పితర: సముపతిష్ఠన్తి' ఇత్యవధారణాత్ ప్రయత్నాపేక్షత్వే ప్రమాణాభావాచ్చ సఙ్కల్పమాత్రాదేవ సృష్టిరిత్యుక్తమ్.

155. అభావాధికరణే-- శరీరస్య దు:ఖహేతుత్వాత్ ముక్తస్య శరీరం న ఇతి బాదరిమతమనూద్య 'స ఏకధా భవతి' ఇత్యాదిషు ముక్తస్యానేకధాభావ శ్రవణాత్ అచ్ఛేదస్య నిరవయవస్య శరీరేణ వినా అనేకీభావానుపపత్తే:. కర్మకృతశరీరస్యైవ దు:ఖహేతుత్వాచ్చ సశరీర ఏవాయమితి జైమినిమతేన ప్రతిక్షిప్య సత్యసఙ్కల్పత్వాచ్చ శ్రుత్యా ఇచ్ఛానురోధేన కదాచిత్సశరీర:, అశరీరశ్చ కదాచిదితి స్వమతముపన్యస్తమ్.

156. జగద్వ్యాపారవర్జాధికరణే-- ముక్తస్య భగవతా పరమసామ్యాపత్తిశ్రవణాత్ జగన్నియమనాదికమపి ముక్తస్యైశ్వర్యమిత్యాశఙ్క్య జగన్నియమనప్రతిపాదనేషు పరమాత్మన: ప్రకృతత్వాన్ముక్తస్య సన్నిహితత్వాచ్చ, భోగమాత్రసామ్యలిఙ్గాచ్చ, జగద్వ్యాపారవర్జమిత్యుక్తమ్.

అనావృత్త్యధికరణే-- భగవతా స్వతన్త్ర్యాన్ముక్తస్య పునరావృత్తిస్సమ్భవతీత్యాశఙ్క్య 'ఇమాం మానవమావర్తనం న అవర్తన్త' ఇతి తదనావృత్తిశ్రవణాత్, ఆశ్రితవ్యాముగ్ధస్య భగవత: తన్నివర్తనసఙ్కల్పాసమ్భవాచ్చ న ముక్తస్య పునరావృత్తి: ఇత్యుపసంహృతమ్.

ఇతి చతుర్థాధ్యాయే చతుర్థపాద:. ఇతి చతుర్థాధ్యాయ:, శాస్త్రఞ్చ సమాప్తమ్.

ఇతి మహాచార్యైరుపన్యస్తాధికరణార్థసఙ్గ్రహ:.

అధికరణార్థసఙ్గ్రహము

పరమకారుణికుడు భగవంతుడునైన శ్రియఃపతి, జనులందరకు గ్రహింపదలచిన యిష్టములను వాని సాధనములను అట్లే విడువగోరెడి అనిష్టములను వాని సాధనములయొక్క గ్రాహ్యాగ్రాహ్యములను (స్వీకరింపదగిన,త్యజింపదగిన వానిని) విభజించుటకొరకు "తమస్సును హరించుటకు సదసత్పదార్థములను (ఉన్నవిగను, లేనివిగను వ్యవహరింపబడు నట్టి వస్తువులను) తెలిసికొనుటకును ప్రాకాశించు దీపమువలె ప్రమాణమును (వేదశాస్త్రమును) కరుణగల పరమాత్మ యిచ్చుచున్నాడని" చెప్పినట్లుగా వేదాఖ్యమను ప్రమాణమునిచ్చి అవతారములద్వారా వేదాన్తార్థములను విశదపఱచెను. "నారాయణునినుండి ఉత్పన్నమైన అజ్ఞానము కృతయుగమునందు ఉన్నదున్నట్లుగనే యుండెను. తరువాతికాలమున కొంతమార్పుగలిగి ద్వాపరమున ఖిలమాయెను. ఈవిధముగ విడిపోయిన వేదభాగమును గ్రహించలేక సంశయగ్రస్తులైన బ్రహ్మాదిదేవతలు నారాయణుని శరణుపొందిరి. వారిచే ప్రార్థింపబడిన పురుషోత్తముడు సత్యవతియందు పరాశరునివలన మహాయోగిగా నవతరించి లోపించుచున్న వేదములను విభజించి ఉద్ధరించెను. ముందుగా నాలుగు భాగములుగను, మరల వానిని 24 భాగములుగను, తిరిగి 10 శాఖలుగను, తదుపరి 1000 శాఖలుగను, యింకను 12 భాగములుగను కృష్ణద్వైపాయనులు వేదములను విభజించి వేదవ్యాసులని ప్రసిద్ధినొందిరి. వేదార్థములను తెలియజేయుటకొరకు బ్రహ్మ సూత్రములను రచించిరని" చెప్పబడినట్లుగా జ్ఞానమును కోల్పోయిన బ్రహ్మాదులచే ప్రార్థింపబడిన భగవానుడగు నారా యణుడు వ్యాసుడుగా నవతరించి వేదములనుద్ధరించి వానిని విభజించి వేదార్థమును తెలియుటకై సూత్రములను రచిం పబోవుచూ వేదపూర్వభాగమగు కర్మమీమాంసాభాగమును వివరించుటకై తమశిష్యుడగు జైమినిమహర్షిచేత రచింపబడిన పూర్వమీమాంసాసూత్రములను అంగీకరించి వేదోత్తరభాగవివరణముకొఱకు బ్రహ్మసూత్రములను స్వయముగ తానే రచిం చిరి. కనుక 'అథాతో ధర్మజిజ్ఞాసా' అను మీమాంసాసూత్రముమొదలిడి "అనావృత్తిః శబ్దాత్ అనావృత్తిః శబ్దాత్" అను చివరి బ్రహ్మసూత్రమువరకును (పూర్వోత్తరభాగములుగా నున్న వేదమనమడు ఒకే సంపూర్ణప్రబంధమునకు వ్యాఖ్యాన ముగా) ఒకే శాస్త్రము అని వ్యవహారము. బ్రహ్మసూత్రములకు మొదటిసారిగా వృత్తి అనబడు వ్యాఖ్యను రచించిన బోధా యన మహర్షిచేతనూ "ఈ శారీరకశాస్త్రము జైమిని రచించిన 16 అధ్యాయములతో కూడ చేరి ఒకటిగనే యున్నది. కనుక పూర్వోత్తరమీమాంసాలు కలిసి ఒకే శాస్త్రమగుట కుదిరినది" అని చెప్పబడినది.

జైమిని రచించిన మీమాంసాశాస్త్రముచే పశుపుత్రవృష్టి అన్నస్వరాగాదిరూపములగు ఐహికఫలములను సాధిం చెడి ధర్మమునిరూపించబడుచున్నది. మీమాంసాశాస్త్రమున మొదటి అధ్యాయమునందు విధి, అర్థవాదము,మంత్ర,నామధే యములుగా విభజింపబడియున్నవేదమునకు ధర్మమున ప్రామాణ్యము నిరూపింపబడినది. విధివాక్యములద్వారా విహిత కర్మలయందు ప్రవృత్తిని, నిషిద్ధకర్మలయందు నివృత్తిని, అర్థవాదవాక్యములద్వారా తత్తద్దేవతాద్రవ్యములయొక్క ప్రాశస్త్య మును (గొప్పతనమును) మంత్రవ్యాములద్వారా అనుష్ఠింపదగిన కర్మలను, నామధేయములద్వారా ధాత్వర్థనిరూపణ ములు చేయబడుచున్నవి.

రెండవఅధ్యాయమున- శబ్దాంతర, అభ్యాస, సంఖ్యా, గుణ, ప్రక్రియానామధేయములుగా కర్మవిభాగము నిరూపింప బడినది. మూడవ అధ్యాయమున శ్రుతి, లింగము, వాక్యము, ప్రకరణము, స్థానము, సమాఖ్య అనబడు ఆరుప్రమాణము లచే అంగక్రియావిచారము చేయబడినది. నాల్గవ అధ్యాయమున క్రత్వర్థపురుషార్థములలోని ప్రయుక్తి నిరూపింపబడినది. అయిదవ అధ్యాయమున శ్రుత్యాదిప్రమాణములయొక్క క్రమము నిరూపింపబడినది. ఆరవ అధ్యాయమున అధికారి, ఏడవ అధ్యాయమున సామాన్యాతిదేశము, ఎనిమిదవ అధ్యాయమున విశేషాతిదేశము, తొమ్మిదవ అధ్యాయమున ఊహ యు, పదవఅధ్యాయమున బాధయు, పదకొండవ అధ్యాయమున తంత్రమును, 12వ అధ్యాయమున ప్రసంగమును నిరూ పింపబడినది. తరువాత సంకర్షణమనబడు నాల్గు అధ్యాయములచే దేవతాస్వరూపము నిరూపింపబడినది. ఈవిధముగా జైమినిచే రచింపబడిన మీమాంసాశాస్త్రముచే 16అధ్యాయములలో వేదపూర్వభాగప్రతిపాద్యమగు కర్మ నిరూపింపబడెను.

తరువాత శారీరకము (శరీరమునందున్న ఆత్మకు సంబంధించినది) అయిన బ్రహ్మ నిరూపణము నాలుగు అధ్యాయములచేత చేయబడినది. అందు మొదటిరెండప అధ్యాయములయందు చేతనుడైన జీవునికంటెను, అచేతనమయిన ప్రకృతికంటెను విలక్షణుడు (భిన్నుడు) అయినట్టివాడును, జగత్తునంతటికిని ఒకే కారణమయినవాడునగు పరబ్రహ్మము యొక్కస్వరూపము తెలియజేయబడినది. చివరి రెండధ్యాయములచేతను ఉపాసనఫలము వివరింపబడినది. ఇందు సమన్వయాధ్యాయమనబడు ప్రథమాధ్యాయమున ఉపనిషద్వాక్యముల తాత్పర్యమును పర్యాలోచించుటద్వారా బ్రహ్మ కారణమని చెప్పబడినది. అందు మొదటిదగు అయోగవ్యవచ్ఛేదపాదమున బ్రహ్మమే జగత్కారణమని సమర్థింపబడెను. చతుస్సూత్రియనబడు మొదటి నాలుగు సూత్రములచేత వేదాంతశాస్త్రము ఆరంభించదగినదికాదను శంక పరిహరింపబడినది. మొదటిదగు జిజ్ఞాసాధికరణమున బ్రహ్మవిచారము ఆరంభించవలసినది కాదు అను శంక పరిహరింపబడినది. (ఈ పదము వలన ఈ యర్థము తెలియనగును. ఈ వస్తువు ఈ పదముచే బోధింపబడును అను జ్ఞానము ముందు ముందుగా పెద్దలవ్యవహారమువలన తెలియును. గోవును తీసుకొనిరమ్ము గోవును బంధించుము మొదలగు వాక్యముల వలన అనగా పెద్దలు వ్యవహరించుటవలన బాలుడు ఆనయన-బంధనాదిక్రియలయందన్వయించు పదార్థము గోశబ్దముచేత గ్రహింపవలసినదను జ్ఞానమును పొందును. దీనిని వృద్ధవ్యవహారమువలన గల్గెడి పదపదార్థజ్ఞానమందురు. ఈవాధమగు వృద్ధవ్యవహారమునకంటె వేరుగా మొదటి జ్ఞానము ఏర్పడుట కుదరదు కనుకను, వ్యవహారమునందు క్రియలో అన్వయించెడి పదార్థములే పదములచేత తెలియబడునవి కనుకను, పదములకు వాక్యములకు క్రియాన్వితములుగాని సిద్ధరూప వస్తువులను బోధించు సామర్థ్యము లేనందున ఏ క్రియయందు అన్వయించునట్లు కనబడని బ్రహ్మమనబడు సిద్ధపదార్థమును వేదాంతవాక్యములెట్లు బోధించును. వేదాంతవాక్యములు బ్రహ్మనుబోధించలేవు కనుక వేదాంతవాక్యవిచారరూపమగు బ్రహ్మవిచారమును ఆరంభించి ప్రయోజనము లేదు శంక ఈ విధముగ పరిహరింపబడినది. అమ్మ మొదలగు పదములు అంగుళిచే చూపబడి అనేక పర్యాయములు ప్రయోగించుటచే సిద్ధమగు అర్థమును బోధించును కనుక వ్యవహారముకంటే ముందుగా మొదటి జ్ఞానము కలుగదనుట యుక్తముగాదు. నీతండ్రి సుఖముగా నున్నాడు అనుచోట వ్యవహారముననను సిద్ధవస్తు జ్ఞానము గల్గును. కనుక వేదాంతవాక్యములు సిద్ధరూపమగు బ్రహ్మను బోధించుటయందు సమర్థములే గనుక అప్రమాణములు గావు. అట్టి వాక్యములచే తెలియబడు బ్రహ్మవిచారము చేయదగినదే అని జిజ్ఞాసాధికరణమున నిరూపింపబడినది.

2. జన్మాద్యధికరణము -- శబ్దములకు పరినిష్పన్నవస్తుబోధనశక్తియున్నను, లక్షణముద్వారా తెలియబడిన వస్తువే శబ్దముచే బోధింపబడునుగాన, విశేషణములు విశేష్యమును వేరుచేయునవిగనుక జగజ్జన్మాదులు విశేషణములు అగుటచే బ్రహ్మలక్షణమగుట కుదరదు. ముందు గ్రహింపబడిన వేరొక ఆకారములేనందున వానికి ఉపలక్షణములుగాను నుండుట కుదరదు గనుక బ్రహ్మ వేదాంతములచే తెలియదగినది గాదని పూర్వపక్షము. విరుద్ధములుగాని విశేషణములు విశేష్యమును వేరుజేయవు. సర్వజ్ఞాదులకు పూర్వము గ్రహింపబడిన వేరెక ఆకారముకుదురుటవలన, జన్మాదులు విశేషణములును ఉపలక్షణములుమగనుక బ్రహ్మలక్షణమగుటకుదురునని బ్రహ్మ వేదాంతవాక్యములచే తెలియనగును.

3. శాస్త్రయోనిత్వాధికరణము-- బ్రహ్మము లక్షణముచే గ్రహింపబడునదయిననూ జగత్తునకు కారణముగా బ్రహ్మ అనుమానప్రమాణముచేతనే తెలియనగును. వేరొక ప్రమాణముచే తెలియలేనివిషయమునే శాస్త్రము (వేదము) తెలియజేయునుగాన వేదాంతములు బ్రహ్మమును తెలుపవని పూర్వపక్షము. సామాన్యతో దృష్టానుమానమునకు జీవునకంటె వేరయినవాడనుటలేదుగనుక. బ్రహ్మము ప్రమాణాంతరముచే తెలియబడుటలేదని వేదాంతములు బ్రహ్మమును తెలియజేయదగునని సమాధానము.

4. సమన్వయాధికరణము -- బ్రహ్మము వేరు ప్రమాణముచే తెలియబడనిదయిననూ ప్రవృత్తినివృత్తులు లేనందున

ప్రయోజనములేకపోవుటచే శాస్త్రము ప్రమాణము గాదని పూర్వపక్షము. సిద్ధరూపమయిననూ హద్దులేని ఆనందరూపమ గుటచే పరమపురుషార్థమగుటచేనూ బ్రహ్మమునందు శాస్త్రము ప్రమాణమగుట కుదురును. ఇట్లు చతుస్సూత్రిచేత వేదాంతవాక్యములకు బ్రహ్మమందు ప్రామాణ్యము సమర్థించుట, పరీక్షించి నిర్ధారించుటలు చేయబడినవి.

5. ఈక్షత్యధికరణము --'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' అనుచోట ఇదంశబ్దముచే తెలియబడు అచేతనమునకు సచ్ఛబ్దము కారణముగనుక, కారణమునకు కార్యముతో సమానముగా నుండుట తప్పక కావలసినది కనుక, అచేతనమయిన ప్రధానమే సచ్ఛబ్దముచే ప్రతిపాదింపబడు కారణమని పూర్వపక్షము. సంకల్పము వినబడుటవలన చేతనాచేతనములు శరీరముగాగల పరమాత్మకే అన్నిలక్షణములు కుదురును గనుక సచ్ఛబ్దముచేత తెలియబడువాడు పరమాత్మయే.

6. ఆనందమయాధికరణము -- 'తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాదన్యోఽన్తర ఆత్మాఽఽనందమయః', అనుచోట శారీరః అని జీవునకు మాత్రమే యుండు శరీరసంబంధము వినబడుటచేత ఆనందమయుడు జీవుడు అని పూర్వపక్షము. నిరతిశయానందసంబంధమువలన పరమాత్మయందు చేతనాచేతనములు శరీరముగా యుండుటవలననూ శరీరసంబంధము సంభవించును గనుక ఆనందమయుడు పరమాత్మయేనని సిద్ధాంతము.

7. అంతరధికరణము -- శరీరమాత్రముచే పరమాత్మయందు ఆనందాదిసంబంధము సంభవించిననూ, కరచరణాదులతో కూడిన శరీరముతో ఉపకరణ-ఉపకరణిభావము జీవునియందే యుండును. అంతరాదిత్యవిద్యయందు హిరణ్యశ్మశ్రుః మొదలగు వాక్యములచే శరీరసంబంధమే వినబడుటచే ఆదిత్యమండలముననున్నవాడు జీవుడని తెలియుటచే,'స యశ్చాయం పురుషే యశ్చాసావాదిత్యే స ఏకః' అను వాక్యము ఆనందమయుడును ఆదిత్యమండలమున నున్నవాడును ఏకడేనని తెలుపుటచే ఆనందమయుడు జీవుడని పూర్వపక్షము. అంతరాదిత్యవిద్యయందే జీవునియందుండని అపహతపాప్మత్వాదిగుణములు వినబడుటచేతను, పరమాత్మకును కరచరణాదులతో కూడిన అప్రాకృతికమైన నిత్యశరీరముండుట వలననూ ఆదిత్యమండలమధ్యమున నున్నవాడు పరమాత్మయేనని, ఆనందమయుడును అతడేనని సిద్ధాంతము.

8. ఆకాశాధికరణము -- 'సర్వాణి హ వా ఇమాని భూతాని ఆకాశాదేవ సముత్పద్యన్తే' అని ఆకాశశబ్దముచేత చెప్పబడుటవలన ఆకాశమే జగత్తునకు కారణమని శంక. సర్వాణి భూతాని అని సర్వశబ్దముచే తెలియబడు చేతనాచేతనాత్మకమగు ప్రపంచమునకు ఆకాశము కారణమగుట కుదరదుగనుక, 'ఆ సంమంతాత్ కాశతే' - అంతటను ప్రకాశించునది అను వ్యుత్పత్తిచేత ఆకాశశబ్దము పరమాత్మపరమగుటకుదురుటచేతను, ఆకాశశబ్దముచే తెలియబడువాడు పరమాత్మయే.

9. **ప్రాణాధికరణము** -- చేతనములన్నియు ప్రాణముచే ధరింపబడుటచే, ప్రసిద్ధమగు ప్రాణము జగత్కారణమని శంక. శిలాకాష్ఠాదులలో చేతనస్వరూపమందును నది కుదరదుగనక, ప్రాణయతి జీవింపజేయునది అను వ్యుత్పత్తిచే బ్రహ్మము ప్రాణమునకును ప్రాణముకనుక, బ్రహ్మకుమాత్రమేనగు జగదంతర్యామిత్వలక్షణముచేత ప్రాణశబ్దవాచ్యుడు పరమాత్మయేనని సమాధానము.

10. జ్యోతిరధికరణము -- 'అథ యదతః పరో జ్యోతిర్దీప్యతే' అను వాక్యమున జ్యోతిశ్శబ్దము వినబడుటవలన ఆవాక్యమున విరోధిహేతువులేనందున ప్రసిద్ధమగు జ్యోతియే జగత్తునకు కారణముగా చెప్పబడినదని శంక. ఈవాక్యమున విరోధిహేతువులేకపోయిననూ ఆరంభవాక్యమున సర్వభూతములకు పాదమను విరోధిహేతువు వినబడుటచే జ్యోతిశ్శబ్దముచే తెలియబడునది ప్రసిద్ధజ్యోతిగాదు, పరమాత్మయేనని సమాధానము.

11. ఇంద్రప్రాణాధికరణము-- 'ప్రతర్దనో హ వై దైవోదాసిః' అను వాక్యమున 'మాముపాస్స్వ' - నన్ను ఉపాసించుము అని హితతమమయిన ఉపాసనమునందు కర్మగా చెప్పబడినది ఇంద్రశబ్దముతో వ్యపదేశింపబడుటవలన, ఆరంభమునసే త్వాష్ట్రహననరూపకారణముగనపడుటవలన, ఉపాసనకర్మగా చెప్పబడినవాడు ప్రసిద్ధుడయిన ఇంద్రుడని శంక. అనేకవాక్యములందు పరమాత్మధర్మములు కనబడుటవలన, మహావాక్యముకంటె ఆరంభము దుర్బలము కనుక ఇంద్రశబ్దముచే చెప్పబడినవాడు ఇంద్రశరీరకుడయిన పరమాత్మయేనని సిద్ధాంతము.

ప్రథమాధ్యాయమున ప్రథమపాదము ముగిసెను.

ప్రథమాధ్యాయము - ద్వితీయపాదము.

ప్రథమాధ్యాయమునందలి ప్రథమపాదముచేత చేతనాచేతనములకంటె భిన్నమైన జగత్కారణము ఉన్నదని నిరూపించబడినది. మిగిలిన మూడు పాదములచేత జగత్కారణము చేతనాచేతనములుగాదని ప్రతిపాదింపబడుచున్నది. అందు ద్వితీయపాదమునకు అస్పష్టజీవాదిలింగకపాదమని పేరు. దీనియందు ఆరు అధికరణములు కలవు.

12. సర్వత్రప్రసిద్ధ్యధికరణము. (1-2-1)

సర్వం ఖల్విదం బ్రహ్మ అను ఛాందోగ్యవాక్యమున ఇది అంతయు బ్రహ్మ అని చతుర్ముఖుని నుంచి స్థావరము(చలనము లేని అచేతనపదార్థము) వరకు అన్నియు ఒకటి అని ఉపదేశింప బడుటవలన, చతుర్ముఖునితో ఐక్యము జీవులకును కలుగుటచే బ్రహ్మశబ్దముచే నిర్దేశింపబడినవాడు జీవుడు కాగలడని శంకించి తజ్జలాన్ జగత్సృష్టిసంహారములు ప్రసిద్ధముగా ఉపదేశింపబడుటచే వానికి పరమాత్మసంబంధమే ప్రసిద్ధము గనుక సర్వము శరీరముగాగల పరమాత్మయందే సర్వతాదాత్మ్యము కుదురును. కనుక బ్రహ్మశబ్దముచే చెప్పబడినవాడు పరమాత్మయే గాని జీవుడు గాడు.

13. అత్త్రధికరణము. (1-2-2)

యస్య బ్రహ్మ చ క్షత్రం చ ఉభే భవత ఓదనః నిత్యానిత్యములు రెండును ఎవనికి ఆహారమో అను వాక్యమున కర్మవలన కలుగు భోగానుభవము చెప్పబడుటచే అనుభవించెడి వాడు జీవుడేనని ఆశంకించి, మృత్యువును ఉపసేచనము (నంజుడు) గా గొను సామర్థ్యముచే కలిగెడి చరాచరజగత్తుయొక్క సంహారమే భక్షణమని చెప్పబడుటచే అది పరమాత్మకు మాత్రమే తగిన గుణము గనుక (అత్తా) జగత్సంహర్త పరమాత్మయే.

14. అంతరధికరణము. (1-2-3)

ఏషోఽక్షిణి పురుషో దృశ్యతే అను వాక్యమున నేత్రమునకాధారముగానున్న పురుషుడు జీవుడా పరమాత్మయా యని సంశయము. ప్రత్యక్షానుమానాగమప్రమాణములచే జీవాదిత్యులకు కంటియందున్న ప్రతిబింబరూపియగు పురుషునిగా ప్రసిద్ధి యుండుటచే అక్షిపురుషుడు జీవాదిత్యులలో నొకరు అయిఉందురని సంశయము. సంయద్వామత్వాదిధర్మములు పరమాత్మయందే కుదురును గనుక వానికే కంటియందుండుట యశ్చక్షుషి తిష్ఠన్ మొదలగు వాక్యములందు ప్రసిద్ధమగుటచే నేత్రాంతర్వర్తిపురుషుడు పరమాత్మ.

15. అంతర్యామ్యధికరణము. (1-2-4)

యః పృథివ్యాం తిష్ఠన్ ఎవరు పృథివి యందు ఉండి అనువాక్యమున చెప్పబడిన అంతర్యామి ఇంద్రియాధీనజ్ఞానముగల విశేషయోగియగు జీవుడని శంకించి ఆ వాక్యమునందే పరమాత్మధర్మమగు సర్వనియమనము చెప్పబడుటవలన ద్రష్టా శ్రోతా అను శబ్దములు సాక్షాత్కారరూపములగుటచే నవి పరమాత్మయందును కుదురుటచే అంతర్యామి పరమాత్మయే.

16. అదృశ్యత్వాదిగుణకాధికరణము. (1-2-5)

అథ పరా యయా తదక్షరమధిగమ్యతే అను వాక్యమున అద్రేశ్యమ్ (చూడబడనిది) మొదలుగా నిషేధింపబడునది అక్షరశబ్దముచే ప్రతిపాదింపబడినది ప్రధానమనబడు ప్రకృతి. పృథివ్యాద్యచేతనములందలి దృశ్యత్వాదులు (సూక్ష్మమగు అచిత్తునందుండు ధర్మములతో సమానమగు) అక్షరమగు ప్రకృతికంటే వేరయినవాడు జీవుడని శంకించి, సర్వజ్ఞత్వాదులు పరమాత్మధర్మములుగా ప్రతిపాదింపబడుటచే అక్షరమగు అవ్యక్తముకంటే పరుడగు జీవునికంటె పరుడైనవాడు పరమాత్మ అతడే పరావిద్యయందు అక్షరశబ్దముచే చెప్పబడుచున్నాడు.

17. వైశ్వానరాధికరణము (1-2-6)

ఆత్మానమేవేమం వైశ్వానరం అను వాక్యమున వైశ్వానరశబ్దము జఠరాగ్నియందు, భూతములలో మూడవదగు అగ్నియందును, పరమాత్మయందును సమానముగా ప్రయోగింపబడుటచే పరమాత్మయే వైశ్వానరుడనుట ఎట్లు. అని శంకించి,

సామాన్యమగు వైశ్వానరశబ్దమును ముముక్షువులచేనడుదబడు పరమాత్మ ధర్మములలో విశేషముగ చెప్పుటచే పరమాత్మయే వైశ్వానరశబ్దవాచ్యుడని సిద్ధాంతీకరింపబడినది.

ప్రథమాధ్యాయమున ద్వితీయపాదము ముగిసెను.

ప్రథమాధ్యాయము - తృతీయపాదము

ఇట్లు రెండవపాదమున జగత్కారణవాక్యములు అస్పష్టమగుజీవులను తెలియజేయుచున్నవని వివరించబడినవి. మూడవపాదము స్పష్టజీవాదిలింగకపాదము. ఇందు జగత్కారణముగా జీవులను స్పష్టముగా ప్రతిపాదించువాక్యములచే గూడ పరమాత్మయే జగత్కారణమని వివరించబడుచున్నది. ఈపాదమున 10అధికరణములు గలవు.

18. ద్యుభ్వాద్యధికరణము. (1-3-1)

యస్మిన్ ద్యౌః అను వాక్యమున సంహతా యత్ర నాడ్యః ఎక్కడ నాడులు కలియుచున్నవో అని నాడీసంబంధము తెలియుటచే (ద్యుభ్వాద్యాయతనము) భూమ్యాకాశములకు ఆధారము జీవునిగా శంకించి అమృతస్యైష సేతుః అని నాశరాహిత్యమునకు ఉపాయము పరమాత్మ అనబడుటచే హృదయముగుండా నాడుల సంబంధము పరమాత్మకు ఉండుటచే భూమ్యాకాశములకు ఆధారము పరమాత్మయని స్థిరీకరింపబడినది.

19. భూమాధికరణము. (1-3-2)

తరతి శోకమాత్మవిత్ అని మొదలిడిన ఆత్మోపదేశము ప్రాణమువరకు అగుటచే ప్రాణమునకంటెపైన అస్తి భగవః ప్రాణాద్భూయః ప్రాణముకంటె పెద్దది కలదా అను ప్రశ్నప్రతివచనములు లేకపోవుటచే ప్రకరణము విచ్ఛిన్నము కానందున, ప్రాణశబ్దముచే నిర్దేశింపబడినది జీవాత్మయే. యత్ర నాన్యత్ పశ్యతి, ఏది ఇతరమును చూడదో అను వాక్యమున భూమశబ్దముచే నిర్దేశింపబడినదని శంకించి ఏష తు వా అతివదతి యః సత్యేన అతివదతి అని ప్రాణశబ్దముచే నిర్దేశింపబడిన జీవునికంటె సత్యశబ్దముచే చెప్పబడు భూమ అధికమగుటచే భూమశబ్దవాచ్యుడు పరమాత్మ అని సిద్ధించినది.

20. అక్షరాధికరణము. (1-3-3)

ఏతద్వై తదక్షరం అను వాక్యమున అక్షరశబ్దము జీవప్రకృతులయందు ప్రయోగింపబడియుండుటవలన అక్షరము వారిలో ఒకరను సంశయము, మూడుకాలములందుండువాడు, వికారమునకాశ్రయమైన ఆకాశమునకు ఆశ్రయమైనవాడగు పరమాత్మ అక్షరశబ్దముచే ప్రతిపాదింపబడెనని సిద్ధము.

21. ఈక్షతికర్మాధికరణము. (1-3-4)

యః పునరేతం త్రిమాత్రేణ ఓమిత్యక్షరేణ పరమపురుషమభిధ్యాయీత మూడుమాత్రలకాలముగల ఓంకారముతో ఎవరు పరమపురుషుని ఉపాసింతురో అను వాక్యమున పరాత్పరం పురిశయం పురుషమీక్షత్ హృదయపురమున శయనించిన పరమపురుషుని ధ్యానింపుమని ధ్యానవిషయమున నిర్దేశింపబడిన పురుషుడు రెండు మాత్రలకాలముగల ఓంకారముతో ఉపాసించువానికి అంతరిక్షలోకప్రాప్తిని చెప్పి మూడుమాత్రలకాలముగల ఓంకారముతో ఉపాసించువానికి ప్రాప్యముగా చెప్పబడిన బ్రహ్మలోకము అంతరిక్షలోకమునకంటె పరమగుటచే చతుర్ముఖలోకముగానెంచి ఓంకారముచే ధ్యానించునది చతుర్ముఖబ్రహ్మ అని శంకించి, యత్తచ్ఛాంతమజరమమృతమ్ అను వాక్యమున ధ్యానించదగినది పరమాత్మగా చెప్పబడుటచే అంతరిక్షమునకంటె పరమవ్యోమ పరమపదము ఉత్కృష్టమయినదిగనుక అంతరిక్షవిద్యయందు పురుషశబ్దవాచ్యుడు పరమాత్మయేగాని జీవుడుగాడని సమాధానము చెప్పబడెను.

22. దహరాధికరణము. (1-3-5)

దహరోస్మిన్నంతర ఆకాశః అను వాక్యమున ఆకాశశబ్దము భూతాకాశమను ప్రసిద్ధి వలన దహరాకాశశబ్దముచే గూడ పంచభూతములయందలి ఆకాశమే ఉపాసింపదగినదిగా తెలుపబడుచున్నదను శంకను, (ఉత్తర) తరువాతి వాక్యములయందు దహరాకాశమునకు సంబంధించినదిగా అపహతపాప్మత్వాదిధర్మములు (కర్మకు వశపడకుండుట మొదలగునవి) ప్రతిపా

దింపబడుటచేత అవియే అన్వేషించదగినవని దహరాకాశశబ్దముచే తెలుపబడునది ప్రకృతిసంబంధములేని పరమాత్మయే గాని జీవుడుగాదు.

23. ప్రమితాధికరణము (1-3-6)

అంగుష్ఠమాత్రః మొదలగు వాక్యమునందు అంగుష్ఠతుల్యపరిమాణముచెప్పబడుటవలన అంగుష్ఠమాత్రో రవితుల్యరూపః అనువానియందు జీవునకు అంగుష్ఠపరిమాణము వినబడుటచేత అంగుష్ఠపరిమాణముతోనుపాసింపబడువాడు జీవుడని పూర్వపక్షము. ఈశానో భూతభవ్యస్య అని భూతభవిష్యత్తులకు ప్రభువుగా చెప్పబడు పరమాత్మయే హృదయరూపమగు ఉపాధివలన అంగుష్ఠపరిమాణముగలవాడుగా చెప్పుట కుదురుటచే అంగుష్ఠప్రమితవిద్యయందు పరమాత్మయే ఉపాస్యుడుగా చెప్పబడినవాడని సిద్ధాంతము.

24. దేవతాధికరణము (1-3-7)

దుఃఖములేని దేవతలకు శరీరము లేదు. కనుక అర్థిత్వము, సామర్థ్యము రెండును లేనందున బ్రహ్మవిద్యయందు వారికి అధికారము లేదని పూర్వపక్షము. సృష్టిప్రకరణములందు, ఉపాసనాప్రకరణములందు, అర్థవాదవాక్యములయందును శరీరమున్నట్లు ప్రతిపాదింపబడుటచే తాపత్రయములు కల్గుటచేతను, అర్థిత్వము, సామర్థ్యములు దేవతలకును సంభవించునని, బ్రహ్మవిద్యలయందువారికిని అధికారము గలదని సిద్ధాంతము.

25. మధ్వధికరణము (1-3-8)

వస్వాదులనుగూర్చి వస్వాదులు ఉపాసించుకొనుట కుదరదు కనుక మధువిద్యయందు వస్వాదులకు అధికారములేదని పూర్వపక్షము. వస్వాదులు శరీరముగాగల బ్రహ్మమే మధువిద్యయందు ఉపాస్యుడగుటచేతను, వేరొకకల్పితకాలమున వస్వాదిత్వము సంభవించునుగనుకను మధువిద్యయందు వస్వాదులకును అధికారముగలదని సిద్ధాంతము.

26. అపశూద్రాధికరణము (1-3-9)

రైక్వునిచే జానశ్రుతి శూద్రుడా అని పిలిచి వానికి బ్రహ్మవిద్యనుపదేశించుటచేత శూద్రునకును బ్రహ్మవిద్యలయందధికారము కలదని పూర్వపక్షము. శూద్రశబ్దము శోకించువానిని తెలియజేయుటచేతను, బ్రహ్మవిద్యనుగ్రహించలేకపోవుటచే శోకించుచున్న జానశృతిని రైక్వుడు శూద్రుడాయని పిలిచి ఉపదేశించునుగాని జానశ్రుతి క్షత్రియుడే. శూద్రులకు ఉపనయనాది సంస్కారములు లేనందన అధ్యాయనము నిషేధింపబడుటచే బ్రహ్మవిద్యలయందు వారికి అధికారము లేదని సిద్ధాంతము.

27. అర్థాంతరత్వాది వ్యపదేశాధికరణము (1-3-10)

ఆకాశమే నామరూపములను నిర్వహించునదను వాక్యమున ఆకాశశబ్దముచే నిర్దేశింపబడినది ముక్తుడైన జీవుడే. అశ్వ ఇవ రోమాణి అను తరువాతి వాక్యమువందును ముక్తుడే ప్రతిపాదింపబడుటవలన ఆకాశశబ్దవాచ్యుడు జీవుడని పూర్వపక్షము. నామరూపములను కల్గించుట అనునది పరమాత్మకుమాత్రమే ప్రత్యేకధర్మమగుటచే బ్రహ్మలోకమభిసంభవాని బ్రహ్మలోకమును పొందించెదను అను వాక్యమునకు తరువాత పరమాత్మయే వివరింపబడుటచేతను ఆకాశశబ్దవాచ్యుడు పరమాత్మయే నని సిద్ధాంతము.

ప్రథమాధ్యాయమున తృతీయపాదము ముగిసెను.

ప్రథమాధ్యాయము - చతుర్థపాదము

ఈ విధముగా స్పష్టమగు జీవులను తెలియజేయు శ్రుతివాక్యములు నిరూపింపబడినవి. నాల్గవపాదమున ఇంకనూ స్పష్టముగా జీవులను జగత్కారణములుగా తెలియజేయునట్లుండు వాక్యములు విచారించబడుచున్నవి. ఈపాదమునకు స్పష్టతరజీవాదిలింగకపాదమని పేరు. ఇందు 8 అధికరణములు గలవు.

28. అనుమానికాధికరణము (1-4-1)

ఇంద్రియేభ్యః పరాహ్యర్థాః అర్థేభ్యశ్చ పరం మనః ఇంద్రియములకంటె విషయములు, విషయములకంటె మనస్సు ఉత్కృష్టములు అను వాక్యమున మహతః పరమవ్యక్తం అవ్యక్తాత్ పురుషః పరః మహత్తు కంటె అవ్యక్తము, దానికంటె పురుషుడును, ఉత్కృష్టులు అను సాంఖ్యతంత్రసిద్ధమగు ప్రక్రియ తలచబడుటచే అబ్రహ్మాత్మకమగు అవ్యక్తశబ్దవాచ్యమునకు ప్రధానమే (ప్రకృతియే) జగత్కారణమని పూర్వపక్షము. ఆత్మానం రథినం విద్ధి మొదలగు వాక్యములచే రథరథిభావముచే చెప్పబడిన ఆత్మశరీరములయందు రథముగా వివరింపబడిన శరీరము ఇక్కడ అవ్యక్తశబ్దముచే గ్రహింపబడుటచే ప్రధానము అవ్యక్తశబ్దవాచ్యమగునది జగత్కారణముగాదు అని సిద్ధాంతము.

29. చమసాధికరణము (1-4-2)

అజామేకాం అను వాక్యము ప్రజాః సృజమానాం ప్రజలను సృజించునది అని స్వతంత్రముగా సృజించుట తెలియజేయుటచే అజాశబ్దముచేత అబ్రహ్మాత్మకమయిన ప్రకృతి చెప్పబడుచున్నదని పూర్వపక్షము. అబ్రహ్మాత్మకమయిన ప్రకృతిని అజాశబ్దముచే గ్రహించుటలో విశేషకారణమేదియును లేనందున అణోరణీయాన్ మొదలగు శాఖాంతరవాక్యముచేత అజా బ్రహ్మాత్మకమని తెలియబడుటచేత బ్రహ్మాత్మకప్రకృతియే అజాశబ్దవాచ్యమని సిద్ధాంతము.

30. సంఖ్యోపసంగ్రహాధికరణము (1-4-3)

యస్మిన్ పంచ పంచజనాః అను వాక్యమున పంచశబ్దముతో కూడిన పంచజనశబ్దమువలన ఇరువదిఅయిదు తత్త్వములు తెలుపబడుటచే ఈవాక్యము సాంఖ్యతంత్రప్రోక్తములయిన తత్త్వములను ప్రతిపాదించుచున్నదని పూర్వపక్షము. యస్మిన్ ప్రతిష్ఠితః అని యత్ శబ్దముచే నిర్దేశింపబడిన బ్రహ్మాశ్రయముగలవిగా తెలియబడిన పంచజనులం సాంఖ్యశాస్త్రప్రతిపాదితములయిన తత్త్వములకంటె వేరగుటచే ఇది సాంఖ్యోక్తతత్త్వప్రతిపాదకము గాదని సమాధానము.

31. కారణత్వాధికరణము (1-4-4)

సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్ అసద్వా ఇదమగ్ర ఆసీత్ మొదలగు వాక్యములందు ఒకదానినుండే సృష్టి చెప్పబడుటవలన బ్రహ్మమే జగత్కారణమని నిశ్చయింపుటకు కుదరదని పూర్వపక్షము. తస్మాద్వా ఏతస్మాదాత్మనః మొదలగు వాక్యములందు సర్వజ్ఞత్వాది గుణములుగలవానినే జగత్తునకు కారణముగా చెప్పబడుటవలన సత్, అసత్, మొదలగు పదములుగూడ అతనినే ప్రతిపాదించుటవలన పరమాత్మయే జగత్తుకు కారణమని సిద్ధాంతము.

32. జగద్వాచిత్వాధికరణము (1-4-5)

యో వై బాలాక ఏతేషాం పురుషాణాం కర్తా మొదలగు వాక్యమున యస్య చ ఏతత్కర్మ అని కర్మసంబంధము వినబడుటచే ఉపాసింపదగినదిగా జెప్పబడినది బ్రహ్మగాదు జీవుడని సంశయము. క్రియతే ఇతి కర్మ అను వ్యుత్పత్తిచే శబ్దమునకు జగద్వాచిత్వముండుటచే జగత్తుకు కారణభూతుడైన పరమాత్మయే ఉపాసింపదగినవాడుగా ఉపదేశింపబడేనని సిద్ధాంతము.

33. వాక్యాన్వయాధికరణము (1-4-6)

నవా అరే పత్యుః కామాయ పతిః ప్రియో భవతి, ఆత్మనస్తు కామాయ పతిః ప్రియో భవతిః అను వాక్యమున ఆత్మా వారే ద్రష్టవ్యః అని చూడదగినవాడుగా చెప్పబడిన ఆత్మ సాంఖ్యశాస్త్రమున చెప్పబడిన పురుషుడనబడుజీవుడు అతనే అంతట ప్రతిపాదింపబడుటవలన అని సంశయము. అమృతత్వస్య తు నాశాస్తి అని అమృతత్వము పొందుటకు సాధనముగా ఉపాస్యత్వము, కారణత్వము మొదలగు గుణములను ప్రతిపాదించు వాక్యములు పరమాత్మ పరముగా అన్వయించుటయే తగినది గనుక (ద్రష్టవ్యునిగా) చెప్పబడినది పరమాత్మయేనని సిద్ధాంతము.

34. ప్రకృత్యధికరణము (1-4-7)

లోకమున నిమిత్త ఉపాదాన కారణములకు భేదము కనబడుచుండుటవలన, సర్వజ్ఞుడైన బ్రహ్మ నిమిత్తకారణమేగాని ఉపాదానకారణముగాదని సంశయము. సర్వశక్తియగు బ్రహ్మమునకు నిమిత్త ఉపాదాన రూపములయిన రెండు విధములగు

కారణములగుట కుదరనిదిగానందున బ్రహ్మ వనం ఇత్యాదులందు రెండు విధములగు కారణములుగావండుట ప్రతిపాదింపబడినందువలన , బ్రహ్మ జగత్తునకు ఉపాదానకారణము, నిమిత్తకారణమునగుట సంభవమని సిద్ధాంతము.

35. సర్వవ్యాఖ్యానాధికరణము **(1-4-8)**

పూర్వాధికరణములందు ఉదహరింపబడిన కర్మములందు ఎక్కడ జగత్కారణత్వము మాత్రము చెప్పబడినదో పరమపురుషాసాధారణములైన సంకల్పాదిగుణములు చెప్పబడలేదో అక్కడ ఉన్నది ఉన్నట్లంగీకరించుటలో విరోధములేనందున ఆవాక్యములు పరమాత్మపరములు గావని సంశయము. పరబ్రహ్మయొక్క మిగిలిన విశేషగుణములు చెప్పబడకపోయినను, జగత్స్రష్టృత్వసంకల్పమువలె పరబ్రహ్మకుమాత్రమే తగిన జగత్కారణత్వముగూడ ముందటి అధికరణములయందు నిర్ణయింపబడియుండుటచే జగత్కారణత్వమే చేతనాచేతనవిలక్షణము. సకలవిధనిమిత్తోపాదానరూపమయిన కారణమునగు పరబ్రహ్మమనబడు దేవతను తెలుపు సాధనమని ఆయా వాక్యములందు పరబ్రహ్మమే ప్రతిపాదింపబడెనని సిద్ధాంతము.

ప్రథమాధ్యాయమున చతుర్థపాదము ముగిసెను.

ద్వితీయాధ్యాయము - ప్రథమపాదము

ఈవిధముగా ప్రథమాధ్యాయమున చేతనాచేతనములకంటే వేరయిన బ్రహ్మ జగత్తునకంతకు ఒకేకారణమని చెప్పబడెను. తరువాత ఈ విషయమునే పరమతనిరాకరణపూర్వకముగా వివరించుచున్నారు రెండవ అద్యాయమున. దీనికి అవరోధాధ్యాయమని పేరు. ఇందలి మొదటి పాదమునకు స్మృతిపాదమని వ్యవహారము. ఇచ్చట సూత్రకారుల మతమున కారణ విషయమున ఇతరులచే చెప్పబడు దూషణములను పరిహరింపబడుచున్నవి. ఈపాదమునందు 10 అధికరణములున్నవి.

36. స్మృత్యధికరణము **(2-1-1)**

వేదాంతవాక్యములు బ్రహ్మను జగత్తుకు కారణముగా ప్రతిపాదించుచో, కపిల మహర్షిచే ప్రణీతమయిన సాంఖ్యశాస్త్రము అవకాశములేనిదికావలసివచ్చును గనుక ప్రధానశబ్దవాచ్యమయిన ప్రకృతియే జగత్తునకు కారణమని పూర్వపక్షము. సాంఖ్యమతము నంగీకరించినచో మనువు మొదలగు మహర్షులచే రచింపబడిన అనేక స్మృతులును నిరవకాశములు కావచ్చునను దోషము కల్గబోవుటచే ప్రధానమనబడు ప్రకృతి జగత్కారణముగాదు.. పరమాత్మయే జగత్తునకు కారణమని సిద్ధాంతము.

37. యోగప్రత్యుక్త్యధికరణము **(2-1-2)**

యోగస్మృతిశాస్త్రము వేదమును ప్రవర్తింపజేయు అధికారముగల హిరణ్యగర్భునిచే, చతుర్ముఖబ్రహ్మచే రచింపబడినదగుటచే దానినమసరించి వేదాంతార్థమును, ఉపనిషత్తులకర్థమును నిర్ణయించవలెనని పూర్వపక్షము. చతుర్ముఖుడును జీవులలో చేరినవాడగుటచే రజస్తమోగుణములకులొంగుట సంభవించును గనుక అతనిచే చెప్పబడిన మిగిలిన పురాణములవలె (బ్రహ్మపురాణము, బ్రహ్మాండపురాణము) యోగశాస్త్రమును జీవప్రోక్తమగుటచే, దానిననుసరించి వేదాంతవాక్యములను వివరించుట కుదరదని సిద్ధాంతము.

38. విలక్షణత్వాధికరణము **(2-1-3)**

అచేతనమయిన జగత్తు సర్వజ్ఞుడయిన బ్రహ్మమువకంటె వేరయినదగుటచే విభిన్నములయినవాటికి కార్యకారణభావము కుదరదు గనుక అచేతనమయిన ప్రధానమే జగత్తునకు కారణమని పూర్వపక్షము. విలక్షణమయినమా గోమయమునుండి వృశ్చికము (తేలు) పుట్టుట కనబడుటవలన బ్రహ్మమునకు జగత్తును గూర్చి కారణమగుట కుదురువదని సిద్ధాంతము.

39. శిష్టాపరిగ్రహాధికరణము **(2-1-4)**

కణాదుడు, అక్షపాదుడు; బుద్ధుడు మొదలగు వారు పరమాణువులే జగత్తునకు కారణములని చెప్పుటవలన వారి మతమునమసరించి చెప్పవలెనని పూర్వపక్షము. వారి సంవాదము తర్కమునాశ్రయించినదగుటచే వారి మతములందును పర

మాణుస్వరూపమునను క్షణికత్వాదిరూపమయిన అవాంతరవివాదములున్నందున ఆ మతములన్నియు అనాదరణీయము లని సిద్ధాంతము.

40. భోక్త్రాపత్త్యధికరణము (2-1-5)

చేతనాచేతనములు శరీరముగాగల బ్రహ్మము కారణమయినచో శరీరముగలవాడగు బ్రహ్మకు సుఖదుఃఖముల అనుభవము సంభవించవచ్చునని సంశయము. సుఖదుఃఖానుభవము కర్మననుసరించి కలుగునది కావున ప్రకృతిసంబంధము లేక పోవుటచే పరమాత్మకు సుఖదుఃఖభోగప్రసంగము లేదని సమాధానము.

41. ఆరంభణాధికరణము (2-1-6)

బుద్ధిశబ్దాంతరములచే కార్యకారణములు వేరయినవగుటచేత బ్రహ్మముకంటే జగత్తు వేరయినదని పూర్వపక్షము. వాచారంభణం మొదలగు శ్రుతులందు కార్యము కారణము రెండును ఒకటియే వేరైనవి గావని ప్రతిపాదింపబడుటవలన బుద్ధిశబ్దాదులు అవస్థాంతరములే అగుటచే బ్రహ్మమునకంటే జగత్తు వేరైనది కాదని సిద్ధాంతము.

42. ఇతరవ్యపదేశాధి కరణమ్ (2-1-7)

జగత్తు బ్రహ్మమునకంటే వేరైనదిగానిచో, జీవుడును బ్రహ్మమునకంటే భిన్నుడుగానందున బ్రహ్మమునకు హితముగాని జగత్తు సృజించుట, హితమగు జగత్తును సృజింపకపోవుటయనెడి దోషములు సంభవింపగలవని సంశయము. య ఆత్మని తిష్ఠన్ ఇత్యాదిశ్రుతులచేత జీవబ్రహ్మలకు భేదముచెప్పబడుటవలన పూర్వోక్తదోషములు సంభవింపవని సమాధానము.

43.ఉపసంహారదర్శనాధికరణము (2-1-8)

కుమ్మరి మొదలగువారు కుండను జేయుటలో సమర్థులయిననూ ఉపకరణముల అపేక్షయుండునట్లు బ్రహ్మమునకుగూడ ఉపకరణములులేక జగన్నిర్మాణము సంభవింపదని పూర్వపక్షము. పాలు మొదలగునవి వేరు సాధనము లేకయే పెరుగుగా మారుట కనబడుటవలన విచిత్రమగు శక్తిగల బ్రహ్మకు ఉపకరణములు లేకపోయిననూ జగన్నిర్మాణము సంభ వించునని సమాధానము.

44. కృత్స్నప్రసక్త్యధికరణము (2-1-9)

అవయవములు లేని బ్రహ్మ జగత్తునకు కారణమగుచో బ్రహ్మమంతయూ ఒకే కార్యమునకు ఉపయోగపడుట సంభవించు టచే బ్రహ్మము కారణమనుట సమంజసముగాదని సంశయము. బ్రహ్మమునకు అవయవములు లేకపోవుట జగత్తునకు కారణమగుట యనునవి శ్రుతిచేత ప్రతిపాదింపబడినవగుటచే శ్రుతిప్రతిపాదితవిషయమున యుక్తిచే బాధ యుండదుగాన బ్రహ్మమునకు జగత్కారణత్వము సమంజసమేనని సిద్ధాంతము.

45. ప్రయోజనవత్త్వాధికరణము (2-1-10)

అన్నికోరికలు తీరినట్టి బ్రహ్మమునకు జగత్సృష్టివలన ఏప్రయోజనములేనందున, బ్రహ్మము జగత్తును సృష్టించుననుట కుదరదని పూర్వపక్షము. కోరికలన్నియూ తీరిననూ లీలారూపమగు ప్రయోజనముకురుదుటచే జగత్తును సృజించుట బ్రహ్మమునకు కుదురునదేనని సిద్ధాంతము.

ద్వితీయాధ్యాయమున ప్రథమపాదము ముగిసెను.

ద్వితీయాధ్యాయము - ద్వితీయపాదము

ఇట్లు స్వమతమున ఇతరులచే చూపబడిన దోషములు పరిహరింపబడినవి. తరువాత స్వపక్షమును రక్షించు కొనుటకు పరపక్షములు ఈ పాదమున నిరాకరింపబడుచున్నవి. ఈ పాదమునకు తర్కపాదమని పేరు. ఇందు 8 అధికర ణములు గలవు.

46. రచనానుపపత్త్యధికరణము (2-2-1)

(సాంఖ్యమతనిరూపణము) ప్రధానమనబడు ప్రకృతి చైతన్యములేనిది గనుకను, అచేతనములు చేతనములచే అధిష్ఠింప బడినవిగనే కార్యములనారంభించుననుట అన్వయవ్యతిరేకములవలన నిశ్చితముగనుకనూ, కేవల ప్రధానమే జగత్తునకు కారణమను వాదమున జగద్రచన సంభవింపదు అని చెప్పబడెను.

47. మహద్దీర్ఘాధికరణము (2-2-2)

(వైశేషికమతనిరాసము) పరమాణువులు నిరవయవములు గనుక ప్రదేశభేదమును అపేక్షింపకయే కలియునట్టివానికి తమ కంటే అధికపరిమాణమును ఆరంభించుట కుదరక పోవుటచే కణాదుని మతమును సమంజసముకాదని చెప్పబడెను.

48. సముదాయాధికరణము (2-2-3)

(బౌద్ధమతనిరాసము) క్షణికములయిన పరమాణువులు కార్యారంభకములు కాలేవు గనుక వైభాషికులయొక్క, సౌత్రాంతికుల యొక్క పక్షములు సమంజసములు కావు.

49. ఉపలబ్ధ్యధికరణము (2-2-4)

(యోగాచార మత నిరసనము) యోగాచారులకభిమతమయిన జ్ఞానము అర్థశూన్యమను వాదమును శంకించి అర్థవిశేష సిద్ధివలననే జ్ఞాత జ్ఞానమును గ్రహించుచుండుటచే, స్వప్నమునందలి జ్ఞానమువలె బాధలేనందున యోగాచారమతము అయుక్తమని చెప్పబడినది.

50. సర్వథానుపపత్త్యధికరణము (2-2-5)

(మాధ్యమికమత నిరసనము) సత్త్వాసత్త్వములు అవస్థావిశేషములు గనుక అసత్ అను ప్రతిజ్ఞయందును సత్ అను ప్రతిజ్ఞ యందువలె క్షణికత్వము కుదరదు గనుక ఆ మాధ్యమికుల మతము కుదరదని చెప్పబడెను.

51. ఏకస్మిన్నసంభవాధికరణము (2-2-6)

(జైనమత నిరసనము) జగత్తంతయు చేతనాచేతనములో నియతముగానిదని జైనమతము ఒక వస్తువుయందు సత్త్వా సత్త్వరూపమయిన విరుద్ధధర్మములు కుదరకపోవుటచే (జైనమతమును)ఆదరణీయము కాదు.

52. పశుపత్యధికరణము (2-2-7)

(పశుపతిమత నిరాకరణము) వేదవిరుద్ధమగుటచేతను, సమంజసముగానందునను పశుపతి మతము ఆనాదరణీయమే.

53. ఉత్పత్త్యసంభవాధికరణము (2-2-8)

(పాంచరాత్రమతసమర్థనము) వాసుదేవాత్ సంకర్షణో నామ జీవో జాయత వాసుదేవునినుండి సంకర్షణుడు అను పేరుగల జీవుడు పుట్టెను అను వాక్యములయందు వేదవిరుద్ధమయిన జీవోత్పత్తి ప్రతిపాదింపబడియుండుటచే పాంచరాత్రశాస్త్రము ప్రమాణముగాదని పూర్వపక్షము. జీవాదిశబ్దములు జీవాభిమానియగు పరబ్రహ్మవాచకములగుటచే జీవోత్పత్తిని ప్రతిపాదించునవి గానందుననూ, మిక్కిలి ఆప్తుడయిన నారాయణునిచే రచింపబడినదగుటచేతను పాంచరాత్రశాస్త్రము ప్రమాణమే నని సిద్ధాంతము.

ద్వితీయాధ్యాయమున ద్వితీయపాదము ముగిసెను.

ద్వితీయాధ్యాయము - తృతీయపాదము

ఈ విధముగా పరమతములు నిరాకరింపబడినవి. ఇక స్వమతమునకు దోషములేదని చెప్పుటకు చిదచిదాత్మక మయిన ప్రపంచమెట్లు కార్యమయ్యెనో ఈ రెండు పాదములందు వివరింపబడుచున్నది. తృతీయపాదమునకు వియత్పాద మన పేరు. ఇందు 7 అధికరణములు గలవు.

54. వియదధికరణము (2-3-1)

ఛాందోగ్యమున అగ్ని మొదలగు వానికివలె ఉత్పత్తి చెప్పబడకపోవుటవలన ఆకాశము పుట్టుటలేదని పూర్వపక్షము. తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశః సంభూతః మొదలగు వాక్యములందు ఆకాశమునకును ఉత్పత్తి చెప్పబడుటవలననూ, ఛాందోగ్యమున ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞ కారణమయిన వస్తువు తెలియుటవలన కార్యమగువస్తువు తెలియబడునను నియమము వలననూ, ఆకాశాదులు కార్యములుగా తెలియుటవలననూ ఆకాశము పుట్టుచున్నదని సిద్ధాంతము.

55. తేజోధికరణము (2-3-2)

వాయోరగ్నిః వాయువునుండి అగ్ని మొదలగు వాక్యములందు వాయువు మొదలగు వానినుండి ఆకాశము మొదలగు వాని పుట్టుక వినబడుటవలన కేవలసామాన్యవాయువు మొదలగువానినుండే అగ్ని మొదలగునవి పుట్టుచున్నవని పూర్వపక్షము. తేజ ఐక్షత ఆప ఐక్షంత తేజస్సు సంకల్పించెను, జలము సంకల్పించెను మొదలగు వాక్యములచేత బ్రహ్మమునకే అసాధారణమైన ఈక్షణము, సంకల్పము వినబడుటవలన తేజస్సు, జలము మున్నగునవి శరీరముగాగల పరబ్రహ్మము నుండియే అగ్ని వాయువు మొదలగునవన్నియూ పుట్టుచున్నవని సిద్ధాంతము.

56. ఆత్మాధికరణము (2-3-3)

తోయేన జీవాన్ విససర్జ భూమ్యాం జలముద్వారా జీవులను భూమియందు విడిచెను మొదలగు వాక్యములందు జీవుల యొక్క పుట్టుక ప్రతిపాదింపబడుటవలన ఆత్మ పుట్టుచున్నదని పూర్వపక్షము. న జాయతే మ్రియతే వా విపశ్చిత్ జ్ఞానము గల ఆత్మ జనింపదు, మరణించదు అను వాక్యములందు జీవునియొక్క ఉత్పత్తి నిషేధింపబడుటవలనను వివరించునవ నుటచేతనూ ఆత్మకు జననము లేదని సిద్ధాంతము.

57. జ్ఞాధికరణము (2-3-4)

యో విజ్ఞానే తిష్ఠన్ మొదలగువానియందు జ్ఞానము మాత్రమే చెప్పబడుటవలన ఆత్మ జ్ఞానస్వరూపముగాగలవాడని దానిచే తెలిసికొందువు. మొదలగు శ్రుతులందు జ్ఞాతృత్వము ఆత్మకు ప్రతిపాదింపబడుటలేదు. జ్ఞానము ఆత్మకు విడదీయరాని ధర్మమగుటచే జ్ఞానశబ్దముచే జ్ఞాతను చెప్పుట కుదురునదగుటచే ఆత్మ జ్ఞానముగలవాడే అని చెప్పబడినదని సిద్ధాంతము.

58. కర్త్రధికరణము (2-3-5)

ప్రకృతేః క్రియమాణాని మొదలగు వాక్యములందు గుణములకే కర్తృత్వము ప్రతిపాదింపబడుటచే ఆత్మ కర్తగాదని పూర్వపక్షము. స్వర్గకామో యజేత ఇత్యాదులకు భోక్తనే కర్మలయందు నియోగించునట్టి శాస్త్రము అర్థము గలవి గనుక ప్రకృతేః క్రియమాణాని అను వాక్యములు జీవునకు సంసారకర్మను జేయువానిగా గుణసంబంధముకొరకు ఆ విధముగా ప్రతిపాదించుండుటచే ఆత్మయే కర్త. గుణయుక్తమగు ప్రకృతి కర్తకాదు అని సిద్ధాంతము.

59. పరాయత్తాధికరణము (2-3-6)

జీవునకు స్వయముగా ప్రవర్తించుటయందు శక్తిలేనియెడల విధినిషేధరూపమయిన శాస్త్రము అనర్థకము గాగలదు గనుక జీవునకు కర్తృత్వము స్వాతంత్ర్యము గలవని పూర్వపక్షము. అంతః ప్రవిష్టః లోన ప్రవేశించి అను వాక్యములచేత జీవుని కర్తృత్వము పరమాత్మాధీనమని వినబడుచుండుటచేత భగవదధీనుడైననూ ప్రథమప్రవృత్తియందు, మొదటిప్రవృత్తియందు చేతనుడు స్వతంత్రుడుగనుక శాస్త్రము అనర్థకముగానందున జీవునికర్తృత్వము పరమాత్మాధీనమయినదేనని సిద్ధాంతము.

60. అంశాధికరణము (2-3-7)

జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశౌ అను వాక్యమున జీవునకు, బ్రహ్మకు భేదముగనబడుటవలన పరమపురుషునికంటెను జీవుడు పూర్తిగా వేరైనవాడు అని పూర్వపక్షము. ఇంకనూ తత్త్వమసి ఇత్యాది వాక్యములందు జీవునకు బ్రహ్మకు ఐక్యము, భేదాభావము చెప్పబడుటవలన అవిద్యచే కప్పబడిన బ్రహ్మయే జీవుడని పూర్వపక్షము. జీవులయందు అనేకత్వము చెప్పబడుటవలననూ కొన్నివాక్యములందు ఐక్యము ఉపదేశింపబడుటవలననూ పూర్తిగా భేదమును ఐక్యమును కుదరక పోవుట

చేతనూ, అవిద్యతో గప్పబడిన బ్రహ్మమే జీవుడన్నచో సుఖదుఃఖములభోగముయొక్క వైపరీత్యము సంభవించుటచేతను పరమాత్మకు విశేషణముగా జీవుడు అంశయగు వాడేనని సిద్ధాంతము.

ద్వితీయాధ్యాయమున తృతీయపాదము ముగిసెను.

ద్వితీయాధ్యాయము - చతుర్థపాదము

ఇట్లు ఆకాశాదులయొక్క పుట్టుక నిరూపింపబడినది. తరువాత జీవుని ఉపకరణములయొక్క ఉత్పత్తి నాల్గవ పాదమున నిరూపించబడుచున్నది. ఈ పాదమునకు ప్రాణపాదమని పేరు.

61. ప్రాణోత్పత్త్యధికరణము. (2-4-1)

అసద్వా ఇదమగ్ర ఆసీత్, మొదలగు వాక్యములందు ప్రాణశబ్దముచే నిర్దేశింపబడిన ఇంద్రియములు ప్రళయకాలమునందును ఉండునట్లు తెలియబడుటచే, ఇంద్రియములు పుట్టుటలేదని సంశయము. ఏతస్మాజ్జాయతే మొదలగు వాక్యములందు ఇంద్రియములు పుట్టుచున్నట్లు వినబడుటచేత అసద్వా మొదలగు వాక్యముల ప్రాణశబ్దము పరమాత్మను తెలుపుటచేతను ఇంద్రియములు పుట్టుకగలవని చెప్పబడినవని సిద్ధాంతము.

62. సప్తగత్యధికరణము (2-4-2)

సప్త ఇమే లోకా యేషు చరన్తీత్యాదివాక్యమున ఏడిటికే జీవునితో కలిసివెళ్లుట వినబడుటవలన ఇంద్రియములు ఏడేనని పూర్వపక్షము. దశేమే పురుషే ప్రాణాః ఆత్మైకాదశ అను వాక్యమున పదకొండుసంఖ్య వినబడుటవలన హస్తాదులును జీవునకు ఉపకరణములని కర్మేంద్రియములైదు జ్ఞానేంద్రియములైదు చేరి పది ప్రాణములు పురుషునియందు గలవు. ఆత్మ పదకొండవదని చెప్పబడినది.

63. ప్రాణాణుత్వాధికరణము (2-4-3)

సర్వ ఏవ సమాః సర్వే అనంతాః ఇత్యాదినా అనంతత్వము చెప్పబడుటవలన ఇంద్రియములు విభుస్వరూపముగలవి అని పూర్వపక్షము. ప్రాణముత్క్రామంతం సర్వే ప్రాణా అనూత్క్రామంతి, అని ఉత్క్రమణము వినబడుటచేత లేచునపుడు ప్రక్కనున్నవానిచే గ్రహింపబడకపోవుటచేతను, అనేకములని చెప్పబడుటచేతను, ఉపాసనకొరకు అనంతములనుటచేతను ఇంద్రియములు అణుస్వరూపముగలవని సిద్ధాంతము.

64. వాయుక్రియాధికరణము (2-4-4)

యః ప్రాణః సః వాయుః అని ఉపదేశించుటచే ప్రాణము వాయువు. ఇంకనూ ఉచ్ఛ్వాసాదులందు ప్రాణమని ప్రసిద్ధియుండుటచే వాయుక్రియయే ప్రాణమని శంక. ఏతస్మాజ్జాయతే ప్రాణః మొదలగు వాక్యములందు ప్రత్యేకముగా ఉపదేశించుటచేత, ప్రత్యేకావస్థయందున్న వాయువే ప్రాణమని యః ప్రాణః స వాయుః అని ఉపదేశించుట కుదురును గనుక ప్రాణః స్పందతి, అని క్రియనుగూర్చి ప్రాణమని ప్రసిద్ధియుండుటచేతను, వాయుక్రియలు ప్రాణముగాదని సమాధానము.

65. శ్రేష్ఠాణుత్వాధికరణము. (2-4-5)

సర్వం హి ఇదం ప్రాణేనావృతం ఇదంతయును ప్రాణముచే ఆవరింపబడినది అను వాక్యముచే ప్రాణము విభువని శంక గలుగును. తముత్క్రామంతం ప్రాణోనూత్క్రామతి అని ఉత్క్రమణము వినబడుటచే సర్వం హీదం మొదలగు వాక్యములు అన్నియు ప్రాణముయొక్క అధీనమున జీవించునవని ప్రతిపాదించుటచే ప్రాణము అణువని సమాధానము.

66. జ్యోతిరాద్యధికరణము (2-4-6)

జీవునకు అగ్న్యాదిదేవతలకు ప్రాణవిషయమైన అధిష్ఠానము నిరపేక్షముగా తెలియుటవలన స్వాయత్తమని శంక. యస్యాగ్నిః శరీరం మొదలగు వానియందు అగ్నిమొదలగు దేవతల స్వరూపము పరమాత్మాధీనమని ప్రతిపాదింపబడుటవలన వారి అధారము స్వాయత్తముగాదు, పరమాత్మాధీనమని సమాధానము.

67. ఇంద్రియాధికరణము (2-4-7)

ఇంద్రియములన్నియు జీవునికి ఉపకరణములగుట సమానమగుటచేతను, అన్నియు ప్రాణశబ్దముచేత చెప్పబడుటచేతను ప్రాణములన్నియు ఇంద్రియములని శంక. ఇంద్రియాణి దశైకం చ అని ముఖ్యప్రాణముకంటె వేరైనవాటికే ఇంద్రియములను వ్యవహారముండుటచేత ఏతస్మాజ్జాయతే ప్రాణః దీనినుండి ప్రాణము పుట్టుచున్నది అను వాక్యమున వేరుగా నిర్దేశింప బడుటవలన ముఖ్యప్రాణమున కంటె ఇంద్రియములు వేరైనవని సమాధానము.

68. సంజ్ఞామూర్తిక్లృప్త్యధికరణము (2-4-8)

అనేన జీవేనాత్మనాను ప్రవిశ్య ఈ జీవునితో కలిసి లోపల ప్రవేశించి అను వాక్యమున నామరూపముల విభాగము జీవుడు చేయునదిగా వినబడుటచేత వ్యష్టిసృష్టి చతుర్ముఖునిచే చేయబడునది అని శంక. నామరూపములను విభజించెదను. వానిని మూడిటిని మూడిటిని ఒక్కొక్కదానినిగా చేయుదును అని త్రివృత్కరణము చేయువానికే నామరూపవిభాగము చేయుటయును చెప్పబడుటవలన త్రివృత్కరణము హిరణ్యగర్భునిచే చేయబడునదిగాదు గావున అనేన జీవేన అను జీవ శబ్దమునకు జీవుని శరీరముగాగల పరమాత్మ తెలియుటచే హిరణ్యగర్భుడు శరీరముగాగల పరమాత్మయే వ్యష్టిసృష్టి చేయుచున్నాడని చెప్పబడినది.

ద్వితీయాధ్యాయమున చతుర్థపాదము ముగిసెను.

తృతీయాధ్యాయము - ప్రథమపాదము

ఇట్లు మొదటిరెండు అధ్యాయములచేతను చేతనాచేతనులకు భిన్నమైనది జగత్తునకంతకు ఒకే కారణమైనదగునది బ్రహ్మ అని స్థాపించబడినది. తరువాత రెండు అధ్యాయములచేతను బ్రహ్మను పొందు ఉపాయములతో కలిపి బ్రహ్మను పొందు పద్ధతి విచారింపబడుచున్నది. మూడవ అధ్యాయమునకు సాధనాధ్యాయమని, ఉపాసనాధ్యాయమని పేర్లు. ఇక్కడ బ్రహ్మను పొందుటకు ఉపాయమగు ఉపాసనము వివరింపబడుచున్నది. ఇందలి మొదటి పాదమునకు జీవ దోషపాదమని వ్యవహారము. ఇందు జాగ్రత్ స్వప్న సుషుప్తులను అవస్థలుగల జీవునియొక్క దోషములు ప్రతిపాదింపబడు చున్నవి. రెండవ పాదమునకు ఉభయలింగపాదమని పేరు. ఇందు బ్రహ్మకు ప్రాకృతికగుణసంబంధము లేకపోవుట, అనంత కల్యాణగుణములుకలిగియుండుట యనబడు రెండు ధర్మములు ప్రతిపాదింపబడుచున్నవి. ఉపాసించుటకు కావలసినదగు ఉపాస్యవస్తువు భిన్నములందు కోరికలేకుండుటను కల్గించుటకు, ఉపాస్యవస్తువునందు కోరికను కలిగించుటకును, హేయప్రత్యనీకత్వము కల్యాణగుణాకరత్వము అనబడు రెండు ధర్మములు ప్రతిపాదింపబడుచున్నవి.

69. తదంతరప్రతిపత్త్యధికరణము (3-1-1)

ఒక దేహమునుండి మరియొకదేహమునకు పోవుచు జీవుడు అక్కడక్కడ భూతసూక్ష్మములతో చేరకనే పోవుచున్నాడని పూర్వపక్షము. వేత్థ యథా మొదలగు ప్రశ్నసమాధానములచే భూతసూక్ష్మముతో గూడియే జీవుడు పోవుచున్నాడని సిద్ధాంతము.

70. కృతాత్యయాధికరణము (3-1-2)

లోకాంతరములనుండి తిరిగి వచ్చుచున్న జీవుడు ప్రాప్యాన్తం కర్మణః మొదలగు వాక్యములచే పుణ్యపాపముల సంబంధము వినబడుటవలన ప్రాప్యాన్తం అనునది ఫలమునిచ్చునట్టి కర్మకు సంబంధించునవి కనుక కర్మశేషముతోగూడినవాడయియే తిరిగి వచ్చుచున్నాడని చెప్పబడుచున్నది.

71. అనిష్టాదికార్యధికరణము (3-1-3)

యే వైకేచ అస్మాల్లోకాత్ ప్రయంతి చంద్రమసమేవ తే సర్వే గచ్ఛంతి అను కౌషీతకీవచనము జీవులందరకూ సమానముగా గమనమును చెప్పుచుండుటవలన పాపమును జేయువారును చంద్రలోకమును పొందుచున్నారని పూర్వపక్షము. అథ య ఇమే గ్రామ ఇష్టాపూర్తే దత్తం ఇత్యుపాస్తే అని చెప్పి తే ధూమమభిసంభవంతి మొదలగు వాక్యములచే ఇష్టా

పూర్తములనాచరించినవారికే పితృయాణము చెప్పబడుటవలన చంద్రమసమేవ తే సర్వే గచ్ఛంతి అను వచనమును ఇష్టాపూర్తములనాచరించువారికేనని అన్వయించుటచే పాపములనాచరించువారు చంద్రలోకమును పొందరని సిద్ధాంతము.

72. తత్స్వాభావ్యాపత్త్యధికరణము (3-1-4)

అథ ఏతమేవాధ్వానం పునర్నివర్తంతే యథేతమాకాశమ్ ఆకాశాద్వాయుం వాయుర్భూత్వా ధూమో భవతి మొదలగు వాక్యమున జీవునకు ఆకాశాద్యవస్థలు కలుగుట ఆకాశాదులు శరీరముగా కలిగియుండుటయగును గదాయని పూర్వపక్షము. ఆకాశాదులయందు సుఖదుఃఖములభోగములేనందున అది శరీరముగా గలిగియుండుట జీవునకు కుదరదు. మరి ఆకాశాదులుగా అగుటయనగా వాటి సంయోగము, సంబంధమువలన కలిగిన సాదృశ్యము మాత్రమేనని చెప్పబడినది.

73. నాతిచిరాధికరణము (3-1-5)

జీవునకు ఆకాశాది ప్రాప్తియందు అక్కడ ఉండుటలో కాలనియమము లేదు అని పూర్వపక్షము. వ్రీహ్యాదులను బొందుటలో అతో వై ఖలు దుర్నిష్ప్రపతరం అని త్వరగా బయల్పడుటను చెప్పుటచే ఆకాశాదులనుబొంది వెంటనే నిష్క్రమించునని చెప్పబడినది.

74. అన్యాధిష్ఠితాధికరణము (3-1-6)

మేఘో భూత్వా వర్షతి, త ఇహ వ్రీహియవా ఓషధివనస్పతయః తిలమాషా అజాయంత అను వాక్యమున దేవో జాయత అన్నట్లుగా ఆత్మకు వ్రీహ్యాదిశరీరములు కల్గుచున్నవని శంక. ఆకాశమునుండి మేఘము వరకు అన్నట్లు కేవలము తత్సాదృశ్యము చెప్పబడుటచే అన్యాధిష్ఠితములందు సంబంధముమాత్రమే జీవునకని సమాధానము చెప్పబడినది.

తృతీయాధ్యాయమున ప్రథమపాదము ముగిసెను.

తృతీయాధ్యాయము - ద్వితీయపాదము

ఈపాదమునకు ఉభయలిఙ్గపాదమని పేరు. ఇందు 8 అధికరణములు గలవు.

75. సంధ్యాధికరణమ్ (3-2-1)

న తత్ర రథా న రథయోగా న పంథానో భవంతి అని ఆరంభించి స హి కర్తా అని చెప్పబడిన భాగమువరకు జీవునకు కర్తృత్వము వినబడుటచేత స్వప్నమునందలి సృష్టి జీవకృతమయినదని శంక. జీవునకు సంసారదశయందు సత్యసంకల్పత్వాదిగుణములు కలుగకపోవుటచే విచిత్రవస్తుసృష్టి సంభవించదు గనుకను, య ఏషు సుప్తేషు జాగర్తి ఇత్యాదులయందు స్వప్నమునందలి సృష్టి పరమాత్మచేయునదిగా నిర్ధారించుటవలననూ, స్వప్నమునందును సృష్టి పరమాత్మచే చేయబడునదేగానీ జీవకృతముగాదు.

76. తదభావాధికరణము (3-2-2)

యత్ర ఏతత్పురుషః సుప్తః మొదలగు వాక్యములందు నాడీషు సుప్తః, పురీతతి శేతే, సతా సోమ్య తదా సంపన్నో భవతి, అను విధముగా పురీతత్ అనబడు నాడి బ్రహ్మకు సుషుప్తి స్థానముగా చెప్పబడుటవలన శయనాసనములవలె వాటులందును భేదముండుటవలన సముదాయముండగా ఏకదేశమునందలి బాధవలన వికల్పము సంభవింపదను నియమమున అన్నీ కలిసిన నాడీసముదాయమే సుషుప్తిస్థానమని చెప్పబడెను.

77. కర్మానుస్మృతిశబ్దవిధ్యధికరణము (3-2-3)

సుషుప్తియందు ఉపాధులన్నిటిని విడచి సత్పదార్థముతో చేరినవాడు (ముక్తుడే గనుక) ముక్తుని కంటె వేరయినవాడుగాదు గనక మేల్కొను సమయమున శయనించినవానికంటె అన్యుడే లేచుచున్నాడని శంక. పూర్వము చేసిన పుణ్యపాపముల ఫలము అతని చేత అనుభవింపబడవలసి యుండుటచే నిద్రించినవాడనే మేల్కొనుచున్నానను జ్ఞానమునుండుటచే నిద్రించునంతనే ముక్తినందినచో మోక్షశాస్త్రమంతయు నిరర్థకమగుమగనుక నిద్రించినవాడే మేల్కొనుచున్నాడని సమాధానము.

78. ముగ్ధాధికరణము (3-2-4)

స్వాపాదులందే మూర్ఛావ్యవహారముండుటవలన వేరుఅవస్థగా కల్పించుటలో ప్రమాణములేనందున సుషుప్త్యాదులలోని ఒక అవస్థగా మూర్ఛ చెప్పబడునని శంక. జ్ఞానప్రసారములేనందున జాగర,స్వప్నములలో చేరకపోవుటచేతను వేరుకారణముండుట, వేరు ఆకారముండుటలచేతను, సుషుప్తియందుగానీ మరణమునందుగానీ చేరకపోవుటచే చివరకు మరణ సదృశమయిన వేరొక అవస్థయే మూర్ఛ అని సమాధానము.

79. ఉభయలింగాధికరణము (3-2-5)

జాగ్రత్,స్వప్న, సుషుప్తి స్థానములయందు ఆయా స్థానములలో జీవునకు గలదోషములు పరమాత్మకును సంభవించునని శంక. అపహతపాప్మా నిరవద్యం నిరంజనం మొదలగు శ్రుతులచే ఉభయలింగత్వము వినబడుటచేత జాగ్రదావ్యవస్థల యందు జీవునకున్న దోషములు అక్కడఉన్న పరమాత్మకు అంటవని సమాధానము.

80. అహికుండలాధికరణము (3-2-6)

అచేతనవస్తువు బ్రహ్మముగా తెలియుట పాము చుట్టుకొని ఉన్నప్పుడు గుండ్రముగా ఉండుటవలె అవస్థాభేదముచేతనని, ఇంకనూ కాంతికి కాంతివంతమగు పదార్థము ఒకే జాతియగుటవలెను అవస్థాభేదమని పూర్వపక్షము. రెండు పక్షములును కుదురునవే గనక జీవుని వలే అచిత్తుకును పరమాత్మతో అంశాంశిభావము కుదురునని సమాధానము.

81. పరాధికరణము (3-2-7)

ఏష సేతుర్విధరణః అని పరబ్రహ్మను మోక్షమునకు హేతువుగా వ్యవహరించుటవలన సేతువనునది వేరుతీరమును చేర్చునదిగా ప్రసిద్ధము గనుక బ్రహ్మమునకంటెను పొందదగినది (ప్రాప్యాంతరము) వేరొకటియున్నదని పూర్వపక్షము. చేతనాచేతనవస్తుజాతమంతయును సంకీర్ణము గాకుండునట్లుగా తనయందు బంధించి యుంచునదిగాన సేతువను యర్థముచేత సేతుశబ్దము అసంకీర్ణముగా ధరించునదని తెలుపుటచే యస్మాత్ పరం నా పరమస్తి కించిత్ మొదలగు శ్రుతులచే వేరొకప్రాప్యమగు ఉత్కృష్టవస్తువు లేనట్లు నిషేధింపబడుటచేతను బ్రహ్మమునకంటె వేరైన ప్రాప్యములేదని సమాధానము.

82. ఫలాధికరణము (3-2-8)

యజేత స్వర్గకామః మొదలగు శ్రుతులు స్వర్గమును కోరువారిచే చేయదగినదిగా యాగమును తెలుపుటచే వేరువిధముగా కుదరనందున అపూర్వము ద్వారా ఫలమును గలిగించునని తెలియజేయును గనుక, ధర్మమే (కర్మమే) ఫలమునిచ్చునదని శంక. అన్నాదో వసుదానః ఏష హ్యేవానందయాతి మొదలగు శ్రుతులచే ఆయాకర్మలచే ఆరాధింపబడిన పరమాత్మయే (భోగము అపవర్గము) స్వర్గమోక్షరూపములయిన అన్ని ఫలములను ఇచ్చువానిగా వినబడుటవలన, శ్రుతిచే తెలియబడని అపూర్వమును కల్పించుటకుదరనిదగుటచే పరమాత్మయే సర్వకర్మలకు ఫలమునిచ్చువాడని సమాధానము.

తృతీయాధ్యాయమున ద్వితీయపాదము ముగిసెను.

తృతీయాధ్యాయము - తృతీయపాదము

బ్రహ్మోపాసనమునందు కోరికను గల్గించుటకై జీవుని దోషములు పరమాత్మయొక్క కల్యాణగుణములు చెప్పబడినవి. గుణోపసంహారపాదమను మూడవపాదమున బ్రహ్మోపాసనలకు గుణోపసంహారవికల్పనిర్ణయము కొరకు ఉపాసనలన్నియూ ఒకటియా వేరువేరా అని విచారింపబడుచున్నది. ఇందు 26 అధికరణములు గలవు.

83. సర్వవేదాన్తప్రత్యయాధికరణము (3-3-1)

అనేక శాఖలయందు వినబడుచున్న వైశ్వానరాదివిద్యలు ఒకటియా కాదా అని సంశయము మరలా వినబడుటచే ప్రకరణాంతరమున బేధముతెలియుటచే వేరు శాఖలలో అవి విడవదగనివగుటచే విద్యాభేదమున్నదని పూర్వపక్షము. వైశ్వానరముపాస్తే అను ప్రేరణ సమానము గనుక ధ్యేయవస్తువు ఒకటే గనుక సమానమయిన విషయమును తిరిగి చెప్పుటయను

నది గ్రహించువారి యోగ్యతననుసరించునది గావున వైశ్వానర ఉపాసనమున భేదము లేదు. ఇట్లు విధిసామ్యము వలన ఒకే ఉపాసనమని చెప్పబడెను. అనంతరము కొన్నిఉపాసనలయందు విధిభేదమున్నదా లేదా అని విచారించబడుచున్నది.

84. అన్యథాత్వాధికరణము (3-3-2)

ఛాందోగ్య బృహదారణ్యకములో దేవా ఉద్గీథమాజహ్రుః అనేనైవమభిహవిష్యామః మొదలగు శ్రుతిచే దేవా ఊచుః హంతా సురాన్ యజ్ఞ ఉద్గీథేవాత్యయమ్ మొదలగుశ్రుతిచేతను ప్రాణదృష్టిచేత ఉపాసనము శత్రుపరిభావఫలముగా విధింపబడిన ది. రెంటియందును విధి సమానముగా ఉండుటవలన ఒకే విద్యయని పూర్వపక్షము. ఛాందోగ్యమునందు ఓమిత్యేతదక్షర ముద్గీథముపాసీత అని ఉద్గీథావయవమైన ప్రణవమందు ప్రాణదృష్టితో ఉపాసనము విధింపబడినది. వాజసనేయకము, బృహదారణ్యకమందు ఉపక్రమమునకు సమానముగా ఉద్గీథమందంతటయు ప్రాణదృష్టితోనుపాసనము విధింపబడినది. కనుక రూపభేదముండుటచే విద్యాభేదమున్నదని సమాధానము.

85. సర్వాభేదాధికరణము (3-3-3)

ఛాందోగ్యమునందు కౌషీతకీశాఖయందును జ్యైష్ఠ్య శ్రైష్ఠ్య గుణములతో ప్రాణోపాసనము విధింపబడుచున్నది. అక్కడ ఛాందోగ్యమున వశిష్ఠత్వాదిగుణములలో నన్వయించునదిగా ఉపాసించదగినదిగాను వేరొకచోట అది లేనిదిగాను ఉపాసిం చబడునట్లు రూపభేదముండుటచే కౌషీతకీ ప్రాణవిద్యయందు భేదమున్నదని పూర్వపక్షము. కౌషీతకీవాక్యమున వశిష్ఠత్వా దులకు ప్రాణసంబంధము చెప్పబడకపోయినను, దాని సంబంధముగల వాగాదులకు ప్రాణమును ఆధారపడి యుండుట ప్రతిపాదింపబడియుండుటచేత వశిష్ఠత్వాదులకు ప్రాణసంబంధము అర్థసిద్ధమగుటచే రూపభేదము లేదు గనుక విద్యయం దును భేదము లేదు.

86. ఆనందాద్యధికరణము (3-3-4)

ఒక ప్రకరణమున చెప్పబడిన గుణములు వేరొకచోట సంగ్రహించుటలో ప్రమాణము లేనందున ఆనందాది గుణములు అన్ని విద్యలలోను అనువర్తించవని పూర్వపక్షము. అన్ని విద్యలయందును గుణవిశిష్టుడయిన బ్రహ్మ ఒక్కడే ఉపాస్యుడు గనుక గుణములు గుణవంతుని విడిచి యుండవు గనుకను ఆనందాదిగుణములు భగవంతునియొక్క స్వరూపమును నిరూ పించునవగుటచేతను అన్ని విద్యలయందును అనువర్తించునని సిద్ధాంతము.

87. కార్యాఖ్యానాధికరణము (3-3-5)

స హోవాచ కిం మే వాసః ఇత్యాది ఛాందోగ్యమునను, తస్మాదశిష్యన్నాచామేత్ అశిత్వా చాచామేత్ మొదలగు బృహదార ణ్యమునందును ఆచమనమున విధిప్రత్యయమువినబడుటచే ప్రాణవిద్యాంగమయిన ఆచమనము, స్మృత్యాచారప్రాప్తమగు ఆచమనము కంటె వేరుగా విధింపబడుచున్నదని పూర్వపక్షము. కిం మే వాసః నాకు (ప్రాణమును) వస్త్రమేది అద్భిః పరి దధవి జలముచే వస్త్రముగలదిగా చేయబడుచున్నారు మొదలగు శ్రుతులచే ఉపక్రమోపసంహారములయందు వాక్యము జలమును ప్రాణమునకు వస్త్రముగాచెప్పుట తెలియుటచేత స్మృత్యాచారమువలన ప్రాప్తించుచున్న ఆచమనమును అను భవించి ఆచమనము చేయబడు జలమును ప్రాణమునకు వస్త్రముగా అనుసంధానము చేయుటవిధింపబడినదని సమాధా నము. కనుక స్మృత్యాచారప్రాప్తమగు ఆచమనము ప్రాణవిద్యాంగమయిన ఆచమనము వేరుగాదు.

88. సమానాధికరణము (3-3-6)

వాజసనేయమందు అగ్నిరహస్యమున బృహదారణ్యకమునను శాండిల్యవిద్య చెప్పబడినది. అగ్నిరహస్యమందు సత్యసం కల్పత్వాదిగుణములతోగూడినవాడు ఉపాస్యుడు, మిగిలినచోట వశిత్వాదిగుణములు గలవాడు ఉపాస్యుడు గనుక రూపభే దమును బట్టి శాండిల్యవిద్య భిన్నమని పూర్వపక్షము. రెండుస్థలములందును మనోమయత్వాదిగుణములు సమానము గనుక వశిత్వము సత్యసంకల్పత్వముకంటె భిన్నమయినదిగాదుగనుకను రూపభేదములేదు గనుక రెండుస్థలములలో జెప్పబడిన శాండిల్యవిద్య ఒక్కటియేగాని భిన్నముగాదు.

89. సంబన్ధాధికరణము (3-3-7)

బృహదారణ్యకమున తద్యత్ సత్యమసౌ స ఆదిత్యం మొదలగు శ్రుతిచే ఆదిత్యమండలమునందు అక్షియందును సత్యమును బ్రహ్మకు వ్యాహృతిశరీరముగా ఉపాసనమును చెప్పి తస్యోపనిషదహః ఇత్యధిదైవతామ్, తస్యోపనిషదహ ఇత్యధ్యాత్మమ్ అని రెండు రహస్యమను పేరుగలవి. ఉపాసనవిషయముగా చెప్పబడినవి. అక్కడ వ్యాహృతిశరీరముగల సత్యము రెంటుచోట్లయందును (ఉపాసింపదగినవానిగా చెప్పబడుటచేత) ఉపాస్యుడగుటచేత రూపభేదములేనందున ఒకే విద్యయగుటచేత రెండు పేర్లును స్థానమును బట్టి రెండు చోట్లలోను అనుసంధించవలెనని శంక. బ్రహ్మము ఒక్కడయిననూ ఒకచోట ఆదిత్యమండలము స్థానముగను మరియొకచోట అక్షి ఆధారాముగాను ఉపాసింపబడువాడగుటచేత రూపభేదమునుబట్టి విద్యాభేదమున్నది. స్థానవిశేషమును బట్టి రెండు పేర్లును అనుసంధించదగినవియని సమాధానము .

90. సంభృత్యధికరణము (3-3-8)

తైత్తిరీయమున నారాయణీయుల ఖిలశాఖలలో బ్రహ్మజ్యేష్ఠా వీర్యా సంభృతాని అని బ్రహ్మయొక్క శ్రేష్ఠమైన వీర్యపరాక్రమవిశేషములు బాగుగా ధరింపబడినవి, బ్రహ్మపరాక్రమవిశేషములకు అర్థులేదని చెప్పువాక్యమున బ్రహ్మమందు జ్యేష్ఠములైన సంభృతి, ద్యువ్యాప్తి మొదలగు గుణములు శ్రుతిచే చెప్పబడినవి. ఈ గుణములు ఒకసారి ఉపాసననారంభించి చెప్పబడినవి కానందున సకలవిద్యలందు సంగ్రహించవలసినది పూర్వపక్షము. ఈ గుణములు స్థానవిశేషసంబంధమైన ఉపాసనమునారంభించి చెప్పబడినవి కానప్పటికినీ ద్యువ్యాప్తిసామర్థ్యము వలన హృదయాద్యల్పస్థానములందు ఉపసంహారము సంబంధించనందువలన మిగిలినవాటికి దాని సాహచర్యమువలన వేరైన యల్పస్థానములందు విధింపబడిన బ్రహ్మవిద్యలందు ఉపసంహారములేదని సిద్ధాంతము.

91. పురుషవిద్యాధికరణము (3-3-9)

ఛాందోగ్యమునందు తైత్తిరీయకమునందును చెప్పబడిన పురుషవిద్యలు ఒకటేయని శంక. రూపభేదముండుటచే రెండు విద్యలు వేరని సమాధానము.

92. వేధాద్యధికరణము (3-3-10)

శుక్రం ప్రవిధ్య మొదలగు మంత్రములు విద్యాంగములని శంక. వేరుచోట్ల లిజాదులచే వినియోగింపబడుటచే విద్యాంగములుగావని సమాధానము.

93. హాన్యధికరణము (3-3-11)

పుణ్యపాపే విధూయ సుహృదస్సాధుకృత్యాం మొదలగు వాక్యములందు చెప్పబడిన హానాదిచింతనలు వికల్పముగా అనుష్ఠించవలసినవని శంక. ఉపాసనము హావిశేషముగనుక సముచ్చయముగనే అంతటాఅనుష్ఠించవలెననిసమాధానము.

94.సామ్పరాయాధికరణము (3-3-12)

ఉపాసకునికి దేహావసానకాలమున అర్చిరాదిమార్గమునందు కర్మనాశమగునని శంక. దేహవియోగానంతరము ఉపాసనఫలవ్యతిరేకముగా అనుభవించవలసినయోగములేనందున కర్మలన్నియు దేహవియోగకాలముననే నశించునని చెప్పబడినది.

95. అనియమాధికరణము (3-3-13)

ఉపకోసలవిద్యలయందు చెప్పబడిన అర్చిరాదిగతిచేత దానిని ఉపాసించువారలకే బ్రహ్మప్రాప్తి గలుగునని శంక. యే చేమేరణ్యే శ్రద్ధాం సత్యం మొదలగు శ్రుతులందు స్మృతులయందు బ్రహ్మవిద్యలను ఉపాసించువారలందరికి అర్చిరాదిమార్గగమనము ప్రతిపాదింపబడియున్నందున అందరికి అర్చిరాదిమార్గముననే బ్రహ్మప్రాప్తి గలుగునని సమాధానము.

96. అక్షరధ్యధికరణము (3-3-14)

అస్థూలత్వాదిగుణములు అయాప్రకరణమున చెప్పబడిన విద్యలయందే సంబంధముగలవని శంక. అన్నిటికంటె విలక్షణమయిన బ్రహ్మయొక్క స్వరూపమును ప్రతిపాదించుటచే అస్థూలత్వాదిగుణములు లేక కుదరదు గనుక ఆనందాదిగుణములవలె అస్థూలత్వాదిధర్మములు కూడ అన్ని విద్యలందు అనువర్తించునని సమాధానము.

97. అంతరత్వాధికరణము (3-3-15)

బృహదారణ్యకమున ఉషస్తి కహోళుల ప్రశ్నప్రతివచనరూపసంవాదశ్రుతులందు విద్యాభేదమున్నదని శంక. ప్రశ్నసారూప్యమువలన విధివలె ఒకటేయగుటచే రెండు విద్యలుగావు అని సమాధానము.

98. కామాద్యధికరణము (3-3-16)

ఛాందోగ్యమందు బృహదారణ్యకమునందు చెప్పబడిన దహరవిద్య వేరువేరని శంక, రూపైక్యమువలన విద్యైక్యమని సమాధానము.

99. తన్నిర్ధారణానియమాధికరణము (3-3-17)

ఉద్గీథాద్యుపాసన కర్మలందు నియమముగా అనుష్ఠించవలసినదని శంక. యదేవ విద్యయా అనుశ్రుతిచే వర్తమాననిర్దేశము వేరుఫలమునుప్రతిపాదించుటసంభవించనందున క్రత్వర్థముగా గోదోహనమువలె అనుష్ఠింపదగినవని సమాధానము.

100. ప్రదానాధికరణము (3-3-18)

దహరవిద్యయందు గుణవిచారమున దహరచింతనము అనువర్తించదని శంక. దహరముకంటె గుణయుక్తమగు దహరము భిన్నము కనుక విశిష్టానుసంధానము సిద్ధించుటకొరకు గుణచింతనమున దహరచింతనమును అనువర్తింపచేయవలెనని చెప్పబడినది.

101. లిఙ్గభూయస్త్వాధికరణము (3-3-19)

తైత్తిరీయకమునందలి నారాయణానువాకము పూర్వానువాకమున చెప్పబడిన దహరవిద్యోపాస్యవిశేషముయొక్క నిర్ధారణమా లేక సకలవేదాంతములందు చెప్పబడిన సకలపరవిద్యోపాస్యవిశేషనిర్ధారణపరమాయని సంశయము. అనేకవిద్యలందు చెప్పబడిన అక్షరాదిగుణములను ననువదించి వానియందు నారాయణుడని విధించుటచేత వాక్యము ప్రకరణమునకంటె బలీయమయినది గనుక సర్వవిద్యోపాస్యవిశేషనిర్ధారణమేనని నిశ్చయింపబడినది.

102. పూర్వవికల్పాధికరణము (3-3-20)

బృహదారణ్యకమున మనశ్చితో వాక్చితః మొదలగు వానిచే చెప్పబడిన మనశ్చితాదియగ్నులు క్రియామయక్రతువునందు ప్రవేశించునవని శంక. తే హైతే విద్యాచిత ఏవ అని మనశ్చితాదులకు తమ శేషియైన విద్యామయక్రతువు ద్వారా ఫలమని నిశ్చయింపబడుచున్నదని మనశ్చితాదులు విద్యామయక్రత్వంగభూతములేనని సమాధానము.

103. శరీరేభావాధికరణము (3-3-21)

ఉపాసనదశయందు జీవునియొక్క కర్తృత్వభోక్తృత్వాదులతోగూడిన రూపము చింతింపదగినదని సంశయము. ప్రజాపతి వాక్యమున చెప్పబడిన ప్రకారము అపహతపాప్మత్వాదిగుణవిశిష్టమైన సహజమైన స్వరూపమే అనుసంధింపదగినది. అపహతపాప్మత్వాద్యాకారమే పొందదగినది గనుక ప్రాప్తియనునది ఉపాసననునసరించియుండునదగుటచే ప్రత్యగాత్మ నిజస్వరూపమైన అకర్మవశ్యత్వమే అనుసంధింపదగినదని సమాధానము.

104. అఙ్గావబద్ధాధికరణము (3-3-22)

ఉద్గీథాద్యుపాసనలు ఏశాఖలయందు చెప్పబడినవో వానియందే అవి అనుసంధించదగినవని శంక. సామాన్యముగ ఉద్గీథాదిసంబంధమున్నట్లు విధింపబడుటచే ఉద్గీథాదులు అన్నిచోట్ల సన్నిహితములు గనుక అన్నిశాఖలలోను ఉద్గీథాదులు సంబంధించునని సమాధానము.

105. భూమజ్యాయస్త్వాధికరణము (3-3-23)

త్రైలోక్యశరీరకవైశ్వానరోపాసనమున వ్యస్తముగా ఉపాసన చేయవలెనా సమస్తముగా ఉపాసింపవలెనా అని శంక. మూర్ధాతే వ్యపతిష్యత్ అని వ్యస్తోపాసనమున అనర్థము తెలుపుటచే సమస్తోపాసనమని సమాధానము.

106. శబ్దాదిభేదాధికరణము (3-3-24)
సద్విద్య దహరవిద్య మొదలగునవి అన్ని ఒకటేనని శంక. శబ్దాదిభేదముండుటచే భిన్నమని సమాధానము.
107. వికల్పాధికరణము (3-3-25)
ఫలవిశేషముకొరకు విద్యలన్ని ఒకటియా అనేకమా యని శంక. అన్ని విద్యలకు పరబ్రహ్మానుభవమే ఫలము కనుక ఒక విద్యచేపొందబడిన ఫలమందు మరియొక విద్యసంబంధము అవసరము లేదు గనుకను సకలవిద్యలకు వికల్పము.
108. యథాశ్రయభావాధికరణమ్ (3-3-26)
ముందు ప్రకరణమున చెప్పబడిన ఉద్గీథాదివిద్యల యనుష్ఠాననియమము కొన్నికారణములచే ఆక్షేపింపబడి పరిహరింపబడినవి.

తృతీయాధ్యాయమున తృతీయపాదము ముగిసెను.

తృతీయాధ్యాయము - చతుర్థపాదము

ఇట్లు పలుతావుల ఉపదేశింపబడిన ఉపాసనలు ఒకటియా, అనేకమాయని విచారింపబడినది. తరువాత నాల్గవదయిన అంగపాదముచేత విద్యాంగములు విచారింపబడుచున్నవి.
109. పురుషార్థాధికరణము (3-4-1)
విద్యాంగమయిన కర్మవలన పురుషార్థము కలుగునని శంకించి, తమేవం విద్వానమృత ఇహ భవతి అని చెప్పబడుటచే కర్మాంగమయిన జ్ఞానమునుండి పురుషార్థము కలుగుననబడెను.
110. స్తుతిమాత్రాధికరణము (3-4-2)
స ఏష రసానాం రసతమః పరార్థోఽష్టమో యదుద్గీథః మొదలగు వాక్యములు ఉద్గీథాదిస్తుతిపరములని శంక. రసతమత్వాదులు ప్రమాణాంతరములచేత ప్రాప్తములు కావు కనుక ఉద్గీథాదులందు రసతమత్వదృష్టిని విధించునవని సమాధానము.
111. పారిప్లవార్థాధికరణము (3-4-3)
ప్రతర్దనో హ వై దైవోదాసిః మొదలగు ఆఖ్యానములు ఆఖ్యానాని శంసంతి అని ప్రశంసార్థములని శంక. మనుర్వైవస్వతః మొదలగు ఆఖ్యానములు ప్రత్యేకించబడినవికనుక ప్రతర్దనాద్యాఖ్యానములు విద్యాశేషభూతములని సమాధానము.
112. అగ్నీన్ధనాధికరణము (3-4-4)
ఊర్ధ్వరేతసులయినవారి ఆశ్రమములందు యజ్ఞాదులు లేనందున యాగాంగమైన బ్రహ్మవిద్య వారికి లేదని శంక. యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరన్తి, ఏతమేవ ప్రవ్రాజినో లోకమిచ్ఛంతః ప్రవ్రజన్తి మొదలగు శ్రుతులవలన ఊర్ధ్వరేతసులకు కూడ బ్రహ్మవిద్యలున్నట్లు తెలియుటవలన వారికి విద్య అగ్నీంధనాద్యపేక్షలేనిదని చెప్పబడినది.
113. సర్వాపేక్షాధికరణము (3-4-5)
ఊర్ధ్వరేతసులకు బ్రహ్మవిద్య యజ్ఞాపేక్షలేనిదనినచో గృహస్థులకు యజ్ఞాపేక్షలేదని సంశయము. యజ్ఞేన దానేన అను శ్రుతివలన గృహస్థులకు యజ్ఞాపేక్ష కలదని సమాధానము.
114. శమదమాద్యధికరణము (3-4-6)
యజ్ఞాదులు ప్రవృత్తిస్వరూపములు, శమాదులు నివృత్తిస్వరూపములగుటచే రెంటికి విరోధమున్నందున శమాదులు విద్యాంగములు కావని శంక. విషయభేదమువలన శమాదులు అంగములని సమాధానము.

115. సర్వాన్నానుమత్యధికరణము **(3-4-7)**

ప్రాణవిద్యాధికారులకు అందరి అన్నమును అనుమతించుట ఎల్లప్పుడు కలదని శంక. బ్రహ్మవిద్యానిష్ఠులకు ప్రాణసంశయము గల్గినపుడే ఏ అన్నమయిననూ భుజించుట చూడబడుటచేత మిగిలినవారికిని సర్వాన్ననియమము ప్రాణాపాయ సమయమునందేనని సమాధానము.

116. విహితత్వాధికరణము **(3-4-8)**

వేదాంగములయిన కర్మలు ఆశ్రమాంగములు కావని శంక. విద్యాగములే ఆశ్రమాంగములుగా విధింపబడినవి గనుక అవి ఆశ్రమాంగములు కూడ అగునని సమాధానము.

117. విధురాధికరణము **(3-4-9)**

విధురులకు (భార్య మరణించినవారికి) బ్రహ్మవిద్యలయందు అధికారము లేదని శంక. ఆశ్రమములేని రైకుడు మొదలగు వారు బ్రహ్మవిద్యలనుష్ఠించినట్లు చూడబడుటచేత విధురులకును బ్రహ్మోపాసనలయందు అధికారము కలదని సమాధానము.

118. తద్భూతాధికరణము **(3-4-10)**

ఆశ్రమభ్రష్టులైన నైష్ఠికబ్రహ్మచారి,వానప్రస్థ,సన్న్యాసులకు కూడ విధురులవలె జపాదులచే అనుగ్రహము సంభవించుట వలన వారికి బ్రహ్మవిద్యయందు అధికారముగలదని పూర్వపక్షము. స్వాశ్రమభ్రష్టులైనవారికి ప్రాయశ్చిత్తములేదని స్మృతి యుండుటచే వారికి బ్రహ్మవిద్యయందు అధికారము లేదని సిద్ధాంతము.

119. స్వామ్యధికరణము **(3-4-11)**

ఉద్గీథాదివిద్యలు యజమానకర్తృకములు. యదేవ విద్యయా కరోతి మొదలగు శ్రుతులచే యజమానులే కర్తలని తెలియుటచే నని శంక. ఉద్గీథాద్యుపాసనలు కర్మాంగమును ఆశ్రయించినవగుటచే కర్మవలే ఋత్విక్కులచేత చేయబడునవని సమాధానము.

120. సహకార్యంతరవిధ్యధికరణము **(3-4-12)**

బాల్యం చ పాండిత్యం చ నిర్విద్యాథ మునిః అనుచోట మౌనము అనువదించబడుచున్నదని శంక. వేరుసహకారికారణముగా విధింపబడుచున్నదని సమాధానము.

121. అనావిష్కారాధికరణము **(3-4-13)**

పాండిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్ అని బాల్యశబ్దముతో స్వేచ్ఛతో చేయునదియును ఉపాదేయముగా విధింపబడుచున్నదని శంక. నావిరతో దుశ్చరితాత్ మొదలగు శ్రుతిచే నిషేధింపబడుటవలన తనయొక్క గొప్పదనమును బయల్పఱచకుండుటయే విధింపబడునదని సమాధానము.

122. ఐహికాధికరణము **(3-4-14)**

ఐహికఫలవిద్యలు తనసాధనమైన కర్మానుష్ఠానముతరువాత పుట్టునవియని శంక. ప్రతిబంధకములేనిచో వెంటనే పుట్టుట. ప్రతిబంధకమున్నచో అది తొలగుటయని చెప్పబడెను.

123. ముక్తిఫలాధికరణము **(3-4-15)**

ముక్తిఫలమయిన ఉపాసనకు సాధనమైన కర్మలు ప్రబలములు కనుక ప్రతిబంధకములేనివగుటచేత ఆ ఉపాసనములు తమకు సాధనమయిన పుణ్యకర్మలతరువాతనే ఉదయించుచున్నవని పూర్వపక్షము. దానియందును బ్రహ్మవేత్తలకు చేసిన యపచారము ఈ పుణ్యకర్మలకంటె బలవత్తరమగుటచే ప్రతిబంధకము ఉండదను నియమము లేదని సిద్ధాంతము. 88

తృతీయాధ్యాయమున చతుర్థపాదము ముగిసెను.

చతుర్థాధ్యాయము - ప్రథమపాదము

ఇట్లు సాంగముగ విద్యానిరూపణానంతరము నాల్గవ అధ్యాయమయిన ఫలాధ్యాయముచే విద్యాఫలము విచారింప బడుచున్నది. అందు మొదటిదయిన ఆవృత్తిపాదమున విద్యాస్వరూపశోధనతో పాటు శరీరముననుండు సమయమున కలుగు విద్యాఫలము విచారింపబడుచున్నది. నాలగవ అధ్యాయము ఫలమును నిరూపించునదే యయిననూ భక్తియన బడు జ్ఞానము ప్రీతిరూపమైనదిగనుక ఫలభాగమున చేర్చుటను తెలుపుటకు దానికి ఇది సాధనమను సాధ్యసాధనభావ మును తెల్పుటకు విద్యాస్వరూపము ఈ పాదమున వివరింపబడుచున్నది. అందు

124. ఆవృత్త్యధికరణము (4-1-1)

బ్రహ్మవిదాప్నోతి అని వేదనమే విధింపబడుటవలన మరల ఆవృత్తిచేయుటలో ప్రమాణములేనందున ఒకసారి చేసిన ఉపాసనమే శాస్త్రమున చెప్పబడినదని శంక. మనో బ్రహ్మ మొదలగువానియందు ఒక విషయమున వేదన, ఉపాసనశబ్ద ములు ప్రయోగింపబడుటచే ఉపాసనశబ్దమునకు పర్యాయముగా వేదనశబ్దము ఉపదేశింపబడుట వలన ఉపాసనశబ్దము తిరిగి మరల ఆవృత్తిచేయుటను చెప్పుటచే ఉపాసనము మరల మరల చేయుటయే శాస్త్రార్థమని సమాధానము.

125. ఆత్మత్వోపాసనాధికరణము (4-1-2)

జీవబ్రహ్మలు వేరుగనక జీవునికంటె అన్యునిగా బ్రహ్మ ఉపాసించదగినదని శంక. త్వం వా అహమస్మి ఇత్యాదులలో ముందు ఉపాసించినవారిచే బ్రహ్మను అహం అని అనుసంధానముచేయుట చూడబడుటచే ఆత్మ వేరయినప్పటికి అంత ర్యామిగా నేనను భావన విరుద్ధముగాదు గనుక ఆత్మగా బ్రహ్మను ఉపాసించుట చెప్పబడెనని సమాధానము.

126. ప్రతీకాధికరణము (4-1-3)

ప్రతీకోపాసనమునందు బ్రహ్మమే ఉపాస్యమగుటచే ఆత్మగా నుపాసింపవలెనని శంక. ఉత్కృష్టునియందు తక్కువ చూపు తగదు గనుక బ్రహ్మము ఉత్కృష్టమయినదగుటచే ప్రతీకములే ఉపాస్యముగానున్నదీనియందు ఆత్మగా ఉపాసించరాదు. మనస్సు మొదలగునవి ఉపాసకునికి ఆత్మగానందున అచట బ్రహ్మ ఉపాస్యము గాదని సమాధానము.

127. ఆదిత్యాదిమత్యధికరణము (4-1-4)

ఉద్గీథాదులు ఫలసాధనములుగా ఉత్కృష్టములగుటచే ఆదిత్యాదులందు ఉద్గీథదృష్టి చేయదగినదని శంక. ఆదిత్యాది దేవతల నారాధించుట ద్వారానే కర్మలు ఫలసాధనములగును గాన ఆదిత్యాదులే ఉత్కృష్టులగుటచే ఉద్గీథాదులందు ఆది త్యాదిదృష్టి చేయవలసినదని సమాధానము.

128. ఆసీనాధికరణము (4-1-5)

ఇట్లు చేయవలసినదను విశేషవిధానము లేదుగనుక కూర్చుని గాని, నిలబడి గాని, పరుండిగాని, నడచుచూ గానీ అనుష్ఠా నము చేయదగునని పూర్వపక్షము. కూర్చుని యున్నవానికే ధ్యానమునకపేక్షితమయిన ఏకాగ్రత కుదురును గనుక కూర్చునియే అనుష్ఠానము చేయవలెనని సమాధానము.

129. అప్రయాణాధికరణము (4-1-6)

ఒక్కరోజుననే శాస్త్రార్థము చేయబడుటచే అంతమాత్రముననే ఉపాసన ముగింపదగినదని శంక. స ఖల్వేవం వర్తయన్ యావదాయుషం అని వినబడుటవలన మరణించువరకు ఉపాసించవలెనని సమాధానము.

130. తదధిగమాధికరణమ్ (4-1-7)

ఏవం విధి పాపం కర్మ న శ్లిష్యతే అను వాక్యమువలన బ్రహ్మవిద్యావంతునకు విద్యామాహాత్మ్యమువలన పూర్వోత్తరాఘ ములు అంటకుండుట, నసించుటలు చెప్పబడినవి. నాభుక్తం క్షీయతే కర్మ మొదలగు వాక్యములు చెసిన కర్మ ఫలమున నుభవించక నశించదని చెప్పబడుచుండుటచే విరోధము కలదని శంక. ఈ రెండు శాస్త్రములు భిన్న విషయములగు టచే విరోధము లేదు. ఏవంవిది పాపం కర్మ నశ్లిష్యతే అనునది ఉపాసించు వానియందు ప్రామాదికముగ చేసిన పాపకర్మ

అంటదని తాత్పర్యము. ఏవం సర్వే హాస్య పాప్మానః ప్రదూయంతే అనునది ఉపాసకునికి సకలపాపములు నశించునని బ్రహ్మవిద్య యొక్క సామర్థ్యము చెప్పబడుచున్నది. కనక విరోధము లేదు.

131. ఇతరాధికరణమ్ (4-1-8)

పుణ్యకర్మఫలము సుఖరూపమయినదగుటచే విద్యానిష్ఠునికిని అనిష్టముగాదు గావున పుణ్యము విద్యావిరోధిగాదని శంక. ముముక్షువునకు పుణ్యమును మోక్షవిరోధి అగుటచే అనిష్టత్వసామ్యమువలన అశ్లేషవినాశములు పుణ్యకర్మకును కలవు. విద్యోపయుక్త పుణ్యకర్మమాత్రము శరీరావసానమున నశించునని సమాధానము.

132. అనారబ్ధకార్యాధికరణమ్ (4-1-9)

సర్వేప్మానః ప్రదూయంతే అన్నిపాపములును నశించుచున్నవని సమానముగ వినబడుటవలన (విద్యోత్పత్తి పూర్వము ఆరంభించిన కర్మల వినాశమా తరువాత చేసిన పాపములు నశించునా అనగా) ఉపాసనకు ముందు చేసిన పాపములు నశించునని పూర్వ పక్షము. తస్య తావదేవ చిరం అని శ్రుతివలన ఉపాసకునకు అరబ్ధకర్మలకు మోక్షావధిత్వశ్రుతివలన అనార్ధకార్యములుకల సుకృతదుష్కృతములకే వినాశమని సిద్ధాంతము.

133. అగ్నిహోత్రాద్యధికరణమ్ (4-1-10)

సుకృతదుష్కృతములకు అశ్లేషవినాశములు చెప్పుటవలన ఆశ్రమధర్మములును సుకృతముతో సమానమగుటచేత కార్య శ్లేషముచేత నిష్ఫలమైన అనుమానమున కోరిక కలుగదు గనుక అగ్నిహోత్రాద్యాశ్రమధర్మములు బ్రహ్మవిద్యోపాసనకు అనుష్ఠేయములుకాదని పూర్వపక్షము. తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషంతి ఇత్యాదులందు ఆస్రమధర్మములు విద్యోత్పత్తి కొరకుగా వినబడుటచే అనుష్ఠించవలసినవియేనని సమాధానము.

134. ఇతరక్షపణాధికరణమ్ (4-1-11)

ప్రారబ్ధకర్మలు విద్యాకారణశరీరావసానముననే కల్గునని శంక. ప్రారబ్ధముగల పుణ్యపాపములు ఎన్ని శరీరములతో పూర్తి చేయదగినవో అన్నిటితో నశింపజేసి, అటు తర్వాతయే బ్రహ్మనుబొందునను నియమము కలదని సమాధానము.

చతుర్థాధ్యాయమున ప్రథమపాదము ముగిసెను.

చతుర్థాధ్యాయము - ద్వితీయపాదము

రెండవది ఉత్క్రాంతి పాదము. ఇందు శరీరావసానమున జీవుడు బయల్పడువిధము విచారింపబడుచున్నది.

135. వాగధికరణమ్ (4-2-1)

శరీరావసానమున బయల్వెడలుచున్న జీవుని వాక్ మనస్సునందు చేరిపోవుచున్నదను శ్రుతకి వాక్ అనగా వాగ్వ్యాపార మని అర్థము. వాగింద్రియము మనః ప్రకృతికలది కానందువ స్వరూపలయము మనస్సుకు సంభవించదు. కనుక వాగింద్రియమునకు మనస్సునందు లయమగుట విరుద్ధము గనుక వాగింద్రియమునకే మనస్సునందు సంయోగము కలుగునని సమాధానము.

136. మనోధికరణమ్ (4-2-2)

మనఃప్రాణే మనస్సు ప్రాణమునందు కలియుచున్నదనుచోట ప్రాణశబ్దమునకు జలమని అర్థము. మనస్సు అన్నమయమగుటవలన జలము అన్నమునకు ప్రకృతి గనుక జలముతో ప్రాణముజేరుటయుక్తమని పూర్వపక్షము. అన్నమయ హి సోమ్య మనః ఆపోమయః ప్రాణః అని మనః ప్రాణములకు పోషణ చెప్పబడుచున్నది. మనస్సు అహంకార ప్రకృతి గలది. ప్రాణము ఆకాశ ప్రకృతి గలది. అందువల్ల వాఙ్మానసి అనుదానివలె అన్నిఇంద్రియములతో గలసిన మనసు ప్రాణమునందు చేరిపోవుచున్నదివి సమాధానము.

137. అధ్యక్షాధికరణమ్ (4-2-3)

ప్రాణస్తేజసి అని చెప్పబడుటవలన ప్రాణము తేజస్సునందు లయమగు చున్నదని శంక. ఆత్మను చివరి సమయమున ప్రాణములన్నియు చేరుచున్నవని జీవుని పొందుట చెప్పబడుటచే జీవునితో కలిసి తేజస్సుతో చేరుట చెప్పినను ప్రాణస్తే జసి అను నిర్దేశము కుదురుటచే ప్రాణము జీవునియందు చేరునని సమాధానము.

138. భూతాధికరణమ్ (4-2-4)

ప్రాణము తేజస్సున చేరుచున్నదను శ్రుతివలన జీవునితోగూడిన ప్రాణము తేజస్సుతో చేరుచున్నదని శంక. పృథ్వీమయః ఆపోమయః మొదలగు వానిచే సంచరించుచున్నజీవునికి సర్వభూతమయత్వము వినబడుటవలన మిగిలిన భూచములతో కూడిన తేజస్సున కలియుచున్నదని సమాధానము.

139. అసృత్యుపక్రమాధికరణమ్ (4-2-5)

అధ మర్త్యో మృతో భవతి అను వాక్యమున బ్రహ్మసమశ్నుతే అని ఈ లోకమునందే అమృతత్వము చెప్పబడుటవలన ఉపాసకునకు ఉత్క్రమణములేదని పూర్వపక్షము.విద్యానిష్ఠునకును అర్చిరాదిమార్గముచేతనే బ్రహ్మప్రాప్తి, అమృతత్వము కలుగును. అర్చిరాదిగత్యారంభమునకు ముందు అత్క్రమణము విద్యానిష్ఠునికి విద్యలేనివానికి ఇరువురకు సమానము. అధమర్త్యః అను శ్రుతికి దేహసంబంధము నసించని ఉపాసకునికి పూర్వాఘలు నశించుట ఉత్తరాఘలు అంటకుండుట యను అమృతత్వమును ప్రతిపాదించుచున్నవి. కనుక విద్యానిష్ఠునకును నాడీప్రవేసపర్యంతము అత్క్రమణము సమాన మేనని సిద్ధాంతము.

140. పరసంపత్త్యధికరణమ్ (4-2-6)

తేజస్సు మొదలగు భూతసూక్ష్మములు జీవునితో గలిసినవై కర్మననుసరించి విద్యననుసరించి తమకార్యములకు పోవుచు న్నవని పూర్వపక్షము. తేజః పరస్యాః దేవతాయాం తేజోపలక్షితములయిన భూతసూక్ష్మములు పరదేవతయగు పరబ్రహ్మ మందు సంయుక్తమగుచున్నవని సిద్ధాంతము.

141. అవిభాగాధికరణమ్ (4-2-7)

తేజస్సు మొదలగునవి పరదేవతయందు ఏకమగుచున్నదని శ్రుతివలన బూతసూక్ష్మములు పరమాత్మయందు లయమగు చున్నవని పూర్వపక్షము. వాగింద్రియము మనస్సునందు సంయుక్తమగునను శ్రుతిచే సంపత్తివచనము అన్నిచోట్ల అనువ ర్తించుటవలన ఇచ్చటను వాఙ్మనః సంయోగమువలె భూతసూక్ష్మములును పరమాత్మకు సంబంధించునవియేనని సిద్ధాం తము.

142. తదోకోధికరణమ్ (4-2-8)

నాడులు అతి సూక్ష్మములు, విభజించుటకు శక్యములు కాకపోవుటచే తయోర్ధ్వమయాగ్నిమృతత్వమేతి అధమని నాడి ద్వారా పైకి వెళ్లినవాడై మోక్షమును పొందుచున్నాడు అని శతాధికమైన మూర్ధన్యనాడిద్వారా విద్యానిష్ఠునికి గమనము అను నియమము లేదని పూర్వపక్షము. పరమపురుషుని అనుగ్రహముచేత ప్రకాసింపబడిన ద్వారముగలవాడై మూర్ధన్య నాడిద్వారా పైకి వెళ్ళుచున్నాడని సిద్ధాంతము.

143. రశ్మ్యనుసారాధికరణమ్ (4-2-9)

అధి ఏతైరేవరశ్మి భి రూర్ధ్వమాక్రమతే అనంతరము ఈ కిరణములద్వారానే పైకి వెళ్లుచున్నాడను వాక్యమున బ్రహ్మవి ద్యోపాసకుడు సూర్యకిరణములద్వారా వెళ్ళుచున్నాడని చెప్పబడినది. రాత్రివేళయందు మరణించినవానికి రశ్మిమార్గము ద్వారా వెళ్ళుటకుదురదు కనుక రశ్మ్యనుసారమే విద్యానిష్ఠునిగమనమును నియమములేదని పూర్వపక్షము. వేసవి కాల మున రాత్రియందును వేడిమి లభించుటవలన సూర్యకిరణములుండియేయుండునని తెలియదు గనుక రస్మిమార్గగమ నము సంభవమేనని సిద్ధాంతము.

144. నిశాధికరణమ్ (4-2-10)
దివాచ శుక్లపక్షశ్చ మరణించువానికి శుక్లపక్షము పగలు ప్రశస్తమయినవి అను వాక్యమున తద్విపరీతమయిన కృష్ణపక్షము రాత్రియందు మరణము గర్హితము గనుక అది అధోగతిని కలిగించునని రాత్రియందు మరణించినవారికి బ్రహ్మప్రాప్తిలేదని పూర్వపక్షము. ఉపాసకునికి అగామిసంచితకర్మలు అంటకుండుట నశించుటలు చెప్పబడుటవలన ఆరబ్ధకర్మలు అనుభవముచేత నశంచుటచేతను బంధహేతులేవియునులేనందున విపరీతం తు గర్హితమ్ అనునది సామాన్యులకు సంబంధించినదగుటచే రాత్రియందు మరణించినను ఉపాసకునికి బ్రహ్మప్రాప్తి గలుగునని సిద్ధాంతము.

145. దక్షిణాయనాదికరణమ్ (4-2-11)
దక్షిణాయనమున మరణించినవానికి చంద్రసాయుజ్యము చెప్పబడుటవలన చంద్రుని పొందినవానికి పునరావృత్తి చేప్పబడుటచేత దక్షిణాయనమున మరణించినవానికి బ్రహ్మప్రాప్తిలేదని పూర్వపక్షము. విద్యానిష్ఠులుకానివారికి చంద్రప్రాప్తి, పునరావృత్తిగాని విద్యానిష్ఠులకుగారు., వారు చంద్రునిపొందినను తిరిగిరారని సిద్ధాంతము.

చతుర్థాధ్యాయమున ద్వితీయపాదము ముగిసెను.

చతుర్థాధ్యాయః - తృతీయపాదః

మూడవదయిన గతి పాదముచే అర్చిరాదిమార్గము విచారంచబడుచున్నది.

146. అర్చిరాద్యధికరణమ్ (4-3-1)
ఛాందోగ్యమునందు కౌషీతకీ బ్రాహ్మణమునందును అనేక విధములుగా ముక్తి మార్గము వివరింపబడుటవలన, బ్రహ్మజ్ఞానులకు అర్చిరాదిమార్గముననే గమనమను నియమములేదని శంక. అన్ని చోట్ల అర్చిరాది మార్గమొక్కటియేనని బ్రహ్మనిష్ఠులందరు ఆ మార్గముననే పోవుదురని చెప్పబడినది.

147. వాయ్వధికరణమ్ (4-3-2)
ఛాందోగ్యమునందు బృహదారణ్యకమునందును ఆదిత్యునికంటె ముందుగా చెప్పబడిన వాయులోకము, దేవలోకములో శ్రుతిక్రమమున సమానములగుటచే వానిని పొందుటలో నియమము లేదని పూర్వపక్షము. వాయులోక దేవలోక శబ్దముల చేత సామాన్య విశేషములలో ఒకదానినే ప్రతిపాదించుటవలన అర్థభేదము లేదు గనుక నియమము లేదనుటలేని సమాధానము.

148. వరుణాధికరణమ్ (4-3-3)
కౌషీతకులు సవాయు లోకం స వరణలోకం అను వాక్యమున వాయువు తరువాత నిర్దేశింపబడిన వరుణాదులకు పాఠానుసారముగా అక్కడనే నివేశమని శంక. తటిత్తు వరుణులు మేఘోదరమగు గగనమునందు ఉండుటచే విద్యుత్ వరుణులకు సంబంధము తెలియుటచే పాఠక్రమముకంటే అర్థక్రమము బలీయము గనుక విద్యుత్తునకు పైన వరుణుని నివేశము చెప్పదగినదని సమాధానము.

149. అతివాహికాధికరణమ్ (4-3-4)
అర్చిరాదిమార్గమును ప్రతిపాదించు వాక్యములు లౌకికమార్గమును ఉపదేశించువంటివి గనుక అర్చిరాదులు మార్గచిహ్నముల వంటివి. అహరాదు మార్గ చిహ్నములుగా ఉండుట కుదరదు. కనుక, లోక శబ్దము వినబడుటచే అహరాదులు భోగస్థానములని శంక. తత్పురుషో మానవ ఏతాన్ బ్రహ్మ గమయతి అమానవుయి పురుషుడు విద్యానిష్ఠులను బ్రహ్మను పొందించును అను ఉపసంహారమున చేర్చుట వినబడుటవలన, ముందు సమానముగా వినబడినవానికి అదియే సరి అని అర్చిరాదులు, అతివాహికులు మార్గము సాగనంపుటకు భగవంతునిచే ఏర్పరచబడిన దేవతలు అని సమాధానము.

150. కార్యాధికరణమ్ (4-3-5)

హిరణ్యగర్భుడైన చతుర్ముఖ బ్రహ్మను (జీవుని) ఉపాసించు వారిని అతివాహిక దేవతలు బ్రహ్మలోకము చేర్చుదురు. అతనికే దేశకాలవిశేషములు కల్గినట్లుగా అతనికి పొందుటకు గమనము కుదురుచున్నదని బాదరి మతము. స ఏనాన్ బ్రహ్మ గమయతి అని బ్రహ్మ శబ్దము పరమాత్మయందే ముఖ్యముగా యున్నది గనుక పరమాత్మ అంతటయు ఉన్నవాడై నను అవిద్య పూర్తిగా నివర్తించుటకు అయా దేశగమనము చెప్పబడినది. పరబ్రహ్మనుపాసించువారినే ర్చిరాది మార్గ మున గొనిపోవుచున్నారని జైమిని మతము. తద్య ఇత్థం విదుః ఎవరీవిధముగా ఉపాసించుచున్నారో వారు అర్చిర్మార్గ మును పొందుచున్నారని పంచాగ్ని విద్యోపాసకులకు పరబ్రహ్మోపాసకులకును అర్చిరాదిగమనము చెప్పబడుటచే ప్రతీకా లంబనము చేయువారిని తప్ప మిగిలిన వారికి అర్చిరాదిమార్గమున బ్రహ్మను పొందింతురని బాదరాయణుల మతము.

చతుర్థాధ్యాయమున తృతీయపాదము ముగిసెను.

చతుర్థాధ్యాయః - చతుర్థపాదః

ఇట్లు అర్చిరాది మార్గముపదేశింప బడినది. నాల్గవదయిన ముక్తిపాదమున ముక్తుని ఐశ్వర్యము వివరింప బడుచున్నది.

151. సంపద్యావిర్భావాధికరణమ్ (4-4-1)

పరంజ్యోతిరుపసంపద్య స్వేనరూపేణాభినిష్పద్యతే పరమాత్మనుపొంది తనరూపముతో(ఆవిర్భవించు) కూడుచున్నాడని స్వరూపావిర్భావము చెప్పబడుటచేత సాధింపబడెడి రూపముతో ముక్తుడగు చున్నాడని శంక. స్వేనరూపేణతనరూప ముతో అని స్వాభివిక రూపము చెప్పబడుటచే అభినిష్పత్తి అనగా అభివ్యక్తమగుట యని అర్థము. స్వాభావికరూపముతో ప్రకాశించునని సమాధానము.

152. అవిభాగేన దృష్టత్వాధికరణమ్ (4-4-2)

నిరంజనః పరమం సామ్యముపైతి ప్రాకృతిక సంబంధము తొలగినవాడై పరమాత్మతో అత్యంత సామ్యమును పొందుచు న్నాడు అని ముక్తునికి సమత్వము చెప్పుటచే వేరయిన వానికే సామ్యము చెప్పుట కుదురును కనుక ముక్తుడు తనకంటె వేరయిన వాడుగనే పరమాత్మను అనుభవించుచున్నాడని పూర్వపక్షము. జీవుడు బ్రహ్మకు ప్రకారముగా (విశేషణముగా) ఉండుటయే స్వభావము గనుక, అతడు అవిద్యయంతయుపోయినవాడుగా యధార్థముగా కనబడుటచేత, ప్రకారములు అను అపహతపాప్మత్వాది అష్టగుణములతో పరమాత్మవలె అగుటచే పరమాత్మను విభాగములేకయే అనుభవించునని సమాధానము.

153. బ్రాహ్మాధికరణమ్ (4-4-3)

స్వేన రూపేణ అభినిష్పద్యతే తనరూపముతో ఆవిర్భవించుచున్నాడనుచోట అభివ్యక్తములగునవి అపహతపాప్మత్వాదిగు ణములా లేకజ్ఞానమాత్రమా, లేక రెండునా ముక్తుని గురించి అపహతపాప్మత్వాదులు చెప్పబడుటవలన వాటితోనే అభివ్య క్తుడగునను జైమిని మతముననూ విజ్ఞానఘనఏవ జీవుడు విజ్ఞాన స్వరూపుడే అను వానియందు జ్ఞానమే జీవునికి స్వరూప మని తెలియుటచే , అపహతపాప్మత్వాదిశబ్దములు శోకాదులు లేకపోవుట యన్ అర్థమగుటచేతను జ్ఞానమాత్రమే జీవస్వ రూపమని చెప్పు ఔడులోమి మతముననూ శ్రుతివిరోధముండుటవలననూ జీవుడు విజ్ఞానస్వరూపుడే అను చోటఅవధార ణము కొంత భాగమున జ్ఞానము కొంత భాగమున జడము అను శంకను తొలగించునది. ప్రతిక్షేపింపబడు వేరొకగుణము లేకపోవుటచే రెండు విధములుగను అవిర్భవించునను భాదరాయణుని మతముతో జైమిని ఔడులోపముల మతములు పరి హరింపబడెను. .

154. సంకల్పాధికరణమ్ (4-4-4)

సత్యసంకల్పుడుగా వ్యవహరింపబడు రాజులు విషయముననను కార్యపూర్తియందు ప్రయత్నాదుల అపేక్షయున్నట్లు కనబ డుటవలన ముక్తునకును పిత్రాదుల సృష్టించుటలో వేరు ప్రయత్నము అపేక్షింపబడు అని శంక. సంకల్పమువలననే

అతని పితరులు ప్రత్యక్షమగుచున్నారు అని అవధారణవలన వేరు ప్రయత్నముగావలెననుటలో ప్రమాణములేనందున సంకల్పమాత్రముననే సృష్టియని సమాధానము.

155. అభావాధికరణమ్ (4-4-5)

శరీరము దుఃఖమునకు కారణమగుటచేత ముక్తునకు శరీరము లేదని బాదరి మతము. అతను ఒకటిగాను అనేకముగాను అగుచున్నాడు అనుచోట్ల ముక్తుడు అనేకముగా యగుటవలన వినబడుటచేతబేధింపబడనివాడు, అవయవములులేనివాడు నగు ముక్తుడు శరీరములేకుండా అనేకుడగుట కుదరదు గనుక కర్మవలన కలుగు శరీరమే దుఃఖహేతువు గనుకను ముక్తునకును శరీరము కలదని జైమిని మతము. సత్యసంకల్పత్వ శ్రుతివలన ఒకప్పుడు శరీరము కలవాడును ఒకప్పుడు శరీరము లేనివాడును ముక్తుడగుచున్నాడని బాదరాయణుని మతము.

156. జగద్వ్యాపారవర్జాధికరణమ్ (4-4-6)

ముక్తునకు భగవంతునితో పరమసామ్యావస్థ చెప్పబడుటచే జగన్నియమనాదులును ముక్తునకు గలవని శంక. జగన్నియమనమును ప్రతిపాదించు వాక్యములలో పరమాత్మయే చెప్పబడుటవలననూ ముక్తునికి అందు సన్నిధానము లేకపోవుటవలననూ ముక్తునకు పరమాత్మతో సామ్యము భోగమాత్రముననే చెప్పబడుటచేతను జగద్వ్యాపారమును వదలి మిగిలినది ముక్తుని ఐశ్వర్యమని సిద్ధాంతము.

అనావృత్త్యధికరణము.

భగవంతుని స్వాతంత్ర్యముచేత ముక్తునికి పునరావృత్తి సంభవమని శంక. ఇమాం మానవమావర్తం నా వర్తంతే తిరిగి ఈ మానవ లోకమునకు చేరరు అని అనావృత్తి చెప్పబడుటచే ఆశ్రితులయందు వ్యామోహము గలవాడైననూ భగవంతుడు శ్రుతివిరుద్ధమును సంకల్పించడు. కనుక ముక్తునకు పునరావృత్తి లేదని సమాధానము.

చతుర్థాధ్యాయమున చతుర్థపాదము ముగిసెను.

మహాచార్యులచే రచింపడిన శారీరకాధికరణార్థసంగ్రహము ముగిసెను.

విషయానుక్రమణిక

శ్రియఃకాన్తాయ నమః శ్రీరస్తు. శ్రీమతే రామానుజాయ నమః

శ్రీభగవద్రామానుజమునిభిరనుగృహీతం శారీరకమీమాంసాభాష్యమ్

శ్రీభాష్యమ్

ప్రథమాధ్యాయే ప్రథమపాదః.

1. జిజ్ఞాసాధికరణమ్ 1-1-1.

అఖిలభువనజన్మస్థేమభఙ్గాదిలీలే వినతవివిధభూతవ్రాతరక్షైకదీక్షే ।
శ్రుతిశిరసి విదీప్తే బ్రహ్మణి శ్రీనివాసే భవతు మమ పరస్మిన్ శేముషీ భక్తిరూపా ॥

పారాశర్యవచస్సుధాముపనిషద్దుగ్ధాబ్ధిమధ్యోద్ధృతాం
సంసారాగ్నివిదీపనవ్యపగతప్రాణాత్మసఞ్జీవనీమ్ ।
పూర్వాచార్యసురక్షితాం బహుమతివ్యాఘాతదూరస్థితామ్
ఆనీతాం తు నిజాక్షరైస్సుమనసో భౌమాః పిబన్త్వన్వహమ్ ॥

భగవద్బోధాయనకృతాం విస్తీర్ణాం బ్రహ్మసూత్రవృత్తిం పూర్వాచార్యాః సఞ్చిక్షిపుః, తన్మతానుసారేణ సూత్రాక్షరాణి వ్యాఖ్యాస్యన్తే

శ్రీభాష్యప్రతిజ్ఞ - భగవద్బోధాయనమహర్షి [విశిష్టాద్వైతసిద్ధాంతము అనాదిగ ఋషులకాలము నుండి వచ్చుచున్నదనియు, ఈ సిద్ధాంతపరములగు సూత్రములు ఋషిసమ్మతములు గాన విశ్వసనీయములు.] బ్రహ్మసూత్రములకు వృత్తియనబడు మిక్కిలి గొప్పదగు నొక వ్యాఖ్యను వ్రాసియుండిరి. టంక, ద్రమిడాచార్యులు [టంకాచార్యులు బ్రహ్మసూత్రములకు వాక్యములను అనుగ్రహించిరి. వాక్యములనగా సూత్రములయందు చెప్పిన చెప్పని వానిని యుక్తులతో విమర్శించెడు గ్రంథము. ఈ వాక్యములకును బ్రహ్మసూత్రములకును ద్రమిడాచార్యులు భాష్యమును వ్రాసిరి.] మొదలగు పూర్వాచార్యులు ఆ వృత్తిని సంగ్రహించి చిన్న చిన్న గ్రంథములుగ రచించిరి. ఆ బోధాయనమహర్షి మొదలగువారి మతముననుసరించి బ్రహ్మసూత్రములకు ప్రకృతిప్రత్యయముల అర్థములకు అనుగుణముగ వ్యాఖ్యానించుచుంటిని.

1. ఓమ్ అథాతో బ్రహ్మజిజ్ఞాసా 1-1-1.

టీ. అథ - అనంతరము, **అతః** - ఇందువలన, బ్రహ్మజిజ్ఞాసా - బ్రహ్మవిచారము, (కర్తవ్యా - చేయతగినది).

తా. - **అథ** - అనంతరము, [సాంగవేదాధ్యయనముద్వారా కర్మవిచారము చేసిన తరువాత], **అతః** - ఇందువలన [కర్మవిచారము జేయుటచే కర్మఫలములు స్వల్పములనియు, అస్థిరములనియు తెలియుటచే] బ్రహ్మజిజ్ఞాసా - అపై అనంతమై స్థిరఫలమగు మోక్షమును ఇచ్చెడి బ్రహ్మవిచారము చేయదగినది.

అత్రాయమథశబ్దః ఆనన్తర్యే భవతి. అతశ్శబ్దో వృత్తస్య హేతుభావే. అధీతసాఙ్గసశిరస్కవేదస్యాధిగతాల్పాస్థిరఫలకేవలకర్మజ్ఞానతయా సఞ్జాతమోక్షాభిలాషస్య అనన్తస్థిరఫలబ్రహ్మజిజ్ఞాసా హ్యనన్తరభావినీ. బ్రహ్మణో జిజ్ఞాసా బ్రహ్మజిజ్ఞాసా. బ్రహ్మణ ఇతి కర్మణి షష్ఠీ, "కర్తృకర్మణోః కృతీ"తి విశేషవిధానాత్. యద్యపి సమ్బన్ధసామాన్యపరిగ్రహేऽపి జిజ్ఞాసాయాః కర్మాపేక్షత్వేన కర్మార్థత్వసిద్ధిః, తథాపి ఆక్షేపతః ప్రాప్తాదాభిధానికస్యైవ గ్రాహ్యత్వాత్ కర్మణి షష్ఠీ గృహ్యతే. న చ "ప్రతిపదవిధానా (చ) షష్ఠీ న సమస్యత" ఇతి కర్మణి షష్ఠ్యాః సమాసనిషేధః శఙ్కనీయః, "కృద్యోగా చ షష్ఠీ సమస్యత" ఇతి

ప్రతిప్రసవసద్భావాత్. బ్రహ్మశబ్దేన చ స్వభావతో నిరస్తనిఖిలదోషోऽనవధికాతిశయాసఙ్ఖ్యేయకల్యాణగుణగణః పురుషోత్తమోऽభిధీయతే. సర్వత్ర బృహత్త్వగుణయోగేన హి బ్రహ్మశబ్దః, బృహత్త్వం చ స్వరూపేణ గుణైశ్చ యత్రానవధికాతిశయం సోऽస్య ముఖ్యోऽర్థః. స చ సర్వేశ్వర ఏవ. అతో బ్రహ్మశబ్దస్తత్రైవ ముఖ్యవృత్తః. తస్మాదన్యత్ర తద్గుణలేశయోగాత్ ఔపచారికః, అనేకార్థకల్పనాయోగాద్భగవచ్ఛబ్దవత్. తాపత్రయాతురైరమృతత్వాయ స ఏవ జిజ్ఞాస్యః. అతః సర్వేశ్వర ఏవ జిజ్ఞాసాకర్మభూతం బ్రహ్మ. జ్ఞాతుమిచ్ఛా జిజ్ఞాసా. ఇచ్ఛాయా ఇష్యమాణప్రధానత్వాదిష్యమాణం జ్ఞానమిహ విధీయతే.

అథశబ్దార్థము -- ఈ సూత్రములోని అథశబ్దమునకు అనంతరమని యర్థము.

అతఃశబ్దార్థము - అతః అను శబ్దము జరిగినది కారణమగుటను తెల్పుచున్నది. అనగా పూర్వముచేసిన కర్మల ఫలములు అనిత్యములని తెలియుటచేనని యర్థము. వేదవేదాంతములను అంగములతో గూడ జదివి, కర్మజ్ఞానములచే గల్గెడి ఫలము స్వల్పమనియు, అస్థిరమనియు నెఱిగినవాడగుటచే మోక్షమునందపేక్షగలవానికి ఆపై గల్గునది అనంతమై స్థిరమగు మోక్షఫలమునిచ్చునట్టి బ్రహ్మజ్ఞానమున కోర్కెయే గదా!

వ్యాకరణవిషయము - బ్రహ్మజిజ్ఞాస యనగా బ్రహ్మమును తెలియగోరుట. 'బ్రహ్మణః జిజ్ఞాసా' అని విగ్రహవాక్యము. ఇచ్చట బ్రహ్మశబ్దముమీది షష్ఠీవిభక్తి "కర్తృకర్మణోః కృతి" అనగా కృత్ప్రత్యయాన్త శబ్దములతో అన్వయించినపుడు కర్తృవాచకమునకు కర్మవాచకమునకు షష్ఠీవిభక్తియగునని పాణినిసూత్రముచే కర్మార్థముగ వచ్చెను. [ఇది తెలుగులో ద్వితీయగా వ్యవహరింపబడును. ఉదా - భగవతో రక్షణం = భగవంతుడు రక్షించుట, ఇచట రక్షించువాడగుటచే కర్తయగు భగవంతుని చెప్పుచు భగవతః అనునది షష్ఠీవిభక్తిలో నున్నది. 'జగతాం పాలక ఈశ్వరః' జగత్తులను పాలించెడి ఈశ్వరుడు. ఇచ్చట పాలింపబడునవి యగుటచే కర్మలగు జగత్తులను చెప్పెడి శబ్దము 'జగతాం' అను షష్ఠీవిభక్తితో ప్రయోగింపబడినది.]

శంక - బ్రహ్మముయొక్క జిజ్ఞాస యనగా బ్రహ్మసంబంధముగలజిజ్ఞాస యను సంబంధార్థకషష్ఠిని చెప్పుకున్ననూ బ్రహ్మము జిజ్ఞాసకు కర్మమగుట కూడ నొక సంబంధమే కనుక బ్రహ్మమును తెలియగోరుట యనెడి యర్థము తెలియుచున్నదన్నచో,

సమాధానము - నిజమే. ఐననూ సాక్షాత్తుగ నర్థమునిచ్చెడి షష్ఠిని విడిచి అనుమానార్థకమగు సంబంధషష్ఠిని స్వీకరించుట అన్యాయము. కనుక కర్మషష్ఠియే యిచట గ్రహింపదగినది.

శంక - "ప్రతిపదవిధానా చ షష్ఠీ న సమస్యతే" అనగా ప్రత్యేకముగ విధింపబడిన షష్ఠితో సమాసము చేయగూడదను వార్తికమునుబట్టి యిచ్చట కర్మషష్ఠికి సమాసమెట్లు గలుగును అనిన,

సమాధానము - "కృద్యోగా చ షష్ఠీ సమస్యతే" అనగా కృత్ప్రత్యయముతో అన్వయించెడి షష్ఠికి సమాసము వచ్చుననుట దానికి ప్రతిప్రసవముగాగలదు. అనగా ఆ యపవాదమునకు యపవాదము (నిషేధమునకు నిషేధము) కాగలదు. దీనినిబట్టి యిచట సమాసము సిద్ధించును.

బ్రహ్మశబ్దార్థము - స్వభావముచే తిరస్కరింపబడిన సకలదోషములను కలవాడును, అసంఖ్యేయ కల్యాణగుణాకరుడును పురుషోత్తముడని బ్రహ్మశబ్దార్థము. అన్నిచోట్లను బ్రహ్మశబ్దము బృహత్త్వము (పెద్దతనము) అనెడి గుణమునుబట్టి ప్రవర్తించును. అచట స్వరూపమునుబట్టియు గుణములనుబట్టియు బృహత్త్వము (పెద్దతనము) ఎవ్వనియందు హద్దులేని ఆధిక్యము గల్గియుండునో అతడని బ్రహ్మశబ్దమునకు ముఖ్యార్థము. అట్టివాడు సర్వేశ్వరుడే. కావున బ్రహ్మశబ్దము ముఖ్యముగ సర్వేశ్వరునే తెల్పును. కావుననట్టి బృహత్త్వగుణలేశమునుబట్టి ఇతరపదార్థములను తెల్పుటయందిది ఔపచారికముగ ప్రయోగింపబడినది. [ఔపచారికమనగా ముఖ్యార్థముగానిది. ఎట్లన గంగాశబ్దమునకు గంగాప్రవాహము ముఖ్యార్థమయిననూ "గంగాయాం ఘోషః" అనగా గంగయందు

గొల్లపల్లె అనువాక్యమున గంగాశబ్దమునకు తప్పక గంగ ఒడ్డున అని చెప్పెడి యర్థము ఔపచారికార్థమన బడుచున్నది.] ఒక శబ్దమునకు అనేకముఖ్యార్థములను కల్పించుట యుక్తముగాదు. కనుక భగవచ్ఛబ్దము పురుషోత్తమునియందు ముఖ్యార్థమును, మిగిలినవారియందు అముఖ్యార్థమును చెప్పుచున్నది. ["తత్ర పూజ్యపదార్థోక్తిపరిభాషాసమన్వితః । శబ్దోఽయం నోపచారేణ అన్యత్ర హ్యుపచారతః ॥" (వి.పు.6-5-77) గౌరవార్హమగు పదార్థమును చెప్పుటయును రూఢియును అను వానితో కూడిన యీభగవచ్ఛబ్దము ఆపురుషోత్తముని యందు ముఖ్యముగను, తక్కినవారియందు అముఖ్యముగను ప్రవర్తించును.] తాపత్రయము [ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవికములని మూడు దుఃఖములు. అందు ఆధ్యాత్మికము - శారీర, మానసికములని రెండు విధములు. శారీరతాపములు జ్వరాదులు. మానసికము కామక్రోధాదులు. ఆధిభౌతికము - శార్దూలాది జంతువులచేతను, పిశాచాదులవలననూ గల్గునది. ఆధిదైవికము - శీతవాతాతపములవలన గలుగునది.] వలన బాధపడెడి వారిచే మోక్షమును బొందుటకై తెలియదగినవాడు సర్వేశ్వరుడే గాన వారి జిజ్ఞాసకు విషయముగ జెప్పబడిన బ్రహ్మము సర్వేశ్వరుడే.

జిజ్ఞాసాశబ్దార్థము - జిజ్ఞాసయనగా తెలియవలెనను కోరిక. కోరికకు ప్రయోజనము కోరబడు వస్తువు కనుక, నిచ్చట కోరికయనగా కోరబడు బ్రహ్మజ్ఞానము విధింపబడుచున్నది.

మీమాంసాపూర్వభాగజ్ఞాతస్య కర్మణోఽల్పాస్థిరఫలత్వాదుపరితనభాగావసేయస్య బ్రహ్మజ్ఞానస్యానన్తాక్షయఫలత్వాచ్చ పూర్వవృత్తాత్ కర్మజ్ఞానాదనన్తరం తత ఏవ హేతోః బ్రహ్మ జ్ఞాతవ్యమిత్యుక్తం భవతి. తదాహ వృత్తికారః -- "వృత్తాత్ కర్మాధిగమా దనన్తరం బ్రహ్మవివిదిషే"తి. వక్ష్యతి చ కర్మబ్రహ్మ-మీమాంసయోరైకశాస్త్ర్యం "సంహితమేతచ్ఛారీరకం జైమినీయేన షోడశలక్షణేనేతి శాస్త్రైకత్వసిద్ధి"రితి. అతః ప్రతిపిపాదయిషితార్థభేదేన షట్కభేదవదధ్యాయభేదవచ్చ పూర్వోత్తరమీమాంసయో ర్భేదః. మీమాంసాశాస్త్రమ్ "అథాతో ధర్మజిజ్ఞాసా" ఇత్యారభ్య, "అనావృత్తిశ్శబ్దాదనావృత్తిశ్శబ్దా"దిత్యేవమన్తం సఙ్గతివిశేషేణ విశిష్టక్రమమ్. తథా హి - ప్రథమం తావత్ స్వాధ్యాయోఽధ్యేతవ్య ఇత్యధ్యయనేనైవ స్వాధ్యాయశబ్దవాచ్యవేదాఖ్యాక్షరరాశేర్గ్రహణం విధీయతే. తచ్చాధ్యయనం కిం రూపం, కథం చ కర్తవ్యమిత్యపేక్షాయామ్ "అష్టవర్షం బ్రాహ్మణముపనయీత తమధ్యాపయేత్" ఇత్యనేన. "శ్రావణ్యాం ప్రౌష్ఠపద్యాం వా ఉపాకృత్య యథావిధి. యుక్తశ్ఛన్దాంస్యధీయీత మాసాన్ విప్రోఽర్ధపఞ్చమాన్" ఇత్యాదివ్రతనియమవిశేషోపదేశైశ్చాపేక్షితాని విధీయన్తే. ఏవం సత్సన్తానప్రసూతసదాచారనిష్ఠాత్మగుణోపేతవేదవిదాచార్యోపనీతస్య వ్రతనియమవిశేషయుక్తస్యాచార్యోచ్చారణానూచ్చారణరూప మక్షరరాశిగ్రహణఫలమధ్యయనమిత్యవగమ్యతే. అధ్యయనం చ స్వాధ్యాయసంస్కారః. స్వాధ్యాయోఽధ్యేతవ్య ఇతి స్వాధ్యాయస్య కర్మత్వావగమాత్. సంస్కారో హి నామ కార్యాన్తరయోగ్యతా కరణమ్. సంస్కార్యత్వం చ స్వాధ్యాయస్య యుక్తమ్. ధర్మార్థకామమోక్షరూపపురుషార్థచతుష్టయతత్సాధనావ బోధిత్వాత్, జపాదినా స్వరూపేణాపి తత్సాధనత్వాచ్చ.

- కర్మవిచారానన్తరము బ్రహ్మవిచారము చేయదగినది -

మీమాంసాశాస్త్రముయొక్క పూర్వభాగమున తెల్పబడిన కర్మమువలన అల్పాస్థిరమగు స్వర్గాదిఫలము కల్గుచున్నది. ఉత్తరభాగమున తెల్పబడిన బ్రహ్మజ్ఞానమువలన అనంతమై నాశరహితమగు మోక్షఫలము సిద్ధించుచున్నది. కావున ముందుగ కర్మవిచారణచేసి, తర్వాత బ్రహ్మవిచారము చేయుటచేతనే కర్మము స్వల్పఫలమైనట్టియు అనిత్యమైనట్టియు ఫలము నిచ్చునదని తెలియవచ్చుటచే బ్రహ్మవిచారము చేయదగినదని చెప్పబడెను. కావుననే వృత్తికారులగు బోధాయనులు ఈసూత్రమునకు "వృత్తాత్ కర్మాధిగమాదనన్తరం బ్రహ్మవివిదిషా" అనగా కడచిన కర్మజ్ఞానమునకు తరువాత బ్రహ్మమును తెలియగోరుట అని యర్థమును వ్రాసిరి.

- పూర్వోత్తరమీమాంసలు రెండును ఒకే శాస్త్రమని సమర్థించుట -

కర్మబ్రహ్మమీమాంసలు అనగా పూర్వోత్తరమీమాంసలు. (మీమాంస అనగా విచారము.) రెండును ఒకే

శాస్త్రమని "సంహితమేతచ్ఛారీరకం జైమినీయేన షోడశలక్షణేనేతి శాస్త్రైకత్వసిద్ధిః" అనగా ఈ బ్రహ్మమీమాంస జైమినిసంబంధియగు పదునాఱధ్యాయములు [కర్మస్వరూపాదులను నిరూపించు పూర్వమీమాంసాసూత్రములు పన్రెండు అధ్యాయములును, దేవతాస్వరూపమును నిరూపించుటకై సంకర్షణమనబడు నాలుగు అధ్యాయము లును జేరి జైమినిసంబంధియగు గ్రంథము పదునాఱధ్యాయములు గలదని శ్రీమహాచార్యులవారు అధికరణార్థ సంగ్రహమున వ్రాసిరి.] గల గ్రన్థముతో చేరియున్నది. కావున శాస్త్రమొక్కటియే యగుట సిద్ధము, అనువాక్యముచే భగవద్బోధాయనులే తెల్పుచున్నారు. ప్రతిపాదింపబడెడు విషయభేదమునుబట్టి షట్కభేదమును [ఆరు అధ్యాయములుగల గ్రంథభాగమునకు షట్కమని పేరు.] అధ్యాయభేదమును కల్గినట్లే పూర్వోత్తరమీమాంసలకు భేదము కల్గెను. కావున మీమాంసాశాస్త్రము "అథాతో ధర్మజిజ్ఞాసా"అను పూర్వమీమాంసాశాస్త్రమున మొదటి సూత్రముతో ప్రారంభమై ఉత్తరమీమాంసాశాస్త్రమున చివరి సూత్రమగు "అనావృత్తిశ్శబ్దాదనావృత్తిశ్శబ్దాత్" తో పూర్తియయినది. కావున పూర్వోత్తరగ్రంథముల సంబంధముచే ఒకే గ్రంథమని సిద్ధము.

- వేదాధ్యయనవిధినిరూపణము -

అదెట్లనిన, ప్రథమమున "స్వాధ్యాయోఽధ్యేతవ్యః" (తై. ఆ. 2-15) వేదము అధ్యయనము చేయదగినది అను వాక్యము వేదాక్షరగ్రహణరూపమగు వేదాధ్యయనమును విధించుచున్నది. వేదాధ్యయనమన నెట్టిది? దానినెట్లు చేయవలెను? అనగా "అష్టవర్షం బ్రాహ్మణముపనయీత తమధ్యాపయేత్" ఎనిమిదవయేట బ్రాహ్మణ బాలుని కుపనయనముచేసి వేదములనభ్యసింప జేయవలెను అనియు, "శ్రావణ్యాం ప్రౌష్ఠపద్యాం వా ఉపాకృత్య యథావిధి ।యుక్తశ్ఛందాంస్యధీయీత మాసాన్ విప్రోఽర్థపఞ్చమాన్" (మను. 4-95) శ్రావణపూర్ణిమ నాడు గాని భాద్రపదపూర్ణిమీనాడు గానీ శాస్త్రానుసారముగ ఉపాకరణమును జేసి బ్రాహ్మణుడు శ్రద్ధాయుక్తుడై నాలుగున్నరమాసములు వేదముల నభ్యసింపవలెను అనియు నీమొదలగు శాస్త్రవాక్యములు వేదాధ్యయనమునకు కావలసిన వ్రతనియమములు మొదలగు అంగములను విధించుచున్నవి. ఇట్లు ఉత్తమవంశజాతుడును, సదాచార సంపన్నుడును, కోపరాహిత్యము మొదలగు నాత్మగుణములు గలవాడును, వేదాధ్యయన పరుడునునగు ఆచార్యునిచే ఉపనీతుడై ఉపాకరణాదివ్రతుడగు శిష్యుడాచార్యునిచే సంతచెప్పుకొని వేదముల గ్రహించుటయే వేదాధ్యయనమందురు. "స్వాధ్యాయోఽధ్యేతవ్యః" అనువిధివాక్యమునందలి 'అధ్యేతవ్యః' అను క్రియకు స్వాధ్యాయః (వేదము) అను పదము కర్మగ తెలియుచున్నది. కావున అధ్యయనము వేదసంస్కారము. ఏదైన ఒక వస్తువును మరొక కార్యమునకు ఉపయోగించునట్లు చేయుటయును సంస్కారమందురు. వేదములట్టి సంస్కారమును పొందదగినవగుట యుక్తమే. అదెట్లనిన అధ్యయన సంస్కారమును పొందుటచే గదా వేదములు ధర్మార్థకామమోక్షములనెడి చతుర్విధ పురుషార్థములను, వానిని పొందుటకు సాధనములను తెల్పునవియు జపాదులచే స్వయముగగూడ నట్టి పురుషార్థములను గల్గించునవియు నగుచున్నవి. ఇట్లభ్యసించిన వేదములు ఉపయుక్తాంశములను సహజముగనే తెల్పునవిగ కన్పడుచుండుటచే "స్వాధ్యాయోఽధ్యేతవ్యః" అను శాస్త్రవిధికి మంత్రములతోను నియమములతోను వేదాక్షరసమూహమును గ్రహింపవలెను అనగా అర్థజ్ఞానముతో నిమిత్తములేక కేవలము వేదాక్షరములను ఉచ్చరింపవలెనని విధించుటయే తాత్పర్యమని నిశ్చయము. అర్థజ్ఞానముతో నిమిత్తములేక కేవలవేదాక్షరములను గ్రహించుట వేదాధ్యయనమని "అధ్యయనమాత్రవతః" అను సూత్రప్రకారము శ్రీబాదరాయణులమతము. తరువాతి వ్యాఖ్యాతలు అర్థజ్ఞానముతో వేదములనధ్యయనమొనర్చుటకు వేదాధ్యయన మని అభిప్రాయపడిరి.

ఏవమధ్యయనవిధిర్మన్త్రవత్ నియమవదక్షరరాశిగ్రహణమాత్రే పర్యవస్యతి. అధ్యయనగృహీతస్య స్వాధ్యాయస్య స్వభావత

ఏవ ప్రయోజనవదర్థావబోధిత్వదర్శనాత్ గృహీతాత్ స్వాధ్యాయాదవగమ్యమానాన్ ప్రయోజనవతోఽర్థానాపాతతో దృష్ట్వా తత్స్వరూపప్రకారవిశేషనిర్ణయఫలవేదవాక్యవిచారరూపమీమాంసాశ్రవణే అధీతవేదః పురుషః స్వయమేవ ప్రవర్తతే. తత్ర కర్మవిధిస్వరూపే నిరూపితే కర్మణామల్పాస్థిరఫలత్వం దృష్ట్వా అధ్యయనగృహీతస్వాధ్యాయైకదేశోపనిషద్వాక్యేషు చామృతత్వ రూపానన్తస్థిరఫలాపాతప్రతీతేస్తన్నిర్ణయఫలవేదాన్తవాక్యవిచారరూపశారీరకమీమాంసాయామధికరోతి. తథా చ వేదాన్తవాక్యాని కేవల కర్మఫలస్య క్షయిత్వం బ్రహ్మజ్ఞానస్య చాక్షయఫలత్వం దర్శయన్తి "తద్యథేహ కర్మచితో లోకః క్షీయతే ఏవమేవాముత్ర పుణ్యచితో లోకః క్షీయతే", "అన్తవదేవాస్య తద్భవతి", "న హ్యధ్రువైః ప్రాప్యతే", "ప్లవా హ్యేతే అదృఢా యజ్ఞరూపాః", "పరీక్ష్య లోకాన్ కర్మచితాన్ బ్రహ్మణో నిర్వేదమాయాన్నాస్త్యకృతః కృతేన, తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్ సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠమ్, తస్మై స విద్వానుపసన్నాయ సమ్యక్ ప్రశాన్తచిత్తాయ శమాన్వితాయ, యేనాక్షరం పురుషం వేద సత్యం ప్రోవాచ తాం తత్త్వతో బ్రహ్మవిద్యామ్", "బ్రహ్మవిదాప్నోతి పరమ్", "న పునర్మృత్యవే తదేకం పశ్యతి న పశ్యో మృత్యుం పశ్యతి", "స స్వరాడ్ భవతి", "తమేవం విద్వానమృత ఇహ భవతి, నాన్యః పన్థా అయనాయ విద్యతే", "పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా జుష్టస్తతస్తేనామృతత్వమేతి" ఇత్యాదీని.

ఇట్లు వేదాధ్యయనమొనర్చిన పురుషుడు తాను గ్రహించిన వేదములవలన తెలియబడెడి అర్థములను, వాని ప్రయోజనములను సూచనగగొని ఆపై వాని స్వరూపవిధములను నిర్ణయించునట్టియు వేదవాక్యవిచార రూపమునునగు మీమాంసాశాస్త్రవిచారమున స్వయముగనే ప్రవర్తించుచున్నాడు. ఇట్లు ప్రవర్తించి, యందు యజ్ఞాది కర్మస్వరూపాదులు నిరూపింపబడగా వాని ఫలమల్పమనియు, అస్థిరమనియు దెలిసి తానధ్యయనమొనర్చిన వేదములోని భాగమగు ఉపనిషద్వాక్యములందమృతత్వమనెడి నాశరహితమగు మోక్షమునందలి అనంతమై స్థిరమగు ఫలమును దెలిసికొని, ఆపై దానిని నిర్ణయించు వేదాన్తవాక్యవిచార రూపమగు శారీరకమీమాంసా శాస్త్రమును చదువుచున్నాడు. అట్లు కేవలకర్మఫలములు క్షయించునని బ్రహ్మజ్ఞానము నిత్యఫలదాయకమనియు వేదాన్తవాక్యములు దెల్పుచున్నవి.

- కర్మఫలమనిత్యమని నిరూపించు శ్రుతివాక్యములు -

ఎట్లనగా ఛాందోగులు "తద్యథేహ కర్మచితో లోకః క్షీయతే ఏవమేవాముత్ర పుణ్యచితో లోకః క్షీయతే" (ఛాం. 8-1-6) అనగా ఈలోకమున రాజసేవాదికర్మములచే సంపాదింపబడిన ఫలమెట్లు క్షీణించుచున్నదో అట్లే పరలోకమున కూడ పుణ్యముచే సంపాదింపబడిన స్వర్గాదిఫలము క్షీణించుచున్నదనియు, వాజసనేయులు "అన్తవదేవాస్య తద్భవతి" (బృ. 5-8-10) అనగా జ్ఞానసంయుక్తముగాని కర్మము అంతము కలదియే అగుచున్న దనియు, కాఠకులు "న హ్యధ్రువైః ప్రాప్యతే (ధ్రువం)" (కఠ. 2-10) అనగా అనిత్యములగు కర్మలచే నిత్యఫలము పొందబడదనియు, ఆథర్వణికులు "ప్లవా హ్యేతే అదృఢా యజ్ఞరూపాః" (ము.I-2-7) అనగా యజ్ఞరూపములగు కర్మలు శిథిలములైన నావలవంటివనియు (అనగా సంసారసాగరమునుండి దరిజేర్చుటకు సమర్థములైనవి కావనియు) "పరీక్ష్య లోకాన్ కర్మచితాన్ బ్రాహ్మణో నిర్వేదమాయాత్ నాస్త్యకృతః కృతేన, తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్ సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠమ్, తస్మై స విద్వానుపపన్నాయ సమ్యక్ ప్రశాంతచిత్తాయ శమాన్వితాయ, యేనాక్షరం పురుషం వేద సత్యం ప్రోవాచ తాం తత్త్వతో బ్రహ్మవిద్యామ్" (ముం.1-2-12) అనగా వేదవేదాన్తములను సాంగముగ జదివిన బ్రాహ్మణుడు కర్మములచేత సంపాదింపబడు ఫలములను పరీక్షించి అనగా మీమాంసాన్యాయములచే నిరూపించి, నిత్యుడగు పరమపురుషుడు అనిత్యమగు కర్మలవలన పొందబడడని యెఱిగి ఎవ్వడు వైరాగ్యమును పొందునో వాడు సమిధలను చేతబట్టుకొని వేదాన్తశాస్త్రవేత్తయు బ్రహ్మసాక్షాత్కారి యునగు నాచార్యునాశ్రయించునది. ఆ యాచార్యుడు తననిట్లు బాగుగ నాశ్రయించిన శాంతచిత్తుడును ఇంద్రియనిగ్రహుడును నగు నీశిష్యునకు, నిత్యుడును నాశరహితుడునగు పరమపురుషుని తెల్పికొనుటకు

సాధనమైన విద్యను యథార్థముగ తెల్పునని చెప్పుటచే కర్మఫలము అనిత్యమని స్పష్టమగుచున్నది.

-బ్రహ్మజ్ఞానము నిత్యఫలదాయకమని నిరూపించు శ్రుతివాక్యములు -

తైత్తిరీయులు "బ్రహ్మవిదాప్నోతి పరమ్" (తై. ఆ. 2-1-7) అనగా బ్రహ్మమును ఉపాసించువాడు పరమపదమును పొందుచున్నాడనియు, "న పునర్మృత్యవే తదేకం పశ్యతి" అను శ్రుతివాక్యము బ్రహ్మమును సాక్షాత్కరించుకొనినవాడు మరల జన్మమరణాదిరూపమగు సంసారమును పొందడనియు, ఛందోగులు "న పశ్యో మృత్యుం పశ్యతి" (ఛా. 7-26-2) బ్రహ్మమును జూచువాడు మృత్యువును చూడడనియు "స స్వరాడ్భవతి" (ఛా. 7-25-2) అట్టివాడు కర్మవశ్యుడు కాడనియు, "తమేవం విద్వానమృత ఇహ భవతి నాన్యః పన్థా అయనాయ విద్యతే" (పు.సూ. 20) పురుషోత్తముని నీలోకమున నిట్లు ఉపాసించువాడు జననమరణాదిరహితమగు మోక్షమును పొందుచున్నాడు. భగవంతుని పొందుటకు ఇంతకంటె వేరొక మార్గము లేదనియూ, "పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా జుష్టస్తతస్తేనామృతత్వమేతి" (శ్వే. 1-9) ఆత్మను తత్ప్రేరకుడగు పరమాత్మను వేఱని తెల్సుకొని దానివలన ఆ భగవానునిచే ననుగ్రహింపబడినవాడై మోక్షమును పొందుచున్నాడనియు నిట్లు చెప్పుచుండుటచే బ్రహ్మజ్ఞానము నిత్యఫలమునిచ్చునదని స్పష్టము.

నను చ సాఙ్గవేదాధ్యయనాదేవ కర్మణాం స్వర్గాదిఫలత్వం స్వర్గాదీనాం చ క్షయిత్వం బ్రహ్మోపాసనస్యామృతత్వఫలత్వం చ జ్ఞాయత ఏవ. అనన్తరం ముముక్షుర్బ్రహ్మజిజ్ఞాసాయామేవ ప్రవర్తతామ్, కిమర్థా ధర్మవిచారాపేక్షా? ఏవం తర్హి శారీరక మీమాంసాయామపి న ప్రవర్తతామ్, సాఙ్గాధ్యయనాదేవ కృత్స్నస్య జ్ఞాతత్వాత్. సత్యమ్, ఆపాతప్రతీతిర్విద్యత ఏవ. తథాపి న్యాయానుగృహీతస్య వాక్యస్యార్థనిశ్చాయకత్వాదాపాతప్రతీతోఽప్యర్థః సంశయవిపర్యయౌ నాతివర్తతే. అతస్తన్నిర్ణయాయ వేదాన్తవాక్య విచార: కర్తవ్య ఇతి చేత్, తథైవ ధర్మవిచారోఽపి కర్తవ్య ఇతి పశ్యతు భవాన్.

- అథశబ్దార్థమును గూర్చి అద్వైతులకును విశిష్టాద్వైతులకును వాదప్రతివాదములు -

అద్వైతి - సాంగముగ వేదాధ్యయనమొనర్చుటచే కర్మలవలన స్వర్గాదిఫలము కల్గుచున్నదనియు అట్టి స్వర్గాది ఫలము అనిత్యమనియు, బ్రహ్మోపాసనమువలన జననమరణాదిదుఃఖరహితమైన మోక్షమనబడు ఫలము గల్గుచున్నదనియు తెలియవచ్చుచున్నది. ఈసంగతులతెల్సికొన్న తరువాత మోక్షేచ్ఛగల యధికారి బ్రహ్మవిచారమున ప్రవర్తింపవచ్చునే? ఇట్లుండ వాడు కర్మవిచారమున ప్రవర్తింపనేల?

భాష్య - అట్లైనచో సాంగవేదాధ్యయనమొనర్చుటచే సర్వము తెలియవచ్చుచున్నది గాన నట్టివాడు వేదాంతవాక్య విచారమున ప్రవర్తింపనక్కఱలేదు.

అద్వైతి - సత్యము. చూచాయగా తెలియుట కలదు. ఐననూ న్యాయముల (యుక్తుల) యొక్క సహాయముగల వాక్యమే నిశ్చితమగుఅర్థమును తెలియజేయును. కావునచూచాయగా నర్థము తెలిసిననూ సంశయవిపర్యయములు (విరుద్ధార్థములు) గల్గక మానవు. కావున ఆ నిర్ణయమునకై వేదాన్తవాక్యవిచారము చేయవలసినది అవశ్యకమే.

భాష్య - అట్లే ధర్మవిచారము సహితము చేయదగినదని తెలియుము.

(లఘుపూర్వపక్షః)

నను చ బ్రహ్మజిజ్ఞాసా యదేవ నియమేనాపేక్షతే, తదేవ పూర్వవృత్తం వక్తవ్యమ్, న ధర్మవిచారాపేక్షా బ్రహ్మజిజ్ఞాసాయాః. అధీతవేదాన్తస్యానధిగతకర్మణోఽపి వేదాన్తవాక్యార్థవిచారోపపత్తేః. కర్మాఙ్గాశ్రయాణ్యుద్గీథాద్యుపాసనాని అత్రైవ చిన్త్యన్తే. తత్ అనధిగతకర్మణో న శక్యం కర్తుమితి చేత్, అనభిజ్ఞో భవాన్ శారీరకశాస్త్రవిజ్ఞానస్య. అస్మిన్ శాస్త్రేఽనాద్యవిద్యాకృతవివిధభేద దర్శననిమిత్తజన్మజరామరణాదిసాంసారికదుఃఖసాగరనిమగ్నస్య నిఖిలదుఃఖమూలమిథ్యాజ్ఞాననిబర్హణాయాత్మైకత్వవిజ్ఞానం ప్రతిపిపాదయిషితమ్. అస్య హి భేదావలమ్బికర్మజ్ఞానం క్వోపయుజ్యతే? ప్రత్యుత విరుద్ధమేవ. ఉద్గీథాదివిచారస్తు కర్మశేషభూత ఏవ జ్ఞానరూపత్వావిశేషాదిహైవ క్రియతే. స తు న సాక్షాత్ సఙ్గతః. అతో యత్ ప్రధానం శాస్త్రం తదపేక్షితమేవ పూర్వవృత్తం కిమపి

వక్తవ్యమ్. బాఢమ్, తదపేక్షితం చ కర్మవిజ్ఞానమేవ, కర్మసముచ్చితాత్ జ్ఞానాదపవర్గశ్రుతేః. వక్ష్యతి చ "సర్వాపేక్షా చ యజ్ఞాదిశ్రుతేరశ్వవది"తి. అపేక్షితే చ కర్మణ్యజ్ఞాతే కేన సముచ్చయః కేన నేతి విభాగో న శక్యతే జ్ఞాతుమ్. అతస్తదేవ పూర్వవృత్తమ్. నైతదుక్తమ్, సకలవిశేషప్రత్యనీకచిన్మాత్రబ్రహ్మవిజ్ఞానాదేవావిద్యానివృత్తేః అవిద్యానివృత్తిరేవ హి మోక్షః. వర్ణాశ్రమవిశేషసాధ్యసాధనేతికర్తవ్యతాద్యనన్తవికల్పాస్పదం కర్మ సకలభేదదర్శననివృత్తిరూపాజ్ఞాననివృత్తేః కథమివ సాధనం భవేత్? శ్రుతయశ్చ కర్మణామనిత్యఫలత్వేన మోక్షవిరోధిత్వం జ్ఞానస్యైవ మోక్షసాధనత్వం చ దర్శయన్తి - "అన్తవదేవాస్య తద్భవతి", "తద్యథేహ కర్మచితో లోకః క్షీయతే ఏవమేవాముత్ర పుణ్యచితో లోకః క్షీయతే", "బ్రహ్మవిదాప్నోతి పరమ్, బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి", "తమేవ విదిత్వాతిమృత్యుమేతి" ఇత్యాద్యాః.

- లఘుపూర్వపక్షము -

అద్వైతి - బ్రహ్మజిజ్ఞాస కవశ్యముగ దేని యపేక్షయుండునో యదియే కడచినదని చెప్పవలెను. బ్రహ్మవిచారము కర్మవిచారమునపేక్షింపదు. ఏలనన, వేదమునందలి ఉపనిషద్భాగమునధ్యయనమొనర్చినవాడు మునుపు కర్మవిచారమును జేయనివాడైనను వేదాన్తవాక్యార్థవిచారమున ప్రవర్తింపవచ్చును గదా.

భాష్య - కర్మాంగ ఆశ్రయము (కర్మశేషభూతములగు ఉద్గీథాదులతో సంబంధించినవి) లైన ఉద్గీథాద్యుపాసనములు [ఒక్కొక్క సామమునకును ప్రస్తావమనియు, ఉద్గీథమనియు, ప్రతిహారమనియు, ఉపద్రవమనియు, నిధనమనియు నైదు విభాగములు గలవు. ఇవి భక్తులనియు పిలవబడును. ఈ ఐదు భక్తులలో ప్రస్తావము హిఙ్కారపూర్వకముగ గానము చేయబడును. ఉద్గీథము ప్రణవపురస్సరముగ గానము చేయబడును. అందు పంచవిధసామోపాసనమును గూడ "లోకేషు పంచవిధం సామోపాసీత" అను వాక్యము విధించుచున్నది. ఒకచోట నీ యైదు సామావయవములలో ఒక్కొక్క అవయవమును గూర్చి ప్రత్యేకముగ సహితము ఉపాసనము విధింపబడుచున్నది. ఈ సందర్భమున "ఓమిత్యేతదక్షర ముద్గీథముపాసీత" అను వాక్యము ఉద్గీథోపాసనమును విధించుచున్నది.] వేదాన్తశాస్త్రముననే విచారింపబడుచున్నవిగదా. మొదటకర్మవిచారము జేయక వేదాన్తవాక్యార్థవిచారమున ప్రవర్తించినవానికి అట్టి ఉద్గీథాద్యుపాసనములను విచారించుట కెట్లు శక్యము?

అద్వైతి - వేదాన్తశాస్త్రముచే ప్రధానముగ చెప్పబడు జ్ఞానము ఇట్టిదని నీవు బొత్తిగ నెఱుగవు. అనాదియగు నవిద్య నానావిధభేదజ్ఞానమును కల్గించుచున్నది. అందుచే జననమరణాదిరూపమగు సంసారము కల్గుచున్నది. అందు మునిగెడి మానవునియొక్క సకలదుఃఖకారణమగు అవిద్యను బోగొట్టుటకు ఆత్మైకత్వవిజ్ఞానమును [అన్ని శరీరముల నుండెడి ఆత్మ యొక్కటియే యనియు, నదియే బ్రహ్మమనెడి జ్ఞానము] వేదాన్తశాస్త్రము ప్రతిపాదించుచున్నది. కేవలభేదజ్ఞానమును అవలంబించియుండు కర్మవిచారము అట్టి వేదాన్తవిచారమున నెచ్చట నుపయోగించుచున్నది. ఇంతియే గాక దానికి విరుద్ధముగ గూడ నున్నది. ఉద్గీథాదివిచారము కర్మతో సంబంధించినదియే యైననూ బ్రహ్మజ్ఞానసదృశమగుటచే వేదాంతశాస్త్రమున చేయబడుచున్నదేగానీ వేదాంతశాస్త్రముతోసాక్షాత్తుగ సంబంధించుటచేగాదు. కావున శాస్త్రమున నేది ప్రధానమో దానికి కావలసిన దానినే కడచిన దానినిగ చెప్పవలెను.

భాష్య - సత్యము, కర్మసంయుక్తమగు జ్ఞానమే మోక్షసాధనమని శ్రుతులు చెప్పుటచే బ్రహ్మవిచారము తప్పక కర్మవిచారమును అపేక్షించుచున్నది. కావుననే బ్రహ్మసూత్రకారులు "సర్వాపేక్షా చ యజ్ఞాదిశ్రుతేరశ్వవత్" (బ్ర.సూ. 3-4-26) అను సూత్రముచే ప్రయాణసాధనమగు నశ్వమునకు గంత మొదలగు నుపకరణములు ఆవశ్యకములైనట్లు మోక్షసాధనమగు బ్రహ్మవిద్యకు "యజ్ఞేన దానేన" ఇత్యాది శ్రుతిప్రమాణనియమితములగు యజ్ఞాదులన్నియు, ఆవశ్యకములని 3వ అధ్యాయమున చెప్పుదురు. ఇట్లు అపేక్షితమగు కర్మము తెలియబడనిచో ఏ కర్మములతో సంయోగము తగునో యే కర్మములతో సంయోగము తగదో [జ్ఞానమునకు నిత్యనైమిత్తిక కర్మలతో సంయోగము తగును, కామ్యనిషిద్ధకర్మలతో సంయోగము తగదు.] తెల్సికొనుట అశక్యముగాన కర్మజ్ఞానమే

కడచినదని చెప్పదగును.

- కర్మము భేదజ్ఞాననిష్ఠమగుటచే నిర్విశేషచిన్మాత్రబ్రహ్మజ్ఞానమును కల్గించలేదు -

అద్వైతి- ఇట్లు చెప్పరాదు. బ్రహ్మము సకలవిశేషప్రత్యనీకచిన్మాత్రమనెడి అనగా నిర్విశేషచిన్మాత్ర [విశేషమనగా భేదము. నిర్విశేషమనగా భేదములు లేనిది. సజాతీయభేదమనియు, విజాతీయభేదమనియు, స్వగతభేదమనియు భేదము 3 విధములు. ఒకే జాతిలో చేరిన రెండు పదార్థములకుండు పరస్పరభేదము సజాతీయము. అనగా గోవునకును మరియొక గోవునకు ఉండు భేదము. భిన్నజాతిలో చేరిన రెండు పదార్థములకుండు భేదము విజాతీయము. అనగా గోవునకును అశ్వమునకును ఉండెడి భేదము. ఒక పదార్థమున తనలో తనకుండు భేదము స్వగతభేదము. అనగా గోవునకుండు సాస్నా (మెడక్రింద వ్రేలాడు గంగడోలు) లాంగూలము (తోక) మొదలగునవి. చైతన్యమాత్రమగు బ్రహ్మమునకంటె విజాతీయమై చేతనాచేతనవిశిష్టమగు నీ ప్రపంచమంతయు భ్రాంతివశమున బ్రహ్మమునందు కల్పించబడినది కావున వాస్తవమునకు బ్రహ్మ కన్న వేరుగ ప్రపంచమొకటి లేదు. కావున దానినుండి బ్రహ్మమునకు విజాతీయభేదములేదు. బ్రహ్మమొక్కటియే కాని అనేకములు కాదు. కావున బ్రహ్మమునకు సజాతీయభేదము లేదు. బ్రహ్మమునకు ఆకారము లేదుకాన అతనికి స్వగతభేదమున్ను లేదు. ఇట్లు త్రివిధభేదములేని కేవలచైతన్యమాత్రము బ్రహ్మమని అద్వైతులు చెప్పుదురు.] మనెడి జ్ఞానమువలననే అవిద్యనివర్తించును. అవిద్య నివర్తించుటయే మోక్షము. ఇట్లుండ కర్మము బ్రాహ్మణాదివర్ణములు, బ్రహ్మచర్యాది ఆశ్రమములు వీనిచే సాధింపబడెడి యజ్ఞాదికామ్యనిత్యకర్మాదిఅనేకభేదములకు స్థానమైనది. అట్టి కర్మము భేదజ్ఞాననివృత్తిరూపమగు అజ్ఞాననివృత్తికెట్లు సాధనమగును? "అంతవదేవాస్య తద్భవతి" (బృ. 5-8-11) అనియు, "తద్యథేహ కర్మచితో లోకః క్షీయతే ఏవమేవాముత్ర పుణ్య చిత్తో లోకః క్షీయతే" (ఛా. 8-1-6) అనియు "బ్రహ్మవిదాప్నోతి పరమ్" (తై. ఆ. 1)అనియు "బ్రహ్మవిద్ బ్రహ్మైవ భవతి" (ముం. 3-29) బ్రహ్మమును తెల్సికొన్నవాడు బ్రహ్మమే యగుచున్నాడు అనియు, "తమేవ విదిత్వాతిమృత్యుమేతి" (శ్వే. 3-8) ఆ బ్రహ్మమునే తెల్సికొన్నవాడు జననమరణాద్యతీతుడగుచున్నాడనియు, ఇత్యాదిశ్రుతులుగూడ కర్మములు అనిత్యఫల దాయకములు గాన మోక్షవిరుద్ధములనియు, జ్ఞానమే మోక్షసాధనమని తెల్పుచున్నవి.

యదపి చేదముక్తం యజ్ఞాదికర్మాపేక్షావిద్యేతి, తద్వస్తువిరోధాచ్ఛ్రుత్యక్షరపర్యాలోచనయా చాన్తఃకరణనైర్మల్యద్వారేణ వివిదిషోత్పత్తావుపయుజ్యతే, న ఫలోత్పత్తౌ. వివిదిషన్తీతి శ్రవణాత్, వివిదిషాయాం జాతాయాం జ్ఞానోత్పత్తౌ శమాదీనామేవాన్తరఙ్గోపాయతాం శ్రుతిరేవాహ "శాన్తో దాన్త ఉపరతస్తితిక్షుస్సమాహితో భూత్వాఽఽత్మన్యేవాత్మానం పశ్యే"దితి. తదేవం జన్మాన్తరశతానుష్ఠితానభిసంహితఫలవిశేషకర్మమృదితకషాయస్య వివిదిషోత్పత్తౌ సత్యాం సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్, ఏకమేవాద్వితీయమ్ సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ నిష్కలం నిష్క్రియం శాన్తమ్ అయమాత్మా బ్రహ్మ తత్త్వమసీత్యాది వాక్యజన్యజ్ఞానాదవిద్యా నివర్తతే. వాక్యార్థజ్ఞానోపయోగీని చ శ్రవణమనననిదిధ్యాసనాని. శ్రవణం నామ వేదాన్తవాక్యానామాత్మైకత్వ విద్యాప్రతిపాదకానీతి తత్త్వదర్శిన ఆచార్యాత్ న్యాయయుక్తార్థగ్రహణమ్. ఏవమాచార్యోపదిష్టస్యార్థస్య స్వాత్మన్యేవమేవ యుక్తమితి హేతుతః ప్రతిష్ఠాపనం మననమ్, ఏతద్విరోధ్యనాదిభేదవాసనానిరసనాయ అస్యైవ అర్థస్య అనవరతభావనా నిదిధ్యాసనమ్. శ్రవణాదిభిర్నిరస్తసమస్తభేదవాసనస్య వాక్యార్థజ్ఞానమవిద్యాం నివర్తయతీత్యేవంరూపస్య శ్రవణస్య అవశ్యాపేక్షితమేవ పూర్వవృత్తం వక్తవ్యమ్. తచ్చ నిత్యానిత్యవస్తువివేకః, శమదమాదిసాధనసమ్పత్, ఇహాముత్రఫలభోగవిరాగః, ముముక్షుత్వం చేత్యేతత్ సాధనచతుష్టయమ్. అనేన వినా జిజ్ఞాసానుపపత్తేః, అర్థస్వభావాదేవ ఇదమేవ పూర్వవృత్తమితి జ్ఞాయతే. ఏతదుక్తం భవతి - బ్రహ్మస్వరూపాచ్ఛాదకావిద్యామూలమపారమార్థికం భేదదర్శనమేవ బన్ధమూలమ్, బన్ధశ్చాపారమార్థికః. స చ సమూలోఽపారమార్థికత్వాదేవ జ్ఞానేనైవ నివర్త్యతే. నివర్తకం చ జ్ఞానం తత్త్వమస్యాదివాక్యజన్యమ్. తస్యైతస్య వాక్యజన్యస్య జ్ఞానస్య స్వరూపోత్పత్తౌ కార్యే వా కర్మణాం నోపయోగః. వివిదిషాయామేవ తు కర్మణాముపయోగః. స చ పాపమూలరజస్తమోనిబర్హణద్వారేణ సత్త్వవివృద్ధ్యా భవతీతిమముపయోగమభిప్రేత్య బ్రాహ్మణా వివిదిషన్తీత్యుక్తమితి. అతః

కర్మజ్ఞానస్యానుపయోగాదుక్తమేవ సాధనచతుష్టయం పూర్వవృత్తమితి వక్తవ్యమ్. (ఇతి లఘుపూర్వపక్షః)

- కర్మము వివిదిషను మాత్రము కలుగజేయుచున్నది -

జ్ఞానము కర్మమునపేక్షించునది యనునంశము వస్తువిరుద్ధము. [కర్మము భేదజ్ఞానవాసనను కల్గజేయునదియు, అనిత్యములగు స్వర్గాదిఫలములనిచ్చునదియును. జ్ఞానము భేదజ్ఞానమును పోగొట్టు నదియు, నిత్యమగు మోక్షఫలమునిచ్చునదనియును. కావున నీరెండును పరస్పర విరుద్ధములు. కావున నీరెంటిలో నొకటి మరియొక దానినపేక్షించి యుండుటయును విరుద్ధము. ఇది అద్వైతమతము.] మరియు నీవిషయమై "తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసాऽనాశకేన" అను శ్రుతివాక్యార్థమును బాగుగ పరిశీలించిన నిచట వివిదిషన్తి (తెలియగోరుచున్నారు) అని యున్నందున కర్మము జ్ఞానమును సంపాదించుకొనవలెననెడి యిచ్ఛను చిత్తశుద్ధిద్వారా కలుగజేయుచున్నదని ఏర్పడుచున్న దిగాని జ్ఞానమును కల్గజేయుచున్నదని సిద్ధించుట లేదు. ఇట్లు జ్ఞానమును గల్గవలెనను ఇచ్ఛగల్గినపుడు శమదమాదిగుణములు జ్ఞానము గల్గుటకు అంతరంగోపాయములని "శాన్తో దాన్త ఉపరతిస్తితిక్షుస్సమాహితో భూత్వాత్మన్యేవాత్మానం పశ్యేత్" (బృ.6-4-23) అంతరింద్రియ బహిరింద్రియ నిగ్రహముగలవాడును వైరాగ్యసంపన్నుడును సహనశీలుడునగువాడు ఏకాగ్రచిత్తుడై తనయందే తనను జూచునది యని శ్రుతియే స్పష్టపఱచుచున్నది.

కావున నిట్లనేకజన్మలు ఫలాపేక్షలేకయే జేసిన యజ్ఞాదికర్మలవలన పాపము నశించిన మనుజునకు జ్ఞానాపేక్షగల్గినచో "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయమ్" (ఛాం. 6-2-1) ఈ జగత్తు సృష్టికి పూర్వము ఒక్కటియేయై రెండవది లేనిదియునై యుండెడి సత్తు అనగా బ్రహ్మమే ఆయెను అనియు "సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ" (తై.ఆ. 2-1-9) మిథ్యాభూతముగానిదియు జడముగానిదియు పరిచ్ఛిన్నముగానిదియు బ్రహ్మమనియు, "నిష్కళం నిష్క్రియం శాన్తం" (శ్వే. 6-19) అవయవములు లేనిదియు కదలికలేనిదియు శాంతమైనదియు బ్రహ్మము అనియు, "తత్త్వమసి" (ఛా. 6-8-7) ఆ బ్రహ్మమే నీవు అనియు నిట్టివేదాన్త వాక్యముల యర్థముల తెల్సికొనుటవలన మానవుని అవిద్య నివర్తించుచున్నది.

- శ్రవణమననాదులు వాక్యార్థజ్ఞానమునకావశ్యకములు -

అట్టి వాక్యార్థజ్ఞానమునకు శ్రవణము, మననము, నిదిధ్యాసనము మిక్కిలి ఉపయోగకరములు. ఆత్మ యొక్కటియే యను జ్ఞానమును వేదాన్తవాక్యములు ప్రతిపాదించుచున్నవనెడి తత్త్వము నెఱిగిన ఆచార్యుని వలన న్యాయయుక్తమగు నర్థమును గ్రహించుట శ్రవణమనబడుచున్నది. ఇట్లాచార్యునిచే నుపదేశింపబడిన యర్థము యుక్తమేనని యుక్తులతో తనలో తాను నిర్ధారించుకొనుట మననమనబడును. ఇట్టి జ్ఞానమునకు విరుద్ధమగు అనాదిభేదజ్ఞానవాసనను బోగొట్టుటకై యీ యర్థమునే ఎల్లప్పుడు తలచుచుండుట నిదిధ్యాసన మనబడును. కావున నిట్టి శ్రవణ,మనన, నిదిధ్యాసనములవలన భేదజ్ఞానము వాసనతోగూడ నశించిన మనుజుని అవిద్యను వాక్యార్థజ్ఞానము పోగొట్టును. కావున నిట్టి శ్రవణమునకు అవశ్యముగ కావలసినదానినే బ్రహ్మవిచారము నకు పూర్వము గడచినదానినిగా చెప్పవలెను.

నిత్యానిత్యవస్తువివేకమును (బ్రహ్మము నిత్యమనియు తక్కినదంతయును అనిత్యమనియును తెల్సికొనుట) [శమదమాదిసాధనసంపత్తియు (శమము, దమము, ఉపరతి, తితిక్ష, సమాధానము, శ్రద్ధ అను నాఱును గల్గుట, మనస్సు లౌకికవ్యాపారములు లేనిదై యుండుట అనగా కామక్రోధాదులు లేక అడగియుండుట శమమనబడును.) బాహ్యేన్ద్రియములు వ్యాపారములులేనివై యుండుట దమమనబడును. ఉపరతి యనగా సన్న్యాసము. శీతోష్ణములు లాభాలాభములు జయాపజయములనెడి ద్వంద్వములను సహించుట తితిక్ష యనబడును. నిద్ర,

బద్ధకము, పొరపాటులు లేక మనస్సు నిలకడగనుండుట సమాధానమనబడును. ఆచార్యోపదేశమునను, వేదాన్తములందును నమ్మకము శ్రద్ధయనబడును. ఇహాముత్రఫలభోగవిరాగమును (ఈలోకములోని ఐశ్వర్యాది ఫలములయందును, పరలోకమగు స్వర్గము లోని ఫలములయందును కోర్కె లేకపోవుట) ముముక్షుత్వము (మోక్షమునందిచ్ఛకలవాడగుట) అనెడి ఈ సాధనచతుష్టయము శ్రవణమునకావశ్యకము. అది లేనియెడల బ్రహ్మజిజ్ఞాస గల్గనేరదు.

- బ్రహ్మవిచారమునకు పూర్వము సాధనచతుష్టయానుష్ఠానమావశ్యకము -

బ్రహ్మజ్ఞానమును కలుగజేయుటకు శమాదులు అంతరంగోపాయములనెడి యర్థస్వభావమును బట్టియే ఈ నాలుగు సాధనములు బ్రహ్మవిచారముజేయుటకు పూర్వమాచరింపవలసినవని తెలియవచ్చుచున్నది. అదెట్లనిన బ్రహ్మస్వరూపమును గప్పివేయునట్టి యవిద్యయే కారణముగ గలదియు, అసత్యమైనదియునగు భేదజ్ఞానమే సంసారబంధమునకు కారణము: అందుచే సంసారబంధముగూడ నసత్యమైనది. ఇట్టి సంసారబంధము అసత్యమైనదగుటవలన నది జ్ఞానముచేతనే సమూలముగ నివర్తింపబడుచున్నది. కావున "తత్త్వమసి" ఇత్యాదిమహావాక్యమువలన గలుగు జ్ఞానమే అట్టి యసత్యమగు సంసారబంధమును నివర్తింపజేయునది. అందువలన నిట్టి జ్ఞానోత్పత్తిని గలుగజేయుటకుగానీ లేక జ్ఞానకార్యమగు అజ్ఞాననివృత్తిని అనగా మోక్షమును గలుగజేయుటకుగానీ కర్మములు ఏ మాత్రము నుపయోగింపవు. అయినచో జ్ఞానమునందిచ్ఛను గల్గజేయుటకు మాత్రము కర్మములు ఉపయోగపడుచున్నవి. అవి పాపమూలములగు రజస్తమోగుణములను బోగొట్టి సత్త్వగుణమును వృద్ధిపరచుచున్నవి. ఈ యుపయోగమునుబట్టి శ్రుతియందుగూడ "బ్రాహ్మణా వివిదిషన్తి" అనుచోట కర్మమూలముగ జ్ఞానమును సంపాదించుటకు నిశ్చయించుచున్నారని మాత్రము చెప్పబడియున్నది. ఇట్లు బ్రహ్మవిచారమునకు కర్మజ్ఞానముతో నుపయోగములేనట్లు సిద్ధమగుటచే నిత్యానిత్యవస్తువివేకము మున్నగు నాలుగు సాధనముల యనుష్ఠానమే బ్రహ్మవిచారమునకు పూర్వము కడచినదిగ చెప్పవలెనని పూర్వపక్షమురాగా --

అథ లఘుసిద్ధాన్తః

అత్రోచ్యతే- యదుక్తమ్ అవిద్యానివృత్తిరేవ మోక్షః; సా చ బ్రహ్మవిజ్ఞానాదేవ భవతీతి; తదభ్యుపగమ్యతే. అవిద్యానివృత్తయే వేదాన్తవాక్యైః విధిత్సితం జ్ఞానం కిం రూపమితి వివేచనీయమ్. కిం వాక్యాత్ వాక్యార్థజ్ఞానమాత్రమ్ ఉత తన్మూలమ్ ఉపాసనాత్మకం జ్ఞానమితి. న తావత్ వాక్యజన్యం జ్ఞానం తస్య విధానమన్తరేణాపి వాక్యాదేవ సిద్ధేః, తావన్మాత్రేణ అవిద్యానివృత్త్యనుపలబ్ధేశ్చ. న చ వాచ్యమ్, భేదవాసనాయామనిరస్తాయాం వాక్యమ్ అవిద్యానివర్తకం జ్ఞానం న జనయతి, జాతేఽపి సర్వస్య సహసైవ భేదజ్ఞాననివృత్తిః న దోషాయ; చన్ద్రైకత్వే జ్ఞాతేఽపి, ద్విచన్ద్రజ్ఞాననివృత్తివత్‌అనివృత్తమపి ఛిన్నమూలత్వేన న బన్ధాయ భవతీతి. సత్యాం సామగ్ర్యాం జ్ఞానానుత్పత్త్యనుపపత్తేః, సత్యామపి విపరీతవాసనాయామ్ ఆప్తోపదేశలిఙ్గాదిభిః బాధకజ్ఞానోత్పత్తిదర్శనాత్. సత్యపి వాక్యార్థజ్ఞానే అనాదివాసనయా మాత్రయా భేదజ్ఞానమ్ అనువర్తత ఇతి భవతా న శక్యతే వక్తుమ్. భేదజ్ఞానసామగ్ర్యాపి వాసనాయా మిథ్యారూపత్వేన జ్ఞానోత్పత్త్యైవ నివృత్తత్వాత్, జ్ఞానోత్పత్తావపి మిథ్యారూపాయాః తస్యా అనివృత్తౌ నివర్తకాన్తరాభావాత్. కదాచిదపి నాస్యా వాసనాయా నివృత్తిః. వాసనాకార్యం భేదజ్ఞానం ఛిన్నమూలమ్ అథ చ అనువర్తత ఇతి బాలిశభాషితమ్. ద్విచన్ద్రజ్ఞానాదౌ తు బాధకసన్నిధానేపి మిథ్యాజ్ఞానహేతోః పరమార్థతిమిరాదిదోషస్య జ్ఞానబాధ్యత్వాభావేన అనివృత్తత్వాత్ మిథ్యాజ్ఞాననివృత్తిః అవిరుద్ధా; ప్రబలప్రమాణబాధితత్వేన భయాదికార్యం తు నివర్తతే. అపి చ భేదవాసనానిరసనద్వారేణ జ్ఞానోత్పత్తిమ్ అభ్యుపగచ్ఛతాం కదాచిదపి జ్ఞానోత్పత్తిః న సేత్స్యతి, భేదవాసనాయా అనాదికాలోపచితత్వేన అపరిమితత్వాత్, తద్విరోధిభావనాయాశ్చ అల్పత్వాత్ అనయా తన్నిరసనానుపపత్తేః. అతో వాక్యార్థజ్ఞానాదన్యదేవ ధ్యానోపాసనాదిశబ్దవాచ్యం జ్ఞానం వేదాన్తవాక్యైః విధిత్సితమ్. తథా చ శ్రుతయః-'విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత' 'అనువిద్య విజానాతి' 'ఓమిత్యేవాత్మానం ధ్యాయథ' 'నిచాయ్య తం మృత్యుముఖాత్ప్రముచ్యతే', 'ఆత్మానమేవ లోకముపాసీత', 'ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః', 'సోఽన్వేష్టవ్యస్స విజిజ్ఞాసితవ్యః' ఇత్యేవమాద్యాః. అత్ర నిదిధ్యాసితవ్య ఇత్యాదివైకార్థ్యాత్ 'అనువిద్య విజానాతి',

'విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత' ఇత్యేవమాదిభిః వాక్యార్థజ్ఞానం ధ్యానోపకారకత్వాత్ 'అనువిద్య విజ్ఞాయ' ఇత్యనూద్య, ప్రజ్ఞాం కుర్వీత, విజానాతీతి ధ్యానం విధీయతే. శ్రోతవ్య'ఇతి చ అనువాదః. స్వాధ్యాయస్య అర్థపరత్వేన అధీతవేదః పురుషః ప్రయోజనవ దర్థావబోధిత్వదర్శనాత్ తన్నిర్ణయాయ స్వయమేవ శ్రవణే ప్రవర్తత ఇతి శ్రవణస్య ప్రాప్తత్వాత్. శ్రవణప్రతిష్ఠార్థత్వాత్ మననస్య మన్తవ్య ఇతి చ అనువాదః. తస్మాత్ ధ్యానమేవ విధీయతే. వక్ష్యతి చ- 'అవృత్తిరసకృదుపదేశాత్' ఇతి. తదిదమ్ అపవర్గోపాయతయా విధిత్సితం వేదనముపాసనమ్ ఇత్యవగమ్యతే. విద్యుపాస్యోః వ్యతికరేణ ఉపక్రమోపసంహారదర్శనాత్. 'మనో బ్రహ్మేత్యుపాసీత' ఇత్యత్ర 'భాతి చ తపతి చ కీర్త్యా యశసా బ్రహ్మవర్చసేన య ఏవం వేద', 'న స వేద అకృత్స్నో హ్యేషః, ఆత్మేత్యేవ ఉపాసీత', 'యస్తద్వేద యత్స వేద స మయైతదుక్త' ఇత్యత్ర, 'అనుమ ఏతాం భగవో దేవతాం శాధి యాం దేవతా ముపాస్సే' ఇతి. ధ్యానం చ తైలధారావత్ అవిచ్ఛిన్నస్మృతిసన్తానరూపమ్. 'ధ్రువాస్మృతిః స్మృతిలమ్భే సర్వగ్రన్థీనాం విప్రమోక్ష' ఇతి ధ్రువాయాః స్మృతేః అపవర్గోపాయత్వశ్రవణాత్. సా చ స్మృతిర్దర్శనసమానాకారా; 'భిద్యతే హృదయగ్రన్థిశ్ఛిద్యన్తే సర్వసంశయాః। క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే' ఇత్యనేన ఏకార్థ్యాత్; ఏవం చ సతి', 'ఆత్మా వా అరే ద్రష్టవ్య' ఇత్యనేన నిధిధ్యాసనస్య దర్శనసమానాకారతా విధీయతే. భవతి చ స్మృతేః భావనాప్రకర్షాత్ దర్శనరూపతా.

- లఘుసిద్ధాన్తము -

భాష్య - అవిద్యానివృత్తియే మోక్షమనియు, అది బ్రహ్మజ్ఞానమువలన గల్గునదనియు, చెప్పినది అంగీకరింతుము. ఐనచో అవిద్య నివర్తించుటకై వేదాన్తవాక్యములలో విధింపబడు జ్ఞానమిట్టిదని విమర్శింప వలెను. అది కేవలము వాక్యార్థ జ్ఞానమా? లేక తన్మూలమగు ఉపాసనరూపజ్ఞానమా? అది వాక్యార్థ జ్ఞాన మనుట తగదు. ఏలనన వాక్యముల అర్థమును తెల్సికొన్న మాత్రముననే అవిద్య నివర్తించునట్లైన వాక్యము చదివిన వెంటనే వాక్యార్థము స్పష్టమగుచున్నదిగానీ ఇందులకై వేదాంతశాస్త్రము విధింపపని లేదు. మరియు వాక్యార్థము తెల్సిన మాత్రముననే అవిద్య నివర్తించుట గూడ యసంభవము.

అద్వైతి - భేదజ్ఞానముయొక్క వాసన యున్నంతవరకు వేదాన్తవాక్యములు అవిద్యను నివర్తింపజేయగల జ్ఞానమును కల్గింపవు. కాన నవి యట్టి యవిద్యానివర్తక జ్ఞానమును గల్గించిననూ అవిద్యాకార్యమగు భేదజ్ఞానము అందరికిని వెంటనే నివర్తించకపోవుట యొక దోషమనరాదు. ఎట్లన, చంద్రుడొక్కడే ఐననూ కొందరికి బహుచంద్రజ్ఞానము కల్గుచున్నది. భేదజ్ఞానము నివర్తింపకపోయిననూ దానికి కారణమగు అవిద్య జ్ఞానోత్పత్తిచే నశించినది. కావున భిన్నమూలమగు భేదజ్ఞానము సంసారబంధమున కెంతమాత్రము హేతువు కాదు.

భాష్య - అది అయుక్తము. కారణరూపములగు తత్త్వమసి ఇత్యాదివాక్యములుండగ తత్కార్యరూపమగు అవిద్యానివర్తకజ్ఞానము కల్గకుండుట అసంభవము. భేదజ్ఞానవాసనయున్నను ఉపదేశాదులవలన అవిద్యా నివర్తకమగు జ్ఞానము కలుగవచ్చును. వాక్యార్థజ్ఞానము కల్గిన తరువాతకూడ అనాదియగు వాసనవలన భేదజ్ఞానము అనువర్తించుట జరుగదు. ఏలనన, బ్రహ్మేతరసర్వమును మిథ్యయని నీమతప్రకారము భేదజ్ఞానమునకు కారణమగు నీ వాసన గూడ మిథ్యయేగదా. కావున నది జ్ఞానము కల్గగనే నివర్తించవలెను. జ్ఞానము గల్గిననూ మిథ్యా రూపమగు వాసన నివర్తించని యెడల దానిని నివర్తింపజేయునట్టిది జ్ఞానముకంటె వేరైనదెద్దియును లేదు. కావున నా వాసనకు నివర్తకమెన్నటికి లేకయే పోవును. మరియు వాసనాకార్యమగు భేదజ్ఞానమునకు మూలభూతమగు అవిద్య నశించిన తరువాతగూడ భేదజ్ఞానము అనువర్తించుననెడి మాట మూర్ఖులు చెప్పుదురు. చంద్రుడొక్కడే యనెడి జ్ఞానమున్ననూ అనేకచంద్రులు కన్పించుట విరుద్ధముగాదు. అనేకులు చంద్రులు కన్పించుట యనెడి మిథ్యాజ్ఞానమునకు సత్యమగు నేత్రజాడ్యము కారణము. కావున నది చంద్రుడొక్కడేయనే ఉపదేశజ్ఞానముచే పోదగినది గాదు. రజ్జుసర్పభ్రాంతిలో ఆప్తోపదేశముచే నది రజ్జువేగాని సర్పము గాదనెడి భ్రమ పూర్తిగ తొలగిపోవుటచే సర్పభ్రాంతిమూలకమగు భయపలాయనములు పోయినట్లే చంద్రుడొక్కడే యనెడి జ్ఞానముచే

బహుచంద్రులనెడి మిథ్యాజ్ఞానమేల నివర్తింపదని శంకింపపనిలేదు. అది నేత్రజాడ్యమును బోగొట్టు నౌషధాదులచే పోవునది గానీ ఆప్తోపదేశముచే కల్గు జ్ఞానముచే నివర్తింపదు. నీవు చెప్పినట్లు భేదజ్ఞానవాసన పోయిననే యవిద్యానివర్తకజ్ఞానము కల్గుననుచో అట్టి జ్ఞానమెన్నడును కల్గనే కలుగదనవచ్చును. ఎట్లన, భేదవాసన యనాదియగుటచే నది యపరిమితమైనదిగాన స్వల్పకాలములో నభ్యసింపబడు అద్వైతభావనవలన నది నివర్తించదు.

- ఉపాసనము మోక్షసాధనమని ప్రతిపాదించు శ్రుతులు -

పైన జెప్పిన హేతువులచే వేదాన్తవాక్యములు మోక్షసాధనముగ విధించినది కేవలము వాక్యార్థజ్ఞానమును మాత్రమే గాక దానికన్నవేరైన ఉపాసనమని చెప్పబడు వేరొక జ్ఞానమనదగును. శ్రుతులవలన గూడ నిట్లే తెలియుచున్నది. ఎట్లనిన "విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత" (బృ. 6-4-21) అనగా తెల్సికొని ధ్యానమును జేయవలయుననియు, "అనువిద్య విజానాతి" (ఛా. 8-12-6) అనగా తెల్సికొని ధ్యానము చేయుచున్నాడనియు, "ఓమిత్యేవాత్మానం ధ్యాయథ" (ము. 2-2-6) అనగా ఓమ్ అనియే పరమాత్మను ధ్యానము చేయుడు అనియు, "నిచాయ్య తం మృత్యుముఖాత్ ప్రముచ్యతే" (కఠ. 1-3-15) అనగా పరబ్రహ్మమును బాగుగా ధ్యానించి మృత్యుముఖమునుంచి విడువబడుననియు "ఆత్మానమేవ లోకముపాసీత" (బృ. 3-4-15) అనగా పరమాత్మనే ప్రాప్యునిగ నుపాసింపవలయుననియు, "ఆత్మా వారే ద్రష్టవ్యః శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః" (బృ. 6-5-6) అనగా పరమాత్మయే చూడదగినవాడు, వినదగినవాడు, విచారించ దగినవాడు, ధ్యానింపదగినవాడుననియు, "సోఽన్వేష్టవ్యస్స విజిజ్ఞాసితవ్యః" (ఛా. 8-7-1) అనగా పరమాత్మయే వెదుకదగినవాడు, విచారింపదగినవాడని యిట్లు శ్రుతులు జెప్పుచు నుపాసనమును మోక్షసాధనముగ తెల్పుచున్నవి.

- శ్రవణమననములు అనువాదమాత్రములు - ధ్యానముమాత్రమే విధింపబడుచున్నది. -

"నిదిధ్యాసితవ్యః" ఇత్యాది వాక్యములతో సమానార్థకములగుటచే "అనువిద్య విజానాతి" అనియు "విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత" అనియు నీ వాక్యములు వాక్యార్థజ్ఞానము ధ్యానోపకారకమగుటచే దానిని విజ్ఞాయ (తెల్సికొని) అనియు, అనువిద్య (తెల్సికొని) అనియు, నీ పదములచేత ననువదించుచు (ఒకస్థలమున విధింపబడినదానిని వేరొక స్థలమున మరల పేర్కొనుటను అనువదించుట లేక అనువాదమందురు.) విజానాతి (ధ్యానించుచున్నాడు) అనియు, ప్రజ్ఞాం కుర్వీత (ధ్యానము చేయవలసినది) అనియు నీ పదములమూలముగ ధ్యానమును విధించుచున్నవి. (ప్రమాణాంతరములచే తెలియశక్యముగానిది క్రొత్తగ నియమించుటను విధించుట లేక విధి యందురు.) "ఆత్మా వారే ద్రష్టవ్యః శ్రోతవ్యో మన్తవ్యః" అను శ్రుతివాక్యము "శ్రోతవ్యః" అనియు "మన్తవ్యః" అనియు నీపదములచే శ్రవణమననములను అనువాదరూపముగ తెల్పుచున్నదే గానీ విధించుటలేదు. ఏలనన వేదములు అర్థములను తెల్పుటయే స్వభావముగ గలిగినవి గాన వేదాధ్యయనపరుడు తత్ప్రతిపాదితములగు నుపయుక్తార్థములను సహజముగనే తెల్సికొనుచున్నాడు. అది వానికి ప్రాప్తమైనదేగాన నందులకై యొక శాస్త్రవిధి యవుసరము లేదు. ఆ యర్థములను తెల్సుకొనినతరువాత వాని యథార్థత నెఱుగుటకై యాయర్థమును తనలో తాను మననము చేసికొనుచుండుటచే వానికది ప్రాప్తమైనదే. అందులకై యొక శాస్త్రవిధి యక్కరలేదు. అందుచే 'నిదిధ్యాసితవ్యః' అను పదముచే చెప్పబడిన ధ్యానమే మోక్షసాధనముగ విధింపబడుచున్నది. బ్రహ్మసూత్రకారులుగూడ "ఆవృత్తిరసకృదుపదేశాత్" అను సూత్రమున వేదాన్తవాక్యములు మోక్షసాధనములుగ విధింపబడినది ధ్యానమేనని తెల్పిరి. ఈ కారణములచే మోక్షసాధనముగ విధింపబడినది ధ్యానము అనగా ఉపాసనమని తెలియుచున్నది.

మరియు మోక్షసాధనమునుపదేశించు శ్రుతులలో కొన్నిచోట్ల ప్రారంభమున నుపాసనను తెల్పు ఉపాసీత అను ఈ క్రియాపదమును ప్రయోగించి ఉపసంహారమున ఉపాసనను తెల్పు ఉపాసీత అను క్రియాపదమునకు బదులుగ జ్ఞానమును తెల్పు వేద అను క్రియాపదమును వాడుటచేతను, మరికొన్నిచోట్ల ప్రారంభమున జ్ఞానమును తెల్పు వేద అను క్రియాపదమును ప్రయోగించి సమాప్తమున ఆ జ్ఞానమును తెల్పు వేద అను క్రియాపదమునకు బదులుగ ఉపాసీత అని వాడుటచే మోక్షసాధనముగ [ఉపక్రమోపసంహారములు ఒకే రూపముగ నుండవలెనని శాస్త్రనియమము కలదు. ఉపాసీత అను క్రియాపదమును ప్రయోగింపవలసిన చోట వేద అనుదానిని, వేద అనునది ప్రయోగింపవలసినచోట ఉపాసీతను ప్రయోగించుటవలనను శ్రుతులయందు ఈరెండుపదములును సమానార్థకములని తెలియుచున్నది. కావున మోక్షసాధనముగ నుపదేశించినది కేవలవాక్యార్థజ్ఞానమాత్రమే గాక నది ఉపాసనారూపమగు జ్ఞానమని తెలియుచున్నది. కనుకనే సూత్రకారులు కూడ "ఆవృత్తిరసకృదుపదేశాత్" (బ్ర.సూ. 4-1-1) అను సూత్రమున మోక్షసాధనముగ విధింపబడిన బ్రహ్మవేదనమును అనేకమార్లు ఆచరింపదగినదిగ జెప్పియున్నారు.] విధింపబడు జ్ఞానము ఉపాసనారూపమని యేర్పడుచున్నది. ఎట్లనిన,

ఛందోగులు "మనో బ్రహ్మేత్యుపాసీత" (ఛా. 3-18-1) అనగా మనస్సును బ్రహ్మదృష్టితో నుపాసించునదనెడి యుపక్రమవాక్యమున (ఉపాసనమును తెల్పెడి) ఉపాసీత అను క్రియాపదమును ప్రయోగించి "భాతి చ తపతి చ కీర్త్యా యశసా బ్రహ్మవర్చసేన య ఏవం వేద" అనగా నెవ్వడిట్లు తెలిసికొనునో అనగా ఉపాసించునో వాడు కీర్తియశస్సులచే (గొప్పదనపు సౌలభ్యపు ప్రసిద్ధులచే) ప్రకాశించుచున్నాడు, బ్రహ్మవర్చస్సుచేతను వెల్గుచున్నాడనెడి యుపసంహారవాక్యమున (ఉపాసనమును తెల్పు)ఉపాసీత అను క్రియాపదమును ప్రయోగించుటకు మారుగ (జ్ఞానమును తెల్పు) వేద యను క్రియాపదమును వాడిరి.

వాజసనేయులు "న స వేద అ కృత్స్నో హ్యేషః" (బృ. 3-4-7) అనగా వాడు (జీవుని ఉపాసించువాడు) పరమాత్మను తెలిసికొను (ఉపాసించు)వాడు కాడు. వీడు (జీవుడు) సంపూర్ణుడు కాడనెడి ఉపక్రమవాక్యమున (జ్ఞానమును దెల్పు) వేద అను క్రియాపదము ప్రయోగించి "ఆత్మేత్యేవోపాసీత" (పరమాత్మను ఆత్మయనియే = ఉపాసకుని ప్రత్యగాత్మను ఆత్మయనియే ఉపాసించునది.) అనెడి ఉపసంహారవాక్యమున (జ్ఞానమును దెల్పు) వేద యను క్రియాపదమును ప్రయోగించుటకు మారుగ (ఉపాసనమును తెల్పు) ఉపాసీత అను క్రియాపదమును ప్రయోగించిరి.

ఛందోగులు "యస్తద్వేద యత్సవేద స మయైతదుక్తమ్" (ఛా. 4-1-4) ఏ రైక్వుడు బ్రహ్మము నెఱిగెనో వానిని గూర్చియు వాడెఱిగిన బ్రహ్మమును గూర్చియు నేను చెప్పితిని అనెడి యుపక్రమవాక్యమున (జ్ఞానమును తెల్పు) వేదపదమును ప్రయోగించి "అనుమ ఏతాం భగవో దేవతాం శాధి యాం దేవతాముపాస్సే" ఓ పూజ్యుడా నీవేదేవతను ఉపాసించుచున్నావో దానిని నాకు వివరింపుము అను ఉపసంహారమున (జ్ఞానమును దెల్పు) వేదపదమును ప్రయోగించుటకు మారుగ ఉపాసనమును తెల్పు ఉపాస్సే అను క్రియాపదమును ప్రయోగించిరి.

- ఉపాసనము (ధ్యానము) స్మృతిసంతానరూపము -

ఇట్లు వేదాంతవాక్యములచే మోక్షసాధనముగా విధింపబడు ధ్యానము తైలధారవలె అవిచ్ఛిన్నమగు స్మృతిసంతానరూపమైనది. (ఎడతెగని స్మరణము) కనుకనే ఛందోగులు "ధ్రువా స్మృతిః స్మృతిలంభే సర్వగ్రంథీనాం విప్రమోక్షః" అనగా ధ్రువస్మృతి (వేరొక తలపు లేక తదేకచింతనతో నుండుట) కల్గుచున్నది. అట్టి ధ్రువస్మృతికల్గిన సర్వబంధములు విడిపోవునెనెడి వాక్యమున ధ్రువస్మృతివే మోక్షసాధనముగ జెప్పియున్నారు.

- ఉపాసనము (ధ్యానము) సాక్షాత్కార రూపమైనదనుట -

ఇట్టి ధ్రువస్మృతి దర్శనసమానాకారమైనది. (అనగా చూచుట వంటిది.) ఎట్లన్న "భిద్యతే హృదయగ్రన్థిః ఛిద్యన్తే సర్వసంశయాః । క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే ।।" అనగా నా పరాత్పరుడగు పరమాత్మను సాక్షాత్కారముచేసుకొనుటచే అజ్ఞానరూపమగు బంధము భేదింపబడుచున్నది. సమస్తసంశయము లును ఛేదింపబడుచున్నవి. మరియు వాని కర్మలన్నియు (సంచితాగాములు) నశించుననెడి శ్రుతివాక్యము పైన దెల్పిన శ్రుతితో నేకార్థము గలదగుటచే నచ్చట మోక్షోపాయముగ విధింపబడిన ధ్యానము సాక్షాత్కారరూప మైనదిగ స్పష్టమగుచున్నది. కావున "ఆత్మా వా అరే ద్రష్టవ్యః" ఇత్యాదిశ్రుతివాక్యము నిదిధ్యాసనమును, దర్శనసమానాకారముగ విధించుచున్నది. భావనాప్రకర్షచే స్మృతియే దర్శనరూపముగ మారుచున్నది.

వాక్యకారేణ ఏతత్సర్వం ప్రపఞ్చితమ్. 'వేదనముపాసనం స్యాత్తద్విషయే శ్రవణా'దితి సర్వాసు ఉపనిషత్సు మోక్షసాధనతయా విహితం వేదనముపాసనమిత్యుక్తమ్. 'సకృత్ప్రత్యయం కుర్యాత్ శబ్దార్థస్య కృతత్వాత్ ప్రయాజాదివత్' ఇతి పూర్వపక్షం కృత్వా 'సిద్ధం తు ఉపాసనశబ్దా'దితి వేదనమసకృదావృత్తం మోక్షసాధనమితి నిర్ణీతమ్. 'ఉపాసనం స్యాత్ ధ్రువానుస్మృతిః దర్శనాన్నిర్వచనాచ్చ'ఇతి తస్యైవ వేదనస్యోపాసనరూపస్య అసకృదావృత్తస్య ధ్రువానుస్మృతిత్వమ్ ఉపవర్ణితమ్. సేయం స్మృతిః దర్శనరూపా ప్రతిపాదితా. దర్శనరూపతా చ ప్రత్యక్షతాపత్తిః. ఏవం ప్రత్యక్షతాపన్నామ్ అపవర్గసాధన భూతాం స్మృతిం విశినష్టి. 'నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన । యమేవైష వృణుతే తేన లభ్యస్తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్' ఇతి అనేన కేవలశ్రవణమననిధ్యాసనానామ్ ఆత్మప్రాప్త్యనుపాయత్వముక్త్వా యమేవైష ఆత్మా వృణుతే తేనైవ లభ్య ఇత్యుక్తమ్. ప్రియతమ ఏవ హి వరణీయో భవతి, యస్యాయం నిరతిశయప్రియః స ఏవాస్య ప్రియతమో భవతి. యథాయం ప్రియతమ ఆత్మానం ప్రాప్నోతి తథా స్వయమేవ భగవాన్ ప్రయతత' ఇతి భగవ తైవోక్తమ్- 'తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్ । దదామి బుద్ధియోగం తం యేన మాముపయాన్తి తే' ఇతి. 'ప్రియో హి జ్ఞానినోత్యర్థమహం, స చ మమ ప్రియః' ఇతి చ. అతస్సాక్షాత్కారరూపా స్మృతిః స్మర్యమాణాత్యర్థప్రియత్వేన స్వయమపి అత్యర్థప్రియా యస్య స ఏవ పరేణాత్మనా వరణీయో భవతీతి తేనైవ లభ్యతే పరఆత్మేతి ఉక్తం భవతి. ఏవంరూపా ధ్రువానుస్మృతిరేవ భక్తిశబ్దేనాభిధీయతే; ఉపాసనపర్యాయత్వాత్ భక్తిశబ్దస్య. అత ఏవ శ్రుతిస్మృతిభిః ఏవమభిధీయతే- 'తమేవ విదిత్వాఽతిమృత్యుమేతి', 'తమేవం విద్వానమృత ఇహ భవతి నాన్యః పన్థా అయనాయ విద్యతే', 'నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా । శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా।। భక్త్యా త్వనన్యయా శక్యః అహమేవంవిధోఽర్జున । జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప।।', 'పురుషస్స పరః పార్థ భక్త్యా లభ్యస్త్వనన్యయా' ఇతి. ఏవంరూపాయా ధ్రువానుస్మృతేస్సాధనాని యజ్ఞాదీని కర్మాణీతి. 'యజ్ఞాదిశ్రుతేరశ్వవత్' ఇత్యభిధాస్యతే. యద్యపి వివిదిషన్తీతి యజ్ఞాదయో వివిదిషోత్పత్తౌ వినియుజ్యన్తే; తథాపి తస్యైవ వేదనస్య ధ్యానరూపస్య అహరహరభ్యస్యమానస్య అభ్యాసాధేయాతిశయస్య ఆప్రయాణాదనువర్తమానస్య బ్రహ్మప్రాప్తిసాధనత్వాత్ తదుత్పత్తయే సర్వాణి ఆశ్రమకర్మాణి యావజ్జీవమనుష్ఠేయాని. వక్ష్యతి చ 'ఆప్రయాణాత్తత్రాపి హి దృష్టమ్', 'అగ్నిహోత్రాది తు తత్కార్యాయైవ తద్దర్శనాత్', 'సహకారిత్వేన చ' ఇత్యాదిషు.

వాక్యకారులిదంతయు స్పష్టముగ వివరించిరి. ఎట్లనగా "వేదనముపాసనం స్యాత్ తద్విషయే శ్రవణాత్" అను వాక్యమున అన్ని ఉపనిషత్తులందును మోక్షసాధనముగ విధింపబడిన జ్ఞానము ఉపాసనమని చెప్పియుండిరి. మఱియు వారు "సకృత్ ప్రత్యయం కుర్యాత్ శబ్దార్థస్య కృతత్వాత్ ప్రయాజాదివత్" అను వాక్యమున ప్రయాజాదికర్మలవలెనే వేదనము (జ్ఞానము) నొకసారి యాచరింపవలెను. అంతమాత్రముననే విధివాక్యార్థము సిద్ధమగునని పూర్వపక్షము చేసి, "సిద్ధం తూపాసనాశబ్దాత్" (అది ఉపాసనమనబడును గాన పదే పదే ఆచరింపబడునది) అనుచు ఉపాసనమే మోక్షసాధనమని నిర్ణయించిరి. "ఉపాసనం స్యాద్ధ్రువా స్మృతిః దర్శనాన్నిర్వచనాచ్చ" అనగా ఉపాసనమే ధ్రువస్మృతి యగును. అట్లు కన్పించుటచేతను వివరణవాక్యము లుండుటచేతను అను వాక్యముచే పదే పదే యాచరింపబడు ఉపాసనారూపమగుజ్ఞానమే ధ్రువస్మృతి యనియును

వర్ణించిరి. మరియు నిట్టి ధృవస్మృతిని దర్శనరూపమైనదిగ ప్రతిపాదించిరి. దర్శనరూపమనగా ప్రత్యక్షమగుట యని తెలియునది.

- ఉపాసనము (ధ్యానము) ప్రీతిరూపమై యుండుట -

ఇట్లు మోక్షసాధనమును ప్రత్యక్షతారూపమగు ధ్రువస్మృతి (ఉపాసనము) విశేషరూపమును గూర్చి "నాయమాత్మా ప్రవచనేన లభ్యః న మేధయా న బహునా శ్రుతేన । యమేవైష వృణుతే తేన లభ్యః తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్।।" (ము.3-2-3) అనగా నీ షరమాత్మ వేదాధ్యయనము చేతను బుద్ధిచేతనూ ఎక్కువగా వినుటచేతనూ పొందబడడు. ఈ పరమాత్మ ఎవనిని ప్రేమించునో అతడే యీతనిచే పొందదగినవాడు. అట్టివానికే పరమాత్మ తన స్వరూపమును బాగుగా గన్పఱచునని శ్రుతి చెప్పుచున్నది. ఇందుకే శ్రవణ,మనన, నిదిధ్యాసనములు మాత్రమే పరమాత్మను పొందుటకు ఉపాయములు కావని నీపరమాత్మచే వరింపబడుటయే యతని చేరుటకుపాయమనియు జెప్పబడెను. ఎక్కువ ప్రియమగు పదార్థమే కదా వరింపదగినది. ఎవడు పరమాత్మనెక్కుడుగా ప్రేమించునో వానినతడును ఎక్కుడుగా ప్రేమించును. అట్టివానికి పరమాత్మయే తనను బొందు సాధనమగు నుపాసనమును కల్గించుచున్నాడు. ఈ విషయమును భగవానుడే చెప్పియున్నాడు. "తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్ । దదామి బుద్ధియోగం తం యేన మాముపయాన్తి తే ।।" (భ.గీ. 10-10) ఓ అర్జునా నా యందెల్లెడల నాసక్తి గల్గి నన్ను ప్రీతిపూర్వకముగ నాశ్రయించువారలకు నన్ను జేరెడి ఉపాయమగు జ్ఞానమును నేనే యిచ్చుచున్నాను. ఏలననగా "ప్రియో హి జ్ఞానినోఽత్యర్థమహం స చ మమ ప్రియః।।" (భగీ.7-17) జ్ఞానియగు వాడు నన్ను మిక్కిలి ప్రేమించును నేనును వానినంతగను ప్రేమింతును.

కావున తలచబడు పదార్థము మిక్కిలి ప్రీతిగలదగుటచే సాక్షాత్కార రూపమగు నీ స్మృతియును స్వయముగ నెవనికి మిక్కిలి ప్రియమైనదో వాడే పరమాత్మచే వరింపదగినవాడు. అట్టివాడే పరమాత్మను బొందును.

- ప్రీతిరూపమగు ఉపాసనమే భక్తి -

ఇట్టి ధ్రువమగు స్మృతియే (ఉపాసనమే) భక్తియు ననబడును. ఉపాసన భక్తి శబ్దములు పర్యాయపదములు. శ్రుతిస్మృతులు నిట్లే జెప్పుచున్నవి. "తమేవం విదిత్వాఽతిమృత్యుమేతి" ఆ పరమాత్మనే ఉపాసించి నాశరహిత మగు మోక్షమును బొందుచున్నాడనియు "తమేవం విద్వానమృత ఇహ భవతి నాన్యః పన్థా విద్యతేఽయనాయ" (పు.సూ. 17) పరమాత్మనిట్లు ఉపాసించువాడు నాశరహితమగు మోక్షమును బొందుచున్నాడు. అంతకన్న వేరొక మార్గమెద్దియు లేదు, అనుశ్రుతివాక్యములు ఉపాసనమనబడు భక్తియే మోక్షసాధనమని స్పష్టముగ దెల్పుచున్నవి. మరియు భగవానుడు నిట్లు స్వయముగ జెప్పుచున్నాడు. "నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా । శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా ।।", "భక్త్యా త్వనన్యయా శక్యః అహమేవంవిధోఽర్జున । జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప ।।" (భ.గీ. 11-53,54) ఓ అర్జునా నీవు నన్నెట్లు జూచితివో, అట్లు వేదముల జదువుటచే, తపస్సు, దానము, యజ్ఞములచేగాని ఎవ్వడును తెలియజాలడు కాని అసాధారణభక్తిచే బొందుచున్నాడు. "పురుషస్స పరః పార్థ భక్త్యా లభ్యస్త్వనన్యయా" (భ. గీ.8-22) ఓ అర్జునా అట్టి పురుషోత్తముడు భక్తిచే బొందదగినవాడు.

- యజ్ఞాది కర్మలు అనన్యభక్తి కల్గుటకు హేతువులు-

ధ్రువానుస్మృతియనబడు భక్తికి హేతువులు యజ్ఞాదికర్మలని "యజ్ఞాదిశ్రుతేరశ్వవత్" (బ్ర.సూ.3-4-26) అను సూత్రము నంగీకరించిరి. "వివిదిషన్తి యజ్ఞేన" ఇత్యాది శ్రుతిచే యజ్ఞాదికర్మలు బ్రహ్మజ్ఞానమున

యిచ్చును గల్గించుటయందుపయుక్తములే అయినను ధ్యానరూపమును నిత్యానుష్ఠేయమును అభ్యసించిన కొలదియు నతిశయమును బొందునట్టియు మరణపర్యంతము అనువర్తించునట్టిదియునగు వేదనము (ఉపాసనము) బ్రహ్మప్రాప్తికి సాధనభూతముగాన యావజ్జీవము అనుష్ఠేయములే. "ఆప్రయాణాత్తత్రాపి హి దృష్టమ్" (బ్ర.సూ. 4-1-12) అను సూత్రమున నీవిషయము స్పష్టము. మరియు "అగ్నిహోత్రాది తు తత్కార్యాయైవ తద్దర్శనాత్" (బ్ర.సూ.4-1-16) అను సూత్రముచే అగ్నిహోత్రాదికర్మములు ఉపాసనమును గల్గజేయుటకై యేర్పడినవనియు "సహకారిత్వేన చ" (బ్ర.సూ.3-4-33) అనెడి సూత్రమున ఆశ్రమకర్మములు ఉపాసనమునకును సహకారులగుటచే జ్ఞానికూడా ననుష్ఠింపవలసినదేనని జెప్పుటచే సకల వర్ణాశ్రమకర్మములును జ్ఞానోత్పత్తికి సాధనములుగ నంగీకరించియుండిరి.

వాక్యకారాశ్చ ధ్రువానుస్మృతేః వివేకాదిభ్య ఏవ నిష్పత్తిమాహ 'తల్లబ్ధిః వివేకవిమోకాభ్యాసక్రియా కల్యాణానవసాదానుద్ధర్షేభ్యస్సంభవాన్నిర్వచనాచ్చ' ఇతి. వివేకాదీనాం స్వరూపం చాహ 'జాత్యాశ్రయనిమిత్తాదుష్టాదన్నాత్కాయ శుద్ధిర్వివేక' ఇతి. అత్ర నిర్వచనమ్ 'ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః సత్త్వశుద్ధౌ ధ్రువాస్మృతి'ఇతి. 'విమోకః కామానభిష్వఙ్గ' ఇతి, 'శాన్త ఉపాసీత' ఇతి నిర్వచనమ్ 'ఆరమ్భణసంశీలనం పునః పునరభ్యాస' ఇతి. నిర్వచనం చ స్మార్తముదాహృతం భాష్యకారేణ, 'సదా సద్భావభావిత'ఇతి. 'పఞ్చమహాయజ్ఞాద్యనుష్ఠానం శక్తితః క్రియా' ఇతి. నిర్వచనం 'క్రియావానేష బ్రహ్మవిదాం వరిష్ఠః','తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసానాశకేన' ఇతి చ. 'సత్యార్జవదయాదానాహింసానభిధ్యాః కల్యాణాని' ఇతి. నిర్వచనం 'సత్యేన లభ్యః', 'తేషామేవైష విరజో బ్రహ్మలోక' ఇత్యాది. 'దేశకాలవైగుణ్యాత్ శోకవస్త్వాద్యనుస్మృతేశ్చ తజ్జం దైన్యమభాస్వరత్వం మనసోఽవసాద' ఇతి. తద్విపర్యయోఽనవసాదః. నిర్వచనమ్ 'నాయమాత్మా బలహీనేన లభ్య' ఇతి. 'తద్విపర్యయజా తుష్టిరుద్ధర్ష' ఇతి. తద్విపర్యయోఽనుద్ధర్షః. అతిసన్తోషశ్చ విరోధీత్యర్థః. నిర్వచనమపి, 'శాన్తో దాన్త' ఇతి. ఏవం నియమయుక్తస్య ఆశ్రమవిహితకర్మానుష్ఠానేనైవ విద్యానిష్పత్తిః ఇత్యుక్తం భవతి. తథా చ శ్రుత్యన్తరమ్ 'విద్యాం చావిద్యాం చ యస్తద్వేదో భయం సహ । అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయాఽమృతమశ్నుతే॥' ఇతి. అత్ర అవిద్యాశబ్దాభిహితం వర్ణాశ్రమవిహితం కర్మ. అవిద్యయా-కర్మణా, మృత్యుమ్-జ్ఞానోత్పత్తివిరోధిప్రాచీనం కర్మ, తీర్త్వా-అపోహ్య, విద్యయా-జ్ఞానేన, అమృతమ్-బ్రహ్మ, అశ్నుతే-ప్రాప్నోతీత్యర్థః. మృత్యుతరణోపాయతయా ప్రతీతా అవిద్యా విద్యేతరత్ విహితం కర్మైవ. యథోక్తమ్-'ఇయాజ సోఽపి సుబహూన్ యజ్ఞాన్ జ్ఞానవ్యపాశ్రయః। బ్రహ్మవిద్యామధిష్ఠాయ తర్తుం మృత్యుమవిద్యయా' ఇతి. జ్ఞానవిరోధి చ కర్మ పుణ్యపాపరూపమ్; బ్రహ్మజ్ఞానోత్పత్తి(ని) విరోధిత్వేన అనిష్టఫలతయా ఉభయోరపి పాపశబ్దాభిధేయత్వమ్. అస్య చ జ్ఞానవిరోధిత్వం జ్ఞానోత్పత్తిహేతుభూతశుద్ధసత్త్వవిరోధిరజస్తమోవివృద్ధిద్వారేణ. పాపస్య చ జ్ఞానోదయవిరోధిత్వం 'ఏష ఏవాసాధుకర్మ కారయతి తం యమధో నినీషతి' ఇతి శ్రుత్యావగమ్యతే. రజస్తమసోః యథార్థజ్ఞానావరణత్వం, సత్త్వస్య చ యథార్థజ్ఞానహేతుత్వం భగవతైవ ప్రతిపాదితమ్; 'సత్త్వాత్సంజాయతే జ్ఞానమ్' ఇత్యాదినా. అతశ్చ జ్ఞానోత్పత్తయే పాపం కర్మ నిరసనీయమ్, తన్నిరసనఞ్చ అనభిసంహితఫలేనానుష్ఠితేన (ధర్మేణ) కర్మణా; తథా చ శ్రుతిః 'ధర్మేణ పాపమపనుదతి' ఇతి.

- జ్ఞానోత్పత్తినిగూర్చిన వాక్యకారులమతము -

వాక్యకారులు "తల్లబ్ధిర్వివేకవిమోకాభ్యాసక్రియాకల్యాణానవసాదానుద్ధర్షేభ్యస్సంభవాన్నిర్వచనాచ్చ" అనగా వివేకము, విమోకము, అభ్యాసము క్రియా, కల్యాణము, అనవసాదము, అనుద్ధర్షము అను నీ వివేకాదులవలన ఉపాసనము లభించును. అట్లు ఉపపత్తియు వివరణశ్రుతియు నుండుటవలననని చెప్పుచున్నారు. వాని వివరణమిట్లు తెల్పుచున్నారు.

వివేకము- "జాత్యాశ్రయనిమిత్తాదుష్టాదన్నాత్ కాయశుద్ధిర్వివేకః" జాతిదుష్టములగు ఉల్లి మొదలగునవి, ఆశ్రయదుష్టములగు ఛండాలాన్నాదులు, నిమిత్తదుష్టములగు ఎంగిలి మొదలగు వానిచే దూషితముగాని ఆహారముచే శరీరశుద్ధిజేసికొనుట వివేకమనబడును. "ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః సత్త్వశుద్ధౌ ధ్రువాస్మృతిః"

(ఛా.7-26-2) ఆహారశుద్ధిచే అంతఃకరణశుద్ధియును దానిచే అవిచ్ఛిన్న స్మృతియనగా నుపాసనము గల్గునవెడి ఛాందోగ్య వాక్యము తెల్పుచున్నది.

విమోకము- "విమోకః కామానభిష్వంగః" అనగా కామము యొక్క అభిష్వంగము (విషయములననుభవించినగాని నిలవలేకపోవుట) లేకపోవుట విమోకమనబడును. "శాన్త ఉపాసీత" (ఛా.3-14-1) అనగా రాగద్వేషాదులులేనివాడై ఉపాసింప వలెనని ఛాందోగ్య వాక్యము వివరించుచున్నది.

అభ్యాసము - "ఆరంభణసంశీలనం పునః పునరభ్యాసః" అనగా ధ్యానింపవలసినదానిని మాటిమాటికి తలచుట అభ్యాసమనబడును. "సదా తద్భావభావితః" (భ.గీ.8-6) అనగా నెల్లప్పుడు భగవద్ధ్యానము లేనియెడల నిలువలేని వాడనెడి గీతావాక్యము దీనిని వివరించుచున్నది. (ద్రమిడ) భాష్యకారునిచే స్మృతివాక్యమే దీనికి వివరణ వాక్యముగా నుదహరింపబడినది.

క్రియ- "పంచమహాయజ్ఞాద్యనుష్ఠానం శక్తితః క్రియా" అనగా పంచమహాయజ్ఞాదులను [1. బ్రహ్మయజ్ఞము = అధ్యాపనము. 2. పితృయజ్ఞము = తర్పణము 3. దేవయజ్ఞము = దేవతలగూర్చినహోమము 4. భూతయజ్ఞము = భూతబలి 5. నృయజ్ఞము = అతిధిసత్కారము] శక్తికొలది ఆచరించుట క్రియ అనబడును. "క్రియావానేష బ్రహ్మవిదాం వరిష్ఠః" (ముం. 3-1-4) అనగా క్రియావంతుడు బ్రహ్మోపాసకులలో శ్రేష్ఠుడని ముండకోపనిషద్వాక్యము వివరించుచున్నది. అట్టిక్రియ యజ్ఞాదికర్మములే యని "తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసాऽనాశకేన" (బృ.ఉ.6-4-22) అనగా, బ్రాహ్మణులు వేదాధ్యయనముచేతను యజ్ఞ దానములచే నాశములేని తపముచేతను, ఆపరమాత్మనుపాసింప గోరుచున్నారని వాజసనేయులు చదువుచుండిరి.

కల్యాణము- "సత్యార్జవదయాదానాహింసానభిధ్యాః కల్యాణాని" అనగా సత్యము=భూతహితము, ఆర్జవము= మనోవాక్కాయముల ఏకరూపత, దయా= స్వప్రయోజనములేక పరుల దుఃఖమును సహింపలేమి, దానము= లోభరాహిత్యము, అహింసా= త్రికరణములతోను పరుల పీడింపకుండుట, అనభిధ్యా = పరులొనర్చిన యపకార మును తలపకుండుట, అనునవి కల్యాణములనబడును. "సత్యేన లభ్యః" (ము. 3-5) అనగా పరమాత్మ భూతహితముచే బొందబడెడివాడనెడి ముండకోపనిషద్వాక్యమును, "తేషామేవైషో విరజో బ్రహ్మలోకః" (ప్రశ్న. 1-15-16) అనగా నట్టి వారికే యీ రజోగుణరహితమగు బ్రహ్మలోకప్రాప్తియనెడి ప్రశ్నోపనిషద్వాక్యమున్ను వివరించుచున్నవి.

అనవసాదము- "దేశకాలవైగుణ్యాచ్ఛోకవస్త్వాద్యనుస్మృతేశ్చ తజ్జం దైన్యమభాస్వరత్వం మనసోऽవసాదః" అనగా దేశకాలములు మంచివి కాకపోవుటచే గతించిన దుఃఖములను గల్గించెడి వస్త్వాదుల తలచుకొనుటచే కల్గెడి మనోదైన్యము అవసాదమనబడును. అట్టి దైన్యమునొందక మనసును స్థిరముగనుంచుకొనుట అనవసాదమన బడును. "నాయమాత్మా బలహీనేన లభ్యః" (ము.3-2-4) అనగా నీ పరమాత్మను మనోబలము లేనివాడు పొందనేరడని ముండకోపనిషద్వాక్యము తెల్పుచున్నది.

అనుద్ధర్షః - "తద్విపర్యయజా తుష్టిరుద్ధర్షః" అనగా దేశకాలములు మంచివగుటచేతను, ప్రియమగు వస్తుస్మరణముచేతను గల్గు సంతసము ఉద్ధర్షమనబడును. అది లేకుండుట దానిచే మనోవికారము గల్గక స్థిరముగ నుండుట అనుద్ధర్షమనబడును. "శాన్తో దాన్తః" (బృ. 6-4-23) అనగా బాహ్యేంద్రియమనోనిగ్రహములు గలవాడని ఉపాసకుని గూర్చి చెప్పెడి వాజసనేయవాక్యము దీనిని వివరించుచున్నది.

- వివేకాదినియమములతో గూడిన వర్ణాశ్రమకర్మలే జ్ఞానోత్పత్తికి హేతువులనుట -

ఈ పైన తెల్పిన వివేకాదినియమములతో వర్ణాశ్రమకర్మలనాచరించినచో బ్రహ్మవిద్య గల్గును. ఎట్లన, "విద్యాం చావిద్యాం చ యస్తద్వేదోభయం సహ । అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయాఽమృతమశ్నుతే ॥" (ఈశా. 11) అనగా నెవ్వడు (విద్యాం) పరమాత్మోపాసనమును (అవిద్యాం) తదంగభూతమగు కర్మమును (సహ వేద)ఈ రెండిటిని ఒకేకాలమున అనుష్ఠింపదగినవిగ తెల్సుకొనినవాడు (అవిద్యయా) వర్ణాశ్రమవిహిత కర్మలననుష్ఠించుటచే (మృత్యుం) జ్ఞానోత్పత్తికి విరుద్ధమగు సంచితకర్మను (తీర్త్వా) దాటి, అనగా తిరస్కరించి (విద్యయా) జ్ఞానముచే (ఉపాసనముచే) (అమృతం) పరమాత్మను, (అశ్నుతే) పొందుచున్నాడనెడి శ్రుతియే తెల్పుచున్నది. ఇందు అవిద్యాశబ్దమునకు శాస్త్రవిహితమగు వర్ణాశ్రమకర్మమని యర్థము. ఏలనన జ్ఞానోత్పత్తికి విరుద్ధమగు సంచితకర్మము నతిక్రమించుటకు సాధనముగ ప్రసిద్ధమైన అవిద్యయనగా జ్ఞానేతరమైనది శాస్త్రవిహిత కర్మమే కావలెను. కనుకనే "ఇయాజ సోఽపి సుబహూన్ యజ్ఞాన్ జ్ఞానవ్యపాశ్రయః । బ్రహ్మవిద్యామధిష్ఠాయ తర్తుం మృత్యుమవిద్యయా॥" (వి.పు. 6-6-12) అనగా కేశిధ్వజుడను రాజు శాస్త్రజ్ఞానము గలవాడై ఉపాసనా రూపమగు జ్ఞానమే సాధింపదగినదని నిశ్చయించి అవిద్యచే ననగా శాస్త్రనియమితమగు వర్ణాశ్రమకర్మముచే మృత్యువును అనగా జ్ఞానోత్పత్తికి విరుద్ధమగు సంచితకర్మను బోగొట్టుకొనుటకై అనేక యజ్ఞాదులనొనర్చెనని విష్ణుపురాణమున జెప్పబడెను.

- జ్ఞానోత్పత్తికి విరుద్ధమగు కర్మము పుణ్యపాపరూపమైనది -

జ్ఞానోత్పత్తికి విరుద్ధమగు అనగా ప్రతికూలమగు కర్మము పుణ్యపాపరూపమైనది. పుణ్యమున్ను బ్రహ్మజ్ఞానముగల్గుటకు ప్రతికూలమై అనిష్టఫలదాయకమగుటచే శాస్త్రమున దీనినిన్ని పాపమనియే వ్యవహరించిరి. ఈ పాపము జ్ఞానసాధనమగు శుద్ధసత్త్వమునకు ప్రతికూలమగు రజస్తమోగుణముల వృద్ధిజేయుటచే జ్ఞానోత్పత్తికి ప్రతికూలమే. "ఏష ఏవాసాధు కర్మ కారయతి తం యమధో నినీషతి" (కౌషీ. 3-9) అనగా సర్వేశ్వరుడెవనిని అధోగతిని బొందింపదలచునో వానిచే పాపకర్మను చేయించుచున్నాడను శ్రుతివాక్యమే పాపము జ్ఞానోత్పత్తికి ప్రతికూలమని తెలియుచున్నది.

రజస్తమోగుణములు యథార్థజ్ఞానమును కప్పివేయునవనియు, సత్త్వగుణము యథార్థజ్ఞానమును కల్గించునదనియును "సత్త్వాత్ సంజాయతే జ్ఞానమ్" (భ.గీ. 14-17) సత్త్వగుణమువలన జ్ఞానము గలుగుచున్నదని భగవానుడే గీతయందుచెప్పియున్నాడు. కావున జ్ఞానము గల్గుటకు పాపము పూర్తిగ పోవలెను. ఫలాపేక్ష లేక వర్ణాశ్రమధర్మాచరణముచే పాపము పోవుచున్నది. "ధర్మేణ పాపమపనుదతి" (తై. 6-50) అనగా ధర్మము (వర్ణాశ్రమధర్మానుష్ఠానము)చేత పాపమును పోగొట్టుచున్నాడని తైత్తిరీయులు తెల్పుచుండిరి.

తదేవం బ్రహ్మప్రాప్తిసాధనం జ్ఞానం సర్వాశ్రమకర్మాపేక్షమ్ అతోఽపేక్షితకర్మస్వరూపజ్ఞానం కేవలకర్మణామ్ అల్పాస్థిరఫలత్వజ్ఞానఞ్చ కర్మమీమాంసావసేయమితి సైవ అపేక్షితా బ్రహ్మజిజ్ఞాసాయాః పూర్వవృత్తా వక్తవ్యా. అపి చ నిత్యానిత్యవస్తువివేకాదయశ్చ మీమాంసాశ్రవణమన్తరేణ న సంపత్స్యన్తే. ఫలకరణేతికర్తవ్యతాధికారివిశేషనిశ్చయాదృతే కర్మస్వరూపతత్ఫలతత్స్థిరత్వాస్థిరత్వాత్మనిత్యత్వాదీనాం దురవబోధత్వాత్. ఏషాం సాధనత్వఞ్చ వినియోగావసేయమ్. వినియోగశ్చ శ్రుతిలిఙ్గాదిభ్యః. స చ తార్తీయః. ఉద్గీథాద్యుపాసనాని కర్మసమృద్ధ్యర్థాన్యపి బ్రహ్మదృష్టిరూపాణి బ్రహ్మజ్ఞానాపేక్షాణీతి ఇహైవ చిన్తనీయాని, తాన్యపి, కర్మాణి అనభిసంహితఫలాని బ్రహ్మవిద్యోత్పాదకానీతి తత్త్యాగశ్చోపాదనాని ఏతాని సుతరామ్ ఇహైవ సంగతాని. తేషాఞ్చ కర్మస్వరూపాధిగమాపేక్షా సర్వసమ్మతా. (ఇతి లఘుసిద్ధాన్తః)

పై హేతువులచే పరబ్రహ్మమును బొందుటకు సాధనమగు జ్ఞానమును ఆశ్రమకర్మలను అపేక్షించి యుండునని సిద్ధము. ఇట్లపేక్షితమగు కర్మస్వరూపమును కేవలకర్మము అల్పాస్థిరఫలముల నిచ్చుననెడి

విషయము కర్మవిచారము చేయుటచే తెలియదగినదిగాన అట్టి కర్మవిచారమే బ్రహ్మవిచారమునకు పూర్వము గడచినదని చెప్పదగును.

- సాధనచతుష్టయానుష్ఠానము మీమాంసాశాస్త్రమును జదివిన తర్వాత కల్గునది -

నిత్యానిత్యవస్తువివేకము మొదలగునవన్నచో మీమాంసాశాస్త్రము (కర్మబ్రహ్మవిచారములనబడు పూర్వోత్తరమీమాంసలు) సమగ్రముగ చదువక గల్గదు. ఎట్లన, పూర్వోత్తరమీమాంసలను జదివి, కర్మఫలము స్వర్గాద్యనుభవమనియు, బ్రహ్మవిద్యాఫలము మోక్షరూపమనియు ఫలభేదమును, స్వర్గాద్యనుభవమునకు యజ్ఞాదులు సాధనములనియు మోక్షమునకు ఉపాసనము సాధనమనియు, సాధనభేదమును అట్టి స్వర్గాద్యనుభవమునకు సాధనములగు యజ్ఞాదులకు ప్రయాజాది కర్మములంగములనియు మోక్షసాధనమగు ఉపాసనకు వివేకవిమోకాదులంగములనెడి అంగకలాపమును, కర్మఫలములకు తగినవాడు భోగేచ్ఛగల బుభుక్షువనియు, మోక్షఫలమునకు తగినవాడు ముముక్షువనెడి అధికారిభేదమును, ఇదంతయు నిర్ణయించిన పక్షమున కర్మము యాగాత్మకమనియు ఉపాసనాత్మకమనియు, కర్మస్వరూపమును యాగాదిరూపమగు కర్మఫలము స్వర్గాదిభోగరూపమనియు, ఉపాసనారూపమగు కర్మఫలము మోక్షరూపమైనదనియు, కర్మఫల స్వరూపమును స్వర్గాది అనిత్యమనియు మోక్షఫలము నిత్యమనియు, ఆత్మనిత్యుడనియు, తెలియుట దుర్లభము.

- శమదమాదులు జ్ఞానోత్పత్తికి హేతువులగుటయును కర్మవిచారమువలననే తెలియదగినది. -

శమదమాదులు జ్ఞానసాధనములనెడి విషయము వినియోగమును బట్టి నిశ్చయింపదగినది. (వినియోగ మనగా దీనికిది అంగమని తెలియజేయుట.) వినియోగమన్నచో శ్రుతులవలనను, లింగముల (సూచనల) వలనను తెలియదగినది. అది పూర్వమీమాంసాశాస్త్రమున కర్మవిచారమనెడి మూడవ అధ్యాయమున విచారింపబడినది.

- ఉద్గీథాద్యుపాసనములు వేదాన్తశాస్త్రముననే విచారింపదగినవి. -

ఉద్గీథాద్యుపాసనములు (ఒక్కొక్క సామమునకును ప్రస్తావమనియు ఉద్గీథమనియు ప్రతిహారమనియు ఉపద్రవమనియు, నిధనమనియు ఐదు విభాగములు. ఇవి భక్తులనియుగూడ పిలువబడును. ఈ ఐదు భక్తులలో ప్రస్తావము హిఙ్కారపురస్సరముగా గానము చేయబడునది. ఉద్గీథము ప్రణవపురస్సరముగ గానము చేయబడునది. అందు పంచవిధసామోపాసనమును గూడ "లోకేషు పంచవిధం సామోపాసీత" అను వాక్యము విధించుచున్నది. ఒకచోట నీ ఐదు సామావయవములలో నొక్కొక్క అవయవమును గూర్చి ప్రత్యేకముగ ఉపాసనము విధింపబడుచున్నది. ఈ సందర్భమున ఓమిత్యేతదక్షరముద్గీథముపాసీత అను వాక్యము ఉద్గీథోపాసనమును విధించుచున్నది) కర్మలకొక సమృద్ధిని (అతిశయమును)కల్గజేయుటకై ఏర్పడినవైనను నవి బ్రహ్మదృష్టిరూపములనగా బ్రహ్మముగాని దానిని బ్రహ్మముగ భావించుటయనెడి బ్రహ్మదృష్టితోగూడి యుండునవి. కావున అవి బ్రహ్మజ్ఞానమున పేక్షించునవి, అందుచే నవి వేదాన్తశాస్త్రముననే విచారింపదగినవి. మరియు నాకర్మలు ఫలాపేక్షలేకయే నాచరింపబడుచో, బ్రహ్మవిద్యను కల్గజేయునవి. కాన వానికొక అతిశయమును కల్గజేయునట్టి ఈ ఉద్గీథాద్యుపాసనము లీశాస్త్రముతోనే సంబంధించినవి. అట్టి ఉద్గీథాదులను విచారించుటకై కర్మస్వరూపమును తెల్సికొనుట అవశ్యకమనెడి విషయము వేదాన్తులందరు నంగీకరించినదే.

అథ మహాపూర్వపక్షః

యదప్యాహుః అశేషవిశేషప్రత్యనీకచిన్మాత్రం బ్రహ్మైవ పరమార్థః, తదతిరేకి నానావిధజ్ఞాతృజ్ఞేయతత్కృతజ్ఞానభేదాది సర్వం తస్మిన్నేవ పరికల్పితం మిథ్యాభూతమ్. 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్, ఏకమేవాద్వితీయమ్', 'అథ పరా యయా తదక్షరమధిగమ్యతే యత్తదద్రేశ్యమగ్రాహ్యమగోత్రమవర్ణచక్షుఃశ్రోత్రం తదపాణిపాదం నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం

తదవ్యయం యద్భూతయోనిం పరిపశ్యన్తి ధీరాః', 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ', 'నిష్కలం నిష్క్రియం శాన్తం నిరవద్యం నిరఞ్జనమ్', 'యస్యామతం తస్య మతం మతం యస్య న వేద సః, అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాతమవిజానతామ్', 'న దృష్టేః ద్రష్టారం పశ్యేః న మతేః మన్తారం మన్వీథాః', 'ఆనందో బ్రహ్మ', 'ఇదం సర్వం యదయమాత్మా', 'నేహ నానాస్తి కిఞ్చన', 'మృత్యోస్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి', 'యత్ర హి ద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్ తత్కేన కం పశ్యేత్ తత్ కేన కం విజానీయాత్', 'వాచారమ్భణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్', 'యథా హ్యేవైష ఏతస్మిన్నుదరమన్తరం కురుతే, అథ తస్య భయం భవతి', 'న స్థానతోఽపి పరస్యోభయలిఙ్గం సర్వత్ర హి', 'మాయామాత్రం తు కార్త్స్న్యేనానభివ్యక్తస్వరూపత్వాత్', 'ప్రత్యస్తమితభేదం యత్సత్తామాత్రమగోచరమ్। వచసామాత్మసంవేద్యం తద్జ్ఞానం బ్రహ్మసంజ్ఞితమ్', 'జ్ఞానస్వరూపమత్యన్తనిర్మలం పరమార్థతః। తమేవార్థస్వరూపేణ భ్రాన్తిదర్శనతః స్థితమ్॥', 'పరమార్థః త్వమేవైకో నాన్యోఽస్తి జగతః పతే', 'యదేతద్దృశ్యతే మూర్తమేతత్ జ్ఞానాత్మనస్తవ। భ్రాన్తిజ్ఞానేన పశ్యన్తి జగద్రూపమయోగినః॥', 'జ్ఞానస్వరూపమఖిలం జగదేతదబుద్ధయః। అర్థస్వరూపం పశ్యన్తో భ్రామ్యన్తే మోహసంప్లవే। యే తు జ్ఞానవిదశ్శుద్ధచేతసస్తేఽఖిలం జగత్ । జ్ఞానాత్మకం ప్రపశ్యన్తి త్వద్రూపం పరమేశ్వర॥', 'తస్యాత్మపరదేహేషు సతోఽప్యేకమయం హి యత్ । విజ్ఞానం పరమార్థో హి ద్వైతినోఽతథ్యదర్శినః'. 'యద్యన్యోఽస్తి పరః కోఽపి మత్తః పార్థివసత్తమ । తదైషోఽహమయం చాన్యో వక్తుమేవమపీష్యతే॥', 'వేణురన్ధ్రవిభేదేన భేదః షడ్జాదిసంజ్ఞితః। అభేదవ్యాపినో వాయోస్తథాఽసౌ పరమాత్మనః॥', 'సోఽహం స చ త్వం స చ సర్వమేతదాత్మస్వరూపం త్యజ భేదమోహమ్।ఇతీరితస్తేన స రాజవర్యః తత్యాజ భేదం పరమార్థదృష్టిః ॥', 'విభేదజనకే జ్ఞానే నాశమాత్యన్తికం గతే। ఆత్మనో బ్రహ్మణో భేదమసన్తం కః కరిష్యతి', 'అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః', 'క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత', 'న తదస్తి వినా యత్స్యాత్ మయాభూతం చరాచరమ్' ఇత్యాదిభిః వస్తుస్వరూపోపదేశపరైః శాస్త్రైః నిర్విశేషచిన్మాత్రం బ్రహ్మైవ సత్యమ్, అన్యత్సర్వం మిథ్యా ఇత్యభిధానాత్.

మహాపూర్వపక్షము.

అద్వైతి- అశేషవిశేషప్రత్యనీకచిన్మాత్రమగు ననగా నిర్విశేష [విశేషమనగా భేదము. నిర్విశేషమనగా భేదములేనిది. సజాతీయ విజాతీయ స్వగతములని భేదములు మూడు విధములు. ఒకే జాతికి చెందిన రెండు పదార్థములకు గల పరస్పరభేదము - అనగా ఒక గోవునకు మరియొకగోవునకు గల భేదము సజాతీయము. భిన్న జాతిలో జేరిన రెండు పదార్థములకు గల భేదము. అనగా గోవునకు అశ్వమునకు నుండు భేదము విజాతీయము. తనలో తనకుండు భేదము అనగా గోవునకు ఉండు సాస్నా (మెడక్రిందవ్రేలాడు గంగడోలు) లాంగూల(తోక) ఆది భేదము స్వగతము. చైతన్యమాత్రమగు బ్రహ్మమునకంటె విజాతీయమై చేతనాచేతనవిశిష్టమగు నీప్రపంచ మంతయు భ్రాంతి వశమున బ్రహ్మమున కల్పింపబడినది గాన వాస్తవమునకు బ్రహ్మవ్యతిరిక్తమగు ప్రపంచమొకటి లేదు. కాన దానినుండి బ్రహ్మమునకు విజాతీయభేదములేదు. బ్రహ్మమొక్కటియేగాని అనేకములుగాదు గాన నతనికి సజాతీయభేదము లేదు. బ్రహ్మమునకు ఆకారములేదు గాన స్వగతభేదమున్ను లేదు. కేవలము చైతన్యమాత్రమే బ్రహ్మయని అద్వైతుల వాదన] చిన్మాత్రమగు బ్రహ్మము పరమార్థము (సత్యము) దానికన్న వేరైనదంతయు అనగా జ్ఞాత (తెలివిగలవాడు), జ్ఞేయము (తెలియబడునది) మొదలగు అనేక పదార్థములును వానినుండిగల్గు జ్ఞానభేదమును నీ మొదలగునదంతయు బ్రహ్మమున కల్పింపబడుటచే మిథ్య (అసత్యము). శ్రుతులును, బ్రహ్మసూత్రములును, పురాణేతిహాసములును ఇట్లే తెల్పుచున్నవి. ఎట్లన,

- శ్రుతిప్రమాణనిదర్శనము-

ఛందోగులు "సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయమ్" (ఛా.6-2-1) ఈ కన్పించు ప్రపంచము సృష్టికి పూర్వము (సదేవ) సన్మాత్రస్వరూపమే యైయుండెను. అనగా విజాతీయభేదము లేనిదియు (ఏకమేవ) ఒక్కటియే

యైనదియు ననగా సజాతీయభేదము లేనిదియు, (అద్వితీయం) రెండవదిలేనిదియు ననగా స్వగతభేదము లేనిదియు బ్రహ్మమని చదువుచున్నారు.

ఆథర్వణికులు "అథ పరా యయా తదక్షరమధిగమ్యతే యత్తదద్రేశ్యమగ్రాహ్యమగోత్రమవర్ణమచక్షుశ్శ్రోత్రం తదపాణిపాదమ్ । నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం తదవ్యయం యద్భూతయోనిం పరిపశ్యన్తి ధీరాః ।।" (ము.1-1-6) ఓ శౌనకా! ప్రత్యక్ష అనుమాన ప్రమాణములకు విషయము కానిదియు, పేరులేనిదియు, నలుపు మొదలగు వర్ణములు లేనిదియు, నిత్యమైనదియు, సర్వత్ర వ్యాపించియుండునదియు, సర్వమున కాధారమైనదియు, మిక్కిలి సూక్ష్మమైనదియు నగు నేయక్షరబ్రహ్మమును బుద్ధిమంతులు భూతకారణముగ తెలిసికొనుచున్నారో ఆయక్షరమును తెలిసికొనుటకు సాధనభూతమైన పరవిద్య (బ్రహ్మవిద్య) ఇకపై చెప్పబడునని చదువుచుండిరి.

తైత్తిరీయులు "సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ" (తై. ఆ.1-1) బ్రహ్మము మిథ్యాభూతము కా దనియు, జడము కా దనియు, పరిచ్ఛేదము లేనిదనియు నని చదువుచుండిరి.

శ్వేతాశ్వతరోపనిషత్తు నందు "నిష్కళం, నిష్క్రియం శాంతం నిరవద్యం నిరంజనమ్" (శ్వే.6-19) బ్రహ్మము అవయవములు లేనిదనియు, చలనము లేనిదనియు, ఊర్మిషట్కము (ఆకలి, దప్పిక, శోకము, మోహము, ముదిమి, మృత్యువు) లేనిదనియు, కర్మసంబంధము లేనిదనియు , కర్మఫలము లేనిదనియు చదువబడెను.

కేనోపనిషత్తున "యస్యామతం తస్య మతం మతం యస్య స వేద సః । అవిజ్ఞాతం విజానతాం విజ్ఞాతమవిజానతామ్" (కే. 2-3) బ్రహ్మము మనకు గోచరించనిదని ఎవనికి నిశ్చయమో, వానికి బ్రహ్మము మననమునకు గోచరించునదే యగుచున్నదనియు, నెవనికి బ్రహ్మము మననమునకు గోచరించునదని నిశ్చయమో వానికది ఎఱుగరానిదనియు నిశ్చయము. మరియు బ్రహ్మము జ్ఞానమునకు (శ్రవణమునకు) గోచరమనెడివానికి కాదనియు, కాదనెడివానికి అగుననియు నిశ్చయము. అనగా బ్రహ్మము శ్రవణమననములకు విషయము కాదగదని చదువబడెను.

వాజసనేయులు "న దృష్టేర్ద్రష్టారం పశ్యేః న మతేర్మన్తారం మన్వీథాః" (బృ. 5-4-2) శ్రవణము చేయువానిని శ్రవణమునకంటే వేరుగ తెల్సికొనకుము. మననము చేయువానిని మననమునకంటె వేరుగ తలపకుము. అనగా జ్ఞాతయు (తెల్సికొనువాడు), మన్తయు (మననము చేయువాడును) బ్రహ్మము గాదు అని చదువుచున్నారు.

తైత్తిరీయులు "ఆనందో బ్రహ్మ" (తై. భృ. 6) ఆనందము బ్రహ్మమని చదువుచున్నారు.

వాజసనేయులు "ఇదం సర్వం యదయమాత్మా" (బృ. 4-4-6) ఈ కన్పించు ప్రపంచమంతయు ఆత్మయే (బ్రహ్మమే). అనగా నీ జగమంతయు బ్రహ్మమున భ్రాంతిచే కల్పింపబడినది. అనియు "నేహ నానాస్తి కించన మృత్యోస్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి" (బృ. 6-4-19) ఇచ్చట భేదముగలది ఒక్కటియును లేదు. ఎవ్వడిచ్చట భేదమున్నట్లు తెలియుచున్నాడో, వాడు అవిద్యనుండి అవిద్యయనగా జననమరణపరంపరారూపమగు సంసారమును బొందుచున్నాడు అనియు, "యత్ర హి ద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్ తత్ కేన కం పశ్యేత్ తత్ కేన కం విజానీయాత్" (బృ. 4-4-14) ఎప్పుడు భేదమున్నట్లు కన్పడుచున్నదో అప్పుడొకడు మరియొకనిని తెల్సికొనుచున్నాడు. అనగా నెప్పుడు వీనికి అనేకవస్తువులున్నట్లు మనసునకు తోచునో అప్పుడే మరొకనిని తెల్సికొనుచున్నట్లు ఏర్పడును. ఐతే ఎప్పుడు వీనికి అంతయును ఆత్మయే (బ్రహ్మమే) నిశ్చయమగునో అపుడు ఏయొకడు ఏ మరియొకనికిని ఏ

మరియొకదానిచేత తెల్సికొనును? ఏయొకడు ఏ మరియొకనిని ఏ మరియొకదానిచేత మననము చేయును? అనియును పఠించుచున్నారు.

ఛందోగులు "వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యం" (ఛా. 6-1-4) ఘటాది వికారములు నామధేయములును వ్యావహారికములు ననగా కల్పితములు, మృత్తికమాత్రము సత్యము ఎట్లో అట్లే నామరూపాత్మకమగు నీ జగత్తంతయు కల్పితము. బ్రహ్మమొక్కటియే సత్యమని చదువుచున్నారు.

తైత్తిరీయులు "యదా హ్యేవైష ఏతస్మిన్నుదరమన్తరం కురుతే అథ తస్య భయం భవతి" (తై.ఆ. 7-2) ఎప్పుడు వీడీ బ్రహ్మమునందు కొంచెము భేదమును చేయుచున్నాడో అనగా భేదమున్నట్లు తెల్సికొనుచున్నాడో అప్పుడు వీనికి సంసారభయము కల్గుచున్నదని చదువుచున్నారు.

- బ్రహ్మసూత్రప్రమాణనిదర్శనము-

సూత్రకారులు సహితము "న స్థానతోఽపి పరస్యోభయలిఙ్గం సర్వత్ర హి" (బ్ర.సూ. 3-2-11) అను సూత్రమున వేదాంతములందంతటను బ్రహ్మము నిర్విశేషమని చెప్పియుండుటచే స్వాభావికముగగాని ఉపాధివశమునగాని మరొకదాని చేరికవలనగాని బ్రహ్మమునకు ఉభయలింగములు అనగా సవిశేష (సజాతీయ, విజాతీయ స్వగతభేదములు గలది) నిర్విశేషములు (లేనిది) అగుటలు లేవనియు, నది నిర్విశేషాత్మకమగు ఏకలింగమేయనియును, "మాయామాత్రం తు కార్త్స్న్యేనానభివ్యక్తస్వరూపత్వాత్" (బ్ర.సూ. 3-2-3) అను సూత్రమున నిరూపింపనలవిగాని స్వరూపముగలదియగుటచే స్వాప్నికసృష్టి అనగా స్వప్నమున కన్పించునదం తయూ మాయామాత్రము అనగా నిజమునకు లేనిదై ఉన్నట్లు కన్పించునది అట్లే యీ కన్పించు జగత్తంతయు మాయయేయని తెల్పిరి.

- పురాణప్రమాణనిదర్శనము -

ఈ విషయము శ్రీ విష్ణుపురాణమున నిట్లు చెప్పబడెను. "ప్రత్యస్తమితభేదం యత్సత్తామాత్రమగోచరమ్ । వచసామాత్మసంవేద్యం తజ్జ్ఞానం బ్రహ్మసంజ్ఞితమ్ ॥" (వి.పు. 6-7-53) సజాతీయవిజాతీయ భేదమేదియు లేనిదియు సత్తా (ఉనికి) మాత్రమైనదియు, ననగా స్వగతభేదములేనిదియు ఇంద్రియ విషయము కానిదియు స్వయంప్రకాశమైనదియు నేదియో నాజ్ఞానము బ్రహ్మమనబడును. "జ్ఞానస్వరూపమత్యంతనిర్మలం పరమార్థతః । త్వమేవార్థస్వరూపేణ భ్రాంతిదర్శనసంస్థితమ్ ॥" (ప్రణమ్య ... కథయామి) (వి.పు. 1-2-6) పరమార్థమున జ్ఞానస్వరూపుడును మిక్కిలి నిర్మలుడును అనగా విశేషములేవియు లేనివాడును భ్రాంతిజ్ఞానముచే జడపదార్థముగ గన్పించువాడును అగు బ్రహ్మమును నమస్కరించి చెప్పెదను. "పరమార్థస్త్వమేవైకో నాన్యోఽస్తి జగతః పతే ।" (వి.పు. 1-4-38) ఓ జగన్నాథా, నీవొక్కడవే సత్యమైనవాడవు నీకంటె వేరైనదేదియును లేదు. "యదేతద్దృశ్యతే మూర్తమేతజ్జ్ఞానాత్మనస్తవ । భ్రాంతిజ్ఞానేన పశ్యంతి జగద్రూపమయోగినః॥" (వి.పు.1-4-39) ఓ జగన్నాథా, జడమైనది ఏది కన్పించుచున్నదో అది జ్ఞానస్వరూపుడవగు నీయొక్క (జ్ఞానమయమగు) రూపము. జ్ఞానులుకానివారు తమ భ్రాంతిజ్ఞానముచేత దానిని జగత్తుగ చూచుచున్నారు. "జ్ఞానస్వరూపమఖిలం జగదేతదబుద్ధయః । అర్థస్వరూపం పశ్యన్తో భ్రామ్యంతే మోహసంప్లవే॥" (వి.పు.1-4-40) జ్ఞానస్వరూపమైన ఈజగత్తునంతయు జ్ఞానులుకానివారు జడపదార్థ స్వరూపముగా చూచుచున్నవారై సంసారసముద్రమున భ్రమించుచున్నారు. "యే తు జ్ఞానవిదశ్శుద్ధ చేతసస్తేఽఖిలం జగత్। జ్ఞానాత్మకం ప్రపశ్యన్తి త్వద్రూపం పరమేశ్వర॥" (వి.పు. 1-4-41) ఓ పరమేశ్వర, ఎవరు జ్ఞానులును నిర్మలమైన మనస్సు కలవారో వారీ సకలజగత్తును జ్ఞానస్వరూపమైన నీరూపముగా చూచుచున్నారు. "తస్యాత్మపరదేహేషు సతోఽప్యేకమయం హి

తత్। విజ్ఞానం పరమార్థో హి ద్వైతినోఽతథ్యదర్శినః॥" (వి.పు. 2-14-31) తన, యితర, సకల శరీరములందుండెడి జ్ఞానము (ఆత్మ) యొక్కటియే ఈ నిజమును ద్వైతమును వాదించు వారలెఱుగరు. "యద్యన్యోఽస్తి పరః కోఽపి మత్తః పార్థివసత్తమ। తదైషోఽహమయం చాన్యో వక్తుమేవమపీష్యతే॥" (వి.పు. 2-13-90) ఓ రాజశ్రేష్ఠుడా నాకంటె వేరుగా వేరొకడు సజాతీయుడుగ విజాతీయుడుగ నున్నచో నప్పుడు వీడు, నేను, వాడు, మరొకడు అని యట్లు చెప్పవచ్చును. "వేణురంధ్రవిభేదేన భేదష్షడ్జాదిసంజ్ఞితః। అభేదవ్యాపినో వాయోస్తథాసౌ పరమాత్మనః॥" (వి.పు. 2-14-32) భేదములేనిదియు, వ్యాపించునదియునగు వాయువునకు పిల్లనగ్రోవి రంధ్రముల భేదముచేత షడ్జమనియు, ఋషభమనియు, గాంధారమనియు నీవిధమగు స్వరభేదములెట్లో అట్లే గొప్పదియు అపరిచ్ఛిన్నమగు నాయాత్మకు భేదము. "సోఽహం స చ త్వం స చ సర్వమేతదాత్మస్వరూపం త్యజ భేదమోహమ్ । ఇతీరితస్తేన స రాజవర్యస్తత్యాజ భేదం పరమార్థదృష్టిః॥" (వి.పు. 2-16-23) అట్టి నేనును, నీవును, అతడును, ఇదంతయును ఆత్మస్వరూపముగనుక భేదపు మోహమును అనగా భేదజ్ఞానరూపమగు అజ్ఞానమును వదలుము. ఆ రాజశ్రేష్ఠుడిట్లు అతనిచే నుపదేశింపబడి పరమార్థజ్ఞానము కలవాడై భేదమును విడిచిపెట్టెను. "విభేదజనకే జ్ఞానే నాశమాత్యంతికం గతే। ఆత్మనో బ్రహ్మణో భేదమసన్తం కః కరిష్యతి ॥" (వి.పు. 6-7-96) భేదమును కల్గించెడి జ్ఞానము (భేదజ్ఞానరూపమగు నజ్ఞానము) మిక్కిలి నాశమును పొందినదగుచుండగా ఆత్మకును బ్రహ్మమునకును వాస్తవముగ లేని భేదమునెవ్వడు కల్గించును? ఈ విషయమును గూర్చి భగవద్గీతలయందిట్లు చెప్పబడెను - "అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయః స్థితః।" (భ.గీ. 10-20) అర్జునా నేను సమస్తశరీరములయందు నుండెడి యాత్మనుగా నున్నాను. "క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత।" (భ. గీ.13-3) ఓ అర్జునా నన్ను అన్నిశరీరములయందు నాత్మనుగా నెఱుగుము. "న తదస్తి వినా యత్స్యాన్మయా భూతం చరాచరమ్।" (భ.గీ. 10-39) ఓ అర్జునా, నన్ను విడిచి యుండునట్టి జంగమస్థావరరూపమైన పదార్థమేదియునులేదు. ఇవిమొదలగు వస్తుస్వరూపమును తెలియజేసెడి శాస్త్రవాక్యములు నిర్విశేషచిన్మాత్రబ్రహ్మమే అనగా విశేషములు లేనిదై జ్ఞానమాత్రమే యైన బ్రహ్మమే సత్యము మిగిలినదంతయు మిథ్యయనగా నసత్యమని తెలియజేయుచున్నది.

భాష్య -బ్రహ్మవ్యతిరిక్తమైనదంతయు ననగా బ్రహ్మము తప్ప తక్కినదంతయు మిథ్యయంటివే, మిథ్యయనగా నేది?

మిథ్యాత్వం నామ, ప్రతీయమానత్వపూర్వకయథావస్థితవస్తుజ్ఞాననివర్త్యత్వమ్. యథా రజ్జ్వాద్యధిష్ఠానసర్పాదేః। దోషవశాత్ హి తత్ర తత్కల్పనమ్. ఏవం చిన్మాత్రవపుషి పరే బ్రహ్మణి దోషపరికల్పితమిదం దేవతిర్యఙ్మనుష్యస్థావరాదిభేదం సర్వం జగత్ యథావస్థితబ్రహ్మస్వరూపావబోధబాధ్యం మిథ్యారూపమ్. దోషశ్చ స్వరూపతిరోధానవివిధవిచిత్రవిక్షేపకరీ సదసదనిర్వచనీయా అనాద్యవిద్యా. 'అనృతేన హి ప్రత్యూఢాః', 'తేషాం సత్యానాం సతామ్ అనృతమపిధానమ్', 'నాసదాసీన్నో సదాసీత్తదానీం తమ ఆసీత్ తమసా గూఢమగ్రే ప్రకేతమ్', 'మాయాంతు ప్రకృతిం విద్యాన్మాయినన్తు తు మహేశ్వరమ్', 'ఇన్ద్రో మాయాభిః పురురూప ఈయతే', 'మమ మాయా దురత్యయా','అనాది మాయయా సుప్తో యదా జీవః ప్రబుధ్యతే' ఇత్యాదిభిః నిర్విశేషచిన్మాత్రం బ్రహ్మైవ అనాద్యవిద్యయా సదసదనిర్వాచ్యయా తిరోహితస్వరూపం స్వగతనానాత్వం పశ్యతీతి అవగమ్యతే. యథోక్తమ్- 'జ్ఞానస్వరూపో భగవాన్ యతోఽసావశేషమూర్తిః న తు వస్తుభూతః। తతో హి శైలాబ్ధిధరాదిభేదాన్ జానీహి విజ్ఞానవిజృమ్భితాని॥యదా తు శుద్ధం నిజరూపి సర్వకర్మక్షయే జ్ఞానమపాస్తదోషమ్। తథా హి సంకల్పతరోః ఫలాని భవన్తి నో వస్తుషు వస్తుభేదాః। తస్మాన్న విజ్ఞానమృతేఽస్తి కిఞ్చిత్ క్వచిత్కదాచిత్ ద్విజ వస్తుజాతమ్। విజ్ఞానమేకం నిజకర్మభేదవిభిన్నచిత్తైః బహుధాభ్యుపేతమ్। జ్ఞానం విశుద్ధం విమలం విశోకమ్ అశేషలోభాదినిరస్తసఙ్గమ్॥ ఏకం సదైకమ్ పరమః పరేశస్స వాసుదేవో న

యతోఽన్యదస్తి। సద్భావ ఏవం భవతో మయోక్తో జ్ఞానం యథా సత్యమసత్యమన్యత్। ఏతత్తు యత్సంవ్యవహారభూతం తత్రాపి చోక్తం భువనాశ్రితం తే॥' ఇతి.

- మిథ్యాత్వలక్షణము -

అద్వైతి - ముందు (ఒకవస్తువు ఒకవిధముగ) తెలియబడి (చక్కగా పరిశీలింపబడుటచే గల్గెడి) ఆ వస్తువును గూర్చిన యథార్థజ్ఞానముచే (మొదట కల్గిన జ్ఞానము) నివర్తింపతగినదియగు స్థితి మిథ్యాత్వమనబడును. ఉదా- (చీకటిలో నేలపైనున్న) త్రాడు సర్పమనెడి భ్రమను గల్గించి (దీపముతో జూడగనే) త్రాడనెడి యథార్థవస్తు జ్ఞానముచే సర్పభ్రాంతిజ్ఞానము నివర్తించుట. ఇచట చీకటి దోషము వలన త్రాటియందు సర్పభ్రాంతి గల్గినది. అట్లే చిన్మాత్రస్వరూపమగు బ్రహ్మమునందు దేవ,తిర్యక్,మనుష్య,స్థావరములనెడి భేదములతో గూడియున్న నీ జగత్తనెడి భ్రమ దోషవశమున గల్గి బ్రహ్మస్వరూపమును గూర్చిన యథార్థజ్ఞానముచే నాభ్రమ నివర్తమగుచున్నది. కావున కల్పనారూపమగు నీ జగత్తంతయు మిథ్యయనబడుచున్నది.

- అవిద్యాలక్షణము -

ఇట్లు చిన్మాత్రస్వరూపమగు బ్రహ్మమునందు జగద్రూపమగు కల్పనను కల్గించుటకు కారణమగు దోషమేమనగా యథార్థస్వరూపమును మరుగుపఱచు అనేక చిత్రవిచిత్ర ఆరోపణలను గల్గజేయుచు సదసత్తులు '(ఉన్నవి, లేనివి) అని చెప్పనశక్యమగు ననాదియగు యవిద్యయే (అజ్ఞానమే) ఆ దోషము, ఎట్లనగా

- అవిద్యను గూర్చిన శ్రుతిస్మృతిప్రమాణములు -

ఛందోగులు "అనృతేన హి ప్రత్యూఢాః" (ఛా.8-3-2) జనులు అవిద్యచే బ్రహ్మమునుండి వేరుచేయబడి రనియు, "తేషాం సత్యానాం సతామనృతమపిధానం" (ఛా. 8-3-1) [తేషాం సత్యానాం సతాం అను బహువచనమిచట వివక్షితముగాదు కావున సత్యమగు బ్రహ్మమని అర్థము.] సత్యమగు బ్రహ్మమును అవిద్యయే కప్పివేయునది అనుచున్నారు.

యజుర్వేదమున "నాసదాసీన్నో సదాసీత్తదానీం తమ ఆసీత్ తమసా గూఢమగ్రే ప్రకేతం" (తై. 2-8-9) సృష్టికి పూర్వము అసత్ (లేనిది) అనగా కుందేటికొమ్మువలెను, సత్ (ఉండునది) అనగా తమస్సును (అవిద్య) ఉండెననియు, జ్ఞానము (బ్రహ్మము) అట్టి తమస్సు (అవిద్య)చే కప్పబడెననియు చెప్పబడెను.

శ్వేతాశ్వతరోపనిషత్తున "మాయాం తు ప్రకృతిం విద్యాత్ మాయినం తు మహేశ్వరమ్" (శ్వే. 4-10) మాయను ప్రకృతి (అవిద్య)గను మాయగలవానిని పరబ్రహ్మముగను ఎఱుగుము అని చదువబడెను.

వాజసనేయులు "ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే" (బృ. 4-5-19) పరబ్రహ్మము అవిద్యా మూలముగ అనేకరూపములు గలవాడనియు చదువుచున్నారు.

భగవద్గీతయందు "మమ మాయా దురత్యయా" (భ.గీ. 7-14) బ్రహ్మాత్మైక్యజ్ఞానము లేనివానిచే నా మాయ దాట శక్యము గానిదని చెప్పబడెను.

మాణ్డూక్యమున "అనాదిమాయయా సుప్తో యదా జీవః ప్రబుధ్యతే" (మా. 2-21) అనాదియగు నవిద్యచే నజ్ఞానములో పడియున్న జీవుడెప్పుడు జ్ఞానము గలవాడగుచున్నాడో అప్పుడు నిత్యమగు పరబ్రహ్మమును తెల్సికొనుచున్నాడని చదువబడెను.

నిర్విశేషచిన్మాత్రబ్రహ్మమే సదసత్తులని చెప్పనశక్యమగు అనాదియగు అవిద్యచే కప్పబడిన స్వరూపము గలదై తనయందుండు అనేకభేదములను తెల్సికొనుచున్నదని పైన జెప్పిన శ్రుతిస్మృతివాక్యములు మొదలగువానిచే తెలియవచ్చుచున్నది. శ్రీవిష్ణుపురాణమున - "జ్ఞానస్వరూపో భగవాన్ యతోఽసావశేషమూర్తి ర్న

తు వస్తుభూతః । తతో హి శైలాబ్ధిధరాదిభేదాన్ జానీహి విజ్ఞానవిజృంభితాని ॥'' (వి.పు. 2-12-39) [వివిధం జ్ఞాయతే అనేన అనగా వివిధముగా దీనిచేత తెలియబడుననెడి వ్యుత్పత్తిచే నిట విజ్ఞానమనిన అవిద్యయని అర్థము.] భగవానుడు జ్ఞానస్వరూపుడు. నీ ప్రపంచమంతయు వాని యాకారమే. వాడీ పర్వతాదిపదార్థములు కాడు. కావున పర్వతము, సముద్రము మొదలగు భేదములు అవిద్యామూలములుగ నా జ్ఞానస్వరూపుడగు భగవానునియందుండునవిగ తెలియుము. "యదా తు శుద్ధం నిజరూపి సర్వం కర్మక్షయే జ్ఞానమపాస్తదోషమ్ । తదా హి సంకల్పతరోః ఫలాని భవన్తి నో వస్తుషు వస్తుభేదాః॥'' (వి.పు. 4-12-40) ఎప్పుడు ప్రతిబంధకములగు కర్మలు నశింపగా అవిద్యారహితము పరిశుద్ధమగు జ్ఞానము స్వాభావికరూపమున నుండునో అనగా రాగద్వేషాదులు నశించుటచే వానినుండి కల్గు భేదజ్ఞానము లేనిదిగ నుండునో అప్పుడు సంకల్పమనెడి అవిద్యావృక్షముయొక్క [సమస్తాత్ కల్ప్యతే అనేన అనగా అంతటను దీనిచే కల్పింపబడుచున్నదను వ్యుత్పత్తిచే నిచట సంకల్పమనగా అవిద్యయని అర్థము.] ఫలములగు (అవిద్యామూలకములగు) పర్వతసముద్రాది భేదములెంతమాత్రమును తోచవు. "తస్మాన్న విజ్ఞానమృతేఽస్తి కించిత్ క్వచిత్ కదాచిద్ద్విజ వస్తుజాతమ్ । విజ్ఞానమేకం నిజకర్మభేదవిభిన్న చిత్తైర్బహుధాఽభ్యుపేతమ్ ॥'' (వి. పు. 2-12-43) ఓ మైత్రేయా విజ్ఞానము (బ్రహ్మము) తప్ప మరియే వస్తువులు నెన్నడును లేవు. ఆ విజ్ఞానమొక్కటియే కలదు. కర్మభేదమువలన భేదము గల మనస్సు (భేదబుద్ధి) గలవారిచే నది అనేకవిధములుగ (ఆత్మలుగ) నంగీకరింపబడనిది. "జ్ఞానం విశుద్ధం విమలం విశోకమశేషలోభాదినిరస్తసంగమ్ । ఏకం సదైకం పరమః పరేశస్స వాసుదేవో న యతోఽన్యదస్తి ॥'' (వి. పు. 2-12-44) పరిశుద్ధమై, అజ్ఞానము లేనిదై, నిర్దోషమై అనగా భేదజ్ఞానము లేనిదై, దుఃఖములేనిదై కామ,క్రోధ,మోహ,మద, మాత్సర్యము లన్నిటితో సంబంధములేక ఒకటేయై జన్మవృద్ధ్యాదులులేనిదై గొప్పదగు జ్ఞానమే ఆ పరమేశ్వరుడగు వాసుదేవుడు. అతనికంటె వేరైనదేదియు లేదు. "సద్భావ ఏవం భవతో మయోక్తో జ్ఞానం యథా సత్యమసత్యమన్యత్ । ఏతత్తు యత్ సంవ్యవహారభూతం తత్రాపి చోక్తం భువనాశ్రితం తే ॥'' (వి. పు. 2-12-45) ఇట్లు వస్తుస్థితి నాచే నీకు తెలియజేయబడెను. జ్ఞానమెట్లు సత్యమో అట్లే మిగిలినదంతయు నసత్యమనియు ఏ జ్ఞానము లోకముచే నాధారముగ నాశ్రయింపబడినదై అంతటను వ్యవహారమునకు విషయముగ నున్నదో దానికి హేతుభూతమైనది అవిద్యయే యని నాచే చెప్పబడెను.

అస్యాశ్చావిద్యాయా నిర్విశేషచిన్మాత్రబ్రహ్మాత్మైకత్వవిజ్ఞానేన నివృత్తిం వదన్తి- 'న పునః మృత్యవే తదేకం పశ్యతి', 'న పశ్యో మృత్యుం పశ్యతి', 'యదా హ్యేవైష ఏతస్మిన్నదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేఽనిలయనేఽభయం ప్రతిష్ఠాం విన్దతే। అథ సోఽభయం గతో భవతి', 'భిద్యతే హృదయగ్రన్థిశ్ఛిద్యన్తే సర్వసంశయాః। క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే', 'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి', 'తమేవ విదిత్వాఽతిమృత్యుమేతి నాన్యః పన్థా' ఇత్యాద్యాః శ్రుతయః. అత్ర మృత్యుశబ్దేనావిద్యాభిధీయతే. యథా సనత్సుజాతవచనమ్- 'ప్రమాదం వై మృత్యుమహం బ్రవీమి సదా ప్రమాదమమృతత్వం బ్రవీమీ'తి. 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ', 'విజ్ఞానమానన్దం బ్రహ్మ' ఇత్యాది శోధకవాక్యావసేయనిర్విశేషచిన్మాత్రస్వరూపబ్రహ్మాత్మైకత్వవిజ్ఞానం చ, 'అథ యోఽన్యాం దేవతాముపాస్తేఽన్యోఽసావన్యోఽహమస్మీతి న స వేద', 'అకృత్స్నో హ్యేషః', 'ఆత్మేత్యేవోపాసీత', 'తత్త్వమసి', 'త్వం వా అహమస్మి భగవో దేవతే అహం వై త్వమసి భగవో దేవతే తద్యోఽహం సోఽసౌ యోఽసౌ సోఽహమస్మి' ఇత్యాదివాక్యసిద్ధమ్. వక్ష్యతి చైతదేవ- 'ఆత్మేతి తూపగచ్ఛన్తి గ్రాహయన్తి చ' ఇతి. తథా చ వాక్యకారః 'ఆత్మేత్యేవ తు గృహ్ణీయాత్ సర్వస్య తన్నిష్పత్తేః' ఇతి. అనేన చ బ్రహ్మాత్మైకత్వవిజ్ఞానేన మిథ్యారూపస్య సకారణస్య బన్ధస్య నివృత్తిర్యుక్తా.

- బ్రహ్మాత్మైక్యజ్ఞానము అవిద్యను నివర్తించుచున్నది. -

ఇట్లు సత్ (ఉండునది) అనియు, అసత్ (లేనిది) అనియునూ చెప్పుటకు అశక్యమగునట్టి యీ అవిద్య, నిర్విశేషచిన్మాత్ర బ్రహ్మమే ఆత్మ (జీవుడు) అనెడి జ్ఞానము వలన నివర్తించుచున్నదని శ్రుతులు తెల్పుచున్నవి.

ఎట్లన, "న పునర్మృత్యవే తదేకం" అను శ్రుతివాక్యము బ్రహ్మమొక్కటియే సత్యమని తెలిసినవానికి మరల నవిద్యకలగదని చెప్పుచున్నది.

ఛందోగులు "న పశ్యో మృత్యుం పశ్యతి" (ఛా. 7-26-2) అనగా బ్రహ్మమును తెల్సికొనినవాడు అవిద్యను పొందడని పఠించుచున్నారు.

తైత్తిరీయులు "యదా హ్యేవైష ఏతస్మిన్నదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేఽనిలయనేఽభయం ప్రతిష్ఠాం విందతే అథ సోఽభయం గతో భవతి" (తై. ఆ. 7-2) అనగా నెపుడీ జీవుడు ప్రత్యక్షాదిప్రమాణములకు విషయము గానిదియును, శరీరరహితమైనదియును, ఇట్టిదని చెప్పనశక్యమైనదియును, ఆధారరహితమైనదియునగు బ్రహ్మమునందు అభయమునకై (సంసారభయము లేకుండుటకై) నిష్ఠగలవాడగుచున్నాడో, అపుడు అభయమును పొందుచున్నాడని చదువుచున్నారు.

ముండకోపనిషత్తున "భిద్యతే హృదయగ్రంథిః ఛిద్యన్తే సర్వసంశయాః । క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే॥" (ము. 2-2-9) అనగా కార్యకారణరూపమగు నీ పరబ్రహ్మమే తానని సాక్షాత్తుగా తెలియబడిన దగుచుండగా హృదయమునకు బంధకమగు నవిద్య విడిపోవుచున్నదనియు, సంశయములన్నియు విడగొట్టబడు చున్నవనియు, కర్మములుగూడ క్షయించుచున్నవనియు, "బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి" (ము. 3-2-9) బ్రహ్మమే తానని తెల్సికొనిన వాడు బ్రహ్మమే యగుచున్నాడనియు పఠింపబడెను.

శ్వేతాశ్వతరోపనిషత్తున "తమేవం విదిత్వాఽతిమృత్యుమేతి నాన్యః పన్థా అయనాయ విద్యతే" (శ్వే. 3-8) అనగా పరబ్రహ్మము నిట్లు తెల్సికొనినవాడు అవిద్యనతిక్రమించు చున్నాడనియు, మోక్షమునకు దీనికంటె వేరొక మార్గము లేదనియు పఠింపబడెను.

ఈ పై వాక్యములందుండు మృత్యుశబ్దమునకు అవిద్యయని యర్థము. "ప్రమాదం వై మృత్యుమహం బ్రవీమి సదాఽప్రమాదమమృతత్వం బ్రవీమి" (భార. ఉద్యో. 41-4) అనగా ప్రమాదమును (భ్రాంతిని కల్గించెడి అవిద్యను) మృత్యువుగను, అవిద్యలేకపోవుటను అమృతత్వముగను నేను తలచుచున్నానెడి సనత్సుజాతీయ వచనమిందులకు ప్రమాణము.

"సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ" (తై. ఆ. 1-1) అనగా మిథ్యాభూతము కానిదియు, జడము కానిదియు, పరిచ్ఛేదము లేనిదియు బ్రహ్మమని, "విజ్ఞానమానన్దం బ్రహ్మ" (బృ. 5-9-28) బ్రహ్మమే విజ్ఞానస్వరూపమును దుఃఖరహితమునుఅనిఇట్లు బ్రహ్మస్వరూపమును నిరూపించు వాక్యములచే నిశ్చయింపబడునట్టి నిర్విశేషచిన్మాత్ర బ్రహ్మాత్మైక్యజ్ఞానమే (బ్రహ్మయు నాత్మయు నొక్కటియే యను జ్ఞానమే) "అథ యోఽన్యాం దేవతాముపాస్తే ఽన్యోఽసావహమన్యోఽస్మీతి న స వేద" (బృ. 3-4-10) ఎవడు దేవత వేరు, నేను వేరనెడి భావనతో నొక దేవతను ఉపాసించుచున్నాడో, వాడు జ్ఞానరహితుడనియు, "అకృత్స్నో హ్యేషః, ఆత్మేత్యేవోపాసీత" (బృ. 3-4-7) ప్రాణాదులను ప్రత్యేకముగ నుపాసించునట్టి ఈ జీవుడు అసంపూర్ణుడు గనుక సర్వము ఆత్మయే (బ్రహ్మమే) యని ఉపాసింపవలయుననియు, "తత్త్వమసి" (ఛాం. 6-8-7) ఆ బ్రహ్మము నీవనియు, "త్వం వా అహమస్మి భగవో దేవతే అహం వై త్వమసి భగవో దేవతే తద్యోఽహం సోఽసౌ యోఽసౌ సోఽహమ్" ఓ షడ్గుణైశ్వర్యసంపన్నురాలైన దేవతా, నీవే నేను, నేనే నీవు అనియు, కాబట్టి నేనెవ్వడనో నితడును వాడే, ఇతడెవ్వడో నేనునతడే యనియు, నీ మొదలగు శ్రుతివాక్యములచే నిశ్చయింపబడుచున్నది.

సూత్రకారులు సహితము "ఆత్మేతి తూపగచ్ఛంతి గ్రాహయంతి చ" (బ్ర. సూ. 4-1-3) అను సూత్రముచే పరబ్రహ్మమే ఆత్మయని ముముక్షువులు ఉపాసించుచున్నారనియు, అట్లే శాస్త్రములును తెలుపుచున్నవని

చెప్పుచు నిట్టి బ్రహ్మాత్మైక్యజ్ఞానమునే తెల్పబోవుచున్నారు.

వాక్యకారులు గూడ "ఆత్మేత్యేవ తు గృహ్ణీయాత్ సర్వస్య తన్నిష్పత్తేః" అనగా సర్వము ఆత్మయందే (బ్రహ్మమునందే) కల్పింపబడెనుగాన సర్వము బ్రహ్మమనియే తెలియవలెనని చెప్పుచు నీయర్థమునే వివరించిరి.

కావున బ్రహ్మాత్మైక్యజ్ఞానముచే (బ్రహ్మమే యాత్మయనెడి జ్ఞానముచే మిథ్యారూపమైన అవిద్యామూలకమగు భేదజ్ఞానరూపమైన బంధము సమూలముగ నివర్తింపబడుచున్నదనుట యుక్తము.

నను చ, సకలభేదనివృత్తిః ప్రత్యక్షవిరుద్ధా కథమివ శాస్త్రజన్యజ్ఞానేన క్రియతే? కథం వా రజ్జురేషా న సర్ప ఇతి జ్ఞానేన ప్రత్యక్షవిరుద్ధా సర్పనివృత్తిః క్రియతే? తత్ర ద్వయోః ప్రత్యక్షయోర్విరోధః, ఇహ తు ప్రత్యక్షమూలస్య శాస్త్రస్య ప్రత్యక్షస్య చేతి చేత్; తుల్యయోర్విరోధే వా కథం బాధ్యబాధకభావః? పూర్వోత్తరయోః దుష్టకారణజన్యత్వతదభావాభ్యామితి చేత్; శాస్త్రప్రత్యక్షయోరపి సమానమేతత్.

భాష్యకారులు - ఇది పర్వతమనియు, నిది సముద్రమనియు, నిది పృథివియనియు, నిట్లు పరస్పరము భిన్నపదార్థములను తెల్సికొనుట ప్రత్యక్షసిద్ధము. ఇట్లు ప్రత్యక్షసిద్ధమగు భేదజ్ఞానమునకు నివృత్తిగల్గుట కేవలము ప్రత్యక్షవిరుద్ధము. ఇట్లుండ ప్రత్యక్షసిద్ధమగు భేదజ్ఞానమును శాస్త్రమెట్లు నివర్తింపజేయగలదు?

అద్వైతి - ఇది త్రాడుగాని సర్పము గాదనెడి జ్ఞానముచే నింతకుముందు ప్రత్యక్షసిద్ధమైన సర్పమనెడి జ్ఞానమెట్లు నివర్తింపబడెనో అట్లే శాస్త్రజ్ఞానము భేదజ్ఞానమును నివర్తింపజేయును.

భాష్యకారులు - ఇది సరిగాదు. ప్రత్యక్షమూలమగు శాస్త్రమునకు ప్రత్యక్షజ్ఞానమునకు విరోధమెట్లు గల్గునని నేనడుగగా, సర్పమను నొక ప్రత్యక్షజ్ఞానమునకు త్రాడనెడి మరియొక ప్రత్యక్షజ్ఞానమునకుండు విరోధము సామ్యముగ జెప్పుట ఎట్లు పొసగును?

అద్వైతి - ఐనచో నింతకు పూర్వమే చెప్పినట్లు ఒకే జాతికి చెందిన రెండు జ్ఞానములకు విరోధము గల్గునపుడు దేనినేది నివర్తింపజేయునని నిర్ణయింపదగును?

భాష్యకారులు - అపుడా రెండు జ్ఞానములలో దోషవిశిష్టమగు జ్ఞానము దోషరహితమగు జ్ఞానముచే నివర్తింపబడుచున్నదని నిర్ణయింపదగును.

అద్వైతి - మీరంగీకరించిన ఈ నిర్ణయవిధానమే శాస్త్రజ్ఞానమునకును ప్రత్యక్షజ్ఞానమునకును విరోధము ఏర్పడునపుడు నిర్ణయహేతువు గాగలదు. ఎట్లనగా, బాధ్యబాధకభావమును (ఇది బాధింపబడునది ఇది బాధించునదనెడి యంశమును) నిర్ణయించుటకై రెండు పక్షములును సమానమగు బలముగలవగుచో నొకటి దోషవిశిష్టమగుటయు, రెండవది దోషరహితమగుటయు, ఏదైన నొకదానిని యపేక్షించియుండుటయు లేక దేనినిన్ని యపేక్షింపక యుండుటయును, నీ మొదలగు నవి హేతువులు గానేరవు. అట్లవి యట్టి హేతువులగుచో నొక దోషము గనప్డుచున్నది. ఎట్లన, దీపము వెలుగునప్పుడది ఒకే జ్వాలగ నున్నట్లు ప్రత్యక్షముగ జూచుచున్నాము. కానీ బాగుగ జూచినచో, వత్తియు నూనెయు క్రమముగ క్షీణించుచు, ననేకములై వేరువేరు జ్వాలలు ఒకదానివెంటనొకటి బయల్వెడలుచున్నట్లు స్పష్టమగును. ఐన ప్రకృతమున ననేకములగు వేర్వేరు జ్వాలలు ఒకదానివెంట నొకటి వచ్చుచున్నవనెడి అనుమానము ఒక్కటే జ్వాలయనెడి ప్రత్యక్షజ్ఞానమును బాధించునని నిరూపించుటకు పైన కన్పఱచిన బాధ్యబాధకభావనిర్ణయహేతువులు నిరుపయోగములు. ఒకే జ్వాలగ మనకు ప్రత్యక్షమగుచుండుటచే అనుమానము ప్రత్యక్షమును బాధింపజాలకున్నది. ఇదొక దోషము.

ఏతదుక్తం భవతి- - బాధ్యబాధకభావే తుల్యత్వసాపేక్షత్వనిరపేక్షత్వాది న కారణమ్, జ్వాలాభేదానుమానేన ప్రత్యక్షేప మర్దాయోగాత్. తత్ర హి జ్వాలైక్యం ప్రత్యక్షేణావగమ్యతే. ఏవఞ్చ సతి ద్వయోః ప్రమాణయోః విరోధే యత్ సంభావ్యమానాన్యథాసిద్ధిః? తద్బాధ్యమ్. అనన్యథాసిద్ధమనవకాశమితరత్ బాధకమితి సర్వత్ర బాధ్యబాధకభావనిర్ణయ ఇతి. తస్మాద

నాదినిధనావిచ్ఛిన్నసంప్రదాయాసంభావ్యమానదోషగన్ధానవకాశశాస్త్రజన్యనిర్విశేషనిత్యశుద్ధముక్తబుద్ధస్వప్రకాశచిన్మాత్రబ్రహ్మాత్మభావావబోధేన సంభావ్యమానదోషసావకాశప్రత్యక్షాదిసిద్ధవివిధవికల్పరూపబన్ధనివృత్తిః యుక్తైవ. సంభావ్యతే చ వివిధవికల్పభేదప్రపంచగ్రాహిప్రత్యక్షస్య అనాదిభేదవాసనాదిరూపావిద్యాఖ్యో దోషః.

- నిరవకాశమగు ప్రమాణము సావకాశమగు ప్రమాణమును బాధించును -

శాస్త్రకారులందరును రెండు ప్రమాణములకు పరస్పరవిరోధము గల్గునట్లైన, వానిలో నేది సావకాశమైనదో (ఏది మరియొక విధముగ సమాధానముచెప్పుకొనుటకవకాశమిచ్చునదో) అది బాధింపబడ దగినదనియు, మరియునేది నిరవకాశమో (ఏదిమరియొక విధముగ సమాధానము చెప్పుటకవకాశమీయదో) అది బాధించున దనియు నిర్ణయించుచున్నారు.

ప్రకృతమున అనేకములై వేఱ్వేఱగు జ్వాలలు అతితీవ్రముగ నొకదానివెంటనొకటి బయల్వెడలుట వలన దీపమొక్కటియే జ్వాలగ గన్పట్టుచున్నదనెడి సమాధానమునకవకాశము గలదు. కావున పైన జూపిన బాధ్యబాధక భావనిర్ణయపద్ధతి ప్రకారము దీపమొక్కటే జ్వాలయను ప్రత్యక్షజ్ఞానము సావకాశమగుచు నందుచే బాధింపబడ దగినదనిపించుకొనుచున్నది. దీపము అనేకమగు వేఱ్వేఱు జ్వాలలనెడి యనుమానము ప్రత్యక్షమునువలె మరియొక విధముగ సమాధానము జెప్పుటకేదియు నవకాశము లేదు. కావున అనుమానము బాధకము అనగా బాధించునది అనిపించుచున్నది.

నను, అనాదినిధనావచ్ఛిన్నసంప్రదాయతయా నిర్దోషస్యాపి శాస్త్రస్య 'జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత' ఇత్యేవమాదేః భేదావలమ్బినో బాధ్యత్వం ప్రసజ్యేత; సత్యమ్. పూర్వాపరాపచ్ఛేదే పూర్వశాస్త్రవత్ మోక్షశాస్త్రస్య నిరవకాశత్వాత్ తేన బాధ్యత ఏవ. వేదాన్తవాక్యేష్వపి సగుణబ్రహ్మోపాసనపరాణాం శాస్త్రాణామయమేవ న్యాయః, నిర్గుణత్వాత్ పరస్య బ్రహ్మణః. నను చ 'యస్సర్వజ్ఞస్సర్వవిత్', 'పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ', 'సత్యకామస్సత్యసంకల్పః' ఇత్యాది బ్రహ్మస్వరూపప్రతిపాదనపరాణాం శాస్త్రాణాం కథం బాధ్యత్వమ్? నిర్గుణవాక్యసామర్థ్యాదితి బ్రూమః.

- ప్రత్యక్షప్రమాణమునకును శాస్త్రమునకును విరోధము గల్గునట్లైన శాస్త్రము ప్రత్యక్షమును బాధించును -

పైన జెప్పిన బాధ్యబాధకభావనిర్ణయపద్ధతిప్రకారము ప్రత్యక్షమూలమగునను మానము ప్రత్యక్ష జ్ఞానమును బాధించునట్లు ప్రత్యక్షమూలకమగు శాస్త్రజ్ఞానము గూడ ప్రత్యక్షజ్ఞానమును బాధించుచున్నది. ఏలనన, వేదశాస్త్రము ఆద్యంతరహితమై అవిచ్ఛిన్నమగు సంప్రదాయానుసారముగ వచ్చునది. కావున దానియందు లేశమైననూ దోషముండునని జెప్పరాదు. అందుచే శాస్త్రప్రతిపాద్య అంశము దోషవిశిష్టమైనదను సమాధానమునకవకాశము లేదు. కావున శాస్త్రము నిరవకాశము. అందుచే శాస్త్రజ్ఞానము మరొక జ్ఞానమును బాధించునది. ఇట్టి శాస్త్రము నిర్విశేష (స జాతీయ-విజాతీయ-స్వగతభేదములేని) నిత్య (కాలపరిచ్ఛేదము లేని) శుద్ధ (అవిద్యారహితమై) ముక్త (జన్మమరణాదిరహితమై) బుద్ధ (ప్రకాశస్వరూపమై) స్వప్రకాశ (స్వయంప్రకాశమై) చిన్మాత్ర (జ్ఞానమాత్రస్వరూపమగు) బ్రహ్మమే ఆత్మయని బోధించుచున్నది. ఇట్లు శాస్త్రముచే బోధింపబడిన బ్రహ్మాత్మైక్యజ్ఞానము దోషవిశిష్టములైన ప్రత్యక్షాదిప్రమాణముల నుండి సిద్ధమగు జ్ఞాతృ (తెలివిగలవాడు) జ్ఞేయాది (తెలియబడునది) నానావిధభేదజ్ఞానరూపమైన బంధమును నివర్తింపజేయుట యుక్తమైన సంగతియే. ఎట్లన, అనాదిగ నుండుభేదజ్ఞానవాసన యనెడి అవిద్యయే యొక దోషము. ఆ యవిద్యారూపమగు దోషముచే ప్రత్యక్షజ్ఞానము దూషితమైనది. అట్టి ప్రత్యక్షజ్ఞానమూలముగ నిది పర్వతము నిది సముద్రము ఇది పృథివి యనునట్టి భేదజ్ఞానము గల్గుచున్నది. ఇట్లు ప్రత్యక్షజ్ఞానము దోషదూషితమగుటచే నందువలన నానావిధ భేదజ్ఞానము గల్గుచున్నది. కాని వాస్తవమునకట్టి భేదజ్ఞానము సత్యమైనది గాదని సమాధానము చెప్పుట

కవకాశము కలదు. అందుచే ప్రత్యక్షజ్ఞానము నిరవకాశమగు శాస్త్రజ్ఞానముచే బాధింపబడుచున్నదనుట.

భాష్య - శాస్త్రము అద్యంతములు లేనిదై అవిచ్ఛిన్నమగు సంప్రదాయానుసారముగ వచ్చునదే యైననూ "జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత" (స్వర్గమును గోరువాడు జ్యోతిష్టోమయాగము చేయవలెను) అని ఇట్లు భేదజ్ఞానము నవలంబించునదగుటచే నట్టి శాస్త్రము సహితము బాధింపబడదగినదగుచున్నదే?

అద్వైతి - సత్యమే, పూర్వాపరాపచ్ఛేదము [జ్యోతిష్టోమయాగమున ప్రాతస్సవనమను కర్మమున బహిష్పవ మానమునకై ఐదుగురు ఋత్విక్కులు యజ్ఞశాలనుండి బయటికి నడుచుదురు. అపుడు వారిలో ముందు నడచువాని కచ్చను వెనుకటివాడు పట్టుకొని ఒకని వెంట నొకడుగా నడువవలెను. వారిలో అధ్వర్యుని (యజుర్వేదతంత్రమును జూచువాని) వెంట ప్రస్తోతయు, ప్రస్తోతవెంట ప్రతిహర్తయు, ప్రతిహర్తవెంట ఉద్గాతయు (సామవేదతంత్రమును నడుపువాడు), ఉద్గాత వెంట బ్రహ్మయు, బ్రహ్మవెంట యజమానుడును (యజ్ఞకర్త) అను నీ క్రమమున వారు నడతురు. అపుడు వారిలో ఎవడైన నొకడు తాను పట్టుకొనిన కచ్చను వదలినచో ఆ వదలుటకు అపచ్ఛేదమని పేరు. అపుడు ఉద్గాత తాను పట్టుకొనిన కచ్చను వదలుటచే నా కర్మము విఘ్నము కల్గినట్లగును. అపుడు దక్షిణలనొసంగకయే నా కర్మమును ముగించి, దానిని మరల నాచరించి తానీయదలచిన దక్షిణలనిచ్చి యా కర్మమును పూర్తిజేయవలెను. ఇట్టి ప్రాయశ్చిత్తమును శాస్త్రము విధించుచున్నది. అట్లే ప్రతిహర్త తాను పట్టుకొనిన కచ్చను వదలుటచే నా కర్మమునకు విఘ్నము కల్గుచో సర్వవేదసమును అనగా తనకు గల ఆస్తినంతయును నిచ్చునది యని నిట్టి ప్రాయశ్చిత్తము మరియొక శాస్త్రము విధించుచున్నది

ఇచ్చట ఉద్గాతయు ప్రతిహర్తయు వేఱు వేఱు ప్రయోగములలో కచ్చను వదలినచో వానివానిని గూర్చిన ప్రాయశ్చిత్తశాస్త్రము వానివానివిగూర్చి ప్రవర్తించును. ఒక్క ప్రయోగముననే వీరిద్దరును ఒక్కమారు కచ్చలను వదలినచో ఉద్గాతయొక్క అపచ్ఛేదమును గూర్చిన ప్రాయశ్చిత్తశాస్త్రము మాత్రమే ప్రవర్తించును. ఏలనన, అతడు వర్గమునకు ప్రధానుడు. మఱియు ప్రధానమైన అపచ్ఛేదమునకే ప్రాయశ్చిత్తము జేయవలసినది, లేక వికల్పముగను చేయవచ్చును. ఒక్కప్రయోగముననే ముందొకడును తరువాతనొకడును కచ్చను వదిలినచో తర్వాతి అపచ్ఛేదమును (కచ్చను వదలుటను) గూర్చి ప్రాయశ్చిత్తము లేదని పూర్వమీమాంసాశాస్త్రమున నిర్ణయింపబడెను. ఇందుచే పూర్వశాస్త్రముకంటె పర (తర్వాతి) శాస్త్రము ప్రబలమని తెలియుచున్నది. దీనినే పూర్వాపరాపచ్ఛేదన్యాయమందురు. పూర్వమీమాంసలో పదహారవ అధ్యాయమున 5వ పాదమున 19వ అధికరణమున 49/55 సూత్రముల నీ విషయము చెప్పబడెను.] పరశాస్త్రము పూర్వశాస్త్రమును బాధించునట్లు వేదశాస్త్రముయొక్క ఉత్తరభాగమగు వేదాన్తశాస్త్రమనెడి పరశాస్త్రము నిరవకాశమగుటచే దాని పూర్వభాగమగు కర్మకాండను తప్పక బాధించును. బ్రహ్మమునకు వాస్తవమునకు గుణములేవియు లేకుండుటచే, ఉపనిషద్వాక్యములలో సగుణబ్రహ్మోపాసనమును ప్రతిపాదించునట్టి వాక్యములు, ఈపైన కనబరచిన పూర్వాపరాపచ్ఛేదన్యాయప్రకారము, బ్రహ్మము నిర్గుణమని చెప్పునట్టివాక్యములచే బాధింపబడును.

భాష్య - ఐతే 'యస్సర్వజ్ఞస్సర్వవిత్' (ము. 2-2-7) ఏ పరబ్రహ్మము సమస్తమును సామాన్యముగను, విశేషముగను, తెల్సికొనినవాడో అనియు, 'పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ' (శ్వే.6-8) పరబ్రహ్మముయొక్క శక్తి గొప్పదిగ శ్రుతులందు చెప్పబడుచున్నది. వానికి స్వభావసిద్ధములగు జ్ఞానమును బలమును క్రియలును గలవు అనియు, 'సత్యకామస్సత్యసంకల్పః' (ఛా. 8-1-5) పరబ్రహ్మము సత్యకాముడును, సత్యసంకల్పుడును అనియు నిట్లు బ్రహ్మము గుణములుకలదియని తెల్పుశాస్త్రములెట్లు బాధింపబడదగినవి?

ఏతదుక్తం భవతి- 'అస్థూలమనణ్వహ్రస్వమదర్ఘమ్' 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ', 'నిర్గుణం నిరఞ్జనమ్' ఇత్యాది వాక్యాని నిరస్తసమస్తవిశేషకూటస్థనిత్యచైతన్యం బ్రహ్మేతి ప్రతిపాదయన్తి. ఇతరాణి చ సగుణమ్. ఉభయవిధవాక్యానాం విరోధే తేనైవ అపచ్ఛేదన్యాయేన నిర్గుణవాక్యానాం గుణాపేక్షత్వేన పరత్వాత్ బలీయస్త్వమితి న కిఞ్చిదపహీనమ్.

- సగుణ (భేద) శ్రుతులకంటె నిర్గుణ (అభేద) శ్రుతులు ప్రబలములని నిరూపించుట:-

అద్వైతి - బ్రహ్మము గుణములు లేనిదని ప్రతిపాదించు వాక్యముల సామర్థ్యముచే నవిబాధింపబడదగినవి. ఎట్లన, "అస్థూలమనణ్వహ్రస్వమదీర్ఘమ్" (బృ.5-8-8) బ్రహ్మము స్థూలము సూక్ష్మము హ్రస్వము దీర్ఘమునుకాదు, అనియు, "సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ" (తై.ఆ.1-1) మిథ్యాభూతము జడముకానిదియు, పరిచ్ఛేదము (పరిమితి) లేనిదియు,బ్రహ్మముఅనియు,"నిర్గుణమ్ నిరంజనమ్" (గుణములు అవయవములు లేనిది) అనియు, ఈమొదలగు ఉపనిషద్వాక్యములు బ్రహ్మము గుణములు లేనిదియు, వికారమునొందనిదనియు, నిత్యమనియు, చైతన్యస్వరూపమనియు, తెల్పుచున్నవి. మరికొన్ని ఉపనిషద్వాక్యములు బహ్మము గుణములుకలదని చెప్పుచున్నవి. నిషేధింపబడదగిన గుణములను (సగుణబ్రహ్మమును) చెప్పునట్టి వాక్యములకంటె, అట్టి గుణములను నిషేధించు (నిర్గుణబ్రహ్మమునుప్రతిపాదించు) వాక్యములు పరములు (తర్వాతవి) అగుటచే నెక్కువ బలముకలవి. కావున పూర్వాపరాపచ్ఛేదన్యాయప్రకారము, సగుణబ్రహ్మమును ప్రతిపాదించు వాక్యములు నిర్గుణబ్రహ్మమును ప్రతిపాదించునట్టి వాక్యములచే బాధింపబడుట దోషముకానేరదు.

నను చ 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ' ఇత్యత్ర సత్యజ్ఞానాదయో గుణాః ప్రతీయన్తే; న ఇత్యుచ్యతే; సామానాధికరణ్యేన ఏకార్థత్వప్రతీతేః. అనేకగుణవిశిష్టాభిధానేఽపి ఏకార్థత్వమవిరుద్ధమితి చేత్; అనభిధానజ్ఞో దేవానాంప్రియః. ఏకార్థత్వం నామ సర్వపదానామర్థైక్యమ్. విశిష్టపదార్థాభిధానే విశేషణభేదేన పదానామ్ అర్థభేదోఽవర్జనీయః. తతశ్చ ఏకార్థత్వం న సిధ్యతి. ఏవం తర్హి సర్వపదానాం పర్యాయతా స్యాత్; అవిశిష్టార్థాభిధాయిత్వాత్. ఏకార్థాభిధాయిత్వేఽపి అపర్యాయత్వమ్ అవహితమనాః శృణు. ఏకత్వతాత్పర్యనిశ్చయాత్ ఏకస్యైవార్థస్య తత్తత్పదార్థవిరోధిప్రత్యనీకత్వపరత్వేన సర్వపదానామ్ అర్థవత్త్వమ్ ఏకార్థత్వమ్ అపర్యాయతా చ.

భాష్య- "సత్యం జ్ఞానమనన్తమ్" అనుశ్రుతివాక్యముచే తెలియబడునట్టి సత్యము జ్ఞానముమొదలగునవిగుణములుగ తెలియవచ్చుచున్నవే?

అద్వైతి - అట్లుకాదు. ఏలనన, సామానాధికరణ్యమును [సమానమ్ - సాధారణమైన (పొదువైన), అధికరణము - విశేణములకు ఆధారభూతమగు విశేష్యము అని సమానాధికరణశబ్దమునకర్థము. కనుకనే "భిన్నప్రవృత్తి నిమిత్తానాం శబ్దానామ్ ఏకస్మిన్నర్థే వృత్తిః సామానాధికరణ్యమ్" అనగా వేరువేరు అర్థములను బోధించుటకు ద్వారభూతములగు శబ్దములకు సాధారణమగు నొక పదార్థమునందు వృత్తియనగా పర్యవసానము సామానాధికరణ్యమనబడునని లక్షణవాక్యము చెప్పుచున్నది. ఎట్లన,

శబ్దములు మూడు విధములు. కొన్ని విశేణములు(గుణవాచకములు)అగుటచే విశేష్యము (వస్తువాచకము) లగుటవలన నొకేయర్థమును తెల్పునవిగా కన్పడుచున్నవి. ఉదా- ఘటః (కుండ) కుంభః (కుండ), నీలమ్ (నల్లని) కృష్ణమ్ (నల్లని) ఇట్టి శబ్దములు. ఇచట ఘటకుంభశబ్దములు ఘటత్వకుంభత్వధర్మములను (గుణములను) తెల్పెడివిగనుక ఘటకుంభాదులతెల్పువవిగాన ఒకే అర్థముకలవి. అట్లే నీలకృష్ణశబ్దములును నీలత్వకృష్ణత్వ గుణముల తెల్పునవగుటచే నీలః కృష్ణః అని వస్తువాచకములగుటచే ఒకేయర్థము గలవి. కొన్నిశబ్దములువిశేషణము (గుణవాచకము) లగుటచే విశేష్యము (వస్తువాచకము) లగుటచే వేఱువేఱు అర్థములను తెల్పునవిగ తెలియుచున్నవి. ఉదా:-గౌః (ఆవు) అశ్వః (గుఱ్ఱము), మహిషః (దున్న), నీలం (నల్లని), శుక్లం(తెల్లని), పీతం(పచ్చని), ఇట్టి శబ్దములు పదార్థమును దానిధర్మమును తెల్పును. అయితే గోత్వ అశ్వత్వాదులు భిన్నభిన్న

గుణములైనందున గోశబ్దముమొదలగునవి గుణవాచకములగు నప్పుడును, గోవు అశ్వము మొదలగు వస్తువులు భిన్నపదార్థములై నందున నీ శబ్దములు వస్తువాచకములగునప్పుడు వేర్వేఱు అర్థములను తెలియజేయునవని యోజించునది. మఱికొన్ని శబ్దములు విశేషణములు (గుణవాచకములు) అగుటవలన, భిన్నార్థములుగలవిగను, విశేష్యములు (వస్తువాచకములు) అగుటవలన యేకార్థ ముగలవిగను గన్పట్టుచున్నవి. ఉదా:-దేవదత్తః శ్యామః లోహితాక్షః ఇత్యాదిశబ్దములు దేవ దత్తశబ్దము దేవదత్తత్వము (దేవదత్తుని ధర్మము)అనెడి గుణమును దేవదత్తుడనెడి వస్తువును తెలియజేయునది. శ్యామశబ్దము శ్యామత్వము (శ్యామవర్ణము) అనెడి గుణమును శ్యామ వర్ణముగల వస్తువును తెలియజేయునది. ఐతే దేవదత్తత్వమనుగుణమును శ్యామత్వమనెడి గుణమును భిన్నములు (వేఱువేఱు). కావున నీ శబ్దములు విశేషణములగుటవలన (గుణ వాచకములగుటవలన) వేఱువేఱు అర్థముగలవి. దేవదత్తః శ్యామవర్ణః అని యిట్లు దేవదత్తుడను వస్తువును శ్యామవర్ణముగల వస్తువును ఒక్కటియేగాన నీ శబ్దములు విశేష్యములు (వస్తువాచకములు) అగుటవలన ఒకే అర్థము గలవి. ఇట్లే దేవదత్తః యువా (దేవదత్తుడు యౌవనముగలవాడు) అనుశబ్దముయొక్కయు, దేవదత్తః లోహితాక్షః (దేవదత్తుడు ఎఱ్ఱని నేత్రములు గలవాడు) అనుశబ్దములయొక్కయు అర్థములను యోజించునది.

ఈపైన గన్పఱచిన లక్షణవాక్యమున 'భిన్నప్రవృత్తినిమిత్తానాం' (వేర్వేఱు అర్థములను తెల్పుటకు ద్వారభూతములైన) అనుటచే విశేషణ విశేష్యపదములగుటవలనను, ఏకార్థములగు నీలం కృష్ణం ఇత్యాది శబ్దములకుగాని ఘటః కుంభః ఇత్యాది శబ్దములకుగాని సామానాధికరణ్యము ఉండదని తెల్పబడెను.

అచ్చటనే, 'ఏకస్మిన్నర్థే వృత్తిః' (సాధారణార్థమున పర్యవసించుట) అనుటచే విశేషణములుగ నుండుటవలనను విశేష్యములుగ నుండుటవలనను భిన్నార్థములగు నీలం పీతం శుక్లం ఇత్యాది శబ్దములకుగాని గౌః అశ్వః ఇత్యాది శబ్దములకుగాని సామానాధికరణ్యముండనేరదని తెల్పబడెను.

ఈ పైన నుదహరింపబడిన లక్షణవాక్యమువలన విశేషణములుగ నుండుటవలన భిన్నార్థములు గలవియు విశేష్యములుగ నుండుటవలన ఏకార్థములగు పదములకు అనగా దేవదత్తః శ్యామో యువా లోహితాక్షః ఇత్యాది శబ్దములకు మాత్రము సామానాధికరణ్యముండునని సిద్ధము.

ఇందుచే వేర్వేఱు అర్థములుగల శబ్దములకు (వేర్వేఱు గుణములను తెల్పుశబ్దములకు) అనగా విశేషణపదములకు ఒక అర్థమునుగూర్చిన వృత్తి అనగా అవన్నియును (పొదువగు) సాధారణమగు విశేష్యములో ముగించుట సామానాధికరణ్యమని యేర్పడుచున్నది. విశిష్టాద్వైతసిద్ధాంతమున సామానాధికరణ్యమనిన నిదియే. ఇట్లు సామానాధికరణ్యలక్షణవాక్యము యొక్కఅర్థము ప్రమేయమాలయను గ్రన్థమున వివరింపబడినదని శ్రుతప్రకాశికయందు వ్రాయబడెను.

- ఇందుకు విరుద్ధమగు అద్వైతవాదన -

సామానాధికరణ్యముగల వాక్యమెప్పుడును విశేషములులేని యొకే అర్థమును తెల్పును. ఎట్లన, సామానాధికరణ్యము ఏకార్థము గలదియను విషయమందరును అంగీకరించినదే. ఐనచో సామానాధికరణ్యమున నుండు పదములు విశేషణములను (గుణములను) మాత్రమే తెల్పునవియా? విశిష్టగుణయుక్తమగు పదార్థమును మాత్రమే తెల్పునవియా? లేక నవి ఏదైనవొక వస్తువుయొక్క స్వరూపమును మాత్రమే తెల్పునవియా? అని విచారింపవలెను. అవి విశేషణములను (గుణములను) మాత్రమే తెల్పునవని చెప్పతగదు. ఏలనన, విశేషణపదములు అనేకార్థములగుటచే ఏకార్థము గలదగుటయనెడి సామానాధికరణ్యము సిద్ధింపదు. మరియు, నవి విశిష్టపదార్థమును మాత్రము తెల్పునవనియుగూడ చెప్పతగదు. ఏలనన, అట్లగుచో నా పదములు అ

విశిష్టపదార్థమును క్రమముగ తెల్పుచున్నవా? లేక ఒక్కమారుగ తెల్పుచున్నవా? అవి క్రమముగననగా నొక పదము తర్వాత నొక పదము చొప్పున ఆ విశిష్టపదార్థమును ప్రతిపాదించుచున్నవని చెప్పతగదు. ఏలనన, అందు మొదటిపదముచే తెల్పబడిన లేక రెండవ పదముచే తెల్పబడిన విశిష్టపదార్థములతో నైక్యము తెల్పుచున్నదా? లేక మఱొక విశేణముతో (గుణముతో) సంబంధమును తెల్పుచున్నదా? మొదటి పక్షమున అనగా మొదటిపదముచే తెల్పబడిన విశిష్టపదార్థముతో నైక్యమును తెల్పుచున్నదన్నచో నా విశిష్టపదార్థముయొక్క విశేష్యాంశములకువలె విశేషణాంశములగు జాతిగుణాదులకు నైక్యము ప్రసక్తించును. లేక మఱియొక విశేషణముతో (గుణముతో) సంబంధమును తెల్పుచున్నదనియును తెల్పరాదు. ఏలనన, మొదటనొకవిశేషణముతో గూడినట్లు తెల్పినపదార్థమును తర్వాత మరొకవిశేషణముతో గూడినట్లు తెల్పుటగదా! మరొక విశేషణముతో సంబంధమును తెల్పుటయనునది. అట్లగుచో ముందొక విశేషణపదముచే విశేషణముతో (గుణముతో) గూడినట్లు చెప్పబడినపదార్థముతో విశేషణముగ నన్వయించునట్టి యీ రెండవవిశేషణపదము మొదటివిశేషణమునకును విశేషణమగును. అందుచేవిశేషణపదములకు పరస్పరము విశేషణవిశేష్యభావము తప్పక ప్రసక్తించును. అది తగదు. వాక్యమునందలి పదములొకే యర్థమును తెల్పవలెననియు నదియు క్రమముగ తెల్పవలెనే గాని ఒక్కమారుగ తెల్పనేరవు. అట్లగుచో నిది ఉద్దేశ్యమనియు, ఉపాయమనియు విభాగము గల్గియుండుట యనెడి వాక్యలక్షణమునకు భంగమగును. కాననట్లు యర్థప్రతిపాదనము అసంభవము. విశిష్టమగు (విశేషణముతోగూడిన) అర్థమును తెల్పునవగుచో విశేషణమొకటి అది విశేషణముగనుండు విశేష్యమొక్కటియును నిట్లనేకార్థముల తెల్పునవనవలసి వచ్చును. మరియు విశేషణము లనేకములగుటచే వాక్యము అనేకార్థములు గలదగును. ఒకే అర్థమును గల్గియుండుటనుగదా సామానాధికరణ్యమందురు. కావున నట్టి వాక్యమున సామానాధికరణ్య ముండజాలదు.

ఒక వస్తువునకు తదితర వస్తువులనుండి వైలక్షణ్యమును తెల్పుటకేకదా విశేషణపదములు వాడబడుచున్నవి. విశేషణములు భిన్నములగుటనుబట్టి విశేష్యములును భిన్నములగును. విశేషణములు భేదమును గల్గజేయునవిగను, విశేష్యములు భేదమును బొందునవిగను ఉండుటవానికి స్వాభావికమే. ఉదా:-"ఖండః ముండః పూర్ణశృంగో గౌః" అనునపుడు కొమ్ములు కోసిన ఆవుకంటె బోడిఆవుగాని కొమ్ములుగల ఆవుగాని వేరైనదిగ గదా తెలియుచున్నది. "దేవదత్తః శ్యామో యువా లోహితాక్షః" అను వాక్యమునందలి శ్యామో యువా ఇత్యాది విశేషణములు భిన్నములైనను శ్యామవర్ణముగల దేవదత్తుడే యౌవనముగల దేవదత్తుడవి తెలియుచున్నదిగాన, విశేష్యమగు దేవదత్తుడు భిన్నుడుగ తెలియవచ్చుటలేదే యని శంకింపరాదు. ఏలనన, దేవదత్తుడు మనకు ప్రత్యక్షముగ కన్పడువాడు. కావున శ్యామవర్ణముగల దేవదత్తుడును యౌవనముగల దేవదత్తుడును ఒక్కరేయని తెల్పుకొనగల్గితిమి. బ్రహ్మమట్లు ప్రత్యక్షజ్ఞానమునకు గోచరముగాదు. కావున విశేషణములు భిన్నములగుటచే విశేష్యమగు బ్రహ్మము సహితము భిన్నమని ప్రసక్తించును. దీనిని కాదన నెవ్వడు సమర్థుడుకాడుగావున సామానాధికరణవాక్యము స్వరూపమును మాత్రమే తెల్పునదని తెలియదగును.

అద్వైతుల యీ వాదము వరదరాజసూరి రచించిన శ్రీభాష్యప్రమేయమాలయను గ్రన్థమున నిట్లు ఖండింపబడినది:-

సామానాధికరణ్యలక్షణవాక్యము సహితము ఒకేయర్థమును తెలియ జేయుట సామానాధికరణ్యమని చెప్పుచున్నదనియు, సమానాధికరణవాక్యమునందలిపదములు గుణములను మాత్రము తెల్పునవగుచో, గుణవిశిష్టపదార్థమును తెల్పునవగు పక్షమునను ఒకే యర్థమును తెల్పుటయనెడి సామానాధికరణ్యము

సిద్ధింపదనియు, కావున సామానాధికరణవాక్యమునందలి పదములన్నియును ఏదైన నొక వస్తువుయొక్క స్వరూపమును మాత్రమే తెల్పు నవనియును అద్వైతులు చెప్పునది అయుక్తము. అట్లగుచో వారడిగిన వైకల్పిక ప్రశ్నలును, వారు గన్పఱచిన దోషములును వారు చెప్పిన అర్థమున సహితము గలవు. ఎట్లన, "సత్యం జ్ఞానమనంతం" ఇత్యాది శ్రుతివాక్యము బ్రహ్మము తనకంటె వేఱగు నన్నిపదార్థములకు విరుద్ధమగు స్వరూపము గలదని తెల్పుచున్నదనియు, అందు సత్యాది పదములు బ్రహ్మస్వరూపమునకు విరుద్ధములగు వానిలో నేదియును బ్రహ్మము కాదనియు తెల్పుచున్నవనిగదా వారు చెప్పునది. ఐతే అప్పుడు సత్యాదిపదములు విరుద్ధములగు వానిని మాత్రమే తెల్పుచున్నవా? స్వరూపమును మాత్రమే తెల్పుచున్నవా? అట్టి విరుద్ధములగు వానితో గూడిన స్వరూపమును తెల్పుచున్నవా? ఆ విరుద్ధములగు వానిని మాత్రమే తెల్పునవని చెప్పతగదు. అట్లైన, విరుద్ధములగునవి యనేకములగుటచే ఒకే అర్థముగలదగుట యనెడి సామానాధికరణ్యము సిద్ధింపదు. అవి స్వరూపమాత్రమును తెల్పునవి యనియునుచెప్పరాదు. అట్లైన నవియన్నియును పర్యాయపదములనవలసి వచ్చును. మరియు నొక్కపదము చేతనే స్వరూపము తెల్పబడుట శక్యము॥గాననందులకై అనేకపదములను ప్రయోగించుటవ్యర్థమగును. విరోధ్యవచ్ఛిన్న (విరుద్ధములతో గూడుకొనిన) స్వరూపమును తెల్పునవనియును చెప్పరాదు. అట్లైన నట్టి స్వరూపమును ఆ విరోధులను ఉపలక్షణముగ (గుర్తులనుగ) గల్గియున్నదా? లేక వాని గుణములను గల్గియున్నదా? ఉపలక్షణమని చెప్పరాదు. ఏలనన, ఒక ఉపలక్షణముతో స్వరూపము తెలియుచుండ ననేకయుపలక్షణములను జెప్పుట నిరర్థకము. గుణములగల్గియున్నదనియు జెప్పరాదు. ఏలనన, గుణములనబడు విరోధములు అనేకములగుటచే ఏకార్థము గలదగుట యనెడి సామానాధికరణ్యము సిద్ధింపదు.

సమానాధికరణవాక్యములోని పదములలో మొదటిపదముచే తెల్పబడిన విశిష్ట (గుణయుక్త) పదార్థమునకు రెండవపదముచే తెల్పబడు విశిష్టపదార్థముతో నైక్యము తెల్పబడుచున్నదను పక్షమున, ఆ విశిష్ట (గుణయుక్త) పదార్థములయొక్క విశేష్యాంశములకువలె విశేణాంశములగు జాతి గుణాదులకును నైక్యము ప్రసక్తించునని వారు చెప్పెడిది సరికాదు. ఏలనన, సత్యాది పదార్థములు అసత్యత్వాదులకు విరుద్ధములగు వానిని తెల్పుచున్నవని వారు చెప్పెడి యర్థముననట్టి అసత్యత్వాదులకు ప్రతియోగి(విరోధ)రూపములగు విశేషణములకు నైక్యము ప్రసక్తించుటలేదా?

సమానాధికరణవాక్యమునందలి పదములు విశిష్టపదార్థమునకు విశేషణాంతరముతో (వేఱొక గుణముతో) సంబంధమును తెల్పుచున్నవను పక్షమున విశేషపదములకును పరస్పరము విశేషణవిశేష్యభావము ప్రసక్తించునని వారు చెప్పినది తగదు. ఏలనన, అట్టి దోషము ఆ పదముల అర్థములను స్మరించునపుడు గల్గునా? వానిని పరామర్శించు సమయమున గల్గునా? వాక్యార్థమును జెప్పునప్పుడు గల్గునా? ఆ పదముల యర్థముల స్మరించునపుడు గల్గునా? యని చెప్పతగదు. ఏలనన, వేఱువేఱుగ పదముల యర్థములు స్మరింపబడుటచే నొకదానితో మరొకదానికి సంబంధమే ప్రసక్తింపదు. పరామర్శించునపుడనియు చెప్పరాదు.ఏలనన, పరస్పరవిరుద్ధములు కాని గుణములొక్క పదార్థముగ నుండనివిగ మనము జూచుచున్నాము. అట్టి పదార్థము పరామర్శింపబడినపుడు ఆ గుణములును పరామర్శింపదగును. వాక్యార్థము జెప్పునట్టి సమయమున ననియును జెప్పదగదు. ఏలనన, అపుడన్నిపదములు గుణవిశిష్టమగు నొక్కటియే పదార్థమును తెల్పదగును. కావుననవి యొకదానితర్వాతనొకటి చొప్పుననే అర్థమును తెల్పవలెననెడి యొక దోషము నారోపించుట యుక్తముగాదు. మన రెండుకన్నులు అనేకగుణవిశిష్టమగు నొక్క పదార్థమును ఒకే సమయమున తెల్పుచుండలేదా? అట్లే అనేక గుణములతో కూడియున్న నొకపదార్థమును వాక్యమునందలి పదములన్నియు ఒకే సమయమున తెల్పుట శక్యమని

యెరుగునది. అవి ఒకదాని తర్వాత నొకటి చొప్పున అర్థములను తెల్పక, అన్నియు నొక్కమారే అర్థములను తెల్పుచో నిది ఉద్దేశ్యమనియు నిది ఉపాదేయమనెడి విభాగమును కల్గియుండుటయనెడి వాక్యలక్షణమునకు భంగమగుననుటయు అయుక్తము. ఏలనన, ఉద్దేశ్యోపాదేయవిభాగమనగా నది యర్థముగాదు. జ్ఞాతాజ్ఞాత విభాగమును గల్గియుండుటయని యర్థము. పదములన్నియు నొకేమారు విశిష్టపదార్థమును తెల్పుపక్షమున నిట్టి వాక్యలక్షణమునకు భంగములేదు. ఎట్లన, ఒకే వాక్యము ఒకే వస్తువునకుండు విశేషణములతో (గుణములతో) సంబంధము నొక్కమారుగ తెల్పవలసినప్పుడు ఒకే విశేషణము (గుణము)తో సంబంధము తెల్పబడలేదనియు నిట్టి జ్ఞాతాఽజ్ఞాతవిభాగపరామర్శము గల్గుచున్నది. కనుక పరామర్శసమయమున నట్టి విభాగము గల్గుట సంభవమే.

విశేషణములు భిన్నములగుటనుబట్టి విశేష్యములును భిన్నములగుననెడి నీ వాదము సహితము యుక్తము కాదు. ఏలనన, విశేషణములు భిన్నములైన, విశేష్యము భేదింపనిదిగ "దేవదత్తః శ్యామో యువా లోహితాక్షః" ఇత్యాది వాక్యములందు కనవ్పట్టుచున్నది. దేవదత్తుడు మనకు ప్రత్యక్షముగ కన్పించుటచే నిచట విశేషణములు విశేష్యమును భిన్నమైనదానినిగ తెలియజేయునవైనను, శ్యామవర్ణముగల దేవదత్తుడే యౌవనముగల దేవదత్తుడనియు యిట్లు తెలుసుకొనుచున్నామని వారు చెప్పెడిది సరికాదు. మనయెదుట కన్పించని పదార్థమును గూడనట్లే తెలియుచున్నాము. ఇట విశేష్యమొక్కటి యగుటవలనను, పదములన్నియును ఏకవిభక్తికములగుట వలనను విశేష్యమగు వస్తువొక్కటియేయవి తెలియుచున్నాము. "ఖండః ముండః పూర్ణశృంగః గౌః" అనుచోట పదములేకవిభక్తికములైనను విశేషణములు భిన్నములగుటచే విశేష్యముగూడ భిన్నమైనదిగా తెలియవచ్చు చున్నదేయని వారనవచ్చును. అట విశేషణములు విశేష్యము నొక్కదానినే తెల్పుచున్నవైనను ఒకే ఆవు బోడిగను కొమ్ములున్నదిగను నుండుట ప్రత్యక్షవిరుద్ధము. కావున నచట నావిశేషణములు విశేష్యమును భిన్నమైనదానినిగ తెల్పుచున్నవి. ఆవు మనయెదుట లేకున్నను ఒకే ఆవు బోడిదిగను కొమ్ములు గలదిగను కానేరదని తెలియుచున్నామే? అని వారడిగిన, దేవదత్తుడును ప్రత్యక్షముగ లేకపోయినను, శ్యామవర్ణముగల దేవదత్తుడే యౌవనముగను ఉండవచ్చునని తెలియుచున్నామే? అదెట్లని:, మనము మరల వారినడుగవచ్చును. కావున రెండు వాచకములును సమమే. ఇందు నిర్ణయమేదియనిన, ఏ యే గుణములు ఒకేవస్తువునందుండ దగినవో ఆ గుణములను తెల్పు విశేషణ పదములు, ఆవస్తువుయెదుట లేకున్నను దానిని భిన్నమైనదిగ తెల్పును. "ఖండః ముండః పూర్ణశృంగః గౌః" అనువాక్యము ఉదాహరణము. ఏయేగుణములు ఒకవస్తువునందు ఉండతగినవో వానిని తెల్పు విశేషణపదములు మాత్రము ఒకేవిశేష్యమును కల్గియున్నట్టియు సమానవిభక్తికములగు పదములు గల వాక్యమున, విశేష్యము నొక్కటిగనే (భిన్నముకానిదిగ) తెల్పునవగుచున్నవి. "దేవదత్తః శ్యామో యువా లోహితాక్షః" అను వాక్యము ఉదాహరణము.] బట్టి ఇచట సత్యజ్ఞానాది పదములన్నియును ఒకే అర్థమును తెల్పునవిగ కనవ్పట్టుచున్నవి.

భాష్య- ఆపదములు అనేకములగు గుణములను కల్గియుండు పదార్థమును తెల్పునవిగ నంగీకరించినను అవి ఒకే అర్థమును తెల్పుచున్నవనుటకు బాధకమేమియును లేదుకదా!

అద్వైతి- అర్థము చెప్పుట తెలియని అజ్ఞునివలె చెప్పుచున్నారే? ఒకే అర్థమును తెల్పుటయనగా వాక్యమునందలి పదములన్నియు ఒకే అర్థముకలవియగుటకదా! ఇట్లుండ అవి విశేషణములతో (గుణములతో) కూడియున్న పదార్థమును తెల్పునవగుచో విశేషణములకు (గుణములకు) పరస్పరము భేదముండుటచే వానిని తెల్పుపదములకును అర్థభేదము తప్పక యుండును. అందుచే నాపదములన్నియు నొకేఅర్థముగలవగుట కుదురదు.

భాష్య- అట్లన్నిపదములు నొకే అర్థమునే బోధించునవగుచో అవన్నియును పర్యాయపదములనగా సమానార్థపదములు కావలసివచ్చునే?

అద్వైతి- అవియొకే అర్థమును తెల్పునవైనను పర్యాయపదములు కాకుండుటను గూర్చి చెప్పెదను వినుము.

ఏతదుక్తం భవతి- లక్షణతః ప్రతిపత్తవ్యం బ్రహ్మ సకలేతరపదార్థవిరోధిరూపమ్. తద్విరోధిరూపం సర్వమనేన పదత్రయేణ ఫలతో వ్యుదస్యతే. తత్ర సత్యపదం వికారాస్పదత్వేన అసత్యాద్వస్తునో వ్యావృత్తబ్రహ్మపరమ్. జ్ఞానపదఞ్చ అన్యాధీనప్రకాశ జడరూపాత్ వస్తునో వ్యావృత్తపరమ్. అనన్తపదఞ్చ దేశతః కాలతః వస్తుతశ్చ పరిచ్ఛిన్నాత్ వ్యావృత్తపరమ్. న చ వ్యావృత్తిః భావరూపోఽభావరూపో వా ధర్మః, అపి తు సకలేతరవిరోధి బ్రహ్మైవ. యథా శౌక్ల్యాదేః కార్ష్ణ్యాదివ్యావృత్తిః తత్తత్పదార్థస్వరూపమేవ న ధర్మాన్తరమ్; ఏవమ్ ఏకస్యైవ వస్తునః సకలేతరవిరోధ్యాకారతామ్ అవగమయత్ అర్థవత్తరమ్ ఏకార్థమపర్యాయఞ్చ పదత్రయమ్. తస్మాదేకమేవ బ్రహ్మ స్వయంజ్యోతిః నిర్ధూతనిఖిలవిశేషమిత్యుక్తం భవతి.

- సామానాధికరణ్యమును సమర్థించుట-

(పదములన్నియు నొకేవిభక్తిగలవగుటచే) వాక్యమున నొకే అర్థమును తెల్పుటయే అభిప్రాయమని నిశ్చితము. అందుచే నావాక్యమునందు ప్రయోగింపబడిన పదములన్నియు [సత్యం అనగా వాస్తవమైనదనుట వాచ్యార్థము. మిథ్యాభూతమైనది (వాస్తవముకానిది) అనుట ఆ వాచ్యార్థమునకు విరుద్ధార్థము. మిథ్యాభూతము కానిది (బ్రహ్మము) అనుట దానికి విరుద్ధార్థము.

జ్ఞానమ్ అను పదమునకు చేతనమని వాచ్యార్థము. జడమనుట ఆ వాచ్యార్థమునకు విరుద్ధార్థము. జడముకానిది (బ్రహ్మము) అనుట దానికి విరుద్ధార్థము.

ఇట్లే అనంతం అను పదముయొక్క అర్థమును తెల్పుచున్నవని అద్వైతులు చెప్పుదురు.] వాని వాచ్యార్థములకు (అవి సామాన్యముగ తెల్పెడి అర్థములకు) ఏది విరుద్ధమైనదో దానికి స్వాభావికముగ విరుద్ధమైనదానిని తెల్పునవగుటచే ఆ అర్థమును మాత్రమే తెల్పునవగుచు నవన్నియును ఉపయుక్తములుగను, ఒకే అర్థమును తెల్పునవిగను, పర్యాయపదములు (సమానార్థపదములు) కానివిగను నిశ్చయింపబడుచున్నవి.

లక్షణమువలన (బ్రహ్మముయొక్క స్వాభావికమగు స్వరూపనిరూపణవాక్యములవలన) తెలియవలసిన బ్రహ్మము తనకంటె వేఱగు నన్నిపదార్థములకును విరుద్ధమగు స్వరూపముగలది. కావున "సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ" అనెడి యీ లక్షణవాక్యమునందలి సత్యం జ్ఞానం అనంతం అనెడి యీ మూడు పదములును బ్రహ్మమునకు విరుద్ధమగు పదార్థముల స్వరూపము వానికి లేదని తెల్పుచున్నవి. ఎట్లన, వికారమును (మార్పును) బొందునదగుటచే మిథ్యాభూతమగు (అసత్యమగు) పదార్థమునకంటె విలక్షణమగు బ్రహ్మమును సత్యం అను పదము తెల్పుచున్నది. వేఱొక పదార్థమునకధీనమగు ప్రకాశముగల (ఇతరవస్తువుచే ప్రకాశింపజేయబడు) జడపదార్థమునకంటె విలక్షణమైన బ్రహ్మమును జ్ఞానం అనుపదము తెల్పుచున్నది. దేశకాలవస్తుపరిచ్ఛేదము [పరిచ్ఛేదమనగా హద్దు అనుట. ఇది దేశ కాల వస్తుపరిచ్ఛేదములని మూడు విధములు. ఏదైననొక దేశమున మాత్రముండునదియగుట దేశపరిచ్ఛేదమనియు, ఏదైననొక కాలమున మాత్రముండునదగుట కాలపరిచ్ఛేదమనియు, ఏదైననొక వస్తువుగ మాత్రముగాని వస్తువునందుమాత్రముగగాని ఉండునదగుట వస్తుపరిచ్ఛేదమనబడును. బ్రహ్మమిట్టి త్రివిధపరిచ్ఛేదములేనిదని సామాన్యముగ వేదాంతులంగీకరింతురు] గల పదార్థమునకంటె విలక్షణమైన బ్రహ్మమును 'అనంతం' అను పదము తెల్పుచున్నది.

ఇట్లు ఇతరపదార్థములకంటె బ్రహ్మమునకుండు వైలక్షణ్యము భావరూపమగు (ఉన్నట్టి) [ప్రాభాకరులనెడి పూర్వమీమాంసకుల పక్షమునను, సిద్ధాంతి మతమునను ధర్మము భావరూపము. వైశేషికాదుల మత ప్రకారము అది అభావరూపము] ధర్మమా? లేక అభావరూపమగు (లేనట్టి) ధర్మమా? అని శంకింప నక్కఱలేదు. స్వేతర

సమస్తపదార్థములకు విరుద్ధమగు బ్రహ్మమే అదియుసు. ఎట్లనగా, నల్లనిపదార్థమునకంటె తెల్లనిదానికుండు వైలక్షణ్యము ఆపదార్థముయొక్క స్వరూపమేగాని మరొకధర్మముకానేరదు. [వైలక్షణ్యమనునది యొక ధర్మమనుచో నొక వస్తువుయొక్క ధర్మమా? వస్తువుయొక్క స్వరూపమునకంటె వేరైన దగుటచే అద్వైతము (బ్రహ్మమొక్కటియే కలదు, తదితరమైనదేదియును లేదనుట.) సిద్ధింపదు. ఇంతియే గాక నట్టి వైలక్షణ్యము వేరొక ధర్మమని నిరూపించుటయును దుర్లభము. ఏలనన, అట్లగుచో, బ్రహ్మమునకును దానికి విరుద్ధములగు వానికన్నిటికిని ఉండువైలక్షణ్యమను ధర్మమునకును బ్రహ్మస్వరూపమునకును ఉండిన వైలక్షణ్యము సహితము ఒక ధర్మమనియే చెప్పవలెనుగదా. ఈ వైలక్షణ్యమునకును బ్రహ్మస్వరూపమునకును ఉండు వైలక్షణ్యముగూడ నొక ధర్మమనియే చెప్పవలెను. ఇట్లు వైలక్షణ్యరూపములగు ధర్మములకు అవధిలేకుండుటచే అనవస్థాదోషము గల్గును.] ఇట్లీ మూడుపదములు నొకేపదార్థమును (బ్రహ్మమును) తనకంటె నితరములగు నన్నిపదార్థములకు విరుద్ధమైనదిగ తెల్పుచు మిక్కిలి ఉపయుక్తమగు అర్థము గలవియు, ఒకే అర్థమును (పదార్థమును) తెల్పనవియు, పర్యాయ (సమానార్థక) పదములు కానివియు నగుచున్నవి. కావున నీ వాక్యముచే బ్రహ్మమొక్కటియే స్వయంప్రకాశమైనదిగను విశేషణములేవియు లేనిదిగను తెల్పబడుచున్నది.

ఏవం వాక్యార్థప్రతిపాదనే సత్యేవ "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్, ఏకమేవాద్వితీయమ్" ఇత్యాదిభిః ఐకార్థ్యమ్. "యతో వా ఇమాని భూతాని జాయన్తే", "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్", "ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్" ఇత్యాదిభిః జగత్కారణతయా ఉపలక్షితస్య బ్రహ్మణః స్వరూపమిదముచ్యతే "సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ" ఇతి. తత్ర సర్వశాఖాప్రత్యయన్యాయేన కారణవాక్యేషు సర్వేషు సజాతీయవిజాతీయవ్యావృత్తమ్ అద్వితీయం బ్రహ్మావగతమ్. జగత్కారణతయా ఉపలక్షితస్య బ్రహ్మణోఽద్వితీయస్య ప్రతిపిపాదయిషితం స్వరూపం తదవిరోధేన వక్తవ్యమ్. అద్వితీయత్వశ్రుతిః గుణతోఽపి సద్వితీయతాం న సహతే. అన్యథా "నిరఞ్జనం నిర్గుణమ్" ఇత్యాదిభిశ్చ విరోధః. అతశ్చ ఏతల్లక్షణవాక్యమ్ అఖణ్డైకరసమేవ ప్రతిపాదయతి.

- ఈయర్థమే ఇతర శ్రుతులకును అనుగుణమైనదని నిరూపించుట -

ఇట్లు సత్యజ్ఞానాది పదములు ఒకే అర్థమును తెల్పుచున్నవను పక్షమున "సత్యం జ్ఞానం అనంతం బ్రహ్మ" అనెడి శ్రుతివాక్యము "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవా ద్వితీయమ్" (ఛా.6-2-1) ఓశ్వేతకేతూ! ఈ కన్పించెడి ప్రపంచమంతయును సృష్టికిపూర్వము ఒక్కటియును రెండవదిలేనియునగు సజాతీయవిజాతీయ భేదములులేక సన్మాత్రము(బ్రహ్మము)గనే యుండెను అనియు, నీమొదలగు శ్రుతివాక్యములతో నేకార్థమగును. మరియు "యతో వా ఇమాని భూతాని జాయంతే" (తై. భృగు.1) ఏపరబ్రహ్మమునుండి యీజంతువులు పుట్టుచున్నవో యనియు, "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" అనియు, "ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్" (ఐత. 1-1-1) సృష్టికిపూర్వము ఈ కన్పించెడి జగమంతయునొక్కటేయగు ఆత్మ(బ్రహ్మము)గనే యుండెననియు నిట్టిశ్రుతివాక్యములచే జగత్కారణమగు బ్రహ్మముయొక్క స్వరూపమును తెల్పునది ఈ శ్రుతి వాక్యము. సర్వశాఖాప్రత్యయన్యాయముచే [కాఠక,కాణ్వ,మాధ్యందిన,తైత్తిరీయశాఖలయందు దర్శపూర్ణమాస్యకర్మలు విధింపబడినవి. ఈ కర్మలను విధించునపుడు ఈ శాఖలలోనొక్కొక్క దానియందు ఒక్కొక్కవిశేషాంశము చెప్పబడి శాఖాంతరమున నట్టి విశేషాంశము కన్పించకున్నది. ఆ కర్మలను ఏశాఖప్రకారము అనుష్ఠించినను వాని స్వరూపము అన్నిటియందును ఒకే విధముగనే ఉండవలెననెడి నియమమునుబట్టి సర్వశాఖలయందు చెప్పబడిన సర్వవిధవిశేషణముల తోను వానినమష్ఠింపవలెననియు కావున నన్నిశాఖలందునువిధింపబడిన దర్శపూర్ణమాస్య కర్మములు భేదములేనివనియును పూర్వమీమాంసాశాస్త్రమున నిశ్చయింపబడెను. ఇందుచే అనేక వేదశాఖలలో నేదైననొకవిషయమునుగూర్చి చెప్పునపుడు కొన్నిటిలో కొన్నివిశేషాంశములు చెప్పకున్నను ఒకశాఖలోచెప్పినవి

వేరొకశాఖలో జేర్చుకొన వచ్చునని తెలియుచున్నది. దీనిని సర్వశాఖాప్రత్యయ న్యాయమందురు. పూ.మీ. 2-4-8 నుంచి 32సూత్రములు చూడుడు.] జగత్కారణమును ప్రతిపాదించెడి శ్రుతివాక్యములచే బోధింపబడిన బ్రహ్మము సజాతీయ విజాతీయ భేదములు లేనిదిగను అద్వితీయము (రెండవది లేనిది) గనుగదా! తెలియుచున్నది. ఇట్లు శ్రుతులందు జగత్కారణముగ తెలియబడు నట్టియు నద్వితీయమగు బ్రహ్మముయొక్క స్వరూపమిట్టిదని ప్రతిపాదించు నీ శ్రుతివాక్యము అట్టి బ్రహ్మస్వరూపమును విరోధములేనట్లుగదా ప్రతిపాదింపవలెను. బ్రహ్మము కన్న రెండవదేదియును లేనిదని చెప్పెడి శ్రుతివాక్యము గుణమాత్రమైనను రెండవదికలదని చెప్పనేరదు. అట్లుగానిచో నిరంజనం (అవయవరహితము) నిర్గుణమ్ (గుణరహితము) అనెడి శ్రుతివాక్యములు విరోధించును. కావున బ్రహ్మస్వరూపమును గూర్చిన యీలక్షణవాక్యము బ్రహ్మమునకు విశేషణములేవియులేవని ప్రతిపాదించుచున్నది.

నను చ, సత్యజ్ఞానాదిపదానాం స్వార్థప్రహాణేన స్వార్థవిరోధివ్యావృత్తవస్తుస్వరూపోపస్థాపనపరత్వే లక్షణా స్యాత్. నైష దోషః; అభిధానవృత్తేరపి తాత్పర్యవృత్తేః బలీయస్త్వాత్. సామానాధికరణ్యస్య హి ఐక్య ఏవ తాత్పర్యమితి సర్వసమ్మతమ్. నను చ, సర్వపదానాం లక్షణా న దృష్టచరీ. తతః కిమ్?-వాక్యతాత్పర్యావిరోధే సత్యేకస్యాపి న దృష్టా; సమభివ్యాహృతపదసముదాయస్య ఏతత్ తాత్పర్యమితి నిశ్చితే సతి ద్వయోః త్రయాణాం సర్వేషాం వా తదవిరోధాయ ఏకస్యైవ లక్షణా న దోషాయ. తథా చ శాస్త్రస్థైః అభ్యుపగమ్యతే. కార్యవాక్యార్థవాదిభిః లౌకికవాక్యేషు సర్వేషాం పదానాం లక్షణా సమాశ్రీయతే. అపూర్వకార్య ఏవ లిఙ్గాదేః ముఖ్యవృత్తత్వాత్, లిఙ్గాదిభిః క్రియాకార్యం లక్షణయా ప్రతిపాద్యతే. కార్యాన్వితస్వార్థాభిధాయినాం చ ఇతరేషాం పదానామ్ అపూర్వకార్యాన్విత ఏవ ముఖ్యార్థ ఇతి క్రియాకార్యాన్వితప్రతిపాదనం లాక్షణికమేవ. అతో వాక్యతాత్పర్యావిరోధాయ సర్వపదానాం లక్షణాఽపి న దోషః, అత ఇదమేవార్థజాతం ప్రతిపాదయన్తో వేదాన్తాః ప్రమాణమ్.

భాష్య - సత్యజ్ఞానాదిపదములు వాని వాచ్యార్థములనువదలి (సామాన్యముగ నవి తెల్పెడి అర్థములను తెల్పక) వానికి విరుద్ధములగు వేరగు వస్తుస్వరూపమును నిరూపించునవగుచోనది లక్షణార్థము (తాత్పర్యార్థము) అగునా?

అద్వైతి- ఇదొక దోషముకాదు. వాచ్యార్థమునకంటె తాత్పర్యార్థము అధికము. మరియు సామానాధికరణ్య మెప్పుడును ఐక్యమునే తెల్పునని అందరంగీకరించినదియేగదా?

భాష్య - వాక్యమునందలి అన్నిపదములకును లక్షణార్థమునే చెప్పుట ఎన్నడును చూడలేదే?

- వాక్యమునందలి అన్ని పదములకును లక్షణార్థమును చెప్పవచ్చుననుట -

అద్వైతి:- ఐననేమి? వాక్యముయొక్క తాత్పర్యమున కేదియు విరోధములేనప్పుడు ఆ వాక్యమునందలి ఒక్కపదమునకైనను లక్షణార్థమును స్వీకరించునట్లు కన్పించదు. ఐనచో వాక్యమునందలి పదములన్నియు నిట్టి అర్థమును తెల్పుటయే తాత్పర్య(అభిప్రాయ)మని నిశ్చితమగుచుండగా, దానికి వాచ్యార్థము నవలంబించుటచే ఏదైన విరోధముకల్గుచో నట్టివిరోధములేకుండుటకై ఒక్క పదమునకు లక్షణార్థమును జెప్పుకొనునట్లు ఆవాక్యము నందలి రెండుపదములకుగాని మూడుపదములకుగాని లేక నావాక్యమునందలి అన్నిపదములకుగాని లక్షణార్థమును చెప్పుకొనిన దోషమేదియునులేదు. ఇది శాస్త్రమునవలంబించువారెల్లరును అంగీకరించినదే. ఎట్లనగా,

- వాక్యమునందలి అన్నిపదములకుమ లక్షణార్థమునుజెప్పుట శాస్త్రీయమేనని నిరూపించుట -

ఏదైన నొక కార్యమును తెల్పుటయే వాక్యములకర్థమని వాదించెడి కొందరు పూర్వమీమాంసకులు (ప్రాభాకరులు) లోకవ్యవహారమున ప్రయోగింపబడు వాక్యములందుండు పదములన్నిటికిని లక్షణార్థమును (తాత్పర్యార్థమును) అవలంబించుచున్నారు. వారిమతప్రకారము విధ్యర్థకక్రియాపదములు మొదలగునవి అపూర్వకార్యమును (పూర్వమెన్నడును ప్రత్యక్షాది ప్రమాణాంతరములచే తెలియబడని జ్యోతిష్టోమాది కర్మములను) తెల్పునవగునపుడు మాత్రము (అట్టి కర్మములను విధించెడి వేదవాక్యములందుండునపుడు మాత్రము) ముఖ్యార్థమును (ఆకార్యమును కల్గజేయుట అనెడి అర్థము) కలవగుచున్నవి. కావున లోకవ్యవహారమున

ప్రయోగింపబడు వాక్యములందుండు విధ్యర్థక ప్రత్యయములు మొదలగునవి క్రియను (కార్యమును) లక్షణార్థముచే తెల్పుచున్నవి. [స్వర్గాది ఫలములను బొందుటకై జ్యోతిష్టోమాది యాగముల ననుష్ఠింపవలెనని అట్లు ఏదైనవొక కర్మను విధించువేదవాక్యములతో నుండు 'యజేత' (యజ్ఞము చేయవలసినది) అనెడి విధ్యర్థకక్రియాపదములు మాత్రము ముఖ్యార్థముకలవి (కార్యమొనర్చుటయనెడి అర్థముకలవి.) ఏలనన, వేదముకన్న వేరగు ప్రమాణమేది యును జ్యోతిష్టోమాది కర్మముల నాచరించుటచే స్వర్గాదిఫలములను పొందవచ్చునని నిరూపింపనేరదు. వేదమిట్లు చెప్పనియెడల స్వర్గాది ఫలములను పొందుటకై జ్యోతిష్టోమాది కర్మములనెవ్వడును ఆచరింపడు. లోకవ్యవహారమున వాడబడు వాక్యములందలి విధ్యర్థక క్రియాపదములకు (ఇదిచేయుము, దీనినిచేయవలెను, ఇత్యాదులకు) అట్టి ముఖ్యార్థము సంపూర్ణముగలేదు ఎట్లన ఒకడు విధించుటచే (ఆజ్ఞాపించుటచే) మరియొకడు చేయుకార్యమునకు అట్టి విధియే కారణముకాదు. ఇతరకారణములు సహితము గలవు. కావుననట్టి కార్యమునుజేయుటకై అతడా విధిచేతనేకాక ఇతరహేతువులచేతను ప్రేరితుడగుచున్నాడు. తన గోవును పాలుపితుకుమని ఇతరునిచే ఆజ్ఞాపింపబడినవాడు ఇతరుని ఆజ్ఞచేమాత్రమే గాక స్వప్రయోజనమువలనను ఆ కార్యమున ప్రవర్తించుచున్నాడు. కావున లోకవ్యవహారమున ప్రయోగింపబడువిధ్యర్థకక్రియాపదములు ముఖ్యార్థము గలవికావని పూర్వమీమాంసా శాస్త్రమున నిర్ణయింపబడెను. ఇట్లు లౌకికవాక్యములందలి విధ్యర్థకక్రియాపదములకు లక్షణార్థమే (తాత్పర్యార్థమే) గాని ముఖ్యార్థములేదు అను నిర్ణయము క్రమేణా ఆ వాక్యములందలి ఇతర పదములనుగూర్చియు ప్రవర్తించెను. అందుచే లౌకికవాక్యమువందు ప్రయోగింపబడిన పదములన్నియు లక్షణార్థమును మాత్రమే కలవని పూర్వమీమాంసకులు (ప్రాభాకరులు) వాదింతురు.] అందుచే నట్టి విధ్యర్థకవాక్య ములలోనుండి అట్టి క్రియతో (కార్యముతో) సంబంధించిన విషయములను తెలియజేయు ఇతరశబ్దములును అట్టి అపూర్వవాక్యముతో సంబంధించినవగుచో మాత్రమే ముఖ్యార్థముగలవగుచున్నవి. అట్లుగాక, మరొక లౌకికకార్యముతో సంబంధించినవగుచో నవి లక్షణార్థమును మాత్రమే కలవగును. కావున వాక్యముయొక్క అభిప్రాయమున ఏమియును విరోధము లేకుండుటకై ఆవాక్యమునందలి పదములన్నిటికివి లక్షణార్థము (తాత్పర్యార్థము) చెప్పుకొనిన దోషమేదియునులేదు. ఇట్టి అర్థములను ప్రతిపాదించునట్టి ఉపనిషద్వాక్యములే ఇందులకు ప్రమాణము.

ప్రత్యక్షాదివిరోధే చ శాస్త్రస్య బలీయస్త్వముక్తమ్. సతి చ విరోధే బలీయస్త్వం వక్తవ్యమ్. విరోధ ఏవ న దృశ్యతే, నిర్విశేషసన్మాత్రబ్రహ్మగ్రాహిత్వాత్ ప్రత్యక్షస్య. నను చ ఘటోఽస్తి పటోఽస్తీతి నానాకారవస్తువిషయం ప్రత్యక్షం కథమివ సన్మాత్రగ్రాహీ ఇత్యుచ్యతే? విలక్షణగ్రహణాభావే సతి సర్వేషాం జ్ఞానానామ్ ఏకవిషయత్వేన ధారావాహికవిజ్ఞానవత్ ఏకవ్యవహారహేతుతా ఏవ స్యాత్. సత్యమ్, తత్రైవ అత్ర వివిచ్యతే. కథమ్? ఘటోఽస్తీత్యత్ర అస్తిత్వం తద్భేదశ్చ వ్యవహ్రియతే; న చ ద్వయోరపి వ్యవహారయోః ప్రత్యక్షమూలత్వం సమ్భవతి, తయోః భిన్నకాలజ్ఞానఫలత్వాత్, ప్రత్యక్షజ్ఞానస్య చ ఏకక్షణవర్తిత్వాత్. తత్ర స్వరూపం వా భేదో వా ప్రత్యక్షస్య విషయ ఇతి వివేచనీయమ్. భేదగ్రహణస్య స్వరూపగ్రహణతత్ప్రతి యోగిస్మరణసవ్యపేక్షత్వా దేవ స్వరూపవిషయత్వమ్ అవశ్యాశ్రయణీయమితి న భేదః ప్రత్యక్షేణ గృహ్యతే. అతో భ్రాన్తిమూల ఏవ భేదవ్యవహారః.

ప్రత్యక్షాదిప్రమాణములకు శాస్త్రమునకు విరోధముసంభవించుచో శాస్త్రమే ప్రబలమని చెప్పబడెను. అట్టి విరోధమున్నచోగదా శాస్త్రమునకు ప్రాబల్యము కలదని చెప్పదగును. ప్రత్యక్షప్రమాణము సహితము అట్టి నిర్విశేషసన్మాత్రమగు (విశేషములేవియులేని సత్తా (ఉనికి) మాత్రమగు) బ్రహ్మమునే తెల్పుచున్నదిగదా.

భాష్య - ఘటము కలదు, పటము కలదు, అని ఇట్లు నానావిధాకారములుగల పదార్థములను తెల్పునట్టి ప్రత్యక్షప్రమాణము, సన్మాత్రము (సత్తామాత్రము) ను తెల్పునదగుట ఎట్లు సంభవము? మరియు (ఘటజ్ఞానము

మొదలగు) అన్నిజ్ఞానములును వేరువేరువిషయములను గూర్చినవిగానివై ఒకేవిషయమును గూర్చినవగుచో ధారావాహికజ్ఞానము (ఒకవస్తువునందే వరుసగా పుట్టి ఒక్కవిధముగా నుండెడి అనేకజ్ఞానముల పరంపర ధారావాహికజ్ఞానమనబడును) వలె నవి యొకటియే విషయమునుగూర్చిన వ్యవహారమునకు మాత్రము హేతువు కావలసివచ్చునే?

- భేదజ్ఞానము భ్రాంతిమూలకమని నిరూపించుట -

అద్వైతి - సత్యము. ఐనను దీనిని విమర్శించి చూపెదను. 'ఘటము కలదు' అనునపుడు ఘటముయొక్క సత్తయును (ఉనికియును) దానికుండు భేదమును వ్యవహరింపబడుచున్నవి (వ్యవహారమున తెలియబడుచున్నవి). ఐనచో నీ రెండువ్యవహారములును ప్రత్యక్షజ్ఞానము వలన మాత్రమే కలుగుట అసంభవము.

[ప్రత్యక్తత్త్వప్రదీపికయను గ్రన్థమున శ్రీచిత్సుఖాచార్యులవారు ఈ వాదమును వివరించి యున్నారు:-

ప్రత్యక్షప్రమాణము ఏదైన నొక వస్తుస్వరూపమును, ఇతరవస్తువులనుండి దానికిగలభేదమును ఈ రెంటిని తెల్పుచున్నదనుచోనది ముందుగ భేదమునుదెల్పి తర్వాత స్వరూపమును తెల్పుచున్నదా?లేక స్వరూపభేదములు రెంటిని ఏకకాలముననే తెల్పుచున్నదా? విచారించవలెను.

అది ముందుగ భేదమును తర్వాత స్వరూపమును తెల్పుచున్నదని చెప్పతగదు. ఏలనన, ఏవైన రెండుపదార్థములకుండు భేదమును తెలుసుకొనవలెనన్న వాని స్వరూపములను ముందుగ తెలుసుకొని ఉండవలెనుగదా. కావున స్వరూపజ్ఞానము భేదజ్ఞానముకలుగుటకు కారణమైనది. కార్యభూతమగు భేదజ్ఞానము స్వకారణభూతమగు స్వరూపజ్ఞానమునకు ముందుగనే కల్గనేరదు.

అది స్వరూపమును భేదమును ఈ రెంటిని ఏకకాలమున తెల్పుచున్నదనియు చెప్పతగదు. ఏలనన, ఈపైన కన్పరచిన ప్రకారము భేదజ్ఞానమును స్వరూపజ్ఞానమును ఈరెండును కార్యకారణములగుటచే నవి ఏకకాలమున కల్గనేరవు.

అది ముందుగ స్వరూపమునుదెల్పి తర్వాత భేదమును తెల్పుచున్నదనియును చెప్పతగదు. ఏలనన, ప్రత్యక్షజ్ఞానము క్షణమాత్రముండునదిగాన నది ముందొకకార్యమును (స్వరూపమును తెల్పుటయనెడి కార్యమును) జేసి తర్వాతనొక (భేదమును తెల్పుటయను) కార్యమును జేయుచున్నదనుచో ఆరెండుకార్యములకు మధ్యననుండు వ్యవధానమిట్టిదని తెలియుట దుర్లభము. కావున భేదమును ప్రత్యక్షజ్ఞానము తెల్పజాలదు.] ఏలనన, అవి భిన్నకాలములందుండెడి జ్ఞానములవలన గల్గునవి. ప్రత్యక్షజ్ఞానము ఒక్క క్షణము మాత్రముండునట్టిది గదా. మరియు ప్రత్యక్షజ్ఞానమునకు విషయమగునది ఘటముయొక్క స్వరూపమా? దానికుండు భేదమా? ఏదైననొక పదార్థమునకుండు భేదమును తెల్సుకొనవలెనన్న ఆపదార్థముయొక్క స్వరూపమునుగూర్చిన జ్ఞానమును ఆ పదార్థముగాని పదార్థమును (తదితరమగు వేరొక పదార్థమును) గూర్చిన స్మరణమును (తలంపును) ఆవశ్యకములు. కావున ప్రత్యక్షజ్ఞానమునకు ఘటస్వరూపము మాత్రమే విషయమగునదని చెప్పతగును. అందుచే (దానియందలి) భేదము ప్రత్యక్షజ్ఞానముచే తెల్పబడదు. కావున భేదవ్యవహారము (భేదజ్ఞానము) భ్రాంతిమూలమైనదని సిద్ధము.

కిఞ్చ, భేదో నామ కశ్చిత్పదార్థో న్యాయవిద్భిః నిరూపయితుం న శక్యతే. భేదస్తావత్ న వస్తుస్వరూపమ్, వస్తుస్వరూపే గృహీతే స్వరూపవ్యవహారవత్ సర్వస్మాత్ భేదవ్యవహారప్రసక్తేః. న చ వాచ్యం స్వరూపే గృహీతేఽపి భిన్న ఇతి వ్యవహారస్య ప్రతియోగిస్మరణసవ్యపేక్షత్వాత్ తత్ స్మరణాభావేన తదానీమేవ న భేదవ్యవహార ఇతి. స్వరూపమాత్రభేదవాదినో హి ప్రతియోగ్యపేక్షా చ న ఉత్ప్రేక్షితుం క్షమా, స్వరూపభేదయోః స్వరూపత్వావిశేషాత్. యథా స్వరూపవ్యవహారో న ప్రతియోగ్య

పేక్షః, భేదవ్యవహారోఽపి తథైవ స్యాత్. హస్తః కర ఇతివత్ ఘటో భిన్న ఇతి పర్యాయత్వం చ స్యాత్, నాపి ధర్మః. ధర్మత్వే సతి తస్య స్వరూపాత్ భేద అవశ్యాశ్రయణీయః, అన్యథా స్వరూపమేవ స్యాత్. భేదే చ తస్యాపి భేదః తద్ధర్మః తస్యాపి ఇత్యనవస్థా. కిఞ్చ జాత్యాదివిశిష్టవస్తుగ్రహణే సతి భేదగ్రహణం, భేదగ్రహణే సతి జాత్యాదివిశిష్టవస్తుగ్రహణమితి అన్యోఽన్యాశ్రయణమ్. అతో భేదస్య దుర్నిరూపత్వాత్ సన్మాత్రస్యైవ ప్రకాశకం ప్రత్యక్షమ్.

-భేదమనగా నేదైననొక వస్తువుయొక్క స్వరూపముకాదు -

మరియు భేదమనగా ఏదైననొకవస్తువుయొక్క ధర్మము (గుణము) అనరాదు. ఎట్లన, వస్తువుయొక్క స్వరూపముకంటె దానిధర్మము (గుణము) భిన్నమైనది. కావున ధర్మమగుభేదము స్వరూపమునకంటె భిన్నమైనదని తప్పక అంగీకరింపవలెను. అట్లుగాకున్న స్వరూపమే ధర్మమనవలయును. స్వరూపమునకంటె ధర్మమనబడు భేదము భిన్నమైనది (భేదముకలది) అన్నచో భేదమనగా ధర్మమనెడి నీ మతప్రకారము 'భేదము కలది' అనగా ధర్మముకలదిగాన, ధర్మముకలదగునట్టి యీభేదమునకంటెను అది కల్గియున్నట్టి భేదమనబడు ధర్మము భిన్నమైనది (భేదముకలది) యని చెప్పవచ్చును. అట్లే ఈ భేదమునకంటెను ఇదికల్గి యున్న భేదమనబడు ధర్మము భిన్నమైనది (భేదముకలది) అని చెప్పవచ్చును. ఇట్లీవాదమున లెక్కలేని భేదములు ప్రసక్తించును. కావున నీ వాదమున అనవస్థాదోషముకలదు. [అనవస్థ - హద్దులేనిది అనగా అంతములేనివాదము. ఏదైననొకదానిని ఉపపాదించునపుడు దానికి తగిన హేతువులచే సమర్థించుటను తర్కమందురు. అప్పుడొకదానిని సమర్థించుటకై వేరొకదానిని సమర్థింపవలసి వచ్చుటయు అందులకై వేరొకహేతువు కావలసివచ్చుటయు దానిని ప్రతిపాదించుటకై మరల వేరొకదానిని ప్రతిపాదింపవలసి వచ్చుటయు, అందులకై వేరొక హేతువు కావలసివచ్చుటయు నిట్లు ప్రతిపాదింపవలసిన అంశములును సమర్థించు హేతువులును హద్దులేకుండ పోవునట్టి తర్కమును అనవస్థయందురు. దీనిని శాస్త్రకారులంగీకరింపరు. ఇది తర్కముననొక దోషము. దీనినే అనవస్థాదోషమందురు మరియు భేదమనగా, నేదైననొక పదార్థముయొక్క ధర్మము (గుణము) అనువాధమున మరొక దోషము సహితము కలదు. ఎట్లన, జాతి మొదలగు ధర్మములతో గూడియున్న పదార్థమును తెలియుటచేతనేగదా దానికుండు జాత్యాది ధర్మలు తెలియబడును. మఱియు నట్టి జాత్యాది ధర్మములను తెలియుటచేతనేగదా అట్టి ధర్మములతో గూడియున్న పదార్థమును తెలియగలుగుదుము. ఇట్లు ధర్మములను తెలియుటకై అట్టిధర్మములతో గూడియున్న పదార్థమును గూర్చిన జ్ఞానము అవశ్యకమగుట వలన, ధర్మములతో గూడియున్నట్టి పదార్థమును తెలియుటకై దాని ధర్మములను గూర్చిన జ్ఞానమావశ్యకమగుటవలన నీ వాదమున అన్యోన్యాశ్రయ దోషముగలదు. [రెండు వస్తువులను తెలియవలెనన్న ఒకదాని యపేక్ష మరొకదానికి కలిగియుండుట అన్యోన్యాశ్రయ దోషమనబడును. ఇదియును తర్కసంబంధమైనయొక దోషమే. ఇట్టి దోషముతో కూడిన వాదము ప్రామాణికముగా అంగీకరింపబడదు.] అందుచే భేదమనగా నిట్టిదని నిరూపించుటయశక్యము. కావున ప్రత్యక్ష జ్ఞానము సన్మాత్రమును అనగా సత్తును (ఉనికిని) మాత్రమే తెలుపుచున్నదనుట యుక్తము.

కిఞ్చ ఘటోఽస్తి, పటోఽస్తి, ఘటోఽనుభూయతే, పటోఽనుభూయత ఇతి సర్వే పదార్థాః సత్తానుభూతిఘటితా ఏవ దృశ్యన్తే. అత్ర సర్వాసు ప్రతిపత్తిషు సన్మాత్రమనువర్తమానం దృశ్యత ఇతి తదేవ పరమార్థః. విశేషాస్తు వ్యావర్తమానతయా అపరమార్థాః రజ్జుసర్పాదివత్, యథా రజ్జుః అధిష్ఠానతయా అనువర్తమానా పరమార్థసతీ; వ్యావర్తమానాః సర్పభూదళనామ్బుధారాదయో ఽపరమార్థాః. నను చ రజ్జుసర్పాదౌ రజ్జురియం న సర్ప ఇత్యాది రజ్జ్వాద్యధిష్ఠానయాథార్థ్యజ్ఞానేన బాధితత్వాత్ సర్పాదేః అపారమార్థ్యమ్; న వ్యావర్తమానత్వాత్; రజ్జ్వాదేరపి పారమార్థ్యం, నానువర్తమానతయా, కిన్తు అబాధితత్వాత్. అత్ర తు ఘటాదీనామబాధితానాం కథమపారమార్థ్యమ్? ఉచ్యతే. ఘటాదౌ దృష్టా వ్యావృత్తిః, సా కింరూపేతి వివేచనీయమ్; కిం ఘటోఽస్తీత్యత్ర పటాద్యభావః; సిద్ధం తర్హి ఘటోఽస్తీత్యనేన పటాదీనాం బాధితత్వమ్; అతో బాధఫలభూతా విషయనివృత్తిః వ్యావృత్తిః, సా వ్యావర్తమానానామ్ అపారమార్థ్యం సాధయతి, రజ్జువత్ సన్మాత్రమబాధితమనువర్తతే, తస్మాత్ సన్మాత్రాతిరేకి సర్వమపరమార్థః.

ప్రయోగశ్చ భవతి- సత్ పరమార్థః అనువర్తమానత్వాత్ రజ్జుసర్పాదౌ రజ్జ్వాదివత్. ఘటాదయోఽపరమార్థాః వ్యావర్తమానత్వాత్ రజ్జ్వాద్యధిష్ఠానసర్పాదివదితి. ఏవం సత్యమనువర్తమానా అనుభూతిరేవ పరమార్థః. సైవ సతీ.

- అనువర్తమానమగుటవలన సన్మాత్రమే పరమార్థమని నిరూపించుట -

'ఘటము కలదు' 'పటము కలదు'; ఘటము అనుభవింపబడుచున్నది (తెలియవచ్చుచున్నది). పటము అనుభవింపబడుచున్నది. అనెడి వ్యవహారమునుబట్టి ఘటపటాది సమస్తపదార్థములును సత్త (ఉనికి) తోను అనుభూతి (జ్ఞానము)తో [జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలలో బాహ్యేంద్రియవ్యాపారముచే విషయజ్ఞానముగ్గలదశ జాగ్రత్తు. బాహేంద్రియవ్యాపారము లేకయే అంతఃకరణవ్యాపారముచే జాగ్రత్సంస్కారమువలన విషయములను పరీక్షించు దశ స్వప్నము. బాహేంద్రియఅంతఃకరణ వ్యాపారములన్నియునుడుగగా జ్ఞానమే లేనిదశ సుషుప్తి.

జాగ్రదవస్థయందు ఘటపటాది పదార్థములు తెలియుచున్నవి. అందుచే ఘటజ్ఞానమని పటజ్ఞానమనియు నిట్లు వానినిగూర్చిన జ్ఞానము కలదు. ఘటపటాది పదార్థములు ఒకదాని కంటె నొకటి వేఱుగను అనేకములుగను గన్పట్టుచున్నను జ్ఞాన మొక్కటిగ నొకేవిధముగ గన్పట్టుచున్నది.

అట్లే స్వప్నావస్థయందును ఘటపటాది పదార్థములు తెలియుటచే నిట్టి జ్ఞానమప్పుడును కలదు. జాగ్రదవస్థయందు తెలియవచ్చు ఘటపటాదిపదార్థములెక్కువకాలముండునవి. స్వప్నావస్థయందుండు పదార్థములు స్వప్నమున్నంతవఱకే యుండునవి. ఇదియే యీ రెండవస్థలకును గల భేదము.

ఇట్లొక్కటియును, ఒకేవిధమునగు జ్ఞానము సుషుప్త్యవస్థయందును గలదు. ఏలనన, నిద్రలేచినవాడు సుఖముగ నిద్రించితిననియు నితరమేమియు నెఱుగననియు అనుటచే అజ్ఞానము స్మరింపబడుచున్నది. ఏదైన నొక వస్తుజ్ఞానముండినగదా నది స్మరింపబడుట. తన తల్లిని గూర్చిన జ్ఞానమున్నవానికి గదా, ఈమె తనతల్లియనెడి స్మరణము గల్గుట. కావుననపుడును అజ్ఞానమునుగూర్చిన జ్ఞానము కలదు. అందుచే జాగ్రత్స్వప్నావస్థల యందలి జ్ఞానము సుషుప్త్యవస్థయందును ఉండునని నిశ్చితము.

ఈ మూడు అవస్థలయందును ఒక్కొక్క విధమగు జ్ఞానము కలదు. ఈ జ్ఞానము ఈ అవస్థలుకల్గు నొక్క రోజుననేగాక రోజులు వారములు మాసములు సంవత్సరములు యుగములు కల్పముల కొలదిగ, స్థిరముగ నుండునది. కావున నిది 'సత్త'నబడును. ఇది జ్ఞానస్వరూపమగుటచే 'చిత్' అనబడును. ప్రతివాడును తానుండవలెననుకొనుటచే నందరికిని దీనియందు ప్రీతిగలదు. అందుచే నిది ఆనందమనబడును. ఇట్లు సచ్చిదానందమగు జ్ఞానమే అనుభవాత్మకమైనందున 'అనుభూతి' అనియును, సమ్యగ్వేత్తి బాగుగ తెల్పుకొనునది అనెడి వ్యుత్పత్తిచే సంవిత్ అనియును అతతి - సంతతభావేన జాగ్రదాదిసర్వాసు అవస్థాసు అనువర్తతే అనగా జాగ్రదాది సర్వావస్థలయందును నెల్లప్పుడుండునదనెడి వ్యుత్పత్తిచే ఆత్మ యనియును శాస్త్రమున వ్యవహరింప బడుచున్నది. ఇట్లద్వైతులు చెప్పుదురు.] ఏర్పఱుపబడినట్లే తెలియవచ్చుచున్నవి. ఇట్లు ఘటపటాదులను గూర్చిన సకలానుభవములందును సన్మాత్రమే (ఉనికియే) అనువర్తమానముగ [సామాన్యముగ ననేక వస్తువులందుండుట 'అనువర్తమాన' మనబడును. ఉదా:-బంగారము దానితో చేయబడిన అన్ని నగలయందును కలదు. కావున హిరణ్యము 'అనువర్తమాన'మగుచున్నది. ఇట్లనేక వస్తువులందుండక ప్రతివస్తువునందును మారునది 'వ్యావర్తమాన' మనబడును. ఉదా:-ఒక ఆభరణమున నున్న బంగారము దానిని వేరు ఆభరణముగ మార్చినపుడును ఆ హిరణ్యమే నామరూపములు మారినదగుటచే నది వ్యావర్తమాన మనబడుచున్నది.

హిరణ్యమువలె అనువర్తమానమైనది (మారకుండునది) నిత్యమనియు, నామరూపములు మారునది (వ్యావర్తమానమగునది) నశ్వరమనియు శాస్త్రజ్ఞులు నిశ్చయించిరి. "అస్తి భాతి ప్రియం రూపం నామ

చేత్యంశపంచకమ్। ఆద్యం త్రయం బ్రహ్మరూపం, జగద్రూపం తతో ద్వయమ్॥" లోకమున నుండు ప్రతిపదార్థమును ఉన్నది అని చెప్పబడుటచే 'సత్' అనియు, నామరూపములచే తెలియబడుచు మారుచుండుటచే 'చిత్' అనియు, ప్రతిపదార్థమును ఇష్టమైనదిగాన 'ఆనంద'మనియు అనబడుచున్నవి.అనగా ప్రతిపదార్థమునందు సత్, చిత్, ఆనందములు సమానముగ కలవు. కావున నవి అనువర్తమానములగుటచే 'నిత్య'ములును బ్రహ్మముయొక్క రూపములనబడుచున్నవి. వ్యావర్తమానములగుటచే నామరూపములు మారుచు అనిత్యములగుచు జగద్రూపము లనబడుచున్నవి. కావున 'జగన్మిథ్య' (అసత్యము) 'బ్రహ్మసత్యము' అన్నట్లు నామరూపాత్మకమై, సచ్చిదానందాత్మకమై, నిత్యమగు బ్రహ్మమే పరమార్థమని పైనిర్ణయముచే అద్వైతులు చెప్పుదురు.] అనగా ఘటము తెలియవచ్చునపుడు పటాదులు తెలియకున్నను, ఘటముకలదు పటముకలదు అనియిట్లు అన్ని పదార్థములందును సన్మాత్రము (ఉనికి) సర్వసాధారణముగ నున్నట్లు గన్పడుటచే సన్మాత్రమే పరమార్థము అనగా సత్యము. విశేషములు (ఘటపటభేదములు) వ్యావర్తమానములుగ (ఘటము తెలియవచ్చునపుడు ఘటేతరములగు పటాదుల నామరూపములు తెలియనివిగ) కన్పట్టుచున్నందున అపరమార్థములు (అసత్యములు). ఎట్లన చీకటియందు త్రాడును సర్పముగనో, భూమిపగులు (నెఱియ)గనో, నీటిధారగనో భ్రాంతిచెంది దీపముతో చూచునపుడు భ్రాంతి పోయి అధిష్ఠానమగుటచే అనువర్తమానమగు త్రాడుమాత్రమే పరమార్థముగను, వ్యావర్తమానములగుటచే సర్పభూదళనాదులు అపరమార్థములు (అసత్యములు)గను తెలియబడుచున్నవి గదా.

భాష్య - చీకటియందు త్రాడును సర్పభూదళనాదులుగ భ్రమించి, దీపమువెలుగున చూచుటచే అధిష్ఠానమగు త్రాటినిగూర్చిన యథార్థజ్ఞానముచే భ్రమ బాధింపబడుటచే అపరమార్థములుగ (అసత్యములుగ) నెన్నబడుచున్నవేగాని అవి వ్యావర్తమానములగుటచే అసత్యములుగ నెన్నబడుచుండలేదే? అట్లే త్రాడును బాధింపబడకుండుటచే పరమార్థముగ (సత్యముగ) నెన్నబడు చున్నదేగాని అనువర్తమానమగుటచే నది ఎట్టిదిగ నెన్నబడుచుండలేదే? ప్రకృతమున ఘటపటాదులట్లు బాధింపబడుచుండలేదుగాన నవి అపరమార్థములని (అసత్యములని) ఎట్లు చెప్పదగును?

అద్వైతి - ఘటపటాదులందు కన్పడెడి వ్యావృత్తి (మారుట) ఎట్టిదని విచారించిన ఘట పటాదిపదార్థములు లేవనియా? అట్లగుచో ఘటముకలదన్నమాత్రముచే పటాది పదార్థములు బాధింపబడుట సిద్ధించును. కనుక ప్రకృతమున నిట్లు బాధింపబడుటయనెడి విషయనివృత్తియే వ్యావృత్తియని స్పష్టము. ఇట్టి వ్యావృత్తియే వ్యావర్తమానములగు పదార్థములు అపరమార్థములు (అసత్యములు) అని నిరూపించుచున్నది. రజ్జుసర్ప దృష్టాంతమున రజ్జువువలె సన్మాత్రము బాధింపబడనిదై అనువర్తించుచున్నది. కావున నట్టి సన్మాత్రమునకంటె వ్యతిరిక్తమైనదంతయును అపరమార్థము (అసత్యము). ఇందులకు అనుగుణముగ ప్రయోగము [న్యాయశాస్త్రాను గుణమగు వాదమునకు తగిన వాక్యసందర్భము ప్రయోగమనబడును. ఇది ప్రతిజ్ఞ, హేతువు, ఉదాహరణము, ఉపనయము, నిగమనము అనెడి ఐదు అవయవములు గలదని నైయాయికులు చెప్పుదురు. ప్రతిజ్ఞ, హేతువు, ఉదాహరణము అనునవి మూడు మాత్రమే అవయవములని మీమాంసకులు చెప్పుదురు. మరి కొందరు హేతువు, ఉదాహరణము ఉపనయము అనునవి మూడుమాత్రము అవయవములని చెప్పుదురు. ఉదాహరణము, ఉపనయమను రెండుమాత్రము అవయవములని బౌద్ధులు చెప్పుదురు. జిజ్ఞాసా, సంశయము, శక్యప్రాప్తి, ప్రయోజనము, సంశయవ్యుదాసమను నీ ఐదింటితోజేర్చి అవయవములు పదియని ప్రాచీనులగు నైయాయికులు చెప్పుదురు.] సహితము గలదు. ఎట్లనగా:

ప్రతిజ్ఞ - సన్మాత్రమే పరమార్థము.
హేతువు- అనువర్తమానమగుటవలన,
ఉదా-రజ్జు సర్పదృష్టాంతమున రజ్జువు పరమార్థముగ గన్పట్టుచున్నదిగదా. అట్లే,

ప్రతిజ్ఞ - ఘటపటాది పదార్థములు అపరమార్థములు
హేతువు - వ్యావర్తమానములగుటవలన,
ఉదా - రజ్జువును గూర్చి భ్రమింపబడిన సర్పాదులు అపరమార్థములుగ (అసత్యములుగ) గన్పడుచున్నదిగదా. కనుక, నిట్లు అనువర్తమానమగు అనుభూతియే పరమార్థము (సత్యము) ఆ యనుభూతియే సన్మాత్రమును.

నను చ సన్మాత్రమనుభూతేః విషయతయా తతో భిన్నమ్. నైవమ్. భేదో హి ప్రత్యక్షావిషయత్వాత్ దుర్నిరూపత్వాచ్చ పురస్తాదేవ నిరస్తః. అత ఏవ సతోఽనుభూతివిషయభావోఽపి న ప్రమాణపదవీమనుసరతి; తస్మాత్ సదనుభూతిరేవ. సా చ స్వతస్సిద్ధా. అనుభూతిత్వాత్; అన్యతః సిద్ధౌ ఘటాదివత్ అనుభూతిత్వప్రసఙ్గః; కిఞ్చ అనుభావాపేక్షా చ అనుభూతేః నశక్యా కల్పయితుమ్; సత్తయైవ ప్రకాశమానత్వాత్; న హి అనుభూతిః వర్తమానా ఘటాదివత్ అప్రకాశా దృశ్యతే; యేన పరాయత్తప్రకాశా అభ్యుపగమ్యేత.

భాష్య - అనుభూతివలన సన్మాత్రము తెలియబడుచున్నది. కావున అది అనుభూతికి విషయమైనదగుచు అనుభూతికంటెను వేరైనిదిగ తెలియవచ్చుచున్నది. అందుచే సన్మాత్రమునకును అనుభూతికిని భేదము గలదే?

అద్వైతి - అది సరికాదు. ప్రత్యక్ష ప్రమాణమునకు గోచరము గానందున, నిట్టిదని నిరూపింపనలవిగానందునను భేదమనునది యొక్కటియును లేనేలేదని యింతకుపూర్వము ప్రతిపాదింపబడెనుగదా. అందుచే సన్మాత్రము అనుభూతికి (జ్ఞానమునకు) విషయభూతమైన దనుటయును, అప్రామాణికముగాదు. కావున సన్మాత్రమే యనుభూతి, ఈరెండును ఒకటియే. ఇట్టి యనుభూతి స్వతస్సిద్ధమైనది (తనంతటతానే ప్రకాశించునది). ఇందులకు కారణము ఇది అనుభూతియగుటయే. ఘటపటాది పదార్థములవలె అనుభూతియును వేఱొకదానినుండి సిద్ధించునదగుచో (వేరొకదానిచే ప్రకాశింపజేయబడునట్టిదగుచో) ఘటపటాది పదార్థములు అనుభూతి (జ్ఞానము) కానివి యగునట్లు ఇదియును అనుభూతి (జ్ఞానము) కానిదని ప్రసక్తించును. మరియు అనుభూతి తనసత్త (ఉనికి) మాత్రముచేతనే ప్రకాశించునదియైనందున నది తనను ప్రకాశింపజేయుటకై వేరొకదాని యపేక్షకలదని సంకల్పించుట అవశ్యకము. ఏలనన, అనుభూతి తానుండియు ప్రకాశింపని (తెలియరాని)దగు పక్షమునగదా తాముండియు ప్రకాశింపని (తెలియరాని) ఘటపటాది పదార్థములవలె నిదియును తనను ప్రకాశింపజేయుటకై వేఱొకదాని నపేక్షించును. ఒకవేళ మీరిట్లు తలచెదరా?

అథైవం మనుషే- ఉత్పన్నాయామపి అనుభూతౌ విషయమాత్రమవభాసతే, ఘట అనుభూయత ఇతి. న హి కశ్చిత్ ఘటోఽయమితి జానన్ తదానీమేవ అవిషయభూతామ్ అవిదంభావామ్ అనుభూతిమపి అనుభవతి. తస్మాత్, ఘటాదిప్రకాశనిష్పత్తౌ చక్షురాదికరణసన్నికర్షవత్ అనుభూతేః సద్భావ ఏవ హేతుః; తదనన్తరమ్ అర్థగతకాదాచిత్కప్రకాశాతిశయ లిఙ్గేనానుభూతి రనుమీయతే; ఏవం తర్హి అనుభూతేః అజడాయా అర్థవత్ జడత్వమాపద్యేత ఇతి చేత్, కిమిదమజడత్వం నామ? న తావత్ స్వసత్తాయాః ప్రకాశావ్యభిచారః, సుఖాదిష్వపి తత్సంభవాత్; న హి కదాచిదపి సుఖాదయస్సన్తో నోపలభ్యన్తే; అతోఽనుభూతిః స్వయమేవ నానుభూయతే, అఙ్గానన్తరం స్ఫురితోఽఙ్గుల్యగ్రస్య స్వాత్మస్పర్శవత్ అశక్యత్వాదితి. తదిదమ్ అనాకలితానుభవవిభవస్య స్వమతివిజృమ్భితమ్, అనుభూతివ్యతిరేకిణో విషయధర్మస్య ప్రకాశస్య రూపాదివత్ అనుపలబ్ధేః; ఉభయాభ్యుపేతానుభూత్యా ఏవాశేషవ్యవహారోపపత్తౌ ప్రకాశాఖ్యధర్మకల్పనానుపపత్తేశ్చ. అతో నానుభూతిరనుమీయతే. నాపి జ్ఞానాన్తరసిద్ధా. అపి తు సర్వం సాధయన్తి అనుభూతిస్స్వయమేవ సిద్ధ్యతి.

ప్రయోగశ్చ - అనుభూతిః అనన్యాధీన స్వధర్మవ్యవహారా, స్వసంబన్ధాత్, అర్థాన్తరే తద్ధర్మవ్యవహారహేతుత్వాత్; యః స్వసంబన్ధాత్ అర్థాన్తరే యద్ధర్మవ్యవహారహేతుః, స తయోః స్వస్మిన్ అనన్యాధీనో దృష్టః, యథా రూపాదిః చాక్షుషత్వాదౌ. రూపాదిర్హి పృథివ్యాదౌ స్వసంబన్ధాత్ చాక్షుషత్వాది జనయన్ స్వస్మిన్న రూపాదిసంబన్ధాధీనః చాక్షుషత్వాదౌ. అతోఽనుభూతిరాత్మనః ప్రకాశమానత్వే ప్రకాశత ఇతి వ్యవహారే చ స్వయమేవ హేతుః.

- పదార్థములందుండెడి ప్రకాశమునుబట్టి అనుభూతి అనుమానముచే తెల్పదగినదనిశంకించుట -

అనుభూతి (జ్ఞానము) కల్గినను 'ఇది ఘటము' అని యిట్లు విషయము (ఘటాది పదార్థము)మాత్రమే ప్రకాశించు (తెలియవచ్చు) చున్నది. ఏలనన, యెవ్వడును 'ఇది ఘటము' అని తెల్పికొనుచు ఆ సమయముననే విషయము (ఘటాది పదార్థము) కాదనియు, ఇట్టిదిగ తెలియబడనిదియునగు అనుభూతిని (జ్ఞానమును) సహితము తెల్సికొనుచున్నట్లు గన్పట్టుచుండలేదే! అందుచే ననగా విషయము (ఘటాది పదార్థము) మాత్రమే ప్రకాశించుచున్నందున విషయమునకు ప్రకాశము గల్గుటకై, చక్షురాదీంద్రియ సామీప్యమువలె అనుభూతియొక్క ఉనికియే హేతువు. అనంతరము [ఎల్లప్పుడు నుండక అప్పుడప్పుడు మాత్రము ఉండుట కార్యపదార్థముయొక్క స్వభావము. ఘటపటాది పదార్థములకుగల ప్రకాశము (తెలియవచ్చుట) అఘనది వానికెల్లప్పుడు నుండునదికాదు. కావున నది కార్యమనబడుచున్నది. కార్యపదార్థమెప్పుడును ఒకదానిచేత కల్గజేయబడునదియే గాన దానిని చూచినతోడనే దానికి కారణము (దానిని కల్గించు) అనుభూతి (జ్ఞానము) ఒకటియుండియుండ వలెననెడి యూహ కల్గుచున్నది. అట్టి యూహయే అనుమానము. కావున అనుభూతి అనుమానముచే తెల్పతగినది.] విషయమునందు స్థిరముగనుండక అప్పుడప్పుడు గల్గెడి ప్రకాశముయొక్క అతిశయమునుబట్టి అనుభూతి (జ్ఞానము) అనుమానముచే తెల్పబడును.

- అజడత్వము నిరూపింపతగనిదనెడి ఆక్షేపమును అనువదించుట -

ఇట్లగుచో అజడమగు (జడముకాని) అనుభూతి విషయమువలెనే (మరొకదానిచే ప్రకాశింపబడు ఘటాది జడపదార్థమువలె) జడముకావలసివచ్చును? ఐనను మీరిట్లు తలచెదరా? అజడమగు అనుభూతి అనునపుడు అజడత్వము (జడముకానిదగుట) అనగానేమి? తన సత్త (ఉనికి) ప్రకాశమును (తెలియబడుటను) తప్పియుండక పోవుటయని చెప్పతగదు. ఏలనన, సుఖాదులుసహితము అట్లుండుట సంభవము. సుఖాదులుండినను తెలియబడకపోవుట ఎన్నడును లేదుకదా! అజడత్వమనగా తనచేతనే తానునుభవింపబడు నదగుటయనియును చెప్పతగదు. ఏలనన, ఇంతకు ముందు గన్పరచిన హేతువులవలననే అనుభూతి స్వయముగనే అనుభవింపబడునది (తెలియబడునది)యును కాదు. వేరొకవస్తువును స్పృశించెడు అంగుళ్యగ్రము (వేలికొన) తననుగూడ స్పృశించగలదా!

-ప్రకాశము పదార్థముల ధర్మముగ తెలియరానందున అనుభూతి అనుమానముచే తెల్పతగినది
కావున నిది స్వతస్సిద్ధమైనదని నిరూపించుట -

ఈపైన కన్పరచిన వాదమంతయును అనుభూతియొక్క మహిమనెరుగనివారు తమకు తోచినట్లు కల్పించినదే గాని వేరొకటికాదు. ఎట్లన, రూపాదులు పదార్థధర్మములుగా తెలియవచ్చునట్లు ప్రకాశముసహితము (తెలియబడుటయును) ఏదైననొక పదార్థముయొక్క ధర్మముగను అనుభూతికంటెను వేరైనదిగను తెలియవచ్చుచుండలేదే. మనముభయులము అంగీకరించిన అనుభూతి (జ్ఞానము) వలననే సర్వ వ్యవహారములును సర్వపదార్థములను గూర్చిన జ్ఞానములును కల్గుచుండగా అందులకై ప్రకాశమనబడు వేరొక ధర్మమును పదార్థములందుండు దానినిగ కల్పించుకొనుట యుక్తముకాదు. కావున అనుభూతి (జ్ఞానము)

అనుమానముచే తెల్పతగినదికాదు. మఱొక జ్ఞానమువలన సిద్ధించునది (తెల్పతగినది) యునుగాదు. అది సర్వమును సిద్ధింపజేయుచు తనకుతానే సిద్ధించుచున్నది.

ఇందులకనుగుణమగు ప్రయోగము సహితము కలదు. ఎట్లన,

ప్రతిజ్ఞ - అనుభూతి (జ్ఞానము) అన్యాధీనముగాని స్వధర్మవ్యవహారము (తనధర్మముయొక్కవ్యవహారము) గలది. (తనయొక్క ధర్మములు ప్రకాశించుటకై వేరొకదానిని అపేక్షింపనిది)

హేతువు - తనసంబంధమునుబట్టి విషయము (పదార్థము) నందు ధర్మముల వ్యవహారమునకు (ప్రకాశమునకు) హేతువగుటవలన.

ఉదాహరణము - ఏది తన సంబంధమునుబట్టి పదార్థాంతరమున దాని ధర్మముల వ్యవహారమునకు హేతువగునో యది, ఆరెంటిలో తన విషయమున పరాధీనతలేకయే కనబడుచున్నది. అనగా తన సంబంధమైన ప్రకాశమునకై వేరొకదాని అపేక్షలేనిదిగనే కన్పట్టుచున్నది.

ఉపనయము - రూపము మొదలగు గుణము పృథివి మొదలగు దానియందు తన సంబంధమువలన చక్షుర్విషయమగుటను (నేత్రేంద్రియముచే తెలియబడుటను) కల్గజేయుచు తాను స్వయముగ చక్షుర్విషయమైన దగుటలో రూపాదుల సంబంధము నపేక్షించి యుండునది కాదుగదా!

నిగమనము - కాబట్టి అనుభూతి (జ్ఞానము) తాను తెలియబడుటకును తెలియబడుచున్నదనెడి వ్యవహారమునకును స్వయముగనే హేతువగుచున్నది.

సేయం స్వయంప్రకాశానుభూతిః నిత్యా చ, ప్రాగభావాద్యభావాత్; తదభావశ్చ స్వతస్సిద్ధత్వాదేవ. న హి అనుభూతేః స్వతస్సిద్ధాయాః ప్రాగభావః స్వతోఽన్యతో వా అవగన్తుం శక్యతే. అనుభూతిః స్వాభావమవగమయన్తీ సతీ తావన్నావగమయతి. తస్యాః సత్త్వే విరోధాదేవ తదభావో నాస్తీతి కథం సా స్వాభావమవగమయతి? ఏవమసత్యపి నావగమయతి; అనుభూతిః స్వయమసతీ స్వాభావే కథం ప్రమాణం భవేత్? నాపి అన్యతోఽవగన్తుం శక్యతే, అనుభూతేః అనన్యగోచరత్వాత్. అస్యాః ప్రాగభావం సాధయత్ ప్రమాణమ్ అనుభూతిరియమితి విషయీకృత్య తదభావం సాధయేత్. స్వతః సిద్ధత్వేన ఇయమితి విషయీకారానర్హత్వాత్, న తత్ ప్రాగభావోఽన్యతః శక్యావగమః. అతోఽస్యాః ప్రాగభావాభావాదుత్పత్తిః న శక్యతే వక్తుమితి ఉత్పత్తిప్రతిసంబన్ధాశ్చ అన్యేఽపి భావవికారాస్తస్యా న సన్తి.

ఇట్లు స్వయంప్రకాశమగు అనుభూతి నిత్యమైనది. ఏలనన, దానికి ప్రాగభావాదులు. [అభావమనగా లేకుండుట. ఏదైననొక పదార్థము లేకుండుటను దాని అభావమందురు. ఇది ప్రాగభావమనియు, ప్రధ్వంసాభావమనియు, అన్యో న్యాభావమనియు, అత్యంతాభావమనియు నాలుగు విధములు.

1.ప్రాగభావము - ఒకవస్తువు గల్గుటకు ముందు ఆవస్తువు లేకపోవుట ప్రాగభావమనబడును. ఉదా-ఘటమును చేయకముందు అది లేకుండుట దాని ప్రాగభావము. ఈ ప్రాగభావము ఇంతకాలమునుండి యని చెప్పుట అశక్యముగాన నది అనాది (ఆదిలేనిది) యనబడుచున్నది. ఘటము సృజింపబడగనే దాని ప్రాగభావము పోవునుగాన ప్రాగభావమునకు అంతము మాత్రము కలదు.

2. ప్రధ్వంసాభావము- ఏదైననొకవస్తువు నశించిన తర్వాత నది లేకుండుట ప్రధ్వంసాభావమనబడును. ఉదా-ఘటము నశించుటచే నది లేకపోవుట దాని ప్రధ్వంసాభావము. అనగా ఘటము నశించినపిదప నది లేనిదగుట. ఘటము నశించగనే దానికిట్టి యభావము గల్గుచున్నదిగాన నీ యభావమున కు ఆది కలదు. అది మొదలుకొని ఈ అభావము ఎప్పుడు నుండునదిగాన దీనికి అంతములేదు.

3. అన్యో న్యాభావము- ఏవైన రెండు పదార్థములలో నొకదానియందు మరొకటిలేకపోవుట అన్యోన్యాభావ మనబడును. ఉదా-ఘటము పటముకాదు, పటము ఘటముకాదు, అనునపుడు ఘటమునందు పటము పటమునందు ఘటము లేకుండుట తెలియుచున్నది. ఇట్లుండుట వాని అన్యో న్యాభావమనబడును.
4.అత్యంతాభావము- ఏదైన నొకవస్తువు ఎన్నడును లేకుండుట అత్యంతాభావమనబడును. ఉదా-కుందేటికొమ్ము లెన్నడును లేవు. కావున నిది అత్యంతాభావము.] ఏవియును లేవుగదా! అనుభూతి స్వతస్సిద్ధమైనదగుటను బట్టియే దానికి ప్రాగభావాదులు సహితము లేవు.

-అనుభూతి ప్రాగభావాదులు లేవి దగుటచే నిత్యమనుట -

స్వతస్సిద్ధమగు అనుభూతియొక్కప్రాగభావము తనంతటగాని లేక మరొకదానివల్లగాని తెలియశక్యము గాదు. ఎట్లన, అనుభూతికి నేదైన అభావమున్నచో నా యభావమును అనుభూతి తానే స్వయముగ తెల్పుచున్నదా? లేక నట్టి యభావము ప్రామాణాంతరములవలన తెలియవచ్చుచున్నదా? అనుభూతి తన యభావమును (లేమిని) తాను స్వయముగ నుండునట్టిదై తెల్పుచున్నదా? లేక లేనిదై తన యభావమును (లేమిని) తెల్పుచున్నదా?

అనుభూతి తాను స్వయముగనున్నదై తన యభావమును తెల్పుట యశక్యము. ఏలనన, అనుభూతి యుండుటయును లేకపోవుటయును నేకకాలమున సంభవింపవు. అది లోకవిరుద్ధము.

అనుభూతి తాను స్వయముగలేనిదై తనయభావమును తెల్పుటయును అశక్యము. ఏలనన, అనుభూతి తాను స్వయముగ లేనిదై తన యభావమును తెల్పునది యనగా తన యభావమునకు ప్రమాణముగ నుండునది కానేరదు. అట్లుండుటయును లోక విరుద్ధము.

అనుభూతియొక్క అభావము ప్రమాణాంతరమూలముగ తెలియవచ్చుచున్నదను పక్షమును యుక్తము గాదు. ఏలనన, అనుభూతి ప్రమాణాంతరములకు విషయభూతమైనది (గోచరమైనది) కాదు. ఇంతియెగాక అనుభూతియొక్క ప్రాగభావమును నిరూపించు (తెలియజేయు) ప్రమాణము 'ఇది యనుభూతి'యని యిట్లు అనుభూతిని నిర్దేశించి - అనగా విషయముగ జేసికొనిగదా అనుభూతియొక్క ప్రాగభావమును నిరూపింపవలెను? అనుభూతి స్వతసిద్ధమైన దగుటవలన తాను 'ఇది యనుభూతి' అని యిట్లు ప్రమాణాంతరములచే నిర్దేశింపదగినది గాదు. కావున అనుభూతియొక్క ప్రాగభావమును ప్రమాణాంతరములచే నిరూపించుటయును అశక్యము.

అనుత్పన్నేయమనుభూతిః ఆత్మని నానాత్వమపి న సహతే, వ్యాపకవిరుద్ధోపలబ్ధేః. న హి అనుత్పన్నం నానాభూతం దృష్టమ్. భేదాదీనామ్ అనుభావ్యత్వేన చ రూపాదేరివ అనుభూతిధర్మత్వం న సంభవతి. అతో౽నుభూతేః అనుభవ స్వరూపత్వాదేవాన్యో౽పి కశ్చిదనుభావ్యో నాస్యా ధర్మః. యతో నిర్ధూతనిఖిలభేదా సంవిత్, అత ఏవ నాస్యాః స్వరూపాతిరిక్త ఆశ్రయో జ్ఞాతా నామ కశ్చిదస్తీతి స్వప్రకాశరూపా సైవ ఆత్మా, అజడత్వాచ్చ. అనాత్మత్వవ్యాప్తం జడత్వం సంవిది వ్యావర్తమానమ్ అనాత్మత్వమపి హి సంవిదో వ్యావర్తయతి.

- అనుభూతికి ఉత్పత్తియును నానాత్వమును లేదనుట -

ఇట్లు అనుభూతికి ప్రాగభావము లేకుండుటచే దానికి ఉత్పత్తి (పుట్టుక) యుండుటయును అసంభవము. ఉత్పత్తియే లేనందున ఉత్పత్తినిబట్టి వచ్చు భావవికారములు [వస్తువులు పొందునట్టి మార్పులు. పుట్టుక, ఉనికి, విపరిణామము (ఒకవిధమైన మార్పు), వృద్ధి, క్షయము, నాశము అని ఇట్టి క్రమముతో గూడిన భావవికారములు ఆఱని యాస్కాచార్యులు నిరుక్తమనబడు వేదనిఘంటు భాష్యమున వ్రాసిరి.] అనుభూతికి ఎట్లుండతగును? అనుభూతి పుట్టుకలేనిదగుటచే దానియందు నానాత్వము సహితము లేదు. లోకమున నెచటను అనేకములుగ

నుండు పదార్థమేదియును పుటుకలేనిదిగ కన్పడుచుండుటలేదు. అందుచే అనుభూతికినానాత్వము కలదనినచో నానాత్వయుక్తములగు పదార్థములు ఉత్పత్తిగలవియేయనెడి న్యాయముతో విరోధము ప్రసక్తించును. భేదము, ఉత్పత్తి మొదలగునవి సహితము అనుభూతియేగాన, రూపరసగంధాదులు పృథివ్యాది పదార్థముల ధర్మములైనట్లు అవి అనుభూతియొక్క ధర్మములు కానేరవు. అనుభూతి స్వయముగ అనుభవ (జ్ఞాన) స్వరూపమైనదగుటచే అనుభవవిషయము (తెలియదగినది) ఏదియును అనుభూతియొక్క ధర్మము కాదగదు. ఇట్టి అనుభూతి సజాతీయ స్వగతభేదము లేవియును లేనిదికావున దీనికంటె వేరుగ జ్ఞాత (ఎరుగునది) అనునది యొక్కటియులేదు. అందుచే స్వయంప్రకాశరూపమగు నీయనుభూతియే ఆత్మ. ఏలనన, ఇది జడముకానిది. ఆత్మకాని పదార్థములయందుండు (జడపదార్థములకుండు)జడత్వము ఆత్మయగునట్టి యీ యనుభూతియందు లేనిదై అనాత్మత్వము (ఆత్మకాని జడత్వము) సహితము అనుభూతికి లేదని తెల్పుచున్నది.

నను చ, అహం జానామీతి జ్ఞాతృతా ప్రతీతిసిద్ధా; నైవమ్; సా భ్రాన్తిసిద్ధా, రజతతేవ శుక్తిశకలస్య; అనుభూతేః స్వాత్మని కర్తృత్వాయోగాత్. అతో మనుష్యోఽహమ్ ఇతి అత్యన్తబహిర్భూతమనుష్యత్వాదివిశిష్టపిణ్డాత్మాభిమానవత్ జ్ఞాతృత్వమపి అధ్యస్తమ్. జ్ఞాతృత్వం హి జ్ఞానక్రియాకర్తృత్వమ్. తచ్చ విక్రియాత్మకం జడం వికారిద్రవ్యాహంకారగ్రన్థిస్థమ్ అవిక్రియే సాక్షిణి చిన్మాత్రాత్మని కథమివ సంభవతి? దృశ్యధీనసిద్ధిత్వాదేవ రూపాదేరివ కర్తృత్వాదేః న ఆత్మధర్మత్వమ్. సుషుప్తిమూర్ఛాదౌ అహంప్రత్యయాపాయేఽపి ఆత్మానుభవదర్శనేన న ఆత్మనోఽహంప్రత్యయగోచరత్వమ్. కర్తృత్వేఽహంప్రత్యయగోచరత్వే చ ఆత్మనోఽభ్యుపగమ్యమానే దేహస్యేవ జడత్వపరాక్త్వానాత్మత్వాదిప్రసఙ్గో దుష్పరిహరః. అహంప్రత్యయగోచరాత్ కర్తృతయా ప్రసిద్ధాత్ దేహాత్ తత్క్రియాఫలస్వర్గాదేః భోక్తురాత్మనోఽన్యత్వం ప్రామాణికానాం ప్రసిద్ధమేవ. తథా అహమర్థాత్ జ్ఞాతురపి విలక్షణసాక్షీ ప్రత్యగాత్మేతి ప్రతిపత్తవ్యమ్.

భాష్య- 'నేను తెల్సికొనుచున్నాను' అనియిట్లు జ్ఞాతృత్వము (ఎఱుగుట) ఆత్మధర్మముగ అనుభవమున గన్పట్టుచున్నదే?

- భ్రాంతివశమున జ్ఞాతృత్వ కర్తృత్వాదులాత్మయందారోపింపబడినవనుట -

అద్వైతి- అది యుక్తముకాదు. శుక్తికను (ముత్యపుచిప్పను) రజతమనుకొనుట భ్రాంతి సిద్ధమగునట్లు [భ్రాంతిసిద్ధము - భ్రాంతివలన తెలియునది. జ్ఞానము యధార్థము అయధార్థమని రెండు విధములు. రజతమందు రజతజ్ఞానము యధార్థము. శుక్తియందు రజతమనెడి జ్ఞానము అయధార్థము. ఇదియే భ్రాంతి జ్ఞానము.] అనుభూతిని జ్ఞాతనుగ (ఎఱుగుదానినిగ) అనుకొనుటయును భ్రాంతి సిద్ధమే. ఏలనన, ఆత్మకు కర్తృత్వము (తెలిసికొనుటయనెడి కార్యమునకు కర్తయగుట) అసంభవము. 'నేను మనుష్యుడను' అని యిట్లు బాహ్యపదార్థమగు శరీరమునందు ఆత్మయను అభిమానమువలె జ్ఞాతృత్వము ఆత్మయందు ఆరోపితము. తెల్సికొనుటయనెడి కార్యమునకు కర్తయగుటకదా జ్ఞాతృత్వము. అది వికారమును (మార్పును) పొందునదియు జడమును కావున మార్పును పొందునట్టిదియునగు అహంకారమున [అహం (నేను) అనెడి అభిమానమున ఆశ్రయమైన అంతఃకరణమే అహంకారము. ఎట్లన కాల్వద్వారా బోదులందు ప్రవహించిన నీరు చెరువునీరై మహాకాశప్రతిబింబముతోకూడిన బోదురూపముననే పరిణమించునట్లు దేహములోని అంతఃకరణము ఇంద్రియములద్వారా వెడలి ఘటము మొదలగు విషయములుండు చోటునుబొంది అంతటను జ్ఞానస్వరూపమైయున్న ఆత్మయొక్క ప్రతిబింబముతో గూడియున్న ఆ ఘటాది విషయరూపములుగ పరిణమించును. ఈ పరిణామమే వృత్తియనబడును. సంశయమనియు, నిశ్చయమనియు, గర్వమనియు, స్మరణమనియు, అంతఃకరణమునకు ఇట్టి వృత్తులు నాలుగు కలవు. ఇట్టి వృత్తిభేదమునుబట్టి అంతఃకరణము, మనసు, బుద్ధి, అహంకారము, చిత్తము, అను నాలుగు విధములుగలది. ఇట్లు అహంకారమనబడు వృత్తితోగూడిన అంతఃకరణముయొక్క ధర్మములను భ్రాంతివశమునాత్

యందారోపించుటచే 'నేను తెలిసికొనుచున్నాను, నేను చేయుచున్నాను' అని యిట్లు జ్ఞాతృత్వకర్తృత్వాదులు ఆత్మధర్మములుగ భ్రమింపబడుచున్నవేగాని వాస్తవమునకవి ఆత్మయొక్క సహజమగు ధర్మములుగావు. ఎట్లనగా, అగ్నిలో కాల్చబడిన అయఃపిండము (ఇనుపగుండు)యొక్క సంపర్కమువలన వస్త్రము మొదలగునవి తగులబడునపుడు అయఃపిండము కాల్చుచున్నదని వ్యవహరించు చుంటిమి గదా. వాస్తవమునకు కాల్చునది అయఃపిండముగాకున్నను అగ్నిసంపర్కమున నది అయఃపిండమున నారోపింపబడినట్లు జ్ఞాతృత్వకర్తృత్వాదులును ఆత్మయందు ఆరోపింపబడినవని అద్వైతుల వాదన.] నుండదగినది. ఇట్లుండగా నది వికారమును పొందనట్టియు, సాక్షీభూతమైనట్టియు, చిన్మాత్రమగు నాత్మయందెట్లుండదగును? అన్యాధీనప్రకాశములైనందున రూపరసాదులు ఆత్మధర్మములుకానట్లు, కర్తృత్వాదులును ఆత్మధర్మములుగావు. అహం (నేను)అను దానిచే ఆత్మ తెల్పబడునది. అనగా, అహం అనునది ఆత్మకాదు. ఏలనన, సుషుప్తి మూర్ఛావస్థలయందు అహం అనెడి అనుభవము (జ్ఞానము) లేకున్నను ఆత్మానుభవము కలదుగదా. కర్తృత్వమును, అహంఅనుదానిచే తెలియజేయుట ఆత్మధర్మమనుచో జడత్వము పరాక్త్వము (బాహ్యపదార్థమగుట) అనాత్మత్వము (జడమగుట), ఇవి దేహధర్మములవలె ఆత్మధర్మములని అనివార్యముగ ప్రసక్తించును. అహం అనుదానిచే తెలియబడునట్టి కర్తగా ప్రసిద్ధమైన శరీరముకంటె నట్టి శరీరసంబంధములగు కర్మలయొక్క ఫలభూతములగు స్వర్గాదుల ననుభవించునట్టి యాత్మను వేరుగ ప్రామాణికులు ఎరుగుట ప్రసిద్ధమేగదా. అట్లే అహంమనెడి జ్ఞాత (తెలిసికొనువాని)కంటెను సాక్షీభూతమగు ప్రత్యగాత్మ విలక్షణమైనదని (వేరైనదని) తెలియుము.

ఏవమ్ అవిక్రియానుభవస్వరూపస్యైవ అభివ్యఞ్జకో జడోఽపి అహఙ్కారః స్వాశ్రయతయా తమభివ్యనక్తి. ఆత్మస్థతయా అభివ్యఙ్గ్యాభివ్యఞ్జనమభివ్యఞ్జకానాం స్వభావః. దర్పణజలఖణ్డాదిః హి ముఖచన్ద్రబిమ్బగోత్వాదికమాత్మస్థతయా అభివ్యనక్తి. తత్కృతోఽయం జానామి అహమితి భ్రమః. స్వప్రకాశాయా అనుభూతేః కథమివ తదభివ్యఙ్గ్యజడరూపాహంకారేణ అభివ్యఙ్గ్యత్వమితి మా వోచః. రవికరనికరాభివ్యఙ్గ్యకరతలస్య తదభివ్యఞ్జకత్వదర్శనాత్, జాలకరన్ధ్రనిష్క్రాన్తద్యుమణికిరణానాం తదభివ్యఙ్గ్యేనాపి కరతలేన స్ఫుటతరప్రకాశో హి దృష్టచరః. యతోఽహం జానామీతి జ్ఞాతాయమ్ అహమర్థః చిన్మాత్రాత్మనో న పారమార్థికో ధర్మః, అత ఏవ సుషుప్తిముక్త్యోః నాన్వేతి, తత్ర హి అహమర్థ ఉల్లేఖవిగమేన స్వాభావికానుభవమాత్రరూపేణ ఆత్మావభాసతే. అత ఏవ సుప్తోత్థితః కదాచిన్మామప్యహం న జ్ఞాతవానితి పరామృశతి. తస్మాత్ పరమార్థతో నిరస్తసమస్తభేదవికల్పనిర్విశేషచిన్మాత్రైకరస కూటస్థనిత్యసంవిదేవ భ్రాన్త్యా జ్ఞాతృజ్ఞేయజ్ఞానరూపవివిధవిచిత్రభేదా వివర్తత ఇతి తన్మూలభూతావిద్యానిబర్హణాయ నిత్యశుద్ధబుద్ధ ముక్తస్వభావబ్రహ్మాత్మైకత్వవిద్యాప్రతిపత్తయే సర్వే వేదాన్తా ఆరభ్యన్త ఇతి. (ఇతి మహాపూర్వపక్షః)

- అహంకారము ఆత్మను ప్రకాశింపజేయును దనుట -

అహంకారము జడమైనను మార్పునొందనిదియు అనుభవ (జ్ఞాన) స్వరూపమగు నాత్మను తనయందున్నట్లు ప్రకాశింపజేయుచున్నది. లోకమున అభివ్యంజకములగు (దేనినైన ప్రకాశింపజేయునట్టి) పదార్థములు తాము ప్రకాశింపజేయు పదార్థములను తమయందుండు వానినిగనే ప్రకాశింపజేయుట వానిస్వభావము. దర్పణము, జలము, మృత్తిక మొదలగునవిముఖము చంద్రబింబము గోస్వరూపము మొదలగువానిని తమయందున్నట్లు ప్రకాశింపజేయునవిగ గన్పడుచుండలేదా? కావున నట్టి యహంకారమూలముగ 'నేను తెల్సికొనుచున్నాను' అనియిట్లు తెలియవచ్చుచున్నది. అందుచే నదిభ్రాంతి మాత్రము.

భాష్య- స్వయంప్రకాశమగు అనుభూతి (ఆత్మ)చే, జడరూపమగు అహంకారము ప్రకాశింపజేయబడతగినదిగదా? ఇట్లుండ నట్టి యహంకారముతో అనుభూతి ప్రకాశింపజేయబడుట యెట్లు సంభవము?

- అహంకారము ఆత్మను ప్రకాశింపజేయ తగిన దనుటకు ఉదాహరణము -

అద్వైతి - ఇట్లు మీరడుగ పనిలేదే? సూర్యకిరణములచే ప్రకాశింపతగిన కరతలము (అఱచేయి) అట్టి కిరణములను

ప్రకాశింపజేయుచున్నట్లు మనము చూచుటలేదా? కిటికీరంధ్రములద్వారా ప్రసరించు సూర్యకిరణములు తమచే ప్రకాశింపజేయబడిన కరతలముచే ప్రకాశింపబడునట్లు మనము చూచుచున్నామే? కావున 'నేను తెల్సికొనుచున్నాను' అని యిట్లు జ్ఞాతగ (తెల్సుకొనదగిన) తెలియవచ్చు అహం అనునది చిన్మాత్రమగు (కేవలజ్ఞానమాత్ర స్వరూపమగు) ఆత్మయొక్క పారమార్థికమగు (స్వాభావికమగు) ధర్మముకాదు. కనుకనే అహం అనునది సుషుప్త్యవస్థయందును మోక్షావస్థ [అవిద్యచే జీవుడు తనను బ్రహ్మముకంటె వేరుగ భ్రమించుటయనెడి భేదజ్ఞానమును కల్గియుండుటయే సంసారము. అట్టి భేదజ్ఞానరూపమగు సంసారము తత్త్వమసీత్యాది వాక్యజన్యజ్ఞానముచే సవాసనగ నివర్తింపగ 'స్వేన రూపేణాభినిష్పద్యతే' అన్నట్లు అఖండ అద్వితీయ సచ్చిదానంద స్వరూపమగు స్వస్వరూపముతో నుండుట యనగా 'బ్రహ్మవేద బ్రహ్మైవభవతి' అన్నట్లు బ్రహ్మమేయగుట మోక్షమనబడును. ఇట్టి దశయందు 'తాను' అనియు 'ఇతరుడు' అనియు, భేదజ్ఞానము బొత్తిగ నుండదు. కావున అహంకారము అనువర్తింపదని అద్వైతసిద్ధాంతము.] యందును అనువర్తింపదు. ఏలనన, సుషుప్తి మోక్షావస్థలయందు అహంఅనెడి అహంకారము పోవుటచే నప్పుడు స్వాభావికమగు జ్ఞానమాత్రస్వరూపముతో ఆత్మ ప్రకాశించును. కావుననే నిద్రలేచినమనుజుడు ఒకప్పుడుగూడ నన్నునేనెఱుగనని చెప్పును.

- మహాపూర్వపక్ష సారాంశము-

ఇట్లు నిరస్త (పోగొట్టబడిన) జ్ఞాతృ (తెల్సుకొను) జ్ఞేయ (తెలియబడు) ములగు సకల భేద వికల్పములు గలదియు, నిర్విశేషమగు (స్వగత నిత్యత్వాది భేదములులేని) చిన్మాత్రైకరసమగు (జ్ఞానమాత్ర స్వరూపమగు) కూటస్థమగు (వికారమును పొందని) నిత్యమగు సంవిత్తు అనగా అనుభూతియే 'జ్ఞాత', 'జ్ఞేయము', 'జ్ఞానము'లని నానావిధములుగ భ్రమింపబడుచున్నది. ఇట్లు భ్రాంతివలన కల్గిన అవిద్యనుపోగొట్టుటకై నిత్యబుద్ధముక్తస్వభావమగు బ్రహ్మమే ఆత్మ (జీవుడు) అనెడి జ్ఞానము- అనగా బ్రహ్మాత్మైకజ్ఞానము కల్గుటకై వేదాన్తవిచార మారంభింపదగినది.

మహాపూర్వపక్షము సమాప్తము.

అథ మహాసిద్ధాన్తః

తదిదమ్ ఔపనిషదపరమపురుషవరణీయతాహేతుగుణవిశేషవిరహిణామ్ అనాదిపాపవాసనాదూషితాశేషశేముషీకాణామ్ అనధిగతపదవాక్యస్వరూపతదర్థయాథాత్మ్యప్రత్యక్షాదిసకలప్రమాణవృత్తతదితికర్తవ్యతారూపసమీచీనన్యాయమార్గాణాం వికల్పాసహ వివిధకుతర్కకల్కకల్పితమితి న్యాయానుగృహీతవాక్యప్రత్యక్షాదిసకలప్రమాణవృత్తయాథాత్మ్యవిద్భిః అనాదరణీయమ్.

మహాసిద్ధాంతము

- అద్వైతుల వాదముకుయుక్తులచే కల్పింపబడినదనుట -

భాష్య - ఈ పైన కనపఱచిన వాదము, ఉపనిషత్తులందు ప్రతిపాదింపబడు పరపురుషునిచే ప్రేమింపబడుటకు హేతుభూతములగు గుణవిశేషములు లేనివారును, అనాదిగ వచ్చుచున్న పాపవాసనచే సంపూర్ణముగ మనసు చెడినవారును పదముల (సుప్ మొదలగు ప్రత్యయములతోగాని, తిఙ్ మొదలగు ప్రత్యయములతోగాని కూడియున్న ప్రకృతిని పదమందురు). వాక్యముల (పదపదార్థములయొక్క పరస్పర సంబంధము చెడకయే ఏకార్థముగల్గి క్రియతోగాని తదితరముతోగాని ముగిసెడి పదసముదాయము వాక్యమనబడును) యొక్క స్వరూపములగూర్చిన, వానియర్థములగూర్చిన యథార్థస్థితిని గుర్తించనివారును, ప్రత్యక్షము మొదలగు సర్వప్రమాణములయొక్క స్వభావసామగ్రుల నెఱిగి యుండుటయనెడి మంచి న్యాయమార్గము లేనివారును అగువారిచే అటులనా? ఇటులనా? అనెడి వికల్పములకు విలువలేని యనేక విధములగు కుయుక్తులచే కల్పింపబడినది. కావున నిది న్యాయము ననుసరించిన ప్రత్యక్షాది ప్రమాణముల నెఱిగినవారిచే నాదరింప తగినదికాదు. ఎట్లన,

తథాహి - నిర్విశేషవస్తువాదిభిః నిర్విశేషే వస్తుని ఇదం ప్రమాణమితి న శక్యతే వక్తుమ్, సవిశేషవస్తువిషయత్వాత్ సర్వప్రమాణానామ్. యస్తు స్వానుభవసిద్ధమితి స్వగోష్ఠీనిష్ఠ స్సమయః సోఽపి ఆత్మసాక్షికసవిశేషానుభవాదేవ నిరస్తః. ఇదమహమ్ అదర్శమితి కేనచిద్విశేషవిశిష్టవిషయాత్ సర్వేషామనుభవానామ్. సవిశేషోఽపి అనుభూయమానోఽనుభవః కేనచిత్ యుక్త్యాభాసేన నిర్విశేష ఇతి నిష్కృష్యమాణః సత్తాతిరేకిభిః స్వాసాధారణైః స్వభావవిశేషైః నిష్కృష్టవ్య ఇతి నిష్కర్షహేతుభూతైస్సత్తాతిరేకిభిస్స్వాసాధారణైః స్వభావవిశేషైః సవిశేష ఏవ అవతిష్ఠతే. అతః కైశ్చిద్విశేషైః విశిష్టస్యైవ వస్తునోఽన్యే విశేషా నిరస్యన్త ఇతి న క్వచిన్నిర్విశేషవస్తుసిద్ధిః, ధియో హి ధీత్వం స్వప్రకాశతా చ జ్ఞాతుర్విషయప్రకాశనస్వభావతయోపలబ్ధేః. స్వాపమదమూర్ఛాసు చ సవిశేష ఏవానుభవ ఇతి స్వావసరే నిపుణతరమ్ ఉపపాదయిష్యామః. స్వాభ్యుపగతాశ్చ నిత్యత్వాదయో హి అనేకే విశేషాః సన్త్యేవ. తే చ న వస్తుమాత్రమితి శక్యోపపాదనాః. వస్తుమాత్రాభ్యుపగమే సత్యపి విధాభేదవివాదదర్శనాత్, స్వాభిమతతద్విధా భేదైశ్చ స్వమతోపపాదనాత్. అతః ప్రామాణికవిశేషైః విశిష్టమేవ వస్త్వితి వక్తవ్యమ్.

నిర్విశేష (విశేషములేవియులేని) వస్తువును ప్రతిపాదించువారు అట్టి వస్తువును ప్రతిపాదించెడి ప్రమాణము [పదార్థసమూహమెల్ల ప్రమాణము ప్రమేయము అని రెండు విధములు. ప్రమేయములనగా తెలియదగినవి. అనగా తెలివికి విషయములైనవనుట. వానిని యథార్థస్వరూపమున తెలియుటకు సాధనములైనవియే ప్రమాణములు. ఎట్లన, సర్వవ్యవహారహేతువగు జ్ఞానము బుద్ధియనబడును. అది స్మృతి అనుభవము అని ద్వివిధము. సంస్కారమాత్ర జన్యమగు జ్ఞానము స్మృతి. తదితరమైన జ్ఞానము అనుభవము. ఈ అనుభవము యథార్థము అయథార్థము అని రెండువిధములు. ఆయాగుణములుగల దానియందు ఆయాగుణములు గలవనెడి అనుభవము. అనగా రజతమున రజతమనెడి జ్ఞానము యథార్థము. అదియే ప్రమ యనబడును. అట్టి ప్రమకు కరణములు (సాధనములు) ప్రమాణములనబడును. అట్టి ప్రమాణములనేకములుగలవు. కాని వానిలో ప్రత్యక్షము, అనుమానము, శబ్దము, ఉపమానము అనునవి మాత్రమే ముఖ్యములు.] ఇదియని చెప్పజాలకున్నారు.

- నిర్విశేషవస్తువు ఏ ప్రమాణముచేతను నిరూపింపతగదు -

అన్ని ప్రమాణములును నేవైన విశేషములతో గూడియున్న వస్తువును మాత్రమే నిరూపించునవి. ఒకవేళ నతడు ఆ నిర్విశేషవస్తువు తనయనుభవమువలన సిద్ధించునన్నచో నట్లు తనయాత్మకు తెలియవచ్చుటయును నొక విశేషమేగదా! కావున నది అయుక్తము. మరియు నిట్టి వస్తువును నేను తెల్సుకొంటినన్నచో సకలానుభవములును (సర్వజ్ఞానములును) నేదైననొక విశేషముతో గూడియున్నట్టి వస్తువునుగూర్చినవిగనే కన్పడుచున్నవి. ఒకవేళ నతడు విశేషములతోగూడియున్నదిగనే అనుభవింపబడెడి అనుభవము (జ్ఞానము)ను ఏదైననొక కుయుక్తిచే నిర్విశేషమని (విశేషణములేవియును లేవిదని) నిరూపించుచో సత్తావ్యతిరిక్తములుగ దానియందే యుండునవగు నేవైన స్వభావవిశేషణములనుబట్టియేగదా అట్లు నిరూపింపవలెను. అట్టైన నతడట్లు నిరూపించుటకు సాధనములగు ఆ విశేషములనుబట్టి ఆ వస్తువు సవిశేషము (విశేషములతో గూడినది) గనే సిద్ధించును. ఎట్లైతనను కొన్ని విశేషములతో గూడియున్న వస్తువును జేరినవేయగు మఱికొన్ని విశేషములు నిరసింపబడును. కావున నెచ్చటను నిర్విశేషమగు (విశేషములేవియునులేని) వస్తువు సిద్ధింపనే సిద్ధింపదు. తెల్సుకొనువానికి విషయములను (ఘటాది పదార్థములను) తెలియజేయుటయనెడి స్వభావవిశేషముకలది యగుటచే కదా బుద్ధి (తెలివి) ఇతరవస్తువులను ప్రకాశింపజేయునదిగ తనంతటతానే ప్రకాశించునదిగ సిద్ధించుచున్నది. స్వప్నావస్థయందును మత్తు మూర్ఛలనొందినప్పుడును జ్ఞానము సవిశేషము (విశేషముతోగూడినది) గనే తెలియవచ్చుచున్నది. అని వానివానిగూర్చిన సందర్భము కల్గునప్పుడు బాగుగ ఉపపాదింతుము. ఇంతయేల వారంగీకరించిన నిత్యత్వాది విశేషములే అనేకముగలవే? అవియును వస్తుమాత్రమేయని నిరూపించుట వారితరముగాదు. ఒకవేళ నవియును వస్తుమాత్రమేయని అంగీకరించుచో నట్టి వస్తువుండునట్టి విధములనుగూర్చి పరస్పరవిరుద్ధములగు

అనేకాభిప్రాయములు కన్పడుచున్నవి. ఒక్కొక్కడును తనమతమునకు అనుగుణములగు విధములచేతనే తన మతమును ప్రతిపాదించుచున్నాడు. కావున ప్రమాణసిద్ధములగు విశేషములతో గూడియున్నదిగనే ఆవస్తువును చెప్పవలసియుండును.

శబ్దస్య తు విశేషేణ సవిశేష ఏవ వస్తుని అభిధానసామర్థ్యమ్, పదవాక్యరూపేణ ప్రవృత్తేః; ప్రకృతిప్రత్యయయోగేన హి పదత్వమ్. ప్రకృతిప్రత్యయయోః అర్థభేదేన పదస్యైవ విశిష్టార్థప్రతిపాదనమ్ అవర్జనీయమ్. పదభేదశ్చ అర్థభేదనిబన్ధనః. పదసంఘాతరూపస్య వాక్యస్య అనేకపదార్థసంసర్గవిశేషాభిధాయిత్వేన నిర్విశేషవస్తుప్రతిపాదనాసామర్థ్యాత్ న నిర్విశేషవస్తుని శబ్దః ప్రమాణమ్.

ప్రత్యక్షస్య నిర్వికల్పక సవికల్పకభేదభిన్నస్య న నిర్విశేషవస్తుని ప్రమాణభావః. సవికల్పకం జాత్యాది అనేకపదార్థవిశిష్ట విషయత్వాదేవ సవిశేషవిషయమ్. నిర్వికల్పకమపి సవిశేషవిషయమేవ, సవికల్పకే స్వస్మిన్ అనుభూతపదార్థవిశిష్ట ప్రతిసన్ధానహేతుత్వాత్. నిర్వికల్పకం నామ కేనచిద్విశేషేణ వియుక్తస్య గ్రహణమ్, న సర్వవిశేషరహితస్య; తథాభూతస్య కదాచిదపి గ్రహణాదర్శనాత్ అనుపపత్తేశ్చ. కేనచిద్విశేషేణ ఇదమిత్థమితి హి సర్వా ప్రతీతిః ఉపజాయతే, త్రికోణసాస్నాదిసంస్థానవిశేషేణ వినా కస్యచిదపి పదార్థస్య గ్రహణాయోగాత్. అతో నిర్వికల్పకమ్ ఏకజాతీయద్రవ్యేషు ప్రథమపిణ్డగ్రహణమ్; ద్వితీయాదిపిణ్డగ్రహణం సవికల్పకమిత్యుచ్యతే. తత్ర ప్రథమపిణ్డగ్రహణే గోత్వాదేః అనువృత్తాకారతా న ప్రతీయతే, ద్వితీయాదిపిణ్డగ్రహణేషు ఏవ అనువృత్తిప్రతీతిః. ప్రథమప్రతీత్యనుసంహితవస్తుసంస్థానరూపగోత్వాదేః అనువృత్తిధర్మ విశిష్టత్వం ద్వితీయాదిపిణ్డగ్రహణావసేయమితి ద్వితీయాదిపిణ్డగ్రహణస్య సవికల్పకత్వమ్. సాస్నాదివస్తుసంస్థానరూపగోత్వాదేః అనువృత్తిః న ప్రథమపిణ్డగ్రహణే గృహ్యత ఇతి ప్రథమపిణ్డగ్రహణస్య నిర్వికల్పకత్వమ్; న పునస్సంస్థానరూపజాత్యాదేః అగ్రహణాత్; సంస్థానరూపజాత్యాదేరపి ఐన్ద్రియకత్వావిశేషాత్ సంస్థానేన వినా సంస్థానినః ప్రతీత్యనుపపత్తేశ్చ ప్రథమపిణ్డగ్రహణేఽపి న సంస్థానమేవ వస్తు ఇత్థమితి గృహ్యతే. అతో ద్వితీయాదిపిణ్డగ్రహణేషు గోత్వాదేః అనువృత్తిధర్మవిశిష్టతా సంస్థానివత్ సంస్థానవచ్చ సర్వదైవ గృహ్యత ఇతి తేషు సవికల్పకత్వమేవ. అతః ప్రత్యక్షస్య కదాచిదపి న నిర్విశేష విషయత్వమ్.

- శబ్దప్రమాణము నిర్విశేషవస్తువును నిరూపింపలేదనుట -

శబ్దప్రమాణము [యధార్థముచెప్పెడి ఆప్తవచనము శబ్దమనబడును. అట్టి శబ్దముచే తెలియబడెడి వాక్యార్థజ్ఞానము శాబ్దమనబడును. అట్టి శాబ్దజ్ఞానమునకు కరణమైనది శబ్దము. కనుకనే యది శబ్దప్రమాణమనబడును.] (వేదము) తఱచుగ సవిశేష (విశేషములతోగూడిన) వస్తువును తెల్పుటయందే సామర్థ్యముకలది. ఏలనన, శబ్దప్రమాణము పదములతోను వాక్యములతోను కూడియుండునది. ప్రకృతియు (ధాతువు)ను ప్రత్యయములును ఒక్కటిగ చేరుటచేతగదా పదమగును. ప్రకృతియొక్కయు ప్రత్యయముయొక్కయు అర్థములకు భేదముండుటనుబట్టి పదములు భేదములతోకూడిన అర్థమునే తప్పక ప్రతిపాదించును. పదములకు భేదమున్నచో అర్థములకు భేదము తప్పక యుండును. పదములయొక్క సముదాయమేగదా వాక్యమనునది. అనేకపదముల యర్థములకు పరస్పరసంబంధమును తెల్పునదగుటచే వాక్యము సహితము నిర్విశేష (విశేషములేవియులేని) వస్తువును తెల్పునట్టి సామర్థ్యముకలదిగాదు. కావున శబ్దము(వేదము)నిర్విశేషవస్తువును తెల్పెడి ప్రమాణముగాదు.

- ప్రత్యక్షప్రమాణము నిర్విశేషవస్తువును నిరూపింపజాలదనుట -

ప్రత్యక్షప్రమాణము [ఇంద్రియములకును విషయములకును గల్గు సంబంధముచే పుట్టునట్టి తెలివి (జ్ఞానము) ప్రత్యక్షము. ఇట్టి ప్రత్యక్షజ్ఞానమునకు కరణమైనది (కల్గించునది) ప్రత్యక్షప్రమాణము. అట్టి కరణము ఇంద్రియమేగనుక నది ప్రత్యక్షప్రమాణము. చక్షుస్సు, త్వక్కు, శ్రవణము, రసనము, ఘ్రాణము, మనసు అను ఆరింద్రియములనుబట్టి చాక్షుసము, త్వాచము, శ్రావణము, రాసనము, ఘ్రాణము, మానసము అని ప్రత్యక్షము ఆఱువిధములు. మనస్సు వ్యవహారసౌకర్యముకొఱకు ఊహాకల్పితమేగాని వస్తువుగాదని విదేశీయులు కొందఱ

అభిప్రాయము. అది నిజముగనుండు నొక ఇంద్రియమని ఇచటి తత్త్వశాస్త్రకార్థుల అభిప్రాయము.] నిర్వికల్పకమనియు సవికల్పకమనియు రెండు విధములగు ప్రత్యక్షప్రమాణము సహితము నిర్విశేషవస్తువును తెల్పజాలదు. అందు సవికల్పకప్రత్యక్షము జాతి మొదలగు అనేకపదార్థములతో కూడినదిగాన సవిశేషమే. నిర్వికల్పప్రత్యక్షముచే తెల్పబడిన పదార్థమే సవికల్పకప్రత్యక్షము. నిర్వికల్పకమనగా బొత్తిగ విశేషములేవియు లేనిదనియర్థము కాదు. అట్టి పదార్థమెన్నడును కన్పించుటలేదు. అది యసంభవము. పదార్థమిట్టిదనెడి విశేషముతో గూడియున్ననేగదా మనకు తెలియవచ్చుట. ఎట్లన (ముఖము)మూడుకోణములు కలదనియు సాస్న (గంగడోలు) గలదనియు నిట్టి ఆకారవిశేషములు తెలియబడక, వస్తువు (గోవు) తెలియబడదు.

- నిర్వికల్పక సవికల్పక ప్రత్యక్షముల స్వరూపముల నిరూపించుట -

ఒకేజాతికి చెందిన పదార్థములలో మొట్టమొదట నొక పదార్థమును తెలుసుకొనుట నిర్వికల్పక ప్రత్యక్షమనబడును. ఆజాతికేచెందిన రెండుమూడు పదార్థములను తెల్పికొనుట సవికల్పకప్రత్యక్షమనబడును. అదెట్లనిన, మొదటనొక గోవును మాత్రమే తెల్పికొనినవానికి అన్నిగోవులును ఇట్టి ఆకారముగలవిగనే ఉండునవెడి జ్ఞానము కల్గదు. రెండుమూడుగోవులను చూచినపుడు మాత్రమే అట్టి జ్ఞానము కల్గును. గోవు మొదలగువానిలో నొకదానిని గూర్చిన మొదటిజ్ఞానము తెలియబడిన వస్తుసంస్థానరూపమగు (వస్త్వాకార రూపమగు) గోత్వము మొదలగునది (ఆజాతిలోచేరిన అన్నిటియందును) అనువృత్తమగుననుట (ఆజాతిలోనే చేరిన) రెండుమూడు పదార్థములందును చూచుటచే నిశ్చయింపదగినది. కావున రెండవది మూడవది మొదలగు వస్తువులనుగూర్చిన జ్ఞానము సవికల్పకమనబడుచున్నది. సాస్న (గంగడోలు) మొదలగు వస్తువులు సంస్థానమగు (సన్నివేశమగు) గోత్వము (గోజాతి) మొదలగునది (ఆయాజాతిలో చేరిన అన్ని పదార్థములందును) అనువర్తించునదని మొదట నొకవస్తువును (ఆయాజాతిలో జేరిన గోవు మొదలగు నొకపదార్థమును మాత్రమే) తెల్పుకొనినమాత్రముచే తెలియబడకపోవుటచే మొదట తెలియబడిన ఆయొకవస్తువునుగూర్చిన జ్ఞానము నిర్వికల్పకమనబడు చున్నదేగాని సంస్థానరూపములగు (వస్తువుయొక్క ఆకారభూతములగు) జాతి మొదలగునవి అప్పుడు తెలియబడకపోవుటచే ఆ జ్ఞానము నిర్వికల్పకమని చెప్పబడుచుండుట లేదు. ఏలనన, సంస్థానరూపములగు (వస్తువుయొక్క ఆకారములగు) జాతిమొదలగునవి సహితము ఇంద్రియవిషయములైనవియేగదా. మరియు సంస్థానము (వస్త్వాకారము) తెలియబడక సంస్థాని (ఆకారముగల వస్తువు) మాత్రమే ఎట్లు తెలియబడును? అది యసంభవము. కావున మొట్టమొదట నొకవస్తువును తెలుసుకొనునపుడు ఆ వస్తువుయొక్క సంస్థానమే (ఆకారమే) 'ఇది యిట్టిది' అని యిట్లు తెలియబడుచున్నది. కావున రెండవ మూడవ వస్తువులను తెలియునపుడు సంస్థానియు (ఆకారవిశిష్టమగు వస్తువును) అట్టి యాకారమును తెలియవచ్చునట్లు గోత్వము మొదలగు సంస్థానము (ఆకారము) సహితము (ఆయాజాతిలో చేరినవానియన్నిటి యందును అనువర్తమానముగ) నెల్లప్పుడును తెలియవచ్చుచున్నందున దానినిగూర్చిన జ్ఞానము సవిశేషమే. (విశేషములతో గూడియున్నదియే) అందుచే ప్రత్యక్షప్రమాణము నిర్విశేష వస్తువును తెల్పజాలదు.

అత ఏవ సర్వత్ర భిన్నాభిన్నత్వమపి నిరస్తమ్. ఇదమిత్థమితి ప్రతీతౌ ఇదమిత్థమ్భావయోః ఐక్యం కథమివ ప్రత్యేతుం శక్యతే? తత్ర ఇత్థమ్భావః సాస్నాదిసంస్థానవిశేషః. తద్విశేష్యం ద్రవ్యమ్ ఇదమంశ ఇత్యనయోః ఐక్యం ప్రతీతిపరాహతమేవ. తథాహి- ప్రథమమేవ వస్తు ప్రతీయమానం సకలేతరవ్యావృత్తమేవ ప్రతీయతే. వ్యావృత్తిశ్చ గోత్వాదిసంస్థానవిశేషవిశిష్టతయా ఇత్థమితి ప్రతీతేః. సర్వత్ర విశేషణవిశేష్యభావప్రతిపత్తౌ తయోరత్యన్తభేదః ప్రతీత్యైవ సువ్యక్తః. తత్ర దణ్డకుణ్డలాదయః పృథక్ సంస్థానసంస్థితాః స్వనిష్ఠాశ్చ కదాచిత్ క్వచిత్ ద్రవ్యాన్తరవిశేషణతయావతిష్ఠన్తే. గోత్వాదయస్తు ద్రవ్యసంస్థానతయైవ పదార్థభూతాః

సన్తో ద్రవ్యవిశేషణతయావస్థితాః. ఉభయత్ర విశేషణవిశేష్యభావః సమానః. తత ఏవ తయోః భేదప్రతిపత్తిశ్చ. ఇయాంస్తు విశేషః-పృథక్స్థితిప్రతిపత్తియోగ్యా దణ్డాదయః. గోత్వాదయస్తు నియమేవ తదనర్హా ఇతి. అతో వస్తువిరోధః ప్రతీతిపరాహత ఇతి ప్రతీతిప్రకారనిహ్నవాదేవ ఉచ్యతే. ప్రతీతిప్రకారో హి ఇదమిత్థమిత్యేవ సర్వసమ్మతః. తదేతత్ సూత్రకారేణ 'నైకస్మిన్నసంభవాద'తి సువ్యక్తముపపాదితమ్. అతః ప్రత్యక్షస్య సవిశేషవిషయత్వేన ప్రత్యక్షాదిదృష్టసమ్బన్ధవిశిష్టవిషయత్వా దనుమానమపి సవిశేషవిషయమేవ. ప్రమాణసఙ్ఖ్యావివాదేఽపి సర్వాభ్యుపగతప్రమాణానామ్ అయమేవ విషయ ఇతి న కేనాపి ప్రమాణేన నిర్విశేషవస్తుసిద్ధిః. వస్తుగతస్వభావవిశేషైః తదేవ వస్తు నిర్విశేషమితి వదన్ జననీవన్ధ్యాత్వప్రతిజ్ఞాయామివ స్వవాగ్విరోధమపి న జానాతి.

ఈపైన తెల్పిన హేతువులచే భేదాభేదవాదముసహితము (అనగా ప్రతిపదార్థమును భిన్నమైనది భిన్నముకానిదియు ననెడి మతము సహితము) ఖండింపబడినదగుచున్నది. [లోకముననుండు ప్రతిపదార్థమును వ్యక్తినిబట్టి భిన్నమనియు జాతినిబట్టి అభిన్నమనియు తెలియదగును. ఉదా-ఒక అశ్వముకంటె మరియొక అశ్వము వ్యక్తిచే భేదమైనను జాతిచే అభేదమే. దీనినే భేదాభేదవాదమందురు. ఇది భాస్కరమతవాదము. ఈ మతమున బ్రహ్మము నిర్గుణముకాదు, సగుణమే. బ్రహ్మతత్త్వమేగాక అచిత్తత్త్వమును సత్యమే. ఇదిశంకరమతమునవలె మిథ్యకాదు. ఈ అచిత్తత్త్వము బ్రహ్మమువలెనే బుద్ధీంద్రియాది దేహరూపమున నానా విధములుగ పుట్టుచున్నది. కనుక అచిత్తునకును బ్రహ్మమునకును జాతినిబట్టి అభేదమును వ్యక్తినిబట్టి భేదమును స్వాభావికములు. ఈ అభేదమునుబట్టి సర్వము బ్రహ్మాత్మకమను శ్రుతియును భేదమునుబట్టి బ్రహ్మము నిర్మలమనియు శ్రుతులు ఉపపన్నములగుచున్నవి. బుద్ధీంద్రియాది రూపమగు ఉపాధులతోగూడిన బ్రహ్మాంశములే జీవులు. కనుక జీవ బ్రహ్మములకు భేదము ఔపాధికముగాన భేదశ్రుతులు తత్పరములు. అభేదము స్వాభావికముగాన అభేదశ్రుతులు ముఖ్యములు. బ్రహ్మము నిరవయవమగుటచే దానికి అంశములుగ విభాగమెట్లు కల్గుననన్నచో నిరవయవమైన ఆకాశమునకు ఘటాద్యుపాధి సంపర్కమున ఘటాకాశాది భేదములేర్పడినట్లు, బ్రహ్మమునకు బుద్ధ్యాద్యుపాధి వశమున జీవభేదములుకల్గినవి. బ్రహ్మము ఈ యుపాధి సంబంధముచే జీవభావ మనుభవించునట్లు భ్రమించుటయే సంసారము. ఉపాధియు తత్సంయోగమును కర్మకృతము. కర్మము ఉపాధిసంబద్ధజీవకృతము ఇట్లు కర్మోపాధులు రెంటికిని బీజాంకురన్యాయమున సంబంధమనాది. ఇచట ఉపాధి రజ్జుసర్పమువలె మిథ్యగాదు. కనుక నది కేవలజ్ఞానమాత్రముచే నివర్తించదు. కర్మమావశ్యకము అయుపాధిచే నైన యాత్మభేదము మిథ్యాభూతముగాన జ్ఞానమును అవశ్యకము. కనుక జ్ఞానకర్మసముచ్చయముచే అనగా వర్ణాశ్రమధర్మముతోగూడి 'తత్త్వమసి' మొదలగు వాక్యజన్యజ్ఞానపూర్వకోపాసనముచే నది నశించును. ఉపాసనమనగా వేదన ధ్యానాది శబ్దవాచ్యమగు అవిచ్ఛిన్న స్మృతిసంతానము. ఘటాదులు నశింపగా తదుపహితమగు నాకాశము మహాకాశముతో జేరునట్లుపాసనాత్మక జ్ఞానముచే ఉపాధి నశింపగ తదుపహితాంశమైన జీవుడు అనుపహితాంశమైన బ్రహ్మముతో నేకీభవించుటయే మోక్షము. ఇది బ్రహ్మమునకగు సత్యోపాధిమూలమున జగత్తును నిరూపించుటచే నుపాధివాదియగును.]

- భేదాభేదవాదము సహితము నిరూపింపదగినదికాదనుట -

ఇద్ధియును వ్యక్తికిని ఇట్టిదిఅనెడి జాతికిని భేదములేదనుట అశక్యము, ఇట్టిదియనునది సాస్న (గంగడోలు) మొదలగు నాకారవిశేషముగదా. ఇది యనునది అట్టి యాకారముతో గూడియున్న పదార్థము. కనుక ఈ రెంటికిని భేదములేదనుట ప్రత్యక్ష విరోధము ఎట్లన, ఏదైన నొకవస్తువు మొట్టమొదట తెలియవచ్చునపుడు తనకంటె వేరగు అన్నిపదార్థములకంటెను విలక్షణముగ తెలియవచ్చుచున్నది. గోవు మొదలగు వస్తువు, గోత్వము మొదలగు సంస్థాన విశేషముతో కూడినట్టిదిగనే తెలియవచ్చుటచే వైలక్షణ్యము గలదు. విశేషణవిశేష్యభావము

తెలియుచోట్లనెల్లను ఆ విశేషణవిశేష్యములు తెలియవచ్చుటలో భిన్నములుగనే స్పష్టమగు చున్నవి. అందు 'దండీ పురుషః కుండలీ పురుషః' అనుచోట్ల దండము కుండలము మొదలగు వానినిగల పురుషునికంటెను వేరగు సంస్థానము (ఆకారము) గలవిగను విశేష్యమగు పురుషునియందుండునవిగను, ఒక్కొక్కకాల ప్రదేశములందు నేదైన నొకవస్తువుననుండునవై దానికి విశేషణములుగ గన్పట్టుచున్నవి. గౌః (వ్యక్తి), గోత్వము(జాతి) మొదలగునవి వస్తువునకు సంస్థానమగుటచే (ఆకారములగుటచే) ఆవస్తువుతో నొకటై దానికి విశేషణములుగ నుండునవి. ఇట్లు రెండువిధములగు విశేషణవిశేష్యభావము సమానమే. ఇందు విశేషణవిశేష్యములకు భేదము తెలియుటయును సమానమే. ఈ రెంటికిగల విశేషణమింతమాత్రమే. దండ కుండలాదులు (విశేష్యమునుండి) వేరని తెలియదగినవి. గోత్వము మొదలగునవట్లుగాదు. జాతి వ్యక్తులు అభిన్నముగనే తెలియవచ్చుటచే భేదాభేదవాదమున ప్రత్యక్షవిరోధమేదియును లేదనెడివారు బాగుగనెఱిగి చెప్పినదే. ఏలనన, జాతివ్యక్తులు భిన్నములుగనే తెలియవచ్చుచున్నవిగదా. 'నైకస్మిన్నసంభవాత్' (బ్ర.సూ.2-2-31)అను చోట పరస్పరవిరుద్ధము లగు రెండు విధములు ఒక పదార్థమున నుండుట యసంభవమని స్పష్టపరచిరి.

- అనుమానప్రమాణము నిర్విశేషవస్తువును నిరూపింపజాలదనుట -

ప్రత్యక్షప్రమాణము సవిశేష (విశేషముతోగూడిన) వస్తువునే తెలియజేయుటచే నట్టిప్రత్యక్షాదులచే తెలియవచ్చు సంబంధవిశేషమునుబట్టి ప్రవర్తించు అనుమాన ప్రమాణము. [ప్రత్యక్షసిద్ధములగు విషయాదులను బట్టి పరోక్షములును దూరములునగు విషయములను దెల్పు ప్రమాణములలో అనుమానమొకటి. అనుమితిని గల్గించునది అనుమానము. కొండమీది పొగనుజూచిన నిప్పున్నదనెడి తెలివిగల్గును. ప్రత్యక్షమగు పొగనుజూచి పరోక్షమగు నిప్పునూహించెడి తెలివిని అనుమితియందురు. ఇది పరామర్శచే కల్గును. అగ్నివ్యాప్యమైన పొగ కొండమీద గలదనితెలియుట పరామర్శము. దీనివలన అచట నిప్పుగలదను అనుమితి గల్గును. వ్యాప్యము వ్యాపకము వ్యాప్తి అని మూడు. ఉదాహరణమునకు అగ్నివ్యాప్యము, పొగవ్యాపకము. పొగయున్నచోటనెల్ల నిప్పుండునెడి వ్యాప్యవ్యాపకనియతసంబంధము వ్యాప్తి. పొగయున్నచోటనెల్ల నిప్పుండుటను అనేకమార్లు చూచుచుండుటచే నీ నియతసంబంధరూప మగు వ్యాప్తి గ్రహింపబడును. కనుక వ్యాప్తిజ్ఞానము ప్రత్యక్షసిద్ధము. ఇదిట్లుండ పొగ చూచినవాడెల్ల నిప్పున్నదని ఎరుగడు. కనుక కొండపై పొగయున్నదని తెలియుమాత్రముచే అందు నిప్పున్నదనెడి అనుమితి గల్గదు. పొగయున్నచోటనెల్ల నిప్పుండు నను వ్యాప్తిని తెల్సియున్నవాడే ఒకప్పుడు కొండమీద పొగను జూడగా, నందు నిప్పుగూడ నున్నదని యూహించును. కనుక కొండపై నిప్పున్నదనెడి అనుమితి, అందుకేవలము పొగమాత్రమే ఉన్నదని తెలియుట మాత్రముచే గల్గక ఆ పొగ అగ్నివ్యాప్యమైనదనియు అట్టి పొగ అచ్చటనున్నదని తెలియుటచేతనే కల్గుచున్నది. ఇట్లు తెలియుటయే పరామర్శము. ఇది లింగమును (పొగను) గూర్చిన దగుటచే లింగపరామర్శమనియు చెప్పబడును. వ్యాపకముండుచోటు(కొండ)పక్షము. కొండపై పొగయుండుట పక్షధర్మత. కొండపైపొగయుండునట్లు తెలియుట పక్షధర్మతాజ్ఞానము. కేవల పక్షధర్మతను తెలియుటచే అనుమితి గల్గదు. వ్యాప్తితో గూడిన పక్షధర్మతను తెలియుటయే అనగా వ్యాప్తివిశిష్ట పక్షధర్మతాజ్ఞానమే అనుమితిని కల్గించునుగాన పరామర్శయగును. వ్యాప్తివిశిష్టపక్షధర్మతాజ్ఞానమే అనుమితికి కరణమని తార్కికమతము. వ్యాప్తిజ్ఞానమును పక్షధర్మతా జ్ఞానమునుగూడి అనుమితికి కరణములని మీమాంసకమతము. ఇట్టి అనుమితికి కరణమైన పరామర్శమే అనుమానప్రమాణము.] సవిశేష (విశేషముతోగూడిన) వస్తువునే తెల్పును.

ప్రమాణముల సంఖ్యనుగూర్చి భిన్నాభిప్రాయములున్నను [చార్వాకులు ప్రత్యక్షమాత్రమును, బౌద్ధులు, వైశేషికులు అనుమానమునుగూడ జేర్చి రెండును, సాంఖ్యులు శబ్దమునుగూడ జేర్చి మూటిని నైయాయికులు ఉపమానమునుజేర్చి నాల్గును, మీమాంసకులు ప్రాభాకరులును అర్థాపత్తినిజేర్చి ఐదును, తక్కిన మీమాంసకులు అద్వైతులు అనుపలబ్ధినిజేర్చి ఆరింటిని ద్వైతులు, విశిష్టాద్వైతులు, ప్రత్యక్ష,అనుమాన,శబ్దములు మూటిని ప్రమాణములుగ గ్రహించెదరు.] సామాన్యముగ నందరంగీకరించిన ప్రమాణములు ఇట్టి పదార్థమునే తెలియజేయునవి. కావున ఏ ప్రమాణమువలనను నిర్విశేష (విశేషములేని) వస్తువు సిద్ధింపదు.

'ఈ పదార్థమునకు ఇట్లుండుట స్వభావము' అనియిట్లు ఆయా స్వభావవిశేషములనుబట్టియే ఆయావస్తువులు నిర్విశేషమని చెప్పువారు నా తల్లి గొడ్రాలనెడి వారివలె తమ మాటయే తమకు విరోధించునని యెఱుగరు.

యత్తు - ప్రత్యక్షం సన్మాత్రగ్రాహిత్వేన న భేదవిషయమ్, భేదశ్చ వికల్పాసహత్వాత్ దుర్నిరూప ఇత్యుక్తమ్, తదపి జాత్యాదివిశిష్టస్యైవ వస్తునః ప్రత్యక్షవిషయత్వాత్ జాత్యాదేరేవ ప్రతియోగ్యపేక్షయా వస్తునః స్వస్య చ భేదవ్యవహార హేతుత్వాచ్చ దూరోత్సారితమ్. సంవేదనవత్ రూపాదివచ్చ పరత్ర వ్యవహారవిశేషహేతోః స్వస్మిన్నపి తద్వ్యవహారహేతుత్వం యుష్మాభిరభ్యుపేతం భేదస్యాపి సమ్భవత్యేవ. అత ఏవ చ న అనవస్థా, అన్యోఽన్యాశ్రయణఞ్చ. ఏకక్షణవర్తిత్వేఽపి ప్రత్యక్షజ్ఞానస్య తస్మిన్నేవ క్షణే వస్తుభేదరూపతత్సంస్థానరూపగోత్వాదేః గృహీతత్వాత్ క్షణాన్తరగ్రాహ్యం న కిఞ్చిదిహ తిష్ఠతి. అపి చ, సన్మాత్రగ్రాహిత్వే ఘటోఽస్తి పటోఽస్తీతి విశిష్టవిషయా ప్రతీతిః విరుధ్యతే. యది చ సన్మాత్రాతిరేకివస్తుసంస్థానరూప జాత్యాదిలక్షణో భేదః ప్రత్యక్షేణ న గృహీతః, కిమితి అశ్వార్థీ మహిషదర్శనేన నివర్తతే? సర్వాసు ప్రతిపత్తిషు సన్మాత్రమేవ విషయశ్చేత్ తత్తత్ ప్రతిపత్తివిషయసహచారిణః సర్వే శబ్దా ఏకైకప్రతిపత్తిషు కిమితి న స్మర్యన్తే? కిఞ్చ అశ్వే హస్తిని చ సంవేదనయోః ఏకవిషయత్వేన ఉపరితనస్య గృహీతగ్రాహిత్వాత్, విశేషాభావాచ్చ స్మృతివైలక్షణ్యం న స్యాత్. ప్రతిసంవేదనం విశేషాభ్యుపగమే ప్రత్యక్షస్య విశిష్టార్థవిషయత్వమేవాభ్యుపగతం భవతి. సర్వేషాం సంవేదనానామ్ ఏకవిషయతాయాం ఏకైకేనైవ సంవేదనేన అశేషగ్రహణాత్ అన్ధబధిరాద్యభావాశ్చ ప్రసజ్యేత. న చ చక్షుసా సన్మాత్రం గృహ్యతే; తస్య (రూప)రూపిరూపైకార్థసమవేతపదార్థగ్రాహిత్వాత్; నాపి త్వచా, స్పర్శవద్వస్తువిషయత్వాత్; శ్రోత్రాదీన్యపి న సన్మాత్రవిషయాణి, కిన్తు శబ్దరసగన్ధలక్షణవిశేషవిషయాణ్యేవ; అతః సన్మాత్రస్య గ్రాహకం న కిఞ్చిదిహ దృశ్యతే.

నిర్విశేషసన్మాత్రస్య ప్రత్యక్షేణైవ గ్రహణే తద్విషయాగమస్య ప్రాప్తవిషయత్వేన అనువాదకత్వమేవ స్యాత్. సన్మాత్రబ్రహ్మణః ప్రమేయభావశ్చ. తతో జడత్వనాశిత్వాదయః త్వయైవ ఉక్తాః. అతో వస్తుసంస్థానరూపజాత్యాది లక్షణభేదవిశిష్టవిషయమేవ ప్రత్యక్షమ్. సంస్థానాతిరేకిణో అనేకేషు ఏకాకారబుద్ధిబోధ్యస్య అదర్శనాత్. తావతైవ గోత్వాదిజాతి వ్యవహారోపపత్తేః; అతిరేకవాదేఽపి సంస్థానస్య (ఉభయ) సంప్రతిపన్నత్వాచ్చ, సంస్థానమేవ జాతిః. సంస్థానం నామ స్వాసాధారణం రూపమితి యథావస్తు సంస్థానమనుసన్ధేయమ్. జాతిగ్రహణేనైవ భిన్న ఇతి వ్యవహారసంభవాత్, పదార్థాన్తరాదర్శనాత్, అర్థాన్తరవాదినాపి అభ్యుపగతత్వాచ్చ, గోత్వాదిరేవ భేదః. నను చ జాత్యాదిరేవ భేదశ్చేత్ తస్మిన్ గృహీతే తద్వ్యవహారవత్ భేదవ్యవహారోఽపి స్యాత్; సత్యం; భేదశ్చ వ్యవహ్రియత ఏవ, గోత్వాదివ్యవహారాత్. గోత్వాదిరేవ హి సకలేతరవ్యావృత్తిః. గోత్వాదౌ గృహీతే సకలేతరసజాతీయబుద్ధివ్యవహారయోర్నివృత్తేః. భేదగ్రహణేనైవ హి అభేదనివృత్తిః అయమస్మాద్భిన్న ఇతి తు వ్యవహారే ప్రతియోగినిర్దేశస్య తదపేక్షత్వాత్ ప్రతియోగ్యపేక్షయా భిన్న ఇతి వ్యవహార ఇత్యుక్తమ్.

- ప్రత్యక్షము భేదమును తెల్పునది. కావున నది సన్మాత్రమునే తెల్పునదియనెడి వాదము తగదనుట -

ప్రత్యక్ష ప్రమాణము సహితము సన్మాత్రమునే తెల్పునదగుటచే నది భేదమును తెల్పదనియు, భేదము ఇటులనా? అటులనా? యనెడి వికల్పములకు నిలువనిదగుటవలన నిరూపింప నశక్యమైనదనియు అద్వైతులు చెప్పుట సరికాదు. ఏలనన, ప్రత్యక్షప్రమాణము ఏదైననొకవస్తువును తెల్పునపుడు ఆవస్తువుదాని జాతి (రకము) తోను వ్యక్తితోను గూడియున్నట్టిదానినిగనే తెల్పుచున్నది. ఆజాతివ్యక్తులే ఒకవస్తువునకును వేఱొకవస్తువునకును గల భేదమును తెల్పుచున్నవి. కావున, వారివాదము నిలువదు.

- అనవస్థాదోషమును అన్యోన్యాశ్రయదోషమును తొలగించుట -

ఏది తనసంబంధమునుబట్టి పదార్థాంతరమున దాని ధర్మముల వ్యవహారమునకు హేతువగునో అది తన విషయమున పరాధీనత (ఒకదానిసహాయము) లేకయే ప్రకాశించుచున్నది. అనగా, తనను ప్రకాశింపజేయుటకై వేరొకదాని అపేక్షలేనిదిగ గన్పట్టుచున్నది, అనెడి న్యాయమునుబట్టి అనుభూతినిన్ని రూపాదులనున్ను తమ ప్రకాశమునకై వేరొకదాని నపేక్షింపనివానినిగ వారంగీకరించియుండిరిగదా. వారంగీకరించిన యీన్యాయము అనుభూతికిని,రూపాదులకును సంభవమగునట్లు భేదమునకును సంభవమే. [ఏదైననొక వస్తువునకుగల భేదమును ఆవస్తువునకంటె వేరైనదానినిగ అద్వైతులంగీకరించి భేదమును నిరూపించుటలో 'అనవస్థాదోషమును, అన్యోన్యాశ్రయదోషమును' ఆరోపించిరి. కాని రామానుజులు, ఏదైన నొకవస్తువునకుగల భేదమనగా ఆ వస్తువుయొక్క జాతియేగాని ఆవస్తువుకంటె వేరుకాదనుచున్నారు. కావున నేదైననొకవస్తువునకుగల భేదము ఆవస్తువుకంటె వేరుగ నంగీకరించునపుడుఏర్పడు అనవస్థాదోష అన్యోన్యాశ్రయదోషముల భేదములు ఆవస్తువునకంటె వేరుగావని నిరూపించునపుడు ఆ దోషములేర్పడవని తెలియదగుననిరి.] కావున భేదమును నిరూపించుటలోవారుజూపిన అవస్థా,అన్యోన్యాశ్రయదోషములు సంభవింపవు.

ప్రత్యక్షజ్ఞానము [ఏదైననొక పదార్థమునకుగల భేదమును తెల్పుకొనవలెనన్న ఆపదార్థముయొక్క స్వరూపమును తెలుసుకొనుటయు దానికంటెను వేరగు పదార్థమును స్మరించుకొనుటయు ఆవశ్యకములనియు, ప్రత్యక్షజ్ఞానము క్షణికమగుటచే నది పదార్థము యొక్క స్వరూపమును దానికిగల భేదమును ఒక్కక్షణములోనే తెలుపుట అశక్యమనియు, కావున నపుడు భేదము తెలియబడనిదై అటు పిమ్మట భ్రాంతిమూలముగ తెలియవచ్చునదనియు అద్వైతులు వాదింతురు. ఏదైననొక వస్తువునకుగల భేదమనగా దానిజాతియేయని రామానుజులు ప్రతిపాదింతురు. ఒకపదార్థము తెలియవచ్చునప్పుడే దానిజాతియును తెలియవచ్చుచున్నది. కావున క్షణాంతరమున ప్రత్యక్షజ్ఞానముచే తెల్పబడిన మరేదియును లేదని ఎరుగునది.] క్షణమాత్రమే యుండుననదైనను, అదియున్న క్షణమాత్రములోనే ఏదైననొక వస్తువునకుగల భేదమును దాని ఆకారమునగు గోత్వము (గోజాతి) మొదలగువానిని తెల్పగలదు. మరియు నది క్షణాంతరమున తెల్పదగినదేమున్నది?

- ప్రత్యక్షజ్ఞానము సత్తనుమాత్రమే తెల్పునదికాదనుట -

ప్రత్యక్షజ్ఞానము సన్మాత్రమును (ఉనికిని) తెల్పునదనెడి పక్షమున ప్రత్యక్షమూలముగ ఘటము పటముకలవని ఘటపటజాతులకు చెందినవిగ విశేషములతోకూడియున్నవిగనేపదార్థములు తెలియవచ్చుట యనునది విరోధించునే? సన్మాత్రము (ఉనికి) కంటె వేరైన వస్తువుయొక్క ఆకారరూపమైనట్టి జాతి మొదలగునవి స్వరూపముగగల భేదమును ప్రత్యక్షజ్ఞానము తెల్పనిచో అశ్వమునకై [ప్రత్యక్షజ్ఞానమునకు విషయమైనది అనగా చక్షురాదీంద్రియములచే తెల్పదగినది సన్మాత్రము (ఉనికి) యగుచో అశ్వమునకై వెదకెడివాడు మహిషమును జూచుచో కన్పించునది సత్త (ఉనికి)యేగదా! అట్లైనచో అశ్వమునకుగల సత్త (ఉనికి)యే మహిషమునకును గలదుగాన, నతడు మహిషమును అనగా మహిషముయొక్క సత్తను గన్పెట్టుటచే అశ్వముయొక్క సత్తను గన్పెట్టినవాడగుచున్నాడు. కావున వాడంతమాత్రముచేతనే తనకార్యము ముగిసినదని భావించుకొని మరలవలసియుండును. కాని వాడట్లుచేయక ఇది మహిషము(జాతికిచెందినది)గాని అశ్వము(జాతికి చెందినది) కాదని అశ్వమునకై వెదకుట మానడు. ఇందుచే నాయా పదార్థములయొక్క సత్తయేగాక జాతివ్యక్తులు సహితము ప్రత్యక్షజ్ఞాన ముచే తెల్పదగినవని స్పష్టము.] వెదకుచుపోయినవాడు మహిషమును చూచి యేల మరలడు?

- అన్నివిధములగు జ్ఞానములును సత్తనుమాత్రమే తెల్పునవగుచో దోషమును తెల్పుట -

అన్నివిధములగు జ్ఞానములును సన్మాత్రము (ఉనికి)నే తెల్పునవగు పక్షమున ఆయాజ్ఞానములకు విషయములగు పదార్థము తెలియునపుడు స్మరింపబడు శబ్దము (నామము)లన్నియును ఒక్కొక్కపదార్థము తెలియునపుడెల్లను ఏల స్మరింపబడుటలేదు? [లోకమున పదార్థములు తెలియవచ్చునప్పుడెల్ల వాని నామములును జ్ఞప్తికి వచ్చుట సహజము. ఎట్లన, గోవును చూడగనే యిది గోవని దాని నామమగు గోవు జ్ఞప్తికి వచ్చుటకు హేతువు వానివాచ్యవాచక సంబంధమే-అనగా పదార్థములు నామములచే తెల్పబడునవనియు, నామములు పదార్థములను తెల్పునవనియు నిట్టి సంబంధమే. ఇది ఘటము, ఇది పటము అనెడి జ్ఞానము కల్గునపుడెల్ల మనకు తెలియవచ్చునది అద్వైతులు చెప్పునట్లు సత్త(ఉనికి)యేయగుచో, పైనజెప్పినట్లు సత్తయే ఆఘటపటాది నామములతో సంబంధించినదై వానిని తలచుటలో హేతువు కావలసి వచ్చును. అట్లు లోకముననుండు పదార్థములలో నేది మనకు తెలియవచ్చినను వాస్తవమునకు మనము తెల్సుకొనునది సత్తయే యగుచో నాసత్తయే లోకమున నేవస్తువు పేరైనను మనలను తలపజేయునదియని చెప్పతగును. అట్లగుచో నిది ఘటము, ఇది పటము అని యిట్లు ప్రతియొక పదార్థమును తెలియవచ్చునపుడెల్లను నిజమునకు మనము తెల్సికొనునది సత్తయేగాన నీ పైతెల్పినట్లది లోకమునందలి యన్ని పదార్థములయొక్కయు నామములను స్మరింపజేయునదగును. కాని యనుభవములో నట్లు గన్పించదు. ఏలనన, ఏపదార్థమును మనము తెల్సికొనెదమో ఆపదార్థముయొక్క నామము మాత్రమే జ్ఞప్తికి వచ్చునదిగాని లోకమునందలి యన్నిపదార్థముల నామములును జ్ఞప్తికివచ్చుటలేదు. కావున నిది ఘటము ఇది పటముఅని యిట్లు మనకు ఘటపటాదులు తెలియవచ్చు తావుల నెల్లను మనము వాస్తవముగ తెల్సుకొనునది సత్త యని మాత్రమే చెప్పదగదు.] అట్లగుచో అశ్వమునుగూర్చిన జ్ఞానమును ఏనుగును గూర్చిన జ్ఞానమును ఒకే విషయముగలవియగుటచే అనగా ఒక్కవిషయమునుగూర్చినవే యగుటచే ఆరెంటిలోను చివర గల్గిన జ్ఞానము పూర్వము గ్రహింపబడిన దానినే గ్రహించునదగుటచే నందు విశేషమేదియునులేకపోవుటచే స్మృతికిని జ్ఞానమునకును భేదమేదియును లేకపోవునే? [జ్ఞానము అనుభవమనియు, స్మృతియనియు రెండు విధములు. ఏదైననొక పదార్థమునుగూర్చి మనకు మొట్టమొదట గల్గునట్టి జ్ఞానము అనుభవమనబడుచున్నది. మనకు పూర్వమొకప్పుడు తెల్సియున్నపదార్థమే వేరొకప్పుడు మనకు తెలియవచ్చుచో, నట్టి జ్ఞానమును స్మృతియందురు. ఇట్లుండ నద్వైతులు వాదించునట్లు అన్నిజ్ఞానములకును విషయమొక్కటియే యగుచో, మన కొకప్పుడు అశ్వమునుగూర్చి కల్గిన జ్ఞానమునకును వేరొకప్పుడు ఏనుగును గూర్చి కల్గిన జ్ఞానమునకును విషయమొక్కటియేయని చెప్పవలసియుండును. ఇట్లీ రెండు జ్ఞానములకును విషయమొక్కటియే గాన, మొదట కల్గిన జ్ఞానముచే తెల్పబడిన విషయమే రెండవమారు కల్గినజ్ఞానముచేతనుతెలియబడినదగును. కావున రెండవపర్యాయము కల్గిన యేనుగునుగూర్చిన జ్ఞానము వాస్తవమునకు అనుభవమేయైనను అన్నిజ్ఞానములకును విషయమొక్కటియేయనుచో నది స్మృతి యని చెప్పవలసివచ్చును. అందుచే ననుభవమునకును స్మృతికిని భేదము లేకపోవును.] ఒకవేళ నొక్కొక్క పదార్థమునుగూర్చినజ్ఞానమునకు విశేషము (భేదము) కలదన్నచో ప్రత్యక్షజ్ఞానము విశిష్ట (విశేషములతోగూడిన) పదార్థమునే తెల్పునదియని యంగీకరించినట్లగునే? అన్నివిధములైన జ్ఞానములకును విషయమొక్కటియేయగుచో ఒకే జ్ఞానముచే అన్ని వస్తువులును తెల్పబడుటచే లోకమున నీతడు గ్రుడ్డి, యీతడు చెవిటి యనెడి వ్యవహారము లేకపోవలసివచ్చునే? [తత్త్వరత్నావళి గ్రన్థమున శ్రీకాంచీపురము విద్వాన్ శ్రీశైలానంతపూరుష శ్రీనివాసాచార్యస్వాములవారు తమ యభిప్రాయము నీసందర్భమున నిట్లు వివరించిరి- లోకమున గ్రుడ్డి చెవిటివారు రూపమును శబ్దమును తెల్సుకొనలేనివారుగదా! ప్రత్యక్షమునకు విషయమగునది అనగా చక్షురాదీంద్రియములచే తెల్పదగినది సత్త

(ఉనికి) మాత్రమే యగుచో రూపము శబ్దము మొదలగునవి చక్షురాదీంద్రియములచే తెల్పతగినవి కావని చెప్పతగును. అట్లగుచో రూపము చక్షురింద్రియముచే తెల్పతగినదికాదుగాన దానిని చక్షురింద్రియముచే తెల్సికొనలేకపోవుట సహజమేకదా? అగుచో నట్టివానిని గ్రుడ్డివాడనుటయెట్లు? అట్లే శబ్దము శ్రోత్రేంద్రియముచే తెల్పదగినదికాదుగాన దానిని శ్రోత్రేంద్రియముచే తెల్సికొనలేకపోవుట సహజమే. ఇట్లుండ నట్టివానిని చెవిటివాడని యేల వ్యవహరింపదగును? ఇట్లు చక్షురాదీంద్రియములచే తెల్పతగినది సత్త (ఉనికి) మాత్రమే గాని వేరొకటికాదనుచో పైన గనప్పఱచినట్లు రూపమును చక్షురింద్రియముచే తెల్సికొననేరనివాడు గ్రుడ్డివాడనియు, శబ్దమును శ్రోత్రేంద్రియముచే తెల్సికొననేరనివాడు చెవిటివాడనియు నిట్లు లోకవ్యవహారమునకు భంగము గల్గును. కావున ప్రత్యక్షముచే తెల్పబడినది సన్మాత్రమే యనెడి వాదము యుక్తముకాదు.

- భాష్యకారుల యభిప్రాయము -

చక్షువు త్వక్కు శ్రవణము రసనము ఘ్రాణము మనస్సు అను అరింద్రియములనుబట్టి చాక్షుష త్వాచ శ్రావణ రాసన ఘ్రాణ మానసములని జ్ఞానములును ఆరువిధములు. వానిలో చాక్షుషజ్ఞానముచే రూపము, శ్రావణజ్ఞానముచే శబ్దము, ఇట్లాయాయింద్రియములచే తెల్పబడిన విషయములను నియతములైయున్నవి. వీనిలో నొక యింద్రియజ్ఞానముచే తెలియదగినది, వేరొక యింద్రియజ్ఞానముచే తెలియతగదు. ఇదియే సృష్టియందలి చాతుర్యము. ఏ యింద్రియముచే తెలియదగిన విషయమును దానిచేతనే తెలియదగును. ఏదైననొక యింద్రియమున లోపమున్నచో దానిచే తెలియదగిన లోపముచే గ్రుడ్డి కుంటి చెవిటి మొదలుగ వ్యవహరించు చున్నాము. అద్వైతులు చెప్పునట్లు పైన గనప్పఱచిన అన్నివిధములగు జ్ఞానములచేతను, తెల్పదగిన సన్మాత్రమొక్కటే యగుచో, ననగా ఆయాజ్ఞానములన్నియు భిన్నభిన్నవిషయములుగలవికానివై సన్మాత్రమనబడు ఒకేవిషయము గలవియగుచో వానిలో నేదైన నొక విధమగు జ్ఞానముచే నట్టి సన్మాత్రము తెల్పబడునుగదా! అందుచే నాజ్ఞానములలో నేదైననొకటి లోపించినను దానికార్యము వేరొకజ్ఞానముచే జరపబడుట శక్యము. కావున నట్టి లోపమును ఒకలోపముగ నెన్నరాదు. ఇట్లుండ నట్టి లోపమునుబట్టి గ్రుడ్డి, కుంటి, చెవిటివారలనెడి వ్యవహారమెట్లు పొసగును?]

- ఏఇంద్రియముచేతను సన్మాత్రము తెల్సికొనదగినది కాదనుట -

నేత్రేంద్రియము సన్మాత్రమును (ఉనికిని) తెల్పునదికాదు. ఏలనన, నది రూపమును రూపవంతమగు పదార్థమును నట్టిరూపముతోగూడ పదార్థమునందుండు(వైశాల్యాదులగు) వానినితెల్పునట్టిదిగదా. త్వగింద్రియమును అట్టిదిగాదు. ఏలనన, అది స్పర్శవంతములగు పదార్థములను తెల్పునట్టిదికదా! శ్రోత్రేంద్రియము మొదలగు నవియును సన్మాత్రమును (ఉనికిని) తెల్పునవిగావు. ఏలనన, అవి శబ్ద రస గంధాదుల గల విశేషములను తెల్పునవిగదా. కావున వీనిలో సన్మాత్రమును (ఉనికిని) తెల్పునదేదియును గన్పించదు.

- ప్రత్యక్ష జ్ఞానముచేతనే నిర్విశేష సన్మాత్రమగు బ్రహ్మము తెల్పదగినదగుచో దోషాంతరములనుగనప్పఱచుట -

విశేషములేవియునులేని కేవలసత్తామాత్రమగు బ్రహ్మము ప్రత్యక్షజ్ఞానమాత్రము చేతనే తెల్పదగినదగుచో నట్టి బ్రహ్మమును తెల్పుటకై ప్రవర్తించిన వేదశాస్త్రము వేఱొకదానిచే తెల్పబడినదానినే తెల్పునదగుటచే అనువాదమాత్రమగును. మరియు సత్తా (ఉనికి) మాత్రమగు బ్రహ్మము ప్రమేయము (వేరొకదానిచే తెల్పదగినది) అనియును ఏర్పడును. అందుచే ఏది వేరొకజ్ఞానముచే తెల్పదగినదో అది జడమును, నశించునదియును అని మీచేతనే తెల్పబడిన న్యాయమునుబట్టి జడత్వ (అచేతనత్వ) నాశిత్వాది దోషములు బ్రహ్మమునకు సహితము కలవని ప్రసక్తించునే?

- సంస్థానమే (ఆకారవిశేషమే) జాతియని నిరూపించుట -

వస్తువుయొక్క సంస్థాన (ఆకారవిశేష) రూపములగు జాతి మొదలగు నవియే భేదమనియు, అట్టి భేదముతోగూడిన పదార్థమే ప్రత్యక్షప్రమాణముచే తెల్పదగినదనియు నేర్పడుచున్నది. ఏలనన, ప్రతిగోవునకును సాస్న (గంగడోలు) మొదలగునవి కలవని అనేకపదార్థములందు ఒకేవిధమగు జ్ఞానముచే తెల్పబడెడి సంస్థాన (ఆకారవిశేష)ముకంటె వేరొకటి కన్పించదుగదా. అంతమాత్రముచేతనే గోత్వము మొదలగు జాతి తెలియవచ్చుటచేతను, సంస్థానముకంటె జాతి వేరైనదనెడి మతముననున్ను సంస్థానమొకటి గలదని అంగీకరించుట వలనను సంస్థానమే జాతియని తెలియుచున్నది. సంస్థానమన్నది ఆయాపదార్థములయొక్క అసాధారణరూపము. అనగా వేరుపదార్థములందుండక దానియందుమాత్రమే యుండునట్టి రూపము. కావున యేవస్తువు ఎట్లుండదగునో అట్లుండుట దాని సంస్థానమని ఊహింపదగును.

- జాతియే భేదమనుట -

పదార్థములు జాతిలో చేరినవగుటచే ఆపదార్థములయొక్క జాతిని (రకమును) తెల్సికొనినమాత్రముచేతనే ఆయాపదార్థములు వేరువేరు పదార్థములకంటెను భిన్నములని తెలియవచ్చుచుండుటచే నది తెలియవచ్చునపుడు వాని జాతికంటెను వేరొకటి తెలియరానందున జాతికంటెను భేదము వేరనెడి మతమునను జాతియొకటి కలదని అంగీకరించుటచే గోత్వము (గోవుధర్మము) మొదలగు జాతియే భేదమని తెలియునది.

అద్వైతి- జాతి మొదలగునదియే భేదమగుచో జాతినిగూర్చిన వ్యవహారము కల్గునట్లు అనగా జాతివ్యవహారముచే తెలియవచ్చునట్లు భేదముసహితము వ్యవహారముచే తెలియవలసి వచ్చునే?

- జాతినిబట్టియే భేదము తెలియవచ్చుచున్నందున జాతియే భేదమని సమర్థించుట -

భాష్య- అవును, భేదము వ్యవహరింపబడుచునే యున్నది. ఏలనన, గోత్వము (గోజాతి) మొదలగువానిని వ్యవహరించు (వ్యవహారమున తెల్సికొను) చున్నాముగదా? గోత్వము మొదలగునదియే గోవు మొదలగువానికన్నిటికినిగల భేదము. ఎట్లన, ఇది గోజాతిలో చేరినది, యిది మహిషజాతిలో చేరిన జంతువు అని యిట్లు గోత్వము మొదలగువానిని తెల్సికొనుటచేతనేగదా గోవు మొదలగునవియు తదితర జంతువులును ఒకే జాతికి చెందినవనెడి జ్ఞానముగాని వ్యవహారముగాని కల్గకున్నది. మరియు నేదైన నొక పదార్థమునకుగల భేదము తెలియుటచే ఆ పదార్థము వేరైన పదార్థములలో నొకటియే యనెడి అభేదజ్ఞానము నివర్తించుచున్నది. దీనికన్న భిన్నమైనదని వ్యవహరింపవలసినపుడు మాత్రమే ప్రతియోగి అదికానిదాని(వేరొకదాని) యపేక్షకలదు. కావున 'నిది దీనికంటె భిన్నమైనది'అని యిట్టి వ్యవహారము ప్రతియోగినిబట్టి యుండునదని చెప్పబడెను.

యత్ పునః ఘటాదీనాం విశేషాణాం వ్యావర్తమానత్వేన అపారమార్థ్యముక్తం, తదనాలోచితబాధ్యబాధకభావ వ్యావృత్త్యనువృత్తివిశేషస్య భ్రాన్తిపరికల్పితమ్. ద్వయోః జ్ఞానయోః విరోధే హి బాధ్యబాధకభావః. బాధితస్యైవ వ్యావృత్తిః. అత్ర ఘటపటాదిషు దేశకాలభేదేన విరోధ ఏవ నాస్తి. యస్మిన్ దేశే యస్మిన్ కాలే యస్య సద్భావః ప్రతిపన్నః, తస్మిన్ దేశే తస్మిన్ కాలే తస్యాభావః ప్రతిపన్నశ్చేత్, తత్ర విరోధాత్ బలవతో బాధకత్వమ్, బాధితస్య చ నివృత్తిః. దేశాన్తరకాలాన్తరసంబన్ధితయా అనుభూతస్య అన్యదేశకాలయోః అభావప్రతిపత్తౌ న విరోధ ఇతి కథమత్ర బాధ్యబాధకభావః? అన్యత్ర నివృత్తస్య అన్యత్ర నివృత్తిర్వా కథమ్ ఉచ్యతే; రజ్జుసర్పాదిషు తు తద్దేశకాలసంబన్ధితయైవ అభావప్రతీతేః విరోధో బాధకత్వం వ్యావృత్తిశ్చ ఇతి, దేశకాలాన్తరదృష్టస్య దేశకాలాన్తరవ్యావర్తమానత్వం మిథ్యాత్వవ్యాప్తం న దృష్టమితి న వ్యావర్తమానత్వమాత్రమ్ అపారమార్థ్యహేతుః.

- వ్యావర్తమానములగుటవలన ఘటపటాది భేదములు అసత్యములను వాదమును ఖండించుట -

ఇది ఘటమనియు, నిది పటమనియు నిట్టి భేదములు వ్యావర్తమానములగుట వలన అపరమార్థములు (అసత్యములు)అని అద్వైతుల వాదముగదా! ఆ వాదము 'బాధింపబడున దిట్టిది, బాధించునదిట్టిది, వ్యావృత్తి యిట్టిది అనువృత్తి యిట్టిది' అని యిట్లు బాధ్యబాధక భావమునుగూర్చియు, వ్యావృత్త్యనువృత్తులనుగూర్చియు, బాగుగ పరిశీలింపకపోవుటచే భ్రాంతివశమున గల్పింపబడినదియే. ఏలనన, రెండు జ్ఞానములకు పరస్పరము విరోధము సంభవించునపుడుగదా ఆ రెంటిలో నొకటి బాధింపబడువదనియు, వేఱొకటి బాధించునదనియును చెప్పవచ్చును. అట్లైననే బాధింపబడు దానికి మాత్రము వ్యావృత్తి (మారుట) కలదనియును చెప్పదగును. ప్రకృతముననో ఘటపటాదులకు దేశకాలభేదముండుటనుబట్టి విరోధమే లేదే. ఎట్లన, ఏప్రదేశమున నేకాలమున నేపదార్థము ఉన్నట్లు తెలియవచ్చునో ఆప్రదేశముననే ఆకాలముననే ఆ పదార్థమే లేనిదిగ తెలియవచ్చుచోగదా! ఆ తావున విరోధముండుటనుబట్టి అనగా ఉన్నట్లు తెలియవచ్చుటయును, లేనిదిగ తెలియవచ్చుటయును విరుద్ధములగుటను బట్టి ఆ రెంటిలో బలమైన జ్ఞానము బాధకమనియు (బాధించునదనియు) మిగిలినది బాధింపబడున(నివృత్తిగల)దనియును చెప్పవచ్చును. ఏదైన నొక ప్రదేశమున నొకకాలమున నొక పదార్థముండునదిగ తెలియవచ్చు ఆ పదార్థమే వేఱొక ప్రదేశమున వేఱొక కాలమున లేనిదిగ తెలియవచ్చుచో నా తావున విరోధమే లేదుగాన నచ్చట 'ఇది బాధకము ఇది బాధ్యము' అనెడి ప్రసక్తియే కల్గదు. మరియు నొకచోటలేని పదార్థము వేఱొకచోటగూడ లేనిదిగ నెట్లు చెప్పదగును. అనగా తాముండుదేశ కాలములకంటె వేఱగు దేశకాలములందును లేకుండునట్టి ఘటపటాది పదార్థములను అవి యున్నట్టి దేశ కాలములందును అవి లేవని యెట్లు చెప్పదగును? రజ్జుసర్ప దృష్టాంతమున నన్ననో, నొకే ప్రదేశమున నొకే కాలమునసర్పము (భ్రాంతిగ) ఉండునదిగ తెలియవచ్చుటయును (వాస్తవమునకు) లేనిదిగ తెలియవచ్చుటయును గలవుగాన నట్టి చోట్ల రెండు జ్ఞానములకును (సర్పము కలదు లేదు అనుజ్ఞానములు), విరోధమును, ఆ రెంటిలో నొకటి వేరొకదానిని బాధించునదగుటయును, అట్లు బాధింపబడునది వ్యావృత్తి (మారుట) గలదగుటయునివి యన్నియును సంభవములు. అగుచో ఏదొక ప్రదేశమున నొక కాలమున ఉండునట్టిదిగ తెలియవచ్చునదై వేరొక ప్రదేశమున కాలమున వ్యావర్తమానముగ (సామాన్యముగ నంతట లేనిదిగ) తెలియవచ్చుచున్నదో ఆపదార్థము అపరమార్థము (అసత్యము) అని యిట్లు నియమము లోకమున నెచటను గన్పించదు. కావున నట్లు వ్యావర్తమానమగుట మాత్రమే ఆ పదార్థము అసత్యమగుటలో హేతువుగాదు.

యత్తు - అనువర్తమానత్వాత్ సత్ పరమార్థ ఇతి, తత్ సిద్ధమేవేతి న సాధనమర్హతి. అతో న సన్మాత్రమేవ వస్తు. అనుభూతిసద్విశేషయోశ్చ విషయవిషయిభావేన భేదస్య ప్రత్యక్షసిద్ధత్వాత్ అబాధితత్వాచ్చ అనుభూతిరేవ సతి ఇత్యేతదపి నిరస్తమ్.

- అనువర్తమానమగుటవలన సన్మాత్రమే పరమార్థమను వాదమును ఖండించుట -

అనువర్తమానమగుటవలన (సామాన్యముగ నన్ని పదార్థములందు నుండునట్టిదిగ తెలియవచ్చునదగుట వలన) సన్మాత్రము (ఉనికి) పరమార్థము అని అద్వైతవాదముగూడ అయుక్తము. ఏలనన, సన్మాత్రము (ఉండునదిగ తెలియబడునది) సిద్ధమేగాన నదియిప్పుడట్టిదిగ నిరూపింప నర్హముకాదుగావ సన్మాత్రమే (ఉనికిమాత్రమే) పరమార్థవస్తువు కాదగదు.

- అనుభూతియే సన్మాత్రమను వాదమును ఖండించుట -

అనుభూతియే సన్మాత్రము. అనగా అనుభూతియన్నను సన్మాత్రమన్నను నొక్కటియే యనెడి అద్వైతవాదము అయుక్తము. ఏలనన, సత్తయనబడు విశేషవిషయము (తెలియబడునది). అనుభూతియన్ననో

విషయి (తెల్సికొనునది). ఇట్లు సత్తకును అనుభూతికిని విషయవిషయిభావము, (సద్విశేష విషయము, అనుభూతి విషయ మనెడి విభాగము) ఉండుటచే నీరెంటికిని భేదము ప్రత్యక్షసిద్ధము. అట్టి భేదము వేరొకదానిచే బాధింపబడునదియుగాదు. కావున అనుభూతియే సన్మాత్రమను వాదము నిరసింపబడినది.

యత్తు - **అమభూతేః** స్వయంప్రకాశత్వముక్తమ్, **తద్విషయ**ప్రకాశనవేలాయాం జ్ఞాతుః ఆత్మనః తథైవ, న తు సర్వేషాం సర్వదా తథైవేతి నియమోఽస్తి, పరానుభవస్య హానోపాదానాదిలిఙ్గకానుమానజ్ఞానవిషయత్వాత్, స్వానుభవస్యాపి **అతీతస్య అజ్ఞాసిష**మితి జ్ఞానవిషయత్వదర్శనాచ్చ. **అతోఽనుభూతిశ్చేత్** స్వతస్సిద్ధేతి వక్తుం న శక్యతే.

- స్వయంప్రకాశత్వ లక్షణమున కొన్నిలోపములను గన్పఱచుట-

అనుభూతి (జ్ఞానము) స్వయంప్రకాశము, అనగా తనంతటతానే ప్రకాశించునదిగాని వేఱొక జ్ఞానముచే ప్రకాశింపబడునదిగాదని అద్వైతులు చెప్పుదురు. అగుచో అనుభూతి (జ్ఞానము) ఘటపటాది విషయములను ప్రకాశింపజేయు కాలమున జ్ఞాతయగు ఆత్మకుమాత్రము అది యట్టిదిగనే యుండునుగాని యందరకు నెల్లపుడును అట్టిదిగనే, అనగా తనంతటతానే ప్రకాశించునదిగనే యుండునన్న నియమములేదు. ఏలనన, ఒకదొకదానిని గ్రహించుటయును ఒకదొకదానిని త్యజించుటయును బట్టి ఒకని జ్ఞానమిట్టిదని వేరొకడు ఊహించుచున్నట్లు అనగా ఒకని విజ్ఞానము వేరొకని యనుమానమునకు విషయమగుచున్నట్లు లోకమున జూచుచున్నాము. మరియు నేనింతకుపూర్వమెప్పుడో గల్గిన జ్ఞానమున్ను ప్రకృతజ్ఞానమునకు విషయమైనదిగ గన్పట్టుచున్నది. కావున ఏది అనుభూతియో (జ్ఞానమో) అది స్వతస్సిద్ధమైనది. అనగా తనంతటతానే ప్రకాశించునదని చెప్పజాలము.

అనుభూతేః అనుభావ్యత్వే అననుభూతిత్వమిత్యపి దురుక్తమ్. స్వగతాతీతానుభవానాం పరగతానుభవానాం చానుభావ్యత్వేనాననుభూతిత్వప్రసఙ్గాత్. పరానుభవానుమానానభ్యుపగమే చ శబ్దార్థసంబన్ధగ్రహణాభావేన సమస్తశబ్ద వ్యవహారోచ్ఛేదప్రసఙ్గః. ఆచార్యస్య జ్ఞానవత్త్వమనుమాయ తదుపసత్తిశ్చ క్రియతే, సా చ నోపపద్యతే. న చాన్యవిషయత్వే **అననుభూతిత్వమ్, అనుభూతిత్వం** నామ వర్తమానదశాయాం స్వసత్తయైవ స్వాశ్రయం ప్రతి ప్రకాశమానత్వమ్, స్వసత్తయైవ స్వవిషయసాధనత్వం వా. తే చానుభవాన్తరానుభావ్యత్వేఽపి స్వానుభవసిద్ధేన **అపగచ్ఛత** ఇతి నానుభూతిత్వమపగచ్ఛతి. ఘటాదేస్తు **అననుభూతిత్వమ్ ఏతత్** స్వభావవిరహాత్, నానుభావ్యత్వాత్. తథా **అనుభూతేః అననుభావ్యత్వేఽపి అననుభూతిత్వప్రసఙ్గో** దుర్వారః, గగనకుసుమాదేః అననుభావ్యస్య **అననుభూతిత్వాత్**; గగనకుసుమాదేః **అననుభూతిత్వమసత్త్వ** ప్రయుక్తమ్, న అననుభావ్యత్వప్రయుక్తమితి చేత్; ఏవం తర్హి ఘటాదేః అపి అజ్ఞానావిరోధిత్వమేవ అననుభూతిత్వనిబన్ధనమ్, నానుభావ్యత్వమితి **ఆస్థీయతామ్. అనుభూతేః** అనుభావ్యత్వేఽజ్ఞానావిరోధిత్వమపి తస్యా ఘటాదేరివ ప్రసజ్యత ఇతి చేత్; అననుభావ్యత్వేఽపి గగనకుసుమాదేరివ **అజ్ఞానావిరోధిత్వమపి** ప్రసజ్యత ఏవ, **అతోఽనుభావ్యత్వేఽననుభూతిత్వమ్** ఇత్యుపహాస్యమ్.

అనుభూతి (జ్ఞానము) వేరొక జ్ఞానముచే తెల్పదగినదన్నచో నది అనుభూతి కానిది (జ్ఞానముకానిది-జడమైనది) అనెడి అద్వైతవాదన అయుక్తము. ఏలనన,

- వేఱొక జ్ఞానముచే తెల్పదగినదగుచో, అనుభూతి జడమగునను వాదమున దోషముల దెల్పుట -

మనకింతకు పూర్వము గల్గిన అనుభవములును (జ్ఞానములును), ఇతరుల యనుభవములును వేఱొక జ్ఞానముచే తెల్పదగినవిగ మనము చూచియున్నాము. వారు వాదించునట్లు అవి యన్నియును అనుభూతికానివి (జడములు) అని ప్రసక్తించునే? ఒకని జ్ఞానము వేఱొకనిచే ఊహింపదగినదని యంగీకరింపనిచో శబ్దములకును తదర్థములకునుగల సంబంధమును గూర్చిన జ్ఞానము లేకపోవునే? [లోకమున మన యభిప్రాయముల నితరులకు తెల్పుటకును ఇతరుల యభిప్రాయములను మనము తెల్సికొనుటకును శబ్దములను ప్రయోగించుచున్నాము. ఇట్లు శబ్దప్రయోగ మూలమున నొకరి యభిప్రాయములను మరొకరు తెలియుట శబ్దవ్యవహారమందురు. ఈ శబ్దమీయర్థములను తెల్పునదనియు నీ యర్థము ఈ శబ్దముచే తెలియదగినదనియు నిట్లు శబ్దార్థములకు

వాచ్యవాచక సంబంధము కలదను జ్ఞానమే అట్టి శాబ్దవ్యవహారము గల్గుటలో ముఖ్యకారణము. శబ్దార్థములకుగల వాచ్యవాచక సంబంధమును గూర్చినజ్ఞానము లేకున్నచో శబ్దవ్యవహారము గల్గదు. అట్టి జ్ఞానము వృద్ధవ్యవహారమువలన గల్గుచున్నదని చెప్పదగును. పూర్వీకులాయా యర్థములను తెల్పుటకై ఆయా శబ్దములను ప్రయోగించి యుండుటచే నీ శబ్దమున కీ యర్థమని తెలియుచున్నాము. దీనినే వృద్ధవ్యవహారమని శాస్త్రజ్ఞులు తెల్పుదురు. ఇట్లు వృద్ధవ్యవహారము శబ్దార్థములకు గల వాచ్యవాచక సంబంధమును తెల్పునదని మనకెట్లు తెలియుననిన అనుమానముచే తెలియవచ్చుననదగును. మనమొకనిని పిలిచి 'గోవునుతెమ్ము' అనినచో వాడు గోవును తెచ్చుటకై యత్నించును. అట్లు వాని యత్నమునకు మన వాక్యమును విన్న మరొకడు గోజాతికి చెందిన జంతువును తెచ్చుట యర్థమని యూహించుచున్నాడు. ఇట్లు గోవును తెమ్మని మనము ప్రయోగించిన శబ్దముల అర్థమును తెలియుటకు అనుమానమే (ఊహ)తప్ప వేరొకటికాదుగదా. అగుచో అద్వైతులు తెల్పునట్లు ఒకని జ్ఞానము వేరొకని అనుమానమునకు విషయముగాదని (వేరొకనిచే నూహింపరానిదని) అన్నచో పైనచెప్పినట్లు అనుమానముద్వారా వృద్ధవ్యవహారము శబ్దార్థములకుగల వాచ్యవాచకసంబంధమును తెల్పునదనెడి జ్ఞానము గల్గుటయు, నట్టివృద్ధవ్యవహారము మూలముగ వాచ్యవాచకసంబంధము నెఱుగుటయును కూడవు. అందుచే వాచ్యవాచక సంబంధజ్ఞానముచే కలుగు ఈ సమస్తశబ్దవ్యవహారములకును భంగమువచ్చును. కావున లోకమున నెచ్చటను శబ్ద వ్యవహారమే లేకపోవును.] అందుచే సకల శబ్దవ్యవహారమునకును భంగము వచ్చునే? మరియు ఆచార్యుడు జ్ఞానము గలవాడని ఊహించిగదా శిష్యుడు వానినాశ్రయించుచున్నాడు. జ్ఞానము అనుమానముచే (ఊహచే) తెల్ప దగినది కానిచో శిష్యుడాచార్యుని ఆశ్రయించుట అసంభవమగునే?

- స్వయంప్రకాశత్వ లక్షణమును వరిచేసి కన్పఱచుట -

అనుభూతి (జ్ఞానము) వేరొకజ్ఞానముచే తెల్పదగినదగుచో అనుభూతి (జ్ఞానము)కానిది జడముఅగుననెడి వాదము అయుక్తము. ఏలనన, అనుభూతి అనునదెట్టిది? తానుండు సమయమున ఘటపటాది విషయములను ప్రకాశింపజేయునపుడు తనకాధారమగు నాత్మను గూర్చి తన సత్త (ఉనికి)చేతనే ప్రకాశించునదా? లేక సత్తచేతనే విషయముల సాధించు (ప్రకాశింపజేయు) నట్టిదా? ఇట్లు గన్పఱచిన అనుభూతి లక్షణములు అనుభవసిద్ధములగుటచే వేరొకజ్ఞానముచే తెల్పదగుచో వానికి భంగములేదు. కావున నట్లగుచో అనుభూతియొక్క స్వరూపమునకు ఏదియును లోపములేదు. ఘటపటాదిపదార్థములన్ననో పైన గన్పఱచిన అనుభూతి లక్షణములు లేనివిగాన నవి అనుభూతికానివి (జడములు) అనబడుచున్నవేగాని మరొక జ్ఞానముచే తెల్పదగినవి యగుటనుబట్టి అట్టివిగ నెన్నబడుటలేదు.

- జ్ఞానముచే తెల్పదగనిదగుటయే అనుభూతిస్వరూపమను వాదమున దోషముల గన్పఱచుట -

వేరొకజ్ఞానముచే తెల్పదగినదిగ నుండుటయే అనుభూతియగుటలో హేతువన్నచో, అందుచే వేరొకజ్ఞానముచే తెల్పదగనిదగుటచే నట్టి పదార్థము వేరొకజ్ఞానముచే తెల్పదగనిపదార్థము-అనుభూతికానిది (తుచ్ఛము) అని ప్రసక్తించునే? ఏలనన, జ్ఞానముచే తెల్పతగనివగుటచే ఆకాశపుష్పము మొదలగునవి అనుభూతికానివిగ (తుచ్ఛముగ) నెన్నబడుచున్నవి.

అద్వైతి-ఆకాశపుష్పాదు లెన్నడును లేనివగుటనుబట్టి తుచ్ఛముగ నెన్నబడుచున్నవేగాని అవి జ్ఞానముచే తెల్పతగనివి యగుటచే నట్టివిగ నెన్నబడుటలేదే?

భాష్య:-ఘటపటాది పదార్థములు అవిద్యను పోగొట్టునవి గాకపోవుటచే అనుభూతి(జ్ఞానము) కానివి(జడములు)గ నెన్నబడుచున్నవేగాని అవి అజ్ఞానముచే తెల్పతగినవి యగుటచే నట్టివిగ నెన్నబడుటలేదని యొప్పుకొనుము.

అద్వైతి:-అట్లనుభూతియు జ్ఞానముచే తెల్పతగినదిగ నొప్పుకొన్నచో జ్ఞానముచే తెల్పతగిన ఘటపటాది పదార్థములు అవిద్యను బోగొట్టునట్లు, వానివలెనే జ్ఞానముచే తెల్పతగిన అనుభూతియు నవిద్యను పోగొట్టునది కాదని ప్రసక్తించునే?

భాష్య- మీరు చెప్పినట్లు అనుభూతి జ్ఞానముచే తెల్పతగినది కాదన్నను జ్ఞానముచే తెల్పతగనిదినను జ్ఞానముచే తెల్పతగని ఆకాశపుష్పాదులు అవిద్యను పోగొట్టునవికానట్లు వానివలెనే జ్ఞానముచే తెల్పతగనిదగు అనుభూతియును అవిద్యను పోగొట్టజాలదని ఏర్పడకతప్పదే? కావున ఏది వేరొక జ్ఞానముచే తెల్పతగినదో అది అనుభూతికానిది (జ్ఞానముకానిది, జడమైనది) యంటివేని యెవరైన విన్నచో నవ్వుదురే?

యత్తు సంవిదస్స్వతస్సిద్ధాయాః ప్రాగభావాద్యభావాదుత్పత్తిః నిరస్యతే, తదన్యస్య జాత్యన్ధేన యష్టిః ప్రదీయతే. ప్రాగభావస్య గ్రాహకాభావాదభావో న శక్యతే వక్తుమ్. అనుభూత్యైవ తద్గ్రహణాత్; కథమనుభూతిః సతీ తదానీమేవ స్వాభావం విరుద్ధమవగమయత ఇతి చేత్; న హి అనుభూతిః స్వసమకాలవర్తినమేవ విషయీకరోతి ఇత్యస్తి నియమః; అతీతానాగతయోః అవిషయత్వప్రసఙ్గాత్. అథ మన్యసే, అనుభూతిప్రాగభావాదేః సిద్ధ్యతః తత్ సమకాలభావనియమోఽస్తీతి; కిం త్వయా క్వచిదేవం దృష్టమ్, యేన నియమం బ్రవీషి? హన్త తర్హి తత ఏవ దర్శనాత్ ప్రాగభావాదిస్సిద్ధ ఇతి న తదపహ్నవః. తత్ప్రాగభావం చ తత్సమకాలవర్తినమ్ అనున్మత్తః కో బ్రవీతి? ఇన్ద్రియజన్మనః ప్రత్యక్షస్య హి ఏష స్వభావనియమః యత్ స్వసమకాలవర్తినః పదార్థస్య గ్రాహకత్వమ్; న సర్వేషాం జ్ఞానానాం ప్రమాణానాం చ, స్మరణానుమానాగమయోగిప్రత్యక్షాదిషు కాలాన్తరవర్తినోఽపి గ్రహణదర్శనాత్. అత ఏవ చ ప్రమాణస్య ప్రమేయావినాభావః. న హి ప్రమాణస్య స్వసమకాలవర్తినా అవినాభావోఽర్థసంబన్ధః, అపి తు యద్దేశకాలాదిసంబన్ధితయా యోఽర్థ అవభాసతే, తస్య తథావిధాకారమ్ మిథ్యాత్వప్రత్యనీకతా. అత ఇదమపి నిరస్తమ్- స్మృతిః న బాహ్యవిషయా నష్టేఽపి అర్థే స్మృతిదర్శనాత్- ఇతి.

- అనుభూతికి ప్రాగభావము మొదలగునవి లేకుండుటచే ఉత్పత్తిసహితము లేదనుటను ఖండించుట -

అనుభూతి సహజమగుటచే దానికి ప్రాగభావాదులు లేవనియు, అందుచే దానికి ఉత్పత్తియు లేదనియుగదా అద్వైతులు చెప్పుదురు. వారట్లు చెప్పుట పుట్టుగ్రుడ్డివాడు గ్రుడ్డి వానికి కఱ్ఱనందించి దారిచూపునట్లున్నది. మరియు అనుభూతియొక్క ప్రాగభావమును తెల్సికొనునది మరేదియును లేకుండుటచేగదా వారు అనుభూతికి ప్రాగభావమే లేదని వాదించుచున్నారు. అట్లు చెప్పుట యెట్లు శక్యము? దానిని అనుభూతియే తెల్సికొనగలదే?

అద్వైతి- అనుభూతి తాను స్వయముగ నున్నదై తానున్నప్పుడే తన అభావమును (లేమిని) ఎట్లు తెల్పగలదు? అది విరుద్ధముగదా!

భాష్య - అనుభూతి తానున్నకాలమున నున్నవాటిని మాత్రమే తెల్పుకొనునదని యంగీకరించుచో అనుభూతి యింతకుముందు గతించిన వానిని, యికపై రాబోవువానినితెలియనేరదని ప్రసక్తించునే?

ఒకవేళ అనుభూతియొక్క ప్రాగభావము మొదలగునవి తెల్పబడవలెనన్న అవి అనుభూతియుండు కాలమున నుండియున్నవే కావలెననెడి నియమము కలదని తలచెదవా? అట్టి నియమమును గన్పఱచెడి నీవు అట్లెచ్చటనైనను చూచియుండవలెనే? అట్లగుచో అనుభూతియొక్క ప్రాగభావము మొదలగువానిని నీవు స్వయముగ చూచియుంటివిగాన నవియున్నట్లే సిద్ధమగుచున్నవే? ఇట్లుండ అనుభూతికి ప్రాగభావాదులు లేనేలేవని యెట్లు చెప్పదగును?

అథోచ్యేత; న తావత్ సంవిత్ప్రాగభావః ప్రత్యక్షావసేయః, అవర్తమానత్వాత్. న చ ప్రమాణాన్తరావసేయః, లిఙ్గాద్యభావాత్; న హి సంవిత్ప్రాగభావవ్యాప్తమ్ ఇహ లిఙ్గముపలభ్యతే; న అనుపపత్తిరపి కస్యచిత్ దృశ్యతే, న చాగమః తద్విషయో దృష్టచరః. అతః తత్ప్రాగభావః ప్రమాణాభావాదేవ న సేత్స్యతి. యద్యేవం స్వత స్సిద్ధత్వవిభవం పరిత్యజ్య ప్రమాణాభావేఽవరూఢశ్చేత్ యోగ్యానుపలబ్ధ్యా ఏవ అభావస్సమర్థిత ఇతి ఉపశామ్యతు భవాన్.

- విషయముల దెల్పుటలో ప్రత్యక్షజ్ఞానమునకంటె
ఇతరజ్ఞానములకును ప్రమాణములకును గల తారతమ్యమును గన్పఱచుట-

నిజమునకు దానియొక్క ప్రాగభావము (ముందెన్నడును లేకుండుట) అదియున్న కాలమున నుండునని బుద్ధిమంతుడెవ్వడు చెప్పును? అయితే తానువ్నప్పుడుండెడి పదార్థములను మాత్రమే తెల్పునదగుట యింద్రియజన్యమగు ప్రత్యక్షజ్ఞానమునకు మాత్రమే స్వాభావికము గాని అన్నిజ్ఞానములును, అన్నిప్రమాణములును అట్టివికావు. ఏలనన, స్మరణము [ఇంతకుముందెపుడో ఒక పదార్థము ననుభవించి యున్నచో, వేఱొకప్పుడు దానినిగూర్చిన యనుభవము మన జ్ఞప్తికి రాగలదు. ఇదే స్మరణమనబడును. ఇట్టి స్మరణము గల్గునపుడు ఆ పదార్థము మనయెదుట యుండనక్కఱలేదు. కావున స్మరణము ఇంతకుముందు గతించిన వానిని తెల్పుకొనునది. అట్లే రాబోవు సంగతులను సైతము మనము స్మరింతుముగాన స్మరణము వానిని సహితము తెలియునదని యెఱుగునది.] అనుమానము [భూమి తడిగ నుండుటచే నింతకుముందు వర్షము కురిసియుండవచ్చునని ఊహించుచున్నాము. మరియు నాకసమున మేఘములను జూచియు వర్షమురాబోవునని యూహించుచుంటిమి. ఇట్టి ఊహయే అనుమానమనబడును. ఇందుచే అనుమానము గతించిన వానిని రాబోవు వానిని తెల్పునదని సిద్ధము.] శాస్త్రము [జరిగినవానిని జరుగబోవువానిని తెల్పునది శాస్త్రము. శ్రీరామాయణభవిష్యత్పురాణాదులును అట్టి విషయముల దెల్పును.] యోగిప్రత్యక్షము [యోగాభ్యాసపరులగు మహర్షులు వారి దివ్యజ్ఞానము మూలముగ త్రికాలములయందలి విషయములను తెల్సికొనుచున్నారు. కనుకనే వారట్టి విషయములను తెల్పునట్టి గ్రన్థములను వ్రాసియుండిరి.] మొదలగునవి తామున్నకాలమునకంటె వేరొక కాలముననున్న వానినైనను తెలిసికొనునవిగ జూచుచున్నాము. ఈ హేతువులచే ప్రమాణమెన్నడును ప్రమేయమును విడిచియుండదనునట్టి సంబంధము కలదని సిద్ధము. ఆ సంబంధము ప్రమాణమున్న కాలమునసే యున్న ప్రమేయమును (దానిచే తెల్పతగిన పదార్థమును) విడిచియుండకపోవుటకాదు. ఐనచో ఏదేశమున నే కాలమున ఏపదార్థము ఉన్నదిగ తెలియవచ్చునో, ఆ దేశమున ఆకాలమున ఆ పదార్థము అట్టిదగుట యసత్యముగాదని తెల్పుటయే. అనుభవించిన పదార్థము నష్టమైనను దానినిగూర్చిన స్మరణము కలదుగాన స్మరణము బాహ్యపదార్థములను తెలియునదికాదని బౌద్ధులలో కొందఱు చేయువాదమున్ను ఇందుమూలముగ నిరసింపబడినది. [బౌద్ధులలో కొందరు ప్రమాణమున్న కాలమునసే ప్రమేయము సహితము ఉండియుండవలెననియు, అట్లగుచో ప్రమాణప్రమేయములకు విషయవిషయిభావ ముండునని యంగీకరించి అనుభవించిన పదార్థము నష్టమైనను దానినిగూర్చిన స్మరణముండునుగాన స్మరణము బాహ్యపదార్థములను తెలియునదికాదని వాదించియుండిరి. ఇప్పుడాచార్యులవారు విషయ విషయి భావముండుటకై ప్రమాణప్రమేయములు ఏకకాలముననుండవలెనెడి నియమము లేదని నిరూపించిరిగాన నిందుమూలముగ పైన గన్పఱచిన బౌద్ధులవాదమున్ను నిరసింపబడినది.]

అద్వైతి - సంవిత్తు (అనుభూతి యనబడు జ్ఞానము)యొక్క ప్రాగభావము ప్రత్యక్షజ్ఞానముచే తెల్పతగినదికాదు. ఏలనన, నది ప్రత్యక్షజ్ఞానమున్నకాలమున నుండునది కాదుగదా! సంవిత్తు ప్రమాణాంతరములచేతను తెల్పతగినదికాదు. ఏలనన, శ్లేదైనవొక లింగమును (సూచకమగు గుర్తును) ఆధారముగ జేసికొనిగదా! అనుమానము మొదలగు ప్రమాణములు ఏదైన నొకదానిని తెల్పగలవు. అయితే సంవిత్తుయొక్క ప్రాగభావమునకట్టి లింగమున్నట్లు గన్పించదు. శాస్త్రప్రమాణమైనను అట్టి ప్రాగభావమును తెల్పియున్నట్లెచ్చటను గన్పడుటలేదు._
ఈ పైన జెప్పినట్లు అనుభూతికి ప్రాగభావము కలదని [అనుభూతి ముందొకప్పుడు లేనిదని] చెప్ప నశక్యము.

భాష్య - అనుభూతి సహజమైనందున దానికి ప్రాగభావము మొదలగునవి లేవని ఇంతకుముందు వాదించితివి. ఇప్పుడా వాదమును వదలి అనుభూతియొక్క ప్రాగభావము మొదలగువానిని నిరూపించు ప్రమాణమేదియు లేకుండుటనుబట్టి దానికి ప్రాగభావము మొదలగునవి లేవని వాదించెదవా? అట్లగుచో అనుభూతియొక్క ప్రాగభావమును నిరూపించునట్టిదగు యోగ్యానుపలబ్ధి [యోగ్యమనగా కన్పడతగినది. దానియొక్క అనుపలబ్ధి యనగా కన్పించకపోవుట. ఇదియే అభావమును తెల్సికొనుటకు సాధనము. ఎట్లన, యెచ్చటనైన ఏదైన నొకవస్తువుండునేని అది కన్పించవలసినదే, అట్లు కన్పించుటలేదుగాన ఆవస్తువు లేదు, అనగా దాని అభావము (లేకుండుట) కలదనుట. అట్లే అనుభూతియొక్క ప్రాగభావమును గూర్చియు యోజించునది.] అనబడు ప్రమాణమొకటి కలదు. కావున అనుభూతికి ప్రాగభావము కలదని సాధింపబడెను. కావున నిక యింతటితో నూరకుండుము.

కిఞ్చ ప్రత్యక్షజ్ఞానం స్వవిషయం ఘటాదికం స్వసత్తాకాలే సన్తం సాధయత్తస్య న సర్వదా సత్తామవగమయత్ దృశ్యత ఇతి ఘటాదేః పూర్వోత్తరకాలసత్తా న ప్రతీయతే. తదప్రతీతిశ్చ సంవేదనస్య కాలపరిచ్ఛిన్నతయా ప్రతీతేః. ఘటాదివిషయమేవ సంవేదనం స్వయం కాలానవచ్ఛిన్నం ప్రతీతం చేత్ సంవేదనవిషయో ఘటాదిరపి కాలానవచ్ఛిన్నః ప్రతీయేత ఇతి నిత్యః స్యాత్; నిత్యం చేత్ పంవేదనం స్వతస్సిద్ధం నిత్యమిత్యేవ ప్రతీయేత, న చ తథా ప్రతీయతే. ఏవమనుమానాదిసంవిదోఽపి కాలానవచ్ఛిన్నాః ప్రతీతాశ్చేత్ స్వవిషయానపి కాలానవచ్ఛిన్నాన్ ప్రకాశయన్తీతి తే చ సర్వే కాలానవచ్ఛిన్నా నిత్యాః స్యుః, సంవిదనురూపస్వరూపత్వాత్ విషయాణామ్; న చ నిర్విషయా కాచిత్ సంవిదస్తి, అనుపలబ్ధేః. విషయప్రకాశనతయైవ ఉపలబ్ధేరేవ హి సంవిదః స్వయంప్రకాశతా సమర్థితా; సంవిదో విషయప్రకాశనతాస్వభావవిరహే సతి స్వయంప్రకాశత్వాసిద్ధేః అనుభూతేః అనుభవాన్తరాననుభావ్యత్వాచ్చ సంవిదః తుచ్ఛతైవ స్యాత్. న చ స్వాపమదమూర్ఛాదిషు సర్వవిషయశూన్యా కేవలైవ సంవిత్ పరిస్ఫురతీతి వాచ్యమ్, యోగ్యానుపలబ్ధిపరాహతత్వాత్. తాస్వపి దశాసు అనుభూతిరనుభూతా చేత్ తస్యాః ప్రబోధసమయేఽను సంధానం స్యాత్, న చ తదస్తి.

- ప్రత్యక్షజ్ఞానము విషయములదెల్పు కాలమునమాత్రమే యుండునట్టిదని నిరూపించుట -

ప్రత్యక్షజ్ఞానము తన విషయములను (తనచే తెల్పదగినవానిని) తానున్నపు డుండు నట్టివానినిగ (తానున్నప్పటి వాని సత్తను మాత్రమే) తెల్పునట్టిదిగ కన్పించుచున్నదిగాని యెల్లకాలమును అనగా నంతకు పూర్వముగాని తర్వాతగాని వానికున్న సత్తను తెల్పునట్టిదిగ కన్పడుటలేదు. కనుకనే ఘటపటాదులకు అంతకు ముందున్న సత్తువగాని తర్వాత నుండబోవు సత్తువగాని యప్పుడు ప్రత్యక్షజ్ఞానముచే తెల్పబడదు. అందులకు కారణము వానిని తెల్పునట్టి జ్ఞానము ఘటపటాదిపదార్థములుండియున్నట్టి కాలముయొక్క పూర్వోత్తరకాలము లందుండక (అవి తెలియవచ్చెడి) యేదొక కాలమున మాత్రమే యుండునట్టిదగుటయే. ఘటపటాది పదార్థములను మాత్రమే తెల్పునట్టి జ్ఞానము స్వయముగ సర్వకాలములందు-నుండునట్టిదిగ తెలియవచ్చుచో, దానిచే తెల్పదగినవగు ఘటపటాది పదార్థములున్ను సర్వకాలములందుండు నవిగ తెలియబడవలసివచ్చునే? మరియు నట్లగుచో స్వతస్సిద్ధమగు జ్ఞానము నిత్యమగుచో నది నిత్యమైనదిగనే తెలియవలసివచ్చును. కాని అట్లు తెలియవచ్చుట లేదు.

అట్లే అనుమానజ్ఞానము మొదలగునవియును ఈకాలమున మాత్రముండునట్టి వనెడి కాలపరిమితి లేనివై సర్వకాలములందు నుండునవిగ తెలియవచ్చుచో నవి వాని విషయములను (వానిచే తెల్పదగిన పదార్థములను) సర్వకాలమును ప్రకాశింపజేయుచునే యుండవలెను. కావున వాని విషయములును (వానిచే తెల్పదగిన పదార్థములును) సర్వకాలముండునట్టి వగుటచే నిత్యము లనదగును. ఏలనన, జ్ఞానము లెట్టివో, వానిచే తెల్పదగిన విషయములును అట్టివిగనే యుండదగునుగదా! ఏవిధమగు జ్ఞానమును నిర్విషయముగ, దేనిని తెల్పనిదిగ

నెన్నడును గన్పించదు. అట్టి జ్ఞానము మనకు తెలియుటెట్లు? ఏలనన, ఘటపటాది పదార్థములను తెల్పునదిగనే తెలివచ్చుటచేతగదా! జ్ఞానము స్వయంప్రకాశముగ ననగా తన్ను ప్రకాశింపజేయుటకై వేఱొక దాని నపేక్షింపక తనంతటతానే ప్రకాశించునదిగ నిరూపింపబడెను. అట్లు జ్ఞానము విషయములను ప్రకాశింపజేయునట్టి స్వభావముగలది కానిచో అందునుబట్టి వచ్చిన స్వయంప్రకాశత్వము సహితము జ్ఞానమునకు అనగా అనుభూతికి లేదని సిద్ధించును. ఈపైన గన్పఱచినట్లు అనుభూతి స్వయంప్రకాశమును (తనంతటతానే తెలియవచ్చునది) కాదు. మీరు (అద్వైతులు)అది వేరొక జ్ఞానముచే తెల్పదగినదనియును అంగీకరింపరు. చివరకు అనుభూతి (కుందేటి కొమ్ముపలె) తుచ్ఛము (తనంతట తాను గాని వేరొక జ్ఞానముచేగాని తెలియరానట్టియు నెన్నడును లేనిదానిని తుచ్ఛమని శాస్త్రకారులందురు) అనవలసివచ్చును.

అద్వైతి- నిర్విషయమును (ఏవిషయమును తెల్పికొననిది)కేవలమునగు సంవిత్తు (జ్ఞానము) సుషుప్తియందును, మత్తెక్కినప్పుడును మూర్ఛవచ్చినప్పుడును నీ యవస్థలయందు ప్రకాశించుచున్నదే?

భాష్య-అట్లనరాదు. ఏలనన, అనుపలబ్ధి ప్రమాణమువలన ఆవాదము నిల్వనేరదు. ఎట్లన, ఆ యవస్థలయందును అనుభూతి అనుభవింపబడినచో నాయా యవస్థలు వదలిపోయి తెలివివచ్చినపుడు దానిని గూర్చిన స్మరణము గల్గవలెనే? అపుడు దానినిగూర్చిన స్మరణము లేనేలేదు.

అద్వైతి- ఏయే పదార్థములు అనుభవింపబడునో ఆయాపదార్థములు తప్పక స్మరింపబడవలెననెడి నియమమెచ్చటను గన్పించదు. కావున నేదైన నొక పదార్థము స్మరింపబడనంత మాత్రముచే నది యనుభవింపబడనేలేదని యెట్లు చెప్పదగును?

భాష్య- ఎట్టి సంస్కారమునైనను పోగొట్టునట్టి శరీరవియోగాది రూపమగు నేదైన నొక బలమైన హేతువున్నట్టి తావులనే తప్ప తక్కినతావుల నేపదార్థము స్మరింపబడదో అది సంభవింపబడనేలేదని చెప్పవచ్చును. ప్రకృతమున నాయా యవస్థలయందలి అనుభవమును గూర్చిన స్మరణము లేకపోవుటచే మాత్రమే అప్పుడనుభవము (జ్ఞానము) లేదని చెప్పియుండలేదు. నిద్రపోయి లేచినవాడు 'ఇంతవరకు నేనేమియు నెరుగ'నని యిట్లు చెప్పుటనుబట్టి యపుడనుభవము (జ్ఞానము)లేదని సిద్ధము.

నను అనుభూతస్య పదార్థస్య స్మరణనియమో న దృష్టచరః. అతః స్మరణాభావః కథమనుభవాభావం సాధయేత్? ఉచ్యతే. నిఖిలసంస్కారతిరస్కృతికరదేహవిగమాదిప్రబలహేతువిరహేఽపి అస్మరణనియమానుభవాభావమేవ సాధయతి. న కేవలమ్ అస్మరణనియమాత్ అనుభవాభావః. సుప్తోత్థితస్య ఇయన్తం కాలం న కిఞ్చిదహమజ్ఞాసిషమితి ప్రత్యవమర్శేనైవ సిద్ధేః. న చ సత్యపి అనుభవే తదస్మరణనియమో విషయావచ్ఛేదవిరహాత్ అహఙ్కారవిగమాద్వా ఇతి శక్యతే వక్తుమ్. అర్థాన్తరానుభవస్య అర్థాన్తరాభావస్య చ అనుభూతార్థాన్తరాస్మరణహేతుత్వాభావాత్. తాస్వపి దశాసు అహమర్థోఽనువర్తత ఇతి చ వక్ష్యతే. నను. స్వాపాదిదశాస్వపి సవిశేషోఽనుభవోఽస్తీతి పూర్వముక్తమ్; సత్యముక్తమ్ స తు ఆత్మానుభవః స చ సవిశేష ఏవేతి స్థాపయిష్యతే; ఇహ తు సకలవిషయవిరహిణీ నిరాశ్రయా చ సంవిత్ నిషిధ్యతే. కేవలైవ సంవిత్ ఆత్మానుభవ ఇతి చేత్, న; సా చ సాశ్రయేతి హి ఉపపాదయిష్యతే, అతోఽనుభూతిః సతీ స్వయం స్వప్రాగభావం న సాధయతీతి ప్రాగభావాసిద్ధిః న శక్యతే వక్తుమ్; అనుభూతేః అనుభావ్యత్వసంభవోపపాదనేన అన్యతోఽపి అసిద్ధిః నిరస్తా. తస్మాన్న ప్రాగభావాద్యసిద్ధ్యా సంవిద అనుత్పత్తిః ఉపపత్తిమతీ.

అద్వైతి - ఆ యవస్థలయందు అనుభవమున్నను, అందునుగూర్చిన స్మరణము లేకుండుటకు హేతువు అప్పుడట్టి జ్ఞానముచే తెల్పదగిన విషయమేదియును లేకుండుటయనిగాని లేక అప్పుడహంకారము లేకుండుటయనిగాని చెప్పగూడదా?

భాష్య- అట్లు చెప్పరాదు. ఏలనన, ఏదైన నొకవస్తువు అనుభవింపబడినదై స్మరింపబడనిచో వేరొకవస్తువు అనుభవింపబడకపోవుటగాని వేరొకవస్తువులేకపోవుటగాని కారణము కానేరదు. మరియు సుషుప్త్యాద్యవస్థలందును

'అహం' (నేను) అనువర్తించునని యికపై చెప్పబడును.

అద్వైతి-సుషుప్తి మొదలగు నవస్థలయందు సహితము సవిశేషమగు యనుభవము (జ్ఞానము) కలదని యింతకుముందు చెప్పియుండిరే?

భాష్య- సత్యము, చెప్పియుంటిమి. అది ఆత్మానుభవము. ఆ యాత్మానుభవము సవిశేషమే యని యికపై స్థాపింపబడును. ప్రకృతమున నిర్విషయమును (ఏవిషయమును తెల్పనిది) నిరాశ్రయమును (దేనిని) ఆశ్రయించియుండనిది)నగు కేవలజ్ఞానము కలదనెడి యంశము మాత్రమే నిషేధింపబడుచున్నది.

అద్వైతి - కేవలమేయగు జ్ఞానము ఆత్మానుభవము.

భాష్య - అట్టి జ్ఞానము వేరొకదానిని ఆశ్రయించియుండునదని యికపై నుపపాదింపబడును. కావున అనుభూతి స్వయముగ తానున్నట్టిదగుచు తన యభావమును (లేమిని) సాధింపదు గాన దాని ప్రాగభావము సిద్ధింపదని (లేదని) చెప్పుట అశక్యము. మరియు అనుభూతి వేరొక జ్ఞానముచే తెల్పదగినదని ఉపపాదించుచుండుటచే దాని ప్రాగభావము వేరొక జ్ఞానముచే నిరూపింపతగదను వాదమున్ను నిరసింపబడినదగుచున్నది. కావున అనుభూతికి ప్రాగభావము మొదలగునవి సిద్ధింపనందున దానికి ఉత్పత్తి సహితము లేదనెడి వాదము నిరాధారమైనదని యెరుగునది.

యదపి అస్యా అనుత్పత్త్యా వికారాన్తరనిరసనమ్, తదపి అనుపపన్నమ్, ప్రాగభావే వ్యభిచారాత్; తస్య హి జన్మాభావేఽపి వినాశో దృశ్యతే. భావేషు ఇతి విశేషణే తర్కకుశలతా ఆవిష్కృతా భవతి; తథా చ భవదభిమతా అవిద్యా అనుత్పన్నైవ వివిధవికారాస్పదమ్ తత్త్వజ్ఞానోదయాదస్తవతీ చేతి తస్యామ్ అనైకాన్త్యమ్. తద్వికారాః సర్వే మిథ్యాభూతా ఇతి చేత్; కిం భవ: పరమార్థభూతోఽపి అస్తి వికారః. యేన ఏతద్విశేషణమ్ అర్థవద్భవతి? న హి అసౌ అభ్యుపగమ్యతే.

అనుభూతికి ఉత్పత్తి (పుట్టుక) లేనందున యితర వికారము లేవియును దానికి లేవని అద్వైతులు చేయువాదము అయుక్తము. ఏలనన, వారు చెప్పెడి ఉత్పత్తి లేనిమాత్రమున యితర వికారము లేవియును లేనిచో, ప్రాగభావమునకును ఉత్పత్తిలేదుగాన దానికిని యితర వికారములు లేవని చెప్పదగునే? కాని, ప్రాగభావమునకు ఉత్పత్తి లేకున్నను నాశమనెడి వికారము కలదు.

అద్వైతి - భావ (ఉన్న)పదార్థములు మాత్రమే ఉత్పత్తి లేనివగుచో వికారాంతరములను పొందవు.

భాష్య- సరియే, అట్లు వాదింతువేని తర్కించుటలో నీ తెలివితేటలు వెల్లడగును. భావపదార్థముగ మీరంగీకరించిన అవిద్య ఉత్పత్తిలేనిదేగదా! దానికి వికారములు గలవనియునది జ్ఞానము గల్గినవెంటనే నశించుననియు మీరంగీకరించుచున్నారే! అదెట్లు? భావపదార్థములు ఉత్పత్తిలేనివగు మాత్రమున వికారాంతరము లేవియు లేనివగునని నీవు చెప్పినట్లు, భావపదార్థముగ మీరంగీకరించిన అవిద్యయును ఉత్పత్తిలేనిదేగాన, దానికిని వికారాంతరము లేవియును లేకుండవలసివచ్చునే?

అద్వైతి - వికారములన్నియును మిథ్యా(అసత్య)భూతములే కదా!

భాష్య- నీ మతమున పదార్థ (సత్య)మగు వికారమొకటి కలదా? అట్లైనచో భావపదార్థములు అనెడు విశేషణము సార్థకమగును. [వికారమొకటి సత్యముగ నున్నచోగదా! అది అనుభూతికి సహితము కలదని ప్రసక్తించునేమోయని తలచి యట్టి ప్రసక్తిని తొలగించుటకై 'భావపదార్థములు' అనెడి విశేషణమును జేర్చుకొనుట సహజము. వికారములన్నియును మిథ్యాభూతములై వాస్తవమున సత్యమగు వికారమే లేనిచో నది యనుభూతికి కలదని ప్రసక్తింపదు. ఇట్లుండ నట్టి ప్రసక్తిని తొలగించుటకై భావపదార్థములనెడి విశేషణమును చేర్చుకొనుటచే ప్రయోజనమేమి? కావున పదార్థముగ వికారమనునదొకటి కలదని అంగీకరించుచో భావపదార్థములనెడి విశేషణము

సార్థకమగునని యెరుగునది.] కాని అట్టి వికారమొకటికలదని మీరంగీకరింపరే!

యదపి అనుభూతిః అజత్వాత్ స్వస్మిన్ విభాగం న సహత ఇతి, తదపి నోపపద్యతే,అజస్యైవ ఆత్మనో దేహేన్ద్రియాదిభ్యో విభక్తత్వాత్, అనాదిత్వేన చాభ్యుపగతాయా అవిద్యాయా ఆత్మనో వ్యతిరేకస్య అవశ్యాశ్రయణీయత్వాత్. స విభాగో మిథ్యారూప ఇతి చేత్ జన్మప్రతిబద్ధః పరమార్థవిభాగః కిం క్వచిత్ దృష్టస్త్వయా? అవిద్యాయా ఆత్మనః పరమార్థతో విభాగాభావే వస్తుతో హి అవిద్యైవ స్యాదాత్మా, అబాధితప్రతిపత్తిసిద్ధదృశ్యభేదసమర్థనేన దర్శనభేదోఽపి సమర్థిత ఏవ. ఛేద్యభేదాత్ ఛేదనభేదవత్.

అనుభూతి పుట్టుకలేనిదైనందున తనయందు విభాగమును సహింపదని అద్వైతులు వాదింతురు. అదియును అయుక్తము. ఏలనన, పుట్టుకలేని ఆత్మకు దేహేంద్రియాదులనుండి విభాగముకలదుగదా? మరియు ఆది(పుటుక)లేనిదిగ వారిచే నంగీకరింపబడిన అవిద్యకు ఆత్మనుండి విభాగము కలదని తప్పక అంగీకరించవలసి యున్నదే?

అద్వైతి- ఆ విభాగము మిథ్యారూపమే (అసత్యమే)?

భాష్య- పుట్టుకతో నియతముగ సంబంధించినదై పరమార్థ(సత్య)మగువిభాగమును నీ వెచటనైన చూచితివా! అవిద్యకును ఆత్మకును సత్యముగ విభాగమే (భేదమే) లేనిచో వాస్తవమునకు అవిద్యయే ఆత్మయని చెప్పవలయునే? 'ఇది ఘటము', 'ఇది పటము' అని యిట్లు ఘటపటాది దృశ్యపదార్థములకు భేదమున్నట్లు ప్రమాణసిద్ధమగుటచే వానిని గూర్చిన జ్ఞానమునకును భేదముగలదని సిద్ధించును. అదెట్లన, ఛేద్యములకు (వృక్షాదులకు) భేదమున్నట్లు సిద్ధించుటచే ఛేదనమునందును భేదముకలదని సిద్ధించునుగదా!

యదపి న అస్యా దృశేః దృశిరూపాయా దృశ్యః కశ్చిదపి ధర్మోఽస్తి, దృశ్యత్వాదేవ తేషాం న దృశి ధర్మత్వమితి చ; తదపి స్వాభ్యుపగతైః ప్రమాణసిద్ధైః నిత్యత్వస్వయంప్రకాశత్వాదిధర్మైః ఉభయమనైకాన్తికమ్; న చ తే సంవేదనమాత్రం, స్వరూపభేదాత్, స్వసత్తయైవ స్వాశ్రయం ప్రతి కస్యచిద్విషయస్య ప్రకాశనం హి సంవేదనమ్. స్వయంప్రకాశతా తు స్వసత్తయైవ స్వాశ్రయాయ ప్రకాశమానతా. ప్రకాశశ్చ చిదచిదశేషపదార్థసాధారణం వ్యవహారానుగుణ్యమ్. సర్వకాలవర్తమానత్వం హి నిత్యత్వమ్, ఏకత్వమ్ ఏకసంఖ్యావచ్ఛేద ఇతి. తేషాం జడత్వాద్యభావరూపతాయామపి తథాభూతైరపి చైతన్యధర్మభూతైః తైః అనైకాన్త్యమ్ అపరిహార్యమ్; సంవిది తు స్వరూపాతిరేకేణ జడత్వాదిప్రత్యనీకత్వమ్ ఇత్యభావరూపో భావరూపో వా ధర్మో నాభ్యుపేతశ్చేత్; తత్తన్నిషేధోక్త్యా కిమపి నోక్తం భవేత్.

వేఱొక జ్ఞానముచే తెల్పదగిన దేదియును జ్ఞానస్వరూపమగు అనుభూతియొక్క ధర్మముగాదనియు, వేఱొక జ్ఞానముచే తెల్పదగిన దగుటయే, అట్టిదేదియును అనుభూతియొక్క ధర్మము కాకపోవుటలో, హేతువనియునుగదా అద్వైతులు వాదింతురు. వారిపై గన్పఱచిన రెండంశములును, వారిచే అనుభూతి ధర్మములుగ నంగీకరింపబడిన ప్రమాణసిద్ధములగు నిత్యత్వము, స్వయంప్రకాశత్వము మొదలగు వానికివి సమానములేకదా.

అద్వైతి - నిత్యత్వము స్వయంప్రకాశత్వము మొదలగునవియు ననుభూతియే (జ్ఞానమే).

భాష్య-నిత్యత్వాదులు జ్ఞానమాత్రములేయని చెప్పరాదు. వానివాని స్వరూపములలో భేదము కలదు. ఎట్లన, తన సత్త (ఉనికి) చేతనే తన ఆశ్రయమును (ఆత్మను) గూర్చి యేదైననొక పదార్థమును ప్రకాశింపజేయుటనుగదా జ్ఞానమందురు. స్వయంప్రకాశత్వమన్ననో తన సత్త (ఉనికి) చేతనే తన ఆశ్రయమునుగూర్చి ప్రకాశించునట్టిదగుట. ప్రకాశమనగా సామాన్యముగ చిదచిత్పదార్థము లన్నియును వ్యవహారమున తెలియదగినవగుట. ఎల్లకాలముండు దానినిగదా నిత్యమందురు. ఒకటికంటె నెక్కువకానిదిగదా ఏకత్వమనబడును.

అద్వైతి- అవి జడత్వాదుల అభావరూపములే కదా?

భాష్య- ఒకవేళ అవియు జడత్వాద్యభావరూపములు [జడము మొదలగునది కానిది. స్వయంప్రకాశత్వ నిత్యత్వ ఏకత్వము లన్నను జడము మొదలగునవి కానిదనియేగాన, నది అనుభూతియే యని అద్వైతుల యభిప్రాయము.

ఎట్లన, ఘటపటాది పదార్థములు స్వయంప్రకాశములుగావు. అట్లు కాని ఘటపటాదులన్నియును జడములుగ గన్పడుచున్నవి. కావున స్వయంప్రకాశము కానిదనగా జడమనుట. స్వయంప్రకాశమైనది జడముకానిదనుట. అదిఅనుభూతియేగదా. జడపదార్థములన్నియును అనిత్యములుగ గన్పట్టుచుండుటచే అనిత్యమనగా జడము, నిత్యమనగా జడముకానిది యనుట. అది అనుభూతియేగదా. జడపదార్థములన్నియు అనేకములుగ కన్పించుటచే అనేకమనగా జడముగాన ఏకమనగా జడముకానిది. అది అనుభూతియేగదా! ఇట్లు స్వయంప్రకాశత్వమన్నను నిత్యమన్నను ఏకత్వమన్నను జడము మొదలగునవి కానివనియే యర్థము. కావున నట్టి యనుభూతియే యగుటనుబట్టి అవి (స్వయంప్రకాశత్వాదులు) అనుభూతియేగాని దానికంటె వేరగు ధర్మములు కావని అద్వైతులవాదము.

విశిష్టాద్వైతులట్లంగీకరింపరు. స్వయంప్రకాశకత్వము మొదలగునవి యొకదాని ధర్మములుగాని అవియే ధర్మికాదని వారి వాదము. ఇట్లీవిషయమై వీరుభయులకును భిన్నాభిప్రాయములు గల్గుటకు హేతువు ఈక్రిందనుదహరింపబడుచున్నది. అభావముయొక్క అర్థమును వీరుభయులు వేరువేరుగ గ్రహించియున్నారు. ఎట్లనగా, అభావమనగా లేకుండుట యనిగాని కాకుండుటయనిగాని యర్థము. 'భూతలే ఘటాభావః' అనునపుడు భూతలమున ఘటము లేకుండుట యనగా దాని యధిష్ఠానమే (భూతలముగలదనియే) యర్థముగాని అట్టి అభావమునకు భూతలముకంటెను వేరొకటి కలదని యర్థముకాదని అద్వైతుల అభిప్రాయము. భూతలమున ఘటము లేకుండుట యనునది భూతలముయొక్క ఒకధర్మముగాని అదియే భూతలము కాదని విశిష్టాద్వైతుల అభిప్రాయము. ఇట్లద్వైతులు అభావమనగా వేరొక పదార్థముగాదు. అది దేని యభావమో దాని యధిష్ఠానమే, యని యంగీకరించుటవలనను విశిష్టాద్వైతులు అభావమనగా నది దేని యభావమో దాని యధిష్ఠానముగాదు. అది దానియొక్క ధర్మమేయని యంగీకరించుటవలనను ఈపైన నుదహరించినట్లు వారి ఉభయులకును భిన్నాభిప్రాయములు గల్గుట సంభవించెను.] అని అంగీకరించినను, అవియట్టివిగనే సంవిత్తుయొక్క ధర్మములు గావలెను. సంవిత్తు జడత్వాది ప్రత్యనీకత్వమును (జడత్వాదులకు విరుద్ధమైన దగుటను) తనకంటె వేరుగ భావరూపమగు (ఉన్నట్టి) ధర్మముగనుకాని, అభావరూపమగు (లేనట్టి) ధర్మముగనుగాని, గల్గియుండునదియని అంగీకరింపనిచో ఆయా జడత్వాదులు సంవిత్తునకు లేవని చెప్పుటలో (సంవిత్తు జడముమొదలగునవి కానిదనుటలో) అర్థమేమున్నది? అందుల కర్థమే లేదు. [ఏదైననొక పదార్థము వేరొకటి కాకపోవుట యనునది యా పదార్థమే యగుచో నట్టిదగుట ఆ పదార్థముయొక్క స్వరూపమేగాన ఆ పదార్థము తెలియవచ్చునప్పుడది యట్టిదిగనే తెలియవచ్చును. ఇట్లుండ, ఆ పదార్థము వేరొకటి కాదని చెప్పుటలో అనగా ఆ పదార్థమునందు వేరొకపదార్థ మగుటను నిషేధించుటలో నర్థమేమున్నది? అదెట్లన, అనుభూతి జడము కానిది యనునప్పుడు జడము కానిదగుట అనుభూతియొక్క స్వరూపమేగాన అనుభూతి యనగనే దాని స్వరూపము తెలియవచ్చును. ఇట్లుండ 'అనుభూతి జడము కానిది' అనువాక్యముచే తెల్పతగినది మరేమున్నది? కావున నట్టి వాక్యము నిరర్థకమేకదా?]

అపి చ సంవిత్ సిధ్యతి వా న వా? సిధ్యతి చేత్ సధర్మతా స్యాత్; న చేత్తుచ్ఛతా, గగనకుసుమాదివత్. సిద్ధిరేవ సంవిదితి చేత్; కస్య కం ప్రతీతి వక్తవ్యమ్. యది న కస్యచిత్ కఞ్చిత్ ప్రతి, సా తర్హి న సిద్ధిః. సిద్ధిర్హి పుత్రత్వమివ కస్యచిత్ కఞ్చిత్ ప్రతి భవతి. ఆత్మన ఇతి చేత్, కోఽయమాత్మా? నను సంవిదేవేత్యుక్తమ్. సత్యముక్తమ్, దురుక్తం తు తత్; తథా హి - కస్యచిత్ పురుషస్య కిఞ్చిదర్థజాతం ప్రతి సిద్ధిరూపతయా తత్సంబన్ధినీ సా సంవిత్ స్వయం కథమివాత్మభావమనుభవేత్;

మరియు సంవిత్తు సిద్ధించునట్టిదా? (తెలియవచ్చునట్టిదా?) కాదా? సిద్ధించునట్టిదగు పక్షమున నది

ధర్మములతో గూడియున్నదగును. అట్టిది కానిచో ఆకాశపుష్పాదులవలె నది తుచ్ఛమని యేర్పడునే?

అద్వైతి- అట్టి సిద్ధియే (తెలియవచ్చుటయే) సంవిత్తు.

భాష్య- అది యెవనికి దేనినిగూర్చి కల్గునట్టిదియో చెప్పవలెను? అది యెవనికైన నేదైన పదార్థమునుగూర్చి కల్గునట్టిది కానిచో నది సిద్ధియే కానేరదు. సిద్ధియనునది పుత్రత్వమువలె (పుత్రుడగుటవలె) నొక పురుషునికి ఒక పదార్థమునుగూర్చి గల్గునట్టిదికదా!

అద్వైతి- అట్లైన నది యాత్మకే (తనకే తన్నుగూర్చిన) కల్గునట్టిది.

భాష్య- ఇట్టి యాత్మ (తాను) అనునదెవరు?

అద్వైతి- సంవిత్తే (ఎరుకయే) ఆత్మయని పూర్వమే చెప్పియుంటిమే?

భాష్య- చెప్పితివి, వాస్తవమేగాని యది యసంగతము. ఏలనన, ఎవనికైన నొకని కేదైన నొక పదార్థమునుగూర్చి గల్గునట్టి జ్ఞానము వానితో (ఆపురుషునితో, నాపదార్థముతో) సంబంధించిన ఆ సంవిత్తే (ఎఱుకయే) ఆత్మ (ఎరుకగలది) యెట్లు కాగలదు? (ఆత్మయొక్క ధర్మమగు సంవిత్తు తానే స్వయముగ ఆయాత్మయే యెట్లు కాగలదు?)

ఏతదుక్తం భవతి- అనుభూతిరితి స్వాశ్రయం ప్రతి స్వసద్భావేనైవ కస్యచిద్వస్తునో వ్యవహారానుగుణ్యాపాదనస్వభావో జ్ఞానావగతిసంవిదాద్యపరనామా సకర్మకోఽనుభవితురాత్మనో ధర్మవిశేషో ఘటమహం జానామి, ఇమమర్థమ్ అవగచ్ఛామి, పటమహం సంవేద్మీతి సర్వేషామాత్మసాక్షికః ప్రసిద్ధః. ఏతత్ స్వభావతయా హి తస్యాః స్వయంప్రకాశతా భవతాపి ఉపపాదితా. అస్య సకర్మకస్య కర్తృధర్మవిశేషస్య కర్మత్వవత్ కర్తృత్వమపి దుర్ఘటమితి. తథా హి అస్య కర్తుః స్థిరత్వం కర్తృధర్మస్య సంవేదనాఖ్యస్య సుఖదుఃఖాదేరివ ఉత్పత్తిస్థితినిరోధాశ్చ ప్రత్యక్షమీక్ష్యన్తే. కర్తృస్థైర్యం తావత్ స ఏవ అయమర్థః పూర్వం మయానుభూత ఇతి ప్రత్యభిజ్ఞా ప్రత్యక్షసిద్ధమ్. అహం జానామి, అహమ్ అజ్ఞాసిషమ్, జ్ఞాతురేవ మమేదానీం జ్ఞానం నష్టమితి చ సంవిదుత్పత్త్యాదయః ప్రత్యక్షసిద్ధా ఇతి కుతస్తదైక్యమ్? ఏవం క్షణభఙ్గిన్యాః సంవిద ఆత్మత్వాభ్యుపగమే పూర్వేద్యుః దృష్టమ్ అపరేద్యుః ఇదమహమదర్శమితి ప్రత్యభిజ్ఞా చ న ఘటతే. అన్యేన అనుభూతస్య న హి అన్యేన ప్రత్యభిజ్ఞానసంభవః.

- కేవలజ్ఞానము ఆత్మకాదనియు, జ్ఞాతయే ఆత్మయనియు సహేతుకముగ నిరూపించుట -

నిజమునకు అనుభూతియనగా తానున్నంతమాత్రముచేతనే తన యాధారమునుగూర్చి యేదైననొక పదార్థమును వ్యవహారయోగ్యముగ (తెలియవచ్చుదానినిగ) చేయునట్టిది, జ్ఞాన మనియు, అవగతియనియు, సంవిత్తు అనియు, నామాంతరములు గలది. అది సకర్మము (తనచే తెలియబడు విషయము గలది). మరియు నది జ్ఞాతయగు (తెల్సికొను) ఆత్మయొక్క యొక ధర్మవిశేషము. 'నేను ఘటమును తెల్సికొనుచున్నాను, ఈ పదార్థమును తెల్సికొనుచున్నాను, వస్త్రమును తెల్సికొనుచున్నాను' అని యిట్లు అందరియొక్కయును (వారివారి) ఆత్మలచే తెలియబడినదిగ ప్రసిద్ధము. అదియట్టి స్వభావముగలది యగుటచే నీవు దానిని స్వయంప్రకాశముగ నిరూపించి యున్నావు. సకర్మమును (తనచే తెల్పబడు విషయముతో గూడియుండునట్టి), కర్తయొక్క (తెల్పుకొనెడి ఆత్మయొక్క) ధర్మవిశేషమగు నీ సంవిత్తు కర్మయగుట (వేరొకదానిచే తెల్పబడు విషయమగుట) దుర్లభమగునట్లు అది కర్త(తెల్పుకొను ఆత్మ) యగుటయును దుర్లభమని యెరుగునది. ఎట్లన కర్త స్థిరమగుటయు, అట్టి కర్త (ఆత్మ) యొక్క ధర్మవిశేషమగు సంవిత్తు (జ్ఞానము) సుఖదుఃఖాదులవలె ఉత్పత్తి,స్థితి,నాశములు గలదియగుటయును ప్రత్యక్షముగ తెలియవచ్చుచున్నవి. ఎట్లన, 'ఆపదార్థమును నేను ముందొకప్పుడు అనుభవించియుంటిని' అని యిట్లు స్మరణము గల్గుటనుబట్టి కర్త స్థిరుడని స్పష్టముగ తెలియుచున్నది. 'నేను తెల్సికొనుచున్నాను, తెల్పుకొంటిని, తెల్సికొనినవాడనేయైనను నాకాజ్ఞానమిపుడు పోయినది,' అనియిట్లు వ్యవహరించుటనుబట్టి జ్ఞానమునకు ఉత్పత్తి, స్థితియు, నాశమును, గలవనునది ప్రత్యక్షసిద్ధము. ఇట్లుండ నీ రెండును (ఆత్మయును,

జ్ఞానమును) ఒక్కటియేయని యెట్లు చెప్పదగును? ఇట్లు క్షణభంగురమగు సంవిత్తే ఆత్మయని అంగీకరించుచో, ముందొకనాడు జూచిన వస్తువునుగూర్చి వేరొక దినమున 'నేను చూచితిని' అనెడి స్మరణము గల్గుట యసంభవమగునే? ఏలనన, ఒకడనుభవించినదానిని వేరొకడు స్మరించుట యసంభవముగదా?

కిఞ్చ అనుభూతేరాత్మత్వాభ్యుపగమే తస్య అనిత్యత్వేఽపి ప్రతిసన్ధానాసంభవః తదవస్థః. ప్రతిసన్ధానం హి పూర్వాపరకాలస్థాయినమనుభవితారమ్ ఉపస్థాపయతి, నానుభూతిమాత్రమ్; అహమేవేదం పూర్వమపి అన్వభూవమితి. భవతోఽపి అనుభూతేః న హి అనుభవితృత్వమ్ ఇష్టమ్, అనుభూతిః అనుభూతిమాత్రమేవ. సంవిత్ నామ కాచిత్ నిరాశ్రయా నిర్విషయా వా అత్యన్తానుపలబ్ధేః న సంభవతీత్యుక్తమ్. ఉభయాభ్యుపేతా సంవిదేవాత్మా ఇత్యుపలబ్ధిపరాహతమ్. అనుభూతిమాత్రమేవ పరమార్థ ఇతి నిష్కర్షకహేత్వాభాసాశ్చ నిరాకృతాః.

మరియు అనుభూతియే ఆత్మయనియు నది నిత్యమనియు నొప్పుకొన్నను, స్మరణము గల్గకుండుటయు నట్లే యుండును. స్మరణము ఆత్మను ఇంతకుముందును ఇకమీదటను ఉండునట్టిదిగ, తెల్సికొనునట్టిదిగ నిరూపించుచున్నదేగాని యది జ్ఞానమాత్రమని నిరూపించుట లేదు. ఏలనన, ఏద్దైననొక పదార్థమును స్మరించుకొనునపుడు నేనే దీనిననుభవించియుంటినని ప్రతివాదును చెప్పును. కాని నీవో అనుభూతి, అనుభవితా(తెల్సుకొనునది)యని ఒప్పుకొనవు. అనుభూతి అనుభవమాత్రమని నీ సిద్ధాంతము. సంవిత్తు అనగా దేనిని యాశ్రయించి యుండనిదియు, విషయమేదియు లేనిదియు ననుచో నది యెంతమాత్రము తెలియబడదుగాన నట్టిదొక్కటి యుండుటయే యసంభవమని యింతకు పూర్వము చెప్పబడెను.

అద్వైతి- సంవిత్తు (జ్ఞానము) అనునది యొకటి కలదని మీరును నేనును అంగీకరించుచుంటిమి. ఇట్లంగీకరించిన సంవిత్తే ఆత్మయనగూడదా?

భాష్య- ఘటమును తెల్సికొనుచున్నాను, పటమును తెల్సికొనుచున్నాను, అని యిట్లు ఆత్మజ్ఞాతగ తెలియవచ్చునదే గాని కేవలము జ్ఞానమాత్రముగ తెలియవచ్చుటలేదు. కావున నట్లుచెప్పరాదు.

అద్వైతి- అనుభూతి (జ్ఞానము) మాత్రమే పరమార్థము (సత్యము) అని నిశ్చయించియుంటినే?

భాష్య- అందు నీవు గన్పఱచిన కుయుక్తులన్నియు నిరసింపబడెనుగదా!

వను చ అహం జానామి ఇతి అస్మత్ప్రత్యయే యోఽనిదమంశః ప్రకాశైకరసశ్చ చిత్పదార్థః స ఆత్మా, తస్మిన్ తద్బలనిర్భాసితతయా యుష్మదర్థలక్షణోఽహం జానామీతి సిద్ధ్యన్ అహమర్థః చిన్మాత్రాతిరేకీ యుష్మదర్థ ఏవ. నైతదేవమ్, అహం జానామీతి ధర్మధర్మితయా ప్రత్యక్షప్రతీతివిరోధాదేవ.

కిఞ్చ, 'అహమర్థో న చేదాత్మా ప్రత్యక్త్వం నాత్మనో భవేత్। అహంబుద్ధ్యా పరాగర్థాత్ప్రత్యగర్థో హి భిద్యతే॥ నిరస్తాఖిలదుఃఖోఽహమనన్తానన్దభాక్స్వరాట్। భవేయమితి మోక్షార్థీ శ్రవణాదౌ ప్రవర్తతే॥ అహమర్థవినాశశ్చేన్మోక్ష ఇత్యధ్యవస్యతి। అపసర్పేదసౌ మోక్షకథా ప్రస్తావగన్ధతః॥ మయి నష్టేఽపి మత్తోఽన్యా కాచిత్ జ్ఞప్తిరవస్థితా। ఇతి తత్ప్రాప్తయే యత్నః కస్యాపి న భవిష్యతి॥ స్వసమ్బన్ధితయా హ్యస్యాస్సత్తా విజ్ఞప్తితాది చ। స్వసమ్బన్ధవియోగే తు జ్ఞప్తిరేవ న సిద్ధ్యతి॥ ఛేత్తుశ్ఛేద్యస్య చాభావే ఛేదనాదేరసిద్ధివత్। అతోఽహమర్థో జ్ఞాతైవ ప్రత్యగాత్మేతి నిశ్చితమ్॥', 'విజ్ఞాతారమరే కేన', 'జానాత్యేవ' ఇతి చ శ్రుతిః. 'ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ' ఇతి చ స్మృతిః. 'నాత్మా శ్రుతేః' ఇత్యారభ్య సూత్రకారోఽపి వక్ష్యతి। జ్ఞోఽత ఏవేతి అతో నాత్మా జ్ఞప్తిమాత్రమితి స్థితమ్॥'

అద్వైతి - నేను తెల్సుకొనుచున్నాను అనెడి ప్రత్యయములో (మనసుకుతోచు ఎరుకలో) బాహ్యపదార్థముకానిదియు (అంతరమైనదియు) కేవల ప్రకాశ స్వరూపమగు జ్ఞానము ఏదికలదో నదియే యాత్మ. అట్టి జ్ఞానముచే ప్రకాశింపబడెడిదగుటచే బాహ్యపదార్థస్వరూపము గలదియు, నేను తెల్సుకొనుచున్నాను అనియిట్లు తెలియవచ్చు నట్టిదగు అహం (నేను) అనునదన్నో అట్టి జ్ఞానమాత్రమునకంటె వేరగు (విరుద్ధస్వభావమగు) బాహ్యపదార్థమే?

భాష్య- అట్లనరాదు. ఏలనన, నేను తెల్సుకొనుచున్నాననెడి అనుభవజ్ఞానము నొక ధర్మమ్ముగ నేనను దానిని ధర్మిగ తెల్పుచుండుట ప్రత్యక్ష సిద్ధము. నీవు చెప్పునదియో యిట్లు ప్రత్యక్షసిద్ధమగునట్టి అనుభవముతో విరోధించును. మరియు,"అహమర్థో న చేదాత్మా ప్రత్యక్త్వం నాత్మనోభవేత్। అహంబుద్ధ్యా పరాగర్థాత్ ప్రత్యగర్థో హి భిద్యతే ।।" అహం (నేను) అని యిట్లు ప్రకాశించునది ఆత్మకానిచో ఆత్మకు ప్రత్యక్త్వము(తనకుతాను ప్రకాశించుట) సిద్ధింపక పోవును. ఏలనన, అహం (నేను) అనియిట్లు తనకుతానే ప్రకాశించుటచే ప్రత్యగర్థము (తనకుతాను ప్రకాశించుట) పరాగర్థముకంటెను (ఇది అది యని మరొకదానికి ప్రకాశించుదానికంటెను) వేరైనదిగ నెన్నబడును. "నిరస్తాఖిల దుఃఖో హం అనన్తానన్దభాక్ స్వరాట్ । భవేయమితి మోక్షార్థీ శ్రవణాదౌ ప్రవర్తతే ।।" మోక్షమునుగోరువాడు నేనీ సాంసారికదుఃఖములనన్నిటిని పోగొట్టుకొని అపరిమితమగు ఆనందమునుబొంది స్వయంప్రకాశుడను కావలెననెడి అభిలాషచేగదా శ్రవణమననాదులయందు ప్రవర్తించుచున్నాడు. "అహమర్థవినాశశ్చేత్ మోక్షఇత్యధ్యవస్యతి । అపసర్పేదసౌ మోక్ష కథా ప్రస్తావగన్ధతః ।।" అట్టి పురుషుడు నేననెడి వస్తువు నశించుటయే మోక్షమని యెరుగుచో కొంచెమైనను మోక్షమనెడిమాటనే ఎత్తకుండునే? "మయి నష్టే పి మత్తో న్యా కాచిజ్జప్తి రవస్థితా। ఇతి తత్ప్రాప్తయే యత్నః కస్యాపి న భవిష్యతి।।" నేను నశించినను నాకంటె వేరగు జ్ఞప్తి (తెలివి)యుండునని అందులకై ఎవడు ప్రయత్నించును? అనగా ప్రయత్నించడు. "స్వసంబంధితయా హ్యస్యాస్సత్తా విజ్ఞప్తితాది చ। స్వసంబంధవియోగేతు జ్ఞప్తిరేవ న సిద్ధ్యతి।।" నేను తెల్సుకొనుచున్నానని ఇట్లు నేనను దానితో సంబంధించి యుండుటచే గదా జ్ఞప్తి (తెలివి)అనెడి వస్తువు ఒకటి కలదనియు నది పదార్థములను తెల్పునదనియు సిద్ధించుచున్నది. నేను నశించిపోవుటయే మోక్షమగుచో నపుడు నేనను దానితో జ్ఞప్తికిగల సంబంధముగూడ పోవును గాన నట్టి సంబంధమును బట్టి యున్నదిగ తెలియవచ్చునట్టి జ్ఞప్తియను నదియు లేనిదే యగునే? "ఛేత్తుశ్ఛేదస్య చా భావే ఛేదనాదేరసిద్ధివత్।అతోఽహమర్థో జ్ఞాతైవ ప్రత్యగాత్మేతి నిశ్చితమ్।।" ఎట్లనిన, ఛేదించువాడును ఛేదింపబడునదియు లేనిచో ఛేదనమెట్లుండును? అట్లే తెల్సికొనునదియు తెలియబడునదియు లేనట్టైన జ్ఞానము (తెల్సికొనుట) సహితము లేకపోవును. కావున నేను అని యిట్లు తెల్సికొను జ్ఞాతయే ఆత్మయని నిశ్చయము. "విజ్ఞానతారమరే కేన జ్ఞానాత్యేవేతి చ శ్రుతిః। ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి చ స్మృతిః।।" "విజ్ఞాతారమరే కేన విజానీయాత్" (బృ.4-4-14) అను శ్రుతివాక్యము ఓయీ! విజ్ఞాతయగు(తెల్సుకొనునదగు) ఆత్మను దేనిచే తెల్సికొనశక్యము? అనియిట్లు చెప్పుచు జ్ఞాతయే (తెల్సికొనునదియే) ఆత్మయని తెల్పుచున్నది. "ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః" (భ.గీ.13-1) అనెడు గీతావాక్యము ఈ శరీరమును అవయవములుగానును, మొత్తము గానును దీనిని నేనెరుగుదునని ఎవడు తెల్సికొనుచున్నాడో వానిని ఈ శరీరమునకన్న వేరైన క్షేత్రజ్ఞునిగ ఆత్మయాథాత్మ్యము యెరిగినవారు చెప్పుదురని జ్ఞాతయే ఆత్మయని తెల్పుచున్నది. "నాత్మా శ్రుతేర్నిత్యత్వాచ్చ తాభ్యః" (బ్ర.సూ.2-3-18) అను సూత్రముమొదలు "జ్ఞోఽత ఏవ" (బ్ర.సూ.2-3-19) అనుసూత్రమువరకును సూత్రకారులు సహితము జ్ఞాతయే (తెల్సుకొనునదియే) ఆత్మయని ప్రతిపాదింతురు. కావున కేవలము జ్ఞప్తి (తెలివి) మాత్రము ఆత్మ కాదని సిద్ధించుచున్నది.

అహంప్రత్యయసిద్ధో హి అస్మదర్థః; యుష్మత్ ప్రత్యయవిషయో యుష్మదర్థః. తత్రాహం జానామీతి సిద్ధో జ్ఞాతా యుష్మదర్థ ఇతి వచనం జననీ మే వన్ధ్యా ఇతివత్ వ్యాహతార్థఞ్చ. న చాసౌ జ్ఞాతా అహమర్థోఽన్యాధీనప్రకాశః, స్వయంప్రకాశత్వాత్. చైతన్యస్వభావతా హిస్వయంప్రకాశతా యః ప్రకాశస్వభావః, సోఽనన్యాధీనప్రకాశః, దీపవత్. న హి దీపాదేః స్వప్రభాబలనిర్వాపితత్వేన అప్రకాశత్వమ్ అనన్యాధీనప్రకాశత్వఞ్చ. కిం తర్హి? దీపః స్వయంప్రకాశస్వభావః స్వయమేవ ప్రకాశతే, అన్యానపి ప్రకాశయతి స్వప్రభయా.

అహం (నేను) అనునది నేను అనెడి ప్రత్యయముచే (నేనుఅనియిట్లు మనసున తోచునట్టి యెఱుకచే) తెల్పబడునది. నీవు లేక ఇదియన్ననో నీవు లేక ఇదియనెడి ప్రత్యయములచే తెల్పబడునది. ఇట్లుండ నేను తెల్సుకొనుచున్నాను అని యిట్లు జ్ఞాతగా తెలియవచ్చు నట్టి నేను అనునది నీవు లేక ఇదియనెడి జ్ఞానముచే తెల్పదగినదని అనగా బాహ్యపదార్థమని నీవు చెప్పునది 'నా తల్లి గొడ్రాలు' అనునట్లు స్వవచనవిరుద్ధము. ఇట్లు జ్ఞాతగ తెలియవచ్చునట్టి అహం (నేను) అనెడు వస్తువు తాను ప్రకాశించుటలో వేరొకదాని సహాయము నపేక్షించునదనియును చెప్పతగదు. ఏలనన, అది స్వయంప్రకాశమైనది. చైతన్యస్వరూపమగుటనుగదా స్వయంప్రకాశమందురు. ఏది స్వయంప్రకాశస్వరూపమో అది దీపమువలెనే తాను ప్రకాశించుటలో వేరొకదాని సహాయమునపేక్షించదు. దీపాదులు స్వకీయప్రభాతిశయముచేతనే ప్రకాశించునవగుచు ఎన్నడును ప్రకాశించని తాము ప్రకాశించుటలో వేరొకదానిసాయము నపేక్షింపవు. దీపము స్వయముగ ప్రకాశించుచు తనకాంతిచే ఇతరపదార్థములనున్ను ప్రకాశింపజేయును. ఎట్లన,

ఏతదుక్తం భవతి - యథా ఏకమేవ తేజోద్రవ్యం ప్రభాప్రభావద్రూపేణ అవతిష్ఠతే. యద్యపి ప్రభాప్రభావత్ ద్రవ్యగుణభూతా, తథాపి తేజోద్రవ్యమేవ న శౌక్ల్యాదివత్ గుణః, స్వాశ్రయాత్ అన్యత్రాపి వర్తమానత్వాత్ రూపవత్త్వాచ్చ, శౌక్ల్యాదివైధర్మ్యాత్, ప్రకాశవత్త్వాచ్చ తేజోద్రవ్యమేవ నార్థాన్తరమ్. ప్రకాశవత్త్వఞ్చ స్వస్వరూపస్య అన్యేషాఞ్చ ప్రకాశకత్వాత్, అస్యాస్తు గుణత్వవ్యవహారో నిత్యతదాశ్రయత్వతచ్ఛేషత్వనిబన్ధనః. న చ ఆశ్రయావయవా విశీర్ణాః ప్రచరన్తః ప్రభేత్యుచ్యన్తే. మణిద్యుమణిప్రభృతీనాం వినాశప్రసఙ్గాత్. దీపేఽపి అవయవవిప్రతిపత్తిః కదాచిదపి న స్యాత్. న హి విశరణస్వభావావయవా దీపాః చతురఙ్గులమాత్రం నియమేన పిణ్డీభూతా ఊర్ధ్వముద్గమ్య తతః పశ్చాత్ యుగపదేవ తిర్యగూర్ధ్వమధశ్చ ఏకరూపా విశీర్ణాః ప్రచరన్తీతి శక్యం వక్తుమ్; అతః సప్రభాకా ఏవ దీపాః ప్రతిక్షణముత్పన్నా వినశ్యన్తీతి పుష్కలకారణక్రమోపనిపాతాత్తద్వినాశే వినాశాచ్చావగమ్యతే. ప్రభాయాః స్వాశ్రయసమీపే ప్రకాశాధిక్యమ్ ఔష్ణ్యాధిక్యమ్ ఇత్యాద్యుపలబ్ధివ్యవస్థాప్యమ్, అగ్న్యాదీనామ్ ఔష్ణ్యాదివత్. ఏవమాత్మా చిద్రూప ఏవ చైతన్యగుణక ఇతి. చిద్రూపతా హి స్వయంప్రకాశతా.

తేజస్సు (అగ్న్యాదులు) ఒకే ద్రవ్యమైనను [పృథివ్యాధి పంచకము, కాలము, దిక్కు, ఆత్మ, మనస్సు అనునవి ద్రవ్యములని వైశేషికులు చెప్పుదురు.] అది ప్రకాశముగను ప్రకాశవంతముగను గన్పడుచున్నది. ప్రకాశమనునది ప్రకాశవంతమగు తేజస్సు మొదలగు ద్రవ్యము యొక్క గుణమైనను [శబ్దాదులు గుణములు] అదిస్వయముగ నట్టి ద్రవ్యమేగాని తెలుపు మొదలగు వర్ణములవంటి కేవల గుణముగాదు. ఏలనన,అది తన ఆశ్రయముకంటెవేరుచోట్లనున్ను ఉండును. [ద్రవ్యము గుణములను కల్గియుండునుగాని గుణము వేరొక గుణమును కల్గియుండదు. కావున నేది వేరొక గుణమును కల్గియుండునదిగ గన్పడునో అది ద్రవ్యమేయని చెప్పదగునుగాని గుణమనరాదు. ఈ న్యాయమునుబట్టి ప్రకాశము రూపమనబడు గుణమును గల్గియుండుటచే ద్రవ్యమేగాని గుణము కాదగదు.] తాను స్వయముగ రూపమనబడు వేరొక గుణము గలది. [గుణమెప్పుడును తన కాధారమగు ద్రవ్యమునే ఆశ్రయించియుండునట్టిదై అదియుండు తావుననే యుండునుగాని వేరొక తావున నుండదు. ఇది గుణస్వభావము. ప్రకాశము తన కాశ్రయమగు తేజస్సు మొదలగు పదార్థమున్నచోటనేగాక యితరత్రగూడ యుండుటచే నది గుణమనరాదు.] కావున నది తెలుపు మొదలగు కేవల గుణములకంటె విలక్షణమైనది. పై హేతువులచే, తాను స్వయముగ ప్రకాశముగల్గియుండుటచే నది తేజస్సనబడు ద్రవ్యమేగాని మరొకటి కాదు. తన స్వరూపమున్ను ఇతరపదార్థములనున్ను ప్రకాశింపజేయునట్టిదగుటచే నది ప్రకాశముకలదని ఏర్పడుచున్నది. అది యెల్లప్పుడును తేజస్సునాశ్రయించి యుండుటచే తేజస్సునకు శేషభూతమగుటచే లోకమున నది గుణముగ వ్యవహరింపబడుచున్నదిగాని వేరుకాదు.

తేజస్సు (అగ్ని) మొదలగు ప్రకాశముగల పదార్థముయొక్క అవయవములు శిథిలమై చెల్లాచెదరుగ

వ్యాపించుచు ప్రకాశమని చెప్పబడుచున్నవనెదవా? అట్లనరాదు. ఏలనన, అట్లన్నచో మణి, సూర్యుడు మొదలగు ప్రకాశించుపదార్థములు చివరకు సంపూర్ణముగ నశించునవే యని ప్రసక్తించునే? మరియు దీపము సహితము అట్టిదేయగుచో నది సంపూర్ణముగ (అన్ని అవయవములతోను గూడినట్టిదిగ) మన కెన్నడును తెలియరాకుండునే? మరియు నట్లగుచో చెల్లాచెదరుగ విడిపోవునట్టి అవయవములుగలవగు దీపజ్వాలలు నాలుగంగుళముల పిండాకారముగలవగునట్లు నియతముగ నొకటిగ జేరినవై పైకిలేచి తర్వాత నేకకాలమున నన్నివైపులను అర్ధముగను పైకి క్రిందగను ఏకాకారముగలవై సంచరించుటకు కారణమేమున్నది? అట్లుండుట అశక్యము. దీపపుజ్వాలలు వాని ప్రకాశములతోగూడ ప్రతిక్షణము పుట్టుచు నశించునవని చెప్పతగును. ఏలనన, అవి తాము ప్రకాశించుట కావశ్యకములగు హేతువులు పూర్తిగ నున్నట్లైన తైలము వత్తి మొదలగునవి చేరియుండుటచే ప్రకాశమును, క్షీణించుటచే ప్రకాశహీనమును తలపబడుచున్నవి. అట్లగుచో దీపాదులు ప్రభ, తన యాధార(దీపాదుల)సమీపమున నెక్కువ వేడిమిని ప్రకాశమును గల్గియుండుటకు కారణము అగ్న్యాదుల సమీపమున నెక్కువ వేడిమి, ప్రకాశము నున్నట్లే యిచటను నెరుగునది.

తథా హి శ్రుతయః-'స యథా సైన్ధవఘనోఽనన్తరోఽబాహ్యః కృత్స్నో రసఘన ఏవ', 'ఏవం వా అరే అయమాత్మా అనన్తరోఽబాహ్యః కృత్స్నః ప్రజ్ఞానఘన ఏవ', 'విజ్ఞానఘన ఏవ', 'అత్రాయం పురుషః స్వయంజ్యోతిః భవతి', 'న విజ్ఞాతుః విజ్ఞాతేర్విపరిలోపో విద్యతే', 'అథ యో వేదేదం జిఘ్రాణీతి స ఆత్మా', 'కతమ ఆత్మేతి యోఽయం విజ్ఞానమయః ప్రాణేషు హృద్యన్తర్జ్యోతిః పురుషః', ఏషహిద్రష్టాస్ప్రష్టాశ్రోతాఘ్రాతారసయితా మన్తా బోద్ధా కర్తా విజ్ఞానాత్మా పురుషః', 'విజ్ఞాతారమరే కేన విజానీయాత్', 'జానాత్యేవాయం పురుషః', 'న పశ్యో మృత్యుం పశ్యతి న రోగం నోత దుఃఖతామ్', 'స ఉత్తమః పురుషః', 'నోపజనం స్మరన్నిదం శరీరమ్', 'ఏవమేవాస్య పరిద్రష్టురిమాష్షోడశ కలాః పురుషాయణాః పురుషం ప్రాప్యాస్తం గచ్ఛన్తి', 'తస్మాద్వా ఏతస్మాన్మ నో మయాదన్యోఽన్తర ఆత్మా విజ్ఞానమయః' ఇత్యాద్యాః. వక్ష్యతి చ 'జ్ఞోఽత ఏవ' ఇతి. అతః స్వయంప్రకాశోఽయమాత్మా జ్ఞాతైవ. న ప్రకాశమాత్రమ్. ప్రకాశత్వాదేవ కస్యచిదేవ భవేత్ ప్రకాశః దీపాదిప్రకాశవత్; తస్మాన్నాత్మా భవితుమర్హతి సంవిత్. సంవిదనుభూతిజ్ఞానాదిశబ్దాః సంబన్ధి శబ్దా ఇతి చ శబ్దార్థవిదః. న హి లోకవేదయోః జానాత్యాదేరకర్మకస్య అకర్తృకస్య చ ప్రయోగో దృష్టచరః.

అట్లే ఆత్మయును జ్ఞానస్వరూపుడై (స్వయంప్రకాశుడై) జ్ఞానగుణము గలవాడు కావున శ్రుతులును అట్లే చెప్పుచున్నవి.

వాజసనేయులు "స యథా సైన్ధవఘనో నన్తరోఽబాహ్యః కృత్స్నో రసఘన ఏవ ఏవం వారేఽయమాత్మాఽనన్తరోఽబాహ్యః కృత్స్నః ప్రజ్ఞానఘన ఏవ "(బృ. 6-5-13) అనువాక్యముచే ఓ మైత్రేయీ! ఎట్లు ఉప్పుగడ్డ అంతటను ఉప్పుదనమే గల్గియుండునో అట్లే, ఆత్మయు స్వరూప గుణములబట్టి జ్ఞానమే యగుచున్నది, అనియు, మరొకచోట "విజ్ఞానఘన ఏవ" (బృ.4-4-12) అను వాక్యముచే 'ఆత్మజ్ఞానమే స్వరూపముగ గలవాడు' అనియును, వేరొకచోట "యత్రాయం పురుషస్స్వయంజ్యోతిర్భవతి" (బృ.6-3-9)అను వాక్యముచే స్వప్నావస్థ యందును నీ జీవుడు స్వయంప్రకాశుడనియు [స యథా సైన్ధవఘనః ఇత్యాది శ్రుతివాక్యములఁజెప్పబడిన జ్ఞానమనగా స్వయంప్రకాశమని తెల్పుట యీ శ్రుతి యభిప్రాయము.] మరియు నొకచోట "న విజ్ఞాతుర్విజ్ఞాతేర్విపరిలోపో విద్యతే" (బృ.6-3-30) అనువాక్యముచే విజ్ఞాతయగు (తెల్సికొనునట్టి) ఆత్మతో సంబంధించిన జ్ఞానమునకు లోపమెన్నడును లేదు. [జ్ఞానముకలది ఆత్మయనియు, జ్ఞానము ఆత్మధర్మమనియు నిట్లు జ్ఞానమునకు, ఆత్మకు గల ధర్మధర్మిభావమును తెల్పుటకై యీ వాక్యముదహరింపబడెను.] అని చదువుచుండిరి. ఛందోగులు "అథ యో వేదేదం జిఘ్రాణీతి స ఆత్మా" (ఛా.8-12-4) అను వాక్యముచే దీనిని

వాసన చూచుచున్నానని యెవడు తెల్సికొనుచున్నాడో వాడే ఆత్మ అని చదువుచున్నారు. [తెల్సికొనునదగు ఆత్మతో సంబంధిచిన జ్ఞానము నిత్యమని చెప్పబడెను. ఇట్లుండ కేవలజ్ఞానము సహితము నిత్యమనెడు శంకను తొలగించుటకై ఆత్మ జ్ఞాత (తెల్సికొనునదే)యేగాని కేవల జ్ఞానము కాదని నిరూపించుటకై యీ వాక్యము ఉదహరింపబడెను.]

వాజసనేయులు "కతమ ఆత్మా యోఽయం విజ్ఞానమయః ప్రాణేషు హృద్యన్తర్జ్యోతిః పురుషః"(బృ.6-3-7) అనువాక్యముచే జీవుడనగా నెవ్వడని జనకుడడిగిన ప్రశ్నకు హృత్కమలమధ్యమున నుండువాడును, ప్రాణమని పిలువబడునట్టి యింద్రియమునగు ముఖ్యప్రాణము యొక్క మధ్యమున నుండువాడును విజ్ఞానమనబడు గుణముగలవాడును జ్యోతిస్సనబడుప్రకాశమే స్వరూపముగ గలవాడునగు జీవుడని చెప్పుచున్నారు. [ఆత్మ జ్ఞానమునుగుణముగా గల్గియుండునట్టియు, స్వయంప్రకాశమనియు నొక్కవాక్యముననే తెల్పబడుచున్నదని గన్పఱచుటకై యీ వాక్యముదహరింప బడెను.]

ప్రశ్నోపనిషత్తున [జ్ఞానము ఆత్మయొక్క గుణమును స్వరూపమునునని తెల్పుటకై యీ వాక్యముదహరింపబడెను.] "ఏషహి ద్రష్టా, (స్ప్రష్టా) శ్రోతా, రసయితా, ఘ్రాతా, మన్తా, బోద్ధా, కర్తా,విజ్ఞానాత్మా పురుషః" (ప్రశ్న.4-9) అనువాక్యమున ఈతడే చూచువాడును, స్పృశించువాడును, వినువాడును, రుచిచూచువాడును, మననముచేయువాడును, తెల్సికొనువాడును, చేయువాడును, విజ్ఞానస్వరూపుడునగు ఆత్మ యని చదువబడెను.

వాజసనేయులు [జ్ఞాతవ్యమగు నాత్మస్వరూపము జ్ఞాతయగుటయే (తెల్సికొనునదగుటచే) యని గన్పఱచుటకై యీవాక్యముదహరింపబడెను. కావున నిందుచే జ్ఞాతయగుట ఆత్మకు సహజమని సిద్ధము.] "విజ్ఞాతారమరే కేన విజానీయాత్" (బృ.4-4-14) అను వాక్యమునే జ్ఞాతయగు ఆత్మను దేనిచే తెల్సికొన శక్యము? అని చదువుచున్నారు.

మరొకచోట [సంసారదశయందు మాత్రమేగాక మోక్షావస్థయందును ఆత్మకు జ్ఞాతృత్వము కలదని తెల్పుటకై యీ వాక్యముదహరింపబడెను.] "జానాత్యేవం పురుషః" మోక్షావస్థయందును ఈ జీవుడు జ్ఞాతయే (తెల్సికొనువాడే) యని చదువబడెను.

ఛందోగులు [పూర్వశ్రుతియందు జానాత్యేవ అను చోట ఏవకార స్వారస్యమునుబట్టి మోక్షావస్థయందును ఆత్మకు జ్ఞాతృత్వము కలదని స్థాపింపబడెను. మోక్షావస్థయందు జ్ఞానములేదని కొన్ని శ్రుతులు జెప్పుచున్నవనెడి శంకను పోగొట్టుటకై అప్పుడే ఏ విషయముల గూర్చిన జ్ఞానములేదో లేక కలదో ఆ విభాగమును గన్పఱచుటకై యీ వాక్యముదహరింపబడెను.] "న పశ్యో మృత్యుం పశ్యతి న రోగం నోత దుఃఖితామ్" (ఛా.7-26-2) అను వాక్యముచే, పరమాత్మను సాక్షాత్కరించినవాడు అవిద్యను పొందడు అనియు, వేరొకచోట 'స ఉత్తమః పురుషః' అనువాక్యముచే ఈ ముక్తునిచే పొందదగినవాడు ఉత్తమపురుషుడనియు, "నోపజనం స్మరన్నిదం శరీరమ్" (ఛా.8-12-3) అను వాక్యముచే పరమాత్మను పొందిన జీవుడు తన శరీరమును స్మరింపడు అని చెప్పబడెను.

ప్రశ్నోపనిషత్తునందు [పరమపురుషుని పొందినట్టి జీవునికి జ్ఞాతృత్వముండగనే శరీరలయమును శ్రుతి చెప్పుచున్నది. కావున జ్ఞాతృత్వము ముక్తావస్థయందును అనువర్తమానమని తెల్పుటకై యీ శ్రుతి ఉదహరింపబడెను.] "ఏవమేవాత్ర పరిద్రష్టురిమాష్షోడశ కలాః పురుషాయతనాః పురుషం ప్రాప్య అస్తం గచ్ఛన్తి" (ప్రశ్న.6-5) అనువాక్యమున ఇట్లే తెల్సికొనువాడగు ఆత్మయొక్క పదియారుకళలును భగవదధీనములైనవిగాన, ఏతడు భగవంతుని పొందిన పిదప అవి నశించునని చదువబడెను.

తైత్తిరీయులు "తస్మాద్వా ఏతస్మాన్మనోమయాదన్యన్తర ఆత్మా విజ్ఞానమయః" (తై.ఆనం.5-2) అను వాక్యముచే మనోమయకోశమునకంటె వేరై దానిలోపలనుండువాడు జ్ఞానమువిస్తారముగాగల జీవుడని పఠింతురు.

బ్రహ్మసూత్రకారులు సహితము "జ్ఞోఽత ఏవ" (బ్ర.సూ.2-3-19) అను సూత్రముచే ఆత్మ జ్ఞాతయే (తెల్సికొనువాడే) అని ప్రతిపాదింపబోవుచున్నారు.

కావున స్వయంప్రకాశుడగు నీ యాత్మ జ్ఞాతయే (తెల్సికొనువాడే)గాని కేవలజ్ఞాన మాత్రముగాదు. సామాన్యముగ ప్రకాశము దీపాదులవలె నొకదానితో సంబంధించినది. కావున నట్లు కేవలప్రకాశమగు సంవిత్తే స్వయముగ నాత్మకాదగదు. సంవిత్తనియు అనుభూతియనియు జ్ఞానమనియు నీ శబ్దములు సంబంధిశబ్దములనిగదా పెద్దలు చెప్పుదురు. మరియు లోకవ్యవహారమున గాని వేదములగాని యెచటను జానాతి (తెల్సికొనుచున్నాడు) మొదలగు క్రియాపదములు అకర్మకములుగగాని అకర్తృకములుగగాని ప్రయోగింపబడియున్నట్లు చూచియుండలేదు.

యచ్చ ఉక్తమ్ అజడత్వాత్ సంవిదేవాత్మా ఇతి. తత్రేదం ప్రష్టవ్యమ్. అజడత్వమితి కిమభిప్రేతమ్? స్వసత్తాప్రయుక్తప్రకాశకత్వమ్ ఇతి చేత్, తథా సతి దీపాదిషు అనైకాన్త్యమ్. సంవిదతిరిక్తప్రకాశధర్మానభ్యుపగమేన అసిద్ధిః విరోధశ్చ. అవ్యభిచరితప్రకాశసత్తాకత్వమపి సుఖాదిషు వ్యభిచారాత్ నిరస్తమ్. యది ఉచ్యేత సుఖాదిః అవ్యభిచరితప్రకాశోఽపి అన్యస్మై ప్రకాశమానతయా ఘటాదివత్ జడత్వేన అనాత్మేతి; జ్ఞానం వా కిం స్వస్మై ప్రకాశతే? తదపి హి అన్యస్యైవ అహమర్థస్య జ్ఞాతుః అవభాసతే. అహం సుఖీ ఇతివత్ జానామ్యహమ్ ఇతి. అతః స్వస్మై ప్రకాశమానత్వరూపమ్ అజడత్వం సంవిది అసిద్ధమ్. తస్మాత్ స్వాత్మానం ప్రతి స్వసత్తయైవ సిద్ధ్యన్నజడోఽహమర్థ ఏవాత్మా. జ్ఞానస్యాపి ప్రకాశతా తత్సమ్బన్ధాయత్తా. తత్కృతమేవ హి జ్ఞానస్య సుఖాదేరివ స్వాశ్రయచేతనం ప్రతి ప్రకటత్వమ్ ఇతరం ప్రత్యప్రకటత్వం చ. అతో న జ్ఞప్తిమాత్రమాత్మా, అపి తు జ్ఞాతైవాహమర్థః.

అజడమగుటను (జడముకానిదగుటను) బట్టియేకదా సంవిత్తే (జ్ఞానమే) ఆత్మయని అద్వైతులు వాదింతురు. వారి మతప్రకారము అజడమనగా నెట్టిది? అజడమనగా తన సత్తచేత మాత్రమే (తన ఉనికిమాత్రముచేతనే) ప్రకాశించునట్టిదా? అట్లగుచో దీపాదులు తమఉనికిమాత్రముచేతనే ప్రకాశించునవిగ వారు గన్పఱచిన లక్షణము దీపాదులకును వర్తించునే? మరియు సంవిత్తునకంటె వేరుగప్రకాశధర్మము కలదని వారంగీకరింపరు. కావున వారు ధర్మమును (ప్రకాశమును) నిరూపింపక ధర్మిని (ప్రకాశించు సంవిత్తును) ఎట్లు నిరూపింపగలరు? అందులకై వారు సంవిత్తునకు ప్రకాశమనబడు ధర్మమొకటి వేరుగ గలదని అంగీకరించుచో సంవిత్తు (జ్ఞానము) నిర్విశేషము (ధర్మములేవియు లేనిది) అనెడివారిమతమునకు విరుద్ధముగ జెప్పినట్లగును. అజడమనగా తానున్నప్పుడెన్నడును ప్రకాశింపక ఉండనిది. అనగా తానున్నప్పుడు నిత్యముగ ప్రకాశించునది అని వారొకవేళ చెప్పుచో, సుఖదుఃఖాదులున్ను తామున్నపుడు ఉన్నట్టివిగ తెలియవచ్చునవేగాని వారు చెప్పిన లక్షణము సుఖదుఃఖాదులకు సహితము వర్తించునే? కనుక యీ మతము నిరసింపదగినది.

అద్వైతి- సుఖాదులు ఎల్లప్పుడును విడువకుండ ప్రకాశించునట్టివేయైనను, అవి యట్టివిగ వేరొకనికి తెలియవచ్చునవగుటచే, నట్టి ఘటపటాదులవలె జడములు. కావున సుఖాదులు ఆత్మేతరములు (అజడమగు ఆత్మకంటె వేరైనవి. అనగా జడములు).

భాష్య- ఐనచో, జ్ఞానమనునది తనకే తెలియవచ్చునదా? లేక నది వేరొకదానికి తెలియవచ్చునదా? నేను సుఖముగలవాడను అని యిట్లు సుఖమనునది జ్ఞాతయగు 'అహం' (నేను) అనెడు వేరొకదానికి తెలియవచ్చునట్లు నేను తెల్సికొనుచున్నాను అని యిట్లు జ్ఞానము సహితము అట్టి అహం అనుదానికే తెలియవచ్చునట్టిదిగ గన్పట్టుచున్నదే? ఇందుచే తనకే తాను తన సత్త చేతనే (తన ఉనికి మాత్రముచే) ప్రకాశించుట యనబడు అజడత్వము సంవిత్తునకు (జ్ఞానమునకు) సిద్ధింపనేరదు. కావున తనకేతాను తన సత్తచేతనే ప్రకాశించునట్టిదై అజడమగు అహం అనునట్టిదే ఆత్మ. అట్టి యాత్మతో సంబంధించినట్టిదియగుట బట్టియే జ్ఞానమనునదొకటి

యున్నదిగ తెలియవచ్చుచున్నది. అట్టి సంబంధమునుబట్టియే ఒకయాత్మ నాశ్రయించి యుండు సుఖదుఃఖాదులాత్మకు తెలియవచ్చునట్టివిధమున వేరొక యాత్మకు ఎట్లు తెలియరాదో అట్లే ఒక ఆత్మ నాశ్రయించియుండునట్టి జ్ఞానము ఆ యాత్మకే విశదముగ తెలియునట్టిదై వేరొక యాత్మకు అట్లు విశదముగ తెలియరానిదిగ గన్పట్టుచున్నది. కావున జ్ఞానముమాత్రమే యాత్మకాదగదు. అట్టి జ్ఞానముకలదగు అహం అనునదియే ఆత్మ యని యెరుగునది.

అథ యదుక్తమనుభూతిః పరమార్థతో నిర్విషయా నిరాశ్రయా చ సతీ భ్రాన్త్యా జ్ఞాతృతయావభాసతే, రజతతయేవ శుక్తిః నిరధిష్ఠానభ్రమానుపపత్తేరితి, తదయుక్తమ్; తథా సతి అనుభవసామానాధికరణ్యేన అనుభవితా అహమర్థః ప్రతీయేత, అనుభూతిరహమితి; పురోవస్థితభాస్వరద్రవ్యాకారతయా రజతాదిరివ. అత్ర తు పృథగవభాసమాన ఏవ ఇయమనుభూతిః అర్థాన్తరమహమర్థం విశినష్టి దణ్డ ఇవ దేవదత్తమ్. తథా హి అనుభవామి అహమితి ప్రతీతిః. తదేవమ్ అస్మదర్థమనుభూతివిశిష్టం ప్రకాశయన్ననుభవామి అహమితి ప్రత్యయో దణ్డమాత్రే దణ్డీ దేవదత్త ఇతి ప్రత్యయవత్ విశేషణభూతానుభూతిమాత్రావలమ్బనః కథమివ ప్రతిజ్ఞాయేత?

- అనుభూతిని జ్ఞాతగ నెరుగుట భ్రాంతియనెడి వాదమును ఖండించుట -

వాస్తవమునకు అనుభూతి వేరొకదానిచే తెలుపతగనిదియు, వేరొకదానిని ఆశ్రయించి యుండనిదియు నగుచు, ముత్యపుచిప్ప రజతముగ భ్రమింపబడునట్లు భ్రాంతివశమున జ్ఞాతగా (తెల్సుకొనునదిగ) తెలియవచ్చు చున్నది.ఏదైననొక యాధారము లేక భ్రాంతికల్గనేరదని యిట్లు అద్వైతులు చేయువాదము అయుక్తము. ఏలనన అట్లగుచో అనుభవిత (జ్ఞాత)యగు అహం అనునది అనుభవముతో (జ్ఞానముతో) నొక్కటిగనే అనగా'నేనే అనుభవము' అనియిట్లు తెలియవలెనే?ఎట్లనిన, మనయెదుట కాంతిగలద్రవ్యముగ రజతము మొదలగునవి 'ఇది రజతము' అని యిట్లు ఆపదార్థముతో నొకటిగనే తెలియవచ్చుచున్నది. ప్రకృతముననో 'దండీ దేవదత్తః' దేవదత్తుడు దండముగలవాడు అనునపుడు దండమనెడు వస్తువు తనను గల్గి యుండు దేవదత్తునికంటెను వేరుగ తెలియవచ్చునదై తనకంటె వేరగు దేవదత్తుని తనను కల్గియున్న వానినిగ తెల్పునట్లు అనుభూతి (జ్ఞానము)యును అహం అనెడు దానికంటె వేరుగ తెలియవచ్చుచు తనకంటెవేరగు అహంను విశేషింపజేయుచున్నది. కావుననే నేననుభవించు చున్నాను అనెడు వ్యవహారము లోకమున గలదు. కావున 'దండీ దేవదత్తః' అనెడు వ్యవహారము దేవదత్తుని దండవిశిష్టునిగ తెల్పునట్లు, నేను అనుదానిని అనుభవ(జ్ఞాన)విశిష్టమైనదిగ తెల్పుచుండగా నట్టి వ్యవహారము విశేషణభూతమగు అనుభవమును మాత్రమే తెల్పుచున్నదని యెట్లు ప్రతిన చేయదగును?

యదపి ఉక్తం స్థూలోఽహమిత్యాదిదేహాత్మాభిమానవత ఏవ జ్ఞాతృత్వప్రతిభాసవాత్ జ్ఞాతృత్వమపి మిథ్యేతి, తదయుక్తమ్. ఆత్మతయా అభిమతాయా అనుభూతేరపి మిథ్యాత్వం స్యాత్, తద్వతఏవ ప్రతీతేః. సకలేతరోపమర్దితత్త్వజ్ఞానాబాధితత్వేన అనుభూతేః న మిథ్యాత్వమితి చేత్, హన్తైవం సతి తదబాధాదేవ జ్ఞాతృత్వమపి న మిథ్యా.

- జ్ఞాతృత్వము మిథ్యయను వాదమును ఖండించుట -

నేను స్థూలుడననెడి దేహాత్మాభిమానము కలవానికే అనగా శరీరధర్మమగు స్థూలత్వమును ఆత్మధర్మముగ తలచెడివానికే 'నేను జ్ఞాత' నని జ్ఞాతృత్వము యాత్మయందుండునదిగ తెలియవచ్చుచున్నది. కావున నేను స్థూలుడననెడి దేహాత్మాభిమానము మిథ్య(అసత్యము)యైనట్లే జ్ఞాతృత్వమున్ను, మిథ్యయే యనెడి అద్వైతులవాదము అయుక్తము.అట్లగుచో వారు ఆత్మగా నంగీకరించిన అనుభూతియును మిథ్యయేయని ఏర్పడునే? ఏలనన, నదియును అట్టివానియందే ఉండునదిగ గదా తెలియవచ్చుచున్నది.

అద్వైతి- అన్నిటిని బాధించెడి తత్త్వజ్ఞానముచే అనుభూతి బాధింపబడుటలేదే? ఇట్లుండ నది మిథ్యయని ఎట్లనదగును? అట్లుచెప్పరాదే?

భాష్య-అట్లగుచో జ్ఞాతృత్వము సహితము అట్టిదేగదా? అదియును మిథ్యగాదని ఎఱుగుము.

యదపి ఉక్తమ్ అవిక్రియస్యాత్మనో జ్ఞానక్రియాకర్తృత్వరూపం జ్ఞాతృత్వం న సమ్భవతి, అతో జ్ఞాతృత్వం విక్రియాత్మకం జడం వికారాస్పదావ్యక్తపరిణామాహఙ్కారగ్రన్థిస్థమితి న జ్ఞాతృత్వమాత్మనః అపి తు అన్తఃకరణరూపస్యాహఙ్కారస్య కర్తృత్వాదిర్హి రూపాదివత్ దృశ్యధర్మః. కర్తృత్వే అహంప్రత్యయగోచరత్వే చాత్మనోఽభ్యుపగమ్యమానే దేహస్యేవ అనాత్మత్వపరాక్త్వజడత్వాది ప్రసఙ్గశ్చేతి, నైతదుపపద్యతే. దేహస్యేవ అచేతనత్వప్రకృతిపరిణామత్వదృశ్యత్వపరాక్త్వపరార్థత్వాదియోగాత్ అన్తఃకరణరూపస్య అహఙ్కారస్య,చేతనాసాధారణస్వభావత్వాచ్చ జ్ఞాతృత్వస్య, ఏతదుక్తం భవతి- యథా దేహాదిః దృశ్యత్వపరాక్త్వాదిహేతుభిః తత్ ప్రత్యనీకద్రష్టృత్వప్రత్యక్త్వాదేః వివిచ్యతే. ఏవమ్ అన్తఃకరణరూపాహఙ్కారోఽపి తద్ధర్మత్వాత్ ఏవ తైరేవ హేతుభిః తస్మాత్ వివిచ్యత ఇతి. అతో విరోధాదేవ న జ్ఞాతృత్వమ్ అహఙ్కారస్య, దృశిత్వవత్. యథా దృశిత్వం తత్కర్మణోఽహఙ్కారస్య నాభ్యుపగమ్యతే, తథా జ్ఞాతృత్వమపి న తత్కర్మణోఽభ్యుపగన్తవ్యమ్. న చ జ్ఞాతృత్వం విక్రియాత్మకమ్; జ్ఞాతృత్వం హి జ్ఞానగుణాశ్రయత్వమ్. జ్ఞానం చాస్య నిత్యస్య స్వాభావికధర్మత్వేన నిత్యమ్. నిత్యత్వం చాత్మనో 'నాత్మా శ్రుతే'రిత్యాదిషు వక్ష్యతి. 'జ్ఞోఽత ఏవ'ఇత్యత్ర జ్ఞ ఇతి వ్యపదేశేన జ్ఞానాశ్రయత్వం చ స్వాభావికమితి వక్ష్యతి. అస్య జ్ఞానస్వరూపస్యైవ మణిప్రభృతీనాం ప్రభాశ్రయత్వమివ జ్ఞానాశ్రయత్వమపి అవిరుద్ధమిత్యుక్తమ్. స్వయమ్ అపరిచ్ఛిన్నమేవ జ్ఞానం సంకోచవికాసార్హమ్ ఇత్యుపపాదయిష్యామః. అతః క్షేత్రజ్ఞావస్థాయాం కర్మణా సంకుచితస్వరూపం తత్తత్ కర్మానుగుణతరతమభావేన వర్తతే, తచ్చ ఇన్ద్రియద్వారేణ వ్యవస్థితమ్. తమిమమ్ ఇన్ద్రియద్వారా జ్ఞానప్రసరమపేక్ష్య ఉదయాస్తమయవ్యపదేశః ప్రవర్తతే; జ్ఞానప్రసరే తు కర్తృత్వమస్తి ఏవ. తచ్చ న స్వాభావికమ్, అపి తు కర్మకృతమితి అవిక్రియస్వరూప ఏవాత్మా. ఏవంరూపవిక్రియాత్మకం జ్ఞాతృత్వం జ్ఞానస్వరూపస్య ఆత్మన ఏవేతి న కదాచిదపి జడస్యాహఙ్కారస్య జ్ఞాతృత్వసంభవః.

- జ్ఞాతృత్వమునుగూర్చి అద్వైతుల వాదము ననువదించుట -

ఆత్మ వికారములేవియును లేనిదికదా! ఇట్లుండ అది తెల్సికొనుటయను కార్యము చేయునదగుట యనెడి జ్ఞాతృత్వమును కల్గియుండుట యెట్లు సంభవము? కావున వికారములుగలదియు, జడమైనదియు, వికారాస్పదమగునట్టి ప్రకృతినుండి కల్గునదగు నహంకారమున మాత్రమే అట్టి జ్ఞాతృత్వముండతగినది. అందుచే జ్ఞాతృత్వము ఆత్మయందుండ తగదనియు అది యంతఃకరణరూపమగు అహంకారముననే యుండతగినదనియు నెఱుగునది [జ్ఞాతయనగా జ్ఞాతృత్వము గలది. జ్ఞాతృత్వమనగా, జ్ఞానము (తెలియుట) యనబడు నొకకార్యమున కాశ్రయమగుట. జ్ఞానమనబడు నీ కార్యమొకకర్మమేకదా! కర్మము, తాను జరుగుచున్న కాలమున మాత్రమే యుండి యితర కాలముల నుండనిదగుటచే నది సర్వకాలముండతగినది కాదు. కావున నది అనిత్యము. మరియు, కర్మమొకేవిధముగ నుండునదిగాక వేరువేరుగ ననేకవిధములనుండతగినది. ఎట్లన, గ్రామాంతరమునకు బోవుట యొక కర్మముగదా. అది యనేక విధముల మారుట ప్రత్యక్ష సిద్ధము. ఏలనన, గ్రామాంతరమునకు బోవుట అనేక సాధనములద్వారా యగుటచే కర్మమనిత్యమును, వికారాస్పదమును. ఏదైన నొక పదార్థమిట్టి కర్మమున కాశ్రయము కావలెనన్న నదియును దీనివలె ననిత్యముగను వికారాస్పదముగను కావలెను. ఆ పదార్థము దీనివంటిది కానియెడల నీ రెంటికిని ఆశ్రయాశ్రయిభావము పొసగదు.

ఆత్మయన్ననో అట్టిదికాదు. అది నిత్యమై పరినిష్ఠితవస్తువై యెట్టి వికారములకును అవకాశమీయనిది. ఇట్లుండ నది యనిత్యమును వికారాస్పదమును నగు జ్ఞాతృత్వమున కాశ్రయమెట్లగును?

అహంకారము అంతఃకరణముయొక్క వృత్తివిశేషము. అంతఃకరణము స్వయముగ వికారాస్పదమును అనిత్యమును గాన దాని వృత్తివిశేషమగు అహంకారమును నట్టిదియే. మరియు అహంకారము ప్రకృతినుండి కల్గునది. ప్రకృతి వికారాస్పదమని అందరు నంగీకరించినదే. దానినుండి కల్గు అహంకారమును వికారాస్పదమైనదే. మరియు నది వేరొకదాని (ప్రకృతి) నుండి కల్గునదగుటచే అనిత్యము.

ఇట్లు స్వయముగ ననిత్యమును వికారాస్పదమునగు అహంకారము మాత్రమే అనిత్యమును వికారాస్పదమునునగు జ్ఞాతృత్వమున కాశ్రయమగువే గాని నిత్యమును పరినిష్ఠితవస్తువగుటచే వికారరహితమగు ఆత్మ యిట్టి జ్ఞాతృత్వమున కాశ్రయమెట్లు కాదగును? ఇది అద్వైతవాదన.]

మరియు కర్తృత్వము (ఒక కార్యము నొనర్చునదియగుట) మొదలగునది రూపాదులవలె దృశ్య (కన్పించు) పదార్థముల ధర్మము. అట్టి కర్తృత్వమను 'అహం'చే తెల్పబడుట ఆత్మయొక్క ధర్మములుగా నంగీకరించుచో ఆత్మ దేహమువలె ఆత్మకానిదియు వేరొకదానిచే ప్రకాశించునదియు జడమనియు ప్రసక్తించును, అని యిట్లు అద్వైతుల వాదన.

- జ్ఞాతృత్వముమగూర్చి అద్వైతులు చేయువాదము అసంగతము -

అద్వైతులవాదమయుక్తము. ఏలనన, దేహమునకువలె అంతఃకరణరూపమగు అహంకారమునకును, అచేతనమగుటయు ప్రకృతియొక్క వికారమగుటయు దృశ్యపదార్థమగుటయు వేరొకదానికి తెలియవచ్చున దగుటయు వేరొకదానికైయుండునదగుటయు మొదలగునవి సంభవములే. జ్ఞాతృత్వము చేతనపదార్థమునందు మాత్రమే యుండునది. ఎట్లనగా, దేహాదులు దృశ్యములును పరాక్కులును (వేరొకదానికి తెలియవచ్చునవి.) ఆత్మయో అట్టిదిగాక ద్రష్టయును ప్రత్యక్కును (తనకు తాను తెలియవచ్చునది.) కావుననే దేహాదుల కంటెను ఆత్మవిలక్షణము. అట్లే అంతఃకరణరూపమగు అహంకారమును దేహాదులవంటిదగుటచే పైన తెల్పిన హేతువులచే నాత్మకంటె వేరగు స్వభావముగలదిగ నెన్నబడుచున్నది. కావున చేతనగతమగు జ్ఞాతృత్వము జడమగు అహంకారమున నెట్లుండును? విరుద్ధముగదా! అందుచే జ్ఞాతృత్వము అహంకారముయొక్క ధర్మము కాదగదు. అదెట్లనిన, తెలియదగిన అహంకారము తాను స్వయముగ కనుగొనదగినదని అంగీకరింపతగదుకదా! అట్లే తెలియదగిన అహంకారము తాను స్వయముగ తెల్పుకొనునదని అంగీకరింపతగదు.

- జ్ఞాతృత్వ స్వరూపమును నిరూపించుట -

అద్వైతులు చెప్పునట్లు జ్ఞాతృత్వము [జ్ఞానమనబడు కార్యమునకు ఆశ్రయమగుటకాక జ్ఞానమను గుణమున కాశ్రయమగుట. జ్ఞానము గుణము. అట్టి గుణముగల ఆత్మ గుణి. ఆత్మ నిత్యమని అందరు నంగీకరించినదే. కావున నట్టి నిత్యపదార్థమగు ఆత్మగుణమై దానితో నెల్లప్పుడును సంబంధించియున్న జ్ఞానమున్ను నిత్యమే. కనుక అద్వైతులు చెప్పునట్లు జ్ఞానము కార్యముకాదుగాన నది యొక కర్మమనిగాని కర్మమగుటచే నదిఅనిత్యమనిగాని యెన్నతగదు. ఇట్లు నిత్యమగు జ్ఞానమున కాశ్రయమగుటయే జ్ఞాతృత్వము గావ ఆత్మ జ్ఞాతృత్వము కలది యనగా జ్ఞాతయని చెప్పినచో నేమియు బాధకము లేదు. ఇది విశిష్టాద్వైతులు చెప్పువిధము.] వికారము నొందునట్టిదికాదు, ఏలనన, జ్ఞాతృత్వమనగా జ్ఞానము (తెలివి) అనెడి గుణమున కాశ్రయమగుట- దానిని కల్గియుండుట. నిత్యుడగు (జననమరణములులేని) ఆత్మయొక్క స్వాభావికగుణమగు జ్ఞానమున్ను నిత్యము. ఆత్మ నిత్యుడని "నాత్మా శ్రుతేః" (బ్ర.సూ.2-3-18) సూత్రముచే సూత్రకారులే చెప్పబోవుచున్నారు. మరియు 'జ్ఞోఽత ఏవ' (బ్ర.సూ.2-3-19) అను సూత్రమున ఆత్మను 'జ్ఞః' (తెలివిగలవాడు) అని యిట్లు నిర్దేశించుటచే సూత్రకారులే జ్ఞానగుణమున కాశ్రయమగుటయును ఆత్మకు స్వాభావికమే యని చెప్పబోవుచున్నారు. ఇట్లు ఆత్మ, జ్ఞానమును స్వరూపముగా గలదియేయైనను, మణులు మొదలగునవి ప్రకాశాదుల కాశ్రయమైనట్లు ఆత్మయును జ్ఞానమున కాశ్రయమగుట విరుద్ధముకాదని చెప్పబడెను.

ఇట్టి జ్ఞానము స్వయముగ నపరిమితమేయైనను, నొకప్పుడు సంకోచమును మరొకప్పుడు వికాసమును బొందుచుండును. కావున నీయాత్మ క్షేత్రజ్ఞుడుగ నీ శరీరముతో గూడియున్నప్పుడు కర్మవశ్యత్వమనెడి అవిద్యచే

జ్ఞానసంకోచమునొంది ఆయా కర్మానుగుణమగు తారతమ్యముగల్గియుండును. అట్టిజ్ఞానము ఇంద్రియముల మూలముగనే ప్రసరించును, ఇట్టి ప్రసరణమునుబట్టియే జ్ఞానము కలదనెడి లేనిదనెడి వ్యవహారమేర్పడెను. జ్ఞాన ప్రసరణ విషయమై ఆత్మకు కర్తృత్వము గలదుగాని యది దానికి సహజము కాదు, కర్మవశ్యతచే కల్గినది. కావున ఆత్మ వికారము నొందనిది. పైన జెప్పిన వికారము నొందెడి (స్వధర్మభూత జ్ఞానమును ప్రసరింపజేయుటయనెడి) జ్ఞాతృత్వము జ్ఞానస్వరూపమగు ఆత్మయందుండెడిదే గాని జడమగు అహంకారమున నుండుట అసంభవము.

జడస్వరూపస్యాహఙ్కారస్య చిత్సన్నిధానేన తచ్ఛాయాపత్త్యా తత్సంభవ ఇతి చేత్; కేయం చిచ్ఛాయాపత్తిః? కిమహఙ్కారఛాయాపత్తిః సంవిదః? ఉత సంవిచ్ఛాయాపత్తిరహఙ్కారస్య? న తావత్ సంవిదః, సంవిదో జ్ఞాతృత్వానభ్యుపగమాత్; నాపి అహఙ్కారస్య, ఉక్తరీత్యా తస్య జడస్య జ్ఞాతృత్వాయోగాత్ ; ద్వయోరపి అచాక్షుషత్వాచ్చ. న హి అచాక్షుషాణాం ఛాయా దృష్టా. అథ అగ్నిసంపర్కాత్ అయఃపిణ్డౌష్ణ్యవత్ చిత్సంపర్కాత్ జ్ఞాతృత్వోపలబ్ధిః ఇతి చేత్; నైతత్, సంవిది వస్తుతో జ్ఞాతృత్వానభ్యుపగమాదేవ న తత్సంపర్కాదహఙ్కారే జ్ఞాతృత్వం తదుపలబ్ధిర్వా. అహఙ్కారస్య తు అచేతనస్య జ్ఞాతృత్వాసంభవాదేవ సుతరాం న తత్సంపర్కాత్ సంవిది జ్ఞాతృత్వం తదుపలబ్ధిర్వా.

అద్వైతి- జడమగు అహంకారము చిత్తునకు (జ్ఞానమునకు) మిక్కిలి దగ్గరయగుటచే నది ప్రతిఫలించుటచే జ్ఞాతృత్వము అహంకారమున నుండుట సంభవమే.

భాష్య- 'అది ప్రతిఫలించుటవలన' అనగా అహంకారము చిత్తు (జ్ఞానము) నందు ప్రతిఫలించుటవలన అనెదవా లేక చిత్తు (జ్ఞానము) అహంకారమునందు ప్రతిఫలించుటవలన ననెదవా?

చిత్తనబడు సంవిత్తునందు అహంకారము ప్రతిఫలించుటవలన అనరాదు. ఏలనన, సంవిత్తునకు స్వయముగ జ్ఞాతృత్వము కలదని అనగా సంవిత్తు స్వయముగ జ్ఞాత (తెలివిగలది) అని నీవంగీకరింపవుగదా!

అథవా అహంకారమున సంవిత్తు ప్రతిఫలించుటవలన ననియు చెప్పతగదు. ఏలనన, ముందుచెప్పినట్లు జడమగు నహంకారమునకు స్వయముగ జ్ఞాతృత్వము లేదుగదా!

మరియు అహంకారమును సంవిత్తును దృష్టిగోచరములుకావు. కన్పించనివి ప్రతిఫలించుట యెచ్చటను చూచియుండలేదే?

అద్వైతి- అగ్ని సంబంధముచే ఇనుము వేడెక్కినట్లు చిత్ (సంవిత్తు) సంబంధముచే అహంకారము జ్ఞాతగా (తెలివిగలదిగ) తెలియవచ్చును.

భాష్య- అట్లనరాదు. నిజమునకు సంవిత్తు స్వయముగ జ్ఞాత (తెలివిగలది) యని నీవంగీకరింపవు. అట్టిదాని సంబంధముచే అహంకారము జ్ఞాతృత్వము కలదిగగాని తెలియవచ్చునదిగగాని కుదరదు. మరియు అహంకారము అచేతనమగుటచే నది స్వయముగ జ్ఞాతృత్వము కలదికాదు. కావున దాని సంబంధముచే సంవిత్తు జ్ఞాతృత్వము కలదిగగాని తెలియవచ్చునదిగగాని యగుట అసంభవము.

యదపి ఉక్తమ్ ఉభయత్రచ వస్తుతో జ్ఞాతృత్వమస్తి, అహఙ్కారస్తు అనుభూతేరభివ్యఞ్జకః స్వాత్మస్థామేవ అనుభూతిమ్ అభివ్యనక్తి ఆదర్శాదివత్ ఇతి, తదయుక్తమ్; ఆత్మనః స్వయంజ్యోతిషో జడస్వరూపాహఙ్కారాభివ్యఙ్గ్యత్వాయోగాత్. తదుక్తమ్- 'శాన్తాఙ్గార ఇవాదిత్యమహఙ్కారో జడాత్మకః। స్వయంజ్యోతిషమాత్మానం వ్యనక్తీతి న యుక్తిమత్॥' ఇతి. స్వయంప్రకాశాను భావాధీనసిద్ధయో హి సర్వే పదార్థాః, తత్ర తదాయత్తప్రకాశోఽచిదహఙ్కారోఽనుదితానస్తమితస్వరూపప్రకాశకం అశేషార్థసిద్ధిహేతు భూతమనుభవమభివ్యనక్తి ఇతి ఆత్మవిదః పరిహసన్తి. కిఞ్చ అహఙ్కారానుభవయోః స్వభావవిరోధాత్ అనుభూతేః అననుభూతిత్వ ప్రసఙ్గాచ్చ న వ్యఙ్క్తృవ్యఙ్గ్యభావః. యథోక్తమ్ 'వ్యఙ్క్తృవ్యఙ్గ్యత్వమన్యోఽన్యం న చ స్యాత్ప్రాతికూల్యతః। వ్యఙ్గ్యత్వేఽననుభూతిత్వ మాత్మని స్యాద్యథా ఘటః॥' ఇతి. న చ రవికరనికరాణాం స్వాభివ్యఙ్గ్యకరతలాభి వ్యఙ్గ్యత్వవత్ సంవిదభివ్యఙ్గ్యాహఙ్కారాభి వ్యఙ్గ్యత్వం సంవిదః సాధీయః, తత్రాపి రవికరనికరాణాం కరతలాభివ్యఙ్గ్యత్వాభావాత్. కరతలప్రతిహతగతయో హి రశ్మయో బహులాః స్వయమేవ స్ఫుటతరముపలభ్యన్త ఇతి తద్బాహుల్యమాత్రహేతుత్వాత్ కరతలస్య నాభివ్యంజకత్వమ్.

అనుభూతికిని అహంకారమునకును వాస్తవముగ జ్ఞాతృత్వము లేకున్నను, అహంకారము అనుభూతిని ప్రకాశింప జేయునదిగాన నది దర్పణము ముఖమునువలె అనుభూతిని తనయందున్నట్లు ప్రకాశింపజేయుననెడి అద్వైతులవాదమయుక్తము. ఏలనన, స్వయంప్రకాశకమగు నాత్మ అచేతనమగు అహంకారముచే ప్రకాశింపదగుట యసంభవము. దీనినిగూర్చి యామునులిట్లు దెల్పిరి. "శాన్తాఙ్గార ఇవాదిత్యమహఙ్కారో జడాత్మకః। స్వయంజ్యోతిషమాత్మానం వ్యనక్తీతి న యుక్తిమత్ ।।" (ఆత్మసిద్ధి) చల్లారిన నిప్పు సూర్యుని ప్రకాశింపజేయు నన్నట్లు జడమగు అహంకారము స్వయంప్రకాశమగు నాత్మను ప్రకాశింపజేయుననెడి వాదము యుక్తియుక్తము గాదు.

లోకమునందలి సకల పదార్థములును తాము ప్రకాశించుటలో స్వయంప్రకాశమగు అనుభవమును (జ్ఞానమును) అపేక్షించునవిగదా! అచేతనమగు అహంకారమున్ను తాను ప్రకాశించుటలో నట్టి యనుభవమునే అపేక్షించును. ఇట్లుండ ఆద్యంతములు లేక ప్రకాశించు సకల పదార్థములను ప్రకాశింపజేయునట్టిదియునగు అనుభవమును (జ్ఞానమును) అచేతనమగు అహంకారము ప్రకాశింపజేయుననన్నచో జ్ఞానులు పరిహసింపరా?

మరియు అహంకారమును అనుభూతియును పరస్పర విరుద్ధస్వభావములగుటచే అనుభూతి వేరొకదానిచే (అహంకారముచే) ప్రకాశింపజేయదగుచో నది అనుభూతి (జడము) కానిదనెడి ప్రసక్తినిబట్టియు వానిలో నొకటి (అహంకారము) యొకటిని (అనుభూతిని) ప్రకాశింపజేయుటయు, ఒకటి (అనుభూతి) ఒకదానిచే (అహంకారముచే) ప్రకాశింపజేయబడుటయు నసంభవములు. దీనినిగూర్చి శ్రీయామునులిట్లు తెల్పిరి. "వ్యంక్తృవ్యంగ్యత్వ మన్యోన్యం, న చ స్యాత్ప్రాతికూల్యతః। వ్యంగ్యత్వేఽననుభూతిత్వమాత్మని స్యాద్యథా ఘటః।।"(ఆత్మసిద్ధి) అహంకారానుభవములకు పరస్పరము వ్యంక్తృవ్యంగ్యభావము అహంకారము అనుభూతిని ప్రకాశింపజేయు నదగుటయు, అనుభూతి అహంకారముచే ప్రకాశింపబడు నట్టిదగుటయు, సంభవింపదు. అట్లు ఆత్మ వేరొకదానిచే (అహంకారముచే) ప్రకాశింపబడుచో వేరొక దానిచే ప్రకాశింపబడు ఘటపటాది పదార్థములవలె నది అనుభూతి (జడము) కానిదని ప్రసక్తించును.

సూర్యకిరణములు తమచే ప్రకాశింపజేయ దగు కరతలముచే ప్రకాశింపబడునట్లు అనుభూతియును తనచే ప్రకాశింపజేయదగినదగు అహంకారముచే ప్రకాశింపబడుట విరుద్ధము కాదని అద్వైతులు వాదింతురు. ఇదియు నయుక్తము. ఏలనన, వారు దెల్పిన ఉదాహరణమున నిజమునకు కరతలముచే సూర్యకిరణములు ప్రకాశింపబడుటలేదు. కాని ప్రసరించుకిరణములు కరతలముచే అడ్డగింపబడినవై అనేకములగుటచే తమంతతామే స్పష్టముగ తెలియవచ్చుచున్నవి. అట్లవి స్పష్టముగ తెలియవచ్చుటలో నవి యనేకములగుటయే హేతువు గాని, కరతలము హేతువుకాదు.

కిఞ్చ అస్య పంవిత్స్వరూపస్య ఆత్మనోఽహఙ్కారనిర్వర్త్యాభివ్యక్తిః కింరూపా? న తావదుత్పత్తిః, స్వతస్సిద్ధతయా అనన్యోత్పాద్యత్వాభ్యుపగమాత్; నాపి తత్ప్రకాశనమ్, తస్యా అనుభవాన్తరాననుభావ్యత్వాత్; తత ఏవ చ న తదనుభవసాధనానుగ్రహః. స హి ద్విధా, జ్ఞేయస్య ఇన్ద్రియసంబన్ధహేతుత్వేన వా, యథా జాతినిజముఖాదిగ్రహణే వ్యక్తిదర్పణాదీనాం నయతి ఇన్ద్రియసంబన్ధహేతుత్వేన బోద్ధృగత కల్మషాపనయనేన వా, యథా పరతత్త్వావబోధనసాధనస్య శాస్త్రస్య శమదమాదివా; యథోక్తమ్- 'కరణానాముభూమిత్వాన్న తత్సంబంధహేతుతా' ఇతి.

మరియు జ్ఞానస్వరూపమగు నాత్మకు అహంకారము గల్గజేయు ప్రకటీభావము (ప్రసిద్ధిపఱచుట) ఎట్టిది? అది ఉత్పత్తిరూపమనగా అహంకారము ఆత్మను పుట్టించునవెదవేమో? అట్లనరాదు. ఏలనన, ఆత్మ స్వతస్సిద్ధమైన దగుటచే నది వేరొకదానిచే పుట్టింపతగినదనరాదు. ఒకవేళనది ప్రకాశరూపమనియును చెప్పరాదు. ఆత్మ వేరొక

జ్ఞానముచే ప్రకాశింపజేయతగినది కాదు గదా! కనుకనే ఆత్మను తెల్పుటలో అహంకారము సాధనము కాదగదు.

లోకమున నొకటి మరొకదానిని తెల్పుటలో సాధనమగుట రెండువిధములు. అందులోనేదైన నొక పదార్థముయొక్క వ్యక్తి (రూపము) ఆ పదార్థముయొక్క జాతిని తెల్పుటలో సాధనమైనట్లు, ముఖాదుల తెల్పుటలో దర్పణాదులు సాధనములైనట్లు, అహంకారముతెలియదగిన పదార్థమునకు చక్షురాదీంద్రియములకు సంబంధమును కల్గజేయుటలో సాధనమగుచున్నదా? అథవా తెల్పుకొనువాని మనోమాలిన్యమును శమదమాదులచే బోగొట్టుటచే శాస్త్రము పరత్వమును దెల్పుటలో సాధనమైనట్లు అహంకారమున్ను అట్లే ఆత్మను తెల్పుటలో సాధనమగుచున్నదా? ఈ రెండువిధములచేతను అహంకారము ఆత్మను తెల్పుటలో సాధనము కాదు. దానినే శ్రీయామునులిట్లు తెల్పిరి-'కరణానామభూమిత్వాన్న తత్సంబంధహేతుతా।'(ఆత్మసిద్ధి)ఆత్మ చక్షురాదీంద్రియములకు గోచరము కాకపోవుటచే, ఆత్మకును ఇంద్రియములకును సంబంధము గల్గజేయుటలో లహంకారము హేతువుకాదు.

కిఞ్చ అనుభూతేరనుభావ్యత్వాభ్యుపగమేఽపి అహమర్థేన న తదనుభవసాధనానుగ్రహః సంభవః. స హ్యనుభావ్యానుభవోత్పత్తిప్రతిబన్ధకనిరసనేన భవేత్. యథా రూపాదిగ్రహణోత్పత్తినిరోధిసన్తమసనిరసనేన చక్షుషో దీపాదినా. న చ ఇహ తథావిధం నిరసనీయం సంభావ్యతే. న తావత్ సంవిత్ ఆత్మగతం తత్ జ్ఞానోత్పత్తినిరోధి కిఞ్చిదప్యహఙ్కారాపనేయమస్తి. అస్తి హి అజ్ఞానమితి చేత్ న, అజ్ఞానస్య అహఙ్కారాపనోద్యత్వానభ్యుపగమాత్; జ్ఞానమేవ హి అజ్ఞానస్య నివర్తకమ్. న చ సంవిదాశ్రయత్వమ్ అజ్ఞానస్య సంభవతి. జ్ఞానసమానాశ్రయత్వాత్ తత్సమానవిషయత్వాచ్చ జ్ఞాతృభావవిషయభావవిరహితే జ్ఞానమాత్రే సాక్షిణి నాజ్ఞానం భవితుమర్హతి; యథా జ్ఞానాశ్రయత్వప్రసక్తిశూన్యత్వేన ఘటాదేః జ్ఞానాశ్రయత్వమ్. తథా జ్ఞానమాత్రేఽపి జ్ఞానాశ్రయత్వాభావేన నాజ్ఞానాశ్రయత్వం స్యాత్. సంవిదోఽజ్ఞానాశ్రయత్వాభ్యుపగమేఽపి ఆత్మతయాభ్యుపగతాయాః తస్యా జ్ఞానవిషయత్వాభావేన జ్ఞానేన న తద్గతా జ్ఞాననివృత్తిః. జ్ఞానం హి స్వవిషయ ఏవ అజ్ఞానం నివర్తయతి, యథా రజ్జ్వాదౌ. అతో న కేనాపి కదాచిత్ సంవిదాశ్రయమజ్ఞానమ్ ఉచ్ఛిద్యేత, అస్య చ సదసదనిర్వచనీయస్య అజ్ఞానస్య స్వరూపమేవ దుర్నిరూపమ్ ఇతి ఉపరిష్టాత్ వక్ష్యతే. జ్ఞానప్రాగభావరూపస్య చాజ్ఞానస్య జ్ఞానోత్పత్తివిరోధిత్వాభావేన న తన్నిరసనేన తత్జ్ఞానసాధనానుగ్రహః. అతో న కేనాపి ప్రకారేణ అహఙ్కారేణ అనుభూతేరభివ్యక్తిః.

మరియు అనుభూతి వేరొకదానిచే తెల్పదగినదని అంగీకరించినను 'అహం' అనునది దానిని తెల్పనేరదు. అది అనుభూతిని యెట్లు తెల్పగలదు? రూపాదులు కంటికి కన్పించుటలో ప్రతిబంధకములగు చీకటి మొదలగునవి పోగొట్టుటలో దీపాదులు హేతువులగునట్లు, తెలియదగు పదార్థమునకు తెలియవచ్చుటలోగల ప్రతిబంధకములను పోగొట్టుటచేతనా? అట్లనరాదు. ఏలనన, ప్రస్తుతము అట్లు నిరసింపదగినదేదియును ఉండుటయే సంభవింపదే? సంవిత్తనబడు ఆత్మయందుండునట్టిదియు, నట్టిఆత్మనుగూర్చిన జ్ఞానము గల్గుటకు ప్రతిబంధకమగు నహంకారముచే తొలగింపదగిన దేమున్నది? ఏమియును లేదే?

అద్వైతి-అజ్ఞానమొకటున్నదిగదా!

భాష్య- అజ్ఞానము అహంకారముచే పోగొట్టదగినదిగ నంగీకరింపబడలేదే? జ్ఞానమేగదా అజ్ఞాననివర్తకము.

అజ్ఞానము సంవిత్తును ఆశ్రయించియుండుట సంభవింపదు. అనగా అజ్ఞానము సంవిత్తునందుండుటగానీ, సంవిత్తును విషయముగ కల్గియుండుటగానీ అసంభవము. ఏలనన, జ్ఞానమునకేది ఆశ్రయమో విషయమో, అదియేకదా అజ్ఞానమునకును ఆశ్రయమును, విషయమును [ఏ పదార్థమున జ్ఞానముకలదో అపదార్థమునను అజ్ఞానమున్ను ఉన్నచోగదా అజ్ఞానమును జ్ఞానము తొలగింపజాలును? అట్లుగాక జ్ఞానాజ్ఞానములు భిన్నాశ్రయము లగుచో నెట్లుతొలగింప జాలును? కావున జ్ఞానాజ్ఞానములు సమానాశ్రయములు కావలయును.

మరియు నొక పదార్థమును గూర్చిన జ్ఞానము ఆ పదార్థమునుగూర్చిన అజ్ఞానమునే తొలగింప జాలునుగాని వేరొకపదార్థమును గూర్చిన అజ్ఞానమును తొలగింపలేదు. ఘటమును గూర్చిన జ్ఞానము దాని

అజ్ఞానమునే తొలగింపజాలునుగాని పటమునుగూర్చిన అజ్ఞానమును తొలగింపగల్గునా? అది అశక్యముగదా.

కావున జ్ఞానాజ్ఞానములు సమానాశ్రయములును సమానవిషయములును, అనగా నేది జ్ఞానమున కాశ్రయమో అదియే అజ్ఞానమునకును ఆశ్రయమనియు, నేది జ్ఞానమునకు విషయమో అదియే అజ్ఞానమునకును విషయమైనదనియు నిశ్చయింపబడుచున్నది.] స్వయముగ జ్ఞాత (జ్ఞానమునకాశ్రయము) కానిదియు, జ్ఞానమునకు విషయముకానిదియు, సాక్షిభూతమును, కేవల జ్ఞానమాత్రమునగు సంవిత్తు అజ్ఞానమున కాశ్రయము కాదగదు. ఎట్లన, జ్ఞానమున కెంతమాత్రము ఆశ్రయము కాదగిన ప్రసక్తియేలేని ఘటపటాది పదార్థములజ్ఞానమున కాశ్రయములు కావు. అట్లే కేవలజ్ఞానమాత్రమగు సంవిత్తు వేరొక జ్ఞానమునకాశ్రయము కానిదగుటచే నది అజ్ఞానమునకున్ను ఆశ్రయము కాదగదు. [అజ్ఞానము రెండు విధములు- జ్ఞానప్రాగభావరూపమనియు అవిద్యారూపమనియును. జ్ఞానము కల్గుటకు పూర్వము జ్ఞానములేకుండుటను జ్ఞానప్రాగభావరూప అజ్ఞానమందురు. ఇట్టి అజ్ఞానము ఘటపటాదిపదార్థములందుండతగదు.ఏలనన, ఘటపటాదులకు జ్ఞానముకల్గు ప్రసక్తియున్నగదా జ్ఞానముకల్గుటకు పూర్వము జ్ఞానము లేకుండుటయనెడి జ్ఞానప్రాగభావరూపమగు అజ్ఞానము కలదనుటకు. ఘటాదులకు ఎన్నడును జ్ఞానములేనేలేదుకదా. ఇట్లుండ వానియందు జ్ఞానప్రాగభావమెట్లుండున్?

అవిద్యయనగా, జ్ఞానమును కప్పివేయునదిగదా. అది జ్ఞానమున్న పదార్థమున తానున్నదై అట్టి జ్ఞానమును కప్పివేయునదగును. కావున నది జ్ఞానమున కాశ్రయములగు వానియందే యుండునదిగాని యెన్నడును జ్ఞానములేనివగు ఘటపటాది పదార్థములందుండతగదు.

పైన దెల్పినట్లు ఘటపటాది పదార్థములు జ్ఞానమున కెంతమాత్రము ఆశ్రయములు గాకపోవుటచే నవి పైనదెల్పిన ఉభయవిధ అజ్ఞానమునకును ఆశ్రయములుగాని వగుచున్నవి.]

ఒకవేళ సంవిత్తు అజ్ఞానమున కాశ్రయమని సంవిత్తునందు అజ్ఞానము కలదని అంగీకరించినను, ఆత్మగ మీచే నంగీకరింపబడిన సంవిత్తు మీమతప్రకారము వేరొక జ్ఞానమునకువిషయము (వేరొకజ్ఞానముచే తెల్పదగినది) కాకపోవుటచే దానియందలి అజ్ఞానమును జ్ఞానము నివర్తింపతగదు. ఏలనన, జ్ఞానము తనకు విషయభూతమగు పదార్థముతో సంబంధించిన అజ్ఞానమునేకదా తొలగింపగలదు? అదెట్లనిన, భ్రాంతిచే రజ్జువును సర్పముగా గొనినవానికి 'ఇది సర్పముగాదు రజ్జువు'అని రజ్జువునుగూర్చి కల్గు జ్ఞానము ముందు ఆరజ్జువునుగూర్చి కల్గిన అజ్ఞానమునేకదా నివర్తింపజాలును? కావున సంవిత్తు నాశ్రయించియుండు అజ్ఞానము దేనిచేతనున్ను ఎన్నడును నివర్తింపబడకయే యుండవలసివచ్చును. మరియు నీ యజ్ఞానము సదసదనిర్వచనీయమగు అనగా సత్తు (ఉండునట్టిది) అసత్తు (లేనట్టిది) యనిగాని చెప్ప నశక్యమగు అవిద్యయంటివేని దాని స్వరూపమే యిట్టిదని నిరూపింప నశక్యమని చెప్పబడును. ఒకవేళ నది జ్ఞానప్రాగభావరూపమగు అజ్ఞానమన్నచో నది జ్ఞానోత్పత్తికి యెంతమాత్రము విరుద్ధముకాదు. [ఒకప్పుడు ఒక పదార్థమునుగూర్చి యేమియు తెలియక తర్వాత కొంతకాలమున కాపదార్థమునుగూర్చి తెలియుచో, యింతకుముందు ఆపదార్థమును గూర్చి మనకేమియు తెలియకపోవుట యనెడి అజ్ఞానము, ఇప్పుడా పదార్థమునుగూర్చి మనకు తెల్సియుండుట యనెడి జ్ఞానముయొక్క ప్రాగభావమని తెలియుము. ఇట్టి అజ్ఞానమునే జ్ఞానప్రాగభావరూప అజ్ఞానముగా శాస్త్రకారులు చెప్పుదురు. ముందొకప్పుడు ఒకదానినిగూర్చి తెలియకపోవుటయు తర్వాత మరొకప్పుడు దానినిగూర్చి తెలియుటయు సహజమేగాన ముందొకప్పుడజ్ఞానము ఆతర్వాత జ్ఞానము గల్గుటకెంతమాత్రము ప్రతిబంధకముగ గన్పడదు. జ్ఞానోత్పత్తికి ప్రతిబంధకమగు దానిని తొలగించుటచేతగదా నేదైననొకటి అట్టి అజ్ఞానమును గల్గించుసాధనముగ చెప్పబడుచున్నది. పైనజెప్పిన జ్ఞానప్రాగభావరూపమగు అజ్ఞానమన్నచో జ్ఞానముగల్గుట కెంతమాత్రము

ప్రతికూలముగాదు. కావున దానిని తొలగించినంతమాత్రమున నహంకారము జ్ఞానోత్పత్తికి సాధనమని చెప్పరాదు.] కాన నది నివర్తించుట జ్ఞానముకల్గుట కెంతమాత్రము ఉపకారము కాదగదు. అందుచే నెట్లైనను అహంకారము అనుభూతిని స్పష్టపఱచు సాధనముకాదని యెఱుగుము.

న చ స్వాశ్రయతయాభివ్యఙ్గ్యాభివ్యఞ్జనమభివ్యఞ్జకానాం స్వభావః ప్రదీపాదిష్వదర్శనాత్, యథావస్థితపదార్థప్రతీత్యను గుణస్వాభావ్యాచ్చ జ్ఞానతత్సాధనయోః అనుగ్రాహకస్య చ. తచ్చ స్వతః ప్రామాణ్యన్యాయసిద్ధమ్; న చ దర్పణాదిః ముఖాదేరభివ్యఞ్జకః, అపి తు చాక్షుషతేజః ప్రతిఫలనరూపదోషహేతుః. తద్దోషకృతశ్చ తత్రాన్యథావభాసః, అభివ్యఞ్జకస్త్వాలోకాదిరేవ. న చేహ తథా అహఙ్కారేణ సంవిది స్వప్రకాశాయాం తాదృశదోషాపాదనం సంభవతి. వ్యక్తేస్తు జాతిరాకార ఇతి తదాశ్రయతయా ప్రతీతిః, న తు వ్యక్తివ్యఙ్గ్యత్వాత్. అతోఽన్తఃకరణభూతాహఙ్కారస్థతయా సంవిదుపలబ్ధేః వస్తుతో దోషతో వా న కిఞ్చిదిహ కారణమితి నాహఙ్కారస్య జ్ఞాతృత్వం తథోపలబ్ధిర్వా. తస్మాత్ స్వత ఏవ జ్ఞాతృతయా సిద్ధ్యన్ అహమర్థ ఏవ ప్రత్యగాత్మా, న జ్ఞప్తిమాత్రమ్. అహంభావవిగమే తు జ్ఞప్తేరపి న ప్రత్యక్త్వసిద్ధిరిత్యుక్తమ్.

అభివ్యంజకములగు (ప్రకాశింపజేయు) పదార్థములు తమచే ప్రకాశింపజేయబడు పదార్థములను తమయందుండువానినిగనే ప్రకాశింపజేయుట స్వభావమని అద్వైతులు చేయు వాదము అయుక్తము. ఏలనన, దీపాదులు పదార్థములను ప్రకాశింపజేయునవేగదా! అవి తాము ప్రకాశింపజేయు పదార్థములను తమయందున్నవానినిగ ప్రకాశింపజేయుటలేదే? మరియు జ్ఞానమును, జ్ఞానసాధనములును, అట్టి సాధనముల కుపకరించునవియును తాము ఏయేపదార్థములను ప్రకాశింపజేయుచున్నవో ఆయాపదార్థములను యథావస్థితముగ ప్రకాశింపజేయుట వానికి స్వాభావికము. ఈ విషయము స్వతఃప్రామాణ్యన్యాయముచే సిద్ధము. [ఒకదానిచే తెల్పబడు ప్రమాణసిద్ధమగు విషయము రెండువిధములు. స్వతఃప్రమాణమనియు పరతఃప్రమాణమనియును. తనచే తెల్పబడినది సత్యమని ప్రమాణసిద్ధమగు విషయమై వేఱొకప్రమాణము నపేక్షించునది పరతఃప్రామాణ్యమనబడును. ఉదా:-స్మృతిపురాణాదులు తమ యందు ప్రతిపాదింపబడిన విషయములు సత్యములని యిట్లు ప్రమాణసిద్ధములు కావలెనన్న నందులకై యవి శ్రుతివాక్యముల నపేక్షించుచున్నవి. అనగా వానిచే తెల్పబడిన విషయములు శ్రుతులందును తెల్పబడియున్నచో నవి సత్యమేయని తెలియుచున్నాము. కావున స్మృతీతిహాసపురాణములు పరతఃప్రమాణములు.

తనచే తెల్పబడినది సత్యమనియిట్లు ప్రమాణసిద్ధమగు విషయమై వేఱొక ప్రమాణము నపేక్షించనిది స్వతఃప్రమాణమనబడును. ఉదా- వేదశాస్త్రము తనచే ప్రతిపాదింపబడిన సత్యమగు విషయము మరొక ప్రమాణము నపేక్షింపదు. కావున నది స్వతఃప్రమాణము.

అట్లే జ్ఞానము యథార్థమును తెలియజేయునదగుటగూడ నా జ్ఞానమునందే తెలియదగును. కావున జ్ఞానమట్లు యథార్థమును తెల్పునదగుట స్వతఃప్రమాణన్యాయసిద్ధమనిచెప్పబడెను.]

అద్వైతులు చెప్పెడు దర్పణాదులు ముఖాదులను ప్రకాశింపజేయునట్టివిగావు. అవిచక్షుస్సుయొక్క తేజస్సు ప్రతిఫలించుట యనెడి యొక దోషమును గల్గించుచున్నవి. [నేత్రేంద్రియమునకు తేజస్సనబడు నొక ప్రకాశము గలదు. ఇదియే దృష్టులనియు దృష్టికిరణములనియు పిలువబడుచున్నది. ఈదృష్టులే పదార్థములను తెల్పునవి. దర్పణాదులు ముఖాదులనుస్వచ్ఛముగ తెల్పునప్పుడు మన చక్షుస్సుయొక్క తేజస్సు అద్దముపై ప్రసరించుటచే దానిచే నడ్డగింపబడి ముఖమున ప్రతిఫలించుటచే ముఖముగన్పించుచున్నది. తనవైపు ప్రసరించు చాక్షుషతేజస్సును అడ్డగించుటయే దర్పణాదులు చేయుకార్యము. ఇదియే ప్రతిఫలన మనబడును. నిజమునకు ముఖము దర్పణములో లేకున్నను ప్రతిఫలనమువలననున్నట్లు తెలియుచున్నది. అనగా ముఖాదులున్నవియున్నట్లు తెలియకుండుటకు ప్రతిఫలనమే కారణముగాన నది దోషముగ నెన్నబడెను.] అట్టి దోషముమూలముననే పదార్థములు

విరుద్ధముగ కన్పడుచున్నవి. నిజమునకు ముఖాదుల ప్రకాశింపజేయునది తేజస్సని యెఱుగుము. ప్రకృతమున అహంకారము స్వయంప్రకాశమగు సంవిత్తున నట్టి దోషమును గల్గించుట యసంభవము.

వ్యక్తికి జాతి ఆకారమగుటనుబట్టి వ్యక్తి జాతియందున్నట్లు తెలియవచ్చుచున్నదే కాని అద్వైతులు చెప్పునట్లు వ్యక్తి జాతిచే తెలియవచ్చుటలేదు.

అద్వైతులు చెప్పునట్లు సంవిత్తును అంతఃకరణభూతమగు అహంకారమున నుండునదిగ స్వయముగగాని దోషమూలముగగాని తెల్పునట్టి సాధనమేదియు గన్పించదు. అందుచే నహంకారము జ్ఞాతయగుటగాని యట్టిదిగ తెలియవచ్చుటగాని యసంభవము.

కావున స్వయముగనే జ్ఞాతగ తెలియవచ్చునట్టి అహం అనునదియే ప్రత్యగాత్మ. అది (జ్ఞప్తిజ్ఞాన) మాత్రమేగాదు. అహం లేనిచో కేవలజ్ఞప్తికి ప్రత్యక్త్వము (స్వయంప్రకాశము) సిద్ధింపదని ముందే చెప్పబడెను.

తమోగుణాభిభవాత్ పరాగర్థానుభవాభావాచ్చాహమర్థస్య వివిక్తస్ఫుటప్రతిభాసాభావేఽపి ఆప్రబోధాదహమితి ఏకాకారేణాత్మనః స్ఫురణాత్ సుషుప్తావపి నాహంభావవిగమః. భవదభిమతాయా అనుభూతేరపి తథైవ ప్రథేతి వక్తవ్యమ్. న హి సుప్తోత్థితః కశ్చిత్ అహంభావవియుక్తార్థాన్తరప్రత్యనీకాకారా జ్ఞప్తిః అహమజ్ఞానసాక్షితయాఽవతిష్ఠ ఇత్యేవంవిధాం స్వాపసమకాలామనుభూతిం పరామృశతి. ఏవం హి సుప్తోత్థితస్య పరామర్శః - సుఖమ్ అహమ్ అస్వాప్సమితి, అనేన ప్రత్యవమర్శేన తదానీమపి అహమర్థస్యైవాత్మనః సుఖిత్వం జ్ఞాతృత్వఞ్చ జ్ఞాయతే. న చ వాచ్యమ్, యథా ఇదానీం సుఖం భవతి, తథా తదానీమ్ అస్వాప్సమ్ ఇత్యేతేషా ప్రతిపత్తిరితి; అతద్రూపత్వాత్ ప్రతిపత్తేః. న చ, అహమర్థస్యాత్మనోఽస్థిరత్వేన తదానీమ్ అహమర్థస్య సుఖిత్వానుసన్ధానానుపపత్తిః; యతః సుషుప్తిదశాయాః ప్రాగనుభూతం వస్తు సుప్తోత్థితో మయా ఇదం కృతం మయా ఇదమనుభూతమ్ అహమ్ ఏతత్ అవోచమ్ ఇతి పరామృశతి. ఏతావన్తం కాలం న కిఞ్చిదహమ్ అజ్ఞాసిషమితి చ పరామృశతీతి చేత్; తతః కిమ్? న కిఞ్చిదితి కృత్స్నప్రతిషేధ ఇతి చేన్న, నాహమవేదిషమ్ ఇతి వేదితుః అహమర్థస్య ఏవానువృత్తేః వేద్యవిషయో హి స ప్రతిషేధః; న కిఞ్చిదితి నిషేధస్య కృత్స్నవిషయత్వే భవదభిమతానుభూతిరపి ప్రతిషిద్ధా స్యాత్. సుషుప్తిసమయే తు అనుసన్ధీయమానమ్ అహమర్థమాత్మానం జ్ఞాతారమహమితి పరామృశ్య న కిఞ్చిదవేదిషమితి వేదనే తస్య ప్రతిషిధ్యమానే తస్మిన్ కాలే నిషిధ్యమానాయా విత్తేః సిద్ధిమనువర్తమానస్య జ్ఞాతురహమర్థస్య చాసిద్ధిమ్ అనేనైవ న కిఞ్చిదహమవేదిషమితి పరామర్శేనేన సాధయన్ తమిమర్థం దేవానామేవ సాధయతు. మామప్యహం న జ్ఞాతవానితి అహమర్థస్యాపి తదానీమనుసన్ధానం ప్రతీయత ఇతి చేత్, స్వానుభవస్వవచనయోః విరోధమపి న జానన్తి భవన్తః. అహం మాం న జ్ఞాతవానితి హి అనుభవవచనే. మామితి కిం నిషిధ్యత ఇతి చేత్ సాధు పృష్టం భవతా, తదుచ్యతే. అహమర్థస్య జ్ఞాతుః అనువృత్తేః న స్వరూపం నిషిధ్యతే, అపి తు ప్రబోధసమయే అనుసన్ధీయమానస్య అహమర్థస్య వర్ణాశ్రమాదివిశిష్టతా. అహం మాం న జ్ఞాతవానిత్యుక్తే విషయో వివేచనీయః. జాగరితావస్థానుసంహితజాత్యాదివిశిష్టోఽస్మదర్థో మామిత్యంశస్య విషయః. స్వాప్యయావస్థాప్రసిద్ధా విశదస్వానుభవైకతానశ్చ అహమర్థోఽహమిత్యంశస్య విషయః. అత్ర సుప్తోఽహమ్ ఈదృశోఽహమ్ ఇతి చ మామపి న జ్ఞాతవానహమిత్యేవ ఖల్వనుభవప్రకారః.

సుషుప్తియందు తమోగుణ తిరస్కారమువలనను అప్పుడేపదార్థమునుగూర్చిన జ్ఞానము లేనందుననున్ను ఆయవస్థయందు అహం అనబడునది స్పష్టముగ ప్రకాశింపదు. ఐనను నిద్రనుండి మేల్కొనగనే అహం అనెడి ఆకారముతోనే ఆత్మ స్ఫురించుచుండుటచే సుషుప్తియందును అహం అనెడు భావన కలదు. మీరాత్మగ నంగీకరించిన అనుభూతియును అట్లే తెలియవచ్చుచున్నదని చెప్పకతప్పదు. ఏలనన, అహం అని చెప్పబడనిదియు యితరపదార్థములకు విరుద్ధమైన ఆకారముగల జ్ఞప్తిరూపమగు నేను అజ్ఞానసాక్షిగ నుంటినని యిట్లు నిద్రనుంచి మేల్కొనినవాడెవ్వడును సుషుప్తికాలమున నున్నట్టి యనుభూతిని (జ్ఞానమును) పరామర్శింపడు. నేను సుఖముగ నిద్రించితిననిగదా నిద్రనుంచి మేల్కొనిన ప్రతి మనుజుడును పరామర్శించుట? ఇట్టి పరామర్శను బట్టియే సుషుప్త్యవస్థయందు అహం అనబడు నాత్మ సుఖవంతుడనియు, జ్ఞానవంతుడనియును తెలియుచున్నది.

నిద్రనుంచి మేల్కొనినవాడు జాగ్రదవస్థయందెట్టిసుఖముగలవాడనో సుషుప్తియందునునట్టి సుఖముగల వాడనై నిద్రించితినని పరామర్శించుకొనుచున్నాడని చెప్పరాదు. [లోకమున సాధారణముగ నొకడు నేను మెల్లగ నడచితి ననియు నేను మధురముగ పాడితి ననియు అనునపుడెవడైన తెల్పికొనుచున్నాడా? లేదు, అందుస్వారస్య మేమియునులేదు.] ఏలనన యీ పరామర్శము యిట్టి స్వరూపముగలది కాదగదు.

మరియు అహం అనబడు ఆత్మ స్థిరుడు, అవయవములన్నిటియందునుండువాడు, కానందున నప్పటి అహం సుఖముగలదనెడి స్మరణ మసంభవమని చెప్పదగదు. నిద్రించుటకు ముందు తానను‌భవించినది మేల్కొనిన తర్వాతను ఈ కార్యమొనర్చితిని దీనిననుభవించితిని, యీమాటను చెప్పితిని, అని పరామర్శించుచున్నాడుగదా?

అద్వైతి- ఇంతవఱకు నేనేమియు నెఱుగననియు నిద్రనుండి మేల్కొనినవాడు పరామర్శించు కొనుచున్నాడే?

భాష్య- వాస్తవమే.

అద్వైతి- ఏమియు నెఱుగననుటచే నపుడు సర్వము లేదని యర్థముగదా!

భాష్య-నేనెఱుగననుటచే తెల్పుకొనెడి అహం, అప్పుడును అనువర్తించుచున్నది. కాని అపుడు తెలియదగిన విషయమేదియు లేదని అందులకు అర్థమింతియే. ఒకవేళ నేనేమియు నెఱుగననెడి పరామర్శమునకు సుషుప్తియందు సర్వము లేదనుటయే అర్థమన్నచో నపుడు సర్వము లేదుగాన మీరంగీకరించిన అనుభూతియును నపుడు లేదని ప్రసక్తించునే? వాస్తవమునకన్ననో, నేనేమియు నెఱుగననెడి పరామర్శలోని నేను అనునది నేననబడెడి ఆత్మను జ్ఞాతనుగా పరామర్శించుచున్నది. ఏమియు నెఱుగననుటచే నపుడేవిషయమునుగూర్చిన జ్ఞానమున్ను లేదని తెల్పబడుచున్నది. ఇట్లుండ నీవో అప్పుడులేనిదిగ తెలియవచ్చు జ్ఞానమే కలదనియు నేను అని యిట్లు అప్పుడున్నట్టిదిగ తెలియవచ్చునట్టి జ్ఞాత (తెలివిగలది) లేదనియును, నేనేమియు నెఱుగననెడి పరామర్శమునుబట్టియే సాధింపభూనితివి. కావున బుద్ధిహీనులవద్ద నీ యర్థమును సాధింపుము.

అద్వైతి-నిద్రనుంచి మేల్కొనినవాడు ఒకప్పుడు నన్నుగూడ నేనెఱుగననెడి పరామర్శమునుబట్టి అపుడు నే ననబడునది అనుసంధింపబడనట్లు తెలియవచ్చుచున్నదే?

భాష్య -మీ యనుభవమునకును మీరుచెప్పెడి దానికిన్ని విరోధముకలదనిగూడ మీరెరుగరే?

అద్వైతి- నిద్రలేచినవాడు నన్నుగూడనెఱుగనని తన యనుభవమును చెప్పుచుండెనుగదా! అపుడు నన్ను అనుదానిచే నేది నిషేధింపబడుచున్నది?

భాష్య-నీవడిగినది బాగున్నది, చెప్పెదను.

అట్టి పరామర్శవాక్యము సుషుప్త్యవస్థయందు జ్ఞాతనగు నేను అనుదాని యనువృత్తిని నిషేధించుటలేదు. మేల్కొనినప్పుడు స్మరింపబడు నేను యొక్క వర్ణాశ్రమాది విశిష్టత్వము మాత్రమే ఆవాక్యముచే నిషేధింపబడు చున్నది. కాన నేను నన్నుగూడ నెఱుగననెడి పరామర్శములోని ఎఱుగను అనుదానిచే నిషేధింపబడు నేను అనుదాని వర్ణాశ్రమవిశిష్టమే యని వివేచింపదగినది. ఎట్లన, ఆవాక్యమునందలి నన్ను అనగా జాగరితావస్థతో సంబంధించిన బ్రాహ్మణాదివర్ణము బ్రహ్మచర్యాద్యాశ్రమము ఈ మొదలగువానితో గూడియున్న నన్ను అని యర్థము. అందు నేను అనగా సుషుప్త్యవస్థయందు ప్రసిద్ధమై విశదముగాని తన యనుభవము మాత్రమేగల నేను అని యర్థము. జాగ్రత్తునందు నన్ను నేనెఱుగ ననుటకు, సుషుప్తియందు నేనిట్టివాడనని యెఱుగకుండుటయే మొత్తమునకు అభిప్రాయము.

కిఞ్చ సుషుప్తౌ ఆత్మా అజ్ఞానసాక్షిత్వేన అస్తి ఇతి హి భవదీయాప్రక్రియా. సాక్షిత్వం చ సాక్షాజ్జ్ఞాతృత్వమేవ. న హి

అజానతః సాక్షిత్వమ్. జ్ఞాతైవ హి లోకవేదయోస్సాక్షీతి వ్యపదిశ్యతే, న జ్ఞానమాత్రమ్. స్మరతి చ భగవాన్ పాణినిః 'సాక్షాత్ ద్రష్టరి సంజ్ఞాయామి'తి సాక్షాత్ జ్ఞాతర్యేవ సాక్షిశబ్దమ్. స చాయం సాక్షీ జానామీతి ప్రతీయమానోఽస్మదర్థ ఏవేతి కుతః తదానీమహమర్థో న ప్రతీయేత? ఆత్మనే స్వయమ్ అవభాసమానోఽహమిత్యేవ అవభాసత ఇతి స్వాపాద్యవస్థాస్వప్యాత్మా ప్రకాశమానోఽహమిత్యేవావభాసత ఇతి సిద్ధమ్.

మరియు సుషుప్త్యవస్థయందు ఆత్మ యజ్ఞానమునుగూర్చి సాక్షిగా నుండునని అద్వైతులు చెప్పుచున్నారు. సాక్షియనగా సాక్షాత్తుగ తెల్సికొనినవాడేగదా! కావున తెల్సికొనియుండనివాడు సాక్షికానేరడు. తెల్సికొనినవాడే లోకమునందును న్యాయస్థానములందును శాస్త్రము నందును సాక్షియని వ్యవహరింపబడు చుండెనేగాని కేవల జ్ఞానము (తెలివి) సాక్షియని వ్యవహరింపబడు చుండలేదే? కావుననే శ్రీపాణిన్యాచార్యులును 'సాక్షాద్ద్రష్టరి సంజ్ఞాయాం' అను సూత్రముచే సాక్షాత్తుగ చూచిన (తెల్సుకొనిన) వానికి పేరగునప్పుడుమాత్రమే సాక్షియనెడి శబ్దము నిష్పన్నమగునని చెప్పియున్నారు. అట్టి యీసాక్షి తెల్సుకొనుచున్నానని యిట్లు తెలియవచ్చునట్టి అహం అనబడునదియే కాదగును. ఇట్లుండ సుషుప్త్యవస్థయందు అహం అనునదేల తెలియ రాకుండును? తనకుతాను ప్రకాశించునట్టిది అహం అనికదా ప్రకాశించును! కావున సుషుప్త్యాద్యవస్థలయందు ఆత్మప్రకాశించునదగుచు నేను అని యిట్లు ప్రకాశించు చున్నదని సిద్ధమగుచున్నది.

యత్తు -మోక్షదశాయామ్ అహమర్థో నానువర్తత ఇతి తదపేశలమ్. తథా సతి ఆత్మనాశ ఏవాపవర్గః ప్రకారాన్తరేణ ప్రతిజ్ఞాతః స్యాత్; న చాహమర్థో ధర్మమాత్రమ్, యేన తద్విగమేఽపి అవిద్యానివృత్తావివ స్వరూపమవతిష్ఠేత. ప్రత్యుత స్వరూపమేవాహమర్థ ఆత్మనః. జ్ఞానం తు తస్య ధర్మః. అహం జానామి, జ్ఞానం మే జాతమితి చాహమర్థధర్మతయా జ్ఞానప్రతీతేరేవ; అపి చ యః పరమార్థతో భ్రాన్త్యా వా ఆధ్యాత్మికాదిదుఃఖైః దుఃఖితయా స్వాత్మానమనుసన్ధత్తే, అహం దుఃఖీతి, సర్వమేతత్ దుఃఖజాతమపునర్భవమ్ అపోహ్య కథమ్ అహమ్ అనాకులః స్వస్థో భవేయమితి ఉత్పన్నమోక్షరాగః స ఏవ తత్సాధనే ప్రవర్తతే. స సాధనానుష్ఠానేన యది అహమేవ న భవిష్యామి ఇత్యవగచ్ఛేత్, అపసర్పేదేవాసౌ మోక్షకథాప్రస్తావాత్. తతశ్చాధికారివిరహాదేవ సర్వం మోక్షశాస్త్రమప్రమాణం స్యాత్. అహమ్ ఉపలక్షితం ప్రకాశమాత్రమపవర్గే అవతిష్ఠత ఇతి చేత్, కిమనేన? మయి నష్టేఽపి కిమపి ప్రకాశమాత్రమ్ అపవర్గేఽవతిష్ఠత ఇతి మత్వా న హి కశ్చిత్ బుద్ధిపూర్వకారీ ప్రయతతే. అతోఽహమర్థస్యైవ జ్ఞాతృతయా సిద్ధ్యతః ప్రత్యగాత్మత్వమ్. స చ ప్రత్యగాత్మా ముక్తావపి అహమిత్యేవ ప్రకాశతే, స్వస్మై ప్రకాశమానత్వాత్; యో యః స్వస్మై ప్రకాశతే స సర్వోఽహమిత్యేవ ప్రకాశతే. యథా, తథావభాసమానత్వేన ఉభయవాదిసమ్మతః సంసార్యాత్మా. యః పునరహమితి న చకాస్తి నాసౌ స్వస్మై ప్రకాశతే; యథా ఘటాదిః. స్వస్మై ప్రకాశతే చాయం ముక్తాత్మా, (స) తస్మాదహమిత్యేవ ప్రకాశతే. న చాహమితి ప్రకాశమానత్వేన తస్య అజ్ఞత్వసంసారిత్వాదిప్రసఙ్గః, మోక్షవిరోధాత్; అజ్ఞత్వాద్యహేతుత్వాచ్చాహంప్రత్యయస్య. అజ్ఞానం నామ స్వరూపాజ్ఞానమన్యథాజ్ఞానం విపరీతజ్ఞానం వా? అహమిత్యేవాత్మనః స్వరూపమితి స్వరూపజ్ఞానరూపోఽహంప్రత్యయో నాజ్ఞత్వమాపాదయతి; కుతస్సంసారిత్వమ్, అపి తు తద్విరోధిత్వాత్ నాశయత్యేవ.

మోక్షావస్థయందు నేను అనబడునది అనువర్తింపదని అద్వైతులు చేయువాదము సరసమైనదికాదు. ఏలనన, అట్లగుచో ఆత్మనాశమే మోక్షమని ప్రతిజ్ఞచేసినట్లగును. నేను అనబడునది ధర్మమాత్రమేయైనను కాదు. అట్లగుచో మోక్షావస్థయందు ఆత్మకుగల అవిద్యపోయినను ఆత్మస్వరూపమున కేదియు బాధలేనట్లు నేను అనెడి ధర్మము పోయినను ఆత్మస్వరూపమున కెట్టి బాధయు లేదనిచెప్పుట కవకాశముండును. ఆత్మయొక్క స్వరూపమే నేను అనబడునది. జ్ఞానము దాని ధర్మము. నేను తెల్సికొనుచున్నాను, నాకు జ్ఞానము కల్గినది అనియిట్లు జ్ఞానము నేను అనబడుదాని ధర్మముగనే కదా తెలియవచ్చుచున్నది.

పరమార్థమునగాని భ్రాంతివశమునగాని ఆధ్యాత్మికాది దుఃఖములచే పీడితుడననుకొని నేను దుఃఖితుడను అనియిట్లు తలచినవాడై యీదుఃఖమువెల్లను మరలరానట్లుగ పోగొట్టుకొని దానిచే నెన్నడును బాధపడకుండ స్వస్థుడనెట్లు కాగలనని యిట్లు మోక్షమునందు రుచికల్గినవాడేకదా మోక్షమును సాధించుటకు

ప్రయత్నించుచున్నాడు? అట్టి సాధనానుష్ఠానముచే చివరకు తానే లేకుండపోవువని యెరుగుచో వాడెన్నడును మోక్షమునకై తలపనే తలపడు. అందుచే మోక్షమున కధికారియే లేకపోవునుగాన మోక్షమును తెల్పునట్టి శాస్త్రము సర్వము అప్రమాణమగును.

అద్వైతి- నేననుదానిచే ఉపలక్షింపబడు [సహజమగు ధర్మముచేగాక తాత్కాలికమగు గుర్తులచే నేదైననొక పదార్థము తెల్పబడుచో నట్లు తెల్పునది ఉపలక్షణమనియు నట్లు తెల్పబడునది యుపలక్షితమనియు శాస్త్రకారులు వ్యవహరింతురు. ఉదా:-కాకివ్రాలిన యిల్లు దేవదత్తునిదని తెల్పబడునపుడు కాకివ్రాలియుండుట ఉపలక్షణము దేవదత్తుని యిల్లు ఉపలక్షితము.] జ్ఞానముమాత్రము మోక్షావస్థయందు మిగిలియుండును.

భాష్య- అంతమాత్రమున నేమి ప్రయోజనము? నేను నశించినను మోక్షావస్థయందేదో యొకటి జ్ఞానమాత్రముగ నుండుననుకొని అందులకై దూరదృష్టిగలవాడెవ్వడును ప్రయత్నించడే?

కావున జ్ఞాతగాతెలియవచ్చు నేననబడునదియే ప్రత్యగాత్మ. అది మోక్షావస్థయందును నేను అని ప్రకాశించునది. ఏలనన, అది తనకుతాను ప్రకాశించునది. స్వయంప్రకాశమగు ప్రతి వస్తువు నేననిగదా ప్రకాశించును. అట్టిది స్వయంప్రకాశకమగుటచేకదా దాని నీసంసారమున ఆత్మగ మన ముభయుల మంగీకరించుచుంటిమి? [జీవుడు కర్మానుభవమునకై శరీరసంబంధమునుబొంది అందుచే స్వస్వరూపము ప్రకటితముగాక జ్ఞానసంకోచము గల్గియుండుదశకు సంసారావస్థయనిపేరు.] ఏదినేనని ప్రకాశింపదో అది స్వయంప్రకాశముకాదు. ఘటపటాది పదార్థము నేనని ప్రకాశించునదికాదుగాన నది స్వయంప్రకాశకముకాదు. మోక్షావస్థయందు తనకుతానుప్రకాశించునదగుటచే నీయాత్మ అహం అని ప్రకాశించునది. [మోక్షావస్థయనగా, పరబ్రహ్మోపాసనమువలన సంచిత ఆగామి కర్మలును, అనుభవించుటచే ప్రారబ్ధమును నశింపగా నందుచే శరీరసంబంధము పోగా ఆత్మయొక్క స్వస్వరూపము స్పష్టమగుట. "స్వేన రూపేణాభినిష్పద్యతే" మొదలగు శ్రుతులచే నిట్లే చెప్పబడుచున్నది.]

మరియు నేనని ప్రకాశించుటచే అజ్ఞానము కలదనియు సంసారియనియు నేర్పడునన్నచో నది మోక్షమునకు విరుద్ధము. [మోక్షావస్థయందు ఆత్మకు కర్మసంబంధమేమియు లేకుండుటచే నీతడు సంసారియని చెప్పతగదు.] మరియు నేనని యిట్లు తెలియవచ్చుట అజ్ఞ మగుటకు హేతువున్నుకాదు. అజ్ఞానముకలదను నప్పుడు, అజ్ఞానమనగా స్వరూపఅజ్ఞానమా? [తన స్వరూపమునుగూర్చి యెఱుగకుండుట], అన్యథాజ్ఞానమా? [ఒక పదార్థముయొక్కధర్మమును వేరొక విధముగ నెఱుగుట. ఉదా:-ఆత్మకర్తగను అనగా కర్తృత్వముకలదిగ తెలియవచ్చుచుండగా నట్టి కర్తృత్వము భ్రాంతిమూలమని కుయుక్తులచే నెఱుగుట.] విపరీతజ్ఞానమా? [ఏపదార్థమెట్లుండతగునో అట్లే దానిని తెల్సికొనక విరుద్ధముగా తెలియుట.] అహం అనునది ఆత్మస్వరూపముగాన నట్టి స్వరూపజ్ఞానరూపమగు అహంజ్ఞానము అజ్ఞత్వమును కల్గజేయదు. అది సంసారమునెట్లు కల్గజేయును? పైగా నది యా స్థితికి విరుద్ధమగుటచే దానిని నశింపజేయుచున్నది.

బ్రహ్మాత్మభావాపరోక్ష్యనిర్ధూతనిరవశేషావిద్యానామపి వామదేవాదీనామ్ అహమిత్యేవాత్మానుభవదర్శనాచ్చ. శ్రూయతే హి- 'తద్ధైతత్పశ్యన్ ఋషిర్వామదేవః ప్రతిపేదే అహం మనురభవం సూర్యశ్చే'తి 'అహమేకః ప్రథమమాసం వర్తామి చ భవిష్యామి చ ఇత్యాది. సకలేతరాజ్ఞానవిరోధినః సచ్ఛబ్దప్రత్యయమాత్రభాజః పరస్య బ్రహ్మణో వ్యవహారోఽప్యేవమేవ 'హన్తాహమిమాస్తిస్రో దేవతాః' 'బహు స్యాం ప్రజాయేయ', 'స ఈక్షత లోకాన్ను సృజా' ఇతి. తథా 'యస్మాత్ క్షరమతీతోఽహమక్షరాదపి చోత్తమః । అతోఽస్మిలోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః॥', 'అహమాత్మా గుడాకేశ' 'న త్వేవాహం జాతు నాసమ్', 'అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రళయస్తథా', 'అహం సర్వస్య ప్రభవో మత్తస్సర్వం ప్రవర్తతే', 'తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్', 'అహం

బీజప్రదః పితా', 'వేదాహం సమతీతానీ'త్యాదిషు. యది అహమిత్యేవ ఆత్మనః స్వరూపమ్, కథం తర్హి అహఙ్కారస్య క్షేత్రాన్తర్భావో భగవతోపదిశ్యతే? 'మహాభూతాన్యహఙ్కారో బుద్ధిరవ్యక్తమేవ చేతి' ఉచ్యతే - స్వరూపోపదేశేషు సర్వేషు అహమిత్యేవ ఉపదేశాత్ తథైవ ఆత్మస్వరూపప్రతిపత్తేశ్చ అహమిత్యేవ ప్రత్యగాత్మనః స్వరూపమ్. అవ్యక్తపరిణామభేదస్య అహఙ్కారస్య క్షేత్రాన్తర్భావో భగవతైవోపదిశ్యతే, స త్వనాత్మని దేహేఽహమ్భావకరణహేతుత్వేనాహఙ్కార ఇత్యుచ్యతే. అస్య తు అహఙ్కారశబ్దస్య అభూతతద్భావేఽర్థే చ్విప్రత్యయముత్పాద్య వ్యుత్పత్తిః ద్రష్టవ్యా. అయమేవ తు అహఙ్కార ఉత్కృష్టజనావమానహేతుః గర్వాపరనామా శాస్త్రేషు బహుశో హేయతయా ప్రతిపాద్యతే. తస్మాద్బాధకాపేతా అహంబుద్ధిః సాక్షాదాత్మగోచరైవ. శరీరగోచరా తు అహంబుద్ధిః అవిద్యైవ. యథోక్తం భగవతా పరాశరేణ- 'శ్రూయతాం చాప్యవిద్యాయాః స్వరూపం కులనన్దన । అనాత్మన్యాత్మబుద్ధిర్యే'తి. యది జ్ఞప్తిమాత్రమేవాత్మా, తదా అనాత్మని ఆత్మాభిమానే శరీరే జ్ఞప్తిమాత్రప్రతిభాసః స్యాత్, న జ్ఞాతృత్వప్రతిభాసః. తస్మాత్ జ్ఞాతా అహమర్థ ఏవాత్మా. తదుక్తమ్- 'అతః ప్రత్యక్షసిద్ధత్వాత్ ఉక్తన్యాయాగమాన్వయాత్। అవిద్యాయోగతశ్చాత్మా జ్ఞాతాహమితి భాసతే' ఇతి. తథా చ 'దేహేన్ద్రియమనఃప్రాణధీభ్యోఽన్యోఽనన్యసాధనః। నిత్యో వ్యాపీ ప్రతిక్షేత్రమాత్మా భిన్నః స్వతస్సుఖీ'తి. అనన్యసాధనః- స్వప్రకాశః. వ్యాపీ అతిసూక్ష్మతయా సర్వాచేతనాన్తఃప్రవేశనస్వభావః.

మరియు సర్వమున్ను (బ్రహ్మాత్మకము సర్వము బ్రహ్మమే అంతరాత్మగ కలది) అనెడి అపరోక్ష (భగవత్సాక్షాత్కారరూపప్రత్యక్ష) జ్ఞానము వలన అవిద్య (కర్మవశ్యత్వము) అంతయును నిశ్శేషముగ పోగొట్టుకొనిన వామదేవాదులకున్ను అహం అనెడి ఆత్మానుభవము కల్గుచున్నట్లు తెలియవచ్చుచున్నది. ఎట్లనగా,

వాజసనేయులు "తద్ధైతత్పశ్యన్నృషిః వామదేవః ప్రతిపేదే అహం మనురభవం సూర్యశ్చ" (బృ.3-4-10) అనువాక్యమున యిట్లు సర్వము బ్రహ్మాత్మకమని తెలిసినవాడగు వామదేవుడను మహర్షి నేను మనువునైతిని, నేను సూర్యుడనైతిని, అని యిట్లు తెల్సికొన్న వాడాయెనని చదువుచున్నారు.

వేరొకచోట "అహమేవ చ వర్తామి భవిష్యామి" ఇత్యాది వాక్యమున, నేనే ఉన్నాను, నేనే ఉండగలను, అని యిట్లు చదవబడెను.

సకలమగు నితరజ్ఞానములకు విరుద్ధమైనదియు 'సత్' అనెడి శబ్దముచేతను 'సత్' అనబడు జ్ఞానముచేతను తెల్పదగినదగు పరబ్రహ్మమునకు తననుగూర్చిన వ్యవహారము నేననియే కన్పడుచున్నది. ఎట్లన,

ఛందోగులు "హన్తాహమిమాస్తిస్రో దేవతాః" (ఛా.6-3-2) ఇత్యాది వాక్యముచే నీ పరదేవత నేను పృథివ్యప్తేజస్సులనబడు మూడు దేవతలను జీవసమిష్టిరూపమగు నాత్మచే ప్రవేశించి, అని యిట్లు చదువుచున్నారు.

తైత్తిరీయులు "బహు స్యాం ప్రజాయేయ" (తై.ఆ.6-2) పరబ్రహ్మము ప్రజలను సృజించుటకై నేననేకముగా నగుదునని తలచెనని యిట్లు చదువుచున్నారు.

ఐతరేయోపనిషత్తున "స ఈక్షత లోకాన్ను సృజా ఇతి" (ఐ.1-1-1) పరబ్రహ్మము నేను లోకములను సృజించెదనని ధ్యానించెనని చదువుచున్నారు.

అట్లే శ్రీభగవద్గీతలందును, "యస్మాత్క్షరమతీతోఽహమక్షరాదపి చోత్తమః । అతోఽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః ।।" (భగీ.15-18) ఓ అర్జునా! నేను చేతనాచేతనముల నతిక్రమించినవాడను. కావున నేను స్మృతులలోను శ్రుతులలోను పురుషోత్తముడని ప్రసిద్ధుడ నైతిని. "అహమాత్మా గుడాకేశ" (భ.గీ.10-20) ఓఅర్జునా! నేను సకలభూతములలో నుండునట్టి అంతరాత్మను. "న త్వేవాహం జాతు నాసమ్" (భ. గీ.2-12) ఓఅర్జునా! నేనెన్నడును లేనివాడనుకాను. "అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రళయస్తథా ।" (భ. గీ.7-6) ఓ! అర్జునా! నేనీ సకల జగత్తును సృజించి నశింపజేయువాడను, "అహం సర్వస్య ప్రభవో మత్తస్సర్వం ప్రవర్తతే ।" (భ.గీ.10-8) ఓ అర్జునా! నేను సర్వమును కలుగజేయువాడను. సర్వమును నావలననే కల్గుచున్నది. "తేషామహం సముద్ధర్తా

మృత్యుసంసారసాగరాత్ ।'' (భ.గీ.12-7) ఓఅర్జునా! సర్వ కర్మములను నాయందర్పించి నన్నుపాసించువారిని మృత్యువగు సంసారసముద్రమునుండి తరింపజేయుచున్నాను. "అహం బీజప్రదః పితా" (భ.గీ.14-4) ఓఅర్జునా! వారివారి కర్మానుసారముగ చేతనులను ఆయా శరీరములందు నేను జేర్చుచున్నాను. "వేదాహం సమతీతాని" (భ. గీ.7-26) ఓఅర్జునా! నేను గతించిన భూతముల నెఱుగుదును.

అద్వైతి- [అహం అను జ్ఞానము స్వరూపముగా కలది అహంకారము. కావున అహం ఆత్మకాదని అద్వైతమతము.] అహం అనునదాత్మస్వరూపమగుచో భగవానుడు అహంకారమును క్షేత్రమనబడు శరీరాంశముగా నుపదేశించుటకు కారణమేమి? ఎట్లన, "మహాభూతాన్యహంకారో బుద్ధిరవ్యక్తమేవ చ'' (భ.గీ.13-5) ఓఅర్జునా! పంచతన్మాత్రలు (భూతసూక్ష్మములు) అనబడునవి భూతములకు కారణమై నేననెడి జ్ఞానమే స్వరూపముగాగల అహంకారమును దానికి కారణమై అధ్యవసాయరూపమగు బుద్ధియును మాయయనబడు అవ్యక్తమును ఈ ఎనిమిదియును క్షేత్రమనబడు శరీరాంశములు.

భాష్య- చెప్పెదను. ఆత్మయొక్క స్వరూపము నుపదేశించుచోట్లనెల్లను నేనని యిట్లే ఉపదేశించుటచేతను అట్లే అందరును అత్మస్వరూపమును తెల్సికొనియుండుటచేతను నేననునదియే ప్రత్యగాత్మస్వరూపమని తెలియదగును.

ప్రకృతిపరిణామవిశేషమగు అహంకారముమాత్రమే శరీరాంశముగ భగవానునిచే నుపదేశింపబడుచున్నది. [ప్రకృతినుండి మహత్తనబడు బుద్ధియు, అహంకారమును, తన్మాత్రలును నీ యేడును పుట్టుచున్నవి. అనగా నొకదానినుండి మరొకటి పుట్టుచున్నది. ఇది సాంఖ్యులమతము. "మూలప్రకృతిరవికృతిః మహదాద్యాః ప్రకృతివికృతయస్సప్త'' (సాం.కా.3) కావున అహంకారము ప్రకృతియొక్క పరిణామముగా నెన్నబడెను.] అది ఆత్మేతరమగు శరీరమున నేననెడి అభిమానమును గల్గించునది. అందుచే నది అహంకారమనబడుచున్నది. ఎట్లన, అభూత తద్భావార్థమున [కానిదానియందు అగుననెడి అర్థమున అనగా అహం కాని శరీరమున అహం అనెడి అభిమానరూపమగు నర్థమును తెల్పుటకై] వచ్చిన చ్విప్రత్యయమును చేర్చుటచే అహంకారమనెడు శబ్దము వ్యుత్పన్నమైనదని యోజించునది. [ఇట 'కృభ్వస్తియోగే సంపద్యకర్తరి క్తః' (అష్టా.5-4-50) సూత్రమున "అభూతతద్భావ ఇతి వక్తవ్యం'' అను వార్తికమును చూచునది.] ఈ అహంకారమే పూజ్యులయెడల అవమానమును కల్గించునది. దీనికే గర్వమనియు నామాంతరము. ఇదియే శాస్త్రమున అనేకమార్లు హేయముగ చెప్పబడుచున్నది.

కావున నెట్టి బాధకమును లేనట్టి అహం అనబడునది ఆత్మను తెల్పునదే అనియు శరీరమున అహం అనెడి జ్ఞానము అవిద్య యని యెఱుగునది. దీనినే శ్రీపరాశరులిట్లు తెల్పిరి. "శ్రూయతాం చాప్య విద్యాయాః స్వరూపం కులనందన। అనాత్మన్యాత్మబుద్ధిర్యా" (వి.పు.6-7-10) ఓకులశ్రేష్ఠుడా! అవిద్యయొక్క స్వరూపమును చెప్పెదను వినుము. ఆత్మకాని పదార్థమున ఆత్మయనెడి బుద్ధి (జ్ఞానము) అవిద్య యనబడును.

జ్ఞప్తి (తెలివి) మాత్రమే ఆత్మయగుచో ఆత్మకాని శరీరమునుగూర్చి ఆత్మయనెడి అభిమానము గల్గునపుడు ఈ శరీరమున జ్ఞానమనెడి అభిమానము గల్గవలెనేగాని జ్ఞాతయనెడి అభిమానము గల్గగూడదుగదా! ఈ హేతువుచే జ్ఞాతయగు అహం అనబడునదియే ఆత్మయని తెలియుచున్నది. యామునులును అట్లే అనుగ్రహించిరి. "అతః ప్రత్యక్షసిద్ధత్వాత్ ఉక్తన్యాయాగమాన్వయాత్। అవిద్యాయోగతశ్చాత్మా జ్ఞాతా హమితి భాసతే॥" (ఆత్మసిద్ధి), నేను అనబడునది ధర్మిగాను అనగా జ్ఞానగుణము గలదిగను, జ్ఞానమన్ననో అట్టి నేను అనబడు దానియొక్క గుణముగను ప్రత్యక్షముగ తెలియవచ్చుచుండుటచే ధర్మియగు నేను అనెడి వస్తువు స్థిరమైనదిగను కేవల జ్ఞానము అస్థిరమైనదిగను యుక్తులచే తెలియుటవలనను, పైన చెప్పిన ఉపనిషద్వాక్యములవలనను, ఆత్మకాని

పదార్థమున ఆత్మయనెడి భ్రాంతికల్గునపుడు నేను స్థూలుడను అనియిట్లు ఆత్మకాని శరీరధర్మములగు స్థూలత్వాదులు నేననబడు దానియందే ఆరోపింపబడినవై జ్ఞానమునందారోపింపబడకుండుట వలనను జ్ఞాతయగు నేను అనబడు వస్తువే ఆత్మయని యెరుగునది.

మరియు కేవలజ్ఞానము ఆత్మకాదనువిషయము శ్రీయామునులిట్లుదెల్పిరి- "దేహేంద్రియ మనఃప్రాణ ధీభ్యోఽన్యోఽనన్యసాధనః। నిత్యో వ్యాపీ ప్రతిక్షేత్రమాత్మా భిన్నస్స్వతస్సుఖీ॥"(ఆత్మసిద్ధి). శరీరము, ఇంద్రియములు, మనస్సు, బుద్ధి, (జ్ఞానము), వీనికంటె వేరై స్థిరమై స్వయంప్రకాశమై మిక్కిలి సూక్ష్మమైనదగుటచే సకల అచేతనపదార్థములలోను వ్యాపించియుండునట్టి స్వయముగ సుఖముగలదగు ఆత్మయని యెఱుగునది.

ఈపైశ్లోకమున అనన్యసాధన-వేరొకసాధనము నపేక్షింపనిది అనగా స్వయంప్రకాశమని యర్థము. వ్యాపీ అనగా సూక్ష్మమనియర్థము.

కావున పైన జెప్పిన హేతువులచే జ్ఞాతయగు అహం అనబడునదియే ఆత్మయని సిద్ధము.

యదుక్తం దోషమూలత్వేన అన్యథాసిద్ధిసంభావనయా సకలభేదావలమ్బిప్రత్యక్షస్య శాస్త్రబాధ్యత్వమితి, కోఽయం దోష ఇతి వక్తవ్యమ్. యన్మూలతయా ప్రత్యక్షస్యాన్యథాసిద్ధిః. అనాదిభేదవాసనైవ హి దోష ఇతి చేత్, భేదవాసనాయాః తిమిరాదివత్ యథావస్థితవస్తువిపరీతజ్ఞానహేతుత్వం కిమన్యత్ర జ్ఞాతపూర్వమ్? అనేనైవ శాస్త్రవిరోధేన జ్ఞాస్యత ఇతి చేన్న, అన్యోఽన్యాశ్రయణాత్; శాస్త్రస్య నిరస్తనిఖిలవిశేషవస్తుబోధిత్వనిశ్చయే సతి భేదవాసనాయా దోషత్వనిశ్చయః, భేదవాసనాయా దోషత్వనిశ్చయే సతి శాస్త్రస్య నిరస్తనిఖిలవిశేషవస్తుబోధిత్వనిశ్చయ ఇతి. కిఞ్చ యది భేదవాసనామూలత్వేన ప్రత్యక్షస్య విపరీతార్థత్వమ్, శాస్త్రమపి తన్మూలత్వేన తథైవ స్యాత్. అథోచ్యేత దోషమూలత్వేఽపి శాస్త్రస్య ప్రత్యక్షావగతసకలభేదనిరసన జ్ఞానహేతుత్వేన పరత్వాత్ తత్ప్రత్యక్షస్య బాధకమితి, తన్న, దోషమూలత్వే జ్ఞాతే సతి పరత్వమకిఞ్చిత్కరమ్. రజ్జుసర్పజ్ఞాన నిమిత్తభయే సతి భ్రాన్తోఽయమితి పరిజ్ఞాతేన కేనచిత్ నాయం సర్పో మా భైషీః ఇత్యుక్తేఽపి భయానివృత్తిదర్శనాత్. శాస్త్రస్య చ దోషమూలత్వం శ్రవణవేలాయామేవ జ్ఞాతమ్. శ్రవణావగతనిఖిలభేదోపమర్ది బ్రహ్మాత్మైకత్వవిజ్ఞానాభ్యాసరూపత్వాత్ మననాదేః. అపి చ ఇదం శాస్త్రమ్, ఏతచ్చ అసంభావ్యమానదోషమ్; ప్రత్యక్షం తు సంభావ్యమానదోషమితి కేనావగతం త్వయా? న తావత్ స్వతస్సిద్ధా నిర్ధూతనిఖిలవిశేషా అనుభూతిః ఇమమర్థమ్ అవగమయతి. తస్యాః సర్వవిషయవిరక్తత్వాత్ శాస్త్రపక్షపాతవిరహాచ్చ. నాపి ఐన్ద్రియికం ప్రత్యక్షమ్, దోషమూలత్వేన విపరీతార్థత్వాత్. తన్మూలత్వాదేవ న అన్యాన్యపి ప్రమాణాని. అతః స్వపక్షసాధన ప్రమాణానభ్యుపగమాత్ న స్వాభిమతార్థసిద్ధిః. నను వ్యావహారికప్రమాణప్రమేయవ్యవహారోఽస్మాకమపి అస్త్యేవ. కోఽయం వ్యావహారికో నామ? ఆపాతప్రతీతిసిద్ధో యుక్తిభిః నిరూపితో న తథావస్థిత ఇతి చేత్, కిం తేన ప్రయోజనమ్, ప్రమాణతయా ప్రతిపన్నేఽపి యౌక్తికబాధాదేవ ప్రమాణకార్యాభావాత్.

సకల భేదావలంబియగు ప్రత్యక్షప్రమాణము దోషవిశిష్టమైనదగుటచే వేరొకవిధముగ సమాధానపఱచు కొనుట కవకాశమిచ్చునదగుటచే నది శాస్త్రముచే బాధింపబడునది అని అద్వైతులు చేయువాదము అయుక్తము. అట్లగుచో, ప్రత్యక్షప్రమాణమును వేరుగ సమాధానపఱచుకొనుట కవకాశమిచ్చునట్టిదానినిగ జేయునట్టి దోషమును వారు చూపవలయును?

అద్వైతి- అనాదిగ వచ్చుచున్న భేదజ్ఞానవాసనయే అట్టి దోషము.

భాష్య- భేదవాసన తిమిరరోగము మొదలగునదివలె [వాతపిత్తాది ప్రకోపముచే నేత్రములో ముత్యమువలె తెల్లని కుదపవంటి యొకదోషము గల్గుచున్నది. ఇది నేత్రదోషమనబడుచున్నది. ఈ దోషము నేత్రేంద్రియముయొక్క పొరలను వ్యాపించుచున్నది. ఒక్కొక్కపొరయందిట్టి దోషమున్నప్పుడిది యొక్కొక్క నామాంతరముచే వైద్యశాస్త్రమున చెప్పబడుచున్నది. అట్టి దోషము నేత్రముయొక్క నాల్గవపటమున వ్యాపించిన, తిమిరరోగమని వ్యవహరింపబడుచున్నది.] పదార్థములు యథావస్థితముగ తెలియరాకుండ నందులకు విపరీతముగతెలియవచ్చుట

కు హేతువగునట్లు ఇంతకుపూర్వమెచ్చటనైన వేరొకచోట చూచితివా?

అద్వైతి-ప్రకృతమగు శాస్త్రవిరోధమును బట్టియే భేదజ్ఞానవాసన అట్టిదిగ తెలియబడు చున్నది.

భాష్య-అట్లనరాదు. అట్లన్నచో అన్యోన్యాశ్రయదోషము వచ్చును. ఎట్లన, శాస్త్రము ఎట్టి భేదమును లేనట్టి వస్తువును బోధించుటనుబట్టిగదా భేదజ్ఞాన వాసనను దోషముగా జెప్పియుంటివి. మరియు భేదవాసన యొక్క దోషమగుటనుబట్టిగదా శాస్త్రము ఎట్టిభేదమును లేని వస్తువును పరమార్థముగా బోధించుచున్నదని ప్రతిపాదించితివి. కావున ఈ వాదము అన్యోన్యాశ్రయ దోషదుష్టము. [ప్రత్యక్షప్రమాణము ఘటపటాదిభేదముల తెల్పునది. శాస్త్రమో భేదములేవియును లేని వస్తువును తెల్పునది. కావున ప్రత్యక్షప్రమాణము శాస్త్రముతో విరోధించునది. ఈ రెంటిలో నేది పరమార్థమును తెల్పునదని యడుగగా భేదవాసనారూపమగు దోషము నవలంబించి ప్రవర్తించునదగుటచే ప్రత్యక్షప్రమాణము దోషమూలమనియు నందుచే ప్రత్యక్షప్రమాణముచే తెలియవచ్చునది అసత్యమనియు శాస్త్రముచే తెలియవచ్చునది సత్యమనియు నద్వైతులు వాదింతురు. ఇట వీరు ప్రతిపాదించు విషయములు రెండు. ఒకటి శాస్త్రముచే తెలియవచ్చునది సత్యము. రెండు భేదవాసన యొక్క దోషము. శాస్త్రముచే తెలియవచ్చునది సత్యమన్నచో శాస్త్రప్రతిపాదితము మాత్రమే సత్యమనియు, నందుచే తదితర ప్రమాణములవలన తెలియవచ్చునది సర్వమును అసత్యమనియు అందులకు వాని కాధారమగు భేదవాసనయే దోషమనియును తెల్పికొన శక్యము. అందులకైవారు ముందుగ శాస్త్రముచే తెలియవచ్చునది సత్యమని ప్రతిపాదింపవలెను. అట్లు వారు ప్రతిపాదించిరేని భేదవాసన యొక్క దోషముగాన దానినవలంబించి ప్రవర్తించునట్టి ప్రత్యక్షప్రమాణము దోషముతో కూడినదనియు, అందుచే దానిచే తెల్పబడునదియు నసత్యమనియును శాస్త్రమన్ననో అట్టి దోషమేమియు లేనిదిగాన దానిచే ప్రతిపాదింపబడునదియే సత్యమనియును తెలియ శక్యము. భేదవాసన దోషమని ప్రతిపాదించుటకై ముందుగ వారేమి చేయవలెను? శాస్త్రప్రతిపాదనమే సత్యమనవలెను.

ఇట్లు, పైనజెప్పిన రెండంశములలో నొకదానిని ఉపపాదింపవలెనన్న ముందుగ రెండవదానిని, ఉపపాదింపవలెనన్న మొదటిదానిని ఉపపాదించుట అవశ్యకమగుటచే నీవాదము అన్యోన్యాశ్రయదోషదుష్టమని చెప్పబడెను.]

అద్వైతి- భేదవాసన నవలంబించినదగుటచే ప్రత్యక్షప్రమాణము విపరీతార్థమును (విరుద్ధరూపమును) తెల్పునది.

భాష్య-శాస్త్రమున్ను అట్టిదేగాన నదియును విపరీతార్థమును (విరుద్ధరూపమును) తెల్పున దగునే?

అద్వైతి- శాస్త్రమున్ను భేదవాసనాదోషము నవలంబించినను అది ప్రత్యక్షప్రమాణముచే తెలియవచ్చు సకలభేదములను నిరసించునట్టి జ్ఞానమును గల్గజేయునది. అందుచే నది ప్రత్యక్షమునకంటెను తరువాతది అనగా పరమైనది [అలుచిప్పయందు రజతమను భ్రాంతి జ్ఞానమును లేదనెడి జ్ఞానము బాధించుచున్నది. దీనిచే మొదటిజ్ఞానమును తర్వాతిజ్ఞానము బాధింపవచ్చునని సిద్ధమగుచున్నది. దీనిచే ముందువానికన్న తర్వాతవి బలమని ఏర్పడుచున్నది. దీనినాధారముగ జేసికొని శాస్త్రజ్ఞులు పూర్వశాస్త్రమును పరశాస్త్రము బాధించునవెడి న్యాయమునేర్పఱచిరి.] కావున శాస్త్రప్రమాణము ప్రత్యక్షమును బాధించునది.

భాష్య- శాస్త్రము భేదవాసనారూపమగు దోషము నవలంబించునని తెల్పినతర్వాత దాని పరత్వము నిష్ప్రయోజనము. ఎట్లన, రజ్జుసర్పభ్రాంతిగలవానితో వేరొకడు కాదన్నను భ్రాంతిచే నట్లు చెప్పెననుకొన్నచో వీని భయమెట్లు పోవును? పోదుగదా! వినినప్పుడే శాస్త్రము దోషయుక్తమని తెలియబడునది అవదగును ఏలనన, వినిన తర్వాత మననాదులు బ్రహ్మాత్మైక్యజ్ఞానమునుగూర్చిన అభ్యాసరూపములేగదా! (అభ్యాసమనగా అనేకమార్లు

తలచుట).

శాస్త్రస్వరూపమిట్టిదనియు, అది దోషముల కవకాశమీయదనియు, ప్రత్యక్షప్రమాణము దోషముల కవకాశమిచ్చునదనియు దేనిచే తెల్సుకొనుచున్నావు? స్వతస్సిద్ధమును నిర్విశేషమునునగు అనుభూతి యీవిషయమును తెల్పుచున్నదనెదవా? అట్లనరాదు. ఏలనన, అది ఏవిషయముతోను సంబంధములేనిది. కావున దానికి శాస్త్రమునుగూర్చి పక్షపాతముండదు. ఇంద్రియజన్య ప్రత్యక్షజ్ఞానమును అట్టి విషయమును తెల్పదు. అది దోషమూలమగుటచే విపరీతార్థమును తెల్పునదికదా. మరియు ఇతర ప్రమాణములన్నియును ప్రత్యక్షమూలములే అనగా ప్రత్యక్షప్రమాణము నాధారముగ జేసికొని ప్రవర్తించినవే, అయినందున నవియును అట్టి విషయమును తెల్పజాలవు. కావున మీరుచెప్పినది నిరూపించెడి ప్రమాణమేదియును లేదు. అందుచే మీరు చెప్పెడిది సిద్ధించదు.

అద్వైతి- వ్యావహారిక ప్రమాణ ప్రమేయ వ్యవహారము మాకును కలదే?

భాష్య-వ్యావహారికమనగానేమి?

అద్వైతి- చూచాయగనొకటి యొకటిగ తెలియవచ్చుచు యుక్తులచే పరీక్షింపబడినదై అట్టిదిగ తెలియరానిది వ్యావహారికమనబడును.

భాష్య- అందుచే ప్రయోజనమేమి? అట్టిదొక ప్రమాణముగ నంగీకరింపబడినను యుక్తులకు నిలువలేకపోవుటచే నది ప్రమాణముగ నుపయోగపడదే?

అథోచ్యేత శాస్త్రప్రత్యక్షయోః ద్వయోరపి అవిద్యామూలత్వేఽపి ప్రత్యక్షవిషయస్య శాస్త్రేణ బాధో దృశ్యతే, శాస్త్రవిషయస్య సదద్వితీయబ్రహ్మణః పశ్చాత్తనబాధాదర్శనేన నిర్విశేషానుభూతిమాత్రం బ్రహ్మైవ పరమార్థ ఇతి, తదయుక్తమ్, అబాధితస్యాపి దోషమూలస్య అపారమార్థ్యనిశ్చయాత్. ఏతదుక్తం భవతి- యథా సకలేతరకాచాదిదోషరహిత పురుషాన్తరాగోచరగిరిగుహాసు వసతః తైమిరికజనస్య అజ్ఞాతస్వతిమిరస్య సర్వస్య తిమిరదోషావిశేషేణ ద్విచన్ద్రజ్ఞానమ్ అవిశిష్టం జాయతే, న తత్ర బాధకప్రత్యయోఽస్తీతి న తన్మిథ్యా న భవతీతి. తద్విషయభూతం ద్విచన్ద్రత్వమపి మిథ్యైవ. దోషో హి అయథార్థజ్ఞానహేతుః. తథా బ్రహ్మజ్ఞానమవిద్యామూలత్వేన బాధకజ్ఞానరహితమపి స్వవిషయేణ బ్రహ్మణా సహ మిథ్యైవేతి. భవన్తి చాత్ర ప్రయోగాః- వివాదాధ్యాసితం బ్రహ్మ మిథ్యా, అవిద్యావత ఉత్పన్నజ్ఞానవిషయత్వాత్, ప్రపఞ్చవత్. బ్రహ్మ మిథ్యా, జ్ఞానవిషయత్వాత్, ప్రపంచవత్, బ్రహ్మ మిథ్యా అసత్యహేతుజన్యజ్ఞానవిషయత్వాత్, ప్రపఞ్చవదేవ.

అద్వైతి- శాస్త్రమును ప్రత్యక్షమును ఈ రెండును అవిద్యామూలములేయైనను, అనగా అవిద్యనే ఆధారముగ జేసికొని ప్రవర్తించునవియే యైనను ప్రత్యక్షముచే తెల్పబడెడిది శాస్త్రముచే బాధింపబడెడిదిగ గన్పడుచున్నది. అయితే సత్తును అద్వితీయమును ఉన్నట్టియు రెండవది లేనిదియు నగు బ్రహ్మము శాస్త్రముచే తెల్పబడినతర్వాత నది దేనిచేతను బాధింపబడునట్లు గన్పించదు. కాన నిర్విశేషచిన్మాత్రమగు బ్రహ్మమే పరమార్థ(సత్య)మని చెప్పతగును. [ఒకదానిచే వేరొకటి తెలియునపుడు తెల్సికొనువాడు ప్రమాతయనియు, తెలియుసాధనము ప్రమాణమనియు తెలియబడునది ప్రమేయమనియు వ్యవహరింపబడును. ఇట్లొకదానిచే నొకటి తెలియుటను ప్రమాణప్రమేయవ్యవహారమందురు. అట్లు తెలియుటకు సాధనము ప్రత్యక్షాది ప్రమాణమగునపుడది ప్రత్యక్షాది ప్రమాణప్రమేయ వ్యవహారమనియు, నట్టిది శాస్త్రమేయైనచో నది శాస్త్రీయమగు ప్రమాణ ప్రమేయ వ్యవహారమని వ్యవహరింపబడును. ఇట్లు రెండు విధములగు ప్రమాణ ప్రమేయ వ్యవహారములును అవిద్యామూలకములేయని అద్వైతులందురు. దీనినిగూర్చి శంకరులు అధ్యాసభాష్యమున వివరించిరి. ఎట్లన,

రజతభిన్నమగు శుక్తిక (ఆలిచిప్ప) యందు రజతబుద్ధివలె జగద్భిన్నమగు బ్రహ్మమున జగద్బుద్ధి అధ్యాసమనబడును. మరియు నాత్మధర్మములగు సత్తాభావ ప్రియములను అనాత్మ (ఆత్మేతరమగు జగత్తున) యందును అనాత్మధర్మములగు నామరూపములను ఆత్మయందును ఆరోపించుట అధ్యాసమే. ఎట్లనగా,

భార్యాపుత్రాదులకు గల్గు సుఖదుఃఖములను (బాహ్యధర్మములను) ఆత్మయందారోపించుకొని నేను పురుషుడను నేను పుట్టితిని, నేను కృశించితిని, నేను బాలుడను, నేను వృద్ధుడను అని చెప్పుచున్నాడు. కర్మేంద్రియాది ధర్మముల నాత్మయందారోపించుకొని, నేను మూగవాడను కుంటివాడనని చెప్పుచున్నాడు.

జ్ఞానేంద్రియముల ధర్మముల నాత్మయందారోపించుకొని నేను వినుచున్నాను, నేను వాసనచూచు చున్నాను, నేను చెవిటి గ్రుడ్డివాడను అని యిట్లు చెప్పుచున్నాడు.

బుద్ధిమొదలగువాని ధర్మముల నారోపించుకొని నేను కర్తను, బుద్ధిమంతుడను జ్ఞానవంతుడనని చెప్పుచున్నాడు.

ఇవన్నియును ఆత్మయందు అనాత్మాధ్యాసమున కుదాహరణములని తెలియునది.

ఇట్లే నాకు భార్య ప్రాణము శరీరము మంచిమనసు కలవనియు ప్రకాశించుచున్నవనియు ప్రియమైనవనియు నీ మొదలగునవి అనాత్మయందు ఆత్మాధ్యాసమునకుదాహరణములని యెఱుగునది.

ఇట్టి అధ్యాసమునే పండితులు అవిద్యయని తలతురు. దీని మూలముగనే సకల లౌకికవైదిక ప్రమాణములును ప్రవర్తించుచున్నవి. విధినిషేధముల తెల్పునట్టియు మోక్షప్రతిపాదకమునువగు సకల శాస్త్రములును అట్టి అవిద్యనుబట్టియే ప్రవర్తించుచున్నవి.

ప్రత్యక్షాది ప్రమాణములును శాస్త్రములును అవిద్యావంతునిగూర్చినవేయని యెట్లు చెప్పతగునన చెప్పెదను. దేహేంద్రియాదులనుగూర్చి నేను నాది యనెడి అభిమానము లేనివాడు ప్రమాత (తెల్సుకొనువాడు) కానేరడు, ప్రమాత లేనిచో ప్రమాణములెట్లు వర్తించును? ఇంద్రియాపేక్షలేక ప్రత్యక్షాది ప్రమాణ వ్యవహారము సంభవింపదు. ఇంద్రియముల కొక ఆధారము లేకున్నచో తన్మూలకమగు వ్యవహారము సంభవింపదు. తన దేహమునుగూర్చి నేను అనెడి అభిమానము లేక యెవ్వడును ప్రవర్తించడు. ఇదంతయు లేనిచో దేనితోను సంబంధించని కేవలఆత్మ ప్రమాత కాదగదు. ప్రమాత లేక ప్రమాణములు ప్రవర్తింపవుగదా. కావున నేను నాది అనెడి అవిద్యకలవానిని గూర్చియే ప్రత్యక్షాది శాస్త్రములును, శాస్త్రములును, ప్రవర్తించుచున్నవి. దీనికొక అనుమానమును గలదు. ఎట్లన-

పశ్వాదులు ధ్వని చెవినపడగనే ప్రతికూలమైనచో పారిపోవుటయు అనుకూలమైనచో అచటనే యుండుటయు చూచుచుంటిమి. అట్లే ఒకని చేతిలో కర్రను చూచినచో భయపడుటయు గడ్డిని చూచుచో నభిముఖమగుటయు చూచుచుంటిమి. అట్లే వ్యుత్పన్నులును గ్రుడ్లు మిటకరించెడి వానికై భయపడుదురు. పశువులకుండు ప్రమాణ ప్రమేయ వ్యవహారమే మనుష్యులకును. ఏలనన, పశువులకు ఆత్మానాత్మ వివేకము లేకుండుటయును, శరీరమేయాత్మ యనియు, శరీరమునకు కల్గిన ఆపదయే ఆత్మకును అనెడి దేహాత్మాభిమానరూపమగు నవిద్యను పురస్కరించుకొని ప్రవర్తించునట్లే వ్యుత్పన్నులగు మనుష్యులకుగల ప్రమాణప్రమేయ వ్యవహారమును నట్టిదియేగాన నదియును అవిద్యను పురస్కరించుకొన్నదియే. కావున ప్రత్యక్షాది ప్రమాణముల విద్యామూలములని సిద్ధము.

శాస్త్రీయమగు ప్రమాణప్రమేయవ్యవహారమునుగూర్చి విచారించిన, స్వర్గ భోగాదిపరలోక సుఖమునకై యత్నించువానికి శరీరమునకన్న వేరగు నాత్మకలదనెడి జ్ఞానమున్ననే గాని దానికై యత్నింపడు. ఐనను, వానికి

క్షుత్పిపాసలు లేనట్టియు, వర్ణభేదములు లేనట్టియు, సంసారసంబంధము లేనట్టియు, వేదాన్తశాస్త్రములచే తెలియవచ్చునట్టి ఆత్మస్వరూపమును గూర్చిన జ్ఞాన మనావశ్యకము. వాని కట్టి జ్ఞానముతో ప్రయోజనమును లేదు. మరియు నట్టిజ్ఞానము శాస్త్రాధికారమునకు విరుద్ధము. కావున ఆత్మజ్ఞానము గల్గుటకు ముందు ప్రవర్తించునట్టి శాస్త్రప్రమాణమును అనగా శాస్త్రీయమగు ప్రమాణ ప్రమేయ వ్యవహారమును అవిద్యావంతునిగూర్చి ప్రవర్తించునదియే. ఏలనన, బ్రాహ్మణోయజేత (బ్రాహ్మణుడు యజ్ఞము చేయవలెను) అని విధించెడి శాస్త్రవాక్యములు నేను బ్రాహ్మణుడనని నిజమునకు ఆత్మయందు లేని బ్రాహ్మణ్యమును ఆరోపించియేగదా ప్రవర్తించుట.]

భాష్య - అట్లు చెప్పరాదు. ఏలనన, శాస్త్రము వేరొకదానిచే బాధింపబడునది కాకపోయినను, దోషమూలమైనదిగాన నది పరమార్థమును తెల్పునదని నిశ్చయింపతగదు.

ఉదా:- కాచతిమిరాదినేత్రదోషములు కలవారంద రును నొకచోటనున్నచో, అందరును ఆదోషముకలవారేగాన వారిలో నెవ్వరికిని ఆదోషము కలదనియే తెలియదు. అట్టివారందరికిని ద్విచంద్రత్వజ్ఞానము సమానమగుటచే దానిని బాధించెడి వేరొక జ్ఞానము లేనిమాత్రమున నది మిథ్యకానిదికాదు, అనగా మిథ్యయే, దోషమున కెప్పుడును అయథార్థజ్ఞానజనకత్వమేకదా స్వభావము.అట్లే శాస్త్రవిదితమగు బ్రహ్మజ్ఞానమును తన్నుబాధించెడి వేరొకజ్ఞానమేదియును లేనిదైనను అవిద్యాదోషమూలమగుటచే నది స్వయముగ మిథ్యయగుటయేగాక దానిచే తెలియవచ్చు బ్రహ్మమును మిథ్యయేయగును. [శాస్త్రజన్య బ్రహ్మజ్ఞానమును ద్విచంద్రత్వజ్ఞానముగను, దానికి బాధకమగు జ్ఞానాంతరమును చంద్రైకత్వజ్ఞానముగను, అవిద్యాదోషమును తిమిరదోషముగను పోల్చుకొనవలెను. ద్విచంద్రత్వజ్ఞానమును తన్మూలకమగు ద్విచంద్రత్వమును మిథ్యయగునట్లే శాస్త్రజన్యబ్రహ్మజ్ఞానమును తత్సిద్ధమగు బ్రహ్మమును మిథ్యయగుచున్నవని ఔపమ్యము తెలియునది.]

ఈ విషయమునుగూర్చి న్యాయప్రయోగములును గలవు. ఎట్లన,

ప్రతిజ్ఞ- ప్రకృతమున వివాదములోనున్న బ్రహ్మము మిథ్య (అసత్యము).

హేతువు- అవిద్యావంతునికి కల్గిన జ్ఞానముచే తెల్పదగినదగుటచే

ఉదా-ప్రపంచమువలె [జ్ఞానముచే తెల్పదగిన ప్రతివస్తువును మిథ్య. ఘటపటాది విశిష్టమగు ప్రపంచమంతయును జ్ఞానముచే తెలియదగినదగుటచే మిథ్యయేయని అద్వైతవాదము.]

ప్రతిజ్ఞ-బ్రహ్మము మిథ్య.

హేతువు-అసత్యమగు హేతువుచే కల్గిన జ్ఞానముచే తెలియదగిన దగుటచే.

ఉదా-ప్రపంచమువలెనే.

న చ వాచ్యం స్వాప్నస్య హస్త్యాదివిజ్ఞానస్య అసత్యస్య పరమార్థశుభాశుభప్రతిపత్తిహేతుభావవత్ అవిద్యామూలత్వేన అసత్యస్యాపి శాస్త్రస్య పరమార్థభూతబ్రహ్మవిషయప్రతిపత్తిహేతుభావో న విరుద్ధ ఇతి; స్వాప్నజ్ఞానస్య అసత్యత్వాభావాత్; తత్ర హి విషయాణామేవ మిథ్యాత్వమ్, తేషామేవ హి బాధో దృశ్యతే, న జ్ఞానస్య; న హి మయా స్వప్నవేలాయామ్ అనుభూతం జ్ఞానమపి న విద్యత ఇతి కస్యచిదపి ప్రత్యయో జాయతే; దర్శనం తు విద్యతే, అర్థా న సన్తీతి హి బాధకప్రత్యయః. మాయావినో మన్త్రౌషధాదిప్రభవం మాయామయం జ్ఞానం సత్యమేవ ప్రీతేః భయస్య చ హేతుః, తత్రాపి జ్ఞానస్యాబాధితత్వాత్; విషయేష్వేవ హ్యాదిదోషజన్యం రజ్జ్వాదౌ సర్పాదివిజ్ఞానం సత్యమేవ భయాదిహేతుః; సత్యైవాదర్శేఽపి స్వాత్మని పర్వపన్నిధానాద్దష్టబుద్ధిః, సత్యైవ శఙ్కావిషబుద్ధిః మరణహేతుభూతా. వస్తుభూత ఏవ జలాదౌ ముఖాదిప్రతిభాసో వస్తుభూతముఖగతవిశేషనిశ్చయహేతుః. ఏషాం సంవేదనానామ్ ఉత్పత్తిమత్త్వాత్ అర్థక్రియాకారిత్వాచ్చ సత్యత్వమవసీయతే.

హస్త్యాదీనామ్ అభావేఽపి కథం తద్బుద్ధయస్సత్యా భవన్తీతి చేత్; నైతత్, బుద్ధీనాం సాలమ్బనత్వమాత్రనియమాత్. అర్థస్య ప్రతిభాసమానత్వమేవ హి ఆలమ్బనత్వే అపేక్షితమ్, ప్రతిభాసమానతా చాస్త్యేవ దోషవశాత్; స తు బాధితోఽసత్య ఇత్యవసీయతే. అబాధితా హి బుద్ధిః సత్యైవ ఇత్యుక్తమ్.

అద్వైతి-అట్లనరాదు.స్వప్నమున గన్పించు ఏనుగుమొదలగు వానిని గూర్చిన జ్ఞానమసత్యమేయైనను అది రాబోవు శుభాశుభములు తెల్పుటకు కారణమగునట్లు శాస్త్రమును అవిద్యామూలమగుటచే నసత్యమేయైనను పరమార్థభూతమగు బ్రహ్మమునుతెలుపునట్టి హేతువుకాదగును. అందు విరోధమేదియును లేదు.

భాష్య-అట్లనరాదు. స్వప్నమున కన్పించిన పదార్థముల గూర్చిన జ్ఞానమో అసత్యముగాదు. అపుడు కన్పించిన పదార్థములు మాత్రమేగదా అసత్యములు. మేల్కొనినపుడు ఆ పదార్థములు బాధింపబడినవిగ గన్పట్టుచున్నదేగాని వానినిగూర్చిన జ్ఞానము బాధింపబడినట్లు కన్పించుటలేదు. స్వప్నమున అనుభవించిన జ్ఞానమున్ను అసత్యమని యెవ్వరును తలపరుగదా. అయితే దానినిగూర్చిన జ్ఞానము కలదనియు, నప్పుడు తెలియబడిన పదార్థములు లేవనియు నిట్లు క్రమమున తెలియును.

గారడివాడు మంత్రౌషధాదులచే చూచువారి మనస్సులపై గల్గించు మాయాజ్ఞానమున్ను సత్యమే. కనుకనే అది యొకప్పుడానందమును మరొకప్పుడు భయమును కల్గించును. అట్టి యవస్థయందు ఆ జ్ఞానము మరొకదానిచే బాధింపబడుచున్నట్లు గన్పించుటలేదు. విషయ ఇంద్రియ దోషమువలనగల్గు రజ్జుసర్పభ్రాంతి మొదలగునవియు సత్యమే. కనుకనే అట్టి జ్ఞానము భయాదుల కల్గించుచున్నది.

సర్పము కఱవకున్నను నది దగ్గరగముండుటచే కఱచెననెడి జ్ఞానమున్ను సత్యమే. ఏలనన, నట్టి అనుమానము మరణమును గల్గించవచ్చునుగదా.

నీటియందు ముఖము తెలియవచ్చుటయును నొక వస్తువే. కనుకనే వస్తుభూతమగు ముఖమునందలి విశేషములను నిశ్చయించుటలో నది హేతువగుచున్నది. పైన జెప్పిన జ్ఞానములన్నియును ఉత్పత్తిగలవగుటచే నొక కార్యమొనర్చుటలో నుపయోగపడుటనుబట్టి యవి అసత్యములుగా నిశ్చయింపబడుచున్నవి.

అద్వైతి-వాస్తవమునకు స్వప్నమున ఏనుగు లేకున్నను దానినిగూర్చిన జ్ఞానము సత్యమని యెట్లు చెప్పదగును?

భాష్య- అట్లు కాదు. జ్ఞానము కల్గవలెనన్న నొక ఆధారముండవలెనింతియే. అప్పుడేదైన నొకపదార్థమున్నట్లు ప్రకాశించుటయే జ్ఞానమున కావశ్యకము. ప్రకృతమున నేదైన నొకపదార్థమున్నట్లు ప్రకాశించుట దోషవశమునకలదు. ఏదైన నొక వస్తువు బాధింపబడినట్లైన నది యసత్యమని నిశ్చయము. ప్రకృతమున నీ జ్ఞానము బాధింపబడెడిదికాదుగాన నిది సత్యమనియే చెప్పదగును.

రేఖయా వర్ణప్రతిపత్తావపి నాసత్యాత్ సత్యబుద్ధిః, రేఖాయాః సత్యత్వాత్. నను వర్ణాత్మనా ప్రతిపన్నా రేఖా వర్ణబుద్ధిహేతుః, వర్ణాత్మతా తు అసత్యా, నైవమ్ వర్ణాత్మతాయా అసత్యాయా ఉపాయత్వాయోగాత్; అసతో నిరుపాఖ్యస్య హి ఉపాయత్వం న దృష్టమనుపపన్నఞ్చ. అథ తస్యాం వర్ణబుద్ధేరుపాయత్వమ్, ఏవం తర్హి అసత్యాత్ సత్యబుద్ధిః న స్యాత్ బుద్ధేః సత్యత్వాదేవ. ఉపాయోపేయయోః ఏకత్వప్రసఙ్గశ్చ, ఉభయోర్వర్ణబుద్ధిత్వావిశేషాత్. రేఖాయా అవిద్యమానవర్ణాత్మనా ఉపాయత్వే చైకస్యామేవ రేఖాయామవిద్యమానసర్వవర్ణాత్మకత్వస్య సులభత్వాత్ ఏకరేఖాదర్శనాత్ సర్వవర్ణప్రతిపత్తిః స్యాత్. అథ లిఙ్గవిశేషే దేవదత్తాదిశబ్దసంకేతవత్ చక్షుర్గ్రాహ్యరేఖావిశేషే శ్రోత్రగ్రాహ్యవర్ణవిశేషసంకేతవశాత్ రేఖావిశేషో వర్ణవిశేషబుద్ధిహేతురితి; హన్త తర్హి సత్యాదేవ సత్యప్రతిపత్తిః, రేఖాయాః సంకేతస్య చ సత్యత్వాత్. రేఖాగవయాదపి సత్యగవయబుద్ధిః సాదృశ్యనిబన్ధనా. సాదృశ్యఞ్చ సత్యమేవ. న చ ఏకరూపస్య శబ్దస్య నాదవిశేషేణార్థభేదబుద్ధిహేతుత్వేఽపి అసత్యాత్ సత్యప్రతిపత్తిః, నానానాదాభివ్యక్తస్య ఏకస్యైవ శబ్దస్య తత్తత్ నాదాభివ్యఙ్గ్యస్వరూపేణార్థవిశేషైస్సహ సంబన్ధగ్రహణవశాత్ అర్థభేదబుద్ధ్యుత్పత్తిహేతుత్వాత్. శబ్దస్య ఏకరూపత్వమపి న సాధీయః గకారాదేః బోధకస్యైవ శ్రోత్రగ్రాహ్యత్వేన శబ్దత్వాత్. అతోఽసత్యాత్ శాస్త్రాత్ సత్యబ్రహ్మవిషయప్రతిపత్తిః దురుపపాదా.

అద్వైతి -అసత్యములగు గీతలనుండి సత్యమగు అక్షరములనెడి జ్ఞానము గల్గునట్లు అసత్యమగు శాస్త్రమునుండి సత్యమగు బ్రహ్మముగూర్చిన జ్ఞానము గల్గవచ్చునే?

భాష్య- గీతలనుండి అక్షరములనెడి జ్ఞానము గల్గుచున్నప్పటికిని అసత్యవస్తువునుండి సత్యవస్తువునుగూర్చిన జ్ఞానము కల్గవచ్చునని చెప్పరాదు. ఏలనన, వాస్తవమునకు గీతలు సత్యముగ గలవుకదా!

అద్వైతి- అట్టి గీతలు అక్షరములయొక్క ఆకారముగలదిగ గ్రహింపబడిగదా అక్షరమనెడి జ్ఞానమును కల్గజేయుచున్నది. ఐనచో నది ఆకారముకలదియగుట అసత్యము. [ఇట్టి గీత యిట్టి వర్ణమును తెల్పునని, ఆయా గీతలు ఆయా వర్ణములనుగ భావించుకొనుటచే గీతలు వర్ణములను తెల్పునవియగుచున్నవి. వాస్తవమునకు గీతలు గీతలేగాని వర్ణములు గాతగవు. అనగా మనస్సున గీతలయందు వర్ణధర్మముల నారోపించుటచే నవి వర్ణమును గూర్చిన జ్ఞానమును గల్గజేయుచున్న వింతియే.]

భాష్య- అట్లనరాదు. ఏలనన, గీత వర్ణాకారమును గల్గియుండుట స్వయముగ నసత్యమైనచో నదియొక ఉపాయము కాదగదు. వాస్తవమునకు లేనిదై యిట్టిదని చెప్పనశక్యమగు నొకఉపాయమగుట యెన్నడును చూచియుండలేదు. అట్టిదొక యుపాయమగుటయును సంభవింపదు.

అద్వైతి- గీతయందు వర్ణమనెడి జ్ఞానమే (తలంపే) గదా యట్టి ఉపాయము.

భాష్య- అట్లన్నచో వర్ణమనెడి జ్ఞానము స్వయముగ అసత్యముగాన అసత్యమునుండి సత్యజ్ఞానము గల్గుననెడి మీ ప్రతిజ్ఞకు భంగము వచ్చునే? మరియు నట్లగుచో ఉపాయోపేయములు రెండును ఒక్కటియేయని ప్రసక్తించును. ఏలనన, ప్రకృతమున ఉపాయోపేయములు రెండును వర్ణమనెడి జ్ఞానమేగదా!

మరియు గీత వాస్తవమునకు తనయందు లేనట్టి వర్ణాకారముచే వేరైననొక వర్ణమును గూర్చిన జ్ఞానమును కల్గజేయువిషయమై ఉపాయమగుచో ఒకే గీతయందు సకలవర్ణములయొక్కయు ఆకారములు లేకుండుట సులభమేగాన నొక గీతను చూచుటచే అందువాస్తవముగ లేనట్టి సకల వర్ణములగూర్చిన జ్ఞానము కల్గవలసివచ్చునే?

అద్వైతి-ఏదైన నొక ఆకారవిశేషమున (ఒకవ్యక్తియందు) శబ్దసంకేతము గల్గుచున్నట్లు, చక్షురింద్రియముచే తెలియదగిన ఒకగీతయందు శ్రోత్రేంద్రియముచే తెలియదగిన ఒకవర్ణమును గూర్చిన సంకేతము గల్గవచ్చును. అట్టి సంకేతమునుబట్టి ఒకగీతయందొకవర్ణమును గూర్చిన జ్ఞానముమాత్రమే కల్గజేయునది కాదగును.

భాష్య- అట్లగుచో సత్యమగుదానిచే సత్యమగుదానినిగూర్చిన జ్ఞానముగల్గుచున్నదనవచ్చునే? ఏలనన, ప్రకృతమున గీతయు సంకేతమును రెండును సత్యములేగదా! పటమున వ్రాయబడిన గవయవమృగమును జూచి వాస్తవముగనుండు గవయవమృగమును దెల్పికొను నట్లు సాదృశ్యమునుబట్టి సంభవించునది. సాదృశ్యము సత్యమైనదేగదా!

అద్వైతి-ఒకే ఆకారముగల శబ్దము స్వరభేదమునుబట్టి [ఒకే శబ్దము స్వరభేదమునుబట్టి అర్థభేదము గల్గుచున్నట్లు వేదవాక్యములలో గనపట్టుచున్నది. పూర్వము వృత్రాసురుడు ఇంద్రుని చంపదలచి అభిచారిక కర్మము నాచరించెను. అందు 'ఇంద్రశత్రుర్వర్ధస్వ' అనుమంత్రమును అద్యుదాత్తస్వరముతో నుచ్చరించిన ఇంద్రునిచంపువాడుకావలెననెడి తత్పురుష సమాసము యొక్క అర్థమునిచ్చెడిది. అట్లుగాక అంత్యోదాత్తస్వరముతో నుచ్చరించుటచే ఇంద్రుడే చంపెడివాడుగా కలవాడను కావలెననెడి అర్థమునిచ్చెడి బహువ్రీహిసమాసార్థమై వృత్రాసురుడే ఇంద్రునిచే చంపబడెను.] అర్థభేదమునుగూర్చిన జ్ఞానమును గల్గజేయునట్లు అసత్యమగు దానినుంచి సత్యమైనది తెలియదగును.

భాష్య- అట్లనరాదు. శబ్దమొక్కటియేయైనను అది అనేక స్వరములచే ప్రకాశింపబడినదై ఆయా స్వరములచే ప్రకాశింపబడు తన స్వరూపములో నర్థభేదములకుగల సంబంధమును గ్రహించుటచే నది అర్థభేదజ్ఞానమును గల్గజేయునదగుచున్నది. మరియు శబ్దమొకే అకారము గలదనిచెప్పుట తగదు. ఏలనన, గకారాదుల తెల్పునదేగదా శ్రోత్రేంద్రియముచే తెలియదగినదగుటచే శబ్దమని వ్యవహరింపబడుచున్నది.

కావున అసత్యమగు శాస్త్రమువలన సత్యమగు బ్రహ్మమునుగూర్చిన జ్ఞానము కల్గునని చెప్పుట దుర్లభము.

నను న శాస్త్రస్య గగనకుసుమవత్ అసత్యత్వమ్, ప్రాక్ అద్వైతజ్ఞానాత్ సద్బుద్ధిబోధ్యత్వాత్. ఉత్పన్నే తత్త్వజ్ఞానేఽహి అసత్యత్వం శాస్త్రస్య. న తదా శాస్త్రం నిరస్తనిఖిలభేదచిన్మాత్రబ్రహ్మజ్ఞానోపాయః. యదోపాయస్తదా అస్త్యేవ శాస్త్రమ్, అస్తీతి బుద్ధేః. నైవమ్, అసతి శాస్త్రే అస్తి శాస్త్రమితి బుద్ధేః మిథ్యాత్వాత్, తతః కిమ్? ఇదం తతః- మిథ్యాభూతశాస్త్రజన్యజ్ఞానస్య మిథ్యాత్వేన తద్విషయస్యాపి బ్రహ్మణో మిథ్యాత్వమ్, యథా ధూమబుద్ధ్యా గృహీతబాష్పజన్యాగ్నిజ్ఞానస్య మిథ్యాత్వేన తద్విషయస్యాగ్నేరపి మిథ్యాత్వమ్ పశ్చాత్తనబాధాదర్శనం చాసిద్ధమ్, శూన్యమేవ తత్త్వమితి వాక్యేన తస్యాపి బాధదర్శనాత్. తత్తు భ్రాన్తిమూలమితి చేత్ ఏతదపి భ్రాన్తిమూలమితి త్వయైవోక్తమ్. పాశ్చాత్యబాధాదర్శనం తు తస్యైవేతి అలమప్రతిష్ఠితకుతర్కపరిహసనేన.

అద్వైతి-గగనకుసుమమువలె శాస్త్రమెన్నడును మిథ్యగాదు. ఏలనన, అద్వైతజ్ఞానము గల్గుటకుముందు శాస్త్రమున్నదిగ తెలియుచున్నది. తత్త్వజ్ఞానము గల్గినతర్వాతగదా! శాస్త్రములేని దగును. అట్టి శాస్త్రము నిర్విశేషచిన్మాత్రబ్రహ్మమును తెల్పుటకై ఉపాయము కాదగదు. ఎప్పుడది అట్టి ఉపాయము కాదగునో అప్పుడది ఉన్నట్టిదే ఏలనన, అప్పుడది కలదనెడి జ్ఞానము కలదుగదా!

భాష్య-అట్లనరాదు. ఏలనన, వాస్తవమునకు శాస్త్రము లేకున్నచో అది కలదనెడి జ్ఞానము మిథ్యయగునే?

అద్వైతి-అంతమాత్రముచే నేమి?

భాష్య-అట్లగుచో మిథ్యాభూతమగు శాస్త్రముచే కల్గు జ్ఞానముచే తెల్పబడు బ్రహ్మమున్ను మిథ్యయేయని యేర్పడును.

ఉదా:-దూరమునందలి మంచును పొగగా తెలియుచో అగ్ని జ్ఞానము మిథ్యయగుటచే వహ్నిజ్ఞానమువలన తెలియు అగ్నియును మిథ్యయేయగునుకదా!

అద్వైతి- శాస్త్రమును బాధించెడి వేరొకటి లేదే?

భాష్య-లేకేమి? శూన్యమే తత్త్వమనెడి [బౌద్ధులలో నొక తెగవారగు మాధ్యమికులు శూన్యమే తత్త్వమందురు.] వాక్యము శాస్త్రమును బాధించునదిగ గన్పట్టుచున్నదిగదా!

అద్వైతి-అది భ్రాంతిమూలము.

భాష్య-శాస్త్రమున్ను భ్రాంతిమూలమని నీవే చెప్పితివిగదా? కావున కుత్సితవితండవాద రూపమగు పరిహాసమింతటితో చాలును.

(శ్రుతిఘట్టః)

యదుక్తం వేదాన్తవాక్యాని నిర్విశేషజ్ఞానైకరసవస్తుమాత్రప్రతిపాదనపరాణి 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీద్'ఇత్యేవమాదీని ఇతి, తదయుక్తమ్. ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞోపపాదనముఖేన సచ్ఛబ్దవాచ్యస్య పరస్య బ్రహ్మణో జగదుపాదానత్వమ్, జగన్నిమిత్తత్వమ్, సర్వజ్ఞతా, సర్వశక్తియోగః, సత్యసంకల్పత్వమ్, సర్వాన్తరత్వమ్, సర్వాధారత్వమ్, సర్వనియమనమ్ ఇత్యాది అనేకకల్యాణగుణవిశిష్టతాం, కృత్స్నస్య జగతః తదాత్మకతాఞ్చ ప్రతిపాద్య, ఏవమ్భూతబ్రహ్మాత్మకః త్వమసీతి శ్వేతకేతుం ప్రత్యుపదేశాయ ప్రవృత్తత్వాత్ ప్రకరణస్య. ప్రపఞ్చితశ్చ అయమర్థో వేదార్థసంగ్రహే. అత్రాపి ఆరమ్భణాధికరణే

నిపుణతరముపపాదయిష్యతే'అథ పరా యయా తదక్షర'మిత్యత్రాపి ప్రాకృతాన్ హేయగుణాన్ ప్రతిషిధ్య నిత్యత్వవిభుత్వసూక్ష్మత్వ సర్వగతత్వావ్యయత్వభూతయోనిత్వసార్వజ్ఞ్యాదికల్యాణగుణయోగః పరస్య బ్రహ్మణః ప్రతిపాదితః 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మే'త్యత్రాపి సామానాధికరణ్యస్య అనేకవిశేషణవిశిష్టైకార్థాభిధానవ్యుత్పత్త్యా న నిర్విశేషవస్తుసిద్ధిః. ప్రవృత్తినిమిత్తభేదేన ఏకార్థ వృత్తిత్వం హి సామానాధికరణ్యమ్. తత్ర సత్యజ్ఞానాదిపదముఖ్యార్థైః గుణైః తత్తద్గుణవిరోధ్యాకారప్రత్యనీకాకారైర్వా ఏకస్మిన్నేవార్థే పదానాం ప్రవృత్తౌ నిమిత్తభేదోఽవశ్యాశ్రయణీయః. ఇయాంస్తు విశేషః- ఏకస్మిన్పక్షే పదానాం ముఖ్యార్థతా అపరస్మింశ్చ తేషాం లక్షణా. న చ అజ్ఞానాదీనాం ప్రత్యనీకతా వస్తుస్వరూపమేవ. ఏకేనైవ పదేన స్వరూపం ప్రతిపన్నమితి పదాన్తరప్రయోగవైయర్థ్యాత్. తథా సతి సామానాధికరణ్యాసిద్ధిశ్చ. ఏకస్మిన్వస్తుని వర్తమానానాం పదానాం నిమిత్తభేదానాశ్రయణాత్. న చైకస్యైవ అర్థస్య విశేషణభేదేన విశిష్టతాభేదాత్ అనేకార్థత్వం పదానాం సామానాధికరణ్యవిరోధి, ఏకస్యైవ వస్తునోఽనేకవిశేషణవిశిష్టతా ప్రతిపాదనపరత్వాత్ సామానాధికరణ్యస్య. భిన్నప్రవృత్తినిమిత్తానాం శబ్దానామేకస్మిన్నర్థే వృత్తిస్సామానాధికరణ్యమితి హి శాబ్దికాః.

"సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" (ఛా.6-2-1) మొదలగు వాక్యములు నిర్విశేషచిన్మాత్రైక రసమగు వస్తువును మాత్రమే ప్రతిపాదించుచున్నదనెడి అద్వైతవాదము అయుక్తము.

'ఒకటి తెలియుటచే సర్వమును తెలియబడు'ననెడి ప్రతిజ్ఞను సమర్థించుటకై 'సత్' అనబడు పరబ్రహ్మము జగత్తునకు ఉపాదాన నిమిత్త కారణమగుటయు, సర్వజ్ఞుడు సర్వశక్తుడు సత్యసంకల్పుడు సర్వాన్తరుడు సర్వాధారుడు సర్వనియామకుడు సర్వవ్యాపకుడు అగుటయు నీ మొదలగు అనేక కల్యాణగుణుడనియు ప్రతిపాదించి ఆపై ఇట్టి పరబ్రహ్మమే నీకు అంతరాత్మయని శ్వేతకేతునికి ఉపదేశించుటకొరకేగదా సదేవసోమ్య ఇత్యాది గ్రంథమారంభింపబడెను. దీనినిగూర్చి వేదార్థసంగ్రహ గ్రంథమునను, ఈగ్రంథమున ఆరంభణాధికరణమునను నెక్కువగ నుపపాదింపబడెను.

"అథ పరా యయా తదక్షరం" (ముం.1-1-5) అనెడి శ్రుతివాక్యమున ప్రాకృతములగు హేయగుణములు పరబ్రహ్మమునకు లేవనియు, నిత్యత్వవిభుత్వసూక్ష్మత్వసర్వగతత్వ అవ్యయత్వ భూతయోనిత్వాదికల్యాణ గుణములతనికి గలవని ప్రతిపాదింపబడెను.

"సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ" (తై.ఆ.1) అనుచోట సామానాధికరణ్యము (అనేకగుణములతో గూడియున్న యొక పదార్థమును తెల్పుట) నిర్విశేషవస్తువును తెల్పజాలదు. ఏలనన, ప్రవృత్తినిమిత్తభేదము (శబ్దములకుగల అర్థభేదము)చే ఒకపదార్థమును తెల్పుటను గదా సామానాధికరణ్యమందురు. ఈవాక్యమునందలి సత్య జ్ఞానాది పదములు వాని ముఖ్యార్థములగు గుణములను తెల్పుచోగాని లేక నట్టి గుణములతో విరోధించు వాకారమునకంటెను విలక్షణమగు నాకారమును తెల్పుచోగాని నిమిత్తభేదము ఆవశ్యకముగ నుండవలెను. ఈ రెండుపక్షములలో మొదటిపక్షమున పదములు ముఖ్యార్థము గలవగుచున్నవి. రెండవపక్షమున నవి లక్షణార్థము గలవగుచున్నవి. ఇదియే నీరెండుపక్షములకునుగల భేదము.

అద్వైతి-అజ్ఞానాదులకు విరుద్ధమైనదగుటయును వస్తుస్వరూపమేగదా?

భాష్య-అట్లనరాదు. అట్లగుచో సత్య జ్ఞానాది పదములలో నేదైననొక పదముచే బ్రహ్మముయొక్క స్వరూపము తెల్పబడుచుండగా తక్కిన పదములను ప్రయోగించుట నిరర్థకము. అట్లగుచో సామానాధికరణ్యమే సిద్ధింపదు. పదములన్నియును నొకేయర్థమును తెల్పుచో వానికి నిమిత్తభేదము ఆశ్రయింపబడదు.

అద్వైతి- పదార్థమొక్కటేయైనను గుణములకు పరస్పరము భేదముండుటచే నాగుణములను గల్గియుండుటలోను భేదముండును. అందుచే పదము లొకే పదార్థమును తెల్పుచుండుట సిద్ధింపదు. అది సామానాధికరణ్యమునకు విరుద్ధముగదా.

భాష్య- ఒకే పదార్థము అనేకగుణములతో గూడియుండుటను ప్రతిపాదించుటయే సామానాధికరణ్యమునకు స్వభావము. కావుననే వైయాకరణులు "భిన్నప్రవృత్తినిమిత్తానాం శబ్దానాం ఏకస్మిన్నర్థే వృత్తిః సామానాధికరణ్యమ్" అని లక్షణమును చెప్పిరి.

యదుక్తమ్- 'ఏకమేవాద్వితీయ'మిత్యత్ర అద్వితీయపదం గుణతోఽపి సద్వితీయతాం న సహతే, అతః సర్వశాఖాప్రత్యయన్యాయేన కారణవాక్యానామ్ అద్వితీయవస్తుప్రతిపాదనపరత్వమ్ అభ్యుపగమనీయమ్, కారణతయోపలక్షితస్యాద్వితీయస్య బ్రహ్మణో లక్షణమిదముచ్యతే 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మే'తి. అతో లిలక్షయిషితం బ్రహ్మ నిర్గుణమేవ, అన్యథా 'నిర్గుణం నిరఞ్జన'మిత్యాదిభిః విరోధశ్చేతి- తదనుపపన్నమ్, జగదుపాదానస్య బ్రహ్మణః స్వవ్యతిరిక్తాధిష్ఠాత్రన్తరనివారణేన విచిత్రశక్తియోగప్రతిపాదనపరత్వాదద్వితీయపదస్య, తథైవ విచిత్రశక్తియోగమేవావగమయతి 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయే'తి 'తత్తేజోఽసృజతే'త్యాది. అవిశేషణాద్వితీయమిత్యుక్తే నిమిత్తాన్తరమాత్రనిషేధః కథం జ్ఞాయత ఇతి చేత్; సిసృక్షోః బ్రహ్మణ ఉపాదానకారణత్వం 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవే'తి ప్రతిపాదితమ్. కార్యోత్పత్తిస్వాభావ్యేన బుద్ధిస్థం నిమిత్తాన్తరమితి, తదేవాద్వితీయపదేన నిషిధ్యత ఇత్యవగమ్యతే. సర్వనిషేధే హి స్వాభ్యుపగతాః సిషాధయిషితా నిత్యత్వాదయశ్చ నిషిద్ధాః స్యుః. సర్వశాఖాప్రత్యయన్యాయశ్చాత్ర భవతో విపరీతఫలః, సర్వశాఖాసు కారణాన్వయినాం సర్వజ్ఞత్వాదీనాం గుణానామత్రోపసంహారహేతుత్వాత్. అతః కారణవాక్యస్వభావాదపి. 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మే'త్యనేన సవిశేషమేవ ప్రతిపాద్యత ఇతి విజ్ఞాయతే.

అద్వైతి:- 'ఏకమేవాద్వితీయమ్' అను శ్రుతివాక్యమున 'అద్వితీయం' అనుపదము గుణమాత్ర మైనను బ్రహ్మమునకంటె వేరొకటి కలదని చెప్పుట కవకాశమీయదు. జగత్కారణమును ప్రతి పాదించు శ్రుతివాక్యములు అట్టి జగత్కారణమగు బ్రహ్మమును అద్వితీయము (రెండవది లేనిది)గనే ప్రతిపాదించుచున్నట్లు సర్వశాఖాప్రత్యయన్యాయముచే తెలియవచ్చును. ఏలనన, జగత్కారణముగ శ్రుతులయందు ఉపలక్షింపబడిన బ్రహ్మముయొక్క స్వరూపమిట్టిదని తెల్పుటకై 'సత్యం జ్ఞానమనన్తమ్' అను శ్రుతివాక్యమేర్పడినది. ఇట్లు వాక్యముచే లక్షణము చెప్ప బడిన బ్రహ్మము నిర్గుణమే. అట్లుకానిచో 'నిర్గుణమ్ నిరంజనమ్' అను శ్రుతివాక్యములతో విరోధించును.

భాష్య- అట్లనరాదు. అద్వితీయం అను పదము జగత్తును కల్గజేయునది బ్రహ్మముకంటె వేరొకటి లేదని తెల్పుచు అది విచిత్రశక్తిగలదని "తదైక్షత బహు స్యాం ప్రజాయేయ" (ఛా.6-2-3) జగత్తును సృజించుటకై నే ననేకముగ నగుదునని బ్రహ్మము ధ్యానించెననియు, 'తత్తేజోఽసృజత' (ఛా.6-2-3) అది తేజస్సును సృజించెననియు, శ్రుతివాక్యములున్ను ప్రతిపాదించుచున్నవి.

అద్వైతి-సామాన్యముగ 'అద్వితీయం' అన్నచో కారణాంతరమేదియు లేదనుట యెట్లు?

భాష్య-చెప్పెదను. 'సదేవ'(ఛా.6-2-1) అను శ్రుతివాక్యము సృష్టికై సంకల్పించిన బ్రహ్మము జగత్తున కుపాదానకారణమని తెల్పుచున్నది. ఐనచో లోకమున సాధారణముగ నొక కార్యము కల్గవలెనన్న ఉపాదానకారణమేగాక నిమిత్తకారణమును ఉండవలెను. కావున బ్రహ్మముకంటె వేరొకటి నిమిత్తకారణముగ నుండవలెననెడి భావన గల్గుట సహజము. అదిలేదనుటకై 'అద్వితీయమ్' అనెడి పదము తెల్పుచున్నది.

అట్లుగాక 'అద్వితీయం' అనెడి పదము బ్రహ్మేతరమగు సకలమును నిషేధించుచున్నదన్నచో మీరంగీకరించి సాధింపదలచిన నిత్యత్వాదులును అట్లే నిషేధింపబడినవగును. సర్వశాఖాప్రత్యయ న్యాయము మీకు ప్రతికూలము. వేదశాఖలలో కారణవస్తువుతో సంబంధించిన సర్వజ్ఞత్వాది గుణములు ప్రకృతవాక్యమున అనుసంధింపవలసినవానినిగదా సర్వశాఖాప్రత్యయన్యాయము తెల్పును! కావున జగత్కారణమును ప్రతిపాదించెడి 'సత్యంజ్ఞాన'వాక్యము బ్రహ్మమును సవిశేషముగ (సగుణముగ) ప్రతిపాదించునట్లు స్పష్టము.

న చ నిర్గుణవాక్యవిరోధః, ప్రాకృతహేయగుణవిషయత్వాత్తేషాం 'నిర్గుణం నిరఞ్జనం, నిష్కలం నిష్క్రియం శాన్త' మిత్యాదీనామ్. జ్ఞానమాత్రస్వరూపవాదిన్యోఽపి శ్రుతయో బ్రహ్మణో జ్ఞానస్వరూపతామభిదధతి; న తావతా నిర్విశేషజ్ఞానమాత్రమేవ తత్త్వమ్, జ్ఞాతురేవ జ్ఞానస్వరూపత్వాత్. జ్ఞానస్వరూపస్యైవ తస్య జ్ఞానాశ్రయత్వం మణిద్యుమణిదీపాదివదుక్తమేవ ఇత్యుక్తమ్. జ్ఞాతృత్వమేవ హి సర్వాః శ్రుతయో వదన్తి- 'యస్సర్వజ్ఞస్సర్వవిత్' 'తదైక్షత', 'సేయం దేవతైక్షత', 'స ఈక్షత లోకాన్ను సృజా' ఇతి 'నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామేకో బహూనాం యో విదధాతి కామాన్', 'జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశౌ', 'తమీశ్వరాణాం పరమం మహేశ్వరం తం దేవతానాం పరమఞ్చ దైవతమ్। పతిం పతీనాం పరమం పరస్తాద్విదామ దేవం భువనేశమీడ్యమ్', 'న తస్య కార్యం కరణఞ్చ విద్యతే న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే। పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ', 'ఏష ఆత్మాపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకోఽవిజఘత్సోఽపిపాసస్సత్యకామస్సత్యసంకల్పః' ఇత్యాద్యాః శ్రుతయో జ్ఞాతృత్వప్రముఖాన్ కల్యాణగుణాన్ జ్ఞానస్వరూపస్యైవ బ్రహ్మణః స్వాభావికాన్ వదన్తి. సమస్తహేయరహితతాఞ్చ. నిర్గుణవాక్యానాం సగుణవాక్యానాం చ విషయమ్ 'అపహతపాప్మే'త్యాది, 'అపిపాస' ఇత్యన్తేన హేయగుణాన్ ప్రతిషిద్ధ్య, 'సత్యకామః సత్యసంకల్పః' ఇతి బ్రహ్మణః కల్యాణగుణాన్ విదధతీయం శ్రుతిరేవ వివినక్తీతి సగుణనిర్గుణవాక్యయోః విరోధాభావాదన్యతరస్య మిథ్యావిషయతాశ్రయణమపి నాశఙ్కనీయమ్.

అగుచో, "నిర్గుణం నిరంజనం నిష్కళం నిష్క్రియం శాన్తం" ఇత్యాదులతో విరోధించుననరాదు. అది ప్రకృతితో సంబంధించిన హేయగుణరహితమని చెప్పుచున్నది.

జ్ఞానమాత్రమే బ్రహ్మస్వరూపమని ప్రతిపాదించెడి శ్రుతివాక్యములును బ్రహ్మముజ్ఞానమును స్వరూపముగా కలదనియే చెప్పుచున్నవి. ఏది జ్ఞానముకలదియో అదియే జ్ఞానము స్వరూపముగాకలదియు నగును. మణులు దీపము సూర్యుడు మొదలగునవి ప్రకాశమే స్వరూపముగా గలవియై, ప్రకాశముగలవి యగునట్లు జ్ఞానము స్వరూపముగ గలదియే జ్ఞానాశ్రయమగునని ముందే చెప్పబడెను. సకల శ్రుతులును జ్ఞాతృత్వమును గూర్చియే గదా చెప్పుచున్నవి.

"యస్సర్వజ్ఞస్సర్వవిత్" (ముం.1-1-9) ఏపరబ్రహ్మము సకల పదార్థములయొక్క స్వరూపములను వాని విధములనున్నుతెల్సికొన్నదో అని చెప్పబడెను.

ఛందోగులు 'తదైక్షత' (ఛా.6-3-2) ఆదేవత ధ్యానించెనని చదువుచున్నారు.

"నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానాం ఏకో బహూనాం యోవిదధాతి కామాన్"(కఠ.2-5-13) నిత్యుడును చేతనుడును (జ్ఞానముకలవాడు) నగు నెవ్వడనేకుల కోర్కెలను తీర్చుచున్నాడో అని చదువబడెను.

"జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశౌ" (శ్వే.1-9) ఒకడు సర్వజ్ఞుడును ఈశ్వరుడును మరొకడు అజ్ఞుడును అనీశ్వరుడును నగు ఇద్దరు పుట్టుకలేనివారనియు, "తమీశ్వరాణాం పరమం మహేశ్వరమ్, తం దైవతానాం పరమం చ దైవతం పతిం పతీనాం పరమం పరస్తాత్, విదామదేవం భువనేశమీడ్యమ్" (శ్వే.6-7) ఈశ్వరులకు అనగా నధికారులకు గొప్ప యీశ్వరుడైనవాడును, దేవతలకు గొప్ప దేవతయు, అధిపతులకు గొప్ప అధిపతియు, సకల లోకాధిపతియు, స్తుతిపాత్రుడగు వానిని ధ్యానింతుము, అనియు, "న తస్య కార్యం కరణం చ విద్యతే, న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే । పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ ।।" (శ్వే.6-8) అతడు శరీరరహితుడు, ఇంద్రియరహితుడు, అతనితో సమానుడును అధికుడును లేడు, అతనికి వివిధమగు శక్తిగలదు. స్వభావసిద్ధములగు జ్ఞాన బల క్రియలును గలవని చదువబడెను.

ఛందోగులు "ఏష ఆత్మా అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకో విజిఘత్సోఽపిపాసు స్సత్యకామస్సత్యసంకల్పః" (ఛా.8-1-5) ఈ బ్రహ్మము పాపరహితుడును ముదిమి, మరణము, దుఃఖము, ఆకలిదప్పికలు లేనివాడును, సత్యకామసత్యసంకల్పములు కలవాడును అని పఠించుచున్నారు.

ఈ శ్రుతివాక్యములు జ్ఞాతృత్వాది కల్యాణగుణములు జ్ఞానస్వరూపుడగు పరబ్రహ్మమునకు సహజములనియు హేయగుణములు లేవనియును చెప్పుచున్నవి. ఇందుమూలముగ శ్రుతులయందలి సగుణనిర్గుణవాక్యముల ఉద్దేశ్యము విశదపడుచున్నది. అందుచే విరోధమేమియు లేదు. కావున వానిలో నొకటి యసత్యములగు గుణములను తెల్పుచున్నదని శంకింప తగదు.

'భీషాస్మాద్వాతః పవతే' ఇత్యాదినా బ్రహ్మగుణానారభ్య, 'తే యే శత'మిత్యనుక్రమేణ క్షేత్రజ్ఞానన్దాతిశయముక్త్వా 'యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ ఆనన్దం బ్రహ్మణో విద్వాన్' ఇతి బ్రహ్మణః కల్యాణగుణానన్త్యమత్యాదరేణ వదతీయం శ్రుతిః. 'సోఽశ్నుతే సర్వాన్కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా' ఇతి బ్రహ్మవేదనఫలమవగమయద్వాక్యం పరస్య విపశ్చితో బ్రహ్మణో గుణానన్త్యం బ్రవీతి. విపశ్చితా బ్రహ్మణా సహ సర్వాన్ కామాన్ సమశ్నుతే, కామ్యన్త ఇతి కామాః కల్యాణగుణాః బ్రహ్మణా సహ తద్గుణాన్ సర్వానశ్నుత ఇత్యర్థః. దహరవిద్యాయాం 'తస్మిన్యదన్తస్తదన్వేష్టవ్యమ్' ఇతివద్గుణప్రాధాన్యం వక్తుం సహశబ్దః. ఫలోపాసనయోః ప్రకారైక్యమ్ 'యథాక్రతురస్మిన్ లోకే పురుషో భవతి' తథేతఃప్రేత్యభవతి' ఇతి శ్రుత్యైవ సిద్ధమ్.

తైత్తిరీయులు, "భీషాస్మాద్వాతః పవతే" (తై.ఆ.8-1) (ఈ బ్రహ్మముయొక్క భయము వలన వాయువు వీచుచున్నది) అను వాక్యముచే పరబ్రహ్మముయొక్క గుణములను జెప్ప నారంభించి, "తే యే శతమ్" అని జీవుని ఆనందముతో ప్రారంభించి, "యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ । ఆనందం బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చన॥" (వాక్కును మనస్సును పరబ్రహ్మముయొక్క ఆనందమింతయని తెల్సికొననేరనివై మరలుచున్నవి అట్టి బ్రహ్మానందమును తెల్సికొనినవాడు దేనినుండియు భయపడడు) అనియిట్లు పరబ్రహ్మమునకు లెక్కలేని కల్యాణగుణములు గలవని పఠించుచున్నారు.

"సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా" (తై.ఆ.2-2) అనగా ముక్తపురుషుడు సర్వజ్ఞుడగు బ్రహ్మముతోగూడ సకల కామములననుభవించుచున్నాడని యిట్లు బ్రహ్మోపాసనమువలన ఫలమును తెల్పెడి శ్రుతివాక్యము సర్వజ్ఞుడగు బ్రహ్మమునకు అనేకగుణములు కలవని తెల్పుచున్నది.

ముక్తపురుషుడు బ్రహ్మమును, వానితో సకల కామముల ననుభవించుచున్నాడు. ఇట కామములనగా 'కామ్యన్త ఇతి కామాః' అనెడి శబ్దోత్పత్తినిబట్టి కల్యాణగుణములనియర్థము. దహరవిద్యలోని [దహరవిద్య బ్రహ్మోపాసనలలో నొకటి. ఇందుగుణములకే ప్రాధాన్యము చెప్పబడెను. అనగా గుణములనే ప్రధానముగాగొని బ్రహ్మోపాసనము విధింపబడెను. ఉపాసనము మోక్షప్రాప్తికై యేర్పరచబడిన ధ్యానరూప సాధనము. ఇట్టి సాధనభూతమగు ఉపాసనముచే పొందెడి ఫలము "సోఽశ్నుతే సర్వాన్కామాన్" అని శ్రుతి తెల్పుచున్నది. అనుష్ఠానసమయమున నెట్టి భావనతో నుపాసించునో యట్టి ఫలమునే పొందునని "యథాక్రతురస్మిల్లోకే పురుషో భవతి, తథేతః ప్రేత్య భవతి" (ఛా.3-14-1) అనెడి శ్రుతివాక్యము తత్క్రతున్యాయమును తెల్పుటచే గుణములనే ప్రధానముగా గొని యుపాసించిన పురుషుడు గుణములనేగదా పొందవలెను. కావున 'సోఽశ్నుతే' శ్రుతియందు గుణములే ప్రధానముగా చెప్పబడినవి.] "తస్మిన్ యదన్తస్తదన్వేష్టవ్యమ్" (ఛా.8-1-1) ఇత్యాది వాక్యమున గుణములే ప్రధానముగ చెప్పబడినట్లు ఇచటను గుణములకే ప్రాధాన్యమును శ్రుతియందలి 'సహ' అను శబ్దము [సంస్కృతభాషయందు సహ అనునది తృతీయావిభక్త్యంతమై ఆ శబ్దార్థమును ఆ వాక్యమున అప్రధానముగ దెల్పుచు, అందుచే నితరశబ్దముల అర్థములను ప్రధానములుగ చూపుచున్నది. ఉదా:- పుత్రేణ సహ పితా ఆగతః - పుత్రునితోసహ తండ్రివచ్చెను. అనునప్పుడు తండ్రి ప్రధానుడు కొడుకు అప్రధానుడు. అట్లే యీ జీవుడు పొందెడిమోక్షావస్థనువివరించెడి "స్వేనరూపేణాభినిష్పద్యతే" అనుశ్రుతియు బ్రహ్మముయొక్క సత్యసంకల్పత్వా ద్యష్టగుణములను పొందుటయనెడి స్వస్వరూపావిర్భావమును మోక్షముగ తెల్పుచున్నది.] సూచించుచున్నది.

'యస్యామతం తస్య మతమ్', 'అవిజ్ఞాతం విజానతా'మితి బ్రహ్మణో జ్ఞానావిషయత్వముక్తం చేత్, 'బ్రహ్మవిదాప్నోతి పరమ్', 'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతీ'తి జ్ఞానాత్ మోక్షోపదేశో న స్యాత్', 'అసన్నేవ స భవతి అసద్బ్రహ్మేతి వేద చేత్ అస్తి బ్రహ్మేతి చేద్వేద సన్తమేనం తతో విదురి'తి బ్రహ్మవిషయజ్ఞానాసద్భావసద్భావాభ్యామ్ ఆత్మనాశమ్ ఆత్మసత్తాం చ వదతి, అతో బ్రహ్మవిషయవేదనమేవ అపవర్గోపాయం సర్వాః శ్రుతయో విదధతి. జ్ఞానఞ్చ ఉపాసనాత్మకం, ఉపాస్యఞ్చ బ్రహ్మ సగుణమిత్యుక్తమ్. 'యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహే'తి బ్రహ్మణోఽనన్తస్య అపరిచ్ఛిన్నగుణస్య వాఙ్మనసయోరేతావదితి పరిచ్ఛేదాయోగ్యత్వశ్రవణేన బ్రహ్మైతావదితి బ్రహ్మపరిచ్ఛేదకజ్ఞానవతాం బ్రహ్మవిజ్ఞాతమ్ అమతమిత్యుక్తమ్, అపరిచ్ఛిన్నత్వాత్ బ్రహ్మణః. అన్యథా 'యస్యామతం తస్య మతమ్', 'విజ్ఞాతమవిజానతామి'తి మతత్వవిజ్ఞాతత్వవచనం తత్రైవ విరుధ్యతే.

అద్వైతి- "యస్యామతం తస్య మతమ్" అనియు, "అవిజ్ఞాతం విజానతామ్" (కేన. 2-3) అనియు నీశ్రుతివాక్యములు బ్రహ్మము జ్ఞానమునకు విషయముకానిదనిగదా తెల్పుచున్నవి?

భాష్య-అట్లగుచో "బ్రహ్మవిదాప్నోతి పరమ్" (తై.ఆ.1-1) బ్రహ్మమును తెల్సికొన్నవాడు (ఉపాసించువాడు) ఉత్కృష్టపదవిని పొందుచున్నాడనియు, 'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి' (ముం.3-2-9) బ్రహ్మమును తెల్సికొన్నవాడు బ్రహ్మవంటివాడగు చున్నాడనియు నిట్లు బ్రహ్మజ్ఞానమువలన మోక్షము గల్గునని ఉపదేశింపరాదే?

మరియు, "అసన్నేవ స భవతి అసద్బ్రహ్మేతి వేద చేత్। అస్తి బ్రహ్మేతి చేద్వేద సన్తమేనం తతో విదుః" (తై.ఆ.6-1) ఎవడు బ్రహ్మము లేనిదనునో వాడును లేనివాడే. ఎవడు బ్రహ్మము కలదనునో వాడును ఉన్నవాడే యని యెఱుగుచున్నారనెడి శ్రుతివాక్యము బ్రహ్మ జ్ఞానములేనందున ఆత్మనాశమును [వేదాన్తశాస్త్రమున జీవాత్మపరమాత్మలకు శరీరశరీరిభావసంబంధము నిరూపింపబడెను. శరీరియున్నచోగదా వానికి సంబంధించిన శరీరముండును. కావున శరీరియగు పరమాత్మయున్ననే వాని శరీరమగు జీవాత్మయుండును. శరీరియగు పరమాత్మ లేనిచో శరీరమగు జీవాత్మయు లేనిదగును. అనగా తనకు అంతరాత్మయగు పరమాత్మయొకటి కలదనెడి జ్ఞానములేనట్టి జీవాత్మయుండియు లేనిదిగనే యెన్నబడును. ఇట్టి యెన్నికనే ఆత్మనాశమందురు.] అట్టి జ్ఞానమున్నచో ఆత్మ సత్తను (ఉనికిని) తెల్పుచున్నది.

కావుననే సకలశ్రుతులును బ్రహ్మజ్ఞానమునే మోక్షసాధనముగ విధించుచున్నవి. ఇట్లు విధింపబడిన జ్ఞానము ఉపాసనారూపమైనదనియు, ఉపాస్యవస్తువగు బ్రహ్మము గుణవిశిష్ట మనియు నిరూపింపబడెను.

"యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ"(తై.ఆ.9-1) మనస్సుతోను వాక్కుతోను పొందలేక యెవ్వనినుండి మఱలుచున్నవో యనెడి శ్రుతివాక్యముచే అనంతకల్యాణగుణములుగల బ్రహ్మము వాఙ్మనస్సులచే పరిచ్ఛేదింపరానిదని తెలియుచున్నది. కావున బ్రహ్మము ఇంతమాత్రమని తెలియువారిచే తెలియబడలేదని 'యస్యామతమ్' శ్రుతివాక్యము తెల్పుచున్నది. బ్రహ్మము పరిచ్ఛిన్నమైనదికాదనెడి విధమును శ్రుతివాక్యముచే గ్రహింపనిచో 'యస్యామతం తస్య మతమ్' (యెవ్వనిచే బ్రహ్మము తలపబడలేదో వానిచే నది తలపబడినది) అనియు, 'విజ్ఞాతమవిజానతామ్' (ఎవరు బ్రహ్మమును తెల్సికొనియుండరో వారిచే నది తెలియబడినది) అనియు నిట్లు తలపబడినది తెలియబడినది అనిచెప్పుట విరోధించునే.

యత్తు- 'న దృష్టేర్ద్రష్టారం న మతేర్మన్తారమి'తి శ్రుతిర్దృష్టేర్మతేః వ్యతిరిక్తం ద్రష్టారం మన్తారం చ ప్రతిషేధతీతి, తదాగన్తుకచైతన్యగుణయోగితయా జ్ఞాతురజ్ఞానస్వరూపతాం కుతర్కసిద్ధాం మత్వా న తథాత్మానం పశ్యేః న మన్వీథాః, అపి తు ద్రష్టారం మన్తారమపి ఆత్మానం దృష్టిమతిరూపమేవ పశ్యేః ఇత్యభిదధాతీతి పరిహృతమ్. అథవా దృష్టేర్ద్రష్టారం మతేర్మన్తారం జీవాత్మానం ప్రతిషిధ్య సర్వభూతాన్తరాత్మానం పరమాత్మానమేవ ఉపాస్స్వ ఇతి వాక్యార్థః. అన్యథా 'విజ్ఞాతారమరే కేన విజానీయా'దిత్యాది జ్ఞాతృత్వశ్రుతివిరోధశ్చ.

"న దృష్టేర్ద్రష్టారం పశ్యేః న మతేర్మన్తారం మన్వీథాః" (బృ.5-4-2) అను శ్రుతి వాక్యము, జ్ఞానముకంటె వేఱుగ జ్ఞాతయనునదొకటి లేదనియు, మననముకంటె వేఱుగ మన్త (మననముచేయునది) లేదనియును తెల్పుచున్నదని అద్వైతులందురు. ఈశ్రుతివాక్యముయొక్క అర్థమదికాదు. ఏలనన, చైతన్యము (జ్ఞానము) ఆత్మకు ఆగంతుక గుణముగాన నట్టి జ్ఞానము ఆత్మస్వరూపము కాదని కొందరి కుతర్కము. [ఏది దేని స్వరూపమో, అది దానియందు నిత్యముగ నుండవలెను. మరియు నేది దేని గుణమో యది దాని స్వరూపముకాదగదు. ప్రకృతముననో ఆత్మ జడపదార్థము. దేహేంద్రియాది సంబంధమువలన నాగంతుకముగ చైతన్యమనబడు గుణమును పొందుచున్నది. కావున చైతన్యము ఆత్మయందు నిత్యముగ నుండునదికాదు. అందుచే నది ఆత్మయొక్క స్వరూపము కాదగదు. మరియు నది ఆత్మయొక్క గుణముగ నెన్నబడుచున్నది. అందువలన నది యాత్మయొక్క స్వరూపము కాదగదని వైశేషికుల వాదన.] అట్టి దానినిగ ఆత్మస్వరూపమును తలచి అట్లెఱుగకుము, మరియు నట్లు తలపకుము. అయితే యీ ఆత్మ ద్రష్టయును (జ్ఞానియును) మన్తయును (మననము గలవాడును) ఐనను, అతనిని జ్ఞానస్వరూపునిగను, మననస్వరూపునిగను, తెలియుము, అని యీవాక్యము తెల్పుచున్నదిగాన నీ శ్రుత్యర్థమును గూర్చి యద్వైతులు చేయువాదము పరిహరింపబడెను.

ఈ శ్రుత్యర్థము వేరొక విధముగ నుండదగును. ఎట్లన, దర్శనకర్తయును (చూచువాడును) మననకర్తయును (చింతించువాడును) నగు జీవాత్మను నిషేధించి, సర్వభూతముల కంతరాత్మయగు పరమాత్మనే యుపాసింపుమనియును అట్లు కానిచో "విజ్ఞాతారమరే కేన విజానీయాత్" (బృ.4-4-14) తెల్పుకొనువానిని దేనిచే తెల్పికొనదగునని యిట్లు ఆత్మను జ్ఞాతగ తెల్పునట్టి శ్రుతివాక్యముతో విరోధించును.

ఆనన్దో బ్రహ్మేత్యానన్దమాత్రమేవ బ్రహ్మస్వరూపం ప్రతీయత ఇతి యదుక్తమ్, తత్ జ్ఞానాశ్రయస్య బ్రహ్మణో జ్ఞానం స్వరూపమితి వదతీతి పరిహృతమ్. జ్ఞానమేవ హి అనుకూలమానన్ద ఇత్యుచ్యతే. 'విజ్ఞానమానన్దం బ్రహ్మే'తి. ఆనన్దరూపమేవ జ్ఞానం బ్రహ్మేత్యర్థః. అత ఏవ భవతామ్ ఏకరసతా. అస్య జ్ఞానస్వరూపస్యైవ జ్ఞాతృత్వమపి శ్రుతిశతసమధిగతమ్ ఇత్యుక్తమ్. తద్వదేవ 'స ఏకో బ్రహ్మణ ఆనన్దః', 'ఆనన్దం బ్రహ్మణో విద్వాని'తి వ్యతిరేకనిర్దేశాచ్చ నానన్దమాత్రం బ్రహ్మ, అపి తు ఆనన్ది. జ్ఞాతృత్వమేవ హి ఆనన్దిత్వమ్.

"ఆనన్దో బ్రహ్మ"(తై.బృ.6-1) ఆనందమును బ్రహ్మము అనెడి శ్రుతివాక్యమువలన, ఆనందమే బ్రహ్మము యొక్క స్వరూపముగ తెలియుచున్నదని అద్వైతుల వాదన. ఐనచో నీ శ్రుతివాక్యము జ్ఞానమున కాశ్రయమగు బ్రహ్మము జ్ఞానస్వరూపమని తెల్పుచున్నది కావున వారి వాదము పరిహరింపబడుచున్నది. ఎట్లన, జ్ఞానమే అనుకూలించుచోఆనందమగును. కనుకనే "విజ్ఞానమానందం బ్రహ్మ" (బృ.5-9-28) అను శ్రుతివాక్యము జ్ఞానానందములు బ్రహ్మమని తెల్పుచున్నది. ఇట జ్ఞానానందములు బ్రహ్మమనగా ఆనందరూపమగు జ్ఞానము బ్రహ్మమని యర్థము. కావుననే బ్రహ్మమునకు ఏకరసత్వము మీ అద్వైతమున సిద్ధించును. ["విజ్ఞానమానన్దం బ్రహ్మ" యనుచోట చెప్పబడిన విజ్ఞానమును ఆనందమును వేరువేరు పదార్థములని అంగీకరించుచో, బ్రహ్మము విజ్ఞానమనబడు నొక రసమును, ఆనందమనబడు వేరొక రసమును అనెడి అద్వైతసిద్ధాంతమునకు భంగముకల్గును. కావున వారు విజ్ఞానమన్నను ఆనందమన్నను నొకటియేయని ఆనందరూపమేయగు జ్ఞానము బ్రహ్మమనెడి అర్థమునంగీకరింపక తప్పదు.]

ఇట్లు జ్ఞానస్వరూపమేయగు బ్రహ్మము జ్ఞాతగ సహితము అనేక శ్రుతులందు తెలియుచున్నదని ముందే చెప్పబడెను. అట్లే "స ఏకో బ్రహ్మణ ఆనన్దః" (తై.8-4) అదిబ్రహ్మముయొక్క ఆనందమనియు "ఆనన్దం బ్రహ్మణో విద్వాన్" (తై.ఆ.9-1) బ్రహ్మముయొక్క ఆనందమును తెల్పికొన్నవాడనియు నిట్టి శ్రుతివాక్యములు

ఆనందమును వ్యతిరేకముగ నిర్దేశించుటచే ఆనందమును బ్రహ్మముయొక్క స్వరూపముగనేగాక అతని గుణముగను చెప్పుటచే ఆనందమమాత్రమే బ్రహ్మము కాదనియు, ఆనందముకలది బ్రహ్మమని తెలియుచున్నది. [శంకరులు శారీరకమీమాంసా సూత్రభాష్యమున ఆనందమయాధికరణమున, ఆనందమమాత్రమే బ్రహ్మమని ప్రతిపాదించిరి. వారివాదమిచట సంగ్రహముగను ఆనందమయాధికరణమున విపులముగను ఖండింపబడును.] జ్ఞాతయన్నను ఆనందముకలదియన్నను ఒకటియేగదా. [జ్ఞానమన్నను ఆనందమన్నను ఒకటియేయని పైన ప్రతిపాదింపబడెను.] కావున జ్ఞాత(జ్ఞానముకలవాడు) యన్నను ఆనందముకలవాడన్నను నొక్కటియేయని యెఱుగునది.

యదిదముక్తమ్-'యత్ర హి ద్వైతమివ భవతి', 'నేహ నానాస్తి కిఞ్చన, మృత్యోస్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి', 'యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్తత్కేన కం పశ్యేది'తి భేదనిషేధో బహుధా దృశ్యత ఇతి, తత్ కృత్స్నస్య జగతో బ్రహ్మకార్యతయా తదన్తర్యామికతయా చ తదాత్మకత్వేనైక్యాత్ తత్ప్రత్యనీకనానాత్వం ప్రతిషిధ్యతే. న పునః 'బహు స్యాం ప్రజాయేయే'తి బహుభవనసంకల్పపూర్వకం బ్రహ్మణో నానాత్వం శ్రుతిసిద్ధం ప్రతిషిధ్యత ఇతి పరిహృతమ్. నానాత్వనిషేధాత్ ఇయమపరమార్థవిషయేతి చేన్న; ప్రత్యక్షాదిసకలప్రమాణానవగతం నానాత్వం దురారోహం బ్రహ్మణః ప్రతిపాద్య తదేవ బాధ్యత ఇతి ఉపహాస్యమిదమ్.

"యత్ర హి ద్వైతమివ భవతి" (బృ.4-4-14) అనియు, "నేహ నానాస్తి కిఞ్చన మృత్యోస్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి" (బృ.4-4-14) అనియు, "యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్ తత్కేన కం పశ్యేత్" అనియు నిట్టి శ్రుతులందు భేదము నిషేధింపబడుచున్నట్లు గన్పించుచున్నదని అద్వైతవాదన. ఈ ప్రపంచమంతయును బ్రహ్మముచే సృజింపబడినది వ్యాపింపబడినదియు నగుటచే బ్రహ్మాత్మకము. అందుచే నది బ్రహ్మముతో నొకటియైనది. కావున నానాత్వభేదములేనిదని తెలియుచున్నది. ఇంతియెగాని "బహు స్యాం ప్రజాయేయ" సృజించుటకై నేను అనేకముగ నగుదునమట శ్రుతి ప్రసిద్ధమును, అనేకముగ గావలెననెడి సంకల్పపూర్వకమగు బ్రహ్మము నానాత్వభేదమును పై శ్రుతులందు నిషేధించుటలేదు. కావున అద్వైతవాదన పరిహరింపబడెను.

అద్వైతి- "మృత్యోః స్సమృత్యుమాప్నోతి" ఇత్యాదిశ్రుతులచే నానాత్వము నిషేధింపబడుటచే నది అసత్యము కాదగును.

భాష్య- అట్లు అనరాదు. ఏలనన, ప్రత్యక్షాది సమస్తప్రమాణములవలన తెలియనశక్యము అగునట్టియు ఊహింపరానట్టియు నగునానాత్వము శ్రుతులయందు ప్రతిపాదింపబడినదై మరల నదియే బాధింపబడుచున్నచో నా వాదము హాస్యాస్పదమగును కదా?

'యదా హ్యేవైష ఏతస్మిన్నుదరమన్తరం కురుతే అథ తస్య భయం భవతీ'తి బ్రహ్మణి నానాత్వం పశ్యతో భయప్రాప్తిరితి యదుక్తం, తదసత్. 'సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి శాన్త ఉపాసీతే'తి తన్నానాత్వానుసన్ధానస్య శాన్తిహేతుత్వోపదేశాత్. తథా హి సర్వస్య జగతస్తదుత్పత్తిస్థితిలయకర్మతయా తదాత్మకత్వానుసన్ధానేన అత్ర శాన్తిర్విధీయతే, అతో యథావస్థితదేవతిర్యఙ్మనుష్య స్థావరాదిభేదభిన్నం జగత్ బ్రహ్మాత్మకమ్ ఇత్యనుసన్ధానస్య శాన్తిహేతుతయా అభయప్రాప్తిహేతుత్వేన న భయహేతుత్వప్రసఙ్గః. ఏవం తర్హి 'అథ తస్య భయం భవతీ'తి కిముచ్యతే? ఇదముచ్యతే- 'యదా హ్యేవైష ఏతస్మిన్నదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తే నిలయనేఽభయం ప్రతిష్ఠాం విన్దతే, అథ సోఽభయంగతో భవతీ'త్యభయప్రాప్తిహేతుత్వేన బ్రహ్మణి యా ప్రతిష్ఠా అభిమతా, తస్యావిచ్ఛేదే భయం భవతీతి. యథోక్తం మహర్షిభిః- 'యన్ముహూర్తం క్షణం వాపి వాసుదేవో న చిన్త్యతే। సా హానిస్తన్మహచ్ఛిద్రం సా భ్రాన్తిస్సా చ విక్రియే'త్యాది. బ్రహ్మణి ప్రతిష్ఠాయా అన్తరం అవకాశో విచ్ఛేద ఏవ.

"యదా హ్యేవైష ఏతస్మిన్నుదరమంతరం కురుతే అథ తస్య భయం భవతి" (తై.ఆ.7-2) అను శ్రుతివాక్యము బ్రహ్మమునందు భేదమును తెలుసుకొనువానికి సంసారభయము కల్గునని తెల్పుచున్నదని అద్వైతులు వాదించుట అయుక్తము. ఏలనన, "సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి శాన్త ఉపాసీత" (ఛా.3-14-1) బ్రహ్మమువలన కల్గి వానిచే రక్షింపబడి వాని యందు లీనమగుటనుబట్టి యీ సకల ప్రపంచమును బ్రహ్మమేయని భావించి శాన్తచిత్తుడై ఉపాసింపవలెననెడి శ్రుతివాక్యము నానాత్వానుసంధానము శాంతిహేతువుగకదా ఉపదేశించుచున్నది. ఎట్లన, సకల ప్రపంచమును బ్రహ్మమువలన కలిగి, వానివలన నున్నదై వానియందే లయమును పొందుచుండుటచే నదియంతయును బ్రహ్మాత్మకమని తలచుటచే శాంతికల్గునని యీ శ్రుతి విధించుచున్నది. కావున దేవతిర్యఙ్మనుష్యస్థావరాది భేదభిన్నముగ గన్పించునట్టి యీ జగమంతయు బ్రహ్మాత్మకమనెడి తలపు శాన్తిహేతువగుటచే నది అభయమును కల్గించునదికాననట్టి తలంపు భయమును గల్గించుననెడి ప్రసక్తియేలేదే?

అద్వైతి- అట్లగుచో, "అథ తస్య భయం భవతి" అనంతరము వానికి భయము కల్గుచున్నదని శ్రుతి యేల చెప్పుచున్నది?

భాష్య-చెప్పెదను. "యదా హ్యేవైష ఏతస్మిన్నదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేఽనిలయనే భయం ప్రతిష్ఠాం విన్దతే అథ సోఽభయం గతో భవతి" (తై.ఆ.7-2) ఎప్పుడీ యాత్మ(అచిత్తువలె) కంటికి కన్పించనిదియు, (బద్ధాత్మవలె) కర్మమువలన కల్గిన శరీరము లేనిదియు, (బద్ధావస్థయందు ముక్తులవలె) దేవాది నామములచే పిలువబడనిదియు, (నిత్యముక్తులవలె) తనకు వేరొక ఆధారము లేనిదియునగు యీ పరబ్రహ్మమున అభయప్రాప్తికై ప్రతిష్ఠ (ధ్యానము) కలవాడగుచున్నాడో, అప్పుడభయమును పొందుచున్నాడని యిట్లు అభయప్రాప్తికి హేతువుగ శ్రుతియందు చెప్పబడినదియు పరబ్రహ్మము విషయమైనదియునగు ప్రతిష్ఠ యేదికలదో దానికేదైన విచ్ఛిత్తి(లోపము) కల్గుచో ఆత్మకు భయము గల్గునని "అథ తస్య భయం భవతి" అను శ్రుతివాక్యము తెల్పుచున్నది. కనుకనే మహర్షులును ఇట్లు పఠించియుండిరి -- "యన్ముహూర్తం క్షణం వాపి వాసుదేవో న చిన్త్యతే । సా హానిస్తన్మహచ్ఛిద్రం సా భ్రాంతిస్సా చ విక్రియా॥" పర్వేశ్వరుడు స్మరింపబడని ముహూర్తక్షణాదులవియే హాని గొప్పఆపదయు భ్రాంతి చిత్త వైకల్యములును.

యదుక్తమ్- 'నస్థానతోఽపీ'తి సర్వవిశేషరహితం బ్రహ్మేతి చ వక్ష్యతీతి తన్న, సవిశేషం బ్రహ్మైవ హి తత్ర వక్ష్యతి. 'మాయామాత్రం త్వి'తి చ స్వాప్నానామర్థానాం జాగరితావస్థానుభూతపదార్థవైధర్మ్యేణ మాయామాత్రత్వముచ్యత ఇతి జాగరితావస్థానుభూతానామివ పారమార్థికత్వమేవ వక్ష్యతి.

పరబ్రహ్మమునుగూర్చిన ప్రతిష్ఠకు (దృఢజ్ఞానమునకు) అంతరమనగా అవకాశమనునది అట్టి ప్రతిష్ఠకు విచ్ఛేదము గల్గుటయే. "న స్థానతోఽపి పరస్యోభయలింగం సర్వత్ర హి" (బ్ర.సూ. 3-2-11) అను సూత్రముచే బ్రహ్మము ఎట్టి విశేషమును లేనిదిగ తెల్పబడుచున్నదని అద్వైతులు చెప్పుటతగదు. ఏలనన, ఆ సూత్రమున బ్రహ్మము విశేషములతో గూడియున్నదనియే సూత్రకారులు ప్రతిపాదింప బోవుచున్నారు. "మాయామాత్రం తు కార్త్స్న్యేనానభివ్యక్తస్వరూపత్వాత్" (బ్ర.సూ.3-2-3) అను సూత్రమునను స్వప్నమున కన్పించు పదార్థములు జాగ్రదవస్థయందలి పదార్థములకంటె విలక్షణములగుటచే మాయామాత్రము (ఆశ్చర్యజనకము)లని చెప్పబడెను. కావున సూత్రకారులు ఆ సూత్రముచే జాగ్రదవస్థయందలి పదార్థములవలె స్వప్నమున గన్పించుపదార్థములును పరమార్థమనియే చెప్పబోవుచున్నారు.

(స్మృతిపురాణఘట్టః)

స్మృతిపురాణయోరపి నిర్విశేషజ్ఞానమాత్రమేవ పరమార్థోఽన్యదపారమార్థికమితి ప్రతీయత ఇతి యదభిహితమ్, తదసత్; "యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్।", "మత్స్థాని సర్వభూతాని న చాహం తేష్వవస్థితః। న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైశ్వరమ్। భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః॥", "అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయస్తథా। మత్తః పరతరం నాన్యత్ కిఞ్చిదస్తి ధనఞ్జయ। మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ॥", "విష్టభ్యాహమిదం కృత్స్నం ఏకాంశేన స్థితో జగత్। ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః। యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః। యస్మాత్ క్షరమతీతోఽహమక్షరాదపి చోత్తమః। అతోఽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః॥", "స సర్వభూతప్రకృతిం వికారాన్ గుణాదిదోషాంశ్చ మునే వ్యతీతః। అతీతసర్వావరణోఽఖిలాత్మా తేనాస్తృతం యద్భువనాన్తరాళే॥ సమస్తకల్యాణగుణాత్మకోఽసౌ స్వశక్తిలేశాద్ధృతభూతసర్గః। ఇచ్ఛాగృహీతాభిమతోరుదేహస్సంసాధితాశేషజగద్ధితోఽసౌ। తేజోబలైశ్వర్యమహావబోధసువీర్యశక్త్యాది గుణైకరాశిః। పరః పరాణాం సకలా న యత్ర క్లేశాదయస్సన్తి పరావరేశే॥ స ఈశ్వరో వ్యష్టిసమష్టిరూపోఽవ్యక్తస్వరూపః ప్రకటస్వరూప। సర్వేశ్వరః సర్వదృక్సర్వవేత్తా సమస్తశక్తిః పరమేశ్వరాఖ్యః॥ సఞ్జాయతే యేన తదస్తదోషం శుద్ధం పరం నిర్మలమేకరూపమ్॥ సందృశ్యతే వాప్యధిగమ్యతే వా తద్జ్ఞానమజ్ఞానమతోఽన్యదుక్తమ్।" "శుద్ధే మహావిభూత్యాఖ్యే పరే బ్రహ్మణి శబ్ద్యతే। మైత్రేయ భగవచ్ఛబ్దస్సర్వకారణకారణే। సంభర్తేతి తథా భర్తా భకారోఽర్థద్వయాన్వితః। నేతా గమయితా స్రష్టా గకారార్థస్తథా మునే॥ ఐశ్వర్యస్య సమగ్రస్య వీర్యస్య యశసః శ్రియః। జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాం భగ ఇతీరణా।", "వసన్తి తత్ర భూతాని భూతాత్మన్యఖిలాత్మని। స చ భూతేష్వశేషేషు వకారార్థస్తతోఽవ్యయః।", "జ్ఞానశక్తిబలైశ్వర్యవీర్యతేజాంస్యశేషతః। భగవచ్ఛబ్దవాచ్యాని వినాహేయైర్గుణాదిభిః।", "ఏవమేష మహాశబ్దో మైత్రేయ భగవానితి। పరమబ్రహ్మభూతస్య వాసుదేవస్య నాన్యగః। తత్ర పూజ్యపదార్థోక్తిపరిభాషాసమన్వితః। శబ్దోఽయం నోపచారేణ హ్యన్యత్ర హ్యుపచారతః।", "సమస్తాశ్శక్తయశ్చైతా నృప యత్ర ప్రతిష్ఠితాః। తద్విశ్వరూపవైరూప్యం రూపమన్యద్ధరేర్మహత్। సమస్తశక్తిరూపాణి తత్కరోతి జనేశ్వర। దేవతిర్యఙ్మనుష్యాఖ్యా చేష్టావన్తి స్వలీలయా। జగతాముపకారాయ న సా కర్మనిమిత్తజా। చేష్టా తస్యాప్రమేయస్య వ్యాపిన్యవ్యాహతాత్మికా।", "ఏవం ప్రకారమమలం నిత్యం వ్యాపకమక్షయమ్। సమస్తహేయరహితం విష్ణ్వాఖ్యం పరంపదమ్।", "పరః పరాణాం పరమః పరమాత్మాఽఽత్మసంస్థితః। రూపవర్ణాదినిర్దేశవిశేషణవివర్జితః। అపక్షయవినాశాభ్యాం పరిణామర్ధిజన్మభిః॥ వర్జితశ్శక్యతే వక్తుం యస్సదాస్తీతి కేవలమ్। సర్వత్రాసౌ సమస్తం చ వసత్యత్రేతి వై యతః। తతస్స వాసుదేవేతి విద్వద్భిః పరిపఠ్యతే॥", "తద్బ్రహ్మ పరమం నిత్యమజరమక్షరమవ్యయమ్। ఏకస్వరూపఞ్చ సదా హేయాభావాచ్చ నిర్మలమ్॥ తదేవ సర్వమేవైతద్వ్యక్తావ్యక్తస్వరూపవత్। తథా పురుషరూపేణ కాలరూపేణ చ స్థితమ్॥", "ప్రకృతిర్యా మయాఖ్యాతా వ్యక్తావ్యక్తస్వరూపిణీ। పురుషశ్చాప్యుభావేతౌ లీయేతే పరమాత్మని॥ పరమాత్మా చ సర్వేషామాధారః పరమేశ్వరః। విష్ణునామా స వేదేషు వేదాన్తేషు చ గీయతే॥", "ద్వే రూపే బ్రహ్మణస్తస్య మూర్తం చామూర్తమేవ చ। క్షరాక్షరస్వరూపే తే సర్వభూతేషు చ స్థితే॥ అక్షరం తత్పరం బ్రహ్మ క్షరం సర్వమిదం జగత్। ఏకదేశస్థితస్యాగ్నేర్జ్యోత్స్నా విస్తారిణీ యథా॥ పరస్య బ్రహ్మణశ్శక్తిస్తథేదమఖిలం జగత్॥", "విష్ణుశక్తిః పరా ప్రోక్తా క్షేత్రజ్ఞాఖ్యా తథా పరా। అవిద్యా కర్మసంజ్ఞాన్యా తృతీయా శక్తిరిష్యతే॥ యయా క్షేత్రజ్ఞశక్తిస్సా వేష్టితా నృప సర్వగా। సంసారతాపానఖిలానవాప్నోత్యతిసన్తతాన్। తయా తిరోహితత్వాచ్చ శక్తిః క్షేత్రజ్ఞసంజ్ఞితా। సర్వభూతేషు భూపాల తారతమ్యేన వర్తతే॥", "ప్రధానఞ్చ పుమాంశ్చైవ సర్వభూతాత్మభూతయా। విష్ణుశక్త్యా మహాబుద్ధే వృతౌ సంశ్రయధర్మిణౌ॥ తయోస్సైవ పృథగ్భావకారణం సంశ్రయస్య చ॥ యథాసక్తం జలే వాతో బిభర్తి కణికాశతమ్। శక్తిస్సాపి తథా విష్ణోః ప్రధానపురుషాత్మనః॥", "తదేతదక్షయం నిత్యం జగన్మునివరాఖిలమ్। ఆవిర్భావతిరోభావజన్మనాశవికల్పవత్॥" ఇత్యాదినా పరంబ్రహ్మ స్వభావత ఏవ నిరస్తనిఖిలదోషగన్ధం సమస్తకల్యాణగుణాత్మకం జగదుత్పత్తిస్థితిసంహారాన్తః ప్రవేశనియమనాదిలీలం ప్రతిపాద్య, కృత్స్నస్య చిదచిద్వస్తునస్సర్వావస్థితస్య పారమార్థికస్యైవ పరస్య బ్రహ్మణశ్శరీరతయా రూపత్వం శరీరరూపతన్వంశశక్తివిభూత్యాదిశబ్దైస్తత్తచ్ఛబ్దసామానాధికరణ్యేన చాభిధాయ తద్విభూతిభూతస్య చిద్వస్తునస్స్వరూపేణావస్థితిమభిన్నత్రతయా క్షేత్రజ్ఞరూపేణ స్థితిం చోక్త్వా క్షేత్రజ్ఞావస్థాయాం పుణ్యపాపాత్మకకర్మరూపావిద్యావేష్టితత్వేన స్వాభావికజ్ఞాన

రూపత్వానుసన్ధానమచిద్రూపార్థాకారతయానుసన్ధానఞ్చ ప్రతిపాదితమితి పరంబ్రహ్మ సవిశేషమ్, తద్విభూతిభూతం జగదపి పారమార్థికమేవేతి జ్ఞాయతే.

- స్మృతిపురాణఘట్టము -

స్మృతిపురాణములవలనను నిర్విశేషజ్ఞానమే పరమార్థముగను తక్కిన దంతయు నపరమార్థముగను తెల్పుచున్నదనెడి అద్వైతవాదము సరికాదు. ఏలనన, శ్రీమద్భగవద్గీతయందు, "యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్" (భ.గీ.10-3) ఓ అర్జునా! ఎవ్వడు నన్ను పుట్టుక ఆది లేనివానినిగను, లోకములకన్నిటికిని గొప్ప ఈశ్వరునిగ నెఱుగునో; "మత్స్థాని సర్వభూతాని స చాహం తేష్వవస్థితః" (భ.గీ.9-4) ఓ అర్జునా! అన్ని భూతములు (అంతర్యామినగు) నాయందున్నవి. నా యునికి వాని అధీనముగాదు. "న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైశ్వరమ్ । భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః ॥" (భ.గీ.9-5) ఓఅర్జునా! కుండ నీటిని ధరించియున్నట్లుగాక భూతములను నాసంకల్పముచే ధరించియున్నాను. నా ఈశ్వరసంబంధమగు యోగమును చూడుము. ఆ యోగమెట్టిదన్నచో నేను భూతములను పోషించువాడను, వానియందున్నవాడను. వానివలన నాకేమియు ఉపకారములేదు. నాసంకల్పమే భూతములను కల్గజేయునది, అనగా వానిని ధరించియుండునదియును నియమించునది యును. "అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రళయస్తథా ।" (భ.గీ.7-6) ఓఅర్జునా! నేను సకల జగత్తునకు ఉత్పత్తి ప్రళయస్థానమైన వాడను. "మత్తః పరతరం నాన్యత్కించిదస్తి ధనంజయ । మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ ॥" (భ.గీ.7-7) ఓఅర్జునా! నాకంటె గొప్పదియులేదు. ఈ సకలప్రపంచమును దారమున మణులవలె నాయందు కూర్చబడినది. "విష్టభ్యాహమిదం కృత్స్నం ఏకాంశేన స్థితో జగత్ ॥" (భ.గీ.10-42)ఓఅర్జునా! నేనీ సమస్త జగత్తును నా అతిస్వల్పభాగముచేతనే పట్టియున్నాను. "ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః । యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః॥" (భ.గీ.15-17) ఓఅర్జునా! ఎవడు ముల్లోకములను ప్రకృతి జీవుడు ముక్తుడు అను మూటిలోను ఆత్మగా ప్రవేశించి వానిని పోషించుచున్నాడో ఎవడు నాశములేనివాడో, ఈశ్వరుడో అట్టి బద్ధముక్తాత్మలకు ఈశ్వరుడగు మహాపురుషుడు పరమాత్మయని పిలువబడుచున్నాడు. "యస్మాత్క్షర మతీతోऽహమక్షరాదపి చోత్తమః । అతోऽస్మి లోకే వేదే చ ప్రథితః పురుషోత్తమః" (భ.గీ.15-18) ఓ అర్జునా! నేను బద్ధముక్తజీవులకంటెను అధికుడవగుటచే లోకమున వేదమునను పురుషోత్తముడని ప్రసిద్ధుడను. శ్రీవిష్ణుపురాణమున "స సర్వభూతప్రకృతిం వికారాన్ గుణాదిదోషాంశ్చ మునే వ్యతీతః । అతీతసర్వావరణోऽఖిలాత్మా తేనాస్తృతం యద్భువనాన్తరాళే॥" (వి.పు .6-5-83) ఓ మైత్రేయా, సర్వేశ్వరుడు సకలభూతములకును కారణమగు ప్రకృతిని మహదాదివికారములను, సత్త్వరజస్తమో గుణములు మొదలగు దోషములను అతిక్రమించినవాడు. ఆవరణములనన్నిటిని దాటినవాడు. లోకముల మధ్యమందునట్టి అంతరాళమున్ను వానిచే వ్యాపింపబడియున్నది. "సమస్తకల్యాణగుణాత్మకోऽసౌ స్వశక్తిలేశాద్ధృతభూతసర్గః । ఇచ్ఛాగృహీతాభిమతోరుదేహః సంసాధితాశేషజగద్ధితోऽసౌ ॥" (వి.పు. 6-5-84) ఓమైత్రేయా! సర్వేశ్వరుడు కల్యాణగుణములన్నియును సహజముగ కలవాడు. తన శక్తిలేశమాత్రముచే భూతసృష్టిని ధరించియున్నవాడు. తనయిచ్ఛచే గ్రహింపబడిన ఇష్టమగు గొప్ప శరీరము గలవాడు. ఇతడు సకలలోకములయొక్క హితమును సాధించువాడు. "తేజోబలైశ్వర్యమహావబోధ సువీర్యశక్త్యాదిగుణైకరాశిః । పరః పరాణాం సకలా న యత్ర క్లేశాదయస్సన్తి పరావరేశే॥" (వి.పు. 6-5-85) ఓ మైత్రేయా! సర్వేశ్వరుడు తేజస్సు బలము ఐశ్వర్యము మంచివీర్యము శక్తి మొదలగు గుణరాశియైనవాడు. అతడు గొప్పవారికిని గొప్పవాడు. గొప్ప, కొద్ది, భేదములేక అందరికిని ఆత్మయైనవాడు. ఈశ్వరుడగునట్టివానియందు క్లేశాదులేవియునులేవు. "స ఈశ్వరో వ్యష్టిసమష్టి

రూపోఽవ్యక్తస్వరూపః ప్రకటస్వరూపః । సర్వేశ్వరస్సర్వదృక్సర్వవేత్తా సమస్తశక్తిః పరమేశ్వరాఖ్యః॥" (వి.పు. 6-5-86) ఓ మైత్రేయా! అట్టి సర్వేశ్వరుడు వ్యష్టి(సృజింపబడిన) అవస్థలోని సమష్టి(సృజింపబడని) యవస్థలోని జీవులను శరీరముగ గలవాడును, తెలియరాని స్వరూపుడును, వ్యూహాదులచే స్పష్టమైన స్వరూపముగలవాడును, అన్నిటిని నియమించు, చూచు, ఎఱుగువాడై అన్నిశక్తులు గలవాడై, పరమేశ్వరనామము గలవాడును, "సంజ్ఞాయతే యేన తదస్తదోషం శుద్ధం పరం నిర్మలమేకరూపమ్ । సందృశ్యతే వాప్యధిగమ్యతే వా తత్‌జ్ఞానమజ్ఞానమతోఽన్య దుక్తమ్॥" (వి.పు.6-5-87) ఓ మైత్రేయా! ఆ సర్వేశ్వరుడు ఉపాసనారూపమగు ఏజ్ఞానముచే చూడబడునో, దోషములులేనిదియు, పరిశుద్ధమై నిర్మలమైనదై యొకేవిధమగు నదియే జ్ఞానమనబడుచున్నది. దీనికంటె నితరమైనది అజ్ఞానమనబడును "శుద్ధే మహావిభూత్యాఖ్యే పరే బ్రహ్మణి శబ్ద్యతే । మైత్రేయ భగవచ్ఛబ్దస్సర్వకారణకారణే ॥" (వి.పు. 6-5-72) ఓ మైత్రేయా! ఎల్లప్పుడును పరిశుద్ధుడును మహావిభూతియు కారణకారణుడునగు పరబ్రహ్మమును భగవాన్ అనెడి శబ్దము తెల్పుచున్నది. "సంభర్తేతి తథా భర్తా భకారో ర్థద్వయాన్వితః । నేతా గమయితా స్రష్టా గకారార్థస్తథా మునే ॥" (వి.పు.6-5-73) ఓమైత్రేయా! ఉపకరణముల గూర్చుకొనువాడును, స్వామియునని రెండర్థములను భగవచ్ఛబ్దమునందలి భకారము తెల్పుచున్నది. రక్షించువాడును సంహరించువాడును సృజించువాడుననని యిట్లు గకారము తెల్పుచున్నది. "ఐశ్వర్యస్య సమగ్రస్య వీర్యస్య యశసశ్శ్రియః। జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాం భగ ఇతీరణా॥" (వి.పు. 6-5-78) ఓమైత్రేయా! సంపూర్ణైశ్వర్యమును, వీర్యమును, కీర్తియును, సంపత్తును, జ్ఞానమును, వైరాగ్యమును నీ ఆరును భగమని పిలువబడుచున్నవి. "వసంతి తత్ర భూతాని భూతాత్మన్యఖిలాత్మని । స చ భూతేష్వశేషేషు వకారార్థస్తతోఽవ్యయః॥" (వి.పు .6-5-75) ఓమైత్రేయా! భూతములకు ఆత్మైనవాడును, అన్నిటిని శరీరముగ కలవాడునగు ఆతనియందు భూతములు నివసించుచున్నవి, అతడును భూతములన్నిటియందునునున్నాడు. కావున నిర్వికారుడగు ఈశ్వరుడు వకారార్థము. "జ్ఞానశక్తిబలైశ్వర్య వీర్యతేజాంస్యశేషతః। భగవచ్ఛబ్దవాచ్యాని వినా హేయైర్గుణాదిభిః॥" (వి.పు.6-5-79) ఓమైత్రేయా! దుష్టగుణములు మొదలగునవి తప్ప సంపూర్ణమగు జ్ఞానము శక్తి బలము ఐశ్వర్యము వీర్యము తేజస్సుఅనునవి భగవచ్ఛబ్దముచే తెల్పబడుచున్నవి. "ఏవమేష మహాశబ్దో మైత్రేయ భగవానితి । పరమబ్రహ్మభూతస్య వాసుదేవస్య నాన్యగః॥" (వి.పు.6-5-76) ఓమైత్రేయ! ఇట్లు భగవంతుడు అనెడి యీగొప్పశబ్దము పరబ్రహ్మయగు వాసుదేవునికే చెల్లును. మిగిలినవారియందు వర్తింపదు. "తత్ర పూజ్యపదార్థోక్తిపరిభాషాసమన్వితః। శబ్దోఽయం నోపచారేణ హ్యన్యత్ర హ్యుపచారతః॥" (వి.పు.6-5-77) ఓమైత్రేయా! పూజ్యములగు పదార్థములను తెల్పుటతోను, రూఢితోను, కూడిన యీ భగవచ్ఛబ్దము సర్వేశ్వరునియందు అముఖ్యముగ ప్రవర్తించుటలేదు. ఇతరమగుదానియందు అముఖ్యముగ వర్తించును. "సమస్తాశ్శక్తయశ్చైతా నృప యత్ర ప్రవర్తితాః। తద్విశ్వరూపవైరూప్యం రూపమన్యద్ధరేర్మహత్॥" (వి.పు. 6-5-70) ఓ రాజా! ఈశక్తులన్నియు దేనియందు నిలువబడినవో అది జగద్రూపమునకంటె విలక్షణమైనదియు, గొప్పదియునగు విష్ణువుయొక్క మరొకరూపము (దివ్యమంగళవిగ్రహము) "సమస్తశక్తిరూపాణి తత్కరోతి జనేశ్వర। దేవతిర్యఙ్మనుష్యాఖ్యా చేష్టావన్తి విశేషతః॥" (వి.పు.6-5-71) ఓరాజా! సర్వశక్తియుతమగు నారూపము, దేవతలు, తిర్యగ్జంతువులు, మనుష్యులు అనువాని పేర్లను, వ్యాపారవంతములగు రూపములను తన లీలచేతనే చేయుచున్నది. అనగా భగవానుడు ఆ దివ్యమంగళవిగ్రహమునే దేవాద్యవతారరూపములుగా జేయుచున్నాడని యెఱుగునది. "జగతాముపకారాయ న సా కర్మనిమిత్తజా। చేష్టా తస్యాప్రమేయస్య వ్యాపిన్యవ్యాహతాత్మికా॥" (వి.పు.6-5-72) తెలియబడనివాడగు ఆ భగవంతునితో సంబంధించినదియు, అన్నిట వ్యాపించి యుండునది,

హద్దులేని జగద్వ్యాపారము ఉపకారమునకేకాని కర్మకృతముకాదు. "ఏవం ప్రకారమమలం నిత్యం వ్యాపకమక్షయమ్। సమస్తహేయరహితం విష్ణ్వాఖ్యం పరమం పదమ్॥" (వి.పు.1-22-53) ఇట్టిదియు (ముక్తాత్మవంటిదియు), నిత్యనిర్దోషమైనదియు సర్వత్రవ్యాప్తిగలదియు, శరీరహేయరహితమును, విష్ణువనబడు పరమపదము. "పరః పరాణాం పరమః పరమాత్మాత్మసంస్థితః। రూపవర్ణాదినిర్దేశ విశేషణవివర్జితః॥" (వి.పు.1-2-10) పరమాత్మ గొప్పవానికంటెను గొప్పవాడు. దేవాది స్వరూపములు, శ్వేతాదివర్ణములు, నామములు, విశేషణములును, లేనివాడు. "అపక్షయవినాశాభ్యాం పరిణామర్ధిజన్మభిః। వర్జితశ్శక్యతే వక్తుం యస్సదాస్తీతి కేవలమ్॥" (వి.పు.1-2-11) భగవంతుడు క్షయించుటయు, నశించుటయు, వికారమును, వృద్ధియులేనివాడు. ఎల్లప్పుడు నుండువాడని మాత్రము చెప్పదగినవాడు. "సర్వత్రాసౌ సమస్తం చ వసత్యత్రేతి వై యతః। తతస్స వాసుదేవేతి విద్వద్భిః పరిపఠ్యతే॥" (వి.పు. 1-2-12) ఏ హేతువువలన ఈ సర్వేశ్వరుడు అంతట నుండువాడునో, వీనియందు సమస్తమునుకలదో, ఆ హేతువువలన నీతడు వాసుదేవుడని పండితులచే పిలువబడుచున్నాడు. "తద్బ్రహ్మ పరమం నిత్యమజ మక్షరమవ్యయమ్। ఏకస్వరూపం చ సదా హేయాభావాచ్చ నిర్మలమ్॥" (1-2-13) ఆ పరబ్రహ్మము నిత్యమును జన్మలేనిదియు, నాశము వికారములు లేక ఒకే విధమగుస్వరూపము గలదై ఎన్నడును హేయరహితమగుటచే నిర్మలమైనదియును. "తదేవ సర్వమేవైతద్వ్యక్తావ్యక్తస్వరూపవత్। తథా పురుషరూపేణ కాలరూపేణ చ స్థితమ్॥" (వి.పు. 1-2-14) వ్యక్తము నవ్యక్తమునగునట్టి నిదంతయు నా బ్రహ్మమే అది పురుషరూపముగను కాలరూపముగను నున్నది. "ప్రకృతిర్యా మయాఖ్యాతా వ్యక్తావ్యక్త స్వరూపిణీ। పురుషశ్చాప్యుభావేతౌ లీయేతే పరమాత్మని॥" (వి.పు.6-4-39) వ్యక్తావ్యక్తములుగా నాచే చెప్పబడిన ప్రకృతియు పురుషుడును ఈ రెండును పరమాత్మ యందులయమును బొందుచున్నవి. "పరమాత్మా చ సర్వేషామాధారః పరమేశ్వరః। విష్ణునామా స వేదేషు వేదాన్తేషు చ గీయతే॥" (వి.పు. 6-4-40) అన్నిటికి నాధారమైనవాడును, పరమేశ్వరుడును, విష్ణువను పేరుగల పరమాత్మ వేదవేదాన్తములందంతటను చెప్పబడుచున్నాడు. "ద్వే రూపే బ్రహ్మణస్తస్య మూర్తం చామూర్తమేవ చ। క్షరాక్షరస్వరూపే తే సర్వభూతేషు చ స్థితే॥ అక్షరం తత్పరం బ్రహ్మ క్షరం సర్వమిదం జగత్॥" (వి.పు. 1-22-55/56) పరబ్రహ్మమునకు మూర్తమనియు నమూర్తమనియు రెండు రూపములు గలవు. అవి క్షరము అక్షరము స్వరూపముగ గలవి. సర్వభూతములయందు నుండు నాపరబ్రహ్మము అక్షరమనియు, ఏ జగమంతయు క్షరమనియు ననబడును. "ఏకదేశస్థితస్యాగ్నేర్జ్యోత్స్నా విస్తారిణీ యథా। పరస్య బ్రహ్మణశ్శక్తిస్తథేదమఖిలం జగత్॥" (వి.పు.1-22-57) ఒకేచోటనున్నట్టి యగ్నికి తేజోవ్యాప్తి అంతటనుండుట యెట్లో అట్లే పరబ్రహ్మమునకు ఏ జగత్తంతయును శక్తియైనది. "విష్ణుశక్తిః పరా ప్రోక్తా క్షేత్రజ్ఞాఖ్యా తథా పరా। అవిద్యా కర్మసంజ్ఞాన్యా తృతీయా శక్తిరిష్యతే॥" (వి.పు.6-7-61) విష్ణువుయొక్క పరశక్తినిగూర్చి చెప్పబడెను. అతనికి క్షేత్రజ్ఞ అనబడు వేఱొకశక్తియును, కర్మమనబడు అవిద్యారూపమగు మూడవశక్తియును గలవు. "యయా క్షేత్రజ్ఞశక్తిస్సా వేష్టితా నృప సర్వగా। సంసారతాపానఖిలాన వాప్నోత్యతిసన్తతాన్॥" (వి.పు. 6-7-62) క్షేత్రజ్ఞమనబడు శక్తి అవిద్యయనబడు శక్తిచే వ్యాపింపబడినదై మిక్కిలి విరివియైన సంసారదుఃఖములను పొందుచున్నది. "తయా తిరోహితత్వాచ్చ శక్తిః క్షేత్రజ్ఞసంజ్ఞితా। సర్వభూతేషు భూపాల తారతమ్యేన వర్తతే ॥" (వి.పు. 6-7-63) ఓరాజా! అట్టివిద్యచే నావరింపబడిన దగుటచే క్షేత్రజ్ఞమనబడు శక్తి సమస్తప్రాణులందును తారతమ్యముతో గూడినదగుచున్నది. "ప్రధానం చ పుమాంశ్చైవ సర్వభూతాత్మభూతయా । విష్ణుశక్త్యా మహాబుద్ధే వృతౌ సంశ్రయధర్మిణౌ॥ తయోస్సైవ పృథగ్భావకారణం సంశ్రయస్య చ ॥" (వి.పు. 2-7-29/30) ఓ గొప్పబుద్ధిగలవాడా! ఒకే దానివొకటి

యాశ్రయించియుండునట్టి ప్రధానమును పురుషుడును సర్వభూతాంతరాత్మయగు విష్ణుశక్తిచే వ్యాపింపబడి యున్నవి. అట్టి విష్ణుశక్తియే ఆరెంటియొక్క పరస్పరవియోగమునకును సంయోగమునకును కారణమైనది. "యథా సక్తం జలే వాతో బిభర్తి కణికాశతమ్। శక్తిస్సాపి తథా విష్ణోః ప్రధానపురుషాత్మనః॥" (వి.పు. 2-7-31) వాయువు, జలమునందలి తుంపరలననేకములను అసంకీర్ణముగా భరించునట్లు, విష్ణువుయొక్క శక్తియును ప్రకృతిని బద్ధులను, ముక్తులను, భరించుచున్నది. "తదేతదక్షయం నిత్యం జగన్మునివరాఖిలమ్। ఆవిర్భావతిరోభావజన్మనాశవికల్ప వత్॥" (వి.పు.1-22-60) ఓ మునిశ్రేష్ఠా! ఈ జగమంతయును క్షయములేనిది, నిత్యమైనది, ఆవిర్భావ, తిరోభావరూపములగు జన్మనాశముల వికల్పములుగలది.

ఈపైనుదహరింపబడిన స్మృతిపురాణవాక్యములు, పరబ్రహ్మము సహజముగ దోషములేవియు లేనిదనియు, సకల కల్యాణగుణములుగలదనియు జగత్సృష్టిస్థితిసంహారములు జేయుట, లోనప్రవేశించి నియమించుటలు క్రీడార్థముగజేయునదనియు, ప్రతిపాదించి, సర్వావస్థలయందును నీ సకల చిదచిత్పదార్థములు సత్యములేయై, పరబ్రహ్మమునకు శరీరమగుటచే పరబ్రహ్మము సశరీరమని యిట్లు శరీర, రూప, తను, అంశ, శక్తి, విభూతిమొదలగు శబ్దములచేతను, ఆయాశబ్దములతో సామానాధికరణ్యము చేత గన్పరచి పరబ్రహ్మముయొక్క విభూతియగు చిత్పదార్థము స్వస్వరూపముతో నుండుస్థితియు, అచిత్పదార్థసంబంధముచే క్షేత్రజ్ఞుడుగా నుండుస్థితియు, నీ రెంటిని జెప్పి క్షేత్రజ్ఞావస్థయందు పుణ్యపాప రూపకర్మము అవిద్యచే నావరింపబడుటచే చిత్పదార్థము తాను స్వాభావికముగ జ్ఞానస్వరూపమనెడి తలపు లేనిదై అచిత్పదార్థస్వరూపమనెడి తలపుగలదగు చున్నదని ప్రతిపాదించుచున్నవి. కావున నీపైన గన్పరచిన వాక్యములనుబట్టి పరబ్రహ్మము సవిశేష(గుణవిశిష్ట) మనియు, నట్టి పరబ్రహ్మ యొక్క విభూతియగు జగత్తును పరమార్థమనియు తెలియవచ్చుచున్నది.

"ప్రత్యస్తమితభేదమి"త్యత్ర దేవమనుష్యాదిప్రకృతిపరిణామవిశేషసంసృష్టస్యాప్యాత్మనస్స్వరూపం తద్గతభేదరహితత్వేన తద్భేదవాచిదేవాదిశబ్దాగోచరం జ్ఞానసత్తైకలక్షణం స్వసంవేద్యం యోగయుఙ్మనసో న గోచర ఇత్యుచ్యత ఇత్యనేన న ప్రపఞ్చాపలాపః. కథమిదమవగమ్యత ఇతి చేత్తదుచ్యతే, అస్మిన్ ప్రకరణే సంసారైకభేషజతయా యోగమభిధాయ, యోగావయవాన్ ప్రత్యాహారపర్యన్తాంశ్చోక్త్వా ధారణాసిద్ధ్యర్థం శుభాశ్రయం వక్తుం పరస్య బ్రహ్మణో విష్ణోశ్శక్తిశబ్దాభిధేయం రూపద్వయం మూర్తామూర్తవిభాగేన ప్రతిపాద్య, తృతీయశక్తిరూపకర్మాఖ్యావిద్యావేష్టితమచిద్విశిష్టం క్షేత్రజ్ఞం మూర్తాఖ్యవిభాగం భావనాత్రయాన్వయాదశుభమిత్యుక్త్వా ద్వితీయస్య కర్మాఖ్యావిద్యావిరహిణోఽచిద్వియుక్తస్య జ్ఞానైకాకారస్యామూర్తాఖ్యవిభాగస్య నిష్పన్నయోగిధ్యేయతయా యోగయుఙ్మనసోఽనాలమ్బనతయా స్వతశ్శుద్ధివిరహాచ్చ శుభాశ్రయత్వం ప్రతిషిధ్య, పరశక్తిరూపమిద మమూర్తమ్, అపరశక్తిరూపం క్షేత్రజ్ఞాఖ్యమూర్తఞ్చ పరశక్తిరూపస్యాత్మనః క్షేత్రజ్ఞతాపత్తిహేతుభూత తృతీయశక్త్యాఖ్యకర్మ రూపావిద్యా చేత్యేతచ్ఛక్తిత్రయాశ్రయో భగవదసాధారణమ్ 'ఆదిత్యవర్ణమి'త్యాది వేదాన్తసిద్ధం మూర్తరూపం శుభాశ్రయ ఇత్యుక్తమ్. అత్ర పరిశుద్ధాత్మస్వరూపస్య శుభాశ్రయతానర్హతాం వక్తుమ్. 'ప్రత్యస్తమితభేదం య'దిత్యుచ్యతే, తథాహి- "న తద్యోగయుజా శక్యం నృప చిన్తయితుం యతః। ద్వితీయం విష్ణుసంజ్ఞస్య యోగిధ్యేయం పరం పదమ్॥ సమస్తాశ్శక్తయశ్చైతా నృప యత్ర ప్రతిష్ఠితాః। తద్విశ్వరూపవైరూప్యం రూపమన్యద్ధరేర్మహ"దితి చ వదతి. తథా చతుర్ముఖసనకసనన్దనాదీనాం జగదన్తర్వర్తినామ విద్యావేష్టితత్వేన శుభాశ్రయతానర్హతాముక్త్వా బద్ధానామేవ పశ్చాద్యోగేనోద్భూతబోధానాం స్వస్వరూపాపన్నానాఞ్చ స్వతశ్శుద్ధి విరహాద్భగవతా శౌనకేన శుభాశ్రయతా నిషిద్ధా: "ఆ బ్రహ్మస్తమ్బపర్యన్తా జగదన్తర్వ్యవస్థితాః। ప్రాణినః కర్మజనితసంసారవశ వర్తినః॥ యతస్తతో న తే ధ్యానే ధ్యానినాముపకారకా। అవిద్యాన్తర్గతాస్సర్వే తే హి సంసారగోచరాః॥ పశ్చాదుద్భూతబోధాశ్చ ధ్యానేనైవోపకారకాః। నైసర్గికో న వై బోధస్తేషామప్యన్యతో యతః॥ తస్మాత్తదమలం బ్రహ్మ నిసర్గాదేవ బోధవతి"త్యాదినా పరస్య బ్రహ్మణో విష్ణోస్స్వరూపం స్వాసాధారణమేవ శుభాశ్రయ ఇత్యుక్తమ్; అతోఽత్ర న భేదాపలాపః ప్రతీయతే.

'ప్రత్యస్తమితభేదం' అను శ్లోకమున ప్రకృతి పరిణామరూపమగు దేవ మనుష్యాది శరీరములతో గూడియున్న ఆత్మ స్వరూపము నిజమునకు ఆ శరీరభేదములు లేనిదిగాన నట్టి భేదములనుతెల్పు దేవమనుష్యాది శబ్దములచే

తెల్పదగినదికాదనియు, జ్ఞాన సత్తువలు స్వరూపముగకలదనియు, ఆత్మవేద్యమనియు, యోగాభ్యాసారంభదశలో నుండువారిచే తెలియదగినది కాదనియు తెల్పబడెను. కావున నింతమాత్రముచే ప్రపంచము లేనేలేదని చెప్పబడలేదు.

అద్వైతి-ఇట్లుగ నెట్లు తెలియదగును?

భాష్య - చెప్పెదను. ఈ ప్రకరణమున సాంసారికదుఃఖములను తొలగించుటకై ముఖ్యౌషధముగను, యోగమును ['యోగశ్చిత్తవృత్తి నిరోధః' అను సూత్రముచే యోగమనగా చిత్తవృత్తినిరోధమని పతంజలి మహర్షి చెప్పియుండెను. అంతఃకరణాదులుగ చెప్పబడినదే చిత్తము. దీనివృత్తులు ప్రమాణము, విపర్యయము, వికల్పము, నిద్ర, స్మృతియని ఐదు. ప్రత్యక్ష అనుమాన శబ్దములే ప్రమాణములు. ముత్యపుచిప్పను రజతమనుకొనినట్లు ఒకదానిని మరొకటిగ భ్రమించుట విపర్యయమనబడును. నిజముగ లేనివై శబ్దమాత్రకల్పితములగు విషయముల జ్ఞానము అనగా నట్టియూహ వికల్పము. ఇంద్రియవ్యాపారముల ఉపరతిని నిద్ర యందురు. పూర్వమనుభవించిన దానిని తలపునకు తెచ్చునది స్మృతి. ప్రమాణసిద్ధములైన ప్రత్యక్షాది జ్ఞానములచేతను, విపర్యయజనిత భ్రమలచేతను, వికల్పసంభవములగు ఊహల చేతను, నిద్రాగతములగు నానావిధస్వప్నములచేతను, స్మృతిసమానీతములగు పూర్వానుభూతబహువిషయములచేతను చిత్తమెడతెగక చలించుచు స్థిమితములేక యుండును. కానదానికి నిలకడ కుదుర్చుటకు ఆ వృత్తులందు నిల్పవలెను. ఇట్లాచరింపవలసిన యోగమునకు యమ,నియమ,ఆసన,ప్రాణాయామ,ప్రత్యాహార,ధారణ,ధ్యాన, సమాధులని యెనిమిది అంగములు గలవు. వానిలో మొదటియైదును బాహ్యాంగములు. మిగిలినమూడు సంయమ మని ఒకేపేరున చెప్పబడును. అహింస, సత్యము, అస్తేయము, బ్రహ్మచర్యము, అపరిగ్రహము, అనునవి యమములు. శౌచము, సంతసము, తపస్సు, స్వాధ్యాయము, ప్రణిధానము,అనునవి నియమములు. చిత్తముయొక్క నిలుకడకును సంతుష్టికిని పద్మాసనము, భద్రాసనము, వీరాసనము, మొదలగు ఆసనములావశ్యకములు. ఈ ఆసనములలో దేనినైన గైకొనజాలినపుడు శీతోష్ణాదిద్వంద్వములుగాని క్షుత్పిపాసాదులుగాని బాధింపవు. తగిన ఆసనమునుగైకొని ప్రాణాయామము నుష్ఠింపవలెను. వెలుపలివాయువును లోనకు పీల్చుట శ్వాసము, లోపలివాయువును వెలుపలకు విడుచుట ప్రశ్వాసము. ఈ రెంటియొక్క సంచరణము లేకుండుటయే ప్రాణాయామము. వీనినే రేచకపూరకములందురు. కుండలోని నీటివలె ప్రాణవాయువును నిశ్చలముగ నుండునట్లు స్తంభించుట కుంభకమనబడును. శ్వాసగతులచే లోపలి చిత్తమును చలించుచుండునుగాన దానిని నిలుపుటచే చిత్తమును వృక్షమువలె నిశ్చలమగును. శ్వాసమే జీవితము. శ్వాసనిర్గమనమే మరణము. కావున జీవితమునకై శ్వాసబంధరూపమగు ప్రాణాయామము ఉపయుక్తము. ఇట్లు ప్రాణాయామముచే వాయువును వశముచేసికొని చిత్తమునకు నిలుకడ ఏర్పఱచినతర్వాత ప్రత్యాహారము ననుష్ఠింపవలెను. ఇంద్రియములు విషయములతో సంబంధించకపోవుటచే అవికృత స్వరూపమగు చిత్తమును అనుకరించుట ప్రత్యాహారము. యమాదులచే సంస్కృతమైన చిత్తమెట్లు విషయసంబంధము లేకుండునో అట్లే ఇంద్రియములు నుండుట ప్రత్యాహారమని భావము. చిత్తమును నిరోధించినపుడు దాని వశవర్తులైన ఇంద్రియములును నిరుద్ధములగుట సహజము. తాబేలు తన అవయవములులోనికి ముడుచుకొనునట్లు ఈ ప్రత్యాహారమున ఇంద్రియములు విషయములందు వ్యాపృతములు కానీయక లోపలికి ఆకర్షించి చిత్తమునందు నెలకొల్పబడును. ఈ అంగములైదింటిని దాటిన పిదప సంయమము ననుష్ఠింపవలెను. అందు మొదటిదగు ధారణయందు చిత్తము సమాధికి యోగ్యమగుటకై నాభిచక్రము, హృదయపుండరీకము నాశికాగ్రము మొదలగు బాహ్యదేశముల యందు ఇంద్రియములద్వారా స్థిరముగ నెలకొల్పబడును. క్రమేక ధారణయనగా

ప్రదేశబంధమనుట. బాహ్యవిషయములనుండి ఆంతరమై ధ్యేయమైన ఆత్మయందు నెలకొల్పుట ధ్యానము. ఇతరప్రత్యయములు లేక ఆత్మవిషయమగు ఏకాగ్రప్రత్యయమే ధ్యానము. ఇందు చిత్తము ఆత్మయందు నెలకొనియుండును. పిదప సమాధి కల్గును. సమాధి అనగా భావన- అనగా ఇతరవిషయముల పరిహరించి భావింపవలసిన విషయమును మాత్రము మిక్కిలిగ చిత్తమునజేర్చుట. భావ్యములగు విషయములు యోగశాస్త్ర ప్రకారము ఈశ్వరుడు పురుషుడు, ప్రకృతియు, తద్వికారములునగును. ఈ సమాధి సంప్రజ్ఞాతము అసంప్రజ్ఞాతము అని ద్వివిధము. చిత్తమేకాగ్రమై - అనగా భావ్యమైన పురుషునియందే నెలకొన్నదై బాహ్యవిషయములగు ప్రమాణాది వృత్తుల నిరోధించుట సంప్రజ్ఞాతము. ఇందు స్థూలములైన పృథివ్యాదులను గూర్చియు, సూక్ష్మములగు తన్మాత్రాంతఃకరణముల గూర్చియు రజస్తమోలేశముగల సత్త్వమును గూర్చియు, రజస్తమోలేశానభిభూతమైన సత్త్వమాత్రమును గూర్చియు గల్గు భావనలవలననిది సవితర్కసవిచార సానందసాస్మితములని నాల్గువిధములు. బుద్ధిరూపమగు సత్త్వమును పురుషుడు నొకటియేయను భ్రమము నశించి, యిందు 'సత్త్వపురుషాన్యథాఖ్యాతి' అనగా రెండును వేఱువేఱను జ్ఞానము కల్గును. మరియు ఇందు చిత్తమున ప్రమాణాది వృత్తిజన్యములగు వికారములెల్ల నశించినను చిత్తమునశింపక పురుషునియందు నెలకొనియుండును. కనుక నిది సబీజసమాధి యనబడును. సకలవృత్తులును నిరుద్ధములుకాగా సంస్కారమాత్రశేషము గలది అసంప్రజ్ఞాతము. ఇట్లు వివేకఖ్యాతి యనగా భేదజ్ఞానము పరిపక్వముకాగా సమస్తక్లేశ బీజములు నశించి చిత్తమును నశించును. అనగా కార్యకారణాత్మకములైన ప్రకృతి వికారములెల్ల ప్రధానమందు లయించును. ఎట్లన, చిత్తముయొక్క వ్యుత్థాన నిరోధములందు గల్గుసంస్కారములెల్ల చిత్తమునందు చిత్తము అస్మితయందు అస్మిత బుద్ధియందు, బుద్ధి ప్రధానమందును లయించును. అపుడు సత్త్వాదిగుణములు పురుషుని పురుషార్థమునకై వర్తించుట మాని తీసిపోవగా మరల బుద్ధితో సంబంధములేనిదై కేవల స్వరూపప్రతిష్ఠమైయుండు ఆత్మస్థితియే కైవల్యము. ఇది "పురుషార్థశూన్యానాం గుణానాం ప్రతిప్రసవః కైవల్యం స్వరూపప్రతిష్ఠా వా చితిశక్తిః" అని సిద్ధిద్వయరూపముగ చెప్పబడినది. ఇందు చిత్తమున్ను నశించుటచే నిది నిర్బీజమనబడును.

ఇట్లు అష్టాంగయుక్తయోగానుష్ఠానముచే క్లేశాదులు నశించి యభ్యాసవైరాగ్యములచే మధుమతి, మధుప్రతీక, విశోక, సంస్కారశేషత అని సమాధులు లభించును. సంస్కారశేషతయే అసంప్రజ్ఞాతము. వీనివలన భూత భవిష్యత్ విషయజ్ఞానము, మనోవేగము, ప్రకృతివికారము లెల్ల వశముచేసికొనుట అణిమాదిసిద్ధులు మొదలగునవి సిద్ధించును. ఇవి సబీజసమాధియొక్క ఫలములేగాన శ్లాఘ్యములుగావు. నిర్బీజసమాధివలననే ఉపాదేయమగు కైవల్యము సిద్ధించును.] పేర్కొని, ప్రత్యాహారము పర్యంతము యోగావయవములను జెప్పి, ధారణాసిద్ధికిగాను శుభాశ్రయమగు వస్తువును జెప్పుటకై పరబ్రహ్మమగు విష్ణువుయొక్క శక్తియనబడు మూర్త అమూర్తమనబడు రూపద్వయమును విభజించి, మూడవశక్తియగు కర్మమనబడు నవిద్యచే నావరింపబడినట్టియు, అచిత్పదార్థముతో గూడినట్టియు, క్షేత్రజ్ఞమనబడు మూర్తవిభాగము భావనాత్రయముతో [కర్మబ్రహ్మ ఉభయ భావనలు భావనాత్రయమనబడును. కర్మలనాచరించవలెననెడి యుద్దేశ్యము కర్మభావనయనబడును. అది కలవారు దేవమనుష్యాదులు. పరబ్రహ్మోపాసనము జేయవలెననెడి ఉద్దేశ్యము బ్రహ్మభావన యనబడును. అది కలవారు సనందనాదులు. కర్మమును బ్రహ్మోపాసనమును నీ రెండును అనుష్ఠింపవలెననెడి యుద్దేశ్యము ఉభయభావన యనబడును. ఇది కలవారు చతుర్ముఖాదులు.] గూడియున్నందున అశుభమనిజెప్పి రెండవదగు అమూర్తవిభాగము కర్మమనబడునట్టి అవిద్యలేనిదియును,అచిత్పదార్థముతో సంబంధించి యుండనిదియునై కేవలజ్ఞానస్వరూపమే ధ్యానింపదగినదగుటచే క్రొత్తగా యోగాభ్యాసము నారంభించినవారి మనస్సునకు

విషయముకానందునను, స్వతశ్శుద్ధిలేనిదైనందున, శుభాశ్రయము కాదగదని నిశ్చయించి, తర్వాత పరశక్తిరూపమైన ఈ అమూర్తవిభాగముతో అపరశక్తిరూపమై క్షేత్రజ్ఞమనబడు మూర్తవిభాగముతోను, పరశక్తిరూపమగునట్టి ఆత్మకు క్షేత్రజ్ఞత్వము (శరీరసంబంధమును) కలగజేయునదియు మూడవశక్తియునగు కర్మమనబడు అవిద్యతోను, అనగా ఈ మూడు శక్తులతోను గూడియుండునదియు, భగవానునికి మాత్రమే యుండునదిగ 'ఆదిత్యవర్ణమ్' ఇత్యాదిశ్రుతులయందు ప్రసిద్ధమైనట్టి మూర్తరూపము శుభాశ్రయమని చెప్పబడెను.

ఈ సందర్భమున పరిశుద్ధాత్మయొక్క స్వరూపము శుభాశ్రయముగాదని 'ప్రత్యస్తమితభేదమ్' అనుశ్లోకము తెల్పుచున్నది. ఎట్లన "న తద్యోగయుజా శక్యం నృప చిన్తయితుం యతః" (వి.పు.6-7-55) ఓ రాజా! అమూర్తవిభాగము యోగాభ్యాసము నూతనముగ నారంభించిన వానిచే చింతింపదగినదికాదు. ఏలనన, "ద్వితీయం విష్ణుసంజ్ఞస్య యోగిధ్యేయం పరం పదమ్।" (వి.పు.6-7-69) విష్ణువనబడు పరబ్రహ్మయొక్క రెండవశక్తియగు అమూర్తవిభాగము యోగాభ్యాసమున నైపుణ్యము గలవారిచే ధ్యానింపదగినది. కావున "సమస్తాశ్శక్తయశ్చైతా నృప యత్ర ప్రతిష్ఠితాః। తద్విశ్వరూపవైరూప్యం రూపమన్యద్ధరేర్మహత్॥" (వి.పు. 6-7-70) ఓ రాజా! ఈశక్తులన్నియు దేనియందు నిల్చియున్నవో, అది విశ్వరూపమునకంటెను విలక్షణమైనదియు విష్ణువుయొక్క మరొక గొప్పరూపమనిగదా చెప్పబడెను.

అట్లే చతుర్ముఖసనకసనందనాదులును ఈ బ్రహ్మాండములోపల నుండువారగుటచే నవిద్యచే నావరింపబడినవారు, కావున వారును శుభాశ్రయము కాదగరనియు కాలాంతరమున యోగాభ్యాస మూలముగ జ్ఞానమును కల్గజేసుకొని వారుగాని స్వస్వరూపమును బాగుగనెరిగిన వారుగానియగు బద్ధాత్మలును స్వతఃశుద్ధిలేనివార్రగుటచే శుభాశ్రయములు కాదగరనియును శ్రీశౌనకమహర్షి చెప్పి యున్నారు. ఎట్లన "ఆబ్రహ్మ స్తమ్బపర్యన్తా జగదన్తర్వ్యవస్థితాః। ప్రాణినః కర్మజనితసంసారవశవర్తినః ॥" (వి.ధ.104-23) పిపీలికాది బ్రహ్మపర్యంతము జగత్తులోనుండెడి సకలప్రాణులును కర్మమువలన గల్గిన సంసారవశమున నుండునవి. "యతస్తతో న తే ధ్యానే ధ్యానినాముపకారికాః। అవిద్యాన్తర్గతాస్సర్వే తే హి సంసారగోచరాః॥" (వి.ధ.104-24) మఱియు నవియన్నియును అవిద్యతో జేరినవైనందున సంసారగోచరములు. కావుననవి యోగుల ధ్యానమున నుపయోగపడవు. "పశ్చాదుద్భూతబోధాశ్చ ధ్యానేనైవోపకారకాః। నైసర్గికో న వై బోధస్తేషామప్యన్యతో యతః॥" (వి.ధ.104-25) కొంతకాలముపైన కల్గిన జ్ఞానముకలవారైనను ధ్యానమున నుపయోగపడరు. ఏలనన, వారితెలివి స్వభావసిద్ధము గాదు. అది మరొకనివలన వచ్చినదికదా! "తస్మాత్తదమలం బ్రహ్మ నిసర్గాదేవ బోధవత్।" (వి.ధ. 104-26) కావున ఆ నిర్మలమైన బ్రహ్మమే స్వభావసిద్ధమగు జ్ఞానముకలది.

పరబ్రహ్మమనబడు విష్ణువుయొక్క అసాధారణమగు రూపము శుభాశ్రయమని ఈపైన గన్పఱచిన గ్రన్థసందర్భమున తెల్పబడెను.కావున భేదమును నిషేధించియున్నట్లు ఇందెచ్చటను గానబడదు.

'జ్ఞానస్వరూపమి'త్యత్రాపి జ్ఞానవ్యతిరిక్తస్యార్థజాతస్య కృత్స్నస్య న మిథ్యాత్వం ప్రతిపాద్యతే, జ్ఞానస్వరూపస్యాత్మనో దేవమనుష్యాద్యర్థాకారేణావభాసో భ్రాన్తిరిత్యేతావన్మాత్రవచనాత్. న హి శుక్తికాయా రజతతయావభాసో భ్రాన్తిరిత్యుక్తే జగతి కృత్స్నం రజతజాతం మిథ్యా భవతి. జగద్బ్రహ్మణోస్సామానాధికరణ్యేన ఐక్యప్రతీతేః, బ్రహ్మణో జ్ఞానస్వరూపస్యార్థాకారతా భ్రాన్తిరిత్యుక్తే సతి అర్థజాతస్య కృత్స్నస్య మిథ్యాత్వముక్తం స్యాదితి చేత్, తదసత్, అస్మిన్ శాస్త్రే పరస్య బ్రహ్మణో నిరస్తనిరస్తాజ్ఞానాదినిఖిలదోషగన్ధస్య సమస్తకల్యాణగుణాత్మకస్య మహావిభూతేః ప్రతిపన్నతయా తస్య భ్రాన్తిదర్శనాసంభవాత్. సామానాధికరణ్యేనైక్యప్రతిపాదనఞ్చ బాధాసహమవిరుద్ధం చేత్యనన్తరమేవోపపాదయిష్యతే. అతోఽయమపి శ్లోకో నార్థస్వరూపస్య బాధకః.

'జ్ఞానస్వరూపమ్' (వి.పు.6-7-55) అను శ్లోకము జ్ఞానముతప్ప తక్కిన పదార్థములన్నియును మిథ్యయని

ప్రతిపాదించుచుండలేదు. అయితే జ్ఞానస్వరూపమగు ఆత్మ దేవమనుష్యాద్యాకారముగా తెలియవచ్చుట భ్రాంతి అని మాత్రమే యీ శ్లోకమున చెప్పబడెను. ముత్యపుచిప్ప వెండిగా తోచుట మిథ్యయన్నంత మాత్రముచే లోకమునందెచ్చటను వెండిలేదని చెప్పినట్లగునా? కాదే?

అద్వైతి- జగద్బ్రహ్మలకు సామానాధికరణ్యమును చెప్పియున్నందున, జగత్తన్నను బ్రహ్మమన్నను ఒకే వస్తువుగా తెలియవచ్చుచున్నది. అందుచే జ్ఞానస్వరూపమగు బ్రహ్మమును ఘటపటాదిపదార్థ స్వరూపమునుగా గొనుట భ్రాంతియన్నచో, ఘటపటాది పదార్థములెల్లను మిథ్యయని చెప్పినట్లుకాదా?

భాష్య- అట్లనరాదు. ఏలనన, విష్ణువనబడు పరబ్రహ్మము దోషములేవియు నెంతమాత్రము లేనివాడనియు, సమస్తకల్యాణ గుణాత్మకుడనియు, మహావిభూతిగలవాడనియును వేదాంతశాస్త్రమువలన తెలియవచ్చుచున్నది గదా! ఇట్లుండ నదంతయు మిథ్యయని తెలియుట అసంభవము. సామానాధికరణ్యముచే నైక్యము చెప్పబడినను, అట్లుచెప్పుటచే బాధగాని విరోధముగాని యేదియును లేదని యికపై ఉపపాదింపబడును. కావున నీ శ్లోకము ఘటపటాది పదార్థజాతము నెంతమాత్రము బాధించునదిగాదు.

తథా హి 'యతో వా ఇమాని భూతాని జాయన్తే, యేన జాతాని జీవన్తి, యత్ప్రయన్త్యభిసంవిశన్తి, తద్విజిజ్ఞాసస్వ, తద్బ్రహ్మేతి జగజ్జన్మాదికారణం బ్రహ్మేత్యవసితే సతి, 'ఇతిహాసపురాణాభ్యాం వేదం సముపబృంహయేత్। బిభేత్యల్పశ్రుతాద్వేదో మామయం ప్రతరిష్యతీ'తి శాస్త్రేణార్థస్య ఇతిహాసపురాణాభ్యాముపబృంహణం కార్యమితి విజ్ఞాయతే. ఉపబృంహణం నామ విదితసకలవేదతదర్థానాం స్వయోగమహిమసాక్షాత్కృతవేదతత్త్వార్థానాం వాక్యైస్స్వావగతవేదవాక్యార్థ వ్యక్తీకరణమ్. సకలశాఖాగతస్య వాక్యార్థస్యాల్పభాగశ్రవణాద్దురవగమత్వేన తేన వినా నిశ్చయాయోగాదుపబృంహణం హి కార్యమేవ.

అదెట్లన, ''యతో వా ఇమాని భూతాని జాయన్తే, యేన జాతాని జీవన్తి । యత్ప్రయన్త్యభిసంవిశన్తి తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మేతి॥'' (తై.బృ.1) దేని వలన పృథివ్యాది సమస్తభూతములును పుట్టుచున్నవో, దేనివలన పుట్టినవెల్ల రక్షితముగానున్నవో, దేనియందవియన్నియును లయించుచున్నవో దానిని బ్రహ్మమునుగా నెఱుగుము. అనుశ్రుతివాక్యమువలన జగజ్జన్మాదులకు కారణభూతమైనది బ్రహ్మమని నిశ్చితము. ఇట్లుండ, ''ఇతిహాస పురాణాభ్యాం వేదం సముపబృంహయేత్। బిభేత్యల్పశ్రుతాద్వేదో మామయం ప్రతరిష్యతి॥'' (భా.ఆ.1-273) ఇతిహాసపురాణములద్వారా వేదార్థములను విశదీకరించుకొనునది. ఏలనన, నన్నీతడు వంచించునని అనగా నపార్థముచేయునని వేదము అల్పజ్ఞాను లనుండి భయపడుచున్నది.

ఇతిహాసపురాణములద్వారా వేదార్థమును వివరణముచేసికొనవలెనని యీపైనగనబఱచిన శాస్త్రవాక్యము లనుబట్టి తెలియవచ్చుచున్నది.సకలవేదార్థములనెఱిగి తమ యోగమహిమచే వేదముల తత్త్వార్థములను సాక్షాత్కరించిన మహాత్ములయొక్క వాక్యములచే తానెఱిగిన వేదవాక్యముల యర్థమును స్పష్టపఱచుకొనుట ఉపబృంహణమనబడును. ఏలనన, వేదశాస్త్రములయొక్క ఏదోయొక భాగమును చదివినమాత్రముచే నన్ని భాగములందలి అర్థమును గ్రహించుట యసంభవము. కావున నట్టి ఉపబృంహణముయొక్క సాయము లేకుండ నట్టి యర్థమును నిశ్చయించుట యశక్యము.అందుచే నుపబృంహణము తప్పక చేయవలసినదియేయని సిద్ధమగుచున్నది.

తత్ర పులస్త్యవసిష్ఠవరప్రదానలబ్ధపరదేవతాపారమార్థ్యజ్ఞానవతో భగవతః పరాశరాత్ స్వావగతవేదార్థోపబృంహణమిచ్ఛన్ మైత్రేయః పరిపప్రచ్ఛ- 'సోఽహమిచ్ఛామి ధర్మజ్ఞ శ్రోతుం త్వత్తో యథా జగత్। బభూవ భూయశ్చ యథా మహాభాగ భవిష్యతి॥ యన్మయఞ్చ జగద్బ్రహ్మన్ యతశ్చైతచ్చరాచరమ్। లీనమాసీద్యథా యత్ర లయమేష్యతి యత్ర చే'త్యాదినా. అత్ర బ్రహ్మస్వరూపవిశేషతద్విభూతిభేదప్రకారతదారాధనస్వరూపఫలవిశేషాశ్చ పృష్టాః. బ్రహ్మస్వరూపవిశేషప్రశ్నేషు 'యతశ్చైతచ్చరా

చరమి'తి నిమిత్తోపాదనయోః పృష్టత్వాత్ 'యన్మయ'మిత్యనేన సృష్టిస్థితిలయకర్మభూతం జగత్ కిమాత్మకమితి పృష్టమ్. తస్య చోత్తరం 'జగచ్చ స' ఇతి. ఇదఞ్చ తాదాత్మ్యమన్తర్యామిరూపేణాత్మతయా వ్యాప్తికృతమ్, న తు వ్యాప్యవ్యాపకయోర్వస్త్వైక్య కృతమ్; యన్మయమితి ప్రశ్నస్యోత్తరత్వాజ్జగచ్చ స ఇతి సామానాధికరణ్యస్య. యన్మయమితి మయడత్ర న వికారార్థః, పృథక్ప్రశ్నవైయర్థ్యాత్. నాపి ప్రాణమయాదివత్ స్వార్థికః, 'జగచ్చ స ఇత్యుత్తరానుపపత్తేః. తదా హి విష్ణురేవేత్యుత్తరమభవిష్యత్. అతః ప్రాచుర్యార్థ ఏవ', 'తత్ప్రకృతవచనే మయడితి మయట్. కృత్స్నఞ్చ జగత్ తచ్ఛరీరతయా తత్ప్రచురమేవ, తస్మాద్యన్మయమిత్యస్య ప్రతివచనం జగచ్చ స ఇతి సామానాధికరణ్యం జగద్బ్రహ్మణోశ్శరీరాత్మభావ నిబన్ధనమితి నిశ్చీయతే.

మైత్రేయుడనుమహర్షి, తానుచదివిన వేదముల అర్థమును తెల్సికొన నిచ్ఛగల్గి, పులస్త్యవసిష్ఠుల వరప్రదానముచే పరదేవతా స్వరూపమును యదార్థముగ నెఱిగిన పరాశరమహర్షి యొద్దకుబోయి వినయముతో నిట్లనెను. "సోऽహమిచ్ఛామి ధర్మజ్ఞ శ్రోతుం త్వత్తో యథా జగత్। బభూవ భూయశ్చ యథా మహాభాగ భవిష్యతి॥" (వి.పు.1-1-4) ఓ ధర్మజ్ఞా! ఈ జగత్తు ముందెట్లుండెను? ఇకపై నెట్లుండగలదు? దీనిని తమవలన నెఱుగ గోరుచున్నాను. "యన్మయం చ జగద్బ్రహ్మన్ యుతశ్చైతచ్చరాచరమ్। లీనమాసీద్యథా యత్ర లయమేష్యతి యత్ర చ॥" (వి.పు. 1-1-5) ఓబ్రాహ్మణశ్రేష్ఠుడా! ఈ స్థావరజంగమ విశిష్టమగు జగత్తు దేనిచేనంతట వ్యాపింపబడినది? దేని వలన నది కల్గుచున్నది? దేనియందది యెట్లు లయమగుచున్నది? ఈ మొదలగు శ్లోకముల బ్రహ్మనుగూర్చియు నట్టి బ్రహ్మముయొక్క విభూతినిగూర్చియు, దాని భేదములను గూర్చియు, నదియుండు విధమునుగూర్చియు, బ్రహ్మముయొక్క ఆరాధనమును గూర్చియు, ఆ యారాధనముయొక్క స్వరూపమునుగూర్చియు, దానిఫలమునుగూర్చియు ప్రశ్నింపబడెను.

బ్రహ్మస్వరూపవిశేషమునుగూర్చి ప్రశ్నించు సందర్భమున, నీ పైన గనఁబఱచిన శ్లోకమున యతశ్చైతచ్చరాచరమ్ = దేనివలన నీ చరాచరము కలుగుచున్నది అనుటచే నీ జగత్తుయొక్క నిమిత్తోపాదాన కారణములనుగూర్చి ప్రశ్నింపబడెను.కావున యన్మయం అనుదానిచేనట్లు సృష్టిస్థితి లయములను బొందునట్టి జగత్తు దేనిని యాత్మగాగల్గియున్నది? యని ప్రశ్నింపబడెను.

శ్రీపరాశరులు సమాధానముగ జగచ్చ సః = ఆ పరబ్రహ్మము జగత్తు అని చెప్పెను. పరబ్రహ్మము అంతరాత్మగా జగత్తున వ్యాపించియుండుటచే జగత్తునకును బ్రహ్మమునకును సామానాధికరణ్యము (ఐక్యము) చెప్పబడెను. కాని వ్యాపింపబడు జగత్తును వ్యాపించు బ్రహ్మమును ఒకే వస్తువుగ చెప్పియుండలేదు. యన్మయం = దేనిచే వ్యాపింపబడినది? అను ప్రశ్నకుకదా జగచ్చసః అని సమాధానము. యన్మయం అనుచో మయట్ ప్రత్యయము వికారార్థమున అనగా కల్గిన దనెడి యర్థమును తెల్పుటకై వచ్చినదికాదు. అట్లగుచో నీ జగత్తుదేనివలన కల్గినది? అనుట నిరర్థకము. అది ప్రాణమయః మొదలగు శబ్దములందువలె స్వార్థికమును (వేరొక అర్థము లేనిది) కాదు. అగుచో జగచ్చసః అనుట వ్యర్థము. అగుచో విష్ణువే యని సమాధానముండవలెను.

కావున యన్మయం అను శబ్దమునందలి మయట్ ప్రత్యయము ప్రాచుర్యార్థమున వచ్చినదని యర్థము. 'తత్ప్రకృతవచనే మయట్' (అష్టా.5-4-21) అను సూత్రముచే పాణిని ప్రాచుర్యార్థమున విధించెను. ఈ సకలజగత్తును సర్వేశ్వరునికి శరీరభూతమగుటచే నది సర్వేశ్వరునిచే వ్యాపింపబడినదియే గాన జగద్బ్రహ్మలకు శరీరాత్మభావమును బట్టి యన్మయమ్ అను ప్రశ్నకు 'జగచ్చ సః' అని సమాధానము తగియున్నది.

అన్యథా నిర్విశేషవస్తుప్రతిపాదనపరే శాస్త్రేऽభ్యుపగమ్యమానే సర్వాణ్యేతాని ప్రశ్నప్రతివచనాని న సంగచ్ఛన్తే. తద్వివరణరూపం కృత్స్నఞ్చ శాస్త్రం న సంగచ్ఛతే, తథా హి సతి ప్రపఞ్చభ్రమస్య కిమధిష్ఠానమిత్యేవంరూపస్య ఏకస్య ప్రశ్నస్య నిర్విశేషజ్ఞానమాత్రమిత్యేవంరూపమేకమేవోత్తరం స్యాత్. జగద్బ్రహ్మణోరేకద్రవ్యత్వపరే చ సామానాధికరణ్యే సత్యసంకల్పత్వాది కల్యాణగుణైకతానతా నిఖిలహేయప్రత్యనీకతా చ బాధ్యేత, సర్వాశుభాస్పదఞ్చ బ్రహ్మ భవేత్. ఆత్మశరీరభావ ఏవేదం

సామానాధికరణ్యం ముఖ్యవృత్తమితి స్థాప్యతే. అతో 'విష్ణోస్సకాశాదుద్భూతం జగత్తత్రైవ చ స్థితమ్। స్థితిసంయమకర్తాసౌ జగతోఽస్య జగచ్చ సః' ఇతి సంగ్రహేణోక్తమర్థం 'పరః పరాణా'మిత్యారభ్య విస్తరేణ వక్తుం పరబ్రహ్మభూతం భగవన్తం విష్ణుం స్వేనైవ స్వరూపేణావస్థితమ్ 'అవికారాయే'తి శ్లోకేన ప్రథమం ప్రణమ్య తమేవ హిరణ్యగర్భస్యావతారశఙ్కరరూప త్రిమూర్తిప్రధాన కాలక్షేత్రజ్ఞసమష్టివ్యష్టి రూపేణావస్థితఞ్చ నమస్కరోతి. తత్ర 'జ్ఞానస్వరూప'మిత్యయం శ్లోకః క్షేత్రజ్ఞవ్యష్ట్యాత్మనావస్థితస్య పరమాత్మనస్స్వభావమాహ. తస్మాన్నాత్ర నిర్విశేషవస్తుప్రతీతిః.

కాక, శాస్త్రము అవిశేషవస్తువును ప్రతిపాదించుచున్నచో పై ప్రశ్నోత్తరములు పొసగవు. అట్లగుచో ప్రపంచమనెడి భ్రమకు ఆధారమేది? యనిప్రశ్నయును నిర్విశేషచిన్మాత్రమని సమాధానమును యుండవలెను గదా? జగచ్చ సః అనుచోట సామానాధికరణ్యముచే జగద్బ్రహ్మలొకే వస్తువనుట తాత్పర్యమగుచో బ్రహ్మము సత్యసంకల్పత్వాదిగుణ విశిష్టమగుటయు హేయప్రత్యనీక మనియు ననుట బాధించును.మరియు బ్రహ్మము అశుభములన్నిటికిని ఉనికిపట్టగును. కావున సామానాధి కరణ్యమునకు శరీరాత్మభావమే ప్రధానమని నిశ్చయము.

"విష్ణోస్సకాశాదుద్భూతం జగత్తత్రైవ చ స్థితమ్ । స్థితిసంయమకర్తాసౌ జగతోఽస్య జగచ్చ సః॥" అన్న అర్థమునే 'పరః పరాణాం' మొదలగు శ్లోకములచే విస్తృతముగ జెప్పదలచి పరబ్రహ్మయు భగవంతుడునగు విష్ణువును స్వస్వరూపములోనున్నవానిని అవికారునిగజెప్పి అట్టి పరబ్రహ్మమునే బ్రహ్మవిష్ణుమహేశ్వరులను త్రిమూర్త్యాత్మకముగను ప్రకృతి, కాలము, క్షేత్రజ్ఞుల (జీవుల) వ్యష్టిగను సమష్టిగను నున్నవానినిగ నమస్కరించుచున్నాడు. అప్పుడు జ్ఞానస్వరూపమనుట క్షేత్రజ్ఞమనబడు వ్యష్టిరూపముగనుండు పరమాత్మ స్వభావమును తెల్పుచున్నదిగాని నిర్విశేషవస్తువును తెల్పుటలేదు.

యది నిర్విశేషజ్ఞానరూపబ్రహ్మాధిష్ఠానభ్రమప్రతిపాదనపరం శాస్త్రం, తర్హి 'నిర్గుణస్యాప్రమేయస్య శుద్ధస్యాప్యమలాత్మనః। కథం సర్గాదికర్తృత్వం బ్రహ్మణోఽభ్యుపగమ్యతే' ఇతి చోద్యం, 'శక్తయస్సర్వభావానామచిన్త్యజ్ఞానగోచరాః॥ యతోఽతో బ్రహ్మణస్తాస్తు సర్గాద్యా భావశక్తయః॥ భవన్తి తపతాం శ్రేష్ఠ పావకస్య యథోష్ణతే'తి పరిహారశ్చ న ఘటతే. తథా హి సతి నిర్గుణస్య బ్రహ్మణః కథం సర్గాదికర్తృత్వమ్? న బ్రహ్మణః పారమార్థికస్సర్గః, అపి తు భ్రాన్తిపరికల్పిత ఇతి చోద్యపరిహారౌ స్యాతామ్. ఉత్పత్త్యాదికార్యం సత్త్వాదిగుణయుక్తాపరిపూర్ణకర్మవశ్యేషు దృష్టమితి సత్త్వాదిగుణరహితస్య పరిపూర్ణస్యాకర్మవశ్యస్య కర్మసమ్బన్ధానర్హస్య కథం సర్గాదికర్తృత్వమభ్యుపగమ్యత ఇతి చోద్యమ్. దృష్టసకలవిసజాతీయస్య బ్రహ్మణో యథోదితస్వభావస్యైవ జలాదివిసజాతీయస్యాగ్నేః ఔష్ణ్యాదిశక్తియోగవత్సర్వశక్తియోగో న విరుధ్యత ఇతి పరిహారః.

నిర్విశేషచిన్మాత్రస్వరూపమగు బ్రహ్మము అధిష్ఠానముగా (ఆధారముగా)గల భ్రమను ప్రతిపాదించుటయే శాస్త్రముయొక్క యుద్దేశ్యమనెదవా? అన్నచో, "నిర్గుణస్యాప్రమేయస్య శుద్ధస్యాప్యమలాత్మనః। కథం సర్గాదికర్తృత్వం బ్రహ్మణోఽభ్యుపగమ్యతే॥"(వి.పు.1-3-1) సత్త్వరజస్తమోగుణములు లేనివాడును, ప్రమాణములచే తెలియబడనివాడునగు పరబ్రహ్మమునకు సృష్ట్యాదికర్తృత్వమెట్లు అంగీకరింపబడుచున్నది? అనెడి ప్రశ్నయును, "శక్తయస్సర్వభావానామచిన్త్యజ్ఞానగోచరాః। యతోఽతో బ్రహ్మణస్తాస్తు సర్గాద్యా భావశక్తయః॥ భవన్తి తపసాం శ్రేష్ఠ పావకస్య యథోష్ణతా॥" (వి.పు.1-3-2) ఓమునిశ్రేష్ఠా! అన్నివస్తువుల శక్తులును తలపశక్యముగాని జ్ఞానమునకు గోచరములైనవి. కావున బ్రహ్మముయొక్క ఆ సృష్ట్యాదులు అగ్నికి వేడిమి వలెనే వస్తుశక్తులగుచున్నవనెడి ఉత్తరమును పొసగకుండును.

అద్వైతులు వాదించునట్లు భ్రాంతిని ప్రతిపాదించుటయే శాస్త్రోద్దేశ్యమగుచో, నిర్గుణమగు బ్రహ్మమునకు సృష్ట్యాది కర్తృత్వ మెట్లనెడిప్రశ్నకు వాస్తవమునకు బ్రహ్మము సృష్టిజేయలేదు. సృష్టియనబడునది భ్రాంతివశమున (బ్రహ్మమున) కల్పింపబడినదని ఉత్తరమిచ్చియుండవలెను. అట్లు ఇచ్చియుండలేదే? దీని ఫలితార్థమేమన్న,

లోకమున సామాన్యముగ సృష్టియనునది సత్త్వరజస్తమోగుణయుక్తులును, అపరిపూర్ణులును, కర్మవశ్యులు

నగువారిచే చేయబడునట్లు గన్పట్టుచున్నది. సర్వేశ్వరుడు త్రిగుణరహితుడును పరిపూర్ణుడును, అకర్మవశ్యుడును గదా? ఇట్లుండ, నతడు సృష్ట్యాదులెట్లు జేయువాడని అంగీకరింపదగునన, బ్రహ్మము కంటికి గన్పించు సకల వస్తువులకంటెను విలక్షణమై (భిన్నమై) సకలశక్తులతో గూడియుండుటలో విరోధము లేదు. ఎట్లనిన, అగ్నినీటికంటెను వేరగు పదార్థమైనను, ఔష్ణ్యాదిశక్తులను గల్గియున్నట్లే యిచటను అని సమాధానము చెప్పబడెను.

'పరమార్థస్త్వమేవైక' ఇత్యాద్యపి న కృత్స్నస్యాపారమార్థ్యం వదతి, అపి తు కృత్స్నస్య తదాత్మకతయా తద్వ్యతిరేకేణావస్థితస్యాపారమార్థ్యమ్. తదేవోపపాదయతి- 'తవైష మహిమా యేన వ్యాప్తమేతచ్చరాచరమి'తి. యేన త్వయేదం చరాచరం వ్యాప్తమ్, అతస్త్వదాత్మకమేవేదం సర్వమితి త్వదన్యః కోऽపి నాస్తి; అతస్సర్వాత్మతయా త్వమేవైకః పరమార్థః. అత ఇదముచ్యతే- తవైష మహిమా యా సర్వవ్యాప్తిరితి. అన్యథా తవైషా భ్రాన్తిరితి వక్తవ్యమ్. జగతః పతే త్వమిత్యాదీనాం పదానాం లక్షణా చ స్యాత్. లీలయా మహీముద్ధరతో భగవతో మహావరాహస్య స్తుతిప్రకరణవిరోధశ్చ.

'పరమార్థస్త్వమేవైకః' ఇత్యాది శ్లోకమున్ను ఈ సకల ప్రపంచము అసత్యమని తెల్పుటలేదు. సర్వమును బ్రహ్మాత్మకమే యగుటచే నా బ్రహ్మముచే వ్యాప్తముకానిది మరేదియును లేదని తెల్పుచున్నది. ఇదే 'తవైష మహిమా యేన వ్యాప్తమేతచ్చరాచరం' ఈ స్థావరజంగమాత్మకమగు జగమంతయు నీచే వ్యాపింపబడినందున, యిదంతయును నీ శరీరమే, కానిదేదియును లేదు. నీవు సర్వాత్మకుడవగుటచే నీవే పరమార్థము. కావుననే సర్వమున వ్యాపించియుండుట నీయొక్క మహిమ యని చెప్పబడెను. అట్లుగాక, అద్వైతులు చెప్పునట్లు ఈ సర్వమును భ్రాంతియగుచో 'తవైష మహిమా' = ఇదంతయు నీయొక్క మహిమ అని చెప్పుటకు బదులుగ 'తవైషా భ్రాంతిః' = ఇదంతయు నీయొక్క భ్రాంతియని చెప్పియుండవలెను. అట్లగుచో 'జగతః పతే త్వం' = జగత్తునకు ప్రభువు నీవు మొదలగుపదములు లక్షణార్థము గలవి యగునే? యట్లగుచో వరాహరూపమునెత్తి యీ జగమంతయు లీలామాత్రముగ పైకెత్తిన భగవానునిగూర్చిన స్తోత్రమగు నీ ప్రకరణమున్ను విరోధించును.

యతః కృత్స్నం జగత్ జ్ఞానాత్మనా త్వయా ఆత్మతయా వ్యాప్తత్వేన తవ మూర్తమ్, తస్మాత్త్వదాత్మకత్వానుభవసాధనయోగవిరహిణః ఏతత్ కేవలదేవమనుష్యాదిరూపమితి భ్రాన్తిజ్ఞానేన పశ్యన్తీత్యాహ- 'యదేతద్దృశ్యత' ఇతి. న కేవలం వస్తుతస్త్వదాత్మకం జగద్దేవమనుష్యాద్యాత్మకమితి దర్శనమేవ భ్రమః; జ్ఞానాకారాణామాత్మనాం దేవమనుష్యాద్యర్థాకారత్వదర్శనమపి భ్రమ ఇత్యాహ- 'జ్ఞానస్వరూపమఖిల'మితి. యే పునః బుద్ధిమన్తో జ్ఞానస్వరూపాత్మవిదస్సర్వస్య భగవదాత్మకత్వానుభవసాధనయోగయోగ్యపరిశుద్ధమనసశ్చ, తే దేవమనుష్యాది ప్రకృతిపరిణామవిశేషశరీరరూపమిదమఖిలం జగత్ శరీరాతిరిక్తజ్ఞానస్వరూపాత్మకం త్వచ్ఛరీరఞ్చ పశ్యన్తీత్యాహ- 'యే తు జ్ఞానవిద' ఇతి. అన్యథా శ్లోకానాం పౌనరుక్త్యమ్, పదానాం లక్షణా, అర్థవిరోధః, ప్రకరణవిరోధః, శాస్త్రతాత్పర్యవిరోధశ్చ.

ఈ సకల జగత్తును జ్ఞానస్వరూపుడవగు నీచే అంతరాత్మగా వ్యాపింపబడినది. ఇదంతయును నీ శరీరము. ఇట్టి ధ్యానములేనివారు దీనిని కేవలము దేవమనుష్యాదిరూపముగ భ్రాంతివశమున తెలియుచున్నారు అని యిట్లు 'యదేతద్దృశ్యతే' అను శ్లోకము తెల్పుచున్నది.

నిజమునకు నీచే అంతరాత్మగ వ్యాపింపబడినదై నీకు శరీరభూతమగునట్టి యీ జగత్తు కేవలము దేవమనుష్యాదిరూపముగ తలచుట మాత్రమే భ్రమముగాదు. జ్ఞానస్వరూపులగు ఆత్మలను దేవమనుష్యాది పదార్థస్వరూపులనుగ తలచుటయును భ్రమమేయని 'జ్ఞానస్వరూపమఖిలం' అనెడి శ్లోకము తెల్పుచున్నది.

"ఎవరు బుద్ధిమంతులును, జ్ఞానాకారమగునట్టి ఆత్మను తెల్సికొన్నవారును, ఈ సమస్తమును భగవదాత్మకమని తెలియుటకు సాధనమగు యోగమునకు తగి, పరిశుద్ధమగు మనస్సుకలవారో వారు దేవమనుష్యాదిరూపమును, ప్రకృతిపరిణామరూపమునగునట్టి యిదియు, దీనికంటె విలక్షణమై జ్ఞానస్వరూపమగు పరబ్రహ్మమునంతరాత్మగాగల్గి వాని శరీరమని తెలియుచున్నా"రని యిట్లు 'యే తు జ్ఞానవిదః' అను శ్లోకము

తెల్పుచున్నది.

ఇట్లు పైనతెల్పినట్లు యీ శ్లోకార్థముల గ్రహించనిచో శ్లోకములకు పౌనరుక్త్యదోషమును పదములకు లక్షణార్థమును, అర్థమున పరస్పరవిరోధమును, ప్రకరణవిరోధమును శాస్త్రతాత్పర్య విరోధమును సంభవించును.

'తస్యాత్మపరదేహేషు సతోఽప్యేకమయ'మిత్యత్ర సర్వేష్వాత్మసు జ్ఞానైకాకారతయా సమానేషు సత్సు దేవమనుష్యాది ప్రకృతిపరిణామవిశేషరూపపిణ్డసంసర్గకృతమాత్మసు దేవాద్యాకారేణ ద్వైతదర్శనమతథ్యమిత్యుచ్యతే. పిణ్డగతమాత్మగతమపి ద్వైతం న ప్రతిషిధ్యతే. దేవమనుష్యాదివివిధవిచిత్రపిణ్డేషు వర్తమానం సర్వమాత్మవస్తు సమమిత్యర్థః. యథోక్తం భగవతా- 'శుని చైవ శ్వపాకే చ పణ్డితాస్సమదర్శినః', 'నిర్దోషం హి సమం బ్రహ్మే'త్యాదిషు. 'తస్యాత్మపరదేహేషు సతోఽపీతి దేహాతిరిక్తే వస్తుని' స్వపరవిభాగస్యోక్తత్వాత్.

సకలాత్మలును జ్ఞానస్వరూపములగుటచే సమానములుకాగా దేవమనుష్యాది ప్రకృతిపరిణామ రూపమగునట్టి శరీరసంబంధముచే భిన్నములనుట అజ్ఞానము. ఈ విషయమును 'తస్యాత్మపరదేహేషు' శ్లోకముతెల్పుచున్నది. దేవమనుష్యాది శరీరములు భిన్నాకారములుగలవైనను వానిలోని ఆత్మలు భిన్నాకారములని యెఱుగకుమని యీ శ్లోకమున చెప్పబడెను. ఇంతమాత్రముచే ఆత్మలనేకములుకావని చెప్పబడలేదు. ఆత్మలన్నియు సమానాకారములని యెఱుగుము. ఈ అభిప్రాయమునే 'శుని చైవ శ్వపాకే చ పండితాః సమదర్శినః ।' (భ.గీ.5-18) ఆత్మస్వరూపమునెఱిగినవారు శునకమునందును దానిని వండువానియందును సమభావన జూపుదురనియు, 'నిర్దోషం హి సమం బ్రహ్మ' (భ.గీ. 5-19) ఆత్మస్వరూపము దోషరహితము, సమము అని భగవద్గీతయందు జెప్పియున్నాడు. 'తస్యాత్మా పరదేహేషు' దేహమునకంటె వేఱగు ఆత్మవస్తువునందు 'తాను, తనకంటె ఇతరుడు' అని విభాగము చెప్పబడెనుగదా.

'యద్యన్యోఽస్తి పరః కోఽపీ'త్యత్రాపి నాత్మైక్యం ప్రతీయతే, యది మత్తః పరః కోఽప్యన్య ఇత్యేకస్మిన్నర్థే పరశబ్దాన్యశబ్దయోః ప్రయోగాయోగాత్. తత్ర పరశబ్దస్స్వవ్యతిరిక్తాత్మవచనః. అన్యశబ్దస్త్వస్యాపి జ్ఞానైకాకారత్వాదన్యాకారత్వ ప్రతిషేధార్థః. ఏతదుక్తం భవతి- యది మద్వ్యతిరిక్తః కోఽప్యాత్మా మదాకారభూతజ్ఞానాకారాదన్యాకారోఽస్తి తదా అహమేవమాకారః, అయం చాన్యాదృశాకార ఇతి శక్యతే వ్యపదేష్టుమ్; న చైవమస్తి, సర్వేషాం జ్ఞానైకాకారత్వేన సమానత్వాదేవేతి.

'యద్యన్యోఽస్తి పరః కోఽపి'అను శ్లోకమునను సర్వశరీరములలోని ఆత్మ యొక్కటియేయని చెప్పబడలేదు. నాకంటె పరుడును అన్యుడు నన్నప్పుడు పర అన్య శబ్దములు ఏకార్థములుగ లేవు. మత్తః పరః అనగా నాకంటె వేరగునాత్మయని అర్థము. మత్తః అన్యః అనగా నాయొక్క జ్ఞానస్వరూపమునకంటెను వేరొక స్వరూపముగలది యని అర్థము. దీని ఫలితమేమనగా నాకంటె వేరైనదగు మరొక ఆత్మ నా జ్ఞానాకారమునకంటెను వేఱగు నాకారముగలదిగ నున్నచో గదా, నేను ఇట్టి ఆకారముగలవాడను, వీడు వేరొక విధమగు నాకారముగలవాడు'అని యిట్లు వ్యవహరింపదగును? అట్లులేదే? సకలాత్మలును జ్ఞానమే ఆకారముగ గలవగుటచే సమానాకారముగదా?

'వేణురన్ధ్రవిభేదేనే'త్యత్రాపి ఆకారవైషమ్యమాత్మనాం న స్వరూపకృతమ్, అపి తు దేవాదిపిణ్డప్రవేశకృత'మిత్యుపదిశ్యతే, నాత్మైక్యమ్, దృష్టాన్తే చ అనేకరన్ధ్రవర్తినాం వాయ్వంశానాం న స్వరూపైక్యమ్, అపి త్వాకారసామ్యమేవ. తేషాం వాయుత్వేన ఏకాకారాణాం రన్ధ్రభేదనిష్క్రమణకృతో హి షడ్జాదిసంజ్ఞాభేదః. ఏవమాత్మనాం దేవాదిసంజ్ఞాభేదః. యథా తైజసాప్య పార్థివద్రవ్యాంశ భూతానాం పదార్థానాం తత్తద్ద్రవ్యత్వేన ఐక్యమేవ, న స్వరూపైక్యమ్, తథా వాయవీయానామంశానామపి స్వరూపభేదోఽవర్జనీయః.

'వేణురంధ్రవిభేదేన' అను శ్లోకమునను ఆత్మలకు ఆకారవైషమ్యము వానివాని స్వరూపమునగల భేదమునుబట్టి గల్గినది కాదనియు నది దేవాదిశరీరములలో ప్రవేశించుటనుబట్టి కల్గినదనియు తెల్పబడెను. కావున అన్ని శరీరములలోను ఆత్మ యొక్కటియేయని ఆ శ్లోకమున తెల్పబడలేదు. అనేకరంధ్రములందలి వాయ్వంశములకు స్వరూపైక్యము దృష్టాంతమువలనను తెల్పబడలేదు. ఒక రంధ్రమునందుండు వాయ్వంశము

ఎట్టి ఆకారముగలదియో, ఇతర రంధ్రములందలి వాయ్వంశమును అట్టి ఆకారము గలదియేయని ఇట్లు ఆకారసామ్యమే తెల్పబడెను. అన్ని రంధ్రములనుండు వాయ్వంశములును వాయువే యగుటచే నొకటియే ఆకారముగలవై భిన్నభిన్నరంధ్రములనుండి బయల్వెడలుటనుబట్టి షడ్జాది నామాంతరములు గలవగుచున్నవి. అట్లే ఆత్మలును దేవమనుష్యాది నామాంతరములు గలవగుచున్నవని యెఱుగుము. అది ఎట్లనిన పృథివ్యాది ద్రవ్యముల అంశములైన పదార్థములకు ఆయా ద్రవ్యమగుటచే నైక్యముగాని స్వరూపమున నైక్యము లేదుగదా! అట్లే వాయుసంబంధమగునంశములకుగూడ స్వరూపభేదము తప్పనిదే.

'సోఽహం స చ త్వ'మితి సర్వాత్మనాం పూర్వోక్తం జ్ఞానాకారత్వం తచ్ఛబ్దేన పరామృశ్య తత్సామానాధికరణ్యేన అహన్త్వమిత్యాదీనా మర్థానాం జ్ఞానమేవాకార ఇత్యుపసంహరన్ దేవాద్యాకారభేదేన ఆత్మసు భేదమోహం పరిత్యజేత్యాహ. అన్యథా దేహాతిరిక్తాత్మోపదేశ్యస్వరూపే అహం త్వం సర్వమేతదాత్మస్వరూపమితి భేదనిర్దేశో న ఘటతే. అహంత్వమాదిశబ్దానాముపలక్ష్యేణ సర్వమేతదాత్మస్వరూపమిత్యనేన సామానాధికరణ్యాదుపలక్షణత్వమపి న సఙ్గచ్ఛతే. సోఽపి యథోపదేశమకరోదిత్యాహ- 'తత్యాజ భేదం పరమార్థదృష్టిరితి'. కుతశ్చైష నిర్ణయ ఇతి చేత్, దేహాత్మవివేకవిషయత్వాదుపదేశస్య. తచ్చ 'పిణ్డః పృథగ్యతః పుంసః శిరఃపాణ్యా'దిలక్షణ ఇతి ప్రక్రమాత్.

'సోఽహం స చ త్వమ్' అను శ్లోకమునను ఆత్మలన్నియును జ్ఞానమే ఆకారముగకలవని ఇంతకుపూర్వము చెప్పబడిన జ్ఞానాకారత్వమును సహ అనెడి శబ్దముచే పరామర్శించి, దాని సామానాధికరణ్యమున అహం త్వం మొదలగు వాని అర్థములకు జ్ఞానమే స్వరూపమని ఉపసంహరించుటచే నట్టి జ్ఞానాకారముకలవాడవే నీవును, అట్టి జ్ఞానాకారముకలవాడనే నేనును. అని యిట్లు చెప్పుటచే దేవమనుష్యాది శరీరభేదమునుబట్టి ఆత్మలకును భేదము కలదనెడి అజ్ఞానమును వదలుమా! అనగా శరీరముల ఆకారమున భేదము కన్పించుటచే శరీరులగు ఆత్మలయొక్క ఆకారమునను భేదముండునని తలపకుమా యని యిట్లు తెల్పబడెను. అట్లుగాకున్న దేహముకంటెను వేఱగు నాత్మయొక్క స్వరూపమును ఉపదేశించు సందర్భమున నేను నీవు ఇదంతయు నాత్మస్వరూపమని యిట్లు వేఱువేఱుగ నిర్దేశించుట కుదరకపోవును.

అద్వైతి-నేను నీవు మొదలగు శబ్దములకు ఉపలక్ష్యమగు నిదంతయు నాత్మస్వరూపమను దానితో, సామానాధికరణ్యముండుటవలన (భేదోపదేశము) ఉపలక్షణమనకూడదా?

భాష్య- కూడదు. ఏలనన, అతడు ఉపదేశానుసారముగ జేసెనని 'తత్యాజ భేదం పరమార్థదృష్టిః' అను దానిచే చెప్పబడినది.

అద్వైతి- ఇట్లెట్లు నిశ్చయింపతగును?

భాష్య-దేహాత్మవివేకమును తెల్పుటకేకదా ఉపదేశము ఏర్పడెను. అట్టి యుపదేశము మొట్టమొదట 'పిణ్డః పృథగ్యతః పుంసశ్శిరఃపాణ్యాదిలక్షణః' (వి.పు.2-13-89) ఏ హేతువులచే శిరస్సు చేతులు మొదలగునవి గుర్తుగాగల శరీరము పురుషునికంటెను వేరైనదో యని యిట్లు చెప్పమొదలిడెను.

'విభేదజనకే జ్ఞాన' ఇతి చ నాత్మస్వరూపైక్యపరమ్, నాపి జీవపరయోః. ఆత్మస్వరూపైక్యముక్తరీత్యా నిషిద్ధమ్. జీవపరయోరపి స్వరూపైక్యం దేహాత్మనోరివ న సంభవతి. తథా చ శ్రుతిః- 'ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే। తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్యనశ్నన్నన్యోఽభిచాకశీతి।।' 'ఋతం పిబన్తౌ సుకృతస్య లోకే గుహాం ప్రవిష్టౌ పరమే పరార్ధ్యే। ఛాయాతపౌ బ్రహ్మవిదో వదన్తి పఞ్చాగ్నయో యే చ త్రిణాచికేతాః।।', 'అన్తఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మే'త్యాద్యా. అస్మిన్నపి శాస్త్రే', 'స సర్వభూతప్రకృతిం వికారాన్ గుణాదిదోషాంశ్చ మునే వ్యతీతః। అతీతసర్వావరణోఽఖిలాత్మా తేనాస్తృతం యద్భువనాన్తరాళే।।', 'సమస్తకల్యాణగుణాత్మకోఽసౌ', 'పరః పరాణాం సకలా న యత్ర క్లేశాదయస్సన్తి పరావరేశే।।', 'అవిద్యాకర్మ సంజ్ఞాన్యా తృతీయా శక్తిరిష్యతే।। యయా క్షేత్రజ్ఞశక్తిస్సా వేష్టితా నృప సర్వగే'తి భేదవ్యపదేశాత్ 'అథయోఽపి హి

భేదేనైనమధీయతే', 'భేదవ్యపదేశాచ్చాన్యః,' 'అధికం తు భేదనిర్దేశాత్' ఇత్యాదిసూత్రేషు చ 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరమ్, య ఆత్మానమన్తరో యమయతి', 'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తః', 'ప్రాజ్ఞేనాత్మనాఽన్వారూఢ' ఇత్యాదిభిరుభయోరన్యోఽన్యప్రత్యనీకాకారేణ స్వరూపనిర్ణయాత్. నాపి సాధనానుష్ఠానేన నిర్ముక్తావిద్యస్య పరేణ స్వరూపైక్యసంభవః, అవిద్యాశ్రయత్వయోగ్యస్య తదనర్హత్వాసంభవాత్. యథోక్తమ్ 'పరమాత్మాఽత్మనోర్యోగః పరమార్థ ఇతీష్యతే। మిథ్యైతదన్యద్ద్రవ్యం హి నైతి తద్ద్రవ్యతాం యతః' ఇతి. ముక్తస్య తు తద్ధర్మతాపత్తిరేవేతి భగవద్గీతాసూక్తమ్- 'ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః। సర్గేఽపి నోపజాయన్తే ప్రలయే న వ్యథన్తి చే'తి. ఇహాపి 'ఆత్మభావం నయత్యేనం తద్బ్రహ్మధ్యాయినం మునే। వికార్యమాత్మనశ్శక్త్యా లోహమాకర్షకో య'థేతి. ఆత్మభావమ్- ఆత్మనస్స్వభావమ్. న హ్యాకర్షకస్వరూపాపత్తిరాకృష్యమాణస్య. వక్ష్యతి చ- 'జగద్వ్యాపారవర్జం ప్రకరణాదసన్నిహితత్వాచ్చ', 'భోగమాత్రసామ్యలిఙ్గాచ్చ', 'ముక్తోపసృప్య వ్యపదేశాచ్చే'తి. వృత్తిరపి- 'జగద్వ్యాపారవర్జం సమానో జ్యోతిషే'తి. ద్రమిడభాష్యకారశ్చ- 'దేవతాసాయుజ్యాదశరీరస్యాపి దేవతావత్సర్వార్థసిద్ధిస్స్యా'దిత్యాహ. శ్రుతయశ్చ- 'య ఇహాత్మానమనువిద్య వ్రజన్త్యేతాంశ్చ సత్యాన్ కామాంస్తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి', 'బ్రహ్మవిదాప్నోతి పరమ్', 'సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా', 'ఏతమానన్దమయమాత్మానముపసంక్రమ్య, ఇమాన్ లోకాన్ కామాన్నీకామరూప్యనుసఞ్చరన్', 'స తత్ర పర్యే'తి, 'రసో వై సః, రసం హ్యేవాయం లబ్ధ్వాఽఽనన్దీ భవతి', 'యథా నద్యస్స్యన్దమానాస్సముద్రే అస్తం గచ్ఛన్తి నామరూపే విహాయ। తథా విద్వాన్నామరూపాద్విముక్తః పరాత్పరం పురుషముపైతి దివ్యమ్॥', 'తథా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనః పరమం సామ్యముపైతీ'త్యాద్యాః.

'విభేదజనకే జ్ఞానే' అనుశ్లోకమున్ను సకల శరీరములందుండు ఆత్మ ఒక్కటియేయని తెల్పుటలేదు. మరియు నది జీవాత్మ పరమాత్మలు ఒక్కటియే పదార్థమనియు తెల్పుటలేదు. ఏలనన, అన్ని శరీరములందలి ఆత్మయు ఒక్కటియేయనెడి అంశము పైన తెల్పినట్లు నిషేధింపబడినది. శరీరమన్నను ఆత్మయన్నను ఒక్కటియే పదార్థమెట్లుకాదో అట్లే జీవాత్మ పరమాత్మలన్నను నొకే వస్తువు కాదగదు. అట్లే శ్రుతులును తెల్పుచున్నవి. ఎట్లన, శ్రుతి:- "ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే। తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్య నశ్నన్నన్యోఽభిచాకశీతి॥" (ముండ.3-1-1) సమానములైన గుణములుకలవియు, కూడ తిరుగునవియునగు, రెండు పక్షులు (జీవ పరమాత్మలు) ఒకేవృక్షమును (శరీరమును) ఆశ్రయించియున్నవి. వానిలో నొకటి (జీవాత్మ) మధురఫలము (కర్మ)ను అనుభవించుచున్నది. మరొకటి (పరమాత్మ) అనుభవింపక ప్రకాశించుచున్నది. శ్రుతి - "ఋతం పిబంతౌ సుకృతస్య లోకే గుహాం ప్రవిష్టౌ పరమే పరార్ధ్యే। ఛాయాతపౌ బ్రహ్మవిదో వదంతి పంచాగ్నయో యే చ త్రిణాచికేతాః॥" (కఠ3-1) పంచాగ్నులును, త్రిణాచికేతులును, [పంచాగ్నులును, త్రిణాచికేతులును కర్మవిశేషనిష్ఠులు. దక్షిణ, గార్హపత్య, ఆహవనీయ, సభ్య, ఆవసథ్యములనబడు ఐదుఅగ్నులు గల ఆహితాగ్నులు పంచాహితాగ్నులు అనబడుదురు మొదటి మూడు అగ్నులు మాత్రముగల ఆహితాగ్నులు త్రిణాచికేతులనబడుదురు.] ఎవ్వరో అట్టి బ్రహ్మజ్ఞులు నీడ వెలుగు వంటివారైన జీవపరమాత్మలను మంచి కర్మముయొక్క లోకమున పుణ్యకర్మము ననుభవించువారలనుగను, హృదయరంధ్రమును ప్రవేశించియున్న వారలనుగను దానిలోప్రశస్తమైన పరమాకాశమున నున్న వారలనుగను [పరమాత్మ పుణ్యమును అనుభవించక పోయినను జీవులచే ననుభవింపజేయుటచే నిట్లు] చెప్పబడెను. 'అంతఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా' (య.ఆ.3-11) లోపల ప్రవేశించి జనులను శాసించువాడును, అన్నిటికి నాత్మయైనవాడును.

ఈ శాస్త్రమునను అనగా శ్రీవిష్ణుపురాణమునను "స సర్వభూతప్రకృతిం వికారాన్ గుణాదిదోషాంశ్చ మునే వ్యతీతః। అతీతసర్వావరణోఽఖిలాత్మా తేనాస్తృతం యద్భువనాంతరాళే॥" అనియు 'సమస్తకల్యాణగుణాత్మకో ఽసౌ' అనియు, 'పరః పరాణాం సకలా న యత్ర క్లేశాదయస్సన్తి పరావరేశే ॥' అనియు, 'అవిద్యాకర్మసంజ్ఞాన్యా

తృతీయా శక్తిరిష్యతే।' అనియు, 'యయా క్షేత్రజ్ఞశక్తిస్సా వేష్టితా నృప సర్వగా।' అనియు, నిట్లు జీవాత్మపరమాత్మలకు బహువిధముల భేదమున్నట్లు చెప్పబడెను.

సూత్రకారులును 'ఉభయేఽపి హి భేదేనైన మధీయతే' (బ్ర.సూ.1-2-53) అనియు 'భేదవ్యపదేశాచ్చాన్యః' (బ్ర.సూ.1-1-22) అనియు, 'అధికం తు భేదనిర్దేశాత్' (బ్ర.సూ.2-1-22) అనియు నీ మొదలగు సూత్రములందు జీవాత్మపరమాత్మలకు భేదము కలదని చెప్పబోవుచున్నారు.

"య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమంతరో యమయతి" (బృ.5-7-8) ఏ పరమాత్మ జీవాత్మయందున్నవాడో, జీవాత్మలోపలనున్నవాడో, ఎవనిని జీవాత్మయెరుగడో, ఎవనికి జీవాత్మ శరీరభూతుడో, ఎవడు జీవాత్మలోననుండి జీవాత్మను నియమించుచున్నాడో అనియు, 'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తః' (బృ.6-3-21) సర్వజ్ఞుడైన పరమాత్మచే వ్యాపింపబడినవాడు అనియు, 'ప్రాజ్ఞేనాత్మనాన్వారూఢః' (బృ.6-3-35) సర్వజ్ఞుడగు పరమాత్మచే వ్యాపింపబడినవాడు అనియు, ఇట్లు శ్రుతులును జీవపరమాత్మలు పరస్పరము విరుద్ధస్వరూపము గలవని నిశ్చయించుచున్నవి.

అద్వైతి- సాధనానుష్ఠానమువలన నవిద్య పూర్తిగ పోగ, జీవుడు బ్రహ్మముతో నొక్కటియగుట సంభవింపదా?

భాష్య - సంభవింపదు. ఏలనన, అవిద్యకు నవకాశమిచ్చునట్టి వస్తువు (జీవుడు) అవిద్యకెన్నడు అవకాశమీయని వస్తువుగ (బ్రహ్మముగ) కాదగడు. కనుకనే "పరమాత్మాత్మనోర్యోగః పరమార్థ ఇతీష్యతే। మిథ్యైతదన్యద్ద్రవ్యం హి నైతి తద్ద్రవ్యతాం యతః।।" (వి.పు.2-14-27) ఆత్మ పరమాత్మలకు ఐక్యము యదార్థమని కొందరంగీకరించుచున్నారు. అది అసత్యము ఏలనన అది కానివస్తువు అదియగుట అనగా ఒకవస్తువు వేఱొక వస్తువగుట ఎట్లు సంభవించును?

ముక్తపురుషుడు మోక్షదశయందు పరమాత్మయొక్క ధర్మములను (గుణములను) మాత్రమే పొందుచున్నాడని భగవద్గీత యందు చెప్పబడెను. ఎట్లన, "ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః। సర్గేఽపి నోపజాయన్తే ప్రళయే న వ్యథన్తి చ।।" (భ.గీ. 14-2) ఓఅర్జునా! ఈ జ్ఞానము నవలంబించి నా సాధర్మ్యమును సమానమగు ధర్మములు (కల్గుటను) పొందినవారు సృష్టిలో జన్మింపరు. ప్రళయమున నశింపరు. "ఆత్మభావం నయత్యేనం తద్బ్రహ్మ ధ్యాయినం మునే। వికార్యమాత్మనశ్శక్త్యా లోహమాకర్షకో యథా ।।" (వి.పు.6-7-30) ఓమునీ! బ్రహ్మము అజ్ఞానాది వికారములుగల ఉపాసకుని అయస్కాంతము మొదలగు ఆకర్షక లోహవస్తువునువలె తన శక్తిచే తన స్వభావమును పొందించునని చెప్పబడెను.

పై శ్లోకమున ఆత్మభావం అనగా తన స్వభావమునని యర్థమే గాని తనస్వరూపమునని యర్థముగాదు. ఏలనన, ఆకర్షింపబడునట్టి పదార్థము ఆకర్షించునట్టి పదార్థముయొక్క స్వరూపమును పొందుచున్నట్లు కన్పించదుగదా!

ముక్తపురుషుని స్వరూపమునుగూర్చి యిట్లే సూత్రకారులును 'జగద్వ్యాపారవర్జం ప్రకరణాదసన్నిహితత్వాచ్చ' (బ్ర.సూ.4-4-17) అనియు, 'భోగమాత్రసామ్యలింగాచ్చ'(బ్ర.సూ.4-4-21) అనియు, 'ముక్తోపసృప్యవ్యపదేశాచ్చ' (బ్ర.సూ.1-3-2) అనియు, నీసూత్రములచే ప్రతిపాదింప బోవుచున్నారు. 'జగద్వ్యాపారవర్జం, సమానో జ్యోతిషా' (జగద్వ్యాపారమున తప్ప, పరబ్రహ్మతో సమానముగనే యుండును) అనెడి బోధాయన వృత్తియును అట్లే తెల్పుచున్నది. ద్రవిడభాష్యకారులును 'దేవతా సాయుజ్యాదశరీరస్యాపి సర్వార్థసిద్ధిః' అనగా ముక్తుడు మోక్షావస్థయందు శరీరరహితుడైనను సర్వేశ్వరుని సామీప్యమున నుండుటచే నతనికి సర్వేశ్వరునివలె నన్ని ప్రయోజనములును సిద్ధించునని యిట్లు ప్రసాదించిరి.

శ్రుతులును, "య ఇహాత్మానమనువిద్య వ్రజన్త్యేతాంశ్చ సత్యాన్ కామాన్తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి" (ఛా.8-1-6) ఎవరు ఈ లోకమున పరమాత్మ నుపాసించి యాసత్యములైన కల్యాణగుణములను పొందుచున్నారో వారలకన్నిలోకములందును యధేష్టసంచారముగల్గుననియు, 'బ్రహ్మవిదాప్నోతి పరం' (తై.ఆ.1-1) బ్రహ్మమునుపాసించువాడు పరమపదమును పొందుననియు, 'సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా' (తై.ఆ.1-1) ముక్తపురుషుడు పరబ్రహ్మముతోగూడ నన్ని కల్యాణగుణములను పొందుచున్నాడనియు, "ఏతమానన్దమయమాత్మానముపసంక్రమ్య, ఇమాన్ లోకాన్ కామాన్నీ కామరూప్యనుసంచరన్" (తై.బృ.10-5) ఈ ఆనందమయుడగు ఆత్మనుపొంది కల్యాణగుణములే భోగ్యములుగా గలవాడును. కోరినస్వరూపము గలవాడు నగుచు సంచరించు చున్నవాడై అనియు, 'స తత్ర పర్యేతి' (ఛా.8-12-3) ముక్తపురుషుడు పరమాత్మయందు సంచరించుచున్నాడనియు, 'రసో వై సః రసం హ్యేవాయం లబ్ధ్వా నందీ భవతి' (తై.ఆ.7-1)పరమాత్మ ఆనందముగదా ఈతడు (ముక్తపురుషుడు) ఆనందమునుబొంది ఆనందముగలవాడగుచున్నాడనియు, "యథా నద్యస్స్యన్దమానాః సముద్రేఽస్తం గచ్ఛన్తి, నామరూపే విహాయ । తథా విద్వాన్నామరూపాద్విముక్తః పరాత్పరం పురుషముపైతి దివ్యమ్ ॥" (ముం. 3-2-8) ప్రవహించుచున్న నదులు వాని పేరును రూపమును విడిచి సముద్రములో నెట్లు లయమును పొందుచున్నవో, అట్లే ఉపాసకుడును నామరూపములు లేనివాడై గొప్పవానికంటె గొప్పవాడును, అప్రాకృతుడునగు పురుషుని పొందుచున్నాడనియు, 'తథా విద్వాన్ పుణ్యపాపే విధూయ, నిరంజనః పరమం సామ్యముపైతి' (ముం.3-1-3) అప్పుడు ఉపాసకుడు పుణ్యపాపములను వీడి ప్రకృతి సంబంధము లేనివాడై పరబ్రహ్మముతో మిక్కిలి సామ్యమును పొందుచున్నాడనియు, తెల్పుచున్నవి.

పరవిద్యాసు సర్వాసు సగుణమేవ బ్రహ్మోపాస్యమ్, ఫలఞ్చ ఏకరూపమేవ, అతో విద్యావికల్ప ఇతి సూత్రకారేణైవ 'ఆనన్దాదయః ప్రధానస్య', 'వికల్పోఽవిశిష్టఫలత్వాది'త్యాదిషూక్తమ్. వాక్యకారేణ చ సగుణస్యైవోపాస్యత్వం విద్యావికల్పశ్చోక్తః- 'యుక్తం తద్గుణకోపాసనా'దితి. భాష్యకృతా వ్యాఖ్యాతఞ్చ- 'యద్యపి సచ్చిత్త' ఇత్యాదినా. 'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతీ'త్యత్రాపి 'నామరూపద్విముక్తః పరాత్పరం పురుషముపైతి దివ్యమ్ 'నిరంజనః పరమం సామ్యముపైతి', 'పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే' ఇత్యాదిభిరైకార్థ్యాత్ ప్రాకృతనామరూపాభ్యాం వినిర్ముక్తస్య నిరస్తతత్కృతభేదస్య జ్ఞానైకాకారతయా బ్రహ్మప్రకారతోచ్యతే. ప్రకారైక్యే చ తత్త్వవ్యవహారో ముఖ్య ఏవ, యథా సేయం గౌరితి.

మరియు పరవిద్య [పరబ్రహ్మమును గూర్చిన ఉపాసనము] లన్నిటియందును ఉపాసింపవలసిన బ్రహ్మము గుణవిశిష్టమైనదియే, అన్ని విద్యలయొక్కయును ఫలమును సమానమైనదియేగాన విధింపబడిన విద్యలలో దేనినైన ననుష్ఠింపవచ్చును. ఇట్లు సూత్రకారులే 'ఆనందాదయః ప్రధానస్య' (బ్ర.సూ.3-3-15) అనియు, 'వికల్పో విశిష్టఫలత్వాత్' (బ్ర.సూ. 3-3-57) అనియు, నీ మొదలగు సూత్రములందు చెప్పియున్నారు. వాక్యకారులును 'యుక్తం తద్గుణకోపాసనాత్' గుణములతో కూడినదియే ప్రాప్యము. గుణములుకలవానినే ఉపాసించుటవలన, అని యిట్లు గుణములతో గూడినదియే ఉపాస్యవస్తువనియు, విద్యలకు వికల్పము గలదనియును తెల్పియున్నారు. 'యద్యపి సచ్చిత్తః' ఇత్యాది గ్రన్థముచే దీనిని భాష్యకారులు (ద్రమిడాచార్యులు) వ్యాఖ్యానించిరి.

'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి'(ముం.4-2-9) అను శ్రుతివాక్యము 'నామరూపాద్విముక్తః పరాత్పరం పురుషముపైతి దివ్యం' (ముం.3-2-8) ముక్తుడు నామరూపములచే విడువబడిన వాడై గొప్పవానికంటెను గొప్పవాడును, దివ్యుడునగు పురుషుని పొందుచున్నాడనియు, 'నిరంజనః పరమం సామ్యముపైతి' (ము.3-1-3) సంసారసంపర్కము లేనివాడై మిక్కిలి సామ్యమును పొందుచున్నాడనియు, 'పరంజ్యోతిరుపసంపద్య స్వేన

రూపేణాభినిష్పద్యతే' (ఛా.8-12-2) పరజ్యోతిస్సును పొంది తన రూపముతో నుంతువాడగుచున్నాడనియు, నిట్టి శ్రుతివాక్యములతో నేకార్థముగలదియైనందున నా వాక్యమున ప్రకృతివలన గల్గిన నామరూపములనుండి విముక్తుడై నామరూపములనుబట్టి వచ్చిన భేదము పూర్తిగ పోయిన ఉపాసకుడు బ్రహ్మమువలె జ్ఞానమే స్వరూపముగ గలవాడై బ్రహ్మమువంటివాడగునని చెప్పబడెను. రెండు పదార్థములొకే విధమైనవగుచో అదియే యిదియనెడి వ్యవహారము కల్గియుండును.

అత్రాపి 'విజ్ఞానం ప్రాపకం ప్రాప్యే పరే బ్రహ్మణి పార్థివ। ప్రాపణీయస్తథైవాత్మా ప్రక్షీణాశేషభావనః' ఇతి పరబ్రహ్మధ్యానాదాత్మా పరబ్రహ్మవత్ప్రక్షీణాశేషభావనః కర్మభావనా బ్రహ్మభావనా ఉభయభావనేతి భావనాత్రయరహితః ప్రాపణీయ' ఇత్యభిధాయ 'క్షేత్రజ్ఞః కరణీ జ్ఞానం కరణం తస్య వై ద్విజ। నిష్పాద్య ముక్తికార్యం హి కృతకృత్యం నివర్తయే'దితి కరణస్య పరబ్రహ్మధ్యానరూపస్య ప్రక్షీణాశేషభావనాత్మస్వరూపప్రాప్త్యా కృతకృత్యత్వేన నివృత్తివచనాదావత్సిద్ధ్యనుష్ఠేయ మిత్యుక్త్వా. 'తద్భావభావమాపన్నస్తదాసౌ పరమాత్మనా।। భవత్యభేదీ భేదశ్చ తస్యాజ్ఞానకృతో భవే'దితి ముక్తస్య స్వరూపమాహ. తద్భావః బ్రహ్మణో భావః స్వభావః, న తు స్వరూపైక్యమ్; 'తద్భావభావమాపన్న'ఇతి ద్వితీయభావశబ్దానన్వయాత్, పూర్వోక్తార్థవిరోధాచ్చ. యద్బ్రహ్మణః ప్రక్షీణాశేషభావనత్వం, తదాపత్తిస్తద్భావభావాపత్తిః. యదైవమాపన్నస్తదాఽసౌ పరమాత్మనా అభేదీ భవతి భేదరహితో భవతి. జ్ఞానైకాకారతయా పరమాత్మనైకప్రకారస్యాస్య తస్మాద్భేదో దేవాదిరూపః. తదన్వయోఽస్య కర్మరూపాజ్ఞానమూలః న స్వరూపకృతః. స తు దేవాదిభేదః పరబ్రహ్మధ్యానేన మూలభూతాజ్ఞానరూపే కర్మణి వినష్టే హేత్వభావాన్నివర్తత ఇత్యభేదీ భవతి. యథోక్తమ్- 'ఏకస్వరూపభేదస్తు బాహ్యకర్మవృతిప్రజః। దేవాదిభేదేఽపధ్వస్తే నాస్త్యేవావరణో హి సః' ఇతి. ఏతదేవ వివృణోతి- 'విభేదజనకే జ్ఞానే నాశమాత్యన్తికం గతే। ఆత్మనో బ్రహ్మణో భేదమసన్తం కః కరిష్యతీ'తి. విభేదః వివిధో భేదః. దేవతిర్యఙ్మనుష్యస్థావరాత్మకః. యథోక్తం శౌనకేనాపి- 'చతుర్విధోఽపి భేదోఽయం మిథ్యాజ్ఞాననిబన్ధన' ఇతి; ఆత్మని జ్ఞానరూపే దేవాదిరూపవివిధభేదహేతుభూతకర్మాఖ్యాజ్ఞానే పరబ్రహ్మధ్యానేన ఆత్యన్తికనాశం గతే సతి హేత్వభావాదసన్తం పరస్మాద్బ్రహ్మణ ఆత్మనో దేవాదిరూపభేదం కః కరిష్యతీత్యర్థః 'అవిద్యా కర్మసంజ్ఞాఽన్యేతి హ్యత్రైవోక్తమ్.

"విజ్ఞానం ప్రాపకం ప్రాప్యే పరే బ్రహ్మణి పార్థివ। ప్రాపణీయస్తథైవాత్మా ప్రక్షీణాశేషభావనః।।" (వి.పు. 6-7-93) ఓ రాజా! ప్రాప్యుడైన పరబ్రహ్మవిషయమున ప్రాపకమనగా పరబ్రహ్మమును పొందించునది యీ విజ్ఞానమే. ఆ పరబ్రహ్మమువలె భావనలన్నియును పోయిన ఈ ఆత్మయును ప్రాప్యుడే యని చెప్పబడెను. ఈ శ్లోకమున పరబ్రహ్మమును ధ్యానించుటచే ఆత్మయును పరబ్రహ్మమువలెనె భావనలన్నియును లేనివాడై, కర్మభావనయనియు బ్రహ్మభావనయనియు ఉభయభావనయనియు నిట్లు మూడుభావనలులేనివాడగు ప్రాప్యుడు (పొందబడువాడు) అగునని చెప్పి తర్వాత "క్షేత్రజ్ఞః కరణీ జ్ఞానం కరణం తస్య వై ద్విజ। నిష్పాద్య ముక్తికార్యం హి కృతకృత్యం నివర్తయేత్ ।।" (వి.పు. 6-7-94) క్షేత్రజ్ఞుడు సాధనము గలవాడు. అతని సాధనము జ్ఞానము. అది మోక్షకార్యమును కలిగించి మరలును.

అని ఇట్లు పరబ్రహ్మజ్ఞానరూపమగు సాధనము భావనలేనియు లేనట్టి ఆత్మస్వరూపమును గలిగించి కృతకృత్యమై నివర్తించునమటచే నిట్టి సాధనము సిద్ధించువరకు దానిని అనుష్ఠింపవలసినదనిచెప్పి, అపై "తద్భావభావమాపన్నః తదాసౌ పరమాత్మనా। భవత్యభేదీ భేదశ్చ తస్యాజ్ఞానకృతో భవేత్।।" (వి.పు. 6-7-95) అపుడు పరబ్రహ్మముయొక్క గుణములను పొందినవాడై పరబ్రహ్మముతో భేదములేనివాడగును. వానిభేదము అజ్ఞానమువలన కలిగినదని యిట్లు ముక్తపురుషుని స్వరూపమును చెప్పుచున్నది. ఈ పై శ్లోకమున 'తద్భావభావమాపన్నః' అనుచోట తత్ = బ్రహ్మముయొక్క, భావమ్ -భావమును అనగా స్వభావమునియర్థము. స్వరూపైక్యమని అర్థముగాదు. అట్లగుచో' తద్భావభావమ్' అనుచోట రెండవభావ శబ్దమునకన్వయము లేకపోవును. మరియు పూర్వము చెప్పిన అర్థముతో విరోధించును. ఏలనన, బ్రహ్మమునకు భావనలెవ్వియును లేవనుట యేది

కలదో అది కల్గుట తద్భావభావాపత్తియనబడును. జీవునికి యెప్పుడట్లు కల్గునో అపుడే ఇతడు పరమాత్మతో భేదము లేనివాడగుచున్నాడు. ఈ జీవుడు జ్ఞానమే స్వరూపముగా గలవాడుగాన నీతడు పరమాత్మతో సమానమగు స్వభావము గలవాడు. పరబ్రహ్మమునుండీ జీవునికి గల భేదము దేవాదిరూపమైనది. అది ఈతనికి కర్మమనబడు అజ్ఞానమువలన గల్గినదిగాని స్వరూపసిద్ధముగాదు. అట్టి భేదమును గల్గించు అజ్ఞానము ఈ కర్మము పరబ్రహ్మను ధ్యానించుటచే నశించును. అపుడట్టి భేదమును గల్గించు కారణము లేకపోవుటచే కార్యభూతమగు దేవమనుష్యాది రూపమగు భేదమున్ను లేనిదగును. కావున నీ జీవుడట్టి యవస్థయందు పరమాత్మతో భేదములేనివాడు. పరమాత్మ యెట్టివాడో అట్టివాడగుచున్నాడు. కావుననే శ్రీవిష్ణుపురాణమున "ఏకస్స్వరూపభేదస్తు బాహ్యకర్మవృత్తిప్రజః। దేవాదిభేదేऽపధ్వస్తే నాస్త్యేవావరణో హి సః।" (2-14-33) వెలుపలి కర్మము నావరించియుండుటచేగల్గు స్వరూపభేదమొకటికలదు. అది దేవమనుష్యాది భేదములు పోయినతోడనే లేకపోవును. అట్టివాడు ఆవరణములేనివాడు.

ఇట్లు ఈపైన కన్పఱచిన అంశమునే "విభేదజనకే జ్ఞానే నాశమాత్యంతికం గతే ఆత్మనో బ్రహ్మణో భేదమసంతం కః కరిష్యతి।।" (వి.పు. 6-7-96) అను శ్లోకము వివరించుచున్నది. ఈశ్లోకమున విభేదమనగా వివిధభేదము- దేవతిర్యఙ్మనుష్యస్థావరాత్మకమగు భేదమనుట. కనుకనే శ్రీశౌనకమహర్షియు 'చతుర్విధోऽపి భేదోऽయం మిథ్యాజ్ఞాననిబంధనః' దేవతిర్యఙ్మనుష్యస్థావరరూపముగ నాలుగువిధములుగల భేదము అజ్ఞానమువలన గల్గినదని చెప్పియున్నాడు. కావున జ్ఞానస్వరూపుడగు ఆత్మయందు దేవమనుష్యాదిరూపమగు నానావిధభేదమునకు హేతు భూతమగు కర్మమనబడు నజ్ఞానము పరబ్రహ్మమును ధ్యానించుటవలన పూర్తిగ నశించగా, కారణములేనందున స్వయముగ లేనట్టిదగు యా భేదమును ఏది కల్గజేయును? అని 'విభేదజనకే జ్ఞానే' అనెడి శ్లోకముయొక్క అర్థము,'అవిద్యా కర్మసంజ్ఞాऽన్యా' (వి.పు.6-7-61) అని యిట్లు ఈగ్రన్థముననే అవిద్యయన బడు కర్మము కలదని చెప్పబడెను.

'క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి'త్యాదినా అన్తర్యామిరూపేణ సర్వస్యాత్మతయా ఐక్యాభిధానమ్, అన్యథా 'క్షరస్సర్వాణి భూతాని కూటస్థోऽక్షర ఉచ్యతే। ఉత్తమః పురుషస్త్వన్య' ఇత్యాదిభిర్విరోధః. అన్తర్యామిరూపేణ సర్వేషామాత్మత్వం తత్రైవ భగవతాభిహితమ్- 'ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేऽర్జున తిష్ఠతి', 'సర్వస్య చాహం హృది సన్నివిష్ట' ఇతి చ. 'అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థిత' ఇతి చ తదేవోచ్యతే. భూతశబ్దో హ్యాత్మపర్యన్తదేహవచనః, యతస్సర్వేషామయమాత్మా, తత ఏవ సర్వేషాం తచ్ఛరీరతయా పృథగవస్థానం ప్రతిషిధ్యతే- 'న తదస్తి వినా యత్ స్యాది'తి. భగవద్విభూత్యుపసంహారశ్చాయమితి తథైవాభ్యుపగన్తవ్యమ్; తత ఇదముచ్యతే- 'యద్యద్విభూతిమత్సత్త్వం శ్రీమదూర్జితమేవ వా। తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోऽంశసంభవమ్।।', 'విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్' ఇతి; అతశ్శాస్త్రేషు న నిర్విశేషవస్తుప్రతిపాదనమస్తి. నాప్యర్థజాతస్య భ్రాన్తత్వప్రతిపాదనమ్, నాపి చిదచిదీశ్వరాణాం స్వరూపభేదనిషేధః.

'క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి' (భ.గీ.13-2) ఈ శ్లోకమున, సర్వేశ్వరుడు అంతర్యామిగా నన్నిటికిని ఆత్మయగుటచే జీవపరమాత్మలకైక్యము చెప్పబడెను. అట్లుగాకున్న 'క్షరస్సర్వాణి భూతాని కూటస్థోऽక్షర ఉచ్యతే' (భ.గీ.15-16) సమస్తభూతములు క్షరమని చెప్పబడుచున్నవి. కూటస్థుడు అక్షరమని చెప్పబడుచున్నాడనియు 'ఉత్తమః పురుషస్త్వన్యః' (భ.గీ.15-17)మరొక ఉత్తమపురుషుడు పరమాత్మయని చెప్పబడుచున్నాడని నీ మొదలగు వానితో విరోధించును. మఱియు అంతర్యామిరూపముగ సర్వేశ్వరుడు అన్నిటికి నాత్మయని భగవానుడు స్వయముగ జెప్పియున్నాడు. ఎట్లన, 'ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేऽర్జున తిష్ఠతి' (భ.గీ.18-61) ఓ అర్జునా! సర్వేశ్వరుడు సమస్తభూతములయొక్కయును హృదయమున నుండువాడు. 'సర్వస్య చాహం హృది సన్నివిష్టః'

(భ.గీ.15-15)ఓ అర్జునా! నేను అందరి హృదయముల నుండువాడను. ఈ అంశమునే 'అహమాత్మా గుడాకేశ సర్వభూతాశయస్థితః' (భ.గీ.10- 20) ఓ అర్జునా! నేను సకలభూతములయందుండు ఆత్మను అని శ్లోకమున్ను తెల్పుచున్నది. ఈ పైశ్లోకములందు భూతశబ్దము ఆత్మతోగూడిన దేహమును తెల్పుచున్నది. ఇట్లు సర్వేశ్వరుడు అన్నిటికి నాత్మయైనందున అన్నియును వానికి శరీరభూతములైనవి. కావుననే 'న తదస్తి వినా యత్స్యాత్' (భ.గీ. 10-39) సర్వేశ్వరుడు లేనిది ఏదియునులేదు. అనియిట్లు వేరుగనుండుట (అంతరాత్మయగు సర్వేశ్వరుడును శరీరభూతములగు సకల పదార్థములును వేఱుగనుండుట) నిషేధింపబడెను. ఈప్రకరణము భగవద్విభూతులను గూర్చిన ప్రశంసయగుటచేనట్లంగీకరింపదగును. కావుననే "యద్యద్విభూతిమత్ సత్త్వం శ్రీమదూర్జితమేవ వా। తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోంఽశసంభవమ్॥" (భ.గీ. 10-41) ఓ అర్జునా! ఏ యే వస్తువు విభూతికలదైనను, శోభకలదైనను బలముకలదైనవగునో దానివెల్ల నా తేజోంశమున బుట్టినదిగ తెల్సుకొనుము. విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్ (భగీ. 10-42) ఓ అర్జునా! నేను ఈ జగత్తునంతయు నొక్కయంశమున పట్టియున్నాను. అని చెప్పబడెను. కావున శాస్త్రములందెచ్చటను నిర్విశేషవస్తువును ప్రతిపాదించియుండలేదు. ఈ పదార్థజాతమంతయును భ్రాంతివశమున గల్పింపబడినదని ప్రతిపాదించి యుండలేదు. మఱియు చిదచిదీశ్వరుల స్వరూపములు వేరుగ నుండుటయును నిషేధింపబడి యుండలేదు. అనగా చిత్తును అచిత్తును ఈశ్వరుడును వేరువేరు పదార్థములు కావనియును చెప్పియుండలేదు.

(అథ సప్తవిధానుపపత్తయః.)

యదప్యుచ్యతే - నిర్విశేషే స్వయంప్రకాశే వస్తుని దోషపరికల్పితమీశేశితవ్యాద్యనన్తవికల్పం సర్వం జగత్, దోషశ్చ స్వరూపతిరోధానవివిధవిచిత్రవిక్షేపకరీ సదసదనిర్వచనీయా అనాద్యవిద్యా. సా చావశ్యాభ్యుపగమనీయా. 'అనృతేన హి ప్రత్యూఢా' ఇత్యాదిభిః శ్రుతిభిః బ్రహ్మణః 'తత్త్వమస్యాదివాక్యసామానాధికరణ్యావగతజీవైక్యానుపపత్త్యా చ. సా తు న సతీ, భ్రాన్తిబాధయోరయోగాత్; నాప్యసతీ, ఖ్యాతిబాధయోశ్చాయోగాత్. అతః కోటిద్వయవినిర్ముక్తేయమవిద్యేతి తత్త్వవిద' ఇతి. తదయుక్తం. సా హి కిమాశ్రిత్య భ్రమం జనయతి? న తావజ్జీవమాశ్రిత్య, అవిద్యాపరికల్పితత్వాజ్జీవభావస్య. నాపి బ్రహ్మాశ్రిత్య: తస్య స్వయంప్రకాశజ్ఞానస్వరూపత్వేనావిద్యావిరోధిత్వాత్, సా హి జ్ఞానబాధ్యాభిమతా. 'జ్ఞానరూపం పరం బ్రహ్మ తన్నివర్త్యం మృషాత్మకమ్। అజ్ఞానం చేత్తిరస్కుర్యాత్ కః ప్రభుస్తన్నివర్తనే। జ్ఞానం బ్రహ్మేతి చేత్ జ్ఞానమజ్ఞానస్య నివర్తకమ్। బ్రహ్మవత్తత్ప్రకాశత్వాత్తదపి హ్యనివర్తకమ్। జ్ఞానం బ్రహ్మేతి విజ్ఞానమస్తి చేత్ స్యాత్ప్రమేయతా। బ్రహ్మణోఽనుభూతిత్వం త్వదుక్త్యైవ ప్రసజ్యతే'. జ్ఞానస్వరూపం బ్రహ్మేతి జ్ఞానం తస్యా అవిద్యాయా బాధకమ్. న స్వరూపభూతం జ్ఞానమితి చేన్న: ఉభయోరపి బ్రహ్మస్వరూపప్రకాశత్వే సత్యన్యతరస్యావిద్యావిరోధిత్వమ్ అన్యతరస్య నేతి విశేషానవగమాత్.

అద్వైతి-పరిపాలకుడనియు, పరిపాలింపబడునదనియు నిట్లు నానావిధములు అనంతములునగు భేదములతో గూడియున్నట్టి ఈ జగమంతయును నిర్విశేషమును స్వయంప్రకాశమును నగు బ్రహ్మమునందు దోషవశమున గల్పింపబడినది. అట్టిదోషము స్వరూపమును గప్పివేయునదియు అనేకవిధములు నగు విచిత్రములును నగు విక్షేపముల (అధ్యాసముల) జేయునదియు, సదసదనిర్వచనీయమును అనగా సత్తునకంటెను, అసత్తునకంటెను విలక్షణమైనది అనాదియగు అవిద్యయే. 'అనృతేన హి ప్రత్యూఢాః' (ఛా.8-3-2) (అసత్యముచేతను అపహరింపబడిరి.) ఈ మొదలగు శ్రుతిప్రమాణములనుబట్టియు, 'తత్త్వమసి' (నీవు ఆ బ్రహ్మవు.) అనునది మొదలుగాగల శ్రుతులలోని సామానాధికరణ్యముచే తెలియబడుచున్న జీవైక్యము(జీవులందరు నొక్క బ్రహ్మయేయగుట.) కుదురకపోవుటను బట్టియును అవిద్యయొకటికలదని అంగీకరింపక తప్పదు. అట్టి అవిద్య సత్తును (వాస్తవమునకు ఉన్నట్టిదియును) కాదు ఏలనన, అట్లగుచో నది భ్రాంతిమాత్రమగుటయు, బాధింపబడుటయును సంభవింపకపోవును. అది అసత్తును (కుందేటికొమ్మువంటి లేనిపదార్థమును) కాదు. ఏలనన,

అట్లగుచో ఖ్యాతియును (అదితెలియబడుటయును) బాధంబును (అది లేకపోవుటయును) సందర్భింపకపోవును. కావున సత్తుగాని అసత్తుగాని కానిది అవిద్యయని తత్త్వజ్ఞులు చెప్పుచుండిరి.

భాష్య-ఇట్లు నీవు చేయువాదము యుక్తియుక్తముకాదు. ఏలనన, ఆ అవిద్య దేనినాశ్రయించి యుండిభ్రాంతిని కల్గజేయుచున్నది? జీవుని ఆశ్రయించి యనెదవా? అట్లు చెప్పరాదు. ఏలనన జీవుడనబడునది (మీమతమున) అవిద్యచే కల్పింపబడినదికదా? పరబ్రహ్మము నాశ్రయించి అనెదవా? అట్లును చెప్పరాదు. ఏలననిన, పరబ్రహ్మము స్వయంప్రకాశమును జ్ఞానస్వరూపమునుకదా కావున నది యవిద్యకు విరుద్ధమైనది. మఱియు అవిద్య జ్ఞానముచే బాధింపబడునట్టిదిగా నంగీకరింపబడినది. అట్లైన, "జ్ఞానరూపం పరంబ్రహ్మ తన్నివర్త్యం మృషాత్మకమ్। అజ్ఞానం చేత్తిరస్కుర్యాత్కః ప్రభుస్తన్నివర్తకః॥" (శ్రీమన్నాధమునుల శ్రీసూక్తి) జ్ఞాననివర్త్యమును అసత్యమునునగు అజ్ఞానము జ్ఞానస్వరూపమగు పరబ్రహ్మమును తిరస్కరించునేని యిక నాఅజ్ఞానమును నివర్తింపగలది మరియేమున్నది? "జ్ఞానం బ్రహ్మేతి చేత్ జ్ఞానమజ్ఞానస్య నివర్తకమ్। బ్రహ్మవత్తత్ప్రకాశత్వాత్తదపి హ్యనివర్తకమ్॥" (శ్రీమన్నాధ మునుల శ్రీసూక్తి) బ్రహ్మము జ్ఞానస్వరూపము, అనెడి జ్ఞానము అజ్ఞానమును నివర్తింపజేయునన్నచో బ్రహ్మమువలె నదిగూడ (బ్రహ్మమునుగూర్చిన జ్ఞానమును) జ్ఞానమేకదా! కావున నదియును ఆ అజ్ఞానమును నివర్తింపదు. "జ్ఞానం బ్రహ్మేతి విజ్ఞానమస్తి చేత్ స్యాత్ ప్రమేయతా। బ్రహ్మణోऽననుభూతిత్వం త్వదుక్త్యైవ ప్రసజ్యతే ॥" (శ్రీమన్నాధమునుల శ్రీసూక్తి) బ్రహ్మము జ్ఞానస్వరూపమైనది, అనెడి జ్ఞానముకలదేని బ్రహ్మము ప్రమేయము. అనగా తెలియబడునది కావలెను. అట్లైన మీరు చెప్పినదానివలననే బ్రహ్మము అనుభూతికానిదియని ప్రసక్తించును.

అద్వైతి-బ్రహ్మము జ్ఞానస్వరూపమనెడి జ్ఞానము మాత్రమే ఆ అవిద్యను బాధించునదికాని బ్రహ్మస్వరూపమగు జ్ఞానము అట్టిదికాదు.

భాష్య-అట్లనరాదు. ఏలనన, ఈ రెండు జ్ఞానములును బ్రహ్మస్వరూపమును ప్రకాశింపజేయు విషయమై సమానములైనవి. ఇట్లుండ వానిలోనొకటి అవిద్యతో విరోధించున దగుటకును వేరొకటి అట్టిది కాకపోవుటకును విశేషమేదియును గన్పడదు.

ఏతదుక్తం భవతి- జ్ఞానస్వరూపం బ్రహ్మేత్యనేన జ్ఞానేన బ్రహ్మణి యస్స్వభావోऽవగమ్యతే, సః బ్రహ్మణస్స్వయంప్రకాశత్వేన స్వయమేవ ప్రకాశత ఇత్యవిద్యావిరోధిత్వే న కశ్చిద్విశేషస్స్వరూపతద్విషయజ్ఞానయోరితి. కిఞ్చ అనుభవస్వరూపస్య బ్రహ్మణోऽనుభవాన్తరాననుభావ్యత్వేన భవతో న తద్విషయం జ్ఞానమస్తి. అతో జ్ఞానమజ్ఞానవిరోధి చేత్, స్వయమేవ విరోధి భవతీతి నాస్యా బ్రహ్మాశ్రయత్వసంభవః. శుక్త్యాదయస్తు స్వయాథాత్మ్యప్రకాశే స్వయమసమర్థాస్స్వాజ్ఞానావిరోధినస్తన్నివర్తనే చ జ్ఞానాన్తరమపేక్షన్తే. బ్రహ్మ తు స్వానుభవసిద్ధస్వయాథాత్మ్యమితి స్వాజ్ఞానవిరోధ్యేవ, తత ఏవ నివర్తకాన్తరఞ్చ నాపేక్షతే. అథోచ్యేత- బ్రహ్మవ్యతిరిక్తస్య మిథ్యాత్వజ్ఞానమజ్ఞానవిరోధీతి, నః ఇదం బ్రహ్మవ్యతిరిక్తమిథ్యాత్వజ్ఞానం కిం బ్రహ్మయాథాత్మ్యజ్ఞానవిరోధి? ఉత ప్రపఞ్చసత్యత్వరూపాజ్ఞానవిరోధీతి వివేచనీయమ్. న తావద్బ్రహ్మయాథాత్మ్యజ్ఞానవిరోధి, అతద్విషయత్వాత్. జ్ఞానాజ్ఞానయోరేకవిషయత్వేన హి విరోధః. ప్రపఞ్చమిథ్యాత్వజ్ఞానం తత్సత్యత్వరూపాజ్ఞానేన విరుధ్యతే. తేన ప్రపఞ్చసత్యత్వరూపాజ్ఞానమేవ బాధితమితి బ్రహ్మ స్వరూపాజ్ఞానం తిష్ఠత్యేవ. బ్రహ్మస్వరూపాజ్ఞానం నామ తస్య సద్వితీయత్వమేవ. తత్తు తద్వ్యతిరిక్తస్య మిథ్యాత్వజ్ఞానేన నివృత్తమ్, స్వరూపం తు స్వానుభవసిద్ధమితి చేన్న, బ్రహ్మణోऽద్వితీయత్వం స్వరూపం స్వానుభవసిద్ధమితి తద్విరోధి సద్వితీయత్వరూపాజ్ఞానం తద్బాధశ్చ న స్యాతామ్. అద్వితీయత్వం ధర్మ ఇతి చేన్న, అనుభవస్వరూపస్య బ్రహ్మణోऽనుభావ్యధర్మవిరహస్య భవతైవ ప్రతిపాదితత్వాత్. అతో జ్ఞానస్వరూపస్య బ్రహ్మణో విరోధాదేవ నాజ్ఞానాశ్రయత్వమ్. (ఇత్యాశ్రయానుపపత్తిః.)

ఇందలి ఫలితార్థమేమన్నను, బ్రహ్మము జ్ఞానస్వరూపమైన దనెడి జ్ఞానముచేత బ్రహ్మము ఏ స్వభావము గలదిగ తెలియ బడునో, ఆస్వభావము బ్రహ్మము స్వయంప్రకాశముగాన స్వయముగనే ప్రకాశించును. కావున అవిద్యకు విరోధియగు విషయమై బ్రహ్మస్వరూపమునుగాని అట్టి స్వరూపమును గూర్చిన జ్ఞానమునగాని విశేషమేదియును లేదు. మరియు స్వయముగ జ్ఞానస్వరూపమగు బ్రహ్మము, మీమత ప్రకారము వేరొకజ్ఞానముచే తెల్పదగినదికాదు. కావున మీ మతమున నట్టి బ్రహ్మను గూర్చిన జ్ఞానమే లేదు. కావున జ్ఞానము అజ్ఞానమునకు విరోధియగునేని స్వయముగనే (జ్ఞానస్వరూపమగు బ్రహ్మమే) దానితో విరోధించును. అందుచే బ్రహ్మము అవిద్యకు (అజ్ఞానమునకు) ఆశ్రయమగుట అసంభవము.

ముత్యపుచిప్ప మొదలగు పదార్థములన్నినో, తమయొక్క యదార్థస్వరూపమును ప్రకాశింపజేయుటకు స్వయముగ సమర్థములైనవిగావు కావున నవి తమనుగూర్చిన అజ్ఞానముతో విరోధించునవిగావు. అందుచేనవియట్టి అజ్ఞానమును పోగొట్టుటకై వేరొకజ్ఞానమును అపేక్షించుచున్నవి. బ్రహ్మము తన జ్ఞానముచేతనే తన యదార్థస్వరూపమును ప్రకాసింపజేయునది. కావున నది తననుగూర్చిన అజ్ఞానముతో విరోధించునది. అందుచే అది యట్టి యజ్ఞానమును నివర్తించుటకై వేరొక జ్ఞానమును అపేక్షింపదు.

అద్వైతి- బ్రహ్మము తప్ప తక్కినదంతయును మిథ్యయనెడి జ్ఞానము అజ్ఞానముతో విరోధించునది.

భాష్య:- అట్లనరాదు. ఏలనన, బ్రహ్మముతప్ప తక్కినదంతయును మిథ్యయనెడి ఈ జ్ఞానము బ్రహ్మస్వరూపమునుగూర్చిన అజ్ఞానముతో విరోధించునదని చెప్పతగదు. ఏలనన,దాని విషయము దీని విషయముగాదు. జ్ఞానాజ్ఞానములు ఒకేవిషయమైనగదా విరోధించును. ప్రపంచము మిథ్యయనెడి జ్ఞానము ప్రపంచము సత్యమనెడి అజ్ఞానముతో విరోధించును. అందుచే నట్టి జ్ఞానముచే ప్రపంచము సత్యమనెడి అజ్ఞానము మాత్రమే బాధింపబడును. కావున బ్రహ్మ స్వరూపమునుగూర్చిన అజ్ఞానము ఉండనే యుండును.

అద్వైతి-బ్రహ్మస్వరూపమునుగూర్చిన అజ్ఞానమనగా బ్రహ్మము సద్వితీయము. (రెండవదానితో కూడియుండునది) అనెడి జ్ఞానము. అది బ్రహ్మము తప్ప తక్కినదంతయును మిథ్యయనెడి జ్ఞానముచే నివర్తింపబడునది. స్వరూపమో తనయనుభవముచేతనే ప్రకాశితమగును.

భాష్య- అట్లు చెప్పరాదు.ఏలనన, అద్వితీయమగుట బ్రహ్మయొక్క స్వరూపముగదా. అట్టి స్వరూపము దాని జ్ఞానముచేతనే ప్రకాసితమగుచున్నది. కావున నట్టి జ్ఞానముతో విరోధించునదియు సద్వితీయత్వరూపమును నగు అజ్ఞానమును, అట్టి అజ్ఞానము బాధింపబడినదియగుటయును లేకపోవలసివచ్చునే? ఒకవేళ అద్వితీయముగ నుండుట బ్రహ్మముయొక్క ధర్మమనియెదవా? అట్లు చెప్పరాదు. ఏలనన, జ్ఞానస్వరూపమగు బ్రహ్మమునకు జ్ఞానవేద్యమైనదేదియును ధర్మము కాదగదని నీవే ఇంతకుపూర్వము ప్రతిపాదించి యుంటివే? కావున జ్ఞానస్వరూపమగు బ్రహ్మము అజ్ఞానమునకు ఆశ్రయమగుట విరుద్ధము. అందుచే బ్రహ్మము అజ్ఞానమునకు ఆశ్రయముకాదగదు.

కిఞ్చ అవిద్యయా ప్రకాశైకస్వరూపం బ్రహ్మ తిరోహితమితి వదతా స్వరూపనాశ ఏవోక్తస్స్యాత్. ప్రకాశతిరోధానం నామ ప్రకాశోత్పత్తిప్రతిబన్ధో, విద్యమానస్య వినాశో వా? ప్రకాశస్య అనుత్పాద్యత్వాభ్యుపగమేన ప్రకాశతిరోధానం ప్రకాశనాశ ఏవ.

(ఇతి తిరోధానానుపపత్తిః.)

తిరోధానానుపపత్తి

మరియు ప్రకాశైక స్వరూపమగు బ్రహ్మ అవిద్యచే మూయబడుచున్నదని అద్వైతులు వాదించియుండిరి. అట్లగుచో బ్రహ్మస్వరూపమునకు నాశముకలదని వాదించుట యగును. ఏలనన, ప్రకాశమును మూయబడియనగా

ప్రకాశోత్పత్తికి అది ప్రతిబంధకముకల్గజేయుటయా? లేక ఉన్నట్టి ప్రకాశమునకు నాశమా? అది ప్రకాశముయొక్క ఉత్పత్తిని ప్రతిబంధించుట యని చెప్పదగదు. ఏలనన, ఆ ప్రకాశము ఉత్పత్తిలేనిదిగనుకదా అంగీకరింపబడినది. కావున ప్రకాశమును మూయుట యనగా ప్రకాశముయొక్క నాశమేయని ఒప్పుకొనవలెను.

అపి చ నిర్విషయా నిరాశ్రయా స్వప్రకాశేయమనుభూతిః స్వాశ్రయదోషవశాదనన్తాశ్రయమనన్తవిషయమాత్మానమనుభవతీత్యత్ర కిమయం స్వాశ్రయదోషః పరమార్థభూతః, ఉత అపరమార్థభూత ఇతి వివేచనీయమ్. న తావత్ పరమార్థః. అనభ్యుపగమాత్. నాప్యపరమార్థః, తథా సతి హి ద్రష్టృత్వేన వా దృశ్యత్వేన వా దృశిత్వేన వా అభ్యుపగమనీయః. న తావద్దృశిః, దృశిస్వరూపభేదానభ్యుపగమాత్, భ్రమాధిష్ఠానభూతాయాస్తు సాక్షాద్దృశేర్మాధ్యమికపక్షప్రసఙ్గేనాపారమార్థ్యానభ్యుపగమాచ్చ; ద్రష్టృదృశ్యయోస్తదవచ్ఛిన్నాయా దృశేశ్చ కాల్పనికత్వేన మూలదోషాన్తరాపేక్షయాఽనవస్థా స్యాత్; అద్వైతత్వరిజిహీర్షయా పరమార్థసత్యనుభూతిరేవ బ్రహ్మరూపా దోష ఇతి చేత్, బ్రహ్మైవ చేద్దోషః ప్రపఞ్చదర్శనస్యైవ తన్మూలం స్యాత్, కిం ప్రపఞ్చతుల్యావిద్యాన్తరపరికల్పనేన? బ్రహ్మణో దోషత్వే సతి తస్య నిత్యత్వేన అనిర్మోక్షశ్చ స్యాత్; అతో యావద్బ్రహ్మవ్యతిరిక్తపారమార్థికదోషానభ్యుపగమః, న తావద్భ్రాన్తిరుపపాదితా భవతి. (ఇతి స్వరూపానుపపత్తిః.)

స్వరూపానుపపత్తి

మఱియు దేనికిన్ని విషయముకానిదియు, దేనినిన్ని ఆశ్రయించియుండనిదియు, స్వయం ప్రకాశమును నగు అనుభూతి తనను ఆశ్రయించియున్నట్టి దోషవశమున తనను లెక్కలేని పదార్థముల నాశ్రయించి యుండునట్టి దానినిగను, లెక్కలేనివానిచే తెలియబడినట్టిదానినిగను తెల్సికొనుచున్నదని ఇట్లద్వైతులు వాదించియున్నారు. అయితే యీ సందర్భమున తనను ఆశ్రయించియున్నట్టి దోషమనబడునది పరమార్థమైనదా? (వాస్తవముగ నున్నట్టిదా?) అపరమార్థమైనదా? (వాస్తవముగ లేనట్టిదా?) అది పరమార్థమైనదని జెప్పదగదు. ఏలననిన, పరమార్థముగను అట్టిదొకటి కలదని అంగీకరించి ఉండలేదుగదా. అది అపరమార్థమైనదనియును చెప్పతగదు. ఏలనన, అట్లైనచో నది ద్రష్టృ = తెల్సికొనునదిగనుకాని, దృశ్య = తెలియబడునదిగనుకాని, దృశి = జ్ఞానముగనుకాని యుండియుండ వలెనని అంగీకరింపవలసి వచ్చును. అది జ్ఞానస్వరూపముగ నుండునదని చెప్పతగదు. ఏలనన, జ్ఞానస్వరూపమునకంటెను అనగా బ్రహ్మస్వరూపమగు జ్ఞానమునకంటెను వేరొకజ్ఞానము ఉన్నట్లు మీరంగీకరించి యుండలేదుగదా? అట్లు వేఱొక జ్ఞానముకలదని అంగీకరించియుండక పోయినను, మీరంగీకరించిన జ్ఞానమేదికలదో, అదియే దోషమనెదవా? అట్లు చెప్పతగదు. ఏలనన, జగత్తనబడు భ్రాంతికి ఆధారభూతమగు బ్రహ్మముయొక్క స్వరూపమగు జ్ఞానమే యట్టిదోషమగుచో దోషము అపరమార్థముకాన నట్టి జ్ఞానమును అపరమార్థమని అంగీకరింపవలసి వచ్చును. అట్లంగీకరించినచో మాధ్యమికులనబడు బౌద్ధులు చేయువాదము [బౌద్ధులలో మాధ్యమికులు, యోగాచారులు, సౌత్రాంతికులు, వైభాషికులు అను నాల్గుతెగలవారు కలరు. వారిలో మాధ్యమికులు సర్వశూన్యవాదులు. మొదటి యిద్దరు జ్ఞానజ్ఞేయములను, మూడవవారు జ్ఞానమాత్రమును క్షణికముగానైనను కలదందురు. వీరేదియు కలదనక అన్నియును శూన్యమందురు. సత్తు అసత్తు సదసత్తు సదసద్విలక్షణమని నాల్గుపక్షములు గలవు. ప్రతీతిచే నుత్పన్నమైనది సత్తు. నష్టమై ఉత్పన్నము కాబోవునది అసత్తు. రెండునైనది సదసత్తు. రెండునుగానిది సదసద్విలక్షణము. తత్త్వమేది? సత్తా? పూర్వమే సత్తైనదానికి ఉత్పత్తివలన ప్రయోజనము లేదుగాన నది తత్త్వముగానేరదు. అసత్తా? అది పుట్టియు నసత్తేయగుటచే నుత్పత్తి ప్రయోజనము లేదుగాన నదియు తత్త్వముగాదు. సదసత్తా? సత్తును అసత్తును పరస్పర విరుద్ధములగుటచే రెంటికిని తాదాత్మ్యము కల్గదు. అనగా ఒకటి మరొకటి కానేరదు. కావున నదియును తత్త్వముకాదు.సదసద్విలక్షణమా? ఇది వ్యవహారమాత్ర సత్యమగుటచే భ్రాంతికల్పితమేగాన నిదియు తత్త్వము కాదు. కనుక ఈ నాల్గుపక్షములలోను అసత్తు తుచ్ఛమనబడు శూన్యమే తత్త్వమని మాధ్యమికుల వాదము.]

ప్రసక్తించును. ఈ హేతువునుబట్టియే జ్ఞానము అపరమార్థమని మీ మతమున అంగీకరించి యుండలేదు. ఇంతియెగాక తెల్పికొమనది, తెలియబడునది వానితో సంబంధించిన తెలివి యిదంతయు భ్రాంతివశమున కల్పింపబడినదవిగదా మీ మతస్థులు చెప్పుచున్నారు. ఇట్టి కల్పన గల్గుటకును మూలకారణముగ నొక దోషముండియుండవలెనే? ఇట్లు దోషములకొక యవస్థలేకపోవును. అందుచే నీ వాదము అనవస్థాదోషము కలదగునే? ఈ దోషమును పరిహరించుటకై సత్యజ్ఞానస్వరూపమగు బ్రహ్మమే యట్టి దోషమనెదవా? అట్లన్నచో ఆ బ్రహ్మరూపమగు దోషమునుండియే జగత్తనెడి జ్ఞానము కల్గుచున్నదనుకొనుము. ఇట్లుండ జగత్తువంటిదగు (జగత్తువలె అపరమార్థభూతమగు) వేఱొక దోషమును కల్పించినందుచే ప్రయోజనమేమి? మఱియు నట్లు బ్రహ్మమే దోషమన్నచో, బ్రహ్మము నిత్యముగాన దోషమున్ను నిత్యమైనదేయగును. అట్లగుచో, బ్రహ్మమునకీ దోషమునుండి యెన్నడును విడుదల లేక పోవును. కావున,బ్రహ్మముకంటె వేఱుగా దోషమనబడునదొకటికలదని యెంతవరకు మీరంగీకరింపరో, అంతవరకు భ్రాంతియనబడునొకటి కలదని ఉపపాదింపనేరరు.

అనిర్వచనీయత్వఞ్చ కిమభిప్రేతమ్? సదసద్విలక్షణత్వమితి చేత్, తథావిధస్య వస్తునః ప్రమాణశూన్యత్వేన అనిర్వచనీయతైవ స్యాత్. ఏతదుక్తం భవతి - సర్వం హి వస్తుజాతం ప్రతీతివ్యవస్థాప్యమ్. సర్వా చ ప్రతీతిస్సదసదాకారా. సదసదాకారాయాస్తు ప్రతీతేస్సదసద్విలక్షణం విషయ ఇత్యభ్యుపగమ్యమానే సర్వం సర్వప్రతీతేర్విషయస్స్యాదితి.

(ఇత్యనిర్వచనీయత్వానుపపత్తిః.)

అనిర్వచనీయానుపపత్తి

అవిద్య సదసదనిర్వచనీయమంటిరే? ఆ తావున అనిర్వచనీయమనగా మీ యభిప్రాయమేమి?

అద్వైతి-సత్తుకంటెను అసత్తుకంటెను విలక్షణమైనదియగుట.

భాష్య-అట్టి వస్తువును తెల్పునట్టి ప్రమాణమేదియును లేదు. కావున, నది అనిర్వచనీయమైనదే (ఇట్టిదని చెప్పరానిదియే) యగును. ఇందు ఫలితార్థమేమన్నను, లోకమునందుండు సకలపదార్థములును అవి తెలియవచ్చు విధమునుబట్టి ఈ పదార్థమిట్టిదనెడి యొక వ్యవస్థగల్గియున్నవి.

లోకమున సమస్తమైన తెలివియు సదసదాకారములుగ కలదు. ఇట్టితెలివికై సదసద్విలక్షణమైనది విషయమని అంగీకరించుచో, సర్వమును సర్వవిధమగు తెలివికిని విషయము కావలసివచ్చునే? [లోకమున పదార్థములు తెలియవచ్చురీతినిబట్టి యీపదార్థమిట్టిదనెడి వ్యవస్థ కల్గుచున్నది. ఉదా-ఏదైననొక పదార్థము తెల్లనిదిగ నల్లనిదిగ తెలియవచ్చుచో, నది తెల్లనిది లేక నల్లనిదని తెల్పికొనుచున్నాము. లోకమున సామాన్యముగ పదార్థములన్నియును రెండు విధముల తెలియుచున్నవి. కొన్ని పదార్థములు అనగా ఘటపటాదులు సద్రూపములు గను(ఉన్నవిగ) మరికొన్ని పదార్థములు కుందేటికొమ్ము మొదలగునవి అసద్రూపములుగ (లేనట్టివిగ) తెలియవచ్చుచున్నవి. కావున జ్ఞానమున్ను సత్ అసత్ ఆకారములు ద్వివిధముగనున్నది. ఆ రెండు విధములగు జ్ఞానములలో సదాకారమగు జ్ఞానమునకు సద్రూపమైనది మాత్రమే విషయము కాదగును. అసదాకారమగు జ్ఞానమునకు అసద్రూపము మాత్రమే విషయము కాదగును. ఇట్లుండ, ఈ సదసదాకారమగు జ్ఞానమునకు సదసద్విలక్షణమైనది విషయమన్నచో నీపై కనబఱచిన నియమమునకు భంగము కల్గును. అందుచే నట్టి నియమము లేకపోవును. అందుచే నన్నివిధములగు పదార్థములును అన్నివిధములగు జ్ఞానములకును విషయము కావలసివచ్చును. ఇది స్వభావ విరుద్ధము.]

అథ స్యాత్- వస్తుస్వరూపతిరోధానకరమాన్తరబాహ్యరూపవివిధార్థోపాదానం సదసదనిర్వచనీయమవిద్యాజ్ఞానాది పదవాచ్యం వస్తుయాథాత్మ్యజ్ఞానవివర్త్యం జ్ఞానప్రాగభావాతిరేకేణ భావరూపమేవ కిఞ్చిద్వస్తు ప్రత్యక్షానుమానాభ్యాం ప్రతీయతే. తదుపహితబ్రహ్మోపాదానశ్చావికారే స్వప్రకాశచిన్మాత్రవపుషి, తేనైవ తిరోహితస్వరూపే ప్రత్యగాత్మన్యధ్యాసాత్మకజ్ఞానక్షేయ

విభాగరూపోఽధ్యాసః. తస్యైవావస్థావిశేషేణాధ్యాసరూపే జగతి జ్ఞానబాధ్యసర్పరజతాదివస్తుతత్తజ్జ్ఞానరూపాధ్యాసోఽపి జాయతే; కృత్స్నస్య మిథ్యారూపస్య తదుపాదానత్వఞ్చ మిథ్యాభూతస్యార్థస్య మిథ్యాభూతమేవ కారణం భవితుమర్హతీతి హేతుబలాదవగమ్యతే. కారణాజ్ఞానవిషయం ప్రత్యక్షం తావత్ అహమజ్ఞో మామన్యఞ్చ న జానామీత్యపరోక్షావభాసః. అయం తు న జ్ఞానప్రాగభావవిషయః. స హి షష్ఠప్రమాణగోచరః. అయం తు అహం సుఖీతివదపరోక్షః. అభావస్య ప్రత్యక్షత్వాభ్యుపగమేఽపి అయమనుభవో నాత్మజ్ఞానాభావవిషయః, అనుభవవేలాయామపి జ్ఞానస్య విద్యమానత్వాత్, అవిద్యమానత్వే జ్ఞానాభావప్రతీత్య నుపపత్తేశ్చ. ఏతదుక్తం భవతి- అహమజ్ఞ ఇత్యస్మిన్ననుభవే అహమిత్యాత్మనో భావధర్మితయా జ్ఞానస్య చ ప్రతియోగితయా వగతిరస్తి వా, న వా? అస్తి చేత్ విరోధాదేవ న జ్ఞానాభావానుభవసమ్భవః. నోచేద్ధర్మిప్రతియోగిజ్ఞానసవ్యపేక్షో జ్ఞానాభావానుభవ స్సుతరాం న సంభవతి. జ్ఞానాభావస్యానుమేయత్వే అభావాఖ్యప్రమాణవిషయత్వే చ ఇయమనుపపత్తిస్సమానా. అస్యాజ్ఞానస్య భావరూపత్వే ధర్మిప్రతియోగిజ్ఞానసద్భావేఽపి విరోధాభావాదయమనుభవో భావరూపాజ్ఞానవిషయ ఏవాభ్యుపగన్తవ్య ఇతి.

ప్రమాణానుపపత్తి

అద్వైతి-వస్తుస్వరూపమును గప్పివేయునదియు, ఆన్తర బాహ్యములని అనేకవిధములగు అధ్యాసములను (మిథ్యారోపములను) గల్గజేయునదియు, సదసత్పదార్థములు కానివియు, అవిద్యయనియు అజ్ఞానమనియు నీమొదలగు శబ్దములచే వ్యవహరింపబడునదియు వస్తువుయొక్క యధార్థస్వరూపమునుగూర్చిన జ్ఞానముచే నివర్తింపబడునదియు,[అహంకార అజ్ఞానములు అంతరాధ్యాసములు తెలియబడునదంతయును బాహ్యాధ్యాసము.] జ్ఞానప్రాగభావము కాకుండ వేఱుగ భావరూపమేయగు నొకవస్తువు ప్రత్యక్షానుమానప్రమాణములచే తెలియవచ్చుచున్నది. అధ్యాసము (మిథ్యారోపము) అట్టి అవిద్యచే మూయబడినదగు బ్రహ్మమే ఉపాదానముగ (కారణముగ) కలది. అది వికార రహితమును, స్వయంప్రకాశమును, జ్ఞానమాత్రశరీరము ఆ అవిద్యచే నాచ్ఛాదింపబడిన స్వరూపము గలదియును, ప్రత్యక్కును (ఆంతరమును) నగుఆత్మయందు గల్గెడి నేను, ఇదితెలివి, ఇది తెలియబడునది, అనెడి విభాగము స్వరూపముగ గలది. అట్టి దోషముననే [భ్రాంతిచే రజ్జువు సర్పముగను ముత్యపుచిప్ప రజతముగను తెలియవచ్చు విధమును దోషవశమున బ్రహ్మమునందారోపింపబడిన యీ జగమునందు ఘటపటాది పదార్థములును వానినిగూర్చిన జ్ఞానములును తెలియవచ్చుచున్నవి.] కల్గునట్టి అవస్థాభేదముచే (బ్రహ్మమున) నధ్యస్తమైనట్టి యీ ప్రపంచమున జ్ఞాన బాధ్యమును, సర్ప రజతాదిపదార్థస్వరూపమును, వానికిగూర్చిన జ్ఞానమే స్వరూపముగాగల అధ్యాసము సహితము కల్గుచున్నది. మిథ్యాభూతమగునట్టి యీ సకల ప్రపంచమునకును మిథ్యాభూతమగునట్టి ఆ అవిద్యయే కారణము కాదగును. ఏలనన, అసత్యమగు వస్తువునకు అసత్యమే కారణము కాదగుననెడి హేతుబలమునుబట్టి యిట్లు తెలియబడుచున్నది.

భాష్య- కారణభూతమగునట్టి యీ యజ్ఞానమును తెల్పు ప్రత్యక్షమేది?

అద్వైతి-నేను అజ్ఞుడను, నన్నును ఇతరునిగూడ నెరుగను, అనెడి అపరోక్షజ్ఞానమే (ప్రత్యక్షమగు తెలివే) అట్టి అజ్ఞానమును తెల్పునది. ఇది జ్ఞానప్రాగభావమును తెల్పునదికాదు. ఏలనన, నది (జ్ఞానప్రాగభావము) అనుపలబ్ధి ప్రమాణముచే తెల్పదగినది. ఇది (నేనజ్ఞుడననునది) యన్ననో, నేను సుఖవంతుడను అనునదివలెనే ప్రత్యక్షసిద్ధము. ఒకవేళ ప్రత్యక్షము అభావమును తెల్పునదని యంగీకరించినను, ఈ యనుభవము ఆత్మయందు జ్ఞానము లేకపోవుటను తెల్పునదిగాదు. ఏలనన, యట్టి అనుభవము కల్గునప్పుడు జ్ఞానము కల్గదు. అపుడు జ్ఞానమేలేనట్లైన, జ్ఞానములేదని తెలియుట యసంభవము. ఈవిషయమే క్రింద వివరింపబడును.

నేను అజ్ఞుడనని యిట్లెఱుగువానికి నేననబడు ఆత్మ జ్ఞానాభావ విశిష్టమైనదిగను, జ్ఞానము అట్టి జ్ఞానాభావమునకు ప్రతియోగి గాను తెలియుచున్నవా? లేక నవి యట్లు తెలియుటలేదా? అవియట్లు

తెలియుచున్నదన్నచో, నపుడు ఖానినట్లు తెల్పునదగు జ్ఞానము కలదుగాన, నట్టి సమయముననే జ్ఞానాభావము సహితముండుట విరుద్ధము. అవియట్లు తెలియవచ్చుచుండలేదన్నచో, జ్ఞానాభావము తెలియుట యనునది అట్టి జ్ఞానాభావవిశిష్టమగు [ఏది దేని కాశ్రయమో ఆ యాశ్రయము తెలియక ఆ పదార్థము తెలియరాదు. ఉదా:- ఎవడేయాశ్రమమున నుండునో వాని ఆశ్రయము తెలియక వాడు తెలియడు. అట్లే జ్ఞానాభావమున కాశ్రయమగు ఆత్మ తెలియరాక దానియందుండు జ్ఞానాభావము తెలియరాదు] (ఆత్మను) గూర్చిన జ్ఞానమునుబట్టియు, నట్టి జ్ఞానాభావముయొక్క ప్రతియోగిని [ఏదైననొక పదార్థముయొక్క లేమి ఆ పదార్థముయొక్క అభావమనబడును. ఆ పదార్థము దాని అభావమునకు ప్రతియోగి యనబడును. ఉదా-ఘటముయొక్క లేమి ఘటాభావము. ఘటము అభావముయొక్క ప్రతియోగి. ఘటాభావమును తెల్సికొనవలెనన్న ముందుగ ఘటమనగా నెట్టిదో యెఱుగవలెను. ఘటమన నెట్టిదో తెలియనివాడు ఘటాభావమునెఱుగజాలడు. అట్లే జ్ఞానాభావము నెఱుగవలెనన్న దాని ప్రతియోగిని అనగా జ్ఞానమనగా నెట్టిదో యెఱుగవలెను. అట్లుకాకున్న, జ్ఞానాభావము తెలియదని అభిప్రాయము.] గూర్చిన జ్ఞానమునుబట్టియును కల్గునది. కావున నీ రెండును తెలియనిచో, జ్ఞానాభావము తెలియుట యెంతమాత్రము సంభవింపదు. జ్ఞానాభావము అనుమాన ప్రమాణముచే తెల్పబడునదను పక్షమున నభావమనబడు ప్రమాణముచే తెల్పబడునదనెడి పక్షమున, నీపైన గన్పఱచిన యసంభవము సమానమే.

కావున అజ్ఞానము భావరూపమైనదని అంగీకరించుచో, పైన గన్పఱచినట్లు అజ్ఞానవిశిష్టమగు నేను అనబడు ఆత్మనుగూర్చిన జ్ఞానమును, అట్టి యజ్ఞానముయొక్క ప్రతియోగిని గూర్చిన జ్ఞానమును, ఉన్నప్పటికిని విరోధములేదు. అందుచే నేను అజ్ఞుడనవెడి అమభవము భావరూపమగు అజ్ఞానమును గూర్చినదనియే యని అంగీకరింపవలెను.

నను చ భావరూపమప్యజ్ఞానం వస్తుయాథాత్మ్యావభాసరూపేణ సాక్షిచైతన్యేన విరుధ్యతే. నైవమ్. సాక్షిచైతన్యం న వస్తుయాథాత్మ్యవిషయమ్ అపి త్వజ్ఞానవిషయమ్, అన్యథామిథ్యార్థావభాసానుపపత్తేః. న హ్యజ్ఞానవిషయేణ జ్ఞానేనాజ్ఞానం నివర్తత ఇతి న విరోధః. నను చ ఇదం భావరూపమప్యజ్ఞానం విషయవిశేషవ్యావృత్తమేవ సాక్షిచైతన్యస్య విషయో భవతి, స విషయః ప్రమాణావధీనసిద్ధిరితి కథమివ సాక్షిచేతన్యేనాస్మదర్థవ్యావృత్తమజ్ఞానం విషయీక్రియతే? నైష దోషః. సర్వమేవ వస్తుజాతం జ్ఞాతతయా అజ్ఞాతతయా వా సాక్షిచైతన్యస్య విషయభూతమ్. తత్ర జడస్యైవ జ్ఞాతతయా సిధ్యత ఏవ ప్రమాణవ్యవధానాపేక్షా. అజడస్య తు ప్రత్యగ్వస్తునః స్వయం సిద్ధ్యతో న ప్రమాణవ్యవధానాపేక్షేతి సదైవాజ్ఞానస్య వ్యావర్తకత్వేనావభాసో యుజ్యతే. తస్మాన్న్యాయోపబృంహితేన ప్రత్యక్షేణ భావరూపమేవాజ్ఞానం ప్రతీయతే.

భాష్య-అజ్ఞానము భావరూపమేయైనను, అది వస్తుయాథాత్మ్యమును తెల్పునదగు సాక్షిచైతన్యముతో విరోధించునే? [బ్రహ్మమొక కేవల చైతన్య మహాసముద్రము వంటిది. అంతటను నిండి యేకమై మహాకాశముండగా ఘటాకాశము, మహాకాశమను భేదములు స్వరూపసిద్ధములుగాక ఘట పటములనెడి నుపాధులచే నెట్లుగల్గునో, అఖండశుద్ధచైతన్యమును అట్లే అజ్ఞాన ఉపాధిచే పెక్కులై తోచుమగాని స్వరూపముచేత గాదు. ఇట్లే చైతన్య రూపమగు బ్రహ్మము శుద్ధచైతన్యము, మాయావచ్ఛిన్న చైతన్యము, అంతఃకరణావచ్ఛిన్న చైతన్యము, వృత్త్యవచ్ఛిన్న చైతన్యము, విషయావచ్ఛిన్నచైతన్యమునని ఐదువిధములు. అజ్ఞానము-శుద్ధసత్త్వ ప్రధానము, మలినసత్త్వప్రధానము, తమఃప్రధానము అని త్రివిధము. శుద్ధసత్త్వప్రధానమునకు మాయయనిపేరు. దీనిని ఉపాధిగగల చైతన్యము ఈశ్వరుడవబడుము. ఆ మాయ 'అజామేకామ్'అన్నట్లు ఏకమగుటచే తదుపహితుడగు నీశ్వరుడు నొక్కడే. ఇతడే మాయావచ్ఛిన్న చైతన్యమనబడుము. మలినసత్త్వ ప్రధానమైనది అవిద్యయనబడును. దీని నుపాధిగగల చైతన్యము జీవుడనబడుము. ఈ జీవోపాధియే అవిద్యయనబడును. ఈ అవిద్యలు 'ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే' అన్నట్లు వేఱువేఱుగ పెక్కులగుటచే తదుపహితులైన జీవులును అనేకులగుదురు.

ఈశ్వరుడు ఉపాధిని వశముజేసికొనును. జీవుడు తన ఉపాధికి లోనైయుండును. జీవులయందొక్కొక్కరికి తోచు జ్ఞానసుఖాదులు తక్కినవారికి తోచకుండుటకు వారి అవిద్యలు వేఱువేఱగుటయే కారణము. ఇందులకు సాంఖ్యమున విషయోపరాగమును, న్యాయమున మనస్సుయొక్క అణుత్వమును కారణములనబడినవి. జీవుడే అంతఃకరణావచ్ఛిన్న చైతన్యమనబడును. ఆకాశగత సూర్యతేజస్సులు తటాకాదులందు ప్రతిబింబించునట్లు తేజోమయ బ్రహ్మచైతన్యము అవిద్యాపరిణామములైన యంతఃకరణముల ప్రతిబింబించును. బింబప్రతిబింబముల స్వరూపమున వేఱుగానియట్లు బ్రహ్మమును జీవులును స్వరూపభిన్నులు గారు.

ఈ విషయమునే విద్యారణ్యులు వేరొకవిధముగ దృష్టాంతముచే ప్రతిపాదించిరి.

చిత్రపటమునకువలె బ్రహ్మమునకును నాల్గు అవస్థలుగలవు. మొదట శుద్ధవస్త్రమున అన్నరసము పూసి ఆరవైచి ఆపై మసిరాసి తర్వాత చిత్రములు వ్రాయుదురు. ఇట్లే శుద్ధచైతన్యము మొదట మాయయనెడి అన్నరసము సంబంధముచే నంతర్యామిత్వమును బొంది, సూక్ష్మసృష్టియనెడి మసిచే సూత్రాత్మత్వమునుబొంది, స్థూలసృష్టియనెడి చిత్రములసంబంధముచేత విరాడ్రూపమునుబొందుచున్నది. ఇతనికి జగత్కారణత్వాదులు మాయాకల్పితములు.

పైనతెల్పినట్లు ఎట్టి ఉపాధితోను సంబంధములేనిదియు, గుణరహితమును, కేవలమునగు చైతన్యము సాక్షిచైతన్యమనబడును. 'సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ'అనెడి శాస్త్రమును అట్లే చెప్పుచున్నదని అద్వైతులు చెప్పుదురు.]

అద్వైతి- సాక్షిచైతన్యము వస్తు యాథాత్మ్యమును తెల్పునదికాదు. అది అజ్ఞానమును జూపునది. అట్లుకాకున్న మిథ్యాభూతములగు పదార్థములు తెలియవచ్చుట అసంభవమగును. అజ్ఞానమును తెల్పునట్టి యా జ్ఞానము (సాక్షిచైతన్యము) అజ్ఞానమునే నివర్తింపదుగదా. కావున నీరెంటికిని విరోధములేదు.

భాష్య-అజ్ఞానము భావరూపమైనదే కానిమ్ము. ఐనను సాక్షిచైతన్యముచే తెల్పబడునప్పుడది తదితరవైలక్షణ్యపూర్వకముగ దానిని తెల్పునట్టి విషయముతో కూడినట్టిదిగనే తెల్పబడవలెను. దానినట్లు తెల్పువిషయమన్ననో, (మీమతప్రకారము) ప్రమాణగోచరముకాదు. కావున అజ్ఞానము నేనజ్ఞుడనని యిట్లు నేననబడు ఆత్మచే తెల్పబడినది. ఇట్లుండ నది సాక్షిచైతన్యముచే నెట్లు తెల్పబడగలదు?

అద్వైతి- ఇదొక దోషముకాదు. పదార్థములన్నియును జ్ఞానమునకు విషయముగను విషయము కానివిగను సాక్షిచైతన్యముచే తెల్పబడదగును. జడములగుటచే జ్ఞానవిషయములుగ తెలియవచ్చునట్టి వానివిషయమై మాత్రమే ప్రమాణ సహాయము అపేక్షితము. అజడమగు ప్రత్యగ్వస్తువన్ననో (ఆత్మ) స్వయంప్రకాశముగాన, అదితనను ప్రకాశింపజేయుటకై ప్రమాణసహాయము నపేక్షింపదు. కావున అన్నిచోట్లను అట్టి యాత్మ తనంతటతానే తెలియవచ్చునదై అజ్ఞానమును తెలుపునదగుట సంభవమే. అందుచే యుక్తులసాయముతో కూడియున్న ప్రత్యక్షప్రమాణమువలన అజ్ఞానము భావరూపమైనదిగనే తెలియవచ్చుచున్నది.

తదిదం భావరూపమజ్ఞానమనుమానేనాపి సిద్ధ్యతి. వివాదాధ్యాసితం ప్రమాణజ్ఞానం స్వప్రాగభావవ్యతిరిక్త స్వవిషయావరణస్వనివర్త్యస్వదేశగతవస్త్వన్తరపూర్వకమ్; అప్రకాశితార్థప్రకాశకత్వాత్ అన్ధకారే ప్రథమోత్పన్నప్రదీపప్రభావత్ ఇతి. ఆలోకాభావమాత్రం వా రూపదర్శనాభావమాత్రం వా తమః, న ద్రవ్యాన్తరమ్. తత్కథం భావరూపాజ్ఞానసాధనే నిదర్శనతయోపన్యస్యత ఇతి చేత్, ఉచ్యతే- బహులత్వవిరలత్వాద్యవస్థాయోగేన రూపవత్తయా చోపలబ్ధేర్ద్రవ్యాన్తరమేవ తమ ఇతి నిరవద్యమితి.

ఇట్టి భావరూపమగు అజ్ఞానము అనుమానప్రమాణమువలనను సిద్ధించును. ఎట్లన, అనుమానప్రయోగము-

ప్రతిజ్ఞ:- వివాదవిషయమగు ప్రమాణజ్ఞానము, తన ప్రాగభావము కానిదియు తన విషయమును ఆవరించునదియు తనచేత నివర్తింపబడునదియు తనప్రదేశమున్నందునదియువగు మరొకవస్తువును, తనకు పూర్వమున్నదానినిగ కల్గియున్నది.

హేతువు:- ప్రకాశింపని వస్తువును ప్రకాశింపజేయునదగుటవలన.

ఉదా-చీకటిలో మొదటకల్గిన దీపపువెలుగువలెనే.

భాష్య- చీకటియనగా వెలుగులేకుండుటగాని రూపముకన్పించకుండుటగాని కాదగును. అగుటచే నదియొకద్రవ్యము(వస్తువు)కాదే? కావున నది భావరూపమగు అజ్ఞానమును నిరూపించుటకు ఉదాహరణముగ నెట్లుపయోగించును?

అద్వైతి-చెప్పెదను. దట్టముగ లేక పల్చగ నుండుటలు మొదలగు అవస్థలను కల్గియుండుటవలనను, రూపముకలదిగ తెలిబడుచుండుటవలనను చీకటియును నొక ద్రవ్యమే. కావున దోషములేదు.

అత్రోచ్యతే- అహమజ్ఞో మామన్యఞ్చ న జానామీత్యత్ర ఉపపత్తిసహితేన కేవలేన చ ప్రత్యక్షేణ న భావరూపమజ్ఞానం ప్రతీయతే. యస్తు జ్ఞానప్రాగభావవిషయత్వే విరోధ ఉక్తః, స హి భావరూపాజ్ఞానేఽపి తుల్యః, విషయత్వేనాశ్రయత్వేన చాజ్ఞానస్య వ్యావర్తకతయా ప్రత్యగర్థః ప్రతిపన్నో వాప్రతిపన్నో వా? ప్రతిపన్నశ్చేత్ తత్స్వరూపజ్ఞాననివర్త్యం తదజ్ఞానం తస్మిన్ ప్రతిపన్నే కథమివ తిష్ఠతి? అప్రతిపన్నశ్చేత్ వ్యావర్తకాశ్రయవిషయజ్ఞానశూన్యమజ్ఞానం కథమనుభూయేత? అథ విశదస్వరూపావభాసోఽజ్ఞానవిరోధీ, అవిశదస్వరూపం తు ప్రతీయత ఇత్యాశ్రయవిషయజ్ఞానే సత్యపి నాజ్ఞానానుభవవిరోధ ఇతి; హన్త తర్హి జ్ఞానప్రాగభావోఽపి విశదస్వరూపవిషయః. ఆశ్రయప్రతియోగిజ్ఞానం త్వవిశదస్వరూపవిషయమితి న కశ్చిద్విశేషో ఽన్యత్రాభినివేశాత్. భావరూపస్యాజ్ఞానస్యాపి హి అజ్ఞానమితి సిద్ధ్యతః ప్రాగభావసిద్ధావివ సాపేక్షత్వమస్త్యేవ. తథాహి- అజ్ఞానమితి జ్ఞానాభావస్తదన్యస్తద్విరోధీ వా? త్రయాణామపి తత్స్వరూపజ్ఞానాపేక్షావశ్యాశ్రయణీయా. యద్యపి తమస్స్వరూపప్రతిపత్తౌ ప్రకాశాపేక్షా న విద్యతే, తథాపి ప్రకాశవిరోధీత్యనేనాకారేణ ప్రతిపత్తౌ ప్రకాశప్రతిపత్త్యపేక్షాస్త్యేవ. భవదభిమతాజ్ఞానం న కదాచిత్స్వరూపేణ సిద్ధ్యతి. అపి త్వజ్ఞానమిత్యేవ. తథా సతి జ్ఞానాభావవత్తదపేక్షత్వం సమానమ్. జ్ఞానప్రాగభావస్తు భవతాఽప్యభ్యుపగమ్యతే, ప్రతీయతే చేత్యుభయాభ్యుపేతో జ్ఞానప్రాగభావ ఏవ అహమజ్ఞో మామన్యఞ్చ న జానామీత్యనుభూయత ఇత్యభ్యుపగన్తవ్యమ్.

భాష్య-ఇందులకు సమాధానమిట్లు చెప్పుచున్నది. నేనజ్ఞుడను, నన్నును ఇతరునిగూడ నెఱుగననెడి అనుభవము కల్గునప్పుడు, ఉపపత్తికలదియును కేవలమగు ప్రత్యక్షముచే భావరూపమగు అజ్ఞానము తెల్పబడదు. అజ్ఞానము జ్ఞానప్రాగభావరూపమగుచో కన్పింపబడిన విరోధము అది భావరూపమగు పక్షమునను సమానమే. అదెట్లనిన అజ్ఞానమునకు విషయముగను ఆశ్రయముగనునై అజ్ఞానమును తదితరవైలక్షణ్యముతో తెల్పునదగుచు నేననబడునప్పుడు ప్రకాశించుచున్నదా? లేదా? అది ప్రకాశించుచున్నదన్నచో, దాని స్వరూపమునుగూర్చిన జ్ఞానముచే నివర్తింపబడు అజ్ఞానము అది ప్రకాశించుచుండగా నెట్లుండగలదు? అది ప్రకాశించుటలేదన్నచో అజ్ఞానమును తదితర వైలక్షణ్యముతో తెల్పునదియు, అజ్ఞానమునకాశ్రయమైనదియు నగు ఆత్మ తెలియబడకనే అజ్ఞానమెట్లు తెలియబడగలదు?

అద్వైతి- విశదముగ నాత్మ స్వరూపమును తెలియబడుటగదా. అజ్ఞానమునకు విరోధియైనది. ప్రకృతమున అజ్ఞానముండుటచే ఆత్మస్వరూపము విశదముగ తెలియబడుచుండలేదు. కావున అజ్ఞానముయొక్క ఆశ్రయమును విషయమును అగు ఆత్మ తెలియబడినను అజ్ఞానము తెలియబడుటకు నెట్టి విరోధమునులేదు.

భాష్య-అట్లగుచో, అజ్ఞానము జ్ఞానప్రాగభావరూపమన్నను బాధకములేదే? [ఆశ్రయప్రతియోగులను గూర్చిన విశదమగు జ్ఞానముగదా జ్ఞానప్రాగభావమునకు విరుద్ధమైనది. వానినిగూర్చి అట్టి విశదమగుజ్ఞానము లేనందున అజ్ఞానము ప్రాగభావరూపమన్నను బాధకము లేదని భావము.] ఏలనన, విశదమగు స్వరూపమునుగూర్చిన

జ్ఞానముగదా జ్ఞానప్రాగభావముతో విరోధించునది. అజ్ఞానముయొక్క ఆశ్రయమునుగూర్చినదియు దాని ప్రతియోగినిగూర్చి నదియునగు జ్ఞానము ఆత్మస్వరూపమును అస్పష్టముగ తెల్పునది. కావున నీ పట్టుదలయే తప్ప మనయిద్దరిపక్షములకును విశేషమేదియును లేదు.

అజ్ఞానము ప్రాగభావరూపమైనను, లేక భావరూపమైనను అది 'అజ్ఞానము-జ్ఞానము లేమి' అనియేకదా శబ్దార్థమునుబట్టి [అజ్ఞానమనగా రెండర్థములుగలవు. జ్ఞానములేకపోవుట అజ్ఞానమని కొందరి యభిప్రాయము ఇదియే అభావరూపమగు అజ్ఞానమని శాస్త్రకారులు వ్యవహరింతురు. అజ్ఞానమనగా జ్ఞానేతరమైన ఒకపదార్థమని కొందరు తలచుచున్నారు. ఇదియే భావరూపమగు అజ్ఞానమని శాస్త్రవ్యవహారము] తెలియవచ్చును. కావున ప్రాగభావమువలెనే భావరూప అజ్ఞానముసహితము తానుతెలియవచ్చుటకై వేరొకదాని సాయము నపేక్షించునది. అది యెట్లనిన, అజ్ఞానమనగా జ్ఞానములేకుండుటయా? జ్ఞానముకానిదియా? జ్ఞానవిరోధియా? అజ్ఞానమనబడునది ఈ మూడింటిలో నేదైనను అది తెలియవలెనన్న జ్ఞానస్వరూపము తెలిసియుండుట ఆవశ్యకము.

సామాన్యముగ చీకటియొక్క స్వరూపమును తెల్సికొనునపుడు వెలుగు తెలియవలసిన అపేక్షలేకపోయినను, వెలుగునకు విరోధియగు ఆకారముతో (చీకటి) తెల్సుకొనునపుడు వెలుగు తెలియవలసిన అపేక్ష కల్గియే యున్నది.

మీరంగీకరించిన అజ్ఞానము ఎన్నడును స్వరూపముచే అట్టిదని సిద్ధింపక అజ్ఞానమనియే సిద్ధించుచున్నది. ఐనచో జ్ఞానాభావమునకువలెనే జ్ఞానముయొక్క అపేక్షకల్గియుండుట సమానము. జ్ఞానప్రాగభావమో మీచేతగూడ నంగీకరింపబడుచు తెలియబడుచున్నది. కావున మన ఇద్దఱిచే అంగీకరింప బడిన జ్ఞానప్రాగభావమే నేనజ్ఞుడను నన్ను ఇతరుని గూడ నెఱుగను. అని యిట్లు తెలియవచ్చుచున్నదని యంగీకరింపవలెను.

నిత్యముక్తస్వప్రకాశచేతన్యైకస్వరూపస్య బ్రహ్మణోఽజ్ఞానానుభవశ్చ న సంభవతి; స్వానుభవస్వరూపత్వాత్. స్వానుభవస్వరూపమపి తిరోహితస్వరూపమజ్ఞానమనుభవతీతి చేత్, కిమిదం తిరోహితస్వరూపత్వమ్? అప్రకాశితస్వరూపత్వమితి చేత్ స్వానుభవస్వరూపస్య కథమప్రకాశిస్వరూపత్వమ్? స్వానుభవస్వరూపస్యాప్యన్యతోఽప్రకాశితస్వరూపత్వ(మా)ముపపద్యత ఇతి చేత్, ఏవం తర్హి ప్రకాశాఖ్యధర్మానభ్యుపగమేన ప్రకాశస్యైవ స్వరూపత్వాదన్యతః స్వరూపనాశ ఏవ స్యాదితి పూర్వమేవోక్తమ్.

నిత్యమును సంసారసంబంధములేనిదియును స్వయంప్రకాశమును,జ్ఞానైకస్వరూపమునగు బ్రహ్మము అజ్ఞానముననుభవించుట యసంభవము. బ్రహ్మము తనఅనుభవమే స్వరూపముగ కలదిగదా!

అద్వైతి- బ్రహ్మము తన యనుభవమే స్వరూపముగ కలదైనను, తిరోహిత (మూయబడిన) స్వరూపముగలదై అజ్ఞానమును అనుభవించుచున్నది.

భాష్య-తిరోహితమైన స్వరూపము కలదనగానేమి?

అద్వైతి- ప్రకాశింపని స్వరూపముగలదియగుట.

భాష్య-తనయనుభవమే స్వరూపముగ గలది, ప్రకాశింపని స్వరూపముకలదగుట యెట్లు సంభవము.

అద్వైతి- తనయనుభవమే స్వరూపముగ కలదియైనను, వేఱొకదాని మూలముగ ప్రకాశింపని స్వరూపముకలది కావచ్చును.

భాష్య-అటులనా! ప్రకాశమనబడునది ఒకధర్మముగా మీరంగీకరించలేదు. మీమతమున ప్రకాశమే స్వరూపము. కావున పైనజెప్పినప్రకారము వేఱొకదానిమూలముగ స్వరూపనాశమే కల్గవలసివచ్చునని ఇంతకుముందే చెప్పబడెను.

కిఞ్చ బ్రహ్మస్వరూపతిరోధానహేతుభూతమేతదజ్ఞానం స్వయమనుభూతం సద్బ్రహ్మ తిరస్కరోతి, బ్రహ్మ తిరస్కృత్య స్వయంతదనుభవవిషయో భవతీత్యన్యోఽన్యాశ్రయణమ్, అనుభూతమేవ తిరస్కరోతీతి చేత్, యద్యతిరోహితస్వరూపమేవ బ్రహ్మ

అజ్ఞానమనుభవతి, తదా తిరోధానకల్పనా (నిష్ఫలా)నిష్ప్రయోజనా స్యాత్, అజ్ఞానస్వరూపకల్పనా చ. బ్రహ్మణోఽజ్ఞానదర్శనవత్ అజ్ఞానకార్యతయాభిమతప్రపఞ్చదర్శనస్యాపి సంభవాత్. కిఞ్చ బ్రహ్మణోఽజ్ఞానానుభవః కిం_ స్వతోఽన్యతోవా? స్వతశ్చేత్ అజ్ఞానానుభవస్య స్వరూపప్రయుక్తత్వేనానిర్మోక్షస్స్యాత్. అనుభూతిస్వరూపస్య బ్రహ్మణోఽజ్ఞానానుభవస్వరూపత్వేన మిథ్యారజత బాధకజ్ఞానేన రజతానుభవస్యాపి నివృత్తివత్ నివర్తకజ్ఞానేనాజ్ఞానానుభూతిరూపబ్రహ్మస్వరూపనివృత్తిర్వా? అన్యతశ్చేత్, కిం తదన్యత్? అజ్ఞానాన్తరమితి చేత్, అనవస్థా స్యాత్. బ్రహ్మ తిరస్కృత్యైవ స్వయమనుభవవిషయో భవతీతి చేత్, తథా సతి ఇదమజ్ఞానం కాచాదివత్ స్వసత్తయా బ్రహ్మ తిరస్కరోతీతి జ్ఞానబాధ్యత్వమజ్ఞానస్య న స్యాత్.

మరియు నీ వాదమున అన్యోన్యాశ్రయదోషమున్ను కలదు. ఎట్లన, బ్రహ్మస్వరూపము యొక్క తిరోధానహేతువగు అజ్ఞానము తాను స్వయముగ బ్రహ్మముచే ననుభవింపబడిన తర్వాతనుగదా. బ్రహ్మమును తిరస్కరింపవలయును. అది బ్రహ్మమును తిరస్కరించిన తర్వాతగదా బ్రహ్మముయొక్క అనుభవమునకు విషయము కావలెను?

అద్వైతి-అజ్ఞానము బ్రహ్మముచే ననుభవింపబడినదై యే బ్రహ్మమును తిరస్కరించుచున్నది.

భాష్య-తన స్వరూపము తిరోహితము కాకయే బ్రహ్మము అజ్ఞానము ననుభవించుచో, తిరోధానమొకదానిని కల్పించుట నిష్ప్రయోజనము. (అజ్ఞాన స్వరూపమునుగూర్చిన నిష్ప్రయోజనము.) అజ్ఞానస్వరూపమును గూర్చిన కల్పనయును నిష్ప్రయోజనమగును. ఏలనన, బ్రహ్మమునకు అజ్ఞానాను భవమెట్లు సంభవమో అట్లే, యీ యజ్ఞానమువలన గల్గినదిగా నంగీకరింపబడిన ప్రపంచమునుగూర్చిన యనుభవమును సంభవమే.

మరియు, బ్రహ్మమునకు అజ్ఞానానుభవము స్వయముగనే గల్గునదా?లేక అది వేరొక దాని వలన గల్గునదా? స్వయముగనే గల్గునదియన్నచో, నది అతనికి స్వభావసిద్ధమేగాన, బ్రహ్మమునకట్టి అజ్ఞానానుభవము నుండి యెన్నడును విడుదలలేదని ప్రాప్తించును. మఱియు జ్ఞానస్వరూపమగు బ్రహ్మము అజ్ఞానానుభవమే స్వరూపముగ గలదగుటచే (ముత్యపుచిప్ప రజితముగ తోచునపుడు) మిథ్యాభూతమగు రజితమును బోగొట్టు జ్ఞానముచే నట్టి రజతమునుగూర్చిన అనుభవమున్ను నివర్తింపబడునట్లు అజ్ఞానమును నివర్తింపజేయు జ్ఞానముచే అట్టి అజ్ఞానానుభవరూపమగు బ్రహ్మస్వరూపమున్ను నివర్తింపబడుచున్నదా? వేరొకదానివలన బ్రహ్మము అజ్ఞానమును అనుభవించుచున్నదన్నచో, ఆవేఱొక్కటి ఏది?

అద్వైతి- వేఱొక యజ్ఞానము.

భాష్య- అట్లగుచో, అజ్ఞానములకు హద్దులేకపోవుటచే నీ వాదమున అనవస్థాదోషము ప్రసక్తించును.

అద్వైతి- ఈ అజ్ఞానము బ్రహ్మమును తిరస్కరించినదై యే బ్రహ్మముచే ననుభవింపబడుచున్నది.

భాష్య- అట్లగుచో, అజ్ఞానము కాచాది నేత్రదోషమువలెనే తన ఉనికిమాత్రముచే బ్రహ్మమును తిరస్కరించునది. కావున నది జ్ఞానముచే నివర్తింపబడునది కాకపోవును.

అథేదమజ్ఞానం స్వయమనాది బ్రహ్మణస్స్వసాక్షిత్వం బ్రహ్మస్వరూపతిరస్కృతిఞ్చ యుగపదేవ కరోతి; అతో నానవస్థాదయో దోషా ఇతి, నైతత్; స్వానుభవస్వరూపస్య బ్రహ్మణః స్వరూపతిరస్కృతిమన్తరేణ సాక్షిత్వాపాదనాయోగాత్. హేత్వన్తరేణ తిరస్కృతమితి చేత్ తస్యస్యానాదిత్వమపాస్తమ్. అనవస్థా చ పూర్వోక్తా. అతిరస్కృతస్వరూపస్యైవ సాక్షిత్వాపాదనే బ్రహ్మణస్స్వానుభవైకతానతా చ న స్యాత్.

అద్వైతి-ఈ అజ్ఞానము స్వయముగ అనాది. ఇది బ్రహ్మముచే ననుభవింపబడుటయును, బ్రహ్మస్వరూపమును గప్పివేయుటయును, ఈరెండును నేకకాలముననే గల్గునవి. కావున మీరు గనపఱచిన అనవస్థాదోషమెంత మాత్రము సంభవింపదు.

భాష్య- అట్లనరాదు. ఏలనన, బ్రహ్మము తన అనుభవమే స్వరూపముగ గలది. కావున నది యజ్ఞానముచే మూయబడనిదై యజ్ఞానము ననుభవించునది యగుట అసంభవము. వేఱొకదాని మూలముగ బ్రహ్మస్వరూపము గప్పివేయబడినదగుచున్నదన్నచో, అజ్ఞానము అనాది కాదన్నమాట వచ్చును. మరియు, పైన తెల్పినట్లు అనవస్థాదోషమున్ను గల్గును.

అద్వైతి- బ్రహ్మము తన స్వరూపము మూయబడకనే అజ్ఞానము ననుభవించుచున్నది.

భాష్య-అట్లన్నచో [జ్ఞానము తిరోహితమైననే తప్ప అజ్ఞానము అనుభవమునకు రాదు. అట్లు అజ్ఞానము తిరోహితము కాకయే అజ్ఞానము అనుభవింపబడుచో, బ్రహ్మము తన అనుభవమే (తననుగూర్చిన జ్ఞానమే) స్వరూపముగా గలదగుటకు లోపము వచ్చునని భావము.] బ్రహ్మము తన అనుభవమే స్వరూపముగా గలది కాదన్నమాట వచ్చును.

అపి చ అవిద్యయా బ్రహ్మణి తిరోహితే తద్బ్రహ్మ న కిఞ్చిదపి ప్రకాశతే, ఉత కిఞ్చిత్ప్రకాశతే? పూర్వస్మిన్ కల్పే ప్రకాశమాత్రస్వరూపస్య బ్రహ్మణోఽప్రకాశే తుచ్ఛతాపత్తిరసకృదుక్తా. ఉత్తరస్మిన్కల్పే సచ్చిదానన్దైకరసే బ్రహ్మణి కోఽయమంశ స్తిరస్క్రియతే? కో వా ప్రకాశతే? నిరంశే నిర్విశేషే ప్రకాశమాత్రే వస్తున్యాకారద్వయాసంభవేన తిరస్కారః ప్రకాశశ్చ యుగపన్న సంగచ్ఛేతే. అథ సచ్చిదానన్దైకరసం బ్రహ్మ అవిద్యయా తిరోహితస్వరూపమవిశదమివ లక్ష్యత ఇతి ప్రకాశమాత్రస్వరూపస్య విశదతాఽవిశదతా వా కింరూపా? ఏతదుక్తం భవతి- యస్యాంశస్యవిశేషః ప్రకాశవిషయః. తస్య సకలావభాసో విశదావభాసః, కతిపయవిశేషరహితావభాసశ్చావిశదావభాసః. తత్ర య ఆకారోఽప్రతిపన్నః, తస్మిన్నంశే ప్రకాశాభావాదేవ ప్రకాశావైశద్యం న విద్యతే. యశ్చాంశః ప్రతిపన్నః, తస్మిన్నంశే తద్విషయప్రకాశో విశద ఏవ. అతస్సర్వత్ర ప్రకాశాంశే అవైశద్యం న సంభవతి. విషయేఽపి స్వరూపే ప్రతీయమానే తద్గతకతిపయవిశేషాప్రతీతిరేవావైశద్యమ్. తస్మాదవిషయే నిర్విశేషే ప్రకాశమాత్రే బ్రహ్మణి స్వరూపే ప్రకాశమానే తద్గతకతిపయవిశేషాప్రతీతిరూపావైశద్యం నామ అజ్ఞానకార్యం న సంభవతి. అపి చ ఇదమవిద్యాకార్యమవైశద్యం తత్త్వజ్ఞానోదయాన్నివర్తతే, న వా? అనివృత్తావపవర్గాభావః, నివృత్తౌ చ వస్తు కింరూపమితి వవేచనీయమ్. విశదస్వరూపమితి చేత్, తద్విశదస్వరూపం ప్రాగస్తి న వా? అస్తిచేదవిద్యాకార్యమవైశద్యం తన్నివృత్తిశ్చ న స్యాతామ్. నోచేత్, మోక్షస్య కార్యతయాఽనిత్యతా స్యాత్. అస్యాజ్ఞానస్య ఆశ్రయానిరూపణాదేవాసంభవః పూర్వమేవోక్తః. అపి చ అపరమార్థదోషమూలభ్రమవాదినా నిరధిష్ఠానభ్రమాఽసంభవోఽపి దురుపపాదః. భ్రమహేతుభూతదోష దోషాశ్రయత్వవత్ అధిష్ఠానాపారమార్థ్యేఽపి భ్రమోపపత్తేః, తతశ్చ సర్వశూన్యత్వమేవ స్యాత్.

మరియు అజ్ఞానముచే మూయబడినపుడు బ్రహ్మము ఒత్తుగ ప్రకాశించుచుండలేదా! లేక నప్పుడు దానియందు కొంచెము భాగము మాత్రమే ప్రకాశించుచున్నదా? అప్పుడది అసలు ప్రకాశించుచుండ లేదన్నచో, ప్రకాశైకస్వరూపమగు బ్రహ్మము అసలు ప్రకాశింపకుండుట యనబడునది ప్రకాశరూపమగు దాని స్వరూపమునకు నాశమేయనిపలుమాఱుచెప్పియుంటిమి. కాక అప్పుడది కొంచెము భాగము మాత్రమే ప్రకాశించుచున్నదనెదవా? అట్లన్నచో, బ్రహ్మము నందట్లు ప్రకాశించని భాగమెద్ది?ఎట్టి భాగములుగాని, భేదములుగానిలేనిదై ప్రకాశమాత్రమగు వస్తువు పైన జెప్పినట్లు ద్వివిధాకారము గలదగుట అసంభవము. కావుననది యేకకాలమున ప్రకాశింపనిదియు, ప్రకాశించునదియు నగుట యెంతమాత్రము కుదురదు.

అద్వైతి- సచ్చిదానందైకరసమగు బ్రహ్మము అవిద్యచే మూయబడిన స్వరూపముగలదై స్పష్టముగ ప్రకాశింపని దగుచున్నది.

భాష్య- అట్లైనచో, ప్రకాశమాత్రస్వరూపమగు వస్తువు స్పష్టముగ ప్రకాశించుటయననేమి? అది అస్పష్టముగ ప్రకాశించుట అననేమి? దీని ఫలితార్థమేమన్నను లోకమున నే పదార్థము భాగములు భేదములు కలదియు, ప్రకాశముచే తెల్పబడునదియునో, ఆ పదార్థము అన్నివైపులను ప్రకాశించునట్లైన నట్లు ప్రకాశమును స్పష్టముగ ప్రకాశించుట యందురు. ఆ పదార్థము ప్రకాశించునపుడు దానియందు కొన్నివిశేషములు ప్రకాశింపనిచో దానిని

'అస్పష్టముగ ప్రకాశించుట' అందురు. ఇట్లుండ ఏభాగము ప్రకాశించుచుండలేదో ఆ భాగమున ప్రకాశమే లేదు గాన అందునుగూర్చి 'అస్పష్టముగ ప్రకాశించుట' అనబడునది లేనేలేదు.ఏ భాగము ప్రకాశించుచున్నదో, అందు దానిని గూర్చిన ప్రకాశము స్పష్టమైనదే కావున ఏ తావునను ప్రకాశము విషయమై అస్పష్టప్రకాశమనబడునది సంభవింపదు. జ్ఞానమునకు విషయభూతమగు పదార్థము విషయమై దాని స్వరూపము తెలియవచ్చునపుడు దానియందుండు కొన్నివిశేషములు తెలియరాకుండుటయే 'అస్పష్టమగు ప్రకాశ' మనబడును. కావున జ్ఞానమునకు విషయము కానిదియు, విశేషములేవియులేనిదియు, ప్రకాశమాత్రమగు బ్రహ్మము విషయమై యన్ననో దాని స్వరూపము ప్రకాశించునపుడు అజ్ఞానమూలముగ దానియందు కొన్ని విశేషములు ప్రకాశింపకుండుటయనబడు 'అస్పష్టప్రకాశము' సంభవింపదు.

మరియు అవిద్యామూలముగ గల్గునట్టి ఈ అస్పష్టప్రకాశమనబడునది తత్త్వజ్ఞానము గల్గుటచే నివర్తించుచున్నదా? లేదా? లేదన్నచో మోక్షమే లేదని చెప్పినట్లగును. నివర్తించునన్నచో నప్పుడా పదార్థమెట్టి స్వరూపముగలదో విచారింపదగును.

అద్వైతి- అపుడు దాని స్వరూపము స్పష్టముగ ప్రకాశించును.

భాష్య-అట్లు స్పష్టముగ ప్రకాశించునదగు స్వరూపము దానికింతకుపూర్వము కలదా? లేదా? కలదన్నచో అవిద్యామూలముగ కల్గు అస్పష్టప్రకాశము దాని నివృత్తియు లేనివగును. లేదన్నచో మోక్షము సృజింపబడున దగుటచే నది అనిత్యమని ఏర్పడును. [ఏది సృజింపబడునదో, అది నశించును. ఉదా-ఘటపటాది పదార్థముల వలెనే సృజింపబడునదగుచో, వానివలె అదియును నాశయుక్తమైనదని ప్రసక్తించునని భావము.]

ఈ అజ్ఞానముయొక్క ఆశ్రయమును అద్వైతులు నిరూపింపకుండుటచే నదియుండుటయే అసంభవమని ఇంతకుముందుగనే నిరూపించియున్నాము. మరియు అసత్యమగు దోషము మూలముగ భ్రమకల్గునని వాదించువారును అధిష్ఠానము లేకుండ భ్రమకల్గుట అసంభవమని ఉపపాదించుట అశక్యము. ఏలనన, భ్రమకు హేతువగు దోషమును, ఆదోషమునకాశ్రయమగుటయును అసత్యములగు నట్లు అధిష్ఠానమున్ను అసత్యమైనను భ్రమకల్గవచ్చునుకదా. అందుచే సర్వము శూన్యమనెడి వాదము ప్రసక్తించును. [అధిష్ఠానమగు బ్రహ్మము లేకున్నను జగద్రూపమగు భ్రాంతి కలుగదగును. కావున సర్వము శూన్యమనెడి బౌద్ధులవాదము ప్రసక్తించును.]

యదుక్తమనుమానేనాపి భావరూపమజ్ఞానం సిద్ధ్యతీతి, తదయుక్తం, అనుమానాసంభవాత్. ననూక్తమనుమానమ్. సత్యముక్తమ్, దురుక్తం తు తత్. అజ్ఞానేఽప్యనధిగతార్థాన్తరసాధనేన విరుద్ధత్వాద్ధేతోః. తత్రాజ్ఞానాన్తరాసాధనే హేతోరనైకాన్త్యమ్. సాధనే చ తదజ్ఞానమజ్ఞానసాక్షిత్వం నివారయతి. తతశ్చాజ్ఞానకల్పనా నిష్ఫలా స్యాత్. దృష్టాన్తశ్చ సాధనవికలః. దీపప్రభాయా అప్రకాశితార్థప్రకాశకత్వాభావాత్. సర్వత్ర జ్ఞానస్యైవ హి ప్రకాశకత్వం, సత్యపి దీపే జ్ఞానేన వినా విషయప్రకాశాభావాత్. ఇన్ద్రియాణామపి జ్ఞానోత్పత్తిహేతుత్వమేవ, న ప్రకాశకత్వమ్; ప్రదీపప్రభాయాస్తు చక్షురిన్ద్రియస్య జ్ఞానముత్పాదయతో విరోధితమోనిరసనద్వారేణోపకారకత్వమాత్రమేవ. ప్రకాశకజ్ఞానోత్పత్తౌ వ్యాప్రియమాణచక్షురిన్ద్రియోపకారకహేతుత్వమపేక్ష్య దీపస్య ప్రకాశకత్వవ్యవహారః. నాస్మాభిః జ్ఞానతుల్యప్రకాశకత్వాభ్యుపగమేన దీపప్రభా నిదర్శితా, అపి తు జ్ఞానస్యేవ స్వవిషయావరణ నిరసనపూర్వక ప్రకాశకత్వమఙ్గీకృత్యేతి చేన్న; న హి విరోధినిరసనమాత్రం ప్రకాశకత్వం, అపి త్వర్థపరిచ్ఛేదః వ్యవహారయోగ్యతా పాదనమితి యావత్. తత్తు జ్ఞానస్యైవ. యద్యుపకారకాణామప్యప్రకాశితార్థప్రకాశకత్వమఙ్గీకృతం, తర్హీన్ద్రియాణాముపకారకతమ త్వేనాప్రకాశితార్థప్రకాశకత్వమఙ్గీకరణీయమ్. తథా సతి తేషాం స్వనివర్త్యవస్త్వన్తరపూర్వకత్వాభావాద్ధేతోరనైకాన్త్య మిత్యలమనేన.

అజ్ఞానము భావరూపమనెడి యంశము అనుమాన ప్రమాణమువలనను సిద్ధించునని అద్వైతులు చేయువాదము అయుక్తము. ఏలనన, అనుమానప్రమాణము సంభవింపదు.

అద్వైతి- అనుమానప్రమాణమును చూపించితినే.

భాష్య-చూపితివి. నిజమే. కాని అదిమంచిదికాదు. నీవుచూపిన హేతువు అజ్ఞానమునుగూర్చి గూడ మీరంగీకరింపని మఱొక అజ్ఞానమును సాధించుటచే మీకు విరుద్ధమైనది. మరొకఅజ్ఞానమును సాధింపనిచో అందుచే ఆహేతువు వ్యభిచారియగును. (వ్యభిచారియనగా సాధింపవలసినది లేనిచోటకూడ నుండెడి హేతువు) సాధించునపుడును ఆ యజ్ఞానము బ్రహ్మమునందు అజ్ఞానసాక్షిత్వమును నివారించుచున్నది. [అద్వైతులు గన్పఱచిన హేతువు అజ్ఞానమును గూర్చికూడ వేరొక అజ్ఞానమును నిరూపించుచున్నది. అందుచే రెండజ్ఞానములేర్పడినవి. ఒకటి బ్రహ్మముచే తెలియబడునది. ఇది ఈ రెండవ అజ్ఞానముచే మూయబడుటచే బ్రహ్మము దీనిని తెల్సికొనజాలదు. కావున బ్రహ్మము అజ్ఞానసాక్షియగుట సిద్ధింపదని భావము.] అందుచే అజ్ఞానమును గల్పించుట నిరర్థకము. మీరుగన్పఱచిన దృష్టాంతమును సాధనవికలదోషముగలది. [సాధనము దృష్టాంతమున అన్వయింపనిచో నది సాధనవికలదోషమనబడును.] ఎట్లన, ప్రకాశింపనిదానిని ప్రకాశింపజేయునది దీపపుకాంతికాదు. అన్నిచోట్లను జ్ఞానమేకదా ప్రకాశింపజేయునది. దీపమున్నను జ్ఞానములేనట్లైన, ఏ పదార్థమును తెలియదుగదా. ఇంద్రియములును జ్ఞానమును కల్గజేయునవియేగాని పదార్థములను ప్రకాశింపజేయునవికావు. చక్షురింద్రియము జ్ఞానమును కల్గజేయగా దీపపుకాంతి విరోధియగు చీకటిని పోగొట్టును. అందుచేనది పదార్థములు ప్రకాశించువిషయమై ఉపకరించునది యగుచున్నది. ఇంతియే ఇట్లు దీపపుకాంతి చక్షురింద్రియమునకు ఉపకరించునదియనెడి హేతువునుబట్టి అది పదార్థములను ప్రకాశింపజేయునది యనెడి వ్యవహారము లోకమునకలదు.

అద్వైతి-జ్ఞానమువలెనే దీపపుకాంతియును పదార్థములను ప్రకాశింపజేయునదియని అంగీకరించి దీపపుకాంతిని ఉదాహరణముగ గన్పరచి ఉండలేదు. అయితే జ్ఞానమువలెనే దీపపు కాంతియును తన విషయములను కప్పివేయుదానిని తొలగించుచు అందుమూలముగ వానిని ప్రకాశింపజేయుటమాత్రమే చెప్పియుంటిమి.

భాష్య- అట్లు చెప్పరాదు. ఏలననిన, పదార్థములు ప్రకాశించువిషయమై ప్రతికూలమును పోగొట్టిన మాత్రమున నేదియును ఆ పదార్థములను ప్రకాసింపజేయునది కాదగదు. అయితే ఈ పదార్థమిట్టిదని తెల్పుటమాత్రమే అట్టిది-పదార్థములకు వ్యవహారయోగ్యతను కల్గజేయునది. అట్టిది జ్ఞానమే. ఉపకారకములగు నవియును ప్రకాశింపనివానిని ప్రకాశింపజేయునవియని అంగీకరించుచో, ఇంద్రియములు ఎక్కువ ఉపకారకములైనవగుటచే నవి ప్రకాశింపని వానిని ప్రకాశింపజేయునవియని అంగీకరింపవలసి వచ్చును. అట్లంగీకరించుచో వానిచే నివర్తింపబడెడి వేరొక వస్తువు వానికి పూర్వములేదుగాన హేతువు వ్యభిచారి యగును. కావున మీవాదమింతటితో చాలును.

ప్రతిప్రయోగాశ్చ- వివాదాధ్యాసితమజ్ఞానం న జ్ఞానమాత్రబ్రహ్మాశ్రయమ్, అజ్ఞానత్వాత్, శుక్తికాద్యజ్ఞానవత్ జ్ఞాత్రాశ్రయం హి తత్; వివాదాధ్యాసితమజ్ఞానం న జ్ఞానమాత్రబ్రహ్మావరణమ్, అజ్ఞానత్వాత్, శుక్తికాద్యజ్ఞానవత్; విషయావరణం హి తత్. వివాదాధ్యాసితమజ్ఞానం న జ్ఞాననివర్త్యం, జ్ఞానవిషయానావరణత్వాత్; యత్ జ్ఞాననివర్త్యమజ్ఞానమ్, తత్ జ్ఞానవిషయావరణమ్, యథా శుక్తికాద్యజ్ఞానమ్, బ్రహ్మ నాజ్ఞానాస్పదం, జ్ఞాతృత్వవిరహాత్, ఘటాదివత్. బ్రహ్మ నాజ్ఞానావరణం, జ్ఞానావిషయ త్వాత్, యదజ్ఞానావరణమ్, తత్ జ్ఞానవిషయభూతమ్, యథా శుక్తికాది. బ్రహ్మ న జ్ఞాననివర్త్యాజ్ఞానం, జ్ఞానావిషయత్వాత్.యత్ జ్ఞాననివర్త్యాజ్ఞానమ్, తత్ జ్ఞానవిషయభూతమ్, యథా శుక్తికాది. వివాదాధ్యాసితం ప్రమాణజ్ఞానం స్వప్రాగభావాతిరిక్తాజ్ఞానపూర్వకం న భవతి, ప్రమాణజ్ఞానత్వాత్, భవదభిమతాజ్ఞానసాధవప్రమాణజ్ఞానవత్. జ్ఞానం న వస్తునో వినాశకం, శక్తివిశేషోపబృంహణవిరహే సతి జ్ఞానత్వాత్. యద్వస్తునో వినాశకం, తచ్ఛక్తివిశేషోపబృంహితం జ్ఞానమజ్ఞానఞ్చ దృష్టమ్; యథేశ్వరయోగిప్రభృతిజ్ఞానమ్, యథా చ ముద్గరాది. భావరూపమజ్ఞానం న జ్ఞానవినాశ్యమ్, భావరూపత్వాత్ ఘటాదివదితి.. అథోచ్యేత- భాదకజ్ఞానేన పూర్వజ్ఞానోత్పన్నానాం భయాదీనాం వినాశో దృశ్యత ఇతి. నైవమ్; న హి జ్ఞానేన తేషాం వినాశః, క్షణికత్వేన తేషాం స్వయమేవ వినాశాత్. కారణనివృత్త్యా చ పశ్చాదనుత్పత్తేః. క్షణికత్వఞ్చ తేషాం జ్ఞానవదుత్పత్తికారణసన్నిధాన ఏవోపలబ్ధేరన్యథానుప

లబ్ధేశ్చావగమ్యతే. అక్షణికత్వే చ భయాదీనాం భయాదిహేతుభూతజ్ఞానసన్తతావవిశేషేణ సర్వేషాం జ్ఞానానాం భయాద్యుత్పత్తిహేతుత్వేనానేకభయోపలబ్ధిప్రసఙ్గాచ్చ. స్వప్రాగభావవ్యతిరిక్తవస్త్వన్తరపూర్వకమితి వ్యర్థవిశేషణోపాదానేన ప్రయోగకుశలతా చ ఆవిష్కృతా. అతోఽనుమానేనాపి న భావరూపాజ్ఞాన సిద్ధిః. శ్రుతితదర్థాపత్తిభ్యామజ్ఞానాసిద్ధిరనన్తరమేవ వక్ష్యతే.

మీ వాదముతో విరోధించి న్యాయప్రయోగములును కలవు. ఎట్లన,

ప్రతిజ్ఞ:-వివాదవిషయమగు అజ్ఞానము జ్ఞానమాత్రస్వరూపమగు బ్రహ్మమున నుండునదికాదు.
హేతువు:- అది అజ్ఞానమగుటవలన.
ఉదా:-ముత్యపుచిప్ప దానిని గూర్చిన అజ్ఞానమువలెనే అది జ్ఞాత(తెలివిగలవాని)యందుండునదిగదా.

ప్రతిజ్ఞ:- వివాదవిషయమగు అజ్ఞానము జ్ఞానమాత్రమగు బ్రహ్మమును కప్పివేయునదికాదు.
హేతువు:- అది అజ్ఞానమగుటవలన.
ఉదా:- ముత్యపుచిప్ప మొదలగువానినిగూర్చిన అజ్ఞానమువలెనే నది విషయమును కప్పివేయునుగదా.

ప్రతిజ్ఞ:- వివాదవిషయమగు అజ్ఞానము జ్ఞానముచే నివర్తింపదగినదికాదు.
హేతువు:- అది జ్ఞానముయొక్క విషయమును కప్పివేయునది కానందున. ఏలనన, ఏది జ్ఞానముచే నివర్తింపబడు నజ్ఞానమో అది జ్ఞానముయొక్క విషయమును గప్పివేయునది.
ఉదా:-ముత్యపుచిప్పను గూర్చిన అజ్ఞానమువలెనే.

ప్రతిజ్ఞ:-బ్రహ్మము అజ్ఞానాస్పదముకాదు.
హేతువు:- అది జ్ఞాత (తెలివిగలది) కానందున.
ఉదా:-ఘటపటాది పదార్థములవలెనే

ప్రతిజ్ఞ:-బ్రహ్మము అజ్ఞానముచే మూయబడునదికాదు.
హేతువు:-అది జ్ఞానమునకు విషయమగునదికానందున. ఏది అజ్ఞానముతో మూయబడునదో అది జ్ఞానమునకు విషయమైనది.
ఉదా:-ముత్యపుచిప్ప మొదలగునవి యెట్లో, అట్లే.

ప్రతిజ్ఞ:-బ్రహ్మము జ్ఞానముచే నివర్తింపబడునట్టి అజ్ఞానముకలది కాదు.
హేతువు:-అది జ్ఞానమునకు విషయముకానందున ఏది జ్ఞానముచే నివర్తింపబడునట్టి అజ్ఞానముకలదియో, అది జ్ఞానమునకు విషయమైనది.
ఉదా:-ముత్యపుచిప్ప మొదలగునవి యెట్లో అట్లే.

ప్రతిజ్ఞ:-వివాదవిషయమగు ప్రమాణజ్ఞానము తనప్రాగభావమునకంటెను వేరగు అజ్ఞానము తనకు ముందుకలదికాదు.
హేతువు:-అది ప్రమాణజ్ఞానమగుట్టవలన.

ఉదా:-మీకభిమతమైన అజ్ఞానమును సాధించునట్టి ప్రమాణజ్ఞానమువలెనే

ప్రతిజ్ఞ:-జ్ఞానము వస్తువును నశింపజేయునదికాదు.
హేతువు:-అదేదైన నొకశక్తివిశేషముయొక్క సహాయములేని జ్ఞానమాత్రమైనది, ఏలనన, ఏది వస్తువును నశింపజేయునదియో అది జ్ఞానమైనను,కాకున్నను, శక్తివిశేషముయొక్క సహాయము కలదిగనే గనప్పట్టుచున్నది గదా.
ఉదా:-ఈశ్వరజ్ఞానమును, యోగులు మొదలగువారిజ్ఞానమును ఇనుపగుదియ మొదలగునవి యెట్లో అట్లే.

ప్రతిజ్ఞ:-భావరూపమగు అజ్ఞానము జ్ఞానముచే నశింపతగినదికాదు.
హేతువు:-అది భావరూపము(వస్తువు)అయినందున.
ఉదా:-ఘటపటాది పదార్థములవలెనే.
అద్వైతి- భ్రాంతివశమున త్రాడు సర్పముగ తోచినపుడు ఇది త్రాడుకాని సర్పముకాదనెడి బాధకజ్ఞానము ఇది సర్పమనెడి పూర్వపుజ్ఞానమువలన కల్గిన భయమును నశింపజేయునదిగ కనప్పట్టుచున్నదే?
భాష్య-అట్లనరాదు. అట్టిచోట్ల భయాదులను నశింపుజేయునది జ్ఞానముకాదు. భయాదులు క్షణికములగుటచే వాటంతటనవియే నశించుచున్నవి. ఆ భయాదులకు కారణము నశించగనే నవియు తిరిగి కలుగవు. జ్ఞానమువలెనే అవియును వానినికల్గించు కారణముదగ్గరగనున్నప్పుడే ఉన్నట్లు కనప్పట్టుచున్నవి. తక్కినకాలములందవి కనప్డుటలేదు. అందుచే నవి క్షణికములుగ తెలియుచున్నవి. భయాదులు క్షణికములుకావన్నచో వానికి హేతుభూతమగు జ్ఞానపరంపర లోని అన్ని జ్ఞానములును ఒకేవిధముగ భయాదులను గల్గజేయునవగుటచే అనేక భయములుకల్గవలసివచ్చును.

జ్ఞానముయొక్క లక్షణమున తన ప్రాగభావమునకంటెను. వేరగు వస్తువు తనకు పూర్వముకలదియని యిట్లు నీవుచేర్చిన విశేషణము ఆ లక్షణమున ఉపయోగములేనిదై శబ్దప్రయోగమున నీకుగల కౌశలమును ప్రకటింపజేయువిషయమైమాత్రమే ఉపయుక్తమగుచున్నది. కావున అనుమానప్రమాణమువలనను భావరూపమగు అజ్ఞానము సిద్ధింపదు. శ్రుతిప్రమాణమునుబట్టి దాని అర్థాపత్తులను (అనుపపత్తులను) బట్టియును అది సిద్ధింపదని ఇకమీదనే తెల్పబడును.

మిథ్యార్థస్య హి మిథ్యైవోపాదానం భవితుమర్హతీత్యేతదపి 'న విలక్షణత్వాదిత్యధికరణన్యాయేన పరిహ్రియతే. అతోఽనిర్వచనీయాజ్ఞానవిషయా న కాచిదపి ప్రతీతిరస్తి. ప్రతీతిభ్రాన్తిబాధైరపి న తథాఽభ్యుపగమనీయమ్, ప్రతీయమానమేవ హి ప్రతీతిభ్రాన్తిబాధవిషయః. అభిః ప్రతీతిభిః ప్రతీత్యన్తరేణచానుపలబ్ధమాసాం విషయ' ఇతి న యుజ్యతే కల్పయితుమ్. శుక్త్యాదిషు రజతాదిప్రతీతేః ప్రతీతికాలేఽపి తన్నాస్తీతి బాధేన చ అన్యస్యాన్యథాభానాయోగాచ్చ సదసదనిర్వచనీయమపూర్వమేవేదం రజతం దోషవశాత్ప్రతీయత ఇతి కల్పనీయమితి చేన్న, తత్కల్పనాయామప్యన్యస్య అన్యథాభానస్యావర్జనీయత్వాత్; అన్యథాభానాభ్యుపగమాదేవ ఖ్యాతిప్రవృత్తిబాధభ్రమత్వానాముపపత్తేరత్యన్తాపరిదృష్టాకారణకవస్తుకల్పనాయోగాత్; కల్ప్యమానం హీదమనిర్వచనీయం న తావదనిర్వచనీయమితి ప్రతీయతే, అపి తు పరమార్థరజతమిత్యేవ. అనిర్వచనీయమిత్యేవ ప్రతీతం చేత్, భ్రాన్తిబాధయోః ప్రవృత్తేరప్యసంభవః. అతోఽన్యస్యాన్యథాభానవిరహే ప్రతీతిప్రవృత్తిబాధభ్రమత్వానామనుపపత్తేస్తస్యాపరిహార్యత్వాచ్చ, శుక్త్యాదిరేవ రజతాద్యాకారేణావభాసత ఇతి భవతాఽభ్యుగన్తవ్యమ్.

మిథ్యాభూతమైన దానినుండియే కలుగదగునని అద్వైతులు చేయువాదమున్ను 'న విలక్షణత్వాదస్య తథాత్వఞ్చ శబ్దాత్' (బ్ర.సూ. 2-1-4) అనెడి సూత్రమున తెల్పిన న్యాయప్రకారము పరిహరింపబడుచున్నది. కావున అనిర్వచనీయమగు అజ్ఞానమునుగూర్చిన ప్రతీతి (జ్ఞానము)ఒక్కటియునులేదు. ప్రతీతిని బట్టియు

భ్రాంతినిబట్టియు బాధనుబట్టియుగూడ నట్లంగీకరింపతగదు. ఏలనన, తెలియదగినద్దేదో అదియేకదా! ప్రతీతికిని, భ్రాంతికిని, బాధకును విషయము కాదగును. ఈ ప్రతీతులచేగాని ఇతరప్రతీతులచేగాని తెలియరానిది వీటికి (ప్రతీతి, భ్రాంతి, బాధలకు) విషయభూతమని కల్పింపతగదు.

అద్వైతి-ముత్యపుచిప్ప మొదలగునది రజతముమొదలగునదిగ తోచుట కద్దు. అప్పుడే అది రజతముకాదనెడి జ్ఞానమున్ను కల్గుటకద్దు. అయితే ఒకటి వేరొకటిగ తెలియవచ్చుట అసంభవము. కావున సత్యమనిగాని అసత్యమనిగాని చెప్పుటకు అశక్యమైనట్టియు మునుపెన్నడును చూచియుండని రజతము దోషవశమున తెలియవచ్చుచున్నదని కల్పించుకొనవలెను.

భాష్య-అట్లుచెప్పరాదు. ఏలనన, అట్లు కల్పించుకొనినను ఒకటి వేరొకటిగ తెలియవచ్చుట తప్పక సంభవించును. అట్లు ఒకటివేరొకటిగ తెలియవచ్చుటను అంగీకరించుటవలననేగదా ఖ్యాతియును (తోచుటయును) ప్రవర్తించుటయును బాధయును, భ్రమయును కల్గుచున్నవి. బొత్తుగా తెలియరానిదియు, కారణములేనిదియునునగు వస్తువుకల్పించుట అసంభవముకదా. ఇట్లు కల్పింపబడునదియు అనిర్వచనీయమునునగు రజతము అట్లే తోచుచుండలేదు. అది సత్యమగు రజతముగనే తెలియుచున్నది. అది అనిర్వచనీయముగ తోచుచో భ్రాంతిగాని బాధగాని కల్గుట సంభవమగును. కావున ఒకటి వేరొకటిగ తోచనిచో ప్రతీతియు, ప్రవృత్తియు, బాధయు, భ్రమయును అనుపపన్నములగును. మరియునట్లు ఒకటివేరొకటిగ తోచుటఅన్నదో పరిహరింపతగినదికాదు. ముత్యపుచిప్ప మొదలగునవి రజతము మొదలగునవిగ తోచుచున్నవని మీరును అంగీకరింపవలయును.

ఖ్యాత్యన్తరవాదినాఞ్చ సుదూరమపి గత్వా అన్యథావభాసోఽవశ్యాశ్రయణీయః, అసత్ఖ్యాతిపక్షే సదాత్మనా, ఆత్మఖ్యాతిపక్షేఽర్థాత్మనా, అఖ్యాతిపక్షే(ఽపి) అన్యవిశేషణమన్యవిశేషణత్వేన, జ్ఞానద్వయమేకత్వేన చ, విషయాసద్భావపక్షేఽపి విద్యమానత్వేన.

మిగిలినఖ్యాతులను అంగీకరించువారలను గూడ [ఒకవస్తువు వేరొకవస్తువుగ తోచుచోట్ల అనగా ముత్యపుచిప్ప రజతముగ తోచుచోట, ఎండమావుల ఉదకము తోచుచోటను,ఒకదిక్కు వేరొకదిక్కుగ తోచుచోటను దర్శనకారులు వేరువేరు అభిప్రాయములను గల్గియున్నారు. వారి అభిప్రాయములు ఖ్యాతులని శాస్త్రమున వ్యవహరింపబడుచున్నవి. అవి భిన్నభిన్నములైనందున వానినంగీకరించువారును అసత్ఖ్యాతివాదులనియు, ఆత్మఖ్యాతివాదులనియు, అఖ్యాతివాదులనియు, యథార్థఖ్యాతివాదులనియు ఇట్లు పలువిధములుగ పిలువ బడుదురు.] చాలదూరము పోయినపైననైనను, ఒకటివేరొకటిగ తోచుటను ఆశ్రయింపకతప్పదు.ఏలనన అసత్ఖ్యాతి పక్షమున సత్తుగాను, ఆత్మఖ్యాతిపక్షమున పదార్థమునుగాను, అఖ్యాతిపక్షమున ఒకదాని విశేషణము వేరొకదాని విశేషణముగను, రెండుజ్ఞానములు ఒకజ్ఞానముగానును, విషయముగానిదనెడి పక్షమున విషయమున్నట్లును తోచుటతప్పదు.

[1.అసత్ఖ్యాతి-శుక్తియందు తోచబడిన రజతము వేదాంతులు చెప్పునట్లు అనిర్వచనీయముకాదు. అదొక తత్త్వముకాదని అనగా లేనిదనిమాత్రము చెప్పతగును. అట్లు సత్తుకానిదానిని తెల్పుటకు సమర్థమైన జ్ఞానము మూలముగ రజతము తెలియవచ్చుచున్నది. కావుననే ఇది రజతము కాదనెడి బాధకజ్ఞానముగూడ అతావున రజతము లేదని మాత్రమే తెల్పుచున్నది. ఇట్లు అసత్ఖ్యాతివాదులు తలచుచున్నారు. వీరు బౌద్ధులలో నొకతెగవారగు మాధ్యమికులు.

2. ఆత్మఖ్యాతి-శుక్తిగ రజతముగ తోచుతావున భ్రాంతివశమున శుక్తియందు రజతము ఆరోపింపబడలేదు. ఐనచో ఇంద్రియసంబంధములేకయే రజతము కన్పించుటచే నది జ్ఞానాకారమైనదని మాత్రము చెప్పతగును. అట్లు

ఆంతరమగు (జ్ఞానాకారమగు) రజతమును బాహ్యపదార్థము (ఇంద్రియగ్రాహ్యమగుదానిని) గను తెల్సికొనుట భ్రమము. ఇది రజతముకాదనెడి బాధకజ్ఞానమున్ను రజతములేనేలేదని తెల్పుటలేదు. రజతము ఇదియని నిర్దేశింపదగినట్లు బాహ్యపదార్థమగుటను నిషేధించుచున్నది. ధర్మిని నిషేధించుటకంటెను అనగా రజతము బొత్తిగ లేదని చెప్పుటకంటెను ధర్మమును నిషేధించుట అనగా నది బాహ్యపదార్థముగనుండుటను నిషేధించుట సులభముగదా ఇట్లు ఆత్మఖ్యాదివాదులు తలచుచున్నారు.వీరు బౌద్ధులలో నొకతెగవారగు సౌత్రాన్తికులు.వీరిని విజ్ఞానవాదులనియు శాస్త్రమునందు అచ్చటచ్చట చెప్పుట కద్దు.

3.అఖ్యాతి-స్మరణముకంటె వేరైనదిగ తెలియరానిదియు, ఇది రజతముఅని యిట్లు అవివేకపూర్వకమగు అనుభవమును కల్గజేయునదియును నగు జ్ఞానమే, శుక్తిక రజతముగ తోచుతావున భ్రమముగ వ్యవహరింప బడుచున్నది. అట్టి భ్రమమునకు విషయభూతమగు రజతము, వేదాంతులు చెప్పునట్లు అనిర్వచనీయము కాదు. అది మనయెదుట కన్పడుచుండుట సత్యమే కదా! అట్లే ఇది రజతముకాదనెడి బాధకజ్ఞానము సహితము అట్టి వ్యవహారమును మాత్రమే బాధించుచున్నదేగాని అట్లు భ్రమింపబడినది అనగా రజతము భూతభవిష్యద్వర్తమాన కాలములందు లేనిదని తెల్పుచుండలేదు. ఇట్లుండ, అది అనిర్వచనీయమెట్లు కాదగును? అనియిట్లు అఖ్యాతివాదులు తలచుచున్నారు. వీరు పూర్వమీమాంసకులలో నొకతెగవారగు ప్రాభాకరులు.

4.యథార్థఖ్యాతి-ఏతావున నేపదార్థము తెలియవచ్చుచున్నదో ఆతావున ఆపదార్థముకాని దాని అంశముగాని కలదు. శుక్తిక రజతముగ తోచుతావున రజతము కొంతవరకైననుకలదు. అది బొత్తిగ లేకపోలేదు. ఎండమావులయందు ఉదకముకలద నిఇట్లు యథార్థఖ్యాతివాదులు తల చుచున్నారు. ఈ వాదమును శ్రీరామానుజులు అవలంబించినట్లు 'యథార్థం సర్వవిజ్ఞానమితి వేదవిదాం మతమ్' అనెడి యీ క్రింది గ్రన్థసందర్భమునుబట్టి తెలియుచున్నది.]

కిఞ్చ అనిర్వచనీయమపూర్వరజతమత్ర జాతమితి వదతా తస్య జన్మకారణం వక్తవ్యమ్, న తావత్తత్ప్రతీతిః; తస్యాస్తద్విషయత్వేన తదుత్పత్తేః ప్రాగాత్మలాభాయోగాత్. నిర్విషయా జాతా తదుత్పాద్య తదేవ విషయీకరోతీతి మహతామిదముపపాదనమ్. అథ ఇన్ద్రియాదిగతో దోషః, తన్న; తస్య పురుషాశ్రయత్వేనార్థగతకార్యస్యోత్పాదకత్వాయోగాత్. నాపీన్ద్రియాణి, తేషాం జ్ఞానకారణత్వాత్. నాపి దుష్టానీన్ద్రియాణి, తేషామపి స్వకార్యభూతజ్ఞాన ఏవ హి విశేషకరత్వమ్. అనాదిమిథ్యాజ్ఞానోపాదానత్వం తు పూర్వమేవ నిరస్తమ్. కిఞ్చ అపూర్వమనిర్వచనీయమిదం వస్తుజాతం రజతాదిబుద్ధిశబ్దాభ్యాం కథమివ విషయీక్రియతే? న ఘటాదిబుద్ధిశబ్దాభ్యామ్. రజతాదిసాదృశ్యాదితి చేత్, తర్హి తత్సదృశమిత్యేవ ప్రతీతిశబ్దౌ స్యాతామ్. రజతాదిజాతియోగాదితి చేత్, సా కిం పరమార్థభూతా, అపరమార్థభూతా వా? న తావత్ పరమార్థభూతా, తస్యా అపరమార్థాన్వయాయోగాత్. నాప్యపరమార్థభూతా, పరమార్థాన్వయాయోగాత్. అపరమార్థే పరమార్థబుద్ధిశబ్దయోర్నిర్వాహకత్వా యోగాచ్చ. ఇత్యలమపరిణతకుతర్కనిరసనేన.

ఇంతియేగాక అనిర్వచనీయమై అపూర్వమగురజతము ఈతావున పుట్టినదని చెప్పువాడు దాని పుట్టుకకు కారణమేదియో చెప్పవలయును? రజతముగ తోచుటయే అందుకు కారణమని చెప్పతగదు. ఏలనన, అట్లు తోచుటకు ఆ రజతమే విషయముగాన, ఆ రజతము పుట్టుకకు పూర్వము తాను కల్గియుండుట సంభవింపదు. విషయములేకయే పుట్టి అది ఆరజతమును పుట్టించి దానిచే విషయీకరించుననుట మిక్కిలి పెద్దలు ఉపపాదింపవలసినది. ఇంద్రియాదుల యందుండు దోషమున్ను అందులకు కారణమనియును చెప్పతగదు. ఏలననిన, ఇంద్రియాదినిష్ఠమగు దోషము పురుషునియందుండుటనుబట్టి అది విషయనిష్ఠమగు కార్యమును కల్గజేయుట అసంభవము. కాక, ఆ ఇంద్రియములే అందులకు కారణమనియును చెప్పతగదు. ఏలననిన, అవి జ్ఞానమును కల్గజేయుటకు కారణములైనవి. దోషములతో కూడియున్నట్టి ఇంద్రియములును అందులకు కారణమనియును చెప్పతగదు. ఏలననిన, అవి తమవలనకల్గు జ్ఞానమునందే యొకవిధమగు మార్పును

కల్గజేయుటకు కారణములైనవి. అనాదియగు అజ్ఞానమే అందులకు కారణమనియును చెప్పతగదు. ఏలనన,ఈ విషయము నింతకుముందే నిరసించితిమి.

మరియు, అపూర్వమై అనిర్వచనీయమై పుట్టిన యీ వస్తువు రజతము మొదలగు శబ్దములచేతను 'ఇది' రజతము అనెడి జ్ఞానముచేతనున్ను తెల్పబడునదగుట యెట్లు? అది ఘటాదిశబ్దములచేతను 'ఇదిఘటము' అనెడి జ్ఞానముచేతనున్ను ఏలతెల్పబడదు?

అద్వైతి-అది రజతము మొదలగువానివంటిదైనందువలన.

భాష్య- అట్లన్నచో, అది వానివంటిదిగనే తోచవలెనే, వానివంటిదనియే చెప్పవలెనే?

అద్వైతి-రజతము మొదలగువానిజాతి దానియందుండుటవలన నది యట్లు తోచుటయును వ్యవహరింపబడుట యును సంభవములు.

భాష్య- అట్టిజాతియనబడునది సత్యమా? అసత్యమా? అది సత్యమని చెప్పతగదు. ఏలన, సత్యమగుజాతి అసత్యములగు పదార్థముల నాశ్రయించుట సంభవింపదుగదా! అది అసత్యమనియు చెప్పతగదు. అట్లన్నచో సత్యమగు రజితముతో దానికి సంబంధముండుట అసంభవము. మరియు అసత్యమగు జాతి సత్యములగు శబ్దజ్ఞానముల తెల్పుటయసంభవము. ఇట్లు నిల్వబడని కుతర్కమును నిరసించుట ఇంతటితో చాలును.

అథ వా, 'యథార్థం సర్వవిజ్ఞానమితివేదవిదాం మతమ్। శ్రుతిస్మృతిభ్యస్సర్వస్య సర్వాత్మత్వప్రతీతితః।। 'బహుస్యామితి సంకల్పపూర్వసృష్ట్యాద్యుపక్రమే।' 'తాసాం త్రివృతమేకైకామితి శ్రుత్యైవ చోదితమ్।। త్రివృత్కరణమేవం హి ప్రత్యక్షేణోపలభ్యతే। యదగ్నే రోహితం రూపం తేజసస్తదపామపి।। శుక్లం కృష్ణం పృథివ్యాశ్చేత్యగ్నావేవ త్రిరూపతా। శ్రుత్యైవ దర్శితా తస్మాత్సర్వే సర్వత్ర సఙ్గతాః।। పురాణే చైవమేవోక్తం వైష్ణవే సృష్ట్యుపక్రమే।।' 'నానావీర్యాః పృథగ్భూతాస్తతస్తే సంహతిం వినా। నాశక్నువన్ ప్రజాస్స్రష్టుమసమాగమ్య కృత్స్నశః।। సమేత్యాన్యోన్యసంయోగం పరస్పరసమాశ్రయాః। మహదాద్యా విశేషాన్తా హ్యణ్డమిత్యాదినా తతః।। సూత్రకారోఽపి భూతానాం త్రిరూపత్వం తథాఽవదత్।।' 'త్ర్యాత్మకత్వాత్తు భూయస్త్వాదితి తేనాభిధాభిదా।। సోమాభావే చ పూతీకగ్రహణం శ్రుతిచోదితమ్। సోమావయవసద్భావాదితి న్యాయవిదో విదుః।। వ్రీహ్యభావే చ నీవారగ్రహణం వ్రీహిభావతః। తదేవ సదృశం తస్య యత్తద్ద్రవ్యైకదేశభాక్।। శుక్త్యాదౌ రజతాదేశ్చ భావః శ్రుత్యైవ బోధితః। రూప్యశుక్త్యాదినిర్దేశభేదో భూయస్త్వహేతుకః।। రూప్యాదిసదృశశ్చాయం శుక్త్యాదిరుపలభ్యతే। అతస్తస్యాత్రసద్భావః ప్రతీతేరపి నిశ్చితః।। కదాచిచ్చక్షురాదేస్తు దోషాచ్ఛుక్త్యంశవర్జితః। రజతాంశో గృహీతోఽతో రజతార్థీ ప్రవర్తతే।। దోషహానౌ తు శుక్త్యంశే గృహీతే తన్నివర్తతే। అతో యథార్థం రూప్యాదివిజ్ఞానం శుక్తికాదిషు।। బాధ్యబాధకభావోఽపి భూయస్త్వేనోపపద్యతే। శుక్తిభూయస్త్వవైకల్యసాకల్యగ్రహరూపతః। నాతో మిథ్యార్థసత్యార్థ విషయత్వవిలక్షణః। ఏవం సర్వస్య సర్వత్వే వ్యవహారవ్యవస్థితిః ।।'

ఈ క్రింద కనపఱచిన విధముగనైనను చెప్పతగును. "యథార్థం సర్వవిజ్ఞానమితి వేదవిదాం మతమ్। శ్రుతిస్మృతిభ్యస్సర్వస్య సర్వాత్మత్వప్రతీతితః।।" అన్నిపదార్థములు అన్నిస్వరూపములుగాను తెలియవచ్చు చున్నవని శ్రుతిస్మృతులు తెల్పుచున్నవి. కావున అన్నివిధములగు జ్ఞానములును సత్యములేయని వేదశాస్త్రము నెఱిగినవారు తలంచుచున్నారు. "బహు స్యామ్' ఇతిసంకల్పపూర్వసృష్ట్యాద్యుపక్రమే। 'తాసాం త్రివృతమేకైకామ్' ఇతి శ్రుత్యైవ దర్శితమ్।।" 'బహు స్యామ్'(ఛా. 6-2-3) అను శ్రుతి జగత్సృష్టికిగాను బ్రహ్మము నానావిధములుగ నగుటకై సంకల్పించుట మొదలగువానిని తెల్పుసందర్భమున "తాసాం త్రివృతం త్రివృతమేకైకాం కరవాణి" అనగా తేజస్సు ఉదకము పృథివి అనువానిలో నొక్కొక్కదానిని మూడేసిగ జేయుదును. అనెడి శ్రుతివాక్యము త్రివృత్కరణమును విధించుచున్నది.

[త్రివృత్కరణము-ఇది తేజస్సు జలము పృథివి యనబడు మూడు భూతములలో నొక్కొక్క భూతమునందు తక్కిన రెండుభూతములును గూడుట. అది యెట్లనిన ఒక్కొక్క భూతమును రెండుగా విభజించి అందులో

నొక్కొక్కభాగమును మాత్రము రెండుగ భాగించి యారెండిటిలో నొక్కొక్కటిని భాగింపని తక్కిన యొక్కొక్క సగముతో గూర్చగా, స్థూలభూతము గల్గును. అప్పుడు ఒక్కొక్క భూతములో తన భాగము సగము తక్కిన భూతభాగములన్నియుగూడి సగమగును. కాని సరిగానుండ నక్కఱలేదు. స్వభావమధికముగను తక్కిన భూతభాగములు కొంతకొంతయును నుండుటయే చాలును. ఇట్లు గల్గగనే స్థూలభూతములందుగాని యేయే భూతముల యంశము లెక్కుడుగానుండునో అవి ఆయాభూతసంజ్ఞల వ్యవహరింపబడును. మనకుగన్పడు పృథివీజలతేజస్సులును త్రివృత్కృతములేఅగునుగాని అత్రివృత్కృతములుగావు. వేదములందు త్రివృత్కరణము చెప్పబడినది. ఇట్లే పంచీకరణమొకటికలదు. అది పృథివ్యప్తేజోవాయ్వాకాశములనబడు పంచభూతముల గూర్చినది. పంచీకరణము పురాణప్రసిద్ధము.]

"త్రివృత్కరణమేవం హి ప్రత్యక్షేణోపలభ్యతే। యదగ్నే రోహితం రూపం తేజసస్తదపామపి। శుక్లం కృష్ణం పృథివ్యాశ్చేత్యగ్నావేవ త్రిరూపతా। శ్రుత్యైవ దర్శితా తస్మాత్సర్వే సర్వత్ర సంగతాః॥" ఇట్టి త్రివృత్కరణము ప్రత్యక్షమునుగూడ గన్పట్టుచున్నది. ఎట్లన, అగ్నియొక్క ఎఱ్ఱనిరంగు, తేజస్సుయొక్క రూపము. తెల్లనిరంగు నీటియొక్కరూపము. నల్లనిరంగు పృథివియొక్క రూపము. ఇట్లు అగ్నియందే మూడురూపములు గలవని శ్రుతియే తెల్పుచున్నది. కావున అవి యన్నియును అన్నిటిలో చేరియున్నవి. "పురాణే చైవ మే ప్రోక్తం వైష్ణవే సృష్ట్యుపక్రమే॥" శ్రీవిష్ణుపురాణమునను సృష్టిని వర్ణించునపుడు ఇట్లు చెప్పబడెను. "నానావీర్యాః పృథగ్భూతా స్తతస్తే సంహతిం వినా। నాశక్నువన్ప్రజాః స్రష్టుమసమాగమ్య కృత్స్నశః॥" (వి.పు. 1-2-52) అనేకవిధములగు శక్తులగలవియు, వేఱువేఱుగా నుండునవియునునగు పృథివ్యాదుల తన్మాత్రలు సంపూర్ణముగా జేరక, కూడికలేక, ప్రజలను సృజించుటకు సమర్థములు కాకపోయెను. "సమేత్యాన్యోఽన్యసంయోగం పరస్పరసమాశ్రయాః। మహదాద్యా విశేషాన్తా హ్యణ్డమిత్యాదినా తతః॥" (వి.పు. 1-2-53) ఆపై మహత్తత్త్వము మొదలుకొని విశేషము వరకునుండు తత్త్వములు ఒక్కటి వేరొక్కటి నాశ్రయముగ కలవియు, పరస్పరము సంయోగమును పొందినవియునై అణ్డమును గల్గజేయుచున్నవి. "సూత్రకారోఽపి భూతానాం త్రిరూపత్వం తథాఽవదత్। 'త్ర్యాత్మకత్వాత్తు భూయస్త్వాత్' ఇతి తేనాభిధాభిదా॥" సూత్రకారులు సహితము పృథివ్యాది భూతములు మూడాకారములు గలవియని 'త్ర్యాత్మకత్వాత్తు భూయస్త్వాత్' అనెడి సూత్రముచే చెప్పియున్నారు. "సోమాభావే చ పూతీకగ్రహణం శ్రుతిచోదితమ్। సోమావయవసద్భావాదితి న్యాయవిదో విదుః॥" యజ్ఞము నాచరించునపుడు సోమలత లేనియెడల పూతీక తీగెయొక్క ముక్కలను స్వీకరించునది అని శ్రుతి విధించుచున్నది. అట్లు విధించుటకు కారణము పూతీకమున సోమలతయొక్క అవయవము లుండుటయేయని మీమాంసకులు చెప్పుదురు. "వ్రీహ్యభావే చ నీవారగ్రహణం వ్రీహిభావతః। తదేవ సదృశం తస్య యద్ద్రవ్యైకదేశభాక్॥" వడ్లు లేనిచో నీవారధాన్యములను గ్రహించుటయును నీవారధాన్యములలో వడ్లయొక్క అవయవములు ఉండుటచేతనే పొసగుచున్నది. కావున ఏవస్తువు ఏవస్తువుయొక్క అవయవములు కలదో, ఆ వస్తువు ఆ వస్తువుతో సదృశమైనది. "శుక్త్యాదౌ రజతాదేశ్చ భావశ్శ్రుత్యైవ చోదితః। రూప్యశుక్త్యాదినిర్దేశభేదో భూయస్త్వహేతుకః॥" ముత్యపుచిప్ప మొదలగు దానియందు వెండి మొదలగునది యున్నట్లు శ్రుతియే తెల్పుచున్నది. 'ఇది వెండి, అది ముత్యపుచిప్ప' అని యిట్లు వానిని వేఱువేఱుగ వ్యవహరించుట ఆయా అవయవములను విస్తారముగ కల్గియుండుటనుబట్టి వచ్చినది. ఏలనన, "రూప్యాదిసదృశశ్చాయం శుక్త్యాదిరుపలభ్యతే। అతస్తస్యాత్ర సద్భావః ప్రతీతేరపి నిశ్చితః॥" ముత్యపుచిప్ప వెండి మొదలగుదానితో సదృశమైనదిగనే గన్పడుచున్నది. కావున ముత్యపుచిప్ప మొదలగు దానియందు వెండిమొదలగునది కలదనిమనకట్లు గన్పడుటచేతనున్ను నిశ్చితమగుచున్నది. "కదాచిచ్చక్షురాదేస్తు

దోషాచ్ఛుక్త్యంశవర్జితః। రజతాంశో గృహీతోऽతో రజతార్థీ ప్రవర్తతే॥" దృష్టియందల్లి దోషమువలన, నొకప్పుడు ముత్యపుచిప్పయొక్క అంశము గ్రహింపబడకవెండియొక్క అంశము మాత్రము గ్రహింపబడును. అందుచే వెండి కావలెనని కోరువాడు అందులకై ప్రవర్తించును. "దోషహానౌ తు శుక్త్యంశే గృహీతే తన్నివర్తతే। అతో యథార్థం రూప్యాదివిజ్ఞానం శుక్తికాదిషు॥" అట్టిదోషము పోయినవెంటనే ముత్యపుచిప్ప అంశము గ్రహింపబడగా, వెండియనెడి జ్ఞానము నివర్తించును. కావున ముత్యపుచిప్ప మొదలగుదానినిగూర్చి వెండి మొదలగునది అనెడి జ్ఞానము యదార్థమైనది. "బాధ్యబాధకభావోऽపి భూయస్త్వేనోపపద్యతే। శుక్తిభూయస్త్వవైకల్యసాకల్యగ్రహరూపతః॥" ఒక జ్ఞానము బాధింపబడునదగుటయు, వేరొక జ్ఞానము బాధించున దగుటయును ఈరెండునుగూడ భూయస్త్వము (ఒకటి యెక్కువగనుండుట) చేతనే కుదురుచున్నవి. ముత్యపుచిప్ప వెండిగా తోచినచోట ముత్యపుచిప్ప అంశము కొంచెముగా కలదని తలచుట భ్రమము. అంతయును ముత్యపుచిప్పభాగమేయని గ్రహించుట బాధము. "నాతో మిథ్యార్థసత్యార్థవిషయత్వనిబంధనః। ఏవం సర్వస్య సర్వత్ర వ్యవహారవ్యవస్థితిః॥" కావున అసత్యమైన దానిని తెల్పునట్టి జ్ఞానము బాధింపబడునదనియు సత్యమైనదానిని తెల్పునట్టి జ్ఞానము బాధించునదనియు నిట్టి నియమము లేదు. అన్నివస్తువులును అన్నివస్తువుల స్వరూపముగలవైనను వ్యవహారమేర్పడును.

స్వప్నే చ ప్రాణినాం పుణ్యపాపానుగుణం భగవతైవ తత్తత్పురుషమాత్రానుభావ్యాః తత్తత్కాలావసానాస్తథాభూతాశ్చార్థాస్సృజ్యన్తే. తథా హి శ్రుతిః స్వప్నవిషయా- 'న తత్ర రథా న రథయోగా న పన్థానో భవన్తి, అథ రథాన్ రథయోగాన్ పథస్సృజతే, న తత్రానన్దాముదః ప్రముదో భవన్తి, అథానన్దాన్ ముదః ప్రముదస్సృజతే, న తత్ర వేశన్తాః పుష్కరిణ్యః స్రవన్త్యో భవన్తి అథ వేశన్తాన్ పుష్కరిణ్యస్స్రవన్త్యస్సృజతే, స హి కర్తేతి యద్యపి సకలేతరపురుషానుభావ్యతయా తదానీం న భవన్తి, తథాऽపి తత్తత్పురుషమాత్రానుభావ్యతయా తథావిధానర్థానీశ్వరస్సృజతి. స హి కర్తా. తస్య సత్యసఙ్కల్పస్య ఆశ్చర్యశక్తేస్తథావిధం కర్తృత్వం సమ్భవతీత్యర్థః. 'య ఏషు సుప్తేషు జాగర్తి కామం కామం పురుషో నిర్మిమాణః.. తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృతముచ్యతే, తస్మిన్ లోకాః శ్రితాస్సర్వే తదు నాత్యేతి కశ్చనేతి చ. సూత్రకారోऽపి 'సన్ధ్యే సృష్టిరాహ హి', 'నిర్మాతారఞ్చైకే పుత్రాదయశ్చే'తి సూత్రద్వయేన స్వాప్నేష్వర్థేషు జీవస్య స్రష్టృత్వమాశఙ్క్య 'మాయామాత్రం తు కార్త్స్న్యేనానభివ్యక్తస్వరూపత్వాది'త్యాదినా న జీవస్య సఙ్కల్పమాత్రేణ స్రష్టృత్వముపపద్యతే, జీవస్య స్వాభావికసత్యసఙ్కల్పత్వాదేః కృత్స్నస్య సంసారదశాయామనభివ్యక్తస్వరూపత్వాత్, ఈశ్వరస్యైవ తత్తత్పురుషమాత్రానుభావ్యతయా ఆశ్చర్యభూతా సృష్టిరియమ్. 'తస్మిన్ లోకాః శ్రితాస్సర్వే తదు నాత్యేతి కశ్చనేతి పరమాత్మైవ తత్ర స్రష్టేత్యవగమ్యత ఇతి పరిహరతి. అపవరకాదిషు శయానస్య స్వప్నదృశః స్వదేహేనైన దేశాన్తరగమనరాజ్యాభిషేకశిరశ్ఛేదాదయశ్చ పుణ్యపాపఫలభూతాశ్శయానదేహసరూపసంస్థానదేహాన్తరసృష్ట్యైవ పద్యన్తే.

స్వప్నగతులగువారిచే మాత్రమే అనుభవింపబడునవియు, స్వప్నమెంతవఱకుండునో అంతవఱకు మాత్రమే యుండునవియునగునట్టి పదార్థములను, ఆయాప్రాణులను పుణ్యపాపానుగుణముగ, భగవంతుడే సృజించుచున్నాడు. కనుకనే "న తత్ర రథాన్రథయోగానపన్థానో భవంతి అథ రథాన్రథయోగాన్పథస్సృజతే। న తత్ర వేశంతాః పుష్కరిణ్యః స్రవంత్యో భవంతి అథ వేశంతాన్పుష్కరిణ్యః స్రవన్త్యః సృజతే, స హి కర్తా" (బృ.6-3-10) స్వప్నమున రథములును రథములకు కట్టిన గుఱ్ఱములును, ఆ రథములు తిరుగుమార్గములును లేవు. ఐతే వీనినన్నిటిని సృజించుచున్నాడు. స్వప్నమున ఆనందసంతోషాతిశయముతో కూడినవిలేకున్నను వీనిని సృజించుచున్నాడు. స్వప్నమున చిన్న చిన్న నీటిగుంటలును పుష్కరిణులును లేకున్నను వీనిని సృజించుచున్నాడు. వాడుకదా కర్త, అని యిట్లు వాజసనేయులు చదువుచున్నారు. కలలో కన్పడిన యా రథాదులు ఇతరులకు అనుభవయోగ్యములు కాకున్నను, కలగనువానికి అనుభవయోగ్యములైనవి. ఆపదార్థములను పరమేశ్వరుడు సృజించుచున్నాడు. కనుకనే 'అతడుకదా కర్త' అనగా సత్యసంకల్పుడును ఆశ్చర్యభూతమగు శక్తిగలవానికే అట్టి

కర్తృత్వము సంభవమనుట. మరియు, "య యేషు సుప్తేషు జాగర్తి కామం కామం పురుషో నిర్మిమాణః । తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృతముచ్యతే ।। తస్మిన్లోకాః శ్రితాస్సర్వే తదు నాత్యేతి కశ్చన" (కఠ.2-5-8) ఏపురుషుడు వీరు నిద్రించునపుడు మేల్కొనియుండి ప్రీత్యాస్పదమగు ప్రతివస్తువును నిర్మించుచున్నాడో, అతడే ప్రకాశస్వరూపుడు, అతడే బ్రహ్మము మఱియు నతడే అమృతమనియును చెప్పబడుచున్నాడు. అతనినే యాలోకములన్నియు నాశ్రయించియున్నవి. ఎవ్వడును అతనిని అతిక్రమింపనేరడు. అని చెప్పియుండుటచే సర్వేశ్వరుడే కర్తయని తెలియుచున్నది.

బ్రహ్మసూత్రకారులును "సంధ్యే సృష్టిరాహ హి" (బ్ర.సూ.3-2-1) అనియు, "నిర్మాతారం చైకే పుత్రాదయశ్చ" (బ్ర.సూ.3-2-2) అనియు నీరెండు సూత్రములచే స్వప్నమునగన్పడెడి పదార్థములను సృజించువాడు జీవుడా? అని శంకించి "మాయామాత్రం తు కార్త్స్న్యేనానభివ్యక్తస్వరూపత్వాత్" (బ్ర.సూ. 3-2-3) అనునీమొదలగు సూత్రములచే నిట్లు ప్రతిపాదించియున్నారు. జీవునికి స్వాభావికములగు సత్యసంకల్పత్వము మొదలగు గుణములన్నియు సంసారదశయందు ప్రకాశింపకపోవుటచే నతడు స్వప్నమున గన్పడు పదార్థములను తనసంకల్పమాత్రముచే సృజింపజాలడు. కావున సర్వేశ్వరుడే స్వప్నగతుడగు జీవులచే మాత్రము అనుభవింపతగినదియు అత్యాశ్చర్యకరమును నగుసృష్టినొనర్చు చున్నాడు.

మరియు, "తస్మిన్లోకాః శ్రితాస్సర్వే తదు నాత్యేతి కశ్చన" అనగా లోకములన్నియు వానినే ఆశ్రయించియున్నవి. అతనినెవ్వరును అతిక్రమింపనేరరు. అని శ్రుతియందుచెప్పి యుండుటచే స్వప్నమున కన్పడు పదార్థములను సృజించువాడు పరమాత్మయేయని తెల్పబడెను. కావున జీవుడు కర్తయనెడు శంక పరిహరింపబడెను. మరియు పడుకొనిన శరీరమువంటి మరొకశరీరము స్వప్నమున సృజింపబడుచున్నది. కావున ఇంటిగదిలో పరున్న మనుష్యుడు తనశరీరముతోనే దేశాంతరగమనము, రాజ్యాభిషేకము, శిరచ్ఛేదనము మొదలగు వానిని తనపుణ్యపాపానుగుణముగ స్వప్నమున ననుభవించుచుండుట సంభవమగుచున్నది.

పీతశఙ్ఖాదౌ తు నయనవర్తిపిత్తద్రవ్యసంభిన్నా నాయనరశ్మయశ్శఙ్ఖాదిభిస్సంయుజ్యన్తే. తత్ర పిత్తగతపీతిమాభిభూతశ్శఙ్ఖగతశ్వేతిమా న గృహ్యతే. అతస్సువర్ణానులిప్తశఙ్ఖవత్ పీతః శఙ్ఖ ఇతి ప్రతీయతే. పిత్తద్రవ్యం తద్గతపీతిమా చాతిసౌక్ష్మ్యాత్ పార్శ్వస్థైర్న గృహ్యతే. పిత్తోపహతేన తు స్వనయననిష్క్రాన్తతయాఽతిసామీప్యాత్ సూక్ష్మమపి గృహ్యతే. తద్గ్రహణజనితసంస్కారసచివనాయనరశ్మిభిర్దూరస్థమపి గృహ్యతే.

శ్వేతశంఖాది పదార్థములు పీతవర్ణముగ గన్పడుటకు కారణమేమనగా, నేత్రమునందలి పిత్తపదార్థముతో సంయుక్తమైన నేత్రరశ్మలు,మనము శంఖాదులందు దృష్టిని ప్రసరించునపుడు, శంఖాదులతో సంయుక్తములగు చున్నవి. అపుడు శంఖాదులందలి శ్వేతవర్ణము నేత్రకాంతులయందలి పీతవర్ణముచే నభిభూతమగుటచే మనకు గన్పించదు. అట్టి సమయమున బంగరు పూసినట్లు పీతవర్ణముగ కన్పించుచున్నది. నేత్రమునందలి పిత్తపదార్థముగాని పీతవర్ణముగాని అతిసూక్ష్మములగుటచే చుట్టుప్రక్కలనున్నవారి కవి కన్పించవు. అవి అతిసూక్ష్మములైనను, తన నేత్రమునందే యుండునవగుటచే నతి సమీపములైనందున పిత్తరోగికిమాత్రం గన్పించును. దగ్గరనున్న పీతవర్ణమును నిరంతరము చూచుటచేకల్గు సంస్కారవశమున దూరముగానుండు పదార్థములందలి పీతవర్ణమును గూడ చూచుటకు ఈ నేత్రకాంతులు సమర్థములగుచున్నవి. [దగ్గరనున్న శంఖము పీతవర్ణము గలదిగ గన్పడుగాక. అయితే దూరముననుండు శంఖము సహితమట్లు గన్పడు కారణమేమనగా అతిదూరము ఎగిరిపోయినపక్షి గన్పడనిదైనను అది మన సమీపమున నెగురుచున్నట్టి కాలమున మనచే

చూడబడుటచే నట్టిసంస్కారము మన నేత్రకాంతులకు కలదు. అందుచే నది దూరముగ నున్నను మనకు గన్పడును. అట్లే యిచ్చటను తెలియునది.]

జపాకుసుమసమీపవర్తిస్ఫటికమణిరపి తత్ప్రభాభిభూతతయా రక్త ఇతి గృహ్యతే. జపాకుసుమప్రభా వితతాऽపి స్వచ్ఛద్రవ్యసంయుక్తతయా స్ఫుటతరముపలభ్యత ఇత్యుపలబ్ధివ్యవస్థాప్యమిదమ్.

మరీచికాజలజ్ఞానేऽపి తేజఃపృథివ్యోరప్యమ్బునో విద్యమానత్వాత్ ఇంద్రియదోషేణ తేజఃపృథివ్యోరగ్రహణాత్. అదృష్టవశాచ్చామ్బునో గ్రహణాద్యథార్థత్వమ్.

అలాతచక్రేऽప్యలాతస్య ద్రుతతరగమనేన సర్వదేశసంయోగాదన్తరాలాగ్రహణాత్ తథా ప్రతీతిరుపపద్యతే. చక్రప్రతీతావప్యన్తరాలాగ్రహణపూర్వకతత్తద్దేశసంయుక్తతత్తద్వస్తుగ్రహణమేవ. క్వచిదన్తరాలాభావాదన్తరాలాగ్రహణమ్. క్వచిచ్ఛైఘ్ర్యాదగ్రహణమితి విశేషః. అతస్తదపి యథార్థమ్.

దర్పణాదిషు నిజముఖాదిప్రతీతిరపి యథార్థా, దర్పణాదిప్రతిహతగతయో హి నాయనరశ్మయో దర్పణాదిదేశగ్రహణపూర్వకం నిజముఖాది గృహ్ణన్తి. తత్రాప్యతిశైఘ్ర్యాదన్తరాలాగ్రహణాత్తథా ప్రతీతిః.

దిఙ్మోహేऽపి దిగన్తరస్యాస్యాం దిశి విద్యమానత్వాదదృష్టవశేనైతద్దిగంశవియుక్తో దిగన్తరాంశో గృహ్యతే. అతో దిగన్తరప్రతీతిర్యథార్థైవ.

ఇట్లే జపాకుసుమముయొక్క సమీపమునందుండు స్ఫటికమున్ను జపాకుసుమముయొక్క ఎరుపురంగుచే నభిభూతమై యెఱుపురంగుగలదిగ గన్పడును. జపాకుసుమముయొక్క కాంతి సమీపముననుండు స్ఫటికేతర పదార్థములనుగూడ వ్యాపించినదైనను, స్ఫటికము నిర్మలమైనందున దానిపైబడిన కాంతి మనకు స్పష్టముగ తెలియుచున్నది.

ఎండమావులయందు నీరున్నట్లు గన్పించుటకు కారణము తేజస్సును పృథివియు ఉదకస్థానములగుటచే ఉదకము వానియందుండునది. ['అగ్నేరాపః' అను శ్రుతివాక్యముచే అగ్నియందు ఉదకము కలదు.] ఇంద్రియ దోషముచే పృథివీ తేజస్సులు మనకు గన్పడక అదృష్టవశమున ఉదకము మాత్రమే గన్పించుచున్నది. కనుక ఎండమావులయందు ఉదకము కలదనెడి జ్ఞానము సత్యమేగాని మిథ్య కాదు.

కొఱివిచక్రమున కొఱివి అతివేగముగ దిరుగుటచే నది యన్ని ప్రదేశములతో సంబంధించుటవలన మధ్యనున్న అవకాశము మనకు గన్పించక అవకాశములేనట్లు కన్పడుట సంభవము. అట్టి చక్రము తెలియవచ్చునపుడు అవకాశము కన్పడక ఆయాప్రదేశముతో సంబంధించిన ఆయా వస్తువు తెలియవచ్చుటయే కల్గును. ఇందు కొన్నిచోట్ల అవకాశము కన్పడకపోవుటకు కారణము అవకాశము లేకపోవుటయే. మఱికొన్ని చోట్ల వేగాధిక్యముచే నవకాశమున్నట్లు తెలియదు. ఇదియే విశేషము.

దర్పణాదులయందు తన ముఖము తెలియవచ్చుటయును సత్యమే. ఏలనన, నేత్రకాంతులు దర్పణాదుల ప్రసరింపగా నవి యాదర్పణాదులచే నడ్డగింపబడును. అప్పుడవి దర్పణాది ప్రదేశమును గ్రహించుచు ముఖమునుగూడ గ్రహించుచున్నవి. ఇటగూడ నవకాశమున్నను, అతివేగముచే నది గన్పింపక ముఖాదులు మాత్రమే గన్పించుచున్నది.

దిగ్భ్రమము గల్గుచోట్లను ఈ దిక్కున దిగంతరము గలదు. అదృష్టముచే నీదిక్కు మనకు తెలియక దానియందలి దిగంతరమే తెలియుచున్నది. కనుక దిగంతరజ్ఞానమున్ను సత్యమే.

ద్విచన్ద్రజ్ఞానాదావప్యఙ్గుళ్యవష్టమ్భతిమిరాదిభిర్నాయనతేజోగతిభేదేన సామగ్రీభేదాత్ సామగ్రీద్వయమన్యోన్యనిరపేక్షం చన్ద్రగ్రహణద్వయహేతుర్భవతి. తత్రైకా సామగ్రీ స్వదేశవిశిష్టం చన్ద్రం గృహ్ణాతి. ద్వితీయా తు కిఞ్చిద్వక్రగతిశ్చన్ద్రసమీపదేశగ్రహణపూర్వకం చన్ద్రం స్వదేశవియుక్తం గృహ్ణాతి. అతస్సామగ్రీద్వయేన యుగపద్దేశద్వయవిశిష్టచన్ద్రగ్రహణే గ్రహణభేదేన గ్రాహ్యాకారభేదాదేకత్వగ్రహణాభావాచ్చ ద్వౌ చన్ద్రావితి భవతి ప్రతీతివిశేషః. దేశాన్తరస్య తద్విశేషణత్వం దేశాన్తరస్యాగృహీత

స్వదేశచన్ద్రస్య చ నిరన్తరగ్రహణేన భవతి. తత్ర సామగ్రీద్విత్వం పారమార్థికమ్. తేన దేశద్వయవిశిష్టచన్ద్రగ్రహణద్వయఞ్చ పారమార్థికమ్. గ్రహణద్విత్వేన చన్ద్రస్యైవ గ్రాహ్యాకారద్విత్వఞ్చ పారమార్థికమ్. తత్ర విశేషణద్వయవిశిష్టచన్ద్రగ్రహణద్వయస్యైక ఏవ చన్ద్రో గ్రాహ్య ఇతి గ్రహణే ప్రత్యభిజ్ఞానవత్ కేవలచక్షుషస్సామర్థ్యాభావాచ్చాక్షుషజ్ఞానం తథైవావతిష్ఠతే. ద్వయోశ్చక్షుషోరేకసామగ్ర్యన్తర్భావేఽపి తిమిరాదిదోషభిన్నం చాక్షుషం తేజస్సామగ్రీద్వయం భవతీతి కార్యకల్ప్యమ్. అపగతే తు దోషే స్వదేశవిశిష్టస్య చన్ద్రస్యైకగ్రహణవేద్యత్వాదేకశ్చన్ద్ర ఇతి భవతి ప్రత్యయః. దోషకృతం తు సామగ్రీద్విత్వమ్, తత్కృతం గ్రహణద్విత్వమ్. తత్కృతం గ్రాహ్యాకారద్విత్వం చేతి నిరవద్యమ్. అతస్సర్వం విజ్ఞానజాతం యథార్థమితి సిద్ధమ్. ఖ్యాత్యన్తరాణామపి దూషణాని తైస్తైర్వాదిభిరేవ ప్రపఞ్చితానీతి న తత్ర యత్నః క్రియతే.

చంద్రుడొక్కడేయైనను, రెండుగా తెలియవచ్చుటకు కారణము, వ్రేలికొనచే కంటిరెప్పను ఒత్తినందుచే గాని, తిమిరాది నేత్రరోగముచేగాని నేత్రకాంతులు ద్వివిధముగ విభజింపబడుటచే దర్శనసామగ్రి రెండు శాఖలుగ విభజింపబడుటచేనిట్లు పరస్పరనిరపేక్షమగు నీరెండు దర్శనసామగ్రీశాఖలును ఒకే చంద్రుని ఇద్దరుచంద్రులుగ తెల్పుటకు కారణమగుచున్నవి.

ఎట్లనగా, ఆరెండు దర్శనసామగ్రీశాఖలలో నొకటి చంద్రుడు వాస్తవముగ నేప్రదేశముననుండెనో, అచ్చటనేయున్నట్లు తెల్పుచున్నది. రెండవశాఖకొంచెము వక్రగతిగలదై వాస్తవముగ చంద్రుడుండు చోటునకు సమీపప్రదేశమున గన్పఱచుచు చంద్రుని స్వదేశవియుక్తునిగ (వేఱుచోట నుండు వానినిగ) తెల్పుచున్నది. ఇట్లు రెండు తెగలకు దర్శనసామగ్రులు ఏకకాలమున అతనిని రెండు ప్రదేశములందుండు వానినిగ తెల్పుటచే వానినిగూర్చిన జ్ఞానమునందును భేదము గలదు. ఇట్లు జ్ఞానమున భేదముండుటనుబట్టి యా జ్ఞానముచే తెల్పబడు పదార్థమున గూడ భేదమేర్పడును. ఇందుచే చంద్రుడొకడను జ్ఞానము లేకపోవుటచే చంద్రులిద్దఱను జ్ఞానము అనగా ద్విచన్ద్రత్వజ్ఞానము కల్గుచున్నది.

ఈ చంద్రుడు వేరొకచోటనున్నవాడుగా తెలియబడుటకు హేతువేమనిన- ప్రదేశాంతరమును స్వదేశ వియుక్తుడగు చంద్రుడును నిరంతరము కన్పడుటచేనట్లు తెలియుట సంభవము. పైన నిరూపించిన ప్రకారము దర్శనసామగ్రి రెండు తెగలుగ నగుట సత్యము. అందుచే రెండు చోట్లను ఇద్దరు చంద్రులు తెలియవచ్చుటయును సత్యము. ఇట్లు చంద్రజ్ఞానమున ద్వైవిధ్య ముండుటను బట్టి చంద్రుడు రెండుగ తెలియుటయును సత్యము. ఇట్లు రెండుచోట్లతో సంబంధించినవిగ తెలియబడు నీ రెండు చంద్రులకు నాధారము ఆయొక్క చంద్రుడేయనెడి విషయమును తెల్సికొను సామర్థ్యము పూర్వసంస్కారమున కున్నట్లు, కేవలము కనులకుండనేరదు. కనుక అపుడు చంద్రుడు రెండుగనే గన్పడును. అయితే రెండు కనులందలి కాంతులును చేరి యొక్కటియే దర్శన సామగ్రి యగుచున్నను తిమిరాది నేత్రరోగముచే చాక్షుసతేజస్సు విభక్తమై ద్వివిధసామగ్రులుగ నగుచుండుట, చంద్రుడు రెండుగ తెలియుటనుబట్టి కల్పింపదగినది. ఇట్టి నేత్రరోగము నివర్తించినచో, చంద్రుడొక్కడుగ తనచోటనే కన్పించును. కావున నేత్రదోషముచే దర్శనసామగ్రియందు ద్వైవిధ్యమున్ను దర్శనసామగ్రియందలి ద్వైవిధ్యమునుబట్టి జ్ఞానమున ద్వైవిధ్యమున్ను జ్ఞానమున ద్వైవిధ్యమునుబట్టి జ్ఞేయపదార్థముయొక్క వ్యక్తిముందు ద్వైవిధ్యమును గల్గుచున్నవని సిద్ధము. కావున నిందెట్టి ఆక్షేపమును లేదు.

ఈ పై హేతువులచే విజ్ఞానమంతయు యథార్థమని నిరూపింపబడెను. ఐనను, ఖ్యాత్యంతరములగూర్చి కొన్నిదూషణలు గలవు. ఆయా వాదనలుజేయువారు వానిని గన్పఱచిరిగాన ఆవిషయమిచట యత్నింపనక్కఱలేదు.

అథవా కిమనేన బహునోపపాదనప్రకారేణ? ప్రత్యక్షానుమానాగమాఖ్యం ప్రమాణజాతమాగమగమ్యఞ్చ నిరస్తనిఖిలదోష గన్ధమనవధికాతిశయాసంఖ్యేయకల్యాణగుణగణం సర్వజ్ఞం సత్యసంకల్పం పరంబ్రహ్మాభ్యుపగచ్ఛతాం కిం న సేత్స్యతి? కిం నోపపద్యతే? భగవతా హి పరేణ బ్రహ్మణా క్షేత్రజ్ఞపుణ్యపాపానుగుణం తద్భోగ్యత్వాయాఖిలం జగత్సృజతా సుఖదుఃఖోపేక్షాఫలాను

భవానుభావ్యాః పదార్థాస్సర్వసాధారణానుభవవిషయాః. కేచన తత్తత్పురుషమాత్రానుభవవిషయాస్తత్తత్కాలావసానాస్తథా తథాను భావ్యాః సృజ్యన్తే. తత్ర బాధ్యబాధకభావస్సర్వానుభవవిషయతయా తద్రహితతయా చోపపద్యత ఇతి సర్వం సమఞ్జసమ్. (ఇతి ప్రమాణానుపపత్తౌ యథార్థఖ్యాతిః)

ఐన నీవిషయమునిట్లు అనేకవిధముల నుపపాదింపనేల? ప్రత్యక్ష,అనుమాన,ఆగమముల నంగీకరించు వారును, వానిలో నాగమప్రమాణముచే తెల్పబడినదియు, దోషరహితమును, అనంతకల్యాణగుణాత్మకమును, సర్వజ్ఞమును, సత్యసంకల్పముగల పరబ్రహ్మము నొప్పుకొనువారిచే ప్రతిపాదించుట కేది యసంభవము అదెట్లన, భగవంతుడు జీవుల పుణ్యపాపానుగుణముగ వారలకు అనుభవయోగ్యమగు జగత్తును సృజించునపుడు అతడు పదార్థములను సుఖదుఃఖానుభవము నిచ్చువానినిగ సృజించెను. అప్పుడతడు, వానిలో కొన్నిటిని అందరిచే ఉమ్మడిగ ననుభవింపదగినవానినిగను, మఱికొన్నిటిని కొందఱిచే మాత్రమే అనుభవింపదగినవానినిగ కొంతకాలము మాత్రమే యుండి ఆ కాలమునమాత్రమే అనుభవయోగ్యములుగను సృజించెను. ఇందుచే కొన్ని పదార్థములు అందరిచే ఉమ్మడిగ అనుభవింపబడునవిగను, మరికొన్ని పదార్థములు కొందరిచే మాత్రమే అనుభవింపబడునవిగ నుండుట అసంభవము. అందుచే బాధ్యబాధకభావము సంభవమగుచున్నది. కనుక సర్వము యుక్తమే.

యత్పునస్సదసదనిర్వచనీయమజ్ఞానం శ్రుతిసిద్ధమితి, తదసత్; 'అనృతేన హి ప్రత్యూఢాః' ఇత్యాదిషు అనృతశబ్దస్యానిర్వచనీయానభిధాయిత్వాత్. ఋతేతరవిషయో హ్యనృతశబ్దః. ఋతమితి కర్మవాచి- 'ఋతం పిబన్తా'వితి వచనాత్. ఋతం కర్మ ఫలాభిసన్ధిరహితం పరమపురుషారాధనవేషం తత్ప్రాప్తిఫలమ్. అత్ర తద్వ్యతిరిక్తం సాంసారికఫలం కర్మ అనృతం బ్రహ్మప్రాప్తివిరోధి- 'ఏతం బ్రహ్మలోకం న విన్దన్తి అనృతేన హి ప్రత్యూఢా' ఇతి వచనాత్. 'నాసదాసీన్నో సదాసీ'దిత్యత్రాపి సదసచ్ఛబ్దౌ చిదచిద్వ్యష్టివిషయౌ. ఉత్పత్తివేలాయాం సత్త్యచ్ఛబ్దాభిహితయోశ్చిదచిద్వ్యష్టిభూతయోర్వస్తునోరప్యయకాలే అచిత్సమష్టిభూతే తమశ్శబ్దాభిధేయే వస్తుని ప్రళయప్రతిపాదనపరత్వాదస్య వాక్యస్య. నాత్ర కస్యచిత్సదసదనిర్వచనీయతోచ్యతే; సదసతోః కాలవిశేషే అసద్భావమాత్రవచనాత్. అత్ర తమశ్శబ్దాభిహితస్య అచిత్సమష్టిత్వం శ్రుత్యన్తరాదవగమ్యతే- 'అవ్యక్తమక్షరే లీయతే అక్షరం తమసి లీయత' ఇతి. సత్యం, తమశ్శబ్దేన అచిత్సమష్టిరూపాయాః ప్రకృతేస్సూక్ష్మావస్థోచ్యతే. తస్యాస్తు 'మాయాం తు ప్రకృతిం విద్యా'దితి మాయాశబ్దేనాభిధానాదనిర్వచనీయత్వమితి చేత్, నైతదేవమ్; మాయాశబ్దస్యానిర్వచనీయవాచిత్వం న దృష్టమితి. మాయాశబ్దస్య మిథ్యాపర్యాయత్వేనానిర్వచనీయవాచిత్వమితి చేత్, తదపి నాస్తి; న హి సర్వత్ర మాయాశబ్దో మిథ్యావిషయః, అసురరాక్షసాస్త్రాదిషు సత్యేష్వేవ మాయాశబ్దప్రయోగాత్. యథోక్తమ్- 'తేన మాయాసహస్రం తచ్ఛమ్బరస్యాశుగామినా। బాలస్య రక్షతా దేహమేకైకస్యేన సూదితమి'తి. అతో మాయాశబ్దో విచిత్రార్థసర్గకరాభిధాయీ. ప్రకృతేశ్చ మాయాశబ్దాభిధానం విచిత్రార్థసర్గకరత్వాదేవ. 'అస్మాన్మాయీ సృజతే విశ్వమేతత్తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః' ఇతి మాయాశబ్దవాచ్యాయాః ప్రకృతేర్విచిత్రార్థసర్గకరత్వం దర్శయతి. పరమపురుషస్య చ తద్వత్తామాత్రేణ మాయిత్వముచ్యతే, నాజ్ఞత్వేన. జీవస్యైవ హి మాయయా నిరోధః శ్రూయతే- 'తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధ' ఇతి. 'అనాదిమాయయా సుప్తో యథా జీవః ప్రబుధ్యత' ఇతి చ. 'ఇన్ద్రో మాయాభిః పురురూప ఈయత' ఇత్యత్రాపి విచిత్రాశ్శక్తయోఽభిధీయన్తే. అత ఏవ హి 'భూరి త్వష్టేవ రాజతీ'త్యుచ్యతే. న హి మిథ్యాభిభూతః కశ్చిద్విరాజతే. 'మమ మాయా దురత్యయే'త్యత్రాపి గుణమయీతి వచనాత్ సైవ త్రిగుణాత్మికా ప్రకృతిరుచ్యత ఇతి న శ్రుతిభిస్సదసదనిర్వచనీయాజ్ఞానప్రతిపాదనమ్. నాప్యైక్యోపదేశానుపపత్త్యా; న హి 'తత్త్వమసీ'తి జీవపరయోరైక్యోపదేశే సతి సర్వజ్ఞే సత్యసంకల్పే సకలజగత్సర్గస్థితివినాశహేతుభూతే తచ్ఛబ్దావగతే ప్రకృతే బ్రహ్మణి విరుద్ధాజ్ఞానపరికల్పనాహేతుభూతా కాచిదప్యనుపపత్తిర్దృశ్యతే. ఐక్యోపదేశస్తు త్వంశబ్దేనాపి జీవశరీరకస్య బ్రహ్మణ ఏవాభిధానాదుపపన్నతరః. 'అనేన జీవేనాత్మనాఽనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణీ'తి సర్వస్య వస్తునః పరమాత్మపర్యన్తస్యైవ హి నామరూపభాక్త్వముక్తమ్. అతో న బ్రహ్మాజ్ఞానపరికల్పనమ్. (ఇతి ప్రమాణానుపపత్తౌ అవిద్యాయాః శ్రుతితదర్థాపత్తిసిద్ధత్వనిరాసః.)

అవిద్య శ్రుతిసిద్ధము, అర్థాపత్తిసిద్ధమనుటలను విచారించుట

సత్తనియు అసత్తనియు చెప్పనలవిగాని అజ్ఞానము శ్రుతిసిద్ధమని అద్వైతులు చేయువాదము అయుక్తము. 'అనృతేన హి ప్రత్యూఢాః' అను ఛాందోగ్యవాక్యము 'అనృత'శబ్దముచే సదసదనిర్వచనీయమగు నజ్ఞానమును

చెప్పుచున్నదేయని యందురేమో? అట్లు చెప్పరాదు. ఇచట 'అనృత'మనగా ఋతము కానిదనుట. 'ఋతం పిబన్తావమృతస్య లోకే'అను శ్రుతియందు 'ఋత' శబ్దము కర్మవాచిగా ప్రయోగింపబడుటచే 'ఋత'మనగా కర్మమని అర్థము. ఫలాపేక్షలేక పరమపురుషారాధనరూపముగ ననుష్ఠింపబడు కర్మము పరమపురుషప్రాప్తికి సాధనమగుచున్నది. ఇట్టి కర్మము ఋతమనబడుచున్నది. ఫలాపేక్షతో ననుష్ఠింపబడుటచే బ్రహ్మ ప్రాప్తికి విరోధియగు కర్మము 'అనృత' మని చెప్పబడుచున్నది. కనుకనే "ఏతం బ్రహ్మలోకం న విన్దన్తి అనృతేన హి ప్రత్యూఢాః" (ఛా.8-3-2) అనగా ఫలాపేక్షతో కర్మమును అనుష్ఠించువారు బ్రహ్మలోకమును పొందరని శ్రుతియే స్పష్టపఱచుచున్నది.

"నాసదాసీన్నో సదాసీత్తమ ఆసీత్" (న-అసత్-ఆసీత్, నో-సత్-ఆసీత్, తమః-ఆసీత్) అను వాక్యమున 'సత్', 'అసత్' శబ్దములును వ్యష్టిభూతములగు చిదచిత్పదార్థములను తెలుపునవి. ఏలనన, సృష్టిసమయమున 'సత్'అనియు, 'అసత్' అనియును పిలువబడు వ్యష్టిభూతములగు చేతనాచేతనపదార్థములు ప్రళయసమయమున అచిత్సమష్టిభూతమును తమస్సున లీనమగుచున్నవని యీ పైవాక్యము తెల్పుచున్నది. కావున నిచట అనిర్వచనీయమేదియును చెప్పబడియుండలేదు. ఒకకాలమున సదసత్పదార్థములు సత్తుగాలేవని మాత్రమే యీవాక్యము చెప్పుచున్నది. ఇచట 'తమః'శబ్దము అచిత్పదార్థముల సమష్టిని తెల్పునదని శ్రుత్యంతరములవలన తెలియుచున్నది. ఎట్లన, 'అవ్యక్తమక్షరే లీయతే అక్షరం తమసి లీయతే' అను శ్రుతివాక్యము అవ్యక్తమక్షరమందును, అక్షరము తమస్సునందును (=అచిత్సమష్టిరూపమగు వస్తువునందును) లీనమగుచున్నవనికదా. చెప్పుచున్నది.

అద్వైతి-వాస్తవమే, యీ తావున తమశ్శబ్దము అచిత్సమష్టిరూపమగు ప్రకృతియొక్క సూక్ష్మావస్థను తెల్పునది. ప్రకృతియొక్క యీసూక్ష్మావస్థనే కదా 'మాయాం తు ప్రకృతిం విద్యాత్' ఇత్యాది శ్రుతులు మాయ యను పేరున పిలుచుచున్నవి. అనిర్వచనీయమైనదే గదా మాయయనబడుచున్నది.

భాష్య-అట్లనుట యుక్తముకాదు. మాయాశబ్దము అనిర్వచనీయమైనదానిని తెల్పునదిగ నెచ్చటను గన్పించదు.

అద్వైతి- అదియేల? మాయయనగా మిథ్యయన్నట్లుగదా! అనిర్వచనీయమగునదికదా మిథ్య యందుము. కావున మాయయనగా అనిర్వచనీయమని అర్థము.

భాష్య- అట్లు చెప్పతగదు. ఏలననిన, మాయాశబ్దము అన్నిచోట్లను మిథ్యావాచకమనరాదు. అసురరాక్షసులయొక్క, అస్త్రాదులు సత్యములేయైనను మాయాశబ్దముచే చెప్పబడుచున్నవి. "తేన మాయాసహస్రం తచ్ఛంబరస్యాశుగామినా। బాలస్య రక్షితా దేహమేకైకశ్యేన సూదితమ్ ॥" (వి.పు. 1-19-20) శీఘ్రముగ నడచుచు బాలుని రక్షించుచున్న ఆ వ్యక్తిచేత శంబరాసురునియొక్క మాయలు అనగా అస్త్రములు వేయియును ఒక్కొటొక్కటిగ ఛేదింపబడెను. అనుచోట మాయయనగా విచిత్రవస్తువుల సృజించునదియని అర్థము. విచిత్రవస్తువులను సృజించునది ప్రకృతియునగుటచే మాయయనబడుచున్నది. "అస్మాన్మాయీ సృజతే విశ్వమేతత్తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః" (శ్వే.4-10) అను శ్రుతివాక్యము ఇందుచే మాయగలవాడగు సర్వేశ్వరుడు ఈ జగత్తును సృజించుచున్నాడు. ఆ జగత్తున మరొకడు మాయచే నిరోధింపబడినవాడని చెప్పుచు మాయయనబడు ప్రకృతిని విచిత్రవస్తువులను సృజించుదానిగ ప్రదర్శించుచున్నది. సర్వేశ్వరుడు ప్రకృతిని శేషభూతముగ కల్గియుండుటచే 'మాయీ - మాయగలవాడు' అని యీపై శ్రుతియందు చెప్పబడుచున్నాడేగాని అజ్ఞానము కలవాడగుటచే నట్లు చెప్పబడుచుండలేదు. సర్వేశ్వరునికంటె వేరగుజీవుడు మాత్రమే మాయచే నిరోధింపబడినవాడుగ 'తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః' అనియు, 'అనాదిమాయయా సుప్తో యథా జీవః ప్రబుధ్యతే' అనియు నిట్టి శ్రుతివాక్యము

లచే తెల్పబడుచున్నాడు.

'ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే' అను శ్రుతివాక్యముగూడ మాయాశబ్దముచే విచిత్రశక్తులను తెల్పుచున్నది. కనుకనే 'భూరిత్వష్టా విరాజతే' అను తర్వాతివాక్యము అట్టి మాయలతో కూడినవాడై ఇంద్రుడెక్కువగ ప్రకాశించుచున్నాడు అని చెప్పుచున్నది. అద్వైతులు వాదించునట్లు ఇచట మాయాశబ్దము మిథ్యాజ్ఞానమును తెల్పునదియగుచో, 'భూరిత్వష్టా విరాజతే' అను వాక్యమునకు ఇంద్రుడు మిథ్యాజ్ఞానముచే తిరస్కరింపబడినవాడై ఎక్కువగ ప్రకాశించుచున్నాడు అనియర్థము గావలసివచ్చును. మిథ్యాజ్ఞానముచే తిరస్కరింపబడినవాడు ఎక్కువగ ప్రకాశించుట యెచటనైనను కలదా?

మరియు 'మమ మాయా దురత్యయా' అను భగవద్గీత శ్లోకమున 'మాయ' అనబడునది గుణమయమైనట్లు తెల్పబడుటచే నిచట మాయాశబ్దముచే త్రిగుణాత్మకమగు ప్రకృతియేయని యెఱుగుము. కావున శ్రుతులయందెచ్చటను సదసదనిర్వచనీయమగునట్టి అజ్ఞానము ప్రతిపాదింపబడి యుండలేదు.

అద్వైతి- అజ్ఞానమొకటి యుండబట్టికదా. దానిని పోగొట్టుటకై 'తత్త్వమసి' అనుమహావాక్యము జీవపరమాత్మలకు ఐక్యమును అనగా నొకటియేయని బోధించుచున్నది. అట్టి అజ్ఞానమొకటి లేనిచో నిట్టి ఐక్యోపదేశము అనుపపన్నమగును, అనగా నిరర్థకమగును. కావున భావరూపమగు అజ్ఞానమొకటి కలదని ఒప్పుకొనకతప్పదు.

భాష్య-'తత్త్వమసి' మొదలగు శ్రుతులయందు ఉపదేశింపబడిన బ్రహ్మాత్మైక్యము మరొకవిధముగ కుదరకపోవుటచే బ్రహ్మమునకు అజ్ఞానము కలదని కల్పించుకొనవలెను, అనెడి అద్వైతవాదము అయుక్తము. ఏలనన, 'తత్త్వమసి' వాక్యము జీవపరమాత్మలకైక్యము నుపదేశింపగా, సర్వజ్ఞుడును సత్యసంకల్పుడును జగత్తుయొక్క సృష్టిస్థితి లయములకు కారణుడు తత్త్వమసి వాక్యమునందలి తత్ శబ్దముచే తెల్పబడువాడును, ప్రకరణావగతుడునునగు బ్రహ్మము అట్టి స్వరూపమునకు విరుద్ధమగు అజ్ఞానమును కల్పించుకొనుట అవశ్యకమగునట్లు చేయునట్టి అనుపపత్తి యేదియును కన్పించదు. జీవశరీరకుడగు పరమాత్మను తెల్పుటచే 'త్వం' శబ్దమున్ను ఐక్యమును బాగుగ నుపదేశింపదగును. ఏలనన, 'అనేన జీవేనాత్మనా నుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి' (ఛా.6-3-2) అను శ్రుతివాక్యము 'పరమాత్మ జీవునితో గూడ నన్ని పదార్థములలో నాత్మగా ప్రవేశించి వానికి నామరూపములను కల్గజేసెను' అనుచు సకలవస్తువులును పరమాత్మ పర్యంతములేయై నామరూపములను బొందునని తెల్పుచున్నది. కావున బ్రహ్మమునకజ్ఞానము కలదని కల్పింపనక్కఱలేదు.

ఇతిహాసపురాణయోరపి న బ్రహ్మాజ్ఞానవాదః క్వచిదపి దృశ్యతే. నను 'జ్యోతీంషి విష్ణు'రితి బ్రహ్మైకమేవ తత్త్వమితి ప్రతిజ్ఞాయ 'జ్ఞానస్వరూపో భగవాన్యతోఽసా'వితి శైలాబ్ధిధరాదిభేదభిన్నస్య జగతో జ్ఞానైకస్వరూపబ్రహ్మాజ్ఞానవిజృమ్భితత్వమభిధాయ 'యదా తు శుద్ధం నిజరూపి'తి జ్ఞానస్వరూపస్యైవ బ్రహ్మణస్స్వస్వరూపావస్థితి వేలాయాం వస్తుభేదాభావదర్శనే నాజ్ఞానవిజృమ్భిత త్వమేవ స్థిరీకృత్య 'వస్త్వస్తి కిమ్', 'మహీఘటత్వమి'తి శ్లోకద్వయేన జగదుపలబ్ధిప్రకారేణాపి వస్తుభేదానామసత్యత్వముపపాద్య 'తస్మాన్న విజ్ఞానమృతే' ఇతి ప్రతిజ్ఞాతం బ్రహ్మవ్యతిరిక్తస్యాసత్యత్వముపసంహృత్య 'విజ్ఞానమేకమి'తి జ్ఞానస్వరూపే బ్రహ్మణి భేదదర్శననిమిత్తాజ్ఞానమూలం నిజకర్మై వేతి స్ఫుటీకృత్య 'జ్ఞానం విశుద్ధమి'తి జ్ఞానస్వరూపస్య బ్రహ్మణస్స్వరూపం విశోధ్య 'సద్భావ ఏవం భవతో మయోక్త' ఇతి జ్ఞానస్వరూపస్య బ్రహ్మణ ఏవ సత్యత్వం నాన్యస్య, అన్యస్య చ అసత్యత్వమేవ. తస్య భువనాదేస్సత్యత్వం వ్యావహారికమితి తత్త్వం తవోపదిష్టమితి హ్యుపదేశో దృశ్యతే.

- అవిద్య ఇతిహాస-పురాణములవలన సిద్ధించునదనుటను నివారించుట -

ఇతిహాస పురాణములందెచ్చటను పరబ్రహ్మమున కజ్ఞానము కలదని చెప్పినట్లులేదు.

అద్వైతి- అట్లనరాదు. విష్ణుపురాణమున, 'జోతీంషి విష్ణుః' ["జ్యోతీంషి విష్ణుర్భువనాని విష్ణుర్వనాని విష్ణుర్గిరయో దిశశ్చ| నద్యస్సముద్రాశ్చ తదైవ సర్వం యదస్తి యన్నాస్తి చ విప్రవర్య ||" (వి.పు. 2-11-38) ఓ బ్రాహ్మణ

శ్రేష్ఠుడా! సూర్యచంద్రాదిజ్యోతిస్సులు విష్ణువు, లోకములు విష్ణువు, అడవులు విష్ణువు, పర్వతములును దిక్కులును విష్ణువు, నదులును సముద్రములును ఇప్పుడున్నదియు, లేనిదియు అంతయును విష్ణువే.] అనుశ్లోకమున, బ్రహ్మమొక్కటే తత్త్వమని ప్రతిజ్ఞచేసి, 'జ్ఞానస్వరూపో భగవాన్ యతోఽసౌ' అనుశ్లోకమున, శైలాబ్ధిధరాది భేదభిన్నమగు జగత్తు జ్ఞానైకస్వరూపమగు బ్రహ్మమునకుగల అజ్ఞానము మూలముగ కల్పింపబడినదని చెప్పి, తర్వాత 'యదా తు శుద్ధం నిజరూపి' అను శ్లోకమున జ్ఞానస్వరూపమగు బ్రహ్మము స్వస్వరూపములో నుండు సమయమున నీ వస్తుభేదమెద్దియును గన్పడకుండుటచే నది యంతయు నజ్ఞానమునుండి కల్గినదనెడి యంశమును స్థిరపఱచి, 'వస్త్వస్తి కిమ్' ["వస్త్వస్తి కిం కుత్రచిదాదిమధ్యపర్యన్తహీనం న తథైకరూపం। యచ్చాన్యథాత్వం ద్విజయాది భూయో న తత్తథా తత్ర కుతో హి తత్త్వమ్॥ మహీ ఘటత్వం ఘటతః కపాలికా కపాలికాచూర్ణరజస్తతోఽణుః। జనైస్స్వకర్మస్తిమితాత్మనిశ్చయైరాలక్ష్యతే బ్రూహి కిమత్ర వస్తు॥" (వి.పు.2-12-42/43) ఆదిమధ్యాంతములు లేనిదియు, ఎల్లకాలము నొక్కవిధముగనుండెడి వస్తువెచ్చటనైన గలదా! ఓబ్రాహ్మణుడా! ఏది మఱియొక్కవిధముగ మాఱునదో, అదియుండియు నాప్రకారముగ నుండదు. అందు తత్త్వమెక్కడిది? మృత్తిక ఘటమగును. ఘటము పెంకులగును, పెంకులు చిన్న పెంకులగును, చిన్న పెంకులు చూర్ణమగును, చూర్ణము పరాగమగును, అది అణువగును. తమ కర్మానుగుణముగ దృఢమగు నాత్మనిశ్చయము గలవారు ప్రకృతమున దేనిని వస్తువుగ తెలిసికొనుచున్నారు?] అనియు, 'మహీ ఘటత్వం' అనియు నీరెండు శ్లోకములచేతను జగత్తు కన్పించెడి రీతినిబట్టియును వస్తుభేదము లసత్యములు అని తెల్పి, తర్వాత 'తస్మాన్న విజ్ఞానమృతే స్తి కిఞ్చిత్' అనుశ్లోకమున బ్రహ్మవ్యతిరిక్తమైన దంతయు నసత్యమని యిట్లింతకు పూర్వము ప్రతిజ్ఞచేసిన అంశమును ముగించి, తర్వాత 'విజ్ఞానమేకం' అనుటచే జ్ఞానస్వరూపమగు బ్రహ్మమున భేదజ్ఞానమునకు కారణమైన అజ్ఞానమునకు మూలమైనది తన కర్మమేయని స్పష్టపఱచి, తర్వాత 'జ్ఞానం విశుద్ధం' అను శ్లోకమున, జ్ఞానస్వరూపుడగు బ్రహ్మముయొక్క స్వరూపమును పరిశీలించి, 'సద్భావ ఏవం భవతో మయోక్తః' అను శ్లోకమున, జ్ఞానస్వరూపమగు బ్రహ్మమే సత్యముగాని తదితరమెద్దియును సత్యముగాదు. దానికంటె వేరైనది అసత్యమే. ఐనను ఆ బ్రహ్మముయొక్క లోకాదులు సత్యములగుట వ్యవహారసిద్ధము. ఇట్టి తత్త్వము నుపదేశింపబడితివని యుపదేశించినట్లు గన్పడుచున్నది.

నైతదేవమ్; అత్ర భువనకోశస్య విస్తీర్ణం స్వరూపముక్త్వా పూర్వమనుక్తం రూపాన్తరం సంక్షేపః శ్రూయతామిత్యారభ్యాభిధీయతే. చిదచిన్మిశ్రే జగతి చిదంశో వాఙ్మనసాగోచరస్వసంవేద్యస్వరూపభేదో జ్ఞానైకాకారతయా అస్పృష్టప్రాకృతభేదోఽవినాశిత్వేనాస్తిశబ్దవాచ్యః, అచిదంశస్తు చిదంశకర్మనిమిత్తపరిణామభేదో వినాశీతి నాస్తిశబ్దాభిధేయః. ఉభయం తు పరబ్రహ్మభూతవాసుదేవశరీరతయా తదాత్మకమిత్యేతద్రూపం సంక్షేపేణాత్రాభిహితమ్. తథా హి- 'యదమ్బు వైష్ణవః కాయస్తతో విప్ర వసున్ధరా। పద్మాకారా సముద్భూతాపర్వతాబ్ధ్యాదిసంయుతే'త్యమ్బునో విష్ణోశ్శరీరత్వేన అమ్బుపరిణామభూతం బ్రహ్మాణ్డమపి విష్ణోః కాయః. తస్య చ విష్ణురాత్మేతి సకలశ్రుతిగతతాదాత్మ్యోపదేశోపబృంహణరూపస్య సామానాధికరణ్యస్య 'జ్యోతీంషి విష్ణు'రిత్యారభ్య వక్ష్యమాణస్య శరీరాత్మభావ ఏవ నిబన్ధనమిత్యాహ. అస్మిన్ శాస్త్రే పూర్వమప్యేతదసకృదుక్తమ్- 'తాని సర్వాణి తద్వపుః', 'తత్సర్వం వై హరేస్తనుః', 'స ఏవ సర్వభూతాత్మా విశ్వరూపో యతోఽవ్యయ' ఇతి. తదిదం శరీరాత్మభావాయత్తం తాదాత్మ్యం సామానాధికరణ్యేన వ్యపదిశ్యతే- 'జ్యోతీంషి విష్ణు'రితి. అత్ర అస్త్యాత్మకం నాస్త్యాత్మకఞ్చ జగదన్తర్గతం వస్తు విష్ణోః కాయతయా విష్ణ్వాత్మకమిత్యుక్తమ్. ఇదమస్త్యాత్మకమ్, ఇదం నాస్త్యాత్మకమ్ అస్య చ నాస్త్యాత్మకత్వే హేతురయమిత్యాహ- 'జ్ఞానస్వరూపో భగవాన్ యతోఽసావి'తి అశేషక్షేత్రజ్ఞాత్మనాఽవస్థితస్య భగవతో జ్ఞానమేవ స్వాభావికం రూపమ్. న దేవమనుష్యాదివస్తురూపమ్. యత ఏవం, తత ఏవాచిద్రూపదేవ మనుష్యశైలాబ్ధిధరాదయశ్చ త్వద్విజ్ఞానవిజృమ్భితాః. తస్య జ్ఞానైకాకారస్య సతో దేవాద్యాకారేణ స్వాత్మవైవిధ్యానుసన్ధానమూలాః దేవాద్యాకారానుసన్ధానమూలకర్మమూలా ఇత్యర్థః. యతశ్చ

అచిద్వస్తు క్షేత్రజ్ఞకర్మానుగుణపరిణామాస్పదమ్, తతస్తన్నాస్తిశబ్దాభిధేయమ్, ఇతరదస్తి శబ్దాభిధేయమిత్యర్థాదుక్తం భవతి. తదేవ వివృణోతి- 'యదా తు శుద్ధం నిజరూపీ'తి. యదైతత్ జ్ఞానైకాకారమాత్మవస్తు దేవాద్యాకారేణ స్వాత్మని వైవిధ్యానుసన్ధానమూల సర్వకర్మక్షయాన్నిర్దోషం పరిశుద్ధం నిజరూపి భవతి, తదా దేవాద్యాకారేణైకీకృత్య ఆత్మకల్పనామూలకర్మఫలభూతాస్తద్భోగార్థా వస్తుషు వస్తుభేదా న భవన్తి. యే దేవాదిషు వస్తుషు ఆత్మతయాఽభిమతేషు భోగ్యభూతా దేవమనుష్యశైలాబ్ధిధరాదివస్తుభేదాః, తే తన్మూలభూతకర్మసు వినష్టేషు న భవన్తీతి అచిద్వస్తునః కాదాచిత్కావస్థా విశేషయోగితయా నాస్తిశబ్దాభిధేయత్వమ్, ఇతరస్య సర్వదా నిజసిద్ధజ్ఞానైకాకారత్వేన అస్తిశబ్దాభిధేయత్వమిత్యర్థః. ప్రతిక్షణమన్యథాభూతతయా కాదాచిత్కావస్థాయోగినోఽచిద్వస్తునో నాస్తిశబ్దాభిధేయత్వమేవేత్యాహ- 'వస్త్వస్తి కిమి'తి. అస్తిశబ్దాభిధేయో హి ఆదిమధ్యపర్యన్తహీనస్సతతైకరూపః పదార్థః, తస్య కదాచిదపి నాస్తిబుద్ధ్యనర్హత్వాత్. 'అచిద్వస్తు కిఞ్చిత్ క్వచిదపి తథాభూతం న దృష్టచరమ్'. తతః కిమిత్యత్రాహ- 'యచ్చాన్యథాత్వమి'తి. యద్వస్తు ప్రతిక్షణమన్యథాత్వం యాతి తదుత్తరోత్తరావస్థాప్రాప్త్యా పూర్వపూర్వావస్థాం జహాతీతి తస్య పూర్వావస్థస్య ఉత్తరావస్థాయాం న ప్రతిసన్ధానమస్తి. అతస్సర్వదా తస్య నాస్తిశబ్దాభిధేయత్వమేవ. తథాహ్యుపలభ్యత ఇత్యాహ- 'మహీ ఘటత్వమి'తి. స్వకర్మణా దేవమనుష్యాదిభావేన స్తిమితాత్మనిశ్చయైః స్వభోగ్యభూతమచిద్వస్తు ప్రతిక్షణమన్యథాభూత మాలక్ష్యతే- అనుభూయత ఇత్యర్థః. ఏవంసతి కిమప్యచిద్వస్త్వస్తిశబ్దార్థమాదిమధ్యపర్యన్తహీనం సతతైక రూపమాలక్షితమస్తి కిమ్? న హ్యస్తీత్యభిప్రాయః. యస్మాదేవం తస్మాత్ జ్ఞానస్వరూపాత్మవ్యతిరిక్తమచిద్వస్తు కదాచిత్ క్వచిత్ కేవలాస్తిశబ్దవాచ్యం న భవతీత్యాహ. 'తస్మాన్న విజ్ఞానమృతో' ఇతి.

భాష్య-అట్లు చెప్పుట అయుక్తము. ఈ గ్రన్థసందర్భమున బ్రహ్మాండస్వరూపము విపులముగ చెప్పబడి, యింతకు పూర్వము చెప్పబడని వేఱొక రూపమును సంక్షేపముగ తెల్పుటకై యిట్లారంభింపబడుచున్నది. చేతనాచేతనపదార్థమిశ్రమమగు జగత్తున చేతనాంశము వాఙ్మనస్సులకగోచరమైనది. తనకుమాత్రము తెలియదగిన స్వరూపభేదము గలది. అది జ్ఞానమే స్వరూపముగ గలదగుటచే ప్రకృతి సంబంధములగు భేదములేవియును లేనిది. అది నశించునదియును కాదు. కావున 'అస్తి' (కలదు) అను శబ్దముచే చెప్పతగినది. అచేతనాంశమన్ననో, చేతనాంశములయొక్క కర్మానుగుణముగ మార్పును పొందునది. కావున నది నశించునది. కాబట్టి యది 'నాస్తి' (లేదు) అను శబ్దముచే చెప్పతగినది. ఈ రెండు అంశములును పరబ్రహ్మమగు వాసుదేవునియొక్క శరీరములుగాన, తదాత్మకములు. అనగా వాసుదేవునే ఆత్మగా కల్గియుండునవి. కావున నీ గ్రన్థసందర్భమున నీ పైన గన్పఱచిన స్వరూపము సంక్షేపముగ చెప్పబడెను.

అది యెట్లన్న, "యదమ్బు వైష్ణవః కాయస్తతో విప్ర వసుంధరా । పద్మాకారా సముద్భూతా పర్వతాబ్ధ్యాది సంయుతా॥" (వి.పు.2-12-38) ఓబ్రాహ్మణుడా! ఏయుదకము విష్ణుసంబంధమగు శరీరమో, ఆ యుదకమువలన పద్మాకారమును పర్వతసముద్రాదులతో కూడినదగు నీ జగత్తు గల్గినది, అనుచోట, ఉదకము విష్ణువుయొక్క శరీరమగుటచే నట్టి యుదకపరిణామమగు బ్రహ్మాండమున్ను విష్ణువుయొక్క శరీరమనియు, దానికి విష్ణువు ఆత్మయనియు నిట్లు చెప్పబడెను. ఇందుచే సకల శ్రుతులయందును చెప్పబడిన తాదాత్మ్యోపదేశమును విశదపఱచునదియు 'జ్యోతీంషి విష్ణుః' మొదలగుచోట్ల చెప్పబడెడి సామానాధికరణ్యమునకు శరీరాత్మభావమే హేతువని తెల్పబడెను. ఈ గ్రన్థమున 'తాని సర్వాణి తద్వపుః' అనియు, 'తత్సర్వం వై హరేస్తనుః' అనియు, 'స ఏవ సర్వభూతాత్మా విశ్వరూపో యతో వ్యయః' అనియు నిట్టిచోట్ల యీ యంశమునుగూర్చి యింతకుముందు పలుమార్లు చెప్పబడెను.

ఇట్లు శరీరాత్మభావమునుబట్టి యుండునట్టి తాదాత్మ్యము 'జ్యోతీంషి విష్ణుః' అనుచోట సామానాధి కరణ్యముచే తెల్పబడుచున్నది. ఇచట అస్త్యాత్మకముగను నాస్త్యాత్మకముగను నుండు జగత్తు విష్ణువుయొక్క శరీరమగుటచే నది విష్ణ్వాత్మకమని చెప్పబడెను.

ఇట 'జ్ఞానస్వరూపో భగవాన్యతోఽసౌ' ఇత్యాదిశ్లోకము ఇది అస్త్యాత్మకము ఇది నాస్త్యాత్మకము, నాస్త్యాత్మకమగుటకు హేతువిదియను అంశమును తెల్పుచున్నది. సకల జీవులకు నాత్మయగు భగవానుని సహజమగు స్వరూపము జ్ఞానమేగాని అది దేవమనుష్యాదివస్తురూపముగాదు. అది అట్టి స్వరూపముగల దగుటచే దానినుండియే అచిద్రూపములగు దేవమనుష్య పర్వతసముద్రాదులును (తద్విజ్ఞానవిజృంభితాః) అనగా దేవమనుష్యాదిరూపముగ తాననేకము కావలెనని యిట్లు ఆ జ్ఞానైకాకారుడగు పరమాత్మయొక్క తలపువలన కల్గునవి.--దేవమనుష్యాద్యాకారానుసంధానరూపమగు కర్మమువలన కల్గునవియని యర్థము. అచేతన పదార్థమన్ననో జీవుని కర్మానుగుణముగ పరిణామమును (మార్పును) పొందునదిగాన నది 'నాస్తి' యనబడునది. కావున తక్కినదంతయును 'అస్తి' యనబడునదని స్పష్టమగుచున్నది.

పైనజెప్పిన యీ విషయమునే 'యదా తు శుద్ధం నిజరూపి' అనుశ్లోకము వివరించుచున్నది. ఎట్లన, జ్ఞానైకాకారమగు ఆత్మ వస్తువు తనయందు దేవాద్యాకారముగ వివిధభావమునుగూర్చిన యనుసంధానమూలకమగు సర్వకర్మములును నశించుటచే నిర్దోషమును, పరిశుద్ధమును, తనకు స్వాభావికమగు రూపముగలదియును నగును. అపుడు తనను దేవాద్యాకారరూపముగ కల్పించుకొనుటకు హేతుభూతములును, కర్మఫలభూతములును, అట్టి కర్మఫలముల ననుభవించుటకై ఏర్పడినవగు వస్తుభేదములు వస్తువులందు కల్గవు. అనగా దేవాదిపదార్థములు ఆత్మగా భావింపబడినపుడు భోగ్యభూతములగు దేవమనుష్యపర్వతసముద్రాది భేదములన్నియును, అట్టిభావనకు హేతువులగు కర్మములును నశింపగా, కల్గియుండవని యర్థము. కావున అచేతనపదార్థము స్థిరముగ నుండగ అప్పుడప్పుడు కల్గునట్టి యవస్థాభేదములను పొందునదగుటచే నది 'నాస్తి' (లేనిది) అని చెప్పదగినది. తక్కినదో, యెప్పుడును సహజమగు జ్ఞానైకాకారము కలది యగుటచే'అస్తి' (ఉండునది) యనబడునదని భావము.

ఇట్లు ప్రతిక్షణమును తనయందు మార్పును పొందునదగుటచే అచేతన పదార్థము 'నాస్తి' అనబడునదేయనెడి విషయమును 'వస్త్వస్తి కిం' అనెడి శ్లోకము తెల్పుచున్నది.

ఐనచో 'అస్తి' అనబడునదన్ననో, ఆదిమధ్యాంతరహితమును, ఏకాకారమును అనగా నది యెన్నడును నాస్తి యనబడదుగదా. అగుటచే అచిత్పదార్థమేదియును నెన్నడును లేనిది కానిది 'ఉచ్చాన్యథాత్వం' అనుశ్లోకము తెల్పుచున్నది. క్షణక్షణము మార్పునొందెడి పదార్థము, పైపైఆకారవిశేషములను పొందుటచే నదింతకుముందున్న ఆకారముల విడుచునది కావున నది ఉత్తరోత్తరాకారములు కలదియగునపుడు పూర్వపూర్వాకారములు కలదిగ గుర్తింపబడదు. అందుచే నది యెల్లకాలమును 'నాస్తి' యనదగినదే. అది యట్లేగదా తెలియుచున్నది. ఈ విషయమునే 'మహీ ఘటత్వం' అను శ్లోకము తెల్పుచున్నది.

తామింతకుముందు చేసిన కర్మలనుబట్టి దేవమనుష్యాద్యాకారములు గల్గుచున్నవనెడి నిశ్చయభావముతో స్థిమితముగలవారు తమకు భోగ్యమగు అచిత్పదార్థమును ప్రతిక్షణమును మాఱునట్టిదిగ తెల్సికొనుచున్నారు. కావున అచిత్పదార్థమేదైనను 'అస్తి' అనదగినదిగను, ఆదిమధ్యాంత రహితముగను, అవికారముగను గనవచ్చుచున్నదా? లేదని యభిప్రాయము. ఎందుచే నది యిట్టిదో, అందుచే జ్ఞానస్వరూపమగు నాత్మవస్తువుకంటె వేరైనదగు అచిత్పదార్థమేదియును ఎన్నడును నెచటను కేవలము 'అస్తి' శబ్దవాచ్యముగ గనవడుటలేదని 'తస్మాన్న విజ్ఞానమృతేఽస్తి కిఞ్చిత్' అను శ్లోకము తెల్పుచున్నది.

ఆత్మా తు సర్వత్ర జ్ఞానైకాకారతయా దేవాదిభేదప్రత్యనీకస్వరూపోఽపి దేవాదిశరీర ప్రవేశహేతుభూతస్వకృతవివిధ కర్మమూలదేవాదిభేదభిన్నాత్మబుద్ధిభిస్తైనతేనరూపేణబహుధాఅనుసంహిత ఇతి తద్భేదానుసన్ధానం నాత్మస్వరూపప్రయుక్తమిత్యాహ- 'విజ్ఞానమేకమి'తి. ఆత్మస్వరూపం తు కర్మరహితమ్. తత ఏవ మలరూపప్రకృతిస్పర్శరహితమ్. తతశ్చ తత్ప్రయుక్తశోక

మోహలోభాద్యశేషహేయగుణాసక్తి, ఉపచయాపచయానర్హతయా ఏకమ్. తత ఏవ సదైకరూపమ్, తచ్చ వాసుదేవశరీరమితి తదాత్మకమ్, అతదాత్మకస్య కస్యచిదప్యభావాదిత్యాహ- 'జ్ఞానం విశుద్ధమి'తి. చిదంశస్సదైకరూపతయా సర్వదా అస్తిశబ్దవాచ్యః. అచిదంశస్తు క్షణపరిణామిత్వేన సర్వదా నాశగర్భ ఇతి సర్వదా నాస్తిశబ్దాభి ధేయః. ఏవం రూపచిదచిదాత్మకం జగద్వాసుదేవశరీరం తదాత్మకమితి జగద్యాథాత్మ్యం సమ్యగుక్తమిత్యాహ- 'సద్భావ ఏవమి'తి. అత్ర సత్యమసత్యమితి. 'యదస్తి యన్నాస్తీ'తి ప్రక్రాన్తస్యోపసంహారః. ఏతద్జ్ఞానైకాకారతయా సమమ్ అశబ్దగోచరస్వరూపభేదమేవ అచిన్మిశ్రం భువనాశ్రితం దేవమనుష్యాది రూపేణ సమ్యగ్వ్యవహారార్హభేదం యద్వర్తతే, తత్ర హేతుః కర్మైవేత్యుక్తమిత్యాహ- 'ఏతత్తు యది'తి. తదేవ వివృణోతి- 'యజ్ఞః పశురి'తి. జగద్యాథాత్మ్యజ్ఞానప్రయోజనం మోక్షోపాయయతనమిత్యాహ- 'యచ్చైతది'తి.

ఆత్మ అన్నిచోట్లను జ్ఞానైకాకారమగుటచే దేవాది భేదమునకు విరుద్ధమగు స్వరూపముగలదైనను, తనకు దేవాదిశరీరములలో ప్రవేశము కల్గజేయునదియు, స్వకృతమునునగు, వివిధకర్మము మూలముగ గల్గు దేవాదిభేదముకంటెను వేరైన స్వరూపముగలదనెడి జ్ఞానముగలవారిచే నది ఆయా ఆకారములనుబట్టి యనేకవిధములుగ తలచబడుచున్నది. కావున నట్టి భేదజ్ఞానము ఆత్మస్వరూపమునుబట్టి గల్గునదికాదని 'విజ్ఞానమేకం' అను శ్లోకము తెల్పుచున్నది.

ఆత్మ స్వరూపము కర్మరహితము అందుచేనది మలరూపమగు ప్రకృతి స్పర్శములేనిది. కావున నది యందుచే గల్గు శోక మోహలోభాది సకలహేయగుణములతో సంబంధము లేనిది. వృద్ధిక్షయములును పొందునది కాకపోవుటచే నది యొకటియైనది. అందుచే నది యెల్లకాలము నొకేవిధమగు రూపముగలది. తదాత్మకము కానిదేదియును లేనందున, నది వాసుదేవునకు శరీరమగుటచే తదాత్మకము అనగా వాసుదేవుడాత్మగా కలది. ఈ విషయమును 'జ్ఞానం విశుద్ధం' అను శ్లోకము తెల్పుచున్నది.

చిత్పదార్థాంశమెల్లకాలము నొక్కవిధమైనదైనందున నెప్పుడును 'అస్తి' యని చెప్పదగినదియే. అచిత్పదార్థాంశమన్ననో, ప్రతిక్షణమును మార్పును పొందునదైనందున నది యెల్లకాలమును నాశనపుటంశముగలదై 'నాస్తి' యనదగినది. ఇట్లు చిదచిదాత్మకమగు జగత్తు వాసుదేవుని శరీరమగుటచే వాసుదేవాత్మకము. ఇందుచే జగత్తుయొక్క యాథాత్మ్యము బాగుగ తెల్పబడెనని 'సద్భావ ఏవం' అను శ్లోకము చెప్పుచున్నది.

'యదస్తి యన్నాస్తి' అనుదానిచే నారంభింపబడిన యంశము 'సత్యమసత్యం' అనునది ముగించుచున్నది.

జ్ఞానైకాకారమగుటచే సమయమైనదియు, శబ్దములచే తెల్పరాని స్వరూపభేదము గలదియేయైనను, అచేతనపదార్థ విశిష్టమైనదియు, అణ్డాన్తర్గతమైనదియు, దేవమనుష్యాదిరూపముచే స్పష్టముగ వ్యవహరింపదగిన భేదముగలదియు నేదికలదో, దానిని గూర్చిన హేతువు కర్మమేయని 'ఏతత్తు యత్' ఇత్యాది వాక్యము తెల్పుచున్నది. ఈ విషయమునే 'యజ్ఞః పశుః' [యజ్ఞః పశుర్వహ్నిరశేషఋత్విక్సోమస్సురా స్వర్గమయశ్చ కామః। ఇత్యాదికర్మాశ్రితమార్గదృష్టం భూరాదిభోగాశ్చ ఫలాని తేషామ్॥ (వి.పు.2-12-45) యజ్ఞము, పశువు, సమస్తమగు నగ్ని, ఋత్విక్కులు, సోమము, దేవతలు, స్వర్గము, ఈ స్వరూపమగు కామము మొదలగునది కర్మము నాశ్రయించిన మార్గమున కనపడునది. భూలోకానుభవము మొదలగు భోగములు వానిఫలములు.]

ఇట్లు జగత్స్వరూపముయొక్క యాథాత్మ్యము నెఱుగుటకు ప్రయోజనము మోక్షోపాయమును గూర్చి ప్రయత్నమును జేయుటయేయని 'యచ్చైతత్' ["యచ్చైతద్భువనగతం మయా తవోక్తం సర్వత్ర వ్రజతి హి తత్ర కర్మవశ్యః। జ్ఞాత్వైతద్ధ్రువమనలం సదైవ రూపం తత్కుర్యాద్విశతి హి యేన వాసుదేవమ్॥" (వి.పు.2-12-47) నాచేతను ఈలోకములో నేది చెప్పబడెనో దానియందంతటను కర్మవశ్యుడగు జీవుడు తిరుగుచున్నాడు. దీనిని

బాగుగ తెల్సికొని నిత్యుడును పరిపూర్ణుడును సద్రైకరూపుడును నగు వాసుదేవుని దేనిచే చూచునో దాని నాచరించునది.] అను శ్లోకము తెల్పుచున్నది.

అత్ర నిర్విశేషే పరే బ్రహ్మణి తదాశ్రయే సదసదనిర్వచనీయే చాజ్ఞానే జగతస్తత్కల్పితత్వే వానుగుణం కిఞ్చిదపి పదం న దృశ్యతే. అస్తినాస్తిశబ్దాభిధేయం చిదచిదాత్మకం కృత్స్నం జగత్పరమస్య పరేశస్య పరస్య బ్రహ్మణో విష్ణోః కాయత్వేన తదాత్మకమ్, జ్ఞానైకాకారస్యాత్మనో దేవాదివివిధాకారానుభవే అచిత్పరిణామే చ హేతుర్వస్తుయాథాత్మ్యజ్ఞానవిరోధి క్షేత్రజ్ఞానాం కర్మైవేతి ప్రతిపాదనాత్, అస్తినాస్తిసత్యాసత్యశబ్దానాం చ సదసదనిర్వచనీయవస్త్వభిధానాసామర్థ్యాచ్చ. నాస్త్యసత్యశబ్దౌ అస్తిసత్యశబ్దవిరోధినౌ. అతశ్చ తాభ్యామసత్త్వం హి ప్రతీయతే. నానిర్వచనీయత్వమ్. అత్ర చ అచిద్వస్తుని నాస్త్యసత్యశబ్దౌ న తుచ్ఛత్వమిథ్యాత్వపరౌ ప్రయుక్తౌ, అపి తు వినాశిత్వపరౌ; 'వస్త్వస్తి కిమ్' మహీఘటత్వమిత్యత్రాపి వినాశిత్వమేవ హ్యుపపాదితమ్; న నిష్ప్రమాణకత్వం జ్ఞానబాధ్యత్వం వా; ఏకేనాకారేణైకస్మిన్ కాలేఽనుభూతస్య కాలాన్తరే పరిణామవిశేషేణాన్యథోపలబ్ధ్యా నాస్తిత్వోపపాదనాత్. తుచ్ఛత్వం హి ప్రమాణసమ్బన్ధానర్హత్వమ్. బాధోఽపి యద్దేశకాలాదిసమ్బన్ధితయా యదస్తీత్యుపలబ్ధమ్, తస్య తద్దేశకాలాదిసమ్బన్ధితయా నాస్తీత్యుపలబ్ధిః; న తు కాలాన్తరేఽనుభూతస్య కాలాన్తరే పరిణామాదినా నాస్తీత్యుపలబ్ధిః, కాలభేదేన విరోధాభావాత్. అతో న మిథ్యాత్వమ్.

ఈపై గ్రన్థసందర్భమున, పరబ్రహ్మము నిర్విశేషమని తెల్పునదికాని, అట్టి పరబ్రహ్మము నాశ్రయించి యుండునదియును, సదసదనిర్వచనీయమునునగు నజ్ఞానమును తెల్పునదికాని, జగత్తు అట్టి యజ్ఞానమూలముగ కల్పింపబడినదనెడి యంశమును తెల్పునదగు పదమొక్కటియు గన్పడదు. 'ఈ సకల ప్రపంచమును అస్తి - కలదు, నాస్తి - లేదు అనియు ఈ శబ్దములచే చెప్పదగినది, చిదచిదాత్మకము, పరముడును పరేశుడును పరబ్రహ్మమునగు విష్ణువుయొక్క శరీరమగుటచే తదాత్మకము (విష్ణువు ఆత్మగాకలది.) జ్ఞానైకాకారమగునట్టి ఆత్మకు దేవాదివివిధాకారానుభవము గల్గు విషయమునను, అచిత్పదార్థము మార్పును పొందు విషయమునను, హేతుభూతమైనది, వస్తుయాథాత్మ్యజ్ఞానవిరోధియగు జీవుల కర్మమే.' ఈ యంశమేకదా యీ గ్రన్థసందర్భమున ప్రతిపాదింపబడెను. మఱియు 'అస్తి నాస్తి' శబ్దములకుగాని, 'సత్య అసత్య' శబ్దములకుగాని అనిర్వచనీయ మగుదానిని తెల్పు సామర్థ్యములేదు. ఏలనన, 'నాస్తి అసత్య'శబ్దములు 'అస్తి సత్య'శబ్దములకు విరుద్ధములుగాన నవి యసత్తును తెల్పునవేగాని అనిర్వచనీయమును తెల్పునవికావు.

ఈ ప్రకరణమున అచేతనపదార్థమునుగూర్చి ప్రయోగింపబడిన 'నాస్తి అసత్య'శబ్దములు తుచ్ఛత్వమును (కుందేటికొమ్ములవలె నెన్నడును లేకుండుటను) గాని మిథ్యాత్వమునుగాని తెల్పునవిగావు. ఐనచో నవి వినాశిత్వమును తెల్పునవి. 'వస్త్వస్తి కిమ్' అనియు, 'మహీ ఘటత్వం' అనియు, నీ మొదలగు చోట్లనున్ను అట్టి వినాశిత్వమేకదా ఉపపాదింపబడెను. ఇంతియేగాని, యా తావుల నిష్ప్రమాణకత్వముగాని జ్ఞానబాధ్యత్వము గాని ఉపపాదింపబడలేదు. ఒకవిధమైన ఆకారముతో నొక కాలమున తెలియబడినది, కాలాన్తరమున మార్పును పొందినదగుటచే, వేరొకవిధమైనదిగ తెలియబడుటచే నది 'నాస్తి' శబ్దముచే తెల్పబడునదని ఉపపాదింపబడెను. తుచ్ఛత్వమనగా ప్రమాణసంబంధమున కర్హముగానిది యగుటకదా! ఏప్రదేశమున, నేకాలమున, నేపదార్థము ఉన్నట్టిదిగ తెలియవచ్చునో, ఆదేశముననే, ఆ కాలముననే, ఆపదార్థమే లేనట్టిదిగ తెలియబడుట బాధయనబడును. ఇంతియెగాని ఒక్కకాలమున నొక్కవిధమైనదిగ తెలియబడినది, కాలాంతరమున మార్పును పొందుటచే నట్టిదిగ తెలియబడకపోవుట బాధయని చెప్పతగదు. అచట కాలభేదమునుబట్టి విరోధమే లేదు. కావున 'నాస్తి-అసత్య' శబ్దములు మిథ్యాత్వమును తెల్పునవి కావు.

ఏతదుక్తం భవతి- జ్ఞానస్వరూపమాత్మవస్తు ఆదిమధ్యపర్యన్తహీనం సతతైకస్వరూపమితి స్వత ఏవ సదా అస్తిశబ్దవాచ్యమ్, అచేతనం తు క్షేత్రజ్ఞభోగ్యభూతం తత్కర్మానుగుణపరిణామి వినాశి సర్వదా నాస్త్యర్థగర్భమితి నాస్త్యసత్యశబ్దాభిధేయమితి.

యథోక్తమ్- 'యత్తు కాలాన్తరేణాపి నాన్యసంజ్ఞాముపైతి వై। పరిణామాదిసంభూతాం తద్వస్తు నృప తచ్చ కిమ్॥', 'అనాశీ పరమార్థశ్చ ప్రాజ్ఞైరభ్యుపగమ్యతే। తత్తు నాస్తి న సందేహో నాస్తి ద్రవ్యోపపాదితమ్॥' ఇతి. దేశకాలకర్మవిశేషాపేక్షయా అస్తిత్వనాస్తిత్వయోగిని వస్తుని కేవలాస్తిబుద్ధిబోధ్యత్వమపరమార్థ ఇత్యుక్తమ్. ఆత్మన ఏవ కేవలాస్తిబుద్ధిబోధ్యత్వమితి స పరమార్థ ఇత్యుక్తమ్. శ్రోతుశ్చ మైత్రేయస్య 'విష్ణ్వాధారం యథా చైతత్త్రైలోక్యం సమవస్థితమ్। పరమార్థశ్చ మే ప్రోక్తో యథా జ్ఞానం ప్రధానతః॥' ఇత్యనుభాషణాచ్చ. 'జ్యోతీంషి విష్ణురి'త్యాది సామానాధికరణ్యస్య ఆత్మశరీరభావ ఏవ నిబన్ధనమ్. చిదచిద్వస్తునోశ్చ అస్తినాస్తిశబ్దప్రయోగనిబన్ధనం జ్ఞానస్య అకర్మనిమిత్తస్వాభావికరూపత్వేన ప్రాధాన్యమచిద్వస్తునశ్చ తత్కర్మనిమిత్తపరిణామిత్వేనా ప్రాధాన్యమితి ప్రతీయతే. (ఇత్యవిద్యాయాః స్మృతిపురాణసిద్ధత్వనిరాసః ఇతి ప్రమాణానుపపత్తిః।)

అది యెట్లన, జ్ఞానస్వరూపమగు ఆత్మ వస్తువు ఆదిమధ్యాన్తరహితమును, నెప్పుడును నొకే రూపముగ నుండునదియుగాన, నది యెల్లకాలమును 'అస్తి' యని చెప్పదగినది. అచేతనపదార్థమన్ననో, జీవునికి భోగ్యమైనది. జీవుని కర్మానుగుణముగ మార్పును పొందునది. అది నాశమును పొందునది. కావున నది యెల్లప్పుడును నాస్తి-లేదు అనెడి అంశమును గల్గియుండునది. కావున నది 'నాస్తి-అసత్యం' అని చెప్పదగినది. అట్లే శ్రీవిష్ణుపురాణమునను చెప్పబడెను. "యత్తు కాలాన్తరేణాపి నాన్యసంజ్ఞాముపైతి వై। పరిణామాదిసంభూతాం తద్వస్తు నృప తచ్చ కిమ్॥" (వి.పు.2-13-100) ఓరాజా! ఏది కాలాంతరమునగూడ పరిణామాదులచే మరొకపేరును పొందదో, అది వస్తువు, అదేది? "అవినాశీ పరమార్థశ్చ ప్రాజ్ఞైరభ్యుపగమ్యతే। తత్తు నాస్తి న సందేహో నాశిద్రవ్యోపపాదితమ్॥" (వి.పు.2-14-28) నశింపనిది పరమార్థమని ప్రాజ్ఞులంగీకరించుచున్నారు. నశించెడి ద్రవ్యముచే కల్గజేయబడినదేదియు నది లేకున్నది. సందేహములేదు.

దేశకాలకర్మవిశేషములను బట్టి యున్నట్టిదిగ లేనట్టిదిగ నగు పదార్థము కేవలము 'అస్తి' యనబడు జ్ఞానముచే తెల్పబడునదగుట అపరమార్థమని యీ శ్లోకమున తెల్పబడెను. ఆత్మయన్ననో కేవలము 'అస్తి' యనెడి జ్ఞానముచే తెల్పబడునదిగాన, నది పరమార్థము. ఈ సందర్భమున శ్రోతయగు మైత్రేయుడు "విష్ణ్వాధారం యథా చైతత్త్రైలోక్యం సమవస్థితం। పరమార్థశ్చ మే ప్రోక్తో యథా జ్ఞానం ప్రధానతః॥" (వి.పు.2-13-2) ఈమూడు లోకములును విష్ణువు ఆధారముగ కలవియై యెట్లున్నవో, జ్ఞానము ప్రధానముగ నెట్లు పరమార్థమో, ఆ విషయము నాకు చెప్పబడెను అని యిట్లనువదించుటవలనను, 'జ్యోతీంషి విష్ణుః' అనుచోట్ల సామానాధికరణ్యమునకు మూలము ఆత్మ-శరీరభావమే యనియు, చిదచిత్పదార్థములు అస్తి-నాస్తి పదవాచ్యములగుటకు హేతువు, జ్ఞానము కర్మనిమిత్తముగాక స్వాభావికస్వరూపమగుటచే ప్రధానమగుటయు, అచిత్పదార్థమన్ననో, కర్మనిమిత్తముగ పరిణమించునదగుటచే నప్రధానమగుటయునని తెలియుచున్నది.

యదుక్తమ్- నిర్విశేషబ్రహ్మవిజ్ఞానాదేవ అవిద్యానివృత్తిం వదన్తి శ్రుతయః- ఇతి, తదసత్; 'వేదాహమేతం పురుషం మహాన్తమ్ ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్, తమేవం విద్వానమృత ఇహ భవతి, నాన్యః పన్థా విద్యతేఽయనాయ', 'సర్వే నిమేషా జజ్ఞిరే విద్యుతః పురుషాదధి', 'న తస్యేశే కశ్చన తస్య నామ మహద్యశః', 'య ఏవం విదురమృతాస్తే భవన్తి' ఇత్యాద్యనేకవాక్యవిరోధాత్. బ్రహ్మణస్సవిశేషత్వాదేవ సర్వాణ్యపి వాక్యాని సవిశేషజ్ఞానాదేవ మోక్షం వదన్తి. శోధకవాక్యాన్యపి సవిశేషమేవ బ్రహ్మ ప్రతిపాదయన్తీత్యుక్తమ్. తత్త్వమస్యాది వాక్యేషు సామానాధికరణ్యం న నిర్విశేషవస్త్వైక్యపరమ్; తత్త్వంపదయోస్సవిశేషబ్రహ్మాభిధాయిత్వాత్. తత్పదం హి సర్వజ్ఞం సత్యసఙ్కల్పం జగత్కారణం బ్రహ్మ పరామృశతి. 'తదైక్షత బహు స్యా'మిత్యాదిషు తస్యైవ ప్రకృతత్వాత్, తత్సమానాధికరణం త్వంపదఞ్చ అచిద్విశిష్టజీవశరీరకం బ్రహ్మ ప్రతిపాదయతి. ప్రకారద్వయావస్థితైకవస్తుపరత్వాత్ సామానాధికరణ్యస్య. ప్రకారద్వయపరిత్యాగే ప్రవృత్తినిమిత్తభేదాసంభవేన సామానాధికరణ్యమేవ పరిత్యక్తం స్యాత్, ద్వయోః పదయోర్లక్షణా చ. సోఽయం దేవదత్త ఇత్యత్రాపి న లక్షణా, భూతవర్తమానకాల సంబన్ధితయైక్యప్రతీత్యవిరోధాత్. దేశభేదవిరోధశ్చ కాలభేదేన పరిహృతః. 'తదైక్షత బహు స్యా'మిత్యుపక్రమవిరోధశ్చ. ఏకవిజ్ఞానేన

సర్వవిజ్ఞానప్రతిజ్ఞానఞ్చ న ఘటతే, జ్ఞానస్వరూపస్య నిరస్తనిఖిలదోషస్య సర్వజ్ఞస్య సమస్తకల్యాణగుణాత్మకస్య అజ్ఞానం తత్కార్యానన్తాపురుషార్థాశ్రయత్వఞ్చ భవతి.

నివర్తకానుపపత్తి

బ్రహ్మము నిర్విశేషమను జ్ఞానము వలన నవిద్య నివర్తించుచున్నదని శ్రుతులు తెల్పుచున్నవనెడి వాదమయుక్తము. ఏలనన, "వేదాహమేతం పురుషం మహాన్తం ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్। తమేవం విద్వానమృత ఇహ భవతి నాన్యః పన్థా విద్యతేఽయనాయ" (పురు. 20) సూర్యుని వర్ణము గలవాడును, ప్రకృతికి పైవాడునగు నీ గొప్ప పురుషుని నేనుపాసించు చున్నాను. అతనినిట్లీ లోకమున నుపాసించువాడు ముక్తుడగుచున్నాడు. అతనిని బొందుటకు మరొకమార్గములేదు. అనియు, 'సర్వే నిమేషా జజ్ఞిరే విద్యుతః పురుషాదధి', 'న తస్యేశే కశ్చన తస్య నామ మహద్యశః,' 'య ఏనం విదురమృతాస్తే భవన్తి' (తై.ఆ.6-1-8,9-10.) మెఱుపువంటివర్ణముగల పురుషునివలన అన్నికాలములును పుట్టినవి, అతనిని ఏలువాడొక్కడునులేడు. గొప్పకీర్తి యతనిదేకదా; ఈతని నెవ్వరుపాసింతురో వారు ముక్తులగుదురు, అనియు నిట్టి అనేక శ్రుతివాక్యములు విరోధించును. బ్రహ్మము సవిశేషమగుటను బట్టియే సకలవాక్యములును బ్రహ్మము సవిశేషమనెడి జ్ఞానమువలన మోక్షముగల్గునని తెల్పుచున్నవి. బ్రహ్మస్వరూప ప్రతిపాదకములగు వాక్యములు బ్రహ్మము సవిశేషమనియే తెల్పుచున్నవని వెన్కచెప్పబడెను.

'తత్త్వమసి' (తత్-త్వం-అసి) మొదలగుచోట్ల, అందుండు సామానాధికరణ్యము నిర్విశేషవస్తువులకు ఐక్యమును తెల్పుటలేదు. ఏలనన, అందలి తత్ త్వం పదములు సవిశేషబ్రహ్మమును తెల్పుచున్నవి. ఎట్లన, 'తత్' అను పదము సర్వజ్ఞమును, సత్యసంకల్పమును, జగత్కారణమునునగు బ్రహ్మమును పూర్వవాక్యమునుండి పరామర్శించుచున్నది. "తదైక్షత బహు స్యాం ప్రజాయేయ" అను పూర్వవాక్యమున తెల్పబడిన బ్రహ్మము అట్టిదియేగదా! అట్టి 'తత్' అను పదముతో సామానాధికరణ్యముగల 'త్వం' అనుపదము అచిత్తుతోగూడియున్న జీవుని శరీరముగాగల బ్రహ్మమును ప్రతిపాదించునది. సామానాధికరణ్యము ప్రకారద్వయవిశిష్టమగు (రెండువిధములుగ నుండునట్టి) ఒక పదార్థమును తెల్పునది గదా! అట్టి ప్రకారద్వయము పరిత్యజింపబడెనేని, ప్రవృత్తినిమిత్తభేదము సంభవింపకపోవుటచే సామానాధికరణ్యమే పరిత్యజింపబడినదగును. అందుచే నీ రెండుపదములకు లక్షణార్థమున్ను సంభవింపదు. ఆ దేవదత్తుడే యీతడు నను చోటను లక్షణార్థములేదు. ఏలనన, అచట త్రికాలములతో సంబంధించినది యొక్కటియేగాన విరోధమేలేదే? కాలభేదమునుబట్టి దేశభేదరూపమగు విరోధము పరిహృతమగుచున్నది. అట్లర్థమగుచో, 'బహు స్యాం ప్రజాయేయేతి' అను ప్రకరణముతో విరోధించును. ఒకటి తెలియుటచే సర్వము తెలియుననెడి ప్రతిజ్ఞయును ఏర్పడదు. జ్ఞానస్వరూపమును, నిరస్తనిఖిలదోషమును, సర్వజ్ఞమును, సమస్తకల్యాణగుణాత్మకమును నగు దానియందజ్ఞానముండుటయు, అందుచేనది సకలదోషస్థాన మగుటయు ప్రాప్తించును.

బాధార్థత్వే చ సామానాధికరణ్యస్య త్వంతత్పదయోరధిష్ఠానలక్షణా నివృత్తిలక్షణా చేతి లక్షణాద్వయస్త ఏవ దోషః. ఇయాంస్తు విశేషః- నేదం రజతమితివదప్రతిపన్నస్యైవ బాధస్య అగత్యా పరికల్పనమ్, తత్పదేన అధిష్ఠానాతిరేకిధర్మానుపస్థాపనేన బాధానుపపత్తిశ్చ. అధిష్ఠానం తు ప్రాక్తిరోహితమతిరోహితస్వరూపం తత్పదేనోపస్థాప్యతే ఇతి చేన్న, ప్రాగధిష్ఠానాప్రకాశే తదాశ్రయభ్రమబాధయోరసంభవాత్. భ్రమాశ్రయమధిష్ఠానమతిరోహితమితి చేత్తదేవాధిష్ఠానస్వరూపం భ్రమవిరోధీతి తత్ప్రకాశే సుతరాం న తదాశ్రయభ్రమబాధౌ. అతోఽధిష్ఠానాతిరేకిపారమార్థికధర్మతత్తిరోధానానభ్యుపగమే భ్రాన్తిబాధౌ దురుపపాదౌ. అధిష్ఠానే హి పురుషమాత్రాకారే ప్రతీయమానే తదతిరేకిణి పారమార్థికే రాజత్వే తిరోహితే సత్యేవ వ్యాధత్వభ్రమః. రాజత్వోపదేశేన చ తన్నివృత్తిర్భవతి, నాధిష్ఠానమాత్రోపదేశేన; తస్య ప్రకాశమానత్వేనానుపదేశ్యత్వాత్, భ్రమానుపమర్దిత్వాచ్చ. జీవశరీరకజగత్కారణ

బ్రహ్మపరత్వే ముఖ్యవృత్తం పదద్వయమ్. ప్రకారద్వయవిశిష్టైకవస్తుప్రతిపాదనేన సామానాధికరణ్యఞ్చ సిద్ధమ్. నిరస్తనిఖిలదోషస్య సమస్తకల్యాణగుణాత్మకస్య బ్రహ్మణో జీవాన్తర్యామిత్వమప్యైశ్వర్యమపరం ప్రతిపాదితం భవతి. ఉపక్రమానుకూలతా చ. ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞోపపత్తిశ్చ. సూక్ష్మచిదచిద్వస్తుశరీరస్యైవ బ్రహ్మణః స్థూలచిదచిద్వస్తుశరీరత్వేన కార్యత్వాత్. 'తమీశ్వరాణాం పరమం మహేశ్వరమ్', 'పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే', 'అపహతపాప్మా సత్యకామస్సత్యసంకల్పః' ఇత్యాదిశ్రుత్యన్తరావిరోధశ్చ. 'తత్త్వమసీ'త్యత్రోద్దేశ్యోపాదేయవిభాగః కథమి'తి చేత్, నాత్ర కిఞ్చిదుద్దిశ్య కిమపి విధీయతే. 'ఐతదాత్మ్యమిదం సర్వమ్' ఇత్యనేనైవ ప్రాప్తత్వాత్. అప్రాప్తే హి శాస్త్రమర్థవత్. ఇదం సర్వమితి సజీవం జగన్నిర్దిశ్య ఐతదాత్మ్యమితి తస్యైష ఆత్మేతి తత్ర ప్రతిపాదితమ్. తత్ర చ హేతురుక్తః- 'సన్మూలాస్సోమ్యేమాస్సర్వాః ప్రజాస్సదాయతనాస్సత్ప్రతిష్ఠా' ఇతి; 'సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి శాన్త' ఇతివత్.

సామానాధికరణ్యము బాధార్థముగ [ఒకటి వేరొకటిగ భ్రమింపబడినచోట నట్టి భ్రాంతిని పోగొట్టుట బాధ యనబడును. అందులకై సామానాధికరణ్యవిశిష్టమగు పదప్రయోగము బాధార్థమగు సామానాధికరణ్యమనబడును. బాధార్థముగూడ సామానాధికరణ్యముగ గన్పడుచున్నది. ఉదా:-చీకటి లోనున్న స్తంభమును చోరుడని భ్రమించి వానిలో 'త్వయా దృష్టశ్చోరస్స్థాణుః' అనగా నీవు చూచిన దొంగ స్తంభము అని వేరొకడు చెప్పినచో, నిట చోరః స్థాణుః అను పదములు చోరుడే స్తంభము అని తెల్పుటచే సామానాధికరణ్యము గలవి. ఈ సామానాధికరణ్యము బాధార్థమేర్పడినది. నిజమునకు తానే బ్రహ్మమైనను భ్రాంతివశమున తనను జీవునిగ భ్రమించినవాని భ్రాంతిని పోగొట్టుటకై నీచే జీవునిగా భ్రమింపబడినవాడు ఆ బ్రహ్మము అనియిట్లు 'తత్త్వం' అనుచోట, సామానాధికరణ్యముచే చెప్పబడెను. కావున, తత్త్వమసి అనుచోట సామానాధికరణ్యముచే చెప్పబడెను. కావున 'తత్త్వమసి' అనుచోటనున్న సామానాధికరణ్యము బాధార్థమని అద్వైతులు చెప్పుదురు.] నేర్పడినదగుచో 'త్వమ్-తత్' పదములకు అధిష్ఠానలక్షణయు, నివృత్తిలక్షణయు నీ మొదలగు లక్షణములే దోషములు. ఇట్లు దోషాన్తరము ప్రాప్తించుటయే యిందు విశేషము. [ఇచట 'తత్-త్వమ్' శబ్దములు సర్వనామములగుటచే నవి పూర్వోక్తములగు వానిని నిర్దేశించునవి.ప్రకరణమునుబట్టి విచారించగా వానిలో తత్‌శబ్దము కల్యాణగుణాకరుడు, జగత్కారణుడునగు బ్రహ్మమును తెల్పునది. 'త్వం' శబ్దము అచిద్విశిష్టుడగు జీవుని శరీరము గాగల బ్రహ్మమును తెల్పునది. ఇట్లుండగా, 'తత్త్వమసి' వాక్యమునందలి సామానాధికరణ్యము బాధార్థమని చెప్పినచో, అందుండు 'తత్' శబ్దము అధిష్ఠానమాత్రమును తెల్పునదనియు, 'త్వం' శబ్దము జీవభావనివృత్తిని తెల్పునదనియు నారెండుశబ్దములకును లక్షణార్థమును కల్పించవలసివచ్చును. దీనిచే వేరొక దోషము సంప్రాప్తమగును.]

'నేదం రజతమ్' (ఇది వెండికాదు) అనుచోటవలెగాక, నిట ప్రమాణాన్తరముచే తెలియబడని బాధమును గతిలేక కల్పించుకొనవలసివచ్చును. [ముత్యపుచిప్పను జూచి వెండి యను కొన్నప్పుడు కాదనెడి బాధము ప్రత్యక్షముచే తెలియబడినది. కావున, బాధమును కల్పింపవచ్చును. ఇచ్చట యట్లు మరియొక ప్రమాణముచే తెలియబడకపోయినను బాధము కల్పింపవలసివచ్చుట దోషమని తాత్పర్యము] 'తత్' శబ్దముచే అధిష్ఠానము తప్ప వేరు ధర్మము తెల్పబడకపోవుటచే నిచట బాధము కుదురదు. పూర్వమావరింపబడిన అధిష్ఠానము ఆవరింపబడని స్వరూపముగలదిగ 'తత్' పదముచేత తెల్పబడుచున్నదన్నచో, నదియును సరికాదు. ఏలనన, అధిష్ఠానము ప్రకాశింపకుండగా దానినాశ్రయించి కల్గునవగు భ్రాంతియు బాధయును సంభవింపవు. భ్రమమున కాధారమగు అధిష్ఠానము ఆవరింపబడ లేదన్నచో, ఆ అధిష్ఠానస్వరూపము ప్రకాశించుట భ్రమమునకు విరోధిగాన. నది ప్రకాశించునపుడు దాని నాశ్రయించి కల్గునవగు భ్రమమును, బాధమును బొత్తిగ సంభవింపవు. కావున అధిష్ఠానమునకంటెను వేరుగ పారమార్థికమగు ధర్మమును, అది ఆవరింపబడుటను అంగీకరింపనియెడల

భ్రాంతియును, బాధయును ఉపపాదింపబడవు. ఉదా:-రాజును జూచి వ్యాధుడని భ్రమించినచోట అధిష్ఠానమగు పుంస్వరూపము మాత్రము తోచుచుండగా, నదిగాక పారమార్థికమగు రాజత్వము ఆవరింపబడుచున్నది. అందుచే వ్యాధుడనెడి భ్రాంతి కల్గుచున్నది. రాజత్వము తెలియగనే నది నివర్తించుచున్నది. కాని అధిష్ఠానము మాత్రము తెలియగనే నది నివర్తించుటలేదు. అధిష్ఠానము తెలియబడుచునే యున్నది. కావున దానిని తెలియజేయనక్కఱలేదు. కావున అధిష్ఠానము భ్రమమును పోగొట్టునదికాదు.

ఈ వాక్యమునందలి 'తత్ త్వం' ఈ రెండుశబ్దములును జీవశరీరుడగు జగత్కారణుని తెల్పుచో నవి ముఖ్యార్థములగుచున్నవి. ఇట్లు చెప్పినచో ప్రకారద్వయవిశిష్టమగు వస్తువే ప్రతిపాదింపబడుచున్నది. ఇట సామానాధికరణ్యముకూడ సిద్ధించుచున్నది. మరియు దోషములేమియులేనిదియు, సకలకల్యాణగుణాత్మకమునగు బ్రహ్మమునకు జీవులయందంతట నంతర్యామిగ ఉండుటయను వేరొక ఐశ్వర్యముగూడ ఇందుచే ప్రతిపాదింపబడెను. ఈ యర్థము ఉపక్రమముతోగూడ ననుకూలించును. కారణావస్థయందు సూక్ష్మరూపమున చేతనాచేతనములను శరీరముగాగల బ్రహ్మమే కార్యావస్థయందును స్థూలమగు చేతనాచేతనములను శరీరముగ కలదనబడుచున్నది. అందుచే నొక వస్తువును తెల్సికొనుటచే అన్ని వస్తువులును తెలియబడుచున్నవను వేదాంతశాస్త్రప్రతిపాదితమగు ప్రతిజ్ఞయు నుపపన్నము. పైనజెప్పినట్లు తత్త్వమసి యను మహావాక్యముయొక్క అర్థము నంగీకరించుచో, 'తమీశ్వరాణాం పరమం మహేశ్వరమ్' అనియు 'పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే' అనియు, 'అపహతపాప్మా' అని, 'సత్యకామస్సత్యసంకల్పః' అనియు నిట్టి శ్రుతులు గూడ విరోధింపవు.

అద్వైతి- 'తత్త్వమసి' అను వాక్యమున [ప్రతివాక్యమును ఉద్దేశ్యోపాదేయవిభాగము కలదిగ నుండవలెను. ఒకదానిని నిర్దేశించి యొకదానిని విధించుటను ఉద్దేశ్యోపాదేయవిభాగమందురు. అట్లే తత్త్వమసి అనువాక్యమునను ఒకదానిని నిర్దేశించి మరొకదానిని విధింపవలెను. అందుచే నీ వాక్యము 'త్వం' శబ్దముచే జీవుని నిర్దేశించి అతడు బ్రహ్మము అని 'తత్' శబ్దముచే విధించుచున్నదన్నచో నీవాక్యమునను, ఉద్దేశ్యోపాదేయవిభాగము కలదని చెప్పవచ్చునని అద్వైతులు చెప్పుదురు.] నిది ఉద్దేశింపబడినది, ఇది విధింపబడినది యను విభాగమెట్లు కుదురును?

భాష్య- ఇచట నొకదానిని ఉద్దేశించి మరొకదానిని విధించుటలేదు. 'ఐతదాత్మ్యమిదం సర్వం' (ఇదంతయు నా పరమాత్మ అంతరాత్మగ కలది) అని పూర్వవాక్యముచే తెల్పబడినదే యిచట ననువదింపబడుచున్నది. [ప్రత్యక్షముగ తెలియబడుదానిని నిర్దేశించియే యొకదానిని విధించునది వాక్యమను నియమము లేదు. పూర్వవాక్యమున తెల్పబడినదానిని ప్రకృతమున ననువదించునదియును వాక్యము కాదగును.

ప్రకృతమున 'తత్త్వమసి' వాక్యము పూర్వవాక్యములందు ప్రతిపాదింపబడిన శరీరాత్మభావము ననువదించి ఆ యంశమును ముగించుచున్నది. కావునిది నిగమనవాక్యము. నిగమనవాక్యమెప్పుడును పూర్వము ప్రతిపాదించినదానిని సంగ్రహముగ ననువదించి ఈ అంశమును ముగించునదియేగాని యొకదానిని నిర్దేశించి మరియొకదానిని విధించునదిగాదు.] శాస్త్రమేకదా ఇంతకుముందు ప్రాప్తముగానిది ఇప్పుడు క్రొత్తగా విధించి సార్థకమగును.[వాక్యములకు ఉద్దేశ్యోపాదేయవిభాగముండవలెననునియమము శాస్త్రవిధిరూపములగు వాక్యములకు తగును. ఇంతకు మునుపు ప్రమాణేతరవేద్యముగానిదానిని తెలిపి దానిని విధించుటచే శాస్త్రవిధివాక్యములు సార్థకములగుచున్నవి. ఉదా:- 'జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత' మొదలగు విధివాక్యములు స్వర్గకాముని నిర్దేశించి వానికి ఆ యజ్ఞమును విధించుచున్నవి. వీనివలె 'తత్త్వమసి' వాక్యము విధివాక్యముగాదు, నిగమన వాక్యముగావున దీనియందట్టి ఉద్దేశ్యోపాదేయవిభాగముండవలసిన ఆవశ్యకత గన్పించదు.] శాస్త్రమేగదా ఇంతకు పూర్వము నప్రాప్తముగానిదానినిపుడు క్రొత్తగా విధించి సార్థకమగును!

'ఐతదాత్మ్యమిదం సర్వమ్' అను శ్రుతివాక్యము 'ఇదం సర్వమ్' అనుటచే జీవయుక్తమగు నీ జగత్తును నిర్దేశించి 'ఐతదాత్మ్యమ్', తస్యైష ఆత్మా' అనుటచే నిదంతయు నా పరమాత్మయే ఆత్మగా కలదని ప్రతిపాదించియుండెను. అందులకు హేతువు 'సన్మూలాస్సోమ్యేమాస్సర్వాః ప్రజాస్సదాయతనాస్సత్ప్రతిష్ఠాః' అనువాక్యమున ఈ ప్రజలందరూ సత్ అనబడు బ్రహ్మమునుండియే గల్గుచున్నారనియు, ఆ బ్రహ్మమే స్థానముగాగలవారనియు, ఆ బ్రహ్మమునందే ప్రతిష్ఠగలవారని ఇట్లు గన్పరచెను.

'సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి శాన్త ఉపాసీత' (ఛా.3-14-1) ఈ సమస్తము బ్రహ్మమునుండి పుట్టి, బ్రహ్మముచే రక్షింపబడి, బ్రహ్మమున లయమగుచున్నది గాన ఈ సకలము బ్రహ్మమే. అనగా బ్రహ్మమొక్కడే అంతరాత్మగా గలది. కావున శాన్తచిత్తుడై ఉపాసింపవలెను అనుచోట హేతువు కన్పింపబడినట్లు ఇచటను హేతువు కన్పింపబడినది.

తథా శ్రుత్యన్తరాణి చ బ్రహ్మణస్తద్వ్యతిరిక్తస్య చిదచిద్వస్తునశ్చ శరీరాత్మభావమేవ తాదాత్మ్యం వదన్తి, 'అన్తఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా', 'యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అన్తరో యం పృథివీ న వేద యస్య పృథివీ శరీరమ్ యః పృథివీమన్తరో యమయతి స త ఆత్మాऽన్తర్యామ్యమృతః.' 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోऽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరమ్, య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మాऽన్తర్యామ్యమృతః, యః పృథివీమన్తరే సఞ్చరన్ని'త్యారభ్య 'యస్య మృత్యుశ్శరీరం యం మృత్యుర్న వేద', 'ఏష సర్వభూతాన్తరాత్మాऽపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః', 'తత్సృష్ట్వా, తదేవానుప్రావిశత్, తదనుప్రవిశ్య, సచ్చ త్యచ్చాభవత్' ఇత్యాదీని. అత్రాపి 'అనేన జీవేనాత్మనాऽనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి' ఇతి బ్రహ్మాత్మకజీవానుప్రవేశేనైవ సర్వేషాం వస్తుత్వం శబ్దవాచ్యత్వఞ్చ ప్రతిపాదితమ్. 'తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవ'దిత్యనేన ఐకార్థ్యాత్ జీవస్యాపి బ్రహ్మాత్మకత్వం బ్రహ్మానుప్రవేశాదేవేత్యవగమ్యతే. అతః చిదచిదాత్మకస్య సర్వస్య వస్తుజాతస్య బ్రహ్మతాదాత్మ్యమాత్మశరీరభావాదేవేత్యవగమ్యతే. తస్మాద్బ్రహ్మవ్యతిరిక్తస్య కృత్స్నస్య తచ్ఛరీరత్వేనైవ వస్తుత్వాత్ తస్య ప్రతిపాదకోऽపి శబ్దస్తత్పర్యన్తమేవ స్వార్థమభిదధాతి; అతస్సర్వశబ్దానాం లోకవ్యుత్పత్త్యవగతతత్తత్పదార్థవిశిష్టబ్రహ్మాభిధాయిత్వం సిద్ధమితి 'ఐతదాత్మ్యమిదం సర్వమి'తి ప్రతిజ్ఞాతార్థస్య 'తత్త్వమసీతి' సామానాధికరణ్యేన విశేష ఉపసంహారః.

బ్రహ్మమునకును తదితరములగు చిదచిత్పదార్థములకునున్న శరీరాత్మభావమును బట్టియే వీనికి తాదాత్మ్యము చెప్పబడినట్లు ఇతరశ్రుతులవలనకూడా తెలియుచున్నది. ఎట్లన,

'అన్తఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా' (ఆర. 3-11) అను శ్రుతివాక్యము పరమాత్మ జనులలోపల ప్రవేశించి నియమించుచున్నాడుగావున నీతడు సర్వమునకు ఆత్మ అనియు, 'యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అన్తరో యం పృథివీ న వేద యస్య పృథివీ శరీరం యః పృథివీమన్తరో యమయతి స త ఆత్మాన్తర్యామ్యమృతః' (బృ.5-7-3)ఎవ్వడు పృథివియందున్నవాడై, పృథివిలోపలనుండి పృథివిచే తెలుసుకొనబడక పృథివిని శరీరముగ కలవాడో వాడే ఈ ఆత్మయు అంతర్యామియు జన్మమరణములు లేనివాడును అనియు, 'య ఆత్మని తిష్ఠన్, ఆత్మనో అంతరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమంతరో యమయతి స త ఆత్మా అంతర్యామ్యమృతః' (బృ.5-7-22) అను శ్రుతివాక్యము, ఎవ్వడు ప్రత్యగాత్మ యందున్నవాడై ప్రత్యగాత్మలోపల నుండి ప్రత్యగాత్మచే తెలుసుకొనబడక ప్రత్యగాత్మను లోననుండి నియమించుచున్నాడో వాడే ఈ ఆత్మయు, అంతర్యామియు, జన్మమరణములు లేనివాడును అనియును మరియు, 'యః పృథివీమంతరే సంచరన్' అని ప్రారంభించిన'యస్య మృత్యుశ్శరీరం యం మృత్యుర్న వేద ఏష సర్వభూతాన్తరాత్మాపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' (సుబా.7) ఇత్యాదివాక్యము, ఎవనికి మృత్యువు శరీరమో, ఎవనిని మృత్యువు తెల్పికొనలేదో వాడే, సర్వభూతాంతరాత్మయు, అపహతపాప్మయును, ప్రకృతిసంబంధము లేనివాడును ఒక్కడగు నారాయణుడనియు, 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్ తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్' (తై.ఆ.6-2) అను

శ్రుతివాక్యము పరబ్రహ్మము జగత్తును సృజించి దానిలో ప్రవేశించినదై 'సత్'అనబడు చేతనపదార్థముగను 'త్యత్' అను అచేతన పదార్థముగను ఆయెననియు 'చెప్పుచు నిందుచే బ్రహ్మమునకును, చిదచిత్పదార్థములకునుగల తాదాత్మ్యము శరీరాత్మభావమునుబట్టి వచ్చినదేయని తెల్పుచున్నది.

ఛందోగులుగూడ 'అనేన జీవేనాత్మనా నుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి' (ఛా.6-3-2) బ్రహ్మము జీవశరీరుడుగా అన్నిటిలోను ప్రవేశించియుండుటచే అవన్నియును పదార్థములుగను వ్యవహారయోగ్యములైనవిగ కన్పడుచున్నవనిరి. ఈ వాక్యము 'తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్' అను వాక్యముతో ఏకార్థముకలది. కావున బ్రహ్మము జీవునిలో ప్రవేశించియుండుటచేతనే జీవుడును బ్రహ్మాత్మకుడగునని తెలియుచున్నది.

కావున చిదచిదాత్మకమగు నీ పదార్థజాతమంతయు బ్రహ్మమునకు శరీరమై బ్రహ్మము నాత్మగా కల్గియుండుటచే దీనికిని, బ్రహ్మమునకును తాదాత్మ్యము చెప్పబడెను. బ్రహ్మవ్యతిరిక్తమగు నీ జగత్తున సకల పదార్థములును బ్రహ్మమునకు శరీరమగుటచేనవి పదార్థములుగనెన్నబడుచున్నవిగాన, నాయా పదార్థములను ప్రతిపాదించు శబ్దములును బ్రహ్మపర్యంతమే తమతమ యర్థములను తెల్పుచున్నవి. ఈ హేతువులచే సర్వశబ్దములును సామాన్యముగనవి తెలియజేయుపదార్థములతో గూడిన పరబ్రహ్మమునే తెల్పునవని సిద్ధము. కావున 'ఐతదాత్మ్యమిదం సర్వమ్' అను పూర్వవాక్యమున ప్రతిజ్ఞచేయబడిన అర్థమునే 'తత్త్వమసి' వాక్యము సామానాధికరణ్య రూపమగు విశేషనిర్దేశముతో ముగించుచున్నది.

అతో నిర్విశేషవస్త్వైక్యవాదినః, భేదాభేదవాదినః, కేవలభేదవాదినశ్చ వైయధికరణ్యేన సామానాధికరణ్యేన చ బ్రహ్మాత్మభావోపదేశాస్సర్వే పరిత్యక్తాస్స్యుః. ఏకస్మిన్ వస్తుని కస్య తాదాత్మ్యముపదిశ్యతే? తస్యైవేతి చేత్, తత్స్వవాక్యేనైవావగతమితి న తాదాత్మ్యోపదేశావసేయమస్తి కిఞ్చిత్. కల్పితభేదనిరసనమితి చేత్, తత్తు న సామానాధికరణ్యతాదాత్మ్యోపదేశావసేయమిత్యుక్తమ్. సామానాధికరణ్యం తు బ్రహ్మణి ప్రకారద్వయప్రతిపాదనేన విరోధమేవావహేత్. భేదాభేదవాదే తు బ్రహ్మణ్యేవ ఉపాధిసంసర్గాత్తత్ప్రయుక్తా జీవగతా దోషా బ్రహ్మణ్యేవ ప్రాదుఃష్యురితి నిరస్తనిఖిలదోషకల్యాణగుణాత్మకబ్రహ్మాత్మభావోపదేశా హి విరోధాదేవ పరిత్యక్తాస్స్యుః. స్వాభావికభేదాభేదవాదేఽపి బ్రహ్మణ స్స్వతఏవ జీవభావాభ్యుపగమాద్గుణవద్దోషాశ్చ స్వాభావికా భవేయురితి నిర్దోషబ్రహ్మతాదాత్మ్యోపదేశో విరుద్ధ ఏవ. కేవలభేదవాదినాఞ్చ అత్యన్తభిన్నయోః కేనాపి ప్రకారేణైక్యాసంభవాదేవ బ్రహ్మాత్మభావోపదేశా న సంభవన్తీతి సర్వవేదాన్తపరిత్యాగస్స్యాత్.

కావున నిర్విశేషవస్తువొక్కటియేకలదను అద్వైతమతముననను, భేదాభేదవాది మతముననను అనగా జీవబ్రహ్మలకు ఉపాధిని బట్టి భేదమున్ను, స్వాభావికముగ నభేదమున్ను కలదను భాస్కరమతముననను అట్టి భేదాభేదములు స్వాభావికములనెడి యాదవప్రకాశమతముననను, కేవల భేదవాదులగు వైశేషికుల మతముననను వైయధికరణ్యమునగాని సామానాధికరణ్యమున గాని బ్రహ్మాత్మభావము నుపదేశించునట్టి ఉపనిషద్వాక్యము లన్నియును పరిత్యజింపబడినవగును. ఎట్లన,

అద్వైతమతమున నొక్కటియే వస్తువుగలదిగాన, దేనికి దేనితో తాదాత్మ్యము (ఐక్యము) ఉపదేశింపబడుచున్నది? దానికే అనెదవా? అట్లన్నచో, నది తన స్వరూపమును తెల్పు వాక్యమువలననే అనగా 'సత్యం జ్ఞానమ్' అనెడి వాక్యమువలననే తెలియబడును. ఇట్లుండ తాదాత్మ్యోపదేశముచే నిశ్చయింపబడవలసినది మరేదైనా కలదా?

అద్వైతి- కల్పింపబడిన భేదమును నిరసింపవలసియున్నది.

భాష్య:- అది సామానాధికరణ్యరూపమగు తాదాత్మ్యోపదేశముచే నిశ్చయింపదగినదికాదని ఇంతకుముందే చెప్పియుంటిమిగదా? సామానాధికరణ్యము బ్రహ్మమునందు ప్రకారద్వయమును ప్రతిపాదించుటచే నందులకు విరుద్ధమేయగును.

సోపాధికభేదాభేదవాదమున, బ్రహ్మమునకే ఉపాధిసంబంధము కలదు. కావున, అందుమూలముగ కల్గునవియు జీవునియందుండునవియును నగు దోషములు బ్రహ్మమునందుండునవి యని ప్రసక్తించును. అందువలన నిరస్తనిఖిలదోషమును, కల్యాణగుణాత్మకమునగు బ్రహ్మము జీవుడని యుపదేశించు వాక్యములు విరోధించును. కావున నవి పరిత్యాజ్యములు.

స్వాభావికభేదాభేదవాదమునను, బ్రహ్మము స్వయముగనే జీవుడని అంగీకరించుటచే, గుణములవలెనే దోషములును స్వాభావికములగును. అందుచే దోషములేవియును లేనట్టిదగు బ్రహ్మముతో జీవునికైక్యమును బోధించు శ్రుతులు విరోధించును.

కేవలభేదవాదుల మతమున, అత్యంతము భిన్నములగువాని కెట్లును ఐక్యము సంభవింపదు. కావున బ్రహ్మాత్మభావమునుపదేశించు వాక్యములు అనుపపన్నములు. అందుచే వారిమతమున ఉపనిషద్వాక్యము లన్నియును పరిత్యక్తములగును.

నిఖిలోపనిషత్ప్రసిద్ధం కృత్స్నస్య బ్రహ్మశరీరభావమాతిష్ఠమానైః కృత్స్నస్య బ్రహ్మాత్మభావోపదేశాస్సర్వే సమ్యగుపపాదితా భవన్తి. జాతిగుణయోరివ ద్రవ్యాణామపి శరీరభావేన విశేషణత్వేన గౌరశ్వో మనుష్యో దేవో జాతః పురుషః కర్మభిరితి సామానాధికరణ్యం లోకవేదయోర్ముఖ్యమేవ దృష్టచరమ్. జాతిగుణయోరపి ద్రవ్యప్రకారత్వమేవ ఖణ్డో గౌశ్శుక్లః పట ఇతి సామానాధికరణ్యనిబన్ధనమ్. మనుష్యత్వాదివిశిష్టపిణ్డానామపి ఆత్మనః ప్రకారతయైవ పదార్థత్వాత్ మనుష్యః పురుషష్షణ్డో యోషిదాత్మా జాత ఇతి సామానాధికరణ్యం సర్వత్రానుగతమితి ప్రకారత్వమేవ సామానాధికరణ్యనిబన్ధనమ్; న పరస్పరవ్యావృత్తా జాత్యాదయః. స్వనిష్ఠానామేవ హి ద్రవ్యాణాం కదాచిత్ క్వచిద్ద్రవ్యవిశేషణత్వే మత్వర్థీయప్రత్యయో దృష్టః దణ్డీ కుణ్డలీ ఇతి, న పృథక్ప్రతిపత్తిస్థిత్యనర్హాణాం ద్రవ్యాణామ్, తేషాం విశేషణత్వం సామానాధికరణ్యావసేయమేవ.

ఈ సకల ప్రపంచమును బ్రహ్మముయొక్క శరీరమని యిట్లు నిఖిలోపనిషత్ప్రసిద్ధమగు నంశమును అంగీకరించువారిమతమున (విశిష్టాద్వైతమున) ఈసకలమునకును బ్రహ్మాత్మభావము నుపదేశించెడి వాక్యములన్నియును నెక్కువ యుపపాదింపబడినవగును. ఎట్లన, జాతిగుణములవలెనే ద్రవ్యములుగూడ శరీరమగుటచే విశేషణములుగాన, పురుషుడు కర్మానుగుణముగ దేవ, మనుష్య, పశ్వాదులుగ నయ్యెనని యిట్లు సామానాధికరణ్యము లోకవ్యవహారమునను, శాస్త్రమునందును ముఖ్యముగ గన్పట్టుచున్నది. జాతిగుణములుగూడ ద్రవ్యమునకు ప్రకారములగుట ఖణ్డో గౌః = కుంటియావు, శుక్లః పటః - తెల్లనిబట్ట అని సామానాధికరణ్యమునుబట్టి వచ్చినది. మనుష్యత్వము మొదలగువానితోగూడియున్న పిండములుగూడ ఆత్మకు ప్రకారములగుటవలననే పదార్థములుగదా! ఆత్మ మనుష్యుడును, నపుంసకుడును, స్త్రీయును, ఆయెనని సామానాధికరణ్యము జాతిగుణశరీరవాచిశబ్దములన్నిటియందును అనుగతమైనది. పైనజెప్పినట్లు ఒకదాని ధర్మమగుటయే సామానాధికరణ్యమును నిశ్చయించునదిగాని పరస్పరవ్యావృత్తములైన జాతిమొదలగునవి దానిని నిశ్చయించునట్టి హేతువులు కావు. తమయందుండునవియేయగు ద్రవ్యము లొకప్పుడు వేఱొక ద్రవ్యమునకు విశేషణములగుచో, అనగా దండీ - దండముగలవాడు, కుండలీ - కుండలముగలవాడు అనుచోట్ల మత్వర్థీయప్రత్యయము (కల్గిన అను అర్థమునిచ్చెడి 'ఇని' మొదలగు ప్రత్యయము) గన్పడు చున్నదేగాని, తమ ఆశ్రయముకంటె వేఱుగ తెలియజాలనివియును, వేఱుగ నుండజాలనివియును నగు పదార్థముల కట్టి ప్రత్యయము గన్పడుటలేదు. అట్టివి వేఱొకదానికి విశేషణములగుట సామానాధికరణ్యముచేతనే నిశ్చయింపదగినది.

యది గౌరశ్వో మనుష్యో దేవః పురుషో యోషిత్ షణ్ఢ ఆత్మా కర్మభిర్జాత ఇత్యత్ర ఖణ్డో ముణ్డో గౌశ్శుక్లః పటః కృష్ణః పట ఇతి జాతిగుణవదాత్మప్రకారత్వం మనుష్యాదిశరీరాణామిష్యతే తర్హి జాతివ్యక్త్యోరివ ప్రకారప్రకారిణోశ్శరీరాత్మనోరపి నియమేన సహ ప్రతిపత్తిస్స్యాత్, న చైవం దృశ్యతే. న హి నియమేన గోత్వాదివదాత్మాశ్రయతయైవ ఆత్మనా సహ మనుష్యాదిశరీరం పశ్యన్తి. అతో మనుష్య ఆత్మేతి సామానాధికరణ్యం లాక్షణికమేవ. నైతదేవమ్, మనుష్యాదిశరీరాణామప్యాత్మైకా శ్రయత్వం తదేకప్రయోజనత్వం తత్ప్రకారత్వఞ్చ జాత్యాదితుల్యమ్. ఆత్మైకాశ్రయత్వమాత్మవిశ్లేషే శరీరస్యవినాశాదవగమ్యతే. ఆత్మైకప్రయోజనత్వఞ్చ తత్కర్మఫలభోగార్థతయైవ సద్భావాత్. తత్ప్రకారత్వమపి దేవో మనుష్య ఇతి ఆత్మవిశేషణతయైవ ప్రతీతేః. ఏతదేవ హి గవాదిశబ్దానాం వ్యక్తిపర్యన్తత్వే హేతుః. ఏతత్స్వభావవిరహాదేవ దణ్డకున్డలాదీనాం విశేషణత్వే దణ్డీ కున్డలీతి మత్వర్థీయప్రత్యయః. దేవమనుష్యాదిపిణ్డానామాత్మైకాశ్రయత్వతదేకప్రయోజనత్వతత్ప్రకారత్వస్వభావాద్దేవో మనుష్య ఆత్మేతి లోకవేదయోస్సామానాధికరణ్యేన వ్యవహారః. జాతివ్యక్త్యోర్నియమేన సహ ప్రతీతిరుభయోశ్చాక్షుషత్వాత్. ఆత్మనస్త్వచాక్షుషత్వాచ్చక్షుషా శరీరగ్రహణ వేలాయామాత్మా న గృహ్యతే. పృథగ్గ్రహణయోగ్యస్య ప్రకారతైకస్వరూపత్వం దుర్ఘటమితి మా వోచః. జాత్యాదివత్తదేకాశ్రయత్వ తదేకప్రయోజనత్వతద్విశేషణత్వైశ్శరీరస్యాపి తత్ప్రకారతైకస్వభావత్వావగమాత్. సహోపలమ్భనియమస్త్వేకసామగ్రీవేద్యత్వ నిబన్ధన ఇత్యుక్తమ్. యథా చక్షుషా పృథివ్యాదేర్గన్ధరసాదిసమ్బన్ధిత్వం స్వాభావికమపి న గృహ్యతే. ఏవం చక్షుషా గృహ్యమాణం శరీరమాత్మప్రకారతైకస్వభావమపి న తథా గృహ్యతే. ఆత్మగ్రహణే చక్షుషస్సామర్థ్యాభావాత్; నైతావతా శరీరస్య తత్ప్రకారత్వ స్వభావవిరహః. తత్ప్రకారతైకస్వభావత్వమేవ సామానాధికరణ్యనిబన్ధనమ్. ఆత్మప్రకారతయా ప్రతిపాదనసమర్థస్తు శబ్దస్సహైవ ప్రకారతయా ప్రతిపాదయతి.

ఖణ్డో గౌః = మొండియావు, ముణ్డో గౌః = బోడియావు, శుక్లః పటః = తెల్లని వస్త్రము, కృష్ణః పటః = నల్లని వస్త్రము అనుచోట్ల జాతిగుణము లాయా పదార్థముల విశేషణము లైనట్లు, ఆత్మ కర్మవశమున దేవ మనుష్య పశు పురుష స్త్రీ నపుంసకాదు లాయెననుచోట్ల శరీరములాత్మవిశేషణములగుచో, విశేషణభూతములగు శరీరములను వానిని విశేషణములుగాగల ఆత్మలును జాతివ్యక్తులవలెనే నియతముగ నొక్కమారే తెలియబడవలెనే? అవి యట్లు తెలియబడుచుండలేదు. గోవు మొదలగునవి గోత్వము మొదలగువానితో గూడియున్నట్టివిగనే తెలియవచ్చునట్లు, మనుష్యాది శరీరములును ఆత్మతో గూడియున్నట్టివిగనే ఆత్మతోగూడ, తెలియబడుచుండలేదు. కావున మనుష్యుడు ఆత్మ అనుచోట్ల సామానాధికరణ్యము లాక్షణికమే యనదగునని, యీపైన జెప్పినట్లు శంకింపతగదు. ఏలనన,

దేవమనుష్యాది శరీరములును ఆత్మనే ముఖ్యముగ నాశ్రయించియుండునవియగుచో, ఆత్మకుగానే యేర్పడినవగు విషయముననను, ఆత్మకు శేషభూతమైనవగు విషయముననను జాతి మొదలగువానితో సమానములే. ఎట్లనిన, ఆత్మ యీ శరీరమును విడిచిపోయిన వెంటనే శరీరము నశించుటచే దానికి ఆత్మయే ముఖ్యాశ్రయమని తెలియుచున్నది. జీవునికి కర్మఫలానుభవమును కల్గజేయుటకై యేర్పడిన దగుటచే నీ శరీరము ఆత్మకుగనే యేర్పడినదని సిద్ధము. ఆత్మ దేవమనుష్యాది వ్యవహారమునుబట్టి దీనికి విశేషణమున తెలియవచ్చుశరీరము ఆత్మకు శేషభూతమైనదిగ తెలియుచున్నది. గోశబ్దాదులు వ్యక్తిపర్యంతము తెల్పునవగుట కిదియే హేతువు. ఇట్టి స్వభావము దండకుండలాదిశబ్దములకు లేకపోవుటచే నవి వేరొకదానికి విశేషణములగునపుడు దండీ కుండలీ అనుచోట్ల మత్వర్థీయప్రత్యయమును చేర్చవలసియున్నది. దేవమనుష్యాది శరీరములు, పైన దెల్పినట్లు, ఆత్మనే ముఖ్యాశ్రయముగగలవియు, ఆత్మకుగనే యేర్పడినవియు, ఆత్మకు శేషభూతములైనవియు నగుటను స్వాభావికముగ గలవగుటచే ఆత్మదేవమనుష్యాది తావుల, లోకముననను శాస్త్రముననను సామానాధికరణ్యముచే వ్యవహరింప బడుచున్నవి. జాతివ్యక్తులు రెండును నియతముగ నొక్కమారే తెలియవచ్చుటకు హేతువు, అవి చక్షురాదీంద్రియగోచరములైనవగుటయే. ఆత్మయో, నట్లు కానందున చక్షురాదీంద్రియములద్వారా శరీరమువలె నది తెలియరాదు. ఏపదార్థము వేరుగ తెలియదగినదో, అదివేరొకదానికి శేషమగుట అసంభవమని చెప్పెదవేమో,

అట్లనరాదు. ఏలనన, నదియే ముఖ్యాశ్రయముగ కలదగుటచేతను, దానికిగ యేఱ్పడినదగుటవలనను, దానికి విశేషమగుటవలనను, శరీరమునూ జాతి మొదలగునవివలెనే, దానికి శేషమగుటయే ముఖ్యస్వభావము కలదిగ తెలియుచున్నదిగదా! రెండు పదార్థములు నియతముగ నొక్కమారే తెలియవచ్చుటకు హేతువు, అవి రెండును ఒకేవిధమైన దర్శనసామగ్రి వలన తెల్పదగినవి యగుటచే యని చెప్పియుంటిమి. ఉదా:-పృథివ్యాదులు రసాదులను స్వాభావికముగ గల్గియున్నను, నదియట్టి రసాదుల గల్గియున్నట్లు చక్షురాదీంద్రియములచే తెలియరాదుగదా. అట్లే తెలియదగిన శరీరము ఆత్మకు శేషమగుటయే ముఖ్యస్వభావముగలదైనను,అది అట్టిదిగ చక్షురింద్రియముచే తెలియరాదు. ఆత్మను తెల్పికొను సామర్థ్యము చక్షురింద్రియమునకు లేదుకదా. దీనిచే శరీరమాత్మకు శేషమనెడి స్వభావము కాకపోదు. అది యట్టి స్వభావము కలదగుటయేకదా సామానాధికరణ్యము వలన వచ్చినది. శరీరమును ఆత్మకు ప్రకారముగ తెల్పసమర్థమగు శబ్దము దానికట్లు ప్రకారమైనదిగ తెలియజేయుచున్నది.

నను చ శాబ్దేऽపి వ్యవహారే శరీరశబ్దేన శరీరమాత్రం గృహ్యత ఇతి నాత్మపర్యన్తతా శరీరశబ్దస్య. నైవమ్; ఆత్మప్రకారభూతస్యైవ శరీరస్య పదార్థవివేకప్రదర్శనాయ నిరూపణాన్నిష్కర్షకశబ్దోऽయమ్, యథా గోత్వం, శుక్లత్వమ్, ఆకృతిః గుణ ఇత్యాదిశబ్దాః. అతో గవాదిశబ్దవద్దేవమనుష్యాదిశబ్దా ఆత్మపర్యన్తాః. ఏవం దేవమనుష్యాదిపిణ్డవిశిష్టానాం జీవానాం పరమాత్మ శరీరతయా తత్ప్రకారత్వాజ్జీవాత్మవాచినః శబ్దాః పరమాత్మపర్యన్తాః. అతః పరస్య బ్రహ్మణః ప్రకారతయైవ చిదచిద్వస్తునః పదార్థత్వమితి తత్సామానాధికరణ్యేన ప్రయోగః. అయమర్థో వేదార్థసంగ్రహే సమర్థితః. ఇదమేవ శరీరాత్మభావలక్షణం తాదాత్మ్యమ్. 'ఆత్మేతి తూపగచ్ఛన్తి గ్రాహయన్తి చేతి' వక్ష్యతి. 'ఆత్మేత్యేవ తు గృహ్ణీయాత్' ఇతి చ వాక్యకారః.

లోకవ్యవహారమున శరీరశబ్దము శరీరమాత్రమును తెల్పునదిగ గన్పట్టుచున్నదేగాని, ఆత్మపర్యంతము శరీరమును తెల్పునదిగ కన్పడుచుండలేదేయని శంకింపతగదు. పదార్థములకుగల పరస్పరభేదమును చూపుటకై ఆత్మకు శేషమగు శరీరమును మాత్రము ఈ శబ్దము నిరూపించుచున్నది. అందుచే నిది నిష్కర్షకశబ్దము. గోత్వ శుక్లత్వ ఆకృతి గుణ శబ్దములెట్లో, అట్లే యిదియును. కావున గోశబ్దాదులవలెనే దేవమనుష్యాదిశబ్దములును ఆత్మపర్యంతములని యెఱుగునది.

ఇట్లు దేవమనుష్యాదిరూపములగు శరీరములతో గూడియున్న జీవులు పరమాత్మకు శరీరములగుటచే వానికే శేషభూతమైనవి. కావున జీవాత్మను తెల్పు శబ్దములు పరమాత్మ పర్యంతమని యెఱుగునది. కావున చిదచిత్పదార్థము లీపైన జెప్పినట్లు పరబ్రహ్మకు శేషభూతములగుటచే నవి వస్తువులుగా నెన్నబడుచున్నవి. అందుచే నా పరమాత్మతో నొకటిగ చెప్పబడుచున్నవి. ఈ విషయము వేదార్థసంగ్రహమున సమర్థింపబడినది. ఇట్లు శరీరాత్మభావరూపమగునట్టి తాదాత్మ్యమునే 'ఆత్మేతి తూపగచ్ఛన్తి గ్రాహయన్తి చ' (బ్ర.సూ.4-1-3) అను సూత్రముచే సూత్రకారులు చెప్పబోవుచున్నారు. వాక్యకారులును 'ఆత్మేత్యేవ తు గృహ్ణీయాత్' అనువాక్యముచే నట్లే తెల్పిరి.

అత్రేదం తత్త్వమ్. అచిద్వస్తునః చిద్వస్తునః పరస్య చ బ్రహ్మణో భోగ్యత్వేన భోక్తృత్వేన చ ఈశితృత్వేన చ స్వరూపవివేకమాహుః కాశ్చన శ్రుతయః- 'అస్మాన్ మాయీ సృజతే విశ్వమేతత్తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః', 'మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరమ్', 'క్షరం ప్రధానమమృతాక్షరం హరః క్షరాత్మానావీశతే దేవ ఏకః'. 'అమృతాక్షరం హర' ఇతి భోక్తా నిర్దిశ్యతే. ప్రధానమాత్మనో భోగ్యత్వేన హరతీతి హరః. 'స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః', 'ప్రధానక్షేత్రజ్ఞపతిర్గుణేశః,' 'పతిం విశ్వస్యాత్మేశ్వరం శాశ్వతం శివమచ్యుతమ్', 'జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశౌ', 'నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామేకో బహూనాం యో విదధాతి కామాన్', 'భోక్తా భోగ్యం ప్రేరితారఞ్చ మత్వా', 'తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యోऽభిచాకశీతి', 'పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా జుష్టస్తతస్తేనామృతత్వమేతి', 'అజామేకాం లోహితశుక్లకృష్ణాం

బహ్వీం ప్రజాం జనయన్తీం సరూపామ్। అజో హ్యేకో జుషమాణోఽనుశేతే జహాత్యేనాం భుక్తభోగామజోఽన్యః', 'సమానే వృక్షే పురుషో నిమగ్నోఽనీశయా శోచతి ముహ్యమానః। జుష్టం యదా పశ్యత్యన్యమీశమస్య మహిమానమితి వీతశోకః।।' ఇత్యాద్యాః. స్మృతావపి- 'అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా। అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్। జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్।।', 'సర్వభూతాని కౌన్తేయ ప్రకృతిం యాన్తి మామికామ్। కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్।।', 'ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః। భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్।।', 'మయాఽధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరమ్। హేతునాఽనేన కౌన్తేయ జగద్ధి పరివర్తతే।।', 'ప్రకృతిం పురుషఞ్చైవ విద్ధ్యనాదీ ఉభావపి।', 'మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్ గర్భం దధామ్యహమ్। సంభవస్సర్వభూతానాం తతో భవతి భారత।।' ఇతి. జగద్యోనిభూతం మహద్బ్రహ్మ మదీయం ప్రకృత్యాఖ్యం భూతసూక్ష్మమచిద్వస్తు యత్ తస్మింశ్చేతనాఖ్యం గర్భం యత్సంయోజయామి తతో మత్కృతాచ్చిదచిత్సంసర్గాద్దేవాదిస్థావరాన్తానామచిన్మిశ్రాణాం సర్వభూతానాం సంభవో భవతీత్యర్థః.

ఇందు తత్త్వమేమన్న, కొన్ని శ్రుతులు అచిత్పదార్థము భోగ్యవస్తువనియు, జీవుడు భోక్తయనియు, పరబ్రహ్మము నియామకుడనియు నిట్లు చిదచిదీశ్వరుల స్వరూపమును విభజించితెల్పుచున్నవి. ఎట్లన, 'అస్మాన్మాయీ సృజతే విశ్వమేతత్ తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః' (శ్వే.4-9) మాయగలవాడు దీనిచే జగత్తును సృజించుచున్నాడు, మరియొకడు దానియందు నిరోధింపబడియున్నాడు.

'మాయాం తు ప్రకృతిం విద్యాత్ మాయినం తు మహేశ్వరమ్' (శ్వే.4-10)ప్రకృతిని మాయనుగా నెరుగునది. సర్వేశ్వరుని మాయగలవానినిగ నెరుగునది.

'క్షరం ప్రధానమమృతాక్షరం హరః। క్షరాత్మానావీశతే దేవ ఏకః' (శ్వే.1-10) ప్రకృతి క్షరమనబడును. జీవుడు అక్షరుడును అమృతుడును. ఒక్కడగు సర్వేశ్వరుడు ప్రకృతిని, జీవుని ఏలువాడు. ఈశ్రుతియందు అమృతాక్షరం హరః, అనుచోట హరశబ్దము 'ప్రధానమాత్మనో భోగ్యత్వేన హరతీతి హరః' = ప్రకృతిని భోగ్యవస్తువునుగా స్వీకరించువాడనెడి శబ్దవ్యుత్పత్తిని బట్టి జీవవాచకము.

'స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః' (శ్వే.6-9) అతడనగా సర్వేశ్వరుడు జగత్కారణము. ఇంద్రియములకధిపతులగు జీవులకును నధిపతి. ఈతని పుట్టించినవాడొకడును లేడు. ఈతని కధిపతియును లేడు. 'ప్రధానక్షేత్రజ్ఞపతిర్గుణేశః' (శ్వే.6-16) ఈతడు ప్రకృతికిని జీవులకును అధిపతి. 'పతిం విశ్వస్యాత్మేశ్వరం శాశ్వతం శివమచ్యుతం' (తై.నా.11) జగత్తునకు అధిపతి, ఆత్మలకు ఈశ్వరుడు, శాశ్వతుడు, నిర్వికారుడు. 'జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశౌ' (శ్వే.1-9) ఒకడు సర్వజ్ఞుడును, మరియొకడు అజ్ఞుడును, ఒకడీశ్వరుడును మరియొకడు ఈశితవ్యుడును, ఇద్దరును పుటుకలేనివారే. 'నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామేకో బహూనాం యో విదధాతి కామాన్' (కఠ.5-13) నిత్యుడును ఒక్కడునగు నే చేతనుడు నిత్యులును అనేకులునగు చేతనుల కోర్కెలను నెరవేర్చుచున్నాడో. 'భోక్తా భోగ్యం ప్రేరితారం చ మత్వా' (శ్వే.1-12) భోక్తననగా జీవుని, భోగ్యమును అనగా అచేతనమును ప్రేరకునియనగా ఈశ్వరుని తలచి. 'తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యోఽభిచాకశీతి' (ము.3-1-1) వారిద్దరిలో నొకడు ఫలమును అనుభవించుచున్నాడు. వేరొకడు దానిని అనుభవింపక అంతటను ప్రకాశించుచున్నాడు.

'పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా జుష్టస్తతస్తేనామృతత్వమేతి'(శ్వే.1-6)ఆత్మను ఈశ్వరుని వేరుగ తలచి వానిచే ననుగ్రహింపబడినవారై ముక్తిని పొందుచున్నాడు. "అజామేకాం లోహితశుక్లకృష్ణాం బహ్వీం ప్రజాం జనయన్తీం సరూపామ్ । అజో హ్యేకో జుషమాణోఽనుశేతే జహాత్యేనాం భుక్తభోగా మజోఽన్యః" (తై.4-10-5) తెలుపు, ఎరుపు, నలుపునుగలదియు అనగా సత్త్వరజస్తమోగుణములు గలదియును, సమానరూపమును గల్గి చాలసంతానమును పుట్టించునదియునగు నొక ఆడుమేకను (ప్రకృతిని) ప్రీతిచేయుచున్నది యగు నొక మొగమేక

(జీవుడు) అనుసరించుచున్నది. మరియొక మొగమేక (ముక్తుడు) అనుభవింపబడిన భోగముకలదై దీనిని విడుచుచున్నది. "సమానే వృక్షే పురుషో నిమగ్నోऽనీశయా శోచతి ముహ్యమానః, । జుష్టం యదా పశ్యత్యన్యమీశమస్య మహిమానమితి వీతశోకః॥" (శ్వే.4-7) పురుషుడు ప్రకృతిచేత అజ్ఞానమును పొందినవాడును ఒక చెట్టున అణిగియున్నవాడునై, దుఃఖించుచున్నాడు. తనకంటె వేరగు వాడును ప్రీతిచేయబడినవాడుననగు ఈశ్వరుని యెపుడు చూచుచున్నాడో, అపుడతడు దుఃఖములు పోయినవాడై యీతని మహిమను పొందుచున్నాడు.

ఈపైన తెల్పిన శ్రుతులు చిదచిదీశ్వరులు వేరువేరని తెల్పుచున్నవి. స్మృతులును అట్లే తెల్పుచున్నవి. ఎట్లన శ్రీభగవద్గీతయందు "అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా అపరేయ,మితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరాం। జీవభూతాం, మహాబాహో యయేదం ధార్యతే జగత్॥" (భ.గీ.7-5) ఓఅర్జునా! అహంకారమని యిట్లు నాయొక్క యీప్రకృతి యెనిమిది విధములు గలది. ఇది అపరప్రకృతియని చెప్పబడుచున్నది. దీనికంటె వేరుగనున్న నాగొప్ప ప్రకృతిని జీవునిగ తెల్సికొనుము. నాచేత నీ సకలజగత్తును ధరింపబడుచున్నది. "సర్వభూతాని కౌన్తేయ ప్రకృతిం యాన్తి మామికామ్ । కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్॥ ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః। భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్ ॥" (భ.గీ.9. 7,8) ఓ అర్జునా! కల్పాన్తమున సకలభూతములును నా ప్రకృతిని పొందుచున్నవి. మరియు కల్పాదిన వానినన్నిటిని సృజించుచున్నాను. నాదియగు నీ ప్రకృతిని పరిణమింపజేసి ప్రకృతికి పరాధీనమైన ఈ సకలభూతజాతమును మాటిమాటికి సృజించుచుందును. "మయాధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరమ్ । హేతునానేన కౌన్తేయ జగద్ధి పరివర్తతే ॥" (భ.గీ. 9-10) ఓఅర్జునా! అధ్యక్షుడనైన నాచే సంకల్పింపబడినదై యీ ప్రకృతి స్థావరజంగమ విశిష్టమగునట్టి యీ జగత్తును కల్గజేయుచున్నది. ఈ హేతువుచే జగత్తు ముందుముందు జరుగుచున్నది. 'ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి।' (భ.గీ.13-19) ఓఅర్జునా! ప్రకృతిని, జీవునిన్ని యీరెంటిని అనాదులుగ నెరుగుము. "మమ యోనిర్మహద్బ్రహ్మ తస్మిన్గర్భం దధామ్యహమ్। సంభవస్సర్వభూతానాం తతో భవతి భారత ॥" (భ.గీ.14-3) ఓఅర్జునా! అన్నిటికిని కారణభూతమగు నాయొక్క గొప్ప ప్రకృతి యేదికలదో, దానియందు గర్భమున అనగా నీ చేతన సముదాయమును నేను ఉంచుచున్నాను. అందుమూలముగ సమస్తభూతములును పుట్టుచున్నవి.

ఏవం భోక్తృభోగ్యరూపేణావస్థితయోస్సర్వావస్థావస్థితయోశ్చిదచితోః పరమపురుషశరీరతయా తన్నియామ్యత్వేన తదపృథక్స్థితిం పరమపురుషస్యాత్మత్వమాహుః కాశ్చన శ్రుతయః 'యః పృథివ్యాం తిష్ఠన్పృథివ్యా అన్తరో యం పృథివీ న వేద యస్య పృథివీ శరీరం యః పృథివీమన్తరో యమయతీ'త్యారభ్య 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోऽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మాऽన్తర్యామ్యమృత' ఇతి. తథా 'యః పృథివ్యామంతరే సఞ్చరన్ యస్య పృథివీ శరీరం యం పృథివీ న వేదే'త్యారభ్య 'యోऽక్షరమన్తరే సఞ్చరన్ యస్యాక్షరం శరీరమ్ యమక్షరం న వేద, యో మృత్యుమన్తరే సఞ్చరన్ యస్య మృత్యుశ్శరీరమ్ యం మృత్యుర్న వేద ఏష సర్వభూతాన్తరాత్మాऽపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః'. అత్ర మృత్యుశబ్దేన తమశ్శబ్దవాచ్యం సూక్ష్మావస్థమచిద్వస్త్వభిధీయతే. అస్యామేవోపనిషది 'అవ్యక్తమక్షరే లీయతే అక్షరం తమసి లీయత' ఇతి వచనాత్. 'అన్తః ప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మే'తి చ.

జగత్తునకు కారణభూతమై నాదయిన గొప్ప బ్రహ్మము అనగా ప్రకృతియను పేరుగలదియు భూతసూక్ష్మమునునగు నచిత్పదార్థమేదికలదో, దానియందు చేతనమనబడు గర్భమును నేనుంచుచున్నాను. ఇట్లు నాచే జేయబడిన చేతనాచేతనపదార్థముల సంయోగము మూలమున దేవాదిస్థావరాన్తపదార్థపర్యంత ముందునవియు, అచిత్తుతో కలసి యుందునవియునగు సకల భూతములును కల్గుచున్నవి. అని యీశ్లోకార్థము.

ఇట్లు భోక్తభోగ్యవస్తువులుగనున్నట్టియు, అన్ని యవస్థలలో నుండునవియు ననగా సూక్ష్మస్థూలములుగ నుండునవగు చేతనాచేతనపదార్థములు, పరమపురుషునికి శరీరభూతములగుటచే, నవి వానిచే నియమింపబడునవనియు, వానిని విడిచి వేరుగ నుండతగనివనియు, పరమపురుషుడు వానికన్నిటికిని ఆత్మయని యును కొన్ని శ్రుతులు తెల్పుచున్నవి. ఎట్లన, "యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అన్తరో యం పృథివీ న వేద, యస్య పృథివీ శరీరం యః పృథివీమన్తరో యమయతి" ఎవ్వడు పృథివియందున్నవాడై పృథివికి లోపలివాడో, ఎవనిని పృథివి యెరుగదో, ఎవనికి పృథివి శరీరమో,ఎవడు పృథివి లోపలివాడై నియమించుచున్నాడో, అను వాక్యము మొదలు "య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోఽన్తరో, యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మాన్తర్యామ్యమృతః" (బృ.5-7-3) ఎవడు ఆత్మయందుండి ఆత్మలోపలివాడో, ఎవనిని ఆత్మయెరుగదో, ఎవనికి ఆత్మ శరీరమో, ఎవడు ఆత్మకు లోనివాడై ఆత్మను నియమించుచున్నాడో అతడు ఈ ఆత్మయు అంతర్యామి, అమృతస్వరూపుడును అనువరకును, "యః పృథివీమన్తరే సంచరన్ యస్య పృథివీ శరీరం యం పృథివీ న వేద" (సుబా. 7) ఎవడు పృథివిలోపల సంచరించుచున్నవాడో, ఎవనికి పృథివి శరీరమో, ఎవనిని పృథివి యెరుగదో అనువాక్యము మొదలు, "యోఽక్షరమన్తరే సంచరన్ యస్యాక్షరం శరీరం యమక్షరం న వేద, "యో మృత్యుమన్తరే సంచరన్ యస్య మృత్యుశ్శరీరం యం మృత్యుర్నవేద ఏష సర్వభూతాన్తరాత్మాఽపహత పాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః" (సుబా.7) ఎవడు అక్షరములోన సంచరించుచున్నాడో, ఎవనికి అక్షరము శరీరమో, ఎవనిని అక్షరమెరుగదో, ఎవడు మృత్యువు లోపల సంచరించుచున్నాడో, ఎవనికి మృత్యువు శరీరమో, ఎవనిని మృత్యువెరుగదో, ఇతడు సకలభూతములకు నంతరాత్మయు, నిర్దోషుడు, పరమపదవాసియు, దేవుడును, ఒకడునగు నారాయణుడు అను వాక్యము వరకును, పైన జెప్పిన అంశమే ప్రతిపాదింపబడెను.

ఈపై శ్రుతియందుండు మృత్యుశబ్దము తమస్సనబడునదియు సూక్ష్మావస్థయందుండునదియు నగు అచిత్పదార్థమును తెల్పునది. ఎట్లన, నీ యుపనిషత్తుననే "అవ్యక్తమక్షరే లీయతే అక్షరం తమసి లీయతే" (సుబా. 2) అనుచోట అవ్యక్తము అక్షరమునను, అక్షరము తమస్సునను ఏకమగుచున్నదని చెప్పబడెను.

"అన్తః ప్రవిష్టశ్శాస్తాజనానాం సర్వాత్మా" (ఆర. 3-11-21) లోపల ప్రవేశించియున్న వాడై జనులను శాసించువాడు అన్నిటికి నాత్మయైనవాడు అను శ్రుతివాక్యమున్ను ఈపైనజెప్పిన అంశమునే తెల్పుచున్నది.

ఏవం సర్వావస్థావస్థితచిదచిద్వస్తుశరీరతయా తత్ప్రకారః పరమపురుష ఏవ కార్యావస్థకారణావస్థజగద్రూపేణావస్థిత ఇతీమమర్థం జ్ఞాపయితుం కాశ్చన శ్రుతయః కార్యావస్థం కారణావస్థఞ్చ జగత్స ఏవేత్యాహుః 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయమ్ తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత'త్యారభ్య, 'సన్మూలాస్సోమ్యేమాస్సర్వాః ప్రజాస్సదాయతనాస్సత్ప్రతిష్ఠాః, ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో' ఇతి. తథా 'సోఽకామయత, బహు స్యాం ప్రజాయేయేతి, స తపోఽతప్యత స తపస్తప్త్వా ఇదం సర్వమసృజత'త్యారభ్య, 'సత్యం చానృతం చ సత్యమభవ'దిత్యాద్యాః.

ఇట్లు సర్వావస్థలలో నుండునట్టి చిదచిత్పదార్థములన్నియు శరీరముగ గలవాడగుటచేనవి తనయొక్క విశేషములుగ గలవాడగు పరమపురుషుడే కార్యకారణావస్థలలో నుండునదిగనగు నీ జగత్తుగ నుండువాడని తెల్పుటకై శ్రుతులు రెండవస్థలుగలదియగు నీ జగత్తు బ్రహ్మమేయని చెప్పుచున్నవి. ఎట్లన, "సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయం తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత" (ఛా.6-2-1) ఈ కన్పించు జగత్తు మొదట సత్తనబడు బ్రహ్మముగనే ఉండెను. అది ఒకటేయై రెండవదిలేనిదిగ నుండెను. అది తాననేకములు కావలెననియు పుట్టవలెననియు తలచెను. అది తేజస్సును సృజించెను, అను వాక్యముమొదలు "సన్మూలాః

సోమ్యేమాః సర్వాః ప్రజాః సదాయతనాః సత్ప్రతిష్ఠా ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో" (ఛా.6-8-6) ఓ!సోమ్యుడా! ఈ ప్రజలందరు సత్తుమూలముగ గలవారు అనగా సత్తువలన గల్గినవారు సత్తు ఆధారముగ గలవారు, సత్తు ప్రతిష్ఠగ గలవారు అనగా సత్తునందు లయమును బొందువారు. ఇదంతయును నీతడాత్మగా కలది, ఇది సత్యము, ఆతడే యాత్మ, ఓ!శ్వేతకేతూ! అది నీవు శరీరముగా కలది, అను వాక్యమువఱకును, తైత్తిరీయోపనిషత్తునందు "సోఽకామయత బహు స్యాం ప్రజాయేయేతి స తపో తప్యత స తపస్తప్త్వా ఇదం సర్వమసృజత" (తై.ఆ.6) అతడు నేను అనేకములు కావలెను, నేను పుట్టవలెను అని సంకల్పించెను. అతడు ఆలోచనమునుచేసెను. అతడు ఆలోచించి ఈ కనపడునదేది కలదో, దీని నంతయును సృజించెను, అను వాక్యముమొదలు "సత్యం చానృతం చ సత్యమభవత్" (తై.ఆనం.6) చేతనాచేతనస్వరూప మయ్యును పరబ్రహ్మము సత్యమే అనగా తనస్వభావముతో నున్నదేఅయెను, అనువాక్యమువరకును, పైన చెప్పిన అంశమే ప్రతిపాదింపబడెను.

అత్రాపి శ్రుత్యన్తరసిద్ధచిదచితోః పరమపురుషస్య చ స్వరూపవివేకః స్మారితః. 'హన్తాహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనాఽనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణీ'తి, 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్ తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్', 'విజ్ఞానఞ్చావిజ్ఞానఞ్చ సత్యం చానృతఞ్చ సత్యమభవత్' ఇతి చ. 'అనేన జీవేనాత్మనా నుప్రవిశ్యే'తి జీవస్య బ్రహ్మాత్మకత్వమ్. 'తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్', 'విజ్ఞానఞ్చావిజ్ఞానఞ్చే'త్యనేనైకార్థ్యాదాత్మశరీరభావనిబన్ధనమితి విజ్ఞాయతే. ఏవంభూతమేవ నామరూపవ్యాకరణమ్. 'తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీత్తన్నామరూపాభ్యాం వ్యాక్రియతే'త్యత్రాప్యుక్తమ్; అతః కార్యావస్థః కారణావస్థశ్చ స్థూలసూక్ష్మచిదచిద్వస్తుశరీరః పరమపురుష ఏవేతి కారణాత్కార్యస్యానన్యత్వేన కారణవిజ్ఞానేన కార్యస్య జ్ఞాతతయా ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానం సమీహితముపపన్నతరమ్; 'అహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనాఽనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణీ'తి, తిస్రో దేవతా ఇతి సర్వమచిద్వస్తు నిర్దిశ్య తత్ర స్వాత్మకజీవానుప్రవేశేన నామరూపవ్యాకరణవచనాత్ సర్వే వాచకాశ్శబ్దా అచిద్విశిష్టజీవవిశిష్టపరమాత్మన ఏవ వాచకా ఇతి కారణావస్థపరమాత్మవాచినా శబ్దేన కార్యవాచినశ్శబ్దస్య సామానాధికరణ్యం ముఖ్యవృత్తమ్. అతః స్థూలసూక్ష్మచిదచిత్ ప్రకారం బ్రహ్మైవ కార్యం కారణఞ్చేతి బ్రహ్మోపాదానం జగత్. సూక్ష్మచిదచిద్వస్తుశరీరకం బ్రహ్మైవ కారణమితి.

ఇతర శ్రుతులయందు తెల్పబడిన చిదచిదీశ్వరస్వరూపవివేకము ఇచటను అవగా ఛాందోగ్య, తైత్తిరీయోపనిషత్తులయందు తెల్పబడినది, ఎట్లన, "హన్తాహమిమాస్తిస్రో దేవతాః అనేన జీవేనాత్మనాఽ నుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి" (ఛా.6-3-2) నేను ఈమూడు దేవతలలోను జీవశరీరుడుగా జొచ్చి నామరూపముల నేర్పఱుపవలెనని ఆ యీ దేవత సంకల్పించెను, అను చోట ఛందోగులును, "తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్ తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్" అనియు, "విజ్ఞానం చావిజ్ఞానం చ, సత్యం చా నృతం చ సత్యమభవత్" (తై.ఆ.6) దానిని సృజించి దానిలోనే ప్రవేశించెను, దానిలో ప్రవేశించివికారము లేనిదియు నాయెను, చేతనాచేతన స్వరూపమగుచు బ్రహ్మము నిర్వికారమయ్యెను, అనియు, నీ తావుల తైత్తిరీయులును నీ విషయమునుగూర్చియే పఠించియున్నారు. "అనేన జీవేనాత్మనాఽనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి" అనుశ్రుతివాక్యము 'తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్' అనియు, 'విజ్ఞానం చా విజ్ఞానం చ' అనియు, నీ శ్రుతులలో నేకార్థముగల దైనందున, అందు చెప్పబడిన బ్రహ్మాత్మకత్వము, ఆత్మశరీరభావమునుబట్టి వచ్చినదేయని తెలియుచున్నది. "తద్ధేదం తర్హ్యవ్యాకృత మాసీత్తన్నామరూపాభ్యాం వ్యాక్రియత" (బృ.3-4-7) సృష్టికి పూర్వమిదంతయు నామరూపవిభాగములేనిదై సృష్ట్యనంతరము నామరూపవిభాగము కలదాయెను, అను శ్రుతియందు చెప్పబడిన నామరూపవైశద్యమిట్టిదే.

కావున కార్యావస్థను, కారణావస్థనున్ను గలవాడు (కార్యావస్థయందు) స్థూలములును (కారణావస్థయందు) సూక్ష్మములునగు చేతనాచేతనపదార్థములు శరీరముగాగల పరమపురుషుడేగాన, కారణముకంటెను కార్యము

వేరైనదికాదు. కావుననే, కారణము తెలియుటచే కార్యము తెలియబడును. కావున, యొకటి తెలియుటచే సర్వము తెలియబడుననెడి వేదాన్తశాస్త్రీయ ప్రతిజ్ఞయును నెక్కువ ఉపపన్నమగును.

ఛందోగులు, "హన్తాహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనాఽనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి" (ఛా. 6-3-2) అను వాక్యమున 'తిస్రో దేవతాః' పృథివి, ఉదకము, తేజస్సు, అనుటచే సమస్తమగు అచేతనపదార్థజాతమును నిర్దేశించి, సర్వేశ్వరుడు, తన్ను ఆత్మగా కల్గియున్న జీవునితోగూడ, దానిలో ప్రవేశించి నామరూపములను విశదపఱచెనని పఠించి యుండుటచే, సకల శబ్దములును అచేతనపదార్థవిశిష్టుడగు జీవునితోగూడియున్న పరమాత్మనే తెల్పునవి. కావున కారణావస్థలోనుండు పరమాత్మను తెల్పునట్టి శబ్దముతో కార్యవాచి శబ్దమునకు సామానాధికరణ్యము (కారణమైనదే కార్యమనుట) ముఖ్యమైనది. స్థూలములును, సూక్ష్మములునగు చిదచిత్పదార్థములు శరీరముగాగల బ్రహ్మమే కార్యమును కారణమును కావున, నీజగత్తు బ్రహ్మమే యుపాదానకారణముగాకలది. సూక్ష్మములగు చిదచిత్పదార్థములు శరీరముగాగల బ్రహ్మమే కారణము.

బ్రహ్మోపాదానత్వేఽపి సఙ్ఘాతస్యోపాదానత్వేన చిదచితోర్బ్రహ్మణశ్చ స్వభావాసఙ్కరోఽప్యుపపన్నతరః. యథా శుక్లకృష్ణరక్తతన్తుసఙ్ఘాతోపాదానత్వేఽపి చిత్రపటస్య తత్తత్తన్తుప్రదేశ ఏవ శౌక్ల్యాదిసమ్బన్ధ ఇతి కార్యావస్థాయామపి న సర్వత్ర వర్ణసంకరః; తథా చిదచిదీశ్వరసఙ్ఘాతోపాదానత్వేఽపి జగతః కార్యావస్థాయామపి భోక్తృత్వభోగ్యత్వనియన్తృత్వాద్యసఙ్కరః. తన్తూనాం పృథక్స్థితియోగ్యానామేవ పురుషేచ్ఛయా కదాచిత్సంహతానాం కారణత్వం కార్యత్వఞ్చ; ఇహ తు చిదచితోస్సర్వావస్థయోః పరమపురుషశరీరత్వేన తత్ప్రకారతయైవ పదార్థత్వాత్ తత్ప్రకారః పరమపురుషః సర్వదా సర్వశబ్దవాచ్య ఇతి విశేషః. స్వభావభేదస్తదసఙ్కరశ్చ తత్ర చాత్ర చ తుల్యః. ఏవఞ్చ సతి పరస్య బ్రహ్మణః కార్యానుప్రవేశేఽపి స్వరూపాన్యథాభావాభావాద వికృతత్వముపపన్నతరమ్. స్థూలావస్థస్య నామరూపవిభాగవిభక్తస్య చిదచిద్వస్తున ఆత్మతయా అవస్థానాత్ కార్యత్వమప్యుపపన్నతరమ్. అవస్థాన్తరాపత్తిరేవ హి కార్యతా. నిర్గుణవాదాశ్చ పరస్య బ్రహ్మణో హేయగుణాసమ్బన్ధాదుపపద్యన్తే. 'అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకోఽవిజిఘత్సోఽపిపాస' ఇతి హేయగుణాన్ ప్రతిషిధ్య 'సత్యకామస్సత్యసంకల్ప' ఇతి కల్యాగుణాన్ విదధతీయం శ్రుతిరేవ అన్యత్ర సామాన్యేనావగతం గుణనిషేధం హేయగుణవిషయం వ్యవస్థాపయతి.

ఇట్లు బ్రహ్మము ఉపాదాన కారణమైనను, అట్టి ఉపాదానకారణము (చిదచిదీశ్వర)సముదాయ మగుటచే, చిదచిత్పదార్థములయొక్కయు బ్రహ్మముయొక్కయును స్వభావములకు సంకరము (ఒకదాని స్వభావము వేరొకదానిదగుట) కల్గకపోవుటయును ఎక్కువ ఉపపన్నమగును. ఉదా:-తెల్లనివి, నల్లనివి, ఎఱ్ఱనివియునగు తంతువుల సముదాయముతో నానావర్ణములుగల వస్త్రము చేయబడును. అందు యేయే తావుల యేయే వర్ణముగల తంతువులు గలవో, ఆయాతావులను మాత్రము ఆయావర్ణములుండును. కావున కార్యావస్థయందు (వస్త్రముగానుంచునట్టి యవస్థయందు) అంతటను వర్ణసంకరము గలదుగదా. అట్లే చిదచిదీశ్వరుల సముదాయము జగత్తును కల్గజేయునదియైనను, అవి జగద్రూపమగు కార్యావస్థయందున్నప్పుడును వానికిగల భోక్తృత్వభోగ్యత్వ నియన్తృత్వాదులకు సంకరము కల్గదు. ఇందువిశేషమెద్దియనిన, తంతువులు ఒక్కటినుండి మరియొకటి వేరుగా నుండతగినవియేయై, పురుషుని యిచ్ఛానుగుణముగ నొకప్పుడు ఒకవిధమైన చేరికగలవై కారణభూతములుగాను కార్యభూతములుగాను నగుచున్నవి. ప్రకృతముననో, చిదచిత్పదార్థములు సర్వావస్థల యందును పరమపురుషుని శరీరమగుటచే నవి యీపురుషునికి శరీరమగుటంజేసియే పదార్థములుగా నెన్నబడునవి గాన, నట్టి చిదచిత్పదార్థములను శరీరముగాకల్గియున్నవాడగు పరమపురుషుడు సర్వకాలమును సర్వశబ్దముల చేతను తెల్పదగినవాడు. ఇదియే యీరెండుపక్షములకునుగల విశేషము. స్వభావభేదమున్ను, అట్టి స్వభావమునకు సంకరముగల్గకుండుటయును, ఈపైన జెప్పిన రెండుపక్షములకును, సమానమే. ఇందుచే పరబ్రహ్మము కార్యభూతమగు యీజగత్తులో ప్రవేశించినను, వాని స్వరూపమున నెట్టి మార్పును గల్గదు. కావున నట్టి పరబ్రహ్మ

వికారమును పొందనిదగుటయును నెక్కువ యుపపన్నమగును. స్థూలముగ నుండునదియు, నామరూపవిభాగము గలదియునగు చిదచిత్పదార్థజాతమున ఆత్మగా ప్రవేశించియుండుటచే పరబ్రహ్మము కార్యమనబడుటయును ఎక్కువఉపపన్నము. కార్యమనగా వేరొక యవస్థగలది యగుటయేగదా!

పరబ్రహ్మము హేయగుణములతో సంబంధములేనిదగుటచే నిర్గుణవాక్యములు ఉపపన్నములు. "అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకోఽవిజిఘత్సోఽపిపాసః" (ఛా.8-7-1) అను శ్రుతివాక్యము, పరబ్రహ్మము పాపములేనివాడు, ముసలితనము లేనివాడు, ఆకలి లేనివాడు, దప్పికలేనివాడు, అనుటచే హేయగుణములను ప్రతిషేధించి 'సత్యకామస్సత్యసంకల్పః' సత్యకాముడు సత్యసంకల్పుడు అనుటచే పరబ్రహ్మమునకు కల్యాణగుణములు గలవని విధించుచు, నందుచే సామాన్యముగ గుణములను నిషేధించినచోట హేయగుణములే అట్లు నిషేధింపబడుచున్నవని ఏర్పఱచుచున్నది.

జ్ఞానస్వరూపం బ్రహ్మేతి వాదశ్చ సర్వజ్ఞస్య సర్వశక్తేర్నిఖిలహేయప్రత్యనీకకల్యాణగుణాకరస్య బ్రహ్మణస్స్వరూపం జ్ఞానైకనిరూపణీయం స్వయంప్రకాశతయా జ్ఞానస్వరూపఞ్చేత్యభ్యుపగమాదుపపన్నతరః. 'యస్సర్వజ్ఞస్సర్వవిత్', 'పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ', 'విజ్ఞాతారమరే కేన విజానీయాత్' ఇత్యాదికాః జ్ఞాతృత్వమావేదయన్తి. 'సత్యం జ్ఞానమి'త్యాదికాశ్చ జ్ఞానైకనిరూపణీయతయా స్వప్రకాశతయా చ జ్ఞానస్వరూపతామ్. 'సోఽకామయత బహు స్యామ్', 'తదైక్షత బహు స్యామ్', 'తన్నామరూపాభ్యాం వ్యాక్రియతే'తి బ్రహ్మైవ స్వసఙ్కల్పాద్విచిత్రస్థిరత్రసరూపతయా నానాప్రకారమవస్థితమితి తత్ప్రత్యనీకాబ్రహ్మాత్మకవస్తునానాత్వమతత్త్వమితి తత్ప్రతిషిధ్యతే. 'మృత్యోస్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి', 'నేహ నానాస్తి కిఞ్చన', 'యత్ర హి ద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్తత్కేన కం పశ్యేత్ తత్ కేన కం విజానీయా'దిత్యాదినా. న పునః 'బహు స్యాం ప్రజాయేయే'త్యాదిశ్రుతిసిద్ధం స్వసఙ్కల్పకృతం బ్రహ్మణో నానానామరూపభాక్త్వేన నానాప్రకారత్వమపి నిషిధ్యతే. 'యత్ర త్వస్య సర్వమాత్మైవాభూ'దిత్యాదినిషేధవాక్యాదౌ చ తత్ స్థాపితమ్- 'సర్వం తం పరాదాద్యోఽన్యత్రాత్మనస్సర్వం వేద', 'తస్య హ వా ఏతస్య మహతో భూతస్య నిశ్వసితమేతద్యదృగ్వేదో యజుర్వేద' ఇత్యాదినా.

సర్వజ్ఞుడును, సర్వశక్తుడును, నిఖిలహేయప్రత్యనీక కల్యాణగుణాకరుడును నగు పరబ్రహ్మము యొక్క స్వరూపము జ్ఞానమునుబట్టియే నిరూపింపతగినదనియు, అది స్వయం ప్రకాశమగుటచే జ్ఞానస్వరూపమైన దనియును, అంగీకరించియున్నందున, బ్రహ్మము జ్ఞానస్వరూపమనెడి వాదమున్ను ఉపపన్నమైనదే. ఎట్లన, 'యస్సర్వజ్ఞస్సర్వవిత్' అనియు, "పరాస్యశక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ" అనియు, 'విజ్ఞాతారమరే కేన విజానీయాత్' అనియు నీ మొదలగు శ్రుతులు బ్రహ్మము జ్ఞాత (జ్ఞానముగలది) యని తెల్పుచున్నవి. 'సత్యం జ్ఞానం' ఈ మొదలగు శ్రుతులు బ్రహ్మము జ్ఞానమునుబట్టియే నిరూపింపబడినదగుటచే స్వయంప్రకాశమగుటచే జ్ఞానస్వరూపమైనదని తెల్పుచున్నవి.

'సో కామయత బహు స్యామ్' అనియు, 'తదైక్షత బహు స్యామ్' అనియు, 'తన్నామరూపాభ్యాం వ్యాక్రియత' అనియు, నీ శ్రుతులయందు చెప్పియున్నట్లు, బ్రహ్మమే తన సంకల్పమువలన విచిత్రస్థావరజంగమ రూపముగా నానావిధమైనది. కావున అందుకు విరుద్ధమైనదియు బ్రహ్మాత్మకముకానిదియు నగు నానావిధవస్తుభేద మేదియును తత్త్వముగాదు. అందుచే 'మృత్యోస్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి' అనియు 'నేహ నానాస్తి కిఞ్చన' అనియు "యత్ర హి ద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్ తత్కేన కం పశ్యేత్ తత్ కేన కం విజానీయాత్" అనియు నీ మొదలగు వాక్యములు అట్టి వస్తునానాత్వమునే నిషేధించుచున్నవి. ఇంతియేగాని 'బహు స్యాం ప్రజాయేయ' ఇత్యాది శ్రుతియందు జెప్పియున్నట్లు బ్రహ్మము తన సంకల్పమువలన నానావిధనామరూపములను బొందుటచే నానావిధములగుటయన్నను, ఈపై శ్రుతివాక్యము

లందు నిషేధింపబడుటలేదు. 'యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్' ఇత్యాది నిషేధవాక్యములు పఠింపబడిన ప్రకరణముననే, 'సర్వం తం పరాదాద్యోఽన్యత్రాత్మనస్సర్వం వేద' (బృ. 4-4-6) అనియు 'తస్య హ వా ఏతస్య మహతో భూతస్య నిశ్వసితమేతదృగ్వేదః' (బృ. 4-3-6) అనియు నీ మొదలగు వాక్యములు చదువబడుటను బట్టి యీ యంశమిట్లు నిశ్చయింపబడుచున్నది.

ఏవం చిదచిదీశ్వరాణాం స్వరూప-భేదం స్వభావభేదఞ్చ వదన్తీనాం కార్యకారణభావం కార్యకారణయోరనన్యత్వఞ్చ వదన్తీనాం సర్వాసాం శ్రుతీనామవిరోధః, చిదచితోః పరమాత్మనశ్చ సర్వదా శరీరాత్మభావం శరీరభూతయోః కారణదశాయాం నామరూపవిభాగానర్హ సూక్ష్మదశాపత్తిం కార్యదశాయాఞ్చ తదర్హస్థూలదశాపత్తిం వదన్తీభిః శ్రుతిభిరేవ జ్ఞాయత ఇతి బ్రహ్మాజ్ఞానవాదస్యౌపాధిక బ్రహ్మభేదవాదస్య అన్యస్యాప్యపన్యాయమూలస్య సకలశ్రుతివిరుద్ధస్య న కథఞ్చిదప్యవకాశో దృశ్యతే. చిదచిదీశ్వరాణాం పృథక్స్వభావతయా తత్తచ్ఛ్రుతిసిద్ధానాం శరీరాత్మభావేన ప్రకారప్రకారితయా శ్రుతిభిరేవ ప్రతిపన్నానాం శ్రుత్యన్తరేణ కార్యకారణభావప్రతిపాదనం కార్యకారణయోరైక్యప్రతిపాదనఞ్చ హ్యవిరుద్ధమ్. యథా ఆగ్నేయాదీన్ షడ్యాగాన్ ఉత్పత్తివాక్యైః పృథగుత్పన్నాన్ సముదాయానువాదివాక్యద్వయేన సముదాయద్వయత్వమాపన్నాన్ 'దర్శపూర్ణమాసాభ్యా' మిత్యధికారవాక్యం కామినః కర్తవ్యతయా విదధాతి; తథా చిదచిదీశ్వరాన్ వివిక్తస్వరూపస్వభావాన్ 'క్షరం ప్రధానమమృతాక్షరం హరః క్షరాత్మానావీశతే దేవ ఏకః', 'పతిం విశ్వస్యాత్మేశ్వరమ్', 'ఆత్మా నారాయణః పరః' ఇత్యాదివాక్యైః పృథక్ప్రతిపాద్య 'యస్య పృథివీ శరీరమ్', 'యస్యాత్మా శరీరమ్', 'యస్యావ్యక్తం శరీరమ్', 'యస్యాక్షరం శరీరమ్', 'ఏష సర్వభూతాన్తరాత్మాఽపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' ఇత్యాదిభిర్వాక్యైశ్చిదచితోస్సర్వావస్థావస్థితయోః పరమాత్మశరీరతాం పరమాత్మనస్తదాత్మతాం చ ప్రతిపాద్య, పరమాత్మాభిధాయిభిస్సద్బ్రహ్మాత్మాదిశబ్దైః కారణావస్థః కార్యావస్థశ్చ పరమాత్మా ఏక ఏవేతి పృథక్ప్రతిపన్నం వస్తుత్రితయమ్ 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్', 'ఐతదాత్మ్యమిదం సర్వమ్', 'సర్వం ఖల్విదం బ్రహ్మే'త్యాదివాక్యం ప్రతిపాదయతి, చిదచిద్వస్తుశరీరిణః పరమాత్మనః పరమాత్మశబ్దేనాభిధానే హి నాస్తి విరోధః. యథా మనుష్యపిణ్డశరీరకస్యాత్మవిశేషస్య అయమాత్మా సుఖీత్యాత్మశబ్దేనాభిదాన ఇత్యలమతివిస్తరేణ. (ఇతి నివర్తకానుపపత్తిః.)

ఈ పైన జూపినట్లు, చిదచిదీశ్వరుల స్వరూపములకుగల భేదము వానిస్వభావములకుగల భేదమున్ను తెల్పునవియు, కార్యకారణభావమును, కార్యకారణముల కభేదమున్ను తెల్పునవియునగు శ్రుతులకు విరోధము లేకపోవుట సంభవము. ఈచిదచిత్పదార్థములకును పరమాత్మకును ఎల్లకాలమును శరీరాత్మభావముకలదని ప్రతిపాదించునవియు శరీరభూతములగు చిదచిత్పదార్థములు కారణదశయందు నామరూపవిభాగమునకర్హములు కానంతసూక్ష్మములైనవనియు కార్యదశయందట్టి నామరూపవిభాగమున కర్హములగునంత స్థూలములైనవనియు చెప్పునట్టి శ్రుతులనుండియే అట్లు తెలియవచ్చుచున్నది. కావున బ్రహ్మాజ్ఞానవాదమునకుగాని, ఔపాధికబ్రహ్మభేద వాదమునకుగాని కుయుక్తులచే నిరూపింపబడునదియు సకలశ్రుతివిరుద్ధమైనట్టి మరియే వాదమునకును ఎట్టి అవకాశమున్నులేదు.

చిదచిదీశ్వరులు మూడును వేరువేరు స్వభావములుగలవని శ్రుతులు తెల్పుచున్నవి. మరియు చిదచిత్పదార్థము లీశ్వరునికి శరీరభూతములనియు ఈశ్వరుడు వానిని శరీరముగా కలవాడనియు శ్రుతులే అంగీకరించుచున్నవి. కావున యితరశ్రుతులు కార్యకారణభావమును కార్యకారణములకభేదమును ప్రతిపాదించుట యెంతమాత్రమును విరోధింపదు.

వేదశాస్త్రము ఆగ్నేయాదుల నారింటిని వేరువేరుగ విధించి [ఆగ్నేయము, అగ్నిషోమీయము, ఉపాంశుయాజము, రెండు ఐంద్రములు, ఐంద్రాగ్నము అని ఆరు యాగములు కలవు. ఒక్కొక్కయాగమునకు నొక్కొక్క విధివాక్యము కలదు. వానివలననే యివి యేర్పడుచున్నవి. కావున ఆ వాక్యములు ఉత్పత్తివాక్యములన బడును. ఇవిగాక 'య ఏవం విద్వాన్ పౌర్ణమాసీం యజతే' ఇట్లు తెల్సికొనినవాడెవ్వడు పౌర్ణమాసయాగమును చేయునో, 'య ఏవం విద్వానమావాస్యాం యజతే' ఇట్లు తెల్సికొనిన వాడెవ్వడు దర్శయాగమును చేయునో, అను

రెండువాక్యములుగలవు. అవి. యారారు యాగములను మూడెసి యాగములనొక్కొక్క మొత్తము చొప్పున రెండు మొత్తములనుగా జేయుచున్నవి. ఇవిగాక మరొక వాక్యముగూడ కలదు. అది 'దర్శపూర్ణమాసాభ్యాం స్వర్గకామో యజేత' స్వర్గమును కోరువాడు దర్శయాగమును పూర్ణమాసయాగమును చేయునది యనునది ఇది ఆరింటికిని స్వర్గమును కోరువాని నొకనినే యధికారిగా నేర్పఱచుచున్నదిగాన నారింటిని ఒక్కమొత్తముగానే చేయుచున్నది. అట్లే ఉపనిషత్తులును చిదచిదీశ్వరులనబడు మూడు తత్త్వములను, చిదచిదీశ్వరులకు శరీరశరీరిభావమును, ఐక్యమును క్రమముగ బోధించుచున్నది.] ఆయారింటిని రెండు సమూహములుగా ననువదించి తర్వాత, 'దర్శపూర్ణమాసాభ్యాం' అనువాక్యముచే వానిని స్వర్గేచ్ఛగలవాడు అనుష్ఠింపవలెనని యెట్లు విధించు చున్నదో, అట్లే ప్రకృతమునను, 'క్షరం ప్రధానమమృతాక్షరం హరః క్షరాత్మానావీశతే దేవ ఏకః' అనియు, 'పతిం విశ్వస్యాత్మేశ్వరం' అనియు, 'ఆత్మా నారాయణః పరః' అనియు నీ మొదలగు వాక్యములచే చిదచిదీశ్వరులను వేరువేఱుగ స్వరూపస్వభావములు గలవానినిగా ప్రతిపాదించి, 'యస్య పృథివీ శరీరం' అనియు, 'యస్యాత్మా శరీరం' అనియు "యస్యావ్యక్తం శరీరం, యస్యాక్షరం శరీరం, ఏష సర్వభూతాన్తరాత్మాపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః" అనియు నీమొదలగు వాక్యములచేనన్ని యవస్థలయందును చిదచిత్పదార్థములు పరమాత్మకు శరీరభూతములనియు, పరమాత్మ వాటి కన్నిటికిని యాత్మయనియును ప్రతిపాదించి, 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' అనియు, 'ఐతదాత్మ్యమిదం సర్వం' అనియు, 'సర్వం ఖల్విదం బ్రహ్మ' అనియు నీమొదలగు వాక్యములచే అట్లు శరీరియగు పరమాత్మను తెల్పునవియగు సత్ బ్రహ్మ ఆత్మ మొదలగు శబ్దములచే కారణావస్థగలవాడును కార్యావస్థగలవాడగు పరమాత్మ యొక్కడేయని యిట్లు ఇంతకు ముందు తత్త్వత్రయముగా నంగీకరింపబడిన దానిని ప్రతిపాదించుచున్నది. ఇట్లు చిదచిత్పదార్థములను శరీరముగా కల్గియున్న పరమాత్మను కేవల పరమాత్మశబ్దముచే మనుష్యా పేర్కొనినందునవిరోధమేమియును లేదు. పురుషాకారముగల శరీరముతో గూడియున్నట్టి ఆత్మను నిర్దేశించి 'ఈ ఆత్మ సుఖము గలది' అని లోకమున చెప్పుచుండలేదా? అట్లే యిచటను ఎఱుగునది. కావున యీవాదమింతటితో చాలును.

(నివృత్త్యనుపపత్తిః)

యత్పునరిదముక్తమ్- బ్రహ్మాత్మైకత్వవిజ్ఞానేనైవావిద్యానివృత్తిర్యుక్తేతి. తదయుక్తమ్; బన్ధస్య పారమార్థికత్వేన జ్ఞాననివర్త్యత్వాభావాత్ పుణ్యాపుణ్యరూపకర్మనిమిత్తదేవాదిశరీరప్రవేశతత్ప్రయుక్తసుఖదుఃఖానుభవరూపస్య బన్ధస్య మిథ్యాత్వం కథమివ శక్యతే వక్తుమ్? ఏవం రూపబన్ధనివృత్తిః భక్తిరూపాపన్నోపాసనప్రీతపరమపురుషప్రసాదలభ్య ఇతి పూర్వమేవోక్తమ్. భవదభిమతస్యైక్యజ్ఞానస్య యథావస్థితవస్తువిపరీతవిషయస్య మిథ్యారూపత్వేన బన్ధనివృత్తిరేవ ఫలం భవతి- 'మిథ్యైతదన్యద్ద్రవ్యం హి నైతి తద్ద్రవ్యతాం యతః' ఇతి శాస్త్రాత్; 'ఉత్తమః పురుషస్త్వన్యః', 'పృథగాత్మానం ప్రేరితారఞ్చ మత్వే'తి జీవాత్మవిసజాతీయస్య తదన్తర్యామిణో బ్రహ్మణో జ్ఞానం పరమపురుషార్థలక్షణమోక్షసాధనమిత్యుపదేశాచ్చ. అపి చ భవదభిమతస్యాపి నివర్తకజ్ఞానస్య మిథ్యారూపత్వాత్ తస్య నివర్తకాన్తరం మృగ్యమ్. నివర్తకజ్ఞానమిదం స్వవిరోధి సర్వం భేదజాతం నివర్త్య క్షణికత్వాత్ స్వయమేవ నశ్యతీతి చేత్, న, తత్స్వరూపతదుత్పత్తివినాశానాం కాల్పనికత్వేన వినాశతత్కల్పనాకల్పకరూపావిద్యాయా నివర్తకాన్తరమన్వేషణీయమ్. తద్వినాశో బ్రహ్మస్వరూపమేవేతి చేత్, తథా సతి నివర్తకజ్ఞానోత్పత్తిరేవ న స్యాత్, తద్వినాశే తిష్ఠతి తదుత్పత్త్యసంభవాత్.

నివృత్త్యనుపపత్తి

బ్రహ్మాత్మైకత్వవిజ్ఞానమువలననే అవిద్య నివర్తించుట శక్యమనెడి అద్వైతుల వాదమున్ను అయుక్తము. ఏలనన, సంసారబంధము సత్యమైనదైనందున నది జ్ఞానముచే నివర్తింపదగినదికాదు. పుణ్యపాపానుగుణముగ దేవమనుష్యాది శరీరములో ప్రవేశించుటచే కల్గుసుఖదుఃఖానుభవరూపమగు బంధము మిథ్యాభూతమని ఏల

చెప్పశక్యము? భక్తిరూపమగునదిగా నంగీకరింపబడిన ఉపాసనమువలన సంతసించిన పరమపురుషుని యనుగ్రహముచే నిట్టి బంధము నివర్తించునని యింతకుపూర్వమే చెప్పబడెను. వారికభిమతమగు బ్రహ్మాత్మైక్యజ్ఞానమన్ననో, వస్తువును యథావస్థితముగ ఉన్నదున్నట్లుగ తెలుపక, విపరీతముగ తెల్పునదైనందున మిథ్యారూపమైనది. కావున నది యిట్టి బంధమును వృద్ధిపఱచుటయందే ఉపయోగపడును. ''మిథ్యైతదన్యద్ద్రవ్యం హి నైతి తద్ద్రవ్యతాం యతః'' అనెడి శాస్త్రవాక్యమున్ను ఒక పదార్థమువేరొక పదార్థము కాదగదు. కావున నట్లగుట మిథ్యయనిగదా తెల్పుచున్నది. 'ఉత్తమః పురుషస్త్వన్యః' అనియు 'పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా' అనియు నీ మొదలగు వాక్యములు జీవాత్మకంటెను విలక్షణుడును, అట్టి జీవాత్మకంతరాత్మయునగు పరబ్రహ్మమును గూర్చిన జ్ఞానమువలన పరమపురుషార్థస్వరూపమగు మోక్షము గల్గునని తెల్పుచున్నవి.

మరియు, వారంగీకరించిన నివర్తక (అవిద్యను నివర్తింపజేయునట్టి) జ్ఞానమున్ను మిథ్యారూపమైనదేగాన, దానిని నివర్తించునట్టి దేదియో విచారింపదగును.

అద్వైతి-ఈ నివర్తకజ్ఞానము తనతోవిరోధించు సకల భేదమును నివర్తింపజేసి,తాను క్షణికమైనందున స్వయముగనే నశించుచున్నది.

భాష్య-అట్లు చెప్పరాదు. ఏలనన, ఆ నివర్తకజ్ఞానముయొక్క స్వరూపమును దాని యుత్పత్తియును, దాని వినాశమును ఇవన్నియును కల్పితములుగదా! అందుచే నట్టి వినాశమును దాని కల్పనయున్ను కల్గజేయునదియగు అవిద్యను నివర్తింపజేయు వేరొక దానిని కన్గొనవలెను. అట్టి నివర్తకజ్ఞానముయొక్క వినాశము బ్రహ్మస్వరూపమేయన్న, నివర్తకజ్ఞానము ఉత్పన్నమే కాకపోవునే? దాని వినాశమెల్లకాలము నుండుటచే దాని యుత్పత్తిగల్గుట అసంభవముగదా!

అపి చ చిన్మాత్రబ్రహ్మవ్యతిరిక్తకృత్స్ననిషేధవిషయజ్ఞానస్య కోఽయం జ్ఞాతా? అధ్యాసరూప ఇతి చేన్న. తస్య నిషేధ్యతయా నివర్తకజ్ఞానకర్మత్వాత్ తత్కర్తృత్వానుపపత్తేః. బ్రహ్మస్వరూపమితి చేత్, బ్రహ్మణో నివర్తకజ్ఞానం ప్రతి జ్ఞాతృత్వం కిం స్వరూపమ్? ఉత అధ్యస్తమ్? అధ్యస్తం చేత్ అయమధ్యాసస్తన్మూలావిద్యాన్తరఞ్చ నివర్తకజ్ఞానావిషయతయా తిష్ఠత్యేవ. నివర్తకజ్ఞానాన్తరాభ్యుపగమే తస్యాపి త్రిరూపత్వాత్ జ్ఞాత్రపేక్షయాఽనవస్థా స్యాత్. బ్రహ్మస్వరూపస్యైవ జ్ఞాతృత్వే అస్మదీయ ఏవ పక్షః పరిగృహీతః స్యాత్. నివర్తకజ్ఞానస్వరూపం స్వస్య జ్ఞాతా చ బ్రహ్మవ్యతిరిక్తత్వేన స్వనివర్త్యాన్తర్గతమితి వచనం భూతలవ్యతిరిక్తం కృత్స్నం దేవదత్తేన ఛిన్నమిత్యస్యామేవ ఛేదనక్రియాయామస్య ఛేత్తురస్యాశ్ఛేదనక్రియాయాశ్చ ఛేద్యానుప్రవేశ వచనవదుపహాస్యమ్. అధ్యస్తో జ్ఞాతా స్వనాశహేతుభూతనివర్తకజ్ఞానే స్వయం కర్తా చ న భవేత్, స్వనాశస్యాపురుషార్థత్వాత్. తన్నాశస్య బ్రహ్మస్వరూపత్వాభ్యుపగమే భేదదర్శనతన్మూలావిద్యాదీనాం కల్పనమేవ న స్యాత్. ఇత్యలమనేన దిష్టహతముద్గరాభిఘాతేన. (ఇతి నివృత్త్యనుపపత్తిః)

మరియు చిన్మాత్రమగు బ్రహ్మముకంటెను వేరైనదంతయును మిథ్య యని యిట్టి సకలమును నిషేధించునట్టి జ్ఞానము కలవాడెట్టివాడు?

అద్వైతి- వాడు అధ్యాసరూపుడు.

భాష్య- అట్లు చెప్పరాదు. ఏలనన, అట్టివాడు ప్రకృతమున నిషేధింపబడువాడు. అందుచే నతడిట్టి నివర్తకజ్ఞానమునకు (కర్మ) విషయభూతుడు. కావుననట్టి జ్ఞానమునకు కర్తయతడగుట అనుపపన్నము. ఒకవేళ నట్టిది బ్రహ్మమే యనినచో నట్టి నివర్తకజ్ఞానమునుగూర్చి బ్రహ్మమునకుగల జ్ఞాతృత్వమెట్టిది? అదియును భ్రాంతివశమున నారోపింపబడినదా? అట్లది భ్రాంతి వశమున నారోపింపబడినదన్నచో, నట్టి యారోపమును అందులకు కారణభూతమగు వేఱొక అవిద్యయును నివర్తకజ్ఞానమునకు విషయభూతములు కాకపోవుటచే నవియుండియేయుండును. వానిని నివర్తింపజేయునట్టి వేఱొక జ్ఞానము కలదని అంగీకరించుచో, నదియును

మూడురూపములు గలదగుటచే ననగా నొకదానినిగూర్చి వేరొకనికి గల్గు జ్ఞానమగుటచే జ్ఞాతమబట్టి యది యవస్థాదోషము గలది యగును. ఒకవేళ బ్రహ్మస్వరూపమే యట్టి జ్ఞాతయనెదవా? అట్లన్నచో, మా సిద్ధాన్తమునే యంగీకరించినట్లగును. నివర్తకజ్ఞానముచే నివర్తింప బడవలసిన వానిలోనే ఆ నివర్తకజ్ఞానము స్వరూపమును వాని జ్ఞాతయుగూడ చేరియుందురన్నచో, నీ మాట భూమియందుండునదంతయు దేవదత్తునిచే ఛేదింపబడినదనిచెప్పి ఆదేవదత్తుడును ఆ ఛేదనముగూడ ఛేదింపబడినవానిలో జేరినదేయని చెప్పెడిమాటవలె నవ్వదగియుండును.

అధ్యస్తుడగు (భ్రమకు విషయమగు) జ్ఞాత, తన నాశమును కల్గజేసెడి నివర్తకజ్ఞానమునకు తానే కర్త కావలసివచ్చును. అట్లుకాక తన నాశమెన్నడును పురుషార్థము కాదుగదా. ఆ నాశము బ్రహ్మస్వరూపమేయని యంగీకరించుచో, భేదజ్ఞానమును దానికి మూలమగు నవిద్యను మొదలగువానిని కల్పించుటయే సందర్భించదు. ఇట్లు దైవోపహతుని దుర్ధుకగ్రతో కొట్టుటనుపోలిన మాయావాదఖండన మింతటితో చాలును. (ఇది నివృత్త్యనుపపత్తిః)

తస్మాదనాదికర్మప్రవాహరూపాజ్ఞానత్వాద్బన్ధస్య తన్నిబర్హణముక్తలక్షణజ్ఞానాదేవ తదుత్పత్తిశ్చాహరహరనుష్ఠీయమాన పరమపురుషారాధనవేషాత్మయాథాత్మ్యబుద్ధివిశేషసంస్కృతవర్ణాశ్రమోచితకర్మలభ్యా. తత్ర కేవలకర్మణామల్పాస్థిరఫలత్వమ్, అనభిసంహితఫలపరమపురుషారాధనవేషాణాం కర్మణాముపాసనాత్మకజ్ఞానోత్పత్తిద్వారేణ బ్రహ్మయాథాత్మ్యానుభవరూపానన్త స్థిరఫలత్వఞ్చ కర్మస్వరూపజ్ఞానాదృతే న జ్ఞాయతే; కేవలాకారపరిత్యాగపూర్వకయథోక్తస్వరూపకర్మోపాదానఞ్చ న సంభవతీతి కర్మవిచారానన్తరం తత ఏవ హేతో బ్రహ్మవిచారః కర్తవ్య ఇతి. 'అథాతో' ఇత్యుక్తమ్. (ఇతి మహాసిద్ధాన్తః)

మహాసిద్ధాంతముయొక్క సారాంశము

పైనచెప్పినట్లు ఈ సంసారబంధము అనాదికాలమున నాచరింపబడిన పుణ్యపాపరూపకర్మ ప్రవాహమనబడు నజ్ఞానముచే కల్గినది. ఇంతకుపూర్వము చెప్పబడిన బ్రహ్మజ్ఞానము వలననే యిట్టి సంసారబంధము నివర్తించును. ప్రతినిత్యమనుష్ఠింప బడునవియు, పరమపురుషారాధనరూపములగు యాథాత్మ్య జ్ఞానముచే సంస్కరింపబడినవియునగు వర్ణాశ్రమోచిత కర్మల వలన నట్టి బ్రహ్మము లభింపదగినది. ఐనచో కేవలకర్మములు అల్పములైనట్టివియు అస్థిరములైనట్టివియునగు స్వర్గభోగాదుల నిచ్చునవి యనియు, ఫలాపేక్షలేక పరమపురుషారాధనముగ ననుష్ఠింపబడిన కర్మములు ఉపాసనా రూపమగు జ్ఞానమును గల్గజేసి దానిమూలముగ బ్రహ్మయాథాత్మ్యానుభవరూపమగు ననంతస్థిరఫలము నిచ్చునవనియును నిదియంతయు కర్మస్వరూపజ్ఞానము లేక తెలియబడదు. కావున నిట్లనుష్ఠించుట కర్మస్వరూపమునుగూర్చిన జ్ఞానములేక సంభవింపదు. కావున కర్మవిచారముచేసి, అందువలననే బ్రహ్మోపాసనము చేయునదియని 'అథ - తరువాత, అతః - ఇందువలన' అనుటచే చెప్పబడెను.

(అథ సూత్రకారాభిమతసూత్రయోజనారమ్భః)

తత్ర పూర్వపక్షవాదీ మన్యతే- వృద్ధవ్యవహారాదన్యత్ర శబ్దస్య బోధకత్వశక్త్యవధారణాసంభవాద్వ్యవహారస్య చ కార్యబుద్ధిపూర్వకత్వేన కార్యార్థ ఏవ శబ్దస్య ప్రామాణ్యమితి కార్యరూప ఏవ వేదార్థః, అతో న వేదాన్తా పరినిష్పన్నే పరే బ్రహ్మణి ప్రమాణభావమనుభవితుమర్హన్తి. న చ పుత్రజన్మాదిసిద్ధవస్తువిషయవాక్యేషు హర్షహేతూనాం కాలత్రయవర్తినామర్థానామభావాత్ సులగ్నసుఖప్రసవాదిహర్షహేత్వర్థాన్తరోపనిపాతసమ్భావనయా చ ప్రియార్థప్రతిపత్తినిమిత్తముఖవికాసాదిలిఙ్గేన అర్థవిశేషబుద్ధిహేతుత్వ నిశ్చయః. నాపి వ్యుత్పన్నేతరపదవిభక్త్యర్థస్య పదాన్తరార్థనిశ్చయేన ప్రకృత్యర్థనిశ్చయేన వా శబ్దస్య సిద్ధవస్త్వభిధానశక్తినిశ్చయః; జ్ఞాతకార్యాభిధాయిపదసముదాయస్య తదంశవిశేషనిశ్చయరూపత్వాత్తస్య.

జిజ్ఞాసాధికరణపూర్వపక్షము

ఇందునుగూర్చి పూర్వమీమాంసకులిట్లాక్షేపించుచుండిరి - పూర్వులాయర్థమును తెల్పుటకై ఆ శబ్దమును ప్రయోగించి యుండుటయే తప్ప, ఈశబ్దమీయర్థమును తెల్పునదనెడి విషయమును నిశ్చయించినది

వేరొకటేదియు గన్పించదు. అట్టి శబ్దవ్యవహారమన్ననో, యొక కార్యమునుగూర్చిన యుద్దేశ్యమునుబట్టి ప్రవర్తించునదిగాన, శబ్దములకుగల ప్రామాణ్యమును నొక కార్యమునకుగానే యైనదని తెలియవచ్చుచున్నది. వేదమున్ను శబ్దమేగాన, నీపైన గన్పఱచినట్లు, తెల్పబడునదంతయును కార్యరూపమైనదే. కావున, వేదశాస్త్రము యొక్క అంతిమభాగమున చెప్పబడినవగు నుపనిషత్తులు పరినిష్పన్నవస్తువగు పరబ్రహ్మమును తెల్పు ప్రమాణములు కాదగవు.

పుత్రజన్మము [పుత్రస్తే జాతః - నీకు కొడుకుపుట్టెను అని యొకడు చెప్పినచో వెంటనే తండ్రికి ముఖవికాసము గల్గును. దానిని ప్రక్కనుండువాడు చూచి, యీమాట సంతసమును కల్గించు పుత్రోత్పత్తిని చెప్పుననుకొని, సిద్ధమైన విషయమును చెప్పుటయందే శబ్దమునకు సామర్థ్యమును కల్పించునేయన్నను] మొదలగు సిద్ధవస్తువులను తెల్పువాక్యములనుగూర్చి యన్ననో, అందు భూతభవిష్యద్వర్తమానకాలగతము లైనవియగు ననేకహేతువులుండతగును. అట్టి వాక్యములను వినినతోడనే తండ్రికికల్గు ముఖవికాసాదులకు సులగ్నజన్మము సుఖప్రసవము మొదలగునవిగూడ కారణములగును. కావున తండ్రికికల్గు ముఖవికాసము ఆతని యిష్టమగు విషయమును తెల్పునేగాని, ఆయంశమిట్టిదని దానిని నిషేధించి నిశ్చయింపజాలదు.

కొన్ని పదములయొక్కయు విభక్తులయొక్కయు అర్థమును తెలిసియున్నవానికి మరి కొన్ని శబ్దముల అర్థమునుగూర్చి కల్గునిశ్చయముచేగాని, మరికొన్ని విభక్తుల యర్థమును గూర్చి కల్గు నిశ్చయముచేగాని శబ్దము సిద్ధవస్తువును తెల్పుటయందు సామర్థ్యముగలదిగ తెలియునని నిశ్చయింపనేరము. ఏలనన, మనకు తెల్సిన కార్యమును తెల్పునట్టి కొన్ని శబ్దముల నాధారముగగొని కదా యందొక అంశముయొక్క అర్థమును తెలియదగును. [కః కూజతి = ఏది కూయుచున్నది? అని యొకడు ప్రశ్నించగా, పికః కూజతి = కోయిల కూయుచున్నది అని మరొకడు చెప్పునప్పుడు, కూజతి అను శబ్దముయొక్క అర్థము నెఱిగియుండి కోయిల కూతను వినుచున్న మూడవవాడు పికః అనుశబ్దమునకు కోయిల అర్థమని గ్రహించును. అట్లే 'కాష్ఠైః స్థాల్యామ్ ఓదనమ్ పచతి' = కర్రలచేత పాత్రలో అన్నమును వండుచున్నాడు, అని యొకడుచెప్పగా 'కాష్ఠైః స్థాల్యామ్' అనెడి తృతీయా సప్తమీ విభక్తుల యర్థమును 'పచతి' అనెడి క్రియాపదము అర్థమును ఎఱిగినవాడు కాష్ఠశబ్దము కర్రలను, స్థాలీ శబ్దము పాత్రను తెల్పుననుకొనినను, తానెరిగియున్న మాటలను కార్యమును తెల్పువానినిగనే యెరిగియుండునుగాన నిక తానెఱుగబోవు మాటలనుగూడ కార్యమును తెల్పువానినిగనే తెల్సికొనును.]

న చ సర్పాద్భీతస్య నాయం సర్పో రజ్జురేషేతి శబ్దశ్రవణసమనన్తరం భయనివృత్తిదర్శనేన సర్పాభావబుద్ధిహేతుత్వ నిశ్చయః. అత్రాపి నిశ్చేష్టం నిర్విషమచేతనమిదం వస్త్విత్యాద్యర్థబోధేషు బహుషు భయనివృత్తిహేతుషు సత్సు విశేషనిశ్చయా యోగాత్. కార్యబుద్ధిప్రవృత్తివ్యాప్తిబలేన శబ్దస్య ప్రవర్తకార్థావబోధిత్వమవగతమితి సర్వపదానాం కార్యపరత్వేన సర్వైః పదైః కార్యస్యైవ విశిష్టస్య ప్రతిపాదనాన్నాన్యాన్వితస్వార్థమాత్రే పదశక్తినిశ్చయః, ఇష్టసాధనతాబుద్ధిస్తు కార్యబుద్ధిద్వారేణ ప్రవృత్తిహేతుః, న స్వరూపేణ, అతీతానాగతవర్తమానేష్టోపాయబుద్ధిషు ప్రవృత్త్యనుపలబ్ధేః. ఇష్టోపాయో హి మత్ప్రయత్నాదృతే న సిధ్యతి, అతో మత్కృతిసాధ్య ఇతి బుద్ధిర్యావన్న జాయతే, తావన్న ప్రవర్తతే. అతః కార్యబుద్ధిరేవ ప్రవృత్తిహేతురితి ప్రవర్తకస్యైవ శబ్దవాచ్యతయా కార్యస్యైవ వేదవేద్యత్వాత్పరినిష్పన్నరూపబ్రహ్మప్రాప్తిలక్షణానన్తస్థిరఫలాప్రతిపత్తేః. 'అక్షయ్యం హ వై చాతుర్మాస్యయాజిన స్సుకృతం భవతీ'త్యాదిభిః కర్మణామేవ స్థిరఫలత్వప్రతిపాదనాచ్చ కర్మఫలాల్పాస్థిరత్వబ్రహ్మజ్ఞానఫలానన్తస్థిరత్వ జ్ఞానహేతుకో బ్రహ్మవిచారారంభో న యుక్త ఇతి.

త్రాటిని సర్పముగ భయపడినవానితో, నిది సర్పముగాదు అని చెప్పగనే వాని భయనివృత్తికి కారణము అచట సర్పము లేదనెడి జ్ఞానమని నిశ్చయింపలేము. ఇచట నది నిశ్చేష్టమనిగాని నిర్విషమనిగాని, అచేతనవస్తువనిగాని యీ మొదలగు నర్థజ్ఞానములగు ననేకభయనివారణకారణములుండుటచే నాభయమును

నివర్తింపజేయునదియని నిశ్చయించుట అసంభవము. [ఒకడు త్రాడునుచూచి సర్పమని భయపడును. మరొకడు ఇది పాముగాదు త్రాడని చెప్పును. అపుడు మొదటివానికి పాముకాదు త్రాడేయని తోచుటచే కల్గినభయము పోవునే యన్నచో, అచటగూడ కదలికలేదనియు, విషములేనిదనియు, అచేతనమనియు చెప్పినను భయముపోవునుగాన, సర్పముకాదు త్రాడని తెలియుటచేతనే భయము తీరునని నిశ్చయింపజాలము.]

ఇది చేయతగినది అనగనే దానిని చేయుటకై ప్రవర్తించుచున్నందున, శబ్దము ప్రవర్తింప జేసెడి యర్థమును తెల్పునదియని యేర్పడుచున్నది. అట్లు ప్రవర్తింపజేయునది కార్యమేగాన, అన్నిపదములును నొకేవిధమగు కార్యమును తెలియజేయును. కావున శబ్దము రెండవపదార్థముతో గూడిన తనయర్థమును మాత్రము తెల్పునట్టి శక్తిగలదని నిశ్చయింపతగదు.

[వాదములు రెండువిధములు. 1.అభిహితాన్వయవాదము. 2.అన్వితాభిధానవాదము. అందు మొదటిది ఒకవాక్యములో నున్న పదమును వేరువేరుగ వానివాని యర్థమును తెల్పిఅన్నియునుజేరి వానివానికిగల పరస్పరసంబంధమును చెప్పుననుట. ఉదా:-గామానయ అనునపుడు గాం అనగా గోవును ఆనయ - తెచ్చుటను చెప్పును. రెండునుచేరి పైగోవునకు తెచ్చుటకును సంబంధము తెల్పును. అదిచెప్పుట అభిహితాన్వయవాదము. అట్లుగాక గామ్ అనెడి పదము ఆవునే చెప్పుననియు, ఆనయ తెచ్చుటనే చెప్పుననియునిట్లు చెప్పుట రెండవ వాదము. ఈఅధికరణములోని పూర్వపక్షిమతము, రెండవదగు అన్వితాభిధానవాదమనియే.]

ఇష్టసాధనతాబుద్ధి:- ఇది నేను కోరినదానిని సాధించునవెడి తెలివి, స్వయముగ ప్రవర్తింపజేయునదికాదు. అట్లు తెల్సినతర్వాత యిది కార్యము (తనచేచేయదగినది) అని తెల్సిననే ప్రవృత్తిగల్గును. కావుననే కడచినది తనకు ఇష్టసాధనమని తెల్సినను, కాలాంతరమున కాదగినదిగాని ఇపుడు జరుగుచున్నది గాని తనకు ఇష్టసాధనమని తెల్సినను అది తనచే చేయదగినదని తెల్సిననేతప్ప, మనుష్యుడు ప్రవర్తించుటలేదు. ఇష్టసాధనమైన యాకార్యము నేను యత్నించిననేగాని సిద్ధింపదు, గాన నాప్రయత్నమువలన సిద్ధింపతగినదని తోచువరకును ప్రవర్తింపడు. కావున నిది కార్యము (ప్రయత్నమున సాధింపతగినది) అనెడి జ్ఞానమే ప్రవృత్తికి హేతువు. కావున నిట్టి ప్రవృత్తిని కల్గజేయునదెద్దియో యదియే శబ్దముచే తెల్పదగినది. కావున వేదమునుండి తెలియవచ్చునది కార్యమే. కావున పరినిష్పన్నవస్తువగు బ్రహ్మమునుచేరుట యనెడి అనంతస్థిరఫలము వేదమునుండి తెలియరాదు.

మరియు, 'అక్షయ్యం హ వై చాతుర్మాస్యయాజినః సుకృతం భవతి' (ఆప. సూ. 8-1-1) చాతుర్మాస్య యాగమును చేయువానికి నాశములేని పుణ్యము కల్గును అను శాస్త్రవాక్యమున కర్మలచే స్థిరఫలమున్నట్లు చెప్పబడియున్నది. కావున కర్మఫలములు అల్పాస్థిరములనియు, బ్రహ్మజ్ఞానఫలము అనంతస్థిరఫలమనియు తెలియుటచే చేయబడు బ్రహ్మవిచారము నారంభించుట యుక్తముగాదు. అని పూర్వపక్షమురాగా,

అత్రాభిధీయతే -- నిఖిలలోకవిదితశబ్దార్థసంబంధావధారణప్రకారమపమృద్య సర్వశబ్దానామలౌకికైకార్థావబోధిత్వావధారణం ప్రామాణికా న బహు మన్యన్తే. ఏవం కిల బాలాశ్శబ్దార్థసమ్బన్ధమవధారయన్తి - మాతాపితృప్రభృతిభిరమ్బాతాతమాతులాదీన్ శశిపశుపురుషమృగపక్షిసర్పాదీంశ్చ ఏనమవేహి ఇమం చావధారయ ఇత్యభిప్రాయేణ అఙ్గుల్యా నిర్దిశ్య నిర్దిశ్య తైస్తైశ్శబ్దైస్తేష్వర్థేషు బహుశశ్శిక్షితాశ్శనైశ్శనైస్తైస్తైరేవ శబ్దైస్తేషు తేష్వర్థేషు స్వాత్మనాం బుద్ధ్యుత్పత్తిం దృష్ట్వా శబ్దార్థయోస్సమ్బన్ధాన్తరాదర్శనాత్. సఙ్కేతయితృపురుషాజ్ఞానాచ్చ తేష్వర్థేషు తేషాం శబ్దానాం ప్రయోగో బోధకత్వనిబన్ధన ఇతి నిశ్చిన్వన్తి. పునశ్చ వ్యుత్పన్నేతరశబ్దేషు అస్య శబ్దస్య అయమర్థ ఇతి పూర్వవృద్ధైశ్శిక్షితాః సర్వశబ్దానామర్థమవగమ్య పరప్రత్యాయనాయ తత్తదర్థావబోధివాక్యజాతం ప్రయుఞ్జతే.

జిజ్ఞాసాధికరణసిద్ధాన్తము

ఈశబ్దమునకు ఇది అర్థమని శబ్దార్థముల సంబంధమును తెల్సికొనుటకు లోకమునందంతటను సుప్రసిద్ధమగు విధమును విడిచి, లోకములో నెవ్వడు నెరుగనియొక అర్థమును శబ్దములన్నియును తెలియజేయుననుటను ప్రామాణికులంగీకరింపరు.

తల్లిదండ్రులు పిల్లలకు తండ్రి, తల్లి, మేనమామ, చంద్రుడు, పశువు, మనుష్యులు, మృగములు, పక్షులు, సర్పములు మొదలగుశబ్దములను చేతితోచూపి శబ్దార్థములను నేర్పుదురు. పిల్లలును మెల్లమెల్లగ ఆయా శబ్దములను వానిఅర్థములను తమకు కన్పించునట్టియు, సంకేతమునుబట్టియు బోధకత్వమనెడి సంబంధమును శబ్దార్థములకు కలదని తెల్సికొందురు. అపై తాముద్దేశించిన యర్థమును ఇతరులకు తెలియజేయుటకై వాక్యములను ప్రయోగింతురు. ఇదొక విధము.

ప్రకారాన్తరేణాపి శబ్దార్థసమ్బన్ధావధారణం సుశకమ్. కేనచిత్పురుషేణ హస్తచేష్టాదినా పితా తే సుఖమాస్తే ఇతి దేవదత్తాయ జ్ఞాపయేతి ప్రేషితః కశ్చిత్ తజ్జ్ఞాపనే ప్రవృత్తః పితా తే సుఖమాస్త ఇతి శబ్దం ప్రయుఙ్క్తే; పార్శ్వస్థోఽన్యో వ్యుత్పిత్సుర్మూకవచ్చేష్టావిశేషజ్ఞస్తజ్జ్ఞాపనే ప్రవృత్తమిమం జ్ఞాత్వాఽనుగతస్తజ్జ్ఞాపనాయ ప్రయుక్తమిమం శబ్దం శ్రుత్వా అయం శబ్దస్తదర్థబుద్ధిహేతురితి నిశ్చినోతీతి కార్యార్థ ఏవ వ్యుత్పత్తిరితి నిర్బన్ధో నిర్నిబన్ధనః, అతో వేదాన్తాః పరినిష్పన్నం పరంబ్రహ్మ తదుపాసనఞ్చాపరిమితఫలం బోధయన్తీతి తన్నిర్ణయఫలో బ్రహ్మవిచారః కర్తవ్యః.

మరొకవిధముగను శబ్దార్థములకుగల సంబంధమును తెల్సికొనుట సులభము. ఒకడు మరొకనితో నీ తండ్రి సుఖముగ నున్నాడని దేవదత్తునకు చెప్పుమని చేతిసంజ్ఞతో తెల్పగా, వాడు, మాటలతో చెప్పును. ప్రక్కనయున్న మరొకడు దానిని తెలియగోరి మూగవానివలె చేసంజ్ఞనెరిగినవాడగుటచే దానిని దేవదత్తునికి తెల్పుటకై పోవుచున్నారని యెరిగి వానితోగూడ పోయి దేవదత్తునికి తెల్పుటకై చెప్పిన వాక్యమును విని, యీశబ్దము యర్థమును తెల్పునని నిశ్చయించుకొనును.

కావున శబ్దములన్నియును కార్యమునే తెల్పునవనెడి నియమము లేదు. కావున ఉపనిషత్తులు పరినిష్పన్నమైన (కార్యముకాని) పరబ్రహ్మమును, అపరిమితఫలమునిచ్చు బ్రహ్మోపాసనమునున్ను తెలియజేయునవి. కావున బ్రహ్మస్వరూపమును నిర్ణయించునదగు బ్రహ్మవిచారము చేయదగినదే.

కార్యార్థత్వేఽపి వేదస్య బ్రహ్మవిచారః కర్తవ్య ఏవ. కథమ్? 'ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః', 'సోఽన్వేష్టవ్యస్స విజిజ్ఞాసితవ్యః', 'విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత', 'దహరోఽస్మిన్నన్తర ఆకాశస్తస్మిన్యదన్తస్తదన్వేష్టవ్యం తద్వావ విజిజ్ఞాసితవ్యమ్', 'తత్రాపి దహ్రం గగనం విశోకస్తస్మిన్ యదన్తస్తదుపాసితవ్యమ్' ఇత్యాదిభిః ప్రతిపన్నోపాసనవిషయకార్యాధికృతఫలత్వేన 'బ్రహ్మవిదాప్నోతి పరమి'త్యాదిభిర్బ్రహ్మప్రాప్తిః శ్రూయత ఇతి బ్రహ్మస్వరూపతద్విశేషణానాం దుఃఖాసమ్భిన్నదేశవిశేషరూపస్వర్గాదివత్ రాత్రిసత్రప్రతిష్ఠావత్ అపగోరణశతయాతనా సాధ్యసాధనభావవచ్చ కార్యోపయోగితయైవ సిద్ధేః.

ఒకవేళ వేదము కార్యమునే తెల్పునని యంగీకరించినను, బ్రహ్మవిచారము ఆవశ్యకమే.'ఆత్మావాఽరే ద్రష్టవ్యశ్శ్రోతవ్యో మన్తవ్యో నిదిధాసితవ్యః' (బృ.4-4-5) పరమాత్మ చూడ, విన, తలప తగినవాడు, అనియు, 'సోఽన్వేష్టవ్యస్సవిజిజ్ఞాసితవ్యః' (ఛా.8-7-1) అతడే వెనుక విచారింపతగినవాడు. అనియు, 'విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత' (బృ.6-4-21) తెల్సికొని ఉపాసించునది, అనియు, 'దహరోఽస్మిన్నన్తర ఆకాశస్తస్మిన్యదన్తస్తదన్వేష్టవ్యం తద్వావ విజిజ్ఞాసితవ్యమ్'(ఛా.8-1-1) ఈ లోపలను దహరాకాశమనగా బ్రహ్మము కలదు. దానిలో నుండునది యెద్దియో అదియే అవగా నాతని కల్యాణగుణసముదాయమే వెదకతగినది. అదియే విచారింపతగినది, అనియు, 'తత్రాపి దహ్రం గగనం విశోకస్తస్మిన్ యదన్తస్తదుపాసితవ్యమ్' (తై.నా.10) అనుదానిలోగూడ దుఃఖసంపర్కములేని దహరాకాశము కలదు. దానిలో నేదికలదో యని ఉపాసింపవలసినదనియు, నీమొదలగు శ్రుతులచేత

బ్రహ్మోపాసనరూపమగు కార్యము విధింపబడుచున్నది. మఱియు నట్టి యుపాసనమును అనుష్ఠించిన వానికి కల్గు ఫలముగా, 'బ్రహ్మవిదాప్నోతి పరమ్' (తై.ఆ.1) బ్రహ్మము నుపాసించువాడు పరమాత్మను పొందుచున్నాడని బ్రహ్మప్రాప్తి విన్పించుచున్నది. అందుచే బ్రహ్మస్వరూపమును దాని విశేషణములను అనగా కల్యాణగుణములు మొదలగునవిగూడ ఆ కార్యమునకే (ఉపాసనమునకే)ఉపయోగించునవని . యేర్పడుచున్నది. ఉదా:- పూర్వ మీమాంసమున స్వర్గాదులు, రాత్రిసత్రప్రతిష్ఠాదులు, అపగోరణమునకైన శతయాతనలు మొదలగునవి యెట్లు కార్యమునకై ఉపయోగించుచున్నవో అట్లే, ప్రకృతమునను ఎఱుగునది. [విధివాక్యమున చెప్పబడినదాని ఫలస్వరూపము అర్థవాదమున చెప్పబడుటకలదు. ఎట్లన, జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత' స్వర్గము కోరువాడు జ్యోతిష్టోమయాగమును చేయునది, అను విధిలో చెప్పబడిన స్వర్గముయొక్క విశేషములు 'యస్మిన్నోష్ణం న శీతం నారతిః' దేనియందు వేడి, చలి లేదో, అరతి (ఉల్లాసము) లేకపోవుట లేదో, అను నర్థవాదముచే నిరూపింపబడినది. ఇట్లే, 'రాత్రీరుపేయాత్' రాత్రిసత్రమున చేయునది, అను విధివాక్యమున చెప్పబడిన రాత్రిసత్రముయొక్క ఫలము 'ప్రతితిష్ఠన్తి హ వా ఏతే య ఏతా రాత్రీరుపయన్తి' ఈరాత్రిసత్రమును చేయువాడు ప్రతిష్ఠను పొందుచున్నాడను, అర్థవాదమున చెప్పబడినది. ఇట్లే 'తస్మాద్బ్రాహ్మణాయ నాపగురేత' కావున బ్రాహ్మణుని పైకి చేయి మొదలగునవి యెత్తగూడదు, అనగా కొట్టగూడదు అను దానిచే నిషేధింపబడిన అపగోరణమునకు 'యోపగురాతే శతేన యాతయేత్' ఎవ్వడు పైకిచేయియెత్తునో వానికి నూరు యాతనలు(బాధలు) గల్గును, అని అర్థవాదమున ఫలము చెప్పబడినది.]

గామానయేత్యాదిష్వపి వాక్యేషు న కార్యార్థే వ్యుత్పత్తిః, భవదభిమతకార్యస్య దుర్నిరూపత్వాత్, కృతిభావభావి కృత్యుద్దేశ్యం హి భవతః కార్యమ్. కృత్యుద్దేశ్యత్వఞ్చ కృతికర్మత్వమ్. కృతికర్మత్వఞ్చ కృత్యా ప్రాప్తుమిష్టతమత్వమ్, ఇష్టతమఞ్చ సుఖం వర్తమానదుఃఖస్య తన్నివృత్తిర్వా. తత్రేష్టసుఖాదినా పురుషేణ స్వప్రయత్నాదృతే యది తదసిద్ధిః ప్రతీతా, తతః ప్రయత్నేచ్ఛుః ప్రవర్తతే పురుష ఇతి న క్వచిదపీచ్ఛావిషయస్య కృత్యధీనసిద్ధిత్వమన్తరేణ కృత్యుద్దేశ్యత్వం నామ కిఞ్చిదప్యుపలభ్యతే. ఇచ్ఛా విషయస్య ప్రేరకత్వఞ్చ ప్రయత్నాధీనసిద్ధిత్వమేవ, తత ఏవ ప్రవృత్తేః. న చ పురుషానుకూలత్వం కృత్యుద్దేశ్యత్వం పురుషానుకూల యత సుఖమేవ పురుషానుకూలం. న చ దుఃఖ నివృత్తే : పురుషానుకూలత్వం; సుఖం తత్ప్రతికూలం దుఃఖమితిహి సుఖ దుఃఖయోస్స్వరూప వివేకః. దుఃఖస్య ప్రతికూలతయా తన్నివృత్తిరిష్టా భవతి, నానుకూలతయా. అనుకూల ప్రతికూలాన్వయ విరహే స్వరూపేణావస్థితి దుఃఖనివృత్తిః, అతస్సుఖవ్యతిరిక్తస్య క్రియాదేరనుకూలత్వం నసంభవతి. న సుఖార్థతయా తస్యాప్యనుకూలత్వం, దుఃఖాత్మకత్వాత్తస్య. సుఖార్థతయాఽపి తదుపాదానేచ్ఛామాత్రమేవ భవతి.

'గామానయ',గోవును తోలుకొని రమ్ము, ఇత్యాది విధ్యర్థక వాక్యములుగూడ కార్యమునే తెల్పుచుండలేదు. కావున శబ్దములు కార్యమునే తెల్పునవని చెప్పతగదు. ఏలనన, వారంగీకరించిన కార్యమిట్టిదని నిరూపింప శక్యముకాదు. ఎట్లనిన, కృతిభావభావి [కృతి యనగా మనకు లోనగలిగెడు ప్రయత్నము అనగా పూనిక. దాని భావమనగా నది కల్గుట. అది కల్గిన వెంటనే కల్గునది కృతిభావభావి. ఇట్టిదై కృతికి ఉద్దేశ్యమగునది అనగా ప్రయత్నముచే నుద్దేశింపబడునది కృతిభావభావి కృత్యుద్దేశ్యమనబడును.] కృత్యుద్దేశ్యము కార్యము అనికదా వారు చెప్పుదురు. కృత్యుద్దేశ్యమనగా కృతికి కర్మమగునది. కృతికి కర్మమగుటయనగా కృతిచేత (ప్రయత్నముచేసి) పొందుటకు మిక్కిలి యిష్టమైయుండుట. మిక్కిలి యిష్టమగునది సుఖమును, దుఃఖము కలదానికి ఆ దుఃఖముపోవుటయును. సుఖాదికమును గోరెడి పురుషుడు తన ప్రయత్నమునగాని యది సిద్ధింపదని తోచిన వెంటనే ప్రయత్నము చేయగోరి ప్రవర్తించుచున్నాడు. కావున తానుకోరినది తన ప్రయత్నమున సిద్ధింపతగియుండుటకంటె కృత్యుద్దేశ్యత్వమనునది మరేదియును కన్పడదు. ఇచ్ఛావిషయమగు (కోరబడు) దానికిగల ప్రేరకత్వమనునదియును (ప్రవర్తింపజేయునదియగుట) ప్రయత్నించినచో, సిద్ధింపతగియుండుటయే. ఆ మాత్రమునవనే ప్రవృత్తికల్గుచున్నదిగదా. కృత్యుద్దేశ్యత్వమనగా పురుషున కనుకూలమై యుండుట యనియును

చెప్పతగదు. పురుషున కనుకూలమగునది సుఖమేగాని వేరొకటికాదు. దుఃఖనివృత్తి (దుఃఖము కల్గకుండుట) పురుషున కనుకూలముగాదు. సుఖదుఃఖముల స్వరూపమును పురుషున కనుకూల ప్రతికూలమగుటయే కదా. దుఃఖము ప్రతికూలముగాన నది నివర్తించుట (లేకపోవుట) యిష్టమగుచున్నదే గాని, దుఃఖనివృత్తి అనుకూలమగుట వలనకాదు. అనుకూల ప్రతికూలములు లేకుండగా, తనస్వరూపమున తానుండుటయేగదా దుఃఖనివృత్తియనబడును. కావున సుఖముతప్ప క్రియ (పని) మొదలగునది ఏదియును అనుకూలమగుట సందర్భింపదు. క్రియ మొదలగునవి దుఃఖ (కష్ట)రూపముగానేయున్నవిగాన, సుఖముకొరకైనందునను అది అనుకూలమని చెప్పుటకుగూడ నవకాశములేదు. సుఖము కొఱకగుటచే దానిని జరిగించుటకు కోరిక మాత్రము కల్గును.

న చ కృతిం ప్రతి శేషిత్వం కృత్యుద్దేశ్యత్వమ్, భవత్పక్షే శేషిత్వస్యానిరూపణాత్. న చ పరోద్దేశప్రవృత్తకృతివ్యాప్త్యర్హత్వం శేషత్వమితి తత్ప్రతిసమ్బన్ధీ శేషిత్వవగమ్యతే; తథా సతి కృతేరశేషత్వేన తాం ప్రతి తత్సాధ్యస్య శేషిత్వాభావాత్. న చ పరోద్దేశప్రవృత్త్యర్హతాయాశ్శేషత్వేన పరశ్శేషీ; ఉద్దేశ్యత్వస్యైవ నిరూప్యమాణత్వాత్. ప్రధానస్యాపి భృత్యోద్దేశప్రవృత్త్యర్హత్వ దర్శనాచ్చ. ప్రధానస్తు భృత్యపోషణేఽపి స్వోద్దేశేన ప్రవర్తత ఇతి చేన్న; భృత్యోఽపి హి ప్రధానపోషణే స్వోద్దేశేనైవ ప్రవర్తతే. కార్యస్వరూపస్యైవానిరూపణాత్ కార్యప్రతిసమ్బన్ధీ శేషః, తత్ప్రతిసమ్బన్ధీ శేషిత్యప్యసఙ్గతమ్, నాపి కృతిప్రయోజనత్వం కృత్యుద్దేశ్యత్వమ్, పురుషస్య కృత్యారమ్భప్రయోజనమేవ హి కృతిప్రయోజనమ్. స చేచ్ఛావిషయః. తస్మాదిష్టత్వాతిరేకి కృత్యుద్దేశ్యత్వానిరూపణాత్కృతిసాధ్యతాకృతిప్రధానత్వరూపం కార్యం దుర్నిరూపమేవ.

కృత్యుద్దేశ్యత్వమనగా కృతికి శేషియై యుండుట యనియును చెప్పతగదు. మీ మతమున శేషిత్వమనగా నిట్టిదని నిరూపింపశక్యముకాదు. ఏలనన, మరొకదాని నుద్దేశించి చేసిన ప్రయత్నముతో చేరియుండునది శేషము, ఆ యుద్దేశింపబడినది శేషి యన్నచో, నిట్లు శేషమగుట కృతికి సందర్భింపదుగాన, నట్టికృతిచే సాధింపబడ వలసినది ఆ కృతికి శేషియగుటయును సందర్భింపదు. మరొకదాని యుద్దేశ్యమున ప్రవర్తింపదగినది శేషము, ఆ మరొకటి శేషి, అనుటయును సరికాదు. ఉద్దేశ్యమనగా నిట్టిదనిగదా నిరూపింపవలసియుండును. భృత్యుని కొఱకు ప్రవర్తింపదగియుండుట ప్రధానుడగు ప్రభువునకుగూడ కలదు. ప్రధానుడగు ప్రభువు భృత్యుని పోషించుటయందు తనకొఱకే ప్రవర్తించు నంటివేని, భృత్యుడుగూడ ప్రభువున కుపకరించుటయందు తనకొఱకే ప్రవర్తించును. కార్యమిట్టిదని నిరూపింపక, కార్యముతో సంబంధించియుండునది శేషము. దానికి సంబంధించి యుండునది శేషియని చెప్పుటగూడ తగదు.

కృత్యుద్దేశ్యత్వమనగా కృతికి ప్రయోజనమగుటయును కాదు. పురుషుడు కృతిని ఆరంభించుటకు ప్రయోజనమగునదియే కృతికి ప్రయోజనము. అది ఇచ్ఛావిషయమే అనగా కోరబడునదే.

కావున ఇష్టమగుటకంటె కృతికి ఉద్దేశ్యమగుటయనునది వేరొకటని నిరూపింపశక్యము కాదుగాన, కృతిచే (ప్రయత్నముచే) సాధింపదగినదగుటయు కృతికి ప్రధానమగుటయును కార్యత్వమని నిరూపింపశక్యముకాదు.

నియోగస్యాపి సాక్షాదిషివిషయభూతసుఖదుఃఖనివృత్తిభ్యామన్యత్వాత్తత్సాధనతయైవేష్టత్వం, కృతిసాధ్యత్వఞ్చ. అత ఏవ హి తస్య క్రియాతిరిక్తతా, అన్యథా క్రియైవ కార్యం స్యాత్. స్వర్గకామపదసమభివ్యాహారానుగుణ్యేన లిఙ్గాదివాచ్యం కార్యం స్వర్గాదిసాధనమేవేతి క్షణభఙ్గికర్మాతిరేకి స్థిరం స్వర్గసాధనమపూర్వమేవ కార్యమితి స్వర్గసాధనతోల్లేఖేనైవ హ్యపూర్వవ్యుత్పత్తిః. అతః ప్రథమమనన్యార్థతయా ప్రతిపన్నస్య కార్యస్య అనన్యార్థత్వనిర్వహణాయ అపూర్వమేవ పశ్చాత్స్వర్గసాధనం భవతీత్యుపహాస్యమ్; స్వర్గకామపదాన్వితకార్యాభిధాయిపదేన ప్రథమమప్యనన్యార్థతానభిధానాత్. సుఖదుఃఖనివృత్తితత్సాధనేభ్యోఽన్యస్య అనన్యార్థస్య కృతిసాధ్యతాప్రతీత్యనుపపత్తేశ్చ. అపి చ కిమిదం నియోగస్య ప్రయోజనత్వమ్? సుఖవన్నియోగస్యాప్యనుకూలత్వమేవేతి చేత్ కిం నియోగస్సుఖమ్? సుఖమేవ హ్యనుకూలమ్. సుఖవిశేషవన్నియోగాపరపర్యాయం విలక్షణం సుఖాన్తరమితి చేత్, కిం తత్ర ప్రమాణమితి వక్తవ్యమ్? స్వానుభవశ్చేత్, న; విషయవిశేషానుభవసుఖవన్నియోగానుభవసుఖమిదమితి భవతాఽపి నానుభూయతే. శాస్త్రేణ నియోగస్య పురుషార్థతయా ప్రతిపాదనాత్ పశ్చాత్తు భోక్ష్యత ఇతి చేత్ కిం తన్నియోగస్య పురుషార్థత్వవాచి శాస్త్రమ్? న

తావల్లౌకికం వాక్యమ్, తస్య దుఃఖాత్మకక్రియావిషయత్వాత్, తేన సుఃఖాదిసాధనతయైవ కృతిసాధ్యతామాత్రప్రతిపాదనాత్. నాపి వైదికమ్, తేనాపి స్వర్గాదిసాదనతయైవ కార్యస్య ప్రతిపాదనాత్ నాపి నిత్యనైమిత్తికశాస్త్రమ్, తస్యాపి తదభిధాయిత్వం స్వర్గకామవాక్యస్థాపూర్వవ్యుత్పత్తిపూర్వకమితి ఉక్తరీత్యా తేనాపి సుఖాదిసాధనకార్యాభిధానమవర్జనీయమ్ నియతైహికఫలస్య కర్మణోఽనుష్ఠితస్య ఫలత్వేన తదానీమనుభూయమానాన్నాద్యారోగతాదివ్యతిరేకేణ నియోగరూపసు ఖానుభవానుపలబ్ధేశ్చ నియోగస్సుఖమిత్యత్ర న కిఞ్చన ప్రమాణముపలభామహే అర్థవాదాదిష్వపి స్వర్గాదిసుఖప్రకారకీర్తనవన్నియోగరూపసుఖప్రకార కీర్తనం భవతామపి న దృష్టచరమ్

నియోగము (అపూర్వము= అదృష్టము) కూడ, [స్వర్గాదిప్రాప్తికై అనుష్ఠింపబడు జ్యోతిష్టోమాదులు క్రియారూపములు. అవి యెంతవరకు అనుష్ఠింపబడునో, అంతవరకే అవియుండును, తరువాత నశించును ఇట్లుండ, కాలాంతరమున స్వర్గభోగాదుల నిచ్చునదేదియనగా నట్టి కర్మములాచరింపబడునపుడు వానినుండి యపూర్వమనబడు నొక శక్తి పుట్టుననియు, నది నశింపదనియు, దానివలన నట్టి కర్మానుష్ఠానము నొనర్చినవానికి స్వర్గభోగాదులు కల్గునని పూర్వమీమాంసకులు చెప్పుదురు. దీనినే నైయాయికులు అదృష్టమందురు. దీనిని కర్మఫలము నిచ్చునట్టిదానినిగా విశిష్టాద్వైతులంగీకరింపరు. 'ఫలమత ఉపపత్తేః' అనుసూత్రమున సర్వేశ్వరుడే కర్మానుష్ఠానమువలన సంతోషించి ఫలము నిచ్చునని ఆచార్యులవారు ప్రతిపాదింపబోవుచున్నారు. సాక్షాత్తుగ నిచ్ఛావిషయమగు సుఖముకంటెను దుఃఖనివృత్తికంటెను వేరైనదిగాన, నది సుఖమునకు దుఃఖనివృత్తికిని సాదనమగుటవలననే ఇష్టమైనదియును కృతిసాధ్యమై (ప్రయత్నముచేసి సంపాదింపవలసినదై) నదియునని యెఱుగునది అందుచేతనేగదా ఆ వినియోగము క్రియకంటెను వేరైనది అట్లు కాకున్న, క్రియయే కార్యము (అపూర్వము) కావలెను ఎట్లన్నను, 'జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత' అను విధివాక్యములో 'యజేత' అనెడి లిజ్ (విధ్యర్థక క్రియాప్రత్యయము) కార్యమును తెల్పును 'స్వర్గకామః' అనుపదము లేకపోయినచో, యాగమే కార్యము కావలసివచ్చును. 'స్వర్గకామః' అనెడి పదముండుటచేత నా కార్యము స్వర్గసాధనమని యేర్పడును ఐనచో జ్యోతిష్టోమమనెడి కర్మము (హోమముచేయుట మొ.) స్వల్పకాలమునకే ముగియును. స్వర్గమో, పురుషునికి మరణానంతరము కల్గవలసినది కావున నీ కార్యమనునది అపూర్వము (అదృష్టము) అని స్వర్గసాధనముగనే తెలియబడుచున్నది.

ఈ అపూర్వము మొదట ప్రధానముగనే తోచునుగాన తర్వాతను ప్రధానముగనే యుండుటకై తనను సంపాదించుకొనువానికి తానే స్వర్గమును సమకూర్చి యిచ్చుననిగూడ చెప్పుదురు. ఇది వవ్వదగినమాట స్వర్గకామ పదముతో జేరిన కార్యమును చెప్పెడి పదము యజేత అనునది మొదటకూడ అనన్యార్థము (ప్రధానము) అని తెలియజేయుటలేదు.సుఖమైనను దుఃఖనివృత్తియైనను నీరెంటికిని సాధనమైనను కాక అన్యార్థముకానిది అనగా మరొక్కదాని కొఱకై కానిది కృతిసాధ్యముగా తోచుట సంభవింపదు.

మరియు, నియోగము ప్రయోజనమగుట యవగానేమి? సుఖమువలె నియోగము గూడ ననుకూలముగ నుండుటయే యన్నచో, నియోగమే సుఖమా? సుఖమేకదా అనుకూలమైనది? అట్లుగాక, సుఖవిశేషమువలెనే నియోగమనుపేరుగలదిగూడనొక విధమైనసుఖమన్నచో, నందులకేమి ప్రమాణమో చెప్పవలసియున్నది వాయనుభవమే యన్నచో, విషయవిశేషముల ననుభవించుటచే కల్గెడి సుఖమువలె నియోగము ననుభవించుటచే కల్గిన సుఖమిదియని నీవు గూడ ననుభవించుటలేదు. శాస్త్రము నియోగమును పురుషార్థముగ చెప్పుచున్నదిగాన, నీదేహావసానమున నది యనుభవింపబడగలదియన్నచో, నియోగము పురుషార్థమని చెప్పెడి శాస్త్రమేది? లౌకికవాక్యముకాదు. అది దుఃఖస్వరూపమగు క్రియను గూర్చినది. సుఖాదిసాధనముగాను, ప్రయత్నము

చేయవలసినదని మాత్రమే తెల్పును. వైదికవాక్యముగూడ దానిని గూర్చిన ప్రమాణముకాదు. అదియును స్వర్గాదిసాధనముగనే ప్రయత్నముచే సాధింపదగినదనియే తెల్పును. నిత్యనైమిత్తిక కర్మముల విధించు స్మృతిశాస్త్రముగూడ ప్రమాణము కాదు. అది అపూర్వమును తెల్పుట 'స్వర్గకామో యజేత' అనువాక్యము అపూర్వమును తెల్పుటను బట్టియేగాన అది యాతావునవలె నిచ్చటను సుఖాదిసాధనముగానే తెల్పబడును. అదియే సుఖముగ తెల్పబడదు. ఐహికఫలమును తప్పక ఇచ్చునట్టి కర్మమునాచరించుటచే దానికి ఫలముగ అన్నాదికమైనను రోగశాంతి మొదలగునదైనను కన్పడుచున్నదేగాని అపూర్వమనెడి సుఖమనుభవింపబడుచున్నట్లు కనబడుటలేదు. కావున నియోగము సుఖమనుటకు ప్రమాణము ఒక్కదానినైనను జూడనేరము. అర్థవాదాదులలో గూడ స్వర్గాదిసుఖమునుగూర్చి చెప్పియున్నట్లు నియోగమనెడి సుఖమునుగూర్చి చెప్పియుండుటను మీరును చూచియుండ లేదు.

అతో విధివాక్యేష్వపి ధాత్వర్థస్య కర్తృవ్యాపారసాధ్యతామాత్రం శబ్దానుశాసనసిద్ధమేవ లిఙ్గాదేర్వాచ్యమిత్యధ్యవసీయతే. ధాత్వర్థస్య చ యాగాదేరగ్న్యాదిదేవతాన్తర్యామిపరమపురుషసమారాధనరూపతాసమారాధితాత్పరమపురుషాత్ ఫలసిద్ధిశ్చేతి 'ఫలమత ఉపపత్తే'రిత్యత్ర ప్రతిపాదయిష్యతే. **అతో** వేదాన్తాః పరినిష్పన్నం పరం బ్రహ్మ బోధయన్తీతి బ్రహ్మోపాసనఫలానన్త్యం స్థిరత్వఞ్చ సిద్ధమ్. చాతుర్మాస్యాదికర్మస్వపి కేవలస్య కర్మణః క్షయిఫలత్వోపదేశాదక్షయ్యఫలశ్రవణం 'వాయుశ్చాన్తరిక్షఞ్చైత దమృత'మిత్యాదివదాపేక్షికం మన్తవ్యమ్. అతః కేవలానాం కర్మణామల్పాస్థిరఫలత్వాత్బ్రహ్మజ్ఞానస్యచఅనన్తస్థిరఫలత్వాత్తన్నిర్ణయఫలో బ్రహ్మవిచారారమ్భో యుక్త ఇతిస్థితమ్. ||1|| (ఇతి జిజ్ఞాసాధికరణమ్.)

కావున విధివాక్యములలోనుండు విధ్యర్థకక్రియాపదముచే తెల్పబడునది యేమనగా, దాని ధాతువుచే తెల్పబడు కార్యము కర్తయొక్క ఉద్యమముచే సాధింపబడునదగుటయే ఇట్లు వ్యాకరణశాస్త్రమునను సిద్ధమగుచున్నది. (కాని అది మీమాంసకులు జెప్పునట్లు అపూర్వముకాదు.) ధాతువుచే తెల్పబడెడి యాగాదిరూపమగు కార్యము అగ్న్యాదిదేవతలకంతర్యామియగు పరమపురుషునికి సంతసమైనదనియు దాని ననుష్ఠించుటచే సంతసించిన పరమపురుషుని వలననే ఫలము సిద్ధించుననియును 'ఫలమత ఉపపత్తేః' అను సూత్రమున ప్రతిపాదింపబడును. కావున కర్మఫల మిచ్చుటకై అపూర్వమును కల్పించుకొన నక్కరలేదు.

కావున వేదాన్తములు సిద్ధవస్తువగు పరబ్రహ్మమును తెల్పునుగాన, బ్రహ్మోపాసనపు ఫలము అనంతమనియును సిద్ధమైనది.

కేవల (పరమపురుషార్థముగ నాచరింపబడని) కర్మలఫలము అనిత్యమని శ్రుతులే చెప్పుచున్నవిగాన, చాతుర్మాస్యయాగపు ఫలము అక్షయమని చెప్పుటకు తాత్పర్యము మిగిలిన కర్మముల ఫలములకంటె దానిఫలము కొంచె మెక్కువకాలముండునదని తెల్పుటయే. ఉదా:- 'వాయుశ్చాన్తరిక్షం చైతదమృతమ్' వాయువును ఆకాశమును నాశము లేనివి అను తావునవలె ప్రకృతముననను ఎరుగునది.

ఇట్లు కర్మములు అల్పఅస్థిరఫలములగుటచే, బ్రహ్మజ్ఞాన మనంతస్థిరఫలమగుట వలనను, బ్రహ్మమును బాగుగ తెల్సికొనుటయే ఫలముగాగల బ్రహ్మవిచారము ఆరంభింపవలసినదేయని యేర్పడెను.

జిజ్ఞాసాధికరణము ముగిసెను. 1.

2. జన్మాద్యధికరణమ్. 1-1-2

కింపునస్తద్బ్రహ్మ యజ్జిజ్ఞాస్యముచ్యతే ఇత్యత్రాహ---

అవ:- ఇట్లు విచారింపవలసినదిగా పూర్వసూత్రమున విధింపబడిన బ్రహ్మమెట్టిదనిన,

2. జన్మాద్యస్య యతః. 1-1-2.

టీ:-అస్య = ఈ ప్రపంచమునకు, జన్మాది = సృష్ట్యాదులు, యతః = దేనినుండియో (అదియే బ్రహ్మ)

తా:-ఈ పరిదృశ్యమానమగు జగత్తునకు సృష్టిస్థితిలయములు దేనినుండి కల్గెనో అదియే బ్రహ్మము.

జన్మాదీతి సృష్టిస్థితిప్రలయమ్. తద్గుణసంవిజ్ఞానో బహువ్రీహిః. అస్య- అచిన్త్యవివిధవిచిత్రరచనస్య నియతదేశకాలఫలభోగ బ్రహ్మాదిస్తమ్బపర్యన్తక్షేత్రజ్ఞమిశ్రితస్య జగతః, యతః- యస్మాత్సర్వేశ్వరాత్ నిఖిలహేయప్రత్యనీకస్వరూపాత్సత్యసఙ్కల్పాత్ జ్ఞానానన్దాద్యనన్తకల్యాణగుణాత్ సర్వజ్ఞాత్ సర్వశక్తేః పరమకారుణికాత్ పరస్మాత్పుంసః సృష్టిస్థితిప్రళయాః ప్రవర్తన్తే తద్బ్రహ్మేతి సూత్రార్థః.

సూత్రమునందుండు 'జన్మాది'అనుపదముచే సృష్టిస్థితిలయములు చెప్పబడుచున్నవి. ఈ పదము తద్గుణసంవిజ్ఞానబహువ్రీహిసమాసము గలది [బహువ్రీహిసమాసము రెండు విధములు. 1.తద్గుణసంవిజ్ఞాన బహువ్రీహి. 2. అతద్గుణసంవిజ్ఞానబహువ్రీహి. తద్గుణసంవిజ్ఞానబహువ్రీహి యెట్టిదనినను, లంబకర్ణః మొదలగునవి. లంబకర్ణమ్ ఆనయ = వ్రేలాడుచున్న చెవులు గలవానినితెమ్ము అనినచో వాడు వచ్చునప్పుడు వ్రేలాడుచున్న చెవులుగూడ వానితో వచ్చునుగాన, నిది తద్గుణసంవిజ్ఞానబహువ్రీహి యనబడును. 'చిత్రగుః' మొదలగునవి, అతద్గుణసంవిజ్ఞానబహువ్రీహి. చిత్రగుమ్ ఆనయ = చిత్రములైన ఆవులగలవానిని తెమ్ము అనునప్పుడు ఆవులు వానితో రానక్కరలేదు. వాడుమాత్రము వచ్చిన చాలును. కావున నిది అతద్గుణసంవిజ్ఞానబహువ్రీహి అనబడును. ప్రకృతమున జన్మము మొదలుగాగల స్థితిప్రళయములులేగాక జన్మగూడ బ్రహ్మముతో నన్వయించునుగాన నిదియును తద్గుణసంవిజ్ఞానబహువ్రీహి.] 'అస్య' అనగా అచింత్యవివిధవిచిత్రరచనతో గూడుకొనియున్నట్టియు, నియతములగు దేశకాలఫలభోగములతో గూడుకొనియున్నట్టియు, బ్రహ్మాదిస్తంబపర్యంతముండు జీవులతోగూడి యున్న యీ జగత్తుయొక్క జన్మస్థితిలయములు 'యతః' అనగా హేయగుణరహితుడును, సత్యసంకల్పుడును, జ్ఞానానందాద్యనంతకల్యాణగుణాకరుడును, సర్వజ్ఞుడును, పరమకారుణికుడు, పరుడునగు నేపురుషునిచే కల్గుచున్నవో, అట్టివాడు బ్రహ్మమని యీ సూత్రము జెప్పుచున్నది.

'భృగుర్వై వారుణిః వరుణం పితరముపససార అధీహి భగవో బ్రహ్మ' ఇత్యారభ్య 'యతో వా ఇమాని భూతాని జాయన్తే యేన జాతాని జీవన్తి యత్ప్రయన్త్యభిసంవిశన్తి తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మే'తి శ్రూయతే. తత్ర సంశయః- కిమస్మాద్వాక్యాద్బ్రహ్మ లక్షణతః ప్రతిపత్తుం శక్యతే న వేతి? కిం ప్రాప్తమ్? న శక్యమితి. న తావజ్జన్మాదయో విశేషణత్వేన బ్రహ్మ లక్షయన్తి. అనేకవిశేషణ వ్యావృత్తత్వేన బ్రహ్మణోఽనేకత్వప్రసక్తేః. విశేషణత్వం హి వ్యావర్తకత్వమ్. నను దేవదత్తశ్శ్యామో యువా లోహితాక్షస్సమపరిమాణ ఇత్యత్ర విశేషణబహుత్వేఽప్యేక ఏవ దేవదత్తః ప్రతీయతే. ఏవమన్యత్రాప్యేకమేవ బ్రహ్మ భవతి. నైవమ్; తత్ర ప్రమాణాన్తరేణైక్య ప్రతీతేరేకస్మిన్నేవ విశేషణానాముపసంహారః. అన్యథా తత్రాపి వ్యావర్తకత్వేనానేకత్వమపరిహార్యమ్. అత్ర త్వనేనైవ విశేషణేన లిలక్షయిషితత్వాత్ బ్రహ్మణః ప్రమాణాన్తరేణైక్యమనవగతమితి వ్యావర్తకభేదేన బ్రహ్మబహుత్వమవర్జనీయమ్.

తైత్తిరీయులు ఈవిషయమునుగూర్చి "భృగుర్వై వారుణిః వరుణం పితరముపససార అధీహి భగవో బ్రహ్మేతి" అని ప్రారంభించి "యతో వా ఇమాని భూతాని జాయంతే యేన జాతాని జీవంతి యత్ప్రయన్త్యభి సంవిశన్తి తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మేతి" (తై.భృ.1) అనగా వరుణుని కుమారుడగు భృగువు తండ్రివద్దకుపోయి, బ్రహ్మమునుగూర్చి యుపదేశింపుమని ప్రార్థింపగా, బ్రహ్మాదిస్తంబపర్యంతమున్ను సకలభూతములు ఎవనినుండి పుట్టి, జీవించుచు, అంతమున నెవ్వనిలో ప్రవేశించుచున్నవో, వానిని బ్రహ్మముగా నెఱుగుమని ఉపదేశించెనని చదువుచున్నారు. ఈ వాక్యమున నొక సంశయము గల్గుచున్నది.

శంక- 'యతో వా ఇమాని భూతాని' అను వాక్యమువలన బ్రహ్మమును లక్షణపూర్వకముగ తెల్సికొనుట యనగా బ్రహ్మమిట్టిదని లక్షణముతో నెఱుగుట శక్యమగునా? కాదా?

పూర్వపక్షము- ఈ వాక్యముచే బ్రహ్మమును లక్షణపూర్వకముగ నెఱుగుట యశక్యము. ఏలనన, ఈ వాక్యమున జెప్పబడిన జన్మాదులు బ్రహ్మమునకు విశేషణములుగాన, నవి బ్రహ్మను లక్షణపూర్వకముగ తెల్పనేరవు. జన్మస్థితినాశములనబడు విశేషణములనేకములుగాన, వానిలో నొక్కొక్క విశేషణము ఒక్కొక్క బ్రహ్మముచొప్పున ననేక బ్రహ్మముల నేర్పఱచును. విశేషణములు వ్యావర్తకములుగదా! అనగా విశేషణములకు విశేష్యమును తజ్జాతీయములగు నితరవస్తువులనుండి వేరుపఱచుటగదా స్వభావము.

ఐనచో నల్లని, యౌవనము, ఎఱ్ఱనికండ్లు కలవాడును సమపరిమాణుడగు దేవదత్తుడను నపుడు, నల్లని యౌవనముగల మొదలగు విశేషణము లనేకములైనను, నవియొక్కదేవదత్తునే తెల్పుచున్నవిగదా! అట్లే ప్రకృతమునను జగజ్జన్మస్థితికారణుడు, మొదలగు ననేకవిశేషణములైనను, నవి ఒక్కబ్రహ్మమునే తెల్పుచున్నవని శంకింపతగదు. ఏలనన, దేవదత్తుడొక్కడేయని ప్రమాణాంతరములవలన ననగా ప్రత్యక్షాదిప్రమాణములవలన తెలియునుగాన ఆ యొక్కనియందే ఈవిశేషణములన్నియును ప్రవర్తించుచున్నవని నిశ్చయింపవచ్చును. అట్లుగానిచో, నచటగూడ, విశేషణములు వ్యావర్తకములగుటచే ననేకదేవదత్తులనే తెల్పవలసివచ్చును. ప్రకృతముననో, ఈ విశేషణములచే లక్షణపూర్వకముగ తెల్పవలసిన బ్రహ్మము ప్రమాణాంతరముచేత, ననగా ప్రత్యక్షప్రమాణముచేత నొక్కటియేయని తెలియబడుచుండలేదు. కావున విశేషణములనేకములగుటచే అనేక బ్రహ్మములు కావలసియుండుట తప్పదు.

బ్రహ్మశబ్దైక్యాదన్యత్రాప్యైక్యం ప్రతీయత ఇతి చేన్న, అజ్ఞాతగోవ్యక్తేర్జిజ్ఞాసోః పురుషస్య ఖణ్డో ముణ్డః పూర్ణశృఙ్గో గౌరిత్యుక్తే గోపదైక్యేఽపి ఖణ్డత్వాదివ్యావర్తకభేదేన గోవ్యక్తిబహుత్వప్రతీతేర్బ్రహ్మవ్యక్తయోఽపి బహ్వ్యస్స్యుః. అత ఏవ లిలక్షయిషితే వస్తున్యేషాం విశేషణానాం సమ్భూయ లక్షణత్వమప్యనుపపన్నమ్. నాప్యుపలక్షణత్వేన లక్షయన్తి. ఆకారాన్తరాప్రతిపత్తేః. ఉపలక్షణానామేకేనాకారేణ ప్రతిపన్నస్య కేనచిదాకారాన్తరేణ ప్రతిపత్తిహేతుత్వం హి దృష్టం- యత్రాయం సారసస్స దేవదత్తకేదార ఇత్యాదిషు. నను చ 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మే'తి ప్రతిపన్నాకారస్య జగజ్జన్మాదీన్యుపలక్షణాని భవన్తి.నఇతరేతరప్రతిపన్నాకారాపేక్షత్వేన ఉభయోర్లక్షణవాక్యయోరన్యోన్యాశ్రయణాత్. అతో న లక్షణతో బ్రహ్మ ప్రతిపత్తుం శక్యత ఇతి.

ఇచట, బ్రహ్మశబ్దము ఏకవచనమున ప్రయోగింపబడుటచే నిది బ్రహ్మమొక్కటి యనియే తెల్పుచున్నదనియును శంకింపతగదు. ఉదా:-గోవునెన్నడును చూచియుండనివానితో 'ఖణ్డో ముణ్డః పూర్ణశృంగో గౌః' = మొండి బోడినిండు కొమ్ముల ఆవు అని చెప్పగనే గౌః అను శబ్దము ఏకవచనముననున్నందునను అనగా నొక్క గోవ్యక్తినే తెల్పునదైన, ఖండత్వాది విశేషణములకుగల భేదమునుబట్టి గోవ్యక్తులనేకములని వానికి తోచునుగదా. అట్లే ప్రకృతమునను బ్రహ్మశబ్దము ఏకవచనమున నున్నను, విశేషణములకుగల భేదమును బట్టి బ్రహ్మములనేకములని తెలియవచ్చును.

మరియు లక్షణపూర్వకముగ తెలియ నుద్దేశింపబడిన బ్రహ్మమునకీ జన్మాదులన్నియునుజేరి యొక ఉపలక్షణమగుటయును అసంభవము. [లక్షణములు విశేషణములనియు ఉపలక్షణములనియు రెండువిధములు- 'నల్లనివాడు దేవదత్తుడు' అనినచో, నల్లదనము దేవదత్తుని నెల్లప్పుడు నాశ్రయించి యుండునదేగాన, నిది విశేషణమనబడును. 'ఈ సారసపక్షి వ్రాలియున్నదే దేవదత్తుని పొలము' అనునపుడు సారసపక్షి సర్వకాలముల యందు ఆపొలముననుండక కొంతకాలమే యుండునుగాన నాపొలమునకు సారసపక్షి ఉపలక్షణము.] ఏలనన, బ్రహ్మమునకు జగజ్జన్మాదులకు కారణమగుటయనెడి యాకారముతప్ప, మఱొక యాకారమున్నట్లు వీనిచే కన్పింపబడదు. ఒక ఆకారమున తెలియబడిన దానిని, వేఱొక ఆకారమున తెల్సికొనుటకు ఉపలక్షణము పనికివచ్చును. ఉదా:-ఈ సారసపక్షి యెచటనున్నదో, అది దేవదత్తుని పొలము, అనుచోట పొలముయొక్క

ఆకారము (పొలమనగా నెట్టిదియో) తెల్పినతర్వాతగదా, సారసపక్షితో సంబంధమును కల్గియుండుటయనెడి ఉపలక్షణము దేవదత్తునిదగుట యనెడి మరొక ఆకారమును తెలియజేయుచున్నది.

ఐనచో 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' అను శ్రుతివాక్యముచే సత్య,జ్ఞాన,అనంతస్వరూపమగు బ్రహ్మము అని యిట్లు తెలియజేయబడిన ఆకారముగల బ్రహ్మమునకు జన్మాదులు అనగా జగజ్జన్మస్థితి మొదలగు కారణములగు నీ యుపలక్షణములు గానవచ్చునే? యని శంకింపరాదు. ఏలనన, 'యతో వా ఇమాని భూతాని జాయన్తే' అనునది యెట్లు లక్షణవాక్యమో, అట్లే 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' అనునదియును లక్షణవాక్యమే గాన, నీరెంటికిని అన్యోఽన్యాశ్రయదోషము కల్గును. ఎట్లన, 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' యనువాక్యమున తెల్పబడిన సత్యత్వాద్యాకారము ఉపలక్షణమగుటకు పైనజెప్పిన ప్రకారము వేఱొక ఆకారము కావలసియుండుము గాన, జన్మాదులనే యట్టి ఆకారమునుగా నన్వయింపవలయును. మఱియునట్టి జన్మాదులుగూడ ఉపలక్షణములే గాన, నవియట్టివగుటకుగాను వానికి మఱియొకఆకారము గావలసియుండును. అట్టిఆకారమునుగాను సత్యత్వాదికము నన్వయింపవలెను. ఇదియే అన్యోఽన్యాశ్రయదోషము. కాన, నీవాక్యము బ్రహ్మమును లక్షణపూర్వకముగ తెల్పనేరదనిన,

ఏవం ప్రాప్తేఽభిధీయతే- జగత్సృష్టిస్థితిప్రళయైరుపలక్షణభూతైర్బ్రహ్మ ప్రతిపత్తుం శక్యతే. న చ ఉపలక్షణోపలక్ష్యాకార వ్యతిరిక్తాకారాన్తరాప్రతిపత్తేర్బ్రహ్మాప్రతిపత్తిః. ఉపలక్ష్యం హ్యనవధికాతిశయబృహత్ బృంహణఞ్చ; బృహతేర్ధాతోస్తదర్థత్వాత్. తదుపలక్షణభూతాశ్చ జగజ్జన్మస్థితిలయాః. యతో యేన యదితి ప్రసిద్ధవన్నిర్దేశేన యథాప్రసిద్ధిజన్మాదికారణమనూద్యతే. ప్రసిద్ధిశ్చ 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయమ్, తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి, తత్తేజోఽసృజత' ఇత్యేకస్యైవ సచ్ఛబ్దవాచ్యస్య నిమిత్తోపాదానరూపకారణత్వేన; తదపి 'సదేవేదమగ్ర ఏకమేవాసీ'దిత్యుపాదానతాం ప్రతిపాద్య, అద్వితీయమిత్యధిష్ఠాత్రన్తరం ప్రతిషిధ్య 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి, తత్తేజోఽసృజత' ఇత్యేకస్యైవ ప్రతిపాదనాత్. తస్మాద్యన్మూలా జగజ్జన్మస్థితి లయాస్తద్బ్రహ్మేతి జన్మస్థితిలయాస్వనిమిత్తోపాదానభూతం వస్తు బ్రహ్మేతి లక్షయన్తి. జగన్నిమిత్తోపాదానతాక్షిప్తసర్వజ్ఞత్వ సత్యసంకల్పత్వవిచిత్రశక్తిత్వాద్యాకారబృహత్త్వేన ప్రతిపన్నం బ్రహ్మేతి చ జన్మాదీనాం తథాప్రతిపన్నస్య లక్షణత్వేన నాకారాన్తరా ప్రతిపత్తిరూపానుపపత్తిః.

సిద్ధాన్తము:- జగత్తుయొక్క సృష్టిస్థితిసంహారముల ను ఉపలక్షణముగాగొని బ్రహ్మమును తెల్సికొనవచ్చును. ఉపలక్షణాకారమునకంటెను ఉపలక్షింపబడు వస్తువుయొక్క అకారముకంటెనున్ను వేఱగు మరియొక ఆకారమెద్దియును తెలియరానందున, నీ వాక్యమువలన బ్రహ్మము తెలియవచ్చుటలేదని చెప్పతగదు. ఏలనన, నీ యుపలక్షణములచే తెలియబడు బ్రహ్మము మితిలేని అతిశయముగల గొప్పతనము గలదియు, గొప్ప శక్తిగలదియును. బ్రహ్మశబ్దము బృహతిధాతువువలన నేర్పడినదగుటచే నిట్లు తెలియుచున్నది. జగత్తుయొక్క జన్మస్థితిలయములట్టి బ్రహ్మమునకు ఉపలక్షణభూతములు. శ్రుతివాక్యము ఏదో, దేనినుండియో, దేనిచేతనో, అని యిట్లు బ్రహ్మమునొక ప్రసిద్ధవస్తువుగ నిర్దేశించుటచే నట్టి ప్రసిద్ధికనుగుణముగ జన్మాదికారణమనువదింప బడుచున్నది. అది యెట్లనిన, "సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయం తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత" (తై.అ.1) అనుచోట సత్ అనబడున దొక్కటే నిమిత్తోపాదానకారణ రూపమైనదిగా తెల్పబడుటవలన నట్టి ప్రసిద్ధికలదు. ఏలననిన, 'సదేవేదమగ్ర ఏకమేవాసీత్' సృష్టికిపూర్వమీ పరిదృశ్యమాన మగు జగత్తు సత్తనబడుచు నొక్కటి గానుండెను. అనుటచే బ్రహ్మము ఉపాదానకారణమగుటను ప్రతిపాదించి, తర్వాత అద్వితీయం = రెండవది లేనిది అనుటచే వేరొక నియామకుడు లేకుండుటను తెల్పి, తర్వాత 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత' అది ప్రజలను సృజించుటకై అనేకముగ నగుదునని తలచి తేజస్సును సృజించెను, అనుటచే నొక్కటియే వస్తువును ప్రతిపాదించుచున్నది.

కావున జన్మస్థితిలయములు దేనిమూలకములో నది బ్రహ్మము అన్నందున, జన్మస్థితిలయములు తమకు నిమిత్తోపాదానకారణమగు వస్తువగు బ్రహ్మమును తెల్పుచున్నవి. అట్లు జగత్తునకు నిమిత్తోపాదానకారణములుగా నుండుటచే నూహింపబడిన సర్వజ్ఞత్వ, సత్యసంకల్పత్వ, విచిత్రశక్తిమత్త్వాద్యాకారములతో గొప్పదిగ బ్రహ్మము తెలియవచ్చుచున్నది. కావుననట్లు తెలియబడు బ్రహ్మమునకు జన్మాదులు లక్షణములగుటచే నీచోట నాకారాంతరము తెలియరాదనెడి అనుపపత్తి లేనేలేదు.

జగజ్జన్మాదీనాం విశేషణతయా లక్షణత్వేఽపి న కశ్చిద్దోషః. లక్షణభూతాన్యపి విశేషణాని స్వవిరోధివ్యావృత్తం వస్తు లక్షయన్తి, అజ్ఞాతస్వరూపే వస్తున్యేకస్మిన్ లిలక్షయిషితేఽపి పరస్పరావిరోధ్యనేకవిశేషణలక్షణత్వం న భేదమాపాదయతి. విశేషణానామేకాశ్రయతయా ప్రతీతేరేకస్మిన్నేవోపసంహారాత్. ఖణ్డత్వాదయస్తు విరోధాదేవ గోవ్యక్తిభేదమాపాదయన్తి. అత్ర తు కాలభేదేన జన్మాదీనాం న విరోధః. 'యతో వా ఇమాని భూతాని జాయన్త' ఇత్యాది కారణవాక్యేన ప్రతిపన్నస్య జగజ్జన్మాదికారణస్య బ్రహ్మణస్సకలేతరవ్యావృత్తం స్వరూపమభిధీయతే. 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ' ఇతి. తత్ర సత్యపదం నిరుపాధికసత్తాయోగి బ్రహ్మ ఆహ. తేన వికారాస్పదమచేతనం తత్సంసృష్టశ్చేతనశ్చ వ్యావృత్తః. నామాన్తరభజనార్హావస్థాన్తరయోగేన తయోర్నిరుపాధికసత్తాయోగరహితత్వాత్. జ్ఞానపదం నిత్యాసఙ్కుచితజ్ఞానైకాకారమాహ. తేన కదాచిత్సఙ్కుచితజ్ఞానత్వేన ముక్తా వ్యావృత్తాః. అనన్తపదం దేశకాలవస్తుపరిచ్ఛేదరహితం స్వరూపమాహ. సగుణత్వాత్స్వరూపస్య స్వరూపేణ గుణైశ్చానన్త్యమ్. తేన పూర్వపదద్వయవ్యావృత్తకోటిద్వయవిలక్షణాస్సాతిశయస్వరూపస్వగుణా నిత్యాః వ్యావృత్తాః, విశేషణానాం వ్యావర్తకత్వాత్. తతః 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మే'త్యనేన వాక్యేన జగజ్జన్మాదినావగతస్వరూపం బ్రహ్మ సకలేతరవస్తువిసజాతీయమితి లక్ష్యత ఇతి నాన్యోఽన్యాశ్రయణమ్. అతస్సకలజగజ్జన్మాదికారణం నిరవద్యం సర్వజ్ఞం సత్యసంకల్పం సర్వశక్తి బ్రహ్మ లక్షణతః ప్రతిపత్తుం శక్యత ఇతి సిద్ధమ్.

జన్మాదులు విశేషములుగా బ్రహ్మమునకు లక్షణమగు పక్షమున దోషము లేదు. విశేషణములు లక్షణభూతములైనను, నవి తమతో విరోధించునట్టి యాకారమునకంటె వేరగు ఆకారముగల వస్తువును తెల్పుచున్నవి. ఎన్నడును తెల్పియుండని వస్తువును జూపవలసివచ్చినప్పుడు పరస్పరము విరోధింపని అనేక విశేషణములు లక్షణమగుచో, నచటనవి వస్తుభేదమును కల్గజేయవు. విశేషణములు ఒకవస్తువు నాశ్రయించి యుండునవిగను తెలియవచ్చునవిగాన, నవియన్నియును నొక్కవస్తువును తెల్పుటయందే ముగించును. ఐనచో ఖండత్వముణ్డత్వాదులన్ననో, పరస్పరము విరుద్ధములైనవగుటచే వానిలో నొక్కొక్కటియు భిన్నమగు గోవును తెల్పుచున్నది. ప్రకృతముననో, జన్మస్థితిలయములకు కాలభేదము ఉండుటను బట్టి విరోధమే లేదు.

'సత్యం జ్ఞానం అనన్తం బ్రహ్మ' అనిశ్రుతివాక్యము, 'యతో వా ఇమాని భూతాని జాయన్తే' ఇత్యాది కారణవాక్యమువలన తెలియవచ్చునదియు జగజ్జన్మాదికారణభూతమునునగు బ్రహ్మముయొక్క స్వరూపము తదితరములగు సకలవస్తువులయొక్క స్వరూపములకంటెను విలక్షణమైనదని తెల్పుచున్నది. ఎట్లనిన, అందు 'సత్యం' అనుపదము బ్రహ్మము ఎట్టి ఉపాధిని (నిమిత్తమును) అపేక్షింపని సత్తగలదని తెల్పుచున్నది. అందుచే బ్రహ్మము వికారాస్పదమగు నచేతనపదార్థముకంటెను, దానితో కూడుకొని యుండు జీవునికంటెనున్ను వేరైనదని తెల్పబడెను. అవి తమను నామాన్తరమునకర్హములగువానినిగా చేయునట్టి అవస్థాంతరమును బొందునవిగాన, వేరొక యుపాధినపేక్షింపని సత్తకలవి కావు. 'జ్ఞానం' అనుపదము బ్రహ్మమెన్నడును సంకోచమును పొందనిదగు జ్ఞానమే స్వరూపముగా కలదని తెల్పుచున్నది. అందుచే ముక్తు లొకప్పుడు సంకోచమును పొందిన జ్ఞానము కలవారగుటచే బ్రహ్మము వారికంటెనువేరైనదని తెల్పబడెను. 'అనంతం' అనుపదము బ్రహ్మము దేశకాలవస్తుపరిచ్ఛేదములు లేని స్వరూపము గలదని తెల్పుచున్నది. స్వరూపము గుణముతో కూడినదగుటచే స్వరూపమునుబట్టియు గుణములను బట్టియును బ్రహ్మము అనంతమైనది. కావున, సత్యం, జ్ఞానం అనెడి విశేషణములచే వేరుచేయబడిన

బద్ధాత్మలకంటెను ముక్తాత్మలకంటెనున్ను విలక్షణులును, స్వాతిశయస్వరూపగుణములు గలవారునునగు నిత్యులకంటెనున్ను బ్రహ్మము విలక్షణమైన దనియిందుచే తెల్పబడెను. విశేషణములు వ్యావర్తకములుగదా! కావున జగజ్జన్మాదికారణముగ తెల్పబడిన బ్రహ్మము ఈ వాక్యముచే స్వేతరసమస్తవస్తువిలక్షణమైనదిగ తెల్పబడు చున్నది. కావున నీ తావున అన్యోఽన్యాశ్రయదోషము లేదు. కావున ఈ సమస్తప్రపంచముయొక్కయును జన్మాదులకు కారణభూతమును, దోషరహితమును, సర్వజ్ఞమును, సత్యసంకల్పమును, సర్వశక్తియును నగు బ్రహ్మము సలక్షణముగ తెలియశక్యమని సిద్ధమగుచున్నది.

యే తు నిర్విశేషవస్తు జిజ్ఞాస్యమితి వదన్తి, తన్మతే 'బ్రహ్మజిజ్ఞాసా', 'జన్మాద్యస్య యత' ఇత్యసఙ్గతం స్యాత్; నిరతిశయబృహత్ బృంహణఞ్చ బ్రహ్మేతి నిర్వచనాత్. తచ్చ బ్రహ్మ జగజ్జన్మాదికారణమితి వచనాచ్చ. ఏవముత్తరేష్వపి సూత్రగణేషు సూత్రోదాహృతశ్రుతిగణేషు చ ఈక్షణాద్యన్వయదర్శనాత్ సూత్రాణి సూత్రోదాహృతశ్రుతయశ్చ న తత్ర ప్రమాణమ్. తర్కశ్చ సాధ్యధర్మావ్యభిచారిసాధనధర్మాన్వితవస్తువిషయత్వాన్న నిర్విశేషవస్తుని ప్రమాణమ్. జగజ్జన్మాదిభ్రమో యతః, తద్బ్రహ్మేతి స్వోత్ప్రేక్షాపక్షేఽపి న నిర్విశేషవస్తుసిద్ధిః. భ్రమమూలమజ్ఞానమ్, అజ్ఞానసాక్షి బ్రహ్మేత్యభ్యుపగమాత్. సాక్షిత్వం హి ప్రకాశైకరసతయైవోచ్యతే. ప్రకాశత్వం తు జడాద్వ్యావర్తకం స్వస్య పరస్య చ వ్యవహారయోగ్యతాపాదనస్వభావేన భవతి. తథా సతి సవిశేషత్వమ్. తదభావే ప్రకాశతైవ న స్యాత్. తుచ్ఛతైవ స్యాత్. (ఇతి జన్మాద్యధికరణమ్) ||2||

- అద్వైతమత విమర్శనము -

వేదాన్తశాస్త్రమున తెలియగోరినది నిర్విశేషవస్తువని వాదించునట్టి అద్వైతుల మతమున బ్రహ్మమును తెలియగోరుటయు, బ్రహ్మము జగజ్జన్మాదులకు కారణమగుటయు నిదంతయు నసంగతమగును. ఎట్లన, బ్రహ్మమనగా, అంతకుమించినదేదియును లేనట్టి మహత్త్వముగలదియు, గొప్పశక్తిగలదియు, ననిగదా! బ్రహ్మశబ్దముయొక్క అవయవార్థమునుబట్టి తెలియుచున్నది. మరియు బ్రహ్మము జగత్తునకు జన్మస్థితి లయములను కల్గజేయునట్టిదనిగదా యీ సూత్రమున చెప్పబడుచున్నది. ఇట్లే యికమీద రాబోవు సూత్రము లందును ఆయా సూత్రములక్రింద నుదహరింపబడిన శ్రుతులయందును బ్రహ్మము ఈక్షణాదులు కలదిగ తెల్పబడినందున, సూత్రములుగాని వానిక్రిందనుదహరింపబడిన శ్రుతివాక్యములుగాని అద్వైతులు చెప్పునట్టి నిర్విశేషవస్తువును నిరూపించెడి ప్రమాణములు కాదగవని తెలియుము. సాధింపబడు ధర్మములు లేనిదిగనుండక సాధనధర్మములతో కూడియుండునట్టి వస్తువును గూర్చినదైనందున తర్కమున్ను అట్టి నిర్విశేషవస్తువువిషయమై ప్రమాణము కాదగదు. ఒకవేళవారు 'దేనినుండి జగజ్జన్మాదిరూపమగు భ్రమము కల్గుచున్నదో, అది బ్రహ్మము' అని తమకు తోచినట్లు చెప్పినను, నిర్విశేషవస్తువు సిద్ధింపదు. ఏలననిన, భ్రమమునకు మూలభూతమైనది యజ్ఞానము. ఐనచో బ్రహ్మము అజ్ఞానమునకు సాక్షియనిగదా వారంగీకరించుచున్నారు. ప్రకాశైకస్వరూపముగా నుండునదిగదా సాక్షియనబడుచున్నది. ప్రకాశమనగా, జడపదార్థాదులకంటెను వేరైనదై తననుగాని యితరపదార్థము లను గాని వ్యవహారయోగ్యములైనవానినిగా చేయునది యనుట. అట్టిదగుచో, నదిసవిశేషవస్తువే అదట్టిదికాకున్న నది తెలియరానిదేయగును. అందుచేనది కుందేటికొమ్మువలె తుచ్ఛమేకావలసివచ్చును.

జన్మాద్యధికరణము ముగిసెను. 2

3. శాస్త్రయోనిత్వాధికరణమ్ 1-1-3

జగజ్జన్మాదికారణం బ్రహ్మ వేదాన్తవేద్యమిత్యుక్తమ్, తదయుక్తమ్; తద్ధి న వాక్యప్రతిపాద్యమ్, అనుమానేన సిద్ధేః- ఇత్యాశఙ్క్యాహ--

అవ:-జగజ్జన్మాదులకు కారణభూతమగు బ్రహ్మము, వేదాన్తశాస్త్రములవలన తెలియదగినదని యింతకు పూర్వము ప్రతిపాదింపబడెనుగాని అట్లు చెప్పుట యుక్తముగాదు. ఏలనన, బ్రహ్మము శాస్త్రవాక్యముచేతనే ప్రతిపాదింప తగినదికాదు. అనుమానముచేగూడ నది సిద్ధమగుచున్నదిగదా! ఇట్లు శంకింపగా, నట్టి శంకను పరిహరించుటకై-

3. శాస్త్రయోనిత్వాత్. 1-1-3

టీ:- **శాస్త్రయోనిత్వాత్** = బ్రహ్మము శాస్త్రముచేతనే తెల్పదగినదగుటచే

తా:- బ్రహ్మము శాస్త్రప్రమాణముచేతనే తెలుపదగినది.

శాస్త్రం యస్య యోనిః-కారణం ప్రమాణమ్; తచ్ఛాస్త్రయోని, తస్య భావశ్శాస్త్రయోనిత్వమ్, తస్మాద్బ్రహ్మజ్ఞానకారణత్వాచ్ఛాస్త్రస్య తద్యోనిత్వం బ్రహ్మణః. అత్యన్తాతీన్ద్రియత్వేన ప్రత్యక్షాదిప్రమాణావిషయతయా బ్రహ్మణశ్శాస్త్రైకప్రమాణకత్వాదుక్తస్వరూపం బ్రహ్మ 'యతో వా ఇమాని భూతానీ'త్యాదివాక్యం బోధయత్యేవేత్యర్థః

శ్రీ.భా:- సూత్రార్థము:- శాస్త్రయోని యనగా 'శాస్త్రం యస్య యోనిః' అను విగ్రహమును బట్టి శాస్త్రం=శాస్త్రము, యస్య=దేనికి, యోనిః=కారణమో అనగా ప్రమాణమో అది శాస్త్రయోని యనబడును. అట్లు అది శాస్త్రప్రమాణము చేతనే తెల్సికొనబడదగినదిగా నుండుటను శాస్త్రయోనిత్వమందురు. బ్రహ్మమిట్టిదగుటచే దీనిని తెల్పుకొనుటకు తగిన ప్రమాణము శాస్త్రమే. బ్రహ్మము ఇంద్రియగోచరమగు పదార్థము కాదు. కావున, నది శాస్త్రముచేతనే తెల్సికొనతగినది. కావున నిట్టి బ్రహ్మమును 'యతో వా ఇమాని భూతాని' ఇత్యాది శాస్త్రవాక్యమే తెలియజేయునది.

నను శాస్త్రయోనిత్వం బ్రహ్మణో న సమ్భవతి ప్రమాణాన్తరవేద్యత్వాద్బ్రహ్మణః. అప్రాప్తే తు శాస్త్రమర్థవత్. కిం తర్హి తత్ర ప్రమాణమ్? న తావత్ప్రత్యక్షమ్. తద్ధి ద్వివిధమ్, ఇన్ద్రియసమ్భవం యోగసంభవం చేతి. ఇన్ద్రియసమ్భవఞ్చ బాహ్యసమ్భవమాన్తరసమ్భవం చేతి ద్విధా. బాహ్యేన్ద్రియాణి విద్యమానసన్నికర్షయోగ్యస్వవిషయబోధజననానీతి న సర్వార్థసాక్షాత్కారతన్నిర్మాణసమర్థపురుషవిశేషవిషయబోధజననాని. నాప్యాన్తరమ్, ఆన్తరసుఖదుఃఖాదివ్యతిరిక్తబహిర్విషయేషు తస్య బాహ్యేన్ద్రియానపేక్షప్రవృత్త్యనుపపత్తేః. నాపి యోగజన్యమ్, భావనాప్రకర్షపర్యన్తజన్మనస్తస్య విశదావభాసత్వేఽపి పూర్వానుభూతవిషయస్మృతిమాత్రత్వాన్న ప్రామాణ్యమితి కుతః ప్రత్యక్షతా? తదతిరిక్తవిషయత్వే కారణాభావాత్, తథా సతి తస్య భ్రమరూపతా. నాప్యనుమానం విశేషతో దృష్టం సామాన్యతో దృష్టం వా; అతీన్ద్రియే వస్తుని సమ్బన్ధావధారణవిరహాన్న విశేషతో దృష్టమ్. సమస్తవస్తుసాక్షాత్కారతన్నిర్మాణసమర్థపురుషవిశేషనియతం సామాన్యతో దృష్టమపి న లిఙ్గముపలభ్యతే.

-పూర్వపక్షము-

నైయాయికుడు-బ్రహ్మమిట్టిదని తెలియజేయునది శాస్త్రమేయగుట అసంభవము. ఏలనన, ప్రమాణాంతరములచేగూడ బ్రహ్మమును తెల్సికొనవచ్చును. ఇతరప్రమాణములతో దేని చేతనుగూడ బ్రహ్మమును తెల్సికొనలేక పోయినచోగదా, శాస్త్రముచేతనే తెల్సికొనశక్యమని చెప్పవచ్చును.

మీమాంసకుడు- శాస్త్రేతరములగు ప్రమాణములలో బ్రహ్మమున్ను తెల్పునట్టి ప్రమాణమేది? అది ప్రత్యక్షమా? ప్రత్యక్షము బ్రహ్మమును తెల్పనేరదు. ఏలనన, ప్రత్యక్షము రెండువిధములు, 1.ఇంద్రియసంభవము, 2. యోగసంభవము. అందులో 1. ఇంద్రియసంభవము బాహ్య ఆంతర ఇంద్రియసంభవమని రెండువిధములు. చక్షురాది బాహేంద్రియములు సృష్టిలోనున్నవియు దగ్గరగనుండునవియునగు విషయములను మాత్రము తెల్పును కావున సర్వపదార్థములను సాక్షాత్కరించుటయేగాక, వానిని నిర్మించుటయందుగూడ సమర్థుడగు పరమపురుషుని తెల్పుటకవి యెట్లు సమర్థములు? ఆంతరింద్రియమగు నంతఃకరణమో అంతరములగు సుఖదుఃఖాదులకంటె వేరగు బాహ్యవిషయములను తెల్పునపుడది చక్షురాదిబాహ్యేంద్రియములేక వానియందు ప్రవర్తింపనేరదు. యోగసంభవప్రత్యక్షమనగా యోగమువలన కల్గెడి ప్రత్యక్షము, బ్రహ్మమిట్టిదని తెల్పునట్టి ప్రమాణము కానేరదు. భావించగా కల్గెడి యోగసంభవప్రత్యక్షము తేటగా ప్రత్యక్షమువలె కనబడుచున్నను, పూర్వము తెలుసుకొనబడిన

దానిని మరల తలచుటయేగాన, నది ప్రమాణము అనగా తెలియనిదానిని తెల్పునది కాదు. ఇట్లుండ, నది ప్రత్యక్షమెట్లు కాగలదు. పూర్వము తెల్పియున్న దానికంటె వేరొకదానియందట్టి యోగసంభవప్రత్యక్షము కల్గుటకు తగిన హేతువు (ఇంద్రియసంబంధము) గూడ కానబడదు. అట్టి హేతువు లేకున్నను అద్ది కల్గుచో, నది భ్రమయే యని చెప్పతగును.

మరియు, విశేషముతోదృష్టముగాని సామాన్యతోదృష్టముగాని యగుననుమానముసహితము బ్రహ్మమిట్టిదని తెలియజేయునట్టి ప్రమాణముగానేరదు. ఏలనన, ఇంద్రియగోచరముగానట్టి వస్తువునందు సంబంధమును నిశ్చయించుట యసంభవముగాన, విశేష తో దృష్టమగు హేతువు సంభవింపదు. మరియు, సర్వపదార్థములను ప్రత్యక్షముగా తెల్పికొనుటకును దానిని నిర్మించుటకునుగూడ సమర్థుడగు పరమపురుషునియందు నియతముగా నుండెడి సామాన్యతోదృష్టమగు హేతువుగూడ గన్పడదు. [తాను పూర్వము చూచియున్న హేతువుచే సాధ్యమును సాధించునెడను విశేషతోదృష్టము. తాను పూర్వము చూచియున్న దానిజాతిలో చేరినదానిబట్టి సాధించునెడను సామాన్యతోదృష్టము. ఎట్లన్నను, తాను పూర్వమొక గోవునుజూచియుండి తోకమాత్రము కన్పించుటచే నా గోవు ఉన్నదని యూహించును. ఇచ్చట విశేషతోదృష్టము-తాను వంటయిల్లు మొదలగువానిలో పొగనుచూచినపుడెల్ల నిప్పును చూచుచుండుటచే కొండమీదను పొగను జూచి అచట నిప్పుగలదని యూహించును. అయితే తానుచూచిన పొగలలో నొకటియును నీ పొగ కాకపోయినను ఆ జాతికిచెందినదగుటచే నిప్పుఉండవలెనని యూహించును. ఇచ్చట సామాన్యతోదృష్టము.]

నను చ జగతః కార్యత్వం తదుపాదానోపకరణసమ్ప్రదాన ప్రయోజనాభిజ్ఞకర్తృకత్వవ్యాప్తమ్. అచేతనారబ్ధత్వం జగతశ్చైకచేతనాధీనత్వేన వ్యాప్తమ్. సర్వం హి ఘటాదికార్యం తదుపాదానోపకరణసంప్రదాన ప్రయోజనాభిజ్ఞకర్తృకం దృష్టమ్. అచేతనారబ్ధమరోగం స్వశరీరమేకచేతనాధీనఞ్చ. సావయవత్వేన జగతః కార్యత్వమ్. ఉచ్యతే- కిమిదమేకచేతనాధీనత్వమ్? న తావత్తదాయత్తోత్పత్తిస్థితిత్వమ్. దృష్టాన్తో హి సాధ్యవికలస్స్యాత్. న హ్యరోగం స్వశరీరమేకచేతనాయత్తోత్పత్తిస్థితి, తచ్ఛరీరస్య భోక్తౄణాం భార్యాదిసర్వచేతనానామదృష్టజన్యత్వాత్తదుత్పత్తిస్థిత్యోః. కిఞ్చ శరీరావయవినస్స్వావయవసమవేతతారూపా స్థితిరవయవసంశ్లేషవిశేషవ్యతిరేకేణ న చేతనమపేక్షతే. ప్రాణనలక్షణా తు స్థితిః పక్షత్వాభిమతే క్షితిజలధిమహీధరాదౌ న సమ్భవతీతి పక్షసపక్షానుగతామేకరూపాం స్థితిం నోపలభామహే. తదాయత్తప్రవృత్తిత్వం తదధీనత్వమితి చేత్ అనేకచేతనసాధ్యేషు గురుతరరథశిలామహీరుహాదిషు వ్యభిచారః; చేతనమాత్రాధీనత్వే సిద్ధసాధ్యతా.

నైయాయికుడు- జగత్తు అనేకావయవములు గలదిగాన, దానియందు కార్యత్వము కలదు. కార్యమనగా చేయబడునది. అట్టిదొక కర్తను కలదై యుండును. ఆ కర్త కార్యమునకు ఉపాదానమేదియో ఉపకరణమేదియో, సంప్రదానమేదియో, ప్రయోజనమేదియో, వీనినన్నిటిని యెరిగినవాడై యుండవలెను. [ఉపాదానమనగా కుండకు మన్నువంటి కారణము. ఉపకరణములు పనిముట్లు, సంప్రదానమనగా ఆ కార్యము ఎవనికొఱకో వాడు ఆకార్యమునకు భోక్తయనుట.] కాగా, కార్యత్వమనెడి హేతువు ఇట్టి కర్తకలదియగుట యనెడి సాధ్యమును సంపాదించును. లోకమున కుండ మొదలగు కార్యములు ఇట్టి కర్తకలవిగనే కన్పడుచున్నది. ఇదికాక, జగత్తున అచేతనారబ్ధము అనగా అచేతనవస్తువుయొక్క వికారమగుట కలదు. అచేతనారబ్ధమైనదెల్ల నొక చేతనునకు అధీనముగా నుండునట్లు కన్పడుచున్నది. కావున జగత్తునందుండెడి అచేతనారబ్ధత్వము ఏకచేతనాధీనత్వమును (ఒకచేతనునకు అధీనమై యుండుటను) సాధించును. కావున నీ రెండుహేతువులు ప్రకృతమున కలవే యనిన,

మీమాంసకుడు- చెప్పెదను. ఒకచేతనున కధీనమైయుండుట యనగానేమి? వానికి అధీనముగానుట్టి వాని యధీనముగానే యుండుటయనరాదు. అట్లన్నచో, నీ విచ్చిన దృష్టాంతమున సాధ్యము లేకపోవును. ఎట్లన,

రోగములేనట్టి శరీరము పుట్టుటయు నుండుటయు నొకచేతనుని యధీనములుకావు. ఏలనన, ఆశరీరమువలన సుఖించెడి భార్యమొదలగు సకలచేతనుల యదృష్టమును బట్టియే ఆ శరీరము పుట్టుటయు నుండుటయు కల్గును.

మరియు, శరీరమనెడి అవయవి తన అవయవములందు సమవేతమగుటయే [తార్కికమతములో అవయవము వేరు అవయవి వేరు, ఎట్లన్న, రెండు కపాలములను (పెంకులను) చేర్చి యొక కుండగ జేయునపుడు ఆ కపాలములు అవయవములు, కుండ అవయవి. కుండగనైన తర్వాతగూడ ఆపెంకులు ఉండియేయున్నవిగాన, ఆ పెంకులనెడి అవయవములందు కుండయనెడి అవయవి కొత్తగా కల్గియున్నది. ఆ కపాలములు కుండకు ఆధారము. వాటికిని దీనికిని సంబంధము సమవాయము. ఇందు సమవాయసంబంధము చేత, కుండయనెడి అవయవి, కపాలమందున్నదికాన కుండను సమవేతమందురు. ఇట్లేశరీరముగూడ దాని అవయవములందు సమవేతమని చెప్పబడును.] శరీరముండుటయనెదవేమో, అందులకు అవయవములన్నియును చేరియుండుటయే కావలసినదిగాని, చేతనుని యపేక్ష యేమియును లేదు. ఇక శరీరము ప్రాణముతో కూడియుండుట అది నిల్చుటయని చెప్పినచో, నట్టి స్థితి ప్రకృతమున పక్షమైన (వివాదాస్పదమైన) భూమి సముద్రము పర్వతములు మొదలగు వానియందే సంభవింపదుగాన, సామాన్యముగ నన్నిటి యందుండెడి స్థితి (నిల్చియుండుట) యనునది యిట్టిదని యేర్పడకున్నది. వానికి అధీనముగా ప్రవృత్తికల్గుటయే వానికి అధీనమగుటయంటివేని, అనేకులుచేరి ప్రవర్తింపవలసిన రథములు రాళ్ళు వృక్షములు మొదలగు వానియందు వ్యభిచారము [వ్యభిచారమనగా హేతువున్నను, సాధ్యము లేకపోవుట (అనగా సాధ్యములేనిచోట హేతువుండుట యనియర్థము.) ప్రకృతమున అచేతనవస్తువులచే కల్గుటయనెడి హేతువు పర్వతాదుల యందున్నను, ఒక చేతనుని యధీనమైయుండుటయనెడి సాధ్యములేదుగాన నిచట వ్యభిచారమనబడు దోషము కలదు.] కల్గును. సామాన్యముగ ప్రవృత్తియంతయు చేతనునికి మాత్రము అధీనమైయుండుట సాధ్యమన్నచో, సిద్ధసాధ్యము [ఇప్పటికి సిద్ధమైన అంశమే గాన, నది సాధింపనక్కఱలేదనుట. ఎట్లన్నను, అచేతనములనేక చేతనాధీనములైయుండుటను మీమాంసకులుగూడ నంగీకరించిరి.] ప్రసక్తించును.

కిఞ్చ-ఉభయవాదిసిద్ధానాం జీవానామేవ లాఘవేన కర్తృత్వాభ్యుపగమో యుక్తః. న చ జీవనాముపాదానాద్యనభిజ్ఞతయా కర్తృత్వాసమ్భవః, సర్వేషామేవ చేతనానాం పృథివ్యాద్యుపాదానయాగాద్యుపకరణసాక్షాత్కారసామర్థ్యాత్; యథేదానీం పృథివ్యాదయో యాగాదయశ్చ ప్రత్యక్షమీక్ష్యన్తే. ఉపకరణభూతయాగాదిశక్తిరూపాపూర్వాదిశబ్దవాచ్యాదృష్టసాక్షాత్కారాభావేఽపి చేతనానాం న కర్తృత్వానుపపత్తిః, తత్సాక్షాత్కారానపేక్షణాత్ కార్యారమ్భస్య, శక్తిమత్సాక్షాత్కార ఏవ హి కార్యారమ్భోపయోగీ. శక్తేస్తు జ్ఞానమాత్రమేవోపయుజ్యతే. న సాక్షాత్కారః. న హి కులాలాదయః కార్యోపకరణభూతదణ్డచక్రాదివత్తచ్ఛక్తిమపి సాక్షాత్కృత్య ఘటమణికాది కార్యమారభన్తే. ఇహ తు చేతనానామాగమావగతయాగాదిశక్తివిశేషాణాం కార్యారమ్భో నానుపపన్నః.

మరియు, మనముభయుల మొప్పుకొనిన జీవులనే కర్తలనుగా నంగీకరించినచో, నందు సౌలభ్యము గలదు. పూర్వము జెప్పిన ఉపాదానాదుల నెఱుగరుగాన, వారు కర్తలగుట సంభవింపదనెదవేమో, అది సరికాదు. జగత్తునకు ఉపాదానభూతములగు పృథివి మొదలగువానిని, ఉపకరణములగు యాగములనున్ను తెల్సికొనుటకు జీవుల కందరికిని సామర్థ్యముకలదు. ఉదా:- ఇప్పుడుగూడ పృథివి, యాగము మొదలగునవి ప్రత్యక్షముగ గన్పించుచున్నవి. సాధనములగు యాగాదులయందుండు నదియు, అపూర్వమనియు, అదృష్టమనియు చెప్పబడు శక్తి చేతనములందు కన్పించకపోయినను వారు కర్తలగుటకు బాధకము లేదు. కార్యము గల్గుటకు అది తెలియుటతో పనిలేదు. అట్టి శక్తిగల యాగాదులను గూర్చిన తెలివియే కావలసినది. ఆ యాగాదికమునకు ఆకార్యమును కల్గించెడి శక్తియున్నదని తోచినచాలును. ఆశక్తి మనకు కన్పించనక్కఱలేదు. ఉదా:-కుమ్మరి మొదలగు వారు తమ కార్యమునకు సాధనములగు దండము చక్రము (కర్ర, కుమ్మరిసాన) మొదలగువానిని ప్రత్యక్షముగ జూచినట్లు,

వానికిగల శక్తినిగూడ ప్రత్యక్షముగ జూచియే కుండ బాన మొదలగువానిని ఆరంభించుటలేదే? ప్రకృతమునసో, ఆగమము (శాస్త్రము) వలన యాగాదుల కిట్టి శక్తికలదని యెఱిగియున్న చేతనులు (జీవులు) కార్యము కల్గజేయుట అసంభవముకాదు.

కిఞ్చ- యచ్ఛక్యక్రియం శక్యోపాదానాదివిజ్ఞానఞ్చ. తదేవ తదభిజ్ఞకర్తృకం దృష్టమ్. మహీమహీధరమహార్ణవాది త్వశక్యక్రియమశక్యోపాదానాదివిజ్ఞానం చేతి న చేతనకర్తృకమ్. అతో ఘటమణికాదిసజాతీయశక్యక్రియశక్యోపాదానాదివిజ్ఞానవస్తు గతమేవ కార్యత్వం బుద్ధిమత్కర్తృపూర్వకత్వసాధనే ప్రభవతి. కిఞ్చ- ఘటాదికార్యమనీశ్వరేణాల్పజ్ఞానశక్తినా సశరీరేణ పరిగ్రహవతానాప్తకామేన నిర్మితం దృష్టమితి తథావిధమేవ చేతనం కర్తారం సాధయన్నయం కార్యత్వహేతుస్సాధయిషిత పురుషసార్వజ్ఞ్యసర్వైశ్వర్యాదివిపరీతసాధనాద్విరుద్ధస్స్యాత్. న చైతావతా సర్వానుమానోచ్ఛేదప్రసఙ్గః. లిఙ్గిని ప్రమాణాన్తరగోచరే లిఙ్గబలోపస్థాపితా విపరీతవిశేషాస్తత్ప్రమాణప్రతిహతగతయో నివర్తన్తే. ఇహ తు సకలేతరప్రమాణావిషయే లిఙ్గిని నిఖిలనిర్మాణచతురే అన్వయవ్యతిరేకావగతావినాభావనియమా ధర్మాస్సర్వ ఏవావిశేషేణ ప్రసజ్యన్తే. నివర్తకప్రమాణాభావాత్ తథైవావతిష్ఠన్తే. అత ఆగమాదృతే కథమీశ్వరస్సేత్స్యతి?

మరియు, నెట్టిది చేయుటకు శక్యమో, యెట్టిదాని యుపాదానాదులను తెల్సుకొనుట శక్యమో, అట్టిదే యా యుపాదానాదుల నెఱిగినవానిచే చేయబడునదిగాను కన్పించుచున్నది. భూమి, పర్వతములు, సముద్రములు మొదలగునవి యన్ననో, చేయ శక్యముగావు. వాని యుపాదానాదులును తెలియశక్యములు గావు. కావున నవి చేతనుడు కర్తగా కలవికావు. కావున, నేపదార్థములు చేయశక్యములో, యే పదార్థముల యుపాదానాదులు తెలియశక్యములో, నట్టివగు కుండ బాన మొదలైన వానివంటి వస్తువులందుండెడి కార్యత్వమే చేతనకర్తృత్వమును సాధించును.

మరియు అనుభవమునుబట్టి చూడగా, కుండ మొదలగు కార్యపదార్థములు ఈశ్వరుడు కానివాడును, అల్పమగు తెలివియు శక్తియు గలవాడును, శరీరము ఉపకరణములు కోరిక కలవానిచే నిర్మింపబడినవిగ కన్పించుచున్నవి. కావున నీ కార్యత్వరూపమగు హేతువు అట్టిచేతనునే కర్తనుగా సాధించును. ఐనచో, నది మీరు సాధింపగోరిన పురుషుని సర్వజ్ఞత్వము సర్వైశ్వర్యము మొదలగువానిని సాధింపక, అందులకు విరుద్ధములగు గుణములను సాధించుటచే నది మీకు అనుకూలముగాదు.

ఇట్లగుచో, నన్నియనుమానములును చెడునే యన్నచో, సాధ్యవస్తువు వేరొక ప్రమాణముచేగూడ తెలియబడునేని, హేతువులనుబట్టి యూహింపబడిన విరుద్ధాంశములు ఆ ప్రమాణముచే నివారింపబడును. ప్రకృతమునసో, సాధ్యవస్తువగు సృష్టికర్త అనగా సకలనిర్మాణచతురుడు వేరొక ప్రమాణమునకు దేనికిని, విషయముగాదు. హేతువుచే గూడ మనకు నియతముగ గన్పడెడి స్వభావములన్నియు హెచ్చుతగ్గులులేక, సామాన్యముగ నతనియందుండవలసివచ్చును. వానిని నివర్తింపచేయతగిన ప్రమాణము లేకపోవుటచే నవియట్లే యుండును గాని నివర్తింపవు. కావున ఆగమము లేక ఈశ్వరుడెట్లు సిద్ధించును?

అత్రాహుః- సావయవత్వాదేవ జగతః కార్యత్వం న ప్రత్యాఖ్యాతుం శక్యతే. భవన్తి చ ప్రయోగాః- వివాదాధ్యాసితం భూభూధరాది కార్యమ్, సావయవత్వాత్, ఘటాదివత్. తథా, వివాదాధ్యాసితమవనిజలధిమహీధరాది కార్యమ్, మహత్త్వే సతి క్రియావత్త్వాత్, ఘటవత్. తనుభువనాది కార్యమ్, మహత్త్వే సతి మూర్తత్వాత్, ఘటవత్- ఇతి. సావయవేషు ద్రవ్యేష్విదమేవ క్రియతే నేతరదితి కార్యత్వస్య నియామకం సావయవత్వాతిరేకి రూపాన్తరం నోపలభామహే. కార్యత్వప్రతినియతం శక్యక్రియత్వం శక్యోపాదానాదివిజ్ఞానత్వం చోపలభ్యత ఇతి చేన్న, కార్యత్వేనానుమితేఽపి విషయే జ్ఞానశక్తీ కార్యానుమేయే ఇత్యన్యత్రాపి సావయవత్వాదినా కార్యత్వం జ్ఞాతమితి తే చ ప్రతిపన్నే ఏవేతి న కశ్చిద్విశేషః. తథా హి- ఘటమణికాదిషు కృతేషు కార్యదర్శనానుమితకర్తృగతతన్నిర్మాణశక్తిజ్ఞానః పురుషోఽదృష్టపూర్వం విచిత్రసన్నివేశం నరేన్ద్రభవనమాలోక్య అతియత్నసన్నివేశ

విశేషేణ తస్య కార్యత్వం నిశ్చిత్య తదానీమేవ కర్తుస్తజ్జ్ఞానశక్తివైచిత్ర్యమనుమినోతి. అతస్తనుభువనాదేః కార్యత్వే సిద్ధే సర్వసాక్షాత్కారతన్నిర్మాణాదినిపుణః కశ్చిత్పురుషవిశేషస్సిద్ధ్యత్యేవ.

ఇందునుగూర్చి నైయాయికులిట్లు వాదించుచున్నారు - సావయవమనగా, అవయవములతో కూడినదిగాన, జగత్తు కార్యపదార్థముకాదనుట అశక్యము. ఇందునుగూర్చి న్యాయ ప్రయోగ ములున్ను కలవు.

ప్రతిజ్ఞ- వివాదాస్పదమగు భూమి పర్వతములు మొదలగునవి కార్యపదార్థము.
హేతువు- అవయవము కలదిగాన.
ఉదా- కుండ మొదలగువానివలె.

ప్రతిజ్ఞ- వివాదాస్పదమైన భూమి సముద్రము కుండలు మొదలగునవి కార్యపదార్థము.
హేతువు- మహత్తై (పెద్దదై) కదలికకలదగుటవలన.
ఉదా- కుండవలెనే.

ప్రతిజ్ఞ- శరీరము, లోకము మొదలగునవి కార్యపదార్థము.
హేతువు- పెద్దదై ఆకార వంతములగుటవలన.
ఉదా- కుండవలెనే.

అవయవయుక్తములగు వస్తువులలో ఇది చేయబడినది అదికాదు, అని ఇట్లు కార్యత్వమును ఏర్పఱచెడి స్వరూపము, సావయవత్వమే తప్ప, మరేదియును కానరాదు. శక్యక్రియత్వము [అనగా దానిని చేయుట మనకు శక్యమైయుండుట.] [శక్యోపానాదివిజ్ఞానత్వమనగా వెనుక చెప్పబడిన ఉపాదానాదులు తెలియశక్యములై యుండుట] శక్యోపాదానాదివిజ్ఞానత్వమనునవి రెండు కార్యత్వముతో నియతముగ నుండునవిగ గన్పడుచున్నవే యన్నను, కార్యముగా మీరంగీకరించియున్న దానివిషయమైగూడ జ్ఞానశక్తులను కార్యమునుబట్టియే యూహింపవలసియున్నది. కావున మిగిలినచోటగూడ సావయవత్వమునుబట్టి కార్యత్వము తెలియబడును. కార్యత్వమునుబట్టి జ్ఞానశక్తులను తెల్సికొనవచ్చును గాన, విశేషమేదియులేదు. అదియెట్లన్న, కుండ, బాన మొదలగు కార్యపదార్థములను చూచుటచే దానిని చేసినవానికిగల శక్తి తెలివి వీనిని యూహించును. అట్లే తానెప్పుడు చూడనిదియు విచిత్రముగగట్టబడిన రాజభవనమునుచూచి దానిలో నవయవములన్నియు నొకేవిధముగ చేరియుండుటను బట్టి అది కార్యమని నిశ్చయించి అపుడే దానిని నిర్మించిన వాని జ్ఞానశక్తులను దీని వైచిత్ర్యమును ఊహించును.

కావున, శరీరము లోకములు మొదలగునవి కార్యమని యేర్పడిన వెనుక అన్నిటి నెరుగుటకు అన్నిటిని నిర్మించుటకును తగిన యొక పురుషుడు సిద్ధించుచునే యున్నాడు.

కిఞ్చ- సర్వచేతనానాం ధర్మాధర్మనిమిత్తేఽపి సుఖదుఃఖోపభోగే చేతనానధిష్ఠితయోస్తయోరచేతనయోః ఫలహేతుత్వానుపపత్తేస్సర్వకర్మానుగుణసర్వఫలప్రదానచతురః కశ్చిదాస్థేయః; వర్ధకినాఽనధిష్ఠితస్య వాస్యాదేరచేతనస్య దేశకాలాద్యనేకపరికర సన్నిధానేఽపి యూపాదినిర్మాణసాధనత్వాదర్శనాత్. బీజాఙ్కురాదేః పక్షాన్తర్భావేన తైర్వ్యభిచారాపాదనం శ్రోత్రియవేతాలానామనభిజ్ఞతావిజృమ్భితమ్. తత ఏవ సుఖాదిభిర్వ్యభిచారవచనమపి తథైవ. న చ లాఘవేనోభయవాదిసంప్రతిపన్నక్షేత్రజ్ఞానామేవ ఉద్భవాధిష్ఠాతృత్వకల్పనం యుక్తమ్. తేషాం సూక్ష్మవ్యవహితవిప్రకృష్టదర్శనాశక్తినిశ్చయాత్. దర్శనానుగుణైవ హి సర్వత్ర కల్పనా. న చ క్షేత్రజ్ఞవదీశ్వరస్యాఽశక్తినిశ్చయోఽస్తి. అతః ప్రమాణాన్తరతో న తత్సిద్ధ్యనుపపత్తిః. సమర్థకర్తృపూర్వకత్వనియతకార్యత్వహేతునా సిద్ధ్యన్ స్వాభావికసర్వార్థసాక్షాత్కారతన్నియమనశక్తిసమ్పన్న ఏవ సిధ్యతి.

మరియు, అందరు జీవులకును సుఖదుఃఖముల ననుభవించుట ధర్మాధర్మములను (పుణ్యాపాపములను) బట్టి వచ్చినదేయైనను, ఆ ధర్మాధర్మములు అచేతనములుగాన, వానిని బట్టి ఫలములనిచ్చెడి చేతనుడొకడు లేక, అవి స్వయముగ ఫలమునీయజాలవు. కావున అందరికిని వారివారి కర్మలకు తగిన అన్నిఫలములనిచ్చువాడొకడు కలడని అంగీకరింపవలసినది. ఉదా:- వడ్రంగి చేతపట్టుకొనబడక, అచేతనమగు బాడిసె మొదలగు సాధనము, పని చేయవలసిన ప్రదేశము కాలము మొదలగు సాధనములన్నియు సమకూడియున్నను, స్వయముగ యూపస్తంభము మొదలగువాని చేయుట గన్పింపదు. బీజము (విత్తనము) అంకురము (మొలక) మొదలగునవి పక్షములో చేరినవేగాన, వానినిబట్టి వ్యభిచారమును చెప్పుచుండిరేయని, యా వైదికపిశాచముల తెలివితక్కువ తనమువలన కలిగినది. సుఖాదులనుబట్టి వ్యభిచారమును చెప్పుటయు నిట్టిదియే. [అచేతనపదార్థములు చేతనుని సహాయములేక స్వయముగ నెట్టి కార్యమును చేయజాలవుగాన, చేతనుడగు నీశ్వరు డొకడు కలడని నూహింపవచ్చునని నైయాయికులు వాదించిరి. ఐనచో అచేతనమగు బీజము అంకురరూపమగు కార్యమును కల్గజేయువిషయమునను, అచేతనమగు మనస్సు సుఖరూపమగు కార్యమును కల్గజేయువిషయమునను, అవి చేతనుని సహాయమునపేక్షింపక స్వయముగనే వానిని కల్గజేయుచున్నవిగాన సర్వత్ర అచేతనపదార్థము చేతనుని సహాయము కలదయ్యే ఒక కార్యమును కల్గజేయుచున్నదనెడి నియమము కన్పించదు. కావున నైయాయికుల అనుమానము అయుక్తమని కొందరి వాదన.]

ఇద్దరు వాదులు ఒప్పుకొనిన జీవులే ఇట్టి కర్తలగుటయును తగదు. ఏలనన, వారికి సూక్ష్మవస్తువులను, చాటుననున్న వస్తువులను, దూరమున నున్న వస్తువులను చూచుటకు శక్తిలేదను విషయము మనమెరిగినదియే. మనకు కన్పించు విధముననుసరించికదా కల్పింపవలెను. జీవునికి వలెనె ఈశ్వరునికిగూడ శక్తిలేదనరాదుకదా. కావున శాస్త్రప్రమాణముచేతనే తప్ప మరొకవిధముగ నీశ్వరుడు సిద్ధింపడని చెప్పతగదు. కార్యమైనదంతయు కర్తను గల్గియేయుండునెడి నియమమునుబట్టి సిద్ధించువాడు స్వాభావికముగ నన్నిపదార్థములను తెల్సికొనుటకును, అన్నిటిని నియమించుటకును తగిన శక్తిగలవాడుగనే సిద్ధించును.

యత్తు - అనైశ్వర్యాద్యాపాదనేన ధర్మవిశేషవిపరీతసాధనత్వమున్నీతమ్, తదనుమానవృత్తానభిజ్ఞత్వనిబన్ధనమ్; సపక్షే సహ దృష్టానాం సర్వేషాం కార్యస్యాహేతుభూతానాఞ్చ ధర్మాణాం లిఙ్గిన్యప్రాప్తేః. ఏతదుక్తం భవతి. కేనచిత్ కిఞ్చిత్క్రియమాణం స్వోత్పత్తయే కర్తుస్స్వనిర్మాణసామర్థ్యం స్వోపాదానోపకరణజ్ఞానం చాపేక్షతే. న త్వన్యాసామర్థ్యమన్యాజ్ఞానఞ్చ హేతుత్వాభావాత్. స్వనిర్మాణసామర్థ్యస్వోపాదానోపకరణజ్ఞానాభ్యామేవ స్వోత్పత్తావుపపన్నాయాం సమ్ప్రతిపన్నయా దర్శనమాత్రేణాకిఞ్చిత్కరస్యార్థాన్తరజ్ఞానాదేః హేతుత్వకల్పనాయోగాదితి.

ఘటాదికార్యములను చేయువాడు ఈశ్వరుడు కానివాడుగనే కనబడుచున్నాడుగాన నీ యనుమానముచే సిద్ధించువాడును ఈశ్వరుడు కాకుండవలెను. కావున, ప్రకృతమైన సాధ్యమునకు విరుద్ధమైనదానిని సాధింపవలసివచ్చునని యారోపించునది అనుమానపురీతి నెరుగకపోవుటచే కల్గినది. ఏలనన, సపక్షమున [సపక్షమనగా హేతువు సాధ్యమును విడువకయుండుటను తాను చూచియున్నట్టి స్థలములు] కనబడిన మాత్రమున ఆకనబడినధర్మములన్నియు, కార్యములకు హేతువులుకాకపోయినను, సాధ్యమునమందవలెనను నిర్బంధములేదు.

ఫలితార్థమేమన్న నేదైనా నొకనిచే చేయబడునది తనను నిర్మించెడి కర్త యట్లు తనకు నిర్మించుటకు తగిన సామర్థ్యము కల్గియుండుటకు తన యుపాదాన ఉపకరణమునెరిగి యుండుటను అపేక్షించుచున్నదేగాని, మిగిలినవి చేయుటకు సమర్థుడు కాకపోవుటను మిగిలినవాని నెరుగకపోవుటను నపేక్షింపదు. అవి హేతువులుగావు. తను నిర్మించెడి సామర్థ్యము తన యుపాదానోపకరణములను తెలిసియుండుటయును అను నీ రెండివలననే యది

కల్గుట సంభవించును. ఇట్లుండ, ప్రకృతములుగాని వస్తువులు తెలియకపోవుటయనునది ప్రకృతమున నుపయోగ పడునదికాదు. కావున నొకదానితో సంబంధించి కన్పించిన మాత్రముననే దానిని హేతువుగ కల్పించుట సందర్భింపదు.

కిఞ్చ- క్రియమాణవస్తువ్యతిరిక్తార్థాజ్ఞానాదికం కిం సర్వవిషయం క్రియోపయోగి, ఉత కతిపయవిషయమ్? న తావత్సర్వవిషయమ్, న హి కులాలాదిః క్రియమాణవ్యతిరిక్తం కిమపి న జానాతి. నాపి కతిపయవిషయమ్, సర్వేషు కర్తృషు తత్తదజ్ఞానాశక్త్యనియమేన సర్వేషామజ్ఞానాదీనాం వ్యభిచారాత్. అతః కార్యత్వస్యాసాధకానామనీశ్వరత్వాదీనాం లిఙ్గిన్యప్రాప్తేరితి న విపరీతసాధనత్వమ్.

మరియు, చేయబడెడు వస్తువుగాక మిగిలిన వస్తువులు తెలియకపోవుట మొదలగునవి, అన్ని వస్తువులనుగూర్చినదా? లేక అది కొన్నిటిని గూర్చినదా? అన్నిటిని గూర్చినదని చెప్పరాదు. కుమ్మరి మొదలగువారు తమచే చేయబడునదిగాక మరి దేనిని బొత్తిగ నెరుగకయుండరు. అది కొన్నిటినిగూర్చినదనియు చెప్పరాదు. అందరు కర్తలకును ఇంత అజ్ఞానముండవలెననెడి నియమములేదుగాన, అన్ని అజ్ఞానములకును వ్యభిచారము. [ఒక కుమ్మరికి ఒక విషయము తెల్సినదానినే మరియొక కుమ్మరికి తెలియకుండును. ఇద్దరును కుండలను చేయుదురు. కావున నీ యజ్ఞానము పుట్టకుండుటకు కారణమని చెప్పినచో నీ యజ్ఞానము లేనివాడు కుండను చేయుటలో వ్యభిచారము కల్గును. వ్యభిచారమనగా నిచ్చట కారణములేక కార్యము పుట్టుట. ఇట్లే ఒక కుమ్మరివాడు గొప్పరాతిని ఎత్తగల్గియుండును. ఒకడెత్తలేడు. ఇద్దరును కుండలను చేయుదురు. రాయిని ఎత్తలేకపోవుటయనెడి యశక్తి కుండపుట్టుటకు కారణమన్నచో మునిపటివలెనె వ్యభిచారము వచ్చును.] ఇట్లశక్తిని గూర్చియు నెరుగునది. కావున కార్యత్వమునకు సాధకములు కానివియగు అనీశ్వరత్వము మొదలగునవి సాధ్యవస్తువున సంభవింపవుగాన విరుద్ధమును సాధింపవలసివచ్చుటలేదు.

కులాలాదీనాం దణ్డచక్రాద్యధిష్ఠానం శరీరద్వారేణైవ దృష్టమితి జగదుపాదానోపకరణాధిష్ఠానమీశ్వరస్యాశరీరస్యాను పపన్నమితి చేన్న, సఙ్కల్పమాత్రేణైవ పరశరీరగతభూతవేతాలగరలాద్యపగమవినాశదర్శనాత్. కథమశరీరస్య పరప్రవర్తనరూప సఙ్కల్ప ఇతి చేత్, న శరీరాపేక్షస్సఙ్కల్పః, శరీరస్య సఙ్కల్పహేతుత్వాభావాత్. మన ఏవ హి సఙ్కల్పహేతుః. తదభ్యుపగత మీశ్వరేऽపి, కార్యత్వేనైవ జ్ఞానశక్తివన్మనసోऽపి ప్రాప్తత్వాత్. మానసస్సఙ్కల్పస్సశరీరస్యైవ, సశరీరస్యైవ సమనస్కత్వాదితి చేన్న, మనసో నిత్యత్వేన దేహాపగమేऽపి మనసస్సద్భావేనానైకాన్త్యాత్.

కుమ్మరి మొదలగువారు దండము చక్రము మొదలగువానితో పనిచేయునపుడు శరీరముతోనే చేయుదురుగాన జగత్తునకు ఉపాదానములును ఉపకరణములు నగువానిని ఈశ్వరుడవలంబించునేగాని అతడు శరీరము లేనివాడగుట కూడదన్నచో, నట్లుకాదు. శరీరవ్యాపారముతో పనిలేకనే సంకల్పమాత్రముననే ఇతరులశరీరముల నాశ్రయించియున్న భూతములు వేతాలములు (పిశాచభేదము) మొదలగునవి పోవుటయును విషము మొదలగునవి నశించుటయును కన్పించుచున్నది. శరీరము లేనివానికి ఇతరులప్రవర్తింపజేయు సంకల్పమెట్లు కల్గుచున్నదనిన, సంకల్పించుటకు శరీరముతో పనిలేదు మనస్సున్న చాలును. ఈశ్వరునికిగూడ మనస్సున్నదని అంగీకరించియుంటిమి. కార్యమునుబట్టి జ్ఞానశక్తుల నూహించునట్లు మనసునుగూడ నూహింపదగినదే. మనసుతోసంకల్పించుట శరీరముగలవానికే. శరీరముగలవాడే మనస్సుగల్గియుండునన్నచో, మనస్సు నిత్యముగాన దేహము పోయినను మనసుండును. కావున శరీరముకలవాడే మనసు గల్గియుండుననుట నిలువదు.

అతో విచిత్రావయవసన్నివేశవిశేషతనుభువనాదికార్యనిర్మాణే పుణ్యపాపపరవశః పరిమితశక్తిజ్ఞానః క్షేత్రజ్ఞో న ప్రభవతీతి నిఖిలభువననిర్మాణచతురోఽచిన్త్యాపరిమితజ్ఞానశక్త్యైశ్వర్యోఽశరీరః సఙ్కల్పమాత్రసాధనపరిస్పన్దానన్తవిస్తారవిచిత్రరచనప్రపఞ్చః పురుషవిశేష ఈశ్వరోఽనుమానేనైవ సిధ్యతి. అతః ప్రమాణాన్తరావసేయత్వాద్బ్రహ్మణో నైతద్వాక్యం బ్రహ్మ ప్రతిపాదయతి.

కావున పుణ్యపాపములకు పరవశుడై కొలదిశక్తియు కొలదిజ్ఞానముగల జీవుడు విచిత్రమగు నవయవసౌందిక గలశరీరము, భూలోకాది కార్యములను సృజించుటకు సమర్థుడుకాడుగాన సకలలోకములను నిర్మించుటయందు నేర్పుగలవాడును, తలపరానివాడు, అపరిమితజ్ఞానశక్త్యైశ్వర్యప్రభుత్వాదులు కలవాడును, శరీరములేనివాడు, సంకల్పమాత్రమునే సాధనముగా జేసికొని అనంతమును విస్తారమును విచిత్రమునునగు రచనగల ప్రపంచమును కల్గజేయువాడునగు నీశ్వరుడు అనుమానసిద్ధుడే.

పైన చూపినట్లు, బ్రహ్మము ప్రమాణాంతరముచే తెల్పదగినదిగాన నీ యుపనిషద్వాక్యము బ్రహ్మమును ప్రతిపాదింపదు.

కిఞ్చ-అత్యన్తభిన్నయోరేవ మృద్ద్రవ్యకులాలయోర్నిమిత్తోపాదానత్వదర్శనేన ఆకాశాదేర్నిరవయవద్రవ్యస్య కార్యత్వానుపపత్త్యా చ నైకమేవ బ్రహ్మ కృత్స్నస్య జగతో నిమిత్తముపాదానఞ్చ ప్రతిపాదయితుం శక్నోతీతి.

పరస్పరము మిక్కిలి విలక్షణములగు మృత్తిక, కులాలుడు అనునవియే నిమిత్తోపాదానకారణములుగ లోకమున కన్పడుచున్నవి. మరియు ఆకాశాదిరూపమగు నిరవయవద్రవ్యము కార్యపదార్థమగుట అసంభవము. కావున బ్రహ్మమొక్కటియే యీ సమస్తప్రపంచమునకును నిమిత్తము, ఉపాదానకారణమని ప్రతిపాదించుట యశక్యము. ఇట్లు పూర్వపక్షమురాగా,

ఏవం ప్రాప్తే బ్రూమః- యథోక్తలక్షణం బ్రహ్మ జన్మాదివాక్యం బోధయత్యేవ. కుతః? శాస్త్రైకప్రమాణకత్వాద్బ్రహ్మణః. యదుక్తమ్- సావయవత్వాదినా కార్యం సర్వం జగత్. కార్యఞ్చ తదుచితకర్తృవిశేషపూర్వకం దృష్టమితి నిఖిలజగన్నిర్మాణ తదుపాదానోపకరణవేదనచతురః కశ్చిదనుమేయ ఇతి, తదయుక్తమ్; మహీమహార్ణవాదీనాం కార్యత్వేఽపి ఏకదైవైకేనైవ నిర్మితా ఇత్యత్ర ప్రమాణాభావాత్. న చైకస్య ఘటస్యేవ సర్వేషామేకం కార్యత్వమ్, యేన ఏకదైవైకః కర్తా స్యాత్. పృథగ్భూతేషు కార్యేషు కాలభేదకర్తృభేద దర్శనేన కర్తృకాలైక్యనియమాదర్శనాత్. న చ క్షేత్రజ్ఞానాం విచిత్రజగన్నిర్మాణాశక్త్యా కార్యత్వబలేన తదతిరిక్త కల్పనాయామనేకకల్పనానుపపత్తేశ్చ ఏకః కర్తా భవితుమర్హతీతి క్షేత్రజ్ఞానామేవోపచితపుణ్యవిశేషాణాం శక్తివైచిత్ర్యదర్శనేన తేషామేవాతిశయితాదృష్టసమ్భావనయా చ తత్తద్విలక్షణకార్యహేతుత్వసమ్భవాత్; తదతిరిక్తాత్మన్యాదృష్టపురుషకల్పనానుపపత్తేః. న చ యుగపత్సర్వోత్పత్తిస్సర్వోచ్ఛిత్తిశ్చ ప్రమాణపదవీమధిరోహతః, అదర్శనాత్. క్రమేణైవోత్పత్తివినాశదర్శనాచ్చ. కార్యత్వేన సర్వోత్పత్తివినాశయోః కల్ప్యమానయోర్దర్శనానుగుణ్యేన కల్పనాయాం విరోధాభావాచ్చ. అతో బుద్ధిమదేకకర్తృకత్వే సాధ్యే కార్యత్వస్యానైకాన్త్యమ్. పక్షస్యాప్రసిద్ధవిశేషణత్వమ్, సాధ్యవికలతా చ దృష్టాన్తస్య; సర్వనిర్మాణచతురస్యైకస్యాప్రసిద్ధేః. బుద్ధిమత్కర్తృకత్వమాత్రే సాధ్యే సిద్ధసాధనతా. సార్వజ్ఞ్యసర్వశక్తియుక్తస్య కస్యచిదేకస్య సాధకమిదం కార్యత్వం కిం యుగపదుత్పద్యమానసర్వవస్తుగతమ్? ఉత క్రమేణోత్పద్యమానసర్వవస్తుగతమ్? యుగపదుత్పద్యమానసర్వవస్తుగతత్వే కార్యత్వస్యాసిద్ధతా. క్రమేణోత్పద్యమానసర్వవస్తుగతత్వే అనేకకర్తృకత్వసాధనాద్విరుద్ధతా. అత్రాప్యేకకర్తృకత్వసాధనే ప్రత్యక్షానుమానవిరోధః శ్శాస్త్రవిరోధశ్చ; కుమ్భకారో జాయతే రథకారో జాయత ఇత్యాదిశ్రవణాత్.

సిద్ధాంతము

'యతో వా ఇమాని భూతాని' ఇత్యాదిశ్రుతివాక్యము మునుపు గన్పఱచిన లక్షణములు గలదగు బ్రహ్మమును ప్రతిపాదించునదనియే చెప్పదగును. శాస్త్రమేగదా బ్రహ్మమును తెల్పుటకు సమర్థము.

ఈ సకలప్రపంచమును అవయవవిశిష్టమగుటచే నది కార్యపదార్థము. లోకమున ప్రతికార్యపదార్థమును గూర్చియు నది కల్గుటకు ముందు దాని నిర్మింపసమర్థుడగు కర్తయొకడుండి యున్నట్లు గన్పించుచుండుటచే ఈ సమస్తమును నిర్మింపసమర్థుడును అందులకు కావలసిన ఉపాదానఉపకరణములనుగూర్చిన తెలివితేటలు

కలవాడొకడుండి యుండుట అనుమానవేద్యము. అని పూర్వపక్షి చేయువాదమయుక్తము. ఏలనన, పృథివీ సముద్రములు కార్యపదార్థము లేయైనను నవన్నియును నేకకాలమున నొక్కనిచే నిర్మింపబడినవని తెల్పునట్టి ప్రమాణమెద్ధియును లేదు. మరియు నొక ఘటమువలెనే సర్వపదార్థములును ఒకే విధమగు కార్యము కాదగవు. అవి అట్టివగుచో నవన్నియు నేకకాలమున నొక్కనిచేతనే నిర్మింపబడినవని చెప్పదగును. ఐనచో కార్యపదార్థము లన్నియును వేరువేరువిధములై వేరువేరుకర్తలచే వేరువేరుకాలముల యందొనర్పబడినవిగ గన్పడుచున్నవి. అందుచే నవన్నియు నొక్కనిచేతనే ఏకకాలముననే యొనర్పబడినవనెడి నియమము కన్పడదు.

జీవులీ విచిత్రమగు జగత్తును సృజించుట కసమర్థులగుటచే, కార్యత్వమును బట్టి కర్తను కల్పించునపుడు, వారికంటె వేరైనవాడగు కర్తను కల్పింపవలెను. ఐనచో నట్టి కర్తలనేకులని కల్పించుట యసంభవము. కావున నొక్కడే కర్తకాదగునని పూర్వపక్షిచేయు వాదము అయుక్తము. ఏలనన, జీవులు ఏదైన నొక పుణ్యవిశేషము గలవారగుచో, విచిత్రశక్తిగలవారై అదృష్టవంతులుగ నెన్నబడి వారియోగ్యతకు తగినట్లు కార్యముల నొనర్ప సంభవము. [యాగవిశేషములు తపస్సు మొదలగువానినొనర్చి జగత్తును సృజింపగల సామర్థ్యమును సంపాదించిన జీవులు విశ్వామిత్రునివలె జగత్తును సృజింపవచ్చునని అభిప్రాయము.] ఇట్లుండ వారికంటె వేరైనవాడును, మనకెంతమాత్రమును తెలియరాని వేరొకపురుషుని కల్పించుకొనుట అసంభవము.

మరియు నేకకాలమున సకలము పుట్టుటయు, గిట్టుటయును ప్రామాణికము కాజాలదు. ఇట్లెచ్చటను గన్పడుటలేదు. ప్రతిపదార్థము మొదట ఉత్పన్నమగుటయు క్రమముగ నశించుటయు నిట్లు ఉత్పత్తివినాశములు క్రమముగ గల్గునట్లు కన్పడుచున్నది. కార్యభూతమగుటచే సర్వమునకు ఉత్పత్తివినాశములు కల్పింపవలసి యుండగా వానిని మనకు గన్పడు రీతిని కల్పించినట్లైన విరోధము లేకుండును. కావున బుద్ధిమంతుడగు నొకడే కర్తయని సాధించుచో, కార్యమునకు అనైకాన్త్యదోషము [ఒకదానిని సాధించుటకై మనము గొనిన హేతువు అట్లు మనము సాధింపదలచిన దానినేగాక వేరొకదానినిగూడ సాధించుచో నది అనైకాన్త్యదోషమనబడును. ప్రకృతమున కార్యత్వమనెడి హేతువుచే నొక్కడే కర్తను కల్గియుండుటను సాధింతుమేని ఆ హేతువు అనేకమగు కర్తలనుగూడ సాధించును.అందుచే అనైకాన్త్యదోషము ప్రసక్తించును.] ప్రసక్తించును. పక్షము అప్రసిద్ధవిశేషణమనబడు దోషముగలదియగును. [ఏ యే తావుల పొగయున్నదో ఆయా తావులనెల్లను నగ్నియున్నట్లు, ఏయే చోట్ల కార్యత్వముకలదో, ఆయా చోట్లనెల్లను సర్వజ్ఞకర్తృకత్వము ఉన్నట్లు తెలియబడుట లేదు. కావునకార్యభూతమైన దెల్లను సర్వజ్ఞకర్తృకత్వముగానుండుట ప్రసిద్ధమైనదిగాదు. కావుననిచట అప్రసిద్ధవిశేషణమనబడు దోషముగలదు.] ఉదాహరణము సాధ్యవికలతయనబడు దోషము కలదగును [జగత్తు కార్యపదార్థముగాన, నది సర్వజ్ఞకర్తృకమన్నచో, కార్యభూతములగు ఘటపటాదులును కార్యపదార్థములేగదా. ఐనచో నవి స్వల్పజ్ఞానముగల కులాలాదులచే నొనర్పబడునవిగ కన్పడుచున్నవేగాని, సర్వజ్ఞునిచే చేయబడునవిగ కన్పించుటలేదు. ఈ ఉదాహరణమున సాధ్యములేకుండుటచేనిది సాధ్యవికలతారూపమగు దోషము కలది.] సర్వనిర్మాణసమర్థుడు ఒకడు కలడనెడి అంశము ప్రసిద్ధముకాదుగదా. బుద్ధిమంతుడొకడు కర్తయనెడి అంశముమాత్రము సాధింపబడునదగుచో, సిద్ధసాధనతయనబడు దోషము ప్రాప్తించును. [బుద్ధిమంతుడగు కర్తయుండియుండవలసినదని అందరు నొప్పుకొన్నదేగానిదాని నిప్పుడు సాధింపనక్కఱలేదు. సాధింపనక్కఱలేకనే సిద్ధమైయుండుదానిని సాధించుట సిద్ధసాధనమనబడును.]

సర్వజ్ఞుడును సర్వశక్తియునగు నొకడు కలడని సాధించునదగు కార్యత్వమనబడున ది ఏకకాలమున నుత్పన్నములగు సకలపదార్థములందుండునట్టిదా? కాక, నది క్రమముగ నుత్పన్నములగు సకలపదార్థము

లందుండునట్టిదా? అది ఏకకాలమున నుత్పన్నములగు సకలపదార్థములందుండునట్టిదగుచో, దానికి కార్యత్వమే సిద్ధింపదు. [కార్యపదార్థములన్నియును భిన్నభిన్నకాలములందు చేయబడునవిగ కన్పించుచున్నవిగాన నేకకాలమున నొనర్పబడునవి కార్యపదార్థములే గావని ప్రసక్తించును.] కాక అది క్రమముగ నుత్పన్నములగు సకలపదార్థము లందుండునట్టిదగుచో, నందుమూలముగ నది యనేకకర్తలుగలరని సాధించును. [కార్యపదార్థములు భిన్నభిన్నకాలము లందొనర్పబడునవని యంగీకరించితివేని, అవి భిన్న భిన్నకాలములందు భిన్నభిన్నకర్తలచే నొనర్పబడునుగావ, నందుచే భిన్నభిన్న కర్తలేర్పడుదురు.] కావున విరుద్ధము. ప్రకృతమునను, ఒక్కడే కర్తగలడని సాధించుచో, ప్రత్యక్షవిరోధమును [ఘటపటాదిపదార్థములు వేరువేరుకర్తలు గలవిగను ప్రత్యక్షముగ గన్పడుటచే నన్నిటికి నొక్కడే కర్తయగుట ప్రత్యక్షవిరోధము.] అనుమానవిరోధమును [మన సమీపమునందు ఘటమును ద్వీపాంతరమున నుండు ఘటమును కార్యపదార్థములే. ఐనచో ద్వీపాంతరమునందలి ఘటము ఎవనిచే, నేసాధనములచే చేయబడినదో వానిచేతనే ఆ సాధనములచేతనే మనవద్దనుండు ఘటముగూడ చేయబడెనని చెప్పజాలము. ఏలననగా, ఈ ఘటము ద్వీపాంతరమునకు బోయి ఉండుట యసంభవము. ఇట్టి అనుమానమువలన అనేకకర్తలుండుట తెలియవచ్చుచున్నది. ఒక్కడే కర్తయన్నచో నిట్టి యనుమానములు విరోధించును.] శాస్త్రవిరోధమును ప్రసక్తించును. ఉదా:- కుంభకారో జాయతే, రథకారో జాయతే ఇత్యాది శ్రుతులు కలవుగదా. [కార్యభూతమగునదంతయును నొక్కడే కర్తగాకలదన్నచో, కుంభములు రథములు మొదలగునవన్నియు, నొక్కడే కర్తగాకలవి. ప్రకృతమున కుంభమెట్లు కార్యపదార్థమో అట్లే రథమును కార్యపదార్థముగాన, వాని రెంటికిని కర్తయొక్కడే యుండి యుండ 'కుంభకారో జాయతే రథకారో జాయతే' ఇత్యాది తావుల కుంభమును చేయువానికి కుంభకారుడనియు, రథమును చేయువానికి రథకారుడనియు నిట్లు నిర్దేశించి వారలను భిన్నములగు ఉత్పత్తిగల వారినిగ వ్యవహరించుట పొసగదే? కావున నిట్టి శాస్త్రము విరోధించును.]

అపి చ సర్వేషాం కార్యాణాం శరీరాదీనాం (చ) సత్త్వాదిగుణకార్యరూపసుఖాద్యన్వయదర్శనేన సత్త్వాదిమూలత్వ మవశ్యాశ్రయణీయమ్. కార్యవైచిత్ర్యహేతుభూతాః కారణగతా విశేషాస్సత్త్వాదయః, తేషాం కార్యాణాం తన్మూలత్వాపాదనం తద్యుక్తపురుషాన్తఃకరణవికారద్వారేణ. పురుషస్య చ తద్యోగః కర్మమూల ఇతి కార్యవిశేషారమ్భాయైవ. జ్ఞానశక్తివత్ కర్తుః కర్మసమ్బన్ధః కార్యహేతుత్వేనైవావశ్యాశ్రయణీయః, జ్ఞానశక్తివైచిత్ర్యస్య చ కర్మమూలత్వాత్. ఇచ్ఛాయాః కార్యారమ్భహేతుత్వేఽపి విషయవిశేషవిశేషితాయాస్తస్యాస్సత్త్వాదిమూలకత్వేన కర్మసమ్బన్ధోఽవర్జనీయః. అతః క్షేత్రజ్ఞా ఏవ కర్తారః, న తద్విలక్షణః కశ్చిదనుమానాత్ సిద్ధ్యతి.

మరియు శరీరములు మొదలగు కార్యభూతములగు వస్తువులన్నిటితోను సత్త్వరజస్తమోగుణముల వలన కలిగెడి సుఖాదులు సంబంధించియున్నట్లు కన్పడుచున్నందున ఆసత్త్వాదిగుణములు వీనికి మూలభూతములని ఒప్పుకొనక తప్పదు. సత్త్వాదులనగా, కార్యపదార్థములయందు వైచిత్ర్యము కలుగుటకు హేతువులై కారణమునాశ్రయించి యుండు విశేషములు. ఆ కార్యములు సత్త్వాదిమూలకము లగుట ఎట్లన్నను, వానితో గూడిన పురుషుని అంతఃకరణమున వికారములను గల్గజేయుచు అందుచే నట్టివియగుచున్నవి. పురుషునకు వానితో సంబంధము గల్గుట కర్మములమూలముగ వచ్చినది. కావున కార్యమును గల్గజేయుటకు జ్ఞానశక్తు లెట్లావశ్యకమో అట్లే కర్మసంబంధముగూడ నట్టిదియేయని అవశ్యమంగీకరింపవలెను. జ్ఞానశక్తులు విచిత్రముగనుండుట కర్మమూలమే గదా. కార్యమును గల్గజేయుటకు కోరికయు హేతువేయైనను, ఆ కోరిక ఆయా విషయములను గూర్చియే గల్గుట సత్త్వాదిగుణములను బట్టియే యుండునదిగాన కర్మసంబంధము తప్పదు.

భవన్తి చ ప్రయోగాః- తనుభువనాది క్షేత్రజ్ఞకర్తృకం కార్యత్వాత్, ఘటవత్. ఈశ్వరః కర్తా న భవతి, ప్రయోజనశూన్యత్వాత్, ముక్తాత్మవత్. ఈశ్వరః కర్తా న భవతి. అశరీరత్వాత్ తద్వదేవ. న చ క్షేత్రజ్ఞానాం స్వశరీరాధిష్ఠానే వ్యభిచారః, తత్రాప్యనాదేస్సూక్ష్మ శరీరస్య సద్భావాత్. విమతివిషయః కాలో న లోకశూన్యః కాలత్వాత్ వర్తమాన కాలవత్-ఇతి.

కావున క్షేత్రజ్ఞులే (శరీరులగు జీవులే) కర్తలుగాని, వారలకంటే విలక్షణుడొకడు అనుమానముచే సిద్ధింపడు. ఇందునుగూర్చి న్యాయప్రయోగములు సహితము గలవు.

ప్రతిజ్ఞ- శరీరము లోకములు మొదలగునవి క్షేత్రజ్ఞుడే కర్తగాకలవి.

హేతువు- కార్యభూతమగుటవలన.

ఉదా- కుండవలెనె.

ప్రతిజ్ఞ- ఈశ్వరుడు కర్తగాడు.

హేతువు- అతనికందుచే ప్రయోజనమేమియును లేకపోవుటచే.

ఉదా- ముక్తపురుషునివలెనె.

ప్రతిజ్ఞ- ఈశ్వరుడు కర్తగాడు.

హేతువు- అతడు శరీరములేనివాడగుటచే.

ఉదా- ముక్తపురుషునివలెనె.

క్షేత్రజ్ఞుడు మొదట శరీరములు లేనివారైయుండి తరువాత శరీరముల పొంది నట్లుకన్పించుచున్నదే యనిన, నప్పుడుగూడ అనాదియగు సూక్ష్మశరీరము (లింగశరీరము) ఉండనేయున్నది.

ప్రతిజ్ఞ:- కాలమెన్నడును లోకములేనిదైయుండుటలేదు.

హేతువు:- అదియును కాలమగుటవలన.

ఉదా:- జరుగుచున్నకాలమువలెనె.

అపి చ కిమీశ్వరస్సశరీరోఽశరీరో వా కార్యం కరోతి? న తావదశరీరః, అశరీరస్య కర్తృత్వానుపలబ్ధేః. మానసాన్యపి కార్యాణి సశరీరస్యైవ భవన్తి, మనసో నిత్యత్వేఽపి అశరీరేషు ముక్తేషు తత్కార్యాదర్శనాత్. నాపి సశరీరః, వికల్పాసహత్వాత్. తచ్ఛరీరం కిం నిత్యమ్ ఉత అనిత్యమ్? న తావన్నిత్యం, సావయవస్య తస్య నిత్యత్వే జగతోఽపి నిత్యత్వావిరోధాదీశ్వరాసిద్ధేః. నాప్యనిత్యం, తద్వ్యతిరిక్తస్య తచ్ఛరీరహేతోస్తదానీమభావాత్. స్వయమేవ హేతురితి చేన్న, అశరీరస్య తదయోగాత్. అన్యేన శరీరేణ సశరీర ఇతి చేన్న, అనవస్థానాత్. స కిం సవ్యాపారో నిర్వ్యాపారో వా? అశరీరత్వాదేవ న సవ్యాపారః. నాపి నిర్వ్యాపారః కార్యం కరోతి ముక్తాత్మవత్. కార్యం జగదిచ్ఛామాత్రవ్యాపారకర్తృకమిత్యుచ్యమానే పక్షస్యాప్రసిద్ధవిశేషణత్వమ్. దృష్టాన్తస్య చ సాధ్యహీనతా.

మరియు, నీశ్వరుడు శరీరము గలవాడై కార్యమును చేయునా? లేక శరీరములేని వాడై కార్యముచేయునా? శరీరములేనివాడై కార్యమును చేయునని చెప్పదగదు. ఏలనన, శరీరములేనివానికి కర్తృత్వము (ఒకపనిని చేయువాడౌట) కన్పించదు. మన్సుచే చేసెడి కార్యములున్ను శరీరముగలవానికే సంభవములు. ఉదా:- మనస్సు నిత్యవస్తువేయైనను, శరీరములేని ముక్తులయందును ఆ మనస్సులయొక్క కార్యము కన్పించుటలేదుగదా! ఈశ్వరుడు శరీరముతోగూడినవాడై కార్యమును జేయుచున్నాడని వాదించుచో, నా వాదము విమర్శమునకు నిలువదు. అదెట్లన్నను, ఆ శరీరము నిత్యమా? కాక అనిత్యమా? నిత్యమని చెప్పతగదు. ఏలనన అవయవములు కలదానిని నిత్యమని అంగీకరించిన జగత్తుగూడ నిత్యమేయని అంగీకరించవచ్చును కావున నీశ్వరుడు సిద్ధింపడు. అనిత్యమనియును చెప్పుటకు వీలులేదు. ఏలననిన, ఆ శరీరము కలుగుటకు కారణమైన మరియొక శరీరమంతకు

ముందులేదే? ఆ శరీరమునకు నా ఈశ్వరుడే హేతువన్నచో, నట్లుగాదు. శరీరములేనివానికి కారణత్వము సరిపడదు. మరొకశరీరుడును మరొకశరీరమును కల్గియుండి ఆ శరీరమునకు కారణమగునన్నచో అనవస్థవచ్చును. అనగా ఒక శరీరమునకు కారణమగుటకు ముందు వేరొక శరీరముతో ఉండవలసి వచ్చును. దానికి కారణమగుటకు మరొకశరీరముతో నుండవలసివచ్చును. ఇట్లు శరీరపరంపరకు అవధిలేకుండును

మరియు, నాయీశ్వరుడు వ్యాపారము కలవాడా? లేనివాడా? అతడు శరీరముకలవాడుకాడుగాన వ్యాపారము కలవాడగుట సందర్భించదు. అతడు నిర్వ్యాపారుడగునేని, ముక్తపురుషునివలె నిర్వ్యాపారుడు కార్యమును జేయడు.

కార్యభూతమగు (పుట్టుకగల) జగత్తు, ఇచ్ఛామాత్రమేయనగా సంకల్పమొక్కటియే వ్యాపారముగాగల కర్తకలదని చెప్పినచో, పక్షమునకు అప్రసిద్ధమగు విశేషణమును వేసికొనుటయును [ఇచ్చట జగత్తు పక్షము. కార్యభూతమగుట పక్షవిశేషణము. జగత్తునందుండు ప్రతిపదార్థమును సంకల్పమాత్రము వ్యాపారముగాగల కర్తచే చేయబడినదిగ కన్పడనందున నీ విషయము ప్రసిద్ధమైనదిగాదు. కావున నట్లన్నచో నప్రసిద్ధవిశేషణమనబడు దోషమేర్పడును.] దృష్టాంతమున సాధ్యములేకపోవుటయు తటస్థించును. [లోకమున కన్పించు ఘటపటాది పదార్థములు అట్టి సంకల్పమాత్రవ్యాపారముచే నొనర్పబడినవిగ కన్పించకున్నందున దృష్టాంతమున సాధ్యము లేకపోవును.]

అతో దర్శనానుగుణ్యేన ఈశ్వరానుమానం దర్శనానుగుణ్యపరాహతమితి శాస్త్రైకప్రమాణకః పరబ్రహ్మభూతస్సర్వేశ్వరః పురుషోత్తమః. శాస్త్రం తు సకలేతరప్రమాణపరిదృష్టసమస్తవస్తువిసజాతీయం సార్వజ్ఞ్యసత్యసఙ్కల్పత్వాది మిశ్రానవధికాతిశయాపరిమితోదారగుణసాగరం నిఖిలహేయప్రత్యనీకస్వరూపం ప్రతిపాదయతీతి న ప్రమాణాన్తరావసితవస్తుసాధర్మ్యప్రయుక్తదోషగన్ధప్రసఙ్గః. యత్తు నిమిత్తోపాదనయోరైక్యమాకాశాదేర్నిరవయవద్రవ్యస్య కార్యత్వం చానుపలబ్ధమశక్యప్రతిపాదనమిత్యుక్తమ్; తదప్యవిరుద్ధమితి 'ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృష్టాన్తానుపరోధాత్',' న వియదశ్రుతే'రిత్యత్ర ప్రతిపాదయిష్యతే. అతః ప్రమాణాన్తరాగోచరత్వేన శాస్త్రైకవిషయత్వాత్ 'యతో వా ఇమాని భూతా'నీతి వాక్యముక్తలక్షణం బ్రహ్మ ప్రతిపాదయతీతి సిద్ధమ్. (ఇతి శాస్త్రయోనిత్వాధికరణమ్. 3.)

కావున మనకు లోకమున గన్పడెడి రీతినిబట్టి ఈశ్వరుని సాధించుట, మనకు లోకమున కన్పడెడి రీతినిబట్టియే నిరాకరింపబడెనుగాన పరబ్రహ్మము సర్వేశ్వరుడగు పురుషోత్తముడు శాస్త్రమొక్కటియే ప్రమాణముగ కలవాడని ప్రసిద్ధమగుచున్నది.

శాస్త్రమో, బ్రహ్మమును ప్రమాణాంతరములచే తెలియబడెడి వస్తువులన్నిటికంటెను విలక్షణునిగను సర్వజ్ఞత్వసత్యసంకల్పత్వాదులు కలవానినిగను, సమాభ్యధికరహితునిగను, నిరవధికాతిశయునిగను, అపరిమిత కళ్యాణగుణసాగరునిగను, హేయప్రత్యనీకునిగను, తెల్పుచున్నది. కావున ప్రమాణాంతరములచే తెల్పబడెడి వస్తువులతో పోల్చుటచే వచ్చెడి దోషములెంతమాత్రము నితనియందు ప్రసక్తించవు.

నిమిత్తోపాదానకారణములు రెండును జేరి ఒకటియేయగుటయు ఆకాశాది అవయవరహిత ద్రవ్యములకు కార్యత్వమును (పుట్టుకయు) మనకెచ్చటను కన్పడుటలేదుగాన నవి సమర్థింప శక్యములుగావని పూర్వపక్షి చెప్పియున్నాడు. అవికూడ విరుద్ధములు గావని 'ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృష్టాంతానుపరోధాత్' (బ్ర.సూ.1-4-23), 'న వియదశ్రుతేః' (బ్ర.సూ.2-3-1)అను సూత్రములలో నిరూపింపబడును.

బ్రహ్మము ఇతరమగు నే ప్రమాణమునకును విషయముగాక, శాస్త్రప్రమాణమునకే విషయమగుటచే 'యతో వా ఇమాని భూతాని' అను శ్రుతివాక్యము అట్లు శాస్త్రప్రమాణముచేతనే తెలియదగినదగు బ్రహ్మమును ప్రతిపాదించునని సిద్ధమగుచున్నది. (శాస్త్రయోనిత్వాధికరణము ముగిసెను.-3)

4. అథ సమన్వయాధికరణమ్ 1-1-4

యద్యపి ప్రమాణాన్తరాగోచరం బ్రహ్మ; తథాపి; ప్రవృత్తినివృత్తిపరత్వాభావేన సిద్ధరూపం బ్రహ్మ న శాస్త్రం ప్రతిపాదయతీత్యాశఙ్క్యాహ--

అవ:- బ్రహ్మము శాస్త్రప్రమాణమునకు తప్ప, ఇతరప్రమాణములకు విషయముకాక పోయినను శాస్త్రము ఇది చేయుము, ఇది చేయకుమని ప్రవృత్తినివృత్తులను తెల్పునది. బ్రహ్మము సిద్ధవస్తువు. అట్లు సిద్ధరూపమగు బ్రహ్మమును పైన చెప్పినట్లు ప్రవృత్తినివృత్తిపరమగు శాస్త్రము ప్రతిపాదింపదని శంకింపగా, నట్టి శంకను పరిహరించుటకై-

4. తత్తు సమన్వయాత్ 1-1-4

టీ:- తు = శంక అయుక్తము, తత్తు = శాస్త్రము (బ్రహ్మమును ప్రతిపాదింపదగినది. ఏలననగా) సమన్వయాత్ = శాస్త్రవాక్యములన్నియు బ్రహ్మమును ప్రతిపాదించుటయందు సమన్వయించుటవలన.

తా:- శాస్త్రవాక్యములన్నియు బ్రహ్మమును ప్రతిపాదించుటయందు సమన్వయించునవిగాన| శాస్త్రము బ్రహ్మమును ప్రతిపాదింపదగినది. కావున శంక అయుక్తము.

ప్రసక్తాశంకావృత్త్యర్థస్తు శబ్దః. తత్- శాస్త్రప్రమాణకత్వం బ్రహ్మణస్సంభవత్యేవ. కుతః? సమన్వయాత్- పరమపురుషార్థతయా అన్వయస్సమన్వయః; పరమపురుషార్థభూతస్యైవ బ్రహ్మణోఽభిధేయతయాఽన్వయాత్. ఏవమివ సమన్వితో హ్యుపనిషదః పదసముదాయః- 'యతో వా ఇమాని భూతాని జాయన్తే', 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయమ్', 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత', 'బ్రహ్మ వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్', 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్', 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః', 'ఏకో హ వై నారాయణ ఆసీత్', 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ', 'ఆనన్దో బ్రహ్మే'త్యేవమాదిః. న చ వ్యుత్పత్తిసిద్ధపరినిష్పన్నవస్తుప్రతిపాదనసమర్థానాం పదసముదాయానామఖిలజగదుత్పత్తిస్థితివినాశ హేతుభూతాశేషదోష ప్రత్యనీకాపరిమితోదారగుణసాగరానవధికాతిశయానన్దస్వరూపే బ్రహ్మణి సమన్వితానాం ప్రవృత్తినివృత్తిరూపప్రయోజన విరహాదన్యపరత్వమ్, స్వవిషయావబోధపర్యవసాయిత్వాత్సర్వప్రమాణానామ్. న చ ప్రయోజనానుగుణా ప్రమాణప్రవృత్తిః. ప్రయోజనం హి ప్రమాణానుగుణమ్. న చ ప్రవృత్తినివృత్త్యన్వయవిరహిణః ప్రయోజనశూన్యత్వమ్, పురుషార్థాన్వయప్రతీతేః. తథా స్వరూపపరేష్వపి, పుత్రస్తే జాతః నాయం సర్ప ఇత్యాదిషు హర్షభయనివృత్తిరూపప్రయోజనవత్త్వం దృష్టమ్.

సూత్రార్థము- సూత్రమునందలి తు శబ్దము ప్రసక్తించిన శంకయొక్కనివృత్తిని సూచించును. తత్ - బ్రహ్మము శాస్త్రమే ప్రమాణముగాగలదియగుట సంభవమే. ఏలననగా, సమన్వయాత్ - పరమపురుషార్థభూతుడగు బ్రహ్మమునే తెల్పునవిగ్గకదా! శాస్త్రవాక్యములు సమన్వయించుచున్నవి. పరమపురుషార్థపరములుగ నన్వయించుట సమన్వయమనబడును. ఉపనిషద్వాక్యసముదాయమట్టి సమన్వయముగలది ఎట్లన,

తైత్తిరీయులు 'యతో వా ఇమాని భూతాని జాయంతే' (తై.భృ.1) దేనినుండి ఈ భూతములు జన్మస్థితిలయములను బొందుచున్నవో అది బ్రహ్మమనియు, ఛందోగులు 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవా ద్వితీయమ్ తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి'. (ఛా.6-2-1) అనువాక్యమున సృష్టికిపూర్వము ఈ పరిదృశ్యమానమగు జగత్తంతయు నొకటియు, రెండవదిలేనిదియునగు, సత్తుగానే యుండెను. అది తేజస్సును సృజించెననియు, వాజసనేయులు 'బ్రహ్మ వా ఇదమేకమేవాగ్ర ఆసీత్' (బృ.3-4-11) అనువాక్యమున సృష్టికి పూర్వమిదంతయు నొక్కటియగు బ్రహ్మముగ నుండెననియు, ఐతరేయోపనిషత్తున 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర

ఆసీత్' (ఐ.1-1-1) అనగా సృష్టికి పూర్వమిదంతయు నొక్కటియగు నాత్మగ నుండెననియు, తైత్తిరీయులు 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః' (తై.ఆ.1) అనగా నీ ఆత్మనుండియే ఆకాశము పుట్టినదనియు, 'ఏకో హ వై నారాయణ ఆసీత్' (మహో.1-1) అను మహోపనిషద్వాక్యమున నారాయణుడొక్కడే యుండెననియు, తైత్తిరీయులు 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' (తై.ఆ.1) అనువాక్యమున సర్వదా యుండునదియు, చేతనమును, అపరిచ్ఛిన్నము వగునది బ్రహ్మమనియు, 'ఆనందో బ్రహ్మ' (తై.భృ.6) అనువాక్యమున ఆనందము బ్రహ్మమనియు ఇట్లు చెప్పబడియుండుటచే బ్రహ్మము శాస్త్రప్రమాణముచే ప్రతిపాదింపదగినదని సిద్ధమగుచున్నది. శబ్దార్థమునుబట్టి తెలియవచ్చునదియు, పరినిష్ఠితవస్తువునగు దానిని ప్రతిపాదింపసమర్థములగు శబ్దసముదాయములు అఖిలజగజ్జనిస్థితిలయాదులకు హేతుభూతమును, దోషములకు విరుద్ధమైనదియును, అపరిమితోదారగుణసాగరమును, సర్వము నతిశయించి యుండునదియును, ఆనందస్వరూపమునగు పరబ్రహ్మమును తెల్పునవిగ నన్వయించుచుండ ప్రవృత్తినివృత్తిపరములగుటయనెడి ప్రయోజనముగలవి కాకపోయిన మాత్రమున, నవి అన్యపరములనరాదు. ఏలనన, సర్వప్రమాణములును తమకు విషయములగు పదార్థములను మాత్రము తెల్పునవి. ప్రయోజనమునను సరించి ప్రమాణములుండవు. ఐనచో ప్రమాణములనను సరించియే ప్రయోజనములుండును. పురుషార్థముతో సంబంధమున్నట్లు తెలియవచ్చుచున్నది గాన ప్రవృత్తినివృత్తులతో లేకపోయినమాత్రమున శాస్త్రము ప్రయోజనశూన్యమనుటకవకాశములేదు. నీకు పుత్రుడు గల్గెననియు, ఇది సర్పముగాదనియు ఇట్టిస్వరూపపరమగు వాక్యములను వినుటచే హర్షభయములు కల్గుట నివర్తించుటలు అను ప్రయోజనములు గల్గుచున్నట్లు చూచుచుంటిమి గదా?

అత్రాహ - న వేదాన్తవాక్యాని బ్రహ్మ ప్రతిపాదయన్తి; ప్రవృత్తినివృత్త్యన్వయవిరహిణశ్శాస్త్రస్యానర్థక్యాత్. యద్యపి ప్రత్యక్షాదీని వస్తుయాథాత్మ్యావబోధే పర్యవస్యన్తి, తథాపి శాస్త్రం ప్రయోజనపర్యవసాయ్యేవ. న హి లోకవేదయోః ప్రయోజనరహితస్య కస్యచిదపి వాక్యస్య ప్రయోగ ఉపలబ్ధచరః. న చ కిఞ్చిత్ప్రయోజనమనుద్దిశ్య వాక్యప్రయోగః శ్రవణం వా సమ్భవతి. తచ్చ ప్రయోజనం ప్రవృత్తినివృత్తిసాధ్యేష్టానిష్టప్రాప్తిపరిహారాత్మకముపలబ్ధమ్- అర్థార్థీ, రాజకులం గచ్ఛేత్. మన్దాగ్నిర్నామ్బు పిబేత్. స్వర్గకామో యజేత న కలఞ్జం భక్షయేదిత్యేవమాదిషు. యత్పునస్సిద్ధవస్తుపరేష్వపి పుత్రస్తే జాతః, నాయం సర్పో రజ్జురేవేత్యాదిషు హర్షభయనివృత్తిరూపపురుషార్థాన్వయో దృష్ట ఇత్యుక్తమ్. తత్ర కిం పుత్రజన్మాద్యర్థాత్ పురుషార్థావాప్తిః ఉత తజ్జ్ఞానాదితి వివేచనీయమ్. సతోఽప్యజ్ఞాతస్యార్థస్యాపురుషార్థత్వేన తజ్జ్ఞానాదితి చేత్ తర్హ్యసత్యప్యర్థే జ్ఞానాదేవ పురుషార్థః సిద్ధ్యతీత్యర్థపరత్వాభావేన ప్రయోజనపర్యవసాయినోఽపి శాస్త్రస్య నార్థసద్భావే ప్రామాణ్యమ్. తస్మాత్సర్వత్ర ప్రవృత్తినివృత్తిపరత్వేన జ్ఞానపరత్వేన వా ప్రయోజనపర్యవసానమితి కస్యాపి వాక్యస్య పరినిష్పన్నే వస్తుని తాత్పర్యాసమ్భవాన్న వేదాన్తాః పరినిష్పన్నం బ్రహ్మ ప్రతిపాదయన్తి.

పూర్వపక్షము

ఈ సందర్భమున పూర్వమీమాంసకులిట్లు ఆక్షేపించుచుంటిరి.

ప్రవృత్తినివృత్తులలో సంబంధము లేకపోయినచో, శాస్త్రము నిరర్థకము గాననది బ్రహ్మమును ప్రతిపాదింపదు. ఏదైన నొక వస్తువుయొక్క యాథాత్మ్యమును తెల్పినమాత్రముచే ప్రత్యక్షాది ప్రమాణములు కృతకృత్యములగుగాక! శాస్త్రమన్ననో, ఒక ప్రయోజనమును తెల్పుటయందే పర్యవసించును. లౌకికగ్రంథములందుగాని వైదికగ్రంథములందుగాని, ప్రయోజనరహితమగు వాక్యమొక్కటియైనను గన్పించదు. ప్రయోజనములేక, ఒకడు వేరొకనితో మాట్లాడుటయు, ఒకడు చెప్పినది వేరొకడు వినుటయు సంభవింపవు. కావున ఒకనిని దుష్టకార్యములనుండి నివర్తింపచేయుటచే వానిని అనిష్టములను తొలగించుటగాని, సత్కార్యములందు ప్రవర్తింపజేయుటచే, ఇష్టముల పొందించుటగాని ప్రయోజనమని తెలియుచున్నది. ఎట్లన, ధనమును కోరువాడు

రాజునాశ్రయింప వలెననియు, ఆకలి మందగించినవాడు ఉదకమును త్రాగకూడదనియు, స్వర్గాపేక్షకలవాడు యజ్ఞముల నాచరించవలెననియు, కళంజమును (ఉల్లి) భక్షింపరాదనియు, నిట్టి ప్రవృత్తినివృత్తులకన్నిటికిని ప్రయోజనమున్నట్లు స్పష్టము. ఐనచో నీకు పుత్రుడు కల్గెను, ఇది సర్పముగాదు త్రాడు అనియు నిట్టి స్థిరవస్తుపరములగు వాక్యములనుండియు హర్షప్రాప్తియు, భయనివృత్తియు మొదలగు పురుషార్థములు తెలియుచున్నవేయని, ముందు చెప్పినదానిని గూర్చి విచారింపవలసియున్నది. అచట పుత్రజన్మాదిరూపమగు కార్యము గల్గుటవలన హర్షప్రాప్తిరూపమగు పురుషార్థము గల్గుచున్నదా? లేక పుత్రుడు కల్గినాడని తెల్సికొనుటచే గల్గు జ్ఞానమువలన పురుషార్థము గల్గుచున్నదా? ఏదైన నొక పదార్థము, అది యున్నదని తెలియుటచేతనే హర్షప్రాప్తిరూపపురుషార్థము గల్గుననుచో, పదార్థములు వాస్తవముగ లేకపోయినను దానిని గూర్చిన జ్ఞానమువలననే పురుషార్థము సిద్ధించునుగాన శాస్త్రమొక పదార్థమును తెల్పునది కాదగదు. కావున శాస్త్రమొక ప్రయోజనమును తెల్పుటయందు పర్యవసించునదగుటయేయైనను, అదియొక పదార్థముయొక్క ఉనికినిగూర్చి ప్రమాణముకానేరదు. కావున, నన్నిచోట్లను వాక్యము ప్రవృత్తినివృత్తిపరముగ గాని, జ్ఞానపరముగగాని ప్రయోజనపర్యవసాయియగుటచే నెట్టివాక్యమును పరినిష్పన్నవస్తువును తెలియజేయునదగుటయసంభవము.కనుక వేదాంతములు పరినిష్పన్నవస్తుభూతమగు బ్రహ్మమును ప్రతిపాదింపవు.

అత్ర కశ్చిదాహ- వేదాన్తవాక్యాన్యపి కార్యపరతయైవ బ్రహ్మణి ప్రమాణభావమనుభవన్తి, కథం నిష్ప్రపఞ్చమద్వితీయం జ్ఞానైకరసం బ్రహ్మ అనాద్యవిద్యయా సప్రపఞ్చతయా ప్రతీయమానం నిష్ప్రపఞ్చం కుర్యాదితి బ్రహ్మణః ప్రపంచప్రవిలయద్వారేణ విధివిషయత్వమితి. కోఽసౌ ద్రష్టృదృశ్యరూపప్రపఞ్చప్రవిలయద్వారేణ సాధ్యజ్ఞానైకరసబ్రహ్మవిషయో విధిః? 'న దృష్టేర్ద్రష్టారం పశ్యేః న మతేర్మన్తారం మన్వీథాః' ఇత్యాదిః. ద్రష్టృదృశ్యరూపభేదశూన్యం దృశిమాత్రం బ్రహ్మ కుర్యాదిత్యర్థః. స్వతస్సిద్ధస్యాపి బ్రహ్మణో నిష్ప్రపఞ్చతారూపేణ కార్యత్వమవిరుద్ధమితి.

నిష్ప్రపంచీకరణనియోగవాదులగు మాయావాదులిట్లు చెప్పుచున్నారు-

వేదాంతవాక్యములును కార్యపరముగనే బ్రహ్మమునుగూర్చిన ప్రమాణములగుచున్నవి. ఎట్లనిన, ప్రపంచమెద్దియు లేదనియు, రెండవది లేనిదియు, జ్ఞానైకరసమునగు బ్రహ్మము అనాద్యవిద్యావశమున ప్రపంచముగలదిగ ప్రతీయమానమగుటచే దానిని ప్రపంచరహితముగ చేయవలెను. కావున బ్రహ్మము ప్రపంచలయద్వారా శాస్త్రవిధికి విషయమగుచున్నది. ఇట్లు, జ్ఞాతృజ్ఞేయరూపప్రపంచనాశముద్వారా సాధింపదగినదై జ్ఞానైకాకారమగు బ్రహ్మమును సాధించునట్టి శాస్త్రవిధి యేదనిన 'న దృష్టేర్ద్రష్టారం పశ్యేః' (బృ.5-4-2) అనగా జ్ఞానముకంటే వేరుగ జ్ఞాతను తెల్సికొనకుము అనియు, 'న మతేర్మన్తారం మన్వీథాః' అనగా మననముకంటే వేరుగ మన్తను అనగా మననము చేయువానిని చింతించకుము, అనియు నిట్టి శాస్త్రవిధులు బ్రహ్మమును జ్ఞాతయనియు, జ్ఞేయమనియు, నిట్టి భేదమెంతమాత్రము లేనిదానినిగ జేయుమని విధించుచున్నవి. బ్రహ్మము స్వతస్సిద్ధమైనదియే యైనను ప్రపంచరహితత్వరూపమగు కార్యత్వము దానికి విరుద్ధముగాదు.

తదయుక్తమ్; నియోగవాక్యార్థవాదినా హి నియోగో నియోజ్యవిశేషణం విషయః కరణమితికర్తవ్యతా ప్రయోక్తా చ వక్తవ్యాః. తత్ర హి నియోజ్యవిశేషణమనుపాదేయమ్. తచ్చ నిమిత్తం ఫలమితి ద్విధా. అత్ర కిం నియోజ్యవిశేషణమ్? తచ్చ కిం నిమిత్తం ఫలం వేతి వివేచనీయమ్. బ్రహ్మస్వరూపయాథాత్మ్యమభవశ్చేన్నియోజ్యవిశేషణమ్; తర్హి న తన్నిమిత్తమ్, జీవనాదివత్తస్యాసిద్ధత్వాత్. నిమిత్తత్వే చ తస్య నిత్యత్వేనాపవర్గోత్తరకాలమపి జీవననిమిత్తాగ్నిహోత్రాదివన్నిత్యతద్విషయానుష్ఠాన ప్రసఙ్గః. నాపి ఫలం, నైయోగికఫలత్వేన స్వర్గాదివదనిత్యత్వప్రసఙ్గాత్.

ఈ విషయమును పూర్వమీమాంసకులిట్లు దూషించుచున్నారు-

ఇట్లు చెప్పుట యుక్తముగాదు. నియోగమే (విధియే) వాక్యములచే తెల్పబడునదని చెప్పువాడు ప్రథమమున, ఆ నియోగమెట్టిదియో, నియోజ్యవిశేషణమెట్టిదో, అనగా నీ నియోగవాక్యమే పురుషుని గూర్చి ప్రవర్తించుచున్నదో, ఆ పురుషుడు పొందియుండవలసిన అధికారమెట్టిదియో, యీ నియోగమునకు విషయమేదియో, అనగా నీ వాక్యముచే విధింపబడునదేదియో, ఆ విధిని నెరవేర్చుసాధనములేవియో, ఆ విధిని నెరవేర్చు విధమెట్టిదియో, నియోక్త ఎట్టివాడో, అనగా నీ విధిని ప్రవర్తింపజేయు వాడెట్టివాడో, దీనినంతయును ముందుగ జెప్పవలసియున్నది.

ఈ పైన చెప్పినవానిలో, నియోజ్యవిశేషణము (ఆ పురుషుడు ముందుగనే సంపాదించుకొని యుండవలసినదిగాన) ఇప్పుడది నియోగవాక్యముచే విధింపదగినదికాదు. మరియునది నిమిత్తరూప మనియు, ఫలరూపమనియు రెండువిధములు. కనుక ప్రకృతమున, ఆ నియోజ్యవిశేషణమెట్టిది? అది నిమిత్తరూపమైనదా? ఫలరూపమైనదా? అని విచారింపవలెను. బ్రహ్మస్వరూపయాథాత్మ్యానుభవమే నియోజ్యవిశేషణమనెదవా? అట్లన్నచో, నది నిమిత్తరూపమైనది కానేరదు. ఏలనన, నిమిత్తరూపములైన వన్నియు నియోజ్యుడగు పురుషునియందిట్టి నియోగమునకు పూర్వమే యుండునవిగాను కన్పట్టుచున్నవి. ఉదా:- 'యావజ్జీవమగ్నిహోత్రం జుహుయాత్' అనగా, జీవించియున్నంతవఱకు అగ్నిహోత్రము ననుష్ఠింపవలెనను నిట్టి విధివాక్యములు ఏ పురుషునకు అగ్నిహోత్రాదులను విధించుచున్నవో, అట్టి విధులకు నిమిత్తభూతములగు జీవనాదులాపురుషునికి ఇట్టి విధికి పూర్వమే యుండునవిగ కన్పట్టుచున్నవిగదా? అట్లే ప్రకృతముననుు, బ్రహ్మస్వరూపయాథాత్మ్యానుభవ రూపమగు నిమిత్తమిట్టి విధికి పూర్వమీ పురుషునియందుండునది కాదు. ఒకవేళ బ్రహ్మస్వరూపయాథాత్మ్యానుభవముకూడ జీవనాదులవంటి నిమిత్తమేయని యంగీకరించినచో జీవనరూపమగు నిమిత్తముండువరకు నగ్నిహోత్రాదులాచరింపబడునట్లు ప్రకృతముననుు, బ్రహ్మస్వరూపయాథాత్మ్యానుభవరూపమగు నిమిత్తముండు వరకును ఈ వినియోగము ననుష్ఠింపవలెనని ప్రసక్తించును. ఐనచో బ్రహ్మస్వరూపయాథాత్మ్యానుభవరూపమగు నిమిత్తమన్ననో నిత్యముగాన, అనగా నెపుడు నుండునదిగాన మోక్షముహొందిన తర్వాతగూడ నీ వినియోగము ననుష్ఠింపవలెనని ప్రసక్తించును. మరియునది ఫలరూపమనియును, చెప్పతగదు. అట్లంగీకరించినచో, నది యొక విధివలన కల్గుఫలమగుటచే 'స్వర్గకామో యజేత' స్వర్గమునపేక్షించువాడు యజ్ఞమును చేయవలెననియు, నిట్టి విధులతో సంబంధించిన స్వర్గాదిఫలము లనిత్యమగునట్లు బ్రహ్మస్వరూపయాథాత్మ్యానుభవరూపమగు ఫలమున్ను అనిత్యమని ప్రసక్తించును.

కశ్చాత్ర నియోగవిషయః? బ్రహ్మైవేతి చేత్, న; తస్య నిత్యత్వేనాభవ్యరూపత్వాత్ అభావార్థత్వాచ్చ. నిష్ప్రపంచం బ్రహ్మ సాధ్యమితి చేత్ సాధ్యత్వేఽపి ఫలత్వమేవ. అభావార్థత్వాన్న విధివిషయత్వమ్. సాధ్యత్వఞ్చ కస్య? కిం బ్రహ్మణః ఉత ప్రపంచనివృత్తేః? న తావద్బ్రహ్మణః, సిద్ధత్వాత్; అనిత్యత్వప్రసక్తేశ్చ. అథ ప్రపఞ్చనివృత్తేః న తర్హి బ్రహ్మణస్సాధ్యత్వమ్. ప్రపఞ్చనివృత్తిరేవ విధివిషయ ఇతి చేత్, న, తస్యాః ఫలత్వేన విధివిషయత్వాయోగాత్. ప్రపఞ్చనివృత్తిరేవ హి మోక్షః, స చ ఫలమ్. అస్య చ నియోగవిషయత్వే నియోగాత్ ప్రపఞ్చనివృత్తిః ప్రపఞ్చనివృత్త్యా నియోగ ఇతీతరేతరాశ్రయత్వమ్.

ఈ నియోగమునకు విషయమేమి? అనగా నీ విధిచే సాధింపబడినదెద్ది? అది బ్రహ్మమనెదవా? అట్లనరాదు. బ్రహ్మము నిత్యపదార్థమగుటచే నదియొక విధిచే సాధింపదగినదికాదు. మరియు బ్రహ్మము కార్యరూపమైనదనియును గూడ కాదు. నిష్ప్రపంచమగు బ్రహ్మము సాధ్యమనెదవా? ఒకవేళ, అదిసాధ్యమని అంగీకరించినను అది ఫలమేయగును. అట్టి బ్రహ్మము యజ్ఞాదులవలె కార్యరూపము గానందున, నదియొకవిధికి విషయభూతమైనదికాదు. ఎట్లన, నీ రెంటిలో సాధ్యము (సాధింపబడునది) యెద్ది? [సాధ్యమనగా నొకవిధినిబట్టి

సాధింపబడునది. ఇది విషయరూపముగను ఫలరూపముగను నుండును. ఉదా:- 'స్వర్గకామో యజేత' (స్వర్గమును కోరువాడు యజ్ఞమునొనర్పవలెను) అనునొక విధి. ఈ విధినిబట్టి యొనర్పబడు యజ్ఞము ఈ విధియొక్క విషయరూపమగు సాధ్యము. అందుచే కల్గునట్టి స్వర్గము దీని ఫలరూపమగు సాధ్యము. ఇందుచే విషయభూతములగు సాధ్యములు యజ్ఞాదులనియు, ఫలభూతములగు సాధ్యములు స్వర్గాదులనియును ఏర్పడుచున్నది. కావున నెచటను విషయరూపమగు సాధ్యమును ఫలరూపమగు సాధ్యమును నొకే పదార్థముకాదు. అట్లగుచో, భాష్యమునచెప్పినట్లు ఇతరేతరాశ్రయదోషము వచ్చును. ఈ ప్రకరణమున విషయరూపమగు సాధ్యమే 'సాధ్య' శబ్దముచే నిర్దేశింపబడెనని పాఠకులెరుగునది.] బ్రహ్మమా? ప్రపంచనివృత్తియా? బ్రహ్మము సాధ్యమని చెప్పతగదు. అది సిద్ధవస్తువుగాన సాధ్యమెట్లగును? అట్లది సాధ్యమని యంగీకరించుచో, సాధ్యములగు యజ్ఞాదులవలె నదియు ననిత్యమని ప్రసక్తించును, ప్రపంచనివృత్తియే సాధ్యమగుచో, ఆ నియోగమునకు విషయభూతము బ్రహ్మము కాకపోవును. ప్రపంచనివృత్తియే యా నియోగమునకు విషయమనెదవా? అట్లుకాదు. ప్రపంచనివృత్తియనబడునదొక ఫలముగాన, నదియొక విధికి విషయభూతముగానేరదు. ఎట్లన, ప్రపంచనివృత్తియేగదా మోక్షము. అదియే గదా ఫలము. ఇట్లు ఫలభూతమగు ప్రపంచనివృత్తియే విషయభూతమన్నచో, నియోగమునుండి ప్రపంచనివృత్తిరూపఫలము కల్గుచుండుటచేతను, ప్రపంచనివృతి రూపమగు విషయమునుండి నియోగము సిద్ధించుచుండుటవలనను నీ తావున, ఇతరేతరాశ్రయదోషము ప్రసక్తించును. [దేనిని గూర్చి యొక విధి యేర్పడుచున్నదో, దానినిబట్టి యా విధి కల్గుచున్నది. అట్టిది యా విధికి విషయమనబడుచున్నది. ఆ విధివలన నేఫలము మనకు కల్గుచున్నదో అది ఆ విధివలన కల్గు ఫలమనబడుచున్నది. ఇందువలన విషయము విధిని కల్గజేయునదనియు, విధి ఫలమును కల్గజేయునదనియు, నేర్పడుచున్నది. ఇట్లుండ, ప్రకృతమున విషయమును, ఫలమును, ప్రపంచనివృత్తియనబడు నొక్కటియేయగునేని, ఈ పైన చెప్పినట్లు ఇతరేతరాశ్రయదోషము కల్గును.]

అపి చ కిం నివర్తనీయః ప్రపఞ్చో మిథ్యారూపస్సత్యో వా? మిథ్యారూపత్వే జ్ఞాననివర్త్యత్వాదేవ నియోగేన న కిఞ్చిత్ప్రయోజనమ్. నియోగస్తు నివర్తకజ్ఞానముత్పాద్య తద్ద్వారేణ ప్రపఞ్చస్య నివర్తక ఇతి చేత్. తత్త్వవాక్యాదేవ జాతమితి నియోగేన న ప్రయోజనమ్. వాక్యార్థజ్ఞానాదేవ బ్రహ్మవ్యతిరిక్తస్య కృత్స్నస్య మిథ్యాభూతస్య ప్రపఞ్చస్య బాధితత్వాత్. సపరికరస్య నియోగస్యాసిద్ధిశ్చ. ప్రపఞ్చస్య నివర్త్యత్వే ప్రపఞ్చనివర్తకో నియోగః కిం బ్రహ్మస్వరూపమేవ ఉత తద్వ్యతిరిక్తః? యది బ్రహ్మస్వరూపమేవ, నివర్తకస్య నిత్యతయా నివర్త్యప్రపఞ్చసద్భావ ఏవ న సమ్భవతి; నిత్యత్వేన నియోగస్య విషయానుష్ఠానసాధ్యత్వఞ్చ న ఘటతే. అథ బ్రహ్మస్వరూపవ్యతిరిక్తః. తస్య కృత్స్నప్రపఞ్చనివృత్తిరూపవిషయానుష్ఠానసాధ్యత్వేన ప్రమోక్తా చ నష్ట ఇత్యాశ్రయాభావాదసిద్ధిః. ప్రపఞ్చనివృత్తిరూపవిషయానుష్ఠానేనైవ బ్రహ్మస్వరూపవ్యతిరిక్తస్య కృత్స్నస్య నివృత్తత్వాన్న నియోగనిష్పాద్యం మోక్షాఖ్యం ఫలమ్.

ఇట్లు నియోగముచే నివర్తింపదగిన ప్రపంచము మిథ్యారూపమైనదా? సత్యమైనదా? మిథ్యారూపమగుచో నది జ్ఞానముచేతనే నివర్తింపదగినది. కావున నియోగమువలన నెద్దియును ప్రయోజనము లేదు. ఒకవేళ, నియోగము నివర్తక (ప్రపంచమును నివర్తించునట్టి) జ్ఞానమును కల్గజేసి తద్వారా ప్రపంచమును నివర్తించుచున్న దన్నచో నట్లనరాదు. ఏలనన, నట్టిజ్ఞానము ఉపనిషద్వాక్యములనుండియే కల్గుచున్నది. కావున నియోగమువలన ప్రయోజనమేమియు గన్పించదు. బ్రహ్మవ్యతిరిక్తమై మిథ్యాభూతమగు నీసకల ప్రపంచము వాక్యార్థజ్ఞానము వలననే బాధింపబడుచున్నందుచే అవయవములతో గూడ నియోగము సిద్ధింపదు. ప్రపంచము నివర్తింపదగిన దగుచో, దానిని నివర్తింపజేయు నియోగమనబడునది బ్రహ్మ స్వరూపమేనా? కాక, అది బ్రహ్మస్వరూపమునకంటె వేరైనదా? అది బ్రహ్మస్వరూపమగుచో, నట్లు బ్రహ్మస్వరూపభూతమగు నియోగము నిత్యమగుటచే దానిచే

నివర్తింపదగిన ప్రపంచమునెన్నడును లేకపోవలసివచ్చును. మరియు నియోగము నిత్యమగుచో, నది విషయానుష్ఠానముచే ననగా నట్టి నియోగముచే విధింపబడు యజ్ఞాదుల ననుష్ఠించుటచే సాధింపదగినదగుట సంభవింపదు. అట్లుగాక, నియోగము బ్రహ్మస్వరూపమున కంటె వేరైనదనిచో, నా నినియోగము సకలప్రపంచనివృత్తిరూపమగు విషయానుష్ఠానముచే సాధింపదగినదగుటచే ప్రపంచము నష్టమగుటచే (ప్రపంచాన్తర్గతుడగు) ప్రయోక్తగూడ నష్టమగుచుండుటచే, నట్టి నియోగమున కాశ్రయమే లేకపోవును. కావున నియోగమొకటి ఉన్నట్లు సిద్ధింపదు. ప్రపంచనివృత్తిరూపమగు విషయానుష్ఠానముచేతనే బ్రహ్మస్వరూపవ్యతిరిక్తమైనదంతయు నివర్తించుచున్నదిగాన, నట్టి నియోగముచే సాధింపబడు మోక్షమనెడి ఫలమున్ను లేకపోవును.

కిఞ్చ ప్రపఞ్చనివృత్తేర్నియోగకరణస్య ఇతికర్తవ్యతాభావాదనుపకృతస్య చ కరణత్వాయోగాన్న కరణత్వమ్. కథమితికర్తవ్యతాభావ ఇతి చేత్, ఇత్థమ్- అస్యేతికర్తవ్యతా భావరూపా అభావరూపా వా? భావరూపా చ కరణశరీరనిష్పత్తి తదనుగ్రహకార్యభేదభిన్నా. ఉభయవిధా చ న సమ్భవతి. న హి ముద్గరాభిఘాతాదివత్ కృత్స్నస్య ప్రపఞ్చస్య నివర్తకః కోఽపి దృశ్యత ఇతి దృష్టార్థా న సమ్భవతి. నాపి నిష్పన్నస్య కరణస్య కార్యోత్పత్తావనుగ్రహస్సమ్భవతి. అనుగ్రాహకాంశసద్భావేన కృత్స్నప్రపఞ్చనివృత్తిరూపకరణస్వరూపాసిద్ధేః. బ్రహ్మణోఽద్వితీయత్వజ్ఞానం ప్రపఞ్చనివృత్తిరూపకరణశరీరం నిష్పాదయతీతి చేత్, తేనైవ ప్రపంచనివృత్తిరూపో మోక్షస్సిద్ధ ఇతి. న కరణాదినిష్పాద్యమవశిష్యత ఇతి పూర్వమేవోక్తమ్. అభావరూపత్వే చాభావాదేవ న కరణశరీరం నిష్పాదయతి. (నాప్యనుగ్రహమ్) నాప్యనుగ్రాహకః. అతో నిష్ప్రపఞ్చబ్రహ్మవిషయో విధిర్న సమ్భవతి.

ప్రపంచనివృత్తియనబడునది కరణముగూడ ననగా నియోగమును సాధించు సాధనముగూడ కానేరదు. ఏలనన, నట్టి సాధనము ఆనియోగమునందు ఉపయోగపడునట్టి విధమెద్దియును లేదుగదా. ఒకటి వేరొకదానివిషయమై యెట్లును ఉపయోగపడనిచో, దానికది సాధనము కాదగదు. అట్టి దేదియును ఏలలేదంటివేని ఈ సాధనము ఉపయోగించుపద్ధతి భావరూపమా? లేక అభావరూపమా? సాధనమునుగల్గజేయునదియనియు, సాధనము నుపకరించునది యనియును భావరూపమగు పద్ధతి రెండువిధములు. ఆరెండునుగూడ ప్రకృతమున పొసగవు. ఏలనన, పొట్టునుండి బియ్యమును వేరుచేయు రోకలిపోటు మొదలగువానివలెనే యీ సకలప్రపంచమును నివర్తింపజేయునది యేదియును ప్రత్యక్షముగ గన్పింపదుగాన దృష్టఫలమగు పద్ధతి సంభవించదు. అది సిద్ధమైయుండు సాధనముయొక్క కార్యమును గల్గజేయువిషయమై సహాయభూతమైనదియును కానేరదు. ఏలనన, ఇట్లు సహాయభూతమైనదొకటి యుండియున్నదిగాన, నీ సమస్తప్రపంచమునకును నివృత్తిగల్గుట యనెడి సాధనము సిద్ధింపదు. బ్రహ్మము అద్వితీయమనెడి జ్ఞానము ప్రపంచనివృత్తిరూపకరణమును కల్గజేయునదనెదవా? అట్లగుచో, నట్టిజ్ఞానమే ప్రపంచనివృత్తిరూపమగు మోక్షమును గల్గజేయునుగాన, నందులకై కరణాదులు గల్గజేయవలసినది మరేదియును లేదని పూర్వమే చెప్పబడెను. అట్టి పద్ధతి అభావరూపమైనదియును కానేరదు. ఏలనన, అది అభావరూపమగుటచేతనే అనగా నది స్వయముగ లేనిదగుటచే నది యొక కరణమును కల్గజేయనేరదు. సరిగదా, దానికి సహాయభూతమైనదియును కానేరదు. కావున నిష్ప్రపంచమగు బ్రహ్మమే విషయముగా గల నియోగమనునదొకటి యుండుట యసంభవము.

అన్యేత్వాహుః - యద్యపి వేదాన్తవాక్యానాం న పరినిష్పన్నబ్రహ్మస్వరూపపరతయా ప్రామాణ్యమ్, తథాపి బ్రహ్మస్వరూపం సిద్ధ్యత్యేవ. కుతః? ధ్యానవిధిసామర్థ్యాత్. ఏవమేవ హి సమామనన్తి- 'ఆత్మా వా అరే ద్రష్టవ్యః', 'నిదిధ్యాసితవ్యః', 'య ఆత్మా అపహతపాప్మా', 'సోఽన్వేష్టవ్యః స విజిజ్ఞాసితవ్యః', 'ఆత్మేత్యేవోపాసీత', 'ఆత్మానమేవ లోకముపాసీతే'తి. అత్ర ధ్యానవిషయో హి నియోగస్స్వవిషయభూతధ్యానం ధ్యేయైకనిరూపణీయమితి ధ్యేయమాక్షిపతి. స చ ధ్యేయః స్వవాక్యనిర్దిష్ట ఆత్మా. స కింరూప ఇత్యపేక్షాయాం తత్స్వరూపవిశేషసమర్పణద్వారేణ 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ', 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీ'దిత్యేవమాదీనాం వాక్యానాం ధ్యానవిధిశేషతయా ప్రామాణ్యమితి విధివిషయభూతధ్యానశరీరానుప్రవిష్ట

బ్రహ్మస్వరూపేఽపి తాత్పర్యమస్త్యేవ. అతః 'ఏకమేవాద్వితీయమ్', 'తత్సత్యమ్', 'స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో', 'నేహ నానాస్తి కిఞ్చనే'త్యాదిభిర్బ్రహ్మస్వరూపమేకమేవ సత్యమ్, తద్వ్యతిరిక్తం సర్వం మిథ్యేత్యవగమ్యతే. ప్రత్యక్షాదిభిశ్చేదావలమ్బినా చ కర్మశాస్త్రేణ భేదః ప్రతీయతే. భేదాభేదయోః పరస్పరవిరోధే సత్యనాద్యవిద్యామూలత్వేనాపి భేదప్రతీత్యుపపత్తేరభేద ఏవ పరమార్థ ఇతి నిశ్చీయతే. తత్ర బ్రహ్మధ్యాననియోగేన తత్సాక్షాత్కారఫలేన నిరస్తసమస్తావిద్యాకృత వివిధభేదాద్వితీయజ్ఞానైకరస బ్రహ్మభావరూపమోక్షః ప్రాప్యతే. న చ వాక్యాద్వాక్యార్థజ్ఞానమాత్రేణ బ్రహ్మభావసిద్ధిః, అనుపలబ్ధేః, వివిధభేదదర్శనానువృత్తేశ్చ తథా చ సతి శ్రవణాదివిధానమనర్థకం స్యాత్.

ఈ విషయమునుగూర్చి ధ్యాననియోగవాదియగు మాయావాది యిట్లు చెప్పుచున్నాడు -

వేదాన్తవాక్యములు సిద్ధవస్తువగు బ్రహ్మస్వరూపమును నిరూపించునట్టి ప్రమాణములు కాకపోయినను, ధ్యానవిధి సామర్థ్యము వలన బ్రహ్మస్వరూపము సిద్ధించును. ఎట్లన, 'ఆత్మా వారే ద్రష్టవ్యః నిధిధ్యాసితవ్యః' (బృ.4-4-5) బ్రహ్మము శాస్త్రముద్వారా చూడదగువాడు, ధ్యానింపదగినవాడు అనియు, 'య ఆత్మా అపహతపాప్మా, సోఽన్వేష్టవ్యః స విజిజ్ఞాసితవ్యః' (ఛా.8-7-1) పాపరహితుడగు బ్రహ్మము వెతుకదగినవాడు విచారింపదగినవాడు అనియు, 'ఆత్మేత్యేవోపాసీత' (బృ.3-4-7) ఆత్మయనియే యుపాసింపవలెను అనియు, 'ఆత్మానమేవ లోకముపాసీత' (బృ.3-4-15) లోకమును బ్రహ్మముగా నుపాసించునది అనియు, నీ మొదలగు శ్రుతివాక్యములు ధ్యానమును విధించుచున్నవి. ఇచట ధ్యానమును విధించెడి యీ విధివాక్యములు తమచే విధింపబడు ధ్యానము ధ్యానింపబడు వస్తువునుబట్టి నిరూపింపదగినదిగాన నందుచే ధ్యేయపదార్థమును సూచించుచున్నది. అట్లు విధివాక్యములచే సూచింపబడిన ధ్యేయపదార్థము ఆ వాక్యములయందు జెప్పబడిన బ్రహ్మమే. అట్లు ధ్యేయపదార్థమగు బ్రహ్మముయొక్క స్వరూపమెట్టిది? యనెడు వివక్షరాగా, 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ'అనియు, 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' అనియు, నీ మొదలగు శ్రుతివాక్యములు ధ్యేయపదార్థమును దానియొక్క స్వరూపమును దెల్పును. అందుచే, నట్టి ధ్యానవిధికంగములగుటచే ప్రమాణపదవిని బొందుచున్నవి. కావున బ్రహ్మమునకు విధివిషయభూతమగు ధ్యానమున, ప్రవేశముండుటచే, వేదాన్తవాక్యములు అట్టి బ్రహ్మముయొక్క స్వరూపమును ప్రతిపాదించుటయందు తాత్పర్యము గలవియే యగుచున్నవి. కనుక 'ఏకమేవాద్వితీయం' అనియు, 'తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో' అనియు, 'నేహ నానాస్తి కించన' అనియు, నీ మొదలగు శ్రుతులవలన బ్రహ్మమొక్కటియే సత్యమనియు, తదితరమైనదంతయు మిథ్యయనియును తెలియవచ్చుచున్నది. ప్రత్యక్షాదిప్రమాణములవలనను, భేదజ్ఞాననిష్ఠమగు కర్మమును ప్రతిపాదించునట్టి శాస్త్రములవలననుగదా భేదమనునదొక్కటియున్నట్లు తెలియవచ్చుచున్నది. అయితే భేదాభేదములు పరస్పరము విరుద్ధములుగాన, అనగా రెండును (ఏకకాలమున) సత్యములు గానేరవుగాన, వానిలో నొక్కటి మాత్రము, సత్యము గావలసివచ్చును. అవిద్యామూలముగను భేదమున్నట్లు తెలియవచ్చుట సంభవముగాన, అభేదమే పరమార్థమని నిశ్చితమగుచున్నది. ధ్యానమును గూర్చిన విధిచేతను, బ్రహ్మసాక్షాత్కార రూపమగు ఫలముచేతను అవిద్యయంతయు పోవుటచే నట్టి అవిద్యవలన కల్గిన నానావిధభేదజ్ఞానమున్ను నశింపగా, నట్టి భేదమెద్దియు లేనిదియును, అద్వితీయమును, జ్ఞానైకరసమును, బ్రహ్మరూపమునగు మోక్షము పొందబడుచున్నది. అయితే నట్టి బ్రహ్మభావము (మోక్షము) మహావాక్యమువలన కల్గునట్టి యర్థజ్ఞానముచేమాత్రము సిద్ధించునది కాదు. ఏలనన, వాక్యార్థజ్ఞానమాత్రముననే బ్రహ్మభావము సిద్ధించుచున్నట్లు మనకు తెలియవచ్చుటలేదు. మరియు నట్టి వాక్యార్థజ్ఞానము గల్గిన తర్వాతనుగూడ భేదజ్ఞానము

అనువర్తించుచున్నది. మరియు, నట్టి వాక్యార్థజ్ఞానముమాత్రముచేతనే బ్రహ్మభావము సిద్ధించుచో, నందులకై శ్రుతులయందు శ్రవణమననాదులనుగూడ విధించుట నిరర్థకము కావలసివచ్చును.

అథోచ్యేత - రజ్జురేషా న సర్ప ఇత్యుపదేశేన సర్పభయనివృత్తిదర్శనాద్బన్ధస్య చ మిథ్యారూపత్వేన జ్ఞానబాధ్యతయా తస్య వాక్యజన్యజ్ఞానేనైవ నివృత్తిర్యుక్తా, న నియోగేన. నియోగసాధ్యత్వే మోక్షస్యానిత్యత్వం స్యాత్, స్వర్గాదివత్. మోక్షస్య నిత్యత్వం హి సర్వవాదిసమ్ప్రతిపన్నమ్. కిఞ్చ ధర్మాధర్మయోః ఫలహేతుత్వం స్వఫలానుభవానుగుణశరీరోత్పాదన ద్వారేణేతి బ్రహ్మాదిస్థావరాన్తచతుర్విధశరీరసమ్బన్ధరూపసంసారఫలత్వమవర్జనీయమ్. తస్మాన్న ధర్మసాధ్యో మోక్షః. తథా చ శ్రుతిః- 'న హ వై సశరీరస్య సతః ప్రియాప్రియయోరపహతిరస్తి, అశరీరం వావ సన్తం న ప్రియాప్రియే స్పృశత' ఇతి. అశరీరత్వరూపే మోక్షే ధర్మాధర్మసాధ్యప్రియాప్రియవిరహశ్రవణాత్, న ధర్మసాధ్యమశరీరత్వమితి విజ్ఞాయతే. న చ నియోగవిశేషసాధ్య ఫలవిశేషవద్ధ్యాననియోగసాధ్యమశరీరత్వమ్, అశరీరత్వస్య స్వరూపత్వేనాసాధ్యత్వాత్. యథాఽఽహుః శ్రుతయః - 'అశరీరం శరీరేషు అనవస్థేష్వవస్థితమ్। మహాన్తం విభుమాత్మానం మత్వా ధీరో న శోచతి॥' , 'అప్రాణోఽహ్యమనాశ్శుభ్రః', 'అసఙ్గో హ్యయం పురుష' ఇత్యాద్యాః. అతోఽశరీరత్వరూపో మోక్షో నిత్య ఇతి న ధర్మసాధ్యః. తథా చ శ్రుతిః- 'అన్యత్ర ధర్మాదన్యత్రాధర్మాదన్యత్రాస్మాత్కృతాకృతాత్। అన్యత్ర భూతాచ్చ భవ్యాచ్చ యత్తత్పశ్యసి తద్వద' ఇతి.

సాక్షాన్మాయావాది యీ విషయమును నిట్లాక్షేపించుచున్నాడు-

త్రాటిని సర్పముగ భ్రమించినవాని భయకంపాదులు 'ఇది త్రాడు సర్పము కాదు' అనెడి ఉపదేశమువలన నివర్తించుచున్నవి గదా! అట్లే బంధమున్ను మిథ్యారూపమైనదగుటచే, జ్ఞానముచేతనే నివర్తింపతగినది. కావున దానికి వాక్యమువలన గల్గు జ్ఞానము వలననే నివృత్తిగల్గుచున్నదనుట యుక్తము గాని, అట్టి నివృత్తిశాస్త్రవిధివలన గల్గునని చెప్పుట యుక్తముగాదు. ఏలనన, శాస్త్రవిధిచేతనే బంధనివృత్తిరూపమగు మోక్షము సాధింపబడుచున్నదనుచో, 'స్వర్గకామో యజేత' ఇత్యాది శాస్త్రవిధిచేతనే సాధింపబడు స్వర్గాదులవలెనే మోక్షమున్ను అనిత్యమనవలసివచ్చును. ఐనచో మోక్షము నిత్యమనిగదా దర్శనప్రవర్తకులందరును నొప్పుకొనుచున్నారు. ధర్మాధర్మరూపములగు కర్మములన్నచో, ఫలానుభవమునకు తగిన శరీరమును గల్గజేయుచు నందుమూలముగ ఫలహేతువులగుచున్నవి. కావున నవి బ్రహ్మాదిస్థావరాన్తముండెడి చతుర్విధ శరీరములతో సంబంధముగల్గియుండుట యనెడి సాంసారికఫలమును మాత్రమే యిచ్చునవని యవశ్యమంగీకరింపవలెను. కావున మోక్షమిట్టి ధర్మానుష్ఠానముచే సాధింపతగినదికాదు. అట్లే "న హ వై సశరీరస్య సతః ప్రియాప్రియయోరపహతిరస్తి అశరీరం వా వసంతం న ప్రియాప్రియే స్పృశతః" (ఛా.8-12-11) అనగా, శరీరసంబంధము కలవానిని సుఖదుఃఖము లెన్నడును విడువవు. శరీరసంబంధము లేనివానిని సుఖదుఃఖములెన్నడును సంబంధింపవు అనెడి శ్రుతివాక్యమున్ను అశరీరత్వమనెడి మోక్షావస్థయందు ధర్మాధర్మసాధ్యములగు సుఖదుఃఖములేవియును లేవని తెల్పియుండుటచే నట్టి అశరీరత్వరూపమగు మోక్షము ధర్మాచరణముచే సాధింపదగినదికాదని తెలియుచున్నది.

ఐనచో నొక్కొక్కవిధిచేత నొక్కొక్కవిధమగు ఫలము సాధింపబడుచుండుటచే, అశరీరత్వరూపమగు మోక్షము ధ్యానవిధిచేత సాధింపతగిన దనెదవేమో, అట్లు చెప్పరాదు. ఏలనన, అశరీరత్వము శరీరసంబంధము లేకుండుట యనునది, ఆత్మయొక్క స్వరూపమేగాన, నది యొకదానిచే సాధింపదగినట్టిదికాదు. శ్రుతులున్ను నట్లే చెప్పుచున్నవి. ఎట్లన, కాఠకులు "అశరీరం శరీరేష్వనవస్థేష్వవస్థితమ్ । మహాన్తం విభుమాత్మానం మత్వా ధీరో న శోచతి", (కఠ. 2-22) అనగా అనిత్యములును అవస్థితిరహితములును నగు దేవమనుష్యాదిశరీరములందున్నట్టిదియు, శరీరసంబంధములేనట్టిదియు, గొప్పదై వ్యాపించియున్నట్టిదియు నగునాత్మస్వరూపమును తెల్సికొనిన ఆత్మజ్ఞాని దుఃఖములను పొందడు, అని చదువుచున్నారు. "అప్రాణో హ్యమనాః శుభ్రః" (ముం. 2-1-2) అనగా

నీయాత్మ ప్రాణసంబంధములేనివాడును, మనస్సంబంధములేనివాడును, పరిశుద్ధుడును అనిచదువబడెను. వాజసనేయులు "అసంగో హ్యయం పురుషః" (బృ. 6-3-15) అనగా నీయాత్మ శరీరాదులతో సంబంధములేనివాడు అని చదువుచున్నారు. కావున అశరీరత్వరూపమగు మోక్షము నిత్యమగుటచే నది ధర్మానుష్ఠానముచే సాధింపతగినగికాదు. కనుకనే కాఠకులు -- "అన్యత్ర ధర్మాదన్యత్రాధర్మాదన్యత్రాస్మాత్ కృతాకృతాత్ ।అన్యత్ర భూతాత్భవ్యాచ్చ యత్తత్ పశ్యసి తద్వద ।।" అనగా ధర్మాధర్మసాధ్యముకానిదియు, చేయబడనిదియు, కాలత్రయపరిచ్ఛిన్నముగానిదియునగు బ్రహ్మస్వరూపము ఏద్దియో, దానిని నీవు తెలియుచున్నావుగాన దానిని నాకు తెల్పుమని చదువుచుండిరి.

అపి చ ఉత్పత్తిప్రాప్తివికృతిసంస్కృతిరూపేణ చతుర్విధం హి సాధ్యత్వం మోక్షస్య న సమ్భవతి. న తావదుత్పాద్యః, మోక్షస్య బ్రహ్మస్వరూపత్వేన నిత్యత్వాత్. నాపి ప్రాప్యః, ఆత్మస్వరూపత్వేన బ్రహ్మణో నిత్యప్రాప్తత్వాత్. నాపి వికార్యః, దధ్యాదివదనిత్యత్వప్రసఙ్గాదేవ. నాపి సంస్కార్యః, సంస్కారో హి దోషాపనయనేనవా గుణాధానేన వా సాధయతి. న తావద్దోషాపనయనేన, నిత్యశుద్ధత్వాద్బ్రహ్మణః. నాప్యతిశయాధానేన, అనాధేయాతిశయస్వరూపత్వాత్. నిత్యనిర్వికారత్వేన స్వాశ్రయాయాః పరాశ్రయాయాశ్చ క్రియాయా అవిషయతయా న నిర్ఘర్షణేనాదర్శాదివదపి సంస్కార్యత్వమ్. న చ దేహస్థయా స్నానాదిక్రియయా ఆత్మా సంస్క్రియతే, కిం త్వ విద్యాగృహీతస్తత్సఙ్ఘతోఽహఙ్కర్తా. తత్ఫలానుభవోఽపి తస్యైవ. న చ అహఙ్కర్త్రైవాత్మా, తత్సాక్షిత్వాత్. తథా చ మన్త్రవర్ణః- 'తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యోఽభిచాకశీతీ'తి, 'ఆత్మేన్ద్రియమనోయుక్తం భోక్తేత్యాహుర్మనీషిణః', 'ఏకో దేవస్సర్వభూతేషు గూఢస్సర్వవ్యాపీ సర్వభూతాన్తరాత్మా। కర్మాధ్యక్షస్సర్వభూతాధివాసస్సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ।। స పర్యగాచ్ఛుక్రమకాయమవ్రణమ(స్నా)స్థావిరం శుద్ధమపాపవిద్ధమి'తి చ. అవిద్యాగృహీతాదహఙ్కర్తురాత్మ స్వరూపమనాధేయాతిశయం నిత్యశుద్ధం నిర్వికారం నిష్కృష్యతే. తస్మాదాత్మస్వరూపత్వేన న సాధ్యో మోక్షః.

ఇంకనూ, ఉత్పత్తి ప్రాప్తిసాధ్యములనియు, వికృతిసాధ్యములనియు, సంస్కృతిసాధ్యములనియు, సాధ్యపదార్థములు నాలుగు విధములు. మోక్షము నాలుగు విధములగు వానిలో నెట్టిదియు కాదు. ఏలనన, మోక్షము బ్రహ్మస్వరూపమే గాన నది నిత్యము. కావున నది యుత్పత్తిసాధ్యము. అనగా, మృత్తువలన ఘటమువలె నది క్రొత్తగా బుట్టునది కాదు. మరియు నది ఆత్మస్వరూపమే కాన నిత్యప్రాప్తమైనదగుటచే నది ప్రాప్తిసాధ్యము అనగా నిప్పుడు క్రొత్తగా పొందదగినది కాదు. మరియు నది వికృతిసాధ్యమున్ను కాదు. అట్లగుచో క్షీరవికారమగు దధివలెనే నది యనిత్యము కావచ్చును. మరియు నది సంస్కృతిసాధ్యము అనగా ప్రోక్షణముచే యవధాన్యమువలెను, క్షాళనముచే మలినవస్త్రమువలెను గుణవృద్ధినికాని, దోషక్షయమును గాని పొందింపతగినది కాదు. ఎట్లనిన సంస్కారమనగా నెద్ది? ఏదైననొక దోషమును పోగొట్టుటగానీ, యొక యతిశయమును కల్గజేయుటను గాని కదా సంస్కారమందురు. బ్రహ్మమెప్పుడును పరిశుద్ధమగుటచే దానియందొక దోషముండుటకవకాశముండదు. బ్రహ్మము ఒక్క అతిశయమును పొందింపదగిన పదార్థము కాదుగాన, దానికొక అతిశయమును కల్గజేయుటయును అసంభవముగాన నది సంస్కారము వలన సిద్ధించునది గాదు. మరియు, బ్రహ్మము తనయందుండెడి క్రియకుగాని, ఇతరపదార్థములందుండు క్రియకు గాని విషయమగునది కాదు. కావున దేనితోనైన రుద్దుటచే దర్పణాదులు సంస్కరింపబడునట్లైననూ, సంస్కరింపబడునది కాదు. మరియు, దేహముతో సంబంధించినవగు స్నానాదికార్యములచేతనున్నూ ఆత్మ సంస్కరింపతగినదికాదు. అయినచో నట్టిది యవిద్యాకల్పితమును దేహసంగతమునగు నహంకారముమాత్రమే. ఆ క్రియచే కల్గు ఫలము ననుభవించునదియును నదియే. ఆత్మ అహంకారమునకు సాక్షియగుటచే నది యహంకారముకాదు. కనుకనే మంత్రవర్ణముకూడ 'తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యోఽభిచాకశీతి' (ముం. 3-1-1) అనగా అహంకార-ఆత్మలలో నొక్కటియనగా అహంకారము కర్మఫలము ననుభవించుచున్నది.

మరొకటి కర్మఫలమనుభవింపక చూచుచున్నది, అనియూ, "ఆత్మేంద్రియమనోయుక్తం భోక్తేత్యాహుర్మనీషిణః" (కఠ. 3-4) అను శ్రుతివాక్యము శరీరము, ఇంద్రియములు, మనస్సు అనువానితో కూడియున్నదానిని పండితులు భోక్తనుగా అనగా కర్మఫలముననుభవించుదానినిగ తెలియుచున్నారు అనియూ, "ఏకో దేవః సర్వభూతేషు గూఢస్సర్వవ్యాపీ సర్వభూతాన్తరాత్మా । కర్మాధ్యక్షస్సర్వభూతాధివాసః సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ ॥" (శ్వే. 6-11) అను శ్రుతివాక్యము ఆత్మ దివ్యమును, ఏకమును, సర్వభూతములందును గూఢముగ నుండునదియును, సర్వవ్యాపకమును, సర్వభూతాంతరాత్మయు, కర్మములకధ్యక్షభూతమును, సర్వభూతములందుండునదియు,సాక్షియును, చేతనుడును, ఫలసంబంధము లేనివాడును, గుణరహితుడును అనియు, 'స పర్యగాచ్ఛుక్రమకాయమవ్రణమస్నావిరం శుద్ధమపాపవిద్ధం' (ఈశా. 8) అను శ్రుతివాక్యము ఆయాత్మయజ్ఞానములేనిది శరీరములేనిది కనుకనే యది గాయములు లేనిది ముసలితనములేనిది, కర్మఫలసంబంధముగాని కర్మముగాని లేనిది యని యుపాసకుడు తలచును అనియు నిట్లు చెప్పుచున్నవి. ఈశ్రుతులిట్లు జెప్పుచు ఎట్టి యతిశయమును కల్గజేయుటకవకాశమీయనిదియు, నిత్యశుద్ధమై నిర్వికారమగు నాత్మస్వరూపమును నవిద్యాకల్పితమగు నహంకారమునకంటె వేరైనదిగ నిశ్చయించుచున్నవి. కావున మోక్షము ఆత్మస్వరూపమేగాన నదియొక సాధనముచే సాధింపదగినదిగాదని సిద్ధము.

యద్యేవం కిం వాక్యార్థజ్ఞానేన క్రియత ఇతి చేత్, మోక్షప్రతిబన్ధనివృత్తిమాత్రమితి బ్రూమః, తథా చ శ్రుతయః - 'త్వం హి నః పితా యోఽస్మాకమవిద్యాయాః పరం పారం తారయసీతి', శ్రుతం హ్యేవమేవ. భగవద్దృశేభ్యః 'తరతి శోకమాత్మవిదితి సోఽహం భగవశ్శోచామి తం మా భగవాన్ శోకస్య పారం తారయతు', 'తస్మై మృదితకషాయాయ తమసః పారం దర్శయతి భగవాన్ సనత్కుమార' ఇత్యాద్యాః. తస్మాన్నిత్యస్యైవ మోక్షస్య ప్రతిబన్ధనివృత్తిర్వాక్యార్థజ్ఞానేన క్రియతే. నివృత్తిస్తు సాధ్యా అపి ప్రధ్వంసాభావరూపా న వినశ్యతి. 'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి', 'తమేవ విదిత్వాఽతిమృత్యుమేతి'త్యాదివచనం మోక్షస్య వేదనానన్తరభావితాం ప్రతిపాదయన్నియోగవ్యవధానం ప్రతిరుణద్ధి. న చ విదిక్రియాకర్మత్వేన వా ధ్యానక్రియాకర్మత్వేన వా కార్యానుప్రవేశః. ఉభయవిధకర్మత్వప్రతిషేధాత్. "అన్యదేవ తద్విదితాదథో అవిదితాద(ధి)పి । యేనేదం సర్వం విజానాతి తత్కేన విజానీయాదితి", 'తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసత' ఇతి చ. న చైతావతా శాస్త్రస్య నిర్విషయత్వమ్. అవిద్యాకల్పితభేదనివృత్తిపరత్వాచ్ఛాస్త్రస్య. న హీదన్తయా బ్రహ్మవిషయీకరోతి శాస్త్రమ్, అపి తు అవిషయం ప్రత్యగాత్మస్వరూపం ప్రతిపాదయత్ అవిద్యాకల్పితజ్ఞాతృజ్ఞానజ్ఞేయవిభాగం నివర్తయతి. తథా చ శాస్త్రమ్- 'న దృష్టేర్ద్రష్టారం పశ్యే'రిత్యేవమాది. న చ జ్ఞానాదేవ బన్ధనివృత్తిరితి శ్రవణాదివిధ్యానర్థక్యమ్. స్వభావప్రవృత్తసకలేతరవికల్పవిముఖీకరణద్వారేణ వాక్యార్థావగతిహేతుత్వాత్తేషామ్.

ఇట్లు మోక్షమొకదానిచే సాధింపదగినదిగానిచో, (మహావాక్యముల) అర్థజ్ఞానమువలన ప్రయోజనమేద్ది? అనెదవేమో చెప్పెదము. మోక్షవిషయకప్రతిబన్ధములను నివర్తింపించుటయే వాక్యార్థజ్ఞానమువలన ప్రయోజనము. కనుకనే "త్వం హి నః పితా యోఽస్మాకమవిద్యాయాః పరం పారం తారయసి" (ప్ర.6-8) అనుశ్రుతివాక్యము, అవిద్యను తొలగించి రక్షించితివి గాన నీవే తండ్రివని చెప్పుచున్నది. ఛందోగులు "శ్రుతం హ్యేవ మే భగవద్దృశేభ్యస్తరతి శోకమాత్మవిదితి సోఽహం భగవశ్శోచామి తం మా భగవాన్ శోకస్య పారం తారయతు" (ఛా.7-1-3) అనువాక్యమున నారదుడు సనత్కుమారుని యొద్దకేగి ఆత్మనెరిగినవాడు దుఃఖమునతిక్రమించుచున్నాడని మీవంటివారివలన వినియుంటినిగనుక నేనుచాల దుఃఖించుచున్నాను.నాదుఃఖమును తొలగొట్టుమని ప్రార్థించెననియు, "తస్మై మృదితకషాయాయ తమసః పారం దర్శయతి సనత్కుమారః" (ఛా.7-26-2) అనువాక్యమున, పరిశుద్ధమనస్కుడైన నారదునికి సనత్కుమారుడు అవిద్యకంటె వేరగు పరమార్థతత్త్వమును జ్ఞాపించెననియు చదువుచున్నారు. మోక్షమెప్పుడు నుండియున్నదేయైనను, దాని విషయమగు ప్రతిబన్ధకము వాక్యార్థజ్ఞానముచే నివర్తింపబడుచున్నది. ఐతే అట్టి నివృత్తి, యొకదానిచే సాధింపబడునదియేయైనను నది

ప్రధ్వంసాభావరూపమైనదగుటచే నశించునదికాదు. మరియు 'బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి'(ముం.3-2-9) బ్రహ్మను తెల్సుకొన్నవాడు బ్రహ్మమగుచున్నాడనియు, 'తమేవం విదిత్వా అతిమృత్యుమేతి' బ్రహ్మమునే తెల్సికొని జన్మమరణాది రూపమగు సంసారము నతిక్రమించు చున్నాడనియు, నీ శ్రుతివాక్యములు బ్రహ్మజ్ఞానము గల్గగనే మోక్షము గల్గునని తెల్పుచు నిందుచే, బ్రహ్మమును తెల్సికొనుటకును మోక్షప్రాప్తికిని మధ్యను నియోగ(విధి) రూపమగు వ్యవధానమును నిరోధించుచున్నవి. బ్రహ్మమును తెల్సికొనుము అనుచో తెల్సికొనుమను క్రియకు కర్మమైనందువలనగాని, 'బ్రహ్మమును ధ్యానింపుము' అనుచో ధ్యానింపుమనుక్రియకు కర్మమగుటచేగాని బ్రహ్మమునకు కర్మముతో సంబంధము కలదని శంకింపపనిలేదు. ఏలనన, 'అన్యదేవ తద్విదితాదథోఽవిదితాదపి' అను శ్రుతివాక్యము, బ్రహ్మము జ్ఞేయపదార్థమునకన్నను, జ్ఞాతకన్నను వేరైనది, అనియు 'యేనేదం సర్వం విజానాతి తత్కేన విజానీయాత్' అను శ్రుతివాక్యము దేనిచే నీ సర్వమును తెలియునో, దానినెట్లు తెలియవచ్చును అనియు, 'తదేవ బ్రహ్మత్వం విద్ధి నేదం యదిదముపాసతే' (కేన.1-3) అను శ్రుతివాక్యము నీవు దానిచే బ్రహ్మమునుగా నెఱుగుము. నీవు ఉపాసించునది బ్రహ్మముగాదు. అనియు, నిట్లు చెప్పుచు బ్రహ్మము పైనజెప్పినట్లు వేదనమునకుగానిధ్యానము నకుగాని కర్మవిషయభూతమైనదికాదని నొక్కి చెప్పుచున్నవి.

ఇంతమాత్రమున శాస్త్రము విషయములేనిది (దేనినిప్రతిపాదింపనిది) యగునని చెప్పతగదు. ఏలనన, అవిద్యచే కల్పింపబడినదై నానావిధమగు భేదజ్ఞానమును నివర్తింపజేయుటయే శాస్త్రముజేయు కార్యము. శాస్త్రము బ్రహ్మమిదియని నిర్దేశింపదు. ఐనచో నది దేనికిని విషయముగాని ప్రత్యగాత్మ స్వరూపమని ప్రతిపాదించుచు, దానియందు జ్ఞానమనియు, జ్ఞాతయనియు, జ్ఞేయమనియు నిట్లు అవిద్యాకల్పితమగు నానావిధభేదములను నివర్తింపుచున్నది. అట్లేకదా 'న దృష్టేర్ద్రష్టారం పశ్యేః' (బృ.5-4-2) ఇత్యాది శాస్త్రవాక్యము ఒడషస్తుడా! లౌకికదృష్టిని వ్యాపించియుండు ద్రష్టయగు నాత్మను చూడలేవు. అని యిట్లు జెప్పుచు నాత్మ దేనికిని విషయభూతము కాదని తెల్పుచున్నది. ఇట్లు జ్ఞానమువలననే బంధము నివర్తించుచుండగా, నందులకై శ్రవణమననాదులను శ్రుతియందు విధించియుండుట నిరర్థకమగునేయని శంకింపపనిలేదు. ఏలనన, స్వాభావికముగ పరిపరి త్రోవల నాకర్షింపబడునట్టి యీతని మనసును, వానినన్నిటినుండి త్రిప్పి అందుచే వాక్యార్థమును బాగుగ తెల్పుటకై శ్రవణమననాదులు హేతువులగుచున్నవి.

న చ జ్ఞానమాత్రాద్బన్ధనివృత్తిర్న దృష్టేతి వాచ్యమ్, బన్ధస్య మిథ్యారూపత్వేన జ్ఞానోత్తరకాలం స్థిత్యనుపపత్తేః. అత ఏవ న శరీరపాతాదూర్ధ్వమేవ బన్ధనివృత్తిరితి వక్తుం యుక్తమ్. న హి మిథ్యారూపసర్పభయనివృత్తి రజ్జుయాథాత్మ్యజ్ఞానాతిరేకేణ సర్పవినాశమపేక్షతే. యది శరీరసమ్బన్ధః పారమార్థికః, తదా హి తద్వినాశాపేక్షా. స తు బ్రహ్మవ్యతిరిక్తతయా న పారమార్థికః. యస్య తు బన్ధో న నివృత్తః, తస్య జ్ఞానమేవ న జాతమిత్యవగమ్యతే, జ్ఞానకార్యాదర్శనాత్. తస్మాచ్ఛరీరస్థితిర్భవతు వా మా వాః వాక్యార్థజ్ఞానసమనన్తరం ముక్త ఏవాసౌ; అతో న ధ్యాననియోగసాధ్యో మోక్ష ఇతి న ధ్యానవిధిశేషతయా బ్రహ్మణస్సిద్ధిః. అపి తు 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ', 'తత్త్వమసి' 'అయమాత్మా బ్రహ్మే'తి తత్పరేణైవ పదసముదాయేన సిద్ధ్యతీతి.

మరియు జ్ఞానమాత్రముచే సంసారబంధము నివర్తింపబడుచున్నట్లుఎచటనుజూచియుండలేదందువేమో? అట్లనరాదు. ఏలనన, బంధము మిథ్యారూపము గాన, నది జ్ఞానము గల్గినవెనుకగూడ ననువర్తించుట యశక్యముగదా! కనుకనే యీ శరీరము పోయిన తర్వాతనే బంధము నివర్తించుననుట యుక్తముగాదు. ఉదా:-త్రాటిని పాముగగొని భీతచిత్తుడైనవానిభయము అది త్రాడు గాని సర్పముగాదనెడి యాథాత్మ్యజ్ఞానముచే పోవునుగాని యది సర్పము నశించి పనేగాని పోదనెడి నియమమెచటనైనగలదా? లేదు. నిజమునకు శరీరసంబంధమొకటి యున్నచో, శరీరము నశించినగాని బంధము పోదనిచెప్పవచ్చును. ఐనచో బ్రహ్మమునకు

వ్యతిరిక్తమైన దంతయు నసత్యమేగాన, నట్టి శరీరసంబంధమున్ను బ్రహ్మవ్యతిరిక్తమగుటచే నసత్యమే. ఎవనికి బంధము నివర్తింపదో, వానికి జ్ఞానము తెలియనే తెలియలేదని స్పష్టమగుచున్నది. ఏలవనగా, జ్ఞానమువలన ప్రయోజనము అట్టివానియెడల గన్పడుటలేదు. కావున శరీరమున్నను, లేకపోయినను, వాక్యార్థజ్ఞానము కల్గిన తర్వాత నట్టివాడు ముక్తుడేయని చెప్పదగును. మోక్షము ధ్యానవిధిచే సాధింపదగినదికాదుగాన, ధ్యానవిధికంగముగను బ్రహ్మము సిద్ధించుచున్నదనుట యుక్తముకాదు. ఐనచో బ్రహ్మము 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' అనియు, 'తత్త్వమసి' అనియు, 'అయమాత్మా బ్రహ్మ' అనియు, నిట్లు బ్రహ్మపరములేయగు మహావాక్యములనుండి సిద్ధించుచున్నది.

తదయుక్తమ్, వాక్యార్థజ్ఞానమాత్రాద్బన్ధనివృత్త్యనుపపత్తేః. యద్యపి మిథ్యారూపో బన్ధో జ్ఞానబాధ్యః తథా పి బన్ధస్యాపరోక్షత్వాన్న పరోక్షరూపేణ వాక్యార్థజ్ఞానేన స బాధ్యతే, రజ్జ్వాదావపరోక్షసర్పప్రతీతౌ వర్తమానాయాం నాయం సర్పో రజ్జురేషేత్యాప్తోపదేశజనితపరోక్షసర్పవిపరీతజ్ఞానమాత్రేణ భయానివృత్తిదర్శనాత్. ఆప్తోపదేశస్య తు భయనివృత్తిహేతుత్వం వస్తుయాథాత్మ్యాపరోక్షనిమిత్తప్రవృత్తిహేతుత్వేన. తథాహి- రజ్జుసర్పదర్శనభయాత్ పరావృత్తః పురుషో నాయం సర్పో రజ్జురేషేత్యాప్తోపదేశేన తద్వస్తుయాథాత్మ్యదర్శనే ప్రవృత్తస్తదేవ ప్రత్యక్షేణ దృష్ట్వా భయాన్నివర్తతే. న చ శబ్ద ఏవ ప్రత్యక్షజ్ఞానం జనయతీతి వక్తుం యుక్తమ్, తస్యానిన్ద్రియత్వాత్. జ్ఞానసామగ్రీష్వింద్రియాణ్యేవ హ్యపరోక్షసాధనాని. న చాస్యానభిసంహిత ఫలకర్మానుష్ఠానమృదితకషాయస్య శ్రవణమనననిదిధ్యాసనవిముఖీకృతబాహ్యవిషయస్య పురుషస్య వాక్యమేవాపరోక్షజ్ఞానం జనయతి. నివృత్తప్రతిబన్ధే తత్పరేఽపి పురుషే జ్ఞానసామగ్రివిశేషాణామిన్ద్రియాదీనాం స్వవిషయనియమాతిక్రమాదర్శనేన తదయోగాత్.

పైనజెప్పినట్లు సాక్షాన్మాయావాది చేయునట్టి వాదమును ధ్యాననియోగవాదియగు మాయావాది యిట్లు దూషించుచున్నాడు-

వాక్యార్థజ్ఞానము అపరోక్షజ్ఞానమును కల్గజేయదు.

ధ్యాననియోగవాది- ఇట్లు చెప్పుట యుక్తముకాదు. వాక్యార్థజ్ఞానము గల్గినమాత్రముననే బంధము నివర్తించుట యసంభవము. బంధము స్వయముగ మిథ్యారూపమై జ్ఞానముచేతనే బాధింపబడునదైనను, అది అపరోక్షమగుటచే పరోక్షమగు వాక్యార్థజ్ఞానముచే బాధింపబడ నేరదు. అదెట్లనిన, రజ్జువును సర్పముగాను ప్రత్యక్షముగ జూచుటచే భయపడినవాడు 'ఇది సర్పముగాదు' అని యొక పురుషునివలన పరోక్షముగ తెల్సికొనినమాత్రమున వాని భయము పోదు. [మనము స్వయముగ జూచి తెల్సికొనినది 'అపరోక్షము లేక అపరోక్షజ్ఞానము' అనబడును. ఇతరులు చెప్పుటచేగాని గ్రంథాదులవలనగాని యెరుగునది పరోక్షము లేక పరోక్షజ్ఞానము అనబడును.] ఐనచో వాని భయముపోవుటకు ముఖ్యకారణము వాడాత్రాటిని ప్రత్యక్షముగ జూచుటయే. ఉదా:-రజ్జువును సర్పముగాగొని భయపడి పారిపోవువానివద్దకు స్నేహితుడొకడువచ్చి అదిత్రాడుగాని పాముగాదని చెప్పినచో వాడు ఏది చూతమురమ్మని అచటకు పోయి త్రాటిని ప్రత్యక్షముగ జూచిన తర్వాతగదా వాని భయము పోవుచున్నది.

శబ్దమే అపరోక్షజ్ఞానమును కల్గదేయునదని చెప్పతగదు. ఏలనన, శబ్దము ఇంద్రియము కాదుగదా. జ్ఞానసామాగ్రులన్నిటిలో నపరోక్షజ్ఞానమును కల్గదేయునవి ఇంద్రియములేగదా? ఫలాపేక్షలేక కర్మముల ననుష్ఠించుటచే పాపములన్నియు నశింపగా, శ్రవణ,మనన,నిదిధ్యాసనముల ననుష్ఠించుటవలన బాహ్యవిషయముల నుండి విముఖుడైన పురుషునికి శాస్త్రవాక్యమే అపరోక్షజ్ఞానమును కల్గ జేయగల దనెదవా? అట్లు చెప్పరాదు. ఏలనన, ప్రతిబంధకము లన్నియును పోగా, తత్పరుడుగానుండినను జ్ఞానసాధన విశేషములగు ఇంద్రియాదులు తమతమ విషయనియమముల నతిక్రమించునట్లు, అనగా తమచే తెల్పదగిన వానికంటె నితరములనుగూడ తెల్పునవగునట్లు, ఎచటను గన్పడదు. కావున వాక్యము అపరోక్షజ్ఞానమును కల్గజేయుట యసంభవము.

న చ ధ్యానస్య వాక్యార్థజ్ఞానోపాయతా, ఇతరేతరాశ్రయత్వాత్. వాక్యార్థజ్ఞానే జాతే తద్విషయధ్యానమ్, ధ్యానే నిర్వృత్తే వాక్యార్థజ్ఞానమితి. న చ ధ్యానవాక్యార్థజ్ఞానయోర్భిన్నవిషయత్వమ్, తథా సతి ధ్యానస్య వాక్యార్థజ్ఞానోపాయతా న స్యాత్. న హ్యన్యధ్యానమన్యాన్మఖ్యముత్పాదయతి. జ్ఞాతార్థస్మృతిసన్తతిరూపస్య ధ్యానస్య వాక్యార్థజ్ఞానపూర్వకత్వమవర్జనీయమ్. ధ్యేయబ్రహ్మవిషయజ్ఞానస్య హేత్వన్తరాసమ్భవాత్, న చ ధ్యానమూలం జ్ఞానం వాక్యాన్తరజన్యం, నివర్తకజ్ఞానం తత్త్వమస్యాదివాక్య జన్యమితి యుక్తమ్. ధ్యానమూలమిదం వాక్యాన్తరజన్యం జ్ఞానం తత్త్వమస్యాదివాక్యజన్యజ్ఞానేన ఏకవిషయం భిన్నవిషయం వా? ఏకవిషయత్వే తదేవేతరేతరాశ్రయత్వమ్. భిన్నవిషయత్వే ధ్యానేన తదాన్మఖ్యాపాదనాసమ్భవః. కిఞ్చ ధ్యానస్య ధ్యేయధ్యాత్రాద్యనేక ప్రపఞ్చాపేక్షత్వాన్నిష్ప్రపఞ్చబ్రహ్మాత్మైకత్వవిషయవాక్యార్థజ్ఞానోత్పత్తౌ దృష్టద్వారేణ నోపయోగ ఇతి వాక్యార్థజ్ఞానమాత్రాదవిద్యానివృత్తిం వదతః శ్రవణమననినిదిధ్యాసనవిధీనామానర్థక్యమేవ.

ధ్యానము వాక్యార్థజ్ఞానముమ కల్గజేయదు.

ధ్యానము వాక్యార్థజ్ఞానమును కల్గదేయునట్టి ఉపాయముకాదగదు. అట్లగుచో, ఇతరేతరాశ్రయదోషము సంభవించును. ఎట్లనిన, వాక్యార్థజ్ఞానము కల్గిన తర్వాతను కదా, ఆవాక్యము నుండి తెలియవచ్చిన విషయమునుగూర్చి ధ్యానించుట సంభవము. మఱియు ధ్యానము వాక్యార్థజ్ఞానమును కల్గజేయునదగుచో, ధ్యానమును సంపూర్తిగ సంపాదించుకొనిన తర్వాతగదా! అట్టి ధ్యానమునుండి వాక్యార్థజ్ఞానము కల్గవలయును. ఇట్లు ఇతరేతరాశ్రయదోషదూషితమగుటచే యీవాదము యుక్తముగాదు. (ఒకవేళ నీ దోషమును తొలగించుటకై) ధ్యానమున్ను వాక్యార్థజ్ఞానమున్ను భిన్నభిన్నవిషయముల గూర్చినవనెదవా? అట్లగుచో, ధ్యానము వాక్యార్థజ్ఞానమునకు సాధనభూతము కానేరదు. ఏలనన, ఒకదానిని ధ్యానించుటచే వేరొకదాని సాక్షాత్కారము గలుగుట యెచటను లేదు. తెల్పుకొనబడిన విషయమును పలుమారు స్మరించుకొనుటను గదా ధ్యానమందురు. కావున నట్టిధ్యానము నొనర్చుటకు పూర్వము. వాక్యార్థజ్ఞానము అవశ్యముగ నుండియుండవలెను. ధ్యానింపబడునది యగు బ్రహ్మమునుగూర్చిన జ్ఞానమును కల్గజేయునదివేరొకటి అగుటయును అసంభవము. [ధ్యానమునకు హేతువగు జ్ఞానము వేరొకదానినుండి కలుగునదిగాన ధ్యానము, తరువాత కల్గునట్టి వాక్యార్థజ్ఞానమువలన కలుగునదికాదు. ఇట్లుధ్యానమును వాక్యార్థజ్ఞానమున్నుకల్గజేయుసామగ్రులకు భేదముండుటచేనిచట అన్యోన్యాశ్రయ దోషములేదని పూర్వపక్షి సమాధానము చెప్పవచ్చును. ఐతే ధ్యానింపబడు బ్రహ్మము ప్రత్యక్షాది ప్రమాణములకు విషయమగునదికాదుగాన, నట్టి బ్రహ్మమునుగూర్చిన జ్ఞానము వేరొకహేతువునుండి కల్గునదని చెప్పతగదని తాత్పర్యము.] ఒకవేళ అట్టి ధ్యానమునకు మూలభూతమగు జ్ఞానము వాక్యాంతరములనుండి కల్గుచున్నదనియు అవిద్యను పోగొట్టెడి జ్ఞానము తత్త్వమసి ఇత్యాది మహావాక్యములనుండి కల్గుచున్నదని చెప్పెదవా? అట్లన్నచోఇందొకటి విచారింపవలసియున్నది. వాక్యాంతరములనుండి కల్గునట్టియు ధ్యానసాధనమునగు జ్ఞానమున్ను, తత్త్వమసి ఇత్యాది మహావాక్యములనుండి కల్గు జ్ఞానమును ఈ రెండును ఒకే విషయమును గూర్చినవేనా? కాక వానిలో నొకటి యొకవిషయమును గూర్చినదియు, వేరొకటి వేరొకవిషయమును గూర్చినదియునా? ఈ రెండును ఒకేవిషయమునుగూర్చినవగుచో పూర్వము గన్పఱచినట్లు ఇతరేతరాశ్రయదోషము సంభవించును; కాక నీ రెండును భిన్నభిన్న విషయములను గూర్చినవన్నచో, నొకవిషయమునుగూర్చిన ధ్యానము వేరొక విషయమును గూర్చిన ఔన్ముఖ్యమును (సాక్షాత్కారమును) గల్గజేయుట యసంభవము. ఇంతియేగాక, ధ్యానమనునది ధ్యానింపబడెడి పదార్థము, ధ్యానము చేయువాడు, మొదలగు అనేకవిధప్రపంచము నపేక్షించి యుండునదిగాన, నది నిష్ప్రపంచ బ్రహ్మైక్యమును తెలుపునట్టి వాక్యార్థజ్ఞానమును కల్గజేయుటయందు మనకు కన్పించునట్లు ఉపయోగపడదు. కావున వాక్యార్థజ్ఞానమాత్రమున అవిద్యానివృత్తి కల్గునన్నచో, ఈ మతమున శ్రుతియందు చెప్పబడినశ్రవణ మనన నిధిధ్యాసన విధులు నిరర్థకములే యగును.

యతో వాక్యాదాపరోక్ష్యజ్ఞానాసమ్భవాద్వాక్యార్థజ్ఞానేన అవిద్యా న నివర్తతే, తత ఏవ జీవన్ముక్తిరపి. దూరోత్సారితా. కా చేయం జీవన్ముక్తిః? సశరీరస్యైవ మోక్ష ఇతి చేత్ మాతా మే వన్ధ్యేతివదసఙ్గతార్థం వచః. యతస్సశరీరత్వం బన్ధః అశరీరత్వమేవ మోక్ష ఇతి త్వయైవ శ్రుతిభిరుపపాదితమ్. అథ సశరీరత్వప్రతిభాసే వర్తమానే యస్యాయం ప్రతిభాసో మిథ్యేతి ప్రత్యయః, తస్య సశరీరత్వనివృత్తిరితి. న, మిథ్యేతిప్రత్యయేన సశరీరత్వం నివృత్తం చేత్, కథం సశరీరస్య ముక్తిః? అజీవతోఽపి ముక్తిస్సశరీరత్వ మిథ్యాప్రతిభాసనివృత్తిరేవేతి కోఽయం జీవన్ముక్తిరితి విశేషః? అథ సశరీరత్వప్రతిభాసో బాధితోఽపి యస్య ద్విచన్ద్రజ్ఞానవదనువర్తతే, స జీవన్ముక్త ఇతి చేన్న, బ్రహ్మవ్యతిరిక్తసకలవస్తువిషయత్వాద్బాధకజ్ఞానస్య. కారణభూతావిద్యాకర్మాదిదోషస్సశరీరత్వప్రతిభాసేన సహ తేనైవ బాధిత ఇతి బాధితానువృత్తిర్న శక్యతే వక్తుమ్. ద్విచన్ద్రాదౌ తు తత్ప్రతిభాసహేతుభూతదోషస్య బాధకజ్ఞానభూత చన్ద్రైకత్వజ్ఞానావిషయత్వేనాబాధితత్వాత్. ద్విచన్ద్రప్రతిభాసానువృత్తిర్యుక్తా. కిఞ్చ 'తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యే అథ సంపత్స్యే' ఇతి సద్విద్యానిష్ఠస్య శరీరపాతమాత్రమపేక్షతే మోక్ష ఇతి వదన్తీయం శ్రుతిః జీవన్ముక్తిం వారయతి. సైషా జీవన్ముక్తిరాపస్తంబేనాపి నిరస్తా- 'వేదానిమం లోకమముఞ్చ పరిత్యజ్యాత్మానమన్విచ్ఛేత్.' బుద్ధే క్షేమప్రాపణం తచ్ఛాస్త్రైర్విప్రతిషిద్ధమ్. బుద్ధే చేత్ క్షేమప్రాపణమిహైవ న దుఃఖముపలభేత. ఏతేన పరం వ్యాఖ్యాతమ్- ఇతి. అనేన జ్ఞానమాత్రాన్మోక్షశ్చ నిరస్తః. అతస్సకలభేదనివృత్తిరూపా ముక్తిర్జీవతో న సమ్భవతి.

కావున కేవల వాక్యమువలన అపరోక్షజ్ఞానము కల్గదుకాన వాక్యార్థజ్ఞానమువలన అవిద్య నివర్తింపదు. కావుననే, జీవన్ముక్తియును [జీవన్ముక్తః = జీవన్నేవ ముక్తః - జీవించియుండగనే ముక్తుడు అనగా ఆత్మజ్ఞానముచే మాయాబంధరహితుడని యర్థము. కనుకనే దేవీభాగవతమున, "జీవన్ముక్తస్స రాజర్షిః బ్రహ్మజ్ఞానమతిః శుచిః। తథ్యవక్తాతిశాంతశ్చ యోగీ యోగప్రియస్సదా॥" ఆరాజర్షి బ్రహ్మజ్ఞానము గల మనస్సుగలవాడును, త్రికరణశుద్ధి కలవాడును, అసత్యము పలుకనివాడును ఎక్కువ శాంతముగల వాడును యోగసంపన్నుడును, ఎల్లప్పుడు యోగప్రియుడైనందున జీవన్ముక్తుడు.

ఈ జీవన్ముక్తుని స్వరూపమునుగూర్చి ఇట్లు చెప్పబడెను. "స్వస్వరూపాఖండశుద్ధబ్రహ్మజ్ఞానేన తదజ్ఞానబాధనద్వారా స్వస్వరూపాఖండే బ్రహ్మణి సాక్షాత్కృతే సతి అజ్ఞానతత్కార్యసంచితకర్మసంశయ విపర్యయాదీనానపి బాధితత్వాత్ అఖిల బంధరహితో బ్రహ్మనిష్ఠః" అనగా స్వస్వరూపమును, భేదశూన్యమును, పరిశుద్ధమును నగు బ్రహ్మమును గూర్చిన జ్ఞానముచే నట్టి బ్రహ్మము విషయమైన యజ్ఞానము బాధింపబడగా, నందుమూలముగ స్వస్వరూపమును, అఖండమునగు బ్రహ్మము సాక్షాత్కరింపబడగా, అజ్ఞానమును అట్టి అజ్ఞానమువలన గల్గిన సంచితకర్మమును, సంశయ విపర్యయాదులును బాధితములగుటచే, సకలబంధములును విడినవాడు బ్రహ్మనిష్ఠుడు. అతడు జీవన్ముక్తుడనబడును. ఇట్లే శ్రుతియును జెప్పుచున్నది. "భిద్యతే హృదయగ్రన్థిః ఛిద్యన్తే సర్వసంశయాః । క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే ॥" పరావరుడగు బ్రహ్మము సాక్షాత్కరింపబడగా హృదయ గతమును అజ్ఞానరూపమునగు బంధము విడిపోవుచున్నది. అన్ని సంశయములు ఛిన్నములగుచున్నవి. అట్టి పురుషుని సంచితకర్మలు నశించుచున్నవి.

ఇతడు జాగ్రదవస్థయందు మాంస,శోణిత,పురీషాదిభాజనమగు శరీరముచేతను, అంధ్య,మాంద్యా పటుత్వాదులకు భాజనమగు చక్షురాదీంద్రియసముదాయము చేతను, శోకమోహాదులకు భాజనమగు అంతఃకరణము చేతనున్ను పూర్వపూర్వవాసనావశమున చేయబడు కర్మములను ఇప్పుడనుభవింప బడునవియు, జ్ఞానముతో విరోధింపనివియునగు ప్రారబ్ధకర్మములనున్ను జూచుచున్నను, అవి భాదితములగుటచే, వానిని పరమార్థ భూతములనుగా చూడడు. ఉదా- గారడివాడు కల్పించువస్తువులను చూచుచున్నను, అదంతయు ఇంద్రజాలమని ఎరిగినవాడు వానిని పరమార్థములనుకొనడుగదా! అట్లే ప్రకృతమునను ఎరుగునది. అట్లే "సచక్షురచక్షురివ సకర్ణోఽకర్ణ ఇవ సమనా అమనా ఇవ సప్రాణోఽప్రాణ ఇవ" అను శ్రుతివాక్యము తెల్పుచున్నది. స్మృతియందును,

"సుషుప్తవజ్జాగ్రతి యో న పశ్యతి ద్వయం చ పశ్యన్నపి చాద్వయత్వతః। తథాపి కుర్వన్నపి నిష్క్రియశ్చ యః న ఆత్మవిన్నాన్య ఇతీహ నిశ్చయః॥" ఎవడు పరమార్థముగా శీతోష్ణాది ద్వంద్వసంబంధము లేని వాడగుటచే జాగ్రత్తున నట్టి ద్వంద్వపదార్థములను చూచుచున్నను, సుషుప్తియందువలెనే వానిని జూడనివాడో, మరియు నతడు కార్యములను జేయుచున్నను, యథార్థముగ ఎట్టి కార్యమును చేయనివాడో అతడే ఆత్మవేత్తగాని మరొకడుకాడు.

ఇట్టి వానికి జ్ఞానము కల్గుటకు పూర్వముండునవియేయగు ఆహారవిహారాదులనువర్తించునట్లు, శుభవాసనలే అనువర్తించును. లేక నతడు శుభవాసనలతోగాని యశుభవాసనలతోగాని సంబంధములేక యుదాసీనుడుగనే యుండును. అట్లే శాస్త్రము చెప్పియున్నది. "బుద్ధాద్వైతసతత్త్వస్య యథేష్టా చరణం యది। శునాం తత్త్వదృశాం చైవ కో భేదోఽశుచిభక్షణే॥ " అద్వైతతత్త్వమును బాగుగ తెల్సికొన్నవాడు యథేష్టముగ సంచరించునట్లైన అశుచి భక్షణము విషయమై శునకములకును తత్త్వవేత్తలకును భేదమేమున్నది.?

అట్టిచో అమానిత్వాది జ్ఞానసాధనములును అద్వేష్టృత్వాది సద్గుణములును అలంకారములే యగును. కావుననే "ఉత్పన్నాత్మావభోదస్యాహ్యద్వేష్టృత్వాదయో గుణాః। అయత్నతో భవన్త్యస్య న తు సాధనరూపితాః॥" ఇట్టి ఆత్మజ్ఞానియందు అద్వేష్టృత్వాది గుణములు అయత్నపూర్వకముగనే యుండును. అందులకై సాధనానుష్ఠాన మక్కరలేదని చెప్పబడెను.

ఫలితార్థమేమన్న, నీతడు ఇచ్ఛవలనగాని, ఇచ్ఛారాహిత్యమువలనగాని,వేరొకదానిని గూర్చిన ఇచ్ఛవలనగాని కల్గిన సుఖదుఃఖరూపములగు ప్రారబ్ధఫలములననుభవించుచు అంతఃకరణాద్యవభావములకు అవభాసకుడగుచు నట్టి ప్రారబ్ధకర్మఫలానుభవము పూర్తికాగానే, ప్రత్యగానందపరబ్రహ్మమున ప్రాణములీనముకాగా, అజ్ఞానమును తత్కార్యములును, నశించుటచే పరమకైవల్యమును ఆనందైకరసమును అఖిలభేద ప్రతిభాస రహితమునగు బ్రహ్మముగానగును. కనుకనే శ్రుతియును "నతస్య ప్రాణా ఉత్క్రామంతి అత్రైవ సమవలీయన్తే" అనగా నట్టి ఆత్మవేత్తయొక్క ప్రాణములు బయల్వెడలవు. ఇక్కడనే లీనమగుచున్నవి, అని చెప్పుచున్నది. కావున ఇట్లు అజ్ఞానవశమున బద్ధుడననుకొను చున్నాడేగాని వాస్తవమున నితడు ముక్తుడేగాన జ్ఞానముగల్గగనే యట్టి ముక్తుడే ముక్తుడగుచున్నాడు.] కలదని చెప్పుట కెంతమాత్రము కవకాశముండదు.

- జీవన్ముక్తి నిరసనము-

ఎట్లనిన జీవన్ముక్తియనగా నెద్ది? శరీరముతో నుండగనే ముక్తికల్గుట యనెదవా? అట్లన్నచో, నా తల్లి గొడ్రాలు అన్నట్లు అసంగతమగును. మరియు నశరీరుడుగా నుండుట మోక్షమనియు సశరీరుడుగా నుండుట బంధమనియు నిట్లు బంధమోక్షములను శ్రుతి ప్రమాణమును బట్టి నీవే ప్రతిపాదించియుంటివికదా?

సాక్షాన్మాయావాది-శరీరముతో గూడియుండువాడననెడి జ్ఞానమున్నప్పుడు, ఎవనికెట్టిజ్ఞానము మిథ్యయని తెలియ వచ్చునో, అట్టివానికి అట్టి శరీరవంతుడననెడి అభిమానము పోవుటయే జీవన్ముక్తి.

ధ్యాననియోగవాది-అట్లనరాదు. ఏలనన, మిథ్యయనెడి జ్ఞానముచే, శరీరముతో గూడియుండుట, నివర్తించెనేని, జీవన్ముక్తి (శరీరముతో నుండగా ముక్తి) యెట్లు సంభవము? శరీరవియోగమును పొందినవాని విషయమునను శరీరముతో గూడియుంటిననెడి మిథ్యాజ్ఞానము నివర్తించుటచేతనేగదా ముక్తి చెప్పబడుచున్నది. కావున జీవన్ముక్తియనగా విశేషమేమున్నది?

సాక్షాన్మాయావాది-శరీరముతోగూడియుంటిననెడి జ్ఞానము బాధింపబడినను, అది (తిమిరరోగవశమున) ద్విచంద్ర జ్ఞానమువలె నెవ్వనియెడల అనువర్తించుచున్నదో, వాడు జీవన్ముక్తుడు.

ధ్యాననియోగవాది-అట్లనరాదు. ఏలనన, అట్టి బాధజ్ఞానము బ్రహ్మవ్యతిరిక్తములగు సమస్తవస్తువులను బాధించునదిగాన, శరీరయుక్తుడననెడి తలంపుతోగూడ, నందులకు కారణభూతమగు నవిద్యయును, కర్మమును నీమొదలగు దోషములు బాధింపబడుచున్నవి. అట్లు బాధింపబడినది మరల అనువర్తించుట యసంభవము. ఒకే చంద్రుడు రెండుగ గన్పించెడి చోట్లనన్నో అట్లు గన్పించుటకు హేతుభూతమగు దోషము (తిమిరరోగము) చంద్రుడొక్కడేయనెడి బాధకజ్ఞానమునకు విషయభూతము కానందున నది దానిచే బాధింపబడక అనువర్తించుచునే యుండుట సంభవము.

మరియు 'తస్య తావదేవ చిరం యావన్న విమోక్షే అథ సంపత్స్యే' (ఛా.6-14-2) అను శ్రుతివాక్యము బ్రహ్మవేత్తకు శరీరవియోగము కల్గువరకును మోక్షమును పొందుటకు విళంబముకలదు. ఆపైనతడు పరమాత్మను పొందుచున్నాడనుటచే బ్రహ్మవిద్య ననుష్ఠించు వానికి ముక్తి కల్గవలెనన్న, శరీరవియోగమాత్రమపేక్షితమని తెల్పుచు, నిందుచే జీవన్ముక్తిని నివారించుచున్నది.

ఆపస్తంబమహర్షియును జీవన్ముక్తిని నిరసించుచున్నాడు. ఎట్లన, "వేదానిమం లోకమముం చ పరిత్యజ్యాత్మానమన్విచ్ఛేత్। బుద్ధే క్షేమప్రాపణం తచ్ఛాస్త్రైర్విప్రతిషిద్ధమ్, బుద్ధే చేత్ క్షేమప్రాపణమిహైవ న దుఃఖముపలభేత. ఏతేన పరం వ్యాఖ్యాతమ్" అనగా ధర్మార్థకామసాధకములగు కర్మములను, వానివలన కల్గు ఐహికాముష్మికఫలములనున్ను వదలి పరమాత్మను వెదకునది. వాక్యార్థజ్ఞానము గల్గినవెంటనే మోక్షముగల్గుననుట నిదిధ్యాసమును, శరీరపాతమును, అర్చిరాదిమార్గగమనమును విధించునట్టి శాస్త్రములకు విరుద్ధము. అట్లు వాక్యార్థజ్ఞానము గల్గగనే మోక్షముగల్గుచో, నీ లోకముననెన్నడును దుఃఖములను పొందకుండవలసివచ్చును. ఇందుచే శౌడులోమ్యాదులు చెప్పునది నిరసింపబడినది, అగుటచే జ్ఞానమాత్రమున మోక్షము గల్గుననెడి వాదమున్ను నిరసింపబడినది. కావున నన్నివిధములైన భేదజ్ఞానములను నివర్తించుట యనెడి ముక్తి, జీవించియుండగనే గల్గుట యసంభవము.

తస్మాద్ధ్యాననియోగేన బ్రహ్మపరోక్షజ్ఞానఫలేనైవ బన్ధనివృత్తిః. న చ నియోగసాధ్యత్వే మోక్షస్యానిత్యత్వప్రసక్తిః, ప్రతిబన్ధనివృత్తిమాత్రస్యైవ సాధ్యత్వాత్. కిఞ్చ న నియోగేన సాక్షాత్ బన్ధనివృత్తిః క్రియతే, కిన్తు నిష్ప్రపఞ్చజ్ఞానైకరస బ్రహ్మపరోక్ష్యజ్ఞానేన. నియోగస్తు తదాప్యపరోక్ష్యజ్ఞానం జనయతి. కథం నియోగస్య జ్ఞానోత్పత్తిహేతుత్వమితి చేత్, కథం వా భవతోఽనభిసంహితఫలానాం కర్మణాం వేదనోత్పత్తిహేతుత్వమ్? మనోనైర్మల్యద్వారేణేతి చేత్, మమాపి తథైవ. మమ తు నిర్మలే మనసి శాస్త్రేణ జ్ఞానముత్పాద్యతే; తవ తు నియోగేన మనసి నిర్మలే జ్ఞానసామగ్రీ వక్తవ్యేతి చేత్, ధ్యాననియోగనిర్మలం మన ఏవ సాధనమితి బ్రూమః. కేనావగమ్యత ఇతి చేత్, భవతో వా కర్మభిర్మనోనిర్మలం భవతి. నిర్మలే మనసి శ్రవణమననిదిధ్యాసనైః సకలేతరవిషయవిముఖస్యైవ శాస్త్రం నివర్తకజ్ఞానముత్పాదయతీతి కేనావగమ్యతే? 'వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసాఽనాశకేన', 'శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః', 'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతీ'త్యాదిభిశ్శాస్త్రైరితి చేత్, మమాపి 'శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః', 'బ్రహ్మవిదాప్నోతి పరమ్', 'న చక్షుషా గృహ్యతే నాపి వాచా', 'మనసా తు విశుద్ధేన', 'హృదా మనీషా మనసాఽభిక్లృప్తో' ఇత్యాదిభిశ్శాస్త్రైర్ధ్యాననియోగేన మనో నిర్మలం భవతి, నిర్మలం చ మనో బ్రహ్మపరోక్షజ్ఞానం జనయతీత్యవ గమ్యత ఇతి నిరవద్యమ్.

కావున, పరబ్రహ్మసాక్షాత్కారరూపమగు ఫలమును గల్గజేయునదియగు ధ్యానవిధిచే బంధనివృత్తి యనగా మోక్షము గల్గును.

సాక్షాన్మాయావాది- మోక్షమనబడునది యొక విధిచే సాధింపబడునదగుచో, నది అనిత్యమని ప్రసక్తించునే?

ధ్యాననియోగవాది- అట్లు చెప్పరాదు. అట్లు సాధింపబడునది ప్రతిబంధనివృత్తిమాత్రమే, నియోగము సాక్షాత్తుగ బంధనివృత్తిని గల్గజేయదు. ఐతే ప్రపంచరహితమై జ్ఞానైకరసమగు బ్రహ్మమును గూర్చిన అపరోక్షజ్ఞానము అట్టి బంధనివృత్తిని కల్గజేయుచున్నది. నియోగమన్ననో, అట్టి అపరోక్షజ్ఞానమును గల్గజేయుచున్నది.

సాక్షాన్మాయావాది- నియోగము జ్ఞానమునెట్లు కల్గజేయును?

ధ్యాననియోగవాది- మీ మతమున ఫలాపేక్షలేక చేయబడెడి కర్మము ధ్యానము నెట్లు కల్గించుచున్నది?

సాక్షాన్మాయావాది- కర్మాచరణముచే మనస్సు నిర్మలమై అందుచే జ్ఞానము కల్గుచున్నది.

ధ్యాననియోగవాది- అట్లే నా మతమునను నని యెరుగుము.

సాక్షాన్మాయావాది- నా మతమున మనస్సు నిర్మలముగాగ శాస్త్రముచే జ్ఞానము కల్గజేయబడుచున్నది. మీ మతమున మనస్సు నిర్మలముకాగా, నందు జ్ఞానమును కల్గజేసెడి సాధనమేది?

ధ్యాననియోగవాది- ధ్యానమునుగూర్చిన నియోగముచే నిర్మలమైన మనస్సే అందులకు సాధనము.

సాక్షాన్మయావాది- అది మీకెట్లు తెలియును.

ధ్యాననియోగవాది- కర్మానుష్ఠానముచే మనస్సు నిర్మలమగుననియు, నట్లు మనస్సు నిర్మలముకాగా శ్రవణమనననిదిధ్యాసనములమూలముగ నితరవిషయములందు ప్రవర్తింపని వానికి శాస్త్రవాక్యము బంధనివర్తకమగు జ్ఞానమును కల్గజేయుచున్నదని మీకెట్లు తెలియును?

సాక్షాన్మాయావాది- 'వివిదిషంతి యజ్ఞేన దానేన తపసా నాశకేన' (బృ.6-4-22) అనియు 'శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః' (బృ.6-5-6) అనియు, 'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి' (ము.3-2-9)అనియు, నిట్టి శాస్త్రవాక్యమువలన నట్లు తెలియవచ్చుచున్నది.

ధ్యాననియోగవాది- 'శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః' అనియు, 'బ్రహ్మవిదాప్నోతి పరమ్' (తై.ఆ.1) అనియు, 'న చక్షుషా గృహ్యతే నాపి వాచా' (ము.3-1) అనియు, 'మనసా తు విశుద్ధేన' అనియు, 'హృదా మనీషాభిక్లుప్తః' (కఠ.6-9) మనోనిశ్చయమును భక్తియును కలవాడే పరమాత్మను సాక్షాత్కరించు చున్నాడనియు, నీ మొదలగు శాస్త్రవాక్యములనుబట్టి ధ్యాననియోగమువలన, మనస్సు నిర్మలమగుచున్నదనియు, నట్లేనిర్మలమగు మనస్సు బ్రహ్మాపరోక్షజ్ఞానమును కల్గజేయుచున్నదనియు, నాకును తెలియును. కావున దోషము లేదు.

'నేదం యదిదముపాసత' ఇత్యుపాస్యత్వం ప్రతిషిద్ధమితి చేత్, నైవమ్, నాత్ర బ్రహ్మణ ఉపాస్యత్వం ప్రతిషిధ్యతే, అపి తు బ్రహ్మణో జగద్వైరూప్యం ప్రతిపాద్యతే. యదిదం జగదుపాసతే ప్రాణినః, నేదం బ్రహ్మ, తదేవ బ్రహ్మ త్వం విద్ధి, యద్వాచానభ్యుదితం యేన వాగభ్యుద్యతే ఇతి వాక్యార్థః. అన్యథా తదేవ బ్రహ్మ త్వం విద్ధీతి విరుధ్యతే ధ్యానవిధివైయర్థ్యఞ్చ స్యాత్. అతో బ్రహ్మ సాక్షాత్కారఫలేన ధ్యాననియోగేనైవాపరమార్థభూతస్య కృత్స్నస్య ద్రష్టృదృశ్యాదిప్రపఞ్చరూపబన్ధస్య నివృత్తిః.

సాక్షాన్మాయావాది- 'నేదం యదిదముపాసతే' అనుశ్రుతివాక్యము మీరు దేనిని ఉపాసించుచున్నారో, అది బ్రహ్మము కాదనుచు బ్రహ్మము ఉపాసింపదగినదగుటను నిషేధించు చున్నదే?

ధ్యాననియోగవాది- అట్లు చెప్పరాదు. పై శ్రుతివాక్యము బ్రహ్మము ఉపాసింపదగినదని (ఉపాసనమునకు విషయమగునది) కాదని చెప్పుటలేదు, బ్రహ్మము జగత్తునకంటెను విలక్షణ స్వభావము కలదని ప్రతిపాదించుచున్నది. అనగా జనులేజగత్తును ఉపాసించుచున్నారో అది బ్రహ్మముకాదు. ఏది వాక్కుచే ప్రకాశింపజేయుటకశక్యమై వాక్కును ప్రకాశింపజేయుచున్నదో నదియే బ్రహ్మమని పైశ్రుతికర్థము. అట్లు కాకున్న 'తదేవబ్రహ్మత్వం విద్ధి'అనుచోట,దానినేబ్రహ్మముగనుపాసింపుమనుట విరోధించును. మరియు నిచట ధ్యానమును

గూర్చి విధించుటయు నిరర్థకమగును. కావున బ్రహ్మసాక్షాత్కారరూపఫలమును గల్గజేసెడి ధ్యానవిధిచేతనే యసత్యమును, సమస్తద్రష్టృదృశ్యాదిప్రపంచరూపమునగు బంధము నివర్తించును.

యదపి కైశ్చిదుక్తమ్- భేదాభేదయోర్విరోధో న విద్యత ఇతి, తదయుక్తమ్. న హి శీతోష్ణతమఃప్రకాశాదివద్భేదాభేదావేకస్మిన్ వస్తుని సఙ్గచ్ఛేతే. అథోచ్యేత- సర్వం హి వస్తుజాతం ప్రతీతివ్యవస్థాప్యమ్. సర్వఞ్చ భిన్నాభిన్నం ప్రతీయతే. కారణాత్మనా జాత్యాత్మనా చాభిన్నమ్. కార్యాత్మనా వ్యక్త్యాత్మనా చ భిన్నమ్. ఛాయాతపాదిషు విరోధస్సహానవస్థాలక్షణో భిన్నాధారత్వరూపశ్చ. కార్యకారణయోర్జాతివ్యక్త్యోశ్చ తదుభయమపి నోపలభ్యతే. ప్రత్యుత ఏకమేవ వస్తు ద్విరూపం ప్రతీయతే. యథా మృదయం ఘటః, ఖణ్డో గౌః, ముణ్డో గౌరితి. న చైకరూపం కిఞ్చిదపి వస్తు లోకే దృష్టచరమ్. న చ తృణాదేర్జ్వలనాదివదభేదో భేదోపమర్దీ దృశ్యత ఇతి న వస్తువిరోధః. మృత్సువర్ణగవాశ్వాద్యాత్మనావస్థితస్యైవ ఘటమకుటఖణ్డబడబాద్యాత్మనా చావస్థానాత్. న చాభిన్నస్య భిన్నస్య చ వస్తునోఽభేదో భేదశ్చ ఏక ఏవాకార ఇతీశ్వరాజ్ఞా. ప్రతీతత్వాదైకరూప్యం చేత్ ప్రతీతత్వాదేవ భిన్నాభిన్నత్వమితి ద్వైరూప్యమప్యభ్యుపగమ్యతామ్. న హి విస్ఫారితాక్షః పురుషో ఘటశరావఖణ్డముణ్డాదిషు వస్తుషూపలభ్యమానేషు ఇయం మృత్, అయం ఘటః, ఇదం గోత్వమ్, ఇయం వ్యక్తిః ఇతి వివేక్తుం శక్నోతి; అపి తు మృదయం ఘటః ఖణ్డో గౌరిత్యేవ ప్రత్యేతి. అనువృత్తిబుద్ధిబోధ్యం కారణమాకృతిశ్చ వ్యావృత్తిబుద్ధిబోధ్యం కార్యం వ్యక్తిశ్చేతి వివినక్తీతి చేత్, నైవమ్, వివిక్తాకారానుపలబ్ధేః. న హి సుసూక్ష్మమపి నిరీక్షమాణైః ఇదమనువర్తమానమ్, ఇదఞ్చ వ్యావర్తమానమితి పురోఽవస్థితే వస్తున్యాకారభేద ఉపలభ్యతే. యథా సమ్ప్రతిపన్నైక్యే కార్యే విశేషే చ ఏకత్వబుద్ధిరుపజాయతే, తథైవ సకారణే ససామాన్యే చైకత్వబుద్ధిరవిశిష్టోపజాయతే. ఏవమేవ దేశతః కాలతశ్చాకారతశ్చాత్యన్తవిలక్షణేష్వపి వస్తుషు తదేవేదమితి ప్రత్యభిజ్ఞాజాయతే అతో ద్వ్యాత్మకమేవ వస్తు ప్రతీయత ఇతి కార్యకారణయోర్జాతివ్యక్త్యోశ్చాత్యన్తభేదోపపాదనం ప్రతీతిపరాహతమ్.

ధ్యాననియోగవాదియగు మాయావాది భాస్కరమతమును దూషించుటకై దానినుపన్యసించుచున్నాడు-

భేదాభేదములకు పరస్పరము విరోధములేదని కొందరు చెప్పుచున్నారు. అట్లు చెప్పుట యుక్తముగాదు. ఏలనన, నొకే వస్తువునందు (పరస్పరవిరుద్ధములగు) శీతోష్ణములుగాని, తమః ప్రకాశములుగాని ఉండుట అసంభవమగునట్లు, భేదాభేదములును నొకే పదార్థమున గూడియుండుట అసంభవము. ఒకవేళ వారిట్లు వాదింపవచ్చును-

ద్వైతాద్వైతమతోపన్యాసము

సకలపదార్థములును నవి తెలియవచ్చు రీతినిబట్టి ఇవి ఇట్టివని నిశ్చయింపదగినవి ఐనచో, నవి భిన్నములుగను, అభిన్నములుగను తెలియవచ్చుచున్నవి. ఎట్లన, కారణస్వరూపమునుబట్టియు, జాతిస్వరూపమును బట్టియును చూడగ, నవియభిన్నములుగ కన్పించుచున్నవి. మరియు, కార్యస్వరూపమును బట్టియ, వ్యక్తిస్వరూపమును బట్టియును చూడగా నవి భిన్నములుగను తెలియవచ్చుచున్నవి. ఎండ నీడలు మొదలగువానికి గల విరోధము అవి రెండును కలసియుండనివగుటయు, భిన్నభిన్నవస్తువులయందుండునవియు ఇట్లు ద్వివిధమగు విరోధమును కార్యకారణపదార్థములందుగాని జాతివ్యక్తులందుగాని నుండునదిగ తెలియరాదు. అది ఒకే వస్తువు రెండురూపములుగలదిగా గన్పడుచున్నది. ఉదా:- మృత్తు ఈ ఘటము, కుంటియావు, బోడియావు- ఇంతియేగాక, లోకమున నెట్టిపదార్థమును ఒకే రూపముగలదిగను కన్పించుటలేదు. తృణాదులను అగ్న్యాదులనువలెనే అభేదముభేదమును నశింపజేయునదిగాను కన్పించుటలేదు. కావున భేదాభేదములకు నాశ్యనాశకభావరూపమగు విరోధమున్ను లేదు. ఏలనన, ఏవి మృత్తుగను, సువర్ణముగను, గోవుగను అశ్వముగను నున్నవో, అవియే క్రమముగా ఘటము మకుటములుగను కుంటిది ఆడగుఱ్ఱములుగను నున్నవి. భిన్నాభిన్నములుగ నుండు పదార్థములయొక్క భేదమున్ను అభేదమున్ను ఒకే ఆకార మగుటకు ఈశ్వరాజ్ఞయెద్దియును లేదుగదా! తెలియవచ్చు విధమునుబట్టి ఒకేఆకారముగల వనెదవేమో? అట్లన్నచో తెలియవచ్చు రీతినిబట్టియే భిన్నాభిన్నములనియు నిట్లు రెండు విధములగు ఆకారములు గలదనియు నంగీకరింపవలెను. ఘటము శరీరము

కుంటి బోడి ఆవులు మొదలగునవి గన్పించునపుడు కండ్లు బాగుగా తెరచిచూచినను ఇది మృత్తిక అది ఘటము అనియు ఇది గోజాతి అదిగోవ్యక్తి అనియు, నిట్లు వానిని వేరుగ తెల్సుకొనజాలడు. ఐతే నట్టివాడు ఈ మృత్తిక ఘటము కుంటి బోడి ఆవులని ఇట్లే తెలియుచున్నాడు. అనువర్తమానములుగ తెలియవచ్చునవి కారణమును జాతియుననియు, వ్యావర్తమానములుగ తెలియవచ్చునవి కార్యమును వ్యక్తియుననియు నిట్లు వానిని విభజనపూర్వకముగ తెల్సికొనుచున్నాడని చెప్పెదవా? అట్లు చెప్పరాదు. ఏలనన, అట్లు విలక్షణమగు ఆకారము తెలియవచ్చుటలేదు. నిశితముగ నుంచువారలకు పక్షముననుండు పదార్థమున నిది అనువర్తమానమైనది, అది వ్యావర్తమానమైనదియని ఇట్లాకారభేదము తెలియరాదు. కార్యమును వ్యక్తియును ఒకే వస్తువనెడి జ్ఞానమును కల్గజేయునట్లు కార్యకారణములును జాతివ్యక్తులును ఒకే వస్తువనెడి జ్ఞానమును కల్గజేయుచున్నవి. ఇట్లే దేశమునుబట్టియు, కాలమునుబట్టియు, ఆకారమునుబట్టియు, ఎక్కువ విలక్షణమగు పదార్థముల విషయమై అదియే ఇది యనెడి ప్రత్యభిజ్ఞ గల్గుచున్నది. ఇట్లు ప్రతిపదార్థమును రెండువిధములైనదిగ తెలియవచ్చుచుండుటచే కార్యకారణములును జాతివ్యక్తులును నధికవిలక్షణములని ప్రతిపాదించుట అవి తెలియవచ్చు రీతినిబట్టి బాధితమగుచున్నది.

అథోచ్యేత, 'మృదయం ఘటః' 'ఖణ్డో గౌ'రితివద్దేవోఽహం' 'మనుష్యోఽహ'మితి సామానాధికరణ్యేనైక్యప్రతీతే రాత్మశరీరతయోరపి భిన్నాభిన్నత్వం స్యాత్; అత ఇదం భేదాభేదోపపాదనం నిజసదననిహితహుతవహజ్వాలాయత ఇతి. తదిదమనా కలితభేదాభేదసాధనసామానాధికరణ్యతదర్థయాథాత్మ్యావబోధవిలసితమ్. తథాహి-అబాధిత ఏవ ప్రత్యయస్సర్వత్రార్థం వ్యవస్థాపయతి. దేవాద్యాత్మాభిమానస్తు ఆత్మయాథాత్మ్యగోచరైస్సర్వైః ప్రమాణైర్బాధ్యమానో రజ్జుసర్పాదిబుద్ధివన్నాత్మ శరీరయోరభేదం సాధయతి. ఖణ్డో గౌర్ముణ్డో గౌరితి సామానాధికరణ్యస్య న కేనచిత్ క్వచిద్బాధో దృశ్యతే, తస్మాన్నాతిప్రసఙ్గః.

ఈ మృత్తు ఘటము కుంటియావు అనుచోట్లవలెనే నేను దేవుడను మనుష్యుడను అనుచోట్లను సామానాధికరణ్యమునుబట్టి ఐక్యము తెలియవచ్చుటచే దేహాత్మలును భిన్నములని అభిన్నములనియు ప్రసక్తించును. కావున భేదాభేదముల నుపపాదించుట, తన యింటికితానే నిప్పుపెట్టుకున్నట్లున్నదని యన్నచో నట్లనరాదు. ఏలనన, భేదాభేదములను సాధించునట్టి సామానాధికరణ్యముయొక్కయు, దానియర్థముయొక్కయు, యాథాత్మ్యము నెఱుగమిచే పైవాదము కల్పింపబడినది. ఎట్లనిన, ఎట్టి బాధకమును లేనిదియే యగు జ్ఞానము అంతటను అర్థమును నిశ్చయించుచున్నది. నేను దేవుడను ఇత్యాది దేహాత్మాభిమానరూపమగు జ్ఞానమన్నచో ఆత్మయొక్క యథార్థస్వరూపమును తెల్పునట్టి సమస్తప్రమాణములచేతను బాధింపబడునది. కావున నది రజ్జువునుగూర్చి సర్పమనెడి భ్రాంతిజ్ఞానము వంటిదిగాన దేహాత్మలకభేదమును సాధింపదు. కుంటి బోడి ఆవనెడి సామానాధికరణ్యమన్నచో ఏ ప్రమాణముచేతను ఎచ్చటను బాధింపబడదు. కావున నిచట అతి ప్రసంగమేదియును లేదు.

అతఏవ జీవోఽపి బ్రహ్మణో నాత్యన్తభిన్నః, అపి తు బ్రహ్మాంశత్వేన భిన్నాభిన్నః; తత్రాభేద ఏవ స్వాభావికః, భేదస్త్వౌపాధికః. కథమవగమ్యత ఇతి చేత్ 'తత్త్వమసి', 'నాన్యోఽతోఽస్తి ద్రష్టా', 'అయమాత్మా బ్రహ్మే'త్యాదిభిః శ్రుతిభిః బ్రహ్మేమే ద్యావాపృథివీ' ఇతి ప్రకృత్య 'బ్రహ్మదాశా బ్రహ్మదాసా బ్రహ్మేమే కితవా ఉత। స్త్రీపుంసౌ బ్రహ్మణో జాతౌ స్త్రియో బ్రహ్మోత వా పుమాన్।' ఇత్యాథర్వణికానాం సంహితోపనిషది బ్రహ్మసూక్తేఽభేదశ్రవణాచ్చ. 'నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామేకో బహూనాం యో విదధాతి కామాన్', 'జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశౌ', 'క్రియాగుణైరాత్మగుణైశ్చ తేషాం సంయోగహేతురపరోఽపి దృష్టః', 'ప్రధానక్షేత్రజ్ఞపతిర్గుణేశస్సంసారమోక్షస్థితిబన్ధహేతుః', 'స కారణం కరణాధిపాధిపః', 'తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్యనశ్నన్నన్యోఽ భిచాకశీతి', 'య ఆత్మని తిష్ఠన్', 'ప్రాజ్ఞేనాత్మనా సమ్పరిష్వక్తో న బాహ్యం కిఞ్చన వేద', ప్రాజ్ఞేనాత్మనాఽన్వారూఢ ఉత్సర్జన్యాతి', 'తమేవ విదిత్వాఽతి మృత్యుమేతి'త్యాదిభిర్భేదశ్రవణాచ్చ జీవపరయోర్భేదాభేదావ వశ్యాశ్రయణీయౌ. తత్ర 'బ్రహ్మవేద బ్రహ్మైవ

భవతీ'త్యాదిభిర్మోక్షదశాయాం జీవస్య బ్రహ్మస్వరూపాపత్తివ్యపదేశాత్ 'యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్ తత్ కేన కం పశ్యే'దితి తదానీం భేదేనేశ్వరదర్శననిషేధాచ్చాభేదస్స్వాభావిక ఇత్యవగమ్యతే.

కనుకనే జీవుడు బ్రహ్మకంటె మిక్కిలి భిన్నుడుకాదు. ఐతే నతడు బ్రహ్మముయొక్క అంశమగుటచే బ్రహ్మముకంటె భిన్నుడును అభిన్నుడును. అందు అభేదము స్వాభావికము. భేదము ఉపాధివలనకల్గినది. అది యెట్లు తెలియుననన్న 'తత్త్వమసి' యనియు 'నాన్యోఽతోఽస్తి ద్రష్టా' అనియు, 'అయమాత్మా బ్రహ్మ' అనియు ఇట్టి శ్రుతులవలనను ఆథర్వణికుల సంహితోపనిషత్తునందలి బ్రహ్మసూక్తమున 'బ్రహ్మైమే ద్యావాపృథివీ' అని ప్రారంభించి 'బ్రహ్మ దాశా బ్రహ్మదాసా బ్రహ్మేమే కితవా ఉత, స్త్రీపుంసౌ బ్రహ్మణో జాతౌ స్త్రియో బ్రహ్మో తదా పుమాన్' (దాశ దాస కితవాదులు బ్రహ్మమే. బ్రహ్మమే స్త్రీగను పురుషుడుగను ఆయెను. బ్రహ్మము స్త్రీయా? లేక పురుషుడా?) అనువాక్యమున జీవాత్మపరమాత్మల కభేదమును చెప్పియున్నందునను 'నిత్యోనిత్యానాం చేతనశ్చేతనానామ్' అనియు 'జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశౌ' అనియు, 'క్రియాగుణైరాత్మగుణైశ్చ తేషాం సంయోగహేతు రపరోఽపి దృష్టః' సంసారహేతువులగు గుణములయొక్కయు, మోక్షహేతువులగు గుణములయొక్కయును, సంయోగమునకు హేతువు వేరొకటి గన్పించుచున్నదే, అనియు, 'ప్రధానక్షేత్రజ్ఞపతిర్గుణేశః సంసారమోక్షస్థితిబంధహేతుః' ప్రకృతిజీవులకు అధిపతియు, గుణములకీశుడును, సంసారమునకును, మోక్షమునకును, స్థితికిని, బంధమునకును, హేతుభూతుడును, అనియు, 'స కారణం కరణాధిపాధిపః' అనియు, 'తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యోఽభిచాకశీతి' అనియు, 'య ఆత్మని తిష్ఠన్' అనియు 'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తః న బాహ్యం కిఞ్చన వేద' అనియు, 'తమేవం విదిత్వాఽతిమృత్యుమేతి' అనియు నిట్టి శ్రుతివాక్యములు భేదమును తెల్పుచుండుటచేతను, జీవపరమాత్మలు భిన్నాభిన్నములని అవశ్యమంగీకరింపవలెను. అందు 'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి' ఈ మొదలగు శ్రుతివాక్యములు మోక్షావస్థయందు జీవుడు బ్రహ్మస్వరూపమును బొందుచున్నాడని తెల్పుచుండుటచే 'యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్తత్కేన కం పశ్యేత్' అను శ్రుతివాక్యమును అట్టి సమయమున ఈశ్వరుని తనకంటె భిన్నునిగ తెలిసికొనుటను నిషేధించుటచే అభేదమే స్వాభావికమని తెలియుచున్నది.

నను చ 'సోఽశ్నుతే సర్వాన్కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితే'తి సహశ్రుత్యా తదానీమపి భేదః ప్రతీయతే. వక్ష్యతి చ 'జగద్వ్యాపారవర్జం ప్రకరణాదసన్నిహితత్వాచ్చ', 'భోగమాత్రసామ్యలిఙ్గాచ్చ' ఇతి. నైతదేవమ్ 'నాన్యోఽతోఽస్తి ద్రష్టే'త్యాదిశ్రుతిశతైః ఆత్మభేదప్రతిషేధాత్. 'సోఽశ్నుతే సర్వాన్కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితే'తి సర్వైః కామైస్సహబ్రహ్మాఽశ్నుతే- సర్వగుణాన్వితం బ్రహ్మాఽశ్నుత ఇత్యుక్తం భవతి. అన్యథా బ్రహ్మణా సహేత్యప్రాధాన్యం బ్రహ్మణః ప్రసజ్యేత. 'జగద్వ్యాపారవర్జమి'త్యత్ర ముక్తస్య భేదేనావస్థానే సత్యైశ్వర్యస్యన్యూనతాప్రసఙ్గో వక్ష్యతే. అన్యథా 'సమ్పద్యావిర్భావస్స్వేనశబ్దాది'త్యాదిభిర్విరోధాత్. తస్మాదభేద ఏవ స్వాభావికః భేదస్తు జీవానామ్ పరస్మాత్ బ్రహ్మణః పరస్పరఞ్చ బుద్ధీన్ద్రియదేహోపాధికృతః. యద్యపి బ్రహ్మ నిరవయవం సర్వగతఞ్చ. తథా ప్యాకాశ ఇవ ఘటాదినా బుద్ధ్యాద్యుపాధినా బ్రహ్మణ్యపి భేదస్సమ్భవత్యేవ.

ఒకవేళ 'సోఽశ్నుతే సర్వాన్కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా' అను శ్రుతివాక్యమును, సహ బ్రహ్మణా = బ్రహ్మముతోగూడి యని చెప్పియుండుటచే మోక్షావస్థయందు జీవబ్రహ్మలకు భేదముగలదని తెలియుచున్నదనియు సూత్రకారులును 'జగద్వ్యాపారవర్జం ప్రకరణాదసన్నిహితత్వాచ్చ' (4-4-17)అనియు 'భోగమాత్రసామ్యలింగాచ్చ'(బ్ర.సూ.4-4-11)అనియు,ఏ సూత్రములచేజీవబ్రహ్మములకుమోక్షావస్థయందును భేదముగల తెల్పియున్నారనియు వాదించెదవేమో? అట్లు చెప్పరాదు. ఏలనన, 'నాన్యోఽతోఽస్తి ద్రష్టా' మొదలగు నూర్లకొలది శ్రుతులు ఆత్మలకు భేదముగలదను నంశమును నిషేధించుచున్నది. 'సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా' అనుశ్రుతివాక్యము సకలగుణములతోకూడ బ్రహ్మమును అనుభవించుచున్నాడని అవగా, గుణవిశిష్టమగు

బ్రహ్మమును అనుభవించుచున్నాడని అర్థము. అట్లుగాకున్న బ్రహ్మముతోగూడ అని అర్థమును చెప్పుకొన్నచో నిచట బ్రహ్మమునకప్రాధాన్యము ప్రసక్తించును. 'జగద్వ్యాపారవర్జమ్' ఇత్యాదిసూత్రములందు ముక్తుడు సర్వేశ్వరుని కంటె వేరుగ నున్నచో వాని ఐశ్వర్యమునకు న్యూనత ఏర్పడునని తెల్పబడును అట్లుగాకున్న 'సంపద్యావిర్భావః స్వేన శబ్దాత్' (బ్ర.సూ.4-4-1) అనుసూత్రముతో విరోధముకల్గును. కావున అభేదమే స్వాభావికము.

బ్రహ్మమునుండి జీవులకును; జీవులకు పరస్పరముండునట్టి భేదము బుద్ధీంద్రియదేహరూపమగు నుపాధివలన కల్గజేయబడినది. బ్రహ్మము అవయవములు (విభాగములు) లేనిదనియు, అంతట నుండునదియు నైనను ఘటపటాదిరూపములగు నుపాధులనుబట్టి ఆకాశమున ఘటాకాశము పటాకాశము మొదలగు రూపభేదము సంభవించునట్లు బుద్ధీంద్రియదేహాదిరూపమగు నుపాధినిబట్టి బ్రహ్మమునందును భేదము తెలియవచ్చుట సంభవమే.

న చ భిన్నే బ్రహ్మణి బుద్ధ్యాద్యుపాధిసంయోగః, బుద్ధ్యాద్యుపాధిసంయోగాత్ బ్రహ్మణిభేద ఇతీతరేతరాశ్రయత్వమ్. ఉపాధేస్తత్సంయోగస్య చ కర్మకృతత్వాత్. తత్ప్రవాహస్యచానాదిత్వాత్. ఏతదుక్తం భవతి- పూర్వకర్మసమ్బద్ధాజ్జీవాత్ స్వసమ్బద్ధ ఏవోపాధిరుత్పద్యతే. తద్యుక్తాత్ కర్మ. ఏవం బీజాఙ్కురన్యాయేన కర్మోపాధిసమ్బన్ధస్యానాదిత్వాన్న దోష ఇతి. అతో జీవానాం పరస్పరం బ్రహ్మణా చాభేద ఏవ స్వాభావికః; భేదస్త్వౌపాధికః; ఉపాధీనాం పునః పరస్పరం బ్రహ్మణా చాభేదవత్ భేదో ऽపి స్వాభావికః, ఉపాధీనాముపాధ్యన్తరాభావాత్; తదభ్యుపగమేऽనవస్థానాచ్చ. అతో జీవకర్మానురూపం బ్రహ్మణో భిన్నాభిన్నస్వభావా ఏవోపాధయ ఉత్పద్యన్త ఇతి.

బహ్మమునందునకు భేదమున్నచో, దానికి బుద్ధ్యాదుపాధులతో సంబంధము గల్గుచున్నది. మరియు, బుద్ధ్యాద్యుపాధులతో సంబంధమున్నచో, బ్రహ్మమున భేదము గల్గుచున్నది. కావున, నీచోట్ల అన్యోऽన్యాశ్రయదోషము ప్రసక్తించునందువేమో, అట్లు చెప్పరాదు. ఏలనన, ఉపాధియును, తత్సంబంధమును కర్మమువలనకల్గునది. అట్టి కర్మప్రవాహము అనాది. ఇందు ఫలితార్థమేమనగా, నింతకు పూర్వము జీవునికిగల కర్మమువలన ప్రకృతము అతనికిగల శరీరేంద్రియాదులు గల్గినవి. ఈ శరీరేంద్రియాదులతో నీతనికి గలసంబంధమువలన నీతనికి కర్మము గల్గుచున్నది. ఇట్లు బీజాంకురన్యాయముప్రకారము కర్మోపాధులసంబంధము అనాదియగుటచే, దోషములేదు. కావున బ్రహ్మమునుండి జీవులకును, జీవులలోను పరస్పరము తమలోతమకు అభేదమే స్వాభావికము. భేదమో, ఉపాధివలన కల్గినది. ఐతే బ్రహ్మమునుండి ఉపాధులకున్ను వానికి తమలోతమకును పరస్పరము అభేదమువలెనె భేదమున్ను స్వాభావికము. ఏలననిన, ఉపాధులకున్ను వేరొక ఉపాధియుండదుగదా. అట్లుండు నేని వాటికిని వేరొకయుపాధియుండవలెను. ఇట్లు అనవస్థాదోషమేర్పడును. కావున ఉపాధులు బ్రహ్మముకంటె భిన్నములుగాను అభిన్నములుగాను జీవుల కర్మానుగుణముగ కల్గుచున్నవి.

అత్రోచ్యతే- అద్వితీయసచ్చిదానన్దబ్రహ్మధ్యానవిషయవిధిపరం వేదాన్తవాక్యజాతమితి వేదాన్తవాక్యైరభేదః ప్రతీయతే. భేదావలమ్బిభిః కర్మశాస్త్రైః ప్రత్యక్షాదిభిశ్చ భేదః ప్రతీయతే. భేదాభేదయోః పరస్పరవిరోధాదనాద్యవిద్యామూలతయాపి భేదప్రతీత్యుపపత్తేరభేద ఏవ పరమార్థ ఇత్యుక్తమ్. తత్ర యదుక్తమ్ భేదాభేదయోరుభయోరపి ప్రతీతిసిద్ధత్వాన్న విరోధ ఇతి, తదయుక్తమ్. కస్మాచ్చిత్కస్యచిద్విలక్షణత్వం హి తస్మాత్తస్య భేదః, తద్విపరీతత్వఞ్చ అభేదః; తయోస్తథాభావాతథాభావ రూపయోరేకత్ర సమ్భవమనున్మత్తః కో బ్రవీతి? కారణాత్మనా జాత్యాత్మనా చాభేదః, కార్యాత్మనా వ్యక్త్యాత్మనా చ భేద ఇత్యాకారభేదాదవిరోధ ఇతి చేన్న, వికల్పాసహత్వాత్. ఆకారభేదాదవిరోధం వదతః కిమేకస్మిన్నాకారే భేదః, ఆకారాన్తరే చాభేద ఇత్యభిప్రాయః? ఉత ఆకారద్వయయోగివస్తుగతావుభావపీతి? పూర్వస్మిన్ కల్పే వ్యక్తిగతో భేదః, జాతిగతశ్చాభేద ఇతి నైకస్య ద్వ్యాత్మకతా. జాతిర్వ్యక్తిరితి చైకమేవ వస్త్వితి చేత్తర్హ్యాకారభేదాదవిరోధః పరిత్యక్తస్స్యాత్. ఏకస్మింశ్చ విలక్షణత్వతద్విపర్యయౌ విరుద్ధావిత్యుక్తమ్. ద్వితీయే తు కల్పే అన్యోऽన్యవిలక్షణమాకారద్వయమప్రతిపన్నఞ్చ తదాశ్రయభూతం వస్త్వితి. (తృతీయా)

త్రితయాభ్యుపగమేఽపి త్రయాణామన్యోఽన్యవైలక్షణ్యమేవోపపాదితం స్యాత్, న పునరభేదః. ఆకారద్వయనిరుహ్యమాణా విరోధం తదాశ్రయభూతే వస్తుని భిన్నాభిన్నత్వమితి చేత్, స్వస్మాద్విలక్షణం స్వాశ్రయమాకారద్వయం స్వస్మిన్ విరుద్ధధర్మద్వయ సమావేశనిర్వాహకం కథం భవేత్? అవిలక్షణం తు కథన్తరామ్? ఆకారద్వయతద్వతోశ్చ ద్వ్యాత్మకత్వాభ్యుపగమే నిర్వాహకాన్తరాపేక్షయాఽనవస్థా స్యాత్. న చ సంప్రతిపన్నైక్యవ్యక్తిప్రతీతివత్ ససామాన్యేఽపి వస్తున్యేకరూపా ప్రతీతిరుపజాయతే. యత ఇతమిత్థమితి సర్వత్ర ప్రకారప్రకారితయైవ సర్వా ప్రతీతిః. తత్ర ప్రకారాంశో జాతిః, ప్రకార్యంశో వ్యక్తిరితి నైకాకారా ప్రతీతిః. అత ఏవ జీవస్యాపి బ్రహ్మణో భిన్నాభిన్నత్వం న సమ్భవతి. తస్మాదభేదస్యానన్యథాసిద్ధశాస్త్రమూలత్వాదనాద్యవిద్యామూల ఏవ భేదప్రత్యయః. నన్వేవం బ్రహ్మణ ఏవాజ్ఞత్వం తన్మూలాశ్చ జన్మమరణాదయో దోషాః ప్రాదుఃష్యుః. తతశ్చ 'యస్సర్వజ్ఞస్సర్వవిత్', 'ఏష ఆత్మాఽపహతపాప్మా' ఇత్యాదీని శాస్త్రాణి బాధ్యేరన్. నైవమ్, అజ్ఞానాదిదోషాణామపరమార్థత్వాత్. భవతస్తు ఉపాధిబ్రహ్మవ్యతిరిక్తం వస్త్వన్తరమనభ్యుపగచ్ఛతో బ్రహ్మణ్యేవోపాధిసంసర్గస్తత్కృతాశ్చ జీవత్వాజ్ఞత్వాదయో దోషాః పరమార్థత ఏవ భవేయుః. న హి బ్రహ్మణి నిరవయవే అచ్ఛేద్యే సమ్బధ్యమానా ఉపాధయస్తచ్ఛిత్త్వా భిత్త్వా సమ్బధ్యన్తే, అపి తు బ్రహ్మస్వరూపే సంయుజ్య తస్మిన్నేవ స్వకార్యాణి కుర్వన్తి.

ఈ పైన తెల్పిన భాస్కరమతవాదనను ధ్యాననియోగవాది ఇట్లు దూషించుచున్నాడు-

వేదాంతవాక్యములన్నియును అద్వితీయమును సచ్చిదానందస్వరూపమునునగు బ్రహ్మమునుగూర్చిన, ధ్యానమును విధించుచున్నవి. వేదాంతవాక్యములచేతఅభేదమే తెల్పబడుచున్నది. భేదమో, భేదావలంబియగు కర్మకాండముచేతను, ప్రత్యక్షాదిప్రమాణములచేతనున్ను తెల్పబడుచున్నది. ఐతే భేదాభేదములు పరస్పరము విరుద్ధములగుటచే అవిద్యమూలముగనైనను భేదము తెలియవచ్చుట సంభవమగుటచే అభేదమే పరమార్థమని చెప్పబడెను. ఐతే భేదాభేదములు రెండును ప్రతిపదార్థమునందును తెలియవచ్చుటచే వీనికి పరస్పరము విరోధములేదని భేదాభేదవాదులు చేయువాదము అయుక్తము. ఏలనన, నొకపదార్థము వేరొకపదార్థమునుండి విలక్షణమనుట భేదమనియు, అట్టిది కాకుండుట యభేదమనియు కదా చెప్పుదురు. అట్లు విలక్షణముగానుండుటయు, నుండకపోవుటయు నొకే పదార్థమునందుండునవని బుద్ధిమంతుడెవ్వడును చెప్పడు.

కారణజాతిస్వరూపములనుబట్టి అభేదమును, కార్యవ్యక్తిస్వరూపములనుబట్టి భేదమును సిద్ధించును. కాననిట్లు ఆకారభేదముండుటనుబట్టి విరోధమే లేదన్నచో, నది యుక్తముగాదు. ఏలనన, నీ పై వాదము వికల్పములకు నిలువదు. ఎట్లన, ఆకారభేదమునుబట్టి విరోధములేదని చెప్పియుంటివే, అట్లనగా నొక్క యాకారమునభేదమున్ను వేరొక యాకారమున నభేదమున్ను ఉండునని అభిప్రాయమా? లేక భేదమున్ను అభేదమున్ను ఆకారద్వయవిశిష్టమగు వస్తువునందుండునని అభిప్రాయమా? ఇందు మొదటిపక్షము నవలంబించితివేని భేదము వ్యక్తియందు ఉండునదియును అభేదము జాతియందుండునదియునుగావ, ఆకారద్వయవిశిష్టమగు నొక్కటియే వస్తువు లేకపోవును. జాతియును వ్యక్తియును నొక్కటియే వస్తువనెదవా? అట్లన్నచో, ఆకారభేదమునుబట్టి భేదాభేదములకు పరస్పరము విరోధములేదను వాదమును వదలుకొనవలసి వచ్చును. ఏలనన, నొక్కటియే వస్తువు విలక్షణమును అవిలక్షణమును నగుట విరుద్ధమని ఇంతకుముందే చెప్పబడెను. రెండవపక్షము నవలంబించితివేని, పరస్పరము విలక్షణములగు రెండు ఆకారములున్ను అట్టి ఆకారద్వయమున కాధారభూతమై మనకు తెలియరాని వేరొకవస్తువును గలవని ప్రసక్తించును. అట్టి వస్తువొకటి గలదని ఒప్పుకొనినను, నీ మూడింటికిని అన్యోన్యవైలక్షణ్యమే ఉపపాదింపబడునుగాని, వాని కభేదము ఉపపాదింప బడదు. ఆకారద్వయమునకు విరోధములేకయుండుటయే తదాశ్రయమగు వస్తువు భిన్నాభిన్నముగ నుండుటయనెదవా? అట్లన్నచో, నొక వస్తువు నాశ్రయముగాగొనియుండునవియు, అట్టి వస్తువునుండి వేరైనవియునగు రెండు ఆకారములు భేదాభేదరూపములగు రెండు పరస్పరవిరుద్ధధర్మముల నా వస్తువునందు కల్పియుండువానివిగ నెట్లు

చేయగలవు? అని యట్లు తమకాధారమగు వస్తువునుండి యభిన్నములగుచో, నవి ఇట్లెంతమాత్రము చేయనే జాలవే? ఇంతియేగాక, అట్టి ఆకారద్వయమున్ను, దానికాశ్రయమగు వస్తువున్ను పరస్పరము విలక్షణములగు వస్తువులంటివేని వానికి భేదాభేదమును కల్గజేయునది వేరొకటి కావలసి వచ్చును. ఇట్లొక వ్యవస్థ లేకపోవును. ఏలనన, ఒక్కటిగా నంగీకరింపబడిన వ్యక్తి తెలియవచ్చునట్లు, జాతితోగూడియున్నట్టి వస్తువు ఏకరూపముగ తెలియవచ్చుట సంభవింపదు. ఏలననిన, లోకమున ప్రతిపదార్థమున్ను 'ఇది ఇట్టిది' అని ఇట్లొకవిధముగను ఒక ప్రకారముగలదిగను తెలియవచ్చుచున్నది. అందు ప్రకారాంశము జాతియును, అట్టి ప్రకారముగలది వ్యక్తియును గాన, నిద్దియును ఒక్కటియే ఆకారముగలదిగ తెలియవచ్చుట లేదు.

కావుననే జీవుడును బ్రహ్మముకంటెను భిన్నుడు అభిన్నుడునునగుట సంభవింపదు. ఇట్లు అభేదము నిరవకాశమగు శాస్త్రముచే ప్రతిపాదింపబడినదగుటచే భేదము అనాద్యవిద్యామూలముగ కల్పింపబడినదని సిద్ధమగుచున్నది. 'అట్లగునేని, బ్రహ్మము అజ్ఞమనియు నట్టి బ్రహ్మమునకే జన్మమరణాదిదోషములు గల్గుచున్నవనియు, ప్రాప్తించును. అందుచే 'యస్సర్వజ్ఞస్సర్వవిత్' అనియు "ఏష ఆత్మాఽపహతపాప్మా' అని నీ మొదలగు శ్రుతివాక్యములు బాధింపబడునే? యని వాదించెదవేమో? అట్లు వాదింపతగదు. ఏలనన, అజ్ఞానము మొదలగు దోషములు వాస్తవముగ లేవు. నీ మతముననో, ఉపాధికంటెను బ్రహ్మముకంటెను వేరుగ మరొకటి ఎద్దియును లేకుండుటచే నుపాధిసంబంధమును దానినుండి గల్గునట్టి జీవత్వాజ్ఞత్వాది దోషములును వాస్తవముగనే బ్రహ్మమునందుండవలసివచ్చును. బ్రహ్మము నిరవయవుడును, నిర్గుణుడునుగాన నట్టి బ్రహ్మముతో సంబంధించి యుండు ఉపాధులు బ్రహ్మమును భేదించిగాని ఛేదించిగాని దానితో సంబంధింపవు. ఐనచో నవి బ్రహ్మస్వరూపముతోనే సంబంధించినవై అందే తమకార్యముల నొనర్చుచున్నవి.

యది మన్యేత- ఉపాధ్యుపహితం బ్రహ్మ జీవః. స చాణుపరిమాణః. అణుత్వఞ్చ అవచ్ఛేదకస్య మనసోఽణుత్వాత్. స చావచ్ఛేదోఽనాదిః. ఏవముపాధ్యుపహితే అంశే సమ్బధ్యమానా దోషా అనుపహితే పరే బ్రహ్మణి న సమ్బధ్యన్త- ఇతి. అయం ప్రష్టవ్యః- కిముపాధినా ఛిన్నో బ్రహ్మ ఖణ్డోఽణురూపో జీవః? ఉత అచ్ఛిన్న ఏవాణురూపోపాధిసంయుక్తో బ్రహ్మప్రదేశవిశేషః? ఉత ఉపాధిసంయుక్తం బ్రహ్మస్వరూపమ్? అథ ఉపాధిసంయుక్తం చేతనాన్తరమ్? అథ ఉపాధిరేవ- ఇతి. అచ్ఛేద్యత్వాద్బ్రహ్మణః ప్రథమః కల్పో న కల్పతే, ఆదిమత్త్వఞ్చ జీవస్య స్యాత్. ఏకస్య సతో ద్వైధీకరణం హి ఛేదనమ్. ద్వితీయే తు కల్పే బ్రహ్మణ ఏవ ప్రదేశవిశేషే ఉపాధిసమ్బన్ధాత్ ఔపాధికాస్సర్వే దోషాస్తస్యైవ స్యుః. ఉపాధౌ గచ్ఛతి ఉపాధినా స్వసంయుక్తబ్రహ్మప్రదేశాకర్షణాయోగాదనుక్షణముపాధిసంయుక్తబ్రహ్మప్రదేశభేదాత్ క్షణే క్షణే బన్ధమోక్షౌ చ స్యాతామ్, ఆకర్షణే చ అచ్ఛిన్నత్వాత్ కృత్స్నస్య బ్రహ్మణ ఆకర్షణం స్యాత్. నిరంశస్య వ్యాపిన ఆకర్షణం న సమ్భవతీతి చేత్ తర్హ్యుపాధిరేవ గచ్ఛతీతి పూర్వోక్త ఏవ దోషస్స్యాత్, అచ్ఛిన్నబ్రహ్మప్రదేశేషు సర్వోపాధిసంసర్గే సర్వేషాఞ్చ జీవానాం బ్రహ్మణ ఏవ ప్రదేశత్వేన ఏకత్వేన ప్రతిసన్ధానం స్యాత్. ప్రదేశభేదాదప్రతిసన్ధానే చ ఏకస్యాపి స్వోపాధౌ గచ్ఛతి ప్రతిసన్ధానం న స్యాత్. తృతీయే తు కల్పే బ్రహ్మస్వరూపస్యైవ ఉపాధిసమ్బన్ధేన జీవత్వాపాతాత్ తదతిరిక్తానుపహితబ్రహ్మసిద్ధిస్స్యాత్. సర్వేషు చ దేహేష్వేక ఏవ జీవస్స్యాత్. తురీయే తు కల్పే బ్రహ్మణోఽన్య ఏవ జీవ ఇతి జీవభేదస్యౌపాధికత్వం పరిత్యక్తం స్యాత్. చరమే చార్వాకపక్ష ఏవ పరిగృహీతస్స్యాత్. తస్మాదభేదశాస్త్రబలేన కృత్స్నస్య భేదస్య అవిద్యామూలత్వమేవాభ్యుపగన్తవ్యమ్. అతః ప్రవృత్తినివృత్తి ప్రయోజనపరతయైవ శాస్త్రస్య ప్రామాణ్యేఽపి ధ్యానవిధిశేషతయా వేదాన్తవాక్యానాం బ్రహ్మస్వరూపే ప్రామాణ్యముపపన్నమితి.

ఒకవేళ మీరిట్లు తలచవచ్చును:-ఉపాధియుక్తుడగు బ్రహ్మమే జీవుడు. అతడు అణుపరిమాణుడు ఏలనన, అతనిని ఆవరించియుండు మనస్సు అణుపరిమాణముగదా అట్టి ఆవరణమనాది. ఇట్లు ఉపాధిచే నావరింపబడిన బ్రహ్మాంశముతో సంబంధించియుండునట్టి దోషములు అట్టి యుపాధిచే నావరింపబడని పరబ్రహ్మముతో సంబంధింపవు.

మీరు పైన చెప్పినట్లు వాదించితిరేని ఇందొకటి విచారింపవలసియున్నది జీవుడనగా ఉపాధిచే భేదింపబడి (వేరుచేయబడి) నట్టియు, బహుస్వల్పమగు బ్రహ్మఖండమా? లేక నట్లు భేదింపబడకయే బహుస్వల్పమును, ఉపాధితోగూడియుండునదియగు బ్రహ్మప్రదేశవిశేషమా? లేక ఉపాధితోగూడియున్నట్టి బ్రహ్మస్వరూపమేనా? లేక ఉపాధితోగూడుకొనిన వేరొక చేతనపదార్థమా? లేక ఉపాధియేనా? జీవుడనగా బ్రహ్మముయొక్క ఖండమనరాదు. ఏలనన, బ్రహ్మము వేరువేరుగ భేదింపదగినదికాదుకదా! అట్లగుచో, జీవుడు ఆదికలవాడని ఏర్పడును. ఒకటగుదానిని రెండు జేయుటనుగదా ఛేదనమందురు. ఉపాధిచే నావృతమగు బ్రహ్మప్రదేశమే జీవుడన్నచో, (బ్రహ్మప్రదేశమే ఉపాధిచే సంబంధించియుండునది యగుటచే) నట్టి యుపాధివలన గల్గుదోషములు బ్రహ్మమున ప్రసక్తించును. ఉపాధి చలించునపుడు తనతో సంబంధించియుండునట్టి బ్రహ్మప్రదేశము నది యాకర్షించుట అసంభవముగాన ప్రతిక్షణమున్ను ఉపాధిసంయుక్తములగు ప్రదేశములు వేరువేరైనవగుటచే ప్రతిక్షణమున్ను బంధమోక్షములు గల్గుచుండ వలసివచ్చును. అట్టి యుపాధి యాకర్షింపగలదన్నచో బ్రహ్మము ముక్కలు ముక్కలుగ నుండునదికాక పోవుటచే, బ్రహ్మమంతయును ఆకర్షింపబడవలసివచ్చును. అంశములేవియును లేనిదియును, వ్యాపించి యుండునదియుననగు వస్తువు ఆకర్షింపబడుట అసంభవమనెదవా? అట్లన్నచో, ఉపాధిమాత్రమే పోవునదని ప్రసక్తించును. అందుచే పూర్వము చెప్పిన దోషము (ప్రతిక్షణమును బంధమోక్షములు గల్గుట) ప్రసక్తించును. ఖండఖండములుగ నుండునవగు బ్రహ్మప్రదేశములందే సర్వోపాధులును సంబంధించి యుండుచో, సమస్తజీవులును బ్రహ్మ మొక్కటియే ప్రదేశములగుటచే తామందరూ నొక్కటియే (అభిన్నులమే యనెడి) అనుసంధానము గల్గవలసివచ్చును. అట్టి ప్రదేశములు భిన్నములగుటచే నట్టి యనుసంధానము గల్గదన్నచో, జీవులలో నొక్కనికిని తన ఉపాధిపో నపుడు 'అతడే నేను' అనెడి అనుసంధానము గల్గకపోవును. ఉపాధితోగూడిన బ్రహ్మస్వరూపమే జీవుడన్నచో, బ్రహ్మస్వరూపమునకే ఉపాధిసంబంధము ఉండుటచే నదియే జీవుడుగాన, నట్టి జీవునికంటె వేరుగ ఉపాధి సంబంధములేనట్టి బ్రహ్మమనబడునదొక్కటియును కలదని సిద్ధింపకపోవును. మరియు నన్ని శరీరములలోను నొక్కడే జీవుడు ఉండియుండవలసివచ్చును. ఉపాధిచే నావరింపబడిన వేరొక చేతనపదార్థము జీవుడనుచో, జీవుడు బ్రహ్మముకంటెను వేరైనవాడని ప్రసక్తించును. కావున జీవునగా ఉపాధియుక్తుడగు బ్రహ్మమేయనెడి వాదము వదలుకొనవలసివచ్చును. ఉపాధియే జీవుడనుచో చార్వాకమతము నంగీకరించినట్లగును. దీనిచే ఫలితమేమన్న అభేదమును ప్రతిపాదించెడి శాస్త్రముయొక్క బలమువలన భేదజాతమంతయు నవిద్యామూలకమనియే అంగీకరింపవలెను. కావున ప్రవృత్తినివృత్తిపరముగనే శాస్త్రము ప్రామాణికమని అంగీకరించినను, వేదాంతవాక్యములు ధ్యానవిధికంగముగ బ్రహ్మస్వరూపమును నిరూపించునట్టి ప్రమాణములగుట తగినదే.

తదప్యయుక్తమ్, ధ్యానవిధిశేషత్వేఽపి వేదాన్తవాక్యానామర్థసత్యత్వే ప్రామాణ్యాయోగాత్. ఏతదుక్తం భవతి- బ్రహ్మస్వరూపగోచరాణి వాక్యాని కిం ధ్యానవిధినా ఏకవాక్యతామాపన్నాని బ్రహ్మస్వరూపే ప్రామాణ్యం ప్రతిపద్యన్తే, ఉత స్వతన్త్రాణ్యేవ? ఏకవాక్యత్వే ధ్యానవిధిపరత్వేన బ్రహ్మస్వరూపే తాత్పర్యం న సమ్భవతి. భిన్నవాక్యత్వే ప్రవృత్తినివృత్తిప్రయోజనవిరహాదనవబోధకత్వమేవ. న చ వాచ్యమ్- ధ్యానం నామ స్మృతిసన్తతిరూపమ్. తచ్చ స్మర్తవ్యైకనిరూపణీయమితి ధ్యానవిధేః స్మర్తవ్యవిశేషాకాఙ్క్షాయామ్. 'ఇదం సర్వం యదయమాత్మా', 'బ్రహ్మ సర్వామభూః', 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మే'త్యాదీని బ్రహ్మస్వరూపతద్విశేషాదీని సమర్పయన్తి, తేనైకవాక్యతామాపన్నాని అర్థసద్భావే ప్రమాణమితి; ధ్యానవిధేః స్మర్తవ్యవిశేషాపేక్షత్వేఽపి 'మనో(నామ)బ్రహ్మే'త్యాదిదృష్టివిధివదసత్యేనాప్యర్థ విశేషేణ ధ్యానవినిర్వృత్త్యుపపత్తేః ధ్యేయసత్యత్వానపేక్షణాత్. అతో వేదాన్తవాక్యానాం ప్రవృత్తినివృత్తిప్రయోజనవిధురత్వాత్ ధ్యానవిధిశేషత్వేఽపి

ధ్యేయవిశేషస్వరూపసమర్పణమాత్రపర్యవసానాత్ స్వాతన్త్ర్యేఽపి బాలాతురాద్యుపచ్ఛన్దనవాక్యవత్ జ్ఞానమాత్రేణైవ పురుషార్థపర్యన్తతాసిద్ధేశ్చ పరినిష్పన్నవస్తుసత్యతాగోచరత్వాభావాద్బ్రహ్మణః శ్శాస్త్రప్రమాణకత్వం న సమ్భవతీతి ప్రాప్తమ్.

ఈ పైన తెల్పినట్లు ధ్యాననియోగవాది చేయువాదమును పూర్వమీమాంసకులిట్లు దూషించుచున్నారు -

అట్లు చెప్పుట అయుక్తము. ఏలనన, వేదాన్తవాక్యములు ధ్యానవిధికంగములేయైనను, నవియొక పదార్థముయొక్క యునికిని నిరూపించునట్టి ప్రమాణములు కాదగవు. అది ఎట్లనిన, బ్రహ్మస్వరూపమును తెల్పునట్టి వాక్యములు ధ్యాననిధివాక్యములతో నేకీభవించినవై బ్రహ్మ స్వరూపమునుగూర్చిన ప్రమాణములగు చున్నవా? లేక అవి స్వతంత్రములుగనే అట్టివి యగుచున్నవా? అవి ధ్యానవిధి వాక్యములతో నేకీభవించినవగుచో, నవి ధ్యానమును తెల్పుటయే తాత్పర్యముగలవి యగును. కావున, బ్రహ్మస్వరూపమును తెల్పుటయందు తాత్పర్యము గలవి కాదగవు. లేక నవి స్వతంత్రములగుచో, ప్రవృత్తినివృత్తిపరములుగానందున నవి దేనిని తెల్పునవియేగాదగవు.

ధ్యాననియోగవాది- ధ్యానమనగా నెడతెగని స్మృతి. అదియట్లు స్మరింపబడు పదార్థమును బట్టియే నిరూపింపదగినది. ధ్యానవిధిపరములగు వాక్యములు ధ్యానమును విధింపగా, నట్లు ధ్యానింపవలసిన వస్తువెద్దియనెడి వివక్షరాగా, 'ఇదం సర్వం యదయమాత్మా' యనియు, 'బ్రహ్మ సర్వానుభూః' అనియు, 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' అనియు, నీ మొదలగు శ్రుతివాక్యములు అట్టి వస్తువుయొక్క స్వరూపమును గుణములనున్ను తెల్పుచున్నవి. కావున, నవి ధ్యానవిధివాక్యములతో జేరినవియేయై ఒకవస్తువుయొక్క యునికినితెల్పునట్టి ప్రమాణములు కాదగును.

పూర్వమీమాంసకుడు-ఈ పైన జెప్పిన ప్రకారము ధ్యానవిధికి ధ్యానింపబడువస్తువును గూర్చిన జ్ఞానమావశ్యకమే యైనను, 'నామ బ్రహ్మేత్యుపాసీత' ఇత్యాది తావులయందు దృష్టవిధులవలెనే వాస్తవముగ లేనట్టి వస్తువును గౌనియైనను ధ్యానమునను ష్ఠించుట సంభవము, కావున నట్టి ధ్యానము ధ్యానింపబడువస్తువు వాస్తవముగ నుండియుండుట నపేక్షింపదు. కావున వేదాన్తవాక్యములు ధ్యాన విధి కంగములేయైనను, ప్రవృత్తినివృత్తిరూపమగు ప్రయోజనము లేనివగుటచే, ధ్యేయవస్తువుయొక్క స్వరూపాది విశేషములను మాత్రమేతెల్పునవి. ఒకవేళ నవి స్వతంత్రములుగానే యట్టివియగుచో బాలురకును రోగులకును సంతోషమును గల్గజేయుటకై మనము జెప్పునట్టి కథలవలె నవి వస్తుస్వరూపమునుగూర్చి జ్ఞానమును గల్గజేయుటచేతనే కార్యకరములగుచున్నవిగాన నవి పరినిష్పన్నమగు వస్తువుయొక్క సత్తను (ఉనికిని) తెల్పునట్టి ప్రమాణములుగావు. ఈ హేతువులచే బ్రహ్మము శాస్త్రప్రమాణము చేతనే తెల్పదగినదగుట యసంభవము.

తత్ర ప్రతిపద్యతే- 'తత్తు సమన్వయా'దితి. సమన్వయస్సమ్యగన్వయః- పురుషార్థతయా అన్వయ ఇత్యర్థః. పరమపురుషార్థభూతస్యానవధికాతిశయానన్దస్వరూపస్య బ్రహ్మణోఽభిధేయతయాఽన్వయాత్. తత్- శాస్త్రప్రమాణకత్వం సిద్ధ్యత్యేవేత్యర్థః. నిరస్తనిఖిలదోషనిరతిశయానన్దస్వరూపతయా పరమప్రాప్యం బ్రహ్మ బోధయన్ వేదాన్తవాక్యగణః, ప్రవృత్తినివృత్తి పరతావిరహాన్న ప్రయోజనపర్యవసాయీతి బ్రువాణో రాజకులవాసినః పురుషస్య కౌలేయకకులానుప్రవేశేన ప్రయోజనశూన్యతాం బ్రూతే. ఏతదుక్తం భవతి- అనాదికర్మరూపావిద్యావేష్టన తిరోహితపరావరతత్త్వయాథాత్మ్యస్వస్వరూపావబోధానాం దేవాసురగన్ధర్వ సిద్ధవిద్యాధరకిన్నరకింపురుషయక్షరాక్షసపిశాచమనుజపశుశకునిసరీసృపవృక్షగుల్మలతాదూర్వాదీనాం స్త్రీపున్నపుంసకభేదభిన్నానాం క్షేత్రజ్ఞానాం వ్యవస్థితధారకపోషకభోగ్యవిశేషాణాం ముక్తానాం స్వస్య చావిశేషేణానుభవసమ్భవే స్వరూపగుణవిభవచేష్టితైరనవధి కాతిశయానన్దజననం పరం బ్రహ్మాస్తీతి బోధయదేవ వాక్యం ప్రయోజనపర్యవసాయి. ప్రవృత్తినివృత్తినిష్ఠం తు యావత్పురుషార్థాన్వయ బోధం న ప్రయోజనపర్యవసాయి.

-సిద్ధాంతము-

ఇట్లు పూర్వపక్షమురాగా, సమాధానము నీ సూత్రముచే చెప్పుచున్నారు. ఇందలి 'సమన్వయ'శబ్దమునకు బాగుగ నన్వయించుటయని అర్థము. అనగా శ్రుతివాక్యములు పరమపురుషార్థభూతుడును, నిరవధికాతిశయానన్ద స్వరూపడునునగు బ్రహ్మమును తెల్పునవిగ నన్వయించునవియగుటచే (తత్) బ్రహ్మము శాస్త్రప్రమాణముచేతను మాత్రము తెల్పదగినదగుట సిద్ధించుచున్నదని ఫలితార్థము. బ్రహ్మము నిరస్తనిఖిలదోషుడును నిరతిశయానన్ద స్వరూపుడునగుటచే (వేదాన్తవాక్యసముదాయము) అతనిని పరమప్రాప్యునిగ తెల్పుచుండగ, నది ప్రవృత్తిని గాని నివృత్తినిగాని తెలుపనిదగుటచే ప్రయోజనరహితమైనదనెడి పూర్వమీమాంసకులవాదము, రాజభవనము నందలి పురుషుడు శ్వమాంసాదిభక్షకులగు నీచులగృహమునకు బోవకపోవుటచే నిష్ప్రయోజకుడనెడి వాదము వలె నున్నది. ఫలితార్థమేమనగ దేవ,అసుర,గంధర్వ,సిద్ధ,విద్యాధర,కిన్నర,కింపురుష,యక్ష,పిశాచ, మనుష్య,పశు, పక్షి,సరీసృప,వృక్ష,గుల్మ,లతా,తృణాదిరూప శరీరములుగల జీవులనేకులు గలరు. వీరు స్త్రీపురుష నపుంసకభేదము లేనివారనియు నిట్టి భేదములుగలవారు, వీరు తమతమ స్థితులకనుగుణములగు వేరువేరు ధారక, పోషక,భోగ్యవస్తువులను గలవారు. వీరందరును అనాదిగా వచ్చునట్టి కర్మరూపమగు నవిద్యతో గూడియున్నందున పరావరతత్త్వముల యథార్థస్వరూపమునున్ను తమయొక్క స్వరూపమునున్ను యెఱుగకయున్నారు. ఇట్టియవస్థ యందు వేదాంతవాక్యములు బ్రహ్మమొకటి కలదనియు నీ జీవులు కర్మరూపమగు నవిద్యనుండి వినిర్ముక్తులై ఆ బ్రహ్మమును తననుండి వేరువిధమైనదికానిదానినిగ తెల్సుకొనినపుడు బ్రహ్మము తన స్వరూపమువలనను, మాహాత్మ్యమువలనను, గుణమువలననున్ను వారికి మితిలేనియానందమును గల్గజేయునదియనియును తెల్పు చుండుటచే ప్రయోజనవంతములు. ప్రవృత్తినివృత్తులను తెల్పునట్టివాక్యములన్నినో, అందుచే పొందబడునట్టిదని తెల్సిననే తప్ప ప్రయోజనవంతములుగావు.

ఏవంభూతం పరం బ్రహ్మ కథం ప్రాప్యత ఇత్యపేక్షాయాం 'బ్రహ్మవిదాప్నోతి పరమ్', 'ఆత్మానమేవ లోకముపాసీ'తేతి వేదనాదిశబ్దైరుపాసనం బ్రహ్మప్రాప్త్యుపాయతయా విధీయతే. యథా స్వవేశ్మని నిధిరస్తీతి వాక్యేన నిధిసద్భావం జ్ఞాత్వా తృప్తస్సన్ పశ్చాత్తదుపాదానే చ ప్రయతతే; యథా చ కశ్చిద్రాజకుమారో బాలక్రీడాసక్తో నరేన్ద్రభవనాన్నిష్క్రాన్తో మార్గాద్భ్రష్టో నష్ట ఇతి రాజ్ఞా విజ్ఞాతస్స్వయం చాజ్ఞాతపితృకః కేనచిద్ద్విజవర్యేణ వర్ధితోఽధిగతవేదశాస్త్రష్షోడశవర్షస్సర్వకల్యాణగుణాకరస్తిష్ఠన్, పితా తే సర్వలోకాధిపతిర్గామ్భీర్యౌదార్యవాత్సల్యసౌశీల్య శౌర్యవీర్యపరాక్రమాదిగుణసమ్పన్నస్త్వామేవ నష్టం పుత్రం దిదృక్షుః పురవరే తిష్ఠతీతి కేనచిదభియుక్తతమేన ప్రయుక్తం వాక్యం శృణోతి చేత్, తదానీమేవ అహం తావజ్జీవతః పుత్రః, మత్పితా చ సర్వసంపత్సమృద్ధ ఇతి నిరతిశయహర్షసమన్వితో భవతి; రాజా చ స్వపుత్రం జీవన్తమరోగమతిమనోహరదర్శనం విదితసకలవేద్యం శ్రుత్వా అవాప్తసమస్తపురుషార్థో భవతి, పశ్చాత్తదుపాదానే చ ప్రయతతే. పశ్చాత్తావుభౌ సంగచ్ఛేతే చేతి.

ఇట్టి సందర్భమున, ఆ పరబ్రహ్మమును పొందెడివిధమేది? యనెడి విపక్షరాగా 'బ్రహ్మవిదాప్నోతి పరమ్' (తై.ఆ.1) బ్రహ్మమునుపాసించువాడు ఉత్కృష్టమగు పదమును పొందుచున్నాడనియు, 'ఆత్మానమేవ లోకముపాసీత' (బృ.3-4-15) ప్రాపకమగు బ్రహ్మమునే ప్రాప్యముగా నుపాసించునదనియు, నిట్లు వేదనాది శబ్దములచే ఉపాసనము బ్రహ్మప్రాప్తికిగానగు నుపాయముగ విధింపబడుచున్నది. ఉదా:- తన ఇంట నిధిగలదని దాని యునికిపట్టును తెల్సుకొని సంతసించిన తర్వాత అట్టి నిధిని గైకొనుటకు యత్నించును. మరియు నిందులకు వేరొకదృష్టాంతమున్ను గలదు. ఒక పట్టణమున నొక రాజుగలడు. అతనికొక పుత్రుడుండెను. ఆ రాజకుమారుడు తోటి బోలురతో గూడ నాడుకొనుటకై రాజభవనమునుండి బయల్వెడలి దారితెలియక మరల స్వస్థానమునకు రాలేకపోయెను. అంతట నా రా జు తన కుమారుని రాకకు బహుకాలము ఎదురుచూచి రానందున పుత్రునిపోగొట్టి కొంటినని నిశ్చయించుకొనెను. ఇట్లుండ, దారితెలియక ఒంటరిగా తిరిగెడి నా చిన్నపిల్లవానిని యొక బ్రాహ్మణుడు

తన ఇంటికి తీసుకొనిపోయి అన్ని విధముల పోషించెను. ఆ చిన్నవాడు క్రమముగ సకలశాస్త్రములను నభ్యసించి పదునారు సంవత్సరములవయస్కుడైయుండ నాపుడొకడువచ్చి నీ తండ్రి సర్వలోకాధిపతి గాంభీర్యౌదార్య వాత్సల్యసౌశీల్యశౌర్యవీర్యపరాక్రమాదిగుణములుగలవాడు. నిన్ను పోగొట్టుకొని ఎప్పుడు కన్పింతువా? అని పట్టణమున నిరీక్షించుచున్నాడని చెప్పగనే యా చిన్నవాడు తన తండ్రి సజీవుడనియు, సర్వసంపత్ సమృద్ధుడనియు, తెల్సుకొని మితిలేని యానందియైయుండ రాజును తన పుత్రునిగూర్చి సజీవుడనియు, ఆరోగ్యవంతుడనియు, సురూపియనియు, సర్వశాస్త్రవేత్తయనియు, విని కృతార్థుడై వానిని పొందగ నుభయులును ఒకరినొకరు కల్సికొనిరి.

యత్పునః పరినిష్పన్నవస్తుగోచరస్య వాక్యస్య తజ్జ్ఞానమాత్రేణాపి పురుషార్థపర్యవసానాత్ బాలాతురాద్యుపచ్ఛన్దనవాక్య వన్నార్థసద్భావే ప్రామాణ్యమితి, తదసత్; అర్థసద్భావాభావే నిశ్చితే జ్ఞాతోఽప్యర్థః పురుషార్థాయ న భవతి. బాలాతురాదీ నామప్యర్థసద్భావభ్రాన్త్యా హర్షాద్యుత్పత్తిః; తేషామేవ తస్మిన్నేవ జ్ఞానే విద్యమానే యద్యర్థాభావనిశ్చయో జాయేత, తతస్తదానీమేవ హర్షాదయో నివర్తేరన్. ఔపనిషదేష్వపి వాక్యేషు బ్రహ్మాస్తిత్వతాత్పర్యాభావనిశ్చయే బ్రహ్మజ్ఞానే సత్యపి పురుషార్థపర్యవసానం న స్యాత్. అతః 'యతో వా ఇమాని భూతాని జాయన్తే' ఇత్యాదివాక్యం నిఖిలజగదేకకారణం నిరస్తనిఖిలదోషగన్ధం సార్వజ్ఞ్యసత్యసఙ్కల్ప త్వాద్యనన్తకల్యాణగుణాకరమనవధికాతిశయానన్దం బ్రహ్మాస్తీతి బోధయతీతి సిద్ధమ్. (ఇతి సమన్వయాధికరణమ్ 4.) (ఇతి చతుస్సూత్రీ)

పరినిష్పన్నవస్తువును దెల్పెడి వేదవాక్యములు, అట్టి వస్తువు విషయమగు జ్ఞానమును గల్గజేయుటచేతనే పురుషార్థముగలవియగునుగాన, ప్రొద్దుపుచ్చుటకై బాలురకును రోగులకును చెప్పెడి కథలవలెనే ప్రమాణములు కాదగవని పూర్వపక్షి వాదించెను. అది అయుక్తము. ఏలనన, నొక వస్తువునుగూర్చి తెల్పియున్నను, ఆవస్తువు వాస్తవముగ లేదని నిశ్చయముగల్గిన, దానిని గూర్చిన జ్ఞానమువలన నెట్టి ప్రయోజనమును గన్పించదు. ఎట్లన, ఆ కథలవలన తెలియవచ్చు పదార్థములు వాస్తవములని బాలురును రోగులును భ్రమించుటచే నపుడు వారికి సంతోషాశ్చర్యములు గల్గుచున్నవి. వారికే యపుడవి అసత్యమను నిశ్చయముగల్గినచో, వెంటనే వారికి గల్గిన సంతోషాశ్చర్యములు నివర్తించును. ఉపనిషద్వాక్యముల విషయమునను నవి బ్రహ్మమును వాస్తవముగ దెల్పుటలేదనెడి నిశ్చయముగల్గిన, నట్టి బ్రహ్మమును గూర్చిన జ్ఞానమున్నను నదియొక పురుషార్థమును గల్గజేయదు. పైహేతువులచే 'యతో వా ఇమాని భూతాని జాయన్తే' ఇత్యాదిశ్రుతివాక్యము నిఖిలజగదేక కారణమును, నిరస్తనిఖిలదోషగన్ధమును, సార్వజ్ఞ్యసత్యసంకల్పత్వాద్యనంతకల్యాణగుణాకరమును, అనవధికాతి శయఆనందమును నగు బ్రహ్మముయొక్క ఉనికిని దెల్పునది ప్రమాణము కాదగునని సిద్ధమగుచున్నది.

సమన్వయాధికరణము ముగిసెను. 4.

5. ఈక్షత్యధికరణము. 1-1-5

5. ఈక్షతేర్నాశబ్దమ్. 1-1-5.

టీ:-**అశబ్దమ్**=వేదముచే తెల్పతగినది కాని ప్రకృతి; న=జగత్కారణముగ వేదమున చెప్పబడినదికాదు. ఏలననగ, **ఈక్షతేః**=వేదమున జగత్కారణమునకు ఈక్షణము చెప్పబడి నందున.

తా:- **శ్రుతులయందు** జగత్కారణముగ చెప్పబడిన పదార్థము సృష్టికి పూర్వము సంకల్పించి నట్లు **చెప్పబడియుండుటచేత** శాస్త్రప్రమాణముచే మాత్రము తెలియతగనిదగు అనగా అనుమానముచే తెలియదగు **ప్రకృతి వేదప్రతిపాదితమ**గు జగత్కారణవస్తువుగాదు.

'యతో వా ఇమానీ'త్యాదిజగత్కారణవాదివాక్యప్రతిపాద్యం సర్వజ్ఞం సర్వశక్తి సమస్తహేయప్రత్యనీకకల్యాణగుణైకతానం బ్రహ్మ జిజ్ఞాస్యమిత్యుక్తమ్. ఇదానీం జగత్కారణవాదివాక్యానామానుమానికప్రధానాదిప్రతిపాదనానర్హతోచ్యతే- ఈక్షతేర్నాశబ్ద మిత్యాదినా.

పూర్వాధికరణముతోగల సంబంధము-

'యతో వా ఇమాని భూతాని జాయంతే' మొదలగు శ్రుతివాక్యముచే జగత్కారణముగ ప్రతిపాదింపబడినట్టియు, సర్వజ్ఞుడును, సర్వశక్తుడును, హేయగుణరహితుడు, కళ్యాణగుణాకరుడునునగు పరబ్రహ్మము విచారింపదగినవాడని పూర్వాధికరణమున ప్రతిపాదింపబడెను. అట్లు జగత్కారణమును ప్రతిపాదించెడి శ్రుతులు అనుమానసిద్ధములును సాంఖ్యాదులచే జగత్కారణముగ నంగీకరింపబడినవగు ప్రకృతి మొదలగువానిని జగత్కారణముగ ప్రతిపాదించునవి కావని 'ఈక్షతేర్నాశబ్దమ్' ఇత్యాదిసూత్రములచే ఈ యధికరణమున ప్రతిపాదించుచున్నారు.

ఇదమామ్నాయతే ఛాన్దోగ్యే- 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయం తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజోऽసృజత'ేత్యాది. తత్ర సన్దేహః- కిం సచ్ఛబ్దవాచ్యం జగత్కారణం పరోక్తమానుమానికం ప్రధానమ్, ఉత ఉక్తలక్షణం బ్రహ్మేతి. కిం ప్రాప్తమ్? ప్రధానమితి. కుతః? 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవేతి' ఇదంశబ్దవాచ్యస్య చేతనభోగ్యభూతస్య సత్త్వరజస్తమోమయస్య వియదాదినానారూపవికారావస్థస్య వస్తునః కారణావస్థాం వదతి. కారణభూతద్రవ్యస్య అవస్థాన్తరాపత్తిరేవ హి కార్యతా. అతో యద్ద్రవ్యం యత్స్వభావం చ కార్యావస్థం తత్స్వభావం తదేవ ద్రవ్యం కారణావస్థమ్, సత్త్వాదిమయఞ్చ కార్యమితి గుణసామ్యావస్థం ప్రధానమేవ హి కారణమ్. తదేవోపసంహృతసకలవిశేషం సన్మాత్రమితి 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయ'మిత్యభిధీయతే. తత ఏవ చ కార్యకారణయోరనన్యత్వమ్. తథా సత్యేవ ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞోపపత్తిః; అన్యథా 'యథా సోమ్యైకేన మృత్పిణ్డేనే'త్యాదిమృత్పిణ్డతత్కార్యదృష్టాన్తదార్ష్టాన్తికయోః వైరూప్యం చేతి జగత్కారణవాదివాక్యేన మహర్షిణా కపిలేనోక్తం ప్రధానమేవ ప్రతిపాద్యతే. ప్రతిజ్ఞాదృష్టాన్తరూపేణానుమానవేషమేవ చేదం వాక్యమితి సచ్ఛబ్దవాచ్యమానుమానికమేవ.

జగత్కారణవస్తువునుగూర్చి చదువు సందర్భమున, ఛందోగులు 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయం తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజో సృజత' ఇత్యాది వాక్యమున సృష్టికి పూర్వమీ జగత్తంతయు నొక్కటియేయై రెండవదిలేనిదగు సత్తుగానుండెను. అది తేజస్సును సృజించెను, అని చదువుచున్నారు. ఇందొక సంశయము గల్గుచున్నది.

సంశయము-ఈ శ్రుతియందు చెప్పబడిన జగత్కారణవస్తువు సాంఖ్యులచే జగత్కారణముగ నంగీకరింపబడినదియు, అనుమానసిద్ధమునగు ప్రకృతియా? కాక, ఇంతకుపూర్వము సర్వజ్ఞత్వాది గుణయుక్తమైనదిగ చెప్పబడిన పరబ్రహ్మమా?

పూర్వపక్షము- ఈ శ్రుతి ప్రకృతినే జగత్కారణముగ చెప్పుచున్నదనుట యుక్తము. [ఈ దర్శనము కపిలునిచే వ్రాయబడినదికనుక కాపిలమనియు, ఇరువదియైదు తత్త్వములను దెల్పుటచే సాంఖ్యమనియు చెప్పబడును. ఇందు ప్రత్యక్షము, అనుమానము, శబ్దము, అని ప్రమాణములు మూడు. ప్రకృతి పురుషుడు అని ముఖ్యతత్త్వములు రెండు. అందు ప్రకృతి తన వికారములగు మహదాదులతోగూడి ఇరువదినాల్గుకాగా దానితో పురుషుడునుగూడ మొత్తము ఇరువదియైదు తత్త్వములగును. ఈ ప్రకృతియే శాస్త్రమున ప్రధానమని వ్యవహరింపబడును. ప్రకృతి పురుషులను వేరువేరని తెలియకపోవుటయే బంధము, తెలియుటయే మోక్షము. ఈ మతమునుగూర్చి రామానుజులు ద్వితీయాధ్యాయమున స్మృత్యధికరణమునను, రచనానుపపత్త్యధికరణమునను బాగుగ వివరించియున్నారు. అచట చూచుకొనునది] ఎట్లనిన, 'సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్' అనుశ్రుతి వాక్యము

చేతనులకు భోగ్యభూతమైనట్టిదియు, సత్త్వరజస్తమోగుణమైనట్టియు, ఆకాశాదినామరూపవికార రూపమగు అవస్థను గల్గియున్నట్టియు నీ సమస్తవస్తుజాతముయొక్క కారణావస్థను తెలియజేయుచున్నది. కారణపదార్థము వేరొకయవస్థను బొందుటకదా కార్యావస్థయనబడును. కావున నేపదార్థమెట్టి స్వభావముగలదై కార్యావస్థ యందుండునో, ఆ పదార్థమే యట్టి స్వభావము గలదై కారణావస్థయందును ఉండవలెనుగదా? పరిశీలించినచో, కార్యావస్థయందుండు నీ వస్తు జాతమంతయును సత్త్వరజస్తమోగుణమయముగ తెలియవచ్చుచున్నది. కావున కారణావస్థయందిదంతయు నట్టి సత్త్వాదిగుణములను స్వభావముగ గల్గియుండునట్టి ప్రకృతిగనే నుండవలెను. కారణావస్థయందు నామరూపాదివిశేషములన్నియును ఉపసంహృతములగుటచే సన్మాత్రముగ నుండునట్టి ప్రకృతి 'సదేవసోమ్యేదమగ్ర ఆసీత్' అను శ్రుతివాక్యమునచెప్పబడుచున్నది. ఈ హేతువునుబట్టియే కార్యకారణపదార్థముల కభేదము సిద్ధించుచున్నది. ఇట్లగుచో నొక్కపదార్థము తెలియుటచే సర్వపదార్థములును తెలియుననెడి వేదాంతశాస్త్రీయప్రతిజ్ఞయును ఉపపన్నమగును. అట్లుకాకున్న నీ ప్రతిజ్ఞను ఉపపాదించుటకై ఒకమట్టిముద్దయొక్క స్వరూపము తెలియుటచే తత్కార్యభూతములగు ఘటశరావాది పదార్థములెట్లు తెలియవచ్చునోయని ఛందోగులిచ్చిన దృష్టాంతము పొసగకపోవును. కావున 'సదేవ సోమ్య' ఇత్యాది జగత్కారణప్రతిపాదకవాక్యము సాంఖ్యసిద్ధాంతప్రవర్తకుడగు కపిలునిచే జగత్కారణముగ ప్రతిపాదింపబడిన ప్రకృతినే జగత్కారణముగ ప్రతిపాదించుచున్నదని సిద్ధము. మరియు నీ వాక్యము ప్రతిజ్ఞా దృష్టాంతాది నిదర్శనపూర్వకముగ కారణవస్తువును ప్రతిపాదించుటచే నిది అనుమానరూపమైనది. కావున నిది అనుమాన సిద్ధమగు ప్రకృతినే సచ్ఛబ్దముచే తెల్పబడుచున్నదనిన,

ఇత్యేవం ప్రాప్తేఽభిధీయతే- 'ఈక్షతేర్నాశబ్ద'మితి. యస్మిన్ శబ్ద ఏవ ప్రమాణం న భవతి, తదశబ్దమ్- అనుమానికం ప్రధానమిత్యర్థః. న తజ్జగత్కారణవాదివాక్యప్రతిపాద్యమ్. కుతః? ఈక్షతేః, సచ్ఛబ్దవాచ్యసమ్బన్ధివ్యాపారవిశేషాభిధాయిన ఈక్షతేర్ధాతోః శ్రవణాత్. 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయే'తి ఈక్షణక్రియాయోగశ్చాచేతనే ప్రధానే న సమ్భవతి. అత ఈదృశేక్షణక్షమః చేతనవిశేషస్సర్వజ్ఞస్సర్వశక్తిః పురుషోత్తమస్సచ్ఛబ్దాభిధేయః. తథా చ సర్వేష్వేవ సృష్టిప్రకరణేషు ఈక్షాపూర్వికైవ సృష్టిః ప్రతీయతే 'స ఈక్షత లోకాన్ను సృజా ఇతి స ఇమాల్లోకానసృజత', 'స ఈక్షాఞ్చక్రే', 'స ప్రాణమసృజతే'త్యాదిషు. నను చ కార్యానుగుణేనైవ కారణేన భవితవ్యమ్; సత్యమ్, సర్వకార్యానుగుణ ఏవ సర్వజ్ఞః సర్వశక్తిస్సత్యసఙ్కల్పః పురుషోత్తమస్సూక్ష్మచిదచిద్వస్తుశరీరకః. యథాహ-'పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ', 'యస్సర్వజ్ఞస్సర్వవిత్ యస్య జ్ఞానమయం తపః', 'యస్యావ్యక్తం శరీరం', 'యస్యాక్షరం శరీరం', 'యస్య మృత్యుశ్శరీరమ్', 'ఏష సర్వభూతాన్తరాత్మా' ఇతి. తదేతత్ 'నవిలక్షణత్వాదిత్యాదిషు ప్రతిపాదయిష్యతే.' అత్ర సృష్టివాక్యాని న ప్రధానప్రతిపాదనయోగ్యానీత్యుచ్యతే. వస్తువిరోధస్తు తత్రైవ పరిహరిష్యతే. యత్తూక్తమ్- ప్రతిజ్ఞాదృష్టాన్తయోగాదనుమాన రూపమేవేదం వాక్యమితి, తదసత్, హేత్వనుపాదానాత్. 'యేనాశ్రుతం శ్రుతమితి' ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానే ప్రతిపిపాదయిషితే, సర్వాత్మనా తదసమ్భవం మన్వానస్య తత్సమ్భవమాత్రప్రదర్శనాయ హి దృష్టాన్తోపాదానమ్. ఈక్షత్యాదిశ్రవణాదేవ హి అనుమానగన్ధాభావోఽవగతః. 5.

సిద్ధాన్తము-ఏదియు, శ్రుతిచేతమాత్రము నిరూపింపదగినదికాదు. అది 'అశబ్ద' మనబడుచున్నది. అనగా అనుమానసిద్ధమగు ప్రకృతియని యర్థము. 'సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్' ఇత్యాదివాక్యము అట్టి ప్రకృతిని జగత్కారణముగ ప్రతిపాదించుచున్నదనుట అయుక్తము. ఎట్లనిన, 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి' ఇత్యాదివాక్యమున సచ్ఛబ్దవాచ్యుడగు కారణవస్తువు ఈక్షణతో (సంకల్పముతో) సంబంధించినదిగా గన్పడుచున్నది. అట్టి ఈక్షణము అచేతనమగు ప్రకృతికియుండుట అసంభవము. కావున నట్లు సంకల్పింపసమర్థుడును చేతనుడును సర్వజ్ఞుడును సర్వశక్తుడును నగు పురుషోత్తముడే సచ్ఛబ్దవాచ్యుడు.

మరియు 'స ఈక్షత లోకాన్ను సృజా ఇతి స ఇమాన్ ల్లోకానసృజత' అనియు, 'స ఈక్షాం చక్రే స ప్రాణమసృజత' అనియు, నిట్లు శాఖాంతరములందు సృష్టిప్రకరణములందు పఠింపబడిన వాక్యములున్ను కారణవస్తువును ఈక్షణయుక్తమైనదానినిగ తెల్పుచున్నవి.

సాంఖ్యుడు- కానిమ్ము. కార్యానుగుణముగనేగదా కారణముండవలెను?

భాష్య- నిజమే. సర్వజ్ఞుడును, సర్వశక్తుడును, సత్యసంకల్పుడును, సూక్ష్మచిదచిత్పదార్థముల శరీరముగా గల పురుషోత్తముడు జగత్కారణమనుచో, నతడు సర్వకార్యముల కనుగుణుడే. ఎట్లన, 'పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ' అను శ్రుతివాక్యము ఈ పురుషోత్తముని శక్తి నానావిధములుగ తెలియుచున్నది. ఈతని జ్ఞానమున్ను బలమున్ను క్రియయున్ను స్వాభావికములు అనియు 'య స్సర్వజ్ఞస్సర్వవిత్ యస్య జ్ఞానమయం తపః' అను శ్రుతివాక్యము ఆ పురుషోత్తముడు సర్వమును బాగుగ తెల్సికొనినవాడు, సర్వప్రకారములను నెరిగినవాడు, అతనికి జ్ఞానరూపమగు తపస్సు కలదు అనియు 'యస్యావ్యక్తం శరీరం యస్యాక్షరం శరీరం యస్య మృత్యుశ్శరీరం ఏష సర్వభూతాంతరాత్మా' అను శ్రుతివాక్యము ఆ పురుషోత్తమునికి ప్రకృతియు జీవుడును మృత్యువును శరీరభూతములు. అతడు సర్వభూతములందు నుండునట్టి అంతరాత్మ యనియును చెప్పుచున్నవి. ఇదంతయును, 'న విలక్షణత్వాదస్య తథాత్వం చ శబ్దాత్' అను సూత్రమున విచారింపబడును. జగత్సృష్టిని ప్రతిపాదించెడి వాక్యములచే జగత్కారణముగ ప్రతిపాదింపబడిన వస్తువు సాంఖ్యశాస్త్రప్రసిద్ధమగు ప్రకృతి కాదను విషయముమాత్రమిచట విచారింపబడుచున్నది. కార్యకారణపదార్థములు ఏకస్వభావములుకానిచో వానికి కార్యకారణభావము కుదరదనెడి దోషముగూడ నచటనే పరిహరింపబడును.

'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' అను శ్రుతివాక్యము అనుమానముచేతనే జగత్కారణమును ప్రతిపాదించుచున్నదని పూర్వపక్షిచేయువాదమున్ను అయుక్తము. ఎట్లన, అనుమానముచే నొకదానిని నిరూపించునపుడు హేతువును గన్పింపవలెను. అనగా నీ హేతువునుబట్టి ఇది ఇట్టిదిగ నూహింపబడుచున్నదని చెప్పవలెను. అట్టి హేతువెద్దియును నీ శ్రుతియందు చెప్పబడనందున నీశ్రుతి అనుమానరూపముగానేరదు.

ఛందోగులు 'యేనాశ్రుతం శ్రుతం భవతి' ఇత్యాది వాక్యముచే నొకవస్తువు తెలియుట సమస్తమును తెలియవచ్చుటకు సాధనమగుచున్నదను విషయమును ప్రతిపాదించుటకై ఇచ్చించి అట్లగుట ఎట్లు సంభవమని ఎఱుగగా, నా విషయమును విశదముగ తెల్పుటకై నొక మట్టిముద్దయొక్క స్వరూపము తెలియబడుటచే తత్కార్యభూతములగు ఘటశరావాదిపదార్థములన్నియను, తెలియబడుచున్నట్లు, అన్నదృష్టాంతమునిచ్చియున్నారని యెఱుగునది. సృష్టిని వర్ణించు వాక్యములందంతటను సంకల్పపూర్వకమగు జగత్సృష్టి వర్ణింపబడెను. కావున అచేతనమగుటచే సంకల్పములేని ప్రకృతియొక్క వాసనగూడ ఆవాక్యములందుండ జాలదు.

అత స్యాత్- న చేతనగతం ముఖ్యమీక్షణమిహోచ్యతే, అపి తు ప్రధానగతం గౌణమీక్షణమ్- 'తత్తేజ ఐక్షత', 'తా ఆప ఐక్షన్తేతి' గౌణేక్షణసాహచర్యాత్. భవతి చాచేతనేష్వపి చేతనధర్మోపచారః. యథా 'వృష్టిప్రతీక్షాశ్శాలయః', 'వర్షేణ బీజం ప్రతిసఞ్జహర్షే'తి, అతో గౌణమీక్షణమితీమామాశఙ్కామనుభాష్య పరిహరతి--

అవ:-'తదైక్షత' ఇత్యాది శ్రుతివాక్యము చేతనపదార్థములకు సహజమగు ఈక్షణమును చెప్పుచుండలేదు. ఐతే అది ప్రకృతియందుండు గౌణమగు ఈక్షణమును తెల్పునది. అదెట్లు తెలియునన, 'తత్తేజ ఐక్షత - ఆతేజస్సు చూచెను' అనియు, 'తా ఆప ఐక్షన్త = ఆ ఉదకములు చూచెను' అనియు ఇట్టి వాక్యములతోగూడ పఠింపబడినందుననట్లు తెలియుచున్నది. అచేతనపదార్థములకుగూడ చేతనధర్మములు గౌణముగ చెప్పదగును. ఉదా:-'వృష్టిప్రతీక్షాశ్శాలయః - వరిపైరులు వర్షమును ప్రతీక్షించుచున్నవి' అనియు, 'వర్షేణ బీజమ్ ప్రతిసంజహర్ష

- వర్షముచే బీజము సంతుష్టి నొందెను' అనియు, నిట్టిచోట్ల ప్రతీక్షించుట సంతుష్టినొందుట మొదలగు చేతనధర్మములు అచేతనపదార్థములగు వరిపైరులు మొదలగు వానికున్నట్లు చెప్పబడుచుంటలేదా? కావున 'తదైక్షత' అనుచోట చెప్పబడిన ఈక్షణము గౌణముగాని ముఖ్యముకాదని శంకింపగా, నట్టి శంకననువదించి పరిహరించుటకై-

6. గౌణశ్చేన్నాత్మశబ్దాత్. 1-1-6

టీ:-గౌణశ్చేత్ = ఈక్షితృత్వము గౌణమన్నచో, న = అది సంభవింపదు ఏలననగా, ఆత్మశబ్దాత్ = శ్రుతియందాత్మశబ్దప్రయోగముండుటవలన,

తా:-అచేతనమగు ప్రకృతికి ఈక్షితృత్వము కలదనుట గౌణమన్నచో అది అయుక్తము. ఏలనన, జగత్కారణముగ చెప్పబడిన సత్తును తెల్పుటకై శ్రుతియందాత్మశబ్దము ప్రయోగింపబడినది.

యదుక్తం గౌణేక్షణసాహచర్యాత్ సతోఽపీక్షణవ్యపదేశస్సర్గనియతపూర్వావస్థాభిప్రాయో గౌణ ఇతి, తన్న. 'ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మేతి సచ్ఛబ్దప్రతిపాదితస్య ఆత్మశబ్దేన వ్యపదేశాత్. ఏతదుక్తం భవతి- 'ఐతదాత్మ్యమిదం సర్వం స ఆత్మేతి చేతనాచేతనప్రపఞ్చోద్దేశేన సత ఆత్మత్వోపదేశోఽయం నాచేతనే ప్రధానే సఙ్గచ్ఛత' ఇతి. అతస్తేజోఽబన్నానామపి పరమాత్మైవాత్మేతి తేజఃప్రభృతయోఽపి శబ్దాః పరమాత్మన ఏవ వాచకాః. తథా హి- 'హన్తాహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణీతి పరమాత్మానుప్రవేశాదేవ తేజఃప్రభృతీనాం వస్తుత్వం తత్తన్నామభాక్త్వం చేతి' 'తత్తేజ ఐక్షత', 'తా ఆప ఐక్షన్తే'త్యపి ముఖ్య ఏవ ఈక్షణవ్యపదేశః. అతస్సాహచర్యాదపి 'తదైక్షతే'త్యత్ర గౌణత్వాశఙ్కా దూరోత్సారితే'తి సూత్రాభిప్రాయః. 6.

'తత్తేజ ఐక్షత, తా ఆప ఐక్షన్త' ఇత్యాది ఉత్తరవాక్యములందు గౌణార్థమున ప్రయోగింపబడిన' 'ఈక్షతి' ధాతువుతో సాహచర్యముండుటవలన తదైక్షత అను పూర్వవాక్యమునందలి ఈక్షతి ధాతువుగూడ సృష్టికి పూర్వము అవస్థావిశేషమును తెలియజేయునదియై గౌణార్థముననే ప్రయోగింపబడినదని పూర్వపక్షి వాదించినవాదమున్ను అయుక్తము. ఎట్లనిన, 'ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మా' అను శ్రుతివాక్యము సత్ అనబడు జగత్కారణపదార్థమును ఆత్మనుగ జెప్పుచున్నది. అనగా 'ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మా' ఈకన్పించెడి జగత్తంతయు నాత్మసంబంధమైనది. ఆయాత్మ సత్తనబడును. అతడు ఈ జగత్తుయొక్క ఆత్మ అనుటచే చేతనాచేతనప్రపంచమును ఉద్దేశించి దానికి ఆత్మగా నుపదేశింపబడినది కేవల అచేతనపదార్థమగునేని అట్టి యుపదేశము పొసగదు.

మరియు తేజస్సు ఉదకము పృథివి మొదలగు పదార్థములకును పరమాత్మయే ఆత్మగాన తేజశ్శబ్దము మొదలగునవియును, పరమాత్మవాచకములే. కనుకనే 'హన్తాహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనా నుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి' అను శ్రుతివాక్యము పరమాత్మ జీవశరీరుడుగా తేజస్సు ఉదకము పృథివి అను వానిలో ప్రవేశించి వీని నామరూపములను ప్రకటింపజేయుచున్నాడని చెప్పుచు, ఈ పరమాత్మ వానిలో నంతరాత్మగా నుండుటచే నవి పదార్థములుగను నామరూపములను గల్గియున్నవని తెల్పుచున్నది. కావున 'తత్తేజ ఐక్షత' 'తా ఆప ఐక్షన్త' ఇత్యాదిచోట్ల చెప్పబడిన ఈక్షణము ముఖ్యమైనదే. సాహచర్యమునుబట్టియైనను ఇచట ఈక్షణము గౌణమని శంకించుట కవకాశములేదు.

ఇతశ్చ న ప్రధానం సచ్ఛబ్దప్రతిపాద్యమ్ -

అవ:-సచ్ఛబ్దవాచ్యము ప్రకృతికాదని తెల్పునట్టి హేత్వంతరమును తెల్పుటకై-

7. తన్నిష్ఠస్య మోక్షోపదేశాత్. 1-1-7.

టీ:-తన్నిష్ఠస్య = ఆసత్తను ధ్యానించువానికి మోక్షోపదేశాత్ = మోక్షప్రాప్తిని ఉపదేశించుట వలనను,

తా:- అసత్తయనబడుదానిని ధ్యానించుటచే మోక్షముగల్గునని ఉపదేశించుటవలనను సచ్ఛబ్దవాచ్యము ప్రకృతికాదు.

ముముక్షోశ్శ్వేతకేతోః 'తత్త్వమసీ'తి సదాత్మకత్వానుసన్ధానముపదిశ్య తన్నిష్ఠస్య 'తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యే అథ సమ్పత్స్యే ఇతి శరీరపాతమాత్రాన్తరాయో బ్రహ్మసంపత్తిలక్షణో మోక్ష' ఇత్యుపదిశతి. యది చ ప్రధానమచేతనం కారణముపదిశ్యేత, తదా తదాత్మకత్వానుసన్ధానస్య మోక్షసాధనత్వోపదేశో నోపపద్యతే. 'యథాక్రతురస్మిన్ లోకే పురుషో భవతి, తథేతః ప్రేత్య భవతీ'తి తన్నిష్ఠస్యాచేతనసమ్పత్తిరేవ స్యాత్, న చ మాతాపితృసహస్రేభ్యోఽపి వత్సలతరం శాస్త్రమేవంవిధతాపత్రయాభిహతిహేతు భూతామచిత్సమ్పత్తిముపదిశతి. ప్రధానకారణవాదినోఽపి హి ప్రధాననిష్ఠస్య మోక్షం నాభ్యుపగచ్ఛన్తి. 7.

శ్రుతులు తత్త్వమసి ఇత్యాది వాక్యములచే ముముక్షువగు శ్వేతకేతునికి ఆ సచ్ఛబ్దవాచ్యుని ఆత్మనుగా ననుసంధించుకొనుమని ఉపదేశించి తర్వాత 'తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యేఽథ సంపత్స్యే' అను వాక్యమున నట్టి యనుసంధానమునందు నిష్ఠకలవానికి శరీరపాతమే విళంబము. ఆపై నతడు బ్రహ్మప్రాప్తిరూపమగు మోక్షమును బొందుచున్నాడని ఉపదేశించుచున్నవి. పూర్వపక్షి వాదించినట్లు సచ్ఛబ్దవాచ్యము అచేతనమగు ప్రకృతియేయగుచో, నట్టి యచేతనపదార్థము నాత్మనుగా ననుసంధించుకొనుట మోక్షసాధనమనెడి యుపదేశము అసంగతమగును. మరియు, 'యథాక్రతురస్మిన్ లోకే పురుషో భవతి తథేతః ప్రేత్య భవతి' అను శ్రుతివాక్యమున నీ పురుషుడీలోకమున నెట్టి ధ్యానముతో నుండునో, ఈ లోకమును విడిచి పైకిపోయి అట్టి స్థితికలవాడేయగునని చెప్పియున్నట్లు ఈలోకమున అచేతనమగు ప్రకృతినాత్మనుగా ననుభవించుకొనువాడు ఈ లోకమునుండి బయల్వెడలి అచేతనముగనే కావలసివచ్చునే? వేలకొలది మాతాపితరులకంటె నెక్కువ దయగల శాస్త్రము తాపత్రయమును గల్గజేయునట్టి ఈ అచిత్సంబంధమును ముముక్షువునకుపదేశింపదు. అచేతనమగు ప్రకృతిని జగత్కారణమునుగా నంగీకరించు సాంఖ్యులున్ను అట్టి ప్రకృతిని ధ్యానించుటచే మోక్షముగల్గునని అంగీకరింపరే?

ఇతశ్చ న ప్రధానమ్--

అవ:-సచ్ఛబ్దవాచ్యము ప్రకృతికాదనుటకు హేత్వంతరమును తెల్పుటకై-

8. హేయత్వావచనాచ్చ. 1-1-8.

టీ:-హేయత్వావచనాత్-చ = సచ్ఛబ్దవాచ్యము త్యాజ్యముగా చెప్పబడకపోవుటవలన (అది ప్రకృతికాదు.)

తా:-సచ్ఛబ్దవాచ్యము ప్రకృతియే యగుచో నది హేయమని శ్రుతియందు చెప్పియుండవలెను. కాని అట్లు చెప్పియుండ లేదు. ఇందుచే గూడ సచ్ఛబ్దవాచ్యము ప్రకృతికాదని సిద్ధము.

యది ప్రధానమేవ కారణం సచ్ఛబ్దాభిహితం భవేత్, తదా ముముక్షోశ్శ్వేతకేతోస్తదాత్మకత్వం మోక్షవిరోధిత్వా ద్ధేయత్వేనైవోపదేశ్యం స్యాత్. న చ తత్ క్రియతే, ప్రత్యుత ఉపాదేయత్వేనైవ 'తత్త్వమసి', 'తస్య తావదేవచిర' మిత్యుపదిశ్యతే.

సచ్ఛబ్దము ప్రకృతినే జగత్కారణముగా తెలియజేయుచో, ముముక్షువగు శ్వేతకేతునికి అట్టి అచేతనమగు ప్రకృతి నాత్మగ ననుసంధించుకొనుమని ఉపదేశించుట మోక్షవిరుద్ధమైనది. కావున నట్టి యనుసంధానము శాస్త్రమున త్యాజ్యముగ నుపదేశించి యుండవలెనే. అట్లుగాక 'తత్త్వమసి', 'తస్య తావదేవ చిరమ్' ఇత్యాది శాస్త్రవాక్యములు అట్టి యనుసంధానమును ఉపాదేయముగా నుపదేశించుచున్నవి. ఈహేతువుచే సచ్ఛబ్దవాచ్యమగు జగత్కారణవస్తువు ప్రకృతికాదని తెలియవచ్చుచున్నది.

ఇతశ్చ న ప్రధానమ్--

అవ:- సచ్ఛబ్దవాచ్యమగు జగత్కారణవస్తువు ప్రకృతికాదనుటకు హేత్వంతరమును గనపరచుటకై-

9. ప్రతిజ్ఞావిరోధాత్ 1-1-9

టీ:- ప్రతిజ్ఞావిరోధాత్ = ప్రకృతితో విరోధించుటవలన.

తా:- ప్రకృతి జగత్కారణమగుచో, వేదాంతశాస్త్రీయప్రతిజ్ఞ విరోధించును.

ప్రధానకారణత్వే ప్రతిజ్ఞావిరోధశ్చ భవతి. వాక్యోపక్రమే హ్యేకవిజ్ఞానేన సర్వవిజ్ఞానం ప్రతిజ్ఞాతమ్. తచ్చ కార్యకారణయోరనన్యత్వేన కారణభూతసద్విజ్ఞానాత్ తత్కార్యభూతచేతనాచేతనప్రపఞ్చస్య జ్ఞాతతయైవోపపాదనీయమ్. తత్తు ప్రధానకారణత్వే చేతనవర్గస్య ప్రధానకార్యత్వాభావాత్ ప్రధానవిజ్ఞానేన చేతనవర్గవిజ్ఞానాసిద్ధేర్విరుధ్యతే. 9.

సచ్ఛబ్దము అచేతనమగు ప్రకృతిని జగత్కారణముగ తెల్పుచో వేదాంతశాస్త్రముయొక్క ప్రతిజ్ఞకు విరోధము సంభవించును. ఎట్లనిన, ఛందోగులు ప్రథమమున నొక వస్తువుతెలియుట సమస్తవస్తువులును తెలియుటకు సాధనమగుచున్నదను విషయమును ప్రతిపాదించుటకై ప్రతిజ్ఞ చేసిరి. అందులకై కార్యకారణ పదార్థములు అభిన్నములగుటచే అనగా కార్యపదార్థము కారణపదార్థముకంటె వేరు కానందున కారణభూతమగు సత్తును తెల్సికొనుటచే కార్యభూతమును, చేతనాచేతనవిశిష్టమునగు ప్రపంచమంతయు తెలియబడుననిగదా వారు ప్రతిపాదింపవలెను. ఇట్లగుచో, సచ్ఛబ్దవాచ్యమగు జగత్కారణము ప్రకృతియేయగుచో, కార్యభూతమగు ఈ ప్రపంచమందలి చేతనపదార్థములు అచేతనమగు ప్రకృతినుండి పుట్టినవిగానందున, నట్టి ప్రకృతిరూపమగు కారణము తెలియుటచే తత్కార్యభూతమగు నీ ప్రపంచమునందలి చేతనపదార్థములు తెలియబడవు. కావున ప్రారంభమున జేసిన ప్రతిజ్ఞ విరోధించును.

ఇతశ్చన ప్రధానమ్--

అవ:-సచ్ఛబ్దవాచ్యమగు జగత్కారణము ప్రకృతికాదనుటకు హేత్వంతరమును గన్పరచుటకై-

10. స్వాప్యయాత్ 1-1-10.

టీ:- స్వాప్యయాత్ = స్వ- సచ్ఛబ్దసమానార్థకమగు నాత్మయందు, అప్యయాత్ = జీవుడు లీనమగుటవలన (సచ్ఛబ్దవాచ్యము ప్రకృతిగాదు.)

తా:- సుషుప్త్యవస్థయందు జీవుడు సత్తనబడుదానియందు లీనమగుటచే సచ్ఛబ్దవాచ్యము ప్రకృతి కాదగదు.

తదేవ సచ్ఛబ్దవాచ్యం ప్రకృత్యాహ - 'స్వప్నాన్తం మే సోమ్య విజానీహీతి యత్రైతత్పురుషస్స్వపితి నామ సతా సోమ్య తదా సంపన్నో భవతి స్వమపీ తో భవతి తస్మాదేనం స్వపితీత్యాచక్షతే స్వం హ్యపీతో భవతీతి సుషుప్తం జీవం సతా సంపన్నం స్వమపీతః- స్వస్మిన్ ప్రలీన' ఇతి వ్యపదిశతి. ప్రలయశ్చ స్వకారణే లయః. న చ అచేతనం ప్రధానం చేతనస్య జీవస్య కారణం భవితుమర్హతి. స్వమపీతో భవతి- ఆత్మానమేవ జీవోఽపీతో భవతీత్యర్థః. చిద్వస్తుశరీరకం తదాత్మభూతం బ్రహ్మైవ జీవశబ్దేనాభిధీయత ఇతి నామరూపవ్యాకరణశ్రుత్యోక్తమ్. తజ్జీవశబ్దాభిధేయం బ్రహ్మ సుషుప్తికాలేఽపి ప్రలయకాల ఇవ నామరూప పరిష్వఙ్గాభావాత్ కేవలసచ్ఛబ్దాభిధేయమితి సతా సోమ్య తదా సమ్పన్నో భవతి స్వమపీతో భవతీత్యుచ్యతే. తథా సమానప్రకరణే నామరూపపరిష్వఙ్గాభావేన ప్రాజ్ఞేనైవ పరిష్వఙ్గాత్ 'ప్రాజ్ఞేనాత్మనా సమ్పరిష్వక్తో న బాహ్యం కిఞ్చన వేద నాన్తర'మిత్యుచ్యతే. ఆమోక్షాజ్జీవస్య నామరూపపరిష్వఙ్గాదేవ హి స్వవ్యతిరిక్తవిషయజ్ఞానోదయః. సుషుప్తికాలే హి నామరూపే విహాయ సతా సమ్పరిష్వక్తః పునరపి జాగరదశాయాం నామరూపే పరిష్వజ్య తత్తన్నామరూపో భవతీతి శ్రుత్యన్తరే స్పష్టమభిధీయతే. 'యదా సుప్తస్స్వప్నం న కఞ్చన పశ్యతి' అథాస్మిన్ ప్రాణ ఏవైకధా భవతి ... తస్మాద్వా ఏతస్మాదాత్మనః ప్రాణా యథాయథం విప్రతిష్ఠన్తే; తథా 'త ఇహ వ్యాఘ్రో వా సింహో వా వృకో వా వరాహో వా దంశో వా మశకో వా యద్యద్భవన్తి తథా భవన్తీ'తి చ. తథా సుషుప్తం జీవం 'ప్రాజ్ఞేనాత్మనా సమ్పరిష్వక్తః' ఇతి చ వదతి. తస్మాత్ సచ్ఛబ్దవాచ్యః పరంబ్రహ్మ సర్వజ్ఞః పరమేశ్వరః పురుషోత్తమ ఏవ. తదాహ వృత్తికారః- 'సతా సోమ్య తదా సమ్పన్నో భవతీ'తి సమ్పత్త్యసమ్పత్తిభ్యామేతదద్యవసీయతే ప్రాజ్ఞేనాత్మనా సమ్పరిష్వక్తే'తి.

ఛందోగులు సచ్ఛబ్దముచే నిర్దేశింపబడిన వస్తువునుగూర్చి 'స్వప్నాన్తం మే సోమ్య విజానీహి యత్రైతత్పురుషస్స్వపితినామ సతా సోమ్య తదా సంపన్నో భవతి స్వమపీతో భవతి తస్మాదేనం

స్వపితీత్యాచక్షతే స్వంహ్యపీతో భవతి' అను వాక్యమున, ఓ శ్వేతకేతూ! సుషుప్త్యవస్థనుగూర్చి తెల్సికొనుము. ఏఅవస్థయందు పురుషుడు 'స్వపితి' యనెడి నామముచే వ్యవహరింపబడుచున్నాడో అనగా నిద్రబోవుచున్నాడని చెప్పబడుచున్నాడో, ఆ సుషుప్త్యవస్థయందీతడు సచ్ఛబ్దనిర్దిష్టమగు వస్తువుతో గల్సికొనుచున్నాడు. తన ఆత్మను పొందినవాడగుచున్నాడు. ఇట్లు తనయందు లీనమగుటచేసియే జనులట్టి సమయమునందీతని 'స్వపితి' అని పిలుచుచున్నారని ఇట్లు చదువుచున్నారు. ఛందోగులీసుషుప్త్యవస్థయందు సచ్ఛబ్దముచే నిర్దేశింపబడిన వస్తువుతో చేరిన జీవుని తనయాత్మయందు లీనమగువానినిగ అనగా ప్రళయమునుపొందువానినిగ చెప్పుచున్నారు. స్వకారణమందు లయమును పొందుట గదా ప్రళయమనబడును. అచేతనమగు ప్రకృతి చేతనుడగు జీవునికి కారణభూతము కానేరదు.

ఇచట 'స్వమపీతో భవతి' అనగా, జీవుడు తనయాత్మనే (జీవవిశిష్టమగు బ్రహ్మమును) బొందుచున్నాడనుట. ఎట్లనిన, సమస్తములగు చేతనపదార్థములను శరీరముగాగల్గి, వానికి తానాత్మగా నుండునట్టి పరబ్రహ్మమే జీవుడనిగూడ చెప్పబడుచున్నట్లు 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్య'చే తెలుసుకొనుచున్నాము. అట్లు జీవుడనబడు పరబ్రహ్మము ప్రళయకాలమునవలెనే సుషుప్తి సమయమునను నామరూపములతో సంబంధము లేకుండుటచే కేవలము 'సత్'అనబడుచున్నాడు. కావున 'సతా సోమ్య తదా సంపన్నో భవతి స్వమపీతో భవతి' అను శ్రుతి వాక్యము జీవుడట్టి సత్తనబడుదానితో కల్సుకొనుచున్నాడు. తన యాత్మనే బొందుచున్నాడు. అని చెప్పుచున్నది. ఈ సందర్భమున వాజసనేయులు 'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్యక్తో న బాహ్యం కిఞ్చన వేద నాంతరం' అను వాక్యమున నీజీవుడు ప్రాజ్ఞుడగు పరమాత్మతో గల్సుకొని వెలుపలి లోపలి పదార్థములను తెల్సికొనగలడని చదువుచున్నారు. నామరూపములతో సంబంధములేక ప్రాజ్ఞుడగు పరమాత్మతో మాత్రము కల్సికొనియుండుటనుబట్టి శ్రుతి ఇట్లు చెప్పెను. మోక్షమును బొందువరకును నామరూపములతో సంబంధ ముండుటవలననే యీ జీవునికి స్వవ్యతిరిక్తములగు విషయములను గూర్చిన జ్ఞానము గల్గుచున్నది. కనుకనే సుషుప్త్యవస్థయందు నామరూపములను వదలి సత్తవబడు పరబ్రహ్మముతో గూడుకొనిన జీవుడు మరల జాగ్రదవస్థయందు నామరూపములనుబొంది ఆయా నామరూపములుగలవాడగుచున్నాడనుచు మరొక శ్రుతిగూడ యీ విషయమును స్పష్టపరచుచున్నది. ఎట్లనిన, కౌషీతకులు 'యదా సుప్తః స్వప్నం న కంచన పశ్యతి తదాస్మిన్ ఏకథా భవతి' అను వాక్యమున కలగనకుండ నిద్రించునపుడు అనగా సుషుప్త్యవస్థయందు పురుషుడు పరమాత్మతో కల్సికొనుచున్నాడనియు, 'తస్మాదాత్మనః ప్రాణా యథాయతనం విప్రతిష్ఠంతే' అను వాక్యమున తరువాత ప్రాణములనబడు జీవులు ఆపరమాత్మనుండియే తమతమస్థానములకు మరలిపోవుచున్నవి, అనియును చదువుచున్నారు. మరియు ఛందోగులు 'త ఇహ వ్యాఘ్రో వా సింహో వా వృకో వా వరాహో వా దంశో వా మశకో వా యద్యద్భవంతి తథా భవంతి' అను వాక్యమున నీజీవులు సుషుప్త్యవస్థయందు పరమాత్మతో గల్సికొనుటకుపూర్వమువ్యాఘ్రముతో గానివరాహముతోగాని తోడేలురూపముతోగాని దోమ మత్కుణ రూపములతోగాని ఏయేరూపములతో నుండునో సుషుప్త్యవస్థనుండి మరల జాగ్రదవస్థను పొందునపుడు ఆయారూపములతో నగునని చదువుచున్నారు. అట్లే వాజసనేయులును సుషుప్త్యవస్థయందుండిన ఈజీవునిగూర్చి పఠించునపుడు 'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తః' అనగా ప్రాజ్ఞుడగు పరమాత్మతో కల్సికొనియున్నాడని చదువుచుండిరి. ఈ పైన నుదహరించిన హేతువులచే విచారింపగా సచ్ఛబ్దవాచ్యుడు పరబ్రహ్మమును, సర్వజ్ఞుడును, పరమేశ్వరుడునగు, పురుషోత్తముడేయని విశదమగుచున్నది. కనుకనే వృత్తికారుడగు బోధాయనమహర్షియు సకల ప్రాణులును పరమాత్మతో కల్సుకొనుటను వదలుటనుబట్టియు విచారింపగా, జీవుడు సుషుప్త్యవస్థయందు పరమాత్మతో

కల్పుకొనుచున్నట్లు తెలియవచ్చుచున్నదనియు 'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తః' అను శ్రుతిగూడ నట్లే తెల్పుచున్నదని చెప్పియున్నారు.

ఇతశ్చ న ప్రధానమ్-

అవ:-సచ్ఛబ్దవాచ్యుడు ప్రకృతికాదనుటకు హేత్వంతరమును గన్పరచుటకై-

11. గతిసామాన్యాత్. 1-1-11.

టీ:-గతిసామ్యానాత్ = జగత్కారణమును తెల్పునట్టి శ్రుతులయొక్క తాత్పర్యమునకు సమానభావము కల్గియుండుటవలనను.

తా:-సామాన్యముగ జగత్కారణమును తెల్పు వాక్యములన్నియును పరబ్రహ్మమే జగత్కారణమని తెల్పుచుండుటచే ప్రకృతి జగత్కారణముకాదు.

'ఆత్మా వా ఇదమేకఏవాగ్ర ఆసీన్నాన్యత్కిఞ్చన మిషత్', స ఈక్షత లోకాన్ను సృజా ఇతి, స ఇమాల్లోకానసృజత 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సమ్భూతః ఆకాశాద్వాయుః వాయోరగ్నిః అగ్నేరాపః అద్భ్యః పృథివీ', 'తస్య హ వా ఏతస్య మహతో భూతస్య నిశ్వసితమేతద్యదృగ్వేద' ఇత్యాదిసృష్టివాక్యానాం యా గతిః- ప్రవృత్తిః, తత్సామాన్యాత్- తత్సమానార్థత్వాదస్య. తేషు చ సర్వేషు సర్వేశ్వరః కారణమవగమ్యతే. తస్మాదత్రాపి సర్వేశ్వర ఏవ కారణమితి నిశ్చీయతే.

'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్ నాన్యత్కిఞ్చన మిషత్ స ఈక్షత లోకాన్ను సృజా ఇతి స ఇమాన్లోకానసృజత' (ఐ.1-1-1) సృష్టికి పూర్వమాత్మయొక్కటియే యుండెను. మరొకటి యేదియునులేదు. ఆయాత్మ ప్రజలను సృజించుటకై సంకల్పించి ఈ ప్రజలందరను సృజించెననియు, 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః ఆకాశాద్వాయుః వాయోరగ్నిః అగ్నేరాపః అద్భ్యఃపృథివీ' (తై.ఆ.1) ఆపరమాత్మనుండి ఆకాశము; ఆకాశశరీరుడగు పరమాత్మనుండి వాయువు, వాయుశరీరుడగు పరమాత్మనుండి అగ్ని, అగ్నిశరీరుడగు పరమాత్మనుండి ఉదకము, ఉదకశరీరుడగు పరమాత్మనుండి పృథివి పుట్టెననియు, 'తస్య హ వా ఏతస్య మహతో భూతస్య నిశ్వశితమేతద్యదృగ్వేదః' (సుబా.2) మిక్కిలి గొప్పభూతమగు ఆ పరమాత్మయొక్క ఉచ్ఛ్వాసమే ఋగ్వేదమనియు నిట్లు జగత్సృష్టిని ప్రతిపాదించు వాక్యములు సహితము దీనివంటివేగాన నావాక్యమున్ను జగత్కారణముగా చెప్పుచున్నది. ఆవాక్యములన్నియు సర్వేశ్వరుడే జగత్కారణమని చెప్పుచుండుటచే నీ వాక్యముగూడ సర్వేశ్వరునే జగత్కారణముగా జెప్పుచున్నట్లు నిశ్చయింపబడుచున్నది.

ఇతశ్చ న ప్రధానమ్ -

అవ:-సచ్ఛబ్దవాచ్యము ప్రకృతికాదనుటకై హేత్వంతరమును జూపుటకై-

12. శ్రుతత్వాచ్చ. 1-1-12.

టీ:-శ్రుతత్వాచ్చ = సచ్ఛబ్దవాచ్యుడు సర్వజ్ఞత్వము మొదలగునవి కలవాడని శ్రుతులయందు ఉపదేశించి యుండుటచేతను.

తా:-సచ్ఛబ్దవాచ్యుడు సర్వజ్ఞత్వము మొదలగునవి కలవాడని శ్రుతులందు ఉపదేశించి యుండుటచేతను, అతడచేతనమగు ప్రకృతికాదు.

శ్రుతమేవ హ్యస్యాముపనిషది అస్య సచ్ఛబ్దవాచ్యస్య ఆత్మత్వేన నామరూపయోర్వ్యాకర్తృత్వం సర్వజ్ఞత్వం సర్వశక్తిత్వం సర్వాధారత్వమపహతపాప్మత్వాదికం సత్యకామత్వం సత్యసఙ్కల్పత్వఞ్చ. 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి', 'సన్మూలాః సోమ్యేమాస్సర్వాః ప్రజాస్సదాయతనాస్సత్ప్రతిష్ఠాః'. 'ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మా', 'యచ్చాస్యేహాస్తి యచ్చ నాస్తి సర్వం తదస్మిన్ సమాహితమ్', 'తస్మిన్ కామాస్సమాహితాః', 'ఏష ఆత్మా అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకోఽవిజిఘత్సోఽపిపాసస్సత్యకామస్సత్యసంకల్పః' ఇతి. తథా చ శ్రుత్యన్తరాణి- 'న తస్య కశ్చిత్పతిరస్తి లోకే న చేశితా

నైవ చ తస్య లిఙ్గమ్। స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః॥', 'సర్వాణి రూపాణి విచిత్య ధీరః నామాని కృత్వాఽభివదన్యదాస్తే', 'అన్తఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా', 'విశ్వాత్మానం పరాయణమ్','పతింవిశ్వస్యాత్మేశ్వరమ్','యచ్చ కిఞ్చిజ్జగత్యస్మిన్ దృశ్యతే శ్రూయతేఽపి వా। అన్తర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణస్థితః', 'ఏష సర్వభూతాన్తరాత్మా అపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణ' ఇత్యాదీని. తస్మాజ్జగత్కారణవాదివాక్యం న ప్రధానాదిప్రతిపాదనయోగ్యమ్. అతస్సర్వజ్ఞస్సర్వశక్తిసర్వేశ్వరేశ్వరో నిరస్తనిఖిలదోషగన్ధోఽనవధికాతిశయాసంఖ్యేయకల్యాణగుణగణౌఘమహార్ణవః పురుషోత్తమో నారాయణ ఏవ నిఖిలజగదేకకారణం జిజ్ఞాస్యం బ్రహ్మేతి స్థితమ్.

సచ్ఛబ్దవాచ్యుడు అన్ని పదార్థములలో నాత్మగా ప్రవేశించి వానికి నామరూపములను గల్పించినాడనియు, సర్వజ్ఞుడనియు, సర్వశక్తుడనియు, సర్వమునకాధారభూతుడనియు, అపహతపాప్మత్వాది గుణములు గలవాడనియు, సత్యకాముడనియు, సత్యసంకల్పుడనియును, ఛందోగులే చదువుచున్నారు. ఎట్లన, వీరు 'అనేన జీవేనాత్మనాఽనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి' (ఛా.6-3-1) అను వాక్యమున జీవశరీరుడుగా ప్రవేశించి నామరూపముల నొనర్చుచున్నాననియు, 'సన్మూలాః సోమ్యేమాః సర్వాః ప్రజాస్సదాయతనాః సత్ప్రతిష్ఠాః ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మా' (ఛా.6-8-6) అను వాక్యమున, ఈ ప్రజలందరును సత్తువలన కల్గినవారు, సత్తు ఆధారముగాగలవారు, సత్తు ప్రతిష్ఠగాగలవారు అనగా సత్తునందు లయమును బొందువారు. ఇదంతయు సచ్ఛబ్దవాచ్యుడే ఆత్మగాకలది ఇది సత్యము. అతడే ఆత్మయనియు 'యచ్చాస్యేహాస్తి యచ్చ నాస్తి సర్వం తదస్మిన్ సమాహితం, తస్మిన్కామాః సమాహితాః, ఏష ఆత్మా అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకో ఽవిజిఘత్సోఽపిపాసస్సత్యకామస్సత్యస్సంకల్పః' (ఛా.8-1-3) అను శ్రుతివాక్యమున ఇప్పుడీ ఆకాశము నందేదియున్నదో ఏదిలేదో అదియంతయు నీయధిష్ఠానభూతమగు పరమాకాశమనబడు పరమాత్మయందున్నది. అన్నినామములు ఇతనియందుకూడియున్నవి. ఇతడు పాపరహితుడు ముదిమి, దప్పికలేనివాడు, సత్యకాముడు, సత్యసంకల్పుడు, అనియు నిట్లు చెప్పుచు పైన జెప్పబడిన గుణములు ఈతనియందు గలవని తెల్పుచున్నవి.

మరియు ఇతరశ్రుతులున్ను అట్లే తెల్పుచున్నవి. 'న తస్య కశ్చిత్పతిరస్తి లోకే న చేశితా నైవ చ తస్య లింగం । స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః ॥' అను శ్రుతివాక్యము ఆ పరమాత్మ కొక ప్రభువుకాని, వానిని నియమించువాడుగాని, వానికెద్దియైనన్ కారణముగాని లేదు. వాడే కారణభూతుడును ఇంద్రియాదులకధిపతియగు జీవునికి అధిపతియును వానిని పుట్టించినవాడుగాని వానికి అధిపతియుగాని లేడనియు 'సర్వాణి రూపాణి విచింత్య ధీరః నామాని కృత్వాభివదన్యదాస్తే' అనుశ్రుతివాక్యము సర్వజ్ఞుడగు సర్వేశ్వరుడు రూపములనన్నిటిని సృజించి వానికి నామములనేర్పరచి ఆనామములతోవానిని పిలుచుచున్నాడనియు 'అంతః ప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా' అనుశ్రుతివాక్యమున నతడు జనులలో ప్రవేశించి వారిని నియమించుచు అందరికి నాత్మగానున్నాడనియు, 'విశ్వాత్మానం పరాయణం' సర్వమునకాత్మయు, సర్వమున కాధారమైన వానిని అనియును, 'పతిం విశ్వస్యాత్మేశ్వరం' సమస్తమును పాలించువానిని, జీవులను నియమించువానిని అనియు, 'యచ్చ కిఞ్చిజ్జగత్యస్మిన్దృశ్యతే శ్రూయతేఽపివా అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః' అను శ్రుతివాక్యము లోపలను వెలుపలను అంతటనున్ను నారాయణుడు వ్యాపించియున్నాడనియు, 'ఏష సర్వభూతాంతరాత్మాఽపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' నారాయణుడు సర్వభూతముల కాత్మయు అపహతపాప్ముడును ఉత్కృష్టుడునునగు ప్రభువనియు ఇట్లు చెప్పుచు సచ్ఛబ్దవాచ్యుడగు పరమాత్మ ఈపైనజెప్పిన గుణములుగల వాడని తెల్పుచున్నవి.

ఈపైనజెప్పిన హేతువులచే జగత్కారణమును ప్రతిపాదించు శ్రుతివాక్యములు అచేతనమగు ప్రకృతిని జగత్కారణముగ ప్రతిపాదించుటలేదని తెలియుచున్నది. కావున సర్వజ్ఞ సర్వశక్తియు ఇంద్రాదులకీశ్వరుడును హేయరహిత, అనవధికాతిశయ కళ్యాణగుణాకరుడును పురుషోత్తముడునగు నారాయణుడే యీ సకల జగత్తునకు నిమిత్తోపాదానకారణమనియు, నతడే ముముక్షువులచే తెలియదగిన పరబ్రహ్మమనియు సిద్ధము.

అత ఏవ నిర్విశేషచిన్మాత్రబ్రహ్మవాదోఽపి సూత్రకారేణాభిః శ్రుతిభిర్నిరస్తో వేదితవ్యః; పారమార్థికముఖ్యేక్షణాదిగుణయోగి జిజ్ఞాస్యం బ్రహ్మేతి స్థాపనాత్. నిర్విశేషవాదిభిః సాక్షిత్వమప్యపారమార్థికమ్. వేదాన్తవేద్యం బ్రహ్మ జిజ్ఞాస్యతయా ప్రతిజ్ఞాతమ్; తచ్చ చేతనమితి 'ఈక్షతేర్నాశబ్దమి'త్యాదిభిస్సూత్రైః ప్రతిపాద్యతే. చేతనత్వం నామ చైతన్యగుణయోగః. అత ఈక్షణగుణవిరహిణః ప్రధానతుల్యత్వమేవ. కిఞ్చ నిర్విశేషప్రకాశమాత్రబ్రహ్మవాదే తస్య ప్రకాశత్వమపి దురుపపాదమ్. ప్రకాశో హి నామ స్వస్య పరస్య చ వ్యవహారయోగ్యతామాపాదయన్ వస్తువిశేషః. నిర్విశేషస్య వస్తునస్తదుభయరూపత్వాభావాత్ ఘటాదివదచిత్త్వమేవ. తదుభయరూపత్వాభావేఽపి తత్క్షమత్వమస్తీతి చేన్న; తత్క్షమత్వం హి తత్సామర్థ్యమేవ. సామర్థ్యగుణయోగే హి నిర్విశేషవాదః పరిత్యక్తస్స్యాత్. అథ శ్రుతిప్రామాణ్యాదయమేకో విశేషోఽభ్యుపగమ్యత ఇతి చేత్ హన్త తర్హి తత ఏవ సర్వజ్ఞతా, సర్వశక్తిత్వమ్, సర్వేశ్వరేశ్వరత్వమ్, సర్వకల్యాణగుణాకరత్వమ్, సకలహేయప్రత్యనీకతేత్యాదయస్సర్వేఽభ్యుపగన్తవ్యాః. శక్తిమత్త్వం చ కార్యవిశేషానుగుణత్వమ్, తచ్చ కార్యవిశేషైకనిరూపణీయమ్. కార్యవిశేషస్య నిష్ప్రమాణకత్వే తదేకనిరూపణీయం శక్తిమత్త్వమపి నిష్ప్రమాణకం స్యాత్. కిఞ్చ నిర్విశేషవస్తువాదినో వస్తుత్వమపి నిష్ప్రమాణమ్. ప్రత్యక్షానుమానాగమస్వానుభవాస్సవిశేషగోచరా ఇతి పూర్వమేవోక్తమ్. తస్మాద్విచిత్రచేతనాచేతనాత్మకజగద్రూపేణ 'బహు స్యామి'తీక్షణక్షమః పురుషోత్తమ ఏవ జిజ్ఞాస్య ఇతి సిద్ధమ్. 12. (ఇతి ఈక్షత్యధికరణమ్-5)

అద్వైతమతవిమర్శనము- నిర్విశేషచిన్మాత్రమే బ్రహ్మమని అద్వైతులు చేయువాదము సూత్రకారుడే ఖండించెను. ఎట్లన, నీ యధికరణమున ముముక్షువులచే నెరుగదగిన బ్రహ్మమునకు ఈక్షణాదిగుణసంబంధము నిత్యమని స్థాపింపబడెను. నిర్విశేషచిన్మాత్రమే బ్రహ్మమని అద్వైతుల మతమున బ్రహ్మము సాక్షీభూతుడగుటయు అసత్యమేగదా! జిజ్ఞాసాధికరణమున బ్రహ్మము ముముక్షువులచే తెలియగోరవలసినదని ప్రతిజ్ఞచేయబడెను. ఈఅధికరణమున నట్టి బ్రహ్మము చేతనమనెడి యంశము 'ఈక్షతేర్నాశబ్దమ్' అను నీ మొదలగు శ్రుతులచే ప్రతిపాదితము. చైతన్యముకలది చేతనమనబడును. కావున బ్రహ్మమునకు ఈక్షణగుణము లేనిచో నదియును ప్రకృతివంటిదేయగును. మరియు నిర్విశేషప్రకాశమాత్రమే బ్రహ్మమను మతమున నది ప్రకాశించుటను ప్రతిపాదించుట యశక్యము. ఎట్లన, తనను ఇతరపదార్థములను వ్యవహారయోగ్యములుగ చేయునట్టి యొకవస్తువునుగదా ప్రకాశమందురు. ఇట్లుండ, వారిమతమున నిట్టి విశేషములేవియును లేనట్టి వస్తువు ప్రకాశమెట్లుకాగలదు? కావున, అది ఘటాదిపదార్థములవలె అచిత్తనియే చెప్పవలెను. అట్లు తననుగాని ఇతరపదార్థములనుగాని వ్యవహారయోగ్యములనుగ చేయకపోయినను అది యట్లు చేయుటకు సమర్థమైనదనెదవా? సమర్థమైన దనగానేమి? అట్లనగా నది యట్టి సామర్థ్యముగలదనుటగదా. సామర్థ్యమనునదొక గుణమేగాన, బ్రహ్మము గుణాదివిశేషములు లేనిదనెడి వాదము కూడనిది. శ్రుతులు చెప్పుటచే బ్రహ్మము సమర్థమైనదను నొకగుణమును అంగీకరింతునన్నచో పైనజెప్పిన మిగిలిన గుణములన్నింటిని అంగీకరింపవలసివచ్చునే? శక్తిగలవాడనగా కార్యవిశేషముల నొనర్చుటకు తగినవాడగుట అది అతని కార్యవిశేషములనుబట్టియే నిరూపింపదగినది. అతడొనర్చిన జగన్నిర్మాణాది కార్యములు ప్రమాణములు గావన్నచో అతని శక్తియును అప్రమాణమనవలసివచ్చును. మరియు నింతకుముందు చెప్పిన ప్రత్యక్షానుమానాగమాదిప్రమాణములన్నియు స విశేషవస్తువునే తెల్పునవిగాన అద్వైతులచే తత్త్వముగ అంగీకరింపబడిన నిర్విశేషవస్తువును తెల్పెడి ప్రమాణమేలేదు. కావున నానావిధచేతనాచేతనాత్మకమగు జగత్తుగ నగుటకు అనగా బహు స్యాం అను

శ్రుతిప్రకారము నానావిధమగుటకై ధ్యానింప సమర్థుడగు పురుషోత్తముడే ముముక్షువులచే తెల్సికొనవలసినవాడని సిద్ధమగుచున్నది.(ఈక్షత్యధికరణము ముగిసెను. 5.)

6. ఆనందమయాధికరణమ్ 1-1-6

ఏవం జిజ్ఞాసితస్య బ్రహ్మణశ్చేతనభోగ్యభూతజడరూపసత్త్వరజస్తమోమయప్రధానాద్వ్యావృత్తిరుక్తా, ఇదానీం కర్మవశ్యాత్ త్రిగుణాత్మకప్రకృతిసంసర్గనిమిత్తనానావిధానన్తదుఃఖసాగరనిమజ్జనేనాశుద్ధాచ్ఛుద్ధాచ్చ ప్రత్యగాత్మనోఽన్యన్నిఖిలహేయప్రత్యనీకనిరతిశయానన్దం బ్రహ్మేతి ప్రతిపాద్యతే.

అవ:- ఇట్లు తెల్సికొన నిశ్చయింపబడిన పరబ్రహ్మము చేతనులకు భోగ్యభూతమును జడపదార్థమును, సత్త్వరజస్తమోగుణమయమునగు ప్రకృతికంటె విలక్షణమైనదని పూర్వాధికరణమున చెప్పబడెను. ప్రకృతమున నట్టి పరబ్రహ్మము కర్మవశ్యుడును, సత్త్వరజస్తమోగుణాత్మకమగు ప్రకృతియొక్క సంసర్గమువలన కలిగిన నానావిధసుఖదుఃఖరూపమగు సాగరమున మునిగియుండుటచే అపరిశుద్ధుడైనగాని అట్టి ప్రకృతిసంబంధమునుండి విముక్తుడగుటచే పరిశుద్ధుడైనగాని అగు జీవునికంటెను వేరైనవాడనియు నిఖిలహేయప్రత్యనీకనిరతిశయ ఆనందయుక్తుడనియు ప్రతిపాదించుచున్నారు.

13. ఆనందమయోఽభ్యాసాత్. 1-1-13.

టీ:-ఆనందమయః = ఆనందమయశబ్దవాచ్యుడు (పరమాత్మయే), ఏలననగా అభ్యాసాత్ = శ్రుతులయందు ఆనందమును నూరురెట్లవంతున గుణించిచెప్పుటచే.

తా:-శ్రుతులయందు ఆనందగుణమును నూరుతరములుగ లెక్కించి చివరకు మితిలేని ఆనందముగలవాడని చెప్పియుండుటచే నతడు పరమాత్మయే.

తైత్తిరీయా అధీయతే--- 'స వా ఏష పురుషోఽన్నరసమయ' ఇతి ప్రకృత్య 'తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాత్, అన్యోఽన్తర ఆత్మాఽఽనన్దమయ' ఇతి. తత్ర సన్దేహః కిమయమానన్దమయో బన్ధమోక్షభాగినః ప్రత్యగాత్మనో జీవశబ్దాభిలపనీయాదన్యః పరమాత్మా, ఉత స ఏవేతి. కిం యుక్తమ్? ప్రత్యగాత్మేతి. కుతః? 'తస్యైష ఏవ శారీర ఆత్మే'త్యానన్దమయస్య శారీరత్వశ్రవణాత్. శారీరో హి శరీరసమ్బన్ధీ జీవాత్మా.

తైత్తిరీయులు 'స వా ఏష పురుషోఽన్నరసమయః' (తై.ఆ.1) అని ఆరంభించి అన్నరసమయ, ప్రాణమయ,మనోమయ,విజ్ఞానమయులను జెప్పి ఆపై 'తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాదన్యోఽంతర ఆత్మాఽఽనందమయః' (తై.ఆ.5) అను వాక్యమున విజ్ఞానమయునికంటె అన్యుడు ఆనందమయుడని చదువుచున్నారు. [పరమాత్మనుగూర్చి ఉపదేశించుటకై ప్రవర్తించిన ఈ తైత్తిరీయోపనిషత్తు లోక బుధ్యనుసారముగ ముందుగ శరీరమే పరమాత్మ యని ఉపదేశించి పిమ్మట క్రమక్రమముగ లోననుండెడి ప్రాణమయ,మనోమయ, విజ్ఞానమయకోశములను పరమాత్మగతెల్పి అన్నిటికిని లోన ఆనందమయుడు ఉన్నట్లు చెప్పెను. వీనిలోన మరెవ్వడును ఉన్నట్లు చెప్పకపోవుటచే వాడే పరమాత్మయని సిద్ధము. ప్రకరణముచే ఆనందమయవాచ్యుడు జీవాత్మయని తోచుచున్నను సర్వాంతరత్వము శ్రుతివలన పరమాత్మకు ప్రాప్తమగుచున్నది. ఆనందమయునకు శరీరాద్యవయవకల్పన చేయబడియుండుటచే నతడు పరమాత్మ కాడనిన ఆక్షేపము అయుక్తము. ఏలనన, అవ్యవహితపూర్వోపాధియగు విజ్ఞానమయకోశమును పురస్కరించుకొని అవయవకల్పనయు అన్నమయాదిశరీర పరంపరా ద్వారముగ ప్రదర్శ్యమానుడగుటచే శారీరత్వకల్పనయు వానికి జేయబడెనుగాని నిజముగ సంసారివలె శరీరధారిగాడు. అందుచే ఆనందమయుడు పరమాత్మయేయని వృత్తికారుని సిద్ధాంతము.] ఇందొకసంశయము కల్గుచున్నది.

<u>సంశయము</u>:- ఇట జెప్పబడిన ఆనందమయుడు బంధమోక్షములను బొందెడి జీవుడనబడు ప్రత్యగాత్మయా? లేక వేరగు పరమాత్మయా?

<u>పూర్వపక్షము</u>:-'తస్యైష శారీర ఆత్మా' అనువాక్యమున ఈఆనందమయుడు శారీరుడని చెప్పబడెను. అనగా శరీరసంబంధముగల జీవుడు. కావున ఆనందమయశబ్దవాచ్యుడు ప్రత్యగాత్మయనుట యుక్తమనిన-

నను చ జగత్కారణతయా ప్రతిపాదితస్య బ్రహ్మణస్సుఖప్రతిపత్త్యర్థమన్నమయాదీననుక్రమ్య తదేవ జగత్కారణమానన్దమయ ఇత్యుపదిశతి; జగత్కారణఞ్చ 'తదైక్షతే'తీక్షణశ్రవణాత్ సర్వజ్ఞః సర్వేశ్వర ఇత్యుక్తమ్. సత్యముక్తమ్. స తు జీవాన్నాతిరిచ్యతే- 'అనేన జీవేనాత్మనాఽనుప్రవిశ్య', 'తత్త్వమసి శ్వేతకేతో' ఇతి కారణతయా నిర్దిష్టస్య జీవసామానాధికరణ్యనిర్దేశాత్. సామానాధికరణ్యం హ్యేకత్వప్రతిపాదనపరమ్, యథా సోఽయం దేవదత్త ఇత్యాదౌ. ఈక్షాపూర్వికా చ సృష్టిశ్చేతనస్య జీవస్య ఉపపద్యత ఏవ. అతః 'బ్రహ్మవిదాప్నోతి పరమ్' ఇతి జీవస్యాచిత్సంసర్గవియుక్తం స్వరూపం ప్రాప్యతయోపదిశ్యతే. అచిద్వియుక్తస్వరూపస్య లక్షణమిదముచ్యతే- 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మే'తి. తద్రూపప్రాప్తిరేవ హి మోక్షః. 'న హ వై సశరీరస్య సతః ప్రియాప్రియోరపహతిరస్తి, అశరీరం వా వ సన్తం న ప్రియాప్రియే స్పృశత' ఇతి. అతో జీవస్యావిద్యావియుక్తం స్వరూపం ప్రాప్యతయా ప్రక్రాన్తమానన్దమయ ఇత్యుపదిశ్యతే. తథా హి శాఖాచన్ద్రన్యాయేనాత్మస్వరూపం దర్శయితుమ్ 'అన్నమయః పురుష' ఇతి శరీరం ప్రథమం నిర్దిశ్య, తదన్తరభూతం తస్య ధారకం పఞ్చవృత్తిప్రాణం తస్యాప్యన్తరభూతం మనస్తదన్తరభూతాం చ బుద్ధిమ్', 'ప్రాణమయో మనోమయో విజ్ఞానమయ' ఇతి తత్ర తత్ర బుద్ధ్యవతరణక్రమేణ నిర్దిశ్య సర్వాన్తరభూతం జీవాత్మానమ్ 'అన్యోఽన్తర ఆత్మాఽఽనన్దమయ' ఇత్యుపదిశ్యాన్తరాత్మపరమ్పరాం సమాపయతి. అతో జీవాత్మస్వరూపమేవ 'బ్రహ్మవిదాప్నోతి పరమి'తి ప్రక్రాన్తం బ్రహ్మ, తదేవానన్దమయ ఇత్యుపదిష్టమితి నిశ్చీయతే.

<u>శంక</u>:-ఇంతకుపూర్వము జగత్కారణముగ ప్రతిపాదింపబడిన పరబ్రహ్మమును, జిజ్ఞాసులకు సులభముగ తెలియజేయుటకై, అతడన్నమయుడనియు, ప్రాణమయుడనియు, నిట్లుక్రమముగ భోధించి, ఆపై నతడానందమయుడని శ్రుతివాక్యము తెల్పుచున్నది. అట్టి జగత్కారణమగు పరబ్రహ్మము సర్వజ్ఞుడనియు, సర్వేశ్వరుడనియుగదా. 'తదైక్షత' ఇత్యాదిశ్రుతులచే ప్రతిపాదింపబడినది.

<u>సమాధానము</u>-సత్యమేయైనను, నట్లు జగత్కారణముగ చెప్పబడిన సర్వేశ్వరుడు జీవునికంటె వేరుకాదు. ఎట్లన, 'అనేన జీవేన ఆత్మనాఽనుప్రవిశ్య' జగత్కారణవస్తువు జీవుడుగా అన్నిటియందును ప్రవేశించి యనియు 'తత్త్వమసి శ్వేతకేతో' ఓశ్వేతకేతూ! జగత్కారణమగు బ్రహ్మము నీవే అనియు ఈవాక్యము ఇంతకుపూర్వము జగత్కారణముగ ప్రతిపాదింపబడిన పదార్థమును జీవునిన్ని సామానాధికరణ్యముచే నిర్దేశించుచున్నవి. అనగా జగత్కారణ పదార్థమున్ను జీవుడును ఒక్కటియేయని తెల్పుచున్నవి. ఏకత్వమును (ఒక్కటియేయను అర్థమును) తెలియ జేయునది గదా సామానాధికరణ్యము.

ఉదా:-'సోఽయం దేవదత్తః' ఆదేవదత్తుడే ఈతడు. ఇత్యాదివాక్యములందు సః అను పదమునకును అయం అను పదమునకును గల సామానాధికరణ్యము ఇంతకుముందు మనము చూచిన దేవదత్తుడే ఇప్పుడు మనకు కన్పించెడు దేవదత్తుడు (అనెడి) ఏకత్వమునుతెల్పుచున్నది.

మరియు జీవుడు చేతనుడగుటచే ఈక్షణపూర్వకముగ అనగా సంకల్పపూర్వముగ సృష్టినొనర్చుట ఇతనికిగూడ సంభవమే. 'బ్రహ్మవిదాప్నోతి పరం' ఇత్యాది శ్రుతులును బ్రహ్మమును తెల్సికొనిన జీవుడు పరస్వరూపమును పొందుచున్నాడనుచు ఈఅచిత్సంబంధము లేని స్వరూపమేదియో, అదియే అతనికి ప్రాప్యమని ఉపదేశించుచున్నది. అట్టి అచిత్సంబంధరహితమగు జీవస్వరూపము సత్యమనియు, జ్ఞానమనియు, అనంతమనియు, బ్రహ్మమనియును, 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' ఇత్యాది శ్రుతులు లక్షణపూర్వకముగ తెల్పుచున్నవి. అట్టి స్వరూపమును పొందుటయే మోక్షము. కనుకనే 'న హ వై సశరీరస్య సతః

ప్రియాప్రియయోరపహతిరస్తి। అశరీరం వా వ సంతం న ప్రియాప్రియే స్పృశతః' అను శ్రుతివాక్యము శరీరసంబంధముగల జీవుని సుఖదుఃఖములెన్నడును విడువవు. అట్టి శరీరసంబంధములేని జీవుని సుఖదుఃఖములెన్నడును సంబంధింపవని జెప్పుచున్నవి. కనుక నిట్లు అచిత్తగు శరీరముతో సంబంధములేకపోవుటచే అవిద్యారహితుడగు జీవునియొక్క స్వాభావికస్వరూపమే ప్రాప్యభూతమని తెల్పుటకై ఉపక్రమించి చివరకు అట్టి స్వరూపముగలవాడు ఆనందమయుడనిగదా శ్రుతులు ఉపదేశించుచున్నవి. ఎట్లనిన, శ్రుతులు శాఖాచంద్రన్యాయప్రకారము [శాఖాచంద్రన్యాయము - చంద్రుడు ఆకాశమున ఎంతయో దూరముననున్నను ఒకనికి చంద్రుని చూపించునపుడు మనము లోకమున సాధారణముగ అదిగో ఆచెట్టు యొక్క కొమ్మమీదుగ చంద్రుడున్నాడు చూడుమని చెప్పు వాడుక కలదు. అట్లే ప్రకృతముననను ఆత్మ అన్నమయాదులతో ఎంత మాత్రము సంబంధములేనిదిగనున్నను అన్నమయుని అత్మనుగ నెఱుగుము. ప్రాణమయుని ఆత్మనుగ నెఱుగుము, అని యిట్లు చెప్పబడెను. ఇట్లు చెప్పుట శాస్త్రమున శాఖాచంద్రన్యాయమనబడును.] ఆత్మస్వరూపమును కన్పించుటకై మొదలిడి ముందుగ అన్నమయపురుషుడనబడునట్టి ఈ శరీరమునాత్మనుగ నెఱుగుమనిజెప్పి ఆపై అట్టిశరీరములోననున్నదానికి ఆధారభూతమును, ప్రాణాపానాది పంచవృత్త్యాత్మకమునగు ప్రాణము ఆత్మగా నెఱుగుమనిచెప్పి ఆపై నట్టి ప్రాణములోననుండు మనస్సునాత్మగా నెఱుగుమనిచెప్పుచు నిట్లు ప్రాణమయః, మనోమయః, విజ్ఞానమయః ఇత్యాది వాక్యములచే క్రమముగ నొకదాని విషయమగు జ్ఞానమును మరొకదాని విషయమై మరల్చుచు చిట్టచివరకు 'అన్యోఽన్తర ఆత్మాఽఽనందమయః' అను వాక్యమున, వీనికన్నిటికిని లోపలనుండు జీవాత్మను ఆనందమయునిగ నుపదేశించి అంతటితో నీ అంతరాత్మ పరంపరను ముగించుచున్నవి. కనుక శ్రుతులు 'బ్రహ్మవిదాప్నోతి పరం' అని ఉపక్రమించి బోధించిన బ్రహ్మము జీవాత్మస్వరూపమే. ఇదియే ప్రకృతమున ఆనందమయమని ఉపదేశింపబడినదిగ నిశ్చయింపబడుచున్నది.

నను చ 'బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠే'త్యానన్దమయాదన్యద్బ్రహ్మేతి ప్రతీయతే. నైవమ్- బ్రహ్మైవ స్వస్వభావవిశేషేణ పురుషవిధత్వరూపితం శిరఃపక్షపుచ్ఛరూపేణ వ్యపదిశ్యతే. యథా అన్నమయో దేహోఽవయవీ స్వస్మాదనతిరిక్తైస్స్వావయవైరేవ 'తస్యేదమేవ శిర' ఇత్యాదినా శిరఃపక్షపుచ్ఛవత్తయా నిదర్శితః; తథా ఆనన్దమయం బ్రహ్మాపి స్వస్మాదనతిరిక్తైః ప్రియాదిభిర్నిదర్శితమ్. తత్ర అవయవత్వేన రూపితానాం ప్రియమోదప్రమోదా నన్దానామాశ్రయతయా అఖణ్డరూపమానన్దమయం బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠేత్యుచ్యతే. యది చ ఆనన్దమయాదన్యద్బ్రహ్మ అభవిష్యత్, తస్మాద్వా ఏతస్మాదానన్దమయాత్ అన్యోఽన్తర ఆత్మా బ్రహ్మేత్యపి నిరదేక్ష్యత. న చైవం నిర్దిశ్యతే. ఏతదుక్తం భవతి - 'బ్రహ్మవిదాప్నోతి పరమి'తి ప్రక్రాన్తం బ్రహ్మ 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మే'తి లక్షణతస్సకలేతరవ్యావృత్తాకారం ప్రతిపాద్య తదేవ 'తస్మాద్వా ఏతస్మాదాత్మన' ఇత్యాత్మశబ్దేన నిర్దిశ్య, తస్య సర్వాన్తరత్వేన ఆత్మత్వం వ్యఞ్జయద్వాక్యమన్నమయాదిషు తత్తద న్తరతయాఽఽత్మత్వేన నిర్దిష్టాన్ప్రాణమయాదీనతిక్రమ్య 'అన్యోఽన్తర ఆత్మాఽఽనన్దమయ'ఇతి ఆత్మశబ్దేన నిర్దేశమానన్దమయే సమాపయతి. అత ఆత్మశబ్దేన ప్రక్రాన్తం బ్రహ్మానన్దమయ ఇతి నిశ్చీయత ఇతి.

అద్వైతి:-ఆపై శ్రుతివాక్యము 'బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా' బ్రహ్మము పుచ్ఛము. (ఆనందమయునియొక్క ఆధారము) అనుటచే ఆనందమయమగుదానికంటెను బ్రహ్మము వేరని తెలియుచున్నదే?

సాంఖ్యుడు:-అట్లు చెప్పరాదు. బ్రహ్మమే తన స్వభావభేదముచే పురుషాకారముతో పోల్చబడినదై శిరస్సు పక్షము పుచ్ఛము మొదలగురూపముగలదిగ నిర్దేశింపబడుచున్నది. అదెట్లనిన, అన్నవికారమును దేహరూపమునగు అవయవి వస్తువు తనమండి వేరుకానివగు శిరస్సు పుచ్ఛము మొదలగు నవయవములచేతనే 'తస్యేదమేవ శిరః' ఇత్యాదుల కన్పింపబడినట్లు ప్రకృతమునను ఆనందమయుడగు బ్రహ్మమున్ను తనమండి వేరుగనుండనివగు ప్రియమోదాదులచే గన్పింపబడుచున్నది. అందు అవయవములుగ కన్పింపబడిన ప్రియము మోదము,

ప్రమోదము, ఆనందము వీనికి నాధారభూతమగుటచే అఖండరూపమగు ఆనందమయవస్తువు బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా' అను వాక్యమున చెప్పబడినది. ఇచట చెప్పబడిన ఆనందమయవస్తువు కంటె బ్రహ్మము వేరైనదగుచో, నట్టి వస్తువుకంటెను వేరుగ నాత్మయనబడు బ్రహ్మమొక్కటిగలదని శ్రుతియందు జెప్పియుండవలెనుగదా! అట్లెచ్చటను చెప్పియుండలేదే! దీనిఫలితమేమనగా శ్రుతివాక్యములు 'బ్రహ్మవిదాప్నోతి పరం' బ్రహ్మమును ఉపాసించువాడు ఉన్నతమగుపదమును పొందుచున్నాడనువాక్యమున బ్రహ్మమునుగూర్చి చెప్పమొదలిడి 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' అను వాక్యమున బ్రహ్మము తనకంటెను వేరగు సకలపదార్థములకంటెను విలక్షణమైనదని ఇట్లు బ్రహ్మమును సలక్షణముగ ప్రతిపాదించి, యట్టి బ్రహ్మమునే 'తస్మాద్వా ఏతస్మాదాత్మనః' అనువాక్యమున ఆత్మనుగా నిర్దేశించి అది సర్వత్రవ్యాపించి యుండుటచే దానినాత్మనుగా నిరూపించుటకై అన్నమయాదులలో నొక్కొక్కటిలోనుండుటచే ఆత్మలుగ చెప్పబడిన ప్రాణమయాదులనతిక్రమించిపోయి 'అన్యోఽన్తర ఆత్మాఽఽనంద మయః' అనువాక్యమున చివరకు ఆనందమయునే ఆత్మనుగ జెప్పి ముగించుచున్నవి. కావున మొదటినుండి ఆత్మగ చెప్పబడిన బ్రహ్మమే ఆనందమయుడని నిశ్చయింపబడుచున్నది.

నను చ 'బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠే'త్యుక్త్వా 'అసన్నేవ స భవతి, అసద్బ్రహ్మేతి వేద చేత్, అస్తి బ్రహ్మేతి చేద్వేద, సంతమేనం తతో విదు'రితి బ్రహ్మజ్ఞానాజ్ఞానాభ్యామాత్మనస్సద్భావాసద్భావౌ దర్శయతి, నానన్దమయజ్ఞానాజ్ఞానాభ్యామ్. న చ ఆనన్దమయస్య ప్రియమోదాదిరూపేణ సర్వలోకవిదితస్య సద్భావాసద్భావజ్ఞానాశఙ్కా యుక్తా; అతో నానన్దమయమధికృత్యాయం శ్లోక ఉదాహృతః. తస్మాదానన్దమయా దన్యద్బ్రహ్మ. నైవమ్- 'ఇదం పుచ్ఛం ప్రతిష్ఠా', 'పృథివీపుచ్ఛం ప్రతిష్ఠా' 'అథర్వాఙ్గిరసః పుచ్ఛం ప్రతిష్ఠా', 'మహఃపుచ్ఛం ప్రతిష్ఠా'ఇత్యుక్త్వా తత్ర తత్రోదాహృతాః 'అన్నాద్వై ప్రజాః ప్రజాయన్తే' ఇత్యాదిశ్లోకా యథా న పుచ్ఛమాత్రప్రతిపాదనపరాః; అపి త్వన్నమయాదిపురుషప్రతిపాదనపరాః, ఏవమత్రాప్యానన్దమయస్యాయమ్ 'అసన్నేవే'తి శ్లోకః నానన్దమయవ్యతిరిక్తస్య పుచ్ఛస్య. ఆనన్దమయస్యైవ బ్రహ్మత్వేఽపి ప్రియమోదాదిరూపేణ రూపితస్యాపరిచ్ఛిన్నానన్దస్య సద్భావాసద్భావజ్ఞానాశఙ్కా యుక్తైవ. పుచ్ఛబ్రహ్మణోఽప్యపరిచ్ఛిన్నానన్దతయైవ హ్యప్రసిద్ధతా. శిరఃప్రభృత్యవయవిత్వాభావా ద్బ్రహ్మణో నానన్దమయో బ్రహ్మేతి చేత్, బ్రహ్మణః పుచ్ఛత్వప్రతిష్ఠాత్వాభావాత్ పుచ్ఛమపి బ్రహ్మ న భవేత్. 'అథా విద్యాపరికల్పితస్య వస్తునస్తస్యాశ్చాశ్రయభూతత్వాత్ బ్రహ్మణః పుచ్ఛం ప్రతిష్ఠేతి రూపణమాత్రమిత్యుచ్యేత, హన్త తర్హి తస్యాసుఖాద్వ్యావృత్తస్యానన్దమయస్య బ్రహ్మణః ప్రియశిరస్త్వాదిరూపణం భవిష్యతి. ఏవఞ్చ 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మే'తి వికారాస్పదజడపరిచ్ఛిన్నవస్త్వన్తరవ్యావృత్తస్యాసుఖాద్వ్యావృత్తిరానన్దమయ ఇత్యుపదిశ్యతే. తతశ్చాఖణ్డైకరసానన్దరూపే బ్రహ్మణి 'ఆనన్దమయ' ఇతి మయట్ ప్రాణమయ ఇవ స్వార్థికో ద్రష్టవ్యః. తస్మాదవిద్యాపరికల్పితవివిధవిచిత్రదేవాదిభేదభిన్నస్య జీవాత్మనస్స్వాభావికం రూపమఖణ్డైకరసం సుఖైతానమానన్దమయ ఇత్యుచ్యత ఇత్యానన్దమయః ప్రత్యగాత్మా.

అద్వైతి-శ్రుతులు 'బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా' అని చెప్పిన తర్వాత 'అసన్నేవ స భవతి అసద్బ్రహ్మేతి వేద చేత్। అస్తి బ్రహ్మేతి చేద్వేద సంతమేనం తతో విదుః ।।' బ్రహ్మము లేనిదనినచో ఆత్మయులేకపోవును. బ్రహ్మము కలదనినచో ఆత్మయు కలదగుననుశ్లోకమున బ్రహ్మమును గూర్చిన జ్ఞానమున్నచో ఆత్మయునుండునది యగుననియు, అట్టి జ్ఞానములేనిచో ఆత్మయులేని దగునని చెప్పుచున్నవేగాని ఆనందమయవస్తువునుగూర్చిన జ్ఞానాజ్ఞానములవలన నట్లు చెప్పుటలేదు.

ఆనందమయుడు ప్రియమోదాదిరూపుడుగ నెల్లరకును తెల్పినవాడేగాన నతనియునికిని గూర్చిగాని అతనిలేమినిగూర్చిగాని పంశయము గల్గుటయే యసంభవము. కావున ఈపైన నుదహరించిన శ్లోకము ఆనందమయుని గూర్చినదికాదు. కావున బ్రహ్మము ఆనందమయుని కంటెను వేరైనదని నిశ్చయింప బడుచున్నది.

సాంఖ్యుడు-అట్లనరాదు. ఏలనన, తైత్తిరీయులు 'ఇదం పుచ్ఛం ప్రతిష్ఠా' అనియు 'పృథివీ పుచ్ఛంప్రతిష్ఠా' అనియు, 'అథర్వాఙ్గిరసః పుచ్ఛం ప్రతిష్ఠా' అనియు, 'అన్నాద్వై ప్రజాఃప్రజాయన్తే ఇట్టి శ్లోకములనుదహరించియున్నారు.

ఈశ్లోకములు పుచ్ఛమాత్రమును ప్రతిపాదింపనివై అన్నమయాది పురుషుని ప్రతిపాదించుచున్నవి. అట్లే ప్రస్తుతమును 'అసన్నేవ' శ్లోకము అనందమయుని తెల్పుటయేగాని యట్టి ఆనందమయునికంటెను వేరగు పుచ్ఛమును ప్రతిపాదించునదికాదు. ఆనందమయుడే బ్రహ్మమైనను ప్రియమోదాది రూపముగ జెప్పబడిన అపరిచ్ఛిన్నానందమున్నదనెడి జ్ఞానమునుగూర్చిగాని అదిలేదనెడి జ్ఞానమునుగూర్చిగాని ఆశంకగల్గుట సంభవమే. ఏలనన, మీరంగీకరించిన పుచ్ఛబ్రహ్మము అపరిచ్ఛిన్నుడగుటచే గదా అప్రసిద్ధుడు. బ్రహ్మము స్వతస్సిద్ధముగ శిరస్సు మొదలగు అవయవములు లేనివాడగుటచే ఆనందమయుడు బ్రహ్మముకాదన్నచో, బ్రహ్మమునకు పుచ్ఛరూపమగు నాధారము లేకపోవుటచే పుచ్ఛముగూడ బ్రహ్మముకాకపోవును. అవిద్యాపరికల్పితమగు వస్తువు అట్టి బ్రహ్మమునకు నాశ్రయమగుటచే బ్రహ్మపుచ్ఛము అనుచోట ఉపమానముగ పుచ్ఛము మాత్రము చెప్పబడిన దన్నచో దుఃఖముకంటె విలక్షణుడగు ఆనందమయబ్రహ్మమునకు ప్రియశిరస్త్వాదులున్ను ఉపమానములుకాగలవు. ఏతావతా 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' అను శ్రుతివాక్యముచే వికారాస్పదమును, జడమును, పరిచ్ఛిన్నము నగు వస్తువుకంటె విలక్షణమైనదిగ చెప్పబడినదెద్దియో, అదియే దుఃఖముకంటెను విలక్షణమైనదిగ ఆనందమయ శబ్దముచే నుపదేశింపబడుచున్నది. అందుచే అఖండైకరసమగు బ్రహ్మమును తెల్పునట్టి ఆనందమయశబ్దములోని మయట్ ప్రత్యయము 'ప్రాణమయః' ఇత్యాదిశబ్దములలోని మయట్ ప్రత్యయమువలెనే స్వార్థమున [ఏదైన నొకప్రత్యయము తనకై వేరొక అర్థములేనిదై నొకప్రత్యయముతో చేర్చబడిన నది స్వార్థమున వచ్చిన ప్రత్యయమనబడును. ఉదా:-బాలః అన్నను బాలకః అన్నను ఒకే అర్థము. ఇచట కః ప్రత్యయము స్వార్థమున వచ్చినది.] చేర్చబడినదిగ నెఱుగుము. కావున అవిద్యాపరికల్పితుడును దేవాది నానావిధవిచిత్రభేదములు కలవాడునగు జీవాత్మకు స్వాభావికమును అఖండైకరసమును సుఖాస్పదమును నగురూపము ఆనందమయమని తెల్పబడుచున్నది. కావున ప్రకృతమున ఆనందమయుడనగా జీవుడేయని సిద్ధమగుచున్నది. ఇట్లు పూర్వపక్షమురాగా,

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే- 'ఆనన్దమయోఽభ్యాసాత్' ఆనన్దమయః పరమాత్మా, కుతః? అభ్యాసాత్, 'సైషాఽఽనన్దస్య మీమాంసా భవతీ'త్యారభ్య 'యతో వాచో నివర్తన్తే' ఇత్యేవమన్తేన వాక్యేన శతగుణితోత్తరక్రమేణ నిరతిశయదశాశిరస్కోఽభ్యస్యమాన ఆనన్దః అనన్తదుఃఖమిశ్రపరిమితసుఖలవభాగిని జీవాత్మన్యసమ్భవన్ నిఖిలహేయప్రత్యనీకం కల్యాణైకతానం సకలేతరవిలక్షణం పరమాత్మానమేవ స్వాశ్రయమావేదయతి. యథాఽఽహ 'తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాత్ అన్యోఽన్తర ఆత్మాఽఽనన్దమయ' ఇతి విజ్ఞానమయో హి జీవః, న బుద్ధిమాత్రం, మయట్ప్రత్యయేన వ్యతిరేకప్రతీతేః. ప్రాణమయే త్వగత్యా స్వార్థికతాఽఽశ్రీయతే. ఇహ తు తద్వతో జీవస్య సమ్భవాన్నానర్థక్యం న్యాయ్యమ్. బద్ధో ముక్తశ్చ ప్రత్యగాత్మా జ్ఞాతైవేత్యభ్యధిష్మహి. ప్రాణమయాదౌ చ మయడర్థసమ్భవోఽనన్తరమేవ వక్ష్యతే. కథం తర్హి విజ్ఞానమయవిషయశ్లోకే 'విజ్ఞానం యజ్ఞం తనుతే' ఇతి కేవలవిజ్ఞాన శబ్దోపాదానత్వముపపద్యతే? జ్ఞాతురేవాత్మనస్స్వరూపమపి స్వప్రకాశతయా విజ్ఞానమిత్యుచ్యత ఇతి న దోషః; జ్ఞానైకనిరూపణీయ త్వాచ్చ జ్ఞాతుస్స్వరూపస్య. స్వరూపనిరూపణధర్మశబ్దా హి ధర్మముఖేన ధర్మిస్వరూపమపి ప్రతిపాదయన్తి. గవాదిశబ్దవత్. 'కృత్యల్యుటో బహులమి'తి వా కర్తరి ల్యుడాశ్రీయతే. నన్ద్యాదిత్వం వా ఆశ్రిత్య 'నన్దిగ్రాహి'త్యాదినా కర్తరి ల్యుః, అత ఏవ చ 'విజ్ఞానం యజ్ఞం తనుతే కర్మాణి తనుతేఽపి చే'తి యజ్ఞాదికర్తృత్వం విజ్ఞానస్య శ్రూయతే. బుద్ధిమాత్రస్య హి న కర్తృత్వం సమ్భవతి. అచేతనేషు హి చేతనోపకరణభూతేషు విజ్ఞానమయాత్ప్రాచీనేష్వన్నమయాదిషు న చేతనధర్మభూతం కర్తృత్వం శ్రూయతే. అత ఏవ చేతనమచేతనఞ్చ స్వసాధారణైర్నిలయనత్వానిలయనత్వాదిభిర్ధర్మవిశేషైర్విభజ్య నిర్దిశద్వాక్యమ్ 'విజ్ఞానం చావిజ్ఞానఞ్చే'తి విజ్ఞానశబ్దేన తద్గుణం చేతనం వదతి. తథాఽన్తర్యామిబ్రాహ్మణే 'యో విజ్ఞానే తిష్ఠన్ని'త్యస్య కాణ్వపాఠగతస్య పర్యాయస్య స్థానే 'య ఆత్మని తిష్ఠన్' ఇతి పర్యాయమధీయానా మాధ్యన్దినాః కాణ్వపాఠగతం విజ్ఞానశబ్దనిర్దిష్టం జీవాత్మేతి స్ఫుటీకుర్వన్తి. విజ్ఞానమితి చ నపుంసకలిఙ్గం వస్తుత్వాభిప్రాయమ్. తదేవం విజ్ఞానమయాజ్జీవాదన్యస్తదన్తరః పరమాత్మాఽఽనన్దమయః.

యద్యపి 'విజ్ఞానం యజ్ఞం తనుత' ఇతి శ్లోకే జ్ఞానమాత్రమేవోపాదీయతే, న జ్ఞాతా; తథాऽపి 'అన్యోऽన్తర ఆత్మా విజ్ఞానమయ' ఇతి తద్వాన్ జ్ఞాతైవోపదిశ్యతే. యథా 'అన్నాద్వై ప్రజాః ప్రజాయన్తే' ఇత్యత్ర శ్లోకే కేవలాన్నోపాదానేऽపి 'స వా ఏష పురుషోऽన్నరసమయ' ఇత్యత్ర నాన్నమాత్రం నిర్దిష్టమ్, అపి తు తన్మయస్తద్వికారః. ఏతత్ సర్వం హృది నిధాయ సూత్రకారస్స్వయమేవ 'భేదవ్యపదేశాది'త్యనన్తరమేవ వదతి.

సిద్ధాన్తము-ఆనందమయుడు పరమాత్మయే. ఏలనన, (శ్రుతులందు) 'సైషాऽऽనందస్య మీమాంసా భవతి' ఆనందమునుగూర్చి విచారింపబడును, అని మొదలిడి 'యతో వాచో నివర్తన్తే' అను వాక్యము వరకును నూఱునూఱు రెట్లుగ గుణించి, చివరకు అంతకన్న మించిన ఆనందము లేనట్లు జెప్పబడినది, అనంతదుఃఖమిశ్రితమును పరిమితమునగు స్వల్పసుఖముగల జీవునియందుండుట అసంభవమగుచు నిఖిలహేయ ప్రత్యనీకుడును, కల్యాణగుణములకు ముఖ్యాశ్రయుడును నితరములగు సర్వపదార్థముల కంటెను విలక్షణుడునగు పరమాత్మయే తనను గల్గియుండువాడని తెల్పుచున్నది. కనుకనే శ్రుతులును 'తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాదన్యోऽన్తర ఆత్మాऽऽనందమయః' అనగా ఈ విజ్ఞానమయునికంటెను వేరుగ లోనసుండునట్టి ఆత్మ ఆనందమయుడు అని చెప్పుచున్నవి. ఇచట విజ్ఞానమయుడనగా జీవుడు. ఈ విజ్ఞానమయశబ్దము బుద్ధిమాత్రమును తెల్పునదికాదు. ఏలనన, 'విజ్ఞానమయః' శబ్దమునందలి మయట్ ప్రత్యయము విజ్ఞానమయుడు కేవలవిజ్ఞాన (బుద్ధి) మాత్రముకంటెను వేఱైనవాడని తెల్పుచున్నది. వేరొకగతిలేకపోవుటచే 'ప్రాణమయ' శబ్దముననుండు మయట్ ప్రత్యయము స్వార్థమున గ్రహింపబడినది. విజ్ఞానమయ శబ్దమునందుండు మయట్ ప్రత్యయమన్ననో అట్టి విజ్ఞానముగల జీవుడొక్కడుండుటచే నది ప్రాణమయ శబ్దమున నుండుదానివలె నర్థము లేనిదని చెప్పుట న్యాయముకాదు. బద్ధావస్థయందుగాని ముక్తావస్థయందుగాని ప్రత్యగాత్మజ్ఞానముకలదని చెప్పియుంటిమికదా! ప్రాణమయాది శబ్దములందుండు మయట్ ప్రత్యయమున కర్థము కలదను విషయమును గూర్చి యిక మీద చెప్పబడును.

విజ్ఞానమయునిగూర్చి చెప్పునట్టి 'విజ్ఞానం యజ్ఞం తనుతే' అను శ్లోకమున కేవలము విజ్ఞానశబ్దమునే ప్రయోగించియున్నారే? అదియెట్లు పొసగుననన్నచో, చెప్పెదను. జ్ఞాతయే యగు నాత్మయొక్క స్వరూపమున్ను స్వయంప్రకాశమగుటచే నది విజ్ఞానమని చెప్పబడుచున్నది. కావున దోషము లేదు. జ్ఞానమునుబట్టియేగదా జ్ఞాతయొక్క స్వరూపము నిరూపింపబడుచున్నది. స్వరూపమును నిరూపించునట్టి శబ్దములు ధర్మమును తెల్పుచు అందుచే ధర్మయుక్తమగు పదార్థమును తెల్పుచున్నవి. 'కృత్యల్యుటో బహుళమ్' అను పాణిని సూత్రప్రకారముగాని నన్ద్యాదిగణములలో జెప్పబడినదిగనైననుగాని 'నన్దిగ్రహి' ఇత్యాది సూత్రప్రకారము గాని విజ్ఞానశబ్దము కర్త్రర్యర్థమున 'ల్యుట్' ప్రత్యయయుక్తమైనదిగా గానబడుచున్నది. కావుననే 'విజ్ఞానం యజ్ఞం తనుతే కర్మాణి తనుతేऽపి చ' అనగా విజ్ఞానము (జీవుడు) యజ్ఞమును చేయుచున్నది, కర్మలనొనర్చుచున్నది, అనుచోట విజ్ఞానము కర్తగా (ఒకపనినిచేయునదిగా) వినబడుచున్నది. కేవల బుద్ధికి కర్తృత్వముండుట యసంభవము. చేతనులకు ఉపకరణ భూతములును, అచేతనములును, విజ్ఞానమయముకంటె ముందు చదువబడినవియునగు అన్నమయాదులనుగూర్చి అట్టి కర్తృత్వము శ్రుతులయందు వినబడుటలేదు. కావున చేతనాచేతనపదార్థములు వానికి అసాధారణములగు ధారకత్వాధారకత్వాదిధర్మవిశేషములనుబట్టి 'విజ్ఞానం చా విజ్ఞానం చ' ఇత్యాది వాక్యమున విభజన పూర్వకముగ దెల్పబడుచున్నది. [విజ్ఞానశబ్దము విజ్ఞానముగలవాడను నర్థమున నీ సూత్రములను చూచుకొనునది.] ఈపై శ్రుతియందలి విజ్ఞాన శబ్దము విజ్ఞానమే గుణముగాగల చేతనులను దెల్పునది. కనుకనే అన్తర్యామిబ్రాహ్మణమున 'యో విజ్ఞానే తిష్ఠన్' అని కాణ్వశాఖవారు చదివిన వాక్యమునే మాధ్యందినశాఖవారు చదివినపుడు 'య ఆత్మని

తిష్ఠన్' అని చదువుచు కాణ్వపాఠమునందలి విజ్ఞానశబ్దము జీవవాచకమని స్పష్టపఱచిరి. అట్టి జీవుని ఒక వస్తువునుగా గొనుటచే నిచట విజ్ఞానశబ్దము నపుంసకలింగమున ప్రయోగింపబడినది. ఈపైన జెప్పిన హేతువులనుబట్టి విజ్ఞానమయుడగు జీవునికంటె వేరైనవాడును, వాని లోపలనుండువాడు పరమాత్మయే ఆనందమయుడని సిద్ధము. 'విజ్ఞానం యజ్ఞం తనుతే' అను శ్లోకమున జ్ఞానమాత్రమే చెప్పబడి జ్ఞాత (జ్ఞానవంతుడు) చెప్పబడకపోయినను, 'అన్యోఽన్తర ఆత్మా విజ్ఞానమయః' అనువాక్యమున నట్టిది జ్ఞాతయే యని స్పష్టముగ దెల్పబడుచున్నది. అదెట్లనిన, 'అన్నాద్వై ప్రజాః ప్రజాయన్తే' అనుచోట కేవలము అన్నము చెప్పబడినను స వా ఏష పురుషోఽన్నరసమయః' అనుచోట అన్నము మాత్రమే చెప్పబడక అన్నమయవస్తువు అనగా అన్నవికారము (శరీరము) చెప్పబడుచున్నది. దీనినంతయు మనసుననుంచుకొనియే సూత్రకారుడు 'భేదవ్యపదేశాత్' అను సూత్రమున చెప్పబోవుచున్నాడు.

యదుక్తమ్- జగత్కారణతయా నిర్దిష్టస్య 'అనేన జీవేనాత్మనా నుప్రవిశ్య,' 'తత్త్వమసీ'తి చ జీవసామానాధికరణ్యనిర్దేశాత్ జగత్కారణమపి జీవస్వరూపాన్నాతిరిచ్యత ఇతి కృత్వా జీవస్యైవ స్వరూపమ్ 'బ్రహ్మవిదాప్నోతి పరమి'తి ప్రక్రాన్తమసుఖాద్యవృత్తత్వేన ఆనన్దమయ ఇత్యుపదిశ్యత ఇతి; తదయుక్తమ్, జీవస్య చేతనత్వే సత్యపి 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజతే'తి ససఙ్కల్పపూర్వకానన్తవిచిత్రసృష్టియోగానుపపత్తేః. శుద్ధావస్థస్యాపి హి తస్య సర్గాదిజగద్వ్యాపారాసమ్భవః 'జగద్వ్యాపారవర్జమ్', 'భోగమాత్రసామ్యలిఙ్గాది'త్యత్రోపపాదయిష్యతే.

జగత్కారణముగ చెప్పబడిన వస్తువు 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్య' అనియు 'తత్త్వమసి' అనియు నిట్లు జీవునితో నొక్కటిగ గన్పించుటచే, అది జీవునికంటె వేరైనది కాదనియు, కావుననే శ్రుతులు అట్టి వస్తువునే 'బ్రహ్మవిదాప్నోతి పరం' అను వాక్యముచే చెప్పమొదలిడి దానినే దుఃఖముకంటె విలక్షణమైనదానినిగ ఆనందమయశబ్దముచే తెల్పుచున్నవనియు నిట్లు పూర్వపక్షిచేసినవాదము అయుక్తము. ఏలనన, జీవుడు చేతనుడేయైనను, 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత' అను వాక్యమున జెప్పియున్నట్లు స్వసంకల్పమాత్రమున అనన్తవిచిత్రసృష్టిని గల్గజేయుట యసంభవము. ఈ జీవుడు ముక్తావస్థయందును జగత్సృష్టి మొదలగునవి యొనర్చుట యసంభవమని 'జగద్వ్యాపారవర్జం' (బ్రసూ.4-4-17) అనియు, 'భోగమాత్రసామ్యలింగాచ్చ'(బ్ర.సూ.4-4-21) అనియునుపపాదింపబడును.

కారణభూతస్య బ్రహ్మణో జీవస్వరూపత్వానభ్యుపగమే 'అనేన జీవేనాత్మనా', 'తత్త్వమసీ'తి సామానాధికరణ్యనిర్దేశః కథముపపద్యత ఇతి చేత్, కథం వా నిరస్తనిఖిలదోషగన్ధస్య సత్యసఙ్కల్పస్య సర్వజ్ఞస్య సర్వశక్తేరనవధికాతిశయాసంఖ్యేయ కల్యాణగుణగణస్య సకలకారణభూతస్య బ్రహ్మణో నానావిధానన్తదుఃఖాకరకర్మాధీనచిన్తితనిమిషితాదిసకలప్రవృత్తిజీవస్వరూపత్వమ్? అన్యతరస్య మిథ్యాత్వేనోపపద్యత ఇతి చేత్; కస్య భోః? కిం హేయసమ్బన్ధస్య? కిం వా హేయప్రత్యనీకకల్యాణైకతానస్వభావస్య? హేయప్రత్యనీకకల్యాణైకతానస్య బ్రహ్మణోఽనాద్యవిద్యాశ్రయత్వేన హేయసమ్బన్ధమిథ్యాప్రతిభాసో మిథ్యారూప ఇతి చేత్ విప్రతిషిద్ధమిదమభిధీయతే- బ్రహ్మణో హేయప్రత్యనీకకల్యాణైకతానత్వమనాద్యవిద్యాశ్రయత్వేనానన్తదుఃఖవిషయమిథ్యాప్రతిభాసాశ్రయత్వఞ్చేతి. అవిద్యాశ్రయత్వం తత్కార్యదుఃఖప్రతిభాసాశ్రయత్వం చైవ హి హేయసమ్బన్ధః. తత్సమ్బన్ధిత్వం తత్ప్రత్యనీకత్వఞ్చ విరుద్ధమేవ. తథాఽపి తస్య మిథ్యాత్వాన్న విరోధ ఇతి మావోచః. మిథ్యాభూతమప్యపురుషార్థ ఏవ, యన్నిరసనాయ సర్వే వేదాన్తా ఆరభ్యన్త ఇతి బ్రూషే. నిరసనీయాపురుషార్థయోగశ్చ హేయప్రత్యనీకకల్యాణైకతానతయా విరుధ్యతే. కిం కుర్మః? 'యేనాశ్రుతం శ్రుతం భవతీ'త్యేకవిజ్ఞానేన సర్వవిజ్ఞానం ప్రతిజ్ఞాయ, 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీ'దిత్యాదినా నిఖిలజగదేకకారణతాం 'తదైక్షత బహు స్యామి'తి సత్యసంకల్పతాఞ్చ బ్రహ్మణః ప్రతిపాద్య తస్యైవ బ్రహ్మణః 'తత్త్వమసీ'తి సామానాధికరణ్యేన అనన్తదుఃఖాశ్రయజీవైక్యం ప్రతిపాదితమ్; తదన్యథానుపపత్త్యా బ్రహ్మణ ఏవ అవిద్యాశ్రయత్వాది పరికల్పనీయమితి చేత్, శ్రుతోపపత్తయోఽప్యనుపపన్నం విరుద్ధఞ్చ న కల్పనీయమ్. అథ హేయసమ్బన్ధ ఏవ పారమార్థికః, కల్యాణైకస్వభావతా తు మిథ్యాభూతా; హన్తైవం తాపత్రయాభిహతచేతనోజ్జీవయిషయా ప్రవృత్తం శాస్త్రమ్, తాపత్రయాభిహతిరేవ

తస్య పారమార్థికీ, కల్యాణైకస్వభావస్తు భ్రాన్తిపరికల్పిత ఇతి బోధయత్ సమ్యగుజ్జీవయతి. అథైతద్దోషపరిజిహీర్షయా బ్రహ్మణో నిర్విశేషచిన్మాత్రస్వరూపాతిరిక్తజీవత్వదుఃఖిత్వాదికం సత్యసంకల్పత్వకల్యాణగుణాకరత్వజగత్కారణత్వాద్యపి మిథ్యాభూతమితి కల్పనీయమితి చేత్, అహో భవతాం వాక్యార్థపర్యాలోచనకుశలతా! ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞానం సర్వస్య మిథ్యాత్వే సర్వస్య జ్ఞాతవ్యస్యాభావాన్న సేత్స్యతి. యథైకవిజ్ఞానం పరమార్థవిషయం తథైవ సర్వవిజ్ఞానమపి యది పరమార్థవిషయం, తదన్తర్గతఞ్చ, తదా తద్జ్ఞానేన సర్వవిజ్ఞానమితి శక్యతే వక్తుమ్. న హి పరమార్థశుక్తికాజ్ఞానేన తదాశ్రయమపరమార్థరజతం జ్ఞాతం భవతి.

సాంఖ్యుడు-కారణభూతుడగు బ్రహ్మము జీవస్వరూపుడేయని యంగీకరింపనిచో, 'అనేన జీవేనాత్మనా' అనియు 'తత్త్వమసి' అనియు నీ మొదలగు శ్రుతివాక్యములలో జీవబ్రహ్మములనొక్కటియేవస్తువుగ చెప్పుట యెట్లు సంభవము.

భాష్య-అట్లన్నచో, నిరస్తనిఖిలదోషుడును, సత్యసంకల్పుడును, సర్వజ్ఞుడును,సర్వశక్తుడును, అనవధికాతిశయా సంఖ్యేయకల్యాణగుణాకరుడును, సకలమునకును కారణభూతుడునగు బ్రహ్మము నానావిధానంతదుఃఖాకరుడును, కర్మాధీనుడును చిన్తితనిమిషితాదిప్రవృత్తియుక్తుడునునగు జీవుడగుటయెట్లు?

అద్వైతి-ఈ రెంటిలో నొకటి వాస్తవముగ లేదుగాన, సంభవమే.

భాష్య- అట్లు వాస్తవముగ లేనిదేది? హేయగుణసంబంధమా? లేక, హేయగుణములకు విరుద్ధమైనదై కళ్యాణగుణములకు ముఖ్యస్థానమగు స్వభావమా?

అద్వైతి- హేయములకు విరుద్ధమగు కళ్యాణస్వరూపముగల బ్రహ్మము అనాద్యవిద్యకు ఆశ్రయమగుటచే నతనికి హేయసంబంధమున్నట్టిదిగ భ్రాంతివశమున గన్పించుచున్నది. కావున నట్లు హేయసంబంధము యొక్క ప్రతిభాసము (కన్పించుట) మిధ్యయనబడును.

భాష్య-మీరు చెప్పెడిది విరుద్ధముగ నున్నది. ఏలనన, బ్రహ్మము హేయములకు విరుద్ధమై కళ్యాణగుణములకు ముఖ్యస్థానమగుటయు అనాదియగు అవిద్యకు అశ్రయమగుటచే అనంతదుఃఖవిషయమగు మిధ్యాప్రతిభాసమున ఆశ్రయమగుటయును నీ రెండును పరస్పరవిరుద్ధములు. ఎట్లన, అవిద్యకాశ్రయమగుటయు అందుచే గల్గు దుఃఖముల ప్రతిభాసమున ఆశ్రయమగుటయునుగదా హేయసంబంధమనబడును. అట్టి హేయముతో సంబంధించియుండునదగుటయు, నందులకు, విరుద్ధమైనదగుటయును నొక్కటే వస్తువునందుండుట విరోధించునే? అట్లైనను, వానిలో నొక్కటి (హేయసంబంధము) మిధ్యాభూతముగాన, విరోధములేదనెదవేమో? అట్లనరాదు. ఏలనన, నది మిధ్యాభూతమేయైనను నది అపురుషార్థమే (దుఃఖజనకమే) కదా! దానిని తొలగించుటకైయేకదా సకలవేదాన్తములును ప్రవర్తించినవని నీవేచెప్పియున్నావే? అట్లు నిరసింపదగినదగు అపురుషార్థముతో సంబంధము, బ్రహ్మము హేయమునకు విరుద్ధమగు కళ్యాణమునకు ముఖ్యస్థానమగుటచే విరోధించును. ఏమిచేయుదము.

శ్రుతులే అశ్రుతం శ్రుతం భవతి' (ఛా.1-3) అను వాక్యమున నొకటి తెలియుటచే సర్వము తెలియబడునని ప్రతిజ్ఞచేసి 'సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్'ఇత్యాదివాక్యములచే అది సత్యసంకల్పముకలదియనియు ప్రతిపాదించి ఆపై 'తత్త్వమసి' ఆబ్రహ్మమే నీవు ఇత్యాది వాక్యములచే నట్టి బ్రహ్మమ్మే జీవుడు అనెడి సామానాధికరణ్యముచే తెల్పుటచే బ్రహ్మము అనంతదుఃఖముల కాశ్రయభూతమైనదని ప్రతిపాదింపబడుచున్నది. ఇట్లు శ్రుతిప్రతిపాదిత మగు నర్థము వేరొకవిధమైనదగుట యసంభవముగాన బ్రహ్మమే అవిద్యకాశ్రయమైనదిగ కల్పించుకొనవలె ననెదవా? అట్లుచెప్పరాదు. ఏలనన, శ్రుతిప్రతిపాదిత అర్థమును నుపపాదించుటకుగనైనను యసంభవమును (యుక్తియుక్తముకానిది) విరుద్ధమగు (ప్రమాణవిరుద్ధమగు) దానిని కల్పించుకొనుట అన్యాయము.

ఒకవేళ, బ్రహ్మమునకు హేయసంబంధమే వాస్తవముగ కలదనియు నది కళ్యాణైకస్వభావమగుట మిథ్యయనియు గ్రహించెదవా?

అట్లన్నచో, తాపత్రయపీడితులగువారిని ఉజ్జీవింపజేయుటకై ప్రవర్తించిన శాస్త్రము అట్టివానికి అట్లు పీడింపబడుటయే పరమార్థమనియు కళ్యాణైకస్వభావమగుటయన్ననో భ్రాంతిమూలముగ కల్పింపబడినదనియు బోధించెనేని అది వానిని బాగుగనే ఉజ్జీవింపజేయును!

అద్వైతి-ఈ దోషమును తొలగించుటకై బ్రహ్మముయొక్క నిర్విశేషచిన్మాత్రస్వరూపముతప్ప తక్కినది అనగా జీవుడుగ నుండుట, దుఃఖిగానుండుటయును, సత్యసంకల్ప కళ్యాణగుణాకరుడగుట జగత్కారణమగుటలును మిథ్యయని కల్పింపదగును.

భాష్య-వాక్యార్థమును బహుబాగుగ పరిశీలించుచుంటివే! సర్వము మిథ్యయేయగుచో తెలియదగినదేదియును లేదుగాన, నొక్కటితెలియుటచే సర్వము తెలియబడుననెడి ప్రతిజ్ఞ సిద్ధింపదు. ఏలనన, ఒకవస్తువును గూర్చిన, జ్ఞానము వాస్తవముగనున్న వస్తువును గూర్చినదగునట్లు సకలపదార్థములనుగూర్చిన జ్ఞానమున్ను వాస్తవముగ నున్నట్టివేయగు సకలపదార్థములను గూర్చినదియు, నేకవస్తువిషయకజ్ఞానములో నంతర్భూతమైనదియునగు పక్షమునకదా, ఒకవస్తువును తెలియుటచే సర్వము తెలియబడుటయనునది సిద్ధించును. ఉదా:- సత్యమగు శుక్తికను తెలుసుకొనుటచే దానినాశ్రయించియుండునట్టిదియు అసత్యమునగు రజతము తెలియరాదుకదా.

అథోచ్యేత, ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞాయా అయమర్థః- నిర్విశేష(చిన్మాత్ర)వస్తుమాత్రమేవ సత్యమ్, అన్యదసత్యమితి. న తర్హి 'యేనాశ్రుతం శ్రుతం భవత్యమతం మతమవిజ్ఞాతం విజ్ఞాతమితి శ్రూయేత యేన శ్రుతేనాశ్రుతమపి శ్రుతం భవతీ'తి హ్యస్య వాక్యస్యార్థః. కారణతయోపలక్షితనిర్విశేషవస్తుమాత్రస్యైవ సద్భావశ్చేత్ ప్రతిజ్ఞాతః, 'యథా సోమ్యైకేన మృత్పిణ్డేన సర్వం మృన్మయం విజ్ఞాతమి'తి దృష్టాన్తోఽపి న ఘటతే. మృత్పిణ్డవిజ్ఞానేన హి తద్వికారస్య జ్ఞాతతా నిదర్శితా. తత్రాపి వికారస్యాసత్యతాఽభిప్రేతేతి చేత్, మృద్వికారస్య రజ్జుసర్పాదివదసత్యత్వం శుశ్రూషోరసిద్ధమితి ప్రతిజ్ఞాతార్థసమ్భావనాప్రదర్శనాయ 'యథా సోమ్యే'తి ప్రసిద్ధవదుపన్యాసో న యుజ్యతే; న చ 'తత్త్వమస్యా'ది వాక్యజన్యజ్ఞానోత్పత్తేః ప్రాక్వికారజాతస్య సత్యతామాపాదయత్ తర్కానుగృహీతమననుగృహీతం వా ప్రమాణముపలభామహ ఇతి. అయమర్థః 'తదనన్యత్వమారమ్భణశబ్దాదిభ్య'ఇత్యత్ర వక్ష్యతే.

తథా 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయమ్', 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత', 'హన్తాహమిమాస్తిస్రో దేవతా జీవేనాత్మనాఽనుప్రవిశ్య. నామరూపే వ్యాకరవాణి', 'సన్మూలాస్సోమ్యేమాస్సర్వాః ప్రజాస్సదాయతనాస్సత్ప్రతిష్ఠాః ఐతదాత్మ్యమిదం సర్వ' మిత్యాదినా అస్య జగతస్సదాత్మకతా, సృష్టేః పూర్వకాలే నామరూపవిభాగప్రహాణం, జగదుత్పత్తౌ సచ్ఛబ్దవాచ్యస్య బ్రహ్మణస్స్వవ్యతిరిక్తనిమిత్తాన్తరానపేక్షత్వమ్. సృష్టికాలే అహమేవానన్తస్థిరత్రసరూపేణ బహుస్యామిత్యనన్యసాధారణసంకల్పవిశేషో యథా సంకల్పమనన్తవిచిత్రతత్త్వానాం విలక్షణక్రమవిశేషవిశిష్టా సృష్టిః సమస్తేష్వచేతనేషు వస్తుషు స్వాత్మకజీవానుప్రవేశేనైవానన్తనామరూపవ్యాకరణం స్వవ్యతిరిక్తస్య సమస్తస్య స్వమూలత్వం స్వాయతనత్వం స్వప్రవర్త్యత్వం స్వేనైవ జీవనం స్వప్రతిష్ఠత్వమిత్యాద్యనన్తవిశేషా శాస్త్రైకసమధిగమ్యాః ప్రతిపాదితాః. తత్సమ్బన్ధితయా ప్రకరణాన్తరేష్వప్యపహతపాప్మత్వాదినిరస్త నిఖిలదోషతాసర్వజ్ఞతాసర్వేశ్వరత్వసత్యకామత్వసత్యసంకల్పత్వసర్వానన్దకరణనిరతిశయానన్దయోగాదయః సకలేతరప్రమాణావిషయాస్సహస్రశః ప్రతిపాదితాః. ఏవమనన్యగోచరానన్తవిశేషవిశిష్టప్రకృతబ్రహ్మపరామర్శితచ్ఛబ్దస్య నిర్విశేషవస్తుమాత్రోపదేశపరత్వమసంగతత్వేనోన్మత్తప్రలపితాయేత. త్వంపదఞ్చ సాంసారిత్వవిశిష్టజీవవాచి. తస్యాపి నిర్విశేషస్వరూపోపస్థాపనపరత్వే స్వార్థః పరిత్యక్తస్స్యాత్. నిర్విశేషప్రకాశస్వరూపస్య చ వస్తునో హి అవిద్యయా తిరోధానం స్వరూపనాశప్రసఙ్గాదిభిర్న సమ్భవతీతి పూర్వమేవోక్తమ్. ఏవఞ్చ సతి సమానాధికరణవృత్తయోస్తత్త్వమితి ద్వయోరపి పదయోర్ముఖ్యార్థపరిత్యాగేన లక్షణా చ సమాశ్రయణీయా.

అద్వైతి-ఒక్కటి తెలియుటచే సర్వమును తెలియుననెడి ప్రతిజ్ఞయొక్క అభిప్రాయమే మనగా- నిర్విశేషవస్తువు మాత్రమే సత్యము, తక్కినదంతయు నసత్యమనుట.

భాష్య:-అట్లన్నచో, శ్రుతియందు 'యేనాశ్రుతం శ్రుతం భవతి, అమతం మతం, అవిజ్ఞాతం విజ్ఞాతం'అనగా దేనిచే వినబడనిది వినబడునో, తలపరానిది తలపబడినదగునో, తెలియబడని దంతయు తెలియబడినదగునో, అని యిట్లు చెప్పుట కుదురదు. దేనిని వినుటచే వినబడనిదియు వినబడినదగుననిగదా ఈ వాక్యమునకర్థము! మరియు, కారణముగ కన్పించిన నిర్విశేషవస్తువే వాస్తవముగ కలదని పైవాక్యము ప్రతిజ్ఞచేయుచో, 'యథా సోమ్యైకేన మృత్పిండేన సర్వం మృన్మయం విజ్ఞాతం భవతి' (ఛా.6-1-3) ఒక్కమట్టిముద్దను తెల్సికొనుటచే మృద్వికారములగు ఘటశరావాదులన్నియును తెలియబడునట్లు, అనియిట్లు శ్రుతియందు చూపబడిన దృష్టాంతమున్ను పొసగదు. ఏలనన, మట్టిముద్ద తెలియుటచే మట్టితో చేయబడిన ఘటశరావాది పదార్థములు తెలియబడునని తెల్పబడినది.

అద్వైతి- అచటను వికారభూతములగు ఘటశరావాదు లసత్యములనుటయే యభిప్రాయము.

భాష్య:-మృత్తుయొక్క వికారములగు ఘటశరావాదులు రజ్జువునందు భ్రమించిన సర్పాదులవలె అసత్యములగుట శిష్యునికి తెలియని విషయము. ఇట్లుండ నాచార్యుడు, దానినొకప్రసిద్ధవస్తువుగగొని ప్రతిజ్ఞయొక్క ఉపపత్తిని గన్పించుటకై 'యథా సోమ్య' అనువాక్యమున మృత్తికను దృష్టాంతముగ నుపన్యసించుట పొసగదు. ఏలనన, 'తత్త్వమసి' ఇత్యాది మహావాక్యముల యర్థమునెరుగుటకు ముందు శిష్యుడు ఘటశరావాది వికారజాతమంతయును నసత్యమని తెల్సుకొనుటకై ఉపయుక్తమగు ప్రమాణమేమియును యుక్తుల సహాయముకలదికాని, వానిసహాయము లేనిదిగాని గన్పించదు. [ఘటశరావాది పదార్థములు అసత్యములనబడు విషయము శ్వేతకేతునికి తెలియదు. దానిని తెల్సుకొనుటకు మార్గమేదియును లేదు. అవన్నియు అసత్యములనుట శ్రుతియొక్క అభిప్రాయమగుచో, శ్రుతియట్టి యభిప్రాయమును స్పష్టముగ దెల్పి తరువాత నట్టి యభిప్రాయమును సోదాహరణముగ ప్రతిపాదించుటకై ఉదాహరణము నిచ్చియుండవలెను. తెలియనిదానిని తెల్పుటయేగదా శ్రుతియొక్క కర్తవ్యము. అట్టి అపూర్వమగు అభిప్రాయమును తెల్పకయే దృష్టాంతమును ఇచ్చుటచే సామాన్యముగ శ్వేతకేతునికి ఘటాదులనుగూర్చి ఏది తెలియునో, దానినే నిదర్శనపూర్వకముగ ప్రతిపాదించుటకై ప్రవర్తించునట్లు తెలియుచున్నది. కావున ఘటశరావాదులు అసత్యములనుట శ్రుతియొక్క అభిప్రాయముకాదు.] ఈ విషయమునుగూర్చి 'తదనన్యత్వమారమ్భణశబ్దాదిభ్యః' (బ్రసూ.2-1-15) అను సూత్రమున స్పష్టము.

తత్త్వమసి వాక్యార్థవిచారము

మరియు 'సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీదేకమేవాద్వితీయం' అనియు, 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత, హన్తాహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి' అనియు, 'సన్మూలా సోమ్యేమాస్సదాయతనాస్సత్ప్రతిష్ఠా ... ఐతదాత్మ్యమిదం సర్వం' అనియు, నీమొదలగు వాక్యములందు ఈ జగత్తు సత్తనబడు బ్రహ్మమే ఆత్మగాకలదగుటయు సృష్టికి పూర్వము నామరూపవిభాగము లేకపోవుటయు, సచ్ఛబ్దవాచ్యుడగు పరబ్రహ్మము జగత్తును సృజించుటలో వేరొకదాని సహాయము నపేక్షింపకుండుటయు, సృష్టికాలమున తానే అనంత స్థావరజంగమరూపమున స్వయముగ నగుదుననెడి యసాధారణ సంకల్పవిశేషముతో సృజించుటయు సకలచేతనాచేతన పదార్థములలోను జీవశరీరుడుగా ప్రవేశించి వాని నామరూపములనువిశదపరచుటయు, తనకన్న వేరగువానికన్నిటికిని తానే మూలమగుటయు, వానికన్నిటికిని తానే ఆశ్రయమగుటయు, అవన్నియును తనచేతనే ప్రవర్తింపబడుటయు, తనవలననే జీవించియుండుటయు, తననే

ఆధారముగ కల్గియుండుటయు, ఇట్లు శాస్త్రమునుండియే తెలియదగినట్టి అనంత విశేషములను పరబ్రహ్మము కల్గియుండుటయు, నిదంతయును ప్రతిపాదింపబడెను. అట్టి బ్రహ్మముతో సంబంధించియుండునట్టివిగను ప్రకరణాంతములందు వినబడిన అపహతపాప్మత్వము, నిరస్తనిఖిలదోషత్వము, సర్వజ్ఞత్వము, సర్వేశ్వరత్వము, సత్యకామత్వము, సత్యసంకల్పత్వము, అందరికి ఆనందముకల్గజేయునట్టి నిరతిశయఆనందమును కల్గియుండుట నీ మొదలగు ప్రమాణాంతరవేద్యములగు వేలకొలది విశేషములును బ్రహ్మమునకు గలవని ప్రతిపాదింపబడెను. ఇట్లు శాస్త్రప్రమాణముచే తప్ప వేరొకప్రమాణముచే తెలియరానివగు అనంతవిశేషములతో కూడియున్నట్టిదిగ చెప్పబడిన పరబ్రహ్మమును పరామర్శించునట్టి 'తత్' అను శబ్దము అనగా 'తత్త్వమసి' తత్ త్వం అసి అనుమహావాక్యమునందలి తత్ శబ్దము విశేషములేవియును లేని వస్తువును మాత్రము తెల్పునదని చెప్పుట అసంగతము. కావున నది బుద్ధిహీనులు చెప్పునట్లున్నది. అందలి త్వం అను శబ్దము సంసారియగు జీవుని తెల్పునది. అదియును విశేషములేవియును లేని వస్తువును మాత్రమే తెల్పుచున్నదన్నచో దాని స్వకీయమగు నర్థము పరిత్యజించినదగును. విశేషములేవియును లేనిదై కేవలము ప్రకాశస్వరూపమగు వస్తువు అవిద్యచే మూయబడుచో, ఆవస్తువుయొక్క స్వరూపమునకు నాశము ప్రసక్తించును. కావున నట్లగుట యసంభవమని ఇంతకుముందే చెప్పియుంటిమి.వారు చెప్పునట్లే వాక్యార్థమును గైకొనుచో, సమానాధికరణమున నుండు తత్ త్వం శబ్దముల ముఖ్యార్థమును పరిత్యజించి లక్షణార్థమును స్వీకరింపవలసి వచ్చును. [తత్త్వమసి అను వాక్యమునకు పూర్వపువాక్యముల అర్థమును పరిశీలించినచో అందు సత్యసంకల్పత్వ సర్వజ్ఞత్వాది విశిష్టమగు బ్రహ్మమును పైవాక్యమునందలి తత్పదము తెల్పుచున్నదనియు, అందు సంసారిత్వాది విశిష్టముగ తెల్పబడిన జీవుని త్వం పదము తెల్పుచున్నదనియున్నస్పష్టము. అద్వైతులు ఈరెండు పదములును పై విశేషము లేవియు లేనివస్తువులను తెల్పుచున్నవనియు సామానాధికరణ్యము ఆరెంటికిని ఐక్యమును తెల్పుచున్నదనియును తెల్పుకొన్నచో నాశబ్దములు వ్యుత్పత్తినిబట్టియు ప్రకరణమునుబట్టియు తెల్పునట్టి అర్థమును వదలుకొని వేరొకయర్థము నవలంబించిన వారలమగుదుము. దీనినే లక్షణార్థముగ శాస్త్రకారులు వ్యవహరింతురు. వ్యుత్పత్తి అర్థము నవలంబించితిమేని విరోధము ప్రసక్తించుచోట్ల నేదైననొక పదమునకు లక్షణార్థము చెప్పుకొనవచ్చునేగాని ప్రతిచోటను వాక్యమునందలి అన్నిపదములకును లక్షణార్థముగొనుట శాస్త్రసమ్మతముకాదు. ఇట్లు రామానుజులు వాదించిరి.]

అథోచ్యేత- సమానాధికరణవృత్తానామేకార్థప్రతిపాదనపరతయా విశేషణాంశే తాత్పర్యాసమ్భవాదేవ విశేషణనివృత్తేర్వస్తుమాత్రైకత్వప్రతిపాదనాన్న లక్షణాప్రసంగః. యథా నీలమ్ ఉత్పలమితి పదద్వయస్య విశేష్యైకత్వప్రతిపాదనపరత్వేన నీలత్వోత్పలత్వరూపవిశేషణద్వయం న వివక్ష్యతే. తద్వివక్షాయాం హి నీలత్వవిశిష్టాకారేణ ఉత్పలత్వవిశిష్టాకారస్యైకత్వప్రతిపాదనం ప్రసజ్యేత. తత్తు న సమ్భవతి.- న హి నైల్యవిశిష్టాకారేణ తద్వస్తు ఉత్పలపదేన విశేష్యతే, జాతిగుణయోరన్యోన్యసమవాయప్రసఙ్గాత్. అతో నీలత్వోత్పలత్వోపలక్షితవస్త్వేకత్వమాత్రం సామానాధికరణ్యేన ప్రతిపాద్యతే. తథా సోఽయం దేవదత్త ఇత్యతీతకాలవిప్రకృష్టదేశవిశిష్టస్య తేనైవ రూపేణ సన్నిహితదేశవర్తమానకాలవిశిష్టతయా ప్రతిపాదనానుపపత్తేరుభయదేశకాలోపలక్షితస్వరూపమాత్రైక్యం సామానాధికరణ్యేన ప్రతిపాద్యతే. యద్యపి నీలమిత్యాద్యేకపదశ్రవణే ప్రతీయమానం విశేషణం సామానాధికరణ్యవేలాయాం విరోధాన్న ప్రతిపాద్యతే; తథాఽపి వాచ్యేఽర్థే ప్రధానాంశస్య ప్రతిపాదనాన్న లక్షణా. అపి తు విశేషణాంశస్య అవివక్షామాత్రమ్. సర్వత్ర సామానాధికరణ్యస్య ఏష ఏవ స్వభావ ఇతి న కశ్చిద్దోష ఇతి.

అద్వైతి-సామానాధికరణ్యముగల పదములు ఒకే వస్తువును బోధించునవి. కావున నవి విశేషణాంశమును తెల్పుటయందు తాత్పర్యముగలవగుట యసంభవము. అందుచే విశేషణాంశము నివర్తించుచున్నది. కావుననవి కేవల వస్తువును మాత్రము తెల్పుచున్నవి. కావున నట్టి చోట్ల లక్షణార్థమును స్వీకరించెడి ప్రసక్తియేలేదు.

ఉదా:-'నీలముత్పలం' నల్లకలువ అనుచోట నీల శబ్దమును ఉత్పలశబ్దమును ఈరెండును విశేష్యవస్తువు నొక్కదానినే తెల్పునవగుటచే నీలత్వ ఉత్పలత్వములనబడు నీ రెండు విశేషణాంశములును వివక్షింపబడవు. వానినిగూడ వివక్షలోనికి గొనవచ్చుచో నీలత్వ విశిష్టమగు ఆకారమును ఉత్పలవిశిష్టమగు ఆకారమున్ను నీ రెండును ఒక్కటియేయని ప్రతిపాదింపవలసివచ్చును. ఇది యసంభవము.

నీల పదముచే నైల్యగుణవిశిష్టముగ చెప్పబడిన పదార్థము ఉత్పలపదముచే విశేషింపబడుటలేదుగదా. అట్లు విశేషింపబడుచో, జాతిగుణములు పరస్పరము మిశ్రితములు గావలసివచ్చును. కావున నీలమైనదియు ఉత్పలమైనదియునగు వస్తువొక్కటియేయని ఇట్లు సామానాధికరణ్యము ప్రతిపాదించుచున్నది. ఉదా:-ఆ దేవదత్తుడే యీతడు అనుచోట ఒకదేశమున నున్నవాడగు దేవదత్తుడు ఆరూపముననే ప్రకృతకాలమున ఎప్పుడోయొకప్పుడు మనఎదుటనున్నట్లు ప్రతిపాదించుట యసంభవమగుటచే నీయుభయకాలములచేతను నీయుభయ ప్రదేశముల చేతను సూచితమగు దేవదత్తుని ఆకారమొక్కటియేయని సామానాధికరణ్యము తెల్పుచున్నది. నీలమ్ అని ఇట్లు ఒక్కటియే పదము వినబడునపుడు తెలియవచ్చు విశేషణము సామానాధికరణ్యసమయమున విరోధించునుగాన, నది యప్పుడు ప్రతిపాదింపబడకపోయినను వాచ్యార్థమునందలి ప్రధానాంశము ప్రతిపాదింపబడుటచే ఇచట లక్షణార్థము లేనేలేదు. ఇందు విశేషణాంశము తెల్పబడలేదింతియే. అన్నిచోట్లను సామానాధికరణ్యస్వభావమిట్టిది యేగాన దోషములేదు. [ఏది నీలత్వవిశిష్టమో అదియే ఉత్పలత్వవిశిష్టమైనదని నీలత్వవిశిష్ట,ఉత్పలత్వవిశిష్ట వస్తువులకైక్యము సామానాధికరణ్యముచే తెల్పబడుచో, అట్టి వస్తువులకైక్య మేర్పడుటయేగాక, నట్టి సమయమున నీలత్వరూపమగు గుణమును ఉత్పలత్వరూపమగు జాతినిన్ని వివక్షలోనికి గొనుటచే ఈరెంటికిని ఐక్యము సిద్ధించును. జాతిగుణములొక్కటేయగుటను శాస్త్రకారులొప్పరని భావము.]

తదిదమసారమ్.-సర్వేష్వేవ వాక్యేషు పదానాం వ్యుత్పత్తిసిద్ధార్థసంసర్గవిశేషమాత్రం ప్రత్యాయ్యమ్. తత్ర సమానాధికరణవృత్తానామపి నీలాదిపదానాం నైల్యాదివిశిష్ట ఏవార్థో వ్యుత్పత్తిసిద్ధః పదాన్తరార్థసంస్పృష్టో ఽభిధీయతే యథా నీలముత్పలమానయేత్యుక్తే నీలిమాదివిశిష్టమేవానీయతే. యథా చ, విన్ధ్యాటవ్యాం మదముదితో మాతఙ్గగణస్తిష్ఠతీతి పదద్వయావగతవిశేషణవిశిష్ట ఏవార్థః ప్రతీయతే; ఏవం వేదాన్తవాక్యేష్వపి సమానాధికరణనిర్దేశేషు తత్తద్విశేషణవిశిష్టమేవ బ్రహ్మ ప్రతిపత్తవ్యమ్. న చ విశేషణవివక్షాయామితరవిశిష్టాకారం వస్తు అన్యేన విశేష్టవ్యమ్; అపి తు సర్వైర్విశేషణైస్స్వరూపమేవ విశేష్యమ్. తథా హి 'భిన్నప్రవృత్తినిమిత్తానాం శబ్దానామేకస్మిన్నర్థే వృత్తిస్సామానాధికరణ్య'మితి. అన్వయేన నివృత్త్యా వా పదాన్తరప్రతిపాద్యాదాకారాదాకారాన్తరయుక్తతయా తస్యైవ వస్తునః పదాన్తరప్రతిపాద్యత్వం సామానాధికరణ్యకార్యమ్. యథా దేవదత్తః శ్యామో యువా లోహితాక్షో ఽదీనో ఽకృపణో ఽనవద్య ఇతి. యత్ర త్వేకస్మిన్ వస్తుని సమన్వయాయోగ్యం విశేషణద్వయం సమానాధికరణపదనిర్దిష్టం తత్రాప్యన్యతరత్పదమముఖ్యవృత్తమాశ్రీయతే. న ద్వయమ్, యథా గౌర్వాహీక ఇతి. నీలోత్పలాదిషు తు విశేషణద్వయాన్వయావిరోధాదేకమేవోభయవిశిష్టం ప్రతిపాద్యతే.

భాష్య-పైనజెప్పిన వాదము అసారము. ఏలనన, వాక్యములలో అన్నిటిలోను పదములచే వానివాని ఉత్పత్తినిబట్టి తెలియవచ్చు వస్తువులోగల సంబంధవిశేషము మాత్రమే తెలియదగినది. ఇచట సామానాధికరణ్యముననుండు నీలాదిపదములచేతను ఉత్పత్తినిబట్టి నైల్యాదివిశిష్టమగు పదార్థమే తెల్పబడినదై అదియే వేరొకపదముయొక్క అర్థముతో సంబంధించినట్లు తెల్పబడుచున్నది. ఉదా - నల్లకలువను తీసుకొనిరమ్మన్నచో నలుపువర్ణముతో కూడిన కలువ కదా తేబడుచున్నది. మరియు వింధ్యారణ్యమున మదోన్మత్తగజసముదాయము కలదన్నచో ఈరెండు శబ్దములచే తెల్పబడిన విశేషణములతోకూడిన వస్తువేకదా ఈ వాక్యముచే తెల్పబడుచున్నది. అట్లే వేదాన్తవాక్యములలోను సామానాధికరణ్యముగలచోట్ల నానావిశేషములతో గూడియుండునట్టి బ్రహ్మమే తెలియదగినది.

ఏదైననొకవస్తువును ఒక విశేషణముతో విశేషింపజేయవలసినప్పుడు ముందుగ నొక విశేషణముచే విశేషింపబడియున్నట్టి వస్తుస్వరూపమే వేరొకవిశేషణముచే విశేషింపదగు ననెడి నియమములేదు. అన్ని విశేషణములచేతను ఆ ఒక్కటియగు వస్తుస్వరూపమే విశేషింపదగును. కనుకనేగదా 'భిన్నప్రవృత్తినిమిత్తానాం శబ్దానామేకస్మిన్నర్థే వృత్తిస్సామానాధికరణ్యం' భిన్నభిన్న అర్థములనిచ్చు శబ్దములు ఒకే అర్థమును తెల్పుటకై ప్రవర్తించుట సామానాధికరణ్యమనబడునని సామానాధికరణ్యముయొక్కలక్షణము చెప్పబడెను. దీనిఫలితార్థ మేమనగా భావార్థమును వ్యతిరేకార్థమునుగాని (ఒకటికలదు, ఒకటి లేదు అని) తెల్పునట్టి వేరొకపదముచే తెల్పబడిన ఆకారముకంటె వేరగు ఆకారము కలదగుటచే అదియే వస్తువు వేరొకపదముచే తెల్పబడినదగుట సామానాధికరణ్యముయొక్క కర్తవ్యము.

ఉదా:-దేవదత్తుడు శ్యామవర్ణుడు, తరుణుడు, ఎఱ్ఱనినేత్రములుగలవాడు, దీనుడు, కృపణుడు, అనింద్యుడు.

ఎచట నొక్కటియే వస్తువునందుండతగని రెండు విశేషణములు సామానాధికరణ్యముననుండు పదములచే తెల్పబడునో అచట మాత్రము ఆ రెండు పదములలో నొక్కటిమాత్రము ముఖ్యార్థము లేనిదిగా నెన్నబడుచున్నదే గాని, అందును నారెండుపదములును అట్టివిగ నెన్నబడుచుండలేదు.

ఉదా:-గౌః వాహీకః - వాహీకదేశస్థుడు మూర్ఖుడు. నీలోత్పలము - నల్లకలువ పువ్వు, మొదలగుచోట్లనో విశేషణద్వయము నొకేవస్తువున నుండుటకు విరోధములేనందున, ఒక్కటియే వస్తువు విశేషణద్వయవిశిష్టమైనది. ప్రతిపాదింపబడుచున్నది. [గౌః వాహీకః, వాహీకదేశీయుడు గోవు అన్నచో వాహీకదేశీయుడు గోవగుట యసంభవము. ఈ వాక్యమునకు అర్థములేకపోవును. అందుచే గౌః అనుశబ్దమును సామాన్యముగ పశువును తెల్పుదానినిగగొని పశువనగా మూర్ఖుడనెడి అర్థమును గొనుచున్నారు. ఇచట గౌః అను శబ్దముయొక్క వాచ్యార్థమును (గోవు అనుదానిని) వదలి మూర్ఖుడని లక్షణార్థము గైకొనబడుచున్నది ఇట్లు లక్షణార్థమును గొను చోటను వాక్యమునందలి ఒకేపదమునకే అట్టి లక్షణార్థము గనపడుచున్నదేగాని వాక్యమునందలిఅన్ని పదములకు నట్టి లక్షణార్థము గొనబడుటలేదు. కావున తత్త్వమసి = తత్ త్వం అసి అను వాక్యమునందలి పదములన్నిటికిని లక్షణార్థమునే చెప్పుట సరిగాదని భావము.]

అథ మనుషే- ఏకవిశేషణప్రతిసమ్బన్ధిత్వేన నిరూప్యమాణం విశేషణాన్తరప్రతిసమ్బన్ధిత్వాద్విలక్షణమితి ఘటపటయోరివ ఏకవిభక్తినిర్దేశేఽప్యైక్యప్రతిపాదనాసమ్భవాత్సమానాధికరణశబ్దస్య న విశిష్టప్రతిపాదనపరత్వమ్. అపి తు విశేషణముఖేన స్వరూపముపస్థాప్య తదైక్యప్రతిపాదనపరత్వమేవేతి స్యాదేతదేవమ్. యది విశేషణద్వయప్రతిసమ్బన్ధిత్వమాత్రమేవైక్యం నిరున్ధ్యాత్. న చైతదస్తి; ఏకస్మిన్ ధర్మిణ్యుపసంహర్తుమయోగ్యధర్మద్వయవిశిష్టత్వమేవ హ్యేకత్వం నిరుణద్ధి. అయోగ్యతా చ ప్రమాణాన్తరసిద్ధా ఘటత్వపటత్వయోః, నీలముత్పలమిత్యాదిషు తు దణ్డిత్వకుణ్డలిత్వవత్ రూపవత్త్వరసవత్త్వగన్ధవత్త్వాదివచ్చ విరోధో నోపలభ్యతే. న కేవలమవిరోధ ఏవ; ప్రవృత్తినిమిత్తభేదేన ఏకార్థనిష్ఠత్వరూపం సామానాధికరణ్యముపపాదయత్యేవ ధర్మద్వయవిశిష్టతామ్. అన్యథా స్వరూపమాత్రైక్యే అనేకపదప్రవృత్తౌ నిమిత్తాభావాత్సామానాధికరణ్యమేవ న స్యాత్. విశేషణానాం స్వసమ్బన్ధానాదరేణ వస్తుస్వరూపోపలక్షణపరత్వే సతి ఏకేనైవ వస్తూపలక్షితమిత్యుపలక్షణాన్తరమనర్థకమేవ. ఉపలక్షణాన్తరోప లక్ష్యాకారభేదాభ్యుపగమే తేనాకారేణ సవిశేషత్వప్రసఙ్గః.

అద్వైతి-ఒక్కవిశేషణముతో కూడియుండునదిగ తెల్పబడునది వేరొక్కవిశేషణముతో కూడియుండు దానికంటెను విలక్షణమైనదగుటచే నచటనుండు పదములు ఏకవిభక్తికములే యైనను, ఘటపటశబ్దములవలె అవి వానిచే తెల్పబడునట్టి వస్తువులకు ఐక్యమును ప్రతిపాదించుట యసంభవము. కావున సమానాధికరణమందు శబ్దము విశిష్టవస్తువును ప్రతిపాదింపదు. ఐనచో నది విశేషణముద్వారా స్వరూపమును నిరూపించి ఐక్యమును తెల్పునదే.

భాష్య-విశేషణద్వయముతో సంబంధించియున్న మాత్రముననే ఐక్యము నిరోధింపబడునేని మీరు చెప్పినట్లగునుగదా. కాని అట్లు కన్పించదు. ఏలనన, ఒక్కవస్తువునందుండునవిగ గ్రహింపదగనివగు రెండు ధర్మములతో గూడియుండవలయుననన్నచోగదా ఏకత్వము కుదరకపోవును. ఘటత్వ పటత్వములు రెండును ఒక్కవస్తువునందుండతగినవి కావనెడి అంశము ప్రమాణాంతరవిదితము. [ఘటమునందే ఘటపటజాతులు రెండునుండుట యసంభవము. ఏలనన, ఘటము పటముకాదు. కావున ఘటపటశబ్దములు రెండును ఒకే వస్తువును తెల్పుట యశక్యము .] నీలోత్పలము-నల్లకలువ మొదలగుచోట్లను, దండిత్వ,కుండలిత్వములకు వలెను రూపవత్వ,రసవత్వ,గంధవత్వములకువలెనున్ను విరోధము కన్పించదు. ఇట్లు విరోధము మాత్రము లేకపోవుటయే కాదు. భిన్నార్థములగు శబ్దములు ఒకేయర్థమును తెల్పునవగుటయనబడు సామానాధికరణ్యలక్షణమును ధర్మ ద్వయవిశిష్టత్వమునే ఉపపాదించుచున్నది. [నీలమగు నుత్పలమనుచోట నీలవర్ణముకలదియు కలువజాతికలది యగుటయు నీ రెండును కలువజాతి యందుండునవి. కావున, నొకేవస్తువును తెల్పును. ఉదా:- దండము కుండలములు కలవాడు దేవదత్తుడను కావున, ఈరెండు ధర్మములు నొకేవ్యక్తియందుగలవు, గాన నొకేవ్యక్తిని తెల్పును. రూప,రస,గంధములుగల పృథివి, పై మూడు ధర్మములు తనయందే కలదగును. కావున ఈ పదములు పృథివినే తెల్పును] అట్లు గాకున్న విశేషణములవదలి స్వరూపమాత్రమున నైక్యమును తెల్పుచో, దానిననేక పదములచే తెల్పవలసినది లేదు. అందుచే సామానాధికరణ్యము లేకపోవును. విశేషణములు ఒక వస్తువుతో తమకుగల సంబంధమును తెల్పునవిగాక, నట్టి వస్తుస్వరూపమునకు ఉపలక్షణ (గుర్తించెడిగుర్తులు) మాత్రములగుచో వానిలో నొక్కదానిచేతనే అట్టి స్వరూపము గుర్తింపబడును. [ఏదైన నొకవస్తువును గుర్తించుటకై చెప్పబడిన గుర్తు ఉపలక్షణమనబడును. ఉదా:-కాకి వాలియున్న ఇల్లు దేవదత్తునిదిఅన్నచో, కాకి వాలి యుండుట ఉపలక్షణమనబడును. ఇచట నీ ఉపలక్షణమునకును దేవదత్తుని ఇల్లు గుర్తింపజేయుటయందు తాత్పర్యమేగాని కాకితో దేవదత్తునిగృహమునకుగల సంబంధమును తెల్పుట తాత్పర్యముకాదు. అట్లే ప్రకృతముననను విశేషణములు ఉపలక్షణములని పూర్వపక్షి అభిప్రాయము.] కావున, అందులకై అట్టిది వేరొకటి ప్రయోగింపబడుట నిరర్థకము. అట్టి వేరొకదానిచే గుర్తింపజేయవలసిన ఆకారము ఆవస్తువునందుండుచో, న్యాయాకారణమునుబట్టి ఆ వస్తువు సవిశేషమేయని ఏర్పడును. [ఇచట పూర్వపక్షి వేరొకటిగ శంకింపవచ్చును. విశిష్టాద్వైతులు 'జన్మాద్యస్య యతః' అనుచోట జన్మాదులు ఉపలక్షణములని అంగీకరించిరే? అట్లేల అంగీకరింపదగును. అట అనేక విశేషణములను ప్రయోగించుట నిరర్థకమేగదా?

నిజమేయైనను అందనేకవిశేషణములను ప్రయోగించుటచే బ్రహ్మముయొక్క జ్ఞానశక్త్యాదులు తెల్పబడుచున్నవని విశిష్టాద్వైతులు అంగీకరించిరి. అందుచే అనేక విశేషణములను ప్రయోగించుటకొక ప్రయోజనముకలదు. అద్వైతులు బ్రహ్మమునకు గుణములుగలవని అంగీకరింపరుగాన వారు విశేషణములను ప్రయోగించుట నిరర్థకము.]

సోఽయం దేవదత్త ఇత్యత్రాపి లక్షణాగన్ధో న విద్యతే, విరోధాభావాత్, దేశాన్తరసమ్బన్ధితయాఽతీతస్య సన్నిహితదేశసమ్బన్ధితయా వర్తమానత్వావిరోధాత్. అత ఏవ హి సోఽయమితి ప్రత్యభిజ్ఞయా కాలద్వయసమ్బన్ధినో వస్తున ఐక్యముపపాద్యతే వస్తునస్థిరత్వవాదిభిః. అన్యథా ప్రతీతివిరోధే సతి సర్వేషాం క్షణికత్వమేవ స్యాత్. దేశద్వయసమ్బన్ధవిరోధస్తు కాలభేదేన పరిహ్రియతే.

ఆదేవదత్తుడే ఇతడనెడి చోటను లక్షణార్థముయొక్క వాసనయులేదు. ముఖ్యార్థభూతమగు విశేషణద్వయముతో సంబంధముండినను అందు విరోధమేలేదు. ఎట్లన, దేశాంతరమున నున్నదగుటచే

జరిగినకాలమునయున్న వస్తువు సమీపమునయున్నదగుటచే ప్రస్తుతకాలముతో సంబంధించినది కావచ్చును. కనుక విరోధములేదు. మనకు పూర్వము కన్పించినవాడే ఇప్పుడు కన్పించినచో అతడే యితడని గుర్తించుటనుబట్టి కాలద్వయసంబంధియగు వస్తువొక్కటియేయని వస్తుస్థిరత్వము నంగీకరించువారు చెప్పుదురు. [అద్వైతులు సర్వము క్షణికమనెడి బౌద్ధుల వాదమును నిరసించువారేకదా. వారిట్లేల చెప్పదగును?] అట్లు కానిచో వస్తువులు తెలియవచ్చుట విరోధించును. [అట్లుగాకున్న నిన్న మనకుకన్పించిన వస్తువు ఈరోజున కన్పింపకపోవలసి వచ్చును.] అందుచే సర్వము క్షణికమని సిద్ధించును. దేశద్వయసంబంధమునకుగల విరోధము కాలభేదమునుబట్టి పరిహరింపబడుచున్నది. [ఒకే వస్తువురెండుచోట్ల నొకేమారు నుండజాలదుగాని వేరువేరుకాలములలో నుండుట విరుద్ధముకాదు. కావున విరోధమేలేదు.]

యతస్సమానాధికరణపదానామనేకవిశేషణవిశిష్టైకార్థవాచిత్వమ్, అత ఏవ 'అరుణయైకహాయన్యా పిఙ్గాక్ష్యా సోమం క్రీణాతీ'త్యారుణ్యాదివిశిష్టైకహాయన్యా క్రయసాధ్యతయా విధీయతే. తదుక్తమ్ - 'అర్థైకత్వే ద్రవ్యగుణయోరైకకర్మ్యాన్నియమ స్స్యా'దితి.

ఇట్లు సమానాధికరణమున నుండు పదములు అనేకవిశేషణములతో కూడియున్న ఒకే వస్తువును తెల్పునవగుటచే 'అరుణయైకహాయన్యా పిఙ్గాక్ష్యా సోమం క్రీణాతి' ఎఱ్ఱనిదియు, పచ్చని కనులుగలదియు, సంవత్సరము వయసుగల గోవుతో సోమమును గొనుచున్నాడు. అనువాక్యము ఆరుణ్యాదివిశిష్టమై సంవత్సరము వయసుగల గోవును క్రయమొనర్పవలెనని విధించుచున్నది. ఈవిషయము పూర్వమీమాంసయందు 'అర్థైకత్వే ద్రవ్యగుణయోరైకకర్మ్యాన్నియమస్స్యాత్' (పూ.మీ. 3-1-12) అను సూత్రమున బాగుగ విచారింపబడెను. [ఇచటకొన్ని ముఖ్యాంశములు మాత్రము విచారింపబడుచున్నవి. 'అరుణయైకహాయన్యా పిఙ్గాక్ష్యా సోమం క్రీణాతి' అనువాక్యమునందలి అరుణయా అనుపదముచే తెల్పబడిన ఆరుణ్యము (ఎఱుపు) ఏకహాయినితో మాత్రము సంబంధించినదా? లేక, నది యీప్రకరణమున చెప్పబడిన అన్ని వస్తువులతోను సంబంధించినదియా? అనునది మొదటి విచారము.

అందు అరుణయా అను పదము ఆవాక్యమునందలి తక్కిన పదములతోజేరి ఒకే వాక్యమగుచున్నదా? లేక అది వానితో చేరని ప్రత్యేకవాక్యమా? అనునది రెండవ విచారము. ఈ పైరెండు విచారములును పూర్వమీమాంసాగ్రంధకర్తలచే నంగీకరింపబడినవి. ప్రకృతమున నిచట చేయబడు విచారమేమనగా, ఈ పైవాక్యమునందు అరుణయా మొదలగు పదములు వ్యధికరణములా? (ప్రతిపదమును ప్రత్యేకమున ఒక అర్థమునిచ్చునదా?) లేక సమానాధికరణములా? (అన్నియునుజేరి ఒకే అర్థమును తెల్పునవియా?) అనునది ఒకవిచారము. ఈ పైవాక్యమునందలి పదములు కారకవిభక్త్యంతములగుట సామానాధికరణ్యమునకు విరుద్ధమా? కాదా? అనునది రెండవవిచారము. ద్వితీయమొదలు సప్తమివరకు ఆరు విభక్తులలో దేనినైనను కల్గియుండుపదము కారకవిభక్త్యంతమని చెప్పబడును.]

తత్రైవం పూర్వపక్షీ మన్యతే- యద్యప్యరుణయేతి పదమాకృతేరివ గుణస్యాపి ద్రవ్యప్రకారతైకస్వభావత్వాద్ద్రవ్య పర్యన్తమేవారుణిమానమభిదధాతి, తథాపి ఏకహాయన్యన్వయనియమోఽరుణిమ్నో న సమ్భవతి; ఏకహాయన్యా క్రీణాతి. తచ్చ అరుణయేత్యర్థద్వయవిధానాసమ్భవాత్. తతశ్చారుణయేతి వాక్యం భిత్త్వా ప్రకరణవిహితసర్వద్రవ్యపర్యన్తమేవారుణిమానమవిశేషేణా భిదధాతి. అరుణయేతి స్త్రీలింగనిర్దేశః ప్రకరణవిహితసర్వలిఙ్గకద్రవ్యాణాం ప్రదర్శనార్థః. తస్మాదేకహాయన్యన్వయనియమో రుణిమ్నో న స్యాదితి.

అందు పూర్వపక్షి ఇట్లు తలచుచున్నాడు.

ఏదైన నొకవస్తువుయొక్కజాతి ఆవస్తువును విడిచి ప్రత్యేకముగ నుండనట్లు, ఒకవస్తువుయొక్క గుణమున్ను ఆ వస్తువును విడిచి ప్రత్యేకముగ నుండుట యసంభవమగుటచే ఈ పైవాక్యముననుండు అరుణయా - ఎఱుపువర్ణముతో అను పదము ఒక్క ఎఱుపును తెల్పునదేయైనను, అది ఏకహాయన్యా అనుపదముతో నన్వయించుననెడి పైవాక్యము ఎఱుపు వర్ణముగల ఒకఏడాదివయసు ఆవుతో ననెడి యర్థమునిచ్చుననెడి నియమముండుట యసంభవము. ఏలనన, నీపైవాక్యము 'ఏకహాయన్యా క్రీణాతి' ఒకసంవత్సరము వయసుగల గోవుతో కొనుచున్నాడు. అనియు, తచ్చ అరుణయా = ఆగోవు ఎఱ్ఱని వర్ణముగలదియనియు ఇట్లు రెండర్థములను ప్రతిపాదించుట అసంభవము. అందుచే ఈపైవాక్యమునందలి అరుణయా అనుదానిని ప్రత్యేక వాక్యముగా విభజించినచో, నది ఈ ప్రకరణమున పేర్కొనబడిన వస్తువులన్నియును సర్వసామాన్యముగ ఎఱుపువర్ణముగలవిగ నుండవలెననెడి అర్థమును తెల్పును. అరుణయా అను పదమును స్త్రీలింగమున ప్రయోగించుట ప్రకరణమున జెప్పబడిన నానాలింగ సంబంధముగల వస్తువుల జూపుటకు కావచ్చును. కనుక ప్రకరణమున చెప్పబడిన వస్తువులలో నొకసంవత్సరము వయసుగల గోవు మాత్రమే ఎఱుపురంగుకలదిగ చెప్పబడెననెడి నియమముండదు. ఇట్లు పూర్వపక్షమురాగా,

అత్రాభిధీయతే- [అర్థైకత్వే ద్రవ్యగుణయోరైకకర్మ్యాన్నియమస్స్యాత్], 'అరుణయైకహాయన్యే'తి ఆరుణ్యవిశిష్టద్రవ్యైక హాయనీద్రవ్యవాచిపదయోస్సామానాధికరణ్యేన అర్థైకత్వే సిద్ధే సత్యేకహాయనీద్రవ్యారుణ్య గుణయోరరుణయేతి పదేనైవ విశేష్యభావేన సమ్బన్ధితయా భిహితయోః క్రయాఖ్యైకకర్మాన్వయావిరోధాదరుణిమ్నః క్రయసాధనభూతైకహాయన్యన్వయనియమస్స్యాత్. యద్యేకహాయన్యాః క్రయసమ్బన్ధవదరుణిమసమ్బన్ధోఽపి వాక్యావసేయస్స్యాత్. తదా వాక్యస్యార్థద్వయవిధానం స్యాత్. న చైతదస్తి. అరుణయేతి పదేనైవారుణిమవిశిష్టద్రవ్యమభిహితమ్. ఏకహాయినీపదసామానాధికరణ్యేన తస్య ఏకహాయనీత్వమాత్రమవగమ్యతే, న గుణసమ్బన్ధః. విశిష్టద్రవ్యైక్యమేవ హి సామానాధికరణ్యస్యార్థః. 'భిన్నప్రవృత్తినిమిత్తానాం శబ్దానామేకస్మిన్నర్థే వృత్తిస్సామానాధి కరణ్యమితి' హి సామానాధికరణ్యలక్షణమ్.

ఈ విషయమునుగూర్చి సిద్ధాంతి యిట్లు చెప్పుచున్నాడు:- 'అర్థైకత్వే ద్రవ్యగుణయోరైక కర్మ్యాన్నియమస్స్యాత్' (పూ.మీ.3-1-12) సామానాధికరణ్య ముండుటనుబట్టి ఒకవస్తువు సిద్ధింపగా, ద్రవ్యగుణములు ఒక్క క్రియతో సంబంధింపవచ్చును. కావున నిచట ఎఱుపురంగు గోవుతో సంబంధించినదనెడి నియమముండదగును, అను సూత్రము సిద్ధాంతమును తెల్పుచున్నది. అది యెట్లన్న ఎఱుపురంగు తెల్పెడు 'అరుణయా' అను పదమునకును ఒక సంవత్సరము వయసుగల గోవును తెల్పెడు 'ఏకహాయన్యా' అను పదమునకును సామానాధికరణ్యసంబంధముండుటచే వానిచే తెల్పబడిన దొక్కటియే వస్తువని ఏర్పడుచుండగా ఏకహాయినీ రూపమగు ద్రవ్యమున్ను అరుణవర్ణరూపమగు గుణమున్ను విశేషణవిశేష్యభావముచే సంబంధించిన వగుటచే నవి రెండును అరుణయా పదముచే తెల్పబడినవై క్రయముతో సంబంధింపవచ్చును. విరోధమేమియును లేదు. కావున ఎఱుపువర్ణము క్రయసాధనభూతమగు ఏడాదివయసుగోవుతో సంబంధించినదనెడి నియమముండును.

ఏకహాయనికి క్రయముతోగల సంబంధమువలెనే అరుణవర్ణముతోగల సంబంధమున్ను వాక్యమువలననే నిశ్చయింపవలసినదగుచోగదా వాక్యము రెండర్థములను తెల్పునదగును? ప్రకృతముననో, అట్లుకాదే? ఏలనన, అందుండు అరుణయా పదముచేతనే ఆరుణవర్ణముతో గూడిన వస్తువు తెల్పబడుచున్నది. మరియు నీ పదమునకు 'ఏకహాయినీ' అను పదముతోగల సామానాధికరణ్యము అట్టి అరుణవర్ణముగల వస్తువు ఏకహాయినీయని మాత్రమే తెల్పుచున్నదింతియేగాని అది గుణసంబంధమును తెల్పుటలేదు. ఏలనన, విశిష్టములకు (విశేషములతో గూడినవానికి) గల యైక్యమును దెల్పుటయేగదా సామానాధికరణ్యముయొక్క యర్థము. ఏలనన, 'భిన్నప్రవృత్తి నిమిత్తానాం శబ్దానామేకస్మిన్నర్థే వృత్తిస్సామానాధికరణ్యం' వేరువేరు అర్థములను తెల్పుటకై ద్వారభూతములగు

శబ్దములు ఒక వస్తువును తెల్పుట యందు పర్యవసించుట సామానాధికరణ్యమనబడుననిగదా సామానాధికరణ్య లక్షణము దెల్పుచున్నది.

అత ఏవ హి రక్తః పటో భవతీత్యాదిష్వేకార్థ్యాదేకవాక్యత్వమ్; పటస్య భవనక్రియాసమ్బన్ధే హి వాక్యవ్యాపారః, రాగసమ్బన్ధస్తు రక్తపదేనైవాభిహితః. రాగసమ్బన్ధిద్రవ్యం పట ఇత్యేతావన్మాత్రం సామానాధికరణ్యావసేయమ్. ఏవమేకేన గుణేన ద్వాభ్యాం బహుభిర్వా తేన తేన పదేన సమస్తేన వ్యస్తేన వా విశిష్టముపస్థాప్య సామానాధికరణ్యేన సర్వవిశేషణవిశిష్టోఽర్థ ఏక ఇతి జ్ఞాపయిత్వా తస్య క్రియాసంబన్ధాభిధానమవిరుద్ధమ్. దేవదత్తశ్శ్యామో యువా లోహితాక్షో దణ్డీ కుణ్డలీ తిష్ఠతి, శుక్లేన వాససా యవనికాం సమ్పాదయేత్. నీలముత్పలమానయ, నీలోత్పలమానయ, గామానయ శుక్లాం శోభనాక్షీమ్, 'అగ్నయే పథికృతే పురోడాశమష్టాకపాలం నిర్వపేత్' ఇతి. ఏవమ్ 'అరుణయైకహాయన్యా పిఙ్గాక్ష్యా సోమం క్రీణాతి' ఇతి. ఏతదుక్తం భవతి- యథా కాష్ఠైః స్థాల్యామోదనం పచేత్ ఇత్యనేకకారకవిశిష్టైకా క్రియా యుగపత్ప్రతీయతే, తథా సమానాధికరణపదసఙ్ఘాతాభిహితమేకైకం కారకం తత్తత్కారకప్రతిపత్తివేలాయామేవ అనేకవిశేషణవిశిష్టం యుగపత్ప్రతిపన్నం క్రియాయామన్వేతీతి న కశ్చిద్విరోధః- ఖాదిరైశ్శుష్కైః కాష్ఠైస్సమపరిమాణే భాణ్డే పాయసం శాల్యోదనం సమర్థః పాచకః పచేదిత్యాదిషు- ఇతి.

కనుకనే రక్తః పటః = ఎఱ్ఱని వస్త్రము, మొదలగుచోట్ల నొకేయర్థము (వస్తువు) తెల్పబడుటచే నది యొకేవాక్యమనబడుచున్నది. ఎట్లన, వస్త్రముకలదు అని తెల్పుటయే వాక్యముయొక్క కృత్యము, ఎఱుపు వర్ణముతో వస్త్రమునకుగల సంబంధము రక్తః అను పదముచే తెల్పబడుచున్నది. ఎఱుపురంగుగల వస్తువు వస్త్రమును మాత్రమే సామానాధికరణ్యమువలన తెల్పదగినది. ఇట్లొక గుణముతోగాని రెండు లేక అనేక గుణములతో గాని గూడియున్న వస్తువును వాక్యముననున్న ఆయాపదములన్నువ్యస్తములుగను సమస్తములుగను తెల్పి, సామానాధికరణ్యసంబంధమునుబట్టి యిట్లు సర్వగుణవిశిష్టమగు వస్తువొక్కటియేయని తెల్పి, దానికి ఆవాక్యమున చెప్పబడిన క్రియతోగల సంబంధమును తెల్పుట విరుద్ధముకాదు. (రక్తః పటః అనుచోట) రక్తః అను విశేషణమొక్కటియేగాన, నది యీపైన దెల్పిన ఆకాంక్షను పూర్తిజేయుచు క్రియతో నన్వయింపవచ్చును. ఐనచో ననేక విశేషణములుండుచోట, నవన్నియు సమస్త(సమాన)పదమున నుండునవి యగుచో, నవి యిట్లు క్రియతో నన్వయింపవచ్చునేగాని యవి వ్యస్తపదములైనచో, నన్వయింపవు. అరుణయా ఇత్యాది వాక్యముననో, పదములు వ్యస్తములు. మరియు రక్తః పటః అనుచోట పదములు ప్రథమావిభక్త్యంతములుగాన, నచట సామానాధికరణ్య ముండథగును. ప్రకృతమున పదములు కారకవిభక్త్యంతములు. కావున నిచట సామానాధికరణ్యముండదు. ఇట్లు శంకింప సమాధానము జెప్పుటకై] ఉదా:-శ్యామవర్ణుడును, తరుణుడును, రక్తనేత్రుడును, దండముగలవాడును కుండలములు గలవాడునగు దేవదత్తుడు కలడు. [పైన వ్యస్తములు సమస్తములు గాని యనుచోట, కారకవిభక్త్యంత పదములును ప్రథమావిభక్త్యంతపదములును గ్రహింపబడినవి. కావున నందు ప్రథమావిభక్త్యంతములగు పదములుగల ఉదాహరణము జూపుటకై] తెల్లని వస్త్రముతో తెర కట్టవలెను. నల్లనికలువను కొనిరమ్ము. [కారకవిభక్త్యంతములగు పదములుగల ఉదాహరణను జూపుటకై ముందుగ కర్మ కారకోదాహరణము గన్పడుచున్నది.] నల్లకలువను గొనిరమ్ము. [సమస్తపదోదాహరణమును గన్పించుటకై] తెల్లనిదియు మంచినేత్రములుగలదియును గోవును గొని రమ్ము. [కారకవిభక్త్యంతములగు ననేకపదములుగల వాక్యమును ఉదహరించుటకై] మార్గరక్షకుడగు నగ్నిదేవుని కొరకు ఎనిమిది కపాలముల పురోడాశమును సమర్పించునది. [సంప్రదానకారకముగల వాక్యమునుదహరించుటకై] ఇట్టి వాక్యములెట్టివియో ఎఱుపువర్ణము కలదియు, పింగళవర్ణపు నేత్రములుగలదియునగు గోవుతో సోమమును గొనుచున్నాడు. అను వాక్యమున్ను నట్టిదియే. మరియు కట్టెలతో పాత్రమున అన్నము వండునది, అను వాక్యమున అనేకకారకములచే విశేషింపబడిన ఒకే క్రియ ఏకకాలమున తెలియబడుచున్నది. [ఒక విశేషణముచే విశేషింపబడినది వేరొకవిశేషణముచే విశేషింపబడునట్లైన,

అప్పుడావిశేషణములు ఒకదాని తర్వాత నొకటిచొప్పున ఆ వస్తువును విశేషింపజేయుటచే నవి యావస్తువునేకకాలమున తెల్పవనియు నప్పుడు విశేషణములకు పరస్పరము మిశ్రీభావము కల్గుననియు పూర్వపక్షి ఆక్షేపించియుండెను. అందులకు సమాధానముగ] అట్లే సమానాధికరణముననుండు పదసమూహమున చదువబడినట్టి యొక్కొక్క కారకపదమును ఆయాకారకము తెలియబడు సమయముననే అనేకవిశేషణ విశిష్టమైనదిగ నేకకాలమున తెలియబడుచు క్రియతో నన్వయించునుగాన విరోధమేదియునులేదు. ఉదా- సమర్థుడగు వంటవాడు సమపరిమాణముగల భాండమున నెండిన ఖదిరకట్టెలతో పాయసమును అన్నమునున్ను వండగలడు మొదలగినవి.

యత్తూపాత్తద్రవ్యకవాక్యస్థగుణశబ్దః కేవలగుణాభిధాయీతి అరుణయేతి పదేన కేవలగుణస్యైవాభిధానమితి, తన్నోపపద్యతే, లోకవేదయోర్ద్రవ్యవాచిపదసమానాధికరణస్య గుణవాచినః క్వచిదపి కేవలగుణాభిధానాదర్శనాత్. ఉపాత్తద్రవ్యకవాక్యస్థం గుణపదం కేవలగుణాభిధాయీత్యప్యసఙ్గతమ్; పటశ్శుక్ల ఇత్యాదిషూపాత్తద్రవ్యకే(కత్వే)ऽపి గుణవిశిష్టస్యైవాభిధానాత్, పటస్య శుక్ల ఇత్యత్ర శౌక్ల్యవిశిష్టపటాప్రతిపత్తిరసమానవిభక్తినిర్దేశకృతా, న పునరుపాత్తద్రవ్యకత్వకృతా. తత్రైవ పటస్య శుక్లో భాగ ఇత్యాదిషు సమానవిభక్తినిర్దేశే శౌక్ల్యవిశిష్టద్రవ్యం ప్రతీయతే. యత్పునః క్రయస్య ఏకహాయన్యవరుద్ధతయా అరుణిమ్నః క్రయాన్వయో న సమ్భవతీతి, తదపి విరోధిగుణరహితద్రవ్యవాచి పదసమానాధికరణగుణపదస్య తదాశ్రయగుణాభిధానేన క్రియాపదాన్వయా విరోధాదసఙ్గతమ్. రాద్ధాన్తే చ ఉక్తన్యాయేన అరుణిమ్నశ్శాబ్దే ద్రవ్యాన్వయే సిద్ధే ద్రవ్యగుణయోః క్రయసాధనత్వానుపపత్త్యా అర్థాత్పరస్పరాన్వయస్సిద్ధ్యతీత్యప్యసఙ్గతమ్. అతో యథోక్త ఏవార్థః.

ఉపాత్తద్రవ్యకవాక్యముననుండు ద్రవ్యవాచకశబ్దము కేవల గుణమునే తెల్పునుగాన, ప్రకృతమునను 'అరుణయా' అను పదమును అట్లే కేవలగుణమును తెల్పునవంటివేని, యది సంభవముగాదు. ఏలనన, లౌకికభాష యందుగాని, వైదికభాషయందుగాని ద్రవ్యవాచక పదముతో సమానాధికరణముననుండు గుణవాచకశబ్దము కేవల గుణమును తెల్పునదిగాను ఎచటను గన్పించదు. మరియు ఉపాత్తద్రవ్యకవాక్యముననుండు గుణవాచకపదము కేవల గుణమునే తెల్పునదనుట అసంగతము. ఉదా-'పటశ్శుక్లః = తెల్లనివస్త్రము' అనునది ఉపాత్తద్రవ్యక వాక్యమేయైనను, అందలి శుక్లః అను పదము శుక్లవర్ణవిశిష్టమగుదానినే తెల్పునదిగ కన్పడుచున్నదిగదా. ఐనచో పటస్య శుక్లః అనుపదము శుక్లవర్ణవిశిష్టమగు దానినే తెల్పునదిగ గన్పడుచున్నదిగదా. ఐతే పటస్య శుక్లః = వస్త్రముయొక్క తెలుపువర్ణము అను వాక్యము శుక్లవర్ణవిశిష్టమగు వస్త్రమును తెల్పకపోవుటకు హేతువు ఆవాక్యముననుండు పటస్య అనుపదమును శుక్లః అను పదమును రెండును భిన్నవిభక్తికములగుటయేగాని ఆ వాక్యము ఉపాత్తద్రవ్యకమగుటను అనునది అట్టిహేతువుకాదని ఎఱుగునది. ఇచటనే పటస్య శుక్లో భాగః = వస్త్రముయొక్క తెల్లనిభాగమన్నచో అందు శుక్లః భాగః = తెల్లనిభాగము అనుచోట పదములు సమానవిభక్తికము లగుటచే ఆ వాక్యము శుక్లవర్ణ విశిష్టమగు ద్రవ్యమునే తెల్పునదిగ తెలియవచ్చుచున్నది.

ఏకహాయినీతోనే సోమక్రమము పూర్తిగ నెరవేరుచుండగా నిట్టి క్రమమునకు అరుణవర్ణముతో నెట్టి సంబంధమును ఆవశ్యకమగునట్లు కన్పించదని పూర్వపక్షి చెప్పినదియును అసంగతము. ఏలననిన, విరోధిగుణరహితమగు ద్రవ్యమును తెల్పునట్టి పదముతో సామానాధికరణ్యముననుండు గుణవాచకపదము అట్టి ద్రవ్యమునాశ్రయించియుండునట్టి గుణమునుతెల్పునది యగుటచే నది క్రియాపదముతో నన్వయింపవచ్చును. కావున నందు విరోధమేమియును లేదు.

పైనచెప్పినట్లు, సామానాధికరణ్యమున ఆరుణ్యవిశిష్టమగు వస్తువు తెలియవచ్చుచుండగా, దీనిని వదలి ద్రవ్యగుణములలో నొక్కటి మాత్రము క్రయసాధనమగుట అనుభవమగుటచే వానికి పరస్పరము అన్వయమున్నట్లు

ఊహింపబడుచున్నదని పూర్వపక్షి చెప్పినదసంగతము. కావున పైనజెప్పినట్లుగనే ఈ పూర్వమీమాంసా సూత్రార్థము నెఱుగునది.

తస్మాత్ తత్త్వమస్యాదిసామానాధికరణ్యే పదద్వయాభిహితవిశేషణాపరిత్యాగేనైవ ఐక్యప్రతిపాదనం వర్ణనీయమ్. తత్తు అనాది అవిద్యోపహితానవధికదుఃఖభాగినశ్శుద్ధ్యశుద్ధ్యుభయావస్థాచ్చేతనాదర్థాన్తరభూతమశేష హేయప్రత్యనీకానవధికకల్యాణైకతానం పరమాత్మానమనభ్యుపగచ్ఛతో న సమ్భవతి; అభ్యుపగచ్ఛతోఽపి సమానాధికరణపదానాం యథావస్థిత విశేషణవిశిష్టైక్యప్రతిపాదన పరత్వాశ్రయణే త్వమ్పదప్రతిపన్న సకలదోషభాగిత్వం పరస్య ప్రసజ్యేతేతి చేత్, నైతదేవమ్; త్వమ్పదేనాపి జీవాన్తర్యామిణః పరస్యైవాభిధానాత్.

కావున 'తత్త్వమసి తత్ త్వం అసి' ఈ మొదలగు సామానాధికరణ్యముగల వాక్యములందుండు తత్ త్వం అను నీ రెండు పదములచేతను తెల్పబడు విశేషణములను (విశేషములను లేక గుణములను) వదలుకొనకయే ఐక్యము ప్రతిపాదింపబడినది. ఐనచో సకల హేతువిరుద్ధమగు కళ్యాణమే స్వభావముగాగల పరమాత్మ అనాదియగు నవిద్యచే కప్పబడిన వాడును, అవధిలేని దుఃఖముల ననుభవించువాడును, ముక్తుడు బద్ధుడనియు నిట్లు రెండవస్థలుగలవాడగు చేతనుని కంటెను వేరైనవాడని అంగీకరింపనివాని మతమున నీ పైన జెప్పినట్లు ఐక్యము నుపపాదించుట అసంభవము.

అద్వైతి-పైనజెప్పినట్లు అంగీకరించెడివాని మతముననను, సమానాధికరణమున నుండుపదములు ఖచ్చితముగ నాయా విశేషములతో విశిష్టములైనవాని కైక్యమును ప్రతిపాదించునవనెడి పక్షము-నవలంబించుచో, నందు త్వం అను పదముచే సకలదోషములకు హేతువుగ చెప్పబడిన జీవుడే, తత్ అను పదముచే తెల్పబడినవాడును, కళ్యాణగుణస్వభావుడగు పరమాత్మయగును. అట్లగుచో, సకలదోషాస్పదుడగుట పరమాత్మకు ప్రాప్తించునే?

భాష్య:- అట్లనరాదు. ఏలనన, అందును త్వం అనుపదమున్ను జీవాంతరాత్మయగు పరమాత్మనే తెల్పునది.

ఏతదుక్తం భవతి- సచ్ఛబ్దాభిహితం నిరస్తనిఖిలదోషగన్ధం సత్యసంకల్పమిశ్రానవధికాతిశయాసఙ్ఖ్యేయకల్యాణగుణం సమస్తకారణభూతం పరం బ్రహ్మ, బహు స్యామితి సంకల్ప్య తేజోఽబన్నప్రముఖం కృత్స్నం జగత్ సృష్ట్వా తస్మిన్ దేవాదివిచిత్రసంస్థానసంస్థితే జగతి చేతనం జీవవర్గం స్వకర్మానుగుణేషు శరీరేష్వాత్మతయా ప్రవేశ్య స్వయం చ స్వేచ్ఛయైవ జీవాన్తరాత్మతయా నుప్రవిశ్య ఏవంభూతేషు స్వపర్యన్తేషు దేవాద్యాకారేషు సఙ్ఘాతేషు నామరూపే వ్యాకరోత్; ఏవంరూపసఙ్ఘాతస్యైవ వస్తుత్వం శబ్దవాచ్యత్వం చాకరోదిత్యర్థః. అనేన జీవేనాత్మానా - జీవేన మయేతి నిర్దేశో జీవస్య బ్రహ్మాత్మకత్వం దర్శయతి. బ్రహ్మాత్మకత్వం చ జీవస్య జీవాన్తరాత్మతయా బ్రహ్మణోఽనుప్రవేశాదిత్యవగమ్యతే. 'ఇదం సర్వమసృజత, యదిదం కిఞ్చ, తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్, తదనుప్రవిశ్య, సచ్చ త్యచ్చాభవది'త్యత్ర ఇదం సర్వమితి నిర్దిష్టం చేతనాచేతనవస్తుద్వయం సత్యచ్ఛబ్దాభ్యాం విజ్ఞానావిజ్ఞానశబ్దాభ్యాం చ విభజ్య నిర్దిశ్య చిద్వస్తున్యపి బ్రహ్మణోఽనుప్రవేశాభిధానాత్; అత ఏవం నామరూపవ్యాకరణాత్ సర్వే వాచకాశ్శబ్దా అచిజ్జీవవిశిష్టపరమాత్మవాచిన ఇత్యవగతమితి.

అదెట్లనిన, సత్ అను శబ్దముచే తెల్పబడునదియు, దోషములేవియు నెంతమాత్రమును లేనిదియు, సత్యసంకల్పముతోగూడినదియు, అనవధికాతిశయము గలదియు, సకలకళ్యాణగుణాకరమును సర్వకారణ భూతమగు పరబ్రహ్మము బహు స్యామ్ = నేను అనేకముగ నగుదునని సంకల్పించి తేజము ఉదకము పృథివి మొదలగు సకల ప్రపంచమును సృజించి, దేవాది నానావిధాకారములతో గూడియున్నట్టి ఈ జగత్తున చేతనములగు జీవులను వారివారి కర్మానుగుణముగ శరీరములలో నాత్మలనుగ ప్రవేశింపజేసి తాను స్వయముగ తన ఇచ్ఛచే ఆజీవులలో అంతరాత్మగా ప్రవేశించి ఇట్లు తనవరకు నుండినవియగు దేవాది శరీరములకు నామరూపములను స్పష్టపరచెను. అనగా నిట్టి సంఘాతమగు నొకవస్తువుగను శబ్దముచే వ్యవహరింపదగినదిగ జేసెననుట. ఇట్లు 'అనేన జీవేనాత్మనా' ఇత్యాది శ్రుతివాక్యము తెల్పుచున్నది. అందు అనేన జీవేనాత్మనా - ఈ జీవశరీరుడగు నాచే

అని చెప్పుటచే జీవుడు బ్రహ్మను ఆత్మగాకలవాడని తెల్పుచున్నది. జీవుడు బ్రహ్మాత్మకుడగుట, బ్రహ్మము జీవునిలో అంతరాత్మగా ప్రవేశించుటచేతనే యని తెలియుచున్నది. ఏలనన, 'ఇదం సర్వమసృజత', 'యదిదం కిఞ్చ, తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్, తదనుప్రవిశ్య, సచ్చ త్యచ్చాభవత్' (తై.ఆ.6) బ్రహ్మము ఈ కన్పించిన దంతయు సృజించి దానిలో ప్రవేశించి సత్ త్యత్ = చేతనాచేతనము లాయెను, అను శ్రుతివాక్యమున ఇదం సర్వం = ఇదంతయునునని నిర్దేశింపబడిన చేతనాచేతన రూపమగు వస్తుద్వయము సత్, త్యత్ అను శబ్దములచేతను 'జ్ఞానం చాజ్ఞానం చ' అనుచోట, జ్ఞానాజ్ఞానశబ్దములచే విభజించి నిర్దేశింపబడి చేతనపదార్థముల లోను బ్రహ్మము ప్రవేశించెనని చెప్పియుండుటచే నట్లు తెలియుచున్నది. కావున పైన దెల్పిన నామరూప విశదీకరణమును బట్టి వాచకములగు శబ్దములన్నియు చేతనాచేతనవిశిష్టమగు పరమాత్మను తెల్పునవని తెలియుచున్నది.

కిఞ్చ 'ఐతదాత్మ్యమిదం సర్వమి'తి చేతనమిశ్రం ప్రపఞ్చమిదం సర్వమితి నిర్దిశ్య 'తస్యైష ఆత్మే'తి ప్రతిపాదితమ్. ఏవఞ్చ సర్వం చేతనాచేతనం ప్రతి బ్రహ్మణ ఆత్మత్వేన సర్వం సచేతనం జగత్ తస్య శరీరం భవతి. తథా చ శ్రుత్యన్తరాణి- 'అన్తః ప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా', 'యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అన్తరో యం పృథివీ న వేద యస్య పృథివీ శరీరమ్ యః పృథివ్యామన్తరో యమయతి స త ఆత్మాఽన్తర్యామ్యమృత' ఇతి ప్రారభ్య 'య ఆత్మని తిష్ఠనన్నాత్మనో న్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మాఽన్తర్యామ్యమృత' ఇత్యాది. 'యః పృథివీమన్తరే సఞ్చరన్ యస్య పృథివీ శరీరం యోఽపామన్తరే సఞ్చరన్ యస్యాపశ్శరీరమ్' ఇత్యారభ్య 'యోఽక్షరమన్తరే సఞ్చరన్ యస్యాక్షరం శరీరం యమక్షరం న వేద ఏష సర్వభూతాన్తరాత్మాఽపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణ' ఇత్యాదీని సచేతనం జగత్ తస్య శరీరత్వేన నిర్దిశ్య, తస్యాత్మత్వేన పరమాత్మానముపదిశన్తి. అతశ్చేతనవాచినోఽపి శబ్దాశ్చేతనస్యాప్యాత్మభూతం చేతనశరీరకం పరమాత్మానమేవాభిదధతి. యదా అచేతనదేవాదిసంస్థానపిణ్డవాచినశ్శబ్దాస్తత్తచ్ఛరీరకజీవాత్మనఏవవాచకాః 'చత్వారః పఞ్చదశ రాత్రాద్దేవత్వం గచ్ఛన్తీత్యాదిషు, దేవా భవన్తీత్యర్థః. శరీరస్య శరీరిణం ప్రతి ప్రకారత్వాత్ ప్రకారవాచినాం చ శబ్దానాం ప్రకారిణ్యేవ పర్యవసానాత్ శరీరవాచినాం శబ్దానాం శరీరిపర్యవసానం న్యాయ్యమ్. ప్రకారో హి నామ ఇదమిత్థమితి ప్రతీయమానే వస్తుని ఇత్థమితి ప్రతీయమానో అంశః. తస్య తద్వస్త్వపేక్షత్వేన తత్ప్రతీతేస్తదపేక్షత్వాత్తస్మిన్నేవ పర్యవసానముచితమితి తస్య ప్రతిపాదకోఽపి శబ్దస్తస్మిన్నేవ పర్యవస్యతి. అత ఏవ గౌరశ్వో మనుష్య ఇత్యాదిప్రకారభూతాకృతివాచినశ్శబ్దాః. ప్రకారిణి పిణ్డే (అ)పర్యవస్యన్తః పిణ్డస్యాపి చేతనశరీరత్వేన తత్ప్రకారత్వాత్ పిణ్డశరీరకచేతనస్యాపి పరమాత్మప్రకారత్వాచ్చ పరమాత్మన్యేవ పర్యవస్యన్తీతి సర్వశబ్దానాం పరమాత్మైవ వాచ్య ఇతి పరమాత్మవాచిశబ్దేన సామానాధికరణ్యం ముఖ్యమేవ.

మరియు, 'ఐతదాత్మ్యమిదం సర్వం' (ఛా.6-8-7) అను శ్రుతివాక్యమే ఇదం సర్వం - ఇదియంతయును అనుటచే చేతనవిశిష్టమగు నీ జగత్తును నిర్దేశించి 'తస్యైష ఆత్మా' అను వాక్యమున పరమాత్మ ఇట్టి ప్రపంచముయొక్క ఆత్మయని ప్రతిపాదించుచున్నది. ఇట్లు సకలచేతనాచేతనపదార్థములకు బ్రహ్మము ఆత్మయగుటచే చేతన విశిష్టమగు జగమంతయును బ్రహ్మముయొక్క శరీరము. అట్లే ఇతరశ్రుతులును తెల్పుచున్నవి. ఎట్లన, తైత్తిరీయులు 'అంతఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా' (తై.అరణ్య.3-11) అను వాక్యమున బ్రహ్మము, లోన ప్రవేశించియుండి జనులను నియమించువాడును, అన్నిటికి నాత్మయునని వాజసనేయులు 'యః పృథివ్యాం తిష్ఠన్, పృథివ్యా అంతరో యం పృథివీ న వేద యస్య పృథివీ శరీరం, యః పృథివీమంతరో యమయతి, స త ఆత్మాఽన్తర్యామ్యమృతః' (బృ.5-7-3) ఎవడు పృథివియందున్నవాడై పృథివిలోపలనుండి పృథివిచే తెల్పుకొనబడక పృథివిని శరీరముగా కల్గియుండి, లోపలనుండి పృథివిని నియమించుచున్నాడో, వాడు నీయొక్క ఆత్మయు అంతార్యామియు, అమృతస్వరూపుడును నని యిట్లు చెప్పమొదలిడి, అపై 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమంతరో యమయతి స త

ఆత్మాఽన్తర్యామ్యమృతః' (బృ.5-7-22) ఎవడు ఆత్మయందున్నవాడై ఆత్మలోపలనుండి ఆత్మచే తెలియబడక, ఆత్మనుశరీరముగ కలవాడై, ఆత్మను లోపలనుండి నియమించుచున్నాడో, వాడు నీయొక్క ఆత్మయు, అంతర్యామియు, అమృతస్వరూపుడును అని చదివియున్నారు. మరియు, 'యః పృథివీమన్తరే సఞ్చరన్ యస్య పృథివీ శరీరం యోఽపామన్తరే సఞ్చరన్ యస్యాపశ్శరీరం'(సుబా.7) ఎవడు పృథివిలో సంచరించువాడో, ఎవనికి పృథివి శరీరమో, ఎవడు ఉదకములలో సంచరించువాడో ఎవనికి ఉదకములు శరీరమో యని యిట్లుచెప్పమొదలిడి 'యోఽక్షరమన్తరే సఞ్చరన్ యస్యాఽక్షరం శరీరం యమక్షరం న వేద ఏష సర్వభూతాంతరాత్మాఽపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' ఎవడు జీవునిలోన సంచరించుచున్నాడో ఎవనికి జీవుడు శరీరమో, ఎవనిని జీవుడు తెల్సికొనలేడో, అతడు సకలభూతములకంతరాత్మ, అపహతపాప్ముడు, స్వయంప్రకాశుడు, దేవుడు, ఒక్కడునగు నారాయణుడు అని తెల్పుచున్నది. ఈపైనజెప్పినవాక్యములు మొదలగునవి చేతనవిశిష్టమగు జగత్తును పరమాత్మకు శరీరముగ దెల్పి పరమాత్మ యట్టి జగత్తునకంతరాత్మయని ఉపదేశించుచున్నవి. కావున జీవుని తెల్పునట్టివగు శబ్దములు అట్టి చేతనునికి ఆత్మయును, ఆ చేతనుని శరీరముగా కల్గియుండువాడగు పరమాత్మనే తెల్పునవి. ఉదా:-'చత్వారః పంచదశ రాత్రా దేవత్వం గచ్ఛన్తి' నలుగురును పంచదశరాత్రకర్మజేయుటవలన దేవత్వమును బొందుచున్నారు. అనగా దేవతలగుచున్నారు. అనియు, నిట్టిచోట్ల అచేతనమును, దేవాద్యాకార భూతమునగు పిండమునుదెల్పునట్టి దేవాదిశబ్దములు దేవాద్యాకారములగు పిండములను శరీరముగ కల్గియుండు జీవాత్మలనే తెల్పునవి. శరీరమనబడునది శరీరవంతునకు ప్రకారమగుటచే ప్రకారమునుదెల్పు శబ్దములు ప్రకారవంతుని తెల్పుటయందే తాత్పర్యముగలవియగుటచే శరీరవాచకశబ్దములు శరీరుని దెల్పుటయందే తాత్పర్యముగలవియగుట న్యాయము. ప్రకారమనగా నిది యిట్టిదని తెలియవచ్చు అంశము. అట్టి ప్రకారమనబడునది ప్రకారవంతమగు వస్తువునాశ్రయించి యుండున దగుటచే నది తెలియవచ్చుట యా వస్తువున పేక్షించియుండును. కావున దానియందే పర్యవసించుట న్యాయము. అనగా నట్టి ప్రకారములను తెల్పునట్టి శబ్దము ప్రకారవంతమగు పదార్థమును తెల్పుటయందే పర్యవసించును. కావుననే గౌః = గోవుయొక్క ఆకారముగల జంతువు. అశ్వః = గుఱ్ఱముయొక్క ఆకారముగల జంతువు. పురుషః = పురుషాకారముగలవాడు, ఇట్లు ప్రకారభూతమగు ఆకృతిని తెల్పునట్టి శబ్దములు ప్రకారవంతమగు శరీరమును తెల్పుటయందు పర్యవసించునవై అట్టి పిండమున్ను చేతనునకు శరీరమగుటచే వానికి ప్రకారమగుటవలనను, అట్టి పిణ్డమును శరీరముగాకల్గియుండు చేతనుడు పరమాత్మకు ప్రకారమగుటవలనను ఆయాశబ్దములు పరమాత్మను తెల్పుటయందే పర్యవసించునవి. కావున నిట్లు శబ్దములన్నియు పరమాత్మనే తెల్పునవి. అందుచే పైన జెప్పినట్లు పరమాత్మను తెల్పునదగు తత్ శబ్దమునకు త్వం శబ్దముతోగల సామానాధికరణ్యము ముఖ్యార్థము గలదియే.

నను ఖణ్డో గౌః ఖణ్డశ్శుక్ల ఇతి జాతిగుణవాచినామేవ పదానాం ద్రవ్యవాచిపదైస్సహ సామానాధికరణ్యం దృష్టమ్, ద్రవ్యాణాం తు ద్రవ్యాన్తరప్రకారత్వే మత్వర్థీయప్రత్యయో దృష్టః, యథా దణ్డీ కుణ్డలీతి; నైవమ్, జాతిర్వా గుణో వా ద్రవ్యం వా నైతేష్వేకమేవ సామానాధికరణ్యే ప్రయోజకమ్, అన్యోఽన్యస్మిన్ వ్యభిచారాత్. యస్య పదార్థస్య కస్యచిత్ప్రకారతయైవ సద్భావః, తస్య తదపృథక్సిద్ధిస్థితిప్రతీతిభిస్తద్వాచినాం శబ్దానాం స్వాభిధేయవిశిష్టద్రవ్యవాచిత్వాద్ధర్మాన్తరవిశిష్టతద్వస్తువాచినా శబ్దేన సామానాధికరణ్యం యుక్తమేవ. యత్ర పునః పృథక్సిద్ధస్య స్వనిష్ఠస్యైవ ద్రవ్యస్య కదాచిత్క్వచిద్ద్రవ్యాన్తరప్రకారత్వమిష్యతే, తత్ర మత్వర్థీయప్రత్యయ ఇతి నిరవద్యమ్.

శంక- ఖణ్డో గౌః = బోడియావు, ఖణ్డః శుక్లః = తెల్లచక్కెర ఇట్టిచోట్ల జాతి గుణకారకములగు పదములకుమాత్రమే ద్రవ్యవాచకములగు పదములతో సామానాధికరణ్యమున్నట్లు గానబడు చున్నది. (ఒక) ద్రవ్యము వేఱొక

ద్రవ్యమునకు ప్రకారమగుచోట్ల, మత్వర్థీయ ప్రత్యయము చేర్చబడుచున్నది. ఉదా:-దండీ = దండముకలవాడు, కుండలీ = కుండలములుగలవాడు.

సమాధానము-అట్లు శంకింపరాదు. జాతిగుణద్రవ్యములలో నేదియును సామానాధికరణ్యమును కల్గజేయదు. ఏలనన, సామానాధికరణ్యము జాతిగుణముల నతిక్రమించి ప్రవర్తించునది. ఏది యేదైననొక పదార్థముయొక్క ప్రకారముగ నుండునదో, అది యట్టి పదార్థమునకంటె వేఱుగానుండునదిగాని, అట్లు తెలియవచ్చునదిగాని, కాకపోవుటనుబట్టి దానిని తెల్పుశబ్దములు తమయర్థముతో విశిష్టమైనదానిని తెల్పునవిగాన వానికి మరొకధర్మముతో గూడియున్నట్టిఆద్రవ్యముస్కు తెల్పునట్టి శబ్దముతో సామానాధికరణ్యముండవచ్చును. యేతావున నెద్దియైన నొక పదార్థము వేరుగా నుండునదై తెలియవచ్చునదియు, తన యందుండునదియును ఆపదార్థము వేరొక పదార్థమునకు ప్రకారమగుచోట మాత్రమే మత్త్వర్థీయప్రత్యయము చేర్చబడుచున్నది. కావున దోషములేదు.

తదేవం పరమాత్మనశ్శరీరతయా తత్ప్రకారత్వాదచిద్విశిష్టజీవస్యాపి జీవనిర్దేశవిశేషరూపా అహం త్వమిత్యాదిశబ్దాః పరమాత్మానమేవాచక్షత ఇతి 'తత్త్వమసీ'తి సామానాధికరణ్యేనోపసంహృతమ్. ఏవఞ్చ సతి పరమాత్మానం ప్రతి జీవస్య శరీరతయాఽన్వయాజ్జీవగతా ధర్మాః పరమాత్మానం న స్పృశన్తి, యథా స్వశరీరగతా బాలత్వయువత్వస్థవిరత్వాదయో ధర్మా జీవం న స్పృశన్తి; అతః 'తత్త్వమసీ'తి సామానాధికరణ్యే తత్పదం జగత్కారణభూతం సత్యసఙ్కల్పం సర్వకల్యాణగుణాకరం నిరస్తసమస్తహేయగన్ధం పరమాత్మానమాచష్టే; త్వమితి చ తమేవ సశరీర జీవశరీరకమాచష్ట' ఇతి సామానాధికరణ్యం ముఖ్యవృత్తమ్, ప్రకరణావిరోధః, సర్వశ్రుత్యవిరోధః, బ్రహ్మణి నిరవద్యే కల్యాణైకతానేఽవిద్యాదిదోషగన్ధాభావశ్చ, అతో జీవ సామానాధికరణ్యమపి విశేషణభూతాజ్జీవాదన్యత్వమేవాపాదయతీతి విజ్ఞానమయాజ్జీవాదన్య ఏవానన్దమయః పరమాత్మా.

ఇట్లచిత్తుతో గూడియుండునట్టి జీవుడు పరమాత్మకు శరీరభూతుడై పరమాత్మకు ప్రకారమగుటచే జీవుని నిర్దేశించుటకై ప్రయోగింపబడు అహమ్ = నేను, త్వమ్ = నీవు నీ మొదలగు శబ్దములును పరమాత్మనే తెల్పునవని 'తత్త్వమసి' అనుచోట నుండు సామానాధికరణ్యముచే గ్రహింపబడుచున్నది. ఇట్లు జీవుడు శరీరరూపముగ పరమాత్మతో సంబంధించియున్నంతమాత్రమున, జీవుని ధర్మములు పరమాత్మకు అంటవు. ఉదా:- మన శరీరగతమగు బాల్యయౌవనస్థవిరత్వాదిధర్మములు జీవుని అంటనట్లే ప్రకృతముననను నెరుగునది. కావున 'తత్త్వమసి' తత్, త్వమ్, అసి అను సామానాధికరణ్య వాక్యముననుండు తత్ శబ్దము జగత్కారణమును, సత్యసంకల్పమును, సమస్తకళ్యాణగుణాకరమును, నిరస్తనిఖిలహేయగంధమునగు పరమాత్మను తెల్పునది. ఇందలి త్వమ్ శబ్దము శరీరయుక్తుడగు జీవుని శరీరముగాగల పరమాత్మనే తెల్పునది. కావు నీ పైన చెప్పినట్లు ఈ వాక్యముయొక్క అర్థమును గొనుటచే నిచట నుండు సామానాధికరణ్యము ముఖ్యార్థము కలది యగును. ప్రకరణవిరోధమున్ను లేదు శ్రుతులలో దేనితోను విరోధించదు. దోషరహితమును, కళ్యాణైకతానమునగు బ్రహ్మమునందు అవిద్యాదోషములు లేశమున్ను లేవని సిద్ధించును. కావున పరమాత్మకు జీవునితోనైక్యము జెప్పియుండుటయును, విశేషణభూతుడగు జీవునికంటెను పరమాత్మవేరైన వాడనియే నిరూపించునుగాన ప్రకృతమున విజ్ఞానమయుడగు జీవునికంటె ఆనందమయుడగు పరమాత్మ వేరైనవాడేయని సిద్ధించుచున్నది.

యదుక్తమ్- 'తస్యైష ఏవ శారీర ఆత్మేత్యానన్దమయస్య శారీరత్వశ్రవణాజ్జీవాదన్యత్వం న సమ్భవతీ'తి, తదయుక్తమ్; అస్మిన్ ప్రకరణే సర్వత్ర 'తస్యైష ఏవ శారీర ఆత్మా, యః పూర్వస్యే'తి పరమాత్మన ఏవ శారీరాత్మత్వాభిధానాత్. కథమ్? 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సమ్భూత' ఇత్యాకాశాదిస్రుజ్యవర్గస్య పరమకారణత్వేన ప్రజ్ఞాతజీవవ్యతిరేకస్య పరస్య బ్రహ్మణ ఆత్మత్వేన వ్యపదేశాత్తద్వ్యతిరిక్తాకాశాదీనామన్నమయపర్యన్తానాం తచ్ఛరీరత్వమవగమ్యతే. 'యస్య పృథివీ శరీరం యస్యాపశ్శరీరం, యస్య తేజశ్శరీరం, యస్య వాయుశ్శరీరం, యస్యాకాశశ్శరీరం, యస్యాక్షరం శరీరం, యస్య మృత్యుశ్శరీరం ఏష సర్వభూతాన్తరాత్మాఽపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' ఇతి సుబాలశ్రుత్యా సర్వతత్త్వానాం పరమాత్మశరీరత్వం

స్పష్టమభిధీయతే. అతః 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఇత్యత్రైవాన్నమయస్య పరమాత్మైవ శారీర ఆత్మేత్యవగతః. ప్రాణమయం ప్రకృత్యాహ- 'తస్యైష ఏవ శారీర ఆత్మా, యః పూర్వస్యే'తి. పూర్వస్యాన్నమయస్య యః శారీర ఆత్మా శ్రుత్యన్తరసిద్ధః పరమ కారణభూతః పరమాత్మా, స ఏవ తస్య ప్రాణమయస్యాపి శారీర ఆత్మేత్యర్థః. ఏవం మనోమయవిజ్ఞానమయయోర్ద్రష్టవ్యమ్. ఆనన్దమయే తు ఏష ఏవేతి నిర్దేశస్తస్యానన్యాత్మత్వం దర్శయితుమ్. తత్కథమ్? విజ్ఞానమయస్యాపి పూర్వోక్తయా నీత్యా పరమాత్మైవ శారీర ఆత్మేత్యవగతః. ఏవం సతి విజ్ఞానమయస్య యశ్శారీర ఆత్మా స ఏవ ఆనన్దమయస్యాపి శారీర ఆత్మేత్యుక్తే ఆనన్దమయస్య అభ్యాసావగతపరమాత్మభావస్య పరమాత్మనస్స్వయమేవాత్మేత్యవగమ్యతే. ఏవఞ్చ స్వవ్యతిరిక్తం చేతనాచేతనవస్తుజాతం స్వశరీరమితి స ఏవ నిరుపాధికశ్శారీర ఆత్మా. అత ఏవేదం పరం బ్రహ్మాధికృత్య ప్రవృత్తం శాస్త్రం శారీరకమిత్యభియుక్తైరభిధీయతే. అతో విజ్ఞానమయాజ్జీవాదన్య ఏవ పరమాత్మా ఆనన్దమయః. 13.

ఐనచో, శ్రుతియందు 'తస్యైష శారీర ఆత్మా' (తై.ఆ.3) అనుచోట ఆనందమయుడు శరీరాత్మగా (శరీరముతో సంబంధించియుండు ఆత్మగా)చెప్పబడినందున ఆనందమయుడు జీవునికంటె వేరైనవాడగుట అసంభవమని పూర్వపక్షి వాదించెనుగాని యది అయుక్తము. ఏలనన, నీ ప్రకరణమున అన్నిచోట్లను, 'తస్యైష శారీర ఆత్మా యః పూర్వస్య' అని యిట్లు పరమాత్మయే శారీరాత్మగా జెప్పబడుచున్నాడు. అది యెట్లనిన, 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః' అను వాక్యమున ఆకాశాదిసృజ్యవర్గమునకు పరమకారణముగా జెప్పబడినట్టియు, జీవునికంటెను వేరైనవాడునగు పరబ్రహ్మము ఆత్మగా పేర్కొనబడుటచే తక్కినవన్నియును అనగా ఆకాశము మొదలు అన్నమయము వరకును శ్రుతియందు జెప్పినవన్నియును నట్టి పరబ్రహ్మమునకు శరీరభూతములైనవని తెలియుచున్నది. మరియు 'యస్య పృథివీ శరీరం, యస్యాపశ్శరీరం, యస్య తేజశ్శరీరం, యస్య వాయుశ్శరీరం, యస్యాకాశశ్శరీరం, యస్యాక్షరం శరీరం, యస్య మృత్యుశ్శరీరం, ఏష సర్వభూతాన్తరాత్మాऽపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' (సుబా.7) ఎవనికి పృథివి, ఉదకము, అగ్ని, వాయువు, ఆకాశము, జీవుడు, మృత్యువు, శరీరములో, ఈతడన్ని భూతములకు నంతరాత్మ, అపహతపాప్ముడు, స్వయంప్రకాశుడు, దేవుడునగు నొక్క నారాయణుడు అను సుబాలోపనిషద్వాక్యము తత్త్వములన్నియును పరమాత్మయొక్క శరీరములేయనెడి విషయమును స్పష్టమొనర్చుచున్నది. కావున 'తస్మాద్వా ఏతస్మాదాత్మనః' (సుబా.7) అనుచోట అన్నమయునికి పరమాత్మయే శారీరాత్మయని తెల్పబడెను. ప్రాణమయునిగూర్చి చెప్పునప్పుడు 'తస్యైష ఏవ శారీర ఆత్మా యః పూర్వస్య' ఎవడు పూర్వపుదానికి శారీరాత్మయో, వాడే దీనికిని శారీరాత్మయని చదువబడెను. అనగా పూర్వము చెప్పబడిన అన్నమయునికి ఎవడు శారీరాత్మగాను శ్రుత్యంతరమువలన తెల్పబడినాడో, ఆపరమకారణుడగు పరమాత్మయే యీ ప్రాణమయునికిని శారీరాత్మయని యర్థము. ఇట్లే మనోమయవిజ్ఞానమయుల విషయమునను నెఱుగునది. ఆనందమయునిగూర్చి చదువునప్పుడు ఏష ఏవ = ఈతడే యని చెప్పుట యీతనికి వేరొకడు ఆత్మకాదని తెల్పుటకే యని యెఱుగునది. అదెట్లనిన, పైనజెప్పినట్లు విజ్ఞానమయునికి పరమాత్మయే శారీరాత్మగా తెలియుచున్నాడు. ఇట్లుండ, విజ్ఞానమయునికి యెవడు శారీరాత్మయో, వాడే ఆనందమయునికిని శారీరాత్మయని చెప్పినపుడు, ఆనందముయొక్క నూరునూరు రెట్లుగ గుణింపునుబట్టి ఆనందమయుడనగా పరమాత్మయని తెల్పియుండుటచే, పరమాత్మ స్వయముగ తనకుతానే యాత్మయని తెలియుచున్నది. ఇట్లు తనకంటె వేరైనదగు చేతనాచేతన వస్తుసముదాయమును తనకు శరీరముగ కల్గియుండుటచే పరమాత్మయే, వేరొక యుపాధి నిమిత్తము లేక, శారీరాత్మ (శరీరసంబంధముగల ఆత్మ) యనిపించుకొనుచున్నాడు. కావునవే యిట్లు పరబ్రహ్మమును తెల్పుటకై ప్రవర్తించిన వేదాన్తశాస్త్రమును శారీరకమీమాంసయని చెప్పుదురు. కావున విజ్ఞానమయుడగు జీవునికంటెను ఆనందమయుడగు పరమాత్మ వేరని సిద్ధము.

ఆహ- నాయమానన్దమయో జీవాదన్యః, వికారశబ్దస్య మయట్ప్రత్యయస్య శ్రవణాత్. 'మయడ్వైతయోరితి' ప్రకృత్య 'నిత్యం వృద్ధశరాదిభ్య' ఇతి వికారార్థే మయట్స్మర్యతే. వృద్ధశ్చాయమానన్దశబ్దః. నను ప్రాచుర్యేఽపి మయడస్తి 'తత్ప్రకృతవచనే మయడి'తి స్మృతేః; యథా 'అన్నమయో యజ్ఞ' ఇతి; స ఏవాయం భవిష్యతి. నైవమ్, అన్నమయ ఇత్యుపక్రమే వికారార్థత్వం దృష్టమ్, అత ఔచిత్యాదస్యాపి వికారార్థత్వమేవ యుక్తమ్; కిఞ్చ, ప్రాచుర్యార్థత్వేఽపి జీవాదన్యత్వం న సిద్ధ్యతి. తథాహి- ఆనన్దప్రచుర ఇత్యుక్తే దుఃఖమిశ్రత్వమవర్జనీయమ్; ఆనన్దస్య హి ప్రాచుర్యం దుఃఖస్యాల్పత్వమవగమయతి. దుఃఖమిశ్రత్వమేవ హి జీవత్వమ్. అత ఔచిత్యప్రాప్తవికారార్థత్వమేవ యుక్తమ్. కిం చ, లోకే మృన్మయం హిరణ్మయం దారుమయమిత్యాదిషు, వేదే చ 'పర్ణమయీ జుహూః', 'శమీమయ్యస్స్రుచః', 'దర్భమయీ రశనా' ఇత్యాదిషు మయటో వికారార్థే ప్రయోగబాహుల్యాత్ స ఏవ ప్రథమతరం ధియమధిరోహతి. జీవస్య చ ఆనన్దవికారత్వమస్త్యేవ; తస్య స్వత ఆనన్దరూపస్య సతస్సంసారిత్వావస్థా తద్వికార ఏవేతి. అతో వికారవాచినో మయట్ప్రత్యయస్య శ్రవణాదానన్దమయో జీవాదనతిరిక్త ఇతి; తదేతదనుభాష్య పరిహరతి.

శంక- ఈ ఆనందమయుడు జీవునికంటెను వేఱైనవాడుకాడు. ఏలనన, 'ఆనందమయః' (ఆనంద-మయట్) అనుచోట, మయట్ ప్రత్యయము వికారమును తెల్పునది. ఏలనన, వ్యాకరణశాస్త్రమున 'మయడ్వైతయోః' (అష్టా.4-3-143) అని మొదలిడి 'నిత్యం వృద్ధశరాదిభ్యః' (అష్టా.4-3-144) అను సూత్రమున వృద్ధసంజ్ఞగల శబ్దములకు వికారార్థమున మయట్ ప్రత్యయము విధింపబడుచున్నది. ఈ ఆనందశబ్దమున్ను వృద్ధసంజ్ఞకలది యేకదా!

సమాధానము- ప్రాచుర్యార్థమునగూడ 'మయట్' ప్రత్యయము కలదు. 'తత్ప్రకృతవచనే మయట్' (అష్టా.5-4-21) అను సూత్రమున ప్రాచుర్యార్థమునను మయట్ ప్రత్యయమును విధించుచున్నది. ఉదా:- అన్నమయః యజ్ఞః = అన్నసమృద్ధిగల యజ్ఞము. ఇట్లే ఆనందమయ శబ్దమును గొనునది.

శంక- 'అన్నమయ' శబ్దము నిచట సాదృశ్యముగ గొనుట అయుక్తము. ఏలనన, శ్రుతియందు ప్రారంభమున 'మయట్' ప్రత్యయము వికారార్థముననే స్వీకరించినట్లు గన్పడుచున్నది. అట్లే ప్రకృతమునను గొనుట న్యాయము. కావున ఆనందమయశబ్దముననుండు 'మయట్' ప్రత్యయము వికారార్థమున గానబడుచున్నది. ఒకవేళ ఆనందమయ శబ్దముననుండు మయట్ ను ప్రాచుర్యార్థమునగొన్నను, ఆనందమయుడు జీవునికంటెను వేఱైనవాడని సిద్ధింపదు. ఎట్లన, ఆనందప్రచురుడన్నను, అందు దుఃఖమిశ్రత్వము తప్పకయుండును. ఆనందప్రచురుడను శబ్దము ఆనందమధికముగ కలదనియు దుఃఖము స్వల్పముగ కలదనియు గదా తెల్పును. జీవుడనగా దుఃఖమిశ్రితుడుగాన, ప్రకరణమునుబట్టి ప్రకృతమున ఆనందమయశబ్దమునందలి మయట్ ప్రత్యయమును వికారార్థమున గొనుట యుక్తము.

మరియు, మృన్మయం (మృత్తుతో చేయబడినది.) హిరణ్మయం (బంగరుతో చేయబడినది), దారుమయం (చెక్కతో చేయబడినది) ఇత్యాది లౌకిక శబ్దములయందును 'పర్ణమయీ జుహూః' (పర్ణముతో చేయబడిన జుహువు) 'శమీమయ్యః స్రుచః' (జమ్మితోచేయబడిన స్రుక్కులు) 'దర్భమయీ రశనా' (దర్భలతో చేయబడిన త్రాడు) ఇత్యాది వైదికశబ్దములందును మయట్ ప్రత్యయము వికారపరముగ తఱచు ప్రయోగింపబడుచున్నట్లు గన్పట్టుచుండుటచే వికారమే శీఘ్రముగ బుద్ధికి స్ఫురించును. జీవునికి ఆనంద వికారముకలదు. అతని స్వరూపము వాస్తవమునకు ఆనందమేయైనను, ఈ సాంసారికయవస్థయందు ఆనందవికారము మాత్రమే అతనికి కలదు. ఇట్లు మయట్ ప్రత్యయము వికారపరముగ కన్పడుచుండుటచే 'ఆనందమయః' అనుచో ఆనందవికారుడు అనెడి అర్థము గ్రహింపదగినది. కనుక ఆనందమయుడు జీవునికంటె వేరుకాడని శంకింపగా, అట్టి శంకను అనువదించి పరిహరించుటకై,

14. వికారశబ్దాన్నేతి చేన్న ప్రాచుర్యాత్. 1-1-14.

టీ:-వికారశబ్దాత్ = వికారార్థమునిచ్చు మయట్ ప్రత్యయముయొక్క ప్రయోగముండుటచే, న = ఆనందమయుడు పరమాత్మకాడు. ఇతిచేత్= ఇట్లన్నచో, న = అది సరికాదు. ఏలనన, ప్రాచుర్యాత్ = మయట్ ప్రత్యయము ప్రాచుర్యార్థమునను ప్రయోగింపబడినదిగ గన్పట్టుటచే.

తా:-ఆనందమయశబ్దముననుండు మయట్ ప్రత్యయమువికారార్థమును తెల్పునదగుటచే ఆనందమయుడనగా పరమాత్మ కాదంటివేని అది యుక్తముకాదు. ఏలననగా, ప్రాచుర్యార్థమునను మయట్ ప్రత్యయము ఉండవచ్చునుగదా!

నైతదుక్తమ్; కుతః? ప్రాచుర్యాత్- పరస్మిన్ బ్రహ్మణ్యానన్దప్రాచుర్యాత్. ప్రాచుర్యార్థే చ మయటస్సమ్భవాత్. ఏతదుక్తం భవతి-- శతగుణితోత్తర క్రమేణాభ్యస్యమానస్యానన్దస్య జీవాశ్రయత్వాసమ్భవాద్బ్రహ్మాశ్రయోఽయమానన్ద ఇతి నిశ్చితే సతి తస్మిన్ బ్రహ్మణి వికారాసమ్భవాత్ ప్రాచుర్యేఽపి మయడ్విధిసమ్భవాచ్చానన్దమయః పరంబ్రహ్మేతి. ఔచిత్యాత్ ప్రయోగప్రౌఢ్యా చ మయటో వికారార్థత్వమర్థవిరోధాన్న సమ్భవతి. కిఞ్చ ఔచిత్యం ప్రాణమయ ఏవ పరిత్యక్తమ్, తత్ర వికారార్థత్వాసమ్భవాత్. అతస్తత్ర పంచవృత్తేర్వాయోః ప్రాణవృత్తిమత్తామాత్రేణ ప్రాణమయత్వమ్, ప్రాణాపానాదిషు పఞ్చసు వృత్తిషు ప్రాణవృత్తేః ప్రాచుర్యాద్వా. న చ ప్రాచుర్యే మయట్ప్రత్యయస్య ప్రౌఢిర్నాస్తి, 'అన్నమయో యజ్ఞః', 'శకటమయీ యాత్రా' ఇత్యాదిషు దర్శనాత్.

మయట్ ప్రత్యయము వికారపరముగ గన్పడుచున్నది, కావున ఆనందమయుడనగా ఆనందవికారుడగు జీవుడని పూర్వపక్షి చెప్పునది అయుక్తము. ఏలనన, పరబ్రహ్మమునకు ఆనందప్రాచుర్యము కలదు. మరియు మయట్ ప్రత్యయము ప్రాచుర్యార్థమునగూడ ప్రయోగింపబడును. కావున ఆనందమయశబ్దము ఆనందప్రచురుడగు పరబ్రహ్మమునే తెల్పును. అదెట్లన, శ్రుతియందు మనుష్యానందము ముందుగ చెప్పబడి దానికంటె గంధర్వాదుల ఆనందములలో నొకటికంటెనొకటి శతగుణమధికమనితెల్పి పిమ్మట ప్రాజాపత్యానందమునకంటె బ్రహ్మానందము శతాధికమని చెప్పబడెను. ఇట్లు శతాధికముగ చెప్పబడిన నిరతిశయానందము జీవునియందుండుట యసంభవము. కావున నది పరబ్రహ్మమున నుండుట నిశ్చయము. పైనజెప్పినట్లు నిరతిశయానందయుక్తుడగు బ్రహ్మమున ఆనంద వికారముండ నేరనందున మయట్ ప్రత్యయము ప్రాచుర్యార్థముననై ఆనందమయః అను శబ్దము ఆనందప్రచురుడగు పరబ్రహ్మమునే తెల్పుచున్నది.

ప్రకరణమునుబట్టియు ప్రయోగప్రౌఢినిబట్టియు విచారింపగా మయట్ ప్రత్యయమునకు పూర్వపక్షి చెప్పినట్లు వికారపరమగు నర్థము విరోధించునుగాన నాయర్థము అయుక్తము.

ఎట్లన, ప్రాణమయశబ్దార్థమును తెల్పుకొన్న ప్రకరణమునుబట్టి మయట్ ప్రత్యయమునకు వికారపరమగు నర్థము వదలుకొనవలెను. ఎట్లన, ప్రాణమయమనగా (ప్రాణవికారము - ప్రాణముతో చేయబడినది.) అనెడి అర్థము కానేరదు. ఐతే పంచవృత్త్యాత్మకమగు వాయువు ప్రాణవృత్తికలదైన మాత్రమున గాని ప్రాణాపానాది పంచవృత్తులలో ప్రాణవృత్తి అధికమగుటవలన ప్రాణమయాత్మ ప్రాణమయుడను పేరుచే శ్రుతియందు వ్యవహరింపబడుచున్నాడు. మయట్ ప్రత్యయమునకు ప్రాచుర్యార్థము లేదనరాదు. 'అన్నమయో యజ్ఞః' (అన్నసమృద్ధిగల యజ్ఞము); 'శకట మయీ యాత్రా' (శకటసమృద్ధిగలయాత్ర) ఇత్యాదుల మయట్ ప్రత్యయము ప్రాచుర్యార్థమున కన్పట్టుచున్నదిగదా.

యదుక్తమానన్దప్రాచుర్యామల్పదుఃఖసద్భావమవగమయతీతి; తదసత్; తత్ప్రచురత్వం హి తత్ప్రభూతత్వమ్. తచ్చ ఇతరస్య సత్తాం నావగమయతి; అపి తు తస్యాల్పత్వం నివర్తయతి. ఇతరసద్భావాసద్భావౌ తు ప్రమాణాన్తరావసేయౌ; ఇహ చ ప్రమాణాన్తరేణ తదభావోఽవగమ్యతే 'అపహతపాప్మే'త్యాదినా. తత్రైతావదేవ వక్తవ్యమ్, బ్రహ్మానన్దస్య ప్రభూతత్వమన్యానన్ద స్యాల్పత్వమపేక్షత ఇతి. ఉచ్యతే చ తత్ 'స ఏకో మానుష ఆనన్ద' ఇత్యాదినా జీవానన్దాపేక్షయా బ్రహ్మానన్దో నిరతిశయదశాపన్నః ప్రభూత ఇతి.

'ఆనందమయః' ఆనంద ప్రచురుడు అనగా మిక్కిలి ఆనందముగలవాడని అర్థముగాన నట్టి ఆనందమయునియందు స్వల్పముగనైన దుఃఖముండుననెడి పూర్వపక్షి వాదము సరికాదు. ఆనందప్రచురుడనుటచే ఆనందేతరములు బ్రహ్మమునందు కలవనరాదు. అందలి ఆనందము స్వల్పముకాదనియు తెలియవచ్చును. ఆనందమయుడగు బ్రహ్మమునందు ఆనందేతరములగు దుఃఖాదులు కలవా? లేవా? అను విషయము ప్రమాణాంతరములచే నిశ్చయింపతగును. అపహతపాప్మేత్యాది ప్రమాణాంతరములు పరబ్రహ్మమునందు దుఃఖాదులులేవని తెల్పుచున్నవి. కనుక బ్రహ్మమునందానందాధిక్యము కలదనుట బ్రహ్మానందమధికమై ఇతరానందము స్వల్పభాగమగుటనుబట్టి అని యెరుగునది. కావుననే 'స ఏకో మానుష ఆనందః' ఇత్యాది శ్రుతివాక్యము మనుష్యాద్యానందమునుబట్టి చూడ బ్రహ్మానందము తనను మించిన దెద్దియును లేనిదగుటచే నధికమైనదనిగదా తెలియజేయుచున్నది.

యచ్చోక్తం జీవస్యానన్దవికారత్వం సమ్భవతీతి, తదపి నోపపద్యతే. జీవస్య జ్ఞానానన్దస్వరూపస్య కేనచిదాకారేణ మృద ఇవ ఘటాద్యాకారేణ పరిణామస్సకలశ్రుతిస్మృతిన్యాయవిరుద్ధః. సంసారదశాయాన్తు కర్మణా జ్ఞానానన్దౌ సఙ్కుచితావిత్యుపపాద యిష్యతే. అతశ్చానన్దమయో జీవాదన్యః పరం బ్రహ్మ. 14.

ఆనందవికారుడుగా నుండుట జీవునికి సంభవముగాన ఆనందమయశబ్దము జీవుని తెలియజేయునదని పూర్వపక్షి చేసినవాదము సరికాదు. ఏలనన, జీవుడు జ్ఞానానందస్వరూపుడు గదా. అట్టి ఇతడు ఏదొక ఆకారముచే మృత్తిక ఘటాద్యాకారముగా పరిణమించినట్లు పరబ్రహ్మమున పరిణామము శ్రుతిస్మృతిన్యాయవిరుద్ధము. జీవుడు జ్ఞానానందస్వరూపుడే యైననూ కర్మవశమున సంసారదశయందతని జ్ఞానానందములు సంకోచము కలవని ఇక మీద ప్రతిపాదింపబడును. పైన జూపిన హేతువులచే ఆనందమయుడు జీవుని కంటె వేరైన వాడగు పరబ్రహ్మమే యని ఎఱుగునది.

ఇతశ్చ జీవాదన్య ఆనన్దమయః పరంబ్రహ్మ--

అవ:-ఆనందమయుడు జీవునికంటె వేరైనవాడని పరమాత్మయేయని తెల్పునట్టి వేరొక హేతువును జూపుటకై-

15. తద్ధేతువ్యపదేశాచ్చ. 1-1-15.

టీ:-తద్ధేతువ్యపదేశాచ్చ = జీవులు ఆనందమునకు హేతువుగ జెప్పబడుటచే.

తా:- ఈ ఆనందమయుడు జీవులకానందమును కల్గజేయువాడుగ శ్రుతులందు చెప్పియుండుటచే ఆనందమయుడనగా జీవునికంటె వేరగు పరమాత్మయని స్పష్టము.

'కో హ్యేవాన్యాత్కః ప్రాణ్యాత్, యదేష ఆకాశ ఆనన్దో న స్యాత్, ఏష హ్యేవానన్దయాతి' ఇతి ఏష ఏవ జీవానానన్దయతీతి జీవానన్దహేతురయం వ్యపదిశ్యతే. అతశ్చానన్దయితవ్యాజ్జీవాదానన్దయితాఽయమన్య ఆనన్దమయః పరమాత్మేతి విజ్ఞాయతే. ఆనన్దమయ ఏవాత్ర ఆనన్దశబ్దేనోచ్యత ఇతి చానన్తరమేవ వక్ష్యతే.

'కో హ్యేవాన్యాత్కః ప్రాణ్యాత్ యదేష ఆకాశ ఆనందో న స్యాత్ ఏష హ్యేవానందయాతి' అను శ్రుతివాక్యము ఈఅపరిచ్ఛిన్నుడగు ఆనందమయుడులేనిచో నెవడు అపానప్రాణవ్యాపారమును జేయును? ఈ ఆనందమయుడే అందరికిని ఆనందమును కల్గజేయుచున్నాడనుటచే నీఆనందమయుడే సకలజీవులకానందము కల్గజేయువాడని తెల్పుచున్నది. అందుచే వాడీపైవాక్యమున జీవుల కానందమును కల్గజేసెడి కారణముగ తెలియుటచే ఆనందించెడి జీవులకంటె నానందింపజేయు ఆనందమయుడగు పరమాత్మ వేరైనవాడని తెలియుచున్నది.

ఈపైనుదహరింపబడిన శ్రుతియందలి ఆనందశబ్దము ఆనందమయపరమని ఇకపై తెల్పబడును.

ఇతశ్చ జీవాదన్య ఆనన్దమయః-

అవ:-జీవునికంటె ఆనందమయుడు వేరని తెల్పెడి మరొక హేతువును జూపుటకై-

16. మాన్త్రవర్ణికమేవ చ గీయతే. 1-1-16.

టీ:- మాన్త్రవర్ణికమేవ చ = మంత్రవర్ణమున చెప్పబడిన పరబ్రహ్మమే (ప్రకృతశ్రుతియందు ఆనందమయుడుగ) గీయతే = చెప్పబడుచున్నాడు.

తా:- 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' ఇత్యాది మంత్రవర్ణమునపరబ్రహ్మమేప్రకృత శ్రుతియందుచెప్పబడినఆనంద మయుడుగ చెప్పబడుచున్నాడు.

'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మేతి మన్త్రవర్ణోదితం బ్రహ్మైవానన్దమయ' ఇతి గీయతే. తచ్చ జీవస్వరూపాదన్యత్ పరంబ్రహ్మ. తథా హి-'బ్రహ్మవిదాప్నోతి పర'మితి జీవస్య ప్రాప్యతయా బ్రహ్మనిర్దిష్టమ్. 'తదేషాఽభ్యుక్తేతి, తద్బ్రహ్మ అభిముఖీకృత్య ప్రతిపాద్యతయా పరిగృహ్య ఋగేషా అధ్యేతృభిరుక్తా. బ్రాహ్మణోక్తస్యార్థస్య వైశద్యమనేన మన్త్రేణ క్రియత' ఇత్యర్థః. జీవస్యోపాసకస్య ప్రాప్యం బ్రహ్మ తస్మాద్విలక్షణమేవ. అనన్తరఞ్చ 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూత' ఇత్యారభ్య ఉత్తరోత్తరైః బ్రాహ్మణైర్మన్త్రైశ్చ తదేవ విశదీక్రియతే. అతో జీవాదన్య ఆనన్దమయః. 16.

'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' అను మంత్రవర్ణమున చెప్పబడిన బ్రహ్మమే ప్రకృతమున ఆనందమయుడుగ చెప్పబడుచున్నాడు. అచట చెప్పబడినవాడు జీవునికంటె వేరైన పరబ్రహ్మమేకదా! అదెట్లనిన, తరువాత 'బ్రహ్మవిదాప్నోతి పరం'శ్రుతివాక్యముఅట్టిమంత్రవర్ణప్రతిపాద్యుడగు బ్రహ్మమును జీవునికి ప్రాప్యునిగ నిర్దేశించుచున్నది.

'తదేషాభ్యుక్తా' (తైఆ.1)అనువాక్యము వేదాధ్యేతలట్టి బ్రహ్మమును ప్రతిపాదింప నిశ్చయించి ఈ ఋక్కును చెప్పిరని తెల్పబడుచున్నది. అనగా బ్రాహ్మణప్రతిపాదితార్థమునే మంత్రముగూడ విశదముగ చెప్పుచున్నదనుట. కావున ఉపాసకుడగు జీవునికి ప్రాప్యమగు బ్రహ్మము అట్టి ఉపాసకునికంటె విలక్షణమైనది. కనుకనే ఆపైన 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః'ఇత్యాది బ్రాహ్మణములును, మంత్రములున్ను బ్రహ్మముయొక్క వైలక్షణ్యమునే విశదపరచుచున్నవి. ఈ పైనదెల్పిన హేతువులచే ఆనందమయుడు జీవునికంటె వేరని యెఱుగుము.

అత్రాహ- యద్యప్యుపాసకాత్ ప్రాప్యస్య భేదేన భవితవ్యమ్, తథాపి న వస్త్వన్తరమ్ జీవాన్మాన్త్రవర్ణికం బ్రహ్మ, కిన్తు తస్యైవోపాసకస్య నిరస్తసమస్తావిద్యాగన్ధనిర్విశేషచిన్మాత్రైకరసం శుద్ధం స్వరూపం, తదేవ 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మే'తి మన్త్రేణ విశోధ్యతే. తదేవ చ 'యతో వాచో నివర్తన్తే. అప్రాప్య మనసా సహే'తి వాఙ్మనసాగోచరతయా నిర్విశేషమితి గమ్యతే. అతస్తదేవ మాన్త్రవర్ణికమితి తస్మాదనతిరిక్త ఆనన్దమయ ఇతి. అత ఉత్తరం పఠతి.

అవ:-ఉపాసకునికంటెను వానికి ప్రాప్యమగు పదార్థము భిన్నమేయైనను మంత్రవర్ణప్రతిపాదితమగు బ్రహ్మము ఉపాసకునికంటెను వేరగుమరొకపదార్థముకాదు. ఏలనన, అవిద్యయంతయును పోవుటచే నిర్విశేషచిన్మాత్రైక రసమై పరిశుద్ధమైన ఉపాసకుని స్వరూపమునే గదా 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' అను మంత్రము తెల్పుచున్నది. మరియు నిట్టి స్వరూపమునే 'యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ' అనుశ్రుతివాక్యము అవాఙ్మానసికముగ చెప్పెడి దానినే నిర్విశేషముగ తెల్పుచున్నది. ఈ హేతువులచే జీవునియొక్క పరిశుద్ధస్వరూపమే మంత్రవర్ణమున జెప్పియున్నట్లు తెలియుచున్నది. కావున మంత్రవర్ణమున చెప్పబడిన ఆనందమయుడు జీవునికంటె వేరైనవాడుకాదని సిద్ధమగుచున్నదని శంకింపగా ఆశంకను పరిహరించుటకై-

17. నేతరోఽనుపపత్తేః. 1-1-17.

టీ:- ఇతరః = బ్రహ్మేతరుడగు ముక్తజీవుడును, న= ఆనందమయుడుకాడు. (ఏలనన) అనుపపత్తేః = ముక్తునికి

నిరుపాధికమగు విపశ్చిత్త్వముండుట అసంభవమగుటవలన.

తా-ముక్తపురుషునికిన్ని నిరుపాధికమగు విపశ్చిత్త్వముండుట అసంభవమగుటచే, ఆనందమయుడనగా ముక్తపురుషుడున్నుకాదు.

పరమాత్మన ఇతరో జీవశబ్దాభిలప్యో ముక్తావస్థోఽపి న భవతి మాన్త్రవర్ణికః. కుతః? అనుపపత్తేః. తథావిధస్యాత్మనో నిరుపాధికం విపశ్చిత్త్వం నోపపద్యతే. ఇదమేవ హి నిరుపాధికం విపశ్చిత్త్వం 'సోఽకామయత బహు స్యాం ప్రజాయేయే'తి సత్యసఙ్కల్పత్వప్రదర్శనేన వివరిష్యతే. వివిధం పశ్యచ్చిత్త్వం హి విపశ్చిత్త్వం. 'పృషోదరాదిత్వాత్పశ్యచ్ఛబ్దావయవస్య యచ్ఛబ్దస్య లోపం కృత్వా వ్యుత్పాదితో విపశ్చిచ్ఛబ్దః' యద్యపి ముక్తస్య విపశ్చిత్త్వం సమ్భవతి, తథాఽపి తస్యైవాత్మనస్సంసారదశాయాం నిరుపాధికం అవిపశ్చిత్త్వమప్యస్తీతి విపశ్చిత్త్వం నోపపద్యతే. నిర్విశేషచిన్మాత్రతాపన్నస్య ముక్తస్య వివిధదర్శనాభావాత్సుతరాం విపశ్చిత్త్వం న సమ్భవతీతి న కేనాపి ప్రమాణేన నిర్విశేషం వస్తు ప్రతిపాద్యత ఇతి చ పూర్వమేవోక్తమ్. 'యతో వాచో నివర్తన్తే' ఇతి చ వాక్యం యది వాఙ్మనసయోః బ్రహ్మణో నివృత్తిమభిదధీత, న తతో నిర్విశేషతాం వస్తునోఽవగమయితుం శక్నుయాత్; అపి తు వాఙ్మనసయోస్తత్రాప్రమాణతాం వదేత్; తథా చ సతి తస్య తుచ్ఛత్వమేవాపద్యతే. 'బ్రహ్మవిదాప్నోతీ'త్యారభ్య బ్రహ్మణో విపశ్చిత్త్వం జగత్కారణత్వం, జ్ఞానానన్దైకతానతాం, ఇతరానన్ద్యిత్యానన్దయితృత్వం, కామాదేవ చిదచిదాత్మకస్య కృత్స్నస్య స్రష్టృత్వం, సృజ్య వర్గానుప్రవేశకృతతదాత్మకత్వం, భయాభయహేతుత్వం, వాయ్వాదిత్యాదీనాం ప్రశాసితృత్వం శతగుణితోత్తరక్రమేణ నిరతిశయానన్దత్వమన్యచ్చానేకం ప్రతిపాద్య వాఙ్మనసయోః బ్రహ్మణి ప్రవృత్త్యభావేన నిష్ప్రమాణకం బ్రహ్మేత్యుచ్యత ఇతి భ్రాన్తజల్పితమ్, 'యతో వాచో నివర్తన్తే' ఇతి యచ్ఛబ్దనిర్దిష్టమర్థం 'ఆనన్దం బ్రహ్మణో విద్వాని'త్యానన్దశబ్దేన ప్రతినిర్దిశ్య తస్య బ్రహ్మసమ్బన్ధిత్వం బ్రహ్మణ ఇతి వ్యతిరేకనిర్దేశేన ప్రతిపాద్య తదేవ వాఙ్మనసాగోచరం 'విద్వాని'తి తద్వేదనమభిదధద్వాక్యం జరద్గవాదివాక్యవదనర్థకం వాచ్యనన్తర్గతం చ స్యాత్.

పరమాత్మేతరుడగు జీవుడు ముక్తిని బొందినను అతడు మంత్రవర్ణమున జెప్పబడిన ఆనందమయుడు కానేరడు. ఏలనన, అట్టి ముక్తావస్థయందును జీవునికి స్వాభావికమగు విపశ్చిత్త్వముండుట అసంభవముకాదు. ఎట్లన 'సోఽకామయత బహు స్యాం ప్రజాయేయ' ఇత్యాది శ్రుతివాక్యము ఆ ఆనందమయుడు ప్రజాసృష్టికై తాననేకముగ నగుచున్నానని సంకల్పించెననియు నిట్లు చెప్పుచు ఆనందమయునియొక్క సత్యసంకల్పత్వమును జూపుటచే ఈతనికి స్వాభావికమగు విపశ్చిత్త్వమునుగదా వివరించుచున్నది. 'వివిధం పశ్యచ్చిత్త్వం' వివిధం = నానావిధములుగ పశ్యత్ = చూచుచుండు అనగా తెల్సుకొనుచుండు చిత్త్వం = జ్ఞానమును కల్గియుండుట అనెడి శబ్దవ్యుత్పత్తినిబట్టి నానావిధములగు పదార్థములను తెల్సుకొను జ్ఞానమును కల్గియుండుటకదా విపశ్చిత్త్వమనబడును. ఈ శబ్దము పృషోదరాదిగణపతితమగుటచే పశ్యత్ అనుచో యకారము లోపించుటచే 'వి-పశ్-చిత్త్వ-విపశ్చిత్త్వం' అను రూపము సిద్ధించుచున్నది. ముక్తపురుషుడు మోక్షావస్థయందు అట్టి విపశ్చిత్త్వముగలవాడైనను సంసార దశయందది లేకుండుటచే నతనికది స్వాభావికముకాదు. ముక్తుడు మోక్షావస్థయందు నిర్విశేషచిన్మాత్రుడగునని అద్వైతులు చెప్పుచున్నారు. కావున వారి మతప్రకారము ఆయవస్థయందతడు తెల్సుకొనవలసినదేదియు లేకుండుటచే విపశ్చిత్త్వమాతనికి ఎంతమాత్రముండదు. ఏప్రమాణముచేతను నిర్విశేషవస్తువును ప్రతిపాదించుట అశక్యమని ముందే చెప్పియుంటిమి. 'యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ' అను శ్రుతివాక్యము వాఙ్మనస్సులు బ్రహ్మమునుండి నివర్తించుచున్నవని చెప్పినను, అందుచే నది నిర్విశేషవస్తువును ప్రతిపాదింపనేరదు. అట్లుగాక ఆశ్రుతివాక్యము వాఙ్మనస్సులు బ్రహ్మమును తెలియు ప్రమాణములుగావన్నచో, కుందేటి కొమ్మువలెనే బ్రహ్మము తుచ్ఛమగును. అనగా బ్రహ్మము ప్రమాణప్రసిద్ధముకాదని చెప్పవలసివచ్చును. 'బ్రహ్మవిదాప్నోతి పరం' అని మొదలిడి బ్రహ్మము విపశ్చితమునియు జగత్కారణుడనియు, జ్ఞానానందైకస్వరూపుడనియు, ఇతరుల కానందమును గల్గించువాడనియు,

స్వసంకల్పమాత్రమున చిదచిదాత్మకమగు ఈ జగత్తునంతయు సృజించినవాడనియు, సృజింపబడినవానిలో అంతరాత్మగానుండువాడనియు భయాభయహేతువనియు, వాయువు ఆదిత్యుడు మొదలగువారిని నియమించువాడనియు ఆనందమును నూర్లరెట్లుగ గుణించినను నిరవధికానందము గలవాడనియు నిట్లనేకవిధములుగ జెప్పి, ఆపై వాఙ్మనస్సులకిట్టి బ్రహ్మమున ప్రవృత్తిలేదన్నచో బ్రహ్మము ప్రమాణప్రసిద్ధము కాదని తెల్పెడివనుట పిచ్చివానిమాటయగును.

మరియు, 'యతో వాచో నివర్తంతే' అను వాక్యమున 'యతః' అనెడి పదార్థమును 'ఆనందం బ్రహ్మణో విద్వాన్' అనెడి వాక్యమున ఆనందశబ్దముచే నిర్దేశించి అట్టి యానందము బ్రహ్మసంబంధమైనదని బ్రహ్మణః (బ్రహ్మముయొక్క) అను షష్ఠీవిభక్తిచే తెల్పి, వాఙ్మనస్సుల కగోచరమగు బ్రహ్మానందమును విద్వాన్ - తెల్సికొన్నవాడనుటచే నది నిరర్థకమగుటయేగాక అసంగతమున్ను నగును.

అతశ్శతగుణితోత్తరక్రమేణ బ్రహ్మానన్దస్యాతిశయేయత్తాం వక్తుముద్యమ్య తస్యేయత్తాయా అభావాదేవ వాఙ్మనసయోస్తతో నివృత్తిః 'యతో వాచో నివర్తన్తే' ఇత్యుచ్యతే. ఏవమియత్తారహితం బ్రహ్మణ ఆనన్దం విద్వాన్ కుతశ్చన న బిభేతీత్యుచ్యతే. కిఞ్చ- అస్య మాన్త్రవర్ణికస్య విపశ్చితః 'సోఽకామయతే'త్యారభ్య వక్ష్యమాణస్వసఙ్కల్పావక్లుప్తజగజ్జన్మస్థితిజగదన్తరాత్మత్వాదేర్ముక్తాత్మ స్వరూపాదన్యత్వం సుస్పష్టమేవ.

కావున వేదము బ్రహ్మానందపరిమితినిచెప్ప యత్నించి అది నిరవధికమగుటచే 'యతో వాచో నివర్తంతే' ఇత్యాది వాక్యములచే చెప్పుచున్నది. అట్టి బ్రహ్మానందమును చెప్పనలవికానిదని తెల్సుకొనిన విద్వాంసుడు అభయమును బొందుచున్నాడని 'ఆనందం బ్రహ్మణో విద్వాన్' అను వాక్యము తెల్పుచున్నది. మరియు నిట్లు మంత్రవర్ణమున విపశ్చిత్ అని చెప్పబడినవాడు 'సోఽకామయత' ఇత్యాద్యుత్తరవాక్యమున, తన సంకల్పమాత్రమున జగజ్జన్మస్థిత్యాదులను కల్గజేయుచు జగత్తున కంతర్యామిగ నున్నవాడని చెప్పుటచే అట్టి ఆనంద మయుడు ముక్తాత్మకంటె వేరైనవాడని విదితము.

ఇతశ్చోభయావస్థాత్ప్రత్యగాత్మనోఽన్య ఆనన్దమయః--

అవ:-ఇట్లీరెండవస్థలయందును ప్రత్యగాత్మకంటెను ఆనందమయుడు వేరైనవాడని తెల్పు హేత్వంతరములను జూపుటకై-

18. భేదవ్యపదేశాచ్చ 1-1-18.

టీ:-భేదవ్యపదేశాచ్చ = జీవుడు ఆనందమయునికంటె భిన్నుడని చెప్పుటవలన (ఆనందమయుడు జీవుడు కాడు.)

తా:-జీవుడానందమయునికంటె వేరైనవాడుగ శ్రుతియందు చెప్పబడుటచే భిన్నుడు.

'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశ' ఇత్యారభ్య మాన్త్రవర్ణికం బ్రహ్మవ్యక్షయద్వాక్యమన్నప్రాణమనోభ్య ఇవ జీవాదపి తస్య భేదం వ్యపదిశ్యతి- 'తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాత్, అన్యోఽన్తర ఆత్మాఽఽనన్దమయ' ఇతి. అతో జీవాద్భేదస్య వ్యపదేశాచ్చాయం మాన్త్రవర్ణిక ఆనన్దమయోఽన్య ఏవేతి జ్ఞాయతే.

'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః' అనుశ్రుతివాక్యము ఆ పరబ్రహ్మమునుండి ఆకాశము పుట్టినదని యిట్లు మంత్రవర్ణమున చెప్పబడిన పరమాత్మను వర్ణించుచు, ఆపై 'తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాదన్యోఽన్తర ఆత్మా ఆనందమయః' అను శ్రుతివాక్యమున ప్రాణముకంటెను మనసుకంటెను ఆనందమయుడువేరైనట్లు మంత్రవర్ణమున తెల్పినట్లు ఆనందమయుడు జీవునికంటెను వేరైనవాడని తెలియుచున్నాము.

ఇతశ్చ జీవాదన్యః-

అవ- ఆనందమయుడు జీవునికంటె వేరైనవాడని తెల్పు హేత్వంతరమును జూపుటకై-

19. కామాచ్చ నానుమానాపేక్షా. 1-1-19.

టీ:-కామాచ్చ = తన కోరికచేతనే జగత్తును సృజించినట్లు వేదమున చెప్పియున్నందున, అనుమానాపేక్షా = ఇతనికి జగత్సృష్టి విషయమున అచిత్సంయోగము యొక్క అపేక్ష, న = ఆవశ్యకముకాదు.

తా:- ఈ ఆనందమయుడు తన కోర్కెవలననే జగత్తును సృజించినట్లు శ్రుతియందు విన్పించుచున్నందున, నీతనికి జగత్సృష్టివిషయమున నచిత్సంబంధము అపేక్షితముకాదని తెలియుచున్నది.

జీవస్యావిద్యాపరవశస్య జగత్కారణత్వే హ్యవర్జనీయా అనుమానికప్రధానాది శబ్దాభిధేయాచిద్వస్తుసంసర్గాపేక్షా. తథైవ హి చతుర్ముఖాదీనాం కారణత్వమ్. ఇహ చ 'సోऽకామయత, బహు స్యాం ప్రజాయేయే'త్యచిత్సంసర్గరహితస్య స్వకామాదేవ విచిత్రచిదచిద్వస్తునస్సృష్టిః 'ఇదం సర్వమసృజత, యదిదం కిం చే'త్యామ్నాయతే. అతోऽస్యానన్దమయస్య జగత్సృజతో నానుమానికాచిద్వస్తుసంసర్గాపేక్షా ప్రతీయతే. తతశ్చ జీవాదన్య ఆనన్దమయః. 19.

అవిద్యాపరవశుడగు జీవుడు జగత్కారణమనుచో నతనికి అనుమానముచే తెల్పుకొనబడునట్టియు, ప్రధానాదిశబ్దములచే వ్యవహరింపబడునట్టి అచేతనపదార్థముతో సంబంధము ఆవశ్యకమగును. ఏలనన, అచేతన పదార్థముతో సంబంధించియుండుటచేగదా చతుర్ముఖాదులు జగత్కారణమనిపించుకొనుచుండిరి. ప్రస్తుతమున 'సోऽకామయత బహు స్యాం ప్రజాయేయ' అను శ్రుతివాక్యము ఆ పరబ్రహ్మము ప్రజాసృష్టికై అనేకముగ నగుదునని సంకల్పించెనని యారంభించి 'ఇదం సర్వమసృజత యదిదం కిఞ్చ' అను వాక్యమున, అతడీ సకలజగత్తును సృజించెను. అనుచు జగత్కారణుడగు ఆనందమయుడు అచిత్పదార్థసంబంధమెంతమాత్రమును లేకయే తనసంకల్పముచే నీ చిదచిద్రూపమగు జగత్తునంతను సృజించెనని తెలియజేయుచున్నది. కావున ఆనందమయునికి జగత్సృష్టియందు అచిత్సంబంధముతోనపేక్షలేనట్లు సిద్ధమగుటచే జీవునికంటెను వేరైనవాడుగ తెలియుచున్నాడు.

ఇతశ్చ --

అవ:-ఆనందమయుడు జీవునికంటెను వేరైనవాడని తెల్పెడి మరొకహేతువును చూపుటకై-

20. అస్మిన్నస్య చ తద్యోగం శాస్తి. 1-1-20.

టీ:-అస్మిన్ = ఈ ఆనందమయునియందు, అస్య = ఈజీవునికి, తద్యోగం ఆనందసంబంధమును, శాస్తి చ = శాస్త్రము తెల్పుచున్నదియును.

తా:-శాస్త్రము ఈ ఆనందమయునియందు ఈ జీవునికి ఆనందయోగమును తెల్పుచున్నది.

అస్మిన్ - ఆనన్దమయే. అస్య - జీవస్య. తద్యోగం- ఆనన్దయోగమ్. శాస్తి శాస్త్రం 'రసో వై సః రసం హ్యేవాయం లబ్ధ్వాऽऽనన్దీ భవతీ'తి రసశబ్దాభిధేయానన్దమయలాభాదయం జీవశబ్దాభిలపనీయ ఆనన్దీ భవతీత్యుచ్యమానే యల్లాభాద్య ఆనన్దీ భవతి స స ఏవేత్యనున్మత్తః కో బ్రవీతీత్యర్థః. ఏవమానన్దమయః పరంబ్రహ్మేతి నిశ్చితే సతి 'యదేష ఆకాశ ఆనన్దః' 'విజ్ఞానమానన్దం బ్రహ్మే'త్యాదిష్వానన్దశబ్దేనానన్దమయ ఏవ పరామృశ్యతే; యథా విజ్ఞానశబ్దేన విజ్ఞానమయః. అత ఏవ 'ఆనన్దం బ్రహ్మణో విద్వాని'తి వ్యతిరేకనిర్దేశః. అత ఏవ చ 'ఆనన్దమయమాత్మానముపసంక్రామతీ'తి ఫలనిర్దేశశ్చ. ఉత్తరే చానువాకే పూర్వానువాకోక్తానామన్నమయాదీనాం 'అన్నం బ్రహ్మేతి వ్యజానాత్', 'ప్రాణో బ్రహ్మేతి వ్యజానాత్', 'మనో బ్రహ్మేతి వ్యజానాత్', 'విజ్ఞానం బ్రహ్మేతి వ్యజానాత్' ఇతి ప్రతిపాదనాత్. 'ఆనన్దో బ్రహ్మేత్య'ప్యానన్దమయస్యైవ ప్రతిపాదనమితి విజ్ఞాయతే. తత ఏవ చ తత్రాపి 'ఆనన్దమయ మాత్మానముపసంక్రమ్యే'త్యుపసంహృతమ్. అతః ప్రధానశబ్దాభిలప్యాదర్థాన్తరభూతస్య పరస్య బ్రహ్మణో జీవశబ్దాభిలపనీయాదపి వస్తునోऽర్థాన్తరత్వం సిద్ధమ్. 20. (ఇతి ఆనన్దమయాధికరణమ్-6)

ఈ ఆనందమయునియందు జీవునికి ఆనందయోగమును శాస్త్రము విధించుచున్నది. ఏలనన, 'రసో వై సః రసం హ్యేవాయం లబ్ధ్వాऽऽనందీ భవతి' అను శ్రుతివాక్యము రసమనబడు ఆనందమయుని జీవుడుబొంది

ఆనందముగలవాడగునని చెప్పుచుండ, ఎవనివలన ఎవ్వనికి ఆనందము కల్గునో వాడేవీడని బుద్ధిమంతుడెవ్వడు చెప్పును?

ఇట్లానందమయుడనగా, పరబ్రహ్మమేయని నిశ్చయింపబడుటచే విజ్ఞాన శబ్దముచే విజ్ఞానమయుడు పరామర్శింపబడినట్లు 'యదేష ఆకాశ ఆనందః' అనియు, 'విజ్ఞానమానందం బ్రహ్మ' అనియు, నీ మొదలగు శ్రుతులయందు ఆనందశబ్దముచే ఆనందమయుడే పరామర్శింపబడుచున్నాడు. కావున నిట్లు ఆనందమయమన్నను ఆనందమయుడన్నను ఒక్కటియే యర్థమగుటచే 'ఆనందం బ్రహ్మణో విద్వాన్' అనుచో అతడానందమని చెప్పబడుచున్నాడు. మరియు అందువలననే 'ఆనందమయమాత్మానముపసంక్రామతి' అను ఫలవాక్యముగూడ జ్ఞానియగు పురుషుడు ఆనందమయుడనబడు ఆత్మను బొందుచున్నాడు. అనుచు నిట్టి ఆనందమయుని పొందుటయే మోక్షరూపమగు ఫలమని తెలియజేయుచున్నది.

వెనుకటి అనువాకమున చెప్పబడిన అన్నమయాదులు ఉత్తరానువాకమున 'అన్నం బ్రహ్మేతి వ్యజానాత్' అనియు 'ప్రాణో బ్రహ్మేతి వ్యజానాత్' అనియు 'మనో బ్రహ్మేతి వ్యజానాత్' అనియు 'విజ్ఞానం బ్రహ్మేతి వ్యజానాత్' అనియు నిట్లు అన్న,ప్రాణ,మనో, విజ్ఞానశబ్దములచే చెప్పబడునట్లు ఆనందో బ్రహ్మేతి అనుచోట ఆనందశబ్దముచే ఆనందమయుడే చెప్పబడుచున్నాడని తెలియుము. కావుననే ఆనందమయముపసంక్రమ్య ఇత్యాద్యుపసంహారవాక్యము ఆనందమయునే చెప్పుచున్నది. పైనదెల్పిన హేతువులచే ప్రకృతికంటె వేరైనవాడగుబ్రహ్మము జీవునికంటెను వేరైనవాడని సిద్ధమగుచున్నది. (ఆనందమయాధికరణము ముగిసెను.6.)

7. అన్తరధికరణమ్. 1-1-7

యద్యపి మన్దపుణ్యానాం జీవానాం కామాజ్జగత్సృష్టిరతిశయితానన్దయోగో భయాభయహేతుత్వమిత్యాది న సమ్భవతి. తథాపి విలక్షణపుణ్యానామాదిత్యేన్ద్రప్రజాపతిప్రభృతీనాం సమ్భవత్యేవేతీమామాశఙ్కాం నిరాకరోతి- -

అవ- అల్పపుణ్యులగు జీవులు సంకల్పమాత్రమున జగత్తును సృజించుటకును అత్యంతానందమును బొందుటకును నిగ్రహానుగ్రహముల జేయుటకున్ను సమర్థులు కాకపోవుట సంభవమే. అయినను ఎక్కువ పుణ్యవంతులగు ఆదిత్య, ఇంద్ర, ప్రజాపతి మొదలగువారట్టి కార్యము జేయుటకు సమర్థులే యని శంకింపగా నట్టి శంకను ఈ సూత్రముచే నిరాకరించు చున్నారు.

21. అన్తస్తద్ధర్మోపదేశాత్. 1-1-21.

టీ:-అంతః = అక్షి ఆదిత్య మధ్యనయున్నవాడు సర్వేశ్వరుడే, ఏలనన, తద్ధర్మోపదేశాత్ = పరమేశ్వరధర్మములు అతనికి ఉన్నట్లు చెప్పుటచే.

తా:-పరమాత్మ కసాధారణములగు అపహతపాప్మత్వాది ధర్మములు అక్షి ఆదిత్యమండలాంతర్వర్తియగు పురుషునికి ఉన్నట్లు చెప్పియుండుటచే అతడు పరమాత్మయైయుండవలెను.

ఇదమామ్నాయతే చ్ఛాన్దోగ్యే- 'య ఏషోఽన్తరాదిత్యే హిరణ్మయః పురుషో దృశ్యతే హిరణ్యశ్మశ్రుర్హిరణ్యకేశ ఆప్రణఖాత్సర్వ ఏవ సువర్ణః, తస్య యథా కప్యాసం పుణ్డరీకమేవమక్షిణీ తస్యోదితి నామ స ఏష సర్వేభ్యః పాప్మభ్య ఉదితః ఉదేతి హ వై సర్వేభ్యః పాప్మభ్యో య ఏవం వేద తస్యర్క్చ సామ చ గేష్ణౌ' ఇత్యధిదైవతమ్. 'అథాధ్యాత్మమ్ య ఏషోఽన్తరక్షిణి పురుషో దృశ్యతే సైవర్క్ తత్సామ తదుక్థ్యం తద్యజుస్తద్బ్రహ్మ తస్యైతస్య తదేవ రూపం యదముష్య రూపం యావముష్య గేష్ణౌ తౌ గేష్ణౌ యన్నామ తన్నామే'తి.

ఛందోగులు 'య ఏషోఽన్తరాదిత్యే హిరణ్మయః పురుషో దృశ్యతే హిరణ్యశ్మశ్రుః హిరణ్యకేశః ఆ ప్రణఖాత్ సర్వ ఏవ సువర్ణః తస్య యథా కప్యాసం పుండరీకమేవమక్షిణీ తస్యోదితి నామ స ఏష సర్వేభ్యః పాప్మభ్యః

ఉదితః ఉదేతి హ వై సర్వేభ్యః పాప్మభ్యో య ఏవం వేద తస్యర్క్చ సామ చ గేష్ణౌ' (ఛా.1-6-6) ఇత్యాది వాక్యమున బంగరు మీసములు కల్గియు, బంగరుతలవెంట్రుకలు కల్గియు, నఖాదిశరీరమంతయును సువర్ణచ్ఛాయ కల్గినట్టియు, దృఢమగు నాళమునందున్న తామరపూవువంటి కనులు గల్గిన, సూర్యమండలాంతర్వర్తియగు హిరణ్మయపురుషుడు ఉత్ అనునామము కలవాడు. ఇతడు సర్వపాపవిముక్తుడు. ఇతనినెవ్వడు ఉపాసించునో వాడు సర్వపాపవిముక్తుడు. ఈ విషయమును ఎవ్వడు తెల్సుకొనుచున్నాడో వాడును సర్వపాపములనుండి విముక్తుడగుచున్నాడు. అతనికి ఋగ్వేదము సామమున్ను గానవిశేషములు అని ఇట్లు అధిదైవతమున నతని స్వరూపమును వర్ణించి ఆపై అధ్యాత్మమున 'య ఏషోఽక్షిణి పురుషో దృశ్యతే సైవర్క్ తత్సామ తదుక్థ్యం తద్యయజుస్తద్బ్రహ్మ తస్యైతస్య తదేవ రూపం యదముష్య రూపం యావముష్య గేష్ణౌ తౌ గేష్ణౌ యన్నామ తన్నామ' అను వాక్యమున ఏ పురుషుడీనేత్రమధ్యమున గన్పట్టుచున్నాడో అతడే ఋగ్యజుస్సామశరీరుడును, ఉక్థశరీరుడునునగు పరమాత్మ. ఈతడు అధిదైవతోపాసనమున ఆదిత్యమండలమధ్యగతుడుగ ఉపాసింపబడెడి పురుషునియొక్క హిరణ్మయస్వరూపమును, స్తుతిరూపములగు ఋక్సామములును ఉత్ అనియు ఉద్గీథమనియు అభిధేయసంజ్ఞలున్ను కల్గియున్నవాడనియు ఇట్లు అధ్యాత్మవిషయమైన ఉపాసనమునున్ను పఠించుచున్నారు.

తత్ర సన్దిహ్యతే- కిమయమక్ష్యాదిత్యమణ్డలాన్తర్వర్తీ పురుషః పుణ్యోపచయనిమిత్తైశ్వర్యః ఆదిత్యాదిశబ్దాభిలప్యో జీవ ఏవ ఆహోస్విత్తదతిరిక్తః పరమాత్మేతి. కిం యుక్తమ్? ఉపచితపుణ్యో జీవ ఏవేతి. కుతః? సశరీరత్వశ్రవణాత్. శరీరసమ్బన్ధో హి జీవానామేవ సమ్భవతి. కర్మానుగుణప్రియాప్రియయోగాయ హి శరీరసమ్బన్ధః. అత ఏవ హి కర్మసమ్బన్ధరహితస్య మోక్షస్య ప్రాప్యత్వమశరీరత్వేనోచ్యతే. 'న హ వై సశరీరస్య సతః ప్రియాప్రియయోరపహతిరస్తి అశరీరం వావ సన్తం న ప్రియాప్రియే స్పృశత' ఇతి. సమ్భవతి చ పుణ్యాతిశయాత్ జ్ఞానాధిక్యం, శక్త్యాధిక్యం చ. అత ఏవ లోకకామేశత్వాది తస్యైవోపపద్యతే. తత ఏవ చోపాస్యత్వమ్, ఫలదాయిత్వమ్, పాపక్షపణకరత్వేన మోక్షోపయోగిత్వఞ్చ. మనుష్యేష్వప్యుపచితపుణ్యాః కేచిత్ జ్ఞానశక్త్యాదిభిరధికతరా దృశ్యన్తే. తతశ్చ సిద్ధగన్ధర్వాదయః. తతశ్చ దేవాః. తతశ్చేన్ద్రాదయః. అతో బ్రహ్మాదిష్వన్యతమ ఏవైకైకస్మిన్ కల్పే పుణ్యవిశేషైరేవమ్భూతమైశ్వర్యం ప్రాప్తో జగత్సృష్ట్యాద్యపి కరోతీతి జగత్కారణత్వజగదన్తరాత్మత్వాదివాక్యమస్మిన్నేవోపచిత పుణ్యవిశేషే సర్వజ్ఞే సర్వశక్తౌ వర్తతే. అతో న జీవాదతిరిక్తః పరమాత్మా నామ కశ్చిదస్తి. ఏవఞ్చ సతి 'అస్థూలమనణ్వహ్రస్వమి' త్యాదయో జీవాత్మనః స్వరూపాభిప్రాయా భవన్తి. మోక్షశాస్త్రాణ్యపి తత్స్వరూపతత్ప్రాప్త్యుపాయోపదేశపరాణీతి.

ఇచట నొక సంశయము కల్గుచున్నది.

సంశయము-ఇందు ఆదిత్యునిలోనను నేత్రమునందును నున్నట్లు చెప్పబడెడి పురుషుడు పుణ్యాతిశయమువలన ప్రాప్తించిన ఐశ్వర్యము గల్గి ఆదిత్యాది నామములచే పిలువబడు జీవుడేనా? లేక, జీవునికంటెను వేరైనవాడగు పరమాత్మయా?

పూర్వపక్షము-అతడు పుణ్యపరిపాకముగల జీవుడేయనుట యుక్తము. ఏలనన, అతడీతావున శరీరవంతునిగగదా చెప్పబడుచున్నాడు. శరీరసంబంధము జీవులకుండుట సంభవము. జీవులకు వారివారి కర్మానుసారము ప్రియాప్రియయోగమును అనగా ఇష్టానిష్టములను కల్గజేయుటకై శరీరమేర్పడుచున్నది. కనుకనే 'న హ వై సశరీరస్య సతః ప్రియాప్రియయోరపహతిరస్తి అశరీరం వా వ సంతం న ప్రియాప్రియే స్పృశతః' అను శ్రుతివాక్యమున్ను శరీరసంబంధము లేనివానిని సుఖదుఃఖములు బాధింపవు. ఐతే శరీరసంబంధముగలవానిని శరీరదుఃఖములు బాధించుచునే యుండుననుచు, కర్మసంబంధములేని మోక్షావస్థయనబడునది శరీరరాహిత్యముచే పొందదగినదని తెల్పుచున్నది. మరియు జీవుడున్ను పుణ్యాధిక్యమువలన నెక్కువ జ్ఞానముకలవాడును ఎక్కువ శక్తికలవాడును గావచ్చును. కావున ఈ పైశ్రుతివాక్యమున చెప్పబడినట్లు లోకకామత్వము లోకేశ్వరత్వము మొదలగునవిగూడ జీవునికే ఉపపన్నములు. ఈహేతువులచే ఉపాస్యుడును ఫలమునిచ్చువాడును పాపమును పోగొట్టి

మోక్షమును సహితము నిచ్చువాడును. జీవుడే గావచ్చును. మనుష్యులలోను మిక్కిలి పుణ్యాత్ములు కొందరు విలక్షణమగు జ్ఞానశక్త్యాదులనుబొంది మిక్కిలి గొప్పవారుగ కన్పడుచుండిరికదా! మరియు వారికంటె సిద్ధగంధర్వాదులును వారికంటె దేవతలును వారికంటె ఇంద్రాది లోకపాలకులును విలక్షణములైన జ్ఞానశక్త్యాదులను గల్గియుండిరి. బ్రహ్మము మొదలగు వీరలలో నెవ్వరైన నొకడు ఒక్కొక్కకల్పమున ఉత్కృష్టపుణ్యవిశేషముచే ఇట్టి ఐశ్వర్యమును పొంది జగత్సృష్ట్యాది కార్యములను జేయుచున్నారు. కావున జగదంతర్యామిత్వమును జగత్కారణమును తెల్పునట్టి ఈపైశ్రుతివాక్యమిట్టి పుణ్యాతిశయము గలవాడును సర్వజ్ఞుడును, సర్వశక్తుడునగు జీవునిగూర్చియే అట్లు చెప్పునది కావచ్చును. కావున జీవునికంటె వేరగు పరమాత్మయొకడులేడు. ఇట్లుండ, 'అస్థూలమనణ్వహ్రస్వం' స్థూలముకానిది, సూక్ష్మము కానిది, పొట్టిదికానిది, అనియు నీ మొదలగు శ్రుతులట్టి జీవుని స్వరూపమునే నిరూపించు చున్నవనియు, వేదాన్తశాస్త్రముగూడ నట్టి జీవోపాసనమునే విధించుచున్నదని చెప్పవచ్చుననిన,

ఏవం ప్రాప్తేఽభిధీయతే - 'అన్తస్తద్ధర్మోపదేశాత్' అన్తరాదిత్యేఽన్తరక్షిణి చ యః పురుషః ప్రతీయతే, స జీవాదన్యః పరమాత్మైవ. కుతః? తద్ధర్మోపదేశాత్.- జీవేష్వసమ్భవంస్తదతిరిక్తస్యైవ పరమాత్మనో ధర్మోఽయమపహతపాప్మత్వాదిః హి 'స ఏష సర్వేభ్యః పాప్మభ్య ఉదిత' ఇత్యాదినోపదిశ్యతే. అపహతపాప్మత్వం హ్యపహతకర్మత్వం కర్మవశ్యతాగన్ధరహితత్వమిత్యర్థః, కర్మాధీనసుఖదుఃఖభాగిత్వేన కర్మవశ్యా హి జీవాః. అతోఽపహతపాప్మత్వం జీవాదన్యస్య పరమాత్మన ఏవ ధర్మః. తత్పూర్వకం స్వరూపోపాదికం లోకకామేశత్వం సత్యసంకల్పత్వాదికం సర్వభూతాన్తరాత్మత్వాదికఞ్చ తస్యైవ ధర్మః. యథా హ- 'ఏష ఆత్మాఽపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకోఽవిఘత్సోఽపిపాసస్సత్యకామస్సత్యసంకల్ప' ఇతి. తథా 'ఏష సర్వభూతాన్తరాత్మాఽపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణ' ఇతి. 'సోఽకామయత బహు స్యాం ప్రజాయేయే'త్యాది సత్యసంకల్పత్వపూర్వకసమస్త చిదచిద్వస్తుసృష్టియోగః, నిరుపాధికభయాభయహేతుత్వం, వాఙ్మనసపరిమితికృతపరిచ్ఛేదరహితానవధికాతిశయానన్దయోగ ఇత్యాదయో కర్మసమ్పాద్యాస్స్వాభావికా ధర్మా జీవస్య న సమ్భవన్తి.

సిద్ధాన్తము-ఆదిత్యునిలోపలను అక్షియందును ఉన్నట్లు తెలియబడు పురుషుడు జీవుని కంటె వేరగు పరమాత్మయే ఏలనన, 'ఏష సర్వేభ్యః పాప్మభ్య ఉదితః' ఇత్యాది శ్రుతివాక్యము అట్టి పురుషుడు సర్వపాపములకు వెలుపల నున్నవాడును అనుటచే జీవునకుండుట కసంభవములున్ను పరమాత్మయందుమాత్రమే ఉండునట్టివియగు అపహతపాప్మత్వాదిగుణములు ఈ పైశ్రుతియందు చెప్పబడిన పురుషునకు కలవని తెల్పుచున్నది. అపహతపాప్ముడనగా అపహతకర్ముడనుట. అనగా నతడెంతమాత్రము పుణ్యపాపరూపమగు కర్మములకు వశ్యుడుగాడనుటగదా! ఐనచో పుణ్యపాపకర్మానుగుణముగ సుఖదుఃఖముల ననుభవించు వారగుటచే జీవులు కర్మవశ్యులుగాన అపహతపాప్ముడగుట జీవునికంటె వేరగుపరమాత్మయొక్క ధర్మమే.

మరియు నిట్టి అపహతపాప్మత్వమునుబట్టియుండెడి లోకకామత్వము, లోకేశత్వము సత్యసంకల్పత్వము, సర్వభూతాంతరాత్మత్వము మొదలగు స్వాభావికగుణములుగూడ పరమాత్మకు మాత్రమే సంభవములు. అట్లే 'ఏష ఆత్మాపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకో ఽవిజఘత్సోఽపిపాసస్సత్యకామస్సత్యసంకల్పః 'అనియు 'ఏష సర్వభూతాంతరాత్మాఽపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' అనియు, ఈమొదలగు శ్రుతివాక్యములు పైనదెల్పిన అపహతపాప్మత్వాది గుణములుగలవాడు నారాయణుడేయని తెల్పుచున్నవి. మరియు, 'సోఽకామయత బహు స్యాం ప్రజాయేయ' ఇత్యాది శ్రుతివాక్యమున చెప్పబడినట్లు సత్యసంకల్పపూర్వకముగ సకలచిదచిత్ప దార్థములను సృజించుటయు, ఉపాధిలేకనే నిగ్రహానుగ్రహహేతువగుటయు, ఇంద్రియములకు అగోచరుడగుటయు, నిరవధికానందయుక్తుడగుటయు మొదలగు కర్మచే సంపాదింపబడని స్వాభావికధర్మములు జీవుని యందుండుట ఎంతమాత్రమును సంభవముకాదు.

యత్తు - శరీరసమ్బన్ధాన్న జీవాతిరిక్త ఇత్యుక్తమ్- తదసత్. న హి సశరీరత్వం కర్మవశ్యతాం సాధయతి సత్యసంకల్ప స్యేచ్ఛయాఽపి శరీరసమ్బన్ధసమ్భవాత్. అథోచ్యేత- శరీరం నామ త్రిగుణాత్మకప్రకృతిపరిణామరూపభూతసజ్ఘాతః. తత్సమ్బన్ధ శ్చాపహతపాప్మనః సత్యసంకల్పస్య పురుషస్యేచ్ఛయా న సమ్భవతి, అపురుషార్థత్వాత్. కర్మవశ్యస్య తు స్వస్వరూపానభిజ్ఞస్య కర్మానుగుణఫలోపభోగాయాఽనిచ్ఛతోఽపి తత్సమ్బన్ధోఽవర్జనీయ ఇతి. స్యాదేతదేవమ్, యది గుణత్రయమయః ప్రాకృతోఽస్య దేహస్స్యాత్; స తు స్వాభిమతస్వానురూపోఽప్రాకృత ఏవేతి సర్వముపపన్నమ్.

ఆదిత్యమండలమున, నేత్రమున నుండు పురుషునికి రూపముకలదని శ్రుతిచెప్పుచున్నది. శరీరముకలవానికే రూపముండును. అట్టి శరీరము కర్మవశమున కల్గునుగాన నీపురుషుడు కర్మవశ్యుడగు జీవుడేయని పూర్వపక్షివాదించినది అయుక్తము. ఏలనన, ఈ పురుషుడు శరీరముగలవాడైన మాత్రమున కర్మవశ్యుడుగానక్కరలేదు. సత్యసంకల్పుడగు పరమాత్మ తనఇచ్ఛవలనగూడ శరీరమును గ్రహింపవచ్చును.

శంక-ఐనచో సత్త్వరజస్తమోగుణాత్మకమగు ప్రకృతిపరిమాణరూపమగు సంఘాతమేగదా, శరీరమనబడుచున్నది. ఇట్టి శరీరముతో సంబంధమును అపహతపాప్ముడు సత్యసంకల్పుడునగు సర్వేశ్వరుడు తానేకోరుట యసంభవము. ఇట్టి శరీరమాతనికెట్టి పురుషార్థమునుఇ్వాదు. కర్మవశ్యుడును స్వస్వరూపజ్ఞానరహితుడునునగు జీవుడట్టి శరీరము కోరకున్నను కర్మఫలభోగమునకై ఆతనికది తప్పకకల్గును.

సమాధానము-సర్వేశ్వరుడు త్రిగుణాత్మకమగు ప్రాకృతశరీరముగలవాడైనచో పైనజెప్పినట్లతనికి శరీరముతో సంబంధముండుట సంభవమేగాని అతని శరీరమట్టిదిగాదే. తనకిష్టమగు అప్రాకృతదివ్యదేహముకదా అతడు కల్గియున్నది? కావుననిచట దోషమేలేదు.

ఏతదుక్తం భవతి - పరస్యైవ బ్రహ్మణో నిఖిలహేయప్రత్యనీకానన్తజ్ఞానానన్దైకస్వరూపతయా సకలేతరవిలక్షణస్య స్వాభావికానవధికాతిశయాసంఖ్యేయకల్యాణగుణగణాశ్చ సన్తి. తద్వదేవ స్వాభిమతానురూపైకరూపాచిన్త్యదివ్యాద్భుతనిత్యనిరవద్య నిరతిశయౌజ్జ్వల్యసౌన్దర్యసౌగన్ధ్యసౌకుమార్యలావణ్యయౌవనాద్యనన్తగుణగణనిధిదివ్యరూపమపి స్వాభావికమస్తి. తదేవోపాసకాను గ్రహేణ తత్తత్ప్రతిపత్త్యనురూపసంస్థానం కరోత్యపారకారుణ్యసౌశీల్యవాత్సల్యౌదార్యజలనిధిర్నిరస్తనిఖిలహేయగన్ధోఽపహతపాప్మా పరమాత్మా పరంబ్రహ్మ పురుషోత్తమో నారాయణ ఇతి.

సర్వేశ్వరుడు చెడ్డ ఏమియులేనివాడై జ్ఞానానందైకస్వరూపుడగుటచే స్వేతరములగు సకల పదార్థములకంటె విలక్షణుడు. అతనికి స్వాభావికములగు లెక్కలేనన్ని నిరవధికాతిశయములగు కల్యాణగుణములు గలవు. అట్లే తనకిష్టమైన అనురూప,ఏకరూప, అచింత్యదివ్యాద్భుత,నిత్య,నిరవద్య,నిరతిశయౌజ్వల,సౌందర్య, సౌగంధ్య,సౌకుమార్య,లావణ్య, యౌవనాద్యనంతగుణములకు నిధియగు స్వాభావికదివ్యదేహమున్ను వానికి కలదు. అపార కారుణ్య,సౌశీల్య,వాత్సల్య,ఔదార్యసముద్రుడును నిరస్తనిఖిలహేయగంధుడును అపహతపాప్ముడును పరమాత్మ పరబ్రహ్మ పురుషోత్తముడునని వ్యవహరింపబడు నారాయణుడు ఉపాసకానుగ్రహమునకై వారివారి జ్ఞానమునకు తగినట్లు తాను స్వయముగ దివ్యదేహమును గ్రహించుచుండును. ఈ విషయమైన ప్రమాణములు.

'యతో వా ఇమాని భూతాని జాయన్తే' 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్' 'ఏకో హ వై నారాయణ ఆసీన్న బ్రహ్మా నేశాన' ఇత్యాదిషు నిఖిలజగదేకకారణతయాఽవగతస్య పరస్య బ్రహ్మణః 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ' 'విజ్ఞానమానన్దం బ్రహ్మేత్యా'దిష్వేవంభూతం స్వరూపమిత్యవగమ్యతే. 'నిర్గుణమ్' 'నిరఞ్జనమ్' 'అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకోఽవిజిఘత్సోఽపిపాసస్సత్యకామస్సత్యసఙ్కల్పః' 'న తస్య కార్యం కరణం చ విద్యతే న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే। పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ।। తమీశ్వరాణాం పరమం మహేశ్వరం తం దేవతానాం పరమం చ దైవతమ్।।' 'స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః' 'సర్వాణి రూపాణి విచిత్య ధీరః నామాని కృత్వాఽభివదన్యదాస్తే' 'వేదాహమేతం పురుషం మహాన్తమ్ ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్' 'సర్వే నిమేషా జజ్ఞిరే విద్యుతః

పురుషాదధీ'త్యాదిషు పరస్య బ్రహ్మణః ప్రాకృతహేయగుణాన్ ప్రాకృతహేయదేహసమ్బన్ధం తన్మూలకర్మవశ్యతాసమ్బన్ధం చ ప్రతిషిధ్య కల్యాణగుణాన్ కల్యాణరూపం చ వదన్తి.

'యతో వా ఇమాని భూతాని జాయన్తే' ఈ జగత్తుయొక్క సృష్టి,స్థితి,లయములను గల్గించువాడు బ్రహ్మయనియు, 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' సృష్టికి పూర్వమీజగత్తంతయు పరమాత్మయొక్కడుగనే యుం డెననియు, 'ఏకో హ వై నారాయణ ఆసీన్న బ్రహ్మా నేశానో నేమే ద్యావాపృథివీ' చతుర్ముఖబ్రహ్మయు, శివుడు, పృథివ్యంతరిక్షములేవియును లేనప్పుడు నారాయణుడొక్కడే నుండెననియు జెప్పుటచే పరబ్రహ్మము నిఖిలజగదేకకారణుడని తెలియుచున్నది. 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' వికారమును బొందని జ్ఞానసంకోచములేని అపరిచ్ఛిన్నమగు పరబ్రహ్మము అనియు 'విజ్ఞానమానందం బ్రహ్మ' జ్ఞానానందస్వరూపుడు బ్రహ్మమనియు నిర్గుణం అనుటచే హేయరహితుడనియు నిరంజనం అనుటచే వికారరహితుడనియు 'అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకోవిజఘత్సోఽపిపాసస్సత్యకామస్సత్యసంకల్పః' పరబ్రహ్మము పాప,జర,మరణ,శోక,రహితుడనియు సత్యకామసత్యసంకల్పములు కలవాడనియు, 'న తస్య కార్యం కరణం చ విద్యతే న తత్సమచాభ్యధికశ్చ దృశ్యతే । పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ' అను శ్రుతివాక్యము అట్టి బ్రహ్మమునకు ప్రాకృతశరీరమును ఇంద్రియములును లేవు. అతనితో సముడును అధికుడునులేడు, అతనికి నానావిధమై ఉత్కృష్టమగు శక్తియుగలదు. మరియు నతనికి స్వాభావికములగు బలక్రియలునుగలవు అనియు, 'తమీశ్వరాణాం పరమం మహేశ్వరం తం దైవతానాం పరమం చ దైవతం । స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః' అనుశ్రుతివాక్యము ఆ పరబ్రహ్మము శాసకులందరిలో గొప్ప శాసకుడు, దేవతలలో నధికుడగు దేవత, కారణభూతుడు ఇంద్రియాధ్యక్షులగు జీవులకధిపతి అతనిని పుట్టించువాడును అతనికధిపతియు నెవ్వడు లేదు, అనియు, 'సర్వాణి రూపాణి విచిన్త్య ధీరో నామాని కృత్వాభివదన్యదాస్తే' అనుశ్రుతివాక్యము, సర్వజ్ఞుడగు సర్వేశ్వరుడు సకలరూపములను ధ్యానించి నామములను గల్గజేసి వానితో పిల్చుచున్నాడనియు, 'వేదాహమేతం పురుషం మహాన్తం ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్' అను శ్రుతివాక్యము సూక్ష్మప్రకృతియొక్క స్పర్శము లేనివాడును, సూర్యునివలె ప్రకాశించువాడును అధికుడగు పురుషుని నేను ఉపాసించుచున్నాననియు, 'సర్వే నిమేషా జజ్ఞిరే విద్యుతః పురుషః' అను శ్రుతివాక్యము సకలకాలములును ఈ మెరుపువలె ప్రకాశించుచున్న పురుషునివలన బుట్టినవనియు పైన చెప్పినట్లు చెప్పుచు పరబ్రహ్మమునకు ప్రకృతిసంబంధములగు హేయగుణములను, ప్రకృతిసంబంధముచే హేయమగు దేహముతో సంబంధమును అందుచే కర్మవశ్యుడగుటయు ప్రతిషేధించి, అవి పరబ్రహ్మమునకు లేవని తెల్పి, అతనికి కళ్యాణగుణములును, కళ్యాణస్వరూపమున్ను కలదని తెల్పుచున్నవి.

తదిదం స్వాభావికమేవ రూపముపాసకానుగ్రహేణ తత్ప్రతిపత్త్యనుగుణాకారం దేవమనుష్యాదిసంస్థానం కరోతి స్వేచ్ఛయైవ పరమకారుణికో భగవాన్ తదిదమాహ శ్రుతిః 'అజాయమానో బహుధా విజాయత' ఇతి. స్మృతిశ్చ- 'అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపి సన్। ప్రకృతిం స్వామధిష్ఠాయ సమ్భవామ్యాత్మమాయయా।। పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామి'తి. సాధవో హ్యుపాసకాః. తత్పరిత్రాణమేవోద్దేశ్యమ్. అనుషఙ్గికస్తు దుష్కృతాం వినాశః సఙ్కల్పమాత్రేణాపి తదుపపత్తేః. ప్రకృతిం స్వామితి- ప్రకృతిః స్వభావః. స్వమేవ స్వభావమాస్థాయ- న సంసారిణాం స్వభావమిత్యర్థః. ఆత్మమాయయేతి- స్వసఙ్కల్పరూపేణ జ్ఞానేనేత్యర్థః. 'మాయా వయునం జ్ఞాన'మితి జ్ఞానపర్యాయమపి మాయాశబ్దం నైఘణ్టుకా అధీయతే. ఆహ చ భగవాన్ పరాశరః- 'సమస్తాశ్శక్తయశ్చైతా నృప యత్ర ప్రతిష్ఠితాః। తద్విశ్వరూపవైరూప్యం రూపమన్యద్ధరేర్మహత్।। సమస్తశక్తిరూపాణి తత్కరోతి జనేశ్వర। దేవతిర్యఙ్మనుష్యాఖ్యా చేష్టావన్తి స్వలీలయా। జగతాముపకారాయ న సా కర్మనిమిత్తజా।।' ఇతి. మహాభారతే చావతారరూపస్యాప్యప్రాకృతత్వముచ్యతే- 'న

భూతసఙ్ఘసంస్థానో దేహోఽస్య పరమాత్మన' ఇతి. అతః పరస్యైవ బ్రహ్మణ ఏవంరూపవత్త్వాదయమపి తస్యైవ ధర్మః. అత ఆదిత్యమణ్డలాక్ష్యధికరణఆదిత్యాదిజీవవ్యతిరిక్తః పరమాత్మైవ.

ఇది యీ పరబ్రహ్మముయొక్క స్వాభావికరూపము. పరమకారుణికుడగు భగవంతుడిట్టి స్వాభావికమగు రూపమును భక్తుల ననుగ్రహించుటకై వారివారి యుపాసనమునకనుగుణముగ దేవమనుష్యాద్యాకారములను తన యిచ్ఛచే గల్గజేయుచున్నాడు కనుకనే 'అజాయమానో బహుధా విజాయతే' అను శ్రుతివాక్యము, సర్వేశ్వరుడు కర్మవశమున జీవులవలె బుట్టనివాడైనను, భక్తుల ననుగ్రహించుటకై తన సంకల్పమువలన బుట్టుచున్నాడని చెప్పుచున్నది. శ్రీభగవద్గీతయు, 'అజోఽపి సన్నవ్యయాత్మా, భూతానామీశ్వరోఽపి సన్। ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా।। పరిత్రాణాయ సాధూనాం, వినాశాయ చ దుష్కృతాం। ధర్మసంస్థాపనార్థాయ, సంభవామి యుగే యుగే ।।' (భ.గీ.4-6,8) కర్మవశమునగల్గు పుట్టుకలేని వాడగుచు, నాశములేని స్వభావము గలవాడై భూతములకీశ్వరుడగు నా స్వభావము నధిష్ఠించి, నాసంకల్పముచే భక్తులను రక్షించుటకును దుష్టులను శిక్షించుటకును, ప్రతియుగమునను బుట్టుచున్నానని యిట్లు భగవానుడు స్వయముగ జెప్పియున్నాడు. పైశ్లోకమున సాధూనాం అనుచో నుపాసకులని యర్థము. అట్టి వారిని రక్షించుటయే భగవంతుని ముఖ్యోద్దేశ్యము. అందులకైఅవతరించి, సందర్భవశమున, దుష్టులనుగూడ శిక్షించుచున్నాడు. ఏలనన, స్వసంకల్పమాత్రముచేతనే శత్రువులు నశింతురు. 'ప్రకృతిం స్వాం' అనుటచే ప్రకృతియనగా స్వభావము. భగవంతుడు జీవులవలె కర్మవశ్యమగు స్వభావముతో జన్మింపక అపహతపాప్మత్వాది తనస్వభావముతో నవతరించుచున్నాడని తెలియునది. 'ఆత్మమాయయా' అనుచో, మాయయనగా జ్ఞానము అనగా సత్యసంకల్పము. మాయా వయునం జ్ఞానం అను నిఘంటువునగూడ మాయాశబ్దము జ్ఞానవాచకముగ చెప్పబడెను. అనగా భగవంతుడు తనకు స్వభావసిద్ధములగు అపహతపాప్మత్వాది గుణముల విడువకయే తన శుద్ధసత్త్వమయమగు రూపమును దేవమనుష్యాదులతో సమానమైన ఆకారముగలవానినిగ జేసి, తన సంకల్పముచే దేవాదిరూపముగలవాడై పుట్టుచున్నాడనియు, శ్రీవిష్ణుపురాణమున పరాశరులును, 'సమస్తాశ్శక్తయశ్చైతా నృప యత్ర ప్రతిష్ఠితాః। తద్విశ్వరూపవైరూప్యం రూపమన్యద్ధరేర్మహత్।।' (విపు.6-7-20) ఓరాజా! సర్వమునకు కారణభూతుడగు ఏపరబ్రహ్మముయొక్క రూపమునందీ కార్యగతములగు శక్తులన్నియునుగలవో, ఆ పరబ్రహ్మముయొక్క రూపము ఈ నానావిధరూపములకంటె విలక్షణమైనదనియు, వేరైనదనియు, గొప్పదనియును, 'సమస్తశక్తిరూపాణి, తత్కరోతి జనేశ్వర। దేవతిర్యఙ్మనుష్యాఖ్యా చేష్టావంతి స్వలీలయా।।'(వి.పు.6-7-71) ఓరాజా! అట్టి పరబ్రహ్మమే దేవమనుష్యాదిరూపములగు చేష్టలతో గూడియున్నట్టియు, సకలములగు శక్తులతో గూడుకొనియున్నట్టి శరీరములను తన లీలచే నొనర్చుచున్నాడు, అనగా నట్టి రూపముతో నవతరించుచున్నాడు. 'జగతాముపకారాయ న సా కర్మనిమిత్తజా ।' (భారతం) అతనియట్టి పుట్టుక జగదుపకారమునకుగా నైనదేగాని, కర్మవశమున గల్గునదిగాదు.

ఇట్లు చెప్పుచు భగవంతునకు స్వేచ్ఛాకారిత జన్మయు, రూపమును కలవని చెప్పుచున్నాడు. మరియు, 'న భూతసంఘసంస్థానో దేహోఽస్య పరమాత్మనః' అను శ్రీమహాభారతవచనముగూడ, నట్టి పరమాత్మయొక్క శరీరము పంచభూతముల సమూహముచే నిర్మింపబడినదికాదనుచు, భగవదవతార రూపమగు శరీరమునకు ప్రకృతితో సంబంధమొద్దియునులేదని తెల్పుచున్నది.

ఇట్లు భగవంతునకు అప్రాకృతదివ్యదేహమున్నట్లు తెలియుటచే 'య ఏషోఽన్తరాదిత్యే హిరణ్మయః' ఇత్యాది శ్రుతియందు జెప్పబడిన, శరీరధర్మములు పరబ్రహ్మమేయని యెఱుగునది. కావున [illegible] భగవంతున కిట్టి అప్రాకృత శరీరమున్నట్లు తెలియవచ్చుటచే 'య ఏషోఽన్తరాదిత్యే హిరణ్మయః' ఇత్యాది శ్రుతియందు జెప్పబడిన శరీర

ధర్మములు పరబ్రహ్మమేయని యెఱుగునది. కనుక నీ తావున ఆదిత్యమండలమునను అక్షియందును ఉన్నట్లు జెప్పబడినవాడు జీవునికంటె వేరైన పరమాత్మయే.

22. భేదవ్యపదేశాచ్చాన్యః. 2-1-22.

టీ:- భేదవ్యపదేశాచ్చ = జీవులకంటెను పరమాత్మవేరైనవాడని శ్రుతులందు చెప్పియున్నందునను, అన్యః = పరమాత్మ జీవులకంటె వేరైనవాడు.

తా:-ఆదిత్యాది జీవులకంటెను పరమాత్మ వేరైనవాడని శ్రుతులయందు చెప్పియున్నందునను, పరమాత్మ జీవులకంటెను వేరైనవాడు.

ఆదిత్యాదిజీవేభ్యో భేదో వ్యపదిశ్యతేఽస్య పరమాత్మనః 'య ఆదిత్యే తిష్ఠన్నాదిత్యాదన్తరో యమాదిత్యో న వేద యస్యాదిత్యశ్శరీరం య ఆదిత్యమన్తరో యమయతి' 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి' 'యోఽక్షరమన్తరే సఞ్చరన్యస్యాక్షరం శరీరమ్ యమక్షరం న వేద యో మృత్యుమన్తరే సఞ్చరన్ యస్య మృత్యుశ్శరీరమ్ యం మృత్యుర్న వేద ఏష సర్వభూతాన్తరాత్మాఽపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణ' ఇతి చాస్యాపహతపాప్మనః పరమాత్మనః సర్వాన్ జీవాన్ శరీరత్వేన వ్యపదిశ్య, తేషామన్తరాత్మత్వేనైనం వ్యపదిశతి. అతః సర్వేభ్యో హిరణ్యగర్భాదిజీవేభ్యోఽన్య ఏవ పరమాత్మేతి సిద్ధమ్. 22. (7. ఇతి అన్తరధికరణమ్.)

ఆదిత్యాది జీవులకంటె పరమాత్మ భిన్నుడని శ్రుతులు చెప్పుచున్నవి. ఏలనన, శ్రుతులు 'య ఆదిత్యే తిష్ఠన్నాదిత్యాదన్తరో యమాదిత్యో న వేద యస్యాదిత్యశ్శరీరం య ఆదిత్యమన్తరో యమయతి' ఏ పరమాత్మ ఆదిత్యునియందున్నవాడై వానిచే తెలియబడక, ఆదిత్యుని శరీరముగా గలవాడై, వానిలోననుండి, నియమించుచున్నాడో, అనియు, 'య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమంతరో యమయతి' ఎవడు ఆత్మయందుండి ఆత్మలోపలనున్నవాడై, ఆత్మచే తెలియబడక, ఆత్మను శరీరముగా కలవాడై, ఆత్మలోనుండి నియమించుచున్నాడో అనియు, 'యోఽక్షరమంతరే సంచరన్ యస్యాక్షరం శరీరం యమక్షరం న వేద' ఏపరమాత్మ అక్షరుని లోపల సంచరించుచు, అక్షరుని శరీరముగా గల్గియుండి, అక్షరునిచే తెల్సికొనబడక యున్నాడో, అనియు, 'యో మృత్యుమన్తరే సంచరన్ యస్య మృత్యుశ్శరీరం యం మృత్యుర్న వేద ఏష సర్వభూతాన్తరాత్మాఽపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' ఎవడు మృత్యువులో సంచరించుచు, మృత్యువును శరీరముగా గల్గి, మృత్యువుచే తెలియబడక యుండువాడో, వాడు సర్వాంతరాత్మయు అపహతపాప్ముడును, దివ్యుడును, భగవాను డొక్కడగు నారాయణుడు అనుచు, నట్టి అపహతపాప్ముడగు పరమాత్మను సకలజీవులును శరీరమనియు వానిలోనంతటను, పరమాత్మ అంతరాత్మగా నుండువాడనియు, ఆనగా నీతడు శరీరమనియు, తెల్పుచున్నవిగదా! ఈ హేతువులచే పరమాత్మ హిరణ్యగర్భాదులగు సకల జీవులకంటెను వేరైనవాడని సిద్ధము. (అంతరధికరణము ముగిసెను. 7.)

8. ఆకాశాధికరణమ్. 1-1-8

'యతో వా ఇమాని భూతాని జాయన్త' ఇతి జగత్కారణం బ్రహ్మ ఇత్యవగమ్యతే. కిం తజ్జగత్కారణమిత్యపేక్షాయాం 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' 'తత్తేజోఽసృజత' 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్' 'స ఇమాల్లోకానసృజత' 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూత' ఇతి సాధారణైశ్శబ్దైర్జగత్కారణే నిర్దిష్టే తల్లక్షణవిశేషానవగవిశేషరూపవిశేషార్థస్వభావాత్ప్రధానక్షేత్రజ్ఞాదివ్యతిరిక్తం బ్రహ్మేత్యుక్తమ్. ఇదానీమాకాశాది విశేషశబ్దైర్నిర్దిశ్య జగత్కారణత్వజగదైశ్వర్యాదివాదేఽప్యాకాశాదిశబ్దాభిధేయతయా ప్రసిద్ధచిదచిద్వస్తునోఽర్థాన్తరముక్తలక్షణమేవ బ్రహ్మేతి ప్రతిపాద్యతే. 'ఆకాశస్తల్లిఙ్గాది'త్యాదినా పాదశేషేణ.

అవ:-'యతో వా ఇమాని భూతాని జాయన్తే' (తై.బ్ర.1) ఇత్యాది శ్రుతులు బ్రహ్మము జగత్కారణమని తెల్పి, ఆబ్రహ్మమెట్టిదని ఆకాంక్షించి, 'సదేవ సోమ్య దమగ్రఆసీత్' ఇదంతయు సృష్టికి పూర్వము సత్తుగానుండెను.

అనియు, 'తత్తేజోఽసృజత' ఆసత్తు తేజస్సును సృజించెను. అనియు, 'ఆత్మా వా ఇదమగ్ర ఆసీత్' ఈ కన్పించెడి జగత్తు సృష్టికి పూర్వము ఆత్మగ నుండెను. అనియు, 'ఇమాన్ లోకాన్ అసృజత' ఆ పరమాత్మ యీలోకముల ను సృజించెను. అనియు, 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః' ఈ ఆత్మనుండియే ఆకాశము పుట్టెను. అనియు, నిట్టి వాక్యములచే నట్టి జగత్కారణమగు బ్రహ్మమిట్టిదను విషయమును సామాన్యముగ నిర్దేశించి, అపై యీ బ్రహ్మము ఈక్షణవిశేషమును, ఆనందవిశేషమును కలదియగుటచే నది సాంఖ్యులచే జగత్కారణముగ చెప్పబడెడి అచేతనమగు ప్రధానమునకంటెను, కర్మవశమున నెల్లప్పుడును దుఃఖభాగియగు జీవుని కంటెనున్ను వేరైనదని యింతకుముందే ప్రతిపాదింపబడెను. ఇప్పుడు మరికొన్ని సూక్తులయందు ఆకాశాదిశబ్దములచే నిర్దేశింపబడి జగత్కారణముగను జగదైశ్వర్యముకలదిగను చెప్పబడినదియు, ఆకాశాదినామములచే పిలువబడు నదియు, ప్రసిద్ధములగు చిదచిత్పదార్థములకంటె వేరైనదియు, ఇంతకుపూర్వము లక్షణముతో చెప్పబడిన బ్రహ్మమేయని 'ఆకాశస్తల్లింగాత్' అను సూత్రము మొదలు పాదాంతమువరకును ప్రతిపాదించుచున్నారు.

23. ఆకాశస్తల్లింగాత్. 1-1-23.

టీ:-ఆకాశః = ఛాందోగ్యమున జగదాధారముగ చదువబడిన ఆకాశము పరబ్రహ్మమే. ఏలనన, తల్లింగాత్ = పరబ్రహ్మముయొక్క ధర్మములు అచట చెప్పబడుటవలన.

తా:-ఛాందోగ్యమున ఆకాశశబ్దముచే జగదాధారముగ చెప్పబడినది పరబ్రహ్మమే. ఏలనన, ఆకాశమచట పరబ్రహ్మముయొక్క ధర్మములు గలదిగ చెప్పబడెనుగదా.

ఇదమామ్నాయతే ఛాన్దోగ్యే- 'అస్య లోకస్య కాగతిరితి ఆకాశ ఇతి హోవాచ సర్వాణి హవా ఇమాని భూతాన్యాకాశాదేవ సముత్పద్యన్తే ఆకాశం ప్రత్యస్తం యన్తి ఆకాశో హ్యేవైభ్యో జ్యాయానాకాశః పరాయణమి'తి. తత్ర సన్దేహః- కిం ప్రసిద్ధాకాశ ఏవాత్రాకాశశబ్దేనాభిధీయతే ఉతోక్తలక్షణమేవ బ్రహ్మేతి. కిం ప్రాప్తమ్? ప్రసిద్ధాకాశ ఇతి. కుతః? శబ్దైకసమధిగమ్యే వస్తుని య ఏవార్థో వ్యుత్పత్తిసిద్ధశబ్దేన ప్రతీయతే స ఏవ గ్రహీతవ్యః. అతః ప్రసిద్ధాకాశ ఏవ చరాచరభూతజాతస్య కృత్స్నస్య కారణమ్. అతస్తస్మాదనతిరిక్తం బ్రహ్మ. నన్వీక్షాపూర్వకసృష్ట్యాదిభిరచేతనాజీవాచ్చ వ్యతిరిక్తం బ్రహ్మేత్యుక్తమ్. సత్యముక్తమ్- అయుక్తం తు తత్. తథా హి- 'యతో వా ఇమాని భూతాని జాయన్తే తద్బ్రహ్మేత్యుక్తే, కుత ఇమాని భూతాని జాయన్త' ఇత్యాదివిశేషాపేక్షాయామ్ 'సర్వాణి హ వా ఇమాని భూతాన్యాకాశాదేవ సముత్పద్యన్త' ఇత్యాదినా విశేషప్రతీతేర్జగజ్జన్మాదికారణమాకాశ ఏవేతి నిశ్చితే సతి, 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీది'త్యాదిష్వపి సదాదిశబ్దాస్సాధారణాకారాస్తమేవ విశేషమాకాశమభిదధతి. 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీది'త్యాదిష్వాత్మశబ్దోఽపి తత్రైవ వర్తతే. తస్యాపి హి చేతనైకాన్తత్వం న సమ్భవతి. యథా మృదాత్మకో ఘట ఇతి. ఆప్నోతీత్యాత్మేతి వ్యుత్పత్త్యా సుతరామాకాశేఽప్యాత్మశబ్దో వర్తతే. అత ఏవమాకాశ ఏవ కారణం బ్రహ్మేతి నిశ్చితే సతీక్షణాదయస్తదనుగుణా గౌణా వర్ణనీయాః. యది హి సాధారణశబ్దైరేవ సదాదిభిః కారణమభ్యధాయిష్యత- ఈక్షణాద్యర్థానురోధేన చేతనవిశేష ఏవ కారణమితి నిరచేష్యత. ఆకాశశబ్దేన తు విశేష ఏవ నిశ్చిత ఇతి నార్థస్వాభావ్యాన్నిర్ణేతవ్యమస్తి. నను 'ఆత్మన ఆకాశస్సంభూత' ఇత్యాకాశస్యాపి కార్యత్వం ప్రతీయతే. సత్యమ్. సర్వేషామేవాకాశవాయ్వాదీనాం సూక్ష్మావస్థా స్థూలావస్థా చేత్యవస్థాద్వయమస్తి. తత్రాకాశస్య సూక్ష్మావస్థా కారణమ్. స్థూలావస్థా తు కార్యమ్ . 'ఆత్మన ఆకాశస్సమ్భూత' ఇతి స్వస్మాదేవ సూక్ష్మరూపాత్స్వయం స్థూలరూపస్సంభూత ఇత్యర్థః. 'సర్వాణి హవా ఇమాని భూతాన్యాకాశాదేవ సముత్పద్యన్త' ఇతి సర్వస్య జగత ఆకాశాదేవ ప్రభవాప్యయాదిశ్రవణాత్తదేవ హి కారణం బ్రహ్మేతి నిశ్చితమ్, యత ఏవం ప్రసిద్ధాకాశాదనతిరిక్తం బ్రహ్మ, అత ఏవ చ 'యదేష ఆకాశ ఆనన్దో న స్యాత్' 'ఆకాశో హవై నామరూపయోర్నిర్వహితే'త్యేవమాదినిర్దేశోఽప్యుపపన్నతరః. అతః ప్రసిద్ధాకాశాదనతిరిక్తం బ్రహ్మేతి.

ఛందోగులు 'అస్య లోకస్య కా గతిరితి ఆకాశ ఇతి హోవాచ సర్వాణి హ వా ఇమాని భూతాన్యాకాశాదేవ సముత్పద్యన్తే ఆకాశం ప్రత్యస్తం యన్తి, ఆకాశో హ్యేవైభ్యో జ్యాయానాకాశః పరాయణం' (ఛా.1-9-1) అనువాక్యమున ఈ లోకమునకెద్ది ఆధారమని ప్రశ్నించి, అది ఆకాశము, ఈ సకలభూతములును

ఆకాశమునుండియే ఉత్పన్నములై ఆకాశమునందే సంయుక్తములగుచున్నవి. ఈభూతములన్నిటికంటెను ఆకాశమే ఉత్కృష్టమైనది కనుక నదియే సర్వాధారమని ఉత్తరముమ పఠించుచున్నారు. ఇందొక సందియముకలదు.

సంశయము-ఈపై ఛాందోగ్యవాక్యమునందలి 'ఆకాశ' శబ్దము పంచభూతములలో నొకటిగ ప్రసిద్ధమగు భూతాకాశమును తెల్పునదియా? కాక జగత్కారణత్వాదిలక్షణయుక్తమగు పరబ్రహ్మమును తెల్పునదియా?

పూర్వపక్షము- ఇచట ఆకాశశబ్దము భూతాకాశమును తెల్పునదనుట యుక్తము. ఏలనన, శబ్దమునుండియే తెల్పుకొనవలసినదాని విషయమై అట్టి శబ్దము ఏపదార్థమును ఉత్పత్తి ద్వారా బుద్ధికి స్ఫురించునట్లు చేయుచున్నదో ఆ పదార్థమే ఆ శబ్దముచే తెల్పబడునదను న్యాయమునుబట్టి ఇచట ఆకాశ శబ్దము భూతాకాశమును తెల్పుననుట యుక్తము. కావున భూతాకాశమే చరాచరవస్తుసమూహరూపమగు నీ జగత్తునకు కారణమని ఈ పైశ్రుతి తెల్పుచున్నది. కనుక నిట్టి భూతాకాశమే బ్రహ్మము.

శంక-సంకల్పపూర్వకముగ సృష్టినొనర్చెనని శ్రుతులు చెప్పుటచే జగత్కారణమగు బ్రహ్మము అచేతనపదార్థమునకంటెను జీవునికంటెను వేరైనదని ఇంతకుముందే తెల్పబడెను గదా! ఇట్లుండ అచేతనమగు భూతాకాశమే జగత్కారణమగు బ్రహ్మమని ఎట్లు చెప్పదగును?

సమాధానము- ఇంతకుముందు చెప్పినది నిజమే. ఐనను, అదంతయును అయుక్తము. ఏలనన, శ్రుతులు 'యతో వా ఇమాని భూతాని జాయన్తే' ఇత్యాది వాక్యమున, నీ జగత్తుయొక్క జన్మ,స్థితి,లయములకు కారణభూతమైనది బ్రహ్మమని యిట్లు సామాన్యముగ బ్రహ్మమునుగూర్చి నిర్దేశించి, ఆపై యట్టి బ్రహ్మమెద్దియని ఆకాంక్షించుకొని, 'సర్వాణి హ వా ఇమాని భూతాన్యాకాశాదేవ సముత్పద్యన్తే' ఇత్యాది వాక్యమున అట్లు జగత్తుయొక్క జన్మస్థితిలయములకు హేతుభూతమైనది ఆకాశమని యిట్లు విశేషముగ తెల్పుచున్నవి. ఇట్లు జగజ్జన్మాదులకు కారణము ఆకాశమేయని నిశ్చయింపబడుచుండ, సామాన్యనిర్దేశముచే బ్రహ్మమును దెల్పునట్టి 'సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్' ఇత్యాది శ్రుతివాక్యములందలి సచ్ఛబ్దముమొదలగునవి సామాన్యముగ బ్రహ్మమును తెల్పునవియై, విశేషనిర్దేశముచే నీ యాకాశమును తెల్పుచున్నవి. 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్' అను శ్రుతియందలి 'ఆత్మ' శబ్దముగూడ ఆ యాకాశమునే జగత్కారణముగ దెల్పుచున్నది. ఆత్మశబ్దము చేతనపదార్థమును తెల్పునదిగదాయని శంకింపనక్కరలేదు. ఏలనన, నిది చేతనపదార్థమునే తెల్పుట యనెడి నియమములేదు. 'మృదాత్మకో ఘటః' అనుచోట నిది అచేతన పదార్థమునుగూడ బోధించుచున్నది. మరియు, 'ఆప్నోతీత్యాత్మా' అను ఆత్మశబ్దవ్యుత్పత్తినిబట్టి విచారించినచో వ్యాపించెడి పదార్థము ఆత్మయనబడుచున్నట్లు తెలియుచున్నది. ఈ హేతువుచేగూడ ఆత్మశబ్దము ఆకాశవాచకమేయని స్పష్టము. ఈ పైహేతువులచే ఆకాశమే జగత్కారణమగు బ్రహ్మమని నిశ్చితమగుటచే సృష్టివాక్యమునందు చెప్పబడిన ఈక్షణాదులు సందర్భానుగుణముగ గౌణములని తెలియదగును. సత్ మొదలగుశబ్దములచేమాత్రమే జగత్కారణము చెప్పబడుచున్నచో, నట్టి జగత్కారణము సంకల్పాదులతో కూడినదని శ్రుతులు చెప్పుచుండుటచే నది చేతనపదార్థమని నిశ్చయింపవచ్చును అట్టి శ్రుతులు జగత్కారణమును ఆకాశశబ్దముచేతను తెల్పుచుండుటచే దానిని ఈక్షణాదిశబ్దముల ముఖ్యార్థమునుబట్టి నిర్ణయించుట కవకాశములేదు.

శంక- ఐనచో, 'ఆత్మన ఆకాశస్సంభూతః' అను శ్రుతివాక్యము పరమాత్మనుండి ఆకాశము పుట్టుచున్నదని తెల్పుచున్నదే? అట్టి ఆకాశము జగత్కారణమెట్లగును?

సమాధానము- ఆకాశవాయ్వాది సమస్తపదార్థములకున్ను సూక్ష్మస్థూలావస్థలు రెండుగలవు. అందు సూక్ష్మావస్థయుక్తమగు ఆకాశము కారణము. స్థూలము కార్యము. ఇట్టికార్యకారణభావముచే 'ఆత్మన

ఆకాశస్సంభూతః' అనువాక్యము తెల్పుచున్నది. అనగా నీఆకాశము సూక్ష్మమగు తననుండియే స్థూలమగు తాను పుట్టుటున్నదనుట. ఏలనన, 'సర్వాణి హ వా ఇమాని భూతాని ఆకాశాదేవ సముత్పద్యంతే' ఈ సర్వభూతములు ఆకాశమునుండియే పుట్టుచున్నవనియు నిట్లు చెప్పుచు ఆకాశము సకలభూతముల జన్మస్థితిలయములకు హేతువని తెల్పుటచే నిట్లు సర్వకారణముగ చెప్పబడిన ఆకాశమే బ్రహ్మమని నిశ్చయింపబడెను. ఇట్లు ప్రసిద్ధమగు ఆకాశముకంటె బ్రహ్మము వేరుగానిదగుటచే 'యదేష ఆకాశ ఆనందో న స్యాత్', 'ఆకాశో హ వై నామరూపయోర్నిర్వహితా' ఇత్యాదివాక్యములందలి ఆకాశశబ్దము ప్రసిద్ధమగు భూతాకాశపరమేయగుట మిక్కిలి ఉపపన్నము. ఈ హేతువునిబట్టి భూతాకాశముకంటె బ్రహ్మము వేరుగాదని సిద్ధమగుచున్నదనిన,

ఏవం ప్రాప్తే బ్రూమః- 'ఆకాశస్తల్లిఙ్గాత్'. ఆకాశశబ్దాభిధేయః ప్రసిద్ధాకాశాదచేతనాదర్థాన్తరభూతో యథోక్తలక్షణః పరమాత్మైవ. కుతః? **తల్లిఙ్గాత్**- నిఖిలజగదేకకారణత్వమ్- సర్వస్మాజ్జ్యాయస్త్వం పరాయణత్వమిత్యాదీని పరమాత్మలిఙ్గాన్యుపలభ్యన్తే. నిఖిలకారణత్వం హ్యచిద్వస్తునః ప్రసిద్ధాకాశశబ్దాభిధేయస్య నోపపద్యతే. చేతనవస్తునస్తత్కార్యత్వాసమ్భవాత్. పరాయణత్వం చ చేతనానాం పరమప్రాప్యత్వమ్. తచ్చాచేతనస్య హేయస్య సకలపురుషార్థవిరోధినో న సమ్భవతి. సర్వస్మాజ్జ్యాయస్త్వం చ నిరుపాధికం సర్వైః కల్యాణగుణైస్సర్వేభ్యో నిరతిశయోత్కర్షః. తదప్యఃచితో నోత్పద్యతే.

సిద్ధాంతము- ఇది యుక్తముగాదు. ఛందోగులు శ్రుతియందు తెల్పబడిన అచేతన ఆకాశముకంటె వేరైనదియు, జగజ్జన్మాదులకు కారణమైన పరమాత్మయేయనియు, ఏలనన, పరమాత్మలక్షణములగు నిఖిలజగదేకకారణత్వము, సర్వపదార్థములకంటెను ఆధిక్యము, పరాయణత్వాదులు అట్టి ఆకాశమున (పరబ్రహ్మమున) కుండునవిగ చెప్పుచుండిరి. కాక భూతాకాశమే వివక్షితమగుచో నది అచేతనమగుటచే జగత్కారణమగుట యసంభవము, ఏలనన, చేతనాచేతనవిశిష్టమగు జగత్తునందలి చేతనపదార్థములును అచేతనమగు భూతాకాశము కారణమగుట అసంభవము. పరాయణుడనగా సకలచేతనులకు పరమప్రాప్యుడనుట. సకలచేతనులకు పరమప్రాప్యముగానుండుట అచేతనమును హేయమును సకలపురుషార్థవిరోధియునగు భూతాకాశమెట్లగును?

సకలపదార్థములకంటెను అధికుడగుట పరమాత్మకు స్వాభావికము. అది ఉపాధిచే కల్గినదికాదు. ఇతడు సకలకళ్యాణగుణుడగుటచే స్వేతరసకలపదార్థములకంటె నుత్కృష్టుడు. ఇట్టివాడు అచేతనమగు భూతాకాశమగుట యెట్లు సంభవము?

యదుక్తమ్ జగత్కారణవిశేషాకాఙ్క్షాయామాకాశశబ్దేన విశేషసమర్పణాదన్యత్సర్వం తదనురూపమేవ వర్ణనీయమితి తదయుక్తమ్; 'సర్వాణి హవా ఇమాని భూతాన్యాకాశాదేవ సముత్పద్యన్త ఇతి ప్రసిద్ధవన్నిర్దేశాత్' ప్రసిద్ధవన్నిర్దేశో హి ప్రమాణాన్తరప్రాప్తిమపేక్షతే. ప్రమాణాన్తరాణి చ 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీది'త్యేవమాదీన్యేవ వాక్యాని. తాని చ యథోదితప్రకారేణైవ బ్రహ్మ ప్రతిపాదయన్తీతి తత్ప్రతిపాదితం బ్రహ్మాకాశశబ్దేన ప్రసిద్ధవన్నిర్దిశ్యతే. సమ్భవతి చ పరస్య బ్రహ్మణః ప్రకాశకత్వాదాకాశశబ్దాభిధేయత్వమ్- ఆకాశతే ఆకాశయతి చేతి. కిఞ్చ అనేనాకాశశబ్దేన విశేషసమర్పణక్షమేణాపి చేతనాంశం ప్రత్యసంభావితకారణభావమచేతనవిశేషమభిదధానేన. 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయ' 'సోఽకామయత బహు స్యాం ప్రజాయేయే'త్యాదివాక్య(వి)శేషావధారితసార్వజ్ఞ్యసత్యసంకల్పత్వాది విశిష్టాపూర్వార్థప్రతిపాదనసమర్థవాక్యార్థాన్యథాకరణం న ప్రమాణపదవీమధిరోహతి. ఏవమపూర్వానన్తవిశేషణవిశిష్టాపూర్వార్థప్రతిపాదనసమర్థానేకవాక్యగతిసామాన్యం చైకేనానువాదస్వరూపేణా న్యథాకర్తుం న శక్యతే.

శ్రుతులు సామాన్యనిర్దేశముచే జగత్కారణమును ప్రతిపాదింపగ, అట్టి జగత్కారణమగు పదార్థమేది? యని విచారించగ, నది ఆకాశమని విశేషనిర్దేశముచే నీ శ్రుతియందు చెప్పబడెను. కావున భూతాకాశమే జగత్కారణము. ఇందుచే జగత్కారణప్రతిపాదకములగు శ్రుతివాక్యములన్నియు నీ అభిప్రాయానుగుణముగనే అర్థము చేయబడినవని ఇట్లు పూర్వపక్షి వాదించుట అయుక్తము. ఏలనన, 'సర్వాణి హ వా ఇమాని భూతాన్యాకాశాదేవ

సముత్పద్యంతే' అను శ్రుతివాక్యము ఆకాశమునుండి సకలభూతములు నుత్పన్నమగుచున్న వనుచు జగత్కారణమగు ఆకాశము నొక ప్రసిద్ధవస్తువునుగ చెప్పుచున్నది. ఇందుచే దీనికోక ప్రమాణాంతరప్రసిద్ధి కలదని తెలియుచున్నది. అవేవనగా, 'సదేవ సోమ్యఇదమగ్ర ఆసీత్' ఇత్యాదికారణవాక్యములే గావచ్చును. అవియే పైన చెప్పినట్లు బ్రహ్మమును జగత్కారణముగ చెప్పుచున్నవి. అట్లే శ్రుతులచే చెప్పబడిన బ్రహ్మమే 'అస్య లోకస్య కాగతిరితి ఆకాశ ఇతి హోవాచ'ఇత్యాదిశ్రుతియందు నాకాశశబ్దముచే నొక ప్రసిద్ధవస్తువుగ నిర్ణయింపబడుచున్నది. పరబ్రహ్మము నాకాశశబ్దముచే నిర్దేశించుట సంభవమే. ఎలనన, ఆకాశతే = తనకు తాను ప్రకాశించునదియనియు, ఆకాశయతి = అన్నిటిని ప్రకాశింపజేయునదనియు, నిట్టి శబ్దవ్యుత్పత్తులనుబట్టి శ్రుతియందాకాశ శబ్దముచే పరబ్రహ్మము వ్యవహరింపబడుచున్నది.

మరియు, నీ ఆకాశశబ్దము విశేషనిర్దేశముచే జగత్కారణమును తెల్పునదేయైనను, అది చేతనాచేతనవిశిష్టమగు నీ జగత్తునందలి చేతనవస్తువులకు కారణము కానేరదని అచేతనవస్తువుననగా భూతాకాశమును తెల్పుచున్నదనుచు 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయ' అనియు, 'సోఽకామయత బహు స్యాం ప్రజాయేయ' అనియు నిట్టివాక్యములు సర్వజ్ఞత్వ,సత్యసంకల్పత్వాదిగుణవిశిష్టమగు నొక అపూర్వపదార్థమును జగత్కారణముగ తెల్పగ, నట్టి శ్రుత్యర్థమునకు వ్యతిరిక్తముగ చెప్పుట ప్రమాణికముగాదు. ఇట్లనేకశ్రుతులు అపూర్వపదార్థము జగత్కారణమును ఐకకంఠ్యముగ చెప్పుచుండ వానికి విరుద్ధమగు నర్థమును బోధించుటసమర్థముగాదు.

యత్త్వాత్మశబ్దశ్చేతనైకాన్తో న భవతి మృదాత్మకో ఘట ఇత్యాది దర్శనాదిత్యుక్తమ్ తత్రోచ్యతే- యద్యపి చేతనాదన్యత్రాపి క్వచిదాత్మశబ్దః ప్రయుజ్యతే, తథాపి శరీరప్రతిసమ్బన్ధిన్యాత్మశబ్దస్య ప్రయోగప్రాచుర్యాత్. 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్' 'ఆత్మన ఆకాశస్సంభూత' ఇత్యాదిషు శరీరప్రతిసమ్బన్ధిచేతన ఏవ ప్రతీయతే. యథా గోశబ్దస్యానేకార్థవాచిత్వేఽపి ప్రయోగప్రాచుర్యాత్ సాస్నాదిమానేవ స్వతః ప్రతీయతే. అర్థాన్తరప్రతీతిస్తు తత్తదసాధారణనిర్దేశాపేక్షా: తథా స్వతః ప్రాప్తం శరీరప్రతిసమ్బన్ధి చేతనాభిధానమేవ 'స ఈక్షత లోకాన్ను సృజా' ఇతి 'సోఽకామయత బహు స్యాం ప్రజాయేయే'త్యాదితత్తద్వాక్య విశేషా ఏవ స్థిరీకుర్వన్తి. ఏవం వాక్య(వి)శేషావధా రితానన్యసాధారణానేకాపూర్వార్థవిశిష్టం నిఖిలజగదేకకారణం 'సదేవ సోమ్యే'త్యాదివాక్యసిద్ధం బ్రహ్మైవాకాశశబ్దేన ప్రసిద్ధవత్ 'సర్వాణి హ వా ఇమాని భూతాని' ఇత్యాదివాక్యేన నిర్దిశ్యత ఇతి సిద్ధమ్. 23. (ఇతి ఆకాశాధికరణమ్ .8)

'మృదాత్మకో ఘటః' మొదలగుచోట్ల ఆత్మశబ్దము స్వరూపవాచకముగ ప్రయోగింపబడుటచే చేతనవాచకమేయనుట అసంభవమని పూర్వపక్షి వాదించెను. ఆత్మశబ్దము అచేతనవాచకముగ నెచ్చటనో యొకచోట ప్రయోగించినను, అనేకచోట్ల చేతనుడగు నాత్మగనే ప్రయోగింపబడెను. కావున 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్' అనియు 'ఆత్మన ఆకాశస్సంభూతః' అనియు ఆత్మన్ శబ్దము శరీరేతరమగు చేతనవస్తువులను తెల్పుచున్నది. 'గో'శబ్దము అనేకార్థములను తెల్పునదైనను సాస్నలాంగూలాది యుక్తమగు పిండవ్యక్తిని అనగా గోవును తెల్పుటయే దాని స్వకీయమగు నర్థము. ఐనచో నచ్చటచ్చట సందర్భవిశేషమునుబట్టి గోవ్యతిరిక్త పదార్థములను తెల్పుటకును నది ప్రయోగింపబడవచ్చునుగదా! అట్లే ప్రకృతమ్మునను, ఆత్మశబ్దము స్వాభావికముగ తనచే తెల్పబడునదియు, శరీరవ్యతిరిక్తమగువాత్మను తెల్పునదియే. 'స ఈక్షత లోకాన్ను సృజ' అనియు, 'సోఽకామయత బహు స్యాం ప్రజాయేయ' అనియు నీ మొదలగు శ్రుతివాక్యములు జగత్కారణవస్తువు సార్వజ్ఞ్యసత్యసంకల్పత్వాది గుణములతో కూడినదని చెప్పుచు శ్రుతులయందు జగత్కారణముగ చెప్పబడిన ఈ ఆత్మ చేతనుడని అనగా నాత్మశబ్దము చేతనవాచకమని స్థిరపరచుచున్నవి. ఇట్లు వాక్యశేషములచే అసాధారణానేక

అపూర్వవిశిష్టముగ నిశ్చయింబడినట్టిదియు, నిఖిలజగదేకకారణమైనట్టిదియు, 'సదేవ సోమ్యే' త్యాదిప్రమాణాంతర సిద్ధమగు పరబ్రహ్మమే ఆకాశశబ్దముచే నొక ప్రసిద్ధవస్తువుగ 'సర్వాణి హ వా ఇమాని భూతాని' ఇత్యాది వాక్యములచే నిర్దేశింపబడుచున్నదని సిద్ధము. (ఆకాశాధికరణము ముగిసెను-8)

9. ప్రాణాధికరణమ్ 1-1-9

24. అత ఏవ ప్రాణః 1-1-24

టీ:-అత ఏవ= పూర్వసూత్రముననుదహరింపబడిన హేతువులచే, ప్రాణః = ప్రాణశబ్దవాచ్యుడు (సర్వేశ్వరుడు.)

తా:- పూర్వసూత్రమున జూపిన బ్రహ్మలింగమిచటనుగూడ గన్పట్టుచున్నందున ప్రాణశబ్దవాచ్యుడు సర్వేశ్వరుడు.

ఇదమామ్నాయతే ఛాన్దోగ్యే 'ప్రస్తోతర్యా దేవతా ప్రస్తావమన్వాయత్తా' ఇతి ప్రస్తుత్య, 'కతమా సా దేవతేతి ప్రాణ ఇతి హోవాచ సర్వాణి హ వా ఇమాని భూతాని ప్రాణమేవాభిసంవిశన్తి, ప్రాణమభ్యుజ్జిహతే సైషా దేవతా ప్రస్తావమన్వాయత్తా తాం చేదవిద్వాన్ ప్రాస్తోష్యో మూర్ధా తే వ్యపతిష్యత్' ఇతి। అత్ర ప్రాణశబ్దోఽప్యాకాశశబ్దవత్ ప్రసిద్ధప్రాణవ్యతిరిక్తే పరస్మిన్నేవ బ్రహ్మణి వర్తతే, తదసాధారణనిఖిలజగత్ప్రవేశనిష్క్రమణాదిలిఙ్గాత్ ప్రసిద్ధవన్నిర్దిష్టాత్ ।।

అధికా శఙ్కా తు - కృత్స్నస్య భూతజాతస్య ప్రాణాధీనస్థితిప్రవృత్త్యాదిదర్శనాత్ ప్రసిద్ధ ఏవ ప్రాణో జగత్కారణతయా నిర్దేశమర్హతీతి । పరిహారస్తు శిలాకాష్ఠాదిషు చేతనస్వరూపే చ తదభావాత్ । 'సర్వాణి హ వా ఇమాని భూతాని ప్రాణమేవాభిసంవిశన్తి ప్రాణమభ్యుజ్జిహత' ఇతి నోపపద్యత ఇతి । అత: ప్రాణయతి సర్వాణి భూతానీతి కృత్వా పరం బ్రహ్మైవ ప్రాణశబ్దేనాభిధీయతే। అత: ప్రసిద్ధాకాశప్రాణాదేరన్యదేవ నిఖిలజగదేకకారణమపహతపాప్మత్వసార్వజ్ఞ్యసత్యసఙ్కల్పత్వాద్యనన్తకల్యాణగుణగణం పరం బ్రహ్మైవాకాశప్రాణాదిశబ్దాభిధేయమితి సిద్ధమ్ ।। 24 ।। (ఇతి ప్రాణాధికరణమ్, 9.)

ఛందోగులు 'ప్రస్తోతర్యా దేవతా ప్రస్తావమన్వాయత్తా' (ఛా.6-2-1)అనువాక్యమున ప్రస్తావముతో సంబంధించిన దేవతను గూర్చి ప్రస్తావించి, ఆపై 'కతమా సా దేవతేతి ప్రాణ ఇతి హోవాచ సర్వాణి హ వా ఇమాని భూతాని ప్రాణమేవాభిసంవిశంతి ప్రాణమభ్యుజ్జిహతే సైషా దేవతా ప్రస్తావమన్వాయత్తా తాం చేదవిద్వాన్ ప్రాస్తోష్యో మూర్ధా తే వ్యపతిష్యత్' అను వాక్యమున, అట్టి దేవత యేదనగా నది ప్రాణమనియు, నీ ప్రసిద్ధములగు సర్వభూతములు ప్రళయమున ప్రాణములో ప్రవేశించుచు, సృష్టియందు ప్రాణమునుండి బయల్వెడలు చుండుటచే, ఇట్లాధారమగు ప్రాణమే ప్రస్తావభక్తియందు ఉపాస్యదేవతయనియు నిట్టి ప్రస్తావదేవతనుగూర్చిన జ్ఞానములేక, ప్రస్తావము చేసినచో, నీ శిరస్సు పడి పోవునని ఇట్లు ప్రస్తోతతో చాక్రాయణ ఋషి పల్కినట్లు పఠించుచున్నారు. ఇందొక సందియము కల్గుచున్నది.

సంశయము-ఇచట ప్రాణశబ్దము పంచవృత్త్యాత్మకమగు ప్రాణవాయువును తెల్పునదియా? కాక పరమాత్మను తెల్పునదియా?

నిర్ణయము-పూర్వాధికరణమునందలి ఆకాశశబ్దము భూతాకాశమును తెల్పునదికాక, పరమాత్మను తెల్పునదగు నట్లిచటను ప్రాణశబ్దమున్ను పంచవృత్త్యాత్మకమగు ప్రాణవాయువును తెల్పునదిగాక తద్వ్యతిరిక్తుడగు పరమాత్మను తెల్పునది. కనుకనే శ్రుతులును పరమాత్మకు మాత్రమున్నట్టి జదత్ప్రవేశము జగన్నిష్క్రమణము మొదలగు ధర్మములీప్రాణమునకు కలవని చెప్పుచు దీనినొక ప్రసిద్ధవస్తువునుగ నిర్దేశించుచున్నవి.

శంక-సమస్తభూతములయొక్కయు స్థితిగతులు పంచవృత్త్యాత్మకమగు ప్రాణవాయువునకు అధీనములుగాన నట్టిలోకప్రసిద్ధమగు ప్రాణవాయువునుగూడ జగత్కారణముగ జెప్పవచ్చునే?

పరిహారము-'సర్వాణి హ వా ఇమాని భూతాని ప్రాణమేవాభిసంవిశన్తి ప్రాణమభ్యుజ్జిహతే' అను శ్రుతివాక్యము ప్రళయకాలమున సకల భూతములు అట్టి ప్రాణమున ప్రవేశించుచున్నవి. సృష్టియందు అట్టి ప్రాణమునుండి బయల్వెడలుచున్నవని చెప్పుచున్నది. శిలాకాష్ఠాది పదార్థములును చేతనస్వరూపమున్ను, పంచవృత్త్యాత్మక మగు

ప్రాణవాయువున ప్రవేశించుటవిగను, విష్క్రమించుటవిగను కన్పడుటలేదు. కావున నిచట ప్రాణశబ్దముచే వివక్షితము ప్రాణవాయువను టయుక్తము. కావున 'ప్రాణయతి సర్వాణి భూతాని' అనగా సకలభూతములయొక్క ప్రాణనవ్యాపారము చేయించునది యను వ్యుత్పత్తి చే నిచట 'ప్రాణ' శబ్దము పరమాత్మపరము. ఈ హేతువులచే ఆకాశప్రాణాదిశబ్దవాచ్యము లోకప్రసిద్ధమగు భూతాకాశప్రాణవాయ్వాదులకంటె వేరైనది, నిఖిలజగదేకకారణము, అపహతపాప్మత్వము, సార్వజ్ఞ్యము, సత్యసంకల్పము మొదలగు అనంతకల్యాణ గుణములతో గూడుకొనిన పరబ్రహ్మమే యని సిద్ధము (ప్రాణాధికరణము ముగిసెను, 9)

10. జ్యోతిరధికరణమ్ 1-1-10

అతః పరం జగత్కారణత్వవ్యాప్తేన యేన కేనాపి నిరతిశయోత్కృష్టగుణేన జుష్టం జ్యోతిరిన్ద్రాదిశబ్దైరర్థాన్తర ప్రసిద్ధైరప్యభిధీయమానం పరం బ్రహ్మైవేత్యభిధీయతే, 'జ్యోతిశ్చరణాభిధానా'దిత్యాదినా ॥

అవ:- జగత్కారణత్వయుక్తమగు నేదైననొక ఉత్కృష్టగుణముతో గూడినదియు, బ్రహ్మేతరపదార్థవాచకములుగ ప్రసిద్ధములగు జ్యోతిరిన్ద్రాదిశబ్దములచే నటనట శ్రుతులయందు బోధింపబడునదనియు, పరబ్రహ్మమేయని ఇట తెల్పుచున్నారు

25. జ్యోతిశ్చరణాభిధానాత్ 1-1-25

టీ:- జ్యోతిః=జ్యోతిశబ్దవాచ్యుడు సర్వేశ్వరుడు, (ఏలననగ) చరణాభిదానాత్ = సర్వభూతములట్టి వస్తువునకు పాదముగ చెప్పియుండుటవలన

తా:- జ్యోతిస్సనబడు వస్తువునకు సర్వభూతములు పాదముగ చెప్పియుండుటచే జ్యోతిశ్శబ్దవాచ్యుడు పరబ్రహ్మమే

ఇదమామ్నాయతే ఛాన్దోగ్యే - 'అథ యదతః పరో దివో జ్యోతిర్దీప్యతే విశ్వతః పృష్ఠేషు సర్వతః పృష్ఠేష్వనుత్తమేషూత్తమేషు లోకేష్విదం వావ తద్యదిదమస్మిన్నన్తఃపురుషే జ్యోతిః' ఇతి । తత్ర సంశయః - కిమయం జ్యోతిశ్శబ్దేన నిర్దిష్టో నిరతిశయ దీప్తియుక్తోఽర్థః ప్రసిద్ధమాదిత్యాది జ్యోతిరేవ కారణభూతం బ్రహ్మ, ఉత సమస్తచిదచిద్వస్తుజాతవిసజాతీయః పరమకారణభూతోఽమిత భాస్సర్వజ్ఞస్సత్యసఙ్కల్పః పురుషోత్తమ ఇతి। కిం యుక్తమ్? ప్రసిద్ధమేవ జ్యోతిరితి। కుతః? ప్రసిద్ధవన్నిర్దేశేఽప్యాకాశప్రాణాదివత్ స్వవాక్యోపాత్తపరమాత్మవ్యాప్తలిఙ్గవిశేషాదర్శనాత్, పరమపురుషప్రత్యభిజ్ఞానాసమ్భవాత్, కౌక్షేయజ్యోతిషైక్యోపదేశాచ్చ, ప్రసిద్ధమేవ జ్యోతిః కారణత్వవ్యాప్తనిరతిశయదీప్తియోగాజ్జగత్కారణం బ్రహ్మేతి ।

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే - జ్యోతిశ్చరణాభిధానాత్ । ద్యుసమ్బన్ధితయా నిర్దిష్టం నిరతిశయదీప్తియుక్తం జ్యోతి పరమపురుష ఏవ । కుతః? 'పాదోఽస్య సర్వా భూతాని త్రిపాదస్యామృతం దివి'ఇత్యస్యైవ ద్యుసమ్బన్ధినశ్చరణత్వేన సర్వభూతాభిధానాత్। ఏతదుక్తం భవతి - యద్యపి 'అథ యదతః పరో దివో జ్యోతిః' ఇత్యస్మిన్ వాక్యే పరమపురుషాసాధారణలిఙ్గం నోపలభ్యతే, తథాపి పూర్వవాక్యే ద్యుసమ్బన్ధితయా పరమపురుషస్య నిర్దేశాదిదమపి ద్యుసమ్బన్ధిజ్యోతిస్స ఏవేతి ప్రత్యభిజ్ఞాయత ఇతి। కౌక్షేయ జ్యోతిషైక్యోపదేశశ్చ ఫలాయ తదాత్మకత్వానుసన్ధానవిధిరితి న కశ్చిద్దోషః। కౌక్షేయజ్యోతిషశ్చ తదాత్మకత్వం భగవతా స్వయమేవోక్తం -'అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః' ఇతి ॥ 25 ॥

ఛందోగులు 'అథ యదతః పరో దివో జ్యోతిర్దీప్యతే విశ్వతః పృష్ఠేషు సర్వతః పృష్ఠేష్వనుత్తమేషూత్తమేషు లోకేష్విదం వావ తద్యదిదమస్మిన్నన్తః పురుషే జ్యోతిః' (ఛా.3-13-7) అనువాక్యమున ఏ విద్యుల్లోకమునకంటె పైగా ప్రకాశించుచున్నదో, ఏ జ్యోతిస్సుప్రాణివర్గముమీదను, భూలోకముమీదను అంతకంటె మిక్కిలి ఉత్కృష్టములగు సకలలోకములమీదను ప్రకాశించుచున్నదో, ఆ జ్యోతిస్సే పురుషశరీరము నందును ప్రకాశించుచున్నదని పఠించుచున్నారు. ఇందొక సంశయము గల్గుచున్నది.

సంశయము- ఈ పై వాక్యమున జ్యోతిశ్శబ్దముచే నిర్దేశింపబడినదియు, నిరతిశయదీప్తియుక్తమునగు పదార్థము

లోకప్రసిద్ధమగు నాదిత్యాదిజ్యోతిస్సే, అదిచట జగత్కారణమగు బ్రహ్మముగ చెప్పబడుచున్నదా? కాక, సకలచిదచిత్పదార్థములకంటె వేరైన వాడును, పరమకారణభూతుడును, అపరిమితప్రకాశుడును, సర్వజ్ఞుడును, సత్యసంకల్పుడునునగు పురుషోత్తముడే ఈ పై శ్రుతియందు 'జ్యోతి' శ్శబ్దముచే చెప్పబడుచుండెనా?

పూర్వపక్షము- పై శ్రుతియందు జ్యోతిశ్శబ్దముచే నిర్దేశింపబడునది లోకప్రసిద్ధమగు నాదిత్యాదిజ్యోతిస్సే యనుట యుక్తము. ఏలనన, ఆకాశప్రాణాదులవలె నిచట జ్యోతిస్సును నొక ప్రసిద్ధపదార్థముగ నుపదేశింపబడినను, ఆకాశప్రాణాదులను ప్రతిపాదించువాక్యములందట్టి ఆకాశాదిశబ్దములచే నిర్దిష్టమైనది పరబ్రహ్మమేయని తెల్పునట్టి కొన్ని చిహ్నములు చెప్పబడినవి. అట్టీవాక్యమునందట్టి చిహ్నములేవియును జెప్పబడియుండలేదు. పరమపురుషచిహ్నము లేవియును జెప్పబడకున్నందున, నిచట జ్యోతిశ్శబ్దముచే నిర్దేశింపబడినవాడు పరమపురుషుడేయని యెట్లు గుర్తింపశక్యము?ఇంతియేగాక, నీజ్యోతిస్సు కుక్షిస్థమగు జాఠరాగ్నితో నొక్కటిగ శ్రుతియందు చెప్పబడుచున్నది. ఈ హేతువులచే లోకప్రసిద్ధమగు నాదిత్యాదిజ్యోతిస్సే జగత్కారణత్వము మూలముగ నిరతిశయదీప్తియుక్తమగుటచే జగత్కారణభూతమగు పరబ్రహ్మముగ నీపై శ్రుతియందు చెప్పబడుచున్నట్లు తెలియవచ్చుచున్నదనిన,

సిద్ధాంతము- ఇట్లు చెప్పుట అయుక్తము. పై శ్రుతియందు ద్యులోకసంబంధిగ చెప్పబడిన జ్యోతిస్సు పరమపురుషుడే. ఏలనన, 'పాదోఽస్య విశ్వా భూతాని త్రిపాదస్యామృతం దివి' అను శ్రుతివాక్యము సకలభూతములును ఈ ద్యులోకసంబంధియగు పురుషునియొక్క పాదమని తెల్పుచున్నదిగదా! 'యదతః పరో దివో జ్యోతిః' ఇత్యాది శ్రుతివాక్యమున పరమపురుషునియొక్క అసాధారణలక్షణములేవియును చెప్పబడక పోయినను, 'పాదోఽస్య విశ్వా భూతాని' ఇత్యాది పూర్వవాక్యమున పరమపురుషుడు ద్యులోకసంబంధిగ చెప్పబడుటచే నిచటగూడ ద్యులోకసంబంధిగ చెప్పబడిన తేజస్సు పూర్వవాక్యమున చెప్పబడిన పరమపురుషుడేయని గుర్తించుటకవకాశముగలదు. ఇట్టి జ్యోతిస్సునకు జాఠరాగ్నితో నైక్యమును చెప్పుట దోషముగాదు. ఏలనన, నచట ఫలమునకై నట్టి జ్యోతిస్సును జాఠరాగ్న్యాత్మకమునుగ ననుసంధింపవలెనని శ్రుతి విధించుచున్నది. శ్రీభగవద్గీతయందు 'అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః' అనుశ్లోకమున, నేనే వైశ్వానరమనబడు జాఠరాగ్నినై ప్రాణులయొక్క దేహము నాశ్రయించియుంటినని జాఠరాగ్ని భగవదాత్మకమని భగవానుడు స్వయముగనే యుపదేశించి యున్నాడు.

26. ఛందోఽభిధానాన్నేతిచేన్న తథా చేతోఽర్పణనిగమా త్తథా హి దర్శనమ్ 1-1-26

టీ:- ఛందోఽభిధాత్ = జ్యోతిశ్శబ్దము గాయత్రియనబడు ఛందస్సును తెల్పుటచే, న = అది యుక్తముగాదు. తథా = అట్లు, చేతోఽర్పణనిగమాత్ = ఇచట బ్రహ్మమును గాయత్రితో సమముగననుసంధింపవలెనని నియమించుటచే, తథా హి = అట్లేగదా, దర్శనమ్ = శ్రుతి నిదర్శనముగలదు.

తా:- ప్రకృతమున జ్యోతిశ్శబ్దము గాయత్రియనబడు ఛందస్సును తెల్పునదగుటచే, నది పరమాత్మను తెల్పునది కాదన్నచో, నదయుక్తము. ఏలనన, ఇచట గాయత్రిసాదృశ్యముతో పరమాత్మ ననుసంధింపవలెనని విధించుటచే, నట్లే శ్రుతియును తెల్పుచున్నది.

పూర్వస్మిన్ వాక్యే 'గాయత్రీ వా ఇదం సర్వ'మితి గాయత్ర్యాఖ్యం ఛన్దోఽభిధాయ, 'తదేతదృచాభ్యనూక్త'మిత్యుదాహృతాయా: 'ఏతావానస్య మహిమే'త్యస్యా ఋచోఽపి ఛన్దోవిషయత్వాన్నాత్ర పరమపురుషాభిధానమితి చేత్, తన్న; తథా చేతోఽర్పణనిగమాత్ - న గాయత్రీశబ్దేన ఛన్దోమాత్రమిహాభిధీయతే, ఛన్దోమాత్రస్య సర్వాత్మకత్వానుపపత్తే:, అపి తు బ్రహ్మైవ గాయత్రీచేతోఽర్పణమిహ నిగమ్యతే । బ్రహ్మణి గాయత్రీసాదృశ్యానుసన్ధానం ఫలాయోపదిశ్యత ఇత్యర్థ: । సమ్భవతి చ 'పాదోఽస్య

సర్వా భూతాని త్రిపాదస్యామృతం దివి' ఇతి చతుష్పదో బ్రహ్మణశ్చతుష్పదయా గాయత్ర్యా చ సాదృశ్యమ్ । చతుష్పదా చ గాయత్రీ క్వచిద్దృశ్యతే । తద్యథా 'ఇన్ద్రశ్శచీపతిః, వలేన పీడితః, దుశ్చ్యవనో వృషా, సమిత్సు సాసహిః' ఇతి। తథా హ్యన్యత్రాపి సాదృశ్యాచ్ఛన్దోఽభిధాయీ శబ్దోఽర్థాన్తరే ప్రయుజ్యమానో దృశ్యతే । యథా సంవర్గవిద్యాయాం 'తే వా ఏతే పఞ్చాన్యే పఞ్చాన్యే దశ సమ్పద్యన్తే' ఇత్యారభ్య 'సైషా విరాడన్నాదీ' ఇత్యుచ్యతే।।26 ।।

ఆక్షేపము- ఛందోగులు 'గాయత్రీ వా ఇదం సర్వమ్' (ఛా.3-12-1) ఇదంతయును గాయత్రీయేయను పూర్వవాక్యమున గాయత్రియును, ఛందస్సును చెప్పి అపై 'తదేతదృచాభ్యనూక్తమ్' అనుచోట నట్టి గాయత్రియే చెప్పబడెననుచు, నుదహరించిన ఋక్కుగూడ ఛందస్సుతో సంబంధించినదగుటచే నీ ప్రకరణమున జ్యోతిశ్శబ్దముచే ఛందస్సు చెప్పబడుచున్నదిగాని పరబ్రహ్మము చెప్పబడుటలేదనిన-

సమాధానము-ఇట గాయత్రియనునది సర్వాత్మకముగ జెప్పబడుచున్నది. ఇట్లు సర్వాత్మకముగ నుండుట ఛందోమాత్రమగు గాయత్రికి అసంభవముగాన, నిచట గాయత్రి శబ్దము పరమాత్మను తెల్పునదని యెఱుగునది. ఎట్లన, ఫలమునకై పరబ్రహ్మమును గాయత్రిసదృశునిగ ధ్యానింపవలెనని యీ శ్రుతి విధించుచున్నది. 'పాదోఽస్య సర్వాభూతాని' ఇత్యాది వాక్యముచే పరబ్రహ్మము నాలుగుపాదములతో కూడినదిగ చెప్పబడుచున్నది. గాయత్రీఛందస్సునకుగూడ నాలుగు పాదములు గలవు. కావున నీ విషయమున పరబ్రహ్మమునకు గాయత్రీ ఛందస్సుతో సామ్యము సంభవమే. ఏలనన, వేదములందు కొన్నిచోట్ల గాయత్రీఛందస్సునకు నాలుగు పాదములు గలవు. ఎట్లన, 'ఇంద్రశ్శచీపతిః. వలేన పీడితః. దుశ్చ్యవనో వృషా. సమిత్సు సాసహి' ఇతరత్రగూడ ఛందోవాచకమగు శబ్దమునకు సాదృశ్యమునుబట్టి అర్థాంతరపరముగ ప్రయోగముకలదు. ఎట్లనిన, ఛందోగులు సంవర్గవిద్యను పఠించుచో 'తే వా ఏతే పంచాన్యే పంచాన్యే దశ సంపద్యన్తే'అనిప్రారంభించి 'సైషా విరాడన్నాత్' అనిచదువుచున్నారు. అనగా నిచట వాయువు, అగ్ని, సూర్యుడు, చంద్రుడు, జలము, అను అధిదైవతములైదును ప్రాణము, వాక్కు, చక్షుస్సు, శ్రోత్రము, మనస్సు, అను అధ్యాత్మములైదును, జేరి పదియగుచున్నవి. విరాట్ఛందస్సునను, పదియక్షరములేయున్నవి. ఈ సామ్యముచే నివి విరాట్టుగా నుపదేశింపబడినవి.

ఇట్లే ప్రకృత శ్రుతియందును పాద, సంఖ్యా, సామ్యమునుబట్టి గాయత్రీశబ్దము, పరమాత్మపరముగ ప్రయోగింపబడినది.

ఇతశ్చ గాయత్రీశబ్దేన బ్రహ్మైవాభిధీయతే --

అవ:-గాయత్రీశబ్దము పరబ్రహ్మపరమనుటకు వేరొకకారణమును గన్పఱచుటకై-

27. భూతాదిపాదవ్యపదేశోపపత్తేశ్చైవమ్. 1-1-27.

టీ:-భూతాదిపాదవ్యపదేశోపపత్తేశ్చ = భూతాదులు పాదములుగా చెప్పబడుటయు, సంభవముగాన, ఏవం = ఇట్లు గాయత్రీశబ్దమును సర్వేశ్వరపరముగనే తెలియునది.

తా:-గాయత్రీశబ్దము సర్వేశ్వరుని తెల్పునదగుచో సర్వభూతములు అతని పాదమని శ్రుతి చెప్పియుండుట కుదురదని యెఱుగునది.

భూతపృథివీశరీరహృదయాని నిర్దిశ్య 'సైషా చతుష్పదే'తి వ్యపదేశో బ్రహ్మణ్యేవ గాయత్రీశబ్దాభిధేయ ఉపపద్యతే ।। 27 ।।

ఛందోగులు భూత, పృథివీ, శరీర, హృదయములను నిర్దేశించి 'సైషా చతుష్పదా' అను వాక్యమున ఆ నాలుగింటిని గాయత్రికి పాదములనుగా చదివియుండిరి. అట్లు భూతాదులను పాదములనుగా కల్గియుండునది కేవల ఛందస్సుగానేరదు. కావున నీ తావున గాయత్రీశబ్దము పరమాత్మ పరమని చెప్పుట యుక్తము.

28. ఉపదేశభేదాన్నేతి చేన్న ఉభయస్మిన్నప్యవిరోధాత్. 1-1-28.

టీ:-ఉపదేశభేదాత్ = ఉపదేశమున భేదముండుటచే, న = జ్యోతిశబ్దము పరమాత్మను తెల్పునదికాదు. ఇతిచేత్ = ఇట్లన్నచో, న = అది అయుక్తము. ఏలనన, ఉభయస్మిన్నపి = ద్వివిధోపదేశమునను, అవిరోధాత్ = విరోధములేమిచే.

తా-రెండు విధములుగ నెట్లైనను విరోధములేదుగాన ఉపదేశమున భేదముండుటచే జ్యోతిశబ్దము పరమాత్మను తెల్పునదికాదని చెప్పతగదు.

పూర్వవాక్యే 'త్రిపాదస్యామృతం దివి' ఇతి దివోఽధికరణత్వేన నిర్దేశాదిహ చ దివః పర ఇత్యవధిత్వేన నిర్దేశాదుపదేశస్య భిన్నరూపత్వేన పూర్వవాక్యోక్తం బ్రహ్మ పరస్మిన్న ప్రత్యభిజ్ఞాయత ఇతి చేత్ తన్న, ఉభయస్మిన్నపి ఉపదేశేఽర్థస్వభావైక్యేన ప్రత్యభిజ్ఞాయా అవిరోధాత్, యథా వృక్షాగ్రే శ్యేనో వృక్షాగ్రాత్పరతశ్శ్యేన ఇతి । తస్మాత్పరమపురుష ఏవ నిరతిశయతేజస్కో 'దివః పరో జ్యోతిర్దీప్యత' ఇతి ప్రతిపాద్యతే। 'ఏతావానస్య మహిమా, అతో జ్యాయాగ్ంశ్చ పురుషః, పాదోఽస్య విశ్వా భూతాని, త్రిపాదస్యామృతం దివి' ఇతి ప్రతిపాదితస్య చతుష్పదః పరమపురుషస్య 'వేదాహమేతం పురుషం మహాన్తమ్, ఆదిత్యవర్ణం తమసస్తు పారే' ఇత్యభిహితాప్రాకృతరూపస్య తేజోఽప్యప్రాకృతమితి తద్వత్తయా స ఏవ జ్యోతిశ్శబ్దాభిధేయేతి నిరవద్యమ్ ॥ 28 ॥

సంశయము-'త్రిపాదస్యామృతం దివి'అను పూర్వవాక్యమున ఏబ్రహ్మము త్రిలోకసంబంధిగ బోధింపబడెనో, అదియే 'పరో దివో జ్యోతిః' అను ప్రకృతవాక్యమున ద్యులోకసంబంధముచే గుర్తింపబడుట యసంభవము. ఏలనన, పూర్వవాక్యమున 'దివి' అను సప్తమ్యంతప్రయోగముచే బ్రహ్మము దివి యాధారముగగలవిగ నుపదేశింపబడుటవలనను, ప్రకృతవాక్యమున 'దివః' పంచమ్యంతప్రయోగముచే బ్రహ్మము దివి అవధిగ కలదిగ నుపదేశింపబడుటవలనను అనగా పూర్వాపరవాక్యములందు ఉపదేశభేదమున్నందున పూర్వవాక్యమున నుపదేశింపబడిన బ్రహ్మమే ప్రకృతవాక్యమునగూడ ఉపదేశింపబడుచున్నదని గుర్తించుట అసంభవమే? యనిన

సమాధానము-అట్లనుట అయుక్తము. ఈ రెండు విధములగు ఉపదేశముల అర్థస్వభావమొక్కటియేగాన, అనగా బ్రహ్మము ద్యులోకమాధారముగ కలదిగ ఉపదేశింపబడినను ద్యులోకమవధిగాకలదిగ నుపదేశింపబడినను ఈ రెండువిధములగు ఉపదేశమందును బ్రహ్మమునకు ద్యులోకసంబంధము సమానమేగాన పూర్వవాక్యమున ద్యులోకసంబంధిగ నుపదేశింపబడినదే ప్రకృత వాక్యమున నుపదేశింపబడుచున్నదనెడి ప్రత్యభిజ్ఞ కల్గుట కెట్టి విరోధమును లేదు. ఉదా:-వృక్షాగ్రముతో సంబంధముగల డేగనుగూర్చి చెప్పునప్పుడు 'వృక్షాగ్రే శ్యేనః వృక్షాగ్రాత్పరతః శ్యేనః' వృక్షాగ్రమున డేగ కూర్చున్నది, వృక్షాగ్రము మీదుగ డేగ కూర్చున్నది అని లోకమున చెప్పుటకలదు. అట్లే దివియందున్న బ్రహ్మమని ఒకచోటను, దివికంటె వేరుగ నున్న బ్రహ్మమని వేరొకచోటను చెప్పియున్నను విరోధములేదు. ఈ శ్రుతివాక్యము ద్యులోకమునకు మీదుగ ప్రకాశించునట్టి జ్యోతిస్సు, నిరతిశయతేజోవంతుడగు పరమపురుషుడేయని ప్రతిపాదించుచున్నది. 'ఏతావానస్య మహిమా అతో జాయాంశ్చ పురుషః పాదోఽస్య విశ్వా భూతాని త్రిపాదస్యామృతం దివి' ఇతని మహిమ ఇంతమాత్రము, దీనికంటెను పురుషుడు గొప్పవాడు. భూతాది సమస్తవస్తువులు ఒక్కపాదము. మిగిలిన మూడుపాదములు ద్యులోకమున అమృతస్వరూపమనియు నిట్లు శ్రుతిచే చతుష్పాత్తుగ ప్రతిపాదింపబడిన పరబ్రహ్మమునకు 'వేదాహమేతం పురుషం మహాన్తమాదిత్యవర్ణం తమసః పరస్తాత్' అను శ్రుతివాక్యము అప్రాకృతశరీరము కలదని చెప్పుచుండుటచే నట్టి అప్రాకృతశరీరముతో గూడిన పరమపురుషునియొక్క తేజస్సుగూడ అప్రాకృతమే. కావున నట్టి అప్రాకృతతేజస్సుతో గూడినవాడగుటచే పరమపురుషుడే శ్రుతియందు తేజస్సుగా చెప్పబడుచున్నాడు. (జ్యోతిరధికరణము ముగిసెను. 10.)

11. ఇంద్రప్రాణాధికరణమ్ 1-1-11

నిరతిశయదీప్తియుక్తం జ్యోతిశ్శబ్దాభిధేయం ప్రసిద్ధవన్నిర్దిష్టం పరమపురుష ఏవేత్యుక్తమ్ । ఇదానీం కారణత్వవ్యాప్తా మృతత్వప్రాప్త్యుపాయతయోపాస్యత్వేన శ్రుత ఇన్ద్రప్రాణాదిశబ్దాభిధేయోఽపి పరమపురుష ఏవేత్యాహ --

అవ:-జ్యోతిశ్శబ్దముచే చెప్పబడునదియు, నిరతిశయదీప్తియుక్తమగు నొక ప్రసిద్ధవస్తువుగా చెప్పబడినది పరమపురుషుడేయని పూర్వాధికరణమున చెప్పబడెను. కారణభూతుడగుటచే అమృతత్వమనబడు మోక్షమును కల్గజేయునట్టివాడుగ ఉపదేశింపవలెనని శ్రుతులయందు ఇంద్రప్రాణాదిశబ్దములచే చెప్పబడినవాడును పరమపురుషుడేయని తెల్పుటకై-

29. ప్రాణస్తథానుగమాత్. 1-1-29.

టీ:-ప్రాణః=ప్రాణశబ్దవాచ్యుడగు జీవుడు, (ఏలనన) తథా=అట్లు, అనుగమాత్=తెలియవచ్చుటవలన,

తా-ప్రతర్దనవిద్యాసందర్భమున ప్రాణశబ్దముచే చెప్పబడినవాడు జీవుడని తెలియుచున్నది.

కౌషీతకిబ్రాహ్మణే ప్రతర్దనవిద్యాయాం 'ప్రతర్దనో హ వై దైవోదాసిరిన్ద్రస్య ప్రియం ధామోపజగామ యుద్ధేన చ పౌరుషేణ చ' ఇత్యారభ్య 'వరం వృణీష్వ'ఇతి వక్తారమిన్ద్రం ప్రతి 'త్వమేవ మే వరం వృణీష్వ యం త్వం మనుష్యాయ హితతమం మన్యసే' ఇతి ప్రతర్దనేనోక్తే, 'స హోవాచ ప్రాణోఽస్మి ప్రజ్ఞాత్మా తం మామాయురమృతమిత్యుపాస్స్వ' ఇతి శ్రూయతే । తత్ర సంశయ: - కిమయం హితతమోపాసనకర్మతయేన్ద్రప్రాణశబ్దనిర్దిష్టో జీవ ఏవ, ఉత తదతిరిక్త: పరమాత్మేతి। కిం యుక్తమ్? జీవ ఏవేతి । కుత:? ఇన్ద్రశబ్దస్య జీవవిశేష ఏవ ప్రసిద్ధే:, తత్సమానాధికరణస్య ప్రాణశబ్దస్యాపి తత్రైవ వృత్తే:। అయమిన్ద్రాభిధానో జీవ: ప్రతర్దనేన 'త్వమేవ మే వరం వృణీష్వ యం త్వం మనుష్యాయ హితతమం మన్యసే' ఇత్యుక్త:, 'మాముపాస్స్వ' ఇతి స్వాత్మోపాసనం హితతమముపదిదేశ । హితతమశ్చామృతత్వప్రాప్త్యుపాయ ఏవ। జగత్కారణోపాసనస్యైవామృతత్వప్రాప్తిహేతుతా । 'తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యే అథ సమ్పత్స్యే' ఇత్యవగతా। అత: ప్రసిద్ధజీవభావ ఇన్ద్ర ఏవ కారణం బ్రహ్మ, ఇత్యాశఙ్కాయా మభిధీయతే - ప్రాణస్తథానుగమాదితి। అయమిన్ద్రప్రాణశబ్దనిర్దిష్టో న జీవమాత్రమ్, అపి తు జీవాదర్థాన్తరభూతం పరం బ్రహ్మ। 'స ఏష ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మా ఆనన్దోఽజరోఽమృత:' ఇతీన్ద్రప్రాణశబ్దాభ్యాం ప్రస్తుతస్యానన్దాజరామృతశబ్దసామానాధి కరణ్యేనానుగమో హి తథా సత్యేవోపపద్యతే ॥ 29 ॥

శ్రీభా:-కౌషీతకులు, ప్రతర్దనవిద్యాసందర్భమున, 'ప్రతర్దనో హ వై దైవోదాసిరింద్రస్య ప్రియం ధామ ఉపజగామ యుద్ధేన చ పౌరుషేణ' (కౌ.3-11) అనువాక్యమున దేవోదాసుని కుమారుడగు ప్రతర్దనుడనురాజు తనయుద్ధము చేతను పరాక్రమముచేతను ఇంద్రుని ప్రియమందిరమునకు వెళ్ళెను, అని మొదలిడి ఆపై ఇంద్రుడు నీకిష్టమైనవరమును గోరుమని యడుగ, నతడు 'త్వమేవ మే వరం వృణీష్వ యం త్వం మనుష్యాయ హితతమం మన్యసే' అనువాక్యమున మనుష్యునికేది మిక్కిలి హితమో, దానిని నీవే యోజించి చెప్పుమని ప్రతర్దనుడు ఇంద్రుని యడుగగా, అంతట ఇంద్రుడు 'ప్రాణోఽస్మి ప్రజ్ఞాత్మా తం మామమృత మిత్యుపాస్స్వ' నేను ప్రాణస్వరూపుడను మరియు ప్రజ్ఞగల ఆత్మను, ఇట్టి నన్నాయుస్సుమగ అమృతస్వరూపునిగనుపాసింపుమా అని ప్రత్యుత్తరమిచ్చినట్లు తెల్పుచున్నారు. ఇందొకసంశయము కల్గుచున్నది.

సంశయము-ఇట్లీ ప్రతర్దనవిద్యయందు మనుష్యులహితముకొరకు ఉపాసింపదగినవాడుగను, ఇంద్ర, ప్రాణ శబ్దములచే నిర్దేశింపబడినవాడు జీవుడా లేక పరమాత్మయా?

పూర్వపక్షము- ఈ ప్రతర్దనవిద్యయందు ఉపాస్యునిగ నుపదేశింపబడినవాడు, జీవుడే అనుట యుక్తము. ఏలనన, ఇంద్రశబ్దమొక జీవవిశేషమును తెల్పుట లోకప్రసిద్ధము. అట్టి ఇంద్రశబ్దముచే సామానాధికరణ్యమున శ్రుతియందు ప్రయోగింపబడిన ప్రాణశబ్దమున్ను అదియే అర్థముకలది. పైన జెప్పినట్లు ఇంద్రుడు జీవుడుగాన ఇంద్రుడనబడు ప్రాణముగూడ జీవుడే. ఇట్లింద్రుడుగ పిలువబడు జీవుడు, ప్రతర్దనునిచే మనుష్యునకేది మిక్కిలి హితమో దానిని

నీవే యోజించి చెప్పుమని యడుగబడినందులకుగ నన్నుపాసింపుమని ఆత్మోపదేశమును చేసెను. మనుష్యునకు మిక్కిలి హితమైనది అమృతస్వరూపమగు మోక్షమును బొందించు నుపాయమేగదా! 'తస్య తావదేవ చిరమ్ యావన్న విమోక్ష్యే అథ సంపత్స్యే' ఇత్యాది శ్రుతులచే శరీరత్యాగానంతరమున నీచేతననిచే పొందబడునదిగ చెప్పబడెడి అమృతస్వరూపమగు మోక్షము, జగత్కారణుడగు పరబ్రహ్మమును ఉపాసించుటయే. ఇచట జీవుడగు ఇంద్రుడు తనను ఉపాసించుటయే మోక్షముమ బొందెడి ఉపాయమని తెల్పుటచే జీవుడుగా ప్రసిద్ధుడగు ఇంద్రుడే జగత్కారణమగు పరబ్రహ్మమని తెలియుచున్నది.

సిద్ధాన్తము-ఇట్లు చెప్పరాదు. ఇచట ఇంద్ర, ప్రాణ, శబ్దములచే చెప్పబడినవాడు జీవుడుమాత్రమే కాక వానికంటె వేరగు పరబ్రహ్మమే.'స ఏష ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మా ఆనందోఽజరోఽమృతః' ప్రాణమనబడు ప్రజ్ఞగలఆత్మయనియు, ఆనందమయుడనియు, జరలేనివాడనియు, అమృతస్వరూపుడనియు నిట్లు పైశ్రుతివాక్యము చెప్పుచున్నది. ఇంతకు ముందు ఇంద్రశబ్దముచే తెల్పబడువాడు పరబ్రహ్మమైనచోనే అతనిని ఆనందమయునిగను జరారహితునిగను అమృతస్వరూపునిగను చెప్పుట ఉపపన్నము.

30. న వక్తురాత్మోపదేశాదితి చేదధ్యాత్మసంబంధభూమా హ్యస్మిన్. 1-1-30.

టీ:-వక్తుః = ఉపదేశకుడగు ఇంద్రుడు, ఆత్మోపదేశాత్ = స్వాత్మనుపాసింపుమని ఉపదేశించుటచే న = ప్రాణశబ్దము బ్రహ్మవాచకముకాదు, **ఇతిచేత్** = ఇట్లన్నచో (సరికాదు) హి = ఏలననగా, అస్మిన్ = ఈప్రకరణమున, అధ్యాత్మసంబంధభూమా = అధ్యాత్మసంబంధబాహుళ్యము (వర్తతే = కలదు)

తా:-ఇచట ఉపదేష్టయగు ఇంద్రుడు తనయాత్మనుపాసింపుమని ఉపదేశించినాడమట అయుక్తము. ఏలనన, నిచట అధ్యాత్మసంబంధము లనేకములు చెప్పబడెను.

యదుక్తమిన్ద్రప్రాణశబ్దనిర్దిష్టస్య 'ఆనన్దోఽజరోఽమృత:' ఇత్యనేనైకార్థ్యాదయం పరం బ్రహ్మేతి, తన్నోపపద్యతే । 'మామేవ విజానీహి', ప్రాణోఽస్మి ప్రజ్ఞాత్మా తం మామాయురమృతమిత్యుపాస్వ' ఇతి వక్తా హీన్ద్రః, 'త్రిశీర్షాణం త్వాష్ట్రమహనమ్' ఇత్యేవమాదినా త్వాష్ట్రవధాదిభిః ప్రజ్ఞాతజీవభావస్య స్వాత్మన ఏవోపాస్యతాం ప్రతర్దనాయోపదిశతి । అత ఉపక్రమే జీవవిశేష ఇత్యవగతే సతి 'ఆనన్దోఽజరో ఽమృత:' ఇత్యాదిభిరుపసంహారస్తదనుగుణ ఏవ వర్ణనీయ ఇతి చేత్, పరిహరతి -

అధ్యాత్మసమ్బన్ధభూమా హ్యస్మిన్ । ఆత్మని యస్సమ్బన్ధస్సో ఽధ్యాత్మసమ్బన్ధః । తస్య భూమా - భూయస్త్వమ్, బహుత్వమిత్యర్థః। ఆత్మన్యాధేయతయా సమ్బధ్యమానానాం బహుత్వేన సమ్బన్ధబహుత్వమ్ । తచ్చాస్మిన్ వక్తరి పరమాత్మన్యేవ హి సమ్భవతి 'తద్యథా రథస్యారేషు నేమిరర్పితా నాభావరా అర్పితా ఏవమేవైతా భూతమాత్రాః ప్రజ్ఞామాత్రాస్వర్పితాః, ప్రజ్ఞామాత్రాః ప్రాణేఽర్పితాస్స ఏష ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మాఽనన్దోఽజరోఽమృత:' ఇతి భూతమాత్రాశబ్దేనా చేతనవస్తుజాతమభిధాయ, ప్రజ్ఞామాత్రాశబ్దేన తదాధారతయా చేతనవర్గం చాభిధాయ తస్యాప్యాధారతయా ప్రకృతమిన్ద్రప్రాణశబ్దాభిధేయం నిర్దిశ్య, తమేవ 'ఆనన్దోఽజరోఽమృత:' ఇత్యుపదిశతి। తదేతచ్చేతనాచేతనాత్మకకృత్స్నవస్త్వాధారత్వం జీవాదర్థాన్తరభూతేఽస్మిన్ పరమాత్మన్యేవోప పద్యత ఇత్యర్థః ।

అథ వా, అధ్యాత్మసమ్బన్ధభూమా హ్యస్మిన్ - పరమాత్మాసాధారణధర్మసమ్బన్ధోఽధ్యాత్మసమ్బన్ధః। తస్య భూమా - బహుత్వం హి అస్మిన్ ప్రకరణే విద్యతే । తథా హి ప్రథమం 'త్వమేవ మే వరం వృణీష్వ యం త్వం మనుష్యాయ హితతమం మన్యసే' ఇతి, 'మాముపాస్స్వ' ఇతి చ పరమాత్మాసాధారణమోక్షసాధనోపాసనకర్మత్వం ప్రాణశబ్దనిర్దిష్టస్య ఇన్ద్రస్య ప్రతీయతే। తథా 'ఏష ఏవ సాధు కర్మ కారయతి తం యమేభ్యో లోకేభ్య ఉన్నినీషతి ఏష ఏవాసాధు కర్మ కారయతి తం యమధో నినీషతీ'తి, సర్వస్య కర్మణః కారయితృత్వఞ్చ పరమాత్మధర్మః। తథా 'తద్యథా రథస్యారేషు నేమిరర్పితా నాభావరా అర్పితా ఏవమేవైతా భూతమాత్రాః ప్రజ్ఞామాత్రాస్వర్పితాః ప్రజ్ఞామాత్రాః ప్రాణేఽర్పితా'ఇతి సర్వాధారత్వం చ తస్యైవ ధర్మః। తథా 'స ఏష ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మాఽనన్దోఽజరోఽమృత:' ఇత్యేతేఽపి పరమాత్మన ఏవ ధర్మాః । 'ఏష లోకాధిపతిరేష సర్వేశ' ఇతి చ పరమాత్మన్యేవ సమ్భవతి । తదేవమధ్యాత్మసమ్బన్ధభూమ్నోఽత్ర విద్యమానత్వాత్ పరమాత్మైవాత్రేన్ద్రప్రాణశబ్దనిర్దిష్టః ॥30 ॥

ఆక్షేపము- ఇంద్రుడనియు, ప్రాణమనియును, పిలువబడువాడు ఆనందమయుడనియు, జరారహితుడనియు, అమృతస్వరూపుడనియు, శ్రుతి చెప్పుచున్నందువనతడు పరమాత్మయేయని పూర్వసూత్రమున తెల్పబడెను. అట్లు చెప్పుట అయుక్తము. ఏలనన, ప్రథమమున 'మామేవ విజానీహి' నన్నే తెల్సుకొనుమని చెప్పి ఆపై 'ప్రాణోఽస్మి ప్రజ్ఞాత్మా తం మామాయురమృతమిత్యుపాస్స్వ' నేను ప్రాణమును, ప్రజ్ఞాత్మను, నన్ను ఆయుస్సుగను అమృత స్వరూపునిగను ఉపాసింపుము, అని ఉపదేశించినవాడగు ఇంద్రుడు త్రిశీర్షాణం త్వాష్ట్రమహనం త్వష్ట్రప్రజాపతి పుత్రుడును, త్రిశిరస్కుడునగు విశ్వరూపుని నేను వధించితిని, అనియు నిట్లు తన పరాక్రమమునుగూడ వర్ణించెను. ఇందుచే ఉపక్రమమున జీవుడుగ ప్రసిద్ధుడగు ఇంద్రుడు తననే ఉపాసింపుమని ప్రతర్దనుని కుపదేశించినట్లు స్పష్టము. ఉపక్రమోపసంహారములొకేరూపముగ నుండవలెనను నియమమునుబట్టి యుపసంహారమున 'ఆనందో ఽజరోఽమృతః' ఇత్యాది వాక్యమున ఆనందమయుడుగను, జరారహితుడుగను నిట్లు వర్ణింపబడినవాడు జీవుడేయని సిద్ధమనిన,

సమాధానము-ఈ ప్రకరణమున అధ్యాత్మసంబంధ బాహుళ్యము చెప్పబడెను. ఆత్మయందు సంబంధము నధ్యాత్మసంబంధమందురు. దానియొక్క భూమయనగా బహుత్వము అనగా నాత్మను ఆధారముగ నాశ్రయించిన పదార్థములనేకములగుటచే వాటితో సంబంధములును గూడ ననేకములుగ జెప్పబడియున్నవి. ఇచట ఉపాస్యుడు పరబ్రహ్మమగుచో మాత్రమే యవియన్నియును ఉపపన్నము లగును. ఎట్లనిన, 'తద్యథా రథస్యారేషు నేమిరర్పితా, నాభావరా అర్పితా ఏవమేవైతా భూతమాత్రాః ప్రజ్ఞామాత్రాస్వర్పితాః ప్రజ్ఞామాత్రాః ప్రాణేఽర్పితాః స ఏష ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మాఽనందోఽజరోఽమృతః' అను ఉత్తరవాక్యము బండిచక్రముయొక్క పూటీలు ఆకుల నాశ్రయించి యున్నట్లును, ఆయాకులు కుంద నాశ్రయించియున్నట్లును, భూతమాత్రలు అనగా పృథివ్యాదిభూతములు ప్రజ్ఞామాత్రలను అనగా చేతనపదార్థముల నాశ్రయించి యున్నవి, అచేతనపదార్థములు ప్రాణమునాశ్రయించి యున్నవి, ఈ ప్రాణమే ఆనందమయుడును, ప్రజ్ఞాత్మయును, జరారహితుడును, అమృతస్వరూపుడును అనియును జెప్పుచు భూతమాత్రములనబడు అచేతనపదార్థములను పేర్కొని యట్టి అచేతన పదార్థముల నాధారముగ ప్రజ్ఞామాత్రములనబడు చేతనపదార్థముల దెల్పి, అచేతనపదార్థముల కాధారభూతుడింద్రుడనియు, ప్రాణమనియును జెప్పి అట్టివానిని ఆనందమయునిగను జరారహితునిగను నిట్లు జెప్పుచున్నది. ఇట్లు చేతనాచేతన రూపమగు నీ సమస్తమునకును నాధారముగ శ్రుతియందు జెప్పబడినవాడు పరమాత్మయే యగుట సంభవముగాని జీవుడు కానేరడు.

ఈ సూత్రమునకు వేరొక విధముగను గూడ నర్థము జెప్పవచ్చును -

అధ్యాత్మసంబంధమనగా పరమాత్మను అసాధారణములగు ధర్మముల సంబంధములనేకము లీప్రకరణమున చెప్పబడియుండుటచేత నిచట ఇంద్రప్రాణశబ్దవాచ్యుడు పరమాత్మయనుట యుక్తము. ఎట్లన, 'త్వమేవ మే వరం వృణీష్వ యం త్వం మనుష్యాయ హితతమం మన్యసే' అను వాక్యమున మనుష్యుల కెక్కువ హితమైనదెద్దియో, దానినిగూర్చిన వరమును నీవే వరింపుమా! యని ప్రతర్దనుడడుగగా, నంతట ఇంద్రుడు 'మాముపాస్వ' నన్ను ఉపాసింపుమా యని యుత్తరమిచ్చెను. ఇచట ఇంద్రశబ్దవాచ్యుడు మోక్షముకొఱకై ఉపాసింప వలసినవాడుగా చెప్పబడెను. మోక్షార్థము ఉపాసింపవలసినవాడు పరమాత్మతప్ప వేఱొక్కడు కాడుగాన, నీ ప్రకరణమున ప్రాణమనబడు ఇంద్రుడు పరమాత్మయని తెలియుచున్నది.

అట్లే, 'ఏష ఏవ సాధుకర్మ కారయతి తం యమేభ్యో లోకేభ్య ఉన్నినీషతి ఏష ఏవాసాధుకర్మ కారయతి తం యమధోనినీషతి' అను శ్రుతివాక్యము, ప్రాణశబ్దముచే చెప్పబడిన ఇంద్రుడు ఏజీవుని ఉత్కృష్టగతిని

బొందించుట కిచ్ఛగించునో, వానిచే సత్కర్మమును జేయించుచున్నాడనియు, నతడే యే జీవునికి నికృష్టగతిని బొందించుట కిచ్ఛగించునో, వానిచే పాపకర్మమును జేయించుచున్నాడనియు, జెప్పుచున్నది. అయితే సర్వకర్మములను జేయించుట పరమాత్మయొక్క ధర్మముగదా! కనుక నీ ప్రకరణమున నింద్రశబ్దముచే జెప్పబడినవాడు పరమాత్మయేయని తెలియవచ్చుచున్నది.

అట్లే 'తద్యథా రథస్యారేషు నేమిరర్పితా నాభావరా అర్పితా ఏవమేవైతా భూతమాత్రాః ప్రజ్ఞామాత్రాస్వర్పితాః ప్రజ్ఞామాత్రాః ప్రాణేఽర్పితాః' అను శ్రుతి బండిచక్రముయొక్క పూటీలకు ఆకులాధారమై ఆయాకులకు కుండ ఆధారమైనట్లు ఈ భూతములన్నిటికిని జీవులే ఆధారము, ఆజీవులకు ప్రాణమాధారమగు చున్నది, యనుచు ప్రాణశబ్దవాచ్యము సర్వాధారమని తెల్పుచున్నది. సర్వమున కాధారభూతుడగుట పరమాత్మ ధర్మముగదా. కావున నీ ప్రకరణమున ప్రాణశబ్దవాచ్యము పరమాత్మయని సుస్పష్టము.

అట్లే, 'స ఏష ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మాఽనన్దోఽజరోఽమృతః' అను శ్రుతివాక్యము ఈప్రాణమే ప్రజ్ఞాత్మ యనియు, ఆనందమయుడనియు, జరామరణములు లేనివాడనియు చెప్పుచున్నది. ఇందు చెప్పబడిన ఆనందమయత్వాదులు పరమాత్మ ధర్మములుగాన, నీ ప్రకరణమున ప్రాణమనగా పరమాత్మయేయని తెలియుచున్నది.

అట్లే, 'ఏష లోకాధిపతిరేష సర్వేశః' అను శ్రుతివాక్యమీ ప్రాణము లోకాధిపతి యనియు, సర్వేశ్వరు డనియు, జెప్పుచున్నది. లోకాధిపతిగను, సర్వేశ్వరుడుగ నుండుట పరమాత్మ ధర్మములుగాన, నిచట ప్రాణశబ్ద వాచ్యము పరమాత్మయేయని స్పష్టము.

పైన దెల్పిన శ్రుతుల యందంతటను పరమాత్మ చిహ్నము లనేకములు చెప్పబడి యుండుటచే నీ ప్రకరణమున ప్రాణమనియు, ఇంద్రుడనియును, జెప్పబడినవాడు పరమాత్మయేయని సిద్ధము.

కథం తర్హి ప్రజ్ఞాతజీవభావస్యేన్ద్రస్య స్వాత్మన ఉపాస్యత్వోపదేశస్సఙ్గచ్ఛతే? తత్రాహ --

అవ:- ఇంద్రుడు నొక జీవుడేగదా! ఇట్లుండ, నతడు మోక్షమునకై తనను ఉపాసింపుమని ఉపదేశించుట యెట్లు ఘటించునని శంకింపగా, నట్టి శంకను పరిహరించుటకై -

31. శాస్త్రదృష్ట్యా తూపదేశో వామదేవవత్. 1-1-31.

టీ:- తు = పూర్వపక్షమయుక్తము, శాస్త్రదృష్ట్యా = శాస్త్రపద్ధతినిబట్టిచూడగా ఉపదేశః = స్వాత్మోపదేశము (కృతః = చేయబడినది) వామదేవవత్ = వామదేవుడు చేసినట్లు.

తా:- పూర్వపక్షమయుక్తము. శాస్త్రపద్ధతినిబట్టి విచారించగా, వామదేవుడు చేసినట్లు, ఇచట స్వాత్మోపదేశము చేయబడినట్లు తెలియుచున్నది.

ప్రజ్ఞాతజీవభావేనేన్ద్రేణ 'మామేవ విజానీహి', 'మాముపాస్వ' ఇత్యుపాస్యస్య బ్రహ్మణస్స్వాత్మత్వేనోపదేశోఽయం న ప్రమాణాన్తరప్రాప్తస్వాత్మావలోకనకృతః, అపి తు శాస్త్రేణ స్వాత్మదృష్టికృతః । ఏతదుక్తం భవతి- 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి', 'ఐతదాత్మ్యమిదం సర్వమ్', 'అన్తఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా', 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి', 'ఏష సర్వభూతాన్తరాత్మా అపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' ఇత్యేవమాదినా శాస్త్రేణ జీవాత్మశరీరకం పరమాత్మానమవగమ్య జీవాత్మవాచినామహంత్వమాదిశబ్దానామపి పరమాత్మన్యేవ పర్యవసానం జ్ఞాత్వా 'మామేవ విజానీహి', 'మాముపాస్వ' ఇతి స్వాత్మశరీరకం పరమాత్మానమేవో పాస్యత్వేనోపదిదేశేతి । వామదేవవత్ - యథా వామదేవః పరస్య బ్రహ్మణః సర్వాన్తరాత్మత్వమ్, సర్వస్య చ తచ్ఛరీరత్వమ్, శరీరవాచినాం చ శబ్దానాం శరీరిణి పర్యవసానం పశ్యన్ అహమితి స్వాత్మశరీరకం పరం బ్రహ్మ నిర్దిశ్య తత్సామానాధికరణ్యేన మనుసూర్యాదీన్ వ్యపదిశతి 'తద్ధైతత్పశ్యన్ ఋషిర్వామదేవః ప్రతిపేదే అహం మనురభవం సూర్యశ్చ', 'అహం కక్షీవానృషిరస్మి విప్రః' ఇత్యాదినా యథా చ ప్రహ్లాదః 'సర్వగత్వాదనన్తస్య స ఏవాహమవస్థితః। మత్తస్సర్వమహం సర్వం మయి సర్వం సనాతనే।''

ఇత్యాది వదతి ॥ 31 ॥

జీవులలో నొకడుగ ప్రసిద్ధిచెందిన ఇంద్రుడు 'మామేవ విజానీహి' నన్నేతెల్పికొనుము అనియు, 'మాముపాస్వ' నన్నుపాసింపుము అనియు, చెప్పుచు తనకంతరాత్మయగు పరమాత్మ నుపాసింపుమని ఉపదేశించుచున్నాడు ఇచట నీతడుప్రమాణాంతరావగతమగు తన యాత్మను అనగా జీవుని ఉపాసింపుమని ఉపదేశించుట లేదు. తన ఆత్మకు నాత్మగ శాస్త్రప్రమాణముచే తెలియబడు పరమాత్మను ఉపాసింపుమని యుపదేశించుచున్నాడు ఎట్లన్నచో, 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి' అను శ్రుతివాక్యము, పరమాత్మ జీవశరీరుడుగ నన్నిటిలోను ప్రవేశించి వాటి నామరూపములను ప్రకటింపజేయు చున్నాడనియు, 'ఐతదాత్మ్యమిదం సర్వం' అను శ్రుతివాక్యము, ఇదంతయును పరమాత్మనే ఆత్మగా కలదనియు, 'అంతఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా' అను శ్రుతివాక్యము, పరమాత్మ అందరిలోనను ప్రవేశించి జనులందరను నియమించుచున్నాడు, అతడందఱికిని ఆత్మ అనియు, 'య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోఽన్తరోయమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి' అను శ్రుతివాక్యము, ఏపరమాత్మ ప్రత్యగాత్మయందున్నవాడై, ప్రత్యగాత్మలోనుండి, ప్రత్యగాత్మచే తెలియబడక, ప్రత్యగాత్మ శరీరముగా గలవాడై, ప్రత్యగాత్మను లోననుండి నియమించుచున్నాడో అనియు, 'ఏష సర్వభూతాన్తరాత్మాఽపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' అనువాక్యము, ఈ సర్వేశ్వరుడు జీవులందరికిని ఆత్మ అపహతపాప్ముడు, ప్రకృతిసంబంధములేని నారాయణుడనియు నిట్లు జెప్పుచుండుటచే శాస్త్రమునందంతటను పరమాత్మ జీవాత్మలు శరీరములుగ కలవాడుగా చెప్పబడుట తెలిపి, అందుచే జీవాత్మవాచకములగు అహం = నేను త్వం = నీవు, మొదలగు శబ్దములు జీవాత్మశరీరుడగు పరమాత్మను తెలియజేయుటయందే పర్యవసించుచున్నవనియు నెరిగినవాడై ఇంద్రుడు 'మామేవ విజానీహి' = అను వాక్యమున మాం = నన్ను -నాకంతరాత్మయగు పరబ్రహ్మమును తెల్పుకొనుము అనియు, 'మాముపాస్వ' అను వాక్యమున 'మాం' = నన్ను- నాకంతరాత్మయగు పరమాత్మను ఉపాసింపుము' అని యుపదేశించెను ఎట్లన, వామదేవుడు, పరబ్రహ్మము సర్వమున కంతరాత్మయనియు, సర్వము నతనికి శరీరమనియు, శరీరవాచకములగు శబ్దములు శరీరిని తెలియజేయుటలో పర్యవసించుచున్నవనియు నెఱిగి అహం నేను అను శబ్దముచే తన యాత్మయే శరీరముగాగల పరమాత్మను నిర్దేశించి నేను మనువును, నేను సూర్యుడును, ఇట్లు చెప్పెను ఎట్లన, 'తదేతత్పశ్యన్ ఋషిర్వామదేవః ప్రతిపేదే అహం మనురభవం సూర్యశ్చాహం కక్షీవాన్ ఋషిరస్మి విప్రః' ఇత్యాది శ్రుతివాక్యము, అట్లు బ్రహ్మమును సాక్షాత్కరించినవాడై వామదేవుడను మహర్షి నేను మనువునైతిని, నేను సూర్యుడనైతిని, నేను కక్షీవంతుడను బ్రహ్మఋషినైతినని తెల్పెనని చెప్పుచున్నది. ప్రహ్లాదుడు 'సర్వగత్వాదనన్తస్య స ఏవాహమవస్థితః। మత్తస్సర్వమహం సర్వం మయి సర్వం సనాతనే' అనంతుడగు సర్వేశ్వరుడు అన్నిటిలో నుండుటచే వాడే నేను, నానుండియే సర్వము గల్గుచున్నది. నేనే సర్వమును నాయందే సర్వమును కలదు. అని యిట్లు జెప్పెను.

అస్మిన్ ప్రకరణే జీవవాచిభిశ్శబ్దైరచిద్విశేషాభిధాయిభిశ్చోపాస్యభూతస్య పరస్య బ్రహ్మణోఽభిధానే కారణం చోద్యపూర్వకమాహ --

అవ:-ఈ ప్రకరణమున జీవవాచకములగు శబ్దములును అచిత్పదార్థవాచకములగు శబ్దములున్నూ ఉపాస్యుడగు పరమాత్మను తెల్పుటకు హేతువును శంకాప్రదర్శన పూర్వకముగ గన్పఱచుచుటకై-

32. జీవముఖ్యప్రాణలిఙ్గాన్నేతి చేన్నోపాసాత్రైవిధ్యాదాశ్రితత్వాదిహ తద్యోగాత్. 1-1-32.

టీ:- జీవముఖ్యప్రాణలిఙ్గాత్ = జీవచిహ్నములును, ముఖ్యప్రాణచిహ్నములును శ్రుతియందు కన్పడుటచే నిచట, **న** = పరమాత్మ యుపదేశింపబడలేదు, **ఇతిచేత్** = ఇట్లన్నచో, **న** = అయుక్తము. (ఏలననగా) **ఉపాసాత్రైవిధ్యాత్** = ఉపాసనలు మూడు విధములైనందున, **ఆశ్రితత్వాత్** = అవి యిచట ఉపదేశింప బడినందున, **ఇహ** = ఇచట, **తద్యోగాత్** = అట్టి త్రివిధోపాసనము పొసగుచున్నందున.

తా:-జీవుని చిహ్నములును, ముఖ్యప్రాణముయొక్క చిహ్నములును ప్రకృత శ్రుతియందు గన్పడుటచే, నిచట పరమాత్మనుగూర్చి ఉపదేశింపబడలేదన్నచో, నది అయుక్తము. ఏలనన, ఉపాసనము త్రివిధము. త్రివిధోపాసనములును ప్రకృతమున నుపదేశింపబడుచున్నవి. అట్టి యుపదేశమిచట పొసగును.

'న వాచం విజిజ్ఞాసీత వక్తారం విద్యాత్', 'త్రిశీర్షాణం త్వాష్ట్రమహనమ్ అరున్ముఖాన్ యతీన్ సాలావృకేభ్యః ప్రాయచ్ఛమ్' ఇత్యాదిజీవలిఙ్గాత్ 'యావద్ధ్యస్మిన్ శరీరే ప్రాణో వసతి తావదాయుః', 'అథ ఖలు ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మేదం శరీరం పరిగృహ్యోత్థాపయతి' ఇతి ముఖ్యప్రాణలిఙ్గాచ్చ నాధ్యాత్మసమ్బన్ధభూమేతి చేన్న; ఉపాసాత్రైవిధ్యాత్ హేతోః। ఉపాసనాత్రైవిధ్య ముపదేష్టుం తత్తచ్ఛబ్దైనాభిధానమ్; నిఖిలకారణభూతస్య బ్రహ్మణస్స్వరూపేణానుసన్ధానమ్, భోక్తృవర్గ శరీరకత్వానుసన్ధానమ్, భోగ్యభోగోపకరణశరీరకత్వానుసన్ధానం చేతి త్రివిధమనుసన్ధానముపదేష్టుమిత్యర్థః । తదిదం త్రివిధం బ్రహ్మానుసన్ధానం ప్రకరణాన్త రేష్వప్యాశ్రితమ్- 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ', 'ఆనన్దో బ్రహ్మ' ఇత్యాదిషు స్వరూపానుసన్ధానమ్. 'తత్సృష్ట్వా తదేవాను ప్రావిశత్, తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్', 'నిరుక్తం చానిరుక్తం చ నిలయనం చానిలయనం చ విజ్ఞానం చావిజ్ఞానం చ సత్యం చానృతం చ సత్యమభవత్' ఇత్యాదిషు భోక్తృశరీరతయా, భోగ్యభోగోపకరణశరీరతయా చానుసన్ధానమ్ । ఇహాపి ప్రకరణే త్రివిధమనుసన్ధానం యుజ్యత ఏవేత్యర్థః । ఏతదుక్తం భవతి - యత్ర హిరణ్యగర్భాదిజీవవిశేషాణాం ప్రకృత్యాద్యచేతనవిశేషాణాఞ్చ పరమాత్మాసాధారణ ధర్మయోగః, తదభిధాయినాం శబ్దానాం పరమాత్మవాచిశబ్దైస్సామానాధికరణ్యం వా దృశ్యతే; తత్ర పరమాత్మన స్తత్తచ్చిదచిద్వి శేషాన్తరాత్మత్వానుసన్ధానం ప్రతిపిపాదయిషితమితి ॥

అతోఽత్రేన్ద్రప్రాణశబ్దనిర్దిష్టో జీవాదర్థాన్తరభూతః పరమాత్మైవేతి సిద్ధమ్ ॥ 32 ॥

(ఇతి ఇన్ద్రప్రాణాధికరణమ్. 11.)

ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే ప్రథమస్యాధ్యాయస్య ప్రథమః పాదః॥

శంక- 'న వాచం విజిజ్ఞాసీత వక్తారం విద్యాత్' వచనమును మాత్రమే తెల్సికొనుట కిచ్ఛగింపక, వక్తనగు నన్నుతెల్సికొనుము, అనియు, 'త్రిశీర్షాణం త్వాష్ట్రమహనం' ఇంద్రుడు మూడు తలలుగల త్వష్ట్రప్రజాపతియొక్క కుమారుని జంపెను, అనియు, నిట్లు జెప్పియుండుటచే నీ ప్రకరణమున జీవచిహ్నములును, 'యావదస్మిన్ శరీరే ప్రాణో వసతి తావదాయుః' ఈ శరీరమున నెంతవరకు ప్రాణముండునో, అంతవరకే ఆయుర్దాయము అనియు, 'అథ ఖలు ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మేదం శరీరం పరిగృహ్యోత్థాపయతి' ప్రజ్ఞాత్మయగు ప్రాణమే యీ శరీరమును దీసికొని పైకి లేచుచున్నది అనియును చెప్పియుండుటచే ముఖ్యప్రాణముయొక్క చిహ్నములును ఈ ప్రకరణమున గన్పడుచున్నవి. కావున నిచట పరమాత్మ యొక్క ధర్మములు చెప్పబడుచుండలేదు.

సమాధానము- అట్లు చెప్పుట అయుక్తము. ఏలనన, మూడువిధములగు నుపాసనలు నుపదేశించుటకై పరమాత్మ యిచట ప్రాణాదిశబ్దములచేత నిర్దేశింపబడెను. ఆమూడు విధములగు నుపాసనము లేవనగా, నిఖిల కారణభూతుడగు పరమాత్మను వాని స్వరూపముతో ననుసంధించుట యొకటి, భోక్తలగు జీవులు శరీరముగా కలవానివిగా ననుసంధించుట రెండవది, భోగ్యపదార్థములును భోగోపకరణములును శరీరముగా కలవానివిగ ననుసంధించుట మూడవది. ఇట్లు మూడువిధములగు బ్రహ్మోపాసనములు ప్రకరణాంతరములందుపదేశింపబడినవి. ఎట్లన, 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ', 'ఆనందో బ్రహ్మ' ఇత్యాది శ్రుతులు బ్రహ్మము యొక్క స్వరూపోపాసనము.

నుపదేశించుచున్నవి.

'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్, తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్, నిరుక్తం చా నిరుక్తం చ, నిలయనం చా నిలయనం చ, విజ్ఞానం చా విజ్ఞానం చ, సత్యం చానృతం చ సత్యమభవత్' అను శ్రుతివాక్యము, బ్రహ్మము జగత్తును సృజించి దానిలోనే ప్రవేశించి మూర్తము నమూర్తము నయ్యెననియు, నామనిష్కర్షకలదియు, నామనిష్కర్షలేనిదియు నయ్యెననియు, ఆశ్రయము గలదియు ఆశ్రయము లేనిదియునాయెననియు, చేతనము, అచేతనము నయ్యెననియు, నిర్వికారచేతనముగను వికారసహితజగత్తుగను, ఆయెనని చెప్పుచు, భోక్తలగు జీవులు శరీరముగ గలవానిగను భోగ్యపదార్థములును భోగోపకరణములును, శరీరముగ గలవానిగను, పరబ్రహ్మము నుపాసించుట యనబడు నీ రెండువిధములగు నుపాసనముల నుపదేశించుచున్నది. కావున ప్రకృతమున మూడువిధములుగల బ్రహ్మోపాసనము యుక్తమే.

ఎచట హిరణ్యగర్భాది జీవులుగాని, ప్రకృత్యాది అచేతనపదార్థములుగాని పరమాత్మకు మాత్రముండునట్టి గుణములుగ చెప్పబడునో లేక వానినితెల్పు శబ్దములకు పరమాత్మ వాచకములగు శబ్దములతో సామానాధికరణ్యముండునో, అచటనెల్ల నాయాపదార్థములతో నంతరాత్మయగు పరమాత్మయొక్క అనుసంధానము ప్రతిపాదింపబడుచున్నది. కావున ప్రకృతమున నింద్ర ప్రాణశబ్దములచే నిర్దేశింపబడినవాడు జీవునికంటె వేరగు పరమాత్మయేయని సిద్ధమగుచున్నది.

ప్రథమాధ్యాయమున ప్రథమపాదము సమాప్తము.

ప్రథమాధ్యాయము-ద్వితీయపాదము

12. సర్వత్రప్రసిద్ధ్యధికరణమ్ 1-2-1

ప్రథమే పాదే అధీతవేద: పురుష: కర్మమీమాంసాశ్రవణాధిగతకర్మయాథాత్మ్యవిజ్ఞాన: కేవలకర్మణామల్పాస్థిరఫలత్వమవగమ్య, వేదాన్తవాక్యేషు చాపాతప్రతీతానన్తస్థిరఫలబ్రహ్మస్వరూపతదుపాసనముపజాత పరమపురుషార్థలక్షణమోక్షాపేక్ష: అవధారితపరినిష్పన్నవస్తుబోధనశబ్దశక్తి: వేదాన్తవాక్యానాం పరస్మిన్ బ్రహ్మణి నిశ్చితప్రమాణభావస్తదితికర్తవ్యతారూపశారీరక మీమాంసాశ్రవణమారభేత ఇత్యుక్తం శాస్త్రారమ్భసిద్ధయే ।। (జిజ్ఞాసా. 1)

అనన్తవిచిత్రస్థిరత్రసరూపభోక్తృభోగ్యభోగోపకరణభోగస్థానలక్షణనిఖిలజగదుదయవిభవలయమహానన్దైకకారణం పరం బ్రహ్మ 'యతో వా ఇమాని భూతాని' ఇత్యాదివాక్యం బోధయతీతి చ ప్రత్యపాది। (జన్మాది. 2)

జగదేకకారణం పరం బ్రహ్మ సకలేతరప్రమాణావిషయతయా శాస్త్రైకప్రమాణకమిత్యభ్యధామ ।। (శాస్త్ర. 3)

శాస్త్రప్రమాణకత్వం చ బ్రహ్మణ: ప్రవృత్తినివృత్త్యన్వయవిరహేఽపి స్వరూపేణైవ పరమపురుషార్థభూతే పరస్మిన్ బ్రహ్మణి వేదాన్తవాక్యానాం సమన్వయాన్నిరుహ్యత ఇత్యబ్రూమ ।। (సమన్వయ. 4)

నిఖిలజగదేకకారణతయా వేదాన్తవేద్యం బ్రహ్మ చ ఈక్షణాద్యన్వయాదానుమానికప్రధానాదర్థాన్తరభూతశ్చేతనవిశేష ఏవేత్యుపాసీసదామ ।। (ఈక్ష. 5)

స చ స్వాభావికానవధికాతిశయానన్దనిపశ్చిత్త్వనిఖిలచేతనభయాభయహేతుత్వసత్యసఙ్కల్పత్వ సమస్తచేతనాచేతనాన్తరాత్మత్వాదిభిర్బద్ధముక్తోభయావస్థాజ్జీవశబ్దాభిలపనీయాచ్చార్థాన్తరభూత ఇతి చ సమార్థితామహి ।। (ఆనన్ద. 6)

స చాప్రాకృతాకర్మనిమిత్తస్వాసాధారణదివ్యరూప ఇత్యుదైరిరామ ।। (అన్తర్. 7)

ఆకాశప్రాణాద్యచేతనవిశేషాభిధాయిభిర్జగత్కారణతయా ప్రసిద్ధవన్నిర్దిశ్యమానస్సకలేతరచేతనాచేతనవిలక్షణ: స ఏవేతి సమగరిష్మహి ।। (ఆకాశ. 8, ప్రాణ. 9)

పరతత్త్వాసాధారణనిరతిశయదీప్తియుక్తజ్యోతిశ్శబ్దాభిధేయో ద్యుసమ్బన్ధితయా ప్రత్యభిజ్ఞానాత్ స ఏవేత్యాతిష్ఠామహి ।। (జ్యోతి:. 10)

పరమకారణాసాధారణామృతత్వప్రాప్తిహేతుభూత: పరమపురుష ఏవ శాస్త్రదృష్ట్యేన్ద్రాదిశబ్దైరభిధీయత ఇత్యబ్రూమహి ॥ (ఇన్ద్రప్రాణా. 11)

భగవద్రామానుజులు ప్రథమ ద్వితీయ పాదములకుగల పూర్వాపర సంబంధమును తెల్పుటకై ప్రథమపాదమునందలి అధికరణముల ప్రతిపాదింపబడిన విషయమును క్రమముగ నీక్రింద చెప్పుచున్నారు-

(1) జిజ్ఞాసాధికరణము- సాంగముగ వేదాధ్యయనము జేసిన పురుషుడు కర్మ మీమాంసను జదువుటచే కర్మలస్వరూపమునుగూర్చి బాగుగ తెల్సికొని, అందుచే కేవల కర్మలు అత్యంతఅల్పము అస్థిరమగు ఫలముల నిచ్చునవని యెరిగి, తానధ్యయనమొనర్చిన వేదముయొక్క రెండవభాగమగు ఉపనిషత్తులను జదువునప్పుడు అనంతస్థిరఫలమగు పరబ్రహ్మమును గూర్చియు, నట్టి పరబ్రహ్మముయొక్క స్వరూపమునుగూర్చియు, ఉపాసనమును గూర్చియు, చూచాయగా తెలియుటచే పరమపురుషార్థమగు మోక్షమున నిచ్చగలవాడై, శబ్దములు పరినిష్పన్నమగు వస్తువును తెల్పుటకు సమర్థములైనవనెడి నిశ్చయము గలవాడును ఉపనిషత్తులు పరబ్రహ్మమును తెల్పుటకు ప్రమాణములనెడి నిశ్చయముగలవాడునై అందును గూర్చి విచారించెడిదగు శారీరకమీమాంసాశాస్త్రమును జదువుట నారంభించునదని చెప్పబడెను. ఇందుచే వేదాన్తశాస్త్రము ప్రవర్తించుట యుక్తమేనని నిరూపింపబడెను.

(2) జన్మాద్యధికరణము- అనంతములై నానావిధములగు చేతనాచేతనపదార్థములతో గూడియుండునవియు, వానిలో భోగ్యపదార్థములనియు, భోగోపకరణములనియు, భోగస్థానములనియు ననబడువానితో గూడియుండునట్టి యీ సకల ప్రపంచముయొక్క జన్మ స్థితిలయములకును, మహానన్దమునకును తానే కారణమగు పరబ్రహ్మమును 'యతో వా ఇమాని భూతాని జాయన్తే' ఇత్యాది శ్రుతివాక్యముబోధించుచున్నదని ప్రతిపాదింపబడెను.

(3) శాస్త్రయోనిత్వాధికరణము- ఇట్లు జగదేకకారణమగు పరబ్రహ్మము వేరొక ప్రమాణముచే దేనిచేతను తెల్పదగినదికాసదై, శాస్త్రప్రమాణముచే మాత్రమే తెల్పదగినదని ప్రతిపాదింప బడెను.

(4) సమన్వయాధికరణము- ప్రవృత్తినివృత్తులతో సంబంధించినదిగాకున్నను, స్వరూపముచే పరమపురుషార్థమైనదగు బ్రహ్మమును తెల్పువిషయముననే ఉపనిషద్వాక్యము లన్నియును సంబంధించియుండుటచే శాస్త్రము అట్టి బ్రహ్మమును తెల్పునట్టి ప్రమాణమని నిరూపింపబడెను.

(5) ఈక్షత్యధికరణము- ఇట్లు జగదేకకారణముగ నుపనిషత్తులచే తెలియవచ్చునట్టి బ్రహ్మము సంకల్పాదులు కలదగుటచే నది సాంఖ్యస్మృతిచే చెప్పబడిన ప్రకృతికంటెను వేరైనదియు, చేతన విశేషమునని ప్రతిపాదింప బడెను.

(6) ఆనన్దమయాధికరణము- అట్టి బ్రహ్మము స్వభావసిద్ధమును నిరవధికాతిశయ ఆనందముగలదనియు, సర్వజ్ఞుడును, సమస్తచేతనులకును భయాభయహేతువును, సత్యసంకల్పుడును, సకల చేతనాచేతనుల కంతర్యామియును నిట్టివాడైనందున నతడు బద్ధుడుగాని, ముక్తుడుగాని, యగు జీవునికంటెను వేరైనవాడని సమర్థింపబడెను.

(7) అన్తరధికరణము- అతడు ప్రకృతి సంబంధము లేనిదియును, కర్మముచే వచ్చినది కానిదియు, తనకు మాత్రముండువదియునగు దివ్యశరీరముగలవాడని చెప్పబడెను.

(8 ౩ 9)ఆకాశప్రాణాధికరణములు- శ్రుతులందు అచేతనపదార్థముల తెల్పు ఆకాశప్రాణాదిశబ్దములు, జగత్కారణప్రసిద్ధి గల, చేతనాచేతన విలక్షణుడగు పరబ్రహ్మమునే తెల్పుచున్నవని చెప్పబడెను.

(10) జ్యోతిరధికరణము- పరతత్త్వమునకు మాత్రమేయుండునట్టి నిరతిశయదీప్తిగలవాడును, శాస్త్రమున జ్యోతిస్సని వ్యవహరింపబడువాడు, ద్యులోకసంబంధముచే గుర్తింపబడువాడును పరబ్రహ్మమేయని నిరూపింపబడెను.

(11) ఇన్ద్రప్రాణాధికరణము- అమృతత్వమనబడు మోక్షప్రాప్తికి హేతువగుట పరమకారణవస్తువునకు మాత్రమే ఘటించునుగాన, అట్టి పరమపురుషుడే శాస్త్రదృష్టిచే శ్రుతియందు ఇంద్రాదిశబ్దములచే బిలువబడుచున్నాడని చెప్పబడెను.

తదేవమతిపతితసకలేతరప్రమాణసమ్భావనాభూమిస్సార్వజ్ఞ్యసత్యసఙ్కల్పత్వాద్యపరిమితోదారగుణసాగరతయా స్వేతరసమస్తవస్తువిలక్షణ: పరం బ్రహ్మ పురుషోత్తమో నారాయణ ఏవ వేదాన్తవేద్య: ఇత్యుక్తమ్ । అత: పరం ద్వితీయతృతీయ చతుర్థేషు పాదేషు, యద్యపి వేదాన్తవేద్యం బ్రహ్మైవ, తథాపి కానిచిద్వేదాన్తవాక్యాని ప్రధానక్షేత్రజ్ఞాన్తర్భూతవస్తువిశేషస్వరూప ప్రతిపాదనపరాణ్యేవేత్యాశఙ్క్య, తన్నిరసన ముఖేన తత్తద్వాక్యోదితకల్యాణగుణాకరత్వం బ్రహ్మణ: ప్రతిపాద్యతే । తత్రాస్పష్ట జీవాదిలిఙ్గకాని వాక్యాని ద్వితీయే పాదే విచార్యన్తే, స్పష్టలిఙ్గకాని తృతీయే, తత్తత్ప్రతిపాదనచ్ఛాయానుసారీణి చతుర్థే ॥

ప్రథమపాదఫలితార్థము- ఇట్లు ప్రమాణాంతరములలో దేనిచేతను తెలియనశక్యుడును, సార్వజ్ఞ్యము, సత్యసంకల్పత్వము మొదలగు అపరిమితోదారగుణాకరుడగుటచే స్వేతరవస్తు విలక్షణుడును, పరబ్రహ్మమును, పురుషోత్తముడును నగునారాయణుడే ఉపనిషత్ప్రతిపాద్యుడని ప్రతిపాదింపబడెను.

ద్వితీయ,తృతీయ,చతుర్థపాదములఫలితార్థము- ఉపనిషత్తులనుండి తెలియవచ్చునది బ్రహ్మమేయైనను, కొన్ని ఉపనిషద్వాక్యములు ప్రకృతి జీవ అంతర్భూతమగు వస్తువిశేషస్వరూపమును తెల్పునవియే యని శంకించి, ఆ శంకను తొలగించి, ఆవాక్యములన్నియును బ్రహ్మము కళ్యాణగుణాకరుడని తెల్పుచున్నవని పైమూడు పాదములందును ప్రతిపాదింపబడుచున్నవి.

అందు జీవచిహ్నములను అస్పష్టముగ దెల్పు వాక్యముల అర్థము, ద్వితీయపాదమున విచారింపబడుచున్నది. జీవచిహ్నములను స్పష్టముగదెల్పు వాక్యముల యర్థము తృతీయపాదమున విచారింప బడుచున్నది. అస్పష్టముగ జీవుని ప్రతిపాదించునవిగను తెలియ వచ్చునట్టి వాక్యముల యర్థము చతుర్థపాదమున విచారింపబడుచున్నది.

33. సర్వత్ర ప్రసిద్ధోపదేశాత్. 1-2-1.

టీ:-(మనోమయః = మనోమయుడు, పరమాత్మైవ = పరమాత్మయే, ఏలననగా) సర్వత్ర = ఉపనిషత్తుల యందంతటను, ప్రసిద్ధోపదేశాత్ = మనోమయాదివిశిష్టుడుగను ప్రసిద్ధముగ పరమాత్మయే యుపదేశింపబడి యున్నందున.

తా:-పరమాత్మయే ఉపనిషత్తులయందంతటను మనోమయత్వాది ధర్మములు గలవాడుగను ప్రసిద్ధముగ నుపదేశింపబడియున్నందున, ప్రకృతశ్రుతియందు మనోమయుడనగా పరమాత్మయే.

ఇదమామ్నాయతే ఛాన్దోగ్యే - 'అథ ఖలు క్రతుమయ: పురుషో యథాక్రతురస్మిన్ లోకే పురుషో భవతి తథేత: ప్రేత్య భవతి స క్రతుం కుర్వీత మనోమయ: ప్రాణశరీరో భారూప:' ఇత్యాది । అత్ర 'స క్రతుం కుర్వీత' ఇతి ప్రతిపాదితస్యోపాసనస్యోపాస్య: 'మనోమయ: ప్రాణశరీర:' ఇతి నిర్దిశ్యత ఇతి ప్రతీయతే। తత్ర సంశయ: - కిం మనోమయత్వాదిగుణక: క్షేత్రజ్ఞ:, ఉత పరమాత్మేతి। కిం యుక్తమ్? క్షేత్రజ్ఞ ఇతి। కుత:? మన:ప్రాణయో: క్షేత్రజ్ఞోపకరణత్వాత్, పరమాత్మనస్తు 'అప్రాణోహ్యమనా:' ఇతి తత్ప్రతిషేధాచ్చ। న చ 'సర్వం ఖల్విదం బ్రహ్మ' ఇతి పూర్వనిర్దిష్టం బ్రహ్మాత్రోపాస్యతయా సమ్బన్ధుం శక్యతే, 'శాన్త ఉపాసీత' ఇత్యుపాసనోపకరణశాన్తి విధిత్సయాపి భూతబ్రహ్మాత్మకత్వోపదేశస్యోపాత్తత్వాత్। న చ 'స క్రతుం కుర్వీత' ఇతి ఉపాసనస్యోపాస్య సాకాఙ్క్షత్వాద్వాక్యాన్తరస్థమపి బ్రహ్మ సమ్బధ్యత ఇతి యుక్తం వక్తుమ్, స్వవాక్యోపాత్తేన మనోమయత్వాది గుణకేన నిరాకాఙ్క్షత్వాత్, 'మనోమయ: ప్రాణశరీర:' ఇత్యస్యవాక్యస్థతయా

నిర్దిష్టస్య విభక్తివిపరిణామమాత్రేణోభయాకాఙ్క్షానివృత్తి సిద్ధేః। ఏవం నిశ్చితే జీవత్వే ఏతద్బ్రహ్మేత్యుపసంహారస్థబ్రహ్మపదమపి జీవ ఏవ పూజార్థం ప్రయుక్తమిత్యధ్యవ సీయత ఇతి।

ఛందోగులు 'అథ ఖలు క్రతుమయః పురుషో యథాక్రతురస్మిన్ లోకే పురుషో భవతి తథేతః ప్రేత్య భవతి స క్రతుం కుర్వీత మనోమయః ప్రాణశరీరో భారూపః' (ఛా.3-14-1) అను వాక్యమున పురుషుడు సంకల్పమయుడు, ఈలోకమున నున్నప్పుడు ఎట్టి భావనతో కూడిన ధ్యానముగలవాడగునో, లోకాంతరమునను అట్టి వాడగును. కావున మనోమయుడనియు ప్రాణశరీరుడనియు, భారూపుడనియు, నిట్లు ధ్యానము చేయవలసినదియని పఠించుచున్నారు.

ఇట 'సక్రతుం కుర్వీత = అతడు ధ్యానింపవలెను' అనుచోట విధింపబడిన ఉపాసనమున ఉపాస్యవస్తువు 'మనోమయః ప్రాణశరీరః = మనోమయుడును ప్రాణశరీరుడును' అనువాక్యమున నిర్దేశింపబడినట్లు తెలియుచున్నది. ఇందొక సందియము గల్గుచున్నది.

సంశయము-ఇచట మనోమయుడనియు నిట్లు జెప్పబడినవాడు జీవుడా లేక పరమాత్మయా?

పూర్వపక్షము- అతడు జీవుడనుట యుక్తము. ఏలనన, మనఃప్రాణములు జీవునకు ఉపకరణములుగదా! ఆథర్వణికులు 'అప్రాణోఽహ్యమనాః' (ము.2-1-2) అను వాక్యమున, పరమాత్మ ప్రాణము లేనివాడనియు, మనస్సులేనివాడనియు నిట్లు చెప్పియుండుటచే వారు పరమాత్మకు మనఃప్రాణాది సంబంధము లేదనిగదా తెల్పియున్నారు. ఒకవేళ, 'సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి శాన్త ఉపాసీత' అను పూర్వవాక్యమున చెప్పబడిన బ్రహ్మమును ఈ ప్రకృత వాక్యమున ఉపాస్యవస్తువుగ గొనెదననెదవా? అట్లు చెప్పరాదు. ఏలనన, ఆవాక్యమున 'శాన్తఉపాసీత - శాన్తచిత్తుడై ఉపాసించునది' అని ఉపాసనమునకు సాధనభూతమగు శాన్తిని గల్గజేయుటకై ఉపాయభూతమగు బ్రహ్మాత్మకత్వానుసంధానమును ఉపదేశించుటకై బ్రహ్మము చెప్పబడెను. ఒకవేళ 'స క్రతుం కుర్వీత = అతడు ఉపాసించునది' అను వాక్యమున నుపదేశింపబడిన ఉపాసనము ఉపాస్యవస్తువు నపేక్షించుటచే, బ్రహ్మము వేరొక వాక్యమున చెప్పబడినను, దానిని ప్రకృత వాక్యముతో సంబంధించుకొనవచ్చునే? యనెదవా? అట్లనరాదు. ఏలనన, అట్టి వేరొకవాక్యమున చెప్పబడిన బ్రహ్మమునకు ప్రకృతవాక్యమున చెప్పబడిన మనోమయత్వాది గుణయుక్తమగు దానితో నాకాంక్షలేదుగదా! మరియు వేరొక ప్రయోజనమెద్దియును లేకయే నిర్దేశింపబడిన 'మనోమయః ప్రాణశరీరః' అనుదానికే విభక్తియందు మార్పును గల్గజేయుటచే రెంటితో ఆకాంక్ష సిద్ధించునుగదా! [ఇచట 'స క్రతుం కుర్వీత' అనువాక్యము వాడు ధ్యానమును చేయునది యని చెప్పుచున్నది. అది దేనియొక్క ధ్యానమో ఆవస్తువును తెల్పు శబ్దమెద్దియును నిచట లేదు. అందులకై అట్టి పదమును ఇచట తెచ్చిపెట్టుకొనవలెను. ఐనచో నీ వాక్యముననే మనోమయాది శబ్దములు కలవుగాన, వానిని గొనక, వాక్యాంతరమున నుండు శబ్దముల గొనుట న్యాయముగాదు. మరియు నీవాక్యముననుండు మనోమయాది శబ్దములకు వేరొక ప్రయోజనము లేదు. కావున నిచట 'మనోమయః' ఇత్యాది శబ్దములనే తెచ్చిపెట్టుకొనునది. ఐనచో నిచట 'ధ్యానము చేయవలసినది' అని యున్నదిగాన, అది దేనియొక్క ధ్యానమో, దానిని తెల్పునట్టి శబ్దము షష్ఠీవిభక్తియందుండవలెను. 'మనోమయః' ఇత్యాది వాక్యముననుండు శబ్దములు ప్రథమావిభక్త్యంతములు. కావున వాటినీవాక్యమున గొన్నచో, నెట్లు పొసగుననన్నచో, చెప్పెదను. ఈవాక్యమునందలి మనోమయాది పదములు ప్రథమావిభక్తిని షష్ఠీవిభక్తిగ మార్చుకొనునది. అనగా ప్రథమను షష్ఠ్యర్థమున గొనునది. అప్పుడు రెంటికి ఆకాంక్షకల్గును. అనగా ఉపాస్యవస్తువును దెల్పునట్టి మనోమయాది పదములకు ఉపాసనమును తెల్పునట్టి 'క్రతుం' అను పదముతోను, ఉపాసనమును తెల్పునట్టి 'క్రతుం' అను పదమునకు ఉపాస్యవస్తువును తెల్పునట్టి

'మనోమయః' ఇత్యాది పదములతోను ఆకాంక్ష సిద్ధించునని భావము] ఇట్లు పైవాక్యమున 'మనోమయః' ఇత్యాది పదములచే చెప్పబడినవాడు జీవుడే యని నిశ్చయింపబడగా 'ఏతద్బ్రహ్మ అను ఉపసంహారవాక్యముననుండు 'బ్రహ్మ' పదమున్ను జీవుని తెల్పుటకై గౌరవార్థము ప్రయోగింపబడినట్లు నిశ్చయము.

ఏవం ప్రాప్తే బ్రూమః - సర్వత్ర ప్రసిద్ధోపదేశాత్। మనోమయత్వాదిగుణకః పరమాత్మా। కుతః? సర్వత్ర వేదాన్తేషు పరస్మిన్నేవ బ్రహ్మణి ప్రసిద్ధస్య మనోమయత్వాదేరుపదేశాత్ । ప్రసిద్ధం హి మనోమయత్వాది బ్రహ్మణః। యథా - 'మనోమయః ప్రాణశరీరనేతా', 'స య ఏషో ఽన్తర్హృదయ ఆకాశః, తస్మిన్నయం పురుషో మనోమయః, అమృతో హిరణ్మయః', 'హృదా మనీషా మనసాభిక్లుప్తో య ఏనం విదురమృతాస్తే భవన్తి', 'న చక్షుషా గృహ్యతే నాపి వాచా', 'మనసా తు విశుద్ధేన', తథా - 'ప్రాణస్య ప్రాణః', 'అథ ఖలు ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మేదం శరీరం పరిగృహ్యోత్థాపయతి', 'సర్వాణి హ వా ఇమాని భూతాని ప్రాణమేవాభిసంవిశన్తి ప్రాణమభ్యుజ్జిహత' ఇత్యాదిషు । మనోమయత్వం - విశుద్ధేన మనసా గ్రాహ్యత్వమ్ । ప్రాణశరీరత్వం - ప్రాణస్యాప్యాధారత్వం నియన్తృత్వఞ్చ । ఏవం చ సతి - 'ఏష మ ఆత్మా న్తర్హృదయ ఏతద్బ్రహ్మ' ఇతి బ్రహ్మశబ్దోఽపి ముఖ్య ఏవ భవతి । 'అప్రాణో హ్యమనాః' ఇతి మన ఆయత్తం జ్ఞానం ప్రాణాయత్తాం స్థితిం చ బ్రహ్మణో నిషేధతి ।

సిద్ధాన్తము-పైశ్రుతియందు మనోమయుడుగను, ప్రాణశరీరుడుగను చెప్పబడినవాడు పరమాత్మయే. ఏలనన, ఉపనిషత్తులయందంతటను పరమాత్మనుగూర్చియే ప్రసిద్ధముగ మనోమయత్వాదుల ఉపదేశింపబడుచున్నది. ఎట్లన, 'మనోమయః ప్రాణశరీరనేతా' అనియు, 'స ఏషోఽన్తర్హృదయ ఆకాశః తస్మిన్నయం పురుషో మనోమయః అమృతో హిరణ్మయః' అనియు, 'హృదా మనీషా మనసోఽభిక్లప్తో య ఏవం విదురమృతాస్తే భవన్తి' అనియు, 'న చక్షుసా గృహ్యతే నాపి వాచా' (ము.3-1-8 పరమాత్మ చక్షురింద్రియముచే చూడదగినదియు, వాగింద్రియముచే నింతమాత్రమని చెప్పదగినదియునుగాదు) అనియు, 'మనసా తు విశుద్ధేన' పరమాత్మ పరిశుద్ధమగు మనస్సుచే గ్రహింపదగినది అనియు, అట్లే 'ప్రాణస్య ప్రాణః' (కే.1-2) పరమాత్మ ప్రాణమునకు ఆధారము అనియు, 'అథ ఖలు ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మేదం శరీరం పరిగృహ్యోత్థాపయతి' (కౌ.3-2) అనియు, 'సర్వాణి హవా ఇమాని భూతాని ప్రాణమేవాభి సంవిశన్తి ప్రాణమభ్యుజ్జిహతే'(ఛా.1-11-5) అనియు నిట్టి శ్రుతివాక్యములు పరమాత్మనే మనోమయత్వాదులచే ప్రసిద్ధునిగా తెల్పుచున్నవి. మనోమయుడనగా పరిశుద్ధమగు మనస్సుచే గ్రహింపదగిన వాడనుట. ప్రాణశరీరుడనగా, ప్రాణమునకును ఆధారభూతుడును, నియామకుడునుననుట. ఇట్లు గ్రహించుటచే 'ఏషమ ఆత్మా అన్తర్హృదయ ఏతద్బ్రహ్మ' (ఛా.3-14-4) హృదయమున నుండువాడు ఆత్మ. ఇతడు బ్రహ్మము అను వాక్యమునందలి బ్రహ్మశబ్దము ముఖ్యార్థముగలదగుచున్నది. 'అప్రాణో హ్యమనాః' అను శ్రుతివాక్యము పరమాత్మయొక్క స్థితి ప్రాణాధీనమైనది కాదనియు, అతని జ్ఞానము మనోధీనమైనదికాదనియు, తెల్పుచున్నదింతియే.

అథ వా 'సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి శాన్త ఉపాసీత' ఇత్యత్రైవోపాసనం విధీయతే - సర్వాత్మకం బ్రహ్మ శాన్తస్సన్నుపాసీతేతి । 'స క్రతుం కుర్వీత' ఇతి తస్యైవ గుణోపాదానార్థోఽనువాదః। ఉపాదేయాశ్చ గుణాః మనోమయత్వాదయః, అతస్సర్వాత్మకం బ్రహ్మ మనోమయత్వాదిగుణకముపాసీతేతి వాక్యార్థః। తత్ర సన్దేహః - కిమిహ బ్రహ్మశబ్దేన ప్రత్యగాత్మా నిర్దిశ్యతే, ఉత పరమాత్మేతి । కిం యుక్తమ్? ప్రత్యగాత్మేతి । కుతః? తస్యైవ సర్వపదసామానాధికరణ్యనిర్దేశోపపత్తేః । సర్వశబ్దనిర్దిష్టం హి బ్రహ్మాదిస్తమ్బపర్యన్తం కృత్స్నం జగత్ । బ్రహ్మాదిభావశ్చ ప్రత్యగాత్మనోఽనాద్యవిద్యామూలకర్మవిశేషోపాధికో విద్యత ఏవ। పరస్య తు బ్రహ్మణస్సర్వజ్ఞస్య సర్వశక్తేరపహతపాప్మనో నిరస్తసమస్తావిద్యాదిదోషగన్ధస్య సమస్తహేయాకరసర్వభావో నోపపద్యతే । ప్రత్యగాత్మన్యపి క్వచిత్ క్వచిద్ బ్రహ్మశబ్దః ప్రయుజ్యతే । అత ఏవ పరమాత్మా పరం బ్రహ్మేతి పరమేశ్వరస్య క్వచిత్సవిశేషణో నిర్దేశః । ప్రత్యగాత్మనశ్చ నిర్ముక్తోపాధేర్బ్రహ్మత్వం చ విద్యతే। 'స చానన్త్యాయ కల్పతే' ఇతి శ్రుతేః। అవిదుషస్తస్యైవ కర్మనిమిత్తత్వాజ్జన్మస్థితిలయానాం 'తజ్జలా'నితి హేతునిర్దేశో ఽప్యుపపద్యతే। తదయమర్థః - అయం జీవాత్మాఽన్వతోఽపరిచ్ఛిన్న స్వరూపత్వేన బ్రహ్మభూతస్సన్ననాద్యవిద్యయా దేవతిర్యఙ్మనుష్య స్థావరాత్మనా జాయతే ఇతి ॥

ఈ అధికరణమునకు వేరొకవిధముగ భాష్యము చేయవచ్చును-

'సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి శాన్త ఉపాసీత' (ఛా.3-14-1) బ్రహ్మమునుండి పుట్టి బ్రహ్మమునందుండి బ్రహ్మమును పొందుచుండుటచే సర్వము బ్రహ్మాత్మకమనుకొని శాన్తచిత్తుడై ఉపాసించునది అను పూర్వవాక్యముననే ఉపాసనము విధింపబడుచున్నది. అనగా సర్వము బ్రహ్మాత్మకమని ఉపాసించునది యనుట. 'స క్రతుం కుర్వీత' అతడు ఉపాసించునది అనుచోట, పూర్వవాక్యమున విధింపబడిన గుణములను తెల్పుటకై ఆ యుపాసనమే అనువదింపబడుచున్నది. ఈ ఉపాసనమునందనుసంధింపవలసిన గుణములు మనోమయత్వాదులు. కావున సర్వాత్మకుడగు బ్రహ్మమును మనోమయత్వాది గుణవిశిష్టునిగ నుపాసించునదియని యీ పైవాక్యముయొక్క ఫలితార్థము. ఇందొక సంశయము గల్గుచున్నది.

సంశయము - ఇచట బ్రహ్మశబ్దము జీవునితెల్పునదియా? లేక పరమాత్మను తెల్పునదియా?

పూర్వపక్షము-ఇచట బ్రహ్మశబ్దము జీవుని తెల్పునదనుట యుక్తము. ఏలనన, బ్రహ్మశబ్దమట్టిదగుటచేతనే 'సర్వం ఖల్విదం బ్రహ్మ = ఇదంతయును బ్రహ్మమే' అనుచోట 'సర్వం = ఇదంతయు' అను శబ్దముతో బ్రహ్మ అను పదమునకు సామానాధికరణ్యము అనగా ఇదంతయును బ్రహ్మమును ఒక్కటియే యనుట ఉపపన్నమగును. ఎట్లన, అందు సర్వం అను శబ్దము బ్రహ్మాదిస్తంబపర్యంతముండునట్టి సకలప్రపంచమును తెల్పునది. జీవునికేగదా. అనాద్యవిద్యామూలమగు కర్మవిశేషమనెడి ఉపాధిచే నట్టి బ్రహ్మాదిస్తంబ పర్యంతముండు ప్రపంచముతో తాదాత్మ్యము గలదు. సర్వజ్ఞుడును, సర్వశక్తియు, అపహతపాప్ముడును, నిరస్తసమస్త అవిద్యాదిదోషగంధుడునగు పరబ్రహ్మమునకు సకలహేయములగు సర్వవస్తువులతో తాదాత్మ్యము అసంభవము. జీవుని తెల్పుటకై ఒక్కొక్కచోట బ్రహ్మశబ్దము ప్రయోగించుట కలదు. కావుననే సర్వేశ్వరుని తెల్పగోరినపుడు పరబ్రహ్మ పరమాత్మయని 'పర'విశేషణముతో జెప్పుట కలదు. ప్రత్యగాత్మకు ఈ ఉపాధిసంబంధము పోయినపుడు అతడు బృహత్వమును బొందుట (చాలగొప్పవస్తువగుట) కలదు. 'సచానంత్యాయ కల్పతే'(శ్వే.5-9) ముక్తుడు హద్దులేని వాడగుచున్నాడు. అను శ్రుతివాక్యమిట్లే తెల్పుచున్నది. అట్టి జీవుడే బ్రహ్మ వేత్త కాకపోయినచో, వానియెడల జగజ్జన్మస్థితిలయములు కర్మనిమిత్తముగ సంభవించుటచే 'తజ్జలాన్' అను వాక్యము అందులకగు హేతువును తెల్పుచున్నది. ఈ జీవాత్మ స్వయముగ అపరిచ్ఛిన్నస్వరూపుడగుటచే, నతడు బ్రహ్మమేయైనను, అనాద్యవిద్యా మూలముగ దేవ తిర్యఙ్మనుష్యస్థావర రూపుడుగ నగుచున్నాడు, అనుటయే యీపైశ్రుతికర్థము.

అత్ర ప్రతివిధీయతే - సర్వత్ర ప్రసిద్ధోపదేశాత్ । సర్వత్ర - 'సర్వం ఖల్విదం బ్రహ్మ' ఇతి నిర్దిష్టే సర్వస్మిన్ జగతి బ్రహ్మశబ్దేన తదాత్మతయా (అభి) విధీయమానం పరం బ్రహ్మైవ, న ప్రత్యగాత్మా । కుత:? ప్రసిద్ధోపదేశాత్ । 'తజ్జలాని'తి హేతుత:, 'సర్వం ఖల్విదం బ్రహ్మే'తి ప్రసిద్ధవదుపదేశాత్ । బ్రహ్మణ: జాతత్వాత్ బ్రహ్మణి లీనత్వాద్బ్రహ్మాధీనజీవనత్వాచ్చ హేతోర్బ్రహ్మాత్మకం సర్వం ఖల్విదం జగదిత్యుక్తే, యస్మాజ్జగజ్జన్మస్థితిలయా: వేదాన్తేషు ప్రసిద్ధాస్తదేవాత్ర బ్రహ్మేతి ప్రతీయతే । తచ్చ పరమేవ బ్రహ్మ । తథా హి 'యతో వా ఇమాని భూతాని జాయన్తే, యేన జాతాని జీవన్తి, యత్ప్రయన్త్యభిసంవిశన్తి తద్విజిజ్ఞాసస్వ, తద్బ్రహ్మ' ఇత్యుపక్రమ్య 'ఆనన్దో బ్రహ్మేతి వ్యజానాత్, ఆనన్దాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయన్త' ఇత్యాదినా పూర్వానువాకప్రతిపాదితానవధికాతిశయానన్దయోగినో విపశ్చిత: పరస్మాద్ బ్రహ్మణ ఏవ జగదుత్పత్తిస్థితిలయా: నిర్దిశ్యన్తే । తథా 'స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిప:' ఇతి కరణాధిపస్య జీవస్యాధిప: పరం బ్రహ్మైవ కారణం వ్యపదిశ్యతే। ఏవం సర్వత్ర పరస్యైవ బ్రహ్మణ: కారణత్వం ప్రసిద్ధమ్ । అత: పరబ్రహ్మణో జాతత్వాత్తస్మిన్ ప్రలీనత్వాత్తేన ప్రాణనాత్తదాత్మకతయా తాదాత్మ్యముపపన్నమ్। అతస్సర్వప్రకారం సర్వశరీరం సర్వాత్మభూతం పరం బ్రహ్మ శాన్తో భూత్వోపాసీతేతి శ్రుతిరేవ పరస్య బ్రహ్మణస్సర్వాత్మకత్వముపపాద్య తస్యోపాసనముపదిశతి । పరం బ్రహ్మ హి కారణావస్థం కార్యావస్థం సూక్ష్మస్థూల చిదచిద్వస్తుశరీరతయా సర్వదా సర్వాత్మభూతమ్ । ఏవంభూతతాదాత్మ్యస్య ప్రతిపాదనే పరస్య బ్రహ్మణస్సకలహేయ

ప్రత్యనీకకల్యాణగుణాకరత్వం న విరుధ్యతే, ప్రకారభూతశరీరగతానాం దోషాణాం ప్రకారిణ్యాత్మన్యప్రసక్తాత్, ప్రత్యుత నిరతిశయైశ్వర్యాపాదనేన గుణాయైవ భవతీతి పూర్వమేవోక్తమ్ ॥

సిద్ధాన్తము-'సర్వం ఖల్విదం' అని నిర్దేశింపబడిన యీసకల ప్రపంచమునకు ఆత్మగా విధింపబడునది పరబ్రహ్మమేగాని యది ప్రత్యగాత్మకాదు. ఏలనన, 'తజ్జలాన్' అని హేతువునుజూపి 'సర్వం ఖల్విదం బ్రహ్మ' అనియిట్లు ఒకప్రసిద్ధవస్తువుగా నుపదేశింపబడుటచే నట్లు తెలియుచున్నది. అదెట్లన, బ్రహ్మమునుండి గల్గుటచే తను బ్రహ్మమున లీనమగుటచేతను, బ్రహ్మాధీనమగు జీవనము కలదగుటచేతను ఈసకల ప్రపంచమును బ్రహ్మాత్మకమని చెప్పుటచే, ఏది సృష్టిస్థితిలయములు గలదని ఉపనిషత్తుల ప్రసిద్ధమైనదో, అదియే యిచట బ్రహ్మమని చెప్పినట్లు తెలియుచున్నది. అట్టిది పరబ్రహ్మమే ఏలనన, తైత్తిరీయులు 'యతో వా ఇమాని భూతాని జాయన్తే। యేన జాతాని జీవన్తి యత్ప్రయన్త్యభిసంవిశన్తి తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మేతి' (తై.భృ.1) అనువాక్యమున ఈ సకలభూతములును దేనినుండి పుట్టుచున్నవో, దేనివలన జీవించుచున్నవో, దేనియందులీన మగుచున్నవో, నది బ్రహ్మమన్ని తెలియుమని చెప్పమొదలిడి ఆపై 'ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్, ఆనందాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయంతే' ఆనందమయుడు బ్రహ్మమని యెరుగునది. ఆనందమయునివలనగదా సమస్తభూతములును పుట్టుచున్నవి. ఇత్యాది వాక్యమున పూర్వానువాకమున హద్దులేని అతిశయముతో కూడుకొనిన ఆనందముకలవాడుగ ప్రతిపాదింపబడినవాడును, సర్వజ్ఞుడుగ ప్రతిపాదింపబడినవాడునగు పరబ్రహ్మమునుండి సకలభూతములును పుట్టుచున్నవనిగదా తెల్పిరి. అట్లే శ్వేతాశ్వతరోపనిషత్తున 'స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః' (శ్వే.6-6) ఇంద్రియాధిపతియగు జీవుని కధిపతియగువాడు కారణభూతుడు, వానిని పుట్టించినవాడుగాని.నియమించువాడుగాని వేరొకడులేడు అనువాక్యమున జీవుని కధిపతియగు పరబ్రహ్మమే జగత్కారణముగ చెప్పబడుచున్నాడు. ఇట్లు ఉపనిషత్తుల యందంతటను పరబ్రహ్మమే కారణభూతుడుగా ప్రసిద్ధుడు. కావున నీ ప్రపంచము బ్రహ్మమునుండి పుట్టుటచే బ్రహ్మమునందు లీనమగుటచే బ్రహ్మాధీనమగు జీవనముగలదైనందున బ్రహ్మాత్మకమగుటచే దానికి బ్రహ్మముతో తాదాత్మ్యము చెప్పబడుట ఉపపన్నమే. కావున సర్వప్రకారమును సర్వశరీరమును సర్వాత్మభూతమునగు పరబ్రహ్మమును శాంతచిత్తుడై ఉపాసించునదనుచు శ్రుతివాక్యమే పరబ్రహ్మకు సర్వాత్మకత్వము ఉపపాదించి వానినిగూర్చిన ఉపాసనము నుపదేశించుచున్నది.

పరబ్రహ్మము కారణావస్థ కార్యావస్థలుగలదై సూక్ష్మస్థూలచేతనాచేతన పదార్థములు శరీరముగ గలదగుటచే నెల్లప్పుడును సర్వాత్మభూతమైనది. ఇట్టి తాదాత్మ్యము ప్రతిపాదింపబడినచో పరబ్రహ్మము సకలహేయప్రత్యనీక, కళ్యాణగుణాకరుడగుట విరోధింపదు. ఏలనన, ప్రకారభూతమగు శరీరదోషములు ప్రకారి (శరీరి) యగు వాత్మతో సంబంధింపకపోవుటయేగాక మిక్కిలి ఐశ్వర్యమును కల్గజేయుటచే నవి బాగుకేయని ముందే ప్రతిపాదింపబడెను.

యదుక్తం జీవస్య సర్వతాదాత్మ్యముపపద్యత ఇతి, తదసత్; జీవానాం ప్రతిశరీరం భిన్నానామన్యోఽన్యతాదాత్మ్యాసమ్భవాత్ ముక్తస్యాప్యనవచ్ఛిన్న రూపస్యాపి జగత్తాదాత్మ్యం జగజ్జన్మస్థితిప్రళయకారణత్వనిమిత్తం న సమ్భవతీతి 'జగద్వ్యాపారవర్జ'మిత్యత్ర వక్ష్యతే । జీవకర్మనిమిత్తత్వాజ్జగజ్జన్మస్థితిలయానాం స ఏవ కారణమిత్యపి న సాధీయః; తత్కర్మనిమిత్తత్వేఽపీశ్వరస్యైవ జగత్కారణత్వాత్ । అతః పరమాత్మైవాత్ర బ్రహ్మశబ్దాభిధేయః । ఇమమేవ సూత్రార్థమభి యుక్తా బహుమన్యతే । యథాహ వృత్తికారః - 'సర్వం ఖల్వితి సర్వాత్మా బ్రహ్మేశ' ఇతి ॥ 1 ॥

జీవుని కన్నిటితోను తాదాత్మ్యము సంభవమని పూర్వపక్షి వాదన అయుక్తము. ఏలనన, జీవులు ప్రతిశరీరమునను వేరువేరైన వారగుటచే వారిలో నొక్కనికి వేరొక్కనితో తాదాత్మ్యముండుట అసంభవము. ముక్తుడు

హద్దులేని స్వరూపుడేయైనను జగజ్జన్మస్థితిలయకారణత్వమునుబట్టి వచ్చినదగు జగత్తాదాత్మ్యము అసంభవమని 'జగద్వ్యాపారవర్జం'(బ్ర.సూ. 4-4-17) అను సూత్రమున చెప్పబడును.

జగత్తుయొక్క జన్మస్థితిలయములు జీవుని కర్మముచే కలుగునవిగాన నతడే కారణభూతుడనెడి పూర్వపక్షివాదనయు అయుక్తము. ఏలనన, ఆ జన్మాదులకు జీవుని కర్మమే నిమిత్తమైనను జగత్కారణుడు పరమాత్మయే. కావున పరమాత్మయే ఇచట బ్రహ్మశబ్దముచే తెల్పబడువాడు. ఇట్లు సూత్రార్థమునే శాస్త్రవేత్తలు అంగీకరించుచున్నారు. వృత్తికారులగు శ్రీబోధాయనులును, 'సర్వం ఖల్వితి సర్వాత్మా బ్రహ్మేశః' అను వాక్యమున సర్వాత్మగా చెప్పబడినవాడు పరబ్రహ్మమేయని తెల్పియుండిరి.

34. వివక్షితగుణోపపత్తేశ్చ. 1-2-2.

టీ:-వివక్షితగుణోపపత్తేః-చ = ఇకమీదు చెప్పబడుగుణములు పరమాత్మయందుండుట సంభవమగుటవలనను.

తా:-ఇకపై చెప్పబోవు గుణములు పరమాత్మకుండుట సంభవమగుటచే నట్టివాడు పరమాత్మయే.

వక్ష్యమాణాశ్చ గుణాః పరమాత్మన్యేవోపపద్యన్తే - 'మనోమయః ప్రాణశరీరః భారూపస్సత్యసఙ్కల్ప ఆకాశాత్మా సర్వకర్మా సర్వకామస్సర్వగన్ధస్సర్వరసస్సర్వమిదమభ్యాత్తోఽవాక్యనాదరః' ఇతి । మనోమయః - పరిశుద్ధేన మనసైకేన గ్రాహ్యః, వివేకవిమోకాదిసాధనసప్తకానుగృహీతపరమాత్మోపాసననిర్మలీకృతేన హి మనసా గృహ్యతే । అనేన హేయప్రత్యనీకకల్యాణైకతానతయా సకలేతరవిలక్షణస్వరూపతోచ్యతే, మలినమనోభిర్మలినానామేవ గ్రాహ్యత్వాత్ । ప్రాణశరీరః - జగతి సర్వేషాం ప్రాణానాం ధారకః, ప్రాణో యస్య శరీరమ్ - ఆధేయం విధేయం శేషభూతం చ స ప్రాణశరీరః। ఆధేయత్వవిధేయత్వశేషత్వాని శరీరశబ్దప్రవృత్తినిమిత్తమిత్యుపపాదయిష్యతే । భారూపః -భాస్వరరూపః, అప్రాకృతస్వాసాధారణనిరతిశయకల్యాణదివ్యరూపత్వేన నిరతిశయదీప్తియుక్త ఇత్యర్థః । సత్యసఙ్కల్పః - అప్రతిహత సఙ్కల్పః । ఆకాశాత్మా - ఆకాశవత్సూక్ష్మస్వచ్ఛస్వరూపః । సకలేతరకారణభూతస్యాకాశస్యాప్యాత్మభూత ఇతి వా ఆకాశాత్మా । స్వయం చ ప్రకాశతే అన్యానపి ప్రకాశయతీతి వా ఆకాశాత్మా । సర్వకర్మా క్రియత ఇతి కర్మ, సర్వం జగద్యస్య కర్మ, అసౌ సర్వకర్మా, సర్వా వా క్రియా యస్యాసౌ సర్వకర్మా । సర్వకామః - కామ్యన్త ఇతి కామాః, భోగ్యభోగోపకరణాదయః । తే పరిశుద్ధాః సర్వవిధాస్తస్య సన్తీత్యర్థః । సర్వగన్ధః సర్వరసః 'అశబ్దమస్పర్శమ్' ఇత్యాదినా ప్రాకృతగన్ధరసాదినిషేధాదప్రాకృతాః స్వాసాధారణాః నిరవద్యాః నిరతిశయాః కల్యాణాః స్వభోగ్యభూతాః సర్వవిధాః గన్ధరసాస్తస్య సన్తీత్యర్థః। సర్వమిదమభ్యాత్తః - ఉక్తం రసపర్యన్తం సర్వమిదం కల్యాణగుణజాతం స్వీకృతవాన్ । అభ్యాత్తః ఇతి భుక్తా బ్రాహ్మణా ఇతివత్కర్తరి క్తః ప్రతిపత్తవ్యః। అవాకీ వాక ఉక్తిః, సోఽస్య నాస్తీత్యవాకీ । కుత ఇత్యాహ, అనాదర ఇతి । అవాప్తసమస్తకామత్వేనాదర్తవ్యాభావాదాదరరహితః। అత ఏవ అవాకీ అజల్పాకః, పరిపూర్ణైశ్వర్యత్వాద్బ్రహ్మాదిస్తమ్బపర్యన్తం నిఖిలం జగత్తృణీకృత్య జోషమాసీన ఇత్యర్థః । త ఏతే వివక్షితా గుణాః పరమాత్మన్యేవోపపద్యన్తే ।। 2 ।।

'మనోమయః ప్రాణ శరీరో భారూపః సత్యసంకల్పః ఆకాశ ఆత్మా సర్వకర్మా సర్వకామస్సర్వగన్ధస్సర్వరసస్సర్వమిదమభ్యాత్తోఽవాక్యనాదరః' (ఛా.3-14-2) అనువాక్యమున చెప్పబడిన గుణములు పరమాత్మకే ఉండుట సంభవము. ఎట్లన,

మనోమయః- అనగా పరిశుద్ధమనస్సుచేతనే గ్రహింపదగినవాడనుట. సర్వేశ్వరుడు వివేకాదిసాధనసప్తకానుష్ఠానముచే ఉపకరింపబడిన ఉపాసనమువలన నిర్మలముగ చేయబడినట్టి మనస్సుచే గ్రహింపబడుచున్నాడు. సర్వేశ్వరుడు హేయగుణవిరుద్ధములగు కల్యాణగుణాకరుడగుటచే సకలేతర విలక్షణుడని ఇందుచే తెలియుచున్నది. ఏలనన, మలినపదార్థములేమలినమగు మనస్సుచే గ్రహింపతగినవి.

ప్రాణశరీరః-అనగా జగత్తునందలి సకలప్రాణములకును ధారకుడనుట. అనగా ఎవనికి ప్రాణము శరీరముగను, ఆధేయముగను, విధేయముగను, శేషభూతముగను ఉండునో అట్టివాడు ప్రాణశరీరుడనబడుచున్నాడు. 'ప్రాణశరీరః' అనుచోట 'శరీర' శబ్దముచే ఆధేయత్వ విధేయత్వశేషత్వములు తెల్పబడుచున్నవని ఇకపై ప్రతిపాదింపబడును.

భారూపః- అనగా, భాస్వరమగు (ప్రకాశమానమగు) రూపముగలవాడగుట. అనగా ప్రకృతిసంబంధము లేనిదియు, తనకు మాత్రమే ఉండునదియు, అంతకుమించిన దెద్దియును లేనిదియునగు కళ్యాణమగు దివ్య శరీరము కలవాడగుటచే నిరతిశయదీప్తియుక్తుడని యర్థము.

సత్యసంకల్పః- అనగా, తిరుగులేని సంకల్పముగలవాడగుట.

ఆకాశాత్మా- అనగా, ఆకాశమువలేనే సూక్ష్మమును స్వచ్ఛమునగు స్వరూపుడనుట. సకలమగునితరపదార్థములకు కారణభూతమగు ఆకాశమునకును ఆత్మయైనవాడనుటగాని, 'ఆకాశాత్మా' అను శబ్దముయొక్క అర్థముకావచ్చును. తాను స్వయముగ ప్రకాశించుచు ఇతర వస్తువులనున్ను ప్రకాశింపజేయునదనిగాన పైశబ్దార్థముగావచ్చును.

సర్వకర్మా- 'క్రియత ఇతి కర్మ' అను వ్యుత్పత్తిచే కర్మమనగా చేయబడునదియని అర్థము. కావున నీజగమంతయును ఎవని కర్మమో అనగా ఎవనిచే సృజింపబడుచున్నదో, వాడు 'సర్వకర్మా' అనబడును. ఈకార్యములన్నియు ఎవ్వనివో, వాడు సర్వకర్మయని చెప్పవచ్చును.

సర్వకామః- 'కామ్యంత ఇతి కామాః' అను వ్యుత్పత్తిచే మనము కోరెడివగు భోగ్యభోగోపకరణాదులు కామములన బడును. కావున సర్వకాముడనగా పరిశుద్ధములును సర్వవిధములునగు భోగ్యభోగోపకరణాదులు కలవాడనుట.

సర్వగన్ధస్సర్వరసః-'అదృశ్యమస్పర్శమ్' ఇత్యాది శ్రుతివాక్యము ప్రకృతిసంబంధమగు రసమును గన్ధమున్ను సర్వేశ్వరునియందు లేవని తెల్పుటచే అప్రాకృతములును తనయందు మాత్రముండునవియును, దోషరహితము లును, నిరతిశయములును కళ్యాణములును, తనచే మాత్రమనుభవింపబడునవియు సర్వవిధములునగు గన్ధరసము లతనికిగలవని యర్థము.

సర్వమిదమభ్యాత్తః- రసపర్యంతము చెప్పబడిన కళ్యాణగుణసమూహము నంతయును స్వీకరించినవాడని యర్థము. 'భుక్తాః బ్రాహ్మణాః - భుజించిన బ్రాహ్మణులు' అనుతావునవలెనే 'అభ్యాత్తః' అను శబ్దమునందలి 'క్త' ప్రత్యయమును కర్తర్యర్థమున గొనునది.

అవాకీ- వాకమనగా మాట. అవాకీయనగా మాట్లాడనివాడనుట. ఏలనన, అనాదరః - అవాప్త సమస్తకాముడగుటచే నాదరింపవలసినదేదియును లేకపోవుటచే నాదరములేనివాడు. కనుకనే యతడవాకీ. అతడు పరిపూర్ణమగు ఐశ్వర్యముగలవాడగుటచే బ్రహ్మాది స్తంబపర్యంతము సమస్తజగత్తును తృణీకరించి మాట్లాడకయుండువాడని యర్థము.

ఈపైనుదహరించిన శ్రుతియందుచెప్పిన గుణములు పరమాత్మకే ఉండుట సంభవము.

35. అనుపపత్తేస్తు న శారీరః. 1-2-3.

టీ:- అనుపపత్తేః-తు = గుణములుండుట అసంభవమగుటచే, శారీరః = జీవుడు, న = ఈ ప్రకరణమున చెప్పబడ లేదు.

తా:-శ్రుతియందు చెప్పబడిన గుణములు జీవునియందుండుట యసంభవమగుటచే, నిచట చెప్పబడినవాడు జీవుడుకాడు.

తమిమం గుణసాగరం పర్యాలోచయతాం ఖద్యోతకల్పస్య శరీరసమ్బన్ధనిబన్ధనాపరిమితదుఃఖసమ్బన్ధయోగ్యస్య బద్ధముక్తా వస్థస్య జీవస్య ప్రస్తుతగుణలేశసమ్బన్ధగన్ధో ऽపి నోపపద్యత ఇతి నాస్మిన్ ప్రకరణే శారీరపరిగ్రహశఙ్కా జాయత ఇత్యర్థః॥ 3 ॥

ఖద్యోతప్రాయుడును, శరీరసంబంధముచే నపరిమితములగు దుఃఖముల ననుభవించువాడును, బద్ధముక్తావస్థలు గలవాడునగు జీవుడు పైసూత్రమునందలి గుణలేశమును గల్గియుండుట అసంభవము. కావున నిట్టి గుణసంద్రమునుగూర్చి తలచువారెవ్వరికైనను నీ ప్రకరణమున జెప్పబడినవాడు జీవుడను యోజనమే కల్గదు.

36. కర్మకర్తృవ్యపదేశాచ్చ. 1-2-4.

టీ:-కర్మకర్తృవ్యపదేశాచ్చ = పరమాత్మ కర్మగను అనగా ప్రాప్యముగను, జీవుడు కర్తగను, అనగా ప్రాప్తగ నుపదేశింపబడినందున-

తా:-పరమాత్మ పొందబడువాడుగను జీవుడు పొందువాడుగను శ్రుతియందు చెప్పబడి యుండుటచే, పరమాత్మ జీవునికంటెను వేరైనవాడని తెలియుచున్నది.

'ఏతమిత: ప్రేత్యాభిసమ్భవితా స్మి' ఇతి ప్రాప్యతయా పరం బ్రహ్మ వ్యపదిశ్యతే, ప్రాప్తృతయా చ జీవ:। అత: ప్రాప్తా జీవ ఉపాసక:। ప్రాప్యం పరం బ్రహ్మోపాస్యమితి ప్రాప్తురన్యదేవేదమితి విజ్ఞాయతే ।। 4 ।।

ఛందోగులు 'ఏతమితః ప్రేత్యాభిసంభవితాస్మి' (ఛా.3-14-4) ఈలోకమునుండి పైకిపోయి యీ పరమాత్మను బొందినవాడును అను వాక్యమున, పరమాత్మను ప్రాప్యవస్తువునుగ చెప్పియుండిరి. జీవాత్మను, ప్రాప్తనుగ జెప్పిరి. కావున, ప్రాప్తయగు జీవుడు ఉపాసించువాడు, ప్రాప్యమగు పరబ్రహ్మము ఉపాసింపబడువాడు. కావున ప్రాప్తకంటెను. ప్రాప్యవస్తువు వేరైనదేయని తెలియుచున్నది.

37. శబ్దవిశేషాత్. 1-2-5.

టీ:-శబ్దవిశేషాత్ = శబ్దవిశేషమువలనను.

తా:-శబ్దవిశేమువలన పరమాత్మయే ఉపాస్యుడని తెలియుచున్నది.

'ఏష మ ఆత్మాన్తర్హృదయ' ఇతి శారీరష్షష్ఠ్యా నిర్దిష్ట:, ఉపాస్యస్తు ప్రథమయా । ఏవం సమానప్రకరణే వాజినాం చ శ్రుతౌ శబ్దవిశేషశ్శ్రూయతే జీవపరయో:, 'యథా వ్రీహిర్వా యవో వా శ్యామాకో వా శ్యామాకతణ్డులో వా ఏవమయమన్తరాత్మని పురుషో హిరణ్మయో యథా జ్యోతిరధూమమ్' ఇతి। అత్ర 'అన్తరాత్మన్ని'తి సప్తమ్యన్తేన శారీరో నిర్దిశ్యతే, 'పురుషో హిరణ్మయ:' ఇతి ప్రథమయోపాస్య: । అత: పర ఏవోపాస్య: ।। 5 ।।

ఛందోగులు 'ఏష మ ఆత్మా న్తర్హృదయే' (ఛా.3-14-3) నాహృదయమున నుండు నీయాత్మ అను వాక్యమున జీవుని నాయొక్కఅనెడి షష్ఠీవిభక్తిలోజెప్పి, ఉపాస్యుడగు పరమాత్మను 'ఆత్మా' యను ప్రథమావిభక్తితో జెప్పియున్నారు. మరియు, వాజసనేయుల శ్రుతియందు జీవాత్మ పరమాత్మలను గూర్చి శబ్దవిశేషములు ప్రయోగింపబడినవి. ఎట్లన, 'వ్రీహిర్వా యవో వా శ్యామాకో వా శ్యామాకతండులో వా ఏవమయమన్తరాత్మని పురుషో హిరణ్మయో యథా జ్యోతిరధూమం' (శతపథ. 1-6-3) అను వాక్యమున వడ్లగింజంతగాని యవధాన్యపు గింజయంతగాని, శ్యామాకధాన్యమంతగాని, శ్యామాకపుబియ్యపుగింజయంత గాని, సూక్ష్మమగు అంతరాత్మ (జీవుని) యందు హిరణ్మయపురుషుడు, పొగలేని జ్యోతిస్సుగనున్నాడని తెల్పబడినది. పైశ్రుతియందు 'అన్తరాత్మని ' అను సప్తమ్యన్తపదముచే జీవుడు తెల్పబడుచున్నాడు. 'పురుషో హిరణ్మయః ' అను ప్రథమావిభక్తి పదముచే ఉపాస్యవస్తువు తెల్పబడుచున్నది. కావున, పరమాత్మయే ఉపాస్యవస్తువు.

ఇతశ్చ శారీరాదన్య: -

38. స్మృతేశ్చ. 1-2-6.

టీ:-స్మృతేశ్చ = స్మృతివాక్యములనుండియును.

తా:- స్మృతివాక్యములనుండియును ఇట్లే తెలియుచున్నది.

'సర్వస్య చాహం హృది సన్నివిష్టో మత్తస్స్మృతిర్జ్ఞానమపోహనం చ', 'యో మామేవమసమ్మూఢో జానాతి పురుషోత్తమమ్', 'ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి । భ్రామయన్ సర్వభూతాని యన్త్రారూఢాని మాయయా ।। 'తమేవ శరణం గచ్ఛ' ఇతి శారీరముపాసకం పరమాత్మానం చోపాస్యం స్మృతిర్దర్శయతి ।। 6 ।।

ఇచట గన్పించు హేతువులచే ఉపాస్యవస్తువు జీవునికంటె వేరైనదని తెలియుచున్నది. 'సర్వస్య చాహం హృది సన్నివిష్టో మత్తః స్మృతిః జ్ఞానమపోహనం చ' (భగీ.15-15) ఓ అర్జునా! నేను ప్రతివానియొక్కయును హృదయమునందున్నవాడను. నానుండియే స్మరణమును, జ్ఞానమును, ఊహయును గల్గుచున్నదనియు, 'యో మామేవమసంమూఢో జానాతి పురుషోత్తమం' (భగీ.15-19) ఓఅర్జునా! ఎవ్వడు భ్రాంతిలేనివాడై నన్ను ఇట్లు పురుషోత్తమునిగా తెల్సుకొనుచున్నాడో అనియు, 'ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి । భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా ।। తమేవ శరణం గచ్ఛ' (భగీ.18-61) ఓ అర్జునా! ఈశ్వరుడు సమస్తజంతువుల హృదయమున నున్నవాడై శరీరమనబడు యంత్రమున నున్నవానిని సత్త్వరజస్తమోగుణముల మూలముగ భ్రమింపజేయుచున్నాడు. కావున వానినే శరణుగొనుము. అనియు, నీ మొదలగు స్మృతివాక్యములు జీవుని ఉపాసకునిగాను పరమాత్మను ఉపాస్యవస్తువుగను తెల్పుచున్నవి.

39. అర్భకౌకస్త్వాత్తద్వ్యపదేశాచ్చ నేతి చేన్న నిచాయ్యత్వాదేవం వ్యోమవచ్చ. 1-2-7.

టీ:-అర్భకౌకస్త్వాత్ = ఇచట చెప్పబడిన పురుషుడు అల్పస్థానముగలవాడుగ చెప్పబడుటచే, తద్వ్యపదేశాచ్చ = బహుస్వల్పపరిమాణము గలవాడుగ చెప్పబడుటచే న = అతడు పరమాత్మ కాడు, ఇతిచేత్ = ఇట్లన్నచో, న = అట్లనరాదు. (ఏలనన,) ఏవం = ఇట్లు నిచాయ్యత్వేన = ఉపాస్యుడుగ చెప్పబడినందున, ఏలనన, వ్యోమవచ్చ = అట్లువాడు ఆకాశమువలె నపరిచ్ఛిన్నుడుగ చెప్పబడుచున్నాడు.

తా:-మనోమయత్వాదివిశిష్టుడుగ చెప్పబడిన పురుషుడు అల్పస్థానముగలవాడుగను అణుపరిమాణుడుగను శ్రుతులందు చెప్పబడుటచే.

అల్పాయతనత్వమర్భకౌకస్త్వమ్, తద్వ్యపదేశః - అల్పత్వవ్యపదేశః । 'ఏష మ ఆత్మాఽన్తర్హృదయే' ఇత్యణీయసి హృదయాయతనే స్థితత్వాత్ 'అణీయాన్ వ్రీహేర్వా యవాద్వా' ఇత్యాదినాఽణీయస్త్వస్య స్వరూపేణ వ్యపదేశాచ్చ నాయం పరమాత్మా, అపి తు జీవ ఏవ, 'సర్వగతం సుసూక్ష్మం తదవ్యయం యద్భూతయోనిం పరిపశ్యన్తి ధీరాః' ఇత్యాదిభిః పరమాత్మనోఽపరిచ్ఛిన్నత్వావగమాత్, జీవస్య చారాగ్రమాత్రత్వవ్యపదేశాదితి చేత్,

ఆక్షేపము- సూత్రమున 'అర్భకౌకస్త్వాత్' అనగా అతి స్వల్పస్థానముగలదగుటచే ననియు, 'తద్వ్యపదేశాత్' అనగా అత్యంతస్వల్పమైన పరిమాణముగలదిగ చెప్పబడుటవలన అనియు నర్థము. 'ఏష మ ఆత్మా న్తర్హృదయే' (ఛా.3-14-3) హృదయములోనుండు నాయొక్క ఆత్మ అను శ్రుతివాక్యము అత్యంతస్వల్పమగు హృదయమున నుండువానినిగ జెప్పుటవలనను, 'అణీయాన్ వ్రీహేర్వా యవాద్వా' ఇత్యాది శ్రుతివాక్యము అతడు వడ్లగింజ కంటెనుగాని, ఆవగింజకంటెనుకాని చిన్నవాడగుచు అతని స్వరూపమును బహుస్వల్పమైనదిగ తెల్పుట వలన అట్టివాడు పరమాత్మకాడు. ఐతే నతడు జీవుడే. ఏలనన, శ్రుతులు పరమాత్మనుగూర్చి తెల్పునప్పుడు 'సర్వగతం సుసూక్ష్మం తదవ్యయం యద్భూతయోనిం పరిపశ్యంతి ధీరాః' అనువాక్యమున నేది సమస్తభూతములకును కారణమైనదో దానిని అంతటనుండుదానినిగను, బుద్ధిసూక్ష్మముచే తెలియదగినదానినిగను, నాశరహితమైన దానినిగను జ్ఞానులు చూచుచున్నారని తెల్పుచున్నది. జీవునిగూర్చియన్నచో బహుసూక్ష్మమగువానినిగ తెల్పుచున్నవి.

నైతదేవమ్; పరమాత్మైవ హ్యణీయానిత్యేవం నిచాయ్యత్వేన వ్యపదిశ్యతే । ఏవం నిచాయ్యత్వేన - ఏవం ద్రష్టవ్యత్వేన; ఏవముపాస్యత్వేనేతి యావత్ । న పునరణీయస్త్వమేవాస్య స్వరూపమితి । వ్యోమవచ్చాయం వ్యపదిశ్యతే -స్వాభావికం మహత్త్వం చాత్రైవ వ్యపదిశ్యతే, 'జ్యాయాన్ పృథివ్యా జ్యాయానన్తరిక్షాజ్జ్యాయాన్ దివో జ్యాయానేభ్యో లోకేభ్యః' ఇతి । అతః ఉపాసనార్థమేవాల్పత్వవ్యపదేశః। తథా హి 'సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి శాన్త ఉపాసీత' ఇతి సర్వోత్పత్తిప్రళయకారణత్వేన సర్వస్యాత్మతయాఽనుప్రవేశకృతజీవయితృత్వేన చ సర్వాత్మకం బ్రహ్మోపాసీతేత్యుపాసనం విధాయ, 'అథ ఖలు క్రతుమయః

పురుషో యథాక్రతురస్మి ల్లోకే పురుషో భవతి తథేత: ప్రేత్య భవతి ఇతి యథోపాసనం ప్రాప్యసిద్ధిమభిధాయ 'స క్రతుం కుర్వీతే'తి గుణవిధానార్థముపాసనమనూద్య 'మనోమయ: ప్రాణశరీరో భారూపస్సత్యసఙ్కల్ప ఆకాశాత్మా సర్వకర్మా సర్వకామస్సర్వగన్ధస్సర్వరసస్సర్వమిదమభ్యాత్తోఽవాక్యనాదర: ఇతి జగదైశ్వర్యవిశిష్టస్య స్వరూపగుణాంశ్చోపాదేయాన్ ప్రతిపాద్య, 'ఏష మ ఆత్మాఽ న్తర్హృదయేఽణీయాన్ వ్రీహేర్వా యవాద్వా సర్షపాద్వా శ్యామాకాద్వా శ్యామాకతణ్డులాద్వా' ఇత్యుపాసకస్య హృదయేఽణీయస్త్వేన తదాత్మతయోపాస్యస్య పరమపురుషస్యోపాసనార్థమవస్థానముక్త్వా 'ఏష మ ఆత్మాఽన్తర్హృదయే జ్యాయాన్ పృథివ్యా జ్యాయానన్తరిక్షాజ్జ్యాయాన్ దివో జ్యాయానేభ్యో లోకేభ్యస్సర్వకర్మా సర్వకామస్సర్వగన్ధస్సర్వరసస్సర్వమిద మభ్యాత్తోఽవాక్యనాదర:' ఇత్యన్తర్హృదయేఽవ స్థితస్యోపాస్యమానస్య ప్రాప్యాకారం నిర్దిశ్య 'ఏష మ ఆత్మా న్తర్హృదయ ఏతద్బ్రహ్మ' ఇత్యేవంభూతం పరం బ్రహ్మ పరమకారుణ్యేనాస్మదుజ్జీవయిషయాస్మద్ధృదయే సన్నిహితమితీదమనుసన్ధానం విధాయ 'ఏతమిత: ప్రేత్యాఽభిసమ్భవితాస్మి' ఇతి యథోపాసనం ప్రాప్తినిశ్చయానుసన్ధానం చ విధాయ 'ఇతి యస్య స్యాదద్ధా న విచికిత్సాస్తీ'త్యేవం విధప్రాప్యప్రాప్తినిశ్చయోపేతస్యోపాసకస్య ప్రాప్తౌ న సంశయోఽస్తీత్యుప సంహృతమ్ । అత ఉపాసనార్థ మర్భకౌకస్త్వ మణీయస్త్వఞ్చ ।। 7 ।।

సమాధానము-అట్లనరాదు. పరమాత్మయే ఉపాసనార్థము బహుస్వల్పమైన వస్తువుగ చెప్పబడుచున్నాడు. సూత్రమున 'నిచాయ్యత్వాత్' అనగా నట్లు ఉపాసింపబడుటవలనయనియర్థము.మరియునట్లుబహుస్వల్పవస్తువుగ నుండుట యతనిస్వరూపమే యనుటకాదు. ఈప్రకరణముననే అతడు ఆకాశమువలెనే అపరిచ్ఛిన్నుడని చెప్పియుండుటచే నతనికి స్వాభావికమగు మహత్త్వము చెప్పబడుచున్నది. అదెట్లనిన 'జ్యాయాన్ పృథివ్యాః జ్యాయానంతరిక్షాత్ జ్యాయాన్ దివో జ్యాయానేభ్యో లోకేభ్యః' అను శ్రుతివాక్యము పృథివికంటెను అంతరిక్షము కంటెను ద్యులోకముకంటెను, అన్నిలోకములకంటెను గొప్పవాడని చెప్పుచున్నది. కావున పరమాత్మ ఉపాసనోప యోగమునకుగానే శ్రుతులయందు బహుస్వల్పవస్తువుగ చెప్పబడుచున్నాడు.

అది యెట్లనిన, శ్రుతులు 'సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి శాంత ఉపాసీత' నిదంతయును బ్రహ్మమునుండి పుట్టి బ్రహ్మమువలన జీవించి బ్రహ్మమున ప్రవేశించుటచే బ్రహ్మాత్మకము. కావునశాంతచిత్తుడై ఉపాసించునది అను వాక్యమున నీ సమస్తవస్తువుల యొక్కయు జన్మ,స్థితి,లయములకు కారణమగుటచే నీ సమస్తమునకును నాత్మగా లోన ప్రవేశించి యీ సమస్తమును జీవింపచేయుటచేతనున్న బ్రహ్మము సర్వాత్మకమని ఉపాసించునదని విధించి 'అథ ఖలు క్రతుమయః పురుషో యథాక్రతురస్మిన్ లోకే పురుషో భవతి తథేతః ప్రేత్య భవతి' అను శ్రుతి వాక్యమున ఉపాసనమున కనుగుణముగ ఫలముగలుగునని చెప్పి, 'స క్రతుం కుర్వీత' అను వాక్యమున గుణములను విధించుటకై ఉపాసనము ననువదించి 'మనోమయః ప్రాణశరీరో భారూపః సత్యసంకల్ప ఆకాశాత్మా సర్వకర్మా సర్వకామః సర్వగన్ధః సర్వరసః సర్వమిధమభ్యాత్తోఽవాక్యనాదరః' అను వాక్యమున జగదైశ్వర్యవిశిష్టుడగువానియొక్క స్వరూపగుణములను ఉపాసనమున నుపసంహరించు కొనవలసినవిగ ప్రతిపాదించి 'ఏష మ ఆత్మాఽన్తర్హృదయేఽణీయాన్ వ్రీహేర్వా యవాద్వా షర్షపాద్వా శ్యామాకాద్వా శ్యామాక తండులాద్వా' అనువాక్యమున, ఉపాసకుని హృదయము సూక్ష్మవస్తువగుటచే అందుండు పరమాత్మయును సూక్ష్మమైన వాడనుచు, ఉపాసకుని ఆత్మగా నుపాసింపవలసినవాడగు పరమపురుషునియొక్క ఉపాసనార్థమగు స్థితిని తెల్పి, 'ఏష మ ఆత్మాఽన్తర్హృదయే జ్యాయాన్ పృథివ్యా జ్యాయాన్ అంతరిక్షాత్ జ్యాయాన్ దివో జ్యాయానేభ్యో లోకేభ్యః సర్వకర్మా సర్వకామస్సర్వగన్ధస్సర్వరసస్సర్వమిదమభ్యాత్తోఽవాక్యనాదరః' అను వాక్యమున హృదయమున నున్నవాడై ఉపాసింపబడువాడగు ప్రాప్యవస్తువుయొక్క ఆకారమును నిర్దేశించి, 'ఏష మ ఆత్మాఽన్తర్హృదయే ఏతత్ బ్రహ్మ' అనువాక్యమున నిట్టిదగు పరబ్రహ్మము పరమకారుణ్యమువలన మనల నుజ్జీవింపజేయువలెననెడి ఇచ్ఛతో మనహృదయమున నుండుటచే మనకత్యంత సమీపమున నుండువాడనెడి

అనుసంధానమును విధించి, 'ఏతమితం ప్రేత్యాభిసంభవితాస్మి' అనువాక్యమున, ఉపాసనమున కనుగుణముగనే ఫలము గల్గునవెడి అనుసంధానమును విధించి, 'ఇతి యస్య స్యాదద్ధా న విచికిత్సాఽస్తీతి' ఇత్యాది వాక్యమున, ఇట్లు ఫలముగల్గునవెడి నిశ్చయముగల ఉపాసకునికి ఫలముగల్గు విషయమై సంశయములేదని చెప్పి, అంతటితో ముగించుచున్నవి. కావున పరమాత్మ స్వల్పస్థానమున నుండువాడనియు, అణుస్వరూపుడనియు, శ్రుతులందు చెప్పియుండుట ఉపాసకునికొరకని ఎఱుగునది.

40. సంభోగప్రాప్తిరితి చేన్న వైశేష్యాత్. 1-2-8.

టీ:-సంభోగప్రాప్తిః = సుఖదుఃఖానుభవము సంభవించును. ఇతిచేత్ = ఇట్లన్నచో, న = అయుక్తము. (ఏలనన,) వైశేష్యాత్ = హేతువున భేదమున్నందున,

తా:-జీవునివలెనే పరమాత్మయును శరీరములో ఉండువాడగుచో, అతనికి వలెనే యీతనికిని సుఖదుఃఖానుభవము కలదని ప్రసక్తించుననన్నచో నది అయుక్తము. ఏలనన, అందులకగు హేతువున భేదమున్నది.

జీవస్యేవ పరస్యాపి బ్రహ్మణశ్శరీరాన్తర్వర్తిత్వమభ్యుపగతం చేత్, తద్వదేవ శరీరసమ్బన్ధప్రయుక్త సుఖదు:ఖోప భోగప్రాప్తిరితి చేత్, తన్న, హేతువైశేష్యాత్ - న హి శరీరాన్తర్వర్తిత్వమేవ సుఖదు:ఖోపభోగహేతు:, అపి తు పుణ్యపాపరూప కర్మపరవశత్వమ్, తత్త్వపహతపాప్మన: పరమాత్మనో న సమ్భవతి । తథా చ శ్రుతి: 'తయోరన్య: పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యోఽభిచాకశీతి' ఇతి ।। 8 ।। (ఇతి సర్వత్ర ప్రసిద్ధ్యధికరణమ్, 1.)

జీవునివలెనే పరమాత్మయును శరీరములోన నుండువాడని అంగీకరించుచో, వానివలెనే ఇతడును శరీరసంబంధమూలకములగు సుఖదుఃఖముల ననుభవించువాడని ఏర్పడునన్నచో నట్లు చెప్పరాదు. అందులకగు హేతువున భేదముకలదు. శరీరములో నుండుట మాత్రమే సుఖదుఃఖానుభవమునకు హేతువుకాదు. అది పుణ్యపాపరూపకర్మలకు పరవశుడగుట. అట్లుండుట అపహతపాప్ముడగు పరమాత్మకు అసంభవము. అట్లే 'తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్యనశ్నన్నన్యోఽభిచాకశీతి' ఆత్మపరమాత్మలలో, ఆత్మ రుచికరమగు కర్మఫలము ననుభవించుచున్నది. పరమాత్మయన్ననో ఊరికే చూచుచున్నదని శ్రుతివాక్యము తెల్పుచున్నది. (సర్వత్రప్రసిద్ధ్యధి కరణము ముగిసెను.1)

13.అత్రధికరణమ్. 1-2-1.

యది పరమాత్మా న భోక్తా ఏవం తర్హి సర్వత్ర భోక్తృతయా ప్రతీయమానో జీవ ఏవ స్యాదిత్యాశఙ్క్యాహ --

అవ:-ఇట్లు పరమాత్మ భోక్తకానిచో ఉపనిషత్తులలో భోక్తగా తెలియువాడు జీవుడే కావలసి వచ్చునవి శంకింపగా దానిని పరిహరించుటకై-

41. అత్తా చరాచరగ్రహణాత్. 1-2-9.

టీ:-అత్తా = భోక్తగా తెలియబడువాడు పరమాత్మయే. ఏలనన, ఇచట చరాచరగ్రహణాత్ = స్థావరజంగమ పదార్థములను చెప్పుటచే.

తా:-స్థావర జంగమ పదార్థములన్నిటిని భుజించువాడుగ చెప్పియుండుటచే నట్టివాడు పరమాత్మయే.

కఠవల్లీష్వామ్నాయతే 'యస్య బ్రహ్మ చ క్షత్రం చ ఉభే భవత ఓదన: । మృత్యుర్యస్యోపసేచనం క ఇత్థా వేద యత్ర స: ' ఇతి అత్రౌదనోపసేచనసూచితో త్తా కిం జీవ ఏవ, ఉత పరమాత్మేతి సన్దిహ్యతే । కిం యుక్తమ్? జీవ ఇతి। కుత:? భోక్తృత్వస్య కర్మనిమిత్తత్వాజ్జీవస్యైవ తత్సమ్భవాత్ । అత్రోచ్యతే - అత్తా చరాచరగ్రహణాత్ । అత్తా పరమాత్మైవ । కుత:? చరాచరగ్రహణాత్ । చరాచరస్య కృత్స్నస్యాత్తృత్వం హి తస్యైవ సమ్భవతి । న చేదం కర్మనిమిత్తం భోక్తృత్వమ్, అపి తు జగజ్జన్మస్థితిలయహేతుభూతస్య పరస్య బ్రహ్మణో విశ్వోపసంహర్తృత్వమ్, 'సోఽధ్వన: పారమాప్నోతి తద్విష్ణో: పరమం పదమ్' ఇత్యత్రైవ దర్శనాత్ । తథా చ 'మృత్యుర్యస్యోపసేచన'మితి వచనాత్ 'బ్రహ్మ చ క్షత్రం చ' ఇతి కృత్స్నం చరాచరం

జగదిహాదనీయౌదనత్వేన గృహ్యతే । ఉపసేచనం హి నామ స్వయమద్యమానం సదన్యస్యాప్యదనహేతు:। అత: ఉపసేచనత్వేన మృత్యోరప్యద్యమానత్వాత్తదుపసిచ్యమానస్య కృత్స్నస్య బ్రహ్మక్షత్రపూర్వకస్య జగతశ్చరాచరస్యాదనమత్ర వివక్షితమితి గమ్యతే । ఈదృశం చాదనముపసంహార ఏవ । తస్మాదీదృశం జగదుపసంహారిత్వరూపభోక్తృత్వం పరమాత్మన ఏవ ॥ 9 ॥

కాఠకులు 'యస్య బ్రహ్మ చ క్షత్రం చ ఉభే భవత ఓదనః మృత్యుర్యస్యోపసేచనం క ఇత్థా వేద యత్ర సః' (కఠ. 2-25) అనువాక్యమున బ్రాహ్మణక్షత్రియజాతులెవనికి ఆహారమో మృత్యువెవనికి ఆహారముతోగూడ నంచుకొనుపదార్థమో అతడెట్టివాడో ఎవ్వడెరుగునని చదువుచున్నారు. ఇటనొక సంశయముగలదు. ఇందు ఓదనమనియు, ఉపసేచనమనియు ఈ శబ్దములచే సూచింపబడిన భోక్త జీవుడా లేక పరమాత్మయా?

పూర్వపక్షము- అతడు జీవుడనుట యుక్తము. ఏలనన, కర్మమూలమునగదా భోక్త యగును. అట్లగుట జీవునికే సంభవము.

సిద్ధాంతము- పైశ్రుతియందు భోక్తపరమాత్మయే. ఏలనన, స్థావరజంగమాత్మకమగు నీ జగత్తు నంతయును భుజించునది వానికే సంభవము. ఇచట కర్మమూలకమగు భోక్తృత్వము చెప్పబడలేదు. జగజ్జన్మస్థితిలయములకు హేతువగు పరబ్రహ్మయగు విష్ణువుయొక్క సంహర్తృత్వము (అన్నిటిని తనలోనికి తీసుకొనుట) ఇచట చెప్పబడెను. 'సోఽధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదమ్' (కఠ. 3-9) అనుశ్రుతివాక్యమున విష్ణువే సమస్తపదార్థము లును చేరునట్టి స్థానముగా తెల్పుటచే నిట్లు తెలియుచున్నది. 'మృత్యుర్యస్యోపసేచనమ్' అనుశ్రుతివాక్యము మృత్యువు యెవనికి ఉపసేచనమో (నంజుడో) అనుటచే బ్రహ్మక్షత్రాదిస్థావరజంగమాత్మకమగు జగమంతయును ఆహారముగ గ్రహింపబడుచున్నది. తాను తినబడి వేరొకదానిని తినబడునట్లు చేయుటకు సాధనమైనదానిని ఉపసేచనమందురు. ఇట ఉపసేచనముగ మృత్యువు తినబడుటచే నట్టి మృత్యువున కాహారమగు బ్రహ్మక్షత్రాదులును స్థావరజంగమాత్మకమగు సకలప్రపంచమును తినబడుటయే నిచట చెప్పబడినది. ఇట్టి భోజనముపసంహారమే. కావున జగదుపసంహారరూపమగు భోక్తృత్వము పరబ్రహ్మమునకే సంభవము.

42. ప్రకరణాచ్చ 1-2-10

టీ : ప్రకరణాత్-చ్చప్రకరణమునుబట్టియు

తా:- ప్రకరణమునుబట్టియు ఇట్లే తెలియుచున్నది.

ప్రకరణం చేదం పరస్యైవ బ్రహ్మణః, మహాన్తం విభుమాత్మానం మత్వా ధీరో న శోచతి, నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన । యమేవైష వృణుతే తేన లభ్యస్తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్ ॥ ఇతి హి ప్రకృతమ్। 'క ఇత్థా వేద యత్ర స:' ఇత్యపి హి తత్ప్రసాదాదృతే తస్య దురవబోధత్వమేవ పూర్వప్రస్తుతం ప్రత్యభిజ్ఞాయతే ॥ 10 ॥

ఇది పరబ్రహ్మను తెల్పెడి ప్రకరణము. ఏలనన, 'మహాన్తం విభుమాత్మానం మత్వా ధీరో న శోచతి' (కఠ. 2-22) గొప్పవాడును, వ్యాపకుడునగు పరమాత్మను ధ్యానించి జ్ఞానియగువాడు సంసారదుఃఖమును పొందడనియు 'నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన యమేవైష వృణుతే తేన లభ్యస్తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్' (కఠ. 2-23) ఈ పరమాత్మ ధ్యానముచేతను, బుద్ధిచేతను నెక్కువగ వినుట చేతనుమాత్రము పొందబడడు, ఐతే నెవ్వడు పరమాత్మను ప్రేమించుచున్నాడో, వానిచే నతడు పొందబడు చున్నాడు. అట్టి వానికే యతడు తన స్వరూపమును బాగుగ కన్పరచుచున్నాడనియు నిట్లు పరమాత్మను గూర్చియేగదా ఈ ప్రకరణమున చెప్పబడుచున్నది. 'క ఇత్థా వేద యత్ర సః' అను శ్రుతివాక్యమున్ను సర్వేశ్వరుని అనుగ్రహములేనిచో నతనిని తెల్సికొనుట దుర్లభమని తెల్పుచు పై శ్రుతి విషయమునే స్మరింపజేయుచున్నది.

అథ స్యాత్ నాయం బ్రహ్మక్షత్రాదనసూచితః పురుషోఽపహతపాప్మా పరమాత్మా, అనన్తరమ్ 'ఋతం పిబన్తౌ సుకృతస్య లోకే గుహాం ప్రవిష్టౌ పరమే పరార్ధ్యే । ఛాయాతపౌ బ్రహ్మవిదో వదన్తి పఞ్చాగ్నయో యే చ త్రిణాచికేతాః॥' ఇతి

కర్మఫలభోక్తురేవ సద్వితీయస్యాభిధానాత్ । ద్వితీయశ్చ ప్రాణో బుద్ధిర్వా స్యాత్ । ఋతపానం హి కర్మఫలభోగ ఏవ, స చ పరమాత్మనో న సమ్భవతి, బుద్ధిప్రాణయోస్తు భోక్తుర్జీవస్యోపకరణభూతయోర్యథా కథఞ్చిత్ పానేఽన్వయస్సమ్భవతీతి తయోరన్యతరేణ సద్వితీయో జీవ ఏవ ప్రతిపాద్యతే । తదేకప్రకరణత్వాత్ పూర్వప్రస్తుతోఽత్రాపి స ఏవ భవితుమర్హతీతి । తత్రోచ్యతే
అవ:- ఇట బ్రహ్మక్షత్రాదిరూపమగు నాహారముచే సూచింపబడిన పురుషుడు అపహతపాప్మ్మదగు పరమాత్మకాదు. ఏలనన, అపై 'ఋతం పిబంతౌ సుకృతస్య లోకే గుహాం ప్రవిష్టౌ పరమే పరార్ధ్యే । ఛాయాతపౌ బ్రహ్మవిదో వదన్తి పఞ్చాగ్నయో యే చ త్రిణాచికేతాః ॥' (కఠ. 3-1) కర్మఫలమగు నీ శరీరమున కర్మఫలమునమభవించుచు నుత్కృష్టమగు హృదయగుహయందున్నవాడును, ఎండనీడలవలెనె పరస్పరము విలక్షణులగువారిని బ్రహ్మవేత్తలును పఞ్చాగ్నినిష్ఠులును తెలియుచున్నారనువాక్యమున కర్మఫలమ మభవించువాడేగదా రెండవవానితో గూడియున్నవాడుగ చెప్పబడెను. అట్టి రెండవది ప్రాణముగాని బుద్ధిగాని కాదగును. ఇచట చెప్పబడిన ఋతపానము కర్మఫలభోగమే. అది పరమాత్మకు అసంభవము. భోక్తయగు జీవుని ఉపకరణములగు బుద్ధి, ప్రాణములకు వేరొక కర్మఫలభోగముతో సంబంధముండును. ఆ రెంటిలో వేరొయొక దానితో గూడియున్న జీవుడే విచట ప్రతిపాదింపబడుచున్నాడనెడి ప్రకరణమైనందున, విట చెప్పబడిన బ్రహ్మక్షత్రభక్షకుడు జీవుడేయని చెప్పదగును

43. గుహాం ప్రవిష్టావాత్మనౌ హి తద్దర్శనాత్ 1-2-11.

టీ:- గుహాం = హృదయగుహను, ప్రవిష్టౌ = ప్రవేశించినవారుగ చెప్పబడినవారు; ఆత్మనౌ = జీవపరమాత్మలు, హి = ఏలనన, తద్దర్శనాత్ = అట్లు శ్రుతియందు గన్పడుటచే.

తా:- హృదయగుహను ప్రవేశించినవారుగ ప్రస్తుతశ్రుతియందు చెప్పబడినవారు జీవపరమాత్మలుగ శ్రుతివలన తెలియుచున్నది.

న ప్రాణజీవౌ బుద్ధిజీవౌ వా గుహాం ప్రవిష్టావృతం పిబన్తావిత్యుచ్యేతే, అపి తు జీవపరమాత్మానౌ హి తథా వ్యపదిశ్యేతే। కుత:? తద్దర్శనాత్ । అస్మిన్ ప్రకరణే జీవపరయోరేవ గుహాప్రవేశవ్యపదేశో దృశ్యతే । పరమాత్మనస్తావత్ 'తం దుర్దర్శం గూఢమనుప్రవిష్టం గుహాహితం గహ్వరేష్ఠం పురాణమ్। అధ్యాత్మయోగాధిగమేన దేవం మత్వా ధీరో హర్షశోకౌ జహాతి॥' ఇతి। జీవస్యాపి 'యా ప్రాణేన సమ్భవత్యదితిర్దేవతామయీ। గుహాం ప్రవిశ్య తిష్ఠన్తీ యా భూతేభిర్వ్యజాయత ॥' ఇతి । కర్మఫలాన్యత్తీత్యదితిర్జీవ ఉచ్యతే। ప్రాణేన సమ్భవతి - ప్రాణేన సహ వర్తతే। దేవతామయీ - ఇన్ద్రియాధీనభోగా। గుహాం ప్రవిశ్య తిష్ఠన్తీ - హృదయపుణ్డరీకోదరవర్తినీ । భూతేభిర్వ్యజాయత -పృథివ్యాదిభిర్భూతైస్సహితా దేవాదిరూపేణ వివిధా జాయతే । ఏవం చ సతి 'ఋతం పిబన్తౌ' ఇతి వ్యపదేశ: ఛత్రిణో గచ్ఛన్తీతివత్ ప్రతిపత్తవ్య:। యద్వా -ప్రయోజ్యప్రయోజకరూపేణ పానే కర్తృత్వం జీవపరయోరుపపద్యతే ॥ 11 ॥

ఇచట హృదయగుహలో ప్రవేశించి ఋత పానము చేయువారుగ చెప్పబడినవారు. జీవప్రాణములుగాని బుద్ధిజీవులుగాని గారు. ఐతే జీవాత్మపరమాత్మలే యట్టివారుగ చెప్పబడుచున్నారు. ఏలనన, ఈ ప్రకరణమున జీవాత్మపరమాత్మలకే హృదయగుహయందు ప్రవేశము గన్పడుచున్నది. అదెట్లనిన, 'తం దుర్దర్శం గూఢమనుప్రవిష్టం గుహాహితం గహ్వరేష్ఠం పురాణమ్ । అధ్యాత్మయోగాధిగమేన దేవం మత్వా ధీరో హర్షశోకౌ జహాతి ॥' చూచుట కశక్యుడును, అవిద్యామూలకముగ గన్పడనివాడును, హృదయమునందుండు వాడును, ఆత్మాంతర్యామియును, సనాతనుడునగు పరమాత్మను జ్ఞానులు ధ్యానించుటచే జూచుచున్నారను వాక్యమున, పరమాత్మ హృదయగుహయందుండువాడుగ చెప్పబడుచున్నాడు. 'యా ప్రాణేన సంభవత్యదితిర్దేవతామయీ గుహాం ప్రవిశ్య తిష్ఠంతి యా భూతేభిర్వ్యజాయత' ప్రాణముతో గూడ నుండునదియు, ఇంద్రియాధీనమగు భోగముగలదియును, హృదయపుండరీకమున నుండునదియు, కర్మఫలములనను భవించునదియునగు జీవుడు

పృథివ్యాదిభూతములతోగూడినదై దేవాదిరూపముగ నానావిధములుగ పుట్టుచున్నదను శ్రుతివాక్యమున జీవునికి హృదయగుహాప్రవేశము చెప్పబడుచున్నది

కావున కర్మఫలము ననుభవించువారని పైశ్రుతియందు చెప్పబడినదానిని 'గొడుగుల కలవారు పోవుచున్నారు' [అనేకులు గొడుగులను ధరించి పోవునపుడు వారిలో కొందరికి గొడుగులు లేకపోయినను మొత్తముమీద గొడుగులు దరించి పోవుచున్నారని చెప్పుట లోకమున గలదుగదా! అట్లే, ప్రకృతమునను, జీవపరమాత్మలలో జీవాత్మ మాత్రము కర్మఫలము ననుభవించునదై, పరమాత్మ దానిననుభవింపనిదేయైనను మొత్తముపై ఉభయులను పైన్యాయము ప్రకారము కర్మఫలభోక్తలనుగ చెప్పుట దోషముగాదు] అన్నట్లు గ్రహించునదిగావున వారిద్దరిలో నొకడు కర్మఫలమువనుభవించువాడును, వేరొకడు అనుభవింపజేయువాడు నగుటచే నుభయులకును కర్మఫలానుభవమున కర్తృత్వము సంభవము

44 విశేషణాచ్చ 1-2-12

టీ -విశేషణాచ్చ = విశేషణమువలనను

తా -శ్రుతులయందు జీవాత్మ పరమాత్మలు విశేషింపబడినందున నట్లు తెలియుచున్నది

అస్మిన్ ప్రకరణే జీవపరమాత్మానావేవోపాస్యత్వోపాసకత్వప్రాప్యత్వప్రాప్తృత్వవిశిష్టౌ సర్వత్ర ప్రతిపాద్యేతే । తథా హి - బ్రహ్మజజ్ఞం దేవమీడ్యం విదిత్వా నిచాయ్యేమాం శాన్తిమత్యన్తమేతి ఇతి । బ్రహ్మజజ్ఞో జీవ, బ్రహ్మణో జాతత్వాత్ జ్ఞత్వాచ్చ । తం దేవమీడ్యం విదిత్వా - జీవాత్మానముపాసకం బ్రహ్మాత్మకత్వేనావగమ్యేత్యర్థ। తథా 'యస్సేతురీజానానామక్షరం బ్రహ్మ యత్పరమ్ । అభయం తితీర్షతాం పారం నాచికేతం శకేమహి ।। ఇత్యుపాస్య పరమాత్మోచ్యతే। నాచికేతమ్ నాచికేతస్య కర్మణః ప్రాప్యమిత్యర్థ। 'ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవ చ' ఇత్యాదినోపాసకో జీవ ఉచ్యతే । తథా 'విజ్ఞానసారథిర్యస్తు మన ప్రగ్రహవాన్నర । సోధ్వన పారమాప్నోతి తద్విష్ణో పరమం పదమ్।।' ఇతి ప్రాప్యప్రాప్తారావభిధీయేతే జీవపరమాత్మానౌ। ఇహాపి 'ఛాయాతపౌ'విత్యజ్ఞత్వసర్వజ్ఞత్వాభ్యాం తావేవ విశిష్య వ్యపదిశ్యేతే ।

ఈ ప్రకరణమునందంతటను జీవాత్మపరమాత్మలు ఉపాస్యత్వఉపాసకత్వవిశిష్టులు గను ప్రాప్యత్వ ప్రాపకత్వవిశిష్టులుగను అనగా పరమాత్మ ఉపాస్యుడుగను జీవాత్మ ఉపాసించు వాడుగను పరమాత్మ పొందబడువాడుగను జీవాత్మ పొందువాడుగను చెప్పబడుచున్నారు అది యెట్లనిన, కాఠకులు 'బ్రహ్మజజ్ఞం దేవమీడ్యమ్ విదిత్వా నిచాయ్యేమాం శాన్తిమత్యన్తమేతి' (కఠ 1-17) అను వాక్యమున, జీవుని బ్రహ్మాత్మకునిగ నెఱిగి ధ్యానించి ఈ శాన్తిని పొందుచున్నాడని పఠించుచున్నారు ఈ పైవాక్యమున బ్రహ్మజజ్ఞుడనగా జీవుడని యర్థము జీవుడు బ్రహ్మమువలన బుట్టినవాడును జ్ఞానముగలవాడునుగదా? అట్టి ఉపాసకుడగు జీవుడు బ్రహ్మాత్మకునిగ తెల్పుకొని, అని ఈ వాక్యముయొక్క అర్థము అట్లే వీరు 'యస్సేతురీజానానామక్షరం బ్రహ్మ యత్పరం అభయం తితీర్షతాం పారం నాచికేతం చికేమహి' (కఠ 3-2) అను వాక్యమున, నెవ్వడు కర్మిష్ఠులకు ఫలము నిచ్చువాడో ఎవ్వడు వికారరహితుడగు పరబ్రహ్మమో ఎవ్వడు సంసారమును దాటుటకు ఇచ్ఛగించు వారలకు దృఢమగు తీరమో, మరియు నెవ్వడు నాచికేతాగ్ని కర్మమును అనుష్ఠించుటచే పొందదగినవాడో, వానినుపాసింపగలమని చెప్పుటచే ఉపాస్యవస్తువగు పరమాత్మను చెప్పి యున్నారు, మరియు వీరు 'ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవ చ' (కఠ 3-9) అను వాక్యమున ఆత్మను సారథినిగను శరీరమును రథముగను తలచునది అన్నట్లుచే జీవుని ఉపాసకునిగా చెప్పుచున్నారు అట్లే వీరు 'విజ్ఞానసారథిర్యస్తు మనః ప్రగ్రహవాన్ నరః। సోఽధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదమ్ ।।' (కఠ 3-9) అను వాక్యమున నెవ్వడు బుద్ధిని సారథినిగా గలవాడో మనస్సును కళ్ళెముగాగలవాడో, అట్టివాడు మార్గాంతరమునందుండునట్టిదగు విష్ణువుయొక్క పరమపదమును పొందుచున్నాడనుటచే జీవాత్మను ప్రాప్తనుగను పరమాత్మను ప్రాప్యముగను జెప్పియున్నారు

ప్రకృతమున 'ఛాయాతపౌ = ఎండనీడలవంటి వారనుటచే అజ్ఞుడగు జీవుడును సర్వజ్ఞుడగు సర్వేశ్వరుడును విశేషించి చెప్పబడు చున్నారు.

అథ స్యాత్ 'యేయం ప్రేతే విచికిత్సా మనుష్యే అస్తీత్యేకే నాయమస్తీతి చైక' ఇతి జీవస్వరూపయాథాత్మ్యప్రశ్నోపక్రమత్వాత్ సర్వమిదం ప్రకరణం జీవపరమితి ప్రతీయత ఇతి । నైతదేవమ్, న హి జీవస్య దేహాతిరిక్తస్యాస్తిత్వనాస్తిత్వశఙ్కయాయం ప్రశ్నః, తథా సతి పూర్వవరద్వయవరణానుపపత్తేః। తథా హి-పితుస్సర్వవేదసదక్షిణక్రతు సమాప్తి వేలాయాం దీయమానదక్షిణావైగుణ్యేన క్రతువైగుణ్యం మన్యమానేన కుమారేణ నచికేతసా అస్తికాగ్రేసరేణ స్వాత్మదానేనాపి పితుః క్రతుసాద్గుణ్యమిచ్ఛతా 'కస్మై మాం దాస్యసి' ఇత్యసకృత్పితరం పృష్టవతా స్వనిర్బన్ధరుష్టపితృవచనాన్మృత్యుసదనం ప్రవిష్టేన స్వసదనాత్ప్రోషుషి యమే తదదర్శనాత్తత్ర తిస్రో రాత్రీరుపోషుషా, ప్రోషితాగతేన యమేన ఉపవాసఫలితతత్ప్రీతి విధానప్రవృత్తమృత్యు (ప్రత్తే) ప్రదత్తే వరత్రయే అస్తిక్యాతిరేకాత్ప్రథమేన వరేణ స్వాత్మానం ప్రతి పితుః ప్రసాదో వృతః। ఏతచ్చ సర్వం దేహాతిరిక్తమాత్మానమజానతో నోపపద్యతే। ద్వితీయేన చ వరేణోత్తీర్ణదేహాత్మానుభావ్యఫలసాధనభూతాఽగ్నివిద్యా వృతా। తదపి దేహాతిరిక్తాత్మానభిజ్ఞస్య న సమ్భవతి । అతస్తృతీయేన వరేణ యదిదం ప్రియతే 'యేయం ప్రేతే విచికిత్సా మనుష్యే అస్తీత్యేకే నాయమస్తీతి చైకే । ఏతద్విద్యామనుశిష్టస్త్వయాఽహం వరాణామేష వరస్తృతీయః ॥' ఇతి। అత్ర పరమపురుషార్థరూప బ్రహ్మప్రాప్తిలక్షణమోక్షయాథాత్మ్యవిజ్ఞానాయ తదుపాయభూతపరమాత్మోపాసనపరావరాత్మతత్త్వజిజ్ఞాసయా అయం ప్రశ్నః క్రియతే। ఏవం చ 'యేయం ప్రేత' ఇతి న శరీరవియోగమాత్రాభిప్రాయమ్, అపి తు సర్వబన్ధవినిర్మోక్షాభిప్రాయమ్ । యథా 'న ప్రేత్య సంజ్ఞాస్తీ'తి।

ఒకవేళ, 'యేయం ప్రేతే విచికిత్సా మనుష్యే అస్తీత్యేకే నాయమస్తీతి చైకే' (కఠ.1-1) అను వాక్యమున మృతుడైనవానినిగూర్చి అతడున్నాడని కొందరు లేడని కొందరు చెప్పుచు వివాదపడుచున్నారు. ఈ విషయమును గూర్చి చెప్పుమా? అని నచికేతుడడిగినట్లు కాఠకులు పఠించుటచే వీరుపక్రమమున జీవస్వరూపముయొక్క యాథాత్మ్యమునుగూర్చిన ప్రశ్నను చెప్పియున్నారుగాన ఇదంతయును జీవునిగూర్చిన ప్రకరణముగనే తెలియుచున్నదని శంకించెదవేమో? అట్లు శంకింపరాదు. ఏలనన, దేహేంద్రియాద్యతిరిక్తుడుగ జీవుడు కలడా? లేడా? అని సంశయము కల్గుటచే నిట్లు ప్రశ్నించియుండలేదు. అట్లగుచో ఇంతకుముందు చెప్పిన రెండువరములను నచికేతుడు కోరియుండుట సంభవింపదు. ఎట్లనగా, తండ్రి సర్వవేదసదక్షిణమనబడు క్రతువునొనర్చి అది పూర్తియగునపుడు ఇచ్చిన దక్షిణలు అనుకూలములు కానందున క్రతువున్ను అనుకూలమైనది కాకపోవునేమోయని తలచి పుత్రుడగు నచికేతుడు ఎక్కువ ఆస్తికుడు అగుటచే తన తండ్రి తనని నిచ్చివేయుటచే తనతండ్రికి మంచి కల్గవలెనని తలచి కస్మై మాం దాస్యసి = ఎవనికి నన్నిచ్చెదవని పలుమార్లు అడిగెను.

అట్లు నిర్బంధించుటచే తండ్రి కోపించి, నిన్ను యమునకిచ్చెదననగా పితృవాక్యముచే నతడు యమునిగృహమునకేగి, యముడింటలేకపోవుటచే నచటనే మూడురాత్రులు ఉపవసించెను. అంతట యముడేతెంచి నచికేతుని ఉపవాసమునకు భయపడి ప్రతీకారముగ మూడువరములను , కోరుకొమ్మనన, నచికేతుడు, ఆస్తికాగ్రేసరుడగుటచే తనతండ్రికి తనపై దయవచ్చునట్లు మొదటివరమును శరీరముకంటె వేరగు జీవుడుకలడనియు నతడు శరీరమును వీడినతర్వాత అనుభవించెడి ఫలసాధనమగు అగ్నివిద్యను రెండవవరముగను 'యేయం ప్రేతే విచికిత్సా మనుష్యేఽస్తీత్యేకే నాయమస్తీతి చైకే । ఏతద్విద్యామనుశిష్టస్త్వయాఽహం వరాణామేష వరస్తృతీయః ॥' మృతినొందినవాడు పొందెడి ఉత్తమ అధమ గతులనుగూర్చి మూడవ వరమును కోరెను. ఇట పరమపురుషార్థమగు బ్రహ్మప్రాప్తియనెడి మోక్షముయొక్క యదార్థస్వరూపమునుగూర్చి తెల్పుకొనుటకై, అందుల కుపాయమగు పరమాత్మోపాసనముయొక్కయు, ఆత్మ పరమాత్మల స్వరూప యథాత్మ్యమును తెలియ నిచ్చగించి పైప్రశ్నము నడిగెను. పైశ్రుతియందు 'యేయం ప్రేతే = మృతినొందినవాని

విషయమున అనుచోట, శరీర వియోగము మాత్రము చెప్పుట తాత్పర్యముగాదు. సర్వబంధములును వీడినవాని విషయమున, నని చెప్పుటయందు తాత్పర్యము. 'న ప్రేత్య సంజ్ఞాస్తి' అనుచోటవలెనే యిచటను నెఱుగునది.

అయమర్థః - మోక్షాధికృతే మనుష్యే ప్రేతే - సర్వబన్ధవినిర్ముక్తే తత్స్వరూపవిషయా వాదివిప్రతిపత్తినిమిత్తా అస్తినాస్త్యాత్మికా యేయం విచికిత్సా, తదపనోదనాయ తత్స్వరూపయాథాత్మ్యం త్వయాఽనుశిష్టో ఽహం విద్యామ్ - జానీయామితి । తథా హి బహుధా విప్రతిపద్యన్తే । కేచిద్విత్తిమాత్రస్యాత్మనః స్వరూపోచ్ఛిత్తిలక్షణం మోక్షమాచక్షతే । అన్యే విత్తిమాత్రస్యైవ సతోఽవిద్యాస్తమయమ్ । అపరే పాషాణకల్పస్యాత్మనో జ్ఞానాద్యశేషవైశేషికగుణోచ్ఛేదలక్షణం కైవల్యరూపమ్। అపరే తు అపహతపాప్మానం పరమాత్మానమభ్యుపగచ్ఛన్తస్తస్యైవోపాధిసంసర్గనిమిత్తజీవభావస్యోపాధ్యపగమేన తద్భావలక్షణం మోక్షమాతిష్ఠన్తే। త్రయ్యన్తనిష్ణాతాస్తు నిఖిలజగదేకకారణస్యాశేషహేయప్రత్యనీకానన్తజ్ఞానానన్దైకస్వరూపస్యస్వాభావికానవధికాతిశయాసఙ్ఖ్యేయకల్యాణగుణాకరస్య సకలేతరవిలక్షణస్య సర్వాత్మభూతస్య, పరస్య బ్రహ్మణశ్శరీరతయా ప్రకారభూతస్య అనుకూలాపరిచ్ఛిన్నజ్ఞానస్వరూపస్య, పరమాత్మానుభవైకరసస్య, జీవస్య, అనాదికర్మరూపావిద్యాతిరోహితస్వరూపస్యా విద్యోచ్ఛేదపూర్వక స్వాభావికపరమాత్మానుభవమేవ' మోక్షమాచక్షతే । తత్ర మోక్షస్వరూపం తత్సాధనం చ త్వత్ప్రసాదాద్విద్యామితి నచికేతసా పృష్టో మృత్యుస్తస్యార్థస్య దురవబోధత్వప్రదర్శనేన వివిధభోగవితరణప్రలోభనేన చైనం పరీక్ష్య యోగ్యతాం అభిజ్ఞాయ పరావరాత్మతత్త్వవిజ్ఞానం పరమాత్మోపాసనం తత్పదప్రాప్తిలక్షణం మోక్షం చ 'తం దుర్దర్శం గూఢమనుప్రవిష్టమ్' ఇత్యారభ్య "సోఽధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమమ్పదమ్" ఇత్యన్తేనోపదిశ్య తదపేక్షితాంశ్చ విశేషానుపదిదేశేతి సర్వం సమఞ్జసమ్ । అతః పరమాత్మైవాత్తేతి సిద్ధమ్ ॥ (ఇతి అత్త్రధికరణమ్, 2.)

మోక్షార్హుడగు వాడు మృతినొందినపుడనగా, సర్వబంధవినిర్ముక్తుడై నపుడు వాని స్వరూపమునుబట్టి భిన్నాభిప్రాయములు గలవుగాన వానికెద్దియైన నుత్తమగతి కలదా?లేదా? యనెడి సంశయము పోవుటకై తెల్సికొందునని నచికేతుడడిగెను. మోక్షస్వరూపమునుగూర్చి లోకమున భిన్నాభిప్రాయములు గలవు. ఎట్లన,

కేవలజ్ఞానమాత్రుడగు ఆత్మస్వరూపము నశించుటయే మోక్షమనికొందరు,జ్ఞానమాత్రుడగు ఆత్మయొక్క అవిద్యనశించుటయేయని కొందరు, పాషాణప్రాయుడగు నాత్మయొక్క జ్ఞానానందాది సకలవిశేషములును నశింపగా, కైవల్యరూపము గలదగుటయే మోక్షమని మరికొందరు, పరమాత్మ అపహతపాప్ముడని అంగీకరించుచు అట్టివానికే ఉపాధిసంబంధముచే జీవభావముకల్గి ఉపాధిసంబంధముపోవుటచే బ్రహ్మభావము గల్గుటయే మోక్షమనియు, వేదాంతశాస్త్రమున నెక్కుడు ప్రావీణ్యముగలవారు, నిఖిలజగదేకకారణుడును, అఖిలహేయప్రత్యనీక అసంఖ్యేయకళ్యాణగుణాకరుడును సకలేతర విలక్షణుడును, సర్వాత్మభూతుడునగు పరబ్రహ్మముయొక్క శరీరమగుటచే వానికి ప్రకారమైనవాడును, అనుకూలాపరిచ్ఛిన్నజ్ఞానస్వరూపుడును, పరమాత్మానుభవైకరసుడును, అనాద్యవిద్యచే తిరోహితస్వరూపుడునగు జీవునికి అవిద్య పోవుటచే స్వాభావికమగు పరమాత్మయనుభవమే మోక్షమని తెల్పుచున్నారు.

ఇచట నచికేతుడు మోక్షస్వరూపమును, అట్టి మోక్షమును గల్గజేయు సాధనమగు నుపాసనమును తెల్పుమని యమునడుగగా, నతడది తెల్సికొనుట దుర్లభమని తెల్పుచు, అనేకమగు భోగముల నీయజూపి, పరీక్షించి అతని యోగ్యతను తెల్సికొని, యంతట ఆత్మపరమాత్మల గూర్చిన తత్త్వజ్ఞానమును, పరమాత్మోపాసనమును, పరమపదప్రాప్తి యనెడి మోక్షమును, 'తం దుర్దర్శం గూఢమనుప్రవిష్టం' అని యారంభించి, 'సోఽధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదం' అను వరకును ఉపదేశించి అందులకు కావలసిన విశేషములను పదేశించెను. కావున నిదంతయును సరియైనదే. నిచట భోక్తగ జెప్పబడినవాడు పరమాత్మయేయని సిద్ధము. (అత్త్రధికరణము ముగిసెను. 2.)

14. అన్తరాధికరణమ్. 1-1-3

45. అన్తర ఉపపత్తేః. 1-2-13.

టీ:-అన్తరః =నేత్రమున నుండువారుగా శ్రుతియందు జెప్పబడినవాడు పరమాత్మయే. ఏలనన, ఉపపత్తేః = అందు జెప్పబడిన గుణములు పరమాత్మకే ఉండుట సంభవముగాన.

తా:-నేత్రముల నుండువాడుగ శ్రుతియందు జెప్పబడినవాడు పరమాత్మయే. ఏలనన, అందు చెప్పబడిన గుణములు పరమాత్మయందే యుండుట సంభవము.

ఇదమామనన్తి ఛన్దోగా: - 'య ఏషోఽన్తరక్షిణి పురుషో దృశ్యతే ఏష ఆత్మేతి హోవాచైతదమృతమభయ మేతద్బ్రహ్మ' ఇతి। తత్ర సన్దేహ: - కిమయమక్ష్యాధారతయా నిర్దిశ్యమాన: పురుష: ప్రతిబిమ్బాత్మా, ఉత చక్షురిన్ద్రియాధిష్ఠాతా దేవతావిశేష:, ఉత జీవాత్మా, అథ పరమాత్మేతి। కిం యుక్తమ్? ప్రతిబిమ్బాత్మేతి। కుత:? ప్రసిద్ధవన్నిర్దేశాత్, 'దృశ్యత' ఇత్యపరోక్షాభిధానాచ్చ। జీవాత్మా వా, తస్యాపి హి చక్షుషి విశేషేణ సన్నిధానాత్ప్రసిద్ధిరుపపద్యతే। ఉన్మీలితం హి చక్షురుద్వీక్ష్య జీవాత్మనశ్శరీరే స్థితిగతీ నిశ్చిన్వన్తి। 'రశ్మిభిరేషోఽస్మిన్ప్రతిష్ఠిత:' ఇతి శ్రుతిప్రసిద్ధ్యా చక్షు:ప్రతిష్ఠో దేవతావిశేషో వా। ఏష్వేవ ప్రసిద్ధవన్నిర్దేశోపపత్తేరేషా మన్యతమ:। ఇతి ప్రాప్తే

ఛందోగులు 'య ఏషోఽక్షిణి పురుషో దృశ్యతే ఏష ఆత్మేతి హోవాచ ఏతదమృతమేతదభయ మేతద్బ్రహ్మ' (ఛా.4-15-1) అను వాక్యమున, నీ నేత్రమునందే పురుషుడు గన్పించుచున్నాడో, ఇతడే ఆత్మ. ఇతడమృతుము, అభయమునునగు బ్రహ్మమని చెప్పియున్నారు. ఇట నొక సంశయము గల్గుచున్నది.

సంశయము- ఈపైశ్రుతియందు నేత్రమున నుంతువాడుగ జెప్పబడిన పురుషుడు ప్రతిబింబరూపుడా? లేక, నతడు చక్షురింద్రియము నధిష్ఠించియుండునట్టి దేవతా విశేషమా? జీవుడా లేక పరమాత్మయా?

పూర్వపక్షము- అతడు ప్రతిబింబరూపుడనుట యుక్తము. అతడందరికిని తెల్పినవాడుగా చెప్పబడుచున్నాడు. మరియు, శ్రుతియందు, కాన్పించుచున్నాడో, అనుటచే ప్రత్యక్షముగ గన్పడువాడుగ చెప్పబడుచున్నాడు.

అథవా, నతడు జీవాత్మయనియు చెప్పవచ్చును. జీవాత్మ చక్షుస్సునందు విశేషముగా నుండుటచే నచట నుండువాడుగ నుండు ప్రసిద్ధుడు. నేత్రము తెరిచియుండుటను చూచియేగదా! శరీరమునందుండు జీవాత్మయొక్క స్థితిగతులను లోకులు నిశ్చయించుచున్నారు.

అథవా, 'రశ్మిభిరేషోఽస్మిన్ ప్రతిష్ఠితః' ఇతడు రశ్ములచే నేత్రమున నుంచబడి యున్నాడను శ్రుతి ప్రసిద్ధినిబట్టి అట్టివాడు నేత్రమున ప్రతిష్ఠచేయబడిన దేవతావిశేషమైన కావచ్చును.

కావున, పైన తెల్పినవారిలో నెవ్వరైనను, చక్షుస్సునందుండువాని విషయమై లోక ప్రసిద్ధి గలదుగాన, నందుండువాడుగా జెప్పబడినవాడు వారిలో నొక్కడు కాదగునని,

ప్రచక్ష్మహే - అన్తర ఉపపత్తే:। అక్ష్యన్తర: పరమాత్మా। కుత:? 'ఏష ఆత్మేతి హోవాచ ఏతదమృత మభయమేత ద్బ్రహ్మ ... ఏతం సంయద్వామ ఇత్యాచక్షతే, ఏతం హి సర్వాణి వామాన్యభిసంయన్తి ఏష ఉ ఏవ వామనీ:, ఏష హి సర్వాణి వామాని నయతి, ఏష ఉ ఏవ భామనీ:, ఏష హి సర్వేషు లోకేషు భాతి' ఇత్యేషాం గుణానాం పరమాత్మన్యేవోపపత్తే: ॥13॥

సిద్ధాన్తము-నేత్రమున నుండువాడుగ శ్రుతియందు చెప్పబడినవాడు పరమాత్మయే. ఏలనన, 'ఏష ఆత్మేతి హోవాచైతదమృతమేతదభయమేతద్బ్రహ్మ ఏతం సంయద్వామ ఇత్యాచక్షతే ఏతం హి సర్వాణ్యభిసంయన్తి ఏష ఉ ఏవ వామనీః ఏష హి సర్వాణి వామాని నయతి ఏష ఉ ఏవ భామనిః ఏష హి సర్వేషు లోకేషు భాతి' (ఛా.4-15-3) ఇతడు ఆత్మ. ఈ యాత్మ జననమరణములు లేనిదియు, సంసారభయము లేనిదియు, బ్రహ్మత్వము గలదియు, నిది సంయద్వామ ని యని చెప్పబడుచున్నది. ఏలననగా, ఇతని నుండియే సకలమగు కర్మఫలములున్ను గల్గుచున్నవి. ఇతడే సకలకర్మఫలములను నాయకుడగుటచే వామని అని పిలువబడుచున్నారు.

ఇతడు సకల లోకములయందును ప్రకాశించుచున్నందున భామని అనియును పిలువబడుచున్నాడు. అను శ్రుతివాక్యమున చెప్పబడిన గుణములు పరమాత్మకే యుండుట సంభవము.

46. స్థానాదివ్యపదేశాచ్చ. 1-2-14.

టీ:-స్థానాదివ్యపదేశాత్-చ = చక్షుస్సున స్థితి మొదలగునవి పరమాత్మకుండునవిగ శ్రుత్యంతరమున చెప్పబడుట చేతను.

తా:-చక్షుస్థితి మొదలగునవి పరమాత్మకే యుండెడివిగ శ్రుత్యంతరమున చెప్పబడుటచే ప్రకృతమున చక్షుస్సునందుండువాడుగ చెప్పబడినవాడు పరమాత్మయే.

చక్షుషి స్థితినియమనాదయ: పరమాత్మన ఏవ। 'యశ్చక్షుషి తిష్ఠన్' ఇత్యేవమాదౌ వ్యపదిశ్యన్తే । అతశ్చ 'య ఏషో ऽన్తరక్షిణి పురుష:' ఇతి స ఏవ ప్రతీయతే । అత: ప్రసిద్ధవన్నిర్దేశశ్చ పరమాత్మన్యుపపద్యతే । తత ఏవ దృశ్యతే ఇతి సాక్షాత్కారవ్యపదేశోऽపి యోగిభిర్దృశ్యమానత్వాదుపపద్యతే ॥ 14 ॥

'యశ్చక్షుషి తిష్ఠన్' ఇత్యాది శ్రుతివాక్యము చక్షుస్సునందుండుటయు, చక్షుస్సును నియమించుటయు, నిట్టివి పరమాత్మవిగ చెప్పబడుటచే 'యఏషోऽక్షిణి పురుష:' ఇత్యాది శ్రుతివాక్యమున చక్షుస్సునందుండువాడుగ చెప్పబడువాడు పరమాత్మయేయని తెలియుచున్నది. కావున చక్షుస్సునందలి ఒక ప్రసిద్ధ వస్తువుగ చెప్పబడుటయును పరమాత్మ విషయమున సంభవమగుచున్నది. యోగాభ్యాసపరులచే పరమాత్మ చూడబడుటచే 'చూడబడుచున్నాడో' అని శ్రుతియందు చెప్పియుండుటయును, పైన జెప్పిన హేతువులచేతనే ఉపపన్నమగుచున్నది.

47. సుఖవిశిష్టాభిధానాదేవ చ. 1-2-15.

టీ:-సుఖవిశిష్టాభిధానాత్-ఏవ-చ = సుఖవిశిష్టుడుగ చెప్పబడినవాడే చక్షుస్సునందుండువాడుగ చెప్పబడి నందునను.

తా:-ప్రకృతమున సుఖవిశిష్టుడుగ చెప్పబడిన పరబ్రహ్మమే ఉపాసనకై చక్షుస్సునందుండు వాడుగ చెప్పబడుటచే నీతడు పరబ్రహ్మమే.

ఇతశ్చాక్ష్యాధార: పురుషోత్తమ: 'కం బ్రహ్మ ఖం బ్రహ్మ' ఇతి ప్రకృతస్య సుఖవిశిష్టస్య బ్రహ్మణ: ఉపాసనస్థానవిధానార్థం సంయద్వామత్వాదిగుణవిధానార్థం చ 'య ఏషోऽన్తరక్షిణి పురుష' ఇత్యభిధానాత్। ఏవకారో నైరపేక్ష్యం హేతోర్ద్యోతయతి । నవ్వగ్నివిద్యావ్యవధానాత్ కం బ్రహ్మేతి ప్రకృతంబ్రహ్మ నేహ సన్నిధత్తే। తథాహి- అగ్నయ: ప్రాణో కం బ్రహ్మ ఖం బ్రహ్మ' ఇతి బ్రహ్మవిద్యాముపదిశ్య 'అథ హైనం గార్హపత్యోऽనుశశాస' ఇత్యారభ్యాగ్నీనాముపాసనముపదిదిశు:। న చాగ్నివిద్యా బ్రహ్మవిద్యాఙ్గమితి శక్యం వక్తుమ్, బ్రహ్మవిద్యాఫలానన్తర్గత తద్విరోధిపర్యాయు: ప్రాప్తిసన్తత్యవిచ్ఛేదాదిఫలశ్రవణాత్। ఉచ్యతే 'ప్రాణో బ్రహ్మ', 'ఏతదమృతమభయమేతద్బ్రహ్మే'త్యుభయత్ర బ్రహ్మసంశబ్దనాత్, 'ఆచార్యస్తు తే గతిం వక్తే'త్యగ్నివచనాచ్చ, గత్యుపదేశాత్పూర్వం బ్రహ్మవిద్యాయా అసమాప్తేస్తన్మధ్య గతాగ్నివిద్యా బ్రహ్మవిద్యాఙ్గమితి నిశ్చీయతే, 'అథ హైనం గార్హపత్యోऽనుశశాసే'తి బ్రహ్మవిద్యాధికృతస్యైవాగ్నివిద్యోపదేశాచ్చ। కిఞ్చ, వ్యాధిభి: ప్రతిపూర్ణోऽస్మీతి బ్రహ్మప్రాప్తివ్యతిరిక్తనా: 'విధ కామోపహతిపూర్వకగర్భజన్మజరామరణాది భవభయోపతప్తాయోపకోసలాయ 'ఏషా సోమ్య తేऽస్మద్విద్యాత్మవిద్యా చే'తి సముచ్చిత్యోపదేశాన్మోక్షైకఫలాత్మవిద్యాఙ్గత్వమగ్నివిద్యాయా: ప్రతీయతే। ఏవం చాఙ్గత్వేऽవగతే సతి ఫలానుకీర్తనమర్థవాద ఇతి గమ్యతే । న చాత్ర మోక్షవిరోధిఫలం కిఞ్చిచ్ఛ్రూయతే, 'అపహతే పాపకృత్యాం లోకీ భవతి సర్వమాయురేతి జ్యోగ్జీవతి నాస్యావరపురుషా: క్షీయన్తే ఉప వయం తం భుఞ్జామోऽస్మింశ్చ లోకేऽముష్మింశ్చ' ఇత్యమీషాం ఫలానాం మోక్షాధికృతస్యాను గుణత్వాత్ । అపహతే పాపకృత్యామ్ - బ్రహ్మప్రాప్తివిరోధి పాపం కర్మాపహన్తి । లోకీ భవతి - తద్విరోధిని పాపే నిరస్తే బ్రహ్మలోకం ప్రాప్నోతి । సర్వమాయురేతి - బ్రహ్మోపాసనసమాప్తేర్యావదాయురపేక్షితమ్, తత్సర్వమేతి। జ్యోగ్జీవతి - వ్యాధ్యాభిభి రనుపహతో యావద్బ్రహ్మప్రాప్తి జీవతి । నాస్యావరపురుషా: క్షీయన్తే - అస్య శిష్యప్రశిష్యాదయ: పుత్రపౌత్రాదయోऽపి

బ్రహ్మవిద ఏవ భవన్తి । 'నాస్యాబ్రహ్మవిత్కులే భవతీ'తి చ శ్రుత్యన్తరే బ్రహ్మవిద్యాఫలేన శ్రూయతే । 'ఉప వయన్తం భుఞ్జామోఽస్మింశ్చ లోకేఽముష్మింశ్చ' వయమ్ - అగ్నయస్తమేనముపభుఞ్జామః - యావద్బ్రహ్మప్రాప్తి విఘ్నేభ్యః పరిపాలయామ ఇతి । అతోఽగ్నివిద్యాయా బ్రహ్మవిద్యాఙ్గత్వేన తత్సన్నిధానావిరోధాత్సుఖవిశిష్టం ప్రకృతమేవ బ్రహ్మోపాసనస్థానవిధానార్థం గుణవిధానార్థం చోచ్యతే ।

ఈ క్రింది కారణముచే చక్షుస్సున నదుండువాఁడుగ చెప్పబడిన పురుషుడు పరమాత్మయే. ఎట్లనిన, 'ఖం బ్రహ్మ కం బ్రహ్మ'ఇత్యాది పూర్వవాక్యమున సుఖవిశిష్టుడుగ చెప్పబడిన బ్రహ్మమే ప్రకృతమున ఉపాసనార్థము స్థానమును విధించుటకై సంయద్వామత్వాది గుణములను విధించుటకై 'య ఏషోఽక్షిణి పురుషః' ఇత్యాది వాక్యమున, చక్షుస్సు నందుండువాడుగ చెప్పబడుచున్నాడు. సూత్రమునందలి 'ఏవ' అను పదమిచట చెప్పిన హేతువు వేరొకదానినపేక్షించునదికాదని సూచించుచున్నది.

శంక-మధ్యన అగ్ని విద్యను చదువుటచే వ్యవధానముచే 'కం బ్రహ్మ ఖం బ్రహ్మ' (ఛా.4-10-5) అను వాక్యమున చెప్పబడిన బ్రహ్మము ప్రకృతివాక్యమునకు దగ్గరగనుండునదికాదు. అదెట్లన్న, అగ్నులు, 'ప్రాణో బ్రహ్మ కం బ్రహ్మ ఖం బ్రహ్మ' అను వాక్యము, ప్రాణము బ్రహ్మము, సుఖము బ్రహ్మము, ఆకాశము బ్రహ్మము, అనుటచే బ్రహ్మమును గూర్చి యుపదేశించి 'అథ హైనం గార్హపత్యోఽనుశశాస' ఇతనికి గార్హపత్యాగ్ని ఉపదేశించెను, అనువాక్యము మొదలు అగ్న్యుపాసనము నుపదేశించిరి. ఇట నుపదేశించిన అగ్నివిద్య, బ్రహ్మవిద్యకు అంగమని చెప్పరాదు. ఏలనన, బ్రహ్మవిద్యాఫలముతో చేరనిదియు, దానితో విరోధించు నదియునగు అయుర్దాయప్రాప్తి, సన్తతికి విచ్ఛిత్తి కల్గకుండుట మొదలగునదిగ నట్టి అగ్నివిద్య యొక్క ఫలముగ జెప్పబడినది.

సమాధానము- చెప్పెదను. 'ప్రాణో బ్రహ్మ' అనుచోట, 'ఏతదమృతమేతదుభయమేతద్బ్రహ్మ' అనుచోటను, బ్రహ్మశబ్దము వినబడుటచే 'ఆచార్యస్తు తే గతిం వక్తా' (ఛా.4-14-1) ఆచార్యుడు నీకు మోక్షమార్గమును జూపగలడనెడి అగ్నివచనము వలనను గత్యుపదేశమునకు పూర్వము బ్రహ్మవిద్య ముగింపకుండుటచే నీ మధ్యన జెప్పబడిన అగ్నివిద్య బ్రహ్మవిద్యయొక్క అంగమని నిశ్చయింపబడుచున్నది. 'అథ హైనం గార్హపత్యోఽనుశశాస' అనువాక్యమున బ్రహ్మవిద్యాధికారికి అగ్నివిద్యనుపదేశించినట్లు జెప్పియుండుటచే నట్లునిశ్చితము. 'వ్యాధిభిః పరిపూర్ణోఽస్మి' అను వాక్యమున చెప్పియున్నట్లు, బ్రహ్మవ్యాప్తివ్యతిరిక్తములగు నానావిధ కామములద్వారా గర్భ, జన్మ, జరా, మరణాది సంసారభయముచే పీడితుడైన నీ యుపకోసలునికి అగ్నులు 'ఏషా సోమ్య తేఽస్మద్విద్యా ఆత్మవిద్యా చ' ఓసోమ్యుడా యిది మమ్ములనుగూర్చిన ఉపాసనమును, ఆత్మోపాసనమున్ను అను వాక్యమున, రెండు ఉపాసనములనున్ను అనగా ఆత్మోపాసనముతో అగ్నుపాసనమునున్ను జేర్చి యుపదేశించుటవలననున్ను అగ్నివిద్య మోక్షైకఫలమగు బ్రహ్మవిద్యయొక్క అంగమని తెలియుచున్నది. పైన జెప్పిన హేతువులచే అగ్నివిద్య బ్రహ్మవిద్యయొక్క అంగమగుచుండగా, శ్రుతులందు అగ్నివిద్యకు ప్రత్యేకఫలమును జెప్పుట అగ్నివిద్యను స్తుతించుటకని తెలియుము. మరియు, ఇచట మోక్షవిరుద్ధఫలము చెప్పబడలేదు. 'అపహతే పాపకృత్యాం లోకే భవతి సర్వమాయురేతి జ్యోగ్జీవతి నాస్యా వరపురుషాః క్షీయన్తే ఉపవయన్తం భుఞ్జామోఽస్మింశ్చ లోకేఽముష్మింశ్చ' అను వాక్యమున చెప్పిన ఫలములు మోక్షాధికారికి అనుకూలములేకదా। ఎట్లన, ఈ వాక్యమున, 'అపహతే పాపకృత్యాం' అనగా, అగ్నివిద్య బ్రహ్మప్రాప్తివిరోధియగు పాపకర్మను నశింపజేయుచున్నదని యర్థము. 'లోకీ భవతి' అనగా నట్లు మోక్షవిరుద్ధమగు పాపము నశింపగా అతడు బ్రహ్మలోకమును పొందుచున్నాడని యర్థము. 'సర్వమాయురేతి' అనగా, బ్రహ్మోపాసనము పూర్తియగుటకు కావలసిన అయుర్దాయము అంతయు అతడు పొందునని యర్థము. 'జ్యోగ్జీవతి' అనగా, వ్యాధులచే పీడింపబడక బ్రహ్మప్రాప్తివరకును జీవించు చున్నాడని

యర్థము. 'నాస్యావరపురుషాః క్షీయన్తే' అనగా, నితని శిష్య ప్రశిష్యాదులును పుత్రపౌత్రాదులును బ్రహ్మవేత్తలేయగుదురని యర్థము. ఇది 'నాస్యాబ్రహ్మవిత్కులే భవతి' ఇతని వంశమున బ్రహ్మవేత్తకానివాడుండడు. అను శ్రుత్యంతరమునను, బ్రహ్మవిద్యాఫలముగ చెప్పబడుచున్నది. 'ఉపవయన్తం భుఞ్జామః అస్మింశ్చలోకే ఽముష్మింశ్చ' అనగా అగ్నులమగు మేము మమ్ములనుపాసించునట్టి యీతని నీలోకమునను పరలోకమునను బ్రహ్మప్రాప్తికల్గు వరకును నిఘ్నములనుండి రక్షించుచుంటిమని యర్థము. ఇట్లగ్నివిద్య బ్రహ్మవిద్యయొక్క అంగమగుటచే నిది దీనిసమీపమున నుపదేశింపబడుట విరుద్ధముగాదుగాన పూర్వవాక్యమున సుఖవిశిష్టముగ చెప్పబడిన బ్రహ్మమే ప్రకృతవాక్యమున ఉపాసనాస్థానమును విధించుటకై ఉపాస్యగుణములను తెల్పుటకును చెప్పబడుచున్నది.

నను 'అచార్యసు తే గతిం వక్తే'తి గతిమాత్రపరిశేషణాదాచార్యేణ గతిరేవోపదేశ్యేతి గమ్యతే; తత్కథం స్థానగుణవిధ్యర్థతోచ్యతే? తదభిధీయతే - 'అచార్యస్తు తే గతిం వక్తే'త్యస్యాయమభిప్రాయ: - బ్రహ్మవిద్యామనుపదిశ్య ప్రోషుషి గురౌ తదలాభాదనాశ్వాంసముపకోసలముజ్జీవయితుం స్వపరిచరణప్రీతా గార్హపత్యాదయో గురోరగ్నయస్తస్మై బ్రహ్మస్వరూపమాత్రం తదఙ్గభూతాం చాగ్నివిద్యాముపదిశ్య 'అచార్యాద్ధైవ విద్యా విదితా సాధిష్ఠం ప్రాపది'తి శ్రుత్యర్థమాలోచ్య, సాధుతమత్వప్రాప్త్యర్థమాచార్య ఏవాస్య సంయద్వామత్వాదిగుణకం బ్రహ్మ తదుపాసనస్థానమర్చిరాదికాం చ గతిముపదిశత్వితి మత్వా 'అచార్యస్తు తే గతిం వక్తే'త్యవోచన్ । గతిగ్రహణముపదేశ్య విద్యాశేషప్రదర్శనార్థమ్ । అత ఏవాచార్యోఽపి 'అహం తు తే తద్వక్ష్యామి తథా పుష్కరపలాశ అపో న శ్లిష్యన్తే ఏవమేవంవిది పాపం కర్మ న శ్లిష్యతే 'ఇత్యుపక్రమ్య సంయద్వామత్వాది కల్యాణగుణవిశిష్టం బ్రహ్మాక్షిస్థానోపాస్యమర్చిరాదికాం చ గతిముపదిదేశ । అత: 'కం బ్రహ్మ ఖం బ్రహ్మ' ఇతి సుఖవిశిష్టస్య ప్రకృతస్యైవ బ్రహ్మణోఽక్షాభిధానాదయమక్ష్యాధార: పరమాత్మా ।। 15 ।।

శంక-'అచార్యస్తు తే గతిం వక్తా' అను వాక్యమున చెప్పినట్లు గతిని తెల్పుటయే మిగిలినది గాన ఆచార్యుడుపదేశింపవలసిన గతియేయని తెలియుచున్నది. ఇట్లుండ ప్రకృతమున, ఉపాసనాస్థానమున్ను ఉపాస్యగుణములున్ను ఉపదేశింపబడుచున్నవని ఎట్లు చెప్పదగును?

సమాధానము-చెప్పెదను. 'అచార్యస్తు తే గతిం వక్తా' ఆచార్యుడు మీకు గతిని తెల్పగలడను వాక్యముయొక్క అభిప్రాయము నిట్లెరుగునది.

బ్రహ్మవిద్యనుపదేశింపకయే ఆచార్యుడు దేశాంతరమున కేగగా బ్రహ్మవిద్య లభింపమిచే దుఃఖియగు ఉపకోసలుని ఉజ్జీవింపజేయుటకై ఆచార్యుని అగ్నులు ఉపకోసలుని ఉపచరణమువలన సంతసించినవై వానికి బ్రహ్మస్వరూపమును అందులకంగమగు అగ్నివిద్యనున్ను ఉపదేశించి 'అచార్యాద్ధేవ విద్యా విదితా సాధిష్ఠం ప్రాపత్' ఆచార్యునివలననే తెల్సుకొనినవాని విద్య మిక్కిలి బాగుండునని శ్రుతియొక్క నర్థము నాలోచించి, యీతని విద్యయొక్కువగ బాగుగనుండుటకై యీతనికి ఆచార్యుడే సమ్యద్వామత్వాదిగుణవిశిష్టమగు బ్రహ్మమును, అట్టి బ్రహ్మోపాసనమునకగు స్థానమేమను, అర్చిరాది మార్గమునున్ను ఉపదేశించుగాకయని తలచి 'అచార్యస్తు తే గతిం వక్తా' ఆచార్యుడు నీకుగతిని తెల్పగలడని చెప్పినవి ఈ పైవాక్యమున గతిని నిర్దేశించుట ఆగతి బ్రహ్మవిద్యకంగమని తెలియజేయుటకని తెలియుము. అట్లే ఆచార్యుడును 'అహం తు తే తద్వక్ష్యామి యథా పుష్కరఫలాశ అపో న శ్లిష్యంన్తే ఏవమేవంవిది పాపం కర్మ న శ్లిష్యతే' ఏవస్తువు తెల్సికొనినవానిని తామరాకును ఉదకములంటనట్లు ఇది ఇట్లని తెలిసికొన్నవానిని, పాపములంటవో, అవస్తువునుగూర్చి నీకు తెల్పెదనని యిట్లు చెప్పమొదలిడి సమ్యద్వామత్వాదిగుణవిశిష్టమగు బ్రహ్మమును నేత్రస్థానమున నుండునదిగ ఉపాసించుటను, అర్చిరాదిమార్గమున్ను ఉపదేశించెను. కాన 'కం బ్రహ్మ ఖం బ్రహ్మ' అనువాక్యమున సన్నద్ధమగు సుఖవిశిష్ట బ్రహ్మమే ప్రకృతవాక్యమున చెప్పబడుటచే, నిటనేత్రమున నుండువాడుగ చెప్పబడినది పరమాత్మయే.

నను చ 'కం బ్రహ్మ ఖం బ్రహ్మే'తి పరం బ్రహ్మాభిహితమితి కథమవగమ్యతే? యస్యాక్ష్యాధారతయాఽభిధానం బ్రూషే, యావతా, 'కం బ్రహ్మ ఖం బ్రహ్మే'తి ప్రసిద్ధాకాశలౌకికసుఖయోరేవ బ్రహ్మదృష్టిర్విధీయత ఇతి ప్రతిభాతి, 'నామ బ్రహ్మ', 'మనో బ్రహ్మే'త్యాదివచనసారూప్యాత్ । తత్రాహ --

అవ:-'కం బ్రహ్మ ఖం బ్రహ్మ' అనువాక్యమున చెప్పబడిన పరబ్రహ్మమే ప్రకృతమున నేత్రమున నుండునదిగ చెప్పబడినదంటిరి కదా? 'కం బ్రహ్మ ఖం బ్రహ్మ' అను వాక్యమున పరబ్రహ్మము తెల్పబడుచున్నదని మీకెట్లు తెలియును ? 'కం బ్రహ్మ ఖం బ్రహ్మ' అనగా సుఖము బ్రహ్మము ఆకాశము బ్రహ్మము అని అర్థముగాన, పంచభూతములలో నొక్కటిగ ప్రసిద్ధమగు ఆకాశమును లౌకికసుఖమును బ్రహ్మముగా భావించి ఉపాసించునదనిగదా ఇచట విధించునట్లు తెలియుచున్నది. అదెట్లన, 'నామబ్రహ్మ' నామమును బ్రహ్మముగా భావించి నుపాసించునదనియు, 'మనోబ్రహ్మ' మనస్సును బ్రహ్మముగా నుపాసింపుమనియు నిట్టి వాక్యముల వంటిదేగదా పైవాక్యమును ఇట్లు శంకింపగా దానిని పరిహరించుటకై-

48. అత ఏవ చ స బ్రహ్మ. 1-2-16.

టీ:-అత ఏవ చ = ఈ హేతువులచే, సః = నేత్రమునందలి పురుషుడు, బ్రహ్మ = పరబ్రహ్మము.

తా:-పైన జెప్పిన హేతువులచే నేత్రముననున్నట్లు చెప్పబడినది పరబ్రహ్మమని తెలియుచున్నది,

యతస్తత్ర 'యదేవ కం తదేవ ఖ'మితి సుఖవిశిష్టస్యాకాశస్యాభిధానమ్, అత ఏవ ఖశబ్దాభిధేయస్స: ఆకాశః పరం బ్రహ్మ। ఏతదుక్తం భవతి - అగ్నిభి: 'ప్రాణో బ్రహ్మ కం బ్రహ్మ ఖం బ్రహ్మ' ఇత్యుక్తే ఉపకోసల ఉవాచ - 'విజానామ్యహం యత్ప్రాణో బ్రహ్మ కం చ తు ఖం చ న విజానామి' ఇతి ।

ఇట 'యదేవ కం తదేవ ఖం'ఏది సుఖమో అదియే ఆకాశము అనువాక్యమున సుఖవిశిష్టమగు నాకాశము తెల్పబడుటచే ఖం అనెడి ఆకాశము బ్రహ్మమని తెలియుచున్నది. ఎట్లన, అగ్నులు 'ప్రాణో బ్రహ్మ, కం బ్రహ్మ, ఖం బ్రహ్మ' ప్రాణము బ్రహ్మము, సుఖము బ్రహ్మము, ఆకాశము బ్రహ్మము అని చెప్పగా ఉపకోసలుడు 'విజానామ్యహం యత్ప్రాణో బ్రహ్మ కం చ ఖం చ న విజానామి' ప్రాణము బ్రహ్మమనుమాట నాకు తెలియును, కం అను దానిని ఖం అనుదానిని నేనెరుగనని బదులు జెప్పెను. ఈ అభిప్రాయము నిట్లెరుగునది.

అస్యాయమభిప్రాయ: - న తావత్ప్రాణాదిప్రతీకోపాసనమగ్నిభిరభిహితమ్, జన్మజరామరణాదిభవభయభీతస్య ముముక్షో: (బ్రహ్మో) మోక్షోపదేశాయ ప్రవృత్తత్వాత్ । అతః బ్రహ్మైవోపాస్యముపదిష్టమ్ । తత్ర ప్రసిద్ధై: ప్రాణాదిభిస్సమానాధికరణం బ్రహ్మ నిర్దిష్టమ్. తేషు చ ప్రాణవిశిష్టత్వం జగద్విధరణయోగేన వా ప్రాణశరీరతయా ప్రాణస్య నియన్తృత్వేన వా బ్రహ్మణ ఉపపద్యత ఇతి। 'విజానామ్యహం యత్ప్రాణో బ్రహ్మే'త్యుక్తవాన్। తథా సుఖాకాశయోరపి బ్రహ్మణః శరీరతయా తన్నియామ్యత్వేన విశేషణత్వమ్, ఉతాన్యోన్యవ్యవచ్ఛేదకతయా నిరతిశయానన్దరూపబ్రహ్మస్వరూపసమర్పణపరత్వేన వా? తత్ర పృథగ్భూతయో: శరీరతయా విశేషణత్వే వైషయికసుఖభూతాకాశయోర్నియామకత్వం బ్రహ్మణస్స్యాదితి స్వరూపావగతిర్న స్యాత్. అన్యోన్యవ్యవచ్ఛేదకత్వేఽపరిచ్ఛిన్నానన్దైకస్వరూపత్వం బ్రహ్మణస్స్యాదిత్యన్యతరప్రకారనిర్ధారయిషయా 'కం చ తు ఖం చ న విజానామీ'త్యుక్తవాన్। ఉపకోసలస్యేమమాశయం జానన్తోఽగ్నయ: 'యద్వావ కం తదేవ ఖం యదేవ ఖం తదేవ కమ్' ఇతి ఊచిరే। బ్రహ్మణస్సుఖరూపత్వమేవాపరిచ్ఛిన్నమిత్యర్థ: । అత: ప్రాణశరీరతయా ప్రాణవిశిష్టం యద్బ్రహ్మ తదేవాపరిచ్ఛిన్నసుఖరూపం చేతి విగలితమ్, 'ప్రాణం చ హాస్మై తదాకాశం చోచు'రితి। అతః 'కం బ్రహ్మ ఖం బ్రహ్మే'త్యత్రాపరిచ్ఛిన్నసుఖం బ్రహ్మ ప్రతిపాదితమితి పరం బ్రహ్మైవాత్ర ప్రకృతమ్, తదేవ చాక్ష్యాధారతయాఽభిధీయత ఇత్యక్షిపురుష: పరమాత్మా ॥16॥

ఇట, ప్రాణాదులను బ్రహ్మముగా భావించి నుపాసించుట యనునది ప్రతీకోపాసనము. ప్రతీకోపాసనమనగా, నామము, వాక్కు, మనస్సు, సంకల్పము, చిత్తము, ధ్యానము, విజ్ఞానము, బలము, అన్నము, ఉదకము, తేజస్సు ఆకాశము, స్మరణము, ఆశ, ప్రాణము అనువానిలో పూర్వపూర్వము కన్న చెప్పబడినదానికంటె ఉత్తరోత్తరమైనది చెప్పబడినదానిని ఉత్కృష్టమని తెలిపి నామాదులను బ్రహ్మదృష్టిమునందు ఉపాసించుచుండుటయే ప్రతీకోపాసనలు

కొన్ని ఛాందోగ్యోపనిషత్తునందు ఏడవప్రపాఠకమున చెప్పబడెను. వీనికి కొన్ని పరిమితఫలములున్ను అచటనే చెప్పబడెను.} అగ్నులుపదేశించి యుండలేదు. ఏలనన, జన్మ మరణాదిరూపమగు సంసారమువలన భీతిజెందినవాడగు ముముక్షువునకు బ్రహ్మమునుపదేశించుటకై అగ్నులు ఉద్యమించినవి. కావున నిచట బ్రహ్మమే ఉపాస్యవస్తువు. 'ప్రాణో బ్రహ్మ కం బ్రహ్మ ఖం బ్రహ్మ' అను వాక్యమున, ప్రసిద్ధములగు ప్రాణ సుఖ ఆకాశములలో సామానాధికరణ్యమున (ప్రాణము బ్రహ్మ యని యిట్లు) బ్రహ్మము నిర్దేశింపబడినది. జగత్తునకు ధారకమగుటచేగాని ప్రాణమును శరీరముగా కలవాడగుటచేగాని, ప్రాణమును నియమించువాడగుటచేగాని బ్రహ్మము ఆప్రాణాదులలో, ప్రాణముతో కూడియుండట సంభవము. కావున ఉపకోసలుడు 'విజానామ్యహం యత్ప్రాణో బ్రహ్మేతి' ప్రాణము బ్రహ్మమని నాకు తెలియునని చెప్పెను. అట్లే సుఖమును ఆకాశమును రెండును బ్రహ్మమునకు శరీరమగుటచే తన్నియామ్యములగుచు అందుచే బ్రహ్మమునకు విశేషణములా? లేక, అవి అన్యోఽన్యము వ్యవచ్ఛేదకములగుటచే (సుఖమెంతయో ఆకాశమంత, ఆకాశమెంతయో సుఖమంత యని తెల్పుటచే) నిరతిశయానందస్వరూపమగు పరబ్రహ్మముయొక్క స్వరూపమును తెల్పుచు, నిట్లు బ్రహ్మమునకు విశేషణములగుచున్నవా? అందు పరస్పరము వేరువేరైనవగు సుఖాకాశములు బ్రహ్మమునకు శరీరభూతములగుచు అందుచే బ్రహ్మమునకు విశేషణములగుచో విషయసుఖమునకును భూతాకాశమునకును నియామకమైనది బ్రహ్మమే కావలెను. అందుచే బ్రహ్మస్వరూపమిట్టిదని తెలియకపోవును. అట్లుగాక, అవి అన్యోఽన్యము వ్యవచ్ఛేదకములగుచు అందుచే బ్రహ్మమునకు విశేషణములగుచో, బ్రహ్మము అపరిచ్ఛిన్నానందైక స్వరూపుడగును. కావున నీ పైనతెల్పిన రెండు విధములలో ఎట్లవి బ్రహ్మమునకు విశేషణములగుచున్నవో దానినిశ్చయింపదలచి ఉపకోసలుడు 'కం చ ఖం చ న విజానామి' అని చెప్పెను. వాని అభిప్రాయమున వగ్నులెరిగి 'యద్వావ కం తదేవ ఖం, యదేవ ఖం తదేవ కం' ఏది సుఖమో, అదియే ఆకాశము అనగా అపరిచ్ఛిన్నము, ఏది అపరిచ్ఛిన్నమో అదియే సుఖము. బ్రహ్మము యొక్క సుఖరూపమగు రూపము అపరిచ్ఛిన్నమని యర్థము. కావున ఏబ్రహ్మము, ప్రాణము శరీరముగాగలది యగుటచే ప్రాణవిశిష్టమైనదో అదియే అపరిచ్ఛిన్నమగుసుఖమే స్వరూపముగ కలదని యిట్లు 'ప్రాణం చ హాస్మై తదాకాశం చోచుః' అనువాక్యముతో ఈ విషయము ముగించెనుగాన, 'కం బ్రహ్మ ఖం బ్రహ్మ' అనుచోట, అపరిచ్ఛిన్నసుఖమగుబ్రహ్మముప్రతిపాదింప బడుటచే బ్రహ్మమే యిట ప్రతిపాదింపబడినది. ఆబ్రహ్మమే ప్రకృతవాక్యమున, నేత్రమున నుండునదిగ చెప్పబడినది. కావున నేత్రముననుండువాడుగ చెప్పబడినవాడు పరబ్రహ్మమే.

49. శ్రుతోపనిషత్కగత్యభిధానాచ్చ. 1-2-17.

టీ:-శ్రుతోపనిషత్కగత్యభిధానాత్-చ= ఉపనిషత్తులందు ప్రతిపాదింపబడిన పరబ్రహ్మమును తెల్సుకొనినవానిచే తలపదగిన అర్చిరాదిమార్గము ఈ అక్షిపురుష ఉపాసకునకు ఉపదేశించి యున్నందున.

తా:-ఉపనిషత్తులందు ప్రతిపాదింపబడిన పరమపురుషుని తెల్సికొన్నవానిచే తలచదగిన అర్చిరాది మార్గమును నేత్రమువందలి పురుషుని ఉపాసించువానికి తెల్పియున్నందున, నేత్రముననున్నవాడుగ చెప్పబడినది పరబ్రహ్మమే.

శ్రుతోపనిషత్కస్య - అధిగతపరమపురుషయాథాత్మ్యస్యానుసన్ధేయతయా శ్రుత్యన్తరప్రతిపాద్యమానాఽర్చిరాదికా గతిర్యా, తామపునరావృత్తిలక్షణపరమపురుషప్రాప్తికరీముపకోసలాయాక్షిపురుషం శ్రుతవతే 'తేఽర్చిష మేవాభిసమ్భవన్త్యర్చిషోఽహరహ్న ఆపూర్యమాణపక్షమ్' ఇత్యారభ్య 'చన్ద్రమసో విద్యుతం తత్పురుషో మానవస్స ఏనాన్ బ్రహ్మ గమయత్యేష దేవపథో బ్రహ్మపథ ఏతేన ప్రతిపద్యమానా ఇమం మానవమావర్తం నావర్తన్తే' ఇత్యగ్నిరుపదిశతి । అతోఽప్యయమక్షిపురుషః పరమాత్మా ।। 17 ।।

పరమపురుషునియొక్క స్వరూపమును యదార్థముగ తెల్సుకొనినవానిచే తలచదగినదిగ శ్రుతులందు ప్రతిపాదింపబడి, పునరావృత్తిరహితముగ పరపురుషుని పొందించునట్టి అర్చిరాదిమార్గముకలదో, ఆ మార్గమును నేత్రమునందుండెడి పురుషుని తెల్సికొనిన ఉపకోసలునికి 'తేఽర్చిష మేవాభిసంభవన్త్యర్చిషోఽహరహ్న ఆపూర్యమాణపక్షమ్' (ఛా.14-15-5) బ్రహ్మవేత్తలు అర్చిస్సునుపొంది, అహస్సును, ఆపై ఆపూర్యమాణపక్షమును బొందుదురని జెప్పమొదలిడి 'చంద్రమసో విద్యుతం తత్పురుషోఽమానవస్స ఏనాన్ బ్రహ్మ గమయత్యేష దేవపథో బ్రహ్మపథ ఏతేన ప్రతిపద్యమానా ఇమం మానవమావర్తం నావర్తంతే' (ఛా.4-15-6) తరువాత వారు చంద్రునిబొంది ఆపై విద్యుత్తును బొందుదురు. అపుడు అమానవపురుషుడు వీరిని పరబ్రహ్మమును బొందించుచున్నాడు. ఈమార్గము దేవపథమనియు, బ్రహ్మపథమనియును పిలువబడుచున్నది. ఈ మార్గమున పోయినవారు మరల ఈ లోకమునకు రారనువరకును ఉపదేశించి యున్నారు. ఈకారణముచే నేత్రమునందున్న వాడుగ చెప్పబడిన పురుషుడు పరమాత్మయేయని తెలియుచున్నది.

50. అనవస్థితేరసంభవాచ్చ నేతరః. 1-2-18.

టీ:-ఇతరః = ప్రతిబింబాదులు, న = అక్షిపురుషుడుకాదు, (ఏలనన,) అనవస్థితేః = స్థిరముగ నుండనందున, అసంభవాచ్చ = అమృతత్వాదులు దానియందుండుట అసంభవమగుటవలనను-

తా:-నేత్రమునందుండునదిగ చెప్పబడిన ప్రతిబింబాదులు అస్థిరమగుటచేతను, అమృతత్వాదులు లేనిదగుటచేతను అక్షిపురుషుడుకాదు.

ప్రతిబిమ్బాదీనామక్షిణి నియమేనానవస్థానాదమృతత్వాదీనాం చ నిరుపాధికానాం తేష్వసమ్భవాన్న పరమాత్మన ఇతరః ఛాయాదిః అక్షిపురుషో భవితుమర్హతి । ప్రతిబిమ్బస్య తావత్పురుషాన్తరసన్నిధానాయత్తత్వాన్న నియమేనావస్థానసమ్భవః। జీవస్యాపి సర్వేన్ద్రియవ్యాపారానుగుణత్వాయ సర్వేన్ద్రియకన్దభూతే స్థానవిశేషే వృత్తిరితి చక్షుషి నావస్థానమ్ । దేవతాయాశ్చ 'రశ్మిభిరేషోఽస్మిన్ ప్రతిష్ఠితః' ఇతి రశ్మిద్వారేణావస్థానవచనాత్ దేశాన్తరావస్థితస్యాపీన్ద్రియాధిష్ఠానోపపత్తేర్న చక్షుష్యవస్థానమ్। సర్వేషామేవైషాం నిరుపాధికామృతత్వాదయో న సమ్భవన్త్యేవ । తస్మాదక్షిపురుషః పరమాత్మా ।।18 ।। (ఇతి అన్తరాధికరణమ్, 3.)

నేత్రమునందువాడుగ శ్రుతియందు చెప్పబడినవాడు పరమాత్మకంటె వేరగు ఛాయ (ప్రతిబింబము) మొదలగునవికాదు. ఏలనన, ప్రతిబింబాదులు నేత్రమున నియతముగ నుండునవిగావు. మరియు వేరొకనిమిత్తము నపేక్షించని అమృతత్వాదులట్టి ప్రతిబింబాదులకుండుట యసంభవము. ఎట్లన, వేరొకపురుషుడు ఎదుట నిలిచినప్పుడుమాత్రమే అతడు మననేత్రమున ప్రతిఫలించును. కావున నట్టి ప్రతిబింబము మన నేత్రమున నెల్లప్పుడు నియతముగ నుండదు. జీవుడు ఇంద్రియములన్నిటితోను పనిజేయుట కనుకూలముగ నుండుటకై అన్ని ఇంద్రియములతోను సంబంధించినదగు నొక ప్రదేశమున నుండువాడుగాన, అతడు నేత్రమునసుండువాడుకాదు. 'రస్మిభిరేషోఽస్మిన్ ప్రతిష్ఠితః' ఇతడు రశ్ములద్వారా నేత్రమున నుంచబడినవాడనెడి శ్రుతివాక్యము రశ్ములద్వారా వ్యాపించియున్నట్లు చెప్పుచుండుటచే దేవతావిశేషము దేశాంతరమున నుండునదైనను ఇంద్రియము నధిష్ఠించియుండుట సంభవమగుటచే నది చక్షుస్సుతో సంబంధించియుండునదగుట సంభవముగాదు. మరియు వీటన్నిటికిని వేరొక నిమిత్తము నపేక్షింపని అమృతత్వాదులుండుట అసంభవము. కావున నేత్రమున నుండువాడుగ చెప్పబడిన పురుషుడు పరమాత్మయే. (అన్తరాధికరణము ముగిసెను. 3.)

15. అన్తర్యామ్యధికరణమ్. 1-2-4

'స్థానాదివ్యపదేశాచ్చే'త్యత్ర 'యశ్చక్షుషి తిష్ఠన్ని'త్యాదినా ప్రతిపాద్యమానం చక్షుషి స్థితినియమనాదికం పరమాత్మన ఏవేతి సిద్ధం కృత్వా క్షిపురుషస్య పరమాత్మత్వం సాధితమ్ । ఇదానీం తదేవ సమర్థయతే -

అవ:-'యశ్చక్షుషి తిష్ఠన్' ఇత్యాది వాక్యమున ప్రతిపాదింపబడినట్లు నేత్రేంద్రియస్థితియు దాని నియమనాదులు పరమాత్మకే సంభవములని సాధించి, నేత్రమునందుండువాడుగ చెప్పబడినవాడు పరమాత్మయేయని 'స్థానాది వ్యపదేశాచ్చ' (బ్ర.సూ.1-2-14) అను సూత్రమున నిరూపించియుండిరి. ఆ విషయమునే యిచట సమర్థించు చున్నారు.

51. అన్తర్యామ్యధిదైవాధిలోకాదిషు తద్ధర్మవ్యపదేశాత్. 1-2-19.

టీ:-అధిదైవాధిలోకాదిషు = అధిదైవ, అధిలోకాదిపదములతో కూడియున్న వాక్యములందు, అన్తర్యామి = అన్తరాత్మగా నుపదేశింపబడినవాడు పరమాత్మయే, ఏలననగా, తద్ధర్మవ్యపదేశాత్ = అట్టి అన్తరాత్మయందు పరమాత్మ ధర్మములున్నట్లు చెప్పబడుటచే.

తా:-అధిదైవాధిలోకాదిపదములతోగూడిన వాక్యములందు అన్తరాత్మగా నుపదేశింపబడినవాడు పరమాత్మయే. ఏలనన, వానియందు పరమాత్మధర్మములున్నట్లు తెల్పబడెను.

కాణ్వా: మాధ్యన్దినాశ్చ వాజసనేయినస్సమామనన్తి, 'య: పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అన్తరో యం పృథివీ న వేద యస్య పృథివీ శరీరం య: పృథివీమన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృత:' ఇతి । ఏవమమ్బ్వగ్న్యన్తరిక్ష వాయ్వాదిత్యదిక్చన్ద్ర తారకాకాశతమస్తేజస్సు దేవేషు చ సర్వేషు భూతేషు ప్రాణవాక్చక్షుశ్శ్రోత్రమనస్త్వగ్విజ్ఞానరేతస్స్వాత్మాత్మీయేషు చ తిష్ఠన్తం తత్తదన్తరభూతం తత్తదవేద్యం తత్తచ్ఛరీరకం తత్తద్యమయన్తం కఞ్చిన్నిర్దిశ్య 'ఏష త ఆత్మాఽన్తర్యామ్యమృత' ఇత్యుపదిశ్యతే । మాధ్యన్దినపాఠే తు 'యస్సర్వేషు లోకేషు తిష్ఠన్', 'యస్సర్వేషు వేదేషు', 'యస్సర్వేషు యజ్ఞేషు' ఇతి చ పర్యాయా: 'యో విజ్ఞానే తిష్ఠ'న్నిత్యస్య పర్యాయస్య స్థానే 'య ఆత్మని తిష్ఠ'న్నితి పర్యాయ: । 'స త ఆత్మాఽన్తర్యామ్యమృత:' ఇతి చ విశేష: । తత్ర సంశయ్యతే - కిమయమన్తర్యామీ ప్రత్యగాత్మా ఉత పరమాత్మేతి? కిం యుక్తమ్? ప్రత్యగాత్మేతి । కుత:? వాక్యశేషే 'ద్రష్టా శ్రోతే'తి కరణాయత్తజ్ఞానతాశ్రుతే: । ఏవం ద్రష్టురేవాన్తర్యామిత్వోపదేశాత్ । 'నాన్యోఽతోఽస్తి ద్రష్టే'తి ద్రష్ట్రన్తరనిషేధాచ్చేతి ।

కాణ్వులును మాధ్యందినులునునగు వాజసనేయులును ఇట్లు పఠించుచున్నారు. వారిలో కాణ్వులు 'యః పృథివ్యాం తిష్ఠన్, పృథివ్యామన్తరో యం పృథివీ న వేద, యస్య పృథివీ శరీరం యః పృథివీ మన్తరో యమయతి' ఎవడు పృథివియందున్నవాడై పృథివిలోపల నుండి పృథివిచే తెల్సికొనబడక పృథివిని తనకు శరీరముగాకలవాడై పృథివిలోనుండి దానిని నియమించుచున్నాడో, వానిని ఆత్మగను అన్తర్యామిగను అమృతస్వరూపునిగను నెఱుగుమని చదువుచున్నారు. వీరీ సందర్భమున ఉదకము, అగ్ని, అంతరిక్షము, వాయువు, ఆదిత్యుడు, దిక్కులు, చంద్రుడు, నక్షత్రములు, ఆకాశము, తపస్సు, ఈ మొదలగు ద్యులోకసంబంధులగు సమస్తభూతములందును ప్రాణము, వాక్కు, చక్షుస్సు, శ్రోత్రము, మనస్సు, త్వక్కు, విజ్ఞానము, రేతస్సు, మొదలగు ఆత్మీయపదార్థము లందున్నట్టియు, ఆయాపదార్థములను నియమించునట్టిదగు నొక వస్తువును నిర్దేశించి అది నీయొక్క ఆత్మయు, అన్తర్యామియు, అమృతస్వరూపుడునని ప్రతిపర్యాయము నుపదేశించియున్నారు. మాధ్యందినులు ఈ వస్తువును గూర్చి చదువునపుడు 'యస్సర్వేషు లోకేషు తిష్ఠన్' అనియు, 'యస్సర్వేషు వేదేషు' అనియు, 'యస్సర్వేషు యజ్ఞేషు తిష్ఠన్' అనియు, ఈ వాక్యములందావస్తువును లోకమునందును వేదాధిదేవతలందును యజ్ఞాదిదేవత లందును ఉండువానినిగ పఠించియున్నారు. ఐనచో వీరు కాణ్వులవలెనే 'యో విజ్ఞానే తిష్ఠన్' అనుటకు బదులుగా 'య ఆత్మని తిష్ఠన్' అనుచున్నారు. అనగా విజ్ఞానమునందున్నవానినిగ నుపదేశించుటకు బదులుగా, ఆత్మయందు ఉన్నవానినిగ నుపదేశించియున్నారు. 'స త ఆత్మాంతర్యామ్యమృతః' అని అధికముగ పఠించియున్నారు. ఇదియే వీరిపాఠమునందలి విశేషము. ఇందొక సంశయము కల్గుచున్నది.

సంశయము- పైచోట్ల నంతరాత్మగ నుపదేశింపబడినవాడు ప్రత్యగాత్మయా? లేక పరమాత్మయా?

పూర్వపక్షము- ఇట నంతరాత్మగా జెప్పబడినవాడు ప్రత్యగాత్మయనుట యుక్తము. ఏలనన, 'ద్రష్టా శ్రోతా' ఇత్యాది

వాక్యశేషము, ఇతడు ద్రష్టయనియు, శ్రోతయని, చెప్పుచు నీతనిని దర్శనాదీంద్రియాధీనమగు జ్ఞానముగలవానినిగ దెల్పుచున్నది. అట్టివాడు ప్రత్యగాత్మయేగదా. ఇట్లు ద్రష్టయగువాడే అంతరాత్మగ చెప్పబడినందువను, 'నాన్యోఽతోఽస్తి ద్రష్టా' ఇత్యాది శ్రుత్యంతరమితనికంటె వేరగు ద్రష్ట మరొక్కడు లేడని ఉపదేశించుటచే, నితడు ప్రత్యగాత్మ యని నిశ్చితమనగా,

ఏవం ప్రాప్తేఽభిధీయతే :- అన్తర్యామ్యధిదైవాధిలోకాదిషు తద్ధర్మవ్యపదేశాత్ । అధిదైవాధిలోకాదిపదచిహ్నితేషు వాక్యేషు శ్రూయమాణోఽన్తర్యామీ అపహతపాప్మా పరమాత్మా నారాయణః । కాణ్వపాఠసిద్ధేభ్యోఽధిదైవాదిమద్భ్యో వాక్యేభ్యోఽధికాన్యధిలోకాదిమన్తి వాక్యాని మాధ్యన్దిన పాఠే సన్తీతి జ్ఞాపనార్థమధిదైవాధిలోకాదిష్విత్యుభయోరుపాదానమ్ । తదేవముభయేష్వపి వాక్యేష్వన్తర్యామీ పరమాత్మేత్యర్థః । కుతః? తద్ధర్మవ్యపదేశాత్ । పరమాత్మధర్మో హ్యయం యదేక ఏవ సన్ సర్వలోకసర్వభూతసర్వదేవాదీన్నియమయతీతి । తథా హ్యుద్దాలకప్రశ్నః - 'య ఇమం చ లోకం సర్వాణి చ భూతాని యోఽన్తరో యమయతి' ఇత్యుపక్రమ్య, 'తమన్తర్యామిణం బ్రూహి' ఇతి । తస్యోత్తరమ్ 'యః పృథివ్యాం తిష్ఠన్నిత్యారభ్యోక్తమ్ । తదేతత్సర్వాల్లోకాన్ సర్వాణి చ భూతాని సర్వాన్ దేవాన్ సర్వాన్ వేదాన్ సర్వాంశ్చ యజ్ఞానన్తఃప్రవిశ్య సర్వప్రకారనియమనమ్, సర్వశరీరతయా సర్వస్యాత్మత్వం సర్వజ్ఞాత్ సత్యసఙ్కల్పాత్ పురుషోత్తమాదన్యస్య న సమ్భవతి । తథా హి- 'అన్తఃప్రవిష్టః శాస్తా జనానాం సర్వాత్మా, 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్' ఇత్యాదీన్యౌపనిషదాని వాక్యాని పరమాత్మన ఏవ సర్వస్య ప్రశాసితృత్వం సర్వస్యాత్మత్వమిత్యాదీని వదన్తి । తథా సుబాలోపనిషది - 'నైవేహ కిఞ్చనాగ్ర ఆసీదమూలమనాధారమిమాః ప్రజాః ప్రజాయన్తే దివ్యో దేవ ఏకో నారాయణః, చక్షుశ్చ ద్రష్టవ్యం చ నారాయణః, శ్రోత్రం చ శ్రోతవ్యం చ నారాయణః' ఇత్యారభ్య 'అన్తశ్శరీరే నిహితో గుహాయామజ ఏకో నిత్యః యస్య పృథివీ శరీరం యః పృథివీమన్తరే సఞ్చరన్ యం పృథివీ న వేద యస్యాపః శరీరమ్' ఇత్యాది, 'యస్య మృత్యుశ్శరీరం యో మృత్యుమన్తరే సఞ్చరన్ యం మృత్యుర్న వేద ఏష సర్వభూతాన్తరాత్మాఽపహతపాప్మా దివ్యో దేవః ఏకో నారాయణః' ఇతి పరస్యైవ బ్రహ్మణస్సర్వాత్మత్వం సర్వశరీరత్వం సర్వస్య నియన్తృత్వం చ ప్రతిపాద్యతే ।

సిద్ధాన్తము- అధిదైవాధిలోకాదిపదచిహ్నితములగు శ్రుతివాక్యములందు ఉపదేశింపబడునట్టి అంతరాత్మ అపహతపాప్ముడును, పరమాత్మయగు నారాయణుడే. కాణ్వపాఠమునందలి అధిదైవాది పదయుక్తములగు వాక్యములే కాక, అధిలోకాదిపదయుక్తములగు మరికొన్నివాక్యములు మాధ్యందినపాఠమునందు గలవని తెల్పుటకై సూత్రమునందు అధిదైవాదులగు అధిలోకాదులు గూడ చెప్పబడినవి. అనగా, ఈ యుభయవిధవాక్యములందును అంతరాత్మగా చెప్పబడినవాడు పరమాత్మయే. ఏలననగా, పరమాత్మయొక్క ధర్మము లిచట నుపదేశింపబడినవి. తానొక్కడేయైనను, సర్వలోకములను సర్వభూతములను, సమస్తమగు ద్యులోకసంబంధపదార్థములను నియమించుట పరమాత్మయొక్క ధర్మముగదా? కనుకనే 'య ఇమం చ లోకం పరం చ లోకం సర్వాణి చ భూతాని యోఽన్తరో యమయతి' ఎవడీ లోకమును పరలోకమును సకలభూతములనున్ను వానిలోపలనుండి నియమించుచున్నాడో, అని యిట్లుపక్రమించి తర్వాత 'తమన్తర్యామిణం బ్రూహి' అట్టి అంతరాత్మను నాకెరింగింపుము అని ఉద్దాలకుడు ప్రశ్నించగా, దానికుత్తరముగ గదా! 'యః పృథివ్యాం తిష్ఠన్' ఇత్యాదిశ్రుతివాక్యములు ప్రవర్తించినవి. కావున నిట్లు, సర్వలోకములయొక్కయు, సర్వభూతములయొక్కయు, సకలదేవతలయొక్కయు, సకలదేవాధిదేవతలయొక్కయు, సమస్త యజ్ఞాధిదేవతలయొక్కయును లోపప్రవేశించి వారల సన్నిధములచేతను, నియమించుటయును, వానినన్నిటిని తనకు శరీరముగా గల్గియుండుటచే వానికి తానాత్మగ నుండుటయు, నిరంతయును సర్వజ్ఞుడును, సత్యసంకల్పుడునగు నీ పురుషోత్తమునికితప్ప, వేరొకనికి సంభవము కానేరదుగనుకనే 'అంతఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా' (తై.ఆ.చిత్తి.11) ఇతడు జనులలోపల ప్రవేశించి వారల నియమించుచు, సర్వమునకంతరాత్మగా నున్నాడనియు, 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్, తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్' (తై.ఆ.6) పరమాత్మ జగత్తును సృజించి దానిలో ప్రవేశించి

చేతనాచేతనపదార్థములుగ నయ్యేవనియు, ఇట్టి ఉపనిషద్వాక్యములున్ను పరమాత్మయే సర్వమును నియమించుచున్నాడనియు సర్వమున కాత్మయనియు నిట్లు జెప్పుచున్నవి. మరియు సుబాలోపనిషత్తున, 'నైవేహ కిఞ్చనాగ్ర ఆసీదమూలమనాధారమిమాః ప్రజా జాయన్తే దివ్యో దేవ ఏకో నారాయణః చక్షుశ్చ ద్రష్టవ్యం చ నారాయణశ్శ్రోత్రం చ శ్రోతవ్యం చ నారాయణః' మూలములేకయు ఆధారములేకయును సృష్టికి పూర్వమెద్దియును లేదు. చక్షురింద్రియమును చూడబడు వస్తువును నారాయణుడే. శ్రోత్రేంద్రియమును వినబడువస్తువును నారాయణుడే. వాని నుండియే సర్వప్రజలున్ను పుట్టుచున్నారని ఆరంభించి, ఆపై 'అంతశ్శరీరే నిహితో గుహాయామజ ఏకో నిత్యః యస్య పృథివీ శరీరం యః పృథివీమన్తరే సంచరన్ యం పృథివీ న వేద యస్యాపశ్శరీరమ్' (సుబా.7) ఎవనికి పృథివీ శరీరమో, ఎవడు పృథివియందున్నను పృథివిచే తెలియబడక యున్నాడో, మరియు ఎవనికి ఉదకములు శరీరమో, అట్టివాడు హృదయగుహయందున్నవాడు. ఇతడు జన్మరహితుడును స్వతంత్రుడును నిత్యుడు ననియు, మరియు 'యస్య మృత్యుశ్శరీరం యో మృత్యుమన్తరే సంచరన్ యం మృత్యుర్న వేద ఏష సర్వభూతాంతరాత్మాపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' ఎవనికి మృత్యువు శరీరమో, ఎవడు మృత్యువునకులోన సంచరించుచు, మృత్యువుచే తెల్సికొనబడకయున్నాడో, ఇతడు సకలభూతముల కంతరాత్మయు, అపహతపాప్ముడును, ఉత్కృష్టదేవతయును, ఒక్కడునగు నారాయణుడనియు ఇట్లు చెప్పుటచే నిచటగూడ పరబ్రహ్మమే సర్వమునకాత్మగను, సర్వము తనకు శరీరముగగలవాడుగను, సర్వమును నియమించువాడుగను ప్రతిపాదింపబడుచున్నాడు.

స్వాభావికం చామృతత్వం పరమాత్మన ఏవ ధర్మః। న చ పరస్యాత్మనః కరణాయత్తం ద్రష్టృత్వాదికమ్, అపి తు స్వభావత ఏవ సర్వజ్ఞత్వాత్సత్యసఙ్కల్పత్వాచ్చ స్వత ఏవ, తథా చ శ్రుతిః 'పశ్యత్యచక్షుస్స శృణోత్యకర్ణః అపాణిపాదో జవనో గ్రహీతే'తి । న చ దర్శనశ్రవణాదిశబ్దాశ్చక్షురాదికరణజన్మనో జ్ఞానస్య వాచకాః, అపి తు రూపాదిసాక్షాత్కారస్య । న చ రూపాదిసాక్షాత్కారః కర్మతిరోహితస్వాభావికజ్ఞానస్య జీవస్య చక్షురాదికరణజన్మా । పరస్య తు స్వత ఏవ । 'నాన్యోఽతోఽస్తి ద్రష్టే'త్యేతదపి పూర్వవాక్యోదితాన్నియన్తుర్ద్రష్టురన్యో ద్రష్టా నాస్తీతి వదతి। 'యం పృథివీ న వేద యమాత్మా న వేదే'త్యేవమాదిభిర్వాక్యైః పృథివ్యాత్మాదినియామ్యైరనుపలభ్యమాన ఏవ నియమయతీతి యత్పూర్వముక్తమ్, తదేవ 'అదృష్టో ద్రష్టా అశ్రుతశ్శ్రోతే'తి విగమయ్య 'నాన్యోఽతోఽస్తి ద్రష్టే'త్యాదినా తస్య నియన్తుర్నియన్త్రన్తరం నిషిధ్యతే । 'ఏష త ఆత్మా, స త ఆత్మేతి చ త' ఇతి వ్యతిరేకవిభక్తినిర్దిష్టస్య జీవస్యాత్మతయోపదిశ్యమానోఽన్తర్యామీ న ప్రత్యగాత్మా భవితుమర్హతి ॥19॥

మరియు స్వాభావికముగ నమృతస్వరూపుడుగ నుండుట అనగా, జన్మమరణములులేకుండుట పరమాత్మ యొక్క ధర్మమే. మరియు ద్రష్టగను, శ్రోతగనుండుట పరమాత్మకు స్వాభావికమేగాని ఇంద్రియాధీనము కాదు. ఇతడు సర్వజ్ఞుడును సత్యసంకల్పుడునగుటచే నది యాతనికి స్వాభావికము గనుకనే 'పశ్యత్యచక్షుః స శృణోత్యకరణః, అపాణిపాదో జవనో గ్రహీతా' అను శ్రుతిగూడ అతడు నేత్రములు లేనివాడైనను చూచుచున్నాడు, కర్ణములు లేనివాడైనను వినుచున్నాడు, పాణిపాదములులేనివాడైనను శీఘ్రముగ పోవువాడును పదార్థములను తీసుకొనువాడనియు ఇట్లు చెప్పుచున్నది. ఇచట చూచుటయు వినుటయు చక్షురాదీంద్రియజన్యజ్ఞానముకాదు. అది రూపాదులను సాక్షాత్కరించుట. జీవునికి స్వాభావికమగు జ్ఞానము కర్మబంధముచే తిరోహితమగుటచే నతనికి రూపాదులను సాక్షాత్కరించుట చక్షురాదీంద్రియములవలన కల్గుచున్నది. పరమాత్మకట్టి సాక్షాత్కారము స్వాభావికము. అనగా పరమాత్మకు కర్మసంబంధము లేకపోవుటచే నతనికది ఇంద్రియజన్యముకాక స్వాభావికము (సహజసిద్ధమగుట). 'నాన్యోఽతోఽస్తి ద్రష్టా' ఇత్యాదివాక్యమున్ను పూర్వవాక్యమున నియంతగ చెప్పబడిన ద్రష్టకంటె వేఱగు ద్రష్ట అనగా స్వభావసిద్ధమగు రూపాదిసాక్షాత్కారము గలవాడు వేరొకడు లేడని తెల్పుచున్నది. మరియు, 'యం పృథివీ న వేద' అనియు, 'యమాత్మా న వేద' అనియు, ఇట్టి వాక్యములందు పృథివ్యాదినియామ్య

పదార్థములచే తెలియనశక్యుడై వాటిని నియమించుచున్నట్లు ముందే చెప్పబడిన వానినిగూర్చియే 'అదృష్టో ద్రష్టా అశ్రుతశ్శ్రోతా' అనగా పృథివ్యాదులచే తెలియరానివాడై, వాటిని జూచువాడనియు, వాటిచే వినబడనివాడై వాటిని వినువాడని, నిట్లు చెప్పి నిగమించి, ఆపై 'నాన్యోఽతోఽస్తి ద్రష్టా'ఇత్యాది వాక్యముచే అట్టి నియామకుని నియమించెడి వేరొకనియామకుడులేడని చెప్పబడెను. మరియు 'ఏష త ఆత్మా' నితడు నీయాత్మయని 'స ఆత్మా' అతడు ఆత్మయనియు, నిట్టిచోట్ల జీవుని 'నీ యొక్క' అను షష్ఠీవిభక్త్యంతపదముచే నిర్దేశించుచు, అందుచే తదాత్మయగు పరమాత్మను జీవునికంటె వేరైనవానినిగ తెల్పుచున్నవి. కావున నిచట అంతరాత్మగ చెప్పబడినవాడు పరమాత్మయేగాని జీవుడుకానేరడు.

52. న చ స్మార్తమతద్ధర్మాభిలాపాచ్ఛారీరశ్చ. 1-2-20.

టీ:-(అంతర్యామీ = అంతరాత్మ) స్మార్తం = ప్రకృతియును, శారీరశ్చ = జీవుడును న = కాదు. (ఏలనన) అతద్ధర్మాభిలాపాత్ = ప్రకృతియందును జీవునియందును ఉండజాలనివగు ధర్మములట్టి అంతరాత్మయందు గలవని చెప్పియున్నందున.

తా:-అంతరాత్మగా చెప్పబడినవాడు ప్రకృతిగాని జీవుడుగాని కాడు. ఏలనన, ప్రకృతియందును, జీవునియందును ఉండని ధర్మములు వానియందుండునవిగ చెప్పబడినవి.

స్మార్తం- ప్రధానమ్, శారీర: - జీవ:। స్మార్తం చ శారీరశ్చ నాన్తర్యామీ । అతద్ధర్మాభిలాపాత్- తయోరసమ్భావిత ధర్మాభిలాపాత్ । స్వభావత ఏవ సర్వస్య ద్రష్టృత్వం, సర్వస్య నియన్తృత్వం, సర్వస్యాత్మత్వం, స్వత ఏవామృతత్వం చ తయోర్న సమ్భావనాగన్ధమర్హతి। ఏతదుక్తం భవతి - యథా స్మార్తమచేతనం సర్వజ్ఞత్వనియన్తృత్వ సర్వాత్మత్వాదికం నార్హతి, తథా జీవోఽపి, అతద్ధర్మత్వాదితి। అమీషాం గుణానాం పరమాత్మన్యన్వయ:, ప్రత్యగాత్మని వ్యతిరేకశ్చ సూత్రద్వయేన దర్శిత: ।। 20 ।।

ఇచట అంతరాత్మగ చెప్పబడినవాడు సాంఖ్యస్మృతిప్రసిద్ధమగు ప్రకృతిగాని జీవుడు గాని కానేరడు. ఏలనన, ప్రకృతియందుగాని జీవునియందుగాని యుండనివగు ధర్మములు ఈఅంతరాత్మయందున్నట్లు చెప్పబడినవి. సహజముగనే సర్వమును సాక్షాత్కరించుశక్తిని కల్గియుండుటయు, సర్వమును నియమించుటయు, సర్వమునకాత్మయగుటయు, సహజముగ అమృతస్వరూపుడుగ నుండుటయు, నిట్టివి ప్రకృతికిగాని జీవునికిగాని ఎంతమాత్రమును లేవు. అనగా సర్వజ్ఞత్వ, సర్వనియంతృత్వ, సకలమున కాత్మయగుటలు పరమాత్మధర్మములు. ఇవి అచేతనమగు ప్రధానముననుండజాలనట్లు జీవునియందును ఉండజాలవని యెరుగునది.

నిరపేక్షం చ హేత్వన్తరమాహ --

అవ:-ఈపై చెప్పబడిన గుణములు పరమాత్మకుమాత్రమే నుండుననియు, ప్రత్యగాత్మయందుండ జాలవనియు, నీ పైరెండుసూత్రములచేతను ప్రతిపాదించి యీ సూత్రముచే మరొక స్వతంత్రకారణమును జూపుటకై-

53. ఉభయేఽపి హి భేదేనైనమధీయతే. 1-2-21.

టీ:-హి = ఏలననగా, ఉభయేఽపి = కాణ్వ,మాధ్యందినులును, ఏనం = జీవుని, భేదేన = అట్టి యంతరాత్మకంటె వేరైనవానినిగ, అధీయతే = పఠించుచున్నారు.

తా:-కాణ్వమాధ్యందిను లిరువురును జీవుని అంతరాత్మకంటె వేరైనవానినిగ పఠించుచున్నారు.

ఉభయే - మాధ్యన్దినా: కాణ్వాశ్చ, అన్తర్యామిణో నియామ్యత్వేన వాగాదిభిరచేతనైస్సమమ్ ఏనం - శారీరమపి విభజ్యాధీయతే । 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మా న్తర్యామ్యమృత:' ఇతి మాధ్యన్దినా: । 'యో విజ్ఞానే తిష్ఠన్ని'త్యాది చ కాణ్వా:, పరమాత్మనియామ్యతయా తస్మాత్ విలక్షణత్వే నైనమధీయత ఇత్యర్థ: । అతోఽన్తర్యామీ ప్రత్యగాత్మనో విలక్షణోఽపహతపాప్మా పరమాత్మా నారాయణ: ఇతి సిద్ధమ్ ।। 21 ।। (ఇతి అన్తర్యామ్యధికరణమ్, 4.)

ఉభయశాఖలవారును అనగా కాణ్వ,మాధ్యందినులు అంతర్యామియగు పరమాత్మచే నియమింపబడునవగు వాగాద్యచేతనపదార్థములతోగూడ నీ ప్రత్యగాత్మను విభజించి చదువుచున్నారు. ఎట్లన, మాధ్యందినులు, 'య ఆత్మని తిష్ఠన్ య ఆత్మనోఽంతరో యమాత్మానవేద యస్యాత్మా శరీరం య ఆత్మానమంతరో యమయతి స త ఆత్మాఽంతర్యామ్యమృతః' ఎవడు ప్రత్యగాత్మయందుండి, దానిచే తెలియబడక, నదియే శరీరముగా గలవాడై, లోననుండి నియమించుచున్నాడో, వాడే నీ ఆత్మయు, అంతర్యామియు అమృతస్వరూపుడును అనియును, కాణ్వులు, 'యో విజ్ఞానే తిష్ఠన్' ఇత్యాది వాక్యమున, నెవడు విజ్ఞానమున (ఆత్మయందు) ఉండువాడో యనియు, నిట్లు పఠించుచున్నారు. అనగా ప్రత్యగాత్మ పరమాత్మచే మియమింపబడువాడగుటచే నితనిని పరమాత్మకంటె విలక్షణునిగ ఉభయశాఖలవారును పఠించుచున్నారనుట. కనుక నిట అంతరాత్మగానుపదేశింపబడినవాడు ప్రత్యగాత్మకంటె విలక్షణుడును, అపహతపాప్ముడును, పరమాత్మయునగు నారాయణుడేయని సిద్ధము.

(అంతర్యామ్యధికరణము ముగిసెను. 4.)

16. అదృశ్యత్వాదిగుణకాధికరణమ్ 1-2-5

54. అదృశ్యత్వాదిగుణకో ధర్మో క్తేః. 1-2-22

టీ:-అదృశ్యత్వాదిగుణకః = అదృశ్యత్వాదిగుణుడుగ శ్రుతియందు చెప్పబడినవాడు పరమాత్మయే. ఏలనన, ధర్మో క్తేః = ఇట పరమాత్మయొక్క ధర్మములు చెప్పబడుచున్నవి.

తా:-శ్రుతియందు అదృశ్యత్వాదిగుణయుక్తుడుగ చెప్పబడినవాడు పరమాత్మయే. ఏలనన, ఇచట పరమాత్మయొక్క అసాధారణగుణములు చెప్పబడుచున్నవి.

ఆథర్వణికా అధీయతే - 'అథ పరా యయా తదక్షరమధిగమ్యతే, యత్తదద్రేశ్యమగ్రాహ్యమగోత్రమవర్ణమచక్షుశ్శ్రోత్రం తదపాణిపాదమ్, నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం తదవ్యయం యద్భూతయోనిం పరిపశ్యన్తి ధీరాః' ఇతి । తథోత్తరత్ర 'అక్షరాత్పరతః పరః' ఇతి । తత్ర సన్దిహ్యతే - కిమిహాదృశ్యత్వాదిగుణకమక్షరమక్షరాత్పరతః పరశ్చ ప్రకృతిపురుషౌ, అథోభయత్ర పరమాత్మైవేతి? కిం తావత్ప్రాప్తమ్? ప్రకృతిపురుషావితి। కుతః? అస్యాక్షరస్య 'అదృష్టో ద్రష్టా' ఇత్యాదావివ న ద్రష్టృత్వాదిశ్చేతనధర్మవిశేష ఇహ శ్రూయతే । 'అక్షరాత్పరతః పర' ఇతి చ సర్వస్మాద్వికారాత్ పరభూతాదక్షరాదస్మాత్పరః క్షేత్రజ్ఞసమిష్టిపురుషః ప్రతిపాద్యతే । ఏతదుక్తం భవతి - రూపాదిమత్స్థూలరూపాచేతనపృథివ్యాదిభూతాశ్రయం దృశ్యత్వాదికం ప్రతిషిధ్యమానం పృథివ్యాదిసజాతీయసూక్ష్మరూపాచేతనమేవోపస్థాపయతి । తచ్చ ప్రధానమేవ । తస్మాత్పరత్వం చ సమష్టిపురుషస్యైవ ప్రసిద్ధమ్ । తదధిష్ఠితం చ ప్రధానం మహదాదివిశేషపర్యన్తం వికారజాతం ప్రసూత ఇతి తత్ర దృష్టాన్తా ఉపన్యస్యన్తే 'యథోర్ణనాభిస్సృజతే గృహ్ణతే చ యథా పృథివ్యామోషధయ స్సమ్భవన్తి। యథా సతః పురుషాత్కేశలోమాని తథాక్షరాత్సమ్భవతీహ విశ్వమ్।।' ఇతి। అతోఽస్మిన్ ప్రకరణే ప్రధానపురుషావేవ ప్రతిపాద్యేతే ఇతి ।

అథర్వణికులు 'అథ పరా యయా తదక్షరమధిగమ్యతే యత్తదద్రేశ్యమగ్రాహ్యమగోత్రమవర్ణ మచక్షుశ్శ్రోత్రం తదపాణిపాదం నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం తదవ్యయం యద్భూతయోనిం పరిపశ్యంతి ధీరాః' (ము.1-1-6) ఏది కర్మేంద్రియ,జ్ఞానేంద్రియములచే తెలియరానిదియు కారణరహితమును బ్రాహ్మణాదివర్ణ రహితము, చక్షురాదీంద్రియరహితమును, వికారరహితమును, విభుపరిమాణమును, వ్యాపకము, మిక్కిలి సూక్ష్మ బుద్ధిచే తెలియునదియు నాశరహితమును, అట్టిదానిని జ్ఞానులీసకలభూతములకును కారణభూతముగ జూచు చున్నారని పఠించి ఆపై 'అక్షరాత్పరతః పరః' అతడు గొప్పదగు అక్షరముకంటెను గొప్పవాడని పఠించుచున్నారు. ఇట నొక సంశయము గలదు.

సంశయము-ఇచట అదృశ్యత్వాదిగుణుడుగ చెప్పబడిన అక్షరము, దానికంటె గొప్పవాడుగ చెప్పబడిన వాడును వీరుభయులును ప్రకృతిపురుషులా కాక ఈరెండుతావుల చెప్పబడినవాడు పరమాత్మయేనా?

పూర్వపక్షము-ఈరెండు తావులను చెప్పబడినవారు ప్రకృతిపురుషులనుట యుక్తము. ఏలనన, 'అదృష్టో ద్రష్టా' చూడబడనివాడు చూచువాడును ఇట్టిచోట్లవలెనే, ప్రకృతమునను ఈ అక్షరమనబడుదానికి ద్రష్టృత్వాదిచేతన ధర్మములెవ్వియు నున్నట్లు చెప్పియుండలేదు. 'అక్షరాత్పరతః పరః' అనగా పరతః = వికారజాతముకంటె వేరగు అక్షరాత్ = ప్రకృతికంటెను పరః = వేరైనవాడు అనుచోట వికారజాతముకంటెను వేరైనదగు అక్షరముకంటెను వేరైన వాడును, క్షేత్రజ్ఞుడునగు సమష్టిపురుషుడు ప్రతిపాదింపబడుచున్నాడు. అదెట్లన, రూపాదులతో గూడియుండునవి, స్థూలరూపములును, అచేతనములునగు పృథివ్యాదిభూతములందుండునట్టి దృశ్యత్వము (కంటికి కన్పడుట మొదలగునవి.) యీ అక్షరమనబడుదానియందు లేవని 'అదృశ్యమ్' ఇత్యాదివాక్యమున చెప్పియుండుటచే నిచట అక్షరమనబడునది పృథివ్యాదిభూతసజాతీయమును, సూక్ష్మమునగు నచేతనపదార్థమని సూచితమగుచున్నట్టి ప్రకృతియే. దానికంటె వేరైనవాడుగ ప్రసిద్ధమైనవాడు సమష్టిపురుషుడే, ప్రకృతి సమష్టిపురుషునిచే నధిష్ఠింపబడినదై మహత్తు మొదలుకొని అణుపర్యంతముండు సకలవస్తువులను గల్గజేయుచున్నది. అందులకుదాహరణముగ శ్రుతియందిట్లు చెప్పబడుచున్నది. 'యథోర్ణనాభిస్సృజతే గృహ్ణతే చ యథా పృథివ్యామోషధయస్సంభవన్తి । యథా సతః పురుషాత్కేశలోమాని తథాఽక్షరాత్సంభవతీహ విశ్వమ్ ॥' (ము. 1-1-7) సాలెపురుగు దారముల గల్గించి తిరిగి వానిని తన లోనికి తీసుకొనునట్లు పృథివియందు ఓషధులు ఉత్పన్నములగునట్లును, ఈ పురుషుని తలయందు దేహమునందు రోమములు పుట్టుచున్నట్లు అక్షరమునుండి యీ జగమంతయు ఉత్పన్నమగుచున్నది. కావున నీ ప్రకరణమున ప్రకృతి పురుషులు ప్రతిపాదింపబడుచుండిరని సిద్ధము.

ఏవం ప్రాప్తే బ్రూమః - అదృశ్యత్వాదిగుణకో ధర్మోక్తేః । అదృశ్యత్వాదిగుణకోఽక్షరాత్పరతః పరశ్చ పరమపురుష ఏవ । కుతః? తద్ధర్మోక్తేః । 'యస్సర్వజ్ఞస్సర్వవిది'త్యాదినా సర్వజ్ఞత్వాదికాస్తస్యైవ ధర్మా ఉచ్యన్తే । తథా హి 'యయా తదక్షరమధిగమ్యతే' ఇత్యాదినా అదృశ్యత్వాదిగుణకమక్షరమభిధాయ అక్షరాత్సమ్భవతీహ విశ్వమితి తస్మాద్విశ్వసమ్భవం చాభిధాయ 'యస్సర్వజ్ఞస్సర్వవిద్యస్య జ్ఞానమయం తపః । తస్మాదేతద్బ్రహ్మ నామరూపమన్నం చ జాయత' ఇతి భూతయోనేరక్షరస్య సర్వజ్ఞత్వాదిః ప్రతిపాద్యతే । పశ్చాత్ 'అక్షరాత్పరతః పరః' ఇతి చ ప్రకృతమదృశ్యత్వాదిగుణకం భూతయోన్యక్షరం సర్వజ్ఞమేవ వ్యపదిశ్యతే। అతః 'అక్షరాత్పరతః పర' ఇత్యక్షరశబ్దః పఞ్చమ్యన్తః ప్రకృతం అదృశ్యత్వాదిగుణకమక్షరం నాభిధత్తే । తస్య సర్వజ్ఞస్య విశ్వయోనేస్సర్వస్మాత్పరత్వేన తస్మాదన్యస్య పరత్వాసమ్భవాత్। అతోఽత్రాక్షరశబ్దో భూతసూక్ష్మమచేతనం బ్రూతే॥22 ।

సిద్ధాన్తము- ఇచట అదృశ్యత్వాదిగుణుడును, అక్షరముకంటె పరుడును, పరమపురుషుడే. ఏలనన, 'యస్సర్వజ్ఞస్సర్వవిత్' ఇత్యాది శ్రుతివాక్యమున నట్టివానికి సర్వజ్ఞత్వాదిసర్వేశ్వరగుణములున్నట్లు చెప్పబడుచున్నవి. ఎట్లన, ఆథర్వణికులు 'యయా తదక్షరమధిగమ్యతే'(ము. 1-1-5) ఇత్యాది వాక్యమున అదృశ్యత్వాదిగుణయుక్తుడగు అక్షరుని పేర్కొని, 'అక్షరాత్సంభవతీహ విశ్వమ్' అను వాక్యమున, ఆ యక్షరునుండియే సమస్త ప్రపంచముయొక్క యుత్పత్తినితెల్పి, 'యస్సర్వజ్ఞస్సర్వవిద్యస్య జ్ఞానమయం తపః తస్మాదేతద్బ్రహ్మ నామరూపమన్నం చ జాయతే' ఎవడు సర్వమును సామాన్యముగను, విశేషముగ, తెల్సికొనినవాడో, ఎవనికి జ్ఞానమయమగు తపస్సుకలదో, వానినుండి యీ బ్రహ్మాణ్డమును, నామరూపములును, పృథివియును పుట్టుచున్నవను వాక్యమున, సకలభూతములకును కారణభూతుడగు అక్షరునికి సర్వజ్ఞత్వాదిగుణములు గలవని ప్రతిపాదించుచున్నారు. అపై, ప్రకృతమున అదృశ్యత్వాదిగుణయుక్తుడుగను, భూతకారణుడుగను, చెప్పబడిన అక్షరుడనబడు సర్వజ్ఞుడే 'అక్షరాత్పరతః పరః' అను వాక్యమున పరుడుగ చెప్పబడుచున్నాడు. కావున 'అక్షరాత్పరతః పరః' అను వాక్యమున పంచమీవిభక్త్యంతమునగల 'అక్షరాత్' అను శబ్దము అదృశ్యత్వాదిగుణయుక్తుడుగ పైన చెప్పబడినట్టి అక్షరుని తెల్పునదికాదు. ఏలననిన, నీపైన చెప్పబడిన అక్షరుడు, సర్వజ్ఞుడు, సకలమునకు కారణభూతుడు,

అన్నిటికంటెను పరుడునగుటచే, నట్టి యక్షరునికంటె పరుడైనవాడు వేరొకడుండుట యసంభవము. కావున నీ పైశ్రుతి యందలి 'అక్షరాత్' అను శబ్దము అచేతనమగు భూతసూక్ష్మమును తెల్పునది.

ఇతశ్చ న ప్రధానపురుషౌ --

55. విశేషణభేదవ్యపదేశాభ్యాం చ నేతరౌ. 1-2-23.

టీ:-విశేషణభేదవ్యపదేశాభ్యాం చ = విశేషణమును బట్టియు, భేదము జెప్పియుండుటను బట్టియు, ఇతరౌ = ప్రకృతిపురుషులు, న = కారు.

తా:-విశేషణమువలన,భేదము జెప్పియుండుటవలనను,అదృశ్యత్వాది గుణుడుగ జెప్పబడిన అక్షరుడు ప్రకృతిగాని, పురుషుడుగాని కాదు.

విశినష్టి హి ప్రకరణమ్ - ప్రధానాచ్చ పురుషాచ్చ భూతయోన్యక్షరం వ్యావర్తయతీత్యర్థః, ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞో పపాదనాదిభిః। తథా తాభ్యామక్షరస్య భేదశ్చ వ్యపదిశ్యతే -'అక్షరాత్పరతః పరః' ఇత్యాదినా ।

క్రింది హేతువులచే అదృశ్యత్వాది గుణుడుగ శ్రుతియందు జెప్పబడినవాడు, ప్రకృతిజీవులు కాదని తెలియుచున్నది. ఎట్లన, నీ ప్రకరణమున, నొకటితెలియుటచే నన్నియును తెలియునను ప్రతిజ్ఞ నుపపాదించుట మొదలగునవి చెప్పబడెను. ఇందుచే నీ ప్రకరణము భూతములకు కారణముగ జెప్పబడిన యక్షరుని, ప్రకృతికంటెను జీవునికంటెను విలక్షణుడుగ తెల్పుచున్నది. అట్లే 'అక్షరాత్పరతః పరః' ఇత్యాది శ్రుతివాక్యము ఈ అక్షరుని ప్రకృతిపురుషులకంటె భిన్నునిగ తెల్పుచున్నది. ఎట్లన,

తథా హి- 'స బ్రహ్మవిద్యాం సర్వవిద్యాప్రతిష్ఠామథర్వాయ జ్యేష్ఠపుత్రాయ ప్రాహ' ఇతి సర్వవిద్యాప్రతిష్ఠాభూతా బ్రహ్మవిద్యా ప్రక్రాన్తా । పరవిద్యైవ చ సర్వవిద్యాప్రతిష్ఠా । తామిమాం సర్వవిద్యాప్రతిష్ఠాం విద్యాం చతుర్ముఖాదథర్వాదిగురుపరమ్పరయా ఆఙ్గిరసాప్రాప్తాం జిజ్ఞాసుః 'శౌనకో హ వై మహాశాలోఽఙ్గిరసం విధివదుపసన్నః పప్రచ్ఛ, కస్మిన్ను భగవో విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతి' ఇతి। బ్రహ్మవిద్యాయాస్సర్వవిద్యాశ్రయత్వాద్బ్రహ్మవిజ్ఞానేన సర్వం విజ్ఞాతం భవతీతి కృత్వా బ్రహ్మస్వరూపమనేన పృష్టమ్ । తస్మై స హోవాచ, 'ద్వే విద్యే వేదితవ్యే ఇతి హ స్మ యద్ బ్రహ్మవిదో వదన్తి పరా చైవాపరా చే'తి। బ్రహ్మప్రేప్సునా ద్వే విద్యే వేదితవ్యే బ్రహ్మవిషయే పరోక్షాపరోక్షరూపే ద్వే విజ్ఞానే ఉపాదేయే ఇత్యర్థః । తత్ర పరోక్షం శాస్త్రజన్యం జ్ఞానమ్, అపరోక్షం యోగజన్యమ్ । తయోర్బ్రహ్మప్రాప్త్యుపాయభూతమపరోక్షం జ్ఞానమ్। తచ్చ భక్తిరూపాపన్నమ్, 'యమేవైష వృణుతే తేన లభ్య' ఇత్యత్రైవ విశేష్యమాణత్వాత్ । తదుపాయశ్చాగమజన్యం వివేకాదిసాధనసప్తకానుగృహీతం జ్ఞానమ్, 'తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసాఽనాశకేన' ఇతి శ్రుతేః। ఆహ చ భగవాన్పరాశరః - 'తత్ప్రాప్తిహేతుః జ్ఞానం చ కర్మ చోక్తం మహామునే । ఆగమోత్థం వివేకాచ్చ ద్విధా జ్ఞానం తథోచ్యతే ।।' ఇతి।

ఆథర్వణికులు, 'స బ్రహ్మవిద్యాం సర్వవిద్యాప్రతిష్ఠామథర్వాయ జ్యేష్ఠపుత్రాయ ప్రాహ' (ము.1-1-1) చతుర్ముఖుడు సర్వవిద్యలకు నాధారభూతమగు బ్రహ్మవిద్యను తన జ్యేష్ఠపుత్రుడగు అథర్వుని కుపదేశించెనను వాక్యమున, సర్వవిద్యలకును ప్రతిష్ఠాభూతమగు బ్రహ్మవిద్యనుగూర్చి చెప్పుటకారంభించి యుండిరి. పరవిద్యయేకదా సర్వవిద్యలకును ప్రతిష్ఠాభూతమైనది. ఇట్లు, సర్వవిద్యలకును ప్రతిష్ఠాభూతమగువిద్యను అంగిరసుడు చతుర్ముఖాథర్వాదిగురుపరంపరద్వారా లభించెను. ఇట్టి విద్యను తెలియగోరి శౌనకుడు 'శౌనకో హవై మహాశాలోఽంగిరసం విధివదుపసన్నః పప్రచ్ఛ కస్మిన్ను భగవో విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతి' శౌనకుడు శాస్త్రప్రకారముగ అంగిరసుని ఆశ్రయించి ఓ పూజ్యుడా! దేనిని తెల్పుకొనుటచే నంతయును తెలియును? అని యడిగెనను వాక్యమున చెప్పియున్నట్లు ప్రశ్నించెను. బ్రహ్మవిద్య సర్వవిద్యలకు నాశ్రయమగుటచే, బ్రహ్మము తెలియుటచే సర్వము తెలియవచ్చునని తలచి, యతడు ఈపైవాక్యమున బ్రహ్మస్వరూపమునుగూర్చి అడిగినవాడాయెను. ఇట్లు శౌనకుడడుగగా, అంగిరసుడు 'ద్వే విద్యే వేదితవ్యే ఇతి హ స్మ యద్బ్రహ్మవిదో వదన్తి

పరా చైవాపరా చేతి' పరవిద్యయనియు, అపరవిద్యయనియు చెప్పబడు రెండు విద్యలు తెల్సికొనవలసినవియని బ్రహ్మవేత్తలు చెప్పుచున్నారని బదులు చెప్పెను. ఇట బ్రహ్మమును పొందగోరువానిచే రెండువిద్యలు తెల్సికొనవలసినవి యనగా నతడు బ్రహ్మమువిషయమై పరోక్ష,అపరోక్ష జ్ఞానసములను సంపాదించుకొనునదియని అర్థము. ఆరెంటిలో, పరోక్ష జ్ఞానమనగా, శాస్త్రాధ్యయనముచే గల్గునది. అపరోక్ష జ్ఞానమనగా యోగాభ్యాసముచే గల్గునది. ఈరెంటిలో నపరోక్ష జ్ఞానము బ్రహ్మప్రాప్తికి ఉపాయభూతమైనది. అట్టి అపరోక్ష జ్ఞానము భక్తిరూపమైనది. ఏలనన, 'యమేవైష వృణుతే తేన లభ్యః' ఎవనిని పరమాత్మ ప్రేమించుచున్నాడో, వానిచే పరమాత్మ పొందబడుచున్నాడను శ్రుతివాక్యమునందే యట్టి జ్ఞానము యొక్క విశేషస్వరూపము తెల్పబడుచున్నది. వివేకవిమోకాది సాధనసప్తకానుష్ఠానముయొక్క సహాయముగల శాస్త్రజ్ఞానమట్టి అపరోక్ష జ్ఞానమును కల్గజేయు చున్నది. ఏలనన, 'తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసాఽనాశకేన' ఇత్యాది శ్రుతివాక్యమున వేదాధ్యయనముచేతను, యజ్ఞముచేతను, దానముచేతను, ఆహారనియమముతో గూడిన తపస్సుచేతను బ్రాహ్మణులు పరమాత్మను తెల్సుకొనుచున్నారని చెప్పియుండుటచే నిట్లు తెలియుచున్నది. అట్లే శ్రీపరాశరమహర్షియును 'తత్ప్రాప్తిహేతుః జ్ఞానం చ కర్మ చోక్తం మహామునే। ఆగమోత్థం వివేకాచ్చ ద్వివిధా జ్ఞానం తథోచ్యతే॥'(విపు.6-5-61) ఓ మహామునీ! పరమాత్మను బొందుటకు జ్ఞానకర్మలు సాధనభూతములు శాస్త్రముచే గల్గునదియు, వివేకాది నియమానుష్ఠానమువలన గలుగునదియు, నని యిట్లు జ్ఞానము రెండు విధములని చెప్పియున్నాడు.

'తత్రాపరా ఋగ్వేదో యజుర్వేద' ఇత్యాదినా 'ధర్మశాస్త్రాణీ'త్యన్తేన ఆగమోత్థం బ్రహ్మసాక్షాత్కారహేతుభూతం పరోక్షజ్ఞానముక్తమ్। సాఙ్గస్య సేతిహాసపురాణస్య సధర్మశాస్త్రస్య సమీమాంసస్య వేదస్య బ్రహ్మజ్ఞానోత్పత్తిహేతుత్వాత్। 'అథ పరా యయా తదక్షరమధిగమ్యతే' ఇత్యుపాసనాఖ్యం బ్రహ్మసాక్షాత్కారలక్షణం భక్తిరూపాపన్నం జ్ఞానమ్। 'యత్తదద్రేశ్యమగ్రాహ్య'మిత్యాదినా పరోక్షాపరోక్షరూపజ్ఞానద్వయవిషయస్య పరస్య బ్రహ్మణస్స్వరూపముచ్యతే । 'యథోర్ణనాభిః సృజతే గృహ్ణతే చ' ఇత్యాదినా యథోక్తస్వరూపాత్పరస్మాద్బ్రహ్మణోఽక్షరాత్కృత్స్నస్య చేతనాచేతనాత్మక ప్రపఞ్చస్యోత్పత్తిరుక్తా, విశ్వమితి వచనాత్ నాచేతనమాత్రస్య। 'తపసా చీయతే బ్రహ్మ తతోఽన్నమభిజాయతే । అన్నాత్ప్రాణో మనస్సత్యం లోకాః కర్మసు చామృతమ్॥' ఇతి బ్రహ్మణో విశ్వోత్పత్తిప్రకార ఉచ్యతే । తపసా - జ్ఞానేన 'యస్య జ్ఞానమయం తపః' ఇతి వక్ష్యమాణత్వాత్ । చీయతే - ఉపచీయతే । బహు స్యామితి సఙ్కల్పరూపేణ జ్ఞానేన బ్రహ్మ సృష్ట్యున్ముఖం భవతీత్యర్థః। తతోఽన్నమభిజాయతే - అద్యత ఇత్యన్నమ్। విశ్వస్య భోక్తృవర్గస్య భోగ్యభూతం భూతసూక్ష్మమవ్యాకృతం పరస్మాద్బ్రహ్మణో జాయత ఇత్యర్థః । ప్రాణమనః ప్రభృతి చ స్వర్గాపవర్గరూపఫలసాధనభూతకర్మపర్యన్తం సర్వం వికారజాతం తస్మాదేవ జాయతే । 'యస్సర్వజ్ఞస్సర్వవిది'త్యాదినా సృష్ట్యుపకరణభూతం సార్వజ్ఞ్య సత్యసఙ్కల్పత్వాదికముక్తమ్ । సర్వజ్ఞాత్సత్యసఙ్కల్పాత్పరస్మాద్బ్రహ్మణోఽక్షరాదేతత్ కార్యాకారం బ్రహ్మ నామరూపవిభక్తం భోక్తృభోగ్యరూపం చ జాయతే ।

ఆథర్వణికులును 'తత్రాపరా ఋగ్వేదో యజుర్వేదః' (ము.1-1-5) ఇత్యాది వాక్యము మొదలు 'ధర్మశాస్త్రాణి ' అను వరకు శాస్త్రమువలన కల్గునదియు, బ్రహ్మసాక్షాత్కారహేతుభూతమగు పరోక్ష జ్ఞానముగూర్చి చెప్పియున్నారు. అంగములతోను, ఇతిహాసపురాణములతోను, ధర్మశాస్త్రములతోను, మీమాంసాశాస్త్రముతో గూడ అధ్యయనము చేయబడిన వేదశాస్త్రము జ్ఞానమును గల్గజేయునది గదా! 'అథ పరా యయా తదక్షరమధిగమ్యతే' (ము.1-1-6) అనువాక్యమున ఉపాసనమని పిల్వబడునదియు, బ్రహ్మసాక్షాత్కారలక్షణము, భక్తిరూపము నొందినదగు జ్ఞానము చెప్పబడుచున్నది. 'యత్తదద్రేశ్యమగ్రాహ్యమ్' ఇత్యాది వాక్యమున, నీపైన దెల్పినట్లు, పరోక్షా పరోక్షములని యిట్లు రెండువిధములుగల జ్ఞానముచే తెలియదగినవాడగు పరబ్రహ్మముయొక్క స్వరూపము చెప్పబడుచున్నది. 'యథోర్ణనాభిస్సృజతే గృహ్ణతే చ' ఇత్యాది వాక్యమున. నీ పైనజెప్పబడిన

స్వరూపముగలవాడును, పరబ్రహ్మమునగు నక్షరునినుండి చేతనాచేతనాత్మకమగు నీ సమస్తప్రపంచమున్ను పుట్టుచున్నదని తెల్పబడెను. పైశ్రుతియందు 'విశ్వం = ఈ ప్రపంచమంతయును' అని చెప్పియున్నందున అచేతనముమాత్రమే ఉత్పన్నమైనట్లు చెప్పబడలేదని తెలియుచున్నది.'తపసా చీయతే బ్రహ్మ తతోఽన్నమభిజాయతే । అన్నాత్ప్రాణో మనస్సత్యం లోకాః కర్మసు చామృతమ్॥' అనువాక్యమున నీ ప్రపంచము బ్రహ్మమునుండి ఉత్పన్నమైనవిధము చెప్పబడుచున్నది. ఈశ్రుతియర్థమేమనగా, తపసా అనగా జ్ఞానముచే అని యర్థము. 'యస్య జ్ఞానమయం తపః' అను శ్రుతివాక్యము సర్వేశ్వరునికి జ్ఞానమయమగు తపస్సుగలదని తెల్పుచున్నదిగదా! 'చీయతే'అనగా, ఉపచీయతే - సన్నద్ధమగుచున్నది అని యర్థము. అనగా, బహు స్యాం - నేననేకముగ నగుదుననెడి సంకల్పముతో బ్రహ్మము జగత్తును సృజించుటకు ఉద్యుక్తమగు చున్నదని ఫలితార్థము. 'తతోఽన్నమభిజాయతే - తతః = అట్టి బ్రహ్మమునుండి, అన్నం = భోగ్యభోగోపకరణాది పదార్థజాతము; అభిజాయతే = కల్గుచున్నది. అనగా, 'అద్యత ఇత్యన్నం' అను శబ్దవ్యుత్పత్తిని బట్టి తినబడునది అన్నమనబడు చున్నది. ఈసకలభోక్తలున్ను భోగ్యపదార్థములును, పరబ్రహ్మనుండి కల్గుచున్నవని యర్థము. మనస్సు, ప్రాణము, మొదలగునవియును, స్వర్గాది సుఖరూపమగు ఫలమును కల్గజేయు కర్మములవరకును సకల వికారజాతమును బ్రహ్మమునుండియే కల్గుచున్నవి. 'యస్సర్వజ్ఞస్సర్వవిత్' ఇత్యాది వాక్యమున సృష్టికి సహాయకమగు సార్వజ్ఞ్యము, సత్యసంకల్పత్వము మొదలగునవి చెప్పబడెను. ఇట్లు సర్వజ్ఞుడును, సత్యసంకల్పుడును, పరబ్రహ్మమునగు నీ యక్షరునినుండి యీకార్యరూపమగు బ్రహ్మాండము, అనగా, నామరూపవిభక్తమగు భోక్తృభోగ్యరూపమంతయును గల్గుచున్నది.

తదేత్సత్యమితి పరస్య బ్రహ్మణో నిరుపాధికసత్యత్వముచ్యతే । 'మన్త్రేషు కర్మాణి కవయో యాన్యపశ్యంస్తాని త్రేతాయాం బహుధా సన్తతాని । తాన్యాచరత నియతం సత్యకామా' ఇతి సార్వజ్ఞ్యసత్యసఙ్కల్పాదికల్యాణగుణాకరమక్షరం పురుషం స్వతస్సత్యం కామయమానాస్తత్ప్రాప్తయే ఫలాన్తరేభ్యో విరక్తా ఋగ్యజుస్సామాథర్వసు కవిభిర్దృష్టాని వర్ణాశ్రమోచితాని త్రేతాగ్నిషు బహుధా సన్తతాని కర్మాణ్యాచరతేతి । 'ఏష వః పన్థా' ఇత్యారభ్య 'ఏష వః పుణ్యస్సుకృతో బ్రహ్మలోక' ఇత్యన్తేన కర్మానుష్ఠానప్రకారమ్, శ్రుతిస్మృతిచోదితేషు కర్మస్వేకతరకర్మవైధుర్యేఽపితరేషామనుష్ఠితానామపి నిష్ఫలత్వమయథానుష్ఠితస్య చాననుష్ఠితసమత్వమభిధాయ, 'ప్లవా హ్యేతే అదృఢా యజ్ఞరూపా అష్టాదశోక్తమవరం యేషు కర్మ । ఏతచ్ఛ్రేయో యేఽభినన్దన్తి మూఢా జరామృత్యూ తే పునరేవాపియన్తి ॥ ఇత్యాదినా ఫలాభిసన్ధిపూర్వకత్వేన జ్ఞానవిధురతయా చావరం కర్మాచరతాం పునరావృత్తిముక్త్వా 'తపశ్శ్రద్ధే యే హ్యుపవసన్తీ'త్యాదినా పునరపి ఫలాభిసన్ధిరహితం జ్ఞానినానుష్ఠితం కర్మ బ్రహ్మప్రాప్తయే భవతీతి ప్రశస్య 'పరీక్ష్య లోకాని'త్యాదినా కేవలకర్మఫలేషు విరక్తస్య యథోదితకర్మానుగృహీతం బ్రహ్మప్రాప్త్యుపాయభూతం జ్ఞానం జిజ్ఞాసమానస్య చాచార్యోపసదనం విధాయ 'తదేతత్సత్యం యథా సుదీప్తాది'త్యాదినా 'సోఽవిద్యాగ్రన్థిం వికిరతీహ సోమ్య' ఇత్యన్తేన పూర్వోక్తస్యాక్షరస్య భూతయోనేః పరస్య బ్రహ్మణః పరమపురుషస్యానుక్తైస్స్వరూపగుణైస్సహ సర్వభూతాన్తరాత్మతయా విశ్వశరీరత్వేన విశ్వరూపత్వమ్, తస్మాద్విశ్వసృష్టిం చ విస్పష్టమభిధాయ 'ఆవిస్సన్నిహిత' మిత్యాదినా తస్యైవాక్షరస్యావ్యాకృతాత్ పరతోఽపి పురుషాత్పరభూతస్య పరస్య బ్రహ్మణః పరమవ్యోమ్ని ప్రతిష్ఠితస్య అనవధికాతిశయానన్దస్వరూపస్య హృదయగుహాయాముపాసనప్రకారముపాసనస్య చ పరభక్తిరూపత్వం ఉపాసీనస్యావిద్యావిమోకపూర్వకం బ్రహ్మసమం బ్రహ్మానుభవఫలం చోపదిశ్యోపసంహృతమ్ । అత ఏవం విశేషణాద్ భేదవ్యపదేశాచ్చ నాస్మిన్ప్రకరణే ప్రధానపురుషౌ ప్రతిపాద్యేతే ।

'తదేతత్సత్యం' అను వాక్యమున పరబ్రహ్మము వేరొక నిమిత్తము నపేక్షింపకయే సత్యమైనదని తెల్పుచున్నది. శ్రుతులు 'మన్త్రేషు కర్మాణి కవయో యాన్యపశ్యంస్తాని త్రేతాయాం బహుధా సన్తతాని తాన్యాచరత నియతం సత్యకామాః' సత్యస్వరూపుడగు పరమాత్మను కోరువారలు యే కర్మములను మహర్షులు మంత్రముల యందు గన్పెట్టిరో, అవి త్రేతాగ్నులందు అనేక విధములుగ వ్యాప్తములైనవి. మీరు వాటిని నియతముగ నమష్ఠించునది అనువాక్యమున సార్వజ్ఞ్య-సత్యసంకల్పత్వాదిగుణాకరుడును, స్వతః సత్యస్వరూపుడునగు

అక్షరపురుషుని పొందగోరువారు వానిని పొందుటకై యితరఫలములందు విరక్తులై ఋగ్యజుస్సామాథర్వ వేదములందు దివ్యదృష్టులగు మహర్షులచే గన్పెట్టబడినవియు, వర్ణాశ్రమోచితములును, త్రేతాగ్నులందు అనేకవిధములుగ వ్యాప్తములునగు కర్మముల ననుష్ఠించునది యనితెల్పి 'ఏష వః పన్థాః' అనువాక్యమువరకు కర్మానుష్ఠానముయొక్క పద్ధతిని, శ్రుతిస్మృతులయందు విధింపబడిన కర్మములలో నొక్కటి లోపించినను, తక్కిన వనుష్ఠింపబడినను, ఫలరాహిత్యమును, శాస్త్రపద్ధతిని వదలి యనుష్ఠింపబడిన కర్మము అనుష్ఠింపబడనిదానితో సమానమగుటను జెప్పి, 'ప్లవా హ్యేతే అదృఢా యజ్ఞరూపాః అష్టాదశోక్తం అపరం యేషు కర్మ, ఏతచ్ఛ్రేయోఽభినన్దన్తి మూఢాః జరామృత్యూ తే పునరేవాపియన్తి' అష్టాదశస్మృతులయందు జెప్పబడిన కర్మములుగల ఈ యజ్ఞములు శిథిలపుటోడలవంటివి. వీటిని నమ్మికొన్న మూఢులు మరలమరల జన్మమరణముల నొందుదురను వాక్యమున ఫలాపేక్షతోను, జ్ఞానము లేకుండగను, కర్మముల ననుష్ఠించువారు మరల నీ లోకమునకు వత్తురని చెప్పి, 'తపశ్శ్రద్ధే యే హ్యుపవసన్తి' ఇత్యాది వాక్యమున ఫలము నపేక్షింపకయే జ్ఞానిచే ననుష్ఠింపబడినట్టి కర్మము బ్రహ్మప్రాప్తికిగ నుపయోగపడుచున్నదనుచు, దానిని ప్రశంసించి, 'పరీక్ష్య లోకాన్' ఇత్యాది వాక్యమున, బ్రహ్మోపాసనారహితములగు కేవలకర్మలయెడల విరక్తినిజెంది, శాస్త్రోక్తమగు కర్మముచే నుపకరింప బడినదియు, బ్రహ్మప్రాప్తికి ఉపాయభూతమైనదియునగు జ్ఞానమును బొంద గోరువాడు ఆచార్యునాశ్రయించు నది యనివిధించి, 'తదేతత్సత్యం యథా సుదీప్తాత్' ఇత్యాది వాక్యము మొదలు 'సోఽవిద్యాగ్రన్థిం వికిరతీహ సోమ్య' అనువరకును పూర్వము చెప్పబడినవాడును, అక్షరుడు, భూతకారణుడు, పరబ్రహ్మము నగు పరమపురుషుడు పూర్వముచెప్పబడని స్వరూపగుణములతోగూడ సర్వాన్తరాత్మయగుటచే, నతడు విశ్వరూపుడగుటను, అతనినుండియే నీ సకలము సృజింపబడుటను స్పష్టపఱచి, 'ఆవిస్సన్నిహితమ్' ఇత్యాది వాక్యమున, అవ్యాకృతమగు దానికంటెను పరుడైనవాడును, పరబ్రహ్మమును పరమాకాశమున (పరమపదమున) నుండువాడును, అనవధికాతిశయానంద స్వరూపుడునగు నా యక్షరుని హృదయగుహ యందుపాసించునట్టి విధమును, ఆయుపాసనము పరభక్తి రూపమగుటను, అట్లుపాసించువాని అవిద్యపోయి (కర్మబంధమువీడి) వాడు బ్రహ్మసముడై బ్రహ్మము ననుభవించుటయనెడి ఫలము నుపదేశించి, ముగించుచున్నవి.

భేదవ్యపదేశోఽపి హి తాభ్యాం పరస్య బ్రహ్మణోఽత్ర విద్యతే । 'దివ్యో హ్యమూర్తః పురుషస్సబాహ్యాభ్యన్తరో హ్యజః । అప్రాణో హ్యమనాశ్శుభ్రో హ్యక్షరాత్పరతః పరః ।।' ఇత్యాదిభిః అక్షరాదవ్యాకృతాత్పరో యస్సమష్టిపురుషస్తస్మాదపి పరభూతో దృశ్యత్వాదిగుణకోఽక్షరశబ్దాభిహితః పరమాత్మేత్యర్థః। అశ్నుత ఇతి వా, న క్షరతీతి వాఽక్షరమ్ । తదవ్యాకృతేఽపి స్వవికారవ్యాప్త్యా వా మహదాదివన్నామాన్తరాభి లాపయోగ్యక్షరణాభావాద్వాఽక్షరత్వం కథంచిదుపపద్యతే ।। 23 ।।

కావున నిట్లు ప్రకృతి, పురుషులనుండి, పురుషోత్తముని విశేషించిచెప్పియుండుటను జేసియు, వానినుండి భిన్నునిగా,జెప్పియుండుటచే నీపైతావుల ప్రకృతిపురుషులు చెప్పబడలేదని తెలియుచున్నది. ఏలనన, వానికిని పరబ్రహ్మమునకును భేదమున్నట్లు పైచోట్ల చెప్పబడినది. ఎట్లన్న, అథర్వణికులు 'దివ్యో హ్యమూర్తః పురుషస్స బాహ్యాభ్యంతరో హ్యజః అప్రాణో హ్యమనా శ్శుభ్రో హ్యక్షరాత్పరతః పరః' ఇత్యాది వాక్యమున అక్షరుడనబడు పరబ్రహ్మమునకును, ప్రకృతిపురుషులకును భేదమును తెల్పుచున్నారు. ఈపై వాక్యమున 'అక్షరాత్పరతః పరః' అనగా అక్షరాత్ = అవ్యాకృతమగు భూతసూక్ష్మముకంటె, పరతః = వేరైనవాడగు సమష్టిపురుషునికంటెను, పరః = పరుడును, అదృశ్యత్వాదిగుణుడును, అక్షరుడనబడు పరమాత్మయని అర్థము. అశ్నుతే = వ్యాపించియుండునది అనిగాని న క్షరతి = నశించునదిగాదనిగాని యక్షరశబ్దముయొక్క యర్థము నెరుగునది. ఇట్టి యర్థము

భూతసూక్ష్మమును తెల్పు అక్షరశబ్దమునకు, వికారవ్యాప్తినిబట్టి గాని, మహదాది నామాన్తరవ్యవహారాయోగ్య రూపమగు క్షరణము (మార్పు) లేకుండుటబట్టి గాని, ఏదోకవిధమున పొసగవచ్చును

56. రూపోపన్యాసాచ్చ. 1-2-24.

టీ:-రూపోపన్యాసాచ్చ = రూపమును చెప్పియున్నందునను.

తా:-అట్టి పురుషునికి అగ్ని మూర్ధత్వాది రూపముగలదని శ్రుతులందు జెప్పియున్నందున నట్టివాడు పరమాత్మయే.

'అగ్నిర్మూర్ధా చక్షుషీ చన్ద్రసూర్యౌ దిశశ్శ్రోత్రే వాగ్వివృతాశ్చ వేదా: । వాయు: ప్రాణో హృదయం విశ్వమస్య పద్భ్యాం పృథివీ హ్యేష సర్వభూతాన్తరాత్మా ।।' ఇతీదృశం రూపం సర్వభూతాన్తరాత్మన: పరమాత్మన: ఏవ సమ్భవతి । అతశ్చ పరమాత్మా ।। 24 ।। (ఇతి అదృశ్యత్వాదిగుణకాధికరణమ్. 5.)

'అగ్నిర్మూర్ధా చక్షుషీ చంద్రసూర్యౌ దిశశ్శ్రోత్రే వాగ్వివృతాశ్చ వేదాః, వాయుః ప్రాణో హృదయం విశ్వమస్య పద్భ్యాం పృథివీ ఏష సర్వభూతాంతరాత్మా' (ము.2-1-4) అగ్ని అతని శిరస్సు, సూర్యచంద్రులు నేత్రములు, దిక్కులు శ్రోత్రములు, వాక్కులు వేదములు, వాయువు ప్రాణము, ఆకాశము హృదయము, పృథివి పాదములు, ఇతడు సర్వభూతాన్తరాత్మ యని ముండకోపనిషత్తున చెప్పబడిన శరీరము, సర్వభూతాన్తరాత్మయగు పరమాత్మకుమాత్ర ముండదగినది. కావున అదృశ్యత్వాదులు కలవాడుగ చెప్పబడినవాడు పరమాత్మయే.

(అదృశ్యత్వాదిగుణకాధికరణము ముగిసెను. 5.)

17. వైశ్వానరాధికరణమ్. 1-2-6

57. వైశ్వానరస్సాధారణ శబ్దవిశేషాత్. 1-2-25.

టీ:-వైశ్వానరః = వైశ్వానరశబ్దవాచ్యుడు పరమాత్మయే. ఏలనన, సాధారణశబ్దత్వాత్ = సామాన్యముగ అగ్న్యాదులనున్ను తెల్పునదగు వైశ్వానరశబ్దము ప్రకృతమున పరమాత్మ ధర్మములను తెల్పు శబ్దములచే విశేషింపబడుటవలన,

తా:-వైశ్వానర శబ్దము సాధారణముగ నితరవస్తువులను సహితము తెల్పునదైనను ప్రకృతమున పరమాత్మయొక్క ధర్మములను తెల్పునట్టి శబ్దములచే విశేషింపబడుటవలన నదిపరమాత్మ వాచకమే.

ఇదమామనన్తి చ్ఛన్దోగా: - 'ఆత్మానమేవేమం వైశ్వనరం సమ్ప్రత్యధ్యేషి తమేవ నో బ్రూహి' ఇతి ప్రక్రమ్య 'యస్త్వేతమేవం ప్రాదేశమాత్రమభివిమానమాత్మానం వైశ్వానరముపాస్తే' ఇతి । తత్ర సన్దేహ:- కిమయం వైశ్వానర ఆత్మా పరమాత్మేతి శక్యనిర్ణయ:, ఉత నేతి। కిం ప్రాప్తమ్? అశక్యనిర్ణయ ఇతి। కుత:? వైశ్వానరశబ్దస్య చతుర్ష్వర్థేషు ప్రయోగదర్శనాత్। జాఠరాగ్నౌ తావత్ 'అయమగ్నిర్వైశ్వానరో యేనేదమన్నం పచ్యతే యదిదమద్యతే తస్యైష ఘోషో భవతి యావదేతత్కర్ణావపిధాయ శృణోతి స యదోత్క్రమిష్యన్భవతి నైనం ఘోషం శృణోతీ'తి । మహాభూతతృతీయే చ 'విశ్వస్మా అగ్నిం భువనాయ దేవా వైశ్వానరం కేతుమహ్నామకృణ్వన్ని'తి। దేవతాయాం చ వైశ్వానరస్య సుమతౌ స్యామ రాజా హి కం భువనానామభిశ్రీ'రితి। పరమాత్మని చ తదాత్మన్యేవ హృదయ్యేఽగ్నౌ వైశ్వానరే ప్రాస్య'దితి। 'స ఏష వైశ్వానరో విశ్వరూప: ప్రాణోఽగ్నిరుదయత' ఇతి చ । వాక్యోపక్రమాదిషూపలభ్యమానాన్యపి లిఙ్గాని సర్వాణ్యనుగుణతయా నేతుం శక్యానీతి ।

ఛందోగులు 'ఆత్మానమేవేమం వైశ్వానరం సమ్ప్రత్యధ్యేషి తమేవ నో బ్రూహి'(ఛా.5-11-6) అనువాక్యమున నీ వైశ్వానరాత్మ నుపాసించుచున్నావు. దానినే మాకు జెప్పుము. అని ప్రారంభించి 'యస్త్వేతమేవం ప్రాదేశమాత్ర మభివిమానమాత్మానం వైశ్వానర ముపాస్తే' (ఛా.5-18-1)అను వాక్యమున ద్యులోకాది ప్రదేశములతో సంబంధించినవాడును వ్యాపకుడును హద్దులేనివాడునగు వైశ్వానరాత్మ నెవ్వడు ఉపాసించుచున్నాడో అని యిట్లు పఠించుచున్నారు. ఇందొక సందియముకలదు.

సంశయము-పైశ్రుతియందు వైశ్వానరుడుగ చెప్పబడినవాడు పరమాత్మయేయని నిర్ణయించుట శక్యమా? కాదా?

పూర్వపక్షము-అట్లు నిర్ణయించుట అశక్యము. ఏలనన, వైశ్వానరశబ్దమునకు నాల్గు అర్థములందు ప్రయోగమున్నట్లు తెలియుచున్నది. ఎట్లన, 'అయమగ్నిర్వైశ్వానరో యేనేదమన్నం పచ్యతే యదిద మద్యతే తస్యైష ఘోషో భవతి యమేత త్కర్ణావపిధాయ శ్రుణోతి స యదోత్క్రమిష్యన్భవతి నైనం ఘోషం శృణోతి' (బృ7-9-1) దేనిచే అన్నము పచనము చేయబడుచున్నదో, మరియు దేనిచే అన్నము తినబడుచున్నదో, అది వైశ్వానరమనబడుచున్నది. మనము చెవులను గట్టిగ మూసుకున్నచో వైశ్వానరుని శబ్దమునే వినుచున్నాము. ఇట్టి శబ్దము జీవుడు శరీరమునుండి బయల్వెడలు సమయమున వినబడదను వాక్యమున, వాజసనేయులు వైశ్వానరశబ్దమును జాఠరాగ్నివాచకముగ ప్రయోగించిరి.

'విశ్వస్మా అగ్నిం భువనాయ దేవాః వైశ్వానరం కేతుమహ్నామకృణ్వన్' దేవతలు జగదుపకారార్థము అగ్నిని ఆదిత్యునిగా జేసిరి, అనువాక్యమున వైశ్వానరశబ్దము మహాభూతములలో మూడవదగు అగ్నిని తెల్పునదిగ ప్రయోగింపబడెను. 'వైశ్వానరస్య సుమతౌ శ్యామరాజాహికం భువనానామభిశ్రీః' వైశ్వానరునకు మనయెడల మంచి బుద్ధిపుట్టుగాక ఏలననగా, నతడు లోకములకు సుఖమునిచ్చురాజును ఐశ్వర్యవంతుడును, అను వాక్యమున అది దేవతావాచకముగ ప్రయోగింపబడినది. 'తదాత్మన్యేవ హృదయే గ్నౌ వైశ్వానరే ప్రాస్యత్' అతడు దానిని తనయందే హృదయమునందలి వైశ్వానరాగ్నియందుంచెను అని 'స ఏష వైశ్వానరో విశ్వరూపః ప్రాణో గ్ని హృదయత ఇతి చ' ప్రాణమువలె అన్నిరూపములతో నతడు, వైశ్వానరుడువలె ఉదయించుచున్నాడనియు, నీ మొదలగు శ్రుతివాక్యములందు వైశ్వానరశబ్దము పరమాత్మపరముగ ప్రయోగింపబడినది. వాకారంభము మొదలగుతావులకన్నడు చిహ్నములను పైనగన్పరచిన అర్థములకను గుణముగ గొనవచ్చును.

ఏవం ప్రాప్తేఽభిధీయతే - వైశ్వానరస్సాధారణశబ్దవిశేషాత్ । వైశ్వానర: పర ఏవాత్మా । కుత:? సాధారణశబ్దవిశేషాత్ - విశేష్యత ఇతి విశేష:। సాధారణస్య వైశ్వానరశబ్దస్య పరమాత్మాసాధారణైర్ధర్మైర్విశేష్యమాణత్వాత్ ఇత్యర్థ: । తథా హి - ఔపమన్యవాదయ: పఞ్చమే మహర్షయస్సమేత్య 'కో న ఆత్మా కిం బ్రహ్మే'తి విచార్య 'ఉద్దాలకో హ వై భగవన్తోఽయమారుణిస్సమ్ప్రతీమమాత్మానం వైశ్వానరమధ్యేతి తం హన్తాభ్యాగచ్ఛామేత్యుద్దాలకస్య వైశ్వానరాత్మవిజ్ఞానమవగమ్య తమభ్యాజగ్ము: । స చోద్దాలక ఏతాన్ వైశ్వానరాత్మజిజ్ఞాసూనభిలక్ష్య ఆత్మనశ్చ తత్రాకృత్స్నవేదిత్వం మత్వా 'తాన్ హోవాచ అశ్వపతిర్వై భగవన్తోఽయం కేకయస్సమ్ప్రతీమమాత్మానం వైశ్వానరమధ్యేతి తం హన్తాభ్యాగచ్ఛామేతి । తే చోద్దాలకషష్ఠాస్తమశ్వపతిమభ్యాజగ్ము:। స చ తాన్మహర్షీన్యథార్హం పృథగభ్యర్చ్య, 'న మే స్తేన 'ఇత్యాదినా 'యక్ష్యమాణో హ వై భగవన్తోఽహమస్మి' ఇత్యన్తేనాత్మనో(వృత్త)వ్రతస్థతయా ప్రతిగ్రహయోగ్యతాం జ్ఞాపయన్నేవ బ్రహ్మవిద్భిరపి ప్రతిషిద్ధపరిహరణీయతాం విహితకర్మకర్తవ్యతాం చ ప్రజ్ఞాప్య 'యావదేకైకస్మా ఋత్విజే ధనం దాస్యామి తావద్భగవద్భ్యో దాస్యామి వసన్తు భగవన్త:' ఇత్యవోచత్ । తే చ ముముక్షవో వైశ్వానరమాత్మానం జిజ్ఞాసమానాస్తమేవమాత్మానమస్మాకం బ్రూహీత్యవోచన్। తదేవమ్ 'కో న ఆత్మా కిం బ్రహ్మ' ఇతి జీవాత్మనాం ఆత్మభూతం బ్రహ్మ జిజ్ఞాసమానైస్తైర్ఋషిభి మన్విచ్ఛద్భిర్వైశ్వానరాత్మజ్ఞసకాశమాగమ్య పృచ్ఛ్యమానో వైశ్వానరాత్మా పరమాత్మేతి విజ్ఞాయతే । ఆత్మబ్రహ్మశబ్దాభ్యాముపక్రమ్య పశ్చాత్సర్వత్రాత్మవైశ్వానరశబ్దాభ్యాం వ్యవహారాచ్చ బ్రహ్మశబ్దస్థానే నిర్దిశ్యమానో వైశ్వానరశబ్దో బ్రహ్మైవాభిధత్తేతి విజ్ఞాయతే । కిఞ్చ 'స సర్వేషు లోకేషు సర్వేషు భూతేషు సర్వేష్వాత్మస్వన్నమత్తి', 'తద్యథేషికాతూలమగ్నౌ ప్రోతం ప్రదూయేతైవం హాస్య సర్వే పాప్మాన: ప్రదూయన్త' ఇతి వక్ష్యమాణం వైశ్వానరాత్మవిజ్ఞానఫలం వైశ్వానరాత్మానం పరం బ్రహ్మేతి జ్ఞాపయతి ॥ 25 ॥

సిద్ధాన్తము-సూత్రమునందలి 'విశేషణాత్' అను శబ్దమునకు విశేషింపబడుటవలననని యర్థము. వైశ్వానరశబ్దము సాధారణముగ ఇతరవస్తువులనుగూడ తెల్పునదైనను ఇచట నది పరమాత్మకు మాత్రముండునట్టి ధర్మముల తెల్పు శబ్దములచే విశేషింపబడుటవలన అది ఇచట పరమాత్మను తెల్పునది. ఎట్లన, ఔపమన్యుడు మొదలగు ఐదుగురుమహర్షులొక్క తావునజేరి 'కో న ఆత్మా కిం బ్రహ్మ' (ఛా. 5-11-1) నా ఆత్మ యొద్ది బ్రహ్మమెద్ది అని విచారించి 'ఉద్దాలకో వావై భగవన్తో యమారుణి స్సమ్ప్రతీ మమాత్మానం వైశ్వానరమధ్యేతి తం హన్తా

భ్యాగచ్ఛామ' (ఛా.5-11-2) అరుణ వంశమువాడగు ఉద్దాలకుడిపుడు వైశ్వానరాగ్నిని ఉపాసించుచున్నాడు. కావున అతనియొద్దకు పోవుదము అనుకొని ఉద్దాలకునికి వైశ్వానూత్మను గూర్చిన జ్ఞానముకలదని తెల్సుకొని అతనియొద్దకేగిరి. ఉద్దాలకుడును వీరలు వైశ్వానరాత్మనుగూర్చి తెలియగోరి వచ్చిరని యెఱిగి తనకావిషయమును గూర్చి సంపూర్ణముగ తెలియదని తలచి 'తాన్హోవాచ అశ్వపతిర్వై భగవన్తోఽయం కేకయః సమ్ప్రతీమమాత్మానం వైశ్వానరమధ్యేతి తం హన్తాభ్యాగచ్ఛామ' (ఛా.5-11-4) కేకయదేశపురాజగు అశ్వపతి ఇపుడు వైశ్వానరాత్మను ఉపాసించుచున్నాడు. కావున అతని యొద్దకు పోవుదమని చెప్పెను. అంతట వీరైదుగురును ఉద్దాలకుడును ఆరుగురు కలసి అశ్వపతియొద్దకు పోయిరి. అశ్వపతియును ఆమహర్షులను వారివారియోగ్యతకు తగినట్లు ఒక్కొక్కరిని ప్రత్యేక ప్రత్యేకముగ పూజించి, 'నమే స్తేనః' (ఛా.5-11-5) అను వాక్యము మొదలుకొని 'యక్ష్యమాణో హ వై భగవన్తోఽహమస్మి' (ఛా.5-11-5) అనువాక్యము వరకును తాను యజ్ఞదీక్షలోనుండుటచే వారు తానీయబోవు బహుమానముల స్వీకరింపవచ్చునని తెల్పుచు, ఆ సందర్భమున బ్రహ్మవేత్తలును శాస్త్రనిషిద్ధమగు దానిని చేయగూడదనియు, శాస్త్రవిహితమగు దానిని అవశ్యము చేయవలెననియు తెల్పి, 'యావదేకైకస్మై ఋత్విజే ధనం దాస్యామి తావద్భగవద్భ్యోదాస్యామివసన్తు భవన్తః' (ఛా.5-11-5) ఒక్కొక్కఋత్విక్కునకు ఎంతద్రవ్యము నిచ్చెదనో అంతద్రవ్యమును మీకును ఈయగలను ఉండుమని పలుకగా, వారు ముముక్షువులగుటచే వైశ్వానరాత్మను తెలియగోరినవారై, ఆయాత్మనుగూర్చియే మాకు తెల్పుమా యని అడిగిరి. 'కో న ఆత్మా కిం బ్రహ్మ' మాఆత్మయెద్ది, బ్రహ్మమెయ్యది? అని యిట్లు జీవాత్మలకాత్మయగు పరమాత్మను తెలియగోరినవారై అట్టివానిని తెల్సుకొనినవానికై వెదకుటచే వైశ్వానరాత్మ పరమాత్మయని తెలియుచున్నది. మరియు, ఛందోగులు ఈ విషయమును పఠించునపుడు 'కో న ఆత్మా కిం బ్రహ్మ' అనియిట్లు ఆత్మ బ్రహ్మ శబ్దములతో నారంభించి తర్వాత అంతటను ఆత్మ వైశ్వానరశబ్దములతో వ్యవహరించుటవలనను, వీరి వాక్యములందు బ్రహ్మశబ్దస్థానమున పఠింపబడు వైశ్వానరశబ్దము బ్రహ్మమునే తెల్పునదని తెలియుచున్నది. మరియు, 'స సర్వేషు లోకేషు సర్వేషు భూతేషు సర్వేష్వాత్మస్వన్నమత్తి' (ఛా.5-18-1) వైశ్వానరోపాసకుడు అన్నిలోకములందును అన్ని భూతములందును అన్ని ఆత్మలయందు అన్నమును భుజించుచున్నాడనియు, 'తద్యథేషీకాతూలమగ్నౌ ప్రోతం ప్రదూయేతైవం హాస్య సర్వే పాప్మానః ప్రదూయన్తే' (ఛా.5) జమ్ముదూది, అగ్నియందుంచగనే దగ్ధమైపోవునట్లు,ఈ వైశ్వానరాత్మనుపాసించువాని సమస్తపాపములును నశించుచున్నవనియు నిట్లు చెప్పబోవు వైశ్వానరాత్మోపాసనాఫలము వైశ్వానరాత్మ పరబ్రహ్మమని తెలియజేయుచున్నది.

ఇతశ్చ వైశ్వానర: పరమాత్మా --

అవ:-ఈక్రింది హేతువులచే వైశ్వానరుడు పరమాత్మయని తెలియుచున్నది.

58. స్మర్యమాణమనుమానం స్యాదితి. 1-2-26.

టీ:-ఇతి = అదే యిదని యిట్లు, స్మర్యమాణం = గుర్తింపబడురూపము, అనుమానం = వైశ్వానరుడు పరమాత్మయని సూచించునది, స్యాత్ = అగును.

తా:-అదేయిదని గుర్తింపబడునట్టి ద్యులోకాది శరీరము వైశ్వానరుడు పరమాత్మ యని సూచించుచున్నది.

ద్యుప్రభృతి పృథివ్యన్తమవయవవిభాగేన వైశ్వానరస్య రూపమిహోపదిశ్యతే। తచ్చ శ్రుతిస్మృతిషు పరమపురుషరూపతయా ప్రసిద్ధమ్ । తదిహ తదేవేదమితి స్మర్యమాణమ్ - ప్రత్యభిజ్ఞాయమానం వైశ్వానరస్య పరమపురుషత్వే అనుమానమ్ - లిఙ్గమ్ ఇత్యర్థ: । ఇతిశబ్ద: ప్రకారవచన: । ఇత్థంభూతం రూపం ప్రత్యభిజ్ఞాయమానం వైశ్వానరస్య

పరమాత్మత్వేఽనుమానం స్యాత్ । శ్రుతిస్మృతిషు హి పరమపురుషస్యేత్థం రూపం ప్రసిద్ధమ్ । యథా ఆథర్వణే 'అగ్నిర్మూర్ధా చక్షుషీ చన్ద్రసూర్యౌ దిశశ్శ్రోత్రే వాగ్వివృతాశ్చ వేదాః । వాయుః ప్రాణో హృదయం విశ్వమస్య పద్భ్యాం పృథివీ హ్యేష సర్వభూతాన్తరాత్మే'తి । అగ్నిరిహ ద్యులోకః, 'అసౌ వై లోకోఽగ్నిరితి శ్రుతేః । స్మరన్తి చ మునయః - 'ద్యాం మూర్ధానం యస్య విప్రా వదన్తి ఖం వై నాభిం చన్ద్రసూర్యౌ చ నేత్రే । దిశశ్శ్రోత్రే విద్ధి పాదౌ క్షితిం చ సోఽచిన్త్యాత్మా సర్వభూతప్రణేతా ।।' ఇతి, 'యస్యాగ్నిరాస్యం ద్యౌర్మూర్ధా ఖం నాభిశ్చరణౌ క్షితిః ।సూర్యశ్చక్షుర్దిశశ్శ్రోత్రం తస్మై లోకాత్మనే నమః ।।' ఇతి చ । ఇహ చ ద్యుప్రభృతయో వైశ్వానరస్య మూర్ధాద్యవయవత్వేనోచ్యన్తే । తథా హి - ఔపమన్యవప్రభృతిభిర్మహర్షిభిః 'ఆత్మానమేవేమం వైశ్వానరం సంప్రత్యధ్యేషి తమేవ నో బ్రూహీ'తి పృష్టః కేకయస్తేభ్యో వైశ్వానరాత్మానముపదిదిక్షుర్విశేషప్రశ్నాన్ యథానుపపత్త్యా వైశ్వానరాత్మన్యేతైః కిఞ్చిత్ జ్ఞాతం కిఞ్చిదజ్ఞాతమితి విజ్ఞాయ, జ్ఞాతాజ్ఞాతాంశబుభుత్సయా తానేకైకం పప్రచ్ఛ । తత్ర 'ఔపమన్యవ కం త్వమాత్మానముపాస్స'ఇతి పృష్టే 'దివమేవ భగవో రాజన్ని'తి తేన చోక్తే దివి తస్య పూర్ణవైశ్వానరాత్మబుద్ధిం నివర్తయన్ వైశ్వానరస్య ద్యౌర్మూర్ధేతి చోపదిశంస్తస్యా వైశ్వానరాంశభూతాయా దివః సుతేజా ఇతి గుణనామధేయం ప్రాచిఖ్యపత్। ఏవం సత్యయజ్ఞాదిభిరాదిత్యవాయ్వాకాశాప్పృథివీనామేకైకేనైకైకముపాస్యమానతయా కథితానాం, విశ్వరూపః, పృథగ్వర్త్మా, బహులో, రయిః, ప్రతిష్ఠా ఇత్యేకైకగుణనామధేయాని వైశ్వానరాత్మనశ్చక్షుః - ప్రాణసన్దేహవస్తిపాదావయవత్వం చోపదిష్టమ్ । సన్దేహో మధ్యకాయ ఉచ్యతే । అత ఏవంభూతద్యుమూర్ధత్వాదివిశిష్టం పరమపురుషస్యైవ రూపమితి వైశ్వానరః పరమపురుష ఏవ ।।26 ।।

ద్యులోకము మొదలు పృథివి వరకును శ్రుతియందు చెప్పబడిన పదార్థములు వైశ్వానరుని అవయవ విశేషములుగ నిచట ఉపదేశింపబడుచున్నవి. ఐనచో నివి పరమాత్మయొక్క శరీరముగ శ్రుతి స్మృతులయందు ప్రసిద్ధినొందినవి. ఇట వైశ్వానరశరీరముగ చెప్పబడి, శ్రుతిస్మృతి ప్రసిద్ధమగు పరమాత్మ శరీరముగ గుర్తింపబడినదై, వైశ్వానరుడును పరమాత్మయే యని సూచించునదగును. పరమాత్మ కిట్టి శరీరముండుట శ్రుతి స్మృతులందు ప్రసిద్ధమైన విషయము. అదెట్లన, ఆథర్వణికులు 'అగ్నిర్మూర్ధా చక్షుషీ చన్ద్రసూర్యౌ దిశశ్శ్రోత్రే వాగ్వివృతాశ్చ వేదాః వాయుః ప్రాణో హృదయం విశ్వమస్య పద్భ్యాం పృథివీహ్యేష సర్వభూతాన్తరాత్మా' (ము.2-1-4) అనువాక్యమున ద్యులోకము పరమాత్మయొక్క శిరస్సు, సూర్యచన్ద్రులతని నేత్రములు, దిక్కులతని శ్రోత్రములు, వేదములతని వచనములు, వాయువతని ప్రాణం, విశ్వమతని హృదయము, పృథివి అతనిపాదములు. ఇతడు సర్వభూతములందుండు నంతరాత్మయని తెల్పియున్నారు. పైవాక్యమున 'అగ్ని' యనగా 'ద్యులోక' మని యర్థము.'అసౌ వై లోకో అగ్నిః' ఈ ద్యులోకమే అగ్ని, అను శ్రుతిప్రమాణముచే తెలియుచున్నది. ఇట్టి శరీరము పరమాత్మకు కలదని మునులును స్మృతులయందు చెప్పియున్నారు. ద్యాం మూర్ధానం యస్య విప్రా వదన్తి। ఖం వై నాభిం చన్ద్రసూర్యౌ చ నేత్రే। దిశశ్శ్రోత్రే విద్ధి పాదౌ క్షితిం చ। సోఽచిన్త్యాత్మా సర్వభూతప్రణేతా।। ద్యులోకము ఎవ్వని శిరస్సుగను, ఆకాశమెవ్వనినాభిగను సూర్యచన్ద్రులెవ్వని నేత్రములుగను, దిక్కులు ఎవ్వని శ్రోత్రములుగను, భూమియెవ్వని పాదములుగను, బ్రహ్మవేత్తలు చెప్పుచున్నారో అతడు మనస్సుచే నింతయని ఊహింపరాని రూపముగలవాడును సకలప్రాణులను ప్రవర్తింపజేయువాడు. యస్యాగ్నిరాస్యం ద్యౌర్మూర్ధా, ఖం నాభిశ్చరణౌ క్షితిః। సూర్యశ్చక్షుర్దిశశ్శ్రోత్రం, తస్మై లోకాత్మనే నమః।। అగ్ని ఎవని ముఖమో ద్యులోకమెవ్వని శిరస్సో, ఆకాశమెవ్వని నాభియో, భూమిఎవ్వని పాదములో, సూర్యుడెవ్వని నేత్రమో, దిక్కులెవ్వని శ్రోత్రములో, లోకాత్మయగునట్టివానికి నమస్కరించుచున్నాను. ప్రకృతముననుు, ద్యులోకాదులు వైశ్వానరునియొక్క శిరస్సు మొదలగు నవయవములుగ చెప్పబడుచున్నవి. అదెట్లనిన, ఔపమన్యుడు మొదలగు మహర్షులు 'ఆత్మానమే వేమం వైశ్వానరం సంప్రత్యధ్యేషి తమేవ నో బ్రూహి' (ఛా.5-11-6) నీ విప్పుడు వైశ్వానరాత్మను ఉపాసించుచున్నావు. అతనిగూర్చియే మాకును తెల్పుమా! అని యడుగగా, అశ్వపతి వారలకు వైశ్వానరాత్మనుగూర్చి ఉపదేశింపదలచి వారలు ప్రత్యేకించి వైశ్వానరాత్మను తెల్పుమని అడుగుటకు వేరొకకారణమెద్దియును లేనందున వారికతనినిగూర్చి

కొంచెము తెల్సి కొంచెము తెలియకఉన్నదని తనలోతాను నిశ్చయించుకొని వారలకే యంశము తెలియునో యే యంశము తెలియదో, దానిని తెలియగోరి వారిలో నొక్కొక్కని యిట్లడిగెను. అప్పుడు 'ఔపమన్యవకం త్వ మాత్మానముపాస్సే'(ఛా.5-11-6) నీవు దేనిని వైశ్వానరాత్మనుగా దలచి ఉపాసించుచున్నావని యౌపమన్యుని యడిగెను. అంతట నతడు 'దివమేవ భగవో రాజన్' నేను ద్యులోకమును వైశ్వానరాత్మనుగా నుపాసించుచున్నాని చెప్పగా, ద్యులోకమే సంపూర్ణముగ వైశ్వానరుడనెడి యభిప్రాయమును తొలగించి, అది అతనియొక్క శిరస్సు మాత్రమేయని ఉపదేశించుచు అట్లతనియొక్క యొక అవయవమగు లోకమునకుగల 'సుతేస్సు'నక్షత్రాది తేజస్సు గలదనెడి విశేషనామమును దెల్పెను. అట్లే సత్యయజ్ఞుడు మొదలగు తక్కిన మహర్షులును తమలో నొక్కొక్కరు ఆదిత్య, వాయు, ఆకాశ, ఉదక, పృథువులలో నొక్కొక్కదానిని వైశ్వానరునిగ దలచి యుపాసించుచున్నామని చెప్పగా వానిలో ఆదిత్యునికి విశ్వరూపుడు (సమస్తము ప్రకాశింపజేయువాడు) అనియు, వాయువునకు పృథగ్వ ర్త్మా (పలు తెరగుల పోవునది) అనియు, ఆకాశమునకు బహుళము (గొప్పది) అనియు, ఉదకమునకు రయిః (వేగముకలది) అనియు, భూమికి ప్రతిష్ఠ (ఆధారభూతమైనది) అనియును, విశేషనామములనియు, వానిలో నాదిత్యుడు వైశ్వానరునియొక్క నేత్రముగాను, వాయువు ప్రాణముగాను, ఆకాశము శరీరముయొక్క మధ్యప్రదేశముగాను, ఉదకము మూత్రకోశముగాను, నిట్లవి వైశ్వానరునియొక్క ఆయా అవయవములగుట నుపదేశించెను. కావునపైన చెప్పినట్లు ద్యులోకాదులను శిరస్సు మొదలగు వానినిగ గలది పరమపురుషుని రూపమే గాన వైశ్వానరుడు పరమపురుషుడే.

పునరప్యనిర్ణయమేవాశఙ్క్య పరిహరతి --

అవ:-మరలనొక యాక్షేపమును దెచ్చి దానిని తొలగించుచున్నారు.

59. శబ్దాదిభ్యోఽన్తఃప్రతిష్ఠానాచ్చ నేతి చేన్న తథా దృష్ట్యుపదేశాదసంభవాత్పురుషమపి చైనమధీయతే. 1-2-27.

టీ:-శబ్దాదిభ్యః=అగ్నిశబ్దము వైశ్వానరశబ్దముతో సమానాధికరణమున చెప్పబడుట మొదలగు హేతువుల నుండియు, అన్తఃప్రతిష్ఠానాచ్చ=వైశ్వానరునకు శరీరాంతరవస్థానము చెప్పియుండుట వలనను. చేత్= వైశ్వానరుడు పరమాత్మ కాదన్నచో, న=అట్లనరాదు. ఏలనన, తథా=అట్లు, దృష్ట్యుపదేశాత్ =ఉపాసనము నుపదేశించియుండుటవలన, అసంభవాత్=కేవల జాఠరాగ్నికి ద్యుమూర్ధత్వాదులుండుట అసంభవమగుట వలనను (వైశ్వానరుడు జాఠరాగ్నికాదు) మఱియు ఏనం=ఇతనిని, పురుషమపిచ - పురుషునిగాను, అధీయతే=పఠించుచున్నారు.

తా:-శ్రుతియందు అగ్ని శబ్దము వైశ్వానర శబ్దముతో సమానాధికరణమున ప్రయోగింపబడుటవలన, నతడు పరమాత్మకాడన్నచో, నది యుక్తముకాదు. ఏలనన, నట్టి వానినిగ నుపాసించుమని శాస్త్రముపదేశించుచున్నది. అతడు జాఠాగ్నియగుట యసంభవము. కొందరు వేదశాఖల వారీతనిని పురుషునిగ చదువుచున్నారు.

యదుక్తం వైశ్వానరః పరమాత్మేతి నిశ్చీయత ఇతి, తన్న; శబ్దాదిభ్యోఽన్తఃప్రతిష్ఠానాచ్చ జాఠరస్యాప్యగ్నేరిహ ప్రతీయమానత్వాత్ । శబ్ద స్తావద్వాజినాం వైశ్వానరవిద్యాప్రకరణే 'స ఏషోఽగ్నిర్వైశ్వానరః' ఇతి వైశ్వానరసమానాధికరణ తయాగ్నిరితి శ్రూయతే; అస్మిన్ ప్రకరణే చ 'హృదయం గార్హపత్యో మనోఽన్వాహార్యపచన ఆస్యమాహవనీయః' ఇతి వైశ్వానరస్య హృదయాదిస్థస్యాగ్నిత్రయకల్పనం క్రియతే ।'తద్యద్భక్తం ప్రథమమాగచ్ఛేత్తద్ధోమీయం స యాం ప్రథమామాహుతిం జుహుయాత్ ప్రాణాయ స్వాహా' ఇత్యాదినా ప్రాణాహుత్యాధారత్వం చ వైశ్వానరస్యావగమ్యతే । తథా వైశ్వానరస్యాస్మిన్ పురుషేఽన్తఃప్రతిష్ఠానం వాజసనేయినస్సమామనన్తి 'స యో హైతమేవమగ్నిం వైశ్వానరం పురుషవిధం పురుషేఽన్తఃప్రతిష్ఠితం వేదే'తి । **అతోఽగ్నిశబ్దసామానాధికరణ్యాత్ అగ్నిత్రేతాపరికల్పనాత్ ప్రాణాహుత్యాధారభావాదన్తఃప్రతిష్ఠానాచ్చ వైశ్వానరస్య జాఠరత్వమపి ప్రతీయత ఇతి నైకాన్తతః పరమాత్మత్వమితి చేత్, తన్న; తథా దృష్ట్యుపదేశాత్ - పూర్వోక్తస్య త్రైలోక్యశరీరస్య పరస్య బ్రహ్మణో వైశ్వానరస్య జాఠరాగ్నిశరీరతయా తద్విశిష్టస్యోపాసనోపదేశాత్ । అగ్నిశబ్దాదిభిర్హి న కేవలో జాఠరః ప్రతిపాద్యతే; అపి తు**

జాఠరాగ్నివిశిష్టః పరమాత్మా । కథమిదమవగమ్యతే ఇతి చేత్, అసంభవాత్ - జాఠరస్య కేవలస్య త్రైలోక్యశరీరత్వాసంభవాత् । త్రైలోక్యశరీరతయా ప్రతిపన్నవైశ్వానరసమానాధికరణో జాఠరవిషయతయా ప్రతీయమానోఽగ్నిశబ్దో జాఠరశరీరతయా తద్విశిష్టం పరమాత్మానమేవాభిదధాతీత్యర్థః । యథోక్తం భగవతా - 'అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః । ప్రాణాపాన సమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్ ॥' ఇతి జాఠరానలశరీరో భూత్వేత్యర్థః । అతస్తద్విశిష్టస్యోపాసనమత్రోపదిశ్యతే । కిం చ పురుషమపి చైనమధీయతే వాజసనేయినః - 'స ఏషో ఽగ్నిర్వైశ్వానరో యత్పురుషః' ఇతి । న హి జాఠరస్య కేవలస్య పురుషత్వమ్ । పరమాత్మన ఏవ హి నిరుపాధికం పురుషత్వమ్ । యథా 'సహస్రశీర్షా పురుషః', 'పురుష ఏవేదం సర్వమ్' ఇత్యాదౌ ॥ 27 ॥

ఆక్షేపము-వైశ్వానరుడు పరమాత్మయని నిశ్చయించుట అయుక్తము. శ్రుతియందు అగ్నిశబ్దమును వైశ్వానర శబ్దముతో సమానాధికరణమున ప్రయోగించియుండుటచేతను వైశ్వానరుడు ఉదరములో నుండువాడుగ చెప్పియుండుటచేతను, నతడు జాఠరాగ్నిగ తెలియుచున్నాడు. ఎట్లనిన, వాజసనేయులు వైశ్వానరోపాసనమును గూర్చి చదువునపుడు 'స ఏషోఽగ్నిర్వైశ్వానరః'అనువాక్యమున అగ్నిశబ్దమును వైశ్వానరశబ్దముతో సమానాధికరణమున చదివియున్నారు. ఇట, ఛందోగులు 'హృదయం గార్హపత్యః, మనోఽన్వాహార్యపచనః, ఆస్య మాహవనీయః' (ఛా.5-18-2) అను వాక్యమున వైశ్వానరునిహృదయము గార్హపత్యాగ్ని, మనస్సు,దక్షిణాగ్ని, ముఖము, ఆహవనీయాగ్ని అనుచు వైశ్వానరునియొక్క హృదయాది స్థానములను అగ్నిత్రయముగ భావించియున్నారు. వీరు 'తద్యద్భక్తం ప్రథమమాగచ్ఛేత్తద్ధోమీయం సయాం ప్రథమామాహుతిం జుహుయాత్తాం జుహుయాత్ప్రాణాయ స్వాహేతి' (ఛా.5-19-1) ఇత్యాది వాక్యమున, ఏ యన్నము మొదట లోనికిపోవునో, అది ప్రాణాహుతి, అతడు మొదటి ఆహుతిని 'ప్రాణాయ స్వాహా' అను మంత్రముతో చేయునది, అనుటచే వైశ్వానరుడు ప్రాణాహుతులనుంచు స్థానముగ తెలియవచ్చుచున్నాడు. అట్లే వాజసనేయులు 'స యో హైత మేవ మగ్నిం వైశ్వానరం పురుషవిధం పురుషేఽన్తః ప్రతిష్ఠితం వేద' ఎవడీ వైశ్వానరుని పురుషునివంటి వానినిగను, పురుషునిలోపల నుంచబడిన వానినిగను ఉపాసించుచున్నాడో, అను వాక్యమున వైశ్వానరుని పురుషునిలోపల నుండువానినిగ చదువుచున్నారు. ఈపైన గన్పఱచిన ప్రకారము వైశ్వానర శబ్దమునకు అగ్నిశబ్దముతో సామానాధికరణ్యముండుటవలన, వైశ్వానరుడు అగ్నిత్రయముగ కల్పింపబడినందునను ప్రాణాహుతుల కాధారముగ చెప్పబడినందునను, పురుషునిలోపల నుండువాడుగ చెప్పబడినందునను, జాఠరాగ్నిగను తెలియవచ్చుచున్నందునను అతడు పరమాత్మయే యనుట యుక్తముకాదు.

సమాధానము- అట్లు చెప్పరాదు. ఏలనన, పూర్వము త్రిలోకశరీరుడుగ, చెప్పబడినవాడును పరబ్రహ్మమునగు వైశ్వానరుని జాఠరాగ్నిశరీరునిగను దానితో కూడియుండువానినిగను ఉపాసింపుమని ఇచట ఉపదేశింపబడెను. కావున ఈపైవాక్యము లందుండు అగ్ని శబ్దము మొదలగు వానిచే జాఠరాగ్నిమాత్రమే చెప్పబడుచుండలేదు. ఐతే జాఠరాగ్నివిశిష్టుడగు పరమాత్మచెప్పబడుచున్నాడు. ఇట్లు తెలియుట ఎట్లన్నచో, కేవల జాఠరాగ్నిమాత్రము మూడులోకములను శరీరముగాగలదగుట యసంభవము. అనగా, త్రైలోక్య శరీరముగ చెప్పబడిన వైశ్వానరునితెల్పు వైశ్వానర శబ్దముతో సమానాధి కరణమున ప్రయోగింపబడినదియు జాఠరాగ్నివాచకముగ తెలియవచ్చునట్టి అగ్నిశబ్దము, పరమాత్మ జాఠరాగ్ని శరీరుడగుటచే నట్టి జాఠరాగ్నితోగూడియున్న పరమాత్మనే తెల్పునదని ఎరుగుము. అట్లే భగవంతుడును శ్రీభగవద్గీతయందు చెప్పియున్నాడు. అహం వైశ్వానరోభూత్వా, ప్రాణినాం దేహమాశ్రితః। ప్రాణాపానసమాయుక్తో, పచామ్యన్నం చతుర్విధం॥ (భగీ. 15-14) ఓ అర్జునా! నేను జాఠరాగ్ని శరీరుడనై ప్రాణుల దేహము నాశ్రయించియుండి ప్రాణాపానవాయువులతో గూడియున్నవాడినై నాల్గువిధములగు అన్నమును పచనము చేయుచున్నాను.

కావున జాఠరాగ్నివిశిష్టుడగు పరమాత్మయొక్క ఉపాసనము నిచట ఉపదేశింపబడుచున్నది. మరియు వాజసనేయులు ఈ వైశ్వానరుని యొకపురుషునిగను 'స ఏషోఽగ్నిర్వైశ్వానరో యత్పురుషః' అనువాక్యమున చదువుచున్నారు. ఐనచో కేవలము జాఠరాగ్నిమాత్రమే పురుషుడు కాడు, పరమాత్మయేకదా! వేరొకనితో నిమిత్తములేకుండ పురుషుడనిపించుకొనుచున్నాడు. అట్లే అతడు వేదములందును 'సహస్రశీర్షాపురుషః' (పుసూ.) అనియు, 'పురుష ఏవేదం సర్వమ్' అనియు నిట్టి తావుల పురుషుడుగ పఠింపబడుచున్నాడు.

60. అత ఏవ న దేవతా భూతం చ 1-2-28

అత ఏవ= అందువలననే, వైశ్వానరుడు, దేవతా= దేవతయును, భూతం చ= పంచభూతములలో నొక్కటగు అగ్నియును, న= కాదు.

తా:- కావుననే వైశ్వానరుడొక దేవతావిశేషముగాని, పంచభూతములలో నొకటగు అగ్నిగాని కాడు.

ఉక్తేభ్య ఏవ హేతుభ్యో దేవతాయాశ్చ తృతీయస్య మహాభూతస్యాపి న వైశ్వానరత్వప్రసఙ్గః ।। 28 ।।

ఈ పైన దెల్పిన హేతువులచే వైశ్వానరుడు దేవతలలో నొక్కడుగాని, మహాభూతములలో నొక్కటగు అగ్నిగాని కాడు.

61. సాక్షాదప్యవిరోధం జైమినిః 1-2-29

టీ:- సాక్షాదపి= అగ్నిశబ్దము సాక్షాత్తుగనే పరమాత్మను తెల్పినను, అవిరోధః= విరోధములేకుండుటను, జైమినిః= జైమిన్యాచార్యుడు (మన్యతే= తలచుచున్నాడు.)

తా:- సాక్షాత్తుగ నగ్నిశబ్దము పరమాత్మను తెల్పినను, విరోధములేదని జైమిన్యాచార్యులు తలచుచున్నారు.

వైశ్వానరసమానాధికరణస్యాగ్నిశబ్దస్య జాఠరాగ్నిశరీరతయా తద్విశిష్టస్య పరమాత్మనో వాచకత్వమ్, తథైవ పరమాత్మన ఉపాస్యత్వం చోక్తమ్ । జైమినిస్త్వాచార్యో వైశ్వానరశబ్దవదగ్నిశబ్దస్యాపి పరమాత్మన ఏవ సాక్షాత్-అవ్యవధానేన వాచకత్వే న కశ్చిద్విరోధ ఇతి మన్యతే । ఏతదుక్తం భవతి - యథా వైశ్వానరశబ్దస్సాధారణోఽపి పరమాత్మాసాధారణధర్మవిశేషితో విశ్వేషాం నరాణాం నేతృత్వాదినా గుణేన పరమాత్మానమేవాభిదధాతీతి నిశ్చీయతే; ఏవమగ్నిశబ్దోఽప్యగ్రనయనాదినా యేనైవ గుణేన యోగాజ్జ్వలనే వర్తతే; తస్యైవ గుణస్య నిరుపాధికస్య కాష్ఠాగతస్య పరమాత్మని సంభవాదస్మిన్ ప్రకరణే పరమాత్మాసాధారణధర్మవిశేషితః పరమాత్మానమేవాభిధత్త ఇతి ।। 29 ।।

శ్రుతియందు వైశ్వానరశబ్దముతో సమానాధికరణమున ప్రయోగింపబడిన అగ్నిశబ్దము (సామాన్యముగ జాఠరాగ్నిని తెల్పినదై తద్వారా) జాఠరాగ్ని శరీరుడగుటచే తద్విశిష్టుడగు పరమాత్మను తెల్పుచున్నదని యింతకు ముందే చెప్పబడెను. ఐతే వైశ్వానరశబ్దమువలెనె అగ్నిశబ్దము సాక్షాత్తుగనే పరమాత్మను తెల్పుచున్నదన్నను, దోషములేదని జైమిని తలచుచున్నాడు. అదెట్లన, వైశ్వానరశబ్దము సాధారణముగ నితరపదార్థములను తెల్పునదేయైనను, ప్రకృతమున నది పరమాత్మకు మాత్రమే యుండునట్టి ధర్మములను తెల్పునట్టి శబ్దములచే విశేషింపబడుటచే 'సమస్తనరులను పాలించుట' ఇత్యాదిగుణములనుబట్టి యది పరమాత్మనే తెల్పునదని నిశ్చయించినట్లు అగ్నిశబ్దమున్ను 'ముందుపోవునది'ఈ మొదలగు గుణములను బట్టి అగ్నిని తెలియజేయునదగునట్లు ఆ గుణమే నిరుపాధికముగ పరమాత్మయందు పూర్తిగ నుండుట సంభవముగాన, నీ ప్రకరణమున ఆ శబ్దము పరమాత్మకుమాత్రము ఉండునట్టి గుణములను తెల్పుశబ్దములచే విశేషింపబడుటచే నది ఇచ్చట పరమాత్మను తెల్పునది.

'యస్త్వేతమేవం ప్రాదేశమాత్రమభివిమానమి'త్యపరిచ్ఛిన్నస్య పరస్య బ్రహ్మణో ద్యుప్రభృతిపృథివ్యన్తప్రదేశసంబన్ధిన్యా మాత్రయా పరిచ్ఛిన్నత్వం కథముపపద్యతే? తత్రాహ--

అవ:- అపరిచ్ఛిన్నుడగు పరబ్రహ్మము, 'యస్త్వేతమేవం ప్రాదేశమాత్రమభివిమానమ్' అను శ్రుతియందు చెప్పియున్నట్లు, ద్యులోకము మొదలు పృథివివరకును శ్రుతియందు చెప్పబడిన ప్రదేశములతో సంబంధించి యున్నమాత్రమనుట (పరిచ్ఛిన్నునిగ) చెప్పుట ఎట్లు కుదురునని ఆక్షేపింపగ, అందులకు సమాధానము చెప్పుటకై-

62. అభివ్యక్తేరిత్యాశ్మరథ్యః 1-2-30

టీ:- ప్రాదేశమాత్రత్వమ్= పరబ్రహ్మము ద్యులోకాదులతో సంబంధించియున్నమాత్రమనుట, అభివ్యక్తేః - ఉపాసకునికది తెలియవచ్చుటకుగానని, ఆశ్మరథ్యః= ఆశ్మరథ్యాచార్యుడు(మన్యతే= తలచుచున్నాడు.)

తా:- ఉపాసకుని ధ్యానమున సౌకర్యము కల్గజేయునకై పరమాత్మ ద్యులోకాదులతో సంబంధించియున్న మాత్రమున శ్రుతియందు చెప్పబడెనని శ్రీఆశ్మరథ్యాచార్యులు తలచిరి.

ఉపాసకాభివ్యక్త్యర్థం ప్రాదేశమాత్రత్వం పరమాత్మన ఇత్యాశ్మరథ్య ఆచార్యో మన్యతే । 'ద్యౌర్మూర్ధా ఆదిత్యశ్చక్షుః, వాయుః ప్రాణః, ఆకాశో మధ్యకాయః, ఆపో వస్తిః, పృథివీ పాదౌ' ఇతి ద్యుప్రభృతిప్రదేశసమ్బన్ధిన్యా మాత్రయా పరిచ్ఛిన్నత్వం కృత్స్నమభివ్యాప్తవతో విగతమానస్య హ్యభివ్యక్తేరేవ హేతోర్భవతి ।। 30 ।।

ఉపాసకునికి ధ్యానసౌకర్యము కలిగించుటకై పరబ్రహ్మము ద్యులోకాదులతో సంబంధించియుండునట్లు శ్రుతియందు చెప్పబడెనని శ్రీయాశ్మరథ్యాచార్యులు తలచిరి. పరబ్రహ్మము సర్వమున వ్యాపించియుండి అవధిలేనివాడైనను, అతడు 'ద్యౌ మూర్ధా, ఆదిత్యశ్చక్షుః, వాయుః ప్రాణః, ఆకాశో మధ్యకాయః, ఆపో వస్తిః, పృథివీ పాదౌ' అను వాక్యమున ద్యులోకాదిప్రదేశములతో సంబంధించియున్నట్లు చెప్పుట ఉపాసకుని సౌకర్యమునకు కాదగును.

మూర్ధప్రభృత్యవయవవిశేషైః పురుషవిధత్వం పరస్య బ్రహ్మణః కిమర్థమితి చేత్, తత్రాహ --

అవ:- పరబ్రహ్మము శిరస్సుమొదలగు అవయవములుగలవాడనుచు నతనిని పురుషాకారముగ శ్రుతులయందేల చెప్పవలెనని శంకింపగా సమాధానముచెప్పుటకై-

63. అనుస్మృతేర్బాదరిః 1-2-31

టీ:- అనుస్మృతేః= ఇట్లు భావించి ఉపాసించుటకని, బాదరిః= బాదరాచార్యుడు, (మన్యతే=తలచుచున్నాడు.)

తా:- ఉపాసనమునకు పరబ్రహ్మ మట్టిదిగ జెప్పబడెనని శ్రీబాదరాచార్యులు తలచుచున్నారు.

తథోపాసనార్థమితి బాదరిరాచార్యో మన్యతే । 'యస్త్వేతమేవమభివిమానమాత్మానం వైశ్వానరముపాస్తే స సర్వేషు లోకేషు సర్వేషు భూతేషు సర్వేష్వాత్మస్వన్నమత్తి' ఇతి బ్రహ్మప్రాప్తయే హ్యుపాసనముపదిశ్యతే । ఏతమేవమితి - ఉక్తప్రకారేణ పురుషాకారమిత్యర్థః । సర్వేషు లోకేషు సర్వేషు భూతేషు సర్వేష్వాత్మసు వర్తమానం యదన్నం భోగ్యం తదత్తి - సర్వత్ర వర్తమానం స్వత ఏవానవధికాతిశయానన్దం బ్రహ్మానుభవతి । యత్తు సర్వైః కర్మవశ్యైరాత్మభిః ప్రత్యేకమనన్యసాధారణమన్నం భుజ్యతే, తన్ముముక్షుభిస్త్యాజ్యత్వాదిహ న గృహ్యతే ।। 31 ।।

'యస్త్వేత మేవ మభివిమానమాత్మానం వైశ్వానరముపాస్తే స సర్వేషు లోకేషు సర్వేషు భూతేషు సర్వేష్వాత్మస్వన్నమత్తి' ఎవడంతటను వ్యాపించియుండువాడును, అవధి లేనివాడునునగు వైశ్వానరాత్మను, పైన దెల్పినట్లు పురుషాకారునిగ నుపాసించు చున్నాడో, అతడు సర్వలోకములందును, సర్వభూతములందును, సర్వాత్మలయందును, అన్నమును తినుచున్నాడను వాక్యమున బ్రహ్మప్రాప్తికై ఉపాసనము ఉపదేశింప బడుచున్నది. పై వాక్యమున 'ఏతమేవమ్-ఇతనినిట్లు' అనగా పైన చెప్పినట్లు పురుషాకారునిగ ననియర్థము. 'సర్వేషు లోకేషు సర్వేషు భూతేషు సర్వేష్వాత్మస్వమన్నమత్తి' అనగా సర్వలోకములలోను, సర్వభూతములలోను, సర్వాత్మలలోను భోగ్యవస్తువగు యే పరబ్రహ్మముగలదో, సర్వత్ర ఉండువాడును సహజముగనే అవధిలేని

ఆనందాద్యతిశయముగల ఆ పరబ్రహ్మమును ఈ ఉపాసకుడనుభవించుచున్నాడని అర్థము. కర్మవశ్యులగు నీ జీవు లందరును వారు వారు ప్రత్యేకముగ తమకుతమకు ఇష్టమైన యే అన్నమును తినెదరో ఆ యన్నము ముముక్షువులకు త్యాజ్యమగుటచే నీ పై వాక్యముననుండు 'అన్న' శబ్దమట్టి అన్నమును తెల్పునదిగాదని యెరుగునది.

యది పరమాత్మా వైశ్వానరః, కథం తర్హ్యురఃప్రభృతీనాం వేద్యాదిత్వోపదేశః, యావతా జాఠరాగ్నిపరిగ్రహ ఏవైతదుపపద్యత ఇత్యత్రాహ --

అవ:-వైశ్వానరుడనగా పరమాత్మయగుచో, నతని వక్షస్థలము మొదలగువానిని అగ్నిగుండము మొదలగుదానినిగ భావించునదియని ఇట్లేల ఉపదేశింపదగును? అతడు జాఠరాగ్నియగుచోగదా అట్లు ఉపదేశింపదగును? అనిశంకింపగా నా శంకను పరిహరించుటకై-

64. సంపత్తేరితి జైమినిః తథా హి దర్శయతి 1-2-32

టీ:- సంపత్తేః = అగ్నిత్వమును గల్గజేయుటకుగా, ఇతి= వక్షస్థలము మొదలగునవి అగ్నిగుండము మొదలగునవిగ చెప్పబడెనని, జైమినిః= జైమినిముని (మన్యతే= తలచుచున్నాడు.) తథాహి= అట్లేగదా, దర్శయతి=శ్రుతియు తెల్పుచున్నది.

తా:- వైశ్వానరునికి అగ్నిభావమును కల్గజేయుటకై, అతని వక్షస్థలము మొదలగునవి అగ్నిగుండము మొదలగునవిగా చెప్పబడెను. అట్లే శ్రుతియును తెల్పుచున్నది.

అస్య పరమాత్మన ఏవ వైశ్వానరస్య ద్యుప్రభృతిపృథివ్యన్తశరీరస్య సమారాధనభూతాయాః ఉపాసకైరహరహః క్రియమాణాయాః ప్రాణాహుతేరగ్నిహోత్రత్వసంపాదనాయాయమురఃప్రభృతీనాం వేదిత్వాద్యుపదేశ ఇతి జైమినిరాచార్యో మన్యతే । తథా హి -పరమాత్మోపాసనోచితమేవ ఫలం ప్రాణాహుత్యా అగ్నిహోత్రసమ్పత్తిం చ దర్శయతీయం శ్రుతిః 'స య ఇదమవిద్వానగ్నిహోత్రం జుహోతి యథాఙ్గారానపోహ్య భస్మని జుహుయాత్ తాదృక్ తత్ స్యాత్ అథ య ఏతదేవం విద్వానగ్నిహోత్రం జుహోతి తస్య సర్వేషు లోకేషు సర్వేషు భూతేషు సర్వేష్వాత్మసు హుతం భవతి తద్యథేషీకాతూలమగ్నౌ ప్రోతం ప్రదూయేతైవం హాస్య సర్వే పాప్మానః ప్రదూయన్తే' ఇతి ॥ 32 ॥

ద్యులోకము మొదలగు పృథివివరకును శ్రుతియందు పేర్కొనబడిన పదార్థములు శరీరముగ గలవాడును, పరమాత్మయేయగు వైశ్వానరుని ఆరాధించుటకుగ నుపాసకులచే దినదినము ననుష్ఠింపబడునట్టి ప్రాణాహుతికి అగ్నిహోత్రకర్మత్వమును కల్గజేయుటకై వక్షస్థలము మొదలగునవి అగ్నిగుండము మొదలగునవిగ శ్రుతియందు ఉపదేశింపబడినవని శ్రీ జైమిన్యాచార్యులు తలచుచున్నారు. ఏలనన, ఉపాసనకు తగిన ఫలమును ప్రాణాహుతికిగను అగ్నిత్వ సంపాదానమునున్ను శ్రుతియే చూపుచున్నది. అదెట్లన, ఛందోగులు 'స యదిదమవిద్వాన్ అగ్నిహోత్రం జుహోతి యథాంగారానపోహ్య భస్మని జుహుయా త్తాదృక్స్యాత్ అథ య ఏతదేవం విద్వానగ్నిహోత్రం జుహోతి తస్య సర్వేషు లోకేషు సర్వేషు భూతేషు సర్వేష్వాత్మసు హుతం భవతి తథ్యథేషీకాతూలమగ్నౌ ప్రోతం ప్రదూయేతైవం హాస్య సర్వే పాప్మానః ప్రదూయన్తే'ఇట్టి ధ్యానములేక ప్రాణాహుతులజేయుట నిప్పు చల్లారగా భస్మమునందు హోమము చేసినట్లగును. ఇట్టి ధ్యానముతో చేయువాని ప్రాణాహుతి హోమము చేయబడినదగును. జమ్ము, దూది అగ్నిమీద పడగనే దగ్ధమైపోవునట్లు అట్టి వాని పాపముల న్నియును నశించుచున్నవని చదువుచున్నారు.

65. ఆమనన్తి చైనమస్మిన్ 1-2-33

టీ:-అస్మిన్= ఈ యుపాసకుని శరీరమున, ఆమనన్తి= వైశ్వానరుని ప్రాణాహుత్యాధారముగ ఛందోగులు చదువుచున్నారు.

తా:- ఛందోగులు వైశ్వానరుని ఉపాసకునియొక్క శరీరమున ప్రాణాహుతులకాధారముగ నుండువానినిగ పఠించుచున్నారు.

ఏనం - పరమపురుషం ద్యుమూర్ధత్వాదివిశిష్టం వైశ్వానరమ్ అస్మిన్ - ఉపాసకశరీరే ప్రాణాహుత్యాధారకత్వాయ ఆమనన్తి చ 'తస్య హ వా ఏతస్యాత్మనో వైశ్వానరస్య మూర్ధైవ సుతేజాః' ఇత్యాదినా । అయమర్థః - 'యస్త్వేవమేవం ప్రాదేశమాత్రమభివిమానమాత్మానం వైశ్వానరముపాస్తే' ఇతి త్రైలోక్యశరీరస్య పరమాత్మనో వైశ్వానరస్యోపాసనం విధాయ, 'సర్వేషు లోకేష్వి'త్యాదినా బ్రహ్మప్రాప్తిం చ ఫలముపదిశ్య అస్యైవోపాసనస్యాఙ్గభూతం ప్రాణాగ్నిహోత్రం 'తస్య హ వా ఏతస్యే'త్యాదినోపదిశతి; యః పూర్వముపాస్యతయోపదిష్టో వైశ్వానరః తస్యావయవ భూతానగ్న్యాదిత్యాదీన్ సుతేజోవిశ్వరూపాది నామధేయానుపాసకశరీరే మూర్ధాదిపాదాన్తేషు సంపాదయతి । మూర్ధైవ సుతేజాః - ఉపాసకస్య మూర్ధైవ పరమాత్మమూర్ధభూతా ద్యౌరిత్యర్థః । చక్షుర్విశ్వరూపః - ఆదిత్య ఇత్యర్థః । ప్రాణః పృథగ్వర్త్మా - వాయురిత్యర్థః । సన్దేహో బహులః - ఉపాసకస్య మధ్యకాయ ఏవ పరమాత్మమధ్యకాయభూత ఆకాశ ఇత్యర్థః । వస్తిరేవ రయిః - అస్య వస్తిరేవ తదవయవభూతా ఆప ఇత్యర్థః । పృథివ్యేవ పాదౌ అస్య పాదావేవ తత్పాదభూతా పృథివీత్యర్థః । ఏవముపాసకః స్వశరీరే పరమాత్మానం త్రైలోక్యశరీరం వైశ్వానరం సన్నిహితమనుసన్ధాయ స్వకీయాన్యురోలోమహృదయమనఆస్యాని ప్రాణాహుత్యాధారస్య పరమాత్మనో వైశ్వానరస్య వేదిర్బర్హిర్గార్హపత్యాన్వాహార్యపచనాహవనీయానగ్నిహోత్రోపకరణభూతాన్ పరికల్ప్య, ప్రాణాహుతేశ్చాగ్నిహోత్రత్వం పరికల్ప్యైవం విధేన ప్రాణాగ్నిహోత్రేణ పరమాత్మానం వైశ్వానరమారాధయేదితి 'ఉర ఏవ వేదిర్లోమాని బర్హిర్హృదయం గార్హపత్య' ఇత్యాదినోపదిశ్యతే । అతః పరమాత్మా పురుషోత్తమ ఏవ వైశ్వనర ఇతి సిద్ధమ్ ॥ 33 ॥ (ఇతి వైశ్వానరాధికరణమ్, 6.)

ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే ప్రథమాధ్యాయస్య ద్వితీయః పాదః॥

పరమపురుషుడును, ద్యులోకమును శిరస్సుగ గల్గియుండుట మొదలగువానితో గూడియుండునట్టి వాడునగు వైశ్వానరుని ఉపాసకుని శరీరమునందు ప్రాణాహుతులకాధారములుగ 'తస్య హ వా ఏతస్యాత్మనో వైశ్వానరస్య మూర్ధైవ సుతేజాః' ఇత్యాది వాక్యమున ఛందోగులు పఠించుచున్నారు. దీని అర్థమేమనగ వీరు 'యస్త్వేతమేవం ప్రాదేశమాత్రం అభివిమానమాత్మానం వైశ్వానరముపాస్తే' (ఛా.5-18) అను వాక్యమున త్రిలోకశరీరుడును పరమాత్మయునగు వైశ్వానరునియొక్క ఉపాసనమును విధించి, 'సర్వేషు లోకేషు' అనువాక్యమున అందులకు బ్రహ్మప్రాప్తిని ఫలముగ నుపదేశించి, ఇట్టి వైశ్వానరోపాసనమున కంగ భూతమగు ప్రాణాగ్ని హోత్రమును 'తస్య హవా ఏతస్య' ఇత్యాది వాక్యమున ఉపదేశించు చున్నారు. పూర్వము ఉపాస్య వస్తువుగ నుపదేశింపబడిన వైశ్వానరుని కవయవభూతములు, సుతేజస్సు, విశ్వరూపుడు మొదలగు నామధేయములుగల అగ్న్యాదిత్యులను ఉపాసకుని శిరస్సు మొదలు పాదమువరకుగల అవయవములందు గల్గజేయుచున్నారు. ఇచట 'మూర్ధైవ సుతేజాః' శిరస్సే సుతేజస్సు అనగా, ఉపాసకుని శిరస్సే పరమాత్మయొక్క శిరస్సగు ద్యులోకమనుట 'చక్షుర్విశ్వరూపః-చక్షుస్సు విశ్వరూపుడు' అనగా ఆదిత్యుడని యర్థము. 'ప్రాణఃపృథగ్వర్త్మా' అనగా (ప్రాణము)వాయువని యర్థము.'సన్దేహో బహుళః' అనగా ఉపాసకుని శరీరముయొక్క మధ్యభాగమెద్దియో అది పరమాత్మయొక్క శరీరమధ్యభాగమగు ఆకాశమని యర్థము. 'వస్తిరేవ రయిః' అనగా ఉపాసకునియొక్క మూత్రకోశమే పరమాత్మయొక్క అవయవభూతములగు నుదకములని యర్థము.'పృథివ్యేవ పాదౌ' ఈ ఉపాసకుని పాదములే సర్వేశ్వరునికి పాదభూతమగు పృథివియని యర్థము. ఇట్లుపాసకుడు త్రైలోక్యశరీరుడును పరమాత్మయునగు వైశ్వానరుని తనశరీరమున నుంచబడినవానినిగ ననుసంధించుకొని తన వక్షస్థలము, రోమములు, హృదయము, మనస్సు, ముఖము, ఇవి క్రమేణ ప్రాణాహుతుల కాధారభూతుడును పరమాత్మయగు వైశ్వానరునియొక్క వేదిక, బర్హి,రోమములు, గార్హపత్యము, దక్షిణాగ్ని, ఆహవనీయములనబడు అగ్నిహోత్రోపకరణములనుగ భావించి ప్రాణాహుతిని అగ్నిహోత్రకర్మమునుగ భావించి, ఇట్లు ప్రాణాగ్నిహోత్ర

మనబడు కర్మముతో పరమాత్మయగు వైశ్వానరుని ఉపాసించునదియని 'ఉర ఏవ వేదిర్లోమాని బర్హిః హృదయం గార్హపత్యః' ఇత్యాదిశ్రుతివాక్యము ఉపదేశించుచున్నది. కావున పరమాత్మయగుపురుషోత్తముడే వైశ్వానరుడని తెలియుచున్నది.(వైశ్వానరాధికరణముముగిసెను.6.)

ప్రథమాధ్యాయమున ద్వితీయపాదము ముగిసెను.

ప్రథమాధ్యాయః - తృతీయపాదః

18. ద్యుభ్వాద్యధికరణమ్ 1-3-1

66. ద్యుభ్వాద్యాయతనం స్వశబ్దాత్. 1-3-1

టీ:- ద్యుః=అంతరిక్షమునకు, భు =భూమి, ఆది=మొదలగువానికి, ఆయతనమ్=ఆధారము, స్వశబ్దాత్= తనకు సహజమగు ఆత్మశబ్దమువలన పరమాత్మ.

తా:- భూమ్యన్తరిక్షాదుల కాధారమైనవాడు తనకసాధారణనామమగు ఆత్మశబ్దముచే జీవుడు కాడు, పరమాత్మయే.

ఆథర్వణికా అధీయతే 'యస్మిన్ ద్యౌః పృథివీ చాన్తరిక్షమోతం మనస్సహ ప్రాణైశ్చ సర్వైః। తమేవైకం జానథాత్మాన మన్యా వాచో విముఞ్చథ అమృతస్యైష సేతుః॥' ఇతి. తత్ర సంశయః - కిమయం ద్యుపృథివ్యాదీనామాయతనత్వేన శ్రూయమాణో జీవః ఉత పరమాత్మేతి. కిం యుక్తమ్? జీవ ఇతి. కుతః? 'అరా ఇవ రథనాభౌ సంహతా యత్ర నాడ్యస్స ఏషోఽన్తశ్చరతే బహుధా జాయమానః' ఇతి పరస్మిన్ శ్లోకే పూర్వవాక్యప్రస్తుతం ద్యుపృథివ్యాద్యాయతనం యత్రేతి పునరపి సప్తమ్యన్తేన పరామృశ్య, తస్య నాడ్యాధారత్వముక్త్వా, పునరపి 'స ఏషోఽన్తశ్చరతే బహుధా జాయమాన' ఇతి తస్య బహుధా జాయమానత్వం చోచ్యతే; నాడీసమ్బన్ధో దేవాదిరూపేణ బహుధా జాయమానత్వం చ జీవస్యైవ ధర్మః. అస్మిన్నపి శ్లోకే 'ఓతం మనస్సహ ప్రాణైశ్చ సర్వైరితి ప్రాణపఞ్చకస్య మనసశ్చాశ్రయత్వముచ్యమానం జీవధర్మ ఏవ. ఏవం జీవత్వే నిశ్చితే సతి ద్యుపృథివ్యాద్యాయతన త్వాదికం యథాకథఞ్చిత్ సఙ్గమయితవ్యమితి.

ఆథర్వణికులు 'యస్మిన్ ద్యౌః పృథివీ చాన్తరిక్షమోతం మనస్సహ ప్రాణైశ్చ సర్వైః। తమేవైకం జానథాత్మానమన్యా వాచో విముఞ్చథ ॥' (ము.2-2-5) దివి భువి అంతరిక్షములును సకలప్రాణసహితమగు మనస్సును దేనినాధారముగ గల్గియున్నవో, అట్టి యాత్మనొక్కదాని తెల్సికొనుడు. వేరువేరుమాటలను విడువుమని చదువుచున్నారు. ఇటనొక సంశయము గల్గుచున్నది.

సంశయము- ఇట ద్యావాపృథివ్యాదుల కాధారభూతుడుగ వినబడువాడు జీవుడా? పరమాత్మయా?

పూర్వపక్షము- అతడు జీవుడగుట యుక్తము. ఏలనన, 'ఆరావివ రథనాభౌ సంహతా యత్ర నాడ్యః స ఏషోఽన్తశ్చరతే బహుధా జాయమానః' బండికుండయందు బండియాకువలెనె యెవ్వనియందు నాడులుంచ బడినవో, అతడనేకవిధముల పుట్టుచు లోన సంచరించుచున్నాడను తర్వాతిశ్లోకమున, పూర్వవాక్యమున ద్యులోకాదుల కాధార భూతుడుగ చెప్పబడినవానిని తిరిగి యత్ర - యెవ్వనియందు, అనుసప్తమ్యంతముచే పరామర్శించి, అతడు నాడులకాధారభూతుడగుటను తెల్పి, తిరిగి 'స ఏషోఽన్తశ్చరతే బహుధా జాయమానః' అనువాక్యమున నతడు నానావిధములుగ బుట్టువాడుగ చెప్పుచున్నాడు. నాడులతో సంబంధించి యుండుటయు, దేవాదిశరీరుడుగను, నానావిధములుగ బుట్టుటయును జీవునియొక్క ధర్మములే. ఈ శ్లోకమునను, 'ఓతం మనస్సహ ప్రాణైశ్చ సర్వైః' అనుచోట చెప్పియున్నట్లు పంచప్రాణములకును మనస్సునకును ఆశ్రయముగానుండుట జీవునియొక్క ధర్మమే. ఇట్లీతడు జీవుడనితెలియుటచే ద్యావాపృథివ్యాదులకాశ్రయమగుటనున్ను యేదొకవిధమున సరిపుచ్చు కొనునది.

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే - ద్యుభ్వాద్యాయతనం స్వశబ్దాత్. ద్యుపృథివ్యాదీనామాయతనంపరంబ్రహ్మ కుతః? స్వశబ్దాత్ -పరబ్రహ్మాసాధారణశబ్దాత్. 'అమృతస్యైష సేతు'రితి పరస్య బ్రహ్మణోఽసాధారణశ్శబ్దః. 'తమేవం విద్వానమృత ఇహ భవతి, నాన్యః

పన్థా అయనాయ విద్యతే'ఇతి సర్వత్రోపనిషత్సు స ఏవామృతత్వప్రాప్తిహేతుః శ్రూయతే. సినోతేశ్చ బన్ధనార్థత్వాత్ సేతుః - అమృతస్య ప్రాపక ఇత్యర్థః. సేతురివ వా సేతుః. నద్యాదిషు సేతుర్హి కూలస్య ప్రతిలమ్భకః. సంసారార్ణవపారభూతస్యామృతస్యైష ప్రతిలమ్భక ఇత్యర్థః. ఆత్మశబ్దశ్చ నిరుపాధికః పరస్మిన్ బ్రహ్మణి ముఖ్యవృత్తః. ఆప్నోతీతి హ్యాత్మా; స్వేతరసమస్తస్య నియన్తృత్వేన వ్యాప్తిస్తస్యైవ సంభవతి. అతస్సోఽపి తస్యైవ శబ్దః. 'యస్సర్వజ్ఞస్సర్వవిది'త్యాదయశ్చోపరితనాః పరస్యైవ బ్రహ్మణశ్శబ్దాః. నాడ్యాధారత్వం తస్యాపి సంభవతి 'సన్తతం సిరాభిస్తు లమ్బత్యా కోశసన్నిభమ్' ఇత్యారభ్య, 'తస్యాశ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః' ఇతి శ్రవణాత్. 'బహుధా జాయమానః' ఇత్యపి పరస్మిన్ బ్రహ్మణి సఙ్గచ్ఛతే. 'అజాయమానో బహుధా విజాయతే' 'తస్య ధీరాః పరిజానన్తి యోనిమ్' ఇతి దేవాదీనాం సమాశ్రయణీయత్వాయ తత్తజ్జాతీయరూపసంస్థానగుణకర్మసమన్వితః స్వకీయం స్వభావమజహదేవ స్వేచ్ఛయా బహుధా విజాయతే పరః పురుష ఇత్యభిధానాత్. స్మృతిరపి 'అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపి సన్ । ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా ॥' ఇతి. మనఃప్రభృతిజీవోపకరణాధారత్వం చ సర్వాధారస్య పరస్యైవోపపద్యతే ॥ 1 ॥

సిద్ధాంతము- పైవాక్యమున ద్యావాపృథివ్యాదులకాధారభూతుడుగ చెప్పబడినవాడు పరమాత్మయే. ఏలనన, నిచ్చట బ్రహ్మమునుగూర్చి మాత్రమే తెల్పునట్టి శబ్దముగలదు. 'అమృతస్యైష సేతుః' అనుశబ్దము మోక్షమును గల్గజేయువాడని తెల్పుచున్నది. 'తమేవం విద్వానమృత ఇహ భవతి నాన్యః పన్థా అయనాయ విద్యతే' పరబ్రహ్మము నిట్లుపాసించువాడు జన్మమరణాదిరూపమగు సంసారమునుండి విముక్తుడగుచున్నాడు. అందులకై వేరొకమార్గము లేదని చెప్పియున్నట్లు ఉపనిషత్తులయందెల్లడలను పరబ్రహ్మమేగదా అమృతత్వమనబడు మోక్షమును గల్గజేయువాడుగ వినబడుచున్నాడు. పైశ్రుతియందలి 'సేతుః' అనుశబ్దము బంధించుట అను నర్థము గలది. ఏలనన, ఇది 'సినోతి' ధాతువునుండి పుట్టినది. అందుచే దీనికి బంధించునదని యర్థము. అనగా అమృతత్వమును గల్గజేయునదనుట. అథవా సేతువనగా వంతెనయని అర్థము. ఇచట వంతెనవంటివాడని అర్థము. నదులు మొదలగువానిపై నుండువంతెన ఆవలి ఒడ్డునకు పోవుటకు సాధనమైనట్లు ఇట చెప్పబడిన పరబ్రహ్మమున్ను సంసారసముద్రమున కవ్వలనుండు అమృతత్వమనబడు మోక్షప్రాప్తికి సాధనభూతుడనుట. మరియు నీ పైవాక్యమున వాడబడిన ఆత్మశబ్దము వేరొక నిమిత్తమును గోరకయే పరమాత్మను తెల్పునది. ఏలనన, 'ఆప్నోతీత్యాత్మా' = వ్యాపించునది ఆత్మయను శాబ్దోత్పత్తినిబట్టి తక్కిన పదార్థములన్నిటికిని నియామకుడగుటచే నన్నింటను వ్యాపించియుండుట అతనికే సంభవము. కావున ఆత్మశబ్దమున్ను పరమాత్మనే తెల్పునది. మరియు, నీ శ్రుతియందు 'యస్సర్వజ్ఞస్సర్వవిత్' అనుచోటనుండు 'సర్వజ్ఞః', 'సర్వవిత్' శబ్దములు పరమాత్మనే తెల్పును. నాడుల కాధారముగ నుండుట పరమాత్మకే సంభవము. ఏలనన, 'సంతతం శిలాభిస్తు లంబత్యా కోశసన్నిభమ్' (తై.నా.13) కమలముకుళమువంటి హృదయకమలము నాడులతో చుట్టబడి వ్రేలాడుచున్నది అనువాక్యము మొదలుకొని 'తస్యాశ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః' హృదయకమలమునందలి అగ్నిశిఖయొక్క మధ్యను పరమాత్మగలడను వాక్యమువరకును పరమాత్మనాడులమధ్య నుండుటచే వానితో సంబంధము పరమాత్మకు కలదని తైత్తిరీయులు చదువుచున్నారు. బహుధా విజాయమానః = అనేకవిధములుగ బుట్టుచుండువాడనుటయు పరమాత్మకే పొసగును. ఏలనన, 'అజాయమానో బహుధా విజాయతే తస్య ధీరాః పరిజానన్తి యోనిమ్' అనుశ్రుతివాక్యము కర్మవశమున బుట్టనివాడై స్వేచ్ఛచే అనేకవిధములుగ పుట్టువాడని అతని స్వరూపమును జ్ఞానులు తెల్సుకొనుచున్నారు. దేవమనుష్యాదులు తననాశ్రయించి ఉజ్జీవించుటకై వారివారి జాతులతోను, ఆకారములతోను, గుణములతోను, కర్మములతోను గూడియున్నవాడై తనయొక్క స్వభావమును విడువకయే పరమపురుషుడు తనయొక్క ఇచ్ఛచే నానావిధములుగ పుట్టుచున్నాడని తెల్పుచున్నది. స్మృతులందును 'అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపి సన్। ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా॥' (భ.గీ.4-6) ఓ

అర్జునా! నేను కర్మవశమున బుట్టకున్నను, సర్వేశ్వరస్వభావములగు అపహతపాప్మత్వము మొదలగు గుణములను విడువకయే శుద్ధసత్త్వస్వభావమగు రూపము (విగ్రహము)నే దేవమనుష్యాదులతో సమానమగు ఆకారముగల దానినిగ జేసి నా సంకల్పముచే నాయా రూపముగలవాడనై పుట్టుచున్నానని చెప్పబడెను.

మనస్సు మొదలగు జీవోపకరణములకు ఆధారమగుటయును సర్వమునకు ఆధారభూతుడగు సర్వేశ్వరునికే సంభవము.

ఇతశ్చ పరమపురుషః --

అవ:- ఈ హేతువులచే- పరమపురుషుడు

67. ముక్తోపసృప్యవ్యపదేశాచ్చ 1-3-2

టీ:-ముక్తోపసృప్యవ్యపదేశాత్ చ= ముక్తులచే పొందబడువాడుగ చెప్పియున్నందున.

తా:- ద్యులోకాదులకాధారభూతుడుగ చెప్పబడినవాడు ముక్తులచే బొందబడువాడుగ శ్రుతులయందు చెప్పబడి యున్నందున నతడు పరమాత్మయే.

అయం ద్యుపృథివ్యాద్యాయతనభూతః పురుషః సంసారబన్ధాన్ముక్తైరపి ప్రాప్యతయా వ్యపదిశ్యతే, 'యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తారమీశం పురుషం బ్రహ్మయోనిమ్ । తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనః పరమం సామ్యముపైతి ॥', 'యథా నద్యస్స్యన్దమానాస్సముద్రే అస్తం గచ్ఛన్తి నామరూపే విహాయ। తథా విద్వాన్నామరూపాద్విముక్తః పరాత్పరం పురుషముపైతి దివ్యమ్ ॥' ఇతి. సంసారబన్ధనాద్విముక్తా ఏవ హి విధూతపుణ్యపాపా నిరఞ్జనా నామరూపాభ్యాం వినిర్ముక్తాశ్చ. పుణ్యపాపనిబన్ధనాచిత్సంసర్గప్రయుక్తనామరూపభాక్త్వమేవ హి సంసారః. అతో విధూతపుణ్యపాపైర్నిరఞ్జనైః ప్రకృతిసంసర్గరహితైః పరేణ బ్రహ్మణా పరమం సామ్యమాపన్నైః ప్రాప్యతయా నిర్దిష్టో ద్యుపృథివ్యాద్యాయతనభూతః పురుషః పరం బ్రహ్మైవ ॥ 2 ॥

ద్యులోకపృథివ్యాదులకాధారభూతుడగు నీ పురుషుడు సంసారబంధమునుండి విముక్తులైనవారిచేతనున్ను పొందబడువాడుగ చెప్పబడుచున్నాడు. అదెట్లనిన, ఆథర్వణికులు 'యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తారమీశం పురుషం బ్రహ్మయోనిమ్। తథా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరంజనః పరమం సామ్యముపైతి॥' (ము.3-1-3) కర్తయును, స్వర్ణవర్ణుడును, పరిపాలకుడును, బ్రహ్మణ్ణమును గల్గజేసినవాడునగు పరమపురుషుని ఎప్పుడు ఉపాసకుడు సాక్షాత్కరించుచున్నాడో అపుడీతడు పుణ్యపాపముల బోగొట్టుకొని ప్రకృతిసంబంధములేనివాడై పరమపురుషునితో పరమసామ్యమును పొందుచున్నాడనియు, 'యదా నద్యస్స్యందమానాః సముద్రేఽస్తం గచ్ఛంతి నామరూపే విహాయ। తదా విద్వాన్ నామరూపాద్విముక్తః పరాత్పరం పురుషముపైతి దివ్యమ్॥' (ము.3-2-8) సముద్రమున ప్రవహించునదులు నామరూపములను వదలి సముద్రమువలెనగునట్లు బ్రహ్మోపాసకుడును నామ రూపములు విడిచి పరాత్పరుని పొందుచున్నాడని చదువుచున్నారు. సంసారబంధములేనివారేగదా పుణ్యపాపముల వీడి, ప్రకృతిసంబంధములేనివారై నామరూపములవిడిచి విముక్తిని పొందినవారు. పుణ్యపాపముల నిమిత్తమున నచేతనపదార్థములతో సంబంధించియుండుటయేగదా సంసారమనబడును. కావున పుణ్యపాపముల వీడి అందుచే ప్రకృతిసంబంధములేనివారై పరబ్రహ్మముతో పరమసామ్యమును బొందినవారలకు ప్రాప్యముగ కన్పించువాడును ద్యుభ్వాద్యాధారభూతుడునగు పురుషుడు పరబ్రహ్మమే.

పరబ్రహ్మసాధారణశబ్దాదిభిః పరమేవ బ్రహ్మేతి ప్రసాధ్య, ప్రత్యగాత్మాసాధారణశబ్దాభావాచ్చాయం పర ఏవేత్యాహ --

అవ:- శ్రుతియందు పరబ్రహ్మమునుమాత్రము తెల్పునట్టి శబ్దములుండుటచే వైశ్వానరుడు పరబ్రహ్మమేయని నిరూపించి,అపై జీవునిమాత్రము తెల్పునట్టిశబ్దములచట లేకపోవుటచే నితడు పరబ్రహ్మమేయని తెల్పుచున్నారు.

68. నానుమానమతచ్ఛబ్దాత్ప్రాణభృచ్చ. 1-3-3.

టీ:-అతచ్ఛబ్దాత్=ప్రకృతినిగాని, జీవునిగాని, తెల్పునట్టిశబ్దమెద్దియు ప్రకరణమునలేనందున నిచట ప్రతిపాదింపబడు

నది, అనుమానమ్= ప్రకృతియు, ప్రాణభృచ్చ= జీవుడును, న= కాదు.
తా:- ప్రకృతినిగాని జీవునిగాని తెల్పునట్టి శబ్దము ప్రకరణమందెచ్చటను లేనందున, నిచట ప్రతిపాదింపబడునది ప్రకృతిగాని, జీవుడుగాని కాదు.

యథాస్మిన్ ప్రకరణే ప్రతిపాదకశబ్దాభావాత్ ప్రధానం న ప్రతిపాద్యమ్; ఏవం ప్రాణభృదపీత్యర్థః. అనుమీయతే ఇత్యనుమానం పరోక్తం ప్రధానముచ్యతే. అనుమానప్రమితత్వాదానుమానమితి వా. అతచ్ఛబ్దాత్ -తద్వాచిశబ్దాభావాదిత్యర్థః ॥ 'అర్థాభావే యదవ్యయమి'త్యవ్యయీభావః ॥ 3 ॥

ఈప్రకరణమున ప్రకృతినితెల్పునట్టి శబ్దమేదియును లేనందున, నిచట ప్రతిపాదింపబడునది ప్రకృతికానట్లు జీవుడును గాడు. సూత్రమునందలి అనుమానశబ్దము'అనుమీయత ఇత్యనుమానమ్' అనుమానింపబడునది అను శబ్దోత్పత్తినిబట్టి సాంఖ్యస్మృతిప్రోక్తమగు ప్రధానమునుతెల్పునది. అథవా 'అనుమానప్రమితత్వాదనుమానమ్' అనుమానప్రమాణముచే గన్పెట్టబడునదను శబ్దవ్యుత్పత్తినైనను గొనవచ్చును. 'అతచ్ఛబ్దాత్' అనగా వానిదెల్పు శబ్దములులేనందుననని అర్థము. 'అర్థాభావే యదవ్యయమ్' అను వ్యాకరణవాక్యముప్రకారము ఇచట అవ్యయీభావ సమాసము.

ఇతశ్చాయం న ప్రత్యగాత్మా --
అవ:- ఈ క్రింద తెల్పిన హేతువులచే వైశ్వానరుడు జీవుడుకాడు.

69. భేదవ్యపదేశాత్. 1-3-4.

టీ:-భేదవ్యపదేశాత్=భేదము చెప్పియుండుటవలన,
తా:-భేదము చెప్పియుండుటవలనను వైశ్వానరుడు జీవుడుకాడు.

'సమానే వృక్షే పురుషో నిమగ్నోఽనీశయా శోచతి ముహ్యమానః। జుష్టం యదా పశ్యత్యన్యమీశమస్య మహిమానమితి వీతశోకః ॥' ఇత్యాదిభిర్జీవాద్విలక్షణత్వేనాయం వ్యపదిశ్యతే। అనీశయా భోగ్యభూతయా ప్రకృత్యా ముహ్యమానశ్శోచతి జీవః. అయం యదా స్వస్మాదన్యం సర్వస్యేశం ప్రీయమాణమ్, అస్య ఈశ్వరస్య మహిమానం చ నిఖిలజగన్నియమనరూపం పశ్యతి; తదా వీతశోకో భవతి ॥ 4 ॥

'సమానే వృక్షే పురుషో నిమగ్నోఽనీశయా శోచతి ముహ్యమానః. జుష్టం యదా పశ్యత్యన్యమీశమస్య మహిమానమితి వీతశోకః॥' (శ్వే.4-7) ఇత్యాది శ్రుతులందు జీవాత్మ పరమాత్మకంటెను వేరైనవాడుగ చెప్పబడు చున్నాడు. ఈ పైశ్రుతియర్థమేమన జీవుడు ప్రకృతిచే అజ్ఞానమును బొందింపబడినవాడై దుఃఖించుచున్నాడు. ఎపుడీతడు తనకంటె వేరైన వాడును ప్రేమింపబడినవాడునగు పరమాత్మనున్ను జగన్నియమనరూపమగు అతని మహిమను కనుగొనుచున్నాడో అప్పుడీతడు దుఃఖములు పోయినవాడగుచున్నాడు.

70. ప్రకరణాత్. 1-3-5.

టీ:-ప్రకరణాత్=ప్రకరణమునుబట్టియు.
తా:-ప్రకరణమునుబట్టియు నట్లే తెలియుచున్నది.

ప్రకరణం చేదం పరస్య బ్రహ్మణ ఇతి 'అదృశ్యత్వాదిగుణకో ధర్మోక్తేః' ఇత్యత్రైవ ప్రదర్శితమ్. నాడీసమ్బన్ధబహుధా జాయమానత్వమనఃప్రాణాధారత్వైశ్చ ప్రకరణవిచ్ఛేదాశఙ్కామాత్రమత్ర పర్యహార్షి ॥ 5 ॥

ఇది పరమాత్మనుగూర్చి తెలియునట్టి ప్రకరణమని 'అదృశ్యత్వాదిగుణకో ధర్మోక్తేః' (బ్ర.సూ.1-2-22) అను సూత్రమున చెప్పబడెను. ఐనను నాడులతో సంబంధించియుండుట బహువిధములుగ పుట్టుట, మనఃప్రాణముల కాధారమగుట మొదలగునవి యిచట చెప్పబడుటచే నిది పరమాత్మనుగూర్చిన ప్రకరణము కాదేమోయను సంశయము మాత్రము ఈసూత్రమున పరిహరింపబడుచున్నది.

71. స్థిత్యదనాభ్యాం చ. 1-3-6.

టీ:-స్థిత్యదనాభ్యాం చ=ఉనికియును భక్షణమున్ను చెప్పియుండుటచే జీవుడు ద్యుభ్వాద్యాయతనుడుకాడు.

తా:-సర్వాయతనవస్తువును తటస్తునిగను, జీవుని కర్మఫలభోక్తగను శ్రుతియందు వర్ణించియుండుటచే జీవుడు ద్యులోకాదుల కాధారభూతుడుకాడు.

'ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే। తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యోఽభి చాకశీతి ।।' ఇత్యేకస్య కర్మఫలాదనమ్, అన్యస్య చ కర్మఫలమనశ్నత ఏవ దీప్యమానతయా శరీరాన్తఃస్థితిమాత్రం ప్రతిపాద్యతే. తత్ర కర్మఫలమనశ్నన్ దీప్యమాన ఏవ సర్వజ్ఞోఽమృతసేతుస్సర్వాత్మా ద్యుభ్వాద్యాయతనం భవితుమర్హతి, న పునః కర్మఫలమదన్ శోచన్ ప్రత్యగాత్మా. అతో ద్యుభ్వాద్యాయతనం పరమాత్మేతి సిద్ధమ్ ।। 6 ।। (ఇతి ద్యుభ్వాద్యధికరణమ్, 1.)

'ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే। తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్యన శ్నన్నన్యోఽభిచాకశీతి ।।' (శ్వే.4-6) ఎప్పుడును కలిసియుండువారును స్నేహితులునగు రెండు పక్షులు (జీవ పరమాత్మలు) ఒకే వృక్షమున (శరీరమున) నుండువారు. వారిద్దరిలో, ఒకటి (జీవాత్మ) రుచియగు (కర్మ) ఫలమును అనుభవించుచున్నది. రెండవది (పరమాత్మ) దానిననుభవింపక అంతటను ప్రకాశించుచున్నది, అను శ్రుతివాక్యము జీవాత్మ కర్మఫలము ననుభవించునదియేయనియు, పరమాత్మ ప్రకాశించునదై శరీరమునమాత్ర ముండునదియని ప్రతిపాదించుచున్నది. వారిలో కర్మఫలముననుభవింపక ప్రకాశించువాడే సర్వజ్ఞుడును, అమృతత్వమును కల్గజేయువాడును, అన్నిటిలోనంతరాత్మగా నుండువాడును, ద్యుభ్వాదులకాధారభూతుడును అగునేకాని, కర్మఫలమనుభవించుచు దుఃఖితుడగు జీవుడు కాజాలడు. కావున ద్యులోకాదులకాధారభూతుడుగ శ్రుతియందు జెప్పబడినవాడు పరమాత్మయేయని సిద్ధము. (ద్యుభ్వాద్యధికరణము ముగిసెను.)

19. భూమాధికరణమ్. 1-3-2

72. భూమా సమ్ప్రసాదాదధ్యుపదేశాత్. 1-3-7.

టీ:-సమ్ప్రసాదాత్=జీవునికంటె, అధ్యుపదేశాత్=అధికుడుగ చెప్పబడుటవలన, భూమా=శ్రుతియందు భూమాయని చెప్పబడు పదార్థము పరబ్రహ్మమే.

తా:-భూమాయనబడువాడు జీవునికంటె నధికుడుగ జెప్పబడుటచే నతడు పరబ్రహ్మమే.

ఇదమామనన్తి చ్ఛన్దోగాః 'యత్ర నాన్యత్ పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి స భూమా, అథ యత్రాన్యత్ పశ్యత్యన్యచ్ఛృణోత్యన్యద్విజానాతి తదల్పమ్' ఇతి అత్రాయం భూమశబ్దో భావప్రత్యయాన్తో వ్యుత్పాద్యతే. తథా హి పృథ్వాదిషు బహుశబ్దః పఠ్యతే. తతః 'పృథ్వాదిభ్య ఇమనిజ్వా' ఇతి ఇమనిచ్ప్రత్యయే కృతే 'బహోర్లోపో భూ చ బహోః' ఇతి ప్రకృతిప్రత్యయయోర్వికారే భూమేతి భవతి. భూమా బహుత్వమిత్యర్థః. అత్ర చాయం బహుశబ్దో వైపుల్యవాచీ, న సఙ్ఖ్యావాచీ, 'యత్రాన్యత్పశ్యతి ... తదల్పమి'త్యల్పప్రతియోగిత్వశ్రవణాత్. అల్పశబ్దనిర్దిష్టధర్మిప్రతియోగిప్రతిపాదన పరత్వాదేవ ధర్మిపరశ్చ నిశ్చీయతే; న ధర్మమాత్రపరః. తదేవం భూమేతి విపుల ఇత్యర్థః. వైపుల్యవిశేష్యశ్చేహాత్మేత్యవగతః 'తరతి శోకమాత్మవిదితి ప్రక్రమ్య భూమవిజ్ఞానముపదిశ్య, 'ఆత్మైవేదం సర్వమితి తస్యైవోపసంహారాత్. అత్ర సంశయ్యతే - కిమయం భూమగుణవిశిష్టః ప్రత్యగాత్మా ఉత పరమాత్మేతి.

ఛందోగులు, 'యత్ర నాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి స భూమా, అథ యత్రాన్యతత్ పశ్యత్యన్యచ్ఛృణోత్యన్యద్విజానాతి తదల్పమ్' (ఛా.7-24-1) దేనిననుభవించునపుడు వేరొకదానిని తెల్సికొనడో, వినడో, చూడడో, అది భూమా; దేనిననుభవించునపుడు వేరొక దానిని తెల్సికొనుచున్నాడో, వినుచున్నాడో, చూచుచున్నాడో, అది అల్పమని చదువుచున్నారు. పైశ్రుతియందు భూమాశబ్దము భావప్రత్యయాన్తము. ఎట్లన, వ్యాకరణమున పృథ్వాదిగణమున బహుశబ్దము పఠింపబడుచున్నది. ఆబహుశబ్దమునకావల 'పృథ్వాదిభ్య

ఇమనిజ్వా' అను సూత్రప్రకారము 'ఇమనిచ్' ప్రత్యయమును బెట్టుకొనగ, 'బహోర్లోపో భూ చ బహోః' (పాణిని. 6-4-1) బహు అనునది లోపించి దానిచోట భూఅనునది వచ్చును, అనుసూత్రముప్రకారము బహుశబ్దస్థానమున భూఅనునది వచ్చుటచే భూమా అనుశబ్దము ఉత్పన్నమగుచున్నది. 'భూమా' అనగా బహుత్వమని అర్థము. ఇట బహుశబ్దము వైపుల్యమును తెల్పునదేగాని సంఖ్యను తెల్పునదికాదు. అది యెట్లుతెలియుననగ, 'యత్రాన్యత్పశ్యతి తదల్పం' దేనిననుభవించుచు వేరొకదానిని తెల్సుకొనుచున్నాడో అది అల్పము (స్వల్పము) అను తర్వాతి భాగమున పూర్వభాగమున చెప్పబడిన బహుత్వమునకు ప్రతిభటమైనది అల్పమని చెప్పబడుచున్నందున అట్లు తెలియుచున్నది. పూర్వము చెప్పబడిన బహుత్వము ఇటచెప్పబడిన స్వల్పమైనదానికి ప్రతిభటమైనదిగ చెప్పబడుటచే నదియొక ధర్మిని (వస్తువును) తెల్పునదిగ తెలియవచ్చుచున్నది. కావున భూమశబ్దమొక ధర్మమును తెల్పునదిగాక విపుల(విశాల) మైనదని యర్థము.

అట్లు విపులమైనవాడు ఈతావున నాత్మగా తెలియవచ్చుచున్నాడు. అదెట్లన, ఛందోగులు 'తరతి శోకమాత్మవిత్' (ఛా. 7-1-3) ఆత్మనుపాసించువాడు సంసారదుఃఖము నతిక్రమించుచున్నాడను వాక్యమున ఆత్మనుగూర్చి చెప్పుటకారంభించి భూమయనబడుదానిని గూర్చి జ్ఞానము నుపదేశించి, 'ఆత్మైవేదం సర్వమ్' (ఛా. 7-1-5) ఇదంతయును ఆత్మయే అనువాక్యమున ఆత్మోపదేశముతో ముగించియున్నారు. ఇటనొక సంశయము కల్గుచున్నది.

సంశయము-ఇట భూమా యనబడువాడు జీవాత్మయా? పరమాత్మయా?

కిం యుక్తమ్? ప్రత్యగాత్మేతి. కుతః? 'శ్రుతం హ్యేవ మే భగవద్దృశేభ్యస్తరతి శోకమాత్మవిది' త్యాత్మజిజ్ఞాసయోపసేదుషే నారదాయ నామాదిప్రాణపర్యన్తేషూపాయతయోపదిష్టేషు 'అస్తి భగవో నామ్నో భూయః', 'అస్తి భగవో వాచో భూయః' ఇత్యాదయః ప్రశ్నాః 'వాగ్వావ నామ్నో భూయసీ', 'మనో వావ వాచో భూయః' ఇత్యాదీని చ ప్రతివచనాని ప్రాణాత్ ప్రాచీనేషు దృశ్యన్తే; ప్రాణే తు న పశ్యామః. అతః ప్రాణపర్యన్త ఏవాయమాత్మోపదేశ ఇతి ప్రతీయతే. తేనేహ ప్రాణశబ్దనిర్దిష్టః ప్రాణసహచారీ ప్రత్యగాత్మైవ; న వాయువిశేషమాత్రమ్. 'ప్రాణో హ పితా ప్రాణో మాతా' ఇత్యాదయశ్చ ప్రాణస్య చేతనతామవగమయన్తి. 'పితృహా ... మాతృహా' ఇత్యాదినా సప్రాణేషు పితృప్రభృతిషూపమర్దకారిణి హింసకత్వనిమిత్తోపక్రోశవచనాత్తేష్వేవ విగతప్రాణేష్వత్యన్తోపమర్దకారిణ్యప్యుప క్రోశాభావవచనాచ్చ హింసాయోగ్యశ్చేతన ఏవ ప్రాణశబ్దనిర్దిష్టః. అప్రాణేషు స్థావరేష్వపి చేతనేషూపమర్దభావాభావయోః హింసాతదభావదర్శనాదయం హింసాయోగ్యతయా నిర్దిష్టః ప్రాణః ప్రత్యగాత్మైవేతి నిశ్చీయతే. అత ఏవ చ అరనాభిదృష్టాన్తా ద్యుపన్యాసేన ప్రాణశబ్దనిర్దిష్టః పర ఇతి న భ్రమితవ్యమ్, పరస్య హింసాప్రసఙ్గాభావాత్, జీవాదితరస్య తద్భోగ్యభోగోపకరణ భూతస్య కృత్స్నస్యాచిద్వస్తునో జీవాయత్తస్థితిత్వేన ప్రత్యగాత్మన్యేవారనాభిదృష్టాన్తోపపత్తేశ్చ.

పూర్వపక్షము- ఇట భూమాయనబడువాడు జీవాత్మయనుట యుక్తము. అదెట్లనిన, 'శ్రుతం హ్యేవ మే భగవద్దృశేభ్య స్తరతి శోకమాత్మవిత్' ఆత్మనుపాసించువాడు సంసారదుఃఖము నతిక్రమించుచున్నాడన్నట్లు నారదుడు ఆత్మను తెలియగోరి, యందులకై సనత్కుమారునిజేరి అడుగగా, సనత్కుమారుడు నామముమొదలు ప్రాణమువరకును శ్రుతియందు చెప్పబడిన వస్తువుల నుపాసింపుమని యుపదేశింపగా, నారదుడు 'అస్తి భగవో నామ్నో భూయః' స్వామీ! నామముకంటె గొప్పదేదైన గలదా? 'అస్తి భగవో వాచో భూయః' వాక్కుకంటె గొప్పదేదైన కలదా? అని యిట్లు ప్రశ్నించెను. సనత్కుమారుడును 'వాగ్వావ నామ్నో భూయసీ' నామముకంటె వాక్కు గొప్పది. 'మనో వావ వాచో భూయసీ' మనస్సు వాక్కుకంటె గొప్పది. అనియిట్లు సమాధానము ఇచ్చియుండుటచే, ప్రాణముకంటెను పూర్వము చెప్పబడిన వాటినిగూర్చి ప్రశ్న-ప్రతివచనములు కన్పడుచున్నవి. ప్రాణమును జెప్పిన తర్వాత మఱిదేనిని చెప్పియుండలేదు. దీనినిబట్టి ప్రాణమువరకే ఆత్మోపదేశము చేయబడెనని తెలియుచున్నది. కావున నిచట ప్రాణశబ్దవాచ్యుడు ప్రాణముతోగూడ శరీరమునందుండెడి జీవుడే. అట్లు జీవుడుగా తెలియవచ్చు ప్రాణమొక

వాయువు. 'ప్రాణో హ పితా ప్రాణో హ మాతా' ప్రాణము తండ్రి, ప్రాణము తల్లి అనువాక్యమువలన ప్రాణమునకు చైతన్యమున్నట్లు తెలియుచున్నది. మరియు ప్రాణవంతులగు మాతాపితృల విషయమై శ్రమను కల్గించువానిని మాతృపితృఘాతకుడని హింసకునిగా తలచి నిందించుటచేతను, వారికే ప్రాణములేనపుడు ఎంతశ్రమపెట్టినను అట్టివానిని హింసకునిగ తలచి నిందించకపోవుటవలనను ప్రాణమనగా హింసింపతగినవాడగు చేతనుడేయని తెలియుచున్నది. ప్రాణము లేనట్టివియు, చేతనములగు స్థావరపదార్థములకు శ్రమకల్గించుటను హింసగను, కల్గించకుండుట హింసకానట్లును కన్పించుటచే హింసింపదగినట్టిదిగ చెప్పబడిన ప్రాణము జీవుడేయని నిశ్చయము. [నిందించుట,నిందించకుండుటలు పంచప్రాణములుగలవారగుటనుబట్టియు లేనివారగుటనుబట్టియే గాని, సజీవులు నిర్జీవులగుటను బట్టికాదు. ఇట ప్రాణమనగా ప్రాణాపానాదిపంచప్రాణముల వ్యాపారమేగాని అది జీవుడు కాదనగా, వృక్షాదులు చేతనములు (జీవముకలవి.) ఐనను వాటియందు పంచప్రాణ వ్యాపారములేదు. కావున వీటికి అపాయము కల్గించుట హింసగను లేకుండుట హింసింపకుండుటగను నెన్నబడుచున్నది. ఉదా:-చెట్టును గొడ్డలితో నరకుట హింసగను, నరకకుండుట హింసకాకుండుటగను నెన్నబడుచున్నది. ఓషధి వనస్పతులు జీవముగలవిగను 'ఓషధివనస్పతయో యచ్చ కించిత్ ప్రాణభృత్ స ఆత్మా సమావిస్తరాం వేద' అనియు 'శరీరజైః కర్మదోషైః యాతి స్థావరతాం నరః' అనియు నిట్టి శ్రుతిస్మృతులవలన తెలియుచున్నది.] కావుననే బండికుండఆకులు ఉదాహరణముగ చెప్పుటచే నిట చెప్పబడినవాడు పరమాత్మయని భ్రమింపతగదు. పరమాత్మయెడల హింసప్రసక్తియే లేనందున జీవునికంటెను వేరైనదియు, జీవునికి భోగ్యమును వాని భోగమునకు సాధనమగు అచేతనపదార్థజాతమంతయు జీవాధీనముగ నుండుటచే బండికుండ ఆకులు దృష్టాంతము జీవుని విషయముగను సంభవమగుటచే.

అయమేవ చ ప్రాణశబ్దనిర్దిష్టో భూమా; 'అస్తి భగవః ప్రాణాద్భూయః' ఇతి ప్రశ్నస్య 'అదో వావ ప్రాణాద్భూయః' ఇతి ప్రతివచనస్య చాభావాద్భూమసంశబ్దనాత్ ప్రాక్ ప్రాణప్రకరణస్యావిచ్ఛేదాత్. కిఞ్చ ప్రాణవేదినోఽతివాదిత్వముక్త్వా తమేవ 'ఏష తు వా అతివదతీ'తి ప్రత్యభిజ్ఞాప్య, 'యస్సత్యేనాతివదతీ'తి తస్య సత్యవదనం ప్రాణోపాసనాఙ్గతయోపదిశ్య, ఉపాదేయస్య సత్యవదనస్య శేషితయా పూర్వనిర్దిష్టప్రాణయాథాత్మ్య విజ్ఞానం 'యదా వై విజానాత్యథ సత్యం వదతీ'త్యుపదిశ్య తత్సిద్ధ్యర్థం చ మననశ్రద్ధానిష్ఠాప్రయత్నానుపదిశ్య తదారమ్భాయ చ ప్రాప్యభూతప్రాణశబ్దనిర్దిష్టప్రత్యగాత్మస్వరూపస్య సుఖరూపతా జ్ఞానముపదిశ్య, తస్య చ సుఖస్య విపులతా 'భూమాత్వేవ విజిజ్ఞాసితవ్యః' ఇత్యుపదిశ్యతే. తదేవం ప్రత్యగాత్మన ఏవావిద్యావియుక్తం రూపం విపులసుఖమిత్యుపదిష్టమితి 'తరతి శోకమాత్మవిది'త్యుపక్రమావిరోధశ్చ. అతో భూమగుణవిశిష్టః ప్రత్యగాత్మా. యత ఏవం భూమగుణవిశిష్టః ప్రత్యగాత్మా, అత ఏవాహమర్థే ప్రత్యగాత్మని 'అహమేవాధస్తాదహముపరిష్టా'దిత్యారభ్య, 'అహమేవేదం సర్వ'మితి ప్రత్యగాత్మనో వైభవముపదిశతి. ఏవం ప్రత్యగాత్మత్వే నిశ్చితే సతి తదనుగుణతయా వాక్యశేషో నేతవ్య ఇతి.

ఈజీవుడు ప్రాణమని చెప్పబడు భూమ యని తెలియుచున్నది. మరియు శ్రుతియందు ప్రాణముకంటెను గొప్పదెద్దియైన కలదా? అనుటగాని ఇది ప్రాణము కంటెను గొప్పదని బదులుచెప్పుటగాని కన్పడదు. ఇందుచే భూమను చెప్పుటకు ముందుగ ప్రాణమునుగూర్చిన ప్రకరణమునకు విచ్ఛిత్తిలేదు. మరియు ప్రాణోపాసకుని అతివాదిగ చెప్పి 'ఏష తు వా అతివదతి' అనుచోట అట్టి ప్రాణోపాసకునే అతివాదిగ గుర్తింపజేసి, 'యస్సత్యేనాతి వదతి' అనుచోట సత్యవచనమును ప్రాణోపాసనమున కంగముగ నుపదేశించి, ఉపాదేయమగు సత్యవచనమున కంగిగను పూర్వము చెప్పిన ప్రాణయాథాత్మ్య జ్ఞానమును 'యదా వై విజానాత్యథ సత్యం వదతి' అనువాక్యమున ఉపదేశించి దానికల్గజేయునట్టి ప్రయత్నములగు మనన, శ్రద్ధా, నిష్ఠల నుపదేశించి దానినారంభించుటకై ప్రాప్యభూతుడును, ప్రాణమనబడువాడునగు జీవునియొక్క స్వభావమును సుఖరూపమైనదిగ తెల్పుకొనినదని ఉపదేశించి అట్టి సుఖమువిపులమైనదని 'భూమా త్వేవ విజిజ్ఞాసితవ్యం' అను వాక్యమున ఉపదేశింపబడుచున్నది.

ఇట్లు జీవునియొక్కయే అవిద్యాయుక్తమగురూపము విపులమైన సుఖముకలదని ఉపదేశింపబడెను. కావున, 'తరతి శోకమాత్మవిత్' ఆత్మనెఱిగినవాడు దుఃఖమునునతిక్రమించుచున్నాడనెడి ఆరంభవాక్యముతో విరోధములేదు. ఈపైన గన్పఱచినహేతువులనుబట్టి ఇట భూమ అనబడు గుణముతో కూడియుండువాఁడుగ చెప్పబడినవాడు జీవుడేయని తెలియుచున్నది.

కావుననే 'అహం' నేను అని వ్యవహరింపబడు జీవాత్మనుగూర్చి 'అహమేవాధస్తాదహ ఉపరిష్టాత్' (ఛా.7-25-1) నేనే క్రిందగను నేనేమీదుగను ఉన్నానను వాక్యము మొదలు 'అహమేవేదం సర్వం' (ఛా.7-7-1) నేనేఇదంతయును అను వాక్యమువరకును జీవుని యొక్క వైభవము ఉపదేశింపబడుచున్నది. ఇట్లు, భూమ యనబడువాడు జీవుడేయని నిశ్చయింపబడుటచే అందులకనుగుణముగ తక్కిన వాక్యములకర్థము చేసికొనునది.

ఏవం ప్రాప్తేఽభిధీయతే - భూమా సంప్రసాదాదధ్యుపదేశాత్. భూమగుణవిశిష్టో న ప్రత్యగాత్మా; అపి తు పరమాత్మా. కుతః? సంప్రసాదాదధ్యుపదేశాత్. సంప్రసాదః-ప్రత్యగాత్మా, 'ఏష సంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరం జ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యత'ఇత్యుపనిషత్ప్రసిద్ధేః. సంప్రసాదాత్ ప్రత్యగాత్మనోఽధికతయా భూమవిశిష్టస్య సత్యశబ్దాభిధేయస్యోప దేశాదిత్యర్థః. సత్యశబ్దాభిధేయం చ పరం బ్రహ్మ. ఏతదుక్తం భవతి - యథా నామాదిషు ప్రాణపర్యన్తేషు పూర్వపూర్వాధికతయో త్తరోత్తరాభిధానాత్ పూర్వేభ్య ఉత్తరేషామర్థాన్తరత్వమ్, ఏవం ప్రాణశబ్దనిర్దిష్టాత్ ప్రత్యగాత్మనోఽధికతయా నిర్దిష్టస్సత్యశబ్దాభిధేయ స్తస్మాదర్థాన్తరభూత ఏవ. సత్యశబ్దనిర్దిష్ట ఏవ భూమేతి, సత్యాఖ్యం పరం బ్రహ్మైవ భూమేత్యుపదిశ్యతేతితదాహ వృత్తికారః 'భూమా త్వేవే'తి భూమా బ్రహ్మ నామాదిపరంపరయా ఆత్మన ఊర్ధ్వమస్యోపదేశాదితి. ప్రాణశబ్దనిర్దిష్టాదధికతయా సత్యస్యోపదేశః కథమవగమ్యత ఇతి చేత్; 'స వా ఏష ఏవం పశ్యన్నేవం మన్వాన ఏవం విజానన్నతివాదీ భవతీ'తి ప్రాణవిదోఽతివాదిత్వముక్త్వా 'ఏష తు వా అతివదతి యస్సత్యేనాతివదతీ'తి సత్యవేదిత్వేనాతివాదినం తుశబ్దేన పూర్వస్మాదతివాదినో వ్యావర్తయతి. అత ఏవ 'ఏష తు వా అతివదతీ'త్యత్ర ప్రాణాతివాదినో న ప్రత్యభిజ్ఞా. అతోఽస్యాతివాదిత్వనిమిత్తం సత్యం పూర్వాతివాదిత్వనిమిత్తాత్ ప్రాణాదధిక మితి విజ్ఞాయతే.

సిద్ధాన్తము- భూమాయనబడుగుణములుగలవాడు జీవుడుకాడు పరమాత్మయే. సూత్రమునందలి సంప్రసాదశబ్దము నకు జీవుడని యర్థము. 'ఏష సంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభి నిష్పద్యతే' (ఛా.8-12-2) ఈజీవుడీ శరీరములోనుండి బయల్వెడలి పరంజ్యోతిస్సునుబొంది స్వస్వరూపా విర్భావముగలవాడగుచున్నాడు. ఇత్యాద్యుపనిషద్వాక్యములందు సంప్రసాదశబ్దము జీవవాచకముగ గదా ప్రయోగింపబడినది. ఈ భూమగుణవిశిష్టుడగు సత్యవాచ్యుడు జీవాత్మకంటె నధికుడుగ చెప్పబడినవాడని అర్థము. సత్యమనగా పరబ్రహ్మము. ఎట్లన, శ్రుతియందు నామము మొదలు ప్రాణమువరకు చెప్పినవానిలో ముందుచెప్పిన దానికంటెను తర్వాత చెప్పినదానిని అధికముగ చెప్పియుండుటచే వేరువేరుపదార్థమైనట్లే ఇటను ప్రాణమనబడు జీవునికంటెను అధికుడుగ చెప్పబడిన సత్యవాచ్యుడు వేరైనవాడే. ఇట్లు సత్యశబ్దవాచ్యుడును, భూమాశబ్ద వాచ్యుడును పరమాత్మయేయని ఉపదేశింపబడుచున్నాడు. కావుననే వృత్తికారులగు బోధాయనులును 'భూమా త్వేవేతి భూమా బ్రహ్మ నామాదిపరంపరయా ఆత్మన ఊర్ధ్వమస్యోపదేశాత్', ('భూమా త్వేవ' అను శ్రుతియందు భూమయనబడునది బ్రహ్మము. ఏలననగ, నామముమొదలు ఆత్మవరకును పరంపరగాచెప్పిన ఆత్మకు తర్వాత భూమను చెప్పియున్నారు.) అనువాక్యముననట్లే తెల్పియున్నారు.

ప్రాణమునకంటె సత్యము అధికమైనదిగ నెట్లు తెలియుననన్నచో, ఛందోగులు 'స వా ఏష ఏవం పశ్యన్నేవం మన్వాన ఏవం విజానన్నతివాదీ భవతి' (ఛా.7-15-4) అను వాక్యమున అతడిట్లు విని, చింతించి, సాక్షాత్కరించి అతివాదియగుచున్నాడనుటచే ప్రాణోపాసకుడతివాదియగునని తెల్పి, 'ఏష తు వా అతివదతి యస్సత్యేనాతివదతి' ఎవడు సత్యమనబడుదానిని, తక్కినవానిని మించినట్టి ఉపాస్యవస్తువునుగ తలచుచున్నాడో, వాడే అతివాది

అనువాక్యముననుండు తుశబ్దము పూర్వము చెప్పబడిన అతివాదినుండి ఇతనిని వేరుపరచుచున్నది. కనుకనే, 'ఏష తు వా అతివదతి' అనువాక్యమున చెప్పబడినవాడు ప్రాణాతివాదిగ గుర్తింపబడుచుండలేదు. కావున నితని యతివాదిత్వమునకు నిమిత్తమగు సత్యమనునది పూర్వము చెప్పబడినవాని యతివాదిత్వమునకు నిమిత్తమగు ప్రాణముకంటెను వేరైనదిగ తెలియుచున్నది.

నను చ ప్రాణవేదిన ఏవ సత్యవదనమఙ్గత్వేనోపదిష్టమ్, అతః ప్రాణప్రకరణావిచ్ఛేద ఇత్యుక్తమ్. నైతదుక్తమ్ - తుశబ్దేన హ్యతివాద్యేవాన్యః ప్రతీయతే, న తు తస్యైవాతివాదినస్సత్యవదనాఙ్గవిశిష్టతామాత్రమ్. 'ఏష తు వా అగ్నిహోత్రీ యస్సత్యం వదతీ'త్యాదిష్వగ్నిహోత్ర్యన్తరాప్రతీతేః, ప్రతీతస్యైవాగ్నిహోత్రిణస్సత్యవదనాఙ్గవిధానమితి క్లిష్టా గతిరాశ్రీయతే. అత్ర త్వతివాద్య న్తరత్వనిమిత్తం సత్యశబ్దాభిధేయం పరం బ్రహ్మ ప్రతీయతే. సత్యశబ్దశ్చ 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మే'త్యాదిషు పరస్మిన్ బ్రహ్మణి ప్రయుక్తః అతస్తన్నిష్ఠస్యాతివాదినః పూర్వస్మాదధికత్వం సంభవతీతి వాక్యస్వరససిద్ధమన్యత్వం న బాధితవ్యమ్. అతివాదిత్వం హి వస్త్వన్తరాత్ పురుషార్థతయాతిక్రాన్తస్యోపాస్య వస్తువాదిత్వమ్. నామాద్యాశాపర్యన్తో పాస్యవస్త్వతిక్రాన్తస్యోపాస్యప్రాణశబ్దనిర్దిష్ట ప్రత్యగాత్మవాదిత్వాత్ ప్రాణవిదోఽతి వాదిత్వమ్. తస్యాపి సాతిశయపురుషార్థత్వాత్ నిరతిశయపురుషార్థతయోపాస్యపరబ్రహ్మవాదిన ఏవ సాక్షాదతివాదిత్వమితి 'ఏష తు వా అతివదతి యస్సత్యేనాతివదతీ'త్యుక్తమ్. సత్యేనేతీత్థంభూతలక్షణే తృతీయా. సత్యేన పరేణ బ్రహ్మణోపాస్యత్వేనోపలక్షితో యోఽతివదతీత్యర్థః. అత ఏవైవం శిష్యః ప్రార్థయతే -'సో ఽహం భగవస్సత్యేనాతివదానీ'తి. ఆచార్యశ్చ 'సత్యం త్వేవ విజిజ్ఞాసితవ్య'మిత్యాహ. 'ఆత్మతః ప్రాణః' ఇతి చ ప్రాణశబ్దనిర్దిష్టస్యాత్మనః ఉత్పత్తిరుచ్యతే. అతః 'తరతి శోకమాత్మవిత్' ఇతి ప్రక్రాన్త ఆత్మా ప్రాణశబ్దనిర్దిష్టాదన్య ఇతి గమ్యతే.

ప్రాణోపాసకునికి సత్యవాదిత్వమంగముగ చెప్పబడినదనియు, నందుచే నింతవరకును ప్రాణప్రకరణమే అనువర్తించుచున్నదనియు పూర్వపక్షి తెల్పినదయుక్తము. ఏలనన, పైవాక్యముననుండు తుశబ్దమువలన పూర్వముచెప్పబడిన అతివాది వేరొక యతివాదిగ తెలియుచున్నాడు. ఆ యతివాదికే సత్యశబ్దమంగముగమాత్రమే సూచింపబడుటలేదు. ఏలనన, 'ఏష తు వా అగ్నిహోత్రీ యస్సత్యేనాతి వదతి' ఇట్టిచోట్ల వేరొకయగ్నిహోత్రి తెలియరానందున, ఏ యగ్నిహోత్రి తెలియవచ్చుచున్నాడో ఆ యగ్నిహోత్రికే సత్యవచనమంగముగ విధింపబడు చున్నదని కష్టమార్గమునవలంబించుచున్నాము.

ప్రకృతముననో, అతివాదివేరొకడగుటకు నిమిత్తముగ సత్యశబ్దమనబడు పరబ్రహ్మము తెలియవచ్చు చున్నది. ఏలనన, సత్యశబ్దము 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' ఇత్యాదితావుల పరబ్రహ్మమును తెల్పునదిగ ప్రయోగింపబడినది. కావుననట్టి పరబ్రహ్మమును విడుపులేక ధ్యానించునట్టి యతివాది పూర్వము చెప్పబడిన యతివాదికంటెను వేరగుట సంభవము. కావుననిట తుశబ్దస్వారస్యమునుబట్టి సిద్ధించెడి అన్యత్వము బాధింపబడదు. అతివాదిత్వమనగా, తానుపాసించునట్టి వస్తువు వేరొకదానికంటె నెక్కువ పురుషార్థభూతమగుటచే దానినిమించినదగుట ప్రాణోపాసకుడు తానుపాసించునట్టి ప్రాణమనబడు ప్రత్యగాత్మనామముమొదలు ఆశవరకును శ్రుతియందు చెప్పబడిన ఉపాస్యవస్తువులనతిక్రమించినదనుకొనినవాడుగనా, నతడు అతివాదియనబడుచున్నాడు. అట్టి ప్రత్యగాత్మయు నంతయెక్కువ పురుషార్థముగాడుగాన, నిరతిశయపురుషార్థము బ్రహ్మము అనుకొనినవాడు సాక్షాత్తుగ అతివాదియనిపించుకొనుచున్నాడని 'ఏష తు వా అతివదతి యస్సత్యేనాతివదతి' అనువాక్యము తెల్పుచున్నది. ఇచట 'సత్యేన' అనుశబ్దమునందలి తృతీయావిభక్తి 'ఇత్థంభూతలక్షణార్థమున' వచ్చినది. కావున, 'సత్యేనాతివదతి' అనగా సత్యమనబడువాడును తనకు ఉపాస్యవస్తువగు బ్రహ్మమునుబట్టి తెలియబడువాడై తాను ఉపాసించునది పురుషార్థమున తక్కినవాటినతిక్రమించినదనుకొనువాడని అర్థము. కనుకనే శిష్యుడును 'సోఽహం భగవస్సత్యేనాతివదాని' ఓ స్వామి నేను బ్రహ్మమునే తక్కినవానివతిక్రమించిన పురుషార్థముగ తలచుచున్నానని ప్రార్థించుచున్నాడు. ఆచార్యుడును, 'సత్యం త్వేవ విజిజ్ఞాసితవ్యమ్' సత్యమే యుపాసింపవలసినదనియును

ప్రత్యుత్తరమిచ్చుచున్నాడు.

'ఆత్మనః ప్రాణః' (ఛా. 7-26-1) ఆత్మనుండి ప్రాణము పుట్టుచున్నది, అను శ్రుతివాక్యమున ప్రాణమనబడు ఆత్మకు ఉత్పత్తియున్నట్లు తెలియుచున్నది. కావున 'తరతి శోకమాత్మవిత్' అను ప్రారంభవాక్యమున చెప్పబడిన ఆత్మ ప్రాణమునకంటె వేరైనదని తెలియుచున్నది.

యత్తూక్తమ్ 'అస్తి భగవః ప్రాణాద్భూయః' ఇతి ప్రశ్నస్య, 'అదో వావ ప్రాణాద్భూయః' ఇతి ప్రతివచనస్య చాదర్శనాత్ ప్రక్రాన్త ఆత్మోపదేశః ప్రాణోపదేశపర్యవసానో గమ్యత ఇతి; తదయుక్తమ్; న హి ప్రశ్నప్రతివచనాభ్యామేవార్థాన్తరత్వం గమ్యతే, ప్రమాణాన్తరేణాపి తత్సమ్భవాత్. ఉక్తం చ ప్రమాణాన్తరమ్. 'అస్తి భగవః ప్రాణాద్భూయః' ఇత్యపృచ్ఛతోఽయమభిప్రాయః. నామాదిష్వాశాపర్యన్తేష్వచేతనేషు పురుషార్థభూయస్తయా పూర్వపూర్వమతిక్రాన్తేష్వప్యుత్తరోత్తరేషూపదిష్టేషు తత్తద్వేదిన ఆచార్యేణాతివాదిత్వం నోక్తమ్, ప్రాణశబ్దనిర్దిష్టప్రత్యగాత్మయాథాత్మ్యవేదినస్తు పురుషార్థభూయస్త్వాతిశయం మన్వానేన 'స వా ఏష ఏవం పశ్యన్నేవం మన్వాన ఏవం విజానన్నతివాదీ భవతీ'తి అతిక్రాన్తవస్తువాదిత్వముక్తమ్. అతోఽత్రైవాత్మోపదేశస్సమాప్త ఇతి మత్వా శిష్యో భూయో న పప్రచ్ఛ. ఆచార్యస్త్విదమపి సాతిశయం మత్వా నిరతిశయపురుషార్థభూతం సత్యశబ్దాభిధేయం పరం బ్రహ్మ 'ఏష తు వా అతివదతి యస్సత్యేనాతివదతీ'తి స్వయమేవోపచిక్షేప. శిష్యోఽపి పరమపురుషార్థరూపే పరస్మిన్ బ్రహ్మణ్యుపక్షిప్తే తత్స్వరూప తదుపాసనయాథాత్మ్యబుభుత్సయా 'సోఽహం భగవస్సత్యేనాతివదానీ'తి ప్రార్థయామాస. తతో బ్రహ్మసాక్షాత్కార నిమిత్తాతివాదిత్వసిద్ధయే బ్రహ్మసాక్షాత్కారోపాయభూతం బ్రహ్మోపాసనమ్ 'సత్యం త్వేవ విజిజ్ఞాసితవ్య'మిత్యుపదిశ్య తదుపాయ భూతం బ్రహ్మమననమ్ 'మతిస్త్వేవ విజిజ్ఞాసితవ్యే'త్యుపదిశ్య, శ్రవణప్రతిష్ఠార్థత్వాన్మననస్య మననోపదేశేన శ్రవణమర్థసిద్ధం మత్వా శ్రవణోపాయభూతాం బ్రహ్మణి శ్రద్ధామ్ 'శ్రద్ధా త్వేవ విజిజ్ఞాసితవ్యే'త్యుపదిశ్య, తదుపాయభూతాం చ తన్నిష్ఠాం 'నిష్ఠాత్వేవ విజిజ్ఞాసితవ్యే'త్యుపదిశ్య, తదుపాయభూతాం చ తదుద్యోగప్రయత్నరూపాం కృతిమపి 'కృతిస్త్వేవ విజిజ్ఞాసితవ్యే'త్యుపదిశ్య, శ్రవణాద్యుపక్రమరూపకృతిసిద్ధయే ప్రాప్యభూతస్య సత్యశబ్దాభిహితస్య బ్రహ్మణః సుఖరూపతా జ్ఞాతవ్యేతి 'సుఖం త్వేవ విజిజ్ఞాసితవ్య'మిత్యుపదిశ్య, నిరతిశయవిపులమేవ సుఖం పరమపురుషార్థరూపం భవతీతి తస్యైవ బ్రహ్మణస్సుఖరూపస్య నిరతిశయవిపులతా జ్ఞాతవ్యేతి 'భూమా త్వేవ విజిజ్ఞాసితవ్య' ఇత్యుపదిశ్య, నిరతిశయవిపులసుఖరూపస్య బ్రహ్మణో లక్షణమిద ముచ్యతే 'యత్ర నాన్యత్ పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి స భూమా' ఇతి. అయమర్థః- అనవధికాతిశయసుఖరూపే బ్రహ్మణ్యనుభూయమానే తతోఽన్యత్ కిమపి న పశ్యత్యనుభవితా, బ్రహ్మస్వరూపతద్విభూత్యన్తర్గతత్వాచ్చ కృత్స్నస్య వస్తుజాతస్య. అత ఐశ్వర్యాపరపర్యాయవిభూతిగుణవిశిష్టం నిరతిశయసుఖరూపం బ్రహ్మానుభవన్ తద్వ్యతిరిక్తస్య వస్తునోఽభావాదేవ కిమప్యన్యన్న పశ్యతి; అనుభావ్యస్య సర్వస్య సుఖరూపత్వాదేవ దుఃఖం చ న పశ్యతి. తదేవ హి సుఖం, యదనుభూయమానం పురుషానుకూలం భవతి.

ప్రాణముకంటె గొప్పదెద్ది? యని యడుగుటకాని, ఇది ప్రాణముకంటె గొప్పదని సమాధానమిచ్చుటగాని శ్రుతియందు కన్పించకపోవుటచే ప్రారంభమున చేయబడిన ఆత్మోపదేశము ప్రాణోపదేశముతో ముగించుచున్నదని పూర్వపక్షి చెప్పినదయుక్తము. ఏలనన, ఇచట ఉత్తరప్రత్యుత్తరములనుబట్టిమాత్రమే భూమ యనబడునది జీవునికంటె వేరైనదిగ తెలియవచ్చుటలేదు. ప్రమాణాంతరమునుబట్టియును నట్లు తెలియవచ్చుట సంభవము. ప్రమాణాంతరము ముందే చెప్పబడెను. అదియెట్లన్న, శిష్యుడు ప్రాణముకంటె గొప్పదేదైనకలదా? అని అడుగకుండుటకు అభిప్రాయమేమనగా, నామముమొదలు ఆశవరకును శ్రుతియందు చెప్పబడిన అచేతన పదార్థములలో ముందుముందుచెప్పబడినవి తర్వాతచెప్పబడినవానికంటె నెక్కుడుపురుషార్థముకలవగుటచే ముందుముందుచెప్పబడినవి కొట్టుకుపోయినను, పైపైగనుపదేశించునప్పుడట్లు చెప్పబడినవాని ఉపాసించువాడు ప్రతివాదియని ఆచార్యుడు చెప్పియుండలేదు. ప్రాణమనబడుజీవుని స్వరూపమును బాగుగ తెల్సుకొనినవానికి అధికముగ పురుషార్థముకలదని తలచి 'స వా ఏష ఏవం పశ్యన్నేవం మన్వాన ఏవం విజానన్నతివాదీ భవతి' (ఛా. 7-26-16) ఇట్లు తెల్సుకొని చింతించి, సాక్షాత్కరించినవాడు అతివాదియగుచున్నాడను వాక్యమున నట్టివాడు

అతివాదియని చెప్పబడెను. శిష్యుడును ఇంతటితో ఆత్మోపదేశము ముగిసినదనుకొని మరల ప్రశ్నించకుండెను. ఆచార్యుడు దీనికంటె నెక్కుడు పురుషార్థభూతమును సత్యమగుబ్రహ్మమునే తాను స్వయముగ 'ఏష తు వా అతివదతి యస్సత్యేనాతివదతి' అని ఉపదేశించెను. ఇట్లు ఆచార్యుడు పరమపురుషార్థరూపమగు పరబ్రహ్మమును ఉపదేశింపగా శిష్యుడును అట్టి పరబ్రహ్మముయొక్క స్వరూపమును అతనినుపాసించు పద్ధతిని తెలియగోరి 'సోఽహం భగవస్సత్యేనాతివదాని' ఓపూజ్యుడా నేను సత్యమునే అన్నిటిని మించినదిగ తలచువాడనని ప్రార్థించెను. అంతట నాచార్యుడు బ్రహ్మసాక్షాత్కారమూలముగ కల్గునదగు సత్యవాదిత్వమును సిద్ధింపజేయుటకై అట్టి బ్రహ్మసాక్షాత్కారమును గల్గజేయునట్టి ఉపాయమగు బ్రహ్మోపాసనమును 'సత్యం త్వేవ విజిజ్ఞాసితవ్యం' అను వాక్యముననుపదేశించి అందులకు సాధనభూతమగు బ్రహ్మమననమును 'మతిస్త్వేవ విజిజ్ఞాసితవ్యా' అను వాక్యమున నుపదేశించి, వినినదానిని స్థిరముగ మనస్సునందు ఉంచుకొనుటకుగ మననమేర్పడినందున మననమునుపదేశించుటచే శ్రవణమునున్ను ఉపదేశించినట్లేయని తలచి, యట్టి శ్రవణమునకు ఉపాయభూతమును బ్రహ్మము విషయమైనదగు శ్రద్ధను (త్వరను) 'శ్రద్ధా త్వేవ విజిజ్ఞాసితవ్యా' అనువాక్యమున ఉపదేశించి యందులకు ఉపాయభూతమును బ్రహ్మవిషయమగు నిష్ఠను 'నిష్ఠా త్వేవ విజిజ్ఞాసితవ్యా' అనువాక్యమున ఉపదేశించి, అందులకు ఉపాయభూతమును అందువిషయమైన ఉద్యోగమగు క్రియను 'కృతిస్త్వేవ విజిజ్ఞాసితవ్యా' అనువాక్యమున ఉపదేశించి యట్టి శ్రవణాద్యనుష్ఠానమునందభిలాషను కల్గజేయుటకై ప్రాప్యభూతుడును, సత్యమనబడువాడునగు బ్రహ్మమును సుఖరూపునిగ నెఱుగవలెనని 'సుఖం త్వేవ విజిజ్ఞాసితవ్యం' అనువాక్యమున ఉపదేశించి, వైపుల్యమున నంతకుమించినదేదియును లేనిదగు సుఖమే పరమపురుషార్థమైనదగునుగాన ఆబ్రహ్మముయొక్క సుఖాకారమును అంతకుమించినదేదియునులేని వైపుల్యముగలదిగ తెల్సుకొనునదని 'భూమా త్వేవ విజిజ్ఞాసితవ్యః' అనువాక్యమునుపదేశించి అట్లు నిరతిశయవిపులసుఖరూపుడగు బ్రహ్మముయొక్క లక్షణమును 'యత్ర నాన్యత్పశ్యతి యత్ర నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి స భూమా' అను వాక్యమున నుపదేశించుచున్నాడు. పైవాక్యముయొక్క అర్థమేమనగా అనవధికాతిశయసుఖరూపుడగు బ్రహ్మము అనుభవింపబడునపుడు వానినమభవించువాడట్టి సమయమున వేరొకదానిని దేనిన్ని చూడడు. ఏలననిన, సకల వస్తుసమూహమును. బ్రహ్మస్వరూపములోను అట్టి బ్రహ్మముయొక్క విభూతిలోనున్ను అంతర్గతమైయే యున్నది. కావున నైశ్వర్యమని పిలువబడునట్టి విభూతిగుణములతో కూడియుండువాడును, నిరతిశయసుఖరూపుడగు బ్రహ్మమునమభవించుచు, బ్రహ్మమునుండి వేరు:గనుండుట ఏమియును లేకపోవుటచే నట్టి దానిని దేనినిన్నియతడు చూడడు. వాడ నుభవించునదంతయును సుఖరూపమైనదగుటచే నట్టి సమయమున నతడు దుఃఖమును తెల్సుకొనడు. అనుభవించునపుడు ఏది పురుషునికి అనుకూలముగ నుండునో, అదియేగదా సుఖమనబడునది.

నను చేదమేవ జగద్బ్రహ్మణోఽన్యతయానుభూయమానం దుఃఖరూపం పరిమితసుఖరూపం చ భవత్ కథమివ బ్రహ్మవిభూతిత్వేన తదాత్మకతయానుభూయమానం సుఖరూపమేవ భవేత్? ఉచ్యతే - కర్మవశ్యానాం క్షేత్రజ్ఞానాం బ్రహ్మణోఽన్యత్వేనానుభూయమానం కృత్స్నం జగత్తత్తత్కర్మానురూపం దుఃఖం చ పరిమితసుఖం చ భవతి. అతో బ్రహ్మణోఽన్యతయా పరిమితసుఖత్వేన దుఃఖత్వేన చ జగదనుభవస్య కర్మనిమిత్తత్వాత్ కర్మరూపావిద్యావిముక్తస్య తదేవ జగద్విభూతిగుణ విశిష్టబ్రహ్మానుభవాన్తర్గతం సుఖమేవ భవతి. యథా పిత్తోపహతేన పీయమానం పయః పిత్తతారతమ్యేనాల్పసుఖం విపరీతం చ భవతి; తదేవ పయః పిత్తానుపహతస్య సుఖాయైవ భవతి; యథైవ రాజపుత్రస్య పితుర్లీలోపకరణమతథాత్వేనానుసన్ధీయమానం ప్రియత్వమనుపగతం తథాత్వానుసన్ధానే ప్రియతమం భవతి; తథా నిరతిశయానన్దస్వరూపస్య బ్రహ్మణోఽనవధికాతిశయాసఙ్ఖ్యేయ కల్యాణగుణాకరస్య లీలోపకరణం తదాత్మకం చానుసన్ధీయమానం జగన్నిరతిశయప్రీతయే భవత్యేవ.

బ్రహ్మమునుండి వేరైనదిగ తెల్సుకొనబడినదై దుఃఖరూపముగను పరిమితసుఖరూపముగను తెలియవచ్చునట్టి ఈ జగత్తు బ్రహ్మముయొక్క విభూతియగుటచే బ్రహ్మాత్మకముగ ననుభవింపబడినది. సుఖరూప మెట్లు కాగలదని యడిగెదవేమో, చెప్పెదను. కర్మవశ్యులగు జీవులకీసకలప్రపంచమును బ్రహ్మమునుండి వేరుగ నుండునదిగ తెలియవచ్చుచున్నది. అప్పుడది వారివారి కర్మమునకు తగినట్లు దుఃఖమును, పరిమితసుఖ రూపమునగుచున్నది. కావున బ్రహ్మమునుండి వేరుగనుండునదిగననుభవింపబడునపుడు పరిమితమగు సుఖముగలదిగగాని దుఃఖరూప మైనదిగగాని అనుభవమునకువచ్చుట కర్మమూలకమగుటచేనట్టి కర్మరూపమగు అవిద్యపోయినవానికి విభూతిగుణ విశిష్టుడగు పరబ్రహ్మముతో చేరియుండునదిగ తెలియవచ్చునపుడాజగత్తు సుఖరూపమైనదగును. ఉదా:- పిత్తరోగము కలవాడుపాలు త్రాగిన రోగపు హెచ్చుతగ్గులనుబట్టి యవి వానినోటికి బొత్తిగ రుచిలేనివిగగాని లేకకొంచెము రుచిగలవిగగాని తెలియవచ్చును. ఆ పాలే పిత్తరోగములేనివాడు త్రాగినచో నవివానినోటికి తియ్యగనుండును. ఆటవస్తువులు బాలునికి తెలియరానప్పుడు అప్రియముగను తెల్సినపుడు ప్రియముగనగును. అట్లే నిరతిశయానందస్వరూపుడును అనవధికాతిశయాసంఖ్యేయకల్యాణగుణాకరుడగు బ్రహ్మముయొక్క లీలకు సాధనభూతమైనవిగను, నట్టిబ్రహ్మముచే నాత్మగనంతటను వ్యాపింపబడినదిగను తలచబడునపుడీజగత్తు సుఖమును కల్గించునదియే యగును.

అతో జగదైశ్వర్యవిశిష్టమనవధికాతిశయసుఖరూపం బ్రహ్మానుభవన్తతోఽన్యత్కిమపి న పశ్యతి; దుఃఖం చ న పశ్యతి. ఏతదేవోపపాదయతి వాక్యశేషః 'స వా ఏష ఏవం పశ్యన్నేవం మన్వాన ఏవం విజానన్నాత్మరతిరాత్మక్రీడ ఆత్మమిథున ఆత్మానన్దస్స స్వరాడ్ భవతి. తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి. అథ యేఽన్యథాతో విదురన్యరాజానస్తే క్షయ్యలోకా భవన్తి. తేషాం సర్వేషు లోకేష్వకామచారో భవతి' ఇతి. స్వరాట్ - అకర్మవశ్యః. అన్యరాజానః -కర్మవశ్యాః. తథా 'న పశ్యో మృత్యుం పశ్యతి న రోగం నోత దుఃఖతామ్. సర్వం హ పశ్యః పశ్యతి సర్వమాప్నోతి సర్వశః ॥' ఇతి చ. నిరతిశయసుఖరూపత్వం చ బ్రహ్మణః 'ఆనన్దమయోఽభ్యాసాది'త్యత్ర ప్రపఞ్చితమ్. అతః ప్రాణశబ్దనిర్దిష్టాత్ ప్రత్యగాత్మనోఽర్థాన్తరభూతస్య సత్యశబ్దాభిధేయస్య బ్రహ్మణో భూమేత్యుపదేశాత్ భూమా పరం బ్రహ్మ ॥ 7 ॥

కావున జగదైశ్వర్యవిశిష్టుడును, అనవధికాతిశయసుఖరూపుడునునగు బ్రహ్మమునమభవించునపుడట్టివాడు తక్కినవేనినిన్ని చూడడు. అపుడతడు దుఃఖమునుభవించడు. 'స వా ఏష ఏవం పశ్యన్నేవం మన్వానః ఏవం విజానన్నాత్మరతిరాత్మక్రీడః ఆత్మమిథున ఆత్మానన్దః స స్వరాడ్భవతి తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి యేఽన్యథాఽతో విదురన్యరాజానస్తే క్షయ్యలోకా భవంతి తేషాం సర్వేషు లోకేష్వకామచారో భవతి' (ఛా.7-25-2) ఇట్లు చూచుచు; తలచుచు, సాక్షాత్కరించుచునుండువాడు పరమాత్మయే. సుఖముగలవాడు, క్రీడగలవాడు, మిథునమగువాడు, కర్మవశ్యతలేనివాడు, సర్వలోకములను స్వేచ్ఛాసంచారము గలవాడును పరమాత్మయే. ఎవ్వరు దీనికి విరుద్ధముగ తెల్సికొందురో వారు కర్మవశ్యులగుదురు. వారు నశించునట్టి లోకములను పొందుదురు. వారికి అన్నిలోకముల లోను స్వేచ్ఛాసంచారము లేదు, అను తర్వాతివాక్యము నీ పైన కన్పఱచిన అభిప్రాయమునే ఉపపాదించుచున్నది. ఈ పై శ్రుతియందు 'స్వరాట్' అనుశబ్దమునకు కర్మవశ్యతలేని వాడని అర్థము. 'అన్యరాజానః' అనుశబ్దమునకు కర్మవశ్యులని అర్థము. అట్లు 'న పశ్యో మృత్యుం పశ్యతి న రోగం నోత దుఃఖతామ్' (ఛా.7-26-2) పరబ్రహ్మము ననుభవించువాడు అవిద్యను, రోగమును దుఃఖమును ననుభవించడు. అట్టివాడు, సర్వమును సాక్షాత్కరించుచున్నాడు, సర్వమును సర్వత్ర పొందుచున్నాడను శ్రుతివాక్యమున్ను తెల్పుచున్నది. బ్రహ్మము నిరతిశయసుఖరూపమని 'ఆనన్దమయోఽభ్యాసాత్' (బ్ర.సూ. 1-1-12) అనుసూత్రమున విస్తృతముగ చెప్పబడెను. కావున ప్రాణమనబడు జీవునికంటెను వేరైనవాడును, సత్యమనబడు పరబ్రహ్మమే భూమయని ఉపదేశించియుండుటచే, నిటభూమయనగా పరబ్రహ్మమని సిద్ధము.

73. ధర్మోపపత్తేశ్చ 1-3-8

టీ:- ధర్మోపపత్తేశ్చ= ధర్మములుండుట సంభవమగుటవలనను.

తా:- భూమయనబడు వానియందుండునవిగ శ్రుతియందు చెప్పబడిన ధర్మములు పరమాత్మకే యుండునవగుటచే భూమయనగా పరమాత్మయే.

అస్య భూమ్నో యే ధర్మా అమ్నాయన్తే; తేऽపి పరస్మిన్నేవోపపద్యన్తే. 'ఏతదమృత'మితి స్వాభావికమమృతత్వమ్, 'స్వే మహిమ్ని'త్యనన్యాధారత్వమ్, 'స ఏవాధస్తాది'త్యాది, 'స ఏవేదం సర్వమితి సర్వాత్మకత్వమ్, 'ఆత్మతః ప్రాణః' ఇత్యాదిప్రాణ ప్రభృతిసర్వస్యోత్పాదకత్వమిత్యాదయో హి ధర్మాః పరమాత్మన ఏవ. యత్తు 'అహమేవాధస్తా'దిత్యాదినా సర్వాత్మకత్వముపదిష్టమ్, తద్భూమవిశిష్టస్య బ్రహ్మణోऽహఙ్గ్రహేణోపాసనముపదిశ్యతే . 'అథాతోऽహఙ్కారాదేశః' ఇత్యహఙ్గ్రహోపదేశోపక్రమాత్. అహమర్థస్య ప్రత్యగాత్మనోऽపి హ్యాత్మా పరమాత్మేత్యన్తర్యామిబ్రాహ్మణాదిషూక్తమ్. అతః ప్రత్యగర్థస్య పరమాత్మపర్యవసానాదహంశబ్దోऽపి పరమాత్మపర్యవసాయీతి ప్రత్యగాత్మశరీరకత్వేన పరమాత్మానుసన్ధానార్థోऽయమహఙ్గ్రహోపదేశః. పరమాత్మనః సర్వశరీరతయా సర్వాత్మత్వాత్ ప్రత్యగాత్మనో ऽప్యాత్మా పరమాత్మా. తదేవ 'అథాత ఆత్మాదేశ' ఇత్యాదినా 'ఆత్మైవేదం సర్వ'మిత్యన్తేనోచ్యతే. ఏతదేవోపపాదయితుం ప్రత్యగాత్మనోऽప్యాత్మభూతాత్ పరమాత్మనస్సర్వస్యోత్పత్తిరుచ్యతే. 'తస్య హ వా ఏతస్యైవం పశ్యత ఏవం మన్వానస్యైవం విజానత ఆత్మనః ప్రాణ ఆత్మ నః ఆకాశ' ఇత్యాదినా. ఉపాసకస్యాన్తర్యామితయావస్థితాత్ పరమాత్మనస్సర్వస్యోత్పత్తిరిత్యర్థః. అతః పరమాత్మనః ప్రత్యగాత్మశరీరత్వజ్ఞానప్రతిష్ఠార్థమహఙ్గ్రహోపాసనం కర్తవ్యమ్. తస్మాద్భూమవిశిష్టః పరమాత్మేతి సిద్ధమ్ ॥ 8 ॥ (ఇతి భూమాధికరణమ్, 2.)

భూమయందు ఏధర్మములు చెప్పబడెనోయవి పరమాత్మయందేయుండుట సంభవము. ఎట్లన., 'ఏతదమృతమ్' (ఛా.7-24-1) ఇది అమృతము, అనుశ్రుతియందు చెప్పబడిన అనన్యాధారత్వమును, 'స ఏవాధస్తాత్' (ఛా.7-25-1) అతడే క్రిందయుండువాడనియు, 'స ఏవేదం సర్వమ్' అతడే ఇదంతయునుఅనియు ఈ శ్రుతివాక్యముల చెప్పబడిన సర్వాత్మకత్వమును, 'ఆత్మనః ప్రాణః' (ఛా.7-26-1) ఆత్మనుండి ప్రాణము పుట్టుచున్నది ఇట్టి శ్రుతియందు చెప్పినట్లు ప్రాణాదిసర్వపదార్థములకును ఉత్పాదకుడగుటయు, నిట్టిధర్మములు పరమాత్మకేకలవు. 'అహమేవాధస్తాత్' నేనేక్రిందుగనుండువాడనను శ్రుతివాక్యమున యేసర్వాత్మకత్వమునుగూర్చి ఉపదేశముకలదో అది భూమావిశిష్టుడగు పరమాత్మను 'నేను' అనుభావనతో నుపాసించునదనెడియుపదేశము. కనుకనే 'అథాతోऽహఙ్కారాదేశః'(ఛా.7-25-1)అను ఉపక్రమవాక్యమున 'అహమ్' నేను అనుభావనతో నుపాసించు నదని ఉపదేశింపబడును. 'అహమ్' అనబడు ప్రత్యగాత్మకును ఆత్మగ పరమాత్మ అంతర్యామిబ్రాహ్మణాదుల చెప్పబడెను. ప్రత్యగర్థము (లోననుండునది) పరమాత్మవరకు చెల్లునదిగాన 'అహమ్' అనువ్యవహారమున్ను పరమాత్మవరకును చెల్లును. అందుచే ప్రత్యగాత్మను శరీరముగగల పరమాత్మను అనుసంధించుటకై ఇట 'అహమ్' అనుభావన ఉపదేశింపబడెను. పరమాత్మ సర్వపదార్థములను శరీరముగ గల్గియుండువాడగుటచే నతడు ప్రత్యగాత్మకును ఆత్మయైనవాడు, ఈ విషయమే 'అథాత ఆత్మోపదేశః' (ఛా.7-25-1) అనుఛాందోగ్యవాక్యమున మొదలిడి 'ఆత్మైవేదం సర్వమ్' అనువాక్యమువరకును చెప్పబడినది. ఈవిషయమునే నిరూపించుటకుగ ప్రత్యగాత్మకును ఆత్మయగు పరమాత్మనుండి సర్వమును పుట్టుచున్నదని 'తస్య హ వా ఏతస్యైవం పశ్యత ఏవం మన్వానస్యైవ. విజానత ఆత్మనః ప్రాణ ఆత్మన ఆకాశః' ఇత్యాదిశ్రుతివాక్యమున చెప్పబడెను. ఉపాసకునిలో నంతర్యామిగనుండు పరమాత్మనుండి సర్వమును ఉత్పన్నమగుచున్నదని ఈపైశ్రుత్యర్థము. కావున పరమాత్మ ప్రత్యగాత్మను శరీరముగ గల్గియుండువాడనెడి జ్ఞానము నిశ్చితముగ నుండుటకై 'అహమ్' నేను అనెడి భావనతో పరమాత్మ నుపాసించునది. పైనతెల్పినహేతువులచే భూమవిశిష్టుడగువాడు పరమాత్మయని సిద్ధము. (భూమాధి కరణము ముగిసెను.-2)

20. అక్షరాధికరణమ్ 1-3-3

74. అక్షరమంబరాన్తధృతేః 1-3-9

టీ:- అక్షరమ్= అక్షరశబ్దవాచ్యుడు, బ్రహ్మము. ఏలననగ, అంబరాన్తధృతేః= అవ్యాకృతమగు ఆకాశమునకాధార భూతుడుగ శ్రుతియందు చెప్పబడుటవలన.

తా:- సూక్ష్మాకాశమునకాధారముగ చెప్పబడుటచే నక్షరమనబడువాడు పరమాత్మయని తెలియుచున్నది.

వాజసనేయినో గార్గిప్రశ్నే సమామనన్తి 'సహోవాచైతద్వై తదక్షరం గార్గి బ్రాహ్మణా అభివదన్తి అస్థూలమనణ్వ హ్రస్వమదీర్ఘమలోహితమస్నేహమచ్ఛాయమ్' ఇత్యాది. తత్ర సంశయః -కిమేతదక్షరం ప్రధానం జీవో వా, ఉత పరమాత్మా ఇతి. కిం యుక్తమ్? ప్రధానమితి. కుతః? 'అక్షరాత్ పరతః పరః' ఇత్యాదిష్వక్షరశబ్దస్య ప్రధానే ప్రయోగదర్శనాత్ అస్థూలత్వాదీనాం చ తత్ర సమన్వయాత్. 'యయా తదక్షరమధిగమ్యతే'ఇత్యాదిషు పరస్మిన్నప్యక్షరశబ్దో దృశ్యత ఇతి చేన్న; ప్రమాణాన్తరప్రసిద్ధ శ్రుతిప్రసిద్ధయోః ప్రమాణాన్తరప్రసిద్ధస్య ప్రథమప్రతీతేః. ప్రతీతపరిగ్రహే విరోధాభావాత్. కిం చ 'యదూర్ధ్వం గార్గి దివో, యదర్వాక్ పృథివ్యాః' ఇత్యారభ్య సర్వస్య కాలత్రితయవర్తినః కారణభూతాకాశాధారత్వే ప్రతిపాదితే 'కస్మిన్ను ఖల్వాకాశ ఓతశ్చ ప్రోతశ్చే'త్యాకాశస్యాపి కారణం తదాధారభూతం కిమితి పృష్టే ప్రత్యుచ్యమానమక్షరం సర్వవికారకారణతయా తదాధారభూతం ప్రమాణాన్తరప్రసిద్ధం ప్రధానమితి ప్రతీయతే. అతోఽక్షరం ప్రధానమ్.

'కస్మిన్న ఖల్వాకాశ ఓతశ్చ ప్రోతశ్చ' (బృ.5-8-8)దేనియందాకాశము పడుగు,పేకగ ప్రతిష్ఠితమై యున్నదని గార్గి యడుగగ, 'స హోవాచైతద్వై తదక్షరం గార్గి బ్రాహ్మణా అభివదంతి అస్థూలమణన్వహ్రస్వ మదీర్ఘమలోహితమ స్నేహమచ్ఛాయమ్' (బృ. 5-8-8) ఓ గార్గీ! ఏది స్థూలము అణువుకానిదో, హ్రస్వము దీర్ఘముకానిదో, వర్ణము,ఛాయలేనిదో దానినే ఆకాశము పడుగు,పేకగ ప్రతిష్ఠితమైయుండునట్టి అక్షరముగను బ్రాహ్మణులు చెప్పుచున్నారని వాజసనేయులు చదువుచున్నారు. ఇట నొకసంశయము గల్గుచున్నది.

సంశయము- ఇట నక్షరమని చెప్పినది ప్రకృతియా జీవుడా కాక పరమాత్మయా?

పూర్వపక్షము- ఇట అక్షరమని చెప్పినది ప్రకృతియనుట యుక్తము. ఏలనన, 'అక్షరాత్పరతః పరః' (ము. 2-1-2) వికారజాతముకంటె వేరైనదగు ప్రకృతికంటె వేరైనవాడు, ఇట్టిచోట్ల అక్షరశబ్దము ప్రకృతిపరముగ ప్రయోగింప బడినది. మరియు, నిచట పేర్కొనబడిన అస్థూలత్వాదులను ప్రకృతివిషయమున నన్వయించుకొనవచ్చును'యయా తదక్షరమధిగమ్యతే' (ము.1-5) ఏవిద్యచే అక్షరమనబడు పరబ్రహ్మము తెలియవచ్చుచున్నదో ఇత్యాదుల అక్షరశబ్దమునకు పరమాత్మవాచకముగ ప్రయోగము గన్పడుచున్నదందురేమో, అట్లుచెప్పరాదు. ఏలనన, ప్రమాణాంతరమునుండి తెలియవచ్చునదియు శ్రుతిప్రమాణము నుండి తెలియవచ్చునదియు, ఈ రెంటిలో ప్రమాణాంతరమునుండి తెలియవచ్చునదియేగదా మొదటమనకు తెలివచ్చును. ఏది తెలియవచ్చున్నదో, దాని గ్రహించుటచే దోషమేమున్నది? మరియు యాజ్ఞ్యవల్క్యుడు 'యదూర్ధ్వం గార్గి దివో యదర్వాక్పృథివ్యాః' అని మొదలిడి త్రికాలములందు నుండునట్టిదియు, సర్వమునకును కారణభూతమగు ఆకాశమే యాధారమని ప్రతిపాదింపగ 'కస్మిన్ను ఖల్వాకాశ ఓతశ్చ ప్రోతశ్చ' ఆకాశము దేనియందు పడుగు,పేకలుగ ప్రతిష్ఠితమై యున్నదను వాక్యమున నట్టి ఆకాశమునకును కారణభూతమైనదియును దానికాధారభూతమైనదియు నెద్ది? అని గార్గి యడుగగ, ప్రత్యుత్తరముగ చెప్పబడుఅక్షరమనబడునది సర్వవికారములకును కారణభూతమగుటచే సర్వమున కాధారభూతమును ప్రమాణాంతరములచే తెలియవచ్చునది ప్రకృతిగావున నిటఅక్షరమనగా ప్రకృతియని సిద్ధము.

ఇతి ప్రాప్తే ఉచ్యతే - అక్షరమమ్బరాన్తధృతేః. అక్షరం - పరం బ్రహ్మ, కుతః? అమ్బరాన్తధృతేః; అమ్బరస్య ఆకాశస్య అన్తఃపారభూతమ్ అవ్యాకృతమమ్బరాన్తః; తస్య ధృతేః - తదాధారతయా అస్యాక్షరస్యోపదేశాదితి యావత్. అయమర్థః - 'కస్మిన్ను

ఖల్వాకాశ ఓతశ్చ ప్రోతశ్చే'త్యత్రాకాశశబ్దనిర్దిష్టం న వాయుమదమ్బరమ్, అపి తు తత్పారభూతమవ్యాకృతమ్, అతస్తస్యావ్యాకృత స్యాప్యాధారత్వేనోచ్యమానమక్షరం నావ్యాకృతం భవితుమర్హతీతి. నన్వాకాశశబ్దనిర్దిష్టో న వాయుమానితి కథమవగమ్యతే? ఉచ్యతే - 'యదూర్ధ్వం గార్గి దివో యదర్వాక్ పృథివ్యా యదన్తరా ద్యావాపృథివీ ఇమే యద్భూతం చ భవచ్చ భవిష్యచ్చే'త్యాచక్షతే. 'ఆకాశ ఏవ తదోతం చ ప్రోతం చ' ఇత్యుక్తే త్రైకాల్యవర్తినో వికారజాతస్యాధారతయా నిర్దిష్ట ఆకాశో న వాయుమదాకాశో భవితుమర్హతి, తస్యాపి వికారాన్తర్గతత్వాత్. అతోఽత్రాకాశశబ్ద నిర్దిష్టం భూతసూక్ష్మమితి ప్రతీయతే. తతస్తస్యాపి భూతసూక్ష్మస్యాధారభూతం కిమితి పృచ్ఛ్యతే, 'కస్మిన్ను ఖల్వాకాశ ఓతశ్చ ప్రోతశ్చేతి' అతస్తదాధారతయా నిర్దిశ్యమానమక్షరం న ప్రధానం భవితుమర్హతి ।

సిద్ధాంతము- ఇట అక్షరమనబడునది పరబ్రహ్మము. ఏలనన, ఈ అక్షరమనబడునది అవ్యాకృతమగు నాకాశమున కాధరముగ నుపదేశింపబడెను. దీనియర్థమేమన, 'కస్మిన్నుఖల్వాకాశ ఓతశ్చ ప్రోతశ్చ' ఆకాశము దేనియందు పడుగు,పేకలుగ ప్రతిష్ఠితమైనది?అనుచోట, చెప్పబడిన ఆకాశము వాయువుతో కల్సియుండు (త్రివృత్కృతమగు) నాకాశముగాదు. దానికిని సారభూతమును అవ్యాకృతమునైనది. కావుననట్టి అవ్యాకృతమగుదానికి నాధారభూతముగ చెప్పబడు నట్టి అక్షరమనబడునదియు నవ్యాకృతమే కాజాలదనుట. ఇట చెప్పబడినయాకాశము వాయువంతము (త్రివృత్కృతము) కాదని యెట్లు తెలియుననన్నచో, 'యదూర్ధ్వం గార్గి దివో, యదర్వాక్పృథివ్యా యదన్తరా ద్యావాపృథివీ ఇమే యద్భూతం చ భవచ్చ భవిష్యచ్చేత్యాచక్షతే ఆకాశ ఏవ తదోతం చ' ఓ గార్గీ ఏది అంతరిక్షమునకు పైగనున్నదో, ఏది భూమివైపుననున్నదో, ఏది పృథివ్యంతరిక్షములకు మధ్యననున్నదో, మరియు వేటిని త్రికాలములనున్నట్లు చెప్పుచున్నారో ఇవన్నియును దేనియందు పడుగు,పేకలుగ ప్రతిష్ఠితములో అది ఆకాశమని చెప్పినపుడు త్రికాలములందలి వికారజాతమున కాధారభూతమైనదిగ జూపింపబడినది వాయుయుక్తమగు నాకాశము కాజాలదు. ఏలనన, నట్టి వాయుయుక్తమగు ఆకాశము వికారాన్తర్గమేగదా. కావున, నిట ఆకాశమని చెప్పబడినది భూతసూక్ష్మముగ(సూక్ష్మాకాశముగ) తెలియవచ్చుచున్నది.కావుననట్టి సూక్ష్మాకాశమునకు నాధారభూతమైనదెద్దియని 'కస్మిన్ను ఖల్వాకాశ ఓతశ్చ ప్రోతశ్చ' అనువాక్యమున నడుగబడెను. పైనతెల్పిన హేతువులచే నిటనట్టి సూక్ష్మాకాశమునకు నాధారభూతముగ చెప్పబడిన అక్షరమన బడునది ప్రధానమనబడు ప్రకృతి గాదు.

యత్తు శ్రుతిప్రసిద్ధాత్ ప్రమాణాన్తరప్రసిద్ధం ప్రథమం ప్రతీయత ఇతి, తన్న; అక్షరశబ్దస్యావయవశక్త్యా స్వార్థప్రతిపాదనే ప్రమాణాన్తరానపేక్షణాత్; సమ్బన్ధగ్రహణదశాయామర్థస్వరూపం యేన ప్రమాణేనావగమ్యతే, న తత్ప్రతిపాదనదశాయా మపేక్షణీయమ్ ॥ 9 ॥

శ్రుతిప్రమాణముచే తెలియుటకంటెను తక్కిన ప్రమాణములచే తెలియునది ముందుగ మనస్సునకు వచ్చునదని పూర్వపక్షి చేయువాదమయుక్తము. ఏలనన, అక్షరశబ్దము 'న క్షరతీత్యక్షరమ్' నశింపనిది అక్షరము. అవయవశక్తిచే తన యర్థమును ప్రతిపాదింపబోవునపుడది వేరొక ప్రమాణసహాయము నపేక్షించదు, ఒక శబ్దముచే తెల్పబడు వస్తువును తెల్సికొనుటకునే ప్రమాణము కావలెనో, అది ఆ శబ్దమావస్తువును తెల్పునపు డక్కరలేదు.

ఏవం తర్హ్యక్షరశబ్దనిర్దిష్టో జీవోఽస్తు, తస్య భూతసూక్ష్మపర్యన్తస్య కృత్స్నస్యాచిద్వస్తున ఆధారత్వోపపత్తేః అస్థూలత్వాద్యుచ్యమానవిశేషణోపపత్తేశ్చ 'అవ్యక్తమక్షరే లీయతే', 'యస్యావ్యక్తం శరీరమ్', 'యస్యాక్షరం శరీరమ్', 'క్షరస్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర ఉచ్యతే'ఇత్యాదిషు ప్రత్యగాత్మన్యపి అక్షరశబ్దప్రయోగదర్శనాత్ ఇత్యత్రోత్తరమ్. --

అవ:- జీవుడును, సూక్ష్మభూతములవరకుండు నీ సమస్తప్రపంచమునకును ఆధారభూతుడగుట సంభవమగుటచే నిట చెప్పబడు అస్థూలత్వాదులతనియందుండుటచే నక్షరుడు జీవుడగుట యుక్తము. మరియు, 'అవ్యక్తమక్షరే లీయతే' (సుబా. 27) ప్రకృతి జీవునితో కల్సుకొనుచున్న దనియు,'యస్యావ్యక్తం శరీరం యస్యాక్షరం శరీరమ్' (సుబా.7) యెవనికి ప్రకృతి శరీరమో, ఎవనికి జీవుడు శరీరమో అనియు, 'క్షరస్సర్వాణి భూతాని కూటస్థోఽక్షర

ఉచ్యతే' (భ.గీ.15-16) సమస్తభూతములు క్షరమనబడుచున్నది. జీవుడు అక్షరమనబడువాడనియు నిట్టిచోట్ల అక్షరశబ్దము జీవుని తెల్పునదిగ ప్రయోగింపబడినది ఇట్లు శంకింపగా దానిని పరిహరించుటకై-

75. సా చ ప్రశాసనాత్ 1-3-10

టీ:- సా చ=సూక్ష్మాకాశమును ధరించియుండుటనునది, ప్రశాసనాత్= సకలమును నియమించుటవలన అక్షరునికే కలదు.

తా:- సూక్ష్మాకాశమును ధరించియుండుట సకలభూతములను నియమించుటవలన అక్షరునికే కలదు.

సా చామ్బరాన్తధృతిరస్యాక్షరస్య ప్రశాసనాదేవ భవతీత్యుపదిశ్యతే. 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచన్ద్రమసౌ విధృతౌ తిష్ఠతః, ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి ద్యావాపృథివ్యౌ విధృతే తిష్ఠతః, ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి నిమేషా ముహూర్తా అహోరాత్రాణ్యర్ధమాసా మాసా ఋతవస్సంవత్సరా ఇతి విధృతాస్తిష్ఠన్తి' ఇత్యాదినా. ప్రశాసనమ్, ప్రకృష్టం శాసనమ్. న చేదృశం స్వశాసనాధీనసర్వవస్తువిధరణం బద్ధముక్తోభయావస్థస్యాపి ప్రత్యగాత్మనస్సంభవతి. అతః పురుషోత్తమ ఏవ ప్రశాస్త్రక్షరమ్ ॥ 10 ॥

అక్షరుడు సకలమును నియమించువాడగుటచేతనే సూక్ష్మాకాశమును ధరించియుండుట ఇతనికి గలదని శ్రుతులు చెప్పుచున్నవి. ఎట్లన వాజసనేయులు, 'ఏతస్య వా అక్షరస్య ప్రకాశనే గార్గి సూర్యాచంద్రమసౌ విధృతౌ తిష్ఠతః ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి ద్యావాపృథివ్యౌ విధృతే తిష్టతః ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి నిమేషా ముహూర్తా అహోరాత్రాన్యర్ధమాసా మాసా ఋతవస్సంవత్సరా ఇతి విధృతాస్తిష్ఠన్తి' (బృ.5-8-9) ఇత్యాదివాక్యమున ఓ గార్గీ! యీ అక్షరునియొక్క ఆజ్ఞవలన సూర్యచంద్రులు తమతమస్థానములను వదలక యున్నారు. ఈ అక్షరుని ఆజ్ఞవలననే ద్యావాపృథువులు నిలిచియున్నవి. ఈ అక్షరుని ఆజ్ఞవలననే నిమిషములును, ముహూర్తములును, దివారాత్రులును, పక్షములును, మాసములును, ఋతువులును, సంవత్సరములును నిలిచియున్నవని చెప్పియున్నారు. సూత్రమునందు 'ప్రశాసన' శబ్దమునకు ప్రకృష్టమైన శాసనమని అర్థము. ఇట్లు తన శాసనమునకు లోబడిన సకలవస్తువులను ధరించియుండుట బద్ధముక్తులగు జీవులవలన సంభవముగాదు. కావున నక్షరుడని చెప్పబడినది పురుషోత్తముడే.

76. అన్యభావవ్యావృత్తేశ్చ. 1-3-11

టీ:- (అస్య=ఈఅక్షరుడు) అన్యభావవ్యావృత్తేశ్చ=పరమపురుషునికంటే వేరైనదగుట శ్రుతియందు వ్యావర్తించి యుండుట వలన,

తా:- ఈ అక్షరుడు పరమపురుషునికంటె వేరుగాడని శ్రుతియందు చెప్పబడియుండుటచే నిట యక్షరుడు పరమపురుషుడేయని తెలియుచున్నది.

అన్యభావః - అన్యత్వమ్, ప్రధానాదిభావః అస్యాక్షరస్య పరమపురుషాదన్యత్వం వాక్యశేషే వ్యావర్త్యతే 'తద్వా ఏతదక్షరం గార్గ్యదృష్టం ద్రష్ట్రశ్రుతం శ్రోత్రమతం మన్త్రవిజ్ఞాతం విజ్ఞాతృ నాన్యదతోఽస్తి ద్రష్టృ, నాన్యదతోఽస్తి శ్రోతృ, నాన్యదతోఽస్తి మన్తృ, నాన్యదతోఽస్తి విజ్ఞాతృ, ఏతస్మిన్ను ఖల్వక్షరే గార్గ్యాకాశ ఓతశ్చ ప్రోతశ్చే'తి. అత్ర ద్రష్టృత్వ శ్రోతృత్వాద్యుపదేశాదస్యాక్షరస్యాచేతనభూతప్రధానభావో వ్యావర్త్యతే. సర్వైరదృష్టస్యైవ సతస్సర్వస్య ద్రష్టృత్వాద్యుపదేశాచ్చ ప్రత్యగాత్మభావో వ్యావర్త్యతే. అత ఇయమన్యభావవ్యావృత్తిరస్యాక్షరస్య పరమపురుషతాం ద్రఢయతి ।

సూత్రమునందలి 'అన్యభావ' శబ్దమునకు వేరైనదగుటయనగా ప్రకృతియనిఅర్థము. ఈ అక్షరమనబడునది పరమపురుషునికంటె వేరొక ప్రధానముగాదని వాక్యశేషము తెల్పుచున్నది. ఎట్లన,'తద్వా ఏతదక్షరం గార్గ్యదృష్టం ద్రష్టశ్రుతం శ్రోత్రమతం మన్త్రవిజ్ఞాతం విజ్ఞాతృనాన్యదతో ఽస్తి ద్రష్టృనాన్యదతోఽస్తి శ్రోతృనాన్యదతోఽస్తి మన్తృనాన్యదతోఽస్తి విజ్ఞాతృ ఏతస్మిన్ను ఖల్వక్షరే గార్గ్యాకాశ ఓతశ్చ' (బృ.5-8-11) అనువాక్యశేషమున ఓ గార్గి! ఈ

అక్షరముచూడబడునది చూచునదిగాదు, వినునది వినబడునది, చింతింపబడునది చింతించునదికాదు, తెలియబడునది తెల్పుకొనునదికాదు. అట్లే దీనికంటె వేరొకటి వినునది చింతించునది తెలిసికొనునది లేదు. ఓ గార్గీ! దీనియందే ఆకాశము పడుగు పేకగ ప్రతిష్ఠితమైయున్నదని తెల్పుచున్నది. ఈపైవాక్యమున అక్షరమన బడుదానికి ద్రష్టృత్వము, శ్రోతృత్వము (చూచుట,వినుట) మొదలగునవికలవని ఉపదేశించుటచే నివి అచేతనమగు ప్రకృతికంటె వేరైనదిగ చేయబడుచున్నది. యోగులందరును నట్లు కంటికి కన్పించని వస్తువే సర్వమును సాక్షాత్కరించినదనుటచే నట్టివస్తువు జీవునినుంచి వేరగుచున్నది. ఇట్లు వేరొకదానినుండి వేరుపరచుట ఈ అక్షరమనబడు పరబ్రహ్మమనెడి విషయమును ధృవపఱచుచున్నది.

ఏవం వాన్యభావవ్యావృత్తిః - అన్యస్య సద్భావవ్యావృత్తిరన్యభావవ్యావృత్తిః. యత్రైతదక్షరమన్యైరదృష్టం సదన్యేషాం ద్రష్టృ చ సత్త్వవ్యతిరిక్తస్య సమస్తస్యాధారభూతమ్, ఏవమనేనాదృష్టమేతస్య ద్రష్టృ చ సదేతస్యాధారభూతమన్యన్నాస్తీతి వదన్ 'నాన్యదతోఽస్తి ద్రష్టృ'త్యాదివాక్యశేషోఽన్యస్య సద్భావం వ్యావర్తయన్నస్యాక్షరస్య ప్రధానభావం ప్రత్యగాత్మభావం చ ప్రతిషేధతి.

అట్లుగాక ఇచట అన్యభావవ్యావృత్తియనగా వేరొకదాని యునికిని నిషేధించుట యనియు ననవచ్చును. ఎట్లన, నీయక్షరమనబడునది తక్కినవానిచే చూడబడనిదై అన్నిటినిచూచుచు తనకంటెవేరగు సకలపదార్థము లకును ఆధారభూతమైనది వేరొకటిలేదని చెప్పుచు,'నాన్యదతోఽస్తి ద్రష్టృ' ఇత్యాదివాక్యశేషము వేరొకదానియునికిని నిషేధించుచు, అక్షరమనబడునది ప్రకృతియగుటనున్ను, జీవులగుటనున్ను నిషేధించుచున్నది.

కిం చ 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి దదతో మనుష్యాః ప్రశంసన్తి యజమానం దేవా దర్వీం పితరోఽన్వాయత్తా' ఇతి శ్రౌతం స్మార్తం చ యాగదానహోమాదికం సర్వం కర్మ యస్యాజ్ఞయా ప్రవర్తతే, తదక్షరం పరబ్రహ్మభూతః పురుషోత్తమ ఏవేతి విజ్ఞాయతే. అపి చ 'యో వా ఏతదక్షరం గార్గ్యవిదిత్వాస్మిల్లోకే జుహోతి యజతే తపస్తప్యతే బహూని వర్షసహస్రాణ్యన్తవదేవాస్య తద్భవతి యో వా ఏతదక్షరం గార్గ్యవిదిత్వాస్మాల్లోకాత్ప్రైతి స కృపణః, అథ య ఏతదక్షరం గార్గి విదిత్వాస్మాల్లోకాత్ప్రైతి స బ్రాహ్మణ' ఇతి యదజ్ఞానాత్సంసారప్రాప్తిర్యజ్జ్ఞానాచ్చామృతత్వప్రాప్తిః తదక్షరం పరం బ్రహ్మైవేతి సిద్ధమ్ ॥11॥ (ఇతి అక్షరాధికరణమ్, 3.)

మరియు వాజసనేయులు 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి దదతో మనుష్యాః ప్రశంసన్తి యజమానం దేవాః దర్వీం పితరోఽన్వాయత్తాః' (బృ.5-8-11) అనువాక్యమున ఓ గార్గీ! ఈ అక్షరముయొక్క ఆజ్ఞవలననే మనుష్యులు అనువశులై దాతలను కొనియాడుచున్నారు, దేవతలు అనువశులై యజ్ఞకర్తను కొనియాడుచున్నారు, పితృదేవతలు అనువశులై దర్విని కొనియాడుచున్నారనుటచే యజ్ఞదానహోమాది రూపమగు శ్రౌతస్మార్తకర్మమంతయు నెవ్వనియాజ్ఞచే ప్రవర్తించుచున్నదో ఆ యక్షరుడు పరబ్రహ్మమగు పురుషోత్తముడేయని తెలియుచున్నది. మరియు వీరు 'యో వా ఏతదక్షరం గార్గ్యవిదిత్వా అస్మిన్ లోకే జుహోతి తపస్తప్యతే, బహూని వర్షసహస్రాణ్యన్తవదేవాస్య తద్భవతి యో వా ఏతదక్షరం గార్గ్యవిదిత్వాస్మాల్లోకాత్ప్రైతి స కృపణః, అథ య ఏతదక్షరం గార్గి విదిత్వాస్మాల్లోకాత్ప్రైతి స బ్రాహ్మణః' (బృ.5-8-11)ఓ గార్గీ! ఈ అక్షరమనబడువానినెరుగక ఎవడు వేలకొలది సంవత్సరము లీలోకమున హోమము చేయుచున్నాడో తపస్సు చేయుచున్నాడో వాడు చేసినదంతయును నాశముగలదగును. ఓ గార్గీ! ఎవడీ అక్షరునెరుగక ఈలోకమునుండి పైకి పోవుచున్నాడో వాడు కృపణుడు. ఓ గార్గీ! ఈ అక్షరమునెరిగినవాడై యెవడు పైకి పోవుచున్నాడో వాడు బ్రాహ్మణుడని చదువుచున్నారు కావున నెవని నెరుగకపోవుటచే సంసారము ప్రాప్తించునో, మరియు నెవని నెరుగుటచే అమృతత్వమనబడు మోక్షము సంప్రాప్తించుచున్నదో అట్టి అక్షరుడు పరబ్రహ్మమేయని సిద్ధము. (అక్షరాధికరణము ముగిసెను-3)

21. ఈక్షతికర్మాధికరణమ్. 1-3-4

77. ఈక్షతికర్మవ్యపదేశాత్సః. 1-3-12.

టీ:-ఈక్షతికర్మ=ఈక్షణమునకు విషయభూతుడుగ చెప్పబడినవాడు, సః=పరమాత్మ, (ఏలనన) వ్యపదేశాత్= అట్టివాడు పరమాత్మగ శ్రుతులందు చెప్పబడుటచే.
తా:-ఈక్షణమునకు విషయభూతుడుగ చెప్పబడినవాడు పరమాత్మ. ఏలనన, నట్టివాడు పరమాత్మగ శ్రుతులందు చెప్పబడెను.

ఆథర్వణికాస్సత్యకామప్రశ్నేఽధీయతే - 'యః పునరేతం త్రిమాత్రేణోమి(త్యేతే)త్యనేనైవాక్షరేణ పరం పురుషమభిధ్యాయీత స తేజసి సూర్యే సంపన్నః, యథా పాదోదరస్త్వచా వినిర్ముచ్యతే ఏవం హ వై స పాప్మనా వినిర్ముక్తస్స సామభిరున్నీయతే బ్రహ్మలోకం స ఏతస్మాజ్జీవఘనాత్పరాత్పరం పురిశయం పురుషమీక్షత' ఇతి। అత్ర ధ్యాయతీక్షతిశబ్దావేకవిషయౌ, ధ్యానఫలత్వాదీక్షణస్య. 'యథాక్రతురస్మిల్లోకే పురుష' ఇతి న్యాయేన ధ్యానవిషయస్యైవ ప్రాప్యత్వాత్. పరం పురుషమిత్యుభయత్ర కర్మభూతస్యార్థస్య ప్రత్యభిజ్ఞానాచ్చ ।

సత్యకాముడడిగిన ప్రశ్ననుగూర్చి చెప్పునపుడు ఆథర్వణికులు 'యః పునరేతం త్రిమాత్రేణోమిత్యనేనైవాక్షరేణ పరం పురుషమభిధ్యాయీత స తేజసి సూర్యే సంపన్నో యథా పాదోదరస్త్వచా వినిర్ముచ్యతే ఏవం హైవ స పాప్మనా వినిర్ముక్తస్స సామభిరున్నీయతే బ్రహ్మలోకం స ఏతస్మాజ్జీవఘనాత్పరాత్పరం పురిశయం పురుషమీక్షతే' (ప్రశ్న.5-5) ఎవడు మూడుమాత్రలుగల ఓం అను అక్షరముతో పరమపురుషుని ధ్యానించునో, వాడు తేజోరూపుడగు సూర్యునిపొందుచున్నాడు. పాము కూసము విడుచునట్లు అతని పాపములన్నియును తొలగిపోవుచున్నవి. అతడు సామములచే బ్రహ్మలోకమునకు గొనిపోవబడుచున్నాడు. అతడిచ్చటనుండి జీవునికంటె శ్రేష్ఠుడై సర్వశరీరములలోనుండు పరమపురుషుని చూచుచున్నాడని చదువుచున్నారు. పై శ్రుతియందు ధ్యానించుచున్నాడు, చూచుచున్నాడని చెప్పుట ఒకేదానిని గూర్చియే. ఏలనన, ధ్యానించుటకేకదా చూచుట, మరియు 'యథాక్రతురస్మిన్ లోకే పురుషో భవతి' ఈలోకమున పురుషుడెట్లు ధ్యానించునో అనుశ్రుతియందు ధ్యానానుగుణముగ ఫలముండునను న్యాయముచే నేది ధ్యానింపబడుచున్నదో అదియే పొందబడునదియు. మరియునీ పై రెండుచోట్లను పరుడగు పురుషుని ధ్యానించుచు, చూచుచునున్నాడనుటచే పరుడగు పురుషుడు ధ్యానమునకు, ఈక్షణమునకు విషయభూతుడుగ పుట్టింపబడుటచే నట్లు తెలియుచున్నది.

తత్ర సంశయ్యతే - కిమిహ పరం పురుషమితి నిర్దిష్టో జీవసమష్టిరూపోఽణ్డాధిపతిశ్చతుర్ముఖః, ఉత సర్వేశ్వరః పురుషోత్తమ ఇతి? కింయుక్తమ్ ? సమష్టిక్షేత్రజ్ఞ ఇతి. కుతః? 'స యో హ వైతద్భగవన్మనుష్యేషు ప్రాయణాన్తమోఙ్కారమభిధ్యాయీత కతమం వావ స తేన లోకం జయతీ'తి ప్రక్రమ్య ఏకమాత్రం ప్రణవముపాసీనస్య మనుష్యలోకప్రాప్తిమభిధాయ, ద్విమాత్రముపాసీనస్యాన్తరిక్షలోకప్రాప్తిమభిధాయ, త్రిమాత్రముపాసీనస్య ప్రాప్యతయాభిధీయమానో బ్రహ్మలోకోఽన్తరిక్షాత్పరో జీవసమష్టిరూపస్య చతుర్ముఖస్య లోక ఇతి విజ్ఞాయతే. తద్గతేన చేక్ష్యమాణస్తల్లోకాధిపతిశ్చతుర్ముఖ ఏవ. 'ఏతస్మాజ్జీవఘనాత్ పరాత్పర'మితి చ దేహేన్ద్రియాదిభ్యః పరాద్దేహేన్ద్రియాదిభిస్సహ ఘనీభూతాజ్జీవవ్యష్టిపురుషాద్బ్రహ్మలోకవాసినస్సమష్టిపురుషస్య చతుర్ముఖస్య పరత్వేనోపపద్యతే. అతోఽత్ర నిర్దిశ్యమానః పరః పురుషస్సమష్టిపురుషశ్చతుర్ముఖ ఏవ. ఏవం చతుర్ముఖత్వే నిశ్చితే అజరత్వాదయో యథాకథంచిన్నేతవ్యాః .

సంశయము- ఇటనొక సందియముకలదు. ఇట పరపురుషుడుగ జెప్పబడినవాడు జీవసమష్టిరూపుడును, బ్రహ్మాండమున కధిపతియగు చతుర్ముఖబ్రహ్మమా లేక సర్వేశ్వరుడగు పురుషోత్తముడా?

పూర్వపక్షము-అతడు జీవసమష్టిరూపుడగు చతుర్ముఖుడనుట యుక్తము. ఏలనన, ప్రశ్నోపనిషత్తున 'స యో హ వై తద్భగవన్మనుష్యేషు ప్రాయణాంతమోంకారమభిధ్యాయీత కతమం వా వ స తేన లోకం జయతి' ఈ లోకమున మనుష్యులలో నెవడు మృతినొందువరకు ఓంకారమును ధ్యానించునో, అట్టివాడే లోకముమ జయించునని చెప్పుటకుఅరంభించి ప్రణవమును ఒకమాత్రతో నుపాసించువానికి మనుష్యలోకప్రాప్తిగల్గుననియు రెండుమాత్రలతో

నుపాసించువానికి అంతరిక్షలోకప్రాప్తి గల్గుననియుచెప్పి, తర్వాత మూడుమాత్రలతో నుపాసించువానికి గల్గునదిగ చెప్పేడు బ్రహ్మలోకము అంతరిక్షలోకమున కావలనుండునదియు, జీవసమష్టి రూపుడగు చతుర్ముఖుని లోకముగ తెలియవచ్చుచున్నది. అట్టిలోకమున నుండువారిచే జూడబడువాడు తల్లోకాధిపతియగు చతుర్ముఖుడే. "ఏతస్మాజ్జీవ ఘనాత్పరాత్పరమ్ (పరుడగు జీవుని కంటె పరుడును) దేహేంద్రియాదులకంటె వేరైనవాడునగు దేహేంద్రియాదులతో కలిసియుండు వాడునగు జీవునికంటె వేరైనవాడగుటచే నట్లు చెప్పియుండుట బ్రహ్మలోక వాసియగు చతుర్ముఖునియందు ఉపపన్నమగును. కావున నిచట పరుడగు పురుషుడుగా చెప్పబడువాడు సమష్టి పురుషుడగు చతుర్ముఖుడేయని నిశ్చయము. పైన చెప్పినట్లు అట్లీతడు చతుర్ముఖుడుగా నిశ్చయమగుటచే, తరువాత చెప్పబడు అజరత్వాదులు ఏదొక విధమున వానితో సంబంధించినవిగనే యెన్నదగినవి.

ఇతి ప్రాప్తే ప్రచక్ష్మహే - ఈక్షతికర్మవ్యపదేశాత్సః. ఈక్షతికర్మ సః పరమాత్మా, కుతః? వ్యపదేశాత్. వ్యపదిశ్యతే హీక్షతికర్మ పరమాత్మత్వేన. తథా హి ఈక్షతికర్మవిషయతయోదాహృతే శ్లోకే 'తమోఙ్కారేణైవాయనేనాన్వేతి విద్వాన్యత్తచ్ఛాన్త మజరమమృతమభయం పరం చే'తి. పరం శాన్తమజరమభయమమృతమితి హి పరమాత్మన ఏవైతద్రూపమ్, 'ఏతదమృతమభయ మేతద్బ్రహ్మే'త్యేవమాదిశ్రుతిభ్యః. 'ఏతస్మాజ్జీవఘనాత్పరాత్పర'మితి చ పరమాత్మన ఏవ వ్యపదేశః, న చతుర్ముఖస్య. తస్యాపి జీవఘనశబ్దగృహీతత్వాత్. యస్య హి కర్మనిమిత్తం దేహిత్వం స జీవఘన ఇత్యుచ్యతే, చతుర్ముఖస్యాపి తచ్ఛ్రూయతే 'యో బ్రహ్మాణం విదధాతి పూర్వ'మిత్యాదౌ .

సిద్ధాన్తము- ఇట నీక్షణమునకు విషయభూతుడుగ జెప్పబడువాడు పరమపురుషుడే. అతడు పరమాత్మగ శ్రుతులయందు చెప్పబడుచున్నాడు. ఎట్లన, వానినిగూర్చి ఉదహరింపబడిన 'తమోంకారేణైవాయనేనాన్వేతి విద్వాన్యత్తచ్ఛాన్తమజరమమృతమభయం పరం చ' అనుచోట పరము, అజరము, అభయము, అమృతము అని యిట్లు చెప్పబడురూపము పరమాత్ముడే. ఏలనన, 'ఏతదమృతమేతదభయమేతద్బ్రహ్మ' ఇది అమృతము ఇది అభయము ఇది బ్రహ్మము నీ మొదలగు శ్రుతులవలన నట్లు తెలియుచున్నది. 'ఏతస్మాజ్జీవఘనాత్పరాత్పరం' పరుడగు జీవఘనునికంటెను పరుడనుట పరమాత్మనుగూర్చి చెప్పినదియేగాని చతుర్ముఖునిగూర్చినదిగాదు. ఏలనన, జీవఘనశబ్దము చతుర్ముఖునిగూడ తెల్పునదేగదా. ఎవడు కర్మనిమిత్తమునవచ్చిన శరీరముగలవాడో వాడు జీవఘనుడనబడును. చతుర్ముఖుడు నట్టివాడేయని 'యో బ్రహ్మాణం విదధాతి పూర్వమ్' ఇత్యాది శ్రుతులచే తెలియుచున్నది.

యత్పునరుక్తమన్తరిక్షలోకస్యోపరి నిర్దిశ్యమానో బ్రహ్మలోకశ్చతుర్ముఖలోక ఇతి ప్రతీయతే, అతస్తత్రస్థశ్చతుర్ముఖ ఇతి; తదయుక్తమ్, 'యత్తచ్ఛాన్తమజర మమృతమభయ'మిత్యాదినేక్షతికర్మణః పరమాత్మత్వే నిశ్చితే సతి ఈక్షితుః స్థానతయా నిర్దిష్టో బ్రహ్మలోకో న క్షయిష్ణుశ్చతుర్ముఖలోకో భవితుమర్హతి. కిఞ్చ 'యథా పాదోదరస్త్వచా వినిర్ముచ్యతే ఏవం హ వై స పాప్మనా వినిర్ముక్తస్సామభిరున్నీయతే బ్రహ్మలోక'మితి సర్వపాపవినిర్ముక్తస్య ప్రాప్యతయోచ్యమానం న చతుర్ముఖస్థానమ్. అత ఏవ చోదాహరణశ్లోకే ఇమమేవ బ్రహ్మలోకమధికృత్య శ్రూయతే - 'యత్తత్కవయో వేదయన్త' ఇతి. కవయః - సూరయః, సూరిభిర్దృశ్యం చ వైష్ణవం పదమేవ 'తద్విష్ణోః పరమం పదం సదా పశ్యన్తి సూరయ' ఇత్యేవమాదిభ్యః. న చాన్తరిక్షాత్పరశ్చతుర్ముఖలోకః; మధ్యే స్వర్గలోకాదీనాం బహూనాం సద్భావాత్. అతః 'ఏతద్వై సత్యకామ పరం చాపరం చ బ్రహ్మ యదోఙ్కారస్తస్మాద్విద్వా నేతేనైవాయనేనైకతరమన్వేతీ'తి ప్రతివచనే యదపరం కార్యం బ్రహ్మ నిర్దిష్టం తదైహికాముష్మికత్వేన ద్విధా విభజ్య, ఏకమాత్రం ప్రణవముపాసీనానామైహికం మనుష్యలోకావాప్తిరూపం ఫలమభిధాయ, ద్విమాత్రముపాసీనానా మాముష్మికమన్తరిక్షశబ్దోపలక్షితం ఫలం చాభిధాయ, త్రిమాత్రేణ పరబ్రహ్మవాచినా ప్రణవేన పరం పురుషం ధ్యాయతాం పరమేవ బ్రహ్మ ప్రాప్యతయోపదిశతీతి సర్వం సమఞ్జసమ్. అత ఈక్షతికర్మ పరమాత్మా || 12 || (ఇతి ఈక్షతికర్మాధికరణమ్, 4.)

అంతరిక్షలోకమునకు పైగానున్నట్లు జెప్పబడు బ్రహ్మలోకము చతుర్ముఖునిలోకముగ తెలియు చున్నదనియు నచటనుండువాడు చతుర్ముఖుడేయని పూర్వపక్షి చెప్పినదయుక్తము. ఏలనన, 'యత్తచ్ఛాన్తమజర మమృతమభయమ్' ఇత్యాదివాక్యముచే ఈక్షింపబడువాడు పరమాత్మయని నిశ్చయింపబడుటచే నట్టిపరమాత్మ నీక్షించువాడు ఉండులోకము నశించునట్టి చతుర్ముఖబ్రహ్మలోకము కాజాలదు. మరియు 'యథా పాదోదరస్త్వచా వినిర్ముచ్యతే ఏవం హ వై స పాప్మనా వినిర్ముక్తస్సామభిరున్నీయతే బ్రహ్మలోకమ్' అనుచోట సర్వపాపముల నుండి విముక్తినిపొందువానికి ప్రాప్యముగ జెప్పబడు స్థానము చతుర్ముఖబ్రహ్మముయొక్కలోకము కాజాలదు. కావుననే ఉదాహరణశ్లోకమున నీ బ్రహలోకమునుగూర్చి 'యత్తత్కవయో వేదయన్తః' దేనిని కవులు తెల్సికొను చున్నారో యదియని చెప్పబడుచున్నది. ఇట కవుల నగా నిత్యసూరులు. ఏలనన, నిత్యసూరులచే చూడబడునది విష్ణుస్థానమేయని 'తద్విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సూరయః' ఇత్యాదిశ్రుతివాక్యములవలనతెలియుచున్నది.

అంతరిక్షమునకు పైగానుండునది చతుర్ముఖబ్రహ్మలోకమేకాదు. ఏలనన, ఈరెంటికి మధ్యను స్వర్గాదిలోకములు అనేకములుగలవు. కావున, 'ఏతద్వై సత్యకామ పరం చాపరం చ బ్రహ్మ యదోఙ్కారః తస్మాద్విద్వానేతేనైవాయనేనైకతరమన్వేతి' ఓ సత్యకాముడా! ఓంకారమే పరబ్రహ్మమును అపరబ్రహ్మమును. కావున నీ ఓంకారమును ధ్యానించు ఉపాసకుడు ఈరెంటిలో దేనినైనను బొందుచున్నాడని సత్యకామునికి సమాధానమిచ్చునప్పుడు అపరబ్రహ్మమనబడు కార్యబ్రహ్మమేదికలదో, దానిని ఐహికమనియు ఆముష్మిక మనియు, రెండుగ విభజించి ఒక్కమాత్రతో ప్రణవము నుపాసించువారికి ఐహికమగు మనుష్యలోక ప్రాప్తిని ఫలముగ జెప్పి, ఆ ఓంకారమునే రెండు మాత్రలతో నుపాసించువారికి ఆముష్మికమనబడు అంతరిక్ష లోకప్రాప్తిని ఫలముగజెప్పి మూడు మాత్రలుగలదియు పరబ్రహ్మవాచియునగు ప్రణవముతో పరబ్రహ్మమును ఉపాసించువారు, పరబ్రహ్మమునే పొందుదురని నుపదేశింపడెను. కావున నెట్టి దోషమును లేదు. అందుచే నిచట నీక్షణమునకు విషయభూతుడుగ చెప్పబడిన వాడు పరమాత్మయేయని సిద్ధము. (ఈక్షతికర్మాధికరణము ముగిసెను. 4.)

22. దహరాధికరణమ్ 1-3-5

78. దహర ఉత్తరేభ్యః. 1-3-13.

టీ:-ఉత్తరేభ్యః=ఉత్తరవాక్యములలో జెప్పబడిన హేతువులచే, దహరః=దహరశబ్దవాచ్యుడు (పరమాత్మయే.)

తా:-ఉత్తరవాక్యములలో జెప్పబడిన హేతువులచే దహరశబ్దవాచ్యుడు పరమాత్మయేయని తెలియుచున్నది.

ఇదమామనన్తి చ్ఛన్దోగాః 'అథ యదిదమస్మిన్బ్రహ్మపురే దహరం పుణ్డరీకం వేశ్మ దహరోఽస్మిన్నన్తర ఆకాశస్తస్మిన్యదన్త స్తదన్వేష్టవ్యం తద్వా వ విజిజ్ఞాసితవ్య'మితి. తత్ర సందేహః -కిమసౌ హృదయపుణ్డరీకమధ్యవర్తీ దహరాకాశో మహాభూతవిశేషః, ఉత ప్రత్యగాత్మా, అథ పరమాత్మేతి? కిం తావద్యుక్తమ్? మహాభూతవిశేష ఇతి. కుతః? ఆకాశశబ్దస్య భూతాకాశే బ్రహ్మణి చ ప్రసిద్ధత్వేఽపి భూతాకాశే ప్రసిద్ధిప్రకర్షాత్. 'తస్మిన్యదన్తస్తదన్వేష్టవ్య'మిత్యన్వేష్టవ్యాన్తరస్యాధారతయా ప్రతీతేశ్చ.

ఛందోగులు 'అథ యదిదమస్మిన్ బ్రహ్మపురే దహరం పుణ్డరీకం వేశ్మ దహరోఽస్మిన్నంతర ఆకాశస్తస్మిన్య దన్తస్తదన్వేష్టవ్యం తద్వావ విజిజ్ఞాసితవ్యమ్' (ఛా.8-1-1) బ్రహ్మోపలబ్ధిస్థానమగు నీ శరీరమున సూక్ష్మకమలము వంటి బ్రహ్మస్థానము కలదు. అందేదికలదో దానిని కన్గొనునది, దానినుపాసించునదనిచదువుచున్నారు. ఇట నొక సంశయము గలదు.

సంశయము-ఇట హృదయపుణ్డరీకముయొక్క మధ్యమున నుండునదిగ చెప్పబడినదహరాకాశము పంచభూతములలో నొకటియగు భూతాకాశమా? కాక, జీవుడా? లేక,పరమాత్మయా? దహరాకాశము వీనిలో నెద్దియని చెప్పతగును?

పూర్వపక్షము-ఇట జెప్పబడిన దహరాకాశము పంచభూతములలోని ఆకాశమనుట యుక్తము. ఏలనన, భాషయందు ఆకాశశబ్దము భూతాకాశమును తెల్పునట్లు ప్రసిద్ధము. మరియు,'తస్మిన్యదన్తస్తదన్వేష్టవ్యమ్' ఆయాకాశమున నేదికలదో దానిని కనుగొను నదనువాక్యమున ఆకాశము కన్గొనవలసినదగు వేరొకదానికి ఆధారభూతముగ తెలియవచ్చుచున్నది.

ఇత్యేవం ప్రాప్తేఽభిధీయతే - దహర ఉత్తరేభ్యః. దహరాకాశః పరం బ్రహ్మ, కుతః? ఉత్తరేభ్యో వాక్యగతేభ్యో హేతుభ్యః. 'ఏష ఆత్మాఽపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకోఽవిజఘత్సోఽపిపాసస్సత్యకామస్సత్యసఙ్కల్ప' ఇతి నిరూపాధికాత్మత్వమపహత పాప్మత్వాదికం సత్యకామత్వం సత్యసఙ్కల్పత్వం చేతి దహరాకాశే శ్రూయమాణా గుణా దహరాకాశం పరం బ్రహ్మేతి జ్ఞాపయన్తి. 'అథ య ఇహాత్మానమనువిద్య వ్రజన్త్యేతాంశ్చ సత్యాన్కామాంస్తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతీత్యాదినా, యం కామం కామయతే సోఽస్య సంకల్పాదేవ సముత్తిష్ఠతి తేన సంపన్నో మహీయత' ఇత్యన్తేన దహరాకాశవేదినస్సత్యసఙ్కల్పత్వ ప్రాప్తిశ్చోచ్యమానా దహరాకాశం పరం బ్రహ్మేత్యవగమయతి .

సిద్ధాంతము- ఇట దహరాకాశమనబడునది పరబ్రహ్మము. ఏలనన, ఉత్తరవాక్యముల చెప్పబడినహేతువులచేనట్లు తెలియుచున్నది. అదెట్లన,'ఏష ఆత్మా అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకో విజిఘత్సోఽపిపాసస్సత్యకామః సత్యసంకల్పః' అను వాక్యమున దహరాకాశమునకుండునవిగ చెప్పబడిన నిరుపాధికాత్మత్వము అపహతపాప్మత్వా దికము, సత్యకామత్వము, సత్యసంకల్పత్వము మొదలగునవి దహరాకాశము పరబ్రహ్మమని తెల్పుచున్నవి. మరియు, 'అథ య ఇహాత్మానమనువిద్య వ్రజన్త్యేతాంశ్చ సత్యాన్కామాంస్తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి' (ఛా. 1-1) ఎవరు ఈ ఆత్మను తెల్సుకొని శరీరమును వదలుచున్నారో, ఈతని కల్యాణగుణములను తెల్సుకొనుచున్నారో, వారికి సర్వలోకములందును స్వేచ్ఛాసంచారము కలదు అనువాక్యము మొదలు 'యం కామయతే సోఽస్య సంకల్పాదేవ సముత్తిష్ఠతి తేన సంపన్నో మహీయతే' (ఛా.8-2-10) అతడు దేనిని కోరుచున్నాడో, అదియతని సంకల్పమువలననేఆవిర్భవించుచున్నది.దానితోగూడియున్నవాడై యతడుగౌరవింపబడు చున్నాడను వాక్యమువరకును, దహరాకాశము నుపాసించువానికి గల్గునదిగ చెప్పబడు సత్యకామత్వము వలన దహరాకాశము పరబ్రహ్మమని తెలియుచున్నది.

'యావాన్వా అయమాకాశస్తావానేషోఽన్తర్హృదయ ఆకాశ' ఇత్యుపమానోపమేయభావశ్చ దహరాకాశస్య భూతాకాశత్వే నోపపద్యతే. హృదయావచ్ఛేదనిబన్ధన ఉపమానోపమేయభావ ఇతి చేత్, తథా సతి హృదయావచ్ఛిన్నస్య ద్యావాపృథివ్యాది సర్వాశ్రయత్వం నోపపద్యతే. నను చ దహరాకాశస్య పరమాత్మత్వేఽపి బాహ్యాకాశోపమేయత్వం న సంభవతి; 'జ్యాయా న్పృథివ్యా జ్యాయానన్తరిక్షాది'త్యాదౌ సర్వస్మాజ్జ్యాయస్త్వశ్రవణాత్. నైవమ్, దహరాకాశస్య హృదయపుణ్డరీకమధ్యవర్తిత్వప్రాప్తాల్పత్వ నివృత్తిపరత్వాదస్య వాక్యస్య, యథా అధికజవేఽపి సవితరి ఇషువద్గచ్ఛతి సవితేతి వచనం గతిమాన్ద్యనివృత్తిపరమ్

ఛాందోగ్యమున 'యావాన్వా అయమాకాశస్తావానేషోఽన్తర్హృదయ ఆకాశః' (ఛా.8-1-3) ఈ ఆకాశమెంత గొప్పదో, హృదయాకాశమున్ను అంతగొప్పది. అను వాక్యమునందలి ఉపమానోపమేయభావమున్ను దహరాకాశము భూతాకాశమగుచో కుదరదు. పైనతెల్పిన ఉపమానోపమేయభావము, అందలి ఆకాశము హృదయావచ్ఛిన్న మగుటనుబట్టి యుండువదన్నచో, నట్లగుచో, హృదయావచ్ఛిన్నమైనది భూమ్యంతరిక్షముల కాధారమగుట అసంభవము.

ఇట దహరాకాశమనుబడునది పరమాత్మయేయైనను, దానిని బయటి ఆకాశముతో బోల్చుట సంభవము కాదనియు, అట్లగునేని, 'జ్యాయాన్ పృథివ్యా జ్యాయానంతరిక్షాత్' ఇత్యాది శ్రుతివాక్యమున జెప్పియున్నట్లు హృదయపరిమితమగు దహరాకాశము ద్యావాపృథివ్యాదుల కన్నిటికిని ఆధారమగుటచే అసంభవమగునని ఆక్షేపింప తగదు. ఏలనన, దహరాకాశము హృదయస్థమగుటచే స్వల్పమని తలతురేమో, కాదని పైవాక్యము తెల్పుచున్నది.

ఉదాహరణము:-సూర్యుడెక్కువ వేగముగ బోవువాడైనను సూర్యుడు బాణమువలె బోవుచున్నాడని చెప్పుట, యతడు మెల్లగ బోవుచుండలేదనుటకేకాదా!

అథ స్యాత్ 'ఏష ఆత్మాఽపహతపాప్మే'త్యాదినా దహరాకాశో న నిర్దిశ్యతే, దహరోఽస్మిన్నన్తర ఆకాశస్తస్మిన్యదన్తస్తదన్వేష్టవ్య'మితి దహరాకాశాన్తర్వర్తినస్తతోఽన్యస్యాన్వేష్టవ్యత్వేన ప్రకృతత్వాదిహ 'ఏష ఆత్మాఽపహతపాప్మే'తి తస్యైవాన్వేష్టవ్యస్య నిర్దేష్టుం యుక్తత్వాత్. స్యాదేతదేవమ్, యది శ్రుతిరేవ దహరాకాశం తదన్తర్వర్తినం చ న వ్యభఙ్క్ష్యత్; వ్యభాఙ్క్షీత్తు సా. తథాహి 'అథ యదిదమస్మిన్బ్రహ్మపురే దహరం పుణ్డరీకం వేశ్మ దహరోఽస్మిన్నన్తరాకాశస్తస్మిన్యదన్తస్తదన్వేష్టవ్య'మితి బ్రహ్మపురశబ్దేనోపాస్యతయా సన్నిహితపరబ్రహ్మణః పురత్వేనోపాసకశరీరం నిర్దిశ్య, తన్మధ్యవర్తి చ తదవయవభూతం పుణ్డరీకాకారమల్పపరిమాణం హృదయం పరస్య బ్రహ్మణో వేశ్మతయాభిధాయ, సర్వజ్ఞం సర్వశక్తిమాశ్రితవాత్సల్యైక జలధిముపాసకానుగ్రహాయ తస్మిన్వేశ్మని సన్నిహితం సూక్ష్మతయా ధ్యేయం దహరాకాశశబ్దేన నిర్దిశ్య, తదన్తర్వర్తి చాపహతపాప్మత్వాదిస్వభావతో నిరస్తనిఖిలహేయత్వసత్యకామత్వాదిస్వాభావికానవధికాతిశయకల్యాణగుణజాతం చ ధ్యేయం 'తదన్వేష్టవ్య'మిత్యుపదిశ్యతే. అత్ర తదన్వేష్టవ్యమితి తచ్ఛబ్దేన దహరాకాశం తదన్తర్వర్తిగుణజాతం చ పరామృశ్య, తదుభయమన్వేష్టవ్యమిత్యుపదిశ్యతే. 'యదిదమస్మిన్ బ్రహ్మపురే దహరం పుణ్డరీకం వేశ్మే'త్యనూద్య, తస్మిన్ దహరపుణ్డరీక వేశ్మని యో దహరాకాశో యచ్చ తదన్తర్వర్తిగుణజాతమ్, తదుభయమన్వేష్టవ్యమితి విధీయత ఇత్యర్థః.

'ఏష ఆత్మాఽపహతపాప్మా' దహరాకాశము చెప్పబడుచుండలేదనియు, గాని 'దహరోఽస్మిన్నంతర ఆకాశస్తస్మిన్యదన్తస్తదన్వేష్టవ్యం' దానిలోపల సూక్ష్మాకాశము కలదు. దానియందేదికలదో, అది కన్గొనబడినదను వాక్యమున దహరాకాశములోపల నుండునదియు, దానికంటెను వేరైనదియునుకదా కన్గొనదగినదిగ చెప్పబడినదనియు, కావున 'ఏష ఆత్మాఽపహతపాప్మా' అను వాక్యముననను పైవాక్యమున కన్గొనవలసినదిగ జెప్పబడినదానిని గూర్చియే చెప్పియున్నట్లు గ్రహించుట యుక్తమని యిట్లు శంకింపతగదు ఏలనన, శ్రుతి దహరాకాశమునున్ను తదంతర్వర్తియగు వస్తువునున్ను విభజించి చెప్పనిచో నట్లు చెప్పవచ్చునుగాని శ్రుతియే రెంటిని విభజించి చెప్పుచున్నది. అదెట్లన, 'అథ యదిదమస్మిన్ బ్రహ్మపురే దహరం పుండరీకం వేశ్మ దహరోఽస్మిన్నంతర ఆకాశః తస్మిన్ యదన్తస్తదన్వేష్టవ్యం' అను వాక్యమున 'బ్రహ్మపురం' అను శబ్దముచే ఉపాస్యుడుగ సన్నిహితుడగు పరబ్రహ్మముయొక్క పురమునుగ నుపాసకుని శరీరమును గన్పించి, అట్టి శరీరముయొక్క మధ్యనుండునదియు, దాని కవయవభూతమైనదియు, తామరపూవు ఆకారముగలదియు, స్వల్పపరిమాణమునగు హృదయప్రదేశమును పరబ్రహ్మముయొక్క గృహముగ వర్ణించి, సర్వజ్ఞుడును, సర్వశక్తుడును, ఆశ్రితవాత్సల్యైకజలధియు, నుపాసకుల ననుగ్రహించుటకై హృదయమును గృహముగనుంచుకొన్నవాడును, సూక్ష్మమై ధ్యేయమగువానివి దహరాకాశ శబ్దముచే దెల్పి, అట్టి వానియందుండెడి అపహతపాప్మత్వాదికమును, స్వాభావికనిరస్తనిఖిలహేయత్వ సత్యకామత్వాదికమును, స్వాభావికానవధికాతిశయకల్యాణగుణజాతమునున్ను ధ్యానింపవలసినదిగ 'తదన్వేష్టవ్యం' అనువాక్యముచే నుపదేశించుచున్నవి. ఇట 'తదన్వేష్టవ్యం=తత్- అన్వేష్టవ్యం - అది కనుగొనవలసినదనుచోట' 'తత్' శబ్దముచే దహరాకాశమును, దానికిగల గుణసమూహమునున్ను పరామర్శించి, ఆయుభయమునున్ను అనుసంధింపవలసినదని యుపదేశింపబడుచున్నది. అనగా, 'యదిదమస్మిన్బ్రహ్మపురే దహరం పుణ్డరీకం వేశ్మ' అనువాక్యముననుపదించి, ఆసూక్ష్మమగుకమలమువంటి గృహమున దహరాకాశమెద్దికలదో, దానిలోనుండు గుణసమూహమెద్దికలదో, ఆయుభయమున్ను కన్గొనవలసినదని యిట విధింపబడుచున్నదని యర్థము.

దహరాకాశశబ్దనిర్దిష్టస్య పరబ్రహ్మత్వమ్ 'తస్మిన్యదన్త'రితి నిర్దిష్టస్య చ తద్గుణత్వమ్ తచ్ఛబ్దేనోభయం పరామృశ్యోభయస్యాప్యన్వేష్టవ్యతయా విధానం చ కథమవగమ్యత ఇతి చేత్. తదవహితమనాశ్శృణు - -

'యావాన్వా అయమాకాశస్తావానేషోఽన్తర్హృదయ ఆకాశ' ఇతి దహరాకాశస్యాతిమహత్త్వమభిధాయ 'ఉభే అస్మిన్ ద్యావాపృథివీ అన్తరేవ సమాహితే. ఉభావగ్నిశ్చ వాయుశ్చ సూర్యాచన్ద్రమసావుభౌ విద్యున్నక్షత్రాణీ'తి ప్రకృతమేవ దహరాకాశము

స్మిన్నితి నిర్దిశ్య, తస్య సర్వజగదాధారత్వమభిధాయ, 'యచ్చాస్యేహాస్తి యచ్చ నాస్తి సర్వం తదస్మిన్ సమాహిత'మితి పునరప్యస్మిన్నితి తమేవ దహరాకాశం పరామృశ్య, 'తస్మిన్నస్యోపాసకస్యేహ లోకే యద్భోగ్యజాతమస్తి యచ్చ మనోరథమాత్ర గోచరమిహ నాస్తి సర్వం తద్భోగ్యజాతమస్మిన్దహరాకాశే సమాహిత'మితి నిరతిశయభోగ్యత్వం దహరాకాశస్యాభిధాయ, తస్య దహరాకాశస్య దేహావయవభూతహృదయాన్తర్వర్తిత్వేఽపి దేహస్య జరాప్రధ్వంసాదౌ సత్యపి పరమకారణతయాతిసూక్ష్మత్వేన నిర్వికారత్వముక్త్వా తత ఏవ, 'ఏతత్సత్యం బ్రహ్మపుర'మితి తమేవ దహరాకాశం సత్యభూతం బ్రహ్మాఖ్యం పురం నిఖిలజగదావాస భూతమిత్యుపపాద్య, 'అస్మిన్కామాస్సమాహితా' ఇతి దహరాకాశమస్మిన్నితి నిర్దిశ్య, కామ్యభూతాంశ్చ గుణాన్ కామా ఇతి నిర్దిశ్య, తేషాం దహరాకాశాన్తర్వర్తిత్వముక్త్వా, తదేవ దహరాకాశస్య కామ్యభూతకల్యాణగుణవిశిష్టత్వం తస్యాత్మత్వం చ 'ఏష ఆత్మాపహత పాప్మే'త్యాదినా 'సత్యసఙ్కల్ప' ఇత్యన్తేన స్ఫుటీకృత్య, 'యథా హ్యేవేహ ప్రజా అన్వావిశన్తీ'త్యారభ్య 'తేషాం సర్వేషు లోకేష్వకామచారో భవతీ'త్యన్తేన తదిదం గుణాష్టకం తద్విశిష్టం దహరాకాశశబ్దనిర్దిష్టమాత్మానం చావిదుషామేతద్వ్యతిరిక్త భోగ్యసిద్ధయే చ కర్మ కుర్వతామన్తవత్ఫలావాప్తిమసత్యసఙ్కల్పత్వం చాభిధాయ, 'అథ య ఇహాత్మనమనువిద్య వ్రజన్త్యేతాంశ్చ సత్యాన్కామాస్తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతీ'త్యాదినా దహరాకాశశబ్దనిర్దిష్టమాత్మానం తదన్తర్వర్తినశ్చ కామ్యభూతా నపహతపాప్మత్వాదికాన్ గుణాన్ విజానతాముదారగుణసాగరస్య తస్య పరమపురుషస్య ప్రసాదాదేవ సర్వకామావాప్తి స్సత్యసఙ్కల్పతా చోచ్యతే. అతో దహరాకాశః పరం బ్రహ్మ తదన్తర్వర్తి చాపహతపాప్మత్వాదికామ్యగుణజాతం తదుభయ మన్వేష్టవ్యం విజిజ్ఞాసితవ్యమితి చోచ్యత ఇతి నిశ్చీయతే. తదేతద్వాక్యకారోఽపి స్పష్టయతి -'తస్మిన్యదన్తరితి కామవ్యపదేశ' ఇత్యాదినా. అత ఏతేభ్యో హేతుభ్యో దహరాకాశః పరమేవ బ్రహ్మ ॥ 13 ॥

దహరాకాశమనబడునది పరబ్రహ్మమగుటను, తస్మిన్యదన్తః - దానిలో నెద్దికలదో, అను చోట చెప్పబడినది అపరబ్రహ్మముయొక్క గుణసమూహమగుటను ఈ రెంటిని 'తత్' శబ్దముచే పరామర్శించి యీరెండును కన్గొనవలసినవని యిట విధింపబడినట్లు ఎట్లుతెలియునని యడిగెదవేని చెప్పెదను, సావధానముగ వినుము. శ్రుతులు 'యావన్వా అయమాకాశస్తావానన్తర్హృదయ ఆకాశః' అను వాక్యమున దహరాకాశమెక్కుడు గొప్పదని చెప్పి, 'ఉభే అస్మిన్ ద్యావాపృథివీ అన్తరేవ సమాహితే ఉభావగ్నిశ్చ వాయుశ్చ సూర్యాచన్ద్రమసావుభే విద్యున్నక్షత్రాణి' (ఛా.8-1-1) పృథివ్యన్తరిక్షములు రెండును, అగ్నివాయువులు రెండును సూర్యచంద్రులిద్దరును, విద్యున్నక్షత్రములును ఈదహరాకాశములో జేరియుండునవను వాక్యమున 'అస్మిన్' అనుపదముచే దహరాకాశమును పరామర్శించి, ఆ దహరాకాశము జగత్తునంతకు నాధారమనితెల్పి, 'యచ్చాస్యేహాస్తి యచ్చ నాస్తి సర్వం తదస్మిన్ సమాహితం' (ఛా.8-1-3) ఇతనికి ఈ లోకమున నెద్దికలదో, యెద్దిలేదో, అదంతయును నీ దహరాకాశమున కలదనువాక్యమున 'అస్మిన్' అనుపదముచే దహరాకాశము పరామర్శించి ఉపాసకునికి ఈలోకమున భోగ్యపదార్థములేవికలవో యేవిమనోరథమాత్రములై ఈలోకమునలేవో, అవన్నియును ఈదహరాకాశమున చేరియున్నవి. కావున దహరాకాశము నిరతిశయ భోగ్యవస్తువని తెల్పి, అది దేహముయొక్క నొకయవయవమగు హృదయమున నుండునదైననుదేహమునకు నాశముకల్గినను, అది పరమకారణమగు నతిసూక్ష్మమగుటచే వికారమును బొందదనితెల్పి, 'తత ఏవైతత్సత్యం బ్రహ్మపురం' (ఛా.8-1-3) అను వాక్యమున నట్టి దహరాకాశము సత్యము (వికారరహితము) అనియు, బ్రహ్మపురమనియు, నిఖిల జగత్తునకు నాధారభూతమనియు ఉపపాదించి 'అస్మిన్ కామాస్సమాహితాః' అను వాక్యమున దహరకాశమును 'అస్మిన్' అను పదముచే పరామర్శించి మనోహరములగు గుణములను 'కామాః' అనుటచే తెల్పి, అవి దహరాకాశమున కలవని జెప్పి అట్టి కల్యాణగుణములతో కూడియుండుటను, వాటికి ఆత్మయగుటనున్ను 'ఏష ఆత్మాఽపహతపాప్మా' అను వాక్యముమొదలు 'సత్యసంకల్పః' అను వరకును విశదముగ దెల్పి, ఈఅష్టగుణములనున్ను వానితో గూడియున్న దహరాకాశమనబడు పరమాత్మను తెల్సుకొనక, తక్కిన భోగములు సిద్ధించుటకై కర్మలననుష్ఠించువారు బొందెడి ఫలము నాశమగుననియు, వారు సత్యసంకల్పత్వమును పొందరనియు, 'యథా హ్యేవేహ ప్రజా అన్వావిశంతి'

(ఛా.8-1-5) అను వాక్యము మొదలు 'తేషాం సర్వేషు లోకేష్వకామచారో భవతి' అను వాక్యమువరకును తెల్పి, 'అథ య ఇహ ఆత్మానమనువిద్య వ్రజన్త్యేతాంశ్చ సత్యాన్ కామాంస్తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి' ఇత్యాది వాక్యమున దహరాకాశమనబడు పరమాత్మనున్ను వానికిగల మనోహరములగు అపహతపాప్మత్వాది గుణములునున్ను ఉపాసించువారికి ఉదారుడగునాపరమాత్మయొక్క అనుగ్రహముచే అన్నికోర్కెలు నీడేరుననియు, వారు సత్యసంకల్పులగుదురనియు తెల్పుచున్నది. కావుననిట దహరాకాశమనబడు పరబ్రహ్మమును వానికిగల అపహతపాప్మత్వాది కామ్యగుణ సమూహమునున్ను నీ ఉభయమును కనుగొనవలసినదని చెప్పబడుచున్నట్లు నిశ్చయము. ఈ విషయమును వాక్యకారులును 'తస్మిన్యదన్త ఇతి కామవ్యపదేశః' ఇత్యాదివాక్యమున స్పష్టపరచి యున్నారు. ఇందుచే దహరాకాశము పరబ్రహ్మమని తెలియుచున్నది.

ఇతశ్చ దహరాకాశః పరం బ్రహ్మ --

79. గతిశబ్దాభ్యాం తథా హి దృష్టం లిఙ్గం చ. 1-3-14.

టీ:-గతిశబ్దాభ్యాం=ప్రజలు ప్రతిరోజు సుషుప్తియందు దహరమును చేరుచున్నట్లు చెప్పియుండుటచే, శ్రుతియందు 'బ్రహ్మలోక'శబ్దప్రయోగముండుటచే(దహరశబ్దవాచ్యము పరబ్రహ్మమే.) తథాహి- అట్లే, దృష్టం= శ్రుత్యంతరమున గూడ కన్పడుచున్నది. మరియు, లిఙ్గం చ=ఇట్లు ప్రతిదినముపోవుట దహరాకాశము పరబ్రహ్మమగుటకు చిహ్నమైయున్నది.

తా:-ప్రజలు ప్రతిరోజు సుషుప్తియందు దహరాకాశమనబడుదాని చేరుచున్నట్లు చెప్పియుండుటచే, శ్రుతియందు బ్రహ్మలోక శబ్దప్రయోగ ముండుటచే దహరశబ్దవాచ్యుడు పరబ్రహ్మమని తెలియుచున్నది. అట్లే శ్రుత్యంతరమునగూడ కన్పడుచున్నది. మరియు నిట్లుప్రతిదినము పోవుటయనునది దహరాకాశము పరబ్రహ్మమగుటకు సూచకము.

'తద్యథా హిరణ్యనిధిం నిహితమక్షేత్రజ్ఞా ఉపర్యుపరి సంచరన్తో న విన్దేయురేవమేవేమాస్సర్వాః ప్రజా అహరహర్గచ్ఛన్త్య ఏతం బ్రహ్మలోకం న విన్దన్త్యనృతేన హి ప్రత్యూఢా' ఇతి ఏతమితి ప్రకృతం దహరాకాశం నిర్దిశ్య, తత్రాహరహస్సర్వేషాం క్షేత్రజ్ఞానాం గమనమ్, గన్తవ్యస్య తస్య దహరాకాశస్య, బ్రహ్మలోకశబ్దనిర్దేశశ్చ దహరాకాశస్య పరబ్రహ్మతాం గమయతః కథమనయోరస్య పరబ్రహ్మత్వసాధకత్వమిత్యత ఆహ - తథాహి దృష్టమితి. పరస్మిన్ బ్రహ్మణి సర్వేషాం క్షేత్రజ్ఞానామహరహస్సుషుప్తికాలే గమనమన్యత్రాభిధీయమానం దృష్టమ్ 'ఏవమేవ ఖలు సోమ్యేమాస్సర్వాః ప్రజాస్సతి సంపద్య న విదుస్సతి సంపత్స్యామహ ఇతీ'తి, 'స త ఆగమ్య న విదుస్సత ఆగచ్ఛామహ ఇతీ'తి చ. తథా బ్రహ్మలోకశబ్దశ్చ పరస్మిన్ బ్రహ్మణి దృష్టః - 'ఏష బ్రహ్మలోకః సమ్రాడితి హోవాచే'తి. మా భూదన్యత్ర బ్రహ్మణి గమనదర్శనమ్. ఏతదేవ తు దహరాకాశే, సర్వేషాం క్షేత్రజ్ఞానాం ప్రలయకాల ఇవ నిరస్తనిఖిలదుఃఖానాం సుషుప్తికాలేఽవస్థానం శ్రూయమాణమస్య పరబ్రహ్మత్వే పర్యాప్తం లిఙ్గమ్. తథా బ్రహ్మలోకశబ్దశ్చ సమానాధికరణవృత్త్యా అస్మిన్దహరాకాశే ప్రయుజ్యమానోఽస్య బ్రహ్మత్వే ప్రయోగాన్తరనిరపేక్ష్యం పర్యాప్తం లిఙ్గమిత్యాహ లిఙ్గం చేతి. నిషాదస్థపతిన్యాయాచ్చ షష్ఠీసమాసాత్సమానాధికరణసమాసో న్యాయ్యః.

క్రింద కన్పించు హేతువులచే దహరాకాశము పరబ్రహ్మమని తెలియుచున్నది. అదెట్లన, 'తద్యథా హిరణ్యనిధిం నిహితమక్షేత్రజ్ఞాః ఉపర్యుపరి సంచరంతో న విన్దేయుః ఏవమేవేమాస్సర్వాః ప్రజా అహరహర్గచ్ఛంత్య ఏతం బ్రహ్మలోకం న విన్దన్త్యనృతేన హి ప్రత్యూఢాః' (ఛా.8-3-2) ఇట్టి తావున హిరణ్యనిధికలదని తెలియనివారు ప్రతిదినము దానిపై నడచుచున్నను దానినికన్గొననట్లు ప్రజలు ప్రతిరోజు పరబ్రహ్మమును పొందుచున్నను అజ్ఞానావృతులగుటచే దాని నెఱుగరను శ్రుతివాక్యమున 'ఏతం - దానిని' అను పదముచే దహరాకాశమును పరామర్శించి ప్రతిరోజు ప్రజలాదహరాకాశమును పొందుచున్నారని చెప్పుటయు, నట్లు పొందబడు దహరాకాశమును 'బ్రహ్మలోకం' అను శబ్దముచే చెప్పబడుటయును దహరాకాశమనబడువది

పరబ్రహ్మమని తెల్పుచున్నవి. పైన తెల్పిన అంశములు దహరాకాశము పరబ్రహ్మమగుట నెట్లు సాధించుచున్నచో తెల్పెదను. సుషుప్తికాలమున ప్రజలందరును పరబ్రహ్మమును పొందుచున్నట్లు వేరొక శ్రుతియందు తెలియుచున్నది. అదెట్లన, 'ఏవమేవ ఖలు సోమ్యేమాస్సర్వాః ప్రజాస్సతి సంపద్య న విదుస్సతి సమ్పత్స్యామహ ఇతి సత ఆగమ్య న విదుస్సత ఆగచ్ఛామహ ఇతి' అను వేరొక శ్రుతియందును, ఓ సోమ్యుడా! యీ ప్రజలందరును ప్రతిరోజును పరమాత్మను బొందుచున్నను, అట్లెఱుగరు. మరియు పరమాత్మనుండి వచ్చుచునే యట్లెఱుగరని చెప్పబడెను. మరియు నట్లే బ్రహ్మలోక శబ్దము 'ఏష బ్రహ్మలోకః సమ్రాట్' ఇత్యాది వాక్యమున పరబ్రహ్మమును తెల్పునదిగ ప్రయోగింపబడినది.

వేరొక శ్రుతియందు ప్రజలు పరబ్రహ్మమును బొందుచున్నారని చెప్పియుండుట దహరాకాశము పరబ్రహ్మమగుటను సూచింపకున్నను నిచట ప్రజలందరును ప్రళయమునందువలెనే దుఃఖములన్నియుపోయి, సుషుప్తికాలమున నీ దహరాకాశమున నుందురని చెప్పియుండుటయే దహరాకాశము పరబ్రహ్మమని సూచింపునదగు పూర్ణచిహ్నము. అట్లేబ్రహ్మలోకశబ్దమున్ను దహరాకాశశబ్దముతో సమానాధికరణమున ప్రయోగింప బడినదై యదిపరబ్రహ్మమగుటను వేరొకచోట నుండుటతో నిమిత్తము లేకనే సూచించునట్టి చిహ్నము కా గలదు. ఈవిషయమునే సూత్రము నందలి 'లింగమ్' అను శబ్దము తెల్పుచున్నది. 'బ్రహ్మలోక'శబ్దమును బ్రహ్మముయొక్క లోకమను షష్ఠీతత్పురుషసమాసము చెప్పుటకంటెను 'నిషాదస్థపతి' న్యాయముచే బ్రహ్మలోకమను అర్థముగల సమానాధికరణసమాసముగ గొనుట న్యాయము.

అథ వా 'అహరహర్గచ్ఛన్త్య' ఇతి న సుషుప్తివిషయం గమనముచ్యతే, అపి త్వన్తరాత్మత్వేన సర్వదా వర్తమానస్య దహరాకాశస్య పరమపురుషార్థభూతస్యోపర్యుపర్యహరహర్గచ్ఛన్త్యః సర్వస్మిన్కాలే వర్తమానాః తమజానన్త్యస్తం న విన్దన్తి, న లభన్తే. యథా హిరణ్యనిధిం నిహితం తత్స్థానమజానానాస్తదుపరి సర్వదా వర్తమానా అపి న లభన్తే, తద్వదిత్యర్థః. సేయమేవమన్తరాత్మత్వేన స్థితస్య దహరాకాశస్యోపరి తన్నియమితానాం సర్వాసాం ప్రజానామజానతీనాం సర్వదా గతిరస్య దహరాకాశస్య పరబ్రహ్మతాం గమయతి. తథా హ్యన్యత్ర పరస్య బ్రహ్మణోఽన్తరాత్మతయావస్థితస్య స్వనియామ్యాభిః స్వస్మిన్ వర్తమానాభిః ప్రజాభిరవేదనం దృష్టమ్. యథాఽన్తర్యామిబ్రాహ్మణే - 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతీ'తి, 'అదృష్టో ద్రష్టా అశ్రుతశ్శ్రోతే'తి చ. మా భూదన్యత్ర దర్శనమ్. స్వయమేవ త్వియం నిధిదృష్టాన్తావగతపరమపురుషార్థభావస్యాస్య హృదయస్థస్యోపరి తదాధారతయా అహరహస్సర్వదా సర్వాసాం ప్రజానామజానతీనాం గతిరస్య పరబ్రహ్మత్వే పర్యాప్తం లిఙ్గమ్ ॥ 14 ॥

రెండవవిధమగు భాష్యము- అథవా, జనులు ప్రతిదినమును పొందుచున్నారని శ్రుతియందు చెప్పియుండుట సుషుప్తికాలమున గల్గు బ్రహ్మప్రాప్తినిగూర్చి చెప్పినదికాదు. సర్వకాలమునందును అంతరాత్మగ నుండునదియు, దహరాకాశమును, పరమపురుషార్థభూతమునగు దానిపైగ ప్రతిరోజును బోవుచున్నను, సర్వదా దానియందుండు వారైనను దానిని తెల్సుకొనక, దానిని పొంద కయున్నారు. ఎట్లన, హిరణ్యనిధి యున్నచోటెరుగక దానిమీదనే యున్నవారైనను, దాన్ని తెల్సుకొనరు. అట్లే ప్రకృతమునను నెరుగునది. దహరాకాశముచే నియమింపబడెడి సకలజనులును దానినెరుగకుండుట దహరాకాశమునకు పరబ్రహ్మత్వము గల్గించుచున్నది. అట్లే వేరొక శ్రుతియందును పరబ్రహ్మమున నుండెడి ప్రజలు తమలో నంతరాత్మగనుండు పరబ్రహ్మము నెరుగకుండిరని చెప్పబడెను. ఎట్లన అంతర్యామి బ్రాహ్మణమున 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి' ఎవడు ఆత్మయందున్నవాడై ఆత్మలోపలనుండి ఆత్మచే తెలియబడక, ఆత్మను తనకు శరీరముగ కల్గియుండి లోననుండి ఆత్మను నియమించుచున్నాడో అనియు, 'అదృష్టో ద్రష్టా అశ్రుతః శ్రోతా' ఆత్మచే తెలియబడక దానిని తెల్సుకొనువాడు, వినబడక వినువాడు అనియు, నిట్టి శ్రుతులవలన

నిట్లు తెలియుచున్నది. దీనినిగూర్చి వేరొకచోట కన్వెట్టవలసినదియే లేదు. పైన చెప్పిన హిరణ్యనిధి దృష్టాంతమువలన పరమపురుషార్థముగ తెలియవచ్చునట్టి హృదయస్థుడగువానిని ప్రతిరోజు ప్రజలు తెల్సుకొనలేక పోవుటచే నతడు పరబ్రహ్మమను సూచనకు తగిన చిహ్నము.

ఇతశ్చ దహరాకాశః పరం బ్రహ్మ --

అవ :- క్రిందచెప్పిన హేతువులచే దహరాకాశము పరబ్రహ్మమని తెలియుచున్నది.

80. ధృతేశ్చ మహిమ్నోఽస్యాస్మిన్నుపలబ్ధేః 1-3-15

టీ:- అస్య= పరబ్రహ్మముయొక్క, ధృతేః=ధరణమనబడు, మహిమ్నః= మహిమ, అస్మిన్= ఈ దహరాకాశమున నున్నట్లు, ఉపలబ్ధేః చ= తెలియవచ్చుటవలన,

తా:- పరబ్రహ్మముయొక్క సర్వలోకధారకత్వమనబడుమహిమ ఈ దహరాకాశమునకు గలదని శ్రుతులవలన తెలియ వచ్చుటచే దహరాకాశము పరబ్రహ్మమని తెలియుచున్నది.

'అథ య ఆత్మే'తి ప్రకృతం దహరాకాశం నిర్దిశ్య 'స సేతుర్విధృతిరేషాం లోకానామసంభేదాయే'త్యస్మిన్ జగద్విధరణం శ్రూయమాణం దహరాకాశస్య పరబ్రహ్మతాం గమయతి. జగద్విధరణం హి పరస్య బ్రహ్మణో మహిమా. 'ఏష సర్వేశ్వర ఏష భూతాధిపతిరేష భూతపాల ఏష సేతుర్విధరణ ఏషాం లోకానామసంభేదాయే'తి, 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచన్ద్రమసౌ విధృతౌ తిష్ఠత' ఇత్యాదిభ్యః. స చాయం తస్య పరస్య బ్రహ్మణో ధృత్యాఖ్యో మహిమాస్మిన్ దహరాకాశ ఉపలభ్యతే. అతో దహరాకాశః పరం బ్రహ్మ ।। 15 ।।

'అథ య ఆత్మా' (ఛా.8-4-1) అనుచోట ప్రస్తుతమగు దహరాకాశమును నిర్దేశించి 'స సేతుర్విధృతిరేషాం లోకానామసంభేదాయ' అతడు సేతువు; ఈ లోకములు క్షేమముగా నుండుటకై వాటిని ధరించియుండువాడనెడి వాక్యమున చెప్పబడు జగదాధారకత్వము దహరాకాశమనబడు పరబ్రహ్మమని తెల్పుచున్నది. ఏలనన, జగత్తును ధరించియుండుట పరబ్రహ్మముయొక్క మహిమ. ఎట్లన, వాజసనేయులు 'ఏష సర్వేశ్వర ఏష సర్వభూతాధిపతిరేష భూతపాల ఏష సేతుర్విధరణ ఏషాం లోకానామసంభేదాయ' (బృ.6-4-22) అనియు, 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచంద్రమసౌ విధృతౌ తిష్ఠతః' అనియు, ఇట్టి వాక్యములందు సర్వలోకములను ధరించియుండెడి మహిమ సర్వేశ్వరునకు కలదని తెల్పుటచే నట్లు తెలియుచున్నది. ఇట్లు పరబ్రహ్మవ్యాపారముగ శ్రుతులయందు తెలియునట్టి సర్వలోకధారకత్వమగు మహిమ ఈ దహరాకాశమునకున్నట్లు తెలియుటచే దహరాకాశము పరబ్రహ్మమని సిద్ధము.

81. ప్రసిద్ధేశ్చ 1-3-16

టీ:- ప్రసిద్ధేశ్చ= ప్రసిద్ధివలనను.

తా:- ఆకాశశబ్దము పరబ్రహ్మమును తెల్పునదిగ ప్రసిద్ధినొందినదైనందున, దహరాకాశము పరబ్రహ్మమని తెలియుచున్నది.

ఆకాశశబ్దశ్చ పరస్మిన్ బ్రహ్మణి ప్రసిద్ధః 'కో హ్యేవాన్యాత్కః ప్రాణ్యాత్, యదేష ఆకాశ ఆనన్దో న స్యాత్', 'సర్వాణి హ వా ఇమాని భూతాన్యాకాశాదేవ సముత్పద్యన్తే' ఇత్యాదిషు. అపహతపాప్మత్వాది గుణసనాథా ప్రసిద్ధిః భూతాకాశప్రసిద్ధేర్బలీయసీత్య భిప్రాయః ।। 16 ।।

'కో హ్యేవాన్యాత్కః ప్రాణ్యాత్ య ఏష ఆకాశ ఆనందో న స్యాత్' (తై.ఆ.7) ఈ ఆనందమయమగు నాకాశము లేనిచో నెవ్వడు జీవింపగలడు? ఎవడు నిలువగలడు? అనియు, 'సర్వాణి హ వా ఇమాని భూతాన్యాకాశాదేవ సముత్పద్యంతే' (ఛా.1-9-1) ఈజంతువులన్నియు నాకాశ(బ్రహ్మ)మునుండియే పుట్టుచున్న వనియు, నిట్టిశ్రుతులందు 'ఆకాశ'శబ్దమునకు లోకమున పాంచభౌతికభూతములలోనిదగు నాకాశమును

తెల్పుటయందు ప్రసిద్ధియున్నను, అపహతపాప్మత్వాదిగుణములతోగూడియున్నదానిని తెల్పునదిగ దీనికి గల ప్రసిద్ధి, యట్టి భూతాకాశమును తెల్పునట్టి ప్రసిద్ధికంటెను ఎక్కువైనదని తాత్పర్యము.

ఏవం తావద్దహరాకాశస్య భూతాకాశత్వం ప్రతిక్షిప్తమ్. అథేదానీం దహరాకాశస్య ప్రత్యగాత్మత్వమాశఙ్క్య నిరాకర్తుముపక్రమతే --

అవ:- ఇట్లు దహరాకాశము భూతాకాశమా? అనెడి శంకను తొలగించి, యది జీవాత్మయని శంకించి, అట్టి శంకను తొలగించుచున్నారు -

82. ఇతరపరామర్శాత్స ఇతి చేన్నాసంభవాత్ 1-3-17

టీ:-ఇతరపరామర్శాత్= వాక్యశేషము జీవుని పరామర్శించుటచే, దహరాకాశమనబడునది, స ఇతి చేత్= జీవుడన్నచో, న= అయుక్తము, ఎలనన, అసంభవాత్= అసంభవమగుటచే.

తా:- వాక్యశేషమున జీవుడే పరామర్శింపబడుటచే, దహరాకాశము జీవుడేయన్నచో, నది అయుక్తము. ఏలనన, దహరాకాశము జీవుడగుట యసంభవము.

యదుక్తం వాక్యశేషవశాద్దహరాకాశః పరం బ్రహ్మేతి, తదయుక్తమ్, వాక్యశేషే పరస్మాదితరస్య జీవస్యైవ సాక్షాత్పరామర్శాత్, 'అథ య ఏష సంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరం జ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే, ఏష ఆత్మేతి హోవాచ ఏతదమృతమభయమేతద్బ్రహ్మే'తి. యద్యపి 'దహరోఽస్మిన్నన్తర ఆకాశ' ఇతి హృదయపుణ్డరీకమధ్యవర్తితయోపదిష్టస్యాకాశస్యోపమానోపమేయభావాద్యసంభవాద్భూతాకాశత్వం న సంభవతి, తథాపి వాక్యశేషవశాత్ప్రత్యగాత్మత్వం యుక్తమాశ్రయితుమ్. ఆకాశశబ్దోఽపి ప్రకాశాదియోగాజ్జీవ ఏవ వర్తిష్యత ఇతి చేత్, అత్రోత్తరమ్ - నాసంభవాదితి. నాయం జీవః న హ్యపహతపాప్మత్వాదయో గుణా జీవే సంభవన్తి ।। 17 ।।

ఆక్షేపము- వాక్యశేషమునుబట్టియు దహరాకాశమనబడునది పరబ్రహ్మమనుట అయుక్తము. ఏలనన, వాక్యశేషమున జీవుడే ప్రత్యక్షముగ పరామర్శింపబడుచున్నాడు. ఎట్లన, 'అథ య ఏష సంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే ఏష ఆత్మేతి హోవాచ ఏతదమృతమేతదభయమేతద్ బ్రహ్మేతి' ఈ జీవుడు శరీరమునుండి బయల్వెడలి పరంజ్యోతిస్సును బొంది స్వస్వరూపావిర్భావము గలవాడగుచున్నాడు. ఇతడాత్మ ఇదియేయమృతమును అభయమును, బ్రహ్మమునను వాక్యశేషము జీవునిగూర్చియేగదా చెప్పుచున్నది.

'దహరోఽస్మిన్నంతర ఆకాశః' అనువాక్యమున హృదయపుణ్డరీకముయొక్క మధ్యనమనుండునదిగ నుపదేశింపబడిన ఆకాశమును బాహ్యాకాశముతో పోల్చిచెప్పుట పొసగనందున నాయాకాశము భూతాకాశమగుట సంభవము. ఐనను, వాక్యశేషమునుబట్టి దహరాకాశమును జీవునిగ గొనదగును. ఆకాశశబ్దమున్ను ప్రకాశించునదను శబ్దముచే జీవునే తెల్పునది.

సమాధానము-అట్లనరాదు.ఏలనన, నిచటచెప్పబడిన అపహతపాప్మత్వాదిగుణములు జీవునకుండుట యసంభవము.

83. ఉత్తరాచ్చేదావిర్భూతస్వరూపస్తు 1-3-18

టీ:- ఉత్తరాచ్చేత్ = ఉత్తరవాక్యమున జీవుడు అపహతపాప్మత్వాదులుగుణములుగలవాడుగ తెలియవచ్చుచున్నాడన్నచో, ఆవిర్భూతస్వరూపస్తు = అచట స్వస్వరూపావిర్భావముగల జీవునిగూర్చి యట్లు చెప్పబడెను.

తా:- తరువాతదగు ప్రజాపతివాక్యమున జీవుడును అపహతపాప్మత్వాదిగుణములుగల వాడుగ చెప్పబడుచుండెనుగాన ప్రకృతముననట్టి గుణములుగలదిగ చెప్పబడు దహరాకాశము జీవుడేయన్నచో, నది అయుక్తము. ఏలనన, నచట స్వస్వరూపావిర్భావముగల జీవుడే యట్టి గుణములుగలవాడుగ చెప్పబడుచున్నాడు.

ఉత్తరాత్ - ప్రజాపతివాక్యాత్ జీవస్యైవాపహతపాప్మత్వాదిగుణయోగో విజ్ఞాయత ఇతి చేత్,

నిట్లు తెలియుచున్నది. దీనినిగూర్చి వేరొకచోట కన్వెష్టవలసినదియే లేదు. పైన చెప్పిన హిరణ్యనిధి దృష్టాంతమువలన పరమపురుషార్థముగ తెలియవచ్చునట్టి హృదయస్థుడగువానిని ప్రతిరోజు ప్రజలు తెల్సుకొనలేక పోవుటచే నతడు పరబ్రహ్మమను సూచనకు తగిన చిహ్నము.

ఇతశ్చ దహరాకాశః పరం బ్రహ్మ --

అవ :- క్రిందచెప్పిన హేతువులచే దహరాకాశము పరబ్రహ్మమని తెలియుచున్నది.

80. ధృతేశ్చ మహిమ్నోఽస్యాస్మిన్నుపలబ్ధేః 1-3-15

టీ:- అస్య= పరబ్రహ్మముయొక్క, ధృతేః=ధరణమనబడు, మహిమ్నః= మహిమ, అస్మిన్= ఈ దహరాకాశమున నున్నట్లు, ఉపలబ్ధేః చ= తెలియవచ్చుటవలన,

తా:- పరబ్రహ్మముయొక్క సర్వలోకధారకత్వమనబడుమహిమ ఈ దహరాకాశమునకు గలదని శ్రుతులవలన తెలియ వచ్చుటచే దహరాకాశము పరబ్రహ్మమని తెలియుచున్నది.

'అథ య ఆత్మే'తి ప్రకృతం దహరాకాశం నిర్దిశ్య 'స సేతుర్విధృతిరేషాం లోకానామసంభేదాయే'త్యస్మిన్ జగద్విధరణం శ్రూయమాణం దహరాకాశస్య పరబ్రహ్మతాం గమయతి. జగద్విధరణం హి పరస్య బ్రహ్మణో మహిమా. 'ఏష సర్వేశ్వర ఏష భూతాధిపతిరేష భూతపాల ఏష సేతుర్విధరణ ఏషాం లోకానామసంభేదాయే'తి, 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచన్ద్రమసౌ విధృతౌ తిష్ఠత' ఇత్యాదిభ్యః. స చాయం తస్య పరస్య బ్రహ్మణో ధృత్యాఖ్యో మహిమాస్మిన్ దహరాకాశ ఉపలభ్యతే. అతో దహరాకాశః పరం బ్రహ్మ ॥ 15 ॥

'అథ య ఆత్మా' (ఛా.8-4-1) అనుచోట ప్రస్తుతమగు దహరాకాశమును నిర్దేశించి 'స సేతుర్విధృతిస్తేషాం లోకానామసంభేదాయ' అతడు సేతువు; ఈ లోకములు క్షేమముగా నుండుటకై వాటిని ధరించియుండువాడనెడి వాక్యమున చెప్పబడు జగదాధారకత్వము దహరాకాశమనబడు పరబ్రహ్మమని తెల్పుచున్నది. ఏలనన, జగత్తును ధరించియుండుట పరబ్రహ్మముయొక్క మహిమ. ఎట్లన, వాజసనేయులు 'ఏష సర్వేశ్వర ఏష సర్వభూతాధిపతిరేష భూతపాల ఏష సేతుర్విధరణ ఏషాం లోకానామసంభేదాయ' (బృ.6-4-22) అనియు, 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచంద్రమసౌ విధృతౌ తిష్ఠతః' అనియు, ఇట్టి వాక్యములందు సర్వలోకములను ధరించియుండెడి మహిమ సర్వేశ్వరునకు కలదని తెల్పుటచే నట్లు తెలియుచున్నది. ఇట్లు పరబ్రహ్మవ్యాపారముగ శ్రుతులయందు తెలియునట్టి సర్వలోకధారకత్వమగు మహిమ ఈ దహరాకాశమునకున్నట్లు తెలియుటచే ధహరాకాశము పరబ్రహ్మమని సిద్ధము.

81. ప్రసిద్ధేశ్చ 1-3-16

టీ:- ప్రసిద్ధేశ్చ= ప్రసిద్ధివలనను.

తా:- ఆకాశశబ్దము పరబ్రహ్మమును తెల్పునదిగ ప్రసిద్ధినొందినదైనందున, దహరాకాశము పరబ్రహ్మమని తెలియుచున్నది.

ఆకాశశబ్దశ్చ పరస్మిన్ బ్రహ్మణి ప్రసిద్ధః 'కో హ్యేవాన్యాత్కః ప్రాణ్యాత్, యదేష ఆకాశ ఆనన్దో న స్యాత్', 'సర్వాణి హ వా ఇమాని భూతాన్యాకాశాదేవ సముత్పద్యన్త' ఇత్యాదిషు. అపహతపాప్మత్వాది గుణసనాథా ప్రసిద్ధిః భూతాకాశప్రసిద్ధేర్బలీయసీత్య భిప్రాయః ॥ 16 ॥

'కో హ్యేవాన్యాత్కః ప్రాణ్యాత్ య ఏష ఆకాశ ఆనందో న స్యాత్' (తై.ఆ.7) ఈ ఆనందమయమగు నాకాశము లేనిచో నెవ్వడు జీవింపగలడు? ఎవడు నిలువగలడు? అనియు, 'సర్వాణి హ వా ఇమాని భూతాన్యాకాశాదేవ సముత్పద్యంతే' (ఛా.1-9-1) ఈజంతువులన్నియు నాకాశ(బ్రహ్మ)మునుండియే పుట్టుచున్న వనియు, నిట్టిశ్రుతులందు 'ఆకాశ'శబ్దమునకు లోకమున పాంచభౌతికభూతములలోనిదగు నాకాశమును

తెల్పుటయందు ప్రసిద్ధియున్నను, అపహతపాప్మత్వాదిగుణములతోగూడియున్నదానిని తెల్పునదిగ దీనికి గల ప్రసిద్ధి, యట్టి భూతాకాశమును తెల్పునట్టి ప్రసిద్ధికంటెను ఎక్కువైనదని తాత్పర్యము.

ఏవం తావద్దహరాకాశస్య భూతాకాశత్వం ప్రతిక్షిప్తమ్. అథేదానీం దహరాకాశస్య ప్రత్యగాత్మత్వమాశఙ్క్య నిరాకర్తుముపక్రమతే --

అవ:- ఇట్లు దహరాకాశము భూతాకాశమా? అనెడి శంకను తొలగించి, యది జీవాత్మయని శంకించి, అట్టి శంకను తొలగించుచున్నారు -

82. ఇతరపరామర్శాత్స ఇతి చేన్నాసంభవాత్ 1-3-17

టీ:-ఇతరపరామర్శాత్= వాక్యశేషము జీవుని పరామర్శించుటచే, దహరాకాశమనబడునది, స ఇతి చేత్= జీవుడన్నచో, న= అయుక్తము, ఎలనన, అసంభవాత్= అసంభవమగుటచే.

తా:- వాక్యశేషమున జీవుడే పరామర్శింపబడుటచే, దహరాకాశము జీవుడేయన్నచో, నది అయుక్తము. ఏలనన, దహరాకాశము జీవుడగుట యసంభవము.

యదుక్తం వాక్యశేషవశాద్దహరాకాశః పరం బ్రహ్మేతి, తదయుక్తమ్, వాక్యశేషే పరస్మాదితరస్య జీవస్యైవ సాక్షాత్పరామర్శాత్, 'అథ య ఏష సంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరం జ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే, ఏష ఆత్మేతి హోవాచ ఏతదమృతమభయమేతద్బ్రహ్మే'తి. యద్యపి 'దహరోఽస్మిన్నన్తర ఆకాశ' ఇతి హృదయపుణ్డరీకమధ్యవర్తితయోపదిష్టస్యాకాశస్యోపమానోపమేయభావాద్యసంభవాద్భూతాకాశత్వం న సంభవతి, తథాపి వాక్యశేషవశాత్ప్రత్యగాత్మత్వం యుక్తమాశ్రయితుమ్. ఆకాశశబ్దోఽపి ప్రకాశాదియోగాజ్జీవ ఏవ వర్తిష్యత ఇతి చేత్, అత్రోత్తరమ్ - నాసంభవాదితి. నాయం జీవః న హ్యపహతపాప్మత్వాదయో గుణా జీవే సంభవన్తి ॥ 17 ॥

ఆక్షేపము- వాక్యశేషమునుబట్టియు దహరాకాశమనబడునది పరబ్రహ్మమనుట అయుక్తము. ఏలనన, వాక్యశేషమున జీవుడే ప్రత్యక్షముగ పరామర్శింపబడుచున్నాడు. ఎట్లన, 'అథ య ఏష సంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే ఏష ఆత్మేతి హోవాచ ఏతదమృతమేతదభయమేతద్ బ్రహ్మేతి' ఈ జీవుడు శరీరమునుండి బయల్వెడలి పరంజ్యోతిస్సును బొంది స్వస్వరూపావిర్భావము గలవాడగుచున్నాడు. ఇతడాత్మ ఇదియేయమృతమును అభయమును, బ్రహ్మమునను వాక్యశేషము జీవునిగూర్చియేగదా చెప్పుచున్నది.

'దహరోఽస్మిన్నంతర ఆకాశః' అనువాక్యమున హృదయపుణ్డరీకముయొక్క మధ్యననుండునదిగ నుపదేశింపబడిన ఆకాశమును బాహ్యాకాశముతో పోల్చిచెప్పుట పొసగనందున నాయాకాశము భూతాకాశమగుట సంభవము. ఐనను, వాక్యశేషమునుబట్టి దహరాకాశమును జీవునిగ గొనదగును. ఆకాశశబ్దమున్ను ప్రకాశించునదను శబ్దముచే జీవునే తెల్పునది.

సమాధానము-అట్లనరాదు.ఏలనన, నిచటచెప్పబడిన అపహతపాప్మత్వాదిగుణములు జీవునకుండుట యసంభవము.

83. ఉత్తరాచ్చేదావిర్భూతస్వరూపస్తు 1-3-18

టీ:- ఉత్తరాచ్చేత్ = ఉత్తరవాక్యమున జీవుడు అపహతపాప్మత్వాదులుగుణములుగలవాడుగ తెలియవచ్చుచున్నాడన్నచో, ఆవిర్భూతస్వరూపస్తు = అచట స్వస్వరూపావిర్భావముగల జీవునిగూర్చి యట్లు చెప్పబడెను.

తా:- తరువాతదగు ప్రజాపతివాక్యమున జీవుడును అపహతపాప్మత్వాదిగుణములుగల వాడుగ చెప్పబడుచుండెనుగాన ప్రకృతముననట్టి గుణములుగలదిగ చెప్పబడు దహరాకాశము జీవుడేయన్నచో, నది అయుక్తము. ఏలనన, నచట స్వస్వరూపావిర్భావముగల జీవుడే యట్టి గుణములుగలవాడుగ చెప్పబడుచున్నాడు.

ఉత్తరాత్ - ప్రజాపతివాక్యాత్ జీవస్యైవాపహతపాప్మత్వా దిగుణయోగో నిశ్చీయత ఇతి చేత్,

ఏతదుక్తం భవతి - ప్రజాపతివాక్యం జీవపరమేవ. తథా హి 'య ఆత్మాపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకో విజిఘత్సో ఽపిపాసస్సత్యకామస్సత్యసఙ్కల్పస్సోఽన్వేష్టవ్యస్స విజిజ్ఞాసితవ్యస్స సర్వాంశ్చ లోకానాప్నోతి సర్వాంశ్చ కామాన్యస్తమాత్మాన మనువిద్య విజానాతీ'తి ప్రజాపతివచనమైతిహ్యరూపేణోపశ్రుత్యాన్వేష్టవ్యాత్మస్వరూపజిజ్ఞాసయా ప్రజాపతిముపసేదుషే మఘవతే ప్రజాపతిః జాగరితస్వప్నసుషుప్త్యవస్థం జీవాత్మానం సశరీరం క్రమేణ శుశ్రూషుయోగ్యతాపరిచిక్షిషయోపదిశ్య, తత్ర తత్ర భోగ్యమపశ్యతే పరిశుద్ధాత్మస్వరూపోపదేశయోగ్యాయ తస్మై మఘవతే 'మఘవన్మర్త్యం వా ఇదం శరీరమాత్తం మృత్యునా తదస్యామృతస్యాశరీరస్యాత్మనోఽధిష్ఠానమి'తి శరీరస్యాధిష్ఠానతామాత్మనశ్చాధిష్ఠాతృతామశరీరస్య చ తస్యామృతత్వస్వరూపతాం చోక్త్వా 'స హ వై సశరీరస్య సతః ప్రియాప్రియయోరపహతిరస్తి, అశరీరం వావ సన్తం న ప్రియాప్రియే స్పృశత' ఇతి కర్మారబ్ధశరీరయోగినస్తదనుగుణసుఖదుఃఖభాగిత్వరూపానర్థం తద్విమోక్షే చ తదభావమభిధాయ 'ఏవమేవైష సంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరం జ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యత' ఇతి జీవాత్మనస్స్వరూపమేవ శరీరవిముక్తముపదిదేశ. 'స ఉత్తమః పురుషః స తత్ర పర్యేతి జక్షత్క్రీడన్ రమమాణః, స్త్రీభిర్వా యానైర్వా జ్ఞాతిభిర్వా నోపజనం స్మరన్నిదం శరీర'మితి ప్రాప్యస్య పరస్య జ్యోతిషః పురుషోత్తమత్వం నివృత్తితిరోధానస్య పరం జ్యోతిరుపసంపన్నస్య ప్రత్యగాత్మనో బ్రహ్మలోకే యథేష్టభోగావాప్తిమ్. ప్రియాప్రియావియుక్తకర్మనిమిత్తశరీరాద్యపురుషార్థానుసన్ధానం చాభిధాయ, 'స యథా ప్రయోగ్య ఆచరణే యుక్త ఏవమస్మిన్ శరీరే ప్రాణో యుక్త' ఇతి యథోక్తస్వరూపస్యైవ సంసారదశాయాం కర్మతన్త్రం శరీరయోగం యుగ్యశకట యోగదృష్టాన్తేనాభిధాయ, 'అథ యత్రైతదాకాశమనువిషణ్ణం చక్షుస్స చాక్షుషః పురుషో దర్శనాయ చక్షురథ యో వేదేదం జిఘ్రాణీతి స ఆత్మా గన్ధాయ ఘ్రాణమథ యో వేదేదమభివ్యాహరాణీతి స ఆత్మాభివ్యాహారాయ వాగథ యో వేదేదం శృణవానీతి స ఆత్మా శ్రవణాయ శ్రోత్రమ్. అథ యో వేదేదం మన్వానీతి స ఆత్మా మనోఽస్య (దైవం) దివ్యం చక్షు'రితి చక్షురాదీనాం కరణత్వం రూపాదీనాం జ్ఞేయత్వమస్య చ జ్ఞాతృత్వం ప్రదర్శ్య తత ఏవ శరీరేన్ద్రియేభ్యోఽస్య వ్యతిరేకముపపాద్య, 'స వా ఏష ఏతేన (దైవేన) దివ్యేన చక్షుషా మనసైతాన్కామాన్పశ్యన్ రమతే య ఏతే బ్రహ్మలోక' ఇతి తస్యైవ విధూతకర్మనిమిత్తశరీరేన్ద్రియస్య మనశ్శబ్దాభిహితేన దివ్యేన స్వాభావికేన జ్ఞానేన సర్వకామానుభవముక్త్వా 'తం వా ఏతం దేవా ఆత్మానముపాసతే తస్మాత్తేషాం సర్వే చ లోకా ఆప్తాస్సర్వే చ కామా' ఇత్యేవంవిధమాత్మానం జ్ఞానినో జానన్తీత్యభిధాయ, 'సర్వాంశ్చ లోకానాప్నోతి సర్వాంశ్చ కామాన్యస్తమాత్మానమనువిద్య విజానాతీతి హ ప్రజాపతిరువాచే'త్యేవంవిధమాత్మానం విదుషస్సర్వలోకసర్వకామావాప్త్యుపలక్షితం బ్రహ్మానుభవం ఫలమభిధాయోపసంహృతమ్. అతస్తత్రాపహతపాప్మత్వాదిగుణకో జ్ఞాతవ్యతయా ప్రక్రాన్తో జీవ ఏవేత్యవగతమ్. అతో జీవస్యాపహతపాప్మత్వాదయస్సంభవన్తి. అతో దహరవాక్యశేషే శ్రూయమాణస్య జీవస్యాపహతపాప్మత్వాదిగుణసంభవాత్స ఏవ దహరాకాశ ఇతి నిశ్చీయత ఇతి చేదితి.

ఆక్షేపము- తర్వాతదగు ప్రజాపతివాక్యమునుబట్టి జీవుడే యపహతపాప్మత్వాదిగుణుడని నిశ్చయము. ప్రజాపతివాక్యము జీవునిగూర్చినదియేగదా తెల్పుచున్నది. అదెట్లనిన, ఒకప్పుడు ఇంద్రుడు 'య ఆత్మా అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకో విజిఘత్సోఽపిపాసస్సత్యకామస్సత్యసంకల్పః సోఽన్వేష్టవ్యస్స విజిజ్ఞాసితవ్యస్స సర్వాంశ్చ లోకానాప్నోతి సర్వాంశ్చ కామాన్యస్తమాత్మానమనువిద్య విజానాతి' (ఛా.8-7-1) ఏ ఆత్మ పాపరహితుడును, ముదుమిలేనివాడును, నాశరహితుడును, దుఃఖరహితుడు, ఆకలిదప్పికలు లేనివాడునో అట్టి ఆత్మ కనుగొనదగినవాడు ఉపాసింపవలసినవాడు ఎవడట్టి ఆత్మను తెల్సుకొని ఉపాసించుచున్నాడో వాడు సర్వలోకములను పొందుచున్నాడు. వాని కోర్కెలన్నీ తీరుచున్నవని ఇట్లు కర్ణాకర్ణికముగ విని, యట్టి ఆత్మను తెలియగోరి ప్రజాపతివద్దకు పోయి యతనినాశ్రయింపగ ప్రజాపతియును ఇట్టి విషయమును తెల్సుకొనుటకు తగిన యోగ్యత ఇంద్రునకు గలదా? లేదా? యనుటను క్రమముగ పరిశీలింపగోరి జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలు గలవాడును, శరీరవంతుడునగు నాత్మనుగూర్చి యుపదేశింపగ నట్లు ప్రజాపతి యుపదేశించినదానియెడల రుచికల్గకపోవుటచే నతడు పరిశుద్ధాత్మస్వరూపముగూర్చిన యుపదేశమును బొందుటకు తగినవాడవి కన్పెట్టి 'మఘవన్మర్త్యం వా ఇదం శరీరమాత్తం మృత్యునా తదస్యామృతస్యాశరీరస్యాత్మనో అధిష్ఠానమ్' ఓ ఇంద్రుడా! ఈ శరీరము నశించునది, మృత్యువుచే వ్యాప్తమైనది. ఇట్టి శరీరము శరీరరహితుడగు నీ ఆత్మయొక్క స్థానమను

వాక్యమున శరీరము నధిష్ఠానముగను, ఆత్మను అధిష్ఠాతగను (అధిష్ఠించి యుండువానినిగ) అశరీరుడగు నా యాత్మ అమృతస్వరూపుడగుటయున్ను తెల్పి 'స హ వై పశరీరస్య సతః ప్రియాప్రియయోరపహతిరస్తి అశరీరం వా వ సన్తం న ప్రియాప్రియే స్పృశతః' అనువాక్యమున శరీరసంబంధముగలవానిని, కష్టసుఖములెన్నడును విడనాడనివనియు, శరీరసంబంధము లేనివానికి కష్టసుఖములు కలగవనియు జెప్పుటచే కర్మనిమిత్తమగు శరీరముతోగూడిన వానికి కర్మానుగుణముగ సుఖదుఃఖరూపమగు అనర్థము గలుగుటను శరీరసంబంధము విడినతోడనే యట్టి అనర్థము గల్గకుండుటయున్ను తెల్పి, 'ఏవమేవైష సంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే' అనువాక్యమున శరీరరహితుడుగ నుండుటయేజీవాత్మయొక్క స్వరూపమని యుపదేశించెను. మరియు 'స ఉత్తమః పురుషః స తత్ర పర్యేతి జక్షత్ క్రీడన్ రమమాణః స్త్రీభిర్వా యానైర్వా జ్ఞాతిభిర్వా నోపజనం స్మరన్నిదం శరీరమ్' పరమాత్మ ఉత్తమపురుషుడు. ఈ ముక్తాత్మ ఆ పరమాత్మ యందుండి అంతట సంచరించుచు స్త్రీలతోను, వాహనములతోను, జ్ఞాతులతోను క్రమముగ భుజించుచు, క్రీడించుచు, రమించుచు బంధువులసమూహమున పడియుండు నీ ప్రేతశరీరమును స్మరింపడను వాక్యమున నీ జీవుడు పొందునట్టి పరంజ్యోతిస్సు పురుషోత్తముడగుటను శరీరసంబంధమువీడి పరంజ్యోతిస్సును బొందిన ఈ జీవాత్మకు బ్రహ్మలోకమున యథేష్టముగ భోగములననుభవించుటను, అపుడీతడు సుఖదుఃఖజనకమును, కర్మనిమిత్తమునగు శరీరాద్యపురుషార్థమును స్మరింపకుండుటను తెల్పి, 'స యథా ప్రయోగ్య ఆచరణే యుక్త ఏవమస్మిన్ శరీరే ప్రాణో యుక్తః' అనువాక్యమున పైన అపహతపాప్మత్వాదిస్వరూపుడుగ చెప్పబడిన జీవుడే బండికిగట్టిన యెద్దువలె నీ సంసారదశయందు కర్మనిమిత్తమగు శరీరముతో సంబంధించియున్నాడని జెప్పి, 'అథ యత్రైతదాకాశమనువిషణ్ణం స చాక్షుషః పురుషః దర్శనాయ చక్షురథ యో వేదేదం జిఘ్రాణీతి స ఆత్మా గన్ధాయ ఘ్రాణమథ యో వేదేదమభివ్యాహరాణీతి స ఆత్మాఽభివ్యాహరాయ వాక్ అథ యో వేదేదం శృణవానీతి స ఆత్మా శ్రవణాయ శ్రోత్రమథ యో వేదేదం మన్వానీతి స ఆత్మా మనోఽస్య దైవం చక్షుః' (ఛా.8-12) ఎవనియందు చక్షుస్సు సాధనముగనుండినదై రూపాదుల ప్రకాశింపజేయుచున్నదో, అట్టివాడు చాక్షుషపురుషుడు అనగా, చక్షుస్సు సాధనముగగల పురుషుడు. చూచుటకు సాధనభూతమైనది చక్షుస్సు. ఎవడు, నేను దీనిని వాసనచూచుచున్నానని తెల్సికొనుచున్నాడో, అతడు ఆత్మ, వాసనచూచుటకుగ నగు సాధనము ఘ్రాణము. ఎవడు దీనిని చెప్పుచున్నానని తెల్సికొనుచున్నాడో వాడు ఆత్మ, చెప్పుటకుగనగు సాధనము వాక్కు. ఎవడు దీనిని వినుచున్నానని తెల్సికొనుచున్నాడో, వాడు ఆత్మ, వినుటకునగు సాధనము శ్రోత్రము. ఎవడు దీనిని చింతించుచున్నానని తెల్సికొనుచున్నాడో వాడు ఆత్మ, చింతించుటకగు సాధనము మనస్సు. ఈతని దివ్యచక్షుస్సు అను వాక్యమున, చక్షురాదులు సాధనములనియు, రూపాదులు తెలియవలసిన వస్తువులనియు, నీయాత్మ వానిని తెల్సికొనువాడనియు దెల్పి, యందు మూలముగ నాత్మ శరీరేంద్రియాదులకంటె వేరైనవాడని నిరూపించి, 'స వా ఏష ఏతేన దివ్యేన చక్షుషా మనసైతాన్కామాన్ పశ్యన్రమతే య ఏతే బ్రహ్మలోకే' బ్రహ్మలోకమున నుండువారు నీ దివ్యచక్షుస్సగు మనస్సుతో కల్యాణగుణములను జూచి యానందించుచున్నారను వాక్యమున, నట్టివానికే కర్మనిమిత్తమగు శరీరేంద్రియాదిసంబంధముపోయినపుడు మనస్సనబడు దివ్యమగు స్వాభావికజ్ఞానముచే సర్వమును తెలియవచ్చునని జెప్పి, 'తం వా ఏతం దేవా ఆత్మానముపాసతే తస్మాత్తేషాం సర్వే చ లోకా ఆప్తాస్సర్వే చ కామాః' జ్ఞానులిట్టి యాత్మను ఉపాసించుచున్నారు. అందుచే వారన్నిలోకములను పొందిన వారగుదురు. వారి కోర్కెలన్నియు నీడేరునను వాక్యము నిట్టి దానినిగ నాత్మను జ్ఞానులు తెల్సికొనుచున్నారని జెప్పి, ఆపై 'సర్వాంశ్చ లోకానాప్నోతి సర్వాంశ్చ కామాన్యస్తమాత్మానమనువిద్య విజానాతి' ఎవడట్టి యాత్మను

యుపాసించుచున్నాడో, వాడు సర్వలోకములను పొందుచున్నాడు, సకల కోర్కెలీడేరినవాడగుచున్నాడనుటచే నిట్టి యాత్మనుపాసించువారికి సర్వకామావాప్తిరూపమగు బ్రహ్మానుభవము కల్గునని చెప్పి యిట్లు ప్రజాపతి ముగించెను. కాన నీ పైవాక్యములందు అపహతపాప్మత్వాది గుణములుగలవాడుగ తెలియవలసినవాడుగ నుపక్రమమున జెప్పబడినవాడు జీవుడేయని తెలియుచున్నది.

తత్రాహ - అవిర్భూతస్వరూపస్త్వితి. పూర్వమనృతతిరోహితాపహతపాప్మత్వాదిగుణకస్వరూపః పశ్చాద్విముక్త కర్మబన్ధ శ్శరీరాత్సముత్థితః పరం జ్యోతిరుపసంపన్న ఆవిర్భూతస్వరూపః సన్నపహతపాప్మత్వాదిగుణవిశిష్టస్తత్ర ప్రజాపతి వాక్యేఽభి ధీయతే. దహరవాక్యేఽత్వతిరోహితస్వభావాపహతపాప్మత్వాదివిశిష్ట ఏవ దహరాకాశః ప్రతీయతే. అవిర్భూతస్వరూపస్యాపి జీవస్యా సంభావనీయాస్సేతుత్వసర్వలోకవిధరణత్వాదయస్సత్యశబ్దనిర్వచనావగతం చేతనాచేతన యోర్నియన్తృత్వమ్ దహరాకాశస్య పరం బ్రహ్మతాం సాధయన్తి. సేతుత్వసర్వలోకవిధరణత్వాదయః అవిర్భూతస్వరూపస్యాపి న సంభవన్తీతి 'జగద్వ్యాపారవర్జ'మిత్యత్రోప పాదయిష్యామః ।। 18 ।।

వెనుక (బద్ధావస్థయందు) కర్మరూపమగు నవిద్యచే నస్పష్టమగు అపహతపాప్మత్వాది స్వరూపము గలవాడును, తరువాత (ముక్తావస్థయందు)కర్మబంధముపోయినవాడై, శరీరమునుండి బయల్వెడలి పరజ్యోతిస్సును బొందినవాడై అద్భుతమగు స్వరూపముగలవాడగుటచే అష్టగుణవిశిష్టుడగు జీవుడు ప్రజాపతివాక్యమున చెప్పబడుచున్నాడు. దహరవాక్యముననో, అట్లు స్పష్టముగాని స్వరూపము గలవాడును ఎల్లప్పుడును అష్టగుణ స్వరూపముగలవాడేయగు దహరాకాశముఅనబడువాడు తెలియవచ్చుచున్నాడు. ముక్తావస్థయందు ఆవిర్భూత స్వరూపుడగు జీవునియందుండునవిగ తలపశక్యములుగాని సేతుత్వము సర్వలోకవిధరణత్వము సత్యశబ్దము యొక్క నిర్వచనము (అవయవార్థము)నుబట్టి తెలియవచ్చునదగు చేతనాచేతననియంతృత్వము మొదలగునవి దహరాకాశము పరబ్రహ్మమనెడి యంశమును నిరూపించుచున్నవి. [శాకటాయనుడను గొప్ప వైయాకరణి 'సత్య' శబ్దముయొక్క నిర్వచనము నిట్లు తెల్పియున్నాడు:-అతడు 'అస్-భువి' అను ధాతువునుండి పుట్టిన 'సత్' శబ్దమునుగొని 'ఇణ్-గతౌ' ధాతువుయొక్క ణ్యచ్ ప్రత్యయాంతమగు రూపమునుండి 'య' కారముగొని వానిలో 'సత్' అనునది ఆదియందును 'య' అనునది అంతమునందును ఉండుటచే 'సత్యం' అను శబ్దము నిష్పన్నమగుచున్నదని చెప్పెను.] దీనియర్థమేమనగా,'సన్తమర్థం ఆపయతి ప్రత్యాపయతి గమయతీతి సత్యం= ఉన్నట్టి వస్తువుననగా చేతనాచేతనపదార్థజాతమును ప్రవర్తింపజేయునదనుట.' పరబ్రహ్మము 'య ఆత్మని తిష్ఠన్' అనియు, 'యః పృథివ్యాం తిష్ఠన్' అనియు శ్రుతులయందు జెప్పియున్నట్లు చేతనాచేతనపదార్థములలోనుండి వానిని నియమించుటచే వానిని ప్రవర్తింపజేయునది కాగలదు. [యాస్కాచార్యుల నిరుక్తమనబడు వేదనిఘంటు భాష్యమున 93వ పేజి చూడుము. మరియు 'సచ్చ త్యచ్చాభవత్' అనియు, ''సత్యం చానృతం చ సత్యమభవత్' ఇత్యాదివేదవాక్యములందలి నిర్వచనమున్ను నిట్టియర్థమునిచ్చుచున్నది.] పైనజూపిన సేతుత్వము సర్వలోక ధారకత్వము మొదలగునవి ముక్తాత్మకునుండుట యసంభవమని 'జగద్వ్యాపారవర్జం' (బ్రసూ.4-4-17) అను సూత్రమున ప్రతిపాదింపబోవుచుంటిమి.

యద్యేవం, దహరవాక్యే 'అథ య ఏష సంప్రసాద' ఇత్యాదినా జీవప్రస్తావః కిమర్థః? ఇతి చేత్, తత్రాహ --
అవ:-అట్లగుచో, దహరప్రకరణముననుండు 'అథ య ఏష సమ్ప్రసాదః' ఇత్యాది వాక్యమున జీవునిగూర్చి ఏల చెప్పియుండవలెననగా, సమాధానమునకై-

84. అన్యార్థశ్చ పరామర్శః. 1-3-19.

టీ:-పరామర్శః=ప్రజాపతి వాక్యమున జీవుని పరామర్శించుట, అన్యార్థశ్చ=వేరొకప్రయోజనమునకుగ నగుచున్నది.
తా:-ప్రజాపతివాక్యమున జీవుని పరామర్శించుటకు వేరొక ప్రయోజనము కలదు.

దహరాకాశస్యైవాపహతపాప్మత్వజగద్విధరణత్వాదివన్ముక్తస్య తదుపసంపత్త్యాఽపహతపాప్మత్వాదికల్యాణగుణ విశిష్ట స్వాభావికరూపప్రాప్తికథనేన తద్ధేతుత్వరూపం పరమపురుషాసాధారణం గుణముపదేష్టుం ప్రజాపతివాక్యోక్తస్య జీవస్యాత్ర పరామర్శః. ప్రజాపతివాక్యే చ ముక్తాత్మస్వరూపయాథాత్మ్యవిజ్ఞానం దహరవిద్యోపయోగితయోక్తమ్. బ్రహ్మప్రేప్సోర్హి జీవాత్మనః (స్వ) స్వరూపం చ జ్ఞాతవ్యమేవ. స్వయమపి కల్యాణగుణ ఏవ సన్ననవధికాతిశయాసఙ్ఖ్యేయకల్యాణగుణగణం పరం బ్రహ్మానుభవిష్యతీతి బ్రహ్మోపాసనఫలాన్తర్గతత్వాత్ (స్వ) స్వరూపయాథాత్మ్యవిజ్ఞానస్య. 'సర్వాంశ్చ లోకానాప్నోతి సర్వాంశ్చ కామాన్' 'స తత్ర పర్యేతి జక్షత్క్రీడన్ని'త్యాదికం ప్రజాపతివాక్యే కీర్త్యమానం ఫలమపి దహరవిద్యాఫలమేవ ।। 19 ।।

దహరాకాశము అపహతపాప్మత్వము, జగద్విధరణత్వము మొదలగు గుణములు గలదగునట్లు, జీవుడు ముక్తుడైనపుడట్టి దహరాకాశమనబడు పరమాత్మను పొందుటచే నా యపహతపాప్మత్వాది కల్యాణగుణ యుక్తుడగునని జెప్పియుండుటచే నందులకు హేతుభూతమును పరమాత్మకుమాత్రముండునట్టి గుణము నుపదేశించుటకై యిట జీవుడు చెప్పబడెను. ప్రజాపతివాక్యమున ముక్తాత్మస్వరూపమును తెల్సికొనియుండుట దహరోపాసనమునకు కావలసినదని చెప్పబడెను. పరబ్రహ్మమును బొందగోరు జీవాత్మకు స్వస్వరూపమవశ్యముగ తెలియవలెను, ఏలనన, జీవుడు స్వయముగ కల్యాణగుణయుక్తుడే యగుచు, అనవధికాతిశయ కల్యాణగుణ సముదాయముగల పరబ్రహ్మమును (ముక్తావస్థయందు) అనుభవింపగలడుగాన, నట్టి ఆత్మ తనస్వరూపమును యథార్థముగ తెల్సికొనియుండుటయును బ్రహ్మోపాసనాఫలముతో చేరినదియే. 'సర్వాంశ్చ లోకానామాప్నోతి సర్వాంశ్చ కామాన్' ముక్తాత్మ సకలలోకములను సమస్త కల్యాణగుణములను అనుభవించుచున్నాడనియు 'స తత్ర పర్యేతి జక్షన్ క్రీడన్' ముక్తాత్మ పరమాత్మయందు సంచరించుచు, భుజించుచు క్రీడించుచున్నాడనియు నీ మొదలగు వాక్యములందు జెప్పబడు ఫలమును దహరవిద్యాఫలమే.

85. అల్పశ్రుతేరితి చేత్తదుక్తం. 1-3-20.

టీ:-అల్పశ్రుతేః=దహరాకాశమును స్వల్పస్థానమున నుండుదానినిగ శ్రుతి చెప్పుచుండుటచే దహరాకాశము బ్రహ్మముకాదు, ఇతి చేత్=ఇట్లన్నచో, తదుక్తం=దానినిగూర్చి వెనుక చెప్పబడెను.

తా:-దహరాకాశము స్వల్పస్థానముగలదిగ శ్రుతియందు చెప్పియుండుటచే, నది పరమాత్మ కాదన్నచో, దానినిగూర్చి పూర్వము చెప్పబడెను.

'దహరోఽస్మిన్ని'త్యల్పపరిమాణశ్రుతిరారాగ్రోపమితస్య జీవస్యైవోపపద్యతే, న తు సర్వస్మాజ్జ్యాయసో బ్రహ్మణ ఇతి చేత్, తత్ర యదుత్తరం వక్తవ్యం తత్పూర్వమేవోక్తమ్ 'నిచాయ్యత్వాదేవ' మిత్యనేన. అతో దహరాకాశో ఽనాఘ్రాతావిద్యాద్యశేషదోషగన్ధః స్వాభావికనిరతిశయజ్ఞానబలైశ్వర్యవీర్యశక్తితేజఃప్రభృత్యపరిమితోదారగుణసాగరః పురుషోత్తమ ఏవ. ప్రజాపతివాక్యనిర్దిష్టస్తు 'ఘ్నన్తి త్వేవైనం విచ్ఛాదయన్తీ'త్యేవమాదిభిరవగతకర్మనిమిత్తదేహపరిగ్రహః. పశ్చాత్ పరం జ్యోతిరుపసంపద్యా విర్భూతాపహత పాప్మత్వాదిగుణస్వస్వరూప ఇతి న దహరాకాశః ।। 20 ।।

'దహరోఽస్మిన్' ఇందు సూక్ష్మమైనదను వాక్యమున స్వల్పపరిమాణముకలదిగ చెప్పి యుండుట అణుపరిమాణుడగు జీవుని యెడల పొసగునుగాని, అట్లు చెప్పియుండుట యన్నిటికంటెను గొప్పవాడగు పరమాత్మ విషయమున పొసగదన్నచో, నందులకీయవలసిన సమాధానమింతకు పూర్వమే 'నిచాయ్యత్వాదేవం' ఇత్యాది సూత్రమున చెప్పబడెను. కావున నిచట దహరాకాశము అవిద్యాదిదోషగంధ మెంతమాత్రము లేనివాడును, స్వభావసిద్ధములును, తనకు మించిన జ్ఞాన, బల, ఐశ్వర్య, వీర్య, శక్తి, తేజస్సులు ఇతరమునందెచ్చటనులేక, తనయందేగల అపరిమితోదారగుణసముద్రుడగు పురుషోత్తముడే. 'ఘ్నన్తి త్వేవైనం విచ్ఛాదయన్తి' ఇతని చంపుచునేయున్నవి, ఇతని కప్పివేయుచున్నవి, అను వాక్యములవలన తెలియవచ్చునట్లు కర్మనిమిత్తమున దేహము గొన్నవాడును, ఆపై పరజ్యోతిస్సనబడు పరమాత్మనుబొంది యపహతపాప్మత్వాది గుణకమగు

స్వస్వరూపమావిర్భూత (ప్రకటిత)మైనవాడే ప్రజాపతి వాక్యమున చెప్పబడుచున్నాడు. కావున నీ ప్రజాపతి వాక్యమున దహరాకాశము చెప్పబడలేదు.

ఇతశ్చైతదేవమ్ --

అవ:-క్రింద దెల్పిన హేతువులచే నట్లు తెలియుచున్నది.

86. అనుకృతేస్తస్య చ. 1-3-21.

టీ:-తస్య=దహరాకాశముయొక్క, అనుకృతేశ్చ=సామ్యము జీవునికి కల్గునని చెప్పియుండట వలన దహరాకాశము జీవుడు కాడు.

తా:-జీవుడు ముక్తావస్థయందు దహరాకాశములో సాధర్మ్యమును బొందునని చెప్పియుండుటచే నట్టి దహరాకాశము జీవుడు కాడు.

తస్య దహరాకాశస్య పరస్య బ్రహ్మణోఽనుకారాదయమపహతపాప్మత్వాదిగుణకో విముక్తబన్ధః ప్రత్యగాత్మా న దహరాకాశః. తదనుకారః - తత్సామ్యమ్. తథా హి ప్రత్యగాత్మనో విముక్తస్య పరబ్రహ్మానుకారః శ్రూయతే. 'యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తారమీశం పురుషం బ్రహ్మయోనిమ్. తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనః పరమం సామ్యముపైతీ'తి. అతోఽనుకర్తా ప్రజాపతివాక్యనిర్దిష్టః. అనుకార్యం బ్రహ్మ దహరాకాశః ॥ 21 ॥

ముక్తావస్థయందు జీవుడు దహరాకాశమనబడు పరబ్రహ్మముతో సామ్యమును (సమభావమును) బొందునని చెప్పియుండుటచే, ముక్తావస్థయందు అపహతపాప్ముడును, సంసారసంబంధమునుండి విముక్తుడునగు జీవుడు దహరాకాశము కాడు. సూత్రమున 'అనుకార'మనగా సామ్యమని యర్థము. అదెట్లనిన, ఆథర్వణికులు 'యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తారమీశం పురుషం బ్రహ్మయోనిం, తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనం పరమం సామ్యముపైతి' (ము.3-1-3) ఎప్పుడీ ఉపాసకుడు స్వర్ణవర్ణుడును, కర్తయును, పరిపాలకుడును, బ్రహ్మాండసృష్టి కర్తయునగు పరబ్రహ్మమును సాక్షాత్కరించుచున్నాడో, అప్పుడీతడు, పుణ్యపాపములు వీడి, శరీరసంబంధము లేనివాడై పరబ్రహ్మముతో పరమసామ్యమును బొందుచున్నాడను వాక్యమున, ముక్తావస్థయందు జీవాత్మ పరమాత్మను అనుకరించుచున్నాడని తెల్పియుండిరి. కావున ప్రజాపతి వాక్యమున జెప్పబడినవాడు దహరాకాశ మనబడు పరబ్రహ్మమని యెఱుగునది.

87. అపి స్మర్యతే. 1-3-22.

టీ:-స్మర్యతే అపి=స్మృతియందును నట్లు చెప్పబడినది.

తా:-స్మృతియు నట్లే తెల్పుచున్నది.

సంసారిణోఽపి ముక్తావస్థాయాం పరమసామ్యాపత్తిలక్షణః పరబ్రహ్మానుకారః స్మర్యతే 'ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః . సర్గేఽపి నోపజాయన్తే ప్రలయే న వ్యథన్తి చ ॥' ఇతి. కేచిత్ 'అనుకృతేస్తస్య చ' ఇతి, 'అపి స్మర్యత' ఇతి సూత్రద్వయమధికరణాన్తరమ్ 'తమేవ భాన్తమనుభాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతీ'త్యస్యాః శ్రుతేః పరబ్రహ్మపరత్వ నిర్ణయాయ ప్రవృత్తం వదన్తి. తత్తు 'అదృశ్యత్వాదిగుణకో ధర్మోక్తేః', 'ద్యుభ్వాద్యాయతనం స్వశబ్దాత్' ఇత్యధికరణద్వయేన తస్య ప్రకరణస్య పరబ్రహ్మవిషయత్వప్రతిపాదనాత్, 'జ్యోతిశ్చరణాభిధానాది'త్యాదిషు పరస్య బ్రహ్మణో భారూపత్వావగతేశ్చ పూర్వపక్షానుత్థానాదయుక్తమ్; సూత్రాక్షర(వైరూప్యాచ్చ) వైరూప్యం చ ॥ 22 ॥ (ఇతి దహరాధికరణమ్, 5.)

సంసారికిని ముక్తావస్థయందు పరమసామ్యప్రాప్తిరూపమగు బ్రహ్మానుకారము గల్గునని స్మృతియందు జెప్పబడుచున్నది. ఎట్లన, శ్రీభగవద్గీతయందు 'ఇదం జ్ఞానముపాశ్రిత్య, మమ సాధర్మ్యమాగతాః। సర్గేఽపి నోపజాయన్తే ప్రళయే న వ్యథన్తి చ॥' ఓ అర్జునా! ఈ ఉపాసనము నవలంబించి నాతో సాధర్మ్యమును బొందినవారు సృష్టియందు మరల జన్మింపరు, ప్రళయమున కష్టపడరు.

విమర్శనము- కొందరు భాష్యకారులు 'అనుకృతేస్తస్య చ' అనియు, 'అపి స్మర్యతే' అనియు నీ రెండు సూత్రములను వేరొక యధికరణముగ విభజించి, ఆ యధికరణము 'తమేవ భాన్తమనుభాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతి' ప్రకాశించెడి సర్వేశ్వరుని అనుసరించి అంతయును ప్రకాశించుచున్నది. అతనియొక్క ప్రకాశముచే నిదంతయును ప్రకాశించుచున్నదను శ్రుతివాక్యము సర్వేశ్వరునిగూర్చి తెల్పునదని నిరూపించుటకై ప్రవర్తించినదని తమ భాష్యములందు జెప్పిరి. అది సరికాదు. ఏలనన, అదృశ్యత్వాదిగుణకాధికరణముననను, ద్యుభ్వాధ్యాయతనాధికరణముననను నీరెండు అధికరణములందును నీపై శ్రుతి చదువబడిన ప్రకరణము పరబ్రహ్మము విషయమని నిరూపింపబడెను. మరియు 'జ్యోతిశ్చరణాభిధానాత్' సూత్రముచే పరబ్రహ్మము ప్రకాశస్వరూపుడని తెలియుచున్నది. మరియు, నట్లు భాష్యముచేయుట సూత్రముల యర్థముతో విరోధించును. (దహరాధికరణము ముగిసెను. 5)

23. ప్రమితాధికరణమ్ 1-3-6

88. శబ్దాదేవ ప్రమితః. 1-3-23.

టీ:-ప్రమితః=అంగుష్ఠమాత్ర పరిమితిగలవాడుగ బోధింపబడినవాడు (పరమాత్మయే) ఏలనన, శబ్దాదేవ= శ్రుతివలననే, అట్లు తెలియుచున్నది.

తా:-అంగుష్ఠమాత్రపరిమితిగలవాడుగ శ్రుతులందు జెప్పబడినవాడు పరమాత్మయేయని శ్రుతివలననే తెలియుచున్నది.

కఠవల్లీషు శ్రూయతే - 'అఙ్గుష్ఠమాత్రః పురుషో మధ్య ఆత్మని తిష్ఠతి। ఈశానో భూతభవ్యస్య న తతో విజుగుప్సతే ।। ఏతద్వైతత్ ।', 'అఙ్గుష్ఠమాత్రః పురుషో జ్యోతిరివాధూమకః। ఈశానో భూతభవ్యస్య స ఏవాద్య స ఉ శ్వః ।। ఏతద్వైతత్ ।', 'అఙ్గుష్ఠమాత్రః పురుషో ऽన్తరాత్మా సదా జనానాం హృదయే సన్నివిష్టః। తం స్వాచ్ఛరీరాత్ ప్రవృహేన్ముఞ్జాదివేషీకాం ధైర్యేణ ।। తం విద్యాచ్ఛుక్రమమృత'మితి. తత్ర సన్దిహ్యతే - -

కిమయమఙ్గుష్ఠమాత్రప్రమితః ప్రత్యగాత్మా, ఉత పరమాత్మేతి? కిం యుక్తమ్? ప్రత్యగాత్మేతి. కుతః? జీవస్యాన్యత్రాఙ్గుష్ఠమాత్రత్వశ్రుతేః, 'ప్రాణాధిపస్సఞ్చరతి స్వకర్మభిః, అఙ్గుష్ఠమాత్రో రవితుల్యరూపః. సఙ్కల్పాహఙ్కార సమన్వితో య' ఇతి. న చాన్యత్రోపాసనార్థతయాపి పరమాత్మనోऽఙ్గుష్ఠమాత్రత్వం శ్రూయతే. ఏవం నిశ్చితే జీవత్వే ఈశానత్వం శరీరేన్ద్రియభోగ్యభోగోపకరణాపేక్షయాపి భవిష్యతి. ఇతి ప్రాప్తే బ్రూమః -శబ్దాదేవ ప్రమితః. అఙ్గుష్ఠప్రమితః పరమాత్మా. కుతః? ఈశానో భూతభవ్యస్యేతి శబ్దాదేవ. న చ భూతభవ్యస్య సర్వస్యేశితృత్వం కర్మపరవశస్య జీవస్యోపపద్యతే ।। 23 ।।

కాఠకులు 'అంగుష్ఠమాత్రః పురుషో మధ్య ఆత్మని తిష్ఠతి, ఈశానో భూతభవ్యస్య న తతో విజుగుప్సతే ఏతద్వైతత్' (కఠ.2-4-12) అనియు, 'అంగుష్ఠమాత్రః పురుషో జ్యోతిరివాధూమకః ఈశానో భూతభవ్యస్య స ఏవాద్య స ఉశ్వః ఏతద్వైతత్' (కఠ.2-4-13) అనియు, నీవాక్యములందు అంగుష్ఠమాత్ర పురుషుడు శరీరమునందున్నాడు. వాడు ధూమరహితమగు జ్యోతిస్సువలె నున్నాడు. మరియు, వాడు సర్వప్రపంచమునకు నియంతయు, కాలత్రయస్థాయియునైయున్నాడని తెల్పియున్నారు. 'అంగుష్ఠమాత్రః పురుషోऽన్తరాత్మా సదా జనానాం హృదయే సన్నివిష్టః, తం స్వాచ్ఛరీరాత్ ప్రవృహేన్ముఞ్జాదివైషీకాం ధైర్యేణ, తం విద్యాచ్ఛుక్రమమృతం' (కఠ. 2-6-17) అను వాక్యమున అంగుష్ఠమాత్ర పురుషుడు సర్వదా జనుల హృదయమున నంతరాత్మగా నుండువాడు. ముంజగడ్డినుండి తదంతర్వర్తియగు కాడను వేరుపరచునట్లు జ్ఞానబలముచే నీతనిని శరీరమునుండి వేరైనవానినిగ నెఱుగునది అనియు నిట్లు భోధించియుండిరి. ఇటనొక సంశయము.

సంశయము-ఈపైవాక్యములందు అంగుష్ఠమాత్రుడుగ జెప్పబడినవాడు జీవుడా? లేక పరమాత్మయా?

పూర్వపక్షము-ఇట అంగుష్ఠమాత్రుడుగ జెప్పబడినవాడు జీవుడు. ఏలనన, జీవుడు వేరొక శ్రుతియందు నంగుష్ఠమాత్రపరిమాణుడుగ జెప్పబడుచున్నాడు. ఎట్లన, శ్వేతాశ్వతరోపనిషత్తున 'ప్రాణాధిపస్సఞ్చరతి స్వకర్మభిరంగుష్ఠమాత్రో రవితుల్యరూపః సంకల్పాహంకారసమన్వితో యః' (శ్వే.5-8) ఇంద్రియముల కధిపతియగు జీవుడు తన కర్మముల మూలముగ జన్మమరణాదుల బొందుచున్నాడు. అతడు అంగుష్ఠమాత్రపరిమాణుడును, సూర్యునితో సమానమగు రూపముగలవాడును, సంకల్పాహంకారాదులతో గూడియుండువాడును అని చెప్పబడెను. మరియు, వేరొకచోట పరమాత్మ అంగుష్ఠమాత్రపరిమాణుడుగను ఉపాసనమునకుగనైనను చెప్పబడియుండలేదు. ఇట్లు అంగుష్ఠమాత్రపరిమాణుడుగ చెప్పబడినవాడు జీవుడని నిశ్చితముకాగా, శ్రుతియందు చెప్పబడిన నియంతృత్వము శరీరేంద్రియభోగ్యభోగోపకరణాదులను బట్టి జీవునికి ఉండకలదు.

సిద్ధాన్తము-పైశ్రుతివాక్యములందు అంగుష్ఠమాత్రపరిమితుడుగ చెప్పబడినది జీవుడనుట అయుక్తము. ఏలనన, శ్రుతులనుండియే అట్లు తెలియుచున్నది. 'ఈశానో భూతభవ్యస్య' అను శ్రుతియందు చెప్పబడినట్లు కాలత్రయముననుండు పదార్థములనన్నిటిని నియమించుట కర్మవశుడగు జీవునికి అసంభవము.

కథం తర్హి పరమాత్మనోఽఙ్గుష్ఠమాత్రత్వమిత్యత్రాహ -

అవ:-అట్లగుచో, పరమాత్మ అంగుష్ఠమాత్రపరిమాణుడుగ చెప్పుట యెట్లు పొసగునని శంకింపగా, సమాధానము చెప్పుటకై -

89. హృద్యపేక్షయా తు మనుష్యాధికారత్వాత్. 1-3-24.

టీ:-మనుష్యాధికారత్వాత్=వేదాంతశాస్త్రము మనుష్యులనుద్దేశించి ప్రవర్తించినదగుటవలన, హృది= వారి హృదయస్థానమునకు, అపేక్షయా=అనుసరించి (అంగుష్ఠమాత్రపరిమితత్వము చెప్పబడెను)

తా:-వేదాంతశాస్త్రోపదేశమున కర్హులగువారు మనుష్యులగుటచే వారు పరమాత్మను తమ హృదిన నుపాసించుటకై యందుండు పరమాత్మయు నట్టి పరిమాణముగల అంగుష్ఠ మాత్రుడుగ చెప్పబడెను.

పరమాత్మన ఉపాసనార్థముపాసకహృదయే వర్తమానత్వాదుపాసకహృదయస్యాఙ్గుష్ఠప్రమాణత్వాత్ తదపేక్షయేదమఙ్గుష్ఠప్రమితత్వముపపద్యతే. జీవస్యాప్యఙ్గుష్ఠప్రమితత్వం హృదయాన్తర్వర్తిత్వాత్ తదపేక్షమేవ, తస్యారాగ్రమాత్రత్వశ్రుతేః. మనుష్యాణామేవోపాసకత్వసంభావనయా శాస్త్రస్య మనుష్యాధికారత్వాత్ మనుష్యహృదయస్య చ తత్తదఙ్గుష్ఠప్రమితత్వాత్. ఖరతురగభుజగాదీనామనఙ్గుష్ఠప్రమితత్వేఽపి న కశ్చిద్దోషః. స్థితం తావదుత్తరత్ర సమాపయిష్యతే ॥ 24 ॥

ఉపాసనాసౌకర్యమునకై పరమాత్మ ఉపాసకుల హృదిననుండుటచే నట్టి హృదయమంగుష్ఠమాత్రపరిమాణమగుటచే, దానియందుండు పరమాత్మయు నంతటిపరిమితుడుగ చెప్పబడుట తగును. జీవుడు హృదిననుండువాడగుటచేతను, హృదయమంగుష్ఠమాత్రపరిమాణమగుటచే నందుండు జీవుడును నంతియే. వాస్తవమున కతడు 'ఆరాగ్రమాత్రః' (బల్లెపుకొనయంత) పరిమాణుడని శ్రుతులు తెల్పుచున్నవి. మనుష్యులకే ఉపాసనమునునుష్ఠించుట సంభవమగుటచే శాస్త్రము మనుజులనుగూర్చి ప్రవర్తించినదగుటచే వారి హృదయము అంగుష్ఠమాత్రముండుటచే అట్లు చెప్పబడెనుకాన, ఖర, తురగ, భుజగాది జంతువుల హృదయములు అంగుష్ఠమాత్రములుకాకపోయినను దోషములేదు. ఈ అధికరణముతో సంబంధించిన తక్కిన విషయములన్నియును తర్వాతదగు అపశూద్రాధికరణమున చెప్పబడును. (ప్రమితాధికరణము ముగిసెను. 6.)

25. దేవతాధికరణము. 1-3-7

90. తదుపర్యపి బాదరాయణస్సంభవాత్. 1-3-25.

టీ:-తదుపర్యపి= మనుజులకంటె పైనున్న దేవతలకును, సంభవాత్= మోక్షాపేక్షయుండుటచే (వారికి వేదాన్తశాస్త్రాధికారము గలదని) బాదరాయణః = వేదవ్యాసుడు (మన్యతే = తలచుచున్నాడు.)

తా:-బ్రహ్మోపాసనమును బోధించెడి వేదాంతశాస్త్రమునభ్యసించుటకు మనుష్యులే ముఖ్యాధికారులైనను, దేవతలకును నట్టి అధికారముగలదని శ్రీవేదవ్యాసులు తలచుచున్నారు.

పరస్య బ్రహ్మణోఽఙ్గుష్ఠప్రమితత్వోపపత్తయే మనుష్యాధికారం బ్రహ్మోపాసనశాస్త్రమిత్యుక్తమ్. తత్ప్రసఙ్గేన ఇదానీం బ్రహ్మవిద్యాయాం దేవాదీనామప్యధికారోఽస్తి నాస్తీతి విచార్యతే. కిం తావదుక్తమ్? నాస్తి దేవాదీనామధికార ఇతి. కుతః? సామర్థ్యాభావాత్. న హ్యశరీరాణాం దేవాదీనాం వివేకవిమోకాదిసాధనసప్తకానుగృహీతబ్రహ్మోపాసనోపసంహారసామర్థ్యమస్తి. న చ దేవాదీనాం సశరీరత్వే ప్రమాణముపలభామహే .యద్యపి పరినిష్పన్నేఽపి వస్తుని ఉత్పత్తిసమ్భావనయా వేదాన్తవాక్యాని పరే బ్రహ్మణి ప్రమాణభావమనుభవన్తి. తథాఽపి దేవాదీనాం విగ్రహవత్త్వప్రతిపాదనపరం న కిఞ్చిదపి వాక్యముపలభ్యతే. మన్త్రార్థవాదాస్తు కర్మవిధిశేషతయాఽన్యపరత్వాన్న దేవాదివిగ్రహసాధనే ప్రభవన్తి. కర్మవిధయశ్చ స్వాపేక్షితోద్దేశ్యకారకత్వాతిరేకిదేవతా గతం కిమపి న సాధయన్తి. అత ఏవ తాసామర్థిత్వమపి న సమ్భవతి. అతస్సామర్థ్యార్థిత్వయోర భావాద్దేవాదీనామనధికార ఇతి.

పరబ్రహ్మము అంగుష్ఠమాత్రపరిమాణుడని చెప్పినది యుపపన్నమగుటకై బ్రహ్మోపాసనమును బోధించెడి వేదాంతశాస్త్రము నధిగమించుటకు మనుష్యులే యధికారులని చెప్పబడెను. ప్రాసంగికముగ నిపుడు బ్రహ్మవిద్యాధికారము దేవతలకును గలదా? లేదా? యనెడి విషయమునుగూర్చి విచారింప బడుచున్నది.

పూర్వపక్షము- దేవతలకధికారము లేదనుట యుక్తము. ఏలనన, వారికి సామర్థ్యము లేదు. దేవతలు శరీరరహితులుగాన వారికి వివేకవిమోకాది సాధనసప్తకముచే నుపకరింపబడెడి బ్రహ్మోపాసనము ననుష్ఠించుటకు సామర్థ్యము లేదు. దేవతలకు శరీరముగలదనెదవా? ఆ విషయమై ప్రమాణమెద్దియును గన్పింపదే? పరినిష్పన్న (సిద్ధ)వస్తువును తెల్పుట సంభవముగాని, ఉపనిషద్వాక్యములు పరబ్రహ్మమును తెల్పినను దేవతలకు శరీరముగలదని తెల్పెడి ప్రమాణమేదియును గన్పింపదు. ఏలనన, వేదమునందలి మంత్రములును అర్థవాదములును (శ్రుతివాక్యములును) కర్మలనుగూర్చిన విధులను తెల్పును. కావున నవి దేవతలకు శరీరము గలదనెడి యంశమునుగూర్చి ప్రమాణములుగావు. కర్మలనుగూర్చిన విధివాక్యములలో, తాను నిరూపింపవలసినదానినే తప్ప దేవతలయందలి మరే విశేషములను తెల్పవు. కనుకనే దేవతలకట్టి బ్రహ్మవిద్యను గూర్చిన అర్థిత్వము (కోరిక) ఉండుట యసంభవము. పైన చెప్పినట్లు దేవతలకు పరబ్రహ్మము నుపాసించుటకు కావలసిన సామర్థ్యముగాని, అందులకై అర్థిత్వముగాని యుండుట యసంభవమగుటచే వారలట్టి బ్రహ్మోపాసనమునకు తగిన అధికారులు కారనుట యుక్తము.

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే - తదుపర్యపి బాదరాయణస్సమ్భవాత్. తదుపర్యపి - తత్ - బ్రహ్మోపాసనమ్, ఉపరి దేవాదిష్వపి సమ్భవతీతి భగవాన్ బాదరాయణో మన్యతే. తేషామర్థిత్వసామర్థ్యయోస్సమ్భవాత్ . అర్థిత్వం తావదాధ్యాత్మికాది దుర్విషహదుఃఖాభితాపాత్పరస్మిన్బ్రహ్మణి చ నిరస్తనిఖిలదోషగన్ధేనవధికాతిశయాసఙ్ఖ్యేయకల్యాణగుణగణే నిరతిశయభోగ్యత్వాది జ్ఞానాచ్చ సమ్భవతి. సామర్థ్యమపి పటుతరదేహేన్ద్రియాదిమత్తయా సమ్భవతి. దేహేన్ద్రియాదిమత్త్వం చ బ్రహ్మాదీనాం సకలోపనిషత్సు సృష్టిప్రకరణేషూపాసనప్రకరణేషు చ శ్రూయతే. తథా హి 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్, ... తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి, తత్తేజోఽసృజత' ఇత్యారభ్య సర్వమచేతనం తేజోఽబన్నప్రముఖావస్థావిశేషవద్వ్యాకృత్య 'అనేన జీవేనాత్మనాఽనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి' ఇతి సంకల్ప్య బ్రహ్మాదిస్థావరాన్తం చతుర్విధం భూతజాతం తత్తత్కర్మోచితశరీరం తదుచితనామ భాక్చాయమకరోదిత్యుక్తమ్. ఏవం సర్వత్ర సృష్టివాక్యేషు దేవతిర్యఙ్మనుష్యస్థావరాత్మనా చతుర్విధా సృష్టిరామ్నాయతే. దేవాదిభేదశ్చ తత్తత్కర్మానుగుణబ్రహ్మలోకప్రభృతిచతుర్దశలోకస్థఫలభోగయోగ్యదేహేన్ద్రియాదియోగాయత్తః. ఆత్మనాం స్వతో దేవాదిత్వాభావాత్. తథా 'తద్ధోభయే దేవాసురా అనుబుబుధిరే తే హోచుః ఇన్ద్రో హ వై దేవానామభిప్రవవ్రాజ విరోచనోఽసురాణాం తౌ

హాసంవిదానావేవ సమిత్పాణీ ప్రజాపతిసకాశమాజగ్మతుః, తౌ హ ద్వాత్రింశతం వర్షాణి బ్రహ్మచర్యమూషతుస్తౌ హ ప్రజాపతిరువాచ' ఇత్యాదినా స్పష్టమేవ శరీరేన్ద్రియవత్త్వం దేవాదీనాం ప్రతీయతే.

సిద్ధాంతము- మనుజులకే కాక, వారికి పైగానుండు దేవతలకును బ్రహ్మోపాసనమున కధికారముకలదని శ్రీవేదవ్యాసులు తలచుచున్నారు. ఏలనన, వారికి అర్థిత్వసామర్థ్యముండుట సంభవము. అర్థిత్వము ఆధ్యాత్మికాది సహింపరాని దుఃఖములు పైబడుటచే, పరబ్రహ్మము నిరస్తనిఖిలదోషగంధమును, అనవధికాతిశయాసంఖ్యేయ కళ్యాణగుణగణమును, నిరతిశయభోగ్యమును ననెడి జ్ఞానము గల్గుటవలన గల్గునది. సామర్థ్యము శరీరేంద్రియ పటుత్వము ఉండుటచే కల్గునది. బ్రహ్మాదులకు శరీరేంద్రియాదులు గలవని ఉపనిషత్తులందంతటను సృష్టి ప్రకరణములందును, ఉపాసనములగూర్చి చెప్పెడి చోట్లను చెప్పబడినది. అదెట్లన, ఛందోగులు 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' (ఛా.6-2-1)అనియు, 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత' (ఛా.6-2-3)అని చెప్పుటకారంభించి, బ్రహ్మము అచేతనపదార్థజాతము నంతయును తేజస్సు, ఉదకము, పృథివి మొదలగు నవస్థలు గలదానినిగ నేర్పరచి, 'అనేన జీవేనాత్మనాను ప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి' (ఛా.6-3-2) జీవశరీరుడుగ ప్రవేశించి నామరూపముల స్పష్టపరచుచున్నాను అని సంకల్పించి, చతుర్ముఖ బ్రహ్మము మొదలు, స్థావరపదార్థములవరకును నాల్గువిధములుగల ఈ భూతసమూహము నంతయును ఆయా కర్మలకనుగుణముగ శరీరములు గలవానినిగను ఆయా శరీరములకనుగుణమగు పేర్లుగలవానినిగను చేసెనని చెప్పియుండిరి. పైన చెప్పినట్లు సృష్టినిగూర్చి తెల్పెడిచోట్లనెల్ల దేవతలనియు, తిర్యక్కులనియు, మనుష్యులనియు, స్థావరములనియు, నిట్లు నాల్గువిధములుగల సృష్టినిగూర్చి చెప్పబడుచున్నది. దేవాదిభేదము వారి కర్మానుగుణముగ బ్రహ్మాది చతుర్విధలోకములతోగల సంబంధమునుబట్టి నుండునది. ఏలనన, నది యాత్మల స్వరూపమునుబట్టి యుండజాలదు. అట్లే 'తద్ధోభయే దేవాసురా అనుబుబుధిరే తే హోచు: ఇంద్రో హ వై దేవానమభిప్రవవ్రాజ విరోచనోఽసురాణాం తౌ హా సంవిదానా వేద సమిత్పాణీ ప్రజాపతిసకాశమాజగ్మతుః తౌ హ ద్వాత్రింశతం వర్షాణి బ్రహ్మచర్యమూష తుస్తౌ హ ప్రజాపతిరువాచ' (ఛా.8-7-2) దేవాసురులుభయులును ప్రజాపతివాక్యమును తెల్సికొనిరి. వారిట్లు చెప్పిరి. దేవతలలో ఇంద్రుడును, అసురులలో విరోచనుడును ఒకరినొకరు కలియకయే సమిత్తుల చేతబట్టుకొని ప్రజాపతియొద్దకేగగా నతడు వారితో నిట్లు చెప్పెను, అను వాక్యముచే దేవాదులకు శరీరేంద్రియములు కల్గుననుట స్పష్టము.

కర్మవిధిశేషభూతమన్త్రార్థవాదేష్వపి 'వజ్రహస్తః పురన్దరః', 'తేనేన్ద్రో వజ్రముదయచ్ఛ'దిత్యాదిభిః ప్రతీయమానం విగ్రహాదిమత్త్వం ప్రమాణాన్తరావిరుద్ధం తత్ప్రమేయమేవ. న చానుష్ఠేయార్థప్రకాశనస్తుతిపరత్వాభ్యాం ప్రతీయమానార్థాన్తరావివక్షా శక్యతే వక్తుమ్; స్తుత్యాద్యుపయోగిత్వాత్, తేన వినా స్తుత్యాద్యనుపపత్తేశ్చ. గుణకథనేన హి స్తుతిత్వమ్. గుణానామసద్భావే స్తుతిత్వమేవ హీయేత. న చాసతా గుణేన కథితేన ప్రరోచనా జాయతే. అతః కర్మ ప్రరోచయన్తో గుణసద్భావం బోధయన్త్యేవార్థవాదాః. మన్త్రాశ్చ కర్మసు వినియుక్తాస్తత్ర తత్ర కిఞ్చిత్కరత్వాయానుష్ఠేయమర్థం ప్రకాశయన్తో దేవతాది గతవిగ్రహాదిగుణవిశేషమభిదధత ఏవ తత్ర కిఞ్చిత్ కుర్వన్తి; అన్యథా ఇన్ద్రాదిస్మృత్యనుపపత్తేః. న చ నిర్విశేషా దేవతా ధియమధిరోహతి. తత్ర ప్రమాణాన్తరాప్రాప్తాన్ గుణాన్ స్వయమేవ బోధయిత్వా తైః కర్మ ప్రరోచయన్తి. గుణవిశిష్టం వా ప్రకాశయన్తి. ప్రాప్తాంశ్చానూద్య తైః ప్రరోచనప్రకాశనే కుర్వన్తి. విరుద్ధత్వే తు తద్వాచిభిశ్శబ్దైరవిరుద్ధాన్ గుణాన్ లక్షయిత్వా కుర్వన్తి.

కర్మల విధించెడి మన్త్రములు అర్థవాదము (స్తుతివాక్యము) లందును 'వజ్రహస్తః పురందరః' ఇంద్రుడు వజ్రహస్తుడనియు, 'తేనేంద్రో వజ్రముదయచ్ఛత్' (యజు.2-4-12) అందుచే ఇంద్రుడు తన వజ్రాయుధ మెత్తెననియు నిట్టిచోట్ల దేవాదులకు శరీరములున్నట్లు తెలియుచున్నది. ఇట్లు చెప్పుట ప్రమాణాంతరములతో విరోధింపదు. కావున నది నిజముగ వారినిగూర్చి చెప్పినదియే. ఒకవేళ అనుష్ఠింపవలసిన కర్మముల దెల్పుటకు

వాటిని స్తుతించుటకు నట్లు చెప్పబడెనుగాన నది దేవాదులకు వాస్తవముగ శరీరముగలదని దెల్పుటకు కాదనియు నది వేరొక ప్రయోజనమునకు అనియు వాదించెదరేమో, అట్లు వాదింపతగదు. ఏలనన, స్తుత్యాదులందు ఉపయోగపడుటకై యట్లు చెప్పబడెను. అట్లు చెప్పియుండనిచో స్తుతించుటయే అసంభవము. ఏలనన, గుణముల తెల్పి గదా స్తుతింతుము. గుణములే లేకున్నచో స్తుతి యెక్కడిది? నిజమునకు గుణరహితమైనచో ఉన్నవని చెప్పుటచే, వస్తువు ప్రకాశింపదు. కావున కర్మలను స్తుతించెడు ఈ అర్థవాదవాక్యములు గుణములుగలవనియే తెల్పుచున్నవి. మన్త్రములును కర్మలయందు వినియుక్తములై ఆయాకర్మల ననుష్ఠించుటవలన ఉపయోగమును తెల్పుచు నందుచే దేవాదులరూపగల శరీరాదులను తెల్పుచున్నవి. అట్లుగాకున్న దేవాదులకు శరీరములేనిచో వారిని ఆయాకర్మల ననుష్ఠించునపుడు ధ్యానించుట యసంభవ మగునుకదా! ఏలనన, శరీరాదులు లేనివారగు దేవతలు ధ్యానసమయమున మనసునకువచ్చుట సంభవింపదుగదా. ఇందు కొన్నిచోట్ల మన్త్రములు ప్రమాణాంతరముల నుండి తెలియరానివగు గుణములను స్వయముగనే బోధించి వాని మూలముగ కర్మను స్తుతించుచు వానిని ప్రకాశింపజేయుచున్నవి. అట్లుగాక, గుణవిశిష్టమగు వస్తువును తెల్పుచున్నవి. మరికొన్నిచోట్ల ప్రమాణాంతరముల నుండి తెలియవచ్చునట్టి గుణముల ననువదించి వానిమూలముగ కర్మలను స్తుతించి వానిని ప్రకాశింపజేయు చున్నవి. వీనికి ప్రమాణాంతరములతో విరోధము కల్గుచోట వానిని తెల్పు శబ్దములచే అవిరుద్ధములగు గుణములను లక్షణముచే తెల్పి కర్మను స్తుతించుచు దానిని ప్రకాశింపజేయుచున్నవి.

కర్మవిధేశ్చ దేవతయా ఐశ్వర్యమపేక్షితమేవ. కామినః కర్తవ్యతయా కర్మ విధీయమానం స్వయం క్షణప్రధ్వంసి కాలాన్తరభావినః ఫలస్య స్వర్గాదేః సాధకమపేక్షతే. మన్త్రార్థవాదయోశ్చ 'వాయుర్వై క్షేపిష్ఠా దేవతా, వాయుమేవ స్వేన భాగధేయేనోపధావతి స ఏవైనం భూతిం గమయతి', 'యదనేన హవిషాఽఽశాస్తే తదశ్యాత్తదృధ్యాత్, తదస్మై దేవా రాధన్తామ్' ఇత్యాదిషు దేవతాయా: కర్మణా ఆరాధితాయా: ఫలదాయిత్వం తదనుగుణం చైశ్వర్యం ప్రతీయమానమపేక్షితత్వేన వాక్యార్థే సమన్వీయతే. దేవపూజాభిధాయినో యజిధాతోశ్చ యాగాఖ్యం కర్మ స్వారాధ్యదేవతాప్రధానం ప్రతీయతే.

కావున కర్మలనుగూర్చిన విధియును, దేవతలకు కర్మలకు తగిన ఫలమునిచ్చు శక్తి తప్పక యుండవలెనని కోరుచున్నది. [వేదమున విధులకేది ఆవశ్యకమో అదియే కావలసినది. ఇట్లుండ దేవతల శరీరేంద్రియములతో విధికి కావలసిన దేమున్నదని యడుగ సమాధానముగ నీ వాక్యము మొదలుకొని చెప్పుచున్నారు. ఈ క్రింది గ్రన్థసందర్భముచే దేవతలకు ఫలమునిచ్చు విషయమై ఒకశక్తి విశేషముండి యుండవలెనని తెలియుచున్నది. దానినిబట్టి వారికి శరీరేంద్రియాదులు కూడకలవని విదితము.

కాని పూర్వమీమాంసకులు దేవతలకిట్టి శక్తికలదని అంగీకరింపరు. కర్మము నశించినను దానిచే అపూర్వమొకటి పుట్టి అది కాలాంతరమున కర్తకు ఫలమునిచ్చునని చెప్పుచున్నారు. ఆచార్యులవారు ఈవిషయమై అంగీకరింపరు. దేవతలకే అట్టి శక్తికలదుగాన వారేకాలాంతరమున ఫలము నీయగలరనియు నందులకై అపూర్వమును కల్పింప నక్కరలేదనియు ముందే చెప్పియుండిరి. ఈ విషయమునుగూర్చి 'ఉపపత్తేశ్చ' అనుసూత్రమున విశదపఱచిరి.] ఏలనన, ఫలాపేక్షకునిచే చేయవలసినదిగ విధింపబడు కర్మ తాను స్వయముగ క్షణకాలమున నశించునదగుటచే కాలాంతరమున పొందబడు స్వర్గాది ఫలముల సాధించు వేరొకదాని నపేక్షించుచున్నదికదా. ఐనచో మన్త్రములందును అర్థవాదలందును 'వాయుర్వై క్షేపిష్ఠా దేవతా వాయుమేవ స్వేన భాగధేయేనోపధావతి స ఏవైనం భూతిం గమయతి' (యజుస్.2-1-1) వాయువే మిక్కిలి వేగముగల దేవత. ఇతడు వాయువు నాశ్రయించుచున్నాడు. వాయువే ఈతని కర్మమునకు ఫలము నిచ్చుచున్నదనియు, 'యదనేన హవిషా శాస్తే తదశ్యాత దృధ్యాత్తదస్మై దేవారాధన్తాం' (యజు.3-5) హోమముచే నితడు దేనిని కోరుచున్నాడో దానినితడు

పొందునుగాక! అనియు నిట్టి శ్రుతులవలన దేవతలు కర్మములచే నారాధింపబడినవారై ఫలమునిచ్చువారగుటయు, నందులకు గావలసిన నైశ్వర్యమాదేవతలకుండి యుండటయును ముఖ్యములేగాన నవి వాక్యార్థమున నన్వయింప బడుచున్నవి. దేవతల విషయమగు పూజను తెల్పునదగు 'యజ-దేవపూజాయాం' అను ధాతువునుండియు నట్టి పూజచే నారాధింపబడు దేవతయే ప్రధానమైనదిగ తెలియుచున్నది.

తదేవం కృత్స్నవాక్యపర్యాలోచనయా వాక్యాదేవ విధ్యపేక్షితం సర్వమవగతమితి నాపూర్వాదికం వ్యుత్పత్తి సమయానవగతం కర్మవిధిష్వభిధేయతయా కల్ప్యతయా వా ఆశ్రయితవ్యమ్. తథా సంకీర్ణబ్రాహ్మణమన్త్రార్థవాదమూలేషు ధర్మశాస్త్రేతిహాసపురాణేషు బ్రహ్మాదీనాం దేవాసురప్రభృతీనాం చ దేహేన్ద్రియాదయః స్వభావభేదాః స్థానాని భోగాః కృత్యాని ఇత్యేవమాదయస్సువ్యక్తాః ప్రతిపాద్యన్తే. అతో విగ్రహాదిమత్త్వాద్దేవానామప్యధికారోఽస్త్యేవ ।। 25 ।।

ఇట్లు వేదవాక్యములన్నిటిని పరిశీలింపగా వాక్యమునుండియే విధికి కావలసినదంతయును తెలియుచున్నదిగాన నట్టి వాక్యము అర్థము నిచ్చునట్టి సమయమున తెలియరానిదగు నపూర్వము (అదృష్టము) మొదలగు దానిని దేనినిన్ని అట్టి విధివాక్యముచే ప్రత్యక్షముగ చెప్పబడిన దానినిగ గాని, అందుచే నూహింపబడుదానినిగగాని గైకొనతగదు. నట్లే సకలములగు బ్రాహ్మణములను, మన్త్రములను, అర్థవాదములనున్ను ఆధారముగగొని ప్రవర్తించినవగు ధర్మశాస్త్రపురాణేతిహాసగ్రన్థములందును చతుర్ముఖబ్రహ్మ మొదలగు వారికిని, దేవతలు అసురులు మొదలగువారికిని దేహేంద్రియాది స్వభావభేదములును స్థానములును, భోగములును, కృత్యములు మొదలగునవి గలవని స్పష్టముగ ప్రతిపాదింపబడుచున్నది. కావున దేవతలకును శరీరేంద్రియాదులు గలవుగాన వారికిని వేదాంతశాస్త్రాధ్యయనమున అధికారమున్నది.

91. విరోధః కర్మణీతి చేన్నానేక ప్రతిపత్తేర్దర్శనాత్. 1-3-26.

టీ:-కర్మణి = యజ్ఞాదికర్మలయందు, విరోధః = వైరుధ్యము, ఇతిచేత్= కల్గునన్నచో, న = కాదు. ఏలనన, అనేకప్రతిపత్తేః = అనేక శరీరములగొను సామర్థ్యము దేవతలకుండునట్లు కన్పించుటవలన.

తా:-ఏకకాలమున అనేక శరీరములను ధరించుటకు దేవతలు సమర్థులగునట్లు కన్పించుటవలన యజ్ఞాది కర్మలయందు విరోధముకల్గదు.

దేవాదీనాం విగ్రహాదిమత్త్వాభ్యుపగమే కర్మణి విరోధః ప్రసజ్యతే. బహుషు యాగేషు యుగపదేకస్యేన్ద్రస్య విగ్రహవత్త్వే 'అగ్నిమగ్న ఆవహ', 'ఇన్ద్రాగచ్ఛ హరివ ఆగచ్ఛ' ఇత్యాదినా ఆహూతస్య తస్య సన్నిధానానుపపత్తేః. దర్శయతి చాగ్న్యాదీనాం తత్ర తత్రాగమనమ్. 'కస్య వా హ దేవా యజ్ఞమాగచ్ఛన్తి కస్య వా న బహూనాం యజమానానాం యో వై దేవతాః పూర్వః పరిగృహ్ణాతి స ఏనాశ్శ్వో భూతే యజత' ఇతి, అతో విగ్రహాదిమత్త్వే కర్మణి విరోధః ప్రసజ్యత ఇతి చేత్, తన్న; అనేకప్రతిపత్తేర్దర్శనాత్. దృశ్యతే హి సౌభరిప్రభృతీనాం శక్తిమతాం యుగపదనేకశరీరప్రతిపత్తిః ।। 26 ।।

ఆక్షేపము- దేవతలు మొదలగువారికి శరీరముకలదని అంగీకరించుచో, యజ్ఞాదికర్మలయందు విరోధము ప్రసక్తించును. ఏలనన, ఇంద్రుడొక్కడేగాన నతడు శరీరము గలవాడగుచో ఏకకాలమున ననేకచోట్ల ననేకయాగము లందు 'అగ్నిమగ్న ఆవహ' అనియు, 'ఇంద్ర ఆగచ్ఛ హరివ ఆగచ్ఛ' ఓఇంద్రా రమ్ము ఓ ఎఱ్ఱని గుఱ్ఱముకలవాడా రమ్ము అనియు, నిట్లావాహనము చేయబడునపుడు అతడాయాచోట్ల అనేకకాలమున సిద్ధముగ నుండుట యసంభవము. దేవతలు ఆయాచోట్లకు పోవుచున్నట్లు 'కస్య హవా దేవా యజ్ఞమాగచ్ఛన్తి తస్య వా న బహూనాం యజమానానాం యోవై దేవతాః పూర్వః పరిగృహ్ణాతి ఏనాః శ్వోభూతే యజతే' ఎవ్వని యజ్ఞమునకు దేవతలు వత్తురు, ఎవ్వని యజ్ఞమునకు రారు ఎవడు మొదట దేవతలకు స్వాగతము చేయునో, వాడు మరునాడు దేవతలకై యజ్ఞము చేయును. ఇత్యాది శ్రుతులచే తెలియుచున్నది. కావున దేవతలకు శరీరేంద్రియాదులు ఉండుచో యజ్ఞాది కర్మలవిషయమైన విరోధము కల్గును.

సమాధానము- అట్లు చెప్పరాదు. ఏలనన, సౌభరి మొదలగువారికి ఏకకాలమున అనేకములగు శరీరముల ధరించెడి శక్తియున్నట్లు గన్పడుచున్నది.

92. శబ్ద ఇతి చేన్నాతః ప్రభవాత్ప్రత్యక్షానుమానాభ్యామ్. 1-3-27.

టీ:-శబ్దే = వేదమున తెల్పబడు దేవతలకు (విరోధః = అనిత్యత్వప్రాప్తిరూపమగు విరోధము) ఇతిచేత్= ప్రాప్తించుననన్నచో, న = కాదు, అతః = మనస్సునందుండెడి ఆ ఇంద్రాది శబ్దమునుండి, ప్రభవాత్ = ఇంద్రాది వ్యక్తి పుట్టుటవలన, ఏలననగా, ప్రత్యక్షానుమానాభ్యాం = శ్రుతిస్మృతులవలన నట్లు తెలియుచున్నది.

తా:-దేవతలకు శరీరముండుచో వేదమున చెప్పబడు ఇంద్రాదులనిత్యులని ప్రాప్తించుననన్నచోనది అయుక్తము. ఏలనన, బ్రహ్మముయొక్క మనస్సునందుండు నా ఇంద్రాది శబ్దమునుండివేరొక ఇంద్రాది వ్యక్తి పుట్టుచున్నట్లు శ్రుతిస్మృతులవలన తెలియుచున్నది.

విరోధ ఇతి వర్తతే. మా భూత్ కర్మణి విరోధోఽనేకశరీరప్రతిపత్తేః. శబ్దే తు వైదికే విరోధః ప్రసజ్యతే; అనిత్యార్థసంయోగాత్. విగ్రహవత్త్వే హి సావయవత్వేనేన్ద్రాదేరర్థస్యానిత్యత్వమనివార్యమ్. తతో దేవదత్తాదిశబ్దవదిన్ద్రాద్యర్థ జన్మనః ప్రాగ్వినాశాదూర్ధ్వం చేన్ద్రాదిశబ్దానాం వైదికానామర్థశూన్యత్వమనిత్యత్వం వా వేదస్య స్యాదితి చేత్; తన్న; అతః ప్రభవాత్ అస్మాదిన్ద్రాదిశబ్దాదేవ పునః పునరిన్ద్రాద్యర్థస్య ప్రభవాత్. ఏతదుక్తం భవతి - న హి దేవదత్తాదిశబ్దవదిన్ద్రాదిశబ్దా వైదికాః వ్యక్తివిశేషమాత్రే సఙ్కేతపూర్వకాః ప్రవృత్తాః. అపి తు స్వభావత ఏవ గవాదిశబ్దవదాకృతివిశేషవాచిత్వేన. తతశ్చైకస్యామిన్ద్రవ్యక్తౌ వినష్టాయామత ఏవ వైదికాదిన్ద్ర శబ్దాన్మనసి విపరివర్తమానాదవగతతద్వాచ్యభూతేన్ద్రాద్యర్థాకారో ధాతా తదాకారమేవాపరమిన్ద్రం సృజతి. యథా కులాలో ఘటశబ్దాన్మనసి విపరివర్తమానాత్తదాకారమేవ ఘటయతి. కథమిదమవగమ్యతే? ప్రత్యక్షానుమానాభ్యామ్ శ్రుతిస్మృతిభ్యామిత్యర్థః. శ్రుతిస్తావత్ 'వేదేన రూపే వ్యకరోత్ సతాసతీ ప్రజాపతి'రితి. తథా 'స భూరితి వ్యాహరత్ స భూమిమసృజత స భువ ఇతివ్యాహరత్ సోఽన్తరిక్షమసృజతే'త్యాది. వాచకశబ్దపూర్వకం తత్తదర్థసంస్థానం స్మరన్ తత్తత్సంస్థానవిశిష్టం తం తమర్థం సృష్టవానిత్యర్థః. స్మృతిరపి 'అనాదినిధనా హ్యేషా వాగుత్సృష్టా స్వయంభువా। ఆదౌ వేదమయీ దివ్యా యతః సర్వాః ప్రసూతయః ।।' ఇతి. 'సర్వేషాం తు స నామాని కర్మాణి చ పృథక్ పృథక్. 'వేదశబ్దేభ్య ఏవాదౌ పృథక్ సంస్థాశ్చ నిర్మమే ।। ఇతి సంస్థాః - సంస్థానాని, రూపాణీతి యావత్. తథా 'నామరూపం చ భూతానాం కృత్యానాం చ ప్రపఞ్చనమ్. వేదశబ్దేభ్య ఏవాదౌ దేవాదీనాం చకార సః ।।' ఇతి. అతో దేవాదీనాం విగ్రహవత్త్వేఽపి వైదికశబ్దానామానర్థక్యం, వేదస్యాదిమత్త్వం చ న ప్రసజ్యతే ।। 27 ।।

ఆక్షేపము- దేవతలకు ఏకకాలమున అనేకశరీరములును ధరించునట్టి సామర్థ్యముండుచే యజ్ఞాదికర్మలవిషయమై విరోధము లేకున్నను వైదికశబ్దము విషయమై విరోధమేర్పడును. ఏలనన, నట్లగుచో వేదమునందలి ఇంద్రాదిశబ్దములు అనిత్యములగు ఇంద్రాదిపదార్థములను తెల్పునవగును. ఇంద్రాదులకు శరీరముండుచో, వారనిత్యులగుట తథ్యము. ఇంద్రాదిపదార్థములు నశించినవెనుక వేదమున పఠింపబడెడి ఇంద్రాదిశబ్దములు అర్థములేనివనిగాని, లేక వేదములనిత్యములనిగాని ప్రసక్తించును.

సమాధానము- అట్లు చెప్పరాదు. ఇంద్రాదిశబ్దములనుండియే ఇంద్రాదిపదార్థములు మరల మరలపుట్టుచున్నవి. ఎట్లన, లోకవాడుకలోని దేవదత్తాది శబ్దములవలనే వేదమునందలి ఇంద్రాదిశబ్దములున్ను ఏదోయొక ఇంద్రాదివ్యక్తియందు సంకేతముగమాత్రము ఉపయోగింపబడునవి కావు. అవి గోశబ్దమువలెనే స్వాభావికమగునొక యాకారమును తెల్పునవి. కావున ఇంద్రుడను వ్యక్తి నశించగనే, ఆ వైదికశబ్దము మనస్సుననుండుటచే దానిచే తెల్పబడు వేరొక ఆకారముగల ఇంద్రుడను వ్యక్తిని బ్రహ్మము సృజించుచున్నాడు. ఉదా:- కుమ్మరి తన మనస్సునందలి ఘటమను శబ్దమునుండి అదే విధమగు వేరొక ఘటమునెట్లు సృజించుచున్నాడో అట్లే ప్రకృతమునను నెఱుగునది. అదెట్లు తెలియునన, శ్రుతిస్మృతులవలన తెలియుచున్నది. శ్రుతులేవియన, 'వేదేన రూపే వ్యాకరోత్సతా సతీ ప్రజాపతిః' (యజు.2-6-2) బ్రహ్మము పూర్వమున్నవేదముతో పూర్వమున్న

రూపములను సృజించెననియు, 'స భూరితి వ్యాహరత్ స భూమిమసృజత స భువ ఇతి వ్యాహరత్ సో ఽన్తరిక్షమసృజత' (యజు.2-2-4) బ్రహ్మము భూః అని యుచ్చరించి భూమిని, భువః అని యుచ్చరించి అన్తరిక్షమును సృజించెననియు నిట్టి శ్రుతివాక్యములచే తెలియుచున్నది. అనగా నాయా ఆకారములుగల ఆయా పదార్థములను సృజించెనని యర్థము. స్మృతులేవియన, 'అనాదినిధనా హ్యేషా వాగుత్సృష్టా స్వయంభువా। ఆదౌ వేదమయీ దివ్యా యతస్సర్వాః ప్రసూతయః॥' బ్రహ్మము ఆద్యంతములు లేని వేదమయమగు వాక్కునుచ్చరింపగా, దానినుండి అన్ని పదార్థములు నుత్పన్నములాయెను. 'సర్వేషాం తు స నామాని కర్మాణి చ పృథక్ పృథక్। వేదశబ్దేభ్య ఏవాదౌ పృథక్ సంస్థాశ్చ నిర్మమే॥' (మను.1-21) బ్రహ్మము సర్వపదార్థముల యొక్కయు, నామముల నుపయోగముల, వేర్వేరు ఆకారములను మొట్టమొదట వేదశబ్దములనుండియే సృజించెను.

ఈ పై శ్లోకమునందలి 'సంస్థా'అనుశబ్దము రూపములను తెల్పునది. అట్లే, విష్ణుపురాణమునను, 'నామ రూపం చ భూతానాం, కృత్యానాం చ ప్రపంచనమ్। వేదశబ్దేభ్య ఏవాదౌ దేవాదీనాం చకార సః॥' (వి.పు.1-5-63) బ్రహ్మము సమస్తభూతములయొక్కయు, దేవతలయొక్కయు నామములను రూపములను ఉపయోగము లనున్నువేదములనుండియే మొట్టమొదట కల్గజేసెను.

కావున దేవతలు మొదలగు వారికి శరీరమున్నప్పటికిని భేదమునందలి శబ్దములు అర్థములేనివగుటగాని వేదములు అనిత్యములగుటగాని ప్రసక్తించదు.

93. అత ఏవ చ నిత్యత్వమ్ 1-3-28

టీ:-అత ఏవ = శబ్దస్మరణపూర్వకముగ తత్తత్పదార్థములను సృజించుటనుబట్టియే నిత్యత్వం = వేదములు నిత్యములగుట, (ఉపపద్యతే = సంభవమగుచున్నది.)

తా:-బ్రహ్మము సృష్టియందు తత్తచ్ఛబ్దస్మరణపూర్వకముగ తత్తత్పదార్థములును సృజించుట చేతనే నిత్యత్వం - వేదములు నిత్యములగుట (ఉపపద్యతే - సంభవమగుచున్నది)

యత ఏవేన్ద్రవసిష్ఠాదిశబ్దానాం దేవర్షివాచినాం తత్తదాకారవాచిత్వం, తత్తచ్ఛబ్దేన తత్తదర్థస్మృతిపూర్వికా చ తత్తదర్థసృష్టిః, తత ఏవ 'మన్త్రకృతో వృణీతే', 'నమ ఋషిభ్యో మన్త్రకృద్భ్యః', 'అయం సోఽగ్ని'రితి విశ్వామిత్రస్య సూక్తం భవతీత్యాదిభిః వసిష్ఠాదీనాం మన్త్రకృత్త్వకాణ్డకృత్త్వఋషిత్వాదౌ ప్రతీయమానేఽపి వేదస్య నిత్యత్వముపపద్యతే . ఏభిరేవ 'మన్త్రకృతో వృణీత' ఇత్యాదిభిర్వేదశబ్దైస్తత్తత్కాణ్డసూక్తమన్త్రకృతామృషీణామాకృతిశక్త్యాదికం పరామృశ్య, తత్తదాకారాన్ తత్తచ్ఛక్తియుక్తాంశ్చ సృష్ట్వా ప్రజాపతిస్తానేవ తత్తన్మన్త్రాదికరణే నియుఙ్క్తే. తేఽపి ప్రజాపతినా ఆహితశక్తయస్తత్తదనుగుణం తపస్తప్త్వా నిత్యసిద్ధాన్ పూర్వపూర్వవసిష్ఠాదిదృష్టాన్ తానేవ మన్త్రాదీననధీత్యైవ సర్వతో వర్ణతశ్చాస్ఖలితాన్ పశ్యన్తి. అతశ్చ వేదానాం నిత్యత్వమేషాం చ మన్త్రకృత్త్వముపపద్యతే ॥ 28 ॥

'మన్త్రకృతో వృణీతే' మంత్రములజేసినవారిని వరించుచున్నాడనియు, 'నమ ఋషిభ్యో మన్త్రకృద్భ్యః' (అరణ. 7-1) మంత్రముల నొనర్చినవారలగు ఋషులకు నమస్కారము అనియు, 'అయం సోఽగ్నిరితి విశ్వామిత్రస్య సూక్తం' (యజు.5-2-3) 'అయం సోఽగ్నిః' అనునది విశ్వామిత్రునిచే రచింపబడిన సూక్తమనియు, నిట్టి శ్రుతులనుండి వశిష్ఠాదిమహర్షులు మంత్రములను కాండములను మొదలగు వానినొనర్చినవారుగ తెలియవచ్చుచున్నను, దేవర్షులను తెల్పునవగు ఇంద్రాదిశబ్దములు ఆయింద్రాదుల ఆకారముల దెల్పునవగుట చేతను, ఆ ఇంద్రాదిశబ్దస్మరణపూర్వకముగనే ఆ ఇంద్రాదులను సృజించియుండుట వలనను వేదములు నిత్యములగుట సంభవమగుచున్నది. ఈ పైనదెల్పిన 'మన్త్రకృతో వృణీత' ఇత్యాది వేదశబ్దములగొనియే ఆయాకాండసూక్తమన్త్రకారులగు మహర్షుల ఆకారములను శక్తి మొదలగువానిని పరామర్శించి వారిని ఆయా

ఆకారములుగలవారినిగను, శక్తిగలవారినిగను, సృజించి ప్రజాపతి వారినాయామన్త్రముల రచించు కార్యముల నియోగించెను. వారును ప్రజాపతిచే కల్పించిన శక్తిచే ఆయాకార్యములకు కావలసిన తపస్సుచేసి ఎల్లకాలముండు నట్టియు పూర్వీకులగు వశిష్ఠాదులచే కన్పెట్టబడినవగు మన్త్రములను స్వయముగ చదువకయే స్వరాక్షరలోపములు లేనట్లుగ కన్పెట్టుచున్నారు. కావున, వేదములు నిత్యములగుటయు వశిష్ఠాదులు వానిని చేసినవారగుటయును సంభవములగుచున్నవి.

అథ స్యాత్, నైమిత్తికప్రళయాదిష్విన్ద్రాద్యుత్పత్తౌ వేదశబ్దేభ్యః పూర్వపూర్వేన్ద్రాదిస్మరణేన ప్రజాపతినా దేవాదిసృష్టిరుపపద్యతాం నామ. ప్రాకృతప్రళయే తు స్రష్టుః ప్రజాపతేః భూతాద్యహఙ్కారపరిణామశబ్దస్య చ వినష్టత్వాత్ కథం ప్రజాపతేశ్శబ్దపూర్వికా సృష్టిరుపపద్యతే? కథంతరాం వినష్టస్య వేదస్య నిత్యత్వమ్? అతో వేదనిత్యత్వవాదినా దేవాదీనాం విగ్రహవత్త్వాభ్యుపగమేఽపి లోకవ్యవహారస్య ప్రవాహానాదితాశ్రయణీయేతి. అత్రోత్తరం పఠతి --

అవ:-నైమిత్తిక ప్రళయాదులందు [చతుర్ముఖబ్రహ్మముయొక్క పగటివేళ పూర్తియగుటచే నతడు శయనించు రాత్రికాలమున మూడు లోకములు మాత్రమే లయించును. ఈ ప్రళయము చతుర్ముఖుని దివసావసానమును నిమిత్తీకరించుకొని కల్గినందున దీనికి నైమిత్తికప్రళయమని పేరు. వానిరోజు చతుర్యుగసహస్రపరిమితకాలము. కావున రాత్రియునంతయే. అంతవరకే ఈ ప్రళయముండి, అతడు నిద్రలేవగనే అన్నియును తిరిగి ఉత్పన్నములగును. 'ఏష నైమిత్తికః ప్రోక్తః ప్రళయో యత్ర విశ్వసృట్ । శేతే సంతాసనో నిత్యమాత్మసాత్కృత్య చాత్మభూః ॥' అను వాక్యము నైమిత్తికప్రళయము విషయమున ప్రమాణము.] ఇంద్రాదులు ఉత్పన్నులగు విషయమున వేదశబ్దములగొని పూర్వముండు ఇంద్రాదులను స్మరించుటచే ప్రజాపతి దేవతలు మొదలగువానిని సృజింపసమర్థుడు. ప్రాకృతప్రళయముననో, [చతుర్ముఖబ్రహ్మనశించుటచే వానిచే సృజింపబడిన సకలము నశించుట ప్రాకృతప్రళయమనబడును. చతుర్ముఖబ్రహ్మ ముందుగనే పరబ్రహ్మమును సాక్షాత్కరించినవాడు. కావున నితడు బ్రహ్మాండాదులను సృజించుట మొదలగు కార్యముల నొనర్చుటయనెడి ఈతని ప్రారబ్ధము నశింపగనే ముక్తిని పొందును. అట్టి సమయమున నితని లోకమున నివశించువారును బ్రహ్మసాక్షాత్కారముగలవారై ఇతనితోగూడ ముక్తిని బొందుదురు. 'బ్రహ్మణా సహ తే సర్వే సంప్రాప్తే ప్రతిసంచరే। పరస్యాం తే కృతాత్మానః ప్రవిశన్తి పరం పదమ్ ॥' అను శ్రుతియును నట్లు తెల్పుచున్నది. ఇట్లు సత్యలోకవాసులతోగూడ ఆలోకాధిపతియగు చతుర్ముఖబ్రహ్మ ముక్తినిపొందగ, అతని బ్రహ్మాండమును దానిలోని సకలలోకములును అందలి స్థావరాది భౌతికపదార్థములును ప్రకృతియందు లయించును. కావున దీనిని ప్రాకృతప్రళయమందురు. 'ద్విపరార్థే త్వతిక్రాన్తే బ్రహ్మణః పరమేష్ఠినః । తదా ప్రకృతయః సప్త కల్పంతే ప్రళయాయ హి ॥ ఏష ప్రాకృతికో రాజన్ ప్రళయో యత్ర లీయతే ।'అను వాక్యము ప్రాకృతప్రళయమునకు ప్రమాణము.] స్రష్టయగు ప్రజాపతియు, భూతాద్యహంకార పరిణామరూపమగు శబ్దమున్ను నశించునుగాన నపుడు శబ్దస్మరణపూర్వకముగ ప్రజాపతి సృజించుట ఎట్లు సంభవము? మరియు నపుడు నశించిన వేదమునిత్యమును ఎట్లు కాగలదు? కావున దేవతలు మొదలగువారికి శరీరేంద్రియాదులు గలవని అంగీకరించినను, వేదములు నిత్యములను వానిమతమున లోకవ్యవహారమునకు బాధకల్గుటలు ప్రాప్తించును. పైన దెల్పినట్లాక్షేపణమురాగా, నందులకు సమాధానము చెప్పుటకై-

94. సమాననామరూపత్వాచ్చావృత్తావప్యవిరోధో దర్శనాత్ స్మృతేశ్చ 1-3-29.

టీ:- ఆవృత్తావపి = మహాప్రళయము వచ్చినను, సమాననామరూపత్వాత్ = ఆ ప్రళయమునకు పూర్వము పదార్థజాలమునకు ఏ నామరూపములుండెనో అవియే నూతనసృష్టి యందును కల్గుటచే, దర్శనాత్ = శ్రుతిచెప్పు చుండుటచే, స్మృతేశ్చ = స్మృతియును చెప్పుటచే, అవిరోధః = వేదములు నిత్యములగుటకు విరోధములేదు.

తా:-మహాప్రళయమున నా ప్రళయమునకు పూర్వము పదార్థములకు ఏనామరూపములుండెనోనవియే నూతనసృష్టియందును గల్గుటవలన, నట్లే శ్రుతిస్మృతులును చెప్పుటచే వేదములు నిత్యములగుటకు విరోధములేదు.

కృత్స్నప్రపంచసంహారే జగదుత్పత్త్యా వృత్తావపి పూర్వోత్పన్నాత్ సమాననామరూపత్వాదేవ న కశ్చిద్విరోధః. తథా హి - స భగవాన్ పురుషోత్తమః ప్రళయావసానసమయే పూర్వసంస్థానం జగత్ స్మరన్ 'బహు స్యా'మితి సఙ్కల్ప్య, భోగ్యభోక్తృజాతం స్వస్మిన్ శక్తిమాత్రావశేషం ప్రలీనం విభజ్య, మహదాదిబ్రహ్మాణ్డం హిరణ్యగర్భపర్యన్తం యథాపూర్వం సృష్ట్వా, వేదాంశ్చ పూర్వానుపూర్వీవిశేషసంస్థితానావిష్కృత్య, హిరణ్యగర్భాయోపదిశ్య, పూర్వవదేవ దేవాద్యాకారజగత్సర్గే తం నియుజ్య, స్వయమపి తదన్తరాత్మతయావతిష్ఠే. అతో యథోక్తం సర్వముపపన్నమ్. ఏతదేవ చ వేదస్యాపౌరుషేయత్వం నిత్యత్వం చ, యత్పూర్వ పూర్వోచ్చారణక్రమజనితసంస్కారేణ తమేవ క్రమవిశేషం స్మృత్వా తేనైవ క్రమేణోచ్చార్యత్వమ్; తదస్మాకం సర్వేశ్వరేఽపి సమానమ్. ఇయాంస్తు విశేషః - సంస్కారానపేక్షమేవ స్వయమేవానుసన్ధత్తే పురుషోత్తమః.

సకలము ప్రళయమునొందినప్పుడు, తిరిగి జగత్తు ఉత్పన్నమైనను అందలి పదార్థములకు పూర్వమున్నట్టి నామరూపములే యుండుటచే విరోధమేమియులేదు. అట్లే ప్రళయానంతరము భగవానుడగు పురుషోత్తముడు పూర్వమువలె జగత్తును స్మరించుచు 'బహు స్యాం' అన్నట్లు అనేకవిధములగుదునని సంకల్పించి తనయందు శక్తిమాత్రావశేషములుగను లీనమైయుండు భోగ్యభోక్తృపదార్థజాతమును విభజించి మహదాదులుగ బ్రహ్మాండము నంతటిని హిరణ్యగర్భునివరకును పూర్వమున్నట్లు సృజించి, వెనుకటి విశేషములతోగూడియున్న వేదములను బయల్పఱచి, హిరణ్యగర్భుని కుపదేశించి పూర్వమువలె నతనిని దేవాద్యాకారముగల జగత్సృష్టియందు నియమించి తానుస్వయముగ నతనికి అంతరాత్మయై యుండెను. కావున పూర్వపుదంతయును సంభవమే. ఇంతకుపూర్వము ఉచ్చరించిన క్రమమువలన కల్గు సంస్కారవశమున నట్టి క్రమవిశేషమును స్మరించి తిరిగి ఉచ్చరించుటచే వేదములు అపౌరుషేయములు, నిత్యములును.

కుత ఇదం యథోక్తమవగమ్యత ఇతి చేత్తత్రాహ - దర్శనాత్ స్మృతేశ్చ. దర్శనం తావత్ 'యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై' ఇతి. స్మృతిరపి మానవీ - 'ఆసీదిదం తమోభూత'మిత్యారభ్య, 'సోఽభిధ్యాయ శరీరాత్ స్వాత్ సిసృక్షుర్వివిధాః ప్రజాః। అప ఏవ ససర్జాదౌ తాసు వీర్యమపాసృజత్ ।। తదణ్డమభవద్ధైమం సహస్రాంశుసమప్రభమ్। తస్మిన్ జజ్ఞే స్వయం బ్రహ్మా సర్వలోకపితామహః ।।' ఇతి. తథా పౌరాణికీ - 'తత్ర సుప్తస్య దేవస్య నాభౌ పద్మమజాయత। తస్మిన్ పద్మే మహాభాగ వేదవేదాఙ్గపారగః ।। బ్రహ్మోత్పన్నస్సతేనోక్తః ప్రజాస్సృజ మహామతే ।।'. తథా - 'పరో నారాయణో దేవస్తస్మాజ్జాతశ్చతుర్ముఖః' ఇతి. తథా - 'ఆదిసర్గమహం వక్ష్యే'ఇత్యారభ్యోచ్యతే 'సృష్ట్వా నారం తోయమన్తఃస్థితోఽహం యేన స్యాన్మే నామ నారాయణేతి। కల్పే కల్పే తత్ర శయామి భూయస్సుప్తస్య మే నాభిజం స్యాద్యథాబ్జమ్ ।।' ఏవంభూతస్య మే దేవి నాభిపద్మే చతుర్ముఖః. ఉత్పన్నస్స మయా చోక్తః ప్రజాః సృజ మహామత ।।' ఇతి. అతో దేవాదీనామప్యర్థిత్వసామర్థ్య యోగాద్బ్రహ్మవిద్యాయామధికారోఽస్తీతి సిద్ధమ్ ।। 29 ।। (ఇతి దేవతాధికరణమ్, 7.)

పురుషోత్తముడట్టి సంస్కారముతో నిమిత్తములేకనే వేదములననుసంధింపగలడు. అవిషయము శ్రుతిస్మృతులవలననే తెలియుచున్నది. 'యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై' (శ్వే. 6-18) ఎవడు చతుర్ముఖబ్రహ్మను సృజించి యతనికి వేదముల నుపదేశించుచున్నాడో అను శ్రుతివాక్యము తెల్పుచున్నది. మరియు, మనుస్మృతియందు 'ఆసీదిదం తమోభూతం' (మను.1-5) మొదలు 'సోఽభిధ్యాయ శరీరాత్స్వాత్సిసృక్షుర్వివిధాః ప్రజాః। అప ఏవ ససర్జాదౌ, తాసు వీర్యమపాసృజత్। తదణ్డమభవద్ధైమం సహస్రాంశు సమప్రభమ్। తస్మిఞ్జజ్ఞే స్వయం బ్రహ్మా సర్వలోకపితామహః' బ్రహ్మము ధ్యానించి తనశరీరమునుండి నానావిధములగు ప్రజలను సృజింపదలచి మొదట జలమును సృజించెను. ఆ జలమున వీర్యమునుంచెను. అది బంగారపువర్ణముకలదియు, సూర్యప్రభగల బ్రహ్మాండమాయెను. ఆ యణ్డమున సర్వలోక పితామహుడగు

బ్రహ్మపుట్టెనని చెప్పబడెను. పురాణములందును, 'తత్ర సుప్తస్య దేవస్య నాభౌ పద్మమజాయత. తస్మిన్ పద్మే మహాభాగ వేదవేదాన్తపారగః। బ్రహ్మోత్పన్నః స తేనోక్తః ప్రజాస్సృజ మహామతే ॥' యోగనిద్రలోనుండు పరబ్రహ్మముయొక్క నాభియందొక పద్మము పుట్టెను. ఆ పద్మమున వేదవేదాంతపార గుడగు చతుర్ముఖుడు గల్గెను. అంతట పరబ్రహ్మమతనితో ప్రజలను సృజింపుమని చెప్పెననియు నట్లే 'పరో నారాయణో దేవస్తస్మాజ్జాతశ్చతుర్ముఖః' పరబ్రహ్మమగు నారాయణునివలన చతుర్ముఖుడు పుట్టెననియు, అట్లే, 'ఆదిసర్గమహం వక్ష్యే' మొదటి సృష్టినిగూర్చి చెప్పుచున్నానని యారంభించి 'సృష్ట్వా నారం తోయమన్తః స్థితోఽహం యేన స్యాన్మే నామ నారాయణేతి। కల్పే కల్పే తత్ర శయామి భూయః సుప్తస్య మే నాభిజం స్యాద్యథాబ్జమ్ ॥, ఏవంభూతస్య మే దేవి నాభిపద్మే చతుర్ముఖః. ఉత్పన్నస్స మయా చోక్తః ప్రజాస్సృజ మహామతే ॥' నారమనబడు ఉదకమును సృజించి నేనందులోనుండుటచే నాకు నారాయణుడను పేరుగల్గెను. నేను ప్రతికల్పమునను అందు శయనించుచున్నాను. యోగనిద్రయందుండు నా నాభియందు పద్మము పుట్టెను ఓ దేవీ ఇట్టి నా నాభికమలమున చతుర్ముఖబ్రహ్మ పుట్టగా ప్రజలను సృజింపుమని వానితో చెప్పితిననియు నిట్టి పురాణవాక్యముల నుండియు నట్లు తెలియుచున్నది.

కావున దేవతలు మొదలగు వారికిని అర్థిత్వసామర్థ్యములుండుట సంభవమగుటచే వారికిని బ్రహ్మవిద్యయందు అధికారముగలదని సిద్ధము. (దేవతాధికరణము ముగిసెను. 7.)

25. మధ్వధికరణమ్ 1-3-8

95. మధ్వాదిష్వసంభవాదనధికారమ్ జైమినిః. 1-3-30.

టీ:-మధ్వాదిషు = మధువిద్యాద్యుపాసనములందు, అసంభవాత్ = వస్వాదిదేవతలకు ఉపాసనాయోగ్యత సంభవింపదు. కావున, అనధికారమ్ = వారికి బ్రహ్మవిద్యాధికారము లేదని, జైమినిః = జైమినిముని మన్యతే = తలచుచున్నాడు.

తా:-మధువిద్యాద్యుపాసనములందు వస్వాదిదేవతలకు యోగ్యత సంభవింపదు. కావున దేవతలకు బ్రహ్మవిద్యాధికారము లేదని శ్రీజైమినిముని తలచుచున్నారు.

బ్రహ్మవిద్యాయాం దేవాదీనామప్యధికారోఽస్తీత్యుక్తమ్। ఇదమిదానీం చిన్త్యతే యేషూపాసనేషు యా దేవతా ఏవోపాస్యాస్తేషు తాసామధికారోఽస్తి నేతి, కిం ప్రాప్తమ్? నాస్త్యధికారస్తేషు మధ్వాదిష్వితి జైమినిర్మన్యతే। కుతః? అసమ్భవాత్. న హ్యాదిత్యవస్వాదిభిరుపాస్యా ఆదిత్యవస్వాదయోఽన్యే సమ్భవన్తి. న చ వస్వాదీనాం సతాం వస్వాదిత్వం ప్రాప్యం భవతి, ప్రాప్తత్వాత్. మధువిద్యాయామృగ్వేదాదిప్రతిపాద్యకర్మనిష్పాద్యస్య రశ్మిద్వారేణ ప్రాప్తస్య రసస్యాశ్రయతయా లబ్ధమధువ్యపదేశ స్యాదిత్యస్యాంశానాం వస్వాదిభిర్భుజ్యమానానాముపాస్యత్వం వస్వాదిత్వం చ ప్రాప్యం శ్రూయతే. 'అసౌ వా ఆదిత్యో దేవమధు' ఇత్యుపక్రమ్య 'తద్యత్ప్రథమమమృతం తద్వసవ ఉపజీవన్తి' ఇత్యుక్త్వా 'స య ఏతదేవమమృతం వేద వసూనామేవైకో భూత్వాగ్నినైవ ముఖేనైతదేవామృతం దృష్ట్వా తృప్యతీ'త్యాదినా ॥ 30 ॥

దేవతలు మొదలగువారికిన్ని బ్రహ్మవిద్యయందు అధికారమున్నదని చెప్పబడెను. అందును గూర్చి ఒక సంశయము కల్గుచున్నది.

సంశయము-ఏ ఉపాసనములందు ఏదేవతలు ఉపాస్యులో ఆఉపాసనములందు ఆదేవతల కధికారముకలదా? లేదా? పూర్వపక్షము-మధువిద్యాదుల ననుష్ఠించు విషయమున దేవతలు మొదలగు వారికి అధికారము లేదని జైమినిముని తలచుచున్నాడు. ఏలనన, ఆదిత్యవస్వాదులచే నుపాసింపబడు ఆదిత్యవస్వాదులు వేరుగ నుండుట అసంభవముగదా. ముందుగనే వస్వాదులుగ నుండువారికట్టి వస్వాదిపదవి తిరిగి సంపాదించుకొనవలసినది కాదుగదా. అదెట్లన, మధువిద్యయందు ఋగ్వేదాదులయందు ప్రతిపాదింపబడునట్టి కర్మము ననుష్ఠించుటచే

సంపాదింపబడునదియు రశ్మిలద్వారా పొందబడునట్టి రసమున కాశ్రయమగుటచే మధువని పిలువబడునట్టి ఆదిత్యునియొక్క అంశములు వస్వాదులచే భుజింపబడునవిగ నుపాసింపవలసినవనియు నందులకు ఫలము వస్వాదిపదవియనియు ఛాందోగ్యమున 'అసౌ వా ఆదిత్యో దేవమధు' (ఛా.3-1-1) ఈ "ఆదిత్యుడు దేవతలకు మధువని ఆరంభించి 'తద్యత్ప్రథమమమృతం తద్వసవ ఉపజీవన్తి' (ఛా.3-6-1) మొదట పొందబడిన అమృతమును వసువులు అనుభవించుచున్నారని చెప్పి 'స య ఏతదేవమమృతం వేదవసూనామేవైకో భూత్వా అగ్నినైవ ముఖేనైతదేవామృతం దృష్ట్వా తృప్యతి' (ఛా.3-6-3) ఎవడీఅమృతము నిట్లుపాసించునో, అతడు వసువులలో నొక్కడై అగ్నిద్వారా ఆ యమృతమునుచూచి తృప్తుడగుచున్నాడనుటచే తెల్పబడెను.

96. జ్యోతిషి భావాచ్చ. 1-3-31.

టీ:-జ్యోతిషి = పరబ్రహ్మవిషయమున భావాచ్చ = దేవతలకు ఉపాసనముండుటవలనను,

తా:-పరబ్రహ్మోపాసనము దేవతలకున్నట్లు శ్రుతులయందు తెలియుచున్నది.

'తం దేవా జ్యోతిషాం జ్యోతిరాయుర్హోపాసతేఽమృతమ్' ఇతి జ్యోతిషి -పరస్మిన్బ్రహ్మణ్యుపాసనం దేవానాం శ్రూయతే. దేవమనుష్యోభయసాధారణే పరబ్రహ్మోపాసనే దేవానాముపాసకత్వకథనం దేవానామితరోపాసననివృత్తిం ద్యోతయతి. అత ఏషు వస్వాదీనామనధికార: ।। 31 ।।

'తం దేవా జ్యోతిషాం జ్యోతిర్హోపాసతేఽమృతం' (బృ.6-4-16) దేవతలాపరమాత్మను జ్యోతిస్సులకు జ్యోతిస్సునుగను, ఆయుస్సునుగను, అమృతమునుగను, ఉపాసించుచున్నారను శ్రుతివాక్యమువలన దేవతలకు పరబ్రహ్మోపాసనమున్నట్లు తెలియుచున్నది. పరబ్రహ్మోపాసనము దేవతలకును మనుష్యులకును సమానమే యైయుండగా, దేవతలను బ్రహ్మోపాసకులనుగ ప్రత్యేకించి చెప్పుటవలన దేవతలు పరబ్రహ్మోపాసకులేగాని ఇతరదేవతోపాసకులు కారని ఇందుచే సూచితమగుచున్నది. కావున వస్వాదిదేవతోపాసనములయందు దేవతలకు అధికారము లేదని సిద్ధమగుచున్నది.

ఇతి ప్రాప్తేఽభిధీయతే --

అవ:-పైన దెల్పినట్లు ఆక్షేపమురాగా అందులకు సమాధానము జెప్పుటకై-

97. భావం తు బాదరాయణోఽస్తి హి.1-3-32.

టీ:- భావం = వస్వాది దేవతలకును మధ్వాద్యుపాసనములందధికారముండుటను, బాదరాయణః = వ్యాసుడు, (మన్యతే = తలచుచున్నాడు) అస్తి హి = అట్టి స్థితి వారికి కలదు కదా.

తా:- వస్వాది దేవతలకును మధ్వాద్యుపాసనములందధికారము గలదని వ్యాసులు తలచుచున్నారు. అట్టి స్థితి వారికి కలదుకదా.

ఆదిత్యవస్వాదీనామపి తేష్వధికారభావం భగవాన్బాదరాయణో మన్యతే. అస్తి హ్యాదిత్యవస్వాదీనామపి స్వావస్థబ్రహ్మోపాసనేన వస్వాదిత్వప్రాప్తిపూర్వకబ్రహ్మప్రేప్సాసమ్భవ:. ఇదానీం వస్వాదీనామపి సతాం కల్పాన్తరేఽపి వస్వాదిత్వప్రాప్తిశ్చాపేక్షితా భవతి। అత్ర హి కార్యకారణోభయావస్థబ్రహ్మోపాసనం విధీయతే 'అసౌ వా ఆదిత్యో దేవమధు' ఇత్యారభ్య 'అథ తత ఊర్ధ్వం ఉదేత్యేత్యత: ప్రాగాదిత్యవస్వాదికార్యవిశేషావస్థం బ్రహ్మోపాస్యముపదిశ్యతే. 'అథ తత ఊర్ధ్వం ఉదేత్యే'త్యాదినా ఆదిత్యాన్తరాత్మతయావస్థితం కారణావస్థమేవ బ్రహ్మోపాస్యముపదిశ్యతే. తదేవం కార్యకారణోభయావస్థం బ్రహ్మోపాసీన: కల్పాన్తరే వస్వాదిత్వం ప్రాప్య తదన్తే కారణం పరంబ్రహ్మైవాప్నోతి. 'న హ వా అస్మా ఉదేతి న నిమ్రోచతి సకృద్దివా హైవాస్మై భవతి య ఏతామేవం బ్రహ్మోపనిషదం, వేద' ఇతి కృత్స్నాయా మధువిద్యా-యా బ్రహ్మోపనిషత్త్వశ్రవణాత్, బ్రహ్మప్రాప్తిపర్యన్తవస్వాదిత్వ ఫలస్య శ్రవణాచ్చ, వస్వాదిభోగ్యభూతాదిత్యాంశస్య విధీయమానముపాసనం తదవస్థస్యైవ బ్రహ్మణ ఇత్యవగమ్యతే. అత ఏవంవిధముపాసనమాదిత్యవస్వాదీనామపి సమ్భవతి, ఏవఞ్చ బ్రహ్మణ ఏవోపాస్యత్వాత్ 'తం దేవా జ్యోతిషాం జ్యోతిరిత్యప్యుప పద్యతే'.తదాహ వృత్తికార: 'అస్తి హి మధ్వాదిషు సమ్భవో బ్రహ్మణ ఏవ సర్వత్ర విచాయ్యత్వాది'తి ।। (ఇతి మధ్వధికరణమ్, 8.)

సిద్ధాంతము-ఆదిత్యవస్వాదులకు మధ్వాద్యుపాసనములందును అధికారముగలదని శ్రీవేదవ్యాసులు తలచుచున్నారు. ఆదిత్యవస్వాదులకుగూడ తమస్థితిలోనుండు బ్రహ్మము నుపాసించుటచే వస్వాదిరూపమును బొంది, అందుచే బ్రహ్మమును పొందుట కిచ్ఛగల్గుట సంభవము. ప్రకృతకాలమున వసువులుగ నుండువారికి కాలాంతరముననను వసువులుగనే పుట్టువలెననెడి కోర్కె యుండవచ్చును. ఇట కార్యావస్థయనియు, కారణావస్థయనియు కనబడునట్టి ఈ యుభయావస్థలలో నుండునట్టి బ్రహ్మమును గూర్చిన ఉపాసనము విధింపబడుచున్నది. అదెట్లన, 'అసౌ వా ఆదిత్యో దేవమధు' (ఛా.3-1-1) అనువాక్యము మొదలు 'అథ తత ఊర్ధ్వ ఉదేతి' (ఛా.3-11-1)అనువాక్యము వరకును, ఆదిత్యవస్వాదికార్యపదార్థరూపమగు స్థితిలోనుండు బ్రహ్మము నుపాసించునదియని విధింపబడుచున్నది. 'అథ తత ఊర్ధ్వ ఉదేతి' ఇత్యాదివాక్యముమొదలు ఆదిత్యాంతరాత్మగనుండి కారణావస్థలోనున్న బ్రహ్మమును ఉపాసించునదని యుపదేశింపబడుచున్నది. ఇట్లు కారణావస్థయనియు, కార్యావస్థయనియు నీ రెండవస్థలుగల బ్రహ్మము నుపాసించువాడు కల్పాంతరమున వస్వాదిరూపమునుబొంది యది ముగిసినవెంటనే పరబ్రహ్మమును పొందుచున్నాడు. మరియు 'న హ వా అస్మా ఉదేతి న నిమ్రోచతి సకృద్ది వా హైఽ వాస్మై భవతి య ఏతామేవం బ్రహ్మోపనిషదం వేద' (ఛా.3-11-3) ఎవడు ఈ మధువిద్యారూపమగు బ్రహ్మోపాసనము ననుష్ఠించుచున్నాడో వానికి సూర్యుడు ఉదయించినను అస్తమించినను ఒక్కటియే యతని కెల్లపుడును పగలుగనే యుండునను శ్రుతివాక్యమున మధువిద్య బ్రహ్మోపాసనముగ చెప్పబడుటచే వస్వాదిత్యరూపమగు ఫలము బ్రహ్మప్రాప్తితో ముగియునదిగా తెలియవచ్చుటచే వస్వాదులకు భోగ్యభూతమగు నాదిత్యాంశమునుగూర్చి విధింపబడు ఉపాసనము అట్టి అవస్థలోనుండు బ్రహ్మమును గూర్చినదియేయని తెలియుచున్నది. కావున నిట్టి ఉపాసనము ఆదిత్యవస్వాదులచేత ననుష్ఠింపశక్యమైనది. ఇట్లిట బ్రహ్మే ఉపాస్యవస్తువుగాన 'తం దేవా జ్యోతిషాం జ్యోతిః' అనువాక్యము ఉపపన్నమగుచున్నది. కావుననే వృత్తికారులును 'అస్తి హి మధ్వాదిషు సంభవో బ్రహ్మణ ఏవ సర్వత్ర నిచాయ్యత్వాత్' ఉపాసనముల యందంతటను బ్రహ్మమే ఉపాసింపబడువాడుగాన, మధ్వాద్యు పాసనములను దేవతలనుష్ఠించుట సంభవమని ప్రతిపాదించిరి. (మధ్వధికరణము ముగిసెను-8)

26. అపశూద్రాధికరణము 1-3-9

98. శుగస్య తదనాదరశ్రవణాత్తదాద్రవణాత్సూచ్యతే హి 1-3-33.

టీ:- అస్య = ఈ జానశ్రుతికి, తదనాదరశ్రవణాత్- తత్ = హంసలయొక్క, అనాదరశ్రవణాత్ = అనాదర ద్యోతకములగు వాక్యములను వినుటవలన, శుక్ =దుఃఖముగలిగెను, తదా =ఆ తరవాత, ఆద్రవణాత్ = గురువును వేగముగ బొందుటవలన, సూచ్యతే హి = పూర్వము హంసలవలన గల్గిన దుఃఖము సూచించబడెను గదా.

తా:- దుఃఖముచే రైక్వుడను గురువునొద్దకు పరుగెత్తుటవలన ఓ శూద్రుడా! యని రాజు సంబోధింపబడెనేగాని, యతడు జన్మచే శూద్రుడగుటచే గాదు. ఇట రాజునకు హంసలవాక్యము వలన కల్గిన దుఃఖము సూచితము.

బ్రహ్మవిద్యాయాం శూద్రస్యాప్యధికారోఽస్తి, న వేతి విచార్యతే. కిం యుక్తమ్? అస్తీతి. కుతః? అర్థిత్వసామర్థ్య ప్రయుక్తత్వాదధికారస్య శూద్రస్యాపి తత్సమ్భవాత్. యద్యప్యగ్నివిద్యాసాధ్యేషు కర్మస్వనగ్నివిద్యత్వాత్ శూద్రస్యానధికారః, తథాపి మనోవృత్తిమాత్రత్వాద్బ్రహ్మోపాసనస్య తత్రాధికారోఽస్త్యేవ. శాస్త్రీయక్రియాపేక్షత్వేఽప్యుపాసనస్య తత్తద్వర్ణాశ్రమోచితక్రియాయా ఏవాపేక్షితత్వాచ్ఛూద్రస్యాపి స్వవర్ణోచితపూర్వవర్ణశుశ్రూషైవ క్రియా భవిష్యతి. 'తస్మాచ్ఛూద్రో యజ్ఞేఽనవక్లుప్త' ఇత్యప్యగ్నివిద్యా సాధ్యయజ్ఞాదికర్మానధికార ఏవ న్యాయసిద్ధోఽనూద్యతే. నన్వనధీతవేదస్యాశ్రుతవేదాన్తస్య బ్రహ్మస్వరూపతదుపాసనప్రకారానభిజ్ఞస్య కథం బ్రహ్మోపాసనం సమ్భవతి? ఉచ్యతే -అనధీతవేదస్యాశ్రుతవేదాన్తవాక్యస్యాపీతిహాసపురాణశ్రవణేనాపి బ్రహ్మస్వరూప తదుపాసనజ్ఞానం సమ్భవతి. అస్తి చ శూద్రస్యాపీతిహాసపురాణశ్రవణానుజ్ఞా 'శ్రావయేచ్చతురో వర్ణాన్ కృత్వా బ్రాహ్మణమగ్రత' ఇత్యాదౌ. దృశ్యన్తే చేతిహాసపురాణేషు విదురాదయో బ్రహ్మనిష్ఠాః. తథోపనిషత్స్వపి సంవర్గవిద్యాయాం శూద్రస్యాపి

బ్రహ్మవిద్యాధికార: ప్రతీయతే. శుశ్రూషుం హి జానశ్రుతిమాచార్యో రైక్వశ్శూద్రేత్యామన్త్ర్య తస్మై బ్రహ్మవిద్యాముపదిశతి. 'ఆజహారేమాశ్శూద్రానేనైవ ముఖేనాలాపయిష్యథా' ఇత్యాదినా. అతశ్శూద్రస్యాప్యధికార: సమ్భవతి .

శూద్రునికి బ్రహ్మవిద్యయందధికారము కలదా? లేదా? యనెడి యంశమీయధికరణమున విచారింపబడును. పూర్వపక్షము- శూద్రునికి బ్రహ్మవిద్యయందధికారము కలదనుట యుక్తము. ఏలనన, అధికారము అర్థిత్వ సామర్థ్యములనుబట్టి యుండునది. శూద్రునకున్ను నవి యుండవచ్చును. శూద్రునకు అగ్న్యుపాసనము లేదుగాన, నట్టి యగ్న్యుపాసనముమూలముగ సాధింపబడునట్టి కర్మలవిషయమున నతని కధికారము లేకపోయినను, బ్రహ్మోపాసనము మనస్సుతోమాత్రమే చేయబడునదిగాన, దానియందు శూద్రుని కధికారముండియే యున్నది. బ్రహ్మోపాసనమునకు శాస్త్రవిహితమగు కర్మము కావలసియున్నను, దానికి ఆయా వర్ణాశ్రమోచితమగు కర్మమే కావలసినదిగాన, శూద్రునికిని వాని వర్ణమునకు తగినట్లు తనకు పైగానుండు వర్ణములవారికి తాను చేయునట్టి సుశ్రూషయే యందులకై కావలసిన కర్మము కాగలదు. కావున 'తస్మాచ్ఛూద్రో యజ్ఞేఽనవక్లృప్తః' కావున శూద్రునికి యజ్ఞాచరణమునందధికారము లేదను శ్రుతివాక్యమునను అగ్న్యుపాసనముద్వారా ననుష్ఠింపబడునవగు నగ్నిహోత్రాదికర్మములందే శూద్రునికి అధికారములేదని అనువదింపబడెను. అదియే న్యాయసిద్ధము. ఒకవేళ వేదాధ్యయనము చేయకయు, వేదాన్తవాక్యశ్రవణము చేయకయు, తద్ద్వారా బ్రహ్మస్వరూపమున్ను వాని నుపాసించునట్టి విధమును తెల్సుకొనని శూద్రుడు బ్రహ్మమునుపాసించుట యెట్లు సంభవమని యడిగినచో చెప్పెదను. శూద్రుడు వేదాధ్యయనము చేయకున్నను వేదాన్తవాక్యశ్రవణము జేయకున్నను, నితిహాసపురాణ శ్రవణముచేయుటచేనైనను వానికి బ్రహ్మస్వరూపజ్ఞానమును, బ్రహ్మోపాసనమునుగూర్చిన జ్ఞానమున్ను గల్గ వచ్చును. శూద్రుడును ఇతిహాసపురాణముల వినవచ్చునని 'శ్రావయేచ్చతురో వర్ణాన్కృత్వా బ్రాహ్మణమగ్రతః' బ్రాహ్మణుని ముందుంచు కొని నాల్గువర్ణముల వారికి ఇతిహాసపురాణముల వినిపింపవలయునను శ్రుతివాక్యము అనుజ్ఞ నిచ్చుచున్నది. మరియు, విదురాదులు బ్రహ్మనిష్ఠులైనట్లు ఇతిహాసపురాణములచే తెలియుచున్నాము. సంవర్గవిద్యావిషయమై శూద్రులకును అధికారమున్నట్లు ఉపనిషత్తులచే తెలియుచున్నాము. ఎట్లన, 'ఆజహారేమా శ్శూద్రానేనైవ ముఖేనాలాపయిష్యథా' ఓ శూద్రుడా! ఈ దక్షిణలు గొనివచ్చినందున బ్రహ్మోపదేశమును బొందగలవను వాక్యమున ఆచార్యుడగు రైక్వుడు శుశ్రూషాపరుడగు జానశ్రుతియనువానిని ఓ శూద్రుడా! యని పిలిచి, బ్రహ్మవిద్య నుపదేశించినట్లు చెప్పబడెను. కావున శూద్రునికి బ్రహ్మవిద్యయందధికారము కలదు.

ఇతి ప్రాప్త ఉచ్యతే - న శూద్రస్యాధికారస్సమ్భవతి; సామర్థ్యాభావాత్. న హి బ్రహ్మస్వరూపతదుపాసనప్రకారం అజానతః తదఙ్గభూతవేదానువచనయజ్ఞాదిష్వనధికృతస్య ఉపాసనోపసంహారసామర్థ్యసమ్భవ:. అసమర్థస్య చార్థిత్వ సద్భావేఽప్యధికారో న సమ్భవతి. అసామర్థ్యం చ వేదాధ్యయనాభావాత్, యత్రైవ హి త్రైవర్ణికవిషయాధ్యయనవిధి సిద్ధస్వాధ్యాయ సమ్పాద్యజ్ఞానలాభేన కర్మవిధయో జ్ఞానతదుపాయాదీనపరాన్న స్వీకుర్వన్తి, తథా బ్రహ్మోపాసనవిధయోఽపి. అతోఽధ్యయనవిధిసిద్ధ స్వాధ్యాయాధిగతజ్ఞానస్యైవ బ్రహ్మోపాసనోపాయత్వాత్ శూద్రస్య బ్రహ్మోపాసనసామర్థ్యాసమ్భవ:. ఇతిహాసపురాణే అపి వేదోపబృంహణం కుర్వతీ ఏవోపాయభావమనుభవత:, న స్వాతన్త్ర్యేణ, శూద్రస్యేతిహాసపురాణ శ్రవణానుజ్ఞానం పాపక్షయాది ఫలార్థం, నోపాసనార్థమ్. విదురాదయస్తు భవాన్తరాధిగతజ్ఞానాప్రమోషాత్ జ్ఞానవన్త: ప్రారబ్ధకర్మవశాచ్చేదృశజన్మయోగిన ఇతి తేషాం బ్రహ్మనిష్ఠత్వమ్.

సిద్ధాంతము- శూద్రునికి బ్రహ్మవిద్యందధికారము గల్గుట యసంభవము. వానికి సామర్థ్యము లేదు. బ్రహ్మస్వరూపమున్ను బ్రహ్మమునుపాసించు పద్ధతినిన్ని తెలియనివాడును, అట్టి యుపాసనకంగములగు వేదాధ్యయనయజ్ఞాదులందధికారములేనివానికి, ఉపాసించుటకు సామర్థ్యముండుట యసంభవము. సామర్థ్యము లేనివానికి అర్థిత్వమున్నను, అధికారముండదు. వేదాధ్యయనము లేమిచే సామర్థ్యముండదు. ఏలనన,

త్రైవర్ణికులను గూర్చినదగు వేదాధ్యయనవిధివలన సిద్ధమగు స్వాధ్యాయముచే సంపాదింపదగిన జ్ఞానముతప్ప వేరొక విధమున బొందబడు జ్ఞానమును కర్మవిధులంగీకరింపనట్లు బ్రహ్మోపాసనవిధులున్ను అంగీకరింపవు. కావున వేదాధ్యయనవిధివలన స్వాధ్యాయము (వేదాధ్యయనము) జేసి, అందుచే జ్ఞానము సంపాదించినవానికే బ్రహ్మోపాసనముపాయము కాగలదు. అందుచే శూద్రునికి బ్రహ్మోపాసనమునను ష్ఠించు విషయమున సామర్థ్యముండుట అసంభవము. ఇతిహాసపురాణములును వేదార్థముల నిశ్చయించుచు ఉపాయమును తెల్పుచున్నవేగాని, యవి స్వతంత్రముగ తెల్పుటలేదు. శూద్రుడట్లొనర్చుట పాపక్షయమునకేగాని ఉపాసనమునకు గాదు. విదురాదులు జన్మాంతరలభ్యజ్ఞానశేషముచే జ్ఞానులైనను, ప్రారబ్ధముచే నిట్టి జన్మనుబొందిరి, కావున వారుబ్రహ్మనిష్ఠులు కాదగుదురు.

యత్తు సంవర్గవిద్యాయాం శుశ్రూషోశ్శూద్రేతి సమ్బోధనం శూద్రస్యాధికారం సూచయతీతి, తన్నేత్యాహ - శుగస్య తదనాదరశ్రవణాత్ తదాద్రవణాత్ సూచ్యతే హి. శుశ్రూషోర్జానశ్రుతేః పౌత్రాయణస్య బ్రహ్మజ్ఞానవైకల్యేన హంసోక్తానాదర వాక్యశ్రవణాత్, తదైవ బ్రహ్మవిదో రైక్వస్య సకాశం ప్రత్యాద్రవణాచ్ఛుగస్య సఞ్జాతేతి హి సూచ్యతే. అతస్స శూద్రేత్యామన్త్ర్యతే, న చతుర్థవర్ణత్వేన. శోచతీతి హి శూద్రః. శుచేర్దశ్చేతి రప్రత్యయే ధాతోశ్చ దీర్ఘే చకారస్య చ దకారే శూద్ర ఇతి భవతి. అతః శోచితృత్వమేవాస్య శూద్రశబ్దప్రయోగేన సూచ్యతే. న జాతియోగః. జానశ్రుతిః కిల పౌత్రాయణో బహుద్రవ్యప్రదో బహ్వన్నప్రదశ్చ బభూవ. తస్య ధార్మికాగ్రేసరస్య ధర్మేణ ప్రీతయోః కయోశ్చిన్మహాత్మనోరస్య బ్రహ్మజిజ్ఞాసాముత్పిపాదయిషతోః హంసరూపేణ నిశాయామస్యావిదూరే గచ్ఛతోరన్యతర ఇతరమువాచ 'భో భోఽయి భల్లాక్ష భల్లాక్ష జానశ్రుతేః పౌత్రాయణస్య సమం దివాజ్యోతి రాతతం తన్మా ప్రసాఙ్క్షీస్తత్త్వా మా ప్రధాక్షీది'తి. ఏవం జానశ్రుతిప్రశంసారూపం వాక్యముపశ్రుత్య పరో హంసః ప్రత్యువాచ 'కమ్వర ఏనమేతత్ సన్తం సయుగ్వానమివ రైక్వమాత్థే'తి. కం సన్తమేనం జానశ్రుతిం సయుగ్వానం రైక్వం బ్రహ్మజ్ఞమివ గుణశ్రేష్ఠమేతదాత్థ. స బ్రహ్మజ్ఞో రైక్వ ఏవ లోకే గుణవత్తరః. మహతా ధర్మేణ సంయుక్తస్యాప్యస్య జానశ్రుతేరబ్రహ్మజ్ఞస్య కో గుణః, యద్గుణజనితం తేజో రైక్వతేజ ఇవ మాం దహేదిత్యర్థః. ఏవముక్తేన పరేణ కోఽసౌ రైక్వ ఇతి పృష్టః, లోకే యత్కిఞ్చిత్ సాధ్వనుష్ఠితం కర్మ, యచ్చ సర్వచేతనగతం విజ్ఞానమ్, తదుభయం యదీయజ్ఞానకర్మాన్తర్భూతం స రైక్వ ఇత్యాహ.

సంవర్గవిద్యాసందర్భమున శుశ్రూషాపరుడును, పౌత్రాయణుడగు జానశ్రుతిని ఓ శూద్రుడా! యని పిల్చుటచే శూద్రునికి బ్రహ్మోపాసనమున కధికారము సూచితమను పూర్వపక్షి వాదమయుక్తము. ఏలనన, శుశ్రూషాపరుడును పౌత్రాయణుడునగు జానశ్రుతికి సరియగు బ్రహ్మవిద్యలేనందున నితనిని గూర్చి హంసలు చెప్పిన అనాదరణవాక్యములను విని అతడు వెంటనే బ్రహ్మవేత్తయగు రైక్వునివద్దకాతురతతో బోవుటచే నతనికి దుఃఖముగలదని సూచితము. అందుచే నతడు ఓ శూద్రుడాయని పిలువబడెనేగాని చతుర్థవర్ణుడగుటచే కాదు. ఇచట 'శోచతీతి శూద్రః' = దుఃఖించువాడుగాన శూద్రుడనునది శూద్రశబ్దోత్పత్తి. ఇచట 'శుచేర్దశ్చ' అనువ్యాకరణ సూత్రముచే 'శుచ్' అనుధాతువునందలి శు అను అక్షరమునకు దీర్ఘమున్ను చకారస్థానమున దకారమును రేఫయున్ను వచ్చుటచే 'శూద్ర' శబ్దమేర్పడుచున్నది. కావున నిచట దుఃఖియగుటయే శూద్రశబ్దప్రయోగముచే సూచితమగుచున్నదేగాని శూద్రజాతి ఇట సూచింపబడలేదు. ఎట్లన, ఒకానొకప్పుడు పౌత్రాయణుడగు జానశ్రుతి యను రాజు, ఎక్కువగ ద్రవ్యమునిచ్చువాడుగను, మిక్కిలి అన్నదానమొనర్చువాడుగను నుండెను. ఇట్లు ధార్మికులలో నగ్రేసరుడగు నితని ధర్మమునకు సంతసించిన ఇద్దరు ధార్మికులీతనికి బ్రహ్మవిచారమునందిచ్ఛను గల్గజేయదలచి హంసరూపములతో రాత్రియందీతని సమీపమున బోవుచుండగ, వానిలొనొకటి రెండవదానితో 'భోభోయీ భల్లాక్ష భల్లాక్ష జానశ్రుతేః పౌత్రాయణస్య పమం దివాజ్యోతిరాతతం తన్మా ప్రసాఙ్క్షీత్తత్త్వామాప్రధాక్షీత్' (ఛా.4-1-2) ఓ హంసా! ఓ హంసా! పౌత్రాయణుడగు జానశ్రుతియొక్క సూర్యతేజస్సువంటి తేజస్సు వ్యాపించియున్నది. దానిని దాటకుమా, అది నిన్ను దహింపకపోవుగాక! యనెడి స్తుతిరూపమగువాక్యము విని వేరొక

హంస, 'కమ్వర ఏనమేతత్సన్తం సయుగ్వానమివ రైక్వమాత్థ' వీడెవడు? ఈతనిని బండితోగూడియున్న రైక్వునివలె జెప్పుచున్నావేల? యని యడిగెను. అనగా వీడెవడని యీతనిని బ్రహ్మజ్ఞుడగు రైక్వునివలె గుణశ్రేష్ఠునిగ చెప్పెదవు? రైక్వుడేలోకమున నెక్కుడు గుణముగలవాడు. జానశ్రుతి ఎక్కువ ధర్మాత్ముడేయైనను, బ్రహ్మజ్ఞుడుగానందున నీతనియందు రైక్వుని తేజస్సువలెనే నన్ను దహింపజేయునంతటి అధికగుణమేమున్నది? అని అర్థము. ఇట్లొక హంస చెప్పగ, రెండవహంస రైక్వుడెట్టివాడని యడిగెను. లోకమున బాగుగనాచరింపబడిన కర్మమెద్దిగలదో, అందరియందు ఎట్టిజ్ఞానముగలదో అదంతయు నెవ్వనిజ్ఞానకర్మములలో నంతర్భూతమైనదో, అట్టివాడు రైక్వుడని బదులు చెప్పెను.

తదేతద్ధంసవాక్యం బ్రహ్మజ్ఞానవిధురతయా ఆత్మనిన్దాగర్భం తద్వత్తయా చ రైక్వప్రశంసారూపం జానశ్రుతిరుపశ్రుత్య, తత్క్షణాదేవ క్షత్తారం రైక్వాన్వేషణాయ ప్రేష్య తస్మిన్ విదిత్వా ఆగతే స్వయమపి రైక్వముపసద్య గవాం షట్ఛతం నిష్కమశ్వతరీరథం చ రైక్వాయోపహృత్య రైక్వం ప్రార్థయామాస 'అను మ ఏతాం భగవో దేవతాం శాధి యాం దేవతాముపాస్స' ఇతి. త్వదుపాస్యాం పరాం దేవతాం మమానుశాధీత్యర్థః. స చ రైక్వస్స్వయోగమహిమవిదితలోకత్రయో జానశ్రుతేః బ్రహ్మజ్ఞాన విధురతానిమిత్తానాదరగర్భహంసవాక్యశ్రవణేన శోకావిష్టతాం తదనన్తరమేవ బ్రహ్మజిజ్ఞాసయోద్యోగం చ విదిత్వాస్య బ్రహ్మవిద్యా యోగ్యతామభిజ్ఞాయ, చిరకాలసేవాం వినా ద్రవ్యప్రదానేన శుశ్రూషమాణస్యాస్య యావచ్ఛక్తిప్రదానేన బ్రహ్మవిద్యా ప్రతిష్ఠితా భవతీతి మత్వా, తమనుగృహ్ణన్ తస్య శోకావిష్టతాముపదేశయోగ్యతాఖ్యాపికాం శూద్రశబ్దేనామన్త్రణేన జ్ఞాపయన్నిదమాహ - 'అహహారే త్వా శూద్ర తవైవ సహ గోభిరస్త్వితి' సహ గోభిరయం రథస్తవైవాస్తు. నైతావతా మహ్యం దత్తేన బ్రహ్మజిజ్ఞాసయా శోకావిష్టస్య తవ బ్రహ్మవిద్యా ప్రతిష్ఠితా భవతీత్యర్థః. స చ జానశ్రుతిర్భూయోఽపి స్వశక్త్యనుగుణమేవ గవాదికం ధనం కన్యాం చ ప్రదాయోపససాద. స రైక్వః పునరపి తస్య యోగ్యతామేవ ఖ్యాపయన్ శూద్రశబ్దేనామన్త్ర్యాహ 'ఆజహారేమాః శూద్రానేనైవ ముఖేనాలాపయిష్యథా' ఇతి. ఇమాని ధనాని శక్త్యనుగుణాన్యాజహర్థ. అనేనైవ ద్వారేణ చిరసేవయా వినాపి మాం త్వదభిలషితం బ్రహ్మోపదేశరూపవాక్యమాలాపయిష్యసీత్యుక్త్వా తస్మా ఉపదిదేశ. అతశ్శూద్రశబ్దేన విద్యోపదేశయోగ్యతాఖ్యాపనార్థం శోక ఏవాస్య సూచితః; న చతుర్థవర్ణత్వమ్ ॥ 33 ॥

ఇట్లు బ్రహ్మజ్ఞానము లేకుండుటచే తనను నిందించునదియు, నట్టి జ్ఞానముండుటచే రైక్వుని స్తుతించునట్టిదియు నగు హంసవాక్యము వినిన జానశ్రుతి తనయొద్దయుండు క్షత్తయను వానిని రైక్వుని వెదకనంపి, వాని సమాచారము దెల్సుకొని యతడు రాగ తాను ఆరువందలగోవులను స్వర్ణమును, రథములను, గుర్రములను కానుకగ రైక్వునిజేరి, 'అనుమ ఏతాం భగవో దేవతాం శాధి యాం దేవతా ఉపాస్సే' ఓపూజ్యుడా! ఏదేవతను నీవు ఉపాసించుచున్నావో, దానినిగూర్చి నాకు తెల్పుమనగా నాధ్యానమునునాకు కల్గజేయుమని యర్థము.

రైక్వుడు యోగమహిమవలన నీ మూడులోకముల సమాచారముల తెల్సినవాడగుటచే జానశ్రుతి బ్రహ్మజ్ఞానము లేకపోవుటనుబట్టి హంసలాడిన అనాదరణవాక్యముల వినుటచే దుఃఖితుడగుటను, ఆపై బ్రహ్మజ్ఞానమునకే యత్నించుటను తెల్సి, యీతడు బ్రహ్మవిద్యను లభింప నర్హుడని నెఱిగి చిరకాలము సేవచేయక ద్రవ్యమిచ్చి బ్రహ్మవిద్యను తెలియగోరెడి యీతడు యథాశక్తి ద్రవ్యమునొసగుటచే నితనియందు బ్రహ్మవిద్య స్థిరముగ నుండునని తలచి అతనిని అనుగ్రహింపగోరి బ్రహ్మవిద్యోపదేశమునకు కావలసిన యర్హతను సూచించునట్టి యతని దుఃఖమును ఓశూద్రుడా యని పిలుచుటచే తెల్పుచు 'అహ హారే త్వా శూద్ర తవైవ సహ గోభిరస్తు' అని యిట్లు చెప్పెను. అనగా నీగోవులను రథమును నీవేయుంచుకొనుము. బ్రహ్మవిచారమునకై దుఃఖించెడి నీయొక్క బ్రహ్మవిద్య నీవిచ్చెడి ఇంతమాత్రము చేతనే స్థిరపడదనెను. అంతట జానశ్రుతి స్వశక్తియనుగుణముగనే గోవులు మొదలగు వానిని ధనమును కన్యకనున్ను గొని వచ్చి మరల రైక్వుని ఆశ్రయించెను. అంతట రైక్వుడు వాని యోగ్యతనే తెల్పుచు ఓ శూద్రుడా! అని పిలిచి 'ఆజహారేమాశూద్రానేనైవ

ముఖేనాలాపయిష్యథా' అని చెప్పెను. అనగా నీ ధనమును నీ శక్తికనుగుణముగ తెచ్చితివి. కావున నీవు చిరకాలసేవ చేయకున్నను నీ ద్రవ్యముచే బ్రహ్మవిద్యను లభింపగలవని చెప్పి వానికి బ్రహ్మవిద్యనుపదేశించెను. కావున బ్రహ్మవిద్యోపదేశయోగ్యతను తెల్పుటకై యిట శూద్రశబ్దముచే దుఃఖమే సూచితముగాని జాతిసూచింపబడలేదు.

99. క్షత్రియత్వగతేశ్చ. 1-3-34.

టీ:-క్షత్రియత్వగతేశ్చ = జానశ్రుతి క్షత్రియుడను నిశ్చయముచే,

తా:-జానశ్రుతి క్షత్రియుడను నిశ్చయముండుటచే నతడు శూద్రుడు కాడని తెలియుచున్నది.

'బహుదాయీతి దానపతిత్వేన', 'బహుపాక్య' ఇత్యాదినా 'సర్వత ఏవ మే అన్నమత్స్యన్తీ'త్యన్తేన బహుతరపక్వాన్నప్రదాయిత్వప్రతీతేః, 'సహ సఞ్జిహాన ఏవ క్షత్తారమువాచే'తి క్షత్తృప్రేషణాద్బహు గ్రామప్రదానావగతజనపదాధిపత్యాచ్చాస్య జానశ్రుతేః క్షత్రియత్వప్రతీతేశ్చ న చతుర్థవర్ణత్వమ్ ।। 34 ।।

శ్రీభా:-'బహుదాయీ' (ఛా.4-1-1) అధికముగ నిచ్చువాడను వాక్యమువలన దానపతిత్వమున్ను 'బహుపాక్యః' అను వాక్యము మొదలు 'సర్వత ఏవమేతదన్నమత్స్యన్తి' (ఛా.4-1-5) అంతటను నీ యన్నమును భుజించుచున్నారను వాక్యమువరకు బహుతరపక్వాన్నదాతృత్వమున్ను తెలియవచ్చుటచే 'సహ సఞ్జిహాన ఏవ క్షత్తారమువాచ' అను వాక్యమువలన తెలియవచ్చు క్షత్తృప్రేరణమువలనను బహుగ్రామదానమువలన తెలియవచ్చు జనపదాధిపతిత్వమువలనను జానశ్రుతి క్షత్రియుడని తెలియుటచే నతడు శూద్రుడుకాడు.

తదేవముపక్రమగతాఖ్యాయికాయాం క్షత్రియత్వప్రతీతిరుక్తా. ఉపసంహారగతాఖ్యాయికాయామపి క్షత్రియత్వమస్య ప్రతీయత ఇత్యాహ --

అవ:-శ్రుత్యారంభముననుండు ఆఖ్యాయికవలన జానశ్రుతి క్షత్రియుడుగ తెలియవచ్చుచున్నాడని చెప్పబడెను. అంతమునందుండు ఆఖ్యాయికవలనను నతడు క్షత్రియుడుగ తెలియవచ్చుచున్నాడని యీ సూత్రముచే తెల్పుచున్నారు.

100. ఉత్తరత్ర చైత్రరథేన లిఙ్గాత్. 1-3-35.

టీ:-ఉత్తరత్ర=ఉత్తరవాక్యమునందు, చైత్రరథేన=క్షత్రియుడగు చైత్రరథునితోగూడ, లింగాత్= సంవర్గవిద్యాభ్యాసము చేయుటవలనను (జానశ్రుతి క్షత్రియుడు)

తా:-చైత్రరథుడు నిస్సంశయముగ క్షత్రియుడు. జానశ్రుతి అతనితో, సహభోజనాధ్యయనములు చేసినట్లు శ్రుత్యుత్తరవాక్యములలో చెప్పబడియుండుట వలనను, అతడు క్షత్రియుడని తెలియుచున్నది.

అస్య జానశ్రుతేరుపదిశ్యమానాయామస్యామేవ సంవర్గవిద్యాయాముత్తరత్ర కీర్త్యమానేనాభిప్రతారినామ్నా చైత్రరథేన క్షత్రియేణాస్య క్షత్రియత్వం గమ్యతే. కథమ్? 'అథ హ శౌనకం చ కాపేయమభిప్రతారిణం చ కాక్షసేనిం పరివిష్యమాణౌ బ్రహ్మచారీ బిభిక్షే' ఇత్యాదినా 'బ్రహ్మచారిన్నేదముపాస్మహ' ఇత్యన్తేన కాపేయాభిప్రతారిణోర్భిక్షమాణస్య బ్రహ్మచారిణశ్చ సంవర్గవిద్యాసమ్బన్ధిత్వం ప్రతీయతే. తేషు చాభిప్రతారీ క్షత్రియః. ఇతరౌ బ్రాహ్మణౌ; అతోఽస్యాం విద్యాయాం బ్రాహ్మణస్య తదితరేషు చ క్షత్రియస్యైవాన్వయో దృశ్యతే, న శూద్రస్య. అతోఽస్యాం విద్యాయామన్వితాద్ద్వైక్యాద్బ్రాహ్మణాదన్యస్య జానశ్రుతేరపి క్షత్రియత్వమేవ యుక్తమ్, న చతుర్థవర్ణత్వమ్.

ఈ జానశ్రుతికి ఉపదేశింపబడునట్టి యీ సంవర్గవిద్యయందే యికమీద చెప్పబడు అభిప్రతారియను క్షత్రియుని బట్టియును జానశ్రుతి క్షత్రియుడని తెలియుచున్నది. ఎట్లన, ఛందోగులు 'అథ హ శౌనకం చ కాపేయమభిప్రతారిణం చ కాక్షసేనిం పరివిష్యమాణౌ బ్రహ్మచారీ బిభిక్షే' (ఛా.4-3-5) శౌనకవంశసంభవుడగు కాపేయునిని కాక్షసేనివంశసంభవుడగు అభిప్రతారినిన్ని బ్రహ్మచారి భిక్షనడిగెనను వాక్యము మొదలు 'బ్రహ్మచారి

న్నేదముపాస్మహే' అను వాక్యమువరకుము సంవర్గవిద్యాసందర్భమున పఠింపబడిన కాపేయ అభిప్రతారులను వారిని భిక్షకైయాచించిన బ్రహ్మచారికిని సంవర్గవిద్యతో సంబంధమున్నట్లు తెలియుచున్నది. ఈ ముగ్గురిలో అభిప్రతారియను వాడు క్షత్రియుడు. మిగిలిన యిద్దరును బ్రాహ్మణులు. కావున ఈ విద్యయందు బ్రాహ్మణునికి తక్కిన జాతివారిలో క్షత్రియునితోను మాత్రమే సంబంధమున్నట్లు తెలియుచున్నది కాని శూద్రునితో సంబంధము ఉన్నట్లు తెలియుటలేదు. కావున నీవిద్యతో సంబంధించిన బ్రాహ్మణుడగు రైక్వునికంటె వేరగు జానశ్రుతియును క్షత్రియుడనిచెప్పుట యుక్తముగాని శూద్రుడనుట అయుక్తము.

నన్వస్మిన్ ప్రకరణేఽభిప్రతారిణశ్చైత్రరథత్వం క్షత్రియత్వం చ న శ్రుతమ్. తత్కథమస్యాభిప్రతారిణశ్చైత్రరథత్వమ్? కథం వా క్షత్రియత్వమ్? తత్రాహ - లిఙ్గాదితి. 'అథ హ శౌనకం చ కాపేయమభిప్రతారిణం చ కాక్షసేని'మిత్యభిప్రతారిణః కాపేయసాహచర్యాత్ లిఙ్గాదస్యాభిప్రతారిణః కాపేయసమ్బన్ధః ప్రతీయతే. అన్యత్ర చ 'ఏతేన వై చైత్రరథం కాపేయా అయాజయన్ని'తి కాపేయసమ్బన్ధినశ్చైత్రరథత్వం శ్రూయతే. తథా చైత్రరథస్య క్షత్రియత్వం 'తస్మాచ్చైత్రరథో నామైకః క్షత్రపతిరజాయత' ఇతి. అతోఽభిప్రతారిణశ్చైత్రరథత్వం క్షత్రియత్వం చ గమ్యతే||35||

ఐనచో అభిప్రతారి చైత్రరధుడగుటయు నతడు క్షత్రియుడగుటయును నీ ప్రకరణమున జెప్పియుండలేదే? ఇట్లుండ నతడు చైత్రరధుడనియు, క్షత్రియుడనియు నిశ్చయించుటయెట్లని యడిగినచో, నందులకు సమాధానమును సూత్రకారులే 'లిఙ్గాత్' అనుపదముచేతెల్పియున్నారు. ఎట్లన, 'అధ హ శౌనకం చ కాపేయమభిప్రతారిణం చ కాక్షసేనిం' అనువాక్యమున అభిప్రతారిని కాపేయునితోగూడ చెప్పుటనుబట్టి అభిప్రతారికి కాపేయునితో సంబంధమున్నట్లు తెలియుచున్నది. వేరొకచోట 'ఏతేన వై చైత్రరధం కాపేయా అజాయన్' (తాండ్య.2-12-5) ఇట్లు కాపేయులు చైత్రరధుని యజ్ఞము చేయించిరను వాక్యముచే కాపేయులతో సంబంధముగలవాడు చైత్రరధుడని తెలియుచున్నది. అట్లే 'తస్మాచ్చైత్రరథో నామైకః క్షత్రపతిర్జాయత' చైత్రరధుడను క్షత్రియుడొకడు పుట్టెనను వాక్యమువలన చైత్రరధుడు క్షత్రియుడనియును తెలియుచున్నది. కావున అభిప్రతారి చైత్రరధుడనియు, క్షత్రియుడనియు తెలియుచున్నది.

తదేవం న్యాయవిరోధిని శూద్రస్యాధికారే లిఙ్గం నోపలభ్యత ఇత్యుక్తమ్. ఇదానీం న్యాయసిద్ధశూద్రస్యానధికారః శ్రుతిస్మృతిభిరనుగృహ్యత ఇత్యాహ --

అవ:-శూద్రునికి బ్రహ్మవిద్యయందధికారముండుట న్యాయవిరుద్ధమనియు, నట్టియధికారమును సూచించు చిహ్నమెద్దియుమ శ్రుతులయందు గన్పడదనియు నింతకుముందు చెప్పబడెను. ప్రకృతసూత్రమున శూద్రునికి బ్రహ్మవిద్యయందధికారము లేకపోవుట న్యాయసిద్ధమని శ్రుతిస్మృతులవలన తెలియవచ్చుచున్నదని తెల్పుచున్నారు.

101. సంస్కారపరామర్శాత్తదభావాభిలాపాచ్చ. 1-3-36.

టీ:-సంస్కారపరామర్శాత్=బ్రహ్మవిద్యనుపదేశించు తావులనెల్ల నుపనయనాది సంస్కారములు చెప్పబడి నందునను, తదభావాభిలాపాచ్చ=శూద్రునకట్టి సంస్కారయోగ్యత నిషేధింపబడినందుచే (శూద్రునకు బ్రహ్మవిద్యాధికారము లేదు.)

తా:-బ్రహ్మవిద్య నుపదేశించు చోట్లనెల్లను ఉపనయనాది సంస్కారములను పరామర్శించి యున్నందునను, శూద్రునకట్టి సంస్కారయోగ్యత శాస్త్రమున నిషేధింపబడుచున్నందునను శూద్రునికి బ్రహ్మవిద్యాధికారము లేదని తెలియుచున్నది.

బ్రహ్మవిద్యోపదేశప్రదేశేషూపనయనసంస్కారః పరామృశ్యతే 'ఉప త్వా నేష్యే', 'తం హోపనిన్యే' ఇత్యాదిషు. శూద్రస్య చోపనయనాదిసంస్కారాభావోఽభిలప్యతే 'న శూద్రే పాతకం కిఞ్చిన్న చ సంస్కారమర్హతి', 'చతుర్థో వర్ణ ఏకజాతిర్న చ సంస్కారమర్హతీ'త్యాదిషు ।। 36 ।।

బ్రహ్మవిద్య నుపదేశించుచోట్లనెల్లను 'ఉపత్వానేష్యే' నీకు ఉపనయనము చేయుదుననియు, 'తం హోవాచోపనిన్యే' ఉపనయనముచేసి బ్రహ్మవిద్యను తెల్పెననియు ఇట్టివాక్యములందు ఉపనయనాది సంస్కారములు పరామర్శింపబడుచున్నవి. మరియు 'న శూద్రే పాతకం కిఞ్చిత్ న చ సంస్కారమర్హతి' శూద్రునియందు పాతకమెద్దియునులేదు. ఐనచో నతడు ఉపనయనాది సంస్కారయోగ్యుడుకాడనియు, 'చతుర్థో వర్ణ ఏకజాతిర్న చ సంస్కారమర్హతి' శూద్రజాతి యొక్కటి ఉపనయనాదిసంస్కారమునకనర్హము, మొదలగుచోట్ల శూద్రునికి ఉపనయనాది సంస్కారయోగ్యత నిషేధింపబడుచున్నది.

102. తదభావనిర్ధారణే చ ప్రవృత్తేః. 1-3-37.

టీ:-తదభావనిర్ధారణే చ =(జాబాలునికి) జాతిశూద్రత్వములేదని నిశ్చయించినతర్వాతనే, ప్రవృత్తేః = గౌతమఋషి యతనికి ఉపనయనాది సంస్కారముల జేయ ప్రయత్నించుటవలనను.

తా- జాబాలుడు శూద్రుడుకాడని నిశ్చయించినతర్వాతనే యతనికి గౌతమఋషి ఉపనయనాది సంస్కారముల నొనర్చుటకు ప్రయత్నించుటవలనను అట్లు తెలియుచున్నది.

'నైతదబ్రాహ్మణో వివక్తుమర్హతి సమిధం సోమ్యాహరే'తి శుశ్రూషోర్జాబాలస్య శూద్రత్వాభావనిర్ధారణే సత్యేవ విద్యోపదేశప్రవృత్తేశ్చ న శూద్రస్యాధికారః ।। 37 ।।

'నైతదబ్రాహ్మణో వివక్తుమర్హతి సమిధం సోమ్యాహర' (ఛా.4-4-5) ఓసోమ్యుడా! ఇట్టి సత్యమును బ్రాహ్మణుడుకానివాడు చెప్పలేడు. కావున సమిత్తులను గొనిరమ్మనినట్లు జాబాలుడు శూద్రుడుకాదని నిశ్చయించిన పిమ్మటనే గౌతముడు వానికి బ్రహ్మవిద్యనుపదేశించుటకై ప్రయత్నించినందునను శూద్రునికి బ్రహ్మవిద్యాధి కారములేదని తెలియుచున్నది.

103. శ్రవణాధ్యయనార్థ ప్రతిషేధాత్. 1-3-38.

టీ:-శ్రవణాధ్యయనార్థప్రతిషేధాత్ = వేదశ్రవణమును తదధ్యయననమును తదర్థానుష్ఠామును శూద్రుని విషయమై నిషేధింపబడినందున.

తా:-వేదశ్రవణమును తదధ్యయనమును తదర్థానుష్ఠానమును శూద్రుని విషయమై శాస్త్రమున నిషేధించి యున్నందున శూద్రునికి బ్రహ్మవిద్యయందు అధికారములేదని తెలియుచున్నది.

శూద్రస్య వేదశ్రవణతదధ్యయనతదర్థానుష్ఠానాని ప్రతిషిధ్యన్తే 'పద్యు హ వా ఏతచ్ఛ్మశానం యచ్ఛూద్రస్తస్మాచ్ఛూద్ర సమీపే నాధ్యేతవ్యమ్', 'తస్మాచ్ఛూద్రో బహుపశురయజ్ఞీయ' ఇతి. బహుపశుః - పశుసదృశ ఇత్యర్థః. అనుపశృణ్వతోఽధ్యయన తదర్థజ్ఞానతదర్థానుష్ఠానాని న సంభవన్తి. అతస్తాన్యపి ప్రతిషిధ్యాన్యేవ ।। 38 ।।

శ్రీభా:-వేదశ్రవణమును తదధ్యయనమును తదర్థానుష్ఠానమును 'పద్యుహవా ఏతచ్ఛ్మశానం యచ్ఛూద్ర స్తస్మాచ్ఛూద్రసమీపే నాధ్యేతవ్యం' శూద్రుడు పాదములుగల శ్మశానమగుటచే వాని సమీపమున వేదాధ్యయనము చేయరాదనియు, 'తస్మాచ్ఛూద్రో బహుపశురయజ్ఞీయః' అందువలన శూద్రుడు పశుసదృశుడు. అతనిచే యజ్ఞము చేయింపరాదనియు నీ మొదలగు శ్రుతులయందు నిషేధింపబడినది. పైవాక్యమున 'బహుపశుః' అనగా పశుసదృశుడని యర్థము. ఇట్లు వేదమును విననివానికి వేదాధ్యయనముగాని తదర్థజ్ఞానముగాని తదర్థాను సంధానముగాని సంభవములుగావు. కావున నవి యన్నియును నిందుమూలముగ నిషేధింపబడినవియే యని యెఱుగుము.

104. స్మృతేశ్చ. 1-3-39.

టీ:-స్మృతేశ్చ = అట్లే స్మృతియందు చెప్పిబడియుండుటవలనను.

తా:-అట్లే స్మృతియందును చెప్పబడెను.

స్మర్యతే చ శ్రవణాదినిషేధః - 'అథ హాస్య వేదముపశృణ్వతస్త్రపుజతుభ్యాం శ్రోత్రప్రతిపూరణముదాహరణే జిహ్వాచ్ఛేదో ధారణే శరీరభేద' ఇతి. 'న చాస్యోపదిశేద్ధర్మం న చాస్య వ్రతమాదిశే'దితి చ. అతశ్శూద్రస్యానధికార ఇతి సిద్ధమ్ ।। 39 ।।

స్మృతియందును శూద్రునికి వేదశ్రవణాదులు నిషేధింపబడుచున్నవి. అదెట్లనిన, 'అథ హాస్య వేదముపశ్రుణ్వతస్త్రపుజతుభ్యాం శ్రోత్రప్రతిపూరణముదాహరణే జిహ్వాచ్ఛేదో ధారణే శరీరభేదః' శూద్రుడు వేదమును వినినట్లైన సీసముతో శ్రోత్రములను నింపుటను, ఉచ్చరించినచో జిహ్వాచ్ఛేదమును, తదర్థావధారణము చేసెనేని, శరీరఖండమును జేయునదనియు 'న చాస్యోపదిశేత్ ధర్మం న చాస్య వ్రతమాదిశేత్' ఇతనికి ధర్మము ఉపదేశింపకూడదు. వ్రతమును చేయింపగూడదనియు ఇట్లు స్మృతులు తెల్పుచున్నవి. కావున శూద్రునికి బ్రహ్మవిద్యయందధికారములేదని సిద్ధము.

యే తు - నిర్విశేషచిన్మాత్రం బ్రహ్మైవ పరమార్థః, అన్యత్సర్వం మిథ్యాభూతమ్; బన్ధశ్చాపారమార్థికః, స చ వాక్యజన్య వస్తుయాథాత్మ్యజ్ఞానమాత్రనివర్త్యః, తన్నివృత్తిరేవ మోక్షః - ఇతి వదన్తి; తైః బ్రహ్మజ్ఞానే శూద్రాదేరనధికారో వక్తుం న శక్యతే. అనుపనీతస్యానధీతవేదస్యాశ్రుతవేదాన్తవాక్యస్యాపి యస్మాత్ కస్మాదపి నిర్విశేషచిన్మాత్రం బ్రహ్మైవ పరమార్థోఽన్యత్సర్వం తస్మిన్ పరికల్పితం మిథ్యాభూతమితి వాక్యాద్వస్తుయాథాత్మ్యజ్ఞానోత్పత్తేః; తావతైవ బన్ధనివృత్తేశ్చ. న చ 'తత్త్వమస్యా'దివాక్యైనైవ జ్ఞానోత్పత్తిః కార్యా. న వాక్యాన్తరేణేతి నియన్తుం శక్యమ్. జ్ఞానస్యాపురుషతన్త్రత్వాత్. సత్యాం సామగ్ర్యామనిచ్ఛతోఽపి జ్ఞానోత్పత్తేః. న చ వేదవాక్యాదేవ వస్తుయాథాత్మ్యజ్ఞానే సతి బన్ధనివృత్తిర్భవతీతి శక్యం వక్తుమ్. యేన కేనాపి వస్తుయాథాత్మ్యజ్ఞానే సతి భ్రాన్తినివృత్తేః. పౌరుషేయాదపి నిర్విశేషచిన్మాత్రం బ్రహ్మ పరమార్థోఽన్యత్సర్వం మిథ్యాభూతమితి వాక్యాత్ జ్ఞానోత్పత్తేస్తావతైవ భ్రమనివృత్తేశ్చ. యథా పౌరుషేయాదప్యాప్తవాక్యాచ్ఛుక్తికారజతాదిభ్రాన్తిః బ్రాహ్మణస్య శూద్రాదేరపి నివర్తతే, తద్వదేవ శూద్రస్యాపి వేదవిత్సంప్రదాయాగతవాక్యాద్వస్తుయాథాత్మ్యజ్ఞానేన జగద్భ్రమనివృత్తిరపి భవిష్యతి. 'న చాస్యోపదిశేద్ధర్మ'మిత్యాదినా వేదవిద శ్శూద్రాదిభ్యో న వదన్తీతి చ న శక్యం వక్తుమ్; తత్త్వమస్యాదివాక్యావగతబ్రహ్మాత్మభావానాం వేదశిరసి వర్తమానతయా దగ్ధాఖిలాధికారత్వేన నిషేధశాస్త్రకిఙ్కరత్వాభావాత్. అతిక్రాన్తనిషేధైర్వా కైశ్చిదుక్తాద్వాక్యాచ్ఛూద్రాదేః జ్ఞానముత్పద్యత ఏవ ।

అద్వైతమతవిమర్శనము- నిర్విశేషచిన్మాత్రమగు బ్రహ్మమే పరమార్థమనియు తక్కినదంతయును మిధ్యయనియు బంధము నిజమునకు నొక్కటియులేదనియు నది వాక్యశ్రవణముచేగల్గు వస్తుయాధాత్మ్య జ్ఞానముచే నివర్తించు నదనియు, నది నివర్తించుటయే మోక్షమనియు చెప్పెడి అద్వైతుల మతమున శూద్రునికి బ్రహ్మజ్ఞానమునందు అధికారములేదని చెప్పుట అశక్యము. ఏలనన, ఉపనయనము లేకపోయినను వేదాధ్యయనము చేయకపోయి నను నిర్విశేషచిన్మాత్రబ్రహ్మమే సత్యమనియు, తక్కినదంతయు నట్టి బ్రహ్మమున కల్పింపబడినదిగాన మిధ్యయనియు నిట్టి వస్తు యాధాత్మ్యజ్ఞానము ఏదొకవాక్యమునుండి కల్గవచ్చును. అంతమాత్రముచేతనే సంసారబంధము నివర్తించునుగదా. ఐనచో తత్త్వమస్యాది వాక్యమునుండియే జ్ఞానముకల్గవలెననియు, వేరొక వాక్యమునుండి అది కల్గకూడదనియు నిట్లొక నియమముండుటయును నశక్యము. ఏలనన, జ్ఞానము పురుషాధీనమైనదికాదు. జ్ఞానమును కల్గజేయునట్టి సామగ్రియున్నచో దానిగోరకున్నను నది కల్గునుకదా. మరియు వేదవాక్యమునుండియే వస్తుయాధాత్మ్యజ్ఞానము గలిగినచో సంసారబంధము నివర్తించునని చెప్పజాలము. ఏలనన నేదైననొక హేతువుచే వస్తుయాధాత్మ్యజ్ఞానము కలిగినచో బంధము నివర్తించునుగదా! నిర్విశేష చిన్మాత్రముగు బ్రహ్మమే పరమార్థమనియు తక్కినదంతయు మిధ్యయనియు నిట్టి జ్ఞానము పౌరుషేయ వాక్యమునుండియు కలుగవచ్చును. అంతమాత్రముననే భ్రమ నివర్తించును. ఉదా:- శుక్తికను రజతముగ భ్రమించిన బ్రాహ్మణుని భ్రాంతి ఆప్తుడగు పురుషుని వాక్యమువలన నివర్తించునట్లు శూద్రాదుల భ్రాంతియును నివర్తింపగలదు అట్లే వేదవేత్తల సంప్రదాయమూలముగా తెలివచ్చిన

వాక్యములనుండి శూద్రునికిని వస్తుయాథాత్మ్యజ్ఞానము కల్గుటచే జగత్తనెడి భ్రమ నివర్తింపగలదు. 'న చాస్యోపదిశేద్ధర్మం' ఇత్యాది నిషేధ శాస్త్రముండుటచే వేదవేత్తలు శూద్రాదులకు ధర్మోపదేశము చేయరని చెప్పతగదు. ఏలనన, తత్త్వమస్యాది వాక్యమువలన బ్రహ్మాత్మభావముగలవారు వేదశీర్షమున నుండువారగుటచే వారియెడల యధికారనియమములేవియును ప్రవర్తింపవుగాన నిషేధశాస్త్రమేమియును చేయనేరదు. ఇట్టి నిషేధముల నతిక్రమించినవారి వాక్యమువల్లనైనను శూద్రాదులకు జ్ఞానము తప్పక కల్గును.

న చ వాచ్యం శుక్తికాదౌ రజతాదిభ్రమనివృత్తివత్ పౌరుషేయవాక్యజన్యతత్త్వజ్ఞానసమనన్తరం శూద్రస్య జగద్భ్రమో న నివర్తత ఇతి. 'తత్త్వమస్యా'దివాక్యశ్రవణసమనన్తరం బ్రాహ్మణస్యాపి జగద్భ్రమానివృత్తేః. నిధిధ్యాసనేన ద్వైతవాసనాయాం నిరస్తాయామేవ తత్త్వమస్యాదివాక్యం నివర్తకజ్ఞానముత్పాదయతీతి చేత్, పౌరుషేయమపి వాక్యం శూద్రాదేస్తథైవేతి న కశ్చిద్విశేషః. నిదిధ్యాసనం హి నామ బ్రహ్మాత్మభావాభిధాయి వాక్యం యదర్థప్రతిపాదనయోగ్యం, తదర్థభావనా. సైవ విపరీతవాసనాం నివర్తయతీతి దృష్టార్థత్వం నిదిధ్యాసనవిధేరుప్యేషే. వేదానువచనాదీన్యపి వివిదిషోత్పత్తావేవోపయుజ్యన్త ఇతి శూద్రస్యాపి వివిదిషాయాం జాతాయాం పౌరుషేయవాక్యాన్నిధిధ్యాసనాదిభిర్విపరీతవాసనాయాం నిరస్తాయాం జ్ఞానముత్పత్స్యతే. తేనైవాపరమార్థికో బన్ధో నివర్తిష్యతే.

శుక్తికాదుల విషయమున కల్గిన రజతాది భ్రమవలెనే పౌరుషేయవాక్యమువలన తత్త్వజ్ఞానము కల్గిన పిమ్మట శూద్రునిభ్రాంతి నివర్తింపదని చెప్పతగదు. అట్లు చెప్పినచో తత్త్వమస్యాది వాక్యమును వినిన పిమ్మట బ్రాహ్మణునికిని జగద్రూపమగు భ్రమము నివర్తింపక పోవుగాక! ఒకవేళ నిదిధ్యాసనము మూలముగనే ద్వైతవాసనపోగా తత్త్వమస్యాది వాక్యము భ్రమనివర్తకమగు జ్ఞానమును కల్గజేయుచున్నదనియు కావున నిందు విశేషమేమియును లేదనియు, నిదిధ్యాసనమనగా బ్రహ్మాత్మభావమును తెల్పునట్టి వాక్యము ఏయర్థమును ప్రతిపాదించునో, యాయర్థము విషయమగు భావనేయనియు, అట్టి భావనయే ద్వైతవాసనను నివర్తింపగలదనియు, నిట్లు నిదిధ్యాసనవిధిదృష్టఫలము నిచ్చునదనియు చెప్పినచో వేదాధ్యయనాదులుగూడ జ్ఞానమునందిచ్ఛను మాత్రము కల్గించుటకు ఉపయోగపడునవిగాన శూద్రునికి అట్టి ఇచ్ఛ కల్గినతర్వాత పౌరుషేయ వాక్యమూలముగ నిదిధ్యాసనాదులనుండి విపరీత వాసన (ద్వైతవాసన) నశింపగా జ్ఞానము కల్గగలదు. అట్టి జ్ఞానముచే అపారమార్థికమగు బంధము నివర్తింపగలదు.

అథ వా తర్కానుగృహీతాత్ ప్రత్యక్షాదనుమానాచ్చ నిర్విశేషస్వప్రకాశచిన్మాత్ర ప్రత్యగ్వస్తున్యజ్ఞానసాక్షిత్వం తత్కృతవివిధవిచిత్రజ్ఞాతృజ్ఞేయవికల్పరూపం కృత్స్నం జగచ్చాధ్యస్తమితి నిశ్చిత్య ఏవంభూతపరిశుద్ధప్రత్యగ్వస్తున్యనవరతభావనయా విపరీతవాసనాం నిరస్య తదేవ ప్రత్యగ్వస్తు సాక్షాత్కృత్య శూద్రాదయోపి విమోక్ష్యన్త ఇతి మిథ్యాభూతవిచిత్రైశ్వర్యవిచిత్రసృష్ట్యాద్యలౌకికానన్తవిశేషావలమ్బినా వేదాన్తవాక్యేన న కిఞ్చిత్ ప్రయోజనమిహ దృశ్యత ఇతి శూద్రాదీనామేవ బ్రహ్మవిద్యాయామధికారస్సుశోభనః. అనేనైవ న్యాయేన బ్రాహ్మణాదీనామపి బ్రహ్మవేదనసిద్ధేరుపనిషచ్చ తపస్వినీ దత్తజలాఞ్జలిస్స్యాత్.

అథవా నిర్విశేషస్వప్రకాశచిన్మాత్రమగు ప్రత్యగ్వస్తువునందు అజ్ఞానసాక్షిత్వమున్ను అందు మూలముగ వివిధవిచిత్రజ్ఞాతృజ్ఞేయవికల్పరూపమగు సమస్తప్రపంచమును ఆరోపింపబడినదని తర్కసాయమున ప్రత్యక్షానుమానప్రమాణముల మూలముగ నిశ్చయించి, ఇట్టి పరిశుద్ధమగు ప్రత్యగ్వస్తువున అనవరతభావనచే విపరీతవాసన పోగొట్టుకొని ఆప్రత్యగ్వస్తువునే సాక్షాత్కరించి శూద్రాదులుగూడ మోక్షమును పొందగలరుగాన మిథ్యాభూతమగు విచిత్రైశ్వర్యవిచిత్రసృష్ట్యాది అలౌకికానంతవిశేషములదెల్పు వేదవాక్యమువలన ప్రయోజన మేదియు కన్పించదు. కావున శూద్రాదులకే బ్రహ్మవిద్యయందధికారము బాగుగఉండవచ్చును. ఇట్లే బ్రాహ్మణాదులకును బ్రహ్మజ్ఞానము కల్గవచ్చునుగాన ఉపనిషత్ప్రయోజనము శూన్యము.

న చ వాచ్యం నైసర్గికలోకవ్యవహారే భ్రామ్యతోऽస్య కేనచిత్ అయం లౌకికవ్యవహారో భ్రమః, పరమార్థస్త్వేవమితి సమర్పితే సత్యేవ ప్రత్యక్షానుమానవృత్తబుభుత్సా జాయత ఇతి తత్సమర్పికా శ్రుతిరప్యాస్థేయేతి. యతో భవభయభీతానాం సాఙ్ఖ్యాదయ ఏవ ప్రత్యక్షానుమానాభ్యాం వస్తునిరూపణం కుర్వన్తః ప్రత్యక్షానుమానవృత్తబుభుత్సాం జనయన్తి. బుభుత్సాయాం చ జాతాయాం ప్రత్యక్షానుమానాభ్యామేవ వివిక్తస్వభావాభ్యాం నిత్యశుద్ధస్వప్రకాశాద్వితీయకూటస్థచైతన్యమేవ సత్; అన్యత్సర్వం తస్మిన్నధ్యస్తమితి సువివేచమ్. ఏవంభూతే స్వప్రకాశే వస్తుని శ్రుతిసమధిగమ్యం విశేషాన్తరం చ నాభ్యుపగమ్యతే. అధ్యస్తాతద్రూపనివర్తినీ హి శ్రుతిరపి త్వన్మతే. న చ సత ఆత్మన ఆనన్దరూపతా జ్ఞానాయోపనిషదాస్థేయా; చిద్రూపతాయా ఏవ సకలేతరాతద్రూపవ్యావృత్తాయా ఆనన్దరూపత్వాత్.

ఐతే స్వాభావికముగ లోకవ్యవహారమున భ్రాంతిమూలముగ ప్రవర్తించెడి యీతనికి నీ లౌకికవ్యవహారము భ్రాంతిమాత్రమనియు పరమార్థమిదియనియు నిట్లేదైననొకదానిమూలముగ తెల్పిన తర్వాతనేగదా ప్రత్యక్షాను మానములద్వారా దానిని తెల్సుకొనవలెననెడి ఇచ్ఛయును కల్గగలదు. అందుచే నట్టిజ్ఞానమును గల్గజేయునదిగ భేదమున్ను ఒకటికలదని అంగీకరించెద మనెదవా? అట్లనరాదు. ఏలనన, సంసారముచే భయపడువారలకు సాంఖ్యాదులే ప్రత్యక్షాను మానములమూలముగ వస్తునిరూపణము జేయుచు ప్రత్యక్షానుమానములద్వారా జ్ఞానమునందు ఇచ్ఛను కల్గజేయుచున్నారు. అట్టి ఇచ్ఛగల్గిన పిమ్మట ప్రత్యక్షానుమానముల స్వరూపము బాగుగ తెల్సినచో నందుమూలముగ నిత్యసిద్ధస్వప్రాకాశాద్వితీయకూటస్థచైతన్యమే సత్యమనియు తక్కినదంతయు భ్రాంతి మూలముగ కల్పింపబడినదనియు స్పష్టము. ఇట్టి స్వప్ర కాశమగు వస్తువున శ్రుతుల మూలమున తెలియదగిన వేరొక విశేషమెద్దియైన కలదని అద్వైతులగు మీరంగీకరింపరు. మీమతమున శ్రుతియును ఆరోపితములై స్వరూపవ్యతిరిక్తములగు వానిని నివర్తించునదిగదా! సన్మాత్రమగు నాత్మ ఆనందరూపమనెడిజ్ఞానము కల్గుటకుగ నుపనిషత్తుగలదని అంగీకరింపవలెననెదవా? అట్లనరాదు. ఏలనన, తక్కిన రూపములన్నిటినుండియు విలక్షణమగు చైతన్యస్వరూపముగదా ఆనందరూపమనబడుచున్నది.

యస్య తు మోక్షసాధనతయా వేదాన్తవాక్యైర్విహితం జ్ఞానముపాసనరూపమ్, తచ్చ పరబ్రహ్మభూతపరమపురుషప్రీణనం, తచ్చ శాస్త్రైకసమధిగమ్యమ్. ఉపాసనశాస్త్రం చోపనయనాదిసంస్కృతాధీతస్వాధ్యాయజనితం జ్ఞానం వివేకవిమోకాదిసాధనాను గృహీతమేవ స్వోపాయతయా స్వీకరోతి, ఏవంరూపోపాసనప్రీతః పురుషోత్తమ ఉపాసకం స్వాభావికాత్మయాథాత్మ్య జ్ఞానదానేన కర్మజనితాజ్ఞానం నాశయన్ బన్ధాన్మోచయతీతి పక్షః, తస్య యథోక్తయా నీత్యా శూద్రాదేరనధికార ఉపపద్యతే ॥ 39 ॥ (ఇతి అపశూద్రాధికరణమ్, 9.)

మోక్షసాధనముగా ఉపనిషత్తులందు విధింపబడిన జ్ఞానము ఉపాసనారూపమనియునది భగవంతుని సంతసింపజేయుటయేయని అది శాస్త్రముద్వారామాత్రమే తెలియదగినదనియు నట్టి ఉపాసనమును విధించెడి శాస్త్రము ఉపనయనాదిసంస్కార పూర్వకముగ వేదాధ్యయనము జేయుటచే గల్గిన జ్ఞానమును వివేకవిమోకాది సాధనవిశిష్టమైన దానినే అట్టిఉపాసనము కల్గజేయునట్టి ఉపాయమునుగ నంగీకరించుచున్నదనియు, ఉపాసనము మూలముగ ప్రీతికల్గిన పురుషోత్తముడు ఉపాసకునికి స్వాభావికాత్మయాథాత్మ్యజ్ఞానము నిచ్చి కర్మమువలన గల్గిన అవిద్యను నశింపజేసి సంసారబంధమునుండి విముక్తిగల్గజేయు చున్నాడనియు చెప్పువారి పక్షమున (విశిష్టాద్వైత మతమున) పైనదెల్పినట్లు శూద్రులకు బ్రహ్మవిద్యయందు అధికారము లేదనుట సంభవము. (అపశూద్రాధికరణము ముగిసెను. 9.)

అథ ప్రమితాధికరణశేషః ॥

తదేవం ప్రసక్తానుప్రసక్తాధికారకథాం పరిసమాప్య ప్రకృతస్యాఙ్గుష్ఠప్రమితస్య భూతభవ్యేశితృత్వావగతపరబ్రహ్మభావో త్తమ్భనం హేత్వన్తరమాహ --

ప్రమితాధికరణశేషము

అవ:-ఇట్లు ప్రసక్తముగ వచ్చిన అధికారివిషయమగు విచారమును ముగించి, ప్రకృతమున అంగుష్ఠమాత్ర పరిమితుడగువాడు భూతభవ్యములను నియమించువాడుగ తెలియుటవలన నతడు పరబ్రహ్మమని తెల్పునట్టి వేరొకహేతువును గన్పించుచున్నారు.

105. కంపనాత్. 1-3-40.

టీ:-కంపనాత్=ఇతనిభయమువలన సర్వమును చలించుచున్నట్లు శ్రుతియందు చెప్పియున్నందున నతడు పరమాత్మ.

తా:-ఇతని భయమువలన సర్వము చలించుచున్నట్లు శ్రుతియందు చెప్పియుండుటచే ఇతడు పరమాత్మ.

'అఙ్గుష్ఠమాత్రః పురుషో మధ్య ఆత్మని తిష్ఠతి', 'అఙ్గుష్ఠమాత్రః పురుషోఽన్తరాత్మే'త్యనయోర్వాక్యయోర్మధ్యే 'యదిదం కిఞ్చ జగత్సర్వం ప్రాణ ఏజతి నిస్సృతమ్. మహద్భయం వజ్రముద్యతం య ఏతద్విదురమృతాస్తే భవన్తి ।। భయాదస్యాగ్నిస్తపతి భయాత్తపతి సూర్యః. భయాదిన్ద్రశ్చ వాయుశ్చ మృత్యుర్ధావతి పఞ్చమః ।।' ఇతి కృత్స్నస్య జగతోఽగ్నిసూర్యాదీనాం చాస్మిన్నఙ్గుష్ఠమాత్రే పురుషే ప్రాణశబ్దనిర్దిష్టే స్థితానాం సర్వేషాం తతో నిస్సృతానాం తస్మాత్సంజాతమహాభయనిమిత్తమేజనం - కమ్పనం శ్రూయతే. తచ్ఛాసనాతివృత్తౌ కిం భవిష్యతీతి మహతో భయాద్వజ్రాదివోద్యతాత్కృత్స్నం జగత్కమ్పత ఇత్యర్థః. 'భయాదస్యాగ్నిస్తపతీ'త్యనేనైకార్థ్యాత్ 'మహద్భయం వజ్రముద్యత'మితి పఞ్చమ్యర్థే ప్రథమా. అయం చ పరస్య బ్రహ్మణః స్వభావః 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచన్ద్రమసౌ విధృతౌ తిష్ఠతః', 'భీషాస్మాద్వాతః పవతే, భీషోదేతి సూర్యః భీషస్మాదగ్నిశ్చేన్ద్రశ్చ, మృత్యుర్ధావతి పఞ్చమః' ఇతి పరస్య బ్రహ్మణః పురుషోత్తమస్యైవంవిధైశ్వర్యావగతేః ।। 40 ।।

'అంగుష్ఠమాత్రః పురుషో మధ్య ఆత్మని తిష్ఠతి' (కఠ. 4-12) అను వాక్యమునకు 'అంగుష్ఠమాత్రః పురుషోఽన్తరాత్మా' (కఠ. 6-17) అను వాక్యమునకును మధ్యను 'యదిదం కిఞ్చ జగత్సర్వం ప్రాణయేజతి నిస్సృతం మహద్భయం వజ్రముద్యంతం య యేతద్విదురమృతాస్తే భవన్తి భయాదస్యాగ్నిస్తపతి భయాత్తపతి సూర్యః. భయాదింద్రశ్చ వాయుశ్చ మృత్యుర్ధావతి పంచమః।।' (కఠ. 6-2) ఉన్నతమగు ఈ ప్రపంచమంతయు ప్రేరేపింపబడినదై సవ్యాపారమును జేయుచున్నది. ఎత్తబడిన వజ్రాయుధమువలెనే మహత్తగు నీ ప్రాణము భయావహమైయున్నది. దీనినుపాసించువారు మోక్షమును బొందుచున్నారు. ఈతని భయము వలననే అగ్నిదహించు చున్నది. సూర్యుడు వేడిని గలిగించుచున్నాడు. ఇంద్రుడును, వాయువుమ, ఐదవదగు మృత్యువును వారివారికార్యముల జేయుచున్నారు, అను వాక్యమున ఈ సకలప్రపంచమును అగ్ని సూర్యాదులును అంగుష్ఠమాత్ర పరిమాణుడును ప్రాణమని పిలువబడు పురుషుని ఆధారమున ఉండువారనియు వానిలోనుండి వచ్చుచున్నారనియు వానికి మిక్కిలి భయపడుచున్నారనియు నిట్లొకవిధమగు చలనము (వణుకు) చెప్పబడినది. అనగా వాని యాజ్ఞఅతిక్రమించినచో ఏమగునోయని వజ్రాయుధమును పైకెత్తుటవలెనే ఈ సకల ప్రపంచమును వణకుచున్నదని యర్థము. పైశ్రుతి 'భయాదస్యాగ్నిస్తపతి' అను వాక్యముతో నేకార్థమైనందున ఇందలి వజ్రం అను శబ్దమునందలి ప్రథమావిభక్తిని పంచమియర్థమున గొనునది. ఇట్లు సకలప్రపంచమును భయపడునట్లు చేయుట పరబ్రహ్మముయొక్క స్వభావము. ఏలనన, 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచంద్రమసౌ విధృతౌ తిష్ఠతః' ఓ గార్గీ! ఈ అక్షరమనబడు పరబ్రహ్మము యొక్క ఆజ్ఞవలన సూర్యచంద్రులు తమతమస్థానములను విడువక ఉన్నారనియు, 'భీషాస్మాద్వాతః పవతే భీషోదేతి సూర్యః. భీషాస్మాదగ్నిశ్చేన్ద్రశ్చ మృత్యుర్ధావతి పంచమః।।' ఈ పరబ్రహ్మముయొక్క భయమువలన అగ్నియు, ఇంద్రుడును, ఐదవదగు మృత్యుదేవతయును తమతమకార్యములందు ప్రవర్తించుచున్నారను వాక్యమువలన పరబ్రహ్మమగు పురుషోత్తమునికే ఇట్టి

ఐశ్వర్యమున్నట్లు తెలియుచున్నది. పైనతెల్పినహేతువులచే అంగుష్ఠమాత్రపరిమాణుడగువాడు పరబ్రహ్మమని శ్రుతులందు ప్రసిద్ధము.

ఇతశ్చాఙ్గుష్ఠప్రమితః పురుషోత్తమః --

అవ:- క్రిందతెల్పిన హేతువులచే అంగుష్ఠమాత్రపరిమితుడు పరబ్రహ్మమే.

106. జ్యోతిర్దర్శనాత్ 1-3-41

టీ:- జ్యోతిః = జ్యోతిస్సుగ, దర్శనాత్ = శ్రుతియందు చెప్పబడుటచే.

తా:-ఈఅంగుష్ఠమాత్రపరిమితుడు జ్యోతిస్సుగ శ్రుతియందు చెప్పబడుటచే ఇతడు పరబ్రహ్మమని తెలియుచున్నది.

తయోరేవాఙ్గుష్ఠప్రమితవిషయయోర్వాక్యయోర్మధ్యే పరబ్రహ్మసాధారణం సర్వతేజసాం ఛాదకం సర్వతేజసాం కారణభూతమనుగ్రాహకం చాఙ్గుష్ఠప్రమితస్య జ్యోతిర్దృశ్యతే. 'న తత్ర సూర్యో భాతి న చన్ద్రతారకం నేమా విద్యుతో భాన్తి కుతోఽయమగ్నిః। తమేవ భాన్తమనుభాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతీతి ।।' అయమేవ శ్లోక అథర్వణే పరంబ్రహ్మాధికృత్య శ్రూయతే - 'పరజ్యోతిష్ట్వం చ సర్వత్ర పరస్య బ్రహ్మణశ్శ్రూయతే. యథా పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే. తం దేవా జ్యోతిషాం జ్యోతిరాయుర్హోపాసతేఽమృతమ్', 'అథ యదతః పరో దివో జ్యోతిర్దీప్యత' ఇత్యాదిషు. అతోఽఙ్గుష్ఠప్రమితః పరంబ్రహ్మ ।। 41 ।। (ఇతి ప్రమితాధికరణమ్ (6).)

ఆ యంగుష్ఠమాత్రపరిమితునిగూర్చినవిగ పైన నుదహరించిన రెండువాక్యముల మధ్యనగల 'న తత్ర సూర్యో భాతి న చన్ద్రతారకం నేమా విద్యుతో భాన్తి కుతోఽయమగ్నిః। తమేవ భాన్తమనుభాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతి ।।' వానియందు సూర్యుడు, చంద్రతారకలు విద్యుత్తులు ప్రకాశింపవు. ఇక అగ్నివిషయము చెప్పవలసినదేమున్నది? ప్రకాశించువానిని అనుసరించి అంతయును ప్రకాశించుచున్నది అని చెప్పియుండుటచే సకలతేజస్సులను కప్పివేయునదియు, సకల తేజస్సులకును కారణభూతమై వాటికుపోద్బలకమైనదియు, పరబ్రహ్మమునకుమాత్రమే యుండునదగు తేజస్సు ఈ అంగుష్ఠమాత్ర పరిమితునికియున్నట్లు తెలియుచున్నది. పైనుదహరించిన శ్లోకమును ఆథర్వణికులు పరబ్రహ్మమును గూర్చి చదువుచున్నారు. మరియు ఉపనిషత్తుల యందంతటను 'పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే' (ఛా.8-12-2) అనియు, 'తం దేవా జ్యోతిషాం జ్యోతిరాయుర్హోపాసతే మృతం' (బృ.6-4-16) అనియు, 'అథ యదతః పరో దివో జ్యోతిర్దీప్యతే' (ఛా.3-13-7) అనియు ఇట్టి వాక్యములందు పరబ్రహ్మమే పరజ్యోతిస్సుగ చెప్పబడుచున్నది. కావున ప్రకృతమున అంగుష్ఠమాత్రపరిమితుడుగ చెప్పబడినవాడు పరబ్రహ్మమని సిద్ధము. (ప్రమితాధికరణము ముగిసెను. 10.)

27. అర్థాంతరత్వాదివ్య పదేశాధికరణము. 1-3-10

107. ఆకాశోఽర్థాన్తరత్వాదివ్యపదేశాత్. 1-3-42

టీ:-ఆకాశః = ఆకాశశబ్దవాచ్యము పరబ్రహ్మము, ఏలనన, అర్థాన్తరత్వాదివ్యపదేశాత్ = ప్రత్యగాత్మ కంటెను విలక్షణమైనదిగ చెప్పబడుటచే.

తా:-ప్రత్యగాత్మకంటె విలక్షణమైనదిగ చెప్పబడుటచే ఆకాశశబ్దము పరబ్రహ్మము.

ఛాన్దోగ్యే శ్రూయతే - 'ఆకాశో హ వై నామరూపయోర్నిర్వహితా. తే యదన్తరా తద్బ్రహ్మ తదమృతం స ఆత్మే'తి। తత్ర సంశయః - కిమయ మాకాశశబ్దనిర్దిష్టో ముక్తాత్మా ఉత పరమాత్మేతి? కిం యుక్తమ్? ముక్తాత్మేతి. కుతః? 'అశ్వ ఇవ రోమాణి విధూయ పాపం చన్ద్ర ఇవ రాహోర్ముఖాత్ప్రముచ్య ధూత్వా శరీరమకృతం కృతాత్మా బ్రహ్మలోకమభిసంభవామీ'తి ముక్తస్యానన్తరప్రకృతత్వాత్. 'తే యదన్తరే'తి చ నామరూపవినిర్ముక్తస్య తస్యాభిధానాత్. 'నామరూపయోర్నిర్వహితే'తి చ స ఏవ పూర్వావస్థయోపలిలక్షయిషితః స ఏవ హి దేవాదిరూపాణి నామాని చ పూర్వమబిభృత. తస్యైవ నామరూపవినిర్ముక్తా సాంప్రతికావస్థా. 'తద్బ్రహ్మ తదమృత'మిత్యుచ్యతే. ఆకాశశబ్దశ్చ తస్మిన్నప్యసంకుచితప్రకాశయోగాదుపపద్యతే. నను దహరవాక్యశేషత్వాదస్య స ఏవ దహరాకాశోఽయమితి ప్రతీయతే, తస్య చ పరమాత్మత్వం నిర్ణీతమ్; మైవమ్,

ప్రజాపతివాక్యవ్యవధానాత్. ప్రజాపతివాక్యే చ ప్రత్యగాత్మనో ముక్త్యవస్థాన్తం రూపమభిహితమ్. అనన్తరం చ విధూయ పాపమితి స ఏవ ముక్తావస్థః ప్రస్తుతః. **అతో**ఽత్రాకాశో ముక్తాత్మా.

ఛందోగులు 'ఆకాశో హ వై నామరూపయోర్నిర్వహితా తే యదంతరా తద్బ్రహ్మ తదమృతం స ఆత్మా' (ఛా.8-14-1) నామరూపముల నేర్పరచునదిగ నీ లోపలనుండు ఆకాశము అమృతము అది ఆత్మ అని పఠించుచున్నారు. ఇందొక సంశయము గల్గుచున్నది.

సంశయము-ఇట నాకాశము ముక్తాత్మా? లేక, పరమాత్మా?

పూర్వపక్షము-అది ముక్తాత్మయని చెప్పదగును. ఏలనన, 'అశ్వ ఇవ రోమాణి విధూయ పాపం చంద్ర ఇవ రాహోర్ముఖాత్ప్రముచ్య ధూత్వా శరీరమకృతం కృతాత్మా బ్రహ్మలోకమభి సమ్భవానీతి' (ఛా.8-13-1) అశ్వము రోమములను విదిల్చినట్లు పాపమును బోగొట్టుకొని, చంద్రుడు రాహుముఖమునుండి బయల్వెడలినట్లు శరీరమునుండి బయల్వెడలి కృతార్థుడనై నిత్యమగు బ్రహ్మలోకమును బొందుచున్నానను పైవాక్యమున ముక్తాత్మను గూర్చియేగదా చెప్పబడుచున్నది. ఏలనన, నామరూపములు పోయిన యాముక్తాత్మయేగదా 'తే యదన్తరా' (ఏది నీలోపలనున్నదో) అనుటచే చెప్పబడుచున్నాడు. 'నామరూపయోర్నిర్వహితా' నామరూపములను నిర్వహించియుండువాడు అను వాక్యమునను పూర్వావస్థలోనున్న యితడే గుర్తింపబడినాడు. ఈముక్తాత్మయేగదా పూర్వము అనగా బద్ధావస్థయందు దేవాదినామరూపములను గలవాడు. వానిదేగదా ప్రస్తుతము ముక్తావస్థయందు నామరూపములులేని యవస్థ. 'తద్బ్రహ్మ తదమృతం' అది బ్రహ్మము అది యమృతము అని చెప్పబడుచున్నది. అది సంకోచము నొందని ప్రకాశము గలదగుటచే దాని నాకాశము (అంతటను ప్రకాశించునది) అనియు చెప్పదగును. ఈ వాక్యము దహరవిద్యను ప్రతిపాదించువాక్యముతో సంబంధించినదగుటచే నిచట ఆకాశమన దహరాకాశమే యనెదవేమో, అట్లనరాదు. ఏలనన, ఆవాక్యమునకును ప్రకృతివాక్యమునకును మధ్యన ప్రజాపతి వాక్యము గలదు. అందు జీవుడు ముక్తుడగువరకు నతని స్వరూపమునుదెల్పి, ఆపై 'విధూయ పాపం' అను వాక్యము చెప్పబడెను. కావున ముక్తావస్థయందలి ఆత్మయే యిచట చెప్పబడినట్లు ప్రకరణమునుబట్టి తెలియుచున్నది. కావున నిట నాకాశమనగా ముక్తాత్మయని తెలియుచున్నది.

ఇతి ప్రాప్తే ఉచ్యతే - ఆకాశోఽర్థాన్తరత్వాదివ్యపదేశాదితి. ఆకాశః పరంబ్రహ్మ. కుతః? అర్థాన్తరత్వాదివ్యపదేశాత్. అర్థాన్తరత్వ వ్యపదేశస్తావత్ 'ఆకాశో హ వై నామరూపయోర్నిర్వహితే'తి నామరూపయోర్నిర్వోఢృత్వం బద్ధముక్తోభయావస్థాత్ప్రత్యగాత్మనో ఽర్థాన్తరత్వమాకాశస్యోపపాదయతి. బద్ధావస్థస్స్వయం కర్మవశాన్నామరూపే భజమానో న నామరూపే నిర్వోఢుం శక్నుయాత్. ముక్తావస్థస్య జగద్వ్యాపారాసంభవాన్న నితరాం నామరూపనిర్వోఢృత్వమ్. ఈశ్వరస్య తు సకలజగన్నిర్మాణధురన్ధరస్య నామరూపయోర్నిర్వోఢృత్వం శ్రుత్యైవ ప్రతిపన్నమ్ 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి', 'యస్సర్వజ్ఞ స్సర్వవిత్' 'యస్య జ్ఞానమయం తపః', 'తస్మాదేతద్బ్రహ్మ నామరూపమన్నం చ జాయతే', 'సర్వాణి రూపాణి విచిత్య ధీరః నామాని కృత్వాభివదన్యదాస్తే' ఇత్యాదిషు. అతో నిర్వాహ్యనామరూపాత్ప్రత్యగాత్మనో నామరూపయోర్నిర్వోఢాయమాకాశోఽ ర్థాన్తరభూతః పరమేవ బ్రహ్మ. తదేవోపపాదయతి - తే యదన్తరేతి. యస్మాదయ మాకాశో నామరూపే అన్తరా - తాభ్యామస్పృష్టో ఽర్థాన్తరభూతః. తస్మాత్తయోర్నిర్వోఢా అపహతపాప్మత్వాత్సత్యసఙ్కల్పత్వాచ్చ నిర్వహితేత్యర్థః. ఆదిశబ్దేన బ్రహ్మత్వాత్మత్వా మృతత్వాని గృహ్యన్తే. నిరుపాధికబృహత్త్వాదయో హి పరమాత్మన ఏవ సంభవన్తి, తేనాత్రాకాశః పరమేవ బ్రహ్మ. యత్పునరుక్తమ్ 'ధూత్వా శరీరమి'తి ముక్తోఽనన్తరప్రకృత ఇతి తన్న; 'బ్రహ్మలోకమభిసంభవామీ'తి పరస్యైవ బ్రహ్మణోఽనన్తరప్రకృతత్వాత్. యద్యప్యభిసంభవితుర్ముక్తస్యాభిసంభావ్యతయా పరం బ్రహ్మ నిర్దిష్టమ్, తథాప్యభిసంభవితుర్ముక్తస్య నామరూపనిర్వోఢృత్వా ద్యసంభవాదభిసంభావ్యమ్. పరమేవ బ్రహ్మ తత్ర ప్రత్యేతవ్యమ్. కిఞ్చ, ఆకాశశబ్దేన ప్రకృతస్య దహరాకాశస్యాత్ర ప్రత్యభిజ్ఞానాత్ ప్రజాపతివాక్యస్యాప్యుపాసకస్వరూపకథనార్థత్వాదుపాస్య ఏవ దహరాకాశః ప్రాప్యతయేహోపసంహ్రియత ఇతి యుక్తమ్. **ఆకాశశబ్దశ్చ** ప్రత్యగాత్మని న క్వచిద్దృష్టచరః. **అతో**ఽత్రాకాశః పరం బ్రహ్మ ॥ 42 ॥

సిద్ధాన్తము-ఇట నాకాశమనునది పరబ్రహ్మము, ఏలనన, 'ఆకాశో హ వై నామరూపయో ర్నిర్వహితా' ఆకాశము పదార్థముల నామరూపములను ఏర్పఱచునదను వాక్యమున చెప్పబడిన నామరూపనిర్వాహకత్వము నిచట బద్ధముక్తఆత్మలకంటె విలక్షణమగు ఆకాశముగ నిరూపింపబడు చున్నది. బద్ధావస్థలోనున్న ఆత్మ, తాను స్వయముగ నామరూపములను బొందునట్టివాడుగాన, నామరూపములను నిర్వహించువాడు కాదగడు. ముక్తపురుషునికి జగన్నిర్మాణసామర్థ్యములేదుగాన నతడు ఎంతమాత్రమును నామరూపముల నిర్వహింపజాలడు. సర్వేశ్వరుడు సకల జగన్నిర్మాణ దురంధరుడుగాన, నతడు నామరూపముల నిర్వహించువాడని శ్రుతులనుండి నిరూపితము. అదెట్లన, 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి' (ఛా.6-37-2) జీవుని శరీరముగ గల్గి లోనప్రవేశించి ఆయాపదార్థముల నామరూపములను విశదపఱచుచున్నాననియు, 'యస్సర్వజ్ఞ స్సర్వవిత్ యస్య జ్ఞానమయం తపః తస్మాదేతత్ బ్రహ్మ నామరూపమన్నం చ జాయతే' (ఛా.1-1-9) ఎవడు సర్వమును సామాన్యవిశేషములుగ తెల్సుకొన్నవాడో, ఎవనివలన నామరూపమగు పృథివి కల్గుచున్నదో, అన్నియు 'సర్వాణి రూపాణి విచిన్త్య ధీరో నామాని కృత్వాభివదన్యదాస్తే' (పురుషసూ.) సర్వజ్ఞుడగు సర్వేశ్వరుడు సకలరూపముల పరిశీలించి వానికి తగిన పేర్లను పెట్టి పిలుచుచున్నాడనియు ఇట్టి వాక్యములు తెల్పుచున్నవి. కావున నిర్వహింపబడిన నామరూపములను బొందిన జీవునికంటెను అట్టి నామరూపముల నిర్వహించెడి ఆకాశము వేరైనదగు పరబ్రహ్మమే. ఈ విషయమునే 'యదన్తరా-ఏది ఈ నామరూపములకంటె వేరైనదో' అను వాక్యము ప్రతిపాదించుచున్నది. అనగా నేకారణముచే నీ యాకాశము నామరూపములతో సంబంధించియుండని వేరొక్కటియో, అందుచే నదినామరూపములను నిర్వహించునది యనగా, అపహతపాప్మమును సత్యసంకల్పము నైనందున, నిర్వహించునదని యర్థము. సూత్రమునందలి ఆది శబ్దముచే బృహత్త్వము అమృతత్వము మొదలగునవి వివక్షితము. నిరుపాధికబృహత్త్వాదులు పరమాత్మకే సంభవములు. కావున నిచట ఆకాశము పరబ్రహ్మమే.

'ధూత్వా శరీరం' అను తర్వాతి వాక్యమున ముక్తాత్మయే చెప్పబడుచున్నాడనెడి పూర్వపక్షివాదము సరికాదు. ఏలనన, 'బ్రహ్మలోకమ్ అభిసంభవామి' అనెడి పైవాక్యమున పరబ్రహ్మయే చెప్పబడినట్లు ప్రకరణమును బట్టి తెలియుచున్నది. ఒకవేళ ఈ వాక్యమున ముక్తాత్మచే పొందబడినదిపరబ్రహ్మమని నిర్దేశింపబడినను, పొందువాడుగ చెప్పబడిన ముక్తాత్మ నామరూపములను నిర్వహించుట యసంభవమగుటచే నిట పొందబడెడిదగు పరబ్రహ్మమే చెప్పబడినది. కావున ఆకాశశబ్దముచే ప్రకృతమగు దహరాకాశమే గుర్తింపబడుటచే ప్రజాపతివాక్యము ఉపాసకుని స్వరూపమును తెల్పుటకై ప్రవర్తించినదగుటచే నిట నా ఉపాస్యమగు దహరాకాశమే ప్రాప్యముగ నుపసంహరించునది. ఆకాశశబ్దము ప్రత్యగాత్మను తెల్పునట్లెచటను ప్రయోగింపబడలేదు. కావున నిట ఆకాశశబ్దము పరబ్రహ్మమే.

అథ స్యాత్ ప్రత్యగాత్మనోఽర్థాన్తరభూతమాత్మాన్తరమేవ నాస్తి, ఐక్యోపదేశాత్, ద్వైతప్రతిషేధాచ్చ. శుద్ధావస్థ ఏవ హి ప్రత్యగాత్మా పరం బ్రహ్మ పరమేశ్వర ఇతి చ వ్యపదిశ్యతే. అతః ప్రకృతాన్ముక్తాత్మనోఽభిసంభవితుర్నార్థాన్తరమభిసంభావ్యో బ్రహ్మలోకః. అతో నామరూపయోర్నిర్వహితా ఆకాశోఽపి స ఏవ భవితుమర్హతీతి. అత ఉత్తరం పఠతి --

అవ:-శ్రుతులయందైక్యము చెప్పబడుటచే ద్వైతజ్ఞానము నిషేధింపబడుటచేతను ప్రత్యగాత్మకంటె వేరగు నాత్మయేలేదు. పరిశుద్ధావస్థలోనుండు ప్రత్యగాత్మయే పరమాత్మయని పరబ్రహ్మమని పరమేశ్వరుడని వ్యవహరింపబడుచున్నాడు. కావున పొందువాడుగ ప్రకృతమున చెప్పబడిన ముక్తాత్మకంటె వేరైనదియు పొందబడునదియు బ్రహ్మలోకము కావున ప్రకృతమున నామరూపముల నిర్వహించునదిగ చెప్పబడు ఆకాశము

అదియేకాగలదు. ఇట్లాక్షేపణమురాగా నందుకు సమాధానమునకై-

108. సుషుప్త్యుత్క్రాన్త్యోర్భేదేన. 1-3-43.

టీ:-సుషుప్త్యుత్క్రాన్త్యోః = జాగ్రత్ సుషుప్తి అవస్థలయందు, భేదేన = ప్రత్యగాత్మకంటెను పరమాత్మను వేరైనవస్తువునుగ, వ్యపదేశాత్ = చెప్పియున్నందున.

తా:-జాగ్రత్సుషుప్త్యవస్థలనుబట్టి ప్రత్యగాత్మకంటెను పరమాత్మను వేరైనవస్తువునుగ జెప్పి యున్నందున ప్రత్యగాత్మకంటె వేరుగ పరమాత్మకలదు.

వ్యపదేశాదితి వర్తతే. సుషుప్త్యుత్క్రాన్త్యోః ప్రత్యగాత్మనోఽర్థాన్తరత్వేన పరమాత్మనో వ్యపదేశాత్ ప్రత్యగాత్మనోఽర్థాన్తరభూతః పరమాత్మాస్త్యేవ. తథా హి - వాజసనేయకే 'కతమ ఆత్మేతి యోఽయం విజ్ఞానమయః ప్రాణే'ష్వితి ప్రకృతస్య ప్రత్యగాత్మన స్సుషుప్త్యవస్థాయామకించిజ్ఞస్య సర్వజ్ఞేనపరమాత్మనా పరిష్వఙ్గ ఆమ్నాయతే-'ప్రాజ్ఞేనాత్మనాసంపరిష్వక్తో నబాహ్యం కిఞ్చన వేద నాన్తరమి'తి. తథోత్క్రాన్తావపి 'ప్రాజ్ఞేనాత్మనా న్వారూఢ ఉత్సర్జన్యాతీ'తి. న చ స్వపత ఉత్క్రామతో వా కించిజ్ఞస్య తదానీమేవ స్వేనైవ సర్వజ్ఞేన సతా పరిష్వఙ్గాన్వారోహౌ సంభవతః. న చ క్షేత్రజ్ఞాన్తరేణ, తస్యాపి సర్వజ్ఞత్వాసంభవాత్ ॥ 43 ॥

వెనుక సూత్రమునుండి 'వ్యపదేశాత్' అను పదము నీసూత్రమునకు తెచ్చుకొనునది. సుషుప్తిజాగ్రత్తులందును ప్రత్యగాత్మకంటె వేరుగ పరమాత్మకలదని చెప్పియుండుటచే ప్రత్యగాత్మకంటె వేరుగ పరమాత్మ ఉండియే యున్నాడు. అదెట్లన, వాజసనేయులు 'కతమ ఆత్మా యోఽయం విజ్ఞానమయః ప్రాణేషు' (బృ.6-3-7) ఎవడు ఆత్మ? ప్రాణములందు విజ్ఞాన స్వరూపుడుగా నుండువాడు ఆత్మ. అను వాక్యమున ప్రకృతమగు ప్రత్యగాత్మను గూర్చి చెప్పమొదలిడి 'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తో న బాహ్యం కిఞ్చన వేద' బాహ్యవస్తువుల తెల్సుకొనక సర్వజ్ఞుడగు సర్వేశ్వరునితో కల్సియున్నాడను వాక్యమున నతడు సుషుప్త్యవస్థ యందు దేనిని తెల్సుకొనక పరమాత్మతో గల్సియున్నాడని తెల్పుచున్నారు. అట్లే నిద్రనుండి మేల్కొనినపుడును 'ప్రాజ్ఞేనాత్మనా ఽన్వారూఢ ఉత్సర్జన్యాతి' (బృ.6-3-5) సర్వజ్ఞుడగు పరమాత్మనుండ బయల్వెడలుచున్నాడని చెప్పియున్నారు. సుషుప్తిజాగ్రత్తులయందు కిఞ్చిజ్ఞుడగు ఈ జీవాత్మకు సర్వజ్ఞుడగు పరమాత్మతో కల్సియుండుటగాని వానిపైగా నుండుటగాని సంభవింపవు. వేరొకజీవునితోననియును చెప్పతగదు. అతడును సర్వజ్ఞుడగుట అసంభవముగదా!

ఇతశ్చ ప్రత్యగాత్మనోఽర్థాన్తరభూతః పరమాత్మేత్యాహ --

109. పత్యాదిశబ్దేభ్యః.1-3-44.

టీ-పత్యాదిశబ్దేభ్యః = శ్రుతియందు పతి మొదలగు శబ్దములుండుటవలనను, ఈ ప్రకరణమున ఆకాశశబ్ద వాచ్యుడు పరమాత్మయే.

తా:-ఇట్లు కల్సుకొనబడువాడు శ్రుతియందు పతిమొదలగు శబ్దములచే చెప్పబడుటచే నతడు పరబ్రహ్మయని తెలియుచున్నది.

అయం పరిష్వఙ్గకః పరమాత్మా ఉత్తరత్ర పత్యాదిశబ్దైర్వ్యపదిశ్యతే - 'సర్వస్యాధిపతిః సర్వస్య వశీ సర్వస్యేశానః', 'స న సాధునా కర్మణా భూయాన్నో ఏవాసాధునా కనీయానేష సర్వేశ్వర ఏష భూతాధిపతిరేష భూతపాల ఏష సేతుర్విధరణ ఏషాం లోకానామసంభేదాయ తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి ఏతమేవ విదిత్వా మునిర్భవతి ఏతమేవ ప్రవ్రాజినో లోకమిచ్ఛన్తః ప్రవ్రజన్తి. స వా ఏష మహానజ ఆత్మా న్నాదో వసుదానః అజరోఽమృతోఽభయో బ్రహ్మే'తి. ఏతే చ పతిత్వజగద్విధరణత్వసర్వేశ్వరత్వాదయః ప్రత్యగాత్మని ముక్తావస్థేఽపి న కథఞ్చిత్ సంభవన్తి. అతో ముక్తాత్మనోఽర్థాన్తరభూతో నామరూపయోర్నిర్వహితా ఆకాశః. ఐక్యోపదేశస్తు సర్వస్య చిదచిదాత్మకస్య బ్రహ్మకార్యత్వేన తదాత్మకత్వాయత్త ఇతి 'సర్వం ఖల్విదం బ్రహ్మ, తజ్జలాన్' ఇత్యాదిభిర్వాక్యైః ప్రతిపాద్యత ఇతి పూర్వమేవ సమర్థితమ్. ద్వైతప్రతిషేధశ్చ తత ఏవేత్యనవద్యమ్ ॥ 44 ॥ (ఇతి అర్థాన్తరత్వాదివ్యపదేశాధికరణమ్, 10.)

ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే ప్రథమస్యాధ్యాయస్య తృతీయః పాదః ॥

ఇట్లు కల్పింకొనబడు పరమాత్మ శ్రుతియందు ఉత్తరత్ర 'సర్వస్యాధిపతిస్సర్వస్య వశీ సర్వస్యేశానః' (బృ.7-4-22) సర్వమునకు అధిపతియు సర్వమును తన వశమున నుంచుకొన్నవాడును సర్వమును నియమించు వాడనియు 'స న సాధునా కర్మణా భూయాన్నో ఏవాసాధునా కనీయాన్' (బృ.6-4-24) ఇతడు మంచికర్మచే గొప్పవాడును చెడ్డకర్మచే తక్కువవాడునుకాడనియు, 'ఏష సర్వేశ్వర ఏష భూతాధిపతిరేషభూతపాల ఏష సేతుర్విధరణ ఏషాం లోకానాం అసంభేదాయ' (బృ.6-4-25) ఇతడు సర్వేశ్వరుడు, భూతాధిపతి, భూతపాలకుడు, లోకములన్నిటిని చెదరిపోకుండ ధరించి యుండువాడు అనియు, 'తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి ఏతమేవ విదిత్వా మునిర్భవతి। ఏతమేవ ప్రవ్రాజినో లోకమిత్యంతః ప్రవ్రజంతి స వా ఏష మహానజ ఆత్మాऽన్నాదో వసుదానోऽజరోऽమృతోऽభయో బ్రహ్మ' (బృ.6-4-22) ఇతనిని బ్రాహ్మణులు వేదాధ్యయనమూలముగ తెలియగోరుచున్నారు. ఇతనిని ఉపాసించి మునియగుచున్నారు. ఇతనిని పొందగోరియే సన్యాసులు సన్యసించు చున్నారు. ఈఆత్మ గొప్పవాడు, కర్మవశమున పుట్టనివాడు, అన్నమును, ధనమును, ఇచ్చువాడు. ముదిమి మరణము సంసారభయము లేనివాడనియు ఇట్టివాక్యములచే పతిమొదలగు శబ్దములచే చెప్పబడుచున్నాడు. పైవాక్యములందలి పతిత్వము జగదాధారత్వము సర్వేశ్వరత్వాదులు ముక్తావస్థలోనున్నను ప్రత్యగాత్మకులేవు. కావున నామరూపముల నిర్వహించునదిగ శ్రుతియందుజెప్పబడిన ఆకాశము ముక్తాత్మకంటెను వేరైనది. ఐక్యమును జెప్పియుండుట చిదచిదాత్మకమగు ఇదంతయు బ్రహ్మకార్యమగుటచే బ్రహ్మాత్మకమని 'సర్వం ఖల్విదం బ్రహ్మ' ఇత్యాదివాక్యములు తెల్పుచున్నవని ముందే తెల్పియుంటిమి. ద్వైతమును నిషేధించి యుండుటయు నాహేతువులచేతనేగాన దోషములేదు.

ప్రథమాధ్యాయమున తృతీయపాదము ముగిసెను.

ప్రథమాధ్యాయః - చతుర్థపాదః

28. ఆనుమానికాధికరణమ్ 1-4-1

110. ఆనుమానికమప్యేకేషామితి చేన్న శరీరరూపకవిన్యస్తగృహీతేర్దర్శయతి చ 1-4-1.

టీ:-ఆనుమానికమపి = ప్రధానముగూడ, ఏకేషాం = కొందరి (కాఠకుల) శాఖయందు, ఇతి చేత్= ప్రతిపాదింపబడినదన్నచో, న = అదిసరికాదు. ఏలనన, శరీరరూపకవిన్యస్తగృహీతేః = (పూర్వ వాక్యమున) రథరూపముగ వర్ణింపబడిన శరీరమునిచట అవ్యక్తపదము భోదించుటచే దర్శయతి చ = అట్లే శ్రుతియు గన్పించుచున్నది.

తా:-సాంఖ్యస్మృతి ప్రసిద్ధమగు ప్రధానముగూడ కాఠకుల శాఖయందు ప్రతిపాదింపబడుచున్నదన్నచో నది సరికాదు. ఏలనన, పూర్వవాక్యమున రథరూపముగ వర్ణింపబడిన శరీరమే అవ్యక్తపదముచే బోధింపబడుచున్నది. అట్లే శ్రుతియును తెల్పుచున్నది.

ఉక్తం పరమపురుషార్థలక్షణమోక్షసాధనతయా జిజ్ఞాస్యం జగజ్జన్మాదికారణం బ్రహ్మాచిద్వస్తునః ప్రధానాదేశ్చేతనాచ్చ బద్ధముక్తోభయావస్థాద్విలక్షణం నిరస్తసమస్తహేయగన్ధం సర్వజ్ఞం సర్వశక్తి సత్యసఙ్కల్పం సమస్తకల్యాణగుణాత్మకం సర్వాన్తరాత్మ భూతం నిరఙ్కుశైశ్వర్యమితి. ఇదానీం కాపిలతన్త్రసిద్ధాబ్రహ్మాత్మకప్రధానపురుషాదిప్రతిపాదనముఖేన ప్రధానకారణత్వప్రతిపాదన చ్ఛాయానుసారీణ్యపి కానిచిద్వాక్యాని కాసుచిచ్ఛాఖాసు సన్తీత్యాశఙ్క్య బ్రహ్మైకకారణత్వస్థేమ్నే తన్నిరాక్రియతే.

పరమపురుషార్థమగు మోక్షము లభించుటకు సాధనముగ విచారింపవలసినదియు జగజ్జన్మస్థితి సంహారములకు కారణభూతమగు బ్రహ్మము అచిద్వస్తువగు ప్రధానాది పదార్థముకంటెను బద్ధ

ముక్తావస్థలయందుండు చేతనపదార్థముకంటె విలక్షణమైనదనియు, హేయగుణలేశమున్ను లేనిదియు, సర్వజ్ఞమనియు, సత్యసంకల్పత్వముకలదనియు, సమస్తకల్యాణగుణాత్మకమనియు, సర్వాన్తరాత్మ భూతమనియు, నిరంతరైశ్వర్యమనియు చెప్పబడెను. ప్రకృతమున సాంఖ్యస్మృతిప్రసిద్ధమును బ్రహ్మాత్మకము కానిదియునగు ప్రకృతిని పురుషుని మొదలగువానిని ప్రతిపాదించుచు నందుమూలమున ప్రకృతిగనే జగత్కారణమునుగ ప్రతిపాదించునవిగ తోచబడు కొన్ని శ్రుతులు కొన్ని శాఖలయందు గన్పించుచున్నవని శంకించి బ్రహ్మమే జగత్కారణమనెడి యంశమును స్థిరపరచుటకై ఆశంకను నిరాకరించుచున్నారు. ఎట్లన,

కఠవల్లీష్వామ్నాయతే - 'ఇన్ద్రియేభ్యః పరా హ్యర్థా అర్థేభ్యశ్చ పరం మనః । మనసస్తు పరా బుద్ధిర్బుద్ధేరాత్మా మహాన్ పరః ।। మహతః పరమవ్యక్తమవ్యక్తాత్ పురుషః పరః । పురుషాన్న పరం కిఞ్చిత్సా కాష్ఠా సా పరా గతిః ।।' ఇతి. తత్ర సన్దేహః - కిం కాపిలతన్త్రసిద్ధమబ్రహ్మాత్మకం ప్రధానమిహావ్యక్తశబ్దేనోచ్యతే, ఉత నేతి? కిం యుక్తమ్? ప్రధానమితి. కుతః? 'మహతః పరమవ్యక్తమవ్యక్తాత్ పురుషః పరః' ఇతి తన్త్రసిద్ధతత్త్వప్రక్రియాప్రత్యభిజ్ఞానేన తస్యైవ ప్రతీతేః, 'పురుషాన్న పరం కిఞ్చిత్ సా కాష్ఠా సా పరా గతిః' ఇతి పఞ్చవింశకపురుషాతిరిక్తతత్త్వనిషేధాచ్చ. అతోఽవ్యక్తం కారణమితి ప్రాప్తమ్. తదిదముక్తమ్ -ఆనుమానికమప్యేకేషామితి చేదితి. ఏకేషాం శాఖినాం శాఖాస్వానుమానికం ప్రధానమపి కారణమామ్నాయత ఇతి చేత్ - అత్రోత్తరం - నేతి. నావ్యక్తశబ్దేనాబ్రహ్మాత్మకం ప్రధానమిహాభిధీయతే. కుతః? శరీరరూపకవిన్యస్తగృహీతేః -శరీరాఖ్యరూపకవిన్యస్తస్య అవ్యక్తశబ్దేన గృహీతేః. ఆత్మశరీరబుద్ధిమనఇన్ద్రియవిషయేషు రథిరథాదిభావేన రూపితేషు రథరూపణేన విన్యస్తస్య శరీరస్యాత్రావ్యక్తశబ్దేన గ్రహణాదిత్యర్థః.

కాఠకులు 'ఇంద్రియేభ్యః పరా హ్యర్థా అర్థేభ్యశ్చ పరం మనః। మనసస్తు పరా బుద్ధి ర్బుద్ధేరాత్మా మహాన్ పరః। మహతః పరమవ్యక్తమవ్యక్తాత్పురుషః పరః. పురుషాన్న పరం కిఞ్చిత్సా కాష్ఠా సా పరా గతిః ।।' (కఠ. 3-10) అను వాక్యమున పదార్థములు ఇంద్రియముల కంటె ప్రధానములు అనగా వాటినుండి వశీకరింపబడినవి. పదార్థములకంటె మనస్సు, దాని కంటెబుద్ధి, దానికంటె ఆత్మ, దానికంటె అవ్యక్తము. దానికంటె పురుషుడు ప్రధానములు. పురుషుడే కడపటివాడును ఆధారభూతుడునునని తెల్పియున్నారు. ఇటనొక సంశయము కల్గుచున్నది.

సంశయము- ఈ పైవాక్యమునందలి 'అవ్యక్తం' అను శబ్దము సాంఖ్యశ్రుతిప్రసిద్ధిమును, బ్రహ్మాత్మకముకానిదగు ప్రకృతిని తెల్పునా? లేక ఆ శబ్దము దానిని తెల్పునదికాదా?

పూర్వపక్షము- ఇట 'అవ్యక్త' శబ్దము ప్రకృతిని తెల్పునది. ఏలనన, 'మహతః పరమవ్యక్తమ వ్యక్తాత్పురుషః పరః' అనువాక్యమున మహత్తు, అవ్యక్తము, పురుషుడని ఇట్లు సాంఖ్యస్మృతి ప్రసిద్ధమగు తత్త్వప్రక్రియచెప్పబడినట్లు గుర్తింపబడుటచే నిచట నట్టి ప్రకృతియే చెప్పబడినట్లు తెలియవచ్చుచున్నది. మరియు, 'పురుషాన్న పరం కిఞ్చిత్సాకాష్ఠా సా పరా గతిః' అనుచోట 25తత్త్వములకు పైగా తత్త్వమెద్దియును లేదని చెప్పియున్నందున నట్లు తెలియుచున్నది. అందుచే నట్టి అవ్యక్తమే జగత్కారణముగ తెలియుచున్నది. కావున కొన్ని శాఖలయందు అనుమానప్రమాణసిద్ధమగు ప్రకృతియును జగత్కారణముగ చెప్పబడినట్లు తెలియుచున్నదని పూర్వపక్షమురాగా,

సిద్ధాంతము- ఇట 'అవ్యక్త'శబ్దముచే అబ్రహ్మాత్మకమగు ప్రకృతి తెల్పబడుటలేదు. ఏలనన, శరీరముగ గొనవలసినది ఇచట అవ్యక్తశబ్దముచే గ్రహింపబడుచున్నది. అనగా ఆత్మ, శరీరము, బుద్ధి, మనస్సు, ఇంద్రియములును నివి రథస్వామిగను, రథముగను, ఇట్లు వర్ణింపబడునపుడు రథముగ చెప్పబడిన శరీరమును అవ్యక్తశబ్దము తెల్పుచున్నదనుట.

ఏతదుక్తం భవతి - పూర్వత్ర హి 'ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవ చ. బుద్ధిం తు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవ చ ।। ఇన్ద్రియాణి హయానాహుర్విషయాంస్తేషు గోచరాన్ ।।' ఇత్యాదినా, 'సోఽధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదమ్'

ఇత్యన్తేన సంసారాధ్వనః పారం వైష్ణవం పదం ప్రేప్సన్తముపాసకం రథిత్వేన తచ్ఛరీరాదీని చ రథరథాఙ్గత్వేన రూపయిత్వా, యస్యైతే రథాదయో వశే తిష్ఠన్తి, స ఏవాధ్వనః పారం వైష్ణవం పదమాప్నోతీత్యుక్త్వా, తేషు రథాదిరూపితశరీరాదిషు యాని యేభ్యో వశీకార్యతాయాం ప్రధానాని, తాన్యుచ్యన్తే 'ఇన్ద్రియేభ్యః పరా' ఇత్యాదినా. తత్ర హయత్వేన రూపితేభ్య ఇన్ద్రియేభ్యో గోచరత్వేన రూపితా విషయాః వశీకార్యత్వే పరాః, వశ్యేన్ద్రియస్యాపి విషయసన్నిధావిన్ద్రియాణాం దుర్నిగ్రహత్వాత్. తేభ్యోఽపి పరం ప్రగ్రహరూపితం మనః, మనసి విషయప్రవణే విషయాసన్నిధానస్యాప్యకిఞ్చిత్కరత్వాత్. తస్మాదపి సారథిత్వరూపితా బుద్ధిః పరా, అధ్యవసాయాభావే మనసోఽప్యకిఞ్చిత్కరత్వాత్. తస్యా అపి రథిత్వరూపిత ఆత్మా కర్తృత్వేన ప్రాధాన్యాత్ పరః; సర్వస్య చాస్యాత్మేచ్ఛాయత్తత్వాత్, ఆత్మైవ మహానితి చ విశేష్యతే. తస్మాదపి రథరూపితం శరీరం పరమ్, తదాయత్తత్వాజ్జీవాత్మనస్సకలపురుషార్థసాధనప్రవృత్తీనామ్. తస్మాదపి పరస్పర్వాన్తరాత్మభూతోఽన్తర్యామ్యధ్వనః పారభూతః పరమపురుషః యథోక్తస్యాత్మపర్యన్తస్య సమస్తస్య తత్సఙ్కల్పాయత్తప్రవృత్తిత్వాత్. స ఖల్వన్తర్యామితయోపాసనస్యాపి నిర్వర్తకః. 'పరాత్తు తచ్ఛ్రుతే'రితి హి జీవాత్మనః కర్తృత్వం పరమపురుషాయత్తమితి వక్ష్యతే. వశీకార్యోపాసననివృత్త్యుపాయకాష్ఠాభూతః పరమప్రాప్యశ్చ స ఏవ. తదిదముచ్యతే 'పురుషాన్న పరం కిఞ్చిత్ సా కాష్ఠా సా పరా గతి'రితి। తథా చాన్తర్యామిబ్రాహ్మణే 'య ఆత్మని తిష్ఠన్ని'త్యాదిభిః సర్వం సాక్షాత్కుర్వన్ సర్వం నియమయతీత్యుక్త్వా 'నాన్యోఽతోఽస్తి ద్రష్టే'తి నియన్త్రన్తరం నిషిధ్యతే.

అదెట్లన, నింతకుపూర్వము 'ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవ చ। బుద్ధిం తు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవ చ।। ఇంద్రియాణి హయానాహుర్విషయాంస్తేషు గోచరాన్।।' (కఠ. 1-3-3) ఆత్మను రథికునిగను, శరీరమును రథముగను, బుద్ధిని సారథిగను, మనస్సును కళ్ళెముగను, ఇంద్రియములను గుఱ్ఱములుగను, విషయములనట్టి గుఱ్ఱములు పోవుచోట్లుగను నెఱుగునదను వాక్యము మొదలు, 'సో ధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరం పదమ్' (కఠ.1-3-9) అట్టివాడు విష్ణుసంబంధమగు పరమపదమును బొందుచున్నాడనువరకును కఠోపనిషత్తున మోక్షమార్గముయొక్క చివరిదగు విష్ణుపదమును బొందగోరు ఉపాసకుని రథికునిగను వాని శరీరాదులను రథ, రథావయవములుగను నిరూపించి, ఈ రథాదులనెవడు తన వశమున నుంచుకొనునో, అతడే యట్టి విష్ణుపదమును బొందుచున్నాడని చెప్పి, రథాదులుగ వర్ణింప బడిన వానిలో నేవి వేనిని వశీకరించు విషయమున ప్రధానములో అవి 'ఇంద్రియేభ్యః పరాః' ఇత్యాదివాక్యమున చెప్పబడుచున్నవి. ఇట నశ్వములుగ వర్ణింపబడిన ఇంద్రియముల కంటెను వానికి విషయములుగ వర్ణింపబడిన శబ్దాదివిషయములు వశీకరణవిషయమున నుత్కృష్టములు. ఏలనన, జితేంద్రియుడైనను, విషయసన్నిధానమున వాని నిగ్రహించుట దుష్కరము గదా! అట్టి విషయములకంటెను కళ్ళెముగ చెప్పబడిన మనస్సు ప్రధానము. ఏలనన, మనస్సు విషయాసక్తిగలదగునేని విషయములు సమీపమున నున్నను లేకున్నను లోపము లేదుగదా! అట్టి మనస్సు కంటెను సారథిగ వర్ణింపబడిన బుద్ధి ప్రధానమైనది. ఏలనన, నిశ్చయములేనిచో [నిశ్చయాత్మికా బుద్ధిః, సంశయాత్మకం మనః] కేవలమనస్సుచే ప్రయోజనమెద్దియు లేదు. అట్టి బుద్ధికంటె రథికునిగ వర్ణింపబడిన ఆత్మ కర్తయగుటచే ప్రధానుడు. ఏలనన, సర్వమును ఆత్మయొక్క సంకల్పమున కధీనమైనందున ఆత్మయొక్కటియే 'మహాన్' (గొప్పది) అని ఇట్లు విశేషింపబడుచున్నది. అట్టి ఆత్మకంటెను రథముగ వర్ణింపబడిన శరీరము ప్రధానము. ఏలనన, జీవాత్మయొక్క పురుషార్థసాధనములగు అన్ని ప్రయత్నములును అట్టి శరీరమునకు [శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్] అధీనములుగదా! అట్టి శరీరముకంటెను అన్నిటిలోను ఆత్మగ నుండువాడును, అంతర్యామియును మోక్షమార్గమున చివరిగనుండువాడునగు పరమపురుషుడు ప్రధానుడు. ఏలనన, నింతకుముందు ఆత్మవరకును శ్రుతియందు చెప్పబడినవన్నియు నట్టి పరమపురుషుని సంకల్పమునకధీనములుగదా! అతడే అంతరాత్మగనుండి ఉపాసనమునుగూడ చేయించువాడు. ఏలనన, జీవాత్మకుగల కర్తృత్వము పరమపురుషాధీనమని 'పరాత్తు తచ్ఛ్రుతేః' (బ్ర.సూ. 2-3-40) అనుసూత్రమున సూత్రకారులే చెప్పబోవుచున్నారు. వశపరచుకొనవలసిన ఉపాసనము

జరుగుటకు ముఖ్యోపాయభూతుడును, పరమప్రాప్యుడు నతడే. ఈ విషయమునే 'పురుషాన్న పరం కించిత్సా కాష్ఠా సా పరా గతిః' పరమపురుషునికంటెను ప్రధానమైనదెద్దియును లేదు. అతడే పరమకాష్ఠయు, పరమగతియును అను శ్రుతివాక్యము తెల్పుచున్నది. అట్లే అంతర్యామిబ్రాహ్మణమునను 'య ఆత్మని తిష్ఠన్' ఇత్యాది వాక్యములందు అతడు సర్వమును సాక్షాత్కరించుచు నియమించుచున్నాడని చెప్పి, 'నాన్యో తో స్తి ద్రష్టా' అనువాక్యమున నీతనికంటె నియామకుడు వేరొకడులేడని చెప్పబడెను.

భగవద్గీతాసు చ 'అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్. వివిధా చ పృథక్ చేష్టా దైవం చైవాత్ర పఞ్చమమ్ ।।' ఇతి. దైవమత్ర పురుషోత్తమ ఏవ 'సర్వస్య చాహం హృది సన్నివిష్టో మత్తస్స్మృతిర్జ్ఞానమపోహనం చ' ఇతి వచనాత్. తస్య చ వశీకరణం తచ్ఛరణాగతిరేవ. యథా హ- 'ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి । భ్రామయన్ సర్వభూతాని యన్త్రారూఢాని మాయయా ।। తమేవ శరణం గచ్ఛ' ఇతి. తదేవమ్ 'ఆత్మానం రథినం విద్ధి'త్యాదినా రథ్యాదిరూపకవిన్యస్తా ఇన్ద్రియాదయః 'ఇన్ద్రియేభ్యః పరా హ్యర్థాః' ఇత్యత్ర స్వశబ్దైరేవ ప్రత్యభిజ్ఞాయన్తే, న రథరూపితం శరీరమితి పరిశేషాత్ తదవ్యక్తశబ్దేనోచ్యత ఇతి నిశ్చీయతే. అతః కాపిలతన్త్రసిద్ధస్య ప్రధానస్య ప్రసఙ్గ ఏవ నాస్తి. న చాత్ర తత్తన్త్రసిద్ధప్రక్రియాప్రత్యభిజ్ఞా, 'ఇన్ద్రియేభ్యః పరా హ్యర్థా' ఇతీన్ద్రియేభ్యోఽర్థానాం శబ్దాదీనాం పరత్వకీర్తనాత్. న హి శబ్దాదయ ఇన్ద్రియాణాం కారణభూతాస్తద్దర్శనే. 'అర్థేభ్యశ్చ పరం మన' ఇత్యపి న తత్తన్త్రసఙ్గతమ్, అకారణత్వాదేవ. తథా 'బుద్ధేరాత్మా మహాన్ పరః' ఇత్యప్యసఙ్గతమ్, బుద్ధిశబ్దేన మహత్తత్త్వస్యాభిధానాభ్యుపగమాత్. న హి మహతో మహాన్ పరస్సంభవతి. మహత ఆత్మశబ్దేన విశేషణం చ న సఙ్గచ్ఛతే. అతో రూపకవిన్యస్తానామేవ గ్రహణమ్ ।

శ్రీభగవద్గీతయందును - 'అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్। వివిధాశ్చ పృథక్చేష్టా దైవం చైవాత్ర పంచమమ్।।' (భ.గీ.18-14) శరీరమును కర్తయును వివిధమగు కరణమును, వేరువేరుగ ననేకవిధములగు చేష్టలును వీనిలో నైదవదగు దైవమును నీ యైదుకారణములను తెల్సికొనుమా! పై శ్లోకమున దైవమనగా, పురుషోత్తముడే. ఏలననగా, 'సర్వస్య చాహం హృది సన్నివిష్టో మత్తస్స్మృతిః జ్ఞానమపోహనం చ' (భగీ.15-15) నే నందరియొక్క హృదయాదుల నుండువాడను, నావలననే జ్ఞానము ప్రకాశించుటయు సంకోచించుటయు నను వాక్యముచే నట్లు తెలియుచున్నది. వాటిని వశపరచుటయనగా వానిని శరణుజొచ్చుటయే. కనుకనే,'ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశే ర్జున తిష్ఠతి। భ్రామయన్ సర్వభూతాని యన్త్రారూఢాని మాయయా।। తమేవ శరణంగచ్ఛ।' (భగీ.18-61) ప్రకృతియందుండు నీ సమస్త జంతువుల హృదయమున సర్వేశ్వరుడుఉండి, వాటి నన్ని టిని తన జ్ఞానముచే త్రిప్పుచున్నాడు. వానినే శరణుజొచ్చుమా.

ఇట్లు 'ఆత్మానం రథినం విద్ధి' ఇత్యాదివాక్యమున రథికుడు మొదలగునవిగ వర్ణింపబడిన ఇంద్రియాదులు 'ఇంద్రియేభ్యః పరాహ్యర్థాః' ఇత్యాది వాక్యమున వాని తెల్పు శబ్దముల మూలముగనే గుర్తింపబడుచున్నవి. రథముగ వర్ణింపబడిన శరీరమో అట్లు తెలియవచ్చుటలేదు. అందుచే మిగిలినదగు శరీరము అందుండు అవ్యక్త శబ్దముచే తెల్పబడునదిగ నిశ్చయింపబడుచున్నది. కావున ఈ సందర్భమున సాంఖ్యమత ప్రసిద్ధమగు ప్రకృతి యొక్క ప్రసంగమేలేదు. మరియు నిచట తన్మతప్రసిద్ధమగు ప్రక్రియయును గుర్తింపబడుచుండలేదు. ఏలనన, 'ఇంద్రియేభ్యః పరా హ్యర్థాః' అనుచోట ఇంద్రియములకంటెను శబ్దాదిపదార్థములు పరములుగ చెప్పబడినవి. వారి మతమున శబ్దాదులు ఇంద్రియములకు కారణభూతములుగ నెన్నబడుచుండలేదుగదా! 'అర్థేభ్యశ్చ పరం మనః' అనుచోట చెప్పబడినట్లు శబ్దాదులకంటెను మనస్సు పరమగుటయును వారి మతమున చెప్పియుండలేదు. అందులకు కారణము వారి మతమున శబ్దాదులు మనస్సునకు కారణభూతములుగ నెన్నబడకపోవుటయే అట్లే 'బుద్ధేరాత్మా మహాన్పరః' బుద్ధికంటెను గొప్పవాడగు నాత్మ పరుడని చెప్పియుండుటయును వారిమత ప్రకారము అసంగతము. ఏలనన, వారు బుద్ధియనగా మహతత్త్వమనిగదా యంగీకరించుచున్నారు. మహత్తుకంటెను మహత్తు

పరమైనదనుట వారి మతమున నసంభవము. మహచ్ఛబ్దమున కాత్మశబ్దము విశేషణముగ నన్వయించుట పొసగదు. కావున నీ శ్రుతియందు పేర్కొనిన అవ్యక్తమును శరీరమునుగనే గ్రహించుకొనునది.

దర్శయతి చ తదేవ 'ఏష సర్వేషు భూతేషు గూఢోఽత్మా న ప్రకాశతే. దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యా సూక్ష్మయా సూక్ష్మదర్శిభిః ॥', 'యచ్ఛేద్వాఙ్మనసీ ప్రాజ్ఞస్తద్యచ్ఛేత్ జ్ఞాన ఆత్మని । జ్ఞానమాత్మని మహతి నియచ్ఛేత్ తద్యచ్ఛేచ్ఛాన్త ఆత్మని ॥' ఇతి అజితబాహ్యాభ్యన్తరకరణైరస్య పరమపురుషస్య దుర్దర్శత్వమభిధాయ హయాదిరూపితానామిన్ద్రియాదీనాం వశీకారప్రకారోఽయముచ్యతే. 'యచ్ఛేద్వాఙ్మనసీ వాచం మనసి నియచ్ఛేత్, వాక్పూర్వకాణి కర్మేన్ద్రియాణి జ్ఞానేన్ద్రియాణి చ మనసి నియచ్ఛేదిత్యర్థః. వాక్ఛబ్దే ద్వితీయాయాః 'సుపాం సులుక్' ఇతి లుక్. మనసీతి సప్తమ్యాశ్ఛాన్దసో దీర్ఘః. తద్యచ్ఛేత్ జ్ఞాన ఆత్మని - తన్మనో బుద్ధౌ నియచ్ఛేత్. జ్ఞానశబ్దేనాత్ర పూర్వోక్తా బుద్ధిరభిధీయతే. జ్ఞాన ఆత్మనీతి వ్యధికరణే సప్తమ్యౌ. ఆత్మని వర్తమానే జ్ఞానే నియచ్ఛేదిత్యర్థః. జ్ఞానమాత్మని మహతి నియచ్ఛేత్ - బుద్ధిం కర్తరి మహత్యాత్మని నియచ్ఛేత్. తద్యచ్ఛేచ్ఛాన్త ఆత్మని - తం కర్తారం పరస్మిన్ బ్రహ్మణి సర్వాన్తర్యామిణి నియచ్ఛేత్. వ్యత్యయేన తదితి నపుంసకలిఙ్గతా. ఏవంభూతేన రథినా వైష్ణవం పదం గన్తవ్యమిత్యర్థః ॥ 1 ॥

కావుననే 'ఏష సర్వేషు భూతేషు గూఢోఽత్మా న ప్రకాశతే। దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యా సూక్ష్మయా సూక్ష్మదర్శిభిః। యచ్ఛేద్వాఙ్మనసీ ప్రాజ్ఞః తద్యచ్ఛేత్ జ్ఞాన ఆత్మని. జ్ఞానమాత్మని మహతి నియచ్ఛేచ్ఛాన్త ఆత్మని' అను శ్రుతివాక్యము ఈ విషయమునే తెల్పుచున్నది. అదెట్లన, ఈ వాక్యము బాహ్యాంతర ఇంద్రియములను జయింపనివారికి ఈ పురుషుడగు పరమాత్మ కన్పడుట దుర్లభమని తెల్పి, అశ్వములుగ వర్ణింపబడిన ఇంద్రియములను వశపరచుకొను మార్గము నిట్లు తెల్పుచున్నది. 'యచ్ఛేద్వాఙ్మనసీ' వాక్కును, మనస్సున నియమించునదనగ వాక్కు మొదలగు కర్మేంద్రియములను, జ్ఞానేంద్రియములను మనస్సుయొక్క అధీనమున నుంచునదని యర్థము. 'సుపాం సులుక్' అను వ్యాకరణసూత్ర ప్రకారము వాక్ శబ్దమునందలి ద్వితీయావిభక్తికి లోపముకల్గినది. 'మనసీ' అను శబ్దమున అంతిమాక్షరము దీర్ఘమునందుండుట ఛాందసము. 'తద్యచ్ఛేత్ జ్ఞాన ఆత్మని' అనగా మనస్సును, బుద్ధియందుంచునది యని యర్థము. ఈ శ్రుతియందలి 'జ్ఞాన' శబ్దము పూర్వము చెప్పిన బుద్ధిని తెల్పునది. 'జ్ఞాన ఆత్మని' (జ్ఞానే, ఆత్మని) అనుచోటనుండు సప్తమీవిభక్తులు వ్యధికరణార్థమును తెల్పునవి, అనగా ఆత్మయందుండు బుద్ధియందు నియమించునదని యర్థము. 'జ్ఞానమాత్మని మహతి నియచ్ఛేత్' (కఠ.1-3-13) అనగా బుద్ధిని కర్తయును గొప్పవాడునగు నాత్మయందు నియమించునది. 'తద్యచ్ఛేచ్ఛాన్తే ఆత్మని' అనగా కర్తయగు నాయాత్మను సర్వాంతరాత్మయగు పరమాత్మయందు నియమించునది. ఈ వాక్యమున ఆత్మను తెల్పినట్టి శబ్దము 'తం' అని పుల్లింగమున ప్రయోగింపబడుటకు బదులుగా 'తత్' అని నపుంసకలింగమున ప్రయోగింపబడినది. ఇట్టివాడగు రథికుడు వైష్ణవపదమును బొందునని యర్థము.

అవ్యక్తశబ్దేన కథం వ్యక్తస్య శరీరస్యాభిధానమ్? తత్రాహ --

అవ:-(న వ్యక్తం అవ్యక్తం అను విగ్రహమువలన) అవ్యక్తశబ్దము అదృశ్యపదార్థమును తెల్పుచుండగా నది దృశ్యమగు శరీరము నెట్లు తెల్పునని మరల వాదమురాగా-

111. సూక్ష్మం తు తదర్హత్వాత్. 1-4-2.

టీ:-సూక్ష్మం తు = అవ్యాకృతమగు సూక్ష్మశరీరము అవ్యక్తశబ్దాభిధేయము (ఏలననగా), తదర్హత్వాత్ = అవ్యాకృతమగు సూక్ష్మ అచిద్వస్తువులే వికారమును బొందినవై రథమువలెనే పురుషార్థ సాధనమగుటవలన.

తా:-ఇచట అవ్యక్తశబ్దము సూక్ష్మశరీరమును తెల్పునది. ఏలనన, అట్టి సూక్ష్మశరీరమేగదా స్థూలదశను బొందినదై రథమువలెనే పురుషార్థసాధనమగుచున్నది.

భూతసూక్ష్మమవ్యాకృతం హ్యవస్థావిశేషమాపన్నం శరీరం భవతి; తదవ్యాకృతమిహ శరీరావస్థామవ్యక్తశబ్దేనోచ్యతే. **తదర్థత్వాత్** - తస్యావ్యాకృతస్యాచిద్వస్తున ఏవ వికారాపన్నస్య రథవత్పురుషార్థసాధనప్రవృత్త్యర్థత్వాత్।।2 ।।

అవ్యాకృతమగు భూతసూక్ష్మమే అవస్థావిశేషమును బొంది శరీరమనిపించుకొనుచున్నది. అట్టి అవ్యాకృతమగు శరీరము ఇచట అవ్యక్తమనబడుచున్నది. ఏలనన, అట్టి అవ్యాకృతమగు నచిత్పదార్థమే వికారమును బొందినదై రథమువలెనే పురుషార్థసాధనమగుచున్నది.

యది భూతసూక్ష్మమవ్యాకృతమభ్యుపగమ్యతే; కాపిలతన్త్రసిద్ధోపాదానే కః ప్రద్వేషః? తత్రాపి హి భూతకారణమేవావ్యక్తమిత్యుచ్యతే; తత్రాహ --

అవ:-అవ్యక్త శబ్దము అవ్యాకృతమగు భూత సూక్ష్మమును తెల్పునదని యంగీకరించుచో నది సాంఖ్యస్మృతి ప్రసిద్ధమగు అవ్యక్తమునే తెల్పునదని అంగీకరించుటచే బాధయేమున్నది? అచటనున్న భూతకారణమేగదా అవ్యక్త శబ్దముచే తెల్పబడుచున్నది. ఇట్లు శంకింపగా నందులకు సమాధానమునకై -

112. తదధీనత్వాదర్థవత్.1-4-3.

టీ:-**తదధీనత్వాత్** = సర్వేశ్వరుని అధీనములో నుండునదైనందున, **అర్థవత్** = భూతసూక్ష్మమొకయుపయోగము కలదగుచున్నది.

తా:-సర్వేశ్వరుని అధీనములో నుండునదగుటచే భూతసూక్ష్మమొకకార్యమున నుపయోగపడునదగుచున్నది.

పరమకారణభూతపరమపురుషాధీనత్వాత్ ప్రయోజనవద్భూతసూక్ష్మమ్. ఏతదుక్తం భవతి -న వయమవ్యక్తం తత్పరిణామ విశేషాంశ్చ స్వరూపేణ నాభ్యుపగచ్ఛామః; అపి తు పరమపురుషశరీరతయా తదాత్మకత్వవిరహేణ. తదాత్మకత్వే నైవ హి ప్రకృత్యాదయస్స్వప్రయోజనం సాధయన్తి; అన్యథా స్వరూపస్థితిప్రవృత్తిభేదాస్తేషాం న స్యుః. తథాఽనభ్యుపగమాదేవ తన్త్రసిద్ధప్రక్రియానిరసనమితి. శ్రుతిస్మృత్యోర్హి జగదుత్పత్తిప్రలయవాదేషు పరమపురుషమహిమవాదేషు చ ప్రకృతివికృతిపురుషాస్తదాత్మకాస్సఙ్కీర్త్యన్తే; యథా 'పృథివ్యప్సు లీయత' ఇత్యారభ్య, 'తన్మాత్రాణి భూతాదౌ లీయన్తే, భూతాదిర్మహతి లీయతే, మహానవ్యక్తే లీయతే, అవ్యక్తమక్షరే లీయతే, అక్షరం తమసి లీయతే, తమః పరే దేవ ఏకీభవతి'. తథా 'యస్య పృథివీ శరీరం ... యస్యాపశ్శరీరం ... యస్య తేజః శరీరమ్, యస్య వాయుః శరీరమ్, యస్యాకాశశ్శరీరమ్, యస్యాహఙ్కారశ్శరీరమ్, యస్య బుద్ధిశ్శరీరం ...యస్యావ్యక్తం శరీరం ... యస్యాక్షరం శరీరం ... యస్య మృత్యుశ్శరీరం ... ఏష సర్వభూతాన్తరాత్మాపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః', తథా 'భూమిరాపో ఽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవ చ. అహఙ్కార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా ।। అపరేయం మితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్, జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్।। ఏతద్యోనీని భూతాని సర్వాణీత్యుపధారయ, అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రళయస్తథా।। మత్తః పరతరం నాన్యత్ కిఞ్చిదస్తి ధనఞ్జయ। మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ ।।' ఇతి. 'వ్యక్తం విష్ణుస్తథా వ్యక్తం పురుషః కాల ఏవ చ' ఇతి, 'ప్రకృతిర్యా మయా ఖ్యాతా వ్యక్తావ్యక్తస్వరూపిణీ। పురుషశ్చాప్యుభావేతౌ లీయేతే పరమాత్మని ।। పరమాత్మా చ సర్వేషామాధారః పరమేశ్వరః । విష్ణునామా స వేదేషు వేదాన్తేషు చ గీయతే ।।' ఇతి చ ।। 3 ।।

పరమకారణభూతుడగు పరమపురుషుని యధీనములో నుండునదగుటచే భూతసూక్ష్మమొక ప్రయోజనము గలదగుచున్నది. ఎట్లనిన, అవ్యక్తమును (ప్రకృతిని) దాని వికారములును నిజమునకు బొత్తుగ లేనేలేవని మేము చెప్పుచుండలేదు. ఐతే నవి పరమపురుషుని శరీరమగుటచే వాని నాత్మగా కలవికాకుండుట లేదనిమాత్రము చెప్పుచున్నాము. ఏలనన, పరమపురుషుని ఆత్మగ కల్గియుండునవి యగుటచే కదా ప్రకృతిమొదలగునవి తమ కార్యములను సాధించుచున్నవి. అట్లు కాకున్న, వాటికి స్వరూపస్థితిప్రవృత్తిబేధములే లేక పోవలసివచ్చును. వాటి నట్టివానినిగ నంగీకరించి యుండనందుననే వారి సిద్ధాంతప్రక్రియ నిరసింపబడినది. ఏలననగా, శ్రుతిస్మృతులయందంతటను జగత్తుయొక్క ఉత్పత్తి ప్రళయములను వర్ణించుచోట్లను సర్వేశ్వరుని మహిమను వర్ణించుచోట్లను ప్రకృతియు వికృతులును పురుషుడును సర్వేశ్వరాత్మకములుగ చెప్పబడుచున్నవి. ఎట్లన,

సుబాలోపనిషత్తున, 'పృథివ్యప్సు ప్రలీయతే'పృథివి ఉదకములందు లీనమగుచున్నదని మొదలిడి 'తన్మాత్రాణి భూతాదౌ లీయన్తే భూతాదిర్మహతి లీయతే మహానవ్యక్తే లీయతే అవ్యక్తమక్షరే లీయతే అక్షరం తమసి లీయతే తమః పరే దేవ ఏకీ భవతి' పంచతన్మాత్రలు భూతాది (భూతకారణమగు అహంకారము)నందు లయమగుచున్నవి. భూతాది మహత్తున లయమగుచున్నది. మహత్తు అవ్యక్తమున, అవ్యక్తమక్షరునితోను చేరుచున్నది. అక్షరుడు తమస్సుతో, తమస్సు పరమాత్మయందును లయమగుచున్నవని పఠింపబడెను. అట్లే మరొకచోట 'యస్య పృథివీ శరీరం యస్యాపశ్శరీరమ్ యస్య వాయుశ్శరీరమ్ యస్య తేజశ్శరీరమ్ యస్యాకాశశ్శరీరమ్ యస్యాహంకార శ్శరీరమ్ యస్య బుద్ధిశ్శరీరమ్ యస్యావ్యక్తం శరీరమ్ యస్యాక్షరం శరీరం యస్య మృత్యుశ్శరీరమ్ ఏష సర్వభూతాంతరాత్మాపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' ఎవనికి పృథివి, ఉదకములు, వాయువు, ఆకాశము, అహంకారము, మృత్యువు శరీరములో, ఇతడు సర్వభూతాంతరాత్మయు దివ్యస్వరూపుడగు దేవుడు ఒక్కడగు నారాయణుడని పఠింపబడెను. అట్లే భగవద్గీతలయందు - భూమిరాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవ చ। అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా।। ఓ అర్జునా! భూమి, ఉదకము, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు, బుద్ధియని ఇట్లు నాయొక్క ప్రకృతి ఎనిమిది విధములుగలది. అపరే యమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్। జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్।। ఓ అర్జునా! ఇది గొప్పది. దీనికంటె గొప్పదియు, జీవస్వరూపమునగు వేరొక ప్రకృతియును నాది కలదు. దానిచే నీ జగమంతయును ధరింపబడుచున్నది. ఏతద్యోనీని భూతాని సర్వాణీత్యుపధారయ। అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రళయస్తథా।। ఓ అర్జునా! సమస్తభూతములున్ను నీ ప్రకృతిలోనుండి వచ్చుచున్నవి. నేనీ సకలప్రపంచముయొక్క యుత్పత్తికినిసంహారమునకును కారణభూతుడను. మత్తః పరతరం నాన్యత్ కించిదస్తి ధనంజయ। మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ।। ఓ అర్జునా! నాకంటెను వేరుగ సర్వాధారమైనదెద్దియును లేదు. మణులు దారమునాధారముగ జేసుకొని దండయందు నిలువబడియున్నట్లు ఈ సకలభూతములున్ను నన్నే యాధారముగ గొని నాయందే యున్నవి. అట్లే విష్ణుపురాణమునను, శ్లో. వ్యక్తం విష్ణుః తథావ్యక్తం పురుషః కాల ఏవ చ। (వి.పు.1-2-18) వ్యక్తమును, (ప్రపంచమును) విష్ణువును, అవ్యక్తమును, (ప్రకృతియు) పురుషుడును, కాలమును అని ఇట్లు చెప్పి ప్రకృతిర్యా మయాఖ్యాతా వ్యక్తావ్యక్తస్వరూపిణీ। పురుషశ్చాప్యుభావేతౌ లీయేతే పరమాత్మని।। నాచే ముందు చెప్పబడిన వ్యక్తావ్యక్త స్వరూపముగ నుభయవిధప్రకృతియు పురుషుడును నీ రెండును పరమాత్మయందు లయమగుచున్నవి. పరమాత్మా చ సర్వేషామాధారః పరమేశ్వరః। విష్ణునామా స వేదేషు వేదాన్తేషు చ గీయతే।। వాటియన్నిటికినీ పరమేశ్వరుడగు పరమాత్మయే ఆధారభూతుడు. అతడు వేదములలోను, ఉపనిషత్తులలోను విష్ణువని చెప్పబడుచున్నాడు.

113. జ్ఞేయత్వావచనాచ్చ 1-4-4

టీ:- జ్ఞేయత్వావచనాచ్చ= అవ్యక్తమనబడు ప్రకృతి మోక్షార్థముగ తెలియవలసినదిగచెప్పబడనందున.

తా:- ఇచట చెప్పబడిన అవ్యక్తము మోక్షార్థముగ తెలియవలసినదిగ చెప్పబడనందున నది సాంఖ్యతంత్రప్రసిద్ధమగు ప్రకృతిగాదు.

యది తన్త్రసిద్ధమిహావ్యక్తమ వివక్షిష్యత్ తదా స్య జ్ఞేయత్వమవక్ష్యత్; వ్యక్తావ్యక్తజ్ఞవిజ్ఞానాత్ మోక్షం వదద్భిస్తాన్త్రికైస్తేషాం సర్వేషాం జ్ఞేయత్వాభ్యుపగమాత్. న చాస్య జ్ఞేయత్వముచ్యతే; అతో న తన్త్రసిద్ధస్యేహ గ్రహణమ్ ।। 4 ।।

ఇచట అవ్యక్తమని చెప్పబడునది సాంఖ్యతంత్రప్రసిద్ధమగు ప్రకృతియగుచో నది జ్ఞేయముగాను, అనగా తెల్సుకొనవలసినదిగ నిచట చెప్పియుండవలెనే? ఏలనన, సాంఖ్యులు వ్యక్తావ్యక్తములస్వరూపము

తెల్సికొనుటచే మోక్షము గల్గుననుచు నవన్నియును తెల్సికొనవలసినవియనిగదా! చెప్పుచున్నారు. ఐతే ప్రకృత శ్రుతియందున్ననో అవ్యక్తము తెలియవలసినవస్తువుగ చెప్పబడలేదు. కావున నిచట చెప్పబడిన అవ్యక్తము సాంఖ్యతంత్ర ప్రసిద్ధమగు అవ్యక్తముగాదని యిందుచే తెలియుచున్నది.

114. వదతీతి చేన్న ప్రాజ్ఞో హి ప్రకరణాత్ 1-4-5

టీ:- వదతీతి చేత్ = శ్రుతియు నవ్యక్తమును తెల్పుచున్నదనుచో, న = తగదు, ప్రాజ్ఞో హి = ప్రాజ్ఞుడగు పరమాత్మయేగదా, అట్టివాడుగ చెప్పబడుచున్నాడు, ప్రకరణాత్ = ప్రకరణమునుబట్టి అట్లు తెలియుచున్నది.

తా:- ఉత్తరత్ర శ్రుతియే అవ్యక్తమును తెల్సికొనవలసినదానినిగ చెప్పుచున్నదన్నచో, నదయుక్తము. ఏలనన, నచట తెలియవలసినవాడుగ చెప్పబడినవాడు ప్రాజ్ఞుడగు పరమాత్మ. అట్లు ప్రకరణమువలన తెలియుచున్నది.

'అశబ్దమస్పర్శమరూపమవ్యయం తథా రసం నిత్యమగన్ధవచ్చ యత్। అనాద్యనన్తం మహతః పరం ధ్రువం నిచాయ్య తం మృత్యుముఖాత్ ప్రముచ్యత ॥' ఇత్యవ్యక్తస్య జ్ఞేయత్వమనన్తరమేవ వదతీయం శ్రుతిరితి చేత్ తన్న; ప్రాజ్ఞః - పరమపురుష ఏవ హ్యత్ర శ్లోకే నిచాయ్యత్వేన ప్రతిపాద్యతే, 'విజ్ఞానసారథిర్యస్తు మనఃప్రగ్రహవాన్నరః। సోఽధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదమ్ ॥', 'ఏష సర్వేషు భూతేషు గూఢోఽత్మా న ప్రకాశతే । దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యా సూక్ష్మయా సూక్ష్మదర్శిభిః ॥' ఇతి ప్రాజ్ఞస్యైవ ప్రకృతత్వాత్. అత ఏవ 'పురుషాన్న పరం కిఞ్చిత్' ఇతి న పఞ్చవింశకపురుషాతిరిక్తతత్త్వనిషేధః. తస్య చ పరమపురుషస్యాశబ్దత్వాదయో ధర్మాః 'యత్తదద్రేశ్యమగ్రాహ్య'మిత్యాది శ్రుతిప్రసిద్ధాః. 'మహతః పర'మిత్యపి 'బుద్ధేరాత్మా మహాన్ పర' ఇతి పూర్వప్రకృతాజ్జీవాత్మనః పరత్వమేవోచ్యతే ॥ 5 ॥

'అశబ్దమస్పర్శమరూపమవ్యయం తథారసం నిత్యమగన్ధవచ్చ యత్. అనాద్యనంతం మహతః పరం ధ్రువం నిచాయ్య తం మృత్యుముఖాత్ప్రముచ్యతే'(కఠ.1-3-15) శబ్దస్పర్శరూపనాశరహితమును, రసమును, నిత్యమును, గంధరహితమును, అనాదియు, అనంతమును, మహత్తుకంటె పరమైనదియు, స్థిరమైనదియు, నగునది ఎద్ది కలదో, దానిని తెల్సుకొని జననమరణాదిరూపమగు సంసారమునుండి విముక్తుడగుచున్నాడను అనంతరశ్రుతి వాక్యమే యవ్యక్తమును జ్ఞేయమగు వస్తువుగ తెల్పుచున్నదన్నచో, నట్లు చెప్పరాదు. ఏలనన, ప్రాజ్ఞుడగు పరమపురుషుడే ధ్యానింపవలసినవాడుగ పై శ్లోకమున ప్రతిపాదింపబడుచున్నాడు. అదెట్లన, 'విజ్ఞానసారథిర్యస్తు మనః ప్రగ్రహవాన్నరః। సోఽధ్వనః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదమ్ ॥ ఏషు సర్వేషు భూతేషు గూఢోఽత్మా న ప్రకాశతే। దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యా సూక్ష్మయా సూక్ష్మదర్శిభిః'(కఠ1-3-12)ఎవడు ధ్యానరూపమగు సారథిగలవాడో, మరియు మనో రూపమగు కళ్ళెము గలవాడో వాడు మోక్షమార్గమునకు చివరనుండు పరమపదమును పొందుచున్నాడు. ఈ పరమాత్మ సమస్తభూతములలో నుండువాడు. ఐతే నితడు బయటకు స్పష్టముగ ప్రకాశింపడు. సూక్ష్మదృష్టిగలవారిచే తమ సూక్ష్మదృష్టిచే తెలియబడుచున్నాడనుచోట ప్రాజ్ఞుడగు పరమాత్మయేగదా ప్రకరణసందర్భముచే తెలియవచ్చుచున్నాడు. కనుకనే 'పురుషాన్న పరం కిఞ్చిత్' ఈ పురుషునికంటెను వేరుగ నొకటియును లేదనువాక్యమున నిరువదైదవతత్త్వమునకంటెను వేరుగ తత్త్వమెద్దియును లేదని ఇట్లు నిషేధింపబడుచున్నది. 'యత్తదద్రేశ్యమగ్రాహ్యమ్' ఇత్యాదిశ్రుతిప్రసిద్ధములగు ధర్మములును సర్వేశ్వరునికే 'మహతః పరః' అనుశ్రుతియందు చెప్పినట్లు మహత్తుకంటెను (గొప్పవస్తువుకంటెను) వేరైనదిగ నుండుటయును పరమాత్మధర్మమే. ఏలనన, 'బుద్ధేరాత్మా మహాన్పరః' అనుపూర్వవాక్యమున చెప్పబడిన జీవాత్మకంటెను వేరైనవాడుగ పరమాత్మ ఇచట చెప్పబడుచున్నాడు.

115. త్రయాణామేవ చైవముపన్యాసః ప్రశ్నశ్చ 1-4-6

టీ:- త్రయాణామేవ చ = ఉపాయోపేయోపేతృలు మూడిటినిగూర్చియే, ఏవమ్ = ఇట్లు, ఉపన్యాసః= ఉపన్యసించుట, ప్రశ్నశ్చ = ప్రశ్నించుటయును.

తా:- ఉపాయ ఉపేయ ఉపేతయను మూడును నిచట నుపన్యసింపబడెను. వీనిని గూర్చియే ఇచట ప్రశ్నింపబడెను.

అస్మిన్ ప్రకరణే హ్యుపాయోపేయోపేతౄణాం త్రయాణామేవ చైవముపన్యాసః - జ్ఞేయత్వేనోపన్యాసః, తద్విషయశ్చ ప్రశ్నో దృశ్యతే, నాన్యస్యావ్యక్తాదేః. తథా హి - నచికేతా ముముక్షుస్సన్ మృత్యు(ప్రత్తే)ప్రదత్తే వరత్రయే ప్రథమేన వరేణాత్మనః పురుషార్థయోగ్యతాపాదినీమాత్మని పితుస్సుమనస్కతాం ప్రతిలభ్య, ద్వితీయేన వరేణ మోక్షోపాయభూతాం నాచికేతాగ్నివిద్యాం వ్రవ్రే 'స త్వమగ్నిం స్వర్గ్యమధ్యేషి, మృత్యో ప్రబ్రూహి తం శ్రద్దధానాయ మహ్యమ్ । స్వర్గలోకా అమృతత్వం భజన్త ఏతద్ద్వితీయేన వృణే వరేణ ॥' ఇతి. స్వర్గశబ్దేనాత్ర పరమపురుషార్థలక్షణో మోక్షోఽభిధీయతే, 'అమృతత్వం భజన్త' ఇతి తత్రస్థస్య జననమరణాభావశ్రవణాదుత్తరత్ర క్షయిఫలకర్మనిన్దాదర్శనాచ్చ; 'త్రిణాచికేతస్త్రిభిరేత్య సన్ధిం త్రికర్మకృత్ తరతి జన్మమృత్యూ' ఇతి చ ప్రతివచనాత్. తృతీయేన వరేణ మోక్షస్వరూపప్రశ్నద్వారేణోపేయస్వరూపముపేతృస్వరూపముపాయభూతకర్మానుగృహీతోపాసనస్వరూపం చ పృష్టమ్ 'యేయం ప్రేతే విచికిత్సా మనుష్యే అస్తీత్యేకే నాయమస్తీతి చైకే । ఏతద్విద్యామనుశిష్టస్త్వయాఽహం వరాణామేష వరస్తృతీయః ॥' ఇతి ।

ఉపాయము, ఉపేయము, ఉపేతయు నీ మూడే ఈ ప్రకరణమున నిట్లు ఉపన్యసింపబడెను. అనగా నివియే తెలియవలసినవిగ నుపన్యసింపబడినవి. అనగా ఈ మూడే తెలియవలసినవిగ ఉపన్యసించ బడుటయు ప్రశ్నింపబడుటయు గన్పించుచున్నది. మరియు అవ్యక్తము మొదలగునది వేరొకటి ఎద్దియు నట్లు ఉపన్యసింపబడుటలేదు. ఎట్లనిన, నచికేతుడు మోక్షేచ్ఛగలవాడై తనకు పురుషార్థమున యోగ్యతను గల్గజేసుకొనుటకై తన విషయమున తన తండ్రి మంచిమనసుగల్గియుండుటను, మృత్యువొసంగిన మూడు వరములలో మొదటివరమునకు లభించి, రెండవవరమునకుగ మోక్షోపాయభూతమగు నచికేతాగ్ని విద్యను లియగోరినట్లు 'స త్వమగ్నిం స్వర్గ్యమధ్యేషి మృత్యో ప్రబ్రూహితం శ్రద్ధధానాయ మహ్యం। స్వర్గలోకా అమృతత్వం భజన్త ఏతద్ద్వితీయేన వృణే వరేణ' (కఠ.1-1-13) ఓ మృత్యువా! మోక్షదాయకమగు నే యగ్నిని నీవు ఉపాసించుచున్నావో, దేని మూలమున జనులు అమృతత్వమును (మోక్షమును) బొందుచున్నారో, దానిని శ్రద్ధాళువునగు నాకు ఉపదేశింపుమా! అనువాక్యమువలన తెలియుచున్నది. పై శ్రుతియందలి స్వర్గశబ్దము పరమపురుషార్థ మగు మోక్షమును తెల్పునది. ఏలనన, అట్టి స్వర్గస్థులు 'అమృతత్వం భజన్తః' (జన్మమరణములు లేనివారు) అనిగదా శ్రుతి తెల్పుచున్నవి.

తరవాత నాశముతోగూడిన ఫలము నిందింపబడినది. మరియు 'త్రిణాచికేతస్త్రిభిరేత్య సన్ధిం త్రికర్మకృత్తరతి జన్మమృత్యూ' యజనఅధ్యయనదానములనబడు మూడు కర్మలననుష్ఠించి, అందుచే పరమాత్మోపాసనముచే నతనితో సంబంధమును బొందినవాడు జన్మమరణముల నతిక్రమించుచున్నాడనిగదా జవాబు చెప్పబడెను. ఆపై నచికేతుడు మూడవవరమునకుగా మోక్షస్వరూపమునుగూర్చి యడుగుచు, తద్ద్వారా ఉపేయస్వరూపమును గూర్చియు, ఉపేతృస్వరూపమునుగూర్చియు కర్మానుష్ఠానసహకృతమును ఉపాసనారూపమునగు ఉపాయముయొక్క స్వరూపమునుగూర్చియు, 'యేయం ప్రేతే విచికిత్సా మనుష్యే అస్తీత్యేకే నాయమస్తీతి చైకే। ఏతద్విద్యామనుశిష్టస్త్వయాహం వరాణామేష వరస్తృతీయః' (కఠ.1-1-13) సర్వబంధవినిర్ముక్తుడైన మోక్షాధికారినిగూర్చి కొందరు కలడనియు, మరికొందరు లేడని వివాదపడుచున్నారు. దీనిని గూర్చి నాకు తెల్పుము. ఇదియే మూడవవరముగ నేను కోరునదని యడిగెను.

ఏవం మోక్షే పృష్టే తదుపదేశయోగ్యతాం పరీక్ష్యోపదిదేశ 'తం దుర్దర్శం గూఢమనుప్రవిష్టం గుహాహితం గహ్వరేష్ఠం పురాణమ్। అధ్యాత్మయోగాధిగమేన దేవం మత్వా ధీరో హర్షశోకౌ జహాతి ॥' ఇతి. తదేవం సామాన్యేనోపదిష్టే నచికేతాః ప్రీతస్సన్ 'దేవం మత్వేత్యుపాస్యతయా నిర్దిష్టస్య ప్రాప్యభూతస్య దేవస్య, 'అధ్యాత్మయోగాధిగమేనే'తి వేదితవ్యతయా నిర్దిష్టస్య ప్రాప్తుః

ప్రత్యగాత్మనశ్చ, 'మత్వా ధీరో హర్షశోకౌ జహాతీ'తి నిర్దిష్టస్య బ్రహ్మోపాసనస్య చ స్వరూపవిశోధనాయ పునః పప్రచ్ఛ 'అన్యత్ర ధర్మాదన్యత్రాధర్మాదన్యత్రాస్మాత్ కృతాకృతాత్ । అన్యత్ర భూతాచ్చభవ్యాచ్చ యత్తత్పశ్యసి తద్వదేతి ॥' ఏవం సకలేతరాతీతానాగతవర్తమానసాధ్యసాధనసాధకవిలక్షణే త్రయే పృష్టే ప్రథమం ప్రణవం ప్రశస్య తద్వాచ్యం ప్రాప్యస్వరూపం, తదన్తర్గతం చ ప్రాప్తృస్వరూపం, వాచకరూపం చోపాయం పునరపి సామాన్యేన ఖ్యాపయన్ ప్రణవం తావదుపదిదేశ - 'సర్వే వేదా యత్పదమామనన్తి తపాంసి సర్వాణి చ యద్వదన్తి। యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి తత్తే పదం సంగ్రహేణ బ్రవీమి ॥ ఓమిత్యేతత్ ।' ఇతి. ఏవముపదిశ్య పునరపి ప్రణవం ప్రశస్య ప్రథమం తావత్ ప్రాప్తుః ప్రత్యగాత్మనః స్వరూపమాహ -'న జాయతే మ్రియతే వా విపశ్చి'దిత్యాదినా. ప్రాప్యస్య పరస్య బ్రహ్మణో విష్ణోః స్వరూపమ్ 'అణోరణీయాని'త్యాదినా, 'క ఇత్థా వేద యత్ర సః' ఇత్యన్తేనోపదిశ్య మధ్యే 'నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేనే'త్యాదినోపాయభూతస్యోపాసనస్య భక్తిరూపతామప్యాహ. 'ఋతం పిబన్తా'వితి చోపాస్యస్యోపాసకేన సహావస్థానాత్ సూపాసతాముక్త్వా 'ఆత్మానం రథినం విద్ధీ'త్యాదినా 'దుర్గం పథస్తత్ కవయో వదన్తీ'త్యన్తేనోపాసనప్రకారముపాసీనస్య చ వైష్ణవపరమపదప్రాప్తిమభిధాయ 'అశబ్దమస్పర్శ'మిత్యాదినోప సంహృతమ్. అతస్త్రయాణామేవాత్ర జ్ఞేయత్వేనోపన్యాసః ప్రశ్నశ్చ. తస్మాన్నేహ తాన్త్రికస్యావ్యక్తస్య గ్రహణమ్ ॥ 6 ॥

యముడట్టి యుపదేశమునకు తగిన యోగ్యతనుగూర్చి నచికేతుని పరీక్షించి 'తం దుర్దర్శం గూఢమనుప్రవిష్టం గుహాహితం గహ్వరేష్ఠం పురాణమ్। అధ్యాత్మయోగాధిగమేన దేవం మత్వా ధీరో హర్షశోకౌ జహాతి' (కఠ.1-2-12) కన్పించనివాడును, త్రిగుణములు లేనివాడగుటచే రహస్యముగనుండువాడును, శరీరమున ప్రవేశించియుండువాడును, హృదయ గుహనుండువాడునగు పరమాత్మను యోగమార్గముచే ధ్యానించినవాడు సుఖదుఃఖముల విడచుచున్నాడని ఉపదేశించెను. ఇట్లు సామాన్యముగ నుపదేశింపగా, నచికేతుడు సంతసించిన వాడై ఈ పై వాక్యమున 'దేవమ్ మత్వా' అనుచోట ఉపాస్యుడుగ చెప్పబడిన దేవునియొక్క, 'అధ్యాత్మయోగాధి గమేన' అని తెలియవలసినవాడును, ప్రాప్తియునగు జీవాత్మయొక్క 'మత్వా ధీరో హర్షశోకౌ జహాతి' అని బ్రహ్మోపాసనయొక్కయు స్వరూపములను పరిశోధించుటకై మరల 'అన్యత్ర ధర్మాదన్యత్రాధర్మాదన్యత్రాస్మాత్ కృతాకృతాత్। అన్యత్రభూతాచ్చభవ్యాచ్చ యత్తత్పశ్యసి తద్వద' (కఠ.1-2-41) ధర్మాధర్మములుకంటె విలక్షణమైనదిగను, చేయబడిన చేయబడని దానికంటె విలక్షణమైనదిగను, భూతభవిష్యత్పదార్థములకంటె విలక్షణమును, నీవు దేనిని తెల్పుకొనుచున్నావో, తెల్పుమా యని యడిగెను. ఇట్లు భూతభవిష్యద్వర్తమాన కాలీనములగు తక్కిన సాధ్యసాధకములన్నిటికంటెను విలక్షణములగు మూటిని గూర్చి అడుగగా మొదట ప్రణవమునుగూర్చి ప్రశంసించి తద్వాచ్యమగు ప్రాప్యవస్తు స్వరూపమును తదంతర్గతమగు ప్రాప్తృ (ఆత్మ) స్వరూపమును ప్రాప్యవస్తుస్మరణ (భగవధ్యాన)రూపమగు ఉపాయమును వీటినిగూర్చి మరల సామాన్యముగ తెల్పదలచి మొదట 'సర్వే వేదా యత్పదమామనన్తి తపాంసి సర్వాణి చ యద్వదన్తి. యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరంతి తత్తే పదం సంగ్రహేణ బ్రవీమ్యోమిత్యేతదితి' (కఠ.1-2-15) సమస్త వేదములును ఏస్థానమునుగూర్చి బోధించుచున్నవో, తపోవంతులందరును దేనిని తెల్పుచున్నారో, దేనిని గోరి జనులు బ్రహ్మచర్యము ననుష్ఠించుచున్నారో, ఆస్థానమునుగూర్చి నీకు సంగ్రహముగ తెల్పెదను. అది ఓమ్ అనునదియేయని యముడు ఉపదేశించెను. మరల ప్రణవమునుగూర్చి ఉపదేశించి యందు మొదట ప్రాప్తయగు ప్రత్యగాత్మయొక్క స్వరూపమును 'న జాయతే మ్రియతే వా విపశ్చిత్' చేతనుడు పుట్టువాడును, నశించువాడును, కాడు. ఇత్యాది వాక్యమున నుపదేశించియున్నాడు. ప్రాప్యుడును పరబ్రహ్మమునగు విష్ణువుయొక్క స్వరూపమును 'అణోరణీయాన్।' (కఠ.1-2-18) ఇత్యాది వాక్యము మొదలు 'క ఇత్థం వేద యత్ర సః।' అను వాక్యము వరకు ఉపదేశించుచు మధ్యను 'నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా'ఇత్యాది వాక్యమున నుపాయభూతమగు నుపాసనము భక్తిరూపమైనదనియు నుపదేశించెను. 'ఋతం పిబంతౌ' అను వాక్యమున నుపాస్యవస్తువు

ఉపాసకునితోగూడ నుండుటచే యుపాసన మనుకూలముగ నుండునని జెప్పి 'ఆత్మానం రథినం విద్ధి' ఇత్యాది వాక్యము మొదలు 'దుర్గం పథ స్తత్కవయో వదన్తి' (కఠ.1-3-1) అను వాక్యమువరకును ఉపాసనావిధమును ఉపాసకుని విష్ణుపదప్రాప్తినిన్ని తెల్పి 'అశబ్దమస్పర్శమ్' ఇత్యాది వాక్యముతో ఈవిషయమును ముగించెను. కావున నిచట నీ మూడే (ఉపాయ,ఉపేయ,ఉపేతలు) జ్ఞాతవ్యములుగ ఉపన్యసింపబడినవియు, ప్రశ్నింపబడినవియునని ఎఱుగునది. కావున నిచట సాంఖ్య తంత్ర ప్రసిద్ధమగు అవ్యక్తము గ్రహింపబడదు.

116. మహద్వచ్చ. 1-4-7.

టీ:-మహద్వచ్చ = మహచ్ఛబ్దమువలెనే.

తా:-మహచ్ఛబ్దము మహత్తత్త్వమును తెలుపనట్లు అవ్యక్తశబ్దమున్ను ప్రకృతిని తెల్ప జాలదు.

యథా 'బుద్ధేరాత్మా మహాన్ పర' ఇత్యత్రాత్మశబ్దసామానాధికరణ్యాన్న తన్త్రసిద్ధం మహత్తత్త్వం గృహ్యతే, ఏవమవ్యక్తమప్యాత్మనః పరత్వేనాభిధానాన్న కాపిలతన్త్రసిద్ధం గృహ్యత ఇతి స్థితమ్ ॥ 7 ॥ (ఇతి ఆనుమానికాధికరణమ్, 1.)

'బుద్ధేరాత్మా మహాన్ పరః' అనువాక్యమున మహచ్ఛబ్దము ఆత్మశబ్దముతో సామానాధికరణ్యమున ప్రయోగింపబడుటచే, నదిసాంఖ్యతంత్రసిద్ధమగు మహత్తత్త్వమును తెల్పజాలనట్లు నిచటనవ్యక్తము ఆత్మకు పరమైనదిగ చెప్పబడుటచే నది సాంఖ్యతంత్రసిద్ధమగు ప్రకృతిని తెల్పజాలదు.(ఆనుమానికాధికరణము ముగిసెను.1)

29. చమసాధికరణమ్ 1-4-2

117. చమసవదవిశేషాత్. 1-4-8.

టీ:-అవిశేషాత్= విశేషమేద్దియును చెప్పబడనందున, చమసవత్ = చమసశబ్దమువలెనే.

తా:-విశేషమేమియు చెప్పబడనందున చమస శబ్దమువలెనే అవ్యక్త శబ్దమున్ను ప్రకృతిని తెల్పజాలదు.

అత్రాపి తన్త్రసిద్ధప్రక్రియా నిరస్యతే, న బ్రహ్మాత్మకానాం ప్రకృతిమహదహఙ్కారాదీనాం స్వరూపమ్; శ్రుతిస్మృతిభ్యాం బ్రహ్మాత్మకానాం తేషాం ప్రతిపాదనాత్. యథా ఆథర్వణికా అధీయతే - 'వికారజననీమజ్ఞామష్టరూపామజాం ధ్రువామ్. ధ్యాయతేఽధ్యాసితా తేన తన్యతే ప్రేర్యతే పునః ॥ సూయతే పురుషార్థం చ తేనైవాధిష్ఠితా జగత్। గౌరనాద్యన్తవతీ సా జనిత్రీ భూతభావినీ, సితా సితా చ రక్తా చ సర్వకామదుఘా విభోః। పిబన్త్యేనామవిషమామవిజ్ఞాతాః కుమారకాః। ఏకస్తు పిబతే దేవః స్వచ్ఛన్దోఽత్ర వశానుగామ్ ॥ ధ్యానక్రియాభ్యాం భగవాన్ భుఙ్క్తేఽసౌ ప్రసభం విభుః। సర్వసాధారణీం దోగ్ధ్రీం పీడ్యమానాం తు యజ్వభిః ॥', 'చతుర్వింశతిసఙ్ఖ్యాతమవ్యక్తం వ్యక్తముచ్యత' ఇతి. అత్ర ప్రకృత్యాదీనాం స్వరూపమభిహితమ్. యదాత్మకాశ్చైతే ప్రకృత్యాదయః, స పరమపురుషోఽపి 'తం షడ్వింశకమిత్యాహుస్సప్తవింశమథాపరే. పురుషం నిర్గుణం సాఙ్ఖ్యమథర్వశిరసో విదుః ॥' ఇతి ప్రతిపాద్యతే. అపరే చాథర్వణికాః 'అష్టౌ ప్రకృతయః షోడశ వికారా' ఇత్యధీయతే. శ్వేతాశ్వతరాశ్చైవం ప్రకృతిపురుషేశ్వరస్వరూపమామనన్తి 'సంయుక్తమేతత్ క్షరమక్షరం చ వ్యక్తావ్యక్తం భరతే విశ్వమీశః। అనీశశ్చాత్మా బధ్యతే భోక్తృభావాత్ జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః ॥' 'జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశావజా హ్యేకా భోక్తృభోగార్థయుక్తా. అనన్తశ్చాత్మా విశ్వరూపో హ్యకర్తా త్రయం యదా విన్దతే బ్రహ్మమేతత్ ॥' 'క్షరం ప్రధానమమృతాక్షరం హరః క్షరాత్మానావీశతే దేవ ఏకః। తస్యాభిధ్యానాద్యోజనాత్ తత్త్వభావాద్భూయశ్చాన్తే విశ్వమాయానివృత్తిః ॥' ఇతి; తథా 'ఛన్దాంసి యజ్ఞాః క్రతవో వ్రతాని భూతం భవ్యం యచ్చ వేదా వదన్తి। అస్మాన్ మాయీ సృజతే విశ్వమేతత్ తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః ॥ మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరమ్। తస్యావయవభూతైస్తు వ్యాప్తం సర్వమిదం జగత్ ॥' ఇతి; తథోత్తరత్రాపి 'ప్రధానక్షేత్రజ్ఞపతిర్గుణేశస్సంసారమోక్షస్థితిబన్ధహేతుః.' ఇతి.

ఈ అధికరణమునగూడ సాంఖ్యుల ప్రక్రియయే నిరసింపబడుచున్నదేగాని బ్రహ్మాత్మకములగు ప్రకృతి మహదహంకారముల స్వరూపము నిరసింపబడుచుండలేదు. ఏలనన, బ్రహ్మాత్మకములుగ నవియున్నట్లు శ్రుతిస్మృతులు ప్రతిపాదించుచున్నవి. అదెట్లన, అథర్వణికులు 'వికారజననీమజ్ఞామష్టరూపామజాం ధ్రువాం' వికారముల కలుగజేయునదియు, జ్ఞానరహితమును, 8రూపములుగలదియు, పుట్టుకలేనిదియు, స్థిరమైనదియు,

ననియు, 'ధ్యాయతే ధ్యాసితా యేన తన్యతే ప్రేర్యతే పునః, సూయతే పురుషార్థం చ తేనైవాధిష్ఠితం జగత్' దేనిచే ప్రకృతి ధ్యానింపబడుచున్నదో, ధ్యానింపబడి విస్తరింపబడుచున్నదో, ప్రేరేపింపబడుచున్నదో, పురుషార్థమును కల్గజేయుచున్నదో దానిచే నీ ప్రపంచము అధిష్ఠింపబడుచున్నదనియు 'గౌరనాద్యన్తవతీ సా జనిత్రీ భూతభావినీ. సితాసితా చ రక్తా చ సర్వకామదుఘా విభోః ।। పిబన్త్యేనామవిషమామవిజ్ఞాతాః కుమారకాః. ఏకస్తు పిబతే దేవః స్వచ్ఛన్దోఽత్ర వశానుగామ్ ।। ధ్యానక్రియాభ్యాం భగవాన్ భుంక్తే సౌ ప్రసభం విభుః. సర్వసాధారణీం దోగ్ధ్రీం పీడ్యమానాం తు యజ్వభిః ।।' ఆద్యంతములు లేనిదియు, సృష్టిని కల్గజేయునదియు, ఇంతకుముందుండి ఇకమీదను నుండునదియు, సత్త్వరజస్తమోగుణమయమైనదియు, వ్యాపకుడగు నీశ్వరునికి లీలారసమును కల్గజేయునదియు, గుణత్రయసామ్యరూపమగు దీనిని జ్ఞానహీనులగువారు అనుభవించుచున్నారు. స్వతంత్రుడగు నొకడు తన ధ్యానముచేతను సృష్ట్యాది కార్యమ్ముల చేతనున్ను దీనిని తన వశమున నుంచుకొని యనుభవించుచున్నాడు. ఇది యజ్ఞమున యజమానులచే నాశ్రయింపబడి వారికి సర్వఫలములనిచ్చునదియు, 'చతుర్వింశతిసంఖ్యాతమవ్యక్తం వ్యక్తముచ్యతే'అవ్యక్తముగనుండి వ్యక్తమైనట్టి ఈ ప్రకృతి 24పదార్థములుగలదిగ చెప్పబడుచున్నదని చదువుచున్నారు. ఈ పైవాక్యములందు ప్రకృత్యాది పదార్థముల స్వరూపము చెప్పబడినది. ఎవనిని ఈ ప్రకృత్యాదులు ఆత్మనుగ కల్గియున్నవో అట్టి పరమపురుషుడు 'తం షడ్వింశకమిత్యాహుః సప్తవింశమథాపరే. పురుషం నిర్గుణం సాంఖ్యమథర్వశిరసో విదుః ।।' కొందరీపురుషుని 26వ వానినిగ తెల్సుకొనుచున్నారు. మరికొందరితనిని 27వవానినిగ చెప్పుదురు. నిర్గుణుడును సాంఖ్యుడునగు నీ పురుషునిగూర్చి ఆథర్వణికులిట్లు తెల్సికొనుచున్నారను వాక్యమున ప్రతిపాదింపబడుచున్నాడు. మరికొందరు ఆథర్వణికు లీవిషయమునుగూర్చి చదువునపుడు, 'అష్టౌ ప్రకృతయః షోడశ వికారాః' ఎనిమిది ప్రకృతులు పదునారు వికృతులు అని చదువుచున్నారు. శ్వేతాశ్వతరులును 'సంయుక్తమేతత్క్షరమక్షరం చ వ్యక్తావ్యక్తం భరతే విశ్వమీశ అదృశ్యశ్చాత్మా బధ్యతే భోక్తృభావాత్ జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః' జీవుడును ప్రకృతియును నీ రెండును పరస్పరము కల్సియున్నవి. వ్యక్తావ్యక్తమగు దీనిని సర్వేశ్వరుడు పాలించుచున్నాడు. కర్మఫలభోక్తయగుటచే నసమర్థుడగు జీవుడు సంసారమున బంధింపబడుచున్నాడు. పరమాత్మనుపాసించి పాపవిముక్తుడగు చున్నాడు. అనియు,'జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశావజాహ్యేకా భోక్తృభోగార్థయుక్తా। అనన్తశ్చాత్మా విశ్వరూపోహ్యకర్తా త్రయం యదా విన్దతే బ్రహ్మ చైతత్ ।।' జీవుడును ఈశ్వరుడును, పుట్టుకలేని వారు. వీరిలో జీవుడసమర్థుడును ఈశ్వరుడు సమర్థుడు ప్రకృతి అనాదియు భోక్తయగు జీవుని భోగమున కుపయుక్తమైనది. ఈశ్వరుడ నంతుడును, ఈప్రపంచమంతయును శరీరముగ గలవాడును. ఇతడు పుణ్యపాపముల నొనర్చువాడుకాడు. ఈమూటిని తెల్సికొనినవాడు ముక్తుడగుచున్నాడు, అనియు, 'క్షరం ప్రధానమమృతాక్షరంహరఃక్షరాత్మానావీశతే దేవ ఏకః। తస్యాభిధ్యానాద్యోజనాత్మత్త్వభావాద్భూయశ్చాన్తే తత్వమాయానివృత్తిః' ప్రకృతినాశయుక్తము, జీవుడు నాశరహితుడు. ఈశ్వరుడీప్రకృతిపురుషులను పాలించువాడు. మరలమరల నీశ్వరుని యోగమార్గముచే ధ్యానించుటవలన సకల అజ్ఞానము నివర్తించుననియు, 'ఛన్దాంసి యజ్ఞాః క్రతవో వ్రతాని భూతం భవ్యం యచ్చ వేదా వదన్తి. అస్మాన్మాయీ సృజ్యతే విశ్వమే తత్తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః ।। మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరం తస్యావయవభూతైస్తు వ్యాప్తం సర్వమిదం జగత్ ।।' వేదములును, యజ్ఞములును, క్రతువులును, వ్రతములును, జరిగినదియు, జరగబోవునదియును, దేనిని తెల్పుచున్నవో, దానినంతయు మాయావంతుడగు సర్వేశ్వరుడీప్రకృతిలోనుండి సృజించుచున్నాడు. దీనియందు వేరొకడు మాయచే బంధింపబడియున్నాడు. ప్రకృతియే మాయ. అట్టి మహేశ్వరుడు మాయగలవాడు. అట్టి యీశ్వరుని

అవయవములచే నీ జగమంతయును వ్యాపింపబడినదనియు, నిట్లు ప్రకృతిపురుషులయొక్కయు నీశ్వరునియొక్కయు స్వరూపమునుగూర్చి శ్వేతాశ్వతరులు చదివియున్నారు. అట్లే తరువాతయు, 'ప్రధానక్షేత్రజ్ఞపతిర్గుణేశః సంసారమోక్షస్థితి బంధహేతుః' ఈశ్వరుడు, ప్రకృతిపురుషులను నియమించువాడు, గుణములకీశుడు, బంధమోక్షస్థితులకు కారణభూతుడు నని చదువబడినది.

స్మృతిరపి 'ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి। వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్ ॥ కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే। పురుషస్సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే ॥ పురుషః ప్రకృతిస్థో హి భుఙ్క్తే ప్రకృతిజాన్ గుణాన్। కారణం గుణసఙ్గోఽస్య సదసద్యోనిజన్మసు ॥', 'సత్త్వం రజస్తమ ఇతి గుణాః ప్రకృతిసంభవాః। నిబధ్నన్తి మహాబాహో దేహే దేహినమవ్యయమ్ ॥' తథా 'సర్వభూతాని కౌన్తేయ ప్రకృతిం యాన్తి మామికామ్। కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్ ॥ ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః। భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్ ॥','మయాధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరమ్। హేతునానేన కౌన్తేయ జగద్ధి పరివర్తత ॥' ఇతి. తస్మాదబ్రహ్మాత్మకత్వేన కాపిలతన్త్రసిద్ధాః ప్రకృత్యాదయో నిరస్యన్తే ।

స్మృతియందును, ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి। వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్॥' (భ.గీ.13-2) ప్రకృతిని పురుషుని యీరెంటిని అనాదిగ నుండువాటినిగ నెరుగుము. వికారములను గుణములనున్ను అట్టి ప్రకృతినుండి గల్గువానినిగ నెరుగుము. కార్యకారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే। పురుషస్సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే॥' కార్యకారణపదార్థముల నొనర్చునది ప్రకృతి. సుఖదుఃఖముల ననుభవించువాడు పురుషుడు. పురుషం ప్రకృతి స్థోపి భుంక్తే ప్రకృతిజాన్ గుణాన్। కారణం గుణసంగోస్య సదసద్యోనిజన్మసు॥' పురుషుడు ప్రకృతిలోనున్నను ప్రకృతివలన గల్గు గుణముల ననుభవించుచున్నాడు. యితనికిమంచి జన్మముగాని చెడు జన్మముగాని కల్గుటకు హేతువు సత్త్వరజస్తమోగుణ సంబంధమే. సత్వం రజస్తమ ఇతి గుణాః ప్రకృతి సంభవాః। నిబధ్నన్తి మహాబాహో దేహే దేహినమవ్యయం॥' ప్రకృతి సంబంధమువలన గల్గునట్టి సత్వరజస్తమోగుణములు నాశరహితుడగు జీవుని శరీరయుక్తునిగ జేయుచున్నవి. అట్లే శ్రీభగవద్గీతలయందును, సర్వభూతాని కౌన్తేయ ప్రకృతిం యాంతి మామికామ్। కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహం॥' ఓ అర్జునా! ప్రళయసమయమున నీ భూతములన్నియును నాతో జేరుచున్నవి. సృష్టి సమయమున వాటిని నేను బయల్పఱచుచున్నాను. ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః। భూతగ్రామమిమం కృత్స్నమవశం ప్రకృతేర్వశాత్॥' ఓ అర్జునా! నేను ప్రకృతిని యధిష్ఠించి యీ భూతసముదాయమంతయును ప్రకృతి నుండియే సృజించుచున్నాను. మయాధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరమ్। హేతునానేన కౌన్తేయ జగద్ధి పరివర్తతే॥' ఓ అర్జునా! నేనధ్యక్షుడనుగా నుండుటచే ప్రకృతి స్థావరజంగమ విశిష్టమగు జగత్తును సృజించుచున్నది. నావలననే యీ జగత్తు జరుగుచున్నది. ఇట్లు చెప్పబడుటచే నబ్రహ్మాత్మకములగుటచే సాంఖ్యతంత్ర ప్రసిద్ధములగు ప్రకృత్యాదులు నిరసింపబడుచున్నవి.

శ్వేతాశ్వతరోపనిషది శ్రూయతే - 'అజామేకాం లోహితశుక్లకృష్ణాం బహ్వీః ప్రజాః సృజమానాం సరూపాః। అజో హ్యేకో జుషమాణోఽనుశేతే జహాత్యేనాం భుక్తభోగామజోఽన్యః ॥' ఇతి. తత్ర సన్దేహః - కిమస్మిన్ మన్త్రే కేవలా తన్త్రసిద్ధా ప్రకృతిరభిధీయతే, ఉత బ్రహ్మాత్మికేతి? కిం యుక్తమ్? కేవలేతి. కుతః? 'అజామేకామి'త్యస్యాః ప్రకృతేరకార్యత్వశ్రవణాత్, 'బహ్వీః ప్రజాస్సృజమానాం సరూపాః' ఇతి స్వాతన్త్ర్యేణ సరూపాణాం బహ్వీనాం ప్రజానాం స్రష్టృత్వశ్రవణాచ్చ - ఇతి ।

శ్వేతాశ్వతరులు 'అజామేకాం లోహితశుక్లకృష్ణాం బహ్వీః ప్రజాః సృజమానాం సరూపాః. అజో హ్యేకో జుషమాణోఽనుశేతే జహాత్యేనాం భుక్తభోగామజోఽన్యః' (శ్వే.4-5) సత్త్వరజస్తమోగుణాత్మకమును, ఒక్కటియునగు ప్రకృతి తనతో తన సమానరూపముగలమహదాది తత్త్వములను సృజించుచున్నది. పుట్టుకలేని ఒక పురుషుడు

దానిననుభవించుచు ప్రొద్దుపుచ్చుచున్నాడు. పుట్టుకలేని మరొక పురుషుడు భుక్తభోగము కలదానిని విడుచుచున్నాడని చదువుచున్నారు. ఇట నొక సందియము కల్గుచున్నది.

సంశయము - పై శ్రుతియందు సాంఖ్యసిద్ధాన్త ప్రసిద్ధమగు కేవల ప్రకృతి మాత్రము చెప్పబడుచున్నదా? లేక బ్రహ్మాత్మకమగు ప్రకృతి చెప్పబడుచున్నదా?

పూర్వపక్షము- కేవల ప్రకృతి మాత్రము చెప్పబడుచున్నదనుట యుక్తము. ఏలనన, నిది 'అజామేకాం' పుటుకలేనిది అనుచోట నొకదానిచే సృజింపబడిన పదార్థముగ చెప్పబడనందున 'బహ్వీః ప్రజాస్సృజమానాం సరూపాః' అను చోట నది స్వతంత్రముగ అనేకములును తనతో సమానరూపముగల ప్రజలను సృజించుచున్నట్లు చెప్పబడుటచే నట్లు తెలియుచున్నది.

ఏవం ప్రాప్తేఽభిధీయతే - చమసవదవిశేషాత్. న జాయతే ఇత్యజేత్యజత్వమాత్రప్రతిపాదనాత్ తన్త్రసిద్ధాబ్రహ్మాత్మకాజాగ్రహణే విశేషాప్రతీతేః. చమసవత్ - యథా 'అర్వాగ్బిలశ్చమస ఊర్ధ్వబుధ్నః' ఇత్యస్మిన్ మన్త్రే చమసస్య భక్షణసాధనత్వమాత్రం చమసశబ్దేన ప్రతీయత ఇతి న తావన్మాత్రేణ చమసవిశేషప్రతీతిః. యౌగికశబ్దానామర్థప్రకరణాదిభిర్వినార్థవిశేషనిశ్చయాయోగాత్. తత్ర 'యథేదం తచ్ఛిరః ఏష హ్యర్వాగ్బిలశ్చమస ఊర్ధ్వబుధ్నః' ఇత్యాదినా వాక్యశేషేణ శిరసశ్చమసత్వనిశ్చయః. తథా త్రాప్యర్థప్రకరణాదిభిరేవాజా నిర్ధేతవ్యా. న చాత్ర తన్త్రసిద్ధాజాగ్రహణహేతవోఽర్థప్రకరణాదయో దృశ్యన్తే; న చాస్యాస్స్వాతన్త్ర్యేణ స్రష్టృత్వం ప్రతీయతే, 'బహ్వీః ప్రజాస్సృజమానా'మితి స్రష్టృత్వమాత్రప్రతీతేః. అతోఽనేన మన్త్రేణ నాబ్రహ్మాత్మికా జాభిధీయతే ॥ 8 ॥

సిద్ధాన్తము- అట్లు చెప్పుట సరికాదు. పైశ్రుతియందలి 'అజా' అను శబ్దము 'న జాయతే ఇత్యజా = పుటుకలేనిది'అను వ్యుత్పత్తిచే పుటుకలేనిదని యింతమాత్రము తెల్పుచున్నది. ఆ శ్రుతియందీశబ్దము సాంఖ్యసిద్ధాన్త ప్రసిద్ధమును బ్రహ్మాత్మకముకానిదియునగు ప్రకృతిని తెల్పునదగుట కెట్టి విశేషమును నచట గన్పించదు. అదెట్లన, 'అర్వాగ్బిలశ్చమసపూర్ధ్వబుధ్నః' అను వాక్యమునందలి చమస శబ్దమువలన నేదోయొక భక్షణపాత్రమనెడి యర్థము వచ్చునేగాని, ఒక యజ్ఞమున ఉపయోగపడునట్టి విశేషమగు చమసపాత్రమనెడి యర్థముతెలియరాదు. ఏలనన, యౌగికశబ్దము లొక విశేషార్థమును తెల్పునట్లు నిశ్చయింపవలెనన్న అర్థప్రకరణాదులను బట్టియేతప్ప వేరొక విధమున నట్టి యర్థము నిచ్చువానినిగ వాటి నిశ్చయించుట యశక్యము. ఇచట 'యథేతం తచ్ఛిరః ఏష హ్యర్వాగ్బిలశ్చమసపూర్ధ్వబుధ్నః' అను వాక్యశేషమునుబట్టి చమసమనగా శిరస్సని నిశ్చితమగునట్లు ప్రకృతశ్రుతియందును అర్థప్రకరణాదులను బట్టియే ఈ అజ అనబడు పుటుకలేని వస్తువు యిట్టిదని నిశ్చయింపదగును. మరియు నిట 'అజా' అనగా సాంఖ్యసిద్ధాన్త ప్రసిద్ధమగు ప్రకృతియని తెల్పునట్టి అర్థప్రకరణాదులు కన్పించవు. మరియు నిది స్వతంత్రముగ సృజించునట్టిదిగ తెలియవచ్చుటలేదు. ఏలనన,'బహ్వీః ప్రజాస్సృజమానాం' అనుచోట నిది సృజించునదని మాత్రమే తెలియవచ్చు చున్నది. కావున నీ మంత్రమున అబ్రహ్మాత్మకమగు ప్రకృతి చెప్పబడుటలేదు.

బ్రహ్మాత్మకాజాగ్రహణ ఏవ విశేషహేతురస్తీత్యాహ --

అవ:-బ్రహ్మాత్మకమగు ప్రకృతియే ఇచట చెప్పబడుచున్నదని నిరూపించెడి విశేషహేతువు ఇచట గన్పడుచున్నదని తెల్పుటకై -

118. జ్యోతిరుపక్రమా తు తథా హ్యధీయత ఏకే. 1-4-9.

టీ:-(అజా = ఇట చెప్పబడిన ప్రకృతి) జ్యోతిరుపక్రమా తు = బ్రహ్మముకారణముగ కలది, ఏలననగా, తథా హి = అట్లేకదా, ఏకే = కొందరు, అధీయతే = పఠించుచున్నారు.

తా:-ఇచట చెప్పబడిన ప్రకృతి బ్రహ్మము కారణముగ కలది. అట్లేకదా! కొన్ని శాఖలవారు పఠించుచున్నారు.

తుశబ్దోఽవధారణార్థః; జ్యోతిరుపక్రమైవైషా జా జ్యోతిః - బ్రహ్మ 'తం దేవా జ్యోతిషాం జ్యోతిః', 'అథ యదతః పరో దివో జ్యోతిర్దీప్యత ' ఇత్యాదిశ్రుతిప్రసిద్ధేః. జ్యోతిరుపక్రమా -బ్రహ్మకారణికేత్యర్థః. తథా హ్యధీయత ఏకే - హీతి హేతౌ. యస్మాదస్యా అజాయా బ్రహ్మకారణకత్వమేకే శాఖినః తైత్తిరీయా అధీయతే. 'అణోరణీయాన్ మహతో మహీయానాత్మాగుహాయాం నిహితోఽస్య జన్తో'రితి హృదయగుహాయాముపాస్యత్వేన సన్నిహితం బ్రహ్మాభిధాయ 'సప్త ప్రాణాః ప్రభవన్తి తస్మాది'త్యాదినా సర్వేషాం లోకానాం బ్రహ్మాదీనాం చ తత ఉత్పత్తిమభిధాయ సర్వకారణీభూతా జా తత ఉత్పన్నాభిధీయతే. 'అజామేకాం లోహితశుక్లకృష్ణాం బహ్వీం ప్రజాం జనయన్తీం సరూపామ్। అజో హ్యేకో జుషమాణోఽనుశేతే జహాత్యేనాం భుక్తభోగామజోఽన్యః ॥' ఇతి. సర్వస్య తద్వ్యతిరిక్తస్య వస్తుజాతస్య తత ఉత్పత్త్యా తదాత్మకత్వోపదేశే ప్రక్రియమాణేఽభిధీయమానత్వాత్ ప్రాణసముద్రపర్వతాదివదేషా ప్యజా బహ్వీనాం సరూపాణాం ప్రజానాం స్రష్ట్రీ కర్మవశ్యేనాత్మనా భుజ్యమానా అన్యేన విదుషా త్మనా త్యజ్యమానా చ బ్రహ్మణ ఉత్పన్నా బ్రహ్మాత్మికా వగన్తవ్యేత్యర్థః. అతో వాక్యశేషాచ్చమసవిశేషవచ్ఛాఖాన్తరీయాదేతత్స్వరూపాత్ ప్రత్యభిజ్ఞాయమానార్థాద్వాక్యాన్నియమితా జా బ్రహ్మాత్మికేతి నిశ్చీయతే. ఇహాపి ప్రకరణోపక్రమే 'కింకారణం బ్రహ్మే'త్యారభ్య 'తే ధ్యానయోగాదనుగతా అపశ్యన్ దేవాత్మశక్తిం స్వగుణైర్నిరూఢామి'తి పరబ్రహ్మశక్తిరూపాయా అజాయా అవగతేః, ఉపరిష్టాచ్చ 'అస్మాన్మాయీ సృజతే విశ్వమేతత్తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః ', 'మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరమ్', 'యో (యోనిం యోని) యోనిర్యోనిమధితిష్ఠత్యేక' ఇతి చ తస్యా ఏవ ప్రతీతేః నాస్మిన్ మన్త్రే తన్త్రసిద్ధస్వతన్త్ర ప్రకృతిప్రతిపత్తిగన్ధః ॥ 9 ॥

ఇచట చెప్పబడిన 'అజా' అనునది జ్యోతిస్సుతో నారంభింపబడినది. జ్యోతిస్సనగా బ్రహ్మము. 'తం దేవా జ్యోతిషాం జ్యోతిః' అనియు, 'అథ యదతః పరో దివో జ్యోతిర్దీప్యతే'అనియు నిట్టి శ్రుతులందు జ్యోతిశ్శబ్దము బ్రహ్మమును తెల్పునదిగ ప్రసిద్ధినొందినది. సూత్రమున 'జ్యోతిరుపక్రమా' అనగా బ్రహ్మమే కారణముకాగలదియని యర్థము. 'యథా హ్యధీయత ఏకే'అనునదందులకు హేతువును తెల్పునది అదెట్లన, నిచట చెప్పబడిన అజ అనుదానిని బ్రహ్మాత్మకముగ కొందరనగా తైత్తిరీయులు చదువుచున్నారు. అదెట్లన, 'అణోరణీయాన్ మహతో మహీయానాత్మా గుహాయాం నిహితోఽస్య జన్తోః' అను వాక్యమున హృదయగుహయందు ఉపాసనమునకై సిద్ధముగ నుండు బ్రహ్మనుగూర్చి చెప్పి 'సప్తప్రాణాః ప్రభవన్తి తస్మాత్' అను వాక్యమున సకలలోకములును చతుర్ముఖాదులును ఆబ్రహ్మమునుండి పుట్టు చున్నారని చెప్పి ఆపై 'అజామేకాం లోహితశ్శుక్లవర్ణాం బహ్వీం ప్రజాం జనయన్తీం స్వరూపాం. అజో హ్యేకో జుషమాణోఽనుశేతే జహాత్యేనాం భుక్తభోగామజోఽన్యః' అను వాక్యమున సర్వకారణభూతమగు 'అజా' అనబడు ప్రకృతి అట్టి బ్రహ్మమునుండి పుట్టునదిగ చెప్పబడుచున్నది. స్వేతరసమస్తవస్తుసముదాయము బ్రహ్మమునుండి ఉత్పన్నమగుటచే అంతయును బ్రహ్మాత్మకమని ఉపదేశించు సందర్భమున చెప్పబడుటచే అనేకములును తనతో సమానరూపములునగు ప్రజలను సృజించునదియు కర్మవశ్యుడగు జీవునిచే ననుభవింపబడు నదియు జ్ఞానియగు వేరొకయాత్మచే త్యజింపబడినదియునగు ఆ అజ అనబడు ప్రకృతియును ప్రాణసముద్రపర్వతాదులవలెనే బ్రహ్మమునుండి ఉత్పన్నమైనదై బ్రహ్మాత్మకముగ తెలియ వలెను. కావున నీపై ఉదాహరణమున చమస మనగా నొక విశేషవస్తువుగ వాక్యాంతరమును బట్టి నిశ్చితమగునట్లు ప్రకృతమున నజ యనబడు ప్రకృతి బ్రహ్మాత్మకమని ఈ పైన జెప్పిన వాక్యాంతరమునుబట్టి నిశ్చితము. పైశ్రుతియందు మొదట 'కిం కారణం బ్రహ్మ' కారణ భూతమగు బ్రహ్మమెట్టిదనిజెప్పి ఆపై 'తే ధ్యానయోగానుగతా అపశ్యన్దేవాత్మశక్తిం సగుణైర్నిగూఢం' సగుణములచే నిరూపింపబడునట్టి ఈ యాత్మశక్తిని దేవతలు యోగముచే చూచిరని చెప్పియుండుటచే నజ యనబడునది పరబ్రహ్మముయొక్క శక్తిరూపముగ తెలియు చున్నది. తర్వాతనుగూడ 'అస్మాన్మాయీ సృజతే విశ్వమేత త్తస్మింశ్చాన్యో మాయయా సన్ని రుద్ధః. మాయాం తు ప్రకృతివిద్యాన్మాయినం తు మహేశ్వరం ॥' అనియు, 'యో యోనిర్యోనిమధితిష్ఠత్యేకః' అనియు

నిట్టి శ్రుతివాక్యములచే అజా యనబడునది పరబ్రహ్మముయొక్క శక్తిగ తెలియవచ్చుచున్నదిగాన ఇచట సాంఖ్యసిద్ధాంతప్రసిద్ధమును స్వతంత్రమునగు ప్రకృతియొక్క గంధమాత్రమైనను తెలియవచ్చుటలేదు.

కథం తర్హి జ్యోతిరుపక్రమాయా లోహితశుక్లకృష్ణరూపాయా అస్యాః ప్రకృతేరజాత్వమ్, అజాయా వా కథం జ్యోతిరుపక్రమాత్వమిత్యత్రాహ --

అవ:- బ్రహ్మమునుండి పుట్టి తెల్లగ, నెఱ్ఱగ, నల్లగనుండు నీ ప్రకృతి పుట్టుకలేనిదెట్లు కాగలదు? పుట్టుకలేనిది బ్రహ్మమునుండి పుట్టినదెట్లగును? అని శంకింపగా నందులకు సమాధానముగ-

119. కల్పనోపదేశాచ్చ మధ్వాదివదవిరోధః 1-4-10

టీ:- కల్పనోపదేశాచ్చ = సృష్టి ఉపదేశింపబడినందున, మధ్వాదివత్ = మధువిద్యాదులందు వలెనె, అవిరోధః = విరోధముండదు.

తా:- సృష్టిని ఉపదేశించియున్నందున మధువిద్యాదులందువలెనె విరోధముండదు.

ప్రసక్తాశఙ్కానివృత్త్యర్థశ్చశబ్దః. అస్యాః ప్రకృతేరజాత్వం జ్యోతిరుపక్రమాత్వం చ న విరుధ్యతే. కుతః? కల్పనోపదేశాత్. కల్పనం - క్లుప్తిః, సృష్టిః. జగత్సృష్ట్యుపదేశాదిత్యర్థః. యథా 'సూర్యాచన్ద్రమసౌ ధాతా యథాపూర్వమకల్పయది'తి కల్పనం సృష్టిః. అత్రాపి 'అస్మాన్ మాయీ సృజతే విశ్వమేత'దితి జగత్సృష్టిరుపదిశ్యతే. స్వేనావిభక్తాదస్మాత్సూక్ష్మావస్థాత్ కారణాత్ మాయీ సర్వేశ్వరః సర్వం జగత్సృజతీత్యర్థః. అనేన కల్పనోపదేశేనాస్యాః ప్రకృతేః కార్యకారణరూపేణావస్థాద్వయాన్వయోఽవగమ్యతే. సా హి ప్రలయవేలాయాం బ్రహ్మతాపన్నా అవిభక్తనామరూపా సూక్ష్మరూపేణావతిష్ఠతే. సృష్టివేలాయాం తూద్భూతసత్త్వాదిగుణా విభక్తనామరూపావ్యక్తాదిశబ్దవాచ్యా తేజోఽబన్నాదిరూపేణ చ పరిణతా లోహితశుక్లకృష్ణాకారా చావతిష్ఠతే. అతః కారణావస్థా జా కార్యావస్థా జ్యోతిరుపక్రమేతి న విరోధః. మధ్వాదివత్- యథేశ్వరేణాదిత్యస్య కారణావస్థాయామ్ ఏకస్యైవావస్థితస్య కార్యావస్థాయాం ఋగ్యజుస్సామాథర్వప్రతిపాద్యకర్మనిష్పాద్యరసాశ్రయతయా వస్వాదిదేవతాభోగ్యత్వాయ మధుత్వకల్పనముదయాస్తమయకల్పనం చ న విరుధ్యతే. తదుక్తం మధువిద్యాయామ్ -'అసౌ వా ఆదిత్యో దేవమధ్వి'త్యారభ్య, 'అథ తత ఊర్ధ్వ ఉదేత్యనైవోదేతా నాస్తమేతైకల ఏవ మధ్యే స్థాతే'త్యన్తేన. ఏకలః - ఏకస్వభావః. అతోఽనేన మన్త్రేణ బ్రహ్మాత్మికా జైవాభిధీయతే న కాపిలతన్త్రసిద్ధేతి సిద్ధమ్.

ఈ ప్రకృతి పుట్టుకలేనిది, బ్రహ్మమునుండి పుట్టినదియు, విరోధింపవు. ఏలనన, కల్పనముపదేశించి నందువలన. సూత్రముందలి కల్పనశబ్దమునకు సృష్టి అని అర్థము. అనగా, సృష్టిని ఉపదేశించియున్నందున నని ఫలితార్థము. ఉదా:- 'సూర్యాచంద్రమసౌ ధాతా యథాపూర్వమకల్పయత్' చతుర్ముఖబ్రహ్మము సూర్య చంద్రులును పూర్వమున్నట్లు సృజించెను, ఇత్యాదులకల్పనయనగా సృష్టి గ్రహింపబడుచున్నది. ప్రకృతమున 'అస్మాన్మాయీ సృజతే విశ్వమేతత్' ఈ ప్రకృతినుండి శక్తిమంతుడగు బ్రహ్మము జగత్తును సృజించుచున్నాడను చోట జగత్సృష్టి ఉపదేశింపబడుచున్నది. అనగా తననుండి వేరుగ నుండనిదియు, సూక్ష్మభూతమగు నీ కారణవస్తువునుండి శక్తిమంతుడగు సర్వేశ్వరుడీ సమస్తజగత్తును సృజించుచున్నాడని అర్థము. ఇట్లు సృష్టిని ఉపదేశించుటచే నీ ప్రకృతికార్యకారణరూపముచే రెండవస్థలు గలదిగ తెలియవచ్చుచున్నది. ఇది ప్రళయకాలమున బ్రహ్మమును బొంది నామరూపవిభాగము లేనిదై బహుసూక్ష్మమైనదిగ నుండును. సృష్టియందో సత్త్వాదిగుణములు ప్రకటితములై విభక్తనామరూపములు గలదియు, వ్యక్తిమొదలగు శబ్దములచే చెప్పబడునదియు, తేజస్సు పృథివి మొదలగునవిగ పరిణమించినదై ఎఱుపు, తెలుపు, నలుపు వర్ణములుగలదిగ నుండును. కావున నిది కారణావస్థలోనుండినపుడు అజా (పుట్టుకలేనిది) అనబడును. కార్యావస్థలో నిది బ్రహ్మసృష్టిగాన విరోధములేదు. అదెట్లనిన, మధ్వాదులవలెనె ప్రకృతమున నెరుగునది. అదెట్లన కారణావస్థయందొక్కడుగనే నుండునట్టి ఆదిత్యుడు కార్యావస్థయందు ఋగ్యజుస్సామాథర్వవేదప్రతిపాద్యమగు కర్మవలన కల్గజేయబడు

రసమునకాశ్రయమగుటచే వస్వాది దేవతలకు భోగ్యముగనుండుటకై నీశ్వరుడతనియందు మధుత్వకల్పనమునున్ను ఉదయాస్తమయకల్పనమునున్ను చేయుట విరుద్ధముగానట్లు, ప్రకృతమున నెఱుగునది. 'అసౌ వా ఆదిత్యో దేవమధు' (ఛా.3-1-1) ఈ ఆదిత్యుడు దేవతలకు మధువు అనువాక్యముమొదలు 'అథ తత ఊర్ధ్వ ఉదేత్య నైవోదేవతా నాస్తమేతైకల ఏవ మధ్యే స్థాతా' ఏకస్వభావుడగు నితడు ప్రళయకాలమున ప్రాణ్యనుగ్రహార్థములగు ఉదయాస్తమయములనుండి విముక్తుడై తర్వాత ఉదయింప (అస్తమింపబడు) అనువాక్యమువరకును నీ విషయము తెల్పబడినది. ఈ పైవాక్యమున 'ఏకలః' అనగా ఏకస్వభావుడని అర్థము. కావున నీ మంత్రమున బ్రహ్మాత్మకమగు ప్రకృతియే చెప్పబడుచున్నదిగాని సాంఖ్యసిద్ధాంతప్రసిద్ధమగు ప్రకృతి చెప్పబడుటలేదు.

అన్యే త్వస్మిన్ మన్త్రే తేజోఽబన్నలక్షణా జైకా భిధీయతఇతి బ్రువతే. తే ప్రష్టవ్యాః - కిం తేజోఽబన్నాన్యేవ తేజోఽబన్నాత్మికా జైకా ఉత తేజోఽబన్నరూపం బ్రహ్మైవ? కిం వా తేజోఽబన్నకారణభూతా కాచిదితి. ప్రథమే కల్పే తేజోఽబన్నానామనేకత్వాత్ 'అజామేకామి'తి విరుధ్యతే. న చ వాచ్యం తేజోఽబన్నానామనేకత్వేఽపి త్రివృత్కరణేనైకతాపత్తిరితి. త్రివృత్కరణేఽపి బహుత్వానపగమాత్. 'ఇమాస్తిస్రో దేవతాః', 'తాసాం త్రివృత మేకైకాం కరవాణీ'తి ప్రత్యేకం త్రివృత్కరణోపదేశాత్. ద్వితీయః కల్పో వికల్ప్యః. కిం తేజోఽబన్నరూపేణ వికృతం బ్రహ్మైవాజైకా, కిం వా స్వరూపేణావస్థితమవికృతమితి. ప్రథమః కల్పో బహుత్వానపాయాదేవ నిరస్తః. ద్వితీయేఽపి 'లోహితశుక్లకృష్ణామి'తి విరుధ్యతే. స్వరూపేణావస్థితం బ్రహ్మ తేజోఽబన్నలక్షణమితి వక్తుమపి న శక్యతే. తృతీయే కల్పేఽప్యజాశబ్దేన తేజోఽబన్నాని నిర్దిశ్య తైస్తత్కారణావస్థోపస్థాపనీయేత్యాస్థేయమ్. తతో వరమజాశబ్దేన తేజోఽబన్నకారణావస్థాయాః శ్రుతిసిద్ధాయా ఏవాభిధానమ్.

తేజోఽబన్నలక్షణమగు నొక అజ (పుట్టుకలేని వస్తువు) మాత్రము నిచట చెప్పబడుచున్నదని కొందరు తలచుచున్నారు. వారినొకటి అడుగవలసియున్నది. తేజోఽబన్నములే తేజోఽబన్నాత్మికముగ నొకటియగు 'అజ'యా? కాక యది తేజోఽబన్నరూపమగు బ్రహ్మమా? కాక తేజోఽబన్నములకు కారణభూతమగు నెద్దియో యొక్కటియా? మొదటి పక్షమయుక్తము. ఏలనన, తేజోఽబన్నములు మూడుగాన 'అజామేకామ్' అను శ్రుతియందొక్కటియని చెప్పియుండుట విరోధించును. తేజోఽబన్నములనేకములైనను, త్రివృత్కరణముచే నవి ఒక్కటి యగుచున్నవని చెప్పెదవేమో? అట్లు చెప్పతగదు. ఏలనన, త్రివృత్కరణముచేసినను, బహుత్వముపోదు. 'తాసాం త్రివృతం త్రివృత మేకైకాం కరవాణి' అన్న శ్రుతివాక్యము పృథివ్యప్తేజస్సులలో నొక్కొక్కటి మూడుమూడు భాగములు కలదిగ చేయబడుచున్నదని గదా తెల్పుచున్నది. రెండవపక్షము అయుక్తము. ఏలనన, ఇందొకటి అడుగవలసియున్నది. తేజోఽబన్నరూపముగ వికారమునొందిన బ్రహ్మమే అజయా? కాక స్వస్వరూపములో నుండినదై వికారమునొందని బ్రహ్మమే అజయా? ఇందు మొదటి పక్షమున బహుత్వము పొసగదుగాన నది అయుక్తము. రెండవపక్షమున 'లోహితశుక్లకృష్ణాం' అనునది విరోధించును. కావున స్వస్వరూపములోనున్న బ్రహ్మము తేజోఽబన్నలక్షణమైనదని చెప్పుట అశక్యము. మూడవపక్షమున అజా శబ్దముచే తేజోఽబన్నములను నిర్దేశించి ఆ తేజోఽబన్న శబ్దములు వాటి కారణావస్థను తెల్పుచున్నవని నిర్ణయింపవలసివచ్చును. అయితే అంతకంటెను అజాశబ్దము శ్రుతియందు తెల్పబడినట్లు తేజోఽబన్నముల కారణావస్థను తెల్పునదనుటయేమంచిది.

యత్పునరస్యాః ప్రకృతేరజాశబ్దేన ఛాగత్వపరికల్పనముపదిశ్యత ఇతి, తదప్యసఙ్గతమ్; నిష్ప్రయోజనత్వాత్. యథా 'ఆత్మానం రథినం విద్ధీ'త్యాదిషు బ్రహ్మప్రాప్త్యుపాయతాఖ్యాపనాయ శరీరాదిషు రథాదిరూపణం క్రియతే, యథా చాదిత్యే వస్వాదీనాం భోగ్యత్వఖ్యాపనాయ మధుత్వకల్పనం క్రియతే, తద్వదస్యాం ప్రకృతౌ ఛాగత్వపరికల్పనం క్వోపయుజ్యతే? న కేవలముపయోగాభావ ఏవ, విరోధశ్చ. కృత్స్నజగత్కారణభూతాయాః స్వస్మిన్ననాదికాలసంబద్ధానాం సర్వేషామేవ చేతనానాం నిఖిలసుఖదుఃఖోపభోగాపవర్గసాధనభూతాయా అచేతనాయా అత్యల్పప్రజాసర్గకరాగన్తుకసఙ్గమచేతనవిశేషైకరూపాత్యల్పప్రయోజనసాధనస్వపరిత్యాగాహేతుభూతస్వసమ్బన్ధిపరిత్యాగసమర్థచేతనవిశేషరూపచ్ఛాగస్వభావఖ్యాపనాయ తద్రూపత్వకల్పనం విరుద్ధమేవ. 'అజామేకాం', 'అజో హ్యేకః', 'అజోఽన్య' ఇత్యత్రాజశబ్దస్య విరూపార్థపరికల్పనం చ న శోభనమ్. సర్వత్ర ఛాగత్వం

పరికల్ప్యేత ఇతి చేత్, 'జహాత్యేనాం భుక్తభోగామజోఽన్య' ఇతి విదుష ఆత్యన్తికప్రకృతిపరిత్యాగం కుర్వతోఽనేన వా న్యేన వా పునరపి సమ్బన్ధయోగ్యచ్ఛాగత్వపరికల్పనమత్యన్తవిరుద్ధమ్ ॥ 10 ॥ (ఇతి చమసాధికరణమ్, 2.)

ఐనచో 'అజా'యనగా భాషయందు మేక యని అర్థముగాన నిచట ప్రకృతియందు మేక అను కల్పనను శ్రుతి ఉపదేశించుచున్నదనియును వీరు చెప్పుచున్నారు. అందుచే ప్రయోజనము లేదుగాన అదియును నసంగతము. 'ఆత్మానం రథినం విద్ధి' ఇత్యాదుల బ్రహ్మ ప్రాప్తికిగానగు నుపాయమును తెల్పుటకై శరీరాదులు కల్పింపబడుటయును, వస్వాదుల మనమున నొక భోగ్యవస్తువనెడి తలపును గల్గజేయుటకై ఆదిత్యుని మధువునుగా కల్పించుటయు నుపయోపడునట్లు ప్రకృతియందు మేక అనెడి కల్పనకుపయోగమేమున్నది? ఇట్లుపయోగము లేకపోవుట మాత్రముకాదు, విరోధమున్ను ప్రాప్తించును. అదెట్లన, ప్రకృతి అచేతనము. జగత్తునకంతకును కారణభూతమైనది. తనతో సంబంధించిన చేతనులగు జీవులందరియొక్కయు, సుఖదుఃఖములకు మోక్షమునకు హేతువైనది. మేక అన్ననో చేతనము కొన్నిజంతువులను మాత్రము కనునది. కొందరితో మాత్రము సంబంధము గలది. దీని ఉపయోగమున్ను బహుస్వల్పము. తనను వదలుటకు తాను కారణముకాక తనతో సంబంధించినవారిచే వదలతగినది. ఇట్లుండ ప్రకృతిని ఇట్టి మేకతో పోల్చుట పొసగదు. విరుద్ధమే. మరియు, 'అజామేకాం' అనియు 'అజో హ్యేకః' అనియు 'అజోఽన్యః'అనియు నిట్టిచోట్ల నొక్కొక్క తావునను 'అజ' శబ్దమునకు వేరువేరు అర్థముల చెప్పుటయును మంచిదికాదు. 'అజ శబ్దమును ప్రయోగించిన చోట్లనెల్లను మేకయనెడి కల్పన చేయబడుచున్నదన్నచో నిదియు నయుక్తము. ఏలనన, 'జహాత్యేనాం భుక్తభోగామజోఽన్యః' అను వాక్యము విద్వాంసుడు ప్రకృతితో సంబంధమును పూర్తిగ వదలుచున్నాడనిగదా తెల్పుచున్నది. ఇట్లుండ నిచట వీనితోగాని వేరొకనితోగాని సంబంధముకల్గదగు మేకను అజా శబ్దము తెల్పుట మిక్కిలి విరుద్ధము. (చమసాధికరణము ముగిసెను. 2.)

30. సంఖ్యోపసంగ్రహాధికరణమ్ 1-4-3

120. న సంఖ్యోపసంగ్రహాదపి నానాభావాదతిరేకాచ్చ. 1-4-11.

టీ:-సంఖ్యోపసంగ్రహాదపి = ఇరువదిఐదను సంఖ్య శ్రుతియందు కన్పడుచున్నను, న = ఇచట సాంఖ్యమత ప్రసిద్ధములగు తత్త్వములు చెప్పబడలేదు. ఏలనన, నానాభావాత్ = ఇవి వాని కంటె వేరైనవగుటచే అతిరేకాచ్చ = ఎక్కువ సంఖ్యగలవగుటచే.

తా:-'పంచ పంచ'ఇత్యాది శ్రుతివాక్యమునందలి పంచ పంచ అనుశబ్దముచే ఐదుఐదులు అను సంఖ్య ప్రతిపాదింపబడినను, ఇచట సాంఖ్యమత ప్రసిద్ధములగు తత్త్వములు ఉపదేశింపబడుటలేదు. ఏలనన, ఇందుపదేశింపబడినవి వాటికంటెను వేరైనవియును ఎక్కువ సంఖ్యగలవియు.

వాజసనేయినస్సమామనన్తి 'యస్మిన్ పఞ్చ పఞ్చజనా ఆకాశశ్చ ప్రతిష్ఠితః। తమేవ మన్య ఆత్మానం విద్వాన్బ్రహ్మామృతోఽమృతమ్ ॥' ఇతి. కిమయం మన్త్రః కాపిలతన్త్రసిద్ధతత్త్వప్రతిపాదనపరః? ఉత నేతి సన్దిహ్యతే. కిం యుక్తమ్? తన్త్రసిద్ధతత్త్వప్రతిపాదనపర ఇతి. కుతః? పఞ్చశబ్దవిశేషితాత్ పఞ్చజనశబ్దాత్ పఞ్చవింశతితత్త్వప్రతీతేః. ఏతదుక్తం భవతి - పఞ్చజనా ఇతి సమాసస్సమాహారవిషయః. పఞ్చానాం జనానాం సమూహాః పఞ్చజనాః, పఞ్చపూల్య ఇతివత్. పఞ్చజనా ఇతి లిఙ్గవ్యత్యయశ్ఛాన్దసః. తే చ సమూహాః కతీత్యపేక్షాయాం పఞ్చజనశబ్దవిశేషణేన ప్రథమేన పఞ్చశబ్దేన సమూహాః పఞ్చేతి ప్రతీయన్తే. యథా పఞ్చ పఞ్చపూల్య ఇతి. అతః పఞ్చ పఞ్చజనా ఇతి పఞ్చవింశతిపదార్థావగతౌ తే కతమ ఇత్యపేక్షాయాం మోక్షాధికారాన్ ముముక్షుభిః జ్ఞాతవ్యతయా స్మృతిప్రసిద్ధాః ప్రకృత్యాదయ ఏవ జ్ఞాయన్తే. 'మూలప్రకృతిరవికృతిర్మహదాద్యాః ప్రకృతివికృతయస్సప్త। షోడశకశ్చ వికారో న ప్రకృతిర్న వికృతిః పురుషః ॥' ఇతి హి కాపిలానాం ప్రసిద్ధిః. అతస్తన్త్రసిద్ధతత్త్వప్రతిపాదనపరః.

వాజసనేయులు 'యస్మిన్ పంచ పంచజనా ఆకాశశ్చ ప్రతిష్ఠితః తమేవం మన్య ఆత్మానం విద్వాన్ బ్రహ్మామృతోఽమృతం' (బృ.6-4-17) దేనియందు ప్రకాశస్వరూపుడగు పురుషునితోచేరి 25తత్త్వములు ప్రతిష్ఠితములై యున్నవో ఆ వ్యాపకశీలుడగు పురుషుని ఎవడు తెల్సికొనుచున్నాడో, వాడు అమృతుడై మోక్షమును బొందుచున్నాడని చదువుచున్నారు. ఇందొక సంశయము కల్గుచున్నది.

సంశయము - ఈ మంత్రము సాంఖ్యమత ప్రసిద్ధములగు తత్త్వములను ప్రతిపాదించు నదియా? కాదా?

పూర్వపక్షము-పైశ్రుతివాక్యము సాంఖ్యమత ప్రసిద్ధములగు తత్త్వములను ప్రతిపాదించునదనదగును. ఏలనన, ఇచట పంచ శబ్దముచే విశేషింపబడిన పంచజనశబ్దమునుండి (ఐదైదులు ఇరువదిఐదు) అని చెప్పియుండుటచే 25తత్త్వములు తెలియవచ్చుచున్నవి. అదెట్లనిన, 'పంచజనాః' అను పదము సమాహార సమాసముగలది. అనగా సముదాయమును తెల్పునది. 'పంచానాం జనానాం సమూహాః = పంచజనాః' అని విగ్రహవాక్యము. పంచపూల్యాః ఐదుకుప్పలు అన్నట్లు ఇదియు ఐదింటి సమూహమును తెల్పును. పంచజనాః అనుపదము (నపుంసకలింగమ్మున ప్రయోగింపబడక) పుంలింగమున ప్రయోగింపబడుట ఛాందసము. అట్టి సమూహములెన్నియనెడి వివక్షరాగా, పంచ పంచజనాః అనుచోటనుండు మొదటి పంచ శబ్దము రెండవపంచశబ్దమునకు విశేషణమై అవి ఐదని తెల్పుచున్నది. ఐదుగలఐదుకుప్పలు అన్నట్లు ఎరుగునది. కావున 'పంచ పంచజనాః' అనువాక్యమువలన ఇరువదిఐదు పదార్థములు తెలియవచ్చుచుండగా నవి ఏవి యనెడి వివక్షరాగా ఇది మోక్ష ప్రకరణమగుటచే నిచట ముముక్షువులచే తెలియవలసినవిగ సాంఖ్యస్మృతి ప్రసిద్ధములగు ప్రకృతి మొదలగునవియే ఉపదేశింపబడినట్లు తెలియవచ్చుచున్నది. 'మూలప్రకృతిరవికృతి ర్మహదాద్యాః ప్రకృతివికృతయ స్సప్త షోడశకశ్చ వికారో న ప్రకృతిర్న వికృతిః పురుషః' దేనియొక్కవికారము కానిదియగు మూలప్రకృతియు ప్రకృతులును వికృతులును నగు మహదాదులు అనగా మహత్తత్త్వము = అంతఃకరణము-బుద్ధి అహంకారము పంచసూక్ష్మతన్మాత్రలు ఇవి ఏడును వికారభూతములు మాత్రమగునవి పదునారు అనగా పంచస్థూలతన్మాత్రలును, పంచజ్ఞానేంద్రియములు, పంచకర్మేంద్రియములు, మనస్సు అనునవి పదునారును ప్రకృతియు వికృతియు కానివాడగు పురుషుడును అనునవిగదా సాంఖ్యస్మృతియందు (ముముక్షువులకు తెలియవలసినవిగ)ప్రసిద్ధములు. కావున పైశ్రుతివాక్యము సాంఖ్యసిద్ధాన్తప్రసిద్ధములగు తత్త్వములను ప్రతిపాదించునదనిన,

ఇతి ప్రాప్తే ప్రచక్ష్మహే - న సఙ్ఖ్యోపసఙ్గ్రహాదపీతి. 'పఞ్చ పఞ్చజనా' ఇతి పఞ్చవింశతిసఙ్ఖ్యోపసఙ్గ్రహాదపి న తన్త్రసిద్ధతత్త్వప్రతీతిః. కుతః? నానాభావాత్. ఏషాం పఞ్చసఙ్ఖ్యావిశేషితానాం పఞ్చజనానాం తన్త్రసిద్ధేభ్యస్తత్త్వేభ్యః పృథగ్భావాత్. 'యస్మిన్ పఞ్చ పఞ్చజనా ఆకాశశ్చ ప్రతిష్ఠిత' ఇత్యేతేషాం యచ్ఛబ్దనిర్దిష్టబ్రహ్మాశ్రయతయా బ్రహ్మాత్మకత్వం హి ప్రతీయతే. 'తమేవమన్య ఆత్మానం విద్వాన్ బ్రహ్మామృతోఽమృత'మిత్యత్ర తమితి పరామర్శేన యచ్ఛబ్దనిర్దిష్టం బ్రహ్మేత్యవగమ్యతే. అతస్తేభ్యః పృథగ్భూతాః పఞ్చజనా ఇతి న తన్త్రసిద్ధా ఏతే. అతిరేకాచ్చ - తన్త్రసిద్ధేభ్యస్తత్త్వేభ్యోఽత్ర తత్త్వాతిరేకోఽపి భవతి। యచ్ఛబ్దనిర్దిష్ట ఆత్మా ఆకాశశ్చాత్రాతిరిచ్యేతే। అతః 'తం షడ్వింశకమిత్యాహుస్సప్తవింశమథాపర' ఇతి శ్రుతిప్రసిద్ధసర్వతత్త్వాశ్రయ భూతస్సర్వేశ్వరః పరమపురుషోఽత్రాభిధీయతే. 'న సఙ్ఖ్యోపసఙ్గ్రహాదపీ'త్యపిశబ్దస్య 'పఞ్చ పఞ్చజనా' ఇత్యత్ర పఞ్చ వింశతితత్త్వప్రతిపత్తిరేవ న సంభవతీత్యభిప్రాయః. కథమ్? పఞ్చభిరారబ్ధసమూహపఞ్చకాసంభవాత్. న హి తన్త్రసిద్ధతత్త్వేషు పఞ్చసు పఞ్చస్వనుగతం తత్సఙ్ఖ్యానివేశనిమిత్తం జాత్యాద్యస్తి. న చ వాచ్యం పఞ్చ కర్మేన్ద్రియాణి, పఞ్చ జ్ఞానేన్ద్రియాణి, పఞ్చ మహాభూతాని, పఞ్చ తన్మాత్రాణ్యవశిష్టాని పఞ్చేత్యవాన్తరసఙ్ఖ్యానివేశనిమిత్తమస్త్యేవేతి. ఆకాశస్య పృథఙ్నిర్దేశేన పఞ్చభిరారబ్ధ మహాభూతసమూహాసిద్ధేః. అతః 'పఞ్చజనా' ఇత్యయం సమాసో న సమాహారవిషయః. అయం తు 'దిక్సఙ్ఖ్యే సఙ్జ్ఞాయా'మితి సఙ్జ్ఞావిషయః. అన్యథా పఞ్చజనా ఇతి లిఙ్గవ్యత్యయశ్చ. పఞ్చజనా నామ కేచిత్ సన్తి. తే చ పఞ్చసఙ్ఖ్యయా విశేష్యన్తే 'పఞ్చ పఞ్చజనా' ఇతి, సప్త సప్తర్షయ ఇతివత్ ॥ 11 ॥

సిద్ధాన్తము -'పంచ పంచజనాః' అనువాక్యమున ఇరువదిఐదను సంఖ్య చెప్పబడినట్లంగీకరించినను అచట సాంఖ్యసిద్ధాన్త ప్రసిద్ధములగు తత్త్వములు చెప్పబడినట్లు తెలియవచ్చు చుండలేదు. ఏలనన, ఇచట ఐదైదులుగ పేర్కొనబడిన జనములు సాంఖ్యతంత్ర ప్రసిద్ధములగు వానికంటెను వేరైనవిగ తెలియవచ్చుచున్నవి. అదెట్లన, నివి 'యస్మిన్ పఞ్చ పఞ్చజనా ఆకాశశ్చ ప్రతిష్ఠితః' ఏ పరబ్రహ్మమున ఐదైదులగు జనములున్ను ఆకాశమున్ను నెలకొనియున్నవో అనువాక్యమున 'యస్మిన్' అను యచ్ఛబ్దముచే తెల్పబడిన పరబ్రహ్మము నాశ్రయించిన దగుటచే బ్రహ్మాత్మకములుగ తెలియ వచ్చుచున్నవి. అచట యచ్ఛబ్దముచే తెల్పబడినదానినే 'తమేవం మన్య ఆత్మానం విద్వాన్బ్రహ్మామృతో మృతం' అనుచోట తం అనుతచ్ఛబ్దముచే పరామర్శించుటనుబట్టి పూర్వము యచ్ఛబ్దముచే తెల్పబడిన పఞ్చజనము లనునవి సాంఖ్యతంత్ర ప్రసిద్ధములగు తత్త్వములుగావు. మరియు నిట ప్రతిపాదింపబడినవి ఇరువదిఐదుకంటెను నెక్కువైనవిగ తెలియుచున్నవి. ఏలనన, యచ్ఛబ్దముచే తెల్పబడిన బ్రహ్మమున్ను ఆకాశమున్ను ఎక్కువగాన, 'తం షడ్వింశకమిత్యాహుః సప్తవింశమథాపరే'పరమాత్మను ' ఇరువది యారవ వానినిగ కొందరును ఇరువదిఏడవవానినిగ మరికొందరును చెప్పుచున్నారను శాస్త్రవాక్యమున ప్రసిద్ధములగు సమస్తతత్త్వములకును ఆశ్రయభూతుడును సర్వేశ్వరుడునగు పరమపురుషుడే యిచట తెల్పబడు చున్నాడు. సూత్రమునందలి 'అపి' శబ్దమువలన 'పఞ్చ పఞ్చజనా' అనుచోట ఇరువదియైదుతత్త్వములు తెలియవచ్చుటచే అనుభవమ ను నభిప్రాయము సూచితము. అదెట్లనిన, వారిమతముగ ఐదింటిచే కల్గజేయబడిన ఐదైదులుగల సమూహములే యుండుట అసంభవముగదా! వారి మతమున, ఐదింటిచే కల్గజేయబడిన ఐదైదులుగల ఒకజాతి మొదలగునదిలేదు. ఒకవేళ వారిమతమున పఞ్చ కర్మేంద్రియములు, పఞ్చ జ్ఞానేంద్రియములు, పఞ్చ మహాభూతములు, పఞ్చ తన్మాత్రలు తక్కినవి ఐదును గలవుగాన నట్టి అవాంతరసంఖ్య యుండుటకు నిమిత్తముగలదన్నచో, నదయుక్తము. ఆకాశము వేరుగ చెప్పబడినందున ఐదిటిచే కల్గజేయబడిన సమూహమొక్కటి యున్నట్లు సిద్ధింపదు. కావున 'పఞ్చ పఞ్చజనాః' అనుచోటనుండునది సమాహార సమాసము గాదు. ఐనచో నిది 'దిక్సంఖ్యే సంజ్ఞాయాం' అను వ్యాకరణసూత్రప్రకారము సంజ్ఞనుబట్టి వచ్చినది. అట్లు కాకున్న అనగా సమాహారసమాసమగుచో, 'పఞ్చ పఞ్చజనాః' అనుచోట లింగము భేదించును. కావున పంచజనము లనబడునవి కొన్నిగలవు. అవి ఐదనిమాత్రమే యిచట చెప్పబడుచున్నది. 'సప్త సప్తర్షయః' అని చెప్పినట్లే యిచటను నెఱుగునది.

కే పునస్తే పఞ్చజనా ఇత్యత ఆహ --

అవ:-పంచజనములనబడునవి యేవి? యనగా,

121. ప్రాణాదయో వాక్యశేషాత్.1-4-12.

టీ:-వాక్యశేషాత్ = ఉత్తరవాక్యమునుబట్టి, ప్రాణాదయః = పంచజనములనగా ప్రాణాదులని తెలియుచున్నవి.

తా - ఉత్తరవాక్యమునుబట్టి పంచజనములనగా ప్రాణాదులని తెలియుచున్నది.

'ప్రాణస్య ప్రాణముత చక్షుషశ్చక్షుః శ్రోత్రస్య శ్రోత్రమన్నస్యాన్నం మనసో యే మనో విదురి'తి వాక్యశేషాద్బ్రహ్మాశ్రయాః ప్రాణాదయ ఏవ పఞ్చ పఞ్చజనా ఇతి విజ్ఞాయన్తే ॥ 12 ॥

'ప్రాణస్య ప్రాణముత చక్షుషశ్చక్షుః శ్రోత్రస్య శ్రోత్రమన్నాస్యాన్నం మనసో మనో యే విదుః' ప్రాణమునకు ప్రాణమువంటివాడును, చక్షుస్సునకు చక్షుస్సువంటివాడును, శ్రోత్రమునకు శ్రోత్రము వంటివాడును, అన్నమున కన్నమువంటివాడును, మనస్సునకు మనస్సువంటివాడునునగు వానిని యెవరు తెల్సికొనుచున్నారో, అను ఉత్తరవాక్యమువలన పంచ పంచజనులు నవి ప్రాణాదులుగా తెలియవచ్చుచున్నవి.

అథ స్యాత్ - కాణ్వానాం మాధ్యన్దినానాం చ 'యస్మిన్ పఞ్చ పఞ్చజనా' ఇత్యయం మన్త్రస్సమానః. 'ప్రాణస్య ప్రాణ'మిత్యాదివాక్యశేషే కాణ్వానామన్నస్య పాఠో న విద్యతే. తేషాం పఞ్చ పఞ్చజనాః ప్రాణాదయ ఇతి న శక్యం వక్తుమితి. అత్రోత్తరమ్ --

అవ:-ఐనచో, కాణ్వశాఖయందును మాధ్యందినుల శాఖయందును 'యస్మిన్ పఞ్చ పఞ్చ జనాః' అను పాఠము సమానమేయైనను, 'ప్రాణస్య ప్రాణం' ఇత్యాది వాక్యశేషమున కాణ్వశాఖయందు అన్నము పఠింపబడుచుండలేదే? ఇట్లుండ, పఞ్చ పఞ్చజనులనునవి ప్రాణాదులని నిశ్చయించుట అశక్యమని శంకింపగా, నందులకు సమాధానముగ-

122. జ్యోతిషైకేషామసత్యన్నే. 1-4-13.

టీ:-ఏకేషాం = కాణ్వశాఖీయుల పాఠమున, అసత్యన్నే = అన్నము చెప్పబడకున్నను, జ్యోతిషా = జ్యోతిస్సుచే (ప్రాణాదులు తెలియబడుచున్నవి)

తా:-కాణ్వశాఖయందు అన్నము జెప్పబడకపోయినను నచట జెప్పబడిన జ్యోతిస్సునుబట్టి పంచజనములనగా ప్రాణాదులని తెలియుచున్నది.

ఏకేషామ్ - కాణ్వానాం పాఠే అసత్యన్నే జ్యోతిషా పఞ్చజనా ఇన్ద్రియాణీతి జ్ఞాయన్తే. తేషాం వాక్యశేషః ప్రదర్శనార్థః. ఏతదుక్తం భవతి - యస్మిన్ పఞ్చ పఞ్చజనా' ఇత్యస్మాత్ పూర్వస్మిన్ మన్త్రే 'తం దేవా జ్యోతిషాం జ్యోతిరాయుర్హోపాసతేఽమృత' మితి జ్యోతిషాం జ్యోతిష్ట్వేన బ్రహ్మణ్యభిధీయమానే బ్రహ్మాధీనస్వకార్యాణి కానిచిజ్జ్యోతీంషి ప్రతిపన్నాని. తాని చ విషయాణాం ప్రకాశకానీన్ద్రియాణి 'యస్మిన్ పఞ్చ పఞ్చజనా' ఇత్యనిర్ధారితవిశేషనిర్దేశేనావగమ్యన్త ఇతి. 'ప్రాణస్యే'తి ప్రాణశబ్దేన స్పర్శనేన్ద్రియం గృహ్యతే. వాయుసమ్బన్ధిత్వాత్ స్పర్శనేన్ద్రియస్య. ముఖ్యప్రాణస్య జ్యోతిశ్శబ్దేన ప్రదర్శనాయోగాత్. చక్షుష ఇతి చక్షురిన్ద్రియమ్. శ్రోత్రస్యేతి శ్రోత్రేన్ద్రియమ్. అన్నస్యేతి ఘ్రాణరసనయోస్తన్త్రేణోపాదానమ్. అన్నశబ్దోదితపృథివీసమ్బన్ధిత్వా ద్ఘ్రాణేన్ద్రియమనేన గృహ్యతే. అద్యతే అనేనేత్యన్నమితి. రసనేన్ద్రియమపి గృహ్యతే. మనస ఇతి మనః. ఘ్రాణరసనయోః తన్త్రేణోపాదానమితి పఞ్చత్వమప్యవిరుద్ధమ్. ప్రకాశకాని మనఃపర్యన్తానీన్ద్రియాణి పఞ్చజనశబ్దనిర్దిష్టాని. తదవిరోధాయ ఘ్రాణరసనయోః తన్త్రేణోపాదానమ్. తదేవమ్ 'యస్మిన్ పఞ్చ పఞ్చజనా ఆకాశశ్చ ప్రతిష్ఠిత' ఇతి పఞ్చజనశబ్దనిర్దిష్టానీన్ద్రియాణి ఆకాశశబ్దప్రదర్శితాని మహాభూతాని చ బ్రహ్మణి ప్రతిష్ఠితానీతి సర్వతత్త్వానాం బ్రహ్మాశ్రయత్వప్రతిపాదనాన్న తన్త్రసిద్ధపఞ్చవింశతితత్త్వప్రసఙ్గః. అతస్సర్వత్ర వేదాన్తే సఙ్ఖ్యోపసఙ్గ్రహే తదభావే వా న కాపిలతన్త్రసిద్ధతత్త్వప్రతీతిరితి సిద్ధమ్ ॥ 13 ॥ (ఇతి సఙ్ఖ్యోపసఙ్గ్రహాధికరణమ్, 3.)

కాణ్వశాఖీయుల పాఠమున అన్నము జెప్పబడకపోయినను, జ్యోతిస్సునుబట్టి పంచజనములనగా ఇంద్రియములని తెలియుచున్నది. వారి పాఠమునందలి వాక్యశేషము నిచట నుదహరించినది నిదర్శనార్థమని యెఱుగునది. అదెట్లన, 'యస్మిన్ పఞ్చ పఞ్చజనాః' ఇత్యాది వాక్యమునకును ముందుండు 'తం దేవా జ్యోతిషాం జ్యోతిరాయుర్హోపాసతే మృతో మృతః' అను వాక్యమున జ్యోతిస్సులకును జ్యోతిస్సుగాను బ్రహ్మము పేర్కొనబడుటచే బ్రహ్మముయొక్క సంకల్పమున కధీనముగ తమ కార్యముల నొనర్చునవియగు కొన్నిజ్యోతిస్సులున్నట్లు తెలియుచున్నది. ఐనచో 'పఞ్చ పఞ్చజనాః' అను వాక్యమున పఞ్చ జనములనగా నవేవియో స్పష్టముగ జెప్పకపోవుటచే నివియే విషయముల ప్రకాశింపజేయునట్టి యింద్రియములని తెలియుచున్నది. ఈపై వాక్యమున 'ప్రాణస్య' అను పదముచే స్పర్శనేంద్రియము తెల్పబడుచున్నది. ఏలనన, స్పర్శనేంద్రియము వాయువుతో సంబంధించినది. [స్పర్శనేంద్రియము వాయువునందు లీనమగుటచే వాయువుతో సంబంధించినది] మరియు జ్యోతిశ్శబ్దము ముఖ్యప్రాణమును తెల్పుట యసంభవము. [ప్రాణమనగా ప్రాణవాయువనియు ముఖ్యప్రాణమనియు నర్థముగలదు. ఇచట ప్రాణశబ్దము ముఖ్యప్రాణ పరముగా గొనకపోవుటకు కారణమేమనగా 'జ్యోతిషాం జ్యోతిః' అనుచోట 'జ్యోతిషాం' అను జ్యోతిశ్శబ్దము ముఖ్యప్రాణమును తెల్పజాలదు.]

చక్షుషః అనుచోట చక్షుస్సనగా నేత్రేంద్రియము. 'శ్రోత్రస్య' అనుచోట శ్రోత్రమనగా శ్రవణేంద్రియము. 'అన్నస్య' అనుచోట అన్నశబ్దము ఘ్రాణేంద్రియమును రసనేంద్రియమునున్ను తెల్పును.

అదెట్లన్న, అన్నమనగా పృథివి. ఘ్రాణేంద్రియము పృథివితో సంబంధించినదిగాన, నిచట పృథివీవాచకమగు అన్నశబ్దము ఘ్రాణేంద్రియమును తెల్పును. 'అద్యతేఽనేనేతి అన్నం' దీనిచే అన్నము రుచిచూడ బడుచున్నది. అను వ్యుత్పత్తినిబట్టి అన్నశబ్దము రసనేంద్రియమును తెల్పును. 'మనసః' అనగా మనస్సు. ఇచట అన్నశబ్దము ఘ్రాణేంద్రియమును రసనేంద్రియమునున్ను తెల్పునదిగాను గ్రహింపబడుటచే పంచసంఖ్యయును విరుద్ధముగాదు. కావున విషయములను తెల్పునవియును, మనస్సుపర్యంతములునగు ఇంద్రియములు ఇచట పఞ్చజనశబ్దముచే తెల్పబడుచున్నవి. అట్టి సంఖ్యకు విరోధము లేకుండుటకై నిచట అన్నశబ్దము ఘ్రాణ రసనేంద్రియములను రెంటిని తెల్పునదిగ తంత్రముగ గ్రహింపబడినది. కావున నిట్లు 'యస్మిన్ పఞ్చ పఞ్చజనా ఆకాశశ్చ ప్రతిష్ఠితః' అను వాక్యమున పఞ్చజన శబ్దముచే తెల్పబడిన ఇంద్రియములును, ఆకాశశబ్దముచే నిర్దేశింపబడిన మహాభూతములును బ్రహ్మమున నెలకొనియున్నవని తెలియుచున్నది. కావున నీ పైవాక్యమున సర్వతత్త్వములు బ్రహ్మము నాశ్రయించియుండునవని ప్రతిపాదించుటచే నిచట సాంఖ్యసిద్ధాన్త ప్రసిద్ధములగు తత్త్వముల ప్రసక్తియే లేదు. కావున ఉపనిషత్తులలో నన్నిచోట్లను సంఖ్య చేర్చబడినను, చేర్చబడకున్నను సాంఖ్యమత ప్రసిద్ధములగు తత్త్వములు తెల్పబడుచుండలేదని సిద్ధమగుచున్నది. (సఙ్ఖ్యోపసఙ్గ్రహాధికరణము ముగిసెను. 3.)

31. కారణత్వాధికరణమ్ 1-4-4.

123. కారణత్వేన చాకాశాదిషు యథావ్యపదిష్టోక్తేః. 1-4-14.

టీ:-ఆకాశాదిషు = ఆకాశాదుల విషయమున, (కారణత్వేన = కారణముగాను,) యథావ్యపదిష్టోక్తేః = బ్రహ్మము పూర్వము చెప్పబడినట్టిదిగనే చెప్పబడినందున,

తా:-ఆకాశాదులవిషయమై కారణముగా జెప్పబడిన బ్రహ్మము పూర్వము చెప్పబడినట్టిదిగనే చెప్పబడినందున అంతటను బ్రహ్మమే జగత్కారణము.

పునః ప్రధానకారణవాదీ ప్రత్యవతిష్ఠతే - న వేదాన్తేష్వేకస్మాత్ సృష్టిరామ్నాయత ఇతి జగతో బ్రహ్మైకకారణత్వం న యుజ్యతే వక్తుమ్. తథా హి - 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' ఇతి సత్పూర్వికా సృష్టిరామ్నాయతే. 'అసద్వా ఇదమగ్ర ఆసీ'దిత్య సత్పూర్వికా చ. అన్యత్ర 'అసదేవేదమగ్ర ఆసీత్తత్ సదాసీత్ తత్సమభవ'దితి చ. అతో వేదాన్తేషు స్రష్టురవ్యవస్థితేః జగతో బ్రహ్మైకకారణత్వం న నిశ్చేతుం శక్యమ్. ప్రత్యుత ప్రధానకారణత్వమేవ నిశ్చేతుం శక్యతే. 'తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీత్' ఇత్యవ్యాకృతే ప్రధానే జగతః ప్రలయమభిధాయ 'తన్నామరూపాభ్యామేవ వ్యాక్రియతే'ఇత్యవ్యాకృతాదేవ జగతస్సృష్టిశ్చాభిధీయతే. అవ్యాకృతం హ్యవ్యక్తమ్ - నామరూపాభ్యాం న వ్యాక్రియతే, న వ్యజ్యత ఇత్యర్థః. అవ్యక్తం ప్రధానమేవ. అస్య చ స్వరూపనిత్యత్వేన పరిణామాశ్రయత్వేన చ జగత్కారణవాది వాక్యగతౌ సదసచ్ఛబ్దౌ బ్రహ్మజీవాస్మిన్న విరోత్స్యేతే. ఏవమవ్యాకృతకారణత్వే నిశ్చితే సతీక్షణాదయః కారణగతాః సృష్ట్యున్ముఖ్యాభిప్రాయేణ యోజయితవ్యాః. బ్రహ్మాత్మశబ్దావపి బృహత్త్వవ్యాపిత్వాభ్యాం ప్రధాన ఏవ వర్తేతే. అతః స్మృతిన్యాయప్రసిద్ధం ప్రధానమేవ జగత్కారణం వేదాన్తవాక్యైః ప్రతిపాద్యతే.

పూర్వపక్షము- మరల సాంఖ్యుడిట్లు వాదించుచున్నాడు. ఉపనిషత్తులందొక్కదానినుండియే సృష్టి గల్గుచున్నట్లు చెప్పియుండనందున, జగత్తునకు బ్రహ్మమొక్కటియే కారణమనుట యుక్తము గాదు. అదెట్లనిన, 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' ముందిది సత్తుగనే ఉండెను, అను శ్రుతివాక్యము సత్తనబడు దానినుండి సృష్టిగల్గుచున్నట్లు తెల్పుచున్నది. 'అసదేవేదమగ్ర ఆసీత్' మొదట యిది అసత్తుగనే యుండెనను శ్రుతివాక్యము అసత్తునుండి సృష్టిగల్గుచున్నదనియు తెల్పుచున్నది. వేరొకచోట 'అసదేవేదమగ్ర ఆసీత్తత్సదాసీత్తత్సమభవత్' ముందిది

అసత్తుగనే యుండి అది సత్తయి సృజించెను, అనియు చెప్పబడెను. కావున సృజించిన దిట్టిదనెడి నిశ్చయము ఉపనిషత్తులయందు లేనందున జగత్కారణము బ్రహ్మమేయని నిశ్చయించుట యశక్యము. ఐనచో ప్రకృతియే దీనికి కారణమని నిశ్చయించుట శక్యము. ఏలనన, 'తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీత్' అను వాక్యమున అవ్యాకృతమగు (అస్పష్టమగు) ప్రకృతియందు జగత్తుయొక్క ప్రళయమును జెప్పి, 'తన్నామరూపాభ్యాం వ్యాక్రియత' అది నామరూపములతో స్పష్టపడెనను వాక్యమున నట్టి యవ్యాకృతమగు దాని నుండి జగత్తు గల్గుచున్నట్లు జెప్పబడుచున్నది. అవ్యాకృతమనగా నవ్యక్తము. నామరూపములతో స్పష్టము గానిదని అవ్యక్త శబ్దమున కర్థము. ఆ అవ్యక్తము ప్రకృతియే. దీని స్వరూపము నిత్యమగుటనుబట్టి మార్పుబొందునదగుటను బట్టియు, జగత్కారణ ప్రతిపాదక వాక్యములందుండు సచ్ఛబ్దా సచ్ఛబ్దములు బ్రహ్మమును తెల్పువిషయమువలెనే దీనిని తెల్పు విషయమునను విరోధింపవు. ఇట్లవ్యాకృతమే (అవ్యక్తమే) జగత్కారణమని నిశ్చయముకాగా, కారణవస్తువుతో సంబంధించినవిగ చెప్పబడిన ఈక్షణాదులు సృష్ట్యాన్ముఖ్యమును తెల్పుటయందభిప్రాయము గలవియని యెఱుగునది. అట్టి వాక్యములందుండు 'బ్రహ్మ' 'ఆత్మ' శబ్దములు క్రమముగ బృహత్త్వమును వ్యాపిత్వమును తెల్పునవగుటచేనవి ప్రకృతినే తెల్పునవి. కావున నిట్లు సాంఖ్యస్మృతి ప్రతిపాదితమును న్యాయసిద్ధమునునగు ప్రకృతియే జగత్కారణముగ నుపనిషత్తులయందు ప్రతిపాదింపబడుచున్నది.

ఇతి ప్రాప్తే ప్రచక్ష్మహే - కారణత్వేన చాకాశాదిషు యథావ్యపదిష్టోక్తేః. చశబ్దస్తుశబ్దార్థే. సర్వజ్ఞాత్ సర్వేశ్వరాత్ సత్యసఙ్కల్పాన్నిరస్తనిఖిలదోషగన్ధాత్ పరస్మాద్బ్రహ్మణ ఏవ జగదుత్పద్యత ఇతి నిశ్చేతుం శక్యతే. కుతః? ఆకాశాదిషు కారణత్వేన యథావ్యపదిష్టస్యోక్తేః. సర్వజ్ఞత్వాదివిశిష్టత్వేన 'జన్మాద్యస్య యత' ఇత్యేవమాదిషు ప్రతిపాదితం బ్రహ్మ యథావ్యపదిష్టమిత్యుచ్యతే, తస్యైకస్యైవాకాశాదిషు కారణత్వేనోక్తేః. 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః', 'తత్తేజోஉసృజత' ఇత్యాదిషు సర్వజ్ఞం బ్రహ్మైవ కారణత్వేనోచ్యతే. తథా హి 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ', 'సోஉశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా' ఇతి ప్రకృతం విపశ్చిదేవ బ్రహ్మ 'తస్మాద్వా ఏతస్మాది'తి పరామృశ్యతే । తథా 'తదైక్షత బహు స్యా'మితి నిర్దిష్టం సర్వజ్ఞం బ్రహ్మైవ 'తత్తేజోஉసృజతే'తి పరామృశ్యతే. ఏవం సర్వత్ర సృష్టివాక్యేషు ద్రష్టవ్యమ్. అతో బ్రహ్మైకకారణం జగదితి నిశ్చీయతే || 14 ||

సిద్ధాన్తము- ఇట్లు పూర్వపక్షమురాగా, సమాధానము- సర్వజ్ఞుడును, సర్వేశ్వరుడును, సత్యసంకల్పుడును, నిరస్తనిఖిలదోషుడునగు పరబ్రహ్మనుండియే జగత్తు ఉత్పన్నమగుచున్నదని నిశ్చయము. ఏలనన, అట్లు గన్పింపబడినదియేగదా ఆకాశాదుల విషయమున గారణముగ చెప్పబడినది. అట్లు గన్పింపబడినది యనగా సర్వజ్ఞత్వాది గుణవిశిష్టముగ గన్పింపబడినదని యర్థము. సూత్రమునందలి యథావ్యపదిష్టం - అట్లు గన్పింపబడిన, అనుపదము 'జన్మాద్యస్య యతః' (బ్రసూ.1-1-2) ఇత్యాది సూత్రములచే ప్రతిపాదింపబడిన బ్రహ్మమనెడి యర్థము గలది. అట్టి బ్రహ్మమొక్కటియేగదా ఆకాశాదుల విషయమున కారణముగను శాస్త్రమున చెప్పబడుచున్నది. అదెట్లనిన, 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః' (తై.ఆ.1-2) ఈ ఆత్మనుండి ఆకాశము గల్గినది అనియు, 'తత్తేజోஉసృజత' (ఛా.6-2-3) ఆ బ్రహ్మము తేజస్సును సృజించెను అనియు, నిట్టిచోట్ల సర్వజ్ఞమగు బ్రహ్మమే జగత్కారణముగ చెప్పబడుచున్నది. దీని యభిప్రాయమేమన, 'సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ' అనియు, 'సోஉశ్నుతే సర్వాన్కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా' అనియు నిట్టిచోట్ల ప్రకరణావగతమును, సర్వజ్ఞమునగు బ్రహ్మమే 'తస్మాద్వా ఏతస్మాత్' అను వాక్యమున పరామర్శింప బడుచున్నది. అట్లే 'తదైక్షత బహు స్యాం' అనుచోట, సర్వజ్ఞముగా జెప్పబడిన బ్రహ్మమే 'తత్తేజోஉసృజత'అనిపరామర్శింపబడుచున్నది.ఇట్లే సృష్టిని ప్రతిపాదించు వాక్యములందంతటను యోజించుకొనునది. కావున జగత్తు బ్రహ్మమే కారణముగ గలదని నిశ్చయింప బడుచున్నది.

ఐనచో, 'అసద్వా ఇదమగ్ర ఆసీత్' అనుచోట అసత్తు జగత్కారణముగ చెప్పబడుచుండగ, సర్వజ్ఞుడును, సత్యసంకల్పుడునగు బ్రహ్మమే జగతక్కారణమని యేల నిశ్చయింప కూడునని శంకింపగా,

నను 'అసద్వా ఇదమగ్ర ఆసీది'త్యసదేవ కారణత్వేన వ్యపదిశ్యతే. తత్కథమివ సర్వజ్ఞస్య సత్యసఙ్కల్పస్య బ్రహ్మణ ఏవ కారణత్వం నిశ్చీయత ఇత్యత ఆహ --

124. సమాకర్షాత్. 1-4-15.

టీ:-సమాకర్షాత్ = పరామర్శించుటవలన,

తా:-పరామర్శనుబట్టియు బ్రహ్మమే జగత్కారణముగ తెలియుచున్నది.

'అసద్వా ఇదమగ్ర ఆసీ'దిత్యత్రాపి విపశ్చిదానన్దమయం సత్యసఙ్కల్పం బ్రహ్మైవ సమాకృష్యతే. కథమ్? 'తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాత్, అన్యోఽన్తర ఆత్మానన్దమయః', 'సోఽకామయత, బహు స్యాం ప్రజాయేయేతి ... ఇదం సర్వమసృజత, యదిదం కిఞ్చ, తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్, తదనుప్రవిశ్య, సచ్చ త్యచ్చాభవది'త్యాదినా బ్రాహ్మణేనానన్దమయం బ్రహ్మ సత్యసఙ్కల్పం సర్వస్య స్రష్టృ సర్వానుప్రవేశేన సర్వాత్మభూతమభిధాయ 'తదప్యేష శ్లోకో భవతీ'త్యుక్తస్యార్థస్య సర్వస్య సాక్షిత్వేనోదాహృతోఽయం శ్లోకః 'అసద్వా ఇదమగ ఆసీది'తి. తథోత్తరత్ర 'భీషాస్మాద్వాతః పవత'ఇత్యాదినా తదేవ బ్రహ్మ సమాకృష్య సర్వస్య ప్రశాసితృత్వనిరతిశయానన్దత్వాదయోఽభిధీయన్తే. అతోఽయం మన్త్రస్తద్విషయ ఏవ. తదానీం నామరూపవిభాగాభావేన తత్సమ్బన్ధితయాస్తిత్వాభావాద్బ్రహ్మైవా సచ్ఛబ్దేనోచ్యతే. 'అసదేవేదమగ్ర ఆసీది'త్యత్రాప్యయమేవ నిర్వాహః. యదుక్తమ్ 'యద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీది'తి ప్రధానమేవ జగత్కారణత్వేనాభిధీయత ఇతి, నేత్యుచ్యతే. తత్రాప్యవ్యాకృతశబ్దేనావ్యాకృతశరీరం బ్రహ్మైవాభిధీయతే. 'స ఏష ఇహ ప్రవిష ఆ నఖాగ్రేభ్యః పశ్యన్ చక్షుః శృణ్వన్ శ్రోత్రం మన్వానో మన ఆత్మేత్యేవోపాసీతే'త్యత్ర 'స ఏష' ఇతి తచ్ఛబ్దేనావ్యాకృతశబ్దనిర్దిష్టస్యాన్తఃప్రవిశ్య ప్రశాసితృత్వేనానుకర్షాత్. 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్', 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణీ'తి స్రష్టుః సర్వజ్ఞస్య పరస్య బ్రహ్మణః కార్యానుప్రవేశనామరూపవ్యాకరణప్రసిద్ధేశ్చ. 'అన్తఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా' ఇతి నియమనార్థత్వాదనుప్రవేశస్య ప్రధానస్యాచేతనస్యైవం రూపోఽనుప్రవేశో న సంభవతి. అతః అవ్యాకృతమ్ -అవ్యాకృతశరీరం బ్రహ్మ. 'తన్నామరూపాభ్యాం వ్యాక్రియతే'తి తదేవావిభక్తనామరూపం బ్రహ్మ సర్వజ్ఞం సత్యసఙ్కల్పం స్వేనైవ విభక్తనామరూపం స్వయమేవ వ్యాక్రియతేత్యుచ్యతే. ఏవం చ సతీక్షణాదయో ముఖ్యా ఏవ భవన్తి. బ్రహ్మాత్మశబ్దావపి నిరతిశయబృహత్త్వనియమనార్థ వ్యాపిత్వాభావేన ప్రధానే న కథంచిదుపపద్యేతే. అతో బ్రహ్మైకకారణం జగదితి స్థితమ్ ।। 15 ।। (ఇతి కారణత్వాధికరణమ్, 4 .)

'అసద్వా ఇదమగ్ర ఆసీత్' (తై.ఆ.7-1) అనుచోట, సర్వజ్ఞమును, ఆనందమయమును, సత్యసంకల్పము మనగు బ్రహ్మమే పరామర్శింపబడుచున్నది. అదెట్లన, 'తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞాన మయాదన్యోఽన్తర ఆత్మా నన్దమయః' (తై.ఆ.5) అనియు, 'సోఽకామయత బహు స్యాం ప్రజాయేయేతి' అనియు, 'ఇదం సర్వమసృజత యదిదం కిఞ్చ తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్ తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్' అనియు నిట్టి బ్రాహ్మణవాక్యములు ఆనందమయమగు బ్రహ్మము సత్యసంకల్పమును, సర్వమును సృజించినదియుననిచెప్పి, ఇట్లు చెప్పినదానికి సాక్షిగ 'అసద్వా ఇదమగ్ర ఆసీత్' అను శ్లోకము నుదహరించుచున్నవి. అట్లే తర్వాతి వాక్యమున 'భీష్మాస్మాద్వాతః పవతే'అనుచోట నట్టి బ్రహ్మమునే పరామర్శించి దాని సర్వనియామకత్వ, నిరతిశయానన్దత్వాది గుణములు జెప్పబడుచున్నవి. కావున నీపైమంత్రమట్టి బ్రహ్మమునుగూర్చినదియే. అట్టి సమయమున అనగా సృష్టికి పూర్వమున నామరూపవిభాగమెద్దియును లేకుండుటచే నదియే అట్టి సమయమున 'అసత్' అని వ్యవహరింపబతుచున్నది. 'అసదేవేదమగ్ర ఆసీత్' అను వాక్యమున నిట్లే నిర్వహించుకొనునది.

ఐనచో 'తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీత్' అనుచోట ప్రకృతియే జగత్కారణముగ చెప్పబడుచున్నదనెడి పూర్వపక్షివాదమయుక్తము. ఏలనన, అచట అవ్యాకృతశబ్దముచే అవ్యాకృతశరీరముగల (నామరూపవిభాగము లేని) బ్రహ్మమే తెల్పబడుచున్నది. అదెట్లన, 'స ఏష ఇహ ప్రవిష్ట ఆ నఖాగ్రేభ్యః పశ్యన్ చక్షుశ్శృణ్వన్ శ్రోత్రం

మన్వానో మన ఆత్మేత్యేవోపాసీత' (బృ.3-4-7) అనువాక్యమున ముందు 'స ఏష' అను శబ్దముచే పూర్వము అవ్యాకృతశబ్దముచే తెల్పబడినదే అన్నిటిలోను ప్రవేశించి వాటిని నియమించునదిగ శరామర్శింపబడుచున్నది. ఏలనన, 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్' అనియు, 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి' అనియు నిట్టి చోట్ల స్రష్టగను, సర్వజ్ఞుడుగను జెప్పబడిన బ్రహ్మమే కార్యపదార్థములలో ప్రవేశించి వాటికి నామరూపముల గల్గజేసినట్లు ప్రసిద్ధిగలదు. అన్నిటిలో ప్రవేశించుట, వానిని నియమించుటకేనని 'అన్తఃప్రవిష్టః శాస్తా జనానాం సర్వాత్మా' అను వాక్యముచే తెలియవచ్చుటచే అచేతనప్రకృతి కట్టి ప్రవేశముండుట యసంభవము. కావున అవ్యాకృతమనగా అస్పష్టశరీరముగల బ్రహ్మము. అట్లు సృష్టికి పూర్వము నామరూపవిభాగములేని బ్రహ్మము సృష్టికాలమున స్వయముగనే నామరూప విభాగము గలదిగ నగుచున్నదని 'తన్నామరూపాభ్యాం వ్యాక్రియత' అను వాక్యము తెల్పుచున్నది. ఇట్లర్థము జేసికొన్నచో, శ్రుతియందలి ఈక్షణాదులున్ను ముఖ్యములే యగును. మరియు ప్రకృతి నిరతిశయబృహత్త్వము గలదియు, నియమనమునకై అన్నిటిలోను వ్యాపించియున్నదియు కానందున నట్టి గుణమునుదెల్పు 'బ్రహ్మ' శబ్దమును 'ఆత్మ' శబ్దమును, ప్రకృతిని యెంతమాత్రమును తెల్పజాలవు. ఈ హేతువులనుబట్టి జగత్తు బ్రహ్మమే కారణముగ కలదని సిద్ధము. (కారణత్వాధికరణము ముగిసెను.4.)

32. జగద్వాచిత్వాధికరణమ్ 1-4-5

125. జగద్వాచిత్వాత్.1-4-16.

టీ:-జగత్వాచిత్వాత్ = కర్మశబ్దము జగద్రూపమగు కార్యమును తెల్పునదగుటచే,

తా:-కర్మశబ్దము జగద్రూపమగు కార్యమును తెల్పుటచే నిచట జీవుడు చెప్పబడలేదు.

పునరపి సాఙ్ఖ్యః ప్రత్యవతిష్ఠతే - యద్యపి వేదాన్తవాక్యాని చేతనం జగత్కారణత్వేన ప్రతిపాదయన్తి, తథా పి తన్త్రసిద్ధప్రధానపురుషాతిరిక్తం వస్తు జగత్కారణం వేద్యతయా న తేభ్యః ప్రతీయతే. తథా హి - భోక్తారమేవ పురుషం కారణం వేద్యతయాధీయతే కౌషీతకినో బాలాక్యజాతశత్రుసంవాదే 'బ్రహ్మ తే బ్రవాణీ'త్యుపక్రమ్య, 'యో వై బాలాక ఏతేషాం పురుషాణాం కర్తా యస్య వై తత్ కర్మ స వై వేదితవ్య' ఇతి. ఉపక్రమే వక్తవ్యతయా బాలాకినోపక్షిప్తం బ్రహ్మాజానతే తస్మా ఏవాజాతశత్రుణా', 'స వై వేదితవ్య' ఇతి బ్రహ్మోపదిశ్యతే. 'యస్య వై తత్కర్మే'తి కర్మసమ్బన్ధాత్ ప్రకృత్యధ్యక్షో భోక్తా పురుషో వేదితవ్యతయోపదిష్టం బ్రహ్మేతి నిశ్చీయతే, నార్థాన్తరమ్, తస్య కర్మసమ్బన్ధానభ్యుపగమాత్. కర్మ చ పుణ్యాపుణ్యలక్షణం క్షేత్రజ్ఞస్యైవ సంభవతి. న చ వాచ్యం-క్రియత ఇతి కర్మేతి వ్యుత్పత్త్యా ప్రత్యక్షాది ప్రమాణోపస్థాపితం జగదేతత్కర్మేతి నిర్దిశ్యతే. యస్యైతత్ కృత్స్నం జగత్ కర్మ స వేదితవ్య ఇతి క్షేత్రజ్ఞాదర్థాన్తరమేవ ప్రతీయత ఇతి, 'యో వై బాలక ఏతేషాం పురుషాణాం కర్తా యస్య వై తత్ కర్మే'తి పృథఙ్నిర్దేశవైయర్థ్యాత్. కర్మశబ్దస్య చ లోకవేదయోః పుణ్యపాపరూప ఏవ కర్మణి ప్రసిద్ధేః. తత్తద్భోక్తృకర్మనిమిత్తత్వాజ్జగదుత్పత్తేరేతేషాం పురుషాణాం కర్తేతి చ భోక్తురేవోపపద్యతే. తదయమర్థః - ఏతేషామాదిత్యమణ్డలాద్యధికరణానాం క్షేత్రజ్ఞభోగ్య భోగోపకరణభూతానాం పురుషాణాం యః కారణభూతః, ఏతత్కారణభావహేతుభూతం పుణ్యాపుణ్యలక్షణం చ కర్మ యస్య స వై వేదితవ్యః. తత్స్వరూపం ప్రకృతేర్వివిక్తం వేదితవ్యమితి. తథోత్తరత్ర 'తౌ హ సుప్తం పురుషమీయతుః తం యష్ట్యా చిక్షేపే'తి సుప్తపురుషాగమనయష్టిఘాతోత్థాపనాదీని చ భోక్తృప్రతిపాదన ఏవ లిఙ్గాని. తథోపరిష్టాదపి భోక్త్రైవ ప్రతిపాద్యతే. 'తద్యథా శ్రేష్ఠీ స్వైర్భుఙ్క్తే యథా వా స్వాశ్శ్రేష్ఠినం భుఞ్జన్త్యేవమేవైష ప్రజ్ఞాత్మైతైరాత్మభిర్భుఙ్క్తే ఏవమేవైత ఆత్మాన ఏనం భుఞ్జన్తీ'తి. తథా 'క్వైష ఏతద్బాలాకే పురుషోఽశయిష్ట క్వ వా ఏతదభూత్ కుత ఏతదాగాది'తి పృష్టమర్థమజానతే తస్మై స్వయమేవాజాతశత్రురువాచ 'హితా నామ హృదయస్య నాడ్యః ... తాసు తదా భవతి యదా సుప్తః స్వప్నం న కథంచన పశ్యతి యథాస్మిన్ ప్రాణ ఏవైకధా భవతి తదైనం వాక్ సర్వైర్నామభిస్సహాప్యేతి మనస్సర్వైర్ధ్యానైస్సహాప్యేతి స యదా ప్రతిబుధ్యతే యథా గ్నేర్జ్వలతస్సర్వా దిశో విస్ఫులిఙ్గా విప్రతిష్ఠేరన్నేవమేవైతస్మాదాత్మనః ప్రాణా యథాయతనం విప్రతిష్ఠన్తే ప్రాణేభ్యో దేవా దేవేభ్యో లోకా' ఇతి। సుషుప్త్యాధారతయా స్వప్నసుషుప్తిజాగరితావస్థాసు వర్తమానం వాగాదికరణాప్యయోద్గమస్థానమేవ జీవాత్మానమ్ 'అథాస్మిన్ ప్రాణ ఏవైకధా భవతీ'త్యుక్తవాన్. అస్మిన్ జీవాత్మని

ప్రాణభృత్త్వనిబన్ధనోఽయం ప్రాణశబ్దః 'స యదా ప్రతిబుధ్యత' ఇతి ప్రాణశబ్దనిర్దిష్టస్య ప్రబోధశ్రవణాత్, ముఖ్యప్రాణస్యేశ్వరస్య చ సుషుప్తిప్రబోధయోరసంభవాత్. అథ వా 'అస్మిన్ ప్రాణ' ఇతి వ్యధికరణే సప్తమ్యౌ. అస్మిన్నాత్మని వర్తమానే ప్రాణ ఏవైకథా భవతి వాగాదికరణగ్రామ ఇతి. ప్రాణశబ్దస్య ముఖ్యప్రాణపరత్వేఽపి జీవ ఏవాస్మిన్ ప్రకరణే ప్రతిపాద్యతే, స్వతః ప్రాణస్య జీవోపకరణత్వాత్. అతో వక్తవ్యతయోపక్రాన్తం బ్రహ్మ పురుష ఏవేతి తద్వ్యతిరిక్తేశ్వరాసిద్ధిః. కారణగతాశ్చేక్షణాదయశ్చేతనధర్మా అస్మిన్నేవోపపద్యన్త ఇత్యేతదధిష్ఠితం ప్రధానమేవ జగత్కారణమ్ ।

పూర్వపక్షము- తిరిగి సాంఖ్యుడిట్లు వాదించుచున్నాడు-వేదాన్తవాక్యములు చేతనవస్తువును జగత్కారణముగ ప్రతిపాదించుచున్నను, సాంఖ్యసిద్ధాన్తప్రసిద్ధములగు ప్రకృతిపురుషులకంటె వేరైన వస్తువొకటి జగత్కారణముగ తెలియవలసినదిగ వేదాన్తవాక్యములచే తెలియవచ్చుటలేదు. అదెట్లనిన, కౌషీతకులు బాలాకికిని అజాతశత్రువునకును జరిగిన సంవాదము చదువుచో, కర్మఫలభోక్తయగు జీవునే కారణవస్తువునుగ తెలియునది యని చదువుచున్నారు. అదెట్లన, 'బ్రహ్మ తే బ్రువాణి' నీకు బ్రహ్మమును తెల్పెదను అని మొదలిడి 'యో వై బాలాక, ఏతేషాం పురుషాణాం కర్తా యస్య వైతత్కర్మ స వై వేదితవ్యః' ఓ బాలాక యెవడీపురుషులకు కర్తయో, యీ కర్మ యెవ్వనిదో, అనగా నెవనితో సంబంధించినదో, వాడు తెలియవలసినవాడను వాక్యమున బాలాకి తాను ప్రస్తావించిన ప్రశ్నమున కతడు సమాధానమీయనందున అజాతశత్రువే వానికి 'స వై వేదితవ్యః' అతడే యెఱుగవలసినవాడని బ్రహ్మమును ఉపదేశించెను. ఇచట 'యస్య వైతత్కర్మ' ఇది యెవనితో సంబంధించిన కర్మమో, అను వాక్యమున చెప్పబడిన కర్మసంబంధమునుబట్టి ప్రకృతి నధిష్ఠించియుండువాడును, కర్మఫలభోక్తయునగు పురుషుడే యిచట తెలియవలసిన వాడుగ నుపదేశింపబడిన బ్రహ్మమని నిశ్చయింపబడుచున్నది. వేరొకనికి కర్మసంబంధమున్నట్లంగీకరించి యుండలేదు గదా! కర్మము పుణ్యపాప రూపమైనది. అది జీవునకే యుండుట సంభవము. 'క్రియత ఇతి కర్మ' చేయబడునది కర్మము, అను వ్యుత్పత్తిని బట్టి ప్రత్యక్షాది ప్రమాణగోచరమగు జగత్తే అట్టి కర్మమనియు, నీ జగత్తంతయు నెవ్వని కృత్యమో, వాడు తెలియవలసినవాడనుటచే జీవునికంటెను వేరైన వస్తువే యిచట తెలియవచ్చుచున్నదని చెప్పతగదు. అట్లగుచో, 'యో వై బాలాక ఏతేషాం పురుషాణాం కర్తా యస్య వైతత్కర్మ' ఎవడీ పురుషులకు కర్తయో, ఇదెవ్వని కర్మమో అనుచోట మరల కర్మమునుగూర్చి చెప్పుట నిరర్థకము. మరియు లోకమున, శాస్త్రమున, కర్మశబ్దము పుణ్య పాపరూపమగు కర్మమునే తెల్పుటయందు ప్రసిద్ధము. మరియు భోక్తలగు జీవుల కర్మమునకుగనే జగత్తు సృజింపబడుటచేతను నిచట పురుషులకు కర్తగ చెప్పబడినవాడు జీవుడగుట ఉపపన్నము. పైశ్రుత్యర్థమెట్లనగా, ఆదిత్యమండలమున నుండునట్టి జీవుని భోగ్యభోగోపకరణములగు పురుషులకు ఎవడు కారణభూతుడో, ఇట్లు కారణమగుటకు హేతువగు పుణ్యపాపకర్మము ఎవ్వనిదో, వాడు తెలియవలసినవాడు అనగా వాని స్వరూపము ప్రకృతికంటెను వేరైనదిగ తెల్పుకొనవలసినదని యర్థము. అట్లే ఉత్తరవాక్యము లందును 'తౌ హ సుప్తం పురుషమీయతుః తం యష్ట్యా నాచిక్షేప' వారిద్దరును నిద్రపోవు మనుజుని యొద్దకేగి వానిని కఱ్ఱతో తట్టిరి యని యిట్లు నిద్రించినవానియొద్దకేగి వానిని కఱ్ఱతో తట్టుట మొదలగునవి యతడు భోక్తయని తెల్పుటయందే చిహ్నము లగుచున్నవి.అట్లే ఉత్తర వాక్యములందు భోక్తయే ప్రతిపాదింపబడుచున్నాడు. అదెట్లనిన, 'తద్యథా శ్రేష్ఠీ స్వైర్భుంక్తే యథా వాస్వాః శ్రేష్ఠినం భుఞ్జన్త్యేవమేవైష ప్రజ్ఞాత్మా తైరాత్మభిర్భుంక్తే ఏవమేవైత ఆత్మాన ఏనం భుఞ్జన్తీతి' ఒక ధనికుడు తనవారితోగూడ నెట్లు భుజించునో, తనవారతనినియెట్లు భుజింపజేయుదురో, అట్లే ఈయాత్మ యితరాత్మలతో భుజించుచున్నది. ఇతరాత్మలీయాత్మను భుజింపజేయుచున్నవని చెప్పబడెను.

అట్లే, 'క్వైష ఏతద్బాలాకే పురుషోఽశయిష్ట క్వ వా ఏతదభూత్కుత ఏతదాగాత్' ఓ బాలాకి! యీతడెచట శయనించెను, ఈతడెచట నుండెను, మరియు నీతడెచటనుండి వచ్చెను అని యిట్లు ఆబాలాకి నడుగగా, నతడు బదులు చెప్పనందున అజాతశత్రువే స్వయముగ నిట్లు జెప్పెను. 'హితా నామ నాడ్యస్తాసు తదా భవతి యదా సుప్తస్స్వప్నం న కంచన పశ్యత్యథాస్మిన్ ప్రాణ ఏవైకధా భవతి తదైనం వాక్సర్వైర్నామభిస్సహాప్యేతి మనస్సర్వైర్ధ్యానై స్సహాప్యేతి స యదా ప్రతిబుద్ధ్యతే యథాగ్నేర్జ్వలతస్సర్వా దిశో విస్ఫులింగా విప్రతిష్ఠేరన్ ఏవమేవైతస్మాదాత్మనః ప్రాణా యథాయతనం విప్రతిష్ఠన్తే ప్రాణేభ్యో దేవా దేవేభ్యో లోకాః' ఇతడు స్వప్నము నెంతమాత్రము జూడక నిద్రించునపుడు హితములనబడు నాడులయందుండును. అప్పుడీతడు ప్రాణముతోనే చేరియుండును. అప్పుడు వాక్కు తన విషయములగు నామములతోగూడ నితనియందు జేరుచున్నది. మనస్సు చింతనముల నన్నిటితోగూడ నితని జేరుచున్నది. ఇతడు మేల్కొనునపుడు, అగ్ని జ్వలించునపుడు దానినుండి రవ్వలు అంతటను ప్రసరించునట్లు, ఇతనినుండి ప్రాణములు బయల్వెడలి వాటివాటి స్థానములకు బోవుచున్నవి. ప్రాణములనుండి దేవతలును, దేవతలనుండి లోకములును ప్రసరించుచున్నవి. అను వాక్యమున సుషుప్తికాధారమగుటచే స్వప్నసుషుప్తిజాగరితావస్థలయందుండువాడుగను, వాక్కు మొదలగు ఇంద్రియముల సంగమమునకు నిర్గమమునకును ఆశ్రయమునుగను ఈజీవాత్మనే 'అథాస్మిన్ ప్రాణ ఏవైకధా భవతి' ఈప్రాణమనబడు జీవునియందు జేరుచున్నవి, అనుటచే తెల్పియున్నాడు. ఈ జీవాత్మ ప్రాణములను ధరించియుండు వాడగుటనుబట్టి యితడు ప్రాణమనియే యిచట నిర్దేశింపబడెను. ఏలనన, 'స యదా ప్రతిబుధ్యతే' అతడెప్పుడు మేల్కొనునో, అను వాక్యమున నట్లు ప్రాణశబ్దముచే తెల్పబడిన దానినిగూర్చి మేల్కొనుట వినబడుచున్నది. ముఖ్యప్రాణేశ్వరులకు సుషుప్తి ప్రబోధములుండుట అసంభవముగదా! అథ వా, 'అస్మిన్ ప్రాణే'అనుచోటనుండు సప్తమీ విభక్త్యంతపదములును వ్యధికరణార్థము నను గైకొనవచ్చును. అప్పుడు ఆత్మయందలి ప్రాణమునందు వాగాదింద్రియములు జేరుచున్నవని యర్థము. ఒకవేళ నిచటనుండు ప్రాణశబ్దమును ముఖ్యప్రాణవాచకమునుగ గొనినప్పటికిని, యీ ప్రకరణమున జీవుడే ప్రతిపాదింప బడుచున్నాడు. ఏలననగా, ప్రాణము జీవుని కొకవిధమగు సాధనముగదా! కావున నీ ప్రకరణమున ప్రారంభమున జెప్పదలచిన బ్రహ్మము సాంఖ్యసిద్ధాన్త ప్రసిద్ధుడగు పురుషుడేగాన, వానికంటెను వేరుగ ఈశ్వరుడుండుట సిద్ధింపదు. కారణవస్తువునందుండునవిగ సృష్టిని వివరించు వాక్యముల జెప్పబడిన ఈక్షణాదులు చేతనునియందుండునవిగాన, నవి యీపురుషునియందే ఉపపన్నములు. కావున నట్టి పురుషునిచే నధిష్ఠింపబడిన ప్రకృతియే జగత్కారణమని సిద్ధించుచున్నది.

ఇతి ప్రాప్తే ప్రచక్ష్మహే - జగద్వాచిత్వాత్. అత్ర పుణ్యాపుణ్యపరవశః క్షుద్రః క్షేత్రజ్ఞః స్వస్మిన్ ప్రకృతిధర్మాధ్యాసేన తత్పరిణామహేతుభూతః పురుషో నాభిధీయతే. అపి తు నిరస్తసమస్తావిద్యాదిదోషగన్ధః అనవధికాతిశయాసఙ్ఖ్యేయకల్యాణ గుణగణనిధిః నిఖిలజగదేకకారణభూతః పురుషోత్తమోఽభిధీయతే. కుతః? 'యస్య వై తత్కర్మే'త్యత్రైతచ్ఛబ్దాన్వితస్య కర్మశబ్దస్య పరమపురుషకార్యభూతజగద్వాచిత్వాత్. ఏతచ్ఛబ్దో హ్యర్థప్రకరణాదిభిరసఙ్కుచితవృత్తిరవిశేషేణ ప్రత్యక్షాదిప్రమాణోపస్థాపిత నిఖిలచిదచిన్మిశ్రజగద్విషయః. న చ పుణ్యాపుణ్యలక్షణం కర్మాత్ర కర్మశబ్దాభిధేయమ్. 'బ్రహ్మ తే బ్రవాణి'త్యుపక్రమ్య బ్రహ్మత్వేన బాలాకినా నిర్దిష్టానామాదిత్యమణ్డలాద్యధికరణానాం పురుషాణామబ్రహ్మత్వేన 'మృషా వై ఖలు మా సంవాదయిష్ఠా' ఇతి తమబ్రహ్మ వాదినమపోద్య తేనావిదితబ్రహ్మజ్ఞాపనాయాజాతశత్రుణేదం వాక్యముదాహృతమ్ 'యో వై బాలాక' ఇత్యాది. పుణ్యాపుణ్య లక్షణకర్మసమ్బద్ధిన ఆదిత్యాద్యధికరణాస్తత్సజాతీయాశ్చ పురుషాస్తేనైవ విదితా ఇతి తదవిదితపురుషవిశేషజ్ఞాపనపరోఽయం కర్మశబ్దో న పుణ్యాపుణ్యమాత్రవాచీ, క్రియామాత్రవాచీ వా, అపి తు కృత్స్నస్య జగతః కార్యత్వవాచీ, ఏవమేవ ఖలు అవిదితోఽర్థ ఉపదిష్టో భవతి. పురుషస్య కర్మసమ్బన్ధోపలక్షితస్వాభావికస్వరూపస్యాజ్ఞాతస్య వేదితవ్యత్వోపదేశే చ లక్షణా. కర్మసమ్బన్ధ

మాత్రస్యైవ వేదితవ్యస్వరూపలక్షణత్వాద్యస్య కర్మ స వేదితవ్య ఇత్యేతావతైవ తత్సిద్ధేః 'యస్య వై తత్కర్మే'త్యేతచ్ఛబ్దవైయర్థ్యం చ. 'య ఏతేషాం కర్తా యస్య వై తత్కర్మే'తి పృథఙ్నిర్దేశస్య చాయమభిప్రాయః - యే త్వయా బ్రహ్మత్వేన నిర్దిష్టాః పురుషాః తేషాం యః కర్తా తే యత్కార్యభూతాః, కిం విశిష్యాభిధీయతే? కృత్స్నం జగద్యస్య కార్యమ్, ఉత్కృష్టా అపకృష్టాశ్చేతనా అచేతనాశ్చ సర్వే పదార్థా యత్కార్యత్వే తుల్యాః, స పరమకారణభూతః పురుషోత్తమో వేదితవ్య ఇతి. జగదుత్పత్తేర్జీవకర్మ నిబన్ధనత్వేఽపి న జీవస్స్వభోగ్యభోగోపకరణాదేస్స్వయముత్పాదకః, అపి తు స్వకర్మానుగుణ్యేనేశ్వరసృష్టం సర్వం భుఙ్క్తే. అతో న తస్య పురుషాన్ ప్రతి కర్తృత్వముపపద్యతే. అతస్సర్వవేదాన్తేషు పరమకారణతయా ప్రసిద్ధం పరం బ్రహ్మైవాత్ర వేదితవ్యతయో పదిశ్యతే ।। 16 ।।

సిద్ధాన్తము-ఇట్లు పూర్వపక్షమురాగా, నిందులకు సమాధానము నిట్లు చెప్పబడుచున్నది- పుణ్యాపాపకర్మ పరవశుడును, నీచుడును, ఈశరీరములో నుండువాడును, ప్రకృతియొక్క ధర్మములను తనయందారోపించుటచే దాని మార్పులకు హేతుభూతుడునగు జీవుడు ఇచట చెప్పబడుటలేదు. ఐనచో, నిరస్తసమస్తావిద్యాది దోషగంధుడును, అనవధికాసంఖ్యేయ కల్యాణ గుణగణ నిధియును, నిఖిల జగదేక కారణభూతుడునునగు పురుషోత్తముడిచట చెప్పబడుచున్నాడు. ఏలనన, 'యస్య వై తత్కర్మ' అనుచోట 'ఏతత్' శబ్దముతో నన్వయముగల 'కర్మ' శబ్దము పరమపురుషునిచే జేయబడిన జగద్రూపకార్యమును తెల్పునది. ఏలనన, నిచటనుండు 'ఏతత్' శబ్దము అర్థప్రకరణాదులచే నిశ్చయింపబడిన యొక అర్థవిశేషము లేనిదై సామాన్యముగ ప్రత్యక్షాదిప్రమాణనిరూపితమును, స్థావరజంగమాత్మకమునగు జగత్తును తెల్పునది. మరియు నిచట పుణ్యాపాపరూపమగు కర్మమిచటనుండు 'కర్మ'శబ్దముచే తెల్పబడుటలేదు. ఏలనన, ప్రారంభమున 'బ్రహ్మ తే బ్రువాణి' నీకు బ్రహ్మమును గూర్చి తెల్పెదనని మొదలిడి బ్రహ్మమని బాలాకిచే గన్పింపబడిన ఆదిత్యమండల స్థులగు పురుషులు బ్రహ్మము కాకపోవుటచే 'మృషా వై ఖలు మా సంవదిష్ఠాః' అసత్యమును చెప్పకుమా అనుటచే వానిని బ్రహ్మమును తెలియనివానినిగ నిశ్చయించి వాడెఱుగని బ్రహ్మమునుగూర్చి తెల్పుటకై అజాతశత్రువు 'యో వై బాలాక' ఇత్యాదివాక్యము జెప్పమొదలిడెను. ఇచట పుణ్యాపాప కర్మసంబంధముగలవారును ఆదిత్యాదులయందుండువారును వారి జాతివారునగు పురుషులు బాలాకికి తెల్సినవారేకాన, వానికి తెలియని యొక పురుషుని తెల్పుటకై ప్రయోగింపబడిన కర్మశబ్దము పుణ్యాపాపములమాత్రము తెల్పునదికాదు, క్రియామాత్రమును తెల్పునదియును కాదు. ఇది ఈసంపూర్ణజగద్రూపమగు కార్యమును తెల్పునది. అట్లర్థము జేసికొనిననే యిచట తెలియనిదానిని ఉపదేశించినట్లగును. కర్మసంబంధోపలక్షితమగు [ఆగంతుకముగ వచ్చిన కర్మసంబంధమువలన గుర్తింపబడు] స్వాభావికస్వరూపముగల వాడును, పూర్వముతెలియని వాడునగు పురుషుడు ఇచట తెలియవలసివాడుగ నుపదేశింప బడుచో, నిచట లక్షణార్థము గైకొనబడినదగును. [కర్మ సంబంధము కలదాని తెల్పునట్టి శబ్దము కర్మసంబంధ రహితమగుదానిని తెల్పుటయందముఖ్యము. అనగా నది ఆవిషయమున దాని ముఖ్యార్థముకలది గాదు.] ఇచట తెలియవలసినవాని స్వరూపము కర్మసంబంధమేగాన నది 'యస్య వైతత్కర్మ' ఈకర్మమెవ్వనిదో అన్నమాత్రముననే సిద్ధించును. మరియు 'యస్య వైతత్' అనునపుడు 'ఏతత్' శబ్దము వ్యర్థమగును. 'య ఏతేషాం కర్తా యస్య చైతత్కర్మ' అనుచోట కర్మమును మరల చెప్పుట కభిప్రాయమేమన ఓబాలాకి నీచే బ్రహ్మముగ చెప్పబడిన పురుషుల కెవ్వడు కర్తయో అనగా వారెవ్వనిచే సృజింపబడిరో మరియు నీ సకల ప్రపంచము నెవ్వనికార్యమో ఉత్కృష్ట నికృష్టచేతనాచేతనసకలపదార్థములు ఎవని కృత్యమున తుల్యములో అట్టి పరమకారణభూతుడగు పురుషోత్తముడు తెలియవలసినవాడని ఎఱుగునది. జీవుల కర్మానుగుణముగనే జగత్తు సృజింపబడినను జీవుడు తన భోగ్యవస్తువులను అందుకు కావలసిన ఉపకరణాదులనున్ను స్వయముగ గల్గజేసికొనజాలడు. కావున నతడు స్వకర్మానుగుణముగ నీశ్వరునిచే సృజింపబడిన దానినంతటిని అనుభవించు

చున్నాడు. కావున జీవుడు పైన తెల్పిన పురుషులను సృజించువాడు కాజాలడు. ఉపనిషత్తులయందంతటను పరమకారణముగ ప్రసిద్ధినొందిన పరబ్రహ్మము ఇచట తెలియవలసినదిగ ఉపదేశింపబడుచున్నది.

126. జీవముఖ్యప్రాణలిఙ్గాన్నేతి చేత్తద్వ్యాఖ్యాతమ్. 1-4-17.

టీ:-జీవముఖ్యప్రాణలిఙ్గాత్=జీవచిహ్నములును ముఖ్యప్రాణచిహ్నములునునిచట తెలియవచ్చుటచే, న= ఇచట బ్రహ్మము చెప్పబడుటలేదు, చేత్= ఇట్లన్నచో, తద్వ్యాఖ్యాతమ్ = అది వ్యాఖ్యనింపబడినది.

తా:-జీవచిహ్నములును, ముఖ్యప్రాణచిహ్నములును తెలియవచ్చుటచే నిచట పరబ్రహ్మము చెప్పబడుట లేదన్నచో, ఆ విషయమునుగూర్చి నిర్వహింపబడినది.

అథ యదుక్తమ్ జీవలిఙ్గాన్ముఖ్యప్రాణసఙ్కీర్తనాచ్చ లిఙ్గాద్భోక్తైవాస్మిన్ ప్రకరణే ప్రతిపాద్యతే, న పరమాత్మేతి, తద్వ్యాఖ్యాతమ్. తస్య నిర్వాహః ప్రతర్దనవిద్యాయామభిహితః. ఏతదుక్తం భవతి - యత్రోపక్రమోపసంహారపర్యాలోచనయా బ్రహ్మపరం వాక్యమితి నిశ్చితమ్, తత్రాన్యలిఙ్గాని తదనురోధేన వర్ణనీయానీతి తత్ర ప్రతిపాదితమ్. అత్రాప్యుపక్రమే 'బ్రహ్మ తే బ్రవాణీ'తి బ్రహ్మోపక్షిప్తమ్. మధ్యే చ 'యస్య వై తత్కర్మే'తి నిర్దిష్టం న పురుషమాత్రమ్. అపి తు నిఖిలజగదేకకారణం బ్రహ్మైవేత్యుక్తమ్. ఉపసంహారే చ 'సర్వాన్ పాప్మనోఽపహత్య సర్వేషాం చ భూతానాం శ్రైష్ఠ్యం స్వారాజ్యమాధిపత్యం పర్యేతి య ఏవం వేదే'తి బ్రహ్మోపాసనైకాన్తం సర్వపాపాపహతిపూర్వకం స్వారాజ్యం చ ఫలం శ్రుతమ్. అతోఽస్య వాక్యస్య బ్రహ్మపరత్వనిశ్చయేన జీవముఖ్యప్రాణలిఙ్గాన్యపి తత్పరతయా వర్ణనీయానీతి. ప్రాతర్దనే హ్యుపాసాత్రైవిధ్యేన జీవముఖ్యప్రాణలిఙ్గానాం బ్రహ్మపరత్వముక్తమ్. అత్రాపి 'అథాస్మిన్ ప్రాణ ఏవైకధా భవతీ'తి సామానాధికరణ్యసంభవే వైయధికరణ్యసమాశ్రయణాయోగాత్ బ్రహ్మణ్యేవ ప్రాణశబ్దప్రయోగనిశ్చయేన చ ప్రాణశరీరకబ్రహ్మోపాసనార్థం ప్రాణసఙ్కీర్తనం లిఙ్గం యుజ్యతే ॥ 17 ॥

ఈ ప్రకరణమున జీవచిహ్నములును ముఖ్యప్రాణముయొక్క చిహ్నములును తెలియ వచ్చుటచే నిచట భోక్తయగు జీవుడే ప్రతిపాదితుడుగాని పరమాత్మకాదన్నచో నీ విషయము ప్రతర్దనవిద్యాసందర్భమున చెప్పబడెను. అదెట్లనిన, ఉపక్రమోపసంహారముల పరిశీలించుటకే వాక్యము బ్రహ్మపరమని నిశ్చితమగుచోట్ల ఇతరవస్తువులను తెలియజేయు చిహ్నములనట్టి నిశ్చయమున కనుగుణముగనే వర్ణింపవలెనని అచట ప్రతిపాదింపబడెను. ప్రస్తుతమునను ప్రారంభమున 'బ్రహ్మ తే బ్రువాణి' నీకు బ్రహ్మమును తెల్పుచున్నాను అనుటచే బ్రహ్మము ప్రస్తావింపబడినది. మధ్యను 'యస్య వై తత్కర్మ' అనుచోట చెప్పబడినవాడు పురుషమాత్రుడు కాడనియు నిఖిలజగదేకకారణమగు బ్రహ్మమేయనియును చెప్పియున్నాము. ఉపసంహారమునను 'సర్వాన్ పాప్మనోఽపహత్య సర్వేషాం చ భూతానాం శ్రైష్ఠ్యం స్వారాజ్యమాధిపత్యం పర్యేతి య ఏవం వేద' ఎవడిట్లుపాసించుచున్నాడో వాడు సమస్తపాపములను పోగొట్టుకొని జంతురాశిలో నంతటను శ్రేష్ఠత్వమును స్వారాజ్యమును (స్వాధీనత్వమును) ఆధిపత్యమును (అపహతపాప్మత్వాది గుణాష్టకమును) బొందుచున్నాడనుటచే బ్రహ్మోపాసనము యొక్కయే ఫలమైనదనియు సర్వపాపాపహతి పూర్వకముగ లభింపబడు స్వారాజ్యము చెప్పబడినది. కావున నీపై వాక్యము బ్రహ్మపరమని నిశ్చయింపబడుటచే నచ్చటచ్చట జీవచిహ్నములును ముఖ్యప్రాణచిహ్నములును తెలియవచ్చినను వాటిని బ్రహ్మపరములుగనే వర్ణించుకొనునది. ప్రత్యర్దనవిద్యయందు ఉపాసాత్రైవిధ్యముపదేశింపబడుటచే అనగా బ్రహ్మమునుపాసించుటకై మూడు విధములు ఉపదేశింపబడుటచే నచట తెలియవచ్చు జీవచిహ్నములకు ముఖ్యప్రాణ చిహ్నములకు బ్రహ్మపరత్వము చెప్పబడినది. ప్రకృతమునను 'అథాస్మిన్ ప్రాణ ఏవైకథా' అను చోట సామానాధికరణ్యముండుట సంభవమగుచుండగా వైయధికరణ్యము నాశ్రయించుట యోగ్యముకానందున బ్రహ్మమును తెల్పుటకే యిచట ప్రాణ శబ్దము ప్రయోగింపబడినట్లు నిశ్చయింపబడుటచే ప్రాణశరీరకముగ బ్రహ్మము నుపాసించుటకై ఇచట ప్రాణము చెప్పబడుట పొసగును.

జీవలిఙ్గానాం పునః కథం బ్రహ్మపరత్వమిత్యత్రాహ --
అవ:-ఐనచో జీవచిహ్నములనెట్లు బ్రహ్మసంబంధులనుగ గొనుట శక్యమని శంకింపగా నందులకు సమాధానమునకై-

127. అన్యార్థం తు జైమినిః ప్రశ్నవ్యాఖ్యానాభ్యామపి చైవమేకే. 1-4-18.

టీ:-తు = పూర్వపక్షమయుక్తము, ప్రశ్నవ్యాఖ్యానాభ్యాం = ప్రశ్నమును ప్రతివచనమునుబట్టియు, అన్యార్థం = వేరొకవిషయమునకుగ నిచట జీవుడు చెప్పబడెనని జైమినిః = శ్రీజైమిన్యాచార్యుడు (మన్యతే = తలచుచున్నాడు.) అపి చ = మరియు, ఏకే = కొందరు, ఏవం = ఇట్లు (చదువుచున్నారు.)

తా:-పూర్వపక్షమయుక్తము. వేఱొక ఉద్దేశ్యముననే యిచట జీవుడు చెప్పబడినట్లు ప్రశ్నప్రతివచనములను బట్టి తెలియుచున్నదని శ్రీజైమిని తలచుచున్నారు. ఇట్లే కొందరు వేద శాఖలవారును చదువుచుండిరి.

తుశబ్దో జీవసంకీర్తనేన వాక్యస్య తత్పరత్వసంభావనావ్యావృత్త్యర్థః. అన్యార్థం జీవసంకీర్తనం జీవాతిరిక్తబ్రహ్మస్వరూప ప్రతిబోధనార్థమితి జైమినిరాచార్యో మన్యతే. కుతః? ప్రశ్నవ్యాఖ్యానాభ్యామ్. ప్రశ్నస్తావత్ 'తౌ హ సుప్తం పురుషమీయతు'రిత్యాదినా సుప్తస్య ప్రబుద్ధప్రాణస్యైవ ప్రాణానామభిరామన్త్రణాశ్రవణయష్టిఘాతోత్థాపనాభ్యాం ప్రాణాదివ్యతిరిక్తం జీవం ప్రతిబోధ్య పునర్జీవవ్యతిరిక్తబ్రహ్మప్రతిబోధనపరో దృశ్యతే. 'క్వైష ఏతద్బాలాకే పురుషోఽశయిష్ట క్వ వా ఏతదభూత్ కుత ఏతదాగాది'తి. వ్యాఖ్యానమపి 'యదా సుప్తస్స్వప్నం న కథంచన పశ్యత్యథాస్మిన్ ప్రాణ ఏవైకధా భవతి ఏతస్మాదాత్మనః ప్రాణా యథాయతనం విప్రతిష్ఠన్తే ప్రాణేభ్యో దేవా దేవేభ్యో లోకా' ఇతి జీవాదర్థాన్తరభూతపరమాత్మపరమేవ. సుషుప్తస్య హి జీవస్య యత్రోషితస్య జాగరితస్వప్నదశాసమ్పన్నవిచిత్రసుఖదుఃఖానుభవకాలుష్యవిరహేణ సంప్రసన్నస్య స్వస్థతాపత్తిః, పునరప్యస్య యస్మాద్భోగాయ నిష్క్రమణం, సోఽయం పరమాత్మా । తథా హి 'సతా సోమ్య సదా సమ్పన్నో భవతి', 'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తో న బాహ్యం కిఞ్చన వేద నాన్తరమి'తి సుషుప్త్యాధారతయా ప్రసిద్ధో జీవాదర్థాన్తరభూతః ప్రాజ్ఞః పరమాత్మా. అతః ప్రశ్నప్రతివచనాభ్యాం జీవసంకీర్తనం జీవాదర్థాన్తరభూతపరమాత్మప్రతిపాదనార్థమితి నిశ్చీయతే. యదుక్తం ప్రశ్నవ్యాఖ్యానే జీవపరే, సుషుప్తిస్థానం చ నాడ్య ఏవ, కరణగ్రామశ్చ ప్రాణశబ్దనిర్దిష్టః జీవ ఏవైకధా భవతీతి, తదయుక్తమ్; నాడీనాం స్వప్నస్థానత్వాత్, ఉక్తరీ(నీ)త్యా బ్రహ్మణ ఏవ సుషుప్తిస్థానత్వాత్, ప్రాణశబ్దనిర్దిష్టే బ్రహ్మణ్యేవ జీవస్య తదుపకరణభూతవాగాదికరణగ్రామస్య చైకతాపత్తివిభాగవచనాచ్చ. అపి చైవమేకే - వాజసనేయినోఽస్మిన్నేవ బాలాక్యజాతశత్రుసంవాదే సుషుప్త్యాద్విజ్ఞానమయాద్భేదేన తదాశ్రయభూతం పరమాత్మాన మామనన్తి 'య ఏష విజ్ఞానమయః పురుషః క్వైష తదా భూత్ కుత ఏతదాగాత్', 'యత్రైష ఏతత్ సుప్తోఽభూద్య ఏష విజ్ఞానమయః పురుషస్తదైతేషాం ప్రాణానాం విజ్ఞానేన విజ్ఞానమాదాయ, య ఏషోఽన్తర్హృదయ ఆకాశస్తస్మింఛేత' ఇతి. ఆకాశశబ్దశ్చ పరమాత్మని ప్రసిద్ధః 'దహరోఽస్మిన్నన్తర ఆకాశ' ఇతి. అతోఽత్ర జీవసంకీర్తనం తస్మాదర్థాన్తరభూతస్య ప్రాజ్ఞస్య పరస్య బ్రహ్మణః ప్రతిబోధనార్థ మిత్యవగమ్యతే. తస్మాదస్మిన్ వాక్యే పురుషాదర్థాన్తరభూతస్య నిఖిలజగత్కారణస్య పరస్యైవ బ్రహ్మణో వేదితవ్యతయా భిధానాన్న తన్త్రసిద్ధస్య పురుషస్య తదధిష్ఠితస్య వా ప్రధానస్య కారణత్వం క్వచిదపి వేదాన్తే ప్రతీయత ఇతి సిద్ధమ్ ॥ 18 ॥ (ఇతి జగద్వాచిత్వాధికరణమ్, 5.)

జీవుడు చెప్పబడుటనుబట్టి వాక్యము జీవపరమనుకొనగూడదని సూత్రమున తు శబ్దము సూచించుచున్నది. ఇచట జీవుని చెప్పుట వేరొకఉద్దేశ్యమున ననగా జీవునికంటె వేరగు బ్రహ్మస్వరూపమును తెల్పుటకని శ్రీజైమిని తలచుచున్నారు. ఏలనన, ప్రశ్నప్రతివచనములనుబట్టి యట్లు తెలియుచున్నది. అదెట్లన, 'తౌ హ సుప్తం పురుషమాజగ్మతుః' వారు నిద్రించు పురుషునియొద్దకేగిరి. ఇత్యాది వాక్యమున నజాతుశత్రువు బాలాకిని దోడ్కొని ప్రాణముమాత్రము మేల్కొనియుండునట్టి నిద్రించు పురుషునియొద్దకేగి ప్రాణముయొక్క పేర్లతో [బృహత్ (గొప్పది) పాండరవాసాః (తెల్లని వస్త్రముగలది,) సోమ (చంద్రుడు) రాజన్ (రాజు) అనునవి ప్రాణముయొక్క పేర్లు 'తౌ హ సుషుప్తం పురుషమీయతుః తం హాజాతశత్రురామంత్రయాంచక్రే బృహత్ పాండరవాసః సోమ రాజన్' అను శ్రుతి యట్టి పేర్లను తెల్పుచున్నది. మహత్ అని పిలుచుటకు కారణము- 'ప్రాణో వావ జ్యేష్ఠశ్చ శ్రేష్ఠశ్చ' అను

శ్రుతిచే ప్రాణము జైష్ఠ్యశ్రైష్ఠ్యగుణములతో గొప్ప మహిమకలది. 'పాండరవాసాః' అనుటకు కారణము- 'కిం మే వాసః' నాకు వస్త్రమేద్ది యని ప్రాణమడుగగా 'ఆపో వావ వాసః' ఉదకములే వస్త్రమని బదులు చెప్పెను. భోజనము చేయబోవునపుడు ద్విజులు ఔపోసనము పుచ్చుకొను తీర్థము ప్రాణమునకు వస్త్రముగ ఉపనిషత్తులందు చెప్పబడెను. 'యచ్ఛుక్లం తదపాం' అను శ్రుతివలన ఉదకముయొక్క స్వాభావికవర్ణము తెలుపుగా తెలియవచ్చుటచే నచట ప్రాణము తెల్లని వస్త్రముగలదిగ చెప్పబడెను. సోమః అని పిలుచుటకు కారణము- సప్తాన్నబ్రాహ్మణమున 'అథైతస్య ప్రాణస్యాపశ్శరీరం జ్యోతిరూపమసౌ చంద్రః' అనువాక్యమున చంద్రుని జ్యోతిస్సు ప్రాణముయొక్క రూపముగ చెప్పబడెను. అందుచే ప్రాణమునకు చంద్రసంబంధముకలదు. అట్టి సంబంధమునుబట్టి ప్రాణము చంద్రుడని పిలువబడినది. 'తద్గుణసారత్వాత్తద్వ్యపదేశః' (వంకాయలు అమ్మువానిని వంకాయలుఅని పిలుచునట్లని ఎఱుగునది.) 'రాజన్' అని పిలుచుటకు కారణము- 'ప్రాణో వై సమ్రాట్' అను శ్రుతివాక్యమున ప్రాణము చక్రవర్తిగ చెప్పబడినది.] పిలిచి, కఱ్ఱతో తట్టుటచే జీవుడు ప్రాణాదులకంటె వేరైన వాడని బాలాకికి తెల్ప ఆపై, 'క్వైష ఏతద్బాలాకే పురుషోఽశయిష్ట, క్వవా ఏతదభూత్కుత ఏతదాగాత్' ఇత్యాది వాక్యమున అట్టి జీవునికంటెను వేరైనవాడగు పరమాత్మనుగూర్చి తెల్పినట్లు స్పష్టము. ఇందులకుదహరింపబడిన 'యదా సుప్తస్స్వప్నం న కథంచన పశ్యత్యథాస్మిన్ ప్రాణ ఏవైకధా భవతి ఏతస్మాదాత్మనః ప్రాణా యథాయతనం విప్రతిష్ఠన్తే ప్రాణేభ్యో దేవా దేవేభ్యో లోకాః' అను వివరణవాక్యమున్ను జీవునికంటెను వేఱు వస్తువగు పరమాత్మను తెల్పునదియే. నిద్రనొందిన ఈ జీవుడెవ్వనియందుండి జాగరితస్వప్నావస్థసంబంధులగు సుఖదుఃఖముల యనుభవమువలన కల్గుకాలుష్యములేకుండ ప్రసన్నుడై స్వస్థతను బొందియుండునో, ఎవనినుండి యితడు కర్మానుభవమునకై మరల తిరిగివచ్చునో అతడే పరమాత్మ అదెట్లనిన, 'సతా సోమ్య తదా సంపన్నో భవతి' అనియు, 'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తో న బాహ్యం కిఞ్చన వేద నాన్తరం' అనియు, నిట్టిచోట్ల జీవాత్మకంటెను వేరగు పరమాత్మ సుషుప్త్యవస్థయందు జీవుని కాధారభూతుడుగా ప్రసిద్ధినొందినవాడు. కావున నిచట జీవుని చెప్పుటకంటెను వేరగు పరమాత్మను ప్రతిపాదించుటకేనని ప్రశ్నోత్తరములనుబట్టి నిశ్చయింపబడుచున్నది.

ఇచట వినబడు ప్రశ్నప్రతివచనములు జీవునిగూర్చినవియు, సుషుప్త్యవస్థయందు జీవుని కాధారభూతములు నాడులేయనియు, ఇంద్రియములు ప్రాణమని వ్యవహరింపబడునట్టి జీవునియందే లయమగుచున్నవని పూర్వపక్షి చేయువాదము అయుక్తము. ఏలనన, నాడులు స్వప్నసమయమున జీవుడుండెడిస్థానము పైనజెప్పినట్లు బ్రహ్మమే సుషుప్తిసమయమున జీవుని స్థానము. మరియు ప్రాణమని పిల్వబడు బ్రహ్మమునందే జీవునికిని వానియుపకరణములగు వాగాదీంద్రియసముదాయమునకును సంగమనిర్గమములు జెప్పబడెను. మరియు, వాజసనేయులీ బాలాక్యజాతశత్రుసంవాదమునుగూర్చి చదువునపుడు, పరమాత్మను సుషుప్తిని బొందినవాడును విజ్ఞానమయుడునగు జీవునికంటె వేరు వస్తువునుగ 'య ఏష విజ్ఞానమయః పురుషః క్వైష తదాభూత్కుత ఏతదాగాత్' ఈ విజ్ఞానమయుడగు జీవుడు సుషుప్తియందెచట నుండెను? మరల నెచటనుండి వచ్చెను? అనియు, 'యత్రైషు ఏతత్సుప్తోఽభూద్య ఏష విజ్ఞానమయః పురుషః తదైతేషాం ప్రాణానాం విజ్ఞానేన విజ్ఞానమాదాయ య ఏషోఽన్తర్హృదయ ఆకాశస్తస్మింఛ్ఛేతే' సుషుప్తియందీ పురుషుడెచ్చట నుండుననగా, నీ విజ్ఞానమయుడగు జీవుడపుడు ఇంద్రియములకుగల విజ్ఞానశక్తిని తనయందుంచుకొని లోననుండు హృదయాకాశమున శయనించు చున్నాడనియు, నిట్టి వాక్యములందు జెప్పబడెను. పైవాక్యముల ఆకాశమనగా, పరమాత్మ. ఏలనన, ఆకాశశబ్దము పరమాత్మను తెల్పునదిగ 'దహరోఽస్మిన్నంతర ఆకాశః' ఇత్యాదుల ప్రసిద్ధము. కావున నీ ప్రకరణమున జీవుని జెప్పుట ప్రాజ్ఞుడగు

పరమాత్మను తెల్పుటకేయని తెలియుచున్నది. కావున పైవాక్యమున జీవునికంటె వేరువస్తువును నిఖిలజగత్కారణమునగు పరబ్రహ్మము తెలియవలసినదిగ నుపదేశింపబడుటచే సాంఖ్యసిద్ధాంతప్రసిద్ధుడగు పురుషుడుగాని వానిచే నధిష్ఠింపబడిన ప్రకృతిగాని జగత్కారణముగ వేదాన్తములయందెచ్చటను తెలియవచ్చుటలేదని సిద్ధము. (జగద్వాచిత్వాధికరణము ముగిసెను. 5.)

33. వాక్యాన్వయాధికరణమ్ 1-4-6

128. వాక్యాన్వయాత్. 1-4-19.

టీ:-వాక్యాన్వయాత్ = సర్వేశ్వరుడు జగత్కారణమగుటచేతనే వాక్యమునందలి యవయవములు పరస్పరము అన్వయముగలవియగుచున్నవి.

తా:-సర్వేశ్వరుడు జగత్కారణముగ గొనబడినచోనే వేదాన్తవాక్యావయవములు పరస్పరము అన్వయము గలవగుటనుబట్టి యట్లు తెలియుచున్నది.

అత్రాపి కాపిలతన్త్రసిద్ధపురుషతత్త్వావేదనపరం వాక్యం క్వచిద్దృశ్యత ఇతి తదతిరిక్త ఈశ్వరో నామ న కశ్చిత్ సంభవతీత్యాశఙ్క్య నిరాకరోతి. బృహదారణ్యకే మైత్రేయీబ్రాహ్మణే శ్రూయతే - 'న వా అరే పత్యుః కామాయ పతిః ప్రియో భవత్యాత్మనస్తు కామాయ పతిః ప్రియో భవతీ'త్యారభ్య, 'న వా అరే సర్వస్య కామాయ సర్వం ప్రియం భవత్యాత్మనస్తుకామాయ సర్వం ప్రియం భవత్యాత్మా వారే ద్రష్టవ్యశ్శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః. మైత్రేయ్యాత్మని ఖల్వరే దృష్టే శ్రుతే మతే విజ్ఞాతే ఇదం సర్వం విదితమి'తి ।। తత్ర సంశయః - కిమస్మిన్ వాక్యే ద్రష్టవ్యతయోపదిశ్యమానస్తన్త్రసిద్ధః పురుష ఏవ, అథ వా సర్వజ్ఞస్సత్యసఙ్కల్పస్సర్వేశ్వర ఇతి? కిం యుక్తమ్? పురుష ఇతి. కుతః? ఆదిమధ్యావసానేషు పురుషస్యైవ ప్రతీతేః. ఉపక్రమే తావత్ పతిజాయాపుత్రవిత్తపశ్వాదిప్రియత్వయోగాజ్జీవాత్మైవ ప్రతీయతే. మధ్యేఽపి 'విజ్ఞానఘన ఏవైతేభ్యో భూతేభ్యస్సముత్థాయ తాన్యేవానువినశ్యతి న ప్రేత్య సఞ్జ్ఞాస్తీ'త్యుత్పత్తివినాశయోగాత్స ఏవావగమ్యతే. తథాన్తే చ 'విజ్ఞాతారమరే కేన విజానీయా'దితి స ఏవ జ్ఞాతా క్షేత్రజ్ఞ ఏవ ప్రతీయతే. నేశ్వరః. అతః తన్త్రసిద్ధపురుషప్రతిపాదనపరమిదం వాక్యమితి నిశ్చీయతే. నను 'అమృతత్వస్య తు నాశాస్తి విత్తేనే'త్యుపక్రమాదమృతత్వప్రాప్త్యుపాయోపదేశపరమిదం వాక్యమిత్యవగమ్యతే. తత్కథం పురుషప్రతిపాదనపరత్వమస్య వాక్యస్య? తదుచ్యతే - అత ఏవ హ్యత్ర పురుషప్రతిపాదనమ్. తన్త్రే హ్యచిద్ధర్మాధ్యాసవియుక్తపురుషస్వరూపయాథాత్మ్యవిజ్ఞానమేవామృతత్వహేతుత్వేనోచ్యతే. అతో జీవాత్మనః ప్రకృతివియుక్తం స్వరూపమిహామృతత్వాయ 'ఆత్మా వారే ద్రష్టవ్య' ఇత్యాదినోపదిశ్యతే. సర్వేషామాత్మనాం ప్రకృతివియుక్తం స్వరూపమేకరూపమితి ప్రకృతివియుక్తస్వాత్మయాథాత్మ్యవిజ్ఞానేన సర్వ ఏవాత్మానో విదితా భవన్తీత్యాత్మవిజ్ఞానేన సర్వవిజ్ఞాన ముపపన్నమ్. దేవాదిస్థావరాన్తేషు సర్వేషు భూతేష్వాత్మస్వరూపస్య జ్ఞానైకప్రకారత్వాత్ 'ఇదం సర్వం యదయమాత్మే'త్యైకాత్మ్యోపదేశః. దేవాద్యాకారాణామనాత్మాకారత్వాత్ 'సర్వం తం పరాదాది'త్యాదినా న్యత్వనిషేధశ్చ.'యత్ర హి ద్వైతమివ భవతీ'తి చ నానాత్వనిషేధేనైకస్వరూపే హ్యాత్మని దేవాదిప్రకృతిపరిణామభేదేన నానాత్వం మిథ్యేత్యుచ్యతే. 'తస్య హ వా ఏతస్య మహతో భూతస్య నిశ్వసితమేతద్యదృగ్వేద' ఇత్యాద్యపి ప్రకృతేరధిష్ఠాతృత్వేన పురుషనిమిత్తత్వాజ్జగదుత్పత్తే రుపపద్యతే. ఏవమస్మిన్ వాక్యే పురుషపరే నిశ్చితే సతి తదైకార్థ్యాత్ సర్వే వేదాన్తాస్తన్త్రసిద్ధం పురుషమేవాభిదధతీతి తదధిష్ఠితా ప్రకృతిరేవ జగదుపాదానం, నేశ్వర ఇతి.

సాంఖ్యసిద్ధాన్తప్రసిద్ధములగు పురుషాదితత్త్వముల దెల్పువాక్యములు కొన్నిచోట్ల గన్పడుటచే, నీశ్వరుడువేరొకడుండుట సంభవముగాదని మరల శంకించి, యట్టి శంకను నిరాకరించుచున్నారు.

వాజసనేయులు మైత్రేయీబ్రాహ్మణమున 'న వా అరే పత్యుః కామాయ పతిః ప్రియో భవత్యాత్మనస్తు కామాయ పతిః ప్రియో భవతి' ఓమైత్రేయీ! భర్తకై (కామమునకై) భర్త ప్రియుడుకాడు, ఆత్మకై భర్త ప్రియుడగుచున్నాడని ఆరంభించి, 'న వా అరే సర్వస్య కామాయ సర్వం ప్రియం భవత్యాత్మనస్తు కామాయ సర్వం ప్రియం భవతి ఆత్మా వా అరే ద్రష్టవ్యశ్శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః మైత్రేయ్యాత్మని ఖల్వరే దృష్టే శ్రుతే మతే విజ్ఞాతే ఇదం సర్వం విదితం' ఓమైత్రేయీ! సర్వమునకై సర్వము ప్రియముగాదు. కాని ఆత్మకై

సర్వము ప్రియమగుచున్నది. ఆత్మయే యెఱుగవలసినది, వినవలసినది, మననము చేయవలసినది, ధ్యానింపవలసినది. ఇట్లు ఆత్మ తెలియబడి, మననము చేయబడి, ఉపాసింపబడినచో, సర్వము తెలియబడిన దగును అని చదువుచున్నారు.

సంశయము-పైవాక్యమున తెలియవలసినవాడుగ చెప్పబడినవాడు సాంఖ్యసిద్ధాన్తప్రసిద్ధుడగు పురుషుడేనా? లేక, అతడు సర్వజ్ఞుడును, సత్యసంకల్పుడునగు, సర్వేశ్వరుడా?

పూర్వపక్షము-అతడు సాంఖ్యసిద్ధాన్తప్రసిద్ధుడగు పురుషుడు. ఏలనన, నిచట మొదటినుండి చివరివరకు పురుషుడే తెలియవచ్చుచున్నాడు. ఉపక్రమమున భార్యాభర్తలను పుత్రవిత్తపశ్వాదులను గూర్చిన ప్రీతితో సంబంధించినవానిని చెప్పుటచే నిచట జీవాత్మయే చెప్పబడినట్లు తెలియుచున్నది. మధ్యను 'విజ్ఞానఘన ఏవైతేభ్యో భూతేభ్యస్సముత్థాయ తాన్యేవానువినశ్యతి న ప్రేత్య సంజ్ఞాస్తి' ఈ విజ్ఞానపు ముద్దయగువాడీ భూతములనుండి బయల్వెడలి వాటితోగూడ నశించుచున్నాడు అనుచోట నితనికి జన్మనాశములతో సంబంధమున్నట్లు తెలియుటచే నిచట జెప్పబడివాడు జీవుడేయని తెలియుచున్నది. అట్లే అంతమునను, 'విజ్ఞాతారమరే కేన విజానీయాత్' తెల్సికొనువానిని (జీవుని) యెట్లు తెలియవలెను, అనుటచే జీవుడే చెప్పబడినట్లు తెలియవచ్చుచున్నాడు. కావున నిచట ఈశ్వరుడు చెప్పబడలేదు. కావున నీపైవాక్యము సాంఖ్యసిద్ధాన్తప్రసిద్ధుడగు పురుషుని తెల్పుచున్నది. అయితే ప్రారంభమున 'అమృతత్వస్య తు నాశాస్తి విత్తేన' మోక్షమునకు ద్రవ్యముతో నిమిత్తము లేదు. అని చెప్పియుండుటచే, నీవాక్యము మోక్షోపాయము నుపదేశించునదిగ తెలియవచ్చుచుండ, నది పురుషుని ప్రతిపాదించునని ఏలచెప్పదగునని యడిగినచో, అది మోక్షోపాయమును ప్రతిపాదించుటచేతనే నది పురుషుని ప్రతిపాదించుచున్నది. ఎట్లన, అచేతనపదార్థముల ధర్మములను తనయందారోపించుకొనని పురుషుడు యధార్థస్వరూపమును తెల్సికొనుటచేకదా సాంఖ్యతంత్రమున మోక్షోపాయముగ చెప్పబడుచున్నది. కావున ప్రకృతిసంబంధములేని జీవాత్మస్వరూపమిచట మోక్షమునకై 'ఆత్మా వా అరే ద్రష్టవ్యః' ఇత్యాదివాక్యమున నుపదేశింపబడుచున్నది. మరియు అన్నిఆత్మలయొక్కయు ప్రకృతివియుక్తమగు రూపము ఒకేవిధమైనదిగాన, నట్లు ప్రకృతి వియుక్తమగు స్వాత్మస్వరూపమును యధార్థముగ నెఱుగుటచే నన్ని యాత్మలును తెల్సినవేయగుటచే నిచట ఆత్మను తెల్సుకొనుటచే సర్వము విదితమగుటయును కూడుచున్నది. దేవాదిస్థావరాన్తసకలభూతములలో నున్న ఆత్మస్వరూపమొక్కటియేగాన, 'ఇదం సర్వం యదయమాత్మా' ఇదంతయు ఆత్మయే, అనియిట్లాత్మ యొక్కటియే యగుట నుపదేశింపబడెను. దేవాది శరీరముల ఆకారములు ఆత్మయొక్క ఆకారము కాకపోవుటచే 'సర్వం తం పరా దద్యాత్' అనుచోట వేరొక ఆకారమగుటను నిషేధించి యున్నారు. ఆత్మయొక్క ఆకారమొకే విధమైయుండగా ప్రకృతిపరిణామరూపమగు దేవాది శరీరభేదమునుబట్టి ఆత్మాకారమును వేరువేరని తెలియుట మిధ్యాజ్ఞానమని 'యత్ర హి ద్వైతమివ భవతి' ఇత్యాది శ్రుతులయందు జెప్పబడుచున్నది. జగదుత్పత్తి, ప్రకృతి నధిష్ఠించి యుండువాడగుటచే పురుషుడే నిమిత్తముగ గలదగుటచే 'తస్య హ వా మహతో భూతస్య నిశ్వసితమేతద్యదృగ్వేదః' ఇత్యాదివాక్యమున జెప్పియున్నట్టి ఋగ్వేదాద్యుత్పత్తియును ఆ పురుషునివలన గల్గవచ్చును. ఇట్లీపైవాక్యము పురుషపరముగ నిశ్చయింపబడగా, దానితో నేకార్థముగలవి యగుటచే నుపనిషద్వాక్యములన్నియును సాంఖ్యసిద్ధాన్తప్రసిద్ధుడగు పురుషునే తెల్పుచున్నవి. కావున నట్టి పురుషునిచే నధిష్ఠింపబడిన ప్రకృతియే జగత్తునకు ఉపాదానకారణముగాని, ఈశ్వరుడు కాడు.

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే - వాక్యాన్వయాదితి. సర్వేశ్వర ఏవాస్మిన్ వాక్యే ప్రతీయతే. కుతః? ఏవమేవ హి వాక్యావయవానామన్యోన్యాన్వయస్సమఞ్జసో భవతి. 'అమృతత్వస్య తు నాశాస్తి విత్తేనే'తి యాజ్ఞవల్క్యేనాభిహితే 'యేనాహం

నామృతా స్యాం కిమహం తేన కుర్యాం యదేవ భగవాన్ వేద తదేవ మే బ్రూహీ'త్యమృతత్వానుపాయతయా విత్తాద్యనాదరేణామృతత్వప్రాప్త్యుపాయమేవ ప్రార్థయమానాయై మైత్రేయ్యై తదుపాయతయా ద్రష్టవ్యత్వేనోపదిష్టోఽయమాత్మా పరమాత్మైవ, 'తమేవ విదిత్వాతిమృత్యుమేతి', 'తమేవం విద్వానమృత ఇహ భవతి, నాన్యః పన్థాః' ఇత్యాదిభిరమృతత్వస్య పరమపురుషవేదనైకోపాయతయా ప్రతిపాదనాత్. పరమపురుషవిభూతిభూతస్య ప్రాప్తురాత్మనః స్వరూపయాథాత్మ్యమ్ అపవర్గ సాధనపరమపురుషవేదనోపయోగితయా వగన్తవ్యమ్. న స్వత ఏవోపాయత్వేన. అతోఽత్ర పరమాత్మైవామృతత్వోపాయతయా 'ద్రష్టవ్య' ఇత్యాదినోపదిశ్యతే. తథా 'తస్య హ వా ఏతస్య మహతో భూతస్య నిశ్వసితమేతద్యదృగ్వేద' ఇత్యాదినా కృత్స్నస్య జగతః కారణత్వముచ్యమానం పరమపురుషాదన్యస్య కర్మపరవశస్య ముక్తస్య నిర్వ్యాపారస్య చ పురుషమాత్రస్య న సంభవతి. తథా 'ఆత్మనో వా అరే దర్శనేనే'త్యాదినా ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానమభిధీయమానం సర్వాత్మభూతే పరమాత్మన్యేవాపకల్పతే. యత్త్వేతదేకరూపత్వాదాత్మనామేకాత్మవిజ్ఞానేన సర్వాత్మవిజ్ఞానముచ్యత ఇతి తదయుక్తమ్; అచేతనప్రపఞ్చజ్ఞానాభావేన సర్వవిజ్ఞానాభావాత్. ప్రతిజ్ఞోపపాదనాయ చ 'ఇదం బ్రహ్మేదం క్షత్ర'మిత్యుపక్రమ్య 'ఇదం సర్వం యదయమాత్మే'తి ప్రత్యక్షాదిసిద్ధం చిదచిన్మిశ్రం ప్రపఞ్చమిదమితి నిర్దిశ్య, ఏతదయమాత్మేత్యైకాత్మ్యోపదేశశ్చ పరమాత్మన ఏవోపపద్యతే. న హీదంశబ్దవాచ్యం చిదచిన్మిశ్రం జగత్ పురుషేణాచిత్సంస్పృష్టేన తద్వియుక్తేన స్వరూపేణ వావస్థితేన చైక్యముపగచ్ఛతి. అత ఏవ 'సర్వం తం పరాదాద్యోఽన్యత్రాత్మనః సర్వం వేదే'తి వ్యతిరిక్తత్వేన సర్వవేదననిన్దా చ. తథా ప్రథమే చ మైత్రేయీబ్రాహ్మణే 'మహద్భూతమనన్తమపారమి'తి శ్రుతా మహత్త్వాదయో గుణాః పరమాత్మన ఏవ సంభవన్తి. అతస్స ఏవాత్ర ప్రతిపాద్యతే.

సిద్ధాన్తము- వాక్యాన్వయమునుబట్టి చూడగా పైవాక్యమున సర్వేశ్వరుడే చెప్పబడినట్లు తెలియుచున్నది. ఏలనన, అట్లన్వయము జేసికొన్ననే వాక్యావయవములకు పరస్పరము అన్వయము కుదురును. అదెట్లన 'అమృతత్వస్య తు నాశాస్తి విత్తేన' మోక్షమునకు ద్రవ్యముతో నిమిత్తము లేదు, అని యాజ్ఞవల్క్యుడు చెప్పగా, నంతట మైత్రేయి 'యేనాహం నామృతా స్యాం కిమహం తేన కుర్యాం యదేవ భగవాన్ వేద తదేవ మే బ్రూహి' దేనిమూలముగ నాకు మోక్షము లభింపదో, దానితో నాకేల? తమరు దేనిని తెల్సికొంటిరో, దానిని తెల్పుదురుగాక! అను వాక్యమున మోక్షమున కుపాయములు కాకపోవుటచే ధనాదుల ననాదరణజేసి మోక్షప్రాప్త్యుపాయభూతమగు దానికై ప్రార్థించునట్టి మైత్రేయికి అట్టి ఉపాయముగ గన్గొనవలసినదిగ నుపదేశింపబడిన యీఆత్మ పరమాత్మయే. ఏలనన, 'తమేవం విదిత్వాఽతిమృత్యుమేతి' అనియు, 'తమేవం విద్వాన్ అమృత ఇహ భవతి నాన్యః పన్థాః' ఇత్యాదిచోట్ల మోక్షమునకు బ్రహ్మోపాసనమే ఉపాయముగ ప్రతిపాదింపబడెను. పరమపురుషుని విభూతిలో జేరిన వాడును పరమపురుషుని బొందువాడునగు జీవాత్మయొక్క స్వరూపమునుగూర్చిన జ్ఞానము మోక్షసాధనమగు పరమపురుషునిగూర్చిన ఉపాసనమున నుపయోగింపబడునదిగ నెఱుగునది. మరియు, నది స్వతంత్రముగ మోక్షోపాయమని యెఱుగతగదు. కావున నిచట పరమాత్మయే మోక్షోపాయమని 'ద్రష్టవ్యః' ఇత్యాది వాక్యములు తెల్పుచున్నవి. అట్లే 'తస్య హ వా ఏతస్య మహతో భూతస్య నిశ్వసితమేతద్యదృగ్వేదః' ఇత్యాది వాక్యమున నీ సకల ప్రపంచమునకును కారణముగ జెప్పబడుట పరమపురుషునికంటె వేరై బద్ధుడై నిర్వ్యాపారుడగు ముక్తుడునుగాని పురుషమాత్రునియందు సంభవింపదు. అట్లే 'ఆత్మనో వా అరే దర్శనేన' ఇత్యాది వాక్యమున జెప్పినట్లు, ఒకటి తెలియుటచే సర్వము తెలియవచ్చుట. సర్వాత్మయగు పరమాత్మయందే కుదురును. ఆత్మల యాకారమొకే విధమైనదగుటచే నొకదానిని తెల్సికొనుటచేసర్వాత్మలనుగూర్చి తెలియవచ్చుననెడి పూర్వపక్షి వాదమయుక్తము. ఏలనన, అపుడచేతనమగు ప్రపంచమునుగూర్చిన జ్ఞానము లేకపోవుటచే నన్నిటివిషయమగు జ్ఞానము కల్గనేరదు. మరియు నట్టి ప్రతిజ్ఞ నుపపాదించుటకై 'ఇదం బ్రహ్మేదం క్షత్రం' ఇది బ్రాహ్మణజాతి యిది క్షత్రియజాతి యని మొదలిడి 'ఇదం సర్వం యదయమాత్మా' అనుచోట ప్రత్యక్షాది ప్రమాణసిద్ధమును, చేతనాచేతనమిశ్రమమునగు ప్రపంచమును 'ఇదం - ఇది' అని తెల్పి, 'ఏతదయమాత్మా' ఇది యీయాత్మ అనుటచే నిదొక్కటియే ఆత్మగలది యనెడి ఉపదేశమున్ను పరమాత్మవిషయముననే ఉపపన్నమగుచున్నది.

చిదచిన్మిశ్రమమును, పై శ్రుతియందు 'ఇదం' అను శబ్దముచే తెల్పబడునట్టిదగు జగత్తుకు అచిత్తుతో చేరియుండు వాడగు బద్ధుడుగాని, యట్లు దానితో జేరనివాడగు ముక్తుడగు జీవుని స్వరూపముతోగాని ఐక్యము కుదురదు. కనుకనే 'సర్వం తం పరా దద్యాద్యోఽన్యత్రాత్మనః సర్వం వేద' ఎవడు పరమాత్మకంటె వేరగు దానినిగ దీనినంతయు తెల్సుకొనుచున్నాడో వానినంతయును వేరుగ జేయునను శ్రుతివాక్యము ఇదంతయు పరమాత్మకంటెను వేరుగనుండునదనెడి జ్ఞానమును నిందించుచున్నవి. అట్లే మైత్రేయీ బ్రాహ్మణమునను, మొట్టమొదట 'మహద్భూతమనంతమపారం' అను వాక్యమున తెలియవచ్చునట్టి మహత్త్వాది గుణములు పరమాత్మయందే యుండుట సంభవము. కావున నట్టి పరమాత్మయే యిచట ప్రతిపాదింపబడుచున్నాడు.

యత్తూక్తం పతిజాయాపుత్రవిత్తపశ్వాదిప్రియాన్వయినో జీవాత్మన ఉపక్రమే త్వన్వేష్టవ్యతయా ప్రతిపాదనాత్ తద్విషయమేవేదం వాక్యమితి, తదయుక్తమ్; 'ఆత్మనస్తు కామాయే'త్యాత్మశబ్దేన జీవాత్మసంశబ్దనే తస్య 'ఆత్మా వా అరే ద్రష్టవ్య' ఇత్యనేనాన్వయప్రసఙ్గాత్. 'ఆత్మా వా అరే ద్రష్టవ్య' ఇత్యాత్మనో ద్రష్టవ్యత్వోపయోగితయా 'ఆత్మనస్తు కామాయే'త్యుపదిష్టమితి ప్రతీయతే. ఆత్మనస్తు కామాయ - ఆత్మనః కామసమ్పత్తయే. కామ్యన్త ఇతి కామాః, ఆత్మన ఇష్టసమ్పత్తయ ఇతి యావత్. న చ జీవాత్మన ఇష్టసమ్పత్తయే పత్యాదయః ప్రియా భవన్తీత్యుక్తే సతి తస్య జీవస్య స్వరూపమన్వేష్టవ్యం భవతి. ప్రియమేవ హ్యన్వేష్టవ్యం, న తు ప్రియం ప్రతి శేషిణః ప్రియవియుక్తం స్వరూపమ్. యస్మాదాత్మన ఇష్టసమ్పత్తయే పత్యాదయః ప్రియా భవన్తి, తస్మాత్ పత్యాదిప్రియం పరిత్యజ్య తద్వియుక్తమాత్మస్వరూపమ న్వేష్టవ్యమిత్యసఙ్గతం భవతి. ప్రత్యుత న పత్యాదిశేషతయా పత్యాదీనాం ప్రియత్వమ్, అపి తు ఆత్మనః శేషతయా పత్యాదీనాం ప్రియత్వమిత్యుక్తే స్వశేషతయా త ఏవోపాదేయాః స్యుః. 'ఆత్మనస్తు కామాయ సర్వం ప్రియం భవతీ'త్యస్య పరేణానన్వయే వాక్యభేదః ప్రసజ్యతే. అభ్యుపగమ్యమానేఽపి వాక్యభేదే పూర్వవాక్యస్య న కిఞ్చిత్ ప్రయోజనం దృశ్యతే. అతః పత్యాది సర్వం ప్రియం పరిత్యజ్యాత్మన ఏవాన్వేష్టవ్యత్వం యథా ప్రతీయతే, తథా వాక్యార్థో వర్ణనీయః. సోఽయముచ్యతే - 'అమృతత్వస్య తు నాశాస్తి విత్తేనే'తి విత్తాదీనాం నిత్యనిర్దోషనిరతిశయానన్ద రూపామృతత్వప్రాప్త్యనుపాయతాముక్త్వా విత్తపుత్రపతిజాయాదీనాం సాతిశయదుఃఖమిశ్రకాదాచిత్క ప్రియత్వమనుభూయమానం న పత్యాదిస్వరూపప్రయుక్తమ్. అపి తు నిరతిశయానన్దస్వభావపరమాత్మప్రయుక్తమ్. అతో య ఏవ స్వయం నిరతిశయానన్దస్సన్నన్యేషామపి ప్రియత్వలేశాస్పదత్వమాపాదయతి, స పరమాత్మైవ ద్రష్టవ్య ఇత్యుపదిశ్యతే ।

పతి,జాయా,పుత్ర,ధనాదుల విషయమగు ప్రీతితో సంబంధముగల జీవునే యెఱుగవలసిన వానినిగ నుపక్రమమున ప్రతిపాదించియున్నందున, నీపైవాక్యమట్టి జీవునిగూర్చినదియే యనెడి పూర్వపక్షివాదము అయుక్తము. ఏలనన, 'ఆత్మనస్తు కామాయ' అను వాక్యముననుండు 'ఆత్మన్' శబ్దము జీవాత్మను తెల్పునదగుచో, 'ఆత్మా వా అరే ద్రష్టవ్యః' ఇత్యాది వాక్యముతో నన్వయము లేకపోవును. అందుచే 'ఆత్మ వా అరే ద్రష్టవ్యః' అనుచోట ఆత్మ సాక్షాత్కారమున కుపయుక్తముగ 'ఆత్మనస్తు కామాయ' అని ఉపదేశించినట్లు తెలియు చున్నది. 'ఆత్మనః కామాయ' అనగా ఆత్మయొక్క కామసంపత్తికిగానని యర్థము, 'కామ్యన్త ఇతి కామాః - కోరబడునవి' అను వ్యుత్పత్తినిబట్టి ఆత్మయొక్క యిష్టసంపత్తికిగానని యేర్పడుచున్నది. ఆత్మయొక్క యిష్టసంపత్తికిగ భర్తృభార్యాదులు ప్రియులగుచున్నారని చెప్పిన మాత్రమున జీవుని స్వరూపము తెలియవలసినదని ఏర్పడదు, కాని ప్రియమే తెలియవలసినదని యేర్పడుచున్నది. ఆత్మయొక్క ఇష్టప్రాప్తికిగ పత్యాదులు ప్రియులుగాన, నట్టిపత్యాదిరూపమగు ప్రియమును విడిచి అదిలేనట్టి ఆత్మస్వరూపము నెరుగవలెననుట యసంగతము. మరియు, పత్యాదులు తమ స్వరూపమునుబట్టి ప్రియులుగారు. ఆత్మనుబట్టియే వారు ప్రియులని చెప్పగా స్వాత్మనుబట్టి వారే తెలియవలసినవారని యేర్పడును. మరియు, తనకు శేషభూతులుగ వారు ప్రియులు గావచ్చును. ఈ వాక్యమునకు 'ఆత్మా వా అరే ద్రష్టవ్యః' ఇత్యాది వాక్యములతో సంబంధము లేనిచో వాక్యభేదముగల్గును. వాక్యభేదము నంగీకరించినను, పూర్వవాక్యమువలననెట్టి ప్రయోజనమును గాన్పించదు. కావున భర్తృభార్యాది రూపమగు సకల ప్రియమును వదలుకొని ఆత్మనే కన్గొట్టవలెననెడి యర్థము. ఎట్లు తెలియవచ్చునో, అట్లు

వాక్యార్థము జెప్పవలెను. దాని జెప్పెదము. 'అమృతత్వస్య తు నాశాస్తి విత్తేన' అను చోట నిత్యమును, దోషరహితమును, నిరతిశయానందమునునగు మోక్షమును గల్గజేయునట్టి యుపాయములు ధనధాన్యాదులు గావనియు, భార్యా,పుత్ర,ధన,ధాన్యాదులవలన గల్గునదియు, సాతిశయమును దుఃఖమిశ్రమమును, కాదాచిత్కముగ ననుభవింపబడునట్టి సుఖము భర్తృభార్యాదుల స్వరూపమునుబట్టి కల్గునదికాదు. అది నిరతిశయానంద స్వభావుడగు పరమాత్మనుండియే కల్గజేయబడునది. కావున నెవడు స్వయముగ నిరతిశయానందుడై యితర పదార్థములనున్ను అట్టి ఆనందలేశమాత్రము గలవానినిగ జేయుచున్నాడో, అట్టి పరమాత్మ తెలియవలసినవాడని యిచట నుపదేశింపబడుచున్నది.

తదయమర్థః - 'న వా అరే పత్యుః కామాయ పతిః ప్రియో భవతి' న హి పతిజాయాపుత్రవిత్తాదయో మత్ప్రయోజనాయ అహమస్య ప్రియః స్యామితి స్వసఙ్కల్పాత్ ప్రియా భవన్తి, అపి త్వాత్మనః కామాయ - పరమాత్మనః స్వారాధకప్రియప్రతిలమ్భనరూపేష్టనిర్వృత్తయ ఇత్యర్థః. పరమాత్మా హి కర్మభిరారాధితస్తత్తత్కర్మానుగుణం ప్రతినియతదేశకాలస్వరూపపరిమాణమారాధకానాం తత్తద్వస్తుగతం ప్రియత్వమాపాదయతి, 'ఏష హ్యేవానన్దయాతీ'తి శ్రుతేః. న తు తత్తద్వస్తుస్వరూపేణ ప్రియమప్రియం వా. యథోక్తమ్ 'తదేవ ప్రీతయే భూత్వా పునర్దుఃఖాయ జాయతే. తదేవ కోపాయ యతః ప్రసాదాయ చ జాయతే।। తస్మాద్దుఃఖాత్మకం నాస్తి న చ కిఞ్చిత్ సుఖాత్మకమ్ ।' ఇతి.

దీనినే 'న వా అరే పత్యుః కామాయ పతిః ప్రియో భవతి' ఇత్యాదివాక్యము తెల్పుచున్నది. అదెట్లన, పతి జాయా పుత్ర విత్తాదులు తమకొక కార్యముగల్గజేసికొనుటకై నేను ప్రియముగ నగుదునను సంకల్పముతో నవి ప్రియములగుటలేదు. ఐనచే నవి ఆత్మయొక్క కామమునకుగ అనగా తన భక్తుల యిష్టములను నెరవేర్చవలెననెడి పరమాత్మయొక్క ఉద్దేశ్యమును పూర్తిజేయుటకని యర్థము. అదెట్లన, పరమాత్మ యజ్ఞాదికర్మలచే నారాధింపబడి కర్మానుగుణముగ నాయాదేశములకు తగినట్లు తన భక్తులకు ఆయావస్తువులు ప్రియములగునట్లు చేయుచున్నాడు. 'ఏష హ్యేవానందయాతి' అను శ్రుతివాక్యమట్లు తెల్పుచున్నది. ఏలనన, వస్తువులు స్వరూపసిద్ధముగ ప్రియములుగాని,అప్రియములుగాని కాజాలవు. ఎట్లన, తదేవ ప్రీతయే భూత్వా పునర్దుఃఖాయ జాయతే। తదేవ కోపాయ యతః ప్రసాదాయ చ జాయతే।। తస్మాద్దుఃఖాత్మకం నాస్తి న చ కిఞ్చిత్సుఖాత్మకం।।' ఒకేవస్తువు ఒకప్పుడు సంతసము గల్గజేయునదై, కాలాంతరమున నదియే, దుఃఖమును గల్గజేయుచున్నది. అదియే యొకప్పుడాగ్రహమును వేరొకప్పు డనుగ్రహమును గల్గజేయు చున్నది.

'ఆత్మనస్తు కామాయే'త్యస్య జీవాత్మపరత్వేఽపి 'ఆత్మా వా అరే ద్రష్టవ్య' ఇతి తు పరమాత్మవిషయమేవ. తత్రాయమర్థః - యస్మాత్ పత్యాదీనామిష్టసమ్ప్రాప్తయే తత్పరవశేన పత్యాదయః ప్రియత్వేన నోపాదీయన్తే, అపి త్వాత్మేష్టసమ్ప్రాప్తయే స్వతన్త్రేణ స్వప్రియత్వేనోపాదీయన్తే. తస్మాద్య ఏవాత్మనో నిరుపాధికనిర్దోషనిరవధికప్రియః పరమాత్మా, స ఏవ హి ద్రష్టవ్యః, న దుఃఖమిశ్రాల్పసుఖదుఃఖోదర్కాః పరాయత్తతత్తత్స్వభావాః పతిజాయాపుత్రవిత్తాదయో విషయా ఇతి. అస్మింస్తు ప్రకరణే జీవాత్మవాచి శబ్దేనాపి పరమాత్మన ఏవాభిధానాత్, 'ఆత్మనస్తు కామాయ', 'ఆత్మా వా అరే ద్రష్టవ్య' ఇతి పూర్వోక్తప్రక్రియయోభయత్రాత్మశబ్దావేకవిషయౌ ।। 19 ।।

'ఆత్మనస్తు కామాయ' అనుచోటనుండు 'ఆత్మన్' శబ్దము జీవాత్మను తెల్పునదే యైననను,'ఆత్మా వా అరే ద్రష్టవ్యః' అనుచోట, 'ఆత్మన్' శబ్దము పరమాత్మను తెల్పునదియే. దీని యర్థమేమనగా, భర్తృభార్యాదుల యిష్టము గల్గజేయుటకై వారలకు పరవశుడగువానిచే నట్టి భర్తృభార్యాదులు ప్రియులుగ గ్రహింపబడరు. ఐనచో నాత్మకు ప్రియము గల్గజేయుటకుగనే స్వతంత్రముగ స్వప్రియములుగ గ్రహింపబడుచున్నారు. కావున నెవడు నిర్హేతుకముగను, నిర్దోషముగను, నిరవధికముగను, ఆత్మకు ప్రియుడగు పరమాత్మయో, అతడే తెలియవలసిన వాడుగాని దుఃఖమిశ్రమమగు అల్పసుఖమును, దుఃఖాధిక్యమునున్ను గల్గజేయునవియు, నట్టి విషయమున

పరాధీనములునునగు పతి,జాయా,పుత్ర,విత్తాది రూపములగు విషయములట్టివిగావు. ఇచట జీవాత్మను తెల్పెడి శబ్దముచే పరమాత్మ తెల్పబడుటచే 'ఆత్మనస్తు కామాయ' అనుచోటను, 'ఆత్మా వా అరే ద్రష్టవ్యః' అనియు నీ రెండుచోట్లను పూర్వము గన్పఱచినట్లు ఆత్మశబ్దములు ఒకవస్తువును తెల్పునవే.

మతాన్తరేణాపి జీవశబ్దేన పరమాత్మాభిధానోపపాదనాయాహ --

అవ:-ఇతరుల మతమునను జీవశబ్దము పరమాత్మను తెల్పునదని నిరూపించుటకై-

129. ప్రతిజ్ఞాసిద్ధేర్లింగమాశ్మరథ్యః. 1-4-20.

టీ:-ప్రతిజ్ఞాసిద్ధేః = ఒకటి తెలియుటచే సర్వము తెలియుననెడి వేదాన్తశాస్త్రపు ప్రతిజ్ఞ సిద్ధించుటకై యిది, లింగం= సూచకమని, ఆశ్మరథ్యః = ఆశ్మరథ్యాచార్యులు, మన్యతే = తలచుచున్నారు.

తా:-ఒక్కటి తెలియుటచే సర్వము తెలియవచ్చుననెడి వేదాన్తశాస్త్రపు ప్రతిజ్ఞ సిద్ధించుట కిది సూచకమని యాశ్మరథ్యాచార్యులు తలచుచున్నారు.

ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞాసిద్ధేరిదం లిఙ్గమ్, యజ్జీవాత్మవాచిశబ్దైః పరమాత్మనోఽభిధానమిత్యాశ్మరథ్య ఆచార్యో మన్యతే స్మ. యద్యయం జీవః పరమాత్మకార్యతయా పరమాత్మైవ న భవేత్, తదా తద్వ్యతిరిక్తతయా పరమాత్మ విజ్ఞానాదేతద్విజ్ఞానం న సేత్స్యతి. 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీది'తి ప్రాక్ సృష్టేరేకత్వావధారణాత్. 'యథా సుదీప్తాత్ పావకాద్విస్ఫులిఙ్గాస్సహస్రశః ప్రభవన్తే సరూపాః. తథాక్షరాద్వివిధాత్ సోమ్య భావాః ప్రజాయన్తే తత్ర చైవాపియన్తీ'త్యాదిభిః బ్రహ్మణో జీవానాముత్పత్తిశ్రవణాత్ తస్మిన్నేవ లయశ్రవణాచ్చ జీవానాం బ్రహ్మకార్యత్వేన బ్రహ్మైక్యమవగమ్యతే. అతో జీవశబ్దేన పరమాత్మాభిధానమితి ।। 20 ।।

ఒక్కటి తెలియుటచే సర్వము తెలియవచ్చుననెడి వేదాన్తశాస్త్రపు ప్రతిజ్ఞ సిద్ధించుట కిదిహేతువు. ఏలననగా, జీవాత్మను తెల్పునట్టి శబ్దములచే పరమాత్మ తెలియబడుచున్నాడని యాశ్మరథ్యాచార్యులు తలచెను. అదెట్లనిన, నీ జీవుడు పరమాత్మచే చేయబడినవాడు. అందుచే నతడును పరమాత్మయే. అట్లుకానిచో, నతడు పరమాత్మనుండి వేరుగ నుండు వస్తువగుటచే పరమాత్మ తెలియుటచే నీ జీవుడు తెలియరాడు. 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్' అను వాక్యమున సృష్టికిపూర్వము పరమాత్మయొక్కడే యుండెనని నిర్ధారించుటనుబట్టియు 'యథా సుదీప్తాత్పావకాద్విస్ఫులింగాస్సహస్రశః ప్రభవన్తే తథాక్షరాద్వివిధాస్సోమ్య భావాః ప్రజాయన్తే తత్ర చైవాపియన్తి' జ్వలించెడి అగ్నినుండి సమానరూపములగు వేలకొలది రవ్వలు బయల్వెడలునట్లు నాశరహితుడగు పరమాత్మనుండియును రెండువిధములగు పదార్థములు గల్గుచున్నవి. అవి వానియందే లయమగుచున్నవి, ఇత్యాది వాక్యముల బ్రహ్మమునుండి జీవులుత్పన్నులగుచున్నట్లును, వానియందే లయమగుచున్నట్లును, చెప్పియున్నది. అందుచే జీవులు బ్రహ్మముచే చేయబడిన వస్తువులగుటచేనవి బ్రహ్మముతో నైక్యముగలవిగ తెలియవచ్చుచున్నవి. కావున నిచట జీవవాచకమగు శబ్దముచే పరమాత్మ తెల్పబడుచున్నది.

130. ఉత్క్రమిష్యత ఏవంభావాదిత్యౌడులోమిః.1-4-21.

టీ:-ఉత్క్రమిష్యతః = శరీరమునుండి బయల్వెడలు జీవునికి, ఏవంభావాత్ = బ్రహ్మస్వరూపమువంటి స్వరూపముండుటచే జీవవాచకశబ్దముచే బ్రహ్మము తెల్పబడెనని, ఔడులోమిః = ఔడులోమి ఆచార్యుడు (మన్యతే = తలచుచున్నాడు.)

తా:-ఈ శరీరమునుండి బయల్వెడలి పరమాత్మను బొందెడి జీవుని స్వరూపము బ్రహ్మస్వరూపమువంటిది, కావున జీవవాచక శబ్దముచే బ్రహ్మము తెల్పబడెనని ఔడులోమ్యాచార్యుడు తలచుచున్నాడు.

యదుక్తం జీవస్య బ్రహ్మకార్యతయా బ్రహ్మణైకేనైక్యవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞోపపాదనార్థం బ్రహ్మణో జీవశబ్దేన ప్రతిపాదనమితి, తదయుక్తమ్. 'న జాయతే మ్రియతే వా విపశ్చిది'త్యాదినా జత్వశ్రుతేః జీవాత్మనాం ప్రాచీనకర్మఫలభోగాయ

జగత్సృష్ట్యభ్యుపగమాచ్చ. అన్యథా విషమసృష్ట్యనుపపత్తేశ్చ. బ్రహ్మకార్యస్య జీవస్య బ్రహ్మతాపత్తిలక్షణో మోక్ష ఆకాశాదివద వర్జనీయ ఇతి తదుపాయవిధానానుష్ఠానానర్థక్యాచ్చ. ఘటాదివత్ కారణప్రాప్తేర్వినాశరూపత్వేన మోక్షస్యాపురుషార్థత్వాచ్చ. జీవాత్మన ఉత్పత్తిప్రళయవాదోపపత్తిరుత్తరత్ర ప్రపఞ్చయిష్యతే. అతః 'ఏష సమ్ప్రసాదోఽస్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరంజ్యోతిరుపసమ్పద్య స్వేన రూపేణాభినిష్పద్యతే', 'యథా నద్యస్స్యన్దమానా స్సముద్రే అస్తం గచ్ఛన్తి నామరూపే విహాయ। తథా విద్వాన్నామరూపాద్వి ముక్తః పరాత్పరం పురుషముపైతి దివ్యమ్ ॥' ఇత్యుత్క్రమిష్యతః పరమాత్మభావాజ్జీవశబ్దేన పరమాత్మనోఽభిధానమిత్యౌడులోమిరా చార్యో మన్యతే స్మ ॥ 21 ॥

జీవుడు బ్రహ్మముచే కల్గజేయబడినవాడుగాన, నతనికి బ్రహ్మముతో నైక్యముండుటను బట్టి యొకటి తెలియుటచే సర్వము తెలియబడుననెడి వేదాన్తశాస్త్రపు ప్రతిజ్ఞను ఉపపాదించుటకై జీవవాచకశబ్దముచే బ్రహ్మము తెల్పబడుచున్నదనుట అయుక్తము. ఏలనన, 'న జాయతే మ్రియతే వా విపశ్చిత్' జీవుడు పుట్టుటగాని గిట్టుటగాని లేనివాడును శ్రుతివలన జీవుడు పుటుకలేనివాడని తెలియుటచే జీవాత్మలచే వాని ప్రాచీన కర్మముల ననుభవింపజేయుటకై జగత్తు సృజింపబడునట్లంగీకరింపబడుచున్నది. అట్లుగాకున్న, విషమసృష్టికి [సర్వేశ్వరుడు వారివారి కర్మలనుబట్టి వాటి కనుగుణముగ వారివారికి జన్మములగల్గజేయుచున్నాడని అంగీకరించుచో, వారివారికర్మానుగుణముగ కొందరిని అధికులుగను మరికొందరిని నికృష్టులుగను సృజించుట యగును. అట్లుగాక, సర్వేశ్వరుడు తన యిష్టప్రకారము సృజించుచో, వానికి పక్షపాతము కలదనుట వచ్చును.] ఉపపత్తి లేకపోవును. జీవుడు బ్రహ్మముయొక్క కార్యముగాన ఆకాశాదులవలె నతడును బ్రహ్మత్వమును బొందుట తప్పని సరి. అందులకై యొక యుపాయమును విధించుటయు, దాని ననుష్ఠించుటయును నిరర్థకములగును. ఘటాది పదార్థములు స్వకారణమగు మృత్తికతో జేరునట్లు, జీవులును స్వకారణమగు బ్రహ్మముతో జేరుచో, నది వాని నాశనమేయగుటచే మోక్షమొక పురుషార్థము (పురుషునిచే కోరబడునది) కాకపోవును. ఐనచో జీవునికి జన్మనాశములున్నట్లు శ్రుతియందు జెప్పియున్నదే యనెదవేమో, ఆవిషయమునుగూర్చి యికమీద చెప్పబోవుచున్నాము. కావున 'ఏష సంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుపసమ్పద్య స్వేన రూపేణాభినిష్పద్యతే' జీవుడీ శరీరములోనుండి బయల్వెడలి పరంజ్యోతిస్సును (పరమాత్మను) పొంది స్వస్వరూపావిర్భావము గలవాడగుచున్నాడనియు, 'యథా నద్యస్స్యన్దమానాః సముద్రేఽస్తంగచ్ఛన్తి నామరూపే విహాయ, తథా విద్వాన్నామరూపాద్విముక్తః పరాత్పరం పురుషముపైతి దివ్యం' ప్రవహించునట్టి నదులు సముద్రములోగలిసి నామరూపములను పోగొట్టుకొనునట్లు, ఈ జీవుడును శరీరప్రయుక్తములగు నామరూపములు లేనివాడై, పరాత్పరుడును, స్వయంప్రకాశుడునగు పరమాత్మను బొందుచున్నాడనియు, నిట్టి శ్రుతులయందు ఈ శరీరములోనుండి బయల్వెడలు జీవునికి పరమాత్మయొక్క స్థితి గల్గుటచే, నీ ప్రకరణమున పరమాత్మను తెల్పుటకై జీవవాచకమగు శబ్దము ప్రయోగింపబడెనని శ్రీఔడులోమ్యాచార్యులు తలచిరి.

131. అవస్థితేరితి కాశకృత్స్నః. 1-4-22.

టీ:-అవస్థితేః = పరబ్రహ్మము జీవునిలో నంతరాత్మగ నుండుటచే జీవవాచకమగు శబ్దము, బ్రహ్మమును తెల్పునదిగ ప్రయోగింపబడెను, ఇతి = అని, కాశకృత్స్నః = కాశకృత్స్నాచార్యుడు (మన్యతే = తలచుచున్నాడు.)

తా:-జీవునిలో నంతరాత్మగా నుండుటచేబ్రహ్మము జీవవాచకమగు శబ్దముచే తెల్పబడెనని శ్రీకాశకృత్స్నాచార్యులు తలచుచున్నారు.

యదుక్తముత్క్రమిష్యతో జీవస్య బ్రహ్మభావాద్బ్రహ్మణస్తచ్ఛబ్దేనాభిధానమితి, తదప్యయుక్తమ్; వికల్పాసహత్వాత్. అస్య జీవాత్మన ఉత్క్రాన్తేః పూర్వమనేవంభావః కిం స్వాభావికః, ఉతౌపాధికః? తత్రాపి పారమార్థికః, అపారమార్థికో వా? ఇతి. స్వాభావికత్వే బ్రహ్మభావో నోపపద్యతే. భేదస్య స్వరూపప్రయుక్తత్వేన స్వరూపే విద్యమానే తదనపాయాత్. అథ భేదేన సహ

స్వరూపమప్యపైతీతి. తథా సతి వినష్టత్వాదేవ తస్య న బ్రహ్మభావః, అపురుషార్థత్వాదిదోషప్రసఙ్గశ్చ. పారమార్థికోపాధికత్వే ప్రాగపి బ్రహ్మైవేతి ఉత్క్రమిష్యత ఏవంభావాదితి విశేషో న యుజ్యతే వక్తుమ్. అస్మిన్ పక్షే హ్యుపాధిబ్రహ్మవ్యతిరేకేణ వస్త్వన్తరాభావాన్నిరవయవస్య బ్రహ్మణ ఉపాధినా చ్ఛేదాద్యసంభవాచ్చోపాధిగత ఏవ భేద ఇత్యుత్క్రాన్తేః ప్రాగపి బ్రహ్మైవ. ఔపాధికస్య భేదస్యాపారమార్థికత్వే కస్యాయముత్క్రాన్తౌ బ్రహ్మభావ ఇతి వక్తవ్యమ్. బ్రహ్మణ ఏవావిద్యోపాధితిరోహిత స్వస్వరూపస్యేతి చేన్న, నిత్యముక్తస్వప్రకాశజ్ఞానస్వరూపస్యావిద్యోపాధితిరోధానాసంభవాత్. తిరోధానం నామ వస్తుస్వరూపే విద్యమానే తత్ప్రకాశనివృత్తిః. ప్రకాశ ఏవ వస్తుస్వరూపమిత్యఙ్గీకారే తిరోధానాభావః స్వరూపనాశో వా స్యాత్. అతో నిత్యావిర్భూత స్వస్వరూపత్వాత్ తస్యోత్క్రాన్తౌ బ్రహ్మభావే న కశ్చిద్విశేష ఇతి ఉత్క్రమిష్య ఇతి విశేషణం వ్యర్థమేవ. 'అస్మాచ్ఛరీరాత్ సముత్థాయే'తి పూర్వమనేవంరూపస్య న తదానీం బ్రహ్మతాపత్తిమాహ, అపి తు పూర్వసిద్ధస్వరూపస్యావిర్భావమ్. తథా హి వక్ష్యతే 'సంపద్యావిర్భావః స్వేన శబ్దాది'త్యాదిభిః. అతః 'అనేన జీవేనాత్మనా నుప్రవిశ్య'. 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మా న్తర్యామ్యమృతః', 'యోఽక్షరమన్తరే సఞ్చరన్ యస్యాక్షరం శరీరం యమక్షరం న వేద ఏష సర్వభూతాన్తరాత్మా పహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః', 'అన్తఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా' ఇతి స్వశరీరభూతే జీవాత్మన్యాత్మతయా వస్థితేః జీవశబ్దేన బ్రహ్మప్రతిపాదనమితి కాశకృత్స్న ఆచార్యో మన్యతే స్మ. జీవశబ్దశ్చ జీవస్య పరమాత్మపర్యన్తస్యైవ వాచకో న జీవమాత్రస్యేతి పూర్వమే వోక్తమ్ 'నామరూపే వ్యాకరవాణీ'త్యత్ర. ఏవమాత్మశరీరభావేన తాదాత్మ్యోపపాదనే పరస్య బ్రహ్మణోఽపహతపాప్మత్వసర్వజ్ఞత్వాదిగోచరా జీవస్యావిదుషశ్చోచతో బ్రహ్మోపాసనామోక్షవాదిన్యో జగత్సృష్టిప్రలయాభిధాయిన్యో జగతః బ్రహ్మతాదాత్మ్యోపదేశపరాశ్చ సర్వాః శ్రుతయః సమ్యగుపపాదితా భవన్తీతి కాశకృత్స్నీయ మేవ మతం సూత్రకారస్స్వీకృతవాన్ ।

ఈ శరీరమునుండి బయల్వెడలునపుడు జీవుడు బ్రహ్మముయొక్క స్థితిని బొందుటచే జీవవాచకమగు శబ్దముచే బ్రహ్మము తెల్పబడుచున్నదని చెప్పుట అయుక్తము. ఏలనన, అట్టివాదము వికల్పములకు (వికల్పయుక్తమగు తర్కమునకు) నిలువదు. అదెట్లన, ఈ జీవుడు శరీరమునుండి బయల్వెడలుటకు పూర్వమిట్టివాడుగ నుండకపోవుట యనునది ఈతనికి స్వభావసిద్ధమా? లేక, యొక ఉపాధినిబట్టి వచ్చినదా? ఉపాధిచే వచ్చినదగుచో, నట్టి యుపాధి వాస్తవమా? కాదా? అట్టి స్థితి యతనికి స్వభావసిద్ధమగుచో, నతనికి బ్రహ్మముయొక్క స్థితి మరల సంప్రాప్తమగుట అసంభవము. ఏలనన, జీవేశ్వరులకుగల భేదము స్వరూపమునుబట్టి యుండునదిగాన, స్వరూపమున్నంతవరకు నది పోజాలదు. భేదము నశించునపుడు స్వరూపమును నశించునని వాదించెదవా? అట్లగుచో, జీవుడు స్వరూపముతోగూడ నశించుచున్నాడుగాన, వానికి పరబ్రహ్మస్థితిగల్గుటకవకాశమే లేదే? పైగా పైన చెప్పినట్లు మోక్షమొక పురుషార్థముగాదనుట మొదలగు దోషములేర్పడును. వాస్తవమగు నొక ఉపాధినిబట్టి ఆ భేదమేర్పడుచో, నీ జీవుడు శరీరమునుండి బయల్వెడలుటకు ముందు బ్రహ్మమే కావున శరీరమునుండి బయల్వెడలునప్పుడితడు బ్రహ్మభావమును బొందుచున్నాడనుట కుదురదు. అదెట్లన, ఉపాధికంటెను బ్రహ్మముకన్నను వేరుగ వేరొక వస్తువెద్దియును లేనందున, అవయవరహితుడగు బ్రహ్మమునకుపాధిమూలములగు అచ్ఛాదనాదులు (మూయబడుట మొదలగునవి) గల్గుట యసంభవమగుటచే భేదము ఉపాధి యందుండునదే. కావున జీవుడు శరీరములోనుండి బయల్వెడలుటకు పూర్వమున్ను బ్రహ్మమే. ఉపాధిసంబంధియగు భేదము వాస్తవముకాదన్నచో, శరీరమునుండి బయల్వెడలునపుడు బ్రహ్మభావమెవ్వనికి గల్గుచున్నదో చెప్పవలెను. అవిద్యారూపమగు నుపాధిచే గప్పబడిన స్వరూపముగల బ్రహ్మమునకే అది కల్గుచున్నదన్నచో, అట్లు చెప్పరాదు. ఏలనన, నిత్యముక్తస్వయంప్రకాశమగుజ్ఞానమే స్వరూపముగాగల పరబ్రహ్మమునకు అవిద్యామూలకమగు తిరోధానము (స్వరూపము మూయబడుట) గల్గుట యసంభవము. వస్తుస్వరూపమట్లుండగ, దాని ప్రకాశము నివర్తించుటనుగదా తిరోధానమందురు. ప్రకాశమే వస్తుస్వరూపమని అంగీకరించుచో దానికి తిరోధానమే సంభవించకపోవును. అథవా, దానికదిస్వరూపనాశమే కావలసివచ్చును.

కావున వాని స్వరూపమెల్లపుడును ప్రకటితముగ నుండునుగాన శరీరమునుండి బయల్వెడలు సమయముననే యది ప్రకటితమగు బ్రహ్మ భావము కలదియగునని తెల్పుటకై అందు 'ఉత్క్రమిష్యతః' అను విశేషణమునిచ్చి యుండుట నిరర్థకమే. ఏలనన, 'అస్మాచ్ఛరీరాత్సముత్థాయ' అనువాక్యము పూర్వము బ్రహ్మముగ నుండనివాడిప్పుడు నూతనముగ బ్రహ్మమగుచున్నాడని తెల్పుటలేదు. ఐనచో, పూర్వముండియున్న స్వరూపమే ఇపుడు ప్రకటితమగుచున్నదని తెల్పుచున్నది. అట్లే కదా 'సంపద్యావిర్భావస్స్వేనశబ్దాత్' ఇత్యాదిసూత్రముచే సూత్రకారులు చెప్పబోవుచున్నారు. కావున 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్య' అనియు. 'య ఆత్మని తిష్ఠన్ ఆత్మనో అంతరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమంతరో యమయతి స త ఆత్మా అంతర్యామ్యమృతః' అనియు, 'యోఽక్షరమన్తరే సంచరన్ యస్యాక్షరం శరీరం యమక్షరం న వేద ఏష సర్వభూతాంతరాత్మా అపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' అనియు, 'అన్తః ప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా' అనియు నీ శ్రుతులయందు చెప్పియున్నట్లు పరమాత్మ తనకు శరీరభూతులగు జీవులలో నంతరాత్మగ నుండుటచే జీవవాచకమగు శబ్దముచే నతడు తెలియబడుచున్నాడని శ్రీకాశకృత్స్నాచార్యులు తలచుచున్నారు. జీవశబ్దము పరమాత్మపర్యంతము జీవుని తెల్పునదిగాని, యది కేవలము జీవునిమాత్రము తెల్పునదికాదని ఇంతకు ముందే 'నామరూపే వ్యాకరవాణి' అనువాక్యమున చెప్పబడెను. ఇట్లు జీవాత్మపరమాత్మలకుగల శరీరశరీరి భావమునుబట్టి వారలకైక్యము నుపపాదించినచో బ్రహ్మము సర్వజ్ఞత్వాపహతపాప్మత్వాది గుణములుగలదియని చెప్పునవియు సంసారమున నజ్ఞానవశమున దుఃఖపడెడి జీవునికి బ్రహ్మోపాసనమువలన మోక్షము సిద్ధించునని చెప్పునవియు జగత్తుయొక్క సృష్టిప్రళయములు చెప్పునవియు, జగత్తునకు బ్రహ్మముతో నైక్యము చెప్పునవియును ఈ సకల శ్రుతులును బాగుగ నుపపాదింపబడినవగుచున్నవి. కావున నీ పైన దెల్పిన శ్రీకాశ్నకృత్స్నాచార్యులవారి మతమునే సూత్రకారులును అంగీకరించియుండిరి.

అయమత్ర వాక్యార్థః - అమృతత్వోపాయే మైత్రేయ్యా పృష్టే యాజ్ఞవల్క్యః 'ఆత్మా వా అరే ద్రష్టవ్య' ఇత్యాదినా పరమాత్మోపాసనమమృతత్వోపాయముక్త్వా, 'ఆత్మని ఖల్వరే దృష్ట' ఇత్యాదినోపాస్యలక్షణమ్, దున్దుభ్యాదిదృష్టాన్తైశ్చోపాసనోపకరణ భూతమనఃప్రభృతికరణనియమనం చ సామాన్యేనాభిధాయ, 'స యథార్ద్రైధాగ్నే'ర్త్యాదినా, 'స యథా సర్వాసామపాం సముద్ర ఏకాయనమి'త్యాదినా చోపాస్యభూతస్య పరస్య బ్రహ్మణో నిఖిలజగదేకకారణత్వం సకలవిషయప్రవృత్తి మూలకరణగ్రామనియమనం చ విస్తీర్ణముపదిశ్య, 'స యథా సైన్ధవఘన' ఇత్యాదినా మృతత్వోపాయప్రవృత్తిప్రోత్సాహనాయ జీవాత్మస్వరూపేణావస్థితస్య పరమాత్మనోఽపరిచ్ఛిన్నజ్ఞానైకాకారతాముపపాద్య, తస్యైవాపరిచ్ఛిన్నజ్ఞానైకాకారస్య సంసారదశాయాం భూతపరిణామానువృత్తిం 'విజ్ఞానఘన ఏవైతేభ్యో భూతేభ్యః సముత్థాయ తాన్యేవానువినశ్యతీ'త్యభిధాయ, 'న ప్రేత్య సంజ్ఞా స్తీతి'తి మోక్షదశాయాం స్వాభావికాపరిచ్ఛిన్నజ్ఞానసఙ్కోచాభావేన భూతసఙ్ఘాతేనైకీకృత్యాత్మని దేవాదిరూపజ్ఞానాభావముక్త్వా, పునరపి 'యత్ర హి ద్వైతమివ భవతీ'త్యాదినా అబ్రహ్మాత్మకత్వేన నానాభూతవస్తుదర్శనమజ్ఞానకృతమితి నిరస్తనిఖిలాజ్ఞానస్య బ్రహ్మాత్మకం కృత్స్నం జగదనుభవతో బ్రహ్మవ్యతిరిక్తవస్త్వన్తరాభావేన భేదదర్శనం నిరస్య, 'యేనేదం సర్వం విజానాతి తం కేన విజానీయా'దితి చ జీవాత్మా స్వాత్మతయావస్థితేన యేన పరమాత్మనా ఆహితజ్ఞానస్సన్నిదం సర్వం విజానాతి, అయం తం కేన విజానీయాత్? న కేనాపీతి పరమాత్మనో దురవగమత్వముపపాద్య, 'స ఏష నేతి నేతీ'త్యాదినా యం సర్వేశ్వరః స్వేతర సమస్తచిదచిద్వస్తు విలక్షణస్వరూప ఏవ సర్వశరీరస్సర్వాత్మతయావస్థితనా ఇతి స్వశరీరభూతచిదచిద్వస్తుగతైర్దోషైర్న సంస్పృశ్యత ఇత్యభిధాయ, 'విజ్ఞాతారమరే కేన విజానీయా'దిత్యుక్తానుశాసనాసి మైత్రేయ్యేతావదరే ఖల్వమృతత్వమితి సమస్తవస్తువిసజాతీయం నిఖిలజగదేకకారణభూతం సర్వస్య విజ్ఞాతారం పురుషోత్తమముక్తప్రకారాదుపాసనాదృతే కేన విజానీయాదితీదమేవోపాసన మమృతత్వోపాయః, బ్రహ్మప్రాప్తిరేవ చామృతత్వమభిధీయత ఇత్యుక్తవాన్. అతః పరం బ్రహ్మైవాస్మిన్ వాక్యే ప్రతిపాద్యత ఇతి పరమేవ బ్రహ్మ జగత్కారణమ్, న పురుషస్తదధిష్ఠితా చ ప్రకృతిరితి స్థితమ్ ॥ 22 ॥ (ఇతి వాక్యాన్వయాధికరణమ్, 6.)

ఇచట వాక్యముల అనుపూర్వీకమగు నర్థమెద్దియనగా-

ప్రథమమున మైత్రేయి మోక్షోపాయమునుగూర్చి యాజ్ఞవల్క్యుని యడుగగా, నతడు 'ఆత్మా వా అరే ద్రష్టవ్యః' ఇత్యాది వాక్యమున పరమాత్మోపాసనమును మోక్షోపాయమునుగ తెల్పి, ఉపాస్యవస్తువునగు బ్రహ్మము యొక్క లక్షణమును, దున్దుభ్యాదిదృష్టాంతములచే ఉపాసనమునకుపకరణములగు మనస్సుమొదలగు ఇంద్రియముల నియమనమునున్ను 'ఆత్మని ఖల్వరే దృష్టే' ఇత్యాది వాక్యమున సామాన్యముగ జెప్పి 'స యథార్ద్రైధాగ్నేః' ఇత్యాది వాక్యములందును 'స యథా సర్వాసామపాం సముద్ర ఏకాయనం' ఇత్యాదివాక్యము లందును ఉపాస్యవస్తువగు పరబ్రహ్మము నిఖిలజగదేకకారణమగుటను, సమస్తవిషయములయెడల ప్రవృత్తికి మూలకారణమగు ఇంద్రియముల నియమనమునున్ను వివరముగ ఉపదేశించి 'స యథా సైంధవఘనః' ఇత్యాదివాక్యమున మోక్షోపాయవిషయమున ప్రవృత్తిని గల్గజేయుటకై ప్రోత్సాహపరచుటకుగ జీవాత్మస్వరూపుడుగ నుండు పరమాత్మయొక్క అపరిచ్ఛిన్నమగు జ్ఞానమాత్రాకారమును తెల్పి, అట్టి జ్ఞానైకాకారుడగువాడే సంసారదశయందు పంచభూతముల పరిణామముననను వర్తించియుండుటను 'విజ్ఞానఘన ఏవైతేభ్యోభూతేభ్య స్సముత్థాయ తాన్యేవానువినశ్యతి' అనువాక్యమున తెల్పి మోక్షదశయందీ జీవుని స్వాభావికమగు నపరిచ్ఛిన్న జ్ఞానమున కెట్టి సంకోచమున్ను లేకపోవుటచే అపుడతనికి సంసారదశయందు వలెనె శరీరముతో నొక్కటిగ దలచుటచే గల్గు నేను దేవుడను, నేను మనుష్యుడను అను జ్ఞాన మేదియును లేదని, 'న ప్రేత్య సంజ్ఞాఽస్తి' అనువాక్యమున జెప్పి, ఈ నానావిధములగు వస్తువులను బ్రహ్మాత్మకములు గానివానినిగ తెల్సికొనుట అజ్ఞానమూలకముగాన, నట్టి అజ్ఞానమంతయును పోవుటచే నీ సకలప్రపంచమును బ్రహ్మాత్మకముగ తెల్సికొనువాని మనమున బ్రహ్మమునుండి వేరగు వస్తువొక్కటియు గలదను భావన ఉండరాదుగాన, నట్టి భావనను, 'యత్ర హి ద్వైతమివ భవతి' అనువాక్యమున నిరసించి, ఈ జీవాత్మ తనకాత్మగానుండునట్టియే పరమాత్మయొక్క అనుగ్రహమువలన జ్ఞానముగలదై దీనినంతయు తెల్సికొనగలదగుచున్నదో, అట్టి పరమాత్మదేనిమూలముగ తెలియశక్యమని యడుగ దేనిమూలముగను అది తెలియశక్యముగాదనుటచే పరమాత్మను తెల్సికొనుట అశక్యమను విషయమును 'యేనేదం సర్వం విజానాతి తం కేన విజానీయాత్' ఇత్యాదివాక్యమున ఉపపాదించి, సర్వేశ్వరుడు స్వేతరసమస్తవస్తువిలక్షణస్వరూపుడుగనే ఈ సకలపదార్థములను తనకు శరీరముగ గలిగి అన్నిటిలో నాత్మగ నుండువాడుకాన నతడు ఆయా చేతనాచేతనపదార్థములకు గల దోషములతో నెట్టి సంబంధములేని వాడనెడి విషయమును 'స ఏష నేతి నేతి' ఇత్యాది వాక్యమున చెప్పినట్లు సకలవస్తువిలక్షణుడును, నిఖిలజగదేక కారణుడును, సర్వము తెల్సినవాడును, పురుషోత్తముని పైన గన్పరచినట్లు ఉపాసించుటకంటె మోక్షోపాయము వేరొకటి లేదని 'విజ్ఞాతారమరే కేన విజానీయాదిత్యుక్తానుశాసనాసి మైత్రేయ్యేతావదరే ఖల్వమృతత్వమ్' అనువాక్యమున చెప్పి ముగించిరి. కావున నీ పై వాక్యమున పరబ్రహ్మమే ఉపాసింపబడు చున్నాడుగాన పర బ్రహ్మమే జగత్కారణముగాని సాంఖ్యసిద్ధాంతప్రసిద్ధమగు ప్రకృతిగాని దాని నధిష్ఠించియుండు జీవుడుగాని కాదని యేర్పడుచున్నది. (వాక్యాన్వయాధికరణము ముగిసెను. ౬.)

34. ప్రకృత్యధికరణము 1-4-7

132. ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృష్టాంతానుపరోధాత్. 1-4-23.

టీ:-ప్రకృతిశ్చ = బ్రహ్మము జగత్తునకు ఉపాదానకారణమున్ను, ప్రతిజ్ఞాదృష్టాన్తానుపరోధాత్ = ప్రతిజ్ఞకును దృష్టాంతమునకును అనుగుణముగ నున్నందున.

తా:-ప్రతిజ్ఞాదృష్టాంతముల కనుగుణమగుటచే బ్రహ్మము జగత్తునకు ఉపాదానకారణమున్ను అని తెలియుచున్నది.

ఏవం నిరీశ్వరసాఙ్ఖ్యే నిరస్తే సతి సేశ్వరసాఙ్ఖ్యః ప్రత్యవతిష్ఠతే - యద్యపీక్షణాదిగుణయోగాత్ సర్వజ్ఞమీశ్వరం జగత్కారణత్వేన వేదాన్తాః ప్రతిపాదయన్తి, తథా పి వేదాన్తైరేవ జగదుపాదానతయా ప్రధానమేవ ప్రతిపాద్యత ఇతి ప్రతీయతే. న హి వేదాన్తాః సర్వజ్ఞస్యాపరిణామినోఽధిష్ఠాతురీశ్వరస్యాధిష్ఠేయేనాచేతనేనపరిణామినా ప్రధానేన వినా జగతః కారణత్వమవగమయన్తి. తథా హి - అపరిణామినమేనం, ప్రకృతిం చైతదధిష్ఠితాం పరిణామినీమధీయతే 'నిష్కలం నిష్క్రియం శాన్తం నిరవద్యం నిరఞ్జనమ్', 'స వా ఏష మహానజఆత్మా జరోఽమరః', 'వికారజననీమజ్ఞామష్టరూపామజాం ధ్రువామ్। ధ్యాయతేఽధ్యాసితా తేన తన్యతే ప్రేర్యతే పునః ॥ సూయతే పురుషార్థం చ తేనైవాధిష్ఠితా జగత్. గౌరనాద్యన్తవతీ సా జనిత్రీ భూతభావినీ' ఇతి. తథా ప్రకృతిముపాదానభూతామధిష్ఠాయైవేశ్వరో విశ్వం జగత్ సృజతీతి శ్రూయతే 'అస్మాన్ మాయీ సృజతే విశ్వమేతత్', 'మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరమ్ ।' ఇతి. స్మృతిరపి 'మయాధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరమ్' ఇతి. ఏవమశ్రుతేఽపి ప్రధానోపాదానత్వే బ్రహ్మణో జగత్కారణత్వశ్రుత్యన్యథానుపపత్త్యైవ ప్రధానస్వరూపం తస్యేశ్వరాధిష్ఠితస్య జగదుపాదానత్వం చ సిద్ధ్యతి. ఏవమేవ హి లోకే నిమిత్తోపాదానయోరత్యన్తభేదో దృశ్యతే. మృత్సువర్ణాదేరచేతనస్య ఘటకటకాద్యుపాదానత్వం చేతనస్య కులాలసువర్ణకారాదేర్నిమిత్తత్వం చ నియతముపలభ్యతే. కార్యనిష్పత్తిశ్చ నియమేనానేకకారకసవ్యపేక్షా దృష్టా. ఏవం నిమిత్తోపాదానయోర్భేదనియమం కార్యనిష్పత్తేరనేకకారకసవ్యపేక్షత్వనియమం చాతిక్రమ్యైకమేవ బ్రహ్మోపాదానం నిమిత్తం చ ప్రతిపాదయితుం న ప్రభవన్తి వేదాన్తవాక్యాని. అతో బ్రహ్మ నిమిత్తకారణమేవ, నోపాదానమ్. ఉపాదానం తు తదధిష్ఠితం ప్రధానమేవేతి.

ఇట్లు నిరీశ్వరసాంఖ్యము నిరసింపబడగా సేశ్వరసాంఖ్యుడిట్లు వాదించుచున్నాడు.

ఈక్షణాది గుణసంబంధమునుబట్టి సర్వజ్ఞుడగు సర్వేశ్వరుడు జగత్కారణమని ఉపనిషత్తులు చెప్పుచున్నను, అవియే ప్రకృతిని జగత్తునకు ఉపాదానకారణముగ తెల్పుచున్నట్లు తెలియుచున్నది. ఏలనన, సర్వజ్ఞుడును వికారరహితుడును అధిష్ఠాతయునగు నీశ్వరుడు తనచే నధిష్ఠింపబడునదియు నచేతమును వికారసహితమును నగు ప్రకృతితో చేరక జగత్కారణము కాదగడనికదా ఉపనిషత్తులుతెల్పుచున్నవి.

అదెట్లనిన, ఈశ్వరుడు వికారరహితుడనియు, ఇతనిచే నధిష్ఠింపబడు ప్రకృతి వికారసహితమనియు కొందరు చదువుచుండిరి. శ్వేతాశ్వతరోపనిషత్తున 'నిష్కళం నిష్క్రియం శాన్తం నిరవద్యం నిరంజనం' బ్రహ్మము విభాగవికారరహితమును శాన్తమును నింద్యార్హముకానిదియు వర్ణరహితమునని చదువుచున్నారు. ఇతరత్ర 'స వా ఏష మహానజ ఆత్మాఽజరోఽమరః' ఈ పరమాత్మ గొప్పవాడు జన్మజరామరణరహితుడు అనియు, నిట్లు పరమాత్మనుగూర్చి చదువబడెను. 'వికారజననీమజ్ఞామష్టరూపామజాం ధృవాం' మార్పును పొందునదియు అచేతనమును, అష్టరూపములుగలదియు, పుట్టుకలేనిదియు, నిశ్చలమైనదియు, అనియు 'ధ్యాయతే ధ్యాసితా ఏన తన్యతే ప్రేర్యతే పునః। సూయతే పురుషార్థం చ తేనైవాధిష్ఠితా జగత్ ॥' ఏది ఎవ్వనిచే ధ్యానింపబడి ప్రేరింపబడి పురుషార్థమును కల్గజేయుచున్నదో దానిచే ఈ జగమంతయును నిండియున్నది. అనియు, 'గౌరనాద్యంతవతీ సా జనిత్రీ భూతభావినీ' ప్రకృతి జన్మమరణములులేనిదియు సృజించునదియు ముందున్నదియు ఇకమీదను ఉండబోవునదియు ననియు నిట్లు ప్రకృతినిగూర్చి చదువబడెను. అట్లే కొన్ని శ్రుతులయందు ఉపాదానకారణమగు ప్రకృతిని అధిష్ఠించినవాడై ఈశ్వరుడు జగత్తును సృజించుచున్నాడని వినబడుచున్నది. ఎట్లన, శ్వేతాశ్వతరోపనిషత్తున 'అస్మాన్ మాయీ సృజ్యతే విశ్వమేతత్' సర్వేశ్వరుడు ప్రకృతినుండి ఈ జగమును సృజించుచున్నాడనియు 'మాయాం తు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరం' మాయను ప్రకృతిగను మాయగలవానిని ఈశ్వరుడుగను ఎఱుగునది అనియు చదువబడెను. స్మృతియందును 'మయాధ్యక్షేణ ప్రకృతి స్సూయతే సచరాచరం' నాచే నధిష్ఠింపబడినదై ప్రకృతి స్థావరజంగమాత్మకమగు జగత్తును సృజించుచున్నదని పఠింపబడెను.

ప్రకృతి జగత్కారణమను విషయము ఈ పైవాక్యములచే తెలియరాకున్నను బ్రహ్మము జగత్కారణమనునది వేరొకవిధముగ సిద్ధింపనందున ప్రకృతియొక్కస్వరూపమును నది ఈశ్వరునిచే నధిష్ఠింప బడినదియై జగదుపాదానకారణమగుటయును సిద్ధించుచున్నవి.

ఇట్లే లోకమునను నిమిత్తోపాదానకారణ పదార్థములు వేరువేరుగ నుండునవిగ తెలియవచ్చుచున్నవి. ఉదా - మృత్తిక సువర్ణము మొదలగు నచేతనపదార్థములు ఘటము కటకము మొదలగువానికి ఉపాదానకారణములుగను చేతనులగు కులాలుడు కంసాలి మొదలగువారు నిమిత్తకారణములుగను తెలియవచ్చుచున్నారు. మరియు లోకమున నేదియైన నొక పదార్థము సృజింపబడవలెనన్న అందులకై అనేకులు పాటుపడవలసినట్లు కన్పించుచున్నది. పైన చెప్పినట్లు నిమిత్తోపాదానకారణపదార్థములు వేరువేరుగ నుండవలెననెడి నియమమును ఏదైననొకపదార్థము ఉత్పన్నము కావలెనన్న అనేకులు పాట్లు పడవలెననెడి నియమమును లేక బ్రహ్మమొక్కటియే ఉపాదాన నిమిత్త కారణములని వేదాన్తవాక్యములు ప్రతిపాదింపజాలవు గాన బ్రహ్మము నిమిత్త కారణమును ప్రకృతిబ్రహ్మముచే నధిష్ఠింపబడిన ఉపాదానకారణమును.

ఏవం ప్రాప్తేఽభిధీయతే - ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృష్టాన్తానుపరోధాదితి. ప్రకృతిశ్చ -ఉపాదానం చ, న నిమిత్తకారణమాత్రం బ్రహ్మ, ఉపాదానకారణం చ బ్రహ్మైవేత్యర్థః. కుతః? ప్రతిజ్ఞాదృష్టాన్తానుపరోధాత్. ఏవమేవ హి ప్రతిజ్ఞాదృష్టాన్తౌ నోపరుధ్యేతే. ప్రతిజ్ఞా తావత్ 'స్తబ్ధోఽస్యుత తమాదేశమప్రాక్ష్యః యేనాశ్రుతం శ్రుతం భవత్యమతం మతమవిజ్ఞాతం విజ్ఞాత'మిత్యేకవిజ్ఞానేన సర్వవిజ్ఞానవిషయా. దృష్టాన్తశ్చ 'యథా సోమ్యైకేన మృత్పిణ్డేన సర్వం మృన్మయం విజ్ఞాతం స్యాత్', 'యథా సోమ్యైకేన లోహమణినా', 'యథా సోమ్యైకేన నఖనికృన్తనేనేతి' కారణవిజ్ఞానాత్ కార్యవిజ్ఞానవిషయః. యది నిమిత్తకారణమేవ జగతో బ్రహ్మ, తదా తద్విజ్ఞానాన్న సమస్తం జగత్ విజ్ఞాతం స్యాత్. న హి కులాలాదివిజ్ఞానేన ఘటాదిర్విజ్ఞాయతే. అతః ప్రతిజ్ఞాదృష్టాన్తయోర్బాధ ఏవ. బ్రహ్మణ ఏవోపాదానత్వే ఉపాదానభూత మృత్పిణ్డలోహమణినఖనికృన్తనవిజ్ఞానేన ఘటమణిక,కటకమకుటవాసీపరశ్వథాది తత్కార్యవిజ్ఞానవన్నిఖిలజగదుపాదానభూతే బ్రహ్మణి విజ్ఞాతే తత్కార్యం నిఖిలం జగద్విజ్ఞాతం స్యాత్. కారణమేవావస్థాన్తరాపన్నం కార్యమ్, న ద్రవ్యాన్తరమితి కార్యకారణరూపేణావస్థితమృత్తద్వికారాదినిదర్శనేన ప్రతిజ్ఞాసమర్థనాత్ బ్రహ్మ జగదుపాదానం చేతి నిశ్చీయతే ।

సిద్ధాన్తము-ఇట్టి పూర్వపక్షమునకు సమాధానముగ నీ సూత్రముచే తెల్పుచున్నారు. సూత్రమునందలి 'ప్రకృతిశ్చ' అను పదమునకు ఉపాదానకారణమును యని అర్థము. అనగా బ్రహ్మము నిమిత్తకారణము మాత్రమేకాదు. అది ఉపాదానకారణసహితమని ఫలితార్థము. ఏలనన, ఇట్లంగీకరించినచో శ్రుతియందు గన్పరచిన ప్రతిజ్ఞయును దృష్టాంతమును సమన్విత ములగును. అదెట్లన 'స్తబ్ధోఽస్యుత తమాదేశ మప్రాక్ష్యః ఏనాశ్రుతం శ్రుతం భవత్యమతం మతమవిజ్ఞాతం విజ్ఞాతం' ఏల మాటలాడకుంటివి? దేనిచే వినబడనిది వినబడినదగునో చింతింపబడనిది చింతింపబడినదగునో తెలియబడనిది తెలియబడినదగునో అను వాక్యమున నొకటి తెలియుటచే సర్వము తెలియవచ్చుననెడి ప్రతిజ్ఞ చేయబడినది. దృష్టాంతమున్ను 'యథా సోమ్య ఏకేన మృత్పిండేన సర్వం మృణ్మయం విజ్ఞాతం స్యాత్' ఓసామ్యుడా! ఒకమట్టి ముద్ద తెలియుటచే మట్టితో చేయబడినదంతయు ఎట్లు తెలియవచ్చునో అనియు, 'యథా సోమ్యేకేన లోహమణినా' ఓసామ్యుడా ఒక లోహమణి తెలియుటచే దానిచే చేయబడినదంతయు నెట్లు తెలియవచ్చునో అనియు 'యథాసోమ్యేకేన నఖనికృన్తనేన' ఒక గోరుగోలు తెలియుటచే ఇనుముతో చేయబడినదంతయు నెట్లు తెలియవచ్చునో అనియు, ఇట్టిచోట్ల కారణవస్తువు తెలియుటచే కార్యపదార్థములన్నియు తెలియవచ్చునని చెప్పబడెను. పూర్వపక్షి వాదించు రీతిని బ్రహ్మము నిమిత్తకారణమేయగుచో, నట్టి బ్రహ్మము తెలియుటచే సర్వము తెల్పినదికాకపోవును. ఉదా-కులాలాదులు తెలియుటచే ఘటాది పదార్థములు తెలియరావు. అందుచే వేదాన్త శాస్త్రపు ప్రతిజ్ఞయును దృష్టాన్తమును బాధింప

బడినవగును. బ్రహ్మము ఉపాదానకారణమగుచో, లోకమున ఉపాదానకారణములగు మృత్తిక లోహము,మణి,ఉక్కు మొదలగునవి తెలియుటచే ఘటముమణులుకటకము మొదలగునవి తెలియవచ్చునట్లు, నిఖిల జగదుపాదాన కారణమగు బ్రహ్మము తెలియవచ్చుటచే తత్కార్యభూతమగు సకలప్రపంచమున్ను తెలియవచ్చును. ఏలనన, కారణవస్తువే మరొకయవస్థను బొందినప్పుడు కార్యపదార్థమనిపించుకొనుచున్నది. కాని, యది వేరొకపదార్థమనుట కాదనుచు, కార్యకారణవస్తువులుగ నుండునట్టి మృత్తిక ఘటాదులు శ్రుతియందు ఉదాహరణముగ గన్పించి ప్రతిజ్ఞను సమర్థించుటచే బ్రహ్మమే జగత్తున కుపాదాన కారణమని నిశ్చయింప బడుచున్నది.

యత్తు నిమిత్తోపాదనయోర్భేదశ్శ్రుత్యైవ ప్రతీయత ఇతి; తదసత్, నిమిత్తోపాదనయోరైక్యప్రతీతేః. 'ఉత తమాదేశమప్రాక్ష్యః యేనాశ్రుతం శ్రుతం భవతీ'తి. ఆదిశ్యతే ప్రశిష్యతేఽనేనేత్యాదేశః, 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి' ఇత్యాదిశ్రుతేః. సాధకతమత్వేన కర్తా వివక్షితః. తమాదేష్టారమప్రాక్ష్యః, యేనాశ్రుతం శ్రుతం భవతి - యేనాదేష్ట్రాధిష్ఠాత్రా శ్రుతేనాశ్రుతమపి శ్రుతం భవతీతి నిమిత్తోపాదనయోరైక్యం ప్రతీయతే; 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవే'తి ప్రాక్సృష్టేరేకత్వావధారణాదద్వితీయపదేనాధిష్ఠాత్రన్తరనివారణాచ్చ. నన్వేవం సతి 'వికారజననీమ్', 'గౌరనాద్యన్తవతీ' ఇత్యాదిభిః ప్రకృతేరాద్యన్తవిరహేణ నిత్యత్వం జగదుపాదానత్వం చ శ్రూయమాణం కథముపపద్యతే? తదుచ్యతే- తత్రాప్యవిభక్తనామరూపం కారణావస్థం బ్రహ్మైవ ప్రకృతిశబ్దేనాభిధీయతే, బ్రహ్మవ్యతిరిక్తవస్త్వన్తరాభావాత్. తథా హి శ్రుతయః 'సర్వం తం పరాదాద్యోఽన్యత్రాత్మనస్సర్వం వేద', 'యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్ తత్ కేన కం పశ్యేత్' ఇత్యాద్యాః, 'సర్వం ఖల్విదం బ్రహ్మ', 'ఐతదాత్మ్యమిదం సర్వ'మితి కార్యావస్థం కారణావస్థం చ సర్వం జగద్బ్రహ్మాత్మకమితి శ్రవణాచ్చ ।

నిమిత్త ఉపాదాన కారణములకు భేదమున్నట్లు శ్రుతివలెనే తెలియుచున్నదనెడి పూర్వపక్షివాద మయుక్తము. ఏలనన, నిమిత్తోపాదాన కారణ భూతమగు వస్తువొక్కటియేయని గదా 'ఉత తమాదేశ మప్రాక్ష్యః ఏనాశ్రుతం శ్రుతం ఆభవతి' ఇత్యాది శ్రుతివాక్యమువలన తెలియుచున్నది. పై శ్రుతియందు 'అదేశః' అనగా 'ఆదిశ్యతే - ప్రశిష్యతే = శాసింపబడునది' అనియర్థము. అనగా శాసనమని యర్థము. కనుకనే 'ఏతస్యవా అక్షరస్య ప్రశాసనే గార్గీ' అను వాక్యమున నట్టి యాదేశము 'శాసన' శబ్దముచే చెప్పబడుచున్నది. అన్నిటికంటె నెక్కువ సాధన భూతమైనదను అర్థమును తెల్పు తృతీయావిభక్తి పదమిచట కర్త్రర్థమున వివక్షింపబడినది. ఏ శాసకునిగూర్చి వినుటచే వినబడనిదంతయు వినబడినదగుచున్నదో ఆ శాసకునిగూర్చి యడిగితివా?యని 'యేనాశ్రుతం'ఇత్యాది వాక్యముచే తెలియవచ్చుటచే నిమిత్తోపాదానవస్తువొకటి యని తెలియుచున్నది. మరియు, 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవ' అను వాక్యమున 'ఏక మేవ' అను పదముచే సృష్టికి పూర్వము బ్రహ్మమొక్కటియే నుండెనని నిర్ధారణముగ చెప్పి యున్నందున 'అద్వితీయం' అను పదముచే బ్రహ్మముకంటెను వేరొక నియామకుడు లేడని చెప్పియున్నందునను అట్లు తెలియుచున్నది. ఐనచో 'వికారజననీం' అనియు 'గౌరనాద్యంతవతీ' అనియు నిట్టి శ్రుతులయందు ప్రకృతి ఆద్యంతములు లేనిదై నిత్యమైన దనియు జగత్తున కుపాదానకారణమనియు చెప్పియుండుట ఎట్లు కుదురుననన్నచో నిచట సృష్టికి పూర్వము నామరూపవిభాగములు లేనిదై కారణావస్థలోనుండెడి బ్రహ్మమే ప్రకృతి శబ్దముచే తెలియబడుచున్నది. ఏలనన, బ్రహ్మముకంటెను వేరగువస్తువొకటియు లేనేలేదు గదా! అట్లే 'సర్వం తం పరాదద్యాద్యోన్యత్రాత్మనః సర్వంవేద' ఎవడు సర్వమును పరమాత్మకంటె వేరగుదానినిగ నెరుగునో వానిని సర్వమును వేరుచేయుననియు 'యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్ తత్కేనకం పశ్యేత్' ఎవని మనస్సున సర్వము పరమాత్మతో చేరియుండునదనెడి నిశ్చయము కల్గునో, అట్టివాడెవ్వడు సర్వము పరమాత్మకంటె వేరగునదిగ తెల్సికొనును? అనియు, నిట్టి శ్రుతులు ఇట్లు చెప్పుటచే 'సర్వం ఖల్విదం బ్రహ్మ' ఈ సకలమును పరబ్రహ్మముతో చేరియుండునది అనియు 'ఐతదాత్మ్యమిదం సర్వం' ఇదంతయు పరమాత్మతో సంబంధించినదనియు నిట్టిచోట్ల కార్యకారణావస్థలలోని ఈ ప్రపంచమంతయును బ్రహ్మాత్మకమని తెలియవచ్చుచున్నది.

ఏతదుక్తం భవతి - 'యః పృథివీమన్తరే సఞ్చరన్ యస్య పృథివీ శరీరం యం పృథివీ న వేదే'త్యారభ్య, 'యోऽవ్యక్తమన్తరే సఞ్చరన్ యస్యావ్యక్తం శరీరం యమవ్యక్తం న వేద యోऽక్షరమన్తరే సఞ్చరన్ యస్యాక్షరం శరీరం యమక్షరం న వేద', 'యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అన్తరో యం పృథివీ న వేద యస్య పృథివీ శరీరం యః పృథివీమన్తరో యమయతి' ఇత్యారభ్య 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోऽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మాన్తర్యామ్యమృతః' ఇతి సర్వచిదచిద్వస్తుశరీరతయా సర్వదా సర్వాత్మభూతం పరం బ్రహ్మ కదాచిద్విభక్తనామరూపమ్, కదాచిచ్చావిభక్తనామరూపమ్, యదా విభక్తనామరూపం తదా తదేవ బహుత్వేన కార్యత్వేన చోచ్యతే. యదా చావిభక్తనామరూపం తదైకమద్వితీయం కారణమితి చ. ఏవం సర్వదా చిదచిద్వస్తుశరీరస్య పరస్య బ్రహ్మణోऽవిభక్తనామరూపా యా కారణావస్థా సా 'గౌరనాద్యన్తవతీ', 'వికారజననీమజ్ఞామ్', 'అజామేకామ్' ఇత్యాదిభిరభిధీయతే ఇతి ॥

దీని ఫలితార్థమేమనగా 'యః పృథివి మన్తరే సఞ్చరన్ యస్య పృథివీ శరీరం యం పృథివీ న వేద' అని మొదలిడి 'యో వ్యక్తమన్తరే సఞ్చరన్యస్యావ్యక్తం శరీరం యమవ్యక్తం నవేద యోక్షరమన్తరే సఞ్చరన్యస్యాక్షరమ్ శరీరం యమక్షరం నవేద'అనియు బృహదారణ్యకమున 'యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అన్తరో యం పృథివీ న వేద యస్య పృథివీ శరీరం యః పృథివీమన్తరో యమయతి స త ఆత్మాన్తర్యామ్యమృతః' అనుచోట్ల సకల చేతనాచేతనపదార్థములు శరీరముగ కలవాడగుటచే ఎల్లకాలము వాటికన్నిటికి నాత్మయగు పరబ్రహ్మ మొకప్పుడు నామరూపవిభాగము కలదిగను, వేరొకప్పుడు నామరూపవిభాగములేనిదిగను నగును.ఎప్పుడది నామరూపవిభాగముకలదగునో, అప్పుడది అనేకముగను కార్యపదార్థముగను చెప్పబడుచున్నది. ఎప్పుడది నామరూపవిభాగములేనిదగునో అప్పుడది రెండవది లేనిదిగను కారణవస్తువుగను చెప్పబడుచున్నది.ఇట్లు సర్వదా చేతనాచేతన శరీరుడగు పరబ్రహ్మముయొక్క నామరూపవిభాగములేనిదగు కారణావస్థయెద్దియో, అదియే శ్రుతులయందు 'గౌరనాద్యంతవతీ' అనియు, 'వికారజననీమజ్ఞాం' అనియు 'అజామేకాం' అనియు నిట్టిచోట్ల చెప్పబడుచున్నది.

నను చ 'మహానవ్యక్తే లీయతే అవ్యక్తమక్షరే లీయతే' ఇతి ప్రళయశ్రుతేరవ్యక్తస్యోత్పత్తిప్రళయౌ ప్రతీయేతే. తథా చ మహాభారతే 'తస్మాదవ్యక్తముత్పన్నం త్రిగుణం ద్విజసత్తమ', 'అవ్యక్తం పురుషే బ్రహ్మన్నిష్క్రియే సంప్రలీయతే' ఇతి. నైష దోషః, అచిద్వస్తుశరీరస్య బ్రహ్మణోऽవ్యక్తశబ్దవాచ్యాయాస్త్రిగుణావస్థాయాః కార్యత్వాత్. 'యదా తమస్తన్న దివా న రాత్రిః' ఇతి కృత్స్నప్రళయదశాయామపి బ్రహ్మాత్మకస్యాతిసూక్ష్మస్యాచిద్వస్తునః స్థిత్యభిధానాజ్జగత్కారణస్య పరస్య బ్రహ్మణః ప్రకారభూతమతిసూక్ష్మం చాచిద్వస్తు నిత్యమేవేతి తత్ప్రకారం బ్రహ్మైవ 'గౌరనాద్యన్తవతీ' త్యాదిష్వభిధీయతే. అత ఏవ చ 'అక్షరం తమసి లీయతే తమః పరే దేవ ఏకీభవతీ'తి తమస ఏకీభావమాత్రమేవ శ్రూయతే; న తు లయః. ఏకీభావ ఇతి తమోऽభిధానాతిసూక్ష్మాచిత్ప్రకారస్య బ్రహ్మణోऽవిభక్తనామరూపతయా వస్థానమభిధీయతే.'తమ ఆసీత్ తమసా గూఢమగ్రే ప్రకేతం తమసస్తన్మహిమా జాయతైకమ్' ఇత్యాద్యప్యేతదేవ వదతి. తథా చ మానవం వచః 'ఆసీదిదం తమోభూతమప్రజ్ఞాతమలక్షణమ్। అప్రతర్క్యమవిజ్ఞేయం ప్రసుప్తమివ సర్వతః ॥' ఇతి. 'అస్మాన్ మాయీ సృజతే విశ్వమేతత్' ఇత్యాద్యనన్తరమేవోపపాదయిష్యతే ; బ్రహ్మణోऽపరిణామిత్వశ్రుతయశ్చ ॥

ఐనచో 'మహానవ్యక్తే లీయతే అవ్యక్తమక్షరే లీయతే' మహత్తు అవ్యక్తముననను, అవ్యక్తము అక్షరమువను లయమగుచున్నవని ఇట్లు అవ్యక్తమునకు జన్మనాశములున్నట్లు శ్రుతివలన తెలియుచున్నది. అట్లే శ్రీమహాభారతముననను, 'తస్మాదవ్యక్తముత్పన్నం త్రిగుణం ద్విజసత్తమ' దానినుండి సత్త్వరజస్తమో గుణములుగల అవ్యక్తముత్పన్నమైనదనియు,'అవ్యక్తం పురుషే బ్రహ్మన్ నిష్క్రియే సంప్రలీయతే' అట్టి అవ్యక్తము నిరాకారుడగు పురుషునియందు లీనమగుచున్నదనియు చెప్పబడియున్నదే యన, నదొక దోషముగాదు. త్రిగుణాత్మకమగు నవ్యక్తము,అచేతనవస్తువు శరీరముగాగల బ్రహ్మముచే సృజింపబడినది. మరియు, 'యదా తమస్తన్న దివా న రాత్రిః' అనుచోట, మహాప్రళయము వచ్చినపుడును, బ్రహ్మాత్మకమును, అతిసూక్ష్మమునునగు

నచిద్వస్తువున్నట్లు చెప్పియుండుటచే జగత్కారణమగు బ్రహ్మమునకు శరీరభూతమును, అతిసూక్ష్మమునగు నచిత్పదార్థము బ్రహ్మముతో నిత్యముగనుండునదియే గాన, నట్టి యచిత్పదార్థము శరీరముగాగల బ్రహ్మమే. 'గౌరనాద్యంతవతీ' ఇత్యాదివాక్యముల చెప్పబడుచున్నాడు. కావుననే 'అక్షరం తమసి లీయతే తమః పరే దేవ ఏకీ భవతి' అక్షరము తమస్సున, తమస్సు పరమాత్మయందు ఏకీభావము కలవగుచున్నవి. ఇత్యాదుల ఏకీభావము చెప్పబడుచున్నదేగాని లయము చెప్పబడుటలేదు. ఏకీభావమనగా, తమస్సనబడు నతి సూక్ష్మమగు నచేతనపదార్థము శరీరముగాగల బ్రహ్మము నామరూపవిభాగము లేనివాడై యుండునట్టి స్థితి. ఇట్టి స్థితినే 'తమ ఆసీత్తమసా గూఢమగ్రే ప్రహేతం తమసస్తన్మహినా జాయతైకమ్' ఇత్యాది వాక్యమున్ను నీ విషయమునే తెల్పుచున్నది. మనుస్మృతియందును, 'ఆసీదిదం తమోభూతమప్రజ్ఞాతమలక్షణమ్ అప్రతర్క్యమవిజ్ఞేయం ప్రసుప్తమివ సర్వతః' సృష్టికి పూర్వమిదంతయును తమస్సుగను, తెలియనిదిగను, నామరూపములు లేనిదిగను ఇంతమాత్రమని యూహింపరానిదిగను, అంతటను నిద్రించినట్లుండెనని ఇట్లు చెప్పబడెను. 'అస్మాన్మాయీ సృజ్యతే విశ్వమేతత్' అనువాక్యముయొక్క అర్థమికపై నుపపాదింపబడును. బ్రహ్మము మార్పునొందునదికాదని తెల్పు శ్రుతులయర్థమున్ను ఇకపై నుపపాదింపబడును.

యత్త్వేకస్య నిమిత్తత్వముపాదానత్వం చ న సంభవతి, ఏకకారకనిష్పాద్యత్వం చ కార్యస్య; లోకే తథా నియమదర్శనాత్. అతోఽగ్నినా సిఞ్చేదితివద్వేదాన్తవాక్యాన్యేకస్మాదేవోత్పత్తిం ప్రతిపాదయితుం న ప్రభవన్తీతి. అత్రోచ్యతే- సకలేతరవిలక్షణస్య పరస్య బ్రహ్మణస్సర్వశక్తేస్సర్వజ్ఞస్యైకస్యైవ సర్వముపపద్యతే. మృదాదేరచేతనస్య జ్ఞానాభావేనాధిష్ఠాతృత్వాయోగాదధిష్ఠాతుః కులాలాదే ర్విచిత్రపరిణామశక్తివిరహాదసత్యసఙ్కల్పతయా చ తథా దర్శననియమః. అతో బ్రహ్మైవ జగతో నిమిత్తముపాదానం చ ॥ 23 ॥

ఒకే వస్తువు నిమిత్తకారణమును, ఉపాదానకారణమును నగుట యసంభవమనియు, మరియు నొక వస్తువు యుత్పన్నము కావలెనన్న నది యొక్కదానినుండియే ఉత్పన్నమగుట అసంభవమనియు, నట్లు లోకమున నియమము గన్పడుచున్నదనియు, కావున 'అగ్నినా సిఞ్చేత్' ఇత్యాదివాక్యములవలెనె వేదాన్త వాక్యములును నొక్కటియే వస్తువునుండి జగత్తు ఉత్పత్తిగల్గుచున్నదని ప్రతిపాదింపజాలవనియు నిట్లు పూర్వపక్షిజేయు వాదమునకు సమాధానమిట్లు చెప్పబడుచున్నది. అదెట్లనిన, పరబ్రహ్మము స్వేతర సమస్తవస్తువులకంటెను విలక్షణుడును, సర్వశక్తుడును, సర్వజ్ఞుడునుగాన నతనినుండియే సర్వముత్పన్నమగుట సంభవము. మృత్తికాదులన్ననో, అచేతనములగుటచే వాటికి జ్ఞానము లేదుగాన, నవి యొకదాని నధిష్ఠించి యుండజాలమిచే, నధిష్ఠాతయగు కులాలుడు నానావిధములుగ పరిణమించువాడు కాకపోవుటయు సత్యసంకల్పుడును కాకపోవుటచే లోకమున నట్లు గన్పడవచ్చును. కావున బ్రహ్మమే జగత్తుయొక్క నిమిత్త ఉపాదాన కారణములని సిద్ధము.

133. అభిధ్యోపదేశాచ్చ. 1-4-24.

టీ:-అభిధ్య = సంకల్పించి(సృజించినట్లు), ఉపదేశాచ్చ = శ్రుతులయందుపదేశించియుండుటచే నట్లు తెలియుచున్నది.

తా:-సంకల్పించి సృజించినట్లు శ్రుతియందు జెప్పియుండుటచే బ్రహ్మము జగత్కారణమని తెలియుచున్నది.

ఇతశ్చోభయం బ్రహ్మైవ, 'సో ఽకామయత బహు స్యాం ప్రజాయేయే'తి, 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయే'తి స్రష్టుర్బ్రహ్మణస్స్వస్యైవ బహుభవనసఙ్కల్పోపదేశాత్. విచిత్రచిదచిద్రూపేణాహమేవ బహు స్యాం తథా ప్రజాయేయేతి సఙ్కల్పపూర్వికా హి సృష్టిరుపదిశ్యతే ॥ 24 ॥

వెన్కటి హేతువులచే నిమిత్త ఉపాదాన ఉభయకారణములును బ్రహ్మమేయని తెలియుచున్నది. ఏలనన, 'సోఽకామయత బహుస్యాం ప్రజాయేయ' అనియు, 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయ' అనియు, నీ శ్రుతివాక్యముల స్రష్టయగు బ్రహ్మము తానే స్వయముగ అనేకవిధములుగ నగునట్లు ఉపదేశింపబడెను. ఇట

భగవంతుడు తానే స్వయముగ ననేకముగ నగుదునని సంకల్పించి తర్వాత జగత్తును సృజించినట్లు ఉపదేశింపబడినది.

134. సాక్షాచ్చోభయామ్నానాత్ 1-4-25

టీ:- సాక్షాచ్చ = శ్రుతియందే, ఉభయామ్నానాత్ = బ్రహ్మము ఉభయమని, ఆమ్నానాత్ = ఉపదేశించుటచే.

తా:- బ్రహ్మము నిమిత్త ఉపాదానకారణములు రెండునని శ్రుతియందే ఉపదేశించి యుండుటచే నట్లు తెలియుచున్నది.

న కేవలం ప్రతిజ్ఞాదృష్టాన్తాభిధ్యోపదేశాదిభిరయమర్థో నిశ్చీయతే, బ్రహ్మణ ఏవ నిమిత్తత్వముపాదానత్వం చ సాక్షాదామ్నాయతే 'కిం స్విద్వనం క ఉ స వృక్ష ఆసీద్యతో ద్యావాపృథివీ నిష్టతక్షుః. మనీషిణో మనసా పృచ్ఛతే దు తద్యదధ్యతిష్ఠద్భువనాని ధారయన్. బ్రహ్మ వనం బ్రహ్మ స వృక్ష ఆసీద్యతో ద్యావాపృథివీ నిష్టతక్షుః। మనీషిణో మనసా విబ్రవీమి వో బ్రహ్మాధ్యతిష్ఠద్భువనాని ధారయన్ ॥' ఇతి. అత్ర హి స్రష్టుర్బ్రహ్మణః కిముపాదానం, కాని చోపకరణానీతి లోకదృష్ట్యా పృష్టే సకలేతరవిలక్షణస్య బ్రహ్మణస్సర్వశక్తియోగో న విరుద్ధ ఇతి బ్రహ్మైవోపాదానముపకరణాని చేతి పరిహృతమ్. అతశ్చోభయం బ్రహ్మ ॥ 25 ॥

ప్రతిజ్ఞ, దృష్టాంతము, సంకల్పపూర్వకమగు సృష్టి వీనిని బట్టియే ఈ విషయము నిశ్చయింపబడు చుండలేదు. బ్రహ్మము నిమిత్త ఉపాదానకారణములని శ్రుతులయందే ప్రత్యక్షముగ చెప్పబడినది. ఎట్లన, 'కింస్విద్వనం క ఉ స వృక్ష ఆసీద్యతో ద్యావాపృథివీ నిష్టతక్షుః మనీషిణో మనసా పృచ్ఛతే తద్యతధ్యతిష్ఠద్ భువనాని ధారయన్' పృథివ్యంతరిక్షములు నిల్చియుండుటకాధారమెద్ది? ఉపాదానమేది? ఓ పండితులారా! ఈ విషయమును మనస్సుతో యోచించి అడుగుచున్నాను. ఏది ఈ లోకమును ధరించియున్నదో తెల్పుడు, అని అడుగగా, 'బ్రహ్మవనం బ్రహ్మ స వృక్ష ఆసీద్యతో ద్యావా పృథివీ నిష్టతక్షుః మనీషిణో మనసా బ్రవీమి వో బ్రహ్మాధ్యతిష్ఠద్భువనాని ధారయన్' బ్రహ్మమే ఆధారము, బ్రహ్మమే ఉపాదానము, ఇదియే లోకములను ధరించియుండునది. ఈ విషయమును మనస్సుతో ఆలోచించి చెప్పియున్నానను వాక్యమున సృష్టికర్తయగు బ్రహ్మము సృజించుటకై ఉపాదానమెద్ది? ఉపకరణమేది? యని ఇట్లు లోకానుసారముగ నడుగగా, సకలేతర విలక్షణుడగు బ్రహ్మము సర్వశక్తుడగుట విరుద్ధముగాదు గాన, బ్రహ్మమే ఉపాదాన ఉపకరణకారణములని సమాధానమీయబడెను. కావున నిమిత్తోపాదాన రెండు కారణములును బ్రహ్మమే.

135. ఆత్మకృతేః 1-4-26.

టీ:- ఆత్మకృతేః = బ్రహ్మము తానే స్వయముగ జగత్తుగ నైనట్లు చెప్పుటచే.

తా:- జగత్తును బ్రహ్మము తానే స్వయముగ చేసినట్లు చెప్పియుండుటచే నట్లు తెలియుచున్నది.

సో ।కామయత బహు స్యాం ప్రజాయేయే'తి సిసృక్షుత్వేన ప్రకృతస్య బ్రహ్మణః 'తదాత్మానం స్వయమకురుతే'తి సృష్టేః కర్మత్వం కర్తృత్వం చ ప్రతీయత ఇత్యాత్మన ఏవ బహుత్వకరణాత్ తస్యైవ నిమిత్తత్వముపాదానత్వం చ ప్రతీయతే. అవిభక్తనామరూప ఆత్మా కర్తా, స ఏవ విభక్తనామరూపః కార్యమితి కర్తృత్వకర్మత్వయోర్న విరోధః స్వయమేవాత్మానం తథాకురుతేతి నిమిత్తముపాదానం చ ॥ 26 ॥

'సోఽకామయత బహుస్యామ్' ఇత్యాదివాక్యమున చెప్పియున్నట్లు సృజించుట కుద్యుక్తమైన బ్రహ్మము 'తదాత్మానం స్వయమకురుత' బ్రహ్మము తనను స్వయముగ జగత్తుగ చేసినదాయెను, అనువాక్యముచే నది స్వయముగ కర్తగను కర్మగను తెలియవచ్చుటచే బ్రహ్మమే అనేక పదార్థములుగ జేయబడినట్లు తెలియుచున్నది. ఇందుచే బ్రహ్మమే ఉపాదాననిమిత్తకారణములని తెలియుచున్నది. దీని ఫలితార్థమేమనగా-నామరూప విభాగములేని

బ్రహ్మము కర్త. అట్టి విభాగముగల బ్రహ్మము కర్మ. కావున కర్తయును కర్మయును రెండును బ్రహ్మమేయగుట విరుద్ధముగాదు. బ్రహ్మము తననే స్వయముగ నట్లొనర్చెనని శ్రుతిచెప్పియుండుటచే సిద్ధము.

'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ', 'ఆనన్దో బ్రహ్మ', 'అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకో విజిఘత్సోఽపిపాసః', 'నిష్కలం నిష్క్రియం శాన్తం నిరవద్యం నిరఞ్జనమ్', 'స వా ఏష మహానజ ఆత్మాఽజరోఽమరః' ఇతి స్వభావతో నిరస్తసమస్తచేతనాచేతనవర్తి దోషగన్ధస్య నిరతిశయజ్ఞానానన్దైకతానస్య పరస్య బ్రహ్మణో విచిత్రానన్తాపురుషార్థాస్పదచిదచిన్మిశ్రప్రపఞ్చరూపేణాత్మనో బహుభవనసఙ్కల్పపూర్వకం బహుత్వకరణం కథముపపద్యత ఇత్యాశఙ్క్యాహ --

అవ:- 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' అనియు, 'ఆనందో బ్రహ్మ' అనియు, 'అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకో విజిఘత్సో పిపాసః' అనియు, 'నిష్కళం నిష్క్రియం శాంతం నిరవద్యం నిరంజనమ్' అనియు, 'స వా ఏష మహానజ ఆత్మా జరో మరః' అనియు, నిట్టి శ్రుతులందు బ్రహ్మము స్వభావసిద్ధముగ నిరస్తనిఖిల చేతనాచేతనవర్తి దోషగంధముగను నిరతిశయ జ్ఞానానందైకరసముగను చెప్పబడియుండగా నట్టి బ్రహ్మము అనంతములును నానావిధములునగు హేయములకాస్పదములగు చిదచిత్పదార్థములతో చేరియుండెడి జగత్తుగ స్వసంకల్పపూర్వకముగ నగుట యెట్లు సంభవమని శంకింపగానందులకు సమాధానమునకై-

136. పరిణామాత్ 1-4-27.

టీ:- పరిణామాత్ = పరిణమించు స్వభావము గలదగుటచే.

తా:- పరిణమించెడి స్వభావము గలదగుటవలన నట్లు తెలియుచున్నది.

పరిణామస్వాభావ్యాత్; నాత్రోపదిశ్యమానస్య పరిణామస్య పరస్మిన్ బ్రహ్మణి దోషావహత్వం స్వభావః; ప్రత్యుత నిరఙ్కుశైశ్వర్యావహత్వమేవేత్యభిప్రాయః. ఏవమేవ హి పరిణామ ఉపదిశ్యతే. అశేషహేయప్రత్యనీకకల్యాణైకతానం స్వేతరసమస్తవస్తువిలక్షణం సర్వజ్ఞం సత్యసఙ్కల్పమవాప్తసమస్తకామమనవధికాతిశయానన్దం స్వలీలోపకరణభూతసమస్త చిదచిద్వస్తుజాతశరీరతయా తదాత్మభూతం పరం బ్రహ్మ స్వశరీరభూతే ప్రపఞ్చే తన్మాత్రాహఙ్కారాదికారణపరమ్పరయా తమశ్శబ్దవాచ్యాతిసూక్ష్మాచిద్వస్త్వేకశేషే సతి, తమసి చ స్వశరీరతయా పి పృథఙ్నిర్దేశానర్హాతిసూక్ష్మదశాపత్త్యా స్వస్మిన్నేకతామథున్నే సతి, తథా భూతతమశ్శరీరం బ్రహ్మ పూర్వవద్విభక్తనామరూపచిదచిన్మిశ్రప్రపఞ్చశరీరం స్యామితి సఙ్కల్ప్యాప్యయక్రమేణ జగచ్ఛరీరతయా ఆత్మానం పరిణమయతీతి సర్వేషు వేదాన్తేషు పరిణామోపదేశః. తథైవ బృహదారణ్యకే కృత్స్నస్య జగతో బ్రహ్మశరీరత్వం బ్రహ్మణస్తదాత్మత్వం చామ్నాయతే 'యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అన్తరో యం పృథివీ న వేద యస్య పృథివీ శరీరం యః పృథివీమన్తరో యమయత్యేష త ఆత్మాన్తర్యామ్యమృతః' ఇత్యారభ్య 'యస్యాపశ్శరీరమ్', 'యస్యాగ్నిశ్శరీరమ్', 'యస్యాన్తరిక్షం శరీరమ్', 'యస్య వాయుశ్శరీరమ్', 'యస్య ద్యౌశ్శరీరమ్', 'యస్యాదిత్యశ్శరీరమ్', 'యస్య దిశశ్శరీరమ్', 'యస్య చన్ద్రతారకం శరీరమ్', 'యస్యాకాశశ్శరీరమ్', 'యస్య తమశ్శరీరమ్', 'యస్య తేజశ్శరీరమ్', 'యస్య సర్వాణి భూతాని శరీరమ్', 'యస్య ప్రాణశ్శరీరమ్', 'యస్య వాక్ఛరీరమ్', 'యస్య చక్షుశ్శరీరమ్', 'యస్య శ్రోత్రం శరీరమ్', 'యస్య మనశ్శరీరమ్', 'యస్య త్వక్ఛరీరమ్', 'యస్య విజ్ఞానం శరీరమ్', 'యస్య రేతశ్శరీరమ్' ఇత్యేవమన్తేన కాణ్వపాఠే; మాధ్యన్దినే తు పాఠే విజ్ఞానస్థానే 'యస్యాత్మా శరీర'మితి విశేషః; లోకయజ్ఞవేదానాం పరమాత్మశరీరత్వమధికమ్. సుబాలోపనిషది చ పృథివ్యాదీనాం తత్త్వానాం పరమాత్మశరీరత్వమభిధాయ, వాజసనేయకేఽనుక్తానామపి తత్త్వానాం శరీరత్వం బ్రహ్మణ ఆత్మత్వం చ శ్రూయతే, 'యస్య బుద్ధిశ్శరీరమ్', 'యస్యాహఙ్కారశ్శరీరమ్', 'యస్య చిత్తం శరీరమ్', 'యస్యావ్యక్తం శరీరమ్', 'యస్యాక్షరం శరీరమ్', 'యో మృత్యుమన్తరే సఞ్చరన్ యస్య మృత్యుశ్శరీరం యం మృత్యుర్న వేద ఏష సర్వభూతాన్తరాత్మాపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' ఇతి । అత్ర మృత్యుశబ్దేన పరమసూక్ష్మమచిద్వస్తు తమశ్శబ్దవాచ్యమభిధీయతే, 'అవ్యక్తమక్షరే లీయతే అక్షరం తమసి లీయతే' ఇతి తస్యామేవోపనిషది క్రమప్రత్యభిజ్ఞానాత్. సర్వేషామాత్మనాం జ్ఞానావరణానర్థమూలత్వేన తదేవ హి తమో మృత్యుశబ్దవ్యపదేశ్యమ్ ॥

సూత్రమునందలి పరిణామశబ్దమునకు పరిణమించు స్వభావము గలదని అర్థము. ఇచట పరిణామమనునది పరబ్రహ్మము విషయమున నొక దోషమును దెల్పునదికాదు. అది యతని విషయమున

నిరంకుశ ఐశ్వర్యమును తెల్పుటయందు తాత్పర్యము కలది. ఇట్లే శ్రుతులచే తెల్పబడుచున్నది. సకలహేయములకు వ్యతిరేకములగు కళ్యాణగుణములకు ముఖ్యస్థానమున్నూ తనకంటె వేరగు సకలపదార్థములకంటె విలక్షణమును, సర్వజ్ఞమును, సత్యసంకల్పమును, అవాప్తసమస్తకామమును, హద్దులేనంతటి ఆనందము కలదియు, తన క్రీడకు ఉపయోగించు సకలచేతనాచేతనపదార్థములను శరీరముగ గలదగుటచే వాటిలో నాత్మగ నుండునట్టి పరబ్రహ్మము తనకు శరీరమగు ప్రపంచము తన్మాత్రాహంకారాది పరంపరగా పూర్వపూర్వకారణవస్తువునందు లయమై చివరకు అతిసూక్ష్మమును, తమస్సనబడు నచేతన వస్తువుమాత్రము మిగిలియుండి, అదియును వాని శరీరమగుటచే వానికంటె వేరుగ తెలియరానంత సూక్ష్మావస్థను బొందుటచే వానితో నైక్యమును బొందగా, నట్టి తమస్సును శరీరముగాగల బ్రహ్మము పూర్వమువలెనే నామరూపవిభాగముగల చేతనాచేతనపదార్థములతో చేరి యండెడి ప్రపంచము శరీరముగా కలదగుదునని సంకల్పించి, పూర్వములయమైన క్రమముగ తననట్టి జగద్రూపమగు శరీరము కలవానినిగ పరిణమింపజేయుచున్నదని యిట్లు ఉపనిషత్తులయందంతటను పరిణామమునుగూర్చి ఉపదేశింపబడెను. అట్లే బృహదారణ్యకమున,'యః పృథివ్యాం తిష్ఠన్ యః పృథివ్యా అన్తరోయం పృథివీ న వేద యస్య పృథివీ శరీరం యః పృథివీ మన్తరో యమయతి స త ఆత్మాన్తర్యామ్యమృతః' అని మొదలిడి, 'యస్యాపశ్శరీరం యస్యాగ్నిశ్శరీరం, యస్యాన్తరిక్షం శరీరం, యస్యవాయుశ్శరీరం, యస్య ద్యౌ శ్శరీరం, యస్యాదిత్య శ్శరీరం, యస్య దిశశ్శరీరం, యస్య చంద్రతారకం శరీరం, యస్యాకాశ శ్శరీరం, యస్య తమ శ్శరీరం, యస్య తేజశ్శరీరం, యస్య సర్వాణి భూతాని శరీరం, యస్య ప్రాణశ్శరీరం, యస్య వాక్ఛరీరం, యస్య చక్షు శ్శరీరం, యస్య శ్రోత్రం శరీరం, యస్య మనశ్శరీరం, యస్య త్వక్ఛరీరం, యస్య విజ్ఞానం శరీరం, యస్య రేతశ్శరీరమ్' అనువరకును ఈ సమస్త ప్రపంచము బ్రహ్మముయొక్క శరీరమనియు, బ్రహ్మమట్టి శరీరమునకు ఆత్మయనియు చదువబడెను. పైన దెల్పిన బృహదారణ్యపు కాణ్వపాఠమున 'యస్య విజ్ఞానం శరీరమ్' అనుచోటనుండు 'విజ్ఞాన' శబ్దమునకు బదులుగ, మాధ్యందినపాఠమున 'యస్యాత్మా శరీరమ్' అనుచోట 'ఆత్మన్' శబ్దము ప్రయోగింపబడినది. ఇదియే ఈ రెండు పాఠములకుగల విశేషము. ఐనచో, నిచట లోక,యజ్ఞ,వేదములును పరమాత్మ శరీరములుగ చెప్పబడినవి. ఇదియే ఈ మాధ్యందిన పాఠమున నధికము. సుబాలోపనిషత్తున 'యస్య బుద్ధి శ్శరీరమ్ యస్యాహంకార శ్శరీరమ్, యస్య చిత్తం శరీరం, యస్యావ్యక్తం శరీరం, యస్యాక్షరం శరీరం, యో మృత్యుమన్తరే సఞ్చరన్ యస్య మృత్యు శ్శరీరం, యం మృత్యుర్నవేద ఏష సర్వభూతాన్తరాత్మాఽపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' అనువాక్యములందు పృథివ్యాదితత్త్వములు పరమాత్మయొక్క శరీరములని తెల్పి మరియు బృహదారణ్యకమున చెప్పబడిన తత్త్వములు బ్రహ్మముయొక్క శరీరమనియు, బ్రహ్మము వాటిలో నంతరాత్మగ నుండువాడనియు చెప్పబడెను. ఇటనుండు 'మృత్యు' శబ్దము పూర్వము తమశ్శబ్దముచే చెప్పబడిన అచేతనవస్తువు తెల్పబడుచున్నది. ఏలనన, 'అవ్యక్తమక్షరే లీయతే అక్షరం తమసి లీయతే'అనుచోట నిచటనే లయక్రమము తెల్పబడుచున్నది. అన్ని ఆత్మలయొక్క జ్ఞానమున్ను కప్పివేయుటయను అనర్థమునకు కారణమగుటచే తమస్సే ఇచట మృత్యువని చెప్పదగినది.

సుబాలోపనిషద్యేవ బ్రహ్మశరీరతయా తదాత్మకానాం తత్త్వానాం బ్రహ్మణ్యేవ ప్రలయ ఆమ్నాయతే 'పృథివ్యప్సు (ప్ర)లీయతే ఆపస్తేజసి లీయన్తే తేజో వాయౌ లీయతే వాయురాకాశే లీయతే ఆకాశమిన్ద్రియేష్విన్ద్రియాణి తన్మాత్రేషు తన్మాత్రాణి భూతాదౌ లీయన్తే భూతాదిర్మహతి లీయతే మహానవ్యక్తే లీయతే అవ్యక్తమక్షరే లీయతే అక్షరం తమసి లీయతే తమః పరే దేవ

ఏకీభవతి' ఇతి. అవిభాగావత్తిదశాయామపి చిదచిద్వస్త్వతిసూక్ష్మం సకర్మసంస్కారం తిష్ఠతీత్యుత్తరత్ర వక్ష్యతే, 'న కర్మావిభాగాదితి చేన్నానాదిత్వాదుపపద్యతే చాప్యుపలభ్యతే చే'తి ।

బ్రహ్మమునకు శరీరభూతములగుటచే బ్రహ్మాత్మకములగు తత్త్వములకు బ్రహ్మమునందే ప్రళయముగల్గుచున్నట్లు 'పృథివ్యప్సు ప్రలీయతే ఆపస్తేజసి లీయంతే తేజో వాయౌ లీయతే వాయురాకాశే లీయతే ఆకాశమింద్రియేషు ఇంద్రియాణి తన్మాత్రేషు తన్మాత్రాణి భూతాదౌ లీయంతే భూతాదిర్మహతి లీయతే మహానవ్యక్తే లీయతే అవ్యక్తమక్షరే లీయతే అక్షరం తమసి లీయతే తమః పరే దేవ ఏకీభవతి' ఇత్యాదివాక్యములందు చెప్పబడుచున్నది బ్రహ్మముతో నవిభాగమును బొందునట్టి దశయందును (ప్రళయమునను) అతిసూక్ష్మములును కర్మసంస్కారయుక్తములునగు చేతనాచేతనపదార్థములుండియే యున్నవని 'న కర్మావిభాగాదితి చేన్నానాదిత్వాదుప పద్యతే చాప్యుపలభ్యతే చ' (బ్ర.సూ.2-1-35) అనుసూత్రమున సూత్రకారులు ఉత్తరత్ర ఉపపాదింపబోవుచున్నారు.

ఏవం స్వస్మాద్విభాగవ్యపదేశానర్హతయా పరమాత్మనైకీభూతాత్యన్తసూక్ష్మచిదచిద్వస్తుశరీరాదేకస్మాదేవాద్వితీయాన్నిరతిశయానన్దాత్ సర్వజ్ఞాత్ సత్యసఙ్కల్పాద్బ్రహ్మణో నామరూపవిభాగార్హస్థూలచిదచిద్వస్తుశరీరతయా బహుభవనసఙ్కల్పపూర్వకో జగదాకారేణ పరిణామః శ్రూయతే. 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ', 'తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాత్, అన్యోఽన్తర ఆత్మానన్దమయః', 'ఏష హ్యేవానన్దయాతి', 'సోఽకామయత బహు స్యాం ప్రజాయేయేతి, స తపోఽతప్యత, స తపస్తప్త్వా, ఇదం సర్వమసృజత, యదిదం కిఞ్చ తత్సృష్ట్వా, తదేవానుప్రావిశత్, తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్, నిరుక్తం చానిరుక్తం చ, నిలయనం చానిలయనం చ, విజ్ఞానం చావిజ్ఞానం చ, సత్యం చానృతం చ సత్యమభవత్' ఇతి. అత్ర తపశ్శబ్దేన ప్రాచీనజగదాకారపర్యాలోచనరూపం జ్ఞానమభిధీయతే, 'యస్య జ్ఞానమయం తపః' ఇత్యాదిశ్రుతేః. ప్రాక్సృష్టం జగత్సంస్థానమాలోచ్యేదానీమపి తత్సంస్థానం జగదసృజదిత్యర్థః. తస్యైవ హి బ్రహ్మ సర్వేషు కల్పేష్వేకరూపమేవ జగత్ సృజతి, 'సూర్యాచన్ద్రమసౌ ధాతా యథాపూర్వమకల్పయత్, దివం చ పృథివీం చాన్తరిక్షమథో సువః', 'యథర్తుష్వృతులిఙ్గాని నానారూపాణి పర్యయే। దృశ్యన్తే తాని తాన్యేవ తథా భావా యుగాదిషు' ఇతి శ్రుతిస్మృతిభ్యః ॥

ఈ పైన తెల్పినట్లు, తననుండి వేరైనవిగ చెప్పశక్యముగానంత సూక్ష్మములగుటచే పరమాత్మతో నేకీభూతములై అత్యంతసూక్ష్మములగు చేతనాచేతనపదార్థములు శరీరముగకలదియు, నొక్కటియు, అద్వితీయమును నిరతిశయానందమును, సర్వజ్ఞమును, సత్యసంకల్పమునగు బ్రహ్మము స్పష్టమగు నామరూపవిభాగములుగల చిదచిద్వస్తువులు శరీరముగకలది కావలెనను సంకల్పముతో జగదాకారముగ పరిణమించినట్లు 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ', 'తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాదన్యోఽన్తర ఆత్మా నందమయః'. 'ఏష హ్యేవానందయాతి', 'సో కామయత బహు స్యాం ప్రజాయేయేతి స తపోఽతప్యత స తపస్తప్త్వా ఇదం సర్వమసృజత యదిదం కిఞ్చ తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్ తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్ నిరుక్తం చానిరుక్తం చానిలయనం చానిలయనం చ విజ్ఞానం చావిజ్ఞానం చ సత్యం చానృతం చ సత్యమభవత్' ఇత్యాది వాక్యముల చెప్పబడుచున్నది. ఇచట చెప్పబడిన తపశ్శబ్దము ఇంతకుముందున్న జగత్తుయొక్క ఆకారమును గూర్చిన ఆలోచనారూపమగు జ్ఞానమును తెల్పునది. ఏలనన, 'యస్య జ్ఞానమయం తపః' అనువాక్యమున సర్వేశ్వరుని తపస్సు జ్ఞానరూపమైనదిగ చెప్పబడినది. అనగా పూర్వము తాను సృజించిన జగదాకారమును పరిశీలించి ఇపుడును అట్లే సృజించుచున్నాడనుట. అట్లు బ్రహ్మము సర్వకల్పములందును నొకే విధముగ జగత్తును సృజించెనని 'సూర్యాచంద్రమసౌ ధాతా యథా పూర్వమకల్పయత్ దివం చ పృథివీం చాన్తరిక్షమథో సువః' అనియు, 'యథర్తుష్వృతులింగాని నానా రూపాణి పర్యయే, దృశ్యన్తే తాని తాన్యేవ తథా భావాయుగాదిషు' ఇత్యాదిశ్రుతిస్మృతులవలన నట్లు తెలియుచున్నది.

తదయమర్థః - స్వయమపరిచ్ఛిన్నజ్ఞానానన్దస్వభావోఽత్యన్తసూక్ష్మతయాసత్కల్పస్వలీలోపకరణచిదచిద్వస్తు శరీరతయా తన్మయః పరమాత్మా విచిత్రానన్తక్రీడనకోపాదిత్సయా స్వశరీరభూతప్రకృతిపురుషసమష్టిపరమ్పరయా మహాభూత పర్యన్త మాత్మానం తత్తచ్ఛరీరకం పరిణమయ్య, తన్మయః పునః సత్త్యచ్ఛబ్దవాచ్యవిచిత్రచిదచిన్మిశ్రదేవాదిస్థావరాన్త జగద్రూపోఽభవదితి. 'తదేవానుప్రావిశత్, తదనుప్రవిశ్యే'తి కారణావస్థాయామాత్మతయావస్థితః పరమాత్మైవ కార్యరూపేణ విక్రియమాణద్రవ్యస్యాప్యాత్మ తయా వస్థాయ, తత్తదభవదిత్యుచ్యతే. ఏవం పరమాత్మచిదచిత్సఙ్ఘాతరూపజగదాకారపరిణామే పరమాత్మశరీరభూతచిదంశగతాస్సర్వ ఏవాపురుషార్థాః; తథాభూతాచిదంశగతాశ్చ సర్వే వికారాః; పరమాత్మని కార్యత్వం తదవస్థయోస్తయోర్నియన్తృత్వేనాత్మత్వమ్; పరమాత్మా తు తయోస్స్వశరీరభూతయోర్నియన్తృతయాత్మభూతతద్గతా పురుషార్థైర్వికారైశ్చ న స్పృశ్యతే; అపరిచ్ఛిన్నజ్ఞానానన్ద మయస్సర్వదైకరూప ఏవ జగత్పరివర్తనలీలయావతిష్ఠతే. తదేతదాహ 'సత్యం చానృతం చ సత్యమభవది'తి. విచిత్రచిదచిద్రూపేణ విక్రియమాణమపి బ్రహ్మ సత్యమేవాభవత్ - నిరస్తనిఖిలదోషగన్ధమపరిచ్ఛిన్నజ్ఞానానన్దమేకరూపమేవాభవదిత్యర్థః. సర్వాణి చిదచిద్వస్తూని సూక్ష్మదశాపన్నాని స్థూలదశాపన్నాని చ పరస్య బ్రహ్మణో లీలోపకరణాని; సృష్ట్యాదయశ్చ లీలేతి భగవద్ద్వైపాయనపరాశరాదిభిరుక్తమ్, 'అవ్యక్తాదివిశేషాన్తం పరిణామర్ద్ధిసంయుతమ్। క్రీడా హరేరిదం సర్వం క్షరమిత్యుపధార్యతామ్ ॥', 'క్రీడతో బాలకస్యేవ చేష్టాం తస్య నిశామయ', 'బాలః క్రీడనకైరివ' ఇత్యాదిభిః. వక్ష్యతి చ 'లోకవత్తు లీలాకైవల్యమి'తి. 'అస్మాన్ మాయీ సృజతే విశ్వమేతత్ తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః' ఇతి బ్రహ్మణి జగద్రూపతయా విక్రియమాణేఽపి తత్ప్రకారభూతాచిదంశగతాస్సర్వే వికారాస్తత్ప్రకాభూతక్షేత్రజ్ఞ గతాశ్చాపురుషార్థా ఇతి వివేక్తుం ప్రకృతిపురుషయోః బ్రహ్మశరీరభూతయోః తదానీం తథా నిర్దేశానర్హాతిసూక్ష్మదశాపత్త్యా బ్రహ్మణైకీభూతయోరపి భేదేన వ్యపదేశః, 'తదాత్మానం స్వయమకురుతే'త్యాదిభిరైకార్థ్యాత్. తథా చ మానవం వచః - సోఽభిధ్యాయ శరీరాత్ స్వాత్ సిసృక్షుర్వివిధాః ప్రజాః। అప ఏవ ససర్జాదౌ తాసు వీర్యమపాసృజత్ ॥' ఇతి. అత ఏవ బ్రహ్మణో నిర్దోషత్వనిర్వికారత్వ శ్రుతయశ్చోపపన్నాః. అతో బ్రహ్మైవ జగతో నిమిత్తముపాదానం చ ॥ 27 ॥

దీని తాత్పర్యమేమనగా, స్వయముగ నపరిచ్ఛిన్నమగు జ్ఞానానందస్వరూపముగలవాడును, ఎక్కువ సూక్ష్మములగుటచే నసత్కల్పములును స్వలీలోపకరణములగు చేతనాచేతన పదార్థములు శరీరముగ కలవాడగుటచే చేతనాచేతనమయుడగు పరమాత్మ విచిత్రములును అనంతములునగు క్రీడోపకరణములను కలగజేసికొనుటకై స్వశరీరభూతములగు ప్రకృతిపురుష సమష్టి మొదలు మహాభూతములవరకు తనను తత్తద్వస్తుశరీరునిగ పరిణమింపజేసి తత్తద్వస్తుమయుడై మరల 'సత్' అనియు, 'త్యత్' అనియు నీ శబ్దములచే తెల్పబడునవియు, విచిత్రచేతనాచేతనపదార్థమిశ్రమములునగు దేవాది స్థావరాంతములగు పదార్థములతో చేరియుండు జగత్తుగ నయ్యెను. 'తదేవానుప్రావిశత్తదనుప్రవిశ్య' ఇత్యాదివాక్యము కారణావస్థయందు ఆత్మగ నుండియున్నట్టి పరమాత్మయే కార్యరూపముగను పరిణమించునట్టి పదార్థమునకును అంతరాత్మగ నాయా పదార్థముగ నయ్యెనని తెల్పుచున్నది. ఇట్లు పరమాత్మ చేతనాచేతన పదార్థసమూహరూపమగు జగత్తుగ పరిణమించగా, నన్నిదోషములును శరీరభూతమగు చేతనాంశముతో సంబంధించియుండునవి. అన్ని వికారములును అచేతనాంశముతో సంబంధించి యుండినవైనను, పరమాత్మయే కార్యవస్తువు. అట్టి యవస్థలోనుండు చేతనాచేతనపదార్థములను నియమించునది యనుటనుబట్టి అదియే ఆత్మ. పరమాత్మయన్నను తనకు శరీరభూతములగు చేతనాచేతనపదార్థములను నియమించునదగుటనుబట్టి వాటికంతరాత్మయగుటచే వాటియందలి దోషములతో గాని, వికారములతోగాని సంబంధింపడు. అతడు అపరిచ్ఛిన్న జ్ఞానానందమయుడును, ఎల్లకాలము నొకే స్వరూపుడై జగత్పరివర్తనరూపమగు క్రీడతో చేరియుండును. ఈ విషయమునే 'సత్యం చా నృతం సత్యమభవత్' అనువాక్యము తెల్పుచున్నది. నానావిధములగు చేతనాచేతనపదార్థములుగ పరిణమించు నదైనను బ్రహ్మము సత్యముగనే యుండెను. అనగా, నిరస్తనిఖిలదోషముగను, అపరిచ్ఛిన్నజ్ఞానానంద మయముగను, ఏకరూపముగనే యుండెనని పై శ్రుత్యర్థము. సకలచేతనాచేతనపదార్థములును అనగా సూక్ష్మదశయందుండునవి

గాని, స్థూలదశయందుండునవిగాని, అన్నియును పరబ్రహ్మమునకు క్రీడోపకరణములు. జగత్సృష్ట్యాదులు భగవానునకు క్రీడయని ద్వైపాయనపరాశరాదులు 'అవ్యక్తాది విశేషాన్తం పరిణామర్ధి సంయుతమ్ క్రీడా హరేరిదం సర్వం క్షరమిత్యుపధార్యతామ్' సూక్ష్మము మొదలు స్థూలపదార్థములవరకును సర్వమును భగవంతుని క్రీడ. దీనినంతయును క్షరమని యెరుగుము, అనియు, 'క్రీడతో బాలకస్యేవ చేష్టాం తస్య నిశామయ' ఆటలాడు బాలునివలె సర్వేశ్వరుని చేష్టలనెరుగుము అనియు, 'బాలః క్రీడనకైరివ' బాలుడు ఆటలాడుకొనెడి ఉపరణములవలెనే అనియు, తెల్పియున్నారు. సూత్రకారులును 'లోకవత్తు లీలాకైవల్యమ్' (బ్ర.సూ.2-1-33) సూత్రమున తెల్పిరి. బ్రహ్మము జగద్రూపముగ పరిణమించినను సకలవికారములు (మార్పులు)బ్రహ్మముయొక్క శరీరమగు నచేతనపదార్థముతో సంబంధించిన వనియు, సకలదోషములు నట్టి బ్రహ్మముయొక్క శరీరమగు చేతనపదార్థముతో సంబంధించినవనియు, నిట్లు వివేచనపూర్వకముగ తెల్సికొనుటకై బ్రహ్మముయొక్క శరీరభూతములగు నా ప్రకృతిపురుషులు ప్రళయకాలమున విభజించి కన్పించుటకర్హమగు సూక్ష్మస్థితిని పొందుటచే బ్రహ్మముతో నేకీభవించినను, 'అస్మాన్మాయీ సృజ్యతే విశ్వమేతత్ తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః' అనువాక్యమున వాటిని భిన్నపదార్థములుగ నుపదేశించియుండిరి. ఏలనన, నీ వాక్యము 'తదాత్మానం స్వయమకురుత' ఇత్యాదివాక్యములతో నేకార్థమైనందున నట్లు తెలియుచున్నది. అట్లే 'సోఽభిధ్యాయ శరీరాత్స్వాత్సిసృక్షు ర్వివిధాః ప్రజాః అప ఏవ ససర్జాదౌ తాసు వీర్యమపాసృజత్' ఇట్టిచోట్ల మనుస్మృతియందును తెల్పబడెనుగాన బ్రహ్మము దోషవికారరహితమనియు తెల్పెడు శ్రుతులు ఉపపన్నములు. కావున బ్రహ్మమే జగత్తునకు నిమిత్త ఉపాదానకారణములని సిద్ధము.

137. యోనిశ్చ హి గీయతే 1-4-28.

టీ:- యోనిశ్చ = యోనినిగను, గీయతే = చెప్పుచున్నాడు.

తా:- బ్రహ్మము శాస్త్రమునందు యోనిశబ్దముచే చెప్పబడుటవలన నట్లు తెలియుచున్నది.

మూలమ్ - ఇతశ్చ జగతో నిమిత్తముపాదానం చ బ్రహ్మ, యస్మాద్యోనిత్వేనాప్యభిధీయతే 'కర్తారమీశం పురుషం బ్రహ్మయోనిమ్' ఇతి, యద్భూతయోనిం పరిపశ్యన్తి ధీరాః' ఇతి చ. యోనిశబ్దశ్చోపాదానవాచక ఇతి 'యథోర్ణనాభిస్సృజతే గృహ్ణతే చే'తి వాక్యశేషాదవగమ్యతే ।। 28 ।। (ఇతి ప్రకృత్యధికరణమ్, 7.)

శ్రీ.భా:- బ్రహ్మము జగత్తునకు నిమిత్త ఉపాదానకారణములని క్రిందచెప్పబడెను. 'కర్తారమీశం పురుషం బ్రహ్మయోనిమ్'అనియు, 'యద్భూతయోనిం పరిపశ్యంతి ధీరాః' అనియు, నిట్టి శ్రుతులందు బ్రహ్మము యోనియని చెప్పబడుచున్నది. యోనియనగా ఉపాదానకారణము. 'యథోర్ణనాభిస్సృజతే గృహ్ణతే చ' సాలెపురుగు దారములను సృజించి వాటిని మరలలోనికి గొనునట్లు బ్రహ్మము జగత్తును సృజించి ఉపసంహరించుచున్నాడను వాక్యశేషమున చెప్పియుండుటచే నట్లు తెలియుచున్నది. (ప్రకృత్యధికరణము ముగిసెను.-7)

35. సర్వవ్యాఖ్యానాధికరణమ్ 1-4-8

138. ఏతేన సర్వే వ్యాఖ్యాతా వ్యాఖ్యాతాః 1-4-29

టీ:- ఏతేన = దీనిచేత, సర్వే= సమస్తవాక్యములును, వ్యాఖ్యాతాః = వివరింపబడినవి.

తా:- దీనిచే సర్వవాక్యముల అర్థములును వివరింపబడినవి.

మూలమ్ - ఏతేన పాదచతుష్టయేనోక్తన్యాయకలాపేన, సర్వవేదాన్తేషు జగత్కారణప్రతిపాదనపరాస్సర్వే వాక్యవిశేషాశ్చేతనాచేతనవిలక్షణసర్వజ్ఞసర్వశక్తిబ్రహ్మప్రతిపాదనపరా వ్యాఖ్యాతాః. వ్యాఖ్యాతా ఇతి పదాభ్యాసోఽధ్యాయపరిసమాప్తిద్యోతనార్థః ।। 29 ।। (ఇతి సర్వవ్యాఖ్యానాధికరణమ్, 8.)

ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే ప్రథమస్యాధ్యాయస్య చతుర్థః పాదః ।। సమాప్తశ్చాధ్యాయః ।।

ద్వితీయాధ్యాయే ప్రథమపాదః.

36. స్మృత్యధికరణము. 2-1-1

139. స్మృత్యనవకాశదోషప్రసంగ ఇతి చేత్ నాన్యస్మృత్యనవకాశదోషప్రసంగాత్. 2-1-1

టీ:-స్మృతి = సాంఖ్యాదిస్మృతులు, అనవకాశదోషప్రసంగః = ఉపయోగము లేనివనెడిదోషము కలుగును, ఇతిచేత్ = అని అన్నచో, న = అట్లుగాదు, (ఎందుకన) అన్యస్మృత్యనవకాశదోషప్రసంగాత్ = మన్వాది స్మృతులును ఉపయోగములేవనెడి దోషముకలుగును.

తా:- ఉపనిషత్తుల అర్థమును ఉన్నదున్నట్లు తెల్పుకొన్నచో సాంఖ్యాదిస్మృతులు వేదార్థము వివరించుటలో ఉపయోగింపవను దోషమేర్పడునన్నచో సాంఖ్యాదిస్మృతులకన్న నెక్కువ ఆదరణీయములగు మన్వాది స్మృతులును వేదార్థమును వివరించుటలో ఉపయోగపడవను దోషము వచ్చును.

ప్రథమేఽధ్యాయే ప్రత్యక్షాదిప్రమాణగోచరాత్ అచేతనాత్ తత్సంసృష్టాత్ తద్వియుక్తాచ్చ చేతనాదర్థాంతరభూతం నిరస్తనిఖిలావిద్యాద్యపురుషార్థగంధమనంతజ్ఞానానందైకతానమపరిమితోదారగుణసాగరం నిఖిలజగదేకకారణం సర్వాంతరాత్మభూతం పరం బ్రహ్మ వేదాంతవేద్యమిత్యుక్తమ్. అనంతరమస్యార్థస్య సంభావనీయసమస్తప్రకారదుర్ధర్షణత్వప్రతిపాదనాయ ద్వితీయోఽధ్యాయ ఆరభ్యతే. ప్రథమం తావత్ కపిలస్మృతివిరోధాద్వేదాంతానామతత్పరత్వమాశంక్య తన్నిరాక్రియతే. కథం స్మృతివిరోధాచ్ఛ్రుతేరన్యపరత్వమ్? ఉక్తం హి 'విరోధే త్వనపేక్ష్యం స్యాత్' ఇతి శ్రుతివిరుద్ధాయాః స్మృతేరనాదరణీయత్వమ్. సత్యమ్; 'ఔదుమ్బరీం స్పృష్ట్వా ఉద్గాయేత్' ఇత్యాదిషు స్వత ఏవార్థనిశ్చయసంభవాత్ తద్విరుద్ధా స్మృతిరనాదరణీయైవ. ఇహ తు వేదాన్తవేద్యతత్త్వస్య దురవబోధత్వేన పరమర్షిప్రణీతస్మృతివిరోధే సతి అయమర్థ ఇతి నిశ్చయాయోగాత్ స్మృత్యా శ్రుతేరతత్పరత్వోపపాదనమవిరుద్ధమ్.

- ప్రథమద్వితీయాధ్యాయములకు గల సంబంధము -

పరబ్రహ్మము ప్రత్యక్షాది ప్రమాణములచే తెలియబడు చేతనాచేతనములకంటె వేరైనది. అవిద్య కర్మ వాసనలనెడి దోషములులేనిది, అనంతమగు జ్ఞానానందములకాకరమై, అనంతకల్యాణగుణములుగల్గి, సకల జగత్కారణమై సర్వమునకు అంతరాత్మయని ప్రథమాధ్యాయమున తెల్పబడినది. ఈ విషయము ఆక్షేపింపరానిదని ద్వితీయాధ్యాయమున తెల్పుచున్నారు.

అవ- ఉపనిషద్వాక్యములందు చెప్పబడిన విషయము కపిలస్మృతికి విరుద్ధమనెడి శంకను పోగొట్టుచున్నారు.

శంక- స్మృతితో విరోధించిన శ్రుతులు స్మృతివిషయమును ప్రతిపాదించునవికావని ఏల చెప్పదగును? శ్రుతిస్మృతులు పరస్పరము విరోధించినచో, శ్రుతియే బలమగుటచే స్మృతి ఆదరణీయముకాదని పూర్వమీమాంసా శాస్త్రమున 'విరోధే తు అనపేక్షం స్యాత్' (1-3-3) అని నిర్ణయింపబడెనుకదా.

సమాధానము- నిజమేయైనను, 'ఔదుంబరీం స్పృష్ట్వా ఉద్గాయేత్' (స్మృతియందు ఔదుంబరీం సర్వా వేష్టయితవ్యా' జ్యోతిష్టోమయాగమున ఉదుంబరవృక్షముయొక్క కొమ్మను తెచ్చి మండపమునపాతి అన్నివైపులను వస్త్రముతో కప్పవలెనని, శ్రుతియందు 'ఔదుంబరీం స్పృష్ట్వా ఉద్గాయేత్' ఉదుంబర వృక్షశాఖను (చెట్టుకొమ్మను) చేతితో ముట్టుకొని వేదగానము చేయవలెననియు విధించుటచే, పూర్తిగ బట్టకప్పుటచే ముట్టుకొనుట కుదురదుగాన, స్మృతికంటె బలమైనదగు శ్రుతినే ప్రమాణముగాగొని, వస్త్రములేకయే కొమ్మను ముట్టుకొనవలెనని నిశ్చయము. కావున శ్రుతివిరుద్ధమైన స్మృతిని ఆదరింపరాదని అట్టితావుల చెప్పబడినను ఇపుడు, ఉపనిషద్వాక్యములచే చెప్పబడిన తత్త్వముకన్న మహర్షులచే వ్రాయబడిన స్మృతులయందే తత్త్వము సులభముగా తెలియుటచే స్మృతులే ఆదరణీయములు. అందు విరోధమేమియును లేదు.

ఏతదుక్తం భవతి - ప్రాచీనభాగోదితనిఖిలాభ్యుదయసాధనభూతాగ్నిహోత్రదర్శపూర్ణమాసజ్యోతిష్టోమాదికర్మాణి యథావత్ అభ్యుపగచ్ఛతాః శ్రుతిస్మృతీతిహాసపురాణేషు 'ఋషిం ప్రసూతం కపిలమ్' ఇత్యాదివాక్యైః ఆప్తత్వేన సఙ్కీర్తితేన పరమర్షిణా

కపిలేన పరమనిఃశ్రేయసతత్సాధనావబోధిత్వేనోపనిబద్ధస్మృత్యుపబృంహణేన వినా అల్పశ్రుతైర్మన్దమతిభిర్వేదాన్తార్థనిశ్చయా-యోగాద్యథాశ్రుతార్థగ్రహణే చాప్తప్రణీతాయాః సాఙ్ఖ్యస్మృతేస్సకలాయా ఏవ అనవకాశప్రసఙ్గాచ్చ స్మృతిప్రసిద్ధ ఏవార్థో వేదాన్తవేద్య ఇతి బలాదభ్యుపగమనీయమితి. న చ వాచ్యం మన్వాదిస్మృతీనాం బ్రహ్మైకకారణత్వవాదినీనామేవం సత్యనవకాశత్వదోషప్రసఙ్గ ఇతి; ధర్మప్రతిపాదనపరప్రాచీనభాగోపబృంహణ ఏవ సావకాశత్వాత్. అస్యాస్తు కృత్స్నాయాస్తత్త్వప్రతిపాదనపరత్వాత్ తథాఽనభ్యుపగమే నిరవకాశత్వమేవ స్యాత్. తదిదమాశఙ్కతే -- స్మృత్యనవకాశదోషప్రసఙ్గ ఇతి చేదితి.

(పూర్వపక్షము)

సాంఖ్య- కపిలమహర్షి వేదమునందలి పూర్వభాగమున అందరి క్షేమమునకై సాధనములుగా చెప్పబడిన అగ్నిహోత్ర (ఆహితాగ్నులు ఉదయసాయంకాలముల చేసెడి హోమము), దర్శపూర్ణమాస్య (సోమయాగములలో నొకటి), జ్యోతిష్టోమ (అమావాస్యనాడు చేసెడి ఒక యిష్టి) కర్మలను బాగుగానెఱిగి, శ్రుతీతిహాసపురాణములందు 'ఋషిం ప్రసూతం కపిలమ్' (శ్వే.5-2) అని ఆప్తతముడుగా ప్రసిద్ధినొందినవాడు. అతడు మోక్షమును, తత్సాధనములను తెల్పుచు స్మృతిని వ్రాసెను. ఆ కపిలస్మృతిద్వారా ఉపనిషద్వాక్యముల అర్థములను తెలియకున్న అజ్ఞులము మందమతులమగు మనకు వాని అర్థములు తెలియరావు. అట్లు చేయకున్న ఆ సాంఖ్యస్మృతి నిరుపయోగమౌనుగాన స్మృతినిరూపణమే ఉపనిషత్తులందు తెల్పబడినదని అంగీకరింపవలెను.

భాష్య- అట్లగుచో,బ్రహ్మమునే జగత్కారణముగా తెల్పు మనుస్మృతి మొదలగునవి నిరుపయోగము లగునే?

సాంఖ్య- కావు. ఏలననగా మన్వాదిస్మృతులు జ్యోతిష్టోమాదికర్మలను ప్రతిపాదించును. అందుచే అవి వేదముయొక్క పూర్వభాగమగు కర్మకాండను వివరించుటకు ఉపయోగించును. సాంఖ్యస్మృతి అంతయును తత్త్వమునే తెలుపునుగాన, ఉపనిషదర్థమును వివరించునదిగా అంగీకరించకున్న అది నిరుపయోగమగును.

తత్రోత్తరమ్- - నాన్యస్మృత్యనవకాశదోషప్రసఙ్గాదితి. అన్యా హి మన్వాదిస్మృతయో బ్రహ్మైకకారణతాం వదన్తి. యథాహ మనుః, 'ఆసీదిదం తమోభూతమ్' ఇత్యారభ్య, 'తతస్స్వయంభూర్భగవానవ్యక్తో వ్యఞ్జయన్నిదమ్। మహాభూతాదివృత్తౌజాః ప్రాదురాసీత్తమోనుదః॥' 'సోఽభిధ్యాయశరీరాత్స్వాత్ సిసృక్షుర్వివిధాః ప్రజాః। అప ఏవ ససర్జాదౌ తాసు వీర్యమపాసృజత్॥' ఇతి. భగవద్గీతాసు చ 'అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రళయస్తథా।', 'అహం సర్వస్య ప్రభవో మత్తస్సర్వం ప్రవర్తతే' ఇతి చ. మహాభారతే, 'కుతస్సృష్టమిదం సర్వం జగత్ స్థావరజఙ్గమమ్। ప్రళయే చ కమభ్యేతి తన్మే బ్రూహి పితామహ ॥' ఇతి పృష్ట ఆహ- 'నారాయణో జగన్మూర్తిరనన్తాత్మా సనాతనః' ఇతి. తథా 'తస్మాదవ్యక్తముత్పన్నం త్రిగుణం ద్విజసత్తమ' ఇతి, 'అవ్యక్తం పురుషే బ్రహ్మన్నిష్క్రియే సంప్రలీయతే' ఇతి చ. ఆహ చ భగవాన్ పరాశరః 'విష్ణోస్సకాశాదుద్భూతం జగత్తత్రైవ చ స్థితమ్। స్థితిసంయమకర్తాసౌ జగతోఽస్య జగచ్చ సః॥' ఇతి. ఆహ చ ఆపస్తమ్బః -- 'పూః ప్రాణినస్సర్వ ఏవ గుహాశయస్య అహన్యమానస్య వికల్మషస్య' ఇత్యారభ్య, 'తస్మాత్ కాయాః ప్రభవన్తి సర్వే సమూలం శాశ్వతికస్స నిత్యః' ఇతి. యది కపిలస్మృత్యా వేదాన్తవాక్యార్థవ్యవస్థా స్యాత్, తదైతాసాం సర్వాసాం స్మృతీనామనవకాశత్వరూపో మహాన్ దోషః ప్రసజ్యేత.

(సిద్ధాంతము)

భాష్య- మనుస్మృత్యాదులు బ్రహ్మమునే జగత్కారణముగా చెప్పుచున్నవి. 'ఆసీదిదం తమోభూతమ్' (మ.స్మృ.1-5) ఈ కన్పించెడి ప్రపంచమంతయును సృష్టికి పూర్వము తమస్సుగానుండెనని ప్రారంభించి, 'తతస్స్వయంభూర్భగవాన్ అవ్యక్తోవ్యంజయన్నిదమ్। మహాభూతాది వృత్తౌజాః ప్రాదురాసీ త్తమోనుదః ॥' (మ.స్మృ.1-6) 'సోఽభిధ్యాయ శరీరాత్స్వాత్సిసృక్షుర్వివిధాః ప్రజాః । అప ఏవ ససర్జాదౌ తాసు వీర్యమపాసృజత్॥' (మ.స్మృ.1-8) అపుడు భగవానుడును అవ్యక్తుడునగు స్వయంభువు దీనిని ప్రకాశింపజేయదలచి, భూతాదుల ప్రకాశింపజేయుచు తమస్సును పోగొట్టువాడై ప్రాదుర్భవించెను. స్వయంభువు ధ్యానించి తన శరీరమునుండి అనేకులగు ప్రజలబుట్టింపదలచి, ముందు ఉదకములను సృజించి, వానియందు వీర్యమును వదలెను. అగుటచే బ్రహ్మమే జగత్కారణముగ తెల్పియున్నాడు.మరియు 'అహం కృత్స్నస్యజగతః ప్రభవః ప్రళయస్తథా' (భగీ.7-6),

'అహం కృత్స్నస్య జగతో మత్తస్సర్వం ప్రవర్తతే' (భగీ.10-8) ఓ అర్జునా! నేను సకలజగత్తునకు ఉత్పత్తిప్రళయములకు కారణము. నావలననే సర్వము ప్రవర్తించుచున్నది. అట్లే, "కుతస్సృష్టమిదం సర్వం జగత్స్థావరజంగమమ్। ప్రలయే చ కమభ్యేతి తన్మే బ్రూహి పితామహ।।' (భార.శా.మో. 8-1); 'నారాయణో జగన్మూర్తి రనంతాత్మా సనాతనః' (భా.శా.మో 8) నారాయణుడు జగచ్ఛరీరుడును, అనంతస్వరూపుడును, సనాతనుడును. 'తస్మాదవ్యక్తముత్పన్నం త్రిగుణం ద్విజసత్తమ' (భా.శా.మో. 8-13) ఓ బ్రాహ్మణోత్తమా! ఆ నారాయణునిచే సత్త్వరజస్తమోగుణములతో కూడిన అవ్యక్తమనబడు ప్రకృతి పుట్టినది. 'అవ్యక్తం పురుషే బ్రహ్మన్ నిష్క్రియే సంప్రలీయతే' (భా.శా.మో. 8-14) ఓ బ్రాహ్మణుడా! ఆ అవ్యక్తము వికారరహితుడగు నారాయణునిలో లీనమగుచున్నది. ఇట్లు జగత్కారణము చెప్పబడెను. పరాశరమహర్షియు, 'విష్ణోస్సకాశాదుద్భూతం జగత్తత్రైవ చ స్థితమ్। స్థితిసంయమకర్తా సౌ జగతో స్య జగచ్చ సః।।' (వి.పు.1-1-31) ఈజగత్తు విష్ణువునుండి కల్గినది. అతనియందేయుండుటచే నాతడే దానిని నియమించువాడు. అతడే జగత్తునందంతటను ఉండువాడని చెప్పెను. ఆపస్తంబమహర్షియు, 'పూః ప్రాణినః సర్వగుహాశయస్య, అహన్యమానస్య వికల్మషస్య' (ధర్మప్రశ్న.22ఖ.4వా); 'తస్మాత్కాయాః ప్రభవన్తి సర్వే సమూలం శాశ్వతికస్స నిత్యః' (ధ.ప్ర.23-1-2) అన్నిటిలో అంతరాత్మగా ఉన్నవాడు, నాశరహితుడు, పాపరహితుడునగువానికి యీ ప్రాణులన్నియును శరీరభూతములు. వాని నుండియే చతుర్ముఖాది శరీరధారులెల్లరు బుట్టుచున్నారని చెప్పెను.

కపిలుని సాంఖ్యస్మృతికనుగుణముగ ఉపనిషత్తుల అర్థమును నిర్ణయించుచో పైస్మృతులన్నియును నిరుపయోగమనెడి దోషమేర్పడును.

అయమర్థః - యద్యపి వేదాన్తవాక్యానామతిక్రాన్తప్రత్యక్షాదిసకలేతరప్రమాణసంభావనాభూమిభూతార్థప్రతిపాదనపరత్వాత్ తదర్థవైశద్యాయ అల్పశ్రుతానాం ప్రతిపత్తౄణాం తదుపబృంహణమపేక్షితమ్; తథాపి తదర్థానుసారిణీనామాప్తతమప్రణీతానాం బహ్వీనాం స్మృతీనాం తదుపబృంహణాయ ప్రవృత్తానామనవకాశత్వం మా ప్రసాङ్క్షీదితి శ్రుతివిరుద్ధార్థా కపిలస్మృతిరుపేక్షణీయా. ఉపబృంహణం చ శ్రుతిప్రతిపన్నార్థవిశదీకరణమ్. తచ్చ విరుద్ధార్థయా స్మృత్యా న శక్యతే కర్తుమ్.

దీనియర్థము, ప్రత్యక్షాదులచే తెలియరాని యర్థము ఉపనిషత్తులయందు ప్రతిపాదింప బడినది. అల్పజ్ఞులమగు మనము వానియర్థమునెరుగవలెనన్న ఉపబృంహణముల సహాయము కావలెను. మహర్షులచే వ్రాయబడిన. అనేక స్మృతులు అట్టి యర్థములను వివరించినవి. శ్రుతివిరుద్ధమగు సాంఖ్యస్మృతిని శ్రుతులకు ఉపబృంహణముగా నాదరించినచో పై స్మృతులన్నియును నిరుపయోగము లగును. శ్రుతులవలన తెలియవచ్చు అర్థమును విశదపఱచుటగదా ఉపబృంహణ ప్రయోజనము. అగుటచే శ్రుతి విరుద్ధమగు సాంఖ్యస్మృతి శ్రుతికి ఉపబృంహణ మెట్లగును.?

న చైతాసాం స్మృతీనాం ప్రాచీనభాగోదితధర్మాంశవిశదీకరణేన సావకాశత్వమ్; పరబ్రహ్మభూతపరమపురుషారాధనత్వేన ధర్మాన్ విదధతీనామ్ ఏతాసామారాధ్యభూతపరమపురుషప్రతిపాదనాభావే సతి తదారాధనభూతధర్మప్రతిపాదనాసంభవాత్. తథాహి పరమపురుషారాధనరూపతా సర్వేషాం కర్మణాం స్మర్యతే- 'యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతమ్। స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః।।' ,'ధ్యాయేన్నారాయణం దేవం స్నానాదిషు చ కర్మసు। బ్రహ్మలోకమవాప్నోతి న చేహావర్తతే పునః।।', 'వైస్స్వకర్మపరైర్నాథ నరైరారాధితో భవాన్। తే తరన్త్యఖిలామేతాం మాయామాత్మవిముక్తయే।।' ఇతి. న చైహికాముష్మికసాంసారికఫలసాధనకర్మప్రతిపాదనేనైతాసాం సావకాశత్వమ్; యతస్తేషామపి కర్మణాం పరమపురుషారాధనత్వమేవ స్వరూపమ్; యథోక్తం 'యేऽప్యన్యదేవతాభక్తా యజన్తే శ్రద్ధయాన్వితాః। తే పి మామేవ కౌన్తేయ యజన్త్యవిధిపూర్వకమ్।।' 'అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ। న తు మామభిజానన్తి తత్త్వేనాతశ్చ్యవన్తి తే।।' ఇతి. తథా 'యజ్ఞైః త్వమిజ్యసే నిత్యం సర్వదేవమయాచ్యుత । హవ్యకవ్యభుగేకస్త్వం పితృదేవ స్వరూపధృక్।।' ఇతి.

ఈపైని గన్పఱచిన మన్వాదిస్మృతులు వేదముయొక్క పూర్వభాగమగుకర్మలను వివరించిన మాత్రమున ఉపయోగములు గావు. ఏలనన, ఈ స్మృతులు కర్మలను పరమపురుషారాధనరూపముగ తెల్పుచున్నవి. అట్టిస్మృతులు ఆ కర్మానుష్ఠానముచే నారాధింపబడు పరమపురుషుని స్వరూపప్రతిపాదకములు కాకున్న నవి పరమపురుష ఆరాధనభూతమగు కర్మలను ప్రతిపాదించుట అసంభవము. సకలకర్మలును పరమపురుషుని ఆరాధనములని శ్రుతిస్మృతులు తెల్పుచున్నవి. యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతః। స్వకర్మణాతమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః।। (భగీ.18-46) ఈ సకలభూతములు ఎవ్వనినుండి కల్గుచున్నవో, ఎవడు సర్వము వ్యాపించియున్నాడో, వానిని మానవుడు తన వర్ణాశ్రమ కర్మానుష్ఠానముచే నారాధించి సిద్ధిని పొందుచున్నాడు. 'ధ్యాయేన్నారాయణం దేవం స్నానాదిషు చ కర్మసు। బ్రహ్మలోకమవాప్నోతి న చేహావర్తతే పునః।।' (దక్షస్మృతి) ఎవడు స్నానాదికర్మలాచరించునపుడు నారాయణుని ధ్యానించునో వాడు బ్రహ్మలోకమును పొందుచున్నాడు. అతడు మరల సంసారమును పొందడు. 'యైః స్వకర్మపరైర్నాథ నరైరారాధితో భవాన్। తే తరన్త్యఖిలామేతాం మాయామాత్మవిముక్తయే।।' (వి.పు. 5-30-16) ఓ! జగన్నాథా! ఎవరు నిన్ను తమ ఆశ్రమములకు తగినకర్మానుష్ఠానముచే నారాధింతురో వారు మోక్షప్రాప్తికై యీ అవిద్యనంతను దాటుచున్నారు.

ఈపైనగన్పఱచిన స్మృతులు ఐహికాముష్మిక సాంసారికఫలములను కల్గజేయుటకు సాధనములగు కర్మలను ప్రతిపాదించుటచే ఆశ్రయణీయములనతగదు. కర్మములును సర్వేశ్వరుని ఆరాధనాభూతములనియేగదా శాస్త్రము తెల్పుచున్నది. 'యేఽప్యన్యదేవతాభక్తాః యజన్తే శ్రద్ధయాన్వితాః। తేఽపి మామేవ కౌంతేయ యజన్త్యవిధిపూర్వకమ్।।' (భ.గీ. 9-23) ఓ అర్జునా! అన్ని పదార్థములును నాకు శరీరమగుటచే ఏ ఇతరదేవతలగూర్చి యాగమొనర్చినను శరీరినగు నాకే చెందుచున్నవి. వారుసహితము నన్నుగూర్చి చేయువారే యగుదురు. వేదాన్తములు 'పరమపురుషుని శరీరభూతులగు ఇంద్రాదులనారాధించునది' యని విధించుచున్నవి. ఆ ఇంద్రాదులకు ఆత్మయైన పరమపురుషుడగు నారాయణుడే సాక్షాత్తుగ నారాధింపబడువాడని విధించుచున్నవి. కాని వీరు శరీరభూతులగు ఇంద్రాదుల లక్ష్యముగగల్గి, ఆరాధించుటచే శాస్త్రముననుసరింపక యజ్ఞము చేసినవారగు చున్నారు. 'అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ। న తు మామభిజానంతి తత్త్వేనాతశ్చ్యవంతి తే।।' (భగీ.9-24) ఓ అర్జునా! నేనే సర్వయజ్ఞముల ననుభవించువాడను, ఫలమునిచ్చువాడను, ఈ కర్మములు ఇంద్రాది దేవతాశరీరినగు, పరమపురుషుడనగు నా ఆరాధనారూపములని యెరుగక అల్పఫలములుబొంది మరలుచున్నారు. 'యజ్ఞైస్త్వమిజ్యసేనిత్యం సర్వదేవమయోఽచ్యుత। హవ్యకవ్యభుగేకస్త్వం పితృదేవస్వరూపధృక్।।' (వి.5-20-97) ఓ నారాయణా! ఇంద్రాదిదేవతలను శరీరముగాకల నీవేయజ్ఞములచే నారాధింపబడుచున్నావు. పితరులయొక్క, దేవతలయొక్క రూపముధరించి నీవొక్కడవే హవ్యకవ్యములననుభవింతువు.

యదుక్తమ్ 'ఋషిం ప్రసూతం కపిలమ్' ఇతి కపిలస్య ఆప్తతయా సఙ్కీర్తనాత్ తత్స్మృత్యనుసారేణ వేదాన్తార్థవ్యవస్థాపనం న్యాయ్యమితి, తదసత్; బృహస్పతేః శ్రుతిస్మృతిషు సర్వేషామతిశయితజ్ఞానానాం నిదర్శనత్వేన సఙ్కీర్తనాత్, తత్ప్రణీతేన లోకాయతేన శ్రుత్యర్థవ్యవస్థాపనప్రసక్తేరితి. ।। 1 ।।

'ఋషిం ప్రసూతం కపిలమ్' (శ్వే.ఉ.5-2) అన్నట్లు కపిలుడు ఆప్తుడుగా శ్రుతులయందు కొనియాడ బడినందున నతనిచే రచింపబడిన సాంఖ్యస్మృతికనుగుణముగనే ఉపనిషదర్థమును నిర్ణయింప దగుననుట సరికాదు. అట్లగునచో, శ్రుతిస్మృతులయందు అంతటను బృహస్పతి పరిపూర్ణజ్ఞానము కలవాడుగా కొనియాడ బడుటచే నతడు రచించిన లోకాయతిక సూత్రములకుతగినట్లు ఉపనిషత్తుల అర్థమును నిర్ణయింప వలెననుట సిద్ధించునే? [లోకమునందు ఆయతనమనగా వ్యాపించినదని అర్థమగుటచే లోకాయతనమని పేరుగల్గెను. దీనిని

బృహస్పతి నిర్మించుటచే బార్హస్పత్యమనియు మరొకపేరుగల్గెను. ఈమతస్థులకు ప్రత్యక్ష మొక్కటియే ప్రమాణము. ప్రత్యక్షముగాని ఏవిషయమును అంగీకరించరు. కావున ప్రత్యక్షసిద్ధములైన పృథివ్యప్తేజో వాయువులను నాల్గుభూతములను మాత్రమే వారు తత్త్వములుగా నంగీకరించిరి. ఆకాశము ప్రత్యక్షసిద్ధముగాక శబ్దగుణముచే అనుమేయమగుటవలన నదియున్నదని అంగీకరింపరుగాబోలును. ఆనాల్గింటికన్నవేరైనదొక్కటియు లేదందురు. తమలపాకులు వక్క సున్నము కలిసినచో నెఱ్ఱదనమేర్పడినట్లును, సారా మొదలగువానికి ప్రకృతిద్రవ్యమైన కిణ్వముమొదలగు పదార్థసంయోగము మత్తు అనెడి క్రొత్తశక్తిని కల్గించినట్లు, పృథివ్యాది భూతచతుష్టయముయొక్క సంయోగవిశేషముచే చైతన్యమనెడి నూతనధర్మమొకటి పుట్టును. ఇట్టి చైతన్యముతో గూడిన దేహమే ఆత్మయనబడునేగాని దేహముకన్నవేరగు నొక ఆత్మలేదు. ఎట్లనగా, 'నేను స్థూలుడను' 'నేను కృశుడను', అనుచో స్థూలకృశత్వములు దేహమునకు సంబంధించినవేగాన నేననునదియే సామానాధికరణ్యముచే దేహమగుననియు దేహాత్మలకు అభేదము సిద్ధించు చున్నది. అర్థకామములే పురుషార్థములు. నిగ్రహానుగ్రహములకు సమర్థుడైన లోకప్రసిద్ధుడైన రాజే సర్వేశ్వరుడు. బ్రతికియున్నప్పుడు గల్గుసుఖమే స్వర్గము. దుఃఖమే నరకము. సుఖదుఃఖములకు కారణము స్వభావమేగాని పుణ్యపాపములు గావు. మరణమే మోక్షము. ఈమతము కన్పించనిది లేదనుటచే నాస్తికమతమనియు పిలువబడుచున్నది. లౌకికవిషయములగు అర్థకామములే పురుషార్థములుగా ప్రతిపాదించుటచే నిది లోకమున వ్యాపించినదై లోకాయతనమనియు బార్హస్పత్యమనియు నామాంతరములు గలిగియున్నది. ఇది శ్రుతిస్మృతివిరుద్ధమగుటచే ఆదరణీయముగాదు.]

అథస్యాత్, కపిలస్య స్వయోగమహిమ్నా వస్తుయాథాత్మ్యోపలబ్ధేః తత్స్మృత్యనుసారేణ వేదాన్తార్థో వ్యవస్థాపయితవ్య ఇతి; అత ఉత్తరం పఠతి -

అవ:- కపిలమహర్షి తన యోగమహిమచే వస్తుయాథాత్మ్యము నెఱిగినవాడుగాన, నతడురచించిన సాంఖ్యస్మృతి ప్రకారము ఉపనిషదర్థములనిర్ణయింపతగునని శంకింపగా, దానికిసమాధానము తెల్పుచున్నారు.

140. ఇతరేషాం చానుపలబ్ధేః 2-1-2.

టీ:- ఇతరేషాం చ = మన్వాదులకువలె, అనుపలబ్ధేః = కపిలునికి తత్త్వము తెలియనందున (కపిలోపలబ్ధిః = కపిలుని తత్త్వజ్ఞానము, భ్రాంతిమూలా = భ్రాంతిమూలము.)

తా:- మన్వాదిమహర్షులకు తెలియవచ్చినంతగ కపిలునికి తెల్సిన తత్త్వజ్ఞానము లేకపోవుటచే కపిలుని తత్త్వజ్ఞానము భ్రాంతిమూలము.

చశబ్దస్తు శబ్దార్థశ్చోదితాశఙ్కానివృత్త్యర్థః. ఇతరేషాం మన్వాదీనాం బహూనాం స్వయోగమహిమసాక్షాత్కృతపరావర తత్త్వయాథాత్మ్యానాం నిఖిలజగద్భేషజభూతస్వవాక్యతయా 'యద్వై కిఞ్చ మనురవదత్ తద్భేషజమ్' ఇతి శ్రుతిప్రసిద్ధానాం కపిలదృష్టప్రకారేణ తత్త్వానుపలబ్ధేః శ్రుతివిరుద్ధా కపిలోపలబ్ధిర్భ్రాన్తిమూలేతి న తయా యథోక్తో వేదాన్తార్థశ్చాలయితుం శక్య ఇతి సిద్ధమ్. 1. (ఇతి స్మృత్యధికరణమ్.1)

శ్రీ.భా:- సూత్రమున చ శబ్దము అనుమానమును పోగొట్టుచున్నది. మన్వాదిమహర్షులు అనేకులు తమ యోగ మహిమచే పరావరతత్త్వముల యదార్థస్వరూపమును తెలిసినవారుగాన వారు తమ వాక్యజగత్తుకంతటికిని యొక గొప్ప ఔషధముగా 'యద్వైమనురవదత్తద్భేషజమ్' (యజు.23-3-11) మనువుచెప్పినది మందని శ్రుతులయందు ప్రసిద్ధిపొందియున్నారు. అట్టిమన్వాదులవలె కపిలుడు తత్త్వమును తెల్సికొనియుండకపోవుటచే శ్రుతి విరుద్ధమగు కపిలుని జ్ఞానము భ్రాంతిమూలమైనది. అందుచే కపిలస్మృతిచే ఉపనిషత్తుల అర్థమును విశదీకరించుట అయుక్తము. (స్మృత్యధికరణము ముగిసెను -1.)

37. యోగప్రత్యుక్త్యధికరణము 2-1-2

141. ఏతేన యోగః ప్రత్యుక్తః 2-1-3

టీ:- ఏతేన = సాంఖ్యస్మృతిని నిరాకరించుటచే, యోగః = యోగస్మృతి, ప్రత్యుక్తః = నిరసింపబడినది.

తా:-సాంఖ్యస్మృతిని నిరసించుటచే యోగస్మృతియును నిరాకరింపబడినది.

ఏతేన కాపిలస్మృతినిరాకరణేన, యోగస్మృతిరపి ప్రత్యుక్తా. కా పునరత్రాధికా శఙ్కా, యన్నిరాకరణాయ న్యాయాతిదేశః? యోగస్మృతావపీశ్వరాభ్యుపగమాత్, మోక్షసాధనతయా వేదాన్తవిహితయోగస్య చాభిధానాత్, వక్తుర్హిరణ్యగర్భస్య సర్వవేదాన్త ప్రవర్తనాధికృతత్వాచ్చ తత్స్మృత్యా వేదాన్తోపబృంహణం న్యాయ్యమితి. పరిహారస్తు- అబ్రహ్మాత్మకప్రధానకారణవాదాత్ నిమిత్తకారణ మాత్రేశ్వరాభ్యుపగమాత్, ధ్యానాత్మకస్య యోగస్య ధ్యేయైకనిరూపణీయస్య ధ్యేయభూతయోరాత్మేశ్వరయోః బ్రహ్మాత్మకత్వజగదు పాదానతాదిసర్వకల్యాణగుణాత్మకత్వవిరహేణ అవైదికత్వాద్వక్తుర్హిరణ్యగర్భస్యాపి క్షేత్రజ్ఞభూతస్య కదాచిద్రజస్తమోభిభవసంభవాచ్చ యోగ స్మృతిరపి తత్ప్రణీతరజస్తమోమూలపురాణవద్భ్రాన్తిమూలేతి న తయా వేదాన్తోపబృహణం న్యాయ్యమితి. 2. (ఇతి యోగప్రత్యుక్త్యధికరణమ్-2)

శ్రీభా. - సాంఖ్యస్మృతిని నిరాకరించుటచే యోగస్మృతియును నిరాకరింపబడినది.

శంక- ఇట్లుండ, సాంఖ్యస్మృతిని నిరసించినట్లు యోగస్మృతిని వేరుగా నిరసించుటకు ఆవశ్యకమగునట్టి మరొక సంశయమేమి కల్గెను?

సమాధానము- చెప్పెదను. యోగస్మృతియందు ఈశ్వరుడు కలడని అంగీకరింపబడినది. ఉపనిషత్తులందు మోక్షసాధనముగా విధింపబడిన యోగమున్ను దీనియందే చెప్పబడినది. యోగస్మృతి కర్తయగు హిరణ్యగర్భుడు వేదాంతములనన్నిటిని ప్రవర్తింపజేయతగినవాడు. అందుచే యోగస్మృతి ప్రకారము ఉపనిషత్తుల అర్థమును వివరించుట యుక్తమని తలపదగును.

పరిహారము- ప్రకృతి, ఈశ్వర నిరపేక్షముగ జగత్తునకు ఉపాదానకారణమనియు, ఈశ్వరుడు నిమిత్తకారణము మాత్రమేయనియును, యోగస్మృతియందు చెప్పబడినది. ధ్యానరూపమగు యోగము, ధ్యానింపబడెడి వస్తువునుబట్టి నిశ్చయింపబడునది. ఇచ్చట ధ్యానింపబడెడి వస్తువులు జీవుడు ఈశ్వరుడును. వారిలో జీవుడు, బ్రహ్మమును అంతరాత్మగా కలవాడుకాడు. ఈశ్వరుడు జగత్తునకు ఉపాదాన కారణమును కాడు, సమస్తకల్యాణగుణయుక్తుడునుకాడు. కావున యీ యోగస్మృతి శ్రుతిసమ్మతముకాదు. హిరణ్యగర్భుడును జీవుడేగాన అతడు ఒకప్పుడు రజస్తమోగుణవశ్యుడగుట సంభవమే. అతడు రజస్తమోగుణవశ్యుడై రచించిన పురాణములవలె యోగస్మృతియును భ్రాంతిమూలము కాదగును. కావున యోగస్మృతిప్రకారము ఉపనిషత్తుల అర్థమును వివరింపతగదు. (యోగప్రత్యుక్త్యధికరణము ముగిసెను -2.)

38. విలక్షణత్వాధికరణము 2-1-3

142. న విలక్షణత్వాదస్య తథాత్వం చ శబ్దాత్ 2-1-4.

టీ:- విలక్షణత్వాత్ = కారణముకంటె కార్యము విలక్షణముగానుండుటచే, అస్య = ఈ జగత్తునకు, న = బ్రహ్మము కారణముకాదు, తథాత్వం చ = అట్టి వైలక్షణ్యము, శబ్దాత్ = వేదములచే, (అవగమ్యతే- తెలియబడుచున్నది.)

తా:- పరబ్రహ్మము ప్రపంచమునకన్న విలక్షణమైనది. కావునయది దీనికి ఉపాదానముకాజాలదు. అట్టి వైలక్షణ్యము శ్రుతి ప్రసిద్ధము.

పునరపి స్మృతివిరోధవాదీ తర్కమవలమ్బమానః ప్రత్యవతిష్ఠతే- యత్సాఙ్ఖ్యస్మృతి నిరాకరణేన జగతో బ్రహ్మకార్యత్వ ముక్తమ్, తన్నోపపద్యతే; అస్య ప్రత్యక్షాదిభిరచేతన త్వేనాశుద్ధత్వేనానీశ్వరత్వేన దుఃఖాత్మకత్వేన చోపలభ్యమానస్య చిదచిదాత్మకస్య జగతః భవదభ్యుపేతాత్సర్వజ్ఞాత్ సర్వేశ్వరాద్ధేయప్రత్యనీకాదానన్దైకతానాత్ బ్రహ్మణో విలక్షణత్వాత్ న కేవలం ప్రత్యక్షాదిభిరేవ జగతో వైలక్షణ్యముపలభ్యతే; శబ్దాచ్చ తథాత్వమ్, విలక్షణత్వమ్ ఉపలభ్యతే 'విజ్ఞానం చావిజ్ఞానం చ',

'ఏవమేవైతా భూతమాత్రా: ప్రజ్ఞామాత్రాస్వర్పితా: ప్రజ్ఞామాత్రా: ప్రాణేఽర్పితా: ', 'సమానే వృక్షే పురుషో నిమగ్నోఽనీశయా శోచతి ముహ్యమాన:', 'అనీశశ్చాత్మా బధ్యతే భోక్తృభావాత్' ఇత్యాదిభి: కార్యస్య హి జగతో చేతనత్వదు:ఖిత్వాదయో నిర్దిశ్యన్తే. యద్ధి యత్కార్యమ్ తత్తస్మాదవిలక్షణమ్. యథా మృత్సువర్ణాదికార్యం ఘటరుచకాది. అతో బ్రహ్మవిలక్షణస్యాస్య జగతస్తత్కార్యత్వం న సంభవతీతి సాఙ్ఖ్యస్మృత్యనురోధేన కార్యసలక్షణం ప్రధానమేవ కారణం భవితుమర్హతి. అవశ్యం చ శాస్త్రస్యానన్యాపేక్ష స్యాతీన్ద్రియార్థగోచరత్వేఽపి తర్కోఽనుసరణీయః. యతస్సర్వేషాం ప్రమాణానాం క్వచిత్క్వచిద్విషయే తర్కానుగృహీతానామేవార్థ నిశ్చయహేతుత్వమ్. తర్కో హి నామ అర్థస్వభావవిషయేణ వా సామగ్రివిషయేణ వా నిరూపణేనార్థవిశేషే ప్రమాణం వ్యవస్థాపయత్ తదితికర్తవ్యతారూపమూహాపరపర్యాయం జ్ఞానమ్. తదపేక్షాచ చ సర్వేషాం ప్రమాణానాం సమానా. శాస్త్రస్య తు విశేషేణ ఆకాఙ్క్షాసన్నిధియోగ్యతాజ్ఞానాధీనప్రమాణభావస్య సర్వత్రైవ తర్కానుగ్రహాపేక్షా. ఉక్తం చ మనునా 'యస్తర్కేణానుసన్ధత్తే స ధర్మం వేద నేతర' ఇతి. తదేవ హి తర్కానుగృహీతశాస్త్రార్థప్రతిష్ఠాపనం శ్రుత్యా చ 'మన్తవ్య:' ఇత్యుచ్యతే.

శ్రీ.భా:- పూర్వాధికరణమున స్మృతివిరోధమునవలంబించి వాదించిన పూర్వపక్షియే తర్కము నవలంబించి మరల వాదించుచున్నాడు.

పూర్వపక్షము- సాంఖ్య- సాంఖ్యస్మృతిని నిరాకరించి, ప్రపంచము బ్రహ్మముచే కల్గునదని చెప్పినది తగదు. ఏలననగా, అచేతనముగ, అపరిశుద్ధముగ ఈశ్వరగుణములేమియును లేనిదిగ, దుఃఖస్వరూపముగ, ప్రత్యక్షాది ప్రమాణముల వలన తెలియవచ్చెడి, చిదచిత్తులతోకూడిన యీప్రపంచము సర్వజ్ఞుడుగను, సర్వేశ్వరుడుగను, హేయప్రత్యనీకుడు గను, ఆనందైకస్వరూపుడుగను మీచేఅంగీకరింబడిన బ్రహ్మమున కంటెను విలక్షణమైనది. కాని ప్రపంచము అట్లు విలక్షణముగా ప్రత్యక్షాదిప్రమాణములచే మాత్రమే తెలియవచ్చుటకాక, శ్రుతులనుండియు తెలియవచ్చుచున్నది. అది యెట్లనగా,

తైత్తిరీయోపనిషత్తునందు 'విజ్ఞానం చావిజ్ఞానం చ' (ఆ.6-3) చేతనమును అచేతనమును అనియు, కౌషీతకీ ఉపనిషత్తునందు 'ఏవమేవైతా భూతమాత్రాః ప్రజ్ఞామాత్రా స్వర్పితాః ప్రజ్ఞామాత్రాః ప్రాణేఽర్పితాః' (కౌ.3-9) విషయములు జ్ఞానమునందుంచబడినవి, జ్ఞానము ప్రాణమునందుంచబడినదనియు, ముండకోపనిషత్తున 'సమానే వృక్షే పురుషో నిమగ్నః అనీశయా శోచతి ముహ్యమానః' (3-1-2) సాధారణమగు వృక్షమున, అనగా జీవాత్మ పరమాత్మలకు ఇద్దరకును ఆశ్రయమైన శరీరమున జీవుడు రాగద్వేషములతోమునిగి మోహమును పొందినవాడై, సుఖదుఃఖములనుండి తప్పించుకొనుటకు అసమర్థుడై దుఃఖించు చున్నాడనియు, శ్వేతాశ్వతరోపనిషత్తున 'అనీశశ్చాత్మా బధ్యతే భోక్తృభావాత్' (శ్వే.1) అసమర్థుడగు జీవుడు కర్మఫలభోక్తయగుటచే దుఃఖించుచున్నాడని, పఠింపబడెను. ఈపై శ్రుతివాక్యములు కార్యరూపమగు ప్రపంచము అచేతనమనియు, దుఃఖయుక్తమనియును తెల్పుచున్నవి. ఏదిదేనికార్యమో, అది దానికంటె వేరైనదిగ లోకమున కన్పించుటలేదు. ఉదా:- మట్టితో చేసినకుండ మట్టికంటె వేరైనదికాదు, బంగారముతోచేయబడిన ఆభరణము దానికంటె వేరైనది కాదు, కాని జగత్తు బ్రహ్మమునకంటె వేరైనదగుటచే అది బ్రహ్మచే కల్గినదనతగదు. కావున సాంఖ్యస్మృతినిబట్టి కార్యభూతమగు ప్రపంచముతో ఏకస్వభావముకలదియగు ప్రకృతే అట్టిజగత్తునకు కారణమగును.

శాస్త్రము వేరొకప్రమాణమును అంగీకరింపనిదియు అతీంద్రియవిషయముల తెల్పునదియునైనను, తర్కముగూడ ఆదరింపతగినదే. ఒక్కొక్క విషయమున అన్నిప్రమాణములు తర్కసహాయముచే అర్థనిశ్చయ మొనర్చుచున్నవి. తర్కమనగా, ఏదైననొక పదార్థమును దానియొక్క స్వభావమును అవయవములను పరీక్షించి ఆ విషయమునందలి ప్రామాణ్యమును నిశ్చయించి మనకు బాగుగతెలియబఱచెడి శాస్త్రవిషయికజ్ఞానమును ఊహ అనియునందురు. సర్వప్రమాణములును ఈతర్కజ్ఞానమును అపేక్షించునవియే. శాస్త్రమునకుగల ప్రామాణ్యము చాలవరకు ఆకాంక్ష సన్నిధి, యోగ్యతల నపేక్షించియుండును. [వాక్యమునందు అన్వయమునకై ఒకపదము

మరియొక పదమునపేక్షించుట ఆకాంక్ష అనబడును. వాక్యములోనిపదములు దూరాన్వయముకలవికాక ఆకాంక్షాను గుణమగు సామీప్యముకలవిగా ప్రయోగించుట సన్నిధి అనబడును. నిప్పుచే తడపవలసినది అన్నట్లు అసంగతమగు అర్థమును తెల్పునవికాకుండుట యోగ్యత అనబడును. ఈమూడునుకల్గిన వాక్యమే ప్రామాణికమని తార్కికులు చెప్పుదురు.] కావున శాస్త్రము అన్ని తావులను తర్కముయొక్క సహాయము నపేక్షించునదే. కనుకనే మనువును 'యస్తర్కేణాభిసంధత్తే సధర్మం వేద నేతరః' (మను.12-106) ఎవ్వడు తర్కముద్వారా ధర్మమును విచారించుచున్నాడో వాడే ధర్మము నెఱుగును, కాని ఇతరుడెరుగడు అని చెప్పియుండెను. శ్రుతియును 'మన్తవ్యః' అనుటచే తర్కసహాయముద్వారా శాస్త్రార్థమును నిర్ణయించవలెనని తెల్పుచున్నది.

అథోచ్యేత శ్రుత్యా జగతో బ్రహ్మైకకారణత్వే నిశ్చితే సతి తత్కార్యస్యాపి జగతశ్చైతన్యానువృత్తిః అభ్యుపగమ్యతే. యథా చేతనస్య సుషుప్తిమూర్ఛాదిషు చైతన్యానుపలమ్భః, తథా ఘటాదిష్వపి సదేవ చైతన్యమనుద్భూతమ్. అత ఏవ చేతనాచేతనవిభాగేతి. నైతదుపపద్యతే, యతో నిత్యానుపలబ్ధిరసద్భావమేవ సాధయతి. అత ఏవ చైతన్యశక్తియోగోఽపి తేషు నిరస్తః. యస్య హి క్వచిత్కదాచిదపి యత్కార్యానుపలబ్ధిః, తస్య తత్కార్యశక్తిం బ్రువాణో వన్ధ్యాసుతసమితిషు తజ్జననీనాం ప్రజననశక్తిం బ్రూతామ్. కిఞ్చ, వేదాన్తైర్జగతో బ్రహ్మోపాదానతాప్రతిపాదననిశ్చయే సతి ఘటాదీనాం చైతన్యశక్తేః చైతన్యస్య వానుద్భూతస్య సద్భావనిశ్చయః తన్నిశ్చయే సతి వేదాన్తైర్జగతో బ్రహ్మోపాదానతాప్రతిపాదననిశ్చయ ఇతీతరేతరాశ్రయత్వమ్. విలక్షణయోర్హి కార్యకారణభావః ప్రతిపాదయితుమేవ న శక్యతే.

ఒకవేళ మీరిట్లువాదింపవచ్చును. బ్రహ్మమే జగత్కారణమని శ్రుతులయందు నిశ్చయింపబడుటచే బ్రహ్మమునకు గల చైతన్యము తత్కార్యభూతమగు జగత్తునకునుకలదని అంగీకరింపతగును. నిజమునకు ఘటపటాది పదార్థము లందును చైతన్యమున్నను చేతనులకు గల చైతన్యము సుషుప్తిమూర్ఛావస్థలలో స్ఫురింప కుండునట్లు అదియును స్ఫురింపదు. ఈ హేతువుచే చేతనాచేతనపదార్థములనెడి విభాగముకల్గెను.

ఐనను, ఈ పైవాదము తగినదికాదు. ఎందులకనగా ఎన్నడును స్ఫురింపకుండుటలేకుండుటనే నిశ్చయమొనర్చు చున్నది. కావున వానిలో చైతన్యశక్తియొక్క సంబంధము సహితము నిరసింపబడుచున్నది. ఏది యేకార్యమును కలుగజేయునదిగా నెన్నడును ఏ తావునను తెలియబడదో, దానియందాకార్యమును గల్గజేయుశక్తి కలుగదు. అట్లుగాక కలదని వాదించెడివాడు గొడ్రాళ్ళబిడ్డలసభయందు వారితల్లులకు పిల్లలను కనెడిశక్తి అధికముగా కలదని వాదించుటవంటిదగును. ఇంతియెగాక ఈ పైవాదమున ఇతరేతరాశ్రయదోషము సైతము కల్గును. (రెండు అంశములలోనొక అంశమును నిరూపించిననే కాని వేఱొకఅంశము నిరూపింపబడకుండునట్లు రెండు అంశములును పరస్పరము నిరూప్యనిరూపకములుగా నుండుట ఇతరేతరాశ్రయమనబడును. ఇది తర్కమునందొక దోషము. ఇట్టి దోషముగల వాదము ప్రమాణముగా అంగీకరింపబడదు.) ఎట్లనగా, బ్రహ్మము ప్రపంచమునకు ఉపాదానకారణమని ఉపనిషత్తులచే నిశ్చయింపబడిననే ఘటపటాది జడపదార్థములయందును చైతన్యశక్తి ఉండునని నిశ్చయింపదగును. ఘటపటాది జడపదార్థములందు చైతన్యము స్ఫురింపకున్నను, అదివానియందు కలదని నిశ్చయింపబడిననే బ్రహ్మము జగత్తునకు ఉపాదానకారణమని ఉపనిషత్తులచే నిశ్చయింపదగును. పరస్పరవిలక్షణములగు పదార్థములకు కార్యకారణభావము కలదనరాదుకదా.

కిం పునః ప్రకృతివికారయోః సాలక్షణ్యమభిప్రేతమ్, యదభావాజ్జగతో బ్రహ్మోపాదానతాప్రతిపాదనాసంభవం బ్రూషే? న తావత్సర్వధర్మసారూప్యమ్; కార్యకారణభావానుపపత్తేః. న హి మృత్పిణ్డకార్యేషు ఘటశరావాదిషు పిణ్డత్వాద్యనువృత్తిర్దృశ్యతే. అథ యేన కేనచిద్ధర్మేణ సారూప్యం; తజ్జగద్బ్రహ్మణోరపి సత్తాదిలక్షణం సంభవతి. తదుచ్యతే యేన స్వభావేన కారణభూతం వస్తు వస్త్వన్తరాత్ వ్యావృత్తం, తస్య స్వభావస్య తత్కార్యేఽప్యనువృత్తిః కార్యస్య కారణసాలక్షణ్యమ్. యేన హి ఆకారేణ మృదాదిభ్యో

హిరణ్యం వ్యావర్తతే, తదాకారానువృత్తిస్తత్కార్యేషు కుణ్డలాదిషు దృశ్యతే. బ్రహ్మ చ హేయప్రత్యనీకజ్ఞానానన్దైశ్వర్యస్వభావమ్, జగచ్చ తత్ప్రత్యనీక స్వభావమితి న తదుపాదానమ్.
భాష్యకారులు- సాధర్మ్యము లేకపోవుటచే బ్రహ్మము ప్రపంచమునకు ఉపాదానకారణమనుట అసంభవమని ప్రతిపాదించితివి. సరియే, ఉపాదానకారణమగుటకై కార్యకారణ పదార్థములకు ఎట్టి సాధర్మ్యము కోరెదవు? వాని కన్నివిధములను సాధర్మ్యముండవలెనని కోరవుగదా! అట్లు కోరితివేని కార్యకారణభావమే సంభవింపక పోవును. ఉదా:-మృత్పిండముయొక్క కార్యమగు ఘటశరావాది పదార్థములయందు పిండాకారము మొదలగునవి అనువర్తించుట చూడము. ఏదైన నొకవిధమగు సాధర్మ్యముండవలెనని కోరెదవా?అట్లైనచో జగద్బ్రహ్మలకు సత్తువ మొదలగు సాధర్మ్యము కలదుగదా?
సాంఖ్యుడు- చెప్పెదను. ఏ స్వభావమునుబట్టి కారణపదార్థము వేఱొక్కపదార్థమునుండి వేరైనదిగాతెలియునో, ఆస్వభావము ఆ కారణపదార్థముయొక్క కార్యమును అనువర్తించుటే కార్యకారణ పదార్థసాధర్మ్యము. ఉదా:-ఏ ఆకారమునుబట్టి స్వర్ణము మృత్తికాదిపదార్థములనుండివేరైనదిగా నెన్నబడు చున్నదో, అయాకారము స్వర్ణము యొక్క కార్యములగు కుండలాదులందును ననువర్తించుచున్నది. బ్రహ్మము హేయగుణరహితమై జ్ఞానానందైశ్వర్య స్వభావము గలది. ప్రపంచమన్ననో బ్రహ్మమునకన్న విరుద్ధస్వభావము కలది. కావున బ్రహ్మము ప్రపంచమునకు ఉపాదానకారణము కాతగదు.

నను చ వైలక్షణ్యేఽపి కార్యకారణభావో దృశ్యతే, యథా చేతనాత్పురుషాదచేతనాని కేశనఖదన్తలోమాని జాయన్తే యథా చాచేతనాద్గోమయాచ్చేతనో వృశ్చికో జాయతే, చేతనాచ్చ ఊర్ణనాభేరచేతనస్తన్తుః. నైతదేవం; యతః తత్రాప్యచేతనాంశ ఏవ కార్యకారణభావః.
భాష్య- విరుద్ధలక్షణములుగల చోట్లను, కార్యకారణ భావము కన్పించుచున్నదే? ఉదా:- చేతనుడగు పురుషునినుండి అచేతనములగు కేశనఖదంతలోమములుగల్గుచున్నవి. అచేతనమగు గోమయమునుండి చేతనములగు పురుగులు పుట్టుచున్నవి. చేతనమగు సాలెపురుగునుండి అచేతనములగు తంతువులు (దారములు) కలుగుచున్నవి.
సాం- అట్లు చెప్పతగదు. ఈ పై ఉదాహరణములందును అచేతనాంశమునుబట్టియే కార్యకారణభావము కలదు.

అథ స్యాదచేతనత్వేనాభిమతానామపి చైతన్యయోగః శ్రుతిషు శ్రావ్యతే 'తం పృథివ్యబ్రవీత్','ఆపో వా అకామయన్త', 'తే హేమే ప్రాణా అహం శ్రేయసే వివదమానా బ్రహ్మాణం జగ్ముః' ఇతి. నదీసముద్రపర్వతాదీనామపి చేతనత్వం పౌరాణికా ఆతిష్ఠన్తే, అతో న వైలక్షణ్యమితి. అత ఉత్తరం పఠతి -
అవ:- ఒకవిధముగనిట్లు వాదింపవచ్చును. 'తం పృథివ్యబ్రవీత్' (యజు.5-5-2) పృథివి దానిని చెప్పెననియు, 'ఆపో వా అకామయన్త'(3-1-5) ఉదకములు కోరెననియు,'తే హే మే ప్రాణా అహంశ్రేయసే వివదమానాః బ్రహ్మాణం జగ్ముః' (బృ.-8-1-7) నేనే శ్రేయస్సుకొరకయ్యెదనని ఆ ప్రాణములు వివాదపడుచు బ్రహ్మయొద్దకు పోయెననియు నిట్లు శ్రుతులందు అచేతనపదార్థములకును చైతన్యసంబంధమున్నట్లు వినబడుచున్నది. నదీసముద్ర పర్వతాదులందును చైతన్యముకలదని పురాణములయందు తెలియబడుచున్నది. కావునజగద్బ్రహ్మములకు వైలక్షణ్యములేదు ఇందులకు సమాధానమును సూత్రకారుడిట్లు తెల్పుచున్నాడు:-

143. అభిమానివ్యపదేశస్తు విశేషానుగతిభ్యామ్ 2-1-5.

టీ:- విశేషానుగతిభ్యామ్ = దేవతాయనెడి విశేషణముండుటచే, అనుప్రవేశము వినబడుటచే, అభిమాని వ్యపదేశస్తు = పృథివ్యాదిశబ్దము పృథివ్యాది భూతాభిమానిదేవతను తెలుపునది.

తా:- వెనుకనుదహరించిన శ్రుతులందు పృథివ్యాది శబ్దములు దేవతా అనెడి శబ్దముచే చెప్ప బడినవగుటచే, శ్రుత్యంతరమందు అగ్న్యాది దేవతలు వాగాదిరూపములుగా ముఖాదులందు ప్రవేశించినట్లు తెలియవచ్చుటచే పృథివ్యాది శబ్దములు పృథివ్యాదిభూతాభిమానిదేవతలను తెల్పునవియే. (పృథివ్యాది అచేతనవస్తువులను తెల్పునవిగావు.)

తుశబ్దశ్చోదితా శఙ్కానివృత్త్యర్థః. పృథివ్యాద్యభిమానిన్యో దేవతాః 'తం పృథివ్యబ్రవీత్' ఇత్యాదిషు పృథివ్యాదిశబ్దైః వ్యపదిశ్యన్తే. కుతః? విశేషానుగతిభ్యామ్ విశేషః= విశేషణమ్. దేవతాశబ్దేన విశేష్యపృథివ్యాదయోఽభిధీయన్తే. 'హన్తాహమిమాస్తిస్రో దేవతాః' ఇతి తేజోబన్నాని దేవతాశబ్దేన విశేష్యన్తే, 'సర్వా హ వై దేవతా అహం శ్రేయసే వివదమానాః తే దేవాః ప్రాణే నిఃశ్రేయసం విదిత్వా' ఇతి చ. అనుగతిః ' అనుప్రవేశః. 'అగ్నిర్వాగ్భూత్వా ముఖం ప్రావిశత్, ఆదిత్యశ్చక్షుర్భూత్వా క్షిణీ ప్రావిశత్, వాయుః ప్రాణో భూత్వా నాసికే ప్రావిశత్' ఇత్యాదినా వాగాద్యభిమానిత్వేనాగ్న్యాదీనామనుప్రవేశః శ్రూయతే. అతో జగతోచేతనత్వేన విలక్షణత్వాద్బ్రహ్మకార్యత్వానుపపత్తే స్తర్కానుగృహీతస్మృత్యవిరోధేన జగతః ప్రధానోపాదానత్వం వేదాన్తైః ప్రతిపాద్యతే ఇతి. 5.

'తం పృథివ్యబ్రవీత్' ఇత్యాదిశ్రుతులందుండు పృథివ్యాదిశబ్దములు ఆ భూతముల అభిమాని దేవతలను తెల్పును. అది యెట్లు తెలియును?విశేషణముచే, అనుప్రవేశముచేతనుతెలియదగును. పృథివ్యాదులు 'దేవతా'శబ్దముచే విశేషింపబడినవై చెప్పబడుచున్నవి. ఎట్లన, 'హంతాహమిమాస్తిస్రో దేవతాః' (ఛా.6-3-2) అను శ్రుతియందు అగ్ని, ఉదకము, పృథివి అనునవి దేవతాశబ్దముచే విశేషింపబడినవి.'సర్వా హ వై దేవతాః అహంశ్రేయసే వివిదమానాః' అనియు,'తే దేవాః ప్రాణే నిశ్రేయసం విదిత్వా' (కౌ.2-9) అనియు, నీ మొదలగు శ్రుతులు అందులకుదాహరణములు.

'అగ్నిర్వాగ్భూత్వా ముఖం ప్రావిశత్ ఆదిత్యశ్చక్షుర్భూత్వా అక్షిణీ ప్రావిశత్ వాయుః ప్రాణో భూత్వా నాసికే ప్రావిశత్' (ఐ. 1-4) అగ్ని వాక్కై ముఖమున ప్రవేశించెను. సూర్యుడు చక్షుస్సై నేత్రముల ప్రవేశించెను. వాయువు ప్రాణమై నాసికారంధ్రముల ప్రవేశించెననియు నీమొదలగు శ్రుతులచే అగ్న్యాదిదేవతలు వాగాద్యభిమాని దేవతలుగా ముఖాదులను ప్రవేశించినట్లు తెలియవచ్చుచున్నది.

కావున జగత్తు అచేతనము. అందుచేనది బ్రహ్మముకంటె విలక్షణమైనది. కావుననది బ్రహ్మమువలన కల్గినదికాదగదు. ఈహేతువునుబట్టి తర్కసాయముగల సాంఖ్యస్మృతియందు చెప్పబడిన విధముగ ప్రకృతిని జగత్తునకు ఉపాదానముగ ఉపనిషత్తులు ప్రతిపాదించుచున్నవని తెలియదగును.

ఇతి ఏవం ప్రాప్తే భిధీయతే --

అవ:- ఇట్లు పూర్వపక్షము వాదన.

144. దృశ్యతే తు 2-1-6.

టీ:- దృశ్యతే = కన్పించుచున్నది, తు = కావున (పూర్వపక్షము తగినదికాదు)

తా:- విలక్షణములగు వస్తువులకు కార్యకారణభావము లోకమున కన్పించుచున్నది. కావున పూర్వపక్షము తగినదికాదు.

తుశబ్దాత్పక్షో విపరివర్తతే: యదుక్తం జగతో బ్రహ్మవిలక్షణత్వేన బ్రహ్మోపాదానత్వం న సంభవతీతి తదయుక్తమ్; విలక్షణయోరపి కార్యకారణభావదర్శనాత్. దృశ్యతే హి మాక్షికాదేర్విలక్షణస్య క్రిమ్యాదేస్తస్మాదుత్పత్తిః. ననూక్తమచేతనాంశ ఏవ కార్యకారణభావాత్తత్ర సాలక్షణ్యమ్. సత్యముక్తమ్. న తావతా కార్యకారణయోర్భవదభిమతసాలక్షణ్యసిద్ధిః. యథాకథంచిత్ సాలక్షణ్యే సర్వస్య సర్వసాలక్షణ్యేన సర్వస్మాత్ సర్వోత్పత్తిప్రసఙ్గభయాద్వస్తునో వస్త్వన్తరాత్ వ్యావృత్తిహేతుభూతస్యాకారస్యా నువృత్తిః సాలక్షణ్యం భవతాభ్యుపేతమ్. న తు నియమో మాక్షికాదిభ్యః క్రిమ్యాద్యుత్పత్తౌ న దృశ్యత ఇతి బ్రహ్మవిలక్షణస్యాపి జగతో బ్రహ్మకార్యత్వం న అనుపపన్నమ్. న హి. మృద్ధిరణ్యఘటమకుటాదిష్వివ వస్త్వన్తరవ్యావృత్తిహేతుభూతాసాధారణా కారానువృత్తిః మాక్షికగోమయక్రిమివృశ్చికాదిషు దృశ్యతే. 6.

సిద్ధాంతము - ప్రపంచము బ్రహ్మముకంటె విలక్షణమైనదికాన అది బ్రహ్మము ఉపాదానముగా కలది కాదు, అనగా బ్రహ్మమువలన కలిగినది కాదని పూర్వపక్షి చేయు వాదము తగినదికాదు. ఏలననగా, విలక్షణములైన వస్తువులకును కార్యకారణభావము లోకమున గన్పించుచున్నది. ఉదా:- తేనెమొదలగుపదార్థములనుండి విలక్షణములైన కృమ్యాది జంతువులు పుట్టుచున్నవి.

సాంఖ్య:- అట్టితావుల కార్యకారణభావము అచేతనాంశమునుబట్టియే సంభవించినది. కావున ఆ తావులందు కార్యకారణపదార్థములకు సాధర్మ్యము కలదని చెప్పితినిగదా?

భాష్య- చెప్పితివి వాస్తవమే. నీకభిమతమైన సాధర్మ్యము చెప్పినమాత్రమున సిద్ధింపదు. ఎట్లైనను సాధర్మ్యమును సాధించెదనంటివేని, ప్రతివస్తువునకు ప్రతివస్తువుతో నేదొకవిధమగు సాధర్మ్యముండనే యున్నది. కావున ప్రతివస్తువును ప్రతివస్తువునుండి కల్గినదనుట ఏర్పడును. ఈ భయముచేతనేకదా నీవును 'ఒకవస్తువును వేఱొక వస్తువునుండి భేదపఱచు ఆకారవిశేషము ఆవస్తువువలనకల్గిన కార్యమునందు అనువర్తించుట కార్యకారణముల కావశ్యకమైన సాధర్మ్యము' అని అంగీకరించియుంటివి. అట్లు నీవంగీకరించిన సాధర్మ్యనియమము తేనెమొదలగు వానినుండి కృమ్యాదులుగల్గుట నంగీకరింపబడినట్లు కన్పడదు. కావున ప్రపంచము బ్రహ్మముకంటె విలక్షణమైనదే అయినను, అది బ్రహ్మముయొక్కకార్యము అనగా బ్రహ్మమునుండి కల్గినదగును. అందు అసంభవమేమియు లేదు. ఏలననిన, మృత్తిక, స్వర్ణము మొదలగు పదార్థములను యితరపదార్థములనుండి భేదపఱచునట్టి యొక అసాధారణమగు ఆకారము, తత్కార్యభూతములగు ఘటకుండలాదులయందు అనువర్తించు నదిగా కన్పడుచున్నది. అట్లే ఆ అసాధారణమగు ఆకారమేదియును తేనె,గోమయము మొదలగువానియందు ఉండునదై, తత్కార్యభూత ములగు క్రిమివృశ్చికాదులందు అనువర్తించునట్టిదిగాను కన్పడుటలేదు.

145. అసదితి చేన్న ప్రతిషేధమాత్రత్వాత్ 2-1-7.

టీ:- అసత్ = లేనిది, ఇతిచేత్ = ఇట్లంటివేని న = అదిసరికాదు. ఏలననగా ప్రతిషేధమాత్రత్వాత్ = సాధర్మ్య నియమమును నిషేధించుటమాత్రమే ఉద్దేశింపబడినందున.

తా:- అసత్కార్యవాదము (ఏదైన నొక పదార్థము గలుగుటకు పూర్వము ఆ పదార్థము లేకుండుటయును అది కల్గుటకొక హేతువని తార్కికులమతము. దీనిని అసత్కార్యవాదమని శాస్త్రజ్ఞులనెదరు. పదార్థములు గల్గుటకు పూర్వము అవి కారణాత్మకములుగా నుండునని వేదాంతులమతము. దీనిని సత్కార్యవాదమని శాస్త్రజ్ఞులు వ్యవహరింతురు.) ప్రసంగించుచున్నచో అదిసరికాదు. ఏలనన పూర్వసూత్రమున సాధర్మ్యనియమముకూడదని మాత్రమే చెప్పబడెను.

యది కార్యభూతాజ్జగతః కారణభూతం బ్రహ్మ విలక్షణమ్, తర్హి కార్యకారణయోః ద్రవ్యాన్తరత్వేన కారణే పరస్మిన్ బ్రహ్మణి కార్యం జగన్న విద్యత ఇత్యసత ఏవ జగదుత్పత్తిః ప్రసజ్యత ఇతి చేత్, నైతదేవమ్; కార్యకారణయోః సాలక్షణ్యనియమప్రతిషేధమాత్రమేవ హి పూర్వసూత్రే ఽభిప్రేతమ్; న తు కారణాత్ కార్యస్య ద్రవ్యాన్తరత్వమ్. కారణభూతం బ్రహ్మైవ స్వస్మాద్విలక్షణజగదాకారేణ పరిణమత ఇత్యేతత్తు న పరిత్యక్తమ్. క్రిమిమాక్షికయోరపి హి సతి చ వైలక్షణ్యే కుణ్డలహిరణ్యయోరివ ద్రవ్యైక్యమస్త్యేవ. 7.

సాంఖ్య-కార్యభూతమగు జగత్తుకంటె కారణభూతమగు బ్రహ్మము వేరైనచో కార్యకారణములు భిన్నపదార్థము లగును. అట్లగుచో, కారణభూతమగు బ్రహ్మమునందు కార్యభూతమగు ప్రపంచము లేనిదగును. అందుచే అభావమునుండియే ప్రపంచము కలిగెనని ఏర్పడునే?

భాష్య- అట్లు చెప్పతగదు. ఏలనన, కార్యకారణములకు సాధర్మ్యముండవలెననెడి నియమము కూడదనిమాత్రమే పూర్వసూత్రమునచెప్పబడెను. ఇంతియేగాని కారణమునకంటెను కార్యము వేరైనదని చెప్పబడలేదు. కారణభూతమగు బ్రహ్మమే తనకంటె వేరగు ప్రపంచముగా మార్పుచెందెననెడి విషయము కాదనిలేదుగదా. కృమి, మాక్షికములకు వైలక్షణ్యమున్నను, కుండల హిరణ్యములకువలె ఒకేద్రవ్యమగుట ఉండనేయున్నదిగదా.

అత్ర చోదయతి --

అవ:- ఈ విషయమునుగూర్చి శంకించుటకై -

146. అపీతౌ తద్వత్ప్రసంగాదసమంజసమ్ 2-1-8.

టీ:- అపీతౌ = ప్రళయాద్యవస్థలయందు, తద్వత్ప్రసంగాత్ = బ్రహ్మము వికారాది దోషములుగలదని ఏర్పడుటవలన, అసమంజసమ్ = ఉపనిషద్వాక్యజాతము అసంగతమగును.

తా:- కార్యకారణములకు ద్రవ్యైక్యము అంగీకరించుచో, ప్రపంచమునందలి దోషములు ప్రళయాద్యవస్థలయందు బ్రహ్మమున నేర్పడును. అందుచే ఉపనిషద్వాక్యజాలమంతయు తగనిదగును.

అపీతావిత్యపీతిపూర్వకసృష్ట్యాదేః ప్రదర్శనార్థమ్, 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్', 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్' ఇత్యాదిష్వప్యయావస్థోపదేశపూర్వకత్వదర్శనాత్సృష్ట్యాదేః. యది కార్యకారణయోర్ద్రవ్యైక్య మభ్యుపేతమ్, తదా కార్యస్య జగతో బ్రహ్మణ్యప్యయసృష్ట్యాదిషు సత్సు బ్రహ్మణ ఏవ తత్తదవస్థాన్వయ ఇతి కార్యగతాస్సర్వ ఏవాపురుషార్థా బ్రహ్మణి ప్రసజ్యేరన్, సువర్ణ ఇవ కుణ్డలగతా విశేషాః. తతశ్చ వేదాన్తవాక్యం సర్వమసమఞ్జసం స్యాత్. 'యస్సర్వజ్ఞస్సర్వవిత్', 'అపహతపాప్మా విజరో విమృత్యుః', 'న తస్య కార్యం కరణం చ విద్యతే న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే', 'తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి', 'అనీశశ్చాత్మా బధ్యతే భోక్తృభావాత్', 'అనీశయా శోచతి ముహ్యమానః' ఇత్యేకస్మిన్నేవ వస్తున్యేషాం పరస్పరవిరుద్ధానాం ప్రసక్తేః.

శ్రీభా- 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' (ఛా.6-2-1) సృష్టికి పూర్వము ఈ కన్పించునట్టి జగత్తు సత్తుగానుండెను, అనియు, 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్' (ఐ.1-1) సృష్టికి పూర్వము ఈ కన్పించెడి జగత్తు ఒక్కటియేయగు బ్రహ్మముగా నుండెను. అనియు, ఈమొదలగు శ్రుతులయందు సృష్టిస్థితులకు పూర్వము ప్రళయావస్థ చెప్పబడెను. కావున సూత్రకారులు 'అపీతౌ' అనియిట్లు సూత్రమున ప్రళయమును ముందుగ చెప్పియున్నారు.

సాంఖ్య- కార్యకారణములు రెండును ఒక్కపదార్థమేయని అంగీకరించుచో, కార్యభూతమగు ప్రపంచమునకు బ్రహ్మమునందు లయమును సృష్టి మొదలగు అవస్థలును గల్గునప్పుడు ఆయా అవస్థలతో సంబంధముగలది బ్రహ్మమేగాన, కుండలమునగల విశేషములు స్వర్ణమునందువలెనే, కార్యరూపమగు ప్రపంచమునగల దోషములు బ్రహ్మమందు ఉన్నవనవలసివచ్చును. అందుచే 'యస్సర్వజ్ఞస్సర్వవిత్' (ము.1-1-9) ఎవ్వడు సామాన్యముగ నన్నిటిని యెఱిగినవాడును, విశేషముగ అన్నిటిని యెఱిగినవాడగునో అనియు, 'అపహతపాప్మా విజరో విమృత్యుః' (ఛా.8-7-1) పాపములు లేనివాడును, ముదిమిలేనివాడును, నాశములేని వాడనియు, 'న తస్య కార్యం కరణం చ విద్యతే న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే' (శ్వే.6-8) ఆ పరబ్రహ్మకు శరీరమును, ఇంద్రియములును లేవు. వానితో సముడును అధికుడును లేడు, అనియు, 'తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి' (ము.3-1) ఆరెండు పక్షులలో (జీవాత్మపరమాత్మలలో) ఒకటి (జీవాత్మ) రుచియగు ఫలమును (కర్మఫలమును) అనుభవించుచున్నది. అనియు 'అనీశశ్చాత్మా బధ్యతే భోక్తృభావాత్' (శ్వే.1-8) కర్మఫలభోక్తయగుటచే అసమర్థుడగు జీవుడు దుఃఖించుచున్నాడు. అనియు, 'అనీశయా శోచతి ముహ్యమానః' (ము.3-1) జీవుడు అజ్ఞానములోపడి దానినుండి తప్పించుకొనలేక దుఃఖించుచున్నాడని, ఇట్లు శ్రుతులయందు చెప్పబడిన విరుద్ధధర్మములు ఒకేవస్తువునందు ఉండునవి అనవలసివచ్చును. అందుచే ఉపనిషద్వాక్యజాలమంతయు అసంగతమగును.

అథోచ్యేత - చిదచిద్వస్తుశరీరకస్య పరస్యైవ బ్రహ్మణః కార్యకారణభావాచ్ఛరీరభూతచిదచిద్వస్తుగతత్వాచ్చ దోషాణామ్, న శరీరిణి బ్రహ్మణి కార్యావస్థే కారణావస్థే చ ప్రసఙ్గ ఇతి; తదయుక్తమ్; జగద్బ్రహ్మణోః శరీరశరీరి భావస్యైవాసంభవాత్; సంభవే చ బ్రహ్మణి శరీరసంబన్ధనిబన్ధనదోషాణామనివార్యత్వాత్. న హి చిదచిద్వస్తునోః బ్రహ్మణశ్శరీరత్వం సంభవతి. శరీరం హి నామ కర్మఫలరూపసుఖదుఃఖభోగసాధనభూత ఇంద్రియాశ్రయః పఞ్చవృత్తిప్రాణాధీనధారణః పృథివ్యాదిభూతసఙ్ఘాతవిశేషః; తథావిధస్యైవ లోకవేదయోశ్శరీరత్వప్రసిద్ధేః. పరమాత్మనశ్చ 'అపహతపాప్మా విజరః', 'అనశ్నన్నన్యోఽభిచాకశీతి','అపాణిపాదో జవనో గ్రహీతా పశ్యత్యచక్షుస్స శృణోత్యకర్ణః','అప్రాణో హ్యమనాః' ఇత్యాదిభిః కర్మతత్ఫలభోగయోరభావాదిన్ద్రియాధీనభోగత్వాభావాత్ ప్రాణవత్త్వాభావాచ్చ న తం ప్రతి చేతనాచేతనయోశ్శరీరత్వమ్. న చాచేతనవ్యష్టిరూపతృణకాష్ఠాదీనాం సమష్టిరూపస్య భూతసూక్ష్మస్య చేన్ద్రియాశ్రయత్వాది సంభవతి. భూతసూక్ష్మస్య పృథివ్యాదిసఙ్ఘాతత్వం చ న విద్యతే. చేతనస్య తు జ్ఞానైకాకారస్య సర్వమేతన్న సంభవతీతి పతరాం శరీరత్వసంభవః న చ భోగాయతనత్వం శరీరత్వమితి శరీరత్వసంభవః, భోగాయతనేషు వేశ్మాదిషు శరీరత్వాప్రసిద్ధేః. యత్ర వర్తమానస్యైవ సుఖదుఃఖోపభోగః, తదేవ భోగాయతనమితి చేన్న; పరకాయప్రవేశజన్మసుఖదుఃఖోపభోగాయతనస్య పరకాయస్య ప్రవిష్టశరీరత్వాప్రసిద్ధేః. ఈశ్వరస్య తు స్వతస్సిద్ధనిత్య నిరతిశయానన్దస్య భోగం ప్రతి చిదచితోరాయతనత్వనియమో న సంభవతి. ఏతేన భోగసాధనమాత్రస్య శరీరత్వం ప్రత్యుక్తమ్.

భాష్య-కార్యకారణభావము చిదచిత్పదార్థములు శరీరముగాగల పరబ్రహ్మమందుండునది. దోషములు చిదచిత్పదార్థములందుండునవి. కావున కార్యావస్థయందుగాని కారణావస్థయందుగాని ఆ దోషములు బ్రహ్మమున ప్రసక్తింపవు.

సాంఖ్య- అట్లు చెప్పరాదు. జగద్బ్రహ్మములకు శరీరశరీరిభావముండుటయే అసంభవము. అది సంభవించిన అట్టి శరీరసంబంధముచే కలుగుదోషములు బ్రహ్మమునకును కల్గును. మరియు కర్మ ఫలరూపమగు సుఖదుఃఖముల ననుభవించుటకు సాధనములగు ఇంద్రియములకు ఆశ్రయమును, ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యానములను పంచవృత్తులుగల ప్రాణమునకధీనమై నిలిచియుండునది యగు పృథివ్యాదిభూతముల చేరికయే శరీరమని శాస్త్రములందు లోకమున ప్రసిద్ధము. బ్రహ్మమన్ననో, 'అపహతపాప్మ' ఇత్యాదియు, 'అనశ్నన్' అనియు, 'అపాణిపాదో' అనియు, 'అప్రాణోహ్యమనాః' అనియు, నిట్టి శ్రుతివాక్యములచెప్పినట్లు కర్మలుగాని కర్మ ఫలములుగాని లేనిది. ఇంద్రియాధీనమగు భోగానుభవమును, ప్రాణములకధీనమగు ఉనికి లేనిది. కాననట్టి బ్రహ్మమునకు చేతనాచేతనములు శరీరమగుట సంభవింపదు. ఏలనన, అచేతనపదార్థములవ్యష్టిరూపములగు తృణకాష్ఠాదులు సమష్టిరూపమగు భూతసూక్ష్మమును ఇంద్రియములకాశ్రయమగుట అసంభవము. భూతసూక్ష్మము పృథివ్యాదిచేరికకదా. జ్ఞానైకాకారుడగు చేతనునియందు ఇదంతయును ఉండుట సంభవముకాదు.

భాష్య- శరీరమనగా భోగస్థానము.

సాంఖ్య- గృహాదులున్నూ భోగస్థానములేకదా? వానికి శరీరమనెడి ప్రసిద్ధిలేదే?

భాష్య- జీవుడు దేనియందుండి సుఖదుఃఖములు ననుభవించునో అదియే భోగస్థానము.

సాంఖ్య- అట్లు చెప్పరాదు. ఏలననగా, పరకాయప్రవేశముచే కలుగు సుఖదుఃఖానుభవమునకు స్థానమగు వేరొకని శరీరమునకు దానిలో ప్రవేశించినవాని శరీరమనెడి ప్రసిద్ధిలేదే. మఱియు ఈశ్వరుడు సహజమును నిత్యమును నిరతిశయమునగు ఆనందము కలవాడగుటచే నట్టివాని భోగమునకై చేతనాచేతనరూపమగు స్థానము కావలెననెడి నియమమక్కఱలేదు. శరీరమనగా భోగస్థానమనుట పై హేతువులచే నిషేధింపబడుచున్నది.

అథ మతమ్, యదిచ్ఛాధీనస్వరూపస్థితిప్రవృత్తి యత్, తత్తస్య శరీరమితి, సర్వస్యేశ్వరేచ్ఛాధీనస్వరూపస్థితిప్రవృత్తిత్వేన ఈశ్వరశరీరత్వం సంభవతీతి, తదపి న సాధీయః శరీరతయా ప్రసిద్ధేషు తత్తచ్చేతనేచ్ఛాయత్తస్వరూపత్వాభావాత్; రుగ్ణశరీరస్య తదిచ్ఛాధీనప్రవృత్తిత్వాభావాత్; మృతశరీరస్య తదాయత్తస్థితిత్వాభావాచ్చ; సాలభఞ్జికాదిషు చేతనేచ్ఛాధీనస్వరూపస్థితిప్రవృత్తిషు తచ్ఛరీరత్వాప్రసిద్ధేశ్చ. చేతనస్య నిత్యస్యేశ్వరేచ్ఛాయత్తస్వరూపత్వాభావాచ్చ, న తచ్ఛరీరత్వసంభవః. న చ యద్యదేక

నియామ్యమ్, యదేకధార్యమ్, యస్యైవ శేషభూతమ్, తత్తస్య శరీరమితి వాచ్యమ్; క్రియాదిషు వ్యభిచారాత్. 'అశరీరం శరీరేషు', 'అపాణిపాదో జవనో గ్రహీతా' ఇత్యాదిభిశ్చేశ్వరస్య శరీరాభావః ప్రతిపాద్యతే. అతో జగద్బ్రహ్మణోశ్శరీరశరీరి భావస్యాసంభవాత్, తత్సంభవే చ బ్రహ్మణి దోషప్రసఙ్గాత్ బ్రహ్మకారణవాదే వేదాన్తవాక్యానామసామఞ్జస్యమితి. 8.

భాష్య- ఏది దేని యిష్టానుగుణమగు స్వరూపస్థితిప్రవృత్తులు గలదగునో అది దాని శరీరము. ఉదా- చేతనాచేతనములు సర్వేశ్వరుని యిచ్ఛాధీనమగు స్వరూపస్థితిప్రవృత్తులుగలవిగాన అవి వానికి శరీరభూతములు.

సాంఖ్య- అట్లనుట తగదు. ఏలనన, శరీరము చేతనుని యిచ్ఛాధీనమగు స్వరూపస్థితిగతులు కలదిగ కన్పించుటలేదు. ఉదా- రోగిశరీరము వాని యిచ్ఛానుగుణముగ పనిచేయుటలేదు గదా. మృతశరీరమున్ను అంతియే. బొమ్మలు మొదలగునవి చేతనుని యిచ్ఛానుగుణమగు స్వరూపాదులు కలవియేయైనను నవి వానిశరీరముగ వ్యవహారమునలేదు. చేతనుడు నిత్యుడుగాన వానిస్వరూపమీశ్వరాధీనము గాదు. కావున చేతనాదులు ఈశ్వరుని శరీరముకావు.

భాష్య- ఏది యెవనిచే నియమింపబడి, ధరింపబడి, శేషమై యుండునో, అది వాని శరీరము.

సాంఖ్య- అట్లన్నచో, ఈ లక్షణము క్రియయందు అతివ్యాప్తికలదగును. (లక్షణమనగా, ఏదైననొక పదార్థమును దానికన్న వేరైన పదార్థములన్నిటికన్న వేరైనదిగ తెలిపెడి వాక్యము. అతివ్యాప్తి అనగా లక్షణముచేనట్లు తెలుపబడెడిది లక్ష్యమనబడును. లక్షణము తన లక్ష్యమునే కాకుండ, తనలక్ష్యము కానిదానినిగూడ తెలుపుచో నది అతివ్యాప్తిఅనబడును. లక్షణము తనలక్ష్యమును పూర్తిగా తెలుపకున్నచో అది అతివ్యాప్తి కలదనబడును.) మరియు 'శరీరేషు' అనియు, 'అపాణిపాదో జవనో గృహీతా' అనియు, ఈమొదలగు శ్రుతులు ఈశ్వరునికి శరీరమే లేదని చెప్పుచున్నవి. ఈ కారణములచే జగద్బ్రహ్మలకు శరీరశరీరిభావముండుటయే సంభవింపదు. అది సంభవించుచో ప్రపంచగతములగు దోషములు బ్రహ్మమునకును సంభవించును. కావున బ్రహ్మము జగత్కారణమని వాదించుచో, ఉపనిషద్వాక్యజాలమంతయు అసంగతమగును.

అత్రోత్తరమ్ --

అవ:- ఇందులకు సమాధానము తెలుపుచున్నారు.

147. న తు దృష్టాన్తభావాత్ 2-1-9.

టీ:- న = ఉపనిషద్వాక్యజాలము అసంగతముకాదు, ఎందులకనగా దృష్టాంతభావాత్ = ఉదాహరణ ఉండుటవలన, కావున, తు = హేయగుణములు బ్రహ్మయందు ఉండవు.

తా:- గుణవ్యవస్థను తెల్పెడి దృష్టాన్తముండుటచే, పూర్వపక్షి చెప్పిన అసంగతదోషము ఎంతమాత్రమునులేదు. కావున దోషగుణములు బ్రహ్మయందుండవు.

నైవమసామఞ్జస్యమ్ - ఏకస్యైవావస్థాద్వయాన్వయేఽపి గుణదోషవ్యవస్థితేర్దృష్టాన్తస్య విద్యమానత్వాత్. తుశబ్దోఽత్ర హేయసంబన్ధగన్ధస్యాసంభావనీయతాం ద్యోతయతి. ఏతదుక్తం భవతి- చిదచిద్వస్తుశరీరతయా తదాత్మభూతస్య పరస్య బ్రహ్మణస్సఙ్కోచవికాసాత్మకకార్యకారణభావావస్థాద్వయాన్వయేఽపి న కశ్చిద్విరోధః, యతః సఙ్కోచవికాసౌ పరబ్రహ్మశరీరభూత చిదచిద్వస్తుగతౌ. శరీరగతాస్తు దోషా నాత్మని ప్రసజ్యన్తే. ఆత్మగతాశ్చ గుణా న శరీరే. యథా దేవమనుష్యాదీనాం సశరీరాణాం క్షేత్రజ్ఞానాం శరీరగతా బాలత్వయువత్వస్థవిరత్వాదయో నాత్మని సమ్బధ్యన్తే; ఆత్మగతాశ్చ జ్ఞానసుఖాదయో న శరీరే. అథ చ దేవో జాతో మనుష్యో జాతః, తథా స ఏవ బాలో యువా స్థవిరశ్చేతి వ్యపదేశశ్చ ముఖ్యః. భూతసూక్ష్మశరీరస్యైవ క్షేత్రజ్ఞస్య దేవమనుష్యాదిభావ ఇతి 'తదన్తరప్రతిపత్తౌ' ఇతి వక్ష్యత ఇతి.

శ్రీభా:-పైనచెప్పిన అసంగతమేమియును లేదు. ఒకేపదార్థము రెండు అవస్థలనుపొందుచో గుణదోషముల కొకవ్యవస్థను తెల్పుదృష్టాంతముండును. సూత్రమున తుశబ్దము పరమాత్మకు హేయగుణ సంబంధము ఉండదని

తెల్పును. చేతనాచేతనములు శరీరముగాగల పరబ్రహ్మకు సంకోచవికాసరూప కారణకార్యభావసంబంధమున్నను విరోధమేమియును లేదు. సంకోచవికాసములు చేతనాచేతనలక్షణముగాని బ్రహ్మకు గాదు. దేవమనుష్యాది శరీరములుగల జీవులయొక్క శరీరగతములగు బాల్యయౌవనవార్ధకాదులు ఆత్మతోను, ఆత్మగతమగు జ్ఞానసుఖాదులు శరీరముతోను సంబంధింపనియట్లు శరీరగతములగు దోషములు ఆత్మతోను, ఆత్మగతములగు గుణములు శరీరముతోను సంబంధింపవు. శరీరాదిభేదములనుబట్టియే దేవమనుష్యాది బాలతరుణాది వ్యవహారములేర్పడెను. ఈవిషయమునే 'తదన్తరప్రతిపత్తౌ' (బ్ర.సూ.3-1-1) అనుసూత్రమున చెప్పబడెను.

యత్పునరుక్తం చిదచిదాత్మకస్య జగతః స్థూలస్య సూక్ష్మస్య చ పరమాత్మానం ప్రతి శరీరభావో నోపపద్యత ఇతి, తదనాకలితసమ్యఙ్న్యాయానుగృహీతవేదాన్తవాక్యగణస్య స్వమతిపరికల్పితకుతర్కవిజృమ్భితమ్. సర్వ ఏవ హి వేదాన్తాః స్థూలస్య సూక్ష్మస్య చేతనస్యాచేతనస్య సమస్తస్య చ పరమాత్మానం ప్రతి శరీరత్వం శ్రావయన్తి. వాజసనేయకే తావత్కాణ్వశాఖాయాం మాధ్యన్దినశాఖాయాం చాంతర్యామిబ్రాహ్మణే - 'యః పృథివ్యాం తిష్ఠన్...యస్య పృథివీ శరీరమ్' ఇత్యారభ్య పృథివ్యాదిసమస్తమ్ అచిద్వస్తు, 'యో విజ్ఞానే తిష్ఠన్...యస్య విజ్ఞానం శరీరమ్' 'య ఆత్మని తిష్ఠన్...యస్యాత్మా శరీరమ్' ఇతి చేతనం చ పృథక్పృథక్ నిర్దిశ్య తస్య తస్య పరమాత్మశరీరత్వమభిధీయతే. సుబాలోపనిషది చ 'యః పృథివీమన్తరే సఞ్చరన్ యస్య పృథివీ శరీరమ్' ఇత్యారభ్య తద్వదేవ చిదచితోస్సర్వావస్థయోః పరమాత్మశరీరత్వమభిధాయ,'ఏష సర్వభూతాన్తరాత్మాపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' ఇతి తస్య సర్వభూతాని ప్రత్యాత్మత్వమభిధీయతే. స్మరన్తి చ 'జగత్ సర్వం శరీరం తే', 'యదమ్బు వైష్ణవః కాయః', 'తత్సర్వం వై హరేస్తనుః', 'తాని సర్వాణి తద్వపుః', 'సోఽభిధ్యాయ శరీరాత్ స్వాత్' ఇత్యాది. భూతసూక్ష్మాత్ స్వాచ్ఛరీరాదిత్యర్థః.

చేతనాచేతనరూపమగు ఈ ప్రపంచము స్థూల, సూక్ష్మరూపములు రెండింటను పరమాత్మ శరీరము కానేరదనెడి సాంఖ్యుల వాదము అయుక్తము. ఆవాదము యుక్తులతోగూడి, ఉపనిషదర్థము బాగుగ తెలియనివారి కుతర్కకల్పితము. స్థూలసూక్ష్మావస్థలయందలిచేతనాచేతనపదార్థములన్నియు పరబ్రహ్మకు శరీరములని ఉపనిషద్వాక్యములు తెల్పుచున్నవి.

వాజసనేయులు కాణ్వశాఖయందును, మాధ్యందినులు అంతర్యామిబ్రాహ్మణమునను 'యః పృథివ్యాం తిష్ఠన్', 'యస్య పృథివీ శరీరమ్' ఈ మొదలగు వాక్యములచే సకలపృథివ్యా ద్యచేతనపదార్థములను, 'యో విజ్ఞానే తిష్ఠన్, యస్యాత్మా శరీరమ్' అనువాక్యముచే చేతనపదార్థములను ప్రత్యేకముగ నిర్దేశించి, అవన్నియు పరమాత్మశరీరములని పఠించిరి. సుబాలోపనిషత్తునను, 'యః పృథివీమంతరే సంచరన్', 'యస్య పృథివీ శరీరమ్' అని ఆరంభించి, 'య ఆత్మానమంతరే సంచరన్' 'యస్యాత్మా శరీరమ్' అనియిట్లు,పైనచెప్పినట్లుగా చేతనాచేతనములు సదా పరమాత్మకు శరీరభూతములుగా తెలిపి, ఆపై 'ఏష సర్వభూతాంతరాత్మా అపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' అని పరమాత్మసకలమునకును అంతరాత్మయని చెప్పబడెను.

స్మృతులందును, 'జగత్సర్వం శరీరంతే' (రా. 6-120-26) ఓపరమాత్మా!జగత్తంతయు నీ శరీరము అనియు, 'యదంబు వైష్ణవః కాయః' (వి.పు. 2-12-37) జలము విష్ణుసంబంధమగు శరీరమనియు, 'తత్సర్వం వై హరేస్తనుః' (వి.పు. 1-22-38) అదంతయు విష్ణుశరీరమనియు, 'తాని సర్వాణి తద్వపుః' (వి.పు.1-22-86) అవన్నీ వాని శరీరమనియు, 'సోఽభిధ్యాయ శరీరాత్స్వాత్' (మను. 1-8) ఆ పరబ్రహ్మము ధ్యానించి తన శరీరమునుండి యనియు నిట్లు చెప్పబడెను. పైన శరీరాత్స్వాత్ అనగా భూతసూక్ష్మరూపమగు తన శరీరమునుండియని అర్థము.

లోకే చ శరీరశబ్దో ఘటాదిశబ్దవదేకాకారద్రవ్యనియతవృత్తిమనాసాదితః క్రిమికీటపతఙ్గసర్పనరపశుప్రభృతిషు అత్యన్తవిలక్షణాకారేషు ద్రవ్యేష్వగౌణః ప్రయుజ్యమానో దృశ్యతే. తేన తస్య ప్రవృత్తినిమిత్తవ్యవస్థాపనం సర్వప్రయోగానుగుణ్యేనైవ కార్యమ్. తదుక్తం చ కర్మఫలభోగహేతురిత్యాదికం ప్రవృత్తినిమిత్తలక్షణం న సర్వప్రయోగానుగుణమ్; యథోక్తేష్వీశ్వరశరీర తయాఽభిహితేషు పృథివ్యాదిష్వవ్యాప్తేః. కిఞ్చ- ఈశ్వరస్య ఇచ్ఛావిగ్రహేషు, ముక్తానాం చ 'స ఏకధా భవతి' ఇత్యాదివాక్యావ గతేషు విగ్రహేషు తల్లక్షణమవ్యాప్తమ్; కర్మఫలభోగనిమిత్తత్వాభావాత్తేషామ్. పరమపురుషేచ్ఛావిగ్రహాశ్చ న పృథివ్యాదిభూతసఙ్ఘాత

విశేషా, 'న భూతసఙ్ఘసంస్థానో దేహోఽస్య పరమాత్మన' ఇతి స్మృతేః. అతో భూతసఙ్ఘాతరూపత్వఞ్చ శరీరస్యావ్యాప్తమ్. పఞ్చవృత్తిప్రాణాధీనధారణత్వం చ స్థావరశరీరేష్వవ్యాప్తమ్. స్థావరేషు హి ప్రాణసద్భావేఽపి తస్య పఞ్చధావస్థాయ శరీరస్య ధారకత్వేనావస్థానం నాస్తి. అహల్యాదీనాం కర్మనిమిత్తశిలాకాష్ఠాదిశరీరేషు ఇన్ద్రియాశ్రయత్వం సుఖదుఃఖహేతుత్వం చావ్యాప్తమ్.

లోకమున శరీరశబ్దము ఘటాదులవలె నియమితమగు ఆకారములను తెల్పునదిగాక అనేకములగు క్రిమికీటకపతంగసర్పనరపశుమొదలగువానిని తెల్పునదియై కన్పడుచున్నది. ఈశబ్దముయొక్క అర్థ నిర్ణయమున భాషయందీశబ్దములకుగల ప్రయోగములన్నిటిని చూచి నిర్ణయింపతగును.

శరీరమనగా, కర్మఫలభోగసాధనమని సాంఖ్యులుచెప్పెడి లక్షణము భాషయందీశరీరశబ్దమునకుగల ప్రయోగములనుబట్టి చెప్పినదిగాదు. ఆ లక్షణము సర్వేశ్వరునికి శరీరభూతములగు పృథివ్యాది పదార్థములందు అవ్యాప్తి (లక్షణము తనలక్ష్యమును పూర్తిగ తెలుపనియెడల నది అవ్యాప్తి అనబడును) కలది.

మరియు ఆ లక్షణము స్వేచ్ఛచే సంకల్పమాత్రముగ గైకొనెడి సర్వేశ్వరుని, ముక్తపురుషుల, శరీరములందు అవ్యాప్తిగలది. ఏలననగా, ఆ శరీరములు కర్మానుభవముచే నేర్పడినవి కావు.

శరీరమనగా పృథివ్యాదిభూతములచేరికఅని సాంఖ్యులుచెప్పెడి లక్షణముసరికాదు. 'న భూతసంఘసంస్థానో దేహోఽస్య పరమాత్మనః' పరమాత్మశరీరము పృథివ్యాదిభూతములచేరిక కాదనెడి స్మృతివాక్యవిధముగ విరుద్ధము.

శరీరమనగా పంచవృత్తులుగల ప్రాణమునకు అధీనమనెడి సాంఖ్యులు చెప్పెడి లక్షణము సరిగాదు. ఏలనన అది స్థావరాది శరీరములయందును అవ్యాప్తిగలది. స్థావరములందు ప్రాణాది పంచవృత్తులచే శరీరమును ధరించియుండుటలేదు.

ఇంద్రియములకాశ్రయమై, సుఖదుఃఖములకు హేతువైనది శరీరమనెడి లక్షణము సరిగాదు. ఏలనన కర్మనిమిత్తము అహల్యపొందిన శిలారూపశరీరమున ఆలక్షణము అవ్యాప్తిగలది.

అతో యస్య చేతనస్య యద్ద్రవ్యం సర్వాత్మనా స్వార్థే నియన్తుం ధారయితుం చ శక్యమ్, తచ్ఛేషతైకస్వరూపం చ, తత్తస్య శరీరమితి శరీరలక్షణమాస్థేయమ్. రుగ్ణశరీరాదిషు నియమనాద్యదర్శనం విద్యమానాయా ఏవ నియమనశక్తేః ప్రతిబన్ధకృతమ్, అగ్న్యాదేశ్శక్తి ప్రతిబన్ధాదౌష్ణ్యాద్యదర్శనవత్. మృతశరీరం చ చేతనవియోగసమయ ఏవ విశరితుమారబ్ధమ్, క్షణాన్తరే చ విశీర్యతే. పూర్వం శరీరతయా పరిక్లుప్తసఙ్ఘాతైకదేశత్వేన చ తత్ర శరీరత్వవ్యవహారః. అతస్సర్వం పరమపురుషేణ సర్వాత్మనా స్వార్థే నియామ్యం ధార్యం తచ్ఛేషతైకస్వరూపమ్ ఇతి సర్వం చేతనాచేతనం తస్య శరీరమ్. 'అశరీరం శరీరేషు' ఇత్యాది చ కర్మనిమిత్తశరీరప్రతిషేధపరమ్; యథోక్తసర్వశరీరత్వశ్రవణాత్. ఉపరితనాధికరణేషు చైతదుపపాదయిష్యతే. 'అపీతౌ తద్వత్ప్రసఙ్గాదసమఞ్జసమ్', 'న తు దృష్టాన్తభావాత్' ఇతి సూత్రద్వయేన 'ఇతరవ్యపదేశాత్' ఇత్యధికరణసిద్ధోఽర్థః స్మారితః.9.

కావున ఏచేతనునికి ఏ ద్రవ్యము అన్నివిధములచేత స్వార్థమునకై ధరించుటకు నియమించుటకు శక్యమై, వానికి శేషభూతమైయుండునో నది వానికిశరీరమని శరీరలక్షణమునిర్ణయింపదగును. రోగిశరీరమున ప్రతిబంధక వశమున నాశక్తిగన్పడుటలేదు. అగ్న్యాదులయందు ఔష్ణ్యాదిశక్తులున్నను ప్రతిబంధకవశమున లేనట్లుండుట ప్రసిద్ధమేగదా. మృతశరీరముచేతనుడు లేనప్పుడును ఉన్నప్పటి వ్యవహారముచే శరీరమనబడుచున్నది.

కావున చేతనాచేతనాత్మకమగు సర్వమును సర్వేశ్వరునికి శరీరభూతమేయని ఉపనిషత్తులందు తెలియబడుటచే శ్రుతివాక్యమగు 'అశరీరం శరీరేషు' అనుట సర్వేశ్వరునికి కర్మఫలరూపమగు శరీరములేదని మాత్రమే చెప్పబడుచున్నదని తెలియనగును. రాబోవు అధికరణములలో దీనినిగూర్చి వివరింపబడును. ఈ 8,9 సూత్రములచే ఏడవదగు ఇతరవ్యపదేశాధికరణమున రాబోవు అర్థము సూచింపబడినది.

148. స్వపక్షదోషాచ్చ. 2-1-10.

టీ:- స్వపక్షదోషాచ్చ = సాంఖ్యులవాదనయందు దోషముండుటచే (బ్రహ్మమేజగత్తునకు కారణమనెడి వాదమే ఆదరింపతగినది.)

తా:- ప్రకృతియే కారణము అనెడి సాంఖ్యులవాదము దోషముతో కూడివదిగాన, బ్రహ్మయే కారణమనెడి వాదమే ఆదరణీయము.

న కేవలం బ్రహ్మకారణవాదస్య నిర్దోషతయైతత్సమాశ్రయణమ్; ప్రధానకారణవాదస్య దుష్టత్వాచ్చ తత్పరిత్యజ్యైతదేవ సమాశ్రయణీయమ్. ప్రధానకారణవాదే హి జగత్ప్రవృత్తిః నోపపద్యతే. తత్ర హి నిర్వికారస్య చిన్మాత్రైకరసస్య పురుషస్య ప్రకృతిసన్నిధానేన ప్రకృతిధర్మాధ్యాసనిబన్ధనా జగత్ప్రవృత్తిః. నిర్వికారస్య చిన్మాత్రరూపస్య ప్రకృతిధర్మాధ్యాసహేతుభూతం ప్రకృతిసన్నిధానం కింరూపమితి వివేచనీయమ్. కిం ప్రకృతేస్సద్భావ ఏవ? ఉత తద్గతః కశ్చిద్వికారః? అథ పురుషగత ఏవ కశ్చిద్వికారః? న తావత్ పురుషగతః, అనభ్యుపగమాత్. నాపి ప్రకృతేర్వికారః, తస్యాధ్యాసకార్యతయా అభ్యుపేతస్యాధ్యాసహేతుత్వాసంభవాత్. సద్భావమాత్రస్య సన్నిధానత్వే ముక్తస్యాప్యధ్యాసప్రసఙ్గ ఇతి త్వత్పక్షే జగత్ప్రవృత్తిర్నోపపద్యతే. అయమర్థః సాఙ్ఖ్యపక్షప్రతిక్షేపసమయే 'అభ్యుపగమేఽప్యర్థాభావాత్' ఇత్యాదినా ప్రపఞ్చయిష్యతే. 10.

శ్రీ.భా:-బ్రహ్మమే జగత్కారణమనెడివాదమే దోషరహితము, సాంఖ్యవాదము దోషసహితమును గాన మొదటిదే అనుసరింపతగినది. సాంఖ్యవాదమందలి ప్రకృతియే జగత్కారణమగుచో సృష్టియే సంభవింపదు. ఏలనన, నిర్వికారుడును చిన్మాత్రైకరసుడగు పురుషుడు ప్రకృతియొక్క సాన్నిధ్యముననుండుటచే వానియందు ప్రకృతిధర్మముల అధ్యాసము అనగా మిథ్యాదోషముగలుగును. అందుచే ప్రపంచము ఏర్పడుచున్నది. ఇది సాంఖ్యసిద్ధాంతము. పైలక్షణములుగలపురుషునియందు ప్రకృతిధర్మములు ఆరోపింపబడుటకు హేతువగు ప్రకృతిసాన్నిధ్యమనగా, ప్రకృతియొక్క ఉనికి మాత్రమా? లేక దానియందలి వికారమా? లేక పురుషునియందలి వికారమేనా? పురుషునియందు వికారము కలదని అంగీకరింపబడలేదు. ప్రకృతియందలివికారమనియు చెప్పరాదు. ఏలననగా, అధ్యాసముచే వికారముకలుగుచో ఆ వికారము అధ్యవసాయమునకు హేతువుకారాదు. ప్రకృతియొక్క ఉనికి మాత్రమే సన్నిధానమనుచో ముక్తపురుషునియందును ఏర్పడతగును. ముక్తపురుషునకు ప్రకృతిసంబంధము లేకున్నను, ప్రకృతి సహజముగనున్నదగుటచే దాని ఉనికిమాత్రమే అధ్యాసము కల్గించుచో మోక్షావస్థయందును అధ్యాసములను అనగా మిథ్యాదోషములను గల్గించునని అభిప్రాయము. కావునసాంఖ్యమతమును ఆక్షేపించుట 'అభ్యుపగమేఽప్యర్థాభావాత్' (బ్రసూ. 2-2-8) అను సూత్రముచే స్పష్టము.

149. తర్కాప్రతిష్ఠానాదపి. 2-1-11.

టీ:- తర్కాప్రతిష్ఠానాదపి = తర్కముయొక్క అస్థిరతవలన (బ్రహ్మకారణవాదః = బ్రహ్మయే జగత్కారణమను వాదము, అనుసరణీయః = అనుసరింపదగినది.)

తా:- తర్కముయొక్క అస్థిరతవలనగూడ బ్రహ్మకారణవాదమే అనుసరింపదగినదిగాని ప్రకృతి కారణమనువాదము ఆదరింపదగినదికాదు.

తర్కస్యాప్రతిష్ఠితత్వాదపి శ్రుతిమూలో బ్రహ్మకారణవాద ఏవ సమాశ్రయణీయః, న ప్రధానకారణవాదః. శాక్యోలూక్యాక్షపాదక్షపణకపిలపతఞ్జలితర్కాణామన్యోఽన్యవ్యాఘాతాత్ తర్కస్యాప్రతిష్ఠితత్వం గమ్యతే. 11.

శ్రీభా:- కేవలతర్కము స్థిరమైనదికాకపోవుటచేతగూడ శ్రుతిమూలమగు బ్రహ్మకారణవాదమే ఆశ్రయింపదగినదికాని, సాంఖ్యులయొక్క ప్రకృతికారణవాదము ఆశ్రయింపదగినదికాదు. తర్కము స్థిరముకాకపోవుటయనగా, బౌద్ధమత ప్రవర్తకుడగు బుద్ధుడు, వైశేషికసూత్రముల రచించిన వైశేషికదర్శనప్రవర్తకుడగు కణాదుడు, న్యాయదర్శన ప్రవర్తకుడగు అక్షపాదుడు, జైనసూత్రములను రచించి జైనమతమును స్థాపించిన జినుడు, సాంఖ్యస్మృతిని రచించి

సాంఖ్యదర్శనమును ప్రవర్తింపజేసిన కపిలుడు, యోగసూత్రములనువ్రాసి యోగదర్శనప్రవర్తకుడగు పతంజలియు, వీరందరి తర్కములు (వాదములు) ఒకదానికి మరొకటి విరుద్ధములగుటచే తర్కము అస్థిరమని తెలియుచున్నది.

150. అన్యథానుమేయమితి చేదేవమప్యనిర్మోక్షప్రసంగః. 2-1-12.

టీ:- అన్యథా = అట్టి అస్థిరత సంభవింపకుండ, అనుమేయమ్ = సాంఖ్యుల యొక్క తర్కస్వరూపము యోచింపతగినది, ఇతిచేత్ = ఇట్లన్నచో, ఏవమపి = ఇట్లాలోచించిన, అనిర్మోక్షప్రసంగః = ముందువచ్చిన ఆక్షేపము పోదు (నివారింపబడదు.)

తా:- సాంఖ్యుల తర్కము మాత్రము అస్థిర దోషముగాకుండ, వేరొకవిధమున యోచింపతగునన్న అట్లైనను దానికి ఆదోషము రాకమానదు.

ఇదానీం విద్యమానానాం శాక్యాదీనాం తర్కానుద్ధూష్యాన్యథా ప్రధానకారణవాద మతిక్రాన్తతదుపదర్శిత దూషణత్వేనానుమాస్యామహ ఇతి చేత్; ఏవమపి పురుషబుద్ధిమూలతర్కైకావలమ్బనస్య తత్రైవ దేశాన్తరకాలాన్తరేషు త్వదధికకుతర్కకుశలపురుషోత్ప్రేక్షితతర్కదూష్యత్వసంభావనయా తర్కాప్రతిష్ఠాన దోషాదనిర్మోక్షో దుర్వారః. అతో అతీంద్రియేఽర్థే శాస్త్రమేవ ప్రమాణమ్. తదుపబృంహణాయైవ తర్క ఉపాదేయః. తథా చాహ, 'ఆర్షం ధర్మోపదేశం చ వేదశాస్త్రావిరోధినా. యస్తర్కేణానుసంధత్తే స ధర్మం వేద నేతరః' ఇతి. వేదాఖ్యశాస్త్రావిరోధినేత్యర్థః. అతో వేదవిరోధిత్వేన వేదార్థవిశదీకరణరూప వేదోపబృంహణతర్కోపాదానాయ సాఙ్ఖ్యస్మృతిర్నాదరణీయా. 12. (ఇతి విలక్షణత్వాధికరణమ్.3)

శ్రీభా:- తరువాతివారగు గౌతమబుద్ధుడు మొదలగువారి తర్కములను దూషించి సాంఖ్యులయొక్క ప్రకృతికారణమనెడి వాదమును (తర్కమును), మాత్రము స్థిరమన్నచో అట్లన తగదు. ఏలననగా తర్కము (వాదము) పురుషబుద్ధియందలి ఊహనుబట్టి ఉండునదికాన అంతకంటెను అధికమగు తర్కకౌశలముగల వేరొకనిచే వేరుదేశమున వేరుకాలమున అది దూషింపబడవచ్చును. కావున తర్కము అస్థిరమనెడి దోషము అనివార్యము. కావున అతీంద్రియమగు విషయమును గూర్చిన శాస్త్రమే ప్రబలప్రమాణము.

శాస్త్రవిషయమును వివరించుటకే తర్కము నాశ్రయింపవలెను. కావుననే మనువు 'ఆర్షం ధర్మోపదేశం చ వేదశాస్త్రావిరోధినా । యస్తర్కేణానుసంధత్తే స ధర్మం వేద నేతరః ॥' (ఎవడు వేదశాస్త్రముతో విరోధింపని తర్కముతో స్మృతులందు చెప్పబడిన ధర్మోపదేశమును సంబంధింప జేయుచున్నాడో, అతడే ధర్మము నెఱిగినవాడు, ఇతరుడుకాడు.) అని చెప్పెను. పై శ్లోకమున శాస్త్రావిరోధినా అనగా వేదశాస్త్రముతో విరోధములేనట్టి అనిఅర్థము. కాబట్టి సాంఖ్యస్మృతి వేదవిరుద్ధమగుటచే నది వేదార్థనిర్ణయమునకును వివరణమునకును పనికిరాదు. (విలక్షణత్వాధికరణము ముగిసెను-3.)

39. శిష్టాపరిగ్రహాధికరణము 2-1-4

151. ఏతేన శిష్టాపరిగ్రహా అపి వ్యాఖ్యాతాః. 2-1-13.

టీ:- ఏతేన = ప్రకృతికారణవాదమును నిరసించుటచే, శిష్టాపరిగ్రహా అపి = తక్కిన వేదబాహ్య మతములును, వ్యాఖ్యాతాః = నిరసింపబడినవి.

తా:-సాంఖ్యులయొక్క ప్రకృతికారణవాదము నిరసింపబడుటచే, తక్కినవేదబాహ్యమతములు అన్నియు నిరసింపబడినవని తెలియదగును.

శిష్టాః = పరిశిష్టాః, న విద్యతే వేదపరిగ్రహో యేషామిత్యపరిగ్రహాః, శిష్టాశ్చ అపరిగ్రహాశ్చ శిష్టాపరిగ్రహాః. ఏతేన-వేదాపరిగృహీతసాఙ్ఖ్యపక్షక్షపణేన, పరిశిష్టాశ్చ వేదాపరిగృహీతాః కణభక్షాక్షపాదక్షపణకభిక్షుపక్షాః క్షపితాః వేదితవ్యాః. పరమాణుకారణవాదేఽమీషాం సర్వేషాం సంవాదాత్ కారణవస్తువిషయస్య తర్కస్యాప్రతిష్ఠితత్వం న శక్యతే వక్తుమిత్యధికా శఙ్కా. తావన్మాత్రసంవాదేఽపి తర్కమూలత్వావిశేషాత్పరమాణుస్వరూపేఽపి శూన్యాత్మకత్వా శూన్యాత్మకత్వజ్ఞానాత్మకత్వార్థాత్మకత్వ

క్షణికత్వనిత్యత్వైకాన్తత్వానేకాన్తత్వసత్యాసత్యాత్మకత్వాదివిసంవాదదర్శనాచ్చ ప్రతిష్ఠితత్వమేవేతి పరిహారః. 13. (ఇతి శిష్టాపరిగ్రహాధికరణమ్.4)

శ్రీభా- శిష్టాపరిగ్రహములనగా, శిష్టాః=తక్కిన, అపరిగ్రహాః=వేదానుమతిలేనివి. వేదబాహ్యమగు సాంఖ్యవాదము నిరసింపబడుటచే తక్కిన వేదబాహ్యములగు కాణాద,అక్షపాద,జిన,బుద్ధ వాదములును నిరాకరింపబడినవని తెలియదగును.

శంక-పైన జెప్పిన దర్శనకర్తలెల్లరునుపరమాణువులు జగత్కారణమను శంకను అంగీకరించిరి. అగుటచే కారణవస్తువునుగూర్చి వారు చేసెడి తర్కము నివార్యమనరాదే?

పరిహారము- ఈ విషయమున వారందరికి ఐక్యమున్నను వారందరును తర్కమును ఆశ్రయించినవారే. కాని పరమాణువిషయమున వారిలో కొందరు శూన్యాత్మకమనియు, శూన్యాత్మకముకావనియు, జ్ఞానస్వరూపమనియు, ద్రవ్యస్వరూపమనియు, క్షణికమనియు, నిత్యమనియు, నియతస్వభావమనియు, కాదనియు, సత్యస్వరూపమనియు, అసత్యస్వరూపమనియు నిట్లు భిన్నమార్గముల వివాదపడుచుండిరి. కావున తర్కము స్థిరమైనది కానే కాదు. (శిష్టాపరిగ్రహాధికరణము ముగిసెను.-4.)

40. భోక్త్రాపత్త్యధికరణము 2-1-5

152. భోక్త్రాపత్తేరవిభాగశ్చేత్స్యాల్లోకవత్ 2-1-14.

టీ:- భోక్త్రాపత్తేః = బ్రహ్మమును కర్మఫలభోక్తయనుటవలన, అవిభాగః = జీవబ్రహ్మముల స్వభావమున భేదములేకుండుట, చేత్ = కల్గుననుచో, లోకవత్ = లోకమునందువలెనె, (స్యాత్ = జీవబ్రహ్మస్వభావమున భేదము ఉండును.)

తా:- పరబ్రహ్మముకూడ శరీరముకలవాడగుటచే, శరీరముగల జీవునివలెనే బ్రహ్మమును సుఖదుఃఖములు కలవాడని ఏర్పడుటచే, జీవబ్రహ్మముల స్వభావమున భేదములేదన్నచో, లోకమునందువలె జీవబ్రహ్మముల స్వభావమున భేదముండును.

పునరపి సాంఖ్యః ప్రత్యవతిష్ఠతే- యదుక్తం స్థూలసూక్ష్మచిదచిద్వస్తుశరీరస్య పరస్య బ్రహ్మణః కార్యకారణరూపత్వాజ్జీవ బ్రహ్మణోః స్వభావవిభాగ ఉపపద్యత ఇతి; స తు విభాగో న సంభవతి, బ్రహ్మణః సశరీరత్వే తస్య భోక్తృత్వాపత్తేః; సశరీరత్వే జీవస్యేవేశ్వరస్యాపి సశరీరత్వప్రయుక్తసుఖదుఃఖయోర్భోక్తృత్వస్యావర్జనీయత్వాత్. నను చ 'సంభోగప్రాప్తిరితి చేన్న వైశేష్యా' దిత్యత్రేశ్వరస్య భోగప్రసఙ్గపరిహార ఉక్తః. నైవమ్; తత్ర హ్యుపాస్యతయా హృదయాయతనే సన్నిహితస్య శరీరాన్తర్వర్తిత్వమాత్రేణ భోగప్రసఙ్గో న విద్యత ఇత్యుక్తమ్. ఇహ తు జీవవద్బ్రహ్మణోఽపి సశరీరత్వే తద్వదేవ సుఖదుఃఖయోర్భోక్తృత్వప్రసఙ్గో దుర్వార ఇత్యుచ్యతే. దృశ్యతే హి సశరీరాణాం జీవానాం శరీరగతబాలత్వస్థవిరత్వాదివికారాసంభవేఽపి శరీరధాతుసామ్యవైషమ్యనిమిత్త సుఖదుఃఖయోగః. శ్రుతిశ్చ 'న హ వై సశరీరస్య సతః ప్రియాప్రియయోరపహతిరస్తి అశరీరం వా వసన్తం న ప్రియాప్రియే స్పృశతః' ఇతి. అతస్సశరీరబ్రహ్మకారణవాదే జీవేశ్వరస్వభావవిభాగాసంభవాత్ కేవలబ్రహ్మకారణవాదే మృత్సువర్ణాదివత్ జగద్గతాపురుషార్థాది సర్వవిశేషాశ్రయత్వప్రసఙ్గాచ్చ ప్రధానకారణవాద ఏవ జ్యాయానితి చేత్-

పూర్వపక్షము-సాంఖ్యుడు- స్థూలసూక్ష్మరూపములగు చేతనాచేతనములు శరీరముగాగల పరబ్రహ్మము కార్యకారణములగుటచే జీవబ్రహ్మముల స్వభావము వేరనెడి మీవాదము తగినదికాదు. మీ వాదనప్రకారము జీవేశ్వరస్వభావము వేరుకాదు. ఎట్లనగా, పరబ్రహ్మము శరీరము కలవాడనిన నతడు భోక్తయగును. జీవుడు శరీరము కలవాడనినచో సుఖదుఃఖములను అనుభవించువాడైనట్లు బ్రహ్మమున్ను శరీరము కలవాడగుటచే సుఖదుఃఖముల ననుభవించువాడని ఏర్పడును.

భాష్యకారులు- 'సంభోగప్రాప్తిరితి చేన్న వైశేష్యాత్' (బ్ర.సూ. 1-2-8) అనుసూత్రమున సర్వేశ్వరునికి సుఖదుఃఖానుభవము కల్గునను శంకను తీర్చితిమే?

సాంఖ్య- అట్లనరాదు. హృదయమున ఉపాస్యవస్తువుగానున్న సర్వేశ్వరుడు శరీరముననున్న మాత్రమున నతనికి సుఖదుఃఖానుభవము సంభవింపదమటయే అచ్చట చెప్పబడెను. ప్రస్తుతమున జీవునివలెనే బ్రహ్మమున్ను శరీరముగలవాడగుటచే జీవునివలెనే బ్రహ్మమునకును సుఖదుఃఖములు అనివార్యమని చెప్పుచుంటిని. లోకముననను శరీరగతములగు బాల్యవార్ధకాదులు జీవునకు కల్గకున్నను శరీరగతమగు ధాతువుల సమవిషమ స్థితులనుబట్టి సుఖదుఃఖములు గల్గుట చూచుచున్నాము.'స హ వై సశరీరస్య సతః ప్రియాప్రియయోరపహతిరస్తి అశరీరం వావ సన్తం ప్రియాప్రియే న స్పృశతః' (ఛా.8-12-1) అనెడి శ్రుతివాక్యము శరీరము కలవానికి సుఖదుఃఖములు లేకుండవు, అదిలేనివానికి ఎన్నడును సంభవింపవు అని చెప్పుచున్నది. కావున శరీరముగలబ్రహ్మము జగత్కారణమగుచో, జీవబ్రహ్మముల స్వభావమువేరగుట సంభవింపదు. కేవలబ్రహ్మము జగత్కారణమగుచో, ఘటాదికార్యపదార్థములకుగల దోషములకు మృత్సువర్ణాదులవలెనే, ప్రపంచగతమగు దోషములకు బ్రహ్మమే స్థానమగును. కావున జగత్తునకు బ్రహ్మకారణవాదముకంటెను ప్రకృతికారణవాదమే అధికము.

అత్రోత్తరమ్ - స్యాల్లోకవదితి. స్యాదేవ విభాగో జీవేశ్వరస్వభావయోః. న హి జీవస్య శరీరధాతుసామ్యవైషమ్యనిమిత్తం సుఖదుఃఖయోర్భోక్తృత్వం సశరీరత్వకృతమ్, అపి తు పుణ్యపాపరూపకర్మకృతమ్.'స హ వై సశరీరస్యే'త్యపి కర్మారబ్ధదేహవిషయమ్. 'స ఏకధా భవతి త్రిధా భవతి', 'స యది పితృలోకకామో భవతి', 'స తత్ర పర్యేతి జక్షత్క్రీడన్రమమాణః' ఇతి కర్మబన్ధవినిర్ముక్తస్యావిర్భూతస్వరూపస్య సశరీరస్యైవాపురుషార్థగన్ధాభావాత్. అపహతపాప్మనస్తు పరమాత్మనః స్థూలసూక్ష్మరూపకృత్స్నజగచ్ఛరీరత్వేఽపి కర్మసమ్బన్ధగన్ధో నాస్తీతి నతరామపురుషార్థ గన్ధప్రసఙ్గః. లోకవత్- యథా లోకే రాజశాసనానువర్తినాం తదతివర్తినాంచ రాజానుగ్రహనిగ్రహకృతసుఖదుఃఖయోగేఽపి న శరీరిత్వమాత్రేణ శాసకే రాజ్ఞ్యపి శాసనానువృత్త్యతివృత్తినిమిత్తసుఖదుఃఖయోర్భోక్తృత్వప్రసఙ్గః. యథాహ ద్రమిడభాష్యకారః- 'యథా లోకే రాజా ప్రచురదన్దశూకే ఘోరేఽనర్థసఙ్కటేఽపి ప్రదేశే వర్తమానో వ్యజనాద్యవధూత దేహో దోషైర్న స్పృశ్యతే, అభిప్రేతాంశ్చ లోకాన్పరిపాలయతి భోగాంశ్చ గన్ధాదీనవిశ్వజనోపభోగ్యాన్ధారయతి, తథాఽసౌ లోకేశ్వరో భ్రమత్స్వసామర్థ్యచామరో దోషైర్న స్పృశ్యతే రక్షతి చ లోకాన్ బ్రహ్మలోకాదీన్భోగాంశ్చావిశ్వజనోపభోగ్యాన్ ధారయతి' ఇతి. మృత్సువర్ణాదివద్బ్రహ్మస్వరూపపరిణామస్తు నైవాభ్యుపగమ్యతే, అవికారత్వనిర్దోషత్వాదిశ్రుతేః.

సిద్ధాన్తము-భాష్య- పైవిధముగ పూర్వపక్షమురాగా లోకవత్ అనెడి సమాధానమును సూత్రకారులు తెల్పుచున్నారు. శరీరగతమగు ధాతుసమవిషమస్థితులచే జీవునకుగల్గు సుఖదుఃఖానుభవమువాని పుణ్యపాపములనుబట్టి కల్గునది. 'స హవై' అనుశ్రుతివాక్యము పుణ్యపాపకర్మలను అనుభవించెడి శరీరమునుగూర్చి చెప్పుచున్నది. 'స ఏకధా భవతి త్రిధా భవతి' (ఛా.7-26-2) ముక్తపురుషుడు ఒకటి, మూడు శరీరములు కల్గించుకొనుచున్నాడనియు, 'స యది పితృలోకకామో భవతి' (ఛా.8-2-1) ఆ ముక్తపురుషుడు పితృలోకమును కోరుచోననియు, 'స తత్ర పర్యేతి జక్షత్ క్రీడన్ రమమాణః' (ఛా.8-12-3) ఆ ముక్తపురుషుడు పరబ్రహ్మమును భుజించుచు, క్రీడించుచు, రమించువాడనియు, ముక్తపురుషునికి శరీరగతదోషములు లేనట్లు శ్రుతులే చెప్పుచున్నపుడు, అపహతపాప్ముడగు పరమాత్మ స్థూలసూక్ష్మరూపమగు ఈ ప్రపంచమును శరీరముగగలవాడయ్యు,అతనికి కర్మసంబంధము లేదుగాన నట్టి దోషములతనికి ప్రసక్తింపవు. ఉదా:-రాజశాసనమునకులోబడి సుఖదుఃఖములకు పాత్రులేయైనను వారివలెనే శరీరసంబంధమునుబట్టి రాజునకెట్లు సంబంధింపవో అట్లే ప్రకృతమునను ఎఱుగునది. దీనినే శ్రీద్రమిడాచార్యులు తమభాష్యమునిట్లు వివరించిరి. దోమలు మొదలగువానిబాధ అధికముగనున్నను, రాజునకు చామరములచే

బాధచెందక సుఖముగనున్నట్లు, సృష్టికర్తయును తనసామర్థ్యరూపమగు చామరముతో విసరబడి దోషసంబంధము లేనివాడై భోగములను అనుభవించుచున్నాడు.

సర్వేశ్వరునకెట్టి వికారము, దోషము లేదని శ్రుతులు తెల్పుటచే మృత్తిక, స్వర్ణముమొదలగునవి ఘటకుండలాదులుగ పరిణమించినట్లు అతడు జగద్రూపముగ పరిణమించునమట అంగీకరింప తగదు.

యత్తు పరైర్బ్రహ్మకారణవాదే భోక్తృభోగ్యవిభాగాభావమాశఙ్క్య సముద్రఫేనతరఙ్గదృష్టాన్తేన విభాగప్రతిపాదనపరం సూత్రం వ్యాఖ్యాతమ్, తదయుక్తమ్; అన్తర్భావితశక్త్యవిద్యోపాధికాత్ బ్రహ్మణః సృష్టిమభ్యుప గచ్ఛతామేవమాక్షేప పరిహారయోరసఙ్గతత్వాత్ కారణాన్తర్గతశక్త్యవిద్యోపాధ్యుపహితస్య భోక్తృత్వాదుపాధేశ్చ భోగ్యత్వాత్; విలక్షణయోస్తయోః పరస్పరభావాపత్తిర్హి న సమ్భవతి. స్వరూపపరిణామస్తు తైరపి నాభ్యుపేయతే, 'న కర్మావిభాగాదితి చేన్నానాదిత్వా'దితి క్షేత్రజ్ఞానాం తద్గతకర్మణాం చానాదిత్వప్రతిపాదనాత్. స్వరూపపరిణామాభ్యుపగమేఽపి భోక్తృభోగ్యావిభాగాశఙ్కా కస్యచిదపి న జాయతే. మృత్సువర్ణాది పరిణామరూపఘటశరావకటకమకుటాదివిభాగవత్ భోక్తృభోగ్యవిభాగోపపత్తేః. స్వరూపపరిణామే చ బ్రహ్మణ ఏవ భోక్తృభోగ్యత్వాపత్తిరితి పునరప్యసామఞ్జస్యమేవ. 14. (ఇతి భోక్త్రాపత్త్యధికరణమ్-5)

విమర్శనము- 'బ్రహ్మమే జగత్కారణమని వాదించుపక్షమున ఈతడు భోక్త ఇది భోగ్యము అనెడి విభాగము లేకపోవునేమోయని శంకించి, సముద్ర ఫేన తరంగ దృష్టాంతమునుబట్టి విభాగముగల్గునని సూత్రకారుడు సమాధానమిచ్చెనని శంకరులు చేసిన ఈ సూత్రవ్యాఖ్యానము తగినదికాదు. ఎందులకనగా, లోననుండునట్టి యొక శక్తితోగాని, అవిద్యతోగాని,ఉపాధితోగాని కూడియున్న బ్రహ్మము ఈప్రపంచమును సృజించుచున్నదని వారి మతము. అట్లగుచో ఈశంకయును, సమాధానమును, కుదరవు. ఎట్లన, కారణవస్తువుతోనుండెడి శక్తితోగాని, అవిద్యతోగాని , ఉపాధితోగాని కప్పబడినది భోక్త. అట్టి ఉపాధియే భోగ్యపదార్థము. అవి ఒకదానికంటె వేరొకటి వేరైనవికావున ఒకటిగా భావించుట కవకాశములేదు.

బ్రహ్మస్వరూపమే జగద్రూపముగా పరిణమించుచున్నదనెడి వాదమును వారంగీకరింపరు. ఎందులకనిన, 'న కర్మావిభాగాదితి చేన్నానాదిత్వాత్' (బ్ర.సూ. 2-1-35) అనుచోట జీవులును వారివారి కర్మములును అనాదులని వారు ప్రతిపాదించిరి. ఒకవేళ వారీవాదమును అంగీకరించినను, ఈతడు భోక్త ఇది భోగ్యమనెడి విభాగము లేకపోవునేమో యనెడి శంక యెవ్వరికిని కల్గనేరదు. ఉదా:- మృత్తిక, సువర్ణము మొదలగునవి ఘటము,శరావము, కటకము, మకుటము మొదలగునవిగా మారునప్పుడు వేర్పాటు తోచుచున్నది. వారీవాదమునంగీకరించుచో యిందు బ్రహ్మమొక్కటియే భోక్తగాను భోగ్యముగను అగుచున్నదిగాన 'భోక్త్రాపత్తేరవిభాగశ్చేత్స్యాల్లోకవత్' అని యిట్లు వెనుకటి అసంగతము మరల ఏర్పడును.

(శంకరాచార్యులు ఈ సూత్రమునకిట్లు అర్థమును తెల్పిరి. 'భోక్త్రాపత్తేరవిభాగశ్చేత్ స్యాల్లోకవత్' టీ:- అవిభాగశ్చేత్ = బ్రహ్మమును జీవ,ప్రపంచములును అభిన్నములైనచో, భోక్త్రాపత్తేః = భోక్తృత్వదోషముకలుగుట వలన బ్రహ్మకారణవాదమయుక్తము, ఇట్లు పూర్వపక్షమురాగా) లోకవత్ = సముద్రతరంగమువలెనే, స్యాత్ = బ్రహ్మమునందు భోక్తృభోగ్యవిభాగము కల్గుచున్నది.

తా:-భోక్తృభోగ్యవిభాగము లోకమున ప్రసిద్ధముగదా. జీవుడు భోక్తయు, విషయములు భోగ్యములును, ఇవియు, బ్రహ్మయు, వేరైనవి కావని చెప్పినచో, భోక్త భోగ్యముగను, భోగ్యము భోక్తగను కావలయును. మరియు బ్రహ్మముగూడ నొకప్పుడు భోక్తగను భోగ్యముగను కావలయును. ఇది అయుక్తము. కావున అద్వితీయబ్రహ్మమే కారణమనువాదమే సమంజసము. ఇట్లు చెప్పబడిన దోషము దోషముగాదని లోకప్రసిద్ధమగునొక దృష్టాంతముచే తెలియుచున్నది. సముద్రవికారములగు ఫేనవీచితరంగబుద్బుదాదులు జలస్వభావముచే దానికంటె వేరైనను పరస్పరము వేరనెడి వ్యవహారము కల్గియున్నవి. అట్టి విభాగముకల్గియున్నను సముద్రముకంటె వేరైనవికావియట్లే

భోక్తృభోగ్యములు పరస్పరము భిన్నములైనను బ్రహ్మముకంటె వేరైనవికావు. ఈ ఉదాహరణమును సూచించు 'సత్యపి భేదాపగమే నాథ తవాహం న మామకీనస్త్వమ్। సాముద్రో హి తరంగః క్వచన సముద్రోస్తి తారంగః॥' అనెడి శ్లోకము కలదు. (భోక్త్రాపత్త్యధికరణము ముగిసెను-5.)

41. ఆరంభణాధికరణము 2-1-6.

153. తదనన్యత్వమారంభణశబ్దాదిభ్యః 2-1-15

టీ:- తదనన్యత్వమ్ = పరమకారణమగు బ్రహ్మకంటెను జగత్తు వేరైనదికాదని, ఆరంభణశబ్దాదిభ్యః = ఆరంభణశబ్దముతో ఆరంభింపబడిన వేదవాక్యముచే, (అవగమ్యతే = తెలియవచ్చుచున్నది.)

తా:- ఈ ప్రపంచము పరమకారణమగు బ్రహ్మముకంటెను వేరైనదికాదని 'వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్' మొదలగు శ్రుతులవలన తెలియుచున్నది.

'అసదితి చేన్న ప్రతిషేధమాత్రత్వాత్' ఇత్యాదిషు కారణభూతాద్బ్రహ్మణః కార్యభూతస్య జగతోऽనన్యత్వమభ్యుపగమ్య బ్రహ్మణో జగత్కారణత్వముపపాదితమ్. ఇదానీం తదేవానన్యత్వమాక్షిప్య సమాధీయతే.

తత్ర కాణాదాః ప్రాహుః- న కారణాత్ కార్యస్యానన్యత్వం సంభవతి, విలక్షణబుద్ధిబోధ్యత్వాత్- న ఖలు తన్తుపటమృత్పిణ్డఘటాదిషు కార్యకారణవిషయా బుద్ధిరేకరూపా. శబ్దభేదాచ్చ- న హి తన్తవః పట ఇత్యుచ్యన్తే, పటో వా తన్తవ ఇతి. కార్యభేదాచ్చ- న హి మృత్పిణ్డేనోదకమాహ్రియతే, ఘటేన వా కుడ్యం నిర్మీయతే. కాలభేదాచ్చ- పూర్వకాలం చ కారణమ్. అపరకాలం చ కార్యమ్. అకారభేదాచ్చ- పిణ్డాకారం కారణమ్, కార్యం చ పృథుబుధ్నోదరాకారమ్; తథా సత్యామేవ మృది ఘటో నష్ట ఇతి వ్యవహ్రియతే. సంఖ్యాభేదశ్చ దృశ్యతే- బహవస్తన్తవః, ఏకశ్చ పటః. కారకవ్యాపారవైయర్థ్యం చ - కారణమేవ చేత్ కార్యం, కింకారకవ్యాపారసాధ్యం స్యాత్? సత్యపి కార్యే కార్యోపయోగితయా కారకవ్యాపారేణ భవితవ్యం చేత్, సర్వదా కారకవ్యాపారేణ నోపరన్తవ్యమ్. సర్వస్య సర్వదా సత్త్వేన నిత్యానిత్యవిభాగశ్చ న స్యాత్. అథ కార్యం సదేవ పూర్వమనభివ్యక్తం కారకవ్యాపారేణాభివ్యజ్యతే, అతః కారకవ్యాపారార్థవత్త్వం, నిత్యానిత్యవిభాగశ్చోచ్యతే; తదసత్; అభివ్యక్తేరభివ్యక్త్యన్తరాపేక్షత్వే అనవస్థావాదనపేక్షత్వే కార్యస్య నిత్యోపలబ్ధిప్రసఙ్గాత్; తదుత్పత్త్యభ్యుపగమే చ అసత్కార్యవాదప్రసఙ్గాత్. కిఞ్చ-కారకవ్యాపారస్యాభివ్యఞ్జకత్వే ఘటార్థేన కారకవ్యాపారేణ కరకాదేరప్యభివ్యక్తిః ప్రసజ్యతే. సంప్రతిపన్నాభివ్యంజకభావేషు దీపాదిష్వభివ్యఙ్గ్యవిశేషనియమాదర్శనాత్. న హి ఘటార్థమారోపితః ప్రదీపః కరకాదీనన్నాభివ్యనక్తి. అతోऽసతః కార్యస్యోత్పత్తిహేతుత్వే నైవ కారకవ్యాపారార్థవత్త్వమ్; అతశ్చ సత్కార్యవాదాసిద్ధిః. న చ నియతకారణోపాదానం సత ఏవ కార్యత్వం సాధయతి; కారణశక్తినియమాదేవ తదుపపత్తేః. నన్వసత్కార్యవాదినోऽపి కారకవ్యాపారో నోపపద్యతే. ప్రాగుత్పత్తేః కార్యస్యాసత్త్వాత్ కార్యాదన్యత్ర కారకవ్యాపారేణ భవితవ్యమ్. తత్రాన్యత్వావిశేషాత్తన్తుగతకారకవ్యాపారేణ ఘటోత్పత్తిరపి ప్రసజ్యతే. నైవమ్; యత్కార్యోత్పాదనశక్తం యత్కారణం, తద్గతకారకవ్యాపారేణ తత్కార్యోత్పత్తిసిద్ధేః.

శ్రీభా:- 'అసదితి చేన్న ప్రతిషేధమాత్రత్వాత్' ఇత్యాది సూత్రములయందు కారణభూతమగు బ్రహ్మకంటె కార్యభూతమగు ప్రపంచము వేరైనదికాదని అంగీకరించి, బ్రహ్మము జగత్కారణమని ప్రతిపాదింపబడెను. ఆవిషయమునే మరల నీయధికరణమున ఆక్షేపించి సమాధానము చెప్పబోవుచున్నారు.

వైశేషికుడు- కారణపదార్థముకంటె కార్యపదార్థము వేరైనదికాదని చెప్పరాదు. ఏలననగా, హేతువు:- కార్యకారణ పదార్థములు వేరైనవిగా మనకు తెలియవచ్చుచున్నవిగదా.

ఉదా:-కారణమగు తంతువులు మృత్తికయు, కార్యమగు వస్త్రఘటాదులును ఒకే పదార్థముగ తెలియుటలేదుకదా.

హేతువు:- కార్యకారణపదార్థములు వేరువేరు నామములచే వ్యవహరింపబడుచున్నవి.

ఉదా:- తంతువులను వస్త్రమనియు, వస్త్రమును తంతువులనియు చెప్పముగదా.

హేతువు:- కార్యకారణపదార్థముల ఉపయోగములును వేరైనవి.

ఉదా:- మట్టిముద్దతో ఉదకమును తీసుకురాముకదా, అట్లే ఘటముతో గోడలనుపెట్టము.

హేతువు:- కాలభేదమునుబట్టియును కార్యకారణపదార్థములు వేరైనవియే.
ఉదా:- మొదటిది కారణము, తర్వాత కలుగునది కార్యము.
హేతువు:- కార్యకారణపదార్థముల ఆకారములును వేరైనవియే.
ఉదా:- కారణమగు మృత్తిక పిండాకారమైనది. కార్యమగు ఘటము రూపాంతరము కలది.
హేతువు:- కార్యకారణపదార్థములకు సంఖ్యాభేదమును కలదు.
ఉదా:- తంతువులనేకము, వస్త్రమొక్కటియే. మరియు కారణముకంటె కార్యము వేరైనది కాకున్నచో, కార్యరూపము కల్గించు పనివాని ప్రయత్నము అక్కరలేదుగదా.
భాష్యకారులు- పూర్వమే కారణపదార్థమునందున్నట్టి కార్యపదార్థమును పనివాడు తనప్రయత్నముచే వేరొక కార్యమునకు ఉపయోగించునట్లు చేయుచున్నాడు.
వైశేషికుడు- అట్లగుచో, వాని యత్నమునకు విరామము లేకపోవును. సర్వము ఎల్లప్పుడు ఉండునవియేగాన నిత్యానిత్యవిభాగము లోకమున లేకపోవును.
భాష్యకారులు- కార్యపదార్థము పూర్వమున్నదియేయైనను, స్పష్టముగా తెలియరానిదై పనివానియత్నముచే ప్రకాశింపబడును. కావున పనివానియత్నము సార్థకము. నిత్యానిత్యవస్తువిభాగము కూడ కల్గును.
వైశేషికుడు- అదిసరిగాదు. కార్యపదార్థమును ప్రకాశింపజేయుట అనగానేమి? కార్యపదార్థమునకుగల ప్రకాశకము మరల ప్రకాశింపజేయుట నపేక్షించుచో ప్రకాశమునకు హద్దులేకపోవుటచే అనవస్థాదోష మేర్పడును. అట్లు ప్రకాశింపజేయుట నపేక్షించునది కాదన్నచో కార్యపదార్థము ఎల్లప్పుడును ప్రకాశించునదిగా ఉండవలెను. అట్టిప్రకాశకము కార్యపదార్థముయొక్క ఉత్పత్తియన్నచో కార్యపదార్థము ఇంతకుముందు కారణపదార్థములేనిదై ఇప్పుడు కొత్తగా పుట్టుటయనెడి అసత్కార్యవాదము ఏర్పడును. మరియు పనివాని ఉద్యమము ఏదైన నొకదానిని ప్రకాశింపజేయుచో, ఘటమునకై చేసిన యత్నము కంకణము మొదలగు ఆభరణమును ప్రకాశింపజేయుట కల్గును. ప్రకాశింపజేయునదియగు దీపము మొదలగునవి యేదైననొక పదార్థమునుమాత్రమే ప్రకాశింపజేయుననెడి నియమములేదు. ఉదా:- ఘటమును ప్రకాశింప జేయుటకై ఉంచిన దీపము కరకాదులనున్న ప్రకాశింపజేయునుగదా. కావున ఇంతకుముందు లేనిపదార్థమును కలుగజేయుటయే పనివాని ఉద్యమముచే నెరవేర్పబడునది. కావున కార్యపదార్థము పూర్వమే కారణాత్మకముగా నుండియున్నదనెడి సత్కార్యవాదము సిద్ధింపదు.
భాష్యకారులు- ఏదైననొకకార్యము చేయవలెనన్న అందులకు నియమితమైన కారణముద్వారానే ఆ కార్యము నొనర్చుటమబట్టి కార్యపదార్థమింతకు పూర్వమే కారణపదార్థమున నుండి ఉన్నదని నిశ్చయమగుచున్నది.
వైశేషికుడు- అట్లు చెప్పరాదు. ఏలననగా ఒక్కొక్క కారణమున నొక్కొక్క కార్యమును కలుగజేయుశక్తి ఉన్నందున ఆయాకార్యమును కలుగజేయుటకై ఆయా కారణమునే అవలంబించుట అసంభవము. ఇంతియే.
భాష్యకారులు-అసత్కార్యవాదియగు నీమతమున పనివాని ఉద్యమము ఉపపన్నముగాదు. ఏలనన, ఉత్పత్తికి పూర్వము కార్యపదార్థము కారణపదార్థమున లేనిదనిగదా నీవు చెప్పుచున్నావు. అట్లైన, ఏదైననొకకార్యము జేయుటకై పనివాడు చేయునట్టి ఉద్యమము ఆకార్యముకంటెను వేరైన మరియేకార్యమునైనను కలుగ జేయవచ్చును. కారణపదార్థముకంటెను కార్యపదార్థము వేరైనదంటివేని, అదియట్లు వేరైనదేనైనను కావచ్చును కదా. కావున కారణమగు తంతువులతో చేయు ఉద్యమము ఘటమును గూడ కల్గించవచ్చునని ఏర్పడును.

వైశేషికుడు- అట్లనరాదు. ఏలనన, ఏకార్యమును కలుగజేయుశక్తి యేకారణమున కలదో ఆకారణమునే అవలంబించి చేసిన ఉద్యమము ఆకార్యమునే కల్గజేయును.

అత్రాహుః- కారణాదనన్యత్కార్యమ్. న హి పరమార్థతః కారణవ్యతిరిక్తం కార్యం నామ వస్త్వస్తి; అవిద్యానిబన్ధనత్వాత్ సకలకార్యతద్వ్యవహారయోః. అతో యథా కారణభూతాన్మృద్ద్రవ్యాద్ఘటాదిషు వికారేషూపలభ్యమానాద్వ్యతిరిక్తం ఘటశరావాదికార్యం వ్యవహారమాత్రాలమ్బనం మిథ్యా, కారణభూతం మృద్ద్రవ్యమేవ సత్యమ్; తథా నిర్విశేష సన్మాత్రాత్కారణభూతాద్బ్రహ్మణోఽన్యోఽహఙ్కారాదివ్యవహారాలమ్బనః కృత్స్నః ప్రపఞ్చో మిథ్యా, కారణభూతం సన్మాత్రం బ్రహ్మైవ సత్యమ్ తస్మాత్కారణవ్యతిరిక్తం కార్యం నాస్తీతి కారణాదనన్యత్కార్యమ్. న చ వాచ్యం శుక్తికారజతాదీనామివ ఘటాదికార్యాణామసత్యత్వాప్రసిద్ధేర్దృష్టాన్తానుపపత్తిరితి. యతస్తత్రాపి యుక్త్యా మృద్ద్రవ్యమాత్ర మేవ సత్యతయా వ్యవస్థాప్యతే; తదతిరిక్తం తు యుక్త్యా బాధ్యతే. కా పునరత్ర యుక్తిః? మృద్ద్రవ్యమాత్రస్యానువర్తమానత్వమ్, తదతిరిక్తస్య చ వ్యావర్తమానత్వమ్. రజ్జుసర్పాదిషు హ్యనువర్తమానస్యాధిష్ఠానభూతస్య రజ్జ్వాదేస్సత్యతా వ్యావర్తమానస్య చ సర్పభూదలనామ్బు ధారాదేరసత్యతా దృష్టా. తథాఽనువర్తమానమధిష్ఠానభూతం మృద్ద్రవ్యమేవ సత్యమ్; వ్యావర్తమానాస్తు ఘటశరావాదయోఽసత్యభూతాః.

ఈ విషయమున అద్వైతులిట్లు వాదించుచున్నారు:-

అద్వైతి- కారణపదార్థముకంటె కార్యపదార్థము వేరైనదికాదు. నిజమునకు కారణముకంటె వేరగు కార్యమేదియునులేదు. సకలకార్యములును, వానినిగూర్చిన వ్యవహారములును, అవిద్యామూలకములు.

కారణభూతమగు మృత్తిక దానిచే కల్గు వికారములందు తెలియవచ్చు మృత్తికతప్ప తదితరమగు ఘటశరావాది రూపమగు కార్యజాతమంతయును వాగ్వ్యవహారముమాత్రమే ఆధారముగా కలదియు, మిధ్యాభూతమును. కావున కారణభూతమగు మృత్తికయే సత్యము. అట్లే కారణభూతమగు నిర్విశేషచిన్మాత్రబ్రహ్మముకంటెను వేరైనదిగా తెలియవచ్చు నేను, నాదను అహంకారాది వాగ్వ్యవహారమే ఆధారముగా కలదియగు నీ ప్రపంచమంతయు మిథ్య. కారణభూతమును, సన్మాత్రమగు బ్రహ్మమే సత్యము. అందుచే కారణముకంటె వేరగు కార్యమేదియును లేదు. కావున కారణముకంటె కార్యము వేరైనదికాదు.

భాష్యకారులు- భ్రాంతిచే త్రాటిని సర్పముగా తలచినచో సర్పమువలెను, భ్రాంతిచే ముత్యపు చిప్ప రజతముగా తోచినచో ఘటశరావాది పదార్థములు మిధ్యాభూతములైనట్లు ప్రసిద్ధిలేదే? కావున మీరు కనబఱచిన దృష్టాంతము సరైనదిగాదు.

అద్వైతి- ఐనను, మృత్తికమాత్రమే సత్యమని యుక్తిచే నిశ్చితమగుచున్నది. దానికంటెను వేరైనదంతయును యుక్తిచే బాధింపబడుచున్నది.

భాష్యకారులు- ఆ యుక్తి యేదో తెల్పుము.

అద్వైతి- మృత్తికమాత్రమే అనువర్తమానము. ఇతరమంతయు వ్యావర్తమానము. రజ్జుసర్పదృష్టాంతమున అనువర్తమానమును అధిష్ఠానభూతమగు రజ్జువు మొదలగునదియే సత్యముగను, వ్యావర్తమానములగు సర్పము, భూదళనము, ఉదకధార మొదలగునవి అసత్యములుగను తెలియుచున్నవిగదా. అట్లే అనువర్తమానమును అధిష్ఠానభూతమునగు మృత్తికయే సత్యము. వ్యావర్తమానములగు ఘటశరావాదులు అసత్యములు.

కిఞ్చ-సత ఆత్మనో వినాశాభావాదసతశ్చ శశవిషాణాదేరుపలబ్ధ్యభావాదుపలబ్ధివినాశయోగి కార్యం సదసద్భ్యామ నిర్వచనీయమ్ ఇతి గమ్యతే. అనిర్వచనీయం చ శుక్తికారజతాదివన్మృషైవ. తస్య చానిర్వచనీయత్వం ప్రతీతిబాధాభ్యాం సిద్ధమ్. కిఞ్చ కార్యముత్పాదయన్మృదాదికారణద్రవ్యం కిమవికృతమేవ కార్యముత్పాదయతి? ఉత కఞ్చన విశేషమాపన్నమ్? న తావదవికృతముత్పాదయతి. సర్వదోత్పాదకత్వప్రసఙ్గాత్. నాపి విశేషాన్తరమాపన్నమ్; విశేషాన్తరాపత్తేరపి విశేషాన్తరాపత్తిపూర్వకత్వేన భవితవ్యమ్, తస్యా అపి తథేత్యనవస్థానాత్. అవికృతమేవ దేశకాలనిమిత్తవిశేషసంబద్ధం కార్యముత్పాదయతీతి చేన్న; దేశాదివిశేషసమ్బన్ధేఽపి హ్యవికృతస్య విశేషాన్తరమాపన్నస్య చ పూర్వవన్న సంభవతి.

ఇంతియేగాక సత్తగు (ఎప్పుడునుండునట్టి) ఆత్మకు నాశములేదు. అసత్తగు (ఎప్పుడులేని) కుందేటికొమ్ములు మొదలగునవి యెన్నడును తెలియరానివి. కావున తెలియవచ్చునదియు వినాశముగలదియునగు కార్యము సత్తు అసత్తని చెప్పుటకు అశక్యమైనదిగాతెలియవచ్చుచున్నది. ముత్యపుచిప్పయందు రజతభ్రాంతి మిథ్యయే కావున కార్యపదార్థము తెలియబడునది, నశించునదైనందున అనిర్వచనీయముగ సిద్ధించుచున్నది.

మరియు మృత్తిక మొదలగు కారణపదార్థము యెట్టిమార్పును పొందకయే కార్యపదార్థమును కల్గజేయుచున్నదా? లేక ఏదైననొక విశేషమునుపొందియే కార్యపదార్థమును కల్గజేయుచున్నదా? అది యెట్టి మార్పును పొందకయే కార్యపదార్థమును కల్గించుచున్నదనరాదు. అట్లన్నచో, అది సర్వదా కార్యపదార్థమును కల్గించునదిగనే తెలియవలెనని ప్రాప్తించును. అదేదైననొక విశేషమునుబొంది కార్యపదార్థమును కల్గజేయుచున్నదనరాదు. అట్లన్నచోనది ఒక విశేషమును పొందుటకు పూర్వమే వేరొక విశేషమును పొందియుండవలెను. కావున నిట్లు విశేషములకంతములేకపోవుటచే నీవాదమున అనవస్థాదోషము కల్గును. కారణపదార్థము ఎట్టిమార్పును పొందకయే దేశకాలనిమిత్తములతో సంబంధము కలిగి కార్యమును కల్గించుచున్నదన్నచో, అట్లు చెప్పరాదు. వికారాంతరమును పొందనిది విశేషాంతరమును పొందినదియగు దానికి దేశకాలవిశేషములతో సంబంధము పైనచెప్పినట్లు సంభవింపదు.

న చ వాచ్యం మృత్సువర్ణదుగ్ధాదిభ్యో ఘటరుచకదధ్యాదీనామ్ ఉత్పత్తిర్దృశ్యతే; శుక్తికారజతాదివద్దేశకాలాదిప్రతిపన్నోపాధౌ బాధశ్చ న దృశ్యతే; అతః ప్రతీతిశరణానాం కారణాత్కార్యోత్పత్తిరవశ్యాశ్రయణీయేతి; వికల్పాసహత్వాత్ కిం హేమాదిమాత్రమేవ స్వస్తికాదేరారమ్భకమ్? ఉత రుచకాది? అథ రుచకాద్యాశ్రయో హేమాది? న తావద్ధేమాదిమాత్రమారమ్భకం, హేమవ్యతిరిక్తస్య కార్యస్యాభావాత్; స్వాత్మానం ప్రత్యాత్మన ఆరంభకత్వాసంభవాచ్చ హేమవ్యతిరిక్తం స్వస్తికం దృశ్యత ఇతి చేత్; న హేమవ్యతిరిక్తం తత్, హేమప్రత్యభిజ్ఞానాత్ తదతిరిక్తవస్త్వన్తరానుపలబ్ధేశ్చ. బుద్ధిశబ్దాన్తరాదిభిర్వస్త్వన్తరత్వం సాధితమితి చేన్న, అనిరూపితవస్త్వవలంబనానాం బుద్ధిశబ్దాన్తరాదీనాం శుక్తికారజతబుద్ధిశబ్దాదివద్భ్రాన్తిమూలత్వేన వస్త్వన్తరసద్భావస్యాసాధకత్వాత్. నాపి రుచకాదిస్వస్తికాదేరారమ్భకమ్. స్వస్తికే హి రుచకం పట ఇవ తన్తవో భవతాఽపి నోపలభ్యతే. నాపి రుచకాశ్రయభూతం హేమ. రుచకాశ్రయాకారేణ హేమ్నస్స్వస్తికేఽనుపలబ్ధేః.

భాష్యకారులు- మృత్తిక, స్వర్ణము, క్షీరములు మొదలగు వానినుండి క్రమముగ ఘటము కంకణము దధి మొదలగునవి ఏర్పడుచున్నవి. శుక్తిక రజతభ్రాంతివలె ఆయాతావుల దేశకాలాదిరూప ఉపాధుల బాధయును లేదు. ఏది యెట్టిదియో దాని నట్టిదిగనే గ్రహింపతగునుగాన కారణమునుండియే కార్యము కల్గుచున్నదని తప్పక అంగీకరింపతగును.

అద్వైతి- ఈ వాదము వికల్పములకు నిలువదు. కేవల స్వర్ణము మొదలగునవి మాత్రమే స్వస్తికము మొదలగు ఆభరణములను కల్గించునవియా? కాక, రుచకాద్యాభరణరూపమగు స్వర్ణము స్వస్తికాద్యాభరణములను కల్గజేయునదియా? కాక రుచకాదుల కధిష్ఠానమగు స్వర్ణము అట్టి ఆభరణాదుల కల్గజేయునదియా? కేవల స్వర్ణముమాత్రమే అట్టి స్వస్తికాది కార్యమును కల్గజేయునదని చెప్పతగదు. ఏలననగా, స్వర్ణముకంటె వేరుగ కార్యము కానబడదు. తననేతాను కల్గజేయుట అసంభవము గాన నట్లు చెప్పతగదు.

భాష్యకారులు- స్వర్ణముకంటెవేరగు స్వస్తికమనెడి కార్యరూపమగు పదార్థమొకటి కన్పించుచున్నదే?

అద్వైతి- అది స్వర్ణముకంటె వేరైనదికాదు. స్వర్ణమే దానియందును కన్పించుచున్నది. స్వర్ణముకంటె వేరగు పదార్థమెద్దియును దానియందు తెలియవచ్చుటలేదు.

భాష్యకారులు- స్వర్ణమనెడి జ్ఞానమును పేరును, స్వస్తికమనెడి జ్ఞానము పేర్లకంటె వేరైనవే కావున వేరొకటి ఉన్నట్లు నిశ్చితమే.

అద్వైతి- అట్టి జ్ఞానమును, పేరును ఏవస్తువుమగూర్చినవో అవస్తువు ఇదని నిరూపింపబడ లేదు. కావున భ్రాంతిచే శుక్తికరజతమువలెనే భ్రాంతిమూలములేయగుటచేవని వేరొకవస్తువును సాధింపలేవు.

మరియు రుచికాదిరూపమగు స్వర్ణము, స్వస్తికాద్యాభరణరూపమగు కార్యమును కల్గించునని చెప్పరాదు. కార్యమగు వస్త్రమున కారణమగు తంతువువలె రుచకము స్వస్తికమున కన్పించుటలేదుకదా? మరియు, స్వర్ణము రుచకాదులకు అధిష్ఠానమగు ఆకారముతో స్వస్తికాద్యాభరణములయందు తెలిబడుటలేదు.

అతో మృదాదికారణాతిరిక్తస్య కార్యస్యాసత్యత్వదర్శనాద్బ్రహ్మవ్యతిరిక్తం కృత్స్నం జగత్ కార్యత్వేన మిథ్యాభూతమ్. తదిదం బ్రహ్మవ్యతిరిక్తమిథ్యాత్వసుఖప్రతిపత్తయే కాల్పనికమృదాదిసత్యత్వమాశ్రిత్య కార్యస్యాసత్యత్వం ప్రతిపాదితమ్. పరమార్థతస్తు మృత్సువర్ణాదికారణమపి ఘటరుచకాదికార్యవన్మిథ్యాభూతమ్, బ్రహ్మకార్యత్వావిశేషాత్. 'ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యమ్', 'నేహ నానాస్తి కిఞ్చన', 'మృత్యోస్స మృత్యుమాప్నోతి య ఇహనానేవ పశ్యతి', 'యత్ర హి ద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్తత్కేన కం పశ్యేత్', 'ఇన్ద్రో మాయాభిః పురురూప ఈయతే'ఇత్యేవమాదిభి శ్శ్రుతిభిశ్చ బ్రహ్మవ్యతిరిక్తస్య మిథ్యాత్వమవగమ్యతే. న చాగమావగతార్థస్య ప్రత్యక్షవిరోధశ్శఙ్కనీయః, యథోక్తప్రకారేణ కార్యస్య సర్వస్య మిథ్యాత్వావగమాత్, ప్రత్యక్షస్య సన్మాత్రవిషయత్వాచ్చ. విరోధే సత్యప్యసంభావితదోషస్య చరమభావినస్స్వరూప సద్భావాదౌ ప్రత్యక్షాద్యపేక్షత్వేఽపి ప్రమితౌ నిరాకాఙ్క్షస్య నిరవకాశస్య శాస్త్రస్య బలీయస్త్వాత్. అతః కారణభూతాద్బ్రహ్మణో ఽన్యత్సర్వం మిథ్యా.

ఇట్లు మృత్తికాదికారణపదార్థముకంటె వేరగు కార్యము అసత్యమైనదిగా తెలియవచ్చుటచే బ్రహ్మమనెడు కారణముకంటె వేరైన కార్యభూతమగు నీప్రపంచమంతయును మిథ్యయని నిశ్చయమగును. బ్రహ్మకన్న వేరైనది అంతయును మిథ్యయనెడి విషయము సులభముగ తెలియబఱచుటకై మృత్తికాదులసత్యములుగా కల్పించి వానికార్యములన్నియు అసత్యమని ప్రతిపాదింపబడెను. నిజమునకు మృత్తికస్వర్ణాది కారణపదార్థములకును ఘటరుచకాది కార్యపదార్థములవలెనే మిథ్యాభూతములు, ప్రపంచముతో చేరినవగుటచే.

మరియు 'ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం' అనియు 'నేహ నానాస్తి కించన మృత్యో స్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి' అనియు, 'యత్ర హి ద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి' అనియు, 'యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్తత్కేన కం పశ్యేత్' అనియు, 'ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే' అనియు ఈమొదలగు శ్రుతులు బ్రహ్మముతప్ప తక్కినదంతయును మిథ్యయనబడును.

ఇట్లు వేదశాస్త్రముచేతెల్పబడునది ప్రత్యక్షవిరుద్ధమని శంకింపతగదు. పైనకన్పఱచిన ప్రకారము కార్యభూతమంతయు మిథ్యయే. ప్రత్యక్షముగూడ సన్మాత్రమునే తెల్పును. శాస్త్రమునకు ప్రత్యక్షముతో విరోధమున్నను, శాస్త్రము దోషయుక్తమనుటకుగూడ అవకాశమీయనిది. శాస్త్రము తన స్వరూపముయొక్క ఉనికికి ప్రత్యక్షాదులనపేక్షించినను ప్రమాణమగు విషయమున దేనినిన్ని అపేక్షింపదు నిరవకాశమైనది. ఈహేతువులచే శాస్త్రము ప్రత్యక్షముకంటె బలమైనది. కావున కారణమగు బ్రహ్మముకంటెను వేరైనదంతయును మిథ్య.

న చ ప్రపంచమిథ్యాత్వేన జీవమిథ్యాత్వమాశంకనీయమ్, బ్రహ్మణ ఏవ జీవభావాత్. బ్రహ్మైవ హి సర్వశరీరేషు జీవభావమనుభవతి-'అనేన జీవేనాత్మానానుప్రవిశ్య', 'ఏకో దేవస్సర్వభూతేషు గూఢః', 'ఏకో దేవః బహుధా నివిష్టః', 'ఏష సర్వేషు భూతేషు గూఢోఽత్మా న ప్రకాశతే', 'నాన్యోఽతోఽస్తి ద్రష్టా' ఇత్యేవమాదిభ్యః. నన్వేకమేవ బ్రహ్మ సర్వశరీరేషు జీవభావ మనుభవతి చేత్, పాదే మే వేదనా శిరసి మే సుఖమితివత్ సర్వశరీరేషు సుఖదుఃఖప్రతిసన్ధానం స్యాత్; జీవేశ్వరబద్ధముక్త శిష్యాచార్యజ్ఞత్వాజ్ఞత్వాదివ్యవస్థా చ న స్యాత్.

జగత్తు మిథ్యయన్నంత మాత్రమున జీవుడు మిథ్య యనరాదు. బ్రహ్మకే గదా జీవభావము గల్గెను. ఈసకలశరీరములలోను బ్రహ్మమే జీవభావము ననుభవించుచున్నది. 'అనేన జీవేనాత్మనా అనుప్రవిశ్య' (ఛా. 6-3-2) ఆత్మయగు నీ జీవునితో ప్రవేశించి, 'ఏకో దేవః సర్వభూతేషు గూఢః' (శ్వే.6-11) భగవంతుడు ఒక్కడే

అన్నిభూతములలో నుండువాడు, 'ఏకో దేవో బహుధా నివిష్టః' (యజు. అ. 3-12) భగవంతుడొక్కడే అనేకవిధములుగ నుండువాడు, 'ఏష సర్వేషు భూతేషు గూఢోత్మా న ప్రకాశతే' (కఠ. 3-12) ఈ ఆత్మయొక్కడే సర్వభూతములందును దాగియుండి తెలియరాడు, 'నాన్యోతోస్తి ద్రష్టా' (బృ.5-7-23) ఇతనికంటె వేరగు తెల్సుకొనువాడులేడు, ఈ మొదలగు శ్రుతులును అట్లే తెల్పుచున్నవి.

వైశేషికుడు-బ్రహ్మమే అన్నిశరీరములలో జీవుడుగానుండుచో నా కాలునొప్పి నా శిరస్సున సుఖమని శరీరములోని సుఖదుఃఖములను అన్ని శరీరములందును అనుభవించవలయును. మరియు జీవుడు, ఈశ్వరుడు, బద్ధుడు, ముక్తుడు, శిష్యుడు, ఆచార్యుడు, తెలివికలవాడు, లేనివాడు, ఇట్టి ఏర్పాటులేకపోవునే?

అత్ర కేచిదద్వితీయత్వం బ్రహ్మణోఽభ్యుపయన్త ఏవైవం సమాదధతే - ఏకస్యైవ బ్రహ్మణః ప్రతిబింబభూతానాం జీవానాం సుఖిత్వదుఃఖిత్వాదయ ఏకస్యైవ ముఖస్య ప్రతిబింబానాం మణికృపాణదర్పణాదిషు ఉపలభ్యమానానామల్పత్వమహత్త్వ మలినత్వవిమలత్వాదివత్తత్తదుపాధివశాత్ వ్యవస్థాప్యన్తే. నను 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్యే'త్యాది శ్రుతేర్న జీవా బ్రహ్మణో భిద్యన్త ఇత్యుక్తమ్, సత్యమ్, పరమార్థతః; కాల్పనికం తు భేదమాశ్రిత్యేయం వ్యవస్థోచ్యతే. కస్య పునః కల్పనా? న తావద్బ్రహ్మణః, తస్య పరిశుద్ధజ్ఞానాత్మనః కల్పనాశూన్యత్వాత్. నాపి జీవానామ్, ఇతరేతరాశ్రయత్వప్రసఙ్గాత్; కల్పనాధీనో హి జీవభావః, జీవాశ్రయా చ కల్పనేతి. నైతదేవమ్, అవిద్యాజీవభావయోః బీజాఙ్కురన్యాయేనానాదిత్వాత్; కిఞ్చ- ప్రాసాదనిగరణాదివదనుపపన్న త్వైకవేషాయామవస్తుభూతాయామవిద్యాయాం నేతరేతరాశ్రయత్వాదయో వస్తుదోషా అనవక్లృప్తిమావహన్తి. వస్తుతో బ్రహ్మవ్యతిరిక్తానాం జీవానాం స్వతో విశుద్ధత్వేఽపి కృపాణాదిగతముఖప్రతిబిమ్బశ్యామతాదివదౌపాధికాశుద్ధిసంభవాదవిద్యాశ్రయత్వోపపత్తేః కాల్పనికత్వో పపత్తిః. ప్రతిబిమ్బగతశ్యామతాదివజ్జీవగతాశుద్ధిరపి భ్రాంతిరేవ; అన్యథాఽనిర్మోక్షప్రసఙ్గాత్; జీవానాం భ్రమస్య ప్రవాహానాదిత్వాన్న తద్ధేతురన్వేషణీయ ఇతి.

బ్రహ్మము అద్వితీయము (రెండవదిలేనిది) అని వాదించెడి అద్వైతులు జీవాజ్ఞానవాదు లనబడుదురు. వారి వాదన.

జీవాజ్ఞానవాది- ఒకే ముఖము మణియందు ఖడ్గమున దర్పణాదుల ప్రతిబింబించిన ఆ ప్రతిబింబములు చిన్నవి పెద్దవి మలినములు శుద్ధములు నిట్లు కనిపించునట్లు బ్రహ్మమొకటేయైనను, దానిప్రతిబింబములగు జీవులు సుఖదుఃఖవంతులుగా నాయాఉపాధులకు తగినట్లు కన్పడుట జరుగును.

బ్రహ్మజ్ఞానవాది- 'అనేన జీవేన ఆత్మనామప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి' మొదలగు శ్రుతులందు జీవులు బ్రహ్మముకంటె వేరుకారని చెప్పబడెనుగదా.

జీవాజ్ఞానవాది- నిజమే. వాస్తవమునకు, జీవులు బ్రహ్మమునకంటెను వేరుకాకున్నను, వారికి ఒకవిధమగు భేదమును కల్పించి, దానినిబట్టి పైనచెప్పినట్లు సుఖదుఃఖానుభవముల కొక వ్యవస్థ తెల్పబడెను.

బ్రహ్మజ్ఞానవాది- అటువంటి కల్పన బ్రహ్మమునదా? జీవునిదా? బ్రహ్మముదని చెప్పరాదు. బ్రహ్మము పరిశుద్ధమును జ్ఞానస్వరూపమైనందున అదియెట్టి కల్పనలు లేనిది. అది జీవునిదనియు చెప్పరాదు. అట్లన్న యీవాదమున ఇతరేతరాశ్రయదోషము ప్రసక్తించును. ఎట్లన కల్పనమునబట్టి జీవుడొకడుండెనని సిద్ధించును. జీవుడొకడున్నచోకదా కల్పన వానిదగుట సిద్ధించును.

జీవాజ్ఞానవాది- అట్లనరాదు. విత్తనము చెట్టు ఈరెంటిలో ఏదిముందు ఏదివెనుక అని నిర్ణయించుటకవకాశము లేకపోయినచో దానిని బీజాంకురన్యాయమందురు. అట్టి బీజాంకుర న్యాయప్రకారము జీవుడును అవిద్యయును అనాదులు. ఇతరేతరాశ్రయదోషము మొదలగునవి, వాస్తవముల విషయమై నేర్పడుచో, అవిదోషములుగా నెన్నబడునేగాని ప్రాసాదనిగరణాదులవలె (గొప్పయింటిని మ్రింగుటవలె అసంభవమనుట) అసంభావ్య స్వరూపమును, మిథ్యాభూతమునగు అవిద్యవిషయమై అవి దోషములుగా నెన్నబడవు. నిజమునకు జీవులు

బ్రహ్మకంటె వేరుకారు. ఖడ్గము దర్పణము మొదలగువానియందు ప్రతిఫలించిన ముఖాదుల ప్రతిబింబములందలి నలుపు మొదలగు వర్ణములవలెనే, ఉపాధివశమున జీవునియందొక అపరిశుద్ధియుండవచ్చును. కావున జీవునియందు అవిద్య సంభవము. అందుచే జీవభావము కల్పితమగుటయును సంభవము. ప్రతిబింబమున కన్పించు మలినవర్ణాదులవలెనే జీవునియందలి అపరిశుద్ధియును భ్రాంతియే. అట్లుకాకున్నచో ఆ యపరిశుద్ధినుండి జీవుడెన్నడును విడుదలకాడు. జీవులకుగల భ్రమ నదీ ప్రవాహమువలె అనాదియగుటచే, ఆ భ్రమకు కారణమునుగూర్చి విచారింపరాదు.

తదేతదవిదితాద్వైతయాథాత్మ్యానాం భేదవాదశ్రద్ధాలుజనసబహుమానావలోకనలిప్సా విజృమ్భితమ్. తథాహి- జీవస్యాకల్పితస్వాభావికరూపేణ అవిద్యాశ్రయత్వే: బ్రహ్మణ ఏవావిద్యాశ్రయత్వముక్తం స్యాత్. తదతిరిక్తేన తస్మిన్ కల్పితేనాకారేణావిద్యాశ్రయత్వే జడస్యావిద్యాశ్రయత్వముక్తం స్యాత్. న ఖల్వద్వైతవాదినస్తదుభయవ్యతిరిక్తమాకారమభ్యుపగచ్ఛంతి. కల్పితాకారవిశిష్టేన స్వరూపేణైవావిద్యాశ్రయత్వమితి చేత్; తన్న; స్వరూపస్యాఖణ్డైకరసస్యావిద్యామన్తరేణ విశిష్టరూపత్వాసిద్ధేః. అవిద్యాశ్రయాకార ఏవ హి నిరూప్యతే.

బ్రహ్మాజ్ఞానవాది- ఈ పై వాదమంతయును అద్వైతయదార్థస్వరూపమును బాగుగ నెరుగనివారును భేదవాదమున విశ్వాసముగలవారిచే గౌరవమును కోరువారు కల్పించినది. అదెట్లన్న జీవుడు (కేవలచిద్రూపమగు) కల్పితముగాని యాకారముతో అవిద్యకాశ్రయమగు పక్షమున బ్రహ్మమే అవిద్యకాశ్రయమని చెప్పినట్లగును. బ్రహ్మముకంటె వేరై, బ్రహ్మమున కల్పింపబడినదగు ఆకారముతో అవిద్యకాశ్రయమగు పక్షమున, జడపదార్థమే అవిద్యకాశ్రయమని చెప్పినట్లగును. ఎందుకనగా, పైనచెప్పినట్లు ద్వివిధమగు నాకారముకన్న వేరైన ఆకారమొకటి కలదని అంగీకరింప బడలేదుగదా?

జీవాజ్ఞానవాది- అటువంటి కల్పిత ఆకారముతో గూడిన స్వరూపముతో అవిద్యకాధారమైనది.

బ్రహ్మాజ్ఞానవాది- అట్లనరాదు. ఏలనన, అఖండైకరసమగు బ్రహ్మస్వరూపము అవిద్యతో కూడియున్ననే తప్ప వేరొకవిధముగ నది విశిష్టమగుట (ఒకదానితోనొకటి కూడియుండుట) సిద్ధింపదు. అట్లయినచో, అవిద్యకు ఆశ్రయభూతమగు ఆకారమే బ్రహ్మస్వరూపమని నిర్ణయమగును.

కిఞ్చ బన్ధమోక్షాదివ్యవస్థాసిద్ధ్యర్థం హి జీవాజ్ఞానవాదాశ్రయణమ్. సా తు వ్యవస్థా జీవాజ్ఞానపక్షేఽపి న సిద్ధ్యతి. అవిద్యావినాశ ఏవ హి మోక్షః. తత్రైకస్మిన్ముక్తే అవిద్యావినాశాదితరేఽపి విముచ్యేరన్. అన్యస్యాముక్తత్వాదవిద్యా తిష్ఠతీతి చేత్, తర్హ్యేకస్యాప్యముక్తిస్స్యాత్; అవిద్యాయా అవినష్టత్వాత్. ప్రతిజీవమవిద్యాభేదః కల్ప్యతే; తత్ర యస్యావిద్యా వినష్టా స మోక్ష్యతే, యస్య త్వవినష్టా నిర్వృత్స్యత ఇతి చేత్, తన్న; ప్రతిజీవమితి జీవభేదమాశ్రిత్య బ్రూషే, సజీవభేదః కిం స్వాభావికః ఉతావిద్యాకల్పితః? న తావత్స్వాభావికః అనభ్యుపగమాత్, భేదసిద్ధ్యర్థస్య చావిద్యాకల్పనస్య వ్యర్థత్వాత్. అథావిద్యాకల్పితః, తత్రేయం జీవభేదకల్పికావిద్యా కిం బ్రహ్మణః ఉత జీవానామ్? బ్రహ్మణ ఇతి చేదాగతోఽసి మదీయం మార్గమ్. అథ జీవానామ్. కిమస్యా జీవభేదకల్పసిద్ధ్యర్థతాం విస్మరసి? అథ ప్రతిజీవం బద్ధముక్తవ్యవస్థాసిద్ధ్యర్థం యా అవిద్యాః కల్ప్యన్తే, తాభిరేవ జీవభేదోఽపీతి మనుషే, జీవభేదసిద్ధౌ తాస్సిద్ధ్యన్తి, తాసు సిద్ధాసు జీవభేదసిద్ధిరితీతరేతరాశ్రయత్వమ్. న చాత్ర బీజాఙ్కురన్యాయస్సిద్ధ్యతి. బీజాఙ్కురేషు హి అన్యదన్యద్బీజమన్యస్యాన్యస్యాఙ్కురస్యోత్పాదకమ్. ఇహ తు యాభిరవిద్యాభిర్యే జీవాః కల్ప్యన్తే, తానేవాశ్రిత్య తాసాం సిద్ధిరిత్యశకనీయతా. అథ బీజాఙ్కురన్యాయేన పూర్వపూర్వజీవాశ్రయాభిరవిద్యాభిరుత్తరోత్తరజీవకల్పనాం మన్యసే, తథా సతి జీవానాం భఙ్గురత్వమకృతాభ్యాగమకృతవిప్రణాశాదిప్రసఙ్గశ్చ. అత ఏవ బ్రహ్మణః పూర్వపూర్వజీవాశ్రయాభిరవిద్యాభిః ఉత్తరోత్తరజీవభావకల్పనమిత్యపి నిరస్తమ్. అవిద్యాప్రవాహేఽభ్యుపగమ్యమానే తత్కల్పితజీవభావస్యాపి తద్వత్ ప్రవాహానాదితా స్యాత్, న ధ్రువరూపతా. ఆమోక్షాచ్చ జీవస్య ధ్రువత్వమిష్టం న సిధ్యేత్.

మరియు, సంసారబంధము మోక్షముఅనెడి వ్యవస్థను గల్గజేయుటకైకదా జీవులకు అజ్ఞానము కలదనెడి వాదము ఆశ్రయింపబడెను. అట్టి వాదము నాశ్రయించినను, బంధమోక్ష వ్యవస్థ సిద్ధింపదు. ఏలననగా, అవిద్య

నశించుటయే మోక్షముగదా. ఒకడు ముక్తుడైనచో అవిద్య నశించుటచే, తక్కిన అందరును ముక్తులు కావలసివచ్చునే?

జీవాజ్ఞానవాది-ఇతరులెల్లరును ముక్తిని పొందకపోవుటచే అవిద్య యింకను కలదని తెలియును.

బ్రహ్మాజ్ఞానవాది-అట్లన్నచో, ఏఒక్కనికిని ముక్తి కలుగలేదని అనవచ్చును. అవిద్య పూర్తిగ నశించనేలేదుగదా!

జీవాజ్ఞానవాది-ప్రతిజీవునికిని వేర్వేరుగ అవిద్యకలదనెదను. అప్పుడు ఎవని అవిద్య నశించేనదో, వాడు ముక్తుడు. అట్లు అవిద్య నశించనివాడు బద్ధుడగును.

బ్రహ్మాజ్ఞానవాది-అట్లైన, ప్రతిజీవునికి అనుటచే జీవులకు భేదము కలదని అంగీకరించితివి. ఆ జీవభేదము స్వాభావికమా? అవిద్యామూలముగ కల్పింపబడినదా? స్వాభావికమని మీరు అంగీకరించి యుండలేదు. అంగీకరించుచో అట్టి భేదము కల్గుటకై అవిద్యను కల్పించుట నిరర్థకము. జీవభేదము అవిద్యామూలముగ కల్పింపబడినదన్నచో యీ జీవభేదమును కల్పించునట్టి అవిద్య బ్రహ్మమునదియా? జీవులదియా? బ్రహ్మమునదన్నచో నా దారికి వచ్చినవాడవగుదువు. లేక జీవులదనెదవా? జీవులకు భేదము తెల్పుటకై అవిద్య కల్పింపబడెననెడి విషయము పూర్తిగ మరచిపోయినవాడవగుదువు. మరియు, ప్రతిజీవునికి బంధమోక్షవ్యవస్థను కల్గించుటకు ఏ అవిద్యలు కల్పింపబడుచున్నవో, ఆయవిద్యలనుబట్టియే జీవులకు భేదముకలదని తలచుచుంటివి. కావున ఈ వాదము ఇతరేతరాశ్రయదోషము కలదగును. జీవులకు భేదము కలదని నిరూపించగనే అవిద్యలు కలవని సిద్ధించును. అవిద్యలు కలవనగనే జీవభేదము సిద్ధించును. అందుచే బీజాంకురన్యాయము కుదరదు. బీజాంకురముల విషయమున వేరువేరు బీజములు వేరువేరు అంకురములను కల్గించవచ్చును. ప్రకృతముననో, ఏఅవిద్యలచే యే జీవులు కల్పింపబడుదురో ఆ జీవులనుబట్టియే ఆ యవిద్యలును కల్గుట అశక్యము. ఇంతకుముందున్న జీవుల అవిద్యలనుబట్టి ముందురాబోవు జీవులు కల్పింపబడుదురన్నచో, జీవులునశింతురనుట ఏర్పడును. అందుచే జీవులు తాము చేయని కర్మలననుభవించుటయు, వారు చేసిన కర్మలు నశించుటయు కల్గును. కాక, బ్రహ్మయే ముందున్న జీవులకుగల అవిద్యలనుబట్టి రాబోవు జీవులను కల్పించుటయనెడి వాదము నిలువదు.

అవిద్య ప్రవాహమువలె అనాదియన్నచో, అట్టి అవిద్యమూలమున కల్పింపబడిన జీవులును ప్రవాహమువలె అనాది యగుదురు. కావున జీవులు స్థిరముగ ఉన్నవారుకారు. అందుచే జీవులు మోక్షముకలుగువరకు స్థిరముగ నుండెడివారను ప్రథానాంశమే వ్యర్థమగును.

యచ్చోక్తమవిద్యాయా అవస్తురూపత్వేనానుపపన్నత్వైకవేషాయా నేతరేతరాశ్రయత్వాదయో వస్తుదోషా అవక్లప్తిమావహన్తీతి. తథా సతి ముక్తాన్పరం చ బ్రహ్మాశ్రయేదవిద్యా, శుద్ధవిద్యాస్వరూపత్వాదశుద్ధిరూపా న తత్ర ప్రసజతీతి చేత్, కిముపపత్త్యనువర్తిన్యవిద్యా? ఏవం తర్హ్యుక్తాభిరుపపత్తిభిర్జీవానపి నాశ్రయేత్. కిఞ్చ, జీవాశ్రయాయా అవిద్యాయాస్తత్త్వజ్ఞానోదయాన్నాశే సతి జీవో నశ్యేద్వా? న వా? యది నశ్యేత్; స్వరూపోచ్ఛిత్తిలక్షణో మోక్షస్స్యాత్. నోచేదవిద్యానాశేఽప్యనిర్మోక్షణ బ్రహ్మస్వరూప వ్యతిరిక్తజీవత్వావస్థానాత్.

అవిద్య వాస్తవము కాదనియు, అనుపపన్నస్వరూపము కలదియునుకావ, వాస్తవములగు, వస్తువులగూర్చిన దోషములుగా నెన్నబడు ఇతరేతరాశ్రయదోషాదులు అవిద్యనుగూర్చి ఎట్టి లోపమును గల్గింపనేరవు అని మీరు వాదించియుండిరి. అట్లగుచో అవిద్య ముక్తపురుషులను పరబ్రహ్మమును ఆశ్రయించి యుండవచ్చునుగదా?

జీవాజ్ఞానవాది- ముక్తపురుషులు, పరబ్రహ్మము, పరిశుద్ధస్వరూపులగుటచే అపరిశుద్ధమగు అవిద్య వారియందు ప్రసక్తించదు.

యచ్చోక్తం మణికృపాణదర్పణాదిషూపలభ్యమానముఖమలినత్వవిమలత్వాదివచ్ఛుద్ధ్యశుద్ధ్యాదివ్యవస్థోపపత్తిరితి; తత్రేదం విమర్శనీయమ్- అల్పత్వమలినత్వాదయ ఔపాధికా దోషాః కదా నశ్యేయురితి. కృపాణాద్యుపాధ్యపగమ ఇతి చేత్, కిం తదాల్పత్వాద్యాశ్రయః ప్రతిబిమ్బం తిష్ఠతి వా? న వా? తిష్ఠతి చేత్, తత్స్థానీయస్య జీవస్యాపి స్థితత్వాదనిర్మోక్షప్రసఙ్గః. నశ్యతి చేత్తద్వదేవ జీవనాశాత్స్వరూపోచ్ఛిత్తిలక్షణో మోక్షస్స్యాత్. కిఞ్చ, యస్య హి అపురుషార్థరూప దోషప్రతిభాసః తస్య తదుచ్ఛేదః పురుషార్థః. తత్ర కిమౌపాధికదోషప్రతిభాసో బిమ్బస్థానీయస్య బ్రహ్మణః? ఉత ప్రతిబిమ్బస్థానీయస్య జీవస్య? ఉతాన్యస్య కస్యచిత్? ఆద్యయోః కల్పయోర్దృష్టాన్తోఽయం న సఙ్గచ్ఛతే, ముఖస్య ముఖప్రతిబిమ్బస్య చ అల్పత్వాదిదోషప్రతిభాసశూన్యత్వాత్. న హి ముఖం తత్ప్రతిబింబం వా చేతయతే. బ్రహ్మణో దోషప్రతిభాసే బ్రహ్మావిద్యాప్రసఙ్గశ్చ. తృతీయోఽపి కల్పో న కల్పతే, జీవబ్రహ్మవ్యతిరిక్తస్య ద్రష్టురభావాత్.

బ్రహ్మాజ్ఞానవాది-అవిద్య ఏదోయొక యుక్తితోకూడిన హేతువు ననుసరించినదా? అగుచో, పై హేతువులచే అవిద్య జీవులనుగూడ ఆశ్రయించనిదగును. మరియు జీవుని ఆశ్రయించి ఉన్నచో నది తత్త్వజ్ఞానము కల్గగనే నశించుచో జీవుడును నశించునా? నశింపడా? జీవుడు నశించుననచో స్వరూపనాశనమే మోక్షమగును, నశింపడన్నచో అవిద్య నశించినను మోక్షము కల్గదని యర్థము. అప్పుడును బ్రహ్మముకంటె జీవుడు వేరేకదా? మణులు, ఖడ్గము, దర్పణము మొదలగువానిలో ప్రతిఫలించిన ముఖముయొక్క ప్రతిబింబము, మలినముగను, నిర్మలముగను తెలియవచ్చుటచే అపరిశుద్ధ పరిశుద్ధములగు వ్యవస్థకల్గుచున్నదని మీరు వాదించియుండిరి. ఉపాధివశమున గలుగు యీ అల్పత్వ మలినత్వదోషము లెప్పుడునశించును?

జీవాజ్ఞానవాది- దర్పణాది ఉపాధులు పోగనే ఆ దోషమున్ను నశించును.

బ్రహ్మాజ్ఞానవాది-అప్పుడు ఆ అల్పత్వాదుల కాశ్రయమగు ప్రతిబింబముండునా?పోవునా? ప్రతిబింబమున్న దన్నచో ప్రతిబింబస్థానీయుడగు జీవుడును కలడు, కావున మోక్షమే లేదని యగును. ప్రతిబింబము నశించుననచో, జీవుడును నశించును. అప్పుడు స్వరూపనాశనమే మోక్షమనవలసి వచ్చును.

మరియు దోషము చెడ్డదని తెలిసినవానికేకదా పోవుట మంచిదని తోచుట. ప్రస్తుతమున ఆ దోషము తెలియుట బింబస్థానీయుడగు బ్రహ్మమునకా? లేక ప్రతిబింబస్థానీయుడగు జీవునకా? లేక వేరగు మరియొకనికా? అది జీవబ్రహ్మములకు తెలియుచో పైదృష్టాంతము కుదరదు. అందు చిన్నగా కనపడుట మొదలగు దోషములు ముఖమునకు ముఖప్రతిబింబములకు తెలియవు. అవి అచేతనములుగదా?

మరియు ఆదోషము తెలియుట బ్రహ్మమునకన్నచో బ్రహ్మము అవిద్యకల్గినదనెడి బ్రహ్మాజ్ఞానవాదము కల్గును. జీవబ్రహ్మములకన్న మరొకవస్తువు లేదు కనుక వీరికంటె వేరైన తెలుసుకొనెడి మూడవవాడు లేడుకదా?

కిఞ్చ, అవిద్యాకల్పస్య జీవస్య కల్పకః క ఇతి నిరూపణీయమ్, న తావదవిద్యా, అచేతనత్వాత్. నాపి జీవః, ఆత్మాశ్రయదోషప్రసఙ్గాత్; శుక్తికారజతాదివదవిద్యాకల్ప్యత్వాచ్చ జీవభావస్య. బ్రహ్మైవ కల్పకమితి చేత్, బ్రహ్మాజ్ఞానమేవాయాతమ్. కిం చ, బ్రహ్మాజ్ఞానానభ్యుపగమే కిం బ్రహ్మ జీవాన్పశ్యతి వా? న వా? న పశ్యతిచేత్, ఈక్షాపూర్వికా విచిత్రసృష్టిః నామరూపవ్యాకరణమిత్యాది బ్రహ్మణో న స్యాత్. అథ పశ్యతి, అఖణ్డైకరసం బ్రహ్మ నావిద్యామన్తరేణ జీవాన్ పశ్యతీతి బ్రహ్మాజ్ఞానప్రసఙ్గః. అత ఏవ మాయావిద్యావిభాగవాదోఽపి నిరస్తః. అజ్ఞానమన్తరేణ హి మాయినోఽపి బ్రహ్మణో జీవదర్శిత్వం న స్యాత్. న చ మాయావీ పరానదృష్ట్వా మోహయితుమలమ్. నాపి మాయా మాయావినో దర్శనసాధనమ్, దృష్టేషు పరేషు తన్మోహనసాధనమాత్రత్వాత్ తస్యాః. అథ బ్రహ్మణో మాయా తస్య జీవదర్శిత్వం కుర్వతీ జీవమోహనస్య హేతురితి మన్యసే. తర్హి పరిశుద్ధస్యాఖణ్డైకరసస్వప్రకాశస్య బ్రహ్మణః పరదర్శనం కుర్వతీ మాయా మాయాపరపర్యాయా అవిద్యైవ స్యాత్.

అంతియెగాక, జీవుడు అవిద్యామూలముగ కల్పింపబడువాడు అన్నచో అవిద్య అచేతనముగాన కుదురదు. జీవుడే యనుటయు కుదురదు. అట్లన్నచో ఇతరేతరాశ్రయదోషము కల్గును. భ్రాంతిచే ముత్యపుచిప్ప

వెండిగాతోచినట్లు జీవుడు అవిద్యావశమున కల్పింపబడెనుగదా. బ్రహ్మమే జీవుని కల్పించెనన్నచో బ్రహ్మాజ్ఞాన వాదము మరల ఏర్పడును.

మరియు, బ్రహ్మము జ్ఞానముకలదన్నచో జీవులను గూర్చిన జ్ఞానము కలదనవలెను. బ్రహ్మమునకట్టి జ్ఞానము లేదన్నచో ఈక్షణమాత్రమున ఈ విచిత్రసృష్టియు నామరూపములను స్పష్టపరచుటయును మొదలగునవి సంభవింపవు. దానికట్టి జ్ఞానము కలదన్నచో అఖండైకరసమగు బ్రహ్మము అవిద్యతో చేరక జీవులను తెల్సికొనదు. కావున బ్రహ్మాజ్ఞానవాదము మరల ఏర్పడును.

ఇట్టి హేతువునుబట్టియే మాయకంటె అవిద్య వేరైనదనెడి వాదమున్ను నిరసింపబడినది. మాయావియగు బ్రహ్మము అవిద్యతో చేరక జీవులను తెలుసుకొనుట జరుగదు. అదియెట్లన మాయావి ఇతరులను చూడకనే వారికి మోహము కల్పింపలేదుకదా. మాయఇతరులను తెలుసుకొనుటకు సాధనముగాక వారికి మోహమును కల్గించుటకు మాత్రమే సాధనమైనదిగదా!

జీవాజ్ఞానవాది- బ్రహ్మమునకుగల మాయ బ్రహ్మమునకు జీవులను తెలుపుచు వారికి మోహమును కల్గించునది.

బ్రహ్మాజ్ఞానవాది- అట్లన్నచో పరిశుద్ధమును అఖండైకరసమును స్వయంప్రకాశమునగు బ్రహ్మమునకు జీవులను తెలుపునట్టి మాయ యట్టిదొరొకపేరుగల అవిద్యయేయగును.

అథ మతమ్- విపరీతదర్శనహేతురవిద్యా, మాయా తు మిథ్యాభూతం బ్రహ్మవ్యతిరిక్తం మిథ్యాత్వేన దర్శయన్తీ న బ్రహ్మణో విపరీతదర్శనహేతుః; అతస్తస్యా నావిద్యాత్వమితి. నైవమ్; చన్ద్రైకత్వే జ్ఞాయమానే ద్విచన్ద్రదర్శనహేతోరప్య విద్యమానత్వాత్. యది చ బ్రహ్మమిథ్యాత్వేనైవ స్వవ్యతిరిక్తం జానాతి, న తర్హి తన్మోహయతి; న హ్యనున్మత్తో మిథ్యాత్వేన జ్ఞాతాన్ మోహయితుమీహతే. అథాపురుషార్థాపరమార్థదర్శనహేతురవిద్యా, మాయా తు బ్రహ్మణో నాపురుషార్థదర్శనహేతుః; అతోఽస్యా నావిద్యాత్వమితి మతమ్. తన్న; ద్విచన్ద్రజ్ఞానస్య దుఃఖహేతుత్వాభావే నాపురుషార్థత్వాభావేఽపి తద్ధేతురవిద్యైవ; తన్నిరసనే చ ప్రయస్యన్తి. యది చ నాపురుషార్థదర్శనకరీ మాయా తర్హ్యనుచ్ఛేద్యతయా నిత్యా బ్రహ్మస్వరూపానుబన్ధినీ స్యాత్. అస్తు కో దోష ఇతి చేత్, ద్వైతదర్శనమేవ దోషః. 'యత్ర హి ద్వైతమివ భవతి ... యత్ర త్వస్య సర్వాత్మైవాభూత్ తత్కేన కం పశ్యేత్' ఇత్యాద్యద్వైతశ్రుతయః ప్రకుప్యేయుః, పరమార్థవిషయా అద్వైతశ్రుతయః మాయాయాస్త్వపరమార్థత్వాదవిరోధ ఇతి చేత్; అపరిచ్ఛిన్నానందైకస్వరూపస్య బ్రహ్మణోఽపరమార్థభూతమాయాదర్శనం తద్వత్తా చావిద్యామన్తరేణ నోపపద్యతే.

జీవాజ్ఞానవాది- అవిద్య విపరీతజ్ఞానమును కల్గించునది. మాయయో మిథ్యాభూతమును బ్రహ్మవ్యతిరిక్తమునగు దానిని, మిథ్యాభూతముగ నుండునట్టి అకారముతో చూపించునది. ఇది బ్రహ్మమునకు విపరీతజ్ఞానమును కల్గించునదికాదు. కావున ఇది అవిద్యకాదు.

బ్రహ్మాజ్ఞానవాది- అట్లనరాదు. చంద్రుడొక్కడేయైనను ఇద్దరనెడి జ్ఞానమును కల్గించునది అవిద్యయే గదా! బ్రహ్మము తనకంటె వేరైనదానిని మిధ్యగానెఱుగుచో, దానికి మోహమును కల్గజేయదు. ఉదా- లోకమున పిచ్చివాడెవ్వడును మిథ్యాభూతములనుగా తానెరిగినవానికి మోహమును కల్గించుచున్నట్లు కనిపించుటలేదు.

జీవాజ్ఞానవాది- అసత్యమును చెడ్డదియునగు జ్ఞానమును కల్గించునది అవిద్య. మాయయో, బ్రహ్మమునకట్టి చెడ్డదగు జ్ఞానమును కలిగించునదిగాదు. కావున మాయ అవిద్యకాదగదు.

బ్రహ్మాజ్ఞానవాది- ద్విచంద్రజ్ఞానము దుఃఖమును కలిగించదు. కావున అది చెడ్డకాదు. ఐనను దానిని కల్గించునది అవిద్యయే. దానిని పోగొట్ట యత్నించవలయును. మాయ చెడ్డజ్ఞానమును కల్గించకున్నచో నది పోగొట్టతగినదికాదు. అందుచే నది నిత్యమును బ్రహ్మస్వరూపమును ఆశ్రయించి యుండునదియు నగును.

జీవాజ్ఞానవాది- ఐనచో దోషమేమి?

బ్రహ్మాజ్ఞానవాది- భేదము తెలియవచ్చుటయే దోషము. 'యత్ర హి ద్వైతమివ భవతి' అనియు, 'యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్తత్కేన కం పశ్యేత్' అనియు నిట్లు అద్వైతమును (బ్రహ్మమే సత్యమని) బోధించు శ్రుతులు విరోధించును.

జీవాజ్ఞానవాది- ఈ అద్వైతశ్రుతులు పరమార్థవస్తువును గూర్చినవి. మాయయో అసత్యము, కావున విరోధములేదు.

బ్రహ్మాజ్ఞానవాది- మిక్కిలి ఆనందమే స్వరూపమగు బ్రహ్మము అసత్యమగు మాయను తెల్సుకొనుటయు, దానిని కల్గియుండుటయు, ఈరెండును అవిద్యలేక సంభవింపవు.

కిఞ్చ, అపరమార్థభూతయా నిత్యయా మాయయా కిం ప్రయోజనం బ్రహ్మణః? జీవమోహనమితి చేత్, అపురుషార్థేన మోహనేన కిం ప్రయోజనమ్? క్రీడేతి చేత్, అపరిచ్ఛిన్నానందస్య కిం క్రీడయా? పరిపూర్ణభోగానామేవ క్రీడా పురుషార్థత్వేన లోకే దృష్టేతి చేత్, నైవమిహ ఉపపద్యతే. న హ్యపరమార్థభూతైః క్రీడోపకరణైరపరమార్థతయా ప్రతిభాసమానైః నిష్పన్నయా అపరమార్థభూతయా క్రీడయాऽపరమార్థభూతేన చ తత్ప్రతిభాసేనానున్మత్తానాం క్రీడారసో నిష్పద్యతే. మాయాశ్రయతయాభిమతబ్రహ్మవ్యతిరేకేణావిద్యాశ్రయస్య జీవస్య కల్పనాసంభవశ్చ పూర్వవదేవ ద్రష్టవ్యః. అతో బ్రహ్మైవానాద్యవిద్యాశబలం స్వగతనానాత్వం పశ్యతీత్యద్వితీయత్వం బ్రహ్మణోऽభ్యుపయద్భిరభ్యుపేత్యమ్.

మరియు అసత్యమును అనిత్యమునునగు మాయవలన బ్రహ్మమునకేమి ప్రయోజనము?

జీవాజ్ఞానవాది- జీవులను మోహింపజేయుటయే ప్రయోజనము.

బ్రహ్మాజ్ఞానవాది- ఇట్టి అసత్యమగు మోహమును కలిగించుటచే ప్రయోజనమేమి?

జీవాజ్ఞానవాది- క్రీడయే ప్రయోజనము.

బ్రహ్మాజ్ఞానవాది- మిక్కిలి ఆనందముగల బ్రహ్మమునకట్టి క్రీడలతో ప్రయోజనమేమి?

జీవాజ్ఞానవాది- పరిపూర్ణభోగముకలవారియందును క్రీడ పురుషార్థముగానున్నదే?

బ్రహ్మాజ్ఞానవాది- ప్రకృతమట్టిదిగాదు. అసత్యములను అసత్యములుగానున్నవియునగు క్రీడోపకరణములచే కలుగు క్రీడవలనగాని అది అపరమార్థమని తెలియుటచేగాని ఉన్మత్తునికిని క్రీడారసము కలుగదు. మరియు మాయకాశ్రయమగు బ్రహ్మముగా మీరంగీకరించినవానికంటే వేరుగ అవిద్యాశ్రయుడగు జీవుడొకడు కలడనెడి కల్పనయు అసంభవము. కావున బ్రహ్మము (రెండవదిలేనిది) అద్వితీయమని వాదించెడిమీరును, బ్రహ్మమే అవిద్యచే ఆవరింపబడి తనలో అనేకభేదములను తెలుసుకొనుచున్నదని అంగీకరింపవలెను.

యత్తు బన్ధమోక్షవ్యవస్థా నోపపద్యత ఇతి, న తత్ బ్రహ్మాజ్ఞానవాదినశ్చోద్యమ్; ఏకస్యైవ బ్రహ్మణోऽజ్ఞస్య స్వాజ్ఞానవివృత్త్యా మోక్ష్యమాణత్వాద్బద్ధముక్తాదివ్యవస్థాయా ఏవాభావాత్; వ్యవహ్రియమాణాయాశ్చ బద్ధముక్తశిష్యాచార్యాది వ్యవస్థాయాః కాల్పనికత్వాత్, స్వప్నదర్శిన ఇవ చైకస్యైవావిద్యయా సర్వకల్పనోపపత్తేః. స్వప్నదృశా హ్యేకేన దృష్టాశ్శిష్యాచార్యాదయః తదవిద్యాకల్పితా ఏవ. అత ఏవ బహ్వవిద్యాకల్పనమపి న యుక్తిమత్. పారమార్థికీ బన్ధమోక్షవ్యవస్థా స్వపరవ్యవస్థా చ జీవాజ్ఞానవాదినాపి నాభ్యుపేయతే. అపారమార్థికీ త్వేకస్యైవ అవిద్యయోపపద్యతే.

అట్లగుచో, బద్ధముక్తవ్యవస్థ లేకపోవుననెదరేమో? బ్రహ్మాజ్ఞానవాదమున (బ్రహ్మకు అజ్ఞానము కలదనుపక్షమున) ఆ విషయమునుగూర్చి ఆక్షేపింపనక్కరలేదు. లోకమున బద్ధముక్తశిష్యాచార్య వ్యవహారములు కల్పితములే. స్వప్నమున కన్పించెడి సర్వమును అవిద్యాకల్పితములేగావున ప్రతి జీవునికి అవిద్యకలదనియు, అందుచే అవిద్యలు అనేకములనియు నిట్లు కల్పించుట అయుక్తము.

బద్ధముక్తవ్యవస్థగాని తాను ఇతరుడనెడి వ్యవస్థగాని నిజమని జీవాజ్ఞానవాదులును అంగీకరింపరు. ఈవ్యవస్థ అసత్యము. కావున నది ఒక్కని అవిద్యచేతనే కల్పింపబడును.

ప్రయోగశ్చ- బన్ధమోక్షవ్యవస్థా స్వపరవ్యవస్థాశ్చ స్వావిద్యాకల్పితాః, అపారమార్థికత్వాత్, స్వప్నదృష్టవ్యవస్థావదితి; శరీరాన్తరాణ్యపి మయైవాత్మవన్తి, శరీరత్వాత్, ఏతచ్ఛరీరవత్; శరీరాన్తరాణ్యపి మదవిద్యాకల్పితాని, శరీరత్వాత్, కార్యత్వాత్, జడత్వాత్, కల్పితత్వాద్వా, ఏతచ్ఛరీరవత్. వివాదాధ్యాసితం చేతనజాతమహమేవ, చేతనత్వాత్, యదనహమ్ తదచేతనం దృష్టమ్; యథా ఘటః. అతస్స్వపరవిభాగో బద్ధముక్తశిష్యాచార్యాది వ్యవస్థాశ్చైకస్యావిద్యాకల్పితాః.

అట్లే న్యాయప్రయోగములును కలవు.

స్వప్నావస్థ అసత్యమైనట్లే బద్ధముక్తవ్యవస్థయు, తాను ఇతరుడనెడి వ్యవస్థయు తన అజ్ఞానముచేతనే కల్పింపబడినవి.

ఈ శరీమువలెనె అవియును శరీరములగుటవలన ఇతరశరీరములును 'నేనే' ఆత్మగా కలవి.

ఈ శరీమువలెనె అవియును శరీరములగుటవలనగాని, కార్యపదార్థములగుటవలనగాని, జడపదార్థములగుట వలనగాని లేక కల్పింపబడినవగుటవలనగాని ఇతరశరీరములును ఆ అవిద్య చేతనే కల్పింపబడినవి.

'నేను' చేతనమగుటవలన ఏది 'నేను' కాదో అది అచేతనముగా కన్పడుచున్నది ఘటమువలె. కావున వివాదవిషయమగు చేతనపదార్థసమూహమంతయును 'నేనే'. కావున పైవిభిన్నావస్థలు అన్నియును ఒక్కని అవిద్యచేతనే కల్పింపబడుచున్నవి.

ద్వైతవాదినాఽపి బద్ధముక్తవ్యవస్థాదురుపపాదా; అతీతానాం కల్పానామానన్త్యాదేకైకస్మిన్కల్పే ఏకైకముక్తావపి సర్వేషాం మోక్షసంభవాదముక్తానుపపత్తేః. అనన్తత్వాదాత్మనామముక్తాశ్చ సన్తీతి చేత్, కిమిదమనన్తత్వమ్? అసఙ్ఖ్యేయత్వమితి చేన్న, భూయస్త్వాదల్పజ్ఞైరసఙ్ఖ్యేయత్వేఽపి ఈశ్వరస్య సర్వజ్ఞస్య సఙ్ఖ్యేయా ఏవ. తస్యాప్యశక్యత్వే సర్వజ్ఞత్వం న స్యాత్. ఆత్మనాం నిస్సఙ్ఖ్యత్వాదీశ్వరస్యావిద్యమానసఙ్ఖ్యావేదనాభావో నాసార్వజ్ఞ్యమావహతీతి చేత్, భిన్నత్వే సఙ్ఖ్యావిధురత్వం నోపపద్యతే. ఆత్మానః సఙ్ఖ్యావన్తః, భిన్నత్వాత్, మాషసర్షపఘటపటాదివత్. భిన్నత్వే చాత్మనాం ఘటాదివజ్జడత్వమనాత్మత్వం క్షయిత్వం చ ప్రసజ్యతే, బ్రహ్మణశ్చానన్తత్వం న స్యాత్. అనన్తత్వం నామ పరిచ్ఛేదరహితత్వమ్. భేదవాదే చ వస్త్వన్తరాద్విలక్షణత్వేన బ్రహ్మణో వస్తుతః పరిచ్ఛేదరహితత్వం న శక్యతే వక్తుమ్. వస్త్వన్తరభావ ఏవ హి వస్తుతః పరిచ్ఛేదః. వస్తుతః పరిచ్ఛిన్నస్య దేశతః కాలతశ్చాపరిచ్ఛిన్నత్వం చ న యుజ్యతే. వస్త్వన్తరాద్విలక్షణత్వేన వస్తుతః పరిచ్ఛిన్నా ఏవ ఘటాదయో దేశతః కాలతశ్చ పరిచ్ఛిన్నా హి దృష్టాః. తథా సర్వే చేతనాః బ్రహ్మ చ వస్తుతః పరిచ్ఛిన్నాః దేశకాలాభ్యామపి పరిచ్ఛిద్యన్తే. ఏవఞ్చ 'సత్యం జ్ఞానమనన్త' మిత్యాదిభిః సర్వప్రకారపరిచ్ఛేదరహితత్వం వదద్భిర్విరోధః. ఉత్పత్తివినాశాదయశ్చ జీవానాం బ్రహ్మణశ్చ ప్రసజ్యేరన్. కాలపరిచ్ఛేద ఏవ హ్యుత్పత్తివినాశభాగిత్వమ్. అత ఏకస్యైవాపరిచ్ఛిన్నస్య బ్రహ్మణోఽవిద్యావిజృమ్భితం బ్రహ్మాదిస్తమ్బపర్యన్తం కృత్స్నం జగత్. సుఖదుఃఖప్రతిపన్థావవ్యవస్థాదయోఽపి స్వాప్నవ్యవస్థావదవిద్యా స్వాభావ్యాదుపపద్యన్తే. తస్మాదేకమేవ నిత్యముక్త స్వప్రకాశస్వభావమనాద్యవిద్యావశాజ్జగదాకారేణ వివర్తత ఇతి పరమార్థతో బ్రహ్మవ్యతిరిక్తాభావాత్ తదనన్యత్వం జగత ఇతి.

ఆత్మలు భిన్నములని వాదించునట్టి వైశేషికాదులమతమునను, బద్ధముక్తావస్థల ప్రతిపాదించుట దుర్లభము. గడచిన అనంతకల్పములలో ఒక్కొక్క కల్పమున నొక్కొక్క జీవుడు ముక్తుడైనను నిప్పటికందరును ముక్తులై బద్ధుడొక్కడును మిగిలియుండడు.

వైశేషికుడు- ఆత్మలు అనంతములుగాన ముక్తినొందనివారును ఉందురు.

బ్రహ్మజ్ఞానవాది- అనంతములనగానేమి?

వైశేషికుడు- లెక్కింపలేనంతటివారు.

బ్రహ్మజ్ఞానవాది- అజ్ఞులమగు మనకు లెక్కలేనన్ని ఆత్మలను లెక్కింపరాకున్నను సర్వజ్ఞుడగు సర్వేశ్వరునకు అశక్యముగాదే? శక్యముకాదన్నచో సర్వేశ్వరుడు సర్వజ్ఞుడుకాదనవచ్చునే

వైశేషికుడు-ఆత్మలు అనంతములగుటచే అనంతములగువానిని తెలియలేనంతమాత్రమున సర్వేశ్వరుని సర్వజ్ఞతకు భంగములేదు.

బ్రహ్మజ్ఞానవాది- ఆత్మలు వేరువేరగుటచే నవి లెక్కలేనివగుట యసంభవము. మినప ఆవగింజలవలెను ఘటవస్త్రాదులవలెను ఆత్మలు వేరువేరగుటచే లెక్కింప తగినవే.

అట్లు ఆత్మలు వేరువేరు స్వరూపములగుచో నవి ఘటాదులవలెనే జడములనియు, ఆత్మలుకావనియు నాశహేతువులనియు నేర్పడును. మరియు బ్రహ్మము అనంతము కాకపోవును. అనంతమనగా పరిచ్ఛేదములేనిది. బ్రహ్మము భిన్నమని వాదించుచో నది వేరొకవస్తువునకన్న విలక్షణమైనదగును. కావున బ్రహ్మము వస్తుపరిచ్ఛేదము లేనిదని చెప్పరాదు. వేఱొకవస్తువున్నేకదా వస్తుపరిచ్ఛేదమనబడును. ఏపదార్థమైనను వస్తుపరిచ్ఛేదముగలదియగుచో, అది దేశకాల పరిచ్ఛేదములున్ను కలదియేయగును. వేరొకవస్తువునకన్న విలక్షణమనుటచే వస్తుపరిచ్ఛేదము ఏర్పడి, ఘటపటాదులవలె దేశకాలపరిచ్ఛేదములనున్ను కలవిగనే ఉన్నవి. అట్లే సకలజీవులును బ్రహ్మమున్ను వస్తుపరిచ్ఛేదముగలవిగాననవి దేశకాలపరిచ్ఛేదములునున్ను కలవే. ఇందుచే బ్రహ్మము ఎట్టి పరిచ్ఛేదమునులేనిదని ప్రతిపాదించెడి 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' మొదలగు శ్రుతులతో విరోధించును. జీవులును బ్రహ్మమును జన్మనాశములు గలవనియు ప్రాప్తించును. జన్మనాశములను పొందుటకు కాలపరిచ్ఛేదమేకదా కారణము.

కావున చతుర్ముఖబ్రహ్మాదిపిపీలికాంతము ఈప్రపంచమెల్ల బ్రహ్మముయొక్క అవిద్యచే కల్పింపబడినది. స్వప్నదృష్టపదార్థములవలెనే అవిద్యాస్వభావములైన సుఖదుఃఖానుభవవ్యవస్థయు సంభవము. కావున ఒక్కటియేయగు నిత్యముక్తస్వయంప్రకాశస్వభావమగు బ్రహ్మమే అవిద్యావశమున జగదాకారముగ భ్రమింపబడుచున్నది. వాస్తవమునకు బ్రహ్మముకంటె వేరైనదేదియును లేదుగాన జగత్తును బ్రహ్మముకంటె వేరుకాదనుట యుక్తమే.

అత్రోచ్యతే- నిర్విశేషస్వప్రకాశమాత్రం బ్రహ్మనాద్యవిద్యాతిరోహితస్వస్వరూపం స్వగతనానాత్వం పశ్యతీత్యేతత్ ప్రకాశస్వరూపస్య నిరంశస్య ప్రకాశనివృత్తిరూపతిరోధానే స్వరూపనాశప్రసక్తేన తిరోధానాసంభవాదిభ్యః సకలప్రమాణవిరుద్ధం స్వవచనవిరుద్ధం చేతి పూర్వమేవోక్తమ్. యత్పునరుక్తం కారణవ్యతిరిక్తం కార్యం యుక్తిబాధితత్వేన శుక్తికారజతాదివద్భ్రమ ఇతి, తదయుక్తమ్; యుక్తేరభావాత్. యత్త్వనువర్తమానస్య కారణమాత్రస్య సత్యత్వమ్, వ్యావర్తమానానాం ఘటశరావాదికార్యాణా మసత్యత్వమితి, తదప్యన్యత్ర దృష్టస్యాన్యత్ర వ్యావర్తమానతా న బాధికేత్యాదిభిః పూర్వమేవ పరిహృతమ్. యచ్చ ఉపలభ్యమానత్వవినాశిత్వాభ్యాం సదసదనిర్వచనీయత్వేన కార్యస్య మృషాత్వమితి, తదసత్; ఉపలబ్ధివినాశయోగో హి న మిథ్యాత్వం సాధయతి; కిం త్వనిత్యత్వమ్. యద్దేశకాలసంబన్ధితయా యదుపలబ్ధం, తద్దేశకాలసమ్బన్ధితయా బాధితత్వమేవ హి తస్య మిథ్యాత్వే హేతుః. దేశాన్తరకాలాన్తరసమ్బన్ధితయోపలబ్ధస్యాన్యదేశకాలసమ్బన్ధిత్వేన బాధితత్వం దేశాన్తరకాలాన్తరావ్యాప్తి మాత్రం సాధయతి; న తు మిథ్యాత్వమ్. ప్రతిప్రయోగశ్చ- ఘటాదికార్యం సత్యమ్, దేశకాలాదిప్రతిపన్నోపాధావబాధితత్వాత్, ఆత్మవత్.

అవ- బ్రహ్మజ్ఞానవాదులగు అద్వైతులు చేయునట్టి పైవాదమునకు వైశేషికులు చెప్పెడి సమాధానము.

వైశేషికుడు- భేదములేమియు లేనిదియు, స్వయంప్రకాశమాత్రమగు బ్రహ్మము అనాదియగు అవిద్యచే కప్పబడిన స్వరూపముగలదై తనయందు అనేకభేదములను తెలుసుకొనుచున్నది అనెడి అద్వైతవాదము సరికాదు. స్వయంప్రకాశమును విభాగములు లేనిదియునగు బ్రహ్మస్వరూపమునకు ప్రకాశనివృత్తిరూపమగు తిరోధానము కల్గుచో నది యట్టి స్వరూపనాశమేయని ప్రసక్తించును. కావున తిరోధానాదులు కల్గుట యసంభవము. అందుచే వారి వాదము ప్రమాణవిరుద్ధమనియు, స్వవచనవిరుద్ధమనియు పూర్వమే తెల్పబడెను.

కారణముకంటె వేరుగ కార్యముకలదనుట యుక్తులచే భాదింపబడునుగాన భ్రాంతిచే ముత్యపుచిప్ప వెండిగా తోచునట్లు అదియును భ్రాంతిమాత్రమేయని అద్వైతులు చేయువాదము అయుక్తము. అందుయుక్తియే

లేదుగనుక అనువర్తమానమగుటచే కారణము సత్యమనియు, వ్యావర్తమానములగుటచే ఘటశరావాది కార్యపదార్థములు అసత్యములనియు వారుచెప్పినయుక్తి తగినదికాదు. ఒక తావున కన్పడిన పదార్థము వేరొకతావున కన్పించని మాత్రమున బాధేమియులేదు. అందుచే వారు చెప్పిన యుక్తి మునుపే కాదనబడెను.

కార్యపదార్థము తెలియవచ్చువదియు నశించునదియు నగుటచే నది అనిర్వచనీయముగాన అసత్యమని అద్వైతులు వాదించుట సరికాదు. ఆకారణమున పదార్థము మిథ్యయనరాదు. అసత్యమన వచ్చును. ఏదేశకాలముల నేపదార్థము ఉన్నట్లు నిరూపింపబడినదో, ఆ దేశకాలముల నాపదార్థమే లేనిదిగా తెలియబడుచో నది మిధ్యయన బడును. ఏదైననొక ప్రదేశమున కాలమున ఉన్నట్లు తెలియబడినది, వేరొకదేశకాలముల లేనట్లు తెలియబడుచో నది వేరొక దేశకాలముల నుండునదికాదని మాత్రమే నిరూపింపబడునేగాని ఆ పదార్థమును మిధ్యయనరాదు. వారివాదముతో విరోధించు న్యాయప్రయోగమున్ను కలదు.

ఆత్మవలెనే, దేశకాలాదిరూపముగ నంగీకరింపబడిన ఉపాధియందు బాధింపబడకుండుటవలన ఘటాది కార్యపదార్థము సత్యము.

యచ్చోక్తం కారణస్వరూపాదవికృతాద్వికృతాచ్చ కార్యోత్పత్తిర్న సంభవతీతి, తదసత్; దేశకాలాదిసహకారి సమవహితాత్కారణాత్ కార్యోత్పత్తిసంభవాత్. తత్సమవధానం చ వికృతస్యావికృతస్య చ న సంభవతీతి యదుక్తమ్. తదయుక్తమ్; పూర్వమవికృతస్యైవ దేశకాలాదిసమవధానసంభవాత్. అవికృతత్వావిశేషాత్ పూర్వమపి దేశకాలాదిసమవధానం ప్రసజ్యేత ఇతి చేన్న, దేశకాలాదిసమవధానస్య కారణాన్తరాయత్తస్యైతదాయత్తత్వాభావాత్. అతో దేశకాలాదిసమవధానరూపవిశేషమాపన్నం కారణం కార్యముత్పాదయతీతి న కిఞ్చిదవహీనమ్. కారణస్య చ కార్యం ప్రత్యారమ్భకత్వమబాధితం దృశ్యమానం న కేనాపి ప్రకారేణాపహ్నోతుం శక్యతే.

ఏదైన నొకమార్పును పొందిన లేక పొందని కారణరూపమునుండి కార్యపదార్థము కల్గుట అసంభవమనెడి అద్వైతవాదము తగినదిగాదు. అందులకు తగిన దేశకాలాదులతో సంబంధముగల కారణపదార్థమునుండి కార్యపదార్థము కల్గుట సంభవము.

మార్పును పొందిన, లేక పొందని దేనికైనను తగిన దేశకాలములతో సంబంధము కల్గుట అసంభవమనెడి అద్వైతవాదన అయుక్తము. పూర్వము మార్పును పొందనిదానికేకదా తగిన దేశకాలాదులతో సంబంధము సంభవము.

బ్రహ్మజ్ఞానవాది- అంతకుముందున్ను నది మార్పునుపొందని దగుట సమానమేగాననప్పుడును దానికి ఆ దేశకాలాదులతో సంబంధము ప్రసక్తించునే?

వైశేషికుడు-అట్లనరాదు. ఏలనన అట్టి దేశకాలాదులతో సంబంధము వేరొక కారణమునకు అధీనమైనది. కావున నది దీనికధీనమైనదికాదు. కావున అందుకు తగిన దేశకాలాదులతో సంబంధముపొందిన కారణపదార్థము కార్యపదార్థమును కల్గించుచున్నది. అందు దోషమేమియును లేదు. కారణము కార్యపదార్థమును కల్గించువిషయమై యెట్టి బాధయును లేదు. అది యట్లు కన్పించుటచే దానినెట్లైనను నిరోధించుట అశక్యము.

యత్తు హేమాదిమాత్రస్య రుచకాదికార్యస్యైతదాశ్రయస్య వా హేమాదేరారమ్భకత్వం న సంభవతీతి, తదయుక్తమ్; హేమాదిమాత్రస్యైవ యథోక్తపరికరయుక్తస్యారమ్భకత్వసంభవాత్. న చారమ్భకహేమవ్యతిరిక్తం కార్యం న దృశ్యత ఇతి వక్తుం శక్యమ్, హేమాతిరిక్తస్య స్వస్తికస్య దర్శనాత్; బుద్ధిశబ్దాన్తరాదిభిః వస్త్వన్తరస్య సాధితత్వాచ్చ. న చాయం శుక్తికారజతాదివద్భ్రమః, ఉత్పత్తివినాశయోరన్తరాల ఉపలభ్యమానస్య తద్దేశకాలసమ్బన్ధితయా బాధాదర్శనాత్. న చాస్య ఉపలబ్ధేర్బాధికా కాచిదపి యుక్తిర్దృశ్యతే. ప్రాగనుపలబ్ధస్వస్తికోపలబ్ధివేలాయామపి హేమప్రత్యభిజ్ఞా స్వస్తికాశ్రయతయా హేమ్నోఽస్యానువృత్తేరవిరుద్ధా.

కేవల స్వర్ణముగాని ఆభరణరూపస్వర్ణముగాని ఆభరణాదులకు ఆశ్రయభూతమగు స్వర్ణముగాని, కార్యపదార్థమును గల్గించుట యసంభవమనెడి అద్వైతులవాదము సరికాదు. స్వర్ణముమాత్రమే అవసరమగు (సాధనము) ఉపకరణములతో కూడినదై కార్యపదార్థమును కల్గించుట యసంభవము. కార్యపదార్థమును కల్గించు స్వర్ణమునకంటె వేరుగ కార్యమనబడున దొకటియు లేదని చెప్పరాదు. ఏలననగా స్వర్ణముకంటె వేరుగ స్వస్తికమనెడి దొకటి కన్పడు చున్నదికదా. ఇది స్వస్తికమనెడి జ్ఞానమును పేరును ఇది స్వర్ణమనెడి జ్ఞానము కంటెను పేరు కంటెను వేరైనదగుటచే స్వర్ణరూపకారణపదార్థమునకంటెను స్వస్తికరూపమగు కార్యపదార్థము వేరైనదిగ నిరూపింపబడుచున్నది.

భ్రాంతివశమున ముత్యపుచిప్ప రజితముగ తోచినప్పుడు, రజతమనెడి జ్ఞానము పేర్లవలె స్వస్తికమనెడి జ్ఞానము పేరు భ్రాంతిమాత్రములని చెప్పతగదు. ఉత్పత్తినుండి నాశమువరకునుండు మధ్యకాలమున ఆ కార్యపదార్థమునకు, అదియుండు దేశకాలములందు ఎట్టి బాధయును లేదు. ఈ కార్యపదార్థము తెలియకుండునట్లుచేయు యుక్తి యేదియును కన్పించదు. ఇంతకుముందు తెలియరాని స్వస్తికము తెలియుసమయమున ఆ స్వస్తికమున కాశ్రయముగ స్వర్ణము అనువర్తించుచున్నదిగాన, స్వస్థికము విషయమై 'స్వర్ణము' అనెడి ప్రత్యభిజ్ఞ కల్గగవచ్చును. కావున విరోధములేదు.

శ్రుతిభిస్తు ప్రపఞ్చమిథ్యాత్వసాధనం పూర్వమేవ నిరస్తమ్. యచ్చాన్యదత్ర ప్రత్యక్షావిరోధాది ప్రతివక్తవ్యం- తదపి సర్వం పూర్వమేవ సూక్తమ్.

యచ్చోక్తమేకేనాత్మనా సర్వాణి శరీరాణ్యాత్మవన్తీతి, తదసత్; ఏకస్యైవ సర్వశరీరప్రయుక్తసుఖదుఃఖప్రతిసన్ధానప్రసఙ్గాత్. సౌభరిప్రభృతిషు హ్యాత్మైకత్వేనానేకశరీరప్రయుక్తసుఖాదిప్రతిసన్ధానమేకస్య దృశ్యతే. న చాహమర్థస్య జ్ఞాతృత్వాత్తద్భేదాత్ప్రతిసన్ధానాభావో నాత్మభేదాదితి వక్తుం శక్యమ్; ఆత్మా జ్ఞాతైవ, స చాహమర్థ ఏవ, అన్తఃకరణభూతస్త్వహఙ్కారో జడత్వాత్ కరణత్వాచ్చ శరీరేన్ద్రియాదివన్న జ్ఞాతేత్యుపపాదితత్వాత్. యచ్చ శరీరత్వజడత్వకార్యత్వకల్పితత్వైస్సర్వశరీరాణామేకస్యావిద్యా కల్పితత్వముక్తమ్, తదపి సర్వశరీరాణామవిద్యాకల్పితత్వస్యైవాభావాదయుక్తమ్. తదభావశ్చాబాధితస్య సత్యత్వోపపాదానాత్. యచ్చ చేతనాదన్యస్య జడత్వదర్శనాత్సర్వచేతనానామనన్యత్వముక్తమ్, తదపి సుఖదుఃఖవ్యవస్థయా భేదోపపాదనాదేవ నిరస్తమ్.

ప్రపంచము మిథ్యయని శ్రుతులవలన తెలియవచ్చుచున్నదనుట ముందే కాదనబడినది. ప్రత్యక్షముతో విరోధించునదంతయును పూర్వమే నిరసింపబడెను.

అన్ని శరీరములందును ఆత్మయొక్కటేయనెడి అద్వైతవాదన తగినదిగాదు. అట్లగుచో ఒకే ఆత్మకు అన్ని శరీరములందును గల్గెడి సుఖదుఃఖానుభవములు అన్ని శరీరములందును కలుగవలెను. సౌబరిమహర్షి విషయమున ఆత్మయొక్కటియేయైనందున ధరించిన అనేక (50) శరీరములందలి సుఖానుభవము ఆత్మకుకలిగినట్లు తెలియుచుంటిమి.

అహంకారమే తెల్సుకొనునదగుటచే, అది ప్రతిశరీరమునను వేర్వేరగుటచే అనేకశరీరములందు కల్గు ఆత్మలు వేర్వేరగుటనుబట్టి కాదందువా? అట్లగుట అశక్యము. ఎందులకనగా, ఆత్మ జ్ఞాతయై (తెలిసికొనునదియై) 'నేను' అనువ్యవహారముకలది. అంతఃకరణభూతమగు అహంకారమన్ననో, జడపదార్థమగుటవలనను, సాధనభూతమైనదగుటవలనను, శరీరేంద్రియాదులవలె నది తెలియబడునది కాదని ప్రతిపాదింపబడెనుగదా!

శరీరములు జడములు, కార్యభూతములు కల్పితములు ఐనందున, సర్వశరీరములును ఒక్కని అవిద్యచే కల్పింపబడినవనెడి అద్వైతులవాదము యుక్తముకాదు. ఏలననగా, సర్వశరీరములును అవిద్యాకల్పితములగుటయే లేదు. ఏది బాధింపబడదో అది సత్యమనియేగదా ప్రతిపాదింపబడెను. ఇదియే అందులకు హేతువు.

చేతనపదార్థమునకంటె వేరైనదంతయు జడమగుటచే సకలచేతనపదార్థములును పరస్పరము వేరువేరుకాదగవనెడి అద్వైతవాదము యుక్తముగాదు. ఏలనన, ఒకడు సుఖిగాను వేరొకడు దుఃఖిగాను నుండుటనుబట్టి చేతనులకు పరస్పరము భేదము కలదని తెలియుచుండుటచే పైవాదము నిరసింపబడుచున్నది.

యత్తు మర్త్యైవాత్మవన్తి మదవిద్యాకల్పితాన్యహమేవ సర్వం చేతనజాతమిత్యహమర్థస్యైక్యముపపాదితమ్, తదజ్ఞాత స్వసిద్ధాన్తస్య భ్రాన్తిజల్పితమ్; అహం త్వమాద్యర్థవిలక్షణం చిన్మాత్రం హ్యాత్మా త్వన్మతే.

అన్ని పదార్థములందును 'నేను' అనబడునది ఒక్కటియే కలదు. దానినే అన్ని శరీరములును ఆత్మగాకలవి. అట్టి 'నేను' యొక్క అవిద్యచేతనే పదార్థములన్నియును కల్పింపబడినవి. ఈ చేతనజాతమంతయును నేనేయని నీవు ప్రతిపాదించెడిది యుక్తముగాదు. ఏలననగా, నీవు నీసిద్ధాంతమును బాగుగానెరుగక భ్రాంతివశమునవట్లు ప్రగల్భములాడుచుంటివింతియే. ఎట్లనగా, నేను నీవు అనెడివానికంటె విలక్షణమై జ్ఞానమాత్రమగునది ఆత్మయనిగదా మీమతస్థులు తలచుచున్నారు.

కిఞ్చ-నిర్విశేషచిన్మాత్రాతిరేకి సర్వం మిథ్యేతి వదతో మోక్షార్థశ్రవణాదిప్రయత్నో నిష్ఫలః; అవిద్యాకార్యత్వాత్, శుక్తికారజతాదిషు రజతాద్యుపాదానాదిప్రయత్నవత్ మోక్షార్థప్రయత్నో వ్యర్థః, కల్పితాచార్యాయత్తజ్ఞానకార్యత్వాత్, శుకప్రహ్లాద వామదేవాదిప్రయత్నవత్. తత్త్వమస్యాదివాక్యజన్యజ్ఞానం న బన్ధనివర్తకమ్, అవిద్యాకల్పితవాక్యజన్యత్వాత్, స్వయమవిద్యాత్మక త్వాత్, అవిద్యాకల్పితజ్ఞాత్రాశ్రయత్వాత్, కల్పితాచార్యాయత్తశ్రవణజన్యత్వాద్వా, స్వాప్నబన్ధనివర్తన వాక్యజన్యజ్ఞానవత్. కించ. నిర్విశేషచిన్మాత్రం బ్రహ్మ మిథ్యా, అవిద్యాకార్యజ్ఞానగమ్యత్వాత్, అవిద్యాకల్పితజ్ఞాత్రాశ్రయజ్ఞానగమ్యత్వాత్, అవిద్యాత్మకజ్ఞాన గమ్యత్వాద్వా, యదేవం తత్తథా, యథా స్వాప్నగన్ధర్వనగరాదిః.

మరియు నిర్విశేషచిన్మాత్రబ్రహ్మముకంటె వేరైనదంతయును మిథ్యయనెడి మీమతమున మోక్షము లభించుటకై చేసెడిప్రయత్నము వ్యర్థమగును. దీనినిగూర్చిన న్యాయ ప్రయోగములు:-

ప్రతిజ్ఞ:-మోక్షము లభించుటకై శాస్త్రార్థమును వినెడి ప్రయత్నము వ్యర్థము.

హేతువు:-అదియును అవిద్యవలన గలుగునది కావున.

ఉదా:-భ్రాంతివశమున ముత్యపుచిప్ప రజతముగతోచుటయే, ఆ రజతమును తీసుకొనుటకు ప్రయత్నమువలెనే.

ప్రతిజ్ఞ:-మోక్షలాభమునకునగు యత్నము వ్యర్థము.

హేతువు:- కల్పితమగు ఆచార్యుని అధీనమందలి జ్ఞానముచే కలుగునదియగుటచే,

ఉదా:- శుక, ప్రహ్లాద, వామదేవాదుల ప్రయత్నమువలెనే.

ప్రతిజ్ఞ:-'తత్త్వమసి' మొదలగు వాక్యములవలన కలుగు జ్ఞానము సంసారబంధమును పోగొట్టునదికాదు.

హేతువు:-అవిద్యామూలముగ కల్పింపబడిన వాక్యములనుండి కలుగునదగుటచేతను, అది స్వయముగ నవిద్యాస్వరూపమగుటచేతను అవిద్యామూలముగ కల్పింపబడిన జ్ఞాతను (తెలుసుకొనువానిని) ఆశ్రయించియుండు నదగుటచేతను, కల్పింపబడిన ఆచార్యాధీనమగు శాస్త్రార్థశ్రవణమువలన కలుగువదగుటచేతను.

ఉదా:- స్వప్నమునందు వినబడిన 'నీబంధము నివర్తించినది' అనెడి వాక్యమువలన కలుగు జ్ఞానమువలె. మరియు

ప్రతిజ్ఞ:- నిర్విశేషచిన్మాత్రమగు బ్రహ్మము మిథ్య.

హేతువు:-అవిద్యచే కలుగు లేక అవిద్యాస్వరూపమగు జ్ఞానముద్వారా పొందదగుటచే, అవిద్యామూలముగ కల్పింపబడిన జ్ఞాతయందుండు జ్ఞానమువలన పొందదగినదగుట చేసిగాని ఏది యొట్టిదో, అదియట్టిదే, అనగా మిథ్యాభూతమైనదే.

ఉదా:-స్వప్నమున గనిపించు గంధర్వనగరము మొదలగువానివలెనే.

న చ నిర్విశేషచిన్మాత్రం బ్రహ్మ స్వయం ప్రకాశతే, యేన న ప్రమాణాన్తరమపేక్షతే. యత్త్వాత్మసాక్షికం స్వయంప్రకాశజ్ఞానం దృశ్యతే, తత్తు జ్ఞేయవిశేషసిద్ధిరూపం జ్ఞాతృగతమేవ దృశ్యతే ఇతి పూర్వమేవోక్తమ్. యాని చ తస్య నిర్విశేషత్వసాధకాని యౌక్తికాని జ్ఞానాన్యుపన్యస్తాని, తాని చావస్తరోక్తైరవిద్యాకార్యత్వాదిత్యాదిభిరనుమానైర్నిరస్తాని. న చ నిర్విశేషస్య చిన్మాత్రస్యాజ్ఞానసాక్షిత్వమహఙ్కారాదిజగద్భ్రమశ్చోపపద్యతే. సాక్షిత్వభ్రమాదయోఽపి హి జ్ఞాతృవిశేషగతా దృష్టాః న జ్ఞప్తిమాత్రగతాః. న చ తస్య ప్రకాశత్వం స్వాయత్తప్రకాశతా వా సిధ్యతి. ప్రకాశో హి కస్యచిత్పురుషస్య కఞ్చనార్థవిశేషం ప్రతి సిద్ధిరూపో దృశ్యతే. తత ఏవ హి తస్య స్వయం ప్రకాశతోపపాద్యతే భవద్భిరపి. న చాతాదృశస్య నిర్విశేషస్య ప్రకాశతా సంభవతి.

నిర్విశేషచిన్మాత్రమగు బ్రహ్మము తనను ప్రకాశింపజేయుటకై వేరొకప్రమాణమునుకోరక, తనకుతానే ప్రకాశించునదని మీరుచెప్పినది యుక్తముగాదు. ఏది ఆత్మసాక్షికమును (తనస్థితిని తానే నిశ్చయించునదియును) స్వయంప్రకాశజ్ఞానమునగునో అది తెలియదగిన పదార్థమును గూర్చిన ప్రకాశరూపముగాను, జ్ఞాతయందే యుండునదిగాను కనృట్టుచున్నదని యింతకుముందే చెప్పబడెనుగదా. బ్రహ్మము నిర్విశేషచిన్మాత్రమని నిరూపించుటకై ఏయుక్తులను మీరుతెల్పుచుండిరో, అవన్నియును నవిద్యచే కల్గినవి. కావున అనుమానములచే నిరసింపబడెను.

నిర్విశేషము చిన్మాత్రమగు బ్రహ్మము అజ్ఞానవిషయమై సాక్షియగుటయు, దానికి అహంకారరూపమగు జగత్తనెడి భ్రమగల్గుటయు అసంభవములు. సాక్షిత్వము, భ్రమము మొదలగునవి జ్ఞాతయందుండునవేగాని జ్ఞానమాత్రమున నుండునవిగాదు. అట్టి వస్తువు ప్రకాశమగుటగాని లేక తనకధీనమైన ప్రకాశము కలదియగుట కాని సంభవించదు. ఎందులకనగా, ఒక పురుషునికి ఒక పదార్థమునుగూర్చిన తెలివి ప్రకాశమనబడుచున్నది. ఈహేతునుబట్టి అదిస్వయంప్రకాశమని మీరును చెప్పియుండిరి. అట్టిదిగాని నిర్విశేషవస్తువొకటి కలదన్నచో, దానికి ప్రకాశముండుట కుదురదు.

యః పునః స్వగోష్ఠీష్వపరమార్థాదపి పరమార్థకార్యం దృశ్యత ఇత్యుద్ఘోషః, సోఽపి తాని కార్యాణి సర్వాణి అబాధితకల్పాని వ్యావహారికసత్యాని వస్తుతస్త్వవిద్యాత్మకాన్యేవేతి స్వాభ్యుపగమాదేవ నిరస్తః. అస్మాభిరపి సర్వత్ర పరమార్థాదేవ కారణాత్సర్వకార్యోత్పత్తిముపపాదయద్భిః పూర్వమేవ నిరస్తః. న చ త్వదైషామనుమానానాం శ్రుతివిరోధో వక్తుం శక్యతే, శ్రుతేరప్యవిద్యాకార్యత్వేన అవిద్యాత్మకత్వేన చోక్తదృష్టాన్తేభ్యో విశేషాభావాత్.

అసత్యమగుదానినుండి సత్యమగు కార్యజాతము కలుగుచున్నదను ప్రసిద్ధి నీ సిద్ధాంతమున నున్నను ఆ కార్యపదార్థములన్నియును బాధింపబడనివనియు, వ్యావహారికసత్యములనియు వాస్తవమునకు అవిద్యా స్వరూపములనియు వీరు అంగీకరించుటచే మీవాదము త్రోసివేయబడినది. మరియు అన్నిచోట్లను సత్యమగు కారణమునుండియే సకలకార్యజాతమును కలుగుచున్నదని మేము ప్రతిపాదించుచున్నాము. అందుచేతను మీవాదము నిరసింపబడినది. మేముజూపిన అనుమాన ప్రమాణములు శ్రుతివిరుద్ధములనుట అశక్యము. శ్రుతియును అవిద్యవలన కల్గినదియు అవిద్యాస్వరూపమునుగదా! కావున పైదృష్టాంతములకును దీనికిని భేదమేదియునులేదు.

యత్తు బ్రహ్మణోఽపారమార్థికజ్ఞానగమ్యత్వేఽపి పశ్చాత్తనబాధాదర్శనాద్బ్రహ్మ సత్యమేవేతి, తదసత్; దుష్టకారణజన్య జ్ఞానగమ్యత్వే నిశ్చితే సతి పశ్చాత్తనబాధాదర్శనస్యాకిఞ్చిత్కరత్వాత్. యథా శూన్యమేవ తత్త్వమితి వాక్యజన్యజ్ఞానస్య పశ్చాత్తనబాధాదర్శనేఽపి దోషమూలత్వనిశ్చయాదేవ తదర్థస్యాసత్యత్వమ్.

బ్రహ్మము అసత్యజ్ఞానముచే పొందదగినదేయైనను, తరువాత దానికి బాధలేకుండుటచే బ్రహ్మసత్యమైనదే యని మీరువాదింతురేమో? అట్లనరాదు. దోషవిశిష్టమగుకారణముచే కల్గిన జ్ఞానముచే బ్రహ్మము పొందబడునదని నిశ్చయింపబడినచో తరువాత బాధలేకుండుటవలన ప్రయోజనమేమి? శూన్యమే తత్త్వమనెడి వాక్యముచే కల్గిన

జ్ఞానమునకు తరువాత బాధఏదియు కన్పించకున్నను, అట్టి జ్ఞానము దోషమూలమని నిశ్చయింపబడుటచే, దానిచే తెల్పబడునదియు అసత్యమగుచున్నది.

కిం చ 'నేహ నానాస్తి కించన', 'విజ్ఞానమానన్దం బ్రహ్మే'తి విజ్ఞానమాత్రాతిరిక్తస్య కృత్స్నస్య వస్తుజాతస్య నిషేధకత్వేన సర్వస్మాత్పరత్వాత్పశ్చాత్తనబాధాదర్శనముచ్యతే. శూన్యమేవ తత్త్వమితి తస్యావస్యభావం వదతస్తస్మాత్పరత్వేన పశ్చాత్తనబాధో దృశ్యతే. సర్వశూన్యత్వాతిరేకి నిషేధాసంభవాత్తస్యైవ పశ్చాత్తనబాధాదర్శనమ్. దోషమూలత్వం తు ప్రత్యక్షాదీనాం వేదాన్తజన్మనస్సర్వశూన్యజ్ఞానస్యాప్యవిశిష్టమ్.

'నేహ నానాస్తి కిఞ్చన' అనియు, 'విజ్ఞానమానందం బ్రహ్మ' అనియు నీ మొదలగు వేదశాస్త్రము విజ్ఞానమాత్రము కంటె వేరగు నీసమస్తవస్తుజాతమును నిషేధించుటచే నది సర్వమునకును తరువాతది కావున ఆపై దానికేదియును బాధలేనట్లు కన్పించుచున్నదని మీచే చెప్పబడెను. అట్టి జ్ఞానమాత్రమును లేదని చెప్పెడి శూన్యమే తత్త్వమనెడి వాక్యము, అట్టి వేదశాస్త్రముకంటె తర్వాతదిగాన నా వేదశాస్త్రమునకును తరువాత బాధ కన్పించుచున్నది. అయినచో 'సర్వమును శూన్యమే' అని చెప్పిన తర్వాత అంతకంటె వేరొక నిషేధమేదియును కన్పించదుగాన నావాక్యము తరువాత బాధేదియును లేనిది. దోషమూలమగుటయనగా ప్రత్యక్షాది ప్రమాణములకును, ఉపనిషత్తులవలన కలుగునట్టి 'సర్వము శూన్యము' అనెడి జ్ఞానమునకును భేదములేదనుట.

అతస్సర్వం విజ్ఞానజాతం పారమార్థికజ్ఞాతృగతం, స్వయం చ పరమార్థభూతమర్థవిశేషసిద్ధిరూపమ్, తత్ర కించిత్ జ్ఞానం దోషమూలమ్, దోషశ్చ పరమార్థః, కించిచ్చ నిర్దోషపారమార్థికసామగ్రీజన్యమితి యావన్నాభ్యుపేయతే, న తావత్సత్యమిథ్యార్థ వ్యవస్థా లోకవ్యవహారశ్చ సేత్స్యతి. లోకవ్యవహారో హి పారమార్థికో భ్రాన్తిరూపశ్చ పారమార్థికజ్ఞాతృగతార్థవిశేషసిద్ధి రూపప్రకాశపూర్వకః. నిర్విశేషసన్మాత్రస్య తు పారమార్థికస్య అపారమార్థికస్య చ ప్రతిభాసాదేర్హేతుత్వాసంభవాల్లోకవ్యవహారో న సంభవతి.

కావున సర్వవిధవిజ్ఞానమును సత్యమగు జ్ఞాతయందున్నదియు, స్వయముగ సత్యమైనదియును. అదియొక పదార్థమును గూర్చిన తెలివి. దానిలో కొంతదోషమూలము, దోషమున్ను సత్యము, దానిలోమరికొంత దోషములేనిది, సత్యమగు సాధనములచే కలుగునదియును. ఇట్లు మీరెంతవరకు అంగీకరింపరో అంతవరకు 'ఇది సత్యము మిథ్య' అనెడి వ్యవస్థయు, లోకవ్యవహారమును సిద్ధింపవు. లోకవ్యవహారము సత్యమును భ్రాంతిరూపమును, అది సత్యమగు జ్ఞాతయందు, పదార్థముల గూర్చినదియు జ్ఞానస్వరూపమునగు ప్రకాశము కలదని సూచించునది. నిర్విశేషచిన్మాత్రమగు బ్రహ్మమో సత్యము, మిథ్య కాని ప్రకాశము మొదలగు వానికి హేతువగుట అసంభవము. కావున లోకవ్యవహారము సంభవింపదు.

యచ్చ నిర్నిరధిష్ఠానభ్రమాసంభవాత్సర్వాధ్యాసాధిష్ఠానస్య సన్మాత్రస్య పారమార్థికత్వముక్తమ్; తదపి దోషదోషాశ్రయత్వ జ్ఞాతృత్వజ్ఞానానామపారమార్థ్యేఽపి భ్రమోపపత్తివదధిష్ఠానాపారమార్థ్యేఽపి భ్రమోపపత్తేర్నిరస్తమ్. అథాధిష్ఠానాపారమార్థ్యేఽపి న క్వచిద్భ్రమో దృష్ట ఇతి సన్మాత్రస్య పారమార్థికత్వమవశ్యాశ్రయణీయమితి మన్యసే, హన్త తర్హి దోషదోషాశ్రయత్వ జ్ఞాతృత్వ జ్ఞానానామపారమార్థ్యేఽపి న క్వచిద్భ్రమో దృష్ట ఇతి దర్శనానుగుణ్యేన తేషామపి పారమార్థ్యమవశ్యాశ్రయణీయమితి న కశ్చిద్విశేషోఽన్యత్ర తత్సంరమ్భాత్.

ఆధారమేదియులేక భ్రమకలుగదు. సకలభ్రమలకు ఆధారమగు సన్మాత్రమొక్కటి సత్యముగ నుండవలెనని మీరు చేయు వాదము తగినదికాదు. దోషమును దోషమునకాధారమును, జ్ఞాతయును జ్ఞానమును ఇవన్నియును నిజమునకు లేకపోయినను, భ్రమకలుగుట సంభవమని మీరు చెప్పుచుండిరికదా! అట్లే భ్రమకు ఆధారభూతమొక్కటి సత్యముగా లేకున్నను, భ్రమకలుగవచ్చును. కావున మీవాదము నిరసింపబడినది. ఆధారవస్తువు అసత్యమగుచో, ఎచ్చటను భ్రమ కలుగుచున్నట్లు కన్పించదు. కావున సన్మాత్రమొక్కటి సత్యమని అవశ్యము అంగీకరింపవలెనని తలచెదరేమో, అట్లగుచో దోషమును దోషమునకాధారమును, జ్ఞాతయును

జ్ఞానమును ఇవన్నియును అసత్యములగుచో భ్రమకలుగుచున్నట్లు కన్పించదు. మనకు కన్పించునట్లు దోషాదులు సత్యములేయని అవశ్యమంగీకరింపవలెను. కావున మీపట్టుదలమాత్రమేగాని విశేషమేదియును లేదు.

యత్తు భేదపక్షేఽవ్యతీతకల్పానామానన్త్యాత్సర్వేషామాత్మనాం ముక్తత్వేన బద్ధాసంభవాద్బద్ధముక్తవ్యవస్థా న సంభవతీతి, తదాత్మానన్త్యేన పరిహృతమ్. యత్త్వాత్మనాం భిన్నత్వే మాషసర్షపఘటపటాదివత్సఙ్ఖ్యావత్త్వమవర్జనీయమితి, తత్ర ఘటాదీనామప్య నన్తత్వాద్ఘ్రష్టాన్తస్సాధ్యవికలస్స్యాత్ దశ ఘటాస్సహస్రం మాషా ఇతి సఙ్ఖ్యావత్త్వం దృశ్యత ఇతి చేత్, సత్యమ్; తత్తు న ఘటాదిస్వరూపగతమ్, అపి తు దేశకాలాద్యుపాధిమద్ఘటాదిగతమ్. తాదృశం తు సఙ్ఖ్యావత్త్వమాత్మనామభ్యుపగచ్ఛామః. న చ తావతా సర్వముక్తిప్రసఙ్గః ఆత్మస్వరూపానన్త్యాత్.

ఆత్మలకు భిన్నత్వమంగీకరించుచో అనేక కల్పములు జరిగినవిగాన, మొదట సర్వాత్మలును ముక్తులైయే ఉండవలయును. కావున బద్ధుడొక్కడును లేకపోవలెను. అందుచే బద్ధుడు, ముక్తుడు అనెడి వ్యవస్థయు అసంభవమని మీరుచేయు వాదము తగినదికాదు. ఆత్మలు అనంతమగుటచే మీ వాదము త్రోసివేయబడుచున్నది.

ఆత్మలు వేరువేరగుచో మినప,ఆవగింజలు, ఘటవస్త్రాదులవలెనే నవియును సంఖ్యగలవగునను మీ వాదము తగినదికాదు. ఘటాదులు అసంఖ్యాకములు, కావున మీవాదన కుదరదు.

బ్రహ్మజ్ఞానవాది- కుండలు మినపగింజలు పది వేయి అని సంఖ్యగలవిగ నున్నవే?

వైశేషికుడు- నిజమే. ఆ సంఖ్య ఘటాదులస్వరూపమునుబట్టి యుండునదికాదు. అది ఈ దేశకాలముల ఇన్నిన్ని ఘటములు కలవని యిట్లు దేశకాలాద్యుపాధితో గూడినవగు ఘటపటాదులనుబట్టి కలిగినది. అట్టి సంఖ్య ఆత్మలకును కలదని మేమంగీకరించెదము. అంతమాత్రమున నందరును ముక్తులై యుండవలెనని ఏర్పడదు.

యత్త్వాత్మనాం భిన్నత్వే ఘటాదివజ్జడత్వానాత్మత్వక్షయిత్వప్రసఙ్గ ఇతి, తదయుక్తమ్; ఏకజాతీయానాం భేదస్య తజ్జాతీయానాం జాత్యన్తరీయత్వానాపాదకత్వాత్. న హి ఘటానాం భేదస్తేషాం పటత్వమాపాదయతి.

ఆత్మలు వేరువేరైనచో నవి ఘటపటాది పదార్థములవలెనే జడములనియును, ఆత్మలు కావనియును, నాశయుక్తములనియును ఏర్పడునెనెడి వాదము తగినదికాదు. ఏక జాతీయమగు పదార్థములలో నొకటి వేఱొక్కటికంటెను వేరగునేని, అంతమాత్రమున వేరు జాతిలో చేరినవి కావు. ఉదా:-ఒక ఘటము వేరొక ఘటము కంటె వేరగునేని, అట్టి వేరగుఘటము ఇతర జాతీయమగు పదార్థముకాదు.

యత్తు భిన్నత్వే వస్తుతః పరిచ్ఛేదాద్దేశకాలాభ్యామపి పరిచ్ఛేదో బ్రహ్మణః ప్రసజ్యత ఇత్యనన్తత్వం బ్రహ్మణో న సిధ్యతీతి, తదయుక్తమ్; వస్తుతః పరిచ్ఛిన్నానామపి దేశకాలపరిచ్ఛేదస్య న్యూనాధికభావేనానియమదర్శనాత్. దేశకాలసంబన్ధేయత్తాయాః ప్రమాణాన్తరాయత్తనిర్ణయత్వేన బ్రహ్మణస్సర్వదేశకాలసంబన్ధస్యాపి ప్రమాణాన్తరాదాపతతో విరోధాభావాత్. వస్తుతః పరిచ్ఛేద మాత్రాదపి సర్వప్రకారపరిచ్ఛేదరహితత్వాభావాదానన్త్యాసిద్ధిరితి చేత్, తద్భవతోఽప్యవిద్యావిలక్షణత్వం బ్రహ్మణోఽభ్యుపయత స్సమానమ్. అతస్సతోఽవిద్యావిలక్షణత్వాభ్యుపగమాద్ బ్రహ్మణోఽపి, భిన్నత్వేన భేదప్రయుక్తా దోషాస్సర్వే తవాపి ప్రసజ్యేరన్. యద్యవిద్యావిలక్షణత్వం నాభ్యుపేయతే, తర్హ్యవిద్యాత్మకమేవ బ్రహ్మ స్యాత్. 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మే'తి సలక్షణవాక్యమపి తత ఏవాపార్థకం స్యాత్. భేదతత్త్వానభ్యుపగమేఽపి స్వపక్షపరపక్షసాధనదూషణాదివివేకాభావాత్ సర్వమసమఞ్జసం స్యాత్. అనన్త్యప్రసిద్ధిశ్చ దేశకాలపరిచ్ఛేదరహితత్వమాత్రేణ, న వస్తుతోఽపి పరిచ్ఛేదరహితత్వేన; తథావిధస్య శశవిషాణాయమానస్యాను పలబ్ధేః. భేదవాదినస్తు సర్వచిదచిద్వస్తుశరీరత్వేన బ్రహ్మణస్సర్వప్రకారత్వాత్స్వతః పరతోఽపి పరిచ్ఛేదో న విద్యతే. తదేవం కారణాద్భిన్నస్య కార్యస్య సత్యత్వాద్బ్రహ్మ కార్యం కృత్స్నం జగద్బ్రహ్మణోఽన్యదేవ.

బ్రహ్మము వేరొకదానికంటె వేరగునేని అది వస్తుపరిచ్ఛేదము కలదగును. అందుచే నది దేశకాలపరిచ్ఛేదము కలదగును. కావున బ్రహ్మము అనంతమని సిద్ధింపదని మీరుచేయువాదము యుక్తముకాదు. వస్తుపరిచ్ఛేదము కలదైనను, దేశకాలపరిచ్ఛేదవిషయమై న్యూనాధికభావము ఉండవచ్చును గాన, అవి ఆ పరిచ్ఛేదములు కలవనెడి నియమము కన్పించదు. దేశకాల సంబంధమును గూర్చిన పరిమితి

ప్రమాణాంతరములచే తెలియదగును. ప్రస్తుతమున బ్రహ్మముకు అన్ని దేశకాలములతో సంబంధమున్నను ప్రమాణాంతరములతో తెలియబడునది కాదుకాన, విరోధము లేదు. (దేశకాలపరిచ్ఛేదములేనిది వస్తుపరిచ్ఛేదము కలది యగుటచే విరోధము లేదు.)

బ్రహ్మాజ్ఞానవాది- బ్రహ్మకు వస్తుపరిచ్ఛేదమున్నంతమాత్రముచే అది యెట్టి పరిచ్ఛేదమ్మును లేదనెడి ప్రసిద్ధిపోవును. అందుచే బ్రహ్మము అనంతమని సిద్ధింపదు.

వైశేషికుడు- బ్రహ్మము అవిద్యకంటె వేరైనదని అంగీకరించు మీ మతముననను పైదోషము సమానమే. బ్రహ్మము అవిద్యకంటె విలక్షణమైనదని మీరును చెప్పుచుండిరికదా. కావున నది మరియొకదానికంటెను వేరైనది. అందుచే భేదవాదము నంగీకరించుటచే కలుగు దోషములన్నియును మీ మతముననను ఏర్పడును. లేక మీరు బ్రహ్మము అవిద్య కంటె విలక్షణమని అంగీకరింపరా? అగుచో, బ్రహ్మము అవిద్యాత్మకమే యగును. అందుచే 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' అని బ్రహ్మయొక్క స్వరూపమును దెల్పునట్టి శ్రుతివాక్యము అపార్థకమగును.

మరియు భేదమనెడి ఒకటి వాస్తవముగ లేనేలేదని అంగీకరించుచో, ఇది మన మతము, అది ఇతరులమతము, ఇది మన మతమును గూర్చిన సాధనము, అది యితరుల మతమునుగూర్చిన దూషణము మొదలగు వివేకమే లేకపోవును. కావున సర్వము అసంగతమగును. బ్రహ్మము దేశకాలపరిచ్ఛేదములు లేనిదగుటచే అనంతమైనదిగా సిద్ధించుచున్నదిగాన, అది వస్తుపరిచ్ఛేదమున్ను లేనిదగుటచే నట్టిదిగా సిద్ధించుచున్నదని చెప్పరాదు. అట్లు వస్తుపరిచ్ఛేదముసైతము లేనిది కుందేటికొమ్మువలె నెన్నడును ఉన్నట్లు తెలియరాదుగదా.

భేదము వాస్తవముగ కలదనువాని మతముననో సకల చిదచిత్పదార్థములును పరబ్రహ్మయొక్క శరీరమగుటచే పరబ్రహ్మము ప్రపంచమంతయును తానేయైనది. కావుననట్టి పరబ్రహ్మమునకు తననుండిగాని వేరొకపదార్థమునుండిగాని పరిచ్ఛేదము లేనేలేదు.

కావున పైన కనబరచినట్లు కారణపదార్థముకంటె వేరైన కార్యపదార్థము సత్యమగుటచే బ్రహ్మనుండి కలుగు ఈ సకలజగత్తును బ్రహ్మకంటె వేరైనదియే.

ఇతి ప్రాప్తే ప్రచక్ష్మహే (తదనన్యత్వమారమ్భణశబ్దాదిభ్యః.) తస్మాత్-పరమకారణాద్బ్రహ్మణః అనన్యత్వం - జగతః ఆరమ్భణశబ్దాదిభ్యః తత్ - ఉపపాదయద్భ్యోఽవగమ్యతే. ఆరమ్భణశబ్దాదిర్యేషాం వాక్యానాం తాన్యారమ్భణశబ్దాదీని. 'వాచారమ్భణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్', 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేక మేవాద్వితీయం','తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి', 'తత్తేజోఽసృజత', 'అనేన జీవేన ఆత్మనానుప్రవిశ్య', 'సన్మూలాస్సోమ్యేమాస్సర్వాః ప్రజాస్సదాయతనా స్సత్ప్రతిష్ఠాః. ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో' ఇత్యేతాని. ప్రకరణాన్తరస్థాన్యప్యేవంజాతీయకాన్యత్రాభిప్రేతాని. ఏతాని హి వాక్యాని చిదచిదాత్మకస్య జగతః పరస్మాద్బ్రహ్మణోఽనన్యత్వముపపాదయన్తి.

సిద్ధాన్తము- భాష్యకారులు- ఈపైన చెప్పిన పూర్వపక్షమునకు సమాధానము 'తదనన్యత్వమారమ్భణశబ్దాదిభ్యః' అని చెప్పబడుచున్నది. తదనన్యత్వమ్ (తస్మాత్ అనన్యత్వమ్) తస్మాత్ - పరమకారణమగు బ్రహ్మకంటె, అనన్యత్వమ్ - జగత్తు వేరుకానిదగుట, దానిని ప్రతిపాదించు, ఆరమ్భణశబ్దాదిభ్యః - 'ఆరమ్భణశబ్దః ఆదిర్యేషాం వాక్యానామ్' అనగా ఆరమ్భణశబ్దముతో నారంభింపబడిన శ్రుతివాక్యములచే తెలియవచ్చును. అట్టిశ్రుతులు- 'వాచారమ్భణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్' (ఛా.6-1-4); 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయం తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత' (ఛా.6-2-1), 'అనేన జీవేనాత్మనాను ప్రవిశ్య' (ఛా.6-35-3); 'సన్మూలాస్సోమ్యేమా స్సర్వాః ప్రజాస్సదాయతనాస్సత్ప్రతిష్ఠాః ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో' (ఛా.6-8-6) మొదలగునవి. వేర్వేరుప్రకరణములందు చెప్పబడిన

మైనను, ఈ పైశ్రుతివాక్యములవంటి అన్నియువిచట ముఖ్యముగ గ్రహింపతగినవి. చిదచిత్పదార్థములు శరీరముగాగల పరబ్రహ్మ ప్రపంచముకంటె వేరైనదికాదని పైవాక్యములు తెలుపుచున్నవి.

తథా హి 'స్తబ్ధోऽస్యుత తమాదేశమప్రాక్ష్యో యేనాశ్రుతంశ్రుతం భవత్యమతం మతమవిజ్ఞాతం విజ్ఞాత' మితి కృత్స్నస్య జగతో బ్రహ్మైకకారణత్వమ్, కారణాత్కార్యస్యానన్యత్వం చ హృది నిధాయ కారణభూతబ్రహ్మవిజ్ఞానేన కార్యభూతస్య సర్వస్య విజ్ఞానే ప్రతిజ్ఞాతే సతి కృత్స్నస్య బ్రహ్మైకకారణతామజానతా శిష్యేణ 'కథం ను భగవస్స అదేశ' ఇత్యన్యజ్ఞానేనాన్యజ్ఞాతతా సంభవం చోదితో జగతో బ్రహ్మైకకారణతామ్ ఉపదేక్ష్యన్ లౌకికప్రతీతిసిద్ధం కారణాత్కార్యస్యానన్యత్వం తావత్ 'యథా సోమ్యైకేన మృత్పిణ్డేన సర్వం మృన్మయం విజ్ఞాతం స్యా'దితి దర్శయతి. యథైకమృత్పిణ్డారబ్ధానాం ఘటశరావాదీనాం తస్మాదనతిరిక్త ద్రవ్యతయా తద్జ్ఞానేన జ్ఞాతతేత్యర్థః.

ఛాందోగ్యమున 'స్తబ్ధోస్యుత తమాదేశమప్రాక్ష్యో యేనాశ్రుతం శ్రుతం భవత్యమతం మతం అవిజ్ఞాతం విజ్ఞాతమ్' (ఛా.6-1-3) ఊరకయుంటివా? లేక, ఏ ఉపదేశముచే విననిది వినినట్లును తలచనిది తలచినట్లును తెలియనిది తెల్సినట్లును అగునో అట్టి ఉపదేశమునడిగితివా? అనుచోట ఆచార్యుడు సకలప్రపంచమును బ్రహ్మమునుండియే కల్గుచున్నదనియు కారణముకంటె కార్యము వేరైనది కాదనియు, నీ విషయమును మనసునగలిగి, కారణమగు బ్రహ్మ తెలిసిన కార్యమగు నీ సకలజగత్తును తెలియునని ప్రతిజ్ఞచేయగా, అది యెరుగని శిష్యుడు, ఒకటి తెలియుటచే అన్నియుతెలియుట అసంభవమని తలచి, 'కథం ను భగవస్స ఆదేశః' ఓ పూజ్యుడా! ఆ యుపదేశమెట్టిది? అనియడుగగా, ఆచార్యుడు, ఈ సకలజగత్తునకును బ్రహ్మమొక్కడే కారణమని చెప్పబోవుచు, కారణముకన్న కార్యము వేరుకాదని తెలుపు లౌకికదృష్టాంతమును 'యథా సోమ్యైకేన మృత్పిండేన సర్వం మృన్మయం విజ్ఞాతమ్' ఓ ప్రియశిష్యా! ఒక్కమట్టిముద్ద తెలియుచో మట్టితో చేయబడిన సకల పదార్థములు ఎట్లు తెలియునో అట్లే, లోకమున మట్టితో చేయబడిన ఘటశరావాది పదార్థములు ఆమట్టిముద్దకంటె వేరైన ద్రవ్యముకాకపోవుటచే మట్టిని తెలియగనే దానిచే నేర్పడినవన్నియు తెలియుననుట.

అత్ర కాణాదవాదేన కారణాత్కార్యస్య ద్రవ్యాన్తరత్వమాశఙ్క్య లోకప్రతీత్యైవ కారణాత్కార్యస్యానన్యతాముపపాదయతి- 'వాచారమ్భణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్య'మితి. ఆరభ్యతే ఆలభ్యతే స్పృశ్యత ఇత్యారమ్భణమ్. కృత్యల్యుటో బహుళమితి కర్మణి ల్యుట్. వాచా- వాక్పూర్వకేణ వ్యవహారేణ హేతునేత్యర్థః. ఘటేనోదకమాహరేత్యాది వాక్పూర్వకో హ్యుదకాహరణాదివ్యవహారః. తస్య వ్యవహారస్య సిద్ధయే తేనైవ మృద్ద్రవ్యేణ పృథుబుధ్నోదరత్వాదిలక్షణో వికారః సంస్థానవిశేషః, తత్ప్రయుక్తం చ ఘట ఇత్యాదినామధేయం స్పృశ్యతే- ఉదకాహరణాదివ్యవహారవిశేషసిద్ధ్యర్థం మృద్ద్రవ్యమేవ సంస్థానాన్తర నామధేయాన్తరభాగ్భవతి. అతో ఘటాద్యపి మృత్తికేత్యేవ సత్యమ్ మృత్తికా ద్రవ్యమిత్యేవ సత్యమ్, ప్రమాణేనోపలభ్యత ఇత్యర్థః, న తు ద్రవ్యాన్తరత్వేన. అతస్తస్యైవ మృద్ధిరణ్యాదేర్ద్రవ్యస్య సంస్థానాన్తరభాక్త్వమాత్రేణ బుద్ధిశబ్దాన్తరాదయ ఉపపద్యన్తే. యథైకస్యైవ దేవదత్తస్యావస్థాభేదైర్బాలో యువా స్థవిర ఇతి బుద్ధిశబ్దాన్తరాదయః కార్యవిశేషాశ్చ దృశ్యన్తే.

ఇచ్చట వైశేషికులు కార్యమును కారణముకంటెవేరైనదిగా చెప్పుచుండిరని శంకించి, లోకప్రసిద్ధినిబట్టియే కారణముకంటె కార్యము వేరుకాకపోవుటను 'వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్' అను వాక్యముచే చెప్పుచున్నారు.

ఈ శ్రుతివాక్యమందు ఆరంభణమనగా ఆరభ్యతే = ఆలభ్యతే - స్పృశ్యతే అనెడి వ్యుత్పత్తినిబట్టి పొందబడువది లేక స్పృశింపబడునది అని అర్థము. 'కృత్యల్లుటో బహుళమ్' (పాణిని. 3-3-113) అనుసూత్రమున నీ శబ్దము కర్మార్థము కలది. వాచా అనగా వచనపూర్వకవ్యవహారరూపమగు హేతువుచేనని అర్థము. ఘటముతో నీటిని తెమ్మ అని మాటచెప్పిన తరువాతగదా నీటిని తెచ్చుట అగుచున్నది. ఘటము అనగనే దాని ఆకారము అనామముచే తెలిసి అది మృత్తికచే చేయబడినదని తెలియును. అనగా నీటిని తెచ్చుటకు సాధనమగు ఘటము, మట్టిచే చేయబడిన ఒక ఆకారము గలదని తెలియుచున్నది. కావున ఘటము మట్టిచే చేయబడినదగుట సత్యము:

అనగా నది మట్టి అనబడు ద్రవ్యముచే చేయబడినదని తెలియునేగాని ద్రవ్యాంతరముచే చేయబడినట్లు తెలియవచ్చుటలేదు. కావున మట్టి, బంగారము మొదలగు ద్రవ్యములు వేరొక ఆకారమును పొందినచో ఆ యాకారవిశేషమునుబట్టి వేరొకవస్తువనెడి జ్ఞానమును పేరును కలవియగును. ఉదా:-అవస్థాభేదములను బట్టి దేవదత్తుని యందే బాలుడు, యౌవనుడు, వృద్ధుడు అని తెలియుటయు, ఈపేర్లు కార్యవిశేషములును తెలియుచున్నవిగదా.

యదుక్తం సత్యామేవ మృది ఘటో నష్ట ఇతి వ్యవహారాత్కారణాదన్యత్కార్యమితి, తదుత్పత్తివినాశాదీనాం కారణభూతస్యైవ ద్రవ్యస్యావస్థావిశేషత్వాభ్యుపగమాదేవ పరిహృతమ్. తత్తదవస్థస్యైకస్యైవ ద్రవ్యస్య తే తే శబ్దాస్తాని తాని చ కార్యాణీతి యుక్తమ్. ద్రవ్యస్య తత్తదవస్థత్వం కారకవ్యాపారాయత్తమితి తస్యార్థవత్త్వమ్.

మట్టియుండగనే ఘటము నష్టమైనదనెడి వ్యవహారమునుబట్టి కారణమగు మట్టికంటె కార్యమగు కుండ వేరుగ తెలియవచ్చుచున్నది. అను వైశేషికులవాదము తగినదికాదు. ఉత్పత్తివినాశములు కారణపదార్థమున కలుగు అవస్థావిశేషములే కావున నావాదము త్రోసివేయబడినది. ఆయా అవస్థలను పొందునట్టి ద్రవ్యమొకటియే ఆయానామములు కార్యములును కలదియగుట యుక్తము. ద్రవ్యము అనేక ఆకారములుకలదగుట పనివాని యత్నముపై నాధారపడినది. కావున వాని ప్రయత్నము సార్థకము.

అభివ్యక్త్యనుబన్ధీని చోద్యాని తస్యా అనభ్యుపగమాదేవ పరిహృతాని. ఉత్పత్త్యభ్యుపగమేఽపి సత్కార్యవాదో న విరుధ్యతే, సత ఏవోత్పత్తేః. విప్రతిషిద్ధమిదమభిధీయతే- పూర్వమేవ సత్, తదుత్పద్యతే చేతి. అజ్ఞాతోత్పత్తి వినాశయాథాత్మ్యస్యేదం చోద్యమ్. ద్రవ్యస్యోత్తరోత్తరసంస్థానయోగః పూర్వపూర్వసంస్థానసంస్థితస్య వినాశః, స్వావస్థస్య తూత్పత్తిః. అతస్సర్వావస్థస్య ద్రవ్యస్య సత్త్వాత్సత్కార్యవాదో న విరుధ్యతే. సంస్థానస్యాసత ఉత్పత్తావసత్కార్యవాదప్రసఙ్గ ఇతి చేత్, అసత్కార్యవాదినోఽప్యుత్పత్తేర నుత్పత్తిమత్త్వే సత్కార్యవాదప్రసఙ్గః. ఉత్పత్తిమత్త్వే చానవస్థా. అస్మాకం త్వవస్థానాం పృథక్ప్రతిపత్తికార్యయోగానర్హత్వాదవస్థావత ఏవోత్పత్త్యాదికం సర్వమితి నిరవద్యమ్. కపాలత్వచూర్ణత్వపిణ్డత్వావస్థాప్రహాణేన ఘటత్వావస్థావదేకత్వావస్థాప్రహాణేన బహుత్వావస్థా తత్ప్రహాణేన ఏకత్వావస్థా చేతి న కశ్చిద్విరోధః.

పనివానియత్నముచే కార్యపదార్థము ప్రకాశించుచున్నది అనుట మేము అంగీకరింపము. అందుచే దానిని గూర్చిన ఆక్షేపములన్నియును పరిహరింపబడినవి.

ఉత్పత్తినంగీకరించినను, సత్కార్యవాదమునకు విరోధములేదు. పూర్వమున్నదియేగదా ఉత్పన్నమగు చున్నది?

వైశేషికుడు- పూర్వమున్నదే ఇప్పుడును పుట్టుచున్నదనుట కుదురదు.

భాష్యకారులు- ఉత్పత్తి వినాశముల యథార్థస్వరూపముల నెరుగనివాడిట్లనదగును. ఏదైన నొక ద్రవ్యము ఉత్తరోత్తరము ఆకారముల పొందుటచే పూర్వపూర్వాకారములు నశించినట్లు తెలియును. ప్రస్తుతముండునట్టి ఆకారవిశేషములను గలదగుటయే ఉత్పత్తియనబడును. కావున యీ ఆకారములుగల ద్రవ్యమొకటి పూర్వముండుటచేత సత్కార్యవాదమున కెట్టి విరోధమును లేదు.

వైశేషికుడు- ఇంతకుముందులేని ఆకారవిశేషము ఇప్పుడు ఉత్పన్నమగుచో అసత్కార్యవాదము సిద్ధించునే?

భాష్యకారులు- అసత్కార్యవాదివగు నీ మతమున, నొక పదార్థము ఉత్పన్నమగుచో, దాని ఉత్పత్తికి ఉత్పత్తికలదా? లేదా? లేదన్నచో, అది అంతకు ముందున్నదియేగాన, నీమతమున సత్కార్యవాదము ప్రసక్తించును. ఉన్నదన్నచో దానికిని ఒక యుత్పత్తి ఉండవలెను. ఇట్లు లెక్కలేనన్ని ఉత్పత్తులు ప్రసక్తించుటచే అనవస్థాదోషము కలుగును. మా మతముననో, కార్యభూతములగు ఆకారములు ఆ యాకారములను పొందెడి పదార్థమునకంటె వేరుగ గ్రహింపబడవు. కావున ఏది ఆకారములను పొందునో అది ఉత్పత్తి మొదలగునవి కలది. కావున దోషమేదియును

లేదు. కపాలముగను చూర్ణముగను పిండముగనునుండు ఆకారము పోయి ఘటాకారమగునట్లు ఒకటిగనుండు ఆకారముపోయి అనేకములుగనుండు ఆకారమును అదిపోయి ఒకటిగనుండు ఆకారమును సంభవించును. కావున నెట్టి విరోధమును లేదు.

తథా 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయ'మితి, సదేవేదమ్ ఇదానీం విభక్తనామరూపత్వేన నానారూపం జగత్ అగ్రే నామరూపవిభాగాభావేన ఏకమేవాసీత్, సర్వశక్తిత్వేనాధిష్ఠాత్రన్తరాసహతయా అద్వితీయం చేత్యనన్యత్వమేవోపపాదితమ్. తథా 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయే'తి ప్రక్ష్యమాణతేజఃప్రభృతివివిధవిచిత్రస్థిరత్రసరూపజగత్త్వేనాత్మనో బహుభవనం సఙ్కల్ప్య, జగత్సర్గాభిధానాత్ కార్యభూతస్య జగతః పరమకారణాత్పరస్మా ద్బ్రహ్మణోఽనన్యత్వమవసీయతే. సచ్ఛబ్దవాచ్యస్య పరస్య బ్రహ్మణస్సర్వజ్ఞస్య సత్యసఙ్కల్పస్య నిరవద్యస్యైవ సదేవేదమితి నిర్దేశార్హజగత్త్వమ్, సచ్ఛబ్దవాచ్యస్యైవ జగతో నామరూపవిభాగాభావేనైకత్వమధిష్ఠాత్రన్తరనిరపేక్షత్వమ్, పునరపి తస్యైవ విచిత్రస్థిర త్రసరూపజగత్త్వేన బహుభవనసఙ్కల్పరూపేక్షణమ్, యథాసఙ్కల్పం సర్గశ్చ కథముపపద్యత ఇతి ఆశఙ్క్యాహ 'సేయం దేవతైక్షత హన్తాహమిమాస్తిస్రో దేవతాః అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణీతి, తాసాం త్రివృతం త్రివృత'మిత్యాది. 'తిస్రో దేవతా' ఇతి కృత్స్నమచిద్వస్తు నిర్దిశ్య స్వాత్మకజీవానుప్రవేశేనైతద్విచిత్ర నామరూపభాక్కరవాణీత్యుక్తమ్. అనేన జీవేనాత్మనా మదాత్మకజీవేన ఆత్మతయానుప్రవిశ్యైతద్విచిత్రనామరూపభాక్కరవాణీత్యర్థః, స్వాత్మనోజీవస్య చాత్మతయ్యానుప్రవేశకృతం నామరూపభాక్త్వమిత్యుక్తం భవతి. 'తత్సృష్ట్వా, తదేవానుప్రావిశత్తదనుప్రవిశ్య, సచ్చత్యచ్చాభవ'దితి శ్రుత్యన్తరేణ స్పష్టం సజీవం జగత్పరేణ బ్రహ్మణా ఆత్మతయానుప్రవిష్టమితి. తదేతత్కార్యావస్థస్య చ కారణావస్థస్య చ చిదచిద్వస్తునః సకలస్య స్థూలస్య సూక్ష్మస్య చ పరబ్రహ్మశరీరత్వమ్-శరస్య చ బ్రహ్మణాత్మత్వమన్తర్యామి బ్రాహ్మణాదిషు సిద్ధం స్మారితమ్. అనేన పూర్వోక్తా శఙ్కా నిరస్తా. అచిద్వస్తుని సజీవే బ్రహ్మణ్యాత్మతయా వస్థితే నామరూపవ్యాకరణవచనాత్ చిదచిద్వస్తుశరీరకం బ్రహ్మైవ జగచ్ఛబ్దవాచ్యమితి 'సదేవేదమగ్ర ఏకమేవాసీ'దిత్యాది సర్వముపపన్నతరమ్. శరీరభూతచిదచిద్వస్తుగతాస్సర్వే వికారాశ్చపురుషార్థాశ్చేతి బ్రహ్మణో నిరవద్యత్వం కల్యాణగుణాకరత్వం చ సుస్థితమ్. తదేతత్ 'అధికం తు భేదనిర్దేశా'దిత్యనన్తరమేవ వక్ష్యతి. తథా 'ఐతదాత్మ్యమిదం సర్వ'మితి కృత్స్నస్య చేతనాచేతనస్య బ్రహ్మతాదాత్మ్యముపదిశతి. తదేవ చ 'తత్త్వమసీ'తి నిగమయతి.

అట్లే, 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయమ్' (ఛా.6-2-1) అనుశ్రుతి వాక్యము తెల్పుచున్నది. ఎట్లనగా, సదేవ ఇదం = సృష్టియందు వివిధములగు నామరూపములు కలది యగుటచే అనేకరూపములగు జగత్తు, అగ్రే= సృష్టికి పూర్వము, ఏకమేవ = నామరూపవిభాగములేక ఒకటిగ (సత్స్వాయముగ), ఆసీత్ = ఉండెను. కారణమగు బ్రహ్మము సర్వశక్తిగలదగుటచే ఇతరసహాయము కోరనిదని 'అద్వితీయం' పదము తెలుపుచున్నది. ఈవాక్యము కారణభూతమైన బ్రహ్మముకంటె కార్యరూపమగు జగత్తు వేరుకాదని తెలుపుచున్నది.

'తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి' (ఛా.6-2-3) అను శ్రుతివాక్యము బ్రహ్మము తాను సృజించబోవు తేజము మొదలగు నానావిధవిచిత్ర స్థావరజంగమాత్మకమగు జగత్తుగ తనను అనేకముగసంకల్పించి సృజించెనని యీవాక్యముతెలుపుటచే కార్యరూపమగుజగత్తు, పరమకారణమగు బ్రహ్మముకంటె వేరుకాదని నిశ్చయింపబడినది.

సత్ అనబడువాడును, సర్వజ్ఞుడును, సత్యసంకల్పుడును దోషరహితుడునగు పరబ్రహ్మమే సదేవ ఇదం అని పైన చెప్పినట్లు జగత్తుతో నొకటిగ చెప్పదగుటయు, నామరూపవిభాగము లేకుండుటచే నొక్కటియు, వేరొకని సహాయము కోరకుండుటయు, విచిత్రమగు స్థావరజంగమవిశిష్టమగు జగత్తుగ ననేకముగ కావలెననెడి సంకల్పరూపమగు ఈక్షణము కలదియు, అట్లే సంకల్పవిధముగ సృజించుటయు, నిదంతయు సంభవమగుట యెట్లని శంకించి, ఛందోగులు 'సేయం దేవతైక్షత హన్తాహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనానుప్రవిశ్య, నామరూపే వ్యాకరవాణీతి తాసాం త్రివృతం త్రివృతమేకైకాం కరవాణి' (ఛా.6-3-2) ఈదేవత ధ్యానించి నేను పృథివ్యప్తేజస్సులలో జీవశరీరుడుగా ప్రవేశించి నామరూపముల గల్పించి వానిలో నొక్కొక్కటిని మూడేసి

మూడేసిగ అనగా త్రివృత్కరణము జేయుదునని తలచెను, అని చెప్పుచున్నారు. ఈ వాక్యము 'తిస్రో దేవతాః' తేజస్సు, ఉదకములు, పృథివి అనుటచే ఈసకల అచిత్పదార్థసమూహముతెల్పి పరబ్రహ్మ జీవునిలో అంతరాత్మగా ప్రవేశించి దీనిని అనేకమగు నామరూపములు కలదానివిగా చేయుటకై సంకల్పించెనని చెప్పుచున్నది. 'అనేన జీవేనాత్మనా' అనగా నన్ను ఆత్మగాగల జీవునిలో ప్రవేశించి నామరూపములు కలవాన్నిగా చేసితిననుట. అనగా బ్రహ్మను ఆత్మగాగల జీవుడు ఈఅచేతనపదార్థములన్నిటను ఆత్మగా ప్రవేశించి నామరూపములు కలదానినిగా చేసెననుట. 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్' (తై.ఆ.6-2) అనెడి మరొక శ్రుతివాక్యముగూడ దానిని సృజించి అందు ప్రవేశించి చేతనాచేతనములుగ నాయెను. అనుటచే ఈవిషయమునే జీవునితో గూడియున్న యీ జగత్తంతయును పరబ్రహ్మచే నాత్మగా ప్రవేశింపబడెననెడి విషయమునే స్పష్టముగ తెలుపుచున్నది. కార్యకారణావస్థలనుండు ఈ చిదచిత్పదార్థమంతయు, అనగా స్థూలసూక్ష్మరూపములనుండు యీజగత్తంతయు పరబ్రహ్మకు శరీరమనియు, బ్రహ్మము దానికంతటికిని ఆత్మయని అంతర్యామిబ్రాహ్మణము మొదలగుచోట్ల చెప్పినవిషయమే యిచ్చటనుతెల్పినది. అందుచే వెన్కటి ఆక్షేపణము త్రోసివేయబడినది.

పైనచెప్పినట్లు, జీవునితోచేరియున్న అచిత్పదార్థములో బ్రహ్మము అంతరాత్మగనుండుగా, నామరూపములేర్పడుట చెప్పియుండుటచే పరబ్రహ్మమే చేతనాచేతనశరీరము. అందుచేనది జగత్తనబడునని తెలియుచున్నది. కావున 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' మొదలగుశ్రుతులు బ్రహ్మను జగత్తుగా చెప్పుట తగును. సకలదోషములును వికారములుగల చేతనాచేతనములు బ్రహ్మకు శరీరమగుటచే వానిదోషములేమియు బ్రహ్మకంటవు. కారణము బ్రహ్మము సకలహేయప్రత్యనీక కల్యాణైకతానమగుటచే, దీనికి బాధకములేదు. సూత్రకారులే 'అధికం తు భేదనిర్దేశాత్' అనుచోట దీన్నిగూర్చి చెప్పబోవుచున్నారు.

అట్లే 'ఐతదాత్మ్యమిదం సర్వమ్' (ఛా.6-8-7) అనుశ్రుతివాక్యమున చేతనాచేతనములతో కూడియున్న బ్రహ్మకు ప్రపంచముతో తాదాత్మ్యము చెప్పబడెను. అట్టిఉపదేశమే 'తత్త్వమసి' వాక్యముచే తెల్పబడినది.

తథా తత్తత్ప్రకరణాన్తరస్థేష్వపి వాక్యేషు 'సర్వం ఖల్విదం బ్రహ్మ','ఆత్మని ఖల్వరే దృష్టే శ్రుతే మతే విజ్ఞాత ఇదం సర్వం విదితమ్','ఇదం సర్వం యదయమాత్మా', 'బ్రహ్మైవేదం సర్వమ్','ఆత్మైవేదం సర్వ'మిత్యనన్యత్వం ప్రతీయతే. తథాఽన్యత్వం చ నిషిధ్యతే 'సర్వం తం పరాదాద్యోఽన్యత్రాత్మనస్సర్వం వేద', 'నేహ నానాస్తి కించన, మృత్యోస్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతీ'తి. తథా 'యత్ర హి ద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి, యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్తత్కేన కం పశ్యే'దిత్యవిదుషో ద్వైతదర్శనం విదుషశ్చాద్వైతదర్శనం ప్రతిపాదయదనన్యత్వమేవ తాత్త్వికమితి ప్రతిపాదయతి. తదేవమారమ్భణశబ్దాదిభ్యో జగతః పరమకారణాత్ పరస్మాద్బ్రహ్మణోఽనన్యత్వముపపాద్యతే.

అట్లే ఇతరప్రకరణములందున్న 'సర్వం ఖల్విదం బ్రహ్మ', 'ఆత్మని ఖల్వరే దృష్టే శ్రుతే మతే విజ్ఞాత ఇదం సర్వం విదితమ్','ఇదం సర్వం యదయమాత్మా', 'బ్రహ్మైవేదం సర్వమ్', 'ఆత్మైవేదం సర్వమ్' ఈ మొదలగు శ్రుతి వాక్యములందును జగద్బ్రహ్మలు వేరుకాదని తెలియుచున్నది. మరియు 'సర్వం తం పరాదద్యాద్యోఽన్యత్రాత్మనస్సర్వం వేద', 'నేహ నానాస్తి కించన మృత్యోస్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి' అనుచోట్ల జగత్తు బ్రహ్మకంటె వేరగుట నిషేధింపబడెను. అట్లే 'యత్ర హి ద్వైతమివ భవతి తదితర ఇతరం పశ్యతి యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్తత్కేన కం పశ్యేత్' (బృ.6-5-15) అనుచోట విద్వాంసుడు సర్వమును బ్రహ్మము కంటె వేరుకానిదిగ చూచు చున్నాడనియు, మూర్ఖుడు సర్వమును బ్రహ్మకంటె వేరుగచూచునని చెప్పుటచే తత్త్వము వేరుకానిదేఅని తెల్పుచున్నది.

ఇట్లు 'వాచారంభణం వికారో నామధేయమ్' ఇత్యాదుల పరమకారణమగు బ్రహ్మకంటె ప్రపంచము వేరుకాదని చెప్పుచున్నవి.

అత్రేదం తత్త్వమ్- చిదచిద్వస్తుశరీరతయా తత్ప్రకారం బ్రహ్మైవ సర్వదా సర్వశబ్దాభిధేయమ్. తత్కదాచిత్స్వస్మాత్ స్వశరీరతయాపి పృథగ్వ్యపదేశానర్హసూక్ష్మదశాపన్నచిదచిద్వస్తుశరీరమ్; తత్కారణావస్థం బ్రహ్మ. కదాచిచ్చ విభక్తనామరూప వ్యవహారార్హస్థూలదశాపన్నచిదచిద్వస్తుశరీరం తచ్చ కార్యావస్థమితి కారణాత్పరస్మాత్ బ్రహ్మణః కార్యరూపం జగదనన్యత్. శరీరభూతచిదచిద్వస్తునః శరీరిణో బ్రహ్మణశ్చ కారణావస్థాయాం కార్యావస్థాయాం చ శ్రుతిశతసిద్ధయా స్వభావవ్యవస్థయా గుణదోషవ్యవస్థా చ 'న తు దృష్టాన్తభావా'దిత్యత్రోక్తా.

నామరూపములు తెలియనంతటి సూక్ష్మరూపమున చేతనాచేతనములను కల్గియున్నప్పుడు బ్రహ్మము కారణావస్థకలదనియు, తెలియవచ్చునట్లు స్థూలరూపముననున్నచో నది కార్యావస్థయనియు తెలియదగును. కావున కారణభూతమగు పరబ్రహ్మముకంటె కార్యభూతమగు ప్రపంచము వేరుకాదనియు, ఇట్లు శరీరభూతములగు చేతనాచేతనములకు శరీరియగు బ్రహ్మతో కార్యకారణసంబంధము చెప్పబడెను. వానికి గుణదోషవ్యవస్థయును కలదని 'న తు దృష్టాన్తభావాత్' అను సూత్రమున చెప్పబడెను.

యే తు కార్యకారణయోరనన్యత్వం కార్యస్య మిథ్యాత్వాశ్రయణేన వర్ణయన్తి, న తేషాం కార్యకారణయోరనన్యత్వం సిధ్యతి, సత్యమిథ్యార్థయోరైక్యానుపపత్తేః; తథా సతి బ్రహ్మణో మిథ్యాత్వం జగతస్సత్యత్వం వా స్యాత్. (బ్రహ్మజ్ఞానవాదిదూషణమిదమ్.)

అద్వైతమతవిమర్శనము- అద్వైతులు కార్యపదార్థము మిథ్యయని, కార్యకారణములకు అభేదము చెప్పుచుండిరి. వారి సిద్ధాంతప్రకారమది సిద్ధింపదు. సత్యాసత్యములకైక్యము అసంభవము. అనగా సత్యమగు బ్రహ్మమును అసత్యమగు ప్రపంచమును ఒక్కటేయగుట జరుగనిది. అట్లగుచో బ్రహ్మమే మిథ్యయనియు ప్రపంచమే సత్యమనియు సిద్ధించును.

యే చ - కార్యమపి పారమార్థికమభ్యుపయన్త ఏవ జీవబ్రహ్మణోరౌపాధికమన్యత్వం స్వాభావికం చానన్యత్వమ్, అచిద్బ్రహ్మణోస్తు ద్వయమపి స్వాభావికమితి వదన్తి; తేషాముపాధిబ్రహ్మవ్యతిరిక్తవస్త్వన్తరాభావాన్నిరవయవస్యాఖణ్డితస్య బ్రహ్మణ ఏవోపాధిసంబన్ధాత్ బ్రహ్మస్వరూపస్యైవ హేయాకారపరిణామాత్ శక్తిపరిణామాభ్యుపగమే శక్తిబ్రహ్మణోరనన్యత్వాచ్చ జీవబ్రహ్మణోః కర్మవశ్యత్వాపహతపాప్మత్వాది వ్యవస్థావాదిన్యోఽచిద్బ్రహ్మణోశ్చ పరిణామాపరిణామవాదిన్యశ్శ్రుతయో వ్యాకుప్యేయుః. (భాస్కరమతదూషణ మిదమ్.)

భాస్కరమతఖండన- భాస్కరమతస్థులు కారణమువలెనే కార్యము సత్యమని అంగీకరించుచునే జీవబ్రహ్మలు ఉపాధిచే వేరనియు సహజముగ వేరుకారనియు, వేరగుట కాకపోవుటలు స్వాభావికములనియు చెప్పుదురు. వారి మతప్రకారము ఉపాధి, బ్రహ్మలకంటె వేరైనది వేరొకటి లేకపోవుటచే నిరవయవమును అఖండమును అగు బ్రహ్మము ఉపాధిసంబంధముకలది కావలెను. అందుచే బ్రహ్మస్వరూపము హేయపదార్థములుగ పరిణమింపవలయును. ఒకవేళ వారు బ్రహ్మముయొక్క శక్తిమాత్రమే అట్లు పరిణమించునదన్నచో శక్తియును బ్రహ్మముకంటె వేరైనదికాదు కావున జీవుడు కర్మవశ్యుడనియు, బ్రహ్మము అపహతపాప్ముడనియు జీవబ్రహ్మములకుగల వ్యవస్థను తెల్పునట్టివియు, అచిత్పదార్థము మార్పును పొందునదనియు 'బ్రహ్మము మార్పును పొందనిదనియు ఇట్లు ప్రకృతి బ్రహ్మలకు గల వ్యవస్థను తెలుపునట్టి శ్రుతులలో విరోధించును.

యే పునః-నిరస్తనిఖిలభోక్తృత్వాదివికల్పవిప్లవం సర్వశక్తియుక్తం సన్మాత్రద్రవ్యమేవ కారణం బ్రహ్మ; తచ్చ ప్రలయవేలాయాం శాన్తాశేషసుఖదుఃఖానుభవవిశేషం స్వప్రకాశమపి సుషుప్తాత్మవత్ అచిదవిలక్షణమవస్థితమ్, సృష్టివేలాయాం మృత్తికాద్రవ్యమివ ఘటశరావాదిరూపమ్, సముద్ర ఇవ చ ఫేనతరఙ్గబుద్బుదాదిరూపో భోక్తృభోగ్యనియన్తృరూపేణ అంశత్రయా వస్థమవతిష్ఠతే; అతో భోక్తృభోగ్యనియన్తృత్వాని తత్ప్రయుక్తాశ్చ గుణదోషాః శరావత్వఘటత్వమణికత్వవత్తద్గత కార్యభేదవచ్చ

వ్యవతిష్ఠన్తే; భోక్తృభోగ్యనియన్తౄణాం సదాత్మనైకత్వం చ ఘటశరావమణికాదీనాం మృదాత్మనైకత్వవదుపపద్యతే; అతస్సన్మాత్రద్రవ్యమేవ సర్వావస్థావస్థితమితి బ్రహ్మణోఽనన్యజ్జగదాతిష్ఠన్తే; తేషాం సకలశ్రుతిస్మృతీతిహాసపురాణన్యాయవిరోధః.

యాదవప్రకాశమతవివరణము- యాదవప్రకాశమతము పరిణామవాదము కలది. సన్మాత్రస్వరూపమగు బ్రహ్మమే చిత్తు అచిత్తు ఈశ్వరుడను మూడు విధముల పరిణమించును. ఇందు చిత్తునకు బ్రహ్మమునకు భేదము శంకరమతమునవలె దేహాదిరూపమిథ్యోపాధితో కూడినది కాదు. భాస్కరమతమువలె దేహాదిరూపసత్యోపాధితో కూడినదియునుకాదు. బ్రహ్మపరిణామమే చిత్తుగనుక నీరెండిటికిని భేదమును అభేదమును భాస్కరమతమునందలి అచిత్ బ్రహ్మలకువలె స్వాభావికములు. బ్రహ్మము తనకన్న అభిన్నమైన చిత్తును భిన్నముగ భ్రమించుటయే సంసారము. ఇదిజ్ఞానకర్మ సముచ్చయముచేతనే అనగా 'విద్యాం చావిద్యాం చ యస్తద్వేదోభయం సహ। అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయామృతమశ్నుతే॥'అన్నట్లు కర్మచే సంసారనివృత్తియు జ్ఞానముచే బ్రహ్మతో నేకీభావమును కల్గును. ఈ రెండును ఇట మోక్షమనబడును. భాస్కరమతమున జ్ఞానకర్మలు అంగాగిభావముకలవై సంసారనివృత్తిపూర్వకబ్రహ్మప్రాప్తిని కల్గించును. ఇందెట్టి భావమునులేక ఈ రెండును వేరువేరుగ సంసారనివృత్తిని బ్రహ్మప్రాప్తిని కల్గించునని తెలియుచున్నది. ఇది బ్రహ్మపరిణామమువలన జగత్తును నిరూపించుటచే పరిణామియగును.

యాదవప్రకాశమతఉపన్యాసము- యాదవప్రకాశమతస్థులు ఇట్లు చెప్పుచున్నారు. సకలమగు భోక్తృత్వాది వికల్పరూపములగు వికారములేవియును లేనిదియు, సర్వశక్తిగలదియు, సన్మాత్రమనబడునదియే కారణరూపబ్రహ్మము. అది ప్రళయమున సుఖదుఃఖానుభవ విశేషములన్నియును ఉడిగినదై, స్వయంప్రకాశమైనను సుషుప్తియందలి జీవునివలె అచిత్తుగ నుండును. సృష్టికాలమున ఆ బ్రహ్మము మృత్తిక ఘటశరావాదిరూపముగ నగునట్లును సముద్రము ఫేనతరంగబుద్బుదాదిరూపముగ నగునట్లును, భోక్తయగు జీవుడుగను, భోగ్యపదార్థమగు అచేతనముగను, నియమించువాడగు ఈశ్వరుడుగను ఇట్లు అంశత్రయరూపమగు ఆకారము గలదియగును. కావున భోక్తృత్వము, భోగ్యము, నియంతృత్వములును వానివలన కలుగు గుణదోషములును, శరావత్వ,ఘటత్వ, మణికత్వములవలెను వానికిగల భేదములవలె నంతటను వ్యాపించియుండును. ఘటము, శరావము, మణికము మృదాత్మకములగుటచే కారణపదార్థమగు మృత్తికతో భిన్నముకానట్లు, భోక్త, భోగ్యము, నియామకుడను నవన్నియును సత్యరూపమే యగుటచే కారణభూతబ్రహ్మముతో అభిన్నములగుట సంభవము. కావున సన్మాత్రమే ఈ సకలమగు ఆకారములను కల్గియుండునది. కావున జగత్తు బ్రహ్మముకంటె వేరైనదికాదని అంగీకరించు చున్నారు. వీరుచెప్పెడిదంతయును ప్రమాణవిరుద్ధము.

సర్వా హి శ్రుతయః సస్మృతీతిహాసపురాణాస్సర్వేశ్వరేశ్వరం సదైవ సర్వజ్ఞం సర్వశక్తిం సత్యసఙ్కల్పం నిరవద్యం దేశకాలానవచ్ఛిన్నానవధికాతిశయానన్దం పరమకారణం బ్రహ్మ ప్రతిపాదయన్తి, న పునరీశ్వరాదపి పరమీశ్వరాంశి సన్మాత్రమ్. తథా హి-'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయమ్', 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయే'తి, 'బ్రహ్మ వా ఇదమగ్ర ఆసీదేకమేవ తదేకం సన్నవ్యభవత్ తచ్ఛ్రేయోరూపమత్యసృజత క్షత్రం యాన్యేతాని దేవత్రాక్షత్రాణీన్ద్రో వరుణస్సోమో రుద్రః పర్జన్యో యమో మృత్యురీశాన' ఇతి 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్ నాన్యత్కించన మిషత్', 'స ఐక్షత లోకాన్ను సృజా' ఇతి, 'ఏకో హ వై నారాయణ ఆసీన్న బ్రహ్మా నేశానో నేమే ద్యావాపృథివీ న నక్షత్రాణి నాపో నాగ్నిర్న సోమో న సూర్యస్స ఏకాకీ న రమేత తస్య ధ్యానాన్తస్థస్యే'త్యాదిభిః పరమకారణం సర్వేశ్వరేశ్వరో నారాయణ ఏవేతి అవగమ్యతే. సద్బ్రహ్మాత్మశబ్దా హి తుల్యప్రకరణస్థాస్తత్తుల్యప్రకరణస్థేన నారాయణశబ్దేన విశేషితాస్తమేవావగమయన్తి. 'తమీశ్వరాణాం పరమం మహేశ్వరమ్', 'స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిప' ఇతీశ్వరస్యైవ కారణత్వం శ్రూయతే.

యాదవప్రకాశమతవిమర్శనము- సకలశ్రుతిస్మృతి ఇతిహాసపురాణాదులన్నియు సర్వేశ్వరుడు సర్వజ్ఞుడును, సర్వశక్తుడును, సత్యసంకల్పుడును, పాపరహితుడును, దేశకాలపరిచ్ఛేదరహితుడును, నిరతిశయఆనందయుక్తుడు, పరమకారణుడు అగు బ్రహ్మమునే ప్రతిపాదించుచున్నవిగాని అట్టివానికంటె వేరై ఈశ్వరుని తనఅంశగగల్గినట్టి సన్మాత్రమును చెప్పుటలేదు.

'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయమ్' (ఛా.6-1-1) అనియు, 'తదైక్షత బహు స్యామ్ ప్రజాయేయేతి' (ఛా.6-1-3) అనియు, 'బ్రహ్మ వా ఇదమగ్ర ఆసీదేకమేవ తదేకం సన్నవ్యభవత్తచ్ఛ్రేయో రూపమత్యసృజత క్షత్రం యాన్యేతాని దేవక్షత్రాణీన్ద్రో వరుణస్సోమో రుద్రః పర్జన్యో యమో మృత్యురీశానః' (బృ.3-4-11) ముందుగ బ్రహ్మమొక్కటియే యుండెను. ఒక్కటే యగుటచేనది సమర్థముగాక పోయెను. అందుచేనది దేవతలలో క్షత్రియులనబడు ఇంద్రవరుణసోమరుద్రపర్జన్యయమమృత్యుఈశానాదుల సృజించెను అనియు,'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీన్నాన్యత్కించన మిషత్స ఐక్షత లోకాన్ను సృజా ఇతి' (ఐ1-1-1) ఈ కన్పించెడి ప్రపంచమంతయు పరమాత్మయందు ఒకేవస్తువుగ నుండెను. తక్కిన దేదియును లేదు. అట్టి పరమాత్మ లోకములను సృజింప దలచెను. అనియు 'ఏకో హ వై నారాయణ ఆసీత్ న బ్రహ్మ నేశానో నేమే ద్యావాపృథివీ న నక్షత్రాణి నాపో నాగ్నిర్న సోమో న సూర్యస్స ఏకాకీ న రమేత తస్య ధ్యానస్థస్య' (మహో.1-1) నారాయణుడొక్కడేయుండెను. చతుర్ముఖుడు ఈశానుడు భూమ్యంతరిక్షములు నక్షత్రములు ఉదకము అగ్ని చంద్రసూర్యులు వీరెవ్వరును లేరు. ఆతడొక్కడేయై ఆనందముతోనుండక, ధ్యానస్థుడాయెను. అనియు నిట్టి శ్రుతివాక్యములచే పరమకారణుడు సర్వేశ్వరుడగు నారాయణుడేయని తెలియుచున్నది. ఈపై శ్రుతులయందు సత్ బ్రహ్మ ఆత్మ అని ప్రయోగింపబడినవి. సమాసప్రకరణముననుండు నారాయణశబ్దముతో విశేషణవిశేష్యభావ సంబంధము గలవై నారాయణునే తెల్పును.

'తమీశ్వరాణాం పరమం మహేశ్వరమ్' (శ్వే.6-7) అనియు'స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః' (శ్వే.6-9) అనియు నీ మొదలగు శ్రుతివాక్యములు ఈశ్వరుడే జగత్కారణమని తెల్పుచున్నవి.

స్మృతిరపి మానవీ 'తతస్స్వయంభూర్భగవాని'తి ప్రకృత్య, 'సోఽభిధ్యాయ శరీరాత్స్వాత్ సిసృక్షుర్వివిధాః ప్రజాః। అప ఏవ ససర్జాదౌ తాసు వీర్యమపాసృజత్ ॥' ఇతి. ఇతిహాసపురాణాన్యపి పురుషోత్తమమేవ పరమకారణమభిదధతి 'నారాయణో జగన్మూర్తిరనన్తాత్మా సనాతనః। స సిసృక్షుస్సహస్రాంశాదసృజత్ పురుషాన్ ద్విధా॥', 'విష్ణోస్సకాశాదుద్భూతం జగత్తత్రైవ చ స్థిత'మిత్యాదిషు.

మనుస్మృతియును 'తతస్స్వయంభూర్భగవాన్' (మను.1-6) అని ప్రారంభించి 'సోఽభిధ్యాయ శరీరాత్స్వాత్ సిసృక్షుర్వివిధాః ప్రజాః । అప ఏవ ససర్జాదౌ తాసు వీర్యమపాసృజత్॥' (మ.1-8) అనియిట్లు భగవానుడే జగత్కారణమని తెల్పుచున్నది. 'నారాయణో జగన్మూర్తిరనన్తాత్మా సనాతనః ॥ స సిసృక్షుః సహస్రాంశాత్ అసృజత్పురుషాన్ ద్విధా॥' (భా.శా.మో.8-12) అనగా జగచ్ఛరీరియు అనంతుడును సనాతనుడగు నారాయణుడు తన సహస్రాంశముచే జగత్తును సృజింపనెంచి రెండువిధములుగా ప్రజలను సృజించెను అనియు 'విష్ణోస్సకాశాదుద్భూతం జగత్తత్రైవ చ స్థితమ్' (వి.1-1-31) అనియు నీమొదలగు ఇతిహాసపురాణములును పురుషోత్తమునే పరమకారణముగా చెప్పుచున్నవి.

న చేశ్వరస్సన్మాత్రమేవేతి వక్తుం శక్యమ్, తస్య తదంశత్వాభ్యుపగమాత్ సవిశేషత్వాచ్చ. న చ తస్య జ్ఞానశక్త్యాద్యనన్తకల్యాణగుణయోగః కాదాచిత్క ఇతి వక్తుం శక్యతే; తేషాం స్వాభావికత్వేన సదాతనత్వాత్; 'పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ', 'యస్సర్వజ్ఞస్సర్వవిది'త్యాదిభ్యః. జ్ఞానానన్దాదిశక్తియోగ ఏవాస్య స్వాభావిక ఇతి మా

హోచః, శక్తిః స్వాభావికీ, జ్ఞానబలక్రియా చ స్వాభావికీతి పృథఙ్నిర్దేశాల్లక్షణాప్రసక్తాచ్చ. న చ పాచకాదివత్సర్వజ్ఞ ఇత్యాదిషు శక్తిమాత్రే కృత్ప్రత్యయ ఇతి వక్తుం శక్యమ్, కృత్ ప్రత్యయమాత్రస్య శక్త్యావస్మరణాత్; 'శక్తౌ హస్తికవాటయో'రిత్యాదిషు కేషాంచిదేవ కృత్ప్రత్యయానాం శక్తివిషయత్వస్మరణాత్; పాచకాదిషు త్వగత్యా లక్షణా సమాశ్రీయతే.

అట్టి ఈశ్వరుడు సత్తామాత్రమని చెప్పుట అశక్యము. ఈశ్వరుడు అట్టి సత్తను తన అంశముగా కల్గియుండువాడుగదా! సర్వేశ్వరుడు అనందాద్యనంతకళ్యాణగుణుడగుట కాదాచిత్కమనరాదు. అవి యతనికి స్వభావసిద్ధములగుటచే నిత్యములు. 'పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ' అనియు, 'య స్సర్వజ్ఞస్సర్వవిత్' అనియు, నీ మొదలగు శ్రుతివాక్యములు చెప్పుచున్నవి. జ్ఞానానందాదిశక్తులతో సంబంధము మాత్రమే అతనికి స్వాభావికమని చెప్పరాదు. శక్తి స్వాభావికమనియు జ్ఞానబలక్రియలు స్వాభావికములని యిట్లు వేరువేరుగ శ్రుతియందు నిర్దేశింపబడుటచే లక్షణ ప్రసక్తించుటచే అట్లు చెప్పరాదు. పాచకాదిశబ్దములవలెనే 'సర్వజ్ఞః' మొదలగు శబ్దములనుండు కృత్ప్రత్యయము శక్తిని మాత్రము తెలుపునదనిచెప్పుట అశక్యము. కేవలము కృత్ప్రత్యయము శక్తిని తెల్పునని యెచటనుచెప్పియుండలేదు. 'శక్తౌ హస్తికవాటయోః' అనుచోట కొన్నిశబ్దము లందు కృత్ప్రత్యయము మాత్రమే శక్తివాచకముగా తెల్పబడినది. పాచకాదిశబ్దముల విషయమన్ననో వేరొక విధముగ నర్థము పొసగనందున లక్షణయే అవలంబింపబడుచున్నది.

కించ-ఈశ్వరస్య తదంశవిశేషత్వాత్తస్య చాంశిత్వే తరఙ్గాత్సముద్రస్యేవాంశాదంశినోఽధికత్వాత్ 'తమీశ్వరాణాం పరమం మహేశ్వరమ్', 'న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యత' ఇత్యాదీశ్వరవిషయాణి పరశ్శతాని వచాంసి బాధ్యేరన్. కిం చ సన్మాత్రస్య సర్వాత్మకత్వేఽంశిత్వే చేశ్వరస్య తదంశవిశేషత్వాత్తస్య సర్వాత్మకత్వాంశిత్వోపదేశా వ్యాహన్యేరన్; న హి మణికాత్మకత్వం తదంశత్వం వా ఘటశరావాదేః. స్వాంశేషు సర్వేషు సన్మాత్రస్య పూర్ణత్వేనేశ్వరాంశేఽపి తస్య పూర్ణత్వాత్ తదాత్మకాని తదంశాశ్చేతరాణి వస్తూనీతి చేన్న, ఘటేఽపి సన్మాత్రస్య పూర్ణత్వాదీశ్వరస్యాపి ఘటాత్మకత్వతదంశత్వప్రసక్తాత్. న చ సన్మాత్రస్య ఘటోఽస్తి పటోఽస్తీతి వస్తుధర్మతయావగతస్య ద్రవ్యత్వం కారణత్వం వోపపద్యతే. వ్యవహారయోగ్యతా హి సత్త్వం. విరోధివ్యవహారయోగ్యతా తద్వ్యవహారయోగ్యస్యాసత్త్వమ్. ద్రవ్యమేవ సదిత్యభ్యుపగమే క్రియాదీనామసత్త్వప్రసఙ్గః. క్రియాదిషు కాశకుశావలమ్బనేనాపి సర్వత్రైకరూపా సత్తా దురుపపాదా. సదాత్మనా చ సర్వస్యాభిన్నత్వే సర్వజ్ఞత్వేన సర్వస్వభావప్రతిసన్ధానాత్ సర్వగుణదోషసఙ్కరప్రసఙ్గశ్చ పూర్వమేవోక్తః. అతో యథోక్తప్రకారమేవానన్యత్వమ్. (యాదవప్రకాశమత నిరసనమిదమ్.)15.

ఈశ్వరుడు సత్తయనబడుదాని అంశమును, సత్త అంశియునగు పక్షమున, తరంగముకంటెను సముద్రముయెక్కువ పరిమాణముగలది యగునట్లు అంశమగు నీశ్వరునికంటె అంశియగు సన్మాత్రము గొప్పదియని ప్రసక్తించును. అట్లగుచో 'తమీశ్వరాణాం పరమం మహేశ్వరమ్' అనియు, 'న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే' అనియు, నిట్లు సర్వేశ్వరవిషయకములగు ననేకశ్రుతివాక్యములు విరోధించును. ఇంతియెగాక, సన్మాత్రమే సర్వాత్మకమును అంగియును అగుచో, సర్వేశ్వరుడట్టి సన్మాత్రమునకు అంశయగును. అట్లగుచో సర్వేశ్వరుడు సర్వాత్మకుడనియు అంశియనియును చెప్పు వాక్యములకు బాధకమగును. ఘటశరావాదులుతానికంటె చిన్నవగు మణికలనబడు మృన్మయపాత్రములలో నుండునవిగాని, వానిఅంశములు కావుకదా. అట్లే సన్మాత్రము తన అంశములలో నన్నిటిలోను పూర్ణముగనుండుటచే నది తన అంశమగు ఈశ్వరునియందును పూర్ణముగనుండును. కావున యితరవస్తువులట్టి ఈశ్వరాంశములుగాను ఈశ్వరాత్మకములుగాను కాదగునన్నచో, ఘటమునకు సన్మాత్రము సంపూర్ణముగానున్నదిగాన, ఈశ్వరుడట్టి ఘటముయొక్క అంశమనియు తదాత్మకుడనియు ప్రసక్తించును. మరియు 'ఘటము కలదు, వస్త్రము కలదు' అనిఇట్లు వ్యవహారముమబట్టి ఘటపటాదిపదార్థముల ధర్మముగా తెలియవచ్చునట్టి సన్మాత్రము తాను స్వయముగ నొకద్రవ్యముగాని మరొకదానిని కల్గజేయుట గాని యసంభవము. వ్యవహారయోగ్యమైనదగుటమగదా 'సత్య'మందురు. దానికి విరుద్ధమగునది 'అసత్యము'. ద్రవ్యమే

సత్తని అంగీకరించిన, యితరములగుటచే క్రియాదులు అసత్తనబడును. ఒకవేళ క్రియాదులు సత్తగుట వానికి ద్రవ్యముతోగల సంబంధముతో వచ్చినదన్నచో, అన్నితావులను సత్త ఏకరూపమనుట దుర్లభము. అంతయును సన్మాత్రాకారముగనగుటచే నందొక్కటి వేరొక్కదానికంటెను వేరగుట లేనేలేదన్నచో నది సర్వజ్ఞమగుటచే దానికి అన్నిటియొక్కయును అన్నిస్వభావములగూర్చిన అనుభవము కలుగవలసి వచ్చును. అందుచే గుణదోషసంకరమేర్పడునని యింతకు పూర్వమే తెల్పితిమి. కావున జగద్బ్రహ్మలకు అభేదము ఇంతకుపూర్వమే చెప్పినట్లైనదని యెఱుగుము.

అథోచ్యేత- ఏకస్యైవావస్థాన్తరయోగేఽపి బుద్ధిశబ్దాన్తరాదయో బాలత్వయువత్వాదిషు దృశ్యన్తే, మృద్దారుహిరణ్యాదిషు ద్రవ్యాన్తరత్వేఽపి దృశ్యన్తే, తత్ర మృద్ఘటాదిషు కార్యకారణేషు బుద్ధిశబ్దాన్తరాదయోఽవస్థా నిబన్ధనా ఏవేతి కుతో నిర్ణీయత ఇతి. తత్రోత్తరమ్ --

అవ :- దేవదత్తుడు బాలుడు, తరుణుడు అనుచోట్ల వస్తువొక్కటే భిన్నభిన్ననామములచే వ్యవహరింప బడుటయు సంభవమే. మృత్తిక, దారువు, స్వర్ణము మొదలగునవి స్వయముగ భిన్నభిన్నపదార్థములైనను భిన్నభిన్న జ్ఞానములును భిన్నభిన్నమగు పేర్లుగలవిగ కన్పట్టుచున్నవే? ఇట్లుండ, మృత్తిక, ఘటము మొదలగు కార్యకారణపదార్థముల విషయమై భిన్నభిన్న జ్ఞానములు పేర్లును ఆయా అవస్థలనుబట్టియే నిర్ణయించుట యెట్లని శంకింపగా అందులకై సమాధానముగ-

154. భావే చోపలబ్ధేః 2-1-16.

టీ:- భావే - చ = కార్యపదార్థముయొక్క ఉనికియందు; ఉపలబ్ధేః = కారణపదార్థము కన్పడుచున్నందున కార్యకారణములకు అనన్యత్వము సిద్ధమగుచున్నది.

తా:- కుండలాది కార్యపదార్థముల ఉనికియందు సువర్ణాది కారణపదార్థము కన్పించుచున్నందున, కారణముకంటెను కార్యము వేరుకానిదిగ తెలియవచ్చుచున్నది.

కుణ్డలాదికార్యసద్భావే చ కారణభూతహిరణ్యస్యోపలబ్ధేః ఇదం కుణ్డలం హిరణ్యమితి హిరణ్యత్వేన ప్రత్యభిజ్ఞానాదిత్యర్థః. న చైవం హిరణ్యాదిషు ద్రవ్యాన్తరేషు మృదాదయ ఉపలభ్యన్తే. అతో బాలయువాదివత్ కారణభూతమేవ ద్రవ్యమవస్థాన్తరాపన్నం కార్యమితి గీయతే. ద్రవ్యాన్తరవాదినాప్యభ్యుపేతేనావస్థాన్తరయోగేన బుద్ధిశబ్దాన్తరాదిషూపపన్నేష్వనుపలబ్ధద్రవ్యాన్తరకల్పనానుపపత్తేశ్చ. న చ జాతినిబన్ధనేయం ప్రత్యభిజ్ఞా; జాత్యాశ్రయభూతద్రవ్యాన్తరానుపలబ్ధేః. ఏకమేవ హేమజాతీయం ద్రవ్యం కార్యకారణోభయావస్థం దృశ్యతే. న చ ద్రవ్యభేదే సమవాయికారణానువృత్త్యా కార్యే ప్రతిసన్ధానమితి వక్తుం శక్యమ్; ద్రవ్యాన్తరత్వే సత్యాశ్రయానువృత్తిమాత్రేణ తదాశ్రితద్రవ్యాన్తరే ప్రతిసన్ధానానుపపత్తేః. గోమయాదికార్యే వృశ్చికాదౌ గోమయాదిప్రతిసన్ధానం న దృశ్యత ఇతి చేన్న, తత్రాప్యాద్యకారణభూతపృథివీద్రవ్యప్రత్యభిజ్ఞానాత్. అగ్నికార్యే ధూమే అగ్నిప్రత్యభిజ్ఞానం న దృశ్యత ఇతి చేత్, భవతు న తత్ర ప్రత్యభిజ్ఞానమ్; తథాపి న దోషః, అగ్నేః నిమిత్తకారణమాత్రత్వాత్. అగ్నిసంయుక్తార్ద్రేన్ధనాద్ధి ధూమో జాయతే. గన్ధైక్యాచ్చార్ద్రేన్ధనకార్యమేవ ధూమః. అతః కార్యభావే చ తదేవేదమితి ఉపలబ్ధేః బుద్ధిశబ్దాన్త రాదయోఽవస్థాభేదమాత్రనిబన్ధనా ఇత్యవగమ్యతే. తస్మాత్కారణాదనన్యత్ కార్యమ్. 16.

కుండలాది కార్యపదార్థమునందు కారణభూతమగు హిరణ్యము తెలియవచ్చుచున్నది అనగా,'ఈ కుండలము హిరణ్యము' అనియిట్లు హిరణ్యము గుర్తింపబడుచున్నది. కావున కారణముకంటెను కార్యము వేరుకాదు. మృత్తిక మొదలగునవి యన్ననో, హిరణ్యము మొదలగు ద్రవ్యాంతరములందట్లు తెలియబడుటలేదు. కావున దేవదత్తుడొక్కడే అవస్థాభేదమునుబట్టి బాలుడనియు, తరుణుడనియునిట్లు పిలువబడునట్లు కారణద్రవ్యమే వేరొక ఆకారమును పొంది కార్యముగా పిలువబడుచున్నది. కారణపదార్థముకంటె కార్యపదార్థము వేరైనదనుట

వైశేషికులచేతను అంగీకరింపబడువట్టి అవస్థాంతరము మూలముగ వేరొకవస్తువుగా, వేరొక పేరుగలదిగ తెలియవచ్చుచుండగా, తెలియరాని కార్యమనబడు వేరొక ద్రవ్యమును కల్పించుట తగనిది.

కుణ్డలములందు హిరణ్యమనెడి ప్రత్యభిజ్ఞ జాతినిబట్టి కల్గునదని చెప్పరాదు. అట్టిజాతికి ఆశ్రయమగువట్టి వేరొక పదార్థము కల్పించుటలేదుకదా. సువర్ణము జాతిలోచేరిన పదార్థమే కార్యకారణావస్థలు రెండుగను కన్పడుచున్నది. పదార్థములువేరువేరైనను సమవాయికారణము అనువర్తించుచుండుటచే కార్యమునందు కారణము తెలియవచ్చుననరాదు. పదార్థములు వేరైనవైనను వానిఆశ్రయము అనువర్తించుచున్నమాత్రముచే ఒకపదార్థము దానిఆశ్రయమున నున్న వేరొక పదార్థమునందు తెలియవచ్చుట అసంభవము. గోమయము మొదలగు కారణపదార్థమునుండి ఏర్పడు పేడపురుగుమొదలగు కార్యపదార్థమున గోమయముమొదలగునవి తెలియుటలేదే? అని శంకించెదవేమో? అట్లు శంకింపరాదు. అచ్చట అన్నిపదార్థములకును మొదటికారణమగు పృథివీద్రవ్యము తెలియవచ్చు చున్నదిగదా! అగ్నివలనకలుగు ధూమమునందు అగ్ని తెలియుటలేదన్నచో నిజమే, అగ్నితెలియకపోయినను దోషములేదు. ఏలననగా, అచ్చట అగ్ని నిమిత్తమాత్రమే! అగ్నిసంబంధముగల తడికట్టెలవలన ధూమము కల్గుచున్నది. ఆకట్టెల, ధూమముల, వాసన ఒక్కటేయగుటచే తడికట్టెలనుండి ధూమము కల్గుచున్నదిగ నిశ్చయము.

కావున కార్యపదార్థమునందు 'అదియేయిది' అని కారణపదార్థము తెలియుచున్నది. కావున వేరైనదిగ వేరుపేరుగ పిలువబడుటయును అవస్థాభేదమునుబట్టియే కలుగునవియని తెలియదగును. అందుచే కారణముకంటె కార్యము వేరుకాదు.

ఇతశ్చ --

అవ:- ఈక్రింద కన్పించెడి హేతువులవలన

155. సత్త్వాచ్చాపరస్య. 2-1-17.

టీ:- అపరస్య = కార్యపదార్థము, సత్త్వాచ్చ = కారణపదార్థమున ఉండుటను బట్టియును.

తా:- కార్యపదార్థము కారణపదార్థమున నుండుటనుబట్టియును కారణముకంటెను కార్యము వేరు పదార్థముకాదు.

అపరస్య-కార్యస్య కారణే సత్త్వాచ్చ కారణాత్కార్యస్యానన్యత్వమ్. లోకవేదయోర్హి కార్యమేవ కారణతయా వ్యపదిశ్యతే. యథా లోకే సర్వమిదం ఘటశరావాదికం పూర్వాహ్ణే మృత్తికైవాసీదితి. వేదే చ 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీది'తి. 17.

కార్యపదార్థము కారణపదార్థమున నుండుటచే కారణముకంటె కార్యమువేరుకాదు. లోకముననను, శాస్త్రముననను కార్యమే కారణముగా చెప్పబడుచున్నది. ఎట్లనిన, ఘటశరావాదికార్యపదార్థములనుచూచిన 'ఇవన్నియు ముందు మృత్తికయే' అని తెలియునట్లే శాస్త్రమునను 'సదేవ ఇదమగ్ర ఆసీత్' ఈ కన్పించు జగత్తు సృష్టికిపూర్వము సత్తనబడు బ్రహ్మముగా నుండెనని చెప్పబడుచున్నది.

156. అసద్వ్యపదేశాదితి చేన్న ధర్మాంతరేణ వాక్యశేషాద్యుక్తేశ్శబ్దాంతరాచ్చ. 2-1-18.

టీ:- అసద్వ్యపదేశాత్ = సృష్టికి ముందు కార్యపదార్థము అసత్తుగా చెప్పబడుటచేనది కారణపదార్థమున లేనిది. ఇతిచేత్ = ఇట్లన్నచో, న = సరికాదు. ఏలననగా, వాక్యశేషాత్ = ఉత్తరవాక్యమువలనను, యుక్తేః = యుక్తివలనను, శబ్దాన్తరాచ్చ = శ్రుత్యన్తరమువలనను, ధర్మాన్తరేణ = ఆకారాన్తరముతో కూడియున్నట్లు తెలియుటచే.

తా:- సృష్టికి ముందు, ఈ జగత్తు అసత్తుగా నుండెనని 'అసదేవేదమగ్ర ఆసీత్' మొదలగు శ్రుతివాక్యములందు చెప్పియుండుటచే కారణపదార్థమున కార్యపదార్థము కలదని చెప్పరాదు అన్నచో, అది సరికాదు.

ఆకారాన్తరమునుబట్టి అట్లు చెప్పబడెను. తర్వాతివాక్యమువలనను, యుక్తివలనను, శ్రుత్యన్తరమువలనను ఇది స్పష్టమగుచున్నది.

యదుక్తం కారణే కార్యస్య సత్త్వం లోకవేదాభ్యామవగమ్యతే ఇతి, తదయుక్తమ్; అసద్వ్యపదేశాత్. 'అసదేవేదమగ్ర ఆసీత్'. 'అసద్వా ఇదమగ్ర ఆసీత్', 'ఇదంవా అగ్రే నైవ కిఞ్చనాసీది'తి; లోకే చ సర్వమిదం ఘటశరావాదికం పూర్వాహ్ణే నాసీదితి. అతో యథోక్తం నోపపద్యత ఇతిచేత్, తన్న; (ధర్మాన్తరేణ) తథావ్యపదేశాత్. స ఖల్వసద్వ్యపదేశస్తస్యైవ కార్యద్రవ్యస్య పూర్వకాలే ధర్మాన్తరేణ-సంస్థానాన్తరేణ, న భవదభిప్రేతేన తుచ్ఛత్వేన. సత్త్వాసత్త్వే హి ద్రవ్యధర్మావితి ఉక్తమ్. తత్ర సత్త్వధర్మాద్ధర్మాన్తరమసత్త్వమ్. ఇదంశబ్దనిర్దిష్టస్య జగతస్సత్త్వధర్మో నామరూపే, అసత్త్వధర్మస్తు తద్విరోధినీ సూక్ష్మావస్థా. అతో జగతో నామరూపయుక్తస్య తద్విరోధిసూక్ష్మదశాపత్తిరసత్త్వమ్, కథమిదమవగమ్యతే? వాక్యశేషాద్యుక్తేః శబ్దాన్తరాచ్చ.

ఆక్షేపము- వైశేషికుడు- కారణపదార్థము కార్యపదార్థము నందున్నట్లు లోకానుభవముచేతను, శాస్త్రముచేతను ఏర్పడుచున్నదనుట తగదు. ఏలననగా, 'అసదేవమగ్ర ఆసీత్' (ఛా.6-2-3) ఈ కన్పించెడి ప్రపంచము సృష్టికి ముందు అసత్తుగానుండెననియు,'అసద్వా ఇదమగ్ర ఆసీత్' (శత.6-1-1) సృష్టికి పూర్వమిది అసత్తుగా నుండెననియు,'ఇదం వా అగ్రే నైవ కిఞ్చనాసీత్' (అష్ట. 2-8) సృష్టికిముందీప్రపంచమేదియు లేదనియు, నీశ్రుతివాక్యములు చెప్పుచున్నవి. సృష్టికి ముందీప్రపంచమెల్లయు అసత్తుగా నుండెననియేగదా. లోకమున నపరాహ్ణకాలమున ఘటశరావాదిపదార్థములను జూచి, యివి పూర్వాహ్ణమున లేవనిగదా చెప్పుదుము. కావుననింతకుముందు జెప్పినట్లు కారణపదార్థమున కార్యపదార్థముండుట సంభవించదు.

వాక్యశేషస్తావత్ 'ఇదం వాగ్రేనైవ కిఞ్చనాసీది' త్యత్ర 'తదసదేవ సన్మనోఽకురుత స్యామితీ'తి. అనేన వాక్యశేషగతేన మనస్కారలిఙ్గేనాసచ్ఛబ్దార్థే తుచ్ఛాతిరిక్తే నిశ్చితే, తదైకార్థ్యాత్ 'అసదేవేద' మిత్యాదిష్వప్యసచ్ఛబ్దార్థస్యాయమేవార్థ ఇతి నిశ్చీయతే. యుక్తేశ్చాసత్త్వస్య ధర్మాన్తరత్వమవగమ్యతే. యుక్తిర్హి సత్త్వాసత్త్వే పదార్థధర్మావవగమయతి. మృద్ద్రవ్యస్య పృథుబుధ్నోదరాకార యోగో ఘటోఽస్తీతి వ్యవహారహేతుః. తస్యైవ తద్విరోధ్యవస్థాన్తరయోగో ఘటో నాస్తీతి వ్యవహారహేతుః. తత్ర కపాలాద్యవస్థాయా స్తద్విరోధిత్వేన సైవ ఘటావస్థస్య నాస్తీతి వ్యవహారహేతుః. న చ తద్వ్యతిరిక్తో ఘటాభావో నామ కశ్చిదుపలభ్యతే; న చ కల్ప్యతే, తావతైవాభావ వ్యవహారోపపత్తేః. తథా శబ్దాన్తరాచ్చ పూర్వకాలే ధర్మాన్తరయోగ ఏవ అవగమ్యతే. శబ్దాన్తరం చ పూర్వోదాహృతం 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీది' ఇత్యాదికమ్. తత్ర హి 'కుతస్తు ఖలు సోమ్యైవం స్యాదితి తుచ్ఛత్వమాక్షిప్య సదేవ సోమ్యేదమగ్ర ఆసీది'తి స్థాపితమ్. 'తద్ధేదంతర్హ్యవ్యాకృతమాసీత్ తన్నామరూపాభ్యాం వ్యాక్రియతే'తి సుస్పష్టముక్తమ్. 18.

సమాధానము- భాష్యకారులు:- అట్లనరాదు. ఆకారభేదమునుబట్టి శ్రుతులట్లు చెప్పెను. కార్యపదార్థము ఉత్పత్తికి పూర్వము, ఆకారాంతరము కలదగుటనుబట్టి అసత్తని యిట్లు శ్రుతి యందు చెప్పబడెనుగాని మీరు చెప్పునట్లు అది అసలు లేనిదగుటచే నిట్లు చెప్పలేదు. సత్తుగ నుండుటయు, అసత్తుగ నుండుటయు పదార్థముయొక్క ఆకారభేదములని యింతకు ముందే చెప్పబడెను. అందు సత్తనబడు ఆకారముకంటె వేరగుఆకారము కలది అగుట అసత్తనబడును. ఈపైశ్రుతి యందు ఇదం - ఇది అనెడి నిర్దేశము జగత్తుయొక్క సత్తనబడు ఆకారపు నామరూపములు. అందుచే అసత్తనబడు ఆకారము దానికి విరుద్ధమగు సూక్ష్మావస్థ. కావున నామరూపములతో కూడియున్న జగత్తు సత్తనబడును. దానికి విరుద్ధమగు సూక్ష్మావస్థగల జగత్తు అసత్తనబడును. కావున యీజగత్తు నామరూపములతో యుండుటకు విరుద్ధమగు సూక్ష్మావస్థకలదగుటయే అసత్తనబడునదని ఏర్పడుచున్నది. ఇదెట్లుతెలియునన్న ఉత్తరవాక్యముచే, యుక్తిచేత, శ్రుత్యన్తరముచేతను తెలియును. 'ఇదం వా అగ్రే నైవ కించనాసీత్' అనుచోట 'తదసదేవ సన్మనోకురుత స్యామితి' అనగా ఆ అసత్తు జగత్తగుదునని తలచెను అనువాక్యశేషమున ఆఅసత్తుకు తలంపుగలదని తెల్పబడెను. ఈ కారణముచే అసత్తనునది బొత్తిగలేనిదికాదని నిశ్చితము. ఈవాక్యము పైవాక్యముతో ఏకార్థకమగుటచే అసదేవేదం అనుచోట అసచ్ఛబ్దముయొక్క అర్థమిట్టిదేయని నిశ్చయింపబడుచున్నది.

యుక్తివిబట్టియు అసత్తనబడునది వేరొక యాకారముచే తెలియవచ్చుచున్నది. ఎట్లన, స్పష్టమగు అడుగుతట్టు, ఉదరము, అంచు మొదలగు ఆకారముచే మృత్తికకు ఘటమనెడి వ్యవహారము. తద్విరుద్ధమగునేవి ఘటములేదనబడును. అనగా ఘటాకారము లేదనియు కపాలాకారము కలదనియు తెలియును. అందుచే ఘటాభావము తెలియుటచే, అభావమొకటివేరుగ కల్పింపతగదు.

అట్లే శ్రుత్యంతరమునుబట్టియు అసత్తనగా ఇంతకుముందు ఆకారాంతరమును పొందినదగుటచేయని స్పష్టము. శ్రుత్యంతరమును ఇంతకుముందే తెల్పితిమి. అది 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్'. ఇచ్చట 'కుతస్తు ఖలు సోమ్యైవం స్యాత్' ఓ సౌమ్యుడా ఇట్లేలవగును? అనుటచే సృష్టికి పూర్వము ఈజగమంతయును బొత్తిగ లేనిదెట్లగునని ఆక్షేపించి, తర్వాత 'సదేవేదమగ్ర ఆసీత్' సృష్టికి ముందు ఈజగత్తు సత్తే అనగా ఉన్నదే అని నిర్ణయింపబడెను. అచట 'తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీత్తన్నామరూపాభ్యాం వ్యాక్రియత' అనగా జగత్తు సృష్టికి ముందు నామరూప అనర్హ మై తర్వాత నామరూపములతో స్పష్టమాయెనని తెల్పబడెను.

ఇదానీం కార్యస్య కారణాదనన్యత్వే నిదర్శనద్వయం ద్వాభ్యాం సూత్రాభ్యాం దర్శయతి-

అవ:- కార్యకారణపదార్థములు వేరుకాదని రెండుసూత్రములచే తెల్పుచున్నారు.

157. పటవచ్చ 2-1-19.

టీ:- పటవచ్చ = వస్త్రమువలె.

తా:- తంతువులు వస్త్రమగువట్లు బ్రహ్మము ప్రపంచమగుచున్నది.

యథా తన్తవ ఏవ వ్యతిషఙ్గవిశేషభాజః పట ఇతి నామరూపకార్యాన్తరాదికం భజన్తే తద్వద్బ్రహ్మాపి. 19.

తంతువులే ఒకవిధమగుచేరికచే వస్త్రరూపనామకార్యాంతరములు పొందునట్లు, బ్రహ్మము జగత్తనెడి నామరూపకార్యాంతరముల పొందుచున్నది.

158. యథా చ ప్రాణాదిః 2-1-20.

టీ:- ప్రాణాదిః = ప్రాణాపానాది వాయువులు, యథా చ = ఎట్లో.

తా:- ఒకే వాయువు వృత్తిభేదమునుబట్టి ప్రాణాపానాదిభేదములు కలదగువట్లు, ఒకే బ్రహ్మ అవస్థాభేదములనుబట్టి జగద్రూపమగును.

యథా చ వాయురేక ఏవ శరీరే వృత్తివిశేషం భజమానః ప్రాణాపానాదినామరూపకార్యాన్తరాణి భజతే; తద్వద్బ్రహ్మైకమేవ విచిత్రస్థిరత్రసరూపం జగద్భవతీతి పరమకారణాత్పరస్మాద్బ్రహ్మణోఽనన్యత్వం జగతస్సిద్ధమ్. 20. (ఇతి ఆరమ్భణాధికరణమ్, 6.)

శ్రీ.భా:- ఒకేవాయువు శరీరమందు వృత్తివిశేషములబొంది ప్రాణాపానాది నామాంతరరూపాంతర కార్యాంతరములను పొందినట్లు ఒకేబ్రహ్మము విచిత్రమగు స్థావరజంగమరూపమగుజగత్తుగ అగుచున్నది. కావున పరమకారణమగు బ్రహ్మముకంటె జగత్తు వేరుకాదని సిద్ధము. (ఆరంభణాధికరణము ముగిసెను-6.)

42. ఇతరవ్యపదేశాధికరణమ్ 2-1-7

159. ఇతరవ్యపదేశాద్ధితాకరణాదిదోషప్రసక్తిః. 2-1-21.

టీ:-ఇతరవ్యపదేశాత్ = జీవుడు బ్రహ్మకంటె వేరుకాదనెడి ఉపదేశముచే, హితాకరణాదిదోషప్రసక్తిః = సృష్టియందు హితాకరణాహితకరణాదిదోషములు ప్రసక్తించును.

తా:- 'తత్త్వమసి' ఈ మొదలగు వాక్యములు జీవుడు బ్రహ్మముకంటెను వేరుకాదని ఉపదేశించునవగుచో, సృష్టియందు హితాకరణాహితకరణాదిదోషములు వచ్చును.

జగతో బ్రహ్మనన్యత్వం ప్రతిపాదయద్భిః 'తత్త్వమసి', 'అయమాత్మా బ్రహ్మ' ఇత్యాదిభిర్వచోభిః బ్రహ్మానన్యత్వం వ్యపదిశ్యత ఇత్యుక్తమ్. తత్రేదం చోద్యతే- యదీతరస్య జీవస్య బ్రహ్మభావోపదిశ్యతే, తదా

బ్రహ్మణస్సార్వజ్ఞ్యసత్య సఙ్కల్పత్వాదియుక్తస్యాత్మనో హితరూపజగదకరణమహితరూపజగత్కరణమిత్యాదయో దోషాః ప్రసజ్యేరన్. ఆధ్యాత్మికాధిదైవికాధిభౌతికానన్తదుఃఖాకరం చేదం జగత్. న చేదృశే స్వానర్థే స్వాధీనో బుద్ధిమాన్ప్రవర్తతే. జీవాద్బ్రహ్మణో భేదవాదిన్యః శ్రుతయో జగద్బ్రహ్మణోరనన్యత్వం వదతా త్వయైవ పరిత్యక్తాః, భేదే సత్యనన్యత్వాసిద్ధేః.

శ్రీ.భా:-జగత్తు బ్రహ్మముకంటెను వేరుకాదని తెలుపునట్టి 'తత్త్వమసి' 'అయమాత్మా బ్రహ్మ' మొదలగు శ్రుతివాక్యములు జీవుడును బ్రహ్మకంటె వేరుకాదని ప్రతిపాదించునని ఇంతకుపూర్వమే అద్వైతులచే చెప్పబడెను. ఇందొకటి విచారింపవలసియున్నది.

ఈ పై శ్రుతివాక్యములు జీవుడు బ్రహ్మమేయని తెలియబరచెడివగుచో సర్వజ్ఞుడు సత్యసంకల్పుడగు బ్రహ్మము తనకు హితమగు జగత్తును సృజింపకపోవుట, అహితమగు జగత్తును సృజించుట మొదలగు దోషములు ప్రసక్తించును. ఈ జగత్తు ఆధ్యాత్మికాధిదైవిక ఆధిభౌతికములనబడు అనంతదుఃఖములకు స్థానముగదా! ఇట్టి తనయొక్క అనర్థముగూర్చి స్వాధీనుడును బుద్ధిమంతుడునగు వాడెవ్వడును ప్రవర్తించడు. జగత్తు బ్రహ్మముకంటె వేరుకాదని ప్రతిపాదించు అద్వైతశ్రుతులను స్వీకరించి, జీవబ్రహ్మములకు భేదమును ప్రతిపాదించెడి శ్రుతులను అద్వైతులు పరిత్యజించిరి. ఇట్లు అభేద,భేదశ్రుతులు రెండిటిలో వారు అభేదశ్రుతులను మాత్రమే అంగీకరించినను భేదశ్రుతులప్రకారము అనన్యత్వము సిద్ధింపదుకదా.

ఔపాధికభేదవిషయా భేదశ్రుతయః, స్వాభావికాభేదవిషయాశ్చాభేదశ్రుతయ ఇతి చేత్, తత్రేదం వక్తవ్యమ్- స్వభావతః స్వస్మాదభిన్నం జీవం కిమనుపహితం జగత్కారణం బ్రహ్మ జానాతి వా? న వా? న జానాతి చేత్, సర్వజ్ఞత్వహానిః. జానాతి చేత్, స్వస్మాదభిన్నస్య జీవస్య దుఃఖం స్వదుఃఖమితి జానతో బ్రహ్మణో హితాకరణాహితకరణాదిదోషప్రసక్తిరనివార్యా జీవబ్రహ్మణోరజ్ఞానకృతో భేదః, తద్విషయా భేదశ్రుతిరితి చేత్, తత్రాపి జీవాజ్ఞానపక్షే పూర్వోక్తో వికల్పస్తత్ఫలం చ తదవస్థమ్ బ్రహ్మాజ్ఞానపక్షే స్వప్రకాశస్వరూపస్య బ్రహ్మణోఽజ్ఞానసాక్షిత్వం తత్కృతజగత్సృష్టిశ్చ న సంభవతి. అజ్ఞానేన ప్రకాశస్తిరోహితశ్చేత్, తిరోధానస్య ప్రకాశనివృత్తికరత్వేన ప్రకాశస్యైవ స్వరూపత్వాత్స్వరూపనివృత్తిరేవేతి స్వరూపనాశాదిదోషసహస్రం ప్రాగేవోదీరితమ్. అత ఇదమసఙ్గతం బ్రహ్మణో జగత్కారణత్వమ్. 21.

ద్వైతాద్వైతి:- భేదశ్రుతులు జీవబ్రహ్మములు వేరైనవని తెలుపునవి. అనగా ఉపాధిచే కల్గుభేదమును తెల్పునవి. అభేదశ్రుతులు జీవబ్రహ్మలకు అభేదమును ప్రతిపాదించునవి. అనగా జీవబ్రహ్మములకు స్వాభావికమగు అభేదమును తెలుపునవి.

భాష్యకారులు- ఇచ్చట నొకటి విచారింపవలయును. అవిద్యచే కప్పబడనిది, జగత్కారణమునగు బ్రహ్మము స్వాభావికముగ తనకంటెను వేరుకాని జీవుని తెలుసుకొనుచున్నదా? లేదా? తెలుసుకొనుట లేదన్నచో బ్రహ్మముయొక్క సర్వజ్ఞత్వమునకు లోపము కలుగును. తెలుసుకొనుచున్న దన్నచో తనకంటెవేరుకాని ఈ జీవునికిగలదుఃఖము, తనదుఃఖమేయని యెరుగునట్టిదగు బ్రహ్మము జగత్తు ననుకూలమైనదిగ సృజించకపోవుట, ప్రతికూలమైన దానిని సృజించుట యిట్టి దోషములేర్పడును.

ఒకవేళ జీవబ్రహ్మములకుగల భేదము అజ్ఞానమూలకమనియు దానినే భేదశ్రుతులు తెలుపుచున్నవనియ అద్వైతులు చెప్పుచో, జీవాజ్ఞానపక్షమున ఇంతకు పూర్వమే తెలిపిన వికల్పములును వానిఫలములును ఇంతవరకు నివారింపబడలేదు. మరియు, బ్రహ్మాజ్ఞానపక్షమున స్వప్రకాశస్వరూపమగు బ్రహ్మము అజ్ఞానసాక్షియగుటయు, జగత్తును సృజించుటయును సంభవించవు. ఏలనన, అజ్ఞానముచే ప్రకాశమునకు కలుగు తిరోధానము (అడ్డు) ఆ ప్రకాశమునకు నివృత్తిని (అటంకమును) కలిగించునుగదా. ప్రకాశమే స్వరూపమగుటచే స్వరూపనివృత్తి కల్గవలయును. అందుచే, స్వరూపనాశము మొదలగు వేలాదిదోషములేర్పడునని ముందే చెప్పబడెను.

పూర్వపక్షము- ఇందుచే పైన చెప్పిన ప్రకారము, బ్రహ్మము జగత్కారణమనెడి అంశము (విషయము) అసంగతము.

అవ:- ఇట్లువచ్చిన ఆక్షేపము పరిహరించుటకై-

160. అధికం తు భేదనిర్దేశాత్ 2-1-22.

టీ:-భేదనిర్దేశాత్ = బ్రహ్మముకంటె జీవుడు భిన్నుడని శ్రుతులు చెప్పుచుండుటచే, అధికమ్ = జీవునికంటె బ్రహ్మము వేరగు పదార్థము, తు = కావున పూర్వపక్షము సరికాదు.

తా:- బ్రహ్మమునకంటె జీవుడు భిన్నుడని శ్రుతులు చెప్పుచుండుటచే, జీవునికంటెను బ్రహ్మము వేరుపదార్థము. కావున పూర్వపక్షము సరికాదు.

తుశబ్దః పక్షం వ్యావర్తయతి. ఆధ్యాత్మికాదిదుఃఖయోగార్హాత్ ప్రత్యగాత్మన అధికమ్ అర్థాన్తరభూతం బ్రహ్మ. కుతః? భేదనిర్దేశాత్. ప్రత్యగాత్మనో హి భేదేన నిర్దిశ్యతే పరంబ్రహ్మ 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మాఽన్తర్యామ్యమృతః', 'పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా జుష్టస్తతస్తేన అమృతత్వమేతి', 'స కారణం కరణాధిపాధిపః', 'తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యోఽభిచాకశీతి', 'జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశౌ' ,'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తః', 'ప్రాజ్ఞేనాత్మనాఽన్వారూఢః', 'అస్మాన్మాయీ సృజతే విశ్వమేతత్తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః', 'ప్రధానక్షేత్రజ్ఞపతిర్గుణేశః', 'నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామేకో బహూనాం యో విదధాతి కామాన్', 'యోఽవ్యక్తమన్తరే సఞ్చరన్ యస్యావ్యక్తం శరీరం యమవ్యక్తం న వేద యోఽక్షరమన్తరే సఞ్చరన్ యస్యాక్షరం శరీరం యమక్షరం న వేద ఏష సర్వభూతాన్తరాత్మా అపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' ఇత్యాదిభిః. 22.

సిద్ధాంతము- అట్లుచెప్పుట తగదు. ఆధ్యాత్మికాదిదుఃఖములకుతగిన జీవునికంటె బ్రహ్మము వేరైనది. ఏలనన, బ్రహ్మము జీవునికంటె వేరైనదిగ శ్రుతులయందు నిర్ణయింపబడినది. వాజసనేయులు 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మాన్తర్యామ్యమృతః' (బృ. 5-7-22) అనగా, ఏ పరబ్రహ్మము ప్రత్యగాత్మయందున్నదై, ప్రత్యగాత్మచే తెలియబడక, ప్రత్యగాత్మయే శరీరముగ కలదై, దానిలోనుండి దానిని నియమించుచున్నదో, అదినీయొక్క ఆత్మయు, అంతర్యామియు, అమృతస్వరూపుడును అని చెప్పుచున్నారు. 'పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా జుష్టస్తతస్తేనామృతత్వమేతి' (శ్వే.1-6) ప్రత్యగాత్మను, ప్రేరకుడగు పరమాత్మనున్ను భిన్నపదార్థములుగ నెరిగి పరమాత్మచే అనుగ్రహింపబడినవాడు నిత్యమగు మోక్షమును బొందుచున్నా డనియు, 'స కారణం కరణాధిపాధిపః' (శ్వే. 6-9) ఆపరబ్రహ్మము కారణభూతుడును, ఇంద్రియాధిపతి అగు ప్రత్యగాత్మకు అధిపతియనియు, 'తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యోఽభిచాకశీతి' (శ్వే.4-6) వీరిద్దరిలో ప్రత్యగాత్మ కర్మఫలమునను భవించును, బ్రహ్మ దానిననుభవించక ప్రకాశించుచున్నాడు అని చెప్పబడెను. 'జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశౌ'(శ్వే.1-9) ఒకడు సర్వజ్ఞుడు, మరొకడు అజ్ఞుడును,ఒకడు ఈశ్వరుడు (శాసకుడు), మరొకడు శాసింపబడువాడును ఇద్దరును పుట్టుకలేనివారే అనుచున్నది. 'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తః', 'ప్రాజ్ఞేనాత్మనా అన్వారూఢః' (బృ.6-3-21) సర్వజ్ఞుడగు ఆత్మచే వ్యాపింపబడినవాడు అనుచున్నది. 'అస్మాన్మాయీ సృజతే విశ్వమేతత్తస్మింశ్చాన్యో మాయయా సన్నిరుద్ధః' (శ్వే.4-9) దీని నుండీ మాయాధీశ్వరుడగు బ్రహ్మము ఈజగత్తునంతయును సృజించుచున్నాడు, మరొకడు బద్ధుడై ఉన్నాడు అనుచున్నది. 'ప్రధానక్షేత్రజ్ఞపతిర్గుణేశః' (శ్వే.6) పరబ్రహ్మము ప్రకృతికిని ప్రత్యగాత్మకును అధిపతి, గుణములకు అధిపతి అనుచున్నది. 'నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామేకో బహూనాం యో విదధాతి కామాన్' (శ్వే.6-16) నిత్యుడును చేతనుడును ఒక్కడును అగు నెవ్వడు, నిత్యులును పెక్కండ్రునగు చేతనులు అనగా ప్రత్యగాత్మలు కోరెడి వాటిని కల్గజేయుచున్నాడో అనియు చెప్పుచున్నది. 'యోఽవ్యక్తమంతరే

సంచరన్యస్యావ్యక్తం శరీరం యమవ్యక్తం న వేద యోఽక్షరమంతరే సంచరన్యస్యాక్షరం శరీరం యమక్షరం న వేద ఏష సర్వభూతాంతరాత్మాపహతపాప్మా దివ్యో దేవ ఏకో నారాయణః' (సుబా.77) ఎవ్వడు అవ్యక్తమున (ప్రకృతియందు) సంచరించుచున్నాడో, ఎవనికి అవ్యక్తము శరీరమో, ఎవనిని అవ్యక్తము తెల్సుకొనదో, ఎవడు ప్రత్యగాత్మయందు సంచరించుచున్నాడో, ఎవనికి ప్రత్యగాత్మ శరీరమో, ఎవనిని ప్రత్యగాత్మ తెల్సికొనలేదో, అతడు అనగా పరబ్రహ్మము సర్వభూతములకు అంతరాత్మయు, అపహతపాప్మడును, పరమపదము నందుండువాడును, దేవుడును, ఒక్కడును అగు నారాయణుడు అనుచు ప్రత్యగాత్మకంటె పరబ్రహ్మము వేరని తెల్పుచున్నది.

161. అశ్మాదివచ్చ తదనుపపత్తిః 2-1-23.

టీ:- అశ్మాదివత్ = శిలాకాష్ఠాదులును బ్రహ్మమును ఒకటికానట్లు, తదనుపపత్తిః = జీవేశ్వరులకు ఐక్యము కుదురదు.

తా:- శిలాకాష్ఠాది పదార్థములును బ్రహ్మమును ఒకటియగుట అసంభవమగునట్లు జీవుడును బ్రహ్మమును ఒకేపదార్థమగుట అసంభవము.

అశ్మకాష్ఠలోష్ఠతృణాదీనామత్యంతహేయానాంసతతవికారాస్పదానామచిద్విశేషాణాం నిరవద్యనిర్వికారనిఖిలహేయప్రత్యనీక కల్యాణైకతానస్వేతరసమస్తవస్తువిలక్షణానన్తజ్ఞానానందైకస్వరూపనానావిధానంతమహావిభూతిబ్రహ్మస్వరూపైక్యం యథా నోపపద్యతే, తథా చేతనస్యాప్యనంత దుఃఖయోగార్హస్య ఖద్యోతకల్పస్య 'అపహతపాప్మా' ఇత్యాదివాక్యావగత సకలహేయప్రత్యనీక అనవధికాతి శయాసంఖ్యేయకల్యాణగుణాకరబ్రహ్మభావానుపపత్తిః. సామానాధికరణ్యనిర్దేశః 'యస్యాత్మా శరీర' మిత్యాది శ్రుతేర్జీవస్య బ్రహ్మశరీరత్వాద్బ్రహ్మణో జీవశరీరతయా తదాత్మత్వేనావస్థితేర్జీవప్రకారబ్రహ్మప్రతిపాదనపరశ్చైతదవిరోధీ ప్రత్యుత ఏతస్య అర్థస్యోపపాదకశ్చేతి 'అవస్థితేరితి కాశకృత్స్న' ఇత్యాదిభిరసకృదుపపాదితమ్. అతః సర్వావస్థం బ్రహ్మచిదచిద్వస్తుశరీరమితి సూక్ష్మచిదచిద్వస్తు శరీరం బ్రహ్మకారణమ్; తదేవ బ్రహ్మస్థూలచిదచిద్వస్తుశరీరం జగదాఖ్యం కార్యమితి జగద్బ్రహ్మణో స్సామానాధికరణ్యోపపత్తిః. జగతో బ్రహ్మకార్యత్వమ్, బ్రహ్మణోఽనన్యత్వమ్, అచిద్వస్తునో జీవస్య చ బ్రహ్మణశ్చ పరిణామిత్వ దుఃఖిత్వకల్యాణగుణాకరత్వస్వభావాస్సంకరసర్వశ్రుత్యవిరోధశ్చ భవతి. 'సదేవసోమ్యేదమగ్ర ఆసీదేకమేవే'త్యవిభాగావస్థాయామవ్య చిద్యుక్తజీవస్య బ్రహ్మశరీరతయా సూక్ష్మరూపేణావస్థానమవశ్యాభ్యుపగంతవ్యమ్. 'వైషమ్యనైర్ఘృణ్యేన సాపేక్షత్వాత్', 'న కర్మావిభాగాదితి చేన్నానాదిత్వాదుపపద్యతేచాప్యుపలభ్యతే చే'తి సూత్రద్వయోదితత్వాత్తదానీమపి సూక్ష్మరూపేణావస్థానస్య. అవిభాగస్తు నామరూపవిభాగాభావాదుపపద్యతే. అతో బ్రహ్మకారణత్వం సంభవత్యేవ.

శ్రీ.భా:- మిక్కిలి చెడ్డవియు, ఎల్లప్పుడును మార్పుచెందునట్టివియును, అచిత్పదార్థములగు రాయి, కట్టె, మట్టిగడ్డ, గడ్డిమొదలగు పదార్థములకు, హేయరహితమును, వికారరహితస్వరూపమును హేయప్రత్యనీకమును కల్యాణగుణాకరమును స్వేతరసమస్తవస్తువిలక్షణమును అనంతములగు జ్ఞానానందాదిస్వరూపమును, అనంతమై నానావిధవిభూతియుక్తమగు పరబ్రహ్మముతో ఐక్యమెట్లు అసంభవమో, అట్లే చేతనుడైనను అనంతదుఃఖభాజనుడై మిణుగురుపురుగువంటి ప్రత్యగాత్మకు అపహతపాప్మత్వాదికల్యాణగుణాకరుడగు పరబ్రహ్మముతోనైక్యము సంభవించదు. ఒకవేళ శ్రుతులు జీవుడును బ్రహ్మమును ఒకటేయని సామానాధికరణ్యముచెప్పినచో నదిఐక్యమును చెప్పుటకుకాదు. ప్రకారప్రకారి, శరీరశరీరిసంబంధమును తెలియబఱచుటకే అగుటచే ప్రస్తుతముతో విరోధించదు.మరియు దాని నింకను బలపరచుచున్నది.

ఈవిషయము 'అవస్థితేరితి కాశకృత్స్నః' (బ్ర.సూ.1-4-22) అనుసూత్రములచేప్రతిపాదించబడెను. కావున అన్ని అవస్థలయందును అనగా కారణకార్యావస్థలందును బ్రహ్మచిదచిత్పదార్థములను శరీరముగ కలదియగుటచే సూక్ష్మచిదచిద్విశిష్టమై కారణమును స్థూలచిదచిద్విశిష్టమై కార్యరూపమును, కలదగుచున్నది. ఈహేతువుచే సామానాధికరణ్యముచే జగత్తు బ్రహ్మమనుటతగును. ఇట్లు అంగీకరించుచోజగద్బ్రహ్మలకు అభేదమును, జగత్తు

బ్రహ్మముయొక్క కార్యమగుటయు, అచిత్పదార్థము పరిణమించునదనియు, జీవుడు దుఃఖియనియు బ్రహ్మము కల్యాణగుణాకరుడనియు చెప్పబడెడు స్వభావములకు సాంకర్యము లేకపోవుటయు శ్రుతివాక్యములకు పరస్పరము విరోధములేకపోవుటలు ఏర్పడును. 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ ఏక మేవాద్వితీయమ్' అనుచోట అవిభాగావస్థయందును అచిత్తుతోగూడిన జీవుడు, అతిసూక్ష్మరూపముతో బ్రహ్మమునకు శరీరభూతుడని అంగీకరించవలెను. 'వైషమ్య నైర్ఘృణ్యే న సాపేక్షత్వాత్', 'న కర్మావిభాగాదితి చేన్నానాదిత్వాదుపపద్యతే చాప్యుపలభ్యతే చ' (బ్ర.సూ. 2-1-34/35) అనుసూత్రములచే జీవులు అతిసూక్ష్మరూపముచే బ్రహ్మయందున్నట్లు సూత్రకారులే తెలిపియున్నారు. ఇట్లు నామరూప అవిభాగముగా నుండుటచే బ్రహ్మము కారణమగుట సంభవమే.

యే పునరస్యైవ జీవస్యావిద్యావియుక్తావస్థామభిప్రేత్యేమం భేదం వర్ణయంతి. తేషామిదం సర్వమసంగతం స్యాత్. న హి తదవస్థస్య సర్వజ్ఞత్వం సర్వేశ్వరత్వం సమస్తకారణత్వం సర్వాత్మకత్వం సర్వనియంతృత్వమిత్యాదీని సంతి. అనేనైవ రూపేణ హ్యాభిః శ్రుతిభిః ప్రత్యగాత్మనో భేదః ప్రతిపాద్యతే. తత్సర్వం హ్యావిద్యాపరికల్పితం త్వన్మతే. న చావిద్యాపరికల్పితస్యావిద్యావస్థాయాం శుక్తికారజతాదిభేదవత్పరస్పరభేదోఽత్ర సూత్రకారేణ 'అధికం తు భేదనిర్దేశా'దిత్యాదిషు ప్రతిపాద్యతే. బ్రహ్మజిజ్ఞాసా కర్తవ్యేతి జిజ్ఞాస్యతయా ప్రక్రాన్తస్య బ్రహ్మణో జగజ్జన్మాదికారణస్య వేదాన్తవేద్యత్వమ్. తస్య చ స్మృతిన్యాయవిరోధపరిహారశ్చ క్రియతే. 'అపీతౌ తద్వత్ప్రసంగాదసమంజసమ్', 'న తు దృష్టాంతభావా' దితి సూత్రద్వయమేతదధికరణసిద్ధమనువదతి. తత్ర హి విలక్షణయోః కార్యకారణభావసమ్భవ ఏవ అధికరణార్థః. 'అసదితి చేన్న ప్రతిషేధమాత్రత్వా' దితి చ పూర్వాధికరణస్థమనువదతి. 23. (ఇతి ఇతరవ్యపదేశాధికరణమ్. 7)

అద్వైతమతవిమర్శనము- అవిద్యావియుక్తుడగు జీవభేదమును శ్రుతులు చెప్పుచున్నవనెడి కొందరి (అద్వైతులుమొదలగువారి) వాదన అసంగతము. ఏలనన సర్వజ్ఞత్వ,సర్వేశ్వరత్వ, సకలకారణత్వ,సర్వవ్యాపకత్వ, సర్వనియంతృత్వాది భేదములనుబట్టి బ్రహ్మకు జీవులకు భేదము ప్రసిద్ధము. వారిమతరీత్యా సర్వజ్ఞత్వాదులన్నియు అవిద్యాకల్పితములు. ఒకవేళ అవిద్యాకల్పితుడగు జీవునికి అవిద్యావస్థయందలి భేదము, ముత్యపుచిప్పను వెండిగా భ్రమించిన భేదమువంటిదని, అట్టిభేదమునే 'అధికం తు భేదనిర్దేశాత్' మొదలగుసూత్రములు చెప్పుచున్నవనుట అసంగతము. ఇంతకు ముందు 'అథాతో బ్రహ్మజిజ్ఞాసా' (బ్ర.సూ.1-1-1)యందు విచారింపబడి జగజ్జన్మాదికారణమగు బ్రహ్మమును తెల్పుటయే వేదాంతశాస్త్రముఖ్యోద్దేశము. ఇట్టి విషయమునకు స్మృతిన్యాయములకుగల విరోధము ప్రస్తుతము పరిహరింపబడు చున్నది. ఈ అధికరణమున ప్రతిపాదింపబడిన విషయమే 'అపీతౌ తద్వత్ప్రసంగాదసమంజసమ్', 'న తు దృష్టాంతాభావాత్' (బ్ర.సూ.2-1-8/9) సూత్రములచే ననువదింపబడుచున్నది. అన్యోన్యవిలక్షణపదార్థములగు అచేతన (ప్రకృతికిని) జగత్తునకును చేతనుడగుబ్రహ్మకు కార్యకారణభావము సంభవమని పై సూత్రములు ప్రతిపాదించుచున్నవి. 'అసదితి చేన్న ప్రతిషేధమాత్రత్వాత్' (బ్ర.సూ.2-1-7) అనుచోట పూర్వాధికరణమున చెప్పిన దానిని అనువదించుచున్నారు. (ఇతరవ్యపదేశాధికరణము ముగిసెను-7.)

43. ఉపసంహారదర్శనాధికరణము 2-1-8

162. ఉపసంహారదర్శనాన్నేతి చేన్న క్షీరవద్ధి. 2-1-24

టీ:- ఉపసంహారదర్శనాత్ = కార్యోత్పత్తికై ఉపకరణముల గ్రహించుట లోకమున కనిపించుటచే న = ప్రపంచము ఈశ్వరకార్యమగుట తగదు. ఇతి చేత్ = ఇట్లన్నచో, న = అదిసరికాదు. ఏలనన, క్షీరవద్ధి = పాలుసహజముగనే పెరుగగుటవలెనే ప్రసిద్ధము.

తా:- ఘటపటాదులకు కర్తలగు కులాలాదులు మట్టి, దండము మొదలగు సాధనములతో తమతమ కార్యములను చేయుచున్నట్లు లోకమున కలదు. ఇట్టి సాధనసహాయము పరబ్రహ్మకు లేకపోవుటచే బ్రహ్మము

జగత్కారణముకాదనరాదు. అతడు సహాయములేనివాడయ్యు పాలు సహజముగ పెరుగగునట్లే తన విచిత్రశక్తియోగమున జగత్తుగా పరిణమించుచున్నాడు.

పరస్య బ్రహ్మణస్సర్వజ్ఞస్య సత్యసంకల్పస్య స్థూలసూక్ష్మావస్థసర్వచేతనాచేతనవస్తుశరీరతయా సర్వప్రకారత్వేన సర్వాత్మకత్వం సకలేతరవిలక్షణత్వం చావిరుద్ధమితి స్థాపితమ్. ఇదానీం సత్యసంకల్పస్య పరస్య బ్రహ్మణస్సంకల్పమాత్రేణ విచిత్రజగత్సృష్టియోగో న విరుద్ధ ఇతి స్థాప్యతే. నను చ పరిమితశక్తీనాం కారకకలాపోపసంహారసాపేక్షత్వదర్శనేన సర్వశక్తేః బ్రహ్మణః కారకకలాపానుపసంహారేణ జగత్కారణత్వవిరోధః కథమాశఙ్క్యతే? ఉచ్యతే- లోకే తత్తత్కార్యజననశక్తియుక్తస్యాపి తత్తదుపకరణాపేక్షిత్వదర్శనాత్ సర్వశక్తియుక్తస్య పరస్య బ్రహ్మణోఽపి తత్తదుపకరణవిరహిణః స్రష్టృత్వం నోపపద్యత ఇతి కస్యచిన్మన్దధియశ్శఙ్కా జాయత ఇతి సా నిరాక్రియతే. ఘటపటాదికారణభూతానాం కులాలకువిన్దాదీనాం తజ్జననసామర్థ్యే సత్యపి కానిచిదుపకరణాన్యుపసంహృత్యైవ జనయితృత్వం దృశ్యతే. తజ్జననాశక్తాః కారకకలాపోపసంహారేఽపి జనయితుం న శక్నువన్తి. శక్తాః పునః కారకకలాపోపసంహారే జనయన్తీత్యేతావానేవ విశేషః. బ్రహ్మణోఽపి సర్వశక్తేః సర్వస్య జనయితృత్వం తదుపకరణానామనుపసంహారే నోపపద్యతే; ప్రాక్సృష్టేశ్చాసహాయత్వమ్, 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్', 'ఏకో హ వై నారాయణ ఆసీ' దిత్యాదిషు ప్రతీయతే. అతస్స్రష్టృత్వం నోపపద్యత ఇత్యేవం ప్రాప్తమ్. తదిదమాశఙ్కతే- (ఉపసంహారదర్శనాన్నేతి చేదితి.)

- పూర్వాధికరణమునకు ఈ అధికరణముతో కల సంబంధము -

శ్రీ.భా:- సర్వజ్ఞుడును సత్యసంకల్పుడును నగు పరబ్రహ్మము సూక్ష్మస్థూలావస్థలలోనున్న ఈ సకల చేతనాచేతనములను శరీరముగా కలవాడగుటచే అన్నిశరీరములునై అన్నిటికిని అంతరాత్మయగుట, స్వేతరసకలవస్తువిలక్షణుడగుటయువిరుద్ధముకాదని పూర్వాధికరణమున స్థాపింపబడెను. సత్యసంకల్పుడగు పరబ్రహ్మము సంకల్పమాత్రముచే ఈవిచిత్రజగత్తును సృజించుట విరుద్ధముకాదని ఈఅధికరణమున తెలుపుచున్నారు.

పూర్వపక్షము- పరిమితమగు శక్తికలిగిన మనము ఏదైన నొకకార్యము చేయవలెనన్న, తగిన సాధనసంపత్తిలేక చేయజాలము. సర్వేశ్వరుడు సర్వశక్తుడగుటచే ఏ సాధనములనపేక్షింపకయే జగత్సృష్టి నొనర్పవచ్చును. కావున నతడు జగత్తును సృజించుట ఎంతమాత్రము విరుద్ధముకాదు. ఇట్లుండ దానినిగూర్చి ఏల శంకింపవలెనని అడుగపనిలేదు. ఏలనన ఒకనికొక కార్యము చేయుటకు తగిన సామర్థ్యమున్నను సాధనసామగ్రిలేకున్నచో చేయజాలడు. అట్లే ఈశ్వరుడు సర్వశక్తుడైనను తగినసాధనములులేక చేయజాలడని కొందరు మందమతులు శంకింప, అట్టివారి శంకను ఈ అధికరణమున త్రోసిపుచ్చుచున్నారు. కులాలకువిందాదులు ఘటపటాదులను సృజించు సమర్థులైనను, తగిన సాధనములతో కూడియున్నపుడే సృజింప సమర్థులగుదురు. కాని వారికి సృజించు శక్తియేలేనపుడు సాధనములున్నను సమర్థులుకారు. శక్తులైనను సాధనములున్ననే చేయుచున్నారు. శక్తియున్ననులేకున్నను వారలకుండు విశేషమిదియే. కావున బ్రహ్మము సర్వశక్తుడైనను తగిన సాధనములు లేక దేనినీ సృజింపనేరడు. సృష్టికి పూర్వము బ్రహ్మము ఒక్కడేతప్ప మరేదియులేదని 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్', 'ఏకమేవాద్వితీయమ్', 'ఏకోహ వై నారాయణ ఆసీత్' ఈ మొదలగు శ్రుతివాక్యములు తెలుపుచున్నవి. కావున బ్రహ్మము జగత్స్రష్టయనరాదని పూర్వపక్షమురాగా-

పరిహరతి - న క్షీరవద్ధితి. న సర్వేషాం కార్యజననశక్తానాముపసంహారసాపేక్షత్వమస్తి, యథా క్షీరజలాదేర్దధిహిమజనన శక్తస్య తజ్జననే. ఏవం బ్రహ్మణోఽపి స్వయమేవ సర్వజననశక్తేస్సర్వస్య జనయితృత్వముపపద్యతే. హితి(హి) ప్రసిద్ధవన్నిర్దేశశ్చోద్యస్య మన్దతాఖ్యాపనాయ. క్షీరాదిష్వాతఞ్చనాద్యపేక్షా న దధ్యాదిభావాయ, అపి తు శైఘ్ర్యార్థం రసవిశేషార్థం చ. 24.

సిద్ధాంతము- లోకమున ప్రతిపదార్థమును తగిన సాధనసామగ్రితోనే ఏర్పడుచున్నదను నియమములేదు. క్షీరములు దధిగాను, ఉదకములు గడ్డగను పరిణమించుట ఏ సాధనసంపత్తిలేకనే అగుచున్నదిగదా! అట్లే సర్వము

సృజింపజేయగలసామర్థ్యము బ్రహ్మకు స్వయముగనేఉండుటచే సృష్టియొనర్చుట సాధ్యమే. సూత్రమున 'హి'శబ్దము ఉదాహరణయొక్కలోకప్రసిద్ధిని తెలుపుచు పైశంక బలీయముకాదని సూచించుచున్నది. క్షీరాదులు దధ్యాదిగ మారవలెనన్న తోడుపెట్టుట (ఆతంచనాదులు) చేయుచుంటిమిగదాయని శంకింపవచ్చును. శీఘ్రముగ పరిణమించుటకును రుచికిని చేయుచుంటిమేగాని అట్లుగాకున్నను మార్పుకలుగుచున్నదని యెఱుగుము.

163. దేవాదివదపి లోకే 2-1-25.

టీ:- లోకే = తమతమలోకములందు, దేవాదివత్ = దేవతలు మొదలగువారివలెనే.

తా:- దేవతాదులు తమతమలోకముల బాహ్యసాధనములుకోరకయే తమ సంకల్పమాత్రముననే తాము కోరిన వస్తువులను నిర్మించుకొనునట్లు పరబ్రహ్మమున్ను తన సంకల్పమాత్రముచే ఈ జగత్సృష్టిని చేయగలడు.

యథా దేవాదయః స్వే స్వే లోకే సంకల్పమాత్రేణ స్వాపేక్షితాని సృజంతి, తథా అసౌ పురుషోత్తమః కృత్స్నం జగత్ సంకల్పమాత్రేణ సృజతి. దేవాదీనాం వేదావగతశక్తీనాం దృష్టాంతతయోపాదానం బ్రహ్మణో వేదావగతశక్తేస్సుఖగ్రహణాయేతి ప్రతిపత్తవ్యమ్. 25. (ఇతి ఉపసంహారదర్శనాధికరణమ్)

శ్రీ.భా:- దేవతాదులు తమతమ లోకములలో సంకల్పమాత్రముననే తమకు కావలసినవానిని సృజించుకొనునట్లు పరబ్రహ్మమును తన సంకల్పమాత్రముననే యీ సకల జగమును సృజించుచున్నాడు. వేదావగతశక్తుడగు పరబ్రహ్మముయొక్క సామర్థ్యమును సులభముగ గ్రహించుటకై వేదావగతశక్తిగల దేవాదులను ఉదాహరణముగ చెప్పుచుండిరి. (ఉపసంహారదర్శనాధికరణము ముగిసెను-8)

44. కృత్స్న ప్రసక్త్యధికరణము 2-1-9

164. కృత్స్నప్రసక్తిర్నిరవయవత్వశబ్దకోపో వా. 2-1-26.

టీ:-కృత్స్నప్రసక్తిః = బ్రహ్మము నిరవయవమగుటచే యావద్బ్రహ్మమును జగత్తుగా పరిణమించునని ఏర్పడును. వా = అట్లుకానిచో, నిరవయవత్వశబ్దకోపః = బ్రహ్మము నిరవయవమని చెప్పు శ్రుతులతో విరోధించును.

తా:- కారణావస్థయందు బ్రహ్మము నిరవయవమగుటచే యావద్బ్రహ్మము జగత్తుగ ఉపయోగపడునని అంగీకరింపవలెను. వేరువిధముగ చెప్పుకొన్నచో బ్రహ్మము నిరవయవమని ప్రతిపాదించునట్టి శ్రుతులు విరోధించును.

'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్', 'ఇదం వా అగ్రే నైవ కించనాసీత్', 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీ' దిత్యాదిషు కారణావస్థాయాం బ్రహ్మైకమేవ నిరవయవమాసీదితి, కారణావస్థాయాం నిరస్తచిదచిద్విభాగతయా నిరవయవం బ్రహ్మైవాసీది త్యుక్తమ్. తదవిభాగమేకం నిరవయవమేవ బ్రహ్మ 'బహుస్యా' మితి సఙ్కల్ప్య ఆకాశవాయ్వాదివిభాగం బ్రహ్మాదిస్తమ్బపర్యంత క్షేత్రజ్ఞవిభాగం చాభవదితి చోక్తమ్. ఏవం సతి తదేవ పరంబ్రహ్మ కృత్స్నం కార్యత్వేనోపయుక్తమిత్యభ్యుపగన్తవ్యమ్. అథ చిదంశః క్షేత్రజ్ఞవిభాగవిభక్తః, అచిదంశశ్చాకాశాదివిభాగవిభక్త ఇత్యుచ్యతే; తదా, 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్, ఏకమేవాద్వితీయమ్' 'బ్రహ్మైకమేవ ఆత్మైక ఏవే'త్యేవమాదయః కారణభూతస్య బ్రహ్మణో నిరవయవత్వవాదినశ్శబ్దాః కుప్యేయుః - బాధితా భవేయుః. యద్యపి సూక్ష్మచిదచిద్వస్తుశరీరం బ్రహ్మ కారణం స్థూలచిదచిద్వస్తుశరీరం బ్రహ్మకార్యమిత్యభ్యుపగమ్యతే; తథాపి శరీర్యంశస్యాపి కార్యత్వాభ్యుపగమాదుక్తదోషో దుర్వారః. తస్య నిరవయవస్య బహుభవనం చ నోపపద్యతే; కార్యత్వానుపయుక్తాంశ స్థితిశ్చ నోపపద్యతే; తస్మాదసమంజసమివాభాతి. అతో బ్రహ్మకారణత్వం నోపపద్యతే. 26.

పూర్వపక్షము- శ్రీ.భా- 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్', 'ఇదం వా అగ్రేనైవ కించనాసీత్' 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్' ఈ మొదలగు శ్రుతివాక్యములు కారణావస్థయందు బ్రహ్మమొక్కటిగనే అనగా నామరూపవిభాగములేనిదిగనే ఉండెనని చెప్పుచున్నవి. అనగానిది, చిత్తు ఇది అచిత్తు అనెడి విభాగములేకపోవుటచే నిరవయవమని చెప్పబడెను. అట్టి బ్రహ్మము 'బహు స్యాం' నేను అనేకముగ నగుదును అని సంకల్పించి ఆకాశపంచ

భూతవిభాగముగలదిగను బ్రహ్మాదిస్తంబపర్యంతముందు చేతనాచేతనములనబడు విభాగముగలదిగనయ్యెనని చెప్పబడెను. అప్పుడు పరబ్రహ్మ కార్యరూపముగ వికరింపబడెనని అంగీకరింపవలసి వచ్చును. బ్రహ్మముయొక్క చేతనాంశము జీవులుగను అచేతనాంశము ఆకాశముగను విభజింపబడుచున్నదనెదవా? అగుచో పైవాక్యములందు బ్రహ్మమొక్కటియే దానియందే అవయవాదివిభాగములు లేవనెడిదానికి బాధితమగును. సూక్ష్మస్థూలచిదచిదాత్మక జగత్తు శరీరముగాగలబ్రహ్మమని అంగీకరించినను, శరీరియగునంశము సహితము కార్యమేయగుటచే పూర్వోక్తదోషము అనగా బ్రహ్మమంతయు కార్యరూపముగా వినియోగింపబడుచున్నదను దోషము నివారింపబడదు. అట్టినిరవయవమగు బ్రహ్మము అనేకములుగనగుటయు సంభవింపదు. కార్యముగా వినియోగింపని భాగమొకటి ఉండుటయు అసంభవము. కావున నిదియంతయు అసంగతమగుటచే బ్రహ్మము జగత్కారణమగుట సంభవించదు.

ఇత్యాక్షిప్తే సమాధత్తే-

అవ:- పై పూర్వపక్షమునకు సమాధానమునకై:-

165. శ్రుతేస్తు శబ్దమూలత్వాత్ 2-1-27.

టీ:-శ్రుతేః = బ్రహ్మము నిరవయవమని, జగత్కర్తయనియును శ్రుతి చెప్పుటచే, శబ్దమూలత్వాత్ = ఇది శ్రుతినుండియే యెరుగదగినదగుటచే, తు = పూర్వపక్షము తగినదికాదు.

తా:-బ్రహ్మము నిరవయవమనియు నిట్టి బ్రహ్మమునుండియే జగత్తు కల్గుచున్నదనియు శ్రుతి తెల్పుచున్నది. ఇట్టి విషయము వేదప్రమాణమునుండియే తెలియదగినది. కావున పూర్వపక్షము అసంగతము.

తుశబ్ద ఉక్తదోషం వ్యావర్తయతి. నైవమసామంజస్యం. కుతః? శ్రుతేః. శ్రుతిస్తావన్నిరవయవత్వం బ్రహ్మణస్తతో విచిత్రసర్గం చాహ. శ్రౌతేఽర్థే యథాశ్రుతిప్రతిపత్తవ్యమిత్యర్థః. నను చ శ్రుతిరపి అగ్నినా సిఞ్చేదితివత్పరస్పరాన్వయాయోగ్యమర్థం ప్రతిపాదయితుం న సమర్థా. అత ఆహ (శబ్దమూలత్వాదితి.) శబ్దైకప్రమాణకత్వేన సకలేతరవస్తువిసజాతీయత్వాదస్యార్థస్య విచిత్రశక్తియోగో న విరుధ్యత ఇతి న సామాన్యతో దృష్టం సాధనం దూషణం వా అర్హతి బ్రహ్మ. 27.

సిద్ధాంతము- శ్రీ.భా- అట్లనరాదు. ఇందుసంగతమేమియులేదు. బ్రహ్మము నిరవయవమనియు దానినుండే విచిత్రమగు జగత్సృష్టి కల్గుచున్నదనియును శ్రుతియే తెల్పుచున్నది. శ్రుతులనుండి తెలుసుకొనదగిన విషయమును గూర్చి శ్రుతులు చెప్పినట్లంగీకరింపవలయునని యర్థము. వేదములు గూడ 'అగ్నినా సిఞ్చేత్' అగ్నిచే తడపవలెను, ఇట్లసంగతార్థములను తెల్పునవన్నచో, అట్లనరాదు బ్రహ్మము ఇతరపదార్థములవలె ప్రమాణాంతరవేద్యముగాక వేదములనుండిమాత్రమే తెలియదగినదగుటచే నది యితరపదార్థములకంటె విలక్షణమైనది. కావున దానియందు విచిత్రశక్తులుండుట విరుద్ధముగాదు. సాధారణముగ లౌకికపదార్థములనుగూర్చి తోచునట్టి సాధనదూషణములకు బ్రహ్మము అర్హముగాదు.

166. ఆత్మని చైవం విచిత్రాశ్చ హి. 2-1-28.

టీ:-ఆత్మని = పరమాత్మయందు, ఏవం = ఇట్లు, విచిత్రాశ్చ హి = విచిత్రశక్తులు కలవుకదా.

తా:-పరమాత్మయందు ఇట్టి విచిత్రశక్తులుండుటచే పతదు జగత్కర్తయగుటకు విరోధములేదు.

కిం చ, ఏవం- వస్త్వన్తరసంబన్ధినో ధర్మస్య వస్త్వన్తరేచారోపణే సతి, అచేతనే ఘటాదౌ దృష్టా ధర్మాస్తద్విసజాతీయే చేతనే నిత్యే ఆత్మన్యపి ప్రసజ్యన్తే. తదప్రసక్తిశ్చ భావస్య భావవైచిత్ర్యాదిత్యాహ (విచిత్రాశ్చ హీతి.) యథా అగ్నిజలాదీనామన్యోన్యవిసజాతీయానామౌష్ణ్యాదిశక్తయశ్చ విసజాతీయా దృశ్యన్తే, తద్వల్లోకదృష్టవిసజాతీయే పరే బ్రహ్మణి తత్ర తత్రాద్భుతాస్సహస్రశశ్శక్తయస్సన్తీతి న కించిదనుపపన్నమ్. యథోక్తం భగవతా పరాశరేణ 'నిర్గుణస్యాప్రమేయస్య శుద్ధస్యాప్య మలాత్మనః! కథం సర్గాదికర్తృత్వం బ్రహ్మణోఽభ్యుపగమ్యతే'॥ ఇతి సామాన్య దృష్ట్యా పరిచోద్య. 'శక్తయస్సర్వభావానామచిన్త్య

జ్ఞానగోచరాః। యతోఽతో బ్రహ్మణస్తాస్తు సర్గాద్యా భావశక్తయః'॥ భవన్తి తపతాం శ్రేష్ఠ పావకస్య యథోష్ణతే'తి. శ్రుతిశ్చ 'కింస్విద్వనం క ఉ స వృక్ష ఆసీద్యతో ద్యావాపృథివీ నిష్టతక్షుః। మనీషిణో మనసా పృచ్ఛతేదు తద్యదధ్యతిష్ఠద్భువనాని ధారయన్। బ్రహ్మవనం బ్రహ్మ స వృక్ష ఆసీద్యతో ద్యావాపృథివీ నిష్టతక్షుః। మనీషిణో మనసా విబ్రవీమి వో బ్రహ్మాధ్యతిష్ఠద్భువనాని ధారయన్ని'తి. సామాన్యతోదృష్టం చోద్యం సర్వవస్తువిలక్షణే పరే బ్రహ్మణి నావతరతీత్యర్థః. 28.

శ్రీ.భా:-ఏదైన నొకవస్తువు ధర్మమును, వేరొక వస్తువునందు ఆరోపించుచో, అచేతనమగు ఘటాది పదార్థమున నుండునవిగ తెలియవచ్చు ధర్మములు, విసజాతీయుడును చేతనుడును, నిత్యుడునునగు ఆత్మయందు ప్రసక్తించును. అట్లు కాకుండుటకు హేతువు ఒక్కొక్కవస్తువునకు స్వభావవైచిత్ర్యముండుటయే యని 'విచిత్రాశ్చహి' అనునది తెల్పుచున్నది. అన్యోన్యవిలక్షణములగు అగ్ని, జలము మొదలగు పదార్థములందు అన్యోన్యవిలక్షణములగు ఔష్ణ్యము శైత్యము మొదలగు ధర్మములున్నట్లు కన్పడుటలేదా, అట్లే, లోకమున కన్పించెడి సకలపదార్థముల కంటెను విలక్షణుడగు పరబ్రహ్మమున సామాన్యముగ లోకదృష్టములగు పదార్థములందు కన్పడనివియు విలక్షణములునగు నానావిధ విచిత్రశక్తులు అనేకముండవచ్చును. అందు అసంభవమేమియునుండదు. ఈవిషయమై శ్రీపరాశరమహర్షి- 'నిర్గుణస్యాప్రమేయస్యశుద్ధస్యాప్యమలాత్మనః। కథంసర్గాదికర్తృత్వం బ్రహ్మణోఽభ్యుపగమ్యతే॥' (వి.పు. 1-3-1) నిర్గుణుడును ప్రమాణములకు తెలియరానివాడును పరిశుద్ధుడును నిర్మలస్వరూపుడునగు పరబ్రహ్మము సృష్టిమొదలగు వానినొనర్చుట యెట్లు సంభవము? అని చెప్పినట్లు సామాన్యదృష్టి చే శంకించి, ఆపై 'శక్తయస్సర్వభావానాంఅచింత్యజ్ఞానగోచరాః। యతోఽతో బ్రహ్మణస్తాస్తు సర్గాద్యాభావశక్తయః॥ భవంతి తపతాంశ్రేష్ఠపావకస్యయథోష్ణత॥' (వి.పు.1-3-2/3) అనేకములగు తలపరాని సర్వశక్తులు సర్వేశ్వరుని యందు కలవు. కావున అతనికి సృష్ట్యాదికార్యములనొనర్చుటకు స్వభావసిద్ధములగు శక్తులు, అగ్నికి ఔష్ణమువలె కలవు. ఇట్లు సమాధానము చెప్పియున్నారు.

'కింస్విద్వనం క ఉ స వృక్ష ఆసీద్యతో ద్యావాపృథివీ నిష్టతక్షుః। మనీషిణో మనసా పృచ్ఛతే దు తద్యదధ్యతిష్ఠద్భువనాని ధారయన్। బ్రహ్మవనం బ్రహ్మ స వృక్ష ఆసీద్యతోద్యావాపృథివీ నిష్టతక్షుః। మనీషిణో మనసా విబ్రవీమి వో బ్రహ్మాధ్యతిష్ఠద్భువనాని ధారయన్'(2-2-7-8) అను శ్రుతివాక్యముగూడ భూమ్యంతరిక్షములు దేనినుండి ఏర్పడినవో అవృక్షమేది? అదేవనమందుండెను? ఈ లోకములను ధరించినవాడు ఎవ్వడు? ఓ విద్వాంసులారా! మనస్సుతో మిమ్ములనడుగుచుంటిని అని శంకించి దానికి సమాధానముగ దేనితో భూమ్యంతరిక్షములు సృజింపబడినవో, అట్టి వృక్షము బ్రహ్మము, అట్టి వనము బ్రహ్మము. ఓ విద్వాంసులారా మనస్సుతో మీకు చెప్పుచున్నాను. బ్రహ్మమే లోకములను ధరించియున్నాడు అని చెప్పుచున్నది.

ఇందుచే సామాన్యముగ లోకదృష్టమగు పదార్థములనుగూర్చి కల్గునట్టి ఆక్షేపములు వానికంటెను విలక్షణుడగు బ్రహ్మమును గూర్చి కలుగవని తెలియుము.

ఇతశ్చ,-

అవ:-మరియు ఈ హేతువులవలనను -

167. స్వపక్షదోషాచ్చ 2-1-29.

టీ:-స్వపక్షదోషాచ్చ = తమపక్షమున అనగా ప్రధానాది కారణవాదుల మతమునను లోకదృష్టమగు దోషముండుటవలన.

తా:-ప్రధానాది కారణవాదమునను లోకదృష్టములగు దోషములుండుటవలన బ్రహ్మమే జగత్కారణము.

స్వపక్షే- ప్రధానాదికారణవాదే లౌకికవస్తువిసజాతీయత్వాభావేన ప్రధానాదేః లోకదృష్టా దోషాస్తత్ర భవేయురితి సకలేతరవిలక్షణం బ్రహ్మైవ కారణమభ్యుపగన్తవ్యమ్. ప్రధానం చ నిరవయవమ్. తస్య నిరవయవస్య కథమివ

మహదాదివిచిత్రజగదారమ్భ ఉపపద్యతే? సత్త్వం రజస్తమ ఇతి తస్యావయవా విద్యన్త ఇతి చేత్, తత్రేదం వివేచనీయమ్. కిం సత్త్వరజస్తమసాం సమూహః ప్రధానమ్? ఉత సత్త్వరజస్తమోభిరారబ్ధం ప్రధానమ్? అనన్తరే కల్పే ప్రధానం కారణమితి స్వాభ్యుపగమవిరోధః స్వాభ్యుపేతసంఖ్యావిరోధశ్చ; తేషామపి నిరవయవానాం కార్యారమ్భవిరోధశ్చ, సమూహపక్షే చ తేషాం నిరవయవత్వేన ప్రదేశభేదమనపేక్ష్య సంయుజ్యమానానాం న స్థూలద్రవ్యారమ్భకత్వసిద్ధిః. పరమాణుకారణవాదేఽపి తథైవాణవో నిరంశా నిష్ప్రదేశాః ప్రదేశభేదమనపేక్ష్య పరస్పరం సంయుజ్యమానా అపి న స్థూలకార్యారమ్భాయ ప్రభవేయుః. 29.

శ్రీ.భా:-ప్రధానాదులు జగత్కారణమని వాదించు ఈ పూర్వపక్షులమతమున ప్రధానాదులు లౌకికవస్తువులకంటె విలక్షణములుకానందున వారుచూపు దోషములన్నియును ప్రధానాదులయందును ఉండుటచే, స్వేతరసమస్తవస్తు విలక్షణుడగు పరబ్రహ్మమే జగత్కారణమని అంగీకరింపవలెను. ప్రధానము నిరవయవముగదా! అది మహదాది విచిత్రజగత్తునెట్లు సృజింపగలదు? త్రిగుణములనబడు అవయవములు ప్రధానమునకు గలవని వాదించుచో,

సత్త్వరజస్తమోగుణసముదాయము ప్రధానమనబడుచున్నదా? లేక సత్వరజస్తమోగుణములనుండి ప్రధానముకల్గుచున్నదా?

సాంఖ్యమతవిమర్శనము-(తిగుణములనుండి ప్రధానమనబడు కార్యపదార్థమొకటి కల్గుచున్నదనుపక్షమున ప్రధానము సర్వమునకును మూలకారణమనెడివారి మతముతో విరోధమేర్పడును. మరియు నీ పక్షమున వారంగీకరించిన తత్త్వసంఖ్యతో విరోధించును. అనగా ప్రధానము త్రిగుణములకంటె వేరగుటచే వారంగీకరించిన ప్రకారము తత్త్వములు ఇరువది నాలుగుకంటెను అధికమగును. మరియు ఆ త్రిగుణములుకూడ నిరవయవములేకాన అవి ప్రధానమనబడు కార్యమును కల్గించవు.

త్రిగుణసముదాయమే ప్రధానమను పక్షమున, అవి నిరవయవములగుటచే వానిలో ఒకటి మరొకదానినపేక్షింపకయే పరస్పరము సంయుక్తములు (కూడినవి) కావలెనుగావ అట్టివి స్థూలద్రవ్యములను కల్గించుచున్నవని సిద్ధింపదు.

వైశేషికదర్శనవిమర్శనము- పరమాణు కారణవాదముననను, అణువులు నిరంశములు గాను నిష్ప్రదేశములుగానున్న అంగీకరింపబడుటచే అవియును ప్రదేశభేదముచూడకయే ఒకటితోనొకటి కూడుచున్నను స్థూలపదార్థములను కల్గింప నసమర్థములు.

168. సర్వోపేతాచతద్దర్శనాత్ 2-1-30.

టీ:-సర్వోపేతా చ = పరదేవత సర్వశక్తికలది, ఏలననగ, తద్దర్శనాత్ = అట్లు శ్రుతిచెప్పుటచే.

తా:-పరదేవత సర్వశక్తికలదని శ్రుతియును తెల్పుచున్నది.

సకలేతరవస్తువిసజాతీయా పరా దేవతా సర్వశక్త్యుపేతా చ. తథైవ పరాం దేవతాం దర్శయన్తి శ్రుతయః- 'పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ।' తథా 'అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకో ऽవిజిఘత్సోऽపిపాస' ఇతి సకలేతరవిసజాతీయతాం పరస్యా దేవతాయాః ప్రతిపాద్య. 'సత్యకామస్సత్యసఙ్కల్ప' ఇతి సర్వశక్తియోగం ప్రతిపాదయన్తి. తథా 'మనోమయః ప్రాణశరీరో భారూపస్సత్యసఙ్కల్ప ఆకాశాత్మా సర్వకర్మా సర్వకామస్సర్వగన్ధస్సర్వరసః సర్వమిదమభ్యాత్తో వాక్యనాదర' ఇతి చ.30.

శ్రీ.భా:-పరదేవతయనబడు పరబ్రహ్మము అన్ని పదార్థములకన్న విలక్షణమైనదనియు, సర్వశక్తులతో కూడినదనియు శ్రుతులుచెప్పుచున్నవి. ఏలననగ,

'పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ' పరబ్రహ్మముయొక్క శక్తి నానావిధములుగ వినబడుచున్నది. అతని జ్ఞానము,బలము, క్రియలు స్వాభావికములనియు,'అపహతపాప్మావిజరోవిమృత్యుర్విశోకో విజిఘత్సోऽపిపాసః' పరమాత్మ పాపరహితుడు, ముదిమిలేనివాడు, మరణరహితుడు, శోకరహితుడు,

ఆకలిదప్పికలులేనివాడు. ఇట్లగుటచే లోకమునందలి సర్వవస్తుసాధారణములగు పాపము,జరా,శోకము మొదలగునవి బ్రహ్మమందులేవని నిషేధించి ఇందుచే పరబ్రహ్మము స్వేతరసకలవిలక్షణుడనిచెప్పి,'సత్యకామస్సత్యసంకల్పః' అనువాక్యముచే సర్వశక్తియుక్తుడని చెప్పుచున్నది. అట్లే 'మనోమయః ప్రాణశరీరో భారూపః సత్యసంకల్పః ఆకాశాత్మా సర్వకర్మా సర్వకామస్సర్వగంధః సర్వరసః సర్వమిదమభ్యాత్తోకివాక్యనాదరః' (ఛా.3-24-2) అను శ్రుతి వాక్యమును పరమాత్మ పరిశుద్ధమగు మనస్సుచే తెలుసు కొనదగినవాడు, ప్రాణములనన్నిటిని ధరించినవాడు, ప్రకాశించురూపముగలవాడు, సత్యసంకల్పుడు, ఆకాశమువలె సూక్ష్మమైస్వచ్ఛమగుస్వరూపముగలవాడు, జగత్తునెల్ల సృజించినవాడు, సకలభోగోపకరణములు కలవాడు, అప్రాకృతగంధరసములు కలవాడు. ఇట్టి కల్యాణగుణయుక్తుడు అవాప్తసమస్తకాముడగుటచే 'అవాకీ అనాదరః' అన్నట్లెవనితోను మాట్లాడకయు, ఆదరించక యునుండునట్టి ఆధిక్యము కలవాడనుటచే పరబ్రహ్మము సర్వశక్తుడనియు సకలవస్తువిలక్షణుడనియు తెలియుచున్నది.

169. వికరణత్వాన్నేతి చేత్తదుక్తమ్ 2-1-31.

టీ:-వికరణత్వాత్ = శరీరేంద్రియాది సాధనములు లేకపోవుటవలన, నేతిచేత్ = బ్రహ్మము జగత్కారణము కాజాలదనిన, తదుక్తం = ఆదోషపరిహారము ఇదివరకే చెప్పబడెను.

తా:-శరీరేంద్రియాది సాధనములు లేకపోవుటచే బ్రహ్మము జగత్కారణము కాదని శంకింపతగదు. ఆదోషమింతకుముందే పరిహరింపబడినది.

యద్యప్యేకమేవ బ్రహ్మ సకలేతరవిలక్షణం సర్వశక్తి; తథాపి 'న తస్య కార్యం కరణంచ విద్యత' ఇతి కరణవిరహిణస్తస్య న కార్యారమ్భస్సంభవతీతి చేత్; తత్రోత్తరం 'శబ్దమూలత్వాత్' 'విచిత్రాశ్చ హిత్యుక్తమ్' శబ్దైకప్రమాణకం సకలేతరవిలక్షణం తత్తత్కరణవిరహేణాపి తత్తత్కార్యసమర్థమిత్యర్థః. తథా చ శ్రుతిః 'పశ్యత్యచక్షుస్స శృణోత్యకర్ణః అపాణిపాదో జవనో గ్రహీతా' ఇత్యేవమాద్యా. 31. (ఇతి కృత్స్నప్రసక్త్యధికరణమ్.9.)

శ్రీ.భా:-సర్వాధికమగు బ్రహ్మము స్వేతర సకలపదార్థవిలక్షణమనియు,సకలశక్తులు కలదనియు 'న తస్య కార్యం కరణం చ విద్యతే' అపరబ్రహ్మమునకు శరీరేంద్రియములు లేవనియు, ఇట్టిబ్రహ్మము జగద్రూపకార్యమొనర్ప జాలదని శంకింపరాదు. 'శ్రుతేస్తు శబ్దమూలత్వాత్' (బ్ర.సూ.2-1-27) 'విచిత్రాశ్చహి' (బ్ర.సూ.2-1-2) ఈ సూత్రములచే పరబ్రహ్మము అన్ని పదార్థములవలెనే ప్రమాణాంతరములచే తెలియబడునదికాక, కేవలము వేదప్రమాణమునకు మాత్రము విషయమైనందున సర్వపదార్థములకంటె విలక్షణమైనందున సాధనాంతరసహకారము కోరకయే సకలకార్యములను చేయగలదనుట. అట్లే 'పశ్యత్యచక్షుస్స శృణోత్యకర్ణః అపాణిపాదో జవనో గృహీతా' (శ్వే.3-19) పరబ్రహ్మము నేత్రేంద్రియము లేనివాడైనను చూచుచున్నాడు. శ్రవణేంద్రియములేనివాడైనను వినుచున్నాడు. పాణిపాదములు లేనివాడైనను వేగమును గ్రహణమును కల్గియున్నాడనుచు పరబ్రహ్మము ఆయాకార్యములు సాదనసంపత్తిలేకనేవానినొనర్పసమర్థుడని తెలియజేయు చున్నది. (కృత్స్నప్రసక్త్యధికరణము ముగిసెను. 9)

45. ప్రయోజనవత్త్వాధికరణము. 2-1-10

170. న ప్రయోజనవత్త్వాత్ 2-1-32.

టీ:-ప్రయోజనవత్త్వాత్ = ప్రవృత్తులు ప్రయోజనవిశిష్టములగుటవలన, న = పరమాత్మ జగత్తునకు కర్తయై ఉండజాలడు.

తా:-ప్రయోజనములేకయే లోకముననెవ్వడేని నొకపనియందు ప్రవర్తించడు అవాప్తసమస్తకాముడగు సర్వేశ్వరునికి జగత్సృష్టియందేమియు ప్రయోజనములేకుండుటచే నతడుజగత్కర్తకాజాలడు.

యద్యపీశ్వరః ప్రాక్సృష్టేరేక ఏవ సన్ సకలేతరవిలక్షణత్వేన సర్వార్థశక్తియుక్తః స్వయమేవ విచిత్రం జగత్స్రష్టుం శక్నోతి; తథాపీశ్వరకారణత్వం న సంభవతి; ప్రయోజనవత్త్వాద్విచిత్రసృష్టేః, ఈశ్వరస్య చ ప్రయోజనాభావాత్. బుద్ధిపూర్వకారిణామారమ్భో ద్వివిధం హి ప్రయోజనమ్, స్వార్థః పరార్థో వా. న హి పరస్య బ్రహ్మణస్స్వభావత ఏవావాప్తసమస్తకామస్య జగత్సర్గేణ కించన ప్రయోజనమనవాప్తమవాప్యతే. నాపి పరార్థః- అవాప్తకామస్య పరార్థతా హి పరానుగ్రహేణ భవతి. న చేదృశగర్భజన్మజరామరణ నరకాదినానావిధానన్తదుఃఖబహులం జగత్కరుణావాన్ సృజతి, ప్రత్యుత సుఖైకతానమేవ జనయేజ్జగత్కరుణయా సృజన్. అతః ప్రయోజనాభావాద్బ్రహ్మణః కారణత్వం నోపపద్యత ఇతి. 32.

పూర్వపక్షము- సృష్టికిపూర్వము పరబ్రహ్మము తనకుఇతర సాధనములులేక తానొక్కడేయైనను, అతడు సర్వపదార్థములకంటె విలక్షణుడుగాన స్వయముగ నీవిచిత్రసృష్టిని జగద్రూపముగ నేర్పఱచుటకు సమర్థుడైనను, జగత్కారణుడగుట యసంభవము. ఏలనన,

ఇట్టి జగత్సృష్టికేదైననొక ప్రయోజనముండవలెనుగదా. లోకమున తెలివిగలవాడెవ్వడును, ప్రయోజన శూన్యముగ కార్యములజేయడు. సహజముగ అవాప్తసమస్తకాముడగు సర్వేశ్వరునికి ఈ జగత్సృష్టివలన నెట్టి ప్రయోజనమును కలుగదు. తనకుగాని ఇతరులకుగాని దీనివలన ఏప్రయోజనములేదు. పరులకైచేసెనన్నచో గర్భజన్మజరామరణనరకాదినానావిధములగు అనంతదుఃఖావహమునగు జగత్సృష్టిదయగల వాడెవ్వడును చేయడు. కరుణతో సృజించుననన్నచోసుఖరూపజగత్తునే సృజింతును. ఈ హేతువులచే సర్వేశ్వరుడు ఈ జగత్సృష్టికి కర్తయన్నచో ప్రయోజనములేదుగాన నతడు జగత్కారణుడుకాడు.

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే--

అవ:-పై ఆక్షేపమునకు సమాధానము ఈ క్రిందిసూత్రముచే తెల్పుచున్నారు.

171. లోకవత్తు లీలాకైవల్యమ్ 2-1-33.

టీ:-లోకవత్ = లోకమునందువలెనే, లీలాకైవల్యం = సృష్టిలీలామాత్రప్రయోజనమే, తు = అందుచే పూర్వపక్షము తగదు.

తా:-ప్రయోజనరహితముగనే లోకమున క్రీడాదులు జరుగుచున్నవి. అట్లే క్రీడామాత్రముగ సర్వేశ్వరుడు జగత్సృష్టియొనర్చెను.

అవాప్తసమస్తకామస్య పరిపూర్ణస్య స్వసఙ్కల్పవికార్యవివిధవిచిత్రచిదచిన్మిశ్రజగత్సర్గే లీలైవ కేవలా ప్రయోజనమ్. (లోకవత్) యథా లోకే సప్తద్వీపామేవ మేదినీమధితిష్ఠతస్సంపూర్ణశౌర్యవీర్యపరాక్రమస్యాపి మహారాజస్య కేవలలీలైకప్రయోజనాః కన్దుకాద్యారమ్భా దృశ్యన్తే, తథైవ పరస్యాపి బ్రహ్మణః స్వసంకల్పమాత్రావక్లృప్తజగజ్జన్మస్థితిధ్వంసాదేర్లీలైవ ప్రయోజనమితి నిరవద్యం. 33.

సిద్ధాంతము- శ్రీ.భా:-అవాప్తసమస్తకాముడు పూర్ణుడగు సర్వేశ్వరుడు కేవలము విలాసముకొరకై సంకల్పమాత్రముచే పరిణామమునొందు విచిత్రమగు చిదచిదాత్మకమగు ఈ జగత్తును సృజించెను.

ఎట్లనగా, సప్తద్వీపయుక్తమగు భూమండలాధిపతియగు చక్రవర్తి శౌర్యవీర్యయుక్తుడైనను విలాసార్థము బంతులాడుట మొదలగునవి చేయుటలేదా? అట్లే పరబ్రహ్మమును.

172. వైషమ్యనైర్ఘృణ్యే న సాపేక్షత్వాత్తథా హి దర్శయతి.2-1-34.

టీ:-సాపేక్షత్వాత్ = జీవుల ధర్మాధర్మముల అపేక్షయుండుటవలన, వైషమ్యనైర్ఘృణ్యే = పక్షపాతము నిర్దయలు, న = బ్రహ్మమునకు లేవు, తథా హి = అట్లేకదా, దర్శయతి = శ్రుతిచెప్పుచున్నది.

తా:-ఈ విషమసృష్టికి సృజింపబడిన ఆయా ప్రాణుల సుకృతదుష్కృతరూపకర్మలే కారణములుగాని సర్వేశ్వరునికి పక్షపాత నిర్దయలు కారణములుకావు.

యద్యపి పరమపురుషస్య సకలేతరచిదచిద్వస్తువిలక్షణస్యాచింత్యశక్తియోగాత్ప్రాక్సృష్టేరేకస్య నిరవయవస్యాపి విచిత్రచిదచిన్మిశ్రజగత్సృష్టిస్సంభావ్యేత; తథాపి దేవతిర్యఙ్మనుష్యస్థావరాత్మనోత్కృష్ట మధ్యమాపకృష్టసృష్ట్యా పక్షపాతః ప్రసజ్యేత; అతిఘోరదుఃఖయోగకరణాన్నైర్ఘృణ్యం చావర్జనీయమితి. తత్రోత్తరం (న సాపేక్షత్వాదితి.) న ప్రసజ్యేయాతాం వైషమ్యనైర్ఘృణ్యే. కుతః? సాపేక్షత్వాత్- సృజ్యమానదేవాదిక్షేత్రజ్ఞకర్మసాపేక్షత్వాద్విషమసృష్టేః. దేవాదీనాం క్షేత్రజ్ఞానాం దేవాదిశరీరయోగం తత్తత్కర్మసాపేక్షం దర్శయన్తి శ్రుతిస్మృతయః 'సాధుకారీ సాధుర్భవతి, పాపకారీ పాపో భవతి పుణ్యః పుణ్యేన కర్మణా భవతి పాపః పాపేన'. తథా భగవతా పరాశరేణాపి దేవాదివైచిత్ర్యహేతుః సృజ్యమానానాం క్షేత్రజ్ఞానాం ప్రాచీనకర్మ శక్తిరేవేత్యుక్తమ్. 'నిమిత్తమాత్రమేవాసౌ సృజ్యానాం సర్గకర్మణి। ప్రధానకారణీభూతా యతో వై సృజ్యశక్తయః।। నిమిత్తమాత్రం ముక్త్వైవ నాన్యత్కించిదపేక్షతే। నీయతే తపతాం శ్రేష్ఠ స్వశక్త్యా వస్తు వస్తుతామ్ ।।' ఇతి. స్వశక్త్యా స్వకర్మణైవ దేవాదివస్తుతాప్రాప్తిరితి. 34.

ఆక్షేపము- శ్రీ.భా:-స్వేతరసమస్తవస్తు (చిదచిత్తులకంటె) విలక్షణుడగు సర్వేశ్వరుడు, సృష్టికిపూర్వము ఒక్కడేయై, నిరవయవుడై అత్యంతశక్తియుక్తుడై విచిత్రసృష్టియొనర్చినను; దేవమనుష్యతిర్యక్ స్థావరరూపమగు ఉత్తమ మధ్యమ నీచ సృష్టియొనర్చుటలో పక్షపాతమును, ఘోరమగు దుఃఖములను కల్గించుచుండుటచే క్రూరుడనియు, దయారహితుడనియు ఏర్పడును.

సమాధానము-సర్వేశ్వరుడు ఆయా జీవుల కర్మానుగుణముగ విషమసృష్టి యొనర్చుటచే అతనికి పైనచెప్పిన దోషములు కలుగవు. 'సాధుకారీ సాధుర్భవతి పాపకారీ పాపో భవతి' అను శ్రుతివాక్యమున పుణ్యకర్మలు చేసినవాడు గొప్పజన్మమును, పాపకర్మలొనర్చినవాడు నీచజన్మమును పొందుచున్నాడు. 'పుణ్యః పుణ్యేన కర్మణా భవతి పాపః పాపేనకర్మణా' పుణ్యకర్మనొనర్చినవాడు పుణ్యాత్ముడును పాపకర్మలొనర్చినవాడు పాపాత్ముడును అగు చున్నాడు. అట్లే శ్రీపరాశరమహర్షియు దేవమనుష్యాదివిచిత్రదేహములుకల్గుటకు వారివారి ప్రాచీనకర్మమే కారణమని చెప్పెను. 'నిమిత్తమాత్రమేవాసౌసృజ్యానాంసర్గకర్మణి। ప్రధానకారిణీభూతా యతో వై సృజ్యశక్తయః।। నిమిత్తమాత్రం ముక్త్వైవ నాన్యత్కించిదపేక్షతే। నీయతే తపసాంశ్రేష్ఠ స్వశక్త్యావస్తువస్తుతాం।।' (వి.పు.1-4-50/51) సృజింపబడెడి జీవుల విషయమై సర్వేశ్వరుడు నిమిత్తమాత్రుడు, ఆయాజీవులకర్మలే జన్మలకు ప్రధానహేతువులు. దేవాదులు తమ దేవాది శరీరప్రాప్తికై సర్వేశ్వరుని నిమిత్తమాత్రునిగ తలచుచుండిరేగాని వారువారు తమతమ కర్మములచేతనే ఆయాశరీరముల ధరించుచుండిరి. ఈ శ్లోకమునందలి శక్తిశబ్దమునకు కర్మయని అర్థము.

173. న కర్మావిభాగాదితి చేన్నానాదిత్వాదుపపద్యతే చాప్యుపలభ్యతే చ. 2-1-35.

టీ:-అవిభాగాత్ = సృష్టికి పూర్వము చిదచిద్విభాగము లేకపోవుటవలన, కర్మ = విషమ సృష్టికి కారణమగు కర్మ, న = లేదు, ఇతిచేత్ = ఇట్లన్నచో, న = సరికాదు, అనాదిత్వాత్ = జీవులును వారి కర్మలును అనాదులగుట వలన, అవిభాగః = విభాగములేకపోవుట, ఉపపద్యతే = ఏర్పడుచున్నది. ఉపలభ్యతే చ = ప్రమాణసిద్ధము నగుచున్నది.

తా:-సృష్టికి పూర్వము చిదచిద్విభాగము లేకపోవుటచే విషమసృష్టికి కారణమగు కర్మము, అపుడు లేదన్నచో నదిసరికాదు. జీవులు, వారికర్మములును, అనాదులు. అట్లగుచో నామరూపవిభాగము లేకపోవుట తగినదియు ప్రమాణసిద్ధమును అగును.

ప్రాక్సృష్టేః క్షేత్రజ్ఞా నామ న సన్తి. కుతః? అవిభాగశ్రవణాత్ 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' ఇతి. అతస్తదానీం తదభావాత్తత్కర్మ న విద్యతే. కథం తదపేక్షం సృష్టివైషమ్య మిత్యుచ్యత ఇతి చేత్, న; అనాదిత్వాత్. క్షేత్రజ్ఞానాం తత్కర్మప్రవాహాణాం చ. తదనాదిత్వేఽప్యవిభాగ ఉపపద్యతే చ, యతస్తత్ క్షేత్రజ్ఞవస్తు పరిత్యక్తనామరూపం బ్రహ్మశరీరతయాఽపి

పృథగ్వ్యపదేశానర్హమతిసూక్ష్మం. తథాऽనభ్యుపగమే అకృతాభ్యాగమకృతవిప్రణాశప్రసంగశ్చ. ఉపలభ్యతే చ తేషామనాదిత్వం 'న జాయతే మ్రియతే వా విపశ్చిది'తి. సృష్టిప్రవాహానాదిత్వం చ 'సూర్యాచంద్రమసౌ ధాతా యథాపూర్వమకల్పయత్' ఇత్యాదౌ. 'తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీత్తన్నామరూపాభ్యాం వ్యాక్రియతే'తి నామరూపవ్యాకరణమాత్రశ్రవణాత్ క్షేత్రజ్ఞానాం స్వరూపానాదిత్వం సిద్ధమ్. స్మృతావపి 'ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపీ'తి. అతస్సర్వవిలక్షణత్వా స్సర్వశక్తిత్వాత్ లీలైకప్రయోజనత్వాత్ క్షేత్రజ్ఞకర్మానుగుణ్యేన విచిత్రసృష్టియోగాద్బ్రహ్మైవ జగత్కారణమ్. 35.

ఆక్షేపము- శ్రీ.భా:-'సదేవ సోమ్యే దమగ్ర ఆసీత్' సృష్టికిపూర్వమిదంతయు సద్రూపముగ ఉన్నది, అనుటచే అప్పుడు చిదచిద్విభాగమొక్కటియును లేదని తెలియుచున్నది. కావున అప్పుడు జీవులు లేరుగదా! జీవులే లేనపుడు వారొనర్చిన కర్మలెట్లుండును, అట్టిలేని కర్మమునుబట్టి జీవుల సృష్టియందు వైషమ్యము కలదని చెప్పుట ఎట్లనిన-

సమాధానము- అట్లు చెప్పతగదు. జీవులును వారి కర్మలును ప్రవాహరూపముగ అనాదియైనను, సృషికిపూర్వము విభాగములేని జీవులు బ్రహ్మమునకు శరీరభూతులుగ సూక్ష్మరూపమున ఉండిరి. జీవులు అనాదిగనుండువారని అంగీకరింపనిచో, వారు అప్పుడప్పుడు, క్రొత్తగా పుట్టువారని చెప్పవలెను. అట్లు చెప్పినచో జీవుడింతకుముందు లేనివాడుగాన వాడీశరీరమునందనుభవించు సుఖదుఃఖాదులును వాడొనర్చిన కర్మఫలములు కావని ఏర్పడును. అందుచే వాడొనర్చిన కర్మ ఫలములను వేరొకడనుభవించుననెడి దోషమువచ్చును. మరియు ఈ జీవుడు పుట్టువాడుగాన నశించువాడనియు అనవలెను. 'జాతస్య హి ధ్రువో మృత్యుః' అన్నట్లు పుట్టినది గిట్టుట లోకమున కలదుగదా. ఈతడీశరీరమున నుండగా చేసిన కర్మఫలము అనుభవింపకనే, నశించునుగాన కర్మములును నశించుననెడి దోషమేర్పడును. కావున జీవులనాదియని అంగీకరింపవలెను. అట్లంగీకరించినచో వారి కర్మలును అనాదియనియు వానినిబట్టి విషమసృష్టి కలుగుచున్నదనుటలో దోషముండదు. 'న జాయతే మ్రియతే వా విపశ్చిత్' ఆత్మ పుట్టువాడును మృతినొందువాడునుకాదని జీవుల అనాదిత్వము తెల్పుచున్నది. 'సూర్యాచంద్రమసౌ ధాతా యథాపూర్వమకల్పయత్' (తై.నా.1-14) చతుర్ముఖబ్రహ్మము సూర్యచంద్రుల నింతకుపూర్వమువలె సృజించెనని, సృష్టి, ప్రవాహమువలె అనాదియని తెల్పుచున్నది. 'తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీత్తన్నామరూపాభ్యాం వ్యాక్రియత' (బృ.3-4-7)సృష్టికి పూర్వమిదంతయు అస్పష్టముగ నుండెను. సృష్టికాలమున ఇది స్పష్టముగా నామరూపవిభాగముగలదిగ చేయబడుచున్నదనుచు సృష్టియనగా నామరూపవిభాగమును స్పష్టపరచుటయని తెలియుచున్నది. కావున జీవులు అనాదియని సిద్ధమగుచున్నది. 'ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి' (భ.గీ.13-19) అను స్మృతివాక్యముగూడ ప్రకృతిపురుషులను అనాదిగ చెప్పుచున్నది.

పైన తెల్పినట్లు పరబ్రహ్మము సర్వవస్తు విలక్షణుడగుటవలనను, సర్వశక్తుడగుటవలనను, లీలయే ప్రయోజనముగ కలవాడగుటచేతను, జీవులను వారి కర్మానుగుణముగ సృజించువాడగుటవలనను అతడే జగత్కారణమని స్పష్టమగుచున్నది.

174. సర్వధర్మోపపత్తేశ్చ 2-1-36.

టీ:-సర్వధర్మోపపత్తేశ్చ = సమస్త ధర్మములును ఉపపన్నములగుటవలన (బ్రహ్మమే జగత్కారణము)

తా:-జగత్కారణవస్తువునకు ముఖ్యముగా ఉండవలసిన ధర్మములన్నియును బ్రహ్మమునకు కలవుగాన, బ్రహ్మమే జగత్కారణము.

ప్రధానపరమాణ్వాదీనాం కారణత్వే యద్ధర్మవైకల్యముక్తం వక్ష్యమాణంచ, తస్య సర్వస్య ధర్మజాతస్య కారణత్వోపపాదినో బ్రహ్మణ్యుపపత్తేశ్చ బ్రహ్మైవ జగత్కారణమితి స్థితమ్. 36. (ఇతి ప్రయోజనవత్త్వాధికరణమ్. 10.)

ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే ద్వితీయస్యాధ్యాయస్య ప్రథమః పాదః.

శ్రీ.భా:- జగత్కారణమగుటకు కావలసిన ధర్మములు ప్రధానమనబడు ప్రకృతియందును పరమాణువులయందును లేవని వెనుక చెప్పితిమి, ఇంకను చెప్పెదము. అవన్నియును బ్రహ్మమునందు కలవుగాన, బ్రహ్మమే జగత్కారణమని సిద్ధమగుచున్నది. (ప్రయోజనవత్త్వాధికరణము ముగిసెను-10)

ద్వితీయాధ్యాయమున ప్రథమపాదము ముగిసెను.

ద్వితీయాధ్యాయే - ద్వితీయపాదః

46. రచనానుపపత్త్యధికరణమ్. 2-2-1

175. రచనానుపపత్తేశ్చ నానుమానం ప్రవృత్తేశ్చ.2-2-1.

టీ:-రచనానుపపత్తేః చ = చేతనునితో కూడియుండని జగత్తును నిర్మించుటయందు సమర్థముకాకపోవుట చేతను, ప్రవృత్తేశ్చ = అట్లు చేతనునితో కూడినదానికి అట్టి ప్రవృత్తి ఉండుటచేతను, అనుమానం = ప్రకృతి, న = జగత్కారణము కాదు.

తా:-చేతనుని సహాయము లేని అచేతనమగు ప్రకృతి, స్వయముగ జగత్తును నిర్మించుటకు సమర్థము కాక పోవుటచేతను, చేతనుని సహాయమున్నచో జగన్నిర్మాణమున ప్రవర్తించుచుండుటచే ప్రకృతి జగత్కారణము కాదగదు.

ఉక్తం జగజ్జన్మాదికారణం పరం బ్రహ్మేతి. తత్ర పరైరుద్భావితాశ్చ దోషాః పరిహృతాః ఇదానీం స్వపక్షరక్షణాయ పరపక్షాః ప్రతిక్షిప్యన్తే. ఇతరథా కస్యచిన్మన్దధియస్తేషాం పక్షాణాం యుక్త్యాభాసమూలతామజానతః ప్రమాణికత్వశఙ్కయా వైదికపక్షే కించిచ్ఛ్రద్ధావైకల్యం జాయేతాపి; అతః పరపక్షప్రతిక్షేపాయానన్తరః పాదః ప్రవర్తతే. తత్ర ప్రథమం తావత్కాపిలమతం నిరస్యతే, వైదికానుమతసత్కార్యవాదాద్యర్థసఙ్గ్రహేణైతస్య సత్పక్షనిక్షేప సంభావనాభ్రమహేతుత్వాతిరేకాత్. ఈక్షతేర్నాశబ్దమిత్యాదిభిః వైదికవాక్యానామతత్పరత్వమాత్రముక్తమ్. అత్రైవ తత్పక్షస్వరూపప్రతిక్షేపః క్రియత ఇతి న పౌనరుక్త్యశఙ్కా.

- ప్రథమద్వితీయపాదములకుగల పరస్పరసంబంధము -

శ్రీ.భా:-జగత్తుయొక్క జన్మస్థితినాశములు బ్రహ్మమువలననే కలుగుచున్నవని ముందే తెల్పబడెను. ఈవిషయమున మతాంతరదూషణములుగూడ పరిహరింపబడెను. బ్రహ్మమేజగత్కారణమని స్థిరపఱచుటకై మతాంతరుల వాదములు ఈపాదమున ఖండింపబడుచున్నవి. అట్లు కాకున్నచో మందబుద్ధులకు వారలవాదములు యుక్త్యాభాసములని తెలియకపోవుటచే నవి ప్రామాణికములనెడి తలపుగల్గి వైదికమతమున నమ్మకము తగ్గుననెడి భావముచే మతాంతరులవాదనలను నిరాకరించుటకై ఈ పాదము ప్రారంభమగుచున్నది.

అందు మొదట సాంఖ్యమతము నిరసింపబడుచున్నది. ఏలననగా, వేదాంతులంగీకరించిన సత్కార్యవాదము మొదలగునవి కపిలుడు స్థాపించిన సాంఖ్యమతమున అంగీకరింపబడుటచే, అదియును సరియగు సిద్ధాంతమే యనెడి భ్రమకలుగుట సంభవము. 'ఈక్షతేర్నాశబ్దమ్' (బ్ర.సూ.1-1-5) అను సూత్రమున వేదాంతవాక్యములు ప్రకృతిని జగత్కారణముగా చెప్పుటలేదనిమాత్రము చెప్పబడెను. ఇప్పుడట్టి సాంఖ్యమతము అయుక్తమని నిరూపించుచున్నారు. కావున ఇచట పునరుక్తిదోషమేమియును లేదు.

ఏషా హి సాఙ్ఖ్యానాం దర్శనస్థితిః- 'మూలప్రకృతిరవికృతిర్మహదాద్యాః ప్రకృతివికృతయస్సప్త। షోడశకశ్చ వికారో న ప్రకృతిర్న వికృతిః పురుషః॥' ఇతి తత్త్వసఙ్గ్రహః. మూలప్రకృతిర్నామ సుఖదుఃఖమోహాత్మకాని లాఘవప్రకాశచలనోపష్టమ్భన గౌరవావరణకార్యాణ్యత్యన్తాతీన్ద్రియాణి కార్యైకనిరూపణవివేకాన్యన్యూనాతిరేకాణి సమతాముపేతాని సత్త్వరజస్తమాంసి ద్రవ్యాణి. సా చ సత్త్వరజస్తమసాం సామ్యరూపా ప్రకృతిరేకా స్వయమచేతనానేకచేతనభోగాపవర్గార్థా నిత్యా సర్వగతా సతతవిక్రియా న కస్యచిద్వికృతిః; అపి తు పరమకారణమేవ. మహదాద్యాస్తద్వికృతయోఽన్యేషాం చ ప్రకృతయస్సప్త- మహానహఙ్కారః శబ్దతన్మాత్రం

స్పర్శతన్మాత్రం రూపతన్మాత్రం రస తన్మాత్రం గన్ధతన్మాత్రమితి. తత్రాహఙ్కారస్త్రిధా - వైకారికస్తైజసో, భూతాదిశ్చ, క్రమాత్సాత్త్వికో రాజసస్తామసశ్చ. తత్ర వైకారికస్సాత్త్వికః ఇన్ద్రియాదిః. భూతాదిస్తామసో మహాభూతహేతుభూతతన్మాత్రహేతుః. తైజసో రాజసస్తూభయోరనుగ్రాహకః. ఆకాశాదీని పఞ్చ మహాభూతాని, శ్రోత్రాదీని పఞ్చ జ్ఞానేన్ద్రియాణి, వాగాదీని పఞ్చ కర్మేన్ద్రియాణి, మనః ఇతి కేవల వికారాః షోడశ. పురుషస్తు నిష్పరిణామత్వేన న కస్యచిత్ప్రకృతిః, న కస్యచిద్వికృతిః. తత ఏవ నిర్ధర్మకశ్చైతన్యమాత్రవపుర్నిత్యో నిష్క్రియస్సర్వగతః ప్రతిశరీరం భిన్నశ్చ. నిర్వికారత్వాన్నిష్క్రియత్వాచ్చ తస్య కర్తృత్వం భోక్తృత్వం చ న సంభవతి.

సాంఖ్యమతోపన్యాసము- 'మూలప్రకృతిరవికృతిః మహదాద్యాః ప్రకృతివికృతయస్సప్త। షోడశకశ్చ వికారో న ప్రకృతిర్న వికృతిః పురుషః॥' (సాం.కా.3) ప్రకృతి మూలకారణము. అది దేనియొక్క కార్యమును కాదు. మహదహంకారాదులు ఏడును కారణకార్యభూతములును. కేవలకార్యభూతములగు పదార్థములు పదునారు. (16) కారణము కార్యమును కానివాడు పురుషుడు. ఇవే తత్త్వములు.

మూలప్రకృతియనగా సుఖదుఃఖమోహాత్మకములును, లాఘవ,ప్రకాశ,చలన,ఉపష్టంభన, గౌరవావరణము లనబడు కార్యములను కల్గజేయునవియు మిక్కిలి అతీంద్రియములును వాని కార్యములను బట్టియే తెలియ దగినవియు, హెచ్చుతగ్గులులేక సమముగానుండునవియునగు సత్త్వరజస్తమస్సులనబడు ద్రవ్యములే. ఇట్లు సత్త్వరజస్తమస్సులు సమానముగానుండు అవస్థయే ప్రకృతి యనబడునది. అది స్వయముగా అచేతనము. అనేకులగు చేతనుల భోగమోక్షములకై ఏర్పడినది. నిత్యము, అంతట నుండునది. మార్పులుగలది, వేరొకదానినుండి కలగనిది, అన్నిటికినీ కారణమైనది, కావున అట్టిప్రకృతి పరమకారణమే. అట్టిప్రకృతినుండి కలిగిఇతరములను కల్గించునట్టి మహదాదులు ఏడు. అవి మహత్తు, అహంకారము, శబ్ద స్పర్శరూప రస గంధ తన్మాత్రలును. వానిలో అహంకారము, వైకారికము తైజసము భూతాది యనిమూడువిధములు. అందు వైకారికము సాత్త్విక,రాజస,తామసములని మూడు విధములు. సత్త్వప్రధానమగు వైకారికము ఇంద్రియములను కల్గించును. తామసప్రధానమగు భూతాది భూతతన్మాత్రలను కల్గించును. రజః ప్రధానమగు తైజసము ఇంద్రియములకు తన్మాత్రలకుసహాయభూతమైనది. ఆకాశము, వాయువు, అగ్ని, జలము, పృథివియనెడి పంచమహాభూతములును, శ్రోత్రము, త్వక్, చక్షుస్సు, జిహ్వా, ఘ్రాణములనబడు జ్ఞానేంద్రియములైదును, వాక్కు, పాణి, పాద, పాయు, ఉపస్థలనబడు కర్మేంద్రియములైదును మనస్సు, ఇది పదునారును కేవలవికారములు, అనగా వేరొకదానినుండి కలుగునవియే. పురుషుడు వికారరహితుడై దేనినీ కల్గించక దేనిచేతను కల్గించబడకయుండునుగాన నిర్గుణుడును చైతన్యమాత్రశరీరుడును, నిత్యుడును, నిర్వ్యాపారుడును, సర్వగతుడును, ప్రతిశరీరమునను వేరైనవాడు నగుచున్నాడు. నిర్వికారనిర్వ్యాపారుడగుటచే అతడు కర్తగానీ భోక్తగానీ కాడు.

ఏవం భూతేఽపి తత్త్వే మూఢాః ప్రకృతిపురుషసన్నిధిమాత్రేణ పురుషస్య చైతన్యం ప్రకృతావధ్యస్య, ప్రకృతేశ్చ కర్తృత్వం స్ఫటికమణావివ జపాకుసుమస్యారుణిమానం పురుషేఽధ్యస్యాహం కర్తా భోక్తేతి మన్యన్తే. ఏవమజ్ఞానాద్భోగః తత్త్వజ్ఞానాచ్చాపవర్గః. తదేతత్ప్రత్యక్షానుమానాగమైస్సాధయన్తి. తత్ర ప్రత్యక్షసిద్ధేషు పదార్థేషు నాతీవ వివాదపదమస్తి. ఆగమోఽపి కపిలాదిసర్వజ్ఞ జ్ఞానమూల ఇతి సోఽపి ప్రథమే కాణ్డే ప్రమాణలక్షణే నిరస్తప్రాయః. యదిదం ప్రధానమేవ జగత్కారణమిత్యనుమానం, తన్నిరసనేన తన్మతం సర్వం నిరస్తం భవతీతి తదేవ నిరస్యతే.

నిజమునకు వీనిస్వరూపము లిట్లుండగా, మూర్ఖులు ప్రకృతిపురుషులు అతిసమీపమున నున్నమాత్రముచే పురుషునియొక్క చైతన్యమును ప్రకృతిదిగా భావించి జపాకుసుమముయొక్క యెఱుపురంగు దానిసమీపమున నుండు స్ఫటికమునదిగ భ్రమించునట్లు ప్రకృతియందలి కర్తృత్వమును పురుషునిదిగా భ్రమించి అందుచే 'నేను

కర్తను భోక్తను' అని తలచుచున్నారు.పైన చెప్పినట్లు అజ్ఞానమువలన భోగమును తత్త్వముల నెరుగుటవలన మోక్షమును గల్గును.

ఇట్లు సాంఖ్యులు పైనచెప్పిన అంశములను ప్రత్యక్షానుమానాగమప్రమాణములచే నిరూపించుచున్నారు. ప్రత్యక్షసిద్ధపదార్థముల విషయమై వివాదాంశములేదు. కపిలాది సర్వజ్ఞ జ్ఞానమూలమగు ఆగమమనెడి అంశము పూర్వమీమాంసా శాస్త్రమున ప్రమాణలక్షణమును గూర్చి విచారించు సందర్భమున నిరసింపబడినది. ప్రకృతియే జగత్తుకు కారణమని అనుమాన ప్రమాణములచే తెలియుచున్నదన్నచో, దాని నిరసించినవారి మతమంతయును నిరసింపబడినదగును. ప్రస్తుతమున ప్రకృతియే జగత్కారణమనుట నిరసింపబడినది.

తేచైవం వర్ణయన్తి- కృత్స్నస్య జగత ఏకమూలత్వమవశ్యాభ్యుపగమనీయమ్, అనేకేభ్యః కార్యోత్పత్త్యభ్యుపగమే కారణానవస్థానాత్. తన్తుప్రకృతయో హ్యవయవాః స్వాంశభూతైష్షడ్భిః పార్శ్వైః పరస్పరం సంయుజ్యమానా అవయవిన ముత్పాదయన్తి. తే చ తన్త్వాదయః స్వావయవైస్తథాభూతైరుత్పాద్యన్తే. తే చ తథా భూతైః స్వావయవైరితి పరమాణుభిరపి స్వకీయైష్షడ్భిః పార్శ్వైః సంయుజ్యమానైరేవ స్వకార్యోత్పాదనమభ్యుపేతవ్యమ్; అన్యథా ప్రథిమానుపపత్తేః. పరమాణవో ప్యంశిత్వేన స్వాంశైస్తథైవ ఉత్పాద్యన్తే; తే చ స్వాంశైరితి న క్వచిత్కారణవ్యవస్థితిః. అతః కారణవ్యవస్థాసిద్ధ్యర్థమేకం ద్రవ్యం వివిధవిచిత్రపరిణామశక్తియుక్తం స్వయమప్రచ్యుతస్వరూపమేవ మహదాద్యనన్తావస్థాశ్రయః కారణమాశ్రయణీయమ్. తచ్చైకం కారణం గుణత్రయసామ్యరూపం ప్రధానమితి, తత్కల్పనే హేతూనుపన్యస్యంతి 'భేదానాం పరిమాణాత్సమన్వయాచ్ఛక్తితః ప్రవృత్తేశ్చ। కారణకార్యవిభాగాదవిభాగాద్వైశ్వరూప్యస్య॥ కారణమస్త్యవ్యక్తమితి.' అయమర్థః- విశ్వరూపమేవ వైశ్వరూప్యమ్, విచిత్రసన్నివేశం తనుభువనాదికృత్స్నం జగత్. తచ్చ జగద్విచిత్రసన్నివేశత్వేన కార్యభూతం తత్స్వరూపావ్యక్తకారణకం కుతః? కార్యత్వాత్. కార్యస్య హి సర్వస్య తత్స్వరూపాత్కారణవిశేషాద్విభాగస్తస్మిన్నేవావిభాగశ్చ దృశ్యతే. యథా ఘటమకుటాదేః కార్యస్య తత్స్వరూపాత్ మృత్సువర్ణాదేః కారణాద్విభాగస్తస్మిన్నేవ చావిభాగః. అతో విశ్వరూపస్య జగతస్తత్స్వరూపాత్ప్రధానాదుత్పత్తిః తస్మిన్నేవ లయశ్చేతి ప్రధానకారణకమేవ జగత్. గుణత్రయసామ్యరూపం ప్రధానమేవ జగత్స్వరూపం కారణమ్; సత్త్వరజస్తమోమయసుఖదుఃఖమోహాత్మకత్వాజ్జగతః. యథా మృద్ద్రవ్యాత్మనో ఘటస్య మృద్ద్రవ్యమేవ కారణమ్, తదేవ హి తదుత్పత్త్యాఖ్యప్రవృత్తిశక్తిమత్, తథా దర్శనాత్. అవ్యక్తస్య గుణసామ్యరూపస్య దేశతః కాలతశ్చాపరిమితస్యైవ కారణత్వం భేదానాం మహదహఙ్కారతన్మాత్రాదీనాం పరిమితత్వాదవగమ్యతే. మహదాదీని చ ఘటాదివత్ పరిమితాని కృత్స్నజగదుత్పత్తౌ న ప్రభవన్తి. అతస్త్రిగుణం జగద్గుణత్రయసామ్యరూపప్రధానైకకారణమితి నిశ్చీయతే.

పూర్వపక్షము- ఈ సకలజగత్తునకును కారణమొక్కటియేయని అంగీకరింపవలయును. అట్లుగాక అనేక కారణములన్నచో కారణములకు హద్దుండదు. దానిచే కారణమిదియని ఏర్పడదు.

ఉదా:-తంతువులు మొదలగు నవయవములు వాని అంశలగు ఆరుపార్శ్వములతో నేర్పడి అవయవిని అనగా వస్త్రమును కల్గించుచున్నవి. ఆ తంతువులు మొదలగునవి, వానిఅవయవములచే కల్గజేయబడినవి. అవియును వానిఅవయవములచే కల్గజేయబడినవి. ఇట్లుపరమాణువులు సహితము వానిఅణుపార్శ్వములతో కూడియే స్వకార్యమును కల్గించుచున్నవని అంగీకరింపకతప్పదు. అట్లుగానిచో వైపుల్యముగల్గుట కుదురదు. పరమాణువులును అంశములుగలవిగాన అవి వాని అంశములవలన కల్గుచున్నవి. ఆ అంశములును తమ అంశములవలన కల్గుచున్నవి. ఇట్లెంతదూరము పోయినను కారణమిదియని ఏర్పడదు. అందుచే కారణమిదియని ఏర్పడుటకై ఒకేవస్తువు వివిధములగు విచిత్రవస్తువులుగా మార్పుచెందెడి శక్తిగలదియు, తన స్వరూపమునకు హానిగల్గకుండగనే మహదాదిరూపములగు అవస్థలుగలది యగునది కారణమని అంగీకరింపదగును. అట్లొక్కటియగు కారణము సత్త్వరజస్తమస్సుల సామ్యావస్థారూపమగు ప్రధానమే (ప్రకృతియే). ప్రధానమును కల్పించుకొనుటకు హేతువులిట్లు కన్పించుచున్నవి. 'భేదానాం పరిమాణాత్సమన్వయాచ్ఛక్తితః ప్రవృత్తేశ్చ। కారణకార్యవిభాగాదవిభాగాద్వైశ్వరూప్యస్య కారణమస్త్యవ్యక్తమ్॥' (సాం.కా.16) వైశ్వరూప్యమనగా విశ్వరూపమే. విచిత్రసన్నివేశమగు శరీర

లోకాదిసకలప్రపంచమనుట. ఈ జగత్తు నానావిధపదార్థముల సమూహమగుటచే కార్యభూతమైనది. ఇది దీనితో సరూపమైన కారణమువలన కల్గినది. ఇవి కార్యపదార్థముగదా! కార్యపదార్థము లన్నియు కారణపదార్థముల నుండి వేరుగను సరూపముగను కనబడుచున్నవి. ఉదా:-ఘటము, కిరీటము మొదలగునవి వానితో సరూపములగు మృత్ సువర్ణాది కారణపదార్థములకంటే వేరైనవిగను ఒకటైనవిగను కన్పట్టుచున్నవి. కావున అనేకవిధమగు జగత్తు దానితో సరూపమగు ప్రధానమనబడు కారణమునుండి కలుగునది, దానియందే లయమగునది. అందుచే జగత్తునకు ప్రధానమే కారణము. సత్త్వరజస్తమస్సులసామ్యావస్థయగు ప్రధానమే జగత్తుతో సరూపమగు కారణము. జగత్తు త్రిగుణాత్మకమును సుఖదుఃఖమోహాత్మకమునుగదా! మృణ్మయమగు ఘటమునకు మృత్తికయే కారణమెట్లో, అట్లే. మహత్తు అహంకారము పంచతన్మాత్రలు మొదలగునవి దేశకాలపరిచ్ఛేదములుగలవి కావున, అవి సకల జగత్తును సృజింపనేరవు. అందుచే దేశకాలపరిచ్ఛేదములు లేనిదియు, త్రిగుణముల సామ్యావస్థారూపమగు ప్రధానమే జగత్కారణమని తెలియవచ్చుచున్నది. ఘటాదిపదార్థములవలెనే పరిమితిగలవి యగుటచే మహత్తు మొదలగునవి ఈప్రపంచమును కలిగించజాలవు. కావున త్రిగుణాత్మకమగు ఈప్రపంచము అట్టిసత్త్వాదుల సామ్యావస్థారూపమగు ప్రధానమునుండియే కలుగుట నిశ్చితము.

అత్రోచ్యతే-- [రచనానుపపత్తేశ్చ నానుమానం ప్రవృత్తేశ్చ] అనుమీయత ఇత్యనుమానమ్. న భవదుక్తం ప్రధానం విచిత్రజగద్రచనాసమర్థమ్, అచేతనత్వే సతి తత్స్వభావాభిజ్ఞానధిష్ఠితత్వాత్; యదేవం తత్తథా. యథా రథప్రాసాదాదినిర్మాణే కేవలదార్వాదికమ్. దార్వాదేరచేతనస్య తదభిజ్ఞానధిష్ఠితస్య కార్యారమ్భానుపపత్తేర్దర్శనాత్, తదాజ్ఞాధిష్ఠితస్య కార్యారమ్భ ప్రవృత్తేర్దర్శనాచ్చ న ప్రాజ్ఞానధిష్ఠితం ప్రధానం కారణమిత్యుక్తం భవతి. చకారాదన్వయస్యానైకాన్త్యం సముచ్చినోతి; న హ్యన్వితం శౌక్ల్యగోత్వాదికారణత్వవ్యాప్తమ్. న చ వాచ్యం మాభూదన్వితానామపి శౌక్ల్యాదిధర్మాణాం కారణత్వమ్, ద్రవ్యస్య తు హేమాదేః కార్యేఽన్వితస్య కారణత్వవ్యాప్తిరస్త్యేవ; సత్త్వాదీన్యపి ద్రవ్యాణి కార్యేఽన్వితాని కారణత్వవ్యాప్తానీతి. యతస్సత్త్వాదయో ద్రవ్యధర్మాః, న తు ద్రవ్యస్వరూపమ్. సత్త్వాదయో హి పృథివ్యాదిద్రవ్యగతలఘుత్వప్రకాశాది హేతుభూతాస్తత్స్వభావవిశేషా ఏవ, న తు మృద్ధిరణ్యాదివద్ద్రవ్యతయా కార్యాన్వితా ఉపలభ్యన్తే. గుణా ఇత్యేవ చ సత్త్వాదీనాం ప్రసిద్ధిః.

సిద్ధాన్తము- ఇట్లు పూర్వపక్షమురాగా, సమాధానము 'రచనానుపపత్తేః' సూత్రముచే చెప్పబడుచున్నది. ఇందు 'అనుమాన'శబ్దమునకు ప్రధానమని అర్థము. సాంఖ్యులు జగత్కారణముగ చెప్పిన ప్రధానము అచేతనమగుటచే ఈవిచిత్రప్రపంచమును సృజింపలేదు. వేరొకచేతనునిచే నియమింపబడునదిగాదు. ఇట్టిది స్వయముగా దేనినీ కల్గజేయుట కన్పడుటలేదు.

ఉదా:-రథములు రాజభవనములు మొదలగువానిని దారువు మొదలగునవి స్వయముగ నిర్మించుటలేదుగదా. అట్లే చేతనుని సహాయములేక కేవలము ప్రధానము జగత్కారణమనరాదు.

ఈసూత్రమున 'చ'కారము. కార్యపదార్థమున నున్నవి, కారణత్వమును నిరూపింపలేవని చెప్పుచున్నది. **ఉదా**:-శౌక్ల్యము గోత్వము మొదలగునవి కార్యపదార్థమునందున్నవేయైనను అవి కారణములుగాకన్పడుటలేదు.

సాంఖ్యుడు- కార్యపదార్థమున నున్నను శౌక్ల్యము మొదలగు గుణములు కారణములుకాకున్నను, స్వర్ణాదులు కారణమగుట కలదు. అట్లే సత్త్వాది ద్రవ్యములు కార్యమునందుకన్పడుచున్నవిగాననవి కారణభూతములగు ననరాదు. సత్త్వాదులు ద్రవ్యముల ధర్మములేగాని స్వయముగ ద్రవ్యములుగావు. సత్త్వాదులు, పృథివ్యాదుల యందుండు లఘుత్వప్రకాశకముల కలుగజేయునవియు, వాని స్వభావవిశేషములును గదా! అవి మృత్తిక హిరణ్యములవలె ద్రవ్యముగ కార్యపదార్థమునందు కన్పడవు. కావున సత్త్వాదులు వానికి గుణములనెడి ప్రసిద్ధికలదు.

యచ్చ కారణవ్యవస్థాసిద్ధయే జగత ఏకమూలత్వముక్తమ్, తదపి సత్త్వాదీనామనేకత్వాన్నోపపద్యతే. అత ఏవ కారణవ్యవస్థా చ న సిధ్యతి. సామ్యావస్థాః సత్త్వాదయ ఏవ హి ప్రధానమితి త్వన్మతమ్. అతః కారణబహుత్వాదనవస్థా తదవస్థ ఇవ. న చ తేషామపరిమితత్వేన వ్యవస్థాసిద్ధిః, అపరిమితత్వే హి త్రయాణామపి సర్వగతత్వేన న్యూనాధికభావాభావాద్వైషమ్యాసిద్ధేః కార్యారమ్భాసమ్భవాత్, కార్యారమ్భాయైవ పరిమితత్వమవశ్యమాశ్రయణీయమ్ ॥ 1 ॥

కారణవ్యవస్థ తెలియుటకై జగత్తునకు ఒకేవస్తువు కారణమనుట పూర్వము చెప్పబడెను. కాని సత్త్వాదులనేకము లగుటచే అది సంభవించదు. అందుచే కారణవ్యవస్థయు సిద్ధింపదు. ప్రధానమనగా త్రిగుణ సామ్యావస్థ యనిగదా సాంఖ్యమతము. ఇట్లనేక కారణములగుటచే ఏర్పడు అవ్యవస్థ నివారితముకాదు. అవి అపరిమితములగుటచే వ్యవస్థ సిద్ధించుననరాదు. అపరిమితమగు పక్షమున అవి మూడును అంతట నుండునవి యగుటచే వానియందు హెచ్చుతగ్గులుండవు. అందుచే వైషమ్యము సిద్ధింపదు. కావున కార్యములగుటకేఅవి పరిమితములని తప్పక అంగీకరింపవలెను.

యత్ర రథాదిషు స్పష్టం చేతనాధిష్ఠితత్వం దృష్టం, తద్వ్యతిరిక్తం సర్వం పక్షీకృతమిత్యాహ-

అవ:-చేతన సాధ్యములగు రధాదులేగాక ఇతరమగు సమస్తమును అట్లే తెలియవచ్చుచున్నవనుటకై-

176. పయోఽమ్బువచ్చేత్తత్రాపి. 2-2-2.

టీ:-పయోమ్బువత్ = క్షీరోదకమువలె, (సహజముగ ప్రధానము ప్రయోజనకారి కావచ్చును) చేత్ - ఇట్లగుచో, (అది సరికాదు. ఎందులకనగా), తత్రాపి = ఆ క్షీరోదకములందలి (ప్రవృత్తికి అన్యసంబంధము కలదు.)

తా:- క్షీరోదకమువలెనే ప్రకృతి సహజముగనే ప్రవర్తింపగలదన్నచో, అది సరిగాదు. వానికి గల ప్రవృత్తివిషయము (మారుట) అన్య (చేతన) సంబంధముగలది.

యదుక్తం ప్రధానస్య ప్రాజ్ఞానధిష్ఠితస్య విచిత్రజగద్రచనానుపపత్తిరితి, తన్న; యతః పయోఽమ్బువత్ ప్రవృత్తిః ఉపపద్యతే. పయసః తావత్ దధిభావేన పరిణమమానస్య అనన్యాపేక్షః స్యాత్ అపరిస్పన్దప్రభృతిపరిణామపరమ్పరా స్వతఏవ ఉపలభ్యతే. యథా చ వారిదవిముక్తస్య అమ్బున ఏకరసస్య నారికేలతాలచూతకపిత్థనిమ్బతిన్త్రిణ్యాది విచిత్ర రసరూపేణ పరిణామప్రవృత్తిః స్వత ఏవ దృశ్యతే, తథా ప్రధానస్యాపి పరిణామస్వభావస్య అన్యానధిష్ఠితస్యైవ ప్రతిసర్గావస్థాయాం సదృశపరిణామేన అవస్థితస్య సర్గావస్థాయాం గుణవైషమ్యనిమిత్తవిచిత్రపరిణామ ఉపపద్యతే. యథోక్తం 'పరిణామతః సలిలవత్ ప్రతిప్రతి గుణాశ్రయవిశేషా'దితి. తదేవమవ్యక్తమ్ అనన్యాపేక్షం ప్రవర్తత ఇతి చేత్ అత్రోత్తరమ్ |తత్రాపీతి.| యత్ క్షీరజలాది దృష్టాన్తతయా విదర్శితం, తత్రాపి ప్రాజ్ఞానధిష్ఠానే ప్రవృత్తిర్నోపపద్యతే. తదపి పూర్వత్ర పక్షీకృతమ్ ఇత్యభిప్రాయః. 'ఉపసంహారదర్శనాన్నేతి చేన్న క్షీరవద్ధి' ఇత్యత్ర దృష్టపరికరాన్తరరహితస్యాపి స్వాసాధారణపరిణామ ఉపపద్యత ఇతి ఏతావదుక్తమ్, న ప్రాజ్ఞాధిష్ఠితత్వం పరాకృతమ్; 'యోఽప్సు తిష్ఠన్' ఇత్యాదిశ్రుతేః॥2॥

ఆక్షేపము- ప్రధానము చేతనునిచే నియమింపబడక సహజముగ నీవిచిత్రవస్తువులతోకూడిన జగత్తును సృజించుట అసంభవమని చెప్పబడెను. అది అయుక్తము. పాలవలె, జలమువలె ప్రధానము సహజముగనే ప్రవర్తించుట సంభవము. ఉదా:- క్షీరములు దధిగా మారుట వేరు సహాయమును కోరకనే జరుగుచున్నది. ఒకే రుచిగల వర్షజలము నారికేళ,తాళ,చూత,కపిత్థ,నింబ,తింత్రిణ్యాదినానావిధరుచులుగ పరిణమించునట్లు, ప్రధానమున్ను పరిణమించుటయే స్వభావముగ గలదియు, సహాయాంతరాపేక్ష లేకనే సృజింపబడిన పదార్థముప్రతియవస్థయందున సదృశపరిణామముతో గూడినదగుటవలన సృష్ట్యవస్థయందు గుణవైషమ్యముచే గల్గు విచిత్రపరిణాముగలదగుట సంభవము. అట్లే 'పరిణామతస్సలిలవత్ ప్రతిప్రతి గుణాశ్రయవిశేషాత్' (సాం.కా.16) పదార్థములందు ప్రత్యేకముగ గుణములకు అంగాంగీభావముతో నుండుటయనెడి వైషమ్యమువలన జలమువలెనె ప్రధానము జగత్తుగ పరిణమింపదగునని సాంఖ్యకారికయందు చెప్పబడెను. ఇట్లు ప్రధానము, సహాయాంతరమునుగోరక సహజముగనే జగత్సృష్టియందు ప్రవర్తించుచున్నదని ఆక్షేపమురాగా -

సమాధానము- క్షీరోదకరూపదృష్టాంతమునందును చేతముని నియమనములేక ప్రవృత్తిగలుగదు. దీనినిగూర్చి ఇంతకుముందే చెప్పబడెను. 'ఉపసంహారదర్శనాన్నేతి చేన్న క్షీరవద్ధి' (బ్ర.సూ.2-1-24) సూత్రమున లోకదృష్టములగు సాధనములేవియు లేకున్నను బ్రహ్మమునకు స్వాసాధారణమగు జగద్రూపపరిణామము సంభవమని చెప్పబడెనుగాని చేతనుని నియామ్యత్వము వదలుకొనలేదు. 'యోఽప్సుతిష్ఠన్' ఇత్యాదిశ్రుతివాక్యమే పరమాత్మ ఉదకాదులలోనుండి వానిని నియమించుచున్నాడని చెప్పుచున్నదిగదా!

177. వ్యతిరేకానవస్థితేశ్చానపేక్షత్వాత్ 2-2-3.

టీ:- అనపేక్షత్వాత్ = సర్వేశ్వరుని నియమనము నపేక్షింపకుండుటచే, వ్యతిరేకానవస్థితేశ్చ = సృష్టి ప్రళయములకు వ్యవస్థ కలుగకుండుటచే ప్రధానము జగత్కారణము కాదగదు.

తా:- చేతనుని నియమనమునపేక్షింపక, ప్రధానము స్వయముగ జగత్తును సృజించుచో, సృష్టిప్రళయముల విషయమై వ్యవస్థ సిద్ధింపదు. కావున ప్రధానము జగత్కారణము కాదు.

ఇతశ్చ సత్యసంకల్పేశ్వరాధిష్ఠానానపేక్షపరిణామిత్వే సర్గవ్యతిరేకేణ ప్రతిసర్గావస్థయానవస్థితిప్రసంగాచ్చ న ప్రాజ్ఞానధిష్ఠితం ప్రధానం కారణమ్. ప్రాజ్ఞాధిష్ఠితత్వే తస్య సత్యసంకల్పత్వేన సర్గప్రతిసర్గవిచిత్రసృష్టివ్యవస్థాసిద్ధిః. న చ వాచ్యం ప్రాజ్ఞాధిష్ఠితత్వేఽపి తస్య అవాప్తసమస్తకామస్య పరిపూర్ణస్యానవధికాతిశయానన్దస్య నిరవద్యస్య నిరంజనస్య సర్గప్రతిసర్గవ్యవస్థా హేత్వభావాద్విషమసృష్టౌ నిర్దయత్వప్రసంగాచ్చ సమానోఽయం దోష ఇతి. పరిపూర్ణస్యాపి లీలార్థప్రవృత్తి సంభవాత్; సర్వజ్ఞస్య తస్య పరిమాణవిశేషాపన్నప్రకృతిదర్శనరూపసర్గప్రతిసర్గవిశేష హేతోస్సంభవాత్; క్షేత్రజ్ఞకర్మణామేవ విషమసృష్టివ్యవస్థాపకత్వాచ్చ. నన్వేవం క్షేత్రజ్ఞపుణ్యాపుణ్యరూపకర్మభిరేవ సర్వావ్యవస్థాస్సిధ్యన్తీతి కృతమీశ్వరేణాధిష్ఠాత్రా. పుణ్యాపుణ్యరూపానుష్ఠిత కర్మసంస్కృతా ప్రకృతిరేవ పురుషార్థానురూపం తథా తథా వ్యవస్థయా పరిణంస్యతే. యథా విషాదిదూషితానామన్నపానాదీనా మౌషధవిశేషాప్యాయితానాం చ సుఖదుఃఖహేతుభూతః పరిణామవిశేషో దేశకాలవ్యవస్థయా దృశ్యతే. అతస్సర్గప్రతిసర్గవ్యవస్థాదేవాది విషమసృష్టిః కైవల్యవ్యవస్థా చ సర్వప్రకారపరిణామశక్తియుక్తస్య ప్రధానస్యైవోపపద్యత ఇతి.

శ్రీ.భా:- సత్యసంకల్పుడగు సర్వేశ్వరుని సహాయమును కోరకయే ప్రధానము సహజముగనే జగద్రూపముగ పరిణమించుచో, సృష్టికి విరుద్ధముగ ప్రళయము కలుగువ్యవస్థ లేకపోవును. కావున చేతనునిచే నియమింపబడక ప్రధానము సృజింపదు. అది చేతనుడగు ఈశ్వరునిచే నియమింపబడుచో అతడు సత్యసంకల్పుడుగాన సృష్టిప్రళయములును నానావిధ విచిత్రసృష్టియును కలుగు వ్యవస్థ సిద్ధించును.

సాంఖ్య- ఒకవేళ ప్రధానము సర్వేశ్వరునిచే నియమింపబడుచో అతడు, అవాప్తసమస్తకాముడును, పరిపూర్ణుడును, నిరతిశయ ఆనందయుక్తుడును నిర్దోషుడును నిర్వికారుడునగుటచే సృష్టి ప్రళయములగూర్చిన ఏర్పాటునకు హేతువుకాజాలడు. అతడు విషమసృష్టికి హేతువగుచో, నిర్దయుడని ఏర్పడును. కావున వేదాంతుల మతమునను దోషము సమానమే.

భాష్య- సర్వేశ్వరుడు పరిపూర్ణుడగుటచే క్రీడార్థము జగత్సృష్టియందు ప్రవర్తించుట సంభవము. అతడు సర్వజ్ఞుడగుటచే పరిణామప్రకృతిజ్ఞానమతనికి కలదు. అందుచే నతడు సృష్టిప్రళయములకు హేతువు కాగలడు. విషమసృష్టికి జీవులకర్మలే హేతువులు.

సాంఖ్య- జీవుల పుణ్యపాపకర్మలనుబట్టియే సర్వవ్యవస్థలునుకల్గుచో, సర్వేశ్వరుని పనియేమి? చేతనులొనర్చిన పుణ్యపాపరూపకర్మముచే సంస్కరింపబడిన ప్రకృతియే పురుషుని కోర్కెకు తగినట్లు అనేకవిధములుగ పరిణమింపగలదు. ఉదా:- విషాదులచే చెడిన అన్నపానాదులు దుఃఖమును కలిగించునవిగను ఔషధములచే చేర్చబడినవి సుఖమును కలిగించునవిగను పరిణమించునవిగను దేశకాలవ్యవస్థనుబట్టి ఏర్పడుచున్నవి. కావున

సృష్టిప్రళయావస్థలును,దేవాది విషమసృష్టియు కైవల్యవ్యవస్థయు అనేకవిధములుగ పరిణమించు శక్తిగల ప్రధానమునకే సంభవములు అగుచున్నవి.

అనభిజ్ఞో భవాన్ పుణ్యాపుణ్యకర్మస్వరూపయోః. పుణ్యాపుణ్యస్వరూపే హి శాస్త్రైకసమధిగమ్యే। శాస్త్రం చానాదినిధనావిచ్ఛిన్నపాఠసంప్రదాయానాఘ్రాతప్రమాదాదిదోషగన్ధవేదాఖ్యాక్షరరాశిః. తచ్చ పరమపురుషారాధనతద్విపర్యయరూపే కర్మణీ పుణ్యాపుణ్యే, తదనుగ్రహనిగ్రహాయత్తే చ తత్ఫలే సుఖదుఃఖే ఇతి వదతి. తథాహ ద్రమిడాచార్యః- 'ఫలసంబిభృత్సయా హి కర్మభిరాత్మానం పిప్రీషన్తి స ప్రీతోఽలం ఫలాయేతి శాస్త్రమర్యాదే'తి. తథా చ శ్రుతిః 'ఇష్టాపూర్తం బహుధాజాతం జాయమానం విశ్వం బిభర్తి భువననస్య నాభి' రితి.

భాష్య- పుణ్యపాపములరూపము నీకు ఏమియు తెలియదు. వానిస్వరూపము శాస్త్రము ద్వారా తెలియతగినది. శాస్త్రమనగా, అనాదియు నాశరహితమగు పరంపరగావచ్చెడి వేదమే.పరమపురుషుని ఆనందింపచేయునట్టి కర్మలననుష్ఠించుట పుణ్యమనియు, తద్వ్యతిరిక్త కర్మలననుష్ఠించుట పాపమనియును శాస్త్రనిర్ణయము. అట్టి పరమపురుషుని అనుగ్రహమువలన సుఖమును వాని నిగ్రహమువలన దుఃఖమును కలుగునని తెలుపుచున్నది. అట్లే ద్రమిడాచార్యులును 'ఫలసంబిభృత్సయా హి కర్మభిరాత్మానం పిప్రీషంతి సప్రీతోఽలం ఫలాయేతి శాస్త్రమర్యాదా' ఫలమును పొందుటకై కర్మలనొనర్చి పరమాత్మను సంతసింపజేయుచున్నారు. పరమాత్మ సంతసించిన చాలుననుకొనుచున్నారు, ఇదియే శాస్త్రపద్ధతి అనిచెప్పిరి. 'ఇష్టాపూర్తం బహుధా జాతం జాయమానం విశ్వం బిభర్తి భువనస్య నాభిః 'అంతరాత్మగా లోకములను ధరించియున్న సర్వేశ్వరుడు అనేకవిధములుగ చేయబడు శ్రౌతస్మార్తకర్మమును తన కారాధనరూపముగ స్వీకరించుచున్నాడు, అని శ్రుతివాక్యము చెప్పుచున్నది.

తథా చ భగవతా స్వయమేవోక్తమ్- 'యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతమ్। స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవః' ఇతి, 'తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్। క్షిపామ్యజస్రమశుభానాసురీష్వేవ యోనిష్వి' తి చ. స భగవాన్ పురుషోత్తమోఽవాప్తసమస్తకామస్సర్వజ్ఞస్సర్వేశ్వరస్సత్యసంకల్పః స్వమాహాత్మ్యానుగుణలీలాప్రవృత్తః, ఏతాని కర్మాణి సమీచీనాన్యేతాన్యసమీచీనానీతి కర్మద్వైవిధ్యం సంవిధాయ, తదుపాదానోచితదేహేన్ద్రియాదికం తన్నియమనశక్తిం చ సర్వేషాం క్షేత్రజ్ఞానాం సామాన్యేన ప్రదిశ్య, స్వశాసనావబోధి శాస్త్రం చ ప్రదర్శ్య, తదుపసంహారార్థం చాన్తరాత్మతయానుప్రవిశ్యానుమన్తృతయా చ నియచ్ఛంస్తిష్ఠతి. క్షేత్రజ్ఞాస్తు తదాహితశక్తయస్తత్ప్రదిష్టకరణకళేబరాదికాస్తదాధారాశ్చ స్వయమేవ స్వేచ్ఛానుగుణ్యేన పుణ్యాపుణ్యరూపే కర్మణీ ఉపాదదతే. తతశ్చ పుణ్యరూపకర్మకారిణం స్వశాసనానువర్తినం జ్ఞాత్వా ధర్మార్థకామమోక్షైర్వర్ధయతే, శాసనాతివర్తినం చ తద్విపర్యయైర్యోజయతి. అతః స్వాతంత్ర్యాదివైకల్యచోద్యాని నావకాశం లభన్తే. దయా హి నామ స్వార్థనిరపేక్షా పరదుఃఖాసహిష్ణుతా. సా చ స్వశాసనాతివృత్తివ్యవసాయిన్యపి వర్తమానా న గుణాయావకల్పతే; ప్రత్యుతాపుంస్త్వమేవ ఆవహతి। తన్నిగ్రహ ఏవ తత్ర గుణః. అన్యథా శత్రునిగ్రహాదీనామగుణత్వప్రసంగాత్. స్వశాసనాతివృత్తివ్యవసాయనివృత్తిమాత్రేణానాద్యనన్తకల్పోపచితదుర్విషహానన్తాపరాధానఙ్గీకారేణ నిరతిశయసుఖసంవృద్ధయే స్వయమేవ ప్రయతతే. యథోక్తమ్ - 'తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్। దదామి బుద్ధియోగం తం యేన మాముపయాన్తి తే।। తేషామేవానుకమ్పార్థమహమజ్ఞానజం తమః। నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతే'తి। అతః ప్రాజ్ఞానధిష్ఠితం ప్రధానం న కారణమ్।।3।।

భగవానుడును స్వయముగ 'యతః ప్రవృత్తిర్భూతానాం, యేన సర్వమిదం తతమ్ । స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః' (భ.గీ.18-46) ఓ అర్జునా! దేనివలన నీ భూతములు కలుగుచున్నవో, ఏది ఈ సమస్తమును వ్యాపించియున్నదో ఆ పరమాత్మను వర్ణాశ్రమకర్మానుష్ఠానముచే నారాధించి మానవుడు సిద్ధిని పొందుచున్నాడు 'తానహం ద్విషతః క్రూరాన్సంసారేషు నరాధమాన్। క్షిపామ్యజస్రమశుభాన్ ఆసురీష్వేవయోనిషు ।।' (భ.గీ.16-16) ఓఅర్జునా! క్రూరులును, అమంగళులును, నన్ను ద్వేషించునట్టి నరాధములను సంసారమున బడద్రోయుదును. వారిని మిక్కిలిగ రాక్షసయోనులందు జన్మింపజేతును.

అవాప్తసమస్తకాముడును, సర్వజ్ఞుడును, సర్వేశ్వరుడును, సత్యసంకల్పుడును, భగవంతుడునునగు పురుషోత్తముడు 'ఈకర్మలు మంచివి, ఈకర్మలు చెడ్డవి' అని కర్మలను రెండుగ విభజించి వానిని గ్రహించుటకు దేహేంద్రియాదులను, వానిని నియమించుశక్తిని జీవులందరికి ఇచ్చి, తన శాసనమును తెలుపునట్టి శాస్త్రమునుతెల్పి, దానిని నడిపించుటకై అంతరాత్మగనుండి అంగీకారమును ఇచ్చువాడై వారిని నియమించు చున్నాడు. జీవులును వానిచే నీయబడిన శక్తియును శరీరేంద్రియాదులను కలవారై, వాడే యాధారముగ కలవారై స్వయముగ తమ ఇష్టానుసారముగ పుణ్యపాపరూపకర్మల నొనర్చుచున్నారు.

భగవానుడు పుణ్యకర్మలననుష్ఠించువానిని తన యాజ్ఞానుసారము ప్రవర్తించువానినిగ తలచి వానికి ధర్మార్థకామములనొసగుటచే వృద్ధిని; తనయాజ్ఞనతిక్రమించిప్రవర్తించువానికి తద్విరుద్ధములను కలిగించుచున్నాడు. కావున వాని స్వాతంత్ర్యాదులకు లోపమగుననెడి శంకకు అవకాశము లేదు. మరియు అతడు నిర్దయుడనరాదు. దయ యనగా స్వప్రయోజనము లేక పరుల దుఃఖములను సహింపజాలకుండుట. తనఆజ్ఞ నతిక్రమించు వానియందు దయజూపినచో నది అసమర్థతగాన శిక్షించుటయే తగిన గుణము. కాకున్నచో శత్రుసంహారము నిష్ప్రయోజనమే. సర్వేశ్వరుడు ఎల్లప్పుడు జీవులకు అపరిమితమగు సుఖమును కల్గజేయుటకే యత్నించును. అందులకై వారలొనర్చిన అనంతమగు అపరాధములనంగీకరింపక శిక్షించుటచే తనయాజ్ఞను అతిక్రమింప కుండునట్లొనర్చి సుఖింపజేయును. 'తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్। దదామి బుద్ధియోగం తం యేన మాముపయాంతి తే॥' (భ.గీ.10-10) ఓ అర్జునా! నాయందెల్లడెల నాసక్తికల్గి నన్ను ప్రీతిపూర్వకముగ నాశ్రయించువారలకు నన్ను జేరుటకుతగిన జ్ఞానమును నేనే ఇచ్చుచున్నాను. 'తేషాం మేవానుకంపార్థమహ మజ్ఞానజం తమః। నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా॥' (భ.గీ.10-11) ఓ అర్జునా! అజ్ఞానులను అనుగ్రహించుకై వారిమనోవృత్తియందుండి నా కల్యాణగుణముల ప్రకటించుచు, నన్నుగూర్చిన జ్ఞానముచే ప్రకాశించు దీపముచేతను జ్ఞానవిరోధులగు పూర్వకర్మలనెడి అజ్ఞానములచే పుట్టిన చీకటిని నశింపజేయుచున్నాను. కావున చేతననియమనములేక ప్రధానము జగత్కారణము కానేరదు.

అథస్యాత్ - యద్యపి ప్రాజ్ఞానధిష్ఠితాయాః ప్రకృతేః పరిస్పన్దప్రవృత్తిరపి న సంభవతి ఇత్యుక్తమ్. తథా ऽప్యనపేక్షాయా ఏవ పరిణామప్రవృత్తిస్సంభవతి; తథా దర్శనాత్. ధేన్వాదినోపయుక్తం హి తృణోదకాది స్వయమేవ క్షీరాద్యాకారేణ పరిణమమానం దృశ్యతే. అతః ప్రకృతిరపి స్వయమేవ జగదాకారేణ పరిణంస్యత ఇతి. తత్రాహ-

అవ:- చేతనునిచే నియమింపబడనియెడల ప్రధానము కదలలేదని చెప్పబడెను. ఐనను అది వేరొకదాని యపేక్షలేకయే పరిణమించుట సంభవమే. ఉదా:- ఆవులు మొ.వానిచే తినబడిన గడ్డి నీరు మొదలగునవి క్షీరముగా మారుట మనము చూచుచున్నాము. కావున ప్రకృతి సహజముగనే జగదాకారముగ పరిణమించుట సాధ్యమే యనగా అట్టి శంకను పరిహరించుటకై-

178. అన్యత్రాభావాచ్చ న తృణాదివత్. 2-2-4.

టీ:- అన్యత్ర = ఆవుకంటె వేరగు వృషభాదులయందు, అభావాత్ = గడ్డిమొదలగువానికి క్షీరరూపమగు మార్పులేకపోవుటవలన, తృణాదివత్ = గడ్డిమొదలగు వానివలె, న = ప్రధానమునకు సహజపరిణామము లేదు.

తా:- గోవులచే తినబడిన గడ్డి మొదలగునవే పాలుగ మారుచున్నదేగాని, ఆ గడ్డి మొదలగునవే వృషభాదులచే తినబడినచో, పాలగుటలేదు. కావున తృణాదులవలెనే ప్రధానమునకును సహజ పరిణామములేదు.

నైతదుపపద్యతే, తృణాదేః ప్రాజ్ఞానధిష్ఠితస్య పరిణామాభావాద్దృష్టాంతాసిద్ధేః. కథమసిద్ధిః? [అన్యత్రాభావాత్.] యది హి తృణోదకాదికమనడుదాది ఉపయుక్తం ప్రహీణం వా క్షీరాకారేణ పర్యణంస్యత తతః ప్రాజ్ఞానధిష్ఠితమేవ పరిణమత ఇతి

వక్తుమశక్యత. న చైతదస్తి. అతో ధేన్వాద్యుపయుక్తం ప్రాజ్ఞ ఏవ క్షీరీకరోతి. 'పయోంబువచ్చేత్తత్రాపి' త్యుక్తమేవాత్ర ప్రపంచితం తత్రైవ వ్యభిచారప్రదర్శనాయ।।4।।

శ్రీ.భా:-అట్లు చెప్పుట అయుక్తము. ఏలననగ, చేతనునిచే అధిష్ఠింపబడని తృణాదులు క్షీరాదులుగ పరిణమింపనివిగ కన్పట్టుచున్నందున, దృష్టాంతము సరియైనదికాదు. ఎట్లనిన, ఎద్దులు మొ.వానిచే తినబడిన తృణోదకాదులుగాని లేక వేరొకచోట పెట్టియుంచిన తృణోదకాదులుకాని, క్షీరములుగ పరిణమించుచో చేతనుని యపేక్షలేకయే, తృణోదకాదులు సహజముగ క్షీరరూపమున పరిణమింపగలవని చెప్పవచ్చును. అట్లు కన్పించుటలేదు. కావున ఆవులచే తినబడిన తృణమును చేతనుడే క్షీరరూపముగ పరిణమింపజేయుచున్నాడు. 'పయోమ్బువచ్చేత్తత్రాపి' (బ్ర.సూ.2-2-2) అను సూత్రమున చెప్పిన అంశమునే బలపరచుటకై దానినే ఈ సూత్రమున నొక్కిచెప్పిరి.

179. పురుషాశ్మవదితి చేత్తథాపి 2-2-5.

టీ:- పురుషాశ్మవత్ = పంగుపురుషాయస్కాంతవములవలె, ఇతి చేత్= పురుషప్రేరణచే, ప్రధానము ప్రవర్తించు నంటివేని. తథాపి = అట్లైనను, దోషమనివార్యము.

తా:-దృక్ఛక్తిసంపన్నుడును (చూపుకలిగి), గమనశక్తివిహీనుడును (నడవలేనివాడు) నగుపంగుడొకడు (కుంటివాడు); గమనశక్తిసంపన్నుడును (నడవగలవాడు), దృక్ఛక్తివిహీనుడునగు (చూడలేనివాడు), అంధునొకనినధిష్ఠించి (భుజములపై నెక్కి) వాని ప్రవర్తింపజేయుచున్నాడు. స్వయముగ ప్రవర్తింపజాలని అయస్కాంతము (సూదంటు రాయి) లోహమును ప్రవర్తింపజేయుచున్నది. ఇట్లే చేతనుడగు పురుషుడు, అచేతనమగు ప్రధానమును ప్రవర్తింప జేయునని చెప్పినను, సాంఖ్యమతమున ప్రసక్తించిన దోషమనివార్యము.

అథోచ్యేత- యద్యపి చైతన్యమాత్రవపుః పురుషో నిష్క్రియః; ప్రధానమపి దృక్ఛక్తి వికలమ్, తథాపి పురుషసన్నిధానాదచేతనం ప్రధానం ప్రవర్తతే; తథా దర్శనాత్. గమనశక్తి వికలదృక్ఛక్తియుక్తపఙ్గుసన్నిధానాత్తచ్చైతన్యోపకృతో దృక్ఛక్తివికలః ప్రవృత్తిశక్తోఽన్ధః ప్రవర్తతే. అయస్కాన్తాశ్మసన్నిధానాచ్చాయః ప్రవర్తతే. ఏవం ప్రకృతిపురుషసంయోగకృతో జగత్సర్గః ప్రవర్తతే. యథోక్తమ్ 'పురుషస్య దర్శనార్థం కైవల్యార్థం తథా ప్రధానస్య। పంగ్వన్ధవదుభయోరపి సంయోగస్తత్కృతస్సర్గ' ఇతి. పురుషస్య ప్రధానోపభోగార్థం కైవల్యార్థం చ పురుషసన్నిధానాత్ప్రధానం సర్గాదౌ ప్రవర్తత ఇత్యర్థః. అత్రోత్తరం (తథాపీతి). ఏవమపి ప్రధానస్య ప్రవృత్త్యసంభవస్తదవస్థ ఏవ. పఙ్గోర్గమనశక్తివికలస్యాపి మార్గదర్శనతదుపదేశాదయః కాదాచిత్కా విశేషాః సహస్రశస్సన్తి. అన్ధోఽపి చేతనస్సంస్తదుపదేశాద్యవగమేన ప్రవర్తతే. తథాఽయస్కాన్తమణేరప్యయస్సమీపాగమనాదయః సన్తి. పురుషస్య తు నిష్క్రియస్య న తాదృశా వికారాస్సంభవన్తి. సన్నిధానమాత్రస్య నిత్యత్వేన నిత్యసర్గప్రసఙ్గః. నిత్యముక్తత్వేన బన్ధాభావోఽపవర్గాభావశ్చ ।। 5 ।।

ఆక్షేపము- చైతన్యమాత్రశరీరుడగు పురుషుడు నిర్వ్యాపారుడేయైనను, ప్రధానముదర్శనశక్తిలేనిదేయైనను, పురుషుని సాన్నిధ్యముచే ప్రధానము ప్రవర్తించుచున్నదిగ మనము లోకమున చూచుచున్నాము. ఉదా:- కుంటివాని వద్ద వాని దర్శనముచే నుపకరింపబడిన గ్రుడ్డివాడు ప్రవర్తించుచున్నాడు. అయస్కాంతమునకు దగ్గరగనుండుటచే లోహము ప్రవర్తించుచున్నది. ఇట్లు ప్రకృతిపురుషసంబంధమువలన నీజగత్తు కలుగుచున్నది. అట్లే సాంఖ్యకారిక యందును చెప్పబడెను. 'పురుషస్య దర్శనార్థం కైవల్యార్థం తథా ప్రధానస్య పంగ్వంధవదుభయోరపి సంయోగస్తత్కృతస్సర్గః' (పురుషునికి ప్రకృతిదర్శనరూపమగు భోగముకొఱకును తద్వియోగరూపమగు కైవల్యముకొరకును ప్రకృతి ప్రవర్తించుచున్నది.) గమనశక్తిలేక దర్శనశక్తిగల పంగు ఒకడును దర్శనశక్తిలేక గమనశక్తిగల అంధుడొకడును తమతమ లోపములచే గమ్యస్థానమునకు పోలేక దైవవశమున నిద్దరొకచో చేరిరేని పరస్పరసహాయముగోరి అంధుడు పంగువునెక్కించుకొనగా పంగువు అంధునికి దారిచూపగా గమనప్రవృత్తి

కల్గుచున్నది. అట్లే, కర్తృత్వశక్తిగల్గి చైతన్యములేని ప్రకృతిని, చైతన్యముగలిగి కర్తృత్వములేని పురుషుడధిష్ఠింపగా నిట్టి సంబంధముచే ప్రకృతిపరిణామరూపమగు ప్రవృత్తి, అనగా సృష్టి కలుగుచున్నది.

అనగా పురుషునికి ప్రకృతియొక్క భోగమును, కైవల్యమును కలుగజేయుటకై పురుషసాన్నిధ్య ముచే ప్రధానము సృష్ట్యాదుల విషయమై ప్రవర్తించునని తెలియుము.

సమాధానము- ఒకవేళ అట్లైనను, ప్రధానమునకు జగత్సృష్టివిషయమై ప్రవృత్తి సంభవించకపోవుట అట్లేయుండును. ఏలననగా, పంగువు గమనశక్తి విహీనుడైనను, మార్గదర్శనము మార్గోపదేశము మొదలగు విశేషములు అప్పుడప్పుడు గలుగుటలు వేలకొలదిగ కలవు. అంధుడును చేతనుడైనందున వాని యుపదేశ ప్రకారము ప్రవర్తించుచున్నాడు. అట్లే అయస్కాంతమణికిన్ని దగ్గరకువచ్చుట విశేషము లనేకములు. పురుషుడు నిర్వ్యాపారుడుగాన నవియేవియును వానివిషయమై సంభవింపవు. మరియు ప్రకృతిపురుష సాన్నిధ్యము నిత్యమగుటచే సృష్టి నిత్యమును కల్గునదియేయగును. పురుషుడు నిత్యముక్తుడుగాన బంధమోక్షములే లేకపోవలసివచ్చును.

180. అఙ్గిత్వానుపపత్తేశ్చ 2-2-6

టీ:- అఙ్గిత్వానుపపత్తేశ్చ - త్రిగుణములు పరస్పరము అంగాంగీభావమును పొందుటకు ఉపపత్తి లేకపోవుటవలనను (ప్రధానమునకు ప్రవృత్తిలేదని సిద్ధించుచున్నది.)

తా:- త్రిగుణములు పరస్పరము అంగాంగీభావమును పొందుటకు ఉపపత్తిలేకపోవుటచేత ప్రధానముకు సృష్టియందు ప్రవృత్తిసంభవింపదు.

గుణానాముత్కర్షనికర్షనిబన్ధనాఙ్గాఙ్గిభావాద్ధి జగత్ప్రవృత్తిః 'ప్రతిప్రతిగుణాశ్రయ విశేషా' దితి వదద్భిర్భవద్భిరభ్యుపగమ్యతే। ప్రతిసర్గావస్థాయాం తు సామ్యావస్థానాం సత్త్వరజస్తమసామన్యోఽన్యాధిక్యన్యూనత్వాభావాదఙ్గాఙ్గిభావానుపపత్తేః న జగత్సర్గ ఉపపద్యతే. తదాపి వైషమ్యాభ్యుపగమే నిత్యసర్గప్రసఙ్గః. అతశ్చ న ప్రాజ్ఞానధిష్ఠితం ప్రధానం కారణమ్॥6॥

శ్రీ.భా:- త్రిగుణముల హెచ్చుతగ్గులనుబట్టి ఉండునట్టి అంగాంగీభావమువలన సృష్టి కలుగు చున్నదని 'ప్రతిప్రతిగుణాశ్రయవిశేషాత్' అనుటచే వారంగీకరించుచుండిరి. ప్రళయమున సమముగ ఉండునట్టి ఈ త్రిగుణములకు పరస్పరము హెచ్చుతగ్గులు లేకుండుటచే అంగాంగీభావము అసంభవముగాన, జగత్సృష్టియే సంభవింపదు. ప్రళయమున వానికి హెచ్చుతగ్గులు కలవని అంగీకరించిన ఎల్లప్పుడు సృష్టిజరుగుచునే యుండవలెనని ఏర్పడును. కావున చేతనునిచే అధిష్ఠింపబడని కేవలప్రధానము జగత్కారణముకాదు.

181. అన్యథానుమితౌ చ జ్ఞశక్తివియోగాత్ 2-2-7.

టీ:- అన్యథా = వేరువిధముగ, అనుమతౌ చ = అనుమానించినను, జ్ఞశక్తివియోగాత్ = జ్ఞాతృత్వశక్తిలేకపోవుట వలన (పూర్వోక్తములగు రచనానుపపత్తి ప్రవృత్త్యభావాదిదోషములు విడువకున్నవి).

తా:-వేరొకవిధమున అనుమానించుచో జ్ఞాతృత్వశక్తిలేకపోవుటచే ముందుచూపిన దోషములు విడువవు.

దూషితప్రకారాతిరిక్తప్రకారాన్తరేణ ప్రధానానుమితౌ చ ప్రధానస్య జ్ఞాతృత్వశక్తి వియోగాత్త ఏవ దోషాః ప్రాదుఃష్యుః. అతో న కథఞ్చిదప్యనుమానేన ప్రధానసిద్ధిః ॥ 7 ॥

శ్రీ.భా:-ఆక్షేపించిన దానికన్న వేరుగ ననుమానించుచో ప్రధానమునకు, జ్ఞాతృత్వశక్తి లేకపోవును. అందుచే పూర్వము తెల్పిన దోషములు విడువవు. కావున ఎట్లు ఆలోచించినను, అనుమానముచే ప్రధానమును నిరూపించుట దుర్లభము.

182. అభ్యుపగమేఽప్యర్థాభావాత్. 2-2-8.

టీ:-అభ్యుపగమేఽపి = అనుమానముచే ప్రధానము సిద్ధించునని అంగీకరించినను, అర్థాభావాత్ = ప్రయోజనములేనందున (న - అదిఅనుమానముచే నిరూపింపతగదు).

తా:- అనుమానముచే ప్రధానము సిద్ధించునని అంగీకరించినను, ప్రధానముచే ప్రయోజనము లేదుగాన, అది అనుమానముచే నిరూపింపతగదు.

అనుమానేన ప్రధానసిద్ధ్యభ్యుపగమేఽపి ప్రధానేన ప్రయోజనాభావాన్న తదనుమాతవ్యమ్. 'పురుషస్య దర్శనార్థం కైవల్యార్థం తథా ప్రధానస్యే'తి ప్రధానస్య ప్రయోజనం పురుషభోగాపవర్గావభిమతౌ. తౌ చ న సంభవతః. పురుషస్య చైతన్యమాత్రవపుషో నిష్క్రియస్య నిర్వికారస్య నిర్మలస్య తత ఏవ నిత్యముక్తస్వరూపస్య ప్రకృతిదర్శనరూపో భోగస్తద్వియోగరూపోఽపవర్గశ్చ న సంభవతి. ఏవంరూపస్యైవ ప్రకృతిసన్నిధానాత్పరిణామవిశేషసుఖదుఃఖదర్శనరూప భోగసంభావనాయాం ప్రకృతిసన్నిధానస్య నిత్యత్వేన కదాచిదపి అపవర్గో న సేత్స్యతి. 8.

శ్రీ.భా:- అనుమానప్రమాణముచే ప్రధానము సిద్ధించునని అంగీకరించినను, ప్రధానమువలన ప్రయోజనమేమియును లేనందున అది అనుమానముచే నిరూపింపతగదు. ఎందులకనగా, 'పురుషస్య దర్శనార్థం కైవల్యార్థం తథా ప్రధానస్య' (ప్రధానము పురుషునికి దర్శనరూపభోగముకొఱకును, కైవల్యముకొఱకును) అనుటచే పురుషునికి భోగమోక్షములు కల్గజేయుటయేగదా ప్రధానముయొక్క ప్రయోజనముగ తెలియుచున్నది అది సంభవింపదు. ఎట్లన, పురుషుడు చైతన్యమాత్ర స్వరూపుడును నిర్వ్యాపారుడును, నిర్వికారుడును, నిర్మలుడును కావున నిత్యముక్తస్వరూపుడైనందున, అతనికి ప్రకృతి దర్శనరూపమగు భోగమున్ను తద్వియోగరూపమగు మోక్షమున్ను కలుగుట అసంభవము. ఇట్టివాడగు పురుషునికి ప్రకృతిసాన్నిధ్యముచే దాని పరిణామరూపములగు సుఖదుఃఖముల దర్శనరూపమగు భోగము సంభవించుచో, నట్టి ప్రకృతిసాన్నిధ్యము నిత్యముగాన, నీ జీవునికి అట్టి సుఖదుఃఖ భోగానుభవమునుండి ఎన్నడును విముక్తియే లేకపోవును.

183. విప్రతిషేధాచ్చాసమంజసమ్. 2-2-9.

టీ:-విప్రతిషేధాచ్చ = సాంఖ్యమతము పరస్పరవిరోధములు కలదగుటచే, అసమంజసమ్ = అసంగతము.

తా:- సాంఖ్యమతమున, పరస్పర విరోధములుండుటచే ఆ మతము అసంగతము.

విప్రతిషిద్ధం చేదం సాఙ్ఖ్యానాం దర్శనమ్. తథా హి- ప్రకృతేః పరార్థత్వేన దృశ్యత్వేన భోగ్యత్వేన చ ప్రకృతేర్భోక్తారమధిష్ఠాతారం ద్రష్టారం సాక్షిణం చ పురుషమ్ అభ్యుపగమ్య, ప్రకృత్యైవ సాధనభూతయా తస్య కైవల్యమపి ప్రాప్యం వదన్త ఏవ తస్య నిత్యనిర్వికారచైతన్యమాత్రస్వరూపతయా అకర్తృత్వం కైవల్యం చ స్వరూపమేవాహుః. తత ఏవ బన్ధమోక్షసాధనానుష్ఠానం మోక్షం చ ప్రకృతేరేవేత్యాహుః. ఏవంభూతనిర్వికారోదాసీనపురుషసన్నిధానాత్ప్రకృతేరితరేతరాధ్యాసేన సర్గాదిప్రవృత్తిం పురుషభోగాపవర్గార్థత్వం చాహుః సఙ్ఘాతపరార్థత్వాత్ త్రిగుణాదివిపర్యయాద్యధిష్ఠానాత్, పురుషోఽస్తి భోక్తృభావాత్కైవల్యార్థం ప్రవృత్తేశ్చ. తస్మాచ్చ విపర్యాసాత్ సిద్ధం సాక్షిత్వమస్య పురుషస్య. కైవల్యం మాధ్యస్థ్యం ద్రష్టృత్వమ్ అకర్తృభావశ్చేతి. 'పురుషవిమోక్షనిమిత్తం తథా ప్రవృత్తిః ప్రధానస్యే' త్యుక్త్వా ఏవమాహుః 'తస్మాన్న బధ్యతేఽద్ధా న ముచ్యతే నాపి సంసరతి కశ్చిత్। సంసరతి బధ్యతే ముచ్యతే చ నానాశ్రయా ప్రకృతి'రితి.

సాంఖ్యమతమునసువదించుట- సాంఖ్యమతము పరస్పర విరోధములుకలది అగుటచే అసంగతము.ఎట్లన, వారు ప్రకృతిని వేరొకదానికై ఏర్పడినదానినిగ, దృశ్యపదార్థముగ భోగ్యవస్తువుగను అంగీకరించి, పురుషునికి అట్టి ప్రకృతి ననుభవించువానినిగ, ప్రకృతిని అధిష్ఠించియుండువానిగ, ద్రష్టగను, సాక్షీభూతునిగను అంగీకరించి, అట్టి ప్రకృతిరూపమగు సాధనముచే అపురుషునికి కైవల్యరూప ప్రాప్యముగలుగునని చెప్పుచున్నారు. ఇట్లనుచు వీరు ఆ పురుషుడు ఎన్నడును మార్పును పొందునట్టి స్వరూపముగలవాడును చైతన్యమాత్రస్వరూపుడు వగుటచే నతడు దేనికిని కర్తగాడనియు కైవల్యమే యతని స్వరూపమనియును చెప్పుదురు. కనుకనే బంధవిముక్తిగానగు

సాధనానుష్ఠానముసహితము, ప్రకృతితో సంబంధించినదేయందురు. ఇట్లు నిర్వికారుడు, ఉదాసీనుడునగు పురుషుని సాన్నిధ్యమునుబట్టి ప్రకృతి పురుషులలోనొకటిని వేరొకటిగ భ్రమించుటచే జగత్సృష్టి మొదలగునవి గల్గుననియు, అట్టి ప్రకృతి, పురుషునికి భోగమును మోక్షమును గల్గజేయుటకై ఏర్పడినదనియు చెప్పుదురు. ఎట్లనిన, 'సంఘాతపరార్థత్వాత్ త్రిగుణాది విపర్యయాదధిష్ఠానాత్। పురుషోఽస్తి భోక్తృభావాత్ కైవల్యార్థ ప్రవృత్తేశ్చ॥' (సాం.కా. 17) ప్రకృతి చిత్రవిచిత్రవస్తుసమూహమైన జగత్తుగ పరిణమించుచున్నది. ఇట్టి పదార్థసమూహము వ్యర్థముగ నేర్పడియుండునా? అది వేరొకనికొరకే ఏర్పడియుండవలెను. కావున అట్టి వేరొకడు ఉండవలెను. ప్రకృతియొక్క గుణములు మూడును దాని కార్యములును జడములగుటచే నధిష్ఠాతలు కాజాలవు. కావున వానికన్న విలక్షణుడగు అధిష్ఠాతయొకడుగావలెను. ప్రకృతి భోగ్యమైనదిగాన, దానిని అనుభవించువాడొకడు కావలెను. ప్రకృతి తనచే బద్ధుడైన యొకనిని ఈ బంధమునుండి విడిపించుటకై ప్రవర్తించుటచే అట్టి బద్ధుడొకడుండవలెను. ఈ పైతెలిపిన హేతువులచే పురుషుడొక్కడుకలడని ఏర్పడుచున్నది. 'తస్మాచ్చ విపర్యాత్సిద్ధం సాక్షిత్వమస్య పురుషస్య కైవల్యం మాధ్యస్థం ద్రష్టృత్వమకర్తృభావశ్చ' (సాం.కా. 18)అట్లు సత్త్వరజస్తమస్సుల హెచ్చుతగ్గులను బట్టి ఈపురుషునికి సాక్షిత్వము సిద్ధించుచున్నది. మరియు ఇతనికి కేవలుడుగ మధ్యస్థుడుగ, ద్రష్టగ నుండుటయు దేనికిని కర్తగా కుండుటయునివి సిద్ధించుచున్నవి. మరియు, 'పురుషవిమోక్షనిమిత్తం తథా ప్రవృత్తిః ప్రధానస్య' (సాం.కా 57)పురుషునికి ముక్తిని కలుగజేయుటకై ప్రవర్తించునది ప్రకృతియే. ఇట్లుచెప్పిన తరువాత, 'తస్మాన్న బధ్యతే నాపి ముచ్యతే నాపి సంసరతి కశ్చిత్। సంసరతి బధ్యతే ముచ్యతే చ నానాశ్రయా ప్రకృతిః' (సాం.కా.62) కావున బంధముననుండు వాడుగాని మోక్షమును బొందువాడుగాని, సంసారమున ప్రవర్తించువాడుగాని, ఎవ్వడునులేడు. అయితే సంసారమున ప్రవర్తించునదియు,బంధములోనుండునదియు, విముక్తిని పొందునదియును నానావిధ వస్త్వాశ్రయమగు ప్రకృతియే.

తథా 'తస్మాత్తత్సంయోగాదచేతనం చేతనావదివ లిఙ్గమ్। గుణకర్తృత్వే చ తథా కర్తేవ భవత్యుదాసీనః॥ పురుషస్య దర్శనార్థం కైవల్యార్థం తథా ప్రధానస్య। పఙ్గ్వన్ధవదుభయోరపి సంయోగస్తత్కృతస్సర్గః॥' ఇతి. సాక్షిత్వద్రష్టృత్వభోక్తృత్వాదయో నిత్యనిర్వికారస్యాకర్తురుదాసీనస్య కైవల్యైకస్వరూపస్య న సంభవన్తి. ఏవంరూపస్య తస్యాధ్యాసమూలభ్రమోఽపి న సంభవతి; అధ్యాసభ్రమయోరపి వికారత్వాత్. ప్రకృతేశ్చ తౌ న సంభవతః, తయోశ్చేతనధర్మత్వాత్. అధ్యాసో హి నామ చేతనస్యాన్యస్మిన్నన్యధర్మానుసన్ధానమ్. స చ చేతనధర్మో వికారశ్చ. న చ పురుషస్య ప్రకృతిసన్నిధిమాత్రేణాధ్యాసాదయస్సంభవన్తి. నిర్వికారత్వాదేవ సంభవన్తి చేత్, నిత్యం ప్రసజ్యేరన్. సన్నిధేరకిఞ్చిత్కరత్వం చ 'న విలక్షణత్వా'దిత్యత్ర ప్రతిపాదితమ్। ప్రకృతిరేవ సంసరతి బధ్యతే ముచ్యతే చేత్, కథం నిత్యముక్తస్య పురుషస్యోపకారిణీ సేత్యుచ్యతే? వదన్తి హి 'నానావిధైరుపాయైరుపకారిణ్యనుపకారిణః పుంసః। గుణవత్యగుణస్య సతస్తస్యార్థమపార్థకం చరతీ'తి.

అట్లే 'అస్మాత్తత్సంయోగాదచేతనం చేతనావదివలింగమ్। గుణకర్తృత్వే చ తథా కర్తేవ భవత్యుదాసీనః॥' (సాం.కా. 20) చైతన్యముగల పురుషునితో సంయోగముచే అచేతనమగు మహదాదిపదార్థజాతము చైతన్యము గలదానివలెనగును. అట్లే ధర్మముచేయుదును, అధర్మముచేయును, ఇత్యాది అధ్యవసాయాదికార్యములనుగూర్చి గుణములే వాస్తవమునకు కర్తలైనను, ఉదాసీనుడగు పురుషుడు కర్తవలె అగుచున్నాడు. 'పురుషస్య దర్శనార్థం కైవల్యార్థం ప్రధానస్య। పంగ్వన్ధవదుభయోరపి సంయోగస్తత్కృతస్సర్గః॥' (సాం.కా.21) పురుషునికి ప్రకృతిపరిణామాదిదర్శనరూపమగు భోగముకొరకును, తద్వియోగరూపమగు మోక్షముకొరకును, ప్రకృతి పురుషులకు సంయోగము కల్గుచున్నది. ఈప్రకృతిపురుషసంయోగము పంగ్వంధసంయోగమువంటిది.అట్టి సంయోగముచే జగత్సృష్టిరూపమగు కార్యమును గల్గుచున్నది.

సాంఖ్యమతవిమర్శనము- నిత్యుడు, నిర్వికారుడు, అకర్త, ఉదాసీనుడు, కైవల్యమే స్వరూపముగ కలవాడగువానికి సాక్షిత్వద్రష్టృత్వభోక్తృత్వాదులుండుట అసంభవము. ఇట్టి స్వరూపముగల వానికి అధ్యాసరూపమగు భ్రమయు కల్గుట అసంభవము. అధ్యాసభ్రమలును వికారములే. ప్రకృతికిని యవిగల్గుట అసంభవము. ఏలనన అవి చేతనపదార్థముయొక్క ధర్మములు. చేతనుడు భ్రాంతివశమున ఒకదానిధర్మములను వేరొకదాని ధర్మములుగ తలచుట అధ్యాసము అందురు. అట్టి అధ్యాసము చేతనుని ధర్మము, మరియునొకవికారము. ప్రకృతి సాన్నిధ్యమున ఉన్నమాత్రమున చేతనునికి అధ్యాసాదులుకలుగుట అసంభవము. చేతనుడెట్టి వికారాదులును లేనివాడుగదా. వికారములే పురుషునికి గల్గుట సంభవించుచోనవి పురుషునికి ఎప్పుడును కలవని ఏర్పడును. సాన్నిధ్యమాత్రమున ప్రయోజనమెద్దియులేదని 'నవిలక్షణత్వాదస్య తథా త్వం చ శబ్దాత్' (బ్ర.సూ.2-1-4)అనుసూత్రముచే తెలిపియుంటిమి. ప్రకృతిచేతనే పురుషునికి సంసారమేర్పడుటయు బంధముక్తులు కలుగుచో నా ప్రకృతి నిత్యముక్తునకు ఉపకరించుట ఎట్లు కాగలదు? ఇట్లు సాంఖ్యులు చెప్పుదురు. 'నానావిధైరుపాయైరుపకారిణ్యను పకారిణః పుంసః। గుణవత్యగుణస్య సతస్తస్యార్థమపార్థకం చరతి ॥' (సాం.కా. 22)[సత్త్వరజస్తమోగుణయుక్తమగు ప్రకృతి యట్టిగుణములులేనివాడును, ఎన్నడును తనకొక యుపకారమొనర్చియుండనివాడునగు పురుషుని నుప కరించుటకై స్వప్రయోజనమేదియును లేకయే ఆపురుషునికిగానే నానావిధోపాయములచే ప్రవర్తించుచున్నది.]

తథా ప్రకృతిర్యేన పురుషేణ యథాస్వభావా దృష్టా తస్మాత్ పురుషాత్ తదానీమేవ నివర్తతే ఇతి చాహుః- 'రఙ్గస్య దర్శయిత్వా నివర్తతే నర్తకీ యథా నృత్తాత్। పురుషస్య తథాత్మానం ప్రకాశ్య వినివర్తతే ప్రకృతిః॥ ప్రకృతేస్సుకుమారతరం న కిఞ్చిదస్తి ఇతి మే మతిర్భవతి। యా దృష్టాస్మీతి పునర్న దర్శనముపైతి పురుషస్యే'తి. తదప్యసఙ్గతమ్- పురుషో హి నిత్యముక్తత్వాన్నిర్వికారత్వాన్న తాం కదాచిదపి పశ్యతి, నాధ్యస్యతి చ. స్వయం చ స్వాత్మానం న పశ్యతి, అచేతనత్వాత్. పురుషస్య స్వాత్మదర్శనం స్వదర్శనమితి నాధ్యవస్యతి చ; స్వయమచేతనత్వాత్, పురుషస్య చ దర్శనరూపవికారాసంభవాత్. అథ సన్నిధిమాత్రమేవ దర్శనమిత్యుచ్యతే, సన్నిధేర్నిత్యత్వేన నిత్యదర్శనప్రసఙ్గ ఇత్యుక్తమ్. స్వరూపాతిరిక్తకాదాచిత్కసన్నిధిరపి నిత్యనిర్వికారస్య నోపపద్యతే.

మఱియు, ఆ ప్రకృతి ఏ పురుషునిచే నట్టి స్వభావముగలదిగ చూడబడుచున్నదో, వానినుండి అప్పుడే నివర్తించుచున్నదని సాంఖ్యులు తెలుపుదురు. ఎట్లనినచో 'రంగస్య దర్శయిత్వా నివర్తతే నర్తకీ యథా నృత్తాత్। పురుషస్య తథాత్మానం ప్రకాశ్య నివర్తతే ప్రకృతిః॥' (సాం.కా.59) ఒక నాట్యకత్తె రంగస్థలమున తనను తనయాటను జూపి, పూర్తికాగానే ఎట్లు నివర్తించునో, అట్లే ఈ ప్రకృతియు తనను పురుషునకు తెలియబరచి ఆతడు తన దోషములను కనుగొనగనే తనంతటనే నివర్తించుచున్నది. 'ప్రకృతేస్సుకుమారతరం న కించిదస్తీతి మే మతిర్భవతి। యా దృష్టాస్మీతి పునర్నదర్శనముపైతి పురుషస్య॥' (సాం.కా.61) ప్రకృతికంటెను ఎక్కువ సుకుమారమైనది మరేదియు లేదని నాతలంపు. ఏలనన ప్రకృతి తనుచూడబడితినని మరల పురుషునికి కన్పించదు.

ఇట్లు సాంఖ్యులు లెక్కలేనన్ని విధముల చెప్పునదంతయును అసంగతము. పురుషుడు నిత్యముక్తుడును నిర్వికారుడునైనందువ, అతడు ప్రకృతి నెన్నడును చూడడు. మరియు నతడు ప్రకృతియొక్క గుణములను తనయందారోపించుకొనడు. ప్రకృతి స్వయముగ నచేతనమగుటచేనదియు తనను చూచుకొనజాలదు. అది పురుషునియొక్క దర్శనశక్తిని తనదిగ తనయందు ఆరోపించుకొనదు, అది అచేతనవస్తువుకనుక. పురుషుడును అట్టి దర్శనరూపమగు వికారము కలవాడుకాడు. పురుషునికి ప్రకృతితోగల సాన్నిధ్యమే దర్శనమనుచో అట్టిసాన్నిధ్యము నిత్యముగాన, దర్శనమును నిత్యమగును. మరియు నిత్యనిర్వికారుడగు పురుషునికి తన స్వరూప ముకంటె వేరుగ కాదాచిత్కముగ సాన్నిధ్యముండుటయు అసంభవము.

కించ మోక్షహేతుస్తు స్వసన్నిధానరూపమేవ దర్శనం చేత్, బన్ధహేతురపి తదేవేతి నిత్యవద్బన్ధో మోక్షశ్చ స్యాతామ్. అయథాదర్శనం బన్ధహేతుః, యథావత్స్వరూపదర్శనం మోక్షహేతురితి చేత్, ఉభయవిధస్యాపి దర్శనస్య సన్నిధానరూపతానతిరేకాత్ సదోభయప్రసఙ్గ ఏవ. సన్నిధేరనిత్యత్వే తస్య హేతురన్వేషణీయః, తస్యాపీత్యనవస్థా. అథ ఏతద్దోషపరిజిహీర్షయా స్వరూపసద్భావ ఏవ సన్నిధిరితి, తదా స్వరూపస్య నిత్యత్వేన నిత్యవత్ బన్ధమోక్షౌ. అత ఏవమాదివిప్రతిషేధాత్ సాఙ్ఖ్యానాం దర్శనమసమఞ్జసమ్.

లేక సాన్నిధ్యమే దర్శనమనియు నదియే మోక్షహేతువన్నచో నది బంధహేతువును గనుక బంధమోక్షములు రెండును నిత్యములేయగును. అయథాదర్శనము బంధహేతువనియు, యథావత్స్వరూప దర్శనము మోక్షహేతువనియును వారన్నచో యీ ఉభయవిధదర్శనమును సాన్నిధ్యరూపమేగాన, నెల్లప్పుడును రెండును ఏర్పడక తప్పవు. అట్టి ప్రకృతి పురుషసాన్నిధ్యము అనిత్యము అన్నచో హేతువును తెల్పవలసి వచ్చును. ఆపై దానికి హేతువు తెల్పవలసివచ్చును. ఇట్లు అనవస్థాదోషమేర్పడును. వారొకవేళ ఈఅవస్థనుంచి తప్పించుకొనుటకై ప్రకృతిపురుషులస్వరూపమే అట్టి సాన్నిధ్యమన్నచో స్వరూపమునిత్యముగాన బంధమోక్షములు సైతము నిత్యములేయని ఏర్పడును. ఇట్లు పరస్పరవిరుద్ధమగు సాంఖ్యమతము అసంగతము.

యేఽపి కూటస్థనిత్యనిర్విశేషస్వప్రకాశచిన్మాత్రం బ్రహ్మావిద్యాసాక్షిత్వేనాపారమార్థికబన్ధ మోక్షభాగితి వదన్తి, తేషామప్యుక్తనీత్యాఽవిద్యాసాక్షిత్వాధ్యాసాద్యసంభవాదసామఞ్జస్యమేవ. ఇయాంస్తు విశేషః- సాఙ్ఖ్యాః జననమరణప్రతినియమాది వ్యవస్థాసిద్ధ్యర్థం పురుషబహుత్వ మిచ్ఛన్తి; తే తు తదపి నేచ్ఛన్తీతి సుతరామసామఞ్జస్యమ్; యత్తు ప్రకృతేః పారమార్థ్యా పారమార్థ్యవిభాగేన వైషమ్యముక్తమ్; తదయుక్తమ్; పారమార్థికత్వేఽప్యపారమార్థికత్వేఽపి నిత్యనిర్వికారస్వప్రకాశైకరసచిన్మాత్రస్య స్వవ్యతిరిక్తసాక్షిత్వాద్యనుపపత్తేః. అపారమార్థికత్వే తు తస్యాః దృశ్యత్వబాధ్యత్వాభ్యుపగమాత్ సుతరామసఙ్గతమ్. ఔపాధిక(భేదా) భేదవాదేఽపి ఉపాధిసమ్బన్ధినో బ్రహ్మణోఽయమేవ స్వభావ ఇత్యుపాధిసమ్బన్ధాద్యనుపపత్తేరసామఞ్జస్యం పూర్వమేవోక్తమ్. 9. (ఇతి రచనానుపపత్త్యధికరణమ్. 1)

అద్వైతమతవిమర్శనము- కూటస్థుడై నిత్యుడై నిర్విశేషుడైన స్వప్రకాశచిన్మాత్రమగు బ్రహ్మ అజ్ఞానసాక్షి యగుటచే నది పరమార్థభూతములుగాని బంధమోక్షములను బొందునదియనిచెప్పు అద్వైతుల మతమునను, పైనచెప్పినట్లు బ్రహ్మమునకు అజ్ఞానసాక్షిత్వాది అధ్యాసములు గలుగుట అసంభవముగనుక వారిమతము అసంగతము.

సాంఖ్యాద్వైతమతతారతమ్యము- సాంఖ్యులు జననమరణనియతికిగానొకవ్యవస్థ కల్పించుటకై ఆత్మలు అనేకులని అంగీకరించుచున్నారు. అద్వైతులట్లంగీకరింపరు. కావున అద్వైతమతమున్ను అసంగతమే.

సాంఖ్యమతమున ప్రకృతి పరమార్థవస్తువుగ తలపబడుచున్నదనియు అద్వైతమున ప్రకృతి అపరమార్థ వస్తువుగ తలపబడుచున్నదనియును ఈరెంటికిని గలభేదము. ప్రకృతిపరమార్థవస్తువైనను, అపరమార్థవస్తువైను, నిత్యనిర్వికారస్వప్రకాశైకరసబ్రహ్మాత్మైక్యస్వరూపుడు ప్రకృతిని తన స్వరూపమున కన్న వేరైనదిగ తెలుసుకొనుట అసంభవము. అట్లు ప్రకృతి అపరమార్థవస్తువగుచో నది దృశ్యమనియు బాధ్యమనియు నంగీకరింపబడును. అందుచే సాంఖ్యమతము సుతరాము అసంగతము.

యాదవప్రకాశమతవిమర్శనము- భేదాభేదములు ఉపాధినిబన్ధనములనెడి యాదవప్రకాశమతమున, ఉపాధి సంబంధముగల బ్రహ్మముయొక్క స్వభావమున్ను నిట్టిదియేగనుక బ్రహ్మమునకట్టి ఉపాధితో సంబంధముండుట అసంభవమగుటచే ఈమతమును అసంగతమేయని ఇంతకుముందే చెప్పబడెను. (రచనానుపపత్త్యధికరణము ముగిసెను-1)

47. మహద్దీర్ఘాధికరణము2-2-2

184. మహద్దీర్ఘవద్వా హ్రస్వపరిమండలాభ్యామ్. 2-2-10

టీ:- హ్రస్వపరిమండలాభ్యామ్ = ద్వ్యణుకపరమాణువులవలన మహద్దీర్ఘవత్ = త్ర్యణుకోత్పత్తికలుగు ననెడి వాదమువలెనే (అసమంజసమ్ = వైశేషికులు చేయు ఏవాదమును అసంగతము).

తా:- ద్వ్యణుకపరమాణువులనుండి త్ర్యణుకోత్పత్తిగల్గునని వైశేషికులు జేయువాదమువలెనే వారుచేయునట్టి అన్నివాదములును అసంగతములు.

ప్రధానకారణవాదస్య యుక్త్యాభాసమూలతయా విప్రతిషిద్ధత్వాచ్చాసామఞ్జస్యమ్ ఉక్తమ్. సంప్రతి పరమాణుకారణవాదస్యాప్యసామఞ్జస్యం ప్రతిపాద్యతే - మహద్దీర్ఘవద్వా హ్రస్వపరిమణ్డలాభ్యామితి. అసమఞ్జసమితి వర్తతే. వాశబ్దశ్చార్థే. హ్రస్వపరిమణ్డలాభ్యాం- ద్వ్యణుకపరమాణుభ్యాం, మహద్దీర్ఘవత్ర్యణుకోత్పత్తివాదవత్ అన్యచ్చ తదభ్యుపగతం సర్వమసమఞ్జసమ్. పరమాణుభ్యో ద్వ్యణుకాదిక్రమేణ జగదుత్పత్తివాదవదన్యదప్యసమఞ్జసమిత్యర్థః. తథాహి- తన్తుప్రభృతయో హ్యవయవాః స్వాంశైః షడ్భిః పార్శ్వైః సంయుజ్యమానా అవయవినమ్ ఉత్పాదయన్తి. పరమాణవోఽపి స్వకీయైః షడ్భిః పార్శ్వైః సంయుజ్యమానా ఏవ ద్వ్యణుకాదీనాముత్పాదకా భవేయుః. అన్యథా పరమాణూనాం ప్రదేశభేదాభావే సతి సహస్రపరమాణుసంయోగేఽప్యేకస్మాత్ పరమాణోరనతిరిక్తపరిమాణతయా అణుత్వహ్రస్వత్వమహత్త్వదీర్ఘత్వాద్యసిద్ధిస్స్యాత్. ప్రదేశభేదాభ్యుపగమే పరమాణవోఽపి సాంశాస్స్వకీయైరంశైః, తే చ స్వకీయైరంశైరిత్యనవస్థా. న చ వాచ్యమ్- అవయవాల్పత్వమహత్త్వాభ్యాం హి సర్షపమహీధరయోః వైషమ్యమ్. పరమాణోరప్యనన్తావయవానన్త్య సామ్యాత్సర్షపమహీధరయోః వైషమ్యాసిద్ధేః అవయవాపకర్షకాష్ఠావశ్యాభ్యుపగమనీయేతి. పరమాణూనాం ప్రదేశభేదాభావే సత్యేకపరమాణుపరిమాణాతిరేకప్రథిమా న జాయేతేతి సర్షపమహీధరయోరేవాసిద్ధేః. కిం కుర్మ ఇతి చేత్, వైదికః పక్షః పరిగృహ్యతామ్.

పూర్వాధికరణసంబంధము- ప్రకృతి జగత్కారణమను వాదము యుక్త్యాభాసమూలకమగుటచే పూర్వాపరవిరుద్ధము. కావుననది అసంగతమని పూర్వాధికరణమున చెప్పబడెను. పరమాణువులు జగత్కారణమనెడి వైశేషికుల వాదమున్ను అసంగతమని ఈఅధికరణమున చెప్పుచున్నారు.

ద్వ్యణుకపరమాణువులనుండి త్ర్యణుకాదిక్రమమున జగత్తు కలుగుచున్నదను వాదమువలెనే, ద్వ్యణుకమునుండి త్ర్యణుకము కలుగుననినిట్లు జగత్తు కలుగుచున్నదని వైశేషికులు [విశేషమనుపదార్థమును ముఖ్యముగా నిరూపించునదగుటచే నిది వైశేషికమనియు కణాదుడేర్పఱచినదగుటచే కాణాదమనియు చెప్పబడును. ఇందు ప్రత్యక్షానుమానములు రెండును ప్రమాణములే. శబ్దము అనుమానములో చేరినదని ఈ మతమునందలి అభిప్రాయము. ద్రవ్యము, గుణము,కర్మ, సామాన్య,విశేష, సమవాయములని పదార్థములు ఆరు. ఈ మధ్యకాలమున అభావమను పదార్థమొక్కటి చేర్చబడినది. ఇట్లు ప్రమాణపదార్థముల లెక్కయందుతప్ప మిగిలిన విషయములందు ఈవైశేషికమతము ఇంచుమించుగ నైయాయికమతమువంటిదే యగును.

అవయవములకూడికచేత అవయవి యేర్పడును. కనుక అవయవిలైన కొండకును అవగింజకును అవయవములుండ వలెను. అవయవములందలి ఎక్కువతక్కువలచేత నారెంటికిని పరిమాణమునందు వైషమ్యము కలుగవలెను. ఇట్లు అవయవముల మొత్తములకు ఎక్కువతక్కువలు కలుగుటకు మిక్కిలి చిన్నవగుటచే నిరవయవములైయున్నట్టి అవయవములు ఉండవలెనని ఒప్పుకొనతగును. అచిన్నవగు అవయవములును అవయవములుగలవేఅనుచో వానికినియింకనుచిన్నవగు అవయవములుండవలెనని అనుటచే అనవస్థాదోషమేర్పడును. ఈ అనవస్థచే కొండయొక్క అవయవములును అవగింజయొక్క అవయవములును రెండు ననంతములగుటగాన ఆరెంటిమొత్తములకు నెక్కువతక్కువలు లేకపోవుటచేవానివలన పుట్టునట్టి పరమాణు వైషమ్యమును సిద్ధింపదు. ఈవైషమ్యసిద్ధికై తమకంటె ఆవల చిన్నవిలేనట్టియు నిరవయవములైనట్టియు అవయవములుండతగునని అంగీకరింపకతప్పదు. ఇట్టిఅవయవములే పరమాణువులు. ఈశ్వరేచ్ఛాహితవిశేషమైన యదృష్టముతో గూడిన పరిపక్వజీవుని కలయికచే ఈ అణువులకు క్రియగల్గును. ఈక్రియచే నివి ద్వి-అణుక

త్రి-అణుకాదులతో కూడి జగత్తును పుట్టించుచున్నవి. 'అగ్నేరూర్ధ్వజ్వలనం వాయోస్తిర్యగ్గమనమణుమనసోశ్చాద్యం కర్మాదృష్టకారితాని' అన్నట్లు ఇవన్ని సాంఖ్యప్రోక్తప్రధానముయొక్క సత్త్వాదిగుణములచే కలుగునవిగాక పరమాణువులందు అదృష్టప్రేరితమైన క్రియచే కల్గునని యిందలి సిద్ధాంతము.] చేయువాదమువలెనే అద్వైతులు చేయు యే యితరవాదమైనను అసంగతమే. ఎట్లన, తంతువులు మొదలగు అవయవములు తమ అంశములగు ఆరుపార్శ్వములతోజేరి ఒక అవయవిని కలిగించుచున్నవి. పరమాణువులును, తమ అవయవములగు నాలుపార్శ్వములతోజేరి ద్వ్యణుకాదులను కల్గజేయవలెను. అట్లుగాకున్న పరమాణువులకు ప్రదేశభేదములేనిచో వేయిపరమాణువులుచేరినను, ఒక్క పరమాణువుకంటెను భిన్నమగు పరిమాణము కల్గగపోవుటచే, అణుపరిమాణమగుటయు, హ్రస్వపరిమాణమగుటయు, మహత్పరిమాణమగుటయు, దీర్ఘపరిమాణమగుటయును మొదలగునవి సిద్ధింపకపోవును.

పరమాణువులకు ప్రదేశభేదముకలదని అంగీకరించినచో, పరమాణువులుగూడ తమయందలి అవయవములనుబట్టి అవయవములు కలవియే యగును. అందుచే వాని అవయవములుగూడ తమ అవయవములను బట్టి అవయవములు కలవియగును.ఇట్లు అనవస్థాదోషము కలుగును. అవయవహెచ్చుతగ్గులనుబట్టి ఆవగింజకును, పర్వతమునకును భేదము సిద్ధించునని చెప్పరాదు. ఏలననగా, పరమాణువు అనంతమగు అవయవములు కలదియగుచో, ఆవగింజ, పర్వతములకును అనంతావయవములను కలిగియుండుట సమానమేగాన వానిస్వరూపములకు భేదము సిద్ధింపకపోవును. కావున మిక్కిలి చిన్నదగు యవస్థయొకటి కలదని అంగీకరింపక తప్పదు.

పరమాణువులకు ప్రదేశభేదము లేనిచో, ఒకపరమాణువుయొక్క పరిమాణము కంటె భిన్నమగు పరిమాణము సిద్ధింపదు. కావున ఆవగింజ పర్వతము మొదలగు భిన్నభిన్నపరిమాణములుగలవస్తువులే లేకపోవలసివచ్చును. అందులకై వేదములందు చెప్పిన పద్ధతిని అవలంభించుట యుక్తము.

యత్తు పరైః బ్రహ్మకారణవాదదూషణపరిహారపరమ్ ఇదం సూత్రం వ్యాఖ్యాతమ్, తదసఙ్గతం, పునరుక్తం చ. బ్రహ్మకారణవాదే పరోక్తాన్ దోషాన్ పూర్వస్మిన్ పాదే పరిహృత్య, పరపక్షప్రతిక్షేపో హ్యస్మిన్పాదే క్రియతే. చేతనాద్బ్రహ్మణో జగదుత్పత్తిసంభవశ్చ 'న విలక్షణత్వా'దిత్యత్రైవ ప్రపఞ్చితః. అతో హ్రస్వపరిమణ్డలాభ్యాం మహద్దీర్ఘాణుహ్రస్వోత్పత్తి వదన్యచ్చ తదభ్యుపగతం సర్వమసమఞ్జసమిత్యేవ సూత్రార్థః. 10.

కిమత్రాన్యదసమఞ్జసమిత్యతాహ-

అద్వైతుల సూత్రార్థమును విమర్శించుట- ఈసూత్రము బ్రహ్మకారణవాదమునుగూర్చిన దూషణములను పోగొట్టుటకై ఏర్పడినదని అద్వైతులు వ్యాఖ్యానించిరిగాని, అది అసంగతము. అందు పునరుక్తిదోషమున్ను కలదు. బ్రహ్మకారణవాదమునుగూర్చి ఇతరులుచూపిన దోషములను వెనుక పాదమున కాదని, ప్రస్తుతము ఇతరమతములను కాదనుచున్నారు. చేతనుడగు బ్రహ్మమునుండి జగత్తు ఏర్పడుట సంభవమేయని 'న విలక్షణత్వాత్ అస్యతథాత్వం చ శబ్దాత్' (బ్ర.సూ.2-1-4)అనుసూత్రమున చెప్పబడెను. ద్వి-అణుకమునుండియు పరమాణువులనుండియు మహత్పరిమాణముగలదియు, దీర్ఘపరిమాణముగలదియును, అణుపరిమాణముగలదియును, హ్రస్వపరిమాణము గలదియును, నేర్పడుననెడి వాదనమువలెనే వైశేషికులు అంగీకరించినదంతయు అసంగతమని దీని అర్థము.

185. ఉభయథాపి న కర్మాతస్తదభావః. 2-2-11

టీ:- ఉభయథాపి = రెండువిధముల, కర్మ = కర్మము, న = కల్గదు. **అతః** = అందువలన, తదభావః = దానిచే కల్గునట్టి సృష్టియును సంభవింపదు.

శ్రీ.భా:- సమవాయమనబడునదొక సంబంధముగాన, ఆ సంబంధము నిత్యమగుచో అట్టి సంబంధముగల జగత్తుకూడ నిత్యమగును. కావున వైశేషికమతము అసంగతము.

188. రూపాదిమత్త్వాచ్చ విపర్యయో దర్శనాత్ 2-2-14

టీ:- రూపాదిమత్త్వాచ్చ = పరమాణువులకు రూపాదులుకలవని అంగీకరించుటవలన వైశేషికమతము అసంగతము. ఏలననగా, విపర్యయః = వ్యత్యాసముగల్గును. ఏలననగా, దర్శనాత్ = అట్లు లోకమున కన్పించుటవలన.

తా:- పరమాణువులు రూపాదులుగలవని అంగీకరించుటచే వైశేషికమతము అసంగతము. అట్లు అంగీకరించుటచే పరమాణువులు వారి మతప్రకారము నిత్యములుగాక, అందులకు విపరీతముగ అసత్యములని ఏర్పడును. అట్లే లోకమున కనబడుచున్నదిగదా.

పరమాణూనాం పార్థివాప్యతైజసవాయవీయానాం చతుర్విధానాం రూపరసగన్ధస్పర్శవత్త్వాభ్యుపగమాదభిమతనిత్యత్వ సూక్ష్మత్వనిరవయవత్వాదివిపర్యయేణానిత్యత్వస్థూలత్వసావయవత్వాది ప్రసజ్యతే; రూపాదిమతాం ఘటాదీనామ నిత్యత్వ తథావిధకారణాన్తరారబ్ధత్వాదిదర్శనాత్. న హి దర్శనానుగుణ్యేనాదృష్టోऽర్థః కల్ప్యమానస్స్వాభిమతవిశేషే వ్యవస్థాపయితుం శక్యః. దర్శనానుగుణ్యేన హి పరమాణూనాం రూపాదిమత్త్వం త్వయా కల్ప్యతే, అతోऽప్యసమంజసమ్. 14.

శ్రీ.భా:- పృథివీజలతేజోవాయుసంబంధులని నాల్గువిధములగు పరమాణువులును, రూపరసగంధ స్పర్శములు గలవని వైశేషికులు అంగీకరించుచున్నారు. వారంగీకరించునట్లు అవినిత్యములును సూక్ష్మములును నిరవయవములును గాక అనిత్యములును సావయవములునుఅని ఏర్పడును. ఉదా:- రూపాదులుగల ఘటపటాది పదార్థములు అనిత్యముగను అట్టి అనిత్యమగు వేరొక కారణపదార్థమునుండి కలిగినవిగ ఈ లోకమున కన్పించుచున్నవిగదా. మనకు కన్పించనిదై (శాస్త్రయోనిత్వాధికరణమున విపులముగ వివరింపబడినది) మనకు కన్పించువిధమునుబట్టి ఊహింపబడు పదార్థమున మనకు అనుకూలములగు విశేషములనారోపించుకొనుట అశక్యము. వైశేషికులు [పరమాణువులు ప్రత్యక్షగోచరములుగావనియు, అవి అతిసూక్ష్మములనియు లోకానుభవమును బట్టి ఊహింపబడునవనియువైశేషికులమతము ఉదా:- తెల్లని దారమునుండి తెల్లనిబట్టయు నల్లనిదారము నుండి నల్లనిబట్టయు ఏర్పడుటచేకార్యభూతములగు వస్త్రాదులకుగల శ్వేతాదివర్ణములు కారణభూతములగు తంతువులందును ఉండునని తెలియుచున్నట్లే జగత్తునందలి ఘటాది పదార్థరూపములును తత్కారణములగు పరమాణువులందున్నవగుటచే 'కారణగుణాః కార్యే సంక్రామంతి' అనున్యాయమును కల్పించిరి.] లోకమున కనబడురీతినిబట్టియే పరమాణువులు రూపాదులతో కూడియుండునవని కల్పించు చున్నారు. అందుచేతను వారిమత మసంగతము.

అథైతద్దోషపరిజిహీర్షయా పరమాణూనాం రూపాదిమత్త్వం నాభ్యుపగమ్యతే, తత్రాహ --

అవ:- ఈ దోషమును తొలగించుటకై పరమాణువులు రూపాదిరహితములని అంగీకరించుచో

189. ఉభయథా చ దోషాత్ 2-2- 15.

టీ:- ఉభయథా చ = రెండువిధములను, దోషాత్ = దోషము ప్రసక్తమగుటవలన (వైశేషికమత మయుక్తము.)

తా:- పరమాణువులకు రూపాదులు గలవను పక్షమునను రూపాదులు లేవను పక్షమునను దోషము ప్రసక్తించుటచే వైశేషికమత మయుక్తము.

న కేవలం పరమాణూనాం రూపాదిమత్త్వాభ్యుపగమ ఏవ దోషః; రూపాదివిరహేऽపి కారణగుణపూర్వకత్వాత్ కార్యగుణానాం పృథివ్యాదయో రూపాదిశూన్యాః స్యుః. తత్పరిజిహీర్షయా రూపాదిమత్త్వాభ్యుపగమే పూర్వోక్తదోష ఇత్యుభయథా చ దోషాదసమఞ్జసమ్. 15

శ్రీ.భా:- పరమాణువులకు రూపాదులుగలవను పక్షముమాత్రమే దోషయుక్తముగాదు. వానికి రూపాదులు లేవనెడిపక్షముగూడ దోషయుక్తమే. ఎట్లన్న, పరమాణువులకు రూపాదులులేవనుచో 'కారణపదార్థమునందలి గుణములే కార్యపదార్థమున సంక్రమించు' ననెడి న్యాయమునుబట్టి కారణభూతములగు పరమాణువులు రూపాదులులేనివగుటచే వానికార్యములగు పృథివ్యాదులు సహితము రూపాదులులేనివి గావలసివచ్చును. ఈ దోషపరిహారమునకై పరమాణువులకును రూపాదులుగలవని అంగీకరించినచో వెనుకచూపిన దోషము [పరమాణువులు అనిత్యములగుట] ప్రసక్తించును. ఇట్లు ఈ రెండుపక్షములందును దోషములుండుటచే వైశేషిక మతమయుక్తమైనది.

190. అపరిగ్రహాచ్చాత్యన్తమనపేక్షా 2-2-16

టీ:- అపరిగ్రహాచ్చ = వైదికులు అంగీకరింపనందున, (వైశేషికమతము) అత్యంతమ్ = మిక్కిలి, అనపేక్షా = ముముక్షువులచే నపేక్షింప తగినది కాదు.

తా:- వైశేషికమతమును వైదికులంగీకరింపనందునను, అది ముముక్షువులచే ఎంతమాత్రము ఆచరింప తగినది కాదు.

కాపిలపక్షస్య శ్రుతిన్యాయవిరోధపరిత్యక్తస్యాపి సత్కార్యవాదాదినా క్వచిదంశే వైదికైః పరిగ్రహోఽస్తి. అస్య తు కాణాదపక్షస్య కేనాప్యంశేనాపరిగ్రహాదనుపపన్నత్వాచ్చాత్యన్త మనపేక్షైవ నిశ్శ్రేయసార్థిభిః కార్యా.16 (ఇతి మహద్దీర్ఘాధికరణమ్. 2)

సాంఖ్యవైశేషికమతములకుగల తారతమ్యము- సాంఖ్యమతము శ్రుతులతోను యుక్తులతోను విరోధించుటచే విడువతగినదేయైనను, దానిలోని సత్కార్యవాదము మొదలగు కొన్ని అంశములను వైశేషికులు అంగీకరించిరి. కాని వైశేషికమతమునందలి ఏయొక్క అంశమును వైదికులంగీకరింపలేదు. మరియు నీమతస్థులు చెప్పునవన్నియును నసంభవములే. ఈ కారణముచే పరమశ్రేయస్సగు మోక్షాపేక్ష గలవారు దీనినెంతమాత్రమును ఆదరింపరు. (మహద్దీర్ఘాధికరణము ముగిసెను-2.)

48. సముదాయాధికరణమ్ 2-2-3

191. సముదాయ ఉభయహేతుకేఽపి తదప్రాప్తిః. 2-2-17

టీ:- సముదాయే = శరీరాదిసంఘాతము, ఉభయహేతుకేఽపి = రెండువిధములలో నెట్లైనను, తదప్రాప్తి: = సముదాయ ప్రాప్తికాదగదు.

తా:- అణుహేతుకమగు పృథివ్యాదిచేరికగానీ, పృథివ్యాదిహేతుకమగు శరీరేంద్రియాది చేరికగానీ యీ రెండింటిలో ఎట్టి చేరికయును గల్గజాలదు.

పరమాణుకారణవాదినో వైశేషికా నిరస్తాః. సౌగతాశ్చ జగతః పరమాణుకారణత్వమ్ అభ్యుపగచ్ఛంతీత్యనంతరం తన్మతేఽపి జగదుత్పత్తితద్వ్యవహారాదికం నోపపద్యత ఇత్యుచ్యతే తే చతుర్విధాః- కేచిత్పార్థివాప్యతైజసవాయవీయపరమాణుసఙ్ఘాతరూపాన్ భూతభౌతికాన్ బాహ్యాంశ్చిత్తచైత్తరూపాంశ్చాభ్యన్తరానర్థాన్ ప్రత్యక్షానుమానసిద్ధానభ్యుపయన్తి. అన్యే తు బాహ్యార్థాన్ సర్వాన్ పృథివ్యాదీన్విజ్ఞానానుమేయాన్వదన్తి. అపరే తు- అర్థశూన్యం విజ్ఞానమేవ పరమార్థసత్, బాహ్యార్థాస్తు స్వాప్నార్థకల్పా ఇత్యాహుః. త్రయోఽప్యేతే స్వాభ్యుపగతం వస్తు క్షణికమాచక్షతే. ఉక్తభూతభౌతికచిత్తచైత్తవ్యతిరిక్తమాత్మాకాశాదికం స్వరూపేణైవ నానుమన్యతే. అన్యే తు సర్వశూన్యత్వమేవ సంగిరన్తే. తత్ర యే బాహ్యార్థాస్తిత్వవాదినః, తే తావన్నిరస్యన్తే. తే చైవం మన్యన్తే- రూపరసస్పర్శగంధస్వభావాః పార్థివాః పరమాణవః, రూపరసస్పర్శస్వభావాశ్చాప్యాః, రూపస్పర్శస్వభావాశ్చ తైజసాః, స్పర్శస్వభావాశ్చ వాయవీయాః పృథివ్యప్తేజోవాయురూపేణ సంహన్యన్తే: తేభ్యశ్చ పృథివ్యాదిభ్యః శరీరేన్ద్రియ విషయరూపసంఘాతా భవంతి. తత్ర చ శరీరాంతర్వర్తి గ్రాహకాభిమానారూఢో విజ్ఞానసన్తాన ఏవాత్మత్వేనావతిష్ఠతే. తత ఏవ సర్వో లౌకికో వ్యవహారః ప్రవర్తత ఇతి.

పూర్వాధికరణసంబంధము:- జగత్తు పరమాణువులనుండి కల్గుచున్నదను వైశేషికుల వాదము పూర్వాధికరణమున నిరసింపబడెను. బౌద్ధులుసైతము జగత్తు పరమాణువులనుండి కల్గుచున్నదని అంగీకరించుచున్నారు.కావున వారిమతమునను జగదుత్పత్తి జగద్వ్యవహారాదులు ఉపపన్నములుగావని ఈ అధికరణమున ప్రతిపాదింపబడును.

బౌద్ధమతోపన్యాసము- బౌద్ధులలో 1. మాధ్యమికులు 2. యోగాచారులు 3. సౌత్రాంతికులు 4.వైభాషికులు అనునాల్గు తెగలుకలవు. వారిలోనొకతెగవారు వైభాషికులు. (వీరుబాహ్యార్థప్రత్యక్షత్వవాదులు. పార్థివములు, ఆప్యములు, తైజసములు, వాయవీయములు అను నాలుగువిధములగు పరమాణువులుగూడి వరుసగా పృథివ్యాదులుకాగా అవియేకూడి శరీరాదులగును. అట్టి శరీరములోపల 'నేనెరుగుచున్నాను' అని గ్రాహకాభిమానరూపమైయుండు విజ్ఞానసంతానమే ఆత్మగానీ వేరొక ఆత్మలేదు. పదార్థములన్నియు అవస్థానము (నిలకడ) లేమిచే అవి తమంత జ్ఞానమునకు విషయములు కానేరవు. ప్రత్యక్షమూలముననే జ్ఞానవిషయములు అగును, కనుక ప్రత్యక్షసిద్ధములే యగును. ఇట్లుగాక అవి తమంత జ్ఞానమునకు విషయములై అజ్ఞానమువలన అనుమితములగునేగానీ ప్రత్యక్షములుగావన్నచో అప్పుడేదియు ప్రత్యక్షసిద్ధము కానందున ప్రత్యక్షసిద్ధమైన వ్యాప్తిచే ప్రవర్తించు అనుమానమును సిద్ధింపదుగాననవి అనుమానసిద్ధమగుట యెట్లు?శూన్యమనుట లోకానుభవవిరుద్ధము కనుక జగత్తు ప్రత్యక్షసిద్ధము. దానియందలి స్థిరత్వబుద్ధి సంసారము. క్షణికత్వబుద్ధి మోక్షహేతువని వైభాషికులు చెప్పుచున్నారు) తమమతమునిట్లు బోధింతురు. పదార్థములు బాహ్యములనియు, అభ్యంతరములనియును రెండు విధములు. భూతభౌతికములు బాహ్యపదార్థములు. భూతములనగా, పృథివ్యప్తేజో వాయువులు. భౌతికములనగా, స్పర్శ,రూప,రస,గన్ధములును, చక్షురాది జ్ఞానేంద్రియములును. భూత భౌతికములు రెండును పార్థివాప్యతైజసవాయవీయపరమాణుసంఘాతరూపములు. చిత్తచైత్తములు ఆంతరపదార్థములు. చిత్తమనగా విజ్ఞానస్కంధము. నిర్వాణపర్యంతముండు 'అహమహమ్' అను విజ్ఞాన ప్రవాహమే విజ్ఞానస్కంధము. ఇదియే ఈ మతమున ఆత్మయనబడుచున్నది. చైత్తములు నాల్గువిధములు. 1.రూపస్కంధము 2. వేదనాస్కంధము 3.సంజ్ఞాస్కంధము 4. సంస్కారస్కంధము. అందు 1.రూపస్కంధమనగా విషయములు బాహ్యములైనను అవి దేహమునందున్న ఇంద్రియములచే గ్రహింపబడుచుండుటచే నవి అంతరములలో చేర్చబడెను. 2.వేదనాస్కంధమనగా సుఖదుఃఖాద్యనుభవము. 3. సంజ్ఞాస్కంధమనగా పశువృక్షాదిసంకేతజ్ఞానము. 4.సంస్కార స్కంధమనగా:రాగద్వేషమోహధర్మాధర్మరూపకమగు జ్ఞానము. ఈనాల్గును విజ్ఞానస్కంధమునుజేరి స్కంధములు మొత్తము ఐదు. స్కంధమనగా సమూహము. ఇచ్చట ప్రవాహపరముగా తలచునది. ఈపైన చెప్పిన రెండువిధములగు బాహ్యాభ్యంతరపదార్థములు ప్రత్యక్షానుమానప్రమాణసిద్ధములు. వారిలో వేరొక తెగవారు సౌత్రాంతికులు. వీరు బాహ్యార్థానుమేయత్వవాదులు. వీరు వైభాషికమతముగలవారేగానీ జగత్తుమాత్రము అనుమానసిద్ధమందురు

అర్థములు జ్ఞానమునకు విషయములగుట అనగా జ్ఞానమును పుట్టించుటకు హేతువులగుటయని గ్రహింపవలెను. అప్పుడు అవస్థానము లేకుండియు అవి తమంతజ్ఞానమునకు విషయములుకాదగును. ఎట్లనగా, ఒక అర్థము తనయాకారాన్ని జ్ఞానమున సమర్పించి తాను నశింపగా దానిఆకారము జ్ఞానగతమై యుండును. పుష్టిచే భోజనమును, భాషచే దేశమును, సంభ్రమముచే స్నేహమును అనుమితము (అనుమానసిద్ధము)లగునట్లు ఆ అర్థముయొక్క జ్ఞానప్రతిబింబితమైన ఆకారముచే నశించినదానియొక్క పూర్వాకారముఅనుమితమగుచున్నది. ఇట్లర్థాకారవైచిత్ర్యము ప్రతిఫలించుటచే జ్ఞానమునకును వైచిత్ర్యము కలుగగా తన్మూలమున విచిత్రార్థసంఘాత

రూపమగు జగత్తు అనుమితము (అనుమానసిద్ధము) అగుచున్నది. ఇది సౌత్రాంతికులు చెప్పునది. వీరు పృథివ్యాది బాహ్యపదార్థములు విజ్ఞానానుమేయములని చెప్పుదురు.

వీరిలో మరియొకతెగ యోగాచారులు. వీరు బాహ్యశూన్యత్వవాదులు. వీరు అర్థవైచిత్ర్యమువలన జ్ఞానవైచిత్ర్యము గల్గుననుట అంగీకరింపరు. అర్థములవలెనే జ్ఞానములును సాకారములై తమంత విచిత్రములై యుండును. జ్ఞానమునకు స్వరూపవైచిత్ర్యము భేదప్రత్యయప్రవాహరూపమగు అనాదివాసనావశముననే కలుగుచున్నదిగానీ అర్థప్రతిఫలనముచే గాదు. జ్ఞానార్థములకు సహోపలంభ నియమముండుటచే, అనగా జ్ఞానముతో కూడనే అర్థము నియతముగా తెలియుచుండుటచే జ్ఞానము కంటె అర్థము వేరు కానేరదు. జ్ఞానమే బయట అర్థమువలె అవభాసించుచున్నది గాన అర్థములెల్ల భ్రమాత్మకములే యగును. ఆఅర్థమునకు గల ఆకారము జ్ఞానముయొక్క ఆకారమే అగును. ఎట్లనగా, బాహ్యార్థములైన ఘటపటాదుల గూర్చిన విజ్ఞానములందు జ్ఞాన మాయా అర్థమునకు అసాధారణమై యుండును. అది ఆయాయర్థముయొక్క రూపముగల్గి యుండిననే ఆయాదానికి అసాధారణముగా నుండుట కుదురును. కనుక అర్థస్వరూపమగు రూపము జ్ఞానమున కుండవలయును. ఇట్లు ఆకారములతోకూడిన జ్ఞానములే సర్వాకార వ్యవహారమునకు చాలియుండగా దానికి వ్యతిరిక్తమగు అర్థమును కలదని కల్పింపనేల? కనుక బాహ్యార్థమేదియును లేదు. విజ్ఞానమాత్రమే కలదు. ఇదియును లేదన్నచో అపుడు తెలివియే లేకుండును. కనుక జగత్తంతయును అంధమగును. కావున విజ్ఞానమాత్రమే తత్త్వము. అదియును క్షణికము. భావనాపుష్టిబలమువలన సకలవాసనలు నశింపగా వివిధవిషయాకారబాధితముగాని విశుద్ధవిజ్ఞానము ఉదయించుటయే పరమోదయమని యోగచారులు చెప్పుదురు. అర్థమేలేదను వీరికి పరమాణుప్రసక్తియే గలుగదు. వీరు బాహ్యపదార్థములు ఏవియు సత్యముగ లేవనియు, ఈ కన్పించెడి పదార్థములన్నియు స్వాప్నికపదార్థముల వంటివే యనియు, విజ్ఞానముమాత్రము పరమార్థముగ ఉన్నదనియు చెప్పుదురు. ఈపై మూడు తెగలవారును తామంగీకరించు పదార్థములు క్షణికములనుచున్నారు. మరియు నీపైన చెప్పిన భూత భౌతిక చిత్త చైత్త వ్యతిరిక్తములగు ఆత్మఆకాశాదులు కలవని వారంగీకరింపరు.

బాహ్యాభ్యంతరపదార్థములేవియును వాస్తవముగలేవనియు, సర్వము శూన్యమనియు మాధ్యమికులు చెప్పుచుండిరి. బౌద్ధులలో 1.మాధ్యమికులు 2.యోగాచారులు 3.సౌత్రాంతికులు 4.వైభాషికులు అను నాల్గుతెగలుకలవు. వారిలో మాధ్యమికులు సర్వశూన్యవాదులు. మొదటి ఇద్దరు జ్ఞానజ్ఞేయములను, మూడవవారు జ్ఞానమాత్రమును క్షణికముగనైన కలదందురు. మాధ్యమికులు సర్వమును శూన్యమందురు. సత్తు, అసత్తు, సదసత్తు, సదసద్విలక్షణమని నాల్గుపక్షములుగలవు. ప్రతీతిచే ఉత్పన్నమైనది సత్తు. నష్టమై ఉత్పన్నము కాబోవునది అసత్తు. రెండునైనది సదసత్తు. రెండును కానిది సదసద్విలక్షణము. తత్త్వమేది? సత్తా? పూర్వమే సత్తైనదానికి ఉత్పత్తివలని ప్రయోజనము లేదుగాననది తత్త్వముగానేరదు. అసత్తా? అదిపుట్టియుఅసత్తేయగుటచే ఉత్పత్తిప్రయోజనములేదుగాన అదియుతత్త్వము గాదు. సదసత్తా? సత్తునుఅసత్తును పరస్పరము విరుద్ధము లగుటచే రెండిటికిని తాదాత్మ్యము గలుగదు.అనగా ఒకటి మరియొకటి కానేరదు. కనుక అదియును తత్త్వముకాదు. సదసద్విలక్షణమా? ఇది వ్యవహారమాత్రసత్యమగుటచే భ్రాంతికల్పితమేయగునుగాన ఇదియును తత్త్వముగాదు. కనుక ఈ నాల్గుపక్షములలోను అసత్తనబడు శూన్యమే తత్త్వమని మాధ్యమికుల వాదము.

ఈ పైన చెప్పిన నాల్గుతెగలవారిలో బాహ్యపదార్థములను మాత్ర మంగీకరించునట్టి వైభాషికుల మతమీ యధికరణమున నిరసింపబడుచున్నది.

వైభాషికులమతము ననువదించుట- వైభాషికులు రూప,రస,స్పర్శ,గంధ,స్వభావములగు పార్థివపరమాణువులును, రూపరసస్పర్శస్వభావములగు జలపరమాణువులును, రూపస్పర్శస్వభావములగు తైజసపరమాణువులును, స్పర్శస్వభావములైన వాయవీయపరమాణువులును క్రమముగ పృథివ్యప్తేజోవాయురూపమగు సముదాయము కల్గుచున్నది. శరీరాంతర్వర్తియును 'నేను తెలుసుకొనువాడను' అను అభిమానమునకాస్పదమైన విజ్ఞానసంతానమే ఆత్మ. అట్టి విజ్ఞానసంతాన మగుట వలననే లౌకికవ్యవహారము లన్నియును ప్రవర్తించుచున్నవి.

తత్రాభిధీయతే- సముదాయ ఉభయహేతుకేఽపి తదప్రాప్తిః యోఽయమణుహేతుకః పృథివ్యాదిభూతాత్మకస్సముదాయః, యశ్చ పృథివ్యాదిహేతుకశ్శరీరేన్ద్రియవిషయరూపస్సముదాయః తస్మిన్నుభయహేతుకేఽపి సముదాయే తత్ప్రాప్తిర్నోపపద్యతే; జగదాత్మకసముదాయోత్పత్తిర్నోపపద్యత ఇత్యర్థః, పరమాణూనాం పృథివ్యాదిభూతానాం చ క్షణికత్వాభ్యుపగమాత్. క్షణధ్వంసినః పరమాణవో భూతాని చ కదా సంహతౌ వ్యాప్రియన్తే? కదా వా సంహన్యన్తే? కదా విజ్ఞానవిషయభూతాః? కదా చ హానోపాదానాదివ్యవహారాస్పదతాం భజన్తే? కో వా విజ్ఞానాత్మా కం చ విషయం స్పృశతి? కశ్చ విజ్ఞానాత్మా కమర్థమ్ కదా వేదయతే? కం వా విదితమర్థం కశ్చ కదోపాదత్తే? స్పృష్టా హి నష్టః, స్పృష్టశ్చ నష్టః. తథా వేదితావిదితశ్చ నష్టః. కథంచాన్యేన స్పృష్టమన్యో వేదయతే? కథం చాన్యేన విదితమర్థమన్య ఉపాదత్తే? సన్తానానామేకత్వేఽపి సన్తానిభ్యః తేషాం వస్తుతో వస్త్వన్తరత్వానభ్యుపగమాన్న తన్నిబన్ధనం వ్యవహారాదికముపపద్యతే. అహమర్థ ఏవాత్మా, స చ జ్ఞాతైవేతి చోపపాదితం పురస్తాత్. 17.

ఇట్లు వైభాషికులువర్ణించు జగత్సృష్టిప్రక్రియ తగినదికాదని ఈసూత్రమున తెల్పుచున్నారు.

వైభాషికమతనిరసనము- పరమాణువులనుండి పృథివ్యాదిభూతాత్మకమగు సముదాయము కలుగుచున్నదను పక్షమును, అట్టి పృథివ్యాదులనుండి శరీరేంద్రియ విషయరూపమగు సముదాయము గల్గుచున్నదను పక్షమును ఉపపన్నములుగావు. అనగా పరమాణువులనుండి పృథివ్యాదులు కల్గుటయు పృథివ్యాదులనుండి శరీరేంద్రియవిషయరూపమగు సముదాయము కల్గుటయును అసంభవము. పరమాణువులును, పృథివ్యాదిభూతములును క్షణికములనిగదా వీరిమతము. అట్లగుచో, క్షణకాలముననే నశించెడి పరమాణువులును పృథివ్యాదిభూతములును ఎప్పుడట్లు చేరుచున్నవి? చేరుటకారంభించుచున్నవి? ఎప్పుడు విజ్ఞానమునకు విషయభూతములగుచున్నవి? ఎప్పుడవి త్యాగోపాదానాదివ్యవహారములకు విషయములగుచున్నవి? విజ్ఞానమనబడు ఆత్మ ఎవరు? అతడేవిషయమును ఇంద్రియవిషయమునుగాచేయుచున్నాడు? ఏ విజ్ఞానాత్మ ఏపదార్థమును ఎప్పుడు తెలుసుకొనుచున్నాడు? తెల్సుకొన్న విషయమును ఎవ్వడెప్పుడు గ్రహించుచున్నాడు? ఇంద్రియవిషయమునుగా చేసుకొనువాడును చేయబడుపదార్థమును తెల్సుకొనువాడును తెల్సికొనబడు పదార్థమున్ను నష్టమగుచున్నవి. ఒకఇంద్రియ విషయమునుగా చేసికొనినదానిని వేరొకడెట్లుతెల్సుకొనగలడు? మరొకడుతెల్సుకొనిన విషయమును వేరొకడెట్లు గ్రహింప గలడు? విజ్ఞానసంతానమొక్కటియే అయినందున ఈపైనచెప్పినదంతయును ఉపపన్నమని యందువేమో, అట్లైనను ఆ విజ్ఞానసంతానములు వానికి కలిగియుండు వానికంటెను వాస్తవమునకు వేరైనవిగ అంగీకరింపబడనందున దానిచే కల్గు లోకవ్యవహారము అనుపపన్నమగును. 'అహమ్' అనబడునదియే ఆత్మయనియు అది జ్ఞానముకలదనియు ఇంతకు ముందే ప్రతిపాదింపబడెను.

192. ఇతరేతరప్రత్యయత్వాదుపపన్నమితి చేన్న సంఘాతభావానిమిత్తత్వాత్ 2-2-18

టీ:- ఇతరేతరప్రత్యయత్వాత్ = అవిద్యాదులు పరస్పరము నిమిత్తనైమిత్తికములగుటవలన, ఇతిచేత్= హఠాత్తుగ సంఘాతము గల్గుచున్నదన్నచో, న = అట్లుగలుగజాలదు. ఏలననగా, సంఘాతభావానిమిత్తత్వాత్ = అవిద్యాదులు సంఘాతము కలుగుటకు కారణము కాదుకనుక.

తా:-అవిద్యాదులు పరస్పరము కార్యకారణములగుటచే సంఘాతముకలుగుట సంభవమనుటయు సరికాదు. ఏలనన, అవిద్యాదులు సంఘాతమును కల్గించు హేతువులు కావు.

అవిద్యాదీనామితరేతరహేతుత్వేనోపపన్నం సంఘాతభావాదికమితి చేత్. ఏతదుక్తం భవతి- యద్యపి క్షణికాస్సర్వే భావాః, తథాప్యవిద్యయైతత్సర్వముపపద్యతే. అవిద్యా హి నామ విపరీతబుద్ధిః. క్షణికాదిషు స్థిరత్వాది గోచరా. తయ్యా సంస్కారాఖ్యా రాగద్వేషాదయో జాయంతే. తతశ్చిత్తాభిజ్వలనరూపం విజ్ఞానమ్. తతశ్చ నామాఖ్యాశ్చిత్తచైత్తాః, తతశ్చ పృథివ్యాదికం (చ) రూపి ద్రవ్యమ్. తతష్షడాయతనాఖ్యమిన్ద్రియషట్కమ్. తతః స్పర్శాఖ్యః కాయః. తతో వేదనాదయః. తతశ్చ పునరప్యవిద్యాదయో యథోక్తా ఇత్యనాదిరియమవిద్యాదికాన్యోన్యమూలా చక్రపరివృత్తిః. ఏతచ్చ సర్వం పృథివ్యాదిభూతభౌతికసజ్ఘాతమన్తరేణ నోపపద్యతే. అతస్సఙ్ఘాతభావాదికముపపన్నమితి. తత్రోత్తరం - న సఙ్ఘాతభావానిమిత్తత్వాదితి. నైతదుపపద్యతే, ఏషామవిద్యాదీనాం పృథివ్యాదిభూతభౌతికసఙ్ఘాతభావం ప్రత్యనిమిత్తత్వాత్. న ఖల్వస్థిరాదిషు స్థిరత్వాదిబుద్ధ్యాత్మికావిద్యా తన్నిమిత్తా రాగద్వేషాదయో వా అర్థాన్తరస్య క్షణికస్య సంహతిహేతుతాం ప్రతిపద్యన్తే. శుక్తికారజతాదిబుద్ధిర్హి న శుక్త్యాద్యర్థసంహతిహేతుః భవతి. కిం చ యస్య క్షణికే స్థిరత్వబుద్ధిః, స తదైవ నష్ట ఇతి కస్య రాగాదయ ఉత్పద్యన్తే? సంస్కారాశ్రయం స్థిరమేకం ద్రవ్యమనభ్యుపగచ్ఛతాం సంస్కారానువృత్తిరపి న శక్యా కల్పయితుమ్. 18.

బౌద్ధుల సృష్టిప్రక్రియ నుపన్యసించుట- అవిద్యాదులలో నొకటివేరొకటికి అనగా నవి పరస్పరము హేతువులగుటచే సంఘాతముగల్గుట మొదలగునవి ఉపపన్నము. ఏలనన, సకలపదార్థములును క్షణమాత్రముండునవేయైనను, ఇది అవిద్యవలన కల్గుట సంభవము. క్షణికములగువానిని స్థిరములనియు, కార్యభూతములగువానిని నిత్యములనియు, దు:ఖమును సుఖమనియు, శూన్యమును వస్తువనియు తలచుట అవిద్యయనబడును. ఇట్టి అవిద్యవలన రాగద్వేషాదులు కల్గుచున్నవి. ఈ రాగద్వేషాదులే సంస్కారములనబడును. ఈ రాగద్వేషాదులు 'నేను తెల్సుకొను చున్నాను' అనెడి అభిమానముతోకూడినసూక్ష్మ చిత్సంతానమునకు (విజ్ఞానరూపమగు ఆత్మకు) ప్రదేశాంతరము నకు తీసుకుపోవునట్టియు, ప్రతిక్షణము పుట్టుచుండు దీపజ్వాలలకువలెనే మాతృకుక్షియందు ప్రవేశించుటకు కారణములగుచున్నవి. అట్లు మాతృగర్భమున ప్రవేశించినట్టి ఈ విజ్ఞానాత్మకు ఆపై విషయములగూర్చి జ్ఞప్తిగల్గుచున్నది.ఇదియే విజ్ఞానమన బడును.ఆపై పైవిషయములగూర్చి ఇతనికి జ్ఞానము కల్గుచున్నది. ఇదియే చిత్తమనబడును. అట్టి జ్ఞానముతోగూడ వేదనా,సంజ్ఞా,చేతనా,వితర్కము,విచారము,ప్రీతి,ఏకాగ్రతా,శ్రద్ధా,వీర్యము, స్మృతి,ప్రజ్ఞా మొదలగునవి కల్గుచున్నవి. ఇవియే నామములని పిలువబడు చిత్తచైత్తములనబడు చున్నవి. వీనినుండి పృథివ్యాదులును వానిపుంజీభావమును కల్గుచున్నవి. అట్టి పుంజీభావమునుండి ఇంద్రియములు, ఇంద్రియములనుండి అవిద్యయును కలుగుచున్నవి. అదెట్లన, క్షణకాలమేయుండుపదార్థముల గూర్చి అవి స్థిరమనెడి విపరీతబుద్ధి అవిద్యయనబడు చున్నది. అట్టి అవిద్యచే సంస్కారము లనబడు రాగద్వేషాదులు కలుగుచున్నవి. వానినుండి చిత్తప్రకాశరూపమగు విజ్ఞానము కల్గుచున్నది. ఆ విజ్ఞానమునుండి నామములనబడు చిత్తచైత్తములును,రూపవంతములగు పృథివ్యాదిపదార్థములును కల్గుచున్నవి. వానినుండి షడాయతనమనబడు ఇంద్రియషట్కమును, దానినుండి స్పర్శమనబడు శరీరమును, దానినుండి వేదనాదులునుకల్గుచున్నవి. అట్టి వేదనాదులనుండి ఈపైన కనబఱచిన అవిద్యాదులు కల్గుచున్నవి. అవిద్యనుండి పైన తెల్పినట్లు రాగద్వేషాదులు కలుగుచున్నవి. ఇట్లు ఈ అవిద్యాదులు పరస్పరము కారణభూతములగుచు చక్రమువలే తిరుగుచున్నవి. ఇదంతయును పృథివ్యాదిభూతభౌతికపదార్థముల సంఘముగా చేరిననేతప్ప, వేరొకవిధముగ సంభవించదు. ఇట్లు అవిద్యాదులు పరస్పరము హేతుభూతములగుటచే పృథివ్యాది భూతభౌతికములన్నియును సంఘముగాచేరుట మొదలగు నంతయును సంభవమే.

దీపస్య నిరన్వయవినాశదర్శనాదన్యత్రాపి వినాశో నిరన్వయోఽనుమీయత ఇతి చేన్న, ఘటశరావాదౌ మృదాదిద్రవ్యానువృత్త్యుపలబ్ధ్యా సతో ద్రవ్యస్యావస్థాన్తరాపత్తిరేవ వినాశ ఇతి నిశ్చితే సతి, ప్రదీపాదౌ సూక్ష్మదశాపత్త్యాఽప్యనుపలమ్భోపపత్తేః, తత్రాప్యవస్థాన్తరాపత్తి కల్పనస్యైవ యుక్తత్వాత్.21.

ప్రతిసంఖ్యాప్రతిసంఖ్యానిరోధముల లక్షణములు- కారణములేకయే కార్యము ఉత్పన్నమగుచున్నదను పక్షము పూర్వసూత్రమున నిరాకరింపబడినది. పదార్థములకు నిశ్శేషవినాశముకూడ సిద్ధింపనేరదని ఈ సూత్రమున ప్రతిపాదింపబడుచున్నది. సర్వము క్షణికమని వాదించు బౌద్ధులు ప్రతిసంఖ్యానిరోధమనియు, అప్రతిసంఖ్యా నిరోధమనియు రెండువిధములగు వినాశములను చెప్పుచున్నారు. రోకటిపోటు మొదలగునది తగులుటచే కలుగు ఘటచ్ఛేదమువలె స్థూలమై మనకు స్పష్టముగ కన్పించునట్టి పదార్థవినాశము ప్రతిసంఖ్యానిరోధమని చెప్పబడు చున్నది. అట్లు మనకు కన్పించక సూక్ష్మమై ప్రతిక్షణము పదార్థములందు కలుగుచుండు నిరన్వయవినాశము అప్రతిసంఖ్యానిరోధమని చెప్పబడుచున్నది.

ప్రతిసంఖ్యాప్రతిసంఖ్యానిరోధాసంభవము- కార్యకారణపదార్థము లెల్లప్పుడు నెడతెగకయుండు నవియగుటచే వానికి ఈపైనచెప్పబడిన ప్రతిసంఖ్యానిరోధమనబడు విచ్ఛేదముగానీ అప్రతిసంఖ్యానిరోధమనబడు విచ్ఛేదముగానీ సంభవించుట దుర్లభము. ఇక పదార్థము పుట్టుచున్నదన్నను, వినాశము పొందుచున్నదన్నను అవస్థాంతరమును పొందుచున్నదనుటయేగానీ మరొకటిగాదు. ఏదైననొక పదార్థమునుండి మరొకపదార్థము పుట్టుచున్నదన్నచో ఆపదార్థము అవస్థాంతరమును పొందుచున్నదనుటయేగాన అట్టి అవస్థాంతరమును పొందునట్టి కారణపదార్థము కార్యపదార్థముకన్న అత్యంతము భిన్నముకాదు. ఈ హేతువుచే ఏ కారణపదార్థముకంటెను కార్యపదార్థము భిన్నముకాదని 'తదనన్యత్వమారంభణశబ్దాదిభ్యః' (బ్ర.సూ.2-1-15) అను సూత్రమున ప్రతిపాదింపబడెను.

వైభాషికుడు- దీపము చల్లారుట దీపముయొక్క నాశముగదా! దీపము నాశమొందుటయనగా అది అవస్థాంతరమును పొందుటయనినచో అట్టి నాశమనెడి అవస్థాంతరమునందు దీపసంబంధమేదైనా ఉండవలెనే? అట్టి సంబంధమేది యును కన్పించదు. కనుకనిది నిరన్వయవినాశముగా తెలియవచ్చుచున్నది. ఈ కారణముచే నితరపదార్థములున్ను దీపమువలె నిరన్వయవినాశము పొందుచున్నవని ఊహించుచుంటిమి.

భాష్య:- అట్లనరాదు. ఘటశరావాదులు పగిలి తునకలగుట ఘటశారావాదిరూపమగు కార్యమునకు నాశముగదా! ఇట్లు ఘటశరావాదులు పూర్తిగ నాశమొందినవా? లేదు, ఏలననగా వాటికి కారణమగు మృత్తిక వాటి తునకలందు కన్పించుచున్నది. ఇందుచే అవస్థాంతరమేర్పడు చున్నది. కావున నాశమనగా రూపాంతరము పొందుటయని నిశ్చయము. ఇట్లే దీపము ఆరిపోవుటయు అవస్థాంతరమనుట యుక్తము. అది అతిసూక్ష్మమగుటచే మనకు స్పష్టముగా కన్పించదు.

196. ఉభయథా చ దోషాత్. 2-2-22.

టీ:- ఉభయథా చ = తుచ్ఛమునుండి జగత్తు కలుగుచున్నదన్నను నాశమనగా పూర్తిగా నశించిపోవుట యన్నను ఈరెండు పక్షములను, దోషాత్ = దోషము సంప్రాప్తించుటచే (బౌద్ధమతము అసంగతము.)

తా:- జగత్తు తుచ్ఛమునుండి కల్గుచున్నదన్నను, నాశమనగా పూర్తిగ నశించిపోవుటయన్నను, దోషము ఏర్పడుటవలన, బౌద్ధమతము అసంగతము.

క్షణికత్వవాదిభిరభ్యుపేతా తుచ్ఛాదుత్పత్తిరుత్పన్నస్య తుచ్ఛతాపత్తిశ్చ న సంభవతీత్యుక్తమ్. తదుభయప్రకారాభ్యుపగమే దోషశ్చ భవతి. తుచ్ఛాదుత్పత్తౌ తుచ్ఛాత్మక మేవ కార్యం స్యాత్. యద్ధి యస్మాదుత్పద్యతే, తత్తదాత్మకం దృష్టమ్; యథా మృత్సువర్ణాదేః ఉత్పన్నం మణికమకుటాది మృత్సువర్ణాద్యాత్మకం దృష్టమ్. న చ జగత్తుచ్ఛాత్మకం భవద్భిః అభ్యుపగమ్యతే. న

చ ప్రతీయతే సతో నిరన్వయవినాశే పత్యేకక్షణాదూర్ధ్వం కృత్స్నస్య జగతస్తుచ్ఛతాపత్తిరేవ స్యాత్; పశ్చాత్తుచ్ఛాజ్జగదుత్పత్తౌ అనన్తరోక్తం తుచ్ఛాత్మకత్వమేవ స్యాత్. అత ఉభయథాఽపి దోషాన్న భవదుక్తప్రకారావుత్పత్తినిరోధౌ. 22.

శ్రీ.భా:- సర్వము క్షణికమను బౌద్ధమతమునకు అనుగుణముగ సర్వము తుచ్ఛము (కుందేటి కొమ్మువలె నెన్నడును లేనిది తుచ్ఛమనబడును.) నుండి కలుగుటయు, నట్లు కలుగునట్టి కార్యజాతమంతయు చివరకు తుచ్ఛమేయగుటయు, నివి అసంభవములని పూర్వసూత్రములందు చెప్పబడెను. మరియు నట్లంగీకరించుటచే వేరొక దోషమున్ను కలదని ఈసూత్రమున చెప్పబడుచున్నది. అదియెట్లనగా తుచ్ఛమునుండి కలుగునట్టి కార్యపదార్థముగూడ తుచ్ఛాత్మకముగ నుండవలెను. లోకమున ఏది దేనినుండి కలుగుచున్నదో అది తదాత్మకముగానుండుట సహజము. ఉదా-మృత్తునుండి కలుగునట్టి ఘటము మృదాత్మకమైనదిగను, సువర్ణము నుండి ఏర్పడు కిరీటము సువర్ణాత్మకముగను కన్పించుచున్నది. అయితే జగత్తు తుచ్ఛాత్మకమని బౌద్ధులు అంగీకరింపరు. మరియు జగత్తు తుచ్ఛాత్మకముగ తెలియవచ్చుటయులేదు. ఏదైనఒక పదార్థము నాశముబొందుచున్నదనగా, అవస్థాంతరమును బొందుచున్నదని అంగీకరింపక నిరన్వయవినాశమును బొందుచున్న దన్నచో, సర్వము క్షణికమను బౌద్ధుల ప్రకారము జగత్తు ఏకక్షణానంతరమున తుచ్ఛాత్మకము కావలసివచ్చును. మరియు నది తుచ్ఛమునుండి కలుగుచున్నదన్నచో, అది ఈపైన చెప్పినట్లు తుచ్ఛాత్మకము కావలయును. ఇట్లు రెండుదోషములు ఏర్పడుచున్నవి. కావున బౌద్ధులంగీకరించినట్లు ఉత్పత్తివినాశములు సంభవింపవు.

197. ఆకాశే చావిశేషాత్. 2-2-23.

టీ:-ఆకాశే చ= ఆకాశమునందును, అవిశేషాత్ = ఇతరవస్తువులనుండి భేదములేకుండుటచే (అనగా పృథివ్యాదుల వలెనే ఆకాశమున్ను ఒక పదార్థమగుటచే నది తుచ్ఛముగాదు.)

తా:- పృథివ్యాదులవలెనే ఆకాశమున్ను ఒకపదార్థముగాన నది తుచ్ఛముగాదు.

బాహ్యాభ్యన్తరవస్తునః స్థిరత్వప్రతిపాదనాయ ప్రతిసంఖ్యాప్రతిసంఖ్యానిరోధయోః తుచ్ఛరూపతా నిరాకృతా. తత్ప్రసంగేన తాభ్యాం సహ తుచ్ఛత్వేన సౌగతైః పరిగణితస్య ఆకాశస్యాపి తుచ్ఛతా ప్రతిక్షిప్యతే. ఆకాశే చ నిరుపాఖ్యతా న యుక్తా, భావరూపత్వేనాభ్యుపగతపృథివ్యాదివదాకాశస్యాపి అబాధితప్రతీతిసిద్ధత్వావిశేషాత్. ప్రతీయతే హ్యాకాశః-అత్ర శ్యేనః పతతి, అత్ర గృధ్ర ఇతి శ్యేనాదిపతనదేశత్వేన. న చ పృథివ్యాద్యభావమాత్రమాకాశ ఇతి వక్తుం శక్యమ్, వికల్పాసహత్వాత్. పృథివ్యాదేః ప్రాగభావః, ప్రధ్వంసాభావః, ఇతరేతరాభావః, అత్యన్తాభావో వా ఆకాశః? సర్వథా హ్యాకాశప్రతీత్యనుపపత్తిస్స్యాత్. ప్రాగభావ ప్రధ్వంసాభావయోరాకాశత్వే పృథివ్యాదిషు వర్తమానేషు ఆకాశప్రతీత్యయోగాత్ నిరాకాశం జగత్ స్యాత్. ఇతరేతరాభావ స్యాకాశత్వేఽపి ఇతరేతరాభావస్య తత్తద్వస్తుగతత్వేన తేషామన్తరాలే ఆకాశప్రతీతిర్నస్యాత్. అత్యన్తాభావస్తు పృథివ్యాదీనాం న సంభవతి. అభావస్య విద్యమానపదార్థావస్థావిశేషత్వోపపాదనాచ్చాకాశస్యాభావరూపత్వేఽపిన నిరుపాఖ్యత్వమ్. అణ్డాన్తర్వర్తిన శ్చాకాశస్య త్రివృత్కరణోపదేశప్రదర్శితపఞ్చీకరణేన రూపవత్త్వాచ్చాక్షుషత్వే వ్యవిరోధః 23.

పూర్వసూత్రముతోగల సంబంధము- బాహ్యాభ్యంతరపదార్థములు స్థిరములని ప్రతిపాదించుటకై, ప్రతిసంఖ్యాః ప్రతిసంఖ్యానిరోధములు కేవలము అభావరూపములనెడి బౌద్ధులవాదము, పూర్వసూత్రమున నిరాకరింపబడెను. ప్రతిసంఖ్యాప్రతిసంఖ్యానిరోధములవలె నాకాశముగూడ కేవలము తుచ్ఛాత్మకమని బౌద్ధుల వాదము. అదియు నిట నిరాకరింపబడినది.

- ఆకాశమభావరూపమనువాదము ఖండించుట -

ఆకాశము 'ఇట్టిది' అనిచెప్పుట అశక్యమని వాదింపతగదు. భావ(ఉన్నట్టి)పదార్థములుగా వారంగీకరించిన పృథివ్యాదులవలె నాకాశమున్ను తెలియవచ్చుచున్నది.అందులకు ఎద్దియును బాధకములేదు. కావున ఆకాశము కేవలము అభావమెంతమాత్రము కానేరదు. ఉదా:- 'ఇచట డేగ ఎగురుచున్నది. అచ్చట గద్ద ఎగురుచున్నది.' అన

వ్యవహారమువలన ఆకాశము శ్యేనాది పతనప్రదేశముగ మనకు తెలియుచున్నది. పృథివ్యాదుల అభావమే (లేమియే) ఆకాశమగుటయు నశక్యము. అట్లగుచో, ఆకాశము పృథివ్యాదుల అభావమనగా పృథివ్యాదుల ప్రాగభావమా? ప్రధ్వంసాభావమా? ఇతరేతరాభావమా? అత్యంతాభావమా? [అభావమనేగా లేకుండుట. ఏదైన నొకపదార్థము లేకుండుటను దాని అభావమందురు. ఇది ప్రాగభావమనియు ప్రధ్వంసాభావమనియు, అన్యోన్యాభావమనియు, అత్యంతాభావమనియు నాల్గువిధములు. ఒక వస్తువు కల్గుటకు ముందు ఆ వస్తువు లేకపోవుట ప్రాగభావమనబడును. ఉదా:- ఘటము చేయుటకుముందు అది లేని దగుట. ఈ ప్రాగభావము ఆది లేనిది, అనగా అనాది. ఘటము సృజింపబడగనే దాని ప్రాగభావము పోవును. కావున ప్రాగభావమునకు అంతముకలదు.

ఏదైననొక వస్తువు నశించిన పిదప నది లేకుండుట ప్రధ్వంసాభావమనబడును. ఉదా:- ఘటము నశించుటచేత నది లేకపోవుట దాని ప్రధ్వంసాభావము. అనగా ఘటము నశించిన పిదప అది లేనిదగుట. ఘటము నశించగనే దానికి యిట్టి అభావము కల్గుచున్నదిగాన నీ అభావమునకు ఆది కలదు.అది మొదలు ఈ అభావమెప్పుడు నుండునదిగాన దీనికి అంతములేదు.

ఏవైన రెండుపదార్థములలో ఒకదానియందు మరొకటి లేకపోవుట అన్యోన్యాభావమనబడును. ఉదా:-'ఘటము పటము కాదు, పటము ఘటము కాదు.' అనునపుడు ఘటమునందు పటములేకుండుటయు, పటమునందు ఘటము లేకుండుట తెలియవచ్చును. ఇట్లుండుట వాని అన్యోన్యాభావమనబడును.

ఏదైన ఒకవస్తువు ఎన్నడును లేకుండుట అత్యంతాభావమనబడును. ఉదా:- కుందేటికొమ్ములు ఎన్నడునులేవు. కావున నిది అత్యంతాభావమనబడును] ఆకాశము నాల్గువిధములలో ఏదైనను అది తెలియవచ్చుట అసంభవమగును.పృథివ్యాదులు ప్రాగభావమైనను లేక ప్రధ్వంసాభావమైనను ఆకాశమన్నచో పృథివ్యాదులు ఉండునపుడు ఆకాశము లేకపోవలెను. కావున జగత్తంతయు నిరాకాశము కావలసివచ్చును. ఇతరేతరాభావము వస్తువులందుండునదగుచోనది సర్వవస్తువులయందుండునదగుటచే ఆయావస్తువుల అంతరాళము లేదనవలసి వచ్చును. వాస్తవమునకు అంతరాళముగలదు. అత్యంతాభావము పృథివ్యాదులకుండుట అసంభవము. మరియు, అభావమనగా అవస్థాంతరమును పొందుటయని ఇంతకుముందు చెప్పినట్లు ఆకాశము అభావరూపమైనను, అది కేవలము తుచ్ఛమనుటకవకాశము లేదు. త్రివృత్కరణప్రక్రియచే తెల్పిన పంచీకరణప్రకారము [త్రివృత్కరణ మనగా తేజస్సు,జలము,పృథివిఅనబడు మూడుభూతములలో ఒక్కొక్కభూతమునందు తక్కినరెండుభూతములుమ కూడుట. అదెట్లన ఒక్కొక్క భూతమును రెండుగ విభజించి అందులో నొక్కొక్కభాగమును రెండుగ భాగించి ఆ రెంటిలో నొక్కొక్కటిని భాగింపని తక్కిన యొక్కొక్కసగముతో కూర్పగ స్థూలభూతముకల్గును. అపుడు ఒక్కొక్కభూతములో తనభాగము సగము తక్కిన భూతభాగములన్నియుకూడి సగమగును. కాని సరిగ నుండనక్కరలేదు. స్వభాగ మధికముగను తక్కినభూతభాగములు కొంతకొంత యుండునటయే చాలును. ఇట్లు కలుగు ఏ స్థూలభూతములందు యే ఏ భూతముల అంశములెక్కుడుగ నుండునో అవి ఆయా భూతసంజ్ఞలని వ్యవహారము. మనకు గోచరించు పృథివీ,జల,తేజస్సులును త్రివృత్కృతములే అగును గాని అత్రివృత్కృతములు గావు. వేదములయందు త్రివృత్కృతము చెప్పబడినది ఇట్లే పంచీకరణమొకటి గలదు. అది పంచభూతముల గూర్చినదిగ పురాణప్రసిద్ధము.] అండాంతర్వర్తియైన ఆకాశము పంచీకృతము. కావున నిదిచాక్షుషమనిన నెట్టియు బాధకములేదు.

198. అనుస్మృతేశ్చ 2-2-24

టీ:- అనుస్మృతేః చ = పూర్వము అనుభవించిన వస్తువును గూర్చిన స్మరణముకల్గుటచేతను (జ్ఞాతకు క్షణికత్వము సిద్ధింపదు.)

తా:- పూర్వము అనుభవించినవస్తువునుగూర్చినస్మరణము కల్గుటవలన జ్ఞాతకు క్షణికత్వము సిద్ధింపదు.

పూర్వప్రస్తుతం వస్తునః స్థిరత్వమేవోపపాద్యతే. అనుస్మరణమ్- పూర్వానుభూతవస్తువిషయం జ్ఞానమ్; ప్రత్యభిజ్ఞానమిత్యర్థః. తదేవేదమితి సర్వం వస్తుజాతమతీతకాలానుభూతం ప్రత్యభిజ్ఞాయతే. న చ భవద్భిర్జ్వాలాదిష్వివ సాదృశ్యనిబన్ధనోఽయమేకత్వవ్యామోహ ఇతి వక్తుం శక్యమ్; వ్యాముహ్యతో జ్ఞాతురేకస్యానభ్యుపగమాత్. న హ్యన్యానుభూతేనైకత్వం సాదృశ్యం వా స్వానుభూతస్యాన్యోఽనుసన్ధత్తే; అతోభిన్నకాలవస్త్వాశ్రయసాదృశ్యానుభవనిబన్ధనమేకత్వవ్యామోహం వదద్భిః జ్ఞాతురేకత్వమవశ్యాశ్రయణీయమ్. న చ జ్ఞేయేష్వపి ఘటాదిషు జ్వాలాదిష్వివ భేదసాధనప్రమాణ ముపలభామహే, యేన సాదృశ్య నిబన్ధనానాం ప్రత్యభిజ్ఞాం కల్పయేమ. యదపి చేదముచ్యతే- ప్రత్యక్షానుమానాభ్యాం ఘటాదేః క్షణికత్వం సిద్ధ్యతి; ప్రత్యక్షం తావద్వర్తమానార్థవిషయమవర్తమానాద్వస్తునో వ్యావృత్తం స్వవిషయమవగమయతి. నీలమివ పీతాత్; ఏవం చ భూతభవిష్యద్భ్యాం వర్తమానస్య వస్త్వన్తరత్వమవగతం భవతి.

శ్రీ.భా:- పదార్థములు స్థిరములనెడి ప్రస్తుతాంశమే ఇచ్చటగూడ ఉపపాదింపబడుచున్నది. సూత్రమునందుండు 'అనుస్మృతి' శబ్దమునకు 'ఇంతకు పూర్వమనుభవించిన పదార్థమును గూర్చినజ్ఞానము' అని అర్థము. అనగా 'స్మృతికివచ్చుట' అనుట. ఇంతకుపూర్వమొకప్పుడు అనుభవించిన పదార్థమును మరల అనుభవించునప్పుడు 'అదియే ఇది' అను జ్ఞానము కలుగుచున్నది. 'దీపపు జ్వాలలు భిన్నములైనను ఒక జ్వాలవలె ఇతరమగు అన్నిజ్వాలలు ఉండుటవలన అన్నియు ఒక్కటియే జ్వాలయను జ్ఞానము గల్గునట్లు, ప్రస్తుతమునను ఇంతకు పూర్వమనుభవించిన పదార్థమువలెనే ప్రకృతమున ననుభవించు పదార్థముసహితము ఉండుటవలన ఇంతకు పూర్వమనుభవించిన పదార్థమున్ను ఇప్పుడనుభవించు పదార్థమున్ను ఒక్కటే యను జ్ఞానము సాదృశ్యమువలన కల్గుచున్నది. కావున నిట్టి ఏకత్వజ్ఞానము మోహమాత్రము' అనుట అశక్యము. ఏలనన, సర్వము క్షణికమను నీ మతమున అట్లు మోహమును పొందునట్టి జ్ఞాతయొకడున్నట్లు అంగీకరింపలేదుగదా! ఒకడనుభవించు పదార్థముతో వేరొకడు తాననుభవించియుండిన పదార్థమునకు సాదృశ్యమునుగానీ, ఐక్యమునుగానీ తలచుకొనడు. కావున భిన్నకాలములయందుండు వస్తువుల నాశ్రయించియుండునదియగు సాదృశ్యముయొక్క అనుభవమునుబట్టి ఐక్యరూపమగు వ్యామోహమును ప్రతిపాదించునట్టి నీవు అట్టి సాదృశ్యమును తెలిసికొనువాడొక్కడేయని తప్పక అంగీకరింపవలెను. అగ్నిజ్వాలలకు వలెనే ఘటపటాది పదార్థములకుగల భేదమును తెలుపునట్టి ప్రమాణము కన్పించదు. అట్టి ప్రమాణమేదైన నున్నచోగదా, ఇపుడు మనము అనుభవించు పదార్థమునకు పూర్వము మనమనుభవించియుండిన పదార్థముతో సాదృశ్యముండుటనుబట్టి ఆ పదార్థము మనకు జ్ఞప్తికి వచ్చుచున్నదనవచ్చును. అట్టి ప్రమాణమే లేదే? ఒకవేళ మీరిట్లు వాదింపవచ్చును.

వైభాషికుడు- ఘటపటాదిపదార్థములు క్షణికములని ప్రత్యక్షానుమానప్రమాణములవలన సిద్ధించుచున్నది. ఏలనన, ప్రత్యక్షప్రమాణము ప్రస్తుతము మనకు కన్పించు పదార్థమును తెలియజేయుచు ప్రకృతకాలమున నుండని పదార్థమునకంటె నది వేరైనదని సూచించుచున్నది.

ఉదా:- నీలవర్ణమగు పదార్థము తెలియవచ్చునప్పుడు అది పీతవర్ణముగల పదార్థముకంటె భిన్నమైనదని సూచితమగుటలేదా! అట్లే ప్రకృతమునవనునెఱుగునది. ఇట్లు ఇంతకు పూర్వమున్న పదార్థముకంటెను ఇకపైనుండబోవు పదార్థముకంటెనున్ను ప్రకృతకాలముననున్నట్టి పదార్థము భిన్నమని తెలియుచున్నది.

అనుమానమపి - అర్థక్రియాకారిత్వాత్ సత్త్వాచ్చ ఘటాదిః క్షణికః, యదక్షణికం శశవిషాణాది, తదనర్థక్రియాకార్యసచ్చ. తథా అన్త్యఘటక్షణసత్త్వాత్పూర్వఘటక్షణసత్త్వాని వినాశీని, ఘటక్షణసత్త్వాత్, అన్త్యఘటక్షణసత్త్వవదితి. తచ్చ కార్యకారణభావానుపపత్త్యాదిభిః పూర్వమేవ నిరస్తమ్.

అనుమానముచే క్షణికత్వము తెలియుచున్నది. ప్రయోగములు -

ప్రతిజ్ఞ:- ఘటపటాది పదార్థములు క్షణికములు.

హేతువు:- ప్రయోజనోపయుక్తములును, సత్తావంతములు నైనందున,

ఉదా:- క్షణికములుగాని కుందేటికొమ్ములు ప్రయోజనోపయుక్తములుగాని, సత్తావంతములు గాని కావుకదా, అట్లే

ప్రతిజ్ఞ:- ఇంతకుముందు మన మనుభవించిన ఘటాదులు క్షణకాలసత్తలు వినాశవంతములు.

హేతువు:- ఇప్పుడొక ఘటము ఒక్కక్షణముండుటవలన.

ఉదా:- ప్రస్తుతము మన మనుభవించుచున్న ఘటము ఒక్క క్షణముండుటచే నికమీద మన మనుభవింపబోవు ఘటము ఒక్క క్షణమువలెనే.

ఇట్లు ప్రత్యక్షానుమానప్రమాణములచే ఘటాది సర్వపదార్థములును క్షణికములని ప్రతిపాదింపదగును.

భాష్య- ఇట్లు ప్రతిపాదింపతగవు. ఏలనన, సర్వము క్షణికమన్నచో, కార్యకారణభావము సిద్ధింపకపోవును. కావున, నీపైన తెల్పిన అనుమానములు ఇంతకుముందే నిరసింపబడెను.

కించ- ప్రత్యక్షగమ్యా వర్తమానస్యావర్తమానాద్వ్యావృత్తిర్న వర్తమానస్య వస్త్వన్తరత్వమవగమయతి, అపి తు వర్తమానకాలయోగితామాత్రమ్. న చ తావతా వస్త్వన్తరత్వం సిధ్యతి; తస్యైవ కాలాన్తరయోగసంభవాత్. యత్తు సత్త్వాదర్థక్రియాకారిత్వాచ్చేతి క్షణికత్వే హేతుద్వయముక్తమ్, తదభిమతవిపరీతసాధనత్వాద్విరుద్ధమ్. సత్త్వాదర్థక్రియాకారిత్వాద్వా ఘటాది స్థాస్ను; యదస్థాస్ను తదసదనర్థక్రియాకారి చ; యథా శశవిషాణమిత్యపి హి వక్తుం శక్యమ్. కిం చ అర్థక్రియాకారిత్వమక్షణికత్వమేవ సాధయేత్. క్షణధ్వంసినో హి వ్యాపారాసంభవాదర్థక్రియాకారిత్వం న సంభవతీత్యుక్తమ్. తథాన్త్యఘటక్షణస్యాహేతుతో నాశదర్శనాదితరేషపి ఘటక్షణాహేత్వపేక్ష వినాశాస్స్యురిత్యా ముద్గరాది హేతూపనిపాతాత్ స్థాస్నుత్వమేవ.న చ వాచ్యం న ముద్గరాదయోవినాశహేతవః. అపితు కపాలాది విసదృశసన్తానోత్పత్తిహేతవ ఇతి; కపాలత్వావస్థాపత్తిరేవ ఘటాదీనాం వినాశ ఇత్యుపపాది తత్వాత్. కపాలోత్పత్తి వ్యతిరిక్తత్వాభ్యుపగమేఽపి వినాశస్య, వినాశహేతుత్వమేవ ముద్గరాదేరానన్తర్యా ద్యుక్తమ్. అతః ప్రత్యభిజ్ఞయా స్థిరత్వమవగమ్యమానం న కేనాపి ప్రకారేణాపహ్నోతుం శక్యమ్. పూర్వాపరకాలసమ్బన్ధ్యైకత్వవిషయాయాః ప్రత్యభిజ్ఞాయాన్యవిషయత్వం బ్రువన్నీలాదిజ్ఞానానామపి నీలాదేరర్థాన్తర విషయత్వం బ్రూయాత్. కిం చ, ప్రమాతృప్రమేయయోః క్షణికత్వం వదద్భిర్వ్యాప్త్యవధారణ తత్స్మరణపూర్వకానుమానాభ్యుపగమోఽపి దుశ్శకః. తథా ఇదం క్షణికమిత్యాదిప్రతిజ్ఞాపూర్వక హేతూపన్యాసాదికమపి నోపపద్యతే భవతామ్, ప్రతిజ్ఞోపక్రమక్షణఏవ వక్తుర్వినష్టత్వాత్. న హ్యన్యేనోపక్రాన్తమజానద్భిరన్యైస్సమాపయితుం శక్యమ్. 24.

మరియు ప్రత్యక్షప్రమాణము మూలముగ తెలియవచ్చునదియు, వర్తమానకాలమున నుండునట్టిదియునగు పదార్థమునుండి భూతభవిష్యత్కాలిక పదార్థములకుగల వైలక్షణ్యమనునది వర్తమాన కాలమున నుండు పదార్థము భూతభవిష్యత్కాలిక పదార్థములకంటె అన్యమని తెలుపదు. అది యాపదార్థము వర్తమానకాలముతో సంబంధించి యున్నదని మాత్రము తెల్పును. ఇంతమాత్రమున వర్తమానకాలమునముండు పదార్థము భూతభవిష్యత్కాలిక పదార్థములకంటె వేరని సిద్ధింపదు. ఏలనన, ఇప్పుడుండు పదార్థము ఇంతకుముందుండియుండుటను, ఇకపైనగూడ ఉండబోవుటయును సంభవములుగదా! ఘటాదులు ప్రయోజనోపయుక్తములైనందునను, సత్తావంతములైనందునను, క్షణికములని వాదించితివి. ఈవాదము నీకోర్కెకు విరుద్ధము. ఎట్లన, ప్రయోగము:-

ప్రతిజ్ఞ:- ఘటపటాది పదార్థములు స్థిరములు.

హేతువు:-సత్తావంతములు ప్రయోజనోపయుక్తములునైనందున, ఏలనన, అస్థిరపదార్థములు సత్తావంతములును ప్రయోజనోపయుక్తములును కావుగదా!

ఉదా:-కుందేటికొమ్ము వలెనే.

ఈ పైనతెల్పిన ప్రకారముగ వాదింపవచ్చునుగదా! పదార్థములు ప్రయోజనోపయుక్తములగుట అవి సత్తావంతములగుటనేగదా నిరూపించును. ఏలనన, క్షణకాలములోనే నశించునట్టి పదార్థములతో ఒక కార్యమునొనర్చుట అసంభవము గాన అవి ప్రయోజనోపయుక్తములగుట అసంభవమని ఇంతకుముందే చెప్పి యున్నాము. అంతిమఘటక్షణము ఒక్క హేతువుచే నశించుచున్నది కావున ఇతరఘట క్షణములున్ను ఒక్క హేతువు వలెనే నశించవలెను. కనుక ఘటపటాది పదార్థములు నాశహేతువగు రోకటిపోటు మొదలగునది పడువరకును స్థిరములనియే చెప్పవలెను.

ఒకవేళ రోకటిపోటు మొదలగునవి ఘటముయొక్క నాశనమునకు హేతువులుకావనియు, ఐతే ఘటమునకు కపాలాదిరూపమగు వేరొకరూపమును కల్గించుటకుమాత్రము హేతువులగుచున్నవనియును చెప్పెదవేమో అట్లు చెప్పుటకు అవకాశము లేదు. ఘటవినాశమనగా కపాలాదిరూపమగు అవస్థాంతరము గల్గుటయే యని పూర్వమే ప్రతిపాదించితిమి. వినాశమనగా కపాలోత్పత్తికంటే వేరైనదని అంగీకరించినను రోకటిపోటు వినాశమునకే హేతువు. ఏలనన రోకటిపోటు తగిలిన వెంటనే ఘటవినాశము గల్గుటచే.

కావుననింతకుముందు మనమనుభవించినపదార్థమునే యిపుడు మనమనుభవించుచుంటిమను ప్రత్యభిజ్ఞ కలుగుటవలన పదార్థములు స్థిరములని ఏర్పడుచున్నది. ఇట్లు ప్రత్యభిజ్ఞవలన ఏర్పడు స్థిరత్వమును ఎవ్విధమున నిరాకరించుట అశక్యము. ఇట్లు ప్రత్యభిజ్ఞ పూర్వాపరకాలసంబంధియగు పదార్థమొక్కటేయని తెల్పుచుండగా, అది అట్లు తెల్పక వేరొకదానిని తెల్పుచున్నదన్నచో, నీవు నీలవర్ణముగ తెలియవచ్చు పదార్థము నీలేతరవర్ణముగల పదార్థమనియును చెప్పగలవు. ప్రమాతయును ప్రమేయమును క్షణికములనెడి నీ మతమున వ్యాప్తియును, నవధారణము, తత్స్మరణము నివన్నియు కల్గినతర్వాత కల్గునట్టి అనుమానము నంగీకరించుటయు దుశ్శకము. అట్లే 'ఇది క్షణికము' అనెడి ప్రతిజ్ఞ చేసిన తర్వాత హేతుప్రదర్శనము మొదలగునవియును మీ మతమున సంభవముకాదు. ఏలనన, అట్టి ప్రతిజ్ఞనుపక్రమించిన క్షణముననే ప్రతిజ్ఞచేసినవాడు నష్టమగుచున్నాడు. ఒకడు ప్రారంభించినదానిని వేరొకడు 'అది యిట్టిది' అని తెలియక దానినిపూర్తిచేయుట అశక్యముగదా!

199. నాసతోఽదృష్టత్వాత్. 2-2-25.

టీ:-అసతః = స్వయముగలేనట్టి పదార్థము (దానిగుణములు మొదలగునవి వేరొకదానియందు సంక్రమించుట) **అదృష్టత్వాత్ =** లోకమున కన్పించనందున, న - బౌద్ధమతము సరికాదు.

తా:- స్వయముగలేనట్టి పదార్థముయొక్క గుణములు వేరొక పదార్థమునందు సంక్రమించుట లోకమునందెచ్చటను లేదుగనుక, బౌద్ధమతము సరియైనది కాదు.

ఏవం తావద్వైభాషికసౌత్రాన్తికయోర్బాహ్యార్థాస్తిత్వవాదినోస్సాధారణాని దూషణాన్యుక్తాని. తత్ర యదుక్తం సంప్రయుక్త స్యార్థస్య జ్ఞానోత్పత్తికాలేఽవస్థితత్వాన్న కస్యచిదర్థస్య జ్ఞానవిషయత్వం సంభవతీతి, తత్ర సౌత్రాన్తికః ప్రత్యవతిష్ఠతే- న జ్ఞానకాలేఽనవస్థానమర్థస్య జ్ఞానావిషయత్వ హేతుః జ్ఞానోత్పత్తి హేతుత్వమేవ హి జ్ఞాన విషయత్వమ్. న చైతావతా చక్షురాదేః జ్ఞానవిషయత్వప్రసఙ్గః, స్వాకారసమర్పణేన జ్ఞానహేతోరేవ జ్ఞానవిషయత్వాభ్యుపగమాత్. జ్ఞానే స్వాకారం సమర్ప్య వినష్టోఽప్యర్థో జ్ఞానగతేన నీలాద్యాకారేణానుమీయతే. న చ పూర్వపూర్వజ్ఞాన ఉత్తరోత్తరజ్ఞానాకారసిద్ధిః నీలజ్ఞానసన్తతౌ పీతజ్ఞాన అనుత్పత్తి ప్రసఙ్గాత్. అతోఽర్థకృతమేవ జ్ఞానవైచిత్ర్యమితి.

శ్రీ.భా:- ఇట్లు బాహ్యపదార్థములేకలవని అంగీకరించునట్టి వైభాషికసౌత్రాంతికుల మతములకు పొదువైన దూషణములింతకు పూర్వమే చెప్పబడెను. సర్వము క్షణికమగుచో ఇంద్రియగోచరక్షణమునందున్నట్టి పదార్థము జ్ఞానోత్పత్తి క్షణమునందుండుట అసంభవముగాన సౌగతులు అంగీకరించునట్టి ఏ పదార్థమున్ను జ్ఞానవిషయముకాదని ఇచ్చట చెప్పబడెను. అట్టివాదమునకు సౌత్రాంతికుడు యీక్రింద తెల్పిన విధమున సమాధానము ఇచ్చుచున్నాడు.

సౌత్రాంతికుని వాదమునవుపదించుట- పదార్థములు జ్ఞానోత్పత్తికాలమున ఉండకపోవుటయవి జ్ఞానవిషయములు కాకపోవుటకు హేతువుకాదు. అయితే అవి జ్ఞానోత్పత్తికి హేతుభూతములగుటయే జ్ఞానవిషయములగుటయని యెరుగునది. చక్షురాదిఇంద్రియములుగూడ జ్ఞానోత్పత్తికిహేతువులుగాన అవియును జ్ఞానవిషయములని యేర్పడుననెదవేమో, అట్లు చెప్పుటతగదు. జ్ఞానమున తమ ఆకారమును అర్పించుచు అందుమూలముగ జ్ఞానోత్పత్తికి హేతువులగునవియే జ్ఞానవిషయములుగా అంగీకరింపబడుచున్నవి. కనుకనే ఒకపదార్థము జ్ఞానమున తన ఆకారమునర్పించి నష్టమైనను, అది జ్ఞానగతమగు నీలాద్యాకారముగనే ఉన్నట్లూహింపబడుచున్నది.

యోగాచారమతస్థులు చెప్పునట్లు పూర్వపూర్వజ్ఞానము ఉత్తరోత్తరజ్ఞానముయొక్క ఆకారమును కల్గజేయుచున్నదనుటకు అవకాశములేదు. అట్లగునేని, నీలజ్ఞానసంతతియందు పీతజ్ఞానము అకస్మాత్తుగ కల్గకపోవును. ఈకారణములచే జ్ఞానమునందలి భేదము అనగా నీలపీతాదిజ్ఞానములు నీలపీతపదార్థములచే కల్గజేయబడినవని ఏర్పడుచున్నది.

అత్రోచ్యతే - నాసతో దృష్టత్వాదితి. యోఽయం జ్ఞానే నీలాదిరాకార ఉపలభ్యతే, స వినష్టస్యాసతోఽర్థస్యాకారో భవితుం నార్హతి. కుతః? అదృష్టత్వాత్. న ఖలు ధర్మిణి వినష్టే తద్ధర్మస్యార్థాన్తరే సంక్రమణం దృష్టమ్. ప్రతిబిమ్బాదికమపి స్థిరస్యైవ భవతి; తత్రాపి న ధర్మమాత్రస్య. అతోఽర్థవైచిత్ర్యకృతం జ్ఞానవైచిత్ర్యమర్థస్య జ్ఞానకాలేఽవస్థానాదేవభవతి. 25.

సౌత్రాంతికుని వాదనిరసనము- ఇట్లు చెప్పుటతగదు. నష్టమైపోయినట్టి, ప్రస్తుతములేనట్టి పదార్థముయొక్క నీలాద్యాకారమే జ్ఞానముగల నీలాద్యాకారము కాదు. లోకమునందెచటను ధర్మవిశిష్టమగుపదార్థము నశింపగా,దాని ధర్మములు పదార్థాంతరమందు సంక్రమించుచున్నట్లు కన్పించుటలేదు. బింబధర్మములు ప్రతిబింబమునందు సంక్రమించుచున్నవన్నచో అచ్చటగూడ బింబపదార్థము స్థిరముగ నున్నపుడే ప్రతిబింబము కన్పడుచున్నది. అందును బింబపదార్థగతమగు ధర్మములు మాత్రమే కనబడుటలేదు. ఈ పై హేతువులచే ఏదైన ఒకపదార్థము విషయమగు జ్ఞానముగల ధర్మములు ఆ పదార్థముయొక్క ధర్మములనుబట్టి ఉండునవగుట ఆపదార్థము స్థిరముగనున్ననే సంభవమగునని సిద్ధము.

పునరపి సాధారణం దూషణమాహ -

అవ:- వైభాషికసౌత్రాంతికుల మతములకు తగిన మరొక దూషణమునుగూడ మరల యీసూత్రముచే చెప్పుచున్నారు-

200. ఉదాసీనానామపి చైవం సిద్ధిః 2-2-26.

టీ:-ఏవం చ = అభావమునుండీ వస్తుసిద్ధియగుపక్షమున, ఉదాసీనానామపి = ప్రయత్నములేక ఊరకయున్న వారికిగూడ, సిద్ధిః = కార్యసిద్ధి కావలసియుండును.

తా:- కారణములేకనే వినాశాదికార్యసిద్ధికలిగినచో సోమరులకుగూడ కార్యసిద్ధి కావలసి యుండును.

ఏవం క్షణికత్వాసదుత్పత్త్యహేతుకవినాశాద్యభ్యుపగమే ఉదాసీనానామనుద్యుఞ్జానానామపి సర్వార్థసిద్ధిస్స్యాత్. ఇష్టప్రాప్తిరనిష్టనివృత్తిర్వా ప్రయత్నాదిభిస్సాధ్యతే. క్షణధ్వంసే హి సర్వేషాం భావానాం పూర్వపూర్వంవస్తు తద్గతో వా

విశేషస్సంస్కారాదికో విద్యాదిర్వా ఉత్తరత్ర న కశ్చిదనువర్తతేతి ప్రయత్నాదిసాధ్యం న కిఞ్చిదస్తి. ఏవం సత్యహేతుసాధ్యత్వాత్ సర్వసిద్ధీనాముదాసీనానామప్యైహికాముష్మికఫలం మోక్షశ్చ సిధ్యేత్. 26. (ఇతి సముదాయాధికరణమ్, 3.)

శ్రీ.భా:-ఇట్లు బౌద్ధులు చెప్పినట్లు సర్వము క్షణికమగుటయు, అభావమునుండి పదార్థములు ఉత్పన్నములగుటయు, హేతువులులేకనే వినాశాదులు గల్గుటయును సంభవించినచో ఏ ప్రయత్నమును జేయక సోమరులుగా నుండువారికిగూడ సర్వకార్యములును సిద్ధింపవలెను. లోకమున ఇష్టప్రాప్తియు అనిష్టనివారణమును ప్రయత్నముచే సాధింపబడుచున్నవిగదా. సర్వము క్షణముననే నశించినచో పూర్వకాల సంచిత పదార్థముగానీ, అందుచే గల్గు సంస్కారాది రూపమగు విశేషముగాని, బ్రహ్మవిద్యాదులుగానీ కాలాంతరమున ఉండెడివి కాకపోవుటచే ప్రయత్నసాధ్యములు లేకపోవును.

ఇట్లగునేని, హేతువులు లేకయే సర్వకార్యములును సిద్ధించును. కావున సోమరులకుగూడ ఐహికాముష్మిక ఫలములును మోక్షమును నిష్ప్రయత్నముగనే సిద్ధింపవలసివచ్చును. (సముదాయాధికరణము ముగిసెను. 3)

49. ఉపలబ్ధ్యధికరణమ్ 2-2-4

201. నాభావ ఉపలబ్ధేః 2-2-27.

టీ:-అభావః = జ్ఞానేతరపదార్థములకు ఉనికిలేదు (అనుట), న = సరిగాదు, ఉపలబ్ధేః = అట్టివగు బాహ్యపదార్థములు కన్పడుచున్నందున.

తా:- ఆభ్యంతరమగు విజ్ఞానమునకు తప్ప తక్కిన బాహ్యపదార్థములకు సత్తువ లేదన్నచోనది సరికాదు. బాహ్యపదార్థములు కన్పించుచున్నవికదా.

విజ్ఞానమాత్రాస్తిత్వవాదినో యోగాచారాః ప్రత్యవతిష్ఠన్తే-యదుక్తమర్థవైచిత్ర్యకృతం జ్ఞానవైచిత్ర్యమితి తన్నోపపద్యతే; అర్థవత్జ్ఞానానామేవ సాకారాణాం స్వయమేవ విచిత్రత్వాత్. తచ్చ స్వరూపవైచిత్ర్యం వాసనావశాదేవోపపద్యతే. వాసనా చ విలక్షణప్రత్యయప్రవాహ ఏవ. యద్ఘటాకారజ్ఞానం కపాలాకారజ్ఞానస్యోత్పాదకం తస్య తథావిధస్యోత్పాదకం తత్పూర్వఘటజ్ఞానమ్, తస్య చ తథావిధస్యోత్పాదకం తతః పూర్వఘటజ్ఞానమిత్యేవంరూపః ప్రవాహ ఏవ వాసనేత్యుచ్యతే. కథం బహిష్ఠసర్షప మహీధరాదేరాకార అన్తరస్య జ్ఞానస్యేత్యుచ్యతే? ఇత్థమ్- అర్థస్యాపి వ్యవహారయోగ్యత్వం జ్ఞానప్రకాశాయత్తమ్, అన్యథా స్వపరవేద్యయోరనతిశయప్రసఙ్గాత్. ప్రకాశమానస్య చ జ్ఞానస్య సాకారత్వమవశ్యాశ్రయణీయమ్, నిరాకారస్య ప్రకాశ అయోగాత్. ఏకశ్చాయమాకార ఉపలభ్యమానో జ్ఞానస్యైవ. తస్య చ బహిర్వదవభాసోऽపి భ్రమకృతః. జ్ఞానార్థయోస్సహోపలమ్భనియమాచ్చ జ్ఞానాదవ్యతిరిక్తోऽర్థః. కిఞ్చ-బాహ్యమర్థమ్ అభ్యుపయద్భిరపి ఘటపటాదివిజ్ఞానేషు జ్ఞానస్య తత్తదర్థాసాధారణ్యం తత్తదర్థసారూప్యమన్తరేణ నోపపద్యత ఇత్యవశ్యమ్ జ్ఞానేష్వర్థసరూపమ్ రూపమాస్థేయమ్. తావతైవ సర్వవ్యవహార ఉపపత్తేః, తద్వ్యతిరిక్తార్థకల్పనా నిష్ప్రమాణికా. అతోవిజ్ఞానమాత్రమేవ తత్త్వమ్, న బాహ్య అర్థోऽస్తీతి.

శ్రీ.భా:- విజ్ఞానముమాత్రము కలదనివాదించునట్టి యోగాచారమతస్థులు తమ మతమునిట్లు ప్రతిపాదించుచున్నారు- యోగాచారమతోపన్యాసము- ఈ పైన తెల్పినట్లు పదార్థములయందుండు వైచిత్ర్యాన్నిబట్టి జ్ఞానమునందు వైచిత్ర్యము కల్గుచున్నదనుట ఉపపన్నముగాదు. పదార్థమువలే జ్ఞానములుగూడ ఆకారవంతములగుటచే స్వయముగనే వానియందు వైచిత్ర్యము గలదు. జ్ఞానములయొక్క స్వరూపమున ఇట్టి వైచిత్ర్యము వాసనావశమున కల్గుచున్నది. విలక్షణములగు జ్ఞానములప్రవాహమే వాసన యనబడుచున్నది. అనగా 'ఇది ఘటము' అనెడి జ్ఞానమువలన 'ఇది కపాలము' అనెడు జ్ఞానము కలుగుచున్నది. 'ఇది ఘటము' అను జ్ఞానము అంతకు పూర్వముండిన ఘటమును గూర్చిన జ్ఞానమువలన కలుగుచున్నది. దానిని గూర్చిన జ్ఞానము అంతకుపూర్వముండిన ఘటమునుగూర్చిన జ్ఞానమువలన కలుగుచున్నది. ఇట్లు పూర్వపూర్వజ్ఞానములవలన కల్గునట్టి ఉత్తరోత్తరజ్ఞానములప్రవాహమే వాసనయనబడుచున్నది. అయితేబాహ్యపదార్థములగు సర్షపమహీధరాదుల

యాకారమే ఆభ్యంతరమగు జ్ఞానముయొక్క ఆకారమని యెట్లుచెప్పదగునన్నచో చెప్పెదము. పదార్థముల వ్యవహారయోగ్యత అనగా లోకమున నవి వ్యవహరింపదగినవగుట జ్ఞానముయొక్క ప్రకాశమునకు లోబడినదని అంగీకరింపవలెను. అట్లుగానిచో, అనగా పదార్థములు స్వయముగనే వ్యవహారయోగ్యములగుచో, యీ పదార్థము తనచే తెలియదగినదనియు ఆ పదార్థము ఇతరులచే తెలియదగినదని ఇట్లు విభాగము లేకపోవలసివచ్చును. ప్రకాశమానమగు జ్ఞానము సాకారమని అంగీకరింపవలెను. నిరాకారవస్తువు ప్రకాశింపనేరదుగదా!ఇట్లు ఒక్కటేయగు ఆకారము జ్ఞానముతో సంబంధించినది కాదగును. అది బాహ్యపదార్థములయందు ఉండునదిగ తెలియవచ్చుట భ్రాంతికల్పితము. జ్ఞానమునకును పదార్థమునకును సహోపలంభనియమముండుటనుబట్టియు, అనగా జ్ఞానము ఉన్నప్పుడే వస్తువు తెలియవచ్చుటవలనను, వస్తువున్నప్పుడే జ్ఞానము కల్గుటవలనను జ్ఞానము కంటే పదార్థము భిన్నముకాదని స్పష్టమగుచున్నది.

మరియు ఘటపటాదిబాహ్యపదార్థములుగలవనివాదించు వైభాషికుల పక్షమున ఇది ఘటము ఇది పటమను ఘటపటాదివిజ్ఞానములు గల్గునపుడట్టి జ్ఞానము ఆయా పదార్థములకు అసాధారణమగుట యనునది జ్ఞానమునందట్టి పదార్థముతో సమానరూపములేక సంభవింపదు. కావున పదార్థముల రూపముతో సమానమగురూపము జ్ఞానమున గలదని అంగీకరింపవలెను. అంతమాత్రముననే సర్వవ్యవహారములును సిద్ధించుచుండగా అట్టి విజ్ఞానముకంటె వేరుగ పదార్థమొకటిగలదనుట ప్రామాణికముగాదు. కనుక విజ్ఞానముమాత్రము తత్త్వము బాహ్యపదార్థ మెద్దియును లేదు.

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే [నాభావ ఉపలబ్ధేరితి.] జ్ఞానాతిరిక్తస్యార్థస్యాభావో వక్తుంనశక్యతే. కుతః? ఉపలబ్ధేః-జ్ఞాతురాత్మనః అర్థవిశేషవ్యవహారయోగ్యతాపాదనరూపేణ జ్ఞానస్యోపలబ్ధేః. ఏవమేవ హి సర్వే లౌకికాః ప్రతియన్తి - ఘటమహం జానామీతి. ఏవంరూపేణ సకర్మకేణ సకర్తృకేణ జ్ఞాధాత్వర్థేన సర్వలోకసాక్షికమపరోక్షమవభాసమానేనైవ జ్ఞానమాత్రమేవ పరమార్థ ఇతి సాధయన్తస్సర్వలోకోపహాసోపకరణం భవన్తీతి వేదవాదచ్ఛద్మప్రచ్ఛన్నబౌద్ధనిరాకరణే నిపుణతరం ప్రపఞ్చితమ్. యత్తు 'సహోపలమ్భనియమాదభేదో నీలతద్ధియో'రితి. తత్స్వవచనవిరుద్ధమ్; సాహిత్యస్యార్థభేదహేతుకత్వాత్. తదర్థవ్యవహారయోగ్యతైకస్వరూపస్యజ్ఞానస్య తేన సహోపలమ్భనియమస్తస్మాదవైలక్షణ్యసాధనమితి చ హాస్యమ్. నిరన్వయవినాశినాం జ్ఞానానామనువర్తమానస్థిరాకార విరహాద్వాసనా చ దురుపపాదా. వినష్టేన పూర్వజ్ఞానేనానుత్పన్నముత్తరజ్ఞానం కథం వాస్యతే? అతో జ్ఞానవైచిత్ర్య మప్యర్థవైచిత్ర్యకృతమేవ. తత్తదర్థవ్యవహారయోగ్యతాపాదనరూపతయా సాక్షాత్ప్రతీయమానస్య జ్ఞానస్య తత్తదర్థసమ్బన్ధాయత్తం తత్తదసాధారణ్యమ్. సంబన్ధశ్చ సంయోగలక్షణః. జ్ఞానమపి హి ద్రవ్యమేవ. ప్రభాద్రవ్యస్య ప్రదీపగుణభూతస్యేవ జ్ఞానస్యాప్యాత్మగుణభూతస్య ద్రవ్యత్వమవిరుద్ధమిత్యుక్తమ్. అతో న బాహ్యార్థాభావః . 27.

యోగాచారమతనిరసనము- ఇట్లు చెప్పుటయుక్తముగాదు. అభ్యంతరమగు విజ్ఞానమునకంటే ఇతరమగు బాహ్య పదార్థమేదియును లేదనుట అశక్యము. ఏలనన, జ్ఞాతయగు ఆత్మకు ఘటపటాదిబాహ్యపదార్థముల యొక్క వ్యవహారమునందు యోగ్యతను కలుగజేయునదిగా జ్ఞానము తెలియుచున్నది. కనుకనే లౌకికులు 'ఇది ఘటము, ఈ ఘటమును నేను తెల్సుకొనుచున్నాను' అని చెప్పుచున్నారు. ఇట్లు జ్ఞానమనునది 'నేను ఘటమును తెల్సుకొనుచున్నాను' అనుచో కర్మభూతమగు ఘటాది పదార్థముతోనూ 'నేను' అను కర్తతోనూ 'తెలిసికొను' అనుధాతువుతోను సంబంధించినదై అందరికినీ ప్రత్యక్షముగ తెలియుచుండ కేవలము జ్ఞానమే కలదు, జ్ఞానభిన్నమైనది వేరొకటేదియును లేదనుట హాస్యాస్పదము. పైకి వేదప్రమాణమంగీకరించెదమని చెప్పుకొనుచు లోన బౌద్ధమతము నవలంబించువారిని(అద్వైతులను) నిరాకరించినపుడు ఈ విషయమును సవిస్తరముగ తెల్పియున్నాము. మరియు సహోపలంభనియమమునుబట్టి అనగా జ్ఞానమున్నపుడే వస్తువు తెలియవచ్చుటను, వస్తువున్నపుడే తద్విషయకజ్ఞానము కల్గుటయుబట్టి నీలాది పదార్థమునకును తద్విషయికజ్ఞానమునకును భేదము

లేదనుటయును స్వవచనవిరుద్ధము. ఏలనన, జ్ఞానమనియు వస్తువనియును రెండున్నచోగదా ఒకటున్నప్పుడు రెండవది స్ఫురించును. పదార్థమునకు వ్యవహారయోగ్యతను గల్గించునదై అట్టి పదార్థముతో గూడ తెలియవచ్చునట్టి జ్ఞానము తనతో అట్టి పదార్థమునకు అభేదమును తెలియబరచుచున్నదనుట పరిహసింపబడినది. జ్ఞానములు నిశ్శేషముగ నశించునవగుచో వానియందు అనువర్తమానమును, స్థిరమగు ఆకారములేనందున దాని వాసనయైన ఉండుట సంభవమని తెల్పనేరము. పూర్వజ్ఞానము నష్టమగుచో దానివలన పుట్టనట్టి ఉత్తరజ్ఞానము వాసనారూపముగ ఎట్లుండగలదు? కావున జ్ఞానమునందుండు వైచిత్ర్యము (వివిధాకారము) పదార్థమునందు ఉండునట్టి వైచిత్ర్యమువల్ల గల్గునదే. ఆయా పదార్థములను వ్యవహారమున తెలియదగినవిగ జేయుచు ప్రత్యక్షముగ తెలియవచ్చునట్టి జ్ఞానమున ఆయా పదార్థములతోగల అసాధారణ్యమనునది ఆయా పదార్థములతో దీనికిగల సంబంధమునుబట్టి ఉండునది. అట్టి సంబంధము సంయోగరూపమైనది. రెండు ద్రవ్యములకు సంయోగము కలుగవచ్చునేగాని జ్ఞానమునకు ద్రవ్యమునకును్ను సంయోగమెట్లు కల్గునని అడుగరాదు. జ్ఞానమున్ను ద్రవ్యమే. దీపముయొక్క గుణమగు కాంతి ఒక ద్రవ్యముగ లెక్కింపబడినట్లు ఆత్మగుణమగు జ్ఞానము సహితము ద్రవ్యమగుట విరుద్ధముగాదని యింతకుపూర్వము ప్రతిపాదింపబడెను. కనుక బాహ్యపదార్థమేదియును లేదనుట యెంతమాత్రము ఉపపన్నముగాదు.

యత్పరైః స్వప్నజ్ఞానదృష్టాన్తేన జాగరితజ్ఞానానామపి నిరాలమ్బనత్వముక్తమ్, తత్రాహ-

అవ:- స్వప్నమునందలి పదార్థములనుగూర్చిన జ్ఞానమువలెనే జాగ్రదవస్థయందు కన్పించు స్తంభాది పదార్థములనుగూర్చిన జ్ఞానములును వాస్తవమునకు అట్టి స్తంభాదిబాహ్యపదార్థము లెవ్వియును లేకయే కల్గుచున్నవని శంకింపగా, దానికి సమాధానమును ఈ సూత్రముచే తెల్పుచున్నారు.

202. వైధర్మ్యాచ్చ న స్వప్నాదివత్. 2-2-28.

టీ:- స్వప్నాదివత్ - స్వప్నాదులయందువలెనే జాగ్రదవస్థయందును నిజమునకు వస్తువులులేకనే వానిని గూర్చిన జ్ఞానము కలుగుచున్నదన్నచో, న - సరిగాదు. ఏలనన, వైధర్మ్యాచ్చ - స్వప్నజాగరితములందలి జ్ఞానములకు వైలక్షణ్యముండుట వలన.

తా:- స్వప్నాదులందువలెనే జాగ్రదవస్థయందును బాహ్యపదార్థములు లేకయే, వానినిగూర్చిన జ్ఞానము కల్గునన్నచో అది యుక్తముగాదు. ఏలనన, స్వప్నజ్ఞానముకంటే జాగరితజ్ఞానమువిలక్షణమైనది.

స్వప్నజ్ఞానవైధర్మ్యాజ్జాగరితజ్ఞానానామర్థశూన్యత్వం న యుజ్యతే వక్తుమ్. స్వప్నజ్ఞానాని హి నిద్రాదిదోషదుష్టకరణజన్యాని బాధితాని చ; జాగరితజ్ఞానాని తు తద్విపరీతానీతి తేషాం న తత్సామ్యమ్. సర్వేషాంచ జ్ఞానానామర్థశూన్యత్వే భవదిష్టస్యాపి వ్యర్థో న సిధ్యతి. నిరాలమ్బనానుమానస్యాప్యర్థశూన్యత్వాత్. తస్యార్థవత్త్వే జ్ఞానత్వస్యానైకాన్త్యాత్సుతరామర్థశూన్యత్వాసిద్ధిః. 28.

శ్రీ.భా:- స్వాప్నికజ్ఞానముకంటే జాగరితజ్ఞానములు విలక్షణములైనవి. కావున స్వప్నజ్ఞానములవలెనే జాగరిత జ్ఞానములును బాహ్యపదార్థములులేకనే కల్గుచున్నవనుట తగదు. ఎట్లన, స్వప్నజ్ఞానములు నిద్రాదిదోష దూషితములగు ఇంద్రియములచే గల్గుచున్నవి. మరియు స్వప్నదృష్టములగు పదార్థములు జాగరితావస్థయందు మిథ్యాభూతములగుచున్నవి. జాగరితజ్ఞానములన్ననో అట్లు నిద్రాదిదోషదూషితములగు ఇంద్రియములవలన కలుగునవికావు. కావున వానిని స్వప్నజ్ఞానములతో పోల్చుట సరికాదు. జ్ఞానములన్నియు విషయమేమియులేకనే కల్గుచున్నవన్న నీవుచేయు అనుమానముగూడ విషయశూన్యమగుటచే నీవు సాధింపదలచిన అంశముగూడ సిద్ధింపదు. అట్టి అనుమానము విషయముకలదగుచో అన్నిజ్ఞానములును దాని వంటివేగాన ఎట్టి జ్ఞానమును విషయము లేనిది గాజాలదు. కావున బాహ్యపదార్థమేదియు లేదనుట సిద్ధింపదు.

203. న భావోఽనుపలబ్ధేః 2-2-29.

టీ:- అనుపలబ్ధేః = బాహ్యపదార్థములేకయే దానినిగూర్చినజ్ఞానము తెలియరానందున, భావః = అట్లే వస్తువుతో సంబంధింపని జ్ఞానముండుట, న = సంభవింపదు.

తా:-బాహ్యపదార్థములేకనే దానినిగూర్చిన జ్ఞానము తెలియకపోవుటచే బాహ్యపదార్థములతో సంబంధింపని జ్ఞానము ఉండుట అసంభవము.

న కేవలస్యార్థశూన్యస్య జ్ఞానస్య భావస్సంభవతి. కుతః? క్వచిదప్యనుపలబ్ధేః. నహ్యకర్తృకస్యాకర్మకస్య వా జ్ఞానస్య క్వచిదుపలబ్ధిః. స్వప్నజ్ఞానాదిష్వపి నార్థశూన్యత్వమితి ఖ్యాతినిరూపణే ప్రతిపాదితమ్. 29. (ఇతి ఉపలబ్ధ్యధికరణమ్, 4.)

శ్రీభా:- పదార్థమేదియును లేక కేవలజ్ఞానముండుట అసంభవము. ఏలనన, కర్తతోగానీ కర్మతోగానీ సంబంధింపనిద్రై కేవలజ్ఞానమెచ్చటను తెలియబడుచుండలేదు.స్వప్నజ్ఞానములు కలుగునపుడు పదార్థమేదియును లేకపోలేదు.ఈ విషయమును ఖ్యాతినిరూపణ సందర్భమున తెల్పియున్నాము. (ఉపలబ్ధ్యధికరణము ముగిసెను-4)

50. సర్వథానుపపత్త్యధికరణమ్ 2-2-5

204. సర్వథానుపపత్తేశ్చ 2-2-30.

టీ:- సర్వథా = అన్నివిధములను, అనుపపత్తేశ్చ = మాధ్యమికమతమునకు ఉపపత్తి లేకపోవుటచే (అదియుక్తముగాదు.)

తా:-ఎన్నివిధముల నాలోచించినను మాధ్యమికమతము ఉపపత్తిలేనిదిగ తెలియుచున్నందున అదిసరైనదిగాదు.

అత్ర సర్వశూన్యవాదీ మాధ్యమికః ప్రత్యవతిష్ఠతే- శూన్యవాద ఏవ హి సుగతమతకాష్ఠా. శిష్యబుద్ధియోగ్యతానుగుణ్యేన అర్థాభ్యుపగమాదినా క్షణికత్వాదయ ఉక్తాః. విజ్ఞానం బాహ్యార్థాశ్చ సర్వే న సన్తి, శూన్యమేవ తత్త్వమ్, అభావాపత్తిరేవ చ మోక్ష ఇత్యేవ బుద్ధస్యాభిప్రాయః. తదేవ హి యుక్తమ్ శూన్యస్యాహేతుసాధ్యతయా స్వతస్సిద్ధేః. సత ఏవ హి హేతురన్వేషణీయః. తచ్చ సత్ భావాదభావాచ్చ నోత్పద్యతే. భావాత్తావన్న కస్యచిదుత్పత్తిర్దృష్టా; న హి ఘటాదిః అనుపమృదితే పిణ్డాదికే జాయతే, నాప్యభావాదుత్పత్తిస్సంభవతి; నష్టే పిణ్డాదికే హ్యభావాదుత్పద్యమానం ఘటాదికమభావాత్మకమేవ స్యాత్. తథా స్వతః పరతశ్చోత్పత్తిర్న సంభవతి, స్వతః స్వోత్పత్తావాత్మాశ్రయదోషప్రసఙ్గాత్; ప్రయోజనాభావాచ్చ. పరతః పరోత్పత్తౌ పరత్వావిశేషాత్ సర్వేషాం సర్వేభ్య ఉత్పత్తిప్రసఙ్గః. జన్మాభావాదేవ వినాశస్యాప్యభావః. అతః శూన్యమేవ తత్త్వమ్. అతో జన్మవినాశసదసదాదయో భ్రాన్తిమాత్రమ్. న చ నిరధిష్ఠానభ్రమాసంభవాద్భ్రమాధిష్ఠానం కిఞ్చిత్పారమార్థికం తత్త్వమాశ్రయితవ్యమ్; దోషదోషాశ్రయత్వ జ్ఞాతృత్వాద్యపారమార్థ్యేఽపి భ్రమోపపత్తివదధిష్ఠానాపారమార్థ్యేఽపి భ్రమోపపత్తేః. అతః శూన్యమేవ తత్త్వమ్.

శ్రీ.భా:- సర్వము శూన్యమను మాధ్యమికుల మతము ఈ అధికరణమున విచారింపబడును. సర్వము శూన్యమనికదా బౌద్ధులసిద్ధాంతము. క్షణికత్వాదులన్ననో శిష్యులు తమతమ బుద్ధి కుశలతకు తగినట్లు అంగీకరించుటచే చెప్పబడినవింతియే. విజ్ఞానమున్ను బాహ్యపదార్థములున్నుఇవేవియును లేవు. సర్వము శూన్యమగుటయే తత్త్వము. అభావమైపోవుటయే మోక్షము. ఇదే బుద్ధుని అభిప్రాయము. మాధ్యమికులు తమమతమునిట్లు ప్రతిపాదించుచుండిరి.

మాధ్యమికమతోపన్యాసము- మాధ్యమికుడు-సర్వము శూన్యమనుటయే యుక్తము. ఏలనన, 'ఏదియునులేదు సర్వము శూన్యము' అనినచో అట్టి శూన్యమును ప్రతిపాదించుటకై ఎట్టిహేతువులును కావలసియుండవు. శూన్యము ఒకహేతువుచే సాధింపదగినది కాదుగాన అది స్వతస్సిద్ధము. సర్వము ఉన్నదన్నచోగదా, దానికై ఒక హేతువును కనిపెట్టవలసివచ్చును? 'సర్వము ఉన్నది' అన్నచో అట్టి సత్పదార్థము (ఉన్నట్టిది) భావము (ఒకదాని ఉనికి) వలన ఉత్పన్నమగుచున్నదా? లేక అది అభావము (ఒకదానిలేమి)వలన ఏర్పడుచున్నదా?భావమువలన ఏదియును ఉత్పన్నము కానేరదు. ఉదా:- మృత్తిక పిండాకారస్థితిచెడకుండ ఘటాదులు పుట్టవుగదా? అభావము నుండి

ఏదియును ఉత్పన్నముకాదు. ఉదా:- మృత్తుయొక్క పిండాకారము చెడగా దాని అభావమునుండి ఉత్పన్నమగు ఘటాదిపదార్థమున్ను అభావస్వరూపముగనేఉండవలెను. మరియు ఇట్టి సత్పదార్థము స్వయముగగానీ వేరొకపదార్థమునుండీగానీ ఉత్పన్నగుట అసంభవము. ప్రతిపదార్థము తనకుతానుగ పుట్టుచున్నదన్నచో ఆత్మాశ్రయ దోషము సిద్ధించును. అట్లు తనకుతాను ఉత్పన్నమగుటచే ప్రయోజనములేదు. వేరొకపదార్థమునుండి ఉత్పన్నమగునన్న అట్టి వేరొకపదార్థమిట్టిదనెడి నిశ్చయము లేకపోవుటచే అది వేరొక పదార్థమునుండి ఉత్పన్నము గావచ్చునుగాన సర్వపదార్థములును సర్వపదార్థములనుండి ఉత్పన్నముకాదగునని ప్రసక్తించును. ఈహేతువులచే ఉత్పత్తియే యసంభవమని సిద్ధమగుచున్నది. ఇట్లు ఉత్పత్తి లేకపోవుటచే నాశనముకూడ కలదనుటకు అవకాశములేదు. కావున శూన్యమే తత్త్వమని సిద్ధమగుచున్నది. అందుచే జన్మమరణాదులన్నియును భ్రాంతికల్పితములు. ఏదైననొకటి ఆధారమున్నచో గదా భ్రాంతిగల్గును? అట్టి ఆధారమేదియునులేక సర్వము శూన్యమైన భ్రాంతిమాత్రమెట్లుగల్గునని శంకింప పనిలేదు. అద్వైతమున దోషము దోషాశ్రయత్వము జ్ఞాతృత్వము మొదలగునవి స్వతః అసత్యములైనను తద్విషయికమైన భ్రాంతికల్గునుగదా? అట్లే ప్రకృతముననను భ్రాంతికాధార మగునదేదియును లేకపోయినను భ్రాంతికలుగవచ్చును. కనుక శూన్యమే తత్త్వమని సిద్ధమగుచున్నది.

ఇతిప్రాప్త ఉచ్యతే, [సర్వథానుపపత్తేశ్చేతి.] సర్వధానుపపత్తేస్సర్వశూన్యత్వం చ భవదభిప్రేతం న సంభవతి. కిం భవాన్ సర్వం సదితి వా ప్రతిజానీతే? అసదితి వా? అన్యథా వా? సర్వథా తవాభిప్రేతం తుచ్ఛత్వం న సంభవతి; లోకే భావాభావశబ్దయో స్తత్ప్రతీత్యోశ్చ విద్యమానస్యైవ వస్తునోऽవస్థావిశేషగోచరత్వస్య ప్రతిపాదితత్వాత్. అతస్సర్వం శూన్యమితి ప్రతిజానతా సర్వం సదితి ప్రతిజానతేవ సర్వస్య విద్యమానస్యావస్థావిశేషయోగిత్వైవ ప్రతిజ్ఞాతా భవతీతి భవదభిమతా తుచ్ఛతా న కుతశ్చిదపి సిద్ధ్యతి.కించ-కుతశ్చిత్ ప్రమాణాచ్ఛూన్యత్వముపలభ్యశూన్యత్వం సిషాధయిషతా తస్య ప్రమాణస్య సత్యత్వభ్యుపేత్యమ్; తస్యాసత్యత్వే సర్వం సత్యం స్యాదితి సర్వథా సర్వశూన్యత్వంచానుపపన్నమ్. 30. (ఇతి సర్వథానుపపత్త్యధికరణమ్. 5.)

మాధ్యమికమతనిరసనము- ఇట్లు చెప్పుటయుక్తము కాదు. ఎట్లాలోచించినను నీకభిమతమగు సర్వశూన్యవాదమున కెట్టి ఉపపత్తిలేదు. నీవు సర్వము సత్తని (ఉన్నదని) చెప్పెదవా? అసత్తనెదవా, లేక, రెండికంటెను వేరైనదనెదవా? నీవెట్లుచెప్పినను నీకభిమతమగు సర్వశూన్యత్వవాదము సిద్ధింపదు. లోకమున సాధారణముగ ఏదైననొక పదార్థము 'ఉన్నది, లేదు' అనువ్యవహారముగాని ఉన్నట్టిదిగ లేనట్టిదిగ తెలియ వచ్చుటగానీ ఆ పదార్థముయొక్క అవస్థావిశేషమే యని అంగీకరింపవలెను. అందుచే నీవంగీకరించినప్రకారము ఏ పదార్థమున్ను తుచ్ఛమగుట, అనగా కుందేటికొమ్మువలె బొత్తిగలేకపోవుట సంభవించదు. మరియు నీవు ఏదైన నొకప్రమాణాన్నిబట్టి గదా శూన్యమును తెల్సికొని 'సర్వము శూన్యము' అని ప్రతిపాదింపవలెను. నీవట్టిప్రమాణమునైనను సత్యమని అంగీకరింపవలెనే? అట్టి ప్రమాణముగూడ సత్యమని అంగీకరించినచో ప్రమాణమనునదొకటి యున్నదిగాన 'సర్వం శూన్యము' అని సిద్ధింపదు. అట్టి ప్రమాణముగూడ అసత్యమని యందువా? అట్టి అసత్యమగు ప్రమాణమునుబట్టి ప్రతిపాదింపబడిన 'సర్వము శూన్యము' అనునీ మతము గూడ అసత్యమేయగును. ఇందుచే 'సర్వము సత్యము' అని సిద్ధమగుచున్నది. ఈ హేతువులచే, నీ సర్వశూన్యవాదము అసంభవము. (సర్వధానుపపత్త్యధికరణము ముగిసెను-5.)

51. ఏకస్మిన్నసంభవాధికరణమ్ 2-2-6

205. నైకస్మిన్నసంభవాత్ 2-2-31.

టీ:- న = జైనమతము తగనిది. ఏలననగా, ఏకస్మిన్ = ఒకవస్తువునందు, అసంభవాత్ = సత్వాసత్వాదివిరుద్ధధర్మసమావేశము ఏకకాలమున సంభవించకపోవుటవలన.

తా:- ఒకేవస్తువునందు సత్వఅసత్వ విరుద్ధధర్మసమావేశము ఏకకాలమున సంభవించదు గాన జైనమతము అసంగతము.

నిరస్తాస్సౌగతాః. జైనా అపి పరమాణుకారణత్వాదికం జగతో వదన్తీత్యనన్తరం జైనపక్షః ప్రతిక్షిప్యతే. తే కిల మన్యన్తే-జీవాజీవాత్మకం జగదేతన్నిరీశ్వరమ్. తచ్చ షడ్ద్రవ్యాత్మకమ్. తాని చ ద్రవ్యాణి జీవధర్మాధర్మపుద్గలకాలాకాశాఖ్యాని. తత్ర జీవాః బద్ధా యోగసిద్ధా ముక్తాశ్చేతి త్రివిధాః. ధర్మో నామ గతిమతాం గతిహేతుభూతో ద్రవ్యవిశేషో జగద్వ్యాపీ. అధర్మశ్చ స్థితిహేతుభూతో వ్యాపీ. పుద్గలో నామ వర్ణగన్ధరసస్పర్శవద్ద్రవ్యమ్. తచ్చ ద్వివిధమ్-పరమాణురూపం, తత్సఙ్ఘాతరూపం చ పవనజ్వలనసలిలధరణీతనుభువనాదికమ్. కాలస్తు అభూదస్తిభవిష్యతీతి వ్యవహారహేతురణురూపో ద్రవ్యవిశేషః. ఆకాశో ऽప్యేకోऽనన్తప్రదేశశ్చ. తేషు చాణువ్యతిరిక్తద్రవ్యాణి పంచాస్తికాయా ఇతి చ సంగృహ్యన్తే-జీవాస్తికాయో ధర్మాస్తికాయోऽధర్మాస్తికాయః. పుద్గలాస్తికాయః ఆకాశాస్తికాయః-ఇతి. అనేకదేశవర్తిని ద్రవ్యేऽస్తి కాయశబ్దః ప్రయుజ్యతే.

పూర్వాధికరణ సంబంధము- ఇంతకుపూర్వము బౌద్ధమతము నిరసింపబడినది. జైనులుగూడ జగత్తు పరమాణువులచేకలుగుచున్నదని చెప్పుదురుగాన వారిమతము ఈయధికరణమున నిరసింపబడుచున్నది.

జైనమతోపన్యాసము-(జైనుడు)- జీవాజీవాత్మకమగు ఈ జగత్తు ఈశ్వరశూన్యము. దీనిలోఆరు ద్రవ్యములు గలవు. అవి జవుడు, ధర్మాధర్మములు, పుద్గలము, కాలము, ఆకాశము.వీనిలోజీవులుబద్ధులనియు, యోగసిద్ధులనియు, ముక్తులనియు మూడు తెగలు. కదిలెడిపదార్థములకదలికకు హేతువై జగద్వ్యాపియైన ద్రవ్యవిశేషము ధర్మమనబడును. అట్టి పదార్థములస్థితికి అనగా చలనరాహిత్యమునకు హేతువై వ్యాపించియుండునది అధర్మము అనబడును. వర్ణగంధ రస స్పర్శవంతమగు ద్రవ్యము పుద్గలమనబడును. పుద్గలము పరమాణురూపముమని, పరమాణుసంఘాతరూపమనియు రెండువిధములు. అది వాయువు అగ్ని జలము భూమి శరీరము లోకములు మొదలైనవి. భూతభవిష్యద్వర్తమానరూపమగు వ్యవహారమునకుహేతువై అణురూపమగు ద్రవ్యవిశేషమునకు కాలమనిపేరు. ఒకే వస్తువై అనంతమైనది ఆకాశము. వీనిలో అణువులుకాని ద్రవ్యములన్నియు జీవాస్తికాయమనియు, ధర్మాస్తికాయమనియు అధర్మాస్తికాయమనియు, పుద్గలాస్తికాయమనియు, ఆకాశాస్తికాయమనియు నిట్లు ఐదు అస్తికాయములుగ సంగ్రహింపబడినవి. అస్తికాయమనగా అనేకప్రదేశములందుండు పదార్థమని యెరుగునది.

జీవానాం మోక్షోపయోగినమపరమపి సంగ్రహం కుర్వన్తి-జీవాజీవాస్రవబన్ధనిర్జరసంవరమోక్షా ఇతి. మోక్షసంగ్రహేణ మోక్షోపాయశ్చ గృహీతః. స చ సమ్యజ్జ్ఞానదర్శనచారిత్రరూపః. తత్ర జీవస్తు-జ్ఞానదర్శనసుఖవీర్యగుణః. అజీవశ్చ- జీవభోగ్య వస్తుజాతమ్. ఆస్రవః-తద్భోగోపకరణభూతమిన్ద్రియాదికమ్. బన్ధశ్చాష్టవిధః ఘాతికర్మచతుష్టయమఘాతికర్మచతుష్టయం చేతి. తత్రాద్యం జీవగుణానాం స్వాభావికానాం జ్ఞానదర్శనవీర్యసుఖానాం ప్రతిఘాతకరమ్. అపరం శరీరసంస్థానతదభిమాన తత్స్థితితత్ప్రయుక్తసుఖదుఃఖోపేక్షా హేతుభూతమ్. నిర్జరమ్- మోక్షసాధనమర్హదుపదేశావగతం తపః. సంవరో నామేన్ద్రియ నిరోధః సమాధిరూపః. మోక్షస్తు నివృత్తరాగాది క్లేశస్య స్వాభావికాత్మస్వరూపావిర్భావః. పృథివ్యాదిహేతుభూతశ్చాణవో వైశేషికాదీనామివ న చతుర్విధాః, అపిత్వేకస్వభావాః. పృథివ్యాదిభేదస్తు పరిణామకృతః.

జీవమనియు, అజీవమనియు, ఆస్రవమనియు, బంధమనియు, నిర్జరమనియు, సంవరమనియు, మోక్షమనియు మరొకసంగ్రహముగూడ ఈ మతమునగలదు. ఇది మోక్షోపయోగి. ఈ సంగ్రహమున మోక్షమును సహితము సంగ్రహించియుండుటచే మోక్షోపాయము సహితము ఇచ్చట సంగ్రహింపబడినది. మోక్షోపాయము మంచిజ్ఞానదర్శనము సదాచారము ఈ మొదలగునది. జ్ఞానదర్శనసుఖవీర్యగుణములు గలవాడు జీవుడు. అట్టి జీవునికి భోగ్యభూతమగు పదార్థజాతమంతయు అజీవము. అట్టి జీవుని భోగమునకు ఉపకరణభూతములగు ఇంద్రియాదులు ఆస్రవమనబడును. ఘాతికర్మచతుష్టయమనియు, అఘాతికర్మ చతుష్టయమనియు, బంధము అష్టవిధము. ఘాతికర్మచతుష్టయమనబడు బంధము జీవునియొక్క స్వాభావికగుణములగు జ్ఞాన దర్శన సుఖ వీర్యములకు ప్రతిఘాతమొనర్చునట్టిది.అఘాతికర్మచతుష్టయమన్ననో శరీరసంస్థానము, శరీరాభిమానము,

శరీరస్థితి. శరీరప్రయుక్తములగు సుఖదు:ఖములను వీనియెడల ఉపేక్షను కలుగజేయునది. మోక్షసాధనముగా జినునిచే ఉపదేశింపబడిన తపస్సు అజర మనబడుచున్నది. సమాధిరూపమగు ఇంద్రియ నిరోధము సంవర మనబడుచున్నది. రాగాదిక్లేశములు నివర్తించినవానికి స్వాభావికమగు ఆత్మస్వరూపమావిర్భూత(ప్రకటిత)మగుట మోక్షమనబడును. పృథివ్యాదులకు కారణములగు అణువులు వైశేషికమతమునందువలెనే నాలుగువిధములుగాక ఈ మతమున నవి ఒక్కటియేవిధముగలవి. వానికి భేదమేదియును లేదు. ఐనను, పృథివ్యాది పదార్థములకుగలభేదము పరిణామమువలన ఏర్పడినది.

సర్వం చ వస్తుజాతం సత్త్వాసత్త్వనిత్యత్వానిత్యత్వభిన్నత్వాభిన్నత్వభిరనైకాన్తికమిచ్ఛంతి, స్యాదస్తి స్యాన్నాస్తి, స్యాదస్తి చ-నాస్తి చ, స్యాదవక్తవ్యమ్-స్యాదస్తి చావ్యక్తవ్యం చ, స్యాన్నాస్తి- చావక్తవ్యం చ, స్యాదస్తి చ-నాస్తి చావ్యక్తం చేతి సర్వత్ర సప్తభఙ్గీనయావతారాత్. సర్వం వస్తుజాతం ద్రవ్యపర్యాయాత్మకమితి ద్రవ్యాత్మనా సత్త్వైకత్వనిత్యత్వాద్యుపపాదయన్తి; పర్యాయాత్మనా చ తద్విపరీతమ్. పర్యాయాశ్చ ద్రవ్యస్యావస్థావిశేషాః. తేషాం చ భావాభావరూపత్వాత్ సత్త్వాసత్త్వాదికం సర్వముపపన్నమితి.

ప్రతిపదార్థము సత్త్వమనియు, అసత్యమనియు, నిత్యమనియు, అనిత్యమనియు, భిన్నమనియు, అభిన్నమనియు నిట్లనేక ప్రకారములుగలదిగనంగీకరింపబడుచున్నది. అదెట్లన్న ఇందు ప్రతిపదార్థము 'స్యాదస్తి' (కల్గియుండ వచ్చును), 'స్యాన్నాస్తి' (లేకుండవచ్చును) 'స్యాదస్తి చ నాస్తి చ' (కల్గియులేకయు ఉండవచ్చును) 'స్యాదవక్తవ్యమ్' (అనరాకుండవచ్చును) 'స్యాదస్తి చావక్తవ్యం చ' (కల్గియు కనరాకయునుండవచ్చును), 'స్యాన్నాస్తి చావక్తవ్యం చ' (లేకయు అనరాకయు ఉండవచ్చును)'స్యాదస్తిచ నాస్తిచావక్తవ్యం చ' కల్గియు లేకయు అనరాకయు నుండ వచ్చును. అని యిట్లు సప్త విధములుగ గన్పడుచున్నది.

ఈ పైనచెప్పినవే పదార్థములకు గల ప్రకారములు. ఈ విభజనము సప్తభంగీనయమని జైనమతగ్రంథములందు వ్యవహరింపబడుచున్నది. ప్రతిపదార్థము ద్రవ్యాత్మకముగగానీ పర్యాయాత్మకముగగానీ ఉండవచ్చునుగాన ద్రవ్యాత్మకముగ నుండునపుడు పదార్థములయందు సత్త్వము, ఏకత్వము, నిత్యత్వము మొగలగునవి యుండుట సంభవము. పర్యాయాత్మకముగ ఉండునపుడవి సత్త్వాది విపరీతములు. పర్యాయములనగా అవస్థావిశేషములు. అవి భావాభావరూపములైనందున సత్త్వాసత్త్వాదులు వానికుండుట ఉపపన్నము.

అత్రాభిధీయతే-[నైకస్మిన్నసంభవాదితి.]నైతదుపపద్యతే. కుతః? ఏకస్మిన్నసంభవాత్- ఏకస్మిన్ వస్తుని అస్తిత్వనాస్తిత్వాదే ర్విరుద్ధస్య ఛాయాతపవద్యుగపదసంభవాత్. ఏతదుక్తం భవతి- ద్రవ్యస్య తద్విశేషణభూతపర్యాయశబ్దాభిధేయావస్థా విశేషస్య చ పృథక్పదార్థత్వాన్నైకస్మిన్విరుద్ధధర్మసమావేశస్సంభవతీతి. తథాహి- ఏకేనాస్తిత్వాదిన్యావస్థావిశేషేణవిశిష్టస్య తదానీమేవ న తద్విపరీతనాస్తిత్వాది విశిష్టత్వం సంభవతి. ఉత్పత్తివినాశాఖ్యపరిణామవిశేషాస్పదత్వం చ ద్రవ్యస్యానిత్యత్వం, తద్విపరీతం చ నిత్యత్వం తస్మిన్ కథం సమవైతి? విరోధి ధర్మాశ్రయత్వం చ భిన్నత్వమ్, తద్విపరీతం చాభిన్నత్వం కథం వా తస్మిన్ సమవైతి? యథా అశ్వత్వమహిషత్వయోర్యుగపదేకస్మిన్న సంభవః. అయమర్థః పూర్వమేవ భేదాభేదవాదినిరసనసమయే 'తత్తు సమన్వయా'దిత్యత్ర ప్రపఞ్చితః. కాలస్య పదార్థవిశేషణత్వైవ ప్రతీతేస్తస్య పృథగస్తిత్వనాస్తిత్వాదయో న వక్తవ్యాః న చ పరిహర్తవ్యాః. కాలోఽస్తి నాస్తీతి వ్యవహారో వ్యవహర్తౄణాం జాత్యాద్యస్తిత్వనాస్తిత్వవ్యవహారతుల్యః. జాత్యాదయో హి ద్రవ్యవిశేషణ తయైవ ప్రతీయన్త ఇతి పూర్వమేవోక్తమ్. కథం పునరేకమేవ బ్రహ్మ సర్వాత్మకమితి శ్రోత్రియైరుచ్యతే? సర్వచేతనాచేతన శరీరత్వాత్ సర్వజ్ఞస్య సర్వశక్తేస్సత్యసఙ్కల్పస్య పురుషోత్తమస్యేత్యుక్తమ్. శరీరశరీరిణోస్తద్ధర్మాణాం చాత్యన్తవైలక్షణ్య ముప్యుక్తమ్. కిం చ, జీవాదీనాం షణ్ణాం ద్రవ్యాణామేకద్రవ్యపర్యాయత్వాభావాత్తేషు ద్రవ్యైకత్వేనపర్యాయాత్మనా చైకత్వానేకత్వా దయో దురుపపాదాః. అథోచ్యేత- షడేతాని ద్రవ్యాణి స్వకీయైః పర్యాయైః స్వేన స్వేన చాత్మనా తథా భవన్తీతి; ఏవమపి సర్వమనైకాన్తిక మిత్యభ్యుపగమవిరోధః; అన్యోన్యతాదాత్మ్యాభావాత్. అతో న యుక్తమిదం జైనమతమ్. ఈశ్వరానధిష్ఠితపరమాణుకారణవాదే పూర్వోక్తదోషాస్తత్రైవావతిష్ఠన్తే. 31.

జైనమతనిరసనము - ఇట్లు చెప్పుట తగదు. ఒకే పదార్థమునందు పరస్పరవిరుద్ధములగు అస్తిత్వనాస్తిత్వాదులు ఏకకాలమున ఉండుట అసంభవము. పరస్పర విరుద్ధములగు వెలుగునీడలు ఏకకాలమున ఒకే ప్రదేశమున నుండుట సంభవమా? దీని ఫలితార్థమేమనగా ద్రవ్యమున్ను పర్యాయములనబడు అవస్థావిశేషములున్ను భిన్నభిన్న పదార్థములుగాన, ఏకకాలమున ఒకే ద్రవ్యము పరస్పర విరుద్ధములగు ధర్మములతో కూడియుండుట అసంభవము. ఏ పదార్థమున్ను ఒకేకాలమున ఉండుటయు లేకుండుటయు ఉండదు. ఉత్పత్తి వినాశములనబడు పరిణామములతో కూడియుండుటకదా అనిత్యత్వము అనబడును. అట్టి పరిణామవిశేషము లేవియును లేనివిగ నుండుట నిత్యత్వమనబడును. ఇట్లుండ నొక్కటియే పదార్థము ఏకకాలమున నిత్యమును అనిత్యమును నెట్లుకాగలదు? రెండుపదార్థములు విరుద్ధములగు ధర్మములతో కూడుకొనినగదా భిన్నత్వమనబడును. అట్టివి కాకపోవుట అభిన్నత్వమనబడును. ఇట్లుండ ఒకేపదార్థము ఏకకాలమున భిన్నాభిన్నములెట్లు కాగలదు? ఒకే జంతువు ఒకే కాలమున అశ్వమున్ను మహిషమున్ను కాగలదా? కానేరదు. ఈ విషయము సమన్వయాధికరణమున భేద అభేదవాది మతనిరసన సందర్భమున విస్తారముగ వివరింపబడినది. కాలము 'ఈ పదార్థము ఈ కాలమునయున్నది ఈకాలమున లేదు', ఇట్లుపదార్థములతో చేర్చబడి వ్యవహరింపబడుచున్నదేగాని అదిప్రత్యేకముగ వ్యవహరింపబడుటలేదు. కావున కాలమునుగూర్చి'ఉన్నది' అనిచెప్పుటగానీ 'లేదు' అని పరిహరించుటగానీ కూడదు. అయినచో లోకమున 'కాలము ఉన్నది కాలము లేదు'అనుట కేవలవ్యవహారమాత్రముగానీ పారమార్థికము గాదు. జాత్యాదులు ద్రవ్యగుణములుగ ప్రతీయమానములగుచున్నను 'జాతి జాతికాదు' అని వ్యవహరించు చుండలేదా? అట్లే 'కాలమున్నది కాలములేదు' అను వ్యవహారమును జాత్యాదులు ద్రవ్యగుణములుగానే ప్రతీయమానము లగుచున్నవను విషయము యింతకుముందే ప్రతిపాదించియుంటిమి.

జైనుడు- ఒకే పదార్థమునందు ఒకేకాలమున విరుద్ధధర్మములుండుట అసంభవమని చెప్పిరి.కానిమ్ము.బ్రహ్మము ఒకటేకదా?అట్టిబ్రహ్మము సర్వాత్మకమని వేదాంతులు చెప్పుచుండిరే? అదెట్లు సంభవము?

భాష్య- సర్వజ్ఞుడును, సర్వశక్తుడును, సత్యసంకల్పుడునగు పురుషోత్తమునికి సకలచేతనాచేతన పదార్థములు శరీరమగుటచే అతడు సర్వాత్మకుడనబడుచున్నాడు.శరీరియగుబ్రహ్మమును వాని ధర్మములును శరీరభూతములగు చేతనాచేతనపదార్థముల కంటెను వాని ధర్మములకన్నమిక్కిలి విలక్షణములని ఇంతకుముందే చెప్పియున్నాము.

మరియు, జైనులచేనంగీకరింపబడిన జీవము, ధర్మము, అధర్మము మొదలగు ఆరు ద్రవ్యములకు ఒకే ద్రవ్యమగుటకాని మరియు పర్యాయమగుటకాని లేనందున ద్రవ్యాత్మకముగగాని పర్యాయాత్మకముగగాని వానికి ఏకత్వానేకత్వాదులు కలవని నిరూపించుట అసంభవము. ఈ అణుపదార్థములును వానివాని అవస్థావిశేషములను బట్టియు వానివాని స్వరూపస్వభావములనుబట్టి ఏకముగను అనేకములుగను ఉండవచ్చునని అందువేమో, అట్లైనచో సర్వమునిలకడలేనిదై మారుచుండునను నీ మతమునకు విరుద్ధమును చెప్పినవాడవగుదువు.ఏలనన, పదార్థములకు అన్యోన్య తాదాత్మ్యము అసంభవము. కావున జైనమతము అయుక్తము. ఈశ్వరాధిష్ఠితములు కానట్టి పరమాణువులు స్వయముగనే జగత్తును సృజించుచున్నవనెడి వైశేషికమతమున నుండు దోషములున్ను నీ మతమున కలవు.

206. ఏవం చాత్మాకార్త్స్న్యమ్ 2-2-32.

టీ:- చ = మరియు, ఏవం = జైనమతప్రకారము, ఆత్మా = ఆత్మకు, కార్త్స్న్యమ్ = అపరిపూర్ణత్వము (ప్రసజ్యేత = ప్రసక్తించును.)

తా:- మరియు నీ జైనమతమున ఆత్మకు అపరిపూర్ణత్వరూపమగు దోషమును ప్రసక్తించును.

ఏవం భవదభ్యుపగమే సతి ఆత్మనశ్చాకార్త్స్న్యం ప్రసజ్యతే. జీవోసఙ్ఖ్యాతప్రదేశో దేహపరిమాణ ఇతి హి భవతాం స్థితిః. తత్ర హస్త్యాదిశరీరేఽవస్థితస్యాత్మనస్తతో న్యూనపరిమాణే పిపీలికాదిశరీరే ప్రవిశతోఽల్పదేశవ్యాపిత్వేనాకార్త్స్న్యం ప్రసజ్యతే- అపరిపూర్ణతా ప్రసజ్యత ఇత్యర్థః. 32.

శ్రీ.భా:- జైనమతమున బోధింపబడిన విధముగ జీవ స్వరూపము నంగీకరించినచో జీవునికి అకార్త్స్న్యరూపమగు దోషము సంప్రాప్తించును. జీవుడు అనేకప్రదేశములనుండువాడనియు దేహానురూపమగు పరిమాణము గలవాడనియును జైనులు తలచుచుండిరి. అట్లగుచో, ఏనుగుశరీర పరిమాణముగల జీవునికి చీమశరీరముగల్గినచో జీవునియొక్క కొంతభాగము ఆ సూక్ష్మశరీరములో దూరకపోవలసివచ్చును. కావున నీ పక్షమున జీవునికి అకార్త్స్న్యదోషము సంప్రాప్తమగును. అకార్త్స్న్యమనగా అసంపూర్ణత్వము.

అథ సఙ్కోచవికాసధర్మతయా ఆత్మనః పర్యాయశబ్దాభిధేయావస్థాన్తరాపత్త్యా విరోధః పరిహ్రియత ఇత్యుచ్యేత; తత్రాహ -

అవ:-జీవుడు పర్యాయములనబడు అవస్థలనుపొందువాడు. అట్టి అవస్థ లొకప్పుడు సంకోచవికాసములను పొందు స్వభావము గలవి. జీవునికి ఏనుగు శరీరము గల్గునపుడు వికాసమును చీమశరీరము గల్గునపుడు సంకోచమును బొందుటచే వెన్కజెప్పిన అకార్త్స్న్యదోషమురాదని శంకింపగా, దానికి సమాధానము చెప్పుచున్నారు.

207. న చ పర్యాయాదప్యవిరోధో వికారాదిభ్యః. 2-2-33.

టీ:-పర్యాయాత్ = జీవావయవములు సంకోచవికాసములను పొందునవి యగుటచే, అవిరోధః = విరోధములేదు, అపి = ఐనను, న = విరోధపరిహారము కానేరదు. ఏలననగా, వికారాదిభ్యః = అందుమూలమున జీవునికి వికారాది దోషములు ప్రసక్తించుటవలన.

తా:- జీవునియొక్క అవయవములు సంకోచ వికాసములను పొందునవగుటచే పైనచెప్పిన విరోధము లేదన్నచో అట్లనరాదు. ఏలననగా, జీవునకు వికారాది దోషములు వచ్చును. కావున విరోధము అనివార్యము.

న చ సఙ్కోచవికాసరూపావస్థాన్తరాపత్త్యా విరోధః పరిహర్తుం శక్యతే, వికారతత్ప్రయుక్తానిత్యత్వాదిదోషప్రసక్తేర్ఘటాది తుల్యత్వప్రసఙ్గాత్. 33.

శ్రీ.భా:- జీవుడు సంకోచవికాసరూపమగు అవస్థాంతరమును పొందుటను బట్టి పైనచెప్పినవిరోధము పరిహరింప బడుననన్నచో జీవుడు వికారములును వానినిబట్టియుండు అనిత్యత్వాదులును కలవాడనెడి దోషమేర్పడును. అందుచే జీవుడు ఘటాదిపదార్థములవంటి వాడని ఏర్పడును.

208. అంత్యావస్థితేశ్చోభయనిత్యత్వాదవిశేషః 2-2-34.

టీ:- అంత్యావస్థితేః = మోక్షావస్థాభావియగు జీవపరిమాణము నిలిచియుండుటవలనను, ఉభయనిత్యత్వాచ్చ = అట్టి జీవుడును వాని పరిమాణమును నిత్యములగుటవలనను, అవిశేషః = జీవపరిమాణమున తారతమ్యము లేదు.

తా:- మోక్షావస్థాభావియగు అంత్యజీవపరిమాణము మారిపోక నిలిచియుండుటచేతను, అట్టి జీవుడును వాని పరిమాణమును నిత్యములగుటచేతనున్ను జీవునకు శరీరానుసారముగ స్థూలసూక్ష్మపరిమాణములుండజాలవు. కావునను జైనమతము అసంగతము.

జీవస్య యదన్త్యం పరిమాణం మోక్షావస్థాగతమ్, తస్య పశ్చాద్దేహాన్తరపరిగ్రహాభావాదవస్థితత్వాదాత్మనశ్చ మోక్షావస్థస్య తత్పరిమాణస్య చోభయోః నిత్యత్వాత్తదేవాత్మనః స్వాభావికం పరిమాణమితి పూర్వమపి తస్మాదవిశేషః స్యాత్. అతో దేహపరిమాణత్వమాత్మనో న స్యాదిత్యసఙ్గతమేవేదమార్హతమతమ్. 34. (ఇతి ఏకస్మిన్నసంభవాధికరణమ్, 6.)

శ్రీ.భా:- మోక్షావస్థను పొందిన జీవుడు మరల దేహమును పొందడుగాన, అతనికట్టి మోక్షఅవస్థయందలి పరిమాణము మార్పును పొందక నిలిచియుండునది. ఇట్లు మోక్షావస్థనుపొందినజీవుడును అట్టి అవస్థయందతనికి

గల పరిమాణమున్ను ఈ రెండును నిత్యములు. కావున అట్టి పరిమాణమే అతనికి స్వాభావికము. కావున అట్టి మోక్షావస్థకలుగుటకు పూర్వమున్ను జీవునికిగల పరిమాణము అట్టిదిగనే ఉండవలెను. ఈ హేతువులచే జైనులు చెప్పు రీతిని జీవుడు శరీరానురూపమగు పరిమాణముగలవాడుగ నుండజాలడు. కావున జైనమతమెంతమాత్రము యుక్తముగాదు. (ఏకస్మిన్నసంభవాధికరణము ముగిసెను -6.)

52. పశుపత్యధికరణమ్ 2-2-7

209. పత్యురసామఞ్జస్యాత్ 2-2-35.

టీ:- అసామంజస్యాత్ = సామరస్యము లేకపోవుటవలన, పత్యుః = పశుపతిమతము ఆదరణీయము కాదు.

తా:-సామరస్యము లేకపోవుటచే పశుపతిమతము ఆదరణీయముగాదు.

మూలమ్:-కపిలక ణాదసుగతార్హతమతానామసామఞ్జస్యాద్వేదబాహ్యత్వాచ్చ నిఃశ్రేయసార్థిభిరనాదరణీయత్వముక్తమ్. ఇదానీం పశుపతిమతస్య వేదవిరోధాదసామఞ్జస్యాచ్చ అనాదరణీయతోచ్యతే. తన్మతానుసారిణశ్చతుర్విధాః కాపాలాః, కాలాముఖాః, పాశుపతాః, శైవాశ్చేతి. సర్వే చైతే వేదవిరుద్ధాం తత్త్వప్రక్రియామైహికాముష్మికనిఃశ్రేయససాధనకల్పనాశ్చ కల్పయన్తి. నిమిత్తోపాదానయోర్భేదం నిమిత్తకారణం చ పశుపతిమాచక్షతే; తథా నిఃశ్రేయససాధనమపి ముద్రికాషట్కధారణాదికమ్. యథాహుః కాపాలాః- 'ముద్రికాషట్కతత్త్వజ్ఞః పరముద్రావిశారదః। భగాసనస్థమాత్మానం ధ్యాత్వా నిర్వాణమృచ్ఛతి।। కణ్ఠికా రుచకం చైవ కుణ్డలం చ శిఖామణిః। భస్మ యజ్ఞోపవీతం చ ముద్రాషట్కం ప్రచక్షతే।। ఆభిర్ముద్రితదేహస్తు న భూయ ఇహ జాయత' ఇత్యాదికమ్. తథా కాలాముఖా అపి కపాలపాత్రభోజనశవభస్మస్నానతత్ప్రాశనలగుడధారణసురాకుమ్భస్థాపనతదాధార దేవపూజాదికమైహికమాముష్మికసకల ఫలసాధనమభిదధతి 'రుద్రాక్షకఙ్కణం హస్తే జటా చైకా చ మస్తకే। కపాలం భస్మనా స్నానమి'త్యాది చ ప్రసిద్ధం శైవాగమేషు। తథా కేనచిత్ క్రియావిశేషేణ విజాతీయానామపి బ్రాహ్మణ్యప్రాప్తిముత్తమాశ్రమప్రాప్తిం చాహుః- 'దీక్షాప్రవేశమాత్రేణ బ్రాహ్మణో భవతి క్షణాత్। కాపాలం వ్రతమాస్థాయ యతిర్భవతి మానవః।।' ఇతి.

పూర్వాధికరణ సంబంధము- ఇంతకు ముందు సాంఖ్య వైశేషిక జైన బౌద్ధ మతములు వేదబాహ్యములగుటచే ముముక్షువుల కవి అనాదరణీయములని చెప్పబడినవి. అట్లే వేదవిరుద్ధము గనుకను, అయుక్తమగుటచేతను పశుపతి మతము సైతము అనాదరణీయమని ఈ అధికరణమున చెప్పుచున్నారు.

పశుపతిమతోపన్యాసము- ఈ పశుపతి మతావలంబులు కాపాలులనియు, కాళాముఖులనియు, పాశుపతులనియు, శైవులనియు నాల్గుతెగలవారు. వీరందరును వేదవిరుద్ధమగుతత్త్వవిధమును ఐహికాముష్మిక నిశ్శ్రేయస సాధకములగు కల్పనలనునున్ను కల్పించుచున్నారు. వీరు నిమిత్త ఉపాదాన కారణములకు భేదము నంగీకరించుచు పశుపతిని జగత్తునకు నిమిత్తకారణముగ మాత్రమే అంగీకరించి ముద్రికాషట్కధారణము మొదలగునవి ముక్తిసాధనమని బోధింతురు. కాపాలులు ముద్రికాషట్కము నిట్లు తెల్పుచున్నారు. 'ముద్రికాషట్కతత్త్వజ్ఞః, పరముద్రా విశారదః। భగాసనస్థమాత్మానం, ధ్యాత్వా నిర్వాణమృచ్ఛతి।।' ముద్రికాషట్కముయొక్క తత్త్వమును బాగుగ నెరిగి పరముద్రను తెల్సికొన్నమానవుడు భగాసనమున ఆత్మను ధ్యానంచి మోక్షమును పొందుచున్నారు. 'కంఠికా రుచకం చైవ, కుండలం చ శిఖామణిః। భస్మయజ్ఞోపవీతం చ, ముద్రాషట్కం ప్రచక్షతే?।।' కంఠిక, రుచకము, కుండలము, శిఖామణియు, భస్మము, యజ్ఞోపవీతము, ఈయారును ముద్రికాషట్కమన బడుచున్నవి. ఆభిర్ముద్రిత దేహస్తు, న భూయ ఇహ జాయతే। ఇట్టి ముద్రికాషట్కముచే ముద్రింపబడిన శరీరముగల మానవుడు మరల నీ లోకమున జన్మింపడు.

వీరిలో కాళాముఖులు కపాలమునుభోజనపాత్రగా ఉపయోగించుటయు శవభస్మము దేహమునందంతట పూసుకొనుటయు, దానిని భక్షించుటయు, చేతిలోనొక దుడ్డుకఱ్రనుంచు కొనుటయు, సురాకుంభస్థాపనమును, అట్టి సురాకుంభమున ఇష్టదేవతను అర్చించుటయు నివి ఐహికాముష్మిక ఫల సాధనములని చెప్పుచున్నారు.

'రుద్రాక్షకంకణం హస్తే జటాం చైకాం చ మస్తకే। కపాలం భస్మనా స్నానం' హస్తమున రుద్రాక్షకంకణమును, శిరస్సున జటయు, కపాలము, భస్మస్నానము ఈ మొదలైనవి శైవాగమమున ప్రసిద్ధములు. అట్లే ఏదైనా ఒక కార్యవిశేషము నొనర్చుటచే ఇతరజాతులవారికిని బ్రాహ్మణ్యప్రాప్తియును, ఉత్తమాశ్రమప్రాప్తియును గల్గునని వీరు చెప్పుచున్నారు. ఎట్లన, 'దీక్షాప్రవేశమాత్రేణ బ్రాహ్మణో భవతి క్షణాత్। కాపాలం వ్రతమాస్థాయ యతిర్భవతి మానవః॥' ఎవ్వడైనను దీక్షాగ్రహణమాత్రమున బ్రాహ్మణుడు గావచ్చును. కాపాలవ్రతమును అవలంబించిన మాత్రమున యతిగావచ్చును.

తత్రేదముచ్యతే- పత్యురసామఞ్జస్యాదితి. నైకస్మిన్నసంభవాదిత్యతో నేత్యనువర్తతే. పత్యుః-పశుపతేఃమతం నాదరణీయమ్. కుతః? అసామఞ్జస్యాత్. అసామఞ్జస్యం చాన్యోన్యవ్యాఘాతాత్, వేదవిరోధాచ్చ. ముద్రికాషట్కధారణభగాసనస్థాత్మధ్యాన సురాకుమ్భస్థాపనతత్స్థదేవతార్చనగూఢాచారశ్మశానభస్మస్నానప్రణవపూర్వాభిధ్యాన అన్యోన్యవిరుద్ధాని. వేదవిరుద్ధంచేదం తత్త్వపరికల్పనముపాసనమాచారశ్చ. వేదాః ఖలు పరంబ్రహ్మ నారాయణమేవ జగన్నిమిత్తముపాదానంచ వదంతి 'నారాయణపరం బ్రహ్మ తత్త్వం నారాయణఃపరః। నారాయణపరో జ్యోతిరాత్మా నారాయణః పరః', 'తదైక్షత బహుస్యాం ప్రజాయేయేతి', 'సోఽకామయత బహుస్యాం ప్రజాయేయేతి', 'తదాత్మానం స్వయమకురుత' ఇత్యాదయః। పరబ్రహ్మభూత పరమపురుషవేదనమేవ చ మోక్షసాధనముపాసనం వదన్తి. 'వేదాహ మేతం పురుషం మహాన్తమ్, ఆదిత్యవర్ణం తమసస్తు పారే ... తమేవం విద్వానమృత ఇహ భవతి, నాన్యః పన్థా అయనాయ విద్యత' ఇత్యాదినైకతాంగతాసర్వే వేదాన్తాః. తదితికర్తవ్యతాభూతం కర్మ చ వేదవిహితవర్ణాశ్రమసమ్బన్ధియజ్ఞాదికమేవ వదన్తి, 'తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసాఽనాశకేన', 'ఏతమేవ ప్రవ్రాజినో లోకమిచ్ఛన్తః ప్రవ్రజన్తీ'త్యాదయః. కేవలపరతత్త్వప్రతిపాదనపరనారాయణానువాక సిద్ధతత్త్వపరాః కేషుచిదుపాసనావిధిపరేషు వాక్యేషు శ్రుతాః ప్రజాపతిశివేన్ద్రాకాశప్రాణాదిశబ్దా ఇతి 'శాస్త్రదృష్ట్యా తూపదేశో వామదేవవత్' ఇత్యత్ర ప్రతిపాదితమ్. తథా 'ఏకో హ వై నారాయణ ఆసీన్న బ్రహ్మ నేశాన' ఇత్యారభ్య 'స ఏకాకీ న రమేతే'తి సృష్టివాక్యోదితం స్రష్టారం నారాయణమేవ సమానప్రకరణస్థాః 'సదేవ సోమ్యేదమగ్ర' ఇత్యాదిషు సాధారణాస్సద్బ్రహ్మాత్మాదిశబ్దాః ప్రతిపాదయన్తి ఇతి 'జన్మాద్యస్య యత' ఇత్యత్ర ప్రతిపాదితమ్. అతో వేదవిరుద్ధతత్త్వోపాసనానుష్ఠానాభిధానాత్ పశుపతిమత మనాదరణీయమేవ. 35.

పశుపతిమతనిరసనము - ఈపైన వివరింపబడిన పశుపతిమతము పరస్పరము విరుద్ధమౌటచే, వేదవిరుద్ధమైనందునను ఆదరింపతగినదికాదు. ఎట్లన ముద్రికాషట్కధారణము, భగాసనమున ఆత్మను ధ్యానించుట, సురాకుంభమును స్థాపించుట, అట్టికుంభమున దేవతార్చనము గావించుట. గూఢాచారము, శ్మశానభస్మస్నానమొనర్చుట, ప్రణవపూర్వకధ్యానము, ఈమొదలగునవి పరస్పరవిరుద్ధములు. వీరి తత్త్వకల్పనము, ఉపాసనము, ఆచారమును వేదవిరుద్ధములు. ఏలనన, వేదములు పరబ్రహ్మయగు శ్రీమన్నారాయణునే జగత్తునకు నిమిత్తోపాదానములుగా తెల్పుచున్నవి. ఎట్లన, 'నారాయణపరంబ్రహ్మ తత్త్వం నారాయణః పరః। నారాయణపరో జ్యోతిరాత్మా నారాయణః పరః' అనియు, 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి' అనియు, 'తదాత్మానం స్వయమకురుత' అనియు, ఈ మొదలగు శ్రుతివాక్యములు పరబ్రహ్మయగు నారాయణుడు జగత్తునకు ఉపాదానకారణము నిమిత్తకారణముననియు, 'వేదాహమేతం పురుషం మహాన్తం ఆదిత్యవర్ణం తమసస్తు పారే' అనియు 'తమేవం విద్వానమృత ఇహ భవతి నాన్యః పన్థా అయనాయ విద్యతే' అనియు, ఈ మొదలగు శ్రుతివాక్యములతో ఒకే అర్థమును తెల్పెడి ఉపనిషత్తులన్నియు పరబ్రహ్మమగు పరమపురుషునిగూర్చిన వేదనమే (జ్ఞానమే) మోక్షసాధనమగు ఉపాసనమనియు 'తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషంతి యజ్ఞేన దానేన తపసా అనాశకేన' అనియు, 'ఏతమేవ లోకమిచ్ఛంతః ప్రవ్రాజినః ప్రవ్రజంతి' అనియు ఈ మొదలగు శ్రుతివాక్యములు శాస్త్రవిహితములగు, వర్ణాశ్రమధర్మములే అట్టి ఉపాసనమునకు సహాయకములని తెల్పుచున్నవి. ఉపాసనను విధించువాక్యములయందు వినబడు ప్రజాపతి, శివ, ఇంద్ర, ఆకాశ, ప్రాణాదిశబ్దములు కేవలము

పరతత్త్వమును ప్రతిపాదించునట్టి నారాయణానువాకవాక్యమునందు ఉపదేశింపబడిన తత్త్వమును తెలియజేయు నవని 'శాస్త్రదృష్ట్యా తు ఉపదేశో వామదేవవత్' అను సూత్రమున తెల్పియున్నాము. మరియు, 'ఏకో హ వై నారాయణ ఆసీత్ న బ్రహ్మా నేశానః' అను వాక్యము మొదలు 'స ఏకాకీ న రమేత' అనువరకును సృష్టిప్రకరణము నందు సృష్టికర్తగాచెప్పబడిన నారాయణుడే ప్రకృతమున 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' ఇత్యాది వాక్యములందు 'సత్' 'బ్రహ్మ' ఇత్యాదిశబ్దములచే తెల్పబడుచుండెననియు 'జన్మాద్యస్య యతః' (బ్ర.సూ.1-1-2) అనుచోట తెల్పియున్నాము. ఈ పైనచెప్పిన హేతువులనుబట్టి పాశుపతమతము వేదవిరుద్ధమగు తత్త్వమును, ఉపాసనమును, అనుష్ఠానమును బోధించుటచే ఆదరణీయము గాదు.

210. అధిష్ఠానానుపపత్తేశ్చ 2-2-36.

టీ:- అధిష్ఠానానుపపత్తేశ్చ = ప్రధానాదుల నధిష్ఠించుట అనుపపన్నమగుటచేతను ఈశ్వరుడు నిమిత్తకారణముమాత్రమే కాగలడు.

తా:-ఈశ్వరుడు ప్రధానాదుల నధిష్ఠించి జగత్సృష్టినొనర్చుట అసంభవముగాన అతడు నిమిత్తకారణముమాత్రమే కాగలడు.

వేదబాహ్యానామనుమానాద్ధి కేవలనిమిత్తేశ్వరకల్పనా. తథా సతి దృష్టానుసారేణ కులాలాదివదధిష్ఠానం కర్తవ్యమ్. న చ కులాలాదేర్మృదాద్యధిష్ఠానవత్ పశుపతేర్నిమిత్తభూతస్య ప్రధానాధిష్ఠానముపపద్యతే, అశరీరత్వాత్. సశరీరాణామేవ హి కులాలాదీనామధిష్ఠానశక్తిర్దృష్టా. న చేశ్వరస్య సశరీరత్వమభ్యుపగన్తవ్యమ్; తచ్ఛరీరస్య సావయవస్య నిత్యత్వేऽనిత్యత్వే చ 'శాస్త్రయోనిత్వా'దిత్యత్ర దోషస్యోక్తత్వాత్. 36.

శ్రీ.భా:- కార్యభూతమగు ఘటమునుచూచి దీనికి కారకుడొకడున్నాడని ఊహించుచున్నట్లు, వేదబాహ్యులందరును కారణభూతమగు జగత్తునుజూచి దీనికి కారణుడగు నీశ్వరుడొకడున్నాడని ఊహించుచున్నారు. ఇట్లు అనుమానమునుబట్టి ఈశ్వరుడు నిమిత్తకారణమని చెప్పెడి వీరు కులాలుడు ఘటమును చేయుటకై మృత్తిక నధిష్ఠానముగ చేసుకొనునట్లు ఈశ్వరుడగు పశుపతియును ప్రకృతిని అధిష్ఠానముగ చేసుకొని అనగా దానినాశ్రయించి యుండియే జగద్రూపమగు కార్యమును ఒనర్చుచున్నాడని చెప్పవలెను. ఇది అసంభవము. ఏలనన, ఈశ్వరుడు శరీరరహితుడు. శరీరయుక్తులగుటచే కులాలకాదులు మృదాదుల నధిష్ఠింప సమర్థులగు చున్నారు. ఈశ్వరుడును శరీరయుక్తుడని చెప్పజాలము. ఏలనన, అవయవయుక్తమగు ఆ శరీరము నిత్యమగుచోను, అనిత్యమగుచోను దోషమేర్పడునని 'శాస్త్రయోనిత్వాత్'(బ్ర.సూ.1-1-3)అనుచోట తెల్పియున్నాము.

211. కరణవచ్చేన్న భోగాదిభ్యః 2-2-37.

టీ:- కరణవత్ = జీవునికి శరీరేంద్రియాదులు అధిష్ఠానమైనట్లు, చేత్ = ప్రకృతి ఈశ్వరునకు అధిష్ఠానము కావచ్చునన్నచో, న = అదిసరికాదు. ఏలనన, భోగాదిభ్యః = అదికర్మఫలభోగాదులను బట్టి ఉండుటవలన.

తా:- శరీరేంద్రియాదులు జీవునికధిష్ఠానమైనట్లు ప్రధానాదులు ఈశ్వరునకు అధిష్ఠానము కావచ్చునన్నచో అది సరిగాదు, అట్లగుట కర్మానుభవమునుబట్టి వచ్చినది.

యథా భోక్తుర్జీవస్య కరణకలేబరాద్యధిష్ఠానమశరీరస్యైవ దృశ్యతే, తద్వన్మహేశ్వరస్యాప్యశరీరస్య చ ప్రధానాధిష్ఠాన ముపపద్యత ఇతి చేత్; న;[భోగాదిభ్యః] పుణ్యపాపరూపకర్మఫలభోగార్థం పుణ్యపాపరూపాదృష్టకారితం హి తదధిష్ఠానమ్. తద్వత్ పశుపతేరపి పుణ్యపాపరూపాదృష్టవత్తయా తత్ఫలభోగాదిసర్వం ప్రసజ్యేత. అతో నాధిష్ఠానసంభవః. 37.

శ్రీ.భా:- భోక్తయగు జీవుడు శరీర రహితుడైనను, కరణకళేబరాదుల నధిష్ఠించి యున్నట్లు మహేశ్వరుడును శరీరరహితుడైనను ప్రధానమునధిష్ఠించియుండుటసంభవమని వాదించుటకుగూడ అవకాశములేదు. ఏలనన,జీవుని పుణ్యపాపరూపకర్మఫలముల ననుభవింపజేయుటకై పుణ్యపాపరూప అదృష్టముచే అతనికి శరీరము నిర్మింపబడు

చున్నది. ఈశ్వరుడు శరీరముగలవాడగుచో అందులకై అతడును పుణ్యపాపరూపమగు అదృష్టము గలవాడు కావలసివచ్చును. మరియు పుణ్యపాపకర్మ ఫలభోగముగూడ అతనికి కలదని చెప్పవలసివచ్చును. ఈహేతువుచే నీశ్వరుడు ప్రధానమును అధిష్ఠించుట యెంతమాత్రము సంభవముగాదు.

212. అన్తవత్త్వమసర్వజ్ఞతా వా 2-2-38.

టీ:- అంతవత్త్వం = నాశవత్త్వముగాని, అసర్వజ్ఞతా వా = అసర్వజ్ఞత్వము గాని ఈశ్వరునికి ప్రసక్తించును.

తా:- అట్లగుచో ఈశ్వరుడు నాశవంతుడనిగాని సర్వజ్ఞుడుగాడని గాని ఏర్పడును.

వాశబ్దశ్చార్థే. పశుపతేః పుణ్యపాపరూపాదృష్టవత్త్వే జీవవదన్తవత్త్వం - సృష్టిసంహారాద్యాస్పదత్వమసర్వజ్ఞతా చ స్యాదిత్యనాదరణీయమేవేదం మతమ్. 'విరోధేత్వనపేక్షం స్యాది'త్యాదినా వేదవిరుద్ధస్యానాదరణీయత్వే సిద్ధేఽపి పశుపతిమతస్య వేదవిరుద్ధతాఖ్యాపనార్థం 'పత్యురసామఞ్జస్యాది'తి పునరారమ్భః. యద్యపి పాశుపతశైవయోర్వేదావిరోధిన ఇవ కేచన ధర్మాః ప్రతీయన్తే, తథాఽపి వేదవిరుద్ధనిమిత్తోపాదానభేదకల్పనాపరావరతత్త్వవ్యత్యయకల్పనా మూలత్వాత్ సర్వమసమఞ్జసమేవేత్య సామఞ్జస్యాదిత్యుక్తమ్. 38. (ఇతి పశుపత్యధికరణమ్, 7.)

శ్రీభా - పైన తెల్పినట్లు జీవునివలె ఈశ్వరుడును పుణ్యపాపరూపమగు అదృష్టము కలవాడని అంగీకరించినచో జీవునివలెనతడును అంతముకలవాడనియు సృష్టిసంహారకాదులకాస్పదుడనియు అసర్వజ్ఞుడనియు అంగీకరింపవలసివచ్చును. కావున పశుపతిమతము ఎంతమాత్రము ఆదరణీయముగాదు. 'విరోధే త్వనపేక్షం స్యాత్' ఇత్యాది పూర్వమీమాంసాసూత్రములచే వేదవిరుద్ధమైనది అనాదరణీయమని తెల్పియున్నను పశుపతిమతము వేదవిరుద్ధమైనదని తెల్పుటకై 'పత్యురసామంజస్యాత్' ఇత్యాది సూత్రములచే వేదవిరుద్ధమలగు మతములను గూర్చిన ఖండనమును మరల ఆరంభించియుండిరి. వేదవిరుద్ధముగాని మతములందలి కొన్ని అంశములు శైవపాశుపత మతములందు ఉండినను ఈ మతస్థులు వేదవిరుద్ధముగ నిమిత్తఉపాదానకారణములకు భేదము కలదని అంగీకరించుచున్నారు. అది పరాపరతత్త్వములను గూర్చిన విపర్యయజ్ఞానమువలన కల్గినది. కావున వీరి మతము అయుక్తము. (పశుపత్త్యధికరణము ముగిసెను. 7)

53. ఉత్పత్త్యసంభవాధికరణమ్ 2-2-8

213. ఉత్పత్త్యసంభవాత్ 2-2-39.

టీ:- ఉత్పత్త్యసంభవాత్ = జీవునికి ఉత్పత్తి సంభవముకానందున భాగవత(పాంచరాత్ర) మతమయుక్తము.

తా:- వాసుదేవుడను పరమాత్మనుండి సంకర్షణుడను జీవుడు ఉత్పన్నమగుట సంభవముగాదు. కావున భాగవతమతము అయుక్తము.

కపిలాదితన్త్రసామాన్యాద్భగవదభిహితపరమనిఃశ్రేయససాధనావబోధిని పఞ్చరాత్రతన్త్రేఽప్యప్రామాణ్యమాశఙ్క్య నిరాక్రియతే. తత్రైవమాశఙ్కతే-'పరమకారణాత్పరబ్రహ్మభూతాద్వాసుదేవాత్సఙ్కర్షణో నామ జీవో జాయతే, సఙ్కర్షణాత్ప్రద్యుమ్నసంజ్ఞంమనో జాయతే, తస్మాదనిరుద్ధసంజ్ఞో హఙ్కారో జాయత' ఇతి హి భాగవతప్రక్రియా. అత్ర జీవస్యోత్పత్తిః శ్రుతివిరుద్ధా ప్రతీయతే. శ్రుతయో హి జీవస్యానాదిత్వం వదన్తి 'న జాయతే మ్రియతే వా విపశ్చి'దిత్యాద్యాః. 39.

ఆక్షేపము:- భగవంతునిచే మోక్షసాధనప్రతిపాదకముగ ఉపదేశింపబడిన పాంచరాత్రతంత్రమున్ను సాంఖ్యవైశేషికాది తంత్రములవలే అప్రామాణ్యమని ఆక్షేపించి, అట్టి ఆక్షేపమును ఈ అధికరణమున నిరాకరించుచున్నారు.

భాగవతమతోపన్యాసము:- పరమకారణుడును, పరబ్రహ్మభూతుడునగు వాసుదేవునుండి సంకర్షణుడను జీవుడు పుట్టుచున్నాడనియు, ఆసంకర్షణుడను జీవునినుండి ప్రద్యుమ్నమను మనస్సు పుట్టుచున్నదనియు, ప్రద్యుమ్న మనెడి మనస్సునుండి అనిరుద్ధమను అహంకారము పుట్టుచున్నదనియు ఇట్లు భాగవతులు తమ మతమును

బోధించుచున్నారు. 'న జాయతే మ్రియతే వా విపశ్చిత్' ఇత్యాదిశ్రుతివాక్యములు జీవునికి జన్మమరణములు లేవని చెప్పుచు జీవుడు అనాదియని తెల్పుటచే జీవునికి ఉత్పత్తికలదనుట శ్రుతివిరుద్ధము.

214. న చ కర్తుః కరణమ్ 2-2-40.

టీ:- కర్తుః = కర్తయగు సంకర్షణునినుండి, కరణం = ప్రద్యుమ్నమనబడునదియు, కరణమునగు మనస్సు, న = కలుగజాలదు.

తా:-సంకర్షణుడను పేరుగల కర్తయగుజీవునినుండి ప్రద్యుమ్న సంజ్ఞకమును కరణమునగు మనస్సు పుట్టజాలదు.

సఙ్కర్షణాత్ప్రద్యుమ్నసంజ్ఞం మనో జాయత ఇతి కర్తుః-జీవాత్, కరణస్య- మనసః ఉత్పత్తిర్న సంభవతి 'ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేన్ద్రియాణి చే'తి పరస్మాదేవ బ్రహ్మణో మనసో వ్యుత్పత్తిశ్రుతేః.అతః శ్రుతివిరుద్ధార్థ ప్రతిపాదనాదస్యాపి తన్త్రస్యాప్రామాణ్యం ప్రతిషిధ్యత ఇతి. 40.

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే --

శ్రీభా- సంకర్షణుడనబడు జీవునినుండి ప్రద్యుమ్నమనబడు మనస్సు కలుగుచున్నదనగా, కర్తయగు జీవునినుండి కరణమగు మనస్సు కలుగుచున్నదనుటగదా? కర్తనుండి కరణమెట్లు కలుగును? ఇది అసంభవము. మరియు 'ఏకస్మాత్ జాయతే ప్రాణః మనస్సర్వేంద్రియాణి చ' అను శ్రుతివాక్యము ప్రాణము మనస్సు మొదలగునవి పరబ్రహ్మమునుండి పుట్టుచున్నవి అనుచు మనస్సుగూడ పరమాత్మనుండియే పుట్టుచున్నదనియు చెప్పుచున్నది. కనుక పాంచరాత్రతంత్రము జీవునినుండి మనస్సు కలుగుచున్నదనుచు శ్రుతివిరుద్ధమగు సంగతిని తెల్పుచున్నది. అందుచే దానిని ప్రామాణికముగ అంగీకరింపతగదు.

అవ:-ఇట్లు పాంచరాత్రతంత్రమునకు అప్రామాణ్యము ప్రాప్తించగా సూత్రముచే సమాధానము చెప్పుచున్నారు.

215. విజ్ఞానాదిభావే వా తదప్రతిషేధః 2-2-41.

టీ:-విజ్ఞానాదిభావే = బ్రహ్మభావముకలుగుచుండగా, తదప్రతిషేధః = ప్రమాణ్యము నిషేధితముగాదు. కావున, వా = పూర్వపక్షము యుక్తముగాదు.

తా:- సంకర్షణాదులయెడల బ్రహ్మభావము తగినదియేగాన దానిని ప్రతిపాదించునట్టి శాస్త్రముయొక్క ప్రామాణ్యము నిషేధింపతగదు.

వాశబ్దాత్పక్షో విపరివర్తతే. విజ్ఞానం చాది చేతి పరంబ్రహ్మ విజ్ఞానాది. సఙ్కర్షణప్రద్యుమ్నానిరుద్ధానామపి పరబ్రహ్మభావే సతి తత్ప్రతిపాదనపరస్య శాస్త్రస్య ప్రామాణ్యం న ప్రతిషిధ్యతే. ఏతదుక్తం భవతి- భాగవతప్రక్రియామజానతా మిదం చోద్యమ్, యజ్జీవోత్పత్తిర్విరుద్ధాభిహితేతి. వాసుదేవాఖ్యం పరం బ్రహ్మైవాశ్రితవత్సలం స్వాశ్రితసమాశ్రయణీయత్వాయ స్వేచ్ఛయా చతుర్ధావతిష్ఠతేతి హి తత్ప్రక్రియా. యథా పౌష్కరసంహితాయామ్ 'కర్తవ్యత్వేన వై యత్ర చాతురాత్మ్యముపాస్యతే। క్రమాగతైస్స్వసంజ్ఞాభిర్బ్రాహ్మణైరాగమం తు తత్ ॥' ఇత్యాది. తచ్చ చాతురాత్మ్యోపాసనం వాసుదేవాఖ్యపరబ్రహ్మోపాసనమితి సాత్త్వతసంహితాయాముక్తమ్. 'బ్రాహ్మణానాం హి సద్బ్రహ్మ వాసుదేవాఖ్యయాజినామ్। వివేకదం పరం శాస్త్రం బ్రహ్మోపనిషదం మహత్॥' ఇతి. తద్ధి వాసుదేవాఖ్యం పరం బ్రహ్మ సంపూర్ణ షాడ్గుణ్యవపుస్సూక్ష్మ వ్యూహవిభవభేదభిన్నం యథాధికారం భక్తైః జ్ఞానపూర్వేణ కర్మణా అభ్యర్చితం సమ్యక్ప్రాప్యతే. విభవార్చనాద్వ్యూహం ప్రాప్య వ్యూహార్చనాత్పరం బ్రహ్మ వాసుదేవాఖ్యం సూక్ష్మంప్రాప్యత ఇతి వదన్తి. విభవో హి నామ రామకృష్ణాదిప్రాదుర్భావగణః. వ్యూహో వాసుదేవసఙ్కర్షణప్రద్యుమ్నానిరుద్ధ రూపశ్చతుర్వ్యూహః. సూక్ష్మం తు కేవలషాడ్గుణ్యవిగ్రహం వాసుదేవాఖ్యం పరం బ్రహ్మ. యథా పౌష్కరే- 'యస్మాత్ సమ్యక్పరం బ్రహ్మవాసుదేవాఖ్యమవ్యయమ్। అస్మాదవాప్యతే శాస్త్రాత్ జ్ఞానపూర్వేణ కర్మణా॥' ఇత్యాది. అత స్సఙ్కర్షణాదీనామపి పరస్యైవ బ్రహ్మణః స్వేచ్ఛావిగ్రహరూపత్వాత్ 'అజాయమానో బహుధా విజాయత' ఇతి శ్రుతిసిద్ధస్యైవాశ్రితవాత్సల్యనిమిత్తస్వేచ్ఛావిగ్రహ

సఙ్క్రహరూపజన్మనోఽభిధానాత్ తదభిధాయిశాస్త్రప్రామాణ్యస్యాప్రతిషేధ ఇతి. తత్ర జీవమనోఽహఙ్కారతత్త్వానామధిష్ఠాతారస్సఙ్కర్షణ ప్రద్యుమ్నానిరుద్ధాఇతి తేషామేవ జీవాదిశబ్దైరభిధానమవిరుద్ధమ్, యథా ఆకాశాదిప్రాణాదిశబ్దైః బ్రహ్మణోఽభిధానమ్. 41.

సమాధానము- 'విజ్ఞానమును ఆదియును' అను విగ్రహవాక్యమునుబట్టి విజ్ఞానాది యనగా పరబ్రహ్మము. సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధులయందట్టి బ్రహ్మభావమును ఉంచుటయుక్తమేగదా? వానియందు అట్టి పరబ్రహ్మభావమును ప్రతిపాదించునట్టి పాంచరాత్రము అప్రమాణమని ఎట్లు చెప్పతగును? అయితే భాగవతులు జీవోత్పత్తిని ప్రతిపాదించుచుండిరి అనుమాట భాగవతుల ప్రక్రియను పూర్తిగా పరిశీలింపనివారు చెప్పునదియేగానీ మరియొకటి గాదు. ఆశ్రితవత్సలుడును వాసుదేవుడనబడు పరబ్రహ్మము తన ఆశ్రితులు తనను సులభముగ ఆశ్రయించుటకై తానే తన యిచ్ఛవలన నాలుగు విధములుగ నుండుననిగదా భాగవతులు చెప్పుచున్నారు. ఈ విషయమునుగూర్చి పౌష్కరసంహితయందిట్లు చెప్పబడినది. కర్తవ్యత్వేన వై యత్ర చాతురాత్మ్యముపాస్యతే। క్రమాగతైస్స్వసంజ్ఞాభిః బ్రాహ్మణైరాగమం తు తత్।। పరబ్రహ్మము యొక్క నాల్గువిధములును క్రమముగ వానిపేర్లతోగూడ బ్రాహ్మణులు ఉపాసించవలెనని విధించునది ఆగమము.

ఇట్లు చాతురాత్మ్యమును అనగా ఈ నాలుగువిధములుగ ఉపాసించుట వాసుదేవుడను పరబ్రహ్మమును ఉపాసించుటయేయని సాత్త్వతసంహిత ఇట్లు చెప్పుచున్నది. "బ్రాహ్మణానాం హి సద్బ్రహ్మ వాసుదేవాఖ్య యాజినామ్। వివేకదం పరంశాస్త్రం బ్రహ్మోపనిషదం మహత్।।" వాసుదేవుడనబడు పరబ్రహ్మమును ఉపాసించునట్టి బ్రాహ్మణులకు సత్తనబడుబ్రహ్మమే ఉపాస్యవస్తువు. దానిని తెలుపునట్టి శాస్త్రము గొప్పది. ఇదియే బ్రహ్మోపనిషత్తనబడునది.

ఇట్లు వాసుదేవుడనబడు పరబ్రహ్మము సంపూర్ణసద్గుణశరీరుడు. ఇట్టి పరబ్రహ్మము సూక్ష్మమనియు, వ్యూహమనియు, విభవమనియు నిట్లుండునది. ఇట్టి బ్రహ్మమును భక్తులు తమతమ అధికారమునకు తగినట్లు జ్ఞానవిశిష్టమగు కర్మముతో అర్చించుటచే పొందుచున్నారు. వారు విభవమునర్చించుటచే వ్యూహమును పొందు చున్నారనియు వ్యూహమునర్చించుటచే సూక్ష్మమై వాసుదేవుడనబడు పరబ్రహ్మమును పొందుచున్నారనియు చెప్పుచున్నారు. రామకృష్ణాదిఅవతారములు విభవమనబడుచున్నవి. వాసుదేవసంకర్షణ ప్రద్యుమ్నానిరుద్ధము లనబడు ఈనాల్గును వ్యూహములనబడును. కేవలషాడ్గుణ్యస్వరూపమును వాసుదేవమనబడు పరబ్రహ్మము సూక్ష్మమనబడుచున్నది. పౌష్కరసంహితయందు 'యస్మాత్సమ్యక్పరం బ్రహ్మ వాసుదేవాఖ్యమవ్యయమ్। అస్మాదవాప్యతే శాస్త్రాత్ జ్ఞానపూర్వేణ కర్మణా।।' అవ్యయుడును వాసుదేవుడనబడు పరబ్రహ్మమును భక్తులు జ్ఞానయుక్తమగు కర్మముచే పొందుచున్నట్లు పాంచరాత్రతంత్రమువలన తెలియుచున్నది. అని ప్రస్తావించి ఈ విషయమును సవిస్తరముగ చెప్పియున్నారు. ఈ పైన కనపరచిన హేతువులవల్ల సంకర్షణాదులనగా పరబ్రహ్మము స్వేచ్ఛచే గ్రహించిన శరీరములేయని స్పష్టమగుచున్నది. మరియు 'అజాయమానో బహుధా విజాయతే' అను శ్రుతివాక్యము ఆశ్రితవాత్సల్యముచే పరబ్రహ్మము స్వేచ్ఛచే శరీరమును గ్రహించి జన్మింపవచ్చునని చెప్పుచున్నది. ఇట్లు శ్రుతిప్రోక్తమగు జన్మమును ప్రతిపాదించుటచే పాంచరాత్రతంత్రము అప్రమాణమెట్లు కాగలదు? కనుక ఇది ఎంతమాత్రము అప్రమాణముకాదు. జీవతత్త్వమునకు సంకర్షణుడును, మనస్తత్త్వమునకు ప్రద్యుమ్నుడును, అహంకారతత్త్వమునకు అనిరుద్ధుడును అధిష్ఠానదేవతలు. కావున జీవుని సంకర్షణుడుగాను, మనస్సును ప్రద్యుమ్నుడుగాను, అహంకారమును అనిరుద్ధునిగాను వ్యవహరించుచున్నాము. ఇట్లు వ్యవహరించుట విరుద్ధముగాదు. అదెట్లనిన, ఆకాశప్రాణాదిశబ్దములచే బ్రహ్మమును వ్యవహరించుటలేదా? అట్లే యిచటను తెలియునది.

216. విప్రతిషేధాచ్చ 2-2-42

టీ:- విప్రతిషేధాచ్చ = పాంచరాత్రతంత్రమునను జీవోత్పత్తి నిషేధింపబడినందునను.

తా:-పాంచరాత్ర తంత్రమునను జీవోత్పత్తి నిషేధింపబడినందున అది అప్రమాణమని చెప్పతగదు.

విప్రతిషిద్ధా హి జీవోత్పత్తిస్తస్మిన్నపి తన్త్రే; యథోక్తం పరమసంహితాయామ్ - 'అచేతనా పరార్థా చ నిత్యా సతతవిక్రియా। త్రిగుణా కర్మిణాం క్షేత్రం ప్రకృతే రూపముచ్యతే।। వ్యాప్తిరూపేణ సమ్బన్ధస్తస్యాశ్చ పురుషస్య చ।స హ్యనాదిరనన్తశ్చ పరమార్థేన నిశ్చితః।।' ఇతి। ఏవం సర్వాస్వపి సంహితాసు జీవస్య నిత్యత్వవచనాత్ జీవస్వరూపోత్పత్తిః పఞ్చరాత్రతన్త్రే ప్రతిషిద్ధైవ। జన్మమరణాదివ్యవహారస్తు లోకవేదయోర్జీవస్య యథోపపద్యతే, తథా 'నాత్మాశ్రుతే'రిత్యత్ర వక్ష్యతే। అతో జీవస్యోత్పత్తిః తత్రాపి ప్రతిషిద్ధైవేతి జీవోత్పత్తివాదనిమిత్తాప్రామాణ్య శఙ్కా దూరోత్సారితా।

శ్రీభా- మరియు పాంచరాత్రతంత్రమునందును జీవోత్పత్తి నిషేధింపబడినది. పరమసంహితయందు ఈ విషయము సవిస్తరముగ వివరించబడినది. ఎట్లనిన, "అచేతనా పరార్థా చ నిత్యా సతత విక్రియా। త్రిగుణా కర్మిణాం క్షేత్రం ప్రకృతే రూపముచ్యతే।।" అచేతనమును (ఇతరులకై యుండునదియు), నిత్యమును (ఎల్లపుడును వికారము పొందనిదియు) సత్త్వరజస్తమో గుణములతో కూడినదియగు కర్తలగు జీవులకు భోగస్థానమైనది యగుట ప్రకృతియొక్క స్వరూపము. "వ్యాప్తిరూపేణ సంబంధస్తస్యాశ్చ పురుషస్య చ। స హ్యనాదిరవంతశ్చ పరమార్థేన నిశ్చితః।।" వ్యాప్తియే ప్రకృతిపురుషులకుగల సంబంధము. అనగా ప్రకృతిపురుషులు పరస్పరము చేరియుండు వారు. వాస్తవమునకు పురుషుడు జన్మమరణములు లేనివాడు. ఇక అనేకసంహితలందు జీవుడు నిత్యుడుగ చెప్పబడుచున్నాడు. ఈ హేతువులచే పాంచరాత్రతంత్రమున జీవునికి ఉత్పత్తియుండెడి అంశము నిషేధింపబడు చున్నదేగాని అది ప్రతిపాదింపబడుటలేదు. ఇట్లు జీవునికి జన్మమరణములు లేకున్నను జన్మించుచున్నాడు, మృతినొందుచున్నాడు అని ఇట్లు శాస్త్రమునను లోకమునను ఉండునట్టి వ్యవహారమెట్లు పొసగుచున్నదో దీనిని గూర్చి 'నాత్మా శ్రుతేః' (బ్ర.సూ. 2-3-18) అను సూత్రమున విచారింపబోవుచున్నాము. ఇట్లు పాంచరాత్ర తంత్రమునను జీవోత్పత్తి నిషేధింపబడుచున్నది గాన శ్రుతివిరుద్ధమగు జీవోత్పత్తిని ప్రతిపాదించుటచే నది అప్రమాణమని శంకించుట కవకాశములేదు.

యస్త్వేష కేషాఞ్చిదుద్ఘోషః- 'సాఙ్గేషు వేదేషు నిష్ఠామలభమానః శాణ్డిల్యః పఞ్చరాత్రశాస్త్రమధీతవానితి సాఙ్గేషు వేదేషు పురుషార్థనిష్ఠా న .లబ్ధేతి' వచనాద్వేదవిరుద్ధమే వేదం తన్త్రమితి, సోఽప్యనాఘ్రాతవేదవచసామనాకలితతదుపబృంహణన్యాయ కలాపానాం శ్రద్ధామాత్ర విజృమ్భితః।యథా ప్రాతః ప్రాతరనృతం తే వదన్తి పురోదయాజ్జుహ్వతి యేఽగ్నిహోత్ర'మితి అనుదితహోమనిన్దా ఉదితహోమప్రశంసార్థేత్యుక్తమ్। యథా చ భూమవిద్యాప్రక్రమే నారదేవ 'ఋగ్వేదం భగవోఽధ్యేమి యజుర్వేదం సామవేదమాథర్వణంచతుర్థమితిహాసపురాణం పఞ్చమమ్' ఇత్యారభ్య, సర్వం విద్యాస్థానమభిధాయ 'సోఽహం భగవో మన్త్రవిదేవాస్మి నాత్మవిదితి' భూమవిద్యావ్యతిరిక్తాసు సర్వాసు విద్యాసు ఆత్మవేదనాలాభవచనం వక్ష్యమాణ భూమవిద్యాప్రశంసార్థం కృతమ్. అథ వా అస్య నారదస్య సాఙ్గేషు వేదేషు యత్ పరతత్త్వం ప్రతిపాద్యతే, తదలాభనిమిత్తోఽయం వాదః. ఏవమేవ శాణ్డిల్యస్యేతి పశ్చాద్వేదాన్తవేద్యవాసుదేవాఖ్యపరబ్రహ్మతత్త్వాభిధానాదవగమ్యతే. తథా వేదార్థస్య దుర్జ్ఞానతయా సుఖావబోధార్థశాస్త్రారమ్భః పరమసంహితాయాముచ్యతే - 'అధీతా భగవన్ వేదాస్సాఙ్గోపాఙ్గాస్సవిస్తరాః । శ్రుతాని చ మయాఙ్గాని వాకోవాక్యయుతాని చ ।। న చైతేషు సమస్తేషు సంశయేన వినా క్వచిత్ । శ్రేయోమార్గం ప్రపశ్యామి యేన సిద్ధిర్భవిష్యతి ।।' ఇతి. 'వేదాన్తేషు యథాసారం సఙ్గృహ్య భగవాన్ హరిః । భక్తానుకమ్పయా విద్వాన్ సంచిక్షేప యథాసుఖమ్ ।।' ఇతి చ. అతస్స భగవాన్ వేదైకవేద్యః పరబ్రహ్మాభిధానో వాసుదేవో నిఖిలహేయప్రత్యనీకకల్యాణైకతానానన్త జ్ఞానానన్దాద్యపరిమితోదారగుణసాగర స్సత్యసఙ్కల్పశ్చాతుర్వర్ణ్యచాతురాశ్రమ్యవ్యవస్థయావస్థితాన్ధర్మార్థకామమోక్షాఖ్యపురుషార్థాభిముఖాన్ భక్తానవలోక్యాపారకారుణ్యసౌశీల్యవాత్సల్యౌదార్యమహోదధిః స్వస్వరూపస్వవిభూతిస్వారాధనతత్ఫలయాథాత్మ్యావబోధినో వేదాన్ ఋగ్యజుస్సామాథర్వభేద

భిన్నానపరిమితశాఖాన్ విధ్యర్థవాదమన్త్రరూపాన్స్వేతరసకలసురనరదురవగాహాంశ్చవధార్య తదర్థయాథాత్మ్యావబోధి పఞ్చరాత్ర శాస్త్రం స్వయమేవ నిరమిమీతేతి నిరవద్యమ్।

ఆక్షేపణము- పాంచరాత్రతంత్రము అప్రమాణమనువిషయమును మరికొందరిట్లు ప్రతిపాదించుచున్నారు. శాండిల్యుడను మహర్షి సాంగముగ వేదాధ్యయనమొనర్చి పరమపురుషార్థనిష్ఠను పొందలేక, అటుపిమ్మట పాంచరాత్రశాస్త్రము నభ్యసించెనన్నసంగతి మనమెరిగినదేగదా! సాంగముగవేదశాస్త్రము నభ్యసించినను పరమపురుషార్థనిష్ఠ గల్గలేదనుటచే తరువాత అట్టి నిష్ఠకుగా నభ్యసింపబడు పాంచరాత్రతంత్రము వేదవిరుద్ధమని ఈ ఉపాఖ్యానము వలన తెలియుచున్నది.

సమాధానము- ఇదంతయు వేదార్థానుభవము లేనట్టియు వేదార్థములదెల్పు ఉపబృంహణన్యాయాదుల నెరుగనివారియొక్కయు విచారశూన్యమగు నమ్మకమువలన కల్పింపబడినదేగాని వేరొకటికాదు. ఎట్లన, కర్మకాండయందు అనుదితహోమమనియు (సూర్యోదయాత్పూర్వము చేయబడెడుహోమము) ఉదితహోమ మనియు (సూర్యోదయానంతరము చేయబడెడి హోమము) రెండువిధములగు హోమములు చెప్పబడెను. 'ప్రాతః ప్రాతరనృతం తే వదంతి పురోదయాజ్జుహ్వతి యేऽగ్నిహోత్రం' అనుశ్రుతివాక్యము సూర్యోదయాత్పూర్వము ప్రతిదినము హోమముచేయుట ప్రతిదినము ప్రాతఃకాలమున అనృతము చెప్పినట్లు అని చెప్పుచున్నది. ఇట్లు చెప్పునట్టి ఈ శ్రుతివాక్యమునకు అనుదితహోమమును నిందించుటయందు తాత్పర్యమా? కాదు. అది ఉదితహోమమును స్తుతించుటకుగా అట్లు చెప్పుచున్నది. ఉదా- ఉపనిషత్తులయందు భూమవిద్య అను ఒక ఉపాసన కలదు. అందు నారదుడు సనత్కుమారుని యొద్దకుపోయి 'ఋగ్వేదం భగవోऽధ్యేమి యజుర్వేదం సామవేదమాథర్వణం చతుర్థమితిహాసం పురాణం పంచమమ్' ఓ మునివర్యా! నేను ఋగ్యజుస్సామాథర్వణ వేదములను ఇతిహాసపురాణముల నభ్యసించితిని అని ఇట్లు విద్యలన్నిటినిచెప్పి అనంతరము 'సోహం భగవో మంత్రవిదేవాస్మి నాత్మవిత్' వీటినభ్యసించుటచే నేను మంత్రవేత్తనైతినే గాని ఆత్మవేత్తను గాకపోతిని, అన్నట్లొక కథ కలదు. ఈ ఇతిహాసముచే ఇతరవిద్యలనెచ్చుటను ఆత్మజ్ఞానము బోధింపబడలేదని చెప్పుటచే భూమవిద్యను ప్రశంసించినట్లైనది. అట్లుగాక నారదుడు వేదవేదాంగములయందు ప్రతిపాదింపబడిన ఆత్మతత్త్వము నెరుగక తన అజ్ఞానమునుసనత్కుమారునికి తెల్పుటకై ఇట్లు చెప్పి యుండవచ్చును.

ఉపనిషత్తులయందు శాండిల్యుని చరిత తర్వాత వేదాంతప్రతిపాదితమగు వాసుదేవపరతత్త్వ మతనికి ఉపదేశింపబడుటచే పై ఇతిహాసవిధమునట్లే గ్రహించునది. వేదార్థములను నిజముగ నెరుగుట దుర్లభముగనుక వానిని సులభముగ తెల్పుటకై పాంచరాత్రతంత్రమారంభింపబడుచున్నదని పరమసంహిత తెల్పుచున్నది. ''అధీతా భగవన్ వేదా సాంగోపాంగాస్సవిస్తరాః । శ్రుతాని చ మయాంగాని వాకోవాక్యయుతాని చ। న చైతేషు సమస్తేషు సంశయేన వినా క్వచిత్ శ్రేయోమార్గం ప్రపశ్యామి యేనసిద్ధిర్భవిష్యతి।।'' ఓ నారాయణా! తర్కముతోగూడ వేదములనువేదాంగములనున్ను సాంగముగ అభ్యసించితిని. అయినను వీనియందెచ్చటను మోక్షసాధనమార్గము సంశయములేనట్లు చెప్పబడలేదు. ''వేదాంతేషు యథాసారం సంగృహ్య భగవాన్ హరిః। భక్తానుకంపయా విద్వాన్ సంచిక్షేప యథాసుఖమ్।।'' సర్వజ్ఞుడును భక్తవత్సలుడును అగు నారాయణుడు ఉపనిషత్తులయందలి సారమంతయు సంగ్రహించి అదిసుఖముగతెలియునట్లు దానిని పాంచరాత్రతంత్రరూపమునసంగ్రహముగ తెల్పెను.

వేదైకవేద్యుడును హేయరహితుడును కల్యాణగుణాకరుడును జ్ఞానానందాద్యమితోదారగుణాకరుడును సత్యసంకల్పుడును పరబ్రహ్మయనబడువాసుదేవుడు వర్ణాశ్రమవ్యవస్థకు తగినట్లు నడచుకొనువారై ధర్మార్థకామ మోక్షములనబడు చతుర్విధపురుషార్థములను కోరువారగు తనభక్తులనుచూచి అపారకారుణ్యసౌశీల్యవాత్సల్యాది

గుణములచే ఉప్పొంగి తనస్వరూపమును విభూతిని ఆరాధనమును వానిఫలమున్నున్ను బోధించునట్టి ఋగ్యజుస్సామాధర్వణాదినాల్గువేదములతో కూడినట్టియు అనేకశాఖలతో కూడినట్టియు విధ్యర్థవాదమంత్ర రూపములగు వేదములు తనకుతప్ప యితరులెవ్వరికిని గ్రహింపరానివగుటచే అందలి యర్థములను యదార్థముగ తెల్పునట్టి పాంచరాత్రతంత్రమును స్వయముగ నిర్మించినట్లు తెలియుచున్నది. కావున ఈ శాస్త్రము వేదవిరుద్ధమెంత మాత్రముగాదు.

యత్తు పరైస్సూత్రచతుష్టయం కశ్యచిద్విరుద్ధాంశస్య ప్రామాణ్యనిషేధపరం వ్యాఖ్యాతం తత్సూత్రాక్షరాననుగుణమ్, సూత్రకారాభిప్రాయవిరుద్ధం చ. తథా హి సూత్రకారేణ వేదాన్తన్యాయాభిధాయీని సూత్రాణ్యభిధాయ వేదోపబృంహణాయ చ భారతసంహితాం శతసహస్రికాం కుర్వతా మోక్షధర్మే జ్ఞానకాణ్డేఽభిహితమ్ 'గృహస్థో బ్రహ్మచారీ చ వానప్రస్థోఽథ భిక్షుకః। య ఇచ్ఛేత్ సిద్ధిమాస్థాతుం దేవతాం కాం యజేత సః॥' ఇత్యారభ్య మహతా ప్రబన్ధేన పఞ్చరాత్రశాస్త్రప్రక్రియాం ప్రతిపాద్య, 'ఇదం శతసహస్రాద్ధి భారతాఖ్యానవిస్తరాత్। ఆవిధ్య మతిమన్థానం దధ్నో ఘృతమివోద్ధృతమ్॥ నవనీతం యథా దధ్నో ద్విపదాం బ్రాహ్మణో యథా । ఆరణ్యకంచవేదేభ్య ఓషధీభ్యో యథా మృతమ్॥ ఇదం మహోపనిషదం చతుర్వేదసమన్వితమ్। సాఙ్ఖ్యయోగకృతాన్తేన పఞ్చరాత్రానుశబ్దితమ్॥ ఇదం శ్రేయ ఇదం బ్రహ్మ ఇదం హితమనుత్తమమ్। ఋగ్యజుస్సామభిర్జుష్టమథ ర్వాఙ్గిరసైస్తథా॥ భవిష్యతి ప్రమాణం వా ఏతదేవానుశాసనమ్।' ఇతి. సాఙ్ఖ్యయోగశబ్దాభ్యాం జ్ఞానయోగకర్మయోగావభిహితౌ। యథోక్తమ్- 'జ్ఞానయోగేన సాఙ్ఖ్యానాం కర్మయోగేన యోగినామ్' ఇతి. భీష్మపర్వణ్యపి 'బ్రాహ్మణైః క్షత్రియైర్వైశ్యైః శూద్రైశ్చ కృతలక్షణైః। అర్చనీయశ్చ సేవ్యశ్చ పూజనీయశ్చ మాధవః॥ సాత్త్వతం విధిమాస్థాయ గీతస్సఙ్కర్షణేన యః' ఇతి. కథమేవం బ్రువాణో బాదరాయణో వేదవిదగ్రేసరో వేదాన్తవేద్యపరబ్రహ్మభూత వాసుదేవోపాసనా ర్చనాదిప్రతిపాదనపరస్య సాత్త్వతశాస్త్రస్యాప్రామాణ్యం బ్రూయాత్?

పాంచరాత్రతంత్రమున ఏదోయొక వేదవిరుద్ధాంశమున్నందున అది ప్రమాణముగ నంగీకరింప తగనిదనుటయే ఈ నాల్గుసూత్రముల ‌కర్థమని కొందరు వ్యాఖ్యాతలు తమ భాష్యములందు తెల్పియుండిరి. వారిభాష్యము సూత్రార్థమునసుసరించినది కాదు. మరియు అది బ్రహ్మసూత్రముల అభిప్రాయమునకు విరుద్ధము. ఏలననగా, శ్రీవేదవ్యాసులు వేదాంతవిచారఅవబోధకములగు బ్రహ్మసూత్రముల రచించి ఆపై వేదోపబృంహణమగు శ్రీమహాభారతమును రచించెను. అందు వేదార్థమును విశదపరచుటకై నూరువేల గ్రంథమగు మోక్షధర్మమును చెప్పబూని అందుజ్ఞానకాండమున, "గృహస్థో బ్రహ్మచారీ చ వానప్రస్థోఽథ భిక్షుకః। య ఇచ్ఛేత్సిద్ధిమాస్థాతుం దేవతాం కాం యజేత సః॥" బ్రహ్మచారి, గృహస్థు, వానప్రస్థు, సన్యాసి యనబడు ఈ నలుగురిలో నెవ్వడైనను మోక్షమును పొందగోరినచో అతడే దేవత నారాధింపవలె? అని ప్రశ్నించి అనంతరము చాల వరకు పాంచరాత్రశాస్త్రప్రక్రియనే ప్రతిపాదించి చివరకిట్లానతినిచ్చిరి- "ఇదం శతసహస్రాద్ధి భారతాఖ్యానవిస్తరాత్। ఆవిధ్య మతిమన్థానం దధ్నో ఘృతమివోద్ధృతమ్॥" పెరుగును కవ్వముతో చిలికి దానినుండి ఘృతము తీయునట్లు ఈ పాంచరాత్రతంత్రము నూరువేల శ్లోకములతోగూడిన శ్రీమన్మహాభారతమునుండి బుద్ధియను కవ్వముతో తీయబడిన సారము. "నవనీతం యథా దధ్నో ద్విపదాం బ్రాహ్మణో యథా। ఆరణ్యకం చ వేదేభ్యః ఓషధీభ్యో యథామృతమ్॥" నవనీతము పెరుగునుండి తీయబడిన సారమైనట్లు బ్రాహ్మణుడు మనుష్యజాతియొక్క సారభూతుడైనట్లును, ఆరణ్యకము (ఉపనిషత్తు)వేదములనుండి తీయబడిన సారమైనట్లుమ, అమృతము సర్వౌషధముల సారమైనట్లును ఈ పాంచరాత్రతంత్రము మహాభారతమునుండి తీయబడిన సారము. "ఇదం మహోపనిషదం చతుర్వేదసమన్వితమ్। సాంఖ్యయోగకృతాంతేన పాంచరాత్రానుశబ్దితమ్॥" ఇది కర్మయోగజ్ఞాన యోగములతో పూర్తియగుటచే చతుర్వేదసారభూతమగు పాంచరాత్రమని పిలువబడెడి గొప్ప ఉపనిషత్తు. "ఇదం శ్రేయ ఇదం బ్రహ్మ ఇదం హితమనుత్తమమ్। ఋగ్యజుస్సామభిర్జుష్టంఅథర్వాంగిరసైస్తథా। భవిష్యతి ప్రమాణం

వా ఏతదేవానుశాసనమ్॥'' ఈ పాంచరాత్రతంత్రమే సాంసారిక ఫలమును బోధించుచున్నది. పరమప్రాప్యమగు పరబ్రహ్మమును బోధించునదియు నిదే. ఇదియే మోక్షసాధనము. ఇది ఋగ్యజుస్సామాథర్వణములనబడు నాల్గువేదముల ననుసరించి యున్నది. కనుక ఇదియే ప్రమాణము. అనుశాసము అగునుగాక.

'ఇదం మహోపనిషదం' అనుశ్లోకమున చెప్పబడిన సాంఖ్యయోగములనగా జ్ఞానయోగ కర్మయోగములని యెరుగుము. కనుకనే సాంఖ్యులకు జ్ఞానయోగమున, యోగులకు కర్మయోగమున, అధికారమని 'జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్' అను భగవద్గీతాశ్లోకమున చెప్పబడెను.మరియు శ్రీవేదవ్యాసులు భీష్మపర్వమున ''బ్రాహ్మణైః క్షత్రియైర్వైశ్యైశ్శూద్రైశ్చ కృతలక్షణైః। అర్చనీయశ్చ సేవ్యశ్చ పూజనీయశ్చ మాధవః॥ సాత్త్వతం విధిమాస్థాయ గీతస్సంకర్షణేన యః।'' పాంచరాత్రతంత్రమున చెప్పిన ప్రకారము సంకర్షణునిచే గానముచేయబడిన మాధవుని స్వధర్మపరులగు బ్రాహ్మణులును క్షత్రియులును వైశ్యశూద్రులును వీరందరును అర్చింపవలెను. సేవింపవలెను. పూజింపవలెను. అని చెప్పియున్నారు.

ఈ పైన చెప్పినట్లు పాంచరాత్రతంత్రమును సర్వోత్తమముగా శ్రీమన్మహాభారతమున గొనియాడిన శ్రీవేదవ్యాసులే వేదాంతవేద్యుడును పరబ్రహ్మభూతుడునగు వాసుదేవునిగూర్చిన ఉపాసనార్చనాదులను ప్రతిపాదించుటనుబట్టి పాంచరాత్ర తంత్రమునకు అప్రామాణ్యమును బ్రహ్మసూత్రములందెట్లు చెప్పుదురు అసంభవము.

నను చ 'సాఙ్ఖ్యం యోగః పఞ్చరాత్రం వేదాః పాశుపతం తథా। కిమేతాన్యేకనిష్ఠాని పృథఙ్నిష్ఠాని వా మునే॥' ఇత్యాదినా సాఙ్ఖ్యాదీనామప్యాదరణీయతోచ్యతే। శారీరకే తు సాఙ్ఖ్యాదీని ప్రతిషిధ్యన్తే. అత ఇదమపి తన్త్రం తత్తుల్యమ్ నేత్యుచ్యతే యతస్తత్రాపి పమేవ శారీరకోక్తంన్యాయమవతారయతి కిమేతాన్యేకనిష్ఠాని పృథఙ్నిష్ఠాని వే'తి ప్రశ్నస్యాయమర్థః కిం సాఙ్ఖ్యయోగపాశుపతవేద పఞ్చరాత్రాణ్యేకతత్త్వప్రతి పాదన పరాణి? పృథక్తత్త్వప్రతిపాదన పరాణి వా?యద్యేకతత్త్వప్రతిపాదనపరాణి, కిం తదేకం తత్త్వమ్? యదా తు పృథక్తత్త్వప్రతిపాదనపరాణి తదైషాం పరస్పరం విరుద్ధార్థప్రతిపాదనపరత్వాద్వస్తుని వికల్పాసంభవాచ్చైకమేవ ప్రమాణ మఙ్గీకరణీయమ్: కిం తదేకమితి. అస్యోత్తరం బ్రువన్ 'జ్ఞానాన్యేతాని రాజర్షే విద్ధి నానామతాని వై। సాఙ్ఖ్యస్య వక్తా కపిల' ఇత్యారభ్య సాఙ్ఖ్యయోగపాశుపతా' నాం కపిలహిరణ్యగర్భపశుపతికృతత్వేన పౌరుషేయత్వం ప్రతిపాద్య, 'అవాన్తరతపానామవేదాచార్యస్స ఉచ్యత' ఇతి వేదానామపౌరుషేయత్వ మభిధాయ, 'పఞ్చరాత్రస్య కృత్స్నస్య వక్తా నారాయణః స్వయమి'తి పఞ్చరాత్రస్య వక్తా నారాయణః స్వయమేవేత్యుక్తవాన్।

ఆక్షేపము- వేదవ్యాసులు మహాభారతమున 'సాంఖ్యం యోగః పంచరాత్రం వేదాః పాశుపతం తథా। కిమేతాన్యేకనిష్ఠాని పృథఙ్నిష్ఠాని వా మునే' ఇత్యాదిశ్లోకములచే సాంఖ్యయోగపాశుపతమతాదులు చెప్పియుండుటచే అవియు ఆదరణీయములనవలెను. వీరు సాంఖ్యయోగాది మతములనాదరణీయము లనుచు వానిని బ్రహ్మసూత్రములందు ఖండించిరి. కావున వానివలెనే పాంచరాత్రముగూడ బ్రహ్మసూత్రములందు నిషేధింపబడతగినదే.

సమాధానము- శ్రీవేదవ్యాసులు శ్రీమహాభారతమున తెల్పినట్లు బ్రహ్మసూత్రాదులందు తెల్పిరేగాని వేరుగ చెప్పలేదు. ఎట్లన్న పైనసుదహరించిన 'కిమేతాన్యేకనిష్ఠాని పృథఙ్నిష్ఠాని వా మునే' ఇత్యాది తాత్పర్యము సాంఖ్యయోగపాంచరాత్రవేదపాశుపతము లన్నియు నొకేతత్త్వమును బోధించుచున్నవా? లేక భిన్నభిన్న తత్త్వములను బోధించుచున్నవా? ఒక్కటియే తత్త్వము అన్నచో అదేది? అట్లుగాక అవి భిన్నభిన్న తత్త్వములను బోధించుచున్నచో పరస్పరవిరుద్ధఅర్థావబోధకములగుచున్నవి. అయితే పరవస్తువునందట్టి వికల్పముండుట అసంభవము గనుక పరస్పరవిరుద్ధములగు అర్థముల తెల్పునట్టి సాంఖ్యయోగాదులన్నియును ప్రమాణములుగావు. కావున వీనిలో ఏదైన నొకటియే ప్రమాణము కావలెను. అగుచోనదెద్ది? ఇట్లు శంకించి అందులకు సమాధానముగ

ఈ మతములన్నియు నానావిధములనియు, వీటిలో సాంఖ్యము కపిలుడును, యోగమును హిరణ్యగర్భుడును, పాశుపతమును పశుపతియు బోధించిరిగాన అవి పౌరుషేయములనియు 'అవాంతరతపా నామ వేదాచార్యస్స ఉచ్యతే' అన్నట్లు అవాంతరతపస్కుడు వేదాచార్యుడనియు వేదములపౌరుషేయము లనియు చెప్పి చివరకు 'పంచరాత్రస్య కృత్స్నస్య వక్తా నారాయణస్స్వయమ్' అను శ్లోకమున నారాయణుడు స్వయముగ పంచరాత్రమును బోధించినట్లానతిచ్చిరి. శ్రీవేదవ్యాసుని అభిప్రాయము వివరింపబడుచున్నది.

ఏవం వదత శ్చాయమాశయః పౌరుషేయాణాం హి తన్త్రాణాం పరస్పరవిరుద్ధవస్తువాదితయా, అపౌరుషేయత్వేన నిరస్తప్రమాదాదినిఖిలదోషగన్ధవేదవేద్యవస్తువిరుద్ధాభిధాయిత్వాచ్చ యథావస్థితవస్తుని ప్రామాణ్యం దుర్లభమ్। వేదవేద్యశ్చ పరబ్రహ్మభూతో నారాయణః। అతస్తత్తత్తన్త్రాభిహితప్రధానపురుషపశుపతిప్రభృతితత్త్వస్య వేదాన్తవేద్యపరబ్రహ్మభూత నారాయణాత్మకతయైవ వస్తుత్వమభ్యుపగమనీయమితి. తదిదమాహ చ 'సర్వేషు చ నృపశ్రేష్ఠ జ్ఞానేష్వేతేషు దృశ్యతే। యథాగమం యథాన్యాయం నిష్ఠా నారాయణః ప్రభుః॥' ఇతి. యథాగమం యథాన్యాయమితి న్యాయానుగృహీత తత్తదాగమోక్తం వస్తు పరామృశతో నారాయణ ఏవ సర్వస్య వస్తునో నిష్ఠేతి దృశ్యతే. అబ్రహ్మాత్మకతయా తత్తత్తన్త్రాభిహితానాం తత్త్వానాం 'సర్వం ఖల్విదం బ్రహ్మ', 'విశ్వం నారాయణ' ఇత్యాదినా సర్వస్య బ్రహ్మాత్మకతామనుసన్దధానస్య నారాయణ ఏవ నిష్ఠేతి ప్రతీయత ఇత్యర్థః. అతో వేదాన్తవేద్యః పరబ్రహ్మభూతో నారాయణః స్వయమేవ పఞ్చరాత్రస్య కృత్స్నస్య వక్తేతి, తత్స్వరూపతదుపాసనాభిధాయి తత్తన్త్రమితి చ తస్మిన్నితరతన్త్రసామాన్యం న కేనచిదుద్భావయితుం శక్యమ్ । అతస్తత్రైవేదముచ్యతే 'ఏవమేకం సాఙ్ఖ్యయోగం వేదారణ్యకమేవ చ। పరస్పరాఙ్గాన్యేతాని పఞ్చరాత్రం తు కథ్యత' ఇతి। సాఙ్ఖ్యం చ యోగశ్చ సాఙ్ఖ్యయోగమ్. వేదాశ్చారణ్యకాని చ వేదారణ్యకమ్. పరస్పరాఙ్గా న్యేతాని ఏకతత్త్వప్రతిపాదనపరతయైకీభూతాని ఏకం పఞ్చరాత్రమితి కథ్యతే. ఏతదుక్తం భవతి - సాఙ్ఖ్యోక్తాని పఞ్చవింశతి తత్త్వాని, యోగోక్తం చ యమనియమాద్యాత్మకం యోగమ్, వేదోదితకర్మస్వరూపాణ్యఙ్గీకృత్య తత్త్వానాం బ్రహ్మాత్మకత్వం యోగస్య చ బ్రహ్మోపాసనప్రకారత్వం కర్మణాంచ తదారాధనరూపతామభిదధతి బ్రహ్మస్వరూపం ప్రతిపాదయన్త్యారణ్యకాని. ఏతదేవ పరేణ బ్రహ్మణా నారాయణేన స్వయమేవ పఞ్చరాత్రతన్త్రే విశదీకృతమితి.

సాంఖ్యయోగాదితంత్రములు పౌరుషేయములగుటచే అవి పరస్పరము విరుద్ధములగు తత్త్వములను బోధించుచున్నవి. వేదములన్ననో అపౌరుషేయములగుటచే వానియందు భ్రమప్రమాదాదులు లేశమాత్రమేని యుండవు. ఇట్టి వేదములచే ప్రతిపాదించుటకర్హమైనదగు యథావస్థితవస్తువిషయమై పౌరుషేయములగు సాంఖ్యాదితంత్రములెట్లు ప్రమాణములగును? అది దుర్లభము. పరబ్రహ్మయగు నారాయణుడు వేదైకవేద్యుడు. సాంఖ్యాదితంత్రప్రతిపాదితులగు ప్రధాన,పురుష,పశుపతి మొదలగువవన్ననో, అట్టి వేదైకవేద్యుడు అగు నారాయణుడే ఆత్మగా కలవగుటచే తత్త్వములుగా నెన్నబడుచున్నవి. కనుకనే "సర్వేషు చ నృపశ్రేష్ఠ జ్ఞానేష్వేతేషు దృశ్యతే। యథాగమం యథాన్యాయం నిష్ఠా నారాయణః ప్రభుః॥" అనుశాస్త్రవాక్యముగూడ జ్ఞానప్రదములగు సాంఖ్యాదిసమస్తతంత్రములయందుప్రతిపాదింపబడు తత్త్వములకు నారాయణుడే ఆధారభూతుడగుట న్యాయసమ్మతమును ఆగమసమ్మతమును అని చెప్పుచున్నది. కనుక ఈ తంత్రములయందు ప్రతిపాదింపబడు తత్త్వమేదియును బ్రహ్మముకాదు. సర్వంఖల్విదంబ్రహ్మ 'విశ్వం నారాయణః' అనియు ఈ మొదలగు శ్రుతివాక్యముల వలన సర్వమునకును బ్రహ్మమే ఆధారమని యెఱిగినవానికి ఈ విషయము స్పష్టము.

కావున, వేదాంతవేద్యుడును పరబ్రహ్మమనబడు నారాయణుడే స్వయముగ పాంచరాత్రతంత్రమును నిర్మించినాడనియు పాంచరాత్రతంత్రము అట్టినారాయణుని స్వరూపాన్ని వానిని ఉపాసించు పద్ధతిని బోధించు చున్నదనియు ఈ పైన కన్పరచిన హేతువులచే సిద్ధము. కావున ఇతర తంత్రములందు చెప్పబడినదంతయు ఈ పాంచరాత్రతంత్రమునకలదు. ఈవిషయమును ఆక్షేపించవెవరితరము? ఏలనన, 'ఏవమేకం సాంఖ్యయోగం వేదారణ్యకమేవ చ। పరస్పరాంగాన్యేతాని పాంచరాత్రం తు కథ్యతే॥' అను శ్రీమహాభారతవాక్యమే సాంఖ్యమును

యోగమును వేదములును ఉపనిషత్తులును ఇవన్నియు ఒకే తత్త్వమును ప్రతిపాదించు విషయమై పరస్పరము సహాయకములై యున్నవనియు ఈనాలుగుచేరి పాంచరాత్రతంత్రమనబడుచున్నదనియు చెప్పుచు సాంఖ్యయోగాది తంత్రములన్నియును పాంచరాత్రతంత్రాంతర్గతములని స్పష్టపఱచుచున్నవి. అనగా సాంఖ్యతంత్రము పంచవింశతి తత్త్వములను బోధించుచున్నది. యోగతంత్రము యమనియమాదిరూపమగు యోగాభ్యాసమును బోధించుచున్నది. ఆరణ్యకములనబడు ఉపనిషద్వాక్యములన్నో వేదప్రోక్తములగుకర్మలనంగీకరించునవై సాంఖ్యస్మృతి ప్రోక్తములగు పంచవింశతితత్త్వములు బ్రహ్మాత్మకములనియు, యోగస్మృతిప్రోక్తమగు యమనియమాదిరూపయోగాభ్యాసము బ్రహ్మోపాసనపద్ధతియనియు వేదప్రోక్తములగు కర్మములు బ్రహ్మముయొక్క ఆరాధనరూపములనియు చెప్పుచున్నవై బ్రహ్మస్వరూపమును ప్రతిపాదించుచున్నవి. ఈవిషయమును పరబ్రహ్మభూతుడగు నారాయణుడు స్వయముగ పాంచరాత్రతంత్రమున విశదపఱచెను.

శారీరకే చ సాఙ్ఖ్యోక్తతత్త్వానామబ్రహ్మాత్మకతామాత్రం నిరాకృతమ్. న స్వరూపమ్. యోగపాశుపతయోశ్చ ఈశ్వరస్య కేవలనిమిత్తకారణతా, పరావరతత్త్వవిపరీతకల్పనా, వేదబహిష్కృతాచారో నిరాకృతః. న యోగస్వరూపమ్, పశుపతిస్వరూపం చ। అతః 'సాఙ్ఖ్యం యోగః పఞ్చరాత్రం వేదాః పాశుపతం తథా । ఆత్మప్రమాణాన్యేతాని న హన్తవ్యాని హేతుభిః॥' ఇత్యపి తత్తదభిహితతత్త్వస్వరూపమాత్రమఙ్గీకార్యమ్, జినసుగతాభిహితతత్త్వవత్ సర్వం న బహిష్కార్యమితి ఉచ్యతే - 'యథాగమం యథాన్యాయం నిష్ఠా నారాయణః ప్రభుః' ఇత్యనేనైకార్థ్యాత్ ॥ 42 ॥ (ఇతి ఉత్పత్త్యసంభవాధికరణమ్, 8.)

ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే ద్వితీయస్యాధ్యాయస్య ద్వితీయః పాదః ॥

వేదాంతశాస్త్రము సాంఖ్యయోగపాశుపతాదిమతములను ఖండించుచున్నదనగా, నిది సాంఖ్యమునందు చెప్పబడియున్న పంచవింశతితత్త్వములు లేవనుచు అట్టి తత్త్వస్వరూపమును ఖండించుటలేదు. ఆతత్త్వములు బ్రహ్మాత్మకములుకావని సాంఖ్యులు చేయువాదమును ఖండించుచున్నది. అట్లే యోగము పశుపతులు లేవనుచు యోగపశుపతుల స్వరూపమును ఖండించుటలేదు. ఈశ్వరుడు కేవలనిమిత్తకారణుడను వీరి అభిప్రాయమును పరావర తత్త్వములగూర్చి వీరు కల్పించు విపరీతకల్పనను, వీరియొక్క వేదబహిష్కృతమగు ఆచారమును నిరాకరించుచున్నది. కనుకనే 'సాంఖ్యం యోగః పంచరాత్రం వేదాః పాశుపతం తథా। ఆత్మప్రమాణాన్యేతాని న హంతవ్యాని హేతుభిః' అనుస్మృతివాక్యముగూడ సాంఖ్యయోగపంచరాత్రవేదపాశుపతమతములాత్మస్వరూపమును గూర్చిన ప్రమాణములు. కావున వీనినెవ్వరును కుయుక్తులచే ఖండింపరాదని చెప్పుచున్నది. కావున సాంఖ్యయోగాదులందు చెప్పబడిన తత్త్వములయొక్క స్వరూపమును మాత్రము అంగీకరింపవలెను. 'యథాగమం యథాన్యాయం నిష్ఠా నారాయణః ప్రభుః' అని చెప్పియున్న ప్రకారము సర్వము పరబ్రహ్మాత్మకమగుటచే జైనులు బోధించు తత్త్వమును బహిష్కరించినట్లు వీనినిగూడ బహిష్కరింపరాదు. (ఉత్పత్త్యసంభవాధికరణము ముగిసెను-8.)

ద్వితీయాధ్యాయమున ద్వితీయపాదము ముగిసెను.

ద్వితీయాధ్యాయే తృతీయపాదః

54. వియదధికరణమ్ 2-3-1

217. న వియదశ్రుతేః. 2-3-1.

టీ:- అశ్రుతేః = (ఆకాశోత్పత్తి) శ్రుతియందు వినబడకపోవుటవలన, వియత్ = ఆకాశము, న = ఉత్పన్నమైన పదార్థముకాదు.

తా:- ఆకాశమునకు ఉత్పత్తియున్నట్లు శ్రుతులయందెచ్చటను వినబడకపోవుటచే ఆకాశము ఉత్పన్నమైన పదార్థముకాదు.

సాఙ్ఖ్యాదివేదబాహ్యతన్త్రాణాం న్యాయాభాస మూలతయా విప్రతిషేధాచ్చాసామఞ్జస్యముక్తమ్. ఇదానీం స్వపక్షస్య విప్రతిషేధాదిదోషగన్ధాభావఖ్యాపనాయ బ్రహ్మకార్యతయాభిమతచిదచిదాత్మక ప్రపఞ్చస్య కార్యతాప్రకారో విశోధ్యతే. తత్ర వియదుత్పద్యతే న వేతి సంశయ్యతే. కిం యుక్తమ్? న వియదుత్పద్యత ఇతి. కుతః? అశ్రుతేః. సమ్భావితస్య హి శ్రవణసమ్భవః; అసమ్భావితస్య తు గగనకుసుమవియదుత్పత్త్యాదేః శబ్దాభిధేయత్వం న సంభవతి. న ఖలు నిరవయవస్య సర్వగతస్యాకాశస్యాత్మన ఇవోత్పత్తిర్నిరూపయితుం శక్యతే. అత ఏవ చోత్పత్త్యసంభవాత్ ఛాన్దోగ్యే సృష్టిప్రకరణే తేజఃప్రభృతీనామేవోత్పత్తిరామ్నాయతే 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత' ఇతి. తైత్తిరీయకాథర్వణాదిషు 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సమ్భూతః', 'ఏతస్మాజ్జాయతే ప్రాణో మనః సర్వేన్ద్రియాణి చ, ఖం వాయుర్జ్యోతిరాప' ఇత్యాదిషు శ్రూయమాణా వియదుత్పత్తిరర్థవిరోధాద్బాధ్యత ఇతి. 1.

- వెనుకటిపాదముతోగల సంబంధము -

శ్రీ.భా:-కుయుక్తులచే సాధింపబడినవగుటవలనను పూర్వాపరవిరుద్ధములగుటవలనను సాంఖ్యాదివేదబాహ్య దర్శనములు అయుక్తములని ద్వితీయపాదమున ప్రతిపాదించి వేదాంతదర్శనమునందట్టి దోషములేవియు లేవని కనపఱచుటకై ఈపాదము ఆరంభించబడినది. అందుముందుగా పరబ్రహ్మచే సృజించబడినదిగా నంగీకరింపబడి నట్టిచిదచిదాత్మకమగుజగత్తు సృజింపబడిన పదార్థమగు విధమునుగూర్చి పరిశీలింపబడుచున్నది. ఇందొక సందేహము కలుగుచున్నది.

సంశయము- ఆకాశము సృజించబడిన పదార్థమా? లేక స్వతస్సిద్ధమైన పదార్థమా?

పూర్వపక్షము-ఆకాశము సృజించబడినపదార్థముకాతగదు.ఏలనన,ఆకాశము సృజించబడినట్లు శ్రుతులయందెచ్చటను చెప్పియుండలేదు.సంభవములగువానినిగూర్చి శ్రుతియందుచెప్పబడునేగాని అసంభవములగు ఆకాశకుసుమోత్పత్తి ఆకాశోత్పత్తి మొదలగువానినిగూర్చి ఎట్లు చెప్పబడును? ఆత్మ నిరవయవమై సర్వగతమగుటచే దానియొక్క ఉత్పత్తిని నిరూపించుట ఎట్లశక్యమో అట్లే ఆకాశమునిరవయవమై సర్వగతమగుటచే దానిఉత్పత్తిని నిరూపించుటయు అశక్యము. ఇట్లు ఆకాశము సృజింపబడుట అశక్యమగుటను బట్టియే ఛందోగులుసృష్టిని గూర్చి చదువునప్పుడు తేజము మొదలగునవి మాత్రమే సృజింపబడినట్లు పఠించిరి. 'తదైక్షత బహుస్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత' (ఛా.ఉ.6-2-3) అను వాక్యమున బ్రహ్మము జగత్తును సృజించుటకై అనేకములుగ నగుదునని ధ్యానించెను. ఆపై తేజస్సును సృజించెనని ఇట్లు పఠింపబడెను. తైత్తిరీయకాథర్వణాదిశాఖలందు 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః' పరబ్రహ్మనుండి ఆకాశముపుట్టినదనియు 'ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేంద్రియాణి చ ఖం వాయుర్జ్యోతిరాపః' ఈ పరబ్రహ్మనుండి ప్రాణము, మనస్సు, ఇంద్రియములు, ఆకాశము, వాయువు, అగ్ని, ఉదకము పుట్టుచున్నవని చెప్పినందున ఆకాశము సృజింపబడినదిగా తెలియుచున్నను ఆకాశమునకు ఉత్పత్తియుండుట ఆపైన కన్పించిన హేతువులతో విరోధించునుగాన ఈ శ్రుతులు బాధింపబడుచున్నవనిన-

ఏవం ప్రాప్తేఽభిధీయతే --

అవ:- ఇట్లు పూర్వపక్షమురాగా సమాధానము చెప్పుచున్నారు.

218. అస్తి తు 2-3-2.

టీ:- అస్తి = ఆకాశమునకు ఉత్పత్తికలదు, తు = కావున ఆకాశమునకు ఉత్పత్తిలేదనువాదము యుక్తముగాదు.

తా:-ఆకాశమునకు ఉత్పత్తికలదు కావున, ఆకాశమునకు ఉత్పత్తిలేదనువాదము యుక్తముకాదు.

అస్తి త్వాకాశస్యోత్పత్తిః, అతీన్ద్రియార్థవిషయా హి శ్రుతిః ప్రమాణాన్తరాప్రతీతామపి వియదుత్పత్తిం ప్రతిపాదయితుం సమర్థైవ. న చ శ్రుతిప్రతిపన్నేఽర్థే తద్విరోధినిరవయవత్వాదిహేతుకమనుత్పత్త్యనుమానముదేతుమలమ్. ఆత్మనోఽప్యనుత్పత్తిః న నిరవయవత్వప్రయుక్తేతి వక్ష్యతే. 2.

సిద్ధాంతము- ఆకాశమునకు ఉత్పత్తికలదు. ఇంద్రియగోచరములుగాని పదార్థములను శ్రుతులు తెల్పును. ఆకాశమునకుఉత్పత్తికలదనుట ఇతరప్రమాణములచే తెలియకపోయినను దానిని తెలుపు సామర్థ్యము శ్రుతులకు కలదు. కావున శ్రుతులు ఆకాశమునకు ఉత్పత్తి కలదని తెలుపుచుండగా, ఆకాశము నిరవయవముగాన దానికి ఉత్పత్తిలేదని అనుమానించుట అసంభవము. ఆత్మ నిరవయవమగుటచే మాత్రమే అది ఉత్పత్తిరహితమైనది కాదని ఇక మీదట ప్రతిపాదింపబడును.

పునశ్చోదయతి -

అవ:- మరల శంకించుచున్నారు.

219. గౌణ్యసంభవాచ్ఛబ్దాచ్చ 2-3-3.

టీ:-గౌణీ = ఆకాశమునకు ఉత్పత్తికలదని తెలుపుశ్రుతి గౌణార్థముగలది. ఏలనన, అసంభవాత్ = ఆకాశోత్పత్తి సంభవించక పోవుట వలనను, శబ్దాచ్చ- ఆకాశము నిత్యమైనదని మరొక శ్రుతి చెప్పుటవలన.

తా:- ఆకాశమునకు పుట్టుకఉండుట అసంభవమగుటచే అది నిత్యమైనదని వేరొకశ్రుతియందుచెప్పియుండుటచే ఆకాశము పుట్టుక కలదని తెలుపు శ్రుతిగౌణార్థముకలదని ఊహింపతగును.

'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూత' ఇత్యాది వియదుత్పత్తిశ్రుతిర్గౌణీతి కల్పయితుం యుక్తమ్, 'తత్తేజోఽసృజతే'తి సిసృక్షోర్బ్రహ్మణః ప్రథమం తేజ ఉత్పద్యతేతి తేజఉత్పత్తిప్రాథమ్యేన వియదుత్పత్తిప్రతిపాదనాసమ్భవాత్, 'వాయుశ్చాంతరిక్షం చైతదమృత' మితి వియతోఽమృతత్వశబ్దాచ్చ. 3.

కథమేకస్య సంభూతశబ్దస్యాకాశాపేక్షయా గౌణత్వమగ్న్యాద్యపేక్షయా ముఖ్యత్వమితి చేత్,

తత్రాహ --

ఆక్షేపము- 'తస్మాద్వా ఏతస్మాదాత్మనః ఆకాశస్సంభూతః' అనుతైత్తిరీయకశ్రుతియందు ఆకాశమునకు ఉత్పత్తి యున్నట్లు చెప్పియున్నను, అది ఆ శ్రుతియొక్క ముఖ్యార్థము కాదని ఊహింపతగును. ఎట్లనిన, ఛందోగులు 'తత్తేజోఽసృజత' అనుచోట పరబ్రహ్మము తేజస్సును సృజించెను అనుచు తేజస్సును ప్రథమమున సృజింపబడినదానినిగ పఠించుచున్నారు. కావున ఆకాశమునకు ఉత్పత్తికలదని ప్రతిపాదించుట అసంభవము. కనుక వాజసనేయులు 'వాయుశ్చాంతరిక్షం చైతదమృతమ్' అనుతావున వాయ్వాకాశములు జన్మమరణములు లేనివని పఠించుచున్నారు.

అవ:- పైశ్రుతియందుండు సంభూతశబ్దమొక్కటియే ఆకాశశబ్దముతో అన్వయించునపుడు గౌణార్థముకలదిగాను 'అగ్న్యాది' శబ్దములతో అన్వయించునపుడు ముఖ్యార్థముకలదిగాను ఎట్లగునని శంకింపగా, అట్టి శంకను పరిహరించుటకై-

220. స్యాచ్చైకస్య బ్రహ్మశబ్దవత్ 2-3-4.

టీ:- బ్రహ్మశబ్దవత్ = బ్రహ్మశబ్దమునకు వలె, ఏకస్య = సంభూతశబ్దమునకు ఒక్క దానికే ముఖ్యార్థ,గౌణములు సంభవించును.

తా:-సంభూతశబ్దము ఒక్కటేయైనను బ్రహ్మశబ్దమువలె ముఖ్యార్థమునను లేక ప్రకరణమును బట్టి గౌణార్థమునను అంగీకరింపదగియుండును.

ఏకస్యైవ 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సమ్భూత' ఇత్యాకాశే ముఖ్యత్వాసంభవాత్ గౌణతయా ప్రయుక్తస్య సంభూతశబ్దస్య 'వాయోరగ్ని'రిత్యాదిష్వనుషక్తస్య ముఖ్యత్వం స్యాదేవ, బ్రహ్మశబ్దవత్; యథా బ్రహ్మశబ్దః 'తస్మాదేతద్బ్రహ్మ నామరూపమన్నం చ జాయత' ఇత్యత్ర ప్రధానే గౌణతయా ప్రయుక్తస్తస్మిన్నేవ ప్రకరణే 'తపసా చీయతే బ్రహ్మ తతోఽన్నమభి జాయత' ఇతి బ్రహ్మణి ముఖ్యతయా ప్రయుజ్యతే, తద్వత్. అనుషఙ్గే చ శ్రవణావృత్త్యావిశాభిధానావృత్తిర్విద్యత ఏవేత్యర్థః. 4.

పరిహరతి --

శ్రీ.భా:-సంభూత శబ్దమొక్కటియే. ఐననది 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః' అను తైత్తిరీయవాక్యమున ఆకాశశబ్దముతో నన్వయించునపుడు ముఖ్యార్థముకలదగుట అసంభవము. కావున నది అచ్చట గౌణార్థమున ప్రయోగింపబడినను 'వాయోరగ్నిః' ఇత్యాద్యనంతరవాక్యమున అగ్న్యాదిశబ్దములతో అన్వయించు నపుడు ముఖ్యార్థముకలది కావచ్చును. ఎట్లన, 'తస్మాదేతద్బ్రహ్మ నామరూపమన్నం చ జాయతే' ప్రకృతియు, నామము, రూపము, అన్నమును, బ్రహ్మమునుండి పుట్టుచున్నవి. అను శ్రుతియందు బ్రహ్మశబ్దము ప్రకృతిని తెల్పుటచే గౌణార్థముగలదై ఆ ప్రకరణముననే 'తపసా చీయతే బ్రహ్మ తతోఽన్నమభిజాయతే' తపస్సుచే బ్రహ్మము గొప్పదగుచున్నది అనుచోట పరబ్రహ్మమును తెలుపుటచే అది ముఖ్యార్థముగల దగుచుండలేదా?

అట్లే అనువర్తించు తావునను మరల ప్రయోగింపబడిన తావునవలెనే శబ్దములకు గౌణార్థవృత్తియు, (గౌణార్థమును తెల్పుటయు) ముఖ్యార్థవృత్తియును (ముఖ్యార్థమును తెల్పుటయు) అనువర్తించునని అర్థము.

అవ:- ఈ పైన తెల్పిన శంకను పరిహరించుకై-

221. ప్రతిజ్ఞాహానిరవ్యతిరేకాత్ 2-3-5.

టీ:- అవ్యతిరేకాత్ = (వస్తుజాతమునకును పరబ్రహ్మమునకును కార్యకారణభావ ముండుటనుబట్టి వస్తుజాతము పరబ్రహ్మమునుండి) వేరుగనుండునది కానందున, ప్రతిజ్ఞాహానిః = ప్రతిజ్ఞకు విరోధములేకుండుట (స్యాత్ = సంభవించును)

తా:- 'యేనాశ్రుతం శ్రుతం భవతి' ఇత్యాదిశ్రుతియందు చెప్పబడిన వేదాంతశాస్త్రప్రతిజ్ఞకు హానిలేకుండుట అనునది వస్తుజాతమంతయు బ్రహ్మమునుండి పుట్టినదగుటచే అది బ్రహ్మముకంటె వేరుగాదని అంగీకరించినచో సిద్ధించును.

ఛాన్దోగ్యశ్రుత్యనుసారేణాన్యాసాం వియదుత్పత్తివాదినీనాం శ్రుతీనాం గౌణత్వం కల్పయితుం న యుజ్యతే. యతశ్ఛాన్దోగ్యశ్రుత్యైవ వియదుత్పత్తిరఙ్గీకృతా, 'యేనాశ్రుతం శ్రుత'మిత్యాదినా బ్రహ్మవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞానాత్. తస్యా హి ప్రతిజ్ఞాయాః అహానిరాకాశస్యాపి బ్రహ్మకార్యత్వేన తదవ్యతిరేకాదేవ భవతి. 5.

సమాధానము- ఆకాశమునకు ఉత్పత్తికలదని చెప్పెడి ఇతరశాఖల శ్రుతులకు ఛాందోగ్యశ్రుతులతో ఆనుకూల్యమును గల్గించుటకై ఆ ఇతరశాఖీయ శ్రుతులు ఆకాశోత్పత్తిని వర్ణించుట గౌణమని, కల్పించుకొనుట అయుక్తము. ఏలనన, ఛందోగులుసహితము ఆకాశమునకు ఉత్పత్తికలదని అంగీకరించుచున్నారు. ఎట్లన ఛందోగులు 'యేనాశ్రుతం శ్రుతం భవతి' ఇత్యాదివాక్యములందు బ్రహ్మమును గూర్చి వినుటచే నింతకుపూర్వము వినబడనిది వినబడినదగుచున్నదనియు మననముచేయబడనిది చేయబడుచున్నదనియు తెలియబడనిదంతయు తెలియబడిన దగుచున్నదనియు ఇట్లు చెప్పుటచే యిందుమూలమున బ్రహ్మమును తెల్పుకొనుటచే సర్వమును తెలియబడు చున్నదని ప్రతిజ్ఞచేసియున్నారు. ఆకాశముకూడ బ్రహ్మనుండి గల్గునట్టిదై బ్రహ్మమునుండి వేరుకానిదగు పక్షముననే వానిప్రతిజ్ఞకు హానిలేకపోవును. (అట్లు కానిచో వారి ప్రతిజ్ఞకు భంగమువచ్చును)ఈ హేతువులచే ఛందోగులు ఆకాశమునకు ఉత్పత్తికలదని అంగీకరించినట్లు ఏర్పడుచున్నది.

222. శబ్దేభ్యః 2-3-6

టీ:-శబ్దేభ్యః= వేదవాక్యములనుండియును, (ఆకాశోత్పత్తిః - ఆకాశముయొక్క ఉత్పత్తి, సిధ్యతి = సిద్ధించుచున్నది)
తా:- ఛాందోగ్యోపనిషద్వాక్యములనుండియే ఆకాశమునకు ఉత్పత్తికలదని సిద్ధించుచున్నది.

ఇతశ్చ వియదుత్పత్తిః ఛాన్దోగ్యే ప్రతీయతే- 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయ' మితి ప్రాక్సృష్టే రేకత్వావధారణశబ్దాత్, 'ఐతదాత్మ్యమిదం సర్వ' మిత్యేవమాదిశబ్దేభ్యశ్చ కార్యత్వేన బ్రహ్మణోऽవ్యతిరేకప్రతీతేః. న చ 'తత్తేజోऽసృజతే'తి తేజస ఉత్పత్తిశ్రుతిర్వియదుత్పత్తిం వారయతి. వియదుత్పత్త్యవచనమాత్రేణ తేజసః ప్రతీయమానం ప్రాథమ్యం శ్రుత్యన్తరప్రతిపన్నాం వియదుత్పత్తిం న నివారయితుమలమ్. 6.

శ్రీ.భా:- ఛందోగులు 'సదేవ సోమ్యే దమగ్ర ఆసీదేకమేవాద్వితీయమ్' అనువాక్యమున సృష్టికిపూర్వము బ్రహ్మమొక్కటియే యుండెను, అని నిర్ధారణచేసి తర్వాత 'ఐతదాత్మ్యమిదం సర్వమ్' అనువాక్యమున ఈ పరిదృశ్యమాన మగునదంతయు బ్రహ్మసంబంధమైనదని చెప్పియున్నారు. అనగా, ఇదంతయూ బ్రహ్మకార్యమైనందున బ్రహ్మమునుండి వేరుగనుండునదికాదని చెప్పియున్నారు. ఇందుచే ఛందోగులుగూడ ఆకాశమును బ్రహ్మచే సృజింపబడినదిగ అంగీకరించుట స్పష్టము.

'తత్తేజోऽసృజత' అను ఛాందోగ్య వాక్యము తేజస్సు బ్రహ్మనుండి ఉత్పన్నమగు చున్నదనుచు ఆకాశోత్పత్తిని కాదనలేదు. ఈ శ్రుతివాక్యమున ఆకాశోత్పత్తి చెప్పబడక తేజస్సే ప్రథమమున ఉత్పన్నమైనట్లు తెలియుచున్నది. ఇంతమాత్రముచే ఈశ్రుతి శ్రుత్యంతర ప్రతిపాదితమగు ఆకాశోత్పత్తిని యెట్లు నివారింపగలదు? అనగా నివారింపలేదని అర్థము.

223. యావద్వికారం తు విభాగో లోకవత్ 2-3-7.

టీ:- లోకవత్ = లోకమునందువలె, యావద్వికారం తు = ఎంతవరకూ కార్యత్వమో, విభాగః = (ఆకాశమునకు) ఉత్పత్తి, సంభవతి - సంభవించును.
తా:- ఎంతవరకు కార్యత్వము వ్యాప్తమగునో, అంతవరకు ఆకాశమునకు ఉత్పత్తి సంభవమగును.

తుశబ్దశ్చార్థే. 'ఐతదాత్మ్యమిదం సర్వమి'త్యాదిభిరాకాశస్య వికారత్వవచనేన తస్య ఆకాశస్య బ్రహ్మణో విభాగః-ఉత్పత్తిరప్యుక్తైవ. లోకవత్- యథా లోకే ఏతే సర్వే దేవదత్తపుత్రా ఇత్యభిధాయ తేషు కేషాంచిత్తత ఉత్పత్తివచనేన సర్వేషాముత్పత్తిరుక్తా స్యాత్, తద్వత్. ఏవం చ సతి 'వాయుశ్చాన్తరిక్షం చైతదమృత'మితి సురాణామివ చిరకాలస్థాయిత్వాభిప్రాయమ్. 7.

శ్రీ.భా:- ఛందోగులు 'ఐతదాత్మ్యమిదం సర్వమ్' అనువాక్యమున ఈ సకలము బ్రహ్మసంబంధమైనదనుచు సర్వము బ్రహ్మచే సృజింపబడినదని అంగీకరించుచున్నారు. ఎట్లనిన, లోకమున వీరందరు దేవదత్తునికుమారులు అనిచెప్పి తరువాత వారిలో కొందరినిచూపి వీరు వానికి పుట్టినవారు అన్నచో అందరును వానికి పుట్టినవారన్నట్లుగదా? అట్లే, ప్రకృతమునను సర్వపదార్థములు బ్రహ్మమునుండి పుట్టినవేయనిచెప్పి తర్వాత వానిలో తేజస్సుమొదలగు వానిని కొన్నింటిని మాత్రము నిర్దేశించి బ్రహ్మనుండి పుట్టినవానినిగ చెప్పినచో ఆకాశాదిపదార్థములును బ్రహ్మమునుండి పుట్టినవని చెప్పినట్లేగదా? చిరకాలముండునవనెడి అభిప్రాయముతో దేవతలు అమృతులనినట్లు వాయువు ఆకాశములు అమృతములని 'వాయుశ్చాంతరిక్షం చైతదమృతమ్' ఇత్యాది శ్రుతి చెప్పుచున్నదని తెలియునది.

224. ఏతేన మాతరిశ్వా వ్యాఖ్యాతః 2-3-8.

టీ:- ఏతేన = ఆకాశమునకు ఉత్పత్తికలదనుటచేత, మాతరిశ్వా = వాయువున్ను, వ్యాఖ్యాతః = పుట్టినదని తెలుపబడినది.

తా:- ఆకాశమునకు ఉత్పత్తికలదని తెల్పుటచేత వాయువుగూడ ఉత్పన్నపదార్థమని తెల్పబడెను.-

అనేనైవ హేతునా మాతరిశ్వనో వాయోరప్యుత్పత్తిర్వ్యాఖ్యాతా. వియన్మాతరిశ్వనోః పృథగ్యోగకరణం 'తేజోఽతస్తథా హ్యాహ'ేతి మాతరిశ్వపరామర్శార్థమ్. 8.

శ్రీ.భా:- పైనచెప్పినహేతువులవలననే వాయువునకుగూడ ఉత్పత్తికలదని తెలియునది. ఆకాశవాయువుల ఉత్పత్తులను ప్రతిపాదించుటకై వేర్వేరు సూత్రములను రచించుట'తేజోఽతస్తథాహ్యాహ' అనుసూత్రమందు అతః అను సర్వనామశబ్దముచేత ముందుసూత్రమునచెప్పబడిన వాయువును తెల్పుటకని యెఱుగునది.

225. అసంభవస్తు సతోఽనుపపత్తేః 2-3-9.

టీ:-సతః-తు = పరబ్రహ్మమునకు మాత్రమే, అసంభవః = ఉత్పత్తియుండుట సంభవించదు. ఏలననగా, అనుపపత్తేః = వాడు ఉత్పన్నుడగుట అసంభవము.

తా:-పరబ్రహ్మమునకు మాత్రము ఉత్పత్తిలేకపోవుటసంభవము. ఏలనన, వాడుఉత్పన్నమగుటఅనుపపన్నము గదా!

తుశబ్దోఽవధారణార్థః. అసమ్భవః- అనుత్పత్తిః. సతః - బ్రహ్మణ ఏవ. తద్వ్యతిరిక్తస్య కస్యచిదప్యనుత్పత్తిర్న సమ్భవతి, అనుపపత్తేః. ఏతదుక్తం భవతి - వియన్మాతరిశ్వనోః ఉత్పత్తిప్రతిపాదనముదాహరణార్థమ్. ఉత్పత్త్యసమ్భవస్తు సతః పరమకారణస్య పరస్యైవ బ్రహ్మణః. తద్వ్యతిరిక్తస్య కృత్స్నస్యావ్యక్తమహదహఙ్కారతన్మాత్రేన్ద్రియవియత్పవనాదికస్య ప్రపఞ్చస్యైకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞాదిభిరవగతకార్యభావస్యానుత్పత్తిర్నోపపద్యత ఇతి. 9. (ఇతి వియదధికరణమ్. 1.)

శ్రీ.భా:-పరబ్రహ్మమునకుమాత్రమే ఉత్పత్తిలేకుండుటసంభవముగాని, బ్రహ్మవ్యతిరిక్తములగు పదార్థములలో దేనికైనను ఉత్పత్తిలేకుండుట సంభవముగాదు. ఇందు ఫలితార్థమేమనగా ఆకాశవాయువుల ఉత్పత్తినిమాత్రమే యిచటనిరూపించుట నిదర్శనమాత్రము. అయితే సత్తును పరమకారణుడునగు ఆపరబ్రహ్మమునకుమాత్రము ఉత్పత్తియుండుట సంభవించదు. బ్రహ్మమునొక్కదానిని తెల్సుకొనుటచే సర్వము తెలియబడుచున్నదనెడు వేదాంతశాస్త్రప్రతిజ్ఞనుబట్టి బ్రహ్మసృష్టములుగాతెలియవచ్చునవియు బ్రహ్మవ్యతిరిక్తములగు అవ్యక్తమహదహంకారపంచతన్మాత్రేంద్రియ వియత్పవనాదులలో ఏదియును ఉత్పత్తిలేనిదిగచెప్పతగదు. (వియదధికరణము ముగిసెను.-1)

55. తేజోఽధికరణము 2-3-2

226. తేజోఽతస్తథా హ్యాహ 2-3-10.

టీ:- అతః = వాయువునుండి, తేజః = అగ్ని, సంభూతమ్ = పుట్టినది, తథాహి = అట్లేకదా, ఆహ = శ్రుతివాక్యము చెప్పుచున్నది.

తా:-వాయువునుండి తేజస్సు పుట్టుచున్నది. అట్లేగదా 'వాయోరగ్నిః' ఇత్యాదిశ్రుతివాక్యము తెల్పుచున్నది.

బ్రహ్మవ్యతిరక్తస్య కృత్స్నస్య బ్రహ్మకార్యత్వముక్తమ్. ఇదానీం వ్యవహితకార్యాణాం కిం కేవలాత్తదనన్తర కారణభూతాద్వస్తున ఉత్పత్తిః? ఆహోస్విత్తత్తద్రూపాద్బ్రహ్మణేతి చిన్త్యతే.

కిం యుక్తమ్? కేవలాత్తత్తద్వస్తున ఇతి, కుతః? తేజస్తావత్. అతః- మాతరిశ్వన ఏవోత్పద్యతే; 'వాయోరగ్ని'రితి హ్యాహ. 10.

శ్రీ.భా:-బ్రహ్మవ్యతిరిక్తమగు ఈ సకలజగత్తు బ్రహ్మనుండియే పుట్టుచున్నదని ప్రతిపాదింపబడెను. ఇందొక సంశయము గలుగుచున్నది.

సంశయము- ఒకదానితర్వాత నొకటిగపుట్టినవగు తేజస్సు మొదలగునవి ఉత్తరోత్తరవస్తువులకు కారణభూతములగు పూర్వపూర్వవస్తువులనుండి మాత్రమే పుట్టుచున్నవా?లేక అవి ఆయావస్తు శరీరుడగు పరబ్రహ్మమునుండి పుట్టుచున్నవా?

పూర్వపక్షము- అవి కేవలము ఆయా పదార్థములనుండి మాత్రమే పుట్టుచున్నవనుట యుక్తము. ఏలనన, 'వాయోరగ్నిః' అనుశ్రుతివాక్యము కేవలవాయువునుండి అగ్ని పుట్టుచున్నదనిగదా తెలియజేయుచున్నది.

227. ఆపః 2-3-11.

టీ:- (అతః = అగ్నివలన) ఆపః = నీరు, (ఉత్పద్యంతే = పుట్టుచున్నది, తథాహి = అట్లేకదా, ఆహ = శ్రుతిచెప్పుచున్నది.)

తా:- అగ్నినుండి ఉదకము పుట్టుచున్నదని శ్రుతిచెప్పుచున్నది.

ఆపోఽపి అతః-తేజస ఏవోత్పద్యన్తే;'అగ్నేరాపః','తదపో ఽసృజత'ఇతి హ్యాహ. 1.

శ్రీభా- 'అగ్నేరాపః' ఇత్యాది శ్రుతి ప్రమాణముల వలన ఉదకము తేజస్సునుండి ఉత్పన్నమగుచున్నదని తెలియవచ్చుచున్నది.

228. పృథివీ 2-3-12.

టీ:- (అద్భ్యః = ఉదకములనుండి) పృథివీ = భూమి, (ఉత్పద్యతే = పుట్టుచున్నది. తథాహి = అట్లేకదా, ఆహ = శ్రుతివాక్యము తెల్పుచున్నది).

తా:- ఉదకమునుండి పృథివి ఉత్పన్నమగుచున్నది. ఎట్లన్న 'అద్భ్యః పృథివీ' అను శ్రుతివాక్యము ఉదకములనుండి పృథివి పుట్టుచున్నది అనియు 'తా అన్నమసృజంత' అను శ్రుతివాక్యము ఉదకము లన్నమును అనగా పృథివిని సృజించెననియు తెల్పుచున్నవికదా!

పృథివీ అద్భ్య ఉత్పద్యతే; 'అద్భ్యః పృథివీ', 'తా అన్నమసృజన్తే'తి హ్యాహ.12.

శ్రీ.భా:- పృథివి నీటినుండి పుట్టినది. నీటినుండి భూమి పుట్టినది ఐనచో అన్న శబ్దమును ఎట్లు భూమియని తెలియవలెను అని చెప్పుచున్నది.

నన్వన్నశబ్దేన కథం పృథివ్యభిధీయతే? అత ఆహ -

అవ:-'తా అన్నమసృజంత' అనుశ్రుతియందలి'అన్న'శబ్దము పృథివీవాచకమెట్లుకాగలదనగా దానిని సమర్థించుటకై-

229. అధికారరూపశబ్దాంతరేభ్యః 2-3-13.

టీ:-అధికారరూపశబ్దాన్తరేభ్యః = మహాభూత ప్రకరణము వలనను, కృష్ణరూప కథనమువలనను, జలజన్యత్వమును చెప్పు శ్రుత్యంతరము వలనను, (పృథివీ = భూమి, అన్నశబ్దముచే వివక్షింపబడినదిగా తెలియుచున్నది.)

తా:- మహాభూతములనుగూర్చినప్రకరణమునుబట్టియు 'యత్కృష్ణం తదన్నస్య' అనుచో, కృష్ణరూపకథనమును బట్టియు 'అద్భ్యః పృథివీ' అనుచో జలమునుండి పృథివిపుట్టుచున్నదని చెప్పియుండుటచేతను అన్న శబ్దము పృథివీవాచకమని తెలియుచున్నది.

మహాభూతసృష్ట్యధికారాత్పృథివ్యేవాన్నశబ్దేనోక్తేతి ప్రతీయతే. అదనీయస్య సర్వస్య పృథివీవికారత్వాత్ కారణే కార్యశబ్దః. తథా వాక్యశేషే భూతానాం రూపసంశబ్దనే 'యదగ్నే రోహితం రూపం తేజసస్తద్రూపం యచ్ఛుక్లం తదపాం యత్కృష్ణం తదన్నస్యే' త్యప్తేజసోస్సజాతీయమేవాన్నశబ్దవాచ్యం ప్రతీయతే. శబ్దాన్తరం చ సమానప్రకరణే 'అగ్నేరాపః, అద్భ్యః పృథివీ' ఇతి శ్రూయతే. అతః పృథివ్యేవాన్నశబ్దేనోచ్యత ఇత్యద్భ్య ఏవ పృథివీ జాయతే. ఉదాహృతాస్తేజఃప్రభృతయః ప్రదర్శనార్థాః. మహదాదయోఽపి స్వానన్తరవస్తున ఏవోత్పద్యన్తే, యథాశ్రుత్యభ్యుపగమావిరోధాత్. 'ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేన్ద్రియాణి చ, ఖం వాయుర్జ్యోతిరాపఃపృథివీ విశ్వస్య ధారిణీ','తస్మాదేతద్బ్రహ్మ నామరూపమన్నం చ జాయతే', 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సమ్భూతః', 'తత్తేజోఽసృజతే'త్యాదయో బ్రహ్మణః పరమ్పరయా కారణత్వేఽప్యుపపద్యన్త ఇతి.13.

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే-

శ్రీ.భా:- ఇది మహాభూతముల సృష్టిని గూర్చిన ప్రకరణము. కనుక నిచట అన్నశబ్దము పృథివినితెల్పును. అన్నమనగా భక్షింపబడునది అనియర్థము.మనము భక్షించుపదార్థములుఅన్నియు పృథివినుండి కలుగునవగుటచే పృథివీకార్యములు. ఇట్లు పృథివీకార్యమగుఆహారవిషయమునకు వాచకమగు అన్నశబ్దము కారణభూతమగు పృథివిని తెల్పుటకైఈవిధముగ ప్రయోగింపబడినది. మరియు ఇదే ప్రకరణమున 'యదగ్నే రోహితం రూపం తేజసస్తద్రూపం యచ్ఛుక్లం తదపాం యత్కృష్ణం తదన్నస్య' అనగా అగ్నియందుండు ఎఱుపురంగు తేజస్సుయొక్క రూపము, తెలుపువర్ణము ఉదకముయొక్క రూపము, నలుపురంగు అన్నముయొక్క, అనగా పృథివియొక్కరూపము అను వాక్యశేషమున ఉండు 'అన్న' శబ్దము అగ్న్యాది శబ్దములతో కూడ పఠింపబడుచుండుటచే, అగ్న్యాది, సజాతీయమగు పృథివిని తెల్పునదిగా తెలియవచ్చుచున్నది. మరియు అట్టి ప్రకరణమున మరొక చోట 'అగ్నేరాపః అద్భ్యః పృథివీ' అగ్నినుండి నీరును, నీటి నుండి పృథివియు పుట్టుచున్నవనియును చెప్పబడెను. ఈ హేతువుల వలన ఈ సృ॰ ప్రకరణమున అన్న శబ్దము పృథివీవాచకమనియు ఉదకమునుండియే పృథివిపుట్టుచున్నదనియు తెలియ వచ్చు చున్నది. తేజస్సుమొదలగు పూర్వపూర్వభూతములనుండి ఉదకము మొదలగు ఉత్తరోత్తరభూతములుపుట్టుచున్నవని ఇట్లు నిదర్శనార్థము మాత్రము ఉదహరింపబడెనుగాన మహదహంకారాదులన్నియు తమకు పూర్వముండు పదార్థములనుండియే పుట్టుచున్నవని యెఱుగునది. శ్రుతియును ఇట్లే చెప్పుచున్నదిగదా! శ్రుతియందువలె గ్రహించిన దోషమేది? బ్రహ్మము సకలపదార్థములకును పరంపరగా కారణమని అంగీకరించుటవలనగూడ బ్రహ్మము సర్వకారణమని ప్రతిపాదించుశ్రుతివాక్యములు అనగా 'ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేంద్రియాణి చ। ఖం వాయుః జ్యోతిరాపః పృథివీ విశ్వస్య ధారిణీ' (ఓ శౌనకుడా! ముందు చెప్పిన పరబ్రహ్మ నుండియే ప్రాణము మనస్సు సర్వేంద్రియములున్ను ఆకాశాది పంచభూతములున్ను పుట్టుచున్నవనియు), 'తస్మాదేతద్బ్రహ్మ నామరూపమన్నం చ జాయతే' (ఓ శౌనకుడా! పరబ్రహ్మనుండి హిరణ్యగర్భుడను బ్రహ్మమును దేవదత్తాది నామములున్ను శ్వేతాదిరూపములున్ను వ్రీహియవాదిరూపమగు అన్నమును ఇవన్నియును పుట్టుచున్నవి) అనియు, 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః' ఆపరబ్రహ్మమునుండి ఆకాశము పుట్టుచున్నది అనియు, 'తత్తేజోఽసృజత' ఆ పరబ్రహ్మము తేజస్సును సృజించెననియు, ఈ మొదలగు శ్రుతివాక్యములన్నియు సంగతార్థములగుచున్నవి.

అవ:-ఈపైన తెల్పినప్రకారము తేజస్సు మొదలగునవియే ఉదకాదులకు కారణములనియు పరబ్రహ్మము వానికి పరంపరగా కారణమగుననియు ఈ పక్షమును నిరాకరించుటకై-

230. తదభిధ్యానాదేవ తు తల్లింగాత్సః 2-3-14.

టీ:-తు = పూర్వపక్షము యుక్తముగాదు, తదభిధ్యానాత్ = చేయబోవు సృష్టిని గూర్చిసంకల్పించుట వలన, సః = సర్వేశ్వరుడే, సృజతి = సృజించు చున్నాడు, తల్లింగాత్ = అట్లు సంకల్పించుట సర్వేశ్వరునికి చిహ్నమగుటవలన.
తా:-తాను చేయబోవు సృష్టినిగూర్చి సంకల్పించుటవలనను, అట్టి సంకల్పము సర్వేశ్వరునికి మాత్రము సంభవించుట వలనను ఆకాశాదివస్తుశరీరుడగు సర్వేశ్వరుడే ఉత్తరోత్తరకార్యపదార్థములను సృజించుచున్నాడని తెలియవచ్చుచున్నది.

తుశబ్దాత్పక్షో వ్యావృత్తః. మహదాదికార్యాణామపి తత్తదనన్తరవస్తుశరీరకస్స ఏవ పురుషోత్తమః కారణమ్. కుతః? తదభిధ్యానరూపాత్ తల్లిఙ్గాత్. అభిధ్యానమ్-'బహుస్యామి'తి సఙ్కల్పః. 'తత్తేజ ఐక్షత బహు స్యాం ప్రజాయేయేతి ... తా ఆప ఐక్షన్త బహ్వ్యస్స్యామః ప్రజాయేమహీ'త్యాత్మనో బహుభవనసఙ్కల్పరూపేక్షణ శ్రవణాన్మహదహఙ్కారాకాశాదీనామపి కారణానాం

తథావిధేక్షాపూర్వికైవ స్వకార్యసృష్టిరితి గమ్యతే. తథావిధం చేక్షణం తత్తచ్ఛరీరకస్య పరస్యైవ బ్రహ్మణ ఉపపద్యతే. శ్రూయతే చ సర్వశరీరకత్వేన సర్వాత్మకత్వం పరస్య బ్రహ్మణోఽన్తర్యామిబ్రాహ్మణే 'యః పృథివ్యాం తిష్ఠన్', 'యోఽప్సు తిష్ఠన్', 'యస్తేజసి తిష్ఠన్', 'యో వాయౌ తిష్ఠన్', 'య ఆకాశే తిష్ఠన్' ఇత్యాది. సుబాలోపనిషది చ 'యస్య పృథివీ శరీరమి'త్యారభ్య 'యస్యాహఙ్కారశ్శరీరమ్', 'యస్య బుద్ధిశ్శరీరమ్', 'యస్య అవ్యక్తం శరీరమి'త్యాది. 14.

సిద్ధాన్తము - మహదాదికార్యపదార్థములకును పూర్వపూర్వవస్తుశరీరుడగు సర్వేశ్వరుడే కారణుడు. ఏలనన, సృష్టిని ప్రతిపాదించు శ్రుతివాక్యములందు సంకల్పరూపమగు చిహ్నము కన్పించుటవలన ఇట్లు తెలియుచున్నది. సూత్రమున 'అభిధ్యాన'మనగా 'బహు స్యామ్' (నేను అనేకముగ నగుదును)అను శ్రుతియందు చెప్పియున్న సంకల్పము. ఎట్లన్న, 'తత్తేజ ఐక్షత బహుస్యాం ప్రజాయేయేతి' తేజస్సు సృష్టికిగా అనేకముగ అగుదునని తలచెను. అనియు, 'తా ఆప ఐక్షన్త బహ్వ్యః స్యామః ప్రజాయేమహీతి' ఉదకములు సృష్టికిగాను అనేకములుగనగుదునని తలచెను. అని ఈ మొదలగు శ్రుతివాక్యములు తేజస్సు, ఉదకము మొదలగునవి ఉదకము పృథివి మొదలగువానిని సృజించుటకు ప్రారంభించినపుడు ముందుగ సృష్టికిగాను అనేకవిధములగుదుమని సంకల్పించుకొన్నట్లు తెలియుచున్నది. ఇందువలన మహత్తు మొదలగు కారణవస్తువులుసైతము స్వస్వకార్యములను సృజింపబోవునపుడు ఇట్లు సంకల్పము చేసియేయుండవలెనని తెలియుచున్నది.ఇట్టి సంకల్పము మహదాదిశరీరుడగు పరబ్రహ్మమునకు సంభవమేగాని కేవలమహదాదిపదార్థములకు సంభవముకాదు. మరియు, 'యః పృథివ్యాం తిష్ఠన్' (ఎవడు పృథివియందున్నాడో) అనియు, 'యస్తేజసి తిష్ఠన్' (ఎవడు తేజస్సునందున్నాడో) అనియు, 'యోఽప్సు తిష్ఠన్' (ఎవడు ఉదకములందున్నాడో) అనియు, 'య ఆకాశే తిష్ఠన్' (ఎవడు ఆకాశమునందున్నాడో) అనియు, ఈమొదలగు అంతర్యామిబ్రాహ్మణవాక్యములును, 'యస్య పృథివీ శరీరమ్' (ఎవనికి పృథివి శరీరమో) అనియు, 'యస్య బుద్ధిశ్శరీరమ్' (ఎవనికి బుద్ధి శరీరమో) అనియు, 'యస్యాహంకారశ్శరీరమ్' ఎవనికి అహంకారము శరీరమో అనియు, 'యస్యావ్యక్తం శరీరమ్' (ఎవనికి అవ్యక్తము శరీరమో) అనియు ఈ మొదలగు సుబాలోపనిషద్వాక్యములు సర్వేశ్వరుడు పృథివ్యాదిభూతములందున్న వాడనియు, బుద్ధ్యహంకారాదులు శరీరములుగాగలవాడనియు చెప్పుచున్నందువలన అతడు సర్వశరీరుడనియు, సర్వాత్మకుడనియు తెలియజేయుచున్నవి.

యచ్చోక్తమ్ 'ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేన్ద్రియాణి చ' ఇత్యాదిషు శ్రూయమాణా బ్రహ్మణః ప్రాణాది సృష్టిః పరమ్పరయా ప్యుపపద్యత ఇతి, అత్రోచ్యతే --

అవ:-'ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేంద్రియాణి చ' ఇత్యాది శ్రుతులయందు బ్రహ్మము ప్రాణాదులను సృజించినదని చెప్పియుండవచ్చు ఏలననగా, పరంపరగానైనను, అట్టి సృష్టి బ్రహ్మమునకు ప్రాప్తమగును. ఇట్లు పూర్వపక్షి చేసిన వాదమును నిరాకరించుటకై-

231. విపర్యయేణ తు క్రమోఽత ఉపపద్యతే చ 2-3-15.

టీ:-విపర్యయేణ = వ్యత్యస్తముగ, (అనగా అవ్యక్తమునుండి మహత్తు పుట్టుచున్నది,మహత్తునుండి అహంకారము పుట్టుచున్నదను క్రమముకంటే భిన్నముగా), క్రమః = (బ్రహ్మనుండి ప్రాణము పుట్టుచున్నది, బ్రహ్మమునుండి ఆకాశము పుట్టుచున్నదను) క్రమము, అతః తు = సర్వేశ్వరుడు సాక్షాత్తుగ కారణమగు పక్షముననే, ఉపపద్యతే చ = ఉపపన్నమగుచున్నది.

తా:- తత్తత్పదార్థస్వరూపుడగు సర్వేశ్వరునినుండి మహదాదులు పుట్టుచున్నవనుపక్షముననే, 'మహత్తునుండి అహంకారము పుట్టుచున్నది' అను ఈవిధమగు సృష్టిక్రమముకంటె వేరగుక్రమము అనగా 'బ్రహ్మమునుండి

ప్రాణము పుట్టుచున్నది' అను నీ విధమగు క్రమము ఉత్పన్నమగుచున్నది. కావున సర్వేశ్వరుడే సాక్షాత్తుగ మహాభూతములకు కారణుడు.

తుశబ్దోऽవధారణార్థః. అవ్యక్తమహదహఙ్కారఆకాశాదిక్రమాద్విపర్యయేణ యస్సర్వేషాం కార్యాణాం బ్రహ్మానన్తర్యరూపః క్రమః 'ఏతస్మాజ్జాయతే ప్రాణ' ఇత్యాదిషు ప్రతీయతే, స చ క్రమస్తత్తద్రూపాద్బ్రహ్మణస్తత్తత్కార్యోత్పత్తేరేవోపపద్యతే. పరమ్పరయా కారణత్వే హ్యానన్తర్యశ్రవణముపరుధ్యేత. అతః 'ఏతస్మాజ్జాయత' ఇత్యాదికమపి సర్వస్య బ్రహ్మణః సాక్షాత్సంభవస్యోత్తమ్భనమ్. 15.

శ్రీ.భా:- అవ్యక్తమునుండి మహత్తు పుట్టుచున్నదనియు, మహత్తునుండి అహంకారము పుట్టుచున్నదనియు, అహంకారమునుండి ఆకాశము పుట్టుచున్నదనియు ఈ క్రమమునకు భిన్నముగ 'ఏతస్మాజ్జాయతే ప్రాణః' అనియు నీవిధమైన శ్రుతులయందు చెప్పబడినట్లు 'ఈ పరబ్రహ్మమునుండి ప్రాణము పుట్టుచున్నది' అనియు, ఈ పరబ్రహ్మమునుండి ఆకాశము పుట్టుచున్నదనియు ఈ పరబ్రహ్మనుండి నామరూప అన్నములు పుట్టుచున్నవనియు ఇట్లు సృష్టి క్రమము ఆయా పదార్థస్వరూపుడగు సర్వేశ్వరుడు ఆయా కార్యపదార్థములకు కారణమని గ్రహించినపక్షముననే ఉపపన్నమగుచున్నది.అట్లుకాకున్న సృష్టిని వర్ణించునపుడెల్ల బ్రహ్మమునుండి పుట్టుచున్నది బ్రహ్మనుండి పుట్టుచున్నదనుట విరోధించును. ఈ హేతువులవలన 'ఏతస్మాజ్జాయతే ప్రాణః' ఇత్యాది శ్రుతివాక్యము సహితము పరబ్రహ్మము సర్వపదార్థములకును సాక్షాత్తుగనే కారణమగుటను బలపఱచుచున్నది.

232. అంతరా విజ్ఞానమనసీ క్రమేణ తల్లింగాదితి చేన్నావిశేషాత్ 2-3-16.

టీ:- అంతరా = ప్రాణమునకును, మహాభూతములకు మధ్యను, విజ్ఞానమనసీ = ఇంద్రియములు, మనస్సును్ను, క్రమేణ = వరుసగా, (జాయంతే = పుట్టుచున్నవి). ఏలననగా, తల్లింగాత్ = అట్టి జన్మమును తెలియజేయు హేతువులుండుట వలన, ఇతిచేత్ = ఇట్లంటివేని, న = అది యుక్తముగాదు. ఏలననగా, అవిశేషాత్ = 'ఏతస్మాజ్జాయతే'అనునది ప్రాణాదులన్నింటితోను సమానముగ అన్వయించుటవలన.

తా:-శ్రుత్యంతరమున తెలియవచ్చు క్రమప్రకారము పఠింపబడిన ఆకాశాదిభూతములతో సహపాఠముండుటనుబట్టి ఇంద్రియములును మనస్సున్ను ప్రాణమునకు తరువాతను ఆకాశాదిభూతములకు పూర్వము పుట్టినవను క్రమవిశేషమును 'ఏతస్మాజ్జాతే ప్రాణః' అనుశ్రుతివాక్యము తెల్పుచున్నట్లు తెలియవచ్చుచున్నదనుట యుక్తముగాదు. ఏలననగా, 'ఏతస్మాజ్జాయతే' అనునది ప్రాణాదులతో అన్నిటితోను సమానముగ సంబంధించుటచే ఈ వాక్యము ప్రాణాదులన్నియు సర్వేశ్వరునినుండి పుట్టుచున్నవని చెప్పుచున్నట్లు తెలియుచున్నది.

విజ్ఞానసాధనత్వాదిన్ద్రియాణి విజ్ఞానమిత్యుచ్యన్తే. యదుక్తమ్- 'ఏతస్మాజ్జాయత' ఇత్యాదినా సర్వస్య బ్రహ్మణోऽనన్తర కార్యత్వం శ్రావ్యతే, అతశ్చానేన వాక్యేన సర్వస్య సాక్షాద్బ్రహ్మణ ఉత్పత్తిరభిధ్యానలిఙ్గావగతోత్తభ్యత ఇతి; తన్నోపపద్యతే, క్రమవిశేషపరత్వాదస్య వాక్యస్య, అత్రాపి సర్వేషాం క్రమప్రతీతేః. ఖాదిషు తావచ్ఛ్రుత్యన్తరసిద్ధః క్రమోऽత్రాపి ప్రతీయతే. తైస్సహ పాఠలిఙ్గాత్ భూతప్రాణయోరన్తరాలే విజ్ఞానమనసీ అపి క్రమేణోత్పద్యేతే ఇతి ప్రతీయతే. అతస్సర్వస్య సాక్షాద్బ్రహ్మణ ఏవ సమ్భవస్యోత్తమ్భనమిదం వాక్యం న భవతీతి చేత్, తన్న; అవిశేషాత్- 'ఏతస్మాజ్జాయతే ప్రాణ' ఇత్యనేనావిశేషాత్ విజ్ఞానమనసోః ఖాదీనాం చ. 'ఏతస్మాజ్జాయత' ఇత్యనేన సాక్షాత్సంభవరూపసమ్బన్ధస్యాభిధేయస్య సర్వేషాం ప్రాణాదిపృథివ్యన్తానామవిశిష్టత్వాత్ స ఏవ విధేయః, న క్రమః. శ్రుత్యన్తరసిద్ధక్రమవిరోధాచ్చ నేదం క్రమపరమ్- 'పృథివ్యప్సు ప్రలీయత' ఇత్యారభ్య 'తమః పరే దేవ ఏకీభవతీ'త్యన్తేన క్రమాన్తరప్రతీతేః. అతోऽవ్యక్తాదిశరీరకాత్ పరస్మాద్బ్రహ్మణ ఏవ సర్వకార్యాణాముత్పత్తిః; తేజఃప్రభృతయశ్చ శబ్దాస్తదాత్మభూతం బ్రహ్మైవాభిదధతి. 16.

నన్వేవం సర్వశబ్దానాం బ్రహ్మవాచిత్వే సతి తైస్తైశ్శబ్దైస్తత్తద్వస్తువ్యపదేశో వ్యుత్పత్తిసిద్ధ ఉపరుధ్యేత; తత్రాహ --

ఆక్షేపము- విజ్ఞానసాధనములైనందున ఇంద్రియములు 'విజ్ఞాన'శబ్దముచే సూత్రమున పేర్కొనబడినవి. 'ఏతస్మాజ్జాయతే ప్రాణః మనస్సర్వేంద్రియాణి చ ఖం వాయుర్జ్యోతిరాపః పృథివీ విశ్వస్య ధారిణీ'

అను|శ్రుతివాక్యము ఈ|బ్రహ్మమునుండి ప్రాణము, మనస్సు, సర్వేంద్రియములు, ఆకాశము, తేజస్సు, ఉదకము సర్వమును భరించు పృథివియును పుట్టుచున్నవనుచు సర్వపదార్థములును బ్రహ్మమునుండి కలుగుచున్నవని తెల్పుచున్నది. అందుచే నిది బ్రహ్మమే సర్వపదార్థములకు సాక్షాత్తుగ కారణమని యిట్లు సంకల్పరూపమగు చిహ్నమువలన తెలియబడిన అంశమును బలపఱచుచున్నదని యింతకుపూర్వము తెల్పబడెను. అదిసంభవము గాదు. ఏలనన, ఈ శ్రుతివాక్యము ఒక పదార్థము తర్వాత మరొక పదార్థము పుట్టినక్రమమును తెల్పుచున్నది. కావున దీనికి సర్వపదార్థముల ఉత్పత్తిక్రమమును తెలియజేయుటయందే తాత్పర్యము. ఎట్లన్న, శ్రుత్యంతరములందు తెల్పియున్నట్లు ఆకాశము, వాయువు, ఉదకము, పృథివిలలో ఒకదాని తర్వాత ఒకటి పుట్టినక్రమమును ఈ శ్రుతివాక్యము తెలుపుచున్నది. ఇచ్చట చెప్పిన ఆకాశాదిభూతములతో సహపాఠముండుటను బట్టి ఇంద్రియ మనస్సులు ప్రాణమునకు తర్వాతను ఆకాశాదిభూతములకు పూర్వమునను పుట్టినట్లు ఈశ్రుతివలన స్పష్టమగుచున్నది. ఇట్లొక దానితర్వాత మరొకటి పుట్టిన క్రమవిశేషమును ఈ పై వాక్యము తెల్పుచున్నది, గాని సర్వపదార్థములకును బ్రహ్మము సాక్షాత్తుగ కారణమనెడి విషయమును బలపఱచుటలేదు.

సమాధానము- అది యుక్తముగాదు. ఈవాక్యమునందలి 'ఏతస్మాజ్జాయతే' (ఈ బ్రహ్మమునుండి పుట్టుచున్నది.) అనునది ఇంద్రియమనస్సులతోను, ఆకాశాదులతోను అనగా ప్రాణముమొదలు పృథివి వరకు శ్రుతియందు పఠింపబడిన వానితో నన్నింటితోను సమానముగ అన్వయించుచున్నందున అనగా బ్రహ్మమునుండి ప్రాణము పుట్టుచున్నదనియు, బ్రహ్మమునుండిమనస్సు పుట్టుచున్నదనియు, బ్రహ్మమునుండి ఇంద్రియములు పుట్టుచున్న వనియు, ఈవిధముగ ప్రతిపదార్థము బ్రహ్మమునుండి పుట్టుచున్నదనియు నిట్లు తెల్పుచుండుటచే ఈవాక్యమునకు బ్రహ్మనుండియే ప్రాణాదిపదార్థములు పుట్టుచున్నవనుటయే తాత్పర్యమనుట యుక్తము. కనుక యిది ప్రాణాదులలో ఒకదాని తర్వాత ఒకటి పుట్టుక్రమమును తెలియజేయుటకాదు. మరియు, ఈ శ్రుతి సృష్టిక్రమమును తెల్పునదియగునేని ఇందు తెల్పబడినక్రమము శ్రుత్యంతరమున తెల్పబడినక్రమముతో విరోధించును. 'ఏతస్మాజ్జాయతే ప్రాణః' అను శ్రుతియొక్క సృష్టిక్రమమును తెల్పునదియగుచో ఆకాశవాయ్వాదులు ప్రాణమునకు తర్వాత పుట్టినవి అనవలసివచ్చును. శ్రుతులను విచారించగా వాయువునుండి ప్రాణము పుట్టుచున్నట్లును, ఆకాశమునుండి వాయువు పుట్టుచున్నట్లును 'ఆకాశాద్వాయుః' ఇత్యాదులవలన తెలియును. కావున ఇందు విరోధముగలదు. అందుచే 'పృథివ్యప్సు ప్రలీయతే' అనువాక్యము మొదలు 'తమః పరే దేవ ఏకీ భవతి' (సుబా. 2) అనువరకును పృథివి ఉదకములందు, ఉదకము తేజస్సున, ఇట్లు మొదలిడి కడపట తమస్సు పరదేవతయందు లీనమగుచున్నదని చెప్పి యుండుటచే ఇచట వేరొకక్రమము చెప్పబడెను. దీనికి విరుద్ధమగుక్రమము చెప్పుచున్నందున 'ఏతస్మాజ్జాయతే ప్రాణః' అను శ్రుతివాక్యము వేరొకక్రమవిశేషమును చెప్పునది కాదని స్పష్టమగు చున్నది. కనుక ఈ శ్రుతివాక్యము కార్యభూతములగు సర్వపదార్థములును అవ్యక్తాదిస్వరూపుడగు పరబ్రహ్మనుండియే పుట్టుచున్నవని తెల్పుచున్నదనుట యుక్తము.'అగ్నేరాపః' తేజస్సునుండి ఉదకము పుట్టుచున్నదనియు, 'అద్భ్యః పృథివీ' ఉదకమునుండి పృథివి పుట్టుచున్నదని ఈ మొదలగువాక్యములందు అగ్న్యాదిపదములు అగ్న్యాదిపదార్థములలో అంతరాత్మయగు పరబ్రహ్మమునే తెల్పుచున్నవని యెఱుగునది.

అవ:-పైన తెల్పినప్రకారము సర్వశబ్దములు పరబ్రహ్మనే తెల్పునన్నచో ఆయా శబ్దములు వాని వాని ఉత్పత్తినిబట్టి వేరువేరుపదార్థములను తెల్పుటచే విరోధించునేయని శంకింపగా ఆ శంకను పరిహరించుటకై-

233. చరాచరవ్యపాశ్రయస్తు స్యాత్తద్వ్యపదేశోఽభాక్త స్తద్భావభావిత్వాత్ 2-3-17.

టీ:- తు = పూర్వపక్షమయుక్తము, చరాచరవ్యపాశ్రయః = స్థావరజంగమపదార్థములతో సంబంధించినదై, తద్వ్యపదేశః = వానిని తెలియజేయునట్టిశబ్దము, (బ్రహ్మణి = బ్రహ్మమును తెల్పువిషయమై) అభాక్తః = ముఖ్యార్థముగలదే (ఔపచారికము కానిది). ఎట్లన్న, తద్భావభావిత్వాత్ = సర్వపదార్థములును, బ్రహ్మము వాటిలో అంతరాత్మగనుండుటచే పదార్థములుగా నెన్నబడుటవలన.

తా:-స్థావరజంగమపదార్థములలో సంబంధించినదై వాని తెల్పునట్టి శబ్దము పరమాత్మను తెలియజేయువిషయమై ముఖ్యార్థముగలది. సర్వపదార్థములును పరమాత్మ వానిలోనంతర్యామిగా నుండుటనుబట్టియేగదా పదార్థములుగ నెన్నబడుచున్నవి.

తుశబ్దశ్చోదితాశఙ్కానివృత్త్యర్థః. నిఖిలజఙ్గమస్థావరవ్యపాశ్రయస్తత్తచ్ఛబ్దవ్యపదేశ అభాక్తః,- వాచ్యైకదేశే భజ్యత ఇత్యర్థః. సమస్తవస్తుప్రకారిణో బ్రహ్మణః ప్రకారభూతవస్తుగ్రాహిప్రత్యక్షాదిప్రమాణావిషయత్వాద్వేదాన్త శ్రవణాత్ప్రాక్ప్రాకార్యప్రతీతేః, ప్రకారిప్రతీతిభావభావిత్వాచ్చ తత్పర్యవసానస్య, లోకే తత్తద్వస్తుమాత్రే వాచ్యైకదేశే తే తే శబ్దాః భఙ్క్త్వా భఙ్క్త్వా వ్యపదిశ్యన్తే.

శ్రీ.భా:- సూత్రమునందలి తుశబ్దము ప్రసక్తమయిన ఆశంకను నివారించుటకు. స్థావరజంగమాత్మక పదార్థములను తెలియజేయు శబ్దములు తదంతరాత్మయగు బ్రహ్మమును తెలియజేయు విషయమై గౌణార్థములుగావు. అవి ముఖ్యార్థములే. శబ్దములు బ్రహ్మమును తెల్పునవగుటచే వాచకశక్తి కలవగుచున్నవి. బ్రహ్మము సర్వపదార్థములయందు ప్రవేశించి వాని నామరూపముల ప్రకటింపజేయుచున్నదని తెల్పు శ్రుతివాక్యములచే నిట్లు తెలియుచున్నది.

ఈ సూత్రమునకు వేరొకవిధమగు వ్యాఖ్యానము -

అవ:- తేజస్సు మొదలగుశబ్దములు అగ్న్యాది పదార్థములనుమాత్రము తెల్పుటయందు ముఖ్యార్థము లనియు ఆ అగ్న్యాదులకు అంతరాత్మయగు పరమాత్మను తెల్పుటయందు గౌణార్థములని శంకింపగా పరిహరించుటకై-

టీ:-తు= పూర్వపక్షమయుక్తము. చరాచరవ్యపాశ్రయః= స్థావరజంగమపదార్థములతో సంబంధించినదై, తద్వ్యపదేశః = లోకమునందాయా పదార్థములను మాత్రమే తెల్పుశబ్దము, భాక్తః= వాస్తవముగ ఆయా శబ్దవాచ్యుడగు పరమాత్మయొక్క ఏకదేశమునుమాత్రము తెల్పునది, స్యాత్= అగును, ఏలనన, (తత్పర్యవసానస్య = సర్వేశ్వరుని తెలియజేయునదిగ తెలియబడుట) తద్భావభావిత్వాత్= సర్వేశ్వరుడు ఆయా పదార్థములను శరీరముగ కలవాడనెడి జ్ఞానము కల్గినతర్వాత దగుటవలన (లోకమున అగ్న్యాదిశబ్దములు తేజస్సు మొదలగు పదార్థములనుమాత్రమే తెలియజేయునవగుట దోషముగాదు.)

తా:- స్థావరజంగమవస్తువులతో సంబంధించినవై లోకమున ఆయా పదార్థములకు వాచకములుగ తెలియవచ్చు శబ్దములు అట్టి స్థావరజంగమవస్తుశరీరుడగు సర్వేశ్వరునియొక్క అంశమును మాత్రము తెల్పును. ఏలననగ, పరమాత్మ ఆయా పదార్థములను శరీరముగ కలవాడు అనెడి జ్ఞానముకల్గినతర్వాతగదా లోకమున ఆయా పదార్థములకు వాచకములుగా తెలియవచ్చు శబ్దములు వాస్తవమునకు సర్వేశ్వరుని తెలియజేయునవని లోకులెరుగుదురు.

అథవా-తేజఃప్రభృతిభిశ్శబ్దైః తత్తద్వస్తుమాత్రవాచితయా వ్యుత్పన్నైర్బ్రహ్మణో వ్యపదేశో భాక్తస్స్యాత్- అముఖ్యస్స్యాదిత్యాశఙ్క్య, చరాచరవ్యపాశ్రయస్త్విత్యాద్యుచ్యతే. చరాచరవ్యపాశ్రయః తద్వ్యపదేశః- తద్వాచిశబ్దః, చరాచరవాచిశబ్దో బ్రహ్మణ్యభాక్తః-ముఖ్య ఏవ. కుతః? బ్రహ్మభావభావిత్వాత్ సర్వశబ్దానాం వాచకభావస్య; నామరూపవ్యాకరణశ్రుత్యా హి తథా వగతమ్. 17. (ఇతి తేజోఽధికరణమ్, 2.)

శ్రీభా:- సమస్తములగు స్థావరజంగమ పదార్థములతో సంబంధించినదై వానిని తెల్పుశబ్దము, తాను తెల్పవలసిన పదార్థమును సంపూర్ణముగ తెలియచేయక అట్టి పదార్థముయొక్క కొంతభాగమునుమాత్రము తెల్పుచున్నది.ఎట్లన్న స్థావరజంగమరూపములగు సర్వపదార్థములు పరబ్రహ్మముయొక్క ఆకారవిశేషములు. ఈ ఆకారవిశేషములను మాత్రమే తెల్పుటయందు ఉపయుక్తములగు ప్రత్యక్షాదిప్రమాణములట్లు ఆకారవిశేషములతో కూడిన పరబ్రహ్మమును తెల్పుటలో ఉపయుక్తములుగావు.అందుచే వేదాంతశాస్త్రమున జ్ఞానముకలుగుటకు పూర్వము ఆకారవిశేషములగు పదార్థములుమాత్రమే తెల్పుకొనబడుచున్నవేగాని ఈ పదార్థములు దేని ఆకారవిశేషములో అదిమాత్రము తెలియబడుటలేదు.ఈ పదార్థములు దేని ఆకారవిశేషములో ఆ వస్తువిషయకజ్ఞానమున్నచోకదా ఈ శబ్దములన్నియు ఆ పరబ్రహ్మమును తెల్పునవని యెఱుగుదురు. అట్టిజ్ఞానము సామాన్యముగ జనులకు లేనందున శబ్దములు వాస్తవముగ నవితెల్పవలసిన వస్తువుయొక్క ఒక్కొక్క అంశమును మాత్రము తెల్పుటకై ప్రయోగింపబడినవి. (**తేజోऽధికరణము ముగిసెను. 2.**)

56. ఆత్మాధికరణము. 2-3-3

234. నాత్మాऽశ్రుతేర్నిత్యత్వాచ్చ తాభ్యః 2-3-18.

టీ:- అశ్రుతేః = సృష్టిని వర్ణించు శ్రుతులయందు, జీవోత్పత్తి వినబడకపోవుటవలన, తాభ్యః = శ్రుతులవలన, నిత్యత్వాచ్చ = ఆత్మ నిత్యుడని వినబడుటవలనను, ఆత్మా = జీవుడు, న = జన్మించు వాడుకాడు.

తా:- సృష్టిప్రకరణమున ఎచటను ఆత్మపుట్టుచున్నట్లు చెప్పియుండనందునను శ్రుతులవలన ఆత్మనిత్యుడుగ తెలియవచ్చుచుండుటవలనను ఆత్మ జన్మించునది గాదు.

వియదాదేః కృత్స్నస్య పరస్మాద్బ్రహ్మణ ఉత్పత్తిరుక్తా. ఇదానీం జీవస్యాప్యుత్పత్తిరస్తి నేతి సంశయ్యతే. కిం యుక్తమ్? అస్తీతి. కుతః? ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞోపపత్తేః, ప్రాక్సృష్టేరేకత్వావధారణాచ్చ. వియదాదేరివ జీవస్యాప్యుత్పత్తివాదిన్యః శ్రుతయశ్చ సన్తి 'యతః ప్రసూతా జగతః ప్రసూతీ తోయేన జీవాన్ వ్యససర్జ భూమ్యామ్', 'ప్రజాపతిః ప్రజా అసృజత', 'సన్మూలాస్సోమ్యేమాస్సర్వాః ప్రజాస్సదాయతనాస్సత్ప్రతిష్ఠాః', 'యతో వా ఇమాని భూతాని జాయన్తే' ఇతి. ఏవం సచేతనస్య జగత ఉత్పత్తివచనాజ్జీవస్యాప్యుత్పత్తిః ప్రతీయతే. న చ వాచ్యం బ్రహ్మణో నిత్యత్వాత్ తత్త్వమస్యాదిభిశ్చ జీవస్య బ్రహ్మత్వావగమాజ్జీవస్య నిత్యత్వమితి, 'ఐతదాత్మ్యమిదం సర్వమ్', 'సర్వం ఖల్విదం బ్రహ్మ' ఇత్యేవమాదిభిః వియదాదేరపి బ్రహ్మత్వావగమాత్తస్యాపి నిత్యత్వప్రసక్తేః. **అతో జీవోऽపి వియదాదివదుత్పద్యత ఇతి.**

శ్రీభా:-ఆకాశాది ప్రపంచ మంతయును పరబ్రహ్మము నుండి పుట్టుచున్నదని చెప్పబడెను. ఇప్పుడొక సంశయము కలుగుచున్నది.

సంశయము- జీవుడు ఆకాశాదులవలెనే పుట్టుచున్నాడా లేదా?

పూర్వపక్షము- జీవుడు బ్రహ్మమునుండి పుట్టుచుండెననుటయుక్తము. అగుచో, ఒకవస్తువును తెల్సికొనుటచే అన్నివస్తువులును తెలియబడుచున్నవనుట, అనగా బ్రహ్మవ్యతిరిక్తమంతయు బ్రహ్మకార్యమగుటచే కారణభూతమగు బ్రహ్మను తెలియగనే, కార్యభూతమంతయు తెలియబడు చున్నదను వేదాంతప్రతిజ్ఞ పుట్టుచున్నది. మరియు సృష్టికి పూర్వము బ్రహ్మమొక్కడే ఉండెనని శ్రుతులు చెప్పుచున్నవి. మరియు ఆకాశాదులవలెనే జీవునికి జన్మముకలదనెడి శ్రుతులుగలవు. **'యతః ప్రసూతా జగతః ప్రసూతీ తోయేన జీవాన్ విససర్జ భూమ్యామ్'** (తై.అంభ.11)జగత్కారణుడగుబ్రహ్మము ఉదకముతో జీవులను భూమియందు సృజించెననియు, **'ప్రజాపతిః ప్రజా అసృజత'** (యజు.2అష్ట) బ్రహ్మము ప్రజలను సృష్టించెను. అనియు, **'సన్మూలాః సోమ్యేమాస్సర్వాః ప్రజా స్సదాయతనాః సత్ప్రతిష్ఠాః'** (ఛా.ఉ. 6-8-4) ఓశ్వేతకేతూ!ఈజనులందరూ సత్స్వరూపుడగుబ్రహ్మమునుండియే

పుట్టుచున్నారు. బ్రహ్మమునందే జీవించుచున్నారు. ఆ బ్రహ్మమువే ఆధారముగ నున్నారనియు, 'యతో వా ఇమాని భూతాని జాయంతే' (తైత్తి.1అ) ఏ బ్రహ్మమునుండి ఈ ప్రాణులు పుట్టుచున్నవోయనియు తెల్పెడిశ్రుతులయందు జీవవిశిష్టమగు జగదుత్పత్తిని గూర్చి చెప్పియుండుటచే జీవోత్పత్తి తెలియుచున్నది.

'తత్త్వమసి' (ఛా.3-14-1)ఓ శ్వేతకేతూ! ఆ బ్రహ్మమే నీవు, అనుటచే, జీవుడే బ్రహ్మయని చెప్పుటచే జీవుడు నిత్యుడు, అనగా జన్మరహితుడనరాదు. అట్లైనచో 'ఐతదాత్మ్యమిదం సర్వమ్', అనియు, 'సర్వం ఖల్విదం బ్రహ్మ' అనియు, దృశ్యమానమగు ఆకాశాది ప్రపంచమంతయు బ్రహ్మమేయనుటచే నిత్యమే అనవలెను. కనుక జీవుడును ఆకాశాదులవలెనే బ్రహ్మనుండి పుట్టుచున్నాడనుట యుక్తమే.

ఏవం ప్రాప్తేఽభిధీయతే- [నాత్మా శ్రుతేరితి.]నాత్మోత్పద్యతే, కుతః? శ్రుతేః- 'న జాయతే మ్రియతే వా విపశ్చిత్', 'జ్ఞాజ్ఞౌ ద్వావజా' ఇత్యాదిభిః జీవస్యోత్పత్తిప్రతిషేధో హి శ్రూయతే. ఆత్మనో నిత్యత్వం చ తాభ్యః - శ్రుతిభ్య ఏవావగమ్యతే, 'నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామేకో బహూనాం యో విదధాతి కామాన్', 'అజో నిత్యశ్శాశ్వతోఽయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే'ఇత్యాదిభ్యః. అతశ్చ నాత్మోత్పద్యతే. కథం తర్హి ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానప్రతిజ్ఞోపపద్యతే? ఇత్థముపపద్యతే - జీవస్యాపి కార్యత్వాత్కార్యకారణయోరనన్యత్వాచ్చ. ఏవం తర్హి వియదాదివత్ ఉత్పత్తిమత్త్వమఙ్గీకృతం స్యాత్. నేత్యుచ్యతే.-కార్యత్వం హి నామైకస్య ద్రవ్యస్యావస్థాన్తరాపత్తిః, తజ్జీవస్యాప్యస్త్యేవ. ఇయాంస్తు విశేషః-- వియదాదేః అచేతనస్య యాదృశోఽన్యథాభావో న తాదృశో జీవస్య. జ్ఞానసఙ్కోచవికాసలక్షణో జీవస్యాన్యథాభావః, వియదాదేస్తు స్వరూపాన్యథాభావలక్షణః. సేయం స్వరూపాన్యథాభావలక్షణ ఉత్పత్తిర్జీవే ప్రతిషిధ్యతే.

సిద్ధాంతము- ఇట్లు చెప్పరాదు. ఆత్మ పుట్టునదికాదు. 'న జాయతే మ్రియతే వా విపశ్చిత్' (కఠ.2-18) జ్ఞాతయగు ఆత్మ పుట్టునది, గిట్టునదికాదనియు, 'జ్ఞాజ్ఞౌ ద్వావజౌ' (శ్వే.1-9)జీవాత్మ పరమాత్మలిద్దరు జన్మించువారు కారనియు శ్రుతివాక్యములు జీవుడు జన్మించడని తెల్పుచున్నవి. 'నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామేకో బహూనాం యో విదధాతి కామాన్' (శ్వే.6-13) నిత్యులలో నిత్యుడును, చేతనులలో చేతనుడును, అనేకులలో నొక్కడునగు పరమాత్మ కోర్కెలనెరవేర్చుచున్నాడనియు, 'అజో నిత్యశ్శాశ్వతోఽయం పురాణో న హన్యతే హన్యమానే శరీరే' (కఠ.2-18) జీవుడుజన్మరహితుడును, నిత్యుడును,నాశరహితుడును, అనాదిగనుండు వాడును, శరీరము నశించినను నాశమునొందని వాడును, అనియు, ఈ మొదలగు శ్రుతులు జీవుడు నిత్యుడనుటచే జీవుడు జన్మించడనుట యుక్తము.

జీవుడు బ్రహ్మమునుండి పుట్టక, అనగా ఆకాశాదులవలెనే బ్రహ్మకార్యముగాని పక్షమున, ఒకవస్తువును తెల్సికొనుటచే అన్నివస్తువులు తెలియబడుననెడి వేదాంతశాస్త్రప్రతిజ్ఞ యెట్లు కల్గుననన్నచో,

జీవుడును కార్యమగుటచే కార్యకారణములు వేరుకాకపోవుటచే వేదాంతశాస్త్రపు ప్రతిజ్ఞ ఉపపన్నమే.జీవుడు కార్యభూతుడైనచో ఆకాశాదులవలె అతడు జన్మించువాడని అంగీకరించునట్లు అగునేయని శంకింప తగదు. ఏలననగా, కార్యమగుటయనగా అవస్థాంతరమును పొందుట కదా! జీవుడు అవస్థాంతరమును పొందునుగాన అతడును కార్యభూతుడే గాని జీవుని అవస్థాంతరము ఆకాశాదులవంటిది గాదు. ఎట్లన, జీవుడు తన జ్ఞానమునందు సంకోచవికాసాదుల పొందుటచే అవస్థాంతరమును పొందును. ఆకాశాదులు తమ స్వరూపమున అవస్థాంతరమును పొందును. జీవునికి స్వరూపమున మార్పులేదని శ్రుతులు తెల్పుచున్నవి.

ఏతదుక్తం భవతి- భోగ్యభోక్తృనియన్తౄన్ వివిక్తస్వభావాన్ ప్రతిపాద్య, భోగ్యగతముత్పత్త్యాదికం భోక్తరి ప్రతిషిధ్య, తస్య నిత్యతాం చ ప్రతిపాద్య, భోగ్యగతమ్ ఉత్పత్త్యాదికం భోక్తృగతం చాపురుషార్థాశ్రయత్వం నియన్తరి ప్రతిషిధ్య, తస్య నిత్యత్వం నిరవద్యత్వం సర్వదా సర్వజ్ఞత్వం సత్యసఙ్కల్పత్వం కరణాధిపాధిపత్వం, విశ్వస్య పతిత్వం చ ప్రతిపాద్య సర్వావస్థయో శ్చిదచితోస్తం ప్రతి శరీరత్వం, తస్య చాత్మత్వం ప్రతిపాదితమ్. అతస్సర్వదా చిదచిద్వస్తుశరీరతయా తత్ప్రకారం బ్రహ్మ.

తత్కదాచిత్స్వస్మాద్విభక్తవ్యపదేశానర్హాతి సూక్ష్మదశాపన్నచిదచిద్వస్తుశరీరం తిష్ఠతి, తత్కారణావస్థం బ్రహ్మ. కదాచిచ్చ విభక్తనామరూప స్థూలచిదచిద్వస్తుశరీరమ్; తచ్చ కార్యావస్థమ్. తత్ర కారణావస్థస్య కార్యావస్థాపత్త్యావచిదంశస్య కారణావస్థాయాం శబ్దాదివిహీనస్య భోగ్యత్వాయ శబ్దాదిమత్తయా స్వరూపాన్యథాభావరూపవికారో భవతి. చిదంశస్య చ కర్మఫలవిశేషభోక్తృత్వాయ తదనురూపజ్ఞానవికాసరూపవికారో భవతి. ఉభయప్రకారవిశిష్టే నియన్త్రంశే తదవస్థతదుభయవిశిష్టతారూపవికారో భవతి. కారణావస్థాయా అవస్థాన్తరాపత్తిరూపో వికారః ప్రకారద్వయే ప్రకారిణి చ సమానః. అత ఏవైకస్యావస్థాన్తరాపత్తిరూపవికారాపేక్షయా 'యేనాశ్రుతం శ్రుత'మిత్యేకవిజ్ఞానేన సర్వవిజ్ఞానం ప్రతిజ్ఞాయ మృదాదిదృష్టాన్తో 'యథా సోమ్యైకేనే'త్యాదినా నిదర్శితః. ఈదృశజ్ఞానసఙ్కోచవికాసకరతత్తద్దేహసమ్బన్ధవియోగాభిప్రాయా జీవస్యోత్పత్తిమరణవాదిన్యః, 'ప్రజాపతిః ప్రజా అసృజత' ఇత్యాద్యాః శ్రుతయః. అచిదంశవత్ స్వరూపాన్యథాత్వాభావాభిప్రాయా ఉత్పత్తిప్రతిషేధవాదిన్యో నిత్యత్వవాదిన్యశ్చ 'న జాయతే మ్రియత' ఇత్యాద్యాః, 'నిత్యో నిత్యానా' మిత్యాద్యాశ్చ శ్రుతయః స్వరూపాన్యథాత్వజ్ఞానసఙ్కోచవికాసరూపోభయవిధానిష్టవికారా భావాభిప్రాయాః, 'స వా ఏష మహానజ ఆత్మాఽజరోఽమరోఽమృతో బ్రహ్మ 'నిత్యో నిత్యానా' మిత్యాద్యాః పరవిషయాః శ్రుతయః। ఏవం సర్వదా చిదచిద్వస్తువిశిష్టస్య బ్రహ్మణః ప్రాక్సృష్టేరేకత్వావధారణం చ నామరూపవిభాగభావాదుపపద్యతే. 'తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీత్ తన్నామరూపాభ్యాం వ్యాక్రియతే'తి హి నామరూపవిభాగభావాభ్యాం నానాత్వైకత్వే వదంతీతి.

శ్రుతివాక్యములు భోగ్యములగు ఆకాశాదులను, భోక్తలగు జీవులను, నియంతయగు పరమాత్మను విలక్షణ స్వరూపులుగ ప్రతిపాదించి భోగ్యపదార్థములగు ఆకాశాదులకుగల ఉత్పత్త్యాదులు భోక్తలగు జీవులకు లేవనియు, జీవులు జన్మించువారుకారనియు, అగుటచే జీవులునిత్యులనియు తెల్పి, ఆపై భోగ్యపదార్థములగు ఆకాశాదులకుగల ఉత్పత్త్యాదులును భోక్తలగు జీవులకుగల కర్మవశ్యత్వమును, నియంతయగు పరమాత్మకు లేవనియు, కావున అతడునిత్యుడును, నిందారహితుడును, సర్వజ్ఞుడును, సత్యసంకల్పుడును, కరణాధిపాధిపుడనియు, సకలజగత్తునకును పాలకుడనియు, నిట్లు ప్రతిపాదించి, ఆపై చేతనులగు జీవులును అచేతనులగు ఆకాశాదులును సర్వావస్థలయందు పరమాత్మకు శరీరభూతములనియు, అతను శరీరభూతములగు చేతనాచేతనములకు ఆత్మయనియు తెల్పుచున్నవి. అందుచే పరబ్రహ్మము చేతనాచేతనవిశిష్టమైనది. అది సూక్ష్మచిదచిద్విశిష్టమైనపుడు కారణావస్థయు, స్థూలచిదచిద్విశిష్టమైనచో కార్యావస్థయు కలదగును. కారణావస్థయందు చేతనాచేతనములు నామరూపవిభాగానర్హముగ, కార్యావస్థయందు నామరూపవిభాగార్హముగ నుండును. బ్రహ్మము కారణావస్థనుండి కార్యావస్థను పొందునపుడు దానియందలి అచిత్పదార్థము కారణావస్థ యందు శబ్దస్పర్శరూపరసగంధరహితమై, కార్యావస్థయందు భోగ్యముగనుండుటకై శబ్దస్పర్శరూపరసగంధ సహితమై తన స్వరూపమున మార్పుగలదగును. ఇదియే అచిత్పదార్థముపొందెడి అవస్థాంతరము. చేతనాంశమగు జీవుడు, స్వకర్మఫలముల ననుభవించుట కనుగుణముగ, జ్ఞానమునందు సంకోచవికాసరూప వికారమును పొందును. ఇదియే జీవుడు పొందెడి యవస్థాంతరము. ఇట్లు కారణావస్థనుండి కార్యావస్థను పొందుటయనెడి వికారము శరీరభూతములగు చేతనాచేతనపదార్థములకును, శరీరియు నియంతయునగు బ్రహ్మమునకును సమానమే.

ఇట్లు శరీరశరీరిపదార్థములలో ఏదో యొకదానికి కలుగు అవస్థాంతరాపత్తి రూపమగు వికారమును బట్టియే 'యేనాశ్రుతం శ్రుతమ్' (ఛా.6-1-3) ఇత్యాది శ్రుతులు ఒక పదార్థమును తెల్సుకొనుటచేత అన్ని పదార్థములును తెల్సుకొనబడుచున్నవని ప్రతిజ్ఞచేసి మృత్తును తెలియుటచే ఘటాది పదార్థములు తెలియబడుటను ఉదాహరణముగ 'యథా సోమ్య' ఇత్యాది వాక్యములచే తెల్పుచున్నవి.

జీవునికి జన్మమరణములుకలవని తెల్పెడి 'ప్రజాపతిః ప్రజా అసృజత' (2అష్ట) మొదలగు పూర్వపక్షమున తెల్పినవగు శ్రుతివాక్యములు జీవునియొక్క జ్ఞానమున సంకోచవికాసనములనుగల్గించు శరీరసంయోగవి

యోగములను తెల్పుటయందే తాత్పర్యము. మరియు జీవునికి జన్మలేదనియు అతడు నిత్యుడని, తెల్పెడి 'న జాయతే మ్రియతే వా విపశ్చిత్', 'నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామ్' (బృ. 6-4-25) ఇత్యాదిశ్రుతివాక్యములు జీవుడచేతనపదార్థములవలె స్వరూపవికారముపొందడని తెల్పుచున్నవి. మరియు, 'స వా ఏష మహానజ ఆత్మాఽజరోఽమరోఽమృతో బ్రహ్మ' అనియు,'నిత్యో నిత్యానామ్' అనియు, బ్రహ్మము, స్వశరీరభూతములగు చేతనాచేతన పదార్థములవలె స్వరూపమున మార్పుగాని, జ్ఞానమున సంకోచవికాసములు పొందెడిదికాదని తెల్పునవి. ఇట్లు బ్రహ్మము మొదట నామరూప విభాగానర్హ మైనసూక్ష్మచిదచిద్విశిష్టమై, అదియే నామరూపవిభాగ విభక్తస్థూలచిదచిద్విశిష్టమగును. ఇట్లు విశిష్టములైన బ్రహ్మములు రెంటికిని అభేదము అనగా అద్వైతము-కనుక నిది విశిష్టాద్వైతమనబడును. ఇట్లెల్లకాలమును చేతనాచేతనవిశిష్టమగు బ్రహ్మము సృష్టికిపూర్వము నామరూప విభాగానర్హసూక్ష్మచేతనాచేతనవిశిష్టమై ఉండుటచే ఒక్కటియేయని శ్రుతులందు చెప్పియుండుట సంభవమే. కావుననే వాజసనేయులు 'తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీత్తన్నామరూపాభ్యాం వ్యాక్రియత' (బృ.3. 4-7) కారణావస్థయందు నామరూపములతో స్పష్టముగానట్టి యీ బ్రహ్మము కార్యావస్థయందు, నామరూపములతో స్పష్టము అగుచున్నదనెడి శ్రుతివాక్యమున నామరూపవిభాగములేనప్పుడీ బ్రహ్మమొక్కటి యనియు నామరూపవిభాగమున్నపుడనేకమనియు తెల్పుచున్నారు.

యే త్వవిద్యోపాధికం జీవత్వం వదన్తి, యే చ పారమార్థికోపాధికృతమ్, యే చ సన్మాత్రస్వరూపం బ్రహ్మ స్వయమేవ భోక్తృభోగ్యనియన్తృరూపేణ త్రిధావస్థితం వదన్తి, సర్వేఽప్యేతే అవిద్యాశక్తేరుపాధిశక్తేర్భోక్తృ భోగ్యనియన్తృశక్తీనాం చ ప్రలయకాలే అవస్థానేఽపి తదానీమేకత్వావధారణం నామరూపవిభాగాభావాదేవోపపాదయన్తి. 'వైషమ్యనైర్ఘృణ్యే న సాపేక్షత్వాత్', 'న కర్మావిభాగాదితి చేన్నానాదిత్వాదుపపద్యతే చాప్యుపలభ్యతే చ'ఇతి సూత్రాభ్యాం జీవభేదస్య తత్కర్మప్రవాహస్య చానాదిత్వాభ్యుపగమాచ్చ. ఇయాన్విశేషః- ఏకస్యానాద్యవిద్యయా బ్రహ్మ స్వయమేవ ముహ్యతి. అన్యస్య పారమార్థికానాద్యుపాధినా బ్రహ్మస్వరూపమేవ బధ్యతే, ఉపాధిబ్రహ్మవ్యతిరిక్తవస్త్వన్తరాభావాత్. అపరస్య బ్రహ్మైవ విచిత్రాకారేణ పరిణమతే, కర్మఫలాని చ అనిష్టాని భుఙ్క్తే. నియన్త్రంశస్య భోక్తృత్వాభావేఽపి సర్వజ్ఞత్వాత్స్వస్మాదభిన్నం భోక్తారమనుసన్దధాతీతి స్వయమేవ భుఙ్క్తే. అస్మాకం తు స్థూలసూక్ష్మావస్థచిదచిద్వస్తుశరీరం బ్రహ్మకార్యకారణోభయావస్థావస్థితమపి సర్వదా నిరస్తనిఖిలదోషగన్ధం సత్యసఙ్కల్పత్వాద్యపరిమితోదారగుణసాగరమవతిష్ఠతే. ప్రకారభూతచిదచిద్వస్తుగతాః అపురుషార్థాః స్వరూపాన్యథాభావాశ్చేతి సర్వం సమఞ్జసమ్. 18. (ఇతి ఆత్మాధికరణమ్, 3.)

సృష్టికిపూర్వము నామరూపవిభాగము లేకపోవుటచే వేదాంతులు బ్రహ్మమే అవిద్యోపాధియుక్తుడగునపుడు జీవుడుగ వ్యవహరింపబడుచున్నాడనెడి శాంకరులును, పారమార్థికోపాధియుక్తుడగు బ్రహ్మమే జీవుడను భాస్కరులును, సన్మాత్రస్వరూపమగు బ్రహ్మమే భోక్తగను భోగ్యముగను నియంతగను మూడువిధములుగ ఉన్నదనెడి యాదవులును, వీరందరు అవిద్యాశక్తియును, ఉపాధిశక్తియును, భోక్తృభోగ్యనియంతృత్వ శక్తులున్ను ప్రళయమునగూడ నున్నప్పటికినీ అప్పుడు బ్రహ్మమొక్కటియే ఉండెనని తెల్పుచున్నారు. అనగా వీరందరును అవిద్యాశక్తి మొదలగునవి ప్రళయమునగూడ ఉండునవియని అంగీకరించుచున్నారుగాన నామరూపములు లేకపోవుటనుబట్టి తప్ప మరొకవిధముగ వీరు సృష్టికి పూర్వము బ్రహ్మమొక్కటి యేయుండెననుట అశక్యము. మరియు, సూత్రకారుడును, 'వైషమ్యనైర్ఘృణ్యే న సాపేక్షత్వాత్' (బ్ర.సూ.2-1-34) అనియు, 'న కర్మావిభాగాదితిచే న్నానాదిత్వాదుపపద్యతే చాప్యుపలభ్యతే చ' (బ్ర.సూ. 2-1-35) అనియు, ఈ సూత్రములచే జీవభేదమును, కర్మ ప్రవాహమున్ను అనాదులనగా నిత్యములనిగదా చెప్పుచున్నాడు. ఇందు విశేషమేమన, వీరిలో అవిద్యోపాధి యుక్తమగు బ్రహ్మమే జీవుడనెడివారి మతమున, అనాద్యవిద్యచే బ్రహ్మమే మోహమును పొందుచున్నట్లు ఏర్పడెను. పారమార్థికోపాధియుక్తమగు బ్రహ్మమే జీవుడనెడి వారిమతమున, ఉపాధికంటెను బ్రహ్మముకంటెను

వేరుగ మరొకటి ఉన్నట్లంగీకరింపబడనందున పారమార్థికమును అనాదియునగు ఉపాధిచేత బ్రహ్మమే బంధింపబడుచున్నట్లు ఏర్పడెను. సన్మాత్రమగు బ్రహ్మమే భోక్తగను, భోగ్యముగను, నియంతగను, మూడువిధములుగ ఉన్నదనువారి మతమున బ్రహ్మమే విచిత్రాకారముగ పరిణమించుచున్నదనియు అనిష్టమగు కర్మఫలములను సైతము అనుభవించుచున్నదని ఏర్పడెను. ఒకవేళ మూడింటిలో నియంత్రంశమగు బ్రహ్మము భోక్తకాకపోయినను, సర్వజ్ఞుడగుటచే భోక్తను తనకంటెవేరుకానివానినిగ తెల్సుకొనుచున్నాడుగాన స్వయముగనే అనుభవించుచున్నాడు. విశిష్టాద్వైతమున స్థూలసూక్ష్మ చిదచిద్విశిష్టుడగు బ్రహ్మము కార్యకారణావస్థలు రెండిటియందును ఎట్టిదోషమును లేనిదిగను, సత్యసంకల్పత్వాది లెక్కలేని కల్యాణగుణములుకలదిగను అంగీకరింపబడుచున్నది. మరియు స్వరూపవికారాది దోషములు శరీరభూతములగు చిదచిత్పదార్థములతోమాత్రమే సంబంధించినవిగాన, నీమతమున ఇతర మతములందలి దోషము లేవియును లేవు. (ఆత్మాధికరణము ముగిసెను-3)

57. జ్ఞాధికరణము 2-3-4

235. జ్ఞోऽత ఏవ 2-3-19.

టీ:- అతఏవ = శ్రుతులనుండియే, (సః = జీవుడు) జ్ఞః = జ్ఞాతృత్వ స్వరూపుడు, (ఇతి = అని, ప్రతీయతే = తెలియుచున్నది)

తా:-జీవుడు జ్ఞాతృత్వస్వరూపుడని శ్రుతులనుండియే తెలియుచున్నది.

వియదాదివజ్జీవో నోత్పద్యత ఇత్యుక్తమ్. తత్ప్రసఙ్గేన జీవస్వరూపం నిరూప్యతే. కిం సుగతకపిలాభిమత చిన్మాత్రమేవాత్మనస్స్వరూపమ్? ఉత కణభుగభిమతపాషాణకల్పస్వరూపమచిత్స్వభావమేవాగన్తుకచైతన్యగుణకమ్? అథ జ్ఞాతృత్వమేవాస్య స్వరూపమితి. కిం యుక్తమ్? చిన్మాత్రమితి, కుతః? తథా శ్రుతేః. అన్తర్యామిబ్రాహ్మణే హి 'య ఆత్మని తిష్ఠ'న్నితి మాధ్యన్దినీయపర్యాయస్య స్థానే 'యో విజ్ఞానే తిష్ఠ'న్నితి కాణ్వా అధీయతే. తథా 'విజ్ఞానం యజ్ఞం తనుతే కర్మాణి తనుతేऽపి చ' ఇతి కర్తురాత్మనో విజ్ఞానమేవ స్వరూపం శ్రూయతే. స్మృతిషు చ 'జ్ఞానస్వరూపమత్యన్తనిర్మలం పరమార్థతః' ఇత్యాదిష్వాత్మనో జ్ఞానస్వరూపత్వం ప్రతీయతే.

- పూర్వాధికరణసంబంధము -

శ్రీభా:- ఆకాశాది పదార్థములవలె జీవుడు జన్మించడని పూర్వాధికరణమున తెల్పబడెను. ఇపుడు జీవునియొక్క స్వరూపము నిరూపింపబడును. ఇందొక సంశయము గలదు.

సంశయము- బౌద్ధులును, సాంఖ్యులును, ప్రతిపాదించునట్లు జీవుడు చిన్మాత్రస్వరూపుడా? వైశేషికులు చెప్పునట్లు పాషాణకల్పుడును అచిత్స్వభావుడునై అప్పుడప్పుడు వచ్చెడి చైతన్యముగలవాడా? కాక, జ్ఞాతయా అనగా జ్ఞాతృత్వ స్వరూపుడా?

పూర్వపక్షము- బౌద్ధసాంఖ్యపక్షముల ఉపపాదనము- జీవుడు చిన్మాత్రస్వరూపుడని చెప్పుట యుక్తము. శ్రుతులును ఇట్లే తెల్పుచున్నవి. అంతర్యామి బ్రాహ్మణమున 'య ఆత్మని తిష్ఠన్' (బృ.5-7-22) ఏ పరమాత్మ ప్రత్యగాత్మయందున్నాడో అని మాధ్యందినులు పఠించిన దానినే కాణ్వులు పఠించునపుడు 'యో విజ్ఞానే తిష్ఠన్' ఏ పరమాత్మవిజ్ఞానమున అనగా చిన్మాత్రస్వరూపుడగు జీవుని యందున్నాడోఅని పఠించుటచే జీవుని చిన్మాత్రస్వరూపునిగా అంగీకరించుచున్నారు. తైత్తిరీయులును 'విజ్ఞానం యజ్ఞం తనుతే కర్మాణి తనుతేపి చ' (తై.ఆ.5-1) విజ్ఞానము, అనగా చిన్మాత్రస్వరూపుడగు జీవుడు యజ్ఞమును కర్మలను చేయుచున్నాడనుటచే యజ్ఞాది కర్తయగు జీవుడు చిన్మాత్రస్వరూపుడని తెల్పుచున్నారు. 'జ్ఞానస్వరూపమత్యంతనిర్మలం పరమార్థతః'

(వి.పు.1-2-6) నిజమునకు నీయాత్మస్వరూపుడును నిర్మలస్వరూపుడును, అనెడి పురాణవచనమున్ను జీవుడు చిన్మాత్రస్వరూపుడని తెల్పుచున్నది.

అపరస్తు జీవాత్మనో జ్ఞానత్వే జ్ఞాతృత్వేచ స్వాభావికేఽభ్యుపగమ్యమానే తస్య సర్వగతస్య సర్వదా సర్వత్ర ఉపలబ్ధిప్రసఙ్గాత్, కరణానాం చ వైయ్యర్థ్యాత్. సుషుప్తిమూర్ఛాదిషు సతోఽప్యాత్మనః చైతన్యానుపలబ్ధేః, జాగ్రతస్సామగ్ర్యాం సత్యాం జ్ఞానోత్పత్తిదర్శనాదస్య న జ్ఞానం స్వరూపమ్, నాపి జ్ఞాతృత్వమ్, ఆగన్తుకమేవ చైతన్యమ్. సర్వగతత్వం చాత్మనోఽవశ్యాభ్యుపేత్యమ్, సర్వత్ర కార్యోపలబ్ధేః, సర్వత్రాత్మనస్సన్నిధానాభ్యుపగమాచ్ఛరీరగమనేనైవ కార్యసమ్భవే సతి గతికల్పనాయాం ప్రామాణాభావాచ్చ. శ్రుతిరపి సుషుప్తివేలాయాం జ్ఞానాభావం దర్శయతి 'నాహ ఖల్వయమేవం సమ్ప్రత్యాత్మానం జానాత్యయమహమస్మీతి నో ఏవేమాని భూతాని' ఇతి. తథా మోక్షదశాయాం జ్ఞానాభావం దర్శయతి. 'న ప్రేత్య సంజ్ఞా అస్తీ'తి. 'జ్ఞానస్వరూప' మిత్యాది ప్రయోగస్తు జ్ఞానస్య తదసాధారణగుణత్వేన లాక్షణిక ఇతి.

వైశేషికపక్ష ఉపపాదనము- మరికొందరు అనగా వైశేషికులు, జీవస్వరూపమునుగూర్చి యిట్లు చెప్పుచున్నారు. జ్ఞానముగాని జ్ఞాతృత్వముగాని జీవునికి స్వాభావికమైనచో సర్వగతుడగు జీవుడు ఎల్లపుడు నెల్లెడలను జ్ఞానముగగాని జ్ఞాతగగాని తెలియవలసివచ్చును. జీవుడు స్వయముగ జ్ఞానస్వరూపుడగుటచే నతడు సర్వమును స్వయముగ తెల్సికొనసమర్థుడు. కనుక చక్షురాదీంద్రియద్వారా తెలియవలెనన్న నియమము లేదుగనుక ఇంద్రియములతో ప్రయోజనమెద్దియు లేకపోవును. మరియు, సుషుప్తి, మూర్ఛమొదలగు అవస్థలయందు జీవాత్మయున్నప్పటికిని జ్ఞానమున్నట్లు తెలియబడదు. మరియు జాగ్రదవస్థయందు ఇంద్రియాద్యుపకరణములతో సంబంధమున్నప్పుడే జ్ఞానోత్పత్తి గల్గుచున్నట్లు తెలియుచున్నది. కావున జ్ఞానము జీవునియొక్క స్వరూపముగాదు. జీవుడు జ్ఞాత అనగా తెలివిగలవాడును గాడు. జ్ఞానము మధ్యవచ్చినదేగాని యది జీవునికి స్వాభావికముకానేరదు.

మరియు జీవుడు సర్వత్రయుండువాడని తప్పక అంగీకరింపవలెను. ఎందులకనిన, జీవుని కార్యములు అన్నిచోట్లను కన్పించుచున్నవి. ఎట్లన, దూరముననుండు సూర్యచంద్రులు మనచే తెలియబడుచుండిరిగదా. అట్టి సూర్యచంద్రాదులను తెలిసికొనుటకు మన శరీరేంద్రియాదులు ఆకాశాదిప్రదేశములకు పోవుచున్నవనుటకు ప్రమాణమెద్దియునులేదు. సుషుప్తిమోక్షావస్థలలో జ్ఞానములేదని శ్రుతులే చెప్పుచున్నవి. ఎట్లన, ఛందోగులు, 'నాహ ఖల్వయమేవం సంప్రత్యాత్మానం జానాత్యయమహమస్మీతి నో ఏవేమాని భూతాని' (ఛా.8-11-2) అనువాక్యమున ఈ సుషుప్త్యవస్థయందు జీవుడు నేనిట్టివాడనని తనను తెల్సికొననేరకపోవుటయేగాక, ఈ పృథివ్యాది భూతములనున్ను తెల్సికొననేరడనుటచే సుషుప్త్యవస్థయందు జీవునికి జ్ఞానములేనట్లు తెల్పుచున్నారు. మరియు, వాజసనేయులు 'న ప్రేత్య సంజ్ఞాస్తి' (బృ.6-5-13) శరీరసంబంధము వీడినపుడు జ్ఞానములేదనెడి వాక్యమున మోక్షావస్థయందు జీవుడు జ్ఞానశూన్యుడని తెల్పియుండిరి. గాన, 'జ్ఞానస్వరూపమత్యంత నిర్మలం' ఇత్యాదివాక్యములు జ్ఞానము జీవుని అసాధారణగుణమగుటచే దాని నతని స్వరూపముగా తెల్పుచున్నవింతియేగాన నట్లుచెప్పుట ఔపచారికముగాని ముఖ్యార్థముగాదని తెలియదగును.

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే - (జ్ఞోఽతఏవ) అయమాత్మా జ్ఞాతృస్వరూప ఏవ. న జ్ఞానమాత్రమ్, నాపి జడస్వరూపః. కుతః? అత ఏవ- శ్రుతేరేవేత్యర్థః. 'నాత్మా శ్రుతే'రితి ప్రకృతా శ్రుతిః. అత ఇతిశబ్దేన పరామృశ్యతే. తథా ఛాన్దోగ్యే ప్రజాపతివాక్యే ముక్తాముక్తాత్మస్వరూపకథనే 'అథ యో వేదేదం జిఘ్రాణీతి స ఆత్మా', 'మనసైవైతాన్ కామాన్ పశ్యన్ రమతే య ఏతే బ్రహ్మలోకే', 'సత్యకామస్సత్యసఙ్కల్పః', 'నోపజనం స్మరన్నిదం శరీరమ్ అన్యత్రాపి','న పశ్యో మృత్యుం పశ్యతి'. తథా వాజసనేయకే 'కతమ ఆత్మే'తి పృష్ట్వా 'యోఽయం విజ్ఞానమయః ప్రాణేషు హృద్యన్తర్జ్యోతిః పురుష' ఇతి. తథా,'విజ్ఞాతారమరే కేన విజానీయాత్', 'జానాత్యే వాయం పురుషః'. తథా 'ఏష హి ద్రష్టా శ్రోతా ఘ్రాతా రసయితా మన్తా బోద్ధా కర్తా విజ్ఞానాత్మా పురుషః', 'ఏవమేవాస్య పరిద్రష్టురిమాః షోడశ కలా' ఇతి. 19

సిద్ధాంతము- జీవుడు, బౌద్ధ సాంఖ్యులు ప్రతిపాదించునట్లు చిన్మాత్రస్వరూపుడుగాని, వైశేషికులు చెప్పునట్లు జడస్వరూపుడు కాడు. అతడు జ్ఞాతృత్వ స్వరూపుడనగా తెలివిగలవాడని శ్రుతులుతెల్పుచున్నవి. సూత్రమునందలి 'అతః' అనుపదము పూర్వసూత్రమునందలి శ్రుతిప్రమాణమును తెల్పుచున్నది.ఎట్లన,ఛందోగులు ముక్తాముక్త స్వరూపమునుగూర్చి పఠించునపుడు 'అథ యో వేదేదం జిఘ్రాణీతి స ఆత్మా' (ఛా.8-12-4) దీనిని వాసనజూచుచున్నానని తెల్సుకొనువాడు ఆత్మ అనియు, 'మనసైవైతాన్ కామాన్ పశ్యన్ రమతే య ఏతే బ్రహ్మలోకే' (ఛా.8-12-5) ఈ ముక్తాత్మ మనస్సుచే నీ కామములను తెల్సుకొనుచు బ్రహ్మలోకమునందు రమించుచున్నాడనియు, 'సత్యకామః సత్యసంకల్పః' (ఛా.8-1- 5) జీవుడు సత్యకాముడు సత్యసంకల్పుడనియు, 'నోపజనం స్మరన్నిదం శరీరమ్'(ఛా8-12-3) జీవుడు బంధుజన సమీపమున పడియుండు మృతకళేబరమును స్మరింపడనియు, వీరే మరొకచోట, 'న పశ్యో మృత్యుం పశ్యతి' (ఛా.7-26-2) బ్రహ్మను తెల్సుకొనిన జీవుడు మరల జన్మమరణరూపమగు సంసారమును పొందడనియును, చదివియుండుటవలనను, వాజసనేయులును, 'కతమ ఆత్మా' (బృ.6-3-7) అనుచోట జీవుడెట్టివాడని ప్రశ్నించి 'యో యం విజ్ఞానమయః ప్రాణేషు హృద్యంతర్జ్యోతిః పురుషః' (బృ.6-5-15) హృదయమునను ముఖ్యప్రాణమునను, ఇంద్రియములందును ఉండువాడును, జ్ఞానముగలవాడును, ప్రకాశస్వరూపుడును జీవుడని చెప్పియుండుటచేతను, మరొకచోట 'జానాత్యేవాయం పురుషః' ఈపురుషుడు తెల్సికొనువాడనుటచేతను, ప్రశ్నోపనిషత్తున' ఏష హి ద్రష్టా శ్రోతా ఘ్రాతా రసయితా మన్తా బోద్ధా కర్తా విజ్ఞానాత్మా పురుషః' (ప్ర.4-9) చూచువాడును, రుచిచూచువాడును, ఆలోచించువాడును, తెల్సుకొనువాడును, కర్తయును, అనగా చేయువాడును విజ్ఞానస్వరూపుడును ఈ జీవుడేయనియు, 'ఏవమేవాస్యపరిద్రష్టురిమాః షోడశకలాః' (ప్ర.6-5) తెల్సుకొనువాడగు ఈ జీవునికి పదునారు కళలు గలవనియు, చెప్పియుండుటచేతనున్ను జీవుడు జ్ఞాతృత్వస్వరూపుడని శ్రుతులవల్లనే తెలియుచున్నది.

యత్తూక్తం జ్ఞాతృత్వే స్వాభావికే సతి సర్వగతస్య తస్య సర్వదా సర్వత్రోపలబ్ధిః ప్రసజ్యత ఇతి, తత్రోచ్యతే

అవ:- జ్ఞాతృత్వము జీవునికి స్వాభావికమైనచో, ఇతడు సర్వగతుడైనందున ఇతడెల్లప్పుడు అన్నిచోట్లను జ్ఞాతగనే, అనగా తెల్సుకొనువాడుగనేతెలియవలెనేయనెడి ఆక్షేపమును పరిహరించుటకై-

236. ఉత్క్రాంతిగత్యాగతీనామ్ 2-3-20.

టీ:- ఉత్క్రాంతిగత్యాగతీనామ్ = శరీరమును విడుచుటకును, లోకాంతరమునకు పోవుటకును, వచ్చుటకును, (శ్రుతేః = శ్రుతియుండుటవలన, అణుః = జీవుడణుపరిమాణుడు.)

తా:- జీవుడు శరీరమునుండి బయల్పడుట లోకాంతరమునకుపోవుట అటనుండి మరల వచ్చుటలను శ్రుతులు తెల్పుటచే జీవుడు అణుపరిమాణుడని తెలియుచున్నది.

నాయం సర్వగతః. అపి తు అణురేవాయమాత్మా. కుతః? ఉత్క్రాన్తిగత్యాగతీనాం శ్రుతేః. ఉత్క్రాన్తిస్తావచ్ఛ్రూయతే 'తేన ప్రద్యోతేనైష ఆత్మా నిష్క్రామతి చక్షుషో వా మూర్ధ్నో వాన్యేభ్యో వా శరీరదేశేభ్య' ఇతి. గతిరపి 'యే వై కే చాస్మాల్లోకాత్ప్రయన్తి చన్ద్రమసమేవ తే సర్వే గచ్ఛన్తీ'తి. ఆగతిరపి 'తస్మాల్లోకాత్పునరేత్యస్మై లోకాయ కర్మణ' ఇతి. విభుత్వే హ్యేతా ఉత్క్రాన్త్యాదయో నోపపద్యేరన్. 20.

శ్రీభా:-జీవుడు. సర్వగతుడనగా సర్వత్ర ఉండువాడుగాడు. ఇతడు అణుపరిమాణుడే. చక్షురాది ఇంద్రియములగుండా ఈ శరీరములోనుండి బయల్పడి చంద్రాదిలోకములకుపోయి తిరిగి ఈ లోకమునకుపచ్చి శరీరమును ధరించుచున్నాడని శ్రుతులు తెల్పుటచే అతడు అణు పరిమాణుడనుట యుక్తము. వాజసనేయులు 'తేన ప్రద్యోతేనైష ఆత్మా నిష్క్రామతి చక్షుషో వా మూర్ధ్నో వా అన్యేభ్యో వా శరీరదేశేభ్యః' (బృ.6-4-2) ఈ జీవుడు

హృదయాగ్రము ప్రకాశింపగా నేత్రముద్వారాగాని, శిరస్సుద్వారాగాని, ఇతరేంద్రియములద్వారాగాని బయల్పడుచున్నాడు అను వాక్యమున జీవోత్క్రమణమును చెప్పియున్నారు. కౌషీతకులు 'ఏవైచాస్మాల్లోకాత్ప్ర యంతి చంద్రమసమేవ తే గచ్ఛంతి' (కౌ.1-2) ఎవరీలోకమును విడుచుచున్నారో వారు చంద్రుని పొందుచున్నారనియు, వాజసనేయులు, 'తస్మాల్లోకాత్పునరేత్యస్మై లోకాయ కర్మణే' (బృ.6-4-6) కర్మకై జీవుడు ఆ లోకమునుండి ఈ లోకమునకు వచ్చుచున్నాడని, తెల్పుటచే జీవుడంతట నుండువాడగుచో శరీరమునుండిబయల్పడుటయు లోకాంతరములకుపోవుటయుసంభవింపదు.

237. స్వాత్మనా చోత్తరయోః 2-3-21.

టీ:- ఉత్తరయోః = ఉత్క్రాంతికి తర్వాతవగు గత్యాగతులు స్వాత్మనా చ = జీవునిచే స్వయముగనే చేయవలసినవగుటచే, (అణుః = జీవుడణుపరిమాణుడు.)

తా:- వెనుకసూత్రమున చెప్పబడిన ఉత్క్రాంతిగత్యాగతులలో ఉత్క్రాంతికి తర్వాతవగు గత్యాగతివ్యాపారములు జీవునిచే స్వయముగనే చేయవలసినవగుటచే జీవుడణుపరిమాణుడని సిద్ధము.

చశబ్దోऽవధారణే. యద్యపి శరీరవియోగరూపత్వేనోత్క్రాన్తిః స్థితస్యాప్యాత్మనః కథఞ్చిదుపపద్యతే. గత్యాగతీ తు న కథఞ్చిదుపపద్యేతే; అతస్తే స్వాత్మనైవ సమ్పాద్యే.21.

శ్రీభా:-జీవుడు స్థిరముగ నుండువాడైనను, శరీరవియోగరూపమగుటచే ఉత్క్రమణము (శరీరమునుండి లేచిపోవుట) ఏదోవొక విధముగ కలుగవచ్చును. కాని, తక్కిన రెండును, అనగా ఈలోకమునుండి పరలోకమునకు పోవుట తిరిగివచ్చుటలు జీవునిచే స్వయముగ చేయవలసినవేగాని వేరువిధముగ సంభవింపవు.

238. నాణురతచ్ఛ్రుతేరితి చేన్నేతరాధికారాత్ 2-3-22.

టీ:- అతచ్ఛ్రుతేః = అణుత్వవిపరీతపరిమాణమును తెల్పుశ్రుతియుండుటచే, అణుః = అణుపరిమాణుడు, న = జీవుడు గాడు, ఇతిచేత్ = ఇట్లన్నచో, ఇతరాధికారాత్ = అది బ్రహ్మప్రకరణమగుటవలన, న = అట్లుచెప్పరాదు.

తా:- 'స వా ఏష మహానజ ఆత్మా' ఇత్యాదిశ్రుతులు జీవునికి మహత్పరిమాణమున్నట్లు తెల్పుచున్నవన్నచో, ఆ శ్రుతులు పరబ్రహ్మనుగూర్చి చెప్పుచుండుటచే అట్లనరాదు.

'యోऽయం విజ్ఞానమయః ప్రాణేష్వి'తి జీవం ప్రస్తుత్య 'స వా ఏష మహానజ ఆత్మే'తి మహత్త్వశ్రుతేః నాణుర్జీవ ఇతి చేన్న; ఇతరాధికారాత్.- జీవాదితరస్య- ప్రాజ్ఞస్య తత్రాధికారాత్. యద్యప్యుపక్రమే జీవః ప్రస్తుతః; తథాऽపి 'యస్యానువిత్తః ప్రతిబుద్ధ ఆత్మే' తి మధ్యే పరః ప్రతిపాద్యత ఇతి తత్సమ్బన్ధీదం మహత్త్వమ్, న జీవస్య. 22.

ఆక్షేపము- వాజసనేయులు 'యో యం విజ్ఞానమయః ప్రాణేషు' (బృ.6-3-7) ఎవడు ప్రాణములందు విజ్ఞానస్వరూపుడుగా నుండువాడోయని యిట్లు ప్రథమమున జీవునిగూర్చి తెల్పి తర్వాత 'స వా ఏష మహానజ ఆత్మా' (బృ.6-4-25)అతడు విభుపరిమాణుడు, జన్మరహితుడని తెల్పియున్నారు. కనుక జీవుడణుపరిమాణుడన తగదనిన,

సమాధానము- ప్రకరణమునుబట్టి చూచిన 'స వా ఏష మహానజ ఆత్మా' పరమాత్మనుగూర్చి విభుపరిమాణుడని చెప్పుచున్నదేగాని జీవునిగూర్చిగాదు. వాజసనేయులు ప్రారంభమున జీవునిగూర్చి చెప్పినను, మధ్యను 'యస్యానువిత్తః ప్రతిబుద్ధ ఆత్మా' (బృ.6-4-4) జీవునిచే ఉపాస్యుడును, ప్రాజ్ఞుడునగు ఆత్మయనెడివాక్యము పరమాత్మనుగూర్చి చెప్పమొదలిడి, ఆపై 'స వా ఏష మహానజ ఆత్మా' అని పరమాత్మ విభుపరిమాణమును చెప్పిరి గాన యిచట చెప్పిన విభుపరిమాణము పరమాత్మకేగాని జీవునికి గాదు.

239. స్వశబ్దోన్మానాభ్యాం చ 2-3-23.

టీ:-స్వశబ్దోన్మానాభ్యాం చ = అణుశబ్దమువలనను, సదృశపదార్థము నేర్చి పరిమాణమును చెప్పుటవల్లను (జీవుడు అణుపరిమాణుడని తెలియుచున్నది).

తా:- శ్రుతులందు జీవుడణుశబ్దముచే చెప్పబడుటచే అణు సదృశవస్తువు నేర్చి జీవుని పరిమాణము చెప్పుటచే జీవుడు అణువని తెలియుచున్నది.

సాక్షాదణుశబ్ద ఏవ శ్రూయతే. 'ఏషోఽణురాత్మా చేతసా వేదితవ్యో యస్మిన్ప్రాణః పఞ్చధా సంవివేశే'తి ఉద్ధృత్య మానమ్ ఉన్మానమ్. అణుసదృశం వస్తూద్ధృత్య తన్మానత్వం జీవస్య శ్రూయతే. 'వాలాగ్రశతభాగస్య శతధా కల్పితస్య చ. భాగో జీవస్స విజ్ఞేయ' ఇతి. 'ఆరాగ్రమాత్రో హ్యవరోఽపి దృష్టః' ఇతి చ. అతోఽణురేవాయమాత్మా.

శ్రీభా:- 'ఏషోఽణురాత్మా చేతసా వేదితవ్యో యస్మిన్ప్రాణః పంచధా సంవివేశ' (ముం.3-1-9) ఎవనియందు ప్రాణము ఐదువిధములుగ ప్రవేశించునో ఆ జీవుడణువు, మనసుచే తెలియదగినవాడను వాక్యము జీవుని పరిమాణమును అణుశబ్దముచేతనే తెల్పుచున్నది.సూత్రమునందలి 'ఉన్మాన' శబ్దమునకు సదృశపదార్థములనేర్చి పరిమాణమును తెల్పుటయని అర్థము. అణుసదృశపదార్థమునేర్చి దాని పరిమాణముగదా జీవునికికలదని శ్రుతులు తెల్పుచున్నవి. ఎట్లనగా 'వాలాగ్రశతభాగస్య శతధా కల్పితస్యచ। భాగో జీవస్స విజ్ఞేయః' ఒకరోమముయొక్క కొనను నూరుభాగములొనర్చి వానిలోనొక భాగమును మరల నూరుభాగములుగ విభజించినచో అందొకభాగమంతపరిమాణము జీవుడని తెలియవలెనని, 'ఆరాగ్రమాత్రో హ్యవరోఽపి దృష్టః' అనుశ్రుతివాక్యము జీవుడు ముల్లుకొనయంత సూక్ష్మమని తెలుపుచున్నది. కనుక జీవునిపరిమాణము అణువే.

అథస్యాత్- ఆత్మనోఽణుత్వే సకలశరీరవ్యాపినీ వేదనా నోపపద్యత ఇతి; తత్ర మతాన్తరేణ పరిహారమాహ --

అవ:- జీవుడణుపరిమాణుడగుచో శరీరమునందేదోయొక ప్రదేశమునమాత్ర ముండువాడుగాన అతడు శరీరమునందన్ని భాగములందలి సుఖదుఃఖములనెట్లనుభవింపగలడని మతాంతరులు శంకింపగా దానిని పరిహరించుటకై-

240. అవిరోధశ్చందనవత్ 2-3-24.

టీ:- చందనవత్ = మంచిగంధమువలెనే, అవిరోధః = (సర్వాంగములందలి దుఃఖముల ననుభవించుట) విరుద్ధముగాదు.

తా:-మంచిగంధమువలెనే జీవునికి సర్వాంగములందలి దుఃఖములననుభవించుట విరుద్ధముగాదు.

యథా హరిచన్దనబిన్దుర్దేహైకదేశవర్త్యపి సకలదేహవ్యాపినమాహ్లాదం జనయతి, తద్వదాత్మాఽపి దేహైక దేశవర్తీ సకలదేశవర్తినీం వేదనామనుభవతి. 24.

శ్రీభా:-హరిచందనముయొక్క బిందువు శరీరమునందేదోయొక ప్రదేశమునందున్నను అది శరీరము నందలి అన్నిప్రదేశములందును పరిమళించునట్లు జీవుడును శరీరమునందు ఏదోయొక చోట ఉండువాడైనను శరీరమునందలి అన్నిభాగములందుండు సుఖదుఃఖములననుభవించును.

241. అవస్థితివైశేష్యాదితి చేన్నాభ్యుపగమాద్ధృది హి 2-3-25.

టీ:- అవస్థితివైశేష్యాత్ = చందనబిందువునకు శరీరమునందొక ప్రదేశమున స్థితివిశేషము ఉండుటచే, ఇతిచేత్= (అట్టిస్థితి విశేషములేని జీవునకు చందనబిందు ఉదాహరణమువర్తింపదు) ఇట్లన్నచో, న = తగినదికాదు, హృది = హృదయమున, అభ్యుపగమాద్ధి = (జీవుని ఉనికి)అంగీకరింపబడెనుగదా.

తా:- చందనబిందువున కొక ప్రదేశమున స్థితియున్నట్లు జీవునికి అట్టి స్థితిలేకుండుటచేత జీవుని చందనబిందువుతో పోల్చుటతగదన్నచో, అట్లు చెప్పరాదు.జీవుడు హృదయప్రదేశముననుండుట శ్రుతిసమ్మతముగదా.

హరిచన్దనబిన్ద్వాదేర్దేహదేశవిశేషావస్థితివిశేషాత్తథాభావః, ఆత్మనస్తు తన్న విద్యత ఇతి చేన్న; ఆత్మనోऽపి దేహదేశవిశేషే స్థిత్యభ్యుపగమాత్. హృదయదేశే హ్యాత్మనః స్థితిః శ్రూయతే, 'హృది హ్యయమాత్మా తత్రైకశతం నాడీనా'మితి. తథా 'కతమ ఆత్మే'తి ప్రకృత్య 'యోऽయం విజ్ఞానమయః ప్రాణేషు హృద్యన్తర్జ్యోతి'రితి. ఆత్మనో దేశవిశేషస్థితిఖ్యాపనాయ చన్దనదృష్టాన్తః ప్రదర్శితః, న తు చన్దనస్య దేశవిశేషాపేక్షా. 25.

ఆక్షేపము- హరిచందనము మొదలగువాని బిందువు శరీరమునందేదో యొక ప్రదేశమున ఉండుటగలదు. కావున అది శరీరమునందన్నిచోట్లను పరిమళింపచేయును. జీవుడట్లు శరీరమున ఏదోయొక ప్రదేశముననున్నట్లు ఎచ్చటను చెప్పియుండలేదే యనిన,

సమాధానము- అట్లనుట తగదు. ఏలనన, 'హృది హ్యయమాత్మా తత్రైకశతం నాడీనామ్' ఈ జీవుడు హృదయమున నుండును. అచ్చట 101నాడులు కలవు అనుటచేతను, మరియు వాజసనేయులు 'కతమ ఆత్మా' (బృ.6-3-7) జీవుడెట్టివాడని ప్రశ్నించి 'యో యం విజ్ఞానమయః ప్రాణేషు హృద్యంతర్జ్యోతిః' ప్రాణములందు విజ్ఞానవంతుడుగను, హృదయమున జ్యోతిస్స్వరూపుడుగ ఉండువాడు ఈ జీవాత్మయని చెప్పిరి. జీవాత్మ శరీరమునందేదోయొక ప్రదేశమున నుండువాడని తెల్పుటకు మాత్రమే చందనబిందువును ఉదాహణముగ గొంటిమిగాన చందనబిందువుగూడ శరీరమునందు ఏదోయొకప్రదేశవిశేషమున మాత్రమే యుండవలెనను నియమములేదు.

ఏకదేశవర్తినస్సకలదేహవ్యాపికార్యకరత్వప్రకారం స్వమతేనాహ --

అవ:-జీవుడు శరీరమునందేదోయొక ప్రదేశమున నున్నను శరీరమునందన్నిచోట్లను తనపనులను ఒనర్చుట సంభవమేయను విషయమునుగూర్చి సూత్రకారులు తమయభిప్రాయమును తెల్పుచున్నారు.

242. గుణాద్వా లోకవత్ 2-3-26.

టీ:- వా = పైనచెప్పినట్లుకాదు, ఆలోకవత్ = మణులుమొదలగువానికాంతివలెనే, గుణాత్ = గుణవ్యాప్తివలన,

తా:-మణులుమొదలగువానికాంతివలె జీవుడును తన చైతన్యరూపమగు గుణముచే దేహమందంతటను వ్యాపించి యున్నాడు.

వాశబ్దో మతాన్తరవ్యావృత్త్యర్థః. ఆత్మా స్వగుణేన జ్ఞానేన సకలదేహం వ్యాప్య అవస్థితః. ఆలోకవత్- యథా మణిద్యుమణిప్రభృతీనామ్ ఏకదేశవర్తినామాలోకో నేకదేశవ్యాపీ దృశ్యతే, తద్వద్ధృదయస్థస్యాత్మనో జ్ఞానం సకలదేహం వ్యాప్య వర్తతే. జ్ఞాతుః ప్రభాస్థానీయస్య జ్ఞానస్య స్వాశ్రయాదన్యత్ర వృత్తిర్మణిప్రభావదుపపద్యత ఇతి ప్రథమసూత్రే స్థాపితమ్. 26.

శ్రీభా:- సూత్రమునందలి 'వా' శబ్దము పైన చెప్పిన మతము సరిగాదని తెలుపుచున్నది. సగుణమగు జ్ఞానముచే జీవాత్మ శరీరమందన్నిచోట్లను వ్యాపించియుండునది. ఎట్లన మణి సూర్యుడు మొదలగునవి ఒకే ప్రదేశముననున్నను వాటిప్రకాశమంతట వ్యాపించునట్లు హృదయమునందలి జీవాత్మజ్ఞానము శరీరమంతటను వ్యాపించుచున్నది. మణులకాంతి తాము ఉన్న చోటుకన్న యితరమునందంతటను వ్యాపించునట్లు జీవుని జ్ఞానమున్ను అతని ఉనికియగు హృదయమునకంటె యితరప్రదేశములను వ్యాపించుట తగినదను విషయముమొదటిసూత్రమున తెల్పబడెను.

నన్వుక్తం జ్ఞానమాత్రమేవాత్మేతి; తత్కథం జ్ఞానస్య స్వరూపవ్యతిరిక్తగుణత్వముచ్యతే? తత్రాహ --

అవ:- జ్ఞానముమాత్రమే ఆత్మయని పూర్వమే చెప్పబడెనుగదా, ఇట్లుండ ఆత్మస్వరూపమగు జ్ఞానము స్వరూపభిన్నమగు గుణమని ఎట్లు చెప్పతగునని శంకింపగా ఆ శంకను పరిహరించుటకై-

243. వ్యతిరేకో గంధవత్తథా చ దర్శయతి 2-3-27.

టీ:- గంధవత్ = గంధమువలెనే, వ్యతిరేకః = గుణమునకు స్వాశ్రయమునకంటె వేరైనదగుట (సంభవతి = సంభవమగు చున్నది).

తా:- పృథివీగుణమగు గంధము పృథివికంటె వేరైనట్లు ఆత్మగుణమగు జ్ఞానము ఆత్మకంటే వేరైనది.

యథా పృథివ్యాః గన్ధస్య గుణత్వేనోపలభ్యమానస్య తతో వ్యతిరేకః, తథా జానామీతి జ్ఞాతృగుణత్వేన ప్రతీయమానస్య జ్ఞానస్యాత్మనో వ్యతిరేకస్సిద్ధః. దర్శయతి చ శ్రుతిః, 'జానాత్యేవాయం పురుష' ఇతి. 27.

శ్రీభా:- గంధము పృథివీగుణమై దానికంటె వేరుగ తెలియునట్లు 'నేను తెల్సుకొనుచున్నాను' అన్నచో తెల్సుకొనుట అనగా జ్ఞానము తెలివిగల జ్ఞాతయగు జీవునియొక్క గుణముగ తెలిసి జీవునికంటే వేరైనదిగ ఏర్పడుచున్నది. 'జానాత్యేవాయం పురుషః' అనుశ్రుతివాక్యమున్ను ఈఆత్మతెల్సుకొనుచున్నాడనుటచే తెలివియనునది ఆత్మయొక్క గుణమనిగదా తెల్పుచున్నది.

244. పృథగుపదేశాత్ 2-3-28.

టీ:- పృథక్ = (జీవుడును అతని విజ్ఞానమును) వేరుగ, ఉపదేశాత్ = శ్రుతియందు చెప్పి యుండుటచే (జీవునికంటె విజ్ఞానము వేరైనది.)

తా:-విజ్ఞానము జీవునికంటె వేరైనదిగ శ్రుతియందు చెప్పియుండుటచే విజ్ఞానము జీవునికంటె వేరని తెలియుచున్నది.

స్వశబ్దేనైవ విజ్ఞానం విజ్ఞాతుః పృథగుపదిశ్యతే 'న హి విజ్ఞాతుర్విజ్ఞాతేర్విపరిలోపో విద్యత' ఇతి. 28.

శ్రీభా:-వాజసనేయులు 'న హి విజ్ఞాతర్విజ్ఞాతేర్విపరిలోపో విద్యతే' (బృ.6-3-30) విజ్ఞాతయొక్క అనగా ఆత్మయొక్క విజ్ఞానమునకెన్నడును లోపములేదనెడివాక్యమున విజ్ఞానమును ఆత్మకంటె వేరైనదిగ స్పష్టముగ తెల్పియున్నారు.

యత్తూక్తం 'యో విజ్ఞానే తిష్ఠన్', 'విజ్ఞానం యజ్ఞం తనుతే', 'జ్ఞానస్వరూపమత్యన్తనిర్మల'మిత్యాదిషు జ్ఞానమేవాత్మేతి వ్యపదిశ్యత ఇతి, తత్రాహ --

అవ:- అయినను 'యో విజ్ఞానే తిష్ఠన్' (బృ.5-7-22) పరమాత్మ విజ్ఞానస్వరూపుడగు ఆత్మయందున్నాడనియు, 'విజ్ఞానం యజ్ఞం తనుతే'(తై.ఆ.5-1) విజ్ఞానస్వరూపుడగు జీవుడుయజ్ఞము చేయుచున్నాడనియు, 'జ్ఞానస్వరూపమత్యంతనిర్మలమ్' (వి.పు.1-2-6) జీవుడు జ్ఞానస్వరూపుడును, మిక్కిలి నిర్మలుడును అనియు, ఈమొదలగు శ్రుతిస్మృతివాక్యములు జ్ఞానమును జీవుని స్వరూపముగ తెల్పుచున్నవేయని శంకింపగా, యిట్టిశంకను పరిహరించుటకై-

245. తద్గుణసారత్వాత్తద్వ్యపదేశః ప్రాజ్ఞవత్ 2-3-29.

టీ:-తు = శంక తగినదికాదు, తద్గుణసారత్వాత్ = (జీవుడు) విజ్ఞానమును ప్రధానగుణముగ కలిగియుండుటవలన, ప్రాజ్ఞవత్ = పరమాత్మకువలె, తద్వ్యపదేశః = జీవునికి విజ్ఞానమను వ్యవహారము (సిద్ధ్యతి = సిద్ధించుచున్నది)

తా:- ఆనందము బ్రహ్మకు ప్రధానగుణమగుటచే బ్రహ్మమును ఆనందమని శ్రుతులందు వ్యవహరించునట్లు విజ్ఞానము జీవుని ప్రధానగుణమగుటచే జీవుడును విజ్ఞానమని శ్రుతిస్మృతులయందు వ్యవహరింపబడుట యుక్తమే.

తుశబ్దశ్చోద్యం వ్యావర్తయతి. తద్గుణసారత్వాత్ - విజ్ఞానగుణసారత్వాదాత్మనో విజ్ఞానమితి వ్యపదేశః. విజ్ఞానమేవాస్య సారభూతో గుణః. యథా ప్రాజ్ఞస్యానన్దస్సారభూతో గుణ ఇతి ప్రాజ్ఞ ఆనన్దశబ్దేన వ్యపదిశ్యతే; 'యదేష ఆకాశ ఆనన్దో న స్యాత్', 'ఆనన్దో బ్రహ్మేతి వ్యజానాది'తి. ప్రాజ్ఞస్య హ్యానన్దస్సారభూతో గుణః 'స ఏకో బ్రహ్మణ ఆనన్దః', 'ఆనన్దం బ్రహ్మణో విద్వాన్, న

బిభేతి కుతశ్చ నే'తి. యథా వా 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ ఇతి విపశ్చితః ప్రాజ్ఞస్య జ్ఞానశబ్దేన వ్యపదేశః. 'సహ బ్రహ్మణా విపశ్చితా', 'యస్సర్వజ్ఞ' ఇత్యాదిషు ప్రాజ్ఞస్య జ్ఞానం సారభూతో గుణ ఇతి విజ్ఞాయతే. 29.

శ్రీభా:- విజ్ఞానము జీవునియొక్క ప్రధాన గుణమగుటచే జీవుడు విజ్ఞానమనియే శ్రుతి స్మృతులయందు వ్యవహరింపబడుచున్నాడు. ఎట్లనిన, ఆనందము పరమాత్మయొక్క ప్రధానగుణమగుటచే 'య ఏష ఆకాశ ఆనందో న స్యాత్', 'ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్' అనియు పరమాత్మ ఆనందమని చెప్పబడుటలేదా? ఆనందము బ్రహ్మకు ప్రధానగుణమని 'స ఏకో బ్రహ్మణ ఆనందః' అట్టిదొకటి బ్రహ్మముయొక్క ఆనందమనియు, 'ఆనందం బ్రహ్మణో విద్వాన్నబిభేతి కుతశ్చన' బ్రహ్మముయొక్క ఆనందమును తెల్సికొనిన పురుషుడు దేనినుండి భయపడడనియు యిట్లు శ్రుతివాక్యములచే తెలియుచున్నది.

ఈ సూత్రమునకు మరొకవిధమగు వ్యాఖ్యానము:-

తా:- జ్ఞానము బ్రహ్మముయొక్క ప్రధానగుణమగుటచే బ్రహ్మము జ్ఞానమని వ్యవహరింపబడునట్లు (అన్నదే రెండవ వ్యాఖ్యయందలి భేదము)

శ్రీభా:- జ్ఞానము బ్రహ్మముయొక్క ప్రధానగుణమగుటచే 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' ఇత్యాది శ్రుతివాక్యములందు బ్రహ్మము జ్ఞానమని వ్యవహరింపబడునట్లు విజ్ఞానము జీవుని యొక్క ప్రధానగుణమగుటచే జీవుడును విజ్ఞానమని శ్రుతిస్మృతులయందు వ్యవహరింపబడుట యుక్తమే. జ్ఞానము బ్రహ్మముయొక్క ప్రధానగుణమగునట్లు 'సహ బ్రహ్మణా విపశ్చితా' ముక్తపురుషుడు జ్ఞానవంతుడగు పరమాత్మతోగూడభోగముల ననుభవించుననియు, 'యస్సర్వజ్ఞస్సర్వవిత్' ఏ పరమాత్మ సర్వమునుగూర్చిన సామాన్యజ్ఞానమును విశేషజ్ఞానమును కల్గియున్నాడోయనియు, నీ మొదలగు వాక్యములవలన తెలియుచున్నది.

246. యావదాత్మభావిత్వాచ్చ న దోషస్తద్దర్శనాత్ 2-3-30.

టీ:- (విజ్ఞానస్య = విజ్ఞానము) యావదాత్మభావిత్వాచ్చ = ఎంతవరకీయాత్మయుండునో అంతవరకు ఉండునట్టి ధర్మమైనందునను, దోషః = (ఆత్మను విజ్ఞానమని వ్యవహరించుట) దోషము, న = కాదు, ఏలనన, తద్దర్శనాత్ = లోకమున నట్లు కన్పడుటవలన.

తా:-విజ్ఞానము ఆత్మకు స్వాభావికమగు గుణమగుటచే ఆత్మను విజ్ఞానమని వ్యవహరించుట దోషముగాదు. ఉదా:- లోకమున ఆవులకు స్వాభావికమగు ధర్మము బోడి ఆవులయందు ఉండుటచే వాటినిగూడ ఆవులని పిలుచుచుంటిమిగదా!

విజ్ఞానస్య యావదాత్మభావిధర్మత్వాత్తేన తద్వ్యపదేశో న దోషః. తథా చ ఖణ్డాదయో యావత్స్వరూపభావిగోత్వాది ధర్మశబ్దేన గౌరితి వ్యపదిశ్యమానా దృశ్యన్తే. స్వరూపనిరూపణధర్మత్వాదిత్యర్థః. చకారాత్ జ్ఞానవదాత్మనోఽపి స్వప్రకాశత్వేన విజ్ఞానమితి వ్యపదేశో న దోష ఇతి సముచ్చినోతి. 30.

శ్రీభా:- విజ్ఞానము ఆత్మయుండువరకు ఉండుధర్మముగాన ఆత్మను విజ్ఞానమని వ్యవహరించుటదోషముగాదు.

ఉదా:- లోకమున గోవులకు స్వాభావికమగు ధర్మము గోవులయందు ఎప్పుడును ఉండుటచే కొమ్ములులేని గోవునుగూడ గోవనియే వ్యవహరించుచుంటిమి. జ్ఞానమువలె ఆత్మయును స్వయంప్రకాశమగుటచే శ్రుతులు ఆత్మను విజ్ఞానమని వ్యవహరించు చున్నట్లు సూత్రమునందలి 'చ' కారము సూచించుచున్నది.

యచ్చోక్తం సుషుప్త్యాదిషు జ్ఞానాభావాత్ జ్ఞానస్య న స్వరూపానుబన్ధి ధర్మత్వమితి, తత్రాహ-

అవ:-సుషుప్త్యాద్యవస్థలయందు జ్ఞానమున్నట్లు తెలియకున్నందున అది జీవుని స్వరూపముతో సంబంధించినదిగాదు. అనగా స్వాభావికధర్మముకాదని శంకింపగా అట్టిశంకను పరిహరించుటకై-

247. పుంస్త్వాదివత్త్వస్య సతోఽభివ్యక్తియోగాత్ 2-3-31.

టీ:- తు = శంక తగినదిగాదు, పుంస్త్వాదివత్ = పుంస్త్వసూచకమగు ధాతువువలెనే, సతః = సుప్త్యాద్యవస్థల యందు స్పష్టముగ తెలియరానట్టి, తస్య = జ్ఞానమునకు, అభివ్యక్తియోగాత్ = ప్రకటీభావము కలుగుటవలన (జ్ఞానమెప్పుడును ఉండినదే.)

తా:- బాల్యాదులయందు స్పష్టముగ తెలియరానిదై బీజరూపమైన పుంస్త్వసూచకమగు ధాతువు యౌవనకాలమున స్పష్టముగ తెలియవచ్చునట్లే సుషుప్త్యాద్యవస్థలలో స్పష్టముగ తెలియరానిదై బీజరూపముగనున్న జ్ఞానము ప్రబోధసమయమున స్పష్టముగ తెలియుచున్నది.

తుశబ్దశ్చోదితాశఙ్కానివృత్త్యర్థః. అస్య- జ్ఞానస్య, సుషుప్త్యాదిష్వపి విద్యమానస్య జాగర్యాదిష్వభివ్యక్తిసమ్భవాత్ స్వరూపానుబన్ధిధర్మత్వోపపత్తిః. పుంస్త్వాదివత్- యథా పుంస్త్వాద్యసాధారణస్య ధాతోర్బాల్యావస్థాయాం సతోఽప్యనభివ్యక్తస్య యువత్వేఽభివ్యక్త్యా పుంసస్తద్వత్తా న కాదాచిత్కీ భవతి. సప్తధాతుమయత్వం హి శరీరస్య స్వరూపానుబన్ధి, 'తత్సప్తధాతు త్రిమలం ద్వియోని చతుర్విధాహారమయం శరీర'మితి శరీరస్వరూపవ్యపదేశాత్. సుషుప్త్యాదిష్వప్యహమర్థః ప్రకాశత ఇతి ప్రాగేవోక్తమ్. తస్య విద్యమానస్య జ్ఞానస్య విషయగోచరత్వం జాగర్యాదావుపలభ్యతే. ఏతే చాత్మనో జ్ఞాతృత్వాదయో ధర్మాః ప్రాగేవోపపాదితాః. అతో జ్ఞాతృత్వమేవ జీవాత్మనః స్వరూపమ్. స చాయమాత్మాఽణుపరిమాణః. 'న ప్రేత్య సంజ్ఞాస్తీ'త్యపి న ముక్తస్య జ్ఞానాభావ ఉచ్యతే; అపి తు 'ఏతేభ్యో భూతేభ్యస్సముత్థాయ తాన్యేవానువినశ్య'తీతి సంసారదశాయాం యద్భూతానువిధాయిత్వప్రయుక్తం జన్మనాశాదిదర్శనమ్, తన్ముక్తస్య న విద్యతే; 'న పశ్యో మృత్యుం పశ్యతి న రోగం నోత దుఃఖతామ్। సర్వం హ పశ్యః పశ్యతి సర్వమాప్నోతి సర్వశః॥', 'నోపజనం స్మరన్నిదం శరీరమ్', 'మనసైతాన్ కామాన్ పశ్యన్ రమతే' ఇత్యాదిశ్రుత్యైకార్థ్యాత్. 31.

శ్రీభా:-సుషుప్త్యాద్యవస్థలయందును జ్ఞానముండియేయున్నను, జాగరాద్యవస్థలలోమాత్రమే అదియున్నట్లు స్పష్టమగుచున్నది. ఎట్లన, పుంస్త్వసూచకమగు ధాతువు బాల్యావస్థయందుండినను యౌవనావస్థయందు మాత్రమే ఉన్నట్లు స్పష్టమగుచున్నది. ఇట్టి ధాతువు బాల్యావస్థయందులేక యౌవనావస్థయందే యుండునని చెప్పలేము. ఏలనన, 'తత్సప్తధాతు త్రిమలం ద్వియోని చతుర్విధాహారమయం శరీరమ్' శరీరము సప్తధాతువులనగా రక్తము, ద్రవము, మాంసము, క్రొవ్వు, మజ్జ, ఎముక, రేతస్సు అనువానితో కూడుకొనినదియు, మూడు మలములుగలదియు, రెండువిధములగు యోనులు గలదియు, చతుర్విధాహారమయమైనదియుననెడి శాస్త్రముచే సప్తధాతువులతో కూడియుండుట శరీరముయొక్క స్వరూపమని తెలియుచున్నది.

'అహమ్'(నేను)అనబడునది సుషుప్త్యాద్యవస్థలయందును ప్రకాశించునదియని పూర్వమే తెల్పితిమి. దానియందుండునట్టి జ్ఞానము జాగర్యాద్యవస్థలయందు ఘటాదిపదార్థములను తెల్పి కొనునదిగా తెలియవచ్చుచున్నది. జ్ఞాతృత్వము (తెల్పుకొనునదగుట) ఆత్మయొక్కగుణమని తెల్పబడెను. కావున జ్ఞాతృత్వమే ఆత్మయొక్క స్వరూపము.ఇట్లు జ్ఞాతృత్వస్వరూపుడగు ఆత్మ అణుపరిమాణుడు.

మరియు 'న ప్రేత్య సంజ్ఞాస్తి' అను శ్రుతివాక్యము ముక్తావస్థయందు జీవునికి జ్ఞానములేదని తెల్పుటలేదు. 'ఏతేభ్యో భూతేభ్యః సముత్థాయ తాన్యేవానువినశ్యతి' అనువాక్యమున చెప్పియున్నట్లు సంసారావస్థయందు పృథివ్యాది భూతకార్యమగు శరీరముయొక్క ఉత్పత్తి నాశములనుబట్టి జీవుడును ఉత్పత్తినాశములు కలవాడుగ తెలియవచ్చుట మోక్షావస్థయందు జీవునికి లేదని తెల్పుచున్నది. ఏలనన, పై వాక్యము 'న పశ్యో మృత్యుం పశ్యతి న రోగం నోచ దుఃఖతాం సర్వంహ పశ్యఃపశ్యతిసర్వమాప్నోతిసర్వశః' (ఛా.7-26-2) పరమాత్మను సాక్షాత్కరించిన ముక్తపురుషుడు జన్మ మరణాదిరూపమగు సంసారమును, రోగమును, దుఃఖమునున్ను పొందడు. ఈతడు సర్వము ననుభవించుచున్నాడు. మరియు నీతడు సర్వమును పొందుచున్నాడనియు, 'నోపజనం స్మరన్నిదం శరీరమ్' (ఛా.8-12-3) ముక్తపురుషుడు తాను ఇంతకుముందు ధరించినశరీరమును మరచిపోవు

చున్నాడనియు, 'మనసైతాన్ కామాన్ పశ్యన్ రమతే' (ఛా.8-12-5) ముక్తపురుషుడు మనస్సుచే కల్యాణ గుణములను చూచి వాని ననుభవించుచున్నాడనియు, నీ మొదలగు వాక్యములచే ఏకార్థముకలదైనందున గూడ నిట్లు తెలియుచున్నది.

సమ్ప్రతి జ్ఞానాత్మవాదే తస్య సర్వగతత్వే దూషణమాహ --

అవ:- జ్ఞానమే ఆత్మయగు పక్షమున అట్టి ఆత్మ సర్వగతుడని అంగీకరించుటచే నొక దోషము ప్రసక్తించుననుటకై-

248. నిత్యోపలబ్ధ్యనుపలబ్ధిప్రసఙ్గోఽన్యతరనియమో వాన్యథా 2-3-32.

టీ:- అన్యథా = ఆత్మసర్వగతుడగుచో, జ్ఞానమాత్రస్వరూపుడగు పక్షమునను, నిత్యోపలబ్ధ్యనుపలబ్ధిప్రసఙ్గః = సర్వదా ఉపలబ్ధియు (తెలియవచ్చుటయు), అనుపలబ్ధియును (తెలియరాకుండుటయును) ఏకకాలమున ప్రసక్తించుట (స్యాత్ = సంభవించును.) వా = కాక, అన్యతరనియమః = ఉపలబ్ధ్యనుపలబ్ధులలో ఏదైనా నొక్కటిమాత్రమే, (స్యాత్ = ఎప్పుడును కల్గవలసివచ్చును.)

తా:- ఆత్మసర్వగతుడగుచో జ్ఞానమాత్రస్వరూపుడగు పక్షమునను్ను ఆత్మోపలబ్ధ్యనుపలబ్ధులకు నిత్యము సమభావముగాని లేక వానిలో ఏదైనా ఒక్కటిమాత్రమే కల్గుటగాని ప్రసక్తించును.

అన్యథా- సర్వగతత్వపక్షే తస్య జ్ఞానమాత్రత్వపక్షే చ నిత్యముపలబ్ధ్యనుపలబ్ధీ సహైవ ప్రసజ్యేయాతామ్. అన్యతరనియమో వా ఉపలబ్ధిరేవ వా నిత్యం స్యాత్, అనుపలబ్ధిః ఏవ వా. ఏతదుక్తం భవతి- లోకే తావద్వర్తమానయోరాత్మోపలబ్ధ్యనుపలబ్ధ్యోరయం జ్ఞానాత్మా సర్వగతో హేతుస్స్యాత్ ఉపలబ్ధేరేవ వా, అనుపలబ్ధేరేవ వా. ఉభయహేతుత్వే సర్వదా సర్వత్రోభయం ప్రసజ్యేత. యద్యుపలబ్ధేరేవ, సర్వస్య సర్వదా సర్వత్రానుపలమ్భో న స్యాత్. అథ అనుపలబ్ధేరేవ, సర్వదా సర్వత్రోపలబ్ధిర్న స్యాదితి. అస్మాకం, శరీరస్యాన్తరేవాస్థితత్వాదాత్మన స్తత్రైవోపలబ్ధిర్నాన్యత్రేతి వ్యవస్థాసిద్ధిః. కరణాయత్తోపలబ్ధేరపి సర్వేషామాత్మనాం సర్వగతత్వేన సర్వైః కరణైస్సర్వదా సంయుక్తత్వాదదృష్టాదేరప్యనియమాదుక్త దోషస్సమానః. 32. (ఇతి జ్ఞాధికరణమ్, 4.)

శ్రీభా:-ఆత్మ అణుపరిమాణుడుగాక, సర్వత్ర యుండువాడగుచో అట్టిఆత్మజ్ఞానమాత్రస్వరూపుడగుచో లోకమున ఆత్మోపలబ్ధియు (శరీరాదులందాత్మప్రకాశించుట) ఆత్మానుపలబ్ధియు (గంగాతీరాదులయందు ప్రకాశింపక పోవుటయును) ఈ రెండును ఏకకాలమున కల్గుటగాని అథవా ఈ రెంటిలో నేదోయొకటిమాత్రము నిత్యముగ కల్గుటగాని ప్రసక్తించును. ఎట్లన్న లోకమున నాత్మోపలబ్ధికల్గుటకును లేకుండుటకును సర్వగతమై జ్ఞానమాత్రస్వరూపమగు ఆత్మయేహేతువుగా నుండవలెను. ఇట్లుండ ఈఆత్మ లోకమున ఆత్మోపలబ్ధికలుగుటకు మాత్రమేహేతువైనదా?లేక అట్టి ఆత్మోపలబ్ధికలుగక పోవుటకుమాత్రమే హేతువైనదా? లేక ఈరెంటికికూడ హేతువైనదా? అది ఈ పైరెంటికినీ హేతువన్నచో లోకమున అన్నిచోట్లను ఒకేకాలమున ఆత్మోపలబ్ధి కలుగుటయును, కల్గకపోవుటయును ప్రసక్తించును. (అట్లుండుట అసంభవము) అట్లుగాక, అది లోకమున ఆత్మోపలబ్ధి కల్గుటకు మాత్రమే హేతువగుచున్నదా? అట్లన్నచో, సర్వము సర్వత్ర ఉపలభ్యమాన మగుచుండవలెనేగాని, ఏదియు ఎన్నడును ఎచ్చటయు ఉపలభ్యమానము కాకుండ యుండకూడదని ప్రసక్తించును. (అట్లుండుటయు అసంభవము) అట్లుగాక నది లోకమున ఆత్మోపలబ్ధికలుగకపోవుటకుమాత్రమే హేతువన్నచో లోకమునందేదియు నెచ్చటను ఎన్నడును ఉపలభ్యమానము కాకుండగనే ఉండవలెనని ఏర్పడును. (అట్లుండుటయుఅసంభవము) మా మతమగు విశిష్టాద్వైతసిద్ధాంతముననో ఆత్మ శరీరమున మాత్రము ఉండువాడగుటచే అచ్చటమాత్రమే ఆత్మోపలబ్ధికలుగుటలేదనెడి వ్యవస్థసిద్ధించును.

ఆత్మలు జడపదార్థములనియు ఉపలబ్ధి ఇంద్రియాధీనమనియు అంగీకరించెడి వైశేషికుల మతమునకూడ ఆత్మలు స్వతంత్రములగుటచే అవిఅన్నిచోట్లను అన్నిఇంద్రియములతో నిత్యం సంబంధించియుండునవిగాన అదృష్టాది నియమమేదియును లేదు. అందుచే ఈపైన నిరూపింపబడిన దోషములు వారిమతమునను ప్రసక్తించక మానవు. (జ్ఞాధికరణము ముగిసెను-4).

58. కర్త్రధికరణము 2-3-5

249. కర్తా శాస్త్రార్థవత్త్వాత్ 2-3-33.

టీ:- శాస్త్రార్థవత్త్వాత్ = శాస్త్రము సార్థకమగుటవలన, కర్తా = జీవుడుకర్త.

తా:- జీవుడు కర్త. కర్తయగుటచేతనేగదా 'స్వర్గకామో యజేత' ఇత్యాది శాస్త్రవిధులు అర్థయుక్తములగును.

అయమాత్మా జ్ఞాతా, స చాణుపరిమాణ ఇత్యుక్తమ్. ఇదానీం, కిం స ఏవ కర్తా, ఉత స్వయమకర్తైవ సన్నచేతనానాం గుణానాం కర్తృత్వమాత్మన్యధ్యస్యతీతి చిన్త్యతే. కిమత్ర యుక్తమ్? అకర్తైవాత్మేతి. కుతః? ఆత్మనో హ్యకర్తృత్వమ్, గుణానామేవ చ కర్తృత్వమధ్యాత్మశాస్త్రేషు శ్రూయతే. తథా హి - కఠవల్లీషు జీవస్య 'న జాయతే మ్రియతే వా' ఇత్యాదినా జన్మజరామరణాదికం సర్వం ప్రకృతిధర్మం ప్రతిషిధ్య, హననాదిషు క్రియాసు కర్తృత్వమపి ప్రతిషిధ్యతే 'హన్తా చేన్మన్యతే హన్తుం హతశ్చేన్మన్యతే హతమ్। ఉభౌ తౌ న విజానీతో నాయం హన్తి న హన్యతే॥' ఇతి. హన్తారమాత్మానం జానన్న జానాత్యాత్మానమిత్యర్థః. తథా చ భగవతా స్వయమేవ జీవస్యాకర్తృత్వం స్వరూపమ్, కర్తృత్వాభిమానస్తు వ్యామోహ ఇత్యుచ్యతే. 'ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః।అహఙ్కారవిమూఢాత్మా కర్తాహమితిమన్యతే॥' 'నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టానుపశ్యతి', 'కార్యకారణ కర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే। పురుషస్సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే॥' ఇతి చ. అతః పురుషస్య భోక్తృత్వమేవ, ప్రకృతేరేవ తు కర్తృత్వమ్ ఇతి.

శ్రీభా:- జ్ఞాతయగు నీ ఆత్మ అణుపరిమాణుడని పూర్వాధికరణమున ప్రతిపాదింపబడెను. అట్టి ఆత్మయే కర్తా? (కార్యముల చేయువాడా?)లేక తానుస్వయముగ కర్తగాకఅచేతనములగు గుణములయందుండు కర్తృత్వమును తనయందు (భ్రాంతిచే) ఆరోపించుకొనుచున్నాడా? యనెడి విషయమునుగూర్చి ఈ అధికరణమున విచారింపబడును.

సాంఖ్య పూర్వపక్షము- ఉపనిషత్తులు ఆత్మయందు కర్తృత్వమును నిషేధించి గుణములయందు కర్తృత్వమును తెల్పుటచే ఆత్మ కర్తకాదనుట యుక్తము. ఎట్లన్న, కాఠకులు, 'న జాయతే మ్రియతే వా విపశ్చిత్' (కఠ.2-18) జీవుడెన్నడును పుట్టుటగిట్టుటలు లేనివాడు అనుటచే ప్రకృతి ధర్మములగు జననమరణాదులు జీవునికి లేవని తెల్పుటయేగాక 'హంతా చేన్మన్యతే హంతుం హతశ్చేన్మన్యతే హతమ్। ఉభౌ తౌ నవిజానీతో నాయం హంతి నహన్యతే' (కఠ. 2-19) ఒకనిని చంపుచున్నాననిగాని, ఒకనిచే చంపబడుచున్నాననిగానీ తలచువారిరువురును ఆత్మ స్వరూపము తెలియనివారే. ఒకడొకనిని చంపుటయును ఒకడొకనిచే చంపబడుటయును లేదు. అనగా ఒకడు తనను చంపువానినిగ తెలియువాడు ఆత్మస్వరూపమును తెలియనివాడు అనుటచే హవనాది క్రియలందాత్మకు కర్తృత్వము లేదనుచున్నారు. మరియు భగవద్గీతయందు, 'ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః। అహంకార విమూఢాత్మా కర్తాహమితి మన్యతే॥' (భ.గీ.3-27) అన్నివిధములను ప్రకృతియొక్క (త్రిగుణములసామ్యావస్థయే ప్రకృతియనబడును) గుణములచేతనే చేయబడుచున్నకర్మలనుగూర్చి అహంకారముచే మోహమునొందిన అంతఃకరణముగలవాడు నేను కర్తనని తలచును. 'నాన్యం గుణేభ్యః కర్తారం యదా ద్రష్టానుపశ్యతి।' (భ.గీ.14-19) గుణములకంటె వేరొకడు కర్తగాదని తెలియుచున్నాడో అనగా గుణములే కర్తలనుచున్నాడో, 'కార్య కారణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే। పురుషస్సుఖదుఃఖానాం భోక్తృత్వే

హేతురుచ్యతే।।' (భ.గీ.13-20) కార్యకారణముల నొనర్చుటయందు ప్రకృతియే హేతువగుచున్నది. జీవుడు సుఖదుఃఖరూపములగు కర్మఫలములననుభవించుట యందు హేతువగుచున్నాడు.

ఇట్లు చెప్పియుండుటచే, జీవుడు స్వయముగ కర్తకాడనియు, 'నేను కర్తను' అనెడి "అభిమానము మోహమాత్రమనియు, ప్రకృతియొక్క గుణములే కర్తలనియు భగవానుడు స్వయముగనే తెల్పియున్నాడనిన-

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే- కర్తా శాస్త్రార్థవత్త్వాదితి. ఆత్మైవ కర్తా, న గుణాః. కస్మాత్? శాస్త్రార్థవత్త్వాత్. శాస్త్రాణి హి 'యజేత స్వర్గకామః', 'ముముక్షుర్బ్రహ్మోపాసీతే'త్యేవమాదీని స్వర్గమోక్షాదిఫలస్య భోక్తారమేవ కర్తృత్వే నియుఞ్జతే. న హ్యచేతనస్య కర్తృత్వేఽన్యో నియుజ్యతే. శాసనాచ్చ శాస్త్రమ్. శాసనం చ ప్రవర్తనమ్. శాస్త్రస్య చ ప్రవర్తకత్వం బోధజనన ద్వారేణ. అచేతనం చ ప్రధానం న బోధయితుం శక్యమ్. అతః శాస్త్రాణామర్థవత్త్వం భోక్తుశ్చేతనస్యైవ కర్తృత్వే భవేత్. తదుక్తమ్ 'శాస్త్రఫలం ప్రయోక్తరీ'తి. యదుక్తం 'హన్తా చేన్మన్యత' ఇత్యాదినా హననక్రియాయామకర్తృత్వమాత్మనః శ్రూయత ఇతి, తదాత్మనో నిత్యత్వేన హన్తవ్యత్వాభావాదుచ్యతే. యచ్చ 'ప్రకృతేః క్రియమాణానీ'త్యాదినా గుణానామేవ కర్తృత్వం స్మర్యత ఇతి, తత్సాంసారికప్రవృత్తిష్వస్య కర్తృతా సత్త్వరజస్తమోగుణసంసర్గకృతా, న స్వరూపప్రయుక్తేతి ప్రాప్తాప్రాప్తవివేకేన గుణానామేవ కర్తృతేత్యుచ్యతే. తథా చ తత్రైవోచ్యతే. 'కారణం గుణసఙ్గోఽస్య సదసద్యోని జన్మస్వి'తి. తథా తత్రైవాత్మనశ్చ కర్తృత్వమభ్యుపేత్యోచ్యతే 'తత్రైవం సతి కర్తారమాత్మానం కేవలం తు యః। పశ్యత్యకృతబుద్ధిత్వాన్న స పశ్యతి దుర్మతిః।।' ఇతి. 'అధిష్ఠానం తథా కర్తా కరణం చ పృథగ్విధమ్। వివిధా చ పృథక్చేష్టా దైవం చైవాత్ర పఞ్చమమ్।।'ఇత్యధిష్ఠానాదిదైవ పర్యన్తసాపేక్షే సత్యాత్మనః కర్తృత్వే య ఆత్మానమేవ కేవలం కర్తారం మన్యతే న స పశ్యతి ఇత్యర్థః. 33.

సిద్ధాంతము- అది సరిగాదు, జీవుడే కర్తయనుట యుక్తము. ఏలననగా, 'స్వర్గకామో యజేత' స్వర్గమునుకోరువాడు యజ్ఞమునుచేయవలెననియు,'ముముక్షుర్బ్రహ్మోపాసీత' ముముక్షువు బ్రహ్మను ఉపాసించవలెను, మొదలగుశాస్త్రవిధులు స్వర్గమోక్షరూపఫలముల ననుభవించునట్టి, అనగా భోక్తయగు జీవునే యజ్ఞాదికర్మముల చేయువానినిగ అనగా కర్తనుగగొని జీవుని అట్టి కార్యములందు నియమించుచున్నవి. జీవుడు కర్తయగు పక్షముననే శాస్త్రవిధులు సార్థకమగుచున్నవి. జీవుడు కర్తగాక జీవేతరములును అచేతనములగు గుణములు కర్తలగుచో శాస్త్రవిధులును గుణేతరుడగు జీవుని కర్తృత్వమున నియమింపరాదు. 'శాసనాత్ శాస్త్రమ్' అనెడి శాస్త్రశబ్దోత్పత్తిని చూచితిమేని శాస్త్రమనగా శాసనము. శాసనమనగా ప్రవర్తనను తెల్పునది. యజ్ఞము స్వర్గసాధనమనియు, బ్రహ్మోపాసనము మోక్షసాధనమనియు ఇట్లు బోధించుటచే శాస్త్రము ప్రవర్తింపజేయునదనబడుచున్నది. అచేతనమగు ప్రకృతి అట్లు బోధింపరానిది. కావున భోక్తయగు చేతనవస్తువే కర్తయునగుచో శాస్త్రము సార్థకమగును. కావుననే పూర్వమీమాంసకులును 'శాస్త్రఫలం ప్రయోక్తరి' అనగా కర్మలనుచేయువాడే ఫలముల ననుభవించువాడని చెప్పుచున్నారు.

పూర్వపక్షమున ఉదహరింపబడిన 'హంతా చేన్మన్యతే'ఇత్యాది కఠోపనిషద్వాక్యము హననాది క్రియలందు జీవునికి కర్తృత్వములేదని తెల్పుటలేదు. జీవుడు నిత్యుడగుటచే చంపబడువాడు కాడనియే తెల్పుచున్నది. 'ప్రకృతేః క్రియమాణాని' ఇత్యాది భగవద్గీతావాక్యము సాంసారిక కార్యములందు జీవునికిగల కర్తృత్వము త్రిగుణ సంబంధమూలమని చెప్పబడెను. కావుననే భగవద్గీతయందు మరొకతావున 'కారణం గుణసంగోస్య సదసద్యోనిజన్మసు' (భ.గీ. 13-21) సత్వరజస్తమోగుణసంబంధము జీవునికి పుణ్యపాపయోనులజన్మమును కల్గజేయునట్టి హేతువగుచున్నదని చెప్పబడెను. మరియు ఆత్మకు కర్తృత్వముకలదని చెప్పుసందర్భమున **'తత్రైవం సతి కర్తారం ఆత్మానం కేవలంతు యః। పశ్యత్యకృతబుద్ధిత్వాత్ న స పశ్యతి దుర్మతిః।।'** (భ.గీ.18-16) **ఎవడు అశిక్షితబుద్ధికలవాడో అనగా వస్తుస్థితిని తెల్సుకొనెడి జ్ఞానము లేనివాడగుటచే ఈ ఐదింటిలో ఆత్మనుమాత్రము కర్తగాతలచునో ఆ దుష్టబుద్ధిగలవాడే యేమియును నెరుగడు. 'అధిష్ఠానం తథా కర్తా కరణం చ**

పృథగ్విధమ్। వివిధా చ పృథక్చేష్టా దైవం చైవాత్ర పంచమమ్॥' (భ.గీ.18-14) శరీరము, జీవుడు, ఇంద్రియములు, ప్రాణాపానాదివాయువులు, అదృష్టము అను ఈ ఐదుచేరి కర్తయగుచున్నవి.

ఇట్లు చెప్పుటచే ఆత్మకుగలకర్తృత్వము పైనచెప్పినవానిని అపేక్షించియుండగా, ఆత్మమాత్రము కర్తయనుకొనువాడు ఆత్మస్వరూపమెరుగనివాడని చెప్పబడెను.

250. ఉపాదానాద్విహారోపదేశాచ్చ 2-3-34.

టీ:- ఉపాదానాత్ = కరణసంగ్రహమువలనను, విహారోపదేశాచ్చ = విహారముకలదని శ్రుతిలో చెప్పియుండుటవలనన్ను, (జీవుడు కర్తయే.)

తా:- స్వప్నావస్థయందు జీవుడు ఇంద్రియముల నుపసంహరించుకొనుచున్నాడనియు, అతడు శరీరము నందు అచ్చటచ్చట స్వేచ్ఛగ విహరించుచున్నాడనియును శ్రుతియందు చెప్పుటచే జీవుడు కర్తయని తెలియుచున్నది.

'స యథా మహారాజ' ఇతి ప్రకృత్య, 'ఏవమేవైష ఏతత్ ప్రాణాన్ గృహీత్వా స్వే శరీరే యథాకామం పరివర్తత' ఇతి ప్రాణానాముపాదానే విహారే చ కర్తృత్వముపదిశ్యతే.34.

శ్రీభా:- వాజసనేయులు 'స యథా మహారాజః స్వేజనపదే యథాకామం ప్రవర్తతే, 'ఏవమే వైష ఏతాన్ ప్రాణాన్ గృహీత్వా స్వే శరీరే యథా కామం ప్రవర్తతే' (బృ.4-1-18) ఒకగొప్ప రాజు భృత్యులతో తనదేశమున స్వేచ్ఛగ సంచరించునట్లు ఈజీవుడును వాగాదీంద్రియములతో దేహమునందు తన యిష్టప్రకారము సంచరించు చున్నాడనుటచే జీవుడు ప్రాణములను గ్రహించు విషయమునను, శరీరమున విహరించు విషయమునను కర్తయని తెల్పియున్నారు.

251. వ్యపదేశాచ్చ క్రియాయాం న చేన్నిర్దేశవిపర్యయః 2-3-35.

టీ:-క్రియాయామ్ = లౌకికవైదికక్రియలందు, వ్యపదేశాచ్చ = విజ్ఞానస్వరూపుడగు జీవునికి కర్తృత్వము చెప్పియుండుటచే జీవుడు కర్త, న చేత్ = విజ్ఞానపదముచే చెప్పబడినది జీవుడుకాక అది బుద్ధియంటివేని, నిర్దేశవిపర్యయః = శ్రుతియందు విజ్ఞానశబ్దమును ప్రథమావిభక్తియందు ప్రయోగింపక తృతీయావిభక్తియందు ప్రయోగించియుండవలసి వచ్చును.

తా:-'విజ్ఞానం యజ్ఞం తనుతే'అనుచో, విజ్ఞానస్వరూపుడగు జీవుడు యజ్ఞాదికర్తగా నిర్దేశింపబడెనుగాన జీవుడుకర్త. అట్లు నిర్దేశింపబడినవాడు జీవుడుగాడు, అది బుద్ధియన్నచో'విజ్ఞానమ్' అనుశబ్దమును ప్రథమావిభక్తియందు ప్రయోగింపక తృతీయావిభక్తియందు ప్రయోగించియుండవలసి వచ్చును.

'విజ్ఞానం యజ్ఞం తనుతే, కర్మాణి తనుతేऽపి చే'తి లౌకికవైదికక్రియాసు కర్తృత్వవ్యపదేశాచ్చ కర్తా. విజ్ఞానశబ్దేన నాత్మనో వ్యపదేశః. అపి త్వన్తఃకరణస్య బుద్ధేరితి చేత్; ఏవం సతి నిర్దేశవిపర్యయః స్యాత్ - బుద్ధేః కరణత్వాద్విజ్ఞానేనేతి కరణవిభక్తి నిర్దేశస్స్యాత్. 35.

శ్రీ.భా:- తైత్తిరీయులు 'విజ్ఞానం యజ్ఞం తనుతే కర్మాణి తనుతేऽపి చ' (తై.ఆ.5-1) విజ్ఞానస్వరూపుడగు జీవుడు యజ్ఞమును చేయుచున్నాడు. ఇతర లౌకిక వైదిక కర్మలనుకూడా చేయుచున్నాడనుటచే లౌకికవైదికకర్మలందు జీవునికి కర్తృత్వముకలదని చెప్పియున్నందునను జీవుడు కర్తయని తెలియుచున్నది. ఈపై శ్రుతియందలి విజ్ఞానశబ్దము అంతఃకరణమగు బుద్ధినితెల్పున దన్నచో బుద్ధియొక సాధన విశేషముగాన దానినితెల్పునట్టి విజ్ఞానం అనుశబ్దము 'విజ్ఞానేన' అని తృతీయావిభక్తియందు ఉండవలసివచ్చును. అట్లులేదుగనుక నిచట విజ్ఞానమనగా జీవుడని తెలియునది.

252. ఉపలబ్ధివదనియమః 2-3-36.

టీ:- ఉపలబ్ధివత్ = ఉపలబ్ధ్యనుపలబ్ధులకువలె, అనియమః = వ్యవస్థలేకపోవును.

తా:- ఆత్మ సర్వగతుడై జ్ఞానమాత్రస్వరూపుడగుచో, ఉపలబ్ధ్యనుపలబ్ధులకు వ్యవస్థలేకపోవుట ప్రసక్తించునట్లు, ఆత్మ కర్తకాక, ప్రకృతియే కర్తయగుచో, కర్మానుభవము విషయమై యొకవ్యవస్థ లేకపోవును.

ఆత్మనోఽకర్తృత్వే దోష ఉచ్యతే. యథాఽఽత్మనో విభుత్వే 'నిత్యోపలబ్ధ్యనుపలబ్ధిప్రసఙ్గ' ఇత్యాదినోపలబ్ధేరనియమ ఉక్తః, తద్వదాత్మనోఽకర్తృత్వే ప్రకృతేశ్చ కర్తృత్వే తస్యాస్సర్వపురుషసాధారణత్వాత్సర్వాణి కర్మాణి సర్వేషాం భోగాయ స్యుః. నైవ వా కస్యచిత్. ఆత్మనో విభుత్వాభ్యుపగమాత్ సన్నిధానమపి సర్వేషామవిశిష్టమ్. అత ఏవ చాన్తఃకరణాదీనామపి నియమో న ఉపపద్యతే, యదాయత్తా వ్యవస్థా స్యాత్. 36.

శ్రీభా:-ఆత్మకర్తకాడనుచో ఒకదోషమున్ను ఏర్పడును. ఎట్లన, ఆత్మ విభువగుచో ఆత్మోపలబ్ధి కలుగుటకును, కలుగకపోవుటకును ఒకవ్యవస్థలేకపోవునట్లు ఆత్మ కర్తకాక సత్వరజస్తమోగుణాత్మకమగు ప్రకృతియే కర్తయగుచో అట్టి ప్రకృతి జీవులందరితోను సర్వసామాన్యముగ సంబంధించియున్నందున దీనిచేనొనర్పబడు కర్మములు అందరిచే అనుభవింపదగినవనికాని కాక అవి వారిలో నొక్కనిచేతను అనుభోక్తవ్యములు కావనిగాని ఏర్పడును. అందుచే ఈకర్మములు వీరిచే అనుభోక్తవ్యములనియు, కావనియు నిట్టి వ్యవస్థలేకపోవును. మరియు ఆత్మసర్వవ్యాపియగుచో అతడుసర్వశరీరములతోను సర్వసాధారణముగ సంబంధించియున్నందున ఏజీవుడే శరీరమునుండి యేఅంతఃకరణాదులతో ఏకర్మమునొనర్చునో, ఆ జీవుడే ఆ అంతఃకరణాదులతోనే ఆ కర్మఫలముల ననుభవింపవలెననెడి వ్యవస్థయును లేకపోవును. ఏలనన, అంతఃకరణాదుల భేదమునుబట్టియే అట్టి వ్యవస్థయొకటి ఉండతగును.

253. శక్తివిపర్యయాత్ 2-3-37.

టీ:- శక్తివిపర్యయాత్ = భోక్తృత్వశక్తి వ్యత్యస్తమగుటవలన (జీవుడే కర్త).

తా:-బుద్ధి కర్తయగుచో, ఆత్మదియగు భోక్తృత్వశక్తియు బుద్ధిదే కావలసివచ్చును. కావున జీవుడే కర్త.

బుద్ధేః కర్తృత్వే కర్తురన్యస్య భోక్తృత్వానుపపత్తేర్భోక్తృత్వశక్తిరపి తస్యా ఏవ స్యాదిత్యాత్మనో భోక్తృత్వశక్తిర్హీయేత. భోక్తృత్వం చ బుద్ధేరేవ సంపద్యత ఇతి ఆత్మసద్భావే ప్రమాణాభావశ్చ స్యాత్. 'పురుషోఽస్తి భోక్తృభావాది'తి హి తేషామభ్యుపగమః. 37.

శ్రీభా:-కర్తకంటె భోక్త వేరగుట అసంభవము. కావున బుద్ధి కర్తయగుచో భోక్తృత్వ శక్తియును బుద్ధిదే కావలసివచ్చును. అట్లగుచో ఆత్మయందు భోక్తృత్వశక్తియునులేకపోవును. ఆత్మయందు భోక్తృత్వశక్తి యున్నచో గదా అట్టి భోక్తృత్వశక్తినిబట్టి ఆత్మయొకటి యున్నదనుకొనుటకొక ప్రమాణము ఉండును. భోక్తృత్వశక్తియును బుద్ధియందే ఉన్నచో ఆత్మయొకటున్నదనుటకును ప్రమాణము లేకపోవును. ఆత్మయందుండు భోక్తృత్వశక్తిని బట్టియేగదా ప్రకృతికంటెను వేరగు ఆత్మయొకటి కలదని 'పురుషోఽస్తి భోక్తృభావాత్' (సా.కా.27) అనుచోట సాంఖ్యులు అంగీకరించిరి.

254. సమాధ్యభావాచ్చ 2-3-38.

టీ:- సమాధ్యభావాచ్చ = సమాధిలేకపోవుటవలనను, (జీవుడు కర్త)

తా:- ప్రకృతికంటే వేరనెడి నిశ్చలబుద్ధి ప్రకృతికి కల్గకపోవుటచేతను జీవుడే కర్త.

బుద్ధేః కర్తృత్వే మోక్షసాధనభూతసమాధావపి సైవ కర్త్రీ స్యాత్. స చ సమాధిః ప్రకృతేరన్యోఽస్మీత్యేవం- రూపః. న చ ప్రకృతేరన్యో ఽస్మీతి ప్రకృతిస్సమాధాతుమలమ్. అతోఽప్యాత్మైవ కర్తా. 38.

శ్రీభా:- బుద్ధియనగా ప్రకృతియే కర్తయగుచో, అదియే మోక్షసాధనభూతమగు సమాధి నొనర్చుటయందు గూడ కర్తయని చెప్పవలెను. ప్రకృతి కంటె వేరనెడి భావననుగదా సమాధియందురు.ప్రకృతికంటె వేరను భావన ప్రకృతికే యుండుట అసంభవముగాన ఆత్మయే కర్తయనుట యుక్తము.

నన్వాత్మనః కర్తృత్వేఽభ్యుపగమ్యమానే సర్వదా కర్తృత్వం(త్వాత్) నోపరమేతేత్యత్రాహ--

అవ:-ఆత్మ కర్తయగుచో అది యెప్పుడును కర్తగనేయుండవలసివచ్చును.అనగా నెప్పుడును దేనినైనను చేయుచునేయుండవలెను. అట్లగుచో నట్టి కర్తృత్వమునుండి ఆత్మకు విరామమెన్నడును లేకపోవునని శంకింపగా నట్టి శంకను నిరాకరించుటకై-

255. యథా చ తక్షోభయథా 2-3-39.

టీ:- యథా = ఎట్లు, తక్షా = వడ్రంగి, ఉభయథా చ = కర్తగను (పనిచేయువాడుగ) అకర్తగను (పనిచేయని వాడుగను) కన్పించు చున్నాడో (అట్లే జీవుడును కర్తగను అకర్తగను కన్పించుచున్నాడు.)

తా:- లోకమున వడ్రంగి వాస్యాద్యుపకరణములు గలవాడైనను స్వేచ్ఛగ కర్తగను అకర్తగను కన్పడుచుండునట్లు జీవుడును స్వేచ్ఛానుగుణముగ కర్తగను అకర్తగను కన్పించుచున్నాడు.

వాగాదికరణసమ్పన్నోఽప్యాత్మా యదేచ్ఛతి తదా కరోతి, యదా తు నేచ్ఛతి తదా న కరోతి, యథా తక్షా వాస్యాదికరణ సన్నిధానేఽపీచ్ఛానుగుణ్యేన కరోతి న కరోతి చ. బుద్ధేస్తు అచేతనాయాః కర్తృత్వే తస్యా భోగవాఞ్ఛాదినియమకారణాభావాత్ సర్వదా కర్తృత్వమేవ స్యాత్. 39. (ఇతి కర్త్రధికరణమ్, 5.)

శ్రీభా:-వాగాదీంద్రియములనెడి ఉపకరణములతో కూడియున్నవాడైనను ఆత్మదేనినైనను చేయుటకు ఇచ్ఛగల్గినపుడు చేయుచున్నాడు. అట్టి ఇచ్ఛగల్గనపుడు చేయడు. ఎట్లన వడ్రంగి ఉలి బాడిదె మొదలగు సాధనములు కలవాడైనను ఇచ్ఛకలిగిన నేదోయొకవస్తువును చేయుటయు, ఇచ్ఛకల్గనపుడు చేయకుండుటయు చూచుచుంటిమి. అచేతనమగు బుద్ధియే కర్తయగు పక్షమునమాత్రమే దేనినైన చేయుటకును, చేయకపోవుటకును నియామకములగు భోగవాంఛాదులు దానికి లేనందున అదియెపుడును కర్తగనే అనగా దేనినైన చేయునదిగనే ఉండవలసి వచ్చుట ఏర్పడును. (కర్త్రధికరణము ముగిసెను.-5.)

59. పరాయత్తాధికరణము 2-3-6

256. పరాత్తు తచ్ఛ్రుతేః 2-3-40.

టీ:- తు = పూర్వపక్షము యుక్తముగాదు, తత్ = జీవునికిగల కర్తృత్వము (అస్య = వానికి) పరాత్ = సర్వేశ్వరునివలననే, భవతి = కల్గుచున్నది. ఏలననగా శ్రుతేః = అట్లు శ్రుతిచెప్పుటవలన.

తా:- సర్వేశ్వరునివల్లనే జీవునికి కర్తృత్వమేర్పడుచున్నది. అట్లే శ్రుతియు తెల్పుచున్నది.

ఇదం జీవస్య కర్తృత్వం కిం స్వాతన్త్ర్యేణ ఉత పరమాత్మాయత్తమితి. కింప్రాప్తమ్? స్వాతన్త్ర్యేణేతి. పరమాత్మాయత్తత్వే హి విధినిషేధశాస్త్రానర్థక్యం ప్రసజ్యతే. యో హి స్వబుద్ధ్యా ప్రవృత్తినివృత్త్యారమ్భశక్తః స ఏవ నియోజ్యో భవతి. అతః స్వాతన్త్ర్యేణాస్య కర్తృత్వమ్. ఇతి ప్రాప్తేఽభిధీయతే (పరాత్త్వితి) తుశబ్దః పక్షం వ్యావర్తయతి. తత్- కర్తృత్వం, అస్య-జీవస్య, పరాత్ పరమాత్మన ఏవ హేతోర్భవతి. కుతః? శ్రుతేః. 'అన్తఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా', 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మాఽన్తర్యామ్యమృతః' ఇతి. స్మృతిరపి 'సర్వస్య చాహం హృది సన్నివిష్టో మత్తః స్మృతిర్జ్ఞానమపోహనం చ', 'ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి. భ్రామయన్ సర్వభూతాని యన్త్రారూఢాని మాయయా' ఇతి. 40.

శ్రీభా:-జీవుడు కర్తయని పూర్వాధికరణమున తెల్పబడెను. అట్లు జీవునికిగలకర్తృత్వమును గూర్చి యొక సంశయము గల్గుచున్నది.

సంశయము-జీవుడు కర్తయనగా తానే స్వతంత్రముగ కార్యముల నొనర్చువాడనియా? లేక పరమాత్మ యిచ్ఛకు లోబడి కార్యముల నొనర్చువాడనియా?

పూర్వపక్షము- జీవుడుకర్తయనగా తానేస్వతంత్రముగ కార్యములనొనర్చుననుట యుక్తము. ఈతడు పరతంత్రముగ ననగా పరమాత్మ ఇచ్ఛానుగుణముగ కార్యముల జేయువాడగుచో, 'ఈ కార్యము జేయుము- చేయకుము' అనెడి విధినిషేధవాక్యములు అనావశ్యకములగును. స్వబుద్ధిచే నేదైన నొనర్చువానికిగదా విధి నిషేధములు ఆవశ్యకములగును. కావున జీవుడు కర్త. అనగా స్వతంత్రముగ కార్యముల నొనర్చువాడనుట యుక్తము.

సిద్ధాంతము- అట్లనరాదు. శ్రుతులు 'అంతఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మా' (తై.ఆ. 3- 11) అనువాక్యమున పరమాత్మలోపల ప్రవేశించి జనులను ప్రవర్తింపజేయుచు అందరికినీ ఆత్మగనుండు వాడనియు, 'య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమంతరో యమయతి స త ఆత్మా అంతర్యామ్యమృతః' (బృ. 5-7-22) అనువాక్యమున యెవడు ప్రత్యగాత్మయందున్నవాడై ప్రత్యగాత్మలోపలనుండి ప్రత్యగాత్మచే తెలియబడక, ప్రత్యగాత్మను శరీరముగ కలవాడై ప్రత్యగాత్మయందుండి ప్రత్యగాత్మను నియమించుచున్నాడో వాడు నీయొక్క ఆత్మయు, అంతర్యామియు అమృతస్వరూపుడనియు, నిట్లు చెప్పియుండుటచే 'సర్వస్య చాహం హృది సన్నివిష్టో మత్తః స్మృతిర్జ్ఞానమపోహనం చ' (భ.గీ.15-15) ఓ! అర్జునా! నేనందరియొక్కయు హృదయమందుండువాడను. స్మరణయు జ్ఞానమును అజ్ఞానమును నావలనగల్గు చున్నవనియు 'ఈశ్వరస్సర్వభూతానాం హృద్దేశేఽర్జున తిష్ఠతి। భ్రామయన్ సర్వభూతాని యంత్రారూఢాని మాయయా॥' (భ.గీ.18-21) అనుశ్లోకమున ఓ అర్జునా! ఈశ్వరుడు సకలభూతములయొక్క హృదయప్రదేశమున ఉండి తనయొక్క జ్ఞానముచే జనులందరిని యంత్రమునందుండు వారివలె ప్రవర్తింప జేయుచున్నాడనియు నిట్లు చెప్పియుండుటచే పరమాత్మ జీవులలో అంతరాత్మగ నుండి జీవులను ఆయా కార్యములందు ప్రవర్తింపజేయుచున్నట్లు తెలియుటచే జీవుని కర్తృత్వము పరమాత్మయొక్క ఇచ్ఛాధీనమనుట యుక్తము.

నన్వేవం విధినిషేధశాస్త్రానర్థక్యం ప్రసజ్యేతేత్యుక్తమ్. తత్రాహ--

అవ:- జీవుడు తానొనర్చునట్టి కార్యములగూర్చి స్వతంత్రుడుగానిచో విధి నిషేధములు అనావశ్యకములగునని పైన చెప్పిన శంకను పరిహరించుటకై-

257. కృతప్రయత్నాపేక్షస్తు విహితప్రతిషిద్ధావైయర్థ్యాదిభ్యః 2-3-41.

టీ:- తు = పూర్వపక్షము యుక్తముగాదు, విహితప్రతిషిద్ధావైయర్థ్యాదిభ్యః = విధినిషేధశాస్త్రముల సార్థక్యాదుల వలన, కృతప్రయత్నాపేక్షః= (సర్వేశ్వరుడు) జీవుని ప్రయత్నమును అపేక్షించియుండువాడు (అనితెలియుచున్నది.)

తా:-జీవుడుచేయు ప్రయత్నమునపేక్షించియే సర్వేశ్వరుడు వానిని వానివ్యాపారములయందు ప్రవర్తింపజేయు చున్నాడనినచో విధినిషేధశాస్త్రములు సార్థకములగును.

సర్వాసు క్రియాసు పురుషేణ కృతం ప్రయత్నమ్ - ఉద్యోగమపేక్ష్యాన్తర్యామీ పరమాత్మా తదనుమతిదానేన ప్రవర్తయతి. పరమాత్మానుమతిమన్తరేణాస్య ప్రవృత్తిర్నోపపద్యత ఇత్యర్థః. కుత ఏతత్? విహితప్రతిషిద్ధావైయర్థ్యాదిభ్యః. ఆదిశబ్దేనానుగ్రహనిగ్రహాదయో గృహ్యన్తే. యథా ద్వయోస్సాధారణే ధనే పరస్వత్వాపాదనమన్యతరానుమతిమన్తరేణ నోపపద్యతే, అథాపి ఇతరానుమతేః (తౌ) స్వేనైవ కృతమితి తత్ఫలం స్వస్యైవ భవతి. పాపకర్మసు నివర్తనశక్తస్యాప్యనుమన్తృత్వం న నిర్దయత్వమావహతీతి సాఙ్ఖ్యసమయనిరూపణే ప్రతిపాదితమ్. నన్వేవం 'ఏష హ్యేవ సాధు కర్మ కారయతి తం యమేభ్యో లోకేభ్య ఉన్నినీషతి, ఏష ఏవాసాధు కర్మ కారయతి తం యమధో నినీషతి'త్యున్నినీషయాఽధోనినీషయా చ స్వయమేవ సాధ్వసాధునీ కర్మణీ కారయతీత్యేతన్నోపపద్యతే. ఉచ్యతే. ఏతన్న సర్వసాధారణమ్. యస్త్వతిమాత్రపరమపురుషానుకూల్యే వ్యవస్థితః ప్రవర్తతే,

తమనుగృహ్ణన్ భగవాన్ స్వయమేవ స్వప్రాప్త్యుపాయేష్వతికల్యాణేషు కర్మస్వేవ రుచిం జనయతి. యశ్చాతిమాత్రప్రాతికూల్యే వ్యవసితః ప్రవర్తతే, తం నిగృహ్ణన్ స్వప్రాప్తివిరోధిష్వధోగతిసాధనేషు కర్మసు రుచిం జనయతి. యథోక్తం భగవతా స్వయమేవ - 'అహం సర్వస్య ప్రభవో మత్తః సర్వం ప్రవర్తతే। ఇతి మత్వా భజన్తే మాం బుధా భావసమన్వితాః॥' ఇత్యారభ్య, 'తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్। దదామి బుద్ధియోగం తం యేన మాముపయాన్తి తే॥ తేషామేవానుకమ్పార్థమహమజ్ఞానజం తమః । నాశయామ్యాత్మభావస్థో జ్ఞానదీపేన భాస్వతా॥' ఇతి. తథా 'అసత్యమప్రతిష్ఠం తే జగదాహురనీశ్వరమ్'ఇత్యాది 'మామాత్మపరదేహేషు ప్రద్విషన్తోఽభ్యసూయకాః' ఇత్యన్తముక్త్వా 'తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్। క్షిపామ్యజస్రమశుభానాసురీష్వేవ యోనిషు॥' ఇత్యుక్తమ్. 41. (ఇతి పరాయత్తాధికరణమ్, 6.)

శ్రీభా:-సర్వకార్యములందును జీవుని ప్రయత్నము ననుసరించియే వానికంతరాత్మగ నుండు పరమాత్మ వానిప్రయత్నములంగీకరించుటచే వానిని ఆయా పనులయందు ప్రవర్తింపచేయుచున్నాడు. అనగా పరమాత్మ అంగీకారములేక జీవుడెట్టి కార్యమును చేయలేడనుట. విధినిషేధశాస్త్రముల సార్థక్యమునుబట్టి ఈవిషయము తెలియనగును. (సూత్రమునందు ఆది శబ్దముచే నిగ్రహానుగ్రహములును గ్రహింపబడు చున్నవి) అదెట్లనిన, ఇద్దరికి ఉమ్మడిసొత్తును ఒకడురెండవవాని అనుమతిలేక పంచీయలేనట్లును, రెండవభాగస్థుని అనుమతిని సంపాదించుట మొదటివాని ప్రయత్నముచేతనేగాన, మొదటివాడే లాభాలాభములకు పాత్రుడుగాని అంగీకరించిన రెండవవాడు గాడు కదా.

జీవుడు పాపకర్మముల చేయనట్లుచేయుటకు సర్వేశ్వరుడు సమర్థుడైనను జీవునికి వాటి నొనర్చుటకు అనుమతినిచ్చుటచే భగవానుడు కరుణారహితుడని శంకింపతగదు. ఏలనన, ఈవిషయమునుగూర్చి సాంఖ్యమతము చెప్పుట నిరూపించబడెను.

ఈ పైన చెప్పినట్లు, సర్వేశ్వరుడు జీవులకు ఆయా కార్యములను చేయుటకు అనుమతి నిచ్చువాడైనచో, 'ఏష హ్యేవ సాధుకర్మ కారయతి తం యమేభ్యో లోకేభ్యో ఉన్నినీషతి ఏష హ్యేవ అసాధుకర్మ కారయతి తం యమధో నినీషతి' పరమాత్మ యెవ్వనిని ఉత్తమలోకములను పొందించుటకు ఇచ్ఛగించుచున్నాడో, వానిచే సత్కర్మములను చేయించుచున్నాడు, ఎవ్వనిని అధోలోకములను పొందించుటకు ఇచ్ఛించుచున్నాడో వానిచే పాపకర్మలను చేయించుచున్నాడను శ్రుతియందు ఈశ్వరుడే జీవులనుత్తమలోకమును పొందించుకోర్కెతో వానిని సత్కర్మలయందును అధోలోకముల పొందించు నిచ్ఛచే వానిని దుష్కర్మములయందు నన్వయించునట్లు చేయుచున్నాడనుటతగదే?యనిన, పరమాత్మ జీవులందరిచే నట్లుచేయింపడు. ఏజీవుడు తనకు మిక్కిలి అనుకూలముగ ప్రవర్తించునో వానినిమాత్రమే అనుగ్రహించుననియు, ఏ జీవుడు ప్రతికూలుడగునో వానిని తనను పొందనట్లొనర్చుననియు ఈశ్రుతివాక్యము తెల్పుచున్నది. అట్లే 'అహం సర్వస్య ప్రభవో మత్తస్సర్వం ప్రవర్తతే। ఇతి మత్వా భజంతే మాం బుధాః భావసమన్వితాః॥' (భ.గీ.10-8) ఓ అర్జునా! నేనే సమస్త ప్రపంచమునకు కారణమనియు నావలననే సర్వమును జరుగుచున్నదనియు తలచి ఇట్టి భావనతోనున్నవారై జ్ఞానులు నన్నే పొందుచున్నారనియు, 'తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్। దదామి బుద్ధియోగం తం యేన మాముపయాంతి తే॥' (భ.గీ.10-10) ఓ అర్జునా! నాయందెల్లెడల ఆసక్తిగల్గి నన్ను ప్రీతిపూర్వకముగ ఆశ్రయించువారికి నన్ను చేరుటకు తగినజ్ఞానమును నేనే యిచ్చుచున్నాను. అనియు, 'తేషామేవానుకంపార్థ మహమజ్ఞానజం తమః నాశయామ్యాత్మభావస్థోజ్ఞానదీపేన భాస్వతా॥' (భ.గీ.10-11) ఓ అర్జునా! నేను అట్టివారిననుగ్రహించుటకు ఆత్మభావముననున్నవాడనై ప్రకాశించెడి జ్ఞానదీపముచే అజ్ఞానమువలన కల్గిన తమస్సును నశింపచేయుచున్నాను. అనగా జ్ఞానులమనోవృత్తికి విషయముగ నున్నవాడనై నా కల్యాణగుణములను బయల్పఱచుచు నాయందు ప్రకాశించెడి విజ్ఞానదీపముచే జ్ఞానులకు విరోధులగు పూర్వకర్మలనెడి అజ్ఞానముచే

కల్గునదియు, నాకంటె యితరవిషయములందలి ప్రావణ్యరూపమగు చీకటిని నశింపించుచున్నాననియు, 'అసత్యమప్రతిష్ఠం తే జగదాహురనీశ్వరమ్' (భ.గీ.16-8) ఓఅర్జునా! అసురయోనులందు పుట్టినవారు జగత్తున సత్యముగను నిరాధారముగను ఈశ్వరుడులేనిదిగను చెప్పుచున్నారనియు 'మామాత్మపరదేహేషు ప్రద్విషంతోఽభ్యసూయకాః' (భ.గీ.16-18) ఓ అర్జునా! అహంకారాదులతోకూడి యుండువారు తమశరీరములయందును ఇతర శరీరములయందును నన్ను ద్వేషించుచు అసూయాపరులగుచున్నారనియు, 'తానహం ద్విషతః క్రూరాన్ సంసారేషు నరాధమాన్। క్షిపామ్యజస్రమశుభాన్ ఆసురీష్వేవ యోనిషు।।' (భ.గీ.16-19) ఓఅర్జునా! నన్ను ద్వేషించువారును క్రూరులును అమంగళులునగు ఆ మనుష్యాధములను నేను సంసారమున అసురసంబంధులగు యోనులందెల్లపుడు పడవేయుదుననియునిట్లు చెప్పబడెను. (పరాయత్తాధికరణము ముగిసెను.-6.)

60. అంశాధికరణము 2-3-7

258. అంశో నానావ్యపదేశాదన్యథా చాపి దాశకితవాదిత్వమధీయత ఏకే 2-3-42.

టీ:- నానావ్యపదేశాత్ = భేదవ్యపదేశము వలనను, అన్యథా చ = అభేదవ్యపదేశమువలనను, అంశః = జీవుడు పరమాత్మయొక్క అంశము, (తథా హి = అట్లేకదా) ఏకే = కొందరు, అనగా ఆధర్వణికులు, దాశకితవాదిత్వమపి = (బ్రహ్మమునకు) దాశకితవాదిభావమును, అధీయతే = పఠించుచున్నారు.

తా:- శ్రుతులయందు కొన్నిచోట్ల జీవపరమాత్మలకు భేదమును, మరికొన్నిచోట్ల అభేదము చెప్పి యుండుటచే జీవాత్మ పరమాత్మ అంశమనుటయుక్తము.కావుననే ఆధర్వణికులు పరమాత్మను గూర్చి దాశకితవాది భావమును చెప్పుచున్నారు.

జీవస్య కర్తృత్వం పరమపురుషాయత్తమిత్యుక్తమ్. ఇదానీం కిమయం జీవః పరస్మాదత్యన్తభిన్నః? ఉత పరమేవ బ్రహ్మ భ్రాన్తమ్? ఉత బ్రహ్మైవోపాధ్యవచ్ఛిన్నమ్? అథ బ్రహ్మాంశ ఇతి సంశయ్యతే. శ్రుతివిప్రతిపత్తేః సంశయః. నను 'తదనన్యత్వమారమ్భణశబ్దాదిభ్యః', 'అధికం తు భేదనిర్దేశా'దిత్యత్రైవాయమర్థో నిర్ణీతః. సత్యమ్; స ఏవ నానాత్వైకత్వశ్రుతివిప్రతిపత్త్యా ఆక్షిప్య జీవస్య బ్రహ్మాంశత్వోపపాదనేన విశేషతో నిర్ణీయతే. యావద్ధి జీవస్య బ్రహ్మాంశత్వం న నిర్ణీతమ్, తావజ్జీవస్య బ్రహ్మణోఽనన్యత్వమ్, బ్రహ్మణస్తస్మాదధికత్వం చ న ప్రతితిష్ఠతి. కిం తావత్ ప్రాప్తమ్? అత్యన్తభిన్న ఇతి. కుతః?'జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశా'విత్యాది భేదనిర్దేశాత్. జ్ఞాజ్ఞయోరభేదశ్రుతయస్త్వగ్నినా సిఞ్చేదితివద్విరుద్ధార్థప్రతిపాదనాదౌపచారిక్యః. బ్రహ్మణః అంశో జీవ ఇత్యపి న సాధీయః. ఏకవస్త్వేకదేశవాచీ హ్యంశశబ్దః. జీవస్య బ్రహ్మైకదేశత్వే తద్గతాదోషాః బ్రహ్మణి భవేయుః. న చ బ్రహ్మఖండో జీవ ఇత్యంశత్వోపపత్తిః, ఖణ్డనానర్హత్వాద్బ్రహ్మణః; ప్రాగుక్తదోషప్రసంగాచ్చ. తస్మాదత్యన్తభిన్నస్య చ తదంశత్వం దురుపపాదమ్. యద్వా- భ్రాన్తం బ్రహ్మైవ జీవః, కుతః? 'తత్త్వమసి', 'అయమాత్మా బ్రహ్మ' త్యాది బ్రహ్మాత్మభావోపదేశాత్. నానాత్వవాదిన్యస్తు ప్రత్యక్షాదిసిద్ధార్థానువాదిత్వాదనన్యథాసిద్ధాద్వైతోపదేశపరాభిః శ్రుతిభిః ప్రత్యక్షాదయ ఇవావిద్యాన్తర్గతాః ఖ్యాప్యన్తే. అథ వా, బ్రహ్మైవానాది ఉపాధ్యవచ్ఛిన్నం జీవః. కుతః? తత ఏవ బ్రహ్మాత్మభావోపదేశాత్. న చాయముపాధిర్భ్రాన్తిపరికల్పిత ఇతి వక్తుం శక్యమ్, బన్ధమోక్షాది వ్యవస్థానుపపత్తేరితి.

శ్రీ.భా:-జీవునియొక్క కర్తృత్వము పరమపురుషుని యిచ్ఛాధీనమని పూర్వాధికరణమున చెప్పబడెను. ఆజీవుడెవ్వడనెడి అంశమునుగూర్చి శ్రుతులు పలువిధముల చెప్పుటచే నొక సంశయము కల్గుచున్నది.

సంశయము- జీవుడు బ్రహ్మముకంటె మిక్కిలి భిన్నుడా? లేక, భ్రాంతిపొందిన జీవుడే బ్రహ్మమా? లేక, బ్రహ్మమే ఉపాధిసంబంధమువలన జీవుడని చెప్పబడుచున్నాడా? లేక, జీవుడు బ్రహ్మయొక్క అంశమా?

'తదనన్యత్వమారంభణశబ్దాదిభ్యః' (బ్ర.సూ.2-1-15)అనియు, 'అధికం తు భేదనిర్దేశాత్' (బ్ర.సూ.2-1-22) అనియు, ఈ సూత్రములందు ఈవిషయము నిర్ణయింపబడినదేయైనను, కొన్ని శ్రుతులు జీవులనేకులనియు, మరి కొన్ని శ్రుతులు జీవుడొక్కడేయనియు నిట్లు పరస్పరము విరుద్ధముగ చెప్పుచున్నందున, ఈ విషయమునుగూర్చి

మరలశంకించి జీవుడు బ్రహ్మముయొక్క అంశమని విశేషముగ దెల్పి నిర్ణయించుచున్నారు. ఏలనన, జీవుడు బ్రహ్మముయొక్క అంశమను విషయము బాగుగా నిర్ణయింపబడువరకును, ఈపైసూత్రములందు ప్రతిపాదింపబడిన ప్రకారము, జీవుడు బ్రహ్మముకంటె అన్యుడుకాడను విషయమును, బ్రహ్మము జీవునికంటె ఉత్కృష్టమైనదనువిషయమున్ను స్థిరపడనేరవు.

పూర్వపక్షము-అత్యంతభేదవాదిమతము- జీవుడెవ్వడను విషయమునుగూర్చి పూర్వపక్షివాదము-జీవుడు బ్రహ్మముకంటె అత్యంతము భిన్నుడనుట యుక్తము. ఏలనన, 'జ్ఞాజ్ఞౌ ద్వావజావీశనీశౌ' ఇత్యాది శ్రుతివాక్యములు జ్ఞానియగు పరమాత్మయు అజ్ఞానియగు జీవాత్మయు ఇద్దరుగలరు. వీరిద్దరును జన్మరహితులు. పరమాత్మసమర్థుడు, జీవాత్మ అసమర్థుడని తెల్పుచున్నది. ఆత్మపరమాత్మలకు భేదములేదనెడి శ్రుతులును కొన్నికలవు. అవి 'అగ్నినా సిఞ్చేత్' నిప్పుతో తడుపవలెనన్నట్లు విరుద్ధార్థములగుటచే గౌణార్థములు, అనగా ఔపచారికములు. బ్రహ్మముయొక్క అంశము జీవుడనుటయు తగదు. అంశమనగా నొకపదార్థముయొక్క ఒకభాగమనుట. ఇందువలన జీవునియందలి సుఖదుఃఖాదిదోషములు బ్రహ్మకును ఉన్నట్లేర్పడును. మరియు అంశమనగా ఖండము లేక తునక అన్నచో బ్రహ్మము ఖండింప తగినదికాదు. అట్లగుచో వెన్కటి దోషము మరలవచ్చును. కనుక ఏది దేనినుండి అత్యంతము భిన్నమో అది దాని అంశమనుట దుర్లభము.

శంకరమతము- అథవా భ్రాంతినొందినబ్రహ్మమే జీవుడనుటయుక్తము. కనుకనే 'తత్త్వమసి' అనియు, 'అయమాత్మా బ్రహ్మ' అనియు, ఈమొదలగు శ్రుతివాక్యములు జీవబ్రహ్మములకు ఐక్యమును ఉపదేశించు చున్నవి. మరికొన్ని శ్రుతులు జీవబ్రహ్మలకు భేదముగలదని కూడ చెప్పుచున్నవన్నచో అది తగదు. ఏలనన, ఈ శ్రుతులు ప్రత్యక్షాది ప్రమాణసిద్ధములగు పదార్థములను మాత్రమే అనువదించునవిగాన అవి వేరొకవిధముగ తెలియరాని అద్వైతమును (బ్రహ్మాత్మభావమును) ఉపదేశించు వాక్యములనుబట్టి ప్రత్యక్షాది ప్రమాణములవలె అవిద్యాంతర్గతములుగ సూచింపబడుచున్నవి.

భాస్కరమతము- అథవా అనాదియగు ఉపాధిచే ఆవరింపబడిన బ్రహ్మమే జీవుడనియును చెప్పవచ్చును. ఏలనన, అట్టి ఉపాధిని బట్టియే బ్రహ్మమే ఆత్మయని శ్రుతులు చెప్పుచున్నవి. ఈ ఉపాధి భ్రాంతిచే కల్పితమైనదని చెప్పతగదు. అట్లగుచో బంధమోక్షములకొక వ్యవస్థ లేకపోవును.

ఏవం ప్రాప్తేఽభిధీయతే- బ్రహ్మాంశ ఇతి. కుతః? నానావ్యపదేశాత్, అన్యథా చ- ఏకత్వేన వ్యపదేశాత్. ఉభయథా హి వ్యపదేశో దృశ్యతే. నానాత్వవ్యపదేశస్తావత్ స్రష్టృత్వసృజ్యత్వనియన్తృత్వనియామ్యత్వసర్వజ్ఞత్వాజ్ఞత్వస్వాధీనత్వపరాధీనత్వశుద్ధాత్వాశుద్ధత్వకల్యాణగుణాకరత్వతద్విపరీతత్వపతిత్వశేషత్వాదిభిర్దృశ్యతే. అన్యథా చ- అభేదేన వ్యపదేశోఽపి 'తత్త్వమసి', 'అయమాత్మా బ్రహ్మ ఇత్యాదిభిర్దృశ్యతే. అపి దాశకితవాదిత్వమధీయత ఏకే- 'బ్రహ్మదాశా బ్రహ్మదాసా బ్రహ్మేమే కితవా' ఇత్యాథర్వణికా బ్రహ్మణో దాశకితవాదిత్వమప్యధీయతే. తతశ్చ సర్వజీవవ్యాపిత్వేన అభేదో వ్యపదిశ్యత ఇత్యర్థః. ఏవముభయ వ్యపదేశముఖ్యత్వసిద్ధయే జీవోఽయం బ్రహ్మణః అంశ ఇత్యభ్యుపగన్తవ్యః. న చ భేదవ్యపదేశానాం ప్రత్యక్షాదిప్రసిద్ధార్థత్వే నాన్యథాసిద్ధత్వమ్. బ్రహ్మసృజ్యత్వ తన్నియామ్యత్వతచ్ఛరీరత్వతచ్ఛేషత్వతదాధారత్వతత్పాల్యత్వతత్సంహార్యత్వతదుపాసకత్వతత్ప్రసాదలభ్యధర్మార్థకామమోక్షరూపపురుషార్థభాక్త్వాదయస్తత్కృతశ్చ జీవబ్రహ్మణోర్భేదః,ప్రత్యక్షాద్యగోచరత్వేన అనన్యథాసిద్ధః. అతో న జగత్స్రష్ట్యాదివాదినీనాం ప్రమాణాన్తరసిద్ధభేదానువాదేన మిథ్యార్థోపదేశపరత్వమ్. న చాఖణ్డైకరసచిన్మాత్రస్వరూపేణ బ్రహ్మణా ఆత్మనోఽతద్భావానుసన్ధానమ్, బహుభవనసఙ్కల్పపూర్వకవియదాదిసృష్టిమ్, జీవభావేన తత్ప్రవేశమ్, విచిత్రనామరూప వ్యాకరణమ్, తత్కృతానన్త విషయానుభవనిమిత్తసుఖదుఃఖభాగిత్వమభోక్తృత్వేన తత్ర స్థిత్వా తన్నియమనేనాన్తర్యామిత్వం, జీవభూతస్య స్వస్య కారణబ్రహ్మాత్మభావానుసన్ధానమ్, సంసారమోక్షమ్, తదుపదేశశాస్త్రం చ కుర్వాణేన భ్రమితవ్యమిత్యుపదిశ్యతే. తథా సత్యున్మత్తప్రలపితత్వాపాతాత్. ఉపాధ్యవచ్ఛిన్నం బ్రహ్మ జీవ ఇత్యపి న సాధీయః. పూర్వనిర్దిష్టనియన్తృత్వనియామ్యత్వాది

వ్యపదేశబాధాదేవ. న హి దేవదత్తాదేః ఏకస్యైవ గృహాద్యుపాధిభేదాత్ నియన్తృనియామ్యభావాసిద్ధిః. అత ఉభయవ్యపదేశోపపత్తయే జీవోఽయం బ్రహ్మణః అంశ ఇత్యభ్యుపేతమ్.42.

సిద్ధాంతము- శ్రుతులందు కొన్నిచోట్ల జీవపరమాత్మలకు భేదము, మరికొన్నిచోట్ల అభేదము చెప్పుటచే జీవాత్మ పరమాత్మయొక్క అంశమనుటయుక్తము. కొన్నిశ్రుతివాక్యములు, బ్రహ్మము సృజించువాడని, నియమించువాడని, సర్వజ్ఞుడని, స్వతంత్రుడని, పరిశుద్ధుడని, కళ్యాణగుణాకరుడనియు, పతియనియు చెప్పుచున్నవి. జీవుడో సృజింపబడువాడనియు, నియమింపబడువాడనియు, అల్పజ్ఞుడనియు, పరతంత్రుడనియు, అపరిశుద్ధుడనియు, కళ్యాణగుణరహితుడనియు, శేషభూతుడనియును తెల్పుచున్నవి. మరికొన్ని వాక్యములు 'తత్త్వమసి' పరబ్రహ్మము నీవు అనియు, 'అయమాత్మా బ్రహ్మ' ఈజీవుడు బ్రహ్మమనియు చెప్పుటచే జీవాత్మపరమాత్మలకు అభేదము చెప్పుచున్నవి. మరియు అధర్వణికులు 'బ్రహ్మదాశా బ్రహ్మదాసా బ్రహ్మేమే కితవాః' పల్లెవారును, సేవకులును, జూదమాడువారును బ్రహ్మమే, అనుచున్నారు. బ్రహ్మము ఈ సకల జీవులలోను వ్యాపించియుండుటచేత ఈ శ్రుతులు బ్రహ్మ జీవునికన్నవేరని చెప్పుచున్నవి. జీవపరబ్రహ్మలకు భేదాభేదమును తెల్పు ఈ రెండువిధములగు శ్రుతులును ముఖ్యార్థములగుటకు, జీవుడు బ్రహ్మముయొక్క అంశమనితప్పక అంగీకరించవలెను.

శంకరమతవిమర్శనము- భేదమును తెల్పుశ్రుతులును ప్రత్యక్షాదిప్రమాణసిద్ధమును తెల్పెడివి గాన అప్రత్యక్షమును తెల్పునవనుట తగదు. ఏలనన, పైనచెప్పినట్లు జీవుడు బ్రహ్మముచే సృజింపబడువాడనియు, నియమింపబడి, బ్రహ్మమునకు శరీరభూతుడై, శేషభూతుడై, బ్రహ్మమే ఆధారముగ గలవాడై, బ్రహ్మముచే పాలింపబడువాడై, సంహరింపబడువాడై, బ్రహ్మమును ఉపాసించువాడై, బ్రహ్మముయొక్క అనుగ్రహమువలన ధర్మార్థకామ మోక్షములను పొందువాడని యిట్లు జీవబ్రహ్మలకు భేదము శ్రుతులే చెప్పుచున్నవి. కనుక జగత్సృష్టిమొదలగునవి ప్రతిపాదించు శ్రుతులు ప్రమాణాంతరసిద్ధమగు భేదమును తెల్పినవనియు అగుటచే మిథ్యాభూతములగు పదార్థముల తెల్పునవనుట అయుక్తము. అగుచో ఆనందైకరసచిన్మాత్రస్వరూపముగలదియు, తాననేకమగుదునని ధ్యానించినదియు, ధ్యానపూర్వకముగ ఆకాశాది ప్రపంచమునంతను సృజించినదియు, జీవభావముచే ఆకాశాదులలో ప్రవేశించినదియు, అట్లు ప్రవేశించి నానావిధ చిత్రవిచిత్రనామరూపముల స్పష్టపరచినదియు అట్లు ప్రవేశించినపుడు వాటియందలి సుఖదుఃఖములతో నెంతమాత్రము సంబంధములేనిదియు వాటిని నియమించుచు అంతరాత్మగ నుండునదియు ఇట్లు జీవభావమును పొందినపుడు తాను కారణబ్రహ్మమనెడు తలపుగలదియు, సంసారవిమోచకశాస్త్రమును నిర్మించినదగు బ్రహ్మము భ్రాంతమని వేదములే ఉపదేశించుచో అవి ఉన్మత్తప్రలాపములగునే?

భాస్కరమతవిమర్శనము- ఉపాధిఅవచ్ఛిన్నమగు బ్రహ్మము జీవుడనుటయు సరిగాదు. అగుచోబ్రహ్మము నియమించువాడనియు, జీవుడు నియమింపబడువాడనియు నిట్లు జీవపరమాత్మలకు భేదమునుతెల్పు శ్రుతివాక్యములు విరోధించును. దేవదత్తుడొకడే గృహాద్యుపాధిభేదముచే నియామకుడును నియామ్యుడును కానేరడుగదా? కావున భేదాభేదములదెల్పు శ్రుతులు ముఖ్యార్థములగుటకు జీవుడు బ్రహ్మముయొక్క అంశమనుట యుక్తము.

259. మంత్రవర్ణాత్ 2-3-43.

టీ:- మంత్రవర్ణాత్ = మంత్రవర్ణమువలనను జీవుడు సర్వేశ్వరుని అంశమని తెలియుచున్నది.

తా:- జీవుడు సర్వేశ్వరునియొక్క అంశమని మంత్రవర్ణమువలనను తెలియుచున్నది.

'పాదోఽస్య విశ్వా భూతాని త్రిపాదస్యామృతం దివీ'తి మన్త్రవర్ణాచ్చ బ్రహ్మాంశో జీవః. అంశవాచీ హి పాదశబ్దః. విశ్వాభూతానీతి జీవానాం బహుత్వాద్బహువచనం మన్త్రే. సూత్రేఽపి అంశ ఇత్యేకవచనం జాత్యభిప్రాయమ్; 'నాత్మా శ్రుతే'రిత్యత్రాప్యేకవచనం జాత్యభిప్రాయమ్; 'నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామేకో బహూనాం యో విదధాతి కామా'నిత్యాదిశ్రుతిభ్యః ఈశ్వరాద్భేదస్యాత్మనాం బహుత్వనిత్యత్వయోశ్చాభిధీయమానత్వాత్. ఏవం నిత్యానామాత్మానాం బహుత్వే ప్రామాణికే సతి జ్ఞానస్వరూపత్వేన సర్వేషామేకరూపత్వేఽపి భేదకాకారః ఆత్మయాథాత్మ్యవేదనదక్షైరవగమ్యతే. 'అసన్తతేశ్చావ్యతికర' ఇత్యనన్తరమేవ చాత్మబహుత్వం వక్ష్యతి. 43.

శ్రీభా:- 'పాదోఽస్య విశ్వా భూతాని త్రిపాదస్యామృతం దివి' అనుమంత్రముగూడ సకలజీవులును ఈ బ్రహ్మయొక్క అంశమనుచున్నది. జీవులనేకులగుటచే పై శ్రుతివాక్యమున 'విశ్వా భూతాని' అని జీవవాచకమగు భూతశబ్దము బహువచనమున ప్రయోగింపబడినది. 'అంశో నానావ్యపదేశాత్' అనుసూత్రమున అంశశబ్దముయొక్క ఏకవచన ప్రయోగమును జాత్యేకవచనముగ తెలియునది. అట్లే 'నాత్మాఽ శ్రుతేః' (బ్ర.సూ.2-3-18) అనుసూత్రమున ఆత్మశబ్దము ఏకవచనమున ప్రయోగింపబడెను. కనుకనే 'నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానాం ఏకో బహూనాం యో విదధాతి కామాన్' అనుశ్రుతివాక్యము నిత్యులగు జీవులలో నిత్యుడును, చేతనులగు జీవులలో చేతనుడును, అనేకులగు జీవులలో ఒక్కడగు పరమాత్మ కోర్కెలను తీర్చుచున్నాడనుచు సర్వేశ్వరునికంటె జీవులు భిన్నులనియు, అనేకులనియు, నిత్యులనియు తెల్పుచున్నది. ఇట్లు జీవులనేకులను విషయము శ్రుతి ప్రమాణములనుండి తెలియుటచే జీవులందరు జ్ఞానస్వరూపులగుటచే స్వరూపమొక్కటేయైనను పరస్పరభేదము గలదనెడి విషయము ఆత్మయాథాత్మ్యమునెరిగిన సమర్థులచే మాత్రమే తెలియబడునది. 'అసంతతేశ్చావ్యతికరః' (బ్ర.సూ. 2-3-48) అనెడి సూత్రముచే సూత్రకారుడును జీవులనేకులని చెప్పబోవుచున్నాడు.

260. అపి స్మర్యతే 2-3-44.

టీ:- స్మర్యతే-అపి = ఇట్లు స్మృతియందును చెప్పబడెను.

తా:- స్మృతియందు జీవుడు సర్వేశ్వరుని అంశమని చెప్పబడెను.

'మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః' ఇతి జీవస్య పురుషోత్తమాంశత్వం స్మర్యతే. అతశ్చాయమంశః. 44.

శ్రీభా:- 'మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః' (భ.గీ.15-7) సనాతనమగు నా అంశమే జీవలోకమున జీవుడును, అనెడి స్మృతివాక్యముచే జీవుడు బ్రహ్మయొక్కఅంశమని తెలియుచున్నది.

అంశత్వేఽపి జీవస్య బ్రహ్మైకదేశత్వేన జీవగతా దోషా బ్రహ్మణ ఏవేత్యాశఙ్క్యాహ --

అవ:- జీవుడు బ్రహ్మయొక్క అంశమనగా బ్రహ్మయొక్క ఒక భాగముగాన జీవునికిగల సుఖదుఃఖాదిదోషములు బ్రహ్మకుగూడ కలవని ఏర్పడునే? యను శంకను పరిహరించుటకై-

261. ప్రకాశాదివత్తు నైవం పరః 2-3-45.

టీ:- తు = పూర్వపక్షమయుక్తము. పరః = పరమాత్మ, ఏవం = ఇట్లు (అనగా, జీవుడెట్లు సంసారదుఃఖము ననుభవించుచున్నాడో అట్లే) న = లేదు, (ఏలననగా) ప్రకాశాదివత్ = కాంత్యాదికమువలె జీవుడు బ్రహ్మముయొక్క అంశము.

తా:-జీవునికి సాంసారికదుఃఖము కలుగునట్లు పరమాత్మకు కల్గదు. ప్రకాశాదులు అగ్న్యాదుల అంశమగునట్లు జీవుడును పరమాత్మయొక్క అంశము.

తుశబ్దశ్చోద్యం వ్యావర్తయతి. ప్రకాశాదివజ్జీవః పరమాత్మనః అంశః. యథాఽగ్న్యాదిత్యాదేర్భాస్వతో భారూపః ప్రకాశః అంశోఽభవతి, యథా గవాశ్వశుక్లకృష్ణాదీనాం గోత్వాదివిశిష్టానాం వస్తూనాం గోత్వాదీని విశేషణాన్యంశాః, యథా వా దేహినో

దేవమనుష్యాది ర్దేహ అంశస్తద్వత్. ఏకవస్త్వేకదేశత్వం హ్యంశత్వమ్. విశిష్టస్యైకస్య వస్తునో విశేషణమంశ ఏవ. తథా చ వివేచకాః విశిష్టే వస్తుని విశేషణాంశోఽయం విశేష్యాంశోఽయమితి వ్యపదిశన్తి. విశేషణవిశేష్యయోరంశాంశిత్వేఽపి స్వభావవైలక్షణ్యం దృశ్యతే. ఏవం జీవపరయోః విశేషణవిశేష్యయోరంశాంశిత్వం స్వభావభేదశ్చోపపద్యతే. తదిదముచ్యతే - నైవం పరః ఇతి. యథాభూతో జీవః న తథాభూతః పరః. యథైవ హి ప్రభాయాః ప్రభావానన్యథాభూతః, తథా ప్రభాస్థానీయాత్స్వాంశాజ్జీవాదంశీ పరోఽప్యర్థాన్తరభూత ఇత్యర్థః. ఏవం జీవపరయోర్విశేషణవిశేష్యత్వకృతం స్వభావవైలక్షణ్యమాశ్రిత్య భేదనిర్దేశాః ప్రవర్తన్తే. అభేదనిర్దేశాస్తు పృథక్సిద్ధ్యనర్హ విశేషణానాం విశేష్యపర్యన్తత్వమాశ్రిత్య ముఖ్యత్వేనోపపద్యన్తే. 'తత్త్వమసి', 'అయమాత్మా బ్రహ్మ' ఇత్యాదిషు తచ్ఛబ్దబ్రహ్మ శబ్దవత్ త్వమయమాత్మేతి శబ్దా అపి, జీవశరీరకబ్రహ్మవాచకత్వేన ఏకార్థాభిధాయిత్వాదిత్యయమర్థః ప్రాగేవ ప్రపఞ్చితః. 45.

శ్రీభా:-ప్రకాశాదులవలెనే జీవుడు బ్రహ్మముయొక్క అంశము. ఎట్లనిన, అగ్న్యాదిత్యాదుల యొక్క ప్రభారూపమగు ప్రకాశము వానిఅంశమగునట్లు, గోత్వము (గోవుధర్మము) గోవు అంశమగునట్లు, అశ్వత్వము అశ్వముయొక్క అంశమగునట్లు, శ్వేతము శ్వేతవస్తువుయొక్కఅంశమగునట్లు, కృష్ణవర్ణము కృష్ణవస్తువుయొక్క అంశమగునట్లు దేహముగల జీవునికి దేవమనుష్యాది రూపమగు దేహము అంశమగునట్లును జీవుడు పరమాత్మయొక్క అంశము. ఏదైనఒక వస్తువునందలి భాగమును అంశమందురు. అట్లే ఏదైనఒక పదార్థము గుణములతో కూడియున్న ఆవిశేషణమగు గుణము దాని అంశమేయగును. కనుకనే పండితులు అట్టి విశిష్టపదార్థమునుగూర్చిమాట్లాడునపుడు విశేషణ విశేష్యాంశములని విభజించి చెప్పుదురు. విశేషణవిశేష్యములలో ఒకటిఅంశము మరొకటి అంశి ఐనను వానియందు స్వభావభేదము కన్పడుచున్నదిగదా? అట్లే విశేషణవిశేష్య భూతులగు జీవపరబ్రహ్మలకున్ను అంశాంశిభావమున్నను స్వభావములందు వేరైయుండుట సంభవమే. ఈ విషయమునే 'నైవం పరః' (జీవుడెట్టివాడో పరమాత్మయు అట్టివాడుకాడు) అను సూత్రము తెల్పుచున్నది. తేజస్సుకంటెను తేజోవంతుడు వేరైనట్లు, స్వాంశమగు జీవునికంటె అంశియగు పరమాత్మభిన్నుడు. ఇట్లు జీవపరమాత్మలకుగల విశేషణవిశేష్యభావమునుబట్టియుండు స్వభావవైలక్షణ్యమును బట్టియే కొన్నిశ్రుతివాక్యములు జీవపరమాత్మలు భిన్నపదార్థములని తెల్పుచున్నవి. అభేదమును తెల్పుశ్రుతులు, విశేషణములు విశేష్య పదార్థములకంటె వేరగుటకు అర్హములుగాక, విశేష్యపదార్థముతో కల్సియేయుండుననెడి అభిప్రాయముతో నుండుటచే అంశలగు జీవాత్మలు అంశియగు పరమాత్మకంటె వేరుగాక, యెల్లపుడును పరమాత్మతో కల్సియేయుండుననెడి అభిప్రాయముచే ముఖ్యార్థములే. అందుచే 'తత్త్వమసి', 'అయమాత్మా బ్రహ్మ' ఇత్యాది శ్రుతులందు తత్, బ్రహ్మ, త్వం, అయం, ఆత్మా, ఈ శబ్దములు జీవాత్మలను శరీరముగాగల పరబ్రహ్మమును తెల్పుచుండుటచే ఒకే అర్థమును తెల్పుచున్నవని ముందే తెల్పితిమి.

262. స్మరంతి చ 2-3-46.

టీ:- స్మరంతి చ = స్మృతియందును చెప్పబడుచున్నది.

తా:- ఇట్టి అంశాంశిభావముచే వ్యాసాదులును స్మృతులయందు పఠించియున్నారు.

ఏవం ప్రభాప్రభావద్రూపేణ శక్తిశక్తిమద్రూపేణ శరీరాత్మభావేన చాంశాంశిభావం జగద్బ్రహ్మణోః పరాశరాదయః స్మరన్తి- 'ఏకదేశస్థితస్యాగ్నేర్జ్యోత్స్నా విస్తారిణీ యథా। పరస్య బ్రహ్మణః శక్తిస్తదేదమఖిలం జగత్॥' 'యత్కిఞ్చిత్సృజ్యతే యేన సత్త్వజాతేన వై ద్విజ। తస్య సృజ్యస్య సమ్భూతౌ తత్సర్వం వై హరేస్తను'రిత్యాదినా. చకారాచ్ఛ్రుతయోఽపి 'యస్యాత్మా శరీర'మిత్యాదినా ఆత్మశరీరభావేనాంశాంశిత్వం వదన్తీత్యుచ్యతే. 46.

శ్రీ.భా.- తేజస్సు తేజోవంతుడువలెను, శక్తి శక్తిమత్పదార్థమువలెను, శరీరము శరీరివలెను, జగత్తునకు బ్రహ్మమునకు అంశాంశిభావమును పరాశరాదిమహర్షులు స్మృతులందు చెప్పియున్నారు- 'ఏకదేశస్థితస్యాగ్నే ర్జ్యోత్స్నా విస్తారిణీ యథా। పరస్య బ్రహ్మణశ్శక్తిస్తథేదమఖిలం జగత్॥' (వి.పు.1-22-56) ఏదైన ఒక

ప్రదేశమందు మాత్రమేయున్నట్టి అగ్నియొక్క కాంతి అన్నిచోట్లను వ్యాపించియున్నట్లు ఈ జగత్తంతయును పరబ్రహ్మముయొక్కశక్తియేయై అంతటను వ్యాపించియున్నది. 'యత్కించిత్సృజ్యతే యేన సత్త్వజాతేన వై ద్విజ। తస్య సృజ్యస్య సంభూతౌ తత్సర్వం వై హరేస్తనుః॥' (విపు.1-22-35) ఏ వస్తువు ఏ వస్తువును సృజించుచున్నదో అట్లు సృజింపబడు వస్తువు పుట్టుటకు కావలసిన శక్తియంతయును బ్రహ్మముయొక్క శరీరమే. మరియు, 'యస్యాత్మా శరీరమ్' మొదలగు శ్రుతివాక్యములు జీవపరమాత్మలకు శరీరశరీరిభావమును చెప్పుటచే అంశాంశి భావము అంగీకరించునట్లు సూత్రమునందలి చకారము తెల్పుచున్నది.

ఏవం బ్రహ్మణ అంశత్వే బ్రహ్మప్రవర్త్యత్వేఽజ్ఞత్వే చ సర్వేషాం సమానే కేషాఞ్చిద్వేదాధ్యయనతదర్థానుష్ఠానాద్యనుజ్ఞా, కేషాఞ్చిత్తత్పరిహారః, కేషాఞ్చిద్దర్శనస్పర్శనాద్యనుజ్ఞా, కేషాఞ్చిత్తత్పరిహారశ్చ శాస్త్రేషు కథముపపద్యత ఇత్యాశఙ్క్యాహ --

అవ:-సర్వసామాన్యముగ జీవులందరును బ్రహ్మముయొక్క అంశములును, బ్రహ్మముచే ప్రవర్తింపబడువారును, జ్ఞానసంకోచముగలవారునగుచుండగా, వీరిలో కొందరు మాత్రమే వేదాధ్యయనానుష్ఠానములకర్హులని మరికొందరు కారని, కొందరు దర్శన స్పర్శనార్హులనియు మరికొందరు కారనియు నిట్లు శాస్త్రనియమము లెట్లేర్పడినవని శంకింపగా అట్టి శంకనుపరిహరించుటకై-

263.అనుజ్ఞాపరిహారౌ దేహసంబంధాజ్జ్యోతిరాదివత్ 2-3-47.

టీ:- జ్యోతిరాదివత్ = అగ్న్యాదులవలె, దేహసంబంధాత్ = శరీరసంబంధమువలన, అనుజ్ఞాపరిహారౌ = విధినిషేధములు (ఉపపన్నౌ = ఉపపన్నములగును).

తా:- అగ్న్యాదులవిషయమునవలె శరీరసంబంధముబట్టి అనుజ్ఞాపరిహారములు ఆత్మ విషయమునను ఉపపన్నములగును.

సర్వేషాం బ్రహ్మాంశత్వజ్ఞత్వాదినైకరూపత్వే సత్యపి బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రాదిరూపశుచ్యశుచిదేహసమ్బన్ధనిబన్ధనావనుజ్ఞాపరిహారావుపపద్యేతే. జ్యోతిరాదివత్- యథా అగ్నేరగ్నిత్వేనైకరూపత్వేఽపి శ్రోత్రియాగారాదగ్నిరాహ్రియతే. శ్మశానాదేస్తు పరిహ్రియతే, యథా చాన్నాది శ్రోత్రియాదేరనుజ్ఞాయతే; అభిశస్తాదేస్తు పరిహ్రియతే. 47.

శ్రీభా:- జీవులందరును సర్వసామాన్యముగ పరబ్రహ్మముయొక్క అంశలగుటచే ఒకేవిధమగు స్వరూపముగలవారేయైనను, బ్రహ్మ,క్షత్రియ,వైశ్య,శూద్రాదిరూపమగు శుచిఅశుచిశరీరసంబంధనిమిత్తమున అనుజ్ఞాపరిహారము లేర్పడుచున్నవి. ఎట్లన్న, అగ్నిఅంతటను ఉన్నను అది కావలసివచ్చినపుడు శుచియగుచోటు నుండియే తీసుకొనుచుంటిమిగాని శ్మశానమునుండి కాదుకదా? అన్నమందరికి సమానమేయైనను శ్రోత్రియుని అన్నమును అంగీకరించినట్లు పతితుని అన్నమును స్వీకరించక పరిత్యజించుచున్నాము గదా!

264. అసంతతేశ్చావ్యతికరః 2-3-48.

టీ:- అసంతతేః = ప్రతిశరీరమందును జీవుడు భిన్నుడగుటవలన, అవ్యతికరః = కర్మఫలసాంకర్యము కలుగదు.

తా:- ప్రతిశరీరమునను జీవుడు భిన్నుడగుటచే కర్మఫలసాంకర్యము సంభవించదు.

బ్రహ్మాంశత్వాదినైకరూపత్వే సత్యపి జీవానామన్యోఽన్యభేదాదణుత్వేన ప్రతిశరీరం భిన్నత్వాచ్చ భోగవ్యతికరోఽపి న భవతి. భ్రాన్తబ్రహ్మజీవవాదే ఉపహితబ్రహ్మజీవవాదే చ జీవపరయోర్జీవానాం చ భోగవ్యతికరాదయస్సర్వే దోషాస్సన్తీత్యభిప్రాయేణ స్వపక్షే భోగవ్యతికరాభావ ఉక్తః 48.

శ్రీభా:- జీవులందరును బ్రహ్మకు అంశలైనందున సమానులేయైనను, వీరు పరస్పరము భిన్నులైనందున, అణుపరిమాణులైనందున ప్రతిశరీరమున భిన్నులగుటచే కర్మఫలముల ననుభవించుటలో సాంకర్యమున కవకాశములేదు. అనగా ఏశరీరమున ఏజీవుడు ఏకర్మమొనర్చునో ఆ జీవుడాశరీరముననే ఆ కర్మఫలమను భవించును.

భ్రాంతినొందిన బ్రహ్మమే జీవుడను శంకరమతమునను ఉపాధియుక్తుడగు బ్రహ్మమే జీవుడను భాస్కరమతమునను, వాస్తవమునకు బ్రహ్మమే సర్వశరీరములయందుండు జీవుడు అగుటచే బ్రహ్మమే కర్మఫలములను అనుభవించుచున్నాడనియు ఒకశరీరముననుండు జీవుడొనర్చిన కర్మఫలములను శరీరాంతరమున నుండు జీవుడనుభవించుచున్నాడనియు నిట్లు కర్మఫలానుభవమున సాంకర్యము ఏర్పడుచున్నది. కావుననే జీవులణువులగుటచేతను, ప్రతిశరీరమున జీవులు భిన్నులగుటచేతను నిట్టిదోషమున కవకాశమే లేదనెడి తనఅభిప్రాయమును సూత్రకారుడీసూత్రమున తెల్పియున్నాడు.

నను భ్రాన్తబ్రహ్మజీవవాదేఽప్యవిద్యాకృతోపాధిభేదాద్భోగవ్యవస్థాదయ ఉపపద్యన్తే, అత ఆహ-

అవ:- భ్రాంతినొందిన బ్రహ్మమే జీవుడనెడివాదమున, అవిద్యాకారితోపాధిభేదమువలన కర్మఫలభోగమున కొకవ్యవస్థ కలుగుచున్నదేయని శంకింపగా అట్టి శంకను పరిహరించుటకై-

265. ఆభాస (సా) ఏవ చ 2-3-49.

టీ:- (ఉపాధిభేదమును ఉపపాదించు హేతువు) ఆభాస ఏవ చ = భ్రాంతికల్పితమైనదే.

తా:- ఉపాధిభేదమును నిరూపించునట్టి హేతువు భ్రాంతికల్పితమే.

అఖణ్డైకరసప్రకాశమాత్రస్వరూపస్య స్వరూపతిరోధాన పూర్వకోపాధిభేదోపపాదనహేతురాభాస ఏవ. ప్రకాశైకస్వరూపస్య ప్రకాశతిరోధానం ప్రకాశనాశ ఏవేతి ప్రాగేవ ఉపపాదితమ్. ఆభాసా ఏవేతి వా పాఠః. తథా సతి హేతవ ఆభాసాః. చకారాత్ 'పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా', 'జ్ఞాజ్ఞౌ ద్వౌ', 'తయోరన్యః పిప్పలం స్వాద్వత్తీ'త్యాదిశ్రుతివిరోధశ్చ. అవిద్యాపరి కల్పితోపాధిభేదేఽపి సర్వోపాధిభిః ఉపహితస్వరూపస్యైకత్వాభ్యుపగమాద్భోగవ్యతికరస్తదవస్థ ఏవ. 49.

శ్రీభా:-అఖండైకరసప్రకాశమాత్రస్వరూపమగు బ్రహ్మముయొక్కస్వరూపము అవిద్యావశమున భిన్నభిన్నోపాధులచే కప్పివేయబడుచున్నదనుచు ఉపాధిభేదమును ఉపపాదించు హేతువు భ్రాంతికల్పితమైనదే. ఏలనన, ప్రకాశమాత్రస్వరూపమగు పదార్థముయొక్క ప్రకాశము కప్పివేయబడుట అట్టి ప్రకాశముయొక్క నాశమేయని యింతకుపూర్వమే ప్రతిపాదింపబడెను. ఈసూత్రమునకు 'ఆభాసా ఏవ చ' అనియును పాఠభేదముగలదు. ఈపాఠమున ఉపాధిభేదమును ఉపపాదించు హేతువులు భ్రాంతికల్పితములే యని అర్థము చెప్పుకొనునది. మరియు 'పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా' జీవపరమాత్మలను భిన్నపదార్థములుగాతెల్సుకొని, అనియు 'జ్ఞాజ్ఞౌ ద్వౌ' జీవపరమాత్మలలో జీవాత్మ, జ్ఞానసంకోచముగలవాడు, పరమాత్మ సర్వజ్ఞుడు, అనియు,'తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యోఽభిచాకశీతి' జీవపరమాత్మలలో జీవాత్మ కర్మఫలముల ననుభవించువాడు, పరమాత్మ వానిననుభవింపక కేవలము సాక్షీభూతుడుగనుండువాడనియు యిట్లు జీవపరమాత్మల భేదమును తెల్పు శ్రుతివాక్యములు భ్రాంతినొందిన బ్రహ్మమే జీవుడగుచో, విరోధించునని సూత్రమున చ కారము తెల్పుచున్నది. మరియు, అవిద్యాపరికల్పిత ఉపాధిచే జీవపరమాత్మలకు భేదము సిద్ధించినను పరమార్థమునకు పరమాత్మ యొక్కటియేగలదన్న పూర్వసూత్రమున చెప్పినట్లు కర్మఫలోపభోగమునకు వ్యవస్థ సిద్ధింపదు.

పారమార్థికోపాధ్యుపహితబ్రహ్మజీవవాదేఽప్యుపాధిభేదహేతుభూతానాద్యదృష్టవశాద్వ్యవస్థా భవిష్యతీత్యా శఙ్క్యాహ --

అవ:- పారమార్థికమగు ఉపాధిచే కప్పబడిన బ్రహ్మమే జీవుడన్నచో అట్టి ఉపాధిభేదమునకు కారణమగు అనాద్యదృష్టవశమున కర్మఫలభోగవ్యవస్థ సిద్ధించునని శంకింపగా దానిని పరిహరించుటకై-

266. అదృష్టానియమాత్ 2-3-50.

టీ:- అదృష్టానియమాత్ = అదృష్టమున్ను నియమహేతువుకానందున కర్మఫలభోగవ్యవస్థ సిద్ధింపదు.

తా:- అదృష్టమున్ను నియమహేతువుకానందున కర్మఫలభోగమునకు వ్యవస్థ సిద్ధింపదు.

ఉపాధిపరమ్పరాహేతుభూతస్యాదృష్టస్యాపి బ్రహ్మస్వరూపాశ్రయత్వేన నియమహేత్వభావాదవ్యవస్థైవ, ఉపాధిభి రదృష్టైశ్చ స్వసమ్బన్ధేన బ్రహ్మస్వరూపచ్ఛేదాసమ్భవాత్।।50

శ్రీభా:-ఉపాధిపరంపరకు హేతుభూతమగు అదృష్టమున్ను బ్రహ్మస్వరూపమును ఆశ్రయించి ఉండునదగుటచే అదియొక నియమమును కల్గించునదికాదు. కావున కర్మఫలభోగ వ్యవస్థ సిద్ధింపదు. ఏలనన, ఉపాధులుగాని అదృష్టముగాని స్వసంబంధముచే బ్రహ్మమును భిన్నమొనర్చుటకు సమర్థములు గావుకదా!

267. అభిసంధ్యాదిష్వపి చైవమ్ 2-3-51.

టీ:- అభిసంధ్యాదిషు-చ = సంకల్పాదులందుకూడ, ఏవమ్ = ఇట్లే నియమములేదు.

తా:- పైనచెప్పినట్లు బ్రహ్మము అచ్ఛేద్యమగుటవలన సంకల్పాదులకుకూడ నియామకము సిద్ధింపదు.

అదృష్టహేతుభూతాభిసన్ధ్యాదిష్వప్యు క్తాదేవ హేతోరనియమ ఏవ. 51.

శ్రీభా:- వెనుకచెప్పిన హేతువునుబట్టియే అనగా బ్రహ్మము ఛేదనార్హముకానందున అదృష్టమునకు హేతువులగు సంకల్పోద్యోగాదులకుకూడ నియామకము సిద్ధింపదు.

268. ప్రదేశభేదాదితి చేన్నాంతర్భావాత్ 2-3-52.

టీ:- ప్రదేశభేదాత్ = ఉపాధిసంబద్ధములగు బ్రహ్మప్రదేశముల భేదమునుబట్టి, ఇతి చేత్= కర్మఫలభోగవ్యవస్థ సిద్ధించునన్నచో, న = అదితగదు, ఏలనన, అంతర్భావాత్ = ఆప్రదేశములు సైతము బ్రహ్మస్వరూపము నందంతర్భూతములగుటచే.

తా:-ఉపాధిసంబద్ధములగు బ్రహ్మప్రదేశములును బ్రహ్మస్వరూపాంతర్గతములేగాన ప్రదేశభేదమునుబట్టి కర్మఫలభోగవ్యవస్థ సిద్ధంచుననుట అయుక్తము.

యద్యప్యేకమేవ బ్రహ్మస్వరూపం, తచ్ఛేదానర్హం నానావిధోపాధిభిస్సమ్బధ్యతే, తథాऽప్యుపాధిసమ్బన్ధిబ్రహ్మప్రదేశ భేదాద్వ్యుపపద్యత ఏవ భోగవ్యవస్థేతి చేత్; తన్న; ఉపాధీనాం తత్ర తత్ర గమనాత్సర్వప్రదేశానాం సర్వోపాధ్యన్తర్భావాద్వ్యతికర స్తదవస్థ ఏవ. ప్రదేశభేదేన సమ్బన్ధేऽపి సర్వస్య బ్రహ్మప్రదేశత్వాత్తత్తత్ప్రదేశసమ్బన్ధిదు:ఖం బ్రహ్మణ ఏవ స్యాత్. పూర్వత్ర 'నిత్యోపలబ్ధ్యనుపలబ్ధిప్రసఙ్గోऽన్యతరనియమో వాऽన్యథా', 'ఉపలబ్ధివదనియమ'ఇత్యాభ్యాం సూత్రాభ్యాం వేదబాహ్యానాం సర్వగత జీవవాదినాం దోష ఉక్త:; అత్ర తు 'ఆభాస ఏవ చ' ఇత్యాదిభిస్సూత్రైర్వేదావలమ్బినామాత్మైకత్వవాదినాం దోష ఉచ్యతే. 52. (ఇతి అంశాధికరణమ్. 7.)

ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే ద్వితీయస్యాధ్యాయస్య తృతీయ: పాద:।।

శ్రీభా:-బ్రహ్మస్వరూపమొక్కటియేయై ఛేదింపతగినది కాకపోయినను, అది నానావిధములగు ఉపాధులతో సంబంధించియున్నది. బ్రహ్మమున ఆయాఉపాధులతో సంబంధించిన ప్రదేశములు భిన్నభిన్నములగుటచే కర్మఫలానుభవవిషయమై ఒక వ్యవస్థ సిద్ధించునన్నచో, అదియును తగదు. ఏలనన, ఉపాధులన్నిచోట్లకు పోవుచుండుటచే నవి బ్రహ్మమున్నచోట్లనెల్ల ఉండునవగుటచే వెనుకచెప్పిన కర్మఫలభోగసంకరము యథాప్రకారమేయగును. మరియు, ఉపాధులు బ్రహ్మమునందుండు భిన్నభిన్నప్రదేశములతో సంబంధించినవైనను, అవన్నియు బ్రహ్మముయొక్క ప్రదేశములేయగుటచే ఆయా ప్రదేశములతో సంబంధించియుండు దు:ఖానుభవముగూడ బ్రహ్మముదేయనియు ప్రసక్తించును. వేదబాహ్యులయొక్క జీవసర్వగతత్వవాదము అనగా జీవుడు సర్వత్ర వ్యాపించియున్నాడనువాదము దోషయుక్తమైనదని యింతకు పూర్వము 'నిత్యోపలబ్ధ్యనుపలబ్ధి ప్రసంగోऽన్యతరనియమో నాన్యథా' (బ్ర.సూ.2-3-32) అనియు, 'ఉపలబ్ధివదనియమ:' (బ్ర.సూ.2-3-36) అనియు, నీ సూత్రములచే నిరూపించి వేదావలంబులగు ఆత్మైకత్వవాదుల వాదముసైతము అనగా వాస్తవమునకు జీవుడు

వేరొకడు లేడు. ఉపాధియుక్తమగు బ్రహ్మమే జీవుడని వాదించు అద్వైతులవాదమున్ను దోషయుక్తమైనదని 'ఆభాస ఏవ చ' (బ్ర.సూ.2-3-49) ఇత్యాది సూత్రములచే నిరూపించియున్నారు. (అంశాధికరణము ముగిసెను. 7)

ద్వితీయాధ్యాయమున తృతీయపాదము ముగిసెను.

ద్వితీయాధ్యాయే - చతుర్థపాదః

61. ప్రాణోత్పత్త్యధికరణము 2-4-1

269. తథా ప్రాణాః 2-4-1.

టీ:- తథా = ఆకాశాదులవలెనే, ప్రాణాః = ఇంద్రియములు, ఉత్పద్యంతే = పుట్టుచున్నవి.

తా:- ఇంద్రియములుసైతము ఆకాశాదులవలె ఉత్పన్నమగునవి.

బ్రహ్మవ్యతిరిక్తస్య వియదాదేః కృత్స్నస్య కార్యత్వేనోత్పత్తావుక్తాయాం జీవస్య కార్యత్వేఽపి స్వరూపాన్యథాభావ లక్షణోత్పత్తిరపోదితా. తత్ప్రసఙ్గేన జీవస్వరూపం శోధితమ్. సమ్ప్రతి జీవోపకరణానామిన్ద్రియాణాం ప్రాణస్య చోత్పత్త్యాదిప్రకారో విశోధ్యతే. తత్ర కిమిన్ద్రియాణాం కార్యత్వం జీవవత్? ఉత వియదాదివదితి చిన్త్యతే. కిం యుక్తమ్? జీవవదేవేత్యాహ పూర్వపక్షీ. [తథా ప్రాణాః] ఇతి. ప్రాణాః-ఇన్ద్రియాణి. యథా జీవో నోత్పద్యతే, తథేన్ద్రియాణ్యపి న ఉత్పద్యన్తే. కుతః? శ్రుతేః. యథా జీవస్యానుత్పత్తిః శ్రుతేరవగమ్యతే, తథా ప్రాణానామప్యనుత్పత్తిః శ్రుతేరేవావగమ్యతే. తథా ప్రాణా ఇతి ప్రమాణమప్యతిదిశ్యతే. కా పునరత్ర శ్రుతిః? 'అసద్వా ఇదమగ్ర ఆసీత్, తదాహుః కిం తదాసీ'దితి, ఋషయో వావ తే అగ్రే సదాసీత్తదాహుః కే తే ఋషయ ఇతి ప్రాణా వావ ఋషయ ఇతి జగదుత్పత్తేః ప్రాగిన్ద్రియాణాం సద్భావః శ్రూయతే. ప్రాణశబ్దే బహువచనాదిన్ద్రియాణ్యేవేతి నిశ్చీయతే. న చేయం శ్రుతిః 'వాయుశ్చాన్తరిక్షం చైతదమృతమ్', 'సైషాఽనస్తమితా దేవతా యద్వాయు'రితివచ్చిరకాలావస్థాయిత్వేన పరిణేతుం శక్యా, 'అసద్వా ఇదమగ్ర ఆసీ'దితి కృత్స్నప్రపఞ్చప్రలయవేలాయామప్యవస్థితత్వశ్రవణాత్. ఉత్పత్తివాదిన్యస్తు జీవోత్పత్తివాదిన్య ఇవ నేతవ్యా ఇతి.

శ్రీభా:- తృతీయపాదమున బ్రహ్మవ్యతిరిక్తమగు ఆకాశాది ప్రపంచమంతయు కార్యభూతమగుటచే జన్మించునదని తెల్పి, జీవుడును అట్లే కార్యభూతుడైనను అతడు ఆకాశాదులవలెనే స్వరూపమున మార్పునొందుట యనెడి జన్మకలవాడుకాడనిచెప్పి ప్రసంగవశమున జీవస్వరూపమునుగూర్చి బాగుగ విచారించి యుండిరి. జీవోపకరణములగు ఇంద్రియ ప్రాణముల ఉత్పత్తి మొదలగునవి ఈ పాదమున విచారింపబడుచున్నవి. ఇందొకసందేహము కలదు.

సంశయము- ఇంద్రియములు జీవునివంటి బ్రహ్మకార్యములా? అనగా స్వతః ఉత్పత్తిరహితుడై జ్ఞానమున సంకోచ వికాసములను బొందుటవలన జీవుడు బ్రహ్మకార్యమనిపించుకొనునట్లు, ఇంద్రియములును బ్రహ్మకార్యములా? లేక ఆకాశాదులవంటి బ్రహ్మ కార్యములా? అనగా స్వరూపమున మార్పనెడి ఉత్పత్తికలవగుటచే ఆకాశాదులు బ్రహ్మ కార్యములనబడునట్లు ఇంద్రియములును బ్రహ్మకార్యములనబడుచున్నవా?

పూర్వపక్షము- ఇంద్రియములు జీవునివంటి బ్రహ్మకార్యమనుటయుక్తము. సూత్రమునందలి ప్రాణశబ్దమునకు ఇంద్రియములనియర్థము. జీవునికిఉత్పత్తిలేనట్లు ఇంద్రియములకును ఉత్పత్తి లేదు.ఈవిషయమును శ్రుతులేచెప్పు చున్నవి. సూత్రమున 'తథా' అట్లే అనునది జీవునికివలెనే జన్మరాహిత్యమునేగాక శ్రుతులుండుటనున్ను తెల్పుచున్నది. 'అసద్వా ఇదమగ్ర ఆసీత్ తదాహుః కిం తదాసీదితి ఋషయో వావ తే అగ్రే సదాసీత్ తదాహుః కే తే ఋషయ ఇతి ప్రాణావావ ఋషయఇతి' సృష్టికి పూర్వమిదంతయునసత్తుగానుండెను. అపుడేదియుండెను? ఋషులుండిరి. ప్రాణములే ఋషులనబడుచున్నవి. అనుశ్రుతివాక్యమువలనసృష్టికిపూర్వము ప్రాణములనగా ఇంద్రియములున్నట్లు తెలియుచున్నది.

ఇచ్చట ప్రాణశబ్దము బహువచనప్రయోగమగుటచే ఇంద్రియవాచకమని తెలియవలెను. 'వాయుశ్చ అంతరిక్షం చ ఏతదమృతమ్' వాయువును, అంతరిక్షమును నాశరహితములనియు,'సైషా అనస్తమితా దేవతా యద్వాయుః' వాయువు నాశరహితమైన దేవతయనియు, నిట్లు శ్రుతులందు వాయ్వంతరిక్షములు చిరకాలస్థాయుల గుటచే నాశములేనివిగ చెప్పబడినట్లు, ఈ శ్రుతియందు ఇంద్రియములు చిరకాలస్థాయిలగుటచే జన్మరహితములని చెప్పబడుచున్నవనుట అయుక్తము. ఏలనన, 'అసద్వా ఇదమగ్ర ఆసీత్' అనుశ్రుతివాక్యము ఆకాశాదిసకల ప్రపంచమునకును ప్రళయమైనపుడును ఇంద్రియములున్నట్లు తెల్పుచున్నది.

మరికొన్నిశ్రుతులు ఇంద్రియములకున్ను జన్మయున్నట్లు చెప్పుచున్నవన్నచో అవి జీవోత్పత్తిని చెప్పుశ్రుతులవలెనే గౌణములుగాని ముఖ్యములుగావు.

ఏవం ప్రాప్తేఽభిధీయతే. వియదాదివదేవ ప్రాణాశ్చోత్పద్యన్తే. కుతః? 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్', 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీ'దిత్యాదిషు ప్రాక్సృష్టేరేకత్వావధారణాత్. 'ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేన్ద్రియాణి చ' ఇతీన్ద్రియాణాముత్పత్తి శ్రవణాచ్చ ప్రాగవస్థానాసమ్భవాత్. న చాత్మోత్పత్తివాదవదిన్ద్రియోత్పత్తివాదాః పరిణేతుం శక్యాః, ఆత్మవదుత్పత్తిప్రతిషేధశ్రుతీనాం నిత్యత్వశ్రుతీనాం చాదర్శనాత్. 'అసద్వా ఇదమగ్ర ఆసీ' దిత్యాదివాక్యేఽపి ప్రాణశబ్దేన పరమాత్మైవ నిర్దిశ్యతే; 'సర్వాణి హ వా ఇమాని భూతాని ప్రాణమేవాభిసంవిశన్తి ప్రాణమభ్యుజ్జిహత' ఇతి ప్రాణశబ్దస్య పరమాత్మన్యపి ప్రసిద్ధేః 'ప్రాణా వావ ఋషయ' ఇతి ఋషిశబ్దశ్చ సర్వజ్ఞే తస్మిన్నేవ యుజ్యతే, న త్వచేతనేష్విన్ద్రియేషు. 1.

సిద్ధాంతము- అట్లుచెప్పుట అయుక్తము. ఆకాశాదులవలెనే ఇంద్రియములును ఉత్పన్నములే. ఏలనన, ఛందోగులు 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' (ఛా.6-2-1) అనువాక్యమున సృష్టికి పూర్వము ఈ కన్పించు జగత్తంతయు సత్తుగనే యుండెననియు, ఐతరేయులు మొదలగువారు 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్' (ఐ.1-1-1) అనియు, నీమొదలగు శ్రుతివాక్యములందుసృష్టికి పూర్వము ఆత్మయొక్కటేయుండెనని నిర్ధారించుటచేనప్పుడు బ్రహ్మముతప్ప ఇంద్రియాదులేవియును లేనట్లు తెలియుటచే 'ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేంద్రియాణి చ' (ము.2-1-3) ఈ పరబ్రహ్మమునుండి మనస్సు సర్వేంద్రియములును పుట్టుచున్నవనుటచే ఇంద్రియములకు ఉత్పత్తి ఉన్నట్లు సృష్టికి పూర్వమివిలేనట్లును తెలియుచున్నది. ఆత్మ పుట్టనిదనియు, నిత్యమనియు, కొన్నిశ్రుతులుచెప్పుటచే తద్విరుద్ధమగు శ్రుతులను గౌణములుగగొంటిమి. ఐనచో నిట్లుఇంద్రియములు ఉత్పత్తిరహితములనియు నిత్యములనియుశ్రుతులయందు ఎచ్చటను చెప్పియుండ లేదు గాన గౌణార్థములనరాదు. 'అసద్వా ఇదమగ్ర ఆసీత్' అను పైవాక్యమున ప్రాణశబ్దము పరమాత్మ పరముగాని ఇంద్రియపరముగాదు.'సర్వాణి హవా ఇమాని భూతాని ప్రాణమేవ అభిసంవిశంతి ప్రాణమభ్యుజ్జిహతే'సర్వభూతములును ప్రాణములతో (పరమాత్మతో) కలియుచున్నవి, వచ్చుచున్నవి, అనుచోట ప్రాణశబ్దము పరమాత్మపరముగ ప్రయోగముకలదు. 'ప్రాణా వావ ఋషయః' అనుచోట ఋషిశబ్దమునకు సర్వజ్ఞుడగు పరమాత్మయనుట తగునేగాని ప్రాణములనుట తగదు.

ఋషయః, ప్రాణా ఇతి చ బహువచనశ్రుతిః కథముపపద్యేత ఇతి చేత్, తత్రాహ --

అవ:- 'ఋషి' శబ్దమునకు సర్వజ్ఞుడనియు 'ప్రాణ'శబ్దమునకు పరమాత్మయనియు అర్థమగుచో, ఋషయః ప్రాణాః అని బహువచన ప్రయోగమెట్లు కుదురునని శంకింపగా పరిహరించుటకై-

270. గౌణ్యసంభవాత్తత్ప్రాక్ఛ్రుతేశ్చ 2-4-2.

టీ:-అసంభవాత్ = బహువచనము అసంభవమగుటవలన, తత్ప్రాక్ = సృష్టికిపూర్వము,శ్రుతేశ్చ = (పరమాత్మ యొక్కడే యుండెనని) శ్రుతిచెప్పుటచే, గౌణీ = బహువచనశ్రుతి గౌణము, (స్యాత్ = అగును)

తా:- బహువచనము అసంభవమగుటవలన, సృష్టికిముందు పరమాత్మయొక్కడే ఉండెనని శ్రుతివలన తెలియవచ్చుటచే బహువచనశ్రుతి గౌణము.

బహువచనశ్రుతిర్గౌణీ, బహ్వర్థాసమ్భవాత్. తస్యైవ పరమాత్మనః సృష్టేః ప్రాగవస్థానశ్రుతేరేవ. 2.

శ్రీభా:- బహువచనశ్రుతి గౌణము. ఏలనన, బహువచనము ఈ అర్థమున అసంభవము. సృష్టికిపూర్వము పరమాత్మయొక్కడే ఉన్నట్లు శ్రుతులు చెప్పుచున్నవి.

271. తత్పూర్వకత్వాద్వాచః 2-4-3.

టీ:-వాచః = నామధేయము, తత్పూర్వకత్వాత్ = ఆకాశాదులు ముందుగకలదగుటవలన, (ప్రాణః = ప్రాణశబ్దము పరమాత్మపరము.)

తా:- నామధేయమాకాశాదులకు తర్వాతిదగుటవలనను, ప్రాణశబ్దము పరమాత్మపరము.

ఇతశ్చ ప్రాణశబ్దః పరమాత్మవచనః; వాచః- పరమాత్మవ్యతిరిక్తస్య నామధేయస్య వాగ్విషయభూతవియదాదిసృష్టిపూర్వకత్వాత్. 'తద్ధేదం తర్హ్యవ్యాకృతమాసీత్తన్నామరూపాభ్యాం వ్యాక్రియత' ఇతి నామరూపభాజామభావాత్ తదానీం వాగాదీన్ద్రియ కార్యాభావాచ్చ తాని న సన్తీత్యర్థః. 3. (ఇతి ప్రాణోత్పత్త్యధికరణమ్, 1.)

శ్రీభా:- ఈ చెప్పిన హేతువుల వలన, పై శ్రుతియందలి ప్రాణశబ్దము పరమాత్మపరమని స్పష్టము. ఎట్లన, వాక్కు అనగా పరమాత్మవ్యతిరిక్తములగు పదార్థములను తెల్పు నామధేయము, వాగ్విషయములగు ఆకాశాదులసృష్టికి తర్వాతది. 'తద్ధేదం తర్హ్యవ్యాకృత మాసీత్తన్నామరూపాభ్యాం వ్యాక్రియత' అనెడి శ్రుతివాక్యము ఈ ఆకాశాది ప్రపంచమంతయు సృష్టికి పూర్వము నామరూపములచే స్పష్టముగాక సృష్టికాలమున అది నామరూపములచే స్పష్టపడుచున్నదని తెల్పుచున్నది. దీనినిబట్టి విచారింపగా సృష్టికిముందు నామరూపములు గల పదార్థములే లేవని తెలియుచున్నది. అందుచే ఆ సమయమున వాగాదీంద్రియములునులేవు. వాని ఉపయోగమును లేదు.ఆ స్థితిని వర్ణించు శ్రుతియందలి ప్రాణశబ్దము వాగాదీంద్రియవాచకముగాక పరమాత్మపరమే. (ప్రాణోత్పత్త్యధికరణము ముగిసెను.-1)

62. సప్తగత్యధికరణము 2-4-2

272. సప్తగతేర్విశేషితత్వాచ్చ 2-4-4.

టీ:- సప్త = ఇంద్రియములు ఏడు, గతేః = శ్రుతియందుగమనము ఏడింటికి మాత్రమే వినబడుటచే, విశేషితత్వాచ్చ = వాటికి మాత్రమే విశేషనిర్దేశముండుటవలన.

తా:- ఏడింద్రియములుమాత్రమే జననమరణములందు జీవునివెంబడించి లోకముల తిరుగుచున్నట్లు చెప్పియుండుటచే, చక్షురాదిజ్ఞానేంద్రియములు ఏడిటితోనుమాత్రమే జీవుని గమనము విశేషింపబడుటవలన ఇంద్రియములేడేయని తెలియుచున్నది.

తానీన్ద్రియాణి కిం సప్తైవ స్యుః, అథ వైకాదశేతి చిన్త్యతే. శ్రుతివిప్రతిపత్తేస్సంశయః. కిం ప్రాప్తమ్? సప్తేతి. కుతః? [గతేర్విశేషితత్వాచ్చ.] గతిస్తావజ్జాయమానేన మ్రియమాణేన చ జీవేన సహ లోకేషు సఞ్చరణరూపా సప్తానామేవ శ్రూయతే 'సప్త ఇమే లోకా యేషు చరన్తి ప్రాణా గుహాశయా నిహితాస్సప్త సప్తే'తి. వీప్సా పురుషభేదాభిప్రాయా. విశేషితాశ్చ తే గతిమన్తః ప్రాణాః స్వరూపతః 'యదా పఞ్చావతిష్ఠన్తే జ్ఞానాని మనసా సహ। బుద్ధిశ్చ న విచేష్టేత తామాహుః పరమాం గతి'మితి. శరీరాన్తస్సఞ్చరణం విహాయ మోక్షార్థగమనం పరమా గతిః. ఏవం జీవేన సహ జన్మమరణయోస్సప్తానామేవ గతిశ్రవణాత్, యోగదశాయాం జ్ఞానానీతి విశేషితత్వాచ్చ జీవస్య కరణాని శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణబుద్ధిమనాంసి సప్తైవేతి గమ్యతే. యాని త్వితరాణి విషయాణాం గ్రాహకత్వేన 'అష్టౌ గ్రహాః', 'సప్త వై శీర్షణ్యాః ప్రాణాః ద్వావ వాఞ్చా'విత్యాదిషు చతుర్దశపర్యన్తాని ప్రాణప్రతిపాదకవాక్యేషు

వాక్పాణిపాదపాయూపస్థాహఙ్కారచిత్తాఖ్యానీన్ద్రియాణి ప్రతీయన్తే. తేషాం జీవేన సహ గతిశ్రవణాభావాత్ జీవస్యాల్పాల్పోపకారకత్వ మాత్రేణౌపచారికః ప్రాణవ్యపదేశః. 3.

శ్రీభా:- ఇంద్రియముల సంఖ్యను గూర్చి విచారింపబడును. ఇందొక సందియము గలదు.

శంక:- ఇంద్రియములసంఖ్యనుగూర్చి శ్రుతులు పరస్పరము విరుద్ధముగ చెప్పుచుండుటచే ఇంద్రియములు ఏడా, పదునొకండా?

పూర్వపక్షము- జన్మమరణములందు లోకాంతరసంచారమున ఏడింద్రియములు మాత్రమే జీవుని అనుసరించునవని శ్రుతులు చెప్పుటచే స్పష్టము. 'సప్త ఇమే లోకా యేషు చరంతి ప్రాణాః గుహాశయానిహితాస్సప్త సప్త' ఓ శౌనకుడా! ఇంద్రియములు సంచరించెడి లోకములు ఏడు. అవి ప్రతిజీవునకును హృదయగుహయందుండునవి ఏడు.. ఈ పై శ్రుతియందు సప్త సప్తయని రెండుమార్లు చెప్పుటచే ప్రతిజీవునకును ఇంద్రియములు ఏడని తెలియదగును. కాఠకులును 'యదా పంచావతిష్ఠంతే జ్ఞానాని మనసా సహ। బుద్ధిశ్చ న విచేష్టేత తామాహుః పరమాంగతిమ్||' (కఠ.2-6-10) ఎప్పుడు శ్రోత్రాదిజ్ఞానేంద్రియములును, మనస్సును, ఆత్మతో చేరియుండునో, మరియు బుద్ధియు నిశ్చలమగునో దానినే శ్రేష్ఠగతిగ అనగా మోక్షమార్గమునుగ చెప్పుదురు, అనుచు ఏడింద్రియములతోనే యోగమార్గమును విశేషింపజేసిరి. ఇంద్రియములు శరీరమును వీడిబయల్పడి మోక్షమార్గమునకై సంచరించుటయే పరమగతి అనబడును. ఇట్లు జననమరణములందు ఏడింద్రియములు మాత్రమే జీవుని వెంబడించిపోవుచున్న వనుటచే యోగదశనుతెల్పు కాఠకశ్రుతియందు 'జ్ఞానాని' అనుపదముచే చక్షురాది జ్ఞానేంద్రియములేడు మాత్రము విశేషించి చెప్పబడుటవలన శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణబుద్ధి మనస్సులనబడు ఇంద్రియములేడే జీవునికి కలవని తెలియుచున్నది. ఉపనిషత్తులందు కొన్నిచోట్ల విషయగ్రాహకములగుటచే 'అష్టౌ గ్రహాః' గ్రహములనబడు ఇంద్రియములు ఎనిమిదనియును, మరికొన్నిచోట్ల 'సప్తవై శీర్షణ్యాః ప్రాణాః ద్వావవాంచౌ' శ్రోత్రాదులేడును పాయూపస్థలు రెండునూచేరి ఇంద్రియములు తొమ్మిదనియు, మరికొన్నిచోట్లఈతొమ్మిదియు వాక్పాణిపాదాహంకార చిత్తములైదుజేరి ఇంద్రియములు పదునాల్గుఅనియును, ఇట్లు చెప్పియున్నను అవన్నియును జననమరణములందు జీవునితో కలిసిపోవుచున్నట్లు ఎచ్చటనుచెప్పలేదు. అవిజీవునికి స్వల్పస్వల్పోపకారములొనర్చుటచే ఇంద్రియములుగ చెప్పబడు చున్నవంతియే.

ఇతి ప్రాప్తే ప్రచక్ష్మహే --

అవ:- ఈ పైన చెప్పినట్లు ఇంద్రియములేడేయని పూర్వపక్షమురాగా-

273. హస్తాదయస్తు స్థితేఽతో నైవమ్ 2-4-5.

టీ:- తు = పూర్వపక్షమయుక్తము, హస్తాదయః = హస్తాదులు, స్థితే = జీవునివిషయమై భోగోపకరణములుగ నుండగా, అతః = ఇందువలన, ఏవమ్ = ఇంద్రియములేడేయని, న = తలపరాదు.

తా:-జీవునికి భోగోపకరణములగుటచే హస్తాదులును ఇంద్రియములుగనగునుగాన ఏడే యింద్రియములని తలపరాదు.

న సప్తైవేన్ద్రియాణి, అపి త్వేకాదశ. హస్తాదీనామపి శరీరే స్థితే జీవే తస్య భోగోపకరణత్వాత్కార్యభేదాచ్చ. దృశ్యతే హి శ్రోత్రాదీనామివ హస్తాదీనామపి కార్యభేద ఆదానాదిః. అతస్తేఽపి సన్త్యేవ. అతో నైవం- అతో హస్తాదయో న సన్తీత్యేవం న మన్తవ్యమిత్యర్థః. అధ్యవసాయాభిమానచిన్తావృత్తిభేదాన్మన ఏవ బుద్ధ్యహఙ్కారచిత్తశబ్దైర్వ్యపదిశ్యత ఇత్యేకాదశేన్ద్రియాణి. అతః 'దశేమే పురుషే ప్రాణాః ఆత్మైకాదశ' ఇత్యాత్మశబ్దేన మనోఽభిధీయతే. 'ఇన్ద్రియాణి దశైకం చ పఞ్చ చేన్ద్రియగోచరాః', 'తైజసానీన్ద్రియాణ్యాహుర్దేవావైకారికా దశ. ఏకాదశం మనశ్చాత్ర'ేత్యాది శ్రుతిస్మృతిసిద్ధేన్ద్రియసఙ్ఖ్యా స్థితా. అధికసఙ్ఖ్యావాదా మనోవృత్తిభేదాభిప్రాయాః. న్యూనవ్యపదేశాస్తు తత్ర తత్ర వివక్షితగమనాదికార్యవిశేషప్రయుక్తాః. 5. (ఇతి సప్తగత్యధికరణమ్. 2.)

సిద్ధాంతము- ఇంద్రియములు పదకొండుగాని ఏడుకావు. హస్తపాదాదులును శరీరమునందలి జీవునికి భోగసాధనములుగదా. శ్రోత్రాదులు శ్రవణాదికర్మలను హస్తపాదాదులు గ్రహణగమనాదుల నుపయోగపడు చున్నట్లును చూచుచున్నాము. కనుక హస్తపాదాదికర్మేంద్రియములునుగలవు. అవి లేవనరాదు. మనస్సొక్కటియే అధ్యవసాయనిష్ఠకలిగిన బుద్ధియనియు, అభిమాన నిష్ఠకలిగినపుడు అహంకారమనియు, చింతానిష్ఠకల్గినపుడు చిత్తమనియు, యిట్లు వృత్తిభేదములనుబట్టి వ్యవహారభేదములేర్పడుచున్నవి. కావున ఇంద్రియములు శ్రోత్రాదులైదు హస్తాదులైదు, మనస్సొకటిచేరి పదునొకండు. ఈ యింద్రియసంఖ్య శ్రుతిస్మృతులయందును ప్రసిద్ధము. 'దశేమే పురుషే ప్రాణాః ఆత్మైకాదశః' శ్రోత్రాదిజ్ఞానేంద్రియములును హస్తాదికర్మేంద్రియములును చేరి పదియును ఆత్మయనగా మనస్సొకటియు ఈ పురుషునికి గలవు, అనుశ్రుతి వాక్యమును, 'ఇంద్రియాణి దశైకం చ పంచ చేంద్రియగోచరాః' (భ.గీ.13-5) ఇంద్రియములు పదియు ఒకటియు వానిలో ఐదుమాత్రము ఇంద్రియగోచరములు అనువాక్యమును 'తైజసానీంద్రియాణ్యాహుః దేవా వైకారికా దశ ఏకాదశం మనశ్చాత్ర' తైజసములును వైకారికములునగు ఇంద్రియములు పదియును మనసొక్కటియును చేరి పదునొకండను శ్రీవిష్ణుపురాణ వాక్యమును ఇంద్రియములు పదకొండని స్థిరపఱచుచున్నవి. కొన్నిచోట్ల ఇంద్రియములను ఎక్కువ తక్కువగ చెప్పుట మనోవృత్తులగు గమనాదికార్యవిశేషములనుబట్టియని తెలియునది. కావున ఇంద్రియములు పదునొకండేయని సిద్ధాంతము. (సప్తగత్యధికరణము ముగిసెను.-2)

63. ప్రాణాణుత్వాధికరణము 2-4-3

274. అణవశ్చ 2-4-6.

టీ:- అణవశ్చ = ఇంద్రియములు అణుపరిమాణములు.

తా:- ఇంద్రియములు అణుపరిమాణములు.

'త ఏతే సర్వ ఏవ సమాః సర్వేఽనన్తా ఇత్యానన్త్యశ్రవణాద్విభుత్వం ప్రాణానామ్' ఇతి ప్రాప్తేఽభిధీయతే. 'ప్రాణమనూత్క్రామన్తం సర్వే ప్రాణా అనూత్క్రామన్తి' ఇత్యుత్క్రాన్త్యాదిశ్రవణాత్ పరిమితత్వే సిద్ధే సత్యుత్క్రాన్త్యాదిషు పార్శ్వస్థైరనుపలభ్యమానత్వాదణవశ్చ ప్రాణాః. అనన్త్యశ్రుతిస్తు 'అథ యో హైతాననన్తానుపాస్తే' ఇత్యుపాసనశ్రవణాదుపాస్యప్రాణవిశేషణభూత కార్యబాహుల్యాభిప్రాయా. 6.

శ్రీభా:- ఈ అధికరణమున యింద్రియపరిమాణమును గూర్చి విచారింపబడును. ఇందునుగూర్చి నొకసంశయము గల్గుచున్నది.

శంక- ఇంద్రియములు విభుపరిమాణములా? లేక అణుపరిమాణములా?

పూర్వపక్షము- వాజసనేయులు 'త ఏతే సర్వ ఏవ సమాః సర్వే అనంతాః' (బృ.3-5-13) అనువాక్యమున ఈ ఇంద్రియములన్నియును సమానమగు వ్యాప్తిగలవై అనంతములైనవనుచు ఇట్లు ఇంద్రియములు అనంతములనుటచే అవి విభుపరిమాణములనుటయుక్తమనగా-

సిద్ధాంతము- 'ప్రాణమనూత్క్రామంతం సర్వే ప్రాణా అనూత్క్రామంతి' జీవునితోగూడ శరీరమునుండి ముఖ్యప్రాణములతోగూడి సర్వేంద్రియములును బయల్వెడలుచున్నవనుటచే ఇంద్రియములు కన్పించకుండుటచే అణుపరిమాణములనుట యుక్తము. 'అథ యో హై తాననంతానుపాస్తే' ఎవడు ఇంద్రియములను అనంతములుగా ఉపాసించుచున్నాడో, అనుశ్రుతివాక్యము ఉపాసనాప్రకరణమునదగుటచే ఉపాస్యములగు ఇంద్రియములు వాని కార్యములు అనంతములగుటచే అవి విభుపరిమాణములనుట లేదు.

275. శ్రేష్ఠశ్చ 2-4-7.

టీ:- శ్రేష్ఠః చ = ముఖ్యప్రాణమున్ను (ఉత్పన్నమగుచున్నది.)

తా:- ముఖ్యప్రాణమున్ను ఇతరప్రాణములవలె బ్రహ్మజన్యము.

ప్రాణసంవాదే శరీరస్థితిహేతుత్వేన శ్రేష్ఠతయా నిర్ణీతో ముఖ్యప్రాణః 'ఆనీదవాతం స్వధయా తదేకమ్' ఇతి మహాప్రళయ సమయే స్వకార్యభూతప్రాణనసద్భావశ్రవణాత్, 'ఏతస్మాజ్జాయత' ఇతి జన్మశ్రవణస్య జీవజన్మశ్రవణవదుపపత్తేర్నోత్పద్యత ఇత్యాశఙ్క్య ప్రాక్సృష్టేః ఏకత్వావధారణాదివిరోధాత్, 'ఏతస్మాజ్జాయతే ప్రాణ' ఇతి పృథివ్యాది తుల్యోత్పత్తిశ్రవణాత్, ఉత్పత్తినిషేధాభావాచ్చ జాయత ఏవ శ్రేష్ఠశ్చ ప్రాణ ఇత్యుచ్యతే. 'ఆనీదవాత'మితి తు న నైవం శ్రేష్ఠం ప్రాణమభిప్రేత్యోచ్యతే, అపి తు పరస్య బ్రహ్మణ ఏకస్యైవ విద్యమానత్వముచ్యతే; అవాతమ్ ఇతి తత్రైవ శ్రవణాత్. పూర్వేణైవ తుల్యన్యాయత్వేఽపి పృథగ్యోగకరణముత్తరచిన్తార్థమ్. 7. (ఇతి ప్రాణాణుత్వాధికరణమ్, 3.)

శ్రీభా:-ఇపుడు ముఖ్యప్రాణముయొక్క జన్మనుగూర్చి విచారింపబడును. ఇందొక సంశయము కలుగుచున్నది.

శంక- ముఖ్యప్రాణమునకు జన్మము కలదా? లేదా? తమలోనేది శ్రేష్ఠమైనదనెడి అంశమును గూర్చి ఇంద్రియములకు పరస్పరము వివాదముకల్గినపుడు, శరీరస్థితికి హేతువగుటచే ముఖ్యప్రాణము శ్రేష్ఠమైనదిగా నిర్ణయింపబడెను. కావున సూత్రమునందలి శ్రేష్ఠశబ్దమునకు ముఖ్యప్రాణమని అర్థము.

పూర్వపక్షము- ముఖ్యప్రాణము పుట్టునదిగాదు. ఏలనన, 'అనీదవాతం స్వధయా తదేకమ్' అదియొక్కటి వాయువులేకపోయినను స్వనియమముచే ఉచ్ఛ్వాసనిశ్వాసములతో కూడికొని యుండెనను శ్రుతివాక్యము, మహాప్రళయమునగూడ ముఖ్యప్రాణము వాయుకార్యములగు ఉచ్ఛ్వాసనిశ్వాసములతో కూడియుండెనని తెల్పుచున్నది. ఐతే 'ఏతస్మాజ్జాయతే ప్రాణః' పరబ్రహ్మమునుండి ప్రాణము పుట్టుచున్నదను శ్రుతివాక్యము ప్రాణమునకు జన్మము కలదని చెప్పుచున్నను, ఆ వాక్యము జీవునికి జన్మముకలదని చెప్పువాక్యమువలె గౌణార్థముకావచ్చును.

సిద్ధాంతము- ఇట్లు చెప్పరాదు. ఏలననగా, ముఖ్యప్రాణము జన్మలేనిదై, ప్రళయమునను నాశముపొందనిదగుచో సృష్టికి పూర్వము బ్రహ్మమొక్కటియే ఉండెననియు, అంతకంటె వేరైనదేదియు లేదనితెల్పు శ్రుతివాక్యములు విరోధించును. మరియు, 'ఏతస్మాజ్జాయతే ప్రాణః' ఇత్యాదిశ్రుతులు పృథివ్యాదిభూతములవలె ముఖ్యప్రాణముగూడ బ్రహ్మమునుండిపుట్టుచున్నదని తెల్పుచున్నవి. మరియు, జీవునికి జన్మములేదని శ్రుతులయందు చెప్పియున్నట్లు, ముఖ్యప్రాణమునకుగూడ జన్మలేదని యెచ్చటను చెప్పియుండలేదు. కావున జన్మకలదనుటయే యుక్తము. 'అనీదం వాతమ్' అనుశ్రుతివాక్యము, ప్రళయకాలమునను నాశమొందక బ్రహ్మ మొక్కటియే స్థిరముగ ఉండునదని తెల్పుచుండెను గాని జీవసంబంధియగు ముఖ్యప్రాణము అట్టిదిగ తెల్పుటలేదు. అవాతమ్ అనగా వాతాపేక్షలేనిదని మాత్రమే అర్థము. ఇతరప్రాణములకువలెనే ముఖ్యప్రాణమునకును జన్మమున్నట్లు పూర్వసూత్రములచే వివరింపబడినను ముఖ్యప్రాణమునుగూర్చి తర్వాత సూత్రములచే విచారింపబోవుచుండుటచే ప్రస్తావించిరంతియే. (ప్రాణాణుత్వాధికరణము ముగిసెను.-3.)

64. వాయుక్రియాధికరణము 2-4-6

276. న వాయుక్రియే పృథగుపదేశాత్ 2-4-8.

టీ:- పృథగుపదేశాత్ = వేరుగ చెప్పబడుటవలన, (ప్రాణః = ముఖ్యప్రాణము) వాయుక్రియే = వాయుమాత్రము గాని దానిక్రియామాత్రముగాని, న = కాదు.

తా:- వాయుమాత్రముకంటెను వాయువ్యాపారమాత్రముకంటెను ముఖ్యప్రాణము వేరైనదని శ్రుత్యుపదేశములు ఉండుటచే తెలియవచ్చుచున్నది.

సోఽయం శ్రేష్ఠః ప్రాణః కిం మహాభూతద్వితీయవాయుమాత్రమ్? తస్య వా స్పన్ద రూపక్రియా? అథవా వాయురేవ కఞ్చన విశేషమాపన్న ఇతి విశయే వాయురేవేతి ప్రాప్తమ్, 'యః ప్రాణః స వాయు'రితి వ్యపదేశాత్. యద్వా, వాయుమాత్రే ప్రాణత్వప్రసిద్ధ్యభావాదుచ్ఛ్వాసనిఃశ్వాసాదివాయుక్రియాయాం ప్రాణశబ్దప్రసిద్ధేశ్చ తత్క్రియైవ. ఇతి ప్రాప్తే న వాయుమాత్రమ్, న చ తత్క్రియేత్యుచ్యతే. కుతః? [పృథగుపదేశాత్] 'ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేన్ద్రియాణి చ ఖం వాయు'రితి తత ఏవ పృథగుపదేశాత్ వాయుక్రియాఽపి న భవతి ప్రాణః. న హి తేజఃప్రభృతీనాం క్రియా తైస్సహ పృథగ్ద్రవ్యతయోపదిశ్యతే. 'యః ప్రాణస్స వాయు'రితి తు వాయురేవావస్థాన్తరమాపన్నః ప్రాణో న తేజఃప్రభృతివత్తత్త్వాన్తరమితి జ్ఞాపనార్థమ్. ఉచ్ఛ్వాసనిశ్వాసాదావపి ప్రాణః స్పన్దత ఇతి క్రియావతి ద్రవ్య ఏవ ప్రాణశబ్దప్రసిద్ధిః, న క్రియామాత్రే. 8.

శ్రీభా:- ముఖ్యప్రాణమనగానేది? యనెడి అంశమునుగూర్చి ఒక సందియము కల్గుచున్నది.

శంక- అది పంచభూతములలో రెండవదగు వాయువా? లేక దాని చలనరూపమగు క్రియయా? కాక ఆ వాయువు ఏదైన నొక విశేషముతో కూడినదై ముఖ్యప్రాణమనబడునా?

పూర్వపక్షము- 'యః ప్రాణః స వాయుః' అను శ్రుతి ఏది ప్రాణమో అదివాయువు అని చెప్పుటచే ముఖ్యప్రాణమనగా వాయువనుటయుక్తము. కాక వాయుమాత్రమునకు లోకమున ప్రాణమను ప్రసిద్ధిలేదుగాన ఉఛ్వాసనిశ్వాసాది వాయువ్యాపారమునకు లోకమున ప్రాణమను ప్రసిద్ధి ఉండుటచేత ఉఛ్వాసనిశ్వాసాది రూపమగు వాయువ్యాపారమే ముఖ్యప్రాణమని చెప్పదగును.

సిద్ధాంతము- వాయుమాత్రముగాని, లేక ఉఛ్వాసనిశ్వాసరూపమగు వాయుక్రియామాత్రము గాని ముఖ్యప్రాణము గాదు. ఏలనన, 'ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేంద్రియాణి చ ఖం వాయుః' ప్రాణము, మనస్సు, సకలేంద్రియములు ఆకాశము, వాయువు, మొదలైనవి పర బ్రహ్మనుండి పుట్టుచున్నవను శ్రుతి వాక్యమున వాయు ప్రాణములు వేరువేరుపదార్థములుగ చెప్పబడుచున్నవి.ఇందుచే ముఖ్యప్రాణమనగా ఉచ్ఛ్వాసనిశ్వాసరూపమగు వాయువ్యాపారము గాదు. ఏలనన అగ్న్యాదుల వ్యాపారమున్ను వానికంటె వేరుద్రవ్యముగ చెప్పబడుటలేదు. 'యః ప్రాణస్స వాయుః' అనుశ్రుతియు అవస్థాంతరమును పొందెడి వాయువే ప్రాణముగాని తేజస్సు మొదలగు పదార్థములవలె అది తత్త్వాంతరము కాదనుచున్నది. లోకవ్యవహారమున్ను ప్రాణము క్రియావంతము (కదలిక)గా తెలియుచున్నదే గాని క్రియామాత్రము (కదలిక) కాదు. కనుకనే ఉఛ్వాసనిశ్వాసములగూర్చి వ్యవహరించునపుడు ప్రాణము కదలుచున్నదనుచున్నాము.

కిమయం ప్రాణో వాయుర్వికారస్సన్నగ్నివద్భూతాన్తరమ్? నేత్యాహ --

అవ:- ముఖ్యప్రాణమనగా వాయువుయొక్క వికారమగు అగ్నివలె భూతాంతరమా? అనిశంకింపగా కాదని తెల్పుటకై-

277. చక్షురాదివత్తు తత్సహ శిష్ట్యాదిభ్యః 2-4-9.

టీ:- తు = ముఖ్య ప్రాణము అగ్నివంటి భూతాంతరముగాక, చక్షురాదివత్ = చక్షురాదులవంటి ఒక ఉపకరణము. ఏలనన, తత్ = అట్లుపకరణమగుట, సహశిష్ట్యాదిభ్యః = చక్షురాదులతో కూడ ఇదిచెప్పుటచే తెలియుచున్నది.

తా:- ఛాందోగ్యమున ముఖ్యప్రాణము చక్షురాదులతోకూడ చెప్పబడుటచే వానివలె ఇది జీవుని కొకభోగోపకరణముగ తెలియుచున్నది.

నాయం భూతవిశేషః, అపి తు చక్షురాదివజ్జీవోపకరణవిశేషః. తచ్చోపకరణత్వమ్ ఉపకరణభూతైరిన్ద్రియైస్సహ శిష్ట్యాదిభ్యోఽవగమ్యతే. చక్షురాదిభిస్సహాయం ప్రాణశ్శిష్యతే ప్రాణసంవాదాదిషు. తత్సజాతీయత్వే హి తైస్సహ శాసనం యుజ్యతే.

ప్రాణశబ్దపరిగృహీతేషు కరణేష్వస్య విశిష్యాభిధానమాదిశబ్దేన గృహ్యతే, 'అథ హ య ఏవాయం ముఖ్యః ప్రాణః','యోఽయం మధ్యమః ప్రాణ' ఇత్యాదిషు విశిష్యాభిధానాత్. 9.

శ్రీభా:- ముఖ్య ప్రాణము అగ్న్యాదులవలె ఒక భూతము గాదు. ఇది చక్షురాదులవలె ఒక ఉపకరణమే. కనుక ప్రాణసంవాదమున ముఖ్యప్రాణమును చక్షురాదీంద్రియముతోగూడ చెప్పి యున్నారు. సజాతీయపదార్థములనే మనము ఒకదానితోనొకటిచేర్చి చెప్పెదము. 'అథ హ య ఏవాయం ముఖ్యప్రాణః' అనియు, 'యోఽయం మధ్యమః ప్రాణః' అనియు ఈ శ్రుతులుగూడ ప్రాణములనబడు ఇంద్రియములగూర్చి చెప్పునపుడు ముఖ్యప్రాణమును విశేషించి నిర్దేశించుటవలనగూడ ముఖ్యప్రాణము ఉపకరణమని సూత్రమందలి 'ఆది' శబ్దము తెల్పుచున్నది.

చక్షురాదివదస్యాపి కరణత్వే తద్వదస్యాపి జీవం ప్రత్యుపకారవిశేషరూపక్రియయా భవితవ్యమ్. సా తు న దృశ్యతే, అతో నాయం చక్షురాదివద్భవితుమర్హతీతి చేత్తత్రాహ --

అవ:- చక్షురాదీంద్రియములవలె ముఖ్యప్రాణమున్ను జీవునికొక ఉపకరణమగుచో, చక్షురాదులవలె ప్రాణమున్ను జీవునికొక ఉపకారము చేయవలెను, కానీ అట్టి ఉపకారమేదియును కన్పించదు. కనుక ముఖ్యప్రాణము ఉపకరణముకాదనెడి శంకను పరిహరించుటకై-

278. అకరణత్వాచ్చ న దోషస్తథా హి దర్శయతి 2-4-10.

టీ:-అకరణత్వాత్ = (చక్షురాదులవలె ముఖ్యప్రాణము) జీవునికి ఉపకారకముకానందున, దోషః = (ముఖ్యప్రాణము జీవునకొకయుపకరణమనుట) దోషము, (ఇతి చేత్ = ఇట్లన్నచో) న = అది యుక్తముగాదు, ఏలనన, తథా హి = అట్లేకదా, దర్శయతి = శ్రుతి తెల్పుచున్నది.

తా:- చక్షురాదులవలె ముఖ్యప్రాణము జీవునికి ఉపకారకముకానందున, అదియొక ఉపకరణమనుట దోషమన్నచో అది యుక్తముగాదు. ఏలనన, అది జీవునికొక ఉపకారమొనర్చునట్లు శ్రుతియే తెల్పుచున్నది.

అకరణత్వాత్- కరణమ్- క్రియా, అక్రియత్వాత్. అస్య ప్రాణస్య జీవం ప్రత్యుపకారవిశేషరూపక్రియారహితత్వాచ్చ యో దోష ఉద్భావ్యతే, స నాస్తి. యత ఉపకారవిశేషరూపాం శరీరేన్ద్రియధారణాదిరూపాం క్రియాం దర్శయతి శ్రుతిః- 'యస్మిన్నుత్క్రాన్త ఇదం శరీరం పాపిష్ఠతరమివ దృశ్యేత స వః శ్రేష్ఠ' ఇత్యుక్త్వా వాగాద్యుత్క్రమణేఽపి శరీరస్యేన్ద్రియాణాం చ స్థితిం దర్శయిత్వా ప్రాణోత్క్రమణే శరీరేన్ద్రియశైథిల్యాభిధానాత్. అతః ప్రాణాపానవ్యానోదానసమానాకారేణ పఞ్చధావస్థితోఽయం ప్రాణః శరీరేన్ద్రియధారణాది హి జీవస్యోపకరోతీతి చక్షురాదివత్కరణత్వమ్. 10.

శ్రీభా:- ముఖ్యప్రాణము చక్షురాదీంద్రియములవలెనే జీవునికి ఉపకారకమైనది కాదని చెప్పుటకు అవకాశములేదు. ఏలనన, అది శరీరేంద్రియములను ధరించుటయనెడి ఉపకారమొనర్చుచున్నట్లు శ్రుతులు తెల్పుచున్నవి. ఎట్లన, వాజసనేయులు 'యస్మిన్ ఉత్క్రాంతే ఇదం శరీరం పాపిష్ఠతరమివ దృశ్యతే స వః శ్రేష్ఠః' ఏది ఈ శరీరమును వీడినప్పుడు లోకులు శరీరమును పాపిష్ఠమైనదానినిగ తలచుచున్నారో, అదియే తాను నిలిచియుండి సర్వమును నిలుపుచున్నది. కావున అది శ్రేష్ఠమైనదనిపించుకొనుచున్నదని ఇట్లు పఠించుటచే వాగాదీంద్రియములలో ఏది శరీరమును వదలినను శరీరమును తదితరములగు ఇంద్రియములును శిథిలములుకానివైయుండుననియు, ముఖ్యప్రాణము ఈ శరీరమునువదలినచో శరీరేంద్రియాదులన్నియును శిథిలములగుచున్నవనియు, చెప్పుటచే ముఖ్యప్రాణము శరీరేంద్రియాదిధారణరూపమగు ఉపకారము నొనర్చునదని తెలియజేసిరి. కనుక ప్రాణ,అపాన, వ్యాన,ఉదాన,సమానములని ఐదువిధములగు వృత్తులతోగూడి ముఖ్యప్రాణము జీవునికి శరీరేంద్రియధారణ రూపమగు ఉపకారమొనర్చుచు చక్షురాదీంద్రియములవలెనే జీవునికొక ఉపకరణమనిపించు కొనుచున్నది.

నన్వేవం నామభేదాత్కార్యభేదాచ్చ ప్రాణాపానాదయస్తత్త్వాన్తరాణి స్యుః; తత్రాహ --

అవ:- నామభేదమునుబట్టియు, కార్యభేదమునుబట్టియు, ప్రాణాపానాదులు భిన్నభిన్నపదార్థములుగా తెలియుచున్నవే? అని శంకింపగా దానిని పరిహరించుటకై-

279. పంచవృత్తిర్మనోవద్వ్యపదిశ్యతే 2-4-11.

టీ:- మనోవత్ = మనస్సువలెనే, పంచవృత్తిః = ముఖ్యప్రాణము పంచవృత్తులుకలదిగా, వ్యపదిశ్యతే = ఉపదేశింపబడుచున్నది.

తా:- మనస్సు, వృత్తిభేదములు కలదైనట్లుగనే, ముఖ్యప్రాణము ఐదువృత్తిభేదములుగలదని శ్రుతి ఉపదేశించుచున్నది.

యథా కామాదివృత్తిభేదే తత్కార్యభేదేऽపి న కామాదికం మనసస్తత్త్వాన్తరం 'కామ స్సఙ్కల్పో విచికిత్సా శ్రద్ధాऽశ్రద్ధా ధృతిరధృతిర్హీర్ధీర్భీ'రిత్యేతత్సర్వం మన ఏవేతి వచనాత్. ఏవం 'ప్రాణోऽపానో వ్యాన ఉదానస్సమాన' ఇత్యేతత్సర్వం ప్రాణ ఏవేతి వచనాత్ అపానాదయోऽపి ప్రాణస్యైవ వృత్తివిశేషాః, న తత్త్వాన్తరమిత్యవగమ్యతే. 11. (ఇతి వాయుక్రియాధికరణమ్, 4.)

శ్రీభా:- కామ, సంకల్ప, విచికిత్సాదులును వాని కార్యములును పరస్పరము భిన్నము లైనను, 'కామస్సంకల్పో విచికిత్సా శ్రద్ధాऽశ్రద్ధా ధృతిరధృతిర్హీ ర్ధీర్భిరిత్యేతత్సర్వం మన ఏవ' (బృ.3-5-3) కోరికయు, సంకల్పమును, సంశయజ్ఞానమును, ఆస్థిక్యబుద్ధియును, అదిలేకపోవుటయును, ధారణమును, లేకపోవుటయు, లజ్జయును, ప్రజ్ఞయును, భయమును ఈ సమస్తముమనస్సేయను శ్రుతివాక్యమువలన కామాదులన్నియునుచేరి మనస్సని తెలుసుకొనుచున్నాము. అట్లే ప్రకృతమునను 'ప్రాణోऽపానోవ్యాన ఉదానస్సమాన ఇత్యేతత్సర్వం ప్రాణ ఏవ' (బృ.3-5-3) ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమానములనునవన్నియు ముఖ్యప్రాణమేయని తెలియుము.కావున ప్రాణాపానాదులు ముఖ్యప్రాణముయొక్క వృత్తివిశేషములుగాని పరస్పరము భిన్నభిన్నపదార్థములుకావు. (వాయుక్రియాధికరణము ముగిసెను. -4.)

65. శ్రేష్ఠాణుత్వాధికరణము 2-4-5

280. అణుశ్చ 2-4-12.

టీ:- అణుః చ = ముఖ్యప్రాణము అణుపరిమాణముగలది.

తా:- ముఖ్యప్రాణముసహితము ఇతరప్రాణములవలెనే అణుపరిమాణముగలది.

అణుశ్చాయం, పూర్వవదుత్క్రాన్త్యాదిశ్రవణాత్, 'తముత్క్రామన్తం ప్రాణోऽనూ త్క్రామతీ'త్యాదిషు. అధికా శఙ్కా తు 'సమ ఏభిస్త్రిభిర్లోకైస్సమోऽనేన సర్వేణ', 'ప్రాణే సర్వం ప్రతిష్ఠితమ్', 'సర్వం హీదం ప్రాణేనావృత'మిత్యాదిశ్రవణాత్ మహాపరిమాణ ఇతి. పరిహారస్తు- ఉత్క్రాన్త్యాదిశ్రవణాత్పరిచ్ఛిన్నత్వే నిశ్చితే సర్వస్య ప్రాణిజాతస్య ప్రాణాయత్తస్థితిత్వేన వైభవవాదోపపత్తిరితి. 12. (ఇతి శ్రేష్ఠాణుత్వాధికరణమ్, 5.)

శ్రీభా:- 'తముత్క్రామంతం ప్రాణోऽనూత్క్రామతి' (బృ.6-5-3) శరీరమునుండి బయల్వెడలు జీవుని అనుసరించి ముఖ్య ప్రాణమున్ను బయల్వెడలు చున్నదని శ్రుతివాక్యము వలన తెలియుచుండుటచే అది అణుపరిమాణముకలదియగుట సంప్రాప్తమే.

శంక- ఐనను, 'సమ ఏభిః త్రిభిర్లోకైస్సమోऽనేన సర్వేణ' (బృ.3-3-22) ముఖ్యప్రాణముఈ మూడులోకములతోను ఈ సమస్తముతోను సమానమైనదనియు, 'ప్రాణే సర్వం ప్రతిష్ఠితమ్' ఇదంతయు ప్రాణమే ఆధారముగ గలదనియు, 'సర్వం హీదం ప్రాణేనావృతమ్'జగత్తంతయును ప్రాణముచే ఆవరింపబడినదనియు, ఈ మొదలగు శ్రుతివాక్యముల వలన ముఖ్యప్రాణము విభు పరిమాణముగలదిగ తెలియుచున్నదనిన-

సమాధానము- ముఖ్యప్రాణము శరీరములోనుండి బయల్వెడలుచున్నదని తెల్పునట్టి శ్రుతివాక్యములవలన దానికొక పరిమితిగలదని తెల్సుకొనుచున్నాము. కావున ఈ పైన ఉదహరింపబడిన శ్రుతులు సర్వజంతువులకును ప్రాణమే ఆధారమగుటనుబట్టి దానిని గొప్పదానిగ తెల్పుచున్నవి ఇంతియే. (శ్రేష్ఠాణుత్వాధికరణము ముగిసెను.- 5.)

66. జ్యోతిరాద్యధిష్ఠానాధికరణము 2-4-6

281. జ్యోతిరాద్యధిష్ఠానం తు తదామననాత్ప్రాణవతా శబ్దాత్ 2-4-13.

టీ:-తు = పూర్వపక్షమయుక్తము, ప్రాణవతా = జీవునితోగూడ, జ్యోతిరాద్యధిష్ఠానమ్ = అగ్న్యాది దేవతలయొక్క ప్రాణవిషయమగు అధిష్ఠానము, తదామననాత్ = పరమాత్మ సంకల్పమువలన (భవతి = కలుగుచున్నది.) ఏలనన, శబ్దాత్ = శ్రుతివలన, (ఏవమ్ = ఇట్లు) అవగమ్యతే = తెలియుచున్నది.

తా:- జీవులును, దేవతలును, ఇంద్రియములకధిష్ఠాతలుగానుండుట పరమపురుషుని సంకల్పమునకధీనమని శ్రుతివలన తెలియుచున్నది.

స శ్రేష్ఠానాం ప్రాణానాం బ్రహ్మణ ఉత్పత్తిరియత్తాపరిమాణం చోక్తమ్. తేషాం ప్రాణానామగ్న్యాదిదేవతాధిష్ఠితత్వం చ పూర్వమేవ, 'అభిమానివ్యపదేశస్తు విశేషానుగతిభ్యా'మిత్యనేన సూత్రేణ ప్రసఙ్గాదుపపాదితమ్. జీవస్య చ స్వభోగసాధనానామేషా మధిష్ఠాతృత్వం లోకసిద్ధమ్, 'ఏవమేవైష ఏతాన్ ప్రాణాన్ గృహీత్వా స్వే శరీరే యథాకామం పరివర్తత' ఇత్యాది శ్రుతిసిద్ధం చ. తదిదం జీవస్యాగ్న్యాదిదేవతానాం చ ప్రాణవిషయమధిష్ఠానం కిం స్వాయత్తమ్? ఉత పరమాత్మాయత్తమితి విశయే నైరపేక్ష్యాత్స్వాయత్తమ్.

శ్రీభా:- ముఖ్యప్రాణమున్ను, ఇతరప్రాణములున్ను పరబ్రహ్మమునుండి పుట్టుచున్నవని చెప్పబడెను. వాని పరిమాణమున్ను నిరూపింపబడెను. మరియు అగ్న్యాదిదేవతలు అట్టి ప్రాణముల కధిష్ఠానదేవతలనియును 'అభిమాని వ్యపదేశస్తు విశేషానుగతిభ్యామ్' (బ్ర.సూ.2-1-5)అనుసూత్రముచే ప్రసంగవశమునచెప్పబడెను. ఈ ప్రాణములు జీవునికి భోగోపకరణములైనందున జీవుడు వీనినధిష్ఠించి యుండువాడను విషయమందరును యెఱిగినదే. 'ఏష మే వైష ఏనాన్ ప్రాణాన్ గృహీత్వా స్వే శరీరే యథా కామం పరివర్తతే' (బృ.4-1-18) జీవుడు ఇంద్రియములను ఉపసంహరించుకొని తన శరీరమున స్వేచ్ఛగ సంచరించుచున్నాడనెడి శ్రుతి వాక్యముచే ఈ విషయము తెలియుచున్నది. ఇందొక సందియము గలదు.

శంక- ఇట్లు జీవులును, అగ్న్యాదిదేవతలును ఇంద్రియములకు అధిష్ఠాతలుగానుండుట వారి ఇచ్ఛకు అధీనమైనదా? లేక వారట్లుండుట సర్వేశ్వరుని సంకల్పాధీనమా?

పూర్వపక్షము- వీరు ఇంద్రియములకు అధిష్ఠాతలుగ నుండుటలో సర్వేశ్వరుని అపేక్షింపవలసినది ఏదియునులేదు గాన వారు స్వతంత్రముగనే అధిష్ఠాతలుగ నుండిరి.

ఇతి ప్రాప్త ఉచ్యతే- [జ్యోతిరాద్యధిష్ఠానమితి.] ప్రాణవతా- జీవేన సహ జ్యోతిరాదీనామగ్న్యాదిదేవతానాం ప్రాణ విషయమధిష్ఠానం, తదామననాత్- తస్య పరమాత్మనః ఆమననాద్భవతి. ఆమననాభిముఖ్యేన మననమ్. పరమాత్మనస్సఙ్కల్పాదేవ భవతీత్యర్థః. కుత ఏతత్? శబ్దాత్- ఇన్ద్రియాణాం సాభిమానిదేవతానాం జీవాత్మనశ్చ స్వకార్యేషు పరమపురుషమననాయత్తత్వ శాస్త్రాత్. యథా అన్తర్యామిబ్రాహ్మణాదిషు 'యోఽగ్నౌ తిష్ఠన్నగ్నేరన్తరో యమగ్నిర్న వేదయస్యాగ్నిశ్శరీరం యోఽగ్నిమన్తరో యమయతి స త ఆత్మాఽన్తర్యామ్యమృతః', 'యో వాయౌ తిష్ఠన్', 'య ఆదిత్యే తిష్ఠన్', 'య ఆత్మని తిష్ఠన్', 'యశ్చక్షుషి తిష్ఠ'న్నిత్యాది. యథా చ 'భీషాస్మా ద్వాతః పవతే భీషోదేతి సూర్యః భీషాస్మాదగ్నిశ్చేన్ద్రశ్చ మృత్యుర్ధావతి పఞ్చమ' ఇతి. తథా 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచన్ద్రమసౌ విధృతౌ తిష్ఠత' ఇత్యాది. 13.

సిద్ధాంతము- ఇట్లు చెప్పతగదు. జీవులును అగ్న్యాదిదేవతలును సర్వేశ్వరుని సంకల్పము చేతనే ఇంద్రియములకు అధిష్ఠాతలుగ నుండిరి. ఇంద్రియములును వాని అభిమానదేవతలును జీవాత్మలును సర్వేశ్వరుని సంకల్పమునకు

అధీనులై తమతమ కార్యములనొనర్చుచున్నట్లు శ్రుతులు తెల్పుచున్నవి. ఎట్లన్న అంతర్యామి బ్రాహ్మణాదులందు 'యోఽగ్నౌ తిష్ఠన్నగ్నేరంతరో యమగ్నిర్నవేద యస్యాగ్నిశ్శరీరమ్ యోఽగ్నిమంతరో యమయతి సత ఆత్మా అంతర్యామ్యమృతః' అనియు, 'యో వాయౌ తిష్ఠన్' అనియు, 'య ఆదిత్యే తిష్ఠన్' అనియు, 'య ఆత్మని తిష్ఠన్' అనియు, 'యశ్చక్షుషి తిష్ఠన్ అనియు ఇత్యాది వాక్యములు సర్వేశ్వరుడు అగ్న్యాదిత్యాదిదేవతలయందును, సమస్తజీవకోట్లయందును, చక్షురాదీంద్రియముల యందునుండి, వానిలో నున్నవాడై, వానిచే తెలియబడక, వానిని తన శరీరముగ కలవాడై వాటిని నియమించుచున్నాడని ఇట్లు చెప్పుటచే జీవుడును అగ్న్యాది దేవతలును, ఇంద్రియములును సర్వేశ్వరుని నియమములోనుండునవని తెలియుచున్నాము. మరియు, 'భీషాస్మాద్వాతః పవతే భీషోదేతి సూర్యః భీషాస్మాదగ్నిశ్చ ఇంద్రశ్చ మృత్యుర్ధావతి పంచమః' సర్వేశ్వరుని భయమువలననే గాలివీచుట, సూర్యుడు ఉదయించుట, అగ్ని, ఇంద్రుడు, ఐదవవాడగు యముడును వారివారికార్యములందు జాగరూకులై ప్రవర్తించుచున్నారనియు, 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచంద్రమసౌ విధృతౌ తిష్ఠతః' ఓ గార్గీ! యింతకు పూర్వము చెప్పబడిన అక్షరస్వరూపుడగు పరబ్రహ్మయొక్క ఆజ్ఞవలన సూర్యచంద్రులు తమతమస్థానములను విడువకున్నారను శ్రుతివాక్యములు ఇట్లే తెల్పుచున్నవి.

282. తస్య చ నిత్యత్వాత్ 2-4-14.

టీ:- తస్య చ = అన్నిటిని పరమాత్మ అధిష్ఠించియుండుట, నిత్యత్వాత్ = నిత్యమగుటవలన.

తా:- పరమాత్మనిత్యముగ ఈ సమస్తజీవులను అధిష్ఠించియున్నందున అగ్న్యాదిదేవతలు ఇంద్రియములకు అధిష్ఠానదేవతలుగ ఉండుట పరమపురుషుని సంకల్పమునకు అధీనమైనదే.

సర్వేషాం పరమాత్మాధిష్ఠితత్వస్య నిత్యత్వాత్స్వరూపానుబన్ధిత్వేన నియతత్వాచ్చ తత్సఙ్కల్పాదేవైషామధిష్ఠాతృత్వ మవర్జనీయమ్. 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్, తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవ'దిత్యాదినా పరమపురుషస్య నియన్తృత్వేన సర్వచిదచిద్వస్త్వనుప్రవేశః స్వరూపానుబన్ధీ శ్రూయతే. స్మర్యతే చ 'విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగ'దితి. 14. (ఇతి జ్యోతిరాద్యధిష్ఠానాధికరణమ్, 6.)

శ్రీభా:- సర్వేశ్వరుడే సకలజీవులను నిత్యముగా నధిష్ఠించియున్నందునను వీటి స్వరూపమును బట్టి సర్వేశ్వరుడు అట్లుండుట నియతమగుటవలన వీరు సర్వేశ్వరుని సంకల్పానుగుణముగనే ఇంద్రియములకు అధిష్ఠాతలుగ ఉండియుండవలెను. కనుకనే 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్ తదనుప్రవిశ్య సచ్చ త్యచ్చాభవత్' (తై.అ. 8-1) పరబ్రహ్మ జగత్తునుసృజించి అట్లు తనచే సృజింపబడిన జగత్తున తాను ప్రవేశించి చేతనాచేతనములుగ నయ్యెనని శ్రుతివాక్యము తెల్పుచున్నది.స్మృతియందును 'విష్టభ్యాహమిదం కృత్స్నం ఏకాంశేన స్థితో జగత్' (భ.గీ.10-42) ఓ అర్జునా! నేను నాయొక్క అంశముచే ఈ జగత్తునంతయును వ్యాపించియున్నాననెను. (జ్యోతిరాద్యధికరణము ముగిసెను. -6.)

67. ఇంద్రియాధికరణమ్ 2-4-7

283. త ఇంద్రియాణి తద్వ్యపదేశాదన్యత్ర శ్రేష్ఠాత్ 2-4-15

టీ:- శ్రేష్ఠాత్ = ముఖ్యప్రాణముకంటే, అన్యత్ర = వేరగువాటినిగూర్చియే, తద్వ్యపదేశాత్ = ఇంద్రియ కథనముండుటవలన, తే = ముఖ్యప్రాణవ్యతిరిక్తములగు ప్రాణములు, ఇంద్రియాణి = ఇంద్రియములు.

తా:- ముఖ్యప్రాణముగాక తక్కినప్రాణములగూర్చిమాత్రమే శాస్త్రమున ఇంద్రియములని చెప్పుటచేత ఇతరప్రాణములుమాత్రమే ఇంద్రియములు.

కిం సర్వే ప్రాణశబ్దనిర్దిష్టా ఇన్ద్రియాణి? ఉత శ్రేష్ఠప్రాణవ్యతిరిక్తా ఏవేతి విశయే ప్రాణశబ్దవాచ్యత్వాత్కరణత్వాచ్చ సర్వ ఏవేన్ద్రియాణి, ఇతి ప్రాప్త ఉచ్యతే - శ్రేష్ఠవ్యతిరిక్తా ఏవ ప్రాణా ఇన్ద్రియాణి. కుతః? శ్రేష్ఠాదన్యేష్వేవ ప్రాణేషు తద్వ్యపదేశాత్. 'ఇన్ద్రియాణి దశైకఞ్చ పఞ్చ చేన్ద్రియగోచరాః' ఇత్యాదిభిర్హి చక్షురాదిషు సమనస్కేష్వేవేన్ద్రియశబ్దో వ్యపదిశ్యతే. 15.

శ్రీభా:- ఇంతకు పూర్వము ప్రాణములనగా ఇంద్రియములని చెప్పబడెను. దీనినిగూర్చి ఒక శంక కలుగుచున్నది.

శంక- ప్రాణములనబడునవన్నియును, అనగా ముఖ్యప్రాణమును, ఇతరప్రాణములును చేరి ఇంద్రియములా? లేక ముఖ్యప్రాణముగాక ఇతరప్రాణములుమాత్రమే ఇంద్రియములా?

పూర్వపక్షము- సమస్తప్రాణములు అనగా ముఖ్యప్రాణమున్ను ఇతరప్రాణములును అన్నియును ప్రాణములనియే పిలువబడుటవలన జీవునికి ఉపకరణములగుటచే ఇవియన్నియును ఇంద్రియములే యనుట యుక్తమన్నచో -

సిద్ధాంతము- ఇట్లు చెప్పతగదు. ముఖ్యప్రాణముగాక మిగిలినప్రాణములు ఇంద్రియములు. ఇట్లు శాస్త్రకారులున్ను చెప్పియుండిరి. 'ఇంద్రియాణి దశైకంచ పంచ చేంద్రియగోచరాః' ఇంద్రియములు పదునొకండు. వానిలో ఇంద్రియగోచరములు ఐదు, అనెడి శాస్త్రమున ఇంద్రియగోచరములైన హస్తపాదాది కర్మేంద్రియములైదును పోగా, ఇంద్రియవిషయములుగానిచక్షురాదులైదును మనస్సును ఆరు ఇంద్రియములుగా గ్రహింపబడెనుగాని ముఖ్యప్రాణము ఇంద్రియముగ గ్రహింపబడలేదు.

284. భేదశ్రుతేర్వైలక్షణ్యాచ్చ 2-4-16.

టీ:-భేదశ్రుతేః = (చక్షురాదీంద్రియములకును, ముఖ్యప్రాణమునకును) భేదముతెల్పుశ్రుతిఉండుట వలన, వైలక్షణ్యాచ్చ = (ఇంద్రియములనుండి ముఖ్యప్రాణమునకు) వైలక్షణ్యము కన్పడుచున్నందునను.

తా:- శ్రుతియందు ఇంద్రియములకును ముఖ్యప్రాణమునకును భేదము చెప్పియుండుటవలనను వానికి పరస్పరము వైలక్షణ్యము కన్పడుచుండుటచే ఇంద్రియములు తత్త్వాంతరములుగ తెలియుచున్నవి.

'ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేన్ద్రియాణి చే'త్యాదిష్విన్ద్రియేభ్యః ప్రాణస్య పృథక్ఛ్రవణాత్ప్రాణవ్యతిరిక్తానామేవేన్ద్రియత్వమవగమ్యతే. మనసః పృథక్ఛ్రవణేఽపి తస్యాన్యత్ర ఇన్ద్రియాన్తర్భావ ఉక్తః. 'మనష్షష్ఠానీన్ద్రియాణీ' త్యాదౌ. వైలక్షణ్యం చ చక్షురాదిభ్యః శ్రేష్ఠప్రాణస్య ఉపలభ్యతే. సుషుప్తౌ హి ప్రాణస్య వృత్తిరుపలభ్యతే. చక్షురాదీనాం తు వృత్తిర్నోపలభ్యతే. కార్యం చ చక్షుర్వాగాదీనాం సమనస్కానాం జ్ఞానకర్మసాధనత్వమ్. ప్రాణస్య తు శరీరేన్ద్రియధారణమ్. ప్రాణాధీనధారణత్వాత్త్విన్ద్రియేషు ప్రాణశబ్దవ్యపదేశః. తథా చ శ్రుతిః 'త ఏతస్యైవ సర్వే రూపమభవన్ తస్మాదేత ఏతేనాఖ్యాయన్త' ఇతి. రూపమభవన్-శరీరమభవన్; తదధీనప్రవృత్తయోఽభవన్నిత్యర్థః. 16. (ఇతి ఇన్ద్రియాధికరణమ్, 7.)

శ్రీభా- 'ఏతస్మాజ్జాయతే ప్రాణో మనస్సర్వేంద్రియాణి చ' ముఖ్యప్రాణమును,మనస్సును, సకలేంద్రియములును, ఈ పరబ్రహ్మమునుండి పుట్టుచున్నవనెడి శ్రుతివాక్యమున ముఖ్యప్రాణము ఇంద్రియములకంటె వేరైనదిగ చెప్పబడుటచే ముఖ్యప్రాణముతప్ప తక్కినవియే ఇంద్రియములని తెలియుచున్నది.ఈపై వాక్యమున మనస్సు వేరైనదిగ చెప్పబడినను 'మనష్షష్ఠానీంద్రియాణి' మనస్సుతోగూడ ఇంద్రియములారుఅనెడి ప్రమాణాంతరమున మనస్సునుగూడ ఇంద్రియముగ చెప్పబడెను. ఇంద్రియములనుండి ముఖ్యప్రాణమునకు వైలక్షణ్యమున్ను కన్పడుచున్నది. ఎట్లనిన సుషుప్త్యవస్థయందు ముఖ్యప్రాణము తన వ్యాపారముననున్నట్లు తెలియుచున్నాము. చక్షురాదీంద్రియము లన్ననో, అట్టి సమయమున తమతమ కార్యముల నొనర్చుచున్నట్లు తెలియుటలేదు. మరియు వానికార్యములును వేరు. ఎట్లన్న చక్షురాదీంద్రియములును మనస్సున్ను జ్ఞానమును కలుగజేయుటకు సాధనములగుచున్నవి. ముఖ్యప్రాణమో శరీరమును చక్షురాదీంద్రియములను ధరించుచున్నది.ఐతే ఇంద్రియములు ముఖ్యప్రాణమునకు అధీనమగు ప్రవృత్తిగలవగుటచే శాస్త్రజ్ఞులు వాటినిగూడ ప్రాణములని వ్యవహరించిరి. 'త

ఏతస్యైవ సర్వే రూపమభవన్ తస్మాదేత ఏతేనాఖ్యాయన్తే'ఇంద్రియములు ముఖ్యప్రాణముయొక్క శరీరమగుటచే ప్రాణములని పిలువబడుచున్నవని శ్రుతివాక్యము చెప్పుచున్నది. ఈపై శ్లోకమున రూపమభవన్ - రూపమైనవి అనగా శరీరమైనవనుట, ప్రాణాధీనమగు ప్రవృత్తిగలవైనవని అర్థము. (ఇంద్రియాధికరణము ముగిసెను.- 7.)

68. సంజ్ఞామూర్తిక్లృప్త్యధికరణమ్ 2-4-8

285. సంజ్ఞామూర్తిక్లృప్తిస్తు త్రివృత్కుర్వత ఉపదేశాత్ 2-4-17.

టీ:-తు = పూర్వపక్షము తగదు, సంజ్ఞామూర్తిక్లృప్తిః = నామరూపవ్యాకరణము, త్రివృత్కుర్వతః = త్రివృత్కరణమొనర్చినవానికే ఉపపన్నమగును. ఏలననగ, ఉపదేశాత్ = శ్రుతియట్లుచెప్పుటవలన.

తా:- నామరూపవ్యాకరణము సర్వేశ్వరకర్తృకము. అట్లు శ్రుతిచెప్పుచున్నది.

భూతేన్ద్రియాదీనాం సమష్టిసృష్టిర్జీవానాం కర్తృత్వం చ పరస్మాద్బ్రహ్మణ ఇత్యుక్తం పురస్తాత్, జీవానాం స్వేన్ద్రియాధిష్ఠానం చ పరాయత్తమితి చానన్తరం స్థిరీకరణాయ స్మారితమ్. యా త్వియం నామరూపవ్యాకరణాత్మికా ప్రపఞ్చవ్యష్టిసృష్టిః, సా కిం సమష్టిజీవరూపస్య హిరణ్యగర్భస్యైవ కర్మ? ఉత తేజఃప్రభృతిశరీరకస్య పరస్యాబాదిసృష్టివద్ధిరణ్యగర్భశరీరకస్య పరస్య బ్రహ్మణ ఇతిదానీం చిన్త్యతే. కిం యుక్తమ్? సమష్టిజీవస్యేతి, కుతః? 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి'తి జీవకర్తృకత్వశ్రవణాత్. న హి పరా దేవతా స్వేన రూపేణ నామరూపే వ్యాకరవాణీత్యైక్షత, అపి తు స్వాంశభూతేన జీవరూపేణ; 'అనేన జీవేనాత్మనా' ఇతి వచనాత్. నన్వేవం చారేణానుప్రవిశ్య పరబలం సఙ్కలయానీతివత్. వ్యాకరవాణీత్యుత్తమపురుషః కర్తృస్థక్రియశ్చ ప్రవిశతిర్లాక్షణికస్స్యాత్. నైవమ్- తత్ర రాజచారయోః స్వరూపభేదాల్లాక్షణికత్వమ్; ఇహ తు జీవస్యాపి స్వాంశత్వేన స్వరూపత్వాత్తేన రూపేణ ప్రవేశో వ్యాకరణం చాత్మన ఏవేతి న లాక్షణికత్వప్రసఙ్గః. న చ సహయోగలక్షణేయం తృతీయా, కారకవిభక్తౌ సంభవన్త్యాముపపదవిభక్తేరన్యాయ్యత్వాత్. న చ కరణే తృతీయా, బ్రహ్మకర్తృకయోః ప్రవేశవ్యాకరణయోర్జీవస్య సాధకతమత్వాభావాత్. న చ జీవస్య కర్తృత్వం ప్రవేశమాత్రే పర్యవస్యతి, నామరూపవ్యాకరణం తు బ్రహ్మణ ఏవేతి శక్యం వక్తుమ్, క్త్వాప్రత్యయేన సమానకర్తృకత్వప్రతీతేః. జీవస్య స్వాంశత్వేన స్వరూపత్వేఽపి పరస్వరూపవ్యావృత్త్యర్థః. 'అనేన జీవేన' ఇతి. పరాక్త్వేన పరామర్శః. అతో హిరణ్యగర్భకర్తృకేయం నామరూపవ్యాక్రియా. అత ఏవ చ స్మృతిషు చతుర్ముఖకర్తృకసృష్టిప్రకరణే నామరూపవ్యాకరణం సంకీర్త్యతే. 'నామరూపం చ భూతానాం కృత్యానాం చ ప్రపఞ్చనమ్। వేదశబ్దేభ్య ఏవాదౌ దేవాదీనాం చకార సః' ఇత్యాది.

శ్రీభా:-భూతేంద్రియాదులయొక్క సమష్టిసృష్టియును, జీవులకుగల కర్తృత్వమును పరబ్రహ్మయొక్క సంకల్పమునకు అధీనములని యింతకుపూర్వము చెప్పబడెను. మరియు జీవులు తమతమ యింద్రియముల నధిష్ఠించి యుండుటయును పరబ్రహ్మముయొక్క సంకల్పమునకు అధీనమైనదనెడి అంశము ఇకమీద స్థిరపఱచుటకై ఆ విషయము సూచితము. నామరూపవిశదీకరణరూపమగు ప్రపంచవ్యష్టిసృష్టినిగూర్చి ఒక సంశయము కల్గుచున్నది.

సంశయము- అది సమష్టిజీవస్వరూపుడగు హిరణ్యగర్భునియొక్క కార్యమా? కాక, ఉదకాదుల సృష్టి అగ్న్యాదిశరీరుడగు పరబ్రహ్మముయొక్క కార్యమగునట్లు అది హిరణ్యగర్భశరీరుడగు పరబ్రహ్మముయొక్క కార్యమా?

పూర్వపక్షము- అది సమష్టిజీవరూపుడగు హిరణ్యగర్భునిచే చేయబడినదనుట యుక్తము. ఎట్లన, ఛందోగులు 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి' అనువాక్యమున జీవరూపముతో పృథివ్యాదిభూతములలో ప్రవేశించి వాటినామరూపములను స్పష్టపఱచుచున్నాను, అనుటచే నది జీవకర్తృకమని తెల్పుచున్నారు. పరదేవత తనరూపముతో నామరూపములస్పష్టపఱచుచున్నానని సంకల్పించక, స్వాంశభూతమగు జీవరూపముతో అట్లుసంకల్పించెనని, 'అనేన జీవేనాత్మనా' అనుశ్రుతిచే తెల్పబడుచున్నది.

శంక- అట్లగుచో, 'చారునిద్వారా పరసైన్యములో ప్రవేశించి పరిశీలించుచున్నాను' అను రాజోక్తివలెనే ఈ పై వాక్యమున 'వ్యాకరవాణి' అను ఉత్తమపురుషక్రియారూపమున్ను, దానితో సమానకర్తృకమగు 'ప్రవిశ్య' అనుక్రియారూపమునన్ను లాక్షణికార్థమున గ్రహింపవలసివచ్చునే?

సమాధానము- ఈ పై ఉదాహరణచే రాజభృత్యులు స్వరూపముచే వేరైనవారుగాన, అచ్చట ఉత్తమపురుష ప్రయోగము లాక్షణికము. ప్రకృతమున, జీవాత్మ పరమాత్మాంశమగుటచే తన రూపమగుటచే అట్టిరూపముతో చేయబడు ప్రవేశవ్యాకరణములు తనవియే (పరమాత్మవే) గాన, 'వ్యాకరవాణి', 'ప్రవిశ్య' అనునవి లాక్షణికములుకానేరవు.

'జీవేన' అనుశబ్దమునందలి తృతీయావిభక్తి 'సహయోగలక్షణతృతీయ' అనగా 'కూడ' అనుఅర్థమును తెల్పునట్టి తృతీయకాదు. ఏలనన, ఇది కారకవిభక్తియగుట సంభవమగుచుండ, ఉపపదవిభక్తినిగ్రహించుట అన్యాయము. ఇది 'కరణే తృతీయా' అనగా సాధనమును తెలియజేయు తృతీయయునుకాదు. ఏలనన, బ్రహ్మచే ఒనర్పబడు భూతప్రవేశమునకు, నామరూపవ్యాకరణమునకును, జీవుడు సాధనభూతుడు కానేరడు. [వేరొక పదమును చేర్పకయే తృతీయావిభక్తియొక్క అర్థమును ఇచ్చునదిగాను, 'కర్తృకరణయోస్తృతీయా' ఇత్యాదిసూత్రములచే విధింపబడినది కారకవిభక్తి అనబడును.

ఉదా:- రామేణ లంకా జితా - రామునిచే లంక జయింపబడినది. వేరొకపదమును చేర్చుటచేఅట్టి అర్థమునిచ్చునది ఉపపదవిభక్తియనబడును. ఉదా:-పుత్రేణ సహపితా ఆగచ్ఛత్ - కుమారునితోగూడ తండ్రివచ్చెను. ఈ పైనచెప్పిన ఉపపద విభక్తిగాని, లేక, కరణే తృతీయగాని, 'అనేన జీవేన' అనుతావున గ్రహింపబడినచో, జీవునితోగూడ సర్వేశ్వరుడు భూతములలో ప్రవేశించెననిగాని జీవరూపమగు సాధనముతో ప్రవేశించెననిగాని అర్థము. అందుమూలముగ భూతప్రవేశమున్ను నామరూపవ్యాకరణమున్ను సర్వేశ్వరకర్తృకములు అగునేమోయని తలచి పూర్వపక్షి ఈ తావుననుండు తృతీయావిభక్తి ఉపపదవిభక్తిగానీ, కరణే తృతీయగానీ కాదని తెల్పుచున్నాడు.]

భూతప్రవేశమాత్రముతో జీవుని కర్తృత్వము ముగించునదనియు, నామరూపవ్యాకరణమున కర్తృత్వము బ్రహ్మముదేయనియు చెప్పుట శక్యముగాదా? అనిశంకింపతగదు. ఏలనన, 'ప్రవిశ్య' అను క్రియారూపమున నుండు 'క్త్వా' ప్రత్యయము ప్రవేశమున్ను, నామరూపవ్యాకరణమున్ను ఈ రెండును సమానకర్తృకములని తెలియజేయుచున్నది. జీవుడు, బ్రహ్మముయొక్క అంశమగుటచే బ్రహ్మముయొక్క రూపమేయైనను, బ్రహ్మస్వరూపమునుండి వైలక్షణ్యమును తెల్పుటకై 'అనేన జీవేన' అనువాక్యమున జీవుడు వేరుపదార్థముగ చెప్పబడెను. కావున, నామరూపవ్యాకరణము హిరణ్యగర్భకర్తృకము. కనుకనే స్మృతులందును చతుర్ముఖబ్రహ్మ మొనర్చిన సృష్టినిగూర్చి చెప్పునపుడు నామరూపవ్యాకరణముగూడ చెప్పబడెను. 'నామ రూపం చ భూతానాం కృత్యానాం చ ప్రపంచనమ్। వేదశబ్దేభ్య ఏవాదౌ దేవాదీనాం చకార సః॥' (వి.పు.1-5-63) ప్రథమమున చతుర్ముఖబ్రహ్మము భూతములయొక్కయు, దేవతలు మొదలగువారియు కృత్యములయు నామరూపములను ప్రకటితములుగ చేసెను.

ఏవం ప్రాప్తేఽభిధీయతే [సంజ్ఞామూర్తిక్లప్తిస్త్వితి.] తు శబ్దః పక్షం వ్యావర్తయతి. సంజ్ఞామూర్తిక్లప్తిః నామరూపవ్యాకరణమ్. తత్త్రివృత్కుర్వతః పరస్యైవ బ్రహ్మణః, తస్యైవ నామరూపవ్యాకరణోపదేశాత్. త్రివృత్కరణం కుర్వత ఏవ హి నామరూపవ్యాకరణమ్ ఉపదిశ్యతే- 'సేయం దేవతైక్షత హన్తాహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి తాసాం త్రివృతం త్రివృతమేకైకాం కరవాణీ'తి సమానకర్తృకత్వప్రతీతేః. త్రివృత్కరణం తు చతుర్ముఖస్యాణ్డాన్తర్వర్తినో న సమ్భవతి, త్రివృత్కృతైస్తేజోఽబన్నైర్హ్యణ్డముత్పాద్యతే. చతుర్ముఖస్య చాణ్డే సమ్భవః స్మర్యతే- 'తస్మిన్నణ్డేఽభవద్బ్రహ్మా సర్వలోకపితామహః' ఇతి. అతస్త్రివృత్కరణం పరస్యైవ బ్రహ్మణః, తత్సమానకర్తృకం నామరూపవ్యాకరణం చ తస్యైవేతి

విజ్ఞాయతే. కథం తర్హి అనేన జీవేనేతి సంగచ్ఛతే? ఆత్మనా జీవేనేతి సామానాధికరణ్యాత్ జీవశరీరకం పరంబ్రహ్మైవ జీవశబ్దేనాభిధీయతే, యథా 'తత్తేజ ఐక్షత', 'తదపోఽసృజత', 'తా ఆప ఐక్షన్త', 'తా అన్నమసృజన్త' ఇతి తేజఃప్రభృతిశరీరకం పరమేవ బ్రహ్మ అభిధీయతే. అతో జీవసమష్టిభూతహిరణ్యగర్భశరీరకస్య పరస్యైవ బ్రహ్మణః కర్మ నామరూపవ్యాకరణమ్. ఏవం చ 'ప్రవిశ్య నామరూపే వ్యాకరవాణీ'తి ప్రవిశతిరుత్తమపురుషశ్చోక్తిష్టౌ ముఖ్యార్థావేవ భవతః. ప్రవేశవ్యాకరణయోస్సమాన కర్తృకత్వమప్యుపపద్యతే. చతుర్ముఖశరీరకస్య పరస్యైవ బ్రహ్మణః కర్మదేవాదివిచిత్రసృష్టిరితి చతుర్ముఖకర్తృకసృష్టిప్రకరణే నామరూపవ్యాక్రియోపదేశోఽప్య పద్యతే. అతః 'సేయం దేవతే'త్యాదివాక్యస్యాయమర్థః- ఇమాః- తేజోఽబన్నరూపాస్తిస్రో దేవతాః అనేన జీవేన - జీవసమష్టి విశిష్టేనాత్మనాఽనుప్రవిశ్యనామరూపే వ్యాకరవాణి- దేవాదివిచిత్రసృష్టిం తన్నామధేయాని చ కరవాణి; తదర్థమన్యోన్యసంసర్గమప్రాప్తానామేషాం తేజో బన్నానాం విశేషసృష్ట్యసమర్థానాం తత్సామర్థ్యాయైకైకాం త్రివృతం త్రివృతం కరవాణీతి. అతః పరస్యైవ బ్రహ్మణః కర్మేదం నామరూపవ్యాకరణమ్. 17.

సిద్ధాంతము- త్రివృత్కరణమొనర్చిన పరబ్రహ్మముచే నామరూపవ్యాకరణమొనర్పబడెను. ఏలనన, త్రివృత్కరణమునొనర్చినవాడే నామరూపవ్యాకరణమునుగూడ నొనర్చుచుండెనని శ్రుతి చెప్పు చున్నది. ఎట్లన, 'సేయం దేవతైక్షత హంతాహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాఽఽత్మనా అనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి తాసాం త్రివృతం త్రివృతమేకైకాం కరవాణి' అను శ్రుతివాక్యము త్రివృత్కరణమున్ను నామరూపవ్యాకరణమున్ను ఒక్కనిచే నొనర్పబడెనని చెప్పుచున్నది. అండములోపల నుండువాడగుటచే చతుర్ముఖబ్రహ్మము ఇట్టి త్రివృత్కరణమొనర్చుట అసంభవము. ఏలనన, త్రివృత్కృతములగు తేజోఽబన్నముల వలన అండముపుట్టు చున్నదనియు, అట్టి అండములోపల చతుర్ముఖుడు పుట్టెననియును గదా. 'తస్మిన్నండేఽభవద్బ్రహ్మ సర్వలోక పితామహః' అనుశ్రుతివాక్యము తెల్పుచున్నది. త్రివృత్కరణము పరబ్రహ్మమునదేగాన నామరూపవ్యాకరణమున్ను వానిదేయని తెలియుచున్నది.

ఇట్లగుచో 'అనేన జీవేనాత్మనా' ఇత్యాదివాక్యముయొక్క అర్థమెట్లు పొసగుననన్నచో ఈవాక్యమున 'ఆత్మనా' అనియు 'జీవేన' అనియు ఈ శబ్దములకు సామానాధికరణ్యము ఉండుటచే ఇచట 'జీవ' శబ్దమును, 'జీవశరీరుడు' అనుఅర్థమున తీసుకొనునది. అదెట్లన్న 'తత్తేజ ఐక్షత', 'తదపోఽసృజత', 'తా ఆప ఐక్షత', 'తా అన్నమసృజంత' అనుచోట్ల తేజశ్శబ్దము, అప్‌శబ్దము మొదలగునవి తేజస్సు మొదలగునవి శరీరముగగల పరబ్రహ్మమును తెల్పునట్లు జీవశబ్దమున్ను జీవశరీరుడగు పరబ్రహ్మమును తెల్పును. కావున జీవసమష్టిరూపుడగు హిరణ్యగర్భుడు శరీరముగాగల పరబ్రహ్మమే నామరూపవ్యాకరణము నొనర్చినవాడనిస్థిరమగుచున్నది. ఇట్లంగీకరించుచో 'ప్రవిశ్య' అనియు, 'కరవాణి' అనియు ఈధాతురూపములు వ్యాకరణవిరోధమేదియు లేకయే, ముఖ్యార్థములగును. భూతప్రవేశనామరూపవ్యాకరణములు సమానకర్తృకములగుటయును సంభవమగును. మరియు చతుర్ముఖబ్రహ్మశరీరుడగు పరబ్రహ్మమే దేవాదివిచిత్రసృష్టినొనర్చినవాడుగాన, చతుర్ముఖకర్తృకమగు దేవాదిసృష్టిని వర్ణించు సందర్భమున నామరూపవ్యాకరణమునుగూడ చెప్పుట సంభవము.

కనుక 'సేయం దైవతైక్షత' అనుశ్రుతియొక్క అర్థమునివ్విధముగ నెరుగునది. (ఇమాః - ఈ తేజోఽబన్నరూపములగు మూడుదేవతలను జీవేన- జీవసమష్టివిశిష్టుడనగు నాచే అనగా నేను ప్రవేశించి, నామరూపే వ్యాకరవాణి- దేవాదివిచిత్రసృష్టిని వాని నామరూపములను చేయుచున్నాను.) అనగా ఈ తేజోఽబన్నములు ఒకటితోనొకటి సంబంధించియుండనివగుటచే ఇవియొక విశేషసృష్టియందు వినియోగింపబడుటకు తగినవికావుగాన వాటినందులకు తగినవానిగ చేయుటకై వానిలో (ఏకైకామ్=ఒక్కొక్కదానిని, త్రివృతం త్రివృతం కరవాణి-మూడేసి, మూడేసిభూతములతో కూడి యుండునట్లు త్రివృత్కరణము చేయుచున్నాను.) అనియెఱుగునది. కావున నామరూప వ్యాకరణము పరమాత్మకార్యమేయని సిద్ధించుచున్నది.

అథస్యాత్- నామరూపవ్యాకరణస్య త్రివృత్కరణేనైకకర్తృకత్వాత్పరమాత్మకర్తృకమితి న శక్యతే వక్తుం, త్రివృత్కరణస్యాపి జీవకర్తృకత్వసమ్భవాత్. అణ్డసృష్ట్యుత్తరకాలం హి చతుర్ముఖసృష్టజీవేషు త్రివృత్కరణప్రకార ఉపదిశ్యతే. యథా తు ఖలు సోమ్యేమాస్తిస్రో దేవతాః పురుషం ప్రాప్య త్రివృత్త్రివృదేకైకాభవతి తన్మే విజానీహీ'తి, 'అన్నమశితం త్రేధా విధీయతే తస్య యః స్థవిష్ఠో భాగస్తత్పురీషం భవతి యో మధ్యమస్తన్మాంసం యోఽణిష్ఠః తన్మన' ఇత్యాదినా. తథా పూర్వస్మిన్నపి వాక్యే 'యదగ్నే రోహితం రూపం తేజసస్తద్రూపం యచ్ఛుక్లం తదపాం యత్కృష్ణం తదన్నస్యే'త్యాదినా చతుర్ముఖసృష్టాగ్న్యాదిత్యచన్ద్రవిద్యుత్సు త్రివృత్కరణం ప్రదర్శ్యతే. నామరూపవ్యాకరణోత్తర కాలం చ త్రివృత్కరణం శ్రూయతే. 'సేయం దేవతేమాస్తిస్రో దేవతాః అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరోత్తాసాం త్రివృతం త్రివృతమేకైకామకరో'దితి. తత్రాహ --

అవ:- త్రివృత్కరణమొనర్చినవాడే నామరూపవ్యాకరణమొనర్చినవాడని శ్రుతులుచెప్పుచున్నవి. త్రివృత్కరణ మన్నన్నో పరమాత్మచే నొనర్పబడినది. కావున త్రివృత్కరణమన్నన్నో పరమాత్మచే నొనర్పబడినది. కావున నామరూపవ్యాకరణముసైతము పరమాత్మచే చేయబడినదేయని పూర్వసూత్రమున ప్రతిపాదింపబడెను. అదితగదు. ఏలనన త్రివృత్కరణము జీవునిచే చేయబడుట సంభవము. ఎట్లన అండము సృజింపబడినపిదప చతుర్ముఖ బ్రహ్మముచే సృజింపబడిన జీవులనుగూర్చి త్రివృత్కరణప్రక్రియ శ్రుతులందు వినబడుచున్నది. ఛందోగులు 'యథా ఖలు సోమ్యేమాస్తిస్రో దేవతాః పురుషం ప్రాప్య త్రివృత్త్రివృదేకైకా భవతి తన్మే విజానీహి' ఈ మూడుభూతములు ఈ పురుషునిపొంది ఎట్లు ఒక్కొక్కటి మూడేసివిధములుగలదిగనగునో దానిని తెల్పుమని ఇట్లు చెప్పుటకారంభించి, తర్వాత 'అన్నమశితం త్రేధా విధీయతే తస్య యః స్థవిష్ఠో భాగః తత్పురీషం భవతి, యో మధ్యమస్తన్మాంసం, యోఽణిష్ఠస్తన్మనః' అన్నము మనుష్యులు మొదలగు ప్రాణులచే తినబడి, జఠరాగ్ని సంయోగముచే పచింపబడినదై స్థూలాంశము మధ్యమాంశము సూక్ష్మాంశమని మూడు విభాగములగు చున్నది. వానిలో స్థూలాంశము పురీషముగను, మధ్యమాంశము మాంసముగను, సూక్ష్మాంశము మనస్సుగ నగుచున్నది, అనియిట్లు త్రివృత్కరణమును ఉపదేశించిరి. అట్లే, 'యదగ్నేరోహితం రూపం తేజసస్తద్రూపమ్, యచ్ఛుక్లం తదపాం యత్కృష్ణం తదన్నస్య' అగ్నియందు యెఱ్ఱనిరూపమేదియో అది తేజముయొక్క రూపము, తెల్లనిరూపమేదో అది ఉదకములయొక్కరూపము, నల్లనిరూపము అది పృథివియొక్కరూపమను పూర్వవాక్యమున గూడ చతుర్ముఖబ్రహ్మసృష్టములగు అగ్ని,ఆదిత్య,చంద్ర,విద్యుత్తులయందు త్రివృత్కరణమును చెప్పియున్నారు. మరియు 'అనేన జీవేన ఆత్మనానుప్రవిశ్య' (ఛా.6-3-2) అనువాక్యమున మొదటనామరూప వ్యాకరణము చెప్పబడి ఆపై 'సేయం దేవతేమాస్తిస్రో దేవతాః అనేన జీవేన ఆత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరోత్తాసాం త్రివృతం త్రివృతమేకైకామకరోత్' (ఛా.6-3-3) వాక్యమున త్రివృత్కరణము చెప్పబడుటచేనది నామరూపవ్యాకరణమునకు తగినదిగ తెలియుచున్నదే యనిన-

286. మాంసాది భౌమం యథా శబ్దమితరయోశ్చ 2-4-18.

టీ:-మాంసాది = మాంసాదికము, భౌమం = భూమివికారము, ఇతరయోశ్చ = అప్తేజస్సులయొక్క, యథాశబ్దమ్ = శ్రుత్యనుసారముగ (వికారములు యోజనీయములు.)

తా:- మాంసాదులు పృథివీవికారములు, అప్తేజస్సులయొక్క వికారములుగూడ శ్రుతిరీత్యా యోజనీయములు.

యదుక్తమణ్డసృష్ట్యుత్తరకాలం చతుర్ముఖసృష్టదేవతాదివిషయోఽయం 'తాసాం త్రివృతం త్రివృతమేకైకామకరో'దితి త్రివృత్కరణోపదేశ ఇతి, తన్నోపపద్యతే; 'అన్నమశితం త్రేధా విధీయత' ఇత్యత్ర మాంసమనసోః పురీషాదణుత్వేన అణీయస్త్వేన చ వ్యపదిష్టయోః కారణానువిధాయిత్వేనాప్యతైజసత్వప్రసఙ్గాత్, 'ఆపః పీతా' ఇత్యత్రాపి మూత్రప్రాణయోః స్థవిష్ఠాణీయసోః పార్థివత్వతైజసత్వప్రసఙ్గాచ్చ. న చైవమిష్యతే; మాంసాది హి భౌమమిష్యతే పురీషవన్మాంసమనసీ అపి భౌమే పార్థివే ఇష్యేతే 'అన్నమశితం త్రేధే'తి ప్రక్రమాత్. యథాశబ్దమితరయోశ్చ- ఇతరయోరపి- 'ఆపఃపీతాః', 'తేజోఽశిత'మితి పర్యాయయోర్యథాశబ్దం

వికారా ఇష్యన్తే, 'ఆపః పీతాస్త్రేధా విధీయన్త' ఇత్యపామేవ త్రేధా పరిణామః శబ్దాత్ప్రతీయతే. తథా 'తేజోఽశితం త్రేధా విధీయత' ఇత్యపి తేజస ఏవ త్రేధా పరిణామః శబ్దాత్ప్రతీయతే. అతః పురీషమాంసమనాంసి పృథివీవికారాః, మూత్రలోహితప్రాణాః అబ్వికారాః, అస్థిమజ్జావాచస్తేజోవికారా ఇతి ప్రతిపత్తవ్యమ్, 'అన్నమయం హి సోమ్య మనః ఆపోమయః ప్రాణస్తేజోమయీ వాక్' ఇతి వాక్యశేషావిరోధాచ్చ. అతః 'తాసాం త్రివృతం త్రివృతమేకైకామకరో 'దిత్యుక్త స్త్రివృత్కరణప్రకారః అన్నమశితమిత్యాదినా న ప్రదర్శ్యతే. తథా సతి మనఃప్రాణవాచాం త్రయాణామప్యణీయస్త్వేన తైజసత్వాత్. అన్నమయం హి సోమ్య మన ఇత్యాదిర్వి(రుధ్యేత)రుధ్యతే. ప్రాగేవ త్రివృత్కృతానాం పృథివ్యాదీనాం పురుషం ప్రాప్తానామ్ 'అన్నమశితమిత్యా' దినైకైకస్య త్రేధా పరిణామ ఉచ్యతే. అణ్డసృష్టేః ప్రాగేవ చ తేజోఽబన్నానాం త్రివృత్కరణేన భవితవ్యమ్; అత్రివృత్కృతానాం తేషాం కార్యారమ్భాసామర్థ్యాత్; అన్యోఽన్యసంయుక్తానామేవ హి కార్యారమ్భసామర్థ్యమ్. తదేవచ త్రివృత్కరణమ్. తథా చ స్మర్యతే 'నానావీర్యాః పృథగ్భూతాస్తతస్తే సంహతిం వినా। నాశక్నువన్ ప్రజాస్స్రష్టుమ సమాగమ్య కృత్స్నశః॥', 'సమేత్యాన్యోఽన్యసంయోగం పరస్పరసమాశ్రయాః। మహదాద్యా విశేషాన్తా హి అణ్డముత్పాదయన్తి త॥' ఇతి. అత ఏవ చ 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరోత్తాసాం త్రివృతం త్రివృతమేకైకామకరో'దితి పాఠక్రమోఽర్థక్రమేణ బాధ్యతే. అణ్డాన్తర్వర్తిష్వగ్న్యాదిత్యాదిషు త్రివృత్కరణప్రదర్శనం శ్వేతకేతోశ్శుశ్రూషోరణ్డాన్తర్వర్తిత్వేన. తస్య బహిష్ఠవస్తుషు త్రివృత్కరణప్రదర్శనాయోగాత్ త్రివృత్కృతానాం కార్యేషు అగ్న్యాదిత్యాదిషు క్రియతే. 18.

శ్రీ.భా:- 'తాసాం త్రివృతం త్రివృతమేకైకామకరోత్' అనుశ్రుతియందు వినబడు త్రివృత్కరణము అండసృష్టికి తర్వాత చతుర్ముఖబ్రహ్మముచే సృజింపబడిన అగ్న్యాదిదేవతలగూర్చినదని చెప్పదగదు. ఏలనన, 'అన్నమశితం త్రేధా విధీయతే' అను శ్రుతివాక్యము త్రివృత్కరణము ఉపదేశించినచో, నిచట పురీషమునకంటె సూక్ష్మముగ చెప్పినమాంసమున్ను, మిక్కిలిసూక్ష్మముగ చెప్పబడిన మనస్సున్ను, కారణపదార్థానుగుణమగు స్వభావముగలదిగనే కార్యపదార్థముండవలెనన్న నియమమునుబట్టి మాంసము ఉదకముయొక్కవికారముగను, మనస్సు తేజోవికారముగను ఏర్పడును. అనగా స్థూలముగ చెప్పబడిన పురీషము స్థూలపదార్థమగు పృథివియొక్కయు, సూక్ష్మమైనదిగ చెప్పబడిన మాంసము సూక్ష్మపదార్థమగు ఉదకముయొక్కయు మిక్కిలిసూక్ష్మముగ చెప్పబడిన మనస్సు మిక్కిలి సూక్ష్మపదార్థమగు తేజోవికారముగను కావలసివచ్చును. మరియు 'ఆపః పీతాస్త్రేధా విధీయంతే తాసాం యః స్థవిష్ఠో భాగః తన్మూత్రం భవతి యో మధ్యమస్తల్లోహితమ్ యోఽణిష్ఠస్స ప్రాణః' జీవునిచే త్రాగబడిననీరు స్థూల,మధ్యమ,సూక్ష్మములుగ మూడు విభాగములుగ ఏర్పడును. వానిలోని స్థూలాంశము మూత్రముగ, మధ్య, రక్తమాంసములుగ, సూక్ష్మాంశము ప్రాణముగ మారుననెడి తర్వాతివాక్యమున మూత్రము స్థూల, ప్రాణము సూక్ష్మ, పదార్థములుగ చెప్పబడుటచే ముందటిన్యాయప్రకారము ఎక్కువస్థూలపదార్థమగు మూత్రము ఎక్కువస్థూలపదార్థమగు పృథివీవికారముగను, ఎక్కువ సూక్ష్మపదార్థమగు ప్రాణము ఎక్కువసూక్ష్మపదార్థమగు తేజోవికారముగను, కావలయునని ఏర్పడును. ఇదంతయు నెంతమాత్రము శాస్త్రసమ్మతముగాదు. ఎట్లన, పురీష,మాంస,మనస్సులు పృథివీవికారములు. 'అన్నమశితం త్రేధా విధీయతే' ఇత్యాదిశ్రుతివాక్యము అట్లే తెల్పుచున్నదిగదా. మరియు నిట్లు అప్తేజస్సులవికారములుగూడ శ్రుత్యనుగుణముగ యోజనీయములు. అనగా 'ఆపః పీతాః' అనియు, 'తేజోఽశితమ్' అనియు ఈ శ్రుతులయందు చెప్పినట్లు అప్తేజస్సుల వికారముల నెఱుగునది. ఎట్లన్న 'ఆపః పీతాస్త్రేధా విధీయంతే'అను శ్రుతివాక్యము ఉదకములుమాత్రమే మూడువిధములుగ అనగా మూత్రముగ, రక్తముగ, ప్రాణములుగ పరిణమించుచున్నవని తెల్పుచున్నవి. 'తేజోఽశితం త్రేధా విధీయతే' ఇత్యాది శ్రుతివాక్యము తేజస్సుమూడువిధములుగ అనగా అస్థి,మజ్జా,వాక్కుగ మారుచున్నట్లు తెల్పుచున్నది. కావున పురీష, మాంస, మనస్సులు పృథివీవికారములనియు, మూత్ర, రక్త, ప్రాణములు ఉదక వికారములనియు, అస్థి, మజ్జ, వాక్కులు తేజోవికారములనియు తెలియుము.

ఇట్లగుచో 'అన్నమయం హి సోమ్య మనః, ఆపోమయః ప్రాణః, తేజోమయీ వాక్' మనస్సు పృథివివికారము, ప్రాణము ఉదకవికారము, వాక్కు తేజోవికారమనెడి వాక్యములతో విరోధించదు. కావున 'తాసాం త్రివృతం త్రివృతమేకైకామకరోత్' అని చెప్పబడిన త్రివృత్కరణప్రక్రియ 'అన్నమశితం త్రేధా విధీయతే' అనుశ్రుతియందు తెల్పబడలేదు. ఆ త్రివృత్కరణమే 'అన్నమశితమ్' వాక్యముచేతను తెల్పుచున్నదన్నచో కారణమునకు తగినదిగనే కార్యము ఉండవలెనని మ్మందుచెప్పినట్లు, మిక్కిలి సూక్ష్మపదార్థములుగ తెల్పిన మనఃప్రాణవాక్కులు మూడునుగూడ సూక్ష్మపదార్థమగు తేజోవికారములేయని ఏర్పడును. అగుచో 'అన్నమయం హి సోమ్య మనః' మనస్సు పృథివీవికారమనియు, ప్రాణము ఆపోవికారమనియు చెప్పుశ్రుతివాక్యముతో విరోధించును. అయినచో త్రివృత్కృతములైన పృథివ్యప్తేజములు పురుషుని కుక్షిలోనికి పోగా, వానిలో నొక్కొక్కటి మూడు మూడు విధములుగ మారుచున్నదని 'అన్నమశితం త్రేధా విధీయతే'ఇత్యాది శ్రుతివాక్యము తెల్పుచున్నది. మరియు అండసృష్టికి పూర్వమే తేజోబన్నములు త్రివృత్కృతములై యుండవలెను. ఏలనన, త్రివృత్కృతములు గాకపోయినచో అవి ఏకార్యమొనర్చుటకును తగవు. అవి మిశ్రితములైనపుడుగదా కార్యమగును. ఇట్లీభూతములు ఒకటితో నొకటి మిశ్రితమగుటయే త్రివృత్కరణమనబడును. 'నానావీర్యాః పృథగ్భూతాః తతస్తే సంహతిం వినా। నాశక్నువన్ ప్రజాః స్రష్టుమసమాగమ్య కృత్స్నశః॥' (వి.పు.1-2-52) నానావిధశక్తులతోగూడిన పృథివ్యాది భూతములు వేరువేరుగనుండినవై పరస్పరము సంపూర్ణముగ మిశ్రితములైయుండకపోవుటచే జగత్సృష్టికి తగినవి కాకపోయెను.'సమేత్యాన్యోన్యసంయోగం పరస్పరసమాశ్రయాః। మహదాద్యా విశేషాంతా హ్యండముత్పాదయంతి తే॥' (వి.పు.1-2-53) మహదాదివిశేషాంతములగు తత్త్వములు పరస్పరము సంయుక్తములై ఒకదానియందొకటి గలవై బ్రహ్మాండమును కలుగజేయుచున్నవి. కనుకనే, 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరోత్తాసాం త్రివృతం త్రివృతమేకైకామకరోత్' జీవశరీరుడగు పరమాత్మ తేజోఽబన్నములలో ప్రవేశించి నానారూపములను ప్రకటింపజేసెను. ఆ పరదేవత ఆ మూడింటిలో ఒక్కొక్కటి మూడేసి భూతములతోకూడునట్లు త్రివృత్కరణము చేసెనను శ్రుతియందు నామరూపవ్యాకరణమునకు తరువాత త్రివృత్కరణము చెప్పబడినను, ఈ పాఠక్రమము అర్థక్రమముచే (వస్తుస్థితిచే) బాధింపబడునది గాన అర్థక్రమప్రకారము త్రివృత్కరణమును నామరూప వ్యాకరణమునకు పూర్వము జరిగినదిగ యెఱుగునది.

అండాంతర్వర్తులగు అగ్న్యాదులనుగూర్చి త్రివృత్కరణమును శ్రుతియందు తెల్పుటకు కారణమేమనగా, ఉద్దాలకుడు తనపుత్రుడును శ్రోతయునగు శ్వేతకేతునికి త్రివృత్కరణము తెల్పబూని, తాము బ్రహ్మాండములోని వారేగాన బ్రహ్మాండమునకు లోపలగల త్రివృత్కరణము తెల్పుటయే ప్రయోజనముగాన బ్రహ్మాండమునందలి త్రివృత్కరణమును శ్రుతియందు చూపెను.

స్యాదేతత్; 'అన్నమశితమ్', 'ఆపః పీతాః','తేజోఽశితమ్' ఇతి త్రివృత్కృతానామన్నాదీనామేకైకస్య- తేజోఽబన్నాత్మకత్వేన త్రిరూపస్య కథమన్నమాపస్తేజ ఇత్యేకైకరూపేణ వ్యపదేశ ఉపపద్యత ఇతి, తత్రాహ --

అవ:- ఐనచో, 'అన్నమశితమ్' అనియు, 'ఆపః పీతాః' అనియు, 'తేజోఽశితమ్' అనియు ఈ శ్రుతులయందు చెప్పినట్లు త్రివృత్కృతములగు పృథివ్యాదులలో ఒక్కొక్కటి తేజోఽబన్నాత్మకమై మూడురూపములుగలదిగనుండ పృథివియనియు, ఉదకములనియు, తేజస్సనియు నిట్లొక్క రూపమునుబట్టి మాత్రమే ఒక్కొక్కదానిని పిలుచుటకు హేతువేమనిన-

287. వైశేష్యాత్తు తద్వాదస్తద్వాదః 2-4-19

టీ:- తు = పూర్వోక్తదోషములేదు, తద్వాదః = అగ్న్యాదివ్యపదేశము, వైశేష్యాత్ = స్వభాగవిశేషత్వము వలన (ఉపపన్నః = ఉపపన్నమగుచున్నది)

తా:- పృథివ్యాదులు త్రివృత్కృతములేయైనను వానిలో ఒక్కొక్కదానియందు ఒక్కొక్కదాని భాగము అధికముగనుండుటచే అది దానిపేరుతో పిలువబడుచున్నది.

వైశేష్యం - విశేషభావః. త్రివృత్కరణేన త్రిరూపేకస్యైకైకస్మిన్నన్నాద్యాధిక్యాత్తత్ర తత్రాన్నాదివాదః. ద్విరుక్తిః అధ్యాయ సమాప్తిం ద్యోతయతి. 19. (ఇతి సంజ్ఞామూర్తిక్లప్త్యధికరణమ్, 8.)

ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే ద్వితీయస్యాధ్యాయస్య చతుర్థః పాదః.

అధ్యాయశ్చ సమాప్తః॥

శ్రీ.భా:- సూత్రమునందలి 'వైశేష్యాత్' అనుపదము ఆధిక్యమును తెలియజేయునది. త్రివృత్కరణమువలన పృథివ్యాదులలో ఒక్కొక్కటి మూడేసిరూపములు కలదైనను వాటిలో ఒక్కొక్కదానియందు పృథివ్యాదులలో ఒక్కొక్కదానిభాగము అధికముగనుండుటచే నది దానిపేరున పిలువబడుచున్నది. సూత్రమున తద్వాదశబ్దము యొక్క పునరుక్తి అధ్యాయసమాప్తిని సూచించుచున్నది. (సంజ్ఞామూర్తిక్లప్త్యధికరణము ముగిసెను-8.)

ద్వితీయాధ్యాయమున చతుర్థపాదము ముగిసెను.

ద్వితీయాధ్యాయము సమాప్తము.

తృతీయాధ్యాయే - ప్రథమపాదః

69 . తదంతరప్రతిపత్త్యధికరణమ్ 3-1-1

288. తదంతరప్రతిపత్తౌ రంహతి సంపరిష్వక్తః ప్రశ్ననిరూపణాభ్యామ్ 3-1-1.

టీ:- ప్రశ్ననిరూపణాభ్యామ్ = (పంచాగ్నివిద్యాంతర్గత) ప్రశ్నోత్తరములనుబట్టి, తదంతరప్రతిపత్తౌ = దేహాంతరప్రాప్తిసమయమున, సంపరిష్వక్తః = (జీవుడు భూతసూక్ష్మములతో కూడినవాడై) రంహతి = వెళ్ళుచున్నాడు.

తా:- జీవుడు దేహాంతరప్రాప్తికాలమున, భూతసూక్ష్మములతో కూడుకొని వెళ్ళుచున్నాడని పంచాగ్నివిద్యయందలి ప్రశ్నప్రతివచనములవలన తెలియుచున్నది.

అతిక్రాన్తాధ్యాయద్వయేన నిఖిలజగదేకకారణం నిరస్తనిఖిలదోషగన్ధమపరిమితోదారగుణసాగరం సకలేతరవిలక్షణం పరం బ్రహ్మ ముముక్షుభిరుపాస్యతయా వేదాన్తాః ప్రతిపాదయన్తీత్యయమర్థః స్మృతిన్యాయవిరోధపరిహారపరపక్షప్రతిక్షేపవేదాన్తవాక్య పరస్పరవిరోధపరిహారరూపకార్యస్వరూపసంశోధనైస్తదుర్ధర్షణత్వహేతుభిస్సహస్థాపితః. అతోఽధ్యాయద్వయేన బ్రహ్మణః స్వరూపం ప్రతిపాదితమ్. ఉత్తరేణేదానీం తత్ప్రాప్త్యుపాయైస్సహ ప్రాప్తిప్రకారశ్చిన్తయితుమిష్యతే. తత్ర తృతీయాధ్యాయే ఉపాయభూతో పాసనవిషయా చిన్తా వర్తతే. ఉపాసనారమ్భార్థత్వోపాయశ్చ ప్రాప్యవస్తువ్యతిరిక్తవైతృష్ణ్యం ప్రాప్యతృష్ణా చేతి తత్సిద్ధ్యర్థం జీవస్య లోకాన్తరేషు సఞ్చరతో జాగ్రతస్స్వపతస్సుషుప్తస్య మూర్ఛతశ్చ దోషాః, పరస్య చ బ్రహ్మణస్తద్రహితతా కల్యాణగుణాకరత్వం చ ప్రథమద్వితీయయోః పాదయోః ప్రతిపాద్యన్తే. తత్ర దేహాద్దేహాన్తరం గచ్ఛన్నయం జీవో దేహాన్తరారమ్భహేతుభిః భూతసూక్ష్మైస్సంపరిష్వక్త ఏవ గచ్ఛతి ఉత నేతి చిన్తాయామ్, యత్ర యత్ర జీవో యాతి, తత్ర తత్ర భూతసూక్ష్మాణాం సులభత్వాదసంపరిష్వక్తో యాతీతి ప్రాప్తమ్. పశ్చాదపి పూర్వపక్షబీజాన్యుపన్యస్య నిరసిష్యతి.

- ప్రథమద్వితీయాధ్యాయములకును తృతీయచతుర్థాధ్యాయములకును గల పరస్పరసంబంధము -

శ్రీ.భా:-సకలజగత్తునకును తానే కారణమైనవాడును దోషములేవియును లేశమాత్రమును లేనివాడును, అపరిమితోదారగుణసాగరుడును, తనకంటే వేరగు అన్ని పదార్థములకంటెను విలక్షణుడగు పరబ్రహ్మమే

ముముక్షువులచే ఉపాసింపబడువాడనెడి అంశమును వేదాంతశాస్త్రము ప్రతిపాదించుచున్నదని ప్రథమద్వితీయాధ్యాయములందు స్థాపింపబడెను. అచటనే ఈవిషయమునుగూర్చిన స్మృతివిరోధ,న్యాయవిరోధములయొక్క పరిహారములు తత్తత్స్వరూపపరిశోధకహేతుప్రదర్శనపూర్వకముగ చూపబడెను. కావున జరిగిన రెండధ్యాయములందును బ్రహ్మస్వరూపము ప్రతిపాదింపబడెను. ఆపై రెండు అధ్యాయములందును అట్టి బ్రహ్మమును పొందుటకుపాయమును బ్రహ్మమును పొందు విధమును తెల్పబడును. ప్రస్తుత మీ అధ్యాయమున బ్రహ్మప్రాప్త్యుపాయభూతమగు ఉపాసనమును గూర్చి విచారించబడును.

ప్రాప్యవస్తువగు పరమాత్మకంటె నితరమగు పదార్థములందు వైరాగ్యమును, ప్రాప్యభూతుడగు పరమాత్మయందా సక్తియును, ఉపాసనారంభమునకు ముఖ్యసాధనములు. లోకాంతరముల సంచరించుచు జాగ్రత్స్వప్నసుషుప్తిమూర్ఛాద్యవస్థలను బొందుచున్న ఈ జీవుడు అనేకదోషముల గల్గియుండుటయు, పరబ్రహ్మమట్టి దోషములేవియులేనివాడై, యనేకకల్యాణగుణయుక్తుడై యుండుటయును, ఈపైన గన్పఱచిన వైరాగ్యాదులు గల్గించుటకై, ఈ యధ్యాయప్రథమద్వితీయపాదములందు తెల్పబడును.

సంశయము-ఒక దేహమునుండి మరియొక దేహమును బొందునప్పుడు జీవుడు, దేహోత్పత్తికారణములగు పృథివ్యాదిభూతసూక్ష్మములతో గూడి పోవుచున్నాడా? లేక తానొక్కడే పోవుచున్నాడా?

పూర్వపక్షము-జీవుడు పోవు తావులనెల్ల పృథివ్యాదిభూతసూక్ష్మములు సులభముగ దొరుకునవిగాన, నతడు దేహాంతరమును బొందునపుడు వానితోగూడియే పోవలెననెడి నియమము లేదు. కనుక నతడు భూతసూక్ష్మములతో గూడుకొనకనే పోవుచున్నాడనిన,

తత్ర సిద్ధాన్తమాహ- తదన్తరప్రతిపత్తౌ రంహతి సంపరిష్వక్త ఇతి. 'సంజ్ఞామూర్తిక్లప్తి'రితి మూర్తిశబ్దేన దేహః ప్రస్తుతః. స తచ్ఛబ్దేన పరామృశ్యతే. తదన్తరప్రతిపత్తౌ- దేహాన్తరగమనే భూతసూక్ష్మైః సంపరిష్వక్తో జీవో రంహతి- గచ్ఛతీత్యర్థః. కుతః? ప్రశ్ననిరూపణాభ్యామ్- ప్రశ్నప్రతివచనాభ్యామ్. పంచాగ్నివిద్యాయామేవం ప్రశ్నప్రతివచనే అమ్నాయేతే- శ్వేతకేతుం కిలారుణేయం పాఞ్చాలః ప్రవాహణః కర్మిణాం గన్తవ్యదేశమ్, పునరావృత్తిప్రకారమ్ దేవయానపితృయాణపథవ్యావర్తనే, అముష్య లోకస్యాప్రాప్తారం చ వేత్థేతి పృష్ట్వా ఇదమపి పప్రచ్ఛ 'వేత్థ యథా పఞ్చమ్యామాహుతావాపః పురుష వచసో భవన్తీ'తి. తత ఇమం పశ్చిమం ప్రశ్నం ప్రతిబ్రువంశ్చ ద్యులోకమగ్నిత్వేన రూపయిత్వా 'తస్మిన్నేతస్మిన్నగ్నౌ దేవాః శ్రద్ధాం జుహ్వతి తస్యా ఆహుతేస్సోమో రాజా సంభవతీ'త్యాదినా దేవాఖ్యా జీవస్య ప్రాణాః అగ్నిత్వేన రూపితే ద్యులోకే శ్రద్ధాఖ్యం వస్తు ప్రక్షిపన్తి. సా చ శ్రద్ధా సోమరాజాఖ్యామృతమయదేహరూపేణ పరిణమతే. తం చామృతమయం దేహం త ఏవ ప్రాణాః పర్జన్యేఽగ్నిత్వేన రూపితే ప్రక్షిపన్తి. స చ దేహస్తత్ర ప్రక్షిప్తో వర్షం భవతి. తచ్చ వర్షం త ఏవ ప్రాణాః పృథివ్యామగ్నిత్వరూపితాయాం ప్రక్షిపన్తి. తచ్చ తత్ర ప్రక్షిప్తమన్నం భవతి. తచ్చాన్నం త ఏవ పురుషేఽగ్నిత్వరూపితే ప్రక్షిపన్తి. తత్ర తచ్చ రేతో భవతి. తచ్చ త ఏవ యోషాయామగ్నిత్వరూపితాయాం ప్రక్షిపన్తి.

సిద్ధాన్తము- అట్లు చెప్పరాదు. జీవుడు భూతసూక్ష్మములతోగూడియే దేహాంతరమును బొందుచున్నాడని 'తదన్తరప్రతిపత్తౌ రంహతి సంపరిష్వక్తః' సూత్రముచే తెల్పుచున్నారు. ఈ సూత్రమున 'తత్అన్తరప్రతిపత్తౌ' అనుచోట 'తత్'అను సర్వనామము 'సంజ్ఞామూర్తిక్లప్తిః' అను సూత్రమున 'మూర్తి' శబ్దముచే చెప్పబడిన శరీరమును తెల్పుచున్నది. కావున తదన్తరప్రతిపత్తౌ = దేహాన్తరప్రాప్తిసమయమున, సంపరిష్వక్తః = భూతసూక్ష్మములతో గూడినవాడై, రంహతి = వెళ్ళుచున్నాడని యర్థము. అదెట్లు తెలియుననిన, పాంచాలదేశపు రాజగు ప్రవహణుడు పంచాగ్నివిద్యనుగూర్చి [ఛాందోగ్యోపనిషత్తున, ఐదు అగ్నులగూర్చిన ఉపాసనము చెప్పబడెను. దీని ననుష్ఠించువారు అర్చిరాదిమార్గమున పరమపదమును బొందుదురనియు, దీని ననుష్ఠింపక కేవలము కర్మానుష్ఠానపరులగు వారు పితృయానమార్గమున లోకాంతరములకేగి వారికర్మానుగుణముగ ననుభవించి

కర్మశేషముతో నీలోకమున జన్మింతురనియు చెప్పబడెను. ఇందు ద్యులోక-పర్జన్య-పృథివీ-పురుష-యోషిత్తులు అగ్నులుగా చెప్పబడెను.

అగ్ని	సమిత్తు	ధూమము	అర్చిస్సు	అంగారః	విస్ఫులింగః	హోమద్రవ్యము	పరిణామము
1 ద్యులోకము	సూర్యుడు	రశ్మలు	అహస్సు	చంద్రుడు	నక్షత్రములు	శ్రద్ధయనుజలము	సోమరాజు
2 పర్జన్యుడు	వాయువు	అభ్రము	విద్యుత్తు	అశని	ఉరుము	సోమరాజు	వర్షము
3 పృథివి	సంవత్సరము	ఆకాశము	రాత్రి	దిక్కులు	విదిక్కులు	వర్షము	వ్రీహిధాన్యము
4పురుషుడు	వాక్కు	ప్రాణము	జిహ్వా	చక్షుస్సు	శ్రోత్రము	తండులాద్యన్నము	రేతస్సు
5 స్త్రీ	ఉపస్థ	ఉపమన్త్రణము	యోని	అన్తఃకరణము	సుఖము	రేతస్సు	శరీరము]

శ్వేతకేతుడను బ్రాహ్మణకుమారుడడిగిన ప్రశ్నలు, వానికి ప్రవహణుడిచ్చిన జవాబులు చూచిన తెలియును. ఎట్లన

1. కర్మిష్ఠులగువారు ఈదేహమును వీడిన తరువాత నెచటికి పోవుచున్నారు?
2. వారు మరల ఈలోకమునకు ఎట్లు వచ్చుచున్నారు?
3. దేవయాన-పితృయాన మార్గములకు భేదమెద్ది?
4. తిరిగి యీలోకమునకు రానివారెవరు?

అని ప్రవహణుడు ఈ నాలుగు ప్రశ్నలను అడిగి తరువాత 'వేత్థ యథా పంచమ్యామాహుతావాపః పురుషవచసో భవన్తి' (ఛా.5-3-3) ఓ శ్వేతకేతూ! ఉదకములు ఐదవ పర్యాయము ఆహుతిగ హోమము చేయబడినవై పురుషరూపమును పొందుటను నీవెరుగవా? అని ఐదవప్రశ్నమును అడిగెను. శ్వేతకేతుడు ఆప్రశ్నలకు సమాధానము చెప్పలేకపోవుటచే ప్రవహణుడు స్వయముగ చెప్పమొదలిడి మొదట నీ చివరిప్రశ్నకు సమాధానము నిట్లు చెప్పెను.

ఓ శ్వేతకేతూ! దేవతలనబడు జీవునియొక్క ప్రాణములు అగ్నిగా భావింపబడిన ద్యులోకమున శ్రద్ధయను పదార్థమును హోమము చేయుచున్నవి. అట్లు హోమము చేయబడిన శ్రద్ధ సోమరాజనుపేరుతో ప్రసిద్ధినొంది అమృతమయమగు శరీరముగ మారుచున్నది. అట్టి అమృతమయమగు శరీరము అగ్నిగా భావింపబడిన పర్జన్యునియందు ఆప్రాణములచే హోమము చేయబడి వర్షరూపముగ మారుచున్నది. ఈ వర్షము అగ్నిగ భావింపబడిన పృథివియందు హోమము చేయబడినదై అన్నరూపముగ మారుచున్నది. ప్రాణములు ఈ అన్నమును అగ్నిగ భావించిన పురుషునియందు హోమము చేయుచున్నవి. పురుషాగ్నియందట్లు హుతమైన అన్నము రేతోరూపముగ మారుచున్నది. ప్రాణములు ఈ రేతస్సును అగ్నిగా భావించిన స్త్రీయందు హోమము చేయుచున్నవి. ఇట్లు హోమము చేయబడిన రేతస్సు గర్భరూపమగును. 'ఇతి తు పంచమ్యామాహుతావాపః పురుషవచసో భవంతి' ఇట్లు ఉదకములు ఐదవపర్యాయము హోమము చేయబడి పురుషశబ్దముచే తెలుపదగినవగుచున్నవని చెప్పబడెనని ప్రవహణుడు ఉత్తరమిచ్చెను.

తచ్చ తత్ర ప్రక్షిప్తం గర్భో భవతీత్యుక్త్వా ఆహ 'ఇతి తు పఞ్చమ్యామాహుతావాపః పురుషవచసో భవన్తి'తి. ఏవం పఞ్చమ్యామాహుతౌ హుతాయామాపః పురుషశబ్దాభిలప్యా భవన్తీత్యర్థః. ఏవముక్తే పూర్వాస్వప్యాహుతిష్వనువర్తమానానామేవాపాం సూక్ష్మరూపాణామిదానీం పురుషాకారత్వం భవతీత్యుక్తం భవతి. అత ఏవం ప్రశ్నప్రతివచనాభ్యాం దేహహేతుభూతైర్భూతసూక్ష్మైస్సహ తత్ర తత్ర యాతీతి గమ్యతే. 1.

ఇట్లు చెప్పుటచే పూర్వాహుతులయందును అనువర్తమానములును సూక్ష్మరూపములగు ఉదకములు పంచమాహుతియందు పురుషరూపమును బొందుచున్నవని చెప్పబడెను. కనుక జీవుడు దేహోత్పత్తిహేతువులగు భూతసూక్ష్మములతోగూడియే దేహాంతరమును బొందుచున్నాడని పై ప్రశ్నప్రతివచనములచే తెలియుచున్నది.

నను 'ఆపః పురుషవచసః'ఇత్యుక్తే అపాం పురుషాకారపరిణామప్రతీతేర్గచ్ఛతా జీవేన తాసామేవ పరిష్వఙ్గః ప్రతీయతే. అతః కథం సర్వేషాం భూతసూక్ష్మాణాం పరిష్వఙ్గ ఇతి? తత్రాహ-

అవ:- పైనచెప్పిన ప్రశ్నోత్తరములవలన ఉదకములు పురుషాకారమును పొందునని తెలియుటచే ఉదకములతోకూడినవాడై జీవుడు దేహాంతరమును బొందుచున్నాడని చెప్పవచ్చునేగాని పృథివ్యాదిభూతసూక్ష్మములన్నిటితోగూడి పోవుచున్నాడననేల? అని శంకింపగా, అట్టి శంకను పరిహరించుటకై-

289. త్ర్యాత్మకత్వాత్తు భూయస్త్వాత్. 3-1-2.

టీ:-త్ర్యాత్మకత్వాత్ = పృథివ్యప్తేజోరూపమగుటవలనను, భూయస్త్వాత్ = అందు జలాంశము అధికమగుట వలనను, తు = పూర్వపక్షమయుక్తము.

తా:- దేహోత్పత్తికి కారణభూతములగు ఉదకములు పృథివ్యప్తేజోరూపములని త్రివృత్కరణమువలన తెలియుచున్నది. ఐతే అందు జలాంశము అధికమగుటనుబట్టి జీవుడు ఉదకములతో మాత్రము కూడుకొనిపోవుచున్నాడని పంచాగ్నివిద్యయందు చెప్పబడెను.

తుశబ్దశ్చోద్యం వ్యావర్తయతి. దేహారమ్భకాణామపాం కేవలానాం న దేహారమ్భసమ్భవః, దేహాద్యారమ్భాయ హి 'తాసాం త్రివృతం త్రివృతమేకైకా'మితి త్రివృత్కరణమ్. కేవలానామపాం శ్రవణం తు తాసాం భూయస్త్వాత్. దేహే చ లోహితాది భూయస్త్వేనారమ్భకేష్వపాం భూయస్త్వం గమ్యతే. 2.

శ్రీ.భా:- కేవలము ఉదకములు దేహోత్పత్తికి హేతుభూతములు కావు. కనుకనే ఛందోగులు 'తాసాం త్రివృతం త్రివృతమేకైకాం కరవాణి' అనుచోట దేహోత్పత్తికై పృథివ్యప్తేజస్సులకు మూడిటికినీ త్రివృత్కరణము చెప్పబడెను. శరీరోత్పత్తికి హేతువులగు పృథివ్యాదిభూతములు మూడిటిలో శరీరమున నుదకభాగము అధికముగా ఉండుటచే ఉదకములు మాత్రమే పంచాగ్నివిద్యయందు చెప్పబడెను. శరీరమున రక్తాదులధికములుగా నుండుటచే తత్కారణమగు ఉదకముయొక్క భాగమధికమని తెలియుచున్నది.

290. ప్రాణగతేశ్చ 3-1-3.

టీ:- ప్రాణగతేః-చ = ఇంద్రియోత్క్రమణమును బట్టియు (జీవుడు భూతసూక్ష్మములతో కూడియే పోవుచున్నట్లు సిద్ధమగుచున్నది.)

తా:- 'తముత్క్రామంతం ప్రాణోऽనూత్క్రామతి'ఇత్యాది శ్రుతివాక్యము దేహాంతరప్రాప్తికాలమున ఇంద్రియములు జీవునితోకూడి పోవుచున్నవని చెప్పుటచే జీవుడు భూతసూక్ష్మములతో కూడుకొని పోవుచున్నాడని సిద్ధము.

ఇతశ్చ భూతసూక్ష్మపరిష్వక్తస్య గమనమితి గమ్యతే. ఉత్క్రామతి జీవే ప్రాణానాం తదనుగతిః శ్రూయతే 'తముత్క్రామన్తం ప్రాణోऽనూత్క్రామతి, ప్రాణమనూత్క్రామన్తం సర్వే ప్రాణా అనూత్క్రామన్తీ'తి. స్మర్యతే చ 'మనఃషష్ఠానీన్ద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి. శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః।। గృహీత్వైతాని సంయాతి వాయుర్గన్ధానివాశయాది'తి. న చ నిరాశ్రయాణాం గతిరుపపద్యత ఇతి తదాశ్రయభూతానాం భూతసూక్ష్మాణామపి గతిరభ్యుపగన్తవ్యా. 3.

శ్రీ.భా:- ఇంద్రియములు శరీరమునుండి బయల్వెడలుటను బట్టి జీవుడు భూతసూక్ష్మములతో కూడియే దేహాంతరమును పొందుచున్నాడని తెలియుచున్నది. వాజసనేయులు 'తముత్క్రామంతం ప్రాణోऽనూత్క్రామతి ప్రాణమనూత్క్రామంతం సర్వే ప్రాణా అనూత్క్రామంతి'(బృ.6-4-2) అనుచోట జీవుడు ఈ శరీరమునుండి

బయల్వెడలునపుడు ప్రాణము వానిని వెంబడించి పోవుచున్నదనియు, అట్లు జీవుని వెంబడించిపోవు ప్రాణమును నింద్రియములు వెంబడించి పోవుచున్నవనియును, చెప్పుచున్నారు. 'మనష్షష్ఠానీంద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి। శరీరం యదవాప్నోతి యచ్చాప్యుత్క్రామతీశ్వరః ।। గృహీత్వైతాని సంయాతి వాయుర్గంధానివాశయాత్' (భగీ.15-7) ఓ అర్జునా! మనస్సుతోగూడ నాఱు ఇంద్రియములు శరీరమునగలవు. ఈ జీవుడు మరొక శరీరమును ధరించుటకై యీశరీరమునుండి బయల్వెడలునపుడు వాయువు వస్తువులనుండి వాసనలనెట్లు గొనిపోవునో అట్లే యింద్రియములనుగూడ తనతో తీసికొనిపోవును.

ఈపై ప్రమాణములచే ప్రాణము ఇంద్రియములు శరీరమునుండి బయల్వెడలుచున్నట్లు తెలియుచున్నది. నిరాశ్రయములుగనవి యుండవుగాన వానికాశ్రయములగు భూతసూక్ష్మములుగూడ వెడలుచున్నవని తెలియుచున్నది.

291. అగ్న్యాదిగతిశ్రుతేరితి చేన్న, భాక్తత్వాత్. 3-1-4.

టీ:- అగ్న్యాదిగతిశ్రుతేః = వాగాదీంద్రియములు అగ్న్యాదులను బొందు చున్నట్లు శ్రుతి చెప్పుచుండుటచే, ఇతి చేత్ = ప్రాణగతిమూలకమగు భూతసూక్ష్మగమనము సంభవింపదన్నచో, భాక్తత్వాత్ = అగ్న్యాదిగతి గౌణమగుటచే, న = వాగాదీంద్రియములకు అగ్న్యాదులనుగూర్చిన గమనము ముఖ్యముకాదు.

తా:-వాగాదీంద్రియములు అగ్న్యాదులను బొందుచున్నట్లు శ్రుతి తెల్పుటచే, నవిజీవునితోగూడ పోవుట అసంభవమనుట యుక్తముగాదు. ఏలనన, అగ్న్యాదులనుగూర్చిన వాగాదీంద్రియగమనము గౌణము.

'యత్రాస్య పురుషస్య మృతస్యాగ్నిం వాగప్యేతి, వాతం ప్రాణశ్చక్షురాదిత్య'మిత్యాదినా ప్రాణానాం జీవమరణకాలే అగ్న్యాదిష్వప్యయశ్రవణాన్న తేషాం జీవేన సహగమనమితి గతిశ్రుతిరన్యథా నేయేతి చేత్, న; భాక్తత్వాత్ అగ్న్యాదిష్వప్యయశ్రవణస్య. కథం భాక్తత్వమ్? 'ఓషధీర్లోమాని వనస్పతీన్ కేశా' ఇత్యనపియద్భిర్లోమాదిభిస్సహ శ్రవణాత్. అతశ్చక్షురాద్యప్యయశ్రుతిరధిష్ఠాతృదేవతాప్రక్రమణపరా. 4.

ఆక్షేపము- వాజసనేయులు 'యత్రాస్య పురుషస్య మృతస్యాగ్నిం వాగప్యేతి వాతం ప్రాణశ్చక్షురాదిత్యం' (బృ.5-2-13) మరణసమయమున నీ పురుషుని వాక్కు అగ్నియందు, ప్రాణము వాయువునందు, చక్షుస్సు సూర్యునియందు, లీనమగుచున్నవని తెల్పుచున్నారు. కావున మరణసమయమున చక్షురాదీంద్రియములు జీవునితో బోవుచున్నవనుట యుక్తముగాదు. కావున అట్లు చెప్పెడి శ్రుతికి మరొక విధముగ నర్థము జేయవలెననిన-

సమాధానము- మరణకాలమున పురుషుని వాగాదీంద్రియములు అగ్న్యాదులయందు లయమగుచున్నవనుట గౌణార్థముగాని ముఖ్యార్థముగాదు. ఎట్లన, ఈవాక్యముననే 'ఓషధీర్లోమాని వనస్పతీన్కేశాః' పురుషుని లోమములు ఓషధులందును తలవెంట్రుకలు వృక్షములందును అనుచోట వాస్తవముగ లోమములు తలవెంట్రుకలు మొదలగునవి ఓషధ్యాదులయందు లీనములుగాకపోయినను లీనములగుచున్నట్లు చెప్పబడుట గౌణార్థమైనట్లు వాగాదులు అగ్న్యాదులయందు లీనమగుచున్నవనుటయు గౌణార్థమేయని తెలియుచున్నది. అగ్న్యాదులు వాగాదీంద్రియము లకు అధిష్ఠాతృదేవతలనిచెప్పుటయే 'అగ్నిర్వాగప్యేతి' అనుశ్రుతియొక్క అభిప్రాయము.

292. ప్రథమే శ్రవణాదితి చేన్న, తా ఏవ హ్యుపపత్తేః. 3-1-5.

టీ:- ప్రథమే = మొదటిదగు ద్యులోకాగ్నియందు, అశ్రవణాత్ = ఉదకములు హోమద్రవ్యముగ వినబడకుండుటవలన, ఇతిచేత్ = పంచమాహుతియందు ఉదకములకు పురుషాకారము రాదన్నచో, న = ఇది దోషముగాదు. ఉపపత్తేః = ప్రతివచనమునకు ప్రశ్నానుగుణ్యరూపమగు నుపపత్తియుండుటవలన, తా-ఏవ-హి = ఆ యుదకములేగదా 'శ్రద్ధా'శబ్దముచే నిర్దేశింపబడుచున్నవి.

తా:- 'తస్మిన్నేతస్మిన్నగ్నౌ దేవాః శ్రద్ధాం జుహ్వతి'అను ప్రవహణుని వాక్యమున శ్రద్ధయనబడునది హోమద్రవ్యముగ చెప్పబడెనుగాని ఉదకములు చెప్పబడలేదు. అందుచే పంచమాహుతియందు ఉదకములు పురుషాకారమును బొందునవికావన్నచో, నది దోషముగాదు. ఏలనన, శ్రుతియందలి ప్రతివచనమునకును ప్రశ్నానుగుణ్యరూపమగు నుపపత్తిఉండుటవలన ఉదకములే శ్రద్ధా శబ్దముచే నిర్దేశింపబడినట్లు నిశ్చయము.

యదుక్తమద్భిస్సూక్ష్మాభిర్భూతాన్తరసంసృష్టాభిః పరిష్వక్తో జీవో గచ్ఛతీతి ప్రశ్నప్రతివచనాభ్యామవగమ్యత ఇతి, తన్నోపపద్యతే; ద్యులోకాగ్నివిషయే ప్రథమే హోమే అపాం హోమ్యత్వాశ్రవణాత్. 'తస్మిన్నేతస్మిన్నగ్నౌ దేవాః శ్రద్ధాం జుహ్వతీ'తి శ్రద్ధైవ హోమ్యత్వేన శ్రుతా. శ్రద్ధా నామ జీవస్య మనోవృత్తివిశేషత్వేన ప్రసిద్ధా. అతో నాపస్తత్ర హోమ్యా ఇతి చేత్, న; యతః తా:- అప ఏవ శ్రద్ధాశబ్దేన తత్రాభిధీయన్తే. కుతః? ప్రశ్నప్రతివచనోపపత్తేః. 'వేత్థ యథా పఞ్చమ్యామాహుతావాపః పురుషవచసో భవన్తీ'తి ప్రశ్నస్య ప్రతివచనోపక్రమే హి శ్రద్ధాద్యులోకాగ్నౌ హోమ్యత్వేన శ్రుతా. తత్ర యది శ్రద్ధాశబ్దేనాపో నోచ్యేరన్, తతోఽన్యథాప్రశ్నోఽన్యథాప్రతివచనమిత్యసఙ్గతం స్యాత్. 'ఇతి తు పంచమ్యామాహుతావాపః పురుషవచస'ఇతి ప్రతివచననిగమనం చ శ్రద్ధాయా అప్త్వమేవ సూచయతి. 'వేత్థ యథేతి హి ప్రశ్నగతః ప్రకారః', 'ఇతి తు పఞ్చమ్యామితీ'తి శబ్దేన పరిహారే నిగమ్యతే. శ్రద్ధాసోమరాజవర్షాన్నరేతోగర్భరూపేణాపాం పరిణామముక్త్వా 'హ్యేవమాపః పురుషవచస ఇతి నిగమ్యతే. శ్రద్ధాశబ్దస్య చాప్సు వైదికప్రయోగో దృశ్యతే. 'అపః ప్రణయతి శ్రద్ధా వా ఆప' ఇతి. 'శ్రద్ధాం జుహ్వతి తస్యా ఆహుతేస్సోమో రాజా సంభవతీ'తి సోమాకారేణ పరిణామశ్చాపామేవోపపద్యతే. అతో భూతాన్తరసంసృష్టాభిరద్భిస్సంపరిష్వక్తో జీవో రంహతీత్యుపపన్నమ్. 5.

ఆక్షేపము- తేజస్సు మొదలగు భూతాంతరములతోగూడిన సూక్ష్మములగు ఉదకములతోగూడిన జీవుడు దేహాంతరమును బొందునట్లు పంచాగ్నివిద్యయందు ప్రవహణుని ప్రశ్నప్రతివచనములచే తెలియుచున్నదని చెప్పబడెను. అది యుక్తముగాదు. ఏలనన, పంచాగ్నివిద్యయందు చెప్పిన ఐదు ఆహుతులలో మొదటిఆహుతియందు ఉదకములు హోమముచేయబడినట్లు చెప్పలేదు. 'తస్మిన్నేతస్మిన్దేవాః శ్రద్ధాం జుహ్వతి' అను పంచాగ్నివిద్యావాక్యము దేవతలయందు శ్రద్ధయనబడెడి మనోవృత్తివిశేషమును హోమముచేయుచున్నట్లు చెప్పుచున్నదనిన,

సమాధానము- ఇచ్చట శ్రద్ధాశబ్దము లోకప్రసిద్ధమగు మనోవృత్తివిశేషమును తెల్పునదికాదు. ఉదకములే యిచ్చట శ్రద్ధయనబడుచున్నవి. ఎట్లన,'వేత్థ యథాపంచమ్యామాహుతావాపః పురుషవచసో భవంతి' అను శ్రుతివాక్యము, పంచమాహుతియందు ఉదకములు పురుషాకారమును బొందు పద్ధతిని నీవెరుగుదువా? అని ప్రవహణుడు శ్వేతకేతుని ప్రశ్నించినట్లు చెప్పుచున్నది. ఈప్రశ్నము యొక్క ప్రతివచనమున పేర్కొనబడిన శ్రద్ధయనబడునది ఉదకమే కావలెను. అట్లు కాకున్న ఉదకవిషయమగు ప్రశ్నమునకు శ్రద్ధావిషయమగు ప్రత్యుత్తరము అసంబద్ధమగును. కనుక ప్రవహణుని ప్రశ్నము ఉదకవిషయమైనందున తదుత్తరముసహితము ఉదకవిషయముగానే యుండవలెను. అందుచే నిచట శ్రద్ధాశబ్దము ఉదకవాచకము.

మఱియు ప్రవహణుడు పంచాగ్నివిద్యను వర్ణించి దానిని ముగించునపుడు 'ఇతి తు పంచమ్యామాహుతావాపః పురుషవచసో భవంతి' అను వాక్యమున ఈవిధముగ పంచమాహుతియందు ఉదకములు పురుషాకారమగుచున్నవి, అనుటచే శ్రద్ధా శబ్దము ఉదకవాచకమని సూచించుచున్నది. 'ఇతి తు పంచమ్యాం' అను వాక్యమున 'ఇతి' అను శబ్దము 'వేత్థ యథా' అనుపూర్వవాక్యమున నారంభించిన పంచాగ్నివిద్యయొక్క సమాప్తిని తెల్పుచున్నది. అనగా ఉదకము శ్రద్ధ-సోమరాజు-వర్ష-అన్న-తేజో-గర్భరూపములుగ పరిణమించుచున్నదని చెప్పి ఆపై నీ ఉదకము పురుషరూపముగ మారుచున్నదని నిగమింపబడెను.

'అపః ప్రణయతి శ్రద్ధా వా ఆపః' ఉదకము తీసుకొనివచ్చుచున్నాడు. శ్రద్ధయే ఉదకము. ఇత్యాది వైదికవాక్యములందును 'శ్రద్ధా'శబ్దమునకు ఉదకపరముగ ప్రయోగము కలదు. మరియు 'శ్రద్ధాం జుహ్వతి తస్యా

ఆహుతేస్సోమో రాజా సంభవతి' అను శ్రుతివాక్యము శ్రద్ధను హోమముచేయు చున్నాడనియు నట్టి హోమము వలన సోమము గలుగుచున్న దనియును చెప్పుచున్నందున శ్రద్ధయనగా ఉదకములని తెలియుచున్నది. ఉదకములుగదా సోమాకారముగ పరిణమింపగలవు. కనుక తేజస్సు మొదలగు భూతాంతరయుక్తములగు నుదకములతోకూడుకొనిన జీవుడు దేహాంతరమును బొందుచున్నాడని సిద్ధము.

293. అశ్రుతత్వాదితి చేన్న ఇష్టాదికారిణాం ప్రతీతేః 3-1-6.

టీ - అశ్రుతత్వాత్ = జీవుడు ఉదకసంపరిష్వక్తుడై పోవునట్లు పంచాగ్నివిద్యాశ్రుతియందు చెప్పబడకుండుటవలన, ఇతి చేత్ = వాడట్లుపోవుటలేదన్నచో, న = తగదు, ఏలననగా, ఇష్టాదికారిణాం = కేవలము యజ్ఞాదులనొనర్చువారికి, ప్రతీతేః = ఉదకసంపరిష్వక్తగమనముకలదని ఉత్తరవాక్యమువలన తెలియుటచే,

తా:- జీవుడు ఉదకములతో కూడిపోవునట్లు పంచాగ్నివిద్యాశ్రుతియందు చెప్పబడలేదనియన్నచో, నట్లు చెప్పుట తగదు. 'య ఇమే గ్రామే ఇష్టాపూర్తే దత్తమిత్యుపాసతే' అను వాక్యము కేవలము ఇష్టాదుల నొనర్చువారు ద్యులోకమును బొందుచుండిరని స్పష్టముగ చెప్పుటచే.

యత్పునరుక్తమద్భిస్సంపరిష్వక్తో జీవో యాతీత్యయమర్థ ఏతస్మాద్వాక్యాదవగమ్యత ఇతి, తన్నోపపద్యతే; అస్మిన్ వాక్యే జీవస్యాశ్రవణాత్. అత్ర హి శ్రద్ధాదయ ఏవామ్బ్వవస్థావిశేషా హోమ్యత్వేన శ్రుతాః, న తు జీవస్తత్పరిష్వక్త ఇతి చేత్; తన్న, ఇష్టాదికారిణాం ప్రతీతేః. అస్మిన్నేవ వాక్యే హ్యుత్తరత్ర బ్రహ్మజ్ఞానవిధురేష్టాపూర్తదత్తకారిణో ద్యులోకం ప్రాప్య సోమరాజానో భవన్తి, పుణ్యకర్మావసానే చ పునరాగత్య గర్భం ప్రాప్నువన్తీత్యుచ్యతే. 'అథ య ఇమే గ్రామే ఇష్టాపూర్తే దత్తమిత్యుపాసతే తే ధూమమభిసంభవన్తి'త్యారభ్య, 'పితృలోకాదాకాశమాకాశాచ్చన్ద్రమసమేష సోమో రాజా తద్దేవానామన్నం తం దేవా భక్షయన్తి తస్మిన్యావత్సమ్పాతముషిత్వాఽథైతమేవాధ్వానం పునర్నివర్తన్తే', 'యో యో హ్యన్నమత్తి యో యో రేతస్సిఞ్చతి తద్భూయ ఏవ భవతీ'తి. అత్రాపి ద్యులోకాగ్నౌ 'శ్రద్ధాం జుహ్వతి తస్యా ఆహుతేస్సోమో రాజా సంభవతీ'తి తదేకార్థత్వాత్ శ్రద్ధావస్థదేహవిశిష్టస్సోమరూపదేహవిశిష్టో భవతీత్యుక్తమితి గమ్యతే. దేహస్య జీవవిశేషణతైకస్వరూపస్య వాచకశ్శబ్దో విశేష్యే జీవ ఏవ పర్యవస్యతి. అతస్సంపరిష్వక్తో జీవో యాతీత్యుపపద్యతే. 6.

ఆక్షేపము- జీవుడు ఉదకములతోకూడి దేహాంతరమును బొందుచున్నట్లు పంచాగ్నివిద్యావాక్యముల వలన తెలియుచున్నదని ఇంతకుముందే చెప్పబడెను. అది యసంభవము. ఏలనన, జీవుడచట చెప్పబడలేదు. ఉదకముయొక్క ఆకారవిశేషములగు శ్రద్ధాదులు ద్యులోక,అగ్నులయందు హోమము చేయబడుచున్నవని అచట చెప్పబడెను. జీవుడు ఉదకములతో కూడుకొని పోవుచున్నట్లు చెప్పబడలేదే? అనిన,

సమాధానము- బ్రహ్మవేత్తలుగాక కేవలము యజ్ఞ,కూపాదిఖనన,దానములొనర్చు వారు ద్యులోకమునకుపోయి అచట సోమరాజులగుదురనియు, పుణ్యకర్మలనుభవించగనే వారు తిరిగి ఈ లోకమునకు వచ్చి జన్మించుచుండిరనియు, ఈ వాక్యముచే చెప్పబడుచున్నది. ఎట్లన, 'అథ య ఇమే గ్రామే ఇష్టాపూర్తే దత్తమిత్యుపాసతే తే ధూమమభిసంభవంతి' అనువాక్యము కేవలము యజ్ఞకూపాదిఖననదానాదికర్మములననుష్ఠించుచు గ్రామాదులనుండు వారు ధూమాదులను పొందుచుండిరని చెప్ప మొదలిడి 'పితృలోకాదాకాశమ్, ఆకాశాచ్చంద్రమసమ్ ఏష సోమో రాజా తద్దేవానామన్నం తం దేవా భక్షయంతి తస్మిన్ యావత్సంపాతముషిత్వా అథైతమేవాధ్వానం పునర్నివర్తంతే' (ఛా.5-10-4) తర్వాత వీరు పితృలోకమునకు పోయి అటనుండీ ఆకాశమును, చంద్రుని, పొందుచున్నారు. అచట సోమరాజుగా దివ్యదేహసంపన్నులై దేవతలకు అన్నమై వారిచే భక్షింపబడుచున్నారు. వీరు కర్మావసానమున తిరిగి ఈలోకమునకు వచ్చుచున్నారనియు, 'యో యో హ్యన్నమత్తి యో యో రేతస్సించతి తద్భూయ ఏవ భవతి' ఎవ్వడెవ్వడన్నము తినుచున్నాడో, ఎవ్వడెవ్వడు రేతస్సును తడుపుచున్నాడో, వానినీజీవుడు పొందుచున్నాడని దశమఖండమున చెప్పబడెను. ఇచటనవగా చతుర్థఖండమున

దేవతలు శ్రద్ధయనబడు ఉదకమును హోమము చేయుచున్నారనియు,'తస్య ఆహుతేః సోమో రాజా భవతి' (ఛా.5-4-3)ఆ ఆహుతివలన సోమరాజు కల్గుచున్నాడనియు చెప్పబడెను. ఈవాక్యము ఆవాక్యముతో ఏకార్థము కలదగుటచే అందు చంద్రరూపమగు దేహముతో గూడియున్నట్లు చెప్పబడినవాడే ఇందు సోమరూపమగు దేహముతో గూడినవాడుగ చెప్పబడెనని స్పష్టము. జీవునికి విశేషణమగు దేహమును తెల్పునట్టి శబ్దము పర్యవసానమున విశేష్యమగు జీవునే తెల్పును. కావున ఉదకములతో కూడినవాడై జీవుడు పోవుచున్నాడనుట సంభవము.

నను చ 'తం దేవా భక్షయన్తీ'తి దేవైర్భక్ష్యమాణత్వవచనాత్ 'సోమో రాజే'తి న జీవ ఉచ్యతే, జీవస్యాదనీయత్వాత్. తత్రాహ --

అవ:- సోమరాజును దేవతలు భక్షించుచున్నట్లు 'తం దేవా భక్షయంతి' అను శ్రుతిచే తెలియుచున్నది. ఐతే జీవుడు భక్షింపదగిన పదార్థముకాడు. కనుక నిచట సోమరాజనిన జీవుడు కాడను శంకను పరిహరించుచున్నారు.

294. భాక్తం వానాత్మవిత్త్వాత్తథా హి దర్శయతి 3-1-7.

టీ:- అనాత్మవిత్త్వాత్ = ఇష్టాదికారులు (ఇష్టమ్ = యాగాదికర్మ, పూర్తమ్ = కూపాదిఖననం, దత్తమ్ = దానము. ఈ కర్మలొనర్చువారు ఇష్టాదికారులనబడుదురు) ఆత్మవేత్తలుగానందున, భాక్తమ్ = (వారు దేవతలకు అన్నమగుదురను వచనము) గౌణము, తథా హి = అట్లే గదా, దర్శయతి = శ్రుతితెల్పుచున్నది. వా = శంక తగినదికాదు.

తా:- అట్లనుట అయుక్తము. ఇష్టాదికారుడు బ్రహ్మవేత్తకాదుగాన, (మోక్షమును పొందక) దేవలోకమును పొంది దేవతలకు భోగోపకరణమగుచున్నాడు. కావున వాడు దేవతలకు అన్నమగునను వచనము గౌణము. అట్లే శ్రుతి తెల్పుచున్నది.

వాశబ్దశ్చోద్యం వ్యావర్తయతి. ఇష్టాదికారిణో నాత్మవిత్త్వాత్సదేవానాం భోగోపకరణత్వేనేహాముత్ర చ వర్తతే. ఇహేష్టాదినా తదారాధనం కుర్వన్నుపకరోతి. ఆరాధనప్రీతైర్దేవైర్దత్తమముం లోకం ప్రాప్య తత్ర తత్సమానభోగస్తదుపకరణం భవతి. 'యథా పశురేవం స దేవానా'మిత్యనాత్మవిదో దేవానాముపకరణత్వం దర్శయతి శ్రుతిః. స్మృతిరప్యాత్మవిదాం బ్రహ్మప్రాప్తిమనాత్మవిదాం చ దేవభోగ్యత్వం దర్శయతి, 'దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపీ'తి. అతో జీవస్య దేవానాం భోగోపకరణత్వాభిప్రాయమన్నత్వేన భక్ష్యత్వవచనమ్. అతస్తద్భాక్తమ్. తేన తృప్తిరేవ చ దేవానాం భక్షణమితి శ్రూయతే 'న హ వై దేవా అశ్నన్తి న పిబన్తి ఏతదేవామృతం దృష్ట్వా తృప్యన్తీ'తి. తస్మాద్భూతసూక్ష్మైస్సంపరిష్వక్తో జీవో రంహతీతి సిద్ధమ్. 7. (ఇతి తదన్తరప్రతిపత్త్యధికరణమ్-1)

శ్రీ.భా:- కేవలము ఇష్టాదికర్మల నొనర్చువాడు బ్రహ్మజ్ఞాన శూన్యుడగుటచే వాడీ లోకమునను పరలోకమునను దేవతలకు భోగస్థానముగ నుండును. వాడీ లోకమున దేవతలకు ప్రీతికరములగు ఇష్టాదికర్మముల నొనర్చుటచే వారలకు ఉపకారకుడగుచున్నాడు. ఈతడు తానొనర్చిన కర్మలవల్ల సంతుష్టినొందిన దేవతలయనుగ్రహముచే దేవలోకమునకేగి అచటివారలతో సమానముగ భోగములననుభవించుచువారికి భోగసాధనమగుచున్నాడు. కనుకనే 'యథా పశురేవం స దేవానామ్' మనకు పశువెట్లో అట్లే దేవతలకు కర్మిష్ఠుడగు పురుషుడును అనుచు శ్రుతియును తెల్పుచున్నది. 'దేవాన్ దేవయజో యాంతి మద్భక్తా యాంతి మామపి' (భ.గీ.7-23) దేవతలనారాధించువారు దేవతలను, నన్ను ఆరాధించువారు నన్నును పొందుచున్నారని చెప్పియుండుటచే బ్రహ్మోపాసకులకు బ్రహ్మప్రాప్తియు, కానివారలకు దేవతలకు భోగస్థానములుగ నుండుటయు ఏర్పడునని స్మృతులవల్ల తెలియుచున్నది. కనుక జీవుడు దేవతలకు భోగసాధనమగునదని అభిప్రాయముచే శ్రుతియందు వారికి అన్నముగ భక్షింపబడునట్లు చెప్పబడెను. కావున భక్షింపబడుచున్నాడనునది ముఖ్యార్థము గలదికాదు. మరియు 'న హ వై

దేవా అశ్నంతి న పిబంతి ఏతదేవామృతం దృష్ట్వా తృప్యన్తి' దేవతలు భక్షింపరు. పానముచేయరు. ఐతే ఈఅమృతమునే చూచి తృప్తిని పొందుచున్నారను శ్రుతియు దర్శనమాత్రముచే కల్గిన తృప్తియే దేవతలకు భక్షణమని చెప్పుచున్నది. కావున జీవుడు భూతసూక్ష్మములతో కూడుకొని దేహాంతరమును పొందుచున్నాడని సిద్ధము. (తదన్తరప్రతిపత్త్యధికరణము ముగిసెను-1)

70. కృతాత్యయాధికరణమ్ 3-1-2

295. కృతాత్యయేఽనుశయవాన్ దృష్టస్మృతిభ్యాం యథేతమనేవం చ 3-1-8.

టీ:- కృతాత్యయే = కర్మఫలావసానమున, అనుశయవాన్ = కర్మశేషముగలవాడై, (అవరోహతి = జీవుడు దిగుచున్నాడు, అనగా మరల ఈలోకమునకు వచ్చుచున్నాడు. ఏలననగా) దృష్టస్మృతిభ్యామ్ = శ్రుతిస్మృతులవలన, అవగమ్యతే = తెలియవచ్చుచున్నది, యథా = ఎట్లు, ఇతమ్ = వెళ్ళుటయో, అట్లును, అనేవం- చ = అట్లుగాక, వేరొకమార్గమునను (వచ్చుటతెలియుచున్నది).

తా:- జీవులు ఏ కర్మఫలముననుభవించుటకై లోకాంతరమునకేగిరో ఆకర్మఫలమును అచటననుభవించి కర్మశేషముతోగూడి మరల ఈలోకమునకు వచ్చుచున్నారని శ్రుతిస్మృతులు తెల్పుచున్నవి. వారిచటకు వచ్చునపుడు వారిచటనుండి పోయిన లోకక్రమమునకు వేరొకలోక క్రమమును అవలంబించి వచ్చుచున్నారు.

కేవలేష్టాపూర్తదత్తకారిణాం ధూమాదినా పితృయాణేన పథా గమనం కర్మఫలావసానే పునరావర్తనం చామ్నాతం, 'యావత్సంపాతముషిత్వాఽథైతమేవాధ్వానం పునర్నివర్తన్త'ఇతి. తత్ర ప్రత్యవరోహన్జీవః కిమనుశయవాన్ ప్రత్యవరోహతి, ఉత నేతి సంశయ్యతే. కిం యుక్తమ్? కర్మణః కృత్స్నస్యోపభుక్తత్వాత్ నానుశయవానితి ప్రాప్తమ్. అనుశయో హ్యుపభుక్తశిష్టం కర్మ. తచ్చ కృత్స్నఫలోపభోగే సతి నావశిష్యతే. యావత్సంపాతముషిత్వేతి వచనాత్ కృత్స్నోపభోగశ్చ జ్ఞాయతే. సంపతత్యనేన స్వర్గం లోకమితి సంపాతః కర్మోచ్యతే. శ్రుత్యన్తరం చ 'ప్రాప్యాన్తం కర్మణస్తస్య యత్కించేహ కరోత్యయమ్। తస్మాల్లోకాత్పునరేత్యస్మై లోకాయ కర్మణ'ఇతి.

శ్రీ.భా:- 'యావత్సంపాతముషిత్వాఽథైతమేవాధ్వానం పునర్నివర్తన్తే' (ఛా.5-10-5) అను శ్రుతివాక్యము ఆత్మజ్ఞానములేక కేవలము యజ్ఞ,కూపాదిఖనన,దాన,కర్మముల నాచరించు వారు ధూమ పితృయాణములబోయి కర్మఫలావసానమున తిరిగి ఈ లోకమునకు వత్తురని చెప్పబడెను. దీనినిగూర్చి యొక సంశయము గలదు.

సంశయము- కర్మఫలావసానమున తిరిగి ఈ లోకమునకు వచ్చునపుడు జీవుడు కర్మశేషము గలవాడై వచ్చుచున్నాడా? లేక, కర్మశేషములేక వచ్చుచున్నాడా?

పూర్వపక్షము- కర్మఫలమంతయు అనుభవించుటచే శేషమేమియు లేనివాడై వచ్చుచున్నాడనుట యుక్తము. ఏలననగా, అనుశయమనగా అనుభవింపగా మిగిలిన కర్మమని అర్థముగదా. కర్మఫలము సంపూర్ణముగా అనుభవించుటచే కర్మమెట్లు మిగులును? 'యావత్సంపాతముషిత్వా' అనుశ్రుతివలన కర్మమంతయు అనుభవించినట్లు తెలియుచున్నది. 'యావత్సంపాతముషిత్వా' - కర్మమున్నంతవరకు స్వర్గమున వశించి అనుటచే నిచ్చటికి తిరిగివచ్చునపుడు కర్మము నిశ్శేషముగ అనుభవింపబడుచున్నదని స్పష్టము. 'సంపతంత్యనేన స్వర్గలోకమ్' అనగా దీనిచే స్వర్గమును పొందుచున్నారనెడి వ్యుత్పత్తినిబట్టి సంపాతమనగా కర్మమని అర్థము. కనుకనే 'ప్రాప్యాన్తం కర్మణస్తస్య యత్కించేహ కరోత్యయమ్। తస్మాల్లోకాత్పునరేత్యాస్మై లోకాయ కర్మణే ॥' (బృ. 6-4-6) అనుశ్రుత్యంతరము సహితము జీవుడు ఈ లోకమున నొనర్చిన కర్మ మంతయు పరలోకమున ఫలానుభవముచే నిశ్శేషముగ నశింపగా మరల కర్మను సంపాదించుకొనుటకై అలోకమునుండి ఈలోకమునకు వచ్చుచున్నాడని చెప్పుచున్నది. ఇట్లు పూర్వపక్షమురాగా-

ఏవం ప్రాప్తేఽభిధీయతే. అనుశయవాన్ ప్రత్యవరోహతీతి. కుతః? దృష్టస్మృతిభ్యాం- శ్రుతిస్మృతిభ్యామిత్యర్థః. శ్రుతిస్తావత్ 'తద్య ఇహ రమణీయచరణా అభ్యాశో హ యత్తే రమణీయాం యోనిమాపద్యేరన్ బ్రాహ్మణయోనిం క్షత్రియయోనిం వైశ్యయోనిం వా. అథ య ఇహ కపూయచరణా అభ్యాశో హ యత్తే కపూయాం యోనిమాపద్యేరన్ శ్వయోనిం వా సూకరయోనిం వా చణ్డాలయోనిం వే'తి ప్రత్యవరూఢాన్ ప్రతి శ్రూయతే. అముష్మాల్లోకాత్ప్రత్యవరూఢేషు రమణీయకర్మాణో రమణీయాం బ్రాహ్మణాదియోనిం ప్రతిపద్యన్తే, కపూయచరణాః- కుత్సితకర్మాణః కుత్సితాం శ్వసూకరచణ్డాలాదియోనిం ప్రతిపద్యన్త ఇతి ప్రత్యవరూఢానాం పుణ్యపాపకర్మయోగం దర్శయతి. స్మృతిరపి వర్ణా ఆశ్రమాశ్చ స్వకర్మనిష్ఠాః ప్రేత్య కర్మఫలమనుభూయ తతః శేషేణ విశిష్టదేశజాతికులరూపాయుశ్శ్రుతవిత్తవృత్తసుఖమేధసో హి జన్మ ప్రతిపద్యన్తే విష్వఞ్చో విపరీతా నశ్యన్తీతి. తథా తతః పరివృత్తౌ కర్మఫలశేషేణ జాతిం రూపం వర్ణం బలం మేధాం ప్రజ్ఞాం ద్రవ్యాణి ధర్మానుష్ఠానమితి ప్రతిపద్యాన్తే తచ్చక్రవదుభయోర్లోకయోస్సుఖ ఏవ వర్తత ఇతి. యావత్సంపాతమితి ఫలదానప్రవృత్తకర్మవిశేషవిషయమ్. యత్కించేహ కరోత్యయమితీదమపి తద్విషయమేవ. అభుక్తఫలానామకృతప్రాయశ్చిత్తానాం చ కర్మణాం కర్మాన్తరఫలానుభవాన్నాశోఽప్యనుపపన్నః. అతోఽముం లోకం గతాస్సానుశయా ఏవ 'యథేతమనేవం చ పునర్నివర్తన్తే'- ఆరోహణప్రకారేణ ప్రకారాన్తరేణ చ పునర్నివర్తన్త ఇత్యర్థః. ఆరోహణం హి ధూమరాత్ర్యపరపక్షదక్షిణాయన షణ్మాసపితృలోకాకాశచన్ద్రక్రమేణ, అవరోహణం తు చన్ద్రమసః స్థానాదాకాశవాయుధూమాభ్రమేఘక్రమేణ. తత్రాకాశావరోహణాద్యథేతమ్, వాయ్వాదిప్రాప్తేః పితృలోకాద్యప్రాప్తే శ్చానేవమ్. 8.

సిద్ధాంతము- జీవుడు కర్మశేషముతోగూడియే ఈలోకమునకు వచ్చుచున్నట్లు శ్రుతిస్మృతులవలన తెలియుచున్నది. 'తద్య ఇహ రమణీయచరణా అభ్యాశో హ యత్తే రమణీయాం యోనిమాపద్యేరన్ బ్రాహ్మణయోనిమ్, క్షత్రియయోనిమ్, వైశ్యయోనిమ్ వా, అథ య ఇహ కపూయచరణా అభ్యాశో హ యత్తే కపూయాం యోనిమాపద్యేరన్ శ్వయోనిం వా సూకరయోనిమ్ వా ఛండాలయోనిమ్ వా' (ఛా.5-10-7) అను శ్రుతివాక్యము ఈలోకమునకు తిరిగివచ్చు జీవులు పుణ్యులైనచో పుణ్యజన్మలగు బ్రాహ్మణ,క్షత్రియ,వైశ్యజన్మలను పొందుచున్నారు. వారు పాపులైనచో పాపజన్మలనగా శునక,సూకర,ఛండాలజన్మల పొందుచున్నారని ఇట్లు చెప్పుటచే వారికి పుణ్యపాపరూపకర్మలతో సంబంధమున్నట్లు తెలియుచున్నది.

'వర్ణాశ్రమాశ్చ స్వకర్మనిష్ఠాః ప్రేత్య కర్మఫలమనుభూయ తతశ్శేషేణ విశిష్టదేశజాతికులరూపాయుః శ్రుతవిత్తవృత్తసుఖమేధసో హి ప్రతిపద్యన్తే విష్వఞ్చో విపరీతా నశ్యన్తి' అనగా బ్రాహ్మణాదివర్ణములును బ్రహ్మచర్యాద్యాశ్రమములను కలిగియుండు జనులు, తమ తమ వర్ణాశ్రమముల కనుగుణములగు కర్మలనొనర్చి పరలోకమునకేగి యచట ఆకర్మఫలములను అనుభవించి ఆపై కర్మశేషముచే శ్రేష్ఠమగు దేశమునను, శ్రేష్ఠమగు బ్రాహ్మణాదివర్ణములను, శ్రేష్ఠమగు వంశమునను, రూపవంతులుగను, ఆయుష్మంతులుగను, విద్యావంతులుగను, ధనవంతులుగను, ఆచారవంతులుగను, సుఖవంతులుగను, బుద్ధిమంతులుగను జన్మించుచున్నారని గౌతమధర్మ సూత్రములందు చెప్పబడెను.

'తతః పరివృత్తౌ కర్మఫలశేషేణ జాతిం రూపం వర్ణం బలం మేధాం ప్రజ్ఞాం ద్రవ్యాణి ధర్మానుష్ఠానమితి ప్రతిపద్యంతే తచ్చక్రవదుభయోర్లోకయోః సుఖ ఏవ వర్తతే' జీవులు ఈ లోకమునకు తిరిగివచ్చినపుడు కర్మఫలశేషమువలన సద్వంశజన్మమును, మంచిరూపమును, మంచిదేహకాంతిని, బలమును, బుద్ధిని, ప్రజ్ఞను, ద్రవ్యమును, ధర్మానుష్ఠానమును పొందుచున్నారు. కనుక చక్రమువలె తిరిగెడి జీవులకు ఇహపరలోకము లందంతటను సుఖముగలదని ఆపస్తంబధర్మసూత్రములందును చెప్పబడెను. కావున ఫలమునిచ్చెడి కర్మలనుగూర్చి 'యావత్సంపాతముషిత్వా' ఇత్యాదిశ్రుతివాక్యము నిశ్శేషానుభవమును చెప్పుచున్నది. 'యత్కించేహ కరోత్యయమ్' అనిచెప్పినదిగూడ వానినిగూర్చియే. ఇట్లు ఫలదానప్రవృత్తములగు ఇతరకర్మములుమాత్రము నిశ్శేషముగ అనుభవింపబడుటచే అభుక్తఫలములగు కర్మలకును, అప్రాయశ్చిత్తకర్మములకును, అనగా

ఏకర్మములకై ప్రాయశ్చిత్తమాచరింపబడలేదో వానికి నాశముకల్గుట అసంభవము. కనుక తిరిగి ఈలోకమునకు వచ్చునపుడు జీవులు కర్మశేషముతోకూడియే వత్తురనుట సిద్ధము. వీరింతకుముందు పోయిన మార్గముకంటె వేరొకమార్గమున వత్తురు. అదెట్లన-

వారిచటనుండి పోవునపుడు ధూమమునుండి రాత్రిని, అపరపక్షమును, దక్షిణాయనమును, పితృలోకమును, ఆకాశమును, చంద్రుని పొందుచున్నారు. తిరిగి వచ్చునపుడు చంద్రుని ఆకాశమును, వాయువును, ధూమమును, మేఘమును, వర్షోన్ముఖమేఘమును పొందుచున్నారు. ఇట్లు వచ్చుటచే పోయినమార్గమునకన్న వచ్చెడిది వేరుమార్గమని తెలియుచున్నది.

296. చరణాదితి చేన్న తదుపలక్షణార్థేతి కార్ష్ణాజినిః 3-1-9.

టీ:- చరణాత్ = చరణశబ్దప్రయోగమువలన, ఇతి చేత్ = కర్మశేషము సిద్ధింపదన్నచో, న = దోషముకాదు, ఉపలక్షణార్థా = చరణశ్రుతి కర్మోపలక్షణార్థము, ఇతి = ఇట్లని, కార్ష్ణాజినిః = కార్ష్ణాజిని మహర్షి, మన్యతే = తలచుచున్నాడు.

తా:- 'రమణీయచరణాః'ఇత్యాది శ్రుతులయందు చరణశబ్దప్రయోగముచే కర్మశేషము సిద్ధింపదన్నచో అది అయుక్తము. ఆశ్రుతి ఉపలక్షణము (ఒకటి నుద్దేశించి చెప్పినది సామాన్య ధర్మముచే తదితరస్థలములందును ప్రవర్తించుట ఉపలక్షణమనబడును) చే కర్మశేషమునుబట్టియే ఉత్తమమధ్యమాధమజన్మలను తెలియజేయుచున్నదని కార్ష్ణాజినిమహర్షి తలచెను.

'రమణీయచరణాః కపూయచరణా'ఇతి న చరణశబ్దేన పుణ్యపాపరూపం కర్మాభిధీయతే, చరణశబ్దస్య లోకవేదయోరాచారే ప్రసిద్ధేః. లౌకికాః ఖలు చరణమాచారః శీలం వృత్తమితి పర్యాయానభిమన్యన్తే. వేదే చ 'యాన్యనవద్యాని కర్మాణి తాని సేవితవ్యాని, యాన్యస్మాకం సుచరితాని తాని త్వయోపాస్యానీ'తి చరణకర్మణీ భేదేన వ్యపదిశ్యేతే. అతః చరణాత్ శీలాత్ యోనివిశేషప్రాప్తిః నానుశయాదితి చేత్, తన్న; చరణశ్రుతిః కర్మోపలక్షణార్థేతి (హి) కార్ష్ణాజినిరాచార్యో మన్యతే, కేవలాదాచారాత్సుఖదుఃఖప్రాప్త్యసంభవాత్. సు[illegible]ఃఖే హి పుణ్యపాపరూపకర్మఫలే. 9.

ఆక్షేపము- 'రమణీయచరణాః', 'కపూ[illegible]చరణాః' అనుతావుల 'చరణ'శబ్దము పుణ్యపాపరూపమగు కర్మను తెల్పునదికాదు. లోకమునను, శాస్త్రమునను 'చరణ'శబ్దమునకు ఆచారపరముగ ప్రసిద్ధిగలదు. లౌకికులు చరణ,ఆచార,శీల,వృత్తశబ్దములను పర్యాయపదములుగ తలచుచున్నారు. వేదమున 'యాన్యనవద్యాని కర్మాణి తాని సేవితవ్యాని', 'యాన్యస్మాకం సుచరితాని తాని త్వయోపాస్యాని' అనుతావుల నింద్యములుగాని కర్మములు సేవింపదగినవనియు, సుచరితములు ఉపాసింపదగినవనియు, చెప్పుటచే వేదవాక్యములుగూడ సుచరితములకంటె అనగా చరణములకంటె కర్మలను వేరైనవిగా నిర్దేశించుచున్నవి. కావున చరణమనగా శీలమని అర్థము. కావున వానివాని శీలమును అనగా ఆచారమునుబట్టి ఉత్తమమధ్యమాధమకులములందు జన్మలు కల్గుచున్నవనుట యుక్తమేగాని కర్మశేషమువలన అట్టి కర్మలు కలుగుచున్నవనుట తగదనిన,

సమాధానము- 'రమణీయచరణాః' అనియు, 'కపూయచరణాః' అనియు ఈశ్రుతి ఉపలక్షణముచే కర్మమునుబట్టియే అట్లు తెలియజేయుచున్నదని శ్రీకార్ష్ణాజినిమహర్షి తలచుచున్నాడు. ఏలనన, ఆచారమువలననే సుఖదుఃఖములు కల్గుట అసంభవము. అవి పుణ్యపాపరూపకర్మఫలములుగదా!

297. ఆనర్థక్యమితి చేన్న తదపేక్షత్వాత్ 3-1-10.

టీ:- ఆనర్థక్యమ్ = ఆచారమును విధించుట నిరర్థకమనవచ్చునే, ఇతి చేత్= ఇట్లన్నచో, న = అది సరిగాదు, ఏలనన, తదపేక్షత్వాత్ = కర్మమాచారము నపేక్షించునది యగుటవలన.

తా:- అట్లైన, శ్రుతిస్మృతులయందు ఆచారమును విధించుట నిరర్థకమగునే యని శంకింప పనిలేదు. కర్మములన్నియు ఆచారము నపేక్షించునవియేగదా.

ఏవం తర్హ్యఫలత్వాదాచారస్య స్మృతివిహితస్యానర్థక్యమేవేతి చేత్, తన్న; తదపేక్షత్వాత్పుణ్యస్య కర్మణః. ఆచారవత ఏవ పుణ్యకర్మస్వధికారః 'సన్ధ్యాహీనోఽశుచిర్నిత్యమనర్హస్సర్వకర్మసు', 'ఆచారహీనం న పునన్తి వేదా'ఇత్యాదివచనేభ్యః. అతశ్చరణశ్రుతిః కర్మోపలక్షణార్థేతి కార్ష్ణాజినేరభిప్రాయః. 10.

ఆక్షేపము- అట్లైనచో ఆచారమువలన ఏమియు ప్రయోజనము లేకపోవునుగాన, స్మృతులయందు విధింపబడిన ఆచారము నిరర్థకమగునే యనిన,

సమాధానము- అట్లు చెప్పతగదు. ఏలనన, పుణ్యకర్మము ఆచారమునపేక్షించి యుండునది. ఆచారవంతునికే పుణ్యకర్మలయందు అధికారముగలదు. కనుకనే 'సంధ్యాహీనోఽశుచిర్నిత్యమనర్హస్సర్వకర్మసు' సంధ్యావందనము చేయని మనుజుడు ఎపుడును అపరిశుద్ధుడుగాన అతడన్ని కర్మలయందును అనర్హుడనియు, 'ఆచారహీనం న పునన్తి వేదాః' ఆచారహీనుని వేదములుగూడ పవిత్రుని చేయలేవనియు శాస్త్రవాక్యములు చెప్పుచున్నవి. కావున 'రమణీయచరణాః' ఇత్యాది శ్రుతివాక్యములు ఉపలక్షణముచే కర్మనుబట్టియే ఉత్కృష్టనికృష్టజన్మములను తెలియచేయుచున్నవని కార్ష్ణాజినిమహర్షియొక్క అభిప్రాయము.

298. సుకృతదుష్కృతే ఏవేతి తు బాదరిః 3-1-11.

టీ:- తు = చరణశబ్దమునకు ఉపలక్షణార్థము. గ్రాహ్యముకాదు, సుకృతదుష్కృతే ఏవ = పుణ్యపాపములే 'రమణీయచరణ', 'కపూయచరణ'శబ్దములచే నిర్దేశింపబడుచున్నవి, ఇతి - అని, బాదరిః = బాదరిమహర్షి, మన్యతే = తలచుచున్నాడు.

తా:- కార్ష్ణాజినిమహర్షి చెప్పినట్లు చరణశబ్దమునకు కర్మోపలక్షణార్థము గ్రహింపపనిలేదు. 'రమణీయచరణ', 'కపూయచరణ'శబ్దములచే సుకృతదుష్కృతములే నిర్దేశింపబడెనని బాదరిమహర్షి తలచుచున్నాడు.

పుణ్యం కర్మాచరతి పాపం కర్మాచరతీతి కర్మణి చరతేః ప్రయోగాత్ పృథఙ్నిర్దేశస్య చ ప్రత్యక్షశ్రుతిసిద్ధాచారానుమితశ్రుతిసిద్ధవిషయత్వేన గోబలీవర్దన్యాయేనోపపత్తేః ముఖ్యే సంభవతి న లక్షణా న్యాయ్యేతి సుకృతదుష్కృతే ఏవ చరణశబ్దాభిధేయే ఇతి బాదరిరాచార్యో మన్యతే. అత్ర బాదరిమతమేవ స్వమతమ్. ఆచారానుమితశ్రుతివిహితసన్ధ్యావన్దనాదేః కర్మాన్తాధికారసంపాదనం ఫలమితి తు స్వీకృతమ్. అతస్సానుశయా ఏవ ప్రత్యవరోహన్తి. 11. (ఇతి కృతాత్యయాధికరణమ్-2)

శ్రీ.భా:- పుణ్యపాపకర్మల నాచరించుచున్నాడను తావుల కర్మవిషయమై 'చర'ధాతువును ప్రయోగించి యున్నందున చరణమనగా కర్మమేయని తెలియుచున్నది. శ్రుతియందు కర్మమున్ను చరితమునున్ను వేరువేరుగ నిర్దేశించుటకు హేతువేమనగా, అందొకటి ప్రత్యక్షముగ శ్రుతులచే విధింపబడిన కర్మమును తెల్పుచున్నది. ఇట్లొక్కటియే కర్మమును వేరువేరు శబ్దములచే తెల్పుట గోబలీవర్ధన్యాయ ప్రకారము తగును. [ఆవులును ఎద్దులును గోజాతిలోనేచేరినవిగాన గోశబ్దము ప్రయోగించినమాత్రమున గోశబ్దముతోగూడ ఎద్దులను తెల్పునట్టి బలీవర్ధశబ్దమునుగూడ ప్రయోగించుట భాషయందు కన్పడుచున్నది. అట్టిచోట్ల పౌనరుక్త్యదోషముప్రాప్తించునే యని శంకింపగా గో శబ్దము సామాన్యముగ 'గో' జాతిలోచేరినవాని నన్నింటిని అనగా ఆవులను, ఎద్దులను తెల్పునదగుటచే ఎద్దులు మనస్సునకు శీఘ్రముగ వచ్చుటకైవానినితెల్పు బలీవర్ధ శబ్దము ప్రయోగింప బడెనని శాస్త్రకారులు సమాధానము చెప్పుదురు. పైన చెప్పినట్లు పౌనరుక్త్య దోషమువచ్చు చోట్లనెల్ల ఇట్లే చెప్పుకొనవలెను. దీనిని గోబలీవర్ధన్యాయమందురు. ఇది వాచస్పత్యమున ఇట్లు చెప్పబడెను. 'బలీవర్ధస్య

గోవిశేషత్వేఽపి బలీవర్ధస్య ఝటితి గోత్వేన బోధనార్థం యథా ప్రయోగః తథాన్యయోః సామాన్యవిశేషరూపయో ఝటితి బోధనార్థం యత్ర యత్ర ప్రయోగస్తత్ర తత్రాస్య ప్రవృత్తిః'.

అట్లే ప్రకృతమునను 'యాన్యనవద్యాని కర్మాణి' అనుచోటనుండు 'కర్మ'శబ్దముచే భాష్యమున చెప్పిన ఉభయవిధ కర్మలును సామాన్యముగ తెల్పబడినను రెండవదగు కర్మమును తెల్పుటకై 'యాన్యస్మాకం సుచరితాని'అనుచోట 'సుచరిత'శబ్దము అట్టి కర్మలు శీఘ్రముగ మనస్సున కవగాహనమగుటకుగాను ప్రయోగింపబడెనని తెలియదగును.] ఇట్లు చరణశబ్దమునకు ముఖ్యార్థము కుదురుచుండగా ఉపలక్షణార్థమును చెప్పుటతగదు. కావున కపూయ రమణీయచరణాః అనుచోట్ల చరణ శబ్దము సుకృత దుష్కృత కర్మములనే చెప్పునని శ్రీబాదరిమహర్షి చెప్పుచున్నాడు. సూత్రకారుల అభిప్రాయమును నిదియే. వీరు కార్ష్ణాజిని మహర్షి చెప్పినట్లు ఆచారములనుబట్టి (కొన్ని కర్మలు శ్రుతులచే విధింపబడియు, మరికొన్ని విధింపబడకయు నుండుటచే ఆచారమును విధించెడి శ్రుతులచే ఆకర్మలను తెల్పుకొన వలెనని శాస్త్రకారులమతము. 'ఆచారాచ్చ స్మృతిం జ్ఞాత్వా స్మృతేస్తు శ్రుతికల్పనమ్' అనున్యాయముచే భాష్యకారులు సంధ్యావందనాదులు ఆచారమునుబట్టి ఊహింపబడిన శ్రుతులవల్ల సిద్ధించుననిచెప్పిరి.) ఊహింపబడిన శ్రుతులచే సిద్ధించునట్టి సంధ్యావందనాదికర్మలకు ఇతర కర్మలకు యోగ్యతను కల్గించుటయే ప్రయోజనమనెడి అంశము నంగీకరించుచున్నారు. కావున జీవులు కర్మశేషముతోకూడియే తిరిగి ఈలోకమునకు వత్తురని సిద్ధమగుచున్నది. (కృతాత్యయాధికరణము ముగిసెను. 2.)

72. అనిష్టాదికార్యధికరణమ్ 3-1-3

299. అనిష్టాదికారిణామపి చ శ్రుతం. 3-1-12.

టీ:-అనిష్టాదికారిణామపి = అనిష్టాదికారులకుగూడ చంద్రమండలప్రాప్తి, శ్రుతం = శ్రుతులయందు వినబడుచున్నది.

తా:-యజ్ఞాదిశాస్త్రవిహితకర్మల నాచరింపక శాస్త్రనిషిద్ధకర్మల నాచరించెడి పాపాత్ములకుగూడ చంద్రమండలప్రాప్తికలదని 'చంద్రమసమేతే గచ్ఛన్తి' అను శ్రుతివాక్యమువలన తెలియుచున్నది.

కేవలేష్టాపూర్తదత్తకారిణశ్చన్ద్రమసంగత్వాసానుశయా ఏవ నివర్తన్త ఇత్యుక్తమ్. ఇదానీ మనిష్టాదికారిణోఽపి చన్ద్రమసం గచ్ఛన్తి, నేతి చిన్త్యతే. యే విహితం న కుర్వన్తి, నిషిద్ధం చ కుర్వన్తి, త ఉభయేఽపి పాపకర్మాణోఽనిష్టాదికారిణః. కింయుక్తమ్? తేఽపి చన్ద్రమసంగచ్ఛన్తీతి. కుతః? తేషామపి హి తద్గమనం శ్రుతమ్ 'యే వై కే చాస్మాల్లోకాత్ప్రయన్తి చన్ద్రమసమేవ తే సర్వే గచ్ఛన్తీ'త్యవిశేషేణ సర్వేషామేవ గతిశ్రవణాత్. 12.

శ్రీ.భా:-కేవలము ఇష్టాది కర్మల నొనర్చువారు చంద్రునిబొంది కర్మశేషముతో తిరిగి వచ్చుచున్నారని పూర్వము చెప్పబడెను.

శంక-అనిష్టాదికారులు చంద్రుని బొందుచున్నారా? లేదా? శాస్త్రవిహితకర్మలనాచరించనివారును శాస్త్రనిషిద్ధకర్మల నాచరించువారునునగు పాపాత్ములు అనిష్టాదికారులనబడుచున్నారు.

పూర్వపక్షము- అనిష్టాదికారులును చంద్రుని బొందుచుండిరనుట యుక్తము. ఏలనన, కౌషీతకులు 'యే వై కే చాస్మాల్లోకాత్ప్రయన్తి చంద్రమసమేవ తే సర్వే గచ్ఛన్తి' (కౌ.1-2) అనుచోట ఈలోకమునుండి పోవువారందరును చంద్రుని బొందుచున్నారనుటచే సామాన్యముగ ఇష్టాదికారులకును అనిష్టాదికారులకును చంద్రమండలప్రాప్తిని చెప్పుచున్నారు.

ఏవం తర్హి సుకృతదుష్కృతకారిణోరుభయోరప్యవిశిష్టైవ గతిస్స్యాత్. నేత్యాహ -

అవ:-అట్లగుచో, పుణ్యపాపాత్ములందరును, నొక్కటియే గతిని బొందుచున్నారని చెప్పినట్లగునేయని శంకింపగా, నట్టి శంకను పరిహరించుటకై-

300. సంయమనే త్వనుభూయేతరేషామారోహావరోహౌ తద్గతిదర్శనాత్. 3-1-13.

టీ:-తు = పూర్వపక్షమయుక్తము, ఇతరేషాం = అనిష్టాదికారులకు ఆరోహావరోహౌ =చంద్రునిపొందుటయు, తిరిగి వచ్చుటయును, సంయమనే= యమశాసనమున, అనుభూయ = (యమయాతనలను) అనుభవించిన తర్వాత, (సంభవతః = కలుగుచున్నవి. ఏలననగా,) తద్గతిదర్శనాత్ = వారికి యమప్రాప్తి శ్రుతియందు తెల్పబడి యున్నందున,

తా:-పుణ్యాత్ములును పాపాత్ములును అందరును నొకేగతిని పొందుదురనుట అయుక్తము. ఏలననగా, అనిష్టములనొనర్చినవారు యమలోకమునకు బోయి యచట యమయాతనలననుభవించిన తరువాత చంద్రునిబొంది తిరిగి యీలోకమును బొందుచున్నారు. వారికి యమప్రాప్తిని శ్రుతి చెప్పుచున్నది.

తుశబ్దశ్శఙ్కాం వ్యావర్తయతి. ఇతరేషామ్- అనిష్టాదికారిణాం చన్ద్రారోహావరోహౌ సంయమనే యమశాసనే తత్ప్రయుక్తయాతనా అనుభూయైవ, నాన్యథా. కుతః? [తద్గతిదర్శనాత్] దృశ్యతే హి పాపకర్మణాం యమవశ్యతయా తద్గమనమ్ 'అయం లోకో నాస్తి న పర ఇతీ మానీ పునః పునర్వశమాపద్యతే మే', 'వైవస్వతం సంగమనం జనానాం యమం రాజాన'మిత్యాదిషు. 13.

శ్రీ.భా:-అనిష్టమగు కార్యముల నొనర్చు వారు ప్రథమమున యమలోకమున కేగి యముని యాజ్ఞానుగుణముగ యాతనల ననుభవించి, తర్వాతనే చంద్రుని బొందుచున్నారు. 'అయం లోకో నాస్తి న పర ఇతి మానీ పునః పునర్వశమాపద్యతే మే'అనువాక్యము, ఈలోకముకాని పరలోకముకాని లేదనెడి దురభిమానియగు పురుషుడు యమునివశము నొందుచున్నాడనియు, 'వైవస్వతం సంగమనం జనానాం యమం రాజానం'(ఆరణ.2-1) అనువాక్యము జనులు వివస్వతుని కుమారుడగు యమధర్మరాజువద్దకు బోవుచున్నారనియు నీమొదలగువాక్యములు పాపాత్ములు యమునికి వశ్యులై యమలోకమునకు బోవుచున్నారని తెల్పుచున్నవి.

301. స్మరన్తి చ. 3-1-14.

టీ:-స్మరన్తి-చ = మరియు పరాశరాదిస్మృతికారులు స్మరించుచున్నారు.

తా:-పరాశరాదిస్మృతికారులుగూడ నటులనే స్మృతులయందు జెప్పియున్నారు.

స్మరన్తి చ సర్వేషాం యమవశ్యతాం పరాశరాదయః 'సర్వే చైతే వశం యాన్తి యమస్య భగవన్కిలే'త్యాదిషు. 14.

శ్రీ.భా:-పరాశరాదిస్మృతికారులును 'సర్వే చైతే వశం యాన్తి యమస్య భగవన్కిల' ఈజనులందరును యమునికి వశ్యులు అని స్మృతులయందు జెప్పియున్నారు.

302. అపి చ సప్త. 3-1-15.

టీ:-అపి-చ = మరియు, సప్త = ఏడు నరకములును స్మరింపబడినవి.

తా:-సప్తనరకములనుగూడ స్మృతికారులు చెప్పుచున్నారు.

పాపకర్మాణాం గన్తవ్యత్వేన రౌరవాదీన్ సప్త నరకానపి స్మరన్తి. 15.

శ్రీ.భా:- పాపాత్ములగువారు రౌరవాది ఏడు నరకములను బొందునట్లు స్మృతులు తెల్పుచున్నవి.

నను సప్తసు లోకేషు గచ్ఛతాం కథం యమసదనప్రాప్తిః. అత ఆహ --

అవ:- రౌరవాదులగు ఏడులోకములకు బోయెడి వీరు, యమమందిరమునకేగుట ఎట్లని శంకింపగా నట్టి శంకను పరిహరించుటకై-

303. తత్రాపి తద్వ్యాపారాదవిరోధః. 3-1-16.

టీ:-తత్రాపి = రౌరవాది సప్త నరకములను బొందు విషయముననను, తద్వ్యాపారాత్ = యముని యాజ్ఞవలననేగాన, అవిరోధః = విరోధములేదు.

తా:- యముని యాజ్ఞవలననే వీరు రౌరవాదులకు బోవుచున్నారుగాన విరోధమేమియును లేదు.

తేష్వపి సప్తసుయమాజ్ఞయైవ గమనాదవిరోధః. అతోఽనిష్టాదికారిణామపి యమలోకం ప్రాప్య స్వకర్మానురూపం యాతనాశ్చానుభూయ పశ్చాచ్చన్ద్రారోహావరోహౌ స్తః. 16.

శ్రీ.భా:-యముని యాజ్ఞవలననే వీరీ రౌరవాదిలోకములకు బోవుచున్నారు. కావున విరోధమేమియు లేదు. కనుక అనిష్టముల నొనర్చువారు మొదట యమలోకమునకేగి అచట తమ తమ కర్మలకనుగుణముగ యాతనల ననుభవించి, తర్వాత చంద్రునిబొంది తిరిగి యాలోకమునకు వచ్చుచున్నారు.

ఇతి ప్రాప్త ఉచ్యతే --

అవ:- ఇట్లు పూర్వపక్షమురాగా సమాధానము జెప్పుటకై,

304. విద్యాకర్మణోరితి తు ప్రకృతత్వాత్. 3-1-17.

టీ:-తు = పూర్వపక్షము యుక్తముగాదు, విద్యాకర్మణోః = ఉపాసనాకర్మలు, ఇతి = దేవయానపితృయాణ ప్రాప్తిసాధనములుగా, ప్రకృతత్వాత్ = ప్రకరణసిద్ధములగుటవలన,

తా:-పూర్వపక్షమయుక్తము. విద్యాకర్మములు మాత్రము ప్రకరణసిద్ధములగుటచే తత్ఫలములగు దేవయాన పితృయాణములు మాత్రము ఉపసంహరింపబడినవి.

తుశబ్దః- పక్షవ్యావృత్త్యర్థః. అనిష్టాదికారిణామపి చన్ద్రప్రాప్తిరస్తీత్యేతన్నోపపద్యతే. కుతః? [విద్యాకర్మణోరితి.] విద్యాకర్మణోః ఫలభోగార్థత్వాద్దేవయానపితృయాణయోః. ఏతదుక్తం భవతి- అనిష్టాదికారిణాం యథావిద్యావిధురత్వాద్దేవయానేన పథా గమనం న సంభవతి; తద్వదేవేష్టాపూర్తదత్తవిధురత్వాత్పితృయాణేన చన్ద్రగమనమపి న సంభవతీతి. దేవయానపితృయాణయోః విద్యావిషయత్వం పుణ్యకర్మవిషయత్వం చ కథమవగమ్యత ఇతి చేత్, ప్రకృతత్వాత్తయోః ప్రకృతా హి దేవయానే విద్యా, పితృయాణే చ కర్మ 'తద్య ఇత్థం విదుర్యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసత'ఇత్యుక్త్వా 'తేఽర్చిషమభి సంభవన్త్యర్చిషోఽహ' రిత్యాదినా దేవయానవచనాత్, 'అథ య ఇమే గ్రామ ఇష్టాపూర్తే దత్తమిత్యుపాసత' ఇత్యుక్త్వా 'తే ధూమమభిసంభవన్తీ' త్యాదినా పితృయాణవచనాచ్చ. 'యే వై కేచాస్మాల్లోకాత్ప్రయన్తి చన్ద్రమసమేవ తే సర్వే గచ్ఛన్తీ'త్యేతదపి వచనం 'య ఇష్టాదికారిణస్తే సర్వ'ఇతి పరిణేయమ్. 17.

సిద్ధాన్తము- సూత్రమునందలి 'తు' శబ్దము పూర్వపక్షము యుక్తముగాదని తెల్పుచున్నది. అనిష్టములొనర్చువారును చంద్రుని బొందుచున్నారనుట యుక్తముగాదు. దేవయాన పితృయాణములు ఫలభోగమునకై ఏర్పడెనుగదా! అనగా బ్రహ్మవేత్తలకుదేవయానమునబోవుట బ్రహ్మవిద్యాఫలమగునట్లు, ఇష్టాదికర్మలనొనర్చినవారలకు పితృయాణమున బోయి చంద్రునిబొందుట వారొనర్చిన కర్మల ఫలము. అనిష్టము లొనర్చినవారలు బ్రహ్మవేత్తలు కానందున, వారలకు దేవయానమున బోవుట ఎట్లు అసంభవమో యట్లే వారు ఇష్టాదికర్మలనొనర్చినవారుకానందున వారికి పితృయాణగమనమును చంద్రప్రాప్తియును అసంభవములు.

దేవయానము బ్రహ్మవిద్యనుగూర్చినదనియు, పితృయాణము పుణ్యకర్మను గూర్చినదనియు నెట్లు తెలియుననిన, శ్రుతులే యావిషయమును జెప్పుచున్నవి. ఎట్లనగా, ఛందోగులు, 'తద్య ఇత్థం విదుః యే చేమే రణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే తేర్చిషమభిసంభవన్తి అర్చిషోఽహః'(ఛా.5-10-1) అనగా, పంచాగ్నివిద్య యందు చెప్పినట్లు ప్రకృతివినిర్ముక్తమగు ప్రత్యగాత్మను బ్రహ్మాత్మకముగ ఉపాసించువారును అరణ్యమున శ్రద్ధతో తపమనబడు పరబ్రహ్మము ఉపాసించువారును అర్చిస్సును, అహస్సును పొందుచున్నారని, దేవయానమును గూర్చియు, 'అథ య ఇమే గ్రామ ఇష్టాపూర్తే దత్తమిత్యుపాసతే తే ధూమమభిసమ్భవన్తి' (ఛా.5-10-3) అనగా, యజ్ఞ,కూపాదిఖనన,దానములనబడుకర్మములను ఆచరించువారు ధూమమునుబొందుచున్నారని, పితృయాణమును గూర్చియు చెప్పుచున్నారు. ఇందుచే 'యే వైకే చాస్మాల్లోకాత్ప్రయన్తి చన్ద్రమసమేవ తే సర్వే గచ్ఛన్తి

'ఈలోకమునుండి పోవువారు చంద్రుని బొందుచున్నారు. అను వాక్యము ఇష్టాదికారులనుగూర్చి మాత్రమే అట్లు జెప్పుచున్నట్లు తెలియుచున్నది. ఇచట అందరనగా కర్మిష్ఠులందరని అర్థము.

నను పాపకర్మణాం చన్ద్రగమనాభావే పఞ్చమాహుత్యసంభవాచ్ఛరీరారమ్భ ఏవ నోపపద్యతే. పఞ్చమ్యామాహుతావాపః పురుషవచసో భవన్తీతి హి శరీరారమ్భశ్శ్రూయతే. సా చాహుతిశ్చన్ద్రప్రాప్తిపూర్వికేతి దర్శితమ్. అతశ్శరీరారమ్భాయైవ తేషామపి చన్ద్రారోహావరోహావవశ్యాభ్యుపేత్యావిత్యత ఆహ -

అవ:- పాపకర్మలొనర్చినవారు చంద్రుని బొందరనుచో, వారి విషయమై పంచమాహుతి అసంభవముగాన, వారికి మరల శరీరము కల్గుటయే అసంభవమగును. ఏలనన, 'పంచమ్యామాహుతావాపః పురుషవచసో భవంతి' ఉదకములు పంచమాహుతియందు పురుషాకారము గలవగుచున్నవి, అని యిట్లు, శరీరోత్పత్తినిగూర్చి శ్రుతులు చెప్పుచున్నవి. మరియు నట్టిపంచమాహుతి యాజీవుడు చంద్రుని బొందినతర్వాత గల్గునదని ముందుచెప్పబడెను. కావున శరీరోత్పత్తికిగానే పాపాత్ములును చంద్రునిబొంది తిరిగివచ్చుచున్నారని యవశ్యమంగీకరింపవలెనని శంకింపగా, నట్టి శంకను పరిహరించుటకై-

305. న తృతీయే తథోపలబ్ధేః. 3-1-18.

టీ:-తృతీయే = తృతీయస్థానమున నుండువాని విషయమై అనగా పాపాత్ముని విషయమై పంచమాహుతిని పొందవలయునన్న నియమములేదు, తథా = అట్లు, ఉపలబ్ధేః = కన్పడుటవలన

తా:- పాపాత్ములు దేహప్రాప్తికై పంచమాహుతిని పొందవలెననెడి నియమములేదు. అట్లు శ్రుతి తెల్పుచున్నది.

తృతీయస్థానస్య శరీరారమ్భాయ న పఞ్చమాహుత్యపేక్షా. కుతః? తథోపలబ్ధేః- తృతీయస్థానశబ్దేన కేవలపాపకర్మాణ ఉచ్యన్తే. తేషాం దేహారమ్భే పఞ్చమాహుత్యనపేక్షత్వముపలభ్యతే. 'వేత్థ యథా కేనాసౌ లోకో న సంపూర్యత' ఇత్యస్య ప్రశ్నస్య ప్రతివచనే 'అథైతయోః పథోర్న కతరేణ చ న తానీమాని క్షుద్రాణ్యసకృదావర్తీని భూతాని భవన్తి జాయస్వ మ్రియస్వేత్యేతత్తృతీయం స్థానం తేనాసౌ లోకో న సంపూర్యత'ఇతి తృతీయస్థానస్య ద్యులోకారోహావరోహాభావేన ద్యులోకాసంపూర్తివచనాదస్య తృతీయస్థానస్య శరీరారమ్భాయ న పఞ్చమాహుత్యపేక్షా. పఞ్చమ్యామాహుతావితి చాపాం పఞ్చమాగ్నిసంబన్ధస్య పురుషవచస్త్వహేతుత్వమాత్రం ప్రతిపాదయతి, నాన్యన్నివారయతి. అవధారణాశ్రవణాత్. 18.

శ్రీ.భా:-తృతీయస్థానముగలవానికి అనగా పాపాత్మునికి శరీరప్రాప్తికై పంచమాహుతిని బొందవలెనన్న నియమములేదు. ఎట్లనిన, ప్రవహణుడను రాజు 'వేత్థ యథా కేనాసౌ లోకో న సంపూర్యతే?' అనగా, నీ చంద్రలోక మెందువలన నిండింపబడలేదో తెలియునా? అను ప్రశ్నకు ఉత్తరమును జెప్పునపుడు, 'అథైతయోః పథోర్న కతరేణ చ తానీమాని క్షుద్రాణ్యసకృదావర్తీని భూతాని భవంతి జాయస్వ మ్రియస్వేత్యేతత్తృతీయం స్థానం తేనాసౌ లోకో న సంపూర్యతే' అపై నీరెండు మార్గములలో దేనితోడను పోగూడదని నరులు గమనాగమనములుగల క్షుద్రభూతములై మరల పుట్టుచు గిట్టుచునుందురు. ఇది మూడవస్థానము. ఈహేతువుచే చంద్రలోకమునకు పోవుటయు మరల నిటకు వచ్చుటయును లేకుండుటచే చంద్రలోకము నిండింపబడలేదని చెప్పియుండుటచే వారు శరీరారంభమునకుగా పంచమాహుతిని బొందనక్కఱలేదు. మరియు 'పంచమ్యామాహుతౌ'అను వాక్యము ఉదకములకు పంచమాగ్నిసంబంధము పురుషశబ్దవాచ్యమగుటకు హేతువని చెప్పుచున్నదేగాని మరొకదానిని నిషేధించుచుండలేదు. అచట అవధారణను జెప్పు శబ్దమేదియును లేదుగదా.

306. స్మర్యతేఽపి చ లోకే. 3-1-19.

టీ:-అపి చ = మరియు, లోకే= లోకమున, స్మర్యతే = (ద్రౌపదీధృష్టద్యుమ్నాదులకు అయోనిజత్వము) స్మరింపబడినది.

తా:-కనుకనే ద్రౌపదీధృష్టద్యుమ్నాదులకు పంచమాహుత్యపేక్షలేకయే శరీరప్రాప్తిగల్గినట్లు భారతాదుల చెప్పబడెను.

పుణ్యకర్మణామపి కేషాంచిత్ పఞ్చమాహుత్యనపేక్షయా దేహారమ్భో లోకే స్మర్యతే ద్రౌపదీధృష్టద్యుమ్న ప్రభృతీనామ్. 19.

శ్రీ.భా:- ద్రౌపదీ,దృష్టద్యుమ్నుడు మొదలగు పుణ్యాత్ములు కొందరకు పంచమాహుత్యపేక్షలేకయే శరీరోత్పత్తి గల్గినట్లు పురాణేతిహాసములవలన తెలియచున్నదిగదా.

307. దర్శనాచ్చ. 3-1-20.

టీ:-దర్శనాచ్చ = స్వేదజోద్భిజ్జములకు పంచమాహుత్యపేక్షలేకయే శరీరోత్పత్తి గల్గుచున్నట్లు శ్రుతివలన తెలియవచ్చుటవలన,

తా:-స్వేదజోద్భిజ్జములకు పంచమాహుత్యపేక్షలేకయే శరీరప్రాప్తి గల్గుచున్నట్లు శ్రుతులవలన తెలిసికొనుచున్నాము.

శ్రుతావపి దృశ్యతే కేషాంచిత్పఞ్చమాహుత్యనపేక్షయా దేహారమ్భః తేషాం ఖల్వేషాం భూతానాం త్రీణ్యేవ బీజాని భవన్త్యణ్డజం జీవజముద్భిజ్జమితి. ఏషూద్భిజ్జస్వేదజయోర్భూతయోః పఞ్చమాహుతిమన్తరేణోత్పత్తిర్దృశ్యతే. 20.

శ్రీ.భా:-కొన్నిటికి పంచమాహుత్యపేక్షలేకయే దేహోత్పత్తి గల్గుచున్నట్లు శ్రుతివలన తెలియుచున్నది. 'తేషాం ఖల్వేషాం భూతానాం త్రీణ్యేవ బీజాని భవన్తి అణ్డజం జీవజముద్భిజ్జమితి' అను వాక్యమున, ఈభూతములన్నిటికిని అండజమనియు, జీవజమనియు, ఉద్భిజ్జమనియును మూడు విధములు. అందు ఉద్భిజ్జస్వేదజములనెడి భూతములు పంచమ్యాహుత్యపేక్షలేకయే పుట్టుచున్నట్లు తెలియుచున్నది.

నను స్వేదజానామత్ర న సంకీర్తనమస్తి, త్రీణ్యేవ బీజానీతి వచనాత్. తత్రాహ-

అవ:-అండజ,జీవజ,ఉద్భిజ్జములనెడి మూడువిధములగు బీజములుమాత్రమే యీపై శ్రుతియందు చెప్పబడెనుగాని స్వేదజము చెప్పబడలేదే యనెడి శంకను పరిహరించుటకై-

308. తృతీయశబ్దావరోధస్సంశోకజస్య. 3-1-21.

టీ:-సంశోకజస్య = స్వేదజమునకు తృతీయశబ్దావరోధః = శ్రుతియందు మూడవదగు ఉద్భిజ్జశబ్దముచే ఉపసంగ్రహము, (కృతః = చేయబడినది.)

తా:-పూర్వోక్త శ్రుతియందు ఉద్భిజ్జశబ్దముచే స్వేదజములుగూడ గ్రహింపబడెను.

సంశోకజస్య-స్వేదజస్యాపి 'అణ్డజం జీవజముద్భిజ్జమిత్యత్ర తృతీయేనోద్భిజ్జశబ్దేనావరోధః సంగ్రహో విద్యత'ఇత్యర్థః అతః కేవలపాపకర్మణాం చన్ద్రప్రాప్తిర్నసంభవతి. 21. (ఇతి అనిష్టాదికార్యధికరణమ్, 3.)

శ్రీ.భా:-మూడవదియగు నుద్భిజ్జశబ్దముచే స్వేదజములున్ను, గ్రహింపబడుచున్నవి. కనుక కేవలము పాపకర్మలొనర్చువారు చంద్రుని బొందనేరరు. (అనిష్టాదికార్యధికరణము ముగిసెను.3)

72. తత్స్వాభావ్యాపత్త్యధికరణమ్ 3-1-4

309. తత్స్వాభావ్యాపత్తిరుపపత్తేః. 3-1-22.

టీ:-ఉపపత్తేః = ఉపపత్తివలన, తత్స్వాభావ్యాపత్తిః = వానితో సాదృశ్యమును బొందుట యగును.

తా:-ఈ లోకమునకు తిరిగి వచ్చునపుడు జీవుడు ఆకాశాదులతో సాదృశ్యమునుబొందుచున్నా డనుట ఉపపన్నము.

ఇష్టాదికారిణోభూతసూక్ష్మపరిష్వక్తాస్సానుశయాశ్చన్ద్రమసోవరోహన్తీత్యుక్తమ్. అవరోహప్రకారశ్చ 'అథైతమే వాధ్వానం పునర్నివర్తన్తే యథేతమాకాశమ్ ఆకాశాద్వాయుం వాయుర్భూత్వా ధూమో భవతి ధూమో భూత్వాఽభ్రం భవతి అభ్రం భూత్వామేఘో భవతి మేఘో భూత్వా ప్రవర్షతీ'తి వచనాత్ 'యథేతమనేవం చే'త్యుక్తమ్. తత్రాస్యాకాశాదిప్రతిపత్తౌ దేవమనుష్యాది భావవదాకాసాదిభావః, ఉత తత్సాదృశ్యాపత్తిమాత్రమితి విశయే శ్రద్ధావస్థస్య సోమభావవదవిశేషాదాకాశాదిభావః.

శ్రీ.భా:-ఇష్టాదికారులు భూతసూక్ష్మములతో గూడి, కర్మశేషముగలవారై చంద్రమండలమునుండి యీ లోకమునకు తిరిగి వచ్చుచున్నారని చెప్పబడెను. మరియు వీరు ఇచటికి వచ్చుమార్గమును గూర్చి'అథై తమేవాధ్వానం

పునర్నివర్తన్తే యథైతమాకాశమాకాశాద్వాయుః వాయుర్భూత్వా ధూమో భవతి ధూమో భూత్వాఽభ్రం భవతి అభ్రం భూత్వా మేఘో భవతి మేఘో భూత్వా ప్రవర్షతి' ఈ శ్రుతివాక్యము ముందుపోయిన యీ మార్గమున తిరిగి వచ్చుచున్నారు. ఆకాశమును బొంది వాయువై, ధూమమై, మేఘమండలమై మేఘమై వర్షరూపమున క్రిందపడుచున్నాడని చెప్పుచుండుటచే వీరు లోకాంతరమునకు బోయెడి మార్గమును, తిరిగివచ్చెడి వేరొక మార్గమును చెప్పబడెను. ఇటనొక సంశయముగలదు.

సంశయము- జీవుడాకాశవాయ్వాదులుగా నగుచున్నాడనగా, దేవమనుష్యాదిరూపమగు శరీరములను బొందుచున్నట్లు ఆకాశవాయ్వాదిరూపమగు శరీరమును బొందుచున్నాడా? లేక, ఆకాశవాయ్వాదులతో సాదృశ్యము మాత్రము బొందుచున్నాడా?

పూర్వపక్షము- దీనిని గూర్చి విశేషమేదియును జెప్పియుండనందున పూర్వము శ్రద్ధయనబడు ఉదకరూపమున నుండు జీవుడు సోమశరీరమును బొందినట్లు ఇచటను ఆకాశాది శరీరమును బొందుచుండెననుట యుక్తమనిన,

ఇతి ప్రాప్తే తత్స్వాభావ్యాపత్తిరేవేత్యుచ్యతే. తత్స్వాభావ్యాపత్తిః-తత్సాదృశ్యాపత్తిరిత్యర్థః. కుత ఏతత్? ఉపపత్తేః-సోమభావమనుష్యభావాదౌహిసుఖదుఃఖోపభోగాయతద్భావః. అత్ర త్వాకాశాదౌ సుఖదుఃఖోపభోగాభావాత్తద్భావానుపపత్తేస్తదాపత్తివచనం తత్సంసర్గకృతతత్సాదృశ్యాపత్త్యభిప్రాయమ్. 22. (ఇతి తత్స్వాభావ్యాపత్త్యధికరణమ్,-4)

సిద్ధాన్తము- ఈ జీవుడు ఆకాశాదులతో సాదృశ్యమును బొందుచున్నాడనుట యుక్తము. ఏలనన ఇతడు సుఖదుఃఖానుభవమునకై సోమదేవమనుష్యాదిశరీరములను బొందుచున్నాడు అట్లిచట నాకాశాదిరూపమును బొందనపుడు సుఖదుఃఖముల యనుభవము కన్పించుటలేదే? కనుకనితడాకాశాది శరీరమును బొందుట యసంభవము. కావున నితనికిగల ఆకాశాదిసంబంధముచే గల్గు తత్సాదృశ్యమునుబట్టి యితడు తద్భావమును బొందుచున్నట్లు శ్రుతి చెప్పుచున్నది. (తత్స్వాభావ్యాపత్త్యధికరణము ముగిసెను-4)

73. నాతిచిరాధికరణమ్ 3-1-5

310. నాతిచిరేణ విశేషాత్. 3-1-23.

టీ:- విశేషాత్ = వ్రీహ్యాది నిష్క్రమమున విశేషమును చెప్పియున్నందున, నాతిచిరేణ = అతిశీఘ్రకాలమున, (జీవునికి ఆకాశాదికమునుండి నిర్గమనము కల్గును.)

తా:- వ్రీహ్యాదినిష్క్రమమున విశేషము చెప్పియుండుటచే జీవుడు ఆకాశాదులను శీఘ్రముగ విడుచుచున్నట్లు తెలియుచున్నది.

ఆకాశప్రాప్తిప్రభృతి యావద్వ్రీహ్యాదిప్రాప్తి కిం తత్ర తత్ర నాతిచిరం తిష్ఠతి, ఏత అనియమ ఇతి విశయే నియమహేత్వభావాదనియమః ఇతి ప్రాప్తే ఉచ్యతే నాతిచిరేణేతి. కుతః? విశేషాత్-ఉత్తరత్ర వ్రీహ్యాదిప్రాప్తౌ 'అతో వై ఖలు దుర్నిష్ప్రపతర'మితి విశిష్య కృచ్ఛ్రనిష్క్రమణత్వాభిధానాత్, పూర్వత్ర హ్యాకాశాదిప్రాప్తావచిరనిష్క్రమణం గమ్యతే. దుర్నిష్ప్రపతరమితి ఛాన్దసస్తశబ్దలోపః. దుర్నిష్ప్రపతరమ్- దుఃఖనిష్క్రమణతరమిత్యర్థః.23. (ఇతి నాతిచిరాధికరణమ్, 5.)

సంశయము- ఇట్లాకాశప్రాప్తిమొదలు వ్రీహ్యాది ప్రాప్తివరకును ఆయా అవస్థలందు జీవుడు బహుస్వల్పకాలము మాత్రమే ఉండునా? లేక ఇంతకాలము ఉండునని నియమమేమియును లేదా?

పూర్వపక్షము- ఇంతకాలముండునని నిరూపించు హేతువులేవియును లేనందున, అతడు ఇంతకాలము ఉండునను నియమము లేదనుట యుక్తమనిన,

సిద్ధాంతము- ఇట్లు చెప్పరాదు. 'అతో వై ఖలు దుర్నిష్ప్రపతరమ్' అనగా, వ్రీహ్యాదులనుండి జీవుడు కష్టముతో బయల్వెడలుచున్నాడను శ్రుతివాక్యమున వ్రీహ్యాది నిష్క్రమమును గూర్చి 'కష్టముతో బయల్వెడలుట' అనబడు విశేషము చెప్పియుండుటచే ఇతడు ఆకాశాద్యవస్థల యందు స్వల్పకాలము మాత్రముండునని తెలియుచున్నది.

విశేషము చెప్పియుండుటచే ఇతడు ఆకాశాద్యవస్థల యందు స్వల్పకాలము మాత్రముండునని తెలియుచున్నది. 'దుర్నిష్ప్రపతరమ్'అనునది ఛాందసరూపము. 'దుర్నిష్ప్రపతరమ్' అనగా కష్టముతో బయల్వెడలుట అని అర్థము. (నాతిచిరాధికరణము ముగిసెను-5)

74. అన్యాధిష్ఠితాధికరణమ్ 3-1-6

311. అన్యాధిష్ఠితే పూర్వవదభిలాపాత్ 3-1-24.

టీ:- అన్యాధిష్ఠితే = అన్యజీవులచే నధిష్ఠింపబడిన వ్రీహ్యాదులందు, పూర్వవత్ = పూర్వము ఆకాశవాయ్వాదులందువలెనే సంసర్గమాత్రమును, అభిలాపాత్ = ఇచటగూడ చెప్పుటవలన.

తా:-ఇంతకు పూర్వము 'ఈ జీవులాకాశవాయ్వాదులగుచున్నారు'అనుచోట ఆకాశవాయ్వాదులతో సంబంధమును పొందుచున్నారన్నట్లు ప్రకృతమునను వ్రీహ్యాదులతో సంబంధమునుమాత్రము పొందుచుండిరనుట యుక్తము.

'అవరోహన్తో జీవా వ్రీహ్యాదిభావేన జాయన్త'ఇతి శ్రూయతే 'మేఘో భూత్వా ప్రవర్షతి త ఇహ వ్రీహియవా ఓషధివనస్పతయస్తిలమాషా ఇతి జాయన్త' ఇతి. తే కిమన్యైర్భోక్తృభిర్వ్రీహ్యాదిశరీరైరధిష్ఠితాన్వ్రీహ్యాదిన్సంశ్లిష్యన్తి, ఉత తే భోక్తారో వ్రీహ్యాదిశరీరా జాయన్త ఇతి విశయే. 'జాయన్త ఇతి వచనాద్దేవో జాయతే మనుష్యో జాయత'ఇతివద్వ్రీహ్యాదిశరీరా ఏవ.

శ్రీ.భా:- ఈ లోకమునకు మరలవచ్చు జీవులనుగూర్చి 'మేఘో భూత్వా ప్రవర్షతి ఇహ వ్రీహియవా ఓషధివనస్పతయస్తిలమాషా జాయంతే' (ఛా.5-10-6)అను శ్రుతివాక్యముమేఘములై వర్షరూపమై వడ్లు, నువ్వులు, మినుములు మొదలగునవిగా నిచట జన్మించుచున్నారని చెప్పుచున్నది. ఇందొక సందియము-

సంశయము- ఈ జీవులు వ్రీహియవాదులను శరీరముగాగల జీవాంతరమునకు శరీరభూతములగు వ్రీహియవాదులతో సంబంధము గలవారగుచున్నారనుట ఈ శ్రుతి అభిప్రాయమా?లేక ఈజీవులు వడ్లు మొదలగు ధాన్యరూపమగు శరీరము కలవారై ఇచట జన్మించుచున్నారనుట ఈశ్రుతి అభిప్రాయమా?

పూర్వపక్షము- వడ్లు, నువ్వులు, యవలు మొదలగు ధాన్యములుగా జన్మించుచున్నారని శ్రుతిచెప్పుటచే వ్రీహియవాదిరూపమగు శరీరముగలవారై జీవులిచట జన్మించుచున్నారనుట శ్రుతిఅభిప్రాయము. 'జన్మించుచున్నారు' అని శ్రుతిచెప్పుటచే 'మనుష్యుడుగా జన్మించుచున్నాడు దేవతగా జన్మించుచున్నా'డనుచోట మనుష్యాదిశరీరము గలవారై జన్మించుచుండెనని తెలియుచున్నట్లు ప్రకృతమున వ్రీహ్యాదిశరీరముగలవారై జన్మించుచున్నట్లు తెలియుచున్నది.

ఇతి ప్రాప్త ఉచ్యతే- [అన్యాధిష్ఠితే] ఇతి. జీవాన్తరేణాధిష్ఠితే వ్రీహ్యాదిశరీరే తేషాం సంశ్లేషమాత్రమేవ. కుతః? [పూర్వవదభిలాపాత్.] ఆకాశాదిమేఘపర్యన్తవత్ కేవలతద్భావాభిలాపాత్. యత్ర హి భోక్తృత్వమభిప్రేతమ్, తత్ర తత్సాధనభూతం కర్మాభిలప్యతే 'రమణీయచరణాః...కపూయచరణా'ఇతి. ఇహ చాకాశాదివన్నాభిలప్యతే కర్మ, ఫలప్రదానే ప్రవృత్తస్య స్వర్గోపభోగ్యఫలస్యేష్టాదేః కర్మణః స్వర్గోపభోగాదేవ సమాప్తత్వాత్, అనారబ్ధస్య 'రమణీయచరణాః...కపూయచరణాః' ఇతి వక్ష్యమాణత్వాత్, మధ్యే కర్మాన్తరాభావాచ్చ. అత ఆకాశాదిభావవచనవద్వ్రీహ్యాదిభావేన జన్మవచనమౌపచారికమ్. 24.

సిద్ధాన్తము- ఇంతకుముందు ఈజీవులు ఆకాశవాయ్వాదులగుచున్నారను తావున, ఆకాశాదులతో సంబంధమునుమాత్రము బొందుచున్నారనినట్లు, ప్రకృతమునను వ్రీహ్యాద్యవస్థను అనగా, జీవాంతరమునకు శరీరభూతములగు వ్రీహ్యాదులతో సంబంధమునుమాత్రము బొందుచుండిరనుట యుక్తము. కర్మానుభవమునకగు జన్మమును చెప్పదలచినచోట్లనెల్లను పుణ్యవంతులు పుణ్యజన్మమును, పాపాత్ములు పాపజన్మమును పొందుదురని నిట్టికర్మముసహితము కన్పించుచున్నది. ప్రకృతముననో, ఆకాశాదులుగననగుచున్నారను తావునవలె కర్మమేదియు చెప్పబడలేదు. ఏలనన, స్వర్గమునననుభవింపదగు ఫలముగలదియు, అట్టిఫలము నిచ్చుటకై ప్రవృత్తమగు ఇష్టాదికర్మము స్వర్గానుభవమువలెనే ముగియుచున్నది. ఫలమునిచ్చుటకై ప్రవృత్తముగాని కర్మము, మరల

వీరిచటికి వచ్చినప్పుడు వీరికి జన్మహేతువగుచున్నదని 'రమణీయచరణాః', 'కపూయచరణాః' అనుటచే చెప్పబూనిరి. ఈ మధ్యకాలమున వీరలచే ననుభవింపదగిన మరొక కర్మమేమున్నదనగా నేమియునులేదు.కనుక వీరలింతకుపూర్వము ఆకాశాదులతోసంబంధమును బొందినటుల ప్రకృతముననుు వ్రీహ్యాదులతో సంబంధమాత్రము బొందుచున్నారనుట యుక్తము. శ్రుతియందు 'జాయన్తే - జన్మించుచున్నారు' అనుపదము గౌణార్థము.

312. అశుద్ధమితి చేన్న శబ్దాత్. 3-1-25.

టీ:-అశుద్ధం = (పశుహింసాదిసంబంధముగలదైనందున) యజ్ఞాదికర్మము అపవిత్రము, ఇతిచేత్= ఇట్లన్నచో, న = అదిసరికాదు, ఏలననగా శబ్దాత్ = (జ్యోతిష్టోమాదియజ్ఞకర్మమహింసాత్మకమని చెప్పునట్టి) శాస్త్రమువలన,

తా:- జ్యోతిష్టోమాదియజ్ఞకర్మమునకు పశుహింసాది సంబంధముండుటచే నది అపవిత్రమన్నచో, నట్లుకాదు. జ్యోతిష్టోమాది కర్మములట్టివికావని శాస్త్రము చెప్పుచున్నదికదా.

నైతదస్తి, యద్యన్యాధిష్ఠితే వ్రీహ్యాదిశరీరే సంశ్లేషమాత్రమ్, భోక్తృత్వహేత్వభావాన్న వ్రీహ్యాదిభావేన జన్మేతి; భోక్తృత్వహేతుసద్భావాత్; స్వర్గోపభోగ్యఫలమిష్టాదికర్మైవాశుద్ధమ్- పాపమిశ్రమ్, అగ్నీషోమీయాదిహింసాయుక్తత్వాత్. హింసా చ 'న హింస్యాత్ సర్వాభూతానీ'తి నిషిద్ధత్వాత్ పాపమేవ. న చాత్ర పదాహవనీయాదివదుత్సర్గాపవాదభావస్సంభవతి, భిన్నవిషయత్వాత్. అగ్నీషోమీయహింసావిధిర్హింసాయాః క్రతూపకారకత్వం బోధయతి. 'న హింస్యాది'తి తు హింసాయాః ప్రత్యవాయఫలత్వమ్. అథోచ్యేత, అగ్నీషోమీయాదిషు విధితః ప్రవృత్తేర్న తద్విషయం నిషేధవిధిరాస్కన్దతి, రాగప్రాప్తవిషయత్వాత్తస్యేతి. నైవమ్, ఇహాపి రాగప్రాప్తేరవిశిష్టత్వాత్. 'స్వర్గకామో యజేతే'త్యేవమాదౌ హి కామినః కర్తవ్యతయా యాగాద్యుపదేశాద్యాగాదేః స్వర్గాదిసాధనత్వమవగమ్య ఫలరాగత ఏవ యాగాదౌ ప్రవర్తతే. అగ్నీషోమీయాదిష్వపి తేషాం ఫలసాధనభూతస్య యాగాదేరుపకారకత్వం శాస్త్రాదవగమ్య రాగాదేవ ప్రవర్తతే. లౌకిక్యామపి హింసాయాం కేనచిత్ ప్రమాణేన హింసాయాః స్వసమీహితసాధనత్వమవగమ్య రాగాత్ప్రవర్తత ఇతి న కశ్చన విశేషః. తథా నిత్యేష్వపి కర్మసు 'సర్వవర్ణానాం స్వధర్మానుష్ఠానే పరమపరిమితం సుఖమి'త్యాదివచనాత్ ఫలసాధనత్వమవగమ్య రాగాదేవ ప్రవృత్తిరితి తేషామప్యశుద్ధియుక్తత్వమ్. అతః ఇష్టాదీనాం పాపమిశ్రత్వేనాశుద్ధియుక్తానాం స్వర్గేఽనుభావ్యం ఫలం స్వర్గేఽనుభూయ హింసాంశస్య ఫలం వ్రీహ్యాదిస్థావరభావేనానుభూయతే. స్థావరభావం చ పాపఫలం స్మరన్తి 'శరీరజైః కర్మదోషైర్యాతి స్థావరతాం నరః'ఇతి. అతో వ్రీహ్యాదిభావేన భోగాయానుశయినో జాయన్త ఇతి చేత్, తన్న; కుతః? శబ్దాత్ అగ్నీషోమీయాదేస్సంజ్ఞపనస్య స్వర్గలోకప్రాప్తిహేతుతయా హింసాత్వాభావశబ్దాత్. పశోర్హి సంజ్ఞపననిమిత్తాం స్వర్గలోకప్రాప్తిం వదన్తం శబ్దమామనన్తి. 'హిరణ్యశరీర ఊర్ధ్వః స్వర్గం లోకమేతీ'త్యాదికమ్. అతిశయితాభ్యుదయసాధనభూతో వ్యాపారోఽల్పదుఃఖదోఽపి న హింసా, ప్రత్యుత రక్షణమేవ. తథా చ మన్త్రవర్ణః 'న వా ఉ ఏతన్మ్రియసే నరిష్యసి దేవాన్ ఇదేషి పథిభిస్సుగేభిః। యత్ర యన్తి సుకృతో నాపి దుష్కృతస్తత్రత్వా దేవస్సవితా దధాత్వితి॥' చికిత్సకం చ తాదాత్వికాల్పదుఃఖకారిణమపి రక్షకమేవ వదన్తి పూజయన్తి చ తజ్జ్ఞాః. 25.

శ్రీ.భా:-జన్మము కర్మోపభోగమునకుగా నేర్పడునదిగదా. అయితే యాలోకమునకు మరల వచ్చు జీవులు మార్గమధ్యమున ననుభవింపదగిన కర్మమేదియును లేనందున వీరు మరల నిచటకు వచ్చునపుడు జీవాంతరాధిష్ఠితమగు వ్రీహ్యాదిశరీరముతో సంబంధమునుమాత్రము బొందుచున్నారుగాని వారు వ్రీహ్యాదిశరీరముగలవారై జన్మించుటలేదని పూర్వసూత్రమున ప్రతిపాదింపబడెను.

ఆక్షేపము- ఐనను, అట్లు చెప్పరాదు. వీరు వ్రీహ్యాదిరూపమగు శరీరముగలవారై పుట్టుచుండిరనుట యుక్తము. ఏలనన, ఈ వ్రీహ్యాదిశరీరమునందుండునపుడు వీరిచే ననుభవింపబడుకర్మము కలదు. ఎట్లన, వీరొనర్చు ఇష్టాదికర్మలే పాపమిశ్రములు. అవి అగ్నీషోమీయముమొదలగు జంతుహింసతోగూడి యున్నట్టివిగదా! హింసయన్ననో, 'న హింస్యాత్ సర్వా భూతాని' అను శాస్త్రముచే నిషేధింపబడినదగుటవలన నది పాపమే.

పదాహవనీయాదులయందువలె ఉత్సర్గాపవాదన్యాయప్రకారము [ఉత్సర్గము = సామాన్యము, అపవాదము = విశేషము సామాన్యముగ నొక విషయమునుజెప్పి అందు కొంత విశేషవాక్యముతో నిషేధించినచో, నది

ఉత్సర్గాపవాదన్యాయమనబడును. 'సర్వేభ్యో బ్రాహ్మణేభ్యో దధి దీయతాం, న తు మాణవకస్య' అనగా, బ్రాహ్మణులందరికి పెరుగునీయుము, మాణవకునికి మాత్రము ఈయవలదు, అన్నపుడు బ్రాహ్మణులందరికిని పెరుగునీయుమని సామాన్యముగా చెప్పుటచే మాణవకుడను బ్రాహ్మణునికిని దధిదానము ప్రాప్తమైయుండగా, మాణవకునికి మాత్రము ఈయవలదనెడి విశేషవాక్యముచే తెల్పబడిన నిషేధము మాణవకునియెడల వర్తించుచున్నది. ఈరెండు వాక్యములును దధిదానరూపమగు నొక్కటియే విషయమునుగూర్చినవగుటచే ఉత్సర్గాపవాదన్యాయమున కిచట ఉపయోగము గలదు. ప్రకృతముననో, వాక్యములు భిన్నములైనందున వానికి పరస్పరము విరోధము లేదుగాన, నది వర్తింపదు. ఈన్యాయము ఆహవనీయాదిహోమములనుగూర్చి పూర్వమీమాంసకులు ఉపయోగించియున్నారు.] ఇచట హింసను నిషేధించు 'న హింస్యాత్సర్వా భూతాని' యను దానిని సామాన్యశాస్త్రముగాను, అగ్నీషోమీయాది (జంతు) హింసను విధించునట్టి 'అగ్నీషోమీయం పశుమాలభేత' అనుదానిని విశేషశాస్త్రముగాను గ్రహింపుమన్నచో, నట్లు గ్రహింపరాదు. ఏలనన, ఒకే విషయమునుగూర్చి రెండుశాస్త్రములు పరస్పరవిరుద్ధవిధులను విధించుచోటమాత్రమే యీ న్యాయము ఉపయుక్తమగుచున్నది. ప్రకృతమున, ఈరెండుశాస్త్రములు భిన్నభిన్న విషయములనుగూర్చి భిన్నభిన్నవిధులను విధించుచున్నవి. ఎట్లన, 'అగ్నీషోమీయం పశుమాలభేత' అనెడి శాస్త్రము జంతుహింసక్రతువునకుపకరించునని తెల్పుచున్నది. 'న హింస్యాత్సర్వా భూతాని'అను శాస్త్రము జంతుహింసచే పాపముగల్గునని విధించుచున్నది.

ఒకవేళ జంతుహింస శాస్త్రమునవిధింపబడుటచే 'న హింస్యాత్' అనెడి శాస్త్రము శాస్త్రవిహితమగు హింసను నిషేధించక రాగప్రాప్తమగు హింసను నిషేధించునన్నచో అట్లనరాదు. ఏలననగా, రాగపరవశత్వమునది ప్రకృతమునను సమానమే. ఎట్లన, 'స్వర్గకామో యజేత' అనగా స్వర్గమును గోరువాడు యజ్ఞమును చేయవలెను, అను శాస్త్రవిధి స్వర్గప్రాప్తియందలి అనురాగముచే యజ్ఞములందు ప్రవర్తింపజేయుచున్నది. అట్లు ఫలసాధనములగు యజ్ఞాదులకు అగ్నీషోమీయాదిజంతుహింస యుపకారకమని శాస్త్రములచేనెరిగి దానియందలి అనురాగముచే చేయుచున్నాడు. ఏదైననొక ప్రమాణమువలన జంతుహింస యిష్టసాధనమని యెరిగి దానియందనురాగముచే లౌకికజంతుహింసయును జేయుచున్నాడు. కావున శాస్త్రవిహిత జంతుహింసయును లౌకిక జంతుహింసవలెనే అనురాగవశముచే చేయబడునదియే. ఈ రెంటికిని భేదములేదు.

మరియు, 'సర్వవర్ణానాం స్వధర్మానుష్ఠానే పరమపరిమితం సుఖం' అనగా బ్రాహ్మణాదివర్ణస్థులు తమతమ వర్ణధర్మముల ననుష్ఠించుచో, అపరిమితమును శ్రేష్ఠమును నగు సుఖమును బొందుదురు, అనెడి శాస్త్రముచే పరమసుఖమునందలి యపేక్షతో చేయబడు నిత్యకర్మలును అనురాగవశముననే చేయబడునవగుటచే నిత్యకర్మలును అపవిత్రములే.

కనుక ఇష్టాదికర్మలు పాపమిశ్రితములగుటచే వానినొనర్చినవారు, స్వర్గాదిలోకముల కర్మఫలముల ననుభవించి తిరిగి యీలోకమునకు వచ్చునప్పుడు వ్రీహ్యాదిస్థావరశరీరములతో జన్మించి అనుభవించుచుండిరనుట యుక్తము. 'శరీరజైః కర్మదోషైర్యాతి స్థావరతాం నరః' అను స్మృతివాక్యము శరీరమువలనకలుగు దుష్కర్మములవలన నరుడు స్థావరభావమును పొందుచున్నాడని స్థావరశరీరమును బొందుట పాపఫలమనుచున్నది. కావున నీలోకమునకు వచ్చుజీవులు పాపకర్మల ననుభవించుటకే, వ్రీహ్యాదిశరీరములు గలవారై జన్మించుచుండిరనుటయుక్తమనిన,

సమాధానము- అట్లనరాదు. అగ్నీషోమీయాది (జంతు) హింస స్వర్గప్రాప్తిహేతువని వేదశాస్త్రములు చెప్పుచున్నందున దానినొక హింసనుగా ఎన్నదగదు. ఎట్లన 'హిరణ్యశరీర ఊర్ధ్వస్స్వర్గం లోకమేతి' అనెడి

వేదవాక్యములు యజ్ఞమున జంపబడిన జంతువు సువర్ణశరీరముగలదై స్వర్గలోకమును బొందుచున్నదని చెప్పుచున్నవి. అధికసుఖమునిచ్చుపని, అల్పదుఃఖముతోగూడినదైనను నది హింసయనబడక రక్షణమని చెప్పబడుచున్నది. అట్లే మంత్రవర్ణము సహితము 'నవా ఉ ఏతన్మ్రియసే నరిష్యసి దేవాన్ ఇదేషి పథిభిస్సుగేభిః యత్ర యన్తి సుకృతో నాపి దుష్కృతస్తత్రత్వాదేవ స్సవితా దధాతు' అనగా ఓ యజ్ఞగతసత్త్వమా! నీవిందువలన మృతినొందవు నశింపవు, సులభమార్గమున దేవతలను బొందుచున్నావు, ఎచటికి పుణ్యవంతులు పోవుదురో పాపిష్ఠులు పోనేరరో, యచ్చటికి నిన్ను సవితృదేవత తీసుకుపోవుగాక అనుటచే యజ్ఞమున చంపబడిన జంతువునకు దేవత్వప్రాప్తిని చెప్పుచున్నది. వైద్యుడు తత్కాలమునందు రోగికి కొంచెము దుఃఖమును గల్గజేసినను దానినెరిగినవారు రక్షకునిగ జెప్పుచు పూజించుచున్నారుగదా.

313. రేతస్సిగ్యోగోऽథ. 3-1-26.

టీ:-అథ = వ్రీహ్యాదిభావానంతరము, రేతస్సిగ్యోగః = రేతస్సిక్కుతోటి సంబంధము, (ఆమ్నాయతే = పఠింపబడుచున్నది.)

తా:-వ్రీహ్యాదిభావానంతరము ఈ జీవులకు రేతస్సును విడుచునట్టి పురుషునితో సంబంధమును శ్రుతి చెప్పుచున్నది.

ఇతశ్చౌపచారికం వ్రీహ్యాదిజన్మవచనమ్. వ్రీహ్యాదిభావవచనానన్తరం 'యో యో హ్యన్నమత్తి యో రేతస్సిఞ్చతి తద్భూయ ఏవ భవతీ'తి రేతస్సిగ్భావోऽనుశయినాం శ్రూయమాణో యథా తద్యోగమాత్రం ప్రతిపాదయతి, తద్వద్వ్రీహ్యాది భావోऽపీత్యర్థః. 26.

శ్రీ.భా:- తిరిగి యీలోకమునకు వచ్చు జీవుడు వ్రీహ్యాది భావమును బొందుచున్నాడనిచెప్పినతర్వాత 'యో యో హ్యన్నమత్తి యో యో రేతస్సిఞ్చతి తద్భూయ ఏవ భవతి' (ఛా.5-10-6) అనగా ఎవ్వడెవ్వడు అన్నమును తినుచున్నాడో మరియు నెవ్వడెవ్వడు రేతస్సును స్త్రీగర్భమున విడుచుచున్నాడో అట్టి పురుషునితో జీవుడు సంబంధించుచున్నాడను వాక్యమున జీవులకు రేతస్సేచన మొనర్చునట్టి పురుషులతో కేవలము సంబంధమాత్రము చెప్పుటయే శ్రుత్యభిప్రాయము. కావున శ్రుతియందు వ్రీహ్యాదులుగ జన్మించుచున్నారని వ్రీహ్యాదులతోసంబంధము కలవారగుచున్నారని భావము.

314. యోనేశ్శరీరమ్ 3-1-27.

టీ:- యోనేః = యోనివలన శరీరం = శరీరము (జాయతే - కల్గుచున్నది.)

తా:-యోనివలన శరీరము కల్గుచున్నది.

యోనిప్రాప్తేః పశ్చాదేవానుశయినాం శరీరప్రాప్తిః, తత్రైవ సుఖదుఃఖోపభోగసద్భావాత్. తతః ప్రాగాకాశాది ప్రాప్తిప్రభృతితద్యోగమాత్రమేవేత్యర్థః. 27. (ఇతి అన్యాధిష్ఠితాధికరణమ్-6)

ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే తృతీయస్యాధ్యాయస్య ప్రథమఃపాదః।

శ్రీ.భా:- ఈలోకమునకు తిరిగివచ్చు జీవులు యోనిని (స్త్రీ గర్భమును) పొందిన తర్వాత శరీరముగలవారగుదురు. శరీరమునందే వీరలు సుఖదుఃఖరూపమగు కర్మఫలముననుభవించుచున్నారు. కావున పూర్వము వీరుపొందునట్టి ఆకాశాదిభావము అట్టి ఆకాశాదులతో సంబంధమాత్రమని సిద్ధమగుచున్నది. (అన్యాధిష్ఠితాధికరణము ముగిసెను. 6.)

తృతీయాధ్యాయమున ప్రథమపాదము సమాప్తము.

తృతీయాధ్యాయే ద్వితీయపాదః

75. సంధ్యాధికరణమ్ 3-2-1

315. సన్ధ్యేసృష్టిరాహహి. 3-2-1.

టీ:- సంధ్యే = స్వప్నమున, సృష్టిః = సృష్టి (జీవేనైవ = జీవునిచేతనే, క్రియతే = చేయబడుచున్నది) ఆహ హి = అట్లు శ్రుతియే చెప్పుచున్నది.

తా:- స్వప్నమందు రథాదులను సృజించువాడు జీవుడే. అట్లే శ్రుతియును చెప్పుచున్నది.

ఏవం కర్మానురూపగమనాగమనజన్మాదియోగేన జాగ్రతో జీవస్య దుఃఖిత్వం ఖ్యాపితమ్. ఇదానీమస్య స్వప్నావస్థా పరీక్ష్యతే. స్వప్నమధికృత్య శ్రూయతే 'న తత్ర రథా న రథయోగా న పన్థానో భవన్తి, అథ రథాన్ రథయోగాన్ పథస్సృజతే, న తత్రానన్దాముదః ప్రముదో భవన్తి, అథానన్దాన్ ముదః ప్రముదః సృజతే, న తత్ర వేశన్తాః పుష్కరిణ్యః స్రవన్త్యో భవన్తి, అథ వేశాన్తాః పుష్కరిణ్యః స్రవన్త్యః సృజతే స హి కర్తే'తి. తత్ర సంశయః-కిమియం రథాదిసృష్టిర్జీవేనైవ క్రియతే, ఆహోస్విదీశ్వరేణేతి. కిం యుక్తమ్? సన్ధ్యే సృష్టిర్జీవేనేతి. కుతః? సన్ధ్యం-స్వప్నస్థానముచ్యతే. 'సన్ధ్యం తృతీయం స్వప్నస్థాన'మితి వచనాత్. సా తు జీవేనైవ క్రియతే. 'సృజతే స హి కర్తే'త్యాహ హి. స్వప్నదృగ్జీవ ఏవ తత్ర ప్రతీయతే. 1.

- ప్రథమ ద్వితీయ పాదములకుగల పరస్పర సంబంధము -

శ్రీ.భా:- జీవుడు స్వకర్మానుగుణముగ స్వర్గాదిలోకములకు జని మరల నిచటకువచ్చి జన్మించుననుటచే అతడు జాగ్రదవస్థయందు దుఃఖముల ననుభవించుచున్నాడని ప్రథమపాదమున తెల్పెను. ఈపాదమున ఇతని స్వప్నావస్థనుగూర్చి విచారింపబడును. వాజసనేయులు స్వప్నమునుగూర్చి చెప్పు సందర్భమున 'న తత్ర రథా న రథయోగా న పంథానో భవంతి, అథ రథాన్ రథయోగాన్ పథస్సృజతే న తత్రానందా ముదః ప్రముదో భవంతి అథానందాన్ ముదః ప్రముదస్సృజతే న తత్ర వేశంతాః పుష్కరిణ్యస్స్రవంత్యో భవంతి అథ వేశంతాన్ పుష్కరిణ్యః స్రవంత్యః సృజతే స హి కర్తా'(బృ.6-3-10) అనగా స్వప్నమున రథములు గుఱ్ఱములును అవిపోవు మార్గములును లేకున్నను వానిని సృజించు చున్నాడు. మరియు అచట ఆనందము సుఖసంతోషములు లేకున్నను సృజించుచున్నాడు. అచట గృహములు పుష్కరిణులును నదులును లేకున్నను సృజించుచున్నాడు. అతడు కర్తయని చెప్పుచున్నారు. ఇందొక సంశయము గల్గుచున్నది.

శంక- ఈశ్రుతివాక్యమున చెప్పబడిన రథాదులను సృజించువాడు జీవుడా? లేక ఈశ్వరుడా?

పూర్వపక్షము- స్వప్నమునందు కన్పించు రథాదులు జీవనిర్మితములు. సూత్రమునందలి సంధ్య శబ్దమునకు స్వప్నస్థానమని అర్థము. 'సంధ్యం తృతీయం స్వప్నస్థానమ్' సంధ్యమనినమూడవదగు స్వప్నస్థానమనిగదా శ్రుతిచెప్పుచున్నది. ఇట్టి స్వప్నమున రథాదుల సృజించువాడు జీవుడే. 'సృజతే స హి కర్తా' అనుశ్రుతి అట్లు చెప్పుచున్నది. స్వప్నదర్శియగు జీవుడే గదా అచట తెలియుచున్నాడు.

316. నిర్మాతారం చైకే పుత్రాదయశ్చ 3-2-2.

టీ:- ఏకే = ఒకేశాఖవారు, నిర్మాతారం చ = (జీవుని స్వప్నస్థానమున కామములను) నిర్మించువానినిగా (ఆమనంతి = పఠించుచున్నారు) పుత్రాదయశ్చ = పుత్రాదులే ఆశ్రుతియందు కామశబ్దవాచ్యులు.

తా:-కొన్నిశాఖలవారు జీవుడు స్వప్నమున కామములనబడు పుత్రాదులను నిర్మించువాడని పఠించుచున్నారు.

కిం చ ఏనం జీవం స్వప్నే కామానాం నిర్మాతారమేకే శాఖినోఽధీయతే 'య ఏషు సుప్తేషు జాగర్తి కామం కామం పురుషో నిర్మిమాణః' ఇతి. పుత్రాదయశ్చ తత్ర కామ్యమానతయా కామశబ్దేన నిర్దిశ్యన్తే, నేచ్ఛామాత్రమ్. పూర్వత్ర హి 'సర్వాన్ కామాన్ ఛన్దతః ప్రార్థయస్వ', 'శతాయుషః పుత్రపౌత్రాన్ వృణీష్వే'తి పుత్రాదయ ఏవ కామాః ప్రకృతాః. అతో రథాదీన్ జీవః స్వప్నే సృజతి. జీవస్య చ సత్యసఙ్కల్పత్వం ప్రజాపతివాక్యే శ్రుతమ్. అతః ఉపకరణాద్యభావేఽపి సృష్టిరుపపద్యతే. 2.

ఇతి ప్రాప్తేఽభిధీయతే --

శ్రీ.భా:- కొన్నిశాఖలవారు ఈ జీవుని కామములను నిర్మించువానినిగ పఠించుచున్నారు. ఎట్లనగా, కాఠకులు 'య ఏషు సుప్తేషు జాగర్తి కామంకామం పురుషో నిర్మిమాణః'(కఠ.2-5-7) వీరు నిద్రించుచుండగ ఎవడు కామములను నిర్మించుచున్నాడో అని చదువుచున్నారు. ఈ శ్రుతియందలి కామశబ్దము పుత్రాదులను తెల్పుచున్నది. ఏలనన, 'సర్వాన్కామాన్ఛందతః ప్రార్థయస్వ శతాయుషః పుత్రపౌత్రాన్ వృణీష్వ'(కఠ.1-1-22) అన్ని కామములను ప్రార్థించుము, పుత్రపౌత్రాదులను కోరుము అనుచు పూర్వవాక్యమున పుత్రాదులను కామములుగ ప్రకరణమునుబట్టి తెలియదగును. కావున జీవుడు స్వప్నమున రథాదులను సృజించుచున్నాడు. జీవుడు సత్యసంకల్పుడని ప్రజాపతివాక్యము. కావున ఉపకరణాదులు లేకున్నను జీవుడు రథాదులను సృజించుట సంభవము.

అవ:- ఇట్లు పూర్వపక్షమురాగా దానిని పరిహరించుటకై-

317. మాయామాత్రం తు కార్త్స్న్యేనానభివ్యక్తస్వరూపత్వాత్ 3-2-3.

టీ:- తు = పూర్వపక్షమయుక్తము, మాయామాత్రమ్ = (స్వప్నసృష్టి) ఆశ్చర్యకరమైనది, (కనుక అది సర్వేశ్వరనిర్మితము. ఏలనన, జీవస్య = జీవుడు) కార్త్స్న్యేన = సంపూర్ణముగా, అనభివ్యక్తస్వరూపత్వాత్ = స్ఫుటముగ ప్రకాశింపని స్వరూపము గలవాడైనందున.

తా:- స్వప్నసృష్టి ఆశ్చర్యకరమైనందున అది సర్వేశ్వరనిర్మితము. ఏలనన, జీవుడు సంసారదశయందు స్ఫుటముగా ప్రకాశింపని సత్యసంకల్పత్వాదిస్వరూపముగలవాడుగదా. కావున పూర్వపక్షమయుక్తము.

తుశబ్దః పక్షం వ్యావర్తయతి. స్వప్నే రథపుష్కరిణ్యాద్యర్థజాతం మాయామాత్రమ్ పరమపురుషసృష్టమిత్యర్థః. మాయాశబ్దో హ్యాశ్చర్యవాచీ 'జనకస్య కులే జాతా దేవమాయేవ నిర్మితే'త్యాదిషు తథా దర్శనాత్. అత్రాపి 'న తత్ర రథా న రథయోగా న పన్థానః సకలేతరపురుషానుభావ్యతయా న భవన్తీత్యర్థః; 'అథ రథాన్ రథయోగాన్ పథః సృజతే, స్వప్నదృగనుభావ్యతయా తత్కాలమాత్రావసానాన్ సృజత' ఇత్యాశ్చర్యరూపత్వమేవాహ. ఏవంవిధాశ్చర్యరూపా సృష్టిః సత్యసఙ్కల్పస్య పరమపురుషస్యైవోపపద్యతే, న జీవస్య, తస్య సత్యసఙ్కల్పత్వాదియుక్తస్యాపి సంసారదశాయాం కార్త్స్న్యేనానభివ్యక్తస్వరూపత్వాన్న జీవస్య తథావిధ ఆశ్చర్యసృష్టిరుపపద్యతే. 'కామం కామం పురుషో నిర్మిమాణః'ఇతి చ పరమాపురుషమేవ నిర్మాతారమాహ. 'య ఏష సుప్తేషు జాగర్తి', 'తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృతముచ్యతే, తస్మిన్ లోకాశ్శ్రితాస్సర్వే తదు నాత్యేతి కశ్చన' ఇత్యుపక్రమోపసంహారయోః పరమపురుషాసాధారణస్వభావప్రతీతేః. 'అథ వేశన్తాః పుష్కరిణ్యః స్రవన్త్యః సృజతే స హి కర్తే'తి చ తయా శ్రుత్యైకార్థ్యాత్ పరమపురుషమేవ కర్తారమాహ. 3.

సిద్ధాంతము- స్వప్నమున కనబడు రథపుష్కరిణ్యాదిపదార్థసమూహము మాయామాత్రము, అనగా సర్వేశ్వరనిర్మితమనుట. ఏలనన, సూత్రమున మాయాశబ్దము ఆశ్చర్యమును తెల్పునది. 'జనకస్య కులే జాతా దేవమాయేవ నిర్మితా'అనుచోట మాయాశబ్దము ఆశ్చర్యపరముగ ప్రయోగింపబడెను. ప్రకృతమున, 'న తత్ర రథా న రథయోగాః' స్వప్నమున రథములులేవు గుర్రములులేవు అనగా, స్వప్నమునచూచు పురుషునికంటె ఇతరులెవ్వరిచేతను అనుభవింపబడెడివిగావని అర్థము. మరియు 'అథ రథాన్ రథయోగాన్ పథస్సృజతే' రథములను, గుర్రములను, మార్గములను సృజించుచున్నాడు, అనగా స్వప్నమును చూచుచున్నంతవరకే వానిచేతనే అనుభవింపబడువానిని సృజించుచున్నాడనుట. ఇందువలన ఈస్వప్నసృష్టి ఆశ్చర్యకరమైనదిగ తెల్పబడుచున్నది. ఇట్టిది పరమపురుషునికి మాత్రమే చేయసంభవముగాని జీవునికి సంభవము గాదు. జీవుడు సత్యసంకల్పాదులు కలవాడేయైనను సంసారదశయందవి అన్నియును సంపూర్ణముగ ప్రకాశింపకపోవుటచే అతడిట్టి ఆశ్చర్యరూపమగు సృష్టిని గల్గజేయుట అసంభవము. 'కామం కామం పురుషో నిర్మిమాణః' అనగా సంకల్పించి పుత్రాదులను నిర్మించువాడు అను శ్రుతి సర్వేశ్వరునే తెల్పును. ఏలనన,'య ఏషు సుప్తేషు జాగర్తి' అనగా

ఈజీవులు నిద్రించుచుండగా నెవ్వడు మేల్కొనియున్నాడోయనెడి ఉపక్రమవాక్యమునను 'తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృతముచ్యతే తస్మిన్ లోకాశ్శ్రితాః సర్వే తదునాత్యేతి కశ్చన' (కఠ.2-5-8) అదియే పరిశుద్ధమగు బ్రహ్మము, అదియే అమృతమని చెప్పబడుచున్నది. అన్నిలోకములు దానినే ఆధారముగ ఆశ్రయించియున్నవి. దాని నతిక్రమించునదేదియునులేదను ఉపసంహారవాక్యమునను సర్వేశ్వరునికి మాత్రమే ఉండునట్టి గుణములు పేర్కొనబడినవి. 'అథ వేశన్తాన్ పుష్కరిణ్యః స్రవన్త్యః సృజతే స హికర్తా'(బృ.6-3-10)అను వాక్యము పైవాక్యముతో ఏకార్థముగలదగుటచే ఇందు స్వప్నదృష్టములగు రథాదులను సృజించువాడు సర్వేశ్వరుడే యని యెరుగునది.

స్వాభావికం చేజ్జీవస్యాపహతపాప్మత్వాదికమ్, కుతస్తన్నాభివ్యజ్యత ఇత్యత ఆహ --

అవ:- అపహతపాప్మత్వము, సత్యసంకల్పత్వము మొదలగునవి జీవునికి స్వాభావికములు ఐనచో అవి సంసారావస్థయందు ఎందువల్ల సంపూర్ణముగ ప్రకాశింపకున్నవనిన-

318. పరాభిధ్యానాత్తు తిరోహితం తతో హ్యస్య బంధవిపర్యయౌ 3-2-4.

టీ:- తు = పూర్వపక్షమయుక్తము, పరాభిధ్యానాత్ = పరమ పురుషుని సంకల్పమువలన, అస్య = ఈజీవునియొక్క స్వాభావికమగు రూపము, తిరోహితమ్ = సంకుచితమగుచున్నది, తతః హి = అట్టిసంకల్పము వల్లనే, అస్య = ఈ జీవునికి, బన్ధవిపర్యయౌ = బంధమోక్షములు, (శ్రుతౌ = శ్రుతియందు వినబడుచున్నవి.)

తా:-సర్వేశ్వరుని సంకల్పమువల్ల ఈజీవునియొక్క స్వాభావికరూపమగు సత్యసంకల్పత్వము మొదలగునవి స్పష్టముగ ప్రకాశింపబడుటలేదు. అందుచేతనే సర్వేశ్వరుని సంకల్పమువలన జీవునికి బంధమోక్షములు గల్గుచున్నవని శ్రుతులు చెప్పుచున్నవి.

తుశబ్దశ్శఙ్కావ్యావృత్త్యర్థః. పరాభిధ్యానాత్- పరమపురుషసఙ్కల్పాత్. అస్య జీవస్య స్వాభావికం రూపం తిరోహితమ్. అనాదికర్మపరమ్పరయా కృతాపరాధస్య హ్యస్య స్వాభావికం కల్యాణరూపం పరమపురుషస్తిరోధాపయతి. తతః- తత్సఙ్కల్పాదేవ హి అస్య- జీవస్య బన్ధమోక్షౌ శ్రుతౌ 'యదా హ్యేవైష ఏతస్మిన్నదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేఽనిలయనేఽభయం ప్రతిష్ఠాం విన్దతే, అథ సోఽభయంగతో భవతి, యదా హ్యేవైష ఏతస్మిన్నుదరమన్తరం కురుతే, అథ తస్య భయం భవతి', ఏష హ్యేవానన్దయాతి, భీషాఽస్మాద్వాతః పవత' ఇత్యాదిషు. 4.

శ్రీ.భా:- ఈ జీవుని స్వాభావికస్వరూపము సర్వేశ్వరుని సంకల్పమువల్ల ప్రకాశింపనిదిగ చేయబడుచున్నది. అనగా, అనాదికర్మపరంపరా మూలముగ కృతాపరాధుడగు ఈ జీవుని స్వాభావికమగు కల్యాణరూపమును పరమపురుషుడు కప్పివేయుచున్నాడు, కావున వాని సంకల్పముచే ఈ జీవునికి బంధమోక్షములు గల్గుచున్నవని శ్రుతులు చెప్పుచున్నవి. ఎట్లన, తైత్తిరీయులు, 'యదా హ్యేవైష ఏతస్మిన్నదృశ్యే నాత్మ్యే నిరుక్తే నిలయనే భయం ప్రతిష్ఠాం విన్దతే అథసో భయంగతో భవతి యదాహ్యేవైష ఏతస్మిన్నుదరమన్తరం కురుతే అథ తస్య భయం భవతి'(తై.ఆ.7-2-1) ఎప్పుడీ ఉపాసకుడు చక్షురాదీంద్రియములచే గ్రహింప శక్యముగానట్టియు, కర్మమూలమగు శరీరములేనట్టియు, దేవాదిశబ్దములచే చెప్పరానట్టియు ఆధారములేనట్టి పరబ్రహ్మమునుగూర్చి నిరంతరస్మృతి రూపమగు నిష్ఠను అనగా ధ్యానమును అభయము (మోక్షము)నకై కలవాడగుచున్నాడో, అతడప్పుడు అభయమును పొందుచున్నాడు. ఎప్పుడీ ఉపాసకునిధ్యానమున కొంచెమైనను విచ్ఛేదముగల్గుచున్నదో, అప్పుడతనికి భయము అనగా సంసారబంధముగల్గుచున్నది, అనియు, 'ఏష హ్యేవానన్దయాతి' ఈపరమపురుషుడే ఉపాసకులకు ఆనందమును గల్గించుచున్నాడనియు చెప్పుచు జీవునికిగల్గు బంధమోక్షములు పరమపురుషునికి సంకల్పాధీనము లైనవని తెల్పుచున్నారు. కనుక పరమపురుషుని సంకల్పముచేతనే జీవునికి స్వాభావికమగు సత్యసంకల్పత్వము మొదలగు కల్యాణరూపము కప్పివేయబడుచున్నది.

ఈజీవులు నిద్రించుచుండగా నెవ్వడు మేల్కొనియున్నాడోయనెడి ఉపక్రమవాక్యమునను 'తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృతముచ్యతే తస్మిన్ లోకాశ్శ్రితాః సర్వే తదునాత్యేతి కశ్చన' (కఠ.2-5-8) అదియే పరిశుద్ధమగు బ్రహ్మము, అదియే అమృతమని చెప్పబడుచున్నది. అన్నిలోకములు దానినే ఆధారముగ ఆశ్రయించియున్నవి. దాని నతిక్రమించునదేదియునులేదను ఉపసంహారవాక్యమునను సర్వేశ్వరునికి మాత్రమే ఉండునట్టి గుణములు పేర్కొనబడినవి. 'అథ వేశన్తాన్ పుష్కరిణ్యః స్రవన్త్యః సృజతే స హికర్తా'(బృ.6-3-10)అను వాక్యము పైవాక్యముతో ఏకార్థముగలదగుటచే ఇందు స్వప్నదృష్టములగు రథాదులను సృజించువాడు సర్వేశ్వరుడే యని యెరుగునది.

స్వాభావికం చేజ్జీవస్యాపహతపాప్మత్వాదికమ్, కుతస్తన్నాభివ్యజ్యత ఇత్యత ఆహ --

అవ:- అపహతపాప్మత్వము, సత్యసంకల్పత్వము మొదలగునవి జీవునికి స్వాభావికములు ఐనచో అవి సంసారావస్థయందు ఎందువల్ల సంపూర్ణముగ ప్రకాశింపకున్నవనిన-

318. పరాభిధ్యానాత్తు తిరోహితం తతో హ్యస్య బంధవిపర్యయౌ 3-2-4.

టీ:- తు = పూర్వపక్షమయుక్తము, పరాభిధ్యానాత్ = పరమ పురుషుని సంకల్పమువలన, అస్య = ఈజీవునియొక్క స్వాభావికమగు రూపము, తిరోహితమ్ = సంకుచితమగుచున్నది, తతః హి = అట్టిసంకల్పము వల్లనే, అస్య = ఈ జీవునికి, బన్ధవిపర్యయౌ = బంధమోక్షములు, (శ్రుతౌ = శ్రుతియందు వినబడుచున్నవి.)

తా:-సర్వేశ్వరుని సంకల్పమువల్ల ఈజీవునియొక్క స్వాభావికరూపమగు సత్యసంకల్పత్వము మొదలగునవి స్పష్టముగ ప్రకాశింపబడుటలేదు. అందుచేతనే సర్వేశ్వరుని సంకల్పమువలన జీవునికి బంధమోక్షములు గల్గుచున్నవని శ్రుతులు చెప్పుచున్నవి.

తుశబ్దశ్శఙ్కావ్యావృత్త్యర్థః. పరాభిధ్యానాత్- పరమపురుషసఙ్కల్పాత్. అస్య జీవస్య స్వాభావికం రూపం తిరోహితమ్. అనాదికర్మపరమ్పరయా కృతాపరాధస్య హ్యస్య స్వాభావికం కల్యాణరూపం పరమపురుషస్తిరోధాపయతి. తతః- తత్సఙ్కల్పాదేవ హి అస్య- జీవస్య బన్ధమోక్షౌ శ్రుతౌ 'యదా హ్యేవైష ఏతస్మిన్నదృశ్యేऽనాత్మ్యేऽనిరుక్తేऽనిలయనేऽభయం ప్రతిష్ఠాం విన్దతే, అథ సోऽభయంగతో భవతి, యదా హ్యేవైష ఏతస్మిన్నుదరమన్తరం కురుతే, అథ తస్య భయం భవతి', ఏష హ్యేవానన్దయాతి, భీషాऽస్మాద్వాతః పవత' ఇత్యాదిషు. 4.

శ్రీ.భా:- ఈ జీవుని స్వాభావికస్వరూపము సర్వేశ్వరుని సంకల్పమువల్ల ప్రకాశింపనిదిగ చేయబడుచున్నది. అనగా, అనాదికర్మపరంపరా మూలముగ కృతాపరాధుడగు ఈ జీవుని స్వాభావికమగు కళ్యాణరూపమును పరమపురుషుడు కప్పివేయుచున్నాడు, కావున వాని సంకల్పముచే ఈ జీవునికి బంధమోక్షములు గల్గుచున్నవని శ్రుతులు చెప్పుచున్నవి. ఎట్లన, తైత్తిరీయులు, 'యదా హ్యేవైష ఏతస్మిన్నదృశ్యే నాత్మ్యే నిరుక్తే నిలయనే భయం ప్రతిష్ఠాం విన్దతే అథసో భయంగతో భవతి యదాహ్యేవైష ఏతస్మిన్నుదరమన్తరం కురుతే అథ తస్య భయం భవతి'(తై.ఆ.7-2-1) ఎప్పుడీ ఉపాసకుడు చక్షురాదీంద్రియములచే గ్రహింప శక్యముగానట్టియు, కర్మమూలమగు శరీరములేనట్టియు, దేవాదిశబ్దములచే చెప్పరానట్టియు ఆధారములేనట్టి పరబ్రహ్మమునుగూర్చి నిరంతరస్మృతి రూపమగు నిష్ఠను అనగా ధ్యానమును అభయము (మోక్షము)నకై కలవాడగుచున్నాడో, అతడప్పుడు అభయమును పొందుచున్నాడు. ఎప్పుడీ ఉపాసకునిధ్యానమున కొంచెమైనను విచ్ఛేదముగల్గుచున్నదో, అప్పుడతనికి భయము అనగా సంసారబంధముగల్గుచున్నది, అనియు, 'ఏష హ్యేవానన్దయాతి' ఈపరమపురుషుడే ఉపాసకులకు ఆనందమును గల్గించుచున్నాడనియు చెప్పుచు జీవునికిగల్గు బంధమోక్షములు పరమపురుషునికి సంకల్పాధీనము లైనవని తెల్పుచున్నారు. కనుక పరమపురుషుని సంకల్పముచేతనే జీవునికి స్వాభావికమగు సత్యసంకల్పత్వము మొదలగు కళ్యాణరూపము కప్పివేయబడుచున్నది.

ఊహించునది, అని 'అథ స్వప్నే పురుషం కృష్ణం కృష్ణదంతం పశ్యతి స ఏనం హన్తి' స్వప్నమున నల్లని దంతముగల నల్లని పురుషుని చూచెనేని వానిని వాడు చంపుననియు శ్రుతులు తెల్పుచున్నవి. స్వప్నములనుగూర్చి తెల్పు వేదవాక్యములనెరిగిన పెద్దలు స్వప్నములు శుభాశుభసూచకములని చెప్పుచున్నారు. తన శుభాశుభములను సూచించునవి యెన్నటికిని తనసంకల్పాధీనములుగావు. అట్లైనచో, జీవుని కశుభములనిష్టములుగాన నితడు శుభసూచకములగు పదార్థములను మాత్రమే సృజించి, వానినే స్వప్నమున దర్శించునుగదా! కనుక స్వప్నదృష్టములగు పదార్థములు సర్వేశ్వరునిచే సృష్టించబడుచున్నవనుటయే యుక్తము. (సంధ్యాధికరణము ముగిసెను-1.)

76. తదభావాధికరణమ్ 3-2-2

321. తదభావో నాడీషు తచ్ఛ్రుతేరాత్మని చ 3-2-7.

టీ:- తదభావః = స్వప్నాభావము అనగా సుషుప్తి, నాడీషు = నాడులయందును, ఆత్మని = బ్రహ్మమందును, చ = (సముచ్చయముచే) పురీతత్తునందును, (భవతి = గల్గుచున్నది.) తచ్ఛ్రుతేః =అట్లు శ్రుతులు చెప్పుటచే.

తా:- సుషుప్తి నాడులయందును, పురీతత్తునందును, బ్రహ్మమునందును కల్గునది. నాడీ పురీతత్ బ్రహ్మములు సుషుప్తిస్థానములనిగదా శ్రుతులు చెప్పుచున్నవి.

ఇదానీం సుషుప్తిస్థానం పరీక్ష్యతే. ఇదమామ్నాయతే- 'తద్యత్రైతత్సుప్తస్సమస్తస్సంప్రసన్నః స్వప్నం న విజానాతి ఆసు తదా నాడీషు సుప్తో భవతీ'తి, తథా 'అథ యదా సుషుప్తో భవతి యదా న కస్యచన వేద హితా నామ నాడ్యో ద్వాసప్తతిసహస్రాణి హృదయాత్ పురీతతమభిప్రతిష్ఠన్తే తాభిః ప్రత్యవసృప్య పురీతతి శేత' ఇతి, తథా 'యత్రైతత్పురుషస్స్వపితి నామ సతా సోమ్య తదా సమ్పన్నో భవతీ'తి. ఏవం నాడ్యః పురీతద్బ్రహ్మ చ సుషుప్తిస్థానత్వేన శ్రూయన్తే. కిమేషాం వికల్పః సముచ్చయో వేతి విశయే నిరపేక్షత్వప్రతీతేః యుగపదనేకస్థానవృత్త్యసంభవాచ్చ వికల్పః ఇతి ప్రాప్త ఉచ్యతే - [తదభావ ఇతి.] తదభావః - స్వప్నాభావః, సుషుప్తిః నాడీషు పురీతత్యాత్మని చ భవతి. ఏషాం స్థానానాం సముచ్చయ ఇత్యర్థః. కుతః? తచ్ఛ్రుతేః- త్రయాణాం స్థానత్వశ్రుతేః. న చ కార్యభేదేన సముచ్చయే సంభవతి పాక్షికబాధగర్భవికల్పో న్యాయ్యః. సంభవతి చ ప్రాసాదఖట్వాపర్యఙ్కవన్నాడ్యాదీనాం కార్యభేదః. తత్ర నాడీపురీతతౌ ప్రాసాదఖట్వాస్థానీయౌ; బ్రహ్మ తు పర్యఙ్కస్థానీయమ్. అతో బ్రహ్మైవ సాక్షాత్ సుషుప్తిస్థానమ్. 7.

శ్రీ.భా:- సుషుప్తిస్థానమునుగూర్చి ఈ అధికరణమున విచారింపబడును. దీనిని గూర్చిచెప్పునపుడు ఛందోగులు 'అథ యత్రైతత్సుప్తస్సమస్తస్సంప్రసన్నః స్వప్నం న విజానాతి ఆసు తదా నాడీషు సుప్తో భవతి' (ఛా.8-6-3) ఏకాలమున జీవుడు బాహ్యాంతఃకరణములనుపసంహరించుకొని విషయసంపర్కమువల్లగల్గు మాలిన్యములేనివాడై స్వప్నమునుచూడడో అట్టికాలమున జీవుడు నాడులలో ప్రవేశించియున్నాడని శ్రుతిచెప్పుటచే నాడులను సుషుప్తిస్థానములుగ తెల్పుచున్నారు. ఈ విషయమునుగూర్చి వాజసనేయులు 'అథ యదా సుప్తో భవతి, యదా న కస్య చ న వేద హితా నామ నాడ్యో ద్వాసప్తతిసహస్రాణిహృదయాత్పురీతతమభిప్రతిష్ఠంతే తాభిః ప్రత్యవసృప్య పురీతతి శేతే' (బృ.4-1-19) ఎపుడు జీవుడు సుషుప్తినిపొంది దేనిని తెల్సుకొనడో అపుడు హృదయమున నుండెడి పురీతత్తనబడు మాంసపిండమునకభిముఖములై వ్యాపించియుండెడి హితములనబడు డెబ్బదిరెండువేల నాడులద్వారా వచ్చినవాడై పురీతతమున శయనించుచున్నాడని చదువుటచే పురీతత్తును సుషుప్తిస్థానముగ తెల్పుచున్నారు. ఛందోగులు ఈ విషయమును గూర్చి మరొక చోట 'యత్రైతత్పురుషః స్వపితి నామ సతా సోమ్య తదా సంపన్నో భవతి' (ఛా.6-8-1) ఎపుడీ జీవుడు సుషుప్తిని పొందుచున్నాడో అపుడతడు నిత్యుడగు పరబ్రహ్మముతో కలియుచున్నాడనుటచే పరబ్రహ్మమే సుషుప్తిస్థానమని తెల్పుచున్నారు. నాడులు, పురీతత్తు,

బ్రహ్మమున్ను ఈ పైన చెప్పినట్లు సుషుప్తిస్థానములుగా శ్రుతులచే తెలియవచ్చుటచే ఈ విషయమునుగూర్చి ఒక సంశయముగల్గుచున్నది.

సంశయము- నాడీపురీతద్బ్రహ్మములలో ఏదైననొకటిమాత్రమే సుషుప్తిస్థానమా? లేక, అవి అన్నియునుచేరి సుషుప్తిస్థానములగుచున్నవా?

పూర్వపక్షము- నాడీపురీతద్బ్రహ్మములలో నొకటి వేరొకదానితో సంబంధించి యుండనందునను వీనిఅన్నిటియందును ఏకకాలమున జీవుడుండుట అసంభవమగుటచే ఇవన్నియునుజేరి సుషుప్తిస్థానమనుట యుక్తముగాదు. కనుక వీనిలో ఏదైనా ఒక్కటిమాత్రమే సుషుప్తిస్థానము అగుచున్నదనిన.

సిద్ధాంతము- సూత్రమునందలి 'తదభావ'శబ్దమునకు 'సుషుప్తి' యని అర్థము. నాడులును, పురీతత్తును, బ్రహ్మమున్నుజేరి సుషుప్తిస్థానమనుట యుక్తము. శ్రుతులును అట్లే చెప్పును. నాడీపురీతద్బ్రహ్మములలో నొక్కొక్కటి ఒక్కొక్కవిధముగ సుషుప్తియందు ఉపయోగించుటచే ఇవన్నియుజేరి సుషుప్తిస్థానమగుట సంభవమగుచుండ వానిలో ఏదైననొకటిమాత్రము సుషుప్తి స్థానమగుచున్నదను వికల్పమును కల్పించుట అసంగతము. ఎట్లన నాడులు మొదలైనవి యీజీవునికి గృహఖట్వాపర్యంకాదికార్యభేదములందు ఉపయోగపడు చున్నవి. నాడులు ఈజీవునికి గృహముగాను, పురీతత్తు మంచముగను, బ్రహ్మము ప్రక్కగను ఉపయోగించు చున్నవనగా నాడులనెడి గృహమున, పురీతత్తనెడి మంచముపై, బ్రహ్మమను ప్రక్కమీద, జీవుడు నిద్రించు చున్నాడనుట. కావున పర్యంకస్థానమగుటవలన బ్రహ్మమే ప్రత్యక్షముగ సుషుప్తిస్థానమని చెప్పవచ్చును.

322. అతః ప్రబోధోऽస్మాత్ 3-2-8.

టీ:- అతః = బ్రహ్మమే సుషుప్తి స్థానమగుటనుబట్టి, అస్మాత్ = బ్రహ్మమునుండి, ప్రబోధః = మెలకువ, ఉపపద్యతే = ఉపపన్నమగుచున్నది.

తా:- బ్రహ్మమే సాక్షాత్తుగ సుషుప్తిస్థానమగుటచే ప్రబోధసమయమున జీవుడు బ్రహ్మమునుండి వచ్చుచున్నాడని శ్రుతివాక్యము తెల్పుటయును సంభవమే.

యతో బ్రహ్మైవ సాక్షాత్ సుషుప్తిస్థానమ్, అతః- అస్మాత్ బ్రహ్మణః ఏషాం జీవానాం ప్రబోధః శ్రూయమాణ ఉపపద్యతే. 'సత ఆగమ్య న విదుః సత ఆగచ్ఛామహ'ఇత్యాదిషు. 8. (ఇతి తదభావాధికరణమ్, 2)

శ్రీ.భా:- బ్రహ్మము సాక్షాత్తుగ సుషుప్తిస్థానమైనందుననే 'సత ఆగమ్య న విదుః సత ఆగచ్ఛామహే'ఇత్యాది శ్రుతివాక్యములు జీవులు నిత్యము ప్రబోధసమయమున పరబ్రహ్మమునుండి వచ్చుచు, వచ్చుచున్నామని తెలియకపోవుచున్నారని చెప్పుచున్నవి. (తదభావాధికరణము ముగిసెను-2.)

77. కర్మానుస్మృతిశబ్దవిధ్యధికరణమ్ 3-2-3

323. స ఏవ తు కర్మానుస్మృతిశబ్దవిధిభ్యః 3-2-9.

టీ:- తు = పూర్వపక్షమయుక్తము, కర్మానుస్మృతిశబ్దవిధిభ్యః = కర్మమువలనను, స్మరణమువలనను, శ్రుతివలనను, బ్రహ్మవిద్యావిదులవలనను, స ఏవ = పూర్వము నిద్రించిన జీవుడే (పునరుత్తిష్ఠతి = మరల లేచుచున్నాడు.)

తా:- పూర్వము సుషుప్తినిపొందిన జీవుడే మరల మేల్కొనుచున్నాడని కర్మములవలనను, స్మరణమువలనను, శ్రుతులవలనను, బ్రహ్మవిద్యావిదులవలనను తెలియుచున్నది.

కిం సుషుప్త ఏవ ప్రబోధసమయే ఉత్తిష్ఠతి ఉతాన్య ఇతి సంశయే, అస్య సకలోపాధివినిర్ముక్తస్య బ్రహ్మణి సంపన్నస్య ముక్తాదవిలక్షణత్వేన ప్రాచీనశరీరేన్ద్రియాదిసంబన్ధాభావాదన్యః.

ఇతి ప్రాప్త ఉచ్యతే, [స ఏవ త్వితి.] తుశబ్దః పక్షం వ్యావర్తయతి. స ఏవోత్తిష్ఠతి. కుతః? [కర్మానుస్మృతిశబ్దవిధిభ్యః.] కర్మ తావత్- సుషుప్తేన పూర్వకృతం పుణ్యపాపరూపం తత్త్వజ్ఞానాత్ ప్రాక్తేనైవ భోక్తవ్యమ్. అనుస్మృతిరపి- య ఏవాహం సుప్తః స ఏవ

ప్రబుద్ధోఽస్మీతి. శబ్దోఽపి సుషుప్తప్రబుద్ధస్స ఏవేతి దర్శయతి 'త ఇహ వ్యాఘ్రో వా సింహో వా వృకోవా వరాహో వా కీటో వా పతఙ్గో వా దంశో వా మశకో వా యద్యద్భవన్తి తదా భవన్తీ'తి. విధయశ్చ మోక్షార్థాస్సుషుప్తస్య ముక్తత్వేఽనర్థకాస్స్యుః. న చాసౌ సర్వోపాధివినిర్ముక్తః ఆవిర్భూతస్వరూపః 'తద్యత్రైతత్సుషుప్త'ఇతి సుషుప్తం ప్రకృత్య, 'నాహం ఖల్వయమేవం సంప్రత్యాత్మానం జానాత్యయమహమస్మీతి నో ఏవేమాని భూతాని వినాశమేవాపీతో భవతి నాహమత్ర భోగ్యం పశ్యామీ'తివచనాత్. ముక్తస్య చ 'పరం జ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే', 'స తత్ర పర్యేతి జక్షత్క్రీడన్రమమాణః', 'స స్వరాడ్ భవతి తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి', 'సర్వం హ పశ్యః పశ్యతి సర్వమాప్నోతి సర్వశ'ఇతి సర్వజ్ఞత్వాదిః శ్రూయతే. అతః సుషుప్తస్సంసరన్నేవ అయస్తసర్వకరణో జ్ఞానభోగాద్యశక్తో విశ్రమస్థానం పరమాత్మానముపసంపద్యాశ్వస్తః పునర్భోగాయోత్తిష్ఠతి. 9.

(ఇతి కర్మానుస్మృతిశబ్దవిధ్యధికరణమ్, 3.)

సంశయము- ఇంతకుముందు సుషుప్త్యవస్థను పొందిన జీవుడే ప్రబోధసమయమున మేల్కొనుచున్నాడా? లేక ప్రబోధసమయమున మేల్కొనువాడు పూర్వము సుషుప్త్యవస్థనుపొందిన జీవునికంటె వేరొక్కడా?

పూర్వపక్షము- సకలోపాధి వినిర్ముక్తుడై సుషుప్తిస్థానమున బ్రహ్మముతో కల్సుకొన్న జీవుడు ముక్తపురుషునితో సమానుడు. కనుక ఇతనికి ఇంతకు పూర్వముండిన శరీరేంద్రియాదులతో సంబంధముండనేరదు. కావున నిద్రనుండి మేల్కొనినవాడు పూర్వము నిద్రించినవాని కంటె వేరని చెప్పుటయుక్త మనిన,

సిద్ధాంతము- సుషుప్తిని పొందిన జీవుడే ప్రబోధసమయమున మేల్కొనుచున్నాడని కర్మవల్లను అనుస్మృతివల్లను, శ్రుతివల్లను, బ్రహ్మవిద్యావిదులవల్లను తెలియవచ్చుచున్నది. ఎట్లనిన, సుషుప్తినిచెందిన పురుషుడు తానింతకు పూర్వమొనర్చిన పుణ్యపాపరూపములను బ్రహ్మజ్ఞానముగల్గుటకు పూర్వము తానే అనుభవింపవలెను గదా. నిద్రనుండి మేల్కొనిన ప్రతిమనుజుడును తానే ఇంతకుముందు నిద్రించి ఇపుడు మేల్కొనినానని తలచుచున్నాడు. మరియు,'ఇహ వ్యాఘ్రో వా సింహో వా వృకో వా వరాహో వా కీటోవా పతంగో వా దంశో వా మశకో వా యద్యద్భవంతి తథా భవంతి' అనుశ్రుతి సుషుప్తిని పొందుటకు పూర్వము ఈ జీవు లేశరీరముగలవారైయుందురో అవగా వ్యాఘ్ర,సింహ,వృక(తోడేలు),వరాహ, కీట,పతంగ, (పక్షి) దంశ(ఈగ),మశక(దోమ)శరీరములతో ఉందురో మేల్కొనినతర్వాతను, అట్లేయగుచున్నారనుచు, సుషుప్తికి ముందును తరువాతను ఒకడే జీవుడని తెల్పుచున్నది. జీవుడు సుషుప్తిమాత్రముననే మోక్షమును పొందుచో మోక్షమార్గమును నుపదేశించుటకై ఏర్పడిన శాస్త్రవిధులు నిష్ప్రయోజనములగును. మరియు, సుషుప్తియందే జీవుడు సర్వోపాధివినిర్ముక్తుడై స్వస్వరూపావిర్భావమొందుట అసంభవము. ఏలనన, ఛందోగులు 'తద్యత్రైతత్సుషుప్తః' అను వాక్యముచే సుషుప్తిస్థానమునందలి జీవునిగూర్చి చెప్పమొదలిడి 'నాహం ఖల్వయమేవం సంప్రత్యాత్మానం జానాత్యయమహమస్మీతి నో ఏవేమాని భూతాని వినాశమేవాపీతో భవతి నాహమత్ర భోగ్యం పశ్యామి' (ఛా.8-6-3) సుషుప్తిస్థానమును పొందిన జీవుడు నేనిట్టివాడనని తెల్సికొనడు. మరియు, ఈ భూతములనన్ను తెల్సికొనడు. వినాశమును పొందినట్లగుచున్నాడు, కనుక ఈ సుషుప్తిస్థానమునందెట్టి భోగ్యము ఉన్నట్లు కన్పడదని చెప్పియున్నారు. ముక్తపురుషునిగూర్చియన్నవో 'పరంజ్యోతిరుపసంపద్య స్వేనరూపేణాభినిష్పద్యంతే' (ఛా.8-3-4) ఈప్రత్యగాత్మ పరంజ్యోతిస్సుమపొంది స్వస్వరూపావిర్భావము గలవాడగుచున్నాడనియు,'స తత్ర పర్యేతి జక్షత్క్రీడన్రమమాణః'(ఛా.8-12-3) ఈ ముక్తపురుషుడు బ్రహ్మలోకమునందు భోగముల ననుభవించుచు, క్రీడించుచు, రమించుచున్నాడనియు,'స స్వరాడ్భవతి తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి'(ఛా.7-25-2) ఈ ముక్తపురుషుడు కర్మవశ్యతలేనివాడై, సర్వలోకములయందును స్వేచ్ఛా సంచారము గలవాడగుచున్నాడనియు, 'సర్వం హ పశ్యః పశ్యతి సర్వమాప్నోతి సర్వశః' (ఛా.7-26-2) పరబ్రహ్మమును సాక్షాత్కరించిన ఈముక్తపురుషుడు సర్వమును తెల్సుకొనుచు సర్వత్ర సర్వమును పొందుచున్నాడనియు, చెప్పుటచే ముక్తునికి సర్వజ్ఞత్వము మొదలగునవి గలవనితెల్పుచున్నారు.

కావున సుషుప్తిస్థానమును పొందిన జీవుడు బద్ధుడేయై, తత్కాలమున ఉపరమించిన ఇంద్రియవ్యాపారములు గలవాడై జ్ఞానభోగాదులయందశక్తుడై శుభాస్పదుడగు పరమాత్మనుపొంది కొంచెమువిశ్రమించి మరల కర్మానుభవమునకై మేల్కొనుచున్నాడు. (కర్మానుస్మృతిశబ్దవిధ్యధికరణము ముగిసెను - 3)

78. ముగ్ధాధికరణమ్ 3-2-4

324. ముగ్ధేऽర్ధసంపత్తిః పరిశేషాత్ 3-2-10.

టీ:- ముగ్ధే = మూర్ఛాప్రాప్తుడగు జీవునియందు, అర్ధసంపత్తిః = మరణావస్థయొక్క అర్ధాంశము, (భవతి = కలుగుచున్నది.) ఏలనన, పరిశేషాత్ = సుషుప్త్యాద్యవస్థాచతుష్టయముకంటె మూర్ఛావస్థ మిగిలినదగుట వలన.

తా:- మూర్ఛావస్థ, సుషుప్త్యాద్యవస్థాచతుష్టయముకంటె మిగిలినదగుటవల్లను మరణావస్థయొక్క అర్ధాంశమునుగల్గియున్నందునను అది వేరొక అవస్థయని యెరుగునది.

• ముగ్ధమధికృత్య చిన్త్యతే. కిమియం మూర్ఛా సుషుప్త్యాదిష్వన్యతమావస్థా, ఉతావస్థాన్తరమితి విశయే సుషుప్త్యాదీనామన్యతమావస్థాయామేవ మూర్ఛాప్రసిద్ధ్యుపపత్తేః అవస్థాన్తరకల్పనే ప్రమాణాభావాదన్యతమావస్థా.

ఇతి ప్రాప్తే ఉచ్యతే, [ముగ్ధేऽర్ధసంపత్తిః.]ముగ్ధే పురుషే యా తస్యావస్థా, సా మరణాయార్ధసంపత్తిః. కుతః? పరిశేషాత్. న తావత్ స్వప్నజాగరౌ, జ్ఞానాభావాత్. నిమిత్తవైరూప్యాదాకారవైరూప్యాచ్చ న సుషుప్తిమరణే. నిమిత్తం హి మూర్ఛాయా అభిఘాతాదిః. పారిశేష్యాన్మరణాయార్ధసంపత్తిర్మూర్ఛా. మరణం హి సర్వప్రాణదేహసంబన్ధోపరతిః. సూక్ష్మప్రాణదేహసంబన్ధావస్థితిర్మూర్ఛా.10. (ఇతి ముగ్ధాధికరణమ్-4)

శ్రీ.భా:- మూర్ఛావస్థను పొందిన జీవునిగూర్చి ఈఅధికరణమున విచారింపబడును. ఇచట ఒక సంశయము గలదు. **సంశయము-** మూర్ఛ సుషుప్త్యాద్యవస్థలలో ఒకటియా? లేక వానికంటె వేరైన అవస్థయా? **పూర్వపక్షము-** మూర్ఛావస్థ సుషుప్త్యాద్యవస్థలలో నొకటియనెడి లోకప్రసిద్ధిగలదు. వానికంటె వేరగుయవస్థయని నిరూపించెడి ప్రమాణమేమియును లేదు. కనుక సుషుప్త్యాద్యవస్థలలో నొకటియే అనుట యుక్తమనిన,

సిద్ధాంతము- మూర్ఛయనునది స్వప్న,జాగరణ,సుషుప్తి,మరణాద్యవస్థలకంటె వేరైనది కావున ఇది వానిలోనొకటి కానేరదు. జాగర స్వప్నావస్థలయందు జ్ఞానముండును. మూర్ఛావస్థయందు జ్ఞానములేదు. మరియు ఇది నిమిత్తభేదమువలనను, ఆకారభేదమువలనను సుషుప్తిమరణావస్థలలో నొక్కటిగాదు. భరింపరాని అవస్థవల్లగదా మూర్ఛగలుగును. ఇట్టి మూర్ఛదశ, సుషుప్త్యాద్యవస్థాచతుష్టయమునకంటె వేరైనదగుటవలన మరణావస్థయందలి యర్ధాంశమనదగును. సర్వప్రాణములతోను, శరీరముతోను, సంబంధము విడిచిపోవుట మరణ మనబడును. సూక్ష్మప్రాణదేహములతో సంబంధముగల్గియుండుట మూర్ఛయనబడును. (ముగ్ధాధికరణము ముగిసెను-4.)

79. ఉభయలింగాధికరణమ్ 2-3-5

325. న స్థానతోऽపి పరస్యోభయలిఙ్గం సర్వత్ర హి 3-2-11.

టీ:- పరస్య = పరమాత్మకు, స్థానతోऽపి = పృథివ్యాదిస్థానసంబంధమువల్లను, (దోషః = దోషము), న = సంభవింపదు, హి = ఏలనన, సర్వత్ర = శ్రుతిస్మృతులయందంతటను, ఉభయలింగమ్ = (పరబ్రహ్మము) నిరస్తనిఖిలదోషుడుగను, కల్యాణగుణాకరుడుగను వినబడుటవల్లను.

తా:- పరమాత్మకు పృథివ్యాదులతో సంబంధమున్నను అందుండు దోషములెంతమాత్రము అతనికి సంబంధింపవు. ఏలనన, పరమాత్మ దోషములులేనివాడనియు, కళ్యాణగుణాకరుడు అనిగదా శ్రుతిస్మృతులయందంతటను చెప్పబడుచున్నాడు!

దోషదర్శనాద్వైరాగ్యోదయాయ జీవస్యావస్థావిశేషా నిరూపితాః. ఇదానీం బ్రహ్మ ప్రాప్తితృష్ణాజననాయ ప్రాప్యస్య బ్రహ్మణో నిర్దోషత్వకల్యాణగుణాత్మకత్వప్రతిపాదనాయారభతే. తత్ర జాగరస్వప్నసుషుప్తిముగ్ధ్యుత్క్రాన్తిషు స్థానేషు తత్తత్స్థానప్రయుక్తా జీవస్య

యే దోషాః, తే తదన్తర్యామిణః పరస్య బ్రహ్మణోऽపి తత్ర తత్రావస్థితస్య సన్తి నేతి విచార్యతే. కిం యుక్తమ్? సన్తీతి. కుతః? తత్తదవస్థశరీరేऽవస్థానాత్. నను 'సంభోగప్రాప్తిరితి చేన్న వైశేష్యాత్', 'స్థిత్యదనాభ్యాం చే'త్యాదిషు పరస్యాకర్మవశ్యత్వేన దోషాభావ ఉక్తః. తత్కథమకర్మవశ్యస్య పరస్య బ్రహ్మణః తత్తత్స్థానసమ్బన్ధాద్దోష ఉచ్యతే? ఇత్థముచ్యతే- కర్మాణ్యపి దేహసమ్బన్ధమాపాదయన్త్యపురుషార్థజననాని భవన్తీతి 'దేహయోగాద్వే'త్యత్రోక్తమ్. తచ్చ దేహసమ్బన్ధస్యాపురుషార్థత్వేన భవతి, ఇతరథా కర్మాణ్యేవ దుఃఖం జనయిష్యన్తి, కిం దేహసంబన్ధేన? అతోऽకర్మవశ్యత్వే సత్యపి నానావిధాశుచిదేహసంబన్ధోऽపురుషార్థ ఏవ. అతస్తన్నియమనార్థం స్వేచ్ఛయా తత్ప్రవేశోऽప్యపురుషార్థసంబన్ధోऽవర్జనీయః. పూయశోణితాదిమజ్జనం హి స్వేచ్ఛాకారిత మప్యపురుషార్థ ఏవ. అతో యద్యపి జగదేకకారణం సర్వజ్ఞత్వాదికల్యాణగుణాకరం చ బ్రహ్మ, తథాపి 'యః పృథివ్యాం తిష్ఠన్', 'య ఆత్మని తిష్ఠన్ యశ్చక్షుషి తిష్ఠన్', 'యో రేతసి తిష్ఠన్ని'త్యాది వచనాత్, తత్ర తత్రావస్థితస్య తత్తత్సంబన్ధ రూపాపురుషార్థాస్సన్తీతి.

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే - న స్థానతోऽపి పరస్యేతి. న పృథివ్యాత్మాదిస్థానతోऽపి పరస్య బ్రహ్మణః అపురుషార్థ గన్ధస్సంభవతి. కుతః? ఉభయలిఙ్గం సర్వత్ర హి. యతః సర్వత్ర- శ్రుతిస్మృతిషు పరంబ్రహ్మ ఉభయలిఙ్గమ్- ఉభయలక్షణ మభిధీయతే; నిరస్తనిఖిలదోషత్వకల్యాణగుణాకరత్వలక్షణోపేతమిత్యర్థః. 'అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకో విజిఘత్సోऽపిపాస స్సత్యకామసత్యసఙ్కల్పః', 'సమస్తకల్యాణగుణాత్మకోऽసౌ స్వశక్తిలేశాద్ధృతభూతస(వ)ర్గః. తేజోబలైశ్వర్యమహావబోధసువీర్య శక్త్యాదిగుణైకరాశిః!', 'పరః పరాణాం సకలా న యత్ర క్లేశాదయస్సన్తి పరావరేశే', 'సమస్తహేయరహితం విష్ణ్వాఖ్యం పరమం పద'మిత్యాదిశ్రుతిస్మృతిభ్యః ఉభయలక్షణం హి బ్రహ్మ అవగతమ్. 11.

- ఈ పాదమునందలి గడిచిన అధికరణములతో దీనికిగల సంబంధము:-

శ్రీ.భా:- జాగరస్వప్నాద్యవస్థలయందు జీవుడు పొందునట్టి దోషములనుతెల్పి ఇందుమూలముగ వైరాగ్యమును గల్గజేయుటకై ఈఅవస్థలనుగూర్చి ఇంతకు పూర్వము నిరూపించబడెను. ఇపుడు బ్రహ్మప్రాప్తి యందు ఆశపుట్టించుటకై ప్రాప్యుడగు బ్రహ్మమునందెట్టి దోషములు లేవనియు అతడు కళ్యాగుణస్వరూపుడనియు ఈ అధికరణమున ప్రతిపాదింపబడును. ఇచ్చట నొక సంశయముగలదు.

సంశయము- జాగరస్వప్నసుషుప్తిమూర్ఛోత్క్రాంతి స్థానములందంతటనుండు జీవునిలో నంతర్యామిగ నుండుటచే పరబ్రహ్మమును ఆయా అవస్థలయందుండువాడుగాన అతడును ఆయా అవస్థలయందు జీవునికి సంబంధించిన దోషములతో సంబంధించియుండునా? లేక ఆదోషములు పరబ్రహ్మమునకు సంబంధింపవా?

పూర్వపక్షము- ఆయా అవస్థలతోగూడిన శరీరమునందుండుటవలన పరబ్రహ్మమున్ను ఆ అవస్థాదోషములతో సంబంధించియుండుననుట యుక్తము. సూత్రకారుడు 'సంభోగప్రాప్తిరితి చేన్న వైశేష్యాత్' (బ్ర.సూ.1-2-8) అనియు, 'స్థిత్యదనాభ్యాం చ' (బ్ర.సూ.1-3- 6)అనియు నీ మొదలగు సూత్రములందు పరబ్రహ్మముకర్మవశ్యుడు గానందున అతడు ఏ దోషములతోను సంబంధించి యుండువాడు కాడని ప్రతిపాదించి యుండెను. ఇట్లుండ కర్మవశ్యుడుగాని పరబ్రహ్మము స్థాన సంబంధమాత్రమున అనగా జాగర,స్వప్నాద్యవస్థలతో కూడుకొనిన శరీరమునందుండువాడైనమాత్రమున ఆయా అవస్థలయందుండు దోషములతో సంబంధించియుండువాడని ఎట్లు చెప్పనగునని శంకింప పనిలేదు. సూత్రకారుడు 'దేహయోగాద్వా సోऽపి' (బ్ర.సూ.3-2-5) సూత్రమున కర్మలు దేహసంబంధమును కల్గజేయుచున్నవని చెప్పియుండెను. దేహసంబంధము దోషయుక్తమగుటచే నిట్లు జెప్పవలసివచ్చెను. కానిచో కర్మలు స్వయముగనే దోషమును గల్గజేయుచున్నవని చెప్పవచ్చుమగదా! దేహసంబంధమును కల్గజేయుచున్నవని చెప్పుటచే పరమాత్మ కర్మవశ్యుడు గాకపోయినను నానావిధ శరీరములతో సంబంధమే ఒక దోషము. శరీరముల నియమించుటకై వానిలో, స్వేచ్ఛగ ప్రవేశించినను అందలి దోషములతో సంబంధము తప్పక గల్గును. స్వేచ్ఛచేనైనను రక్తముమొదలగు అశుచిగల పదార్థములతో స్నానమొనర్చినచో **అది దోషముగనేగదా చెప్పబడును. కావున పరబ్రహ్మము జగదేకకారణత్వ,సర్వజ్ఞత్వాదికల్యాణగుణములతో**

కూడినవాడైనను 'యః పృథివ్యాం తిష్ఠన్' (బృ.5-7-3) అనియు, 'యః చక్షుషి తిష్ఠన్' (బృ.5-7-18) అనియు, 'యో రేతసి తిష్ఠన్' (బృ.5-7-23) అనియు నీ మొదలగు శ్రుతివాక్యముల చెప్పినట్లు పృథివి, చక్షుస్సు, రేతస్సు మొదలగు పదార్థములలో నుండువాడగుటచే తత్తత్పదార్థసంబంధరూపములగు ఆయా దోషములతోను సంబంధించి ఉండుననుట యుక్తమనిన,

సిద్ధాంతము- పరబ్రహ్మము పృథివ్యాది స్థానములందున్నవాడైనను, వాటియందలి దోషములతనికెంతమాత్రమును అంటవు. ఏలనన, శ్రుతిస్మృతులు పరబ్రహ్మను ఉభయలక్షణునిగ అనగా అఖిలహేయప్రత్యనీకకల్యాణైకతానునిగ తెల్పుచున్నవి. ఎట్లన, ఛందోగులు 'అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకో విజిఘత్సోఽపిపాసస్సత్యకామ స్సత్యసంకల్పః' (ఛా.8-1-5) అనగా, పరబ్రహ్మ పాపరహితుడు, ముదిమి, మరణము, దుఃఖము, ఆకలిదప్పికలు లేనివాడని సత్యకామ,సత్యసంకల్పుడుగ చెప్పుచున్నారు. స్మృతియందు, 'సమస్తకల్యాణగుణాత్మకో సౌ స్వశక్తిలేశాద్ధృతభూతవర్గః' (వి.పు.6-5-84) పరబ్రహ్మము సమస్తకల్యాణగుణస్వరూపుడును, స్వశక్తిలేశమాత్రముచే పృథివ్యాదిభూతవర్గము నంతనుధరించినవాడును, 'తేజోబలైశ్వర్యమహావబోధ సువీర్యశక్త్యాది గుణైకరాశిః। పరః పరాణాం సకలా న యత్ర క్లేశాదయస్సన్తి పరావరేశే ॥' పరబ్రహ్మము,తేజస్సు,బలము, ఐశ్వర్యము, గొప్పజ్ఞానము, మంచివీర్యము, శక్తి ఈమొదలగు గుణములయొక్క ముఖ్యరాశి. శ్రేష్ఠులగు దేవతలందరిలో శ్రేష్ఠుడు. దేవమనుష్యాదులందరికినీ ప్రభువగు పరబ్రహ్మకు దుఃఖము మొదలగున వెంతమాత్రమును లేవు. 'సమస్తహేయరహితం విష్ణ్వాఖ్యం పరమం పదమ్' (వి.పు.6-5-85) విష్ణువని పిలవబడు ఈ ఉత్కృష్టస్థానమున హేయగుణములేవియును లేవు.

ఇట్లు స్మృతిచెప్పుటచే పరబ్రహ్మము ఉభయలక్షణుడని తెలియుచున్నది.

326. భేదాదితి చేన్న ప్రత్యేకమతద్వచనాత్ 3-2-12.

టీ:- భేదాత్ = అవస్థాభేదమువల్ల (అపురుషార్థయోగః = దోషసంబంధము, సంభవతి = కలుగుచున్నది) ఇతి చేత్= ఇట్లన్నచో, న = అదిసరిగాదు, ఏలనన, ప్రత్యేకమ్ = ప్రతిపర్యాయము, అతద్వచనాత్ = దోషసంబంధమును నిషేధించుటవలన.

తా:- అంతర్యామిబ్రాహ్మణమున ప్రతిపర్యాయము బ్రహ్మమునందు దోషసంబంధమును నిషేధించుటవల్ల బ్రహ్మమునకు దేవాదిశరీరసంబంధరూపమగు అవస్థాభేదమునుబట్టియుండు దోషసంబంధము లేదు.

యథా జీవస్య ప్రజాపతివాక్యావగతాపహతపాప్మత్వాద్యుభయలిఙ్గస్యాపి దేవాదిదేహయోగరూపావస్థాభేదాదపురుషార్థయోగః తథాన్తర్యామిణః పరస్యాపి స్వతోఽపహతపాప్మత్వాద్యుభయలిఙ్గస్య తత్తద్దేవాదిశరీరయోగరూపావస్థాభేదాదపురుషార్థయోగోఽవర్జనీయ ఇతి చేత్తన్న; ప్రత్యేకమతద్వచనాత్. 'యః పృథివ్యాం తిష్ఠన్ య ఆత్మని తిష్ఠన్నిత్యాదిషు ప్రతిపర్యాయం 'స త ఆత్మాన్తర్యామ్యమృత' ఇత్యన్తర్యామిణోఽమృతత్వవచనేన తత్ర తత్ర స్వేచ్ఛయా నియమనం కుర్వతస్తత్తత్సంబన్ధప్రయుక్తాపురుషార్థ ప్రతిషేధాత్. జీవస్య తు తత్స్వరూపం తిరోహితమితి 'పరాభిధ్యానాత్తు తిరోహిత'మిత్యత్రోక్తమ్. నను స్వేచ్ఛయా కుర్వతోఽపి తత్తద్వస్తుస్వభావాయత్తాపురుషార్థసంబన్ధోఽవర్జనీయ ఇత్యుక్తమ్. నైతద్యుక్తమ్. న హ్యచిద్వస్త్వపి స్వభావతోఽపురుషార్థస్వరూపమ్. కర్మవశ్యానాం తు కర్మస్వభావానుగుణ్యేన పరమపురుషసఙ్కల్పాదేకమేవ వస్తు కాలభేదేన పురుషభేదేన చ సుఖాయ దుఃఖాయ చ భవతి. వస్తుస్వరూపప్రయుక్తే తు తాద్రూప్యే సర్వం సర్వదా సర్వస్య సుఖాయైవ దుఃఖాయైవ వా స్యాత్. న చైవం దృశ్యతే. తథా చోక్తమ్ 'నరకస్వర్గసంజ్ఞే వై పాపపుణ్యే ద్విజోత్తమ। వస్త్వేకమేవ దుఃఖాయ సుఖాయేర్ష్యాగమాయ చ। కోపాయ చ యతస్తస్మాద్వస్తు వస్త్వాత్మకం కుతః ॥ తదేవ ప్రీతయే భూత్వా పునర్దుఃఖాయ జాయతే॥ తదేవ కోపాయ యతః ప్రసాదాయ చ జాయతే॥ తస్మాద్దుఃఖాత్మకం నాస్తి న చ కించిత్సుఖాత్మక'మితి. అతో జీవస్య కర్మవశ్యత్వాత్తత్తత్కర్మానుగుణ్యేన తత్తద్వస్తుసంబన్ధ ఏవాపురుషార్థస్స్యాత్, పరస్య తు బ్రహ్మణః స్వాధీనస్య స ఏవ సంబన్ధస్తత్తద్విచిత్రనియమనరూపలీలారసాయైవ స్యాత్. 12.

ఆక్షేపము- జీవుడు ఉభయలక్షణుడనగా, అపహతపాప్మము, సత్యసంకల్పము మొదలగు గుణములు గలవాడని ప్రజాపతివాక్యమువలన తెలియుచున్నను, దేవమనుష్యాదిదేహసంబంధరూపమగు అవస్థావిశేషమును పొందియుండుటచే నితడు దోషయుక్తుడగునట్లు అంతర్యామియగు పరబ్రహ్మమున్ను పైనచెప్పినట్లు ఉభయ లక్షణుడేయైనను దేవమనుష్యాది దేహసంబంధరూపమగు అవస్థావిశేషములతో కూడియుండుటచే వానియందుండు దోషములతో సంబంధింపక మానడనిన,

సమాధానము-ఇట్లు చెప్పరాదు. అంతర్యామిబ్రాహ్మణము 'యః పృథివ్యాం తిష్ఠన్'అనియు, 'య ఆత్మని తిష్ఠన్' అనెడిచోట్ల, పృథివియందుండి పృథివిలోచేరి పృథివిని నియమించుచు పృథివిచే తెలియ బడక, పృథివిని తెల్సుకొను పరబ్రహ్మము నీ యొక్క ఆత్మ, ఇతడమృతస్వరూపుడనియు, ప్రత్యగాత్మయందుండునదై ప్రత్యగాత్మలో ప్రవేశించి, ప్రత్యగాత్మను నియమించుచు, ప్రత్యగాత్మచే తెల్సుకొనబడక ప్రత్యగాత్మను తెల్సుకొను పరబ్రహ్మము నీఆత్మ. ఇతడమృతస్వరూపుడనియు నిట్లు ప్రతిపర్యాయము పృథివ్యాద్యంతర్యామియగు పరమాత్మను 'స త ఆత్మాంతర్యామ్యమృతః' అనువాక్యమున అమృతస్వరూపునిగ పఠించుటచే స్వేచ్ఛవలన పృథివ్యాదులలో ప్రవేశించి వానిని నియమించునట్టి ఇతనియందు ఆయాపృథివ్యాదిపదార్థముల దోషములను నిషేధించుచున్నది. అనగా నవి యెంతమాత్రము ఈతనిని అంటవని తెల్పుచున్నది. జీవుడు అపహత పాప్మత్వాదులు గలవాడేయైనను ఇట్టి స్వరూపము తిరోహితమగుచున్నది. అనగా సంకోచమును పొందుచున్నదని 'పరాభిధ్యానాత్తు తిరోహితమ్' (బ్ర.సూ.3-2-4) అనుసూత్రమున చెప్పబడెను.

అపవిత్రములగు శోణితాదులలో స్వేచ్ఛగ స్నానమొనర్చినను వాటియందలి దోషములు అంటునట్లు దుష్టవస్తువులతో స్వేచ్ఛచే చేరినను ఆ వస్తువుల స్వాభావికమగు దోషము అంటక మానదనెడి పూర్వపక్షివాదము సరిగాదు. ఏలనన అచిత్పదార్థమైనను సహజముగ దోషయుక్తముగాదు. కర్మవశ్యులగు జీవులయొక్క కర్మస్వభావానుగుణముగ పరమపురుషుని సంకల్పమువలన ఒకే పదార్థము ఒకసమయమున నొకనికి దుఃఖకరముగనువేరొక సమయమున వేరొకనికి సుఖకరముగనుండుట తెలియుచున్నది. సుఖదుఃఖస్వరూపములు వస్తువులకు స్వాభావికమగుచో అందరికిని అన్నివేళలను ఆపదార్థములు సుఖదుఃఖకరములుగనే ఉండవలసివచ్చును. అట్లుండుటలేదు. శాస్త్రములందును 'నరకస్వర్గసంజ్ఞే వై పాపపుణ్యే ద్విజోత్తమ' ఓ బ్రాహ్మణ శ్రేష్ఠుడా! పాపపుణ్యములు నరకస్వర్గములని పిలువబడుచున్నవి. 'వస్త్వేకమేవ దుఃఖాయ సుఖాయేర్ష్యాగమాయ చ। కోపాయ చ యతస్తస్మాద్వస్తు వస్త్వాత్మకం కుతః॥' ఒకే పదార్థము ఒకప్పుడు దుఃఖమును వేరొకప్పుడు సుఖమును ఒకప్పుడు ఈర్ష్యను మరొకప్పుడు కోపమును గల్గించుచున్నది. అట్లైనచో అవి ఆ వస్తువుయొక్క స్వభావములని ఎట్లు చెప్పగలము. 'తదేవ ప్రీతయే భూత్వా పునర్దుఃఖాయ జాయతే। తదేవ కోపాయ యతః ప్రసాదాయ చ జాయతే॥'ఒకేపదార్థము ఒకప్పుడు సుఖమును, మరొకప్పుడు దుఃఖమును గల్గించుచున్నది. అట్లే ఒకప్పుడు కోపమును మరొకప్పుడు అనుగ్రహమును పుట్టించునట్టిదిగను అగుచున్నది. 'తస్మాద్దుఃఖాత్మకం నాస్తి న చ కించిత్సుఖాత్మకమ్' కావున లోకమునందేదియు స్వాభావికముగ దుఃఖరూపమైనదిగాని సుఖరూపమైనదిగాని లేదని ఇందువలన సిద్ధమగుచున్నది.

కనుక జీవుడు కర్మవశ్యుడైనందున వానివిషయమై ఆయాకర్మల కనుగుణముగ ఆయాపదార్థములతో సంబంధించి యుండుటయే ఒకదోషమగును. కర్మవశ్యుడుగాక స్వతంత్రుడగు పరమపురుషునికన్నో అట్టి సంబంధమే ఆయా వస్తువులమగూర్చిన విచిత్రనియమనరూపమగు లీలారసమునకు హేతువగుచున్నది.

327. అపి చైవమేకే 3-2-13.

టీ:- అపి చ = మరియు, ఏకే = కొన్నిశాఖలవారు, ఏవమ్ = ఇటువలనే, (అధీయతే = పఠించుచున్నారు.)

తా:- మరియు కొన్నిశాఖలవారు ఇట్లు పఠించుచున్నారు.

అపి చ ఏకే శాఖిన ఏకస్మిన్నేవ దేహసంయోగే జీవస్యాపురుషార్థం పరస్య తు తదభావం నియమనరూపైశ్వర్యాయత్తదీప్తియోగం చ స్వశబ్దేనాధీయతే 'ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే। తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యోఽభిచాకశీతీ'తి.13.

శ్రీ.భా:- కొన్నిశాఖలవారు 'ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే । తయోరన్యః పిప్పలం స్వాద్వత్తి అనశ్నన్నన్యో భిచాకశీతి।।'అనగా, ఎన్నడును విడనాడని మిత్రులగు రెండుపక్షులు (జీవాత్మ పరమాత్మలు) ఒకేవృక్షమును (ఒకే శరీరమును) ఆశ్రయించియున్నవి. వానిలోనొకటి (జీవాత్మ) రుచికరమగు ఫలమును (కర్మఫలమును) అనుభవించుచున్నది. రెండవది (పరమాత్మ)అట్లు కర్మఫలముననుభవింపక ప్రకాశించుచున్నదని చెప్పుటచే జీవాత్మపరమాత్మలు ఒక్కటే శరీరమునందుండినను జీవాత్మనుగూర్చిమాత్రము అట్టి దేహసంబంధము దుఃఖాదిదోషములకు హేతువగుచున్నదనియు, పరమాత్మనుగూర్చియన్నచో, అదట్టిదిగా దనియు మరియునది నియమనరూపమగు ఐశ్వర్యమునుబట్టి ఉండునదగుటచే ప్రకాశమునుగల్గజేయుచున్నదనియు తెల్పుచున్నారు.

అథ స్యాత్ 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణీ'తి బ్రహ్మాత్మకజీవానుప్రవేశపూర్వకం నామరూపవ్యాకరణమితి బ్రహ్మణోఽపి తదాత్మభూతస్య దేవమనుష్యాదిరూపత్వం తన్నామభాక్త్వం చాస్తి. తతశ్చ 'బ్రాహ్మణో యజేతే'త్యాది విధినిషేధశాస్త్రగోచరత్వేన కర్మవశ్యత్వమవర్జనీయమితి. తత్రాహ --

అవ:- 'అనేన జీవేనాత్మనా నుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి'అనుశ్రుతివాక్యము జీవశరీరుడగు పరబ్రహ్మము అన్ని పదార్థములలో ప్రవేశించుటచే అవి స్పష్టములగు నామరూపములుగలవిగ చేయబడుచున్నదని చెప్పుచున్నది. దీనివల్ల ఇట్లు జీవాంతరాత్మయగు బ్రహ్మమునకున్ను దేవమనుష్యాదిశరీరములతోను, వాని నామరూపములతోను సంబంధమున్నట్లు తెలియుచున్నది. కనుక 'బ్రాహ్మణో యజేత' బాహ్మణుడు యజ్ఞమును చేయవలెను మొదలగు విధినిషేధములన్నియును జీవాంతరాత్మయగు పరబ్రహ్మతోను సంబంధించియుండునవి గాన పరబ్రహ్మముగూడ కర్మవశ్యుడనెడి శంకను పరిహరించుటకై-

328. అరూపవదేవ హి తత్ప్రధానత్వాత్ 3-2-14.

టీ:-తత్ = బ్రహ్మము, అరూపవదేవ = రూపరహితమైనదానివంటిదే, ఏలననగా, ప్రధానత్వాత్ = నామరూపములను గల్గజేయునదియగుటచే బ్రహ్మము ప్రధానమైనందున,

తా:-బ్రహ్మము సర్వపదార్థములలో ఉండునదగుటచే అది వానిరూపముగలదైనను, నిజమునకది రూపములేనిదానివంటిదే. బ్రహ్మము వానికి నామరూపములను కలుగజేయునదగుటచే ప్రధానమైనది.

దేవాదిశరీరానుప్రవేశే తేన తేన రూపేణ యుక్తమప్యరూపవదేవ తద్బ్రహ్మ రూపరహితతుల్యమేవ. జీవవచ్ఛరీరిత్వనిబన్ధనం కర్మవశ్యత్వమస్య న విద్యత ఇత్యర్థః. కుతః? నిర్వాహకత్వేన ప్రధానత్వాత్. 'ఆకాశో హ వై నామరూపయోర్నిర్వహితా తే యదన్తరా తద్బ్రహ్మే'తి సర్వానుప్రవేశేఽపి నామరూపకార్యాస్పర్శేన నామరూపయోర్నిర్వోఢృత్వ మేవ బ్రహ్మణః ప్రతిపాదయతి. నను తచ్ఛరీరకత్వేన తదన్తర్యామిత్వే కథమరూపవదితి రూపసంబన్ధరహితతుల్యత్వముచ్యతే? ఇత్థమ్ యథా జీవస్య తత్తజ్జన్యసుఖదుఃఖభాక్త్వేన తత్తద్రూపసంబన్ధః, తథా తదభావాత్పరస్యారూపవత్త్వమ్. విధినిషేధశాస్త్రాణ్యపి కర్మవశ్యమేవాధికుర్వన్తి. తస్మాదరూపతుల్యమేవ పరం బ్రహ్మ. తతశ్చాన్తర్యామిరూపేణావస్థితమపి బ్రహ్మ నిరస్తనిఖిలదోషత్వకల్యాణగుణాకరత్వరూపోభయలిఙ్గమేవ. 14.

శ్రీ.భా:- పరబ్రహ్మము దేవమనుష్యాదిశరీరములలో ప్రవేశించియున్నపుడు, ఆయాశరీరములతో కూడినను రూపాదులులేనివస్తువులవంటిదే, అనగా జీవునివలె బ్రహ్మ శరీరసంబంధమునుబట్టి వచ్చిన కర్మవశ్యత్వాదులు లేనిదనుట. ఏలనన, 'ఆకాశో హ వై నామరూపయోర్నిర్వహితా తే యదంతరా తద్బ్రహ్మ' అనుశ్రుతివాక్యము ఆకాశమను బ్రహ్మము నామరూపములను గల్గించునది, నీ లోపలనుండునది బ్రహ్మము అనుచు బ్రహ్మము అన్నివస్తువులలో ప్రవేశించియున్నను, ఆయావస్తువులు నామరూపములతో సంబంధింపక ఆయావస్తువులకు నామరూపములను గల్గించువాడుమాత్రమగుచున్నాడని చెప్పుచున్నది. ఐనను, ఆయావస్తువులే శరీరముగ నుండునట్లు వానియందంతర్యామిగనుండగా వానినామరూపములతో సంబంధము లేనిదని ఎట్లు చెప్పవచ్చు నన్నచో, జీవుడాయావస్తుసంబంధమువలన గలుగు సుఖదుఃఖముల ననుభవించుటచే ఆయా వస్తురూపములతో సంబంధము గలవాడైనట్లు, పరబ్రహ్మము ఆయావస్తువులలోనున్నను వానివలనగల్గు సుఖదుఃఖముల ననుభవింపమిచే వానిరూపములతో సంబంధము లేనివాడగును. విధినిషేధశాస్త్రములున్ను కర్మవశ్యుడగు జీవునితో సంబంధించినవే. కావున పరబ్రహ్మరూపము లేనట్టిదే.

కావున పరబ్రహ్మమంతర్యామిగ, సకలవస్తువులలో బ్రవేశించియున్నను, నతడు దోషరహితుడును కల్యాణగుణాకరుడును నగుటచే నాయావస్తువుల నామరూపములతో నీతనికి సంబంధము లేదనుట యుక్తము.

నను చ 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మే'త్యాదిభిర్నిర్విశేషప్రకాశైకస్వరూపం బ్రహ్మావగమ్యతే. అన్యత్తు సర్వజ్ఞత్వ సత్యసఙ్కల్పత్వజగత్కారణత్వసర్వాన్తరాత్మత్వసత్యకామత్వాదికమ్. నేతి నేతీత్యాదిభిః ప్రతిషిధ్యమానత్వేన మిథ్యాభూత మిత్యవగన్తవ్యమ్. తత్కథం కల్యాణగుణాకరత్వ నిరస్తనిఖిలదోషత్వరూపోభయలిఙ్గత్వం బ్రహ్మణః? ఇత్యత ఆహ --

అవ:- 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' అనుశ్రుతివాక్యమువలన బ్రహ్మము నిర్విశేషప్రకాశైకస్వరూపుడని తెలియుచున్నది. 'నేతి నేతి' (బృ.4-3-6)అనుశ్రుతిచే నిర్విశేషప్రకాశైకస్వరూపమగు బ్రహ్మముకంటె వేరైనదంతయు, అనగా సర్వజ్ఞత్వ,సత్యసంకల్పత్వ,జగత్కారణత్వ,సర్వాంతరాత్మత్వ,సత్యకామత్వాది విశేషము లన్నియు నిషేధింప బడుటచే నసత్యములని తెలియుచుండ నీతడు ఉభయలక్షణుడనగా కళ్యాణగుణాకరత్వ, హేయగుణరాహిత్యములుగలవాడగుట యెట్లు సంభవమని శంకింపగా, దానిని పరిహరించుటకై-

329. ప్రకాశవచ్చావైయర్థ్యాత్ 3-2-15.

టీ:- అవైయర్థ్యాత్ = శ్రుతివాక్యము వ్యర్థముగాకుండుటకై ప్రకాశవచ్చ = బ్రహ్మము ప్రకాశస్వరూపమని యంగీకరించినట్లును-

తా:-'సత్యం జ్ఞానం' ఇత్యాది శ్రుతివాక్యము వ్యర్థముగాకుండుటకై బ్రహ్మము ప్రకాశస్వరూపమని యంగీకరించినట్లు 'సత్యసంకల్పః' ఇత్యాదిశ్రుతివాక్యము వ్యర్థముగాకుండుటకై బ్రహ్మము ఉభయలక్షణుడని యంగీకరించునది.

యథా 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మే'త్యాదివాక్యావైయర్థ్యాత్ప్రకాశస్వరూపత్వం బ్రహ్మణోఽభ్యుపగమ్యతే; తథా సత్యసఙ్కల్పత్వసర్వజ్ఞత్వజగత్కారణత్వసర్వాత్మకత్వనిరస్తనిఖిలావిద్యాదిదోషత్వాద్యభిధాయివాక్యావైయర్థ్యాదుభయలింగమేవ బ్రహ్మ. 15.

శ్రీ.భా:-'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' యనుశ్రుతివాక్యము వ్యర్థముగాకుండుటకై బ్రహ్మము ప్రకాశస్వరూపమని యొప్పుకొనునట్లు బ్రహ్మము సత్యసంకల్పుడు సర్వజ్ఞుడు జగత్కారణుడు సర్వాంతరాత్మ,నిరస్తనిఖిలవిద్యాది దోషుడు అనిచెప్పెడుశ్రుతివాక్యము వ్యర్థముగాకుండుటకై బ్రహ్మము ఉభయలక్షణుడని యొప్పుకొనవలెను.

330. ఆహ చ తన్మాత్రమ్ 3-2-16.

టీ:- తన్మాత్రం = ప్రకాశస్వరూపమాత్రమును ఆహచ = శ్రుతిచెప్పుచున్నది.

తా:-'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ'ఇత్యాదిశ్రుతివాక్యము ప్రకాశస్వరూపమాత్రమును తెల్పుచున్నది.

కిం చ 'సత్యం జ్ఞానమనన్త'మిత్యాదివాక్యం బ్రహ్మణః ప్రకాశస్వరూపతామాత్రం ప్రతిపాదయతి, నాన్యత్సత్య సంకల్పత్వాదికం వాక్యాన్తరావగతం నిషేధతి. 'నేతి నేతీ'తి చ నిషేధస్య విషయోఽనన్తరమేవ వక్ష్యతే. 16.

శ్రీ.భా.:-'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' అను శ్రుతివాక్యము బ్రహ్మము ప్రకాశస్వరూపుడని మాత్రము తెల్పుచున్నదేగాని యది వాక్యాంతరమున జెప్పియున్న సత్యసంకల్పత్వము మొదలగు వానిని నిషేధించు చుండలేదు. 'నేతి నేతి'అను వాక్యమునకు విషయమెద్దియనెడి యంశమును గూర్చి యికమీద చెప్పబోవుచుంటిమి.

331. దర్శయతి చాథో అపి స్మర్యతే. 3-2-17.

టీ:-దర్శయతి చ = ఉపనిషత్సముదాయమున్ను కల్యాణగుణాకరత్వ,నిరస్తనిఖిలదోషత్వములను తెల్పుచున్నది. అథో = అట్లే, స్మర్యతే అపి = స్మృతియందును తెల్పబడినది.

తా:- శ్రుతిస్మృతులును కల్యాణగుణాకరత్వ,నిరస్తనిఖిలదోషత్వములను తెల్పుచున్నవి.

దర్శయతి చ వేదాన్తగణః కల్యాణగుణాకరత్వం నిరస్తనిఖిలదోషత్వం చ 'తమీశ్వరాణాం పరమం మహేశ్వరం తం దైవతానాం పరమం చ దైవతమ్', 'స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః', 'న తస్య కార్యం కరణం చ విద్యతే న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే। పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ।।', 'యస్సర్వజ్ఞస్సర్వవిత్', 'యస్య జ్ఞానమయం తపః', 'భీషాస్మాద్వాతః పవతే భీషోదేతి సూర్యః', 'స ఏకో బ్రహ్మణ ఆనన్దః', 'యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ', 'ఆనన్దం బ్రహ్మణో విద్వాన్, న బిభేతి కుతశ్చనే'తి 'నిష్కలం నిష్క్రియం శాన్తం నిరవద్యం నిరఞ్జన'మిత్యాది. స్మర్యతే చ- 'యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్. విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్।', 'మయాఽధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరమ్।హేతునాఽనేన కౌన్తేయ జగద్ధి పరివర్తతే ।।', 'ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః। యో లోకత్రయమావిశ్య బిభర్త్యవ్యయ ఈశ్వరః।।', 'సర్వజ్ఞసర్వకృత్సర్వశక్తిర్జ్ఞానబలర్ధిమాన్। అన్యూనశ్చాప్యవృద్ధిశ్చ స్వాధీనోఽనాదిమాన్వశీ । క్లమతన్ద్రీభయక్రోధకామాదిభిరసంయుతః। నిరవద్యః పరః ప్రాప్తేర్నిరధిష్ఠోఽక్షరః క్రమ'ఇత్యాది. అతస్సర్వత్రావస్థితస్యాపి బ్రహ్మణ ఉభయలిఙ్గత్వాత్తత్స్థానప్రయుక్తా దోషా న పరంబ్రహ్మ స్పృశన్తి. 17.

శ్రీ.భా:- బ్రహ్మము కల్యాణగుణాకరుడనియు నిరస్తనిఖిలదోషుడనియు ఉపనిషద్వాక్యములు తెల్పుచున్నవి. 'తమీశ్వరాణాం పరమం మహేశ్వరం తం దైవతానాం పరమం చ దైవతం స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః ।। న తస్య కార్యం కరణం చ విద్యతే న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ'(శ్వే.6.7) అనువాక్యమున వైవశ్వతాదులకును ఇంద్రాది దేవతలకును ప్రభువైన పరబ్రహ్మను తెలిసికొనుచున్నాము. ఆ పరబ్రహ్మము సర్వకారణుడు మరియు నతడు ఇంద్రియాధిపతులగు జీవులకున్ను ప్రభువు. అతనికి కారణుడును అధికుడును లేడు. వానికి శరీరేంద్రియముల సంబంధము లేదు. అతనితో సమానుడును అధికుడును లేడు. అతని శక్తి ఉత్కృష్టముగను విచిత్రముగను తెలియుచున్నది. అతడు స్వాభావికములగు జ్ఞానక్రియ, బలక్రియలను గల్గియున్నాడని చెప్పబడెను.

'యస్సర్వజ్ఞస్సర్వవిత్ యస్య జ్ఞానమయం తపః' (ము.1-1-10) అను శ్రుతి పరబ్రహ్మము సర్వమును సామాన్యముగను విశేషముగను తెల్సికొనినవాడు. మరియు జ్ఞానమయమగు తపస్సును గల్గియున్నాడని చెప్పుచున్నది. తైత్తిరీయులు 'భీషాస్మాద్వాతః పవతే భీషోదేతి సూర్యః' (తై.ఆ.8.1) అనువాక్యమున యితని భయమువలన వాయువు వీచుచున్నది. సూర్యుడు ఉదయించుచున్నాడనియు 'స ఏకో బ్రహ్మణ ఆనన్దః' (తై.ఆ.8.4) అనువాక్యమున నట్టిదొకటి బ్రహ్మానందమనబడుననియు 'యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ। ఆనందం బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చన।।' (తై.ఆ.9.1) అనువాక్యము ఏ బ్రహ్మమును ఇంతయని తెలియనేరక వాగాదీంద్రియములును మనస్సును మరలిపోవుచున్నవో అట్టిబ్రహ్మయొక్క ఆనందస్వరూపమును తెల్సికొనిన బ్రహ్మవేత్త దేనివలనను భయమునొందడని చెప్పుచున్నది. 'నిష్కళం నిష్క్రియం శాంతం నిరవద్యం

నిరంజనమ్' (శ్వే.6.19) అను శ్రుతి వాక్యము బ్రహ్మము అవయవరహితుడు, క్రియారహితుడు, వికారరహితుడు, దోషరహితుడు, మాయారహితుడునని చెప్పుచున్నది. స్మృతివాక్యములునట్లే తెల్పుచున్నవి.

'యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్'(భ.గీ.10-3) ఓ అర్జునా! ఎవడు నన్ను ఆద్యంతములు లేనివానినిగను, ఈశ్వరునిగను తెలియుచున్నాడో 'విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగత్' (భ.గీ.10-42) ఓ అర్జునా! చేతనాచేతనవిశిష్టమగు ఈజగత్తుయొక్క స్వరూపము సిద్ధించువిషయమునను, ఉనికివిషయమునను, ప్రవృత్తివిషయమునను నాసంకల్పమునతిక్రమింపకుండునట్లు నామహిమలో నతిస్వల్పభాగముచేత దానినంతను ధరించియున్నాను. 'మయాధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరమ్। హేతునానేన కౌన్తేయ జగద్ధి పరివర్తతే॥' (భ.గీ. 9-10) ఓ అర్జునా! అధ్యక్షుడనైన నాచే అధిష్ఠింపబడినదై ప్రకృతి స్థావరజంగమాత్మకమగు జగత్తును సృజించుచున్నది. ఈ కారణముచే జగత్తు ప్రవర్తించుచున్నది. అనగా క్షేత్రజ్ఞుల కర్మలను అనుసరించియే నేను ప్రకృతికి అధ్యక్షుడనై యుందును. ఇందుచే నాకు నైర్ఘృణ్యాదిదోషములు లేవు. 'ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః। యో లోకత్రయమావిశ్య బిభర్తి అవ్యయ మీశ్వరః॥' (భ.గీ.15-17) ఓ అర్జునా! ఎవడు లోకత్రయమును ప్రవేశించి అనగా అచేతనమును దానితో చేరియున్న జీవుడును, ముక్తుడును ఈ మూడింటికి ఆత్మయై వానిలో ప్రవేశించి వానిని పోషించుచున్నాడో, నాశములేనివాడో, ఈశ్వరుడో బద్ధముక్తులకంటె వేరగువాడో అట్టిపురుషుడు పరమాత్మయని చెప్పబడుచున్నాడు. 'సర్వజ్ఞస్సర్వకృత్సర్వశక్తిః జ్ఞానబలర్ధిమాన్। అన్యూనశ్చాప్యవృద్ధిశ్చ స్వాధీనో నాదిమాన్ వశీ। క్లమతంద్రీభయక్రోధకామాదిభిరసంయుతః। నిరవద్యః పరః ప్రాప్తేః నిరధిష్ఠోక్షరక్రమః॥' పర బ్రహ్మము సర్వముతెల్సినవాడు, సర్వము నొనర్చినవాడు, సర్వశక్తిసంపన్నుడు, జ్ఞానబలాధిక్యములు కలవాడు, వృద్ధిక్షయములు లేనివాడు, స్వతంత్రుడు, ఆదిలేనివాడు, సర్వమును తన వశమునగలవాడు, బడలిక,కునికిపాటు,క్రోధము,కామము మొదలగునవి లేనివాడు, దోషములు లేనివాడు, ఉత్కృష్టుడు, నిరాధారుడు మరియు నాశములేనివాడు.

కనుక ఈపైనకన్పఱచినట్లు పరబ్రహ్మము ఉభయలక్షణుడగుటచే సర్వపదార్థములందుండినను వానిదోషములు ఇతనిని యెంతమాత్రమును అంటవు.

332. అత ఏవ చోపమా సూర్యకాదివత్ 3-2-18.

టీ:- అతఏవ-చ = అందువల్లనే, సూర్యకాదివత్ = జలస్థసూర్యప్రతిబింబమువంటివాడనెడి, ఉపమా = సామ్యము (క్రియతే = చేయబడుచున్నది.)

తా:- కనుకనే బ్రహ్మము జలమునకన్పించు సూర్యప్రతిబింబాదులతో పోల్చబడుచున్నాడు.

యతో నానావిధేషు స్థానేషు స్థితస్యాపి పరస్య బ్రహ్మణో న తత్ప్రయుక్తదోషభాక్త్వమ్, అత ఏవ జలదర్పణాదిప్రతిబిమ్బితసూర్యాదివత్పరమాత్మా తత్ర తత్రావస్థితోఽపి నిర్దోష ఇతి శాస్త్రేషూపమా క్రియతే. 'ఆకాశమేకం హి యథా ఘటాదిషు పృథగ్భవేత్। తథా ఆత్మైకో హ్యనేకస్థో జలాధారేష్వివాంశుమాన్॥ ఏక ఏవ హి భూతాత్మా భూతే భూతే వ్యవస్థితః। ఏకధా బహుధా చైవ దృశ్యతే జలచన్ద్రవది'త్యాదిషు. 18.

అత్ర చోదయతి --

శ్రీ.భా:-పరబ్రహ్మము అనేకస్థానములందున్నను ఆయా స్థానములందుండు దోషములితనికి అంటవు. దీనిచే శాస్త్రములందచ్చటచ్చట పరబ్రహ్మము జలమునందుగాని, దర్పణమునందుగాని ప్రతిబింబించిన సూర్యాదులతో పోల్చబడెను. అనగా సూర్యచంద్రాదులు జలదర్పణాదులందు ప్రతిబింబించినపుడు వానియందలి మాలిన్యాదిదోషములు వీరికి సంబంధింపనట్లు పరబ్రహ్మ నానావిధ స్థానములందుండినను ఆయా స్థానములందలి

దోషము లితనికి సంబంధింపవని తెల్పిరి. ఎట్లనిన, 'ఆకాశమేకం హ్యథా ఘటాదిషు పృథగ్భవేత్। తథాత్మైకో హ్యనేకస్థో జలాధారేష్వివాంశుమాన్।।' ఆకాశము ఘటాదులయందుండినపుడు ఘటాదులయందలిదోషములతో సంబంధంలేక ఒక్కటిగనుండునట్లు, మరియు సూర్యుడనేక జలాశయములందు ప్రతిఫలించునపుడు అట్టి జలాశయములందుగల దోషములతో సంబంధింపక నుండునట్లును పరమాత్మ అనేకప్రదేశములందుండునపుడు వానియందలి దోషములతో సంబంధములేకనున్నాడు. 'ఏక ఏవ హి భూతాత్మా భూతే భూతే వ్యవస్థితః। ఏకధా బహుధాచైవ దృశ్యతే జలచంద్రవత్।।' సర్వభూతాంతరాత్మయగు పరమాత్మ యొక్కడేయైనను వేర్వేరు భూతములందుండుటవల్ల జలమునందు ప్రతిబింబించు చంద్రునివలె ఒకే విధముగను వేరు వేరుగను తెలియబడుచున్నాడు.

333. అంబువదగ్రహణాత్తు న తథాత్వమ్ 3-2-19.

టీ:-అంబువత్ = జలమునందు (సూర్యుని) వలె, అగ్రహణాత్తు = పృథివ్యాదులందు పరమాత్మ గ్రహింపబడనందున, తథాత్వమ్ = జలసూర్యకాదితుల్యత్వము, న = ఉపపన్నముగాదు.

తా:-జలమునందు సూర్యునివలెనే పృథివ్యాదులందు పరమాత్మ గ్రహింపబడకున్నందున పరమాత్మను జలసూర్యకాదులతో పోల్చుటతగదు.

తుశబ్దశ్చోద్యం ద్యోతయతి. అమ్బువదితి సప్తమ్యన్తాత్ వతిః అమ్బుదర్పణాదిషు యథా సూర్యముఖాదయో గృహ్యన్తే, న తథా పృథివ్యాదిషు స్థానేషు పరమాత్మా గృహ్యతే; అమ్బ్వాదిషు హి సూర్యాదయో భ్రాన్త్యా తత్రస్థా ఇవ గృహ్యన్తే, న పరమార్థతస్తత్రస్థాః. ఇహ తు 'యః పృథివ్యాం తిష్ఠన్','యోఽప్సు తిష్ఠన్','య ఆత్మని తిష్ఠన్ని'త్యేవమాదినా పరమార్థత ఏవ పరమాత్మా పృథివ్యాదిషు స్థితో గృహ్యతే. అతః సూర్యాదేరమ్బుదర్పణాది ప్రయుక్తదోషాననుషఙ్గస్తత్ర తత్ర స్థిత్యభావాదేవ; అతో న తథాత్వమ్ దార్ష్టాన్తికస్య న దృష్టాన్తతుల్యత్వమ్ ఇత్యర్థః. 19.

పరిహరతి --

ఆక్షేపము- ఉదకము, దర్పణము మొదలగువస్తువులయందు సూర్యాదులెట్లు గ్రహింపబడుచున్నారో **అట్లు** పృధివ్యాదులయందు పరమాత్మ గ్రహింపబడుటలేదు. ఎట్లన సూర్యాదులుదర్పణాదులయందు నిజముగ లేరు. వారచట నుండిరనుకొనుట భ్రాంతిమాత్రము. కాని పరమాత్మ 'యః పృథివ్యాం తిష్ఠన్' అనియు 'యోఽప్సు తిష్ఠన్'అనియు, శ్రుతివాక్యములందు చెప్పినట్లు నిజముగ పృధివ్యాదులయందు అంతర్యామిగ నుండువాడు. కనుక పరమాత్మ వానియందుండువాడనుకొనుట భ్రాంతి కానేరదు. ఇట్లు సూర్యాదులు వాస్తవముగ దర్పణాదులయందు లేరుగాన, వారిని ఆయా దర్పణాది పదార్థములయందలి దోషములు అంటకపోవుట సహజమే. కనుక నిచట పరమాత్మను జలప్రతిబింబితులగు సూర్యచంద్రాదులతో పోల్చుట తగదు.

334. వృద్ధిహ్రాసభాక్త్వమంతర్భావాదుభయసామంజస్యాదేవందర్శనాచ్చ 3-2-20.

టీ:- అంతర్భావాత్ = పృథివ్యాదులలో ప్రవేశించుటవలన (ఏర్పడు), వృద్ధిహ్రాసభాక్త్వమ్ = వైపుల్యసంకోచాదిప్రాప్తి, (నివర్త్యతే= నివర్తింపబడుచున్నది.) ఉభయసామంజస్యాత్ = రెండువిధములగు దృష్టాంతములకును ఆనుకూల్యము వల్లను, దర్శనాచ్చ = అట్లు కన్పించుటవల్లను, ఏవమ్ = ఇట్లు నిశ్చితమగుచున్నది.

తా:-బ్రహ్మము పృథివ్యాద్యంతర్భావమువలన జలప్రతిబింబితసూర్యునివలె, వృద్ధి,హ్రాసాదిధర్మములను పొందదని ఇంతమాత్రమే ఈ దృష్టాంతమువల్ల చూపబడెను. కావున దృష్టాంతదార్ష్టాంతికములకు విరోధములేదు.

పృథివ్యాదిస్థానాన్తర్భావాత్ స్థానినః పరస్య బ్రహ్మణస్స్వరూపతో గుణతశ్చ పృథివ్యాదిస్థానగతవృద్ధిహ్రాసాది దోషభాక్త్వమాత్రం సూర్యాదిదృష్టాన్తేన నివర్త్యతే. కథమిదమవగమ్యతే? ఉభయసామఞ్జస్యాదేవమ్- ఉభయదృష్టాన్తసామఞ్జస్యాదేవ మితి నిశ్చీయతే. 'ఆకాశమేకం హి యథా ఘటాదిషు పృథగ్భవేత్' 'జలాధారేష్వివాంశుమా'నితి దోషవత్స్వనేకేషు వస్తుషు

వస్తుతోఽవస్థితస్యాకాశస్య, వస్తుతోఽనవస్థితస్యాంశుమతశ్చోభయస్య దృష్టాన్తస్యోపాదానం హి పరమాత్మనః పృథివ్యాదిగతదోషభాక్త్వనివర్తనమాత్రే ప్రతిపాద్యే సమఞ్జసం భవతి. ఘటకరకాదిషు యథా వృద్ధిహ్రాసభాక్షు పృథక్పృథక్సంయుజ్యమానమప్యాకాశం వృద్ధిహ్రాసాదిదోషైర్న స్పృశ్యతే, యథా చ జలాధారేషు విషమేషు దృశ్యమానోఽంశుమాన్ తద్గతవృద్ధిహ్రాసాదిభిర్న స్పృశ్యతే, తథాయం పరమాత్మా పృథివ్యాదిషు నానాకారేష్వచేతనేషు చేతనేషు చ స్థితస్తత్తద్గతవృద్ధిహ్రాసాదిదోషైరసంస్పృష్టస్సర్వత్ర వర్తమానోఽప్యేక ఏవాస్పృష్టదోషగన్ధః కల్యాణగుణాకర ఏవ.

ఏతదుక్తం భవతి - యథా జలాదిషు వస్తుతోఽనవస్థితస్యాంశుమతో హేత్వభావాజ్జలాదిదోషానభిష్వఙ్గః. తథా పృథివ్యాదిష్వవస్థితస్యాపి పరమాత్మనో దోషప్రత్యనీకాకారతయా దోషహేత్వభావాన్న దోషసంబన్ధ ఇతి. దర్శనాచ్చ- దృశ్యతే చైవం సర్వాత్మనా సాధర్మ్యాభావేఽపి వివక్షితాంశసాధర్మ్యాద్దృష్టాన్తోపాదానం సింహ ఇవ మాణవక ఇత్యాదౌ. అతః స్వభావతో నిరస్తనిఖిలాజ్ఞానాదిదోషగన్ధస్య సమస్తకల్యాణగుణాకరస్య పృథివ్యాదిస్థానతోఽపి న దోషసంభవః. 20.

అథ స్యాత్ 'ద్వే వావ బ్రహ్మణో రూపే మూర్తం చైవామూర్తం చే'తి ప్రకృత్య సమస్తం స్థూలసూక్ష్మరూపం ప్రపఞ్చం బ్రహ్మణో రూపత్వేన పరామృశ్య 'తస్య హైతస్య పురుషస్య రూపం యథా మాహారజనం వాస'ఇత్యాదినా ఆకారవిశేషం చాభిధాయ, 'అథాత ఆదేశో నేతి నేతి న హ్యేతస్మా'దితి నేత్యన్యత్పరమస్తీతి సర్వం ప్రకృతం బ్రహ్మణః ప్రకారమితిశబ్దేన పరామృశ్య తత్సర్వం ప్రతిషిధ్య సర్వవిశేషాధిష్ఠానం సన్మాత్రమేవ బ్రహ్మ, విశేషాస్త్వేవంవిధం స్వస్వరూపమజానతా బ్రహ్మణా కల్పితా ఇతి దర్శయతి. అతః కథముభయలిఙ్గత్వం బ్రహ్మణః? ఇత్యత్రాహ --

శ్రీ.భా:- పృథివి, జలము, తేజస్సు మొదలగువానిలో అంతర్యామియైయున్న పరమాత్మపృథివ్యాది స్థానగతములగు న్యూనాధిక్యములగు స్వరూపమునుబట్టియు గుణములనుబట్టియు పొందుననుటను నిషేధించుటకై ఇచట పరమాత్మను సూర్యచంద్రాదులతో పోల్చిరి. ఇట్లు గ్రహించిననే పైరెండు ఉదాహరణలును పొసగును. ఈ హేతువుచే నిట్లు నిశ్చయింపబడుచున్నది. అదెట్లన్న, 'ఆకాశమేకం హి యథా ఘటాదిషు పృథగ్భవేత్' అనియు, 'జలాధారేష్వివ అంశుమాన్' అని ఈ తావులదోషవంతములగు అనేకపదార్థములందు వాస్తవముగనున్నట్టి ఆకాశమును వానియందు వాస్తవముగలేనట్టి సూర్యునిన్ని ఈ రెంటిని ప్రకృతమున దృష్టాంతములనుగ గైకొనుట పరమాత్మకు పృథివ్యాదిదోషప్రాప్తినివృత్తిని ప్రతిపాదించుటకు మాత్రమేఅగునేని (అట్లువానిని దృష్టాంతములనుగ గొనుట) కుదురును. ఇచ్చట దృష్టాంతములుగ చెప్పబడిన ఆకాశసూర్యులలో ఆకాశము న్యూనాధిక్యములను పొందియున్న ఘటాదిస్థానములతో సంబంధించియున్నను వానికిగల న్యూనాధిక్యములను పొందకయున్నట్లు సూర్యుడును స్వయముగ నానావిధాకారములుగల జలాశయములందు కనపడునప్పుడు అతడు జలాశయ గతములగు న్యూనాధిక్యతలను పొందకయున్నట్లు పరమాత్మ నానావిధాకారయుక్తములగు పృథివ్యాద్యచేతన పదార్థములందును దేవమనుష్యాదిచేతనపదార్థములయందున్నను, ఆయాపదార్థములందుండు న్యూనాధిక్యాది దోషములతో ఎంతమాత్రము సంబంధములేనివాడై, అనేకపదార్థములయందు అంతర్యామిగనున్నను, స్వయముగ తానొక్కడేయై ఉన్నాడు. కనుక ఇతడు ఉభయలక్షణుడగుటకెద్దియు సందియములేదు. ఫలితార్థమేమన్న సూర్యుడు స్వయముగ జలాశయములందు లేనందున వాటియందలి దోషములు ఇతనికి సంబంధించు వీలులేదు. అట్లే పరమాత్మయును దోషప్రత్యనీకుడగుటచే పృథివ్యాదులందీతడు అంతర్యామిగనున్నను వాటియందలి దోషములీతనితో సంబంధించుటకు హేతువులేదు. కావున నవి యీతని నెంతమాత్రము నంటవు. దృష్టాంతమును చెప్పునపుడు దృష్టాంతదార్ష్టాంతికము లన్నియంశములయందును సమానముగ నుండవలెనను నియమము లేనట్లు, మాణవకుడు సింహమువంటి వాడనుచోట గన్పట్టుచున్నది. కావున సహజముగ అజ్ఞానాదిదోషములు లేనివాడును సకలకల్యాణగుణాకరుడునగు పరమాత్మకు పృథివ్యాధులతో సంబంధమున్నను అతనిని వాటియందలి దోషములు సంబంధింపవని సిద్ధమగుచున్నది.

అవ:- వాజసనేయులు 'ద్వే వావ బ్రహ్మణో రూపే మూర్తం చామూర్తమేవ చ' బ్రహ్మమునకు మూర్తామూర్తములగు రెండురూపములుగలవని చెప్పమొదలిడి స్థూలసూక్ష్మరూపమగు ఈ సకలప్రపంచమును బ్రహ్మస్వరూపముగ పరామర్శించి 'తస్య హ వా ఏకస్య పురుషస్య రూపం యథా మహారజనం వాసః' ఈపురుషునియొక్కరూపము కుసుంభవర్ణముగల వస్త్రమువంటిది ఇత్యాదివాక్యమున నట్టి ఆకారవిశేషణమునుచెప్పి, పిమ్మట, 'అథాత ఆదేశో నేతి నేతి న హ్యేతస్మాదితి నేత్యన్యత్పరమస్తి' అట్టి రూపమెద్దియునులేదు. ఇదే ఉపదేశము. ఇంతకంటె మరేదియును లేదనుటచే ఇంతకుపూర్వ ముపదేశించిన మూర్తామూర్తస్వరూపమును ఇతి శబ్దముచే పరామర్శించి, దానినంతయు నిషేధించి అట్టి విశేషముల కధిష్ఠానమగు సన్మాత్రమే బ్రహ్మమనియు ఇట్టి తనస్వరూపమునెరుగని బ్రహ్మముచే అవిశేషములు అజ్ఞాన మూలముగ గల్పింపబడినవనియు తెల్పుచున్నారు. ఇట్లుండ, బ్రహ్మము ఉభయలక్షణములు గలదనుట యెట్లు సంభవమని శంకింపగా అట్టిశంకను పరిహరించుటకై-

335. ప్రకృతైతావత్త్వం హి ప్రతిషేధతి తతో బ్రవీతి చ భూయః 3-2-21.

టీ:-ప్రకృతైతావత్త్వమ్ = ప్రకృతమగు మూర్తామూర్తశరీరముయొక్క పరిచ్ఛిన్నతను, ప్రతిషేధతి = నిరాకరించుచున్నది, తతః = అందువలన, భూయః = మరలమరల, బ్రవీతి-చ = చెప్పుచున్నది.

తా:-'నేతి నేతి'యను శ్రుతివాక్యము ప్రకృతమగు మూర్తామూర్త శరీరముయొక్క పరిచ్ఛిన్నత్వమును నిషేధించుచున్నది. కావుననే 'అన్యత్పరమస్తి' అని మరలమరల చెప్పుచున్నది.

నైతదుపపద్యతే యద్బ్రహ్మణః ప్రకృతవిశేషవత్త్వం 'నేతి నేతీ'తి ప్రతిషిధ్యత ఇతి, తథా సతి భ్రాన్తజల్పితాయమానత్వాత్; న హి బ్రహ్మణో విశేషణతయా ప్రమాణాన్తరాప్రజ్ఞాతం సర్వం తద్విశేషణత్వేనోపదిశ్య పునస్తదేవానున్మత్తః ప్రతిషేధతి. యద్యపి నిర్దిశ్యమానేషు కేచన పదార్థాః ప్రమాణాన్తరప్రసిద్ధాః తథాపి తేషాం బ్రహ్మణః ప్రకారత్వమప్రజ్ఞాతమేవ; ఇతరేషాం తు స్వరూపం బ్రహ్మణః ప్రకారత్వం చాజ్ఞాతమ్. అతస్తేషామనువాదాసంభవాదత్రోపదిశ్యన్తే. అతస్తన్నిషేధో నోపపద్యతే. యస్మాదేవం తస్మాత్ప్రకృతైతావత్త్వం బ్రహ్మణః ప్రతిషేధతీదం వాక్యమ్. యే బ్రహ్మణో విశేషాః ప్రకృతాః తద్విశిష్టతయా బ్రహ్మణః ప్రతీయమానేయత్తా 'నేతి నేతీ'తి ప్రతిషిధ్యతే. నేతి నేతి- నైవం నైవమ్. ఉక్తప్రకారమాత్రవిశిష్టం న భవతి బ్రహ్మ; ఉక్తప్రకారవిశిష్టతయా యా బ్రహ్మణ ఇయత్తా ప్రకృతా, సేతీతిశబ్దేన పరామృశ్యత ఇత్యర్థః. యతశ్చ నిషేధానన్తరం బ్రహ్మణో భూయో గుణజాతం బ్రవీతి, అతశ్చ ప్రకృతవిశేషణయోగిత్వమాత్రం బ్రహ్మణః ప్రతిషేధతి. బ్రవీతి హి భూయో గుణజాతమ్ 'న హ్యేతస్మా'దితి 'నేత్యన్యత్పరమస్త్యథ నామధేయం సత్యస్య సత్యమితి ప్రాణా వై సత్యం తేషామేష సత్యమితి'. అయమర్థః- నేతి నేతి యద్బ్రహ్మ ప్రతిపాదితమ్, తస్మాదేతస్మాదన్యద్వస్తు పరం న హ్యస్తి, బ్రహ్మణోఽన్యత్ స్వరూపతో గుణతశ్చోత్కృష్టం నాస్తీత్యర్థః. తస్య చ బ్రహ్మణః సత్యస్య సత్యమితి నామధేయమ్. తస్య చ నిర్వచనమ్ 'ప్రాణా వై సత్యం తేషామేష సత్య'మితి. ప్రాణశబ్దేన ప్రాణసాహచర్యాజ్జీవాః పరామృశ్యన్తే. తే తావత్సత్యం, వియదాదివత్స్వరూపాన్యథాభావరూప పరిణామాభావాత్. తేషామేష సత్యమ్- తేభ్యోఽప్యేష పరమపురుషస్సత్యమ్. జీవానాం కర్మానుగుణ్యేన జ్ఞానసఙ్కోచవికాసౌ విద్యేతే; పరమపురుషస్య త్వపహతపాప్మనస్తౌ న విద్యేతే. అతస్తేభ్యోఽపి ఏష సత్యమ్. అతశ్చైవం వాక్యశేషోదితగుణజాతయోగాత్ 'నేతి నేతీ'తి బ్రహ్మణస్సవిశేషత్వం న ప్రతిషిధ్యతే, అపి తు పూర్వప్రకృతేయత్తామాత్రమ్. అత ఉభయలిఙ్గమేవ పరంబ్రహ్మ.

బ్రహ్మణః ప్రమాణాన్తరాగోచరత్వేన తత్సంబన్ధితయా మూర్తామూర్తాదిరూపానువాదేన తన్నిషేధాసంభవాత్ ప్రకృతేయత్తాప్రతిషేధ ఉక్తః. తదేవ ప్రమాణాన్తరాగోచరత్వం ద్రఢయతి.21.

శ్రీ.భా:- నేతి నేతి యనుశ్రుతివాక్యము పూర్వవాక్యమందు చెప్పిన మూర్తామూర్తస్వరూపము మొదలగు బ్రహ్మస్వరూప విశేషములను నిషేధించుచున్నదనుట యెంతమాత్రము సమంజసము గాదు. అట్లగుచో ఉపనిషద్వాక్యములు పిచ్చివారుచేయు అసంగతప్రలాపములగును. బుద్ధిమంతు డెవ్వడును ప్రమాణాంతర గోచరములుగాని ఈవిషయములను స్వయముగ ఉపదేశించి అట్లుతానుపదేశించినవానిని మరలతానే నిషేధింపడు.

ఈపై శ్రుతియందు చూపబడినవానిలో కొన్నిపదార్థములుమాత్రము ప్రమాణాంతరవేద్యములైనను, అవి పరబ్రహ్మయొక్కస్వరూపాది విశేషములనెడి విషయము ప్రమాణాంతరవేద్యముగాదు. తక్కినవన్నియు నంతియే. కనుక అవి ఇచ్చట అనువదింపబడుచున్నవనుట అసంభవము. కావున అవి ఇచటనే ఉపదేశింపబడుచున్నవిగాన, అవి యిచట నిషేధింపబడుట అనుపపన్నము.

కనుక, 'నేతి నేతి' యనుశ్రుతివాక్యము బ్రహ్మము మూర్తామూర్తములతోమాత్రము కూడుకొనినదను అంశమును నిషేధించుచున్నది. అనగా, పూర్వవాక్యమునందు చెప్పిన మూర్తామూర్తాదులు మాత్రమే బ్రహ్మస్వరూపముగావు. ఇవిగాక గుణాదులనేకములు బ్రహ్మస్వరూపమనిపించుకొనుచున్నవి. కనుక నేతినేతి (ఇట్టిదియే కాదుకాదు) అనగా బ్రహ్మ మూర్తామూర్తవిశిష్టమైనది మాత్రమేకాదనుట. పైన చెప్పినట్లు బ్రహ్మకు పరిచ్ఛిన్నత్వము ప్రసక్తించినచో అట్టి పరిచ్ఛిన్నత్వము ఈశ్రుతియందు ఇతి అనుశబ్దముచే చెప్పబడుచున్నది. కావుననే యిట్లునిషేధించిన తర్వాతను బ్రహ్మముయొక్క అనేకగుణములను శ్రుతిచెప్పుచున్నది. ఎట్లన, 'న హ్యేతస్మాదితి నేత్యన్యత్పరమస్త్యథ నామధేయం సత్యస్య సత్యమితి ప్రాణా వై సత్యం తేషామేష సత్యమ్'(బృ.4-3-6) అను వాక్యశేషము ఇట్లు పరిచ్ఛేదములేని పరమాత్మకంటె స్వరూపగుణములనుబట్టి ఉత్కృష్టమైనది వేరొకటి లేదని నితనికి సత్యములకును సత్యమని పేరనియు, సత్యములనగా ప్రాణములు లేక జీవులనియు పేరనియు, జీవులెల్లప్పుడును ప్రాణములతో గూడియుండు వారగుటచే వారేప్రాణములని పిలువబడు చుండిరనియు, ఆకాశాదులవలె స్వరూపవికారము లేనివారైనందున జీవులు సత్యము లనబడుదురనియు, జీవులవలె కర్మానుగుణముగ జ్ఞానసంకోచ వికాసములపొందక అపహతపాప్మత్వాది కళ్యాణగుణ పరిపూర్ణుడగుటచే పరబ్రహ్మము సత్యములనబడు జీవులకంటెను సత్యమని చెప్పబడుచున్నాడనియు, ఇట్టిగుణవిశేషములను ప్రతిపాదించియుండుటచే నేతినేతియను శ్రుతివాక్యము గుణవిశేషములను నిషేధించుచున్నదనుట అసంభవము. కనుక ఈనిషేధవాక్యము బ్రహ్మము ఈమూర్తామూర్తాది విశేషములతో గూడుకొనియున్నాడనెడి పరిచ్ఛిన్నత్వమును మాత్రము నిషేధించుచున్నదనుట యుక్తము. కావున బ్రహ్మము ఉభయలక్షణుడని సిద్ధమగుచున్నది.

అవ:- బ్రహ్మము ప్రమాణాంతరగోచరముగాదుగాన అట్టి బ్రహ్మతో సంబంధించినట్టి వానినిగా, మూర్తామూర్త స్వరూపముల ననుసంధించుటచే వానిని నిషేధించుట అసంభవము. కావున నిచ్చటనట్టి పరిచ్ఛిన్నత్వమే నిషేధింపబడుచున్నదని పూర్వసూత్రమున ప్రతిపాదింపబడెను. ప్రస్తుతము బ్రహ్మము ప్రమాణాంతరగోచరము కాదనెడి విషయము దృఢపరచుటకై-

336. తదవ్యక్తమాహ హి 3-2-22.

టీ:-తత్ = బ్రహ్మము, అవ్యక్తమ్ = ప్రమాణాంతరగోచరమని, ఆహ హి = శ్రుతి తెల్పుచున్నది.

తా:- బ్రహ్మము ప్రమాణాంతరవేద్యముగాదని శ్రుతివాక్యము తెల్పుచున్నది.

తత్-బ్రహ్మ ప్రమాణాన్తరేణ న వ్యజ్యతే, ఆహ హి శాస్త్రమ్ 'న సన్దృశే తిష్ఠతి రూపమస్య న చక్షుషా పశ్యతికశ్చనైనమ్। న చక్షుషా గృహ్యతే నాపి వాచే'త్యాది. 22.

శ్రీ.భా:- 'న సన్దృశే తిష్ఠతి రూపమస్య న చక్షుషా పశ్యతి కశ్చనైనమ్' (తై.నా.3) ఈబ్రహ్మముయొక్క రూపము చక్షురింద్రియవిషయమైనది గాదు. ఎవ్వడును బ్రహ్మమును చక్షురింద్రియములచే చూడలేడనియు, 'న చక్షుషా గృహ్యతే నాపి వాచా'ఈ బ్రహ్మము చక్షుర్వాగింద్రియములకును విషయముగాదనియు, శ్రుతివాక్యములు బ్రహ్మము ప్రమాణాంతరగోచరముగాదని తెల్పుచున్నవి.

హేత్వన్తరం చాహ --

అవ:- బ్రహ్మము మూర్తామూర్తాదిరూపముగలదనెడి అంశము ఇంద్రియగోచరమైనదికాదని నిరూపించునట్టి వేరొకకారణము సైతము చూపుటకై-

337. అపి సంరాధనే ప్రత్యక్షానుమానాభ్యామ్ 3-2-23.

టీ:- అపి = మరియు, సంరాధనే = సర్వేశ్వరునికి యెక్కువప్రీతిని గల్గజేయునదియు, భక్తి అనబడు ధ్యానమునందే (అస్య = ఈమూర్తామూర్తస్వరూపముయొక్క, సాక్షాత్కారః = సాక్షాత్కారము, భవతి = కల్గుచున్నది, ఏలనన) ప్రత్యక్షానుమానాభ్యామ్ = శ్రుతిస్మృతులవల్ల, (అవగమ్యతే = తెలియుచున్నది).

తా:- సర్వేశ్వరునికి మిక్కిలిప్రీతిని గల్గించునట్టి భక్తియనబడు ధ్యానము నాచరించునపుడే అతని మూర్తామూర్త రూపముయొక్క సాక్షాత్కారము గల్గుచున్నదని శ్రుతిస్మృతులవల్ల తెలియుచున్నది.

అపి చ, సంరాధనే - సమ్యక్ప్రీణనే, భక్తిరూపాపన్నే నిదిధ్యాసన ఏవాస్య సాక్షాత్కారో నాన్యత్రేతి శ్రుతిస్మృతిభ్యామవ గమ్యతే. 'నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన । యమేవైష వృణుతే తేన లభ్యస్తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్।।', 'జ్ఞానప్రసాదేన విశుద్ధసత్త్వస్తతస్తు తం పశ్యతే నిష్కలం ధ్యాయమాన'ఇతి శ్రుతిః। స్మృతిరపి 'నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా। భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోఽర్జున।।' 'జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరన్తపే'తి। భక్తిరూపాపన్నమేవోపాసనం సంరాధనం, తస్య ప్రీణనమితి పూర్వమేవోక్తమ్. అతో నిదిధ్యాసనాయ బ్రహ్మస్వరూప ముపదిశత్ 'ద్వే వావ బ్రహ్మణ'ఇత్యాదిశాస్త్రం బ్రహ్మణో మూర్తామూర్తరూపద్వయాదివిశిష్టతాం ప్రాగసిద్ధాం నానువదితుం క్షమమ్. 23.

శ్రీ.భా:-సూత్రమునందుండు సంరాధనశబ్దమునకు ఎక్కువప్రీతిని గల్గించునదని అర్థము. అనగా భక్తిరూపముగ అంగీకరింపబడిన నిధిధ్యాసనమనుట. అట్టి నిధిధ్యాసనముననే యీ మూర్తామూర్తరూపముయొక్క సాక్షాత్కారము గల్గునుగాని, వేరొకప్పుడు గల్గదని, శ్రుతిస్మృతులు తెల్పుచున్నవి. 'నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన। యమేవైష వృణుతే తేన లభ్యః తస్యైష ఆత్మా వృణుతే తనూం స్వామ్।।' (ము.3-2-3) ఈ పరమాత్మ వేదాధ్యయనము, బుద్ధిచాతుర్యము, ఎక్కువగవినుట మొదలగువానిచే పొందబడడు. ఎవ్వడీ పరమాత్మచే ప్రేమింపబడునో వాడే యతని పొందగలడు. అట్టి వానికే ఈపరమాత్మ తన స్వరూపమును విశదపఱచుచున్నాడనియు, 'జ్ఞానప్రసాదేన విశుద్ధసత్త్వస్తతస్తు తం పశ్యతి నిష్కళం ధ్యాయమానః'(ము.3-1-8) జ్ఞానరూపమగు ప్రకాశముచే నిర్మలమగు మనస్సుగలవాడై ధ్యానించువాడు, ఆ అవయవరహితుడగు పరబ్రహ్మమును సాక్షాత్కరించుచున్నాడనియు, శ్రుతులవల్ల తెలియుచున్నది. 'నాహం వేదైర్నతపసానదానేన న చేజ్యయా। భక్త్యా త్వనన్యయా లభ్య అహమేవంవిధోఽర్జున।।' 'జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప' ఓ అర్జునా! ఇట్టివాడగునేను వేదాధ్యయనము, తపస్సు, దానము, యాగములచేత చూడశక్యుడనుగాను. పొందదగినవాడనుగాను. ఓ అర్జునా! నాయెడల అసాధారణమగు భక్తిచేతనే తెల్సికొనుటకును తత్త్వమున జూచుటకును ప్రవేశించుటకును, అనగా పొందుటకును శక్యుడను.

ఇట్టి భక్తిరూపోపాసనము సంరాధనమని అనగా మిక్కిలి ప్రీతిని గల్గించునదని ముందే చెప్పబడెను. ఇట్టి నిధిధ్యాసనమునకుగాను 'ద్వే వావ బ్రహ్మణో రూపే'అను శాస్త్రము పరబ్రహ్మయొక్క స్వరూపమునుగూర్చి ఉపదేశించుటకై ఉద్దేశించి ప్రమాణాంతరావేద్యమగు మూర్తామూర్తవిశిష్టత్వమును ఉపదేశించుచున్నది. కావుననట్టి స్వరూపము ప్రకృతశ్రుతిచే అనువదింపబడుటలేదు.

338. ప్రకాశాదివచ్చావైశేష్యం ప్రకాశశ్చ కర్మణ్యభ్యాసాత్ 3-2-24.

టీ:- ప్రకాశాదివత్ = పరమాత్మ యొక్క జ్ఞానానందాదిస్వరూపమువలె (మూర్తామూర్తవిశిష్టత్వమున్ను ఒక గుణమగు విషయమై) అవైశేష్యమ్ = విశేషాభావము, (ప్రతీయతే = తెలియవచ్చుచున్నది. ఏలనన) కర్మణి = సంరాధన కర్మమును, అభ్యాసాత్ = పలుమార్లొనచ్చుటవల్ల, ప్రకాశశ్చ = జ్ఞానానందాదిస్వరూపమే తెలియుచున్నది, చ = ఈ హేతువులవలనను.

తా:- పరమాత్మ యొక్క జ్ఞానానందాదిస్వరూపమెట్టిదో మూర్తామూర్తస్వరూపమును అట్టిదే. విశేషములేదు. జ్ఞానానందస్వరూపమున్ను యోగాభ్యాసమువల్ల తెలియునదే గదా! ఈ హేతువులచే పరిచ్ఛిన్నత్వమే నిషేధింపబడుచున్నదిగాని మూర్తామూర్తస్వరూపవిశిష్టత్వము నిషేధింపబడుటలేదని స్పష్టము.

ఇతశ్చ ప్రకృతైతావత్త్వమేవ ప్రతిషేధతి న మూర్తామూర్తాదివిశిష్టత్వమ్; యత స్సాక్షాత్కృతపరబ్రహ్మస్వరూపాణాం వామదేవాదీనాం దర్శనే ప్రకాశాదివత్- జ్ఞానానన్దాదిస్వరూపవన్మూ ర్తామూర్తాదిప్రపఞ్చవిశిష్టతాయా అపి బ్రహ్మగుణత్వా వైశేష్యం ప్రతీయతే. 'తద్దైతత్పశ్యన్నృషిర్వామదేవః ప్రతిపేదే అహం మనురభవం సూర్యశ్చే'త్యాది. బ్రహ్మస్వరూపభూతప్రకాశానన్దాదిశ్చ తేషాం వామదేవాదీనాం సంరాధనాత్మకే కర్మణ్యభ్యాసాదుపలభ్యతే. తద్వచ్చాభ్యస్తసంరాధనానాం తేషాం మూర్తామూర్తాదివిశిష్టత్వమప్యవిశేషేణ ప్రతీయత ఇత్యర్థః. 24.

శ్రీ.భా:- నేతినేతి అను శ్రుతి వాక్యము బ్రహ్మస్వరూపముయొక్క పరిచ్ఛిన్నత్వమునే నిషేధించుచున్నదిగాని, అతడు మూర్తామూర్తాదివిశిష్టుడగుటను నిషేధించుటలేదని ఈ క్రిందిహేతువులచే తెలియుచున్నది. వామదేవాది మహర్షుల సాక్షాత్కారమున జ్ఞానానందాది స్వరూపమువలెనే మూర్తామూర్తాదివిశిష్టత్వమున్ను బ్రహ్మగుణముగ తెలియవచ్చు చున్నది. ఎట్లన, 'తద్ధేతత్పశ్యన్నృషిర్వామదేవః ప్రతిపేదే అహం మనురభవం సూర్యశ్చ' ఇత్యాదిశ్రుతివాక్యములు వామదేవుడను ఋషి ఇట్టి బ్రహ్మస్వరూపమును సాక్షాత్కరించి, నేను మనువును, నేను సూర్యుడనని తెల్సుకొనెనని తెల్పుచున్నవి. నిధిధ్యానమునభ్యసించుటచే వామదేవాదులకు పరబ్రహ్మ యొక్క జ్ఞానానందాదిస్వరూపము తెలియవచ్చినట్లు, అట్టి నిధిధ్యాసనముననే అట్టి జ్ఞానానందాదిస్వరూపమువలెనే మూర్తామూర్తాదివిశిష్టత్వమున్ను తెలియుచున్నది. కావున ఇదియును జ్ఞానానందస్వరూపమువలె బ్రహ్మముయొక్క రూపమేయని తాత్పర్యము.

ఉక్తం బ్రహ్మణ ఉభయలిఙ్గత్వముపసంహరతి --

అవ:-బ్రహ్మము ఉభయలక్షణుడను విషయమును ఈసూత్రముచే ఉపసంహరించుచున్నారు

339. అతోఽనన్తేన తథా హి లిఙ్గమ్ 3-2-25.

టీ:-అతః = పూర్వోక్తహేతువులచే, అనన్తేన = బ్రహ్మము అనంతములగు కళ్యాణగుణములతో కూడియుండునది, తథాహి = కనుకనే, లిఙ్గమ్ = బ్రహ్మము ఉభయలింగమగుటసిద్ధము.

తా:- పూర్వము తెల్పినహేతువులచే బ్రహ్మము అనంతకళ్యాణగుణ విశిష్టుడని తెలియుచున్నది. అందుచే బ్రహ్మము ఉభయలక్షణుడనుట సంభవము.

అతః-ఉక్తై ర్హేతుభిర్బ్రహ్మణః అనన్తేన కల్యాణగుణగణేన విశిష్టత్వం సిద్ధమ్. తథా హి సత్యుభయలిఙ్గం బ్రహ్మోపపన్నం భవతి. 25. (ఇతి ఉభయలిఙ్గాధికరణమ్,-5)

శ్రీ.భా:-ఈపైన తెల్పిన కారణములచే బ్రహ్మ అనంతకళ్యాణగుణవిశిష్టుడని తెలియుచున్నది. అందువల్ల అతడు ఉభయలక్షణుడగుట, అనగా నిరస్తసమస్తదోషుడును, కళ్యాణగుణాకరుడు అగుట సంభవము. (ఉభయలింగాధి కరణము ముగిసెను-5.)

80. అహికుండలాధికరణమ్ 3-2-6

340. ఉభయవ్యపదేశాత్త్వహికుణ్డలవత్ 3-2-26.

టీ:- ఉభయవ్యపదేశాత్తు = తాదాత్మ్యవ్యపదేశమున్ను, భేదవ్యపదేశమున్ను ఈ రెండును కన్పించుటచే, అహికుణ్డలవత్ = అహికుణ్డలన్యాయప్రకారము.

తా:-శ్రుతులందు కొన్నిచోట్ల బ్రహ్మమునకును అచేతనపదార్థములకును తాదాత్మ్యము చెప్పబడినందున **అహికుణ్డలన్యాయప్రకారము అచేతనవస్తువులు బ్రహ్మయొక్క ఆకారవిశేషములని తెలియుము.**

మూర్తామూర్తాత్మకస్యాచిత్ప్రపఞ్చస్య బ్రహ్మణో రూపత్వం 'ద్వే వావ బ్రహ్మణో రూపే'ఇత్యాదినోపదిశ్యతే. 'అథాత ఆదేశో నేతి నేతీ'తి మూర్తామూర్తాచిద్వస్తురూపతయా బ్రహ్మణ ఇయత్తా ప్రతిషిధ్యతే. 'న హ్యేతస్మాదితి నేత్యన్యత్పరమస్తీ'తి బ్రహ్మణోఽన్యదుత్కృష్టం న హ్యస్తీతి ప్రతిపాదితమ్. తదుపపాదనాయ 'అథ నామధేయం సత్యస్య సత్యమితి ప్రాణా వై సత్యం తేషామేష సత్య'మితి ప్రాణశబ్దనిర్దిష్టేభ్యశ్చేతనేభ్యోఽప్యేష సత్యమితి కదాచిదపి జ్ఞానాదిసఙ్కోచాభావాదుక్తమ్. తథా 'ప్రధానక్షేత్రజ్ఞపతిర్గుణేశః', 'పతిం విశ్వస్యాత్మేశ్వరమ్', 'నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానా'మిత్యాదిశ్రుతేశ్చాయమర్థోఽవగమ్యతే. తస్యాచిద్వస్తునో బ్రహ్మరూపత్వప్రకార ఇదానీం చిన్త్యతే బ్రహ్మణో నిర్దోషత్వసిద్ధ్యర్థమ్. కిమస్యాచిద్వస్తునో బ్రహ్మరూపత్వమహికుణ్డలన్యాయేన, ఉత ప్రభాప్రభావతోరివైకజాతియోగేన, ఉత జీవస్యేవ విశేషణవిశేష్యతయాంశాంశిభావేనేతి. ఇహ స్థాప్యమానం విశేషణవిశేష్యభావమఙ్గీకృత్య 'ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృష్టాన్తానుపరోధాత్', 'తదనన్యత్వమారమ్భణశబ్దాదిభ్య' ఇత్యత్ర సూక్ష్మచిదచిద్వస్తువిశిష్టాద్బ్రహ్మణః స్థూలచిదచిద్వస్తువిశిష్టస్యోత్పత్తిరనన్యత్వం చోక్తమ్. కిం యుక్తమ్? అహికుణ్డలవదితి. కుతః? ఉభయవ్యపదేశాత్. 'బ్రహ్మైవేదం సర్వమ్', 'ఆత్మైవేదం సర్వ'మితి తాదాత్మ్యవ్యపదేశాత్, 'హన్తాహమిమాస్తిస్రో దేవతాః అనేన జీవేనాత్మనా నుప్రవిశ్య'ఇత్యాదిభేదవ్యపదేశాచ్చ, అహేః కుణ్డలభావర్జుభావవత్ తస్యైవ బ్రహ్మణస్సంస్థానవిశేషా ఏవ అచిద్వస్తూని. 26.

-పూర్వాధికరణముతో గల సంబంధము -

శ్రీ.భా:-'ద్వే వావ బ్రహ్మణో రూపే' బ్రహ్మమునకు రెండురూపములుగలవనియు, నిట్టి శ్రుతివాక్యములు మూర్తామూర్తాత్మకమగు ఈ అచిత్ప్రపంచమంతయు బ్రహ్మముయొక్కరూపమని ఉపదేశించు చున్నవనియు, 'అథాత ఆదేశో నేతినేతి' అనుశ్రుతి బ్రహ్మము మూర్తామూర్త అచిద్వస్తుమాత్ర విశిష్టమైనదని ఇట్లు బ్రహ్మస్వరూపవిషయమగు పరిచ్ఛిన్నత్వమును మాత్రమే నిషేధించుచున్నదనియు, 'న హ్యేతస్మాదితి నేత్యన్యత్పరమస్తి' అనుశ్రుతివాక్యము బ్రహ్మకంటెనధికమగు పదార్థము మరొకటి లేదని తెల్పుచున్నదనియు, చెప్పబడెను. ఈ విషయమును ప్రతిపాదించుటకై 'అథ నామధేయం సత్యస్య సత్యమితి ప్రాణా వై సత్యం తేషామేవ సత్యమ్' అనుశ్రుతియందు ప్రాణములనబడు జీవులకంటె పరబ్రహ్మము సత్యము, అనగా ఇతడెన్నడును జీవులవలెనే జ్ఞానసంకోచాదులను పొందడని చెప్పబడెను. మరియు 'ప్రధానక్షేత్రజ్ఞపతిర్గుణేశః' బ్రహ్మము ప్రకృతి పురుషులకును గుణములకును స్వామియనియు, 'పతిం విశ్వస్యాత్మేశ్వరమ్'ఈ సకలప్రపంచమునకు జీవులకును స్వామియగు పరబ్రహ్మమును ధ్యానించుచున్నాననియు, 'నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానామ్' ఈపరబ్రహ్మము నిత్యులలో నిత్యుడు మరియు చేతనులలో చేతనుడు, అనగా నిత్యులును చేతనులునునగు జీవులకంటె నెల్లప్పుడు నొకేవిధముగ నుండువాడై అత్యధికజ్ఞానముగలవాడైయనియు, ఇత్యాదిశ్రుతి వాక్యములవలన తెలియుచున్నది. ఇట్లు అచిత్పదార్థజాతముబ్రహ్మయొక్క ఆకారముగనుండినను అందలిదోషములు కొంచెమున్ను బ్రహ్మకు సంబంధింప వని నిరూపించుటకై అదిబ్రహ్మముయొక్క ఆకారమగు విధమును గూర్చి ప్రస్తుతము విచారింపబడును.

సంశయము- అహికుండలన్యాయప్రకారము అనగా, సర్పము చుట్టలుచుట్టుకొనియుండుటయు నిలువుగా నుండుటయు దానియొక్క ఆకారవిశేషములేయైనట్లు, అచేతనపదార్థములునుబ్రహ్మయొక్క ఆకారవిశేషములా? లేక సూర్యుడును వానికాంతియును ఏకజాతీయములైనట్లు అచేతనపదార్థమున్ను బ్రహ్మమున్ను ఏకజాతీయములా?

లేక, విశేషణవిశేష్యభావసంబంధముచే జీవుడు బ్రహ్మముయొక్క అంశమైనట్లు ఈఅచేతనపదార్థమున్ను అంశాంశిభావసంబంధముచే బ్రహ్మయొక్క అంశమా? ఏలనన, ఇచ్చట నిర్ధారింపబోవు విశేషణవిశేష్యభావ సంబంధము నంగీకరించి, 'ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృష్టాన్తానుపరోధాత్'(బ్ర.సూ.1-4-23) అనియు, 'తదనన్యత్వ మారంభణశబ్దాదిభ్యః' (బ్ర.సూ.1-2-15) అనియు నీసూత్రములందు సూక్ష్మచిదచిద్విశిష్టమగు బ్రహ్మమునుండి స్థూలచిదచిద్విశిష్టమగునది పుట్టుచున్నదనియు, ఈ రెండును అభిన్నములనియు చెప్పబడెను.

పూర్వపక్షము- ఉపనిషద్వాక్యములందచ్చటచ్చట 'బ్రహ్మైవేదం సర్వమ్' (బృ.4-5-1)ఈ కన్పించు ప్రపంచ మంతయును బ్రహ్మమేయనియు, 'ఆత్మైవేదం సర్వమ్' (ఛా.7-25-2) ఈదృశ్యమానమగు జగత్తంతయు ఆత్మయే యనియు, ఇట్లు జగద్బ్రహ్మలకు తాదాత్మ్యము చెప్పుటచేతను 'హంతాహమిమాస్తిస్రో దేవతా అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి' (ఛా.6-3-2) నేను ఈమూడు భూతములందును జీవరూపముగ ప్రవేశించి నామరూపములను స్పష్టపరచుచున్నాననుటచే, భూతాదిరూపమగు నీ ప్రపంచము బ్రహ్మకంటె భిన్నమైనదని చెప్పియుండుటచేననగా అచేతనమగు ఈ జగత్తు బ్రహ్మముకంటె నభిన్నమైనదిగను, భిన్నమైనదిగను చెప్పబడియున్నందున నిచట అహికుండలన్యాయానుగుణము, అనగా సర్పము చుట్టుకొని యుండుట నిడుపుగనుండుటలును సర్పాకారమే అయినట్లు అచిత్పదార్థములన్నియును బ్రహ్మముయొక్క ఆకారవిశేషములే.

341. ప్రకాశాశ్రయవద్వా తేజస్త్వాత్ 3-2-27.

టీ:- వా = పైపక్షము తగదు, తేజస్త్వాత్ = తేజోస్వరూపమగుటవలన, ప్రకాశాశ్రయవత్ = ప్రకాశవంతములగు పదార్థములవలెనే.

తా:- ప్రకాశమును ప్రకాశవంతమగు పదార్థమును తేజస్సగుటచే ఈరెంటికిని తాదాత్మ్యము పొసగునట్లు అచేతనపదార్థము బ్రహ్మముయొక్క రూపమగుట పొసగును.

వాశబ్దః పక్షవ్యావృత్త్యర్థః బ్రహ్మస్వరూపస్యైవాచిద్రూపేణావస్థానే భేదశ్రుతయో బ్రహ్మణో పరిణామిత్వవాదిన్యోऽపి బాధితా భవేయుః. అతో యథా తేజస్త్వేన ప్రభా తదాశ్రయయోర్భిన్నయోరపి తాదాత్మ్యమ్, ఏవమచిత్ప్రపంచస్య బ్రహ్మణో రూపత్వమిత్యర్థః.27.

శ్రీ.భా:-బ్రహ్మయొక్క స్వరూపమే అచిత్పదార్థమన్నచో బ్రహ్మమునకున్ను అచిత్పదార్థమునకున్ను భేదముకలదని తెల్పుశ్రుతులును, బ్రహ్మము అచేతనపదార్థమువలెనే పరిణమించునదిగాదని చెప్పునట్టి శ్రుతులును బాధింపబడును. కనుక సూర్యుడును కాంతియు తేజస్సగుటచే వానికి తాదాత్మ్యము పొసగునట్లు ప్రస్తుతమునను అచిత్పదార్థము బ్రహ్మముయొక్క రూపమగును.

342.పూర్వవద్వా 3-2-28.

టీ:- వా = పై రెండుపక్షములును తగవు. కావున, పూర్వవత్ = పూర్వమువలెనే.

తా:- పైనచెప్పిన రెండుపక్షములును దోషయుక్తములే. కావున పూర్వము చెప్పిన అంశాంశిభావమే యుక్తమైనది.

వాశబ్దః పక్షద్వయవ్యావృత్త్యర్థః. ఏకస్యైవ ద్రవ్యస్యావస్థావిశేషయోగేऽపి బ్రహ్మస్వరూపస్యైవాచిద్ద్రవ్య రూపత్వాదుక్తదోషాదనిర్మోక్షః. అథ ప్రభాతదాశ్రయయోరివాచిద్బ్రహ్మణోర్బ్రహ్మత్వజాతియోగమాత్రమ్; ఏవం తర్హ్యశ్వత్వగోత్వ వద్బ్రహ్మపీశ్వరే చిదచిద్వస్తునోశ్చ అనువర్తమానం సామాన్యమితి, సకలశ్రుతిస్మృతివ్యవహారవిరోధః పూర్వవదేవ 'అంశో నానావ్యపదేశాత్', 'ప్రకాశాదివత్తు నైవం పర'ఇతి జీవవత్పృథక్సిద్ధ్యనర్హవిశేషణత్వేనాచిద్వస్తునో బ్రహ్మాంశత్వమ్. విశిష్టవస్త్వేక దేశత్వేనాభేదవ్యవహారో ముఖ్యః. విశేషణవిశేష్యయోః స్వరూపస్వభావభేదేన భేదవ్యవహారో ముఖ్యః. బ్రహ్మణో నిర్దోషత్వం చ

రక్షితమ్. తదేవం ప్రకాశజాతి గుణశరీరాణాం మణివ్యక్తిగుణ్యాత్మనః ప్రత్యపృథక్సిద్ధలక్షణవిశేషణతయా యథాంశత్వమ్, తథేహ జీవస్యాచిద్వస్తునశ్చ బ్రహ్మ ప్రత్యంశత్వమ్. 28.

సిద్ధాంతము - ఒకే పదార్థము అవస్థాంతరమును పొందుచున్నదని వాదించినను, బ్రహ్మముయొక్క స్వరూపమే జడస్వరూపమైనందున పూర్వసూత్రమున చెప్పిన దోషము రాక తప్పదు. మరియు, సూర్యుడు, కాంతివలెనె బ్రహ్మమున్ను అచిత్పదార్థమున్ను బ్రహ్మత్వమనబడు ఒకే జాతియని మాత్రమే అచట వివక్షితమనెదవా? అట్లన్నచో, అశ్వత్వ-గోత్వములవలెనే, బ్రహ్మము ఈశ్వరునియందును చిదచిత్పదార్థములందునునుండెడి సామాన్యధర్మమనవలసివచ్చును. అట్లన్నచో, శ్రుతిస్మృతివ్యవహారములన్నియును విరోధించును. కనుక ఇంతకుపూర్వము 'అంశో నానావ్యపదేశాత్' (బ్ర.సూ.2-3-42) అనియు, 'ప్రకాశాదివత్తు నైవం పరః' (బ్ర.సూ.2-3-46) అనియు, ఈసూత్రములందు నిరూపింపబడినట్లు జీవునివలె అచిత్పదార్థమున్ను బ్రహ్మకంటె వేరుగాక బ్రహ్మముయొక్క విశేషణమగు అంశమని చెప్పుటయుక్తము. ఇట్లుచెప్పినచో విశేషణవస్తువు విశిష్టవస్తువుయొక్క ఏకదేశమగుటచే అభేదవ్యవహారము ముఖ్యమగును. విశేషణవిశేష్యస్వరూపస్వభావములు భిన్నములగుటచే భేదవ్యవహారమున్ను ముఖ్యమేయగును. ఇందుచే బ్రహ్మము నిర్దోషమనెడి అంశము రక్షింపబడినదగును. కనుక మణియందుండు కాంతి మణికంటె వేరుగగ్రహింపబడక మణియొక్కగుణముగ దానిఅంశయగునట్లు ఘటత్వాదిజాతి ఘటాదివ్యక్తికంటె వేరుగాక ఘటాదిగుణముగ దానియంశమగునట్లు గుణము గుణిపదార్థముకంటె వేరుగ గ్రహింపబడనిదై గుణియొక్క గుణమగుటచే దానియంశమగునట్లు, శరీరము శరీరియగు ఆత్మగుణమగుటచే ఆత్మయొక్క అంశమగునట్లు, చేతనాచేతనాత్మకమగు జీవజగత్తులు బ్రహ్మకంటె వేరుగ గ్రహింపబడనివై బ్రహ్మవిశేషణములగుటచే బ్రహ్మముయొక్క అంశములనిచెప్పుట యుక్తము.

343. ప్రతిషేధాచ్చ 3-2-29.

టీ:- ప్రతిషేధాచ్చ = బ్రహ్మమునందు అచిత్పదార్థధర్మములను నిషేధించుటవలనను.

తా:-బ్రహ్మమునందు అచిత్పదార్థముయొక్క ధర్మములను నిషేధించుటవలనను అంశాంశిభావము సిద్ధించుచున్నది.

'స వా ఏష మహానజ ఆత్మాஜరోஅమరః','నాస్య జరయైతజ్జీర్యతి', ఇత్యాదిభిః బ్రహ్మణోஅచిద్ధర్మప్రతిషేధాచ్చ విశేషణవిశేష్యత్వే నైవాంశాంశిభావ ఇత్యర్థః. అతస్సూక్ష్మచిదచిద్వస్తువిశిష్టం కారణభూతం బ్రహ్మ, స్థూలచిదచిద్వస్తువిశిష్టం కార్యభూతం బ్రహ్మేతి కారణాత్కార్యస్యానన్యత్వమ్, కారణభూతబ్రహ్మవిజ్ఞానేన కార్యస్య జ్ఞాతతేత్యాది సర్వముపపన్నమ్. బ్రహ్మణో నిర్దోషత్వం చ రక్షితమ్. బ్రహ్మణో నిర్దోషత్వేన కల్యాణగుణాకరత్వేన చోభయలిఙ్గత్వమపి సిద్ధమ్. 29. (ఇతి అహికుణ్డలాధికరణమ్, 6.)

శ్రీ.భా:- 'స వా ఏష మహానజ ఆత్మాஜరోஅమరః'(బృ.6-4-25) ఈ పరమాత్మ గొప్పవాడు, పుట్టుక లేనివాడు, వ్యాపించి యుండువాడు, ముదిమి లేనివాడు,మరణ రహితుడు,అనియు, 'నాస్య జరయైతజ్జీర్యతే' (ఛా.8-1-5) ఈ అచిత్పదార్థముయొక్క క్షీణదశచే పరమాత్మ క్షీణించడనియు ఈ మొదలగు శ్రుతి వాక్యములు బ్రహ్మమందు అచిత్పదార్థముయొక్క ధర్మములను నిషేధించుచుండుటచేతను గుణము గుణియొక్క అంశమగురీతిని చేతనాచేతన పదార్థములగు జీవజగత్తులు బ్రహ్మముయొక్క అంశములనియు, బ్రహ్మము అంశియనియు, నిట్లు అంశాంశిభావమునవలంబించుట యుక్తము. ఇట్లు సూక్ష్మచిదచిద్విశిష్టమైనది కారణబ్రహ్మమైనందునను, స్థూలచిదచిద్విశిష్టమైనది కార్యబ్రహ్మమైనందునను కార్యకారణములభిన్నములు. కారణపదార్థమును తెల్పుకొన్నచో కార్యజాతమంతయును తెలియుచున్నదను వేదాంతశాస్త్రముయొక్క ప్రతిజ్ఞ మొదలగునదంతయును ఉపపన్నమే. బ్రహ్మమందు నిర్దోషత్వమున్ను రక్షితమగుచున్నది. ఇట్లు బ్రహ్మము నిర్దోషుడగుటవలనను, కళ్యాణగుణాకరుడగుట

వలనను ఇతడు ఉభయలక్షణుడని సిద్ధమగుచున్నది. (అహికుండలాధికరణము ముగిసెను-6.)

81. పరాధికరణమ్ 3-2-7

344. పరమతస్సేతూన్మానసంబంధభేదవ్యపదేశేభ్యః 3-2-30.

టీ:- సేతూన్మానసంబంధభేదవ్యపదేశేభ్యః = సేతువు (అడ్డుకట్ట) ఉన్మానము (తూనిక) కంటెను సంబంధము, భేదము వీనికథనమువలన, అతః - బ్రహ్మము, పరమ్ = అన్యము (అస్తి = కలదు.)

తా:- సేతువ్యపదేశమునుబట్టియు, ఉన్మానవ్యపదేశమునుబట్టియు, సంబంధవ్యపదేశమునుబట్టియు, భేదవ్యపదేశమును బట్టియు, పరమాత్మకంటె అన్యమగు ప్రాప్యవస్తువుకలదని చెప్పవచ్చును.

ఇదానీమస్మాత్పరస్మాజ్జగన్నిమిత్తోపాదానరూపపరమకారణాత్పరబ్రహ్మణః పరమపి కిఞ్చిత్తత్త్వమస్తీతి కించిత్తత్వమస్తీతి కైశ్చిద్ధేత్వాభాసైరాశఙ్క్య నిరాక్రియతే, అప్యోపాస్యస్య నిర్దోషత్వానవధికాతిశయాసఙ్ఖ్యేయ కల్యాణగుణాకరత్వస్థేమ్నే. తత్రేయమాశఙ్కా-యదిదంపరంబ్రహ్మోభయలిఙ్గమ్, ఏతస్మాత్ నిఖిలజగత్కారణాత్పరమపి కించితత్త్వమస్తి. కథమ్? 'అథ య ఆత్మా స సేతుర్విధృతి'రిత్యస్య పరస్య సేతుత్వవ్యపదేశాత్, సేతుశబ్దస్య చ లోకే కూలాన్తరప్రాప్తిహేతౌ ప్రసిద్ధేరితోఽన్యదనేన ప్రాప్యమస్తీతి గమ్యతే. తథా 'ఏతం సేతుం తీర్త్వాఽన్ధస్సన్ననన్ధో భవతీ'తి తరితవ్యతా చాస్యాభిధీయతే; అతశ్చాన్యత్ప్రాప్యమస్తి. ఉన్మానవ్యపదేశాచ్చ-ఉన్మితమ్- పరిమితమిదం పరంబ్రహ్మ, చతుష్పాద్బ్రహ్మ షోడశకలమిత్యున్మానవ్యపదేశాత్. స చాయమున్మానవ్యపదేశస్తేన సేతునా ప్రాప్యస్యానున్మితస్యాస్తితాం ద్యోతయతి. తథా సంబన్ధవ్యపదేశశ్చ సేతుసేతుమతోః ప్రాపకత్వప్రాప్యత్వలక్షణో దృశ్యతే; 'అమృతస్య పరం సేతుం దగ్ధేన్ధనమివా నలమ్','అమృతస్యైష సేతు'రితి. అతశ్చ పరాత్పరమస్తి. భేదేన చ పరాత్పరం వ్యపదిశ్యతే 'పరాత్పరం పురుషముపైతి', 'పరాత్పరం యన్మహతో మహాన్త'మితి చ. 'తథా తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్, తతో యదుత్తరతరం తదరూపమనామయ'మితి. అతఏభ్యో హేతుభ్యః పరస్మాద్బ్రహ్మణః పరమపి కిఞ్చిదస్తీతి గమ్యత ఇతి. 30.

శ్రీ.భా:-ఈజగత్తునకు నిమిత్తోపాదానరూపపరమకారణమగు పరబ్రహ్మముకంటెను ఉత్కృష్టమగు వేరొకతత్త్వము గలదని కొన్నియుక్తులచే శంకించి అట్టి శంకను ఈ అధికరణమున అనువదించి నిరాకరించుచున్నారు. ఉపాస్యవస్తువగు బ్రహ్మము నిర్దోషమును అనవధికాతిశయ, అసంఖ్యేయకల్యాణగుణాకరమనెడి అంశమును స్థిరమొనర్చుటే ఇందుకు ప్రయోజనము.

పూర్వపక్షము- ఉభయలక్షణుడును అఖిలజగత్కారణుడగు పరబ్రహ్మముకంటె నితరమును అధికమునగు వేరొకపదార్థమున్నట్లు శ్రుతులవల్ల తెలియుచున్నది. ఛందోగులు 'అథ య ఆత్మా స సేతుర్విధృతిః' ఏ ఆత్మ సేతువుగను ధారకముగను నున్నదో ననుటచే పరబ్రహ్మమును సేతువుగ చెప్పియుండిరి. లోకమున నదిగట్టును వంతెనను సేతువందురు. ఇందుచే నిట్లుసాధనముగ చెప్పబడిన పరబ్రహ్మముకంటె ముముక్షువులచే పొందదగినది వేరొక్కటియున్నట్లు తెలియుచున్నది. కనుకనే ఉత్తరత్ర 'ఏతం సేతుం తీర్త్వాఽథ సన్నద్ధో భవతి' (ఛా.8-4-1) మానవుడీసేతువునుదాటి కృతకృత్యుడనుటచే సేతువుగచెప్పబడిన పరమాత్మ దాటదగినవాడని చెప్పి యున్నారు. ఇందువలనను ముముక్షువులచే పొందదగినవస్తువు పరమాత్మకంటె వేరొకటియున్నట్లు తెలియుచున్నది.

మరియు 'చతుష్పాద్బ్రహ్మ' (ఛా.3-18-2) బ్రహ్మము నాలుగుపాదములు గలవాడనియు, 'షోడశకలమ్' బ్రహ్మము పదునారుకళలు కలవాడనియు నిట్లు శ్రుతులందు చెప్పియుండుటచే బ్రహ్మకు పరిమితియున్నట్లు తెలియుచున్నది. ఇందువల్లను పరిమితియుక్తుడగు పరమాత్మను సాధనముగ చేసుకొని ముముక్షువులచే పొందదగిన అధికమైనది మరొకటికలదని తెలియుచున్నది.

మరియు 'అమృతస్య పరం సేతుమ్' ఈ పరబ్రహ్మమును సంసారసముద్రమును దాటించి మోక్షమును పొందించుటకై సాధనమగు గొప్పసేతువుగ తెల్పుకొనుమనియు 'అమృతస్యైష సేతుః' ఈపరబ్రహ్మము

సంసార సముద్ర మును దాటించి మోక్షమును పొందించుటకై సాధనమగు సేతువుగ నున్నదనియు నిట్టి శ్రుతివాక్యములచే పరబ్రహ్మము మరొకవస్తువును పొందించుటకు సాధన(ప్రాపక)మనియు అట్టి పదార్థము ప్రాప్యమనియు తెలియుచుండుటచే ఈ రెండు పదార్థములకు ప్రాప్యప్రాపకసంబంధముగూడ తెలియుచున్నది.

మరియు 'పరాత్పరం పురుషముపైతి' ఆత్మజ్ఞానముగల మానవుడు పరాత్పరుడనగ పరాత్ జగత్కారణముకంటె, పరమ్ - మరొక పురుషుని పొందుచున్నాడనియు 'పరాత్పరం యన్మహతో మహాన్తమ్' ఏది జగత్కారణమగు వస్తువుకంటె వేరైనదో, అధికమగు దానికంటె అధికమైనదోయనియు, 'తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్' అట్టిపురుషునిచే నిదంతయు నిండి యున్నదనియు, 'తతో యదుత్తరతరం తదరూపమనామయమ్' ఏది దానికంటె నితరమైనదో అది నామరూపములులేనిదనియు, నిట్లు శ్రుతివాక్యమువల్ల పైనచెప్పిన రెండుపదార్థములకు భేదమున్నట్లు తెలియుచున్నది. ఈకారణములచే పరబ్రహ్మకంటె నితరమగువేరొకగొప్ప పదార్థమున్నట్లు తెలియుచున్నది.

ఏవం ప్రాప్తేఽభిధీయతే --

అవ:- ఇట్లు పరబ్రహ్మముకంటె నితరమగు మరియొక ప్రాప్యవస్తువుగలదని శంకింపగ నట్టి శంకను పరిహరించుటకై-

345. సామాన్యాత్తు 3-2-31.

టీ:- తు = పూర్వపక్షమయుక్తము. ఏలనన, సామాన్యాత్ = సేతుసాదృశ్యమువలన (పరమాత్మ సేతువుగ చెప్పబడెను.)

తా:- సేతుసాదృశ్యముచే ఈ తావున పరమాత్మ సేతువుగ చెప్పబడెను.

తుశబ్దః పక్షం వ్యావర్తయతి. యత్తావదుక్తం సేతువ్యపదేశాత్పరాత్పరమస్తీతి తన్నోపపద్యతే, న హ్యయమత్ర కిఞ్చిత్ప్రాప్యం ప్రతి సేతురుచ్యతే, 'ఏషాం లోకానామసంభేదాయే'తి సేతుసామాన్యేన సర్వలోకాసంకరకరత్వశ్రుతేః. సినోతి - బధ్నాతి, స్వస్మిన్ సర్వం చిదచిద్వస్తుజాతమసంకీర్ణమితి సేతురుచ్యతే. 'ఏతం సేతుం తీర్త్వే'తి తరతిశ్చ ప్రాప్తివచనః, యథా వేదాన్తం తరతీతి. 31.

సిద్ధాన్తము- సూత్రమునందలి తు శబ్దము పూర్వపక్షము సరికాదని సూచించుచున్నది. శ్రుతులందు పరబ్రహ్మము సేతువుగా చెప్పబడుటచే పరబ్రహ్మముకంటె వేరొక ప్రాప్యవస్తువు కలదని పూర్వపక్షి చెప్పినది తగదు. ఏలనన, శ్రుతులిచ్చట మరొకపదార్థమును పొందించుసాధనమగు సేతువుగా పరబ్రహ్మమును చెప్పలేదు. 'ఏషాం లోకానామసంభేదాయ' ఈలోకములను చెదరిపోకుండ ఉండునట్లు చేయుటకని, శ్రుతియందు చెప్పుటచే పరబ్రహ్మము సేతువువలె లోకములకు సంకరముకాకుండ వానిని దృఢముగ బంధించియుంచుటకై పరబ్రహ్మమును సేతువుగ చెప్పియుండిరి. సినోతి - బధ్నాతి, స్వస్మిన్ సర్వం చిదచిద్వస్తుజాతమితి సేతుః అను సేతుశబ్దవ్యుత్పత్తినిబట్టి చిదచిద్విశిష్టమగు నీజగత్తునంతను తనయందు బంధించుకొనునది సేతువని తెలియుచున్నాము. 'ఏతం సేతుం తీర్త్వా' అనుచోట తీర్త్వా అనగా పొందియని అర్థము. వేదాన్తం తరతి - వేదాంతమును పొందుచున్నాడు అనినట్లే ప్రకృతమునను తెలియవలెను.

346. బుద్ధ్యర్థః పాదవత్ 3-2-32.

టీ:- పాదవత్ = పాదవ్యపదేశమువలెనే, (ఉన్మానవ్యపదేశః = ఉన్మానవ్యపదేశము) బుద్ధ్యర్థః = ఉపాసనముకొరకు చేయబడెను.

తా:- బ్రహ్మము పాదములుగలదని చెప్పినట్లు, బ్రహ్మ పరిమితిగలదని చెప్పుట ఉపాసనకై యని తెలియదగును.

యోఽయం చతుష్పాద్బ్రహ్మ షోడశకలమ్ 'పాదోఽస్య విశ్వా భూతానీ'త్యున్మానవ్యపదేశః, స బుద్ధ్యర్థః- ఉపాసనార్థః

'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మే'త్యాదిభిర్జగత్కారణస్య బ్రహ్మణోఽపరిచ్ఛిన్నత్వావగమాత్స్వత ఉన్మితత్వాసంభవాత్. జగత్కారణత్వం హి తస్యైవ శ్రూయతే 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశః సంభూతః', 'సోఽకామయత బహు స్యాం ప్రజాయేయేతీ'తి. అతో యథా 'వాక్పాదః ప్రాణః పాదః చక్షుః పాదః శ్రోత్రం పాద'ఇత్యాదినా బ్రహ్మణో వాగాదిపాదవ్యపదేశ ఉపాసనార్థః, ఏవమయమపి. 32.

శ్రీ.భా:-'చతుష్పాద్బ్రహ్మ' బ్రహ్మము నాలుగు పాదములుగలదనియు, 'షోడశ కలం బ్రహ్మ' బ్రహ్మము పదునారుకళలు గలదనియు, 'పాదోఽస్య విశ్వా భూతాని' సకలభూతములును ఈ బ్రహ్మమునకు పాదమనియు నిట్లు శ్రుతివాక్యములందు బ్రహ్మమునకు పరిమితిని చెప్పియుండుట ఉపాసనార్థము. ఏలనన, 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ'అనుచోట జగత్కారణమగు బ్రహ్మము ఎట్టి పరిచ్ఛిన్నము లేనిదిగ తెలియుచున్నది. మరియు అట్టివస్తువు స్వరూపసిద్ధముగ పరిమితిగలదగుట అసంభవము. 'తస్మాదేతస్మాదాత్మన ఆకాశస్సంభూతః'అట్టి పరబ్రహ్మము నుండి ఆకాశము పుట్టుచున్నదనియు, 'సోఽకామయత బహు స్యాం ప్రజాయేయ' ప్రజలను సృజించుటకై నేననేకముగ నయ్యెదననియు, నీవాక్యములవలన అనంతమగు వస్తువునే జగత్కారణముగ తెలియుచున్నాము.

కనుక 'వాక్పాదః, ప్రాణపాదః,చక్షుః పాదః, మనః పాదః' వాక్కు, ప్రాణము, చక్షుస్సు, మనస్సులు పరబ్రహ్మముయొక్క పాదములుగ ఉపాసింపుము మొదలగుచోట్ల వాగాదులను పరబ్రహ్మయొక్క పాదములుగ చెప్పుట ఉపాసనోపయోగము కొరకైనట్లు ప్రస్తుతమునను పరబ్రహ్మమును పరిమితియుక్తమగుసేతువుగ పేర్కొనుట ఉపాసనోపయోగమునకుగ ననుట.

స్వయమనున్మితస్య కథముపాసనార్థతయాఽప్యున్మానసంభవః? తత్రాహ,--

అవ:- సహజముగ అపరిమితమగు పరబ్రహ్మ ఉపాసకుల ఉపాసనమునకై పరిమితిగలదిగ చెప్పుటెట్లని శంకింపగ అట్టిశంకకు సమాధానమునకై చెప్పుచున్నారు.

347. స్థానవిశేషాత్ప్రకాశాదివత్ 3-2-33.

టీ:- ప్రకాశాదివత్ = ప్రకాశము మొదలగువానివలెనే, స్థానవిశేషాత్ = ఉపాధివిశేషమునుబట్టి (పరిమితి వ్యపదేశము ఉపపన్నమగును.)

తా:- కిటికీలుమొదలగు వేరువేరు ఉపాధులతోగల సంబంధమునుబట్టి కాంతిమొదలగునవి పరిమితములుగ తెలియునట్లు పరబ్రహ్మమున్ను వాగాదిరూపమగు భిన్నభిన్నసంబంధమును బట్టి తత్పరిమితముగ అనుసంధింపబడుచున్నది.

ప్రతిపన్నవాగాదిస్థానవిశేషరూపోపాధిభేదాత్ తత్సంబన్ధితయోన్మితత్వానుసన్ధానం సంభవతి, యథా ప్రకాశాకాశాదేర్వితతస్య వాతాయనఘటాదిస్థానభేదైః పరిచ్ఛిద్యానుసన్ధానసంభవ ఇత్యర్థః. 33.

శ్రీ.భా:-ప్రకాశము మొదలగునవి సర్వత్ర వ్యాపించియున్నను గవాక్షాదిభిన్నభిన్నప్రదేశములందు ప్రసరించునపుడు ఆప్రదేశములకే పరిమితమైనట్లు తెలియుచున్నదిగదా! అట్లే పరబ్రహ్మమున్ను అనంతమై సర్వవ్యాపకమైనను వాగాదిస్థానరూపములగు ఉపాధులకుగల భేదమునుబట్టి ఆప్రదేశసంబంధియగుటచే తత్పరిమితమైనదిగ అనుసంధింపబడుచున్నది.

348. ఉపపత్తేశ్చ 3-2-34.

టీ:- ఉపపత్తేశ్చ = శ్రుత్యుపపత్తియుండుటవలనను, (బ్రహ్మమే ఉపాయము)

తా:- శ్రుత్యుపపత్తియుండుటవలన బ్రహ్మమే భక్తులు తనను చేరుటకు ఉపాయమగును.

యదుక్తమ్ అమృతస్యైష సేతురితి ప్రాప్యప్రాపకసంబన్ధవ్యపదేశాత్ప్రాపకాత్పరం ప్రాప్యమస్తీతి తన్న; ప్రాప్యస్య పరమపురుషస్య స్వప్రాప్తౌ స్వస్యైవోపాయత్వోపపత్తేః. 'నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన, యమేవైష వృణుతే తేన లభ్యస్తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వా'మిత్యనన్యోపాయత్వశ్రవణాత్. 34.

శ్రీ.భా:- 'అమృతస్యైష సేతుః'అనుశ్రుతివాక్యము ప్రాప్యప్రాపకసంబంధమును తెల్పును. కావున ప్రాపకునికంటె ప్రాప్యవస్తువు వేరొకటిగలదని పూర్వపక్షి చెప్పినది అయుక్తము. ప్రాప్యుడగు సర్వేశ్వరుడు తాను స్వయముగనే తనను పొందించెడి ఉపాయమనుట సంభవము. ఏలనన, 'నాయమాత్మా ప్రవచనేనలభ్యో న మేధయా న బహునా శ్రుతేన। యమేవైష వృణుతే తేన లభ్యః తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్॥' (ముం.2-2-5) అనుశ్రుతివాక్యము ఓశౌనకా! పూర్వము చెప్పబడిన పరమాత్మ వేదాధ్యయనముచేతను, బుద్ధిచేతను, ఎక్కువగ వినుటచేతను పొందబడడు. ఎవనిని పరమాత్మ ప్రేమించునో వానిచే నీతడు పొందదగినవాడు. అట్టివానికే ఈ పరమాత్మ తన స్వరూపమును విశదపఱచుననుచు సర్వేశ్వరునిపొందుటకు అతనికంటె వేరొక ఉపాయములేదని తెల్పుచున్నది.

349. తథాన్యప్రతిషేధాత్ 3-2-35.

టీ:- తథా = అట్లే, అన్యప్రతిషేధాత్ = సర్వేశ్వరునికంటెను పరమైనది వేరొకటిలేదనుటచే.

తా:- శ్రుతులయందు పరబ్రహ్మకంటె అధికమైనది మరొకటి లేదని చెప్పియుండుటచే పరబ్రహ్మమే ప్రాప్యప్రాపకములని సిద్ధమగుచున్నది.

యత్పునరుక్తం 'తతో యదుత్తరతరమ్ పరాత్పరం పురుషమ్ 'అక్షరాత్పరతః పర' ఇత్యాదిభేదవ్యపదేశాత్పరాత్పరమస్తీతి, తన్నోపపద్యతే, తత్రైవ తతోఽన్యస్య పరస్య ప్రతిషేధాత్- 'యస్మాత్పరం నాపరమస్తి కిఞ్చిద్యస్మాన్నాణీయో న జ్యాయోఽస్తి కశ్చిది'తి. యస్మాదపరం పరం నాస్తి కించిత్- న కేనాపి ప్రకారేణ పరమస్తీత్యర్థః. తథాన్యత్రాపి 'న హ్యేతస్మాదితి నేతి అన్యత్పరమస్తీతి'. ఇతి నేతి నిర్దిష్టాదేతస్మాద్బ్రహ్మణోఽన్యత్పరం న హ్యస్తీత్యర్థః. తథా 'న తస్యేశే కశ్చన తస్య నామ మహద్యశ' ఇతి. తద్ధి జగదుపాదానకారణతయాఽనన్తరముక్తం'సర్వే నిమేషా జజ్ఞిరే విద్యుతః పురుషాదధి', 'స ఆపః ప్రదుఘే ఉభే ఇమే' ఇత్యాదినా। 'అద్భ్యస్సంభూతో హిరణ్యగర్భ ఇత్యష్టా'వితి చ జగత్కారణం పురుషమేనం ప్రత్యభిజ్ఞాపయతి. 'తతో యదుత్తరతర'మితి కిముచ్యత ఇతి చేత్, పూర్వత్ర 'వేదాహమేతం పురుషం మహాన్తమాదిత్యవర్ణం తమసః పరస్తాత్', 'తమేవ విదిత్వాతిమృత్యుమేతి నాన్యః పన్థా విద్యతేఽయనాయే'తి పరస్య బ్రహ్మణో మహాపురుషస్య వేదనమేవామృతత్వసాధనమ్, నాన్యోఽమృతత్వస్య పన్థా ఇత్యుపదిశ్య, తదుపపాదనాయ 'యస్మాత్పరం నాపరమస్తి కిఞ్చిద్యస్మాన్నాణీయో న జ్యాయోఽస్తి కశ్చిత్। వృక్ష ఇవ స్తబ్ధో దివి తిష్ఠత్యేకస్తేనేదం పూర్ణం పురుషేణ సర్వమి'తి పురుషస్య పరత్వమ్, తద్వ్యతిరిక్తస్య పరత్వాసంభవం చ ప్రతిపాద్య, 'తతో యదుత్తరతరం తదరూపమనామయమ్। య ఏతద్విదురమృతాస్తే భవన్త్యథేతరే దుఃఖమేవాపియన్తీ'తి పూర్వోక్తమర్థం హేతుతో నిగమయతి, యదుత్తరతరం పురుషతత్త్వం తదేవారూపమనామయం యతః తతో య ఏతత్పురుషతత్త్వం విదుః, త ఏవామృతా భవన్తి; 'అథేతరే దుఃఖమేవాపియన్తీ'తి. అన్యథోపక్రమవిరోధోఽనన్తరోక్తివిరోధశ్చ. 'పరాత్పరం పురుషముపైతి దివ్య'మితి పూర్వత్ర 'అక్షరాత్పరతః పర'ఇతి, అక్షరాత్- అవ్యాకృతాత్ యః పరః సమష్టిపురుషః తస్మాత్పరోయో దృశ్యత్వాదిగుణకసర్వజ్ఞః పరమపురుషః, స ఏవేహాపి పరాత్పర ఇతి సమష్టిపురుషాత్పరత్వేనోచ్యతే. 35.

శ్రీ.భా:-'తతో యదుత్తరమ్' జగత్కారణముకంటెను ఏదివేరైనదోననియు, 'పరాత్పరం పురుషమ్' జగత్కారణము కంటె వేరైనపురుషుడనియు, 'అక్షరాత్పరతః పరః' నాశరహితుడగు జీవునికంటె అధికుడగు బ్రహ్మముకంటె ఉత్కృష్టుడును అనియు, యిత్యాది శ్రుతివాక్యములు భేదమును తెల్పుచున్నందున పరబ్రహ్మముకంటె పరమైనది వేరొకటికలదని పూర్వపక్షి చెప్పినది అసంగతము. ఏలనన, అచ్చటనే 'యస్మాత్పరం నాపరమస్తి కించిత్ యస్మాన్నాణీయో న జ్యాయోఽస్తి కశ్చిత్' ఏ పరబ్రహ్మముకంటె అధికమగు పదార్థములేదో, మరియు దేనికంటె గొప్పదిగాని తక్కువదిగాని మరొకటెద్దియును లేదోననియు నిట్లు చెప్పబడెను. పరం నాపరమ్ అనగా దేనికంటెను వేరుగ నెవ్విధముగను ఉత్కృష్టవస్తువెద్దియును లేదోయని అర్థము. అట్లే మరొకచోట 'న హ్యేతస్మాదితి నేత్యన్యత్పరమస్తి' అనగా ఇంత అను పరిమితిలేని సర్వేశ్వరునికంటె వేరుగ శ్రేష్ఠమగు పదార్థములేదని చెప్పబడెను.

తైత్తిరీయులును 'న తస్యేశే కశ్చన తస్య నామమహద్యశః' అనుచోట ఆ పరమపురుషుని నియమించువాడెవ్వడునులేడు, అతనికి గొప్పయశస్సని పేరని పఠించుచున్నారు. ఈవాక్యమునందు వివక్షితమైన పదార్థము పరమపురుషుడే. ఎట్లన, సర్వే నిమేషా జజ్ఞిరే విద్యుతః పురుషాదధి, విద్యుద్వర్ణుడగు పరమపురుషునివలన సకలములగు నిమిషములు పుట్టినవనియు 'న ఆపః ప్రదుఘే ఉభే ఇమే' ఆపరమాత్మ 'అప్' శబ్దోపలక్షితమైన భూతముల సృజించి ఆపై ద్యులోకభూతములను సృజించెను, అనియు, నిట్టి ఉత్తరవాక్యములందు ఆ పదార్థమే జగత్తు యొక్క ఉపాదానకారణముగ వర్ణింపబడెను. మరియు 'అద్భ్యస్సంభూతో హిరణ్యగర్భ ఇత్యష్టౌ' హిరణ్యగర్భుడు ఉదకశరీరుడగు సర్వేశ్వరునివల్ల పుట్టెను. ఈ 8 ఋక్కులు (అనగా అంభస్యపారే అను ఋక్కుమొదలు 'సర్వే నిమేషా జజ్ఞిరే' అను ఋక్కువరకునుండు 8ఋక్కులు) విద్యుద్వర్ణాదిలింగములతోకూడిన భగవత్స్వరూపమును చెప్పుచున్నవను ఉత్తరవాక్యమున్ను పరమపురుషుని జగత్కారణముగ సూచించుచున్నది. 'తతో యదుత్తరతరమ్' అనువాక్యముయొక్క అర్థమును చెప్పెదను-

ఇంతకుముందు 'వేదాహమేతం పురుషం మహాన్తం ఆదిత్యవర్ణం తమసః పరాస్తాత్' తేజోరూపుడును, వ్యాపకుడును, అజ్ఞానమునకవ్వలివాడునునగు ఈపరమపురుషుని తెల్సికొంటిననియు 'తమేవం విద్వానమృత ఇహ భవతి నాన్యః పన్థా విద్యతేఽయనాయ' ఆపరమపురుషుని యిట్లు ఉపాసించువాడు అమృతస్వరూపమగు మోక్షమును పొందుచున్నాడు. మోక్షమును పొందుటకింతకంటె వేరొక్కఉపాయములేదని చెప్పుటచే పరమపురుషునుపాసించుటయే మోక్షసాధనమనియు అట్టిది వేరొకటి లేదనియు ఉపదేశించి దీనినుపపాదించుటకై 'యస్మాత్పరం నాపరమస్తి కించిద్యస్మాన్నాణీయో న జ్యాయోఽస్తి కశ్చిత్; వృక్ష ఇవ స్తబ్ధో దివి తిష్ఠత్యేకః తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్' అనగా ఇట్టి పరమపురుషునికంటె పరమును అపరమునైనదియు చిన్నదియు,పెద్దదియు మరొకటిలేదు. ఇతడు వృక్షమువలె నిశ్చలుడై ప్రకాశరూపమగు తనమహిమయందు అద్వితీయుడైయున్నాడు. ఈ జగత్తంతయు నీ పురుషునిచే వ్యాప్తమైనదనుటచే పూర్వవాక్యమున చెప్పబడిన మహాపురుషునికంటె నితరమగు ఉత్కృష్టమగు పదార్థమెద్దియునుండుట అసంభవమనికూడ ప్రతిపాదించి, తర్వాత 'తతో యదుత్తరతరం తదరూపమనామయం య ఏతద్విదురమృతాస్తే భవన్త్యథేతరే దుఃఖమేవాపియన్తి' అను వాక్యమున, పూర్వము చెప్పిన విషయమును హేతుప్రదర్శనపూర్వకముగ నిగమించుచున్నారు. అనగా ఏది అన్నింటిలో ఎక్కువ గొప్పదో అదియే కర్మకృతనామరూపములులేనిదియు అందుచే గల్గు సుఖదుఃఖములు లేనిదియును, కావున అట్టి పరమపురుషతత్త్వమును ఉపాసించువారును తాపత్రయరహితులై మోక్షమును పొందుచున్నారనియు, వానినుపాసింపనివారు దుఃఖమునే పొందుచున్నారనియు చెప్పబడెను. కనుక, 'తతో యదుత్తరతరమ్' అనువాక్యమునకు తతః - జగత్కారణముకంటె, యత్ - ఏది, ఉత్తరతరమ్ - ఇతరమైనదో, ఆపరమాత్మకంటె ఏది ఇతరమైనదో, అని పూర్వపక్షి చెప్పిన అర్థము పూర్వోత్తరవాక్యములతో విరోధించును.

పరాత్పరం పురుషముపైతి'అను శ్రుతివాక్యమున కర్థము చెప్పెదను. 'అక్షరాత్ - అవ్యాకృతమునకంటెను (ప్రకృతికంటెను) ఎవడు, పరతః - పరుడగు సమష్టిపురుషుడో, వానికంటె పరః - శ్రేష్ఠుడు అనగా అదృశ్యుడును, సర్వజ్ఞుడునగు పరమపురుషుడని అక్షరాత్పరతః పరః' అను వాక్యముయొక్క అర్థము. ఈ వాక్యమునందు సమష్టిపురుషుని కంటె పరుడుగ చెప్పబడిన పరమపురుషుడే పరాత్పరః అనువాక్యమున చెప్పబడుచున్నాడు. అనగా 'పరాత్ - ప్రకృతికంటెను పరుడగు సమష్టిపురుషునికంటెను, పరః - ఉత్కృష్టుడును అదృశ్యత్వ సర్వజ్ఞత్వాది గుణవిశిష్టుడునగు పరమపురుషుడు' అని అర్థము.

350. అనేన సర్వగతత్వమాయామశబ్దాదిభ్యః 3-2-36.

టీ:- అనేన = పూర్వోక్తహేతువులవలనను, ఆయామశబ్దాదిభ్యః = వ్యాప్తిబోధకములగు శ్రుతిస్మృతులవల్లనున్ను, సర్వగతత్వమ్ = సర్వవ్యాపకత్వము (విజ్ఞాయతే = తెలియబడుచున్నది.)

తా:-పూర్వము చెప్పిన హేతువులవలనను వ్యాప్తిబోధకములగు శ్రుతిస్మృతులవలనను సర్వవ్యాపకత్వము తెలియుచున్నది.

అనేన- బ్రహ్మణా సర్వగతత్వం- సర్వస్య జగతో వ్యాప్తత్వమాయామశబ్దాదిభ్యః సర్వవ్యాప్తివాచిశబ్దేభ్యోఽవగమ్యమానమస్మాత్పరం నాస్తీత్యవగమయతి. ఆయామశబ్దస్తావత్ 'తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్', 'యచ్చ కించిజ్జగత్యస్మిన్ దృశ్యతే శ్రూయతేఽపి వా। అన్తర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః॥', 'నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం యద్భూతయోనిం పరిపశ్యన్తి ధీరాః॥'ఆదిశబ్దాత్ 'బ్రహ్మైవేదం సర్వమ్', 'ఆత్మైవేదం సర్వ'మిత్యాదయో గృహ్యన్తే. అత ఇదం పరం బ్రహ్మైవ సర్వస్మాత్పరమ్. 36. (ఇతి పరాధికరణమ్- 7.)

శ్రీ.భా:- పరబ్రహ్మము అంతటనుండునదియు, జగత్తుననంతను వ్యాపించినదనియు, శ్రుతులయందు తెలియుటచే పరబ్రహ్మముకంటె ఉత్కృష్టమైనది వేరొకటి లేదని తెలియుచున్నది. 'తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్' (శ్వే.3-9) ఇదంతయును ఆ పురుషునిచే వ్యాపింపబడియున్నదనియు, 'యచ్చ కించిజ్జగత్యస్మిన్ దృశ్యతే శ్రూయతేఽపి వా అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య న్నారాయణః స్థితః' (పు.సూ.) నారాయణుడే జగత్తుననుండు దృశ్యపదార్థములన్నింటియందును బాహ్యాభ్యంతరప్రదేశములనున్ను వ్యాపించియున్నాడని 'నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం యద్భూతయోనిం పరిపశ్యన్తి ధీరాః' (ము.1-1-9)జ్ఞానులు సర్వభూతకారణుడగు పరమాత్మను శాశ్వతునిగను అంతటనుండువానినిగను అన్నిటిలోననువ్యాపించినవానినిగను అతిసూక్ష్మునిగను తెలియుచున్నారు, అను వాక్యములవలన అట్లు తెలియుచున్నది. సూత్రమునందలి 'ఆది'శబ్దముచే 'బ్రహ్మైవేదం సర్వమ్' (బృ.4-5-1) ఇదంతయు బ్రహ్మసంబంధమైనది. 'ఆత్మైవేదం సర్వమ్' (ఛా.7-21-2) ఇదంతయు పరమాత్మసంబంధమేయను నీమొదలగు వాక్యములున్ను ఇచట చెప్పుకొనునది. (పరాధికరణము ముగిసెను-7.)

82.ఫలాధికరణమ్ 3-2-8

351. ఫలమత ఉపపత్తేః 3-2-37.

టీ:- అతః = సర్వేశ్వరునివలన, ఫలమ్ = భోగాపవర్గాదిరూపమగు ఫలము, (భవితుమర్హతి = కలుగదగియున్నది. ఏలనన,) ఉపపత్తేః = అట్లు ఉపపన్నమగుటవలన.

తా:- భోగాపవర్గాదిరూపమగు ఫలము సర్వేశ్వరునివల్ల కలుగుచున్నది. సర్వేశ్వరునివల్లనే గదా ఫలముగల్గుట.

ఉక్తముపాసిసిషోపజననార్థం జీవస్య సర్వావస్థాసు సదోషత్వం, ప్రాప్యస్య చ పరమపురుషస్య నిర్దోషత్వం కల్యాణగుణాకరత్వం సర్వస్మాత్పరత్వం చ. అతః పరముపాసనం వివక్షన్నుపాసీనానాం పరస్మాదేవాస్మాత్పురుషోత్తమాత్ప్రాప్తిరూపమపవర్గాఖ్యం ఫలమితి సంప్రతి బ్రూతే. తుల్యన్యాయతయా శాస్త్రీయమైహికాముష్మికమపి ఫలమత ఏవ పరస్మాత్పురుషాద్భవతీతి సామాన్యేన ఫలమత ఇత్యుచ్యతే. కుత ఏతత్? ఉపపత్తేః- స ఏవ హి సర్వజ్ఞస్సర్వశక్తిర్మహోదారో యాగదానహోమాదిభిరుపాసనేన చారాధితః ఐహికాముష్మికభోగజాతం, స్వస్వరూపావాప్తిరూపమపవర్గం చ దాతుమీష్టే. న హ్యచేతనం కర్మ క్షణధ్వంసి కాలాన్తరభావిఫలసాధనం భవితుమర్హతి. 37.

- పూర్వాధికరణముతోగల సంబంధము.-

శ్రీ.భా:- పరమపురుషఉపాసనమునందు ఇచ్ఛను గలుగజేయుటకై, జీవుడు అన్నిఅవస్థలయందును దోషయుక్తుడనియు అన్నిటికంటె ఉత్కృష్టుడనియు ముందు చెప్పబడెను. ఇపుడు ఉపాసనమునుగూర్చి చెప్పదలచి ఉపాసకులీ పరమపురుషునివల్లనే పరబ్రహ్మప్రాప్తిరూపమగు మోక్షమను ఫలమును పొందుచున్నారని చెప్పుచున్నారు. ఇట్లే శాస్త్రోక్తములగు ఐహికాముష్మికములగు ఫలాంతరములనుగూడ ఇచ్చువాడు

పరమపురుషుడేయని తెలియుచున్నది. కనుకనే సూత్రకారుడు ఈ పై సూత్రమున 'ఇట్టిఫలము' అనిఫలవిశేషమును చెప్పకసామాన్యముగ ఫలమ్ - ఫలము అని చెప్పియున్నాడు. ఏలనన, సర్వజ్ఞుడును సర్వశక్తుడును పరమోదారుడునగు పరమపురుషుడు యోగ,దాన,హోమాదులచేతను ఉపాసనముచేతను ఆరాధింపబడినవాడై ఐహికాముష్మికభోగములను స్వస్వప్రాప్తిరూపమగు మోక్షమునున్ను ఇచ్చుననుట సంభవముగాని అచేతనమును క్షణధ్వంసియునగు కర్మము కాలాంతరభావియగు ఫలము నిచ్చుచున్నదనుట యెంతమాత్రము సంభవముగాదు.

352. శ్రుతత్వాచ్చ 3-2-38.

టీ:- శ్రుతత్వాచ్చ = శ్రుతులయందు వినబడుటవలన (సర్వేశ్వరుడే ఫలమునిచ్చువాడు.)

తా:- శ్రుతులను బట్టియు సర్వేశ్వరుడే ఫలమునిచ్చువాడని తెలియుచున్నది.

'స వా ఏష మహానజ ఆత్మాన్నాదో వసుదానః', 'ఏష హ్యేవానన్దయాతీ'తి భోగాపవర్గరూపం ఫలమయమేవ దదాతీతి హి శ్రూయతే. 38.

శ్రీ.భా:- వాజసనేయులు 'స వా ఏష మహానజ ఆత్మా అన్నాదో వసుదానః' (బృ.6-4-24) ప్రసిద్ధమైనదియు, గొప్పదియు, పుట్టుకలేనిదియునగు పరమాత్మ అన్నము నిచ్చునదియు ధనరూపకర్మఫలముల నిచ్చునదనియు, తైత్తిరీయులు 'ఏష హ్యేవానన్దయాతి' (తై.ఆ.7-1) ఈ పరమాత్మ ఆనందము నిచ్చుచున్నాడనియును పఠించుచు పరమపురుషుడే భోగాపవర్గరూపములగు ఫలములనిచ్చువాడని తెల్పుచున్నారు.

సంప్రతి పూర్వపక్షమాహ --

అవ:- ఈ విషయమునుగూర్చిన పూర్వపక్షమును కన్పరచుటకై -

353. ధర్మం జైమినిరత ఏవ 3-2-39.

టీ:- అత ఏవ = పూర్వపు రెండుకారణములవలననే, ధర్మమ్ = ధర్మమును (ఫలదాయకమ్ = ఫలమునిచ్చు దానినిగ), జైమినిః = జైమిని, (మన్యతే = తలచుచున్నాడు.)

తా:- ఉపపత్తినిబట్టియు, శ్రుతులనుబట్టియు యాగదానాదిరూపమగు ధర్మమే ఫలమునిచ్చునదిగ తెలియవచ్చుచున్నదని శ్రీజైమినితలచుచున్నారు.

అత ఏవ - ఉపపత్తేః శాస్త్రాచ్చ, యాగదానహోమోపాసనరూపధర్మమేవ ఫలప్రదం జైమినిరాచార్యో మన్యతే. లోకే హి కృష్యాదికం మర్దనాదికం చ కర్మ సాక్షాద్వా పరమ్పరయా వా స్వయమేవ ఫలసాధనం దృష్టమ్. ఏవం వేదేऽపి యాగదాన హోమాదీనాం సాక్షాత్ఫలసాధనత్వాభావేऽపి పరమ్పరయా అపూర్వద్వారేణ ఫలసాధనత్వముపపద్యతే తథా 'యజేత స్వర్గకామ' ఇత్యాదిశాస్త్రమపి సిషాధయిషితస్వర్గస్య కర్తవ్యతయా యాగాద్యభిదధదన్యథానుపపత్త్యా అపూర్వద్వారేణ ఫలసాధనత్వ మవగమయతి. 39.

శ్రీ.భా:-యాగదానహోమోపాసనరూపమగు కర్మమే స్వతంత్రముగ ఫలము నిచ్చునదని జైమిని తలచుచున్నాడు. కర్మలు స్వయముగ ఫలమునీయవు. శాస్త్రమున్ను అట్లే చెప్పుచున్నది. లోకమున కృష్యాదికర్మమును దానాదికర్మమును సాక్షాత్తుగగాని పరంపరగగాని స్వయముగనేఫలమునిచ్చునవిగ కన్పడుచున్నవి. అట్లే వేదవిహితమగు యాగదానహోమరూపమగు కర్మమున్ను సాక్షాత్తుగ ఫలసాధనము కాకపోయినను పరంపరగ, అనగ అపూర్వముద్వారా ఫలసాధనము కావచ్చును. 'యజేత స్వర్గకామః' స్వర్గము కోరువాడు యాగాదికర్మల నొనర్పవలెననెడి శాస్త్రవిధియును స్వర్గప్రాప్తికిగాను యాగాదికర్మలను సాధనములుగ నిర్దేశించుచు అట్టి యాగాదికర్మము సాక్షాత్తుగ ఫలసాధనముకానందున అపూర్వముద్వారా అది ఫలసాధనమని తెల్పుచున్నది.

354. పూర్వం తు బాదరాయణో హేతువ్యపదేశాత్ 3-2-40.

టీ:-తు = పూర్వపక్షమయుక్తము. పూర్వమ్ = పూర్వముచెప్పినట్లు సర్వేశ్వరుని (ఫలహేతుమ్ = ఫలప్రదాతనుగా) బాదరాయణః = బాదరాయణుడు (మన్యతే = తలచుచున్నాడు)ఏలనన, హేతువ్యపదేశాత్ = శ్రుతులందు హేతువును నిర్దేశించుటవలన,

తా:-జైమినిచెప్పినట్లు అపూర్వము ఫలము నీయదు. ఆయా శ్రుతులందు ఫలహేతువుగూడ నిర్దేశింపబడి యున్నందున వెన్కచెప్పినట్లు సర్వేశ్వరుని ఫలప్రదాతనుగ బాదరాయణులు తలచుచున్నారు.

తుశబ్దః పక్షవ్యావృత్యర్థః. పూర్వోక్తం పరమపురుషస్యైవ ఫలప్రదత్వం భగవాన్ బాదరాయణో మన్యతే. కుతః? హేతువ్యపదేశాత్- 'యజ-దేవపూజాయా'మితి దేవతారాధనభూతయాగాద్యారాధ్యభూతాగ్నివాయ్వాదిదేవతానామేవ తత్తత్ఫలహేతుతయా తస్మింస్తస్మిన్నపి వాక్యే వ్యపదేశాత్ 'వాయవ్యం శ్వేతమాలభేత భూతికామో వాయుర్వై క్షేపిష్ఠా దేవతా', 'వాయుమేవ స్వేన భాగధేయేనోపధావతి స ఏవైనం భూతిం గమయతీ'త్యాదిషు. కామినస్సిషాధయిషితఫలసాధనత్వప్రకారోపదేశోఽపి విధ్యపేక్షిత ఏవేతి నాతత్పరత్వశఙ్కా యుక్తా. ఏవమపేక్షితేఽపి ఫలసాధనత్వప్రకారే శబ్దాదేవావగతే సతి తత్పరిత్యాగమశ్రుతాపూర్వాదిపరికల్పనం చ ప్రామాణికా న సహన్తే. లిఙాదయోఽపి దేవతారాధనభూతయాగాదేః ప్రకృత్యర్థస్య కర్తృవ్యాపారసాధ్యతాం వ్యుత్పత్తిసిద్ధాం శబ్దానుశాసనానుమతామభిదధతి, నాన్యదలౌకికమితి ప్రాగేవోక్తమ్. తదేవం 'వాయుర్వై క్షేపిష్ఠా దేవతే'త్యాదిశబ్దాద్వాయ్వాదీనాం ఫలప్రదత్వమవగమ్యతే. వాయ్వాద్యాత్మనా చ పరమపురుష ఏవారాధ్యతయా ఫలప్రదాయిత్వేన చావతిష్ఠత ఇతి శ్రూయతే. 'ఇష్టాపూర్తం బహుధా జాతం జాయమానం విశ్వం బిభర్తి భువనస్య నాభిః । తదేవాగ్నిస్తద్వాయుస్తత్సూర్యస్తదు చన్ద్రమాః'ఇతి. అన్తర్యామిబ్రాహ్మణే చ 'యో వాయౌ తిష్ఠన్ యస్య వాయుశ్శరీరమ్', 'యోఽగ్నౌ తిష్ఠన్', 'య ఆదిత్యే తిష్ఠన్ని'త్యాది శ్రూయతే. స్మర్యతే చ 'యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయా ర్చితుమిచ్ఛతి। తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్।। స తయా శ్రద్ధయా యుక్తస్తస్యారాధనమీహతే। లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్।।'ఇతి. 'అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చే'తి. ప్రభురితి ఫలప్రదాయీత్యర్థః. 'దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి', 'యాన్తి మద్యాజినోఽపి మామ్'ఇతి చ. లోకే చ కృష్యాదిభిర్విచిత్రరూపాన్ ద్రవ్యవిశేషాన్సంపాద్య తై రాజానం భృత్యద్వారేణ సాక్షాద్వార్చయన్తి, అర్చితశ్చ రాజా తత్తదారాధనానుగుణం ఫలం ప్రయచ్ఛన్ దృశ్యతే. వేదాన్తాస్త్వతిపతితసకలేతర ప్రమాణసంభావనాభూమిం నిరస్తసమస్తావిద్యాదిదోషగన్ధం స్వాభావికానవధికాతిశయాపరిమితోదారగుణసాగరం పురుషోత్తమం ప్రతిపాద్య తదారాధనరూపాణి చ యాగదానహోమాత్మకాని స్తుతినమస్కారకీర్తనార్చనధ్యానాని చ తదారాధనాని, ఆరాధితాత్ పరస్మాత్పురుషాద్భోగాపవర్గరూపం ఫలం చ వదన్తీతి సర్వం సమఞ్జసమ్. 40. (ఇతి ఫలాధికరణమ్, 8.)

ఇతి భగవద్రామానుజవిరచితే శ్రీభాష్యే తృతీయాధ్యాయస్య ద్వితీయపాదః సమాప్తః।।

సిద్ధాంతము- సూత్రమున తు శబ్దము పూర్వపక్షము సరికాదని సూచించుచున్నది. పూర్వముచెప్పినట్లు పరమపురుషుడే ఫలము నిచ్చువాడని వేదవ్యాసులు తలచుచున్నారు. ఏలనన, ఆయా యాగములను విధించునట్టి శ్రుతులందే అట్టి హేతువు చూపబడినది. ఎట్లన యాగశబ్దము 'యజ-దేవపూజాయామ్'అను ధాతువునుండి పుట్టినదిగాన యాగమనగా దేవతారాధనరూపమగు కర్మము. ఇట్లు ఆరాధనరూపములగు యాగములచే ఆరాధింపబడెడివాయ్వాది దేవతలే ఆయా కర్మఫలములను ఇచ్చునట్లు 'వాయవ్యం శ్వేతమాలభేత భూతికామో వాయుర్వై క్షేపిష్ఠా దేవతా వాయుమేవ స్వేన భాగధేయేన ఉపధావతి స ఏవైనం భూతిం గమయతి'ఇత్యాది శ్రుతి వాక్యములు ఐశ్వర్యమును గోరువాడు వాయుదేవతాసంబంధమగు శ్వేతపశువును చంపి యజ్ఞము చేయవలెను. వాయువు వేగవంతమగు దేవతగదా! ఈ యజమానుడు వాయువును తన భాగముతో ననుసరింపగా, వాయువు ఇతనికిఐశ్వర్యమును కల్గజేయునని చెప్పుచున్నవి. ఇందుచే ఫలేచ్ఛగలవారు తాముకోరుఫలములపొందునట్టి విధములగూర్చిన ఉపదేశముగూడ అట్టిఫలముల విధించెడి వాక్యములనే అపేక్షించియుండునదిగాన అది అట్టిదిగాదని శంకించుటకు అవకాశములేదు.

ఇట్లు శ్రుతులనుండియే ఫలమును పొందునట్టి విధమిట్టిదని తెలియుచుండగ దీనిని విడిచి శ్రుతులయందెచ్చటను చెప్పబడని అపూర్వకల్పనను ప్రామాణికులెవ్వరును అంగీకరింపరు. విధి వాక్యము లందుండు 'లిఙ్' మొదలగు విధ్యర్థకప్రత్యయములును వ్యుత్పత్తిసిద్ధముగను వ్యాకరణశాస్త్రసిద్ధముగను ప్రకృత్యర్థమే కర్తృవ్యాపారసాధ్యమని తెల్పుచున్నవి. అట్టిది దేవతారాధనభూతమగు యజ్ఞాది కర్మమేగాని అది లోకప్రసిద్ధముగాని అపూర్వకాదని ఇంతకుముందే ప్రతిపాదింపబడెను. కావున 'వాయుర్వై క్షేపిష్ఠా దేవతా'ఇత్యాదివాక్యములచే వాయువుమొదలగునవియే ఫలమునిచ్చునవని తెలియుచున్నది. అపుడును వాయ్వాదులకు అంతరాత్మగనుండు సర్వేశ్వరుడే ఈ కర్మములచే ఆరాధింపబడుననియు, అతడే కర్మఫలములనుగూడ నిచ్చువాడని శ్రుతులవల్ల తెలియుచున్నది. ఎట్లన, 'ఇష్టాపూర్తం బహుధా జాతమ్ జాయమానం విశ్వం బిభర్తి భువనస్య నాభిః తదేవాగ్నిస్తద్వాయుస్తత్సూర్యస్తదు చంద్రమాః' అను యజుర్వేదవాక్యము ఈ జగత్తునకంతకు ఆధారభూతుడగు సర్వేశ్వరుడే శ్రౌతస్మార్తకర్మములను తనకు ఆధారములనుగ స్వీకరించుచున్నాడు. వాడే అగ్ని, వాయువు, సూర్యుడును, అనగా వానికిన్ని అంతరాత్మయని చెప్పుచున్నది. అంతర్యామిబ్రాహ్మణమునగూడ 'యో వాయౌ తిష్ఠన్' ఎవడు వాయువునందున్నాడో అనియు, 'యస్య వాయుశ్శరీరమ్' ఎవనికి వాయువు శరీరమో యనియు, 'యోऽగ్నౌ తిష్ఠన్' ఎవడగ్నియందున్నాడోననియు, 'య ఆదిత్యే తిష్ఠన్'ఎవడు సూర్యునందున్నాడోయనియు ఈ వాక్యములు తెల్పుచున్నవి. అట్లే స్మృతియందును 'యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి। తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్॥' (భ.గీ.7-21) ఎవడెవడు నాకు శరీరమగు దేవతలందు భక్తిగలవాడగుచు శ్రద్ధతో పూజించునో వానివానిశ్రద్ధను నిర్విఘ్నముగ చేయుచున్నాను. 'స తయా శ్రద్ధయా యుక్తస్తస్యారాధనమీహతే। లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్' (భ.గీ.7-22) వాడట్టిశ్రద్ధతోకూడినవాడై ఆదేవతను ఆరాధించుచున్నాడు. అందువలన నాచేకల్గజేయబడినట్టియు, తనచే కోరబడినట్టియు అగు ఫలములను పొందుచున్నాడు. 'అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ' (భ.గీ.9-24) ఓఅర్జునా! నేనే సమస్తయజ్ఞములచే ఆరాధింపబడువాడను, నేనే ఫలములనిచ్చువాడను. 'దేవాన్ దేవయజో యాంతి మద్భక్తాయాంతి మామపి' (భ.గీ.7-23) ఇంద్రాదిదేవతలనారాధించువారు వారినే పొందుచున్నారు. నాయందు భక్తిగలవారు నన్నే పొందుచున్నారు. 'యాంతి మద్యాజినోऽపి మామ్'(భ.గీ.7-25) నన్నారాధించువారును నన్నే పొందుచున్నారు.

మరియు లోకమున జనులు కృష్యాదిమూలముగ నానావిధద్రవ్యములను సంపాదించి తమను పాలించునట్టి రాజును భృత్యులద్వారా గాని స్వయముగ గాని ఆద్రవ్యముల గొని పూజించుచున్నారు. అట్లు వారిచే పూజింపబడినరాజు వారివారి పూజలకు తగినట్లు ఫలముల నిచ్చుచున్నాడుగదా! అట్లే వేదాంతములును పరమపురుషుడు ఇతరప్రమాణములచే తెలియనశక్యుడనియు సకల అవిద్యాదిదోషదూరుడనియు స్వాభావికమగు మిక్కిలి అతిశయముగల లెక్కలేనన్ని ఔదార్యాదిగుణములుగలవాడని ప్రతిపాదించి యాగ,దాన,హోమాత్మకములగు కర్మములు, స్తుతి,నమస్కారము,కీర్తనము,పూజ,ధ్యానము ఇవన్నియును పురుషోత్తమునికి ఆరాధనములనియు వానిచే ఆరాధింపబడెడి పురుషోత్తముడు భోగాపవర్గరూప ఫలములనిచ్చువాడనియును చెప్పబడుచున్నది. కావున ఇందెట్టి దోషమును లేదు. (ఫలాధికరణము ముగిసెను-8.)

తృతీయాధ్యాయమున ద్వితీయపాదము ముగిసెను.

తృతీయాధ్యాయే తృతీయపాదః

తృతీయాధ్యాయే తృతీయపాదః

83.సర్వవేదాన్తప్రత్యయాధికరణమ్ 3-3-1

355. సర్వవేదాన్తప్రత్యయం చోదనాద్యవిశేషాత్. 3-3-1.

టీ:-చోదనాద్యవిశేషాత్ = చోదనాదుల సామ్యమునుబట్టి, సర్వవేదాన్తప్రత్యయం = సమస్తవేదాన్తములందు ప్రతీయమానమగు నుపాసనము. (ఏకమేవ = ఒక్కటియే).

తా:-చోదనాదులు ఒక్కవిధమైనవగుటచే, ఉపనిషత్తులందు అంతటను ప్రతిపాదింపబడిన ఉపాసనమొక్కటే.

ఉక్తం బ్రహ్మోపాసిసిషోపజననాయ వక్తవ్యం బ్రహ్మణః ఫలదాయిత్వపర్యన్తమ్. ఇదానీం బ్రహ్మోపాసనానాం గుణోపసంహారవికల్పనిర్ణయాయ విద్యాభేదాభేదచిన్తా ప్రస్తూయతే. ప్రథమం తావదేకస్యా వైశ్వానరవిద్యాదికాయాః అనేకశాఖాసు శ్రూయమాణాయాః కిమేకవిద్యాత్వమ్, ఉత విద్యాభేద ఇతి చిన్త్యతే. అవిశేషపునశ్శ్రవణస్య ప్రకరణాన్తరస్య చ భేదకత్వాచ్ఛాఖాన్తరే చోభయోరవర్జనీయత్వాద్విద్యాభేద ఇతి ప్రాప్తమ్. అత ఏవ తేషామేవైతాం బ్రహ్మవిద్యాం వదేత శిరోవ్రతం విధివద్యైస్తు చీర్ణమితి శిరోవ్రతవతామాథర్వణికానామేవ విద్యోపదేశనియమ ఉపపద్యతే. విద్యైక్యే హి విద్యాఙ్గస్య శిరోవ్రతస్యాన్యేషామపి శాఖినాం ప్రాప్తేర్నియమో నోపపద్యతే.

ద్వితీయపాదముతోగల సంబంధము -

శ్రీ.భా:-పరబ్రహ్మోపాసనమునందు ఇచ్ఛకల్గజేయుటకై దానికి తగినదంతయును అనగా ఉపాసకులు కోరునట్టి ఫలముల నిచ్చువాడును సర్వేశ్వరుడే అనువరకును, ద్వితీయపాదమున చెప్పబడెను. ప్రస్తుతమున ఉపనిషత్తులందు అచ్చటచ్చట ఉపాసనలు విధించుసందర్భమున చెప్పిన గుణములు వేరొకచోటగూడ గ్రహింపతగినవనియు, ఇందు విధింపబడిన ఉపాసనలలో దేనిననుష్ఠించినను ఒక్కటియేయని ప్రతిపాదించుటకై ప్రస్తుతమున ఇందు చెప్పబడిన ఉపాసనలు భిన్నములా? అభిన్నములా? అనెడి విషయమునుగూర్చి విచారించుచున్నారు.

సంశయము- వైశ్వానరోపాసనము మొదలగు ఉపాసనము అనేకశాఖలయందు ఉపదేశింపబడుచున్నది. ఒకశాఖయందుపదేశించిన వైశ్వానరాద్యుపాసనము శాఖాంతరమున ఉపదేశింపబడిన దానికంటె భిన్నమైనదా?లేక అన్నిశాఖలయందును ఉపదేశింపబడు వైశ్వానరాద్యుపాసనము ఒక్కటియేనా?

పూర్వపక్షము- ఒకమారుపదేశించిన ఉపాసనమే మరొకచోటను అట్లే ఉపదేశించుటనుబట్టియు ప్రకరణ భేదమునుబట్టియు శాఖాంతరమున ఈరెండును తప్పక ఉండుటనుబట్టియును ఉపాసకులకు పరస్పరము భేదముకలదని తెలియుచున్నది.

అగుచో, 'తేషామేవ బ్రహ్మవిద్యాం వదేత శిరోవ్రతం విధివద్యైస్తుచీర్ణం' అను వాక్యమున శాస్త్రరీత్యా శిరోవ్రతమును (తలపై అగ్నితో పాత్రనుంచుకొని ఆచరించెడి వ్రతము) ఆచరించినవారికి బ్రహ్మవిద్యనుపదేశింపవలెనని విధింపబడిన బ్రహ్మవిద్యోపదేశ నియమము ఆథర్వణికులకు మాత్రమేయని చెప్పుటతగదు.

అట్లుకానిచో, అనగా ఆథర్వణికశాఖయందు విధింపబడిన బ్రహ్మోపాసనముశాఖాంతరమున విధింపబడిన దానికంటె భిన్నముగాదనియు బ్రహ్మోపాసనము అన్నిశాఖలయందును ఒక్కటియే యనియు అంగీకరించుచో, పైవాక్యమున ఉపాసనాంగముగ విధింపబడిన శిరోవ్రతము ఆథర్వణికులకువలె ఇతరశాఖలవారికిగూడ ఉపాసనాంగము కావలసివచ్చును. కావున అది ఆథర్వణికులకుమాత్రమే అనెడి నియమము ఉపపన్నముకాదు. ఈహేతువుచే ఆథర్వణిక శాఖయందువిధింపబడిన బ్రహ్మోపాసనము ఇతరశాఖలయందు

విధింపబడినబ్రహ్మోపాసనముకంటె భిన్నముగ గ్రహింపవలెను. కనుక నొకశాఖయందు విధింపబడిన ఉపాసనము శాఖాంతరమున విధింపబడిన ఉపాసనముకంటె భిన్నమని సిద్ధము.

ఏవం ప్రాప్త ఉచ్యతే- సర్వవేదాన్తప్రత్యయమేకముపాసనమితి. కుతః? చోదనాద్యవిశేషాత్. చోదనా తావత్ 'ఉపాసీత', విద్యాదిత్యేవంజాతీయకో ధాత్వర్థవిశేషవిధిః. ఆదిశబ్దేన 'ఏకం వా సంయోగరూపచోదనాఖ్యావిశేషా'దితి కర్మకాణ్డశాఖాన్తరాధికరణ సూత్రోక్తాస్సంయోగరూపాఖ్యా గృహ్యన్తే. ఏషాం చోదనాదీనామవిశేషాత్ సైవేయం విద్యేతి శాఖాన్తరే ప్రత్యభిజ్ఞాయతే. తథా హి- ఛాన్దోగ్యవాజసనేయకయోః 'వైశ్వానరముపాస్తే'ఇతి చోదనా తావదేకరూపా, వేద్యైకనిరూపణీయస్వరూపస్య విదిపర్యాయ స్యోపాసేర్వేద్యభూతవైశ్వానరైక్యాద్రూపమప్యవిశిష్టమ్. ఆఖ్యా చ వైశ్వానరవిద్యేత్యవిశిష్టా. ఫలసంయోగోఽప్యుభయత్రాపి బ్రహ్మప్రాప్తిరూపోఽవిశిష్టః. అత ఏభిః ప్రత్యభిజ్ఞానాచ్ఛాఖాన్తరేఽపి విద్యైక్యమ్. 1.

సిద్ధాన్తము- ఇట్లు చెప్పరాదు. ఉపనిషత్తులందు అన్నిచోట్లను విధింపబడిన ఉపాసనము ఒక్కటియే. ఏలనన, ఉపాసనమును విధించు వాక్యములలో 'విద్యాత్'అనియు 'ఉపాసీత'అనియు ఇట్టి చోదనాదులు ఏకరూపములే. సూత్రమునందలి ఆదిశబ్దముచే పూర్వమీమాంసాప్రసిద్ధములగు సంయోగరూప చోదనాఖ్యలనుగూడ గ్రహించునది.

ఛందోగులును వాజసనేయులును 'వైశ్వానరముపాసతే'అని ప్రయోగించి యున్నందున నీరెండుచోట్లను చోదన(ప్రేరణ) ఏకరూపమైనది. ఇచ్చట ఉపాస్యవస్తువగు వైశ్వానరుడొక్కడే యగుటచే స్వరూపమున భేదములేదు. ఇట్లు ఈ రెండుచోట్లను విధింపబడిన ఉపాసనము ఒక్కటియే యని గుర్తింపబడుటచే శాఖాభేదమున్నను అందు విధింపబడు ఉపాసనమున భేదముండదు.

యత్తూక్తమవిశేషపునఃశ్రవణాత్ ప్రకరణాన్తరాచ్చ విధేయభేదప్రతీతేర్న విద్యైక్యమితి, తదనుభాష్య పరిహరతి -

అవ:- ఒకమారు విధించిన ఉపాసనము మరల అట్లే విధించుటచేతను ప్రకరణ భేదమువలనను ఉపాసనమునగూడ భేదముండునని పూర్వపక్షిచేసినవాదము ననువదించి పరిహరించుటకై-

356. భేదాన్నేతి చేదేకస్యామపి. 3-3-2.

టీ:-భేదాత్ = విశేషములేకుండ మరల నుపదేశించుటవలనను, ప్రకరణభేదమువలనను, న = విద్యైక్యములేదు, ఇతిచేత్= ఇట్లన్నచో, ఏకస్యామపి = ఒక్కటియే విద్యయందు (ఉపాసనమున) గూడ, (విశేషములేకుండ మరల ఉపదేశించుటయు ప్రకరణభేదమును) ఉండవచ్చును.

తా:- ఒకమారుపదేశించిన ఉపాసనమునే మరల నెట్టి విశేషములేకుండ ఉపదేశించుటను బట్టియు ప్రకరణభేదమునుబట్టియు ఉపాసనైక్యములేదన్నచో నది అయుక్తము. ఏలనన, ఒక్కటే విద్యయందు అవి ఉండవచ్చునుగదా.

అవిశేషపునశ్శ్రుత్యా ప్రకరణాన్తరాచ్చ విధేయభేదాన్న విద్యైక్యమితి చేత్; ఏకస్యామపి విద్యాయాం ప్రతిపత్తృభేదాత్పునశ్శ్రుతిః ప్రకరణాన్తరం చోపపద్యతే. యత్ర హ్యేకస్మిన్ ప్రతిపత్తరి పునశ్శ్రుతిః ప్రకరణాన్తరం చ విద్యతే, తత్రాన్యథానుపపత్త్యా విధేయభేదాద్విద్యాభేదః. ప్రతిపత్తృభేదే తు తత్ప్రతిపత్త్యర్థతయా పునశ్శ్రుత్యాద్యుపపత్తేస్తత్ర విధేయాన్తరసంభవః. 2.

శ్రీ.భా:-ఒకచోట విధించిన ఉపాసనమును మరల వేరొకచోట వెనుకటివలెనే విధించుటవలనను, ప్రకరణభేదమువలనను, ఉపాసనమునగూడ భేదముండునన్నచో నది తగదు. ఎట్లన, ఉపాసనమొక్కటియేయైనను ఒకఋషి ఒకచోట ఒకప్రకరణమున ఒకశిష్యునికై విధించినదానినే మరొకచోట మరొకప్రకరణమున మరొకశిష్యునికై విధింపవచ్చును. ఇట్లు రెండుచోట్లనుశిష్యులు వేరగుటచే వేరువేరుప్రకరణములలో విధింపబడిన ఉపాసనము

భేదముండుటచే కాదు. అట్లుకాక ఒకేశిష్యునకు ఒకేచోట ఒకేప్రకరణమున రెండుమార్లు విధించినచో మాత్రము ఉపాసనము భేదమున్నదనవచ్చును.

యచ్చోక్తం శిరోవ్రతవతామాథర్వణికానామేవ విద్యోపదేశనియమదర్శనాద్విద్యాభేదః ప్రతీయత ఇతి, తత్రాహ --
అవ:- అన్ని శాఖలయందును విధింపబడు ఉపాసనము ఒక్కటియే యగుచో, ఆధర్వణికశాఖయందు ఉపాసనాంగముగవిధింపబడిన శిరోవ్రతము ఇతరశాఖలయందును ప్రాప్తించునని పూర్వపక్షి చేసిన వాదమును నిరసించుటకై-

357. స్వాధ్యాయస్య తథాత్వే హి సమాచారేఽధికారాచ్చ సవవచ్చ తన్నియమః. 3-3-3.

టీ:-స్వాధ్యాయస్య = వేదాధ్యయనమునకు (శిరోవ్రతధర్మః = శిరోవ్రతమంగము. ఏలనన) తథాత్వే హి = ఒక సంస్కారమును కల్గించుటకైకదా, సవవత్ = సప్తసూర్యాదిహోమమువలె, తన్నియమః = శిరోవ్రతము నియమింపబడెనని, సమాచారే= సమాచారమును ఆధర్వణిక గ్రన్థమున అధికారాచ్చ = అతిదేశించి యున్నందున (తెలియుచున్నది.)

తా:- వేదాధ్యయనమునకు ఒక సంస్కారమును కల్గించుటకై శిరోవ్రతము నియమింపబడినట్లు ఆధర్వణికులు దీనిని సమాచారమను గ్రంధమున వేదవ్రతముగా నతిదేశించుటచే తెలియుచున్నది. ఎట్లనగా సప్తసూర్యాదిహోమములు ఆధర్వణికులకు మాత్రమే ఏకాగ్నియందు విధింపబడినట్లు ఇదియును వారికిమాత్రమే వేదాధ్యయనాంగముగ విధింపబడవచ్చును.

నైతదస్తి, శిరోవ్రతోపదేశనియమదర్శనం విద్యాభేదం ద్యోతయతీతి శిరోవ్రతస్య విద్యాఙ్గత్వాభావాత్. స్వాధ్యాయస్య తథాత్వే హి తన్నియమః. స్వాధ్యాయస్య తథాత్వసిద్ధ్యర్థం తజ్జన్యసంస్కారభాక్త్వసిద్ధ్యర్థం హి శిరోవ్రతోపదేశనియమః, న విద్యాయాః. కుత ఏతత్? 'నైతదచీర్ణవ్రతోఽధీయా'తేతి తస్యాధ్యయనసంయోగాత్. సమాచారేఽధికారాచ్చ. సమాచారాఖ్యే గ్రన్థే 'ఇదమపి వేదవ్రతేన వ్యాఖ్యాత'మిత్యతిదేశాత్. 'తేషామేవైతాం బ్రహ్మవిద్యాం వదేత వేదవిద్యామిత్యర్థః. సవవచ్చ తన్నియమః. యథా హి సవహోమాస్సప్త సూర్యాదయశ్శతౌదనపర్యన్తా ఆథర్వణికైకాగ్నిసంబన్ధినస్తత్రైవ భవన్తి న త్రేతాగ్నిషు. 3.

శ్రీ.భా:-ఆధర్వణిక శాఖయందుపాసనాంగముగ విధింపబడిన శిరోవ్రతమనబడు ఉపదేశనియమము వలనను, శాఖాభేదమువలనను,ఉపాసనమునగూడ భేదమున్నట్లు సిద్ధించుననెడి పూర్వపక్షవాదము సరికాదు. ఏలనన, ఆధర్వణికశాఖయందు శిరోవ్రతము ఉపాసనాంగముగ విధింపబడలేదు. ఏలననగ,ఆధర్వణికులు వేదాధ్యయనమునకు ఒకసంస్కారమును కల్గించుటకై దీనినివిధించిరేగాని ఉపాసనమునకైకాదు. కనుకనే 'నైతదచీర్ణవ్రతోఽధీయాత' శిరోవ్రతమునాచరించని మానవుడు వేదాధ్యయనము నొనర్పరాదను శాస్త్రవిధియందు శిరోవ్రతము వేదాధ్యయనమునకు సంబంధించినదిగ కన్పించుచున్నది. మరియు 'సమాచారము'అను ఆధర్వణిక శాఖాసంబంధమగు నొకగ్రన్థమున దీనిని వేదవ్రతమునుగ చెప్పియున్నారు. ఇందుచే, 'బ్రహ్మవిద్యాం వదేత'అను ఆధర్వణికులవాక్యమునందలి బ్రహ్మవిద్యాపదమునకు 'వేదవిద్య'అని అర్థము. ఈవాక్యము ఆధర్వణికులకు మాత్రము శిరోవ్రతమును వేదాధ్యయనాంగముగ నెట్లు విధింపవచ్చుననిన సప్తసూర్యహోమాదులు(ఆరోగ్య భ్రాజ పటరపతంగస్వర్ణరజ్యోతిర్షత్విభాసహోమములనునవి సప్తసూర్యహోమములనబడును)మొదలు శతోదనహోమము వరకును విధింపబడిన సవహోమముల నాధర్వణికులు ఏకాగ్నియందుమాత్రము హోమముచేయవలెననియు వాటిని త్రేతాగ్నులయందు హోమముచేయగూడదనియు నొకనియమముండలేదా? అట్లే శిరోవ్రతము గూడ ఆధర్వణికులకుమాత్రము వేదాధ్యయనముతో సంబంధించిన ఒక నియమమని గ్రహింపవలెను.

358. దర్శయతి చ. 3-3-4.

టీ:-దర్శయతి చ = శ్రుతియును విద్యైక్యమును ప్రదర్శించుచున్నది.

తా:- శ్రుతియందుండు విద్యైక్యము కన్పించుచున్నది.

దర్శయతి చ శ్రుతిరూపాసనస్య సర్వవేదాన్తప్రత్యయత్వమ్. తథాహి. ఛాన్దోగ్యే- 'తస్మిన్యదన్తస్తదన్వేష్టవ్య'మిత్యుక్త్వా 'కిం తదత్ర విద్యతే యదన్వేష్టవ్య'మితి ప్రశ్నపూర్వకమపహతపాప్మత్వాదిగుణాష్టకవిశిష్టః పరమాత్మా తస్మిన్నుపాస్య ఇత్యుక్తమ్. తైత్తిరీయకే తు ఛాన్దోగ్యస్థం ప్రతినిర్దేశముపజీవ్య తత్రాపి 'దహ్రం గగనం విశోకస్తస్మిన్యదన్తస్తదుపాసితవ్య'మితి గుణాష్టకవిశిష్టస్య పరమాత్మన ఉపాసనముచ్యతే; తదుభయత్ర విద్యైకత్వేన గుణోపసంహారాదేవోపపద్యతే. 4.

శ్రీ.భా:-వేదాన్తములయందు అన్నిచోట్ల విధింపబడెడి ఉపాసనము ఒకేవిషయముననని శ్రుతియందు దెలియుచున్నది. ఛందోగులు దహరవిద్యనుగూర్చి 'తస్మిన్యదన్తస్తదన్వేష్టవ్యం' (ఛా.8-1-1) ఆ దహరాకాశములో నెద్దికలదో, దానిని శ్రవణమననాదులచే తెల్సికొనవలెనని చెప్పి ఆపై 'కిం తదత్ర విద్యతే యదన్వేష్టవ్యం'అట్టి దహరాకాశమున శ్రవణ మననాదులచే తెలియదగినదేమున్నది? యని శంకించి, ఆపై అపహతపాప్మత్వము సత్యసంకల్పము మొదలగు అష్టగుణములతోగూడిన పరమాత్మ నచట ఉపాసింపవలెనని విధించిరి. తైత్తిరీయులును ఈ విద్యనుగూర్చి చెప్పునప్పుడు ఛందోగులు చెప్పినదానినే అనుసరించి 'తత్రాపి దహ్రం గగనం విశోకః తస్మిన్ యదన్తస్తదుపాసితవ్యం' (తై.నా.12) అందును సూక్ష్మమగు నాకాశము గలదు. అందు శోకరహితమగు దానిని ఉపాసింపుమని యారంభించి, ఛందోగులు ఉపాస్యునిగా నుపదేశించిన అష్టగుణవిశిష్టుడగు పరమాత్మనే తాముగూడ నుపాస్యునిగా తెల్పిరి. ఇట్లొక శాఖయందుచెప్పిన ఉపాస్యగుణములనే శాఖాంతరమునగూడ పేర్కొనుట విద్యైక్యమున్ననే కూడును కనుక అన్ని శాఖలందును విధింపబడెడి ఉపాసనమొక్కటేయని సిద్ధమగుచున్నది.

తదేవం శాఖాన్తరాధికరణన్యాయసిద్ధం విద్యైక్యం స్థిరీకృత్య తత్ప్రయోజనమాహ --

అవ:- ఇట్లు శాఖాంతరాధికరణన్యాయముచే తెలియవచ్చు విద్యైక్యమును స్థిరపఱచి అందుచే ప్రయోజనమును దెల్పుటకై-

359. ఉపసంహారోఽర్థాభేదాద్విధిశేషవత్సమానే చ. 3-3-5.

టీ:- సమానే-చ = ఉపాసనమొక్కటియగునపుడు, ఉపసంహారః = అన్యశాఖోదితములగు గుణములను ఉపసంహరించుకొనవలెను. ఏలనన, అర్థాభేదాత్ = ప్రయోజనైక్యమువలన, విధిశేషవత్ = ఒకచోట ఉపాసనాంగములుగా విధింపబడిన గుణములవలెనే.

తా:- ఇట్లుపనిషత్తులందంతటను, ఉపాసనమొక్కటియేయగునపుడు, ఒక ఉపనిషత్తున చెప్పినగుణములను వేరొక ఉపనిషత్తున నుపసంహరించుకొనవలెను. ఏలననగా, విధిశేషమువలె ప్రయోజనమునందు భేదములేదు గదా.

ఏవం సర్వవేదాన్తేషు సమానే సత్యుపాసనే వేదాన్తాన్తరామ్నాతానాం గుణానాం వేదాన్తాన్తర ఉపసంహారః కర్తవ్యః. కుతః? విధిశేషవదర్థాభేదాత్. యథైకస్మిన్వేదాన్తే శ్రుతో వైశ్వానరదహరాదివిధిశేషో గుణస్తద్విద్యాసంబన్ధాత్తదుపకారరూపప్రయోజనసిద్ధ్యర్థమనుష్ఠీయతే, తథా వేదాన్తాన్తరోదితోఽపి తద్విద్యాసంబన్ధిత్వేన తదుపకారావిశేషాదుపసంహర్తవ్య ఇత్యర్థః. చశబ్దోఽవధారణే. 5. (ఇతి సర్వవేదాన్తప్రత్యయాధికరణమ్, 1.)

శ్రీ.భా:- ఇట్లన్నిశాఖలయందును వైశ్వానరాద్యుపాసనములు సమానములగునపుడు అనగా, సమాననామములు గలవియును, సమాన ఫలమునిచ్చునవగునపుడు ఒకశాఖయందు జెప్పిన గుణములను వేరొకశాఖయందును గ్రహించుట యవశ్యకర్తవ్యము. అదెట్లనిన, యే యొకశాఖయందలి దహరాద్యుపాసనముల కంగముగ విధింపబడిన గుణము లా యుపాసనములతో సంబంధించియుండుటచే వానికవి యొకవిధమగు నుపకారము నొనర్చుచున్నవనెడి

ప్రయోజనమునుబట్టి ఆయా గుణములు ఆయా ఉపాసనములందు గ్రహింపబడుచున్నవి. అట్లే ఆ గుణములు శాఖాంతరమున పఠింపబడినను, ఆయా ఉపాసనలతో సంబంధించియుండుటచే నచటగూడ నవి ఆయా ఉపాసనల కొకవిధమగు ఉపకారము నొనర్చునవగుట సమానమేగాన, నవియుపసంహరించుకొనవలసినవియే. సూత్రము నందలి చ కారము అవధారణమును తెల్పునది. (సర్వవేదాన్తప్రత్యయాధికరణము ముగిసెను-1.)

84. అన్యథాత్వాధికరణము 3-3-2

360. అన్యథాత్వం శబ్దాదితి చేన్నావిశేషాత్. 3-3-6.

టీ:-శబ్దాత్ = శ్రుతివాక్యమువలననే, అన్యథాత్వం = (బృహదారణ్యక, ఛాందోగ్యశాఖలలో విధించిన ఉద్గీథలకు) భేదము (స్యాత్ = అగును) ఇతి చేత్ = ఇట్లన్నచో, న = అట్లనరాదు. ఏలననగా, అవిశేషాత్ = బహుతరవిషయ సామ్యముండుటవలన,

తా:-ఛాందోగ్య వాజసనేయ శాఖలలో విధింపబడిన ఉద్గీథోపాసనల రూపాదులకు భేదముండుటచే, నవి భిన్నములని శ్రుతులనుండియే తెలియవచ్చుచున్నదన్నచో, నట్లు చెప్పరాదు. ఏలనన, ఆయుపాసనములతో సంబంధించిన చోదనాద్యనేకవిషయములు సమముగానున్నట్లు తెలియుచున్నది.

ఏవం చోదనాద్యవిశేషాద్విద్యైకత్వమ్, ఏకత్వే చ గుణోపసంహారః కర్తవ్య ఇత్యుక్తమ్. అతః పరం కాశ్చన విద్యా అధికృత్య ప్రత్యభిజ్ఞాహేతుభూతచోదనాద్యవిశేషో ऽస్తి నేతి నిరూప్య నిర్ణీయతే. అస్త్యుద్గీథవిద్యా వాజినాం ఛన్దోగానాం చ. వాజినాం తావత్ 'ద్వయాహ ప్రాజాపత్యా దేవాశ్చాసురాశ్చే'త్యారభ్య 'తే హ దేవా ఊచుః హన్తాసురాన్యజ్ఞ ఉద్గీథేనాత్యయామేత్యుద్గీథేనా సురవిధ్వంసనం ప్రతిజ్ఞాయోద్గీథే వాగాదిమనఃపర్యన్తదృష్టౌ అసురైరభిభవముక్త్వా 'అథ హేమమాసన్యం ప్రాణమూచు'రిత్యాదినా ఉద్గీథే ప్రాణదృష్ట్యా అసురపరాభవముక్త్వా 'భవత్యాత్మనా పరాస్య ద్విషన్ భ్రాతృవ్యో భవతి య ఏవం వేదే'తి శత్రుపరాజయఫలాయోద్గీథే ప్రాణదృష్టిర్విహితా. ఏవం ఛన్దోగానామపి 'దేవాసురా హ వై యత్ర సంయేతిర' ఇత్యారభ్య 'తద్ధ దేవా ఉద్గీథమాజహ్రురనేనైనానభిభవిష్యామ'ఇత్యుద్గీథేనాసురపరాభవం ప్రతిజ్ఞాయ తద్వదేవోద్గీథే వాగాదిదృష్టౌ దోషమభిధాయ 'అథ హ య ఏవాయం ముఖ్యః ప్రాణస్తముద్గీథముపాసాఞ్చక్రిరే' ఇత్యాదినా ఉద్గీథే ప్రాణదృష్ట్యా అసురపరాభవముక్త్వా 'యథాऽశ్మానమాఖణమృత్వా విధ్వంసతే ఏవం హైవ స విధ్వంసతే య ఏవం విది పాపం కామయత' ఇతి శత్రుపరాభవాయ ఉద్గీథే ప్రాణదృష్టిర్విహితా. వేదన విషయవిధిప్రత్యయాశ్రవణేऽపి ఫలసాధనత్వశ్రవణాద్వేదనవిషయో విధిః కల్ప్యతే. ఉద్గీథవిద్యాయాః క్రత్వర్థత్వేన క్రతుసాద్గుణ్యఫలత్వేऽప్యర్థవాదికమపి ఫలం తదవిరుద్ధం గ్రాహ్యమేవేతి దేవతాధికరణే ప్రతిపాదితమ్.

- వెనుకటి అధికరణముతోగల సంబంధము -

శ్రీ.భా:-ఇట్లన్నిశాఖలందును చోదనాదులు భిన్నములు కావుగనుక, విద్యలును భిన్నములు కావనియు, విద్యలు భిన్నములు కాకుండుటచే నా విద్యల కంగములుగా నొక శాఖయందు విధించిన గుణములను, శాఖాంతరమునను ఆ విద్యలే విధింపబడునపుడు, ఉపసంహరించు కొనవలెననియు, పూర్వాధికరణమున సామాన్యముగ చెప్పబడెను. ఇప్పుడు విద్యయొక్కటి యేయని గుర్తించుటకు సాధనమగు చోదనాద్యభేదము కొన్నివిద్యలవిషయమై కలదా?లేదా? అను విషయము విచారించి నిర్ణయించుచున్నారు.

వాజసనేయులును ఛందోగులును తమతమ శాఖలయందు ఉద్గీథోపాసనమును విధించిరి. వీరిలో వాజసనేయులు 'ద్వయా హ ప్రాజాపత్యా దేవాశ్చాసురాశ్చ' (బృ.3-3-1)అనువాక్యమున దేవతలును అసురులును ప్రజాపతి పుత్రులు అని మొదలిడి 'తే హ దేవా ఊచుః హన్తా సురాన్యజ్ఞ ఉద్గీథేనాత్యయామ'అను వాక్యమున వారిలోదేవతలు అసురులచే తిరస్కరింపబడి అసురులను యజ్ఞమునందలి ఉద్గీథవిద్యచే జయించెదమని తలచి అసురనాశమునకై ప్రతిజ్ఞచేసి, అందులకై చేయబడు యజ్ఞమున ఉద్గీథమును (ఓంకారమును) వాక్కు మొదలుమనస్సు వరకు శ్రుతియందు చెప్పబడినవానిలో దేనిని భావించి ఉపాసించినను, అసురులచే తిరస్కారము

గల్గునని తలచి, 'అథ హేమమాసన్యం ప్రాణమూచుః' అనువాక్యమున, పిమ్మట వారు ముఖ్యప్రాణముతో నిట్లనిరి, అనుచు ఉద్గీథమును ముఖ్యప్రాణముగా భావించి ఉపాసనచేయుటచే అసురులు తిరస్కరింపబడిరని చెప్పి, ఆపై 'భవత్యాత్మనా పరాస్య ద్విషన్ భ్రాతృవ్యో భవతి య ఏవం వేద'అను వాక్యమున, ఇట్లు ఉద్గీథమును ముఖ్యప్రాణమునుగా భావించి ఉపాసనమొనర్చువాడు మంచిమనస్కుడగుచున్నాడనియు, ఇతనిని ద్వేషించువాడు అసురులవలె పరాభవమును బొందుచున్నాడనియు, నిట్లీవిద్యను తెల్సికొనినవాడును అనుష్ఠించినవాడు పొందెడి ఫలమును పొందుననియు చెప్పుచు శత్రుపరాజయరూపమగు ఫలమునకైఉద్గీథమున ప్రాణదృష్టిని విధించిరి, అనగా ఉద్గీథమును ముఖ్యప్రాణముగా భావించి ఉపాసింపవలెనని విధించిరి.

ఇట్లే ఛందోగులును 'దేవా సురా హ వై యత్ర సంయేతిరే' (ఛా.1-2-1)అనువాక్యమున, దేవతలును అసురులును వీరుభయులును యుద్ధసన్నద్ధులైరని ప్రారంభించి, 'తద్ధదేవా ఉద్గీథమాజహ్రురనేనైనానభిహనిష్యామ' అను వాక్యమున, దేవతలు ఉద్గీథమును సంపాదించి దానిచే అసురులను పరిభవించెదమని నిశ్చయించిరనుచు వాజసనేయులు చెప్పినట్లు ఉద్గీథమును వాగాదీంద్రియములలో దేనినిగా భావించి యుపాసించినను, యసురులచే పరిభవింపబడుటచే 'అథ హ య ఏవాయం ముఖ్యః ప్రాణః తముద్గీథముపాసాంచక్రిరే' ఇత్యాదివాక్యమున, అంతటవారు ఉద్గీథమును ప్రాణభావనతో ఉపాసించి దానివలన అసురులపై జయమును పొందిరని జెప్పి ఆపై 'యథాశ్మాన మాఖణం ఋత్వా విధ్వంసతే ఏవం హైవ స విధ్వం స తే య ఏవం విది పాపం కామయతే' అనువాక్యమున, మట్టిగడ్డ రాతితో రుద్దుకొని తానే నశించిపోవునట్లు, ముఖ్యప్రాణమును ఉపాసించువారిని ద్వేషించువాడును నశించుచున్నాడని చెప్పుచు శత్రుపరాజయమునకై ఉద్గీథమును ప్రాణదృష్టితో నుపాసింపవలెనని విధించిరి.

ఈ పైనుదహరించిన శ్రుతివాక్యములందు ఉద్గీథవిద్యానుష్ఠానమే విధింపబడి దానిని గూర్చిన జ్ఞానము విధింపబడకపోవుటచే, ఆ విద్యను తెల్సుకొన్నవాడు దాని ననుష్ఠించినవాడు పొందెడి ఫలమును బొందుచున్నట్లు చెప్పుటచే జ్ఞానమిచట విధింపబడినట్లు తెలియదగును. ఈ ఉద్గీథవిద్య క్రతువుకొరకై విధింపబడుటచే క్రతువునకొక అతిశయము కల్గజేయుటయే ఫలమైనను ఆవిద్యను స్తుతించుటచే కలుగుఫలమున్ను విరోధములేనిచో గ్రహింపదగునని దేవతాధికరణమున తెల్పబడెను. ఇటనొక సంశయము గలదు.

తత్ర సంశయ్యతే- కిమత్ర విద్యైక్యమ్- ఉత నేతి. కిం యుక్తమ్? విద్యైక్యమితి. కుతః? ఉభయత్రోద్గీథస్యైవాధ్యస్త ప్రాణభావస్యోపాస్యత్వశ్రవణాచ్చోదనాద్యవిశేషాత్. ఫలసంయోగస్తావచ్ఛత్రుపరిభవరూపో న విశిష్యతే. రూపమప్యధ్యస్త ప్రాణభావోద్గీథాఖ్యోపాస్యైక్యాదవిశిష్టమ్. చోదనా చ విదిధాత్వర్థగతా విశిష్టా. ఆఖ్యా చోద్గీథవిద్యేత్యవిశిష్టా. అత్ర రాద్ధాన్తిచ్ఛాయయా పరిచోద్య పరిహరతి- అన్యథాత్వం శబ్దాదితి చేన్నావిశేషాదితి. యదుక్తం విద్యైక్యమితి, తన్నోపపద్యతే; రూపభేదాత్, రూపాన్యథాత్వం హి శబ్దాదేవ ప్రతీయతే. వాజసనేయకే హి 'అథ హేమమాసన్యం ప్రాణమూచుస్త్వం న ఉద్గాయేతి తథేతి తేభ్య ఏష ప్రాణ ఉదగాయది'త్యుద్గానస్య కర్తరి ప్రాణదృష్ట్యాఽసురపరాభవముక్త్వా 'య ఏవం వేదే'తి కర్తర్యేవ ప్రాణదృష్టిరేవం శబ్దాదవగమ్యతే. ఛాన్దోగ్యే 'అథ హ య ఏవాయం ముఖ్యః ప్రాణస్తముద్గీథముపాసాఞ్చక్రిర'ఇత్యుద్గానస్య కర్మణ్యుద్గీథే ప్రాణదృష్ట్యా అసురపరాభవముక్త్వా 'య ఏవం విది పాపం కామయత' ఇత్యేవంశబ్దాత్కర్మణ్యేవోద్గీథే ప్రాణదృష్టిర్విహితా. అత ఏకత్ర కర్తరి ప్రాణదృష్టిశబ్దాదన్యత్ర కర్మణి ప్రాణదృష్టిశబ్దాచ్చ రూపాన్యథాత్వం స్పష్టమ్. రూపాన్యథాత్వే చ విధేయభేదే సతి కేవలచోదనాద్యవిశేషోఽకించిత్కర ఇతి విద్యాభేద ఇతి చేత్, తన్న; అవిశేషాత్. అవిశేషేణ హ్యుభయత్ర ఉద్గీథసాధనకపరపరిభవ ఉపక్రమే ప్రతీయతే. వాజసనేయకే 'తే హ దేవా ఊచుర్హన్తాసురాన్యజ్ఞ ఉద్గీథేనాత్యయామే'త్యుపక్రమే శ్రూయతే. ఛాందోగ్యేఽపి 'తద్ధ దేవా ఉద్గీథమాజహ్రురనేనైనానభిహనిష్యామ'ఇతి. అత ఉపక్రమావిరోధాయ 'తేభ్య ఏష ప్రాణ ఉదగాయ'దిత్యధ్యస్తప్రాణభావ ఉద్గీథఉద్గానకర్మభూత ఏవ పాకాదిష్వోదనాదివత్సౌకర్యాతిశయవివక్షయా కర్తృత్వేనోచ్యతే; అన్యథోపక్రమగతఉద్గీథశబ్దః కర్తరి లాక్షణికస్స్యాత్. అతో విద్యైక్యమ్. 6.

సంశయము- ఈ ఉభయశాఖలందును విధింపబడు ఉద్గీథోపాసన మొక్కటియేనా? లేకవేఱా? **పూర్వపక్షము-** ఈఉభయశాఖలందును ఉద్గీథమునే ప్రాణదృష్టితో ఉపాసింపుమని విధించుటచే చోదనాదులకు భేదములేదు. ఎట్లన శత్రుపరాజయమునే ఉద్గీథోపాసనకు ఫలముగ నిరువురును చెప్పియుండిరిగాన ఫలమున భేదములేదు.ఈ విద్యను ఇరువురును ఉద్గీథయనియే పిల్చుటచే నామభేదమునులేదు.ఇందు ప్రాణభావనతో ఉద్గీథోపాసనము చెప్పియుండుటచే ఉపాస్యవస్తు భేదమున్ను లేదు. కావున ఇచ్చట స్వరూపభేదమును లేదు. ఇక రెండుతావులను 'య ఏవం వేద'అనుచోట విధి ధాతువువలన తెల్పునట్టి చోదనమును ఒకటియే. ఇన్ని సామ్యములచేత రెండుశాఖలందును విధింపబడిన ఉద్గీథ మొక్కటియే అనుట యుక్తము.

శంక- వాజసనేయులు 'అథ హేమమాసన్యం ప్రాణమూచుః త్వం న ఉద్గాయేతి తథేతి తేభ్య ఏష ప్రాణ ఉదగాయత్' అంతట వారు మాకై ఉద్గీథమును గానమొనర్చుమాయని ప్రాణమునడుగగా ప్రాణము ఉద్గీథమును గానమొనర్చెననుటచే ఉద్గీథమును గానమొనర్చువానిని (ఉద్గాతను) ప్రాణదృష్టితో నుపాసించుటచే నసురులు పరాజితులైరిరని చెప్పి ఆపై 'య ఏవం వేద' దీనినెరిగినవాడును అట్టి ఫలమును పొందుచున్నాడని చెప్పియుండిరి. అందుచే వీరు ఉద్గీథమును గానముచేయు వానిని ప్రాణదృష్టితో నుపాసింపుమని విధించినట్లు శ్రుతివలన తెలియుచున్నది.

ఛందోగులు 'అథ హ య ఏవాయం ముఖ్యః ప్రాణస్తముద్గీథముపాసాంచక్రిరే' ముఖ్యప్రాణమెద్దియో, దానునిగ భావించి ఉద్గీథము నుపాసించిరని చదువుటచే గానముచేయబడునట్టి ఉద్గీథమున ప్రాణదృష్టినుంచుటచే నసురులు పరాజితులైరని తెలిపి, ఆపై 'య ఏవం విది పాపం కామయతే' ఈ విషయము నెఱిగినవానిని ద్వేషించువాడును, పరాభవమును పొందుచున్నాడని చెప్పియుండిరి. ఇందువలన ఛందోగులు గానమొనర్చెడి ఉద్గీథము ప్రాణదృష్టితో నుపాసింపుమని విధించినట్లు శ్రుతులవలననే తెలియుచున్నది.

ఇట్లొకతావున గానముచేయునట్టివాడగు ఉద్గాత,ఉపాస్యవస్తువుగను మరొకచోటగానము చేయబడు ఉద్గీథము ఉపాస్యముగను విధింపబడినట్లు శ్రుతులనుండియే తెలియుచుండుటచేనిచ్చట ఉపాసనాస్వరూపమున భేదముగలదు. కనుక కేవల చోదనాదులయందు భేదము లేకున్నను విద్యైక్యము సిద్ధింపనేరదని శంకింపగా-

సమాధానము- దేవతలు ఉద్గీథమును శత్రుపరాజయ సాధనముగ అంగీకరించినట్లు, ఉభయశాఖలవారును ప్రారంభమున చెప్పియుండిరి. వాజసనేయులు ప్రారంభమున 'తే హదేవా ఊచుర్హన్తాసురాన్యజ్ఞ ఉద్గీథేనాత్యయామ' అనువాక్యమున దేవతలు యజ్ఞమున ఉద్గీథముతో నసురులను జయింతుమనిరి, అనియు ఛందోగులును 'తద్ధ దేవా ఉద్గీథమాజహ్రురనేనైనానభిహనిష్యామ' అనువాక్యమున దేవతలు అసురులను హింసించుటకై ఉద్గీథమును గొనిరి, అని పఠించిరి. ఇట్టి ప్రారంభమునకు విరోధము లేకుండుటకై 'తేభ్య ఏష ప్రాణ ఉదగాయత్' అనుచోట ప్రాణముగ భావించిన ఉద్గీథము ఉద్గానకర్మమే (గానముచేయబడునదే) అగుగాక, ఐనను దానిని ఈవాక్యమున వంటకమున అన్న వ్యంజనాదులవలె, సౌకర్యాతిశయమునకై ఉద్గాతను చెప్పియున్నారనిగాని ఇచ్చటదానికి ఉద్గానకర్తృత్వము లాక్షణికముగాని ముఖ్యముగాదని ఎఱుగునది. కనుక విద్యైక్యము సిద్ధము.

ఇతి ప్రాప్తే ప్రచక్ష్మహే -

అవ:- ఇట్లు విద్యైక్యము ప్రాప్తించగా,

361. న వా ప్రకరణభేదాత్పరోవరీయస్త్వాదివత్. **3-3-7.**

టీ:- ప్రకరణభేదాత్ = ఉపక్రమభేదమువలన, న వా = విద్యైక్యములేదు. ఎట్లనిన, పరోవరీయస్త్వాదివత్ = పరోవరీయస్త్వాదిగుణవిశిష్టమగు (శ్రేష్ఠమగుదానికంటె అతిశ్రేష్ఠమైన గుణము కల్గియుండుట) ఉద్గీథోపాసనము హిరణ్మయ పురుషదృష్టి విశిష్టమగు ఉద్గీథోపాసనముకంటె భిన్నమైనట్లు.

తా:-ఒకేశాఖయందు చెప్పబడినవైనను, పరోవరీయస్త్వాది గుణవిశిష్టమగు ఉద్గీథోపాసనము హిరణ్మయపురుష దృష్టివిశిష్టమగు ఉద్గీథోపాసనముకంటె నెట్లు భిన్నమైనదో, అట్లే ఉద్గాతను, ప్రాణదృష్టితో ఉపాసింపుమనెడి వాజసనేయుల ఉద్గీథోపాసనమున్ను ఉద్గీథావయవమగు ప్రణవమును (ఓంకారమును) ప్రాణదృష్టితో ఉపాసింపుమను ఛందోగుల ఉద్గీథోపాసనమున్ను ఉపక్రమభేదముచే భిన్నములు.

న వేతి పక్షం వ్యావర్తయతి. న చైతదస్తి, యద్విద్యైక్యమితి. కుతః? ప్రకరణభేదాత్. 'ఓమిత్యేతదక్షరముద్గీథముపాసీతే'తి ప్రకృతముద్గీథావయవం ప్రణవం ప్రస్తుత్య 'ఏత(స్యై)స్య వా అక్షరస్యోపవ్యాఖ్యానం భవతి 'దేవాసురా హ వై యత్ర సంయేతిర' ఇత్యారభ్య 'అథ హ య ఏవాయం ముఖ్యః ప్రాణస్తముద్గీథముపాసాంచక్రిర' ఇత్యుద్గీథావయవభూతప్రణవవిషయముపాసనం ఛన్దోగా అధీయతే. వాజినస్తు తాదృశప్రాచీనప్రకరణాభావాత్ 'హన్తాసురాన్యజ్ఞ ఉద్గీథేనాత్యయామే'తి కృత్స్నముద్గీథం ప్రస్తుత్య 'అథ హేమమాసన్యం ప్రాణమూచుస్త్వం న ఉద్గాయే'త్యాదికృత్స్నోద్గీథవిషయమధీయతే. అతః ప్రకరణభేదేన విధేయభేదః, విధేయభేదే చ రూపభేద ఇతి న విద్యైక్యమ్. కిం చ 'అథ హ య ఏవాయం ముఖ్యః ప్రాణస్తముద్గీథముపాసాఞ్చక్రిర'ఇతి పూర్వప్రకృతఉద్గీథావయవభూతః ప్రణవ ఏవాధ్యస్తప్రాణభావశ్ఛన్దోగానాముపాస్యః. వాజినాం తు కృత్స్నస్యోద్గీథస్య కర్తోద్గాతా ప్రాణదృష్ట్యోపాస్య ఇతి 'అథ హేమమాసన్యం ప్రాణమూచుస్త్వం న ఉద్గాయేతి తథే'తి తేభ్య ఏష ప్రాణ ఉదగాయదిత్యుద్గాతరి ప్రాణాధ్యాసం నిర్దిశ్య 'య ఏవం వేదే'త్యుద్గాతైవాధ్యస్తప్రాణభావ ఉపాస్యో విధీయతే. అతశ్చ రూపభేదః. న చోద్గాతర్యుపాస్యే విహితే 'ఉద్గీథేనాత్యయామేత్యాఖ్యాయికోపక్రమవిరోధశ్శఙ్కనీయః, ఉద్గాతురుపాసనే ఉద్గీథస్యోద్గానకర్మభూతస్యావశ్యాపేక్షితత్వాత్ తస్యాపి పరపరిభవాఖ్యం ఫలం ప్రతి హేతుత్వాత్. అతో రూపభేదాద్విద్యాభేద ఇతి చోదనాద్యవిశేషేఽపి న విద్యైక్యమ్. పరోవరీయస్త్వాదివత్. యథైకస్యామపి శాఖాయాముద్గీథావయవభూతే ప్రణవే పరమాత్మదృష్టివిధానసామ్యేఽపి హిరణ్మయపురుషదృష్టివిధానాత్ పరోవరీయస్త్వాదిగుణవిశిష్టదృష్టివిధానమర్థాన్తరభూతమ్. 7.

శ్రీ.భా:-సూత్రమునందలి నవా అను పదము ఛాందోగ్య వాజసనేయ శాఖలందు ఉపదేశింపబడిన ఉద్గీథోపాసనమొక్కటేయనెడి పక్షము అయుక్తమని సూచించుచున్నది. ఛాందోగ్య వాజసనేయ శాఖలందలి ఉద్గీథోపాసనముల ప్రస్తావనయందు భేదమున్నది. కావున, నచట విధింపబడు ఉద్గీథవిద్యయొక్కటియే యనుట అయుక్తము. ఎట్లన, ఛందోగులు 'ఓమిత్యేతదక్షరముద్గీథముపాసీత'అను వాక్యమున ఓం అనెడి ఈఅక్షరమును ఉద్గీథగా నుపాసింపవలెననుటచేప్రకరణగతమై ఉద్గీథావయవభూతమగు ప్రణవమును ప్రస్తావించి 'ఏతస్య హ వాక్షరస్యోపవ్యాఖ్యానం భవతి దేవాసురా హ వై యత్ర సంయేతిరే' అను వాక్యము మొదలు 'అథ య ఏ వాయం ముఖ్యః ప్రాణః తముద్గీథముపాసాంచక్రిరే' అను వాక్యమువరకు ఉద్గీథావయవమగుప్రణవమును గూర్చిన ఉపాసనమును పఠించుచున్నారు. వాజసనేయులో వారికి ఛందోగులకువలె ప్రాచీనమగు ప్రకరణ సందర్భము లేనందున 'హన్తా సురాన్ యజ్ఞ ఉద్గీథేనాత్యయామ' అనగా అసురులను యజ్ఞమునందు ఉద్గీథముచే జయించెదమనుటచే సంపూర్ణోద్గీథమునే ప్రస్తావించి 'అథ హేమమాసన్యం ప్రాణమూచుః త్వం న ఉద్గాయేతి' ఇత్యాది వాక్యములచేసంపూర్ణోద్గీథమునుగూర్చియే తెల్పియున్నారు.

పైన చెప్పినట్లు ఛందోగ,వాజసనేయులకు ప్రకరణభేదముండుటచే ఉపాసనా స్వరూపమునందును భేదమున్నట్లు సిద్ధము. ఇట్లు ఉపాసనాస్వరూపమున భేదముండుటచే ఈరెండుశాఖలందును విధింపబడిన విద్య అనగా ఉపాసనము ఒక్కటి కానేరదు.

మరియు ఛందోగులు 'అథ హ య ఏవాయం ముఖ్యః ప్రాణః తముద్గీథముపాసాంచక్రిరే' అనువాక్యమున ప్రణవమును ప్రాణదృష్టితో ఉపాసింపవలెనని విధించినందున వారి ఉద్గీథోపాసనమున ఉద్గీథావయవభూతమును, ప్రాణముగ భావింపబడినదియు నగు ప్రణవము ఉపాస్యవస్తువు. వాజసనేయులు 'అథేమమాసన్యం ప్రాణమూచుః త్వం న ఉద్గాయ'అను వాక్యమున ఉద్గీథమును గానముచేయునట్టి ఉద్గాతయందు ప్రాణభావమును నిర్దేశించి, అట్టి ఉద్గాతను ప్రాణదృష్టితో ఉపాసింపవలెనని విధించుటచే వారి ఉద్గీథోపాసనమున ఉద్గాతయే ఉపాస్యవస్తువు. ఇందుచే ఉపాసనా స్వరూపమునందును భేదమున్నట్లు సిద్ధము. కావున నీ రెండు శాఖలయందును విధింపబడిన ఉద్గీథోపాసనములకు ఐక్యము సిద్ధింపదు.

శంక- ఐననిట్లు, చెప్పినచో వాజసనేయులు 'ఉద్గీథేనాత్యయామ' ఉద్గీథముచే అసురులను జయించుదమను ఉపక్రమవాక్యమున ఉద్గీథము ఉపాస్యవస్తువుగప్రస్తావించి ఉపసంహారమున అట్టి ఉద్గీథమును గానముచేయునట్టి ఉద్గాతను, ఉపాస్యవస్తువుగ విధించిరనవలసివచ్చును. అట్లు చెప్పినచో, ఉపక్రమోపసంహారములు విరుద్ధములగునే?

సమాధానము- ఇట్లు శంకించునవకాశములేదు. ఎట్లనిన, ఉద్గాతయనగా ఉద్గీథమును గానము చేయువాడు. కావున అతనిని ఉపాసించునపుడు ఉద్గీథమును అవశ్యముగ కావలసినదే. మరియు శత్రుపరాభవరూపమగు ఫలమునకు ఉద్గాత హేతుభూతుడగునట్లు, ఉద్గీథము కూడ హేతుభూతమైనదే. ఇందుచే గూడ ఉపక్రమవిరోధమెంత మాత్రమును లేదు.

కనుక చోదనాదులకు భేదములేకపోయినను, విద్య ఒక్కటియేయని చెప్పరాదు. పైన చెప్పినట్లు ఉపాసనాస్వరూపమున భేదముండుటనుబట్టి ఉపాసనములకుగూడ పరస్పరభేదము సిద్ధించుచున్నది. ఎట్లనిన, ఉద్గీథోపాసనము భగవద్ధ్యానమునకై విధింపబడినను, అందు పరోవరీయస్త్వాది గుణవిశిష్టదృష్టివిధానముకంటెను హిరణ్మయపురుషదృష్టివిధానము వేరైనది గదా. అట్లే ప్రకృతమునను తెలియునది.

362. సంజ్ఞాతశ్చేత్తదుక్తమస్తి తు తదపి 3-3-8.

టీ:-సంజ్ఞాతః = సంజ్ఞైకత్వమువలన, తత్ = విద్యైక్యము, ఉక్తం చేత్ = చెప్పబడుచున్నదన్నచో, తదపి = సంజ్ఞైక్యముగూడ, అస్తి తు = (భిన్నకర్మములకును, భిన్నోపాసనములకును) కలదుకదా.

తా:-రెండుచోట్లను ఉద్గీథవిద్యయను పేరొక్కటియగుటచే అందు ఉపదేశించిన విద్యయు ఒక్కటియేయనుట యుక్తముగాదు. ఏలననగా, భిన్నకర్మములకును భిన్నోపాసనములకును పేరొక్కటిగ నుంఢుట సంభవమే.

ఉద్గీథవిద్యేతి సంజ్ఞైక్యాత్ తత్- విద్యైక్యముక్తం చేత్, తత్- సంజ్ఞైక్యం విధేయభేదేఽప్యస్త్యేవ. యథా అగ్నిహోత్రసంజ్ఞా నిత్యాగ్నిహోత్రే కుణ్డపాయినామయనాగ్నిహోత్రే చ; యథా చోద్గీథవిద్యేతి ఛాన్దోగ్యే ప్రథమప్రపాఠకోదితాసు బహ్వీషు విద్యాసు. 8.

శ్రీ.భా:- ఈ రెండు శాఖలయందును ఈ విద్యలు ఉద్గీథమనుపేరున పిలువబడుటనుబట్టి ఇచట ఉపదేశించిన విద్య ఒకటియే యనుట యుక్తముగాదు. ఏలనన విద్యలు వేరువేరైనను పేరొక్కటిగనుండవచ్చును. ఎట్లన, నిత్యాగ్నిహోత్రమును కుండపాయినుల అయనాగ్నిహోత్రమును వేరువేరుకర్మలైనను నివిరెండును అగ్నిహోత్రమను పేరుతో పిలువబడుచున్నవి. మరియు ఛాందోగ్యమున ప్రథమ ప్రపాఠకమున ఉపదేశించిన అనేకవిద్యలకు ఉద్గీథమను పేరుగలదు.

363. వ్యాప్తేశ్చ సమఞ్జసం. 3-3-9.

టీ:-వ్యాప్తేశ్చ = (ప్రణవమునకే ఛాందోగ్యోపనిషత్తునందు ఉత్తరత్ర) వ్యాప్తియుండుటవలనను, సమఞ్జసం = (మధ్యమగూడ ప్రణవమే ఉపాస్యవస్తువనుట) యుక్తము.

తా:- ఉద్గీథావయవభూతమగు ప్రణవమే ఉపాస్యవస్తువుగ ఛాందోగ్యోపనిషత్తునందు ఉత్తరత్ర వ్యాపించి యున్నందున మధ్యనుగూడ నదియే యుపాస్యవస్తువు కాదగును.

ఛాన్దోగ్యే ప్రథమప్రపాఠకే ఉత్తరస్యాపి విద్యాసూద్గీథావయవస్య ప్రణవస్య ప్రథమప్రస్తుతస్యోపాస్యత్వేన వ్యాప్తేశ్చ తన్మధ్యగతస్య 'తద్ధ దేవా ఉద్గీథమాజహ్రు'రిత్యుద్గీథశబ్దస్య ప్రణవవిషయత్వమేవ సమఞ్జసమ్. అవయవే చ సముదాయశబ్దః పటో దగ్ధ ఇత్యాదిషు దృశ్యతే. అతశ్చోద్గీథావయవభూతః ప్రణవ ఏవోద్గీథ శబ్దనిర్దిష్ట ఇతి స ఏవ ప్రాణదృష్ట్యోపాస్యశ్ఛాన్దోగ్యే ప్రతిపత్తవ్యః. వాజసనేయకే తు కృత్స్నోద్గీథవిషయ ఉద్గీథశబ్ద ఇతి కృత్స్నోద్గీథస్య కర్తోద్గాతా ప్రాణదృష్ట్యోపాస్య ఇతి విద్యానానాత్వం సిద్ధమ్. 9. (ఇతి అన్యథాత్వాధికరణమ్.)

శ్రీ.భా:-ఛాందోగ్యోపనిషత్తుయొక్క ప్రథమ ప్రపాఠకముననను, ఉత్తరత్ర విధింపబడు విద్యలయందును ప్రథమమున ప్రస్తావింపబడిన ప్రణవమే ఉపాస్యవస్తువుగాన, మధ్యనుండు 'తద్దేవా ఉద్గీథముపాసాంచక్రిరే' (ఛా.1-2-1) అను వాక్యముననను ఉద్గీథావయవభూతమగు ప్రణవమే ఉపాస్యవస్తువుగ విధింపబడుచున్నదనుట యుక్తము. అయినచో, సంపూర్ణోద్గీథమును తెల్పునట్టి 'ఉద్గీథ'శబ్దము ఈవాక్యమున మాత్రము దాని అవయవమును మాత్రమే యెట్లు తెల్పునని శంకింప పనిలేదు. ఏలనన, సంపూర్ణ పదార్థమును తెలియజేయు నట్టి శబ్దము తదవయవమును మాత్రమే తెల్పునదిగ ప్రయోగింపబడ వచ్చును. ఉదా:- వస్త్రముయొక్క భాగము దహింపబడినను వస్త్రము దహింపబడినదన్నట్లే, ఛాన్దోగ్యశాఖయందు ఉద్గీథావయవభూతమగు ప్రణవము ప్రాణదృష్టితో నుపాసింప వలసినదిగ విధింపబడినదని యెఱుగతగును. వాజసనేయశాఖయందు 'ఉద్గీథ'శబ్దము సంపూర్ణోద్గీథవాచక మైనందున, సంపూర్ణోద్గీథమును గానముచేసెడి ఉద్గాత అచట ప్రాణదృష్టితో నుపాసింపబడువాడుగ విధింపబడు చున్నాడు. పైనచెప్పినట్లు ఈ ఉభయశాఖలందును ఉపాస్యవస్తువు వేరైనందున అనగా నొకచోట ఉద్గీథావయవమగు ప్రణవమున్ను మరొకచోట సంపూర్ణోద్గీథమును గానమొనర్చునట్టి ఉద్గాతయునగుటచే నిచట విధింపబడు విద్యలును భిన్నములేయని సిద్ధము. (అన్యధాత్వాధికరణము ముగిసెను. 2.)

85. సర్వాభేదాధికరణమ్

364. సర్వాభేదాదన్యత్రేమే. 3-3-10.

టీ:-ఇమే = వశిష్ఠత్వాది గుణములు, అన్యత్ర = కౌషీతకుల ప్రాణవిద్యయందు (ఉపాస్యాః = ఉపాసితవ్యములు) ఏలనన, సర్వాభేదాత్ = జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యగుణప్రతిపాదనప్రకారము అంతయునచ్చట గూడ భిన్నమైనది కానందున.

తా:-ఛాందోగ్య వాజసనేయుల ప్రాణవిద్యయందలి జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యగుణప్రతిపాదన ప్రకారమంతయును కౌషీతకుల ప్రాణవిద్యయందును వేరుకాకున్నందున ఛాందోగ్య వాజసనేయులచే ప్రాణసంబంధములుగ పేర్కొనబడిన వశిష్ఠత్వాదిగుణములు కౌషీతకుల ప్రాణవిద్యయందునుఉపాసింపతగినవి.

ఛాన్దోగ్యవాజసనేయకయోః ప్రాణవిద్యా ఆమ్నాయతే- 'యో హ వై జ్యేష్ఠం చశ్రేష్ఠం చ వేద జ్యేష్ఠశ్చ హ వై శ్రేష్ఠశ్చ భవతి ప్రాణో వా వ జ్యేష్ఠశ్చ శ్రేష్ఠశ్చ'ఇత్యాది. తత్ర జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యగుణకం ప్రాణముపాస్యం ప్రతిపాద్య వాక్చక్షుశ్శ్రోత్రమనస్సు వసిష్ఠత్వప్రతిష్ఠాత్వసంపత్త్వాయతనత్వాఖ్యాన్ గుణాన్ ప్రతిపాద్య వాగాదీనాం దేహస్య చ ప్రాణాయత్తస్థితిత్వేన తదాయత్తతత్తత్కార్యత్వేన చ ప్రాణస్య శ్రైష్ఠ్యం ప్రతిపాద్య, వాగాదిసంబన్ధితయా శ్రుతాన్ వసిష్ఠత్వాదీన్ గుణాంశ్చ ప్రాణసంబన్ధితయా ప్రతిపాదయతి. ఏవం ఛాన్దోగ్యవాజసనేయకయోః జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యగుణకో వసిష్ఠత్వాదిగుణకశ్చ ప్రాణ ఉపాస్యః ప్రతిపాద్యతే. కౌషీతకీనాం తు ప్రాణవిద్యాయాం తథైవ జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యగుణకః ప్రాణ ఉపాస్యః ప్రతిపాదితః, న పునర్వసిష్ఠత్వాదయో వాగాదిసంబన్ధినో గుణాః ప్రాణసంబన్ధితయా ప్రతిపాదితాః. తత్ర సంశయః-కిమత్ర విద్యా భిద్యతే, ఉత నేతి? కిం యుక్తమ్? భిద్యత ఇతి. కుతః? రూపభేదాత్. యద్యప్యుభయత్ర ప్రాణ ఏవ జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యగుణక ఉపాస్యః, తథాప్యేకత్ర వసిష్ఠత్వాదిభిరపి గుణైర్యుక్తః ప్రాణ ఉపాస్యః ప్రతీయతే, ఇతరత్ర తు తద్విధుర ఇత్యుపాస్యరూపభేదాద్విద్యాభేదః.

శ్రీ.భా:- ఛందోగులును వాజసనేయులును, ప్రాణోపాసనమును విధించిరి. అచ్చట వీరుభయులును, 'యో హ వై జ్యేష్ఠం చ శ్రేష్ఠం చ వేద జ్యేష్ఠశ్చ హ వై శ్రేష్ఠశ్చ భవతి ప్రాణో వావ జ్యేష్ఠశ్చ శ్రేష్ఠశ్చ' (ఛా.5-1-1) జ్యేష్ఠమును శ్రేష్ఠమును (వయసుచే గుణములచే గొప్పదగువస్తువును) తెలుసుకొన్నవాడు జ్యేష్ఠుడును శ్రేష్ఠుడును అగుచున్నాడనుచున్నారు. వీరు జ్యేష్ఠమును శ్రేష్ఠమునునగు ప్రాణమును ఉపాస్యవస్తువునుగ ప్రతిపాదించి వశిష్ఠత్వము ప్రతిష్ఠాత్వము సంపత్తి ఆయతనత్వములనెడి గుణములను క్రమముగ వాక్చక్షుశ్శ్రోత్రమనస్సుల యందుండువానినిగ ప్రతిపాదించి, ఆపై దేహేంద్రియాదుల స్థితిగతులును వాని వ్యాపారములును ప్రాణాధీనములైనందున ప్రాణమే శ్రేష్ఠమని చెప్పి, వాగాదులయందుండునవిగ వినబడిన వశిష్ఠత్వాది గుణములు ప్రాణముతో సంబంధించినవనియును తెల్పియున్నారు.ఇందుచే ఛందోగులును వాజసనేయులును, ప్రాణోపాసనమున జ్యైష్ఠ్య శ్రైష్ఠ్యగుణములు గలదియు వశిష్ఠత్వాది గుణములు గలదియునగు ప్రాణమును ఉపాస్యవస్తువునుగ విధించియుండిరని తెలియుచున్నది. కౌషీతకులును ప్రాణోపాసనమును విధించునపుడు, ఛందోగ వాజసనేయులవలెనే జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యగుణములుగల ప్రాణమును ఉపాస్యవస్తువునుగ విధించియున్నారుగాని, వీరలీసందర్భమున వాగాదులయందుండునవిగ వినబడు వశిష్ఠత్వాది గుణములు ప్రాణముతో సంబంధించినవని మాత్రము చెప్పియుండలేదు. అనగా వీరు వశిష్ఠత్వాది గుణములనుకూడ కల్గియున్నట్టి ప్రాణమును ఉపాస్యవస్తువునుగ విధించలేదనుట. ఇటనొక సంశయము

సంశయము- ఛందోగులును వాజసనేయులును విధించిన ప్రాణోపాసనముకంటె కౌషీతకులు విధించిన ప్రాణోపాసనము భిన్నమా? కాదా?

పూర్వపక్షము- వీరుభయులును జ్యైష్ఠ్య శ్రైష్ఠ్య గుణములతోకూడిన ప్రాణమునే ఉపాస్యవస్తువునుగా ప్రతిపాదించియున్నప్పటికిని, వీరిలో నొకరు వశిష్ఠత్వాది గుణములతోకూడియున్న ప్రాణమును ఉపాస్యవస్తువుగ ప్రతిపాదించుటచే, ఉపాస్యవస్తుస్వరూపమున అనగా ఉపాసింపబడు ప్రాణస్వరూపమున భేదముకలదు. ఇందుచే ప్రాణోపాసనముయొక్క స్వరూపముననుభేదముగలదు. ఇందుచే ప్రాణోపాసనముయొక్క స్వరూపమునను భేదము కల్గును. కావున ఛందోగ వాజసనేయుల ప్రాణోపాసనముకంటె కౌషీతకుల ప్రాణోపాసనము భిన్నమైనది.

ఇతి ప్రాప్తే బ్రూమః- సర్వాభేదాదన్యత్రేమే. నాత్ర విద్యాభేదః, అన్యత్ర. కౌషీతకినాం ప్రాణవిద్యాయామపి ఇమే-వసిష్ఠత్వాదయో గుణా ఉపాస్యాస్సన్తి. కుతః? సర్వాభేదాత్- ప్రతిజ్ఞాతప్రాణజ్యైష్ఠ్యశ్రైష్ఠ్యోపపాదనప్రకారస్య సర్వస్య తత్రాప్యభేదాత్. తథాహి- ఛన్దోగవాజసనేయినాం ప్రాణవిద్యాయామ్ 'ఏతా హ వై దేవతా అహంశ్రేయసి వ్యూదిరే', 'అహంశ్రేయసే వివదమానాః'ఇతి చోపక్రమ్య వాగాద్యేకైకాపక్రమణే అన్యేషాం సప్రాణానామిన్ద్రియాణాం శరీరస్య చ స్థితిం తత్తత్కార్యం చావికలం ప్రతిపాద్య, ప్రాణోత్క్రమణే సర్వేషాం విశరణమకార్యకరత్వం చాభిధాయ, సర్వేషాం ప్రాణాధీనస్థితిత్వతదధీనకార్యత్వాభ్యాం ప్రాణస్య జ్యైష్ఠ్యముపపాదితమ్. ఏవముపపాదితం వాగాదికార్యస్య ప్రాణాధీనత్వమ్, 'అథ హైనం వాగువాచ యదహం వసిష్ఠాస్మి త్వం తద్వసిష్ఠోऽసి'ఇత్యాదినా వాగాదిభిరనూద్యతే. కౌషీతకినాం ప్రాణవిద్యాయామపి ప్రాణజ్యైష్ఠ్యప్రతిపాదనాయ వాగాదిషు వసిష్ఠత్వాదయః ప్రతిపాదితాః. 'అథ హేమాదేవతాః ప్రజాపతిం పితరమేత్యాబ్రువన్ కో వై నః శ్రేష్ఠః'ఇత్యాదినా వాగాదిగతా గుణా వాగాదయశ్చ దేహశ్చ ప్రాణాధీనా ఇతి ప్రాణస్య జ్యైష్ఠముపపాదితమ్. వాగాదిభిః స్వస్వగుణానాం వసిష్ఠత్వాదీనాం ప్రాణాధీనత్వానువాదమాత్రం తు న కృతమ్. నైతావతా రూపభేదః, వాగాదీనాం వసిష్ఠత్వాదిగుణాన్వితానాం ప్రాణాధీనకార్యత్వోపపాదనేనైవ ప్రాణస్య వాగాదివసిష్ఠత్వాదిగుణహేతుత్వస్య సిద్ధత్వాత్. తదేవ హి ప్రాణస్య వసిష్ఠత్వాదిగుణయోగిత్వమ్, యద్వాగాదివసిష్ఠత్వాదిహేతుత్వమ్. అతోऽత్రాపి వసిష్ఠత్వాదిగుణయోగాత్ ప్రాణో జ్యేష్ఠః ప్రతిపన్న ఇతి నాస్తి విద్యాభేదః. 10. (ఇతి సర్వాభేదాధికరణమ్, 3)

సిద్ధాన్తము- ఛందోగ వాజసనేయుల ప్రాణోపాసనము కంటెను కౌషీతకుల ప్రాణోపాసనము వేరుకాదు. ఏలనన,కౌషీతకుల ప్రాణోపాసనమునను వసిష్ఠత్వాది గుణములు ఉపాస్యములుగా కలవు.ఏలనన, జ్యైష్ఠ్యశ్రైష్ఠ్య గుణములు రెండుచోట్లను సమముగ చెప్పబడెను.ఛందోగులును వాజసనేయులును 'తా హ వై దేవతా అహంశ్రేయసే వ్యూదిరే' అనియు, 'అహంశ్రేయసే వివదమానాః' అనియు వాగాదీంద్రియములు ఒక్కటిగాజేరి తమలో నేది శ్రేష్ఠమైనదని వివాదపడి సృష్టికర్తయగు ప్రజాపతివద్దకేగి మాలో తానునిలిచి సర్వమును నిలిపెడిదేది అనియడుగ, అతడు మీలో నేది ఈశరీరమును వీడినపుడు లోకులీశరీరమును పాపిష్ఠముగా తలతురో, అదితాను నిలిచి యుండి సర్వమును నిలుపు నట్టిదని చెప్పగా, అంతట వానిలో నొక్కొక్కటి యొక్కొక్క సంవత్సరము శరీరమును విడిచిపోయినను, ప్రాణముతోగూడ ఇతరేంద్రియములును శరీరమును తమతమ పనులకు లోపములేకుండ నిలిచియుండెనని తెలిపి, ప్రాణముశరీరమునువిడిచినపుడుమాత్రము మిగిలిన ఇంద్రియము లన్నియు శిథిలములై నిరుపయోగములాయెనని తెల్పి, ఇట్లు శరీరేంద్రియాదులన్నిటియొక్క స్థితులును వాటి వ్యాపారములును ప్రాణాధీనములగుటచే ప్రాణము జ్యేష్ఠమైనదని జెప్పి, వాగాదుల వ్యాపారములెల్ల ప్రాణాధీనములని ప్రతిపాదించిన అంశమునే 'అథ హైనం వాగువాచ యదహం వశిష్ఠాస్మిత్వం తద్వసిష్ఠోఽస్తి' ఓప్రాణమా నాయందేవశిష్ఠత్వగుణముకలదో అది నీదేయని వాక్కు చెప్పెననియు నీమొదలగు వాక్యములచే వాగాదీంద్రియములు తమయందుండు వశిష్ఠత్వాది గుణములు ప్రాణసంబంధములని అనువదించిరి.

కౌషీతకులును ప్రాణోపాసనమునందు ప్రాణము జ్యేష్ఠమని ప్రతిపాదించుటకై వాగాదులకు వశిష్ఠత్వాదులు గలవని ప్రతిపాదించియున్నారు. 'అథ హేమా దేవతాః ప్రజాపతిం పితరమేత్యాబ్రువన్' ఇత్యాదులచే, వాగాదీంద్రియములును వానితో సంబంధించిన వశిష్ఠత్వాదిగుణములును శరీరములును ఇవన్నియు ప్రాణాధీనము లగుటచే ప్రాణము జ్యేష్ఠమని ప్రతిపాదించిరి. వీరు ఛందోగ వాజసనేయులవలె వాగాదీంద్రియములు తమయందు ఉండు వశిష్ఠత్వాదిగుణములు ప్రాణసంబంధమైనవని అనువదించినట్లు చెప్పలేదు. ఇంతమాత్రముచే స్వరూపమున భేదము కల్గనేరదు. ఏలనన, వశిష్ఠత్వాదిగుణములతోగూడిన వాగాదీంద్రియముల వ్యాపారములు ప్రాణాధీనములని ఉపపాదించుటచేతనే వాగాదీంద్రియములందలి వశిష్ఠత్వాది గుణములకు ప్రాణమే హేతుభూతమని సిద్ధించుచున్నది. ప్రాణము, వాగాదీంద్రియములందుండు వశిష్ఠత్వాదిగుణములకు హేతువగుటయేగదా వాగాదీంద్రియగతములగు వశిష్ఠత్వాది గుణములతో సంబంధించి యుండును. కావున కౌషీతకుల ప్రాణోపాసనము నందును ప్రాణము వశిష్ఠత్వాదిగుణములతో కూడుటచేతనే జ్యేష్ఠమని అంగీకరింపబడుచున్నది. కావున ఛందోగ వాజసనేయుల ప్రాణోపాసనముకంటె కౌషీతకుల ప్రాణోపాసనము వేరుకాదు. (సర్వాభేదాధికరణము ముగిసెను. 3.)

86. ఆనందాద్యధికరణము. 3-3-4

ప్రాణవిద్యాఙ్గవిషయమన్యదపి నిరూపణమనన్తరమేవ కరిష్యతే. యథా ప్రాణస్య వసిష్ఠత్వాద్యనుసన్ధానేన వినా జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యానుసన్ధానానుపపత్తేరనుక్తానామపి వసిష్ఠత్వాదీనాం కౌషీతకిప్రాణవిద్యాయాం ప్రాప్తిః, తథా బ్రహ్మస్వరూపానుసన్ధానం యైర్గుణైర్వినా నోపపద్యతే, తే బ్రహ్మవిద్యాసు సర్వాస్వప్యనుసన్ధేయా ఇత్యయమర్థః ప్రతిపాద్యతే -

అవ:-ప్రాణోపాసనాంగములనుగూర్చి యింకను విచారింపవలసియున్నది.దానిని మరొకప్పుడు విచారింతము. ప్రాణోపాసనమున ప్రాణము వసిష్ఠత్వాది గుణయుక్తముగా నుపాసించబడనిచోనది జ్యైష్ఠ్యశ్రైష్ఠ్య గుణయుక్తముగ నుపాసింపబడుట అసంభవమనెడి అభిప్రాయమునుబట్టి కౌషీతకుల ప్రాణోపాసవమున, వసిష్ఠత్వాదిగుణములు స్పష్టముగ జెప్పబడక పోయినను, వాటి నచట ఉపాస్యములనుగ ఉపసంహరించు కొనునట్లు, ఏయే గుణముల

ననుసంధింపని యెడల బ్రహ్మస్వరూపానుసంధాన మసంభవమగునో, ఆయాగుణముల నచ్చటచ్చట బ్రహ్మోపాసనములందు ఉపసంహరించుకొనవలెనని ప్రకృతమున ప్రతిపాదించుచున్నారు.

365. ఆనందాదయః ప్రధానస్య. 3-3-11.

టీ:- ప్రధానస్య = బ్రహ్మముయొక్క, ఆనందాదయః = ఆనందాది గుణములన్నియు (అభేదాత్ = ఉపాస్యమగు బ్రహ్మ మొక్కటియగుటచే, ఉపసంహర్తవ్యాః = సర్వవిద్యలయందును ఉపసంహరించుకొన తగినవి.)

తా:-పరవిద్యయందంతటను ఉపాస్యవస్తువగు బ్రహ్మమొక్కటియేయగుటచే ఆనందాదులన్ని విద్యలందును ఉపసంహర్తవ్యములు.

అత్ర బ్రహ్మస్వరూపగుణానాం సర్వాసు పరవిద్యాసూపసంహారోఽస్తి, నేతి విచార్యతే. అప్రకరణాధీతానాముపసంహారే ప్రమాణాభావాత్ ప్రకరణశ్రుతానామేవోపసంహార ఇత్యేవం ప్రాప్తే బ్రూమః - ఆనన్దాదయః ప్రధానస్య. అభేదాదితి వర్తతే. ప్రధానస్య గుణినో బ్రహ్మణః సర్వేషూపాసనేష్వభేదాత్, గుణ్యపృథగ్భావాద్గుణానాం, సర్వత్రానన్దాదయః తద్గుణా ఉపసంహర్తవ్యాః. 11.

శ్రీభా:- బ్రహ్మస్వరూపగుణములను పరవిద్యలయందంతటను ఉపసంహరించుకొను విషయమై యొక సందియము గల్గుచున్నది.

సంశయము- బ్రహ్మస్వరూపగుణములను పరవిద్యలయందన్నిటి యందును ఉపసంహరించు కొనవచ్చునా? కూడదా?

పూర్వపక్షము- ప్రకరణమున జెప్పబడని గుణముల నుపసంహరించుకొనుటకు ఎట్టిప్రమాణమును గన్పించదుగాన, చెప్పిన గుణములనే ఉపసంహరించుకొనుట న్యాయమనిన,

సిద్ధాన్తము- అట్లనరాదు. అన్ని ఉపాసనములందును ఉపాసింపబడు బ్రహ్మమొక్కటియే యైనందున గుణిని (గుణయుక్తమగు బ్రహ్మమును)విడిచి గుణములు ప్రత్యేకముగ నుండవు గనుకబ్రహ్మగుణములగు నానందాదులను పరవిద్యలయందంతటను ఉపసంహరించుకొనవలెను.

ఏవం తర్హి గుణ్యపృథగ్భావాదేవానన్దాదివత్ప్రియశిరస్త్వాదయోఽపి 'తస్య ప్రియమేవ శిర'ఇత్యాదౌ బ్రహ్మగుణత్వేన శ్రుతాః సర్వత్ర ప్రసజ్యేరన్ నేత్యాహ --

అవ:-గుణములు గుణిని అనగా గుణయుక్తమగు పదార్థమును విడిచి ప్రత్యేకముగ నుండవు గనుక, జ్ఞానానందాది గుణములను పరవిద్యలయందంతటను ఉపసంహరించుకొనవలసినట్లు 'తస్య ప్రియమేవ శిరః' ఇత్యాదితైత్తిరీయక వాక్యములందు బ్రహ్మగుణములుగా చెప్పబడిన ప్రియశిరస్త్వాదులనుగూడ పరవిద్యలయందంతటను ఉపసంహరించుకొనవలసివచ్చునే? యని శంకింపగా, దానిని పరిహరించుటకై-

366. ప్రియశిరస్త్వాద్యప్రాప్తిరుపచయాపచయౌ హి భేదే. 3-3-12.

టీ:-ప్రియశిరస్త్వాద్యప్రాప్తిః = తైత్తిరీయోక్తములగు ప్రియశిరస్త్వాది గుణములు, పరవిద్యలయందంతటను ప్రాప్తించవు, హి = ఏలననిన, భేదే (సతి) = బ్రహ్మమునకు అవయవభేదము కలదేని, ఉపచయాపచయౌ = వృద్ధిక్షయములు, (సంభవతః = బ్రహ్మమునకు కలవని సంభవించును.)

తా:-తైత్తిరీయోక్తములగు ప్రియశిరస్త్వాదిగుణములు శాఖాంతరములందలి బ్రహ్మోపాసనములందు ప్రాప్తించవు. ఏలనన, బ్రహ్మమునకు ప్రియమైన శిరస్సుమొదలుగాగల అవయవభేదముండెనేని వృద్ధిక్షయములు బ్రహ్మమునకు గలవని ప్రసక్తించును.

బ్రహ్మస్వరూపగుణానాం ప్రాప్తావుచ్యమానాయాం ప్రియశిరస్త్వాదీనామప్రాప్తిః, తేషామబ్రహ్మగుణత్వాత్; బ్రహ్మణః పురుషవిధత్వరూపణమాత్రాన్తర్గతత్వాత్ప్రియశిరస్త్వాదీనామ్. అన్యథా శిరఃపక్షపుచ్ఛాద్యవయవభేదే సతి బ్రహ్మణోఽప్యుపచయాపచయౌ ప్రసజ్యేయాతామ్. తథా చ సతి 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మే'త్యాది విరుధ్యతే. 12.

శ్రీ.భా:-బ్రహ్మస్వరూపగుణములగు జ్ఞానానందాదులు మాత్రము పరవిద్యయందంతటను ఉపసంహరింపదగినవే గాని, ప్రియశిరస్త్వాదులట్లు ఉపసంహరింపదగినవిగావు. ఏలనన, నివిబ్రహ్మముయొక్క గుణములుకావు. ఇవి బ్రహ్మమును పురుషునితో పోల్చి చెప్పుటకై శ్రుతియందు చెప్పబడినవి. అట్లుగాకున్న శిరస్సు పక్షము పుచ్ఛము మొదలగు నవయవభేదము బ్రహ్మకున్ను ఉండవలసివచ్చును. అట్లగుచో బ్రహ్మకు వృద్ధిక్షయములు కలవని యేర్పడును. అట్లగుచో, 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' శ్రుతి వాక్యము విరోధించును.

నన్వేవమేవ బ్రహ్మసంబన్ధినామేవైశ్వర్యగామ్భీర్యౌదార్యకారుణ్యాదీనాం గుణానామనన్తానాం గుణ్యపృథక్స్థితత్వమాత్రేణ తత్రాశ్రుతానామప్యుపసంహారే సర్వే సర్వత్ర ప్రసజ్యేరన్. ఆనన్త్యాదుపసంహారాశక్తిశ్చ తత్రాహ --

అవ:-ఇట్లే బ్రహ్మముతో సంబంధించిన అనంతములగు గాంభీర్య ఔదార్య కారుణ్యాది గుణములు గుణియగు బ్రహ్మమును వీడి ప్రత్యేకముగ నుండవుగాన, నవి ఆయావిద్యలను చెప్పునప్పుడు పేర్కొనకపోయినను వాటినిగూడ పరవిద్యలయందంతటను ఉపసంహరించుకొనవలసి వచ్చునే? మరియు నవి యనంతములైనందున వాటినన్నిటిని ఉపసంహరించుకొనుటయును అశక్యమే? యని శంకింపగా, దానిని పరిహరించుటకై-

367. ఇతరే త్వర్థసామాన్యాత్. 3-3-13.

టీ:- తు = శంక అయుక్తము, ఏలనన, అర్థసామాన్యాత్ = ఉపాస్య వస్తువగు బ్రహ్మము యొక్క స్వరూపము అన్నివిద్యలయందును ఒక్కటియే యగుటచే, ఇతరే = ఆనందాదులు (ఉపసంహర్తవ్యాః = ఉపసంహరించు కొనదగినవి.)

తా:-ఉపాస్య వస్తువగు బ్రహ్మముయొక్క స్వరూపము పరవిద్యలయందంతటను ఒక్కటియే యగుటచే తన్నిరూపకములగు ఆనందాది గుణములు మాత్రమే వాటియందంతటను ఉపసంహరించుకొనదగినవి.

తుశబ్దశ్చోద్యం వ్యావర్తయతి. ఇతరే తు- ఆనన్దాదయః అర్థసామాన్యాత్సర్వత్రానువర్తన్తే. యే త్వర్థసమానాః- అర్థస్వరూపనిరూపణధర్మత్వేనార్థప్రతీత్యనుబన్ధినః, తేఽర్థస్వరూపవత్ సర్వత్రానువర్తన్తే. తే చ గుణాస్సత్యజ్ఞానానన్దామలత్వా నన్తత్వాని. 'యతో వా ఇమానీ'త్యాదినా జగత్కారణతయోపలక్షితం బ్రహ్మ. 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ', 'ఆనన్దో బ్రహ్మే'త్యానన్దాదిభిర్హి స్వరూపతో నిరూప్యతే. అత ఉపాస్యబ్రహ్మస్వరూపావగమాయ సర్వాసు విద్యాస్వానన్దాదయోఽనువర్తన్తే. యే తు నిరూపితస్వరూపస్య బ్రహ్మణః కారుణ్యాదయో గుణాః ప్రతిపన్నాః, తేషాం గుణ్యపృథక్స్థితత్వేఽపి ప్రతీత్యనుబన్ధిత్వాభావాత్, యే యత్ర శ్రుతాః తే తత్రోపసంహార్యా ఇతి నిరవద్యమ్. 13.

శ్రీ.భా:-ఆనందాదులు అర్థసమానములైనందున అనగా, ఉపాస్యవస్తువగు బ్రహ్మముయొక్క స్వరూపమును నిరూపించెడి ధర్మములగుటచే బ్రహ్మము తెలియవచ్చునప్పుడు బ్రహ్మముతోగూడ నుండునవగుటచే. నట్టి ఉపాస్యవస్తువగు బ్రహ్మముయొక్క స్వరూపము పరవిద్యలయందంతటను అనువర్తించునట్లు అవియును పరవిద్యలయందంతటను అనువర్తించును. సత్యత్వము జ్ఞానము ఆనందము అమలత్వము అనంతత్వము అనునవి యాగుణములు. కనుకనే తైత్తిరీయులు బ్రహ్మస్వరూపమును నిరూపించునపుడు ముందుగ 'యతో వా ఇమాని భూతాని జాయంతే' ఇత్యాది వాక్యములచే బ్రహ్మముయొక్క జగత్కారణత్వము నొక యాగంతుక చిహ్నముగ తెలిపి, ఆపై బ్రహ్మస్వరూప నిరూపకములగు 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ'అనియు 'ఆనందో బ్రహ్మ' అనియు నీమొదలగు వాక్యములచే బ్రహ్మస్వరూపమును సత్యజ్ఞానానందాది గుణయుక్తమైనదిగ నిరూపించిరి. కావున ఉపాస్యవస్తువగు బ్రహ్మముయొక్క స్వరూపము తెలియుటకై 'ఆనందాదిగుణములు పరవిద్యలయందంతటను అనువర్తించునవి.

ఇట్టి స్వరూపముగల బ్రహ్మముయొక్క గుణములుగ తెలియబడు కారుణ్యాదులు గుణియగు బ్రహ్మమును వీడియుండనివైనను, అవి బ్రహ్మమును తెలియునప్పుడు వానితో గూడనున్నట్లు తెలియునవికానందున, వానిలో నేవి ఏవిద్యయందు చెప్పబడునో, వానిని ఆవిద్యయందు మాత్రము ఉపసంహరించుకొనవలెను.

యద్యుపచయాపచయప్రసజ్గాత్ ప్రియశిరస్త్వాదయో బ్రహ్మణః పురుషవిధత్వరూపణమాత్రార్థాః, న తు బ్రహ్మగుణాః; తర్హ్యతథారూపస్య బ్రహ్మణస్తథాత్వేన రూపణం కిమర్థం క్రియతే? అతథాభూతస్య హి తథాత్వరూపణే కేనచిత్ప్రయోజనేన భవితవ్యమ్. యథా 'ఆత్మానం రథినం విద్ధీ'త్యాదినోపాసకస్య తదుపకరణానాం చ రథిరథాదిత్వరూపణముపాసనోపకరణ భూతశరీరేన్ద్రియాదివశీకరణార్థం క్రియత ఇత్యుక్తమ్. న చేహ తథావిధం కించిత్ప్రయోజనం దృశ్యత ఇతి బలాద్బ్రహ్మగుణత్వం ప్రియశిరస్త్వాదీనామభ్యుపేత్యమ్. తత్రాహ.--

అవ:- ప్రియశిరస్త్వాదులు బ్రహ్మముయొక్క గుణములగునేని బ్రహ్మమునకు వృద్ధిక్షయములేర్పడుటనుబట్టి అవి బ్రహ్మ గుణములు కావనియు, బ్రహ్మమును పురుషాకారముతో పోల్చిచెప్పుటకై అట్టి ప్రియశిరస్త్వాదులు కలదిగ వర్ణింపబడినదని చెప్పబడెను. వాస్తవమునకు బ్రహ్మము ప్రియశిరస్త్వాదులు లేనిది యగుచో, ఉన్నట్లు ఏల శ్రుతులందు వర్ణించెను? కానిది ఐనట్లు చెప్పుటకును ఏదైననొక ప్రయోజనముండవలెనే? అదెట్లనిన, కాఠకులు ఆత్మను రథికునిగను దేహమును రథముగను బుద్ధిని సారథిగను మనస్సును గుఱ్ఱపు కళ్ళెముగను చెప్పిరి. ఇచట ఉపాసకుడగు ఆత్మయు తదుపకరణములగు దేహాంతఃకరణాదులును వాస్తవమునకు రథిక రథతదుపకరణాదులు కాకపోయినను, ఉపాసనోపకరణములగు శరీరేంద్రియవశీకరణమునకై అట్లు చెప్పినట్లు తెలియుచున్నాము. అట్లే ప్రకృతముననేదైన ఒక ప్రయోజనమున్నట్లు కన్పించదు. కనుక ప్రియశిరస్త్వాదులు బ్రహ్మ గుణములని అంగీకరింపక తప్పదని శంకింపగా నది పరిహరించుటకై-

368. ఆధ్యానాయ ప్రయోజనాభావాత్ 3-3-14.

టీ:- ఆధ్యానాయ = (శ్రుతియందు ప్రియశిరస్త్వాదులచే బ్రహ్మమును వర్ణించుట) ధ్యానోపయోగమునకై ఏలననిన, ప్రయోజనాభావాత్ = అట్లు వర్ణించుటకు మరొకప్రయోజనమెద్దియును లేనందున.

తా:-శ్రుతియందు బ్రహ్మమును ప్రియశిరస్త్వాదులచే వర్ణించుటకు మరొక ప్రయోజనమెద్దియులేదుగాన అట్లు వర్ణించుట ధ్యానమునకుగానని తెలియునది.

ప్రయోజనాన్తరాభావాదాధ్యానాయాయం రూపణోపదేశః క్రియతే. ఆధ్యానమనుచిన్తనముపాసనముచ్యతే. 'బ్రహ్మవిదాప్నోతి పరమిత్యత్రోపదిష్టధ్యానరూపవేదనసిద్ధయే హ్యానన్దమయబ్రహ్మప్రతిపత్త్యర్థమానన్దమయం బ్రహ్మ ప్రియమోదాదిరూపేణ విభజ్య శిరఃపక్షాదిత్వేన రూపయిత్వోపదిశ్యతే. యథా 'అన్నమయః పురుషః- అయం దేహః శిరః పక్షాదిభిః తస్యేదమేవ శిర'ఇత్యాదినా బుద్ధావారోప్యతే, యథా చ ప్రాణమయమనోమయవిజ్ఞానమయాః 'తస్య ప్రాణ ఏవ శిర'ఇత్యాదినా ప్రాణాద్యవయవైర్బుద్ధావారోప్యన్తే, ఏవమేభ్యోఽర్థాన్తరభూతస్తదన్తరాత్మా ఆనన్దమయోఽపి ప్రియమోదాదిభిరేకదేశైః శిరఃప్రభృతిత్వేన రూపితైరాధ్యానాయ బుద్ధావారోప్యతే. ఏవమానన్దమయోపలక్షణత్వాత్ ప్రియశిరస్త్వాదీనాం న సర్వదా ఆనన్దమయప్రతీతావనువర్తన్తే. 14.

శ్రీ.భా:-ప్రియశిరస్త్వాదులచే బ్రహ్మమును వర్ణించుటకు వేరొకప్రయోజనమేమియు లేనందున ఆ ధ్యానమునకై అనగా ఉపాసనోపయోగార్థమై తైత్తిరీయులట్లు వర్ణించిరని తెలియునది. ఇంతకు పూర్వము 'బ్రహ్మవిదాప్నోతి పరమ్'(తై. ఆ.1-1) బ్రహ్మము నుపాసించువాడు ఉత్కృష్టపదవిని (మోక్షమును) పొందుచున్నాడు, అను వాక్యమున ఉపదేశింప బడిన బ్రహ్మ ధ్యానరూపమగు జ్ఞానము సిద్ధించుటకై ఆనందమయ బ్రహ్మము తెలియవలసి యుండెను. అందులకై ఆనందమయ బ్రహ్మమును ప్రియమోద ప్రమోదాది రూపములుగ విభజించి, ఆ ప్రియమోదాదులను శిరఃపక్షాదులనుగా వర్ణించి ఉపదేశించియుండిరి. ఎట్లనిన ఇంతకు ముందు అన్నమయ

బ్రహ్మమగు దేహము 'తస్యేదమేవ శిరః'(తై.ఆ1-3) అను వాక్యమున శిరస్సు పక్షము మొదలగునవి కలదిగ వర్ణించి, ఉపాసకుని మనస్సున సులభముగ అర్థమగునట్లు చేయబడినది. మరియు ప్రాణమయ మనోమయ విజ్ఞానమయములుగూడ 'తస్య ప్రాణ ఏవ శిరః' (తై.ఆ.2-3) అనువాక్యమున ఉపాసకుని బుద్ధియందు గ్రహింపబడునట్లు ప్రాణాద్యవయవములచే ఉపదేశింపబడినవి. అట్లే ప్రస్తుతము అన్నమయాదులకంటె భిన్నమై, తదన్తరాత్మయగు ఆనందమయ బ్రహ్మము శిరఃపక్షాదులుగ వర్ణింపబడిన ప్రియమోదాదుల మూలముగ సులభముగ ఉపాసకుని బుద్ధి కర్థమగునట్లు చేయబడు చున్నది. కావున ప్రియశిరస్త్వాదులు ఆనందమయ బ్రహ్మమునకు ఉపలక్షణమాత్రములుగాని (ఆగంతుకములగు చిహ్నములవంటివిగాని) అవి యెప్పుడును ఆనందమయ బ్రహ్మముతో సంబంధించియుండునవిగావు.

369. ఆత్మశబ్దాచ్చ 3-3-15.

టీ:-ఆత్మశబ్దాత్-చ = శ్రుతియందు ఆత్మశబ్దమును ప్రయోగించుటవలనకూడ (ప్రియశిరస్త్వాదులచే బ్రహ్మమును నిరూపించుట ధ్యానోపయోగమునకై)

తా:-శ్రుతి యందు 'ఆత్మ'శబ్ద ప్రయోగమువలన కూడా బ్రహ్మమును ప్రియశిరస్త్వాదులచే నిరూపించుట ధ్యానోపయోగమునకని తెలియుచున్నది.

'అన్యోऽన్తర ఆత్మాऽऽనన్దమయ' ఇత్యాత్మశబ్దేన నిర్దేశాదాత్మనశ్చ శిరఃపక్షపుచ్ఛాసంభవాత్ ప్రియశిరస్త్వాదయస్తస్య సుఖప్రతిపత్త్యర్థం రూపణమాత్రమితి గమ్యతే.15.

శ్రీ.భా:- 'అన్యోऽన్తర ఆత్మాऽऽనందమయః' అనుశ్రుతివాక్యము ఆనందమయుని 'ఆత్మ' శబ్దముచే నిర్దేశించుచున్నది. అనగా ఆనందమయుడాత్మయని తెల్పుచున్నది. ఐనచో ఆత్మకు శిరస్సు, పక్షము, పుచ్ఛము మొదలగునవియుండుట అసంభవముగానఆనందమయబ్రహ్మను ఉపాసకుడు సులభముగ తెలియుటకై అది శిరఃపక్షాదులుగలదిగ వర్ణింపబడినట్లు విశదమగు చున్నది.

నను-'అన్యోऽన్తర ఆత్మా ప్రాణమయః', 'అన్యోऽన్తర ఆత్మా మనోమయ'ఇత్యాత్మ శబ్దస్యానాత్మస్వపి పూర్వం ప్రయుక్తత్వాత్ 'అన్యోऽన్తర ఆత్మాऽऽనన్దమయ'ఇత్యాత్మశబ్దస్యాత్మ(పరమాత్మ)విషయత్వం కథం నిశ్చీయతే? తత్రాహ --

అవ:-'అన్యోऽన్తర ఆత్మా ప్రాణమయః'అనెడి పూర్వవాక్యములచే 'ఆత్మ' శబ్దము ఆత్మలుగాని ప్రాణమయ మనోమయాదులను తెలియజేయునదిగ ప్రయోగింపబడియుండ, నిప్పుడు 'అన్యోऽన్తర ఆత్మాऽऽనందమయః' అనువాక్యమున మాత్రము అది పరమాత్మను తెల్పునదని యెట్లు నిశ్చయింపదగునని శంకింపగా, అట్టి శంకను పరిహరించుటకై-

370. ఆత్మగృహీతిరితరవదుత్తరాత్ 3-3-16.

టీ:-ఇతరవత్ = ఇతరశ్రుతులయందువలెనే, (ప్రకృతమున) ఆత్మగృహీతిః = ఆత్మశబ్ద ప్రయోగము (పరమాత్మవాచకముగనేయని) ఉత్తారాత్ = రాబోవు శ్రుతివలన (తెలియుచున్నది.)

తా:-ఇతరశ్రుతులందువలెనే ఇచ్చటను 'ఆత్మ' శబ్దము పరమాత్మవాచకముగనే గ్రహింపబడినట్లు రాబోవు శ్రుతివలన తెలియుచున్నది.

'అన్యోऽన్తర ఆత్మాऽऽనన్దమయ'ఇత్యత్రాత్మశబ్దేన పరమాత్మన ఏవ గ్రహణమ్. ఇతరవత్. యథేతరత్ర 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్', 'స ఈక్షత లోకాన్ను సృజా' ఇత్యాదిష్వాత్మశబ్దేన పరమాత్మన ఏవ గ్రహణం, తద్వత్. కుత ఏతత్? ఉత్తరాత్. 'సోऽకామయత బహు స్యాం ప్రజాయేయే'త్యానన్దమయవిషయాదుత్తరాద్వాక్యాత్. 16.

శ్రీ.భా:-'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్ స ఈక్షత లోకాన్ను సృజా'(ఐ.1-1-1) ఇత్యాది, శ్రుతి వాక్యములందు 'ఆత్మ'శబ్దము పరమాత్మవాచకమగునట్లు, 'అన్యోఽంతర ఆత్మాఽఽనందమయః' (తై.ఆ 5-2) అను వాక్యమున ఆత్మ శబ్దమున్ను పరమాత్మవాచకమే. ఏలనన, ఈవాక్యముచే చెప్పబడిన ఆనందమయుని, 'సోఽకామయత బహు స్యాం ప్రజాయేయ' (తైఆ.6-2) అను ఉత్తర వాక్యమున 'సః' అను తచ్ఛబ్దముచే పరామర్శించి వానిని జగత్కారణునిగ తైత్తిరీయులు చెప్పిరి. ఐనచో, 'అన్యోఽంతర ఆత్మాఽఽనందమయః' అను వాక్యమున ఆత్మశబ్దము పరమాత్మ వాచకమగు పక్షమునగదా, పూర్వోత్తరవాక్యములు సంగతార్థములగును.

అవ:- 'అన్యోఽంతర ఆత్మా ప్రాణమయః' అనెడి పూర్వవాక్యములందు ఆత్మశబ్దము ప్రాణమయాదులను తెలుపునదిగా కన్పించు చున్నది. కావున ఈ ఆత్మశబ్దము యొక్క అర్థమును ఉత్తర వాక్యముచే నిర్ణయించుట అశక్యమేయని శంకింపగా అట్టి శంకను పరిహరించుటకై-

371. అన్వయాదితిచేత్స్యాదవధారణాత్. 3-3-17.

టీ:- అన్వయాత్ = పూర్వవాక్యముల ఆత్మ శబ్దము ఆత్మలుకానివియగు ప్రాణమయాదులతో సంబంధించినందున (ఉత్తరాత్ = ఉత్తరవాక్యమునుండి, నిశ్చేతుం = ఆత్మశబ్దార్థమును నిశ్చయించుట, న శక్యతే = శక్యముగాదు.) ఇతిచేత్= ఇట్లన్నచో, స్యాత్ = శక్యమగును, ఏలనన, అవధారణాత్ = పూర్వవాక్యముచేత పరమాత్మ బుద్ధి నిశ్చయింపబడుటవలన,

తా:-పూర్వవాక్యములందు ఆత్మ శబ్దము ఆత్మలు కాని ప్రాణమయాదులను తెలుపునవిగ తెలియుచుండగా, అది పరమాత్మవాచకమని తరువాతివాక్యమువలన నెట్లు నిశ్చయింపదగుననిన, పూర్వవాక్యము ఉపాసకుని మనస్సున పరమాత్మ బుద్ధిని స్థిరపఱచుచున్నది.

పూర్వత్ర ప్రాణమయాదిష్వనాత్మస్వాత్మశబ్దాన్వయదర్శనాన్నోత్తరాన్నిశ్చేతుం శక్యత ఇతి చేత్, స్యాదవధారణాత్. స్యాదేవ నిశ్చయః. కుతః? అవధారణాత్. పూర్వత్రాపి 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూత'ఇతి పరమాత్మన ఏవ బుద్ధ్యాఽవధారితత్వాత్. అన్నమయాదన్తరే ప్రాణమయే ప్రథమం పరమాత్మబుద్ధిరవతీర్ణా. తదనన్తరం చ ప్రాణమయాదన్తరే మనోమయే, తతో విజ్ఞానమయే, తత ఆనన్దమయే ప్రక్రాన్తా పరమాత్మబుద్ధిస్తదన్తరాభావాదుత్తరాచ్చ 'సోఽకామయతే'తి వాక్యాప్రతిష్ఠితేత్యుపక్రమేఽప్యపరమాత్మని పరమాత్మబుద్ధ్యా ఆత్మశబ్దాన్వయ ఇతి నిరవద్యమ్. 17. (ఇతి ఆనన్దాద్యధికరణమ్, 4.)

శ్రీ.భా:- పూర్వోత్తరవాక్యార్థ సందర్భమును బాగుగ పరిశీలించుటచే 'అన్యోఽన్తర ఆత్మాఽఽనందమయః' అను వాక్యమునందలి ఆత్మశబ్దము పరమాత్మవాచకమని స్పష్టము. ఎట్లన, తైత్తిరీయులు ఇంతకు పూర్వము, 'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః' (తైఆ.1) ఈపరమాత్మనుండి ఆకాశము పుట్టినది, అనియు, ఇట్టి వాక్యములచే ఉపాసకుని మనసున పరమాత్మ విషయమగు బుద్ధిని ధృవపరచిరి. ఆపై వారు అట్టి పరమాత్మ బుద్ధినే ముందుగ అన్నమయాన్తర్గతమగు ప్రాణమయాత్మయందు గల్గజేసి, ఆపై ప్రాణమయాంతర్గతమగు మనోమయాత్మయందు గల్గజేసి ఆపై మనోమయాంతర్గతమగు విజ్ఞానమయాత్మయందుగల్గజేసి చిట్టచివరకు విజ్ఞానమయాంతర్గతమగు ఆనందమయాత్మయందు గల్గించిరి. ఇట్లానందమయునియందు పరమాత్మబుద్ధిని గల్గజేసిన పిదప మరొక దేనియందును పరమాత్మ బుద్ధిని గల్గించి యుండలేదు. మరియు 'సోఽకామయత' అను ఉత్తరవాక్యమున పూర్వవాక్యమునందలి ఆనందమయునే 'సః' అనెడి తచ్ఛబ్దముచే పరామర్శించి అతనిని జగత్కారణునిగ జెప్పియుండుటచే ఆనందమయుడనగా పరమాత్మయని తెల్పిరి. కావున 'అన్యోఽంతర ఆత్మాఽఽనందమయః 'అను వాక్యమున ఆత్మ శబ్దము పరమాత్మవాచకమని నిశ్చయము. ఐనచో 'అన్యోఽంతర ఆత్మా ప్రాణమయః' ఇత్యాది

పూర్వవాక్యములకు పైనజెప్పినట్లు ఆత్మలు కానివగు ప్రాణమయాదులందు ఆత్మబుద్ధిని కల్గించుటయందే తాత్పర్యము. కనుక ఇచ్చట ఆత్మ శబ్దమును ఆత్మలు కానివగు ప్రాణమయాదులను జెప్పుచున్నను దోషములేదు. (ఆనన్దాద్యధికరణము ముగిసెను. 4.)

87. కార్యాఖ్యానాధికరణము.

372. కార్యాఖ్యానాదపూర్వమ్. 3-3-18.

టీ:-కార్యాఖ్యానాత్ = అప్రాప్తమైనదిచెప్పుటయే ఉద్దేశ్యమగుటవలన, (ఇహ = ఇచ్చట) అపూర్వం = అప్రాప్తమైనది (ఉదకము ప్రాణమునకు వస్త్రమను అనుసంధానమే, విధీయతే = విధింపబడుచున్నది).

తా:-ప్రమాణాంతరములచే తెలియని దానిని తెలియజేయుటచే గదా వేదములు సార్థకములగుచున్నవి. కావున ఇచట ఇంతకు పూర్వము ప్రామాణాంతరప్రాప్తముకానిదగు అనగ్నచింతనము (ఉదకములు ప్రాణమునకు వస్త్రమనెడి అనుసంధానము) విధింపబడుచున్నది.

పూర్వప్రస్తుతప్రాణవిద్యాశేషభూతమిదానీం చిన్త్యతే. ఛాన్దోగ్యవాజసనేయకయోః జ్యేష్ఠం చ శ్రేష్ఠం చ ప్రాణముపాస్యముక్త్వా ప్రాణస్య వాసస్త్వేనాపోఽభిధీయన్తే. ఛాన్దోగ్యే తావత్ 'స హోవాచ కిం మే వాసో భవిష్యతీత్యాప ఇతి హోచుస్తస్మాద్వా ఏతదశిష్యన్తః పురస్తాచ్చోపరిష్టాచ్చాద్భిః పరిదధతి లమ్భుకో హ వాసో భవత్యనగ్నో భవతీ'తి. వాజసనేయకే 'కిం మే వాస'ఇతి ప్రాణేన పృష్టా వాగాదయ ఊచుః 'ఆపో వాస'ఇతి తద్విద్వాంసః శ్రోత్రియా అశిష్యన్త ఆచామన్త్యశిత్వా చాచామన్త్యేతమేవ తదనమనగ్నం కుర్వన్తో మన్యన్తే. 'తస్మాదేవంవిదశిష్యన్నాచామేదశిత్వా చాచామేదేతమేవ తదనమనగ్నం కురుత' ఇతి. తత్ర సంశయః- కిమత్రాచమనం విధీయతే, ఉతాపాం ప్రాణవాసస్త్వానుసన్ధానమితి. 'అశిష్యన్నాచామేదశిత్వా చాచామే'దిత్యాచమనే విధిప్రత్యయశ్రవణాత్, 'ఏతమేవ తదనమనగ్నం కురుత' ఇతి వేదనే విధిప్రత్యయాభావాదనగ్నతాసంకీర్తనస్య స్తుత్యర్థతయాఽన్వయోపపత్తేశ్చ, భోజనాఙ్గస్యాచమనస్య స్మృత్యాచారప్రాప్తత్వేన విధిప్రత్యయబలాత్ప్రాణవిద్యాఙ్గమాచమనాన్తరం విధీయతే.-

ఇతి ప్రాప్తే బ్రూమః- ఆచమనీయానామపాం ప్రాణస్య వాసస్త్వానుసన్ధానమేవేహ అపూర్వమ్- అప్రాప్తం విధీయతే. కార్యాఖ్యానాత్. అప్రాప్తాఖ్యానాత్. అప్రాప్తాఖ్యానే శబ్దస్యార్థవత్త్వాదిత్యర్థః. ఏతదుక్తం భవతి- 'కిం మే వాసః, ఆపో వాసః, అద్భిః పరిదధతి, ఏతమేవ తదనమనగ్నం కురుత' ఇత్యుపక్రమోపసంహారయోర్వాక్యస్యాపాం ప్రాణవాసో దృష్టిపరత్వప్రతీతే రాచమనస్య స్మృత్యాచారప్రాప్తత్వాదాచమనమనూద్యాచమనీయాస్వప్సు ప్రాణవాసస్త్వానుసన్ధానం విధీయత ఇతి. అత ఏవ ఛాన్దోగ్యే 'తస్మాద్వా ఏతదశిష్యన్తః పురస్తాచ్చోపరిష్టాచ్చాద్భిః పరిదధతీ'త్యద్భిః పరిధానమేవోక్తమ్, నాచమనమ్. 18. (ఇతి కార్యాఖ్యానాధికరణమ్, 5.)

శ్రీ.భా:-ప్రాణవిద్యనుగూర్చి ఇంకను విచారింపవలసియున్నదని ముందుచెప్పబడెను. ఈ అధికరణమున నావిషయము విచారింపబడుచున్నది. ఛందోగులును వాజసనేయులును ప్రాణవిద్యాసందర్భమున జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యగుణయుక్తమగు ప్రాణమును ఉపాస్యవస్తువునుగా నుపదేశించి ఆపై యిట్టి ఉపాస్యవస్తువగు ప్రాణమునకు ఉదకములు వస్త్రమని విధించిరి. ఎట్లన, దీనిని గూర్చి ఛందోగులు, 'స హోవాచ కిం మే వాసో భవిష్యతీత్యాప ఇతి హోచుః తస్మాద్వా ఏతదశిష్యంతః పురస్తాచ్చోపరిష్టాచ్చాద్భిః పరిదధతి లంబుకో హ వాసో భవత్యనగ్నో భవతీతి' (ఛా.5-2-2)శ్రేష్ఠత్వాదిగుణవిశిష్టమైయుండెడి ముఖ్యప్రాణము వాక్కు మొదలగువానిజూచి నాకు వస్త్రముగా పరిగ్రహించుటకు యోగ్యమగు వస్తువెద్ది? అని యడుగగా, ఉదకములే నీకు వస్త్రమని వాక్కుమొదలగునవి ప్రత్యుత్తరమిచ్చెను. అందుచే అభిజ్ఞులైనవారు భోజనాత్పూర్వమునను భోజనానంతరమునను ఆచమనరూపముగా వినియోగింపబడునట్టి ఉదకములతో ప్రాణమునకును వస్త్రము గల్గజేయుబడునని యాచమనమును జేయుచున్నారని పఠించిరి.

ఈ విషయమునుగూర్చి వాజసనేయులు 'కిం మే వాసః ఆపో వాస ఇతి తద్విద్వాగ్ంస శ్రోత్రియా అశిష్యన్త ఆచామన్త్యశిత్వా చాచామన్త్యేతమేవ తదనమనగ్నం కుర్వన్తో మన్యంతే తస్మాదేవం విదశిష్యన్నా

చామేదశిత్వా చాచామేదేతమేవ తదనమనగ్నం కురుత ఇతి' (బృ.8-1-4) ప్రాణము నాకు వస్త్రమేది? అని వాగాదులనడుగగా, నవి యుదకములు నీకువస్త్రమని చెప్పెను. కనుకనే లోకమున పండితులును వేదాధ్యయనపరులునునగువారు భోజనముచేయుటకు ముందును తరువాతను ఆచమనమునుచేయుచు దీనినే ప్రాణమునకువస్త్రమునుగ భావించుచున్నారు. కావున యుదకములు ప్రాణమునకు వస్త్రమని తెలిసినవారు భోజనము చేయబోవునపుడు భోజనాత్పూర్వమునను, భోజనానంతరమునను ఆచమనము చేయవలెను. ఇట్లు చేయుటచే ప్రాణమును వస్త్రయుక్తమైనదానినిగ చేయుచున్నారని చదువుచున్నారు. ఇటనొక సంశయము కల్గుచున్నది.

శంక- ఈ పైన చెప్పిన శ్రుతివాక్యములు భోజనమునకు పూర్వమునను అనంతరమునను ఆచమనము చేయవలెనని విధించుచున్నవా? లేక, ఆచమనమున ఉపయోగింపబడు ఉదకములను ప్రాణముయొక్క వస్త్రముగ తెల్సుకొనవలెనని విధించుచున్నవా?

పూర్వపక్షము- ఈపై శ్రుతివాక్యములు ఆచమనమును విధించుచున్న వనుట యుక్తము. కనుకనే 'అశిష్యన్నాచామేత్' అనియు 'అశిత్వా చాచామేత్' అనియు ఈవాక్యములందు 'ఆచామేత్' (ఆచమనము చేయవలెను) అని యిట్లు విధ్యర్థకధాతురూపము ప్రయోగింపబడినది. ఇచ్చటనే తప్ప 'ఏతమేవ తదనమనగ్నం కురుతే' ఆచమనము చేయుటచే ప్రాణమునకు వస్త్రమును కల్గజేయుచున్నామనుకొనుచున్నారని అట్టి జ్ఞానమును తెల్పు వాక్యమునందు అట్టి విధ్యర్థక ధాతురూపము ప్రయోగింపబడలేదు. కావున యీపైవాక్యములు ఆచమనమునందు ఉపయోగింపబడునట్టి ఉదకమును ప్రాణమునకు వస్త్రమునుగా తెల్సుకొనవలెనని విధించుచున్నవనుటకు అవకాశములేదు. శ్రుతియందు ఉదకమును ప్రాణమునకు వస్త్రమునుగా తెల్పియుండుట స్తుత్యర్థముగానైనను ఉండవచ్చును.

ఐన నిచట విధింపబడునది భోజనసమయమున భోజనాంగముగ నాచరింపబడునట్టి యాచమనముగాదు. దానిని స్మృతియే విధించియున్నది. అది యాచారముగగూడ కలదు. కావున దానినిపుడు విధింపపనిలేదు. అయినచో నీవాక్యములందు 'ఆచామేత్' అను విధ్యర్థకధాతురూపప్రయోగము సార్థకమగుటకై నిచట ప్రాణవిద్యాంగభూతమగు వేరొక ఆచమనము విధింపబడునట్లెరుగునది అనిన-

సిద్ధాన్తము- ఇట్లు చెప్పరాదు. ఈపై శ్రుతివాక్యములు ఆచమనార్థము ఉపయోగింపబడునట్టి యుదకమును ప్రాణముయొక్క వస్త్రమునుగా నెరుగవలెనని విధించుచున్నవి. ఏలనన, ఇంతకుముందు తెల్సినదానిని మరల విధింపనక్కఱలేదు. అయినచో, నీవిషయము మనకు ఇంతకుముందు తెలియనిదై యిప్పుడు శ్రుతివలన తెలియజేయబడుచున్నది. వేదముల సార్థక్యము తెలియనిది తెల్పుటయేగదా. మరియు ఛందోగవాజసనేయులు 'జ్యైష్ఠ్య శ్రైష్ఠ్యగుణవిశిష్టమగు ప్రాణము నాకు వస్త్రమేది? అని వాగాదుల నడుగగా, అవి యుదకములు నీకు వస్త్రమని బదులు చెప్పెను. అని మొదలిడి ఆచమనార్థము ఉపయోగింపబడు ఉదకమును ప్రాణముయొక్క వస్త్రమునుగా తెలియవలెనని ఉపసంహరించిరి. ఇట్లు ఉపక్రమోపసంహారములను బాగుగ పరిశీలింపగా, ఉదకమును ప్రాణముయొక్క వస్త్రమునుగా తెలియుమనుటయే యీపైవాక్యముయొక్క తాత్పర్యమని స్పష్టమగుచున్నది. భోజనసమయమున ఆచరించెడి ఆచమనము స్మృత్యాచారములనుండి లభించినదియేగాన, ఈపైవాక్యములు అట్టిఆచమనమునుపయోగపడు ఉదకమును ప్రాణముయొక్క వస్త్రమునుగ నెఱుగవలెననియే విధించుచున్నట్లు సిద్ధమగుచున్నది. కనుకనే ఛందోగులు అంతమున 'తస్మాద్వా ఏతదశిష్యన్తపురస్తాచ్చో పరిష్టాచ్చాద్భిః పరిదధతి' అను వాక్యమున భోజనము చేయబోవుచు భోజనమునకు ముందును వెనుకను

ప్రాణమును ఉదకములచే కప్పుచున్నారనగా ప్రాణమును వస్త్రయుక్తమైనదానినిగ చేయుచున్నారని చదివిరేగాని ఆచమనమును జేయుచున్నారని పఠించియుండలేదు. (కార్యాఖ్యానాధికరణము ముగిసెను. 5.)

88. సమానాధికరణము. 3-3-6

373. సమాన ఏవం చాభేదాత్. 3-3-19.

టీ:- సమానే ఏవం = అగ్నిరహస్యమునను, బృహదారణ్యకమునను మనోమయత్వాదులు సమానములగుటవలనను, అభేదాత్ - తక్కిన వశిత్వాదులు సత్యసంకల్పత్వాదులతో అభిన్నములగుటవలనను (ఉపాస్యస్వరూపమున భేదము లేదు.)

తా:-అగ్నిరహస్యమునను బృహదారణ్యకమునను శాండిల్యవిద్యాసందర్భమున చెప్పబడిన మనోమయత్వాది గుణములు సమానములేయైనందునను బృహదారణ్యకమున పేర్కొనబడిన తక్కిన వశిత్వాదిగుణములు అగ్నిరహస్యమునజెప్పిన సత్యసంకల్పాదులతో నభిన్నములగుట చేతనున్ను ఉపాస్యస్వరూపమున భేదము లేదు. కావున నీరెండుచోట్లను విధించిన శాండిల్యవిద్య యొక్కటియే.

వాజసనేయకే అగ్నిరహస్యే శాణ్డిల్యవిద్యా ఆమ్నాతా 'సత్యం బ్రహ్మేత్యుపాసీత, అథ ఖలు క్రతుమయో యం పురుష'ఇత్యారభ్య 'స ఆత్మానముపాసీత మనోమయం ప్రాణశరీరం భారూపం సత్యసఙ్కల్పమాకాశాత్మన'మితి. తథా తస్మిన్నేవ బృహదారణ్యకే పునరపి శాణ్డిల్యవిద్యా ఆమ్నాయతే. 'మనోమయోఽయం పురుషో భాస్సత్యః తస్మిన్నన్తర్హృదయే యథా వ్రీహిర్వా యవో వా స ఏష సర్వస్య వశీ సర్వస్యేశానస్సర్వస్యాధిపతిస్సర్వమిదం ప్రశాస్తి యదిదం కిం చే'తి. తత్ర సంశయః- కిమత్ర విద్యా భిద్యతే, ఉత నేతి. సంయోగచోదనాఖ్యానామవిశేషేఽపి వశిత్వాద్యుపాస్యగుణభేదేన రూపభేదాద్విద్యాభేదః-ఇతి ప్రాప్త ఉచ్యతే సమాన ఏవమితి. యథాగ్నిరహస్యే మనోమయప్రాణశరీరభారూపసత్యసఙ్కల్పత్వగుణగణః శ్రుతః, ఏవం బృహదారణ్యకేఽపి మనోమయత్వాదికే సమానే సత్యధికస్య వశిత్వాదేశ్చ సత్యసఙ్కల్పత్వగుణాభేదాన్న రూపభేదః; అతో విద్యైక్యమ్. 19. (ఇతి సమానాధికరణమ్, 6.)

శ్రీ.భా:-వాజసనేయులు అగ్నిరహస్యమున శాండిల్యవిద్యను విధించిరి. అట వీరు 'సత్యం బ్రహ్మోపాసీత' సత్యమని బ్రహ్మను ఉపాసింపవలెనని యారంభించి, 'స ఆత్మాన ముపాసీత మనోమయం ప్రాణశరీరం భారూపం సత్యసంకల్పమాకాశాత్మానమ్' పరిశుద్ధమగు మనస్సుచే గ్రహింపబడువాడును, ప్రాణమునకాధారభూతుడును, ప్రకాశస్వరూపుడును సత్యసంకల్పుడును సర్వవ్యాపకుడునగు పరమాత్మనుపాసింపవలెనని పఠించిరి. వీరే మరల బృహదారణ్యకమున శాండిల్యవిద్యను విధించిరి. ఇట వీరు 'మనోమయోఽయం పురుషో భాస్సత్యం తస్మిన్నన్తర్హృదయే యథా వ్రీహిర్వా యవో వా స ఏష సర్వస్య వశీ సర్వస్యేశానః సర్వస్యాధిపతిః సర్వమిదం ప్రశాస్తి యదిదం కిఞ్చ' (బృ.7-6-1) ఈ పురుషుడు పరిశుద్ధమగు మనస్సుచే గ్రహింపదగినవాడు, ప్రకాశస్వరూపుడు, నిర్వికారుడు, హృదయాంతరాళమున వ్రీహియవలవలె సూక్ష్మముగ నుండువాడు, సర్వమును నియమించువాడు, సర్వమునకు శేషి, సకలజగత్తును పాలించువాడని తెల్పిరి. ఇందొక శంక కలదు.

శంక- పైన జెప్పినట్లు వాజసనేయులచే అగ్నిరహస్యమునను బృహదారణ్యకమునను విధింప బడిన శాండిల్యవిద్య యొక్కటేనా? లేక రెండుచోట్లను విధింపబడిన శాండిల్యవిద్యలు భిన్నములా?

పూర్వపక్షము- ఈరెండుచోట్లను సంయోగచోదనాఖ్యలయందెద్దియు భేదములేకున్నను బృహదారణ్యకమున జెప్పిన వశిత్వాది (నియన్తృత్వాది) గుణములు అగ్నిరహస్యమున పేర్కొనక పోవుటచే స్వరూపమునందు భేదము సిద్ధము. కావున నీ విద్యలు భిన్నములే యనిన,

సిద్ధాన్తము- అదిసరిగాదు. మనోమయత్వము ప్రాణశరీరత్వము భారూపత్వమను గుణములు రెండుచోట్లను సమానములే. ఒకచోట వశిత్వాదిగుణముల నధికముగను మరొకచోట సత్యసంకల్పత్వాదిగుణముల నధికముగను

చెప్పియున్నను, వశియన్నను (సర్వమును తన వశమున నుంచుకొనియుండువాడనినను) సత్యసంకల్పుడనిన నొక్కటిగాన, అనగా వశిత్వ సత్యసంకల్పత్వములు భిన్నగుణములుగావుకాన, నీరెండుచోట్లను విధింపబడిన శాండిల్యవిద్యయొక్కటియే యనుట యుక్తము. (సమానాధికరణము ముగిసెను.6.)

89. సంబన్ధాధికరణమ్ 3-3-7

374. సంబన్ధాదేవమన్యత్రాపి. 3-3-20.

టీ:-ఏవం = శాండిల్యవిద్యలోవలె, అన్యత్రాపి = అన్యమగు సత్త్వవిద్యయందును, సంబంధాత్ = ఏకవిద్యాసంబంధమువలన, నామద్వయోపసంహారము యుక్తము.

తా:-అగ్నిరహస్యబృహదారణ్యకములలోని శాండిల్యవిద్యలయందు విద్యైక్యమునుబట్టి గుణోపసంహారమెట్లు ఆవశ్యకమో, అట్లే బృహదారణ్యమున, అధిదైవతాధ్యాత్మములందు సత్త్వవిద్యైక్యమునుబట్టి, 'అహః అహం'అను నామద్వయానుసంధానమావశ్యకమగును.

బృహదారణ్యకే శ్రూయతే - 'సత్యం బ్రహ్మే'త్యుపక్రమ్య, 'తద్యత్ సత్యమసౌ స ఆదిత్యో య ఏష ఏతస్మిన్ మణ్డలే పురుషో యశ్చాయం దక్షిణేఽక్షన్' ఇత్యుపక్రమ్య ఆదిత్యమణ్డలేఽక్షిణి చ సత్యస్య బ్రహ్మణో వ్యాహృతిశరీరత్వేనోపాస్యత్వముక్త్వా 'తస్యోపనిషదహరిత్యధిదైవతమ్', 'తస్యోపనిషదహమిత్యధ్యాత్మమ్'ఇతి ద్వే ఉపనిషదౌ రహస్యనామనీ ఉపాసనశేషతయా ఆమ్నాయేతే. తే కిం యథాశ్రుతస్థానవిశేషనియతత్వేన వ్యవస్థితే, ఉతోభయత్రోభే అనియమేనేతి సంశయే, సత్యస్య వ్యాహృతిశరీరస్యైవోపాస్యస్య బ్రహ్మణో ద్వయోః స్థానయోః సంబన్ధాత్ ఉపాస్యైక్యేన రూపాభేదాత్ సంయోగాద్యభేదాచ్చ విద్యైక్యాదనియమేనేతి ప్రాప్తమ్. తదిదముచ్యతే - సమ్బన్ధాదేవమన్యత్రాపీతి. యథా మనోమయత్వాదిగుణ విశిష్టస్యైకత్వాదుపాస్యైక్యేన రూపాభేదాద్విద్యైక్యాద్గుణోపసంహారః, ఏవమన్యత్రాక్ష్యాదిత్యసంబన్ధినో బ్రహ్మణస్సత్యస్యైకత్వేన విద్యైక్యాదుభయోరుభయత్రోపసంహారః. 20.

శ్రీ.భా:-వాజసనేయులు సత్త్వవిద్యను విధించునపుడు,'సత్యం బ్రహ్మ' (బృ.7-4-2) అని మొదలిడి, 'తద్యత్సత్యమసౌ స ఆదిత్యో య ఏష ఏతస్మిన్మండలే పురుషో యశ్చాయం దక్షిణేఽక్షిన్ పురుషః' (బృ.7-5-1) ఈసత్యబ్రహ్మమే యీ ఆదిత్యమండలమునందలి సూర్యుడును, ఈదేహమునందలి దక్షిణనేత్రమునందలి పురుషుడును, అనుటచే వ్యాహృతి (భూః భువః సువః) శరీరునిగా నుపాసింపవలెనని ఉపదేశించి, ఆపై 'తస్యోపనిషదహరిత్యధిదైవతం' (బృ.7-5-3) ఆసత్యబ్రహ్మమున కధిదైవతమున ననగా ఆదిత్యమండలమున 'అహః'అను రహస్యనామము గలదనియు, 'తస్యోపనిషదహమిత్యధ్యాత్మం' అతనికి అధ్యాత్మమున అనగా కుడినేత్రమున 'అహం'అను రహస్యనామము గలదనియు చెప్పి ఈ రహస్యనామములను ఉపాసనాంగములుగ నుపదేశించిరి. ఇటనొక సంశయము గల్గుచున్నది.

శంక- శ్రుతివాక్యములచే నిర్దేశింపబడినట్లు, నీరెండునామములలో నొకదాని నధిదైవతమునను రెండవది అధ్యాత్మమునను, అనుసంధించవలెనా? లేక, నీ రెండు నామములను అధిదైవతమునను అధ్యాత్మమునను సమానముగ ననుసంధించుకొనవచ్చునా?

పూర్వపక్షము- అధిదైవత,అధ్యాత్మములనెడు నీరెంటియందును సత్యబ్రహ్మమే వ్యాహృతిశరీరుడుగా నుపాసింపబడుటచే నిచ్చట ఉపాస్యవస్తువునందెద్దియును భేదములేదు. మరియు నీరెండు తావులను సంయోగచోదనాదులు సహితము సమానములే. కావున ఇచ్చట విద్యైక్యము కలదు. అందువలన నీరెండు నామముల నధిదైవతమునను అధ్యాత్మమునను సమానముగ అనుసంధించుకొనవచ్చును. ఎట్లనిన అగ్నిరహస్యబృహదారణ్యకములలోని శాండిల్యవిద్యయందు మనోమయత్వాదిగుణవిశిష్టమగు బ్రహ్మము అనగా ఉపాస్యవస్తువు ఒక్కటియగుటచే ఉపాస్యవస్తుస్వరూపమున భేదము లేనందున, ఆరెండుతావులను

ఉపదేశింపబడిన ఉపాసనమొక్కటి యగుటనుబట్టి ఒకతావున నుపదేశింపబడిన గుణములను రెండవ తావునను తలచుకొనుట ఆవశ్యకమగునట్లు, ప్రకృతముననను అక్షి,ఆదిత్యస్థానములందు ఉపాసింపబడు సత్యబ్రహ్మమొక్కటియే ఐనందున స్వరూపభేదము లేకుండుటచే విద్యైక్యముండుటనుబట్టి అహః అనియు అహం అనియు నీరెండునామములను రెండుచోట్లను ఉపసంహరించుకొనుట ఆవశ్యకమనిన-

ఇత్యేవం ప్రాప్తే ప్రచక్ష్మహే --

అవ:-పైన జూపినట్లు అహః, అహం అనెడి రెండునామములు రెండుతావులను తలచుకొనవలసినవని ఏర్పడగా అందులకు సమాధానము చెప్పుటకై,

375. న వా విశేషాత్. 3-3-21.

టీ:-విశేషాత్ = (స్థానభేదమునుబట్టి) ఉపాస్యవస్తుస్వరూపమున భేదమున్నందున, న వా = రెండుపేర్లును రెండుచోట్ల ప్రాప్తింపవు.

తా:-స్థానభేదమునుబట్టి ఉపాస్యవస్తుస్వరూపమున భేదము కన్పడుచున్నందున, ప్రకృతమున విద్యైక్యములేదు. కావున నీ రెండునామములు ఉభయత్ర ప్రాప్తింపవు.

న వై తదస్తి, యద్విద్యైక్యాదుపసంహార ఇతి. కుతః? విశేషాత్. ఉపాస్యరూపవిశేషాత్. బ్రహ్మణ ఏకత్వేऽపి ఏకత్రాదిత్యమణ్డలస్థతయా ఉపాస్యత్వమ్, ఇతరత్రాక్ష్యాధారతయోపాస్యత్వమితి స్థానసమ్బన్ధిత్వభేదేన రూపభేదాద్విద్యాభేదః. నైవం శాణ్డిల్యవిద్యాయాః ఉపాస్యస్థానం భిద్యతే, ఉభయత్ర హృదయాధారత్వేనోపాస్యత్వాత్. అతో వ్యవస్థితే ఇతి. 21.

సిద్ధాన్తము- శాండిల్యవిద్యయందువలె ప్రకృతముననను విద్యైక్యముకలదనుకొని అందుచే 'అహః, అహం' అను రెండునామములను రెండుచోట్లను తలచవలెనని చెప్పతగదు. ఏలనన, ప్రకృతమున ఉపాస్యవస్తువు అనగా సత్యబ్రహ్మమొక్కటియేయైనను దానిని ఒకచోట ఆదిత్యమండలము మరొకచోట కుడినేత్రమున ఉండునట్టిదిగ ఉపాసింపవలెనని ఉపదేశించుటచే ఉపాస్యవస్తువగు సత్యబ్రహ్మయొక్క స్థానమున భేదముగలదు. ఇందుచే స్వరూపముననను భేదముగల్గును. కావున ప్రకృతమున విద్యైక్యములేదు. అగ్నిరహస్యబృహదారణ్యకములలోని శాండిల్యవిద్యలయందన్ననో, బ్రహ్మమును హృదయస్థానముననుండునట్టిదానినిగ ఉపాసింపవలెనని ఉపదేశించుటచే అచ్చట నిట్టి స్థానభేదము లేదు. కావున యేస్థానమున ఉపాసనాంగముగ నుపదేశించిన నామధేయము నాస్థానముననే యనుసంధించుకొనవలెనని సిద్ధమగు చున్నది.

376. దర్శయతి చ. 3-3-22.

టీ:-చ = మరియు, దర్శయతి = శ్రుతియే తెల్పుచున్నది.

తా:-మరియు నీ విషయమును శ్రుతియే తెల్పుచున్నది.

దర్శయతి చాక్ష్యాధారాదిత్యాధారయోర్గుణానుపసంహారం 'తస్యైతస్య తదేవ రూపం యదముష్య రూపమ్' ఇత్యాదినా రూపాద్యతిదేశేన. స్వతో హ్యప్రాప్తావతిదేశేన ప్రాప్త్యపేక్షా 22. (ఇతి సమ్బన్ధాధికరణమ్, 7.)

శ్రీ.భా:- అహః అహం అను రెండు నామములు రెండుచోట్లను తలచదగినవి కావని శ్రుతియే చెప్పుచున్నది. ఏలనన, 'తస్యైతస్య తదేవరూపం యదముష్య రూపం' ఈ ఆదిత్యపురుషుని రూపమెట్టిదియో, అట్టిదే యీ అక్షిపురుషుని రూపమున్ను అను శ్రుతివాక్యము హిరణ్యకేశాది రూపములు ఆదిత్యపురుషునికి గలవని ముందుగ తెల్పి యా హిరణ్యకేశాదిరూపములే అక్షిపురుషునికిగూడ కలవనితెల్పుచున్నది. విద్యైక్యము లేకపోవుటచే నొకచోట నుపదేశించిన రూపాదులు వేరొకచోట నుపసంహర్తవ్యములు కానందునగదా యిట్లతిదేశము

చేయవలసివచ్చెను. ఈ హేతువునుబట్టి యిచట విద్యైక్యములేదని స్పష్టమగుచున్నది. (సంబన్ధాధికరణము ముగిసెను. 7.)

90. సంభృత్యధికరణమ్ 3-3-8

377. సంభృతిద్యువ్యాప్త్యపి చాతః 3-3-23.

టీ:-సంభృతిద్యువ్యాప్తి- అపి చ=వీర్యసంభరణద్యులోకవ్యాప్తులును, అతః = స్థానభేదమునుబట్టి, (ఉపసంహర్తవ్యం = ఉపసంహరించుకొనదగినవి.)

తా:- వీర్యసంభరణ,ద్యులోకవ్యాప్తులను ఆయా స్థానభేదమునుబట్టి యుపసంహరించుకొనవలయునేగాని, వానిని ప్రతితావునను ఉపసంహరించుకొనకూడదు.

తైత్తిరీయకే రాణాయనీయానాం ఖిలేషు చ 'బ్రహ్మజ్యేష్ఠా వీర్యా సంభృతాని బ్రహ్మాగ్రే జ్యేష్ఠం దివమాతతాన, బ్రహ్మ భూతానాం ప్రథమోఽత జజ్ఞే తేనార్హతి బ్రహ్మణా స్పర్ధితుం కః' ఇతి బ్రహ్మణి జ్యేష్ఠానాం వీర్యాణాం సంభృతిః, ద్యువ్యాప్తిశ్చేత్యాది గుణజాతమామ్నాతమ్. తేషాముపాసనవిశేషమనారభ్యాధీతానాం గుణానాం సర్వాసు విద్యాసూపసంహారే ప్రాప్త ఉచ్యతే. సంభృతిద్యువ్యాప్త్యపీతి; సంభృతిద్యువ్యాప్తీతిసమాహారద్వన్ద్వత్వాదేకవద్భావః. సంభృత్యాదికమనారభ్యాధీతమపి అత ఏవ స్థానభేదాద్వ్యవస్థాప్యమ్; న సర్వత్రోపసంహర్తమ్. కథమనారభ్యాధీతానాం స్థానవిశేషనియతత్వమ్? స్వసామర్థ్యాదితి బ్రూమః. ద్యువ్యాప్తిస్తావత్ హృదయాద్యల్పస్థానగోచరాసు విద్యాసు నోపసంహర్తుం శక్యా. సంభృత్యాదయోఽపి తత్సహచారిణస్తత్తుల్యదేశా ఇత్యల్పస్థానవిషయాసు విద్యాస్వనుపసంహార్యాః. శాణ్డిల్యదహరాదివిద్యాస్వల్పస్థానవిషయాసు 'జ్యాయాన్ పృథివ్యాః', 'యావాన్వా అయమాకాశస్తావానేషోఽన్తర్హృదయ ఆకాశః' ఇత్యాదయస్తత్ర తత్రాశక్యోపసంహారాః మనోమయత్వాపహతపాప్మత్వాది విశిష్టస్యోపాస్యస్య మాహాత్మ్యప్రతిపాదనపరాః. 23. (ఇతి సంభృత్యధికరణమ్, 8.)

శ్రీ.భా:-తైత్తిరీయక,నారాయణీయక,ఖిలలయందు, ననగా విధినిషేధరహితవాక్యములయందు, 'బ్రహ్మజ్యేష్ఠా వీర్యాసంభృతాని బ్రహ్మాగ్రే జ్యేష్ఠం దివమాతతాన బ్రహ్మభూతానాం ప్రథమోఽత జజ్ఞే తేనార్హతి బ్రహ్మణా స్పర్ధితుం కః' అను శ్రుతివాక్యము బ్రహ్మము కారణముగాగల ఆకాశాదుల ఉత్పాదనాది శక్తులు బ్రహ్మముచే భరింపబడుటయు సర్వమునకును జ్యేష్ఠకారణమగు బ్రహ్మము ద్యులోకమును వ్యాపించియుండుటయు నీమొదలగు గుణములు బ్రహ్మమునకు గలవని తెల్పుచున్నది. ఇందొక సందియము గల్గుచున్నది.

శంక- ఈశ్రుతియందు చెప్పబడిన వీర్యసంభృతి, ద్యువ్యాప్త్యాదిగుణములు అన్ని విద్యలయందును అనుసంధించుకొనవలసినవా? లేక, అవి యుపదేశింపబడిన స్థానములందు మాత్రమే అనుసంధించు కొనవలసినవా?

పూర్వపక్షము- ఈగుణములు ఏదైననొక ఉపాసనముతో సంబంధించినవిగ చెప్పబడకపోవుటచే, ఇవి అన్నివిద్యలయందును తలచుకొనవలసినవనుట యుక్తమన్నచో,

సిద్ధాన్తము- వీర్యసంభృత్యాదిగుణములు ఇట్టి ఉపాసనమొనర్చునప్పుడు అనుసంధించవలసినవని శ్రుతియందు నిర్దేశించి చెప్పియుండకపోయినను, ఈగుణముల నన్ని ఉపాసనములందును అనుసంధించుకొనరాదు. అయితే స్థానభేదమునుబట్టి యిట్టిస్థానముతో సంబంధించిన విద్యయందు ఈగుణములు తలపదగినవనియు, తలచరానివనియు, నిశ్చయింపవలెను. ఈ గుణములొక విద్యనుగూర్చి చెప్పినవికావు. ఇట్లుండ, నివి యొక స్థానముతో సంబంధించినవని యెట్లు నిశ్చయింపనగునన్నచో, వాటి సామర్థ్యమునుబట్టి కనుగొనవలెను.. ఎట్లనిన, ఈశ్రుతియందు చెప్పబడిన ద్యువ్యాప్తి (ద్యులోకమును వ్యాపించియుండుట) అను గుణమును హృదయాద్యల్పస్థానములతో సంబంధించిన శాండిల్య,దహరాదివిద్యలందు అనుసంధించుకొనుట అశక్యము. మరియు వీర్యసంభృతియనబడు గుణము ద్యువ్యాప్తియనబడు గుణముతోగూడ శ్రుతియందుచెప్పుటచే నట్టి

ద్యువ్యాప్తి అనుగుణమును అనుసంధించుకొనదగిన విద్యలయందే దీనినిగూడ అనుసంధించుకొనవచ్చునేగాని, అల్పస్థానములతో సంబంధించిన విద్యలయందు దీని ననుసంధించుకొనుట అశక్యము. అయితే 'జ్యాయాన్పృథివ్యాః' (ఛా.3-14-3) అను శ్రుతివాక్యము శాండిల్యవిద్యయందు ఉపాస్యుడగు పరబ్రహ్మము పృథివ్యాదులకంటె గొప్పవాడనియు 'యావాన్వా అయమాకాశః తావానేషోఽన్తర్హృదయ ఆకాశః' (ఛా.8-1-3) అను శ్రుతివాక్యము దహరవిద్యయందు జెప్పబడిన హృదయాకాశము ఈపాంచభౌతికఆకాశముకంటె గొప్పదని చెప్పుచున్నను, శాండిల్యదహరాద్యల్పస్థానసంబంధులగు విద్యలయందట్టి గుణములు అనుసంధించుకొనుటకు అశక్యములు. కావున, నీపైశ్రుతులు మనోమయత్వాపహతపాప్మత్వాదివిశిష్టుడుగ నావిద్యలందు ఉపాస్యుడగు పరబ్రహ్మముయొక్క మాహాత్మ్యమును ప్రతిపాదించుటకై తగినవగుచున్నవి. (సంభృత్యధికరణము ముగిసెను. 8.)

91. పురుషవిద్యాధికరణమ్ 3-3-9

378. పురుషవిద్యాయామపి చేతరేషామనామ్నానాత్. 3-3-24.

టీ:-పురుషవిద్యాయామపి చ = ఉభయత్రను పురుషవిద్యయను పేరొక్కటియేయైనను, ఇతరేషాం అనామ్నానాత్ = ఒకచోటచెప్పబడిన గుణములు వేరొకచోట చెప్పబడకపోవుటచే (విద్యాభేదః = విద్యలకు భేదము, అస్తి = కలదు.)

తా:-ఛాందోగ్య,తైత్తిరీయఉపనిషత్తులయందు రెండుచోట్లను పురుషవిద్యయనెడి పేరొక్కటి యేయైనను, ఒకచోట చెప్పబడిన గుణములు వేరొకచోట చెప్పబడకపోవుటచే అందు చెప్పినపురుషవిద్యలకు భేదముకలదు.

తైత్తిరీయకే పురుషవిద్యాఽఽమ్నాయతే- 'తస్యైవం విదుషో యజ్ఞస్యాత్మా యజమానశ్శ్రద్ధా పత్నీ శరీరమిధ్మమురో వేదిర్లోమాని బర్హి'రిత్యాదికా. ఛాన్దోగ్యేఽపి పురుషవిద్యాఽఽమ్నాయతే. 'పురుషో వావ యజ్ఞస్తస్య యాని చతుర్వింశతిర్వర్షాణీ'త్యాదికా. తత్ర సంశయః -కిమత్ర విద్యా భిద్యతే, ఉత నేతి? పురుషవిద్యేతి నామైక్యాత్పురుషావయవేషు యజ్ఞావయవకల్పనసామ్యేన రూపైక్యాత్ తైత్తిరీయకే ఫలసంయోగాశ్రవణాత్ 'ప్రహషోడశం వర్షశతం జీవతీ'తి ఛాన్దోగ్యే శ్రుతస్యైవ పురుషవిద్యాఫలత్వాత్ఫలసంయోగస్యాప్యవిశేషాద్వి ద్యైక్యమ్.

శ్రీ.భా:-తైత్తిరీయులు పురుషవిద్యను చెప్పియున్నారు. అందు వీరు 'తస్యైవం విదుషో యజ్ఞస్యాత్మా యజమానశ్శ్రద్ధా పత్నీ శరీరమిధ్మమురో వేదిర్లోమాని బర్హిః'(తై.నా. 80) ఇత్యాది వాక్యములచే నిట్లెరిగిన విద్వాంసునియొక్క ఆత్మను యజ్ఞముయొక్క యజమానినిగాను, ఆస్తిక్యబుద్ధిని పత్నినిగాను, దేహమును సమిత్తుగాను, వక్షస్థలమును యజ్ఞవేదికగను, శరీరమునందలి వెంట్రుకలను (రోమములను) దర్భలుగను, శిఖను వేదముగను, హృదయమును పశువుగను, నిట్లు భావించి ఉపాసింపవలెనని చెప్పియుండిరి.

ఛందోగులును, పురుషవిద్యను చెప్పియుండిరి. ఇచట వీరు 'పురుషో వావ యజ్ఞః తస్య యాని చతుర్వింశతి వర్షాణి' (ఛా.3-16-1) అనువాక్యమున, పురుషుని యజ్ఞముగను వాని ఆయుస్సును మూడువిధములుగ విభజించి, ప్రాతర్మాధ్యందినసాయంసవనములుగాను, భోజనేచ్ఛాదులను దీక్షాదులనుగను అనుసంధించుకొనునది యని ఇట్లు పఠించిరి. ఇందొకసంశయమున్నది.

సంశయము- ఇట్లు ఛాందోగ్య,తైత్తిరీయోపనిషత్తులందు ఉపదేశించబడిన పురుషవిద్య యొక్కటి యేనా లేక భిన్నములా?

పూర్వపక్షము-ఈరెండుచోట్ల నుపదేశింపబడువిద్య పురుషవిద్యయనియే చెప్పబడుచున్నందున రెండుచోట్లను పురుషావయవములు యజ్ఞావయవములుగ భావించబడుటచేత విద్యాస్వరూపమున నెట్టి భేదమునులేదు. తైత్తిరీయకమున ఫలము చెప్పబడకపోవుటచే ఛాందోగ్యమున 'ప్ర హ షోడశం వర్షశతం జీవతి'

(ఛా.3-16-7)అనువాక్యమున చెప్పబడిన సంపూర్ణాయుర్దాయ ప్రాప్తియే (ఉభయత్ర) ఫలమగుటచే నీరెండుచోట్లను ఫలసంయోగమున భేదములేదు. కావున ఈరెండుచోట్లను చెప్పబడిన విద్యయొక్కటియే యనుట తగును.

ఇతి ప్రాప్త ఉచ్యతే- ఉభయత్రామ్నాతయోర్విద్యయోః పురుషవిద్యాత్వేఽపి విద్యాభేదోఽస్త్యేవ. కుతః? ఇతరేషామనామ్నానాత్. ఏకస్యాం శాఖాయామామ్నాతానాం గుణానామన్యత్రానామ్నానాత్. తథా హి- 'యత్సాయం ప్రాతర్మధ్యన్దినం చ తాని సవనానీత్యాదయస్తైత్తిరీయకే ఆమ్నాతాః ఛాన్దోగ్యే సవనత్వేన నామ్నాయన్తే. త్రేధా విభక్తం పురుషాయుషం ఛాన్దోగ్యే సవనత్వేన కల్ప్యతే. ఛాన్దోగ్యే శ్రుతానామశిశిషాదీనాం దీక్షాదిత్వకల్పనం తైత్తిరీయకే న కృతమ్; యజమానపత్న్యాదిపరికల్పనం చాన్యథా. అతో రూపముభయత్ర భిద్యతే. తథా ఫలసంయోగోఽపి భిద్యతే. తైత్తిరీయకే హి పూర్వానువాకే 'బ్రహ్మణే త్వా మహస ఓమిత్యాత్మానం యుఞ్జీతే'తి బ్రహ్మవిద్యామభిధాయ తత్ఫలత్వేన 'బ్రహ్మణో మహిమానమాప్నోతీత్యుక్త్వా 'తస్యైవంవిదుష' ఇత్యాదినా ఆమ్నాతాపురుషవిద్యా స్త్యైవ బ్రహ్మవిదుషో యజ్ఞత్వకల్పనమితి గమ్యతే. అతో బ్రహ్మవిద్యాఙ్గత్వాద్బ్రహ్మప్రాప్తిరేవాత్ర ఫలమ్. ఫలవత్సన్నిధానఫలం తదఙ్గమితి న్యాయాతైత్తిరీయకామ్నాతా పురుషవిద్యా బ్రహ్మవిద్యాఙ్గమితి గమ్యతే. ఛాన్దోగ్యే త్వాయుః ప్రాప్తిఫలా పురుషవిద్యేత్యుక్తమ్. అతో రూపసంయోగయోర్భేదాద్విద్యాభేద ఇత్యేకత్రామ్నాతానాం గుణానామితరత్రానుపసంహారః. 24. (ఇతి పురుషవిద్యాధికరణమ్, 9.)

సిద్ధాన్తము- ఛాందోగ్య,తైత్తిరీయ,ఉపనిషత్తులయందు రెండుతావులను చెప్పబడినది. పురుషవిద్యయేయైనను ఒకచోట చెప్పబడిన గుణములు, రెండవచోట చెప్పబడకపోవుటచే నిచటనుపదేశించిన విద్యలకు భేదమున్నట్లు స్పష్టపడుచున్నది. ఎట్లనిన, తైత్తిరీయులు సాయం ప్రాతర్మధ్యందినకాలములందు సవనత్రయముగ భావించునదియని చెప్పియుండిరి. ఛందోగులు అట్లుగాక పురుషుని ఆయుస్సును మూడుగ విభజించి దానిని సవనత్రయముగ భావించమనిరి. మరియు ఛందోగులు భోజనేచ్ఛాదులను దీక్షాదులుగ భావించిరి. తైత్తిరీయులు అట్లుగాదు. మరియు తైత్తిరీయకమున ఉపదేశింపబడిన యజమానపత్న్యాదిభావన ఛాందోగ్యమున వేరొకవిధమున చెప్పబడినది. ఈహేతువులచే నీరెంటియందును భేదముగలదు. మరియు తైత్తిరీయులు పూర్వానువాకమున 'బ్రహ్మణే త్వా మహస ఓమిత్యాత్మానం యుఞ్జీత' (తై.నా.79) అనువాక్యమున బ్రహ్మవిద్యనుపదేశించి ఆపై 'బ్రహ్మణో మహిమానమాప్నోతి' (తై.నా.80) అనువాక్యమున నిట్టి బ్రహ్మవిద్యకు పరబ్రహ్మముయొక్క మహిమను బొందుటయే ఫలమనిజెప్పి ఆపై 'తస్యైవం విదుషః' (తై.నా.80) అనువాక్యమున అట్టి బ్రహ్మవిద్యానిష్ఠునిగూర్చి ఉపదేశించిన పురుషవిద్య వానియందు యజ్ఞత్వభావనయే యని తెలియుచున్నది. కావున ఈపురుషవిద్య పూర్వానువాకమున ఉపదేశించిన బ్రహ్మవిద్యకు అంగభూతమగుటచే దీనికి బ్రహ్మప్రాప్తియే ఫలము. ఫలనిర్దేశపూర్వకముగ చెప్పబడిన దానిదగ్గర వేరొకటి ఫలనిర్దేశము చేయకయే చెప్పబడినచో నిది ఫలనిర్దేశపూర్వకముగ చెప్పబడిన దాని అంగమనుకొనుట న్యాయము. కావున తైత్తిరీయులచే పూర్వానువాకమున ఫలనిర్దేశపూర్వకముగ ఉపదేశింపబడిన బ్రహ్మవిద్యకు ఈ అనువాకమున ఫలనిర్దేశముచేయకయే ఉపదేశింపబడిన పురుషవిద్య అంగమని తెలియునది. ఛందోగులచే చెప్పబడిన పురుషవిద్యకు ఫలము సంపూర్ణాయుర్దాయ ప్రాప్తియని పైనచెప్పితిమి. పైనచెప్పిన హేతువులచే ఛందోగులయు తైత్తిరీయులయు పురుషవిద్యల స్వరూపమునను ఫలసంయోగమునను భేదము గలదు. ఇందుచే నిచట విద్యాభేదము కలదని సిద్ధము. కావున ఒకచోట చెప్పిన గుణములను వేరొకచోట తలచరాదు. (పురుషవిద్యాధికరణము ముగిసెను. 9)

92. వేధాద్యధికరణము

379. వేధాద్యర్థభేదాత్. 3-3-25.

టీ:-వేదాద్యర్థభేదాత్=అభిచార(అభిచారకర్మమనగా శత్రుహింసార్థము చేయబడు శ్యేనయాగము రక్తవాయస హోమము మొదలగు చేతబడి విద్యలు) అధ్యయనాదులందు 'శుక్రం ప్రవిధ్య' ఇత్యాదివాక్యములకు ఉపయోగము కన్పడుటచే నవి బ్రహ్మవిద్యాంగములు కావు.

తా:- భిన్నభిన్నశాఖలవారిచే ఉపనిషదారంభమున చెప్పబడిన 'శుక్రం ప్రవిధ్య' ఇత్యాదివాక్యములకు ప్రవర్గ్యాదికర్మలకును అభిచారఅధ్యయనాదుల వినియోగింపబడుటచే నవిబ్రహ్మవిద్య అఙ్గములు కావు.

అథర్వణికా ఉపనిషదారమ్భే 'శుక్రం ప్రవిధ్య హృదయం ప్రవిధ్యే'త్యాదీన్మన్త్రానధీయతే. సామగాశ్చ రహస్యబ్రాహ్మణారమ్భే 'దేవసవితః ప్రసువ యజ్ఞం ప్రసువే'త్యాద్యామనన్తి. కాఠకాస్తైత్తిరీయకాశ్చ 'శం నో మిత్రశ్శం వరుణ'ఇత్యాదికమ్. శాట్యాయనినశ్చ 'శ్వేతోకశ్వో హరినీలోకసీ'త్యాదికమ్. ఐతరేయినస్తు మహావ్రతబ్రాహ్మణమధీయతే 'ఇన్ద్రో హ వై వృత్రం హత్వా మహానభవది'త్యాది. కౌషీతకినోకపి మహావ్రతబ్రాహ్మణమేవ 'ప్రజాపతిర్వై సంవత్సరస్తస్యైష ఆత్మా యన్మహావ్రత'మితి. వాజసనేయినస్తు ప్రవర్గ్యబ్రాహ్మణం 'దేవా హ వై సత్రం నిషేదు'రిత్యాది. తత్ర సంశయః - కిముపనిషదారమ్భేష్వధీతాః 'శుక్రం ప్రవిధ్య', 'శం నో మిత్ర'ఇత్యాదయో మన్త్రాః ప్రవర్గ్యాదీని చ కర్మాణి విద్యాఙ్గమ్, ఉతనేతి. కిం యుక్తమ్? విద్యాఙ్గమితి. కుతః? సన్నిధిసమామ్నానాత్ విద్యాఙ్గత్వప్రతీతేః. యద్యపి 'శుక్రం ప్రవిధ్యే'త్యాదీనాం మన్త్రాణాం ప్రవర్గ్యాదేశ్చ కర్మణః శ్రుతిలిఙ్గవాక్యైర్బలవద్భిర్యథాయథం కర్మసు వినియోగో ఽవగమ్యతే; తథా పి 'శం నో మిత్రః', 'సహనావవత్వి'త్యాదేర్మన్త్రస్యాన్యత్ర వినియోగాభావాద్విద్యాధికారాచ్చ విద్యాఙ్గత్వమవర్జనీయమితి సర్వాసు విద్యాసు ఇమే మన్త్రాః ఉపసంహర్తవ్యాః.

శ్రీ.భా:-అథర్వణికులు ఉపనిషదారంభమున,'శుక్రం ప్రవిధ్య హృదయం ప్రవిధ్య' మొదలగు మంత్రముల చదువుచున్నారు. సామవేదులు రహస్యబ్రాహ్మణ ఆరంభమున 'దేవసవితః ప్రసువ యజ్ఞం ప్రసువ'మొదలగు మంత్రములను చదువుచున్నారు. కాఠకులు తైత్తిరీయులు ఉపనిషత్తుల ఆరంభమున 'శం నో మిత్రశ్శం వరుణః'మొదలగు మంత్రములు చదువుచున్నారు. శాట్యాయనులు ఉపనిషదారంభమున 'శ్వేతోకశ్వో హరినీలోకసి'మొదలగు మంత్రములను చదువుచున్నారు. ఐతరేయులు ఉపనిషదారంభమున 'ఇంద్రో హ వై వృత్రం హత్వా మహానభవన్' మొదలగు మహావ్రతబ్రాహ్మణమును పఠించుచున్నారు. కౌషీతకులును 'ప్రజాపతిర్వై సంవత్సరస్తస్యైష ఆత్మా యన్మహావ్రతమ్' మొదలగుమహావ్రత బ్రాహ్మణమునే చదువుచున్నారు. వాజసనేయులు ఉపనిషదారంభమున 'దేవా హవై సత్రం నిషేదుః' మొదలగు ప్రవర్గ్యబ్రాహ్మణమును చదువుచున్నారు. ఇందొకసంశయము గలదు.

సంశయము- ఉనిషదారంభమున చదువబడిన 'శుక్రం ప్రవిధ్య', 'శం నో మిత్రశ్శం వరుణః'ఇత్యాదిమంత్రములును, ప్రవర్గ్యాదికర్మలును ఆయా ఉపనిషత్తులయందు ఉపదేశింపబడిన విద్యలకు అంగములా? కావా?

పూర్వపక్షము- ఆయా ఉపనిషత్తులయందు ఉపదేశింపబడు విద్యల సన్నిధానమున చదువబడుటచే, నివి విద్యాంగములనుట యుక్తము. 'శుక్రం ప్రవిధ్య'ఇత్యాది మంత్రములకును ప్రవర్గ్యాదికర్మలకును, ఆయాకర్మలయందు వినియోగమున్నట్లు బలవత్ప్రమాణములగు శ్రుతిలింగవాక్యములవలన తెలియుచున్నను, 'శం నో మిత్రః', 'సహ నావవతు' ఇత్యాదిమంత్రములకు వినియోగమెచ్చటను లేనందువను ఇది విద్యాప్రకరణమున చదవబడినవైనందున తప్పక విద్యాంగములు గావలయును. కనుక ఈమంత్రముల నన్నివిద్యలయందును అనుసంధించుకొనవలయునన్నచో,

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే- వేధాద్యర్థభేదాత్ 'శుక్రం ప్రవిధ్య హృదయం ప్రవిధ్య', 'ఋతం వదిష్యామి సత్యం వదిష్యామి', ఋతమవాదిషం సత్యమవాదిషమ్', 'తేజస్వినావధీయతమస్తు మా విద్విషావహై'ఇత్యాదిభిర్లిఙ్గైరభిచారాధ్యయనాదిష్వేషాం వినియోగావగమాన్న విద్యాఙ్గత్వమ్. ఏతదుక్తం భవతి- 'యథా హృదయం ప్రవిధ్యే'త్యాదిమన్త్రసామర్థ్యాత్ 'శుక్రం

ప్రవిధ్యే'త్యాదీనామభిచారాదిశేషత్వమవగమ్యతే; 'ఏవమేవ ఋతం వదిష్యామి', 'తేజస్వినావధీతమస్త్వి'త్యాదిమన్త్రసామర్థ్యాదేవ స్వాధ్యాయశేషత్వం 'శం నో మిత్ర'ఇత్యాది మన్త్రాణామవగమ్యతే. అతో న తేషాం విద్యాఙ్గత్వమితి. 'శుక్రం ప్రవిధ్యే'త్యాదీనాం ప్రవర్గ్యాది బ్రాహ్మణానాం చేహ పాఠో దివాకీర్త్యత్వారణ్యేకానువాక్యత్వకృతః. 25. (ఇతి వేధాద్యధికరణమ్, 10.)

సిద్ధాంతము- 'శుక్రం ప్రవిధ్య హృదయం ప్రవిధ్య'ఇత్యాదిమంత్రము, ఓదేవతా! నాశత్రువు యొక్క పుంస్త్వమును భేదింపుము, వాని హృదయమును విదారింపుమని తెలియజేయుచున్నందునను, ఇట్లే 'ఋతం వదిష్యామి సత్యం వదిష్యామి'అను మంత్రము సరిగా ఉచ్చరించుచున్నాను, సత్యమును చెప్పుచున్నానని యు, 'ఋతమవాదిషమ్, సత్యమవాదిషమ్' అనుమంత్రము సరిగా ఉచ్చరించితిని, సత్యమును చెప్పితిననియు, 'తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై' అనుమంత్రము మాచేత అధ్యయనము చేయబడినది. తేజోవంతమగుగాక శిష్యాచార్యులమగు మా ఇద్దరకిని ద్వేషము కలుగకుండుగాక అని యిట్లు చెప్పుటచే నీ మంత్రములు అభిచారకర్మముతోను, వేదాధ్యయనముతోను సంబంధించినట్లు తెలియవచ్చుచున్న వనుటలో సందియము లేదు. కనుక ఈ మంత్రములు విద్యాంగములు అనగా ఉపాసనాంగములు ఎంతమాత్రమును గావు. 'హృదయం ప్రవిశ్య' ఇత్యాదిమంత్రమున చెప్పబడిన హృదయచ్ఛేదనాదిరూపమగు విషయమునుబట్టి 'శుక్రం ప్రవిధ్య'మొదలగు మంత్రములు అభిచారకర్మముతో సంబంధించియున్నట్లు తెలియురీతిని 'ఋతం వదిష్యామి సత్యం వదిష్యామి తేజస్వినావధీతమస్తు' ఇత్యాదిమంత్రములను పరిశీలించుటచే 'శం నో మిత్రశ్శం వరుణః' ఇత్యాదులు వేదాధ్యయనముతో సంబంధించినట్లు స్పష్టమగుచున్నది. కావున నీమంత్రములెంత మాత్రము ఉపాసనముతో సంబంధించినవి, అనగా ఉపాసనాంగములు కావు. ఐన 'శుక్రం ప్రవిధ్య' ఇత్యాది మంత్రములును ప్రవర్గ్యాది బ్రాహ్మణములును పగటివేళచదవరానివై (ఉపనిషత్తులవలె) అరణ్యమునందు చదువదగినవగుటచేత ఉపనిషదారంభమున పఠింపబడినవి. (వేధాద్యధికరణము ముగిసెను10.)

93. హాన్యధికరణమ్ 3-3-11

380. హానౌ తూపాయనశబ్దశేషత్వాత్కుశాచ్ఛందస్తుత్యుపగానవత్తదుక్తమ్ 3-3-26.

టీ:- తు = పూర్వపక్షమయుక్తము, కుశాచ్ఛందస్తుత్యుపగానవత్ = కుశాచ్ఛందస్తుత్యుపగానములందు ఒకశాఖ యందు చెప్పిన వాక్యము శాఖాంతరమున చెప్పబడిన వాక్యశేషమైనట్లు, ఉపాయనశబ్దశేషత్వాత్ = హానవాక్యమునకు ఉపాయనవాక్యము శేషమగుటచే, హానౌ = హానమునను సంధించుకొనుతావున ఉపాయనమును సహితము అనుసంధించుకొనునది, తత్ = అది, ఉక్తమ్ = పూర్వమీమాంసయందు చెప్పబడినది.

తా:-హానమునుగాని, ఉపాయనమునుగాని దేనినైనా నొక్కదానినిమాత్రము నొక్కవిద్యయందు అనుసంధించుకొన వలెననెడి పూర్వపక్షము అయుక్తము. ఏలనన, కుశాచ్ఛందస్తుత్యుపగానములందు ఒకశాఖయందు పఠింపబడినవాక్యము శాఖాంతరమున పఠింపబడిన వాక్యమునకు శేషమగునట్లు, హానవాక్యమునకు ఉపాయన వాక్యము శేషమగుటచే హానమునను సంధించుకొనుతావున ఉపాయనమును సహితము అనుసంధించుకొనునదని పూర్వమీమాంసమున చెప్పబడినది.

ఛన్దోగా ఆమనన్తి- 'అశ్వ ఇవ రోమాణి విధూయ పాపం చన్ద్ర ఇవ రాహోర్ముఖాత్ప్రముచ్య. ధూత్వా శరీరమకృతం కృతాత్మా బ్రహ్మలోకమభిసంభవామీ'తి. ఆథర్వణికాశ్చ 'తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనః పరమం సామ్యముపైతీ'తి. శాట్యాయనినస్తు 'తస్య పుత్రా దాయముపయన్తి సుహృదస్సాధు కృత్యాం ద్విషన్తః పాపకృత్యా'మిత్యాది. కౌషీతకినస్తు 'తత్సుకృతదుష్కృతే ధూనుతే తస్య ప్రియా జ్ఞాతయస్సుకృతముపయన్తి అప్రియా దుష్కృత'మితి. ఏవం క్వచిత్పుణ్యపాపయోర్హానిః క్వచిత్ప్రియాప్రియేషు తత్ప్రాప్తిః, క్వచిదుభయం చ శ్రుతమ్. తదుభయమేకైకవిద్యాయాం శ్రుతమపి సర్వవిద్యాఙ్గమాస్థేయం సర్వబ్రహ్మవిద్యానిష్ఠస్యాపి బ్రహ్మ ప్రాప్నువతః పుణ్యపాపప్రహాణస్యావశ్యంభావిత్వాత్;

ప్రహీణవిషయత్వాచ్చోపాయనస్య. తచ్చిన్తనం చ విధీయమానం సర్వవిద్యాఙ్గం భవితుమర్హతి. తత్రేదం విచార్యతే- హానిచిన్తనముపాయనచిన్తనముభయచిన్తనం చ వికల్పే(ల్పే)రన్, ఉపసంహ్రియేరన్ వా. కిం యుక్తమ్? వికల్పేరన్నితి. కుతః? పృథగామ్నానసామర్థ్యాత్. సముచ్చయే హి సర్వత్రోభయానుసన్ధానం స్యాత్. తచ్చ కౌషీతకివాక్యేనైవ సిద్ధమిత్యన్యత్ర ఆమ్నానమనర్థకమేవ స్యాత్. అతోఽనేకత్రామ్నానస్య వికల్ప ఏవ ప్రయోజనమ్. న చాధ్యేతృభేదేన పరిహర్తుం శక్యమనేకత్రామ్నానమ్. అవిశేషపునశ్శ్రవణం హ్యధ్యేతృభేదపరిహార్యమ్. అత్ర తు హానిరేవ ద్వయోశ్శాఖయోః ఉపాయనమేవ చైకస్యామ్. న చ విద్యాభేదేన వ్యవస్థాపయితుం శక్యమ్, సర్వశేషభూతమిదమనుసన్ధానమిత్యుక్తత్వాత్.

శ్రీభా:-బ్రహ్మప్రాప్తిరూపమగు మోక్షమును పొందునట్టి బ్రహ్మవేత్తయొక్క పుణ్యపాపములను గూర్చి పఠించునపుడు ఛందోగులు 'అశ్వ ఇవ రోమాణి విధూయ పాపం చంద్ర ఇవ రాహో ర్ముఖాత్ప్రముచ్య ధూత్వా శరీరమకృతం కృతాత్మా బ్రహ్మలోకమభిసంభవామి' (ఛా.8-13) అనువాక్యమున బ్రహ్మవేత్త అశ్వము రోమములను విదిలించివేయునట్లు పాపములను విదిలించి, రాహువునుండి చంద్రుడు బయల్వెడలునట్లు శరీరమునుండి బయల్వెడలి కృతార్థుడై అసృజ్యమానమగుబ్రహ్మ లోకమును పొందుచున్నాడని చెప్పియుండిరి.

ఆథర్వణికులు ఈసందర్భమున 'తథా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరంజనః పరమం సామ్యముపైతి' (ము.3-1-3) అను వాక్యమున బ్రహ్మవేత్త పుణ్యపాపములను విదిల్చి పరిశుద్ధుడై బ్రహ్మముతో పరమసామ్యమును పొందుచున్నాడనియు చెప్పుచుండిరి.

శాట్యాయనులు ఈసందర్భమున 'తస్య పుత్రా దాయముపయన్తి సుహృదస్సాధుకృత్యాం ద్విషన్తః పాపకృత్యామ్' అనువాక్యమున బ్రహ్మవేత్తయొక్క పుత్రులు వానిదాయలబ్ధమగు ద్రవ్యమును పొందుదురు. సుకృతకర్మలను వాని మిత్రులును, పాపకర్మలను వాని శత్రువులును పొందుదురని చెప్పుచున్నారు.

కౌషీతకులు 'తత్సుకృతదుష్కృతే తస్య ప్రియా జ్ఞాతయః సుకృతముపయన్తి అప్రియా దుష్కృతమ్' (కౌ.1-4) అనువాక్యమున బ్రహ్మవేత్తయగు పురుషుడు తన సుకృతదుష్కృతములను విదుల్చును. వానికి ప్రియులగు జ్ఞాతులు సుకృతములను అప్రియులగు జ్ఞాతులు దుష్కృతములనున్ను పొందుదురని చదువుచున్నారు.

పైన చెప్పిన శ్రుతివాక్యములలో కొన్నిచోట్ల సుకృతదుష్కృతములు బ్రహ్మవేత్తను విడుచునని తెలియుచున్నది. కొన్నిచోట్ల వాని ప్రియులగు జ్ఞాతులు సుకృతమును అప్రియులగు జ్ఞాతులు దుష్కృతమును పొందుదురని తెలియుచున్నది. మరి కొన్నిచోట్ల రెండును తెలియుచున్నవి.

బ్రహ్మప్రాప్తికిఉపాయములుగా శ్రుతులందు విధించిన ఉపాసనములలో దేనిననుష్ఠించినను బ్రహ్మమును పొందువాడు పుణ్యపాపరహితుడు తప్పక కావలెను. ఇట్లు పుణ్యపాపరాహిత్యమును తెల్పుటకై శ్రుతులు బ్రహ్మవేత్తయొక్క పుణ్యములనతని స్నేహితులును, పాపములను శత్రువులును పొందుచున్నారని తెల్పుచున్నవి. బ్రహ్మవేత్త పుణ్యపాపములను విదుల్చుచున్నాడని ఒక విద్యయందును, అతని పుణ్యమును మిత్రులును పాపములను శత్రువులును పొందుచున్నారని మరొకవిద్యయందును చెప్పియున్నను, అనగానీరెంటిని ప్రతివిద్యయందును పఠించకున్నను, వీనిలో నేవిద్య ననుష్ఠించినను పుణ్యపాపరాహిత్యము అవుసరమగుటచేత నీరెండును అన్నివిద్యలకు అంగములు కాదగినవి. ఇటనొకటి విచారించవలెను.

సంశయము- పైశ్రుతివాక్యములందు చెప్పబడిన హాన చింతన (విద్వాంసుడు పాపములను విదుల్చుచున్నాడనెడి అనుసంధానము) ఉపాయచింతన (విద్వాంసుని పుణ్యపాపములను ప్రియాప్రియులు పొందుచున్నారనెడి అనుసంధానము). తదుభయచింతనము (ఈరెంటిని అనుసంధిరిచుకొనుటయు) లలో దేనినైన నొకదానిని మాత్రము ఒక్కవిద్యయందుమాత్ర మనుసంధించుకొనవలెనా?లేక అన్నిటిని ప్రతివిద్యయందు అనుసంధించుకొనవలయునా?

పూర్వపక్షము- హానోపాయనములను ప్రత్యేకముగ చదివియుండుటచే అనగా నొకచోట హానమును మాత్రము, మరొకచోట ఉపాయనమును మాత్రము చదివియుండుటచేత హానమునైనను ఉపాయనమునైనను దేనినైన నొకదాని నొక విద్యయందనుసంధింపవలెనని తెలియవచ్చుచున్నది. హానోపాయనములను రెంటిని యితరత్ర ఉపసంహరించుకొనుచో ఈ రెంటిని ప్రతివిద్యయందును అనుసంధించుకొనవలెనే? అట్లగుచో, కౌషీతకశాఖయందు హానోపాయనములు రెండును చదువబడినవగుచు, ఇతరశాఖలయందు ఉపసంహరింప బడుచున్నవిగాన, వానిననేకచోట్ల చదువవలసిన యావశ్యకమేమున్నది. ఇట్లొకచోట చదివినమాత్రమున నన్నితావులను సంప్రాప్తమగుచుండ, మరల పఠించుట నిరర్థకము, కనుక ననేకతావులు హానోపాయనములను ప్రత్యేకించి పఠించుటకు ప్రయోజనము హానమునైనను ఉపాయనమునైనను దేనినైన నొక దానిని మాత్రము నొకతావున ననుసంధింపవలెననియే సూచితము. శ్రోతలనేకులగుటచే అనేకులకు అనేకతావుల వీని నుపదేశించియుండిరిగాన, నిట్లు చెప్పుట నిరర్థకము కాదని యందువేమో? ఇది సరియగు సమాధానముగాదు. ఏలనన, ఒకచోట ప్రతిపాదించిన దానినే అనేకచోట్ల నదేవిధముగ ప్రతిపాదించియుండినచో, వక్తలుగాని శ్రోతలుగాని యనేకులైనందున ననేకచోట్ల నొకవిషయము నొకేవిధముగ ప్రతిపాదించిరిగాన మరలమరల ప్రతిపాదించుట నిరర్థకముకాదనుట సరియగు సమాధానమే. ప్రస్తుతమున నట్లుగాక, రెండు శాఖలయందును హానమాత్రము పఠింపబడెను. ఒక శాఖయందు ఉపాయనము మాత్రము పఠింపబడెను. విద్యాభేదముండుటచే [కొన్ని తావుల హానము, మరికొన్నితావుల ఉపాయనముమాత్రము పఠింపబడెననినచో, అట్లు చెప్పరాదు. ఏలనన, అన్ని విద్యలయందును హానోపాయనములు అంగములుగ అనుసంధాతవ్యములని ముందే చెప్పబడెను. కావున విద్యాభేదమెంత మాత్రము కారణము గానేరదు కనుక హానమునైనను, ఉపాయనమునైనను,దేనినైననొకతావున మాత్రము అనుసంధించుకొనవలెననుట యుక్తమనినచో-

అత్రేదముచ్యతే- హానౌ తూపాయనశబ్దశేషత్వాదితి. తుశబ్దః పక్షం వ్యావర్తయతి. హానావితి ప్రదర్శనార్థమ్. కేవలాయాం హానౌ కేవలే చోపాయనే శ్రూయమాణే తయోరితరేతరసముచ్చయోఽవశ్యంభావీ. కుతః? ఉపాయనశబ్దశేషత్వాత్- ఉపాయనశబ్దస్య హానివాక్యశేషత్వాత్. ఉపాయనవాక్యస్య హి హానివాక్యశేషత్వమేవోచితమ్. విదుషాత్యక్తయోః పుణ్యపాపయోః ప్రవేశస్థానవాచిత్వాదుపాయనవాక్యస్య. ప్రదేశాన్తరామ్నాతస్య వాక్యస్య ప్రదేశాన్తరామ్నాతవాక్యశేషత్వే దృష్టాన్తా ఉపన్యస్యన్తే కుశాచ్ఛన్దస్స్తుత్యుపగానవదితి. కాలాపినః 'కుశా వానస్పత్యా' ఇత్యామనన్తి. శాట్యాయనినాం తు 'ఔదుమ్బర్యః కుశా' ఇతి వాక్యం సామాన్యేన వానస్పత్యత్వేనావగతాః కుశాః ఔదుమ్బర్య ఇతి విశింషత్తద్వాక్యశేషతామాపద్యతే. తథా దేవాసురాణాం ఛన్దోభిరిత్యాదినా అవిశేషేణ దేవాసురాణాం ఛన్దసాం ప్రసఙ్గే దేవచ్ఛన్దాంసి పూర్వమితి వచనం క్రమవిశేషం ప్రతిపాదయత్తద్వాక్యశేషతాంగచ్ఛతి.తథా 'హిరణ్యేన షోడశినః స్తోత్రముపాకరోతీ'తివిశేషేణ ప్రాప్తే 'సమయావిషితే సూర్యే షోడశినః స్తోత్రముపాకరోతీ'తి విశేషవిషయం వాక్యం తద్వాక్యశేషతాం భజతే. తథా 'ఋత్విజ ఉపగాయన్తీ'త్యవిశేషప్రాప్తస్య 'నాధ్వర్యురుపగాయే'దితి వాక్యమనధ్వర్యువిషయతామవగమయత్తద్వాక్యశేషత్వమృచ్ఛతి. ఏవం సామాన్యేనావగతమర్థం విశేషే వ్యవస్థాపయితుం క్షమస్య వాక్యస్య తచ్ఛేషత్వమనభ్యుపగచ్ఛద్భిస్తయోరర్థయోర్వికల్పస్సమాశ్రయితవ్యః; స చ సంభవన్త్యాం గతౌ న యుజ్యతే. తదుక్తం పూర్వస్మిన్కాణ్డే 'అపి తు వాక్యశేషస్స్యాదన్యాయ్యత్వాద్వికల్పస్య విధీనామేకదేశః స్యా'దితి. తదేవం కేవలహానోపాయనవాక్యయోరేకవాక్యత్వాత్కేవలస్య హానస్య కేవలస్య చోపాయనస్యాభావాద్వికల్పో నోపపద్యతే. కౌషితకినాముభయామ్నానమవిశేషపునశ్శ్రవణత్వేన ప్రతిపత్తృభేదాదవిరుద్ధమ్. 26. (ఇతి హాన్యధికరణమ్, 11)

సిద్ధాంతము- ఒకతావున హానముమాత్రము, మరొకతావున ఉపాయనముమాత్రము చదువబడియున్నను హానప్రతిపాదకవాక్యమునకు ఉపాయనప్రతిపాదకవాక్యము శేషమగుటచే, హానోపాయనములను రెంటినిప్రతివిద్య యందును ఉపసంహరించుకొనవలెను. హానవాక్యము పుణ్యపాపములు విద్యాంసుని ఎడబాయుచున్నవని తెల్పగా,

ఉపాయనవాక్యమట్లు విద్వాంసుని యెడబాసినవియగు పుణ్యపాపములు పోవునట్టి ప్రదేశములను వివరించుచుండుటచే హానవాక్యమునకు ఉపాయనవాక్యము శేషమగుట ఉచితమే. ఒకతావున పఠింపబడిన హానవాక్యమునకు వేరొకతావున పఠింపబడిన ఉపాయనవాక్యము శేషమెట్లు కాదగునని శంకింపపనిలేదు. ఏలనన, ఒకతావున పఠింపబడిన వాక్యమునకు వేరొకతావున పఠింపబడిన వాక్యము శేషమగు విషయమై కుశాచ్ఛన్దస్తుత్యుపగానాద్యనేక దృష్టాంతములు గలవు.]

ఎట్లనిన 'కుశావానస్పత్యాః' అనుకాలాపుల శ్రుతియందు కుశలకు వనస్పతి ప్రభవత్వము సామాన్యముగ జెప్పబడినది. 'ఔదుంబర్యః కుశాః' అను శాట్యాయనుల విశేషవచనమువలన ఆకుశలు ఔదుంబరములని సిద్ధించుచున్నది. ఇచట కాపాలులవాక్యమునకు శాట్యాయనుల వాక్యము శేషమగుచున్నది. అనగా కాపాలులవాక్యముచే చెప్పబడిన దానిని శాట్యాయనుల వాక్యము పూర్తిచేయునది యగుచున్నది.

మరియు, 'దేవాసురాణాం ఛన్దోభిః' అనువాక్యము దేవాసురఛన్దస్సులచేనని మాత్రము చెప్పుచున్నది. ఇచట దేవాసురఛన్దస్సులు సామాన్యముగా ప్రాప్తించుటచేత, వీనిలో దేనిని ముందుగ ప్రయోగింపవలెనో, దేనిని తరువాత ప్రయోగింపవలెనో నిశ్చయములేకయుండగా, 'దేవచ్ఛన్దాంసి పూర్వం' అనుపైంగిరహస్యబ్రాహ్మణము దేవచ్ఛన్దస్సులను పూర్వము ప్రయోగింపవలెననుచు దేవాసురఛన్దస్సులను ప్రయోగించు క్రమవిశేషమును జూపించుటచే 'దేవాసురాణాం ఛన్దోభిః' అను వాక్యమునకిది శేషమగుచున్నది.

మరియు, 'హిరణ్యేన షోడశినః స్తోత్రముపాకరోతి' అను శ్రుతివాక్యము అతియాత్రయాగమునందు, షోడశిగ్రహాంగభూతమగు స్తోత్రమును విధించుచున్నది. ఈవాక్యమునందట్టి స్తోత్రమునకు కాలవిశేషము చెప్పబడకపోవుటచే, అన్నికాలములయందును సామాన్యముగ నీ స్తోత్రము ప్రాప్తింపగా, 'సమయాధ్యుషితే సూర్యే షోడశినః స్తోత్రముపాకరోతి' అను ఋగ్వాక్యము సూర్యోదయమై కాకుండుసమయమున నీ స్తోత్రమును చేయవలెననుచు షోడశిగ్రహస్తోత్రమునకు కాలవిశేషమును విధించుటచే నీఋగ్వాక్యము పైవాక్యమునకు శేషమగుచున్నది.

మరియు 'ఋత్విజ ఉపగాయంతి' అను వాక్యమువలన సామాన్యముగ ఋత్విక్కులందరు గానము చేయవలెనని ప్రాప్తించగా 'నాధ్వర్యురుపగాయతి' అను కాలాపులవాక్యము అధ్వర్యుడు గానముచేయడనుచు అధ్వర్యుడు తప్ప తక్కినవారుమాత్రము గానము చేయవలెనని విశేషమును తెల్పుచున్నది.

ఇట్లు ఏదైననొకవిషయమును సామాన్యముగ స్థాపించు వాక్యమునకు ఆ విషయమునే విశేషముగ నిర్ధారణచేయునట్టి వాక్యాంతరము శేషభూతమని అంగీకరింపని యెడల వికల్పమునే ఆశ్రయింపవలెను. అనగా నారెంటిలో నేదైననొకదానియందు జెప్పియున్నట్లు మాత్రము అనుష్ఠింపవచ్చునని ప్రాప్తించును. అయితే అట్టివాక్యములకుగల ఏకవాక్యత అనునది శేషత్వమును సంఘటింపజేయదగియుండగా వికల్పమునాశ్రయించుట తగదని పూర్వమీమాంసకులు 'అపి తు వాక్యశేషత్వాదన్యాయ్యత్వాద్వికల్పస్య విధీనాం ఏకదేశః స్యాత్' (పూ.మీ. 10-8-15)అను సూత్రముచే చెప్పియున్నారు. [దీక్షతో న జుహోతి అను శ్రుతివాక్యము దీక్షితుడు హోమము చేయకూడదు అని తెల్పుచున్నది.'యావజ్జీవమగ్నిహోత్రం జుహుయాత్' అను శ్రుతివాక్యము బ్రతికియున్నంత వరకును హోమముచేయవలెనని తెల్పుచున్నది. ఇందు వికల్పమునాశ్రయించి మొదటి వాక్యము ప్రకారము హోమము చేయకయే యుండుటగాని, లేక రెండవవాక్యము ప్రకారము హోమమును చేయుచువేయుండుటగాని ప్రాప్తించగా పూర్వమీమాంసకులు మొదటి వాక్యమును రెండవవాక్యమునకు శేషముగాగొని దీక్షితుడుగ ఉండునపుడుమాత్రము హోమము చేయరాదనియు, తక్కిన సమయములందు ఎల్లకాలము హోమము

చేయవలెననియు నిర్ణయించిరి. పైనజెప్పిన పూర్వమీమాంసా సూత్రమునకు 'అపి తు వాక్యశేషత్వాత్ ఇతర పర్యుదాసస్స్యాత్ప్రతిషేధే వికల్పస్స్యాత్' అను పాఠభేదము పూర్వమీమాంసాగ్రంథములందు గన్పించుచున్నది.]

ఈపైనచెప్పినట్లు హానోపాయనవాక్యములకు ఏకవాక్యత ఘటింపుచుండుటచే కేవలహానముగాని కేవలఉపాయనముగాని ప్రమాణసిద్ధము కానందున ఒక్కొక్కవిద్యయందునువానిలో దేనినైన నొకదానిని మాత్రము అనుసంధించుకొనవలెననుట యుక్తముగాదు. కౌషీతకులు హానోపాయనములను రెంటిని ఇతరస్థలములందు పఠించినట్లే పఠించుటచే అందుండు పునరుక్తి శ్రోతృభేదమునుబట్టి యుండునదియని యెఱుగునది. (హాన్యధికరణము ముగిసెను. 11.)

94.సామ్పరాయాధికరణము.

381. సామ్పరాయే తర్తవ్యాభావాత్తథా హ్యన్యే. 3-3-27.

టీ:-సామ్పరాయే = దేహములోనుండి జీవుడు బయల్వెడలు సమయమున, (సుకృతదుష్కృతే = బ్రహ్మవేత్తను పుణ్యపాపములు, హీయేతే = విడుచుచున్నవి. ఏలననగా) తర్తవ్యాభావాత్ = తర్వాతవానివలన బొందవలసినది మఱెద్దియును లేనందున, తథాహి = అట్లేకదా, అన్యే = ఇతరశాఖలవారు (పఠన్తి = పఠించుచున్నారు.)

తా:-దేహములోనుండి జీవుడు బయల్వెడలిన తర్వాత పుణ్యపాపములువలన బ్రహ్మవేత్తపొందవలసిన దెద్దియును లేనందున, దేహవియోగకాలముననే అవి యీతనిని వదలుచున్నవని ఏర్పడుచున్నది. అట్లేగదా ఇతరశాఖలవారు కొందరు పఠించుచున్నారు.

సుకృతదుష్కృతయోర్హానముపాయనం చ సర్వాసు విద్యాసు చిన్తనీయ మిత్యుక్తమ్. తద్ధానం కిందేహవియోగకాలే, దేహాదుత్క్రాన్తస్యాధ్వనిచ, ఉత దేహవియోగకాల ఏవేతి విశయే, ఉభయత్రేతి యుక్తమ్, ఉభయథా శ్రుతత్వాత్. ఏవం హి కౌషీతకినస్సమామనన్తి 'స ఏతం దేవయానం పన్థానమాపద్యాగ్నిలోకమాగచ్ఛతీ'త్యుపక్రమ్య 'స ఆగచ్ఛతి విరజాం నదీం తాం మనసాऽత్యేతి తత్సుకృతదుష్కృతే ధూనుత'ఇతి. అత్ర వాక్యే అధ్వని సుకృతదుష్కృతహానిః ప్రతీయతే. తాణ్డినస్తు 'అశ్వ ఇవ రోమాణి విధూయ పాపం చన్ద్ర ఇవ రాహోర్ముఖాత్ప్రముచ్య, ధూత్వా శరీరమకృతం కృతాత్మా బ్రహ్మలోకమభిసంభవామీ'తి. అత్ర తు దేహవియోగకాల ఇతి ప్రతీయతే. శాట్యాయనకే పి 'తస్య పుత్రా దాయముపయన్తి సుహృదస్సాధుకృత్యాం ద్విషన్తః పాపకృత్యా'మితి పుత్రేషు దాయసంక్రాన్తిసమకాలం సుకృతదుష్కృతసంక్రమణం శ్రూయమాణం దేహవియోగకాల ఇతి గమ్యతే. అతస్సుకృతదుష్కృతయోరేకదేశో దేహవియోగకాలే హీయతే, శేషస్త్వధ్వని.

శ్రీ.భా:-బ్రహ్మవేత్త సుకృతదుష్కృతముల నెడబాయుటయు, అట్లు వానిచే నెడబాయబడిన సుకృతదుష్కృతములు వాని ప్రియాప్రియులకు చెందుటయను నీరెంటిని ప్రతివిద్యయందుననుసంధించుకొనవలెనని వెనుకటి అధికరణమున నిర్ణయింపబడెను.

ఇట్లు బ్రహ్మవేత్తకు కలుగు సుకృతదుష్కృత వియోగములనుగూర్చి సంశయమొకటి కల్గుచున్నది.

సంశయము- పైనచెప్పినట్లు బ్రహ్మవేత్తకు కల్గు సుకృతదుష్కృతవియోగము దేహవియోగకాలమునందును ఈ దేహమువీడి దేవయానమార్గమున పోవునట్టి సమయమున మార్గమధ్యమున కలుగుచున్నదా? లేక దేహవియోగకాలమునందే కల్గుచున్నదా?

పూర్వపక్షము- బ్రహ్మవేత్తకు దేహవియోగకాలమున, దేవయానమార్గమధ్యముననున్ను సుకృతదుష్కృత వియోగము కల్గుచున్నట్లు శ్రుతులవలన తెలియుచుండుటచే, నీ రెండుసమయములందును అతనికట్టి సుకృతదుష్కృత వియోగము కల్గుచున్నదనుట యుక్తము.

ఎట్లనిన- కౌషీతకులు 'స ఏతం దేవయానం పన్థానమాపద్య అగ్నిలోకమాగచ్ఛతి' (కౌ.1-3-4) ఇత్యాది వాక్యమున బ్రహ్మవేత్త దేవయానమార్గమునపోయి, అగ్న్యాదిలోకములను పొందుచున్నాడని ఇట్లు చెప్పుటకు

మొదలిడి ఆపై 'స ఆగచ్ఛతి విరజాం నదీం తాం మనసాऽత్యేతి తత్సుకృతదుష్కృతే ధూనుతే' అనువాక్యమున నతడు విరజనుపొంది దానినిమనసుచే దాటి సుకృతదుష్కృతములను విదిల్చుచున్నాడని చెప్పియుండుటచే, బ్రహ్మవేత్తకు దేవయానమార్గమధ్యమున సుకృతదుష్కృతవియోగము కల్గునట్లు తెల్పియుండిరి.

మరియు, తాండిన్యులు 'అశ్వ ఇవ రోమాణి విధూయ చంద్ర ఇవ రాహోర్ముఖాత్ప్రముచ్య । ధూత్వా శరీరమకృతం కృతాత్మా బ్రహ్మలోకమభిసంభవామి॥' అనువాక్యమున బ్రహ్మవేత్త అశ్వము, రోమములను విదిల్చినట్లు పాపములను విదిల్చి రాహుముఖమునుండి చంద్రుడు బయల్వెడలునట్లు శరీరమునుండి బయల్వెడలి కృతార్థుడై నిత్యమగు పరమపదమును పొందుచున్నాడనుటచే బ్రహ్మవేత్తకు శరీరవియోగ కాలముననే సుకృతదుష్కృతవియోగము కలుగుచున్నదని తెలిపిరి.

మరియు, శాట్యాయినులు 'తస్య పుత్రాదాయముపయంతి సుహృదస్సాధుకృత్యాం ద్విషన్తః పాపకృత్యామ్' అనువాక్యమున బ్రహ్మవేత్తయొక్క పుత్రులు వాని దాయలబ్ధమగు ద్రవ్యమును పొందుదురు. సుకృతకర్మలను వాని మిత్రులును, పాపకర్మలను వాని శత్రువులును పొందుదురని దాయలబ్ధముతోనే సుకృతదుష్కతములు విడచుచున్నవనుటచే శరీరవియోగముననే ఈ రెండును కలుగుచున్నవని తెలియుచున్నది.

ఈపై శ్రుతులవలన దేహవియోగసమయముననుు, మార్గమధ్యముననుు బ్రహ్మవేత్తకు నీ రెండు సమయములందును సుకృతదుష్కృతవియోగము కలుగుచున్నట్లు తెలియుచున్నది. కావున బ్రహ్మవేత్తయొక్క సుకృతదుష్కృతములలో కొంతభాగము దేహవియోగసమయముననుు శేషించినది దేవయానమార్గముననుు నశించుననుట యుక్తమనిన,

ఇతి ప్రాప్తఉచ్యతే- సామ్పరాయే ఇతి. సామ్పరాయే-దేహాదపక్రమణకాల ఏవ విదుషస్సుకృతదుష్కృతే నిరవశేషం హీయేతే. కుతః? తర్తవ్యాభావాత్. విదుషో దేహవియోగాత్పశ్చాత్సుకృతదుష్కృతాభ్యాం తరితవ్యభోగాభావాత్. విద్యాఫలభూతబ్రహ్మప్రాప్తివ్యతిరేకేణ హి సుకృతదుష్కృతాభ్యాం భోక్తవ్యే సుఖదుఃఖే న విద్యేతే. తథాహ్యన్యే దేహవియోగాదూర్ధ్వం బ్రహ్మప్రాప్తివ్యతిరిక్తసుఖదుఃఖోపభోగాభావమధీయతే- 'అశరీరం వా వ సన్తం న ప్రియాప్రియే స్పృశతః', 'ఏష సంప్రసాదోऽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరం జ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే', 'తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యేऽథ సంపత్స్యే' ఇతి. 27.

సిద్ధాంతము- ఇట్లు చెప్పరాదు. శరీరవియోగకాలముననే బ్రహ్మవేత్తయొక్క సుకృతదుష్కృతములు నిశ్శేషములుగ నశించుచున్నవి. ఎట్లన శరీరవియోగానంతరము బ్రహ్మవేత్త సుకృతదుష్కృతములవలన పొందవలసిన భోగములు లేవు. బ్రహ్మవిద్యాప్రాప్తిఫలమగు బ్రహ్మప్రాప్త్యనుభవమొక్కటే కలదు. కనుకనే, ఛందోగులు 'అశరీరం వా వసన్తం న ప్రియాప్రియే స్పృశతః' అను వాక్యమున శరీరరహితునికి అనగా, శరీరమును విడిచిన వానికి సుఖదుఃఖానుభవము లేదనియు 'ఏష సమ్ప్రసాదోऽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభిసంపద్యతే' అను వాక్యమున ఈ జీవుడు శరీరమునుండి బయల్వెడలి, పరంజ్యోతిస్సును పొంది స్వస్వరూపముతో అభినిష్పన్నుడగుననియు,'తస్య తావదేవ చిరం యావన్నవిమోక్ష్యేऽథ సమ్పత్స్యే' అనువాక్యమున బ్రహ్మవేత్త ఈ శరీరమును వదలువరకే అతనికి మోక్షము పొందుటకు విలంబము. ఆపై నతడు మోక్షమును పొందు చున్నాడని చెప్పుచు బ్రహ్మవేత్తకు దేహవియోగానంతరము బ్రహ్మప్రాప్తితప్ప సుఖదుఃఖానుభవ మెద్దియును లేదని తెల్పుచున్నారు.

382. ఛందత ఉభయావిరోధాత్ 3-3-28.

టీ:- **ఉభయావిరోధాత్** = శ్రుతులకును వస్తుస్థితికిని విరోధములేకుండ, **ఛందతః** = ఇష్టానుగుణముగ పదములనన్వయించుకొనవచ్చును.

తా:- శ్రుతులకును, వస్తుస్థితికిని విరోధములేకుండ యథేష్టముగ పదములనన్వయించుకొనునది.

ఏవమర్థస్వాభావ్యాత్సుకృతదుష్కృతహానికాలేఽవధృతే సత్యుభయావిరోధేన-శ్రుతేరర్థస్వభావస్య చావిరోధేన ఛన్దతః-యథేష్టం పదానామన్వయో వర్ణనీయః. కౌషీతకివాక్యే 'తత్సుకృతదుష్కృతే ధూనుత'ఇతి చరమశ్రుతో వాక్యావయవః 'ఏతం దేవయానం పన్థానమాపద్యే'తి ప్రథమశ్రుతావయవాత్ప్రాగనుగమయితవ్య ఇత్యర్థః. 28.

శ్రీ.భా:-వస్తుస్థితినిబట్టి అనగా, శరీరవియోగానంతరము బ్రహ్మప్రాప్తితప్ప సుకృత దుష్కృతకర్మఫలములగు సుఖదుఃఖముల అనుభవము మరొకటి లేకుండుటచే, బ్రహ్మవేత్తకు సుకృతదుష్కృతవియోగము శరీరవియోగకాలముననే కల్గుచున్నదని పూర్వసూత్రముననే నిర్ణయింపబడెను. ఈ నిర్ణయమునకు విరోధమురానట్లు పైన చెప్పిన వస్తుస్థితితోను, శ్రుతులతోను పదముల నన్వయించుకొనునది. ఎట్లన, కౌషీతకశ్రుతియొక్క చివరనుండు 'తత్సుకృతదుష్కృతే ధూనుతే' అనువాక్యావయవము 'సతం దేవయానం పన్థానమాపద్య' అను ప్రథమవాక్యమునకు ముందుగనున్నట్లు అన్వయించుకొనవలెను. అనగా బ్రహ్మవేత్త శరీరవియోగకాలమున సుకృతదుష్కృతముల విదిల్చి అర్చిరాదిమార్గమున అగ్న్యాదిలోకముల పొందునని అర్థము చెప్పుకొనవలెను.

అత్ర పూర్వపక్షీ ప్రత్యవతిష్ఠతే --

అవ:- ఇంతకుముందు చేయబడిన నిర్ణయమును పూర్వపక్షి ఈ సూత్రమున ఆక్షేపించుచున్నాడు.

383. గతేరర్థవత్త్వముభయథాన్యథా హి విరోధః 3-3-29.

టీ:-ఉభయథా = రెండు పక్షములను, కర్మ క్షయమైన తర్వాతనే, గతేః = అర్చిరాదిమార్గగమనమును తెల్పు శ్రుతులకు, అర్థవత్త్వమ్ = సార్థక్యము కల్గును, హి = ఏలననగా, అన్యథా = అట్లు కాకున్న, విరోధః = విరోధము ప్రసక్తించును.

తా:- సుకృతదుష్కృతములలో కొంతభాగము దేహవియోగకాలమునను తక్కినవి తర్వాతనున్ను నశించునని ఇట్లు రెండుభాగములుగ కర్మక్షయమైననే అర్చిరాదిగమనము విధించునట్టి శ్రుతి సార్థకమగును. అట్లుగాకున్న దేహవియోగకాలముననే కర్మము నిశ్శేషముగ నశించునేని అట్టి జీవునికి అర్చిరాదిమార్గగమనము అసంభవమగును.

సుకృతదుష్కృతయోరేకదేశస్య దేహవియోగకాలే హానిః, శేషస్య చ పశ్చాదితి ఉభయథా కర్మక్షయే సత్యేవ గతేరర్థవత్త్వమ్. దేవయానగతిశ్రుతేరర్థవత్త్వమిత్యర్థః. అన్యథా హి విరోధః-దేహవియోగకాల ఏవ సర్వకర్మక్షయే సూక్ష్మశరీరస్యాపి వినాశస్స్యాత్; తథా సతి కేవలస్యాత్మనో గమనం నోపపద్యతే. అత ఉత్క్రాన్తిసమయే విదుషో నిశ్శేషకర్మక్షయో నోపపన్నః. 29.

శ్రీ.భా:-బ్రహ్మవేత్తయొక్క సుకృతదుష్కృతములలో కొంతభాగము శరీరవియోగకాలమునను శేషించునది మార్గమధ్యమునను రెండు భాగములుగ నశించునన్ననే ఆశ్రుతి సార్థకమగును. కాకున్నచో అనగా దేహవియోగసమయముననే అన్ని కర్మలును నిశ్శేషముగ నశించునన్నచో సూక్ష్మశరీరమునకుసైతము వినాశమేర్పడును. అట్లగుచో కేవలాత్మ అర్చిరాదిమార్గమున పోవుట అసంభవము. కనుక శరీరవియోగకాలముననే బ్రహ్మవేత్తయొక్క సకలకర్మలు నిశ్శేషమగుట అసంభవము.

అత్రోత్తరమ్ --

అవ:- ఇట్లు ఆక్షేపము రాగా నందులకు సమాధానము ఈ సూత్రముచే తెల్పుచున్నారు.

384. ఉపపన్నస్తల్లక్షణార్థోపలబ్ధేః లోకవత్ 3-3-30

టీ:-ఉపపన్నః = శరీరవియోగసమయముననే సర్వకర్మలు నిశ్శేషమగుట సంభవము. ఏలనన, తల్లక్షణార్థోపలబ్ధేః = అట్టిశరీరమువలన కలుగవలసిన కార్యములు జరుగుచున్నట్లు కన్పడుటచే, ఎట్లన, లోకవత్ = లోకవ్యవహారము వలన.

తా:-శరీరవియోగకాలముననే సర్వకర్మలు నిశ్శేషముగ నశించుట సంభవమే. ఏలనన, శరీరమువలన కావలసిన కార్యములు జరుగుచున్నట్లు లోకమున చూచుచున్నాము.

ఉపపన్న ఏవోత్క్రాన్తికాలే సర్వకర్మక్షయః. కథమ్? తల్లక్షణార్థోపలబ్ధేః. - క్షీణకర్మణో ప్యావిర్భూతస్వరూపస్య దేహసమ్బన్ధలక్షణార్థోపలబ్ధేః. 'పరం జ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే 'సతత్ర పర్యేతి జక్షత్క్రీడన్ రమమాణః', 'స స్వరాడ్భవతి తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి', 'స ఏకధా భవతి త్రిధా భవతీ'త్యాదిషు దేహసంబన్ధాఖ్యోఽర్థో హ్యుపలభ్యతే. అతః క్షీణకర్మణోఽపి సూక్ష్మశరీరయుక్తస్య దేవయానేన గమనముపపద్యతే. కథం సూక్ష్మశరీరమప్యారమ్భకకర్మ వినాశేఽవతిష్ఠత ఇతి చేత్, విద్యామాహాత్మ్యాదితి బ్రూమః. విద్యా హి స్వయం సూక్ష్మశరీరస్యానారమ్భికాఽపి ప్రాకృతసుఖదుఃఖోప భోగసాధనస్థూలశరీరస్య సర్వకర్మణాం చ నిరవశేషక్షయేఽపి స్వఫలభూతబ్రహ్మప్రాప్తిప్రదానాయ దేవయానేన పథైనం గమయితుం సూక్ష్మశరీరం స్థాపయతి; లోకవత్.-యథా లోకే సస్యాదిసమృద్ధ్యర్థమారబ్ధే తటాకాదికే తద్ధేతుషు తదిచ్ఛాదిషు వినష్టేష్వపి తదేవ తటాకాదికమశిథిలం కుర్వన్తస్తత్ర పానీయపానాది కుర్వన్తి, తద్వత్. 30.

శ్రీ.భా:- శరీరవియోగకాలముననే బ్రహ్మవేత్తయొక్క సర్వకర్మలును నిశ్శేషముగ నశించుట సంభవమే. ఐనచో సర్వకర్మలు క్షయించినను అతడావిర్భూతస్వరూపుడగుటచే స్వస్వరూప ఆవిర్భావరూపమగు మోక్షముగల వాడగుటచే దేహసంబంధమువలన కల్గవలసినకార్యమతనికి అపుడును కల్గుచున్నది. ఏలనన ఛందోగులు 'పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే' అనువాక్యమున 'బ్రహ్మవేత్త పరజ్యోతిస్సునుబొంది స్వస్వరూపావిర్భావమును పొందుచున్నాడని చెప్పి ఆపై 'స తత్ర పర్యేతి జక్షత్ క్రీడన్రమమాణః'అను వాక్యమున నట్టి ముక్తపురుషుడు భోగముల ననుభవించుచు, క్రీడించుచు రమించుచు యథేష్టముగ సంచరించుచున్నాడనియు 'స స్వరాడ్భవతి తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి'అను వాక్యమున అతడు కర్మవశ్యత లేనివాడగుచున్నాడు, అన్నిలోకములందును యథేష్టముగ సంచరించుననియు 'స ఏకధా భవతి త్రిధా భవతి' (ఛా. 7-26-2) అను వాక్యమున అతడు ఒక రూపముతోను మూడు రూపములతోను అగుచున్నాడనియు చెప్పుచున్నారు. ఈ వాక్యమువలన శరీరసంబంధము కల్గియున్నపుడుచేయు క్రీడనాదికార్యములన్నిటిని శరీరసంబంధము లేనపుడును ముక్తపురుషుడు చేయుచున్నట్లు తెలియుచున్నది. కనుక ముక్తపురుషుని కర్మములన్నియును దేహవియోగసమయముననే నిశ్శేషముగ నశించినను సూక్ష్మశరీరయుక్తుడగుటచే నీతడు అర్చిరాదిమార్గమున ప్రయాణించుట సంభవమే. సూక్ష్మశరీరమునకును కర్మమే కారణమగుటచే శరీరవియోగకాలముననే యితని సర్వకర్మలును నశించుననన్నచో, సూక్ష్మశరీరమెట్లుకల్గునని శంకింపపనిలేదు. ఏలనన, బ్రహ్మవిద్యా మాహాత్మ్యమువలన నుండవచ్చును. ఎట్లన బ్రహ్మవిద్య స్వయముగ సూక్ష్మశరీరమునకు కారణముకాదు. ప్రాకృతసుఖదుఃఖోపభోగసాధనమగు స్థూలశరీరమున్ను సర్వకర్మములున్ను నిశ్శేషముగ నశించినను, ఇది స్వఫలమగు బ్రహ్మప్రాప్తిని కల్గజేయుటకై అర్చిరాదిమార్గమున ముక్తపురుషునికి ప్రయాణము సంభవమగునట్లు చేయవలెను. అందులకై ఇది సూక్ష్మశరీరమును నిలుపుచున్నది. అదెట్లనిన లోకమున సస్యాదిసమృద్ధికై చెరువులను త్రవ్వించినను కొంతకాలమునకు సస్యవృద్ధికై ఇచ్ఛలేకున్నను స్నానపానాదుల ఉపయోగమునకై దానిని కాపాడుకొనుచున్నాము. అట్లే ప్రకృతమునను ఎఱుగునది. [ఏయిచ్ఛచే చెరువును త్రవ్వించితిమో ఆయిచ్ఛ యిపుడు లేకపోయినను, ఆచెఱువు స్నానపానాదులకు ఉపయోగించుచున్నది. ఇచ్ఛనశించినను ఇచ్ఛాకార్యమగు చెఱువు నశించుటలేదు. అట్లే సూక్ష్మశరీరమున్ను స్వోత్పత్తికారణభూతములగు

కర్మలును నశించినను ముక్తునికి అర్చిరాదిమార్గప్రయాణసాధనముగ నుపయోగపడుచు బ్రహ్మవిద్యచే స్థాపింపబడుచున్నది.]

అథ స్యాత్- జ్ఞానినాం సాక్షాత్కృతపరతత్త్వానాం దేహపాతసమయే కర్మణో నిరవశేషక్షయాద్దేహపాతాదూర్ధ్వం సూక్ష్మశరీరమాత్రం గత్యర్థమనువర్తతే, సుఖదుఃఖానుభవో న విద్యత ఇతి యదుక్తమ్, తన్నోపపద్యతే; వసిష్ఠావాన్తరతపఃప్రభృతీనాం సాక్షాత్కృతపరతత్త్వానాం దేహపాతాదూర్ధ్వం దేహాన్తరసంగమః, పుత్రజన్మవిపత్త్యాదినిమిత్తసుఖదుఃఖానుభవశ్చ దృశ్యత ఇతి. అత ఉత్తరం పఠతి --

అవ:-పరతత్త్వమును సాక్షాత్కరించిన జ్ఞానులకును దేహవియోగకాలముననే సర్వకర్మములును నిశ్శేషముగ నశించినను అపై అర్చిరాదిమార్గమున ప్రయాణించుటకు సాధనమగు సూక్ష్మశరీరము వానితోనుండినను, అపుడు వానికి సుఖదుఃఖానుభవములేకుండుట అసంభవము. ఏలనన, పరతత్త్వమును సాక్షాత్కరించినవారగు వశిష్ఠ అవాంతర తపస్కులగు మహర్షులకు దేహవియోగానంతరము దేహాంతరసంబంధమును పుత్రజన్మవిపత్త్యాది నిమిత్తములగు సుఖదుఃఖాదుల యనుభవమున్ను నున్నట్లు తెలియవచ్చుచున్నదేయని శంకింపగా సమాధానముగ

385. యావదధికారమవస్థితిరాధికారికాణామ్. 3-3-31.

టీ:-ఆధికారికాణామ్ = ఒకకార్యమున నియమింపబడినవారికి, యావదధికారమ్ = ఆకార్యము పూర్తియగు వరకును, అవస్థితిః = కర్మముండును.

తా:-ఒక కార్యవిశేషమున నియమింపబడిన వశిష్ఠాదులవిషయమున ఆ కార్యము ముగియువరకును వారి కర్మములు నశింపవు.

నాస్మాభిః సర్వేషాం జ్ఞానినాం దేహపాతసమయే సుకృతదుష్కృతయోర్వినాశ ఉక్తః; అపి తు యేషాం జ్ఞానినాం దేహపాతానన్తరమర్చిరాదికా గతిః ప్రాప్తా, తేషాం దేహపాతసమయే సుకృతదుష్కృతహానిరుక్తా. వసిష్ఠాదీనాం త్వాధికారికాణాం న దేహపాతానన్తరమర్చిరాదిగతిప్రాప్తిః, ప్రారబ్ధస్యాధికారస్యాసమాప్తత్వాత్. తేషాం కర్మవిశేషేణాధికారవిశేషం ప్రాప్తానాం యావదధికారసమాప్తి తదారమ్భకం కర్మ న క్షీయతే. ప్రారబ్ధస్య హి కర్మణో భోగాదేవ క్షయః. అత ఆధికారికాణాం తదారమ్భకం కర్మ యావదధికారమవతిష్ఠతే. అతస్తేషాం న దేహపాతాదనన్తరమర్చిరాదిగతిప్రాప్తిః. 31. (ఇతి సామ్పరాయాధికరణమ్, 12.)

శ్రీ.భా:- దేహవియోగకాలమున జ్ఞానులందరి యొక్కయును సర్వకర్మములు నిశ్శేషముగ నశించుచున్నవని మేము చెప్పియుండలేదు. ఐనచో శరీరపాతసమయమున వెంటనే అర్చిరాదిమార్గప్రయాణము ఏ జ్ఞానులకు కల్గుచున్నదో వారికర్మలు మాత్రమే శరీరవియోగ కాలమున నశించుచున్నవని చెప్పితిమింతియే. వశిష్ఠాదులు (లోకస్థితిహేతుభూతవేదప్రవర్తనాది) అధికారమున సర్వేశ్వరునిచే నియమింపబడినవారుకాన వీరిచే ప్రారబ్ధమగు (ఆరంభింపబడిన) కార్యము సమాప్తికాకపోవుటచే వీరికి దేహపాతానంతరము అర్చిరాదిమార్గప్రయాణము సిద్ధింపదు. వారి కర్మానుగుణముగ నీకార్యమున నియోగింపబడిరి. ఈకార్యము పూర్తియగువరకును వారికర్మము నశింపదు. ప్రారబ్ధకర్మమనుభవమువలననేగాని నశింపదు. కావున అధికారమున నియుక్తులైన వసిష్ఠాదుల యధికారము ముగియువరకును అట్టి యధికారమునకు హేతుభూతమగు కర్మముండును. అందుచే వారికి దేహపాతము తరువాత అర్చిరాదిమార్గప్రయాణము సిద్ధించదు. (సామ్పరాయాధికరణము ముగిసెను. 12.)

95. అనియమాధికరణము.

386. అనియమస్సర్వేషామవిరోధశ్శబ్దానుమానాభ్యామ్.3-3-32.

టీ:-సర్వేషాం = బ్రహ్మవిద్యానిష్ఠులందరికిని అర్చిరాదిగతికలదు. అనియమః = ఉపకోసల విద్యానిష్ఠులకేయనెడి నియమము లేదు. ఏలనన, శబ్దానుమానాభ్యాం = శ్రుతిస్మృతులను బట్టియు, అవిరోధః = విరోధము లేదుగడా!

తా:- బ్రహ్మవిద్యలో దేని ననుష్ఠించినను, అర్చిరాది గమనము గలదు. ఉపకోసలవిద్యానిష్ఠులకే అది కలుగునను నియమములేదు. ఇందు శ్రుతిస్మృతివిరోధములేదుగదా.

ఉపకోసలాదిషు యేషూపాసనేష్వర్చిరాదిగతిః శ్రూయతే, కిం తన్నిష్ఠానామేవ తయా బ్రహ్మప్రాప్తిః, ఉత సర్వేషాం బ్రహ్మోపాసననిష్ఠానామితి సంశయే, ఇతరేష్వనామ్నానాత్, 'యే చేమేఽరణ్యే శ్రద్ధా తప'ఇత్యుపాసతే 'శ్రద్ధాం సత్యముపాసతే' ఇతీతరసకలబ్రహ్మవిద్యోపస్థాపకత్వే ప్రమాణాభావాచ్చ తన్నిష్ఠానామేవ.

సంశయము- ఉపకోసలవిద్యమొదలగు నేయుపాసనములందు అర్చిరాదిమార్గప్రయాణము చెప్పబడినదో ఆయుపాసనముల ననుష్ఠించువారుమాత్రమే అర్చిరాదిమార్గమున ప్రయాణించి బ్రహ్మమును బొందుచున్నారా? లేక బ్రహ్మోపాసననిష్ఠులందరును అర్చిరాదిమార్గముననే ప్రయాణించి బ్రహ్మమును పొందుచున్నారా?

పూర్వపక్షము-ఇతరవిద్యలయందు అర్చిరాదిగతి చెప్పియుండకపోవుటచే అర్చిరాదిగతి చెప్పిన 'యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే' అను ఛాందోగ్యశ్రుతియందలి తపఃఅనుశబ్దమున్ను 'శ్రద్ధాం సత్యముపాసతే' అను వాజసనేయశ్రుతియందలి సత్యం అను శబ్దమున్ను బ్రహ్మవాచకములగుటచే బ్రహ్మోపాసనములలో దేనిననుష్ఠించినను అట్టివారందరును అర్చిరాదిమార్గమున ప్రయాణింతురన్నచో నాశబ్దములు బ్రహ్మవాచకములగుటకు ప్రమాణమెద్దియును లేకపోవుటచే నేయేవిద్యలయందు అర్చిరాదిమార్గము ఉపదేశింపబడినదో ఆయావిద్యలనుమాత్రము అనుష్ఠించువారే అర్చిరాదిమార్గమున ప్రయాణింతురని సిద్ధమగుచున్నదనిన-

ఇతి ప్రాప్తే భిధీయతే అనియమ ఇతి. సర్వేషామ్-సర్వోపాసననిష్ఠానాం తయైవ గన్తవ్యత్వాత్ తన్నిష్ఠానామేవేతి నియమో నాస్తి. సర్వేషాం తయైవ గమనే హి సతి శబ్దానుమానాభ్యాం-శ్రుతిస్మృతిభ్యామవిరోధః; అన్యథా విరోధ ఏవేత్యర్థః. శ్రుతిస్తావత్ ఛాన్దోగ్యవాజసనేయకయోః పఞ్చాగ్నివిద్యాయామర్చిరాదిమార్గేణ సర్వబ్రహ్మోపాసననిష్ఠానాం గమనమాహ. 'య ఏవమేతద్విదుర్యే చామీ అరణ్యే శ్రద్ధాం సత్యముపాసతే తేఽర్చిషమభిసంభవన్తీ'తి వాజసనేయకే. 'తద్య ఇత్థం విదుర్యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే తేఽర్చిషమభిసంభవన్తీ'తి ఛాన్దోగ్యే. 'య ఇత్థం విదు'రితి పఞ్చాగ్నివిద్యానిష్ఠాన్, 'యే చేమ' ఇత్యాదినా శ్రద్ధాపూర్వకం బ్రహ్మోపాసీనాంశ్చోద్దిశ్యార్చిరాదికా గతిరుపదిశ్యతే. 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ', 'సత్యం త్వేవ విజిజ్ఞాసితవ్య'మితి సత్యశబ్దస్య బ్రహ్మణి ప్రసిద్ధేః, తపశ్శబ్దస్యాపి తేనైకార్థ్యాత్సత్యతపశ్శబ్దాభ్యాం బ్రహ్మైవాభిధీయతే. శ్రద్ధాపూర్వకం బ్రహ్మోపాసనం చాన్యత్ర శ్రుతమ్- 'సత్యం త్వేవ విజిజ్ఞాసితవ్య'మిత్యుపక్రమ్య 'శ్రద్ధా త్వేవ విజిజ్ఞాసితవ్యే'తి. స్మృతిరపి 'అగ్నిర్జ్యోతిరహశ్శుక్లః షణ్మాసా ఉత్తరాయణమ్, తత్ర ప్రయాతా గచ్ఛన్తి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః.'ఇతి సర్వేషాం బ్రహ్మవిదామనేనైవ మార్గేణ గమనమిత్యాహ. ఏవంజాతీయకాః శ్రుతిస్మృతయో బహ్వ్యస్సన్తి. ఏవం సర్వవిద్యాసాధారణీయం గతిః ప్రాప్తైవోపకోసలవిద్యాదావనూద్యతే. 32. (ఇతి అనియమాధికరణమ్, 13.)

సిద్ధాంతము- ఇట్లు చెప్పరాదు. బ్రహ్మోపాసనములలో దేనిననుష్ఠించినను అర్చిరాదిమార్గమునప్రయాణించియే పరబ్రహ్మమును పొందవలయునుగాన ఉపకోసలాది విద్యానిష్ఠులుమాత్రము అర్చిరాదిగతిన పోదురనియు ఇతరవిద్యానిష్ఠులు ఆమార్గమున పోరనియు నియమములేదు. అందరును ఆమార్గమున పోయిననే శ్రుతిస్మృతిప్రమాణవిరోధముండదు. కాకున్న శ్రుతిస్మృతులు విరోధించును. ఛందోగులును వాజసనేయులును పంచాగ్నివిద్యను భోధించునపుడు బ్రహ్మవిద్యలలో నేవిద్యననుష్ఠించినను అర్చిరాదిమార్గముననే పోవలెనని తెల్పియుండిరి.

ఎట్లన, వాజసనేయులు 'య ఏవమేతద్విదుః యే చేమేఽరణ్యే శ్రద్ధాం సత్యముపాసతే' (బృ.8-2-15) అను వాక్యమున పంచాగ్నివిద్యానిష్ఠులును అరణ్యమున శ్రద్ధాపురస్కరముగ సత్యశబ్దవాచ్యుడగు పరమాత్మను ఉపాసించువారలును అర్చిరాదిగతిని పొందుచున్నారనియు, ఛందోగులుగూడ 'తద్య ఇత్థం విదుః యే చేమేఽరణ్యే

శ్రద్ధాతప ఇత్యుపాసతే తేఽర్చిషమభిసంభవన్తి' అనువాక్యమున పంచాగ్నివిద్యానిష్ఠులును అరణ్యమున శ్రద్ధాపురస్సరముగ తపశ్శబ్దవాచ్యుడగు పరమాత్మను ఉపాసించువారును అర్చిరాదిగతిని బొందుచున్నారనియు చదువుచున్నారు. ఈవాక్యమున 'య ఏవమేతద్విదుః' అనుచో పంచాగ్నివిద్యానిష్ఠులను ముందుగజెప్పి పిమ్మట 'యే చేమేఽరణ్యే శ్రద్ధాం సత్యముపాసతే'అనుచో విద్యాంతరనిష్ఠులనుగూడ అనగా అరణ్యమునశ్రద్ధతో బ్రహ్మమునుపాసించువారునుచివర 'తేఽర్చిషమభిసంభవంతి' అనుచో ఉభయులకును సమానముగా అర్చిరాదిగతి కలుగునని తెల్పిరి.

ఇట్లు పైవాక్యములు కేవలము పంచాగ్నినిష్ఠులనే ఉద్దేశించికాక, విద్యాంతరనిష్ఠులను ఉద్దేశించియు అర్చిరాదిగతిని విధించుచున్నవి. కావున బ్రహ్మవిద్యలలో నేవిద్యను అనుష్ఠించినను అర్చిరాదిగతికలదని యిందువలన స్పష్టము.

ఈ పైవాక్యములందుండు సత్య,తపశ్శబ్దములు బ్రహ్మవాచకములు. 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' 'సత్యం త్వేవ విజిజ్ఞాసితవ్యం' మొదలగు శ్రుతివాక్యములు సత్యశబ్దము పరబ్రహ్మముగ ప్రయోగింపబడియున్నట్లు ప్రసిద్ధమే. ఐనచో తపశ్శబ్దము 'తద్య ఇత్థం విదుః' అను ఛాందోగ్యశ్రుతియందు ప్రయోగింపబడియున్నది. ఈ శ్రుతి 'య ఏవమేతద్విదుః' అను వాజసనేయశ్రుతితో నేకార్థమైనందున ఛాందోగ్యశ్రుతియందలి తపశ్శబ్దము వాజసనేయశ్రుతియందలి సత్యశబ్దముతో నేకార్థము. అనగా నివి రెండును ఒకటియే అర్థమునిచ్చును. అందుచే సత్య,తపశ్శబ్దములు రెండును బ్రహ్మవాచకములే.

'సత్యం త్వేవ విజిజ్ఞాసితవ్యం'అను శ్రుతివాక్యము మొదలు 'శ్రద్ధా త్వేవ విజిజ్ఞాసితవ్యం' అనువరకును శ్రుత్యంతరమునందుగూడ శ్రద్ధాపూర్వక బ్రహ్మోపాసనము విధింపబడెను. కాన నిట్టి ఉపాసనమొకటియున్నదని శ్రుతియే తెల్పుచున్నది.

మరియు, 'అగ్నిర్జ్యోతిరహః శుక్లః షణ్మాసా ఉత్తరాయణమ్ । తత్ర ప్రయాతా గచ్ఛంతి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః॥' అను శ్రీభగవద్గీతావాక్యము అర్చిస్సు, దినము, శుక్లపక్షము, ఆరుమాసములగు ఉత్తరాయణము అను మార్గమున ప్రయాణించినవారు పరమాత్మను పొందుదురనియు బ్రహ్మవిద్యానిష్ఠులందరికిని అర్చిరాదిగతి కలదనియు ఈ విషయము శ్రుతిస్మృతి ప్రమాణసిద్ధమనియు తెల్పిరి.

కావున బ్రహ్మవిద్యలలో నేవిద్యననుష్ఠించినను అర్చిరాదిగతిగమనము కలదు. ఇట్లీఅర్చిరాదిమార్గ ప్రయాణము సర్వసాధారణముగ అన్నివిద్యలయందును నేర్పడియున్నను ఉప కోసలాదివిద్యలందు దీనిని ప్రత్యేకించి చెప్పుట అనువాదమాత్రముగాని ఉపకోసలాది విద్యానిష్ఠులకే ఈ మార్గముకలదనియు లేనివారికి కాదనియు నియమమును తెల్పుటకు కాదు. (అనియమాధికరణము ముగిసెను. 13.)

96- అక్షరధ్యధికరణము.

387. అక్షరధియాం త్వవరోధస్సామాన్యతద్భావాభ్యామౌపసదవత్తదుక్తం.3-3-33.

టీ:-తు = పూర్వపక్షమనుచితము, **అక్షరధియాం** = అక్షరబ్రహ్మసంబంధులుగా జెప్పబడిన అస్థూలత్వాది ధర్మములకు, **ఔపసదవత్** = ఉపసద్వాగాంగమంత్రములకువలె, **అవరోధః** = బ్రహ్మవిద్యలందన్నిటియందును **ఉపసంగ్రహము, స్యాత్** = కల్గును, (ఏలననగా) **సామాన్యతద్భావాభ్యాం** = అన్నిఉపాసనములందును **ఉపాసింపబడు అక్షరబ్రహ్మమొక్కటియే** యగుటచే, నాధర్మములు బ్రహ్మస్వరూపముతో నెప్పుడును **ఉండువవగుటచేతను, తత్** = **అది, ఉక్తం** = (పూర్వమీమాంసయందు) చెప్పబడెను.

తా:-అక్షరబ్రహ్మముతో సంబంధించినవిగ చదవబడిన అస్థూలత్వాదిధర్మములు అన్ని ఉపాసనములందును అనుసంధింపవలసినవి. ఏలననగా, అన్ని ఉపాసనములందును ఉపాసింపబడెడి అక్షరబ్రహ్మ మొక్కటియే. మరియు నాధర్మములు బ్రహ్మముయొక్క స్వరూపమును దెలియునపుడు దానితో సంబంధించి యుండునవిగా తెలియవచ్చునవి. ఉపసద్యాగాంగములగు మంత్రములకువలె నిప్పుడును యెఱుగునది. దీనినిగూర్చి పూర్వమీమాంసమున జెప్పబడెను.

బృహదారణ్యకే శ్రూయతే 'ఏతద్వై తదక్షరం గార్గి బ్రాహ్మణా అభివదన్తి అస్థూలమనణ్వహ్రస్వమదీర్ఘమలోహితమస్నేహమచ్ఛాయమతమోవాయ్వనాకాశమసఙ్గమరసమగన్ధమచక్షుష్కమశ్రోత్రమవాగమనోऽతేజస్కమప్రాణమసుఖమమాత్రమనన్తరమబాహ్యం న తదశ్నాతి కించన ... ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచన్ద్రమసౌ విధృతౌ తిష్ఠత'ఇతి. తథా ఆథర్వణే 'అథ పరా యయా తదక్షరమధిగమ్యతే యత్తదద్రేశ్యమగ్రాహ్యమగోత్రమవర్ణమచక్షుశ్శ్రోత్రం తదపాణిపాద'మితి. తత్ర సంశయః- కిమిమే అక్షరశబ్దనిర్దిష్టబ్రహ్మసంబన్ధితయా శ్రుతా అస్థూలత్వాదయః ప్రపఞ్చప్రత్యనీకతాస్వరూపాస్సర్వాసు బ్రహ్మవిద్యాస్వనుసన్ధేయాః, ఉత యత్ర శ్రూయన్తే తత్రైవేతి? కిం యుక్తమ్? యత్ర శ్రుతాస్తత్రైవేతి. కుతః? విద్యాన్తరస్య రూపభూతానాం గుణానాం విద్యాన్తరస్య రూపత్వే ప్రమాణాభావాత్, ప్రతిషేధరూపాణామేషామానన్దాదివత్ స్వరూపావగమోపాయత్వాభావాచ్చ. ఆనన్దాదిభిరవగతస్వరూపే హి బ్రహ్మణి స్థూలత్వాదయః ప్రపఞ్చధర్మాః ప్రతిషిధ్యన్తే, నిరాలమ్బనప్రతిషేధాయోగాత్.

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే - అక్షరధియాం త్వవరోధ ఇతి. అక్షరబ్రహ్మసంబన్ధినీనామస్థూలత్వాదిధియాం సర్వబ్రహ్మవిద్యాస్వవరోధః-సంగ్రహణమిత్యర్థః. కుతః? సామాన్యతద్భావాభ్యామ్. సర్వేషూపాసనేషూపాస్యస్యాక్షరస్య బ్రహ్మణః సమానత్వాదస్థూలత్వాదీనాం తత్స్వరూపప్రతీతౌ భావాచ్చ. ఏతదుక్తం భవతి - అసాధారణాకారేణ గ్రహణం హి వస్తునో గ్రహణమ్. న చ కేవలమానన్దాది బ్రహ్మణోऽసాధారణమాకారముపస్థాపయతి, ప్రత్యగాత్మన్యప్యానన్దాదేర్విద్యమానత్వాత్. హేయప్రత్యనీకో హ్యానన్దాదిర్బ్రహ్మణోऽసాధారణం రూపమ్. ప్రత్యగాత్మనస్తు స్వతో హేయవిరహిణోऽపి హేయసంబన్ధయోగ్యతాऽస్తి హేయప్రత్యనీకత్వం చ చిదచిదాత్మకప్రపఞ్చధర్మభూతస్థూలత్వాది విపరీతరూపమ్. అతోऽసాధారణాకారేణ బ్రహ్మానుసన్ధతా అస్థూలత్వాదివిశేషితజ్ఞానానన్దాద్యాకారం బ్రహ్మానుసన్ధేయమితి అస్థూలత్వాదీనామానన్దాదివద్బ్రహ్మస్వరూపప్రతీత్యన్తర్భావత్ సర్వాసు బ్రహ్మవిద్యాసు తథైవ బ్రహ్మానుసన్ధేయమితి. గుణానాం ప్రధానానువర్తిత్వే దృష్టాన్తమాహ- ఔపసదవదితి. యథా జామదగ్న్యచతూరాత్రపురోడాశ్యుపసద్గుణభూతః సామవేదపఠితః అగ్నిర్వై హోత్రం వేః' ఇత్యాదికో మన్త్రః ప్రధానానువర్తితయా యాజుర్వైదికేనోపాంశుత్వేన ప్రయుజ్యతే. తదుక్తం ప్రథమే కాణ్డే 'గుణముఖ్యవ్యతిక్రమే తదర్థత్వాన్ముఖ్యేన వేదసంయోగ'ఇతి. 33.

శ్రీ.భా:-వాజసనేయులు అక్షరబ్రహ్మమును గూర్చి 'ఏతద్వై తదక్షరం గార్గి బ్రాహ్మణా అభివదన్తి అస్థూలమనణ్వహ్రస్వమదీర్ఘమలోహితమస్నేహమచ్ఛాయమతమోవాయ్వనాకాశమసంగమరసమగన్ధమచక్షుష్కమశ్రోత్రమవాగమనోऽతేజస్కమప్రాణమముఖమమాత్రమనంతరమబాహ్యం న తదశ్నాతి కిఞ్చన ఏతస్య వాక్షరస్య ప్రసాసనే గార్గి సూర్యాచంద్రమసౌ విధృతౌ తిష్ఠతః' (బృ4-8-8) ఇత్యాది వాక్యమున ఓగార్గీ! ఏదిస్థూలమో కాదో, పొట్టిదో కాదో, పొడుగో కాదో, (అగ్నిగుణమగు) లోహితమో కాదో, (ఉదకగుణమగు) స్నేహమును కాదో, ఛాయయును కాదో, తమస్సును కాదో, వాయువును కాదో, ఆకాశమును కాదో, (లక్కవలె వేరుపదార్థమును) అంటియుండునదియో కాదో, రసమో కాదో, గంధమో కాదో, దేనికి నేత్రేంద్రియమును శ్రోత్రేంద్రియమును వాక్కునుమనస్సునులేవో, (అగ్నిమొదలగు వానివంటి నశ్వరమైన) ప్రకాశమును లేదో, ప్రాణమును, ముఖమును, పరిమితియును, లేవో, దేనిచే వ్యాపింపబడని అంతరప్రదేశముగాని బాహ్యప్రదేశముగాని లేదో, ఏది అవాప్తసమస్తకామమగుటచే దేనిని తినినదిగాదో, దేని యాజ్ఞవలన సూర్యచంద్రులాయాకాలములందు తప్పక తమతమ స్థానములందు ఉందురో, దానిన్నీ బ్రహ్మవేత్తలు అక్షరమగు బ్రహ్మమునుగా జెప్పుచున్నారు, అనియు; అధర్వణికులు ఈ విషయమునే ప్రస్తావించి, 'అథ పరా యయా తదక్షరమధిగమ్యతే యత్తదద్రేశ్యమగ్రాహ్యమ

గో(త్రమవర్ణమచక్షుశ్శో(త్రమపాణిపాదం' (ము.1-1) ఇత్యాదివాక్యమున, అక్షర(బహ్మము జ్ఞానేం(దియములచే దెలియుటకును కర్మేం(దియములచే దీసికొనుటకును శక్యముగానిది, కులరహితము, (బహ్మ క్ష(త్రియాదివర్ణరహితము, జ్ఞానేం(దియములగు చక్షురాదీం(దియములున్ను కర్మేం(దియములగు పాదాదులున్ను లేనిది, అనియు నిట్లు చదువుచున్నారు. ఇటనొక సంశయము గలదు.

శంక- జగత్తునందలి పదార్థములకంటె అక్షర(బహ్మము విలక్షణమైనదను భావనను తెల్పునవియు, పైన జెప్పిన (శుతులందు అక్షరమనబడు (బహ్మముతో సంబంధించినవిగా చదువబడినవగు అస్థూలత్వాదిధర్మములు (బహ్మవిద్యలయందన్నిటియందును అనుసంధింపదగినవా? లేక ఏవిద్యయందు పఠింపబడుచున్నవో, ఆవిద్యయందుమా(త్రమే అనుసంధింపవలసినవియా?

పూర్వపక్షము- ఏ విద్యయందు ఈ గుణములు పఠింపబడుచున్నవో,ఆవిద్యయందే వీనినను సంధించుకొన వలెననుట యుక్తము. ఏలనన, ఏదైననొకవిద్యకు ఆకారభూతములగు గుణములు వేరువిద్యకుగూడ ఆకారభూతములు గావచ్చుననుటకు (ప్రమాణమెద్దియును లేదు. మరియు, అస్థూలత్వాదులు (బహ్మమునందు జగద్ధర్మములగు స్థూలత్వాదులను నిషేధించుటకు గాను చెప్పబడినవిగాని యివి యానందాదులవలెనే (బహ్మస్వరూపమును తెల్పుటకు సాధనములుగా జెప్పబడలేదు. (బహ్మమెట్టిదో, నిరూపింపకయే (బహ్మమునందు ఇతరమును నిషేధించుట అసంభవముగాన, నందులకై ఆనందాదిగుణములచే (బహ్మస్వరూపము నిరూపింపబడగా, పైన నుదహరింపబడిన (శుతులు జగద్ధర్మములగు స్థూలత్వాదుల నట్టి (బహ్మస్వరూపమునందు నిషేధించుచున్నవనిన,

సిద్ధాన్తము- అట్లనరాదు. అక్షర(బహ్మముతో సంబంధించినవిగ, (శుతులందు వినిపించు, అస్థూలత్వాదిధర్మములు (బహ్మవిద్యలయందన్నిటియందును అనుసంధింపతగినవి. ఏలనన, ఉపాస్యవస్తువగు అక్షర(బహ్మము అన్ని ఉపాసనములకును సాధారణమైనది. అట్టి (బహ్మము తెలియునప్పుడు అస్థూలత్వాదులు సహితము దానిలో నంటియుండునవిగ తెలియవచ్చును. అనగా, ఏదైననొక పదార్థమును బాగుగ (గహించుట ఆపదార్థముయొక్క అసాధారణ స్వరూపమును తెల్పుకొనుటచే కల్గును. కేవలానందాదులు సామాన్యముగ (ప్రత్యగాత్మకున్ను కలవుగాన, నవి (బహ్మమునకు అసాధారణస్వరూపమును తెల్పజాలవు. హేయ(ప్రత్యనీకములగు ఆనందాదులను కల్గియుండుట (బహ్మముయొక్క అసాధారణస్వరూపము. (ప్రత్యగాత్మ స్వరూపమునుబట్టి హేయగుణరహితమైనను హేయగుణసంపర్కమునకు తగినది. (బహ్మమట్టి (ప్రత్యగాత్మవంటివాడుకాడు. ఈతడు హేయ(ప్రత్యనీకుడు. అనగా చిదచిదాత్మకమగు నీ (ప్రపంచధర్మములగు సూక్ష్మత్వ,అణుత్వాదిదోషములెంతమా(త్రమును అంటని వాడు. కావున (బహ్మముయొక్క అసాధారణస్వరూపము ననుసంధింపగోరువాడు, (బహ్మము సామాన్యముగ (ప్రత్యగాత్మయందుండు జ్ఞానానందాదులతో గూడినవాడనిగాక అస్థూలత్వానణుత్వాదులను గూడగలవాడనెడి భావనతో తలచవలెను. ఇట్లు అస్థూలత్వాదులుగూడ ఆనందాదిగుణములవలె, (బహ్మస్వరూపము తెలియవచ్చుటతో చేరియున్నవిగాన (బహ్మవిద్యలన్నిటియందును (బహ్మమునట్లే తలచవలెను. ఇట్లొకచోట చదివిన గుణములకు (ప్రదేశాంతరమున పఠింపబడినగుణితో సంబంధము గల్గునని చెప్పుటకై సూ(త్రకారులు ఔపసదదృష్టాంతము నిచట చెప్పిరి. ఉపసద్యాగమున చెప్పబడిన మం(త్రమిచట ఔపసదమనబడును. 'అగ్నేర్వై హో(త్రం వేరధ్వరం' అనునది ఔపసదమం(త్రము. [జామదగ్న్యహీనయాగమున ఉపసద్యాగములు అంగములుగ విధింపబడుచున్నవి. ఆఉపసద్యాగములకు పురోడాశము హోమ(ద్రవ్యము. ఆపురోడాశ(ప్రదానమున 'అగ్నేర్వై హో(త్రం'ఇత్యాదిమం(త్రము వినియోగింపబడుచున్నది. ఇది సామవేదమున పఠింపబడినదగుటచే ఉద్గాతచే

ఉచ్చైస్స్వరముతో గానము చేయవలసినదియేయైనను ప్రధానమగు పురోడాశప్రదానమున వినియోగింపబడుటచే యజుర్వేదియగు అధ్వర్యునిచే నీచైస్స్వరముతో ఉచ్చరింపబడుచున్నది. అనగా నిచట శేషియగు పురోడాశప్రదానము అధ్వర్యుకర్తృకమగుటచేతను అట్టిపురోడాశప్రదానమునకు శేషమగు మంత్రము శేషిపరతంత్రమగుటచేతను, దానికి అధ్వర్యుసంబంధము కల్గుచున్నది. ఇట్లే ప్రస్తుతాంశమున అస్థూలత్వాదివిశేషములు అక్షరబ్రహ్మపరతంత్రములగుటచే నవి ఏశాఖయందు చదువబడినను ప్రధానుడగు నక్షరబ్రహ్మముతో బ్రహ్మవిద్యలందన్నిచోట్లను సంబంధించుచున్నవి. ఈ విషయము పూర్వమీమాంసయొక్క ప్రథమకాండమున 'గుణముఖ్యవ్యతిక్రమే తదర్థత్వాన్ముఖ్యేన వేదసంయోగః' అను సూత్రమున జైమినిచే చెప్పబడెను.] ఇది సామవేదమున పఠింపబడినను జామదగ్న్యచతూరాత్రయాగమున విధింపబడిన ఉపసద్ధోమమునకు అంగభూత మగుటచే ప్రధానమగు పురోడాశముననుసరించి యుండునదైనందున యజుర్వేదాధ్యాయియగు నధ్వర్యునిచే అనుదాత్తస్వరమున చదువబడినట్లు ప్రకృతమున నెఱుగునది. ఈ విషయమునుగూర్చి జైమిని 'గుణముఖ్యవ్యతిక్రమే తదర్థత్వాన్ముఖ్యేన వేదసంయోగః' అను సూత్రముననిరూపించిరి.

నన్వేవం సర్వాసు బ్రహ్మవిద్యాసు బ్రహ్మణ ఏవ గుణిత్వాద్గుణానాం చ ప్రధానానువర్తిత్వాత్, 'సర్వకర్మా సర్వగన్ధస్సర్వరస' ఇత్యాదేర్గుణజాతస్య ప్రతివిద్యం వ్యవస్థితస్యాప్యవ్యవస్థా స్యాత్. తత్రాహ.--

అవ:- బ్రహ్మవిద్యలన్నిటియందును బ్రహ్మమే గుణిగాన, అట్టి గుణియొక్క గుణములెచట చదువబడినను, గుణిని బోధించును. కావున బ్రహ్మవిద్యలన్నిటి యందును వాటినిపైనచెప్పిన విధముననుపసంహరించు కొనవలసివచ్చును. అగుచో సర్వకర్మత్వము సర్వగంధత్వము సర్వరసత్వము మొదలగు గుణములు కొన్నికొన్ని విద్యావిశేషములందు మాత్రము అనుసంధాతవ్యములుగ చదువబడినవైనను అవి పైనజెప్పిన న్యాయప్రకారము సర్వబ్రహ్మవిద్యలందును ఉపస్థితములగును. ఇందుచే నివి ఈ విద్యయందు అనుసంధాతవ్యములనియు ఆవిద్యయందనుసంధాతవ్యములు గావనియు నిట్లొక వ్యవస్థ లేకపోవునని శంకింపగా, నందులకు సమాధానముగ నీ సూత్రమున జెప్పుచున్నారు.

388. ఇయదామననాత్. 3-3-34.

టీ:-ఆమననాత్ = ధ్యానమునుబట్టి, ఇయత్ = ఇంతమాత్రమే అనుసంధింపవలెను.

తా:- ఇంతమాత్రమే అనుసంధింపవలసినదిగాను ధ్యానమునుబట్టి తెలియుచున్నది.

ఆమననమ్-ఆభిముఖ్యేన మననమ్. అనుచిన్తనమ్. ఆమననాద్ధేతోరియదేవ గుణజాతం సర్వత్రానుసన్ధేయత్వేన ప్రాప్తమ్, యదస్థూలత్వాదివిశేషితమానన్దాదికమ్. యేన గుణజాతేన వినా బ్రహ్మస్వరూపస్యేతరవ్యావృత్తస్యానుసన్ధానం న సంభవతి, తదేవ సర్వత్రానువర్తనీయమ్. తచ్చేయదేవేత్యర్థః. ఇతరే తు సర్వకర్మత్వాదయః ప్రధానానువర్తినోऽపి చిన్తనీయత్వేన ప్రతివిద్యం వ్యవస్థితాః. 34. (ఇతి అక్షరధ్యధికరణమ్, 14.)

శ్రీ.భా:-అస్థూలత్వాదులతో గూడిన ఆనందాదులుమాత్రమే పరమాత్మధ్యానమునకు ఆవశ్యకములు. ఏగుణముల ననుసంధింపక, ఇతరవ్యావృత్తమగు అనగా అసాధారణమగు పరమాత్మస్వరూపము ననుసంధించుట అసంభవమో ఆగుణములనుమాత్రము బ్రహ్మవిద్యలయందన్నిటియందును అనుసంధించు కొనవలెను. అట్టిగుణములు ఈఅస్థూలత్వాదులుమ ఆనందాదులును మాత్రమే ఇతరములగు సర్వకర్మత్వాదులు బ్రహ్మముతో సంబంధించియుండునవేయైనను, అవి కొన్ని ఉపాసనలయందుమాత్రము అనుసంధాతవ్యములుగ నియమింపబడుచున్నవి. (అక్షరధ్యధికరణము ముగిసెను. 14.) *

97. అంతరత్వాధికరణమ్ 3-3-15

389. అంతరా భూతగ్రామవత్స్వాత్మనోऽన్యథాభేదానుపపత్తిరితి చేన్నోపదేశవత్.3-3-35.

టీ:- **అన్తరా** = సర్వాంతరాత్మయనుట, **భూతగ్రామవత్** = పృథివ్యాదిభూతసముదాయముతో చేరియున్నట్టి, **స్వాత్మనః** = వారివారి ఆత్మలనుగూర్చి చెప్పబడినది, **అన్యథా** = అట్లుకాకున్న, **భేదానుపపత్తిః** = ప్రతివచనములకు భేదము సిద్ధింపదు, **ఇతి చేత్**= ఇట్లంటివేని, **న** = అట్లు అనరాదు, **ఉపదేశవత్** = సద్విద్యాద్యుపదేశములందువలెనే ఎఱుంగునది.

తా:-ప్రథమప్రశ్నప్రతివచనమున సర్వాంతరాత్మగా చెప్పబడినది పృథివ్యాదిభూతసంబంధియగు జీవుడేయని యెఱుగునది. అట్లుగాకున్న, ప్రతివచనములకు భేదము సంభవించదు. ఇట్లన్నచో నది అయుక్తము. సద్విద్యాద్యుపదేశములందువలెనే ప్రకృతముననను తెలియునది.

బృహదారణ్యకే ఉషస్తప్రశ్న ఏవమామ్నాయతే - 'యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాన్తరః తన్మే వ్యాచక్ష్వే'తి. తస్య ప్రతివచనం 'యః ప్రాణేన ప్రాణితి స త ఆత్మా సర్వాన్తరో యోఽపానేనాపానితి స త ఆత్మే'త్యాది. అతుష్టేన తేన పునః పృష్ట ఆహ - 'న దృష్టేర్ద్రష్టారం పశ్యేర్న శ్రుతేశ్శ్రోతారం శృణుయాః న మతేర్మన్తారం మన్వీథాః న విజ్ఞాతేర్విజ్ఞాతారం విజానీయా ఏష త ఆత్మా సర్వాన్తరోఽతోఽన్యదార్త'మితి. తథా తదనన్తరం కహోలప్రశ్నే చైవమామ్నాయతే- 'యదేవ సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాన్తరః తన్మేవ్యాచక్ష్వే'తి. ప్రతివచనం చ 'యోఽశనాయాపిపాసే శోకం మోహం జరాం మృత్యుమత్యేతి ఏవం హైతమాత్మానం విదిత్వా బ్రాహ్మణః పుత్రేషణాయాశ్చ విత్తేషణాయాశ్చే'త్యాది, 'అతోఽన్యదార్త'మిత్యన్తమ్ తత్ర సంశయ్యతే-కిమనయోర్విద్యాభేదోఽస్తి, నేతి. కిం యుక్తమ్? భేద ఇతి. కుతః? రూపభేదాత్. ప్రతివచనభేదాద్రూపం భిద్యతే. ప్రశ్నస్యైక్యరూప్యేఽపి ప్రతివచనప్రకారో హి భేదనోపలభ్యతే. పూర్వత్ర ప్రాణనాదీనాం కర్తా సర్వాన్తరాత్మత్వేనోచ్యతే. పరత్రాశనాయాపిపాసాదిరహితః. అతః పూర్వత్ర ప్రాణితా దేహేన్ద్రియబుద్ధిమనఃప్రాణవ్యతిరిక్తః, ప్రత్యగాత్మోచ్యతే, పరత్ర తు తదతిరిక్తోఽశనాయాపిపాసాదిరహితః పరమాత్మా. అతో రూపం భిద్యతే. భూతగ్రామవతశ్చ ప్రత్యగాత్మనస్తస్య భూతగ్రామస్య సర్వస్యాన్తరాత్మత్వేన సర్వాన్తరత్వమప్యుపపన్నమ్. యద్యపి ప్రత్యగాత్మనః సర్వాన్తరత్వం భూతగ్రామమాత్రాపేక్షత్వేనాపేక్షికమ్, తథా పి తదేవగ్రాహ్యమ్; అన్యథా ముఖ్యాన్తరాత్మపరిగ్రహలోభాత్ పరమాత్మస్వీకారే ప్రతివచనభేదో నోపపద్యతే. ప్రతివచనం హి పూర్వత్ర ప్రత్యగాత్మవిషయమ్, పరమాత్మనః ప్రాణితృత్వాపానితృత్వాద్యసంభవాత్. పరం చ పరమాత్మవిషయమ్, అశనాయా (పిపాసా)ద్యతీతత్వాత్. తదిదమాశఙ్కతే- అన్తరా భూతగ్రామవత్స్వాత్మనోఽన్యథా భేదానుపపత్తిరితి చేదితి. అన్తరా-సర్వాన్తరత్వేన ప్రథమప్రతివచనం భూతగ్రామవత్స్వాత్మనః. భూతగ్రామవాన్ - తదన్తరః స్వాత్మా-ప్రత్యగాత్మా సర్వాన్తర ఇత్యుచ్యత ఇత్యర్థః. అన్యథా 'య ప్రాణేన ప్రాణితి', 'యోఽశనాయాపిపాసాద్యతీత'ఇతి ప్రతివచనభేదానుపపత్తిరితిచేత్-

శ్రీ.భా:- ఉషస్తునికి యాజ్ఞ్యవల్క్యునికిని జరిగిన ప్రశ్నోత్తరరూపమగు సంభాషణము బృహదారణ్యకోపనిషత్తునందు తెలియుచున్నది. ఉషస్తుడు 'యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాంతరః తన్మే వ్యాచక్ష్వ' (బృ.5-4-1) సన్నిహితమై అంతటనుండు బ్రహ్మ స్వరూపమును నాకొరకు విస్పష్టముగ చెప్పుమా! అని ప్రశ్నించగా, యాజ్ఞ్యవల్క్యుడు 'యః ప్రాణేన ప్రాణితి స త ఆత్మా సర్వాంతరః యోఽపానేనాపానితి స త ఆత్మా సర్వాంతరః' (బృ.5-4-8) ఏది ప్రాణవాయువువలన ప్రాణవ్యాపారము చేయించుచున్నదో, అది నీయొక్క సర్వాంతరమగు ఆత్మ. ఏది అపానవాయువుచేత అపానవ్యాపారమును చేయించుచున్నదో అది నీయొక్క సర్వాంతరమగు ఆత్మ అనియు, ఇట్లు ప్రత్యుత్తరమునిచ్చెను. ఉషస్తుడీమాత్రమున తృప్తినొందక మరల దీనినే ప్రశ్నించగా వతడు 'న దృష్టేర్ద్రష్టారం పశ్యేః, న శ్రుతేః శ్రోతారం శ్రుణుయాః న మతేః మన్తారం మన్వీథాః, న విజ్ఞాతేః విజ్ఞాతారం విజానీయాః ఏష త ఆత్మా సర్వాంతరః అతోఽన్యదార్తమ్' (బృ.5-5-1) ఓ ఉషస్తుడా! దర్శన,శ్రవణ,మనన,విజ్ఞాన వ్యాపారములకు కర్తయగు దానిని సర్వాంతరాత్మగా తెలుసుకొనకుము. ఇతడే నీయొక్కసర్వాంతరమగు ఆత్మ, ఇతరమంతయు దుఃఖయుక్తమగు జీవజాతమని సమాధానముచెప్పెను.

మరియు నంతట కహోళుడను వేరొకడు యాజ్ఞ్యవల్క్యునితో ఇదే ప్రశ్న మరల ప్రస్తావించగా, నతడు 'యోఽశనాయాపిపాసే శోకం మోహం జరాం మృత్యుమత్యేతి ఏవం హైతమాత్మానం విదిత్వా బ్రాహ్మణః పుత్రేషణాయాశ్చ విత్తేషణాయాశ్చ' (బృ.5-5-1) ఇత్యాదివాక్యమున ఏది క్షుత్పిపాసలను, శోకమోహములను, జరామరణములను అతిక్రమించియున్నదో, దేనినిట్లు ఉపాసించిన బ్రహ్మవేత్త పుత్రేషణ, విత్తేషణాదులనుండి విరక్తుడగుచున్నాడో దానిని సర్వాంతరుడగు ఆత్మనుగ ఉపాసింపుము. తదితరమంతయు దుఃఖయుక్తమగు జీవజాతమని ప్రత్యుత్తరమిచ్చెను. ఇచటనొక సంశయముగలదు.

సంశయము- ఉషస్తయాజ్ఞ్యవల్క్యసంభాషణమున ఉపదేశింపబడిన ఉపాసనము కహోళయాజ్ఞ్యవల్క్య సంభాషణమునందలి ఉపదేశమునకన్న భిన్నమైనదా? లేక నొక్కటేనా?

పూర్వపక్షము- ఉషక్త కహోళులడిగిన ప్రశ్న యొక్కటియే యైనను వారికి యాజ్ఞ్యవల్క్యుడిచ్చిన సమాధానములు భిన్నములగుటచే ఉపాసనల రూపమునందును భేదము గలదు. కావున అవి భిన్నములు. ఎట్లన యాజ్ఞ్యవల్క్యుడు ఉషస్తునితో ప్రాణాదులకు కర్తయగువానిని సర్వాంతరాత్మనుగ నెరుగుమనియు, కహోళునితో క్షుత్పిపాసాద్యతీతుడగు వానిని (దేహేంద్రియమనఃప్రాణవ్యతిరిక్తుడగు జీవుని) సర్వాంతరాత్మగా నెరుగుమనియు చెప్పుటచే ఉపాస్యవస్తువులు విభిన్నములగుటచే ఉపాసనాస్వరూపమునందును భేదము కలదు.

ఇట్లు మొదటి సమాధానమున చెప్పిన జీవుడు పృథివ్యాదిభూతములలో నంతటను వ్యాపించియుండుటచే నతడు సర్వాంతరాత్మయగును. భూతసమూహమునందీతనికి గల ఆంతరాత్మ్యమును బట్టి సమాధానమున నితడు సర్వాంతరాత్మగా చెప్పబడెనని గ్రహించునది. ఇది అంత యుక్తముగాకున్నను ఇచట ఇట్లే గ్రహింపవలెను. ఇట్లుగాక సర్వాంతరుడనగ జగత్తునంతను వ్యాపించియుండువాడను అర్థమునిచట గ్రహించుచో పరమాత్మనే ఇచట చెప్పినట్లగును. అపుడు ప్రతివచనమునకు భేదము సిద్ధింపదు. ఈ రెండు ప్రతివచనములలో మొదట చెప్పిన ప్రాణాపానాదిధర్మములు పరమాత్మయందు లేనివై జీవాత్మయందు కన్పించుచుండుటచే నిచట జీవాత్మయే చెప్పబడెను. రెండవ సమాధానమున క్షుత్పిపాసాది రాహిత్యము జీవాత్మధర్మములుగావు. అవి పరమాత్మధర్మములు. కావున నిచట పరమాత్మయే చెప్పబడుచున్నాడు. కనుక భూతసమూహములోనుండు జీవుడే అతనికిగల భూతాంతరాత్మ్యమునుబట్టి సర్వాంతరుడుగ చెప్పబడుచున్నాడని అంగీకరించునది. అట్లంగీకరింపనిచో పైనచెప్పినట్లు 'యః ప్రాణేన ప్రాణితి'అను మొదటి సమాధానమునకును, 'యో శనాయా పిపాసాద్యతీతః'అను రెండవ సమాధానమునకును భేదము సిద్ధించదనిన,

అత్రోత్తరం- నేతి. న విద్యాభేద ఇత్యర్థః. ఉభయత్ర పరవిషయత్వాత్ ప్రశ్నప్రతివచనయోః. తథా హి-'యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య ఆత్మా సర్వాన్తర'ఇతి ప్రశ్నస్తావత్ పరమాత్మవిషయ ఏవ; బ్రహ్మశబ్దస్య పరమాత్మాసాధారణత్వేఽపి ప్రత్యగాత్మన్యపి కదాచిదుపచరితప్రయోగదర్శనాత్తద్వ్యావృత్త్యా పరమాత్మప్రతిపత్త్యర్థం యత్సాక్షాద్బ్రహ్మేతి విశేషణం క్రియతే. అపరోక్షత్వమపి-సర్వదేశసర్వకాలసమ్బన్ధిత్వమ్ 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మే'త్యనన్తత్వేనావగతస్య పరమాత్మన ఏవోపపద్యతే. సర్వాన్తరత్వమపి 'యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అన్తర'ఇత్యారభ్య, 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తర'ఇతి సర్వాన్తర్యామిణః పరమాత్మన ఏవ సంభవతి. ప్రతివచనమపి తత్రైవ పరమాత్మవిషయమ్ 'యః ప్రాణేన ప్రాణితీ'తి నిరుపాధికం ప్రాణనస్య కర్తృత్వం పరమాత్మన ఏవ, ప్రత్యగాత్మనః సుషుప్తౌ ప్రాణనం ప్రతి కర్తృత్వాభావాత్. ఏవమజానతోషస్తేన ప్రాణనే కర్తృత్వమాత్రముక్తం మన్వానేన ప్రత్యగాత్మనోఽపి సాధారణత్వం ప్రతివచనస్య మత్వా అతుష్టేన పునః పృష్టస్తం ప్రతి ప్రత్యగాత్మనో వ్యావృత్తం నిరుపాధికత్వేన ప్రాణనస్య కర్తారం పరమాత్మానమాహ - 'న దృష్టేర్ద్రష్టారం పశ్యేః'ఇత్యాదినా. ఇన్ద్రియాధీనానాం దర్శనశ్రవణమననవిజ్ఞానానాం కర్తారం ప్రత్యగాత్మానం ప్రాణనస్య కర్తృత్వేనోక్త ఇతి న మన్వీథాః, తస్య సుషుప్తిమూర్చ్ఛాదౌ ప్రాణనాదేరకర్తృత్వాత్. 'కో హ్యేవాన్యాత్కః ప్రాణ్యాత్, యదేష ఆకాశ ఆనన్దో న

స్యాత్'ఇతి సర్వప్రాణిప్రాణనహేతుత్వం హి పరమాత్మన ఏవాన్యత్ర శ్రుతమ్. అతః పూర్వప్రశ్నప్రతివచనే పరమాత్మవిషయే. ఏవముత్తరే అపి, అశనాయాద్యతీతత్వస్య పరమాత్మాసాధారణత్వాత్. ఉభయత్ర 'అతోఽన్యదార్త'మిత్యుపసంహారశ్చైకరూపః. ప్రశ్నప్రతివచనావృత్తిస్తు కృత్స్నప్రాణిప్రాణనహేతోః పరస్య బ్రహ్మణోఽశనాయాద్యతీతత్వప్రతిపాదనాయ. తత్ర దృష్టాన్తమాహ- ఉపదేశవదితి. యథా సద్విద్యాయాం 'ఉత తమాదేశమప్రాక్ష్య'ఇతి ప్రక్రాన్తే సదుపదేశే 'భగవాంస్త్వేవమేతద్బ్రవీత్వి'తి 'భూయ ఏవ మా భగవాన్ విజ్ఞాపయత్వి'తి ప్రశ్నస్య, 'ఏషోఽణిమా ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్య'మితి ప్రతివచనస్య చ భూయో భూయ ఆవృత్తిస్సతో బ్రహ్మణస్తత్తన్మాహాత్మ్యవిశేషప్రతిపాదనాయ దృశ్యతే, తద్వత్. అత ఏకస్యైవ సర్వాన్తరభూతస్య బ్రహ్మణః కృత్స్నప్రాణిప్రాణనహేతుత్వాశనాయాద్యతీతత్వప్రతిపాదనేన రూపైక్యాద్విద్యైక్యమ్. 35.

సిద్ధాంతము- పైన చెప్పిన ప్రశ్న-సమాధానములు రెండుచోట్లను పరమాత్మవిషయములే ఐనందున అచట ఉపదేశింపబడిన ఉపాసనములకు భేదములేదు. ఎట్లనిన, 'యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ' అనువాక్యమున ఉషస్తుడడిగిన ప్రశ్నము పరమాత్మ విషయమైనదే. ఏలనన, బ్రహ్మశబ్దము ముఖ్యముగ పరబ్రహ్మవాచకమే ఐనను దానికొకప్పుడు జీవాత్మ వాచకముగను శ్రుతులందు ప్రయోగము గలదు. కావున నది జీవాత్మవాచకముగ గ్రహింపకుండుటకై శ్రుతియందు 'యత్సాక్షాద్బ్రహ్మ'అని ఇట్లు విశేషణముతో చెప్పబడినది. కనుక సాక్షాత్ బ్రహ్మము పరమాత్మయేగాని జీవాత్మ గాదు. మరియు నిచట 'అపరోక్షాత్' అనువేరొక విశేషణముగూడ చెప్పబడెను. అపరోక్షమనగా, సర్వదేశసర్వకాలములయందు ఉండునదిగాననిట్టి అపరోక్షత్వము 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ' అనుశ్రుతియందు అనంతుడుగ వినబడిన బ్రహ్మమునకే చెల్లును. మరియు నిట 'సర్వాంతరః' అను విశేషణమున్ను చెప్పబడెను.సర్వాంతరుడనగా 'యః పృథివ్యాం తిష్ఠన్పృథివ్యా అంతరః' (బృ.6-1-3) అను వాక్యము మొదలు 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తరః' అనువాక్యము వరకును పృథివ్యాద్యాత్మపర్యంతము చెప్పబడినవానిలో నన్నిటియందు అంతరాత్మగా చెప్పబడిన పరమాత్మకే సంభవము. ఇట్లు ప్రశ్నవాక్యమేగాక 'యః ప్రాణేన ప్రాణితి' అను సమాధానముగూడ పరమాత్మ విషయమైనదే. ఏలనన సుషుప్త్యవస్థయందు జీవాత్మ ప్రాణకార్యము చేయుటలేదు గనుక, అప్పుడు నిరుపాధికమగు అనగా ఇంద్రియాపేక్షలేకనే ప్రాణకార్యము నొనర్చువాడు పరమాత్మయే. ఉషస్తుడు ఈ విషయమెరుగక, సమాధానమున సామాన్యముగ ప్రాణనకార్యము చెప్పబడెననియు, అందుచే నా సమాధానము సామాన్యముగ జీవాత్మను గూర్చినదిగూడ కావచ్చుననియును తలచి, యా సమాధానముచే తృప్తినొందక, నతడు మరల నాప్రశ్నే యడిగెను. అంతట యాజ్ఞవల్క్యుడు, ప్రత్యగాత్మకంటె విలక్షణుడును ఇంద్రియాద్యుపాధుల నపేక్షింపకయే ప్రాణకార్యము నొనర్చువాడును పరమాత్మయే యని 'న దృష్టేర్ద్రష్టారం పశ్యేః' ఇత్యాదివాక్యమున ప్రత్యుత్తరమిచ్చెను. ఏలనన ఇంద్రియాధీన ములగు దర్శన,శ్రవణ,మనన, విజ్ఞానములకు కర్తయగు జీవుని ప్రాణనకార్యమునకు కర్తనుగ తలచరాదు. ఏలననగా, నతడు సుషుప్తిమూర్ఛావస్థలయందు ప్రాణనకార్యము నొనర్పజాలడని పైవాక్యమున కర్థము.' కో హ్యేవాన్యాత్కః ప్రాణ్యాత్ ఏష ఆకాశ ఆనందో న స్యాత్' అనుశ్రుతియును నీ అపరిచ్ఛిన్నుడగు ఆనందమయుడు లేనిచో నెవడు జీవింపగలడు. (ఉచ్ఛ్వాసనిశ్వాసములను విడువగలడు) అనుచు ఆనందమయుడగు పరబ్రహ్మమునే ప్రాణనకార్యమునకు కర్తనుగ ప్రతిపాదించుచున్నది. ఈ హేతువులచే మొదటిదగు ఉషస్తుడడిగిన ప్రశ్నయు దాని సమాధానమున్ను పరబ్రహ్మవిషయములేయని సిద్ధము. ఇట్లే కహోళునికిచ్చిన సమాధానమున చెప్పబడిన క్షుత్పిపాసాదిరాహిత్యము మొదలగునవి పరమాత్మకే సంభవములు గాన ఉత్తరత్ర చెప్పబడిన కహోళుని ప్రశ్నము దాని ప్రత్యుత్తరమున్ను పరమాత్మవిషయములే. ఈ రెండుచోట్లను ముగింపున 'అతోఽన్యదార్తం'అనుటచే ముగింపుగూడ సమానముగనున్నది.

ఐనచో సకలప్రాణుల ప్రాణనకార్యమునకును కర్తయగు పరమాత్మ క్షుత్పిపాసాదిరహితుడని ప్రతిపాదించుటకై అనేకమార్లు ప్రశ్నించుటయు నట్లే సమాధానమిచ్చుటయును సంభవించెను. స్థలాంతరమునగూడ నిట్టి మర్యాదగలదు. ఎట్లనిన ఛందోగులు సద్విద్యను ఉపదేశించునపుడు 'ఉత తమాదేశమప్రాక్ష్యః' అని ఆరంభించి 'భగవాంస్త్వేవ మే తద్బ్రవీతు' పూజ్యులగు తామే నాకా విషయమును గూర్చి తెలుపుదురుగాక. అనియు, 'భూయ ఏవమాభగవాన్విజ్ఞాపయతు' మరల నా విషయమును గూర్చి తెల్పుమా. అనియును, శ్వేతకేతుడు పలుమార్లు ప్రశ్నించుటయు ఉద్దాలకుడు 'ఏషోఽణిమా ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం' ఇది సూక్ష్మ మైనది. ఈ జగమంతయు పరమాత్మసంబంధమైనది. అది సత్యమనియు నిట్లు పలుమారు సమాధానమిచ్చుటయు పరమాత్మమాహాత్మ్యము ననేకవిధముల దెల్పుటకై ప్రసక్తమైనట్లు తెల్సికొనుచున్నాము. అట్లే ప్రకృతముననను గ్రహింపవలెను. ఇందుచే నీరెండుచోట్లను సర్వాంతరాత్మయగు పరమాత్మయే సకలప్రాణులయొక్కయును ప్రాణనవ్యాపారము నొనర్చువాడుగను, క్షుత్పిపాసాదిరహితుడుగను తెల్పబడు చుండుటచే నీ రెండుచోట్లను ఉపదేశించిన విద్యల స్వరూపమొక్కటియే. ఇట్లు ఉపాసనస్వరూపమొకటియగుటచే నీ రెండుచోట్ల నుపదేశించిన ఉపాసనమొక్కటియే యని సిద్ధము.

అథ స్యాత్-యద్యప్యుభే ప్రశ్నప్రతివచనే పరబ్రహ్మవిషయే, తథాపి విద్యాభేదోఽవర్జనీయః, ఏకత్ర సర్వప్రాణిప్రాణనహేతుత్వేనోపాస్యమ్, ఇతరత్రాశనాయాద్యతీతత్వేనేత్యుపాస్య, గుణభేదేన రూపభేదాత్, ప్రష్టృభేదాచ్చ, పూర్వత్ర హ్యుషస్తః ప్రష్టా, ఉత్తరత్ర కహోల ఇతి. తత్రాహ --

అవ:-ఐనను ఇందు విద్యాభేదము తప్పక యుండును. ఒకచోట పరమాత్మను సకలప్రాణుల ప్రాణన వ్యాపారమునకు కర్తగను, రెండవచోట అతనిని క్షుత్పిపాసారహితునిగ ఉపాసింపవలెనని విధింపబడెను. ఇట్లు భిన్నమగు ఉపాస్యగుణములు ఉభయత్ర ఉపదేశింపబడుటచే ఉపాసనాస్వరూపముననను భేదముకలదు. మరియు నిందొకచోట ప్రశ్నించువాడు ఉషస్తుడు వేరుచోట కహోళుడు, భిన్నులగుటచే ఉపాసనములకును భేదము తప్పదని శంకింపగా సమాధానము నీ సూత్రముచే చెప్పుచున్నారు.

390. వ్యతిహారో విశింషన్తి హీతరవత్. 3-3-36.

టీ:-హి = ఎందువలన, విశింషంతి = యాజ్ఞవల్క్యుని ప్రతివచనములు పరమాత్మను ప్రాణనాది కర్తగను అశనాయాద్యతీతునిగను విశేషింపుచున్నందున, ఇతరవత్ = సద్విద్యయందువలెనే, వ్యతిహారః = ఉషస్తకహోళుల జ్ఞానములకు ఇచట వినిమయము జేయునది.

తా:-యాజ్ఞవల్క్యుని ప్రతివచనములు పరమాత్మను ప్రాణనాది కర్తనుగను అశనాయాద్యతీతునిగనున్న విశేషింపుచున్నందున నిచట సద్విద్యయందువలెనే ఉషస్త కహోళుల జ్ఞానములకు వినిమయము జేసికొనునది.

నాత్ర విద్యాభేదః, ప్రశ్నప్రతివచనాభ్యామేకరూపార్థవిషయాభ్యామేకేన చ విధిపదేనైకవాక్యత్వప్రతీతేః. ప్రశ్నద్వయం తావత్ సర్వాన్తరాత్మత్వవిశిష్టబ్రహ్మవిషయమ్. ద్వితీయే ప్రశ్నే 'యదేవ సాక్షాదపరోక్షాద్బ్రహ్మ య. ఆత్మా సర్వాన్తర'ఇత్యేవకారశ్చ పూర్వత్రోషస్తేన పృష్టగుణవిశిష్టబ్రహ్మవిషయత్వం కహోలప్రశ్నస్యావధారయతి. ప్రతివచనం చోభయత్ర 'స త ఆత్మా సర్వాన్తర'ఇతి సర్వాన్తరాత్మత్వవిశిష్టబ్రహ్మవిషయమేకరూపమేవ. విధిప్రత్యయశ్చోత్తరత్రైవ దృశ్యతే 'తస్మాద్బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేది'తి. ఏవం సర్వాన్తరాత్మత్వవిశిష్టబ్రహ్మైకవిషయత్వే ద్వయోరవ(గ)ధృతే సత్యేకస్మిన్నేవ సర్వాన్తరాత్మత్వవిశిష్టే బ్రహ్మణ్యుపాస్యే ఉషస్తకహోలయోరితరేతరబుద్ధివ్యతిహారః కర్తవ్యః. ఉషస్తస్య యా సర్వాన్తరాత్మనో బ్రహ్మణస్సర్వప్రాణి ప్రాణనహేతుత్వవిషయా బుద్ధిః, సా కహోలేనాపి ప్రష్ట్రా కార్యా. యా చ.కహోలస్య తస్యైవ బ్రహ్మణోఽశనాయాద్యతీతత్వవిషయా బుద్ధిః సా ఉషస్తేనాపి కార్యా. ఏవం వ్యతిహారే కృతే ఉభాభ్యాం సర్వాన్తరస్య బ్రహ్మణో జీవవ్యావృత్తిరవ(గ)ధృతా భవతి. ఏవం సర్వాన్తరాత్మానం ప్రత్యగాత్మనో వ్యావృత్తమవగమయితుం సర్వప్రాణిప్రాణనహేతుత్వాశనాయాద్యతీతత్వప్రతిపాదనేన విశింషన్తి హి

యాజ్ఞవల్క్యస్య ప్రతివచనాని. అతో బ్రహ్మణస్సర్వాన్తరాత్మత్వమేవోపాస్యగుణః, ప్రాణనహేతుత్వాదయస్తు తస్యోపపాదకాః నోపాస్యాః. నమూపాస్యగుణః సర్వాన్తరాత్మత్వమేవ చేత్, ప్రాణనహేతుత్వస్య అశనాయాద్యతీతత్వస్య చ ప్రష్ట్రోః వ్యతిహృత్యానుసన్ధానం కిమర్థమ్? తదుచ్యతే. సర్వప్రాణిప్రాణనహేతుత్వేన సర్వాన్తరాత్మని జీవాద్వ్యావృత్తే బ్రహ్మణ్యుషస్తేనావగతే సతి కహోలేన జీవస్య సర్వాత్మనా అసంభావితేన స్వభావవిశేషేణ సర్వాన్తరాత్మా వ్యావృత్తోఽనుసన్ధేయ ఇతి కృత్వా పునః ప్రశ్నః కృతః. యాజ్ఞవల్క్యోఽపి తదభిప్రాయమభిజ్ఞాయ ప్రత్యగాత్మనోఽసంభావితమశనాయాదిప్రత్యనీకత్వముక్తవాన్. అతశ్చోపాస్యస్య వ్యావృత్తిప్రతీతిసిద్ధ్యర్థ ముభాభ్యాం పరస్పరబుద్ధివ్యతిహారః కర్తవ్యః. ఇతరవత్ యథేతరత్ర సద్విద్యాయాం భూయో భూయః ప్రశ్నైః ప్రతివచనైశ్చ తదేవ సద్బ్రహ్మ వ్యవచ్ఛిద్యతే, న పునః పూర్వప్రతిపన్నాద్గుణాద్గుణాన్తరవిశిష్టతయోపాస్యం ప్రతిపాద్యతే, తద్వత్. 36.

శ్రీ.భా:- ఈరెండుచోట్లను, ప్రశ్నప్రతివచనములు ఏకరూపములును ఏకార్థమును గూర్చినవియు నగుటచే, రెండుచోట్లను విధిప్రత్యయమొక్కటియే యగుటచే నీ రెండువాక్యములకును ఏకత్వము కలదు. అనగా నీ రెండుతావుల నొక్కటియే విషయమును గూర్చి చెప్పబడుచున్నది. కావున నిచట విద్యాభేదములేదు. ఈ రెండు ప్రశ్నలును సర్వాంతరాత్మత్వగుణవిశిష్టుడగు పరమాత్మనుగూర్చి అడుగబడినవి. అపై 'యదేవ సాక్షాదపరోక్షాద్ బ్రహ్మ' అనురెండవ ప్రశ్న వాక్యమున 'ఏవ'కారము పూర్వము ఉషస్తుడడిగిన సర్వాంతరాత్మ విశిష్టుడగు పరమాత్మనుగూర్చియే కహోళుడడిగినదియు ననెడి విషయమును స్పష్టముగ దెల్పుచున్నది. ప్రత్యుత్తరములును 'స త ఆత్మా సర్వాంతరః' అనియే యుండుటచే సర్వాంతరాత్మత్వవిశిష్ట బ్రహ్మమును గూర్చినవియే యైనందున నవియును సమానములే. మరియు అంతమున రెండుతావుల 'తస్మాద్బ్రాహ్మణః పాండిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్' అనువాక్యమున విధిప్రత్యయమునను భేదములేదు. ఇట్లు రెండుచోట్ల ఉపదేశింపబడిన ఉపాసనములును సర్వాంతరాత్మ విశిష్టుడగు పరమాత్మనుగూర్చినవియేయని నిరూపింపబడుటచే నీరెండుతావులను ఉపాస్య వస్తువగు సర్వాంతరాత్మ విశిష్టుడగు పరమాత్మవిషయమై ఉషస్తకహోళుల జ్ఞానములకు పరస్పరము వినిమయము జేసికొనునది. ఎట్లనిన సర్వాంతరాత్మ విశిష్టుడగు పరమాత్మ సర్వప్రాణుల ప్రాణన కార్యమునకు కర్తయని ఇట్లు ఉషస్తునికిగల జ్ఞానము కహోళునికిని ఉండవలెననియు, సర్వాంతరాత్మ విశిష్టుడగు పరమాత్మ క్షుత్పిపాసాద్యతీతుడని యిట్లు కహోళునికి గల జ్ఞానము ఉషస్తునికిగూడ ఉండవలెనని గ్రహింపతగును. ఇట్లు వినిమయముచేసినచో వీరలిద్దరికిని సర్వాంతరాత్మయగు పరమాత్మ జీవునికంటె విలక్షణుడని తెలిసినట్లగును. ఇట్లు సర్వాంతరాత్మయగు పరమాత్మ ప్రత్యగాత్మకంటె విలక్షణుడని తెల్పుటకై యాజ్ఞవల్క్యుడు ఉషస్తకహోళుల ప్రశ్నలకు సమాధానములిచ్చునపుడు తనప్రతివచనములందు సర్వాంతరాత్మయగు పరమాత్మను సర్వప్రాణుల ప్రాణనవ్యాపారమునకు కర్తగను క్షుత్పిపాసాశనాయాద్యతీతునిగను ప్రతిపాదించుటచే విశేషించి చెప్పెను. ఈ కారణములచే నీ రెండుచోట్లను సర్వాంతరాత్మత్వమే బ్రహ్మముయొక్క ఉపాస్య (ఉపాసింపవలసిన) గుణము. ప్రాణనహేతుత్వాదులన్ననో, అట్టి సర్వాంతరాత్మ్యమునకు ఉపపాదకములేగాని యవి ఉపాస్యగుణములుకావు. ఇట్లు సర్వాంతరాత్మత్వమే ఉపాస్యగుణమగుచో దానినిగూర్చిన జ్ఞానము ఉషస్తకహోళులకు ఉభయులకును సమానముగ కలదుగాన, వీరిలో ఉషస్తునికిగల జ్ఞానము అనగా సర్వాంతరాత్మయగు పరమాత్మ సర్వప్రాణిప్రాణనకార్యమునకు కర్తయను జ్ఞానము కహోళునికి ఉండవలెననియు, కహోళునికిగల జ్ఞానము అనగా సర్వాంతరాత్మయగు పరమాత్మ క్షుత్పిపాసాద్యతీతుడను జ్ఞానము ఉషస్తునికి ఉండవలెననియు, నిట్లు వినిమయముచేసికొని అనుసంధించుటవలన ప్రయోజనమేమని శంకింపనక్కరలేదు. ప్రథమమున సర్వప్రాణులయొక్క ప్రాణనకార్యమునకు హేతువగుటచే సర్వాంతరాత్మయును, జీవునికంటె విలక్షణుడగు పరమాత్మను ఉషస్తుడు తెల్సుకొనగా, కహోళుడు అన్ని విధములను జీవుని యందుండుటకు అసంభవమగు స్వభావవిశేషముతోగూడ పరమాత్మను విలక్షణునిగ

తలవదలచి, మరల ప్రశ్నింపగా కహోళుని అభిప్రాయమెరిగిన యాజ్ఞవల్క్యుడు జీవునికి అసంభవమగు క్షుత్పిపాసాద్యతీతత్వము నుపదేశించెను. కావున ఇతరపదార్థముల నుండి పరమాత్మకుగల వైలక్షణ్యమును ప్రకటింపచేయుటకై పైనచెప్పినట్లు వీరిద్దరిలో నొక్కనికిగల జ్ఞానముమరొకనికిగూడ నుండియున్నట్లు అనుసంధింపవలెను. ఇట్టి ఆచారమితరవిద్యలందును గలదు. అదెట్లనిన, సద్విద్యయందు ఉపాస్యపదార్థమునకు తదితరములనుండి వైలక్షణ్యమును గన్పఱచుటకై పలుమారు ప్రశ్నించుటయు పలుమారు సమాధానములిచ్చుటయు, జరిగెనేగాని పూర్వమెఱిగిన గుణములకంటె వేరు గుణములను గలదానినిగను ఉపాస్యవస్తువును ఉపపాదించుటకై ప్రవర్తింపలేదుగదా! అట్లే ప్రకృతమునను, గ్రహింపవలెను.

తత్రాపి ప్రశ్నప్రతివచనభేదే సతి కథమైక్యమవగమ్యత ఇతి చేత్, తత్రాహ --

అవ:- సద్విద్యయందును ప్రశ్నప్రతివచనములకుభేదముండుటచే నచట విద్యైక్యమెట్లు సమకూడునని శంకింపగా నందులకు సమాధానము నీ సూత్రముచే తెల్పుచున్నారు.

391. సైవ హి సత్యాదయః 3-3-37.

టీ:- సైవ = మొదటచెప్పబడిన పరదేవతయే తర్వాతను చెప్పబడుచున్నది, హి = ఏలనన, సత్యాదయః = మొదటచెప్పిన సత్యాదులు తర్వాతనున్ను చెప్పబడుచున్నవి.

తా:- మొదటిమారు చెప్పబడిన పరదేవతయే తర్వాతనున్ను చెప్పబడుచున్నది. ఏలనన, మొదటిమారు చెప్పబడిన సత్యాదిగుణములు తర్వాతనున్ను చెప్పబడుచున్నవిగదా!

సైవ హి-సచ్ఛబ్దాభిహితా పరమకారణభూతా పరా దేవతైవ 'సేయం దేవతైక్షత', 'తేజః పరస్యాం దేవతాయా'మితి ప్రకృతా 'యథా సోమ్య మధు మధుకృతో నిస్తిష్ఠన్తీ'త్యాదిషు పర్యాయేషు సర్వేషూపపాద్యతే. యతః 'ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మే'తి ప్రథమపర్యాయోదితాస్సత్యాదయః సర్వేషు పర్యాయేషూపపాద్యోపసంహ్రియన్తే.

శ్రీ.భా:-'సత్'అనబడు, పరమకారణమగు పరదేవతయే 'సేయం దేవతైక్షత' అనియు,'తేజః పరస్యాం దేవతాయాం'అనియు నిట్లు చెప్పబడి 'యథా సొమ్య మధు మధుకృతో నిస్తిష్ఠన్తి' ఇత్యాది పర్యాయపదములయందంతటను చెప్పబడుచున్నది. ఏలనన, 'ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం స ఆత్మా' అనిఇట్లు మొదటిమారు చెప్పబడిన సత్యాదిగుణములే ద్వితీయాదిపర్యాయములయందు చెప్పబడినవై పూర్తిచేయబడుచున్నవి.

కేచిత్తు 'వ్యతిహారో విశింషన్తి హీతరవత్', 'సైవ హి సత్యాదయ'ఇతి సూత్రద్వయమధికరణద్వయం వర్ణయన్తి. తత్ర పూర్వేణ 'త్వం వా అహమస్మి భగవో దేవతే అహం వై త్వమసి భగవో దేవతే', 'తద్యోஉహం సోஉసౌ యోஉసౌ సోஉహ'మితి వాక్యే జీవపరయోర్వ్యతిహారానుసన్ధానం ప్రతిపాద్యత ఇత్యుచ్యత ఇత్యాహుః. తత్ 'సర్వం ఖల్విదం బ్రహ్మ','ఐతదాత్మ్యమిదం సర్వం' ... తత్త్వమసీత్యవగతసర్వాత్మభావవిషయత్వాదస్య వాక్యస్య నాత్ర ప్రతిపాదనీయమపూర్వమస్తీత్యనాదరణీయమ్. తత్తు వక్ష్యతే - 'ఆత్మేతి తూపగచ్ఛన్తి గ్రాహయన్తి చే'తి. న చ సర్వాత్మత్వానుసన్ధానాతిరేకేణ పరస్మిన్ బ్రహ్మణి జీవత్వానుసన్ధానం జీవే చ పరబ్రహ్మత్వానుసన్ధానం తథ్యం సంభవతి. ఉత్తరేణ చ సూత్రేణ 'స యో హ వై తన్మహద్యక్షం ప్రథమజం వేద సత్యం బ్రహ్మే'త్యాదివాక్యప్రతిపాదితస్య సత్యోపాసనస్య 'తద్యత్సత్యమసౌ స ఆదిత్యో య ఏష ఏతస్మిన్మణ్డలే పురుషో యశ్చాయం దక్షిణేஉక్షన్ని'త్యాదివాక్యప్రతిపాదితోపాసనస్య చైక్యం ప్రతిపద్యత ఇతి, తదప్యయుక్తమ్; ఉత్తరవాక్యే అక్ష్యాదిత్యస్థానభేదేన విద్యాభేదస్య పూర్వమేవ 'న వావిశేషాది'త్యనేన ప్రతిపాదితత్వాత్. న చ ద్వయోరనయోర్వ్యాహృత్యాదిశరీరకత్వేన రూపవతోః 'హన్తి పాప్మానం జహాతి చ య ఏవం వేదే'తిపృథక్ఫలంయోగచోదనావతోః ద్వయోరుపాసనయోః 'స యో హ వై తన్మహద్యక్షం ప్రథమజం వేద సత్యం బ్రహ్మేతి జయతీమాన్ లోకాని'తి ఫలసంయోగరూపాదిమత్తయా నిరపేక్షేణ పూర్వేణైకేనోపాసనేనాభేదః సంభవతి. న చ 'హన్తి పాప్మానం జహాతీ'తి గుణఫలాధికారత్వమ్, ప్రమాణాభావాత్. పూర్వేణైకవిద్యాత్వం ప్రమాణమితి చేత్, న;

ఇతరేతరాశ్రయత్వాత్. ఏకవిద్యాత్వే నిశ్చితే పూర్వఫలస్యైవ ప్రధానఫలత్వేనోత్తరయోః ఫలయోర్గుణఫలత్వమ్, తయోర్గుణఫలత్వే నిశ్చితే సతి సంయోగభేదాభావాత్ పూర్వేణ విద్యైక్యమితీతరాశ్రయత్వమితి. ఏవమాదిభిర్యథోక్తప్రకారమేవ సూత్రద్వయమ్. 37. (ఇతి అన్తరత్వాధికరణమ్, 15.)

కొందరు భాష్యకారులు 'వ్యతిహారో విశింషంతి హీతరవత్' అను సూత్రము నొక్కదానిని ఒక అధికరణముగగొని వ్యాఖ్యానించియుండిరి. ఆరెంటిలో 'వ్యతిహారో విశింషంతి హీతరవత్' అను వ్యతిహారాధికరణసూత్రమునకు 'త్వం వాహమస్మి భగవో దేవతే అహం వై త్వమసి భగవో దేవతే తద్యోఽహం సోఽసౌ యోఽసౌ సోఽహం' నేనెవ్వడనో యీ ఈశ్వరుడును వాడే, వాడెవ్వడో, నేనును వాడినే, నేనేవాడు, వాడేనేను, అను శ్రుతిప్రకారము జీవేశ్వరులును వ్యతిహారముగ అనగా ఒకనిని వేరొకనిగ అనగా జీవుని ఈశ్వరునిగను, ఈశ్వరుని జీవునిగను ఉపాసింపవలెనని వ్యాఖ్యానించియుండిరి.

ఐనచో 'సర్వం ఖల్విదం బ్రహ్మ' అనియు, 'ఐతదాత్మ్యమిదం సర్వం' అనియు 'తత్త్వమసి' అనియు నిట్టి శ్రుతివాక్యములచే చెప్పబడిన సర్వాత్మభావమునే పైవాక్యము ప్రతిపాదించుచున్నదిగాని వేరు విషయమును ప్రతిపాదించుటలేదు. మరియు నీవిషయమును, సూత్రకారులు 'ఆత్మేతి తూపగచ్ఛన్తి గ్రాహయన్తి చ' (బ్ర.సూ.4-1-3)అను సూత్రమున చెప్పబోవుచున్నారు. కావున వారు చెప్పెడిదిట గ్రహింపదగదు. పైవాక్యమిట్టి సర్వాంతరాత్మత్వానుసంధానమును తప్ప ఈశ్వరుని జీవునిగను, జీవుని ఈశ్వరునిగను అనుసంధించుటను చెప్పుచున్నదనుట అసత్యము.

మరియు వీరు 'సైవ హి సత్యాదయః' అను సత్యాద్యధికరణమున 'స యో హ వై తన్మహద్యక్షం ప్రథమజం వేద సత్యం బ్రహ్మ' ఇత్యాది శ్రుతివాక్యముచే ప్రతిపాదింపబడిన సత్యోపాసనమునకును ఐక్యము ప్రతిపాదింపబడుటను వ్యాఖ్యానించిరి. ఇదియును అయుక్తము. ఏలనన, రెండవవాక్యమున చెప్పబడిన అక్షిస్థానమును, ఆదిత్యస్థానమును భిన్నములగుటచే నిచట స్థానభేదమునుబట్టి విద్యాభేదముగలదని 'న వా విశేషాత్' అనుసూత్రమున ప్రతిపాదింపబడెను. మరియు ఈశ్రుతియందు ఉపదేశింపబడిన ఉపాసనలు రెండును వ్యాహృత్యాదిశరీరకములగుటచే రూపవంతములగుటను 'హంతి పాప్మానం జహాతి చ య ఏవం వేద' ఇట్లు ఉపాసించువాడు పాపమును నశింపజేయుచున్నాడు. సంసారబంధమును విడుచుచున్నాడు అన్నట్లు వేరువేరు సంయోగచోదనాదులు గలవి యగుటచే వానికి 'స యో హ వై తన్మహద్యక్షం ప్రథమజం వేద సత్యం బ్రహ్మేతి విజానీయాత్' అని ఇట్లు సంయోగచోదనాదులు కలదియగుటచే స్వతంత్రమును, పూర్వవాక్యమున చెప్పబడినదియునగు ఒక్క ఉపాసనముతో ఐక్యము సంభవముగాదు. ఒకవేళ ద్వితీయవాక్యమునందలి పాపహనన త్యాగములు ప్రధానములగు ఫలములు కావనుట కవకాశములేదు. ఇట్లు చెప్పుటకు ప్రమాణమెద్దియును గానబడదు. ఒకవేళ పూర్వవాక్యగతమగు విద్యతో ఉత్తరవాక్యగతమగు విద్యకుగల ఐక్యమే ప్రమాణమన్నచో ఇతరేతరాశ్రయదోషమేర్పడును. ఏలనన పూర్వోత్తరవాక్యగతములగు విద్యలకు ఐక్యము నిశ్చితమైన తరువాత పూర్వవాక్యగతవిద్యయొక్క ఫలము అనగా లోకజయరూపఫలము ప్రధానమనియు, ఉత్తరవాక్యగతమగు విద్యయొక్కఫలములనగా పాపహననత్యాగములు అప్రధానములనియును సిద్ధమగును. మరియు పూర్వవాక్య గతమగు విద్యాఫలము ప్రధానమనియునుత్తరవాక్యగతమగు విద్యాఫలములప్రధానములనియును నిశ్చయింపబడిన తరువాతనుగదా సంయోగచోదనాదిభేదములేకపోవుటచే, పూర్వోత్తరవాక్యగతములగు విద్యలకైక్యము సిద్ధించును. ఇట్లీ రెంటిలోనొకటి నొకటి ఆశ్రయించి యుండుటజేసి ఈ వాదము ఇతరేతరాశ్రయ దోషదూషితము. కావున

'వ్యతిహారో విశింషంతి హీతరవత్' 'సైవ హి సత్యాదయః' అను నీ రెండుసూత్రముల నొక యధికరణముగ భావింపవలెను. (అంతరత్వాధికరణము ముగిసెను. 15.)

98. కామాద్యధికరణమ్ 3-3-16

392. కామాదీతరత్ర తత్ర చాయతనాదిభ్యః. 3-3-38.

టీ:-ఆయతనాదిభ్యః = ఆయతనాదులనుబట్టి, ఇతరత్ర = వాజసనేయకమునను, తత్ర చ = ఛాందోగ్యమునను, కామాది = సత్యకామాదివిశిష్టమగు బ్రహ్మయే ఉపాస్యవస్తువు.

తా:-ఆయతనాదులనుబట్టి వాజసనేయకమునను, ఛాందోగ్యమునను సత్యకామాదివిశిష్టమగు బ్రహ్మమే ఉపాస్యవస్తువుగ తెలియుటచే నిందు ఉపాసనాస్వరూపమున భేదము లేదు.

ఛాన్దోగ్యే శ్రూయతే 'అథ యదిదమస్మిన్ బ్రహ్మపురే దహరం పుణ్డరీకం వేశ్మ దహరో ఽస్మిన్నన్తరాకాశస్తస్మిన్ యదన్తస్తదన్వేష్టవ్య'మిత్యాది. వాజసనేయకే చ 'స వా ఏష మహానజ ఆత్మా యో ఽయం విజ్ఞానమయః ప్రాణేషు య ఏషోఽన్తర్హృదయ ఆకాశస్తస్మింఛ్ఛేతే సర్వస్య వశీ సర్వస్యేశాన'ఇత్యాది. తత్ర సంశయః -కిమనయోర్విద్యాభేదః, ఉత నేతి. కిం యుక్తమ్? భేద ఇతి. కుతః? రూపభేదాత్. అపహతపాప్మత్వాదిగుణాష్టకవిశిష్ట ఆకాశః ఛాన్దోగ్యే ఉపాస్యః ప్రతీయతే. వాజసనేయకే త్వాకాశే శయానోఽవశిత్వాదిగుణవిశిష్టః ఉపాస్యః ప్రతీయతే; అతో రూపభేదాద్విద్యాభేదః.

శ్రీ.భా:-ఛందోగులు దహరవిద్యనుగూర్చి, 'అథ యదిదమస్మిన్బ్రహ్మపురే దహరం పుండరీకం వేశ్మ దహరోఽస్మిన్నంతర ఆకాశస్తస్మిన్యదంతస్తదన్వేష్టవ్యం' (ఛా. 8-1-1) ఇత్యాది వాక్యమున ఈ శరీరమున సూక్ష్మమగు కమలమువంటి స్థానము గలదు. అందు దహరమనబడు ఆకాశమొకటి గలదు. దానిలో నెద్దికలదో, దానిని వెదకి తెల్సికొనునది అని చదువుచున్నారు. వాజసనేయులీవిషయమునుగూర్చి 'స వా ఏష మహానజ ఆత్మా విజ్ఞానమయః ప్రాణేషు య ఏషోఽన్తర్హృదయ ఆకాశస్తస్మింశ్ఛేతే సర్వశ్య వశీ సర్వస్యేశానః' (బృ.6-4-2) ఇత్యాది వాక్యమున, ఎవడు ప్రాణములందు విజ్ఞానమయుడుగ నున్నాడో, ఎవడు హృదయములోని ఆకాశమున శయనించియున్నాడో, ఎవడు సర్వమును తన వశమున నుంచుకొనినవాడై సర్వమును నియమించుచున్నాడో, యిట్లు చదువుచున్నారు. ఇటనొక సంశయము.

శంక- ఈరెండుతావులను ఉపదేశింపబడిన దహరోపాసనములు భిన్నములా? కావా? పూర్వపక్షము-ఈ రెండుచోట్లను ఉపదేశింపబడిన దహరోపాసనల రూపమున భేదముండుటచే నవి భిన్నములనుట యుక్తము. ఎట్లనిన, ఛందోగుల దహరోపాసనమున అపహతపాప్మము మొదలగు నెనిమిది గుణములతో గూడుకొనిన యాకాశము ఉపాస్యవస్తువుగ నుపదేశింపబడినది. వాజసనేయుల దహరోపాసనముననన్నో, ఆకాశమున శయనించినట్టియు వశిత్వాదిగుణ విశిష్టమగు నుపాస్యవస్తువుగ నుపదేశింపబడినది. కనుక నీతావుల నుపాసనాస్వరూపమున భేదముగలదు. అందుచే నీరెండుచోట్ల నుపదేశింపబడిన దహరోపాసనలు భిన్నములని సిద్ధము.

ఇతి ప్రాప్తే ప్రచక్ష్మహే న భేద ఇతి. కుతః? రూపాభేదాత్. ఇతరత్ర తత్ర చ కామాద్యేవ హి రూపమ్. వాజసనేయకే ఛాన్దోగ్యే చ సత్యకామాదివిశిష్టమేవ బ్రహ్మోపాస్యమిత్యర్థః. కుత ఏతదవగమ్యతే? యతనాదిభ్యః. హృదయాయతనత్వసేతుత్వ విధరణత్వాదిభిస్తావదుభయత్ర సైవ విద్యేతి ప్రత్యభిజ్ఞాయతే. వశిత్వాదయశ్చ వాజసనేయకే శ్రుతాః. ఛాన్దోగ్యే శ్రుతస్య గుణాష్టకాన్యతమభూతస్య సత్యసఙ్కల్పత్వస్య విశేషా ఏవేతి సత్యసఙ్కల్పత్వసహచారిణాం సత్యకామత్వాదీనామపహత పాప్మత్వపర్యన్తానాం సద్భావమవగమయన్తి; అతో రూపం న భిద్యతే. సంయోగో ఽపి 'పరం జ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే', 'అభయం వై బ్రహ్మ భవతీ'తి బ్రహ్మప్రాప్తిరూపో న భిద్యతే. ఆకాశశబ్దః ఛాన్దోగ్యే పరమాత్మవిషయ ఇతి 'దహర ఉత్తరేభ్య'ఇత్యత్ర నిర్ణీతమ్. వాజసనేయకే త్వాకాశే శయానస్య వశిత్వాదిశ్రవణాత్తస్య శయానస్య పరమాత్మత్వే సతి

తదాధారాభిధాయిన ఆకాశశబ్దస్య 'తస్యాన్తే సుషిరం సూక్ష్మ'మితి హృదయాన్తర్గతస్య సుషిరశబ్దవాచ్యస్యాకాశస్యాభిధాయకత్వమవగమ్యతే. అతో విద్యైక్యమ్. 38.

సిద్ధాన్తము- వాజసనేయఛాన్దోగ్యముల సత్యకామాదిగుణవిశిష్టుడగు బ్రహ్మమే ఉపాస్యవస్తువుగ నుపదేశింపబడియున్నందున, నీ రెండుచోట్లను విధింపబడిన దహరోపాసనముయొక్క రూపమున భేదము లేదు. అదెట్లు తెలియుననిన, ఈ రెండు శ్రుతులందును, హృదయఆయనత్వము, సేతుత్వము, విధరణత్వము, మొదలగు గుణములు సమానముగ వర్ణింపబడుటచే నొకచోట విధింపబడిన ఉపాసనమే రెండవచోటను విధింపబడినట్లు తెలియుచున్నది. వాజసనేయ శ్రుతియందు పఠింపబడిన వశిత్వము మొదలగు గుణములు ఛాన్దోగ్యశ్రుతియందు పఠింపబడిన అష్టగుణములలో నొకటియగు సత్యసంకల్పత్వమను గుణముయొక్క విశేషములేగాననవి ఛాన్దోగ్యశ్రుతియందు సత్యసంకల్పత్వగుణముతోగూడ (సత్యకామత్వము మొదలు అపహతపాప్మత్వపర్యంతము) పఠింపబడిన గుణములకు వాజసనేయకశ్రుతియందుగూడ సద్భావమును (ఉనికిని) తెలియబఱచుచున్నవి. ఈహేతువుచే నీ రెండుశ్రుతులయందును ఉపదేశింపబడిన దహరోపాసనముల స్వరూపమున భేదముతేదు. మరియు ఛందోగులు 'పరం జ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభిసంపద్యతే' అను వాక్యమున దహరోపాసకుడు, పరజ్యోతిస్సును బొంది స్వస్వరూపావిర్భావము గలవాడగుననియు, వాజసనేయులు 'అభయం వై బ్రహ్మ భవతి' అను వాక్యమున, దహరోపాసకుడు సంసారభయములేని బ్రహ్మమెట్టివాడో అట్టి వాడగుచున్నాడనియు చెప్పుటచే వీరుభయులును తమతమ శాఖలయందు చెప్పబడిన దహరోపాసనములకు బ్రహ్మప్రాప్తినే ఫలముగజెప్పియున్నారు. ఈకారణములవలన నీ రెండుచోట్లను చెప్పబడిన దహరవిద్యల ఫలమునను భేదములేదు. ఛాందోగ్యవాక్యమునందలి 'ఆకాశ'శబ్దము బ్రహ్మవాచకమని 'దహర ఉత్తరేభ్యః' అను సూత్రమున నిర్ణయింపబడెను. వాజసనేయశ్రుతియందు ఆకాశశాయిగా వర్ణింపబడినవాడు వశిత్వాదిగుణవిశిష్టుడగుటచే నతడు పరమాత్మయై యుండవలెను. అట్టి పరమాత్మయొక్క శయనమును తెల్పు ఆకాశశబ్దము 'తస్యాం తే సుషిరం సూక్ష్మం' అను మహాభారతవాక్యమున 'సుషిరం' అనిచెప్పబడినదియు హృదయాంతర్గతమగు సూక్ష్మాకాశమునే తెల్పుచున్నట్లు తెలియుచున్నది. ఈ కారణములచే ఛాందోగ్యవాజసనేయశ్రుతులందు విధింపబడిన దహరవిద్యలకు ఐక్యము సిద్ధించు చున్నది.

అథ స్యాత్-యదుక్తం 'వాజసనేయకే వశిత్వాదిభిస్సహ సత్యకామత్వాదిసద్భావః అవగమ్యత ఇతి, తన్నోపపద్యతే; వశిత్వాదీనామేవ తత్ర పరమార్థతః సద్భావాభావాత్. తదభావశ్చ 'మనసైవానుద్రష్టవ్యం నేహ నానాస్తి కిఞ్చన, మృత్యోస్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి। ఏకధైవానుద్రష్టవ్యమేతదప్రమేయం ధ్రువమి'తి ప్రకృతేన వాక్యేన 'స ఏష నే'తి నేత్యాత్మేత్యుత్తరేణ చోపాస్యస్య బ్రహ్మణో నిర్విశేషత్వప్రతీతేరవగమ్యతే. అతో వశిత్వాదయోఽపి స్థూలత్వాణుత్వవన్నిషేధ్యా ఇతి ప్రతీయన్తే. అత ఏవ ఛాన్దోగ్యేఽపి సత్యకామత్వాదయో న బ్రహ్మణః పారమార్థికా గుణా ఉచ్యన్తే. అతోఽపారమార్థికత్వాదేవం జాతీయకానాం గుణానాం మోక్షార్థేషూపాసనేషు లోప ఇతి. తత్రాహ--

అవ:- వాజసనేయశ్రుతియందు వశిత్వాదిగుణములతోగూడ సత్యకామత్వాదులును ఉపాస్యగుణములుగ ఉపస్థితములగుచున్నట్లు తెలియుచున్నవని ముందుసూత్రమున తెల్పబడెను. అది యసంభవము. ఏలనన, ఉపాస్యుడగు బ్రహ్మమునందు వశిత్వాదిగుణములు వాస్తవముగ లేవు. ఏలనన, 'మనసైవానుద్రష్టవ్యం నేహ నానాస్తి కిఞ్చన మృత్యోస్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి' అను శ్రుతివాక్యము ఈ బ్రహ్మము మనస్సుచే భావింపతగినది. దీనియందు అనేకమెద్దియును లేదు. దీనియందనేకమును జూచువాడు జన్మమరణరూపమగు సంసారమును బొందుచున్నాడనియు 'ఏకధైవానుద్రష్టవ్యం ఏతదప్రమేయం ధ్రువం'

బ్రహ్మమును ఒకేవిధమైనదిగ భావింపవలెను. ఇది ప్రత్యక్షాదులకు గోచరింపదు. ఇది నిశ్చయము అనియు, 'స ఏష నేతి నేత్యాత్మా'అను ఉత్తరవాక్యము ఈ బ్రహ్మమున విశేషములేవియును లేవు, అనియు చెప్పుచుండుటచే పరబ్రహ్మమునందు ఎట్టి విశేషములును లేవని తెలియుచున్నది. కనుక స్థూలత్వ,అణుత్వాదులు బ్రహ్మమునందుండుటకు అసంభవములగుటచే నిషేధార్థములైనట్లు, వశిత్వాదిగుణములుగూడ నిషేధార్థములని ఇందుచే తెలియవచ్చుచున్నది. ఈ హేతువులచే పైననుదహరించిన ఛాందోగ్యశ్రుతి సత్యముగ బ్రహ్మమునకు సత్యకామత్వాదిగుణములు గలవని చెప్పుటలేదు అనగా నీశ్రుతియందు జెప్పిన సత్యకామత్వాది గుణములు నిజమునకు బ్రహ్మమునలేవనుట. కావున నిట్లు అసత్యములగు గుణములను మోక్షోపయుక్తములగు ఉపాసనములందు ఉపాస్యగుణములుగ స్వీకరింపరాదు. ఇట్లు శంకింపగా, సమాధానము నీసూత్రముచే తెల్పుచున్నారు.

393. ఆదరాదలోపః. 3-3-39.

టీ:-ఆదరాత్ = సత్యకామత్వాదులను ఆదరముతో ఉపదేశించినందున, అలోపః = ఉపాసనములందు వాటిని లోపింపగూడదు.

తా:-శ్రుతులు సత్యకామత్వాదులను ఆదరముతో నుపదేశించుటచే వాటిని ఉపాసనములందు లోపింపతగదు.

బ్రహ్మగుణత్వేన ప్రమాణాన్తరాప్రాప్తానాం గుణానామేషాం సత్యకామత్వాదీనాం 'తస్మిన్ యదన్తస్తదన్వేష్టవ్యమ్', 'ఏష ఆత్మాపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకో విజిఘత్సోऽపిపాసస్సత్యకామస్సత్యసఙ్కల్పః', 'సర్వస్య వశీ సర్వస్యేశానః', 'ఏష సర్వేశ్వర ఏష భూతాధిపతిరేష భూతపాల ఏష సేతుర్విధరణ ఏషాం లోకానామసంభేదాయే'త్యాదిభిరనయోః శ్రుత్యోరన్యాసు చ మోక్షార్థోపాసనోపాస్యబ్రహ్మగుణత్వేన సాదరముపదేశాదేషామలోపః, అపి తూపసంహార ఏవ కార్యః. ఛాన్దోగ్యే తావత్ 'తద్య ఇహాత్మానమనువిద్య వ్రజన్త్యేతాంశ్చ సత్యాన్ కామాన్ తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతీ'తి సత్యకామత్వాదిగుణవిశిష్టస్య బ్రహ్మణో వేదనమభిధాయ, 'అథ య ఇహాత్మానమననువిద్య వ్రజన్త్యేతాంశ్చ సత్యాన్ కామాంస్తేషాం సర్వేషు లోకేష్వకామచారో భవతీ'త్యవేదననిన్దా క్రియమాణా గుణవిశిష్టవేదనస్యాదరం దర్శయతి. తథా వాజసనేయకే 'సర్వస్య వశీ సర్వస్యేశానః', 'ఏష సర్వేశ్వర ఏష భూతాధిపతిరేష భూతపాల'ఇతి భూయో భూయ ఐశ్వర్యోపదేశాత్ గుణేష్వాదరః ప్రతీయతే.

ఏవమన్యత్రాపి. న చ మాతాపితృసహస్రేభ్యోऽపి వత్సలతరం శాస్త్రం ప్రతారకవదపారమార్థికాన్ నిరసనీయాన్ గుణాన్ ప్రమాణాన్తరాప్రతిపన్నానాదరేణోపదిశ్య, సంసారచక్రపరివర్తనేన పూర్వమేవ బంభ్రమ్యమాణాన్ ముముక్షూన్ భూయోऽపి భ్రమయితుమలమ్. 'నేహ నానాస్తి కిఞ్చన', 'ఏకధైవానుద్రష్టవ్యమి'తి తు సర్వస్య బ్రహ్మకార్యత్వేన తదాత్మకత్వాదేకధాను దర్శనం విధాయాబ్రహ్మాత్మకత్వేన పూర్వసిద్ధనానాత్వదర్శనం నిషేధతీత్యయమర్థః ప్రాగేవ ప్రపఞ్చితః. 'స ఏష నేతి నేత్యాత్మే'త్యత్ర చేతిశబ్దేన ప్రమాణాన్తరప్రతిపన్నం ప్రపఞ్చాకారం పరామృశ్య న తథావిధం బ్రహ్మేతి సర్వాత్మభూతస్య బ్రహ్మణః ప్రపఞ్చవిలక్షణత్వం ప్రతిపాద్యతే. తదేవ చానన్తరముపపాదయతి.'అగ్రాహ్యో న హి గృహ్యతే అశీర్యో న హి శీర్యతే అసఙ్గో న హి సజ్యతే అవ్యథితో న వ్యథతే న రిష్యతీ'తి. ప్రమాణాన్తరగ్రాహ్యవిసజాతీయత్వాత్ ప్రమాణాన్తరేణ న గృహ్యతే. విశరణీయ విసజాతీయత్వాన్న విశీర్యతే. ఏవముత్తరత్రానుసన్ధేయమ్. ఛాన్దోగ్యేऽపి 'నాస్య జరయైతజ్జీర్యతి న వధేనాస్య హన్యతే ఏతత్ సత్యం బ్రహ్మపురమస్మిన్ కామాస్సమాహితాః' ఇతి సర్వవిసజాతీయత్వం బ్రహ్మణః ప్రతిపాద్య తస్మిన్ సత్యకామత్వాదయో విధీయన్తే. 39.

శ్రీ.భా:-శాస్త్రప్రమాణములవలన తప్ప ఇతరప్రమాణములవలన తెలియరానివగు సత్యకామత్వాదులు 'తస్మిన్యదన్తస్తదన్వేష్టవ్యం' 'ఏష త ఆత్మాపహతపాప్మా విజరో విమృత్యుః విశోకో విజిఘత్సోऽపిపాసః సత్యకామః సత్యసంకల్పః' ఇత్యాది ఛాందోగ్యశ్రుతులును 'సర్వస్య వశీ సర్వస్యేశానః' 'ఏష సర్వేశ్వర ఏష భూతాధిపతిరేష భూతపాల ఏష సేతుర్విధరణ ఏషాం లోకానామసంభేదాయ'- ఇత్యాది వాజసనేయశ్రుతులును, మరియు నితరశాఖలందలి శ్రుతులునుగూడ మోక్షమునకై నుపాసింపబడు పరబ్రహ్మముయొక్క గుణములను ఆదరముతో

నుపదేశించుచున్నవి. కనుక ఈగుణములను మోక్షార్థములగు ఉపాసనలయందు లోపించుట న్యాయము కాదు. కనుక వానినచట తప్పక ఉపసంహరించుకొనవలెను. మరియు ఛందోగులు 'తద్య ఇహాత్మానమనువిద్య ప్రజన్త్యేతాంశ్చ సత్యాన్ కామాన్ తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి' అను శ్రుతివాక్యమున ఈ లోకమున నెవరు పరమాత్మను, అతని సత్యకామత్వాది గుణములను తెల్సికొని శరీరమును విడుతురో, వారలకు సర్వలోకముల యందును స్వేచ్ఛా విహారముగల్గును, అనుటచే సత్యకామత్వాదిగుణవిశిష్టుడగు పరమాత్మను గూర్చిన ఉపాసనమును విధించి, అపై 'అథ య ఇహాత్మానమననువిద్య ప్రజన్త్యేతాంశ్చ సత్యాన్కామాన్తేషాం సర్వేషు లోకేషు అకామచారో భవతి' అను వాక్యమున, ఎవరు పరమాత్మను అతని సత్యకామత్వాది గుణములనున్ను ఎరుగక శరీరమును వదలుదురో, వారలకు సర్వలోకములయందును స్వేచ్ఛావిహారములేదు. అనుటచే సత్యకామత్వాదిగుణవిశిష్టమగు పరమాత్మనెరుగకుండుటను నిందించుచు, నెరిగిన వారిని ఆదరించిరి. అట్లే వాజసనేయులును, 'సర్వస్య వశీ సర్వస్యేశానః' ఇత్యాదివాక్యమున, పరబ్రహ్మము సర్వమును తన వశమున నుంచుకొనెననియు, సర్వమున కితడే నియామకుడనియు, 'ఏష సర్వేశ్వర ఏష భూతాధిపతిరేష భూతపాలః' ఇత్యాదుల పరబ్రహ్మము సర్వమునకీశ్వరుడనియు భూతముల కధిపతియనియు భూతముల పాలించువాడనియు నిట్లు పలుమారు పరబ్రహ్మముయొక్క గుణములనుజెప్పుచు గుణములయందు ఆదరణమును తెల్పియున్నారు. ఇట్లే ఇతరశాఖలవారునుగూడ పరమాత్మ గుణములనాదరముతో పేర్కొనిరి. మరియు వేలకొలది మాతాపితరులకంటె నెక్కుడు వాత్సల్యముతో కూడుకొనినదగు శాస్త్రము పారమార్థికములు గా నట్టియు నిషేధార్హములైన గుణములను అత్యాదరముతో వంచకునివలె ఉపదేశించి సంసారసంద్రమున పడుచు, భ్రాంత చిత్తులగు ముముక్షువులను మరింత భ్రమపరచుచున్నదనుట తగదు. 'నేహ నానాస్తి కిఞ్చన', 'ఏకధైవాను ద్రష్టవ్యం' ఇత్యాదిశ్రుతులు సర్వము బ్రహ్మముచే సృజింపబడినదగుటచే బ్రహ్మాత్మకమైనదనుచు సర్వము బ్రహ్మాత్మకముగ ఒకేవిధమైనదనెడి జ్ఞానమును విధించి యిట్టి జ్ఞానముకల్గుటకు ముందు ఉన్నట్టిదియు, సర్వము బ్రహ్మాత్మకము కాదనెడి నానాత్వ జ్ఞానమును నిషేధింపుచున్నవి. ఈవాక్యములకిదియే అర్థమని ఇంతకుపూర్వమే సవిస్తరమ్ముగ ప్రతిపాదింపబడెను. 'స ఏష నేతి నేత్యాత్మా'ను వాక్యములకిదియే అర్థమని ఇంతకుపూర్వమే సవిస్తరముగ ప్రతిపాదింపబడెను. 'స ఏష నేతి నేత్యాత్మా' అను వాక్యమునకు సః ఏషః = ఆపరమాత్మ, ఇతి=ఇట్లు అనగా నీ దృశ్యపదార్థములవంటివాడు, న - కాడు అని అర్థము. ఈ వాక్యమునందలి 'ఇతి' అనుశబ్దము ప్రమాణాంతరములచే తెల్సికొనదగినట్టి ప్రపంచఆకారమును పరామర్శించి పరమాత్మ ప్రపంచమందలి ఘటపటాదిపదార్థములవంటి వాడుకాడనుచు సర్వాంతరాత్మయగు పరమాత్మకును ప్రపంచమునకునుగల వైలక్షణ్యమును ప్రతిపాదించు చున్నది. ఏలనన, 'అగ్రాహ్యో న హి గృహ్యతే, అశీర్యో న హి శీర్యతే, అసంగో న హి సజ్యతే, అవ్యథితో న హి వ్యథతే న రిష్యతి' (బృ.6-4-22) అను తర్వాతి వాక్యమున్ను పరమాత్మ గ్రహింప శక్యుడుకానందున, నతడు గ్రహింపబడడనియు అతడు నాశమును బొందింపతగినవాడు కానందున నశింపబడడనియు, నతడు దేనితోను సంబంధింపతగినవాడుకానందున సంబంధింపబడడనియు, బాధింపదగని వాడగుటచే బాధింపబడడనియు, నిట్లు చెప్పుచు పరబ్రహ్మమునకును ప్రపంచపదార్థములకునుగల వైలక్షణ్యమునే దృఢీకరించుచున్నది. ఇచట పరబ్రహ్మము గ్రహింపశక్యుడుకాడనగా నతడు ప్రమాణాంతరములచే తెలియుటకు తగిన ఘటపటాదులవంటివాడు కానందున, తెలియశక్యుడుకాడనుట. పరబ్రహ్మము నాశమొందింపతగినవాడు కాడనగా నతడు నశ్యములగు ఘటపటాది పదార్థములవంటివాడు కానందున నశింపజేయుటకర్హుడుకాడనుట. ఇతర విశేషములన్నిటిని ఇట్లే గ్రహింపవలెను. ఛందోగులును, 'నాస్య జరయైతజ్జీర్యతి, న వధేనాస్య హన్యతే,

ఏతత్సత్యం బ్రహ్మపురమస్మిన్కామాస్సమాహితాః' (ఛా.8-1-5) అనుచోట, పరబ్రహ్మము ముదిమిచే జీర్ణించునదియు, వధచే హింసింపదగినదియు కాదు. ఇది వికారమును పొందనిదగు బ్రహ్మపురము. దీనియందు సర్వకామములును అనగా సత్యకామత్వాదిగుణములన్నియును జేరియున్నవి; అనుచు ప్రపంచమునందలి పదార్థములకును బ్రహ్మమునకునుగల వైలక్షణ్యమును గన్పఱచి, అట్టి బ్రహ్మమునందు సత్యకామత్వాదిగుణములు నిశ్చయించిరి.

నన్వేవమపి 'తద్య ఇహాత్మానమనువిద్య వ్రజన్త్యేతాంశ్చ సత్యాన్ కామాంస్తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి. స యది పితృలోకకామో భవతీ'త్యాదినా సత్యకామాదిగుణవిశిష్టవేదనస్య సాంసారికఫలసంబన్ధశ్రవణాన్ముముక్షోః బ్రహ్మప్రేప్సోర్న సగుణం బ్రహ్మోపాస్యమ్; పరవిద్యాఫలం చ 'పరం జ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యత'ఇతీదమేవ. అతస్సత్యకామత్వాదయో బ్రహ్మప్రేప్సోర్నోపసంహార్యా ఇతి. అత ఉత్తరం పఠతి. --

అవ:- ఐనను, 'తద్య ఇహాత్మానమనువిద్య వ్రజన్త్యేతాగ్ంశ్చ సత్యాన్కామాగ్ంస్తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి స యది పితృలోకకామో భవతి' ఇత్యాది శ్రుతివాక్యముల పరబ్రహ్మము సత్యకామాదిగుణవిశిష్టుడని జ్ఞానమునకు పితృలోకాదులందు స్వేచ్ఛాసంచారమును ఫలముగా చెప్పుచు ఇట్టిజ్ఞానమును సాంసారికఫలముతో సంబంధించినదిగ తెల్పుటచే పరబ్రహ్మప్రాప్తిని కోరునట్టి ముముక్షువులచే నట్టిగుణవిశిష్టమగు బ్రహ్మము ఉపాసింపతగదు. 'పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే' అను శ్రుతిప్రకారము పరజ్యోతిస్సును బొందినతర్వాత స్వస్వరూపమావిర్భూతమగుటగదా బ్రహ్మవిద్యాఫలము. కనుక బ్రహ్మప్రాప్తిని గోరు ముముక్షువులచే మోక్షార్థముగ చేయబడు ఉపాసనములందు సత్యకామత్వాదిగుణములు గ్రాహ్యములుగావని శంకింపగా, సమాధానముగ నీ సూత్రమును జెప్పుచున్నారు.

394. ఉపస్థితేఽతస్తద్వచనాత్. 3-3-40.

టీ:-ఉపస్థితే = జీవుడు బ్రహ్మమును పొందగా, అతః = అట్లు పొందుటవలన కలుగునదిగ, తద్వచనాత్ = పితృలోకసంచారము చెప్పబడినందున.

తా:-బ్రహ్మమును పొందిన జీవునివిషయమై అట్లు పొందుటవలనకల్గు ఫలముగ పితృలోకాది సంచారము శ్రుతులయందు చెప్పబడినది.

ఉపస్థితిః-ఉపస్థానమ్, బ్రహ్మోపసంపత్తిః. ఉపస్థితే-బ్రహ్మోపసంపన్నే సర్వబన్ధవినిర్ముక్తే స్వేన రూపేణాభినిష్పన్నే ప్రత్యగాత్మని, అత ఏవ - ఉపసంపత్తేరేవ హేతోః సర్వేషు లోకేషు కామచార ఉచ్యతే. 'పరం జ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే. స ఉత్తమః పురుషః స తత్ర పర్యేతి జక్షత్ క్రీడన్ రమమాణః. స్త్రీభిర్వా యానైర్వా జ్ఞాతిభిర్వా నోపజనం స్మరన్నిదం శరీరమ్', 'స స్వరాడ్భవతి తస్య సర్వేషు లోకేషు కామచారో భవతీ'తి తదేతచ్చతుర్థే నిపుణతరముపపాదయిష్యతే. అతస్సర్వేషు లోకేషు కామచారస్య ముక్తోపభోగ్యఫలత్వాత్ ముముక్షోస్సత్యకామత్వాదయో గుణా ఉపసంహార్యాః. 40. (ఇతి కామాద్యధికరణమ్, 16.)

శ్రీ.భా:-'పరంజ్యోతిరుపసంపద్య స్వేనరూపేణాభిసంపద్యతే స ఉత్తమః పురుషః స తత్ర పర్యేతి జక్షత్క్రీడన్రమమాణః స్త్రీభిర్వా యానైర్వా జ్ఞాతిభిర్వా నోపజనం స్మరన్స్వరాడ్భవతి తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి' అను శ్రుతివాక్యము ప్రత్యగాత్మ పరమాత్మను పొంది స్వస్వరూపావిర్భావము గలవాడగు చున్నాడు. అట్టివాడు ఉత్తమపురుషుడు. క్రీడించును, రమించును శరీరమును స్మరింపడు, అకర్మవశ్యుడగును, అతనికి సర్వలోకములందును స్వేచ్ఛావిహారముగలదు, అనుచున్నది. ఈ పైవిషయము చతుర్థాధ్యాయమున విస్తరింపబడును. ఈ పై హేతువులచే సర్వలోకములను స్వేచ్ఛావిహారము ముక్తులనుభవించెడిఫలమని స్పష్టము.

కావున సత్యకామత్వాదిగుణములు ముముక్షువులచే ఉపాసనలయందు ఉపాస్యముగ గ్రహింపదగినవని స్పష్టము. (కామాద్యధికరణము ముగిసెను. 16.)

99. తన్నిర్ధారణానియమాధికరణమ్ 3-3-17

395. తన్నిర్ధారణానియమస్తద్దృష్టేః పృథగ్ఘ్యప్రతిబన్ధః ఫలమ్. 3-3-41.

టీ:-తన్నిర్ధారణానియమః = ఉద్గీథాద్యుపాసనములు కర్మములతోనే నియతముగ అనుష్ఠింపవలసినవను నియమములేదు. తద్దృష్టేః = అట్లు శ్రుతులందు కన్పించుచున్నది, హి = ఏలననగ, పృథక్ = కర్మఫలము కంటె వేరుగ, అప్రతిబంధః ఫలమ్ = కర్మ ఫలములకు ప్రతిబంధకము కల్గకుండచేయుట యనెడి వేరొకఫలము ఉద్గీథాద్యుపాసనములకు కలదు కదా.

తా:-ఉద్గీథాద్యుపాసనలు కర్మలతోగూడనే అనుష్ఠింపవలసినవనెడి నియమము లేదు. శ్రుతులందట్లు కన్పించుచున్నది. ఏలనన కర్మఫలములకు ప్రతిబంధకము లేకుండజేయుట అనబడెడి ఫలము ఉద్గీథాద్యుపాసనములకు ప్రత్యేకముగ విధింపబడినది.

'ఓమిత్యేతదక్షరముద్గీథముపాసీతే'త్యాదీని కర్మాఙ్గాశ్రయాణ్యుపాసనాని కర్మాఙ్గభూతోద్గీథాదిముఖేన పర్ణతాదివత్ కర్మాఙ్గత్వేన నిరూఢానుష్ఠానానీత్యుద్గీథాద్యుపాసనసంబన్ధినో, 'యదేవ విద్యయా కరోతి శ్రద్ధయోపనిషదా తదేవ వీర్యవత్తరం భవతీ'తి వర్తమాననిర్దేశస్య పర్ణతాదిసంబన్ధ్యపాపశ్లోకశ్రవణవత్పృథక్ఫలత్వకల్పనాయోగాత్క్రతుషు నియమేనోపసంహార్యాణీతి.

శ్రీ.భా:-కర్మాంగఆశ్రయములగు కొన్నిఉపాసనలు 'ఓమిత్యేతదక్షరముద్గీథముపాసీత'(ఛా.1-1-1) ఇత్యాది వాక్యములచే విధింపబడిన ఉద్గీథాద్యుపాసనలు వీనినిగూర్చి ఒక సంశయము.

సంశయము- ఉపాసనలు కర్మాంగములగుటచే కర్మములతోగూడ నియతముగా నాచరింపవలసినవియా? లేక నట్టివి కావా?

పూర్వపక్షము- యజ్ఞాదికర్మలయందు ఉపయోగపడు జిహ్వాదుల (పాత్రాదుల) ద్వారా ['యస్య పర్ణమయీ జుహూర్భవతి న స పాపగ్ం శ్లోకగ్ం శృణోతి'అను శ్రుతివాక్యము పర్ణమయమగు జుహువుగలవానికి అపాపశ్లోకశ్రవణరూపమగు ఫలముగల్గునని తెల్పుచున్నది. ఈ ఫలోపదేశవాక్యము అర్థవాదమాత్రమనుట కర్మమును స్తుతించుటకై యట్లు చెప్పునదియనుట యుక్తము. ఏలనన, నీవాక్యము క్రతుప్రకరణమున చదువబడలేదు. ఐనను క్రతువునకు నిత్యాంగమగు జుహువునందు చెప్పబడినది. కావున తద్ద్వారముగ పర్ణమయిత్వము క్రతువుతో సంబంధించి తత్ప్రకరణపఠితములగు నంగములవలెనే క్రతువుతో నియతముగ ననుష్ఠింపబడుచున్నది. కావున క్రతుఫలమే ఫలముగాని వీటికి ప్రత్యేకఫలములేదు. ఇట్లు ఉద్గీథాద్యుపాసనములును ఉద్గీథాదిద్వారముగ క్రతువుతో సంబంధించి క్రతువుతో నియతముగ ననుష్ఠింపవలసినవగుచున్నవి. వీటి ఫలమును జెప్పునట్టి శ్రుతివాక్యమున 'భవతి' అని వర్తమానకాలనిర్దేశము ఉండుటచే నీ ఫల శ్రవణమర్థవాదమాత్రము. అనగా నివి ఆశ్రయించి యుండు ఉద్గీథాదులే క్రతువుకంగములో, దాని ఫలమే ఫలముగాని వీనికి ప్రత్యేక ఫలములేదు. ఇట్టీ సందర్భమున పూర్వపక్షి యభిప్రాయము తెలియదగును.] పర్ణతాదులు (మోదుగ కఱ్ఱతో చేయబడుట మొదలగునవి) కర్మాంగములుగ ఆచరింపబడునట్లు, ఈఉద్గీథాద్యుపాసనములు కర్మాంగములగు ఉద్గీథాదులద్వారా కర్మలతో సంబంధించినవై, కర్మాంగములుగ ననుష్ఠింపబడు చున్నందున, పర్ణమయములగు జిహ్వాదులకు 'పాపపువార్తలు వినబడకుండుట' యనునది ప్రత్యేక ఫలముగ నూహించుట ఘటింపనట్లు 'యదేవ విద్యయా కరోతి శ్రద్ధాయోపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి' ఏకర్మము నుద్గీథాద్యుపాసనముతోను, ఆస్తిక్యబుద్ధితోను, రహస్యదేవతా ధ్యానముతోను చేయబడునో, అదే

ఫలమునొసంగు విషయమై యెక్కువ వీర్యము గలది యగుచున్నది. అను శ్రుతియందు 'భవతి' యని వర్తమానకాలనిర్దేశముండుటచే నందు చెప్పబడినది ఉద్గీథాద్యుపాసనములకుగాను ప్రత్యేకముగ చెప్పబడిన ఫలమని యూహించుట యసంభవము. (ఉద్గీథాద్యుపాసనలు ప్రత్యేకముగ నాచరింపబడినచో, వాటికి కర్మఫలమునకంటె వేరు ఫలముచెప్పబడకుండుటచేసి) అవికర్మతోగూడనే నియతముగ నాచరింపవలసినవని సిద్ధమగుచున్నదనిన,

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే - తన్నిర్ధారణానియమ ఇతి. నిర్ధారణమ్ నిశ్చయేన మనసోఽవస్థాపనమ్, ధ్యానమిత్యర్థః. తన్నిర్ధారణానియమః-కర్మసూద్గీథాద్యుపాసనానామనియమః, కుతః? తద్దృష్టేః. ఉపలభ్యతే హ్యుపాసనానుష్ఠానానియమః, 'తేనోభౌ కురుతో యశ్చైతదేవంవేద యశ్చ న వేదే'త్యవిదుషోఽప్యనుష్ఠానవచనాత్. న చాఙ్గత్వే సత్యుపాసనస్యానుష్ఠానానియమ ఉపపద్యతే. ఏవముపాసనస్యానఙ్గత్వే నిశ్చితే సత్యుపాసనవిధేః ఫలాకాఙ్క్షాయాం రాత్రిసత్రన్యాయేన వీర్యవత్తరత్వం కర్మఫలాత్పృథగ్భూతమేవ ఫలమిత్యవగమ్యతే. కిమిదం వీర్యవత్తరత్వమ్? కర్మఫలస్యైవాప్రతిబన్ధః. ప్రతిబధ్యతే హి కర్మఫలం ప్రబలకర్మాన్తరఫలేన తావన్తం కాలమ్. తదభావోఽప్రతిబన్ధః. స హ్యప్రతిబన్ధః కర్మఫలాత్స్వర్గాదిలక్షణాత్ పృథగ్భూత ఏవ ఫలమ్. తదిదముచ్యతే- పృథగ్ఘ్యప్రతిబన్ధః ఫలమితి. అతః కర్మాఙ్గాశ్రయాణామపి పృథక్ఫలత్వాద్గోదోహనాదివత్ కర్మసూద్గీథాద్యుపాసనానామనియమేనోపసంహారః. 41. (ఇతి తన్నిర్ధారణానియమాధికరణమ్, 17.)

సిద్ధాన్తము- ఇట్లేర్పడగా సమాధానము నీ సూత్రముచే జెప్పుచున్నారు. సూత్రమునందలి 'నిర్ధారణ'శబ్దమునకు నిశ్చలముగా మనస్సునుంచుకొనుట ధ్యానమనబడును. ఉద్గీథాద్యుపాసనములను నియతముగ కర్మములతోగూడనే యనుష్ఠింపవలెననెడి నియమములేదు. ఏలనన, 'తేనోభౌ కురుతో యశ్చైతదేవం వేద యశ్చ న వేద' అను శ్రుతివాక్యమే ఉపాసించువాడును, ఉపాసింపనివాడును గూడ క్రతువును జేయవచ్చుననుచు నిందు మూలముగ ఉపాసనారహితులుగూడ క్రతువులనాచరింపవచ్చుననెడి యనుజ్ఞనిచ్చుటచే ఉపాసనమును కర్మముతోగూడనే నియతముగ ననుష్ఠింపవలెనన్న నియమము లేనట్లు తెల్పుచున్నది. ఉపాసనము కర్మముతోగూడ నియతముగ ననుష్ఠింపవలసిన అంగమగుచో, దానితోగూడనే కర్మము ననుష్ఠింపవలెననెడి నియమము లేకుండుట అసంభవముగదా. ఇట్లు ఉద్గీథాద్యుపాసనము కర్మమునకు నియతమైన అంగము కాదని నిశ్చయింపగా, అట్టి ఉపాసనములను విధించుటకు ఫలమేమని అడిగినచో, రాత్రిసత్రన్యాయప్రకారము ['ప్రతితిష్ఠన్తి హవా ఏతే య ఏతా రాత్రీరుపయన్తి' అనియు నీ మొదలగు శ్రుతివాక్యములు త్రయోదశరాత్ర, చతుర్దశరాత్రాదిసత్రములనబడు కొన్ని కర్మములను విధించుచున్నవి. ఇట్లు వీనిని విధించునట్టి విధులున్నను, వీనికిగా నొక ఫలము ప్రత్యేకముగ క్రతుప్రకరణమున జెప్పబడలేదు. ఐనచో నర్థవాదవాక్యములయందుమాత్రము ప్రతిష్ఠారూపమగు ఫలము జెప్పబడినది. ఐనచో అర్థవాదవాక్యములందు జెప్పబడిన ఫలము నొక ఫలముగను గణించుట లేదు. ఐతే యాకర్మలను విధించియున్న విధులున్నందున ఫలముగూడ నొకటియుండవలెనుగాన, అర్థవాదవాక్యములందు జెప్పబడిన ఫలమునే యీ విధులకునగు ఫలమునుగాను పూర్వమీమాంసకు లంగీకరించియున్నారు. ఇట్టి అంగీకారమును శాస్త్రకారులు 'రాత్రిసత్రన్యాయము' అని వ్యవహరింతురు.] కర్మములను స్వీయఫలములుగనిచ్చు విషయమై యెక్కువ వీర్యముగలవానినిగాచేయుటచే వీనికి అనగా ఉద్గీథాద్యుపాసనములకు కర్మఫలమునకంటె వేరగు ఫలమని తెలియవచ్చుచున్నది. కర్మములకు స్వస్వఫలములనిచ్చు విషయమై ఎక్కువ వీర్యమును కలుగజేయుట అనునది వీనికంటె ప్రబలములగు కర్మములనుండి వీనికిగల్గు ప్రతిబంధకములను పోగొట్టుటయే. ప్రబలములగు కర్మాంతరముల ఫలము గల్గువరకు ప్రకృతకర్మఫలము ప్రతిబంధింపబడుచున్నదిగదా. ఇట్లుప్రతిబంధకములను లేకుండ జేయుట స్వర్గాదిరూపముగు ఫలమునకంటె వేరగు ఫలముగదా. ఇట్లు ఉద్గీథాద్యుపాసనములు కర్మాంగాశ్రయములైనను, వానికి కర్మఫలమున కంటె వేరగు ఫలమున్నట్లు సిద్ధించుటచే

గోదోహనాదులు [ఏదిదేనితో నియతముగ ననుష్ఠింపబడునో అది దాని అంగమందురు. పశువులగోరువాడు గోదోహనమున (ఆవుపాలు పితుకుపాత్రయందు) జలమునుంచునదని శ్రుతివాక్యము విధించుచున్నది. పశువులు కావలెననెడి కోర్కెగల్గియే గోదోహనమును ఉపసంహరించుకొనును, లేకున్న లేకపోవచ్చును. కావున నిదియొక క్రతువుతో నియతముగ ననుష్ఠింపబడునదికాదు. కావున నిదియొక క్రతువునకు అంగముకాదు. అట్లే 'కర్మములు ఉపాసనతో అనుష్ఠింపబడినయెడల కర్మఫలములు ప్రతిబంధకములు లేనివగును.' అని శ్రుతి విధింపుచున్నది. కర్మఫలములు ప్రతిబంధరహితములు కావలెనని కోరువాడు కర్మములను ఉపాసనముతో ననుష్ఠించును. అట్టి కోరికలేనివాడు ఉపాసనములేకయే యనుష్ఠించును. కావున ఉద్గీథాద్యుపాసనలును కర్మములతో అనుష్ఠింపవలసినట్టివగు అంగములుకావు.] కర్మములకు నియతములగు అంగములుకానట్లు ఈ ఉద్గీథాదులును నియతములగు అంగములుకావు. కావున వీనిని కర్మములతోగూడనే నియతముగ ననుష్ఠింపవలెనన్న నియమములేదు. (తన్నిర్ధారణానియమాధికరణము ముగిసెను. 17.)

100. ప్రదానాధికరణమ్

396. ప్రదానవదేవ తదుక్తమ్. 3-3-42.

టీ:-ప్రదానవదేవ = పురోడాశప్రదానమువలెనే పరమాత్మోపాసనము మరల చేయవలసినది. తదుక్తం = ఇందునుగూర్చి పూర్వమీమాంసమున చెప్పబడినది.

తా:-పురోడాశప్రదానమువలెనే గుణోపాసన సందర్భముననుü, పరమాత్మోపాసనము మరల చేయవలసినది. ఇందునుగూర్చి పూర్వమీమాంసమున చెప్పబడెను.

దహరవిద్యాయాం 'తద్య ఇహాత్మానమనువిద్య వ్రజన్త్యేతాంశ్చ సత్యాన్ కామాని'తి దహరాకాశస్య పరమాత్మన ఉపాసనముక్త్వా 'ఏతాంశ్చ సత్యాన్ కామాని'తి గుణానామపి పృథగుపాసనం విహితమ్. తత్ర సంశయః -గుణచిన్తనేఽపి తత్తద్గుణవిశిష్టతయా దహరస్యాత్మనశ్చిన్తనమావర్తనీయమ్, ఉత నేతి. దహరాకాశస్యైవాపహతపాప్మత్వాదీనాం గుణిత్వాత్ తస్య చ సకృదేవానుసన్ధాతుం శక్తత్వాద్గుణార్థం తచ్చిన్తనం నావర్తనీయమ్.

శ్రీ.భా:-ఛందోగులు దహరవిద్యాప్రకరణమున 'తద్య ఇహాత్మానమననువిద్య వ్రజన్త్యేతాంశ్చ సత్యాన్ కామాన్'(ఛా.8-1-6) అను వాక్యమున దహరాకాశమనబడు పరమాత్మనుగూర్చిన ఉపాసనమును జెప్పి అచటనే 'సత్యాన్ కామాన్' అనుటచే, సత్యకామాదిగుణములను గూర్చిన ఉపాసనమునుగూడ ప్రత్యేకముగ విధించియున్నారు. ఇటనొక సంశయము గల్గుచున్నది.

శంక- గుణములను ఉపాసించునపుడును తద్గుణవిశిష్టునిగను దహరాకాశమనబడు పరమాత్మను సహితము మరల ఉపాసింపవలెనా ? లేక నక్కరలేదా?

పూర్వపక్షము- దహరవిద్యయందు అపహతపాప్మత్వముమొదలగు కల్యాణగుణములతో కూడిన వాడు దహరాకాశమనబడు పరమాత్మయే. అట్టి గుణయుక్తుడుగా ఉపాసింపబడుటచే గుణోపాసన సందర్భమున మరల నతని నుపాసించుట అవశ్యకము కాదనిన,

ఇతి ప్రాప్త ఉచ్యతే ప్రదానవదేవేతి. ప్రదానవదావర్తనీయమేవేత్యర్థః. యద్యపి దహరాకాశ ఏక ఏవాపహతపాప్మత్వాది గుణానాం గుణీ; స చ ప్రథమం చిన్తితః; తథాఽపి స్వరూపమాత్రాద్గుణవిశిష్టాకారస్య భిన్నత్వాత్ 'అపహతపాప్మా విజర'ఇత్యాదినా గుణవిశిష్టతయా చోపాస్యత్వేన విహితత్వాత్పూర్వం స్వరూపేణానుసంహిత స్యాపహతపాప్మత్వాదివిశిష్టతయానుసన్ధానార్థమావృత్తిః కర్తవ్యా. యథా 'ఇన్ద్రాయ రాజ్ఞే పురోడాశమేకాదశకపాలం నిర్వపేత్', 'ఇన్ద్రాయాధిరాజాయ', 'ఇన్ద్రాయ స్వరాజ్ఞ'ఇతీన్ద్రస్యైవ రాజత్వాదిగుణవిశిష్టత్వేఽపి తత్తద్గుణసమ్బన్ధ్యాకారస్య భిన్నత్వాత్ప్రదానావృత్తిః క్రియతే. తదుక్తం సాఙ్కర్షణే 'నానా వా దేవతాపృథక్త్వాది'తి. 42. (ఇతి ప్రదానాధికరణమ్. 18.)

సిద్ధాన్తము- అట్లు చెప్పరాదు. అపహతపాప్మత్వాదిగుణయుక్తుడు దహరాకాశమనబడు పరమాత్మయే యైనను మరియు నతడు పూర్వము దహరవిద్యయందు ఉపాసింపబడినను, గుణోపాసనమునగూడ నతనిని గుణవిశిష్టునిగ మరల నుపాసింపవలెను. ఏలనన, స్వరూపమాత్రమునకంటె గుణవిశిష్టాకారము వేరైనందునను 'అపహతపాప్మా విజరః' ఇత్యాది వాక్యములచే గుణవిశిష్టోపాసనమున్ను విధింపబడుచున్నందునను ఇంతకుపూర్వము స్వరూప మాత్రముతో నుపాసింపబడిన పరమాత్మనే అపహతపాప్మత్వాదిగుణవిశిష్టునిగ నుపాసించుటకై గుణోపాసన సందర్భమున అతనిని మరల ఉపాసింపవలెను. ఎట్లనిన, అధిరాజత్వాదిగుణవిశిష్టుడింద్రుడేయైనను, కర్మకాండమున కేవలుడగు ఇంద్రుని ఆకారముకంటె అధిరాజత్వాదిగుణవిశిష్టమగు నాకారము వేరగుటచే 'ఇంద్రాయ రాజ్ఞే పురోడాశమేకాదశ కపాలమ్' అనుమంత్రముచే కేవలుడగు ఇంద్రునికి ఏకాదశకపాల పురోడాశఆహుతిని విధించి, ఆపై 'ఇంద్రాయాధిరాజాయ', 'ఇంద్రాయాధిరాజ్ఞే' ఇత్యాదిమంత్రములచే అధిరాజత్వాది గుణవిశిష్టుడగు ఇంద్రునికి ప్రత్యేకముగ నాహుతులను విధించునపుడు ముందుగ కేవలుడుగ గ్రహింపబడిన ఇంద్రుడు, ఆపై గుణవిశిష్టుడుగ ఉద్దేశించి ఆహుతులిచ్చునపుడు మరల గ్రహించుట, లేదా? అట్లే ఇచ్చటనున్ను 'నానా వా దేవతా పృథక్త్వత్' అను వాక్యమున సంకర్షణుడును 'ఆకారభేదముచే దేవతలనేకులు' అనుచు దేవతలకిట్టి భేదము నంగీకరించి యున్నాడు. (ప్రదానాధికరణము ముగిసెను. 18.)

101. లిఙ్గభూయస్త్వాధికరణమ్.

397. లిఙ్గభూయస్త్వాత్తద్ధి బలీయస్తదపి. 3-3-43.

టీ:-లిఙ్గభూయస్త్వాత్ = అనేకచిహ్నములుండుటవలన, 'సహస్రశీర్షం' ఇత్యాది వాక్యము పరవిద్యల యందన్నిటి యందును, ఉపాస్యమగు వస్తువుయొక్క స్వరూపమును నిరూపించునది. హి = ఏలననగా, తత్ = చిహ్నము, బలీయః = ప్రకరణముకంటెను ఎక్కువ బలము కలది. తదపి = ఈ విషయమున్ను పూర్వమీమాంసమున చెప్పబడినది.

తా:- చిహ్నములనేకములుండుటచే 'సహస్రశీర్షం' ఇత్యాది తైత్తిరీయవాక్యము పరవిద్యలందన్నిటి యందును ఉపాస్యవస్తువగు పరమాత్మయొక్క స్వరూపమును నిర్ణయించునది. ప్రకరణము కంటెను చిహ్నము బలమైనదిగదా. ఈ విషయము పూర్వమీమాంసమున చెప్పబడెను.

తైత్తిరీయా దహరవిద్యానన్తరమధీయతే 'సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువమ్. .విశ్వం నారాయణం దేవమక్షరం పరమం ప్రభుమి'త్యారభ్య, 'సోఽక్షరః పరమస్స్వరాడి'త్యన్తమ్. తత్ర సంశయః - కిం పూర్వప్రకృతవిద్యయైకవిద్యాత్వేన తదుపాస్య విశేషనిర్ధారణమనేన క్రియతే, ఉత సర్వవేదాన్తోదితపరవిద్యోపాస్యవిశేషనిర్ధారణమితి. కిం యుక్తమ్? దహరవిద్యోపాస్యవిశేష నిర్ధారణమితి. కుతః? ప్రకరణాత్. పూర్వస్మిన్ననువాకే దహరవిద్యా హి ప్రకృతా. 'దహ్రం విపాప్మం పరవేశ్మభూతం యత్పుణ్డరీకం పురమధ్యసంస్థమ్. తత్రాపి దహ్రం గగనం విశోకస్తస్మిన్యదన్తస్తదుపాసితవ్యమ్॥'ఇతి. అస్మింశ్చానువాకే 'పద్మకోశప్రతీకాశం హృదయం చాప్యధోముఖమ్'ఇత్యాదినా హృదయపుణ్డరీకాభిధానమప్య నారాయణానువాకస్య దహరవిద్యోపాస్యనిర్ధారణార్థత్వ ముపోద్బలయతీతి.

శ్రీ.భా:-తైత్తిరీయులు 'సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువం విశ్వం నారాయణం దేవం అక్షరం పరమం పదం'(తై.నా.13) అని ఆరంభించి 'సోఽక్షరః పరమస్స్వరాట్'అను పర్యంతము హృదయాంతర్వర్తియగు పరమాత్మను వర్ణింపుచు వేరొక దహరవిద్యను చదువుచున్నారు. ఇందొక సందియము.

శంక- ఈ దహరవిద్య ఇంతకుపూర్వము ఉపదేశింపబడిన దహరవిద్యతో ఒకటియగుటచే ఈ పై వాక్యమునందలి ఉపాస్యవస్తువిట్టిదని, అట్టి ఉపాస్యవస్తుస్వరూపవిశేషమును నిరూపించుచున్నదా? లేక ఉపనిషత్తులన్నిటియందును

ఉపదేశింపబడిన పరవిద్యలయందలి ఉపాస్యవస్తువిట్టిదని అట్టి ఉపాస్యవస్తు స్వరూపవిశేషమును నిరూపించుచున్నదా?

పూర్వపక్షము- ఇంతకుముందుపదేశించిన దహరవిద్యయందలి ఉపాస్యవస్తువుయొక్క స్వరూపవిశేషమును పైశ్రుతివాక్యము నిరూపించుచున్నదనుట యుక్తము. ఏలనన, 'దహ్రం విపాప్మం పరవేశ్మభూతం యత్పుండరీకం పురమధ్యసంస్థం తత్రాపి దహ్రం గగనం విశోకస్తస్మిన్యదన్తస్తదుపాసితవ్యమ్' అను పూర్వానువాకము సూక్ష్మమును పాపరహితమును పరమాత్మకు శ్రేష్ఠమగు గృహమై ఉపాసకునికి దేహమధ్యమునందున్న హృత్పుండరీకమేదియో ఆహృత్పుండరీకమున ఆకాశమువలెనే స్వచ్ఛమై దుఃఖరహిత మగునది ఏదియో దానిని ధ్యానింపవలెను, అనుచు దహరోపాసనమును విధించుచున్నది. ఇందుచే ప్రకృతమున ఉపదేశింపబడు దహరవిద్యయని సిద్ధమగుచున్నది. కనుక నిది దహరవిద్యాప్రకరణము. ఇచట 'పద్మకోశప్రతీకాశం హృదయం చాప్యధోముఖమ్' అనువాక్యమున హృదయపుండరీకము పేర్కొనబడుటచే నీ నారాయణానువాకము దహరవిద్యతో సంబంధించినదై అచట ఉపదేశించబడిన ఉపాస్యవస్తువుయొక్క స్వరూపవిశేషమును నిరూపించుటయనెడి అంశమును బలపఱచుచున్నది.

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే- లిఙ్గభూయస్త్వాదితి. అస్య నిఖిలపరవిద్యోపాస్యవిశేషనిర్ధారణార్థత్వే భూయాంసి లిఙ్గాని దృశ్యన్తే. తథా హి-పరవిద్యాస్వక్షరశివశమ్భుపరబ్రహ్మపరంజ్యోతిఃపరతత్త్వపరమాత్మాదిశబ్దనిర్దిష్టముపాస్యం వస్త్విహ తైరేవ శబ్దైరనూద్య తస్య నారాయణత్వం విధీయతే. భూయసీషు విద్యాసు శ్రుతానమాద్య నారాయణత్వవిధానభూయస్త్వం నారాయణ ఏవ సర్వవిద్యాసూపాస్యమస్థూలత్వాదివిశేషితానన్దాదిగుణకం పరబ్రహ్మేతి విశేషనిర్ణయే భూయః- బహుతరం లిఙ్గం భవతి. అత్ర లిఙ్గశబ్దః చిహ్నపర్యాయః. చిహ్నభూతం వాక్యం బహుతరమస్తీత్యర్థః. తద్ధి ప్రకరణాద్బలీయః. తదప్యుక్తం ప్రథమకాణ్డే 'శ్రుతిలిఙ్గవాక్యప్రకరణస్థానసమాఖ్యానాం సమవాయే పరదౌర్బల్యమర్థవిప్రకర్షాది'తి.

సిద్ధాన్తము- ఇట్లు చెప్పరాదు. ఈ నారాయణానువాకము ఉపనిషత్తులయందు విధింపబడిన పరవిద్యలయందు ఉపదేశించిన యుపాస్యవస్తువుయొక్క స్వరూపవిశేషమును నిరూపించుచున్న దనుట యుక్తము. ఈ అభిప్రాయమును దృఢపఱచు చిహ్నము లనేకములు, ఈ అను వాకమున కలవు. ఉపనిషత్తుల యందలి పరవిద్యల యందు కొన్నికొన్నిచోట్ల ఉపాస్యవస్తువు అక్షరుడనియు, శివుడనియు, శంభువనియు, పరబ్రహ్మయనియు, పరంజ్యోతిస్సనియు, పరతత్త్వమనియు, పరమాత్మయనియు, చెప్పబడెను. ఈశబ్దములన్నిటిని అనువదించుచు నారాయణుడే అన్నిశబ్దములచేతను వాచ్యుడని ఈ అనువాకము స్పష్టపఱచుచున్నది. అట్టి నారాయణుడే అస్థూలత్వాదులతోకూడినట్టి ఆనందాదిగుణములుగల పరబ్రహ్మయని సూచించునట్టి గొప్ప లింగ(చిహ్న)మగుచున్నది. సూత్రమునందలి లింగశబ్దమునకు చిహ్నమని అర్థము. ఇట్టి అభిప్రాయమునుతెల్పు చిహ్నములుగల శ్రుతివాక్యములు అనేకములు గలవు. ఏదైన నొక విషయమును స్థిరపఱచుటకై ప్రకరణమునకన్న చిహ్నము ప్రబలప్రమాణము. శ్రుతి,లింగ,వాక్య,ప్రకరణ,స్థాన,సమాఖ్యలనబడు ఆరుప్రమాణములలో ఉత్తరోత్తరములకన్న పూర్వపూర్వములు ప్రబలములు. 'శ్రుతిలింగవాక్యప్రకరణస్థాన సమాఖ్యానాం సమవాయే పారదౌర్బల్యమర్థవిప్రకర్షాత్' (పూ.మీ.3-13-3) అను పూర్వమీమాంసాసూత్రమున నిర్ణయింపబడెను.

యత్తూక్తమ్-'పద్మకోశప్రతీకాశ'మిత్యాదివచనం దహరశేషత్వమస్యోపోద్బలయతీతి, తన్న; బలీయసా ప్రమాణేన సర్వవిద్యోపాస్యనిర్ధారణార్థత్వేఽవధృతే సతి దహరవిద్యాయామపి తస్యైవ నారాయణస్యోపాస్యత్వేన తద్వచనోపపత్తేః. న చ 'సహస్రశీర్ష'మిత్యాదిద్వితీయానిర్దేశేన పూర్వానువాకోదితోపాసినా సమ్బన్ధః శఙ్కనీయః. 'తస్మిన్ యదన్తస్తదుపాసితవ్య' మిత్యుపాసిగతేవ కృత్ప్రత్యయేనోపాస్యస్య కర్మణోఽభిహితత్వాత్ తదుపాస్యే ద్వితీయానుపపత్తేః. 'విశ్వమేవేదం పురుషః', 'తత్త్వం

నారాయణః పరః'ఇత్యాదిప్రథమానిర్దేశాచ్చ ప్రథమార్థే ద్వితీయా వేదితవ్యా. 'అన్తర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః', 'తస్యాశ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః, స బ్రహ్మా స శివస్సేన్ద్రస్సోఽక్షరః పరమస్స్వరాడి'తి నిర్దేశైస్సర్వస్మాత్ పరో నారాయణ ఏవ సర్వత్రోపాస్య ఇతి నిర్ణీయమానత్వాచ్చ ప్రథమార్థే ద్వితీయేతి నిశ్చీయతే. 43. (ఇతి లిఙ్గభూయస్త్వాధికరణమ్, 19.)

'పద్మకోశప్రతీకాశమ్' ఇత్యాది వచనము ఈఅనువాకమున నుపదేశింపబడిన ఉపాసనకు పూర్వానువాకమునందలి దహరవిద్యతో సంబంధమును బలపఱచుచున్నదని పూర్వపక్షి చేసినవాదన సరికాదు. ఏలనన బలవత్ప్రమాణము వలన నీవాక్యము పరవిద్యలన్నిటియందునుఉపాస్యుడగు పరబ్రహ్మముయొక్క స్వరూపవిశేషమును నిరూపించుచున్నట్లు సిద్ధమగుచున్నది. దహరవిద్యయందుగూడ నారాయణుడే ఉపాస్యుడుగాన ఆవాక్యమట్లు తెల్పవచ్చును.

శంక-'సహస్రశీర్షం దేవం'ఇత్యాదిపదములు ద్వితీయావిభక్త్యంతములు. పూర్వానువాకమునందలి 'ఉపాసితవ్యమ్' అను క్రియాపదము కర్మణిప్రయోగమునకున్నదిగాన నీ ద్వితీయాంతపదము లా క్రియాపదముతో నన్వయింపనేరవే? యని శంక.

సమాధానము- 'తస్మిన్యదన్తస్తదుపాసిత్వం' అనువాక్యమునందలి 'ఉపాసితవ్యం'అను క్రియయందలి కృత్ప్రత్యయముతో ఉపాస్యవస్తువు కర్మణిప్రయోగమున చెప్పబడుటచే నావస్తువు విషయమై ద్వితీయావిభక్తి యసంభవమైనందున, 'విశ్వమేవేదం పురుషః', 'తత్వం నారాయణః పరః' ఇత్యాద్యనన్తరవాక్యమునందలి పదములు ప్రథమావిభక్తియందు ప్రయోగింపబడినందునను ఇటనుండు ద్వితీయావిభక్త్యంతపదములను ప్రథమాంతములుగ గ్రహింపవలెను. మరియు 'అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః'అను శ్రుతివాక్యము నారాయణుడు లోనను వెలుపలను అంతట నున్నాడనియు, 'తస్యాశ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః స బ్రహ్మా సశివస్సేంద్రస్సోఽక్షరః పరమస్స్వరాట్' అను శ్రుతివాక్యము ఆ జ్వాలయొక్క మధ్యన పరమాత్మయగు నారాయణుడుండెను, అతడే శివుడు, బ్రహ్మ, ఇంద్రుడు, నాశములేనివాడు, శ్రేష్ఠుడు స్వయంప్రకాశుడు అనుటచే అందరికంటెను శ్రేష్ఠుడగు నారాయణుడే అన్ని ఉపాసనల యందును ఉపాస్యుడని తెలియుటచే 'సహస్రశీర్షం దేవం' ఇత్యాది ద్వితీయావిభక్త్యంతపదములు ప్రథమావిభక్త్యర్థముననే ప్రయోగింపబడెను. (లింగభూయస్త్వాధికరణము ముగిసెను. 19.)

102. పూర్వవికల్పాధికరణమ్

398. పూర్వవికల్పః ప్రకరణాత్ స్యాత్క్రియా మానసవత్ 3-3-44.

టీ:-ప్రకరణాత్ = ప్రకరణమువలన, పూర్వవికల్పః = మనశ్చితాదికము పూర్వోక్త క్రియయొక్క ప్రకారాంతము (అగుటచే నది) మానసవత్ = ద్వాదశరాత్రక్రతువున దశమదివసమున చేయబడు మానసగ్రహమువలె, క్రియా = క్రియాశేషము, (స్యాత్ = అగును.)

తా:- ప్రకరణసామర్థ్యమువలన మనశ్చితాదులు పూర్వోక్తక్రియామయాగ్నికి ప్రకారాన్తములుగాననవి ద్వాదశరాత్రక్రతువునందు దశమదివసమున చేయబడు మానసగ్రహమువలె క్రియాశేషములు.

వాజసనేయకే అగ్నిరహస్యే మనశ్చిదాదయోఽగ్నయః శ్రూయన్తే 'మనశ్చితో వాక్చితః ప్రాణచితః చక్షుశ్చితశ్శ్రోత్రచితః కర్మచితోఽగ్నిచిత'ఇతి. తత్ర సంశయః - కిమేతే మనశ్చిదాదయస్సాంపాదికత్వేన విద్యారూపా అగ్నయః క్రియామయక్రత్వనుప్రవేశేన క్రియారూపాః, ఆహోస్విత్ విద్యామయక్రత్వనుప్రవేశేన విద్యారూపా ఏవ? ఇతి విశయే క్రియారూపత్వం తావదాహ- పూర్వవికల్ప ఇత్యాదినా. చితాగ్నిత్వేన సమ్పాదితానామేషాం మనశ్చిదాదీనాం క్రత్వనుప్రవేశపాకాఙ్క్షాణాం స్వదేశే క్రతువిధ్యభావాత్ పూర్వత్ర 'అసద్వా ఇదమగ్ర ఆసీది'త్యాదినేష్టకచితస్యాగ్నేః ప్రకృతత్వాత్, తస్య చ క్రియామయక్రత్వవ్యభిచారిత్వేన తత్ర క్రతుసన్నిధానాత్తత్ప్రకరణగృహీతా మనశ్చిదాదయస్తేనేష్టకచితేనాగ్నినా వికల్ప్యమానాః క్రియారూపా ఏవ స్యుః. విద్యారూపాణామపి క్రియామయక్రత్వనుప్రవేశేన క్రియారూపత్వం మానసగ్రహవదుపపద్యతే. యథా ద్వాదశాహే అవివాక్యే

దశమేఽహని మానసగ్రహస్య మనోనిష్పాద్యగ్రహణాసాదనస్తోత్రశస్త్రప్రత్యాహరణభక్షణత్వేన విద్యారూపస్యాపి క్రియామయక్రత్వఙ్గతయా క్రియారూపత్వం, తథేహాపి. 44.

శ్రీ.భా:- వాజసనేయులు అగ్నిరహస్యాధ్యాయమున, 'మనశ్చితో వాక్చితః ప్రాణశ్చితః చక్షుశ్చితః శ్రోత్రచితః కర్మచితోఽగ్నిచితః' అనువాక్యమున, మనశ్చిత (మనోనిర్మిత)మనియు, వాక్చితమనియు, ప్రాణచితమనియు, చక్షుశ్చితమనియు, శ్రోత్రచితమనియు నీ మొదలగు కొన్ని యగ్నులందు చెప్పియుండిరి. ఇటనొక సంశయము.

సంశయము- సాంపాదికాగ్నులగుటచే విద్యారూపములగు నీ మనశ్చితాద్యగ్నులు క్రియారూపమగు యజ్ఞముతో చేరినవగుటచే క్రియారూపములా? లేక, విద్యారూపమగు ధ్యానముతో చేరినవగుటచే విద్యారూపములేనా?

పూర్వపక్షము- చితాగ్నులుగ సంపాదితములగు మనశ్చితాద్యగ్నులు క్రతుసంబంధము నపేక్షించుచున్నవి. ప్రకృతవాక్యమున క్రతువెద్దియును విధింపబడియుండలేదు.ఐనను, పూర్వము 'అసద్వా ఇదమగ్ర ఆసీత్' ఇత్యాదివాక్యములందు ఇష్టకచిత్యగ్ని విధింపబడెను. అదిక్రతువును విడనాడక యున్నదగుటచే నందు క్రతువు సన్నిహితమైనది. కావున ఈ మనశ్చితాద్యగ్నులు చిత్యగ్నిప్రకరణమున పఠింపబడి, (క్రియారూపమగు ఇష్టకచిత్యగ్నియొక్క వికల్పములుగ (ప్రకారాంతరములుగ) ఆచరింపబడుచు, క్రియారూపములే యగుచున్నవి. ఈమనశ్చితాదులు ఉపాసనారూపములైనను, వీటికి క్రియానుప్రవేశముండుటచే నివి క్రియారూపములుగ గ్రహింపబడుచున్నవి. ఎట్లన, దశరాత్రక్రతువున నవి వాక్యనామముగల దశమాహస్సునందు మానసగ్రహమొకటి విధింపబడెను. అందు మనస్సుచే చేయబడునవగు గ్రహణాసాధనస్తోత్రశస్త్రప్రత్యాహరణ భక్షణక్రియలు చెప్పబడినవి. ఇందుచే ఈ గ్రహకల్పము విద్యామయమేయైనను, క్రియారూపమగు క్రతువుతో చేరినదగుటచే క్రియారూపమగు చున్నది. అట్లే ప్రకృతమున మనశ్చితాద్యగ్నులు విద్యామయములైనను క్రియామయములని తెలియునది.

399. అతిదేశాచ్చ 3-3-45.

టీ:- అతిదేశాచ్చ = అతిదేశమువలన.

తా:- అతిదేశమువలన కూడ మనశ్చితాదులు క్రియారూపములని తెలియుచున్నది.

ఇతశ్చేష్టకచితేనాగ్నినా మనశ్చిదాదీనాం వికల్పః క్రియారూపత్వం చావగమ్యతే. 'తేషామేకైక ఏవ తావాన్ యావానసౌ పూర్వ'ఇతి పూర్వస్యేష్టకచితస్యాగ్నేర్వీర్యం మనశ్చిదాదిష్వతిదిశ్యతే. తేన తుల్యకార్యత్వాద్వికల్పః తతశ్చేష్టకచితవత్తత్క్రతు నిర్వర్తనేన తదఙ్గభూతా మనశ్చిదాదయః క్రియామయక్రత్వనుప్రవేశేన క్రియారూపా ఏవేతి. 45.

శ్రీ.భా:-మనశ్చితాద్యగ్నులు ఇష్టకచితాగ్నియొక్క ప్రకారాంతరములనియు, క్రియారూపములనియు అతిదేశమువలన గూడ తెలియుచున్నది. ఎట్లన, 'తేషామేకైక ఏవ తావాన్ యావానసౌ పూర్వః'అనుశ్రుతివాక్యము ఆముప్పదియారు వేలయగ్నులలో నొక్కొక్కటి, పూర్వాగ్నులలోనొక్కక్కటి యెంత సామర్థ్యము గలదియో, అంతసామర్థ్యము గలదియనుచు పూర్వము విధింపబడిన ఇష్టకచితాగ్నుల వీర్యమును మనశ్చితాద్యగ్నులయందతిదేశించుచున్నది, అనగా వాటియందలి వీర్యము ఈ మనశ్చితాదులయందును గలదని తెల్పుచున్నది. ఇట్లు మనశ్చితాదులు ఇష్టకచితాద్యగ్నులతో తుల్యబలములగుటచే తుల్యఫలములునుగాన నవి ఇష్టకచితాద్యగ్నులయొక్క ప్రకారాంతరములగు చున్నవి. మరియు నీ మనశ్చితాదులు ఇష్టకచితాద్యగ్నివలెనే క్రతువు నుపకరించుటచే క్రత్వంగములు. ఇట్లు మనశ్చితాదులకు క్రియానుప్రవేశముండుటచేనవి క్రియారూపములేనని.

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే--

అవ:- ఇట్లు మనశ్చితాద్యగ్నులు క్రియారూపములని ప్రాప్తింపగా దానిని పరిహరించుటకై-

400. విద్యైవ తు నిర్ధారణాద్దర్శనాచ్చ 3-3-46.

టీ:- తు = పూర్వపక్షమయుక్తము, నిర్ధారణాత్ = శ్రుతియందలి నిర్ధారణమువలనను, దర్శనాచ్చ = అట్లు కన్పించుచున్నందున, విద్యైవ = మనశ్చితాదులు విద్యాత్మకములే.

తా:- మనశ్చితాద్యగ్నులు విద్యాత్మకములుగాని క్రియావిశేషములుగావు. శ్రుతి యిట్లు నిర్ధారణము చేయుచున్నది. అట్లు కన్పడుచున్నది.

తుశబ్దః పక్షం వ్యావర్తయతి. యదుక్తం మనశ్చిదాదయః క్రియామయక్రత్వనుప్రవేశేన క్రియారూపా ఏవేతి, నైతదస్తి; విద్యారూపా ఏవైతే. విద్యారూపక్రత్వన్వయిన ఇత్యర్థః. కుతః? నిర్ధారణాదర్శనాచ్చ. నిర్ధారణం తావత్ 'తే హైతే విద్యాచిత ఏవ విద్యయా హైవైత ఏవం విదశ్చితా భవన్తీ'తి. వాఙ్మనశ్చక్షురాదివ్యాపారాణామిష్టకాదివచ్చయనానుపపత్తేర్మనసా సంపాదితాగ్నిత్వేన విద్యారూపత్వే సిద్ధేఽపి 'విద్యాచిత ఏవ విద్యయా హైవైత'ఇతి చావధారణం విద్యామయక్రత్వన్వయేవ విద్యారూపత్వజ్ఞాపనార్థమితి నిశ్చీయతే. దృశ్యతే చాత్రైవేషాం శేషీ విద్యారూపః క్రతుః 'తే మనసైవాధీయన్త మనసైవాచీయన్త మనసైషు గ్రహా అగృహ్యన్త మనసాఽస్తువన్త మనసాఽశంసన్ యత్కించ యజ్ఞే కర్మ క్రియతే యత్కించ యజ్ఞీయం కర్మ మనసైవ తేషు మనోమయేషు మనశ్చిత్సు మనోమయమక్రియతే'తి. ఇష్టకచితేష్వగ్నిషు యత్క్రియామయం యజ్ఞీయం కర్మ క్రియతే, తన్మనోనిర్వర్త్యేషు మనశ్చిదాద్యగ్నిషు మనోమయమేవాక్రియతేతివచనాత్ క్రతురపి విద్యామయోఽత్ర ప్రతీయతే. 46.

సిద్ధాంతము- మనశ్చితాద్యగ్నులు క్రియారూపమగు యజ్ఞాదిక్రతువులతో చేరినవనియు, అందుచే నవి క్రియారూపములనియును చెప్పుట యుక్తముగాదు. అవి యుపాసనారూపములే. ఏలనన, 'తే హైతే విద్యాచిత ఏవ విద్యయా హైవైత ఏవం విదశ్చితా భవంతి'అని శ్రుతివాక్యము ఈ మనశ్చితాదులు ఉపాసనముచేతనే సంపాదింపబడును, అనుచు, వాఙ్మనశ్చక్షురాదీంద్రియవ్యాపారములు ఇటుకలవలె నొకదానితోనొకటి చేరియుండుట అసంభవమగుటచే మనశ్చితాద్యగ్నులు మనస్సుచేతనే సంపాదింపబడినట్లు గ్రహింపవలయుటచే నవి విద్యారూపములేయని సిద్ధమగు చున్నను, 'తే హైతే విద్యాచిత ఏవ విద్యయా హైవైత ఏవం విదశ్చితా భవంతి' అను శ్రుతివాక్యము, ఈ మనశ్చితాద్యగ్నులు ఉపాసనముచేతనే సంపాదింపబడినవగుటచే ఉపాసనారూపములేయని నిర్ధారణపూర్వకముగ జెప్పుటకు ప్రయోజనమేమనగా, ఈ మనశ్చిదాదులు ఉపాసనారూపమగు క్రతువుతో సంబంధించినవైనందున నుపాసనారూపములేయని తెల్పుటకేయని నిశ్చయింపబడుచున్నది. ఇట్లు ఈ మనశ్చితాద్యంగముల కంగియగు ఉపాసనారూపమగు క్రతువు శ్రుతియందు గన్పించుచున్నది. 'తే మనసైవాధీయన్త, మనసైవాచీయన్త, మనసైషు గ్రహోఽగృహ్యన్త, మనసా స్తువన్త మనసా శంసన్ యత్కిఞ్చ యజ్ఞే కర్మ క్రియతే యత్కిఞ్చ యజ్ఞీయం కర్మ మనసైవ తేషు మనోమయేషు మనశ్చిత్సు మనోమయమక్రియత' అను శ్రుతివాక్యము, మనస్సుచేతనే వీనియందు సోమపాత్రలను గ్రహించునది. మనస్సుచేతనే ఉద్గాతలు స్తుతించునది. మనస్సుచేతనే శస్త్రములను పఠించునది. యజ్ఞమునందు ఏ ప్రధానకర్మము చేయబడునో, మరియు నేయంగకర్మము చేయబడుచున్నదో అదియంతయును, మనస్సుచేతనే సంపాదింపబడిన మనశ్చితాగ్నులయందు మానసికముగనే చేయబడుచున్నదని చెప్పుచు ఇష్టకచితాద్యగ్నులయందు ఏక్రియామయమగు యజ్ఞముతో సంబంధించిన కర్మము చేయబడుచున్నదో, అది మనస్సంపాద్యములగు మనశ్చితాద్యగ్నులయందు మనోమయముగనే చేయబడుచున్నదని తెల్పుటచే ఉపాసనారూపమగు క్రతువుగూడ నిచట విధింపబడియున్నట్లు తెలియుచున్నది.

నన్వత్ర విధిపదాశ్రవణాత్ ఫలసంబన్ధాప్రతీతేశ్చేష్టకచితాగ్న్యుపస్థాపితక్రియామయక్రతుప్రకరణాద్విద్యామయక్రత్వన్వయేన విద్యారూపతైషాం బాధ్యతే. నేత్యాహ --

అవ:-మనశ్చితాద్యగ్నులను చెప్పెడి శ్రుతివాక్యమున కర్మను విధించు పదమెద్దియును లేనందున నిచట కర్మసంబంధమున్నట్లు తెలియవచ్చుటలేదు. ప్రకరణమునుబట్టి విచారింపగా, నింతకు ముందు విధింపబడిన ఇష్టకచితాగ్నిచే సూచింపబడిన (కర్మముతో నీ మనశ్చితాదులన్వయించునట్లు తెలియుచున్నది.) ఇట్లు మనశ్చితాదులు క్రియారూపములని ప్రకరణసామర్థ్యముచే నేర్పడుచుండ, నివి ఉపాసనారూపమగు క్రతువుతో నన్వయించినవగుటచే ఉపాసనారూపములనినచో, దీనిని ప్రకరణము బాధించునే యను శంకరాగా, దానిని పరిహరించుటకై-

401. శ్రుత్యాదిబలీయస్త్వాచ్చ న బాధః. 3-3-47.

టీ:-శ్రుత్యాదిబలీయస్త్వాచ్చ = శ్రుతిలింగవాక్యములకు ప్రాబల్యముండుటవలన, బాధః =(మనశ్చితాదులు విద్యాత్మకములగుటకు) హాని, న = లేదు.

తా:-శ్రుతి,లింగ,వాక్యములు బలీయములగుటచే మనశ్చితాదులు విద్యాత్మకములగుట కెద్దియును హాని కల్గదు.

శ్రుతిలిఙ్గవాక్యానాం ప్రకరణాద్బలీయస్త్వేన శ్రుత్యాద్యవగతః క్రతురేషాం తదన్వయశ్చ దుర్బలేన ప్రకరణేన బాధితుం న శక్యతే. శ్రుతిస్తావత్ 'తే హైతే విద్యాచిత ఏవే'తి. తాం వివృణోతి 'విద్యయా హైవైత ఏవంవిదశ్చితా భవన్తీ'తి. విద్యయా-విద్యామయేన క్రతునా సంబద్ధా మనశ్చిదాదయశ్చితా భవన్తీత్యర్థః. 'తాన్ హైతానేవంవిదే సర్వదా సర్వాణి భూతాని చిన్వన్త్యపి స్వపత'ఇతి లిఙ్గమ్. వాక్యం చ 'ఏవంవిదే చిన్వన్తీ'తి. సమభివ్యాహారో వాక్యమ్. ఏవంవిదే-విద్యామయక్రతుమతే సర్వదా సర్వాణి భూతాని చిన్వన్తీత్యర్థః. సర్వభూతకర్తృకం సర్వకాలవ్యాపి చయనం మనసా సంపాదితం పరిమితకర్తృ కాలక్రియామయేష్టకచితకార్యద్వారేణ క్రత్వనుప్రవేశసంభవమలభమానం విద్యామయక్రత్వనుప్రవేశే లిఙ్గం భవతి. 47.

శ్రీ.భా:-శ్రుతి,లింగ,వాక్యములు ప్రకరణముకంటె బలీయములు కావున నీ శ్రుతి లింగవాక్యములనుండి తెలియవచ్చెడి ఉపాసనారూపమగు క్రతువును దుర్బలమగు ప్రకరణము బాధింపదు.

ఈవిషయమును తెల్పెడి శ్రుతి,లింగ,వాక్యములేవియన- 'తే హైతే విద్యాచిత ఏవ' అను శ్రుతి వాక్యము 'మనశ్చితాదులు విద్యామయములే'యని చెప్పు చున్నది. మరియు 'విద్యయా హైవైత ఏవంవిదశ్చితా భవంతి'అను శ్రుతివాక్యము, ఇట్లు తెల్సికొనినవాని విషయమున ఈ మనశ్చితాదులు విద్యచే సంపాదింపబడునవి అనగా ఉపాసనారూపమగు క్రతువుతో సంబంధించినవై సంపాదింపబడుచున్నవి, అనుచు వెనుకజెప్పిన విద్యామయత్వమును వివరించుచున్నది. 'తాన్ హైతానేవంవిదే సర్వదా సర్వాణి భూతాని చిన్వంత్యపి స్వపతే' ఇట్లు ఉపాసించువాడు నిద్రపోవుచున్నను సర్వభూతములును వాని కార్యమును జేయుచున్నవి, అను వాక్యము దీనికి సూచకము. 'ఏవంవిదే చిన్వన్తి' ఇట్లు ఉపాసించుటకు అనగా ఉపాసనాత్మకమగు క్రతువు నొనర్చుటకు సర్వభూతములును తోడ్పడుచున్నవనుటచే సర్వభూతములచే జేయబడునదియు సర్వకాలవ్యాపియునగు చయనము (పేర్చుట) మనస్సుచే చేయబడునదగుచు, పరిమిత కర్తృ కాల క్రియామయమగు ఇష్టకచిత (ఇటుకలను పేర్చుట మొదలగు) కర్మముద్వారా క్రతురూపమైనదగుటకు అవకాశములేనిదై అందుచేనది ఉపాసనాత్మకమగు క్రతువుతో చేరినదిగ సూచితమగుచున్నది.

యచ్చేదముక్తమ్-విధిప్రత్యయాశ్రవణాత్ఫలసంబన్ధాప్రతీతేశ్చ క్రియామయాత్క్రతోరన్యోऽత్ర విద్యామయః క్రతుర్న సంభవతీతి. తత్రాహ --

అవ:-**శ్రుతియందు విధిప్రత్యయము విన్పించకపోవుటచేతను, ఫలసంబంధము తెలియకపోవుటచేతను, ఇచట ఉపదేశింపబడినది. కర్మాత్మకమగు క్రతువుకంటెను వేరైనదగు ఉపాసనాత్మకమగు క్రతువగుట అసంభవము. ఇట్లు శంకింప దానికి సమాధానము జెప్పుటకై-**

402. అనుబన్ధాదిభ్యః ప్రజ్ఞాన్తరపృథక్త్వవద్దృష్టశ్చ తదుక్తమ్.3-3-48.

టీ:-(అయం = ఉపాసనాత్మకమగు క్రతువు, క్రియామయాత్క్రతోః = కర్మాత్మకమగు క్రతువుకంటె, పృథక్త్వేన = వేరైనదిగా) ప్రజ్ఞాన్తరపృథక్త్వవత్ = ఇతరములగు దహరోపాసనాదులు వేరైనట్లు, అనుబన్ధాదిభ్యః = స్తోత్రశస్త్రాద్యను బంధములనుబట్టి తెలియుచున్నది. దృష్టః = విధి ఊహింపబడునట్లు కన్పించుచున్నది. తదుక్తం = అది పూర్వమీమాంసమున జెప్పబడినది.

తా:-దహరోపాసనాదులవలెనే ఉపాసనాత్మకమగు క్రతువు కర్మాత్మకమగు క్రతువుకంటెను వేరైనదిగ గ్రహస్తోత్రశస్త్రాద్యనుబంధములనుబట్టి తెలియుచున్నది. అందుచే విధి ఊహింపబడునట్లు గన్పించుచున్నది. ఈ విషయమునుగూర్చి పూర్వమీమాంసమున చెప్పబడెను.

ఇష్టకచితాన్వయినః క్రియామయాత్క్రతోర్విద్యామయోఽయం క్రతుః పృథక్త్వేన అనుబన్ధాదిభ్యః పృథక్త్వహేతుభ్యోఽవగమ్యతే. అనుబన్ధాః యజ్ఞానుబన్ధినో గ్రహస్తోత్రశస్త్రాదయః 'మనసైషు గ్రహా అగృహ్యన్త మనసాఽస్తువన్త మనసాఽశంసన్ని'త్యాదినా ప్రతిపాదితాః. ఆదిశబ్దేన శ్రుత్యాదయః పూర్వోక్తా గృహ్యన్తే. శ్రుత్యాదిభిస్సానుబన్ధైః విద్యామయక్రతుః పృథగవగమ్యత ఇత్యర్థః. ప్రజ్ఞాన్తరపృథక్త్వవత్. యథా ప్రజ్ఞాన్తరం-దహరవిద్యాదిక్రియామయాత్క్రతోః పృథగ్భూతం శ్రుత్యాదిభిరవగమ్యతే. ఏవమయమపి. ఏవం చానుబన్ధాదిభిః పృథగ్భూతే విద్యామయే యజ్ఞేఽవగతే సతి విధిః పరికల్ప్యతే. దృష్టశ్చానువాదసరూపేషు కల్ప్యమానో విధిః. తదుక్తం 'వచనాని త్వపూర్వత్వాది'తి. ఫలం చ 'తేషామేకైక ఏవ తావాన్ యావానసౌ పూర్వ' ఇత్యతిదేశాత్ స్వక్రతుద్వారేణేష్టకచితస్యాగ్నేర్యత్ఫలమ్, తదేవ మనశ్చిదాదీనామపి స్వక్రతుద్వారేణ ఫలమిత్యవగమ్యతే. 48.

శ్రీ.భా:-ఇష్టకచితముతో సంబంధించినదియు, కర్మాత్మకమువగు క్రతువుకంటెను ఉపాసనాత్మకమగు క్రతువు వేరైనదిగను, అందులకు హేతుభూతములగు అనుబంధాదులనుబట్టి తెలియుచున్నది. ఇచట, అనుబంధములనగా, యజ్ఞముతో సంబంధించినవగు గ్రహ,స్తోత్ర,శస్త్రాదులు ఇవి 'మనసైషు గ్రహా అగృహ్యన్త మనసాఽస్తువన్త మనసా శంసన్' మనస్సుచే వానియందు సోమ పాత్రలను గ్రహింపవలెను. మనస్సుచే నుద్గాతలు స్తుతింపవలెను. మనస్సుచే హోతలు శస్త్రములను పఠింపవలెను. అను శ్రుతివాక్యమున చెప్పబడుచున్నవి. సూత్రమునందలి 'ఆది'శబ్దముచే పూర్వోక్తములగు శ్రుతివాక్యములును ఇచట గ్రాహ్యములు. అనగా అనుబంధములతో గూడియుండు శ్రుతులనుబట్టి ఉపాసనాత్మకమగు క్రతువు వేరైనదిగా తెలియవచ్చుచున్న దనుట. అదియెట్లనిన, దహరవిద్యాద్యుపాసనము కర్మమయమగు క్రతువు కంటెను వేరైనదిగ శ్రుతులు మొదలగువానినుండి తెలియవచ్చునట్లు, ఇదియును అట్లే వేరైనదిగ తెలియవచ్చుచున్నదని యెరుగునది. ఇట్లు అనుబంధాదులనుబట్టి ఉపాసనాత్మకమగు యజ్ఞము వేరైనదిగను తెలియుచుండగా, ఇచ్చట విధియున్నట్లు ఊహింపబడుచున్నది. అనువాదముతో సమానములగు వాక్యములందు విధియున్నట్లు ఊహింపబడునదిగ పూర్వమీమాంసమున గన్పడుచున్నదిగదా. ఈ విషయమునుగూర్చి 'వచనానిత్వపూర్వత్వాత్' (పూ.మీ.4-5-21) అను పూర్వమీమాంసాసూత్రమున చెప్పబడినది. ఫలమన్ననో 'తేషామేకైక ఏవతావాన్యావానసౌ పూర్వః' పూర్వమున చెప్పబడిన క్రియామయాగ్నికి యెంత మాహాత్మ్యము గలది, అని అతిదేశించుటచే స్వకర్మద్వారా ఇష్టకచితాగ్నికి యెంతఫలముగలదో అంత ఫలమే మనశ్చితాద్యగ్నులకును స్వక్రతుద్వారా కలదని తెలియవచ్చుచున్నది.

యత్పునరతిదేశేన తుల్యకార్యత్వావగమాత్క్రియామయక్రత్వనుప్రవేశో ఽవగమ్యత ఇత్యుక్తమ్, తత్రాహ --

అవ:- అతిదేశమును బట్టి యివి సమాన కార్యములు (కర్మలు) గా తెలియవచ్చు చున్నవి. అందుచే వీటికి కర్మమయమగు క్రతువుతో చేరియుండుట సంభవించునే యని శంకింపగా, దానిని పరిహరించుటకై-

403. న సామాన్యాదప్యుపలబ్ధేర్మృత్యువన్న హి లోకాపత్తిః. 3-3-49.

టీ:-న = అతిదేశమాత్రమున అవాన్తరవ్యాపారమున్ను అట్లు అతిదేశింపబడిన దానితో సాటికాదగదు. ఏలననగా, సామాన్యాదపి = ఏదైననొక సమానధర్మమునుబట్టియైనను, ఉపలబ్ధేః = అతిదేశము గన్పడుచున్నందున, వేరుచోట్ల మృత్యువుతో నతిదేశించునపుడు, మృత్యువత్- మృత్యుదేవతవలెనే, లోకాపత్తిః = లోకప్రాప్తి, న హి = లేదుగదా.
తా:-సూర్యాంతరాత్మయగు పురుషుని మృత్యువుతో నతిదేశించి పోల్చి చెప్పినను, మృత్యువువలె నతనికి లోకప్రాప్తి లేదు.

నావశ్యమతిదేశాదవాన్తరవ్యాపారస్యాపి తుల్యతయా భవితవ్యమ్,యేన క్రియామయక్రత్వనుప్రవేశ ఏషాం స్యాత్. యస్మాత్ కస్మాచ్చిత్సామాన్యమాత్రాదతిదేశోపలబ్ధేః. ఉపలభ్యతే హి 'స ఏష ఏవ మృత్యుర్య ఏష ఏతస్మిన్మణ్డలే పురుష'ఇత్యాదిషు సంహర్తృత్వాదిసామాన్యమాత్రాదతిదేశః. న హి తత్ర మణ్డలపురుషస్య మృత్యువత్తల్లోకాపత్తిః- తద్దేశప్రాప్తిరపి భవతి. ఏవమిహాపి మనశ్చిదాదీనామిష్టకచితాగ్నివద్భావాతిదేశమాత్రేణేష్టకచితాగ్నిదేశరూపక్రియామయక్రత్వనుప్రవేశేనాపి న భవితవ్యమ్. అత ఇష్టకచితాగ్నేః స్వక్రతుద్వారేణ యత్ఫలం తదేవ మనశ్చిదాదీనామపి విద్యామయక్రతుద్వారేణ ఫలమిత్యతిదేశాదవగమ్యతే. 49.
శ్రీ.భా:- అతిదేశముచేసినంత మాత్రమున అవశ్యముగ నవాంతరవ్యాపారము సహితము అట్టిదియేయై యుండవలెనన్న నియమములేదు. అట్టి నియమమున్నపక్షమునగదా! మనశ్చితాద్యగ్నులు కర్మమయమగు క్రతువుతో చేరినవియగును. ఏలనన, ఏదైననొక సాదృశ్యమునుబట్టి యతిదేశము చేయబడునట్లు మనము చూచుచున్నాము. అదెట్లనిన, 'స ఏష ఏవ మృత్యుర్య ఏష ఏతస్మిన్మణ్డలే పురుషః' అను వాక్యమున, ఆదిత్యమండలముననుండు పురుషుడు మృత్యువుతో సమముగ చెప్పబడుట మృత్యువువలె నతడును సంహారకుడగుటను బట్టియేగాని, యింతమాత్రమున నతడును మృత్యులోకమును బొందినవాడును, మృత్యువుండెడి చోట నుండవలెనను నియమములేదు. అటులనే ప్రకృతమునను మనశ్చితాద్యగ్నులు ఇష్టకచితాగ్నుల వంటివియని చెప్పినంతమాత్రమున నవి యిష్టకచితాగ్నుల దేశమును, రూపమును, క్రియామయమునున్ను క్రత్వనుప్రవేశత్వము నున్ను గల్గియుండినవై యుండవలెనన్న నియమములేదు. కావున ఇష్టకచితాగ్నులకు స్వక్రతుద్వారా ఎట్టి ఫలముగలదో, అట్టి ఫలమే మనశ్చితాద్యగ్నులకును ఉపాసనాత్మకమగు స్వక్రతుద్వారా కలదని తెలియుచున్నది.

404. పరేణ చ శబ్దస్య తాద్విధ్యం భూయస్త్వాత్త్వనుబన్ధః. 3-3-50.

టీ:-పరేణ చ = తర్వాతిదగు బ్రాహ్మణవాక్యమునుబట్టియును, శబ్దస్య = మనశ్చితాదులను తెలుపు శబ్దమునకు, తాద్విధ్యం = విద్యామయప్రతిపాదకత్వము (అవగమ్యతే = తెలియవచ్చుచున్నది.) భూయస్త్వాత్తు = అగ్న్యంగము లనేకములైనందున, అనుబంధః = ఇచ్చట చెప్పబడుచున్నది.
తా:-మనశ్చితాదులను తెల్పు శబ్దము విద్యామయమైనదానినే ప్రతిపాదించునదిగను, బ్రాహ్మణవాక్యమును బట్టియును తెలియవచ్చుచున్నది. అగ్న్యంగములు మిక్కుటములైనందున నవి యిచట ఉపదేశింపబడుచున్నవి.

పరేణ చ బ్రాహ్మణేనాస్యాపి మనశ్చిదాద్యభిధాయినః శబ్దస్య తాద్విధ్యం-తద్విధత్వం విద్యామయప్రతిపాదిత్వమవగమ్యతే. పరేణ హి బ్రాహ్మణేన 'అయం వావ లోక ఏషో ऽగ్నిశ్చితః, తస్యాప ఏవ పరిశ్రితః'ఇత్యాదినా 'స యో హైతదేవం వేద లోకం పృణామేవం (పృణానామేవం) భూతమేతత్ సర్వమభిసంపద్యత'ఇతి పృథక్ఫలా విద్యైవ విధీయతే. తథా వైశ్వానరవిద్యాదౌ చ విద్యైవ విధీయతే. అతో ऽగ్నిరహస్యస్య క్రియైకవిషయత్వం నాస్తి. ఏవం తర్హి విద్యామయా మనశ్చిదాదయో బృహదారణ్యకే నుబద్ధవ్యాః కిమర్థమిహానుబధ్యన్తే?

తత్రోచ్యతే - భూయస్త్వాత్త్వనుబన్ధ ఇతి. మనశ్చిదాదిషు సమ్పాదనీయానామగ్న్యఙ్గానాం భూయస్త్వాత్ తత్సన్నిధావిహానుబన్ధః కృతః. 50. (ఇతి పూర్వవికల్పాధికరణమ్, 20)
శ్రీ.భా:- మనశ్చితాదులను తెలుపు శబ్దము ఉపాసనాత్మకమైన దానినే ప్రతిపాదించునదిగ, బ్రాహ్మణవాక్యమును బట్టియును తెలియవచ్చుచున్నది. ఎట్లనిన, బ్రాహ్మణవాక్యము 'అయం వావ లోక ఏషో ऽగ్నిచితస్తస్యాప ఏవ

పరిశ్రితాః'(ఈ అగ్నిచితునకు ఈ భూలోకమే లోకము. ఉదకములే పరిస్తరణములు) అని చెప్పి, తర్వాత 'స యో హైతదేవం వేద లోకం పృణానమేనం భూతమ్ తత్సర్వమభిసమ్పద్యతే' ఎవడిట్లు ఈఅగ్నిని లోకమంతట నిండియున్నదానినిగా నుపదేశించునో, వాడు సర్వమును పొందుచున్నాడనుటచే నిచట స్వతంత్రఫలముగల ఉపాసనమే విధింపబడుచున్నట్లు తెలియుచున్నది. ఇట్లే వైశ్వానరవిద్యాదులను విధించుచోట్ల ఉపాసనమే విధింపబడుచున్నది. కావున అగ్నిరహస్యము కర్మమును మాత్రమే విధించునదని చెప్పతగదు. ఇట్లు అగ్నిచితాదులు ఉపాసనాత్మకములగు పక్షమున, వాటిని జ్ఞానకాండమగు బృహదారణ్యకమున పఠించియుండవలెనే? ఇట్లుండ, వాటిని యీ యగ్నిరహస్యమునందేల పఠించి యుండవలెననిన, చెప్పెదను. మనశ్చితాదుల విషయమై సంపాదింపవలసిన అంగములు అనేకములైనందున సమీపమగుటచే నిచటనే యవి పఠింపబడుచున్నవింతియే. (పూర్వవికల్పాధికరణము ముగిసెను. 20.)

103. శరీరేభావాధికరణమ్ 3-3-21

405. ఏక ఆత్మనశ్శరీరే భావాత్. 3-3-51.

టీ:-(జ్ఞాతృత్వాది = జ్ఞాతృత్వాదిరూపమే, అనుసంధాతవ్యం = ఉపాసనము ననుష్ఠించుసమయమున, ననుసంధింపవలసినదని,) ఏకే కొందరు, (మన్యన్తే = తలచుచున్నారు. ఏలననగా) శరీరే= శరీరమునందలి, ఆత్మనః = ఉపాసకునియాత్మ, భావాత్ = అట్టిదగుటవలన,

తా:-శరీరముననుండెడి ఉపాసకుని ఆత్మ జ్ఞాతృత్వాది స్వరూపముగలదగుటచే అది అట్టిదిగనే ఉపాసనము ననుష్ఠించునపుడు, అనుసంధించుకొనవలసినదని కొందరు తలచుచున్నారు.

సర్వాసు పరవిద్యాసూపాస్యోపాసనస్వరూపవదుపాసకస్వరూపస్యాపి జ్ఞాతవ్యత్వముక్తమ్ 'త్రయాణామేవచైవముపన్యాసః ప్రశ్నశ్చే'తి. వక్ష్యతి చాస్య ప్రత్యగాత్మనః పరమాత్మాత్మకత్వేనానుసన్ధానమ్ 'ఆత్మేతి తూపగచ్ఛన్తి గ్రాహయన్తి చే'తి. కిమయం ప్రత్యగాత్మా జ్ఞాతా కర్తా భోక్తేహాముత్ర సఞ్చారక్షమో ఽనుసన్ధేయః, ఉత ప్రజాపతివాక్యోదితాపహతపాప్మత్వాదిస్వరూపః? కిం యుక్తమ్? జ్ఞాతృత్వాద్యాకారమాత్ర ఇత్యేకే మన్యన్తే. కుతః? అస్యోపాసకస్యాత్మనః శరీరే భావాత్; ఆత్మనః శరీరే వర్తమానస్య తాదృశమేవ రూపమ్. తావతైవానుసన్ధానేన తత్ఫలసిద్ధ్యుపపత్తేశ్చ. న హి కర్మస్వధికృతానాం స్వర్గాదిఫలార్థినాం జ్ఞాతృత్వాద్యతిరేకేణ ఫలానుభవదశాయాం యాదృశం రూపం, తాదృశం రూపం సాధనానుష్ఠానదశాయామనుసన్ధాతవ్యమ్; తావతైవ సాధనానుష్ఠానతత్ఫలయోః సిద్ధేః, అతిరిక్తానుసన్ధానే ప్రయోజనాభావాత్. తదవిశేషాదిహాపి తథైవ. నను చాత్ర 'యథాక్రతురస్మిన్ లోకే పురుషో భవతి తథేతః ప్రేత్య భవతీ'తి. విశేషవచనాదపహతపాప్మత్వాద్యాకార ఏవానుసన్ధాతవ్య ఇత్యవగమ్యతే. నైవమ్ 'తం యథా యథోపాసత'ఇత్యుపాస్యవిషయత్వాత్ తస్య. 51.

శ్రీ.భా:-పరవిద్యలన్నిటను ఉపాస్యవస్తుస్వరూపమును, ఉపాసనాస్వరూపమునున్ను తెలియుట అవుసరమైనట్లు, ఉపాసకస్వరూపమున్ను తెలియుట ఆవశ్యకమని 'త్రయాణామేవ చైవముపన్యాసః ప్రశ్నశ్చ'అనుసూత్రముచే ప్రతిపాదింపబడెను. ప్రత్యగాత్మనుపాసించునపుడు దానిని పరమాత్మ ఆత్మకత్వముగా అనుసంధింపవలెనని 'ఆత్మేతి తూపగచ్ఛంతి గ్రాహయంతి చ'అను సూత్రమున సూత్రకారులు చెప్పబోవుచున్నారు. ఇటనొక సందియము గలదు.

శంక- పరమాత్మ శరీరమగు ప్రత్యగాత్మ తనను అనుసంధించుకొనునపుడు, జ్ఞాత కర్త భోక్త ఇహపరలోకసంచార సమర్థము. మొదలగుఆకారముగలదిగ తలచవలెనా? లేక ప్రజాపతివాక్యమున చెప్పియున్నట్లు అపహతపాప్మత్వాదిగుణములు గలదిగ ననుసంధించవలెనా?

పూర్వపక్షము- ప్రత్యగాత్మను జ్ఞాతఅనియు, కర్తయనియు, భోక్తయనియు నిట్లు తలచవలెననికొందరి అభిప్రాయము. ఏలనన, ప్రత్యగాత్మ శరీరములోనుండునపుడు దాని స్వరూపమట్టిదేగదా! ఉపాసకుడిట్లు ప్రత్యగాత్మ

జ్ఞాతయనియు, కర్తయనియు, అనుసంధించినమాత్రముననే ఆ ఉపాసనమువలన సిద్ధించెడి ఫలమున్ను సిద్ధించుచున్నదిగదా! ఎట్లనిన, స్వర్గాదిఫలప్రాప్తికైయజ్ఞాదికర్మలొనర్చువాడు తన ప్రత్యగాత్మ జ్ఞాతయనియు కర్తయనియు నిట్లుతలపక, స్వర్గఫలానుభవదశయందు తనకు కల్గబోయెడి స్వరూపమును తత్సాధనములగు యజ్ఞాదులననుష్ఠించునపుడు అనుసంధించుటలేదుగదా. ఏలనన, వాడంతమాత్రమనుసంధించుటచేతనే యతనికి ఫలసిద్ధిగల్గుచున్నది. మరియు నంతమాత్రముననే వాడు కోరిన ఫలము సిద్ధించుచుండగా, యితరమును తలచుటవలన ప్రయోజనమేమి? అట్లే యిచటగూడ తలచదగినది. 'యథాక్రతురస్మిన్లోకే పురుషో భవతి తథేతః ప్రేత్య భవతి'అను శ్రుతివాక్యము పురుషుడీలోకమున నున్నప్పుడెట్టి భావనను గల్గియుండునో, ఈలోకమును వదలిన తర్వాతను అతడట్టివాడగుచున్నాడనుచు ఉపాసకుడు పొందబోవు ఫలము వాని భావనకనుగుణముగ నుండునని తెలియుచున్నందున ఉపాసకుడు ప్రత్యగాత్మ అపహతపాప్మత్వాదిగుణములు గలదని యనుసంధింపవలెనని శంకింపరాదనియు, ఏలనన 'తం యథా యథోపాసతే' ఉపాసకుడు ఆపరమాత్మ నెట్టి భావనతో నుపాసించుచున్నాడో అను శ్రుతివాక్యప్రకారము పై నుదహరించిన శ్రుతిపరమాత్మను గూర్చిన భావమును జెప్పుచుండుటచే నది ఉపాస్యుడగు పరమాత్మతో సంబంధించినది.

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే

అవ:-ఇట్లు ప్రసక్తించిన పూర్వపక్షమును ముగించుటకై-

406. వ్యతిరేకస్తద్భావభావిత్వాన్న తూపలబ్ధివత్. 3-3-52.

టీ:-న తు = పూర్వపక్షము సరిగాదు. వ్యతిరేకః = వేరైనస్వరూపమే, (అనుసంధాతవ్యః = తలచుకొనదగినది. ఏలనన) తద్భావభావిత్వాత్ = అట్టి స్వరూపమునేగదా ఇతడు పొందబోవునది (ఎట్లనిన) ఉపలబ్ధివత్ బ్రహ్మోపలబ్ధివలెనే,

తా:-బ్రహ్మోపలబ్ధి యథావస్థితబ్రహ్మస్వరూపవిషయకమైనట్లు ఆత్మోపలబ్ధియును యథావస్థిత ఆత్మస్వరూపవిషయికమైనదిగాన, ఆత్మకు ఇప్పుడుండు స్వరూపముకంటెను వేరైనదగు అపహతపాప్మత్వాదిస్వరూపమే ఉపాసించు సమయమున అనుసంధించుకొనవలసినది ఏలనన అట్టి స్వరూపమునే యీయాత్మ పొందబోవుచున్నాడు.

న త్వేతదస్తి, యత్ జ్ఞాతృత్వాద్యాకార ఏవానుసన్ధేయ ఇతి. అస్యాత్మనస్సంసారదశాయాః మోక్షదశాయాం యో వ్యతిరేకః, సో పహతపాప్మత్వాదికో నుసన్ధేయః; అస్య మోక్షదశాయాం యాదృశం రూపం, తాదృగ్రూప ఏవోపాసనవేలాయామాత్మానుసన్ధేయ ఇత్యర్థః. కుతః? తద్భావభావిత్వాత్ తద్రూపాపత్తేః. 'యథాక్రతురస్మిన్ లోకే పురుషో భవతి తథేతః ప్రేత్య భవతి', 'తం యథా యథోపాసతే తథైవ భవతీ'తి యథోపాసనమేవ హి ప్రాప్తిః శ్రూయతే. న చ పరస్వరూపమాత్రవిషయమేవేదమితి వక్తుం శక్యతే, ప్రత్యగాత్మనో ప్యుపాస్యభూతపరబ్రహ్మశరీరతయోపాస్యకోటినిక్షిప్తత్వాత్. అతః ప్రజాపతివాక్యోదితాపహతపాప్మత్వాదిగుణక ప్రత్యగాత్మశరీరపరమాత్మోపాసనస్య తథారూపమేవ ప్రాప్యమిత్యుక్తం భవతి. అత ఏవ 'ఏవం క్రతుర్హాముం లోకం ప్రేత్యాభిసంభవితాస్మీ'త్యుచ్యతే. తస్మాత్ ప్రత్యగాత్మా ప్రాప్యాకార ఏవానుసన్ధేయః. ఉపలబ్ధివత్-బ్రహ్మోపలబ్ధివత్. యథా బ్రహ్మోపలబ్ధిర్విహితా యథావస్థితబ్రహ్మస్వరూపవిషయా, తథా ఆత్మోపలబ్ధిరపి యథావస్థితాత్మస్వరూపవిషయేత్యర్థః. కర్మస్వాత్మస్వరూపానుసన్ధానం న కర్మాఙ్గమ్. 'యజేత స్వర్గకామ'ఇతి కర్మానుష్ఠానమేవ హి ఫలాయ చోద్యతే. దేహాతిరిక్తజ్ఞాతృత్వాద్యాకారాత్మావగతిః కాలాన్తరభావిఫలసాధనకర్మాధికారార్థేతి తావన్మాత్రమేవ తత్రాపేక్షితమితి న కిఞ్చిదపహీనమ్. 52. (ఇతి శరీరేభావాధికరణమ్, 21.)

సిద్ధాన్తము- ఉపాసకుడు ప్రత్యగాత్మను జ్ఞాతృత్వ,కర్తృత్వాదిసామాన్యస్వరూపముతో కూడుకొనినదానినిగ అనుసంధింపవలెననుట అయుక్తము. ఏలనన, ఈ ప్రత్యగాత్మకు సంసార దశయందలి స్వరూపమునకంటె మోక్షదశయందలి వేరగు అపహతపాప్మత్వాది గుణయుక్తమగు స్వరూపమును తలచుటయే యుక్తము. అనగా ఉపాసకుడు మోక్షదశయందెట్టి స్వరూపముగలవాడగుచున్నాడో అట్టి స్వరూపమునే సంసారదశయందుపాసించునప్పుడును తలచదగును ఏలనన, ఉపాసనమెట్టి భావనతో చెయునో అట్టి భావనయే శరీరావసానమున నీతడు బొందునని శ్రుతులు చెప్పుటచే 'యథాక్రతురస్మిన్లోకే పురుషో భవతి తథేతః ప్రేత్య భవతి'అను శ్రుతివాక్యమిందులకు ప్రమాణము. అయితే పరమాత్మనుగూర్చిన భావమే ఈశ్రుతులందు వివక్షితమనరాదు. కాని ఉపాస్యుడగు పరమాత్మకు శరీరభూతుడగుటచే ప్రత్యగాత్మ తననట్లుభావించుటయే ప్రాప్యమని యెరుగునది. కనుకనే 'ఏవం క్రతుర్హాముం లోకం ప్రేత్యాభిసంభవితాస్మి'అను శ్రుతివాక్యము ఇట్టి భావనతోనుండి యీలోకమును పొందితినని చెప్పుచున్నది. కావున ప్రత్యగాత్మ తాను పొందబోవు ఆకారమునే యనుసంధింపవలెను. బ్రహ్మసాక్షాత్కారము యథావస్థిత బ్రహ్మస్వరూపమును ధ్యానించువానికే కల్గునట్లు యథావస్థితమగు అపహతపాప్మత్వాదిస్వరూపమే ప్రత్యగాత్మచే ననుసంధింపదగినది. కర్మలయందు ఆత్మస్వరూపానుసంధానము కర్మాంగముగ నేర్పడినది. 'యజేత స్వర్గకామః' ఇత్యాది శ్రుతులచే కర్మానుష్ఠానమే యిచట ఫలమునిచ్చుటకై విధింపబడెను. దేహముకంటె వేరుగ జ్ఞాతయగునాత్మగలడను జ్ఞానముండియుండుట యికపైరాబోవు ఫలమునకు సాధనములగు కర్మానుష్ఠానమున యోగ్యతకావశ్యకము. కావున నప్పుడంతమాత్రము జ్ఞానమే కావలసియుండుటచే దోషములేదు.(శరీరేభావాధికరణము ముగిసెను. 21.)

104. అఙ్గావబద్ధాధికరణమ్ 3-3-22

407. అఙ్గావబద్ధాస్తు న శాఖాసు హి ప్రతివేదమ్. 3-3-53.

టీ:-తు = పూర్వమయుక్తము, అఙ్గావబద్ధాః = ఉద్గీథాద్యంగములతో సంబంధించిన ఉపాసనములు, న = ఆయాశాఖలతో మాత్రము సంబంధించినవని చెప్పతగదు. హి = ఏలననగా, ప్రతివేదం = ప్రతివేదమునను, శాఖాసు = సర్వశాఖలయందును, సంబధ్యతే = సంబంధించినవి.

తా:-ఉద్గీథాద్యంగములతో సంబంధించిన ఉపాసనములు వేదములందలి అన్ని శాఖలతోను సంబంధించిన వగుటచేత. అవి యేశాఖయందు పఠింపబడుచున్నవో, ఆశాఖతో మాత్రమే సంబంధించినవని చెప్పతగదు.

'ఓమిత్యేతదక్షరముద్గీథముపాసీత', 'లోకేషు పఞ్చవిధం సామోపాసీత', 'ఉక్థముక్థమితి వై ప్రజా వదన్తి తదిదమేవోక్థమ్ ఇయమేవ పృథివీ','అయం వావ లోక ఏషోఽగ్నిచితః' ఇత్యేవమాద్యాః క్రత్వఙ్గాశ్రయా ఉపాసనా భవన్తి. తాః కిం యాసు శాఖాసు శ్రూయన్తే తాస్వేవ నియతాః, ఉత సర్వాసు శాఖాసూద్గీథాదిషు సంబధ్యన్త ఇతి విచారః. సర్వవేదాన్తప్రత్యయత్వే స్థితే పి ప్రతివేదం స్వరభేదాదుద్గీథాదయో భిద్యన్త ఇతి తత్ర తత్ర వ్యవతిష్ఠేరన్నితి యుక్తా శఙ్కా. కిం యుక్తమ్? వ్యవతిష్ఠేరన్నితి, కుతః? 'ఉద్గీథముపాసీతే'తి సామాన్యేనోద్గీథసమ్బన్ధితయా శ్రుతాయాస్తస్యామేవ శాఖాయాం స్వరవిశేషయుక్తస్యోద్గీథవిశేషస్య సన్నిధానాత్ తస్మిన్నేవ విశేషే పర్యవసానం యుక్తమితి. ఏవమాద్యాస్తాస్వేవ శాఖాసు వ్యవతిష్ఠేరన్నితి.

శ్రీ.భా:- 'ఓమిత్యేతదక్షరముద్గీథముపాసీత' ఓమ్ అను అక్షరమును ఉద్గీథగా నుపాసించునది. అనియు, 'లోకేషు పఞ్చవిధం సామోపాసీత' లోకమున ఐదువిధములగు సామమునుపాసించునది అనియు, 'ఉక్థముక్థమిత వై ప్రజా వదన్తి తదితమేవోక్థం ఇయమేవ పృథివీ' ఉక్థము ఉక్థము అని ప్రజలు చెప్పుదురు. అది యీ పృథివియే యనియు, 'అయం వా వ లోక ఏషోఽగ్నిచితః' అగ్నిచితునికిగల లోకమే యీ యుపాసకునికిని అనియు, నీతావుల క్రత్వంగాశ్రయములగు ఉపాసనములు పఠింపబడుచున్నవి. వీనినిగూర్చి సంశయము కల్గుచున్నది.

శంక-పైన జెప్పిన ఉపాసనలు ఏ యేశాఖలయందు వినబడుచున్నవో, ఆయా శాఖలతోమాత్రమే అవి సంబంధించినవా? లేక, సర్వశాఖలయందలి ఉద్గీథములతో సంబంధించినవా? సర్వవేదాన్తప్రత్యయ న్యాయమున్నను ప్రతివేదభాగమునకును స్వరభేదముండుటచే ఉద్గీథాదులు భిన్నములుగావుగా ననవి ఆయా శాఖలయందలి ఉద్గీథాదులతో మాత్రమే సంబంధించి యుండునవి యని శంకింపవచ్చును.

పూర్వపక్షము- 'ఉద్గీథముపాసీత' అని యిట్లు సామాన్యముగ ఉద్గీథముతో సంబంధించినదిగ వినబడునట్టి ఉపాసనము ఏశాఖయందు పఠింపబడుచున్నదో ఆశాఖయందలి స్వరవిశేషములతోగూడిన ఉద్గీథము సమీపమున నుండునదగుటచే అందట్టి స్వరవిశేషముతో గూడిన యుద్గీథముతోనే సంబంధించినదనుట యుక్తము. కావున నీయుద్గీథాద్యుపాసనము లన్నియును ఆయా శాఖలయందలి ఉద్గీథములతో మాత్రము సంబంధించినవిగ గ్రహింపదగినవి.

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే- అఙ్గావబద్ధాస్త్వితి. తుశబ్దః పక్షం వ్యావర్తయతి. న హ్యుద్గీథాద్యఙ్గావబద్ధా ఉపాసనాస్తాస్వేవ శాఖాసు వ్యవతిష్ఠేరన్, అపి తు ప్రతివేదం సంబధ్యేరన్; సర్వాసు శాఖాస్విత్యర్థః. హిశబ్దో హేతౌ. యస్మాచ్ఛ్రుత్యైవోద్గీథాద్యఙ్గమాత్రావబద్ధాః, తస్మాద్యత్రోద్గీథాదయః, తత్ర సర్వత్ర సంబధ్యేరన్. యద్యపి స్వరభేదే నోద్గీథవ్యక్తయో భిద్యన్తే, తథాऽపి సామాన్యేనోద్గీథశ్రుత్యా సర్వా వ్యక్తయస్సన్నిహితా ఇతి న క్వచిద్వ్యవస్థాయాం ప్రమాణమస్తి. సర్వశాఖాప్రత్యయన్యాయేన చ సర్వాసు శాఖాసు క్రతురేకః. అతస్సర్వాసు శాఖాస్వేకస్య క్రతోస్సన్నిధానాత్ క్రత్వఙ్గభూతోద్గీథాదయోఽపి సన్నిహితా ఇతి నైకస్య సన్నిధివిశేషో కస్తీతి న వ్యవస్థా. 53.

సిద్ధాన్తము- ఉద్గీథాద్యంగముల నాశ్రయించి యుండునట్టి ఉపాసనములు ఆయాశాఖలయందలి ఉద్గీథముతో మాత్రమే సంబంధించినవనెడినియమము లేదు. అయితే నవి వేదముయొక్క ప్రతిశాఖయందలి యుద్గీథములతోను సంబంధించినవి. ఏలననగా, శ్రుతివాక్యమే ఈ ఉపాసనలు ఉద్గీథాద్యంగములతో మాత్రమే సంబంధించినవని తెల్పుచున్నది. కావున వేదమున నేశాఖ యందు ఉద్గీథాదులు పఠింపబడుచున్నవో, వాటిఅన్నిటితోను ఈ ఉపాసనము సంబంధించి యుండునది. స్వరభేదమునుబట్టి యొక్కొక్కశాఖయందలి యుద్గీథముల స్వరూపములు భేదించినను, సామాన్యముగనవి యుద్గీథముతో సంబంధించినవని శ్రుతియందు వినబడుచుండుటచే నన్నివిధములగు ఉద్గీథస్వరూపములును ఈ తావున గ్రహింపబడుచున్నవి. కావున నేదైననొకశాఖయందు పఠింపబడిన ఉద్గీథములు ఆశాఖతోమాత్రమే సంబంధించినవని నియమించెడి ప్రమాణమెద్దియును గన్పించదు. సర్వశాఖాప్రత్యయన్యాయముచే అన్ని వేదశాఖలయందును విధింపబడు క్రతువొక్కటియే యగుటచే అన్నిశాఖలయందును ఆక్రతువొక్కటియే బుద్ధిస్థమగుటచే ఆ క్రతువొక్కటియే అన్నిశాఖలందును సన్నిహితమైనందున అట్టి క్రతువునకు అంగభూతములగు ఉద్గీథాదులును దానికే సన్నిహితములుగాన, నవి యేదోయొక దానికి మాత్రమే సన్నిహితములనెడి నియమము లేదు.

408. మన్త్రాదివద్వాఽవిరోధః. 3-3-54.

టీ:- మన్త్రాదివద్వా = మన్త్రాదులకువలెనున్ను, అవిరోధః = విరోధములేదు.

తా:- మన్త్రాదులకువలె విరోధములేదు.

వాశబ్దశ్చార్థే. ఆదిశబ్దేన జాతిగుణసఙ్ఖ్యాసాదృశ్యక్రమద్రవ్యకర్మాణి గృహ్యన్తే. యథా మన్త్రాదీనామేకైక శాఖాస్వామ్నాతానామపి శేషిణః క్రతోస్సర్వశాఖాస్వేకత్వేన యథాయథం శ్రుత్యాదిభిస్సర్వాసు శాఖాసు వినియోగో న విరుధ్యతే, తద్వదిహాప్యవిరోధః. 54. (ఇతి అఙ్గావబద్ధాధికరణమ్, 22)

శ్రీ.భా:- సూత్రమునందలి 'వా'శబ్దము సముచ్చయవాచకము. అందుండు 'ఆది'శబ్దముచే జాతి గుణ సంఖ్యా సాదృశ్య క్రమ ద్రవ్య కర్మలు గ్రహింపబడుచున్నవి. ఈ మంత్రములు మొ.నవి యొక్కొక్క శాఖయందు

పఠింపబడినను ప్రధానభూతమగు క్రతువు అన్నిశాఖలయందు నొక్కటియే యగుటచే సమయోచితముగా నవి శ్రుత్యాదులనుబట్టి అన్నిశాఖలయందును వినియోగింపబడుట విరోధించనట్లే ప్రకృతముననను విరోధమెద్దియు లేదు. (అఙ్గావబద్ధాధికరణము ముగిసెను-22.)

105. భూమజ్యాయస్త్వాధికరణమ్ 3-3-23

409. భూమ్నః క్రతువజ్జ్యాయస్త్వం తథా హి దర్శయతి 3-3-55.

టీ:- భూమ్నః = విస్తారమగు (సకలోపాసనకు), క్రతువత్ = క్రతువువలనే, జ్యాయస్త్వమ్ = ప్రామాణికత్వము, (అస్తి = కలదు), తథాహి = అట్లేకదా, దర్శయతి = (శ్రుతి) చూపుచున్నది.

తా:- భూమవిద్యయందు విస్తారమగు సకలోపాసనకే క్రతువువలనే ప్రామాణికత్వముకలదు. అట్లే శ్రుతియును తెల్పుచున్నది.

'ప్రాచీనశాల ఔపమన్యవ'ఇత్యారభ్య వైశ్వానరవిద్యా ఆమ్నాతా. తత్ర వైశ్వానరః పరమాత్మా త్రైలోక్యశరీర ఉపాస్యశ్శ్రుతః స్వర్లోకాదిత్యవాయ్వాకాశాః పృథివ్యవయవః. తత్ర చ ద్యౌర్మూర్ధా, ఆదిత్యశ్చక్షుః, వాయుః, ప్రాణః, ఆకాశస్సందేహః, మధ్యకాయ ఇత్యర్థః. ఆపో వస్తిః పృథివీ పాదావిత్యవయవవిశేషాః. తత్ర సంశయః- కిమస్య త్రైలోక్యశరీరస్య వ్యస్తస్యోపాసనం కర్తవ్యమ్; ఉత వ్యస్తస్య సమస్తస్య చ, అథ సమస్తస్యైవేతి? కిం యుక్తమ్? వ్యస్తస్యేతి. కుతః? ఉపక్రమే వ్యస్తోపాసనోపదేశాత్. తథా హ్యుపదిశ్యతే ఔపమన్యవాదయః కిలోద్దాలకషష్ఠాః కేకయమశ్వపతిముపసద్య 'ఆత్మానమేవేమం వైశ్వానరం సంప్రత్యధ్యేషి తమేవ నో బ్రూహీ'తి పప్రచ్ఛుః. స చ తేభ్యః ప్రత్యేకం స్వోపాస్యాన్ ద్యుప్రభృతీనుక్తవద్భ్యో మూర్ధాదిషు వ్యస్తేషూపాసనం తత్ర తత్ర ఫలం చోక్తవాన్. 'అత్త్యన్నం పశ్యతి ప్రియం భవత్యస్య బ్రహ్మవర్చసం కులే య ఏతమేవమాత్మానం వైశ్వానరముపాస్తే మూర్ధా త్వేష ఆత్మన'ఇతి, 'ఏష వై సుతేజా ఆత్మా వైశ్వానర' ఇత్యాదినా తేషు తేషూపాసనేషూపాస్యస్య వైశ్వానరత్వం చాహ. అతో వ్యస్తస్యోపాసనం కర్తవ్యమ్. పరత్ర 'యస్త్వేతమేవం ప్రాదేశమాత్రమభివిమానమాత్మానం వైశ్వానరముపాస్త'ఇతి ద్యుప్రభృతిప్రదేశావచ్ఛిన్నమాత్రే వైశ్వానరే ఉక్తస్య మూర్ధాద్యుపాసనస్య సమాసేనోపసంహార ఇత్యవగన్తవ్యమ్. అపర ఆహ-

శ్రీ.భా:- ఛందోగులు 'ప్రాచీనశాల ఔపమన్యవః' (ఛా.5-11-1) అని మొదలిడి వైశ్వానరోపాసనమును పఠించుచున్నారు. అచట వైశ్వానరుడనబడు పరమాత్మను త్రైలోక్యశరీరునిగ ఉపాసించునదియని ఉపదేశింపబడెను. అట్లుపాసింపబడు పరమాత్మయొక్క అవయవములుగ, స్వర్గలోక,ఆదిత్య,వాయు,ఆకాశ,అప్, పృథివిలు ఉపాసింపదగినవి. వానిలో ద్యులోకము శిరస్సుగను, ఆదిత్యుడు చక్షుస్సుగను, వాయువు ప్రాణముగను, ఆకాశము మధ్యశరీరముగను, ఉదకములు మూత్రతిత్తిగను, పృథివి పాదములుగను ఉపాస్యములుగ చెప్పెను. ఇందొక సంశయము గలదు.

శంక- త్రైలోక్యశరీరమునందలి ఒక్కొక్క అవయవమును ప్రత్యేకముగ ఉపాసింపవలెనా? కాక వానినిట్లు ప్రత్యేకముగనున్ను మొత్తముగనున్ను ఉపాసింపవలెనా? కాక మొత్తముగ మాత్రమే ఉపాసింపవలెనా?

పూర్వపక్షము- అవయవములలో ఒక్కొక్కదానిని ప్రత్యేకముగ నుపాసింపవలెననుటయుక్తము. ఏలనన ఛందోగులు ప్రారంభమున నట్లు ప్రత్యేకముగనే ఉపాసనమును ఉదేశించియుండిరి. అదెట్లన ఔపమన్యవుడు మొదలుకొని ఉద్దాలకునితో నార్గురు మహర్షులు కేకయరాజగు అశ్వపతివద్దకుపోయి 'ఆత్మానమేవేమం వైశ్వానరం సంప్రత్యధ్యేషి తమేవ నో బ్రూహి' నీవు వైశ్వానరుడనబడు పరమాత్మను ఉపాసించుచుంటివిగాన వానిని గూర్చి మాకు తెల్పుమా! అని నడుగగా నతడు, వారిలో నొక్కొక్కడు వైశ్వానరునిగా దేనిని నుపాసించుచుండిరో తెలియగోరి యడుగగా, వారు ద్యులోకాదులలో నొక్కొక్కదాని నొక్కొక్కడు వైశ్వానరునిగా ఉపాసించుచున్నట్లు తెల్పిరి. అంతట నారాజు వారికి వైశ్వానరుని మూర్ధాద్యవయవములగు ద్యులోకాదులలో నొక్కొక్కటిని మాత్రము ప్రత్యేకముగ నుపాసించుటచే కల్గు ఫలమును చెప్పినట్లు 'అత్త్యన్నం పశ్యతి ప్రియం భవత్యస్య బ్రహ్మవర్చసం య ఏతమేవ

మాత్మానం వైశ్వానరముపాస్తే మూర్థాత్వేష ఆత్మన ఇతి ఏష వై సుతేజా ఆత్మా వైశ్వానరః' ఎవడిట్లు వైశ్వానరుని ఉపాసించునో నతడీలోకమున అన్నసమృద్ధిగలవాడగును, ఇష్టము సిద్ధించును. వాని వంశమున బ్రహ్మవర్చస్సు గలవాడు జన్మించును. నీవు ఉపాసించునట్టి ద్యులోకము అట్టి వైశ్వానరాత్మయొక్క శిరస్సు, ఇత్యాది శ్రుతివాక్యములు తెల్పుచున్నవి. అనగా ఔపమన్యవాదులు తాముపాసించునట్టి ద్యులోకాదులు నశ్వపతికి తెల్పగా, నతడు ద్యులోకాదుల మూర్ధాదులనుగూర్చి ప్రత్యేకోపాసనలను వాటి ఫలవిశేషములనున్ను చెప్పినట్లు తెలియుచున్నది. ఆయాఉపాసనలందు ఉపాస్యుడు వైశ్వానరుడని చెప్పియుండెను. కావున ద్యులోకాదులలో నొక్కొక్కదానిని ప్రత్యేకముగ నుపాసింప వలెను. ఇందే వేరొక చోట 'యస్త్వేతమేవం ప్రాదేశమాత్రం అభివిమానమాత్మానం వైశ్వానరముపాస్తే' ఎవడు ఇట్లు ద్యులోకాదులతో సంబంధించినవాడును, సర్వజ్ఞుడునగు వైశ్వానరాత్మను ఉపాసించుచున్నాడో, అనుటచే ద్యులోకాదిప్రదేశావచ్ఛిన్నమాత్రుడగు వైశ్వానరాత్మనుగూర్చి చెప్పబడిన మూర్ధాద్యుపాసనము సర్వావయవవిశిష్టునిగూర్చినదిగ గ్రహింపదగినట్లు తెలియుచున్నది.

ఏవమేవ సమస్తస్యాప్యుపాసనం కార్యమితి, పృథక్ఫలనిర్దేశాత్. 'యస్త్వేతమేవం ప్రాదేశమాత్రమభివిమానమాత్మానం వైశ్వానరముపాస్తే స సర్వేషు లోకేషు సర్వేషు భూతేషు సర్వేష్వాత్మస్వన్నమత్తీ'తి. న చైతావతా వాక్యభేదః యథా భూమవిద్యోపక్రమే నామాద్యుపాసనం తత్తత్ఫలం చాభిధాయ 'ఏష తు వా అతివదతి యస్సత్యేనాతివదతీ'త్యాదినా భూమవిద్యాముపదిశ్య 'స స్వరాడ్భవతి తస్య సర్వేషు లోకేషు కామచారో భవతీ'తి తత్ఫలం చ వ్యపదిశతి. తత్ర భూమవిద్యాపరత్వేఽపి వాక్యస్య నామాద్యవాన్తరోపాసనం తత్తత్ఫలం చాఙ్గీక్రియతే, తథేహాపీతి.

దీనినిగూర్చి వేరొకడిట్లు వాదించుచున్నాడు.

ఇట్లే మొత్తముగను ఉపాసింపవలెను. ఏలనన, 'యస్త్వేతమేవంప్రాదేశమాత్రం అభిమానం ఆత్మానం వైశ్వానర ముపాస్తే స సర్వేషు లోకేషు సర్వేషు భూతేషు సర్వేష్వాత్మస్వన్నమత్తి' ఎవడిట్లు ద్యులోకాద్యవచ్ఛిన్నుడును, సర్వజ్ఞుడునగు వైశ్వానరాత్మను ఉపాసించుచున్నాడో, వాడు అన్నిలోకములందును, అన్నిభూతములందును, అన్ని యాత్మలయందును, అన్నమును తినుచున్నాడు అను శ్రుతి సమస్తోపాసనమునకు ప్రత్యేకముగ ఫలము జెప్పబడినది. ఇంతమాత్రమున వాక్యభేదము గల్గునని శంకింప తగదు. ఏలనన, ఛందోగులు భూమవిద్యను ఉపదేశింపదలచి ప్రథమమున నామాదులనుగూర్చిన ఉపాసనములను, వానివలనగల్గు ఫలములను జెప్పి, తరువాత, 'ఏష తు వా అతివదతి యస్సత్యేనాతివదతి' ఎవడు సత్యమును జెప్పునో వాడే అతిక్రాంతదర్శి, అనుటచే భూమవిద్యనుపదేశించి 'స స్వరాడ్భవతి తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి' అట్టి భూమోపాసనము ననుష్ఠించినవాడు కర్మ నశ్యతలేనివాడై అన్నిలోకములందును స్వేచ్ఛాసంచారము గలవాడగుచున్నాడు, అనుటచేనట్టి భూమోపాసనానుష్ఠానము వలన గల్గు ఫలమునుగూడ తెల్పియున్నారు. మొత్తముమీద, ఈ వాక్యము భూమవిద్యనే తెల్పునదైనను, ఇచట మధ్య మధ్య నామాద్యుపాసనములను వాని ఫలములున్ను ఉపదేశింపబడినట్లు మనమంగీకరించుచున్నాము. అట్లే ప్రకృతమునను ఎరుగునది.

ఏవం ప్రాప్తేఽభిధీయతే- భూమ్నో జ్యాయస్త్వమితి. భూమ్నః-విపులస్య సమస్తస్యైవ జ్యాయస్త్వమ్ ప్రామాణికత్వమిత్యర్థః ఏకవాక్యత్వావగతేః. తథా హి 'ప్రాచీనశాల ఔపమన్యవ'ఇత్యుపక్రమ్య 'ఉద్దాలకో హ వై భగవన్తో యమారుణిస్సంప్రతీమమాత్మానం వైశ్వానరమధ్యేతి, తం హన్తాభ్యాగచ్ఛామే'తి వైశ్వానరాత్మబుభుత్సయౌపమన్యవాదయః పఞ్చ మహర్షయః తముద్దాలకముపేత్య తత్ర వైశ్వానరాత్మవేదనమలభమానాస్తేన చ సహాశ్వపతిం కేకయం వైశ్వానరాత్మవేదినముపసంగమ్య 'ఆత్మానమేవేమం వైశ్వానరం సంప్రత్యధ్యేషి తమేవ నో బ్రూహీ'తి పృష్ట్వా తత్సకాశాత్ పరమాత్మానం వైశ్వానరం స్వర్లోకాదిపృథివ్యన్తశరీరముపాస్యమవగమ్య తత్ఫలం చ సర్వలోకసర్వభూతసర్వాత్మాన్నభూత బ్రహ్మానుభవమవగతవన్త ఇత్యుపసంహారతో వాక్యస్యైకత్వమవగమ్యతే. ఏవమేకవాక్యత్వేఽవగతే సత్యవయవవిశేషషూపాస్తివచనం ఫలనిర్దేశశ్చ సమస్తోపాసనైకదేశానువాదమాత్రమితి నిశ్చీయతే. క్రతువత్.

యథా 'వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపేత్ పుత్రే జాత' ఇతి విహితస్యైవ క్రతోరేకదేశాః 'యదష్టాకపాలో భవతీ'త్యాదిభిరనూద్యన్తే; తథా సమస్తోపాసనమేవ న్యాయ్యమ్, న వ్యస్తోపాసనమ్. తథా హి దర్శయతీయం శ్రుతిః వ్యస్తోపాసనే అనర్థం బ్రువతీ 'మూర్ధా తే వ్యపతిష్యద్యన్మాం నాగమిష్య'ఇతి, 'అన్ధోకభవిష్యో యన్మాం నాగమిష్య'ఇత్యాదికా. అత ఇదమప్యపాస్తమ్, యన్నామాద్యుపాసనసామ్యముక్తమ్. తత్ర హి నామాద్యుపాసనేష్వనర్థో న శ్రుతః; నామాద్యుపాసనేభ్యో భూమోపాసనస్యాతిశయితఫలత్వం శ్రుతమ్. 'ఏష తు వా అతివదతి యస్సత్యేనాతివదతీ'తి. తత ఏవ తత్ర భూమవిద్యాపరత్వేకపి వాక్యస్య నామాద్యుపాసనానాం సఫలానాం వివక్షితత్వమ్; అన్యథాతిశయితఫలత్వనిమిత్తాతివాదేన భూమవిద్యాస్తుత్యనుపపత్తేః. అతస్సమస్తోపాసనమేవ న్యాయ్యమ్. 55. (ఇతి భూమజ్యాయస్త్వాధికరణమ్, 23.)

సిద్ధాన్తము- విస్తారమగు సకలమును అనగా ద్యులోకాదులతోగూడిన వైశ్వానరాత్మను మొత్తముగ నుపాసించుట ప్రామాణికము. అందుచే నీతావున ఏకవాక్యత సిద్ధించును. ఎట్లన, ఛందోగులు 'ప్రాచీనశాల ఔపమన్యవః'అని యారంభించి, 'ఉద్దాలకో హ వై భగవన్తోకయమారుణిస్సమ్ప్రతీమమాత్మానం వైశ్వానరమధ్యేతి తం హన్తాభ్యగచ్ఛామ' అనువాక్యమున వైశ్వానరాత్మను తెల్సుకొనుటకై ఔపమన్యవుడు మొదలగు ఐదుగురు మహర్షులు ఉద్దాలకునియొద్దకేగి అతని దగ్గర వైశ్వానరునిగూర్చి తెల్సుకొనరాకపోవుటచే వానితోగూడి కేకయరాజగు అశ్వపతియొద్దకేగి వాని వలన సర్వలోకములలోను సర్వభూతములలోను సర్వాత్మలలోను భోగ్యభూతమగు పరమాత్మననుభవించుటయే ఉపాసనఫలమని యెఱిగిరని చెప్పి ముగించిరి. దీనిచే ఏకవాక్యత తెలియవచ్చుచున్నది. అనగా, అవయవవిశేషములగూర్చిన ఉపాసన చెప్పుటయు, ఆ ఉపాసనల ఫలములను జెప్పుటయు సమస్తోపాసనముయొక్క విభాగముల ననువదించుటకై మాత్రమేనని నిశ్చయింపబడుచున్నది. కర్మకాండమున 'వైశ్వానరమ్ ద్వాదశకపాలం నిర్వపేత్ పుత్రే జాతే' పుత్రుడు గల్గినపుడు వైశ్వానరదేవతాకమగు ద్వాదశకపాలయాగము జేయునది, యని యొకక్రతువు విధింపబడి ఆపై దాని విభాగములు 'యదష్టా కపాలో భవతి'మొదలగు వాక్యములందు చెప్పినట్లు ప్రకృతముననెఱుగునది కావున వైశ్వానరుని మొత్తముగా నుపాసించుట న్యాయముగాని వాని అవయవములను ప్రత్యేకముగ నుపాసించుట న్యాయముగాదు. కనుకనే 'మూర్ధా తే వ్యపతిష్యద్యన్మాం నాగమిష్య' నాయొద్దకు రాకపోయితివేని నీశిరస్సు విరిగిపడిపోవును అనియు, 'అంధో భవిష్యసి యన్మాం నాగమిష్య' నాయొద్దకు రాకపోతివేని, అంధుడవగుదువనియు నీమొదలగు శ్రుతివాక్యములు వైశ్వానరాత్మయొక్క మూర్ధాద్యవయవములగు ద్యులోకాదులను ప్రత్యేకముగ నుపాసించుటవలన అనర్థము గల్గునని తెల్పుచున్నవి.

పూర్వపక్షి వ్యస్తోపాసనమునకు నామాద్యుపాసనములతో సామ్యమును జెప్పినదియును యుక్తముగాదు. ఏలనన, నామాద్యుపాసనముల ననుష్ఠించుటవలన అనర్థమేదియును చెప్పియుండలేదు. అయినచో, 'ఏష తు వాతివదతి యస్సత్యేనాతివదతి' ఇత్యాదివాక్యములచే నామాద్యుపాసనములకంటెను భూమోపాసనమువలన నెక్కుడు ఫలముగల్గునని చెప్పబడెను. అందుచే నిటనుండువాక్యసందర్భము భూమవిద్యను తెల్పునదియేయైనను, నామాద్యుపాసనములును వానిఫలములును వివక్షింపబడుచున్నవి. అట్లుకాకున్న యిచట ఫలాధిక్యమునకు హేతువగు అతివాదిత్వమునుబట్టి యీనామాద్యుపాసనములు భూమవిద్యను స్తుతించుటకై యేర్పడినవగుట అసంభవము. కావున నట్లు ప్రకృతమున ఫలాధిక్యము చెప్పబడకపోవుటచే మొత్తమునే ఉపాసింపవలెనని సిద్ధమగుచున్నది. వైశ్వానరాత్మను మూర్ధాదులగు ద్యులోకాదులతో గూడియుండునట్టిదిగనే ఉపాసించునది. (భూమజ్యాయస్త్వాధికరణము ముగిసెను. 23.)

106. శబ్దాదిభేదాధికరణమ్ 3-3-24

410. నానాశబ్దాదిభేదాత్. 3-3-56.

టీ:-శబ్దాదిభేదాత్ = శబ్దాదిభేదమువలన, నానా = విద్యలనేకములు.

తా:-శబ్దాదిభేదమువలన విద్యలనేకములని తెలియుచున్నది.

ఇహ బ్రహ్మవిద్యాస్సర్వాః బ్రహ్మప్రాప్తిరూపమోక్షైకఫలాః సద్విద్యాభూమవిద్యాదహరవిద్యోపకోసలవిద్యా శాణ్డిల్యవిద్యా వైశ్వానరవిద్యానన్దమయవిద్యాక్షరవిద్యాదికా ఏకశాఖాగతాశ్శాఖాన్తరగతాశ్చోదాహరణమ్, అన్యాః ప్రాణాద్యేక విషయఫలాశ్చ. కిమత్ర విద్యైక్యముత విద్యాభేద ఇతి సంశయ్యతే. అత్రైవాసాం పరస్పరభేదే సమర్థితే సత్యేకస్యా దహరవిద్యాదికాయాస్సర్వవేదాన్తప్రత్యయన్యాయః. కిం యుక్తమ్? విద్యైక్యమితి. కుతః? వేద్యస్య బ్రహ్మణ ఏకత్వాత్. వైద్యం హి విద్యాయా రూపమ్. అతో రూపైక్యాద్విద్యైక్యమితి.

శ్రీ.భా:-ఇచట బ్రహ్మవిద్యలన్నియును బ్రహ్మప్రాప్తిరూపమగు మోక్షమే ఫలముగా గలవి. అవి సద్విద్యయనియు, భూమవిద్యయనియు, ఉపకోసలవిద్యయనియు, శాణ్డిల్యవిద్యయనియు, వైశ్వానరవిద్యయనియు, ఆనందమయ విద్యయనియు, అక్షరవిద్యయనియు, నీమొదలగునవి. వీనిలో కొన్ని యొకేశాఖయందు పఠింపబడినవియును శాఖాంతరముల పఠింపబడినవియును ప్రాణాద్యేకఫలవిషయములగు ఇతరవిద్యలును మరికొన్నిగలవు. ఇందొక సంశయము గల్గుచున్నది.

సంశయము-ఇవన్నియునుజేరి యొకటియేనా? కాక వేరువేరా?నీ విషయమునుగూర్చి సర్వవేదాన్తప్రత్యయా ధికరణము విచారింపబడినను మరల వానిని విచారించుట పౌనరుక్త్యమని శంకింపదగదు. ఏలనన, ఇచట విద్యలకు పరస్పరము భేదముగలదని నిరూపింపబడగా, వేరువేరుతావుల నుపదేశింపబడిన దహరవిద్యాధిరూపమగు నొకే విద్యకు భేదములేదని సర్వవేదాంతప్రత్యయాధికరణమున నిరూపింపబడుచున్నది.

పూర్వపక్షము-పైన చెప్పిన విద్యలన్నియును చేరి ఒకే విద్యయనుట యుక్తము. ఏలనన, వీటియందు ఉపాసింపబడునట్టి వస్తువగు బ్రహ్మమొక్కటియేగాన ఉపాస్యవస్తువే ఉపాసనరూపమగుచున్నది. రూపమొక్కటియే గాన ఉపాసనమును ఒక్కటియే.

ఏవం ప్రాప్తేఽభిధీయతే- నానేతి. నానాభూతా విద్యాః. కుతః? శబ్దాదిభేదాత్. ఆదిశబ్దేనాభ్యాస సఙ్ఖ్యాగుణప్రక్రియా నామధేయాని గృహ్యన్తే. శబ్దాన్తరాదిభిరత్ర విధేయభేదహేతవోఽనుబన్ధభేదా దృశ్యన్తే. యద్యపి వేదోపాసీతేత్యాదయః శబ్దాః ప్రత్యయావృత్త్యభిధాయినః, ప్రత్యయాశ్చ బ్రహ్మైకవిషయాః; తథాఽపి తత్తత్ప్రకరణోదిత జగదేకకారణత్వాపహతపాప్మత్వాది విశేషణవిశిష్టబ్రహ్మవిషయప్రత్యయావృత్త్యవబోధినః ప్రత్యయావృత్తిరూపాః విద్యా భిద్యన్తే. బ్రహ్మప్రాప్తిరూపఫలసంబన్ధ్యుపాసన విశేషాభిధాయీని చ నిరాకాఙ్క్షాణి వాక్యాని ప్రతిప్రకరణం విలక్షణవిద్యాభిధాయీనీతి నిశ్చీయతే. అస్మిన్నర్థే శబ్దాన్తరే కర్మభేద **ఇత్యాదిభిః పూర్వకాణ్డోదితైస్సూత్రైస్సిద్ధేఽపి** పునరిహ ప్రతిపాదనం వేదాన్తవాక్యాని అవిధేయజ్ఞానపరాణీతి కుదృష్టినిరసనాయ. **అతో విద్యాభేద ఇతి స్థితమ్. 56. (ఇతి శబ్దాదిభేదాధికరణమ్, 24.)**

సిద్ధాంతము- పైన చెప్పినవిద్యలు వేరు వేరు. ఏలననగ, వీని శబ్దాదులందు భేదము గలదు. శబ్దాదులనగా శబ్ద,అభ్యాస,సంఖ్యా,గుణ,ప్రక్రియా,నామభేదములు. ఇట్లు శబ్దాదులు భిన్నములైనందున ఇచట విధింపబడిన ఉపాసనలును భిన్నములని తెల్పునట్టి కొన్నిహేతువులు కన్పడుచున్నది. ఈ వాక్యములయందుండు 'వేద', 'ఉపాసీత' మొదలగు విధ్యర్థక క్రియాపదములు జ్ఞానముయొక్క పునరావృత్తిని తెల్పునవియు, అట్టి జ్ఞానము బ్రహ్మమునుగూర్చియే ఐనను ఆయా ప్రకరణములందు చెప్పబడిన జగదేకకారణత్వము, అపహతపాప్మత్వము మొదలగు విశేషములతో కూడియున్నట్టి బ్రహ్మమును గూర్చిన జ్ఞానముయొక్క అభ్యాసరూపములగు విద్యలు భేదించుచున్నవి. బ్రహ్మప్రాప్తిరూపమగు ఫలముతో సంబంధిన ఉపాసనావిశేషములను తెల్పునవియు, దేనితోను అన్వయము లేనివగు వాక్యములు ప్రతిప్రకరణముననను వేరువేరుస్వరూపములుగల విద్యలను తెల్పుచున్నవని నిశ్చయింపబడుచున్నవి. ఈ విషయము పూర్వమీమాంసయందలి 'శబ్దాంతరే కర్మభేదః' ఇత్యాదిసూత్రములచే

ప్రతిపాదింపబడినను దానిని మరలనిచట ప్రతిపాదింపడుటవలన ప్రయోజనము ఒకవిధికి విషయము కానిదగు జ్ఞానమును వేదాంతవాక్యములు తెల్పుచున్నవని అద్వైతులు చేయునట్టివాదము నిరసించుటయేయని తెలుయునది. కావున విద్యలు భిన్నములని సిద్ధించుచున్నది. (శబ్దాదిభేదాధికరణము ముగిసెను-24)

107. వికల్పాధికరణమ్ 3-3-25

411. వికల్పోఽవిశిష్టఫలత్వాత్. 3-3-57.

టీ:-అవిశిష్టఫలత్వాత్ = బ్రహ్మవిద్యల ఫలమునందు భేదము లేకపోవుటచే, వికల్పః = వానికి వికల్పమే.

తా:-అన్ని బ్రహ్మవిద్యలయొక్కయు ఫలమొకేవిధమైనదగుటచే వానిలో నెద్దియైన నొకదానిని అనుష్ఠించునది.

బ్రహ్మప్రాప్తిఫలానాం సద్విద్యాదహరవిద్యాదీనాం నానాత్వముక్తమ్. ఇదానీమాసాం విద్యానామేకస్మిన్ పురుషే ప్రయోజనవత్త్వేన సముచ్చయోఽపి సంభవతి, ఉత ప్రయోజనాభావాద్వికల్ప ఏవేతి విశయే, కిం యుక్తమ్? సముచ్చయోఽపి సంభవతీతి. కుతః? ఏకఫలానాం భిన్నశాస్త్రార్థానామపి సముచ్చయదర్శనాత్. దృశ్యతే హ్యేకస్యైవ స్వర్గాదేస్సాధనానా మగ్నిహోత్రదర్శపూర్ణమాసాదీనాం తస్యైవ స్వర్గస్య భూయస్త్వాపేక్షయైకత్ర పురుషే సముచ్చయః, ఏవమిహాపి బ్రహ్మానుభవ భూయస్త్వాపేక్షయా సముచ్చయోఽపి సంభవతీతి.

శ్రీ.భా:-బ్రహ్మప్రాప్తిరూపమగుఫలము నిచ్చునవియగు సద్విద్యా దహరవిద్యాదులనేకములని జెప్పబడెను. వీనినిగూర్చి యొక సంశయము గల్గుచున్నది.

శంక-ఈవిద్యలన్నియు పరమపురుషుని విషయముననే యుపయోగపడునవగుటచే వాటినన్నిటిని యీపురుషుడ నుష్ఠింపవలెనా? కాక వాటినన్నిటిని అనుష్ఠించుటచే ప్రయోజనమొకటియేగాన నొక్కదాని ననుష్ఠించిన చాలునా?

పూర్వపక్షము- ఫలమొకటియేయైనను అన్నిటిని అనుష్ఠించుటయే యుక్తము. ఏలనన, ఒకే ఫలమునిచ్చునవియే యైనను, భిన్నభిన్న శాస్త్రవాక్యములందు విధింపబడిన వాటిని యీపురుషుడనుష్ఠించుటను చూచుచున్నాము. ఉదా:-అగ్నిహోత్రదర్శపూర్ణమాసాదికర్మలలో నొక్కొక్కటి స్వర్గాదిరూపఫలముల నిచ్చునవియేయైనను, అట్టి స్వర్గాదిఫలాధిక్యమునుగోరి పురుషుడు వాటినన్నిటిని అనుష్ఠించుచున్నాడు. అట్లే బ్రహ్మానుభవరూప ఫలాధిక్యమునుగోరి పురుషుడు బ్రహ్మవిద్యలన్నిటిని అనుష్ఠించుట యుక్తము.

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే- వికల్ప ఏవ, న సముచ్చయస్సంభవతీతి, కుతః? శిష్టఫలత్వాత్. సర్వాసాం హి బ్రహ్మవిద్యానామనవధికాతిశయానన్దబ్రహ్మానుభవః ఫలమవిశిష్టం శ్రూయతే 'బ్రహ్మవిదాప్నోతి పరమ్', 'స ఏకో బ్రహ్మణ ఆనన్దః, శ్రోత్రియస్య చాకామహతస్య', 'యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తారమీశం పురుషం బ్రహ్మయోనిమ్, తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనః పరమం సామ్యముపైతీ'త్యాదిభ్యః. బ్రహ్మ హి స్వస్య పరస్య చ స్వయమనుభూయమాన మనవధికాతిశయానన్దం భవతి. స చ తాదృశో బ్రహ్మానుభవ ఏకయా విద్యయా వాప్యతే చేత్, కిమన్యయేతి న సముచ్చయసంభవః. స్వర్గాదేర్హి దేశతః కాలతః స్వరూపతశ్చ పరిమితత్వేన తత్ర దేశాద్యపేక్షయా భూయస్త్వసంభవాత్తదర్థినస్సముచ్చయస్సంభవతి, ఇహ తు తద్విపరీతస్వరూపే బ్రహ్మణి తన్న సంభవతి. సర్వాశ్చ విద్యాః బ్రహ్మానుభవవిరోధ్యనాదికర్మావిద్యానిరసనముఖేన బ్రహ్మప్రాప్తిఫలా ఇత్యవిశిష్టఫలత్వాత్సర్వాసాం వికల్ప ఏవ. 57.

సిద్ధాన్తము- బ్రహ్మవిద్యలలో నేదైన నొకటి అనుష్ఠించుట సంభవముగాని అన్నిటి ననుష్ఠించుట అసంభవము. ఏలనన, 'బ్రహ్మవిదాప్నోతి పరం'(తై.ఆ.1) బ్రహ్మము నుపాసించువాడు మోక్షమును బొందుచున్నాడనియు, 'స ఏకో బ్రహ్మణ ఆనన్దః శ్రోతియస్య చాకామహతస్య' (తై. ఆ.8) కామాదిపీడితుడుగాని శ్రోత్రియునిదిని బ్రహ్మమునదిన్ని ఒకేవిధమగు ఆనందము అనియు 'యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తారమీశం పురుషం బ్రహ్మయోనిమ్ । తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరంజనః పరమం సామ్యముపైతి॥' (ము.3-1-3-5) ఎప్పుడీ యుపాసకుడు సువర్ణచ్ఛాయగలవాడును, కర్తయును, నియామకుడును, బ్రహ్మానందమునకు

కారణభూతుడునునగు పరమపురుషుని సాక్షాత్కరించుచున్నాడో, అప్పుడే యుపాసకుడు పుణ్యపాపములను విదిల్చివేసి కర్మబంధము లేనివాడై పరబ్రహ్మమువంటి వాడగుచున్నాడనియు నిట్టి శ్రుతివాక్యములు బ్రహ్మవిద్యలన్నిటికిని ఒకేవిధఫలమగు అనవధికాతిశయానన్ద బ్రహ్మానుభవమే తెల్పుచున్నవి. అట్టి బ్రహ్మము తనకుగాని యితరులకుగాని స్వయముగ అనుభవమునకు వచ్చునప్పుడు అనవధికాతిశయానందముగ నగుచున్నది. అట్టి బ్రహ్మానుభవము బ్రహ్మవిద్యలలో దేనినైన నొకదానిని మాత్రము అనుష్ఠించుటచే లభించుచో, వేరొకదానినిగూడ ననుష్ఠింపనక్కరలేదుగదా. కావున ఆవిద్యలన్నిటిని అనుష్ఠింపవలెననుట అసంభవము. స్వర్గాదుల ఫలమన్ననో, దేశకాలస్వరూపములనుబట్టి యింతమాత్రమనెడి పరిమితిగలదియగుటచే దానివిషయమై దేశకాలాదులనుబట్టియుండునట్టి యొకవిధమగు అతిశయముండుట సంభవము. కావున దాని గోరువాడు అందులకు సాధనభూతములగు కర్మలనేకము జేర్చి యనుష్ఠించుట సంభవము. బ్రహ్మమట్లు పరిమితిగలదిగాదు. కావున దీనివిషయమై యిట్లనేకోపాసనలజేర్చి అనుష్ఠింపవలెననుట సంభవముగాదు. ప్రతిబ్రహ్మవిద్యయును బ్రహ్మానుభవ విరోధియగు అనాదికర్మయనెడి అవిద్యను తొలగించి, అందుమూలముగ బ్రహ్మప్రాప్తిని గల్గజేయునది. కావున ఆయావిద్యలఫలమున నెద్దియును భేదము లేకపోవుటచే వానిలో దేని ననుష్ఠించినను నొక్కటియే.

బ్రహ్మప్రాప్తివ్యతిరిక్తఫలాస్తు విద్యాస్స్వర్గాదిఫలకర్మవద్యథేష్టం వికల్పేరన్ సముచ్చీయేరన్వా, తాసాం పరిమితఫలత్వేన భూయస్త్వాపేక్షాసంభవాత్. తదాహ--

అవ:-బ్రహ్మప్రాప్తినితప్ప తక్కిన ఫలముల నిచ్చునట్టి ఉపాసనలను స్వర్గాదిఫలములనిచ్చు కర్మలనువలెనే, వానిలో నెద్దియైన నొక్కదానిని లేక వాటినన్నిటినైనను యథేచ్ఛగననుష్ఠించునది. ఏలనన, వాటి ఫలము పరిమితముగాన నందొకవిధమగు ఆధిక్యముండుట సంభవము.

ఈ విషయమును తెల్పుటకై-

412. కామ్యాస్తు యథాకామం సముచ్చీయేరన్న వా పూర్వహేత్వభావాత్. 3-3-58.

టీ:-కామ్యాస్తు = కామ్యఫలముల నిచ్చునట్టి ఉపాసనములన్ననో, యథాకామం = యథేష్టముగ, సముచ్చీయేరన్ = అనేకములజేర్చి యనుష్ఠించునది, నవా = అట్లుచేయక, వానిలోనెద్దియైన నొకదాని ననుష్ఠించునది. ఏలనన, పూర్వహేత్వభావాత్ - వాటివిషయమై పూర్వసూత్రమున చెప్పబడిన హేతువు లేనందున,

తా:-కామ్యఫలములనిచ్చు ఉపాసనముల ఫలము, బ్రహ్మమువలె నపరిమితమైనది కానందున, ఉపాసనము లన్నిటినిగాని, లేక వానిలోనేదోయొక దానిని గాని యథేష్టముగ ననుష్ఠించునది.

అపరిమితఫలత్వాభావాదిత్యర్థః. 58. (ఇతి వికల్పాధికరణమ్, 25.)

శ్రీ.భా:-సూత్రమునందలి 'పూర్వహేత్వభావాత్'అనుపదమునకు అపరిమితఫలముగలవి కానందున నని యర్థము. (వికల్పాధికరణము ముగిసెను. 25.)

108. యథాశ్రయభావాధికరణమ్ 3-3-26

413. అంగేషు యథాశ్రయభావః. 3-3-59.

టీ:-అంగేషు = ఉద్గీథాది కర్మాంగోపాసనలందు ఆశ్రయభావః = అంగస్వభావము, యథా = ఎట్టిదో, (తథా = అట్టిదే ఉపాసన స్వభావమును.)

తా:-ఉద్గీథాది కర్మాంగోపాసనలందు కర్మాంగస్వభావమెట్టిదియో తదుపాసనస్వభావము నట్టిదియే.

ఉద్గీథాదిక్రత్వఙ్గేష్వాశ్రితాః 'ఓమిత్యేతదక్షరముద్గీథముపాసీతే'త్యాదికా విద్యాః కిముద్గీథాదివత్క్రత్వర్థతయా క్రతుషు నియమేనోపాదేయాః, ఉత గోదోహనాదివత్పురుషార్థతయా యథాకామమితి విశయే, నియమేనోపాదేయా ఇతి యుక్తమ్. నను చాసాం పురుషార్థత్వేనానియమః ప్రతిపాదితః 'తన్నిర్ధారణానియమస్తద్దృష్టేః పృథగ్ఘ్యప్రతిబన్ధః ఫల'మిత్యత్ర. సత్యమ్; తదేవ ద్రఢయితుం కైశ్చిల్లిఙ్గదర్శనైర్యుక్త్యా చాక్షిప్యతే. తత్ర హి 'తేనోభౌ కురుత'ఇత్యనియమదర్శనాత్పృథక్ఫలత్వముక్తమ్. ఉపాసనాశ్రయభూతోద్గీథాదివదుపాసనానామవ్యఙ్గతయోపాదాననియమే బహవో హేతవ ఉపలభ్యన్తే. న హ్యత్ర 'గోదోహనేన పశుకామస్య ప్రణయేది'త్యాదివదుపాసనావిధివాక్యే ఫలసంబన్ధః శ్రూయతే. 'ఉద్గీథముపాసీతే'త్యుద్గీథాదిసంబన్ధితయైవోపాసనం ప్రతీయతే. 'యదేవ విద్యయా కరోతి శ్రద్ధయోపనిషదా తదేవ వీర్యవత్తర'మితి వర్తమానాపదేశరూపవాక్యాన్తరాద్ధి ఫలసంబన్ధో జ్ఞాయతే. స్వవాక్యేనైవావ్యభిచరితక్రతుసంబన్ధ్యుద్గీథాదిసంబన్ధేన నిర్జ్ఞాతక్రత్వఙ్గభావస్య వాక్యాన్తరస్థవర్తమానఫలసంబన్ధనిర్దేశో ర్థవాదమాత్రం స్యాత్, అపాపశ్లోకశ్రవణాదివత్. అతో యథోద్గీథాదయ ఉపాసనాశ్రయాః క్రత్వఙ్గతయా ప్రయోగవిధినా నియమేనోపాదీయన్తే, తథా తదాశ్రితాశ్చోపాసనాస్తన్ముఖేన క్రత్వఙ్గభూతా ఇతి నియమేనోపాదేయా ఏవ. 59.

శ్రీ.భా:-'ఓమిత్యేతదక్షరముద్గీథముపాసీత'అనియు, నీమొదలగు శ్రుతివాక్యములు కర్మాంగములగు నుద్గీథాదుల నాశ్రయించిన ఉపాసనలను విధింపుచున్నవి. వీటినిగూర్చి యొకసంశయము గల్గుచున్నది. ఉద్గీథాదులవలె నివి కర్మములకుగ నేర్పడినవగుటచే వాటిని కర్మములతో గూడానే యనుష్ఠింపవలెనా? లేక, ఇది గోదోహనాదులవలె నొక ఫలాంతరముగలవగుటచే, వాటిని యథేష్టముగ, ననగా కర్మములతోగూడ గాని లేక, ప్రత్యేకముగగాని ఇష్టమొచ్చినట్లాచరించవచ్చునా? కర్మములతోగూడనే యీ ఉపాసనముల ననుష్ఠించుట యుక్తము. 'తన్నిర్ధారణానియమస్తద్దృష్టేః పృథగ్ఘ్యప్రతిబంధః ఫలమ్'అనుసూత్రమున నీయుపాసనములకు కర్మఫలముకంటె వేరగు ఫలము జెప్పబడియున్నందున, నివి యిట్టి ప్రత్యేకఫలమునకై పురుషునిచే గోరబడునవియనియు, కావున వీటిని కర్మములతో గూడనే యనుష్ఠింపవలయునన్న నియమమేదియు లేదనియు, నిర్ణయింపబడెను. ఇట్లుండ, నీవిషయమునుగూర్చి మరలనేల విచారింపవలెనని యడుగపనిలేదు. ఏలనన, ఈవిషయమును దృఢపఱచుటకై కొన్ని లింగములచేతను మరల దీనిని ఆక్షేపించుచున్నారు. మరియు, 'తేనోభౌ కురుతః'అను శ్రుతివాక్యము ఉపాసించువాడు, ఉపాసించనివాడును క్రతువులను జేయుచున్నారనుటచే ఉపాసనమును క్రతువులతోగూడనే యనుష్ఠింపవలయునన్న నియమములేదని తెలియవచ్చుచున్నది. అందువలన నుపాసనములకు కర్మఫలమున కంటె వేరొక ఫలమొకటి కలదని తెలియుచున్నదని 'తన్నిర్ధారణానియమః' ఇత్యాది సూత్రములచే నిర్ణయింపబడెను. ఐననుఅట్టి యుపాసనలకాశ్రయములగు నుద్గీథాదులెట్లు కర్మాంగములో యట్లే యీయుద్గీథాదుల నాశ్రయించిన ఉపాసనలుగూడ కర్మాంగములేయని నిరూపించు హేతువులనేకములు గలవు. ఏలనన, 'గోదోహనేన పశుకామస్య ప్రణయేత్' అనుగోదోహనమును విధించువాక్యముననే పశుప్రాప్తిరూపమగు ఫలముగూడ జెప్పబడినట్లు ఉద్గీథాద్యాశ్రయములగు నుపాసనలను విధించు వాక్యమునను నట్టి ఉపాసనల ఫలముగూడ జెప్పబడలేదు. మరియు, 'ఉద్గీథముపాసీత' అనువాక్యమున ఉపాసనముద్గీథముతో గూడనే పేర్కొనబడినందున, నది యుద్గీథముతో సంబంధించినట్లు విశదమగుచున్నది. ఐయితే ఫలమన్ననో 'యదేవ విద్యయా కరోతి శ్రద్ధయోపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి'అను మరియొక వాక్యమున చెప్పబడెను. ఇట్లుపాసనములకు కర్మాంగములగు నుద్గీథాదులతోనుండు సంబంధము స్వవాక్యమున జెప్పబడుటచే వాక్యాంతమున చెప్పబడిన ఫలము ఆ ఉపాసనమును స్తుతించుటకుగూడ చెప్పియుండవచ్చును. ఉదా:-పర్ణజూహువును యజ్ఞమున నుపయోగించువాడు పాపపుమాటలను వినడు, అనిచెప్పు వాక్యము పర్ణజూహువును స్తుతించుటలేదా? అట్లే ప్రస్తుతమునను తెలియుము. కావున నుద్గీథాదులు కర్మాంగములగుటచే నవి కర్మలతోగూడ నెట్లాచరింపబడు

చున్నవో, అట్లే అట్టియుద్గీథాదుల నాశ్రయించియుండు ఉపాసనలును ఆ యుద్గీథాదులద్వారా కర్మాంగములగుటచే వాటినిగూడ కర్మలతోడనే ఆచరింపవలెను.

414. శిష్టేశ్చ. 3-3-60.

టీ:-శిష్టేశ్చ = శాసనమును బట్టియును

తా:-ఉద్గీథాంగమునుగా నుపాసనను విధించుటనుబట్టియు నట్లు దెలియుచున్నది.

శిష్టిః-శాసనమ్ విధానమిత్యర్థః. 'ఉద్గీథముపాసీతే'త్యుద్గీథాఙ్గతయోపాసనవిధానాచ్చోపాదాననియమః. 'గోదోహనేన పశుకామస్య ప్రణయే' దిత్యాదివద్విధివాక్యేకధికారాన్తరాశ్రవణాదుద్గీథాఙ్గభావ ఏవ హి విధేయ ఇతి గమ్యతే. 60.

శ్రీ.భా:-'ఉద్గీథముపాసీత'అను విధివాక్యము, ఉపాసనమును ఉద్గీథకంగముగ విధించుచున్నది. కావున ఈ యుపాసనమును, కర్మాంగభూతమగు ఉద్గీథముద్వారా కర్మాంగముగనే గ్రహింపవలెను. 'గోదోహనేన పశుకామస్య ప్రణయేత్' పశువులను గోరువానిచే గోదోహనము జేయించవలెను, అను వాక్యమున విధించిన గోదోహనాదులకు వేరొకఫలము జెప్పినట్లు, ఈ యుద్గీథాద్యుపాసనములకట్లు జెప్పకపోవుటచే నివి యుద్గీథాద్యంగములుగనే విధింపబడుచున్నవని తెలియుచున్నది.

415. సమాహారాత్. 3-3-61.

టీ:-సమాహారాత్ = సమాహార నియమముండుట వలన,

తా:-ఉపాసనకు సమాహారనియమముండుట వలన అట్లు తెలియుచున్నది.

'హోతృషదనాద్ధైవాపి దురుద్గీథమనుసమాహరతీ'త్యుపాసనస్య సమాహారనియమో దృశ్యతే. దురుద్గీథమ్- వేదనవిహీన ముద్గీథమ్. వేదనహానావన్యేన సమాధానం బ్రువతస్తస్య నియమేనోపాదానం దర్శయతి. 61.

శ్రీ.భా:-'హోతృషదనాద్ధైవాపి దురుద్గీథమనుసమాహరతి' అనువాక్యము ఉపాసనాలోపముచే భ్రష్టమగు ఉద్గీథమును ఉద్గాతహోతృశంసనమువలన సరిచేసుకొనుచున్నాడనుచు,ఉద్గీథమును భ్రష్టముకాకుండ జేయుటకై ఉపాసన మావశ్యకమని తెల్పుచున్నది. ఉపాసనారహితమగు నుద్గీథము పైశ్రుతియందు దురుద్గీథమని చెప్పబడుచున్నది. ఇట్లే శ్రుతి ఉపాసనమునకు హానికల్గునప్పుడు అట్టి దోషమును మరొకదానిచే సరిచేసుకొనునది యగుటచే ఉపాసనము నుద్గీథముతో తప్పక అనుష్ఠింపవలసినదిగ తెల్పుచున్నది.

416. గుణసాధారణ్యశ్రుతేశ్చ. 3-3-62.

టీ:-గుణసాధారణ్యశ్రుతేశ్చ = ఉపాసనా విశిష్టమగు ప్రణవమే సర్వత్ర అనువర్తించుట వలన.

తా:-అంతటను ఉపాసనవిశిష్టమగు ప్రణవమే అనువర్తించుట వలనను సమాహారనియమమున్నట్లు తెలియుచున్నది.

ఉపాసనగుణస్య-ఉపాసనాశ్రయస్య ప్రణవస్య సోపాసనస్య 'తేనేయం త్రయీ విద్యా వర్తతే ఓమిత్యాశ్రావయత్యోమితి శంసత్యోమిత్యుద్గాయతీ'తి సాధారణ్యశ్రుతేశ్చోపాసనసమాహారో గమ్యతే. తేనేతి ప్రకృతపరామర్శాత్సోపాసన ఏవ ప్రణవస్సర్వత్ర సంచరతి. అత ఉపాసనస్య ప్రణవసహభావనియమదర్శనాచ్చోద్గీథాద్యుపాసనానాముద్గీథాదివన్నియమేనోపాదానమ్. 62.

శ్రీభా:-'తేనేయం త్రయీ విద్యా వర్తతే ఓమిత్యాశ్రావయత్యోమితి శంసత్యోమిత్యుద్గాయతి' అను శ్రుతివాక్యము యజుర్వేది ఓం అని ప్రేషనిచ్చుచున్నాడు, ఋగ్వేది ఓం అని కీర్తించుచున్నాడు సామవేది ఓం అని ఉద్గానము జేయుచున్నాడు, గాన వేదత్రయోక్తమగు కర్మము ఉపాసనా విశిష్టమగు ఓంకారముచే నడచుచున్నది, అనుచు ఉపాసనాశ్రయమై ఉపాసనతో కూడియున్న ప్రణవము వేదత్రయోక్తములగు కర్మలకన్నిటికిని సర్వసాధారణమైనదని తెల్పుచుండుటచే ఉద్గీథముతోడనే ఉపాసనముగూడ నుండునదియని తెలియుచున్నది. ఈ శ్రుతియందలి 'తేన' అను సర్వనామశబ్దము ప్రకృతమున ఉపాసనావిశిష్టమగు ప్రణవమును పరామర్శించుటచే నదియే వేదప్రయోక్తము లగు కర్మలన్నింటిలో అనువర్తించునట్లు తెలియుచున్నది. ఇట్లే శ్రుతివాక్యము ఉపాసనలకు ప్రణవముతో

నియతమగు సహభావమును తెల్పుచుండుటచే ఉద్గీథాదులకు కర్మలతో సహభావము నియతమైనట్లు అట్టి ఉద్గీథాదుల నాశ్రయించియుండు ఉపాసనలకును కర్మలతో సహభావము నియతమని సిద్ధమగుచున్నది.

ఇతి ప్రాప్త ఉచ్యతే --

అవ:- ఇట్లు పూర్వపక్షము రాగా, సమాధానమునకై-

417. న వా తత్సహభావాశ్రుతేః 3-3-63.

టీ:- తత్సహభావాశ్రుతేః = అంగత్వమును తెల్పు శ్రుతిలేనందున, న వా = సహభావము లేదు.

తా:- అంగత్వమును తెల్పు శ్రుతిలేనందున సహభావముండదు.

న చైతదస్తి, యదుద్గీథాద్యుపాసనానాం క్రతుషూద్గీథాదివదుపాదాననియమ ఇతి. కుతః? తత్సహభావాశ్రుతేః. ఉద్గీథాఙ్గభావాశ్రుతేరిత్యర్థః. అఙ్గభావే హి సహభావనియమో భవతి. యద్యపి 'ఉద్గీథముపాసీతే'త్యస్మిన్ పదసముదాయేఽధికారాన్తరం న ప్రతీయతే, తథా పి తదనన్తరమేవ 'యదేవ విద్యయా కరోతి, శ్రద్ధయోపనిషదా తదేవ వీర్యవత్తరం భవతీ'తి విద్యాయాః క్రతువీర్యవత్తరత్వం ప్రతి సాధనభావః ప్రతిపాద్యతే. తేన క్రతుఫలాత్పృథగ్భూతఫలసాధనభూతా విద్యా 'ఉద్గీథముపాసీతే'తి కర్తవ్యతయా విధీయతే. క్రతుఫలాత్పృథగ్భూతఫలసాధనతయాఽవగతస్యోపాసనస్య క్రత్వఙ్గభూతోద్గీథాఙ్గతయా వినియోగో నోపపద్యతే. అత ఉపాసనస్యాశ్రయాపేక్షాయాం సన్నిహిత ఉద్గీథ ఆశ్రయమాత్రం భవతి. ఉద్గీథశ్చ క్రత్వఙ్గభూత ఇతి క్రతుప్రయుక్తోద్గీథాద్యాశ్రయే ఉపాసనే క్రత్వధికారిణ ఏవ క్రతోర్వీర్యవత్తరత్వేచ్ఛా నిమిత్తమిదమధికారాన్తరమితి న క్రతుషు తదుపాదాననియమః. వీర్యవత్తరత్వం చ క్రతుఫలస్య ప్రబలకర్మాన్తరఫలేనాప్రతిబన్ధ ఇత్యుక్తమ్. క్రతోరవిలమ్బితఫలత్వమిత్యర్థః. పర్ణతాదీనాం తు 'యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతీ'తి విద్యాయాః ఫలసాధనత్వవదపాపశ్లోకశ్రవణాదిఫలం ప్రతిసాక్షాత్సాధనభావో న శ్రుత ఇతి క్రత్వఙ్గభూతజుహ్వాద్యఙ్గతయా వినియోగావిరోధాత్తదఙ్గభూతానాం ఫలాన్తరసాధనభావకల్పనాను పపత్తేస్తత్ర ఫలశ్రుతిరర్థవాదమాత్రం స్యాత్. 63.

సిద్ధాంతము- ఉద్గీథాదులకు కర్మలతో నియతమగు సహభావ మున్నట్లు అనగా ఉద్గీథాదులు కర్మలతోనే అనుష్ఠింపబడుచున్నట్లు ఉద్గీథాద్యుపాసనలును కర్మలతోనే అనుష్ఠింపవలసినవని చెప్పతగదు. ఏలనన, ఈ ఉద్గీథాద్యుపాసనలు కర్మలకు నియతములగు అంగములైనట్లు శ్రుతులయందెచటను చెప్పియుండలేదు. అట్టియుపాసనలు కర్మలకంగములని చెప్పియున్నచో ఈ ఉపాసనలకు కర్మలతో నియతమగు సహభావముకలదని చెప్పవచ్చును. పూర్వపక్షిచెప్పినట్లు 'ఉద్గీథముపాసీత' అను విధివాక్యమున ఫలాంతరము నిర్ణయింపబడక పోయినను 'యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి' అను తర్వాతివాక్యము ఏ కర్మమును ఉద్గీథాద్యుపాసముతోను, ఆస్తిక్యబుద్ధితోను, దేవతాధ్యానముతోను చేయుదురో, అదే ఎక్కువ ఫలమునిచ్చు సామర్థ్యముగలదగును, అనుటచే ఉపాసనము కర్మలనెడి ఫలమునిచ్చుటయందత్యంతసామర్థ్యము గలవానిగ చేయుటకు సాధనమని చెప్పుచున్నది. కావున కర్మఫలముల కంటె వేరగు ఫలసాధనభూతమగు ఉపాసనము 'ఉద్గీథముపాసీత'అను శ్రుతి వాక్యముచే విధింపబడుచున్నది. ఈ హేతువులచే కర్మఫలమునకంటె వేరగు మరొక ఫలమునకు సాధనముగ విధింపబడు ఉపాసనము కర్మాంగమగు ఉద్గీథమునకు అంగముగ నెట్లుపయోగించును? ఐనచో నీ ఉపాసనల కాశ్రయమేది యనెడి వివక్ష గల్గినపుడు మాత్రమే ఉద్గీథమునకు వీనికిని ఉండు సామీప్యాన్నిబట్టి ఉద్గీథమునకాశ్రయమని మాత్రము చెప్పవచ్చును. ఐనచో ఉద్గీథము కర్మాంగముగాన, కర్మాధికారియే, తానొనర్చు కర్మలను ఫలవిషయమై యెక్కుడు సమర్థమొనర్చుటకు అట్టి ఉద్గీథమునాశ్రయించిన వగు ఈ ఉపాసనలనొనర్చువాడని చెప్పవచ్చును. ఇంతమాత్రమున ఈ ఉపాసనములట్టికర్మలకు నియతములగు అంగములు కానేరవు. ఇచ్చట కర్మలకు ఫలమునిచ్చు సామర్థ్యము గల్గజేయుటనగా బలవత్తరములగు కర్మలచే

కలుగు ప్రతిబంధకములను పోగొట్టుటచే కర్మలకు శీఘ్రఫలప్రదములగునట్లు చేయుటయని అర్థము. పర్ణమయమగు జుహువును యజ్ఞమున ఉపయోగించుటచే పాపపువార్తలు వినకుండుటయును ఫలముగల్గునని చెప్పునట్టి జుహువును స్తుతించుటయైనట్లు కర్మలకు ఫలమునిచ్చు విషయమై ఎక్కువ సామర్థ్యముగల్గించుట అనునదిగూడ ఉపాసనమును స్తుతించుటకై చెప్పబడినది గావచ్చునని పూర్వపక్షి వాదించియుండెను. ఐనచో ఈరెండింటికిని భేదముగలదుగాన వీటిలో ఒకదానితోనొకటిపోల్చుట అయుక్తము. ఏలనన, కర్మలకు ఫలమునిచ్చు సామర్థ్యము గల్గజేయుట ఈ ఉపాసనకు ఫలమని 'యదేవ విద్యయా కరోతి'ఇత్యాదిశ్రుతియందు ప్రత్యక్షముగ చెప్పబడినట్లు పాపపువార్తలను వినకుండచేయుట పర్ణజుహువును యజ్ఞమున ఉపయోగించుటచే గలుగు ఫలమని శ్రుతియందు ప్రత్యక్షముగ చెప్పబడలేదు. కనుక నిందుచే క్రత్వంగభూతమగు జుహువు మొదలగునవి అట్టి క్రతువునకు అంగముగ నుపయోగపడవచ్చును, గాన అంగములగునవి ఆ కర్మఫలముకంటె వేరొక ఫలమునకు సాధనమని కల్పించుట యసంభవము. ఈ హేతువులచే ఫలశ్రుతి అర్థవాదము కావచ్చును.

418. దర్శనాచ్చ 3-3-64.

టీ:-దర్శనాచ్చ = శ్రుతియందు నియమము గానబడనందున,

తా:-శ్రుతియందు ఉద్గాత్రాదులకు ఉపాసనము తెలియవలెనన్న నియమము చెప్పలేదు. కావున సమాహారాదిలింగములు సామాన్యములు.

దర్శయతి చ శ్రుతిరుపాసనోపాదానానియమమ్ 'ఏవం విద్ధ వై బ్రహ్మా యజ్ఞం యజమానం సర్వాంశ్చ ర్త్విజోఽభిరక్షతీ'తి బ్రహ్మణో వేదనేన సర్వేషాం రక్షణం బ్రువతీ. ఉద్గాతృప్రభృతీనాం వేదనస్యానియమే సత్యేతదుపపద్యతే. అనేన లిఙ్గేన పూర్వోక్తానాం సమాహారాదిలిఙ్గానాం ప్రాయికత్వమవగమ్యతే. అతోఽనియమ ఏవేతి స్థితమ్. 64. (ఇతి యథాశ్రయభావాధికరణమ్, 26.)

ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే తృతీయాధ్యాయస్య తృతీయః పాదః ॥

శ్రీ.భా:-శ్రుతియును ఉద్గీథాద్యుపాసనములు కర్మాంగములు కావని తెల్పుచున్నది. 'ఏవం విద్ధ వై బ్రహ్మాయజ్ఞం యజమానం సర్వాంశ్చ ర్త్విజోఽభిరక్షతి' అనువాక్యము ఇట్లెఱిగిన బ్రహ్మ యజ్ఞమును యజమానిని ఋత్విక్కులందరిని రక్షించుననుచు చెప్పుచున్నది. ఉద్గాత మొదలగు ఋత్విక్కులు ఉపాసనము నెరిగియుండవలెనను నియమము లేకపోవుటచే ఈ శ్రుతి బ్రహ్మకు ఉన్న ఉపాననజ్ఞానమును సర్వరక్షకముగ తెల్పుచున్నది.

పైన చెప్పిన హేతువులచే పూర్వపక్షి తెల్పిన సమాహారాది లింగములన్నియు సామాన్యములని తెలియుచున్నది. కనుక ఈ ఉద్గీథాద్యుపాసనమును కర్మలతోగూడగాని ప్రత్యేకముగ గాని అనుష్ఠింపవచ్చును.

తృతీయాధ్యాయమున తృతీయపాదము ముగిసెను.

తృతీయాధ్యాయే చతుర్థపాదః

109. పురుషార్థాధికరణము 3-4-1

419. పురుషార్థోఽతశ్శబ్దాదితి బాదరాయణః 3-4-1.

టీ:- అంతః = బ్రహ్మోపాసనము వలన, పురుషార్థః = మోక్షఫలము (సిధ్యతీతి = సిద్ధించునని) బాదరాయణః = బాదరాయణులు, (మన్యతే = తలచుచున్నారు. (ఏలననగా,) శబ్దాత్ = శ్రుతియందు చెప్పియుండుటవలన.

తా:- బ్రహ్మోపాసనమువలన మోక్షము సిద్ధించునని శ్రీబాదరాయణులు తలచుచున్నారు. శ్రుతులును అట్లే చెప్పుచున్నవి.

గుణోపసంహారానుపసంహారఫలావిద్యైకత్వనానాత్వచిన్తా కృతా. ఇదానీం విద్యాతః పురుషార్థః, ఉత విద్యాఙ్గకాత్కర్మణ ఇతి చిన్త్యతే. కిం యుక్తమ్? అతః-విద్యాతః పురుషార్థఇతి భగవాన్ బాదరాయణో మన్యతే. కుతః? శబ్దాత్. దృశ్యతే హ్యూపనిషదః శబ్దో విద్యాతః పురుషార్థం బ్రువన్ 'బ్రహ్మవిదాప్నోతి పరమ్', 'వేదాహమేతం పురుషం మహాన్తమ్, ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్', 'తమేవం విద్వానమృత ఇహ భవతి, నాన్యః పన్థా విద్యతేఽయనాయ', 'యథా నద్యః స్యన్దమానాస్సముద్రే అస్తం గచ్ఛన్తి నామరూపే విహాయ, తథా విద్వాన్నామరూపాద్విముక్తః పరాత్పరం పురుషముపైతి దివ్య'మిత్యాదిః. 1.

శ్రీ.భా:- బ్రహ్మవిద్యలయందు గుణోపసంహారానుపసంహారములను నిరూపించుటచే వానిలో కొన్నిటికి ఐక్యము కలదనియు, కొన్నిటికి లేదనియు, అనుటచే అవి వేరువేరు విద్యలని తృతీయపాదమున నిర్ణయింపబడెను. ఇప్పుడట్టి బ్రహ్మ విద్యచే మోక్షమనబడు పరమపురుషార్థము సిద్ధించుచున్నదా? లేక బ్రహ్మవిద్యాంగకమగు కర్మమువలన అట్టి పురుషార్థము సిద్ధించుచున్నదా? అను విషయము విచారింపబడుచున్నది. బ్రహ్మవిద్యచే స్వతంత్రముగ పురుషార్థము సిద్ధించునని శ్రీవేదవ్యాసులు తలచుచున్నారు.ఇట్లు తలచుటకు శ్రుతివాక్యములే హేతువులు.

ఎట్లన,'బ్రహ్మవిదాప్నోతి పరమ్'అను తైత్తిరీయవాక్యము, బ్రహ్మము నుపాసించువాడు పరమపురుషార్థరూపమగు మోక్షమును పొందుచున్నాడనియు 'వేదాహమేతం పురుషం మహాన్తమ్ ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్ తమేవం విద్వానమృత ఇహ భవతి నాన్యః పన్థా విద్యతే యనాయ'అనెడి పురుషసూక్తవాక్యము విరాట్పురుషుని గొప్పవానినిగను అజ్ఞానమున కావల ఆదిత్యునిగ ప్రకాశించువానినిగను తెలిసి ఉపాసించెడి విద్వాంసుడు జన్మమరణరహితమగు మోక్షమును పొందుచున్నాడు. మోక్షమునకు విరాట్పురుషోపాసనము కంటె వేరుమార్గములేదని 'యథా నద్యస్స్యందమానాః సముద్రేఽస్తం గచ్ఛంతి నామరూపే విహాయ తథా విద్వాన్ నామరూపాద్విముక్తః పరాత్పరం పురుషముపైతి దివ్యమ్'అనెడి ముండకోపనిషద్వాక్యము మొదలగునవి, గంగాయమునాసరస్వత్యాదినదులు తమ తమ జన్మస్థానములనుండి బయల్వెడలి గంగాయమునాది నామములను, శుక్లకృష్ణాదిరూపములనున్ను వదలుకొని సముద్రమున కలియునట్లు బ్రహ్మోపాసకుడున్ను నామరూపాదులనుండి విముక్తుడై స్వయంప్రకాశుడును పరాత్పరుడునగు పరమపురుషుని పొందుచున్నాడు అనగా పరమపురుషునితో పరమసామ్యమును పొందుచున్నాడనుటచే బ్రహ్మోపాసనముచే పరమపురుషార్థము సిద్ధించునని శ్రుతులవల్ల తెలియుచున్నది.

అత్ర పూర్వపక్షీ ప్రత్యవతిష్ఠతే.--

ఈ విషయమును జైమిని ఇట్లు ఆక్షేపించుచుండెను-

420. శేషత్వాత్పురుషార్థవాదో యథాన్యేష్వితి జైమినిః 3-4-2.

టీ:- శేషత్వాత్ = విద్యకర్మాంగమగుటచే, పురుషార్థవాదః = పరమార్థమగు మోక్షమును ఇచ్చునసుట, అన్యేషు యథా = ద్రవ్యసంస్కారాదులందువలె (అర్థవాదః = గౌణము) ఇతి అని, జైమినిః - జైమిని (మన్యతే = తలచుచున్నాడు.)

తా:-విద్య కర్మాంగమగుటచే అది మోక్షసాధనమని చెప్పుట, ద్రవ్యగుణసంస్కారాదుల విషయమునవలె గౌణముగాని ముఖ్యముకాదని జైమిని తలచుచున్నారు.

నైతదేవమ్, యద్విద్యాతః పురుషార్థావాప్తిశ్శబ్దాదవగమ్యేత ఇతి. 'స హ్యేషః బ్రహ్మవిదాప్నోతి పర'మిత్యాదిశబ్దో వేదనాత్పురుషార్థావాప్తిమవగమయతి, కర్మసు కర్తృభూతస్యాత్మనో యాథాత్మ్యవేదనప్రతిపాదనపరత్వాత్. అతః కర్తృస్సంస్కారద్వారేణ విద్యాయాః క్రతుశేషత్వాత్తత్ర ఫలశ్రుతిరర్థవాదమాత్రమ్, యథాఽన్యేషు ద్రవ్యాదిష్వితి జైమినిరాచార్యో మన్యతే. తదుక్తమ్. 'ద్రవ్యసంస్కారకర్మసు పరార్థత్వాత్ఫలశ్రుతిరర్థవాదస్స్యా'దితి. నను చ కర్మసు కర్తుర్జీవాదన్యో ముముక్షుభిః ప్రాప్యతయా వేదాన్తేషు వేద్య ఉపదిశ్యత ఇతి ప్రాగేవోపపాదితమ్ 'నేతరోఽనుపపత్తేః','భేదవ్యపదేశాచ్చ','అనుపపత్తేస్తు న శారీరః', 'ఇతరపరామర్శాత్స ఇతి చేన్నాసంభవాది'త్యేవమాదిభి స్సూత్రైః. తదేవ బ్రహ్మ తత్త్వమస్యాదిసామానాధికరణ్యేన జీవాదనతిరిక్తమిత్యేతదపి 'అధికం తు భేదనిర్దేశా'దిత్యేవమాదిభిర్నిరస్తమ్. సామానాధికరణ్యనిర్దేశశ్చ 'ఐతదాత్మ్యమిదం సర్వమ్', 'సర్వం ఖల్విదం బ్రహ్మే'తి చేతనాచేతనసాధారణః 'యః పృథివ్యాం తిష్ఠన్', 'య ఆత్మని తిష్ఠన్ని'త్యాదినావగతతత్తదాత్మతయావస్థితి నిబన్ధన ఇతి. 'అవస్థితేరితి కాశకృత్స్న'ఇత్యాదిభిరుపపాదితమ్. తత్కథం కర్మసు కర్తురాత్మనో యాథాత్మ్యోపదేశపరా వేదాన్తశబ్దా ఇతి విద్యాయాః కర్మాఙ్గత్వం ప్రతి ప్రతిపాద్యతే. ఉచ్యతే- వేదాన్తవాక్యేష్వేవ విద్యాయాః కర్మప్రాధాన్యం సూచయద్భిర్లిఙ్గైః తదుపబృంహితసామానాధికరణ్యనిర్దేశేన చ వేదాన్తశబ్దాద్దేహాతిరిక్తజీవస్వరూపయాథాత్మ్యోపదేశపరా ఇతి బలాదభ్యుపగమనీయమితి పూర్వపక్షిణోఽభిప్రాయః.

పూర్వపక్షము- బ్రహ్మోపాసనమువల్లనే పురుషార్థము అనగా మోక్షము సిద్ధించు చున్నదని శ్రుతులయందు తెలియవచ్చుచున్నదనుట యుక్తముగాదు. ఏలనన,'బ్రహ్మవిదాప్నోతి పరమ్'ఇత్యాది శ్రుతివాక్యములు బ్రహ్మోపాసనమువలన పురుషార్థము సిద్ధించునని తెల్పుటలేదు. అవి కర్మములనొనర్చునట్టి ఆత్మయొక్క యాథాత్మ్య జ్ఞానమును మాత్రమే ప్రతిపాదించుచున్నవి. ఇట్లు కర్తకు సంస్కారమును కలుగజేయుటచే జ్ఞానము కర్మాంగమగుచున్నది. కనుక ఇట్టి జ్ఞానమున కొక ఫలమును చెప్పు శ్రుతులు అర్థవాదములు మాత్రమే. పూర్వమీమాంసమున 'ద్రవ్యగుణసంస్కారకర్మసు పరార్థత్వాత్ ఫలశ్రుతిరర్థవాదః స్యాత్'ద్రవ్యగుణసంస్కారములు క్రత్వంగము లగుటచే వానికొక ఫలమును చెప్పు శ్రుతులు అర్థవాదములని చెప్పి యున్నట్లు ఇచ్చటకూడా నెరుగునది యని జైమిని తలచుచున్నారు.

శంక- అకర్మవశ్యుడును ముముక్షుజనప్రాప్యుడునగు పరమాత్మయే వేదాంతములచే తెల్పబడుచుండెనని పూర్వము 'నేతరోఽనుపపత్తేః' (బ్ర.సూ.1-1-17); 'భేదవ్యపదేశాచ్చ' (బ్ర.సూ.1-1-18), 'అనుపపత్తేస్తు న శారీరః' (బ్ర.సూ.1-2-3), 'ఇతరపరామర్శాత్స ఇతి చేన్న అసంభవాత్' (బ్ర.సూ.1-3-17) ఇత్యాది సూత్రములచే ప్రతిపాదింపబడెను. మరియు తత్త్వమస్యాది మహావాక్యములు జీవాత్మ పరమాత్మలను సామానాధికరణ్యముచే ఉపదేశించుచుండుటచే అట్టి పరమాత్మ జీవునికంటే వేరుగాడని కొందరు శంకింపగా, 'అధికం తు భేదనిర్దేశాత్' (బ్ర.సూ.2-1-22) ఇత్యాది సూత్రములచే అట్టి శంకయు నిరాకరింపబడెను. మరియు 'యః పృథివ్యాం తిష్ఠన్', 'య ఆత్మని తిష్ఠన్' ఇత్యాది శ్రుతులు పరమాత్మ అచేతనము లగు పృథివ్యాదులందును చేతనులగు జీవులయందును అంతరాత్మగానున్నట్లు చెప్పుచున్నవిగాన అట్టి అంతరాత్మత్త్వమునుబట్టి 'ఐతదాత్మ్యమిదం సర్వమ్', 'సర్వం ఖల్విదం బ్రహ్మ'ఇత్యాదిశ్రుతులు పరమాత్మకు చేతనాచేతనవిశిష్టమగు జగత్తునకు సామానాధికరణ్యమును చెప్పుచున్నట్లు అట్టి అంతరాత్మత్వమునుబట్టియే జీవేశ్వరులకును సామానాధికరణ్యము చెప్పబడుచున్నదని, 'అవస్థితేరితి కాశకృత్స్నః' (బ్ర.సూ.1-4-22) ఇత్యాది సూత్రములచే ప్రతిపాదింపబడెను. ఇట్లుండ వేదాంతములు ముముక్షుజనప్రాప్యుడగు జీవునియొక్క యాథాత్మ్యమును ఉపదేశించుటచే జ్ఞానము కర్మాంగమని యెట్లు చెప్పదగును?

సమాధానము- ఉపనిషత్తులందు ఉపాసనమునకు కర్మశేషత్వము సూచించునట్టి కొన్ని చిహ్నములు గలవు. వాటిని బట్టియే జీవేశ్వరులకు సామానాధికరణ్యము అనగా జీవునికంటే ఈశ్వరుడు వేరొకడుకాడని ప్రతిపాదింపబడెను. కావున ఉపనిషత్తులు జీవుని యాథాత్మ్యమును తెల్పునవని అంగీకరింపవలెను.

నను చ కర్తృసంస్కారముఖేన విద్యాయాః క్రత్వనుప్రవేశో న శక్యతే వక్తుమ్, కర్తుర్లౌకికవైదికసాధారణత్వేనా వ్యభిచరితక్రతుసంబన్ధిత్వాభావాత్. నైవమ్,-లౌకికస్య కర్మణః కర్తుర్దేహాదవ్యతిరిక్తత్వేఽప్యుపపత్తేర్దేహాతిరిక్తనిత్యాత్మస్వరూపస్య క్రతావేవోపయోగా త్తత్స్వరూపప్రతిపాదనముఖేన క్రత్వనుప్రవేశో న విరుధ్యతే. అతో విద్యాయాః క్రతుశేషత్వాన్నాతః పురుషార్థః. 2.

శంక- జీవుడు వైదికలౌకికకర్మలను రెంటిని ఆచరించుచు కర్తయగుచున్నాడుగాన కేవలమువైదిక కర్మలకు మాత్రము కర్తయగుటలేదు. అందుచే జ్ఞానము కర్తృసంస్కారముద్వారా వేదవిహితములగు క్రతువులకు అంగమనిచెప్పుట అశక్యమన్నచో-

సమాధానము- జీవుడు, దేహమే ఆత్మయనుకొనుటచే దృష్టప్రయోజనములగు లౌకిక కర్మలను ఆచరించు చున్నాడు. మరణానంతరము ఫలమునిచ్చు వైదికకర్మలు దేహముకంటె వేరై నిత్యమగు ఆత్మజ్ఞానములేక ప్రవృత్తి సంభవింపదు. కావున అట్టిజ్ఞానము క్రతువునందే ఉపయోగపడుచున్నది. వేదాంతములు అట్టి ఆత్మస్వరూపజ్ఞానమును బోధించుటచే అది క్రత్వంగమనుట తగినది. కనుక నిట్లు క్రత్వంగమగుటచే విద్య స్వతంత్రముగ మోక్షసాధనము కానేరదు.

కాని పునస్తాని లిఙ్గాని, యదుపబృంహితసామానాధికరణ్యనిర్దేశేన వేదాన్తశబ్దా జీవస్వరూపపరా ఇతి నిర్ణీయన్తే. తత్రాహ --

అవ:-ఉపనిషత్తులందు విద్యకు కర్మాంగత్వమును సూచించుచు కొన్నిచిహ్నములుగలవనియువాటిని బట్టియే జీవేశ్వరులకు సామానాధికరణ్యముగూడ శ్రుతులందు చెప్పబడెననియు కావున శ్రుతులు జీవస్వరూపమునే నిరూపించునవియని పూర్వము చెప్పబడిన ఆచిహ్నములేవియన

421. ఆచారదర్శనాత్ 3-4-3.

టీ:- ఆచారదర్శనాత్ = (బ్రహ్మవేత్తలయందు) కర్మానుష్ఠానము కన్పించుటచే.

శ్లో:- అశ్వపతి మొదలగు బ్రహ్మవేత్తలందు కర్మానుష్ఠానము కన్పించుటచే, జ్ఞానము స్వతంత్రముగ పురుషార్థము నిచ్చునదనుట అయుక్తము.

బ్రహ్మవిదాం ప్రాధాన్యేన కర్మస్వేవాచారో దృశ్యతే. అశ్వపతిః కేకయః కిల ఆత్మవిత్తమస్తద్విజ్ఞానాయోపగతాంస్తానృషీన్ ప్రత్యాహ-'యక్ష్యమాణో హవై భగవన్తోఽహమస్మీ'తి తథా జనకాదయో బ్రహ్మవిదగ్రేసరాః కర్మనిష్ఠాః స్మృతిషు దృశ్యన్తే. 'కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః', 'ఇయాజ సోఽపి సుబహూన్ యజ్ఞాన్ జ్ఞానవ్యపాశ్రయ' ఇతి. అతో బ్రహ్మవిదాం కర్మప్రధానత్వదర్శనాద్విద్యాయాః కర్తృస్వరూపవేదనరూపత్వేన కర్మాఙ్గత్వమేవేతి న విద్యాతః పురుషార్థః. 3.

శ్రీ.భా:- బ్రహ్మవేత్తల ఆచారమును పరిశీలించి చూడగ వారికి కర్మమే ప్రధానమైనదిగ కనప్పట్టుచున్నది. ఒకానొకసమయమున కొందరు ఋషులు బ్రహ్మవేత్తయు కేకయరాజువగు అశ్వపతివద్దకు ఆత్మజ్ఞానమును సంపాదించుకొనుటకై రాగా, అతడు యజ్ఞమొనర్చుచున్నట్లు వారికి చెప్పెను.'కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః'అనియు, 'ఇయాజ సోఽపి సుబహూన్ యజ్ఞాన్ జ్ఞానవ్యపాశ్రయః'అనియు ఇట్టిస్మృతివాక్యములచే బ్రహ్మవేత్తలగు జనకాదులుగూడ కర్మనిష్ఠులైనట్లు తెలియుచున్నది. ఇట్లు బ్రహ్మవేత్తలకును కర్మమే ప్రధానముగ కనప్పట్టుచున్నందున విద్యయనగా కర్తృస్వరూపజ్ఞానమేగాన అట్టిజ్ఞానము కర్మాంగమనియే సిద్ధమగుచున్నదిగాన, విద్య స్వతంత్రముగ పురుషార్థహేతువుగాదు.

లిఙ్గమిదమ్, ప్రాప్తిరుచ్యతామిత్యత్రాహ.--

అవ:- స్మృతియున్నను దానికిమూలమగు శ్రుతియేది?యన,

422. తచ్ఛ్రుతేః 3-4-4.

టీ:- తచ్ఛ్రుతేః = విద్యకు కర్మాంగత్వము తెల్పుశ్రుతియందుండుటవలన.

తా:- విద్యకర్మాంగమని శ్రుతియును తెల్పుచున్నది.

శ్రుతిరేవ హి విద్యాయాః కర్మాఙ్గత్వమాహ 'యదేవ విద్యయా కరోతి శ్రద్ధయోపనిషదా తదేవ వీర్యవత్తరం భవతీ'తి. నేయం శ్రుతిః ప్రకరణాదుద్గీథమాత్రవిషయేతి వ్యవస్థాపయితుం శక్యాః యతః ప్రకరణాచ్ఛ్రుతిర్బలీయసీ. యదేవ విద్యయా కరోతీతి విద్యామాత్రవిషయా హీయం శ్రుతిః. 4.

శ్రీ.భా:- విద్య స్వతంత్రముగ మోక్షసాధనమనుట గౌణము. ఏలనన, 'యదేవ విద్యయా కరోతి శ్రద్ధయోపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి' అను శ్రుతివాక్యము, ఉపాసనముతోను శ్రద్ధతోను రహస్యవిజ్ఞానముతోను, ఏకర్మమనుష్ఠింపబడుచున్నదో, అది ఫలమునిచ్చుటలో మిక్కిలి సమర్థమగును, అనుచు నిందుమూలముగ కర్మకు జ్ఞానము అంగమని తెల్పుచున్నది. ఐతే యీశ్రుతి ఉద్గీథప్రకరణమున చదువుటచే ఉద్గీథవిద్యను గురించి మాత్రమిట్లు చెప్పుచున్నదని శంకింపరాదు. ఏలననగా, ప్రకరణముకంటె శ్రుతి ప్రమాణము ప్రబలముగదా. ఇట్లుండ ప్రకరణమునుబట్టి యీశ్రుతి యుద్గీథోపాసనమునుగూర్చి మాత్రమేయనుట అశక్యము. మరియు నీ శ్రుతి 'విద్యయా కరోతి' అనుటచే విద్యనుగూర్చి మాత్రమే చెప్పునది.

423. సమన్వారమ్భణాత్ 3-4-5.

టీ:- సమన్వారమ్భణాత్ = విద్య కర్మ కలిసియుండున వగుటచే.

తా:-'తం విద్యా కర్మణీ' ఇత్యాది శ్రుతివాక్యము విద్యాకర్మములను పరస్పరముకలిసియుండువానినిగ చెప్పుచున్నందున విద్య కర్మాంగమని తెలియుచున్నది.

'తం విద్యాకర్మణీ సమన్వారభేతే' ఇతి విద్యాకర్మణోస్సాహిత్యం చ దృశ్యతే. సాహిత్యం చోక్తేన న్యాయేన విద్యాయాః క్రమాఙ్గత్వే సత్యేవ భవతి. 5.

శ్రీ.భా:-'తం విద్యాకర్మణీ సమన్వారభేత్'అనుశ్రుతివాక్యము విద్యాకర్మములు (ఫలమునిచ్చుటకై పరలోకమునకు) కలిసిపోవు చున్నవని తెల్పుటచే విద్యా కర్మముల కూడిక యున్నట్లు తెలియుచున్నది. వెనుకజెప్పినట్లు విద్య కర్మాంగమగుటచేతనే యీరెంటికి నిట్టి కూడిక సంభవము.

424. తద్వతో విధానాత్ 3-4-6.

టీ:- తద్వతః = వేదార్థ జ్ఞానము గలవానికి, విధానాత్ = కర్మానుష్ఠానమును విధించుటవలన,

తా:- 'ఆచార్య కులాద్వేదమధీత్య'ఇత్యాది శ్రుతి వాక్యము అర్థయుక్తముగ వేదాధ్యయనము నొనర్చిన వానికే కర్మలను విధించు చున్నందున బ్రహ్మవిద్యగూడ కర్మలకుగానే వినియోగింపబడునదిగా తెలియుచున్నది.

విద్యావతః కర్మవిధానాద్విద్యా కర్మాఙ్గమిత్యవగమ్యతే. 'ఆచార్యకులాద్వేదమధీత్యయథావిధానం గురోః కర్మాతిశేషేణాభి సమావృత్య కుటుమ్బే శుచౌ దేశే'ఇత్యాదౌ 'వేదమధీత్యే'త్యధ్యయనవతః కర్మాణి విదధదర్థావబోధపర్యన్తాధ్యయనవత ఏవ విదధాతి. అర్థావబోధపర్యన్తం హ్యధ్యయనమితి స్థాపితమ్. అతో బ్రహ్మవిద్యాపి కర్మసు వినియుక్తేతి న పృథక్ఫలాయాపకల్పతే. 6.

శ్రీ.భా:- విద్యావంతునికి కర్మానుష్ఠానము శ్రుతులయందు విధింపబడుటచే విద్యకర్మాంగమని తెలియును. ఏలనన, **'ఆచార్యకులాద్వేదమధీత్య యథా విధానం గురోః 'కర్మాతిశేషేణ అభిసమావృత్య కుటుంబే శుచౌ దేశే స్వాధ్యాయమధీయానః'** ఈ పురుషుడు ఆచార్య సన్నిధిలో నివసించి స్మృతులందు చెప్పినట్లు బ్రహ్మచర్యాది నియమములతో వేదాధ్యయనమొనర్చి, ధర్మజిజ్ఞాసనుపూర్తిచేసుకొని, గురుకులవాసమును విడిచి, శాస్త్రోక్తరీత్యా

దారాపరిగ్రహమొనర్చి గృహస్థాశ్రమసంపన్నుడై, పరిశుద్ధ ప్రదేశమున స్వాధ్యాయమును జేయుచుండవలె ననియు, 'వేదమధీత్య'అనియు శ్రుతులు వేదాధ్యయనమొనర్చిన వానికే కర్మలను విధించుచున్నవి. అర్థజ్ఞానయుక్తముగ [అర్థవిచారణ పూర్వకముగనే వేదముల నభ్యసించుట వేదాధ్యయనమనబడునని పూర్వమీమాంసకులలో భాట్టులు ప్రాభాకరులును తలచుచుండిరి. శబ్దములనువినుటచే అర్థము మనస్సునకు వచ్చుటచే 'స్వాధ్యాయోఽధ్యేతవ్యః'అను వేదాధ్యయనవిధివాక్యమున అర్థజ్ఞానముగూడ విధించుటలేదనియు గురువు ఉచ్చరించురీతిని] వేదముల నభ్యసించుటయే వేదాధ్యయనమనబడుననియు, చెప్పబడెను. కావున బ్రహ్మవిద్యగూడ కర్మలకైయే విధింపబడుటచే నది ప్రత్యేకఫలము నీయజాలదు.

425. నియమాత్. 3-4-7.

టీ:- నియమాత్ = (యావజ్జీవము కర్మలనాచరింపవలెనను) నియమమువలన.

తా:-యావజ్జీవము కర్మముల నాచరింపవలెననెడి నియమమువలన కర్మమే మోక్షదాయకమని తెలియుచున్నది.

ఇతశ్చ న విద్యాతః పురుషార్థః 'కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతం సమా'ఇత్యాత్మవిదః పురుషాయుషస్య సర్వస్య కర్మసు నియమేన వినియోగాత్కర్మణ ఏవ ఫలమిత్యవగమ్యతే. విద్యా తు కర్మాఙ్గమితి. 7.

శ్రీ.భా:-ఈక్రిందతెల్పబడు హేతువులచే విద్య పురుషార్థమును గల్గించు హేతువుకాదని తెలియుచున్నది. 'కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతం సమాః'పురుషుడు కర్మలనాచరించుచునే నూరు వత్సరములు జీవింపగోరవలెను, అనెడి శ్రుతివాక్యముచే పరమపురుషార్థమును గల్గించునది కర్మమేయని తెలియుచున్నది. కావున బ్రహ్మవిద్య కర్మాంగమే.

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే --

అవ:- ఇట్లు బ్రహ్మవిద్యకు కర్మాంగత్వము ప్రాప్తింపగా, దానిని నిరాకరించుటకై-

426. అధికోపదేశాత్తు బాదరాయణస్యైవం తద్దర్శనాత్ 3-4-8.

టీ:-తు = పూర్వపక్షమయుక్తము, అధికోపదేశాత్ = కర్తయగు జీవునికంటే అధికుడని సర్వేశ్వరుని శ్రుతులు ఉపదేశించుటచే, బాదరాయణస్య = బాదరాయణునిమతము, ఏవమ్ = ఇట్లు, (విద్యవలననే పురుషార్థము సిద్ధించునని), తద్దర్శనాత్ = అట్టి అధికుని శ్రుతులు ప్రదర్శించుటవలన.

తా:- కర్తయగు జీవుని కంటెను అధికుడగు సర్వేశ్వరుడే వేదాంతముల నెల్ల ఉపాస్యుడుగ ఉపదేశింపబడుటచే బ్రహ్మ విద్యయే స్వతంత్రముగ పరమపురుషార్థము నిచ్చునని బాదరాయణులు తలచుచున్నారు. అట్లే శ్రుతులయందును తెలియుచున్నది.

తుశబ్దాత్పక్షో వ్యావృత్తః. విద్యాత ఏవ పురుషార్థః. కుతః? అధికోపదేశాత్. కర్మసు కర్తుర్జీవాద్ధేయప్రత్యనీకానవధికాతిశయాసఙ్ఖ్యేయకల్యాణగుణాకరత్వేనాధికస్యార్థాన్తరభూతస్య పరస్య బ్రహ్మణో వేద్యతయోపదేశాత్ భగవతో బాదరాయణస్య విద్యాతః ఫలమిత్యేవమేవ మతమ్. లిఙ్గాని తిష్ఠన్తు, వేద్యతయోపదేశస్తు తావత్కర్తుః ప్రత్యగాత్మనోఽధికస్యైవ. కథమ్? తద్దర్శనాత్ - ప్రత్యాగాత్మవ్యశుద్ధే శుద్ధేకస్యసంభవనీయానన్తగుణాకరస్య వేద్యస్య నిరస్తనిఖిలహేయగన్ధస్య స్వసఙ్కల్పకృతజగదుదయవిభవలయలీలస్య సర్వజ్ఞస్య సర్వశక్తేర్వాఙ్మనసాపరిచ్ఛేద్యావస్థస్య జీవాధిపస్య కృత్స్నప్రశాసితుః పరస్య బ్రహ్మణో వేదోపదేశవాక్యేషు దర్శనాత్. 'అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకో విజిఘత్సోఽపిపాసస్సత్యకామస్సత్యసఙ్కల్పః', 'తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత', 'యస్సర్వజ్ఞస్సర్వవిత్', 'పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ', 'స ఏకో బ్రహ్మణ ఆనన్దః యతో వాచో నివర్తన్తే, అప్రాప్య మనసా సహ, ఆనన్దం బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చనే'తి 'ఏష సర్వేశ్వర ఏష భూతాధిపతిరేషభూతపాల ఏష సేతుర్విధరణః', 'స కారణం కరణాధిపాధిపో న చాస్య కశ్చిజ్జనితా న

చాధిపః', 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచన్ద్రమసౌ విధృతౌ తిష్ఠతః (ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి ద్యావాపృథివ్యౌ విధృతే తిష్ఠతః)', 'భీషాస్మాద్వాతః పవతే భీషోదేతి సూర్యః భీషాస్మాదగ్నిశ్చేన్ద్రశ్చ, మృత్యుర్ధావతి పఞ్చమః'ఇత్యాదిషు తస్మాద్వేదనోపదేశశబ్దేషు కర్తుః ప్రత్యగాత్మనః ఖద్యోతకల్పస్యావిద్యాదిహేయసంబన్ధయోగ్యస్య గన్ధోఽపి నాస్తీతి పరమపురుషవిషయాయా విద్యాయాస్తత్ప్రాప్తిరూపమమృతత్వం తత్ర తత్ర శ్రూయమాణం ఫలమితి విద్యాతః పురుషార్థ ఇతి సుష్ఠూక్తమ్. 8.

సిద్ధాన్తము- హేయగుణరహితుడును, అనంతకల్యాణగుణపూర్ణుడునగుటచే జీవునికంటె భిన్నుడును, అధికుడునగు, పరమాత్మయే ముముక్షూపాస్యుడగుటచే వేదాంతముల యందంతటను చెప్పబడుచున్నాడు. కావున బ్రహ్మోపాసనమే స్వతంత్రముగ మోక్షపురుషార్థమిచ్చునని బాదరాయణులు తలచు చున్నారు. బ్రహ్మ విద్యకు కర్మాంగత్వమును సూచించు అంగములున్నను ఉపనిషత్తులందు కర్తయగు ప్రత్యగాత్మకంటె అధికుడగు పరమాత్మయే ముముక్షూపాస్యుడుగ తెల్పబడు చున్నాడు. ఛందోగులు 'అపహతపాప్మా విజరో విమృత్యుః విశోకో విజిఘత్సోఽపిపాసస్సత్యకామస్సత్యసంకల్పః'అనెడివాక్యమున పరబ్రహ్మము అష్టగుణయుక్తుడని చెప్పుటచేత 'తదైక్షత బహుస్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత'అనెడి వాక్యమున అట్టిబ్రహ్మము సృష్టికై అనేకముగనగుదు నని సంకల్పించి తేజస్సును సృజించెను, అని ఇట్లు చెప్పియుండుటచే ముండకోపనిషత్తునందు 'యస్సర్వజ్ఞస్సర్వవిత్' పరబ్రహ్మము సర్వజ్ఞుడనియు, సర్వవేత్తయనియు చెప్పియుండుటచేత శ్వేతాశ్వతరోపనిషత్తునందు 'పరాస్య శక్తిర్వివిధైవ శ్రూయతే స్వాభావికీ జ్ఞానబలక్రియా చ'పరబ్రహ్మము నానావిధములగు శక్తులుగలవాడనియు వానికి స్వాభావికములగు జ్ఞాన బల క్రియలు గలవనియు చెప్పుట చేత తైత్తిరీయులు 'స ఏకో బ్రహ్మణ ఆనందః'అట్టిదొక్కటి బ్రహ్మానంద మనియు వర్ణించియుండుటచేతను 'యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ ఆనందం బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చన'అట్టిపరబ్రహ్మము వాచామగోచరుడనియు వాని ఆనందము తెలుసుకొనిన విద్వాంసునికి సంసారభయములేదనియు చెప్పియుండుటచే, వాజసనేయులు 'ఏష సర్వేశ్వర ఏషభూతాధిపతి రేషభూతపాల ఏష సేతుర్విధరణః' పరబ్రహ్మము సర్వమున కీశ్వరుడనియు, భూతములకధిపతి అనియు, భూతపాలకుడనియు, సేతువువలెనన్నిటిని ధరించియున్నాడనియు చెప్పియుండుటచేత శ్వేతాశ్వతరమున 'స కారణం కరణాధిపాధిపః న చాస్య కశ్చిజ్జనితా న చాధిపః'పరబ్రహ్మము కారణభూతుడు, జీవులకధిపతి, పుట్టించువాడు, సర్వాధికుడు ఇట్లు చెప్పియుండుటచేతను వాజసనేయులు 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనేగార్గి సూర్యాచంద్రమసౌ విధృతౌ తిష్ఠతః ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి ద్యావాపృథివ్యౌ విధృతే తిష్ఠతః'పరబ్రహ్మముయొక్క ఆజ్ఞచే సూర్యచంద్రులు తమతమస్థానములను విడువకనుండిరని, వానియాజ్ఞవల్లనే భూమి అంతరిక్షములు వాటివాటిస్థానములనున్న వనియు చెప్పుటచేతను తైత్తిరీయులు 'భీషాస్మాద్వాతః పవతే భీషోదేతిసూర్యః భీషాస్మాదగ్నిశ్చేంద్రశ్చ మృత్యుర్ధావతి పంచమః'ఈ పరబ్రహ్మ యొక్క భయమువల్లనే వాయువు వీచుట, సూర్యుడుదయించుట, ఇంద్రుడు అగ్ని ఐదవదగు మృత్యువున్ను తమతమ కార్యములు ప్రకటించు చున్నవనియు చెప్పుటచే ఇంకను అనేక వేదాంతవాక్యములుగూడ ఇట్లే చెప్పుటచేతను పరిశుద్ధమగు మోక్షదశయందుగాని అపరిశుద్ధమగు సంసారదశయందుగాని ప్రత్యగాత్మకుండనట్టి అనంతకల్యాణగుణాకరుడును, ఉపాస్యుడును, హేయరహితుడును స్వసంకల్పమాత్రకృతజగత్సృష్టిస్థితిలయకారకుడును, సర్వజ్ఞుడును, సర్వశక్తుడును, మనోవాగపరిచ్ఛేద్యా నందుడును, సర్వాధికుడగు సర్వనియామకుడునగు పరబ్రహ్మమే ఉపాస్యుడుగ వేదాంతమునందెల్లెడల స్పష్టముగ నుండుటచే విద్యోపదేశకములగు వేదాంతవాక్యములందెచటను కర్తయును, ఖద్యోతమాత్రుడు, అవిద్యాసంబంధి

యునగు ప్రత్యగాత్మనుగూర్చి లేశమాత్రమైన చెప్పబడలేదు. పరబ్రహ్మోపాసనమే శ్రుతులయందు బ్రహ్మప్రాప్తి రూపామృతఫలముగ చెప్పబడుటచే విద్యయే స్వతంత్రముగ మోక్షమనబడు పరమపురుషార్థమిచ్చుననుట యుక్తము.

లిఙ్గాన్యపి నిరస్యన్తే --

అవ:- బ్రహ్మవిద్యకు కర్మాంగత్వమును సూచించు కొన్ని లింగములను పూర్వపక్షి చూపించగ వాటిని నిరసించుటకై-

427. తుల్యం తు దర్శనమ్ 3-4-9.

టీ:- తు = పూర్వపక్షమయుక్తము. దర్శనమ్ = ఆచారదర్శనము, తుల్యమ్ = (రెండుపక్షములను) సమానము.

తా:-విద్యకర్మాంగము, కాదు అను రెండు పక్షములందును శిష్టాచారము సమానముగ కన్పించుచున్నది.

యదుక్తం బ్రహ్మవిదాం కర్మానుష్ఠానదర్శనాద్విద్యా కర్మాఙ్గమితి, తన్న; విద్యాయా అనఙ్గత్వేఽపి తుల్యం దర్శనమ్; బ్రహ్మవిదాం కర్మానుష్ఠానదర్శనమనైకాన్తికమిత్యర్థః. అనుష్ఠానస్యాపి దర్శనాత్. దృశ్యతే హి బ్రహ్మవిదాం కర్మత్యాగః 'ఋషయః కావషేయాః కిమర్థా వయమధ్యేష్యామహే కిమర్థా వయం యక్ష్యామహ'ఇత్యాదౌ. అతో బ్రహ్మవిదాం కర్మత్యాగదర్శనాన్న విద్యా కర్మాఙ్గమ్. కథమిదముపపద్యతే బ్రహ్మవిదాం కర్మానుష్ఠానమననుష్ఠానం చ? ఫలాభిసన్ధిరహితస్య యజ్ఞాదికర్మణో బ్రహ్మవిద్యాఙ్గత్వాత్తథావిధస్య కర్మణోఽనుష్ఠానదర్శనముపపద్యతే. వక్ష్యతి చ 'సర్వాపేక్షా చ యజ్ఞాదిశ్రుతేరశ్వవదితి'ఫలార్థస్య తస్యైవ యజ్ఞాదేః కర్మణో మోక్షైకఫలబ్రహ్మవిద్యావిరోధిత్వాత్తస్యాననుష్ఠానదర్శనముపపన్నతరమ్. విద్యాయాః కర్మాఙ్గత్వే కర్మత్యాగః కథమపి నోపపద్యతే. 9.

శ్రీ.భా:- బ్రహ్మవేత్తలుగూడ కర్మలొనర్చుచున్నట్లు శ్రుతులయందు కన్పించుటచే విద్యకర్మాంగమని పూర్వపక్షి చెప్పినది సరికాదు. ఏలనన, విద్యకర్మాంగమన్నట్లే కాదనియు శిష్టాచారము సమానముగ కన్పట్టుచున్నది.అనగా బ్రహ్మవేత్తలకుకర్మానుష్ఠానములేనట్లు శ్రుతులవల్ల తెలియుచున్నది. ఎట్లన,'ఋషయః కావషేయాః కిమర్థావయమధ్యేష్యామహే కిమర్థావయం యక్ష్యామహే'ఇత్యాది శ్రుతివాక్యము కావషేయులను ఋషులు మనమేల అధ్యయనము చేయవలెను?ఏల యజ్ఞముల ననుష్ఠించవలెననుచు పూర్వీకులగు ఋషులు కర్మలను త్యజించిరని తెల్పుచున్నది. ఇట్లు బ్రహ్మవేత్తలు కర్మలను త్యజించినట్లు శ్రుతులయందు తెలియుటచేవిద్య కర్మాంగమనుట అయుక్తము. కొన్నిచోట్లనున్నట్లును కొన్నిచోట్లలేనట్లును కన్పడుట సంభవమాయని శంకింప పనిలేదు. ఫలాపేక్షలేక అనుష్ఠింపబడు కర్మలు బ్రహ్మవిద్యాంగము లగుటచే వాటి అనుష్ఠానము బ్రహ్మవేత్తలయందుండుట సంభవము. 'సర్వాపేక్షా చ యజ్ఞాది శ్రుతేరశ్వవత్' (బ్ర.సూ.3-4-26)అనుసూత్రముచే సూత్రకారులుకూడ దీనిని విరూపించబోవుచున్నారు. స్వర్గాదిఫలాపేక్షచే చేయబడు కర్మలు మోక్షైకఫలమగు బ్రహ్మవిద్యకు విరుద్ధములగుటచే వాటి అనుష్ఠానము బ్రహ్మవేత్తలందు లేకపోవుటయు సంభవమే. ఐతే బ్రహ్మవిద్య కర్మాంగమగుపక్షమున మాత్రము బ్రహ్మవేత్తలయందు కర్మానుష్ఠానము కన్పడుటయు లేకపోవుటయు ఈ రెండును ఎంతమాత్రమును సంభవముగాదు.

యదుక్తం శ్రుత్యైవ విద్యాయాః కర్మాఙ్గత్వమవగమ్యత ఇతి, తత్రాహ --

అవ:-బ్రహ్మవిద్యకర్మాంగమని శ్రుతియే తెల్పుచున్నదని పూర్వపక్షిచెప్పినది సరికాదనుటకై-

428. అసార్వత్రికీ 3-4-10.

టీ:- అసార్వత్రికీ = 'యదేవ విద్యయా కరోతి'అనుశ్రుతి సర్వవిద్యావిషయముగాదు.

తా:- 'యదేవ విద్యయా కరోతి'అనుశ్రుతి ప్రస్తుతమగు ఉద్గీథవిద్యతో సంబంధించినదేగాని సర్వవిద్యలతోను సంబంధించినదిగాదు.

న సర్వవిద్యావిషయేయం శ్రుతిః అపి తూద్గీథవిద్యావిషయైవ; 'యదేవ విద్యయా కరోతీ'తి యచ్ఛబ్దస్యానిర్ధారితవిశేషస్య 'ఉద్గీథముపాసీతే'తి ప్రస్తుతోద్గీథవిశేషనిష్ఠత్వాత్. న హి యత్కరోతి తద్విద్యయేతి సంబధ్యతే. 'యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తర'మితి విద్యయా క్రియమాణం యచ్ఛబ్దేన నిర్దిశ్య తస్య హి వీర్యవత్తరత్వముచ్యతే. 10.

శ్రీ.భా:- విద్యకు కర్మాంగత్వము తెల్పునదిగ పూర్వపక్షి ఉదహరించిన 'యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి'అనుశ్రుతి ప్రకృతమగు ఉద్గీథవిద్యతో సంబంధించినదే గాని అన్నివిద్యలతోను సంబంధించినది గాదు. ఏలనన ఈ శ్రుతి యందలి 'యత్' శబ్దము ఉద్గీథముపాసీత అను తర్వాతివాక్యమునందలి ఉద్గీథశబ్దముతో అన్వయించుచున్నది. అనగా ఈశ్రుతి, విద్యతో చేయబడు కార్యమును 'యత్' శబ్దముచే నిర్దేశించి ఆకార్యము వీర్యవత్తరమని చెప్పుటచే విద్యతో ఏది చేయబడుచున్నదో అది వీర్యవత్తరమనుట ఈ శ్రుతియర్థముగాని పురుషుడే ఏ కార్యములను చేయుచున్నాడో వాటినన్నిటిని విద్యతోడనే చేయవలెననుట ఈ శ్రుతికి అర్థముగాదు.

యచ్చేదముక్తమ్ 'తం విద్యాకర్మణీ సమన్వారభేతే'ఇతి విద్యాకర్మణోస్సాహిత్యదర్శనాద్విద్యా కర్మాఙ్గమితి, తత్రాహ --

అవ:- 'తం విద్యాకర్మణీ సమన్వారభేతే' అనుశ్రుతివాక్యమున విద్యయును కర్మమును ఒకదానితోనొకటి చేరియున్నట్లు చెప్పబడియున్నందున విద్య కర్మాంగమనెడి ఆక్షేపమును తొలగించుటకై-

429. విభాగశ్శతవత్ 3-4-11.

టీ:- శతవత్ = నూరులోపల, విభాగః = విద్యాకర్మఫల విభాగము, (ద్రష్టవ్యః = చూడదగును.)

తా:- నూరులోవలె విద్యాకర్మలకుగల విభాగము ఇచ్చట చూడదగును.

'తం విద్యాకర్మణీ సమన్వారభేతే'ఇత్యత్రోక్తేన న్యాయేన విద్యాకర్మణోర్భిన్నఫలత్వాద్విద్యా స్వస్మై ఫలాయ సమన్వారభతే, కర్మ చ స్వస్మై ఫలాయేతి విభాగో ద్రష్టవ్యః. శతవత్- యథా క్షేత్రరత్నవిక్రయిణం శతద్వయమన్వేతీత్యు క్తే క్షేత్రార్థం శతమ్, రత్నార్థం శతమితి విభాగః ప్రతీయతే, తథేహాపి. 11.

శ్రీ.భా:-విద్యాకర్మఫలములు భిన్నములని యింతకు ముందు జెప్పబడినట్లు 'విద్యాకర్మణీ సమన్వారభేతే' అనుశ్రుతివాక్యము విద్య తన ఫలము నిచ్చుటకై పురుషుని అనుసరించిపోవుచున్నదనియు, కర్మము తన ఫలము నిచ్చుటకై పురుషుని అనుసరించి పోవుచున్నదనియు చెప్పుచుండుటచే ఇచ్చట విద్యాకర్మములకుగల విభాగము యోచింపదగును. ఎట్లన భూమినిన్ని రత్నమునున్ను అమ్మిన వర్తకులతోగూడ రెండువందలరూప్యములు పోవుచున్నవనుచో భూమికిగాను నూరున్ను రత్నములకుగాను నూరున్ను రూప్యముల విభజనము మనకు తోచుటలేదా? అట్లే ఇచ్చటకూడ విద్యాకర్మలకు విభాగమున్నట్లు తెలియునది.

430. అధ్యయనమాత్రవతః 3-4-12.

టీ:- అధ్యయనమాత్రవతః = అధ్యయనమాత్రమేగలవానికి (కర్మమువిధింపబడెను.)

తా:- 'ఆచార్యకులాద్వేదమధీత్య'అనుచో అధ్యయనముమాత్రము వినబడుటచే అధ్యయనమాత్రము గలవానికే కర్మము విధింపబడునని నిశ్చయింపదగును.

యదుక్తం విద్యావతః కర్మవిధానాద్విద్యా కర్మాఙ్గమితి, నైతదుక్తమ్; 'వేదమధీత్యే'త్యధ్యయనమాత్రవతో విధానాత్. న చాధ్యయనవిధిరేవార్థబోధే ప్రవర్తయతి, ఆధానవదధ్యయనస్యాక్షరరాశిగ్రహణమాత్రే పర్యవసానాత్. గృహీతస్య చ స్వాధ్యాయస్య ఫలవత్కర్మావబోధిత్వదర్శనాత్ తన్నిర్ణయఫలే తదర్థవిచారే పురుషః స్వయమేవ ప్రవర్తతే; తతః కర్మార్థీ కర్మజ్ఞానే ప్రవర్తతే, మోక్షార్థీ చ బ్రహ్మజ్ఞాన ఇతి న విద్యా కర్మాఙ్గమ్. యద్యప్యధ్యయనవిధిరేవార్థావబోధే ప్రవర్తయతి, తథాపి న విద్యాకర్మాఙ్గమ్,

అర్థజ్ఞానాదర్థాన్తరత్వాద్విద్యాయాః. యథా జ్యోతిష్టోమాదికర్మస్వరూపవిజ్ఞానాత్ ఫలసాధనభూతం తత్కర్మానుష్ఠానమర్థాన్తరం, తథార్థజ్ఞానరూపాద్బ్రహ్మస్వరూపావిజ్ఞానాదర్థాన్తరమేవ ధ్యానోపాసనాదిశబ్దవాచ్యా పురుషార్థసాధనభూతా విద్యేతి న తస్యాః కర్మసంబన్ధగన్ధో విద్యతే. 12.

శ్రీ.భా:- విద్యావంతునికి అనగా వేదార్థజ్ఞానముగలవానికి శ్రుతులు కర్మలను . విధించుచున్నందున విద్య కర్మాంగమని పూర్వపక్షి చెప్పినది సరికాదు. ఏలనన,'ఆచార్యకులాద్వేదమధీత్య'అనుచో అధ్యయనమాత్రము వినబడుచున్నందున అదిగలవానికి కర్మ విధింపబడెనని నిశ్చయింపదగును. ఇచట 'వేదమధీత్య'అనువేదాధ్యయన విధి వాక్యము కేవలము వేదాధ్యయనమున మాత్రమే అనగా అక్షరములను గ్రహించుటనుమాత్రమే పురుషునిప్రవర్తింప చేయుచున్నదేగాని తదర్థజ్ఞానమునగూడ ప్రవర్తింపచేయుటలేదు. అంతటితో ఈ విధికర్తవ్యము ముగియుచున్నది. ఎట్లనిన,'అగ్నినా దధీత' అనుఅగ్న్యాధానవిధివాక్యము అగ్నినిసంపాదించు కొనవలెననిమాత్రమే విధించునుగాని అగ్నిక్రతువునకు ఉపయుక్తమైనదనికూడ విధించగలదా? తానుఅభ్యసించిన వేదములు ఫలవంతములగు కర్మలను బోధించునవని యెరిగినమనుజుడు తన్నిర్ణయమునకై తదర్థవిచారమున స్వయముగనే ప్రవర్తించుచున్నాడు. అట్టి సమయమున కర్మలందు అభిరుచి కలవాడు కర్మవిచారముననుయ, మోక్షముగోరువాడు బ్రహ్మవిచారమునను ప్రవర్తించుచున్నాడు. కనుక విద్య కర్మాంగము కానేరదు. అట్లుగాక,వేదాధ్యయన విధివాక్యము పురుషుని వేదాధ్యయనమునందేగాక తదర్థజ్ఞానమునకూడ ప్రవర్తింపచేయుచున్నదనుచో విద్యకర్మాంగము కానేరదు. ఏలనన, వేదార్థజ్ఞానమునకంటె విద్యవేరైనది. జ్యోతిష్టోమాది కర్మస్వరూపమునుగూర్చిన జ్ఞానమునకంటె తత్ఫలసాధనభూతమగు తత్కర్మానుష్ఠానము వేరైనది గదా! అట్లే వేదార్థజ్ఞానరూపమగు బ్రహ్మస్వరూప జ్ఞానముకంటె ధ్యానమనియు ఉపాసనమనియును చెప్పబడునట్టి పురుషార్థసాధనమగు విద్య వేరైనది. అట్టి విద్యకు కర్మసంబంధము లేశమాత్రమైనను లేదు.

431. నావిశేషాత్ 3-4-13.

టీ:- అవిశేషాత్ = విశేషహేతువు శ్రుతియందు కన్పించుటలేదుగాన, న = కర్మనియమము ఫలసాధనభూత స్వతంత్రకర్మ విషయమైనది గాదు.

తా:- విశేషహేతువేదియును చెప్పబడకపోవుటచే 'కుర్వన్నేవేహ కర్మాణి'అనుశ్రుతిలో చెప్పబడిన కర్మనియమము ఫలసాధనభూతములగు స్వతంత్రకర్మనియమమునుగూర్చినది కాదు.

యచ్చోక్తం 'కుర్వన్నేవేహ కర్మాణీ'త్యాత్మవిదం జ్ఞానాద్వ్యావర్త్య యావజ్జీవం కర్మానుష్ఠానే నియమయతీతి. తన్నోపపద్యతే; అవిశేషాత్- న హ్యయం నియమః. ఫలసాధనభూతస్వతన్త్రకర్మవిషయ ఇతి విశేషహేతురస్తి, విద్యాఙ్గభూతకర్మవిషయతయాప్యుపపత్తేః; 'కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయ'ఇతి చ విదుషస్త్వాప్రయాణాదుపాసనస్యాను వర్తమానత్వాత్. 13.

శ్రీ.భా:- 'కుర్వన్నేవేహ కర్మాణి'ఇత్యాది శ్రుతివాక్యము బ్రహ్మవేత్తను జ్ఞానమునుండి మరల్చి, యావజ్జీవము కర్మానుష్ఠానమున నియమించుచున్నదని పూర్వపక్షిచెప్పియుండెను. అది అసంభవము. ఏలనన, ఈ వాక్యము ఫలసాధనభూతములై దేనికి అంగములుగాక స్వతంత్రములగు కర్మలయందు జ్ఞానిని నియమించుచున్నదని నిరూపించు విశేషహేతువేదైన నిచటచెప్పబడియుండలేదు. కావున నీ వాక్యము బ్రహ్మవేత్తను బ్రహ్మవిద్యాసాధనమగు అనగా విద్యాంగమగు కర్మమున నియమించవట్లు గానవచ్చును. 'కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా జనకాదయః'అను శ్రీభగవద్గీతా వాక్యము బ్రహ్మవేత్తలగు జనకచక్రవర్తి మొదలగు వారు బ్రహ్మవిద్యాంగముగ కర్మలను ఆచరించిరని చెప్పుచున్నది. ఉపాసనముగూడ యావజ్జీవము అనుష్ఠింప వలసినదియేగదా!

ఏవమర్థస్వాభావ్యేన చోద్యం పరిహృత్య 'కుర్వన్నేవేహ కర్మాణీ'త్యస్య వాక్యస్యార్థమాహ --
అవ:- పూర్వసూత్రమున వేదార్థజ్ఞానమునకంటె ధ్యానమనబడు విద్యవేరైనదగుటనుబట్టి పూర్వపక్షమును తొలగించి ఇపుడు 'కుర్వన్నేవేహ కర్మాణి'అనుశ్రుత్యర్థమును తెలియజేయుటకై-

432. స్తుతయే వానుమతిర్వా 3-4-14.

టీ:- స్తుతయేవ = బ్రహ్మను స్తుతించుటకొఱకే, అనుమతిః = అనుజ్ఞ శ్రుతిచేతనీయబడెను.
తా:- 'కుర్వన్నేవేహ కర్మాణి'అనుశ్రుతిచే కర్మానుష్ఠానానుజ్ఞ బ్రహ్మవిద్యను స్తుతించుటకే ఈయబడెనని తెలియదగును.

వాశబ్దోఽవధారణార్థః. 'ఈశావాస్యమిదం సర్వ'మితి విద్యాప్రకరణాద్విద్యాస్తుతయే సర్వదా కర్మానుష్ఠానామనుమతిరియం. విద్యామాహాత్మ్యాత్సర్వదా కర్మ కుర్వన్నపి న లిప్యతే కర్మభిరితి హి విద్యా స్తుతా భవతి. వాక్యశేషశ్చైవమేవ దర్శయతి. 'ఏవం త్వయి నాన్యథేతోఽస్తి న కర్మ లిప్యతే నర'ఇతి. అతో న కర్మాఙ్గం విద్యా. 14.

శ్రీ.భా:-'ఈశావాస్యమిదం సర్వం'అనునది బ్రహ్మవిద్యా ప్రకరణమగుటచే, నందు పఠింపబడిన 'కుర్వన్నేవేహ కర్మాణి'ఇత్యాదివాక్యము విద్యాప్రకరణమున చెప్పబడినదగుటచే విద్యను స్తుతించుటకే యావజ్జీవము కర్మలననుష్ఠించునదియని నియమించుచున్నది. కావున 'కుర్వన్నపి న లిప్యతే'అనువాక్యమున యావజ్జీవము కర్మలననుష్ఠించినను బ్రహ్మవిద్యసామర్థ్యమువల్ల ఆ కర్మలు బ్రహ్మవిద్యావంతుడగు కర్తతో సంబంధించినవని చెప్పుటచే విద్యస్తుతింపబడుచున్నది. 'ఏవం త్వయి నాన్యథేతోఽస్తి న కర్మ లిప్యతే నరః'అనువాక్యశేషముచే విద్వాంసుడు కర్మలచే బంధింపబడడని తెల్పబడెను. కావున విద్య కర్మకు అంగముకానేరదు.

433. కామకారేణ చైకే 3-4-15.

టీ:- చ = మరియు, ఏకే = కొందరు, కామకారేణ = స్వేచ్ఛచే (బ్రహ్మవిద్యానిష్ఠస్య = విద్వాంసునికి, గార్హస్థ్యత్యాగమ్ = గృహస్థధర్మపరిత్యాగమును, అధీయతే = పఠించుచున్నారు.)
తా:- కావుననే బ్రహ్మవిద్యానిష్ఠులు స్వేచ్ఛచే గార్హస్థ్యమును పరిత్యజించిరని కొన్ని శాఖలవారు చెప్పుచున్నారు.

అపి చైవమేకే శాఖినః కామకారేణ బ్రహ్మవిద్యానిష్ఠస్య గార్హస్థ్యత్యాగమధీయతే. 'కిం ప్రజయా కరిష్యామో యేషాం నోఽయమాత్మాఽయం లోక'ఇతి. విదుషో విరక్తస్య కామకారేణ గార్హస్థ్యకర్మత్యాగం బ్రువదిదం వచనం బ్రహ్మవిద్యాయాః కర్మానఙ్గత్వం దర్శయతి. యజ్ఞాదికర్మాఙ్గత్వే హి విద్యాయాః విద్యానిష్ఠస్య కామకారేణ గార్హస్థ్యత్యాగో న సంభవతి. అతో న విద్యా కర్మాఙ్గమ్. 15.

శ్రీ.భా:-కొన్నిశాఖలవారు 'కిం ప్రజయా కరిష్యామో ఏషాం నోఽయమాత్మాఽయం లోకః' అనగా బ్రహ్మవిద్యానిష్ఠులు బ్రహ్మప్రాప్తినిగోరు మనకు సంతానము నిష్ప్రయోజనమని భావించి స్వేచ్ఛచే గార్హస్థ్యమును త్యజించిరని చెప్పుచున్నారు. నిజమునకు బ్రహ్మవిద్య యజ్ఞాదికర్మలకు అంగమనుచో బ్రహ్మవిద్యానిష్ఠులు గార్హస్థ్యధర్మమును పరిత్యజించుట అసంభవముగదా! కావున విద్య కర్మాంగము కానేరదు.

434. ఉపమర్దం చ 3-4-16.

టీ:- చ = మరియు, ఉపమర్దమ్ = కర్మవినాశమును (ఆమనన్తి = శ్రుతులుచెప్పుచున్నవి.)
తా:- మరియు విద్యామూలముగ కర్మవినాశనము గల్గునని శ్రుతులు చెప్పుచున్నవి.

పుణ్యాపుణ్యరూపస్య సమస్తసాంసారికదుఃఖమూలస్య కర్మణో బ్రహ్మవిద్యయోపమర్దం చ ప్రతి వేదాన్తమధీయతే, 'భిద్యతే హృదయగ్రన్థిశ్ఛిద్యన్తే సర్వసంశయాః. క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే' ఇత్యాదికమ్. తద్విద్యాయాః కర్మాఙ్గత్వే న సంగచ్ఛతే. 16.

శ్రీ.భా:- పుణ్యపాప రూపమగు సంసార దుఃఖమునకు మూలభూతమగు కర్మము బ్రహ్మవిద్యచే నశించు చున్నదని వేదాన్తవాక్యము లన్నియు తెల్పు చున్నవి. ఎట్లన, 'భిద్యతే హృదయగ్రన్థిః ఛిద్యన్తే సర్వసంశయాః క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే' బ్రహ్మేశానాదులకంటె అధికుడగు పరమాత్మనుపాసించుటచే హృదయమునందలి రాగద్వేషాదులు నశించు ననియు, సంశయములన్నియు విడిపోవునవియు, ప్రారబ్ధముతప్ప తక్కిన కర్మలన్నియు క్షీణించుననియు, ఇట్లు ఉపనిషత్తులందు చెప్పబడెను. ఇట్లు బ్రహ్మవిద్యామూలమున కలుగుకర్మవినాశము బ్రహ్మవిద్య కర్మాంగమనుచో సంభవింపదు.

435. ఊర్ధ్వరేతస్సు చ శబ్దే హి 3-4-17.

టీ:- చ = మరియు, ఊర్ధ్వరేతస్సు = ఊర్ధ్వరేతస్కాశ్రమముల యందు, (విద్యా = బ్రహ్మోపాసనము, శ్రూయతే = వినబడుచున్నది, తే = అట్టి ఆశ్రమములు), శబ్దే = వేదమునందు, హి = ప్రసిద్ధములు.

తా:- ఊర్ధ్వరేతస్కాశ్రమ నిష్ఠులకు బ్రహ్మోపాసనము శ్రుతులయందు వినబడుచున్నది. అట్టి ఆశ్రమములు శ్రుతిప్రసిద్ధములుగదా!

ఊర్ధ్వరేతస్స్వాశ్రమేషు బ్రహ్మవిద్యాదర్శనాత్తేష్వగ్నిహోత్రదర్శపూర్ణమాసాదికర్మాభావాచ్చ న విద్యా కర్మాఙ్గమ్. ననూర్ధ్వరేతస ఆశ్రమా న సన్త్యేవ,'యావజ్జీవమగ్నిహోత్రం జుహోతీ'త్యాదినాగ్నిహోత్రదర్శపూర్ణమాసాదీనాం యావజ్జీవాధికారశ్రుతేః, శ్రుతివిరుద్ధానాం స్మృతీనాం చాప్రామాణ్యాత్. అత ఆహ - శబ్దే హీతి. వైదిక ఏవ హి శబ్దే తే దృశ్యన్తే 'త్రయో ధర్మస్కన్ధాః', 'యే చేమేఽరణ్యే శ్రద్ధా తప'ఇత్యుపాసతే. 'ఏతమేవ ప్రవ్రాజినో లోకమిచ్ఛన్తః ప్రవ్రజన్తీ'త్యాదౌ. యావజ్జీవశ్రుతిస్త్వవిరక్తవిషయా. 17.

శ్రీ.భా:- ఊర్ధ్వరేతస్కాశ్రమనిష్ఠులకు [ఏ ఆశ్రమములయందు పురుషునికి స్త్రీసంబంధము బొత్తిగలేదో ఆఆశ్రమములు ఊర్ధ్వరేతస్కములు అనబడును. అవి సాధారణముగ బ్రహ్మచర్యవానప్రస్థ, సన్యాసములన వచ్చును. ఈ ఆశ్రమవిశేషములు కాణ్వాయనస్మృతియందు వివరింప బడినది.] బ్రహ్మోపాసనము శ్రుతుల యందు వినవచ్చుచున్నది. ఆ ఆశ్రమములవారికి అగ్నిహోత్ర దర్శపూర్ణమాస్యాది కర్మములు లేవని శ్రుతి చెప్పుచున్నది. ఇందుచే బ్రహ్మవిద్య అగ్నిహోత్రాదికర్మల కంగముకాదని స్పష్టము.

1. బ్రహ్మచారి నాల్గువిధములు:- గాయత్ర, బ్రాహ్మ, ప్రాజాపత్య, బృహత్తులు.

1) గాయత్రబ్రహ్మచారి:- ఉపనయనానంతరము మూడుదినములు క్షార లవణ వర్జితముగ భుజించుచు గాయత్రిని పఠించువాడు.

2) బ్రాహ్మబ్రహ్మచారి:-వేదగ్రహణపర్యంతము బ్రహ్మచర్యము సల్పువాడు.

3) ప్రాజాపత్య బ్రహ్మచారి:- ఋతుకాలము నందే స్వభార్యను పొందుచు నిత్యమును పరస్త్రీ విముఖుడుగా నుండువాడు

4) బృహత్తుబ్రహ్మచారి:-మరణపర్యంతము గురుకులవాసియై నైష్ఠికుడుగ నుండినవాడు.

2.గృహస్థు నాల్గువిధములు:- వార్తాక, శాలీన, యాయావర, ఘోరసన్యాసికులు.

1) వార్తాకుడు:-కృషి గోరక్షాదులను చేయుచు వైశ్యాదివృత్తిచే జీవించుచు నిత్యనైమిత్తికాది క్రియాపరుడగువాడు.

2) శాలీనుడు:- షట్కర్మనిరతుడై యాజవాది వృత్తులచే ఆర్జించువాడు.

3) యాయావరుడు:-యాజన అధ్యాపన ప్రతిగ్రహవిముఖుడై అయాచితవృత్తిచే జీవించువాడు.

4) ఘోరసన్న్యాసికుడు:- వడకట్టిన శుద్ధజలములతో స్వకార్యముల నిర్వర్తించి నిత్యము హింసావిముఖుడై శిలోంఛవృత్తిచే గ్రామవాసి యగువాడు.

3. వానప్రస్థులు నాల్గువిధములు:- వైఖానస, ఔదుంబర, వాలఖిల్య, ఫేనపులు.

1) వైఖానసుడు:- గ్రామములకు వెలుపల దున్నిన భూమియందు పండిన ధాన్యములతో అగ్నిహోత్రాదులను చేయుచుండువాడు.

2) ఔదుంబరుడు:- ప్రొద్దుననేలేచి యేదిక్కునుచూచునో ఆ దిశకే పోయి ఔదుంబరీ,బదరనీవార,శ్యామాదులచే కర్మలనాచరించువాడు.

3) వాలఖిల్యుడు:- జటావల్కలధారియై ఎనిమిదిమాసము లార్జించి అట్లార్జించినదానిని మిగిలిన నాలుగు మాసములందును భుజించుచు మిగిలినవానిని కార్తీకమాసమున పరిత్య జించువాడు.

4) ఫేనపుడు:- స్వచ్ఛందముగరాలిన పర్ణ ఫలముల భుజించుచు నెచ్చటనైననుండి కర్మముల నాచరించువాడు.

4. సన్యాసులు నాల్గువిధములు:- కుటీచక, బహూదక, హంస, పరమహంసలు.

1) కుటీచకులు:- స్వపుత్రగృహమున భిక్షనుచేయుచు త్రిదండులై యుండువారు.

2) బహూదకులు:- త్రిదండులును శిక్య,కమండలు,పాదక,ఆసన,శిఖా,యజ్ఞోపవీత,కౌపీన,కాషాయవేషధరులును దీర్ఘయాత్రాపరులునై భిక్షమెత్తుకొనుచు ఆత్మధ్యానము చేయువారు.

3) హంసలు:- ఏకదండులును శిఖావర్జముగ యజ్ఞోపవీతధారులును శిక్య,కమండలుపాణులునై గ్రామైకరాత్ర వాసులును కృచ్ఛ్రచాంద్రాయణపరులు నగువారు.

4)పరమహంసలు:- ఏకదండధరులును శిఖాయజ్ఞోపవీతరహితులును సర్వకర్మవర్జితులును ఆత్మనిష్ఠులునగువారు.]

శంక- 'యావజ్జీవమగ్నిహోత్రం జుహోతిఇత్యాది శ్రుతివాక్యము బ్రతికియున్నంతవరకు అగ్నిహోత్రదర్శపూర్ణ మాసాదికర్మలనాచరించవలెనని విధించుటచే అగ్నిహోత్రాది కర్మరహితమై ఊర్ధ్వరేతస్కమనబడు ఆశ్రమమే లేనట్లు తెలియుచున్నది. స్మృతియందట్టి ఆశ్రమము చెప్పబడుటకు అవకాశములేదు. శ్రుతివిరుద్ధములగు స్మృతులు ప్రామాణికములుగావు.

సమాధానము- ఊర్ధ్వరేతస్కాశ్రమములు శ్రుతులయందు అనేకచోట్ల వినబడుచున్నవి.ఎట్లన, 'త్రయో ధర్మస్కంధాః'ఆశ్రమములు మూడనియు,'యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే' ఎవరు అరణ్యముననుండి శ్రద్ధతో తపస్సనబడు బ్రహ్మమునుపాసించుచున్నారో అనియు, 'ఏతమేవ ప్రవ్రాజినో లోకమిచ్ఛంతః ప్రవ్రజన్తి'ఈ లోకమును పొందుటకు కోరువారై వైరాగ్యవంతులు సన్యసించుచున్నారనియు, ఊర్ధ్వరేతస్కాశ్రమములు వినబడుచున్నవి. కావున, 'యావజ్జీవమగ్నిహోత్రం జుహుయాత్'ఇత్యాదిశ్రుతి సంసారవిరక్తులుగాని వారినిగూర్చి మాత్రమే యావజ్జీవమగ్నిహోత్రాది కర్మలనాచరించవలెనని విధించుచున్నట్లు తెలియుచున్నది.

436. పరామర్శం జైమినిరచోదనాచ్చాపవదతి హి 3-4-18.

టీ:- జైమినిః = జైమిని, పరామర్శమ్ = స్కంధశ్రుతియందు ఊర్ధ్వరేతస్క ఆశ్రమములయొక్క అనువాదమును (మన్యతే = తలచుచున్నాడు), హి = ఏలననగా, అచోదనాత్ = ఆ శ్రుతియందు విధిలేదు, చ = మరియు, అపవదతి = (శ్రుత్యంతరము అట్టి ఆశ్రమములను) నిషేధించుచున్నది

తా:- 'త్రయో ధర్మస్కంధాః'ఇత్యాది వాక్యమున ఊర్ధ్వరేతస్క ఆశ్రమములనువదింపబడుచున్నవే గాని అవియచట విధింపబడుచుండలేదని జైమిని తలచుచున్నారు. ఏలనన, అచట విధి వాచకమగు శబ్దమేదియు లేకపోవుటయేగాక శ్రుత్యంతరము ఆయాశ్రమముల నిషేధించుచున్నది.

యదిదం 'త్రయో ధర్మస్కన్ధా'ఇత్యాదౌ వైదికే శబ్దే ఊర్ధ్వరేతస ఆశ్రమా దృశ్యన్తే, అతస్తే సన్త్యేవేతి. నైతదుపపద్యతే; యతః 'త్రయో ధర్మస్కన్ధా'ఇత్యాదిషు వాక్యేషు తేషామాశ్రమాణాం పరామర్శమాత్రం క్రియతే- అనువాదమాత్రమిత్యర్థః. కుత ఏతత్? అచోదనాత్-అవిధానాదిత్యర్థః. న హ్యత్ర విధిశబ్దః శ్రూయతే, 'త్రయో ధర్మస్కన్ధా'ఇత్యాదినా హి ప్రకృతం ప్రణవేన బ్రహ్మోపాసనం స్తూయతే. 'బ్రహ్మసంస్థోఽమృతత్వమేతీ'త్యుపసంహారాత్. అతోఽనన్యార్థమనువాదమాత్రమత్ర క్రియతే తేషామాశ్రమాణామ్. యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసత ఇతి చ దేవయానవిధిపరత్వాత్తత్రాపి నాశ్రమాన్తరవిధిసంభవః. అపి చాపవదతి హి శ్రుతిరాశ్రమాన్తరం 'వీరహా వా ఏష దేవానాం యోఽగ్నిముద్వాసయత'ఇత్యాదికా. అత ఊర్ధ్వరేతస ఆశ్రమా న సన్తీతి జైమినిరాచార్యో మన్యతే. 18.

శ్రీ.భా:- శ్రుతులయందు 'త్రయో ధర్మస్కంధాః'ఇత్యాది శ్రుతివాక్యములు ఊర్ధ్వరేతస్కము లనబడు ఆశ్రమములగూర్చి చెప్పుచున్నవి. అట్టి ఆశ్రమములు ఉన్నట్లు పూర్వసూత్రమున చెప్పబడెనుగాని అది అయుక్తము. ఏలనన, 'త్రయో ధర్మస్కంధాః'అనుశ్రుతివాక్యము ఆయాశ్రమములను అనువదించుచున్నది గాని విధించుటలేదు. ఆశ్రుతులందు విధివాచకములగు లిఙ్, లోట్, తవ్య, ప్రత్యయములేవియునులేవు. ఐనచో 'త్రయో ధర్మస్కంధాః'అనువాక్యము ప్రకృతమగు బ్రహ్మోపాసనమును ప్రణవముచే స్తుతించుచున్నది. కనుకనే 'బ్రహ్మసంస్థోఽమృతత్వమేతి'బ్రహ్మోపాసననిష్ఠుడు అమృతత్వమును అనగా మోక్షమును పొందుచున్నాడను ఉపసంహారవాక్యమున బ్రహ్మోపాసనము పరామర్శింపబడెను. కనుక ప్రయోజనాంతరమునకై ఇచ్చట ఊర్ధ్వరేతస్కాశ్రమముల అనువాదముమాత్రమే చేయబడెనని స్పష్టము. 'యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే' అనువాక్యము దేవయానవిధితో సంబంధించినదైనందున అచ్చటగూడ ఆశ్రమాంతరము విధింపబడుట అసంభవము.

మరియు, 'వీరహవా ఏష దేవానాం యోఽగ్నిముద్వాసయతే'అనుశ్రుతివాక్యమే అగ్న్యుద్వాసనము చేసినవాడేయనుచు గృహస్థాశ్రమమునకంటె అన్యమగు ఆశ్రమమును అనగా అగ్నిహోత్రాది రహితమగు ఆశ్రమాంతరమును నిషేధించుచున్నది. కనుక ఊర్ధ్వరేతస్కములనబడు ఆశ్రమములు లేనేలేవని జైమిని తలచుచుండెను.

437. అనుష్ఠేయం బాదరాయణః సామ్యశ్రుతేః 3-4-19.

టీ:- సామ్యశ్రుతేః = గృహస్థోర్ధ్వరేతస్కాశ్రమములు శ్రుతియందు సమానముగ చెప్పటచే, అనుష్ఠేయమ్ = ఊర్ధ్వరేతస్కా శ్రమములు అనుష్ఠేయములని, బాదరాయణః = కృష్ణద్వైపాయనులు (మన్యతే = తలచుచుండెను.)

తా:- శ్రుతిసామ్యమునుబట్టి ఊర్ధ్వరేతస్కాశ్రమముగూడ అనుష్ఠేయమేనని కృష్ణద్వైపాయనులు తలచుచున్నారు.

గృహస్థాశ్రమవదాశ్రమాన్తరమప్యనుష్ఠేయం భగవాన్ బాదరాయణో మన్యతే. కుతః? సామ్యశ్రుతేః. ఉపాదేయతయాఽభిమత గృహస్థాశ్రమసామ్యం హి తేషామప్యాశ్రమాణాం శ్రూయతే. 'త్రయో ధర్మస్కన్ధా'ఇత్యారభ్య బ్రహ్మసంస్థస్తుత్యర్థతయా సంకీర్తనం గృహస్థాశ్రమస్యేతరేషాం చ సమానమ్. అథ గృహస్థాశ్రమస్యానువాదః ప్రాప్తౌ సత్యామేవ సంభవతీతి తస్య ప్రాప్తిరవశ్యాభ్యుపేతేతి మతమ్; తదితరేషామపి సమానమ్, అన్యత్రాభినివేశాత్. న చ గార్హస్థ్యధర్మ ఏవ 'యజ్ఞోఽధ్యయనం దానం తపో బ్రహ్మచర్య'మితి సర్వైశ్శబ్దైరభిధీయతే; బ్రహ్మచర్యతపసోర్గృహస్థస్యైవ సంభవాదితి యుక్తమ్; 'త్రయో ధర్మస్కన్ధా'ఇతి త్రిత్వేన సఙ్గృహ్య 'ప్రథమో... ద్వితీయః... తృతీయః' ఇతి విభాగవచనానుపపత్తేః. అతః 'యజ్ఞోఽధ్యయనం దాన'మితి గృహస్థాశ్రమ ఉచ్యతే. అధ్యయనశబ్దో వేదాభ్యాసపరః. తపశ్శబ్దేన వైఖానసపారివ్రాజ్యయోర్గ్రహణమ్, ఉభయోః తపఃప్రధానత్వాత్. తపశ్శబ్దో హి కాయక్లేశే రూఢః. స చ ద్వయోరపి సమానః. బ్రహ్మచారిధర్మ ఏవ బ్రహ్మచర్యశబ్దేనాభిధీయతే. 'బ్రహ్మసంస్థోఽమృతత్వమేతీ'తి సర్వత్ర శ్రూయమాణో బ్రహ్మసంస్థశబ్దో యౌగికః. సర్వాశ్రమసాధారణః, సర్వేషామాశ్రమిణాం బ్రహ్మసంస్థాసంభవాత్, బ్రహ్మణి సంస్థా- సంస్థితిః బ్రహ్మసంస్థత్వమ్. తచ్చ సర్వేషాం సంభవత్యేవ. బ్రహ్మనిష్ఠావికలాః కేవలాశ్రమిణః పుణ్యలోకభాజః; తేష్వేవ బ్రహ్మనిష్ఠోఽమృతత్వభాగ్భవతి. తదేతద్విస్పష్టముక్తం భగవతా పరాశరేణ 'ప్రాజాపత్యం బ్రాహ్మణానా'మిత్యారభ్య 'బ్రాహ్మం

సన్న్యాసినాం స్మృత'మిత్యన్తేన వర్ణానామాశ్రమాణాం చ కేవలానాం బ్రహ్మలోకప్రాప్త్యన్తం ఫలమభిధాయ 'ఏకాన్తినస్సదా బ్రహ్మధ్యాయినో యోగినో హి యే, తేషాం తత్పరమం స్థానం యద్వై పశ్యన్తి సూరయ'ఇతి తేష్వేవ బ్రహ్మనిష్ఠానాం బ్రహ్మప్రాప్తిమభిదధతా. **అతో గృహస్థాశ్రమతుల్యాః ఊర్ధ్వరేతస ఆశ్రమా అపి దృశ్యన్త ఇతి తేఽప్యనుష్ఠేయాః.** 'యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసత'ఇతి చ అరణ్య ఇతి తపఃప్రధానాశ్రమప్రాప్త్యపేక్షత్వాత్ దేవయానవిధానస్య తత్రాపి తత్ప్రాప్తిరఙ్గీకరణీయా. 19.

శ్రీ.భా:- గృహస్థాశ్రమమువలె నితరాశ్రమములును అనుష్ఠేయములని వ్యాసులు తలచుచున్నారు. పూర్వపక్షికభిమతమగు గృహస్థాశ్రమమువలె నిరాశ్రమములుగూడ శ్రుతులందుచెప్పబడెను. 'త్రయో ధర్మస్కంధాః' అనుశ్రుతివాక్యము బ్రహ్మనిష్ఠను స్తుతించుటకై గృహస్థాశ్రమమును పరామర్శించుటవలె నితరాశ్రమములను గూడ పరామర్శించు చున్నది. ఇట్లీ శ్రుతి బ్రహ్మనిష్ఠను స్తుతించుటకై గృహస్థాశ్రమమును పరామర్శించుచున్నదని అంగీకరించుచో గృహస్థాశ్రమము ఇంతకు ముందొకచోట విధింపబడినదై ఇచట అనువదింపబడుచున్నదని అంగీకరింప వలెను. ఇచ్చట చెప్పబడిన ఇతరాశ్రమములుకూడ అట్టివే. ఈశ్రుతి యందు చెప్పబడిన యజ్ఞము, అధ్యయనము, దానము, తపస్సు బ్రహ్మచర్యము ఇవన్నియు గృహస్థాశ్రమధర్మములేయని చెప్పజాలము. ఇవన్నియు గృహస్థాశ్రమధర్మములేయన్నచో 'త్రయో ధర్మస్కంధాః' అనుశ్రుతివాక్యము ధర్మాశ్రయములు (ఆశ్రమములు) మూడనుటయు ఆపై వీనిని ఒకటి రెండు మూడుగ విభజించుటయు అనుపపన్నము. కావున ఈ శ్రుతియందు చెప్పబడిన ధర్మములలో యజ్ఞాధ్యయనదానములు మాత్రము గృహస్థాశ్రమధర్మములు. అధ్యయనమనగా వేదాభ్యాసమని అర్థము. తపస్సు కాయక్లేశ సాధ్యముగాన అది వానప్రస్థసన్న్యాసాశ్రమస్థుల ధర్మము. బ్రహ్మచర్యము బ్రహ్మచర్యాశ్రమధర్మము. ఇట్లీవాక్యము బ్రహ్మచర్యాది నాలుగుఆశ్రమములను చెప్పినది. మరియు 'బ్రహ్మసంస్థోఽమృతత్వమేతి' అను తర్వాతి వాక్యమున 'బ్రహ్మసంస్థ'శబ్దము 'బ్రహ్మణి సమ్యక్ తిష్ఠతి'అనువ్యుత్పత్తి సిద్ధమైనదిగాన అది యౌగికశబ్దము. కావున నది బ్రహ్మనిష్ఠుడుగానుండు స్థితిని తెల్పునది. అట్టిస్థితి బ్రహ్మచర్యాది చతురాశ్రమముల వారికిని సంభవము. కావున నిది అందరికిని సమానమే. కనుక 'త్రయో ధర్మస్కంధాః'మొదలు, 'బ్రహ్మసంస్థోఽమృతత్వమేతి' అనువరకును ఈశ్రుతివాక్యము బ్రహ్మనిష్ఠలేక కేవల బ్రహ్మచర్యాద్యాశ్రమధర్మములను మాత్రము అనుష్ఠించువారు పుణ్యలోకములను పొందుచున్నారనియు, అట్టి బ్రహ్మనిష్ఠనుగూడ గల్గియున్నట్టి ఆశ్రమధర్మనిష్ఠులు మోక్షమును బొందుచున్నారనియు తెల్పుచున్నది. శ్రీపరాశరులుగూడ 'ప్రాజాపత్యం బ్రాహ్మణానామ్'అనిమొదలిడి 'బ్రాహ్మం సన్న్యాసినాం స్మృతమ్'అనువరకు కేవలవర్ణాశ్రమధర్మములను మాత్రమనుష్ఠించువారికి చతుర్ముఖబ్రహ్మలోకప్రాప్తి వరకు ఫలములనుచెప్పి, ఆపై 'ఏకాన్తినస్సదా బ్రహ్మధ్యాయినో యోగినో హ్యేతేషాం తత్పరమం స్థానం యద్వై పశ్యంతి సూరయః' అనుశ్లోకమున. అట్టి ఆశ్రమధర్మనిష్ఠులలో ఏకాంతమున ఎల్లపుడు పరబ్రహ్మనుధ్యానించునట్టి యోగులు నిత్యసూరులచే ఎల్లపుడు సేవింపబడుచుండు పరమపదమును పొందుచున్నారనుచు ఇంతకు పూర్వము చెప్పబడిన బ్రహ్మచర్యాది నాలుగు ఆశ్రమములవారిలో బ్రహ్మధ్యానపరులకుమోక్షమును చెప్పుటచే ఈపై శ్రుతిచే చెప్పబడిన అంశమునే స్పష్టపరచిరి. ఇట్లు గృహస్థాశ్రమమువలె తదితరములగు ఊర్ధ్వరేతస్కాశ్రమములు గూడ శాస్త్రములయందు కన్పడుటచే నివియు అనుష్ఠేయములు. 'యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే' అను శ్రుతి వాక్యముచే విధింపబడిన దేవయానము ఆ శ్రుతియందలి 'అరణ్యే' అనుశబ్దముచే తెల్పబడిన తపస్సు ప్రధానముగాగల వానప్రస్థ సన్న్యాసాశ్రమములతో సంబంధించినదిగాన నిచటను వానప్రస్థ సన్న్యాసాశ్రమములు వినబడుచున్నవని అంగీకరింపవలెను.

పరామర్శపక్షే విధానపక్షే చ గృహస్థాశ్రమతుల్యమేషామప్యనుష్ఠేయత్వమిత్యుపపాద్య విధిరేవాయమాశ్రమాణాం సర్వేషాం నానువాద ఇత్యుపపాదయితుమాహ --

అవ:- అనువాదపక్షమునగాని విధిపక్షమునగాని గృహస్థాశ్రమమువలె తదితరములగు ఊర్ధ్వరేతస్కాశ్రమములు గూడ అనుష్ఠేయములని పూర్వసూత్రముచే ప్రతిపాదించి ఇపుడాశ్రమము లిచట విధింపబడుచున్నవేగాని, అనువదింపబడుటలేదని ఉపపాదించుటకై-

438. విధిర్వా ధారణవత్ 3-4-20.

టీ:- ధారణవత్ = ఉపరిధారణమువలెనే, విధిః-వా = (స్కంధశ్రుతి) ఆశ్రమవిధి పరమే.

తా:- స్కంధశ్రుతి ఉపరిధారణమునుగూర్చిన శ్రుతివలె విధిపరమే యనదగును.

వాశబ్దోऽవధారణార్థః. విధిరేవాయమాశ్రమాణామ్. ధారణవత్. యథాదిష్ఠాగ్నిహోత్రే 'అధస్తాత్ సమిధం ధారయన్ననుద్రవేదుపరి హి దేవేభ్యో ధారయతీ'త్యత్రానువాదసరూపాదపి వాక్యాదుపరి ధారణస్యాప్రాప్తత్వాద్విధిరాశ్రీయతే. తదుక్తం శేషలక్షణే 'విధిస్తు ధారణేऽపూర్వత్వా'దితి. తథాత్రాప్యప్రాప్తత్వాద్విధిరేవాశ్రయణీయః. 'బ్రహ్మచర్యం సమాప్య గృహీ భవేత్ గృహాద్వనీ భూత్వా ప్రవ్రజేత్ యది వేతరథా బ్రహ్మచర్యాదేవ ప్రవ్రజేత్ గృహాద్వా వనాద్వా యదహరేవ విరజేత్ తదహరేవ ప్రవ్రజే'దితి జాబాలానామాశ్రమవిధిమసన్తమివ కృత్వైతేష్వన్యపరేష్వపి వాక్యేష్వాశ్రమప్రాప్తిరవశ్యాశ్రయణీయేత్యుపపాదితమ్. ఏవమాశ్రమాన్తరవిధానాదృణశ్రుతిర్యావజ్జీవశ్రుతిరపవాదశ్రుతిశ్చావిరక్తవిషయా ఏవేతి వేదితవ్యాః అన్యాశ్చ బ్రహ్మవిదః కర్మణామా ప్రయాణాదవశ్యకర్తవ్యతావిధాయిన్యః శ్రుతయః స్మృతయశ్చ స్వస్వాశ్రమధర్మవిషయాః.. అత ఊర్ధ్వరేతస్సు చ బ్రహ్మవిద్యావిధానాద్విద్యాతః పురుషార్థ ఇతి సిద్ధమ్. 20. (ఇతి పురుషార్థాధికరణమ్,1.)

శ్రీ.భా:- 'అధస్తాత్సమిధం ధారయన్నను ద్రవేదుపరి దేవేభ్యో ధారయతి' అను శ్రుతి మహాపితృయజ్ఞమందలి ప్రేతాగ్నిహోత్రమున స్రుక్కులతోనుంచబడిన హవిస్సును ఆవహనీయాగ్నివద్దకు తీసుకొనిపోవుచున్నపుడు ఆ హవిస్సునకు క్రింద సమిధను ధరించి పోవలెను. దేవతా కర్మలయందు కర్త సమిత్తును హవిస్సునకు పైభాగమున ధరించునుగదా, అనితెల్పుచున్నది.ఐతే యీ శ్రుతి అనువాదరూపమైనదైనను ఈవాక్యముచే అధోధారణమువలె ఉపరిధారణగూడవిధింపబడుచున్నదా? లేక ఉపరిధారణమనువదింపబడుచున్నదా? యని శంకించి ఉపరిధారణము ఇంతకుముందెచ్చటను విధింపబడకపోవుటచే అప్రాప్తమైనదిగాన అదియు నావాక్యముచే విధింపబడుచున్నదని శేషలక్షణమున 'విధిస్తు ధారణే పూర్వత్వాత్' అనుసూత్రమున తెల్పబడెను. అట్లే ఇచటను 'త్రయో ధర్మస్కంధాః' అనుశ్రుతియందు చెప్పబడిన బ్రహ్మచర్యాద్యాశ్రమములు మరేతావునను విధింపబడినట్లు కన్పించకపోవుటచే అప్రాప్తములు. కావున అవి ఈ శ్రుతిచే విధింపబడుచున్నవనుట యుక్తము. 'బ్రహ్మచర్యం సమాప్య గృహీ భవేత్' బ్రహ్మచర్యమును సమాప్తిచేసి గృహస్థాశ్రమము అవలంబింపవలెను. గృహస్థై వానప్రస్థుడై అపై సన్యసింపవలెను. అట్లుగాక బ్రహ్మచర్యమునుండియే సన్యసింపవలెను. అనగా ఏ రోజున వైరాగ్యముగల్గుచున్నదో అప్పుడే సన్యసింపవలెనను, జాబాలవాక్యమున్నను దానిని లేనిదానివలెజేసి 'త్రయో ధర్మస్కంధాః'ఇత్యాదిశ్రుతివాక్యములు అన్యపరములైనను, అనగా బ్రహ్మసంస్థమ స్తుతించుటయే ప్రధానముగాగలవైనను వాటియందే బ్రహ్మచర్యాది చతురాశ్రమములు విధింపబడినట్లు అవశ్యమంగీకరింపదగునని ఈ సూత్రము ప్రతిపాదించు చున్నది. ఇట్లు కర్మ ప్రధానమగు గృహస్థాశ్రమమేగాక, (కర్మ ప్రధానములుగాని) బ్రహ్మచర్య, వానప్రస్థ, సన్యాసాశ్రమములుగూడ శ్రుతులయందు విధింపబడుటచే ఋణశ్రుతియు (దేవాదిఋణములను తీర్చుకొనుటకై యజ్ఞాదికర్మల జేయవలెనను శ్రుతియు) యావజ్జీవశ్రుతియు, (బ్రతికియున్నంత కాల ము కర్మలన్నాచరింప వలెనను శ్రుతియు) అపవాదశ్రుతియు (కర్మత్యాగమును నిషేధించుశ్రుతియును) సంసారమునుండి విరక్తులుగానివారినిగూర్చినవేయని తెలియునది. కావున బ్రహ్మవేత్తలకుగూడ శరీరవియోగమువరకు కర్మలనుష్ఠేయములని విధించు ఇతరశ్రుతులును స్మృతులును

వారివారి ఆశ్రమధర్మములను మాత్రమే ఇట్లు విధించుచున్నవి. ఇట్లు కర్మరహితులగు ఊర్ధ్వరేతస్కులకు బ్రహ్మవిద్య విధింపబడుటచే అది కర్మాంగము కానేరదు. కావున బ్రహ్మవిద్యయే పురుషార్థహేతువని సిద్ధము. (పురుషార్థాధికరణము ముగిసెను-1)

110. స్తుతిమాత్రాధికరణమ్ 3-4-2

439. స్తుతిమాత్రముపాదానాదితిచేన్నాపూర్వత్వాత్ 3-4-21.

టీ:- ఉపాదానాత్ = కర్మాంగములగు ఉద్గీథాదులనవలంబించుటవలన, స్తుతిమాత్రమ్ = (రసతమత్వాదిశ్రుతి) కేవలమర్థవాదము, ఇతిచేత్ = ఇట్లన్నచో, అపూర్వత్వాత్ = అపూర్వమగుటచే, న = అట్లుగాదు.

తా:-కర్మాంగములగు ఉద్గీథాదుల నవలంబించి రసతమత్వాదిగుణములు చెప్పబడుటచే నవిస్తుత్యర్థములన్నచో అట్లనరాదు. ఏలనన, ఆ గుణములు ప్రమాణాంతరములచే లభించకపోవుటచే విధ్యర్థములనదగును.

ఇదమిదానీం చిన్త్యతే 'స ఏష రసానాం రసతమః పరమః పరార్థ్యోऽష్టమో యదుద్గీథ'ఇత్యేవంజాతీయకాని వాక్యాని క్రత్వవయవభూతోద్గీథాదిస్తుతిమాత్రపరాణి, ఆహోస్విదుద్గీథాదిషు రసతమాదిదృష్టివిధానార్థానీతి. అత్ర ప్రతిపాదిత ముపాసనపరత్వమఙ్గీకృత్యోపాసనస్య పురుషార్థత్వేన క్రతుషూపాదానానియమ ఉక్తః. కిం యుక్తమ్? స్తుతిమాత్రపరాణీతి. కుతః? ఉద్గీథాద్యుపాదానాత్. క్రత్వఙ్గభూతాని హ్యుద్గీథాదీన్యుపాదాయ తేషాం రసతమాదిత్వం ప్రతిపాదితమ్. యథా జుహ్వాదీనాం పృథివ్యాదిత్వం ప్రతిపాదయతో వచనస్య 'ఇయమేవ జుహూః స్వర్గో లోక ఆవహనీయ'ఇత్యాదికస్య తత్స్తుతిమాత్రపరత్వం, తథేహాపి. తదిదమాశఙ్కతే స్తుతిమాత్రముపాదానాదితి చేదితి. ఉద్గీథాద్యుపాదానాత్ తత్స్తుతిమాత్రమేవైషాం వాక్యానాం వివక్షితమితి చేత్, అత్రోత్తరం-నాపూర్వత్వాదితి. న స్తుతిమాత్రత్వముపపద్యతే. కుతః? అపూర్వత్వాత్- అప్రాప్తత్వాత్. న హ్యుద్గీథాదయో రసతమాదితయా ప్రమాణాన్తరేణ ప్రతిపన్నాః, యేన తత్ప్రశస్త్యబుద్ధ్యుత్పత్త్యర్థం రసతమాదిత్వేనానూద్యేరన్. న చోద్గీథాదివిధిరత్ర సన్నిహితః, యేన 'ఇయమేవ జుహూః స్వర్గో లోక ఆహవనీయ' ఇత్యాదివత్తదేకవాక్యత్వేన యయా కయాచన విధయా తత్స్తుతిపరత్వమాశ్రీయేత. అతః క్రతువీర్యవత్త్వాదిఫలసిద్ధ్యర్థముద్గీథాదిషు రసతమాదిదృష్టివిధానమేవ న్యాయ్యమ్. 21.

శ్రీ.భా:- ఛందోగులు 'స ఏష రసానాం రసతమః పరమః పరార్థ్యోऽష్టమో యదుద్గీథః'ఉద్గీథము రసతమమైనవదనియు, పరమాత్మోపాసనకు ముఖ్యస్థానమైనదనియు పృథివ్యాదిభూతములందు నిరూపింపబడిన రసతమత్వాదిసంఖ్యలలో ఎనిమిదవదియై దానికంటె అధికము సారతమము మరొకటి లేనిదని ఇట్లు చెప్పుచున్నారు. ఇచటనొక సంశయము గలదు.

శంక- ఈ పైవాక్యములు క్రత్వంగములగు ఉద్గీథాదులను స్తుతించుటకై ఈ విధముగ చెప్పుచున్నవా? కాక నివి, యుద్గీథాదులను రసతమత్వాది గుణయుక్తము లనెడి భావనతో ఉపాసింపవలెననెడి విధిని తెల్పుచున్నవా?

పూర్వపక్షము- కర్మాంగములగు ఉద్గీథాదులనుగూర్చి రసతమత్వాది గుణములను చెప్పునవి అగుటచే ఈ వాక్యములు స్తుతి పరములు. ఎట్లన్న, 'ఇయమేవ జుహూః స్వర్గలోకమావహనీయః'అను శ్రుతి వాక్యము ఈ జుహువు భూమియే ఆవహనీయము స్వర్గలోకమేయనుచు జుహ్వాదులనవలంబించి పృథివ్యాదులను ప్రతిపాదించుటచే జుహ్వాది స్తుతిపరములుగ గ్రహింపబడుటలేదా? అట్లే ఈ శ్రుతివాక్యములు కర్మాంగభూతములగు ఉద్గీథాదులనవలంబించి రసతమత్వాది గుణములను ప్రతిపాదించుచుండుటచేనవి ఉద్గీథాదులను స్తుతించునవనుట యుక్తమన్నచో,

సిద్ధాంతము- పైనచెప్పినశ్రుతులు ఉద్గీథాదులను స్తుతించుటకై ప్రవర్తించినవిగావు. ఇంతకు ముందు ఏదైన ప్రమాణముచే ఉద్గీథాదులు రసవత్తరములని తెల్పినచో ఆ విషయమై విశ్వాసమును గల్గించుటకై ఈ శ్రుతులు ఉద్గీథాదులను స్తుతించున వనవచ్చును. ఈఉద్గీథాదులు రసతమత్వాది గుణయుక్తములని ఏ ప్రమాణముచేతను చెప్పియుండలేదు. మరియు ఉద్గీథాదులను విధించువాక్యము 'స ఏష రసతమః'అను శ్రుతి వాక్యమునకు

సమీపమునలేదు. అట్లున్నచో నిది దానితో ఏకవాక్యత గలదగుటచే 'ఇయమేవ జుహూః'అనువాక్యము జుహ్వాదుల పృథివ్యాదులుగ ప్రతిపాదించుచు వాటిని స్తుతించునదైనట్లు 'స ఏష రసతమః'అను వాక్యముగూడ ఏదొకవిధమున స్తుతిపరమని గ్రహింపవచ్చును. కనుక క్రతువులను ఎక్కువగ ఫలమునిచ్చుటలో సమర్థములుగ జేయుటకై క్రత్వంగములగు ఉద్గీథాదులను రసతమత్వాది గుణములు గలవానినిగ ఉపాసింపవలెనని 'స ఏష రసానాం రసతమః' అను వాక్యము విధించుచున్నదనుట యుక్తము.

440. భావశబ్దాచ్చ 3-4-22.

టీ:- భావశబ్దాచ్చ = విధివచనమువలనను, రసతమాదిశ్రుతులు ఉపాసనావిధానముకొరకు.

తా:- 'ఉద్గీథముపాసీత'అనుశ్రుతులలో విధివాచకశబ్దములు వినబడుటవలనను రసతమత్వాది ప్రతిపాదన శ్రుతులు ఉపాసనవిధానార్థములు.

'ఉపాసీతే'త్యాది భావశబ్దాచ్చ విధిపరత్వమేవ న్యాయ్యమ్. విధిప్రత్యయయుక్తో హి క్రియాశబ్దో విధేయమేవ స్వార్థమవగమయతి. తస్మాదుపాసనవిధానార్థా ఏతాః శ్రుతయః. 22. (ఇతి స్తుతిమాత్రాధికరణమ్, 2)

శ్రీ.భా:- 'ఉద్గీథముపాసీత'అనువాక్యమందు ఉపాసీతయని విధిశబ్దము వినబడుటచే ఈవాక్యము విధిపరములనుట తగును. విధిప్రత్యయయుక్తమైన క్రియాశబ్దము విధిని తెల్పును. కనుక ఈశ్రుతులు ఉపాసనమును విధించునవియే. (స్తుతిమాత్రాధికరణము ముగిసెను-2.)

111. పారిప్లవార్థాధికరణము 3-4-3

441. పారిప్లవార్థా ఇతి చేన్న విశేషితత్వాత్ 3-4-23.

టీ:- (ఆఖ్యాయికాః = కథలు) పారిప్లవార్థాః ఇతిచేత్ = పారిప్లవార్థములన్నచో, న = సరిగాదు. (ఏలనన) విశేషితత్వాత్ = ప్రత్యేకముగ చెప్పబడినందున.

తా:- ఆఖ్యాయికలు పారిప్లవార్థములన్నచో నదియుక్తముగాదు. అవి ప్రత్యేకముగచెప్పబడినవి.

'ప్రతర్దనో హ వై దైవోదాసిరిన్ద్రస్య ప్రియం ధామోపజగామ', 'శ్వేతకేతుర్హారుణేయ ఆస'ేత్యేవమాదీని వేదాన్తేష్వాఖ్యానాని కిం పారిప్లవప్రయోగార్థాని, ఉత విద్యావిశేషప్రతిపాదనార్థానీతి చిన్తాయాం 'ఆఖ్యానాని శంసన్తీ'త్యాఖ్యానానాం పారిప్లవే వినియోగాన్న విద్యాప్రధానత్వం న్యాయమితి చేత్, న సర్వాణ్యాఖ్యానాని పారిప్లవప్రయోగే వినియోగమర్హన్తి; కుతః? విశేషితత్వాద్వినియోగస్య. 'ఆఖ్యానాని శంసన్తీ'త్యుక్త్వా తత్రైవ 'మనుర్వైవస్వతో రాజే'త్యాదినా మన్వాదీనామాఖ్యానాని విశేష్యన్తే; అతస్తేషామేవ తత్ర వినియోగ ఇతి గమ్యతే. తస్మాన్న సర్వా వేదాన్తేష్వాఖ్యానశ్రుతయః పారిప్లవప్రయోగార్థాః, అపితు విద్యావిధ్యర్థాః. 23.

శ్రీ.భా:- 'ప్రతర్దనో హ వై దైవోదాసిరింద్రస్య ప్రియం ధామోపజగామ', 'శ్వేతకేతుర్హారుణేయ ఆస' ఇట్లు వేదాంతపఠితములగు ఆఖ్యాయికలు పారిప్లవప్రయోగార్థములా? కాక సన్నిహితవిద్యావిశేషమును ప్రతిపాదించునవా? (పారిప్లవమనగా అశ్వమేధమున స్వపుత్రాది పరివృతుడైన రాజునకు నా విదాఖ్యాయికలను చెప్పుట పారిప్లవమనబడును.)

పూర్వపక్షము- 'ఆఖ్యానాని శంసంతి'అనువిధివాక్యము ఆఖ్యాయికలు పారిప్లవమందు ప్రయోగింపబడవలెనని విధించుటచే అవి విద్యాప్రధానములనుట న్యాయముగాదన్నచో,

సిద్ధాంతము- ఆఖ్యాయికలన్నియును (వేదాంతపఠితములగు ఆఖ్యాయికలు) పారిప్లవార్థములనుటతగదు. ఏలనన, పారిప్లవసంబంధులగు ఆఖ్యాయికలు ప్రత్యేకముగ చెప్పబడినవి. శ్రుతి 'ఆఖ్యానాని శంసంతి'అని ప్రారంభించి 'మనుర్వైవస్వతో రాజా' ఇత్యాది వాక్యములచే మన్వాద్యాఖ్యాయికలను మాత్రమే పారిప్లవార్థముగ ప్రయోగించ వలెనని విశేషించి చెప్పుచున్నది. కనుక నట్టి మన్వాద్యాఖ్యాయికలు మాత్రము పారిప్లవమున

ప్రయోగించబడుచున్నవని స్పష్టము. కనుక వేదాన్తపఠితములగు నాఖ్యాయికలన్నియును పారిప్లవార్థమున ప్రయోగింపబడునవిగావు. ఐతేనవి విద్యావిశేషమును విధించుటకై ఉపయోగింపబడుచున్నవి.

442. తథా చైకవాక్యోపబంధాత్ 3-4-24.

టీ:- తథా చ = అట్లగునేని, ఏకవాక్యోపబన్ధనాత్ = ఏకవాక్యత సిద్ధించుటవలన.

తా:- అట్లగుచో ఏకవాక్యత సిద్ధించును.

'ఆత్మా వా అరే ద్రష్టవ్యః'ఇత్యాదివిధినైకవాక్యతయోపబన్ధాచ్ఛాఖ్యానానాం విద్యావిధ్యర్థాన్యేవ తానీతి గమ్యతే; యథా 'సోఽరోదీ'దిత్యేవమాదేః కర్మవిధ్యర్థత్వం, న పారిప్లవార్థత్వమ్. 24. (ఇతి పారిప్లవార్థాధికరణమ్, 3)

శ్రీ.భా:-వేదాన్తపఠితములగు ఆఖ్యాయికలకు 'ఆత్మా వారే ద్రష్టవ్య'అను విద్యా ప్రతిపాదకవాక్యములతో నేకవాక్యత కన్పడుచున్నందున నవి విద్యావిశేష ప్రతిపాదనార్థములని విదితమగుచున్నది. ఎట్లనిన, 'సోఽరోదీత్'మొదలగు ఆఖ్యాయికలు సన్నిహితములగు కర్మవిధులకుగా నున్నవిగాని, పారిప్లవార్థములుగ లేవుగదా. అట్లే ప్రకృతమున తెలియునది. (పారిప్లవార్థాధికరణము ముగిసెను. 3.)

112. అగ్నీన్ధనాధికరణమ్ . 3-4-4

443. అత ఏవ చాగ్నీన్ధనాద్యనపేక్షా. 3-4-25.

టీ:- అతఏవ = కనుకనే, విద్యా = ఊర్ధ్వరేతస్కాద్యాశ్రమస్థుల బ్రహ్మవిద్య, అగ్నీన్ధనాద్యనపేక్షా = అగ్న్యాధానాది కర్మల నపేక్షించునదికాదు.

తా:-కనుకనే ఊర్ధ్వరేతస్కాద్యాశ్రమస్థులకుగల బ్రహ్మవిద్యకు అగ్న్యాధానాది కర్మముల సహకార మనావశ్యకము.

స్తుతిప్రసఙ్గాదవాన్తరసఙ్గతివిశేషేణార్థద్వయం చిన్తితమ్. విద్యావన్త ఊర్ధ్వరేతస ఆశ్రమిణస్సన్తీత్యుక్తమ్. 'ఊర్ధ్వరేతస్సు చ శబ్దే హి'త్యాదిభిస్సూత్రైః. ఇదానీమూర్ధ్వరేతసో యజ్ఞాద్యభావాత్తదఙ్గికా విద్యా న సంభవతీత్యాశఙ్క్యాహ అత ఏవ చాగ్నీన్ధనాద్యనపేక్షేతి. యత ఊర్ధ్వరేతస ఆశ్రమిణో విద్యాసమ్బన్ధిత్వేన శ్రుత్యా పరిగృహ్యన్తే 'బ్రహ్మసంస్థోఽమృతత్వమేతి', 'యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే', 'ఏతమేవ ప్రవ్రాజినో లోకమిచ్ఛన్తః ప్రవ్రజన్తి', 'యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి'ఇత్యాదికయా; అత ఏవోర్ధ్వరేతస్సు విద్యా అగ్నీన్ధనాద్యనపేక్షా. అగ్నీన్ధనమ్-అగ్న్యాధానమ్. ఆధానపూర్వకాగ్నిహోత్ర దర్శపూర్ణమాసాది కర్మానపేక్షా తేషు విద్యా; కేవలస్వాశ్రమవిహితకర్మాపేక్షేత్యర్థః. 25. (ఇతి అగ్నీన్ధనాద్యధికరణమ్, 14)

శ్రీ.భా:-ప్రథమాధికరణమున స్తుత్యర్థప్రసక్తిరాగా ప్రసంగవశమున ద్వితీయతృతీయాధికరణములందు ఉద్గీథాదులను రసతమములుగ ననుసంధించుకొనవలెననెడిది విధిగానిస్తుతిగాదనియు వేదాన్తపఠితములగు నాఖ్యాయికలు విద్యావిశేష స్థాపకములుగాని , పారిప్లవార్థములుగావనియు నీ రెండు విషయములను ప్రతిపాదించిరి. ప్రథమాధికరణమందలి 'ఊర్ధ్వరేతస్సు చ శబ్దే హి'ఇత్యాది సూత్రములచే ఊర్ధ్వరేతస్కాశ్రమనిష్ఠులు బ్రహ్మవిద్యా వంతులుగలరని చెప్పబడెను. ఊర్ధ్వరేతస్కాశ్రమనిష్ఠులకు యజ్ఞాదికర్మలు లేవుగాన, నట్టి కర్మములచే సాధింప బడెడి బ్రహ్మవిద్య వారికి సంభవముగాదని శంకింపగా, జెప్పుచున్నారు.

ఊర్ధ్వరేతస్కాశ్రమనిష్ఠులు బ్రహ్మవిద్యతో సంబంధించినట్లు శ్రుతులచే తెలియుచున్నది. 'బ్రహ్మసంస్థోఽమృతత్వమేతి', 'ఏతేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే' ఇత్యాది ఛాందోగ్యవాక్యములు ఏయాశ్రమమునందున్నను బ్రహ్మవిద్యా నిష్ఠుడు జన్మమరణరహితమగు మోక్షము బొందుచుండెననియు, శ్రద్ధతో అరణ్యమున తపస్సను బ్రహ్మమునుపాసించు వారు బ్రహ్మను బొందుదురనుటచే 'ఏతమేవ ప్రవ్రాజినో లోకమిచ్ఛంతః ప్రవ్రజంతి' అను బృహదారణ్యవాక్యము సన్యాసులు బ్రహ్మప్రాప్తినిగోరి తమఆశ్రమమును స్వీకరింతురనియుండుటచే 'యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి' అను కఠోపనిషద్వాక్యము మొదలు జనులీ బ్రహ్మప్రాప్తినిగోరి బ్రహ్మచర్యము ననుష్ఠింతురనియు, నిట్లు చెప్పుటవలన ఊర్ధ్వరేతస్కాశ్రమనిష్ఠులకు బ్రహ్మవిద్యతో సంబంధమున్నట్లు

శ్రుతులవల్లనే స్పష్టమగు చున్నది. కనుక ఊర్ధ్వరేతస్కాశ్రమ నిష్ఠులకు బ్రహ్మ విద్య తత్సాధన భూతములగు అగ్న్యాధానాది కర్మములనపేక్షింపకయే కల్గుచున్నది. అనగా వారు, బ్రహ్మవిద్యాప్రాప్తికిగా అగ్న్యాధాన పూర్వకములగు అగ్నిష్టోమీయదర్శపూర్ణమాస్యాదికర్మముల నాచరింపనవుసరములేదు. ఊర్ధ్వరేతస్కుడుగాని సాధారణునికిమాత్రమే బ్రహ్మవిద్యాప్రాప్తికిగాను యజ్ఞాదివిహితకర్మముల నాచరింపవలెననుట. (అగ్నీన్ధనాద్యధికరణము ముగిసెను. 4.)

113. సర్వాపేక్షాధికరణమ్ 3-4-5

444. సర్వాపేక్షా చ యజ్ఞాది శ్రుతేరశ్వవత్. 3-4-26.

టీ:- యజ్ఞాదిశ్రుతేః = యజ్ఞేన దానేనేత్యాది శ్రుతినిబట్టి, సర్వాపేక్షా చ = విద్య సర్వాశ్రమకర్మాపేక్షగలది, ఎట్లనిన, అశ్వవత్ = గుఱ్ఱమువలెనే.

తా:- యజ్ఞేన దానేనేత్యాది శ్రుతినిబట్టి విద్య సర్వాశ్రమకర్మములనపేక్షించునదని తెలియును.

యది విద్యా యజ్ఞాద్యనపేక్షైవామృతత్వం సాధయతి, తర్హి గృహస్థేష్వపి తదనపేక్షైవ సాధయితుమర్హతి. యజ్ఞాదిశ్రుతిరపి 'వివిదిషన్తీ'తి శబ్దాత్ కర్మణో వేదనాఙ్గతాం న ప్రతిపాదయతీతి. అత ఆహ సర్వాపేక్షేతి యజ్ఞాదిసర్వకర్మాపేక్షైవ విద్యా కర్మవత్సు గృహస్థేషు. కుతః? యజ్ఞాదిశ్రుతేః. 'తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసాఽనాశకేన'ఇత్యాదినా యజ్ఞాదయో హి విద్యాఙ్గత్వేన శ్రూయన్తే. యజ్ఞాదినా వివిదిషన్తి-వేదితుమిచ్ఛన్తి; యజ్ఞాదిభిర్వేదనం ప్రాప్తుమిచ్ఛన్తీత్యర్థః. యజ్ఞాదీనాం జ్ఞానసాధనత్వే సత్యేవ యజ్ఞాదిభిః జ్ఞానం ప్రాప్తుమిచ్ఛన్తీతి వ్యపదేశ ఉపపద్యతే. యథా అసేర్హననసాధనత్వే సతి అసినా జిఘాంసతీతి వ్యపదేశః. అతో యజ్ఞాదీనాం జ్ఞానసాధనత్వమవగమ్యతే. జ్ఞానం చ వాక్యార్థజ్ఞానాదర్థాన్తరభూతం ధ్యానోపాసనాదిశబ్దవాచ్యం విశదతమప్రత్యక్షతాపన్నస్మృతిరూపం నిరతిశయప్రియమహరహరభ్యాసాధేయాతిశయమాప్రయాణాదను వర్తమానం మోక్షసాధనమిత్యుక్తమస్మాభిః పూర్వమేవ. వక్ష్యతి చ 'ఆవృత్తిరసకృదుపదేశా'దిత్యాదినా. ఏవంరూపం చ ధ్యానమహరహరనుష్ఠీయమానైః నిత్యనైమిత్తికకర్మభిః పరమపురుషారాధనరూపైః పరమపురుషప్రసాదద్వారేణ జాయత ఇతి యజ్ఞాదినా వివిదిషన్తీతి శాస్త్రేణ ప్రతిపాద్యతే. అతః కర్మవత్సు గృహస్థేషు యజ్ఞాదినిత్యనైమిత్తికసర్వకర్మాపేక్షా విద్యా. (అశ్వవత్) యథా గమనసాధనభూతోఽశ్వః స్వపరికరబన్ధపరికర్మాపేక్షః, ఏవం మోక్షసాధనభూతాఽపి విద్యా నిత్యనైమిత్తికకర్మపరికరాపేక్షా. తదిదమాహ స్వయమేవ భగవాన్ 'యజ్ఞో దానం తపః కర్మ న త్యాజ్యం కార్యమేవ తత్, యజ్ఞో దానం తపశ్చైవ పావనాని మనీషిణామ్.''యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతమ్, స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః. 'ఇతి. 26. (ఇతి సర్వాపేక్షాధికరణమ్, 5) (యజ్ఞదానతపఃకర్మేతి గీతాపాఠః ।)

పూర్వపక్షము- బ్రహ్మవిద్య ఊర్ధ్వరేతస్కుల విషయమై యజ్ఞాది కర్మలనపేక్షించకయే మోక్షసాధనమగునట్లు, గృహస్థుని విషయమునను అట్లే యజ్ఞాదికర్మలనపేక్షించకయే మోక్షసాధనమగునుమరియు 'యజ్ఞేన దానేన'ఇత్యాది శ్రుతివాక్యముగూడ 'వివిదిషంతి'అను శబ్దముచే యజ్ఞాదులద్వారా బ్రహ్మమును తెల్సికొనుట కిచ్ఛించుచున్నారని చెప్పుచున్నదేగాని మోక్షప్రాప్తివిషయమై బ్రహ్మవిద్యకు యజ్ఞాదులు ఉపకారకములని చెప్పుటలేదే? అనిన,

సిద్ధాన్తము - కర్మ నిష్ఠులగు గృహస్థుల విషయమై మోక్ష ప్రాప్తిని గల్గించుటకై బ్రహ్మవిద్య యజ్ఞాది కర్మల నపేక్షించుచున్నది. ఏలవన, 'తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషంతి యజ్ఞేన దానేన తపసా నాశకేన'అనుశ్రుతివాక్యము, బ్రాహ్మణులు యజ్ఞముచేత దానముచేత ఆహారనియమముతోగూడిన తపస్సుచేతను బ్రహ్మమును తెల్సికొనుటకు ఇచ్ఛించుచున్నారని యజ్ఞాంగములు బ్రహ్మవిద్యకు అంగములని తెల్పుచున్నది. ఎట్లన యజ్ఞాదులచే తెల్సికొనుటకు ఇచ్ఛించుచున్నారనగా, యజ్ఞాదులచే జ్ఞానమునుపొందుటకు ఇచ్ఛగలవారగుచున్నారని అర్థము. యజ్ఞాదులు జ్ఞానసాధనభూతములగు పక్షముననే వాటిమూలముగ జ్ఞానమును పొందగోరుచున్నారను శ్రుత్యర్థముపపన్నమగును. ఉదా:- కత్తి నరకుటకు సాధనమగుటవల్లగదా కత్తితో నరకుటకిచ్ఛ

గల్గుననుట. కనుక యజ్ఞము మొదలగునవి జ్ఞానసాధనములని ఇందు మూలముగ స్పష్టము. జ్ఞానము కేవలవేదాంతవాక్యార్థజ్ఞానరూపముగాక ధ్యానమనియు ఉపాసనమనియు సాక్షాత్కారరూపస్మృతియనియు అత్యంత ప్రియమైనదనియు ప్రతినిత్యమభ్యసించుటచే వృద్ధిపొందునదనియు, మరణపర్యంతమాచరింపదగినదనియు మోక్షసాధనమనియు ముందే చెప్పియుంటిమి. 'ఆవృత్తిరసకృదుపదేశాత్'(బ్ర.సూ.4-1-1) అనుసూత్రముచే సూత్రకారులును ఈవిషయమునిట్లు చెప్పబోవుచున్నారు. బ్రాహ్మణులు నిత్యము తామనుష్ఠించు నిత్యనైమిత్తికాది కర్మలచే సర్వేశ్వరునారాధించి వాని యనుగ్రహముచే నిట్టి ధ్యానరూపమగు జ్ఞానమునుపొందుచున్నారని 'యజ్ఞేన దానేన'అనుశ్రుతివాక్యము తెల్పుచున్నది. కనుక బ్రహ్మవిద్య కర్మిష్ఠులగు గృహస్థులవిషయమై మోక్షప్రాప్తికి హేతువగునపుడు అవశ్యముగ యజ్ఞాదికర్మలసహాయము నపేక్షించుచున్నది. ఉదా:-ప్రయాణసాధనమగు అశ్వమునకు కళ్ళెము మొదలగు ఉపకరణములావశ్యకమైనట్లు మోక్షసాధనమగు జ్ఞానమునకు యజ్ఞాది కర్మలసహాయ మపేక్షితము. భగవంతుడే యిట్లు స్వయముగచెప్పెను. 'యజ్ఞో దానం తపః కర్మ న త్యాజ్యం కార్యమేవతత్। యజ్ఞోదానం తపశ్చైవ పావనాని మనీషిణామ్' (భ.గీ.18-5) యజ్ఞదానతపస్సులను ఈకర్మలనాచరించవలసినది. వీనినెన్నడును విడువరాదు. ఈమూడును ఉపాసకులకు సాధనములు. అనగా వారియుపాసన సిద్ధించుటకై విరోధములగు ప్రాచీనకర్మలను నశింపించును. 'యతః ప్రవృత్తిర్భూతానా మ్యేన సర్వమిదం తతః। స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః॥'(భ.గీ.18-46) ఎవనివల్ల పృథివ్యాది భూతములు పుట్టుచున్నవో యెవడట్టి భూతములందంతటను వ్యాపించియున్నాడో అట్టినన్ను స్వవర్ణాశ్రమ కర్మములచే ఆరాధించి మానవుడు నన్నుచేరుటయను సిద్ధినిపొందుచున్నాడు. (సర్వాపేక్షాధికరణము ముగిసెను-5.)

114. శమదమాద్యధికరణమ్ 3-4-6

445. శమదమాద్యుపేతస్స్యాత్తథాపి తు తద్విధే స్తదంగతయా తేషామప్యవశ్యానుష్ఠేయత్వాత్ 3-4-27.

టీ:-తథాపి తు= గృహస్థుడు కర్మాదుల నాచరించుచున్నను, శమదమాద్యుపేతః = అతడు శమదమాదులు గలవాడు, స్యాత్= కావలెను, (ఏలననగా) తద్విధేః= అని విధింపబడుటచే, తదంగతయా = బ్రహ్మవిద్యాంగములుగ, తేషామపి = శమదమాదులును, అవశ్యానుష్ఠేయత్వాత్ = అవశ్యమనుష్ఠింప వలసినవగుటచే.

తా:- గృహస్థు కర్మములనాచరించుచున్నను శమదమాదులనుగూడ కల్గియుండవలెను. అవి శాస్త్రమున విధింపబడినవి. మరియు అవి బ్రహ్మవిద్యకావశ్యకములు.

గృహస్థస్య శమదమాదీన్యప్యనుష్ఠేయాన్యుత నేతి చిన్తాయామ్ అన్తరబాహ్యకరణవ్యాపారరూపత్వాత్ కర్మానుష్ఠానస్య, శమదమాదీనాం తద్విపరీతరూపత్వాచ్చాననుష్ఠేయాని.

ఇతి ప్రాప్త ఉచ్యతే-యద్యపి గృహస్థః కరణవ్యాపారరూపకర్మసు ప్రవృత్తః, తథా కపి స విద్వాన్ శమదమాద్యుపేతః స్యాత్. కుతః? తదఙ్గతయా తద్విధేః.- విద్యాఙ్గతయా తేషాం విధేః 'తస్మాదేవంవిచ్ఛాన్తో దాన్త ఉపరతస్తితిక్షుస్సమాహితో భూత్వా కత్మన్యేవాత్మానం పశ్యేత్' ఇతి. విద్యోత్పత్తేశ్చిత్తసమాధానరూపత్వేన దృష్టపరికరత్వాచ్ఛమాదీనాం, విద్యానిర్వృత్తయే తేషాం-శమాదీనామప్యవశ్యానుష్ఠేయత్వాచ్చ తాన్యప్యనుష్ఠేయాని. న చ కరణవ్యాపారతద్విపర్యయరూపత్వేన కర్మణాం శమదమాదీనాం చ పరస్పరవిరోధః భిన్నవిషయత్వాత్- విహితేషు కరణవ్యాపారః, అవిహితేషు ప్రయోజనశూన్యేషు చ తదుపశమ ఇతి. న చ కరణవ్యాపారరూపకర్మసు వర్తమానస్య వాసనావశాచ్ఛమదమాదీనాముపాదేయత్వాసంభవః, విహితానాం కర్మణాం పరమపురుషారాధనతయా తత్ప్రసాదద్వారేణ నిఖిలవిపరీతవాసనోచ్ఛేదహేతుత్వాత్. అతో గృహస్థస్య శమదమాదయోఽప్యను ష్ఠేయాః. 27. (ఇతి శమదమాద్యధికరణమ్, 6)

శంక - గృహస్థుడు శమదమాదులననుష్ఠించవలెనా? అక్కరలేదా?

పూర్వపక్షము-గృహస్థునిచే తప్పకఆచరణీయమగు వర్ణాశ్రమకర్మానుష్ఠానము అంతరింద్రియ బహిరింద్రియ వ్యాపార రూపమైనది. శమదమాదులు అంతరింద్రియ బాహ్యేంద్రియవ్యాపార విరుద్ధములు. కనుక నవి వర్ణాశ్రమకర్మానుష్ఠానపరుడగు గృహస్థునిచే నాచరణీయములుకావు.

సిద్ధాంతము- గృహస్థుడు ఇంద్రియవ్యాపారరూపకర్మలందు ప్రవృత్తుడైనను బ్రహ్మవేత్తయగునతడు శమదమాదియుక్తుడవశ్యముగ గావలెను. ఏలనన 'తస్మాదేవంవిచ్ఛాన్తో దాన్త . ఉపరతిస్తితిక్షుస్సమాహితో భూత్వాత్మన్యేవాత్మానం పశ్యేత్'అను బృహదారణ్యకవాక్యము శమదమాదియుక్తుడును, వైరాగ్యసంపన్నుడును, శీతోష్ణసుఖదుఃఖముల సహించువాడును, చిత్తఏకాగ్రతకలవాడునై తనయందు పరమాత్మను చూచునది, యనుచు శమదమాదులు విద్యాంగములుగ విధించుచున్నది. విద్యోత్పత్తిచిత్తనైశ్చల్య రూపమైనదిగదా! శమదమాదులవలన చిత్త నైశ్చల్యముగలుగుచున్నది కావున చిత్తనైశ్చల్యహేతువగు శమదమాదులు జ్ఞానసాధనములనెడి సంగతిమనమెరిగిదే. కావున బ్రహ్మవిద్యాప్రాప్తికై శమదమాదులుగూడ అనుష్ఠేయములుగాన అవియు విద్యా కామునిచే ఆచరణీయములు. వర్ణాశ్రమకర్మలు అంతరింద్రియ బాహ్యేంద్రియ వ్యాపారరూపములగుటచే శమదమాదులట్టి వ్యాపారఅభావములగుటచే కర్మలును శమదమాదులును పరస్పరము విరుద్ధములనెడి పూర్వపక్షివాదమయుక్తము. ఏలనన వానికి విషయభేదముకలదు. శాస్త్రవిహితములగు విషయములందు నియోగింపబడు ఇంద్రియవ్యాపారము కర్మము అనబడుచున్నది. శాస్త్రవిహితములుగానట్టియు నిష్ప్రయోజనము లగు విషయముల నుండి ఇంద్రియ వ్యాపారము నిరోధించుట శమదమాది రూపమైనది. ఇట్లు వర్ణాశ్రమకర్మలకును శమదమాదులకును విషయభేదముండుటచే అవి పరస్పరవిరుద్ధములు ఎంతమాత్రమునుకావు. ఎప్పుడును ఇంద్రియవ్యాపారరూపములగు కర్మలయందు ఉద్యుక్తుడైయుండు గృహస్థునికి వాసనావశమున ఇంద్రియ వ్యాపారాభావరూపమగు శమదమాద్యనుష్ఠానమసంభవమని శంకింప నక్కరలేదు. గృహస్థునిచే ఆచరింపబడు వర్ణాశ్రమకర్మములు సర్వేశ్వరారాధనరూపములు. వీటిననుష్ఠించుటచే అతడు సర్వేశ్వరునారాధించి వాని యనుగ్రహమును సంపాదించుచున్నాడు. అట్టి సర్వేశ్వరానుగ్రహమువలన గృహస్థుని విపరీతవాసనలన్నియు నశించుచున్నవి. కనుక శమదమాదులుగూడ గృహస్థునిచే ఆచరణీయములేయని సిద్ధము. (శమదమాద్యధికరణము ముగిసెను-6.)

115. సర్వాన్నానుమత్యధికరణమ్ 3-4-7

446. సర్వాన్నానుమతిశ్చ ప్రాణాత్యయే తద్దర్శనాత్ 3-4-28.

టీ:- ప్రాణాత్యయే = ప్రాణాపాయదశయందే, సర్వాన్నానుమతిః = సర్వాన్నభక్షణాద్యనుజ్ఞ (భవతి = కల్గుచున్నది) ఏలనన,. తద్దర్శనాత్ = అపుడుమాత్రమే అట్టి భక్షణము శ్రుతిచే ప్రదర్శింపబడుటవలన.

తా:- ప్రాణాపాయదశయందే సర్వాన్నభక్షణాద్యనుజ్ఞ ఈయబడినది. అట్టి దశయందు మాత్రము అభక్ష్యభక్షణము కూడునని శ్రుతిచెప్పుచున్నది.

వాజినాం ఛన్దోగానాం చ ప్రాణవిద్యాయాం 'న హ వా అస్యానన్నం జగ్ధం భవతి నానన్నం పరిగృహీతం భవతి', 'న హ వా ఏవం విది కిం చ నానన్నం భవతీ'తి ప్రాణవిదః సర్వాన్నానుమతిస్సఙ్కీర్త్యతే. కిమియం ప్రాణవిద్యానిష్ఠస్య సర్వాన్నానుమతిః సర్వదా, ఉత ప్రాణాత్యయాపత్తావితి విశయే విశేషానుపాదానాత్ సర్వదా; ఇతి ప్రాప్త ఉచ్యతే- ప్రాణాత్యయ ఇతి. చశబ్దోఽవధారణే. ప్రాణాత్యయాపత్తావేవేత్యర్థః. కుతః? తద్దర్శనాత్. దృశ్యతే హ్యన్యత్ర బ్రహ్మవిదామపి ప్రాణాత్యయాపత్తావేవ సర్వాన్నాభ్యనుజ్ఞా; కిం పునః ప్రాణవిదః. ఉషస్తిః కిల చాక్రాయణో బ్రహ్మవిదగ్రేసరో మటచీహతేషు కురుషు దుర్భిక్షదూషితేష్విభ్యగ్రామే వసన్ననశనేన ప్రాణసంశయమాపన్నః బ్రహ్మవిద్యానిష్పత్తయే ప్రాణానామనవసాదమాకాఙ్క్షమాణ ఇభ్యం కుల్మాషాన్ ఖాదన్తం భిక్షమాణస్తేన చ ఉచ్ఛిష్టేభ్యోఽన్యే న విద్యన్త ఇతి ప్రత్యుక్తః పునరపి 'ఏతేషాం మే దేహీత్యుక్త్వా తేన చేభ్యో వోచ్ఛిష్టేభ్య ఆదాయ దత్తాన్

కుల్మాషాన్ ప్రతిగృహ్యానుపానప్రతిగ్రహమిభ్యేనార్థితః','ఉచ్ఛిష్టం వై మే పీతం స్యాదితి వదంశ్చాక్రాయణః కిమేతే కుల్మాషా అనుచ్ఛిష్టా ఇతి ఇభ్యేన పర్యనుయుక్తః', 'న వా అజీవిష్యమిమానఖాదన్...కామో మ ఉదపానమి'తి కుల్మాషాఖాదనే స్వస్య ప్రాణసంశయాపత్తేస్తావన్మాత్రఖాదనేన ధృతప్రాణస్య స్వస్యోచ్ఛిష్టోదకపానం కామకారితం నిషిద్ధం స్యాదిత్యుక్త్వా స్వఖాదితశేషం జాయాయై దత్వా తయా చ రక్షితానపరేద్యుర్యాజనేనార్థిజిషయా జిగమిషుః పునరపి ప్రాణసంశయమాపన్నస్తానేవేభ్యోచ్ఛిష్టాన్ స్వోచ్ఛిష్టభూతాన్ పర్యుషితాన్ చఖాద. అతో బ్రహ్మవిదామపి ప్రాణసంశయ ఏవ సర్వాన్నానుమతిదర్శనాదత్రావిశేషేణ కీర్తితమపి ప్రాణవిదస్సర్వాన్నీనత్వం ప్రాణాత్యయాపత్తావేవేతి నిశ్చీయతే. 28.

శ్రీ.భా:- ప్రాణవిద్యాసందర్భమున వాజసనేయులు 'న హవా అస్యానన్నం జగ్ధం భవతి నానన్నం పరిగృహీతం భవతి'అనువాక్యమున ప్రాణవిద్యోపాసకునిచే భక్షింపబడినదెద్దియు అభక్ష్యముగాదని, ఛందోగులు 'న హవా ఏవంవిది కిఞ్చనానన్నం భవతి'అనువాక్యమున ప్రాణోపాసకునిచే భక్షింపరానిదెద్దియును లేదనిచెప్పుచు ప్రాణవిద్యోపాసకుడు ఎవనియన్నమునైనను తినవచ్చునని తెల్పియున్నారు. ఇట నొక సంశయముకలదు-

శంక- పైవాక్యములు ప్రాణవిద్యోపాసకుడెప్పుడైనను ఎవని యన్నమునైనను తినవచ్చుననుచున్నవా? లేక ఆకలిచే ప్రాణాపత్తునందుమాత్రమే ప్రాణవిద్యోపాసకుడెట్టైన ఎవని అన్నమునైనను తినవచ్చునా?

పూర్వపక్షము- ఈకాలమునమాత్రము ప్రాణవిద్యోపాసకుడెవనియన్నమునైను తినవచ్చునను నియమమెద్దియును నీ పైశ్రుతివాక్యములందు గన్పించనందున నతడెప్పుడుపడితే యప్పుడు ఎవని యన్నమునైనను తినవచ్చునన్నచో-

సిద్ధాంతము- ప్రాణాపదయేర్పడినపుడుమాత్రమే ప్రాణవిద్యోపాసకుడు ఎవనియన్నమైనను భుజింపవచ్చుననుట యుక్తము. ఏలనన, సామాన్యముగ బ్రహ్మవేత్తలుగూడ ప్రాణములుపోవు ఆపత్తు సంభవించినపుడు మాత్రమే ఎవనియన్నమైనను తినవచ్చునని శాఖాంతరమున చెప్పబడెను. ఇక ప్రాణవిద్యోపాసకునివిషయమై చెప్పునదేమున్నది?దీనినిగూర్చిఛాందోగ్యము నందొక ఇతిహాసముగలదు. ఒకానొకకాలమున కురుదేశమునందలి సస్యములు మిడుతలచేతను రాళ్ళవానచేతను చెడిపోవుటచే దుర్భిక్షమేర్పడెను. అపుడు చాక్రాయణముని బాలికయగు తనభార్యతోగూడ దేశాంతరమునకుపోవుచు గజపోషకుల (మావటీల) గ్రామముచేరి అచట ఆకలిచే మిక్కిలి బాధితుడై యొకమావటీనిచే సగము భక్షించబడిన మినపగుగ్గిళ్ళను యాచించి వానిలోకొన్ని తానుతిని తక్కినవాటిని తనభార్యకిచ్చెను. జలముకూడ త్రాగుమని మావటివాడీయగా నవి త్రాగక, త్రాగినచో తనకు ఉచ్ఛిష్టపానమొనర్చిన దోషము గల్గునని నిషేధించెను. అంతట మావటీడు మినపగుగ్గిళ్ళు ఉచ్ఛిష్టములుగావా? అనగా ప్రాణాపాయ దశయందుండుటచే గుగ్గిళ్ళుతిని ప్రాణము కాపాడుకొంటిని, జలపానమునకట్టి ఆవశ్యకతలేదు. కావున బుద్ధిపూర్వకముగ నీయుచ్ఛిష్టోదకమును త్రాగిన శాస్త్రనిషిద్ధకార్యమొనర్చినవాడనగుదునని చెప్పి వెడలిపోయెను. మరునాడతడు యజ్ఞమునకుపోవుచు మరల క్షుద్బాధచే తనభార్యవద్దనుంచిన గుగ్గిళ్ళనుగొని భుజించెను. అందుచే నీ ఆఖ్యాయికమునందు ఉచ్ఛిష్టోచ్ఛిష్టపర్యుషితభక్షణము తెల్పబడుటచే ప్రాణాత్యయ సమయమున ప్రాణధారణమునకై అభక్ష్యమైనను భుజింపవచ్చుననియు జలపానప్రత్యాఖ్యానముచే స్వస్థావస్థయందు విద్వాంసులచే చేయబడనిది అకర్తవ్యమనియు ద్యోతకమగుటవలన బ్రహ్మవేత్తలైనను ప్రాణాపాయసమయమున మాత్రమే యెవనియన్నమునైనను భుజింపవచ్చునని స్పష్టమగుచున్నది. కావున ప్రాణవిద్యా సందర్భమున సర్వాన్నభక్షణమునకు కాలవిశేషమెద్దియును చెప్పబడక పోయినను, ప్రాణోపాసకుడు ప్రాణాపాయ సమయమున మాత్రము ఎవనియన్నమునైనను భుజింపవచ్చునని నిశ్చయింపబడుచున్నది.

447. అబాధాచ్చ 3-4-29.

టీ:- అబాధాచ్చ = శాస్త్రవిధిని బాధింపనందునను.

తా:- శాస్త్రవిధికి బాధ లేకపోవుటచే సర్వాన్నభక్షణాద్యనుజ్ఞ ఆపద్విషయమైనదని యెఱుగునది.

'ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః సత్త్వశుద్ధౌ ధ్రువా స్మృతి'రితి బ్రహ్మవిద్యోత్పత్త్యాహారశుద్ధివిధానాబాధాదపి బ్రహ్మవిదాం సర్వాన్నీనత్వమాపద్విషయమవగమ్యతే. ఏవం బ్రహ్మవిదామతిశయితశక్తీనామపి సర్వాన్నీనత్వస్యాపద్విషయత్వాత్ ప్రాణవిదోఽల్ప శక్తేః సర్వాన్నానుమతిరాపద్విషయైవ. 29.

శ్రీ.భా:-వెనుకచెప్పినట్లు ప్రాణాపాయసమయమునమాత్రమే ఎవనియన్నమైనను భుజింపవచ్చునని అంగీకరించుచో 'ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః సత్త్వశుద్ధౌ ధృవాస్మృతిః'పరిశుద్ధమగు ఆహారమును భుజించినచో మనస్సు పరిశుద్ధమగును. మనస్సు పరిశుద్ధమగుచో నిశ్చలమగు ధ్యానముగల్గునను, శాస్త్రవిధికి బాధలేకపోవును. ఈ కారణముచే బ్రహ్మవేత్తలు సహితము ప్రాణాపాయసమయమున మాత్రమే అభక్ష్యభక్షణము చేయవచ్చునని స్పష్టము. ఇట్లధికశక్తులగు బ్రహ్మవేత్తలు ప్రాణాపాయసమయమున మాత్రము అభక్ష్యభక్షణముచేయుట తెలియవచ్చుటచే అల్పశక్తిగల ప్రాణోపాసకుడు ప్రాణాపాయరూపమగు ఆపత్తున యెవనియన్నమునైనను భుజింపవచ్చునని తెలియుచున్నది.

448. అపి స్మర్యతే 3-4-30

టీ:- అపి = మరియు, స్మర్యతే = స్మృతియందును చెప్పబడినది.

తా:- స్మృతియందును నట్లుచెప్పబడెను.

అపి చ, ఆపద్విషయమేవ సర్వాన్నీనత్వం బ్రహ్మవిదామన్యేషాం చ స్మర్యతే 'ప్రాణసంశయమాపన్నో యోఽన్నమత్తి యతస్తతః। లిప్యతే న స పాపేన పద్మపత్రమివామ్భసే'తి. 30.

శ్రీ.భా:- 'ప్రాణసంశయమాపన్నో యో న్నమత్తి యతస్తతః। లిప్యతే న స పాపేన పద్మపత్ర మివాంభసా'అనుస్మృతివాక్యముగూడ ప్రాణాపాయదశలోనున్నపుడు ఎవనియన్నముతిన్నను తామరాకును జలమంటనట్లు పాపములు వానినంటవనుటచే ఆపత్కాలమున మాత్రమే విద్వాంసుల్కు, ఇతరులకును సర్వాన్నభక్షణముచితమని తెలియుచున్నది.

449. శబ్దశ్చాతోఽకామకారే 3-4-31.

టీ:- అతః = కనుకనే, అకామకారే = బుద్ధిపూర్వకమగు సర్వాన్నభక్షణమును నిషేధించునట్టి శబ్దః = వేదవాక్యము (అస్తి = కలదు.)

తా:- కనుకనే వేదవాక్యము బుద్ధిపూర్వకమగు సర్వాన్నభక్షణమును నిషేధించుచున్నది.

యతో బ్రహ్మవిదామన్యేషాం చ సర్వాన్నీనత్వమాపద్విషయమేవ, అత ఏవ సర్వేషామ్ - అకామకారే శబ్దః. కామకారస్య ప్రతిషేధకః శబ్దో వర్తతే. అస్తి హి కఠానాం సంహితాయాం కామకారస్య ప్రతిషేధకః శబ్దః 'తస్మాద్బ్రాహ్మణస్సురాం న పిబతి పాప్మనానోత్సృజా ఇతీ'తి. పాప్మనా సంసృష్టో న భవానీతి మత్వా బ్రాహ్మణః సురాం న పిబతీత్యర్థః. 31. (ఇతి సర్వాన్నానుమత్యధికరణమ్, 7.)

శ్రీభా:- ఆపత్కాలమునమాత్రమే విద్వాంసులకును ఇతరములకును సర్వాన్నభక్షణ ముచితమగుటచే కాఠకశ్రుతివాక్యము తదిత రకాలములందు అందరికిని స్వేచ్ఛాప్రవృత్తిరూపకమగు సర్వాన్నభక్షణమును నిషేధించుచున్నది. ఎట్లనిన, 'తస్మాద్బ్రాహ్మణః సురాం న పిబతి పాప్మనా నోత్సృజా'పాపాత్ముడను కాకపోవుదునుగాక యనుకొనుచు బ్రాహ్మణుడు సురాపానము చేయడని కాఠక శ్రుతి తెల్పుచున్నది. (సర్వాన్నభక్షణానుమత్యధికరణము ముగిసెను-7.)

116. విహితత్వాధికరణమ్ 3-4-8

450. విహితత్వాచ్చాశ్రమకర్మాపి 3-4-32.

టీ:- విహితత్వాచ్చ = విధింపబడుటవల్లను, ఆశ్రమకర్మాపి = ఆశ్రమకర్మమును ముముక్షువులకు కూడ ఆచరణీయము.

తా:-శాస్త్రమున విధించియుండుటచే ఆశ్రమకర్మములు ముముక్షువులచేకూడ అనుష్ఠేయములు.

యజ్ఞాదికర్మాణ్గికా బ్రహ్మవిద్యేత్యుక్తమ్. తాని చ యజ్ఞాదీని కర్మాణ్యముముక్షుణా కేవలాశ్రమిణాప్యనుష్ఠేయాని, ఉత నేతి చిన్తాయాం విద్యాఙ్గానాం సతాం కేవలాశ్రమశేషత్వే నిత్యానిత్యసంయోగవిరోధః ప్రసజ్యేత ఇతి యజ్ఞాదీనాం కేవలాశ్రమధర్మత్వం న సంభవతి.

ఇతి ప్రాప్త ఉచ్యతే- (ఆశ్రమకర్మాపీతి) ఆశ్రమస్య కర్మాపి భవతి, కేవలాశ్రమిణాపి అనుష్ఠేయానీత్యర్థః. కుతః? 'యావజ్జీవమగ్నిహోత్రం జుహోతీ'త్యాదినా విహితత్వాత్; జీవననిమిత్తతయా నిత్యవద్విహితత్వాదిత్యర్థః. 32.

శ్రీ.భా:-యజ్ఞము మొదలగు కర్మలు బ్రహ్మవిద్యాంగములని ఇంతకు పూర్వము నిశ్చయింపబడెను. ఈ సందర్భమున నొక సంశయముగలదు.

శంక- మోక్షేచ్ఛలేక కేవలాశ్రమమాత్రనిష్ఠుడగువానిచే యజ్ఞము మొదలగు కర్మలాచరణీయములా? కావా?

పూర్వపక్షము- బ్రహ్మవిద్యాంగములగు యజ్ఞాదులు ఆశ్రమమాత్రనిష్ఠునకు ఆచరణీయములై ఆశ్రమశేషములైనచో నిత్యానిత్యసంయోగవిరోధము (యజ్ఞాదికర్మలు ఆశ్రమధర్మములగుచో పురుషుడెప్పుడును నేదోయొక ఆశ్రమముననుండునుగాన కర్మలతో నిత్యసంయోగముండును. ఈ కర్మలు బ్రహ్మవిద్యాంగములగుచో బ్రహ్మవిద్యయందభిరుచి ప్రతి మనుజునికిని ఎల్లకాలముండునదిగాదుగాన, ఉన్నపుడుమాత్రమే చేయవలసినవి యగుటచే అనిత్యసంయోగమగును. ఇట్లు కర్మలకు పురుషునితో నిత్యానిత్యసంయోగముండుట పరస్పరవిరుద్ధము) ప్రసక్తించునుగాన నవి ఆశ్రమమాత్రనిష్ఠులచే అనుష్ఠేయములుగావు.

సిద్ధాంతము- ఇట్లు చెప్పరాదు. యజ్ఞాదికర్మలు బ్రహ్మవిద్యాంగములైనను, ఆశ్రమకర్మలుకూడ కావచ్చును. అనగా ముముక్షువుగాక ఆశ్రమమాత్ర నిష్ఠుడగువానిచేకూడ నవి అనుష్ఠేయములే. ఏలనన, 'యావజ్జీవమగ్నిహోత్రం జుహోతి'అనుశ్రుతివాక్యము జీవించియున్నంతవరకు అగ్నిహోత్రాదికర్మలు అనుష్ఠింపవలెనని తెల్పుచున్నది. అనగా యజ్ఞాదికర్మలు జీవితముతో నిత్యము సంబంధించినవిగా తెలియుచున్నది.

తథా విద్యాఙ్గతయా చ 'తమేతం వేదానువచనేనే'త్యాదినా విహితత్వాద్విద్యాశేషతయా ప్యనుష్ఠేయానీత్యాహ -

అవ:- మరియు 'తమేతం వేదానువచనేన'ఇత్యాదిశ్రుతిచే యజ్ఞముమొదలగు కర్మలు బ్రహ్మవిద్యాంగములుగ విధింపబడుటచే వాటిని విద్యాంగములుగగూడ అనుష్ఠింపవలెనని తెల్పుటకై-

451. సహకారిత్వేన చ 3-4-33.

టీ:- సహకారిత్వేన చ = యజ్ఞాదికర్మలు విద్యాసాధనములుగగూడ అనుష్ఠేయములు.

తా:- యజ్ఞాదికర్మలు విద్యాసాధనములుగగూడ అనుష్ఠేయములు.

విద్యోత్పత్తిద్వారేణ విద్యాసహకారితయా ప్యనుష్ఠేయాని, అగ్నిహోత్రాదీనామివ జీవనాధికారస్వర్గాధికారవత్ వినియోగపృథక్త్వేనోభయార్థత్వం న విరుధ్యత ఇత్యర్థః. 33.

శ్రీ.భా:- యజ్ఞాదికర్మలు బ్రహ్మవిద్యోత్పత్తిద్వారా విద్యాసాధనములగుటచేతకూడ అనుష్ఠేయములు. యజ్ఞాదికర్మమొక్కటియే యైనను అది జీవననిమిత్తముగను బ్రహ్మవిద్యాసహకారిగను వినియోగపడుటచే వినియోగమున భేదముండుటచే ఉభయార్థము అనగా ఆశ్రమశేషముగాను విద్యాంగముగగూడ అనుష్ఠింపవలసినది. ఈ విషయమున నిత్యానిత్యసంయోగ విరోధమునుశంకింపతగదు. ఎట్లన, అగ్నిహోత్రాదికర్మలు జీవాధికారమునకుగాను, సర్వాధికారమునకుగాను అనుష్ఠింపబడుటలేదా?

తద్వదేవ కర్మాన్తరత్వమపి నాస్తీత్యాహ --

అవ:-అట్లే ఆశ్రమవిహితయజ్ఞాదికర్మలకంటె విద్యాసహకారులుగ విధింపబడిన యజ్ఞాదికర్మలు భిన్నములుగావని తెల్పుటకై-

452. సర్వథాపి త ఏవోభయలింగాత్ 3-4-34.

టీ:- సర్వథాపి = ఆశ్రమకర్మత్వపక్షమునను, విద్యాసహకారిత్వపక్షమునను, ఉభయలింగాత్ = ఉభయత్ర శ్రుతియుండుటవలన, త ఏవ = యజ్ఞాదికర్మములవియే.

తా:-ఆశ్రమకర్మత్వపక్షమునను, విద్యాసహకారిత్వపక్షమునను యజ్ఞాదికర్మములకు భేదము లేదు.

సర్వథా విద్యార్థత్వే ఆశ్రమార్థత్వేఽపి, త ఏవ యజ్ఞాదయ ఇతి ప్రతిపత్తవ్యం, న కర్మస్వరూపభేద ఇత్యర్థః. కుతః? (ఉభయలిఙ్గాత్) ఉభయత్ర శ్రుతౌ యజ్ఞాదిశబ్దైః ప్రత్యభిజ్ఞావ్య వినియోగాత్, కర్మస్వరూపభేదే ప్రమాణాభావాచ్చ. 34.

శ్రీ.భా:-విద్యార్థఆశ్రమార్థములుగ విధింపబడినను, యజ్ఞాదికర్మలవియేగాని భిన్నములుగావు. అనగా కర్మస్వరూపమున భేదములేదనుట ఆశ్రమశేషములుగా కర్మలాచరించవలెననెడి శ్రుతులలోను విద్యాసహకారులుగ విధించుశ్రుతులలోను యజ్ఞాదిశబ్దమొక్కటియే ప్రయోగము ఉండుటచే కర్మమొకటిగనే గుర్తించుచున్నాము. మరియు ఈ కర్మయొక్క స్వరూపభేదమును తెల్పు ప్రమాణమున్ను గనపడదు.

453. అనభిభవం చ దర్శయతి 3-4-35.

టీ:- అనభిభవం చ = విద్యోత్పత్తికి ప్రతిబంధకములేకపోవుటగూడ, దర్శయతి = శ్రుతిచూపు చున్నది.

తా:- కర్మలవలన విద్యోత్పత్తికి ప్రతిబంధకములేకపోవుటను శ్రుతులు తెల్పుచున్నవి.

'ధర్మేణ పాపమపనుదతీ'త్యాదిభిశ్చ తానేవ యజ్ఞాదిధర్మాన్నిర్దిశ్య త్రైవిద్యాయా అనభిభవమ్- పాపకర్మభిరుత్పత్తి ప్రతిబన్ధాభావం దర్శయతి. అహరహరనుష్ఠీయమానైర్హి యజ్ఞాదిభిర్విశుద్ధే న్తఃకరణే ప్రత్యహం ప్రకృష్యమాణా విద్యోత్పద్యతే. అతస్త ఏవోభయత్రయజ్ఞాదయః. 35. (ఇతి విహితత్వాధికరణమ్ 8)

శ్రీ.భా:- 'ధర్మేణ పాపమపనుదతి' మానవుడు యజ్ఞాదికర్మాచరణముచే పాపమును పోగొట్టుకొనుచున్నాడనుచు, ఆశ్రమశేషముగ విధింపబడిన యజ్ఞాదికర్మలనే శ్రుతియు నిర్దేశించి వాటి సామర్థ్యముచే పాపకర్మలవలన విద్యోత్పత్తికి యెట్టి నిర్బంధమును గల్గనేరదని తెల్పుచున్నది. నిత్యమాచరించు యజ్ఞాదికర్మలవలన మనస్సు నిర్మలమై జ్ఞానప్రకాశముగల్గుచున్నది. కనుక ఆశ్రమశేషములుగ చెప్పబడిన యజ్ఞాదికర్మలచే మరొకచోట విద్యాసహకారులుగను తెల్పబడినవి. (విహితత్వాధికరణము ముగిసెను-8.)

117. విధురాధికరణము 3-4-9

454. అన్తరాచాపి తు తద్దృష్టేః 3-4-36.

టీ:- తు = పూర్వపక్షమయుక్తము, అన్తరా చాపి = ఆశ్రమరహితులకును బ్రహ్మవిద్యయందు అధికారముగలదు, తద్దృష్టేః = అట్లు శ్రుతులవలన తెలియుటవలన.

తా:- ఆశ్రమరహితులకుగూడ బ్రహ్మవిద్యయందధికారముగలదని శ్రుతులచే తెలియుచున్నది.

చతురాణామాశ్రమిణాం బ్రహ్మవిద్యాయామధికారో స్తి, విద్యాసహకారిణ ఆశ్రమధర్మా ఇతి చోక్తమ్. యే పునరాశ్రయ మానన్తరావర్తనే విధురాదయః తేషాం బ్రహ్మవిద్యాయామధికారోఽస్తి న వేతి విశయే ఆశ్రమధర్మేతికర్తవ్యతాకత్వాద్విద్యాయాః అనాశ్రమిణాంచాశ్రమధర్మాభావాన్నాస్త్యధికారః.

ఇతి ప్రాప్త ఉచ్యతే- అన్తరా చాపి త్వితి. తుశబ్దః పక్షవ్యావృత్త్యర్థః. చశబ్దోఽవధారణే. అన్తరా వర్తమానానామనాశ్రమిణామపి విద్యాయామధికా రోస్త్యేవ. కుతః? తద్దృష్టేః దృశ్యతే హి రైక్వభీష్మసంవర్తాదీనామనాశ్రమిణామపి బ్రహ్మవిద్యానిష్ఠత్వమ్. న చాశ్రమధర్మైరేవ విద్యానుగ్రహ ఇతి శక్యం వక్తుమ్, 'యజ్ఞేన దానేన తపసా నాశకేనే'తి దానాదీనామాశ్రమేష్వనైకాన్తికానా

మప్యనుగ్రాహకత్వదర్శనాత్. యథోర్ధ్వరేతస్సు విద్యానిష్ఠత్వదర్శనాదగ్నిహోత్రాదివ్యతిరిక్తైరేవ విద్యానుగ్రహః క్రియతే, తథానాశ్రమిష్వపి విద్యాదర్శనాదాశ్రమానియతైర్జపోపవాసదానదేవతారాధనాదిభిర్విద్యానుగ్రహశ్శక్యతే కర్తుమ్. 36.

శ్రీ.భా:- బ్రహ్మచర్యము మొదలగు ఆశ్రమములవారికిని, బ్రహ్మవిద్యయందధికారముగలదని ఆశ్రమధర్మములు బ్రహ్మవిద్యకు సహకారులనియు చెప్పబడెను. ఇచ్చటవొట శంకగలదు.

సంశయము- ఆశ్రమరహితులగు విధురాదులకు (అపత్నీకులకు) బ్రహ్మవిద్యయందధికారము కలదా? లేదా?

పూర్వపక్షము- బ్రహ్మవిద్యఆశ్రమధర్మముల సహాయము నపేక్షించునది. ఆశ్రమశూన్యులకు ఆశ్రమధర్మములు లేవుగాన వారికి బ్రహ్మవిద్యయందధికారములేదు.

సిద్ధాంతము- ఇట్లు చెప్పరాదు. ఆశ్రమరహితులకును బ్రహ్మవిద్యయందధికారము గలదు. శాస్త్రమట్లు చెప్పుచున్నది. రైక్వభీష్మసంవరాదులు ఆశ్రమరహితులైనను వారు బ్రహ్మ విద్యానిష్ఠులుగ తెలియు చున్నది. మరియు ఆశ్రమధర్మములే బ్రహ్మవిద్యకు సహకరించవలెనన్న నియమము లేదు.'యజ్ఞేన దానేన తపసా నాశకేన' అను శ్రుతి వాక్యము నియతముగ ఎట్టి ఆశ్రమమునకును సంబంధించని దానాదులు గూడ బ్రహ్మ విద్యకు సహాయకములుగ తెలుపుచున్నది. ఊర్ధ్వరేతస్కాదులు బ్రహ్మవిద్యానిష్ఠులుగ తెలియుచున్నట్లే, అగ్నిహోత్రాధి కారములేని ఆశ్రమరహితులును బ్రహ్మవిద్యానిష్ఠులుగ తెలియుచున్నందున బ్రహ్మవిద్య నియతముగ ఆశ్రమములతో సంబంధించని జప ఉపవాస దాన దేవతారాధనలచే ఉపకరింపబడవచ్చును.

455. అపి స్మర్యతే 3-4-37.

టీ:- అపి = మరియు, స్మర్యతే = స్మృతులయందును అట్లు చెప్పబడినది.

తా:- స్మృతియును అట్లు తెల్పుచున్నది.

అపి చ అనాశ్రమిణామపి జపాదిభిరేవ విద్యానుగ్రహః స్మర్యతే 'జప్యే(పే) నాపి చ సంసిధ్యేద్బ్రాహ్మణో నాత్ర సంశయః. కుర్యాదన్యన్న వా కుర్యాన్మైత్రో బ్రాహ్మణ ఉచ్యత'ఇతి. సంసిధ్యేత్- జపాద్యనుగృహీతయా విద్యయా సిద్ధో భవతీత్యర్థః. 37.

శ్రీ.భా:-మరియు ఆశ్రమరహితులకు జపాదులమూలముగ బ్రహ్మజ్ఞానముగల్గవచ్చునని స్మృతి తెల్పుచున్న 'జపేనాపి చ సంసిధ్యేద్బ్రాహ్మణో నాత్రసంశయః। కుర్యాదన్యన్న వా కుర్యాత్ మైత్రో బ్రాహ్మణ ఉచ్యతే॥' అనగా జపమూలమునగూడ బ్రహ్మనిష్ఠుడుగావచ్చును. ఇందు సందియము లేదు. ఏదైన నొక దానినాచరించినను ఆచరించకపోయినను భూతదయగలవాడు బ్రహ్మనిష్ఠుడనబడుచున్నాడు. ఈ వాక్యము జపమూలముగగూడ బ్రహ్మవిద్యయందు సిద్ధిని పొందవచ్చుననుచున్నది.

456. విశేషానుగ్రహశ్చ 3-4-38.

టీ:- విశేషానుగ్రహశ్చ = ధర్మవిశేషములచేగూడ విద్యకు సహాయము గల్గుచున్నది.

తా:- ఆశ్రమనియతములుగాని ధర్మవిశేషములచేగూడ విద్యకు సహాయము గల్గుచున్నదని తెలియుచున్నది.

న కేవలం న్యాయస్మృతిభ్యామయమర్థస్సాధనీయః శ్రూయతే చా నాశ్రమ నియతైర్ధర్మవిశేషైర్విద్యానుగ్రహః 'తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా విద్యయాఽఽత్మానమన్విష్యాది'తి. 38.

శ్రీ.భా:-కేవలము యుక్తివలనను, స్మృతివలనను ఈవిషయము సాధింపబడుటలేదు. 'తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా విద్యయాత్మానమన్విష్యేత్'అనుశ్రుతివాక్యముగూడ, తపస్సుచేతను బ్రహ్మచర్యము చేతను శ్రద్ధచేతను పరమాత్మనెరుగవలెననుచు ఆశ్రమనియతములుగానట్టి తపస్సుమొదలగు ధర్మవిశేషములుగూడ బ్రహ్మజ్ఞానోత్పత్తి సాధనములని తెల్పుచున్నది.

457. అతస్త్వితరజ్జ్యాయో లింగాచ్చ 3-4-39.

టీ:- అతస్తు = అనాశ్రమిత్వముకంటె, ఇతరత్ = ఆశ్రమిత్వము, జ్యాయః = శ్రేష్ఠము, ఏలనన, లింగాత్ = శ్రుతిస్మృతులవలన.

తా:- అనాశ్రమిగానుండుటకంటె ఆశ్రమిగానుండుట శ్రేష్ఠమని శ్రుతిస్మృతులచే తెలియును.

తుశబ్దోఽవధారణే. అతః- అనాశ్రమిత్వాదితరత్- ఆశ్రమిత్వమేవ జ్యాయః అనాశ్రమిత్వమాపద్విషయమ్. శక్తస్యత్వాశ్రమిత్వమేవోపాదేయమిత్యర్థః భూయోధర్మకాల్పధర్మకయోరతుల్యకార్యత్వాత్. లిఙ్గాచ్చ. స్మృతేరేవేత్యర్థః. స్మర్యతే చ శక్తం ప్రత్యాశ్రమస్యోపాదేయత్వమ్- 'అనాశ్రమీ న తిష్ఠేత్తు దినమేకమపి ద్విజః'ఇత్యాదినా. నివృత్తబ్రహ్మచర్యస్య మృతభార్యస్య చ అవైరాగ్యే సతి దారాలాభ ఆపత్. 39. (ఇతి విధురాధికరణమ్, 9.)

శ్రీ.భా:- ఆశ్రమరహితుడుగనుండుటకంటె ఆశ్రమయుక్తునిగ నుండుట శ్రేష్ఠము. ఆశ్రమరహితునికి విద్యాధికారము కలదనుట ఆపద్విషయమని యెరుగునది. స్వల్పధర్మములమాత్రమాచరించు ఆశ్రమరహితునికన్న అనేకధర్మములనాచరించు ఆశ్రమయుక్తునికి ధర్మాధిక్యతచే ఫలాధిక్యము గలదు. కనుక సమర్థుడగువాడు ఆశ్రమయుక్తుడుగ నుండుట మంచిది. 'అనాశ్రమీ న తిష్ఠేత్తు దినమేకమపి ద్విజః' అనుస్మృతి వాక్యముగూడ ఒకరోజైనను బ్రాహ్మణుడు అనాశ్రమిగనుండ రాదనుచు శక్తుడగువాడేదైననొక ఆశ్రమమును గ్రహించుట మంచిదని తెలియుచున్నది. బ్రహ్మచర్యావధిదాటినను భార్యచనిపోయినను వారికి సంసారసుఖమునందిచ్ఛయున్నప్పటికిని పెండ్లికి పిల్లదొరకకపోవుటచే ఆశ్రమరహితులుగ నున్నను వారికి బ్రహ్మవిద్యాధికారముండవచ్చును. (విధురాధికరణము ముగిసెను-9.)

118. తద్భూతాధికరణమ్ 3-4-10

458. తద్భూతస్య తు నాతద్భావో జైమినేరపి నియమాత్తద్రూపాభావేభ్యః 3-4-40.

టీ:- తు = పూర్వపక్షమయుక్తము, తద్భూతస్య = నైష్ఠికాద్యాశ్రమనిష్ఠునికి, అతద్భావః = ఆశ్రమరాహిత్యము, న = కూడదు. ఏలననగా, తద్రూపభావేభ్యః = వారలవట్టి ఆశ్రమధర్మ త్యాగమునుండి శాస్త్రము నియమించుచున్నందున, జైమినేరపి = జైమినియొక్క మతమిట్టిదే.

తా:- నైష్ఠికాద్యాశ్రమనిష్ఠులును తమతమయాశ్రమధర్మములను విడువరాదని శాస్త్రము నియమించుచున్నది, జైమినిమతమును నిదియే.

నైష్ఠికవైఖానసపరివ్రాజకాశ్రమేభ్యః ప్రచ్యుతానామపి బ్రహ్మవిద్యాయామధికారోఽస్తి నేతి చిన్తాయాం- విధురాదివదనాశ్రమైకాన్తైర్దానాదిభిర్విద్యానుగ్రహసంభవాదస్త్యధికారః.

ఇతి ప్రాప్త ఉచ్యతే- తద్భూతస్య తు నాతద్భావ ఇతి. తుశబ్దః పక్షవ్యావృత్త్యర్థః. తద్భూతస్య- నైష్ఠికాద్యాశ్రమనిష్ఠస్య నాతద్భావః. అతథాభావః, అనాశ్రమిత్వేనావస్థానం న సంభవతి. కుతః? తద్రూపాభావేభ్యో నియమాత్. తద్రూపాణి- తేషాం నైష్ఠికాదీనాం రూపాణి వేషాః ధర్మా ఇత్యర్థః. తేషామభావాః తద్రూపాభావాః. తేభ్యః శాస్త్రైర్నియమాత్. నైష్ఠికాద్యాశ్రమప్రవిష్టాన్ స్వాశ్రమధర్మనివృత్తిభ్యో నియచ్ఛన్తి హి శాస్త్రాణి 'బ్రహ్మచార్యాచార్యకులవాసీ తృతీయోఽత్యన్తమాత్మానమాచార్యకులేఽవసాదయ'న్నితి,'అరణ్యమియాత్తతో న పునరేయా'దితి 'సంన్యస్యాగ్నిం న పునరావర్తయే'దితి చ అతో విధురాదివత్ నైష్ఠికాదివామనాశ్రమిత్వేనావస్థానాసంభవాన్న తానధికరోతి బ్రహ్మవిద్యా. జైమినేరపీత్యవిగానం దర్శయన్నుక్తం స్వాభిమతం ద్రఢయతి. 40.

శంక-నైష్ఠికబ్రహ్మచర్య,వానప్రస్థ,సన్యాసాశ్రమములనుండి భ్రష్టుడైనవారికిగూడ బ్రహ్మవిద్య యందధికారము గలదా?లేదా?

పూర్వపక్షము- విధురాదులాశ్రమరహితులైనను వారికి దానాదులద్వారా బ్రహ్మవిద్యయందు అధికారమున్నట్లు, బ్రహ్మచర్యాద్యాశ్రమభ్రష్టులకును బ్రహ్మవిద్యయందధికారముండవచ్చు నన్నచో,

సిద్ధాంతము- ఇట్లు చెప్పరాదు. బ్రహ్మచర్యాద్యాశ్రమ నిష్ఠులు తమతమ యాశ్రమములను విడిచియుండుట అసంభవము. ఏలనన,ఆశ్రమధర్మముల నెప్పుడును విడువరాదని శాస్త్రము నియమించుచున్నది. 'బ్రహ్మచర్యాచార్యకులవాసీ తృతీయోఽత్యంతమాత్మానమాచార్యకులే వసాదయన్' అనుశ్రుతివాక్యము మూడవబ్రహ్మచారియనగా నైష్ఠికబ్రహ్మచారి ఆచార్యగృహమున వసింపవలెను. వేదాధ్యయన గురుశుశ్రూషాదులచే శరీరమును కృశింపజేయవలెననుచు ' నైష్ఠికబ్రహ్మచారి తన ఆశ్రమ ధర్మములగు గురుకుల వాసము మొదలగువాని నెన్నడును విడువరాదని విధించుచున్నది. 'అరణ్యమియాత్తతో న పునరేయాత్'అను శ్రుతి వాక్యము వానప్రస్థుడు అరణ్యమునకుపోయి మరలిరాకూడదనుచు విధించుచున్నది. మరియు 'సన్యస్యాగ్నిం న పునః ఆవర్తయేత్' అను శ్రుతివాక్యము సన్యాసాశ్రమమున మరల అగ్నిహోత్రాదికర్మముల నాచరింపగూడదనుచు విధించుచున్నది. ఈ పై హేతువులచే విధురాదులవలె నైష్ఠికవానప్రస్థసన్యాసు లెన్నడును తమతమయాశ్రమములనుండి భ్రష్టులైనచో వీరికి బ్రహ్మవిద్యాధికారము ఉండదు. ఈ విషయమున జైమినియు సమ్మతించిరని దృఢపఱచిరి.

అథ స్యాత్-నైష్ఠికాదీనాం బ్రహ్మచర్యాత్ప్రచ్యుతానాం ప్రాయశ్చిత్తాదధికారస్సంభవతి. అస్తి చ ప్రాయశ్చిత్తమధికారలక్షణే నిరూపితమ్. 'అవకీర్ణిపశుశ్చ తద్వ'దితి. అతః ప్రచ్యుత బ్రహ్మచర్యస్య ప్రాయశ్చిత్తసంభవాత్కృతప్రాయశ్చిత్తో బ్రహ్మవిద్యాయా మధికరిష్యతీతి. తత్రాహ.

అవ:- ఆశ్రమభ్రష్టులగు నైష్ఠికాదులకు ప్రాయశ్చిత్తముండుటచే వారికి బ్రహ్మవిద్యాధికారము ఉండవచ్చును. 'అవకీర్ణ(గర్ధభ)పశుశ్చతద్వత్' అను అధికారిలక్షణవాక్యము స్వాశ్రమవిరుద్ధమైన వ్యభిచారకర్మమువల్ల ఆశ్రమభ్రష్టులైన నైష్ఠికబ్రహ్మచారి మొదలగువారికి ప్రాయశ్చిత్తము విధించుచున్నది. కనుక నైష్ఠికబ్రహ్మచారి ఆశ్రమభ్రష్టుడైనను ప్రాయశ్చిత్తముచేసుకొన్నచో బ్రహ్మవిద్య యందధికారము గలవాడగునని యాక్షేపించగా-

459. న చాధికారికమపి పతనానుమానాత్తదయోగాత్ 3-4-41.

టీ:- (స్వాశ్రమభ్రష్టులైన నైష్ఠికాదులకు) ఆధికారికమపి = స్వాశ్రమలక్షణమున చెప్పబడిన ప్రాయశ్చిత్తమున్ను, న = లేదు, ఏలనన, పతనానుమానాత్ = అట్టివారుపతితులని స్మృతియందు చెప్పియుండుటచే, తదయోగాత్ = అట్టివారికి ప్రాయశ్చిత్తమసంభవమగుటవలన.

తా:- స్వాశ్రమభ్రష్టులగు నైష్ఠికాదులకు స్వాశ్రమలక్షణమున చెప్పబడిన ప్రాయశ్చిత్తమున్ను లేదు. ఏలనన, అట్టివారు పతితులుగ స్మృతియందు చెప్పబడుటచే వారు ప్రాయశ్చిత్తమునకు అర్హులుగారు.

అధికారలక్షణోక్తమపి ప్రాయశ్చిత్తం నైష్ఠికాదీనాం తద్భ్రష్టానాం న సంభవతి. కుతః? పతనానుమానాత్తదయోగాత్. నైష్ఠికదీనాం ప్రచ్యుతానాం పతనస్మృతేస్తస్య ప్రాయశ్చిత్తస్యాసంభవాత్. 'ఆరూఢో నైష్ఠికం ధర్మం యస్తు ప్రచ్యవతే ద్విజః, ప్రాయశ్చిత్తం న పశ్యామి యేన శుధ్యేత్స ఆత్మనః'ఇతి. అతోఽధికారలక్షణోక్తం ప్రాయశ్చిత్తమితరబ్రహ్మచారివిషయమ్. 41.

శ్రీ.భా:-అధికారిలక్షణ గ్రంథమున ప్రాయశ్చిత్తము చెప్పబడినను అది స్వాశ్రమ భ్రష్టులైన నైష్ఠికబ్రహ్మచారుల కసంభవము. స్వాశ్రమభ్రష్టులైన నైష్ఠికబ్రహ్మచారులు పతితులని స్మృతి యందు చెప్పబడుటచే వారికి ప్రాయశ్చిత్త ముండుట అసంభవము. ఎట్లన, 'ఆరూఢో నైష్ఠికం ధర్మం యస్తు ప్రత్యవతే ద్విజః, ప్రాయశ్చిత్తం న పశ్యామి యేన శుద్ధేత్స ఆత్మనః'నైష్ఠికబ్రహ్మచర్యమునవలంబించి, దానినుండి భ్రష్టుడైన ద్విజుడు ఆత్మఘాతకుడగుటచే వానినిపరిశుద్ధునిగ చేయునట్టి ప్రాయశ్చిత్తమెచ్చటను గన్పించదు. కనుక అధికారిలక్షణగ్రంథమునచెప్పబడిన ప్రాయశ్చిత్తము ఇతరబ్రహ్మచారుల విషయముగ నెఱుగునది.

460. ఉపపూర్వమపీత్యేకే భావమశనవత్తదుక్తమ్ 3-4-42.

టీ:- ఏకే = కొందరు (నైష్ఠికాదుల బ్రహ్మచర్యలోపము), ఉపపూర్వమపి = ఉపపాతకముగనెన్నబడుటచే (దానికి ప్రాయశ్చిత్తము) అశనవత్ = మధ్వశనమునకువలె (కలదనుచున్నారు) తదుక్తమ్ = అది శాస్త్రమున చెప్పబడినది.
తా:-నైష్ఠికాదుల బ్రహ్మచర్యమునకు లోపము గల్గినను, అది ఉపపాతకముగ నెన్నబడుటచే, అందుకై యతనికి మధ్వశనమునకువలెనే ప్రాయశ్చిత్తముగలదని కొందరు తలచుచున్నారు.

నైష్ఠికాదీనాం బ్రహ్మచర్యప్రచ్యవనమ్ ఉపపూర్వమ్ - ఉపపాతకమ్, మహాపాతకేష్వపరిగణితత్వాదితి తత్ర ప్రాయశ్చిత్తస్య భావం-విద్యమానతామప్యేకే-ఆచార్యా మన్యన్తే. అశనవత్-యథా మధ్వశనాదినిషేధస్తత్ప్రాయశ్చిత్తం చోపకుర్వాణస్య నైష్ఠికాదీనాం చ సమానమ్. తదుక్తం స్మృతికారైః 'ఉత్తరేషాం చైతదవిరోధీ'తి. గురుకులవాసినో యదుక్తమ్, తత్స్వాశ్రమావిరోధ్యుత్తరేషామప్యాశ్రమిణాం భవతీత్యర్థః. తద్వదిహాపి బ్రహ్మచర్యప్రచ్యవనే ప్రాయశ్చిత్తసంభవా(సద్భావా)ద్బ్రహ్మవిద్యాయోగ్యతాऽప్యస్తి. 42.
శ్రీ.భా:- నైష్ఠికబ్రహ్మచారుల బ్రహ్మచర్య భంగము మహాపాతకముగ లెక్కింపబడలేదుగాన అది ఉపపాతకముగ నెన్నబడు చున్నది. కావున దానికి ప్రాయశ్చిత్తమసంభవమని కొందరు ఆచార్యులు తలచుచున్నారు. బ్రహ్మచారులు నిషిద్ధమగు మధుమాంసభక్షణములుచేసినచో, విధింపబడిన ప్రాయశ్చిత్తము సాధారణబ్రహ్మచారులకును నైష్ఠికబ్రహ్మచారులకును సమానమే. 'ఉత్తరేషాం చైతదవిరోధీ'అనుస్మృతివాక్యము సాధారణబ్రహ్మచారులకై చెప్పబడిన నియమము నైష్ఠికాదులకును సమానమేయని తెల్పుచున్నది. అనగా గురుకులవాసియగు బ్రహ్మచారిని గూర్చి చెప్పిన నియమము ఇతరాశ్రమములవారికిని వారి ఆశ్రమవిరుద్ధముగ నంతదనుక సమానమే అనుట. అట్లే ఇచటగూడ సాధారణబ్రహ్మచారులకు బ్రహ్మచర్యభంగముగల్గుచో విధింపబడిన ప్రాయశ్చిత్తము నైష్ఠికాదులకు కూడ సంభవించుచున్నది. కావున స్వాశ్రమభ్రష్టులగు నైష్ఠికాదులకు బ్రహ్మవిద్యతో సంబంధము గలదు.

461. బహిస్తూభయథాపి స్మృతేరాచారాచ్చ 3-4-43.

టీ:- తు = ఆక్షేపపక్షమయుక్తము, ఉభయథా పి = (బ్రహ్మచర్యలోపము మహాపాతక ఉపపాతకములు) రెంటియందును (కలవాడు బ్రహ్మవిద్యాధికారమునుండి బహిష్కరింపబడినవాడుగ) స్మృతేః = స్మృతులనుండి, ఆచారాచ్చ = శిష్టాచారమునుండియు, (జ్ఞాయతే = తెలియవచ్చుచున్నది।)
తా:- నైష్ఠికబ్రహ్మచారుల బ్రహ్మచర్యలోపము మహాపాతక ఉపపాతకములు రెంటియందు ఏదైనను అట్టివాడు బ్రహ్మవిద్యనుండి బహిర్భూతుడుగ స్మృతులు శిష్టాచారములురెండిటియందును తెలియుటవలన వానికి బ్రహ్మవిద్యాధికారములేదు.

తుశబ్దో మతాన్తరవ్యావృత్త్యర్థః. ఉపపాతకత్వే మహాపాతకత్వేऽప్యేతే బహిర్భూతా ఏవ బ్రహ్మవిద్యాకారిభ్యః బ్రహ్మవిద్యాయామనధికృతా ఇత్యర్థః. కుతః? స్మృతేః. పూర్వో క్తాత్ పతనస్మరణాత్. యద్యపి కల్మషనిర్హరణాయ కైశ్చిద్వచనైః ప్రాయశ్చిత్తాధికారో విద్యతే, తథాऽపి కర్మాధికారానుగుణశుద్ధిహేతుప్రాయశ్చిత్తం న సంభవతి, 'ప్రాయశ్చిత్తం న పశ్యామి యేన శుధ్యేత్స ఆత్మహే'తి స్మృతేరిత్యర్థః. ఆచారాచ్చ - శిష్టా హి నైష్ఠికాదీన్భ్రష్టాన్ కృతప్రాయశ్చిత్తానపి వర్జయన్తి, తేభ్యో బ్రహ్మవిద్యాదికం నోపదిశన్తి. అతస్తేషాం నాస్తి బ్రహ్మవిద్యాయామధికారః. 43. (ఇతి తద్భూతాధికరణమ్, 10.)
శ్రీ.భా:- నైష్ఠికాదుల స్వాశ్రమలోపము మహాపాతకముగ లేక ఉపపాతకముగ ఎన్నబడిననువారు బ్రహ్మవిద్యాధికారమునుండి బహిర్భూతులే. ఏలనన, ముందుచెప్పబడిన స్మృతివాక్యము ఆశ్రమభ్రష్టులైన నైష్ఠికాదులు పతితులని చెప్పుచున్నది.ఇట్లు స్వాశ్రమభ్రష్టులైన నైష్ఠికాదులకు పాపనాశనమునకై శాస్త్రమున కొన్నిచోట్ల ప్రాయశ్చిత్తముచెప్పబడినను ఆ ప్రాయశ్చిత్తమువారిని మిక్కిలి పవిత్రులనుగ చేయునట్టిదిగానేరదు. కావుననే 'ప్రాయశ్చిత్తం న పశ్యామి యేన శుధ్యేత్స ఆత్మహా'ఆత్మఘాతకుని పరిశుద్ధమొనర్చుప్రాయశ్చిత్తమేలేదని స్మృతివాక్యము తెల్పుచున్నది. మరియు స్వాశ్రమభ్రష్టులైన నైష్ఠికవానప్రస్థ సన్యాసులు ప్రాయశ్చిత్తము

చేసుకొనినను, శిష్యులు వారిని విస్మరించుచున్నారు. స్వాశ్రమభ్రష్టులైన నైష్ఠికాదులకు బ్రహ్మ విద్యోపదేశాధి కారము లేకపోవుటచే అట్టివారికి బ్రహ్మవిద్యను ఉపదేశింపరు. (తద్భూతాధికరణము ముగిసెను-10.)

119. స్వామ్యధికరణమ్ 3-4-11

462. స్వామినః ఫలశ్రుతేరిత్యాత్రేయః 3-4-44.

టీ:- స్వామినః = కర్మాంగాశ్రయములగు ఉద్గీథాద్యుపాసనములు యజమాన కర్తృకములని, ఫలశ్రుతేః = ఫలశ్రుతినిబట్టి, ఆత్రేయః = ఆత్రేయమహర్షి (మన్యతే = తలచుచున్నాడు.)

తా:-కర్మాంగాశ్రయములగు ఉద్గీథాద్యుపాసనములు యజమానకర్తృకములని ఆత్రేయ మహర్షి తలచుచున్నారు.

కర్మాఙ్గాశ్రయాణ్యుద్గీథాద్యుపాసనాని కిం యజమానకర్తృకాని ఉతర్త్విక్కర్తృకాణీతి చిన్తాయామ్, యజమానకర్తృకాణీత్యాత్రేయో మన్యతే. కుతః? ఫలశ్రుతేః- వేదాన్తవిహితేషు దహరాద్యుపాసనేషు ఫలోపాసనయోరేకాశ్రయదర్శనాదిహ చ క్రతుఫలాప్రతిబన్ధరూపస్యోద్గీథోపాసనఫలస్య యజమానాశ్రయత్వశ్రవణాదిత్యర్థః. న చ గోదోహనాదివదఙ్గాశ్రయత్వేన యజమానకర్తృకత్వాసంభవః- గోదోహనాదిషు హ్యధ్వర్య్వుకర్తృకప్రణయనాశ్రయగోదోహనోపాదానమన్యేనాశక్యమ్; ఇహ తూద్గాతృకర్తృకేఽప్యుద్గీథే తస్యోద్గీథాదేః రసతమత్వానుసన్ధానం యజమానేనైవ కర్తుం శక్యతే. 44.

సంశయము- కర్మాంగాశ్రయభూతములగు ఉద్గీథాద్యుపాసనములు యజమానునిచే చేయబడునవియా? లేక అవి ఋత్విక్కుచే చేయబడునవియా?

పూర్వపక్షము- ఉద్గీథాద్యుపాసనములు యజమానునిచే చేయబడునవని ఆత్రేయుడు తలచుచున్నారు. ఏలనన, వేదాంతవిహితములగు దహరాద్యుపాసనములు చేయువాడే అట్టిఉపాసనఫలముల ననుభవించు వాడుగాన ఉపాసనాకర్తృత్వమున్ను, ఫలభోక్తృత్వమున్ను ఒక్కనినే చెందినవని తెలియుచున్నది. అట్లే ఇచటగూడ కర్మఫలమునకు యే యాటంకము రానట్లుచేయుట ఉద్గీథాద్యుపాసనాఫలము యజమానాశ్రయమైనట్లు తెలియుటచే అట్టి ఉద్గీథాద్యుపాసనముల విషయమున కర్తృత్వముగూడ యజమానాశ్రయమనుట యుక్తమనవచ్చునే-

ఆక్షేపము- గోదోహనాదులు కర్మాంగాశ్రయభూతములగుటచే వాటిని యజమానుడాచరించుట అసంభవము. అట్లే ఉద్గీథాద్యుపాసనములుగూడ కర్మాంగాశ్రయభూతములగుటచే వీటినిగూడ యజమానుడాచరించుట అసంభవమే యనిన,

సమాధానము- ఇట్లాక్షేపించరాదు. యజ్ఞమున పాలుపితుకుట అధ్వర్యుని కృత్యముగాన అందులకై గోదోహన (పాలుపితికెడి) పాత్రను తెచ్చుకొనుటయు వానికార్యమే. అది ఇతరులు చేయుట జరగదు. అట్లే ఇచటను ఉద్గీథము ఉద్గాతచే చేయబడెడిదైనను అట్టి ఉద్గీథాదులత్యంతము రసయుక్తములని అనుసంధించుకొనుట యజమానికృత్యముగాన వీటిని యజమానుడుతప్ప తక్కినవారు చేయుట అశక్యము. .

ఇతి ప్రాప్తేఽభిధీయతే --

అవ:- ఇట్లు పూర్వపక్షమురాగా సమాధానముజెప్పుటకై-

463. ఆర్త్విజ్యమిత్యౌడులోమిస్తస్మై హి పరిక్రియతే. 3-4-45.

టీ:- ఆర్త్విజ్యమితి = ఉద్గీథాద్యుపాసనము ఋత్విక్కర్తృత్వము, ఇతి = అని, ఔడులోమిః = ఔడులోమి ఆచార్యుడు, మన్యతే = తలచుచున్నాడు, ఏలనన, తస్మై హి = క్రతుసంపాదనమునకైకదా పరిక్రియతే = ఋత్విక్కు నియమింపబడుచున్నాడు.

తా:- ఉద్గీథోపాసనము ఋత్విక్కర్తృకమని ఔడులోమిఆచార్యుడు తలచుచున్నాడు. ఏలనన, క్రతుసంపాదనమునకైగదా వాడు నియమింపబడుచున్నాడు.

ఆర్త్విజ్యమ్ ఋత్విజః కర్మ-ఉద్గీథాద్యుపాసనమిత్యౌడులోమిరాచార్యో మన్యతే. కుతః? తస్మై హి. ప్రయోజనాయ ఋత్విక్పరిక్రియతే. ఫలసాధనభూతస్య సాఙ్గస్య క్రతోరుపాదానాయేత్యర్థః. 'కర్మవిధిషు ఋత్విజో వృణీతే''ఋత్విగ్భ్యో దక్షిణాం దదాతీ'తి ఋత్విక్కర్తృకత్వశాస్త్రేణ ఫలసాధనభూతం సాఙ్గం కర్మ ఋత్విగ్భిరనుష్ఠేయమిత్యవగమ్యతే తదన్తర్గతాని కాయికాని మానసాని చ కర్మాణి ఋత్విక్కర్తృకాణ్యేవ. న చ శక్త్యశక్తీ తస్య నిబన్ధనమ్. యద్యప్యుద్గీథాద్యుపాసనం పురుషార్థః, తథాపి క్రత్వధికృతాధికారత్వాత్క్రతోశ్చ సాఙ్గస్య ఋత్విక్కర్తృకత్వాత్, 'యదేవ విద్యయా కరోతి... తదేవ వీర్యవత్తర'మితి ఋత్విక్కర్తృకక్రియోపయోగిత్వేన విద్యాయాస్తదేకకర్తృకత్వశ్రవణాత్, ఋత్విక్కర్తృకాణ్యేతాని. దహరాదిషూపాసనేషు ఋత్విక్కర్తృకత్వాశ్రవణాత్, 'శాస్త్రఫలం ప్రయోక్తరీ'తి న్యాయాచ్చ ఫలికర్తృకత్వమేవ. 45. (ఇతి స్వామ్యధికరణమ్, 11.)

శ్రీ.భా:-ఋత్విక్కు ఫలసాధనభూతమైన సాంగక్రతువునొనర్చుటకై యజమానిచే కోరబడుటచేనట్టి క్రత్వంగాశ్రయమగు ఉద్గీథోపాసనము ఋత్విక్కర్తృకమేయని ఔడులోమి ఆచార్యుడు తలచుచున్నాడు. ఏలనన, 'ఋత్విజో వృణీతే' అనియు, 'ఋత్విగ్భ్యో దక్షిణాం దదాతి'మొదలగు కర్మవిధికార్యములు ఋత్విగ్వరణము దక్షిణాదానము మొదలగువానిని విధించుచు ఫలసాధనభూతమగు కర్మము సాంగముగ ఋత్విక్కులచే నాచరించవలసినదని తెల్పుచున్నవి. కావున తత్తత్కర్మాంతర్గతములగు కాయిక మానసిక కర్మములన్నియును ఋత్విక్కుచే నాచరింపవలసినవే. ఈకర్మలయందీతడు సమర్థుడు, ఇతడు కాడు అనున దీవిషయమై నిబంధనముగాదు. ఉద్గీథాద్యుపాసనము పురుషార్థమేయైననూ, క్రతువునందు నియుక్తుడగుటచే క్రతువును సాంగముగ నొనర్చుటకై దీక్షవహించుటచే, 'యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి'అను వాక్యము ఋత్విక్కర్తృకములగు కర్మలకుపయోగించు ఉపాసనమువిధించు కర్మలెవనితో సంబంధించినవో అట్టి కర్మలకుపయోగముగ విధింపబడిన ఉపాసనముగూడ వానికే సంబంధించినదనితెల్పుటచే ఉద్గీథాద్యుపాసనములు ఋత్విక్కర్తృకములనుట యుక్తము. ఐనచో దహరాద్యుపాసనములు ఋత్విక్కర్తృకములని శ్రుతులయందు జెప్పకపోవుటచే 'శాస్త్రఫలం ప్రయోక్తరి' అను న్యాయముచే దహరాద్యుపాసనా ఫలములను అనుభవించువాడే వాని నొనర్చువాడని చెప్పవచ్చును. (స్వామ్యధికరణము ముగిసెను.11.)

120. సహకార్యంతరవిధ్యధికరణము 3-4-12

464. సహకార్యంతరవిధిః పక్షేణ తృతీయం తద్వతో విధ్యాదివత్. 3-4-46.

టీ:- తద్వతః = బ్రహ్మవిద్యావంతునకు, విధ్యాదివత్ = యజ్ఞాదిసర్వాశ్రమధర్మములవలెనే తృతీయం = మూడవదియగు మౌనమున్ను, సహకార్యంతరవిధిః = సహాయకాంతరముగ విధింపబడుచున్నది. (ఏలనన) పక్షేణ = మననశీలులగు వ్యాసాదులయందు ముని శబ్దము ప్రయోగింపబడుచున్నది.

తా:- బ్రహ్మవిద్యావంతునికి యజ్ఞాది సర్వాశ్రమ కర్మముల వలెనే మౌనమున్ను విద్యోత్పత్తి విషయమున సహాయకాంతరముగ విధింపబడుచున్నది. కనుకనే అట్లు మననశీలులగువ్యాసాదిమహర్షులయందు ముని శబ్దము ప్రయోగింపబడుచున్నది.

తస్మాద్బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్ బాల్యంచ పాణ్డిత్యం చ నిర్విద్యాథ మునిరిత్యత్ర బాల్యపాణ్డిత్యవన్మౌనమపి విధీయతే, ఉతానూద్యత ఇతి విశయే, మౌనపాణ్డిత్యశబ్దయోః జ్ఞానార్థత్వాత్ 'పాణ్డిత్యం నిర్విద్యేతి విహితమేవ జ్ఞానమ్' 'అథ మునిరిత్యనూద్యతే, విధిశబ్దో న హ్యత్ర శ్రూయత ఇతి.

ఏవం ప్రాప్తే బ్రూమః- సహకార్యాన్తరవిధిరితి.-తద్వతః-విద్యావతః. విధ్యాదివత్- విధీయతే ఇతి యజ్ఞాదిస్సర్వాశ్రమధర్మః శమదమాదిశ్చ విధిశబ్దేనోచ్యతే. ఆదిశబ్దేన శ్రవణమననే గృహ్యేతే. సహకార్యన్తరవిధిరిత్యత్రాపి విధీయత ఇతి విధిః సహకార్యాన్తరం విధిశ్చేతి సహకార్యన్తరవిధిః. ఏతదుక్తం భవతి-యథా- 'తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేనే'త్యాదినా 'శాన్తో దాన్త'ఇత్యాదినా చ సహకారీ యజ్ఞాదిశ్శమదమాదిశ్చ విధీయతే, యథా చ 'శ్రోతవ్యో మన్తవ్య'ఇతి శ్రవణమననే చార్థప్రాప్తే విద్యాసహకారిత్వేన గృహ్యేతే, తథా 'తస్మాద్బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్యే'త్యాదినా పాణ్డిత్యం బాల్యం

మౌనమితి త్రితయం విద్యాయాస్సహకార్యన్తరం విధీయత ఇతి. మౌనం చ పాణ్డిత్యాదర్థాన్తరమిత్యాహ- - పక్షేణేతి. మునిశబ్దస్య పక్షేణ ప్రకృష్టమననశీలే వ్యాసాదౌ ప్రయోగదర్శనాత్ మౌనం పాణ్డిత్యబాల్యయోర్ద్వయోస్తృతీయమ్. యద్యపి 'అథ మునిరి'త్యత్ర విధిప్రత్యయో న శ్రూయతే, తథాऽపి మౌనస్యాప్రాప్తత్వాద్విధేయత్వమఙ్గీకరణీయమ్-అథ మునిస్స్యాదితి. ఇదం చ మౌనం శ్రవణప్రతిష్ఠార్థాన్మననాదర్థాన్తరభూతముపాసనాలమ్బనస్య పునః పునస్సంశీలనం- తద్భావనారూపమ్. తదేవం వాక్యార్థః-బ్రాహ్మణః-విద్యావాన్, పాణ్డిత్యం నిర్విద్య-ఉపాస్యం బ్రహ్మతత్త్వం పరిశుద్ధం పరిపూర్ణం చ విదిత్వా, శ్రవణమననాభ్యామప్రాప్తం వేదనం ప్రతిలభ్యేత్యర్థః. తచ్చ భగవద్భక్తిసహకృతసత్త్వవివృద్ధికృతమ్. యథోక్తం 'నాహం వేదై'రిత్యారభ్య 'భక్త్యా త్వనన్యయా శక్యః జ్ఞాతు'మితి. శ్రుతిశ్చ 'యస్య దేవే పరా భక్తిః', 'నాయమాత్మా ప్రవచనేనే'త్యాదికా. బాల్యేన తిష్ఠాసేత్, బాల్యస్వరూపం చానన్తరమేవ వక్ష్యతే. బాల్యం చ పాణ్డిత్యం చ నిర్విద్యాథ మునిస్స్యాత్-బాల్యపాణ్డిత్యే యథావదుపాదాయ పరిశుద్ధే పరిపూర్ణే బ్రహ్మణి మననశీలో భవేత్ నిదిధ్యాసనరూపవిద్యావాప్తయే. ఏవమేవ త్రితయోపాదానేన లబ్ధవిద్యో భవతీత్యాహ 'అమౌనం చ మౌనం చ నిర్విద్యాథ బ్రాహ్మణ'ఇతి. అమౌనమ్-మౌనేతరసహకారికారికలాపః. తం చ మౌనం చ యథావదుపాదదానో విద్యాకాష్ఠాం తదేకనిష్పాద్యాం లభేతేత్యర్థః. 'స బ్రాహ్మణః కేన స్యాది'తి- ఉక్తాదుపాయాత్కిమన్యోऽప్యుపాయోऽస్తీతి పృష్టే 'యేన స్యాత్తేనేదృశ ఏవే'తి-'యేన మౌనపర్యన్తేన బ్రాహ్మణస్స్యాదిత్యుక్తం, తేనైవేదృశస్స్యాత్. న కేనాప్యన్యేనోపాయేనేతి పరిహృతమ్. అతస్సర్వేష్వాశ్రమేషు స్థితస్య విదుషో యజ్ఞాదిష్వాశ్రమధర్మవత్పాణ్డిత్యాదికం మౌనతృతీయం విద్యాయాస్సహకార్యన్తరం విధీయతే. 46.

శ్రీ.భా:- 'తస్మాద్బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్ బాల్యం చ పాణ్డిత్యం చ నిర్విద్యాథ మునిః'అను బృహదారణ్యకవాక్యము, బ్రహ్మవేత్త పాణ్డిత్యమను ఆత్మజ్ఞానమును బాగుగ నెఱిగి బాల్యమనబడు డంబాద్యభావరూపమగు బాలభావముతో నుండగోరునది. ఇట్లుపాండిత్యమును బాల్యమును బాగుగనెఱిగి బ్రహ్మవేత్త మౌనవంతుడు అనగా నిదిధ్యాసనపరుడగుచుండెనని తెల్పుచున్నది.

సంశయము- ఈవాక్యము బాల పాండిత్యములమాత్రమే బ్రహ్మవేత్తచే గ్రాహ్యములుగవిధించుచున్నదా? లేక మౌనమునుగూడ నట్లే విధించుచున్నదా? లేక మౌనమును బాల్యపాణ్డిత్యములతో ననువదించు చున్నదా?

పూర్వపక్షము- పాండిత్యమనినను, మౌనమనినను జ్ఞానమే. ఈ జ్ఞానము 'పాండిత్యము నిర్విద్య'అనుచో విధింపబడి 'అథ మునిః'అనుచోట అనువదింపబడుచున్నది.'అథ మునిః' అనుచో విధ్యర్థకశబ్దమేదియును లేకపోవుటచే మౌనమిచ్చట ప్రత్యేకముగవిధింపబడుటలేదనిన

సిద్ధాంతము- సూత్రమున 'విధ్యాదివత్'అనుచోటగల విధిశబ్దమునకు 'విధీయతే ఇతి విధిః'అను వ్యుత్పత్తినిబట్టి శాస్త్రమున విధింపబడునవి, అనగా యజ్ఞాదిసర్వాశ్రమకర్మలును, శమదమాదులునని యర్థము. ఆది శబ్దముచే శ్రవణమననములు సూచితములు. 'సహకార్యంతరవిధిః'అనుచోట విధిశబ్దమునకు సహాయకాంతరమై విధింపబడినదని అర్థము. ఎట్లన, విద్వాంసునికి సర్వాశ్రమ ధర్మములగు యజ్ఞాదులును, శమాదులును, శ్రవణాదులును, విద్యాసహకారులుగ విధింపబడినట్లు మౌనముగూడ వేరొక విద్యాసహకారిగ విధింపబడుచున్నది. అనగా, 'తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషంతి యజ్ఞేన దానేన'అనువాక్యము జ్ఞానులిట్టి పరమాత్మను వేదాధ్యయన యజ్ఞదానాదులచే తెల్సుకొనగోరుచున్నారనుచు వేదాధ్యయన యజ్ఞ దానాదులను విద్యాసహకారులుగ విధించుచున్నట్లు 'శాన్తో దాన్త'ఇత్యాదివాక్యము బ్రహ్మవిద్యను తెల్సుకొనగోరువాడు శమదమాదిగుణయుక్తుడుగ నుండవలెనని శమదమాదులను విద్యాసహకారులుగవిధించుచున్నట్లు 'శ్రోతవ్యో మన్తవ్యః'అను వాక్యముచే అర్థప్రాప్తములైనశ్రవణ మననాదులు విద్యాసహకారులుగ గ్రహింపబడుచున్నట్లును 'తస్మాద్బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య'అనువాక్యము బాల్యపాణ్డిత్యమౌనములను మూడిటిని వేరొకవిద్యా సహకారులుగ విధించుచున్నది. సూత్రమునందలి 'పక్షేణ'పదము మౌనము బాల్యపాణ్డిత్యములకంటె వేరైనదని

తెల్పుచున్నది. ఏలనన, ముని శబ్దము ప్రకృష్ట మననశీలులగు వ్యాసాదులకు వాచకముగ ప్రయోగింపబడుచుండుటచే మౌనము బాల్యపాణ్డిత్యములనుబట్టి మూడవది. 'అథ మునిః'అనుచో విధ్యర్థక ప్రత్యయమేదియును లేకపోయినను మౌనము స్వతఃప్రాప్తముగాదు గాన నిది యిచట విధింపబడినట్లు అంగీకరింపవలెను. ఇట్టి మౌనము శ్రవణమునకు ఆధారముగ విధింపబడు మననముకంటె వేరైనది. అనగా ఉపాస్యవస్తువును మనస్సున మరలమరల భావనలో ఉంచుకొనుట మౌనము.' 'తస్మాద్బ్రాహ్మణః'ఇత్యాది శ్రుత్యర్థమును బ్రాహ్మణః = విద్వాంసుడు, పాణ్డిత్యం నిర్విద్య = ఉపాస్యమగు బ్రహ్మతత్త్వమును పరిశుద్ధమైనదిగను, పరిపూర్ణమైనదిగను తెలిసి, అనగా శ్రవణమననములనుండి ప్రాప్తించిన జ్ఞానమును పొంది, ఆ జ్ఞానము భగవద్భక్తిమూలముగ గల్గిన సత్త్వవృద్ధిచే గల్గుచున్నది. 'నాహం వేదైః'(భ.గీ.1-53) శ్లోకముమొదలు 'భక్త్యా త్వనన్యయా శక్యః'వరకును భగవంతుడు వేదాధ్యయనాది సాధనములచే తెలియశక్యుడుగాడనియు, అసాధారణ భక్తిచేమాత్రమే తెలియశక్యుడనియు చెప్పబడెను. 'యస్య దేవే పరా భక్తిః', 'నాయమాత్మా ప్రవచనేన లభ్యః'ఇత్యాదిశ్రుతులుగూడ నట్లే చెప్పుచున్నవి. 'బాల్యేన తిష్ఠాసేత్'అనుచోట చెప్పబడిన బాల్యముయొక్క స్వరూపము ముందు చెప్పబడును.'బాల్యం చ పాణ్డిత్యం చ నిర్విద్యాథ మునిస్స్యాత్'అనగా విద్వాంసుడు బాల్యపాణ్డిత్యములను బాగుగ గ్రహించి నిదిధ్యాసనరూపమగు విద్యను సంపాదించుకొనుటకై పరిశుద్ధుడును, పరిపూర్ణుడునగు పరబ్రహ్మమును గూర్చిన మననశీలుడుకావలెనని ఈవాక్యమునకు అర్థము. కావున 'అమౌనం మౌనం నిర్విద్యాథ బ్రాహ్మణః'అను బృహదారణ్యోపనిషద్వాక్యము మౌనముకన్న వేరగు విద్యా సహకారికలాపమును అనగా బాల్య పాణ్డిత్యములను మౌనమును వాస్తవముగ గ్రహించిన విద్వాంసుడు వాటివల్లమాత్రమే పొందగలవిద్యాపూర్తిని పొందుచున్నాడనుచు బాల్యపాణ్డిత్య మౌనములను మూడిటిని మాత్రమే విద్యాసహకారులుగ తెల్పుచున్నది. మరియు కహోళుడు 'కేన బ్రాహ్మణస్స్యాత్'దేనిచే బ్రహ్మవేత్తయగును? అనియడుగగా, యాజ్ఞ్యవల్క్యుడు 'యేన స్యాత్తేన ఈదృశ ఏవ స్యాత్'దేనిచేనగునో దానిచే నిట్టివాడే యగును. ఇందులకే మూడిటికంటె ఇతరమగు సాధనములు లేవని సమాధానమిచ్చినట్లు బృహదారణ్యకోపనిషత్తున చెప్పబడెను. కనుక 'తస్మాద్బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య'ఇత్యాదివాక్యము ఏ యాశ్రమమునయున్నవాడైనను విద్వాంసుడు స్వాశ్రమ విహితములగు యజ్ఞాదికర్మలవలెనే బాల్యపాణ్డిత్యమౌనములుగూడ బ్రహ్మవిద్యాసహకారులనుగ గ్రహింపవలెననుచు ఈత్రయమును సహకార్యంతరముగ విధించుచున్నది.

అథ స్యాత్-యది సర్వేష్వాశ్రమేషు స్థితానాం విదుషాం తత్తదాశ్రమధర్మసహకారిణీ మౌనతృతీయసచివా విద్యా బ్రహ్మప్రాప్తిసాధనముచ్యతే, కథం తర్హి ఛాన్దోగ్యే 'అభిసమావృత్య కుటుమ్బే శుచౌ దేశ' ఇత్యారభ్య 'స ఖల్వేవం వర్తయన్యావదాయుషం బ్రహ్మలోకమభిసంపద్యతే' 'న చ పునరావర్తత'ఇతి యావదాయుషం గార్హస్థ్యధర్మేణ స్థితిదర్శన ముపపద్యతే? అత ఆహ --

అవ:- విద్వాంసుడేఆశ్రమమున ఉన్నను వానికి వానియాశ్రమధర్మములతోగూడ బాల్యపాణ్డిత్యమౌనములు విద్యాసహకారులై జ్ఞానమును గల్గించుచుండగా ఛాందోగ్యమున 'అభిసమావృత్య కుటుమ్బే శుచౌదేశే' అనిమొదలిడి 'స ఖల్వేవం వర్తయన్యావదాయుషం బ్రహ్మలోకమభిసంపద్యతే' అనువరకును బ్రహ్మచర్యమును ముగించి గృహమున శుద్ధప్రదేశమున బ్రతికియున్నంతవరకును స్వాధ్యాయము నధ్యయనమొనర్చు మానవుడు బ్రహ్మలోకమును పొంది తిరిగిరాడనుటచే బ్రతికియున్నంతకాలము గార్హస్థ్యముతోయుండవలెనని ఏల చెప్పబడెనని శంకింపగా సమాధానము చెప్పుచున్నారు.

465. కృత్స్నభావాత్తు గృహిణోపసంహారః 3-4-47.

టీ:- తు = పూర్వపక్షమయుక్తము, కృత్స్నభావాత్ = అన్ని ఆశ్రమములందును బ్రహ్మవిద్యగల్గుట సంభవముగాన, గృహిణా = గృహస్థాశ్రమముతో, ఉపసంహారః = ఆ విషయముముగిసెను.

తా:-అన్ని ఆశ్రమములందును బ్రహ్మవిద్యగల్గుట సంభవముగాన గృహస్థాశ్రమమునను గల్గునని చెప్పి ముగింపబడెను.

తుశబ్దశ్చోద్యం వ్యావర్తయతి. కృత్స్నభావాత్. కృత్స్నేషు భావాత్, కృత్స్నేష్వాశ్రమేషు విద్యాయాస్సద్భావాత్ గృహిణోఽప్యస్తీతి తేనోపసంహారః. తస్మాత్సర్వాశ్రమధర్మప్రదర్శనార్థో గృహిణోపసంహార ఇత్యభిప్రాయః. 47.

శ్రీ.భా:- అన్ని ఆశ్రమములందును బ్రహ్మవిద్య కల్గవచ్చునుగాన, గృహస్థాశ్రమమునను బ్రహ్మవిద్య గల్గుననుచు నిచట గృహస్థాశ్రమముతో నుపసంహరించిరి.

తథైతస్మిన్నపి వాక్యే 'బ్రాహ్మణః పుత్రేషణాయాశ్చ విత్తేషణాయాశ్చ లోకేషణాయాశ్చ వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరతీ'తి పారివ్రాజ్యైకాన్తధర్మం ప్రతిపాద్య 'తస్మాద్బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్యే'త్యాదినా పారివ్రాజ్యధర్మస్థితిహేతుకమౌనతృతీయ సహకారివిధానం ప్రదర్శనార్థమిత్యాహ --

అవ:- అట్లే ఈ వాక్యమున 'బ్రాహ్మణః పుత్రేషణాయాశ్చ విత్తేషణాయాశ్చ లోకేషణాయాశ్చ వ్యుత్థాయాథ భిక్షాచర్యం చరతి'అనుచో విద్వాంసుడు ఈషణత్రయ వినిర్ముక్తుడై భిక్షాటనము చేయుటయనెడి సన్యాసియొక్క అసాధారణధర్మమును ప్రతిపాదించి ఆపై 'తస్మాద్బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య'అనుటచే సన్యాసియొక్క ధర్మస్థితికి కారణములగు బాల్యపాణ్డిత్యమౌనములను విధించుటయు ఈ బాల్యపాణ్డిత్యాదులు అన్ని ఆశ్రమము లందుండువారికి విద్యాసహకారులగు విషయమును విశదపఱచుటకై ఈ సూత్రము ప్రారంభింపబడుచున్నది-

466. మౌనవదితరేషామప్యుపదేశాత్ 3-4-48.

టీ:- మౌనవత్ = మౌనమువలెనే, ఇతరేషామపి = ఇతరాశ్రమస్థుల ధర్మములనున్ను, ఉపదేశాత్ = ఉపదేశించుటవలన.

తా:- మౌనమునువలె ఇతరాశ్రమధర్మములను ఉపదేశించుటవలన అట్లు తెలియుచున్నది.

సర్వేషణావినిర్ముక్తస్య భిక్షాచరణపూర్వకమౌనోపదేశః సర్వేషామాశ్రమధర్మాణాం ప్రదర్శనార్థః. కుతః? ఏవంవిధమౌనోపదేశ వదితరేషామాశ్రమిణామపి 'త్రయో ధర్మస్కన్ధా'ఇత్యారభ్య 'బ్రహ్మసంస్థోఽమృతత్వమేతీ'తి బ్రహ్మప్రాప్త్యుపదేశాత్. ఉపపాదితశ్చ పూర్వమేవ బ్రహ్మసంస్థశబ్దః సర్వాశ్రమిసాధారణ ఇతి. అతస్సుష్ఠూక్తం యజ్ఞాదిసర్వాశ్రమధర్మవన్మౌనతృతీయః పాణ్డిత్యాది ర్విద్యాసహకారిత్వేన విధీయత ఇతి. 48. (ఇతి సహకార్యన్తరవిధ్యధికరణమ్ 12.)

శ్రీ.భా:- అన్ని ఈషణములనుండి విముఖుడగు బ్రహ్మవేత్తకు భిక్షాచరణపూర్వకముగ మౌనము నుపదేశించుట యనునది బాల్యపాణ్డిత్యమౌనములన్నియాశ్రమములవారికిని విద్యాసహకారులని తెల్పుటకుగానని యెఱుగునది. ఏలనన, ఇచట మౌనము నుపదేశించినట్లు ఛాందోగ్యమున 'త్రయో ధర్మస్కంధాః'అని మొదలిడి 'బ్రహ్మసంస్థోఽమృతత్త్వమేతి'అనువరకును బ్రహ్మచర్యగృహస్థవానప్రస్థ సన్యాసాశ్రమములు ధర్మసాధకమార్గములని చెప్పివీటిలో ఏ ఆశ్రమమునుండి బ్రహ్మనిష్ఠుడైనను వాడు ముక్తిని పొందుచున్నాడని ఉపదేశింపబడినది. ఇట్లు బ్రహ్మనిష్ఠ అన్నియాశ్రమములవారికిని సమమైనట్లు తత్సాధనమగు బ్రహ్మవిద్యయు తత్సహకారియగు మౌనమున్ను అన్నియాశ్రమములవారికిన్ని సమముగనే ఉపదేశించినట్లు స్పష్టమగుచున్నది. బ్రహ్మసంస్థశబ్దము కేవలసన్యాసులకేగాక ఇతరాశ్రమస్థులను గూడ తెల్పుచున్నదని ముందే చెప్పియున్నాము.

కనుక యజ్ఞాది సర్వాశ్రమధర్మములవలె బాల్యపాణ్డిత్యమౌనములుగూడ విద్యాసహకారులుగ విధింపబడుచున్నవనుట యుక్తము. (సహకార్యంతరవిధ్యధికరణము ముగిసెను-12.)

121. అనావిష్కారాధికరణమ్ 3-4-13

467. అనావిష్కుర్వన్నన్వయాత్ 3-4-49.

టీ:- అనావిష్కుర్వన్ = డంబాదులను చూపింపకుండుటయే కావలసినదని, **అన్వయాత్** = సంబంధమునుబట్టి తెలియుచున్నది.

తా:- విధివాక్యసంబంధమునుబట్టి బాలునియొక్క డంబాదిరాహిత్యమే వివక్షింపబడినట్లు తెలియుచున్నది.

'తస్మాద్బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసే'దిత్యత్ర విదుషా బాల్యముపాదేయతయా శ్రుతమ్. బాలస్య భావః కర్మ వా బాల్యమ్. బాలభావస్య వయోవస్థావిశేషస్యానుపాదేయత్వాత్కర్మైవేహ గృహ్యతే. తత్ర కిం బాలస్య కర్మ కామచారాదికం సర్వం విదుషోపాదేయమ్, ఉత డమ్భాదిరహితత్వమేవేతి విశయే విశేషాభావాత్సర్వముపాదేయమ్. నియమశాస్త్రాణి చ విశేషవిధినానేన బాధ్యన్త ఇతి. ఏవంప్రాప్తేఽభిధీయతే-- అనావిష్కుర్వన్నితి. బాలస్య యత్స్వభావానావిష్కారరూపం కర్మ, తదుపాదదానో వర్తేత విద్వాన్. కుతః? అన్వయాత్. తస్యైవాన్వయాత్.'బాల్యేన తిష్ఠాసే'దిత్యస్మిన్విధౌ తస్యైవ హ్యన్వయసంభవః, ఇతరేషాం విద్యావిరోధిత్వశ్రవణాత్, 'నావిరతో దుశ్చరితాన్నా శాన్తో నాసమాహితః, నాశాన్త మానసో వాపి ప్రజ్ఞానేనైన మాప్నుయాత్.''ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధి'రిత్యాదిషు. 49. (ఇతి అనావిష్కారాధికరణమ్, 13.)

శ్రీ.భా:- 'తస్మాద్బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్'అను బృహదారణ్యకవాక్యము బ్రహ్మవేత్త పాండిత్యమును బాగుగనెఱిగి బాల్యముతోనుండుటకు కోరవలసినదని తెల్పినది. ఈ వాక్యమున చెప్పబడిన బాల్యము బాల్యావస్థయా? లేక బాలునిచేష్టయా? బాల్యావస్థ యిట ఉపాదేయము గాదు. కావున బాల్యమనగా బాలుని చర్యయనుట ఉచితము. ఇట నొక సంశయము కల్గుచున్నది.

సంశయము- బాలునిచర్యయనగా స్వేచ్ఛాసంచారము మొదలగుచర్యలను విద్వాంసుడు గ్రహింపవలెనని శ్రుత్యభిప్రాయమా? లేక బాలునివలె విద్వాంసుడు ఆత్మస్తుతిమొదలగు డంబరహితుడై యుండవలెననియా?

పూర్వపక్షము- బాలునియొక్క డంబాదిరాహిత్యమును మాత్రము విద్వాంసుడు గ్రహింపవలెననుట ఎచ్చటను కన్పించదు. కావున స్వేచ్ఛాసంచారము మొదలగు బాల్యచర్యలన్నిటిని అతడవలంబింప వలెననుట శ్రుత్యభిప్రాయమనవచ్చును. అట్లగుచో శాస్త్రాంతరముల విద్వాంసుని నడవడికనుగూర్చి చెప్పబడిన నియమములన్నియు ఈశ్రుతిచే బాధింపబడుచున్నవన్నచో

సిద్ధాంతము- ఇట్లు చెప్పరాదు. విద్వాంసుడు బాలునివలె తనను ఇతరులవద్ద ప్రకటించుకొనక డంబదర్పాది రహితుడై యుండవలెనని శ్రుత్యభిప్రాయము. ఇట్లు డంబాదిరాహిత్యమే బ్రహ్మవేత్త బ్రహ్మవిద్యాభ్యాసమున అనుకూలించునది.'బాల్యేన తిష్ఠాసేత్' అను విధి దానికే సంబంధించినది. స్వేచ్ఛావిహారాదులగు బాల్యచేష్టలు బ్రహ్మవిద్యాభ్యాసమునకు విరుద్ధముగాన'నావిరతో దుశ్చరితాన్నాశాన్తో నాసమాహితః, నాశాన్తమానసో వాపి ప్రజ్ఞానేనైవమాప్నుయాత్' అను కఠోపనిషద్వాక్యము చెడునడవడిగల్గి ఇంద్రియచలనముడుగక ఏకాగ్రచిత్తములేక అన్నివిషయములందును చిత్తచాంచల్యముగలవాడైన, పరమాత్మను పొందడనియు 'ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః'అను ఛాందోగ్యవాక్యము పరిశుద్ధమైన ఆహారము నిర్మలమగు మనస్సుకు కారణమని చెప్పుచున్నది. (అనావిష్కారాధికరణము ముగిసెను-13.)

122. ఐహికాధికరణమ్ 3-4-14

468. ఐహికమప్రస్తుతప్రతిబంధే తద్దర్శనాత్ 3-4-50.

టీ:- ఐహికమ్ = ఇహలోకసుఖములనిచ్చువిద్య, అప్రస్తుతప్రతిబంధే = ప్రతిబంధకమెద్దియును లేనిచో, (పుణ్యకర్మలనుండి వెంటనే కల్గవచ్చును ఏలనన,) తద్దర్శనాత్ = అట్లు శ్రుతులందు కన్పించుటచే.
తా:-ఐహికఫలసాధనమగు విద్య నిర్బంధములేనిచో పుణ్యకర్మలనుండి వెంటనే కల్గవచ్చును. అట్లు శ్రుతులు అంగీకరించుచున్నవి.

ద్వివిధా విద్యా అభ్యుదయఫలా ముక్తిఫలా చ. తత్రాభ్యుదయఫలా స్వసాధనభూతైః పుణ్యకర్మభిః పుణ్యకర్మానన్తరమేవ ఉత్పద్యతే, ఉతానన్తరం కాలాన్తరే వేత్యనియమ ఇతి సంశయః. పూర్వకృతైః పుణ్యకర్మభిర్హి విద్వాన్ జాయతే. యథోక్తం భగవతా- 'చతుర్విధా భజన్తే మాం జనాస్సుకృతినోఽర్జునే'తి. సాధనే నిర్వృత్తే విలమ్బహేత్వభావాదనన్తరమేవ. ఇతి ప్రాప్త ఉచ్యతే ఐహిక మప్రస్తుతప్రతిబన్ధ ఇతి. ఐహికమ్- అభ్యుదయఫలముపాసనమ్. అప్రస్తుతప్రతిబన్ధే-అప్రస్తుతే-ప్రబలకర్మాన్తరప్రతిబన్ధే సత్యనన్తరమ్, ప్రతిబన్ధే సతి తదుత్తరకాలమిత్యనియమః. కుతః? తద్దర్శనాత్- దృశ్యతే హి ప్రబలకర్మాన్తరేణ కర్మఫలప్రతిబన్ధాభ్యుపగమః శ్రుతౌ- 'యదేవ విద్యయా కరోతి శ్రద్ధయోపనిషదా తదేవ వీర్యవత్తరమి'త్యుద్గీథవిద్యాయుక్తస్య కర్మణః ఫలాప్రతిబన్ధశ్రవణాత్. 50. (ఇతి ఐహికాధికరణమ్, 14.)

శ్రీ.భా:-శాస్త్రమున రెండువిధములైనవిద్యలు విధింపబడినవి. వానిలోనొకటిసాంసారికసుఖమిచ్చునది. వేరొకటి మోక్షము నిచ్చునది. ఇందొక సంశయము గల్గుచున్నది.
శంక- పుణ్యకర్మలచే సంపాదింపబడు సాంసారిక ఫలమునిచ్చు విద్య కర్మలనాచరించగనే కల్గుచున్నదా? లేక మరొకప్పుడు గల్గునదియా? అను నియమములేకయే కల్గుచున్నదా?
పూర్వపక్షము- పుణ్యకర్మల నాచరించగనే అభ్యుదయఫలసాధనమగు విద్య గల్గుచున్నదనుట యుక్తము. ఏలనన, పూర్వమొనర్చిన పుణ్యకర్మమువలన విద్యకల్గుచున్నది. కనుక శ్రీభగవద్గీతయందు 'చతుర్విధా భజంతే మాం జనాస్సుకృతినోఽర్జున'అనుశ్లోకమున పుణ్యాత్ములగు నాల్గు తెగలవారు నన్ను భజించుచున్నారని భగవానునిచే స్వయముగ చెప్పబడెను. విద్యాసాధనభూతములగు కర్మము లాచరింపబడగనే విద్యోత్పత్తిగల్గక, విళంబమగుటకు తగుకారణమెద్దియును గన్పించదుగాన వెంటనే విద్య యుత్పన్నమగుననుట యుక్తము.
సిద్ధాన్తము- అభ్యుదయఫలసాధనభూతమగు విద్య స్వసాధనభూతములగు పుణ్యకర్మ కర్మలు ఆచరించగనే కల్గుటకు ప్రబల కర్మమెద్దియు నిర్బంధముగలేని యెడల అది వెంటనే గల్గుచున్నది. అట్టి నిర్బంధమెద్దియైననున్నచో విద్యవెంటనేగల్గక మరొకప్పుడు గల్గుచున్నది. కావున నది యీకాలమున గల్గునవెడి నియమమెద్దియును ఉండదు. ఒక కర్మమువలన కల్గవలసినది ఆ కర్మకంటె బలవత్తరమైన కర్మవల్ల ఆటంకపరుపబడునని 'యదేవ విద్యయా కరోతి శ్రద్ధయోపనిషదాత్తదేవ వీర్యవత్తరం భవతి'అనుశ్రుతియే ఉద్గీథవిద్యాయుక్తమైన కర్మమునకు ఫలమునిచ్చు విషయమై నిర్బంధముగల్గదనుటచే అంగీకార్యము. (ఐహికాధికరణము ముగిసెను-14.)

123. ముక్తిఫలాధికరణమ్ 3-4-15

469. ఏవం ముక్తిఫలానియమస్తదవస్థావధృతేః తదవస్థావధృతేః 3-4-51.

టీ:- ఏవం = ఇట్లు, ముక్తిఫలానియమః = ముక్తిఫలమునిచ్చు బ్రహ్మవిద్యగల్గుటకు, అనియమః = ఇక్కాలమున గల్గునను నియమము లేదు, తదవస్థావధృతేః = అది కలుగుటకు ప్రతిబంధకము ఉండవచ్చును.
తా:- మోక్షమునిచ్చు బ్రహ్మవిద్యకల్గుటకు ప్రతిబంధకముండవచ్చుగాన అదియును ఈకాలమున గల్గునను నియమములేదు.

ముక్తిఫలస్యాప్యుపాసనస్య స్వసాధనభూతైరతిశయితకర్మభిరుత్పత్తావేవమేవ కాలానియమః, తస్యాపి పూర్వవత్ప్రతిబన్ధాభావప్రతిబన్ధసమాప్తిరూపావస్థావ(గ)ధృతేః అత్రాపి తస్య హేతోః సమానత్వాదిత్యర్థః. సర్వేభ్యః కర్మభ్యో ముక్తిఫలవిద్యాసాధనస్య కర్మణః ప్రబలత్వాత్ప్రతిబన్ధాసంభవః ఇత్యధికా శఙ్కా, తత్రాపి బ్రహ్మవిదపచారాణాం పూర్వకృతానాం ప్రబలానాం సంభవాత్ప్రతిబన్ధసంభవ ఇతి పరిహారః. ద్విరుక్తిరధ్యాయపరిసమాప్తిం ద్యోతయతి. 51. (ఇతి ముక్తిఫలాధికరణమ్, 15.)

ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే తృతీయస్యాధ్యాయస్య చతుర్థః పాదః.
సమాప్తశ్చాధ్యాయః.

శ్రీ.భా:- ఇట్లు మోక్షసాధనభూతమగు బ్రహ్మవిద్యగల్గుటకు ప్రతిబంధకముండుటయు లేక పోవుటయు, సంభవములుగాన నిదియును స్వసాధనభూతములగు ఉత్కృష్టకర్మలనాచరింపగనేగాని, కాలాంతరమున గాని గల్గవచ్చును. కనుక దీనినిగూర్చిన కాలనియమముండజాలదు.
శంక- కర్మలన్నిటికంటెను మోక్షసాధనభూతమగు బ్రహ్మవిద్యకు సాధనభూతములగు కర్మలు ప్రబలములగుటచే అట్టికర్మఫలమునకెద్దియైన ప్రతిబంధకముండుట అసంభవమన్నచో,
సమాధానము- కర్మలు, మోక్షసాధనభూతమగు బ్రహ్మవిద్యను కల్గజేయునపుడు వానికంటె బలవత్తరమగు పూర్వకృతభాగవతాపచారాదులు నిర్బంధములు గావచ్చును.

శ్రీభాష్యమున తృతీయాధ్యాయమునందు చతుర్థపాదము ముగిసెను.
తృతీయాధ్యాయము సమాప్తము.

చతుర్థాధ్యాయే ప్రథమపాదః

124. ఆవృత్త్యధికరణమ్ 4-1-1

470. ఆవృత్తిరసకృదుపదేశాత్ 4-1-1.

టీ:-ఉపదేశాత్ = ధ్యానపర్యాయమును, ఉపాసనాపర్యాయమునగు వేదనశబ్దముచే ఉపదేశించుట వలన, అసకృత్ = పలుమార్లు, ఆవృత్తిః = బ్రహ్మవేదనాభ్యాసము (కర్తవ్యా = చేయతగినది.)

తా:- శ్రుతులయందు బ్రహ్మవేదనమును ధ్యానపర్యాయమును ఉపాసనపర్యాయమునగు వేదనశబ్దముచే ఉపదేశించియున్నందున బ్రహ్మవేదనాభ్యాసము పలుమార్లు చేయతగినది.

తృతీయేఽధ్యాయే సాధనైస్సహ విద్యా చిన్తితా. అథేదానీం విద్యాస్వరూపవిశోధనపూర్వకం విద్యాఫలం చిన్త్యతే. తత్ర 'బ్రహ్మవిదాప్నోతి పరమ్', 'తమేవ విదిత్వాఽతిమృత్యుమేతి', 'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి', 'యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణ'మిత్యాదివేదాన్తవాక్యేషు బ్రహ్మప్రాప్తిసాధనతయా విహితం వేదనం కిం సకృత్కృతమేవ శాస్త్రార్థః, ఉతాసకృదావృత్తమితి సంశయః. కిం యుక్తమ్? సకృత్కృతమితి. కుతః? 'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతీ'తి వేదనమాత్రస్యైవ విధానాత్, అసకృదావృత్తౌ ప్రమాణాభావాత్. న చావఘాతాదివద్వేదనస్య బ్రహ్మాపరోక్ష్యం ప్రతి దృష్టోపాయత్వాద్యా వత్కార్యమావృత్తిరితి శక్యం వక్తుమ్; వేదనస్య దృష్టోపాయత్వాభావాత్. జ్యోతిష్టోమాదికర్మాణి వేదాన్తవిహితం చ వేదనం పరమపురుషారాధనరూపమ్, ఆరాధితాచ్చ పరమపురుషాద్ధర్మార్థకామమోక్షాఖ్యపురుషార్థావాప్తిరితి హి 'ఫలమత ఉపపత్తే'రిత్యత్ర ప్రతిపాదితమ్. అతో జ్యోతిష్టోమాదివద్యథాశబ్దం సకృత్కృతమేవ శాస్త్రార్థః.

ఇతి ప్రాప్తే ప్రచక్ష్మహే- ఆవృత్తిరసకృదితి. అసకృదావృత్తమేవ వేదనం శాస్త్రార్థః. కుతః? ఉపదేశాత్ - ధ్యానోపాసనపర్యాయేణ వేదనశబ్దేనోపదేశాత్. తత్పర్యాయత్వం చ విద్యుపాస్తిధ్యాయతీనామేకస్మిన్విషయే వేదనోపదేశపరవాక్యేషు ప్రయోగాదవగమ్యతే. తథా హి 'మనో బ్రహ్మేత్యుపాసీతే'త్యుపాసినోపక్రాన్తేఽర్థః 'భాతి చ తపతి చ కీర్త్యా యశసా బ్రహ్మవర్చసేన య ఏవం వేదే'తి విదినోపసంహ్రియతే. తథా 'యస్తద్వేద యత్స వేద సమయైతదుక్త' ఇత్యుపక్రమే విదినోక్తం రైక్వస్య జ్ఞానమ్ 'అనుమ ఏతాం భగవో దేవతాం శాధి యాం దేవతాముపాస్స' ఇత్యుపాసినోపసంహ్రియతే. తథా 'బ్రహ్మవిదాప్నోతిపర'మిత్యాదివాక్యసమానార్థేషు వాక్యేషు 'ఆత్మా వా అరే ద్రష్టవ్యశ్శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః', 'తతస్తు తం పశ్యతి నిష్కలం ధ్యాయమాన'ఇత్యాదిషు ధ్యాయతినా వేదనమభిధీయతే. ధ్యానం చ చిన్తనమ్. తచ్చ స్మృతిసన్తతిరూపమ్, న స్మృతిమాత్రమ్. ఉపాస్తేరపి తదేకార్థః, ఏకాగ్రచిత్తవృత్తినైరన్తర్యే ప్రయోగదర్శనాత్. తదుభయైకార్థ్యాత్ అసకృదావృత్తసన్తతస్మృతిరిహ 'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి', 'జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశై'రిత్యాదిషు వేదనాదిశబ్దైరభిధీయత ఇతి నిశ్చీయతే. 1.

శ్రీ.భా:- తృతీయాధ్యాయమున బ్రహ్మవిద్యయు, తత్సాధనములు, నిరూపింపబడినవి. ఈ అధ్యాయమున బ్రహ్మవిద్యాస్వరూప విశోధన పూర్వకముగ, విద్యాఫలమునుగూర్చి తెల్పు చున్నారు.

శంక-'బ్రహ్మవిదాప్నోతి పరమ్'(తై.ఆ.1-1) బ్రహ్మము నుపాసించువాడు పరమగుమోక్షమును పొందుచున్నాడనియు, 'తమేవం విదిత్వా తిమృత్యుమేతి'(శ్వే.3-8) అట్టిబ్రహ్మము నిట్లుపాసించి జన్మ మరణ రహితమగు మోక్షమును పొందుచున్నాడనియు, 'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి'(ముం.3-2-9)బ్రహ్మమునుపాసించువాడెట్టివాడో అట్టివాడగుచున్నాడనియు, 'యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణమ్'(ము.3-1-3) ఎప్పుడీవిద్వాంసుడు బంగారు వర్ణముగల పరమాత్మను సాక్షాత్కరించునోయనియు, ఈ మొదలగు శ్రుతివాక్యములచే బ్రహ్మప్రాప్తి సాధనముగ విధింపబడు బ్రహ్మ వేదనమును ఒక్కమారు అనుష్ఠింపవలెననుట శాస్త్రాభిప్రాయమా? లేక అనేకమార్లు అనుష్ఠింప వలెననియా?

పూర్వపక్షము-ఒక్కమారు అనుష్ఠింపవలెననుట యుక్తము. ఏలనన, 'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి' అనువాక్యముచే వేదనమాత్రమును విధించుచున్నది. వేదనమును పలుమార్లుఅనుష్ఠింపవలెనని ప్రమాణములేదు. అవఘాతాది (కర్మకాండమున దర్శపూర్ణమాస్యకర్మాచరణమునకై పురోడాశవంటకము నకై 'వ్రీహీనవహంతి'వడ్లను కొట్టవలయు

ను, అనగా దంచవలెననుచోట వడ్లమీద ఒకరోకటిపోటా? లేక అనేకమార్లా? యను శాస్త్రాభిప్రాయము విచారించి, అనేకరోకటి పోట్లతోగానీ వడ్లనుంచీబియ్యమురావుగాన అనేకపోట్లకు ప్రమాణమేదియు లేకున్నను అనేకమని చెప్పవలెనని శాస్త్రాభిప్రాయముగ పూర్వమీమాంసాశాస్త్రనిర్ణయము. అట్లే ఇచటగూడ వేదనమును అనేకమార్లు చేసినగాని అపరోక్షబ్రహ్మసాక్షాత్కారముకాదుగాన పదేపదేయని యేల గ్రహింపరాదనిన)కర్మలవలెనె, బ్రహ్మవేదనము సాక్షాత్కారమునుగూర్చి దృష్టోపాయము (అనుభవముచే తెలియదగినది) అగుటచే అది కార్యముగల్గువరకు పలుమార్లు అనుష్ఠింపతగినదిగ ఏలగ్రహింపగూడదని శంకింపరాదు. ఏలనన, అవఘాతాది కర్మలు దృష్టోపాయములైనట్లు బ్రహ్మవేదనము దృష్టోపాయముగాదు. ఏలనన, 'ఫలమత ఉపపత్తేః' (బ్ర.సూ. 3-2-32) అనుసూత్రమున జ్యోతిష్టోమాదికర్మలు వేదాంతశాస్త్రముచే విధింపబడు బ్రహ్మవేదనమున్ను పరమపురుషారాధనరూపములనియు, వానిచే ధర్మార్థకామమోక్షములనబడు పురుషార్థములు పొందబడు చున్నవనియు, తెల్పబడెను. అట్టి కర్మలొకమారు మాత్రమే అనుష్ఠింపబడుచున్నట్లు బ్రహ్మవేదనమున్ను శ్రుతులందు చెప్పినట్లు ఒక్కమారు మాత్రమనుష్ఠింపవలెననుట శాస్త్రాభిప్రాయమనిన-

సిద్ధాంతము- అట్లు చెప్పరాదు. బ్రహ్మవేదనమును పలుమార్లు అనుష్ఠింపవలెననుట శాస్త్రాభిప్రాయము. ఏలనన, అట్టి బ్రహ్మవేదనము ధ్యానపర్యాయమును, ఉపాసనాపర్యాయమునగు వేదనశబ్దముచే చెప్పబడుచున్నది. అదెట్లనిన, బ్రహ్మజ్ఞానోపదేశకములగు వాక్యములందు ఒకేవిషయమునుగూర్చి విధి, ఉపాస్తి, ధ్యాయతి అనుధాతువులను ప్రయోగించుటచే వేదన ధ్యాన ఉపాసనపదములొకే అర్థమును తెల్పుచున్నవి.

అదెట్లన;- 'మనో బ్రహ్మేత్యుపాసీత'అనువాక్యమున 'ఉపాసీత' అనియుపక్రమించినయర్థము 'భాతి చ తపతి చ కీర్త్యా యశసా బ్రహ్మవర్చసేన య ఏవం వేద'అనువాక్యమున వేద యని వేదనముతో ఉపసంహరింపబడినది. అట్లే 'యస్తద్వేద యత్సవేద స మయైతదుక్తః'అనువాక్యమున రైక్వుని జ్ఞానము వేద యని వేదనముతో ఉపక్రమించి 'అనుమ ఏతాం భగవో దేవతాం శాధి యాం దేవతాముపాస్సే' అనువాక్యమున 'ఉపాస్సే' తో ఉపసంహరింపబడుచున్నది.

అట్లే 'బ్రహ్మవిదాప్నోతి పరమ్'(తై.ఆ.1-1) అనువాక్యముతో సమానార్థకములగు 'ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మంతవ్యో నిధిధ్యాసితవ్యః'అనియు, 'తతస్తు తం పశ్యతి నిష్కళం ధ్యాయమానః'అను నీ వాక్యములందు వేదనము 'నిదిధ్యాసితవ్యః ధ్యాయమానః'అను పదములచే ధ్యానముగ చెప్పబడుచున్నది.

ధ్యానమనగా చింతనము. అది యెడతెగని స్మృతి. ఒక్కమారుమాత్రము స్మరించుట ధ్యానముగాదు. 'ఉపాస్తి' శబ్దమున కనేకచోట్ల యెడతెగని ఏకాగ్రచిత్తవృత్తిని తెల్పుచు ప్రయోగములు కలవు. కనుక 'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి', 'జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః'అనువాక్యముల వేదనశబ్దముచే నెడతెగని స్మరణమే చెప్పుచున్నది.

471. లింగాచ్చ 4-1-2.

టీ:- లింగాత్ చ = స్మృతివలనగూడ (బ్రహ్మవేదనము స్మృతిసంతతియని తెలియుచున్నది.)

తా:- స్మృతివల్లగూడ బ్రహ్మవేదనము స్మృతిసంతతిరూపమని తెలియుచువ్నది.

లిఙ్గం- స్మృతిః. స్మృతేశ్చాయమర్థోఽవగమ్యతే. స్మర్యతే హి మోక్షసాధనభూతం వేదనం స్మృతిసన్తతిరూపం 'తద్రూపప్రత్యయే చైకా సన్తతిశ్చాన్యనిస్పృహా। తద్ధ్యానం ప్రథమైష్షడ్భిరఙ్గైర్నిష్పాద్యతే తథే'తి । తస్మాదసకృదావృత్తమేవ వేదనం శాస్త్రార్థః 2. (ఇతి ఆవృత్త్యధికరణమ్, 1.)

శ్రీ.భా:- లింగమనగా స్మృతిశాస్త్రము. మోక్షసాధనభూతమగు జ్ఞానము స్మృతిసంతతి రూపమని స్మృతులచేగూడ తెలియుచున్నది. ఏలనన, 'ఏతద్రూపప్రత్యయే చైకా సంతతిశ్చాన్యనిస్పృహా। తద్ధ్యానం ప్రథమైష్షడ్భిరంగై ర్నిష్పాద్యతే తథా'(వి.పు.6-7-91) అనువాక్యము వేరొకచింతనము లేదనియు ఏకాగ్రతగల స్మృతియే బ్రహ్మమును తెల్పుకొను ముఖ్యసాధనము. అట్టి స్మృతియే ధ్యానమనబడును. అది మొదటి అరంగములచే సంపాదింపదగిన దనుచున్నది. ఈహేతువులచే బ్రహ్మవేదనము పలుమార్లు చేయతగినదని శాస్త్రాభిప్రాయము.(ఆవృత్త్యధికరణము ముగిసెను-1)

125. ఆత్మత్వోపాసనాధికరణమ్ 4-1-2

472. ఆత్మేతి తూపగచ్ఛంతి గ్రాహయన్తి చ 4-1-3

టీ:-ఆత్మా ఇతి తు = సర్వేశ్వరుడు ఉపాసకుని ఆత్మయనియే, (ఉపాస్య = ఉపాసింపబడినవాడు ఏలనన,) ఉపగచ్ఛంతి = పూర్వీకులగు నుపాసకులిట్లు అంగీకరించుచున్నారు, చ = మరియు, గ్రాహయంతి = శాస్త్రములిట్లు గ్రహింపచేయుచున్నవి.

తా:- సర్వేశ్వరుడు ఉపాసకుని ఆత్మయనియే ఉపాసింపవలెను. పూర్వీకులగు ఉపాసకులు ఇట్లంగీకరించుచున్నారు. మరియు శాస్త్రములును చెప్పుచున్నవి.

ఇదమిదానీం చిన్త్యతే- కిముపాస్యం బ్రహ్మోపాసితురన్యత్వేనోపాస్యమ్, ఉతోపాసితురాత్మత్వే నేతి. కిం యుక్తమ్? అన్యత్వేనేతి. కుతః? ఉపాసితుః ప్రత్యగాత్మనోఽర్థాన్తరత్వాద్బ్రహ్మణః అర్థాన్తరత్వం చ 'అధికం తు భేదనిర్దేశాత్', 'నేతరోఽనుపపత్తే' రిత్యాదిషూపపాదితమ్. యథాఽవస్థితం చ బ్రహ్మోపాస్యమ్. అయథోపాసనే హి బ్రహ్మప్రాప్తిరప్యయథాభూతా స్యాత్. 'యథా క్రతురస్మిన్లోకే పురుషో భవతి తథేతః ప్రేత్య భవతీ'తి న్యాయాత్. అతోఽన్యత్వేనోపాస్యమితి

ఏవం ప్రాప్తేఽభిధీయతే- ఆత్మేతి త్వితి. తుశబ్దోఽవధారణే. ఉపాసితురాత్మేత్యేవోపాస్యమ్. ఉపాసితా ప్రత్యగాత్మా స్వశరీరస్య స్వయం యథా ఆత్మా, తథా స్వాత్మనోఽపి పరంబ్రహ్మేత్యేవోపాసీతేత్యర్థః. కుతః? ఏవం హ్యుపగచ్ఛన్తి పూర్వే ఉపాసితారః. 'త్వం వా అహమస్మి భగవో దేవతే అహం వై త్వమసీ'తి. ఉపాసితురర్థాన్తరభూతం బ్రహ్మోపాసితారోఽహమితి కథమభ్యుపగచ్ఛన్తీత్యత్రాహ- గ్రాహయన్తి చేతి. ఇమమర్థమవిరుద్ధముపాసితౄన్ గ్రాహయన్తి శాస్త్రాణి- తాన్ ప్రత్యుపపాదయన్తీత్యర్థః. 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మా న్తర్యామ్యమృత'ఇతి, తథా 'సన్మూలా స్సోమ్యేమాస్సర్వాః ప్రజాస్సదాయతనాస్సత్ప్రతిష్ఠాః ఐతదాత్మ్యమిదం సర్వమ్', 'సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి' చ సర్వస్య చిదచిద్వస్తునస్తజ్జత్వాత్తల్లత్వాత్తదనత్వాత్తన్నియామ్యత్వాత్తచ్ఛరీరత్వాచ్చ సర్వస్యాయమాత్మా. అతస్స త ఆత్మా. అతో యథా ప్రత్యగాత్మనస్స్వశరీరం ప్రత్యాత్మత్వాద్దేవోఽహం మనుష్యోఽహ మిత్యనుసన్ధానం. తథా ప్రత్యగాత్మనోఽప్యాత్మత్వాత్పరమాత్మనస్తస్యాప్యహమిత్యేవానుసన్ధానం యుక్తమితి. ఏవం శాస్త్రైరుపపాదితం సర్వబుద్ధీనాం బ్రహ్మైకనిష్ఠత్వేన సర్వశబ్దానాం బ్రహ్మైకనిష్ఠత్వమభ్యుపగచ్ఛన్తః త్వం వా అహమస్మి భగవో దేవతే అహం వై త్వమసి భగవో దేవతే'ఇతి వ్యతికరేణోక్తవన్తః. ఏవం చ 'అథ యోఽన్యాం దేవతాముపాస్తే అన్యోఽసావన్యోఽహమస్మీతి న స వేద', 'అకృత్స్నో హ్యేషః. ఆత్మేత్యేవోపాసీత', 'సర్వంతం పరాదాద్యోఽన్యత్రాత్మన స్సర్వం వేదే'త్యాత్మత్వానుసన్ధాననిషేధః 'పృథగాత్మానం ప్రేరితారం చ మత్వే'తి పృథక్త్వానుసంధానవిధానం చావిరుద్ధమ్. అహమితి స్వాత్మతయాఽనుసన్ధానాదన్యత్వాను సన్ధాననిషేధో రక్షితః. స్వశరీరాత్స్వాత్మనోఽధికత్వానుసన్ధానవత్స్వాత్మనోఽపి పరమాత్మనోఽధికత్వానుసన్ధానాత్పృథక్త్వానుసన్ధాన విధానం చ రక్షితమ్. అధికస్య బ్రహ్మణః ప్రత్యగాత్మన ఆత్మత్వాత్తస్య చ బ్రహ్మశరీరత్వాన్నిషేధవాక్యే 'అకృత్స్నో హ్యేష'ఇత్యుక్తమ్. అత ఉపాసితురాత్మత్వేన బ్రహ్మోపాస్యమితి స్థితమ్.3 (ఇతి ఆత్మత్వోపాసనాధికరణమ్, 2.)

శంక - ఉపాసకుడట్లు బ్రహ్మము నుపాసింపునపుడు బ్రహ్మము తనకంటె వేరను భావముతో నుపాసింపవలెనా? లేక, బ్రహ్మము తన ఆత్మయేయని నుపాసింపవలెనా?

అధికోపదేశాత్

పూర్వపక్షము- బ్రహ్మము తనకంటె వేరను భావనతో నుపాసించుట యుక్తము. ఏలనన, ఉపాసకుని ప్రత్యగాత్మకంటె బ్రహ్మము వేరైనది. 'అధికం తు భేదనిర్దేశాత్'(బ్ర. సూ.2-1-22) అనియు, 'అధికోపదేశాత్'(బ్ర. సూ. 3-4-8) అనియు, 'నేతరోనుపపత్తేః' (బ్ర.సూ.1-1-17) అనియు ఈ మొదలగు బ్రహ్మసూత్రములచే బ్రహ్మము ప్రత్యగాత్మకంటె వేరని చెప్పబడెను. కనుక బ్రహ్మమును యథావస్థితముగ ఉపాసించవలెను. విపరీతముగ ఉపాసించుచో బ్రహ్మప్రాప్తియును విపరీతమేయగును. 'యథా క్రతురస్మిన్‌లోకే పురుషోభవతి తథేతః ప్రేత్య భవతి'(ఛా.3-14-1) అనువాక్యము పురుషుడీలోకమున నెట్టిభావనతోనుండునో బయల్వెడలునపుడును అట్టిఫలమే గలవాడగునని చెప్పుచున్నది. కనుక ఉపాసకుడు బ్రహ్మమును తన ప్రత్యగాత్మకంటె అన్యమగు భావనతో ఉపాసించవలెననిన-

సిద్ధాంతము-అట్లు చెప్పరాదు, ఉపాసకుడు పరబ్రహ్మను తనయాత్మగ ఉపాసింపవలెననగా ఉపాసకుని ప్రత్యగాత్మ వానిశరీరమునకాత్మయెట్లో, అట్లే పరబ్రహ్మము తనప్రత్యగాత్మయొక్క ఆత్మయను భావనతో ఉపాసనము చేయవలెననుట. ఏలనన, 'త్వం వా అహమస్మి భగవో దేవతే అహం వై త్వమసి' అనుశ్రుతివాక్యము ఓ పూజ్యమగు దేవతా! నీవే నేను, నేనే నీవను ఇట్టిభావనను పూర్వీకులగు ఉపాసకులంగీకరించినట్లు తెల్పుచున్నది. ఉపాసకుడు తనకంటె నన్యమగు బ్రహ్మమును 'నేను'అనితెల్సుకొనుట విరుద్ధమంటివేని శాస్త్రములు ఉపాసకునికట్లు గ్రహింపజేయుచున్నవి. ఎట్లన,

'య ఆత్మని తిష్ఠన్నాత్మనో న్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరమ్ య ఆత్మానమన్తరో యమయతి సత ఆత్మాంతర్యామ్యమృతః'ఏపరమాత్మ ప్రత్యగాత్మయందున్నదై ప్రత్యగాత్మలోపలనుండి ప్రత్యగాత్మచే తెలియబడక ప్రత్యగాత్మను లోననుండి నియమించుచున్నదో అదియే నీయొక్కఆత్మయు అంతర్యామియు అమృతస్వరూపుడునని శ్రుతివాక్యము తెల్పుచున్నది.

'సన్మూలాస్సోమ్యేమా స్సర్వాః ప్రజాస్సదాయతనాః సత్ప్రతిష్ఠా ఐతదాత్మ్యమిదం సర్వమ్'(ఛా.6-8-4) అనుశ్రుతివాక్యము ఓశ్వేతకేతూ! ఈ ప్రజలందరూ సత్తయనబడు బ్రహ్మమే ఆధారముగగలవారు మరియు ఆ బ్రహ్మయందే స్థితినిబొందుచున్నారు. ఇదంతయు బ్రహ్మసంబంధమైనదని బోధించుచున్నది.

'సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి' (ఛా.3-14-1)అను, శ్రుతివాక్యము ఇదంతయు బ్రహ్మమువలన పుట్టి బ్రహ్మమునందుండి బ్రహ్మమున లయమగుచున్నది. కావున బ్రహ్మాత్మకమని తెల్పుచున్నది. చిదచిత్స్వరూపమగు నిదంతయు బ్రహ్మమునుండియే బుట్టి రక్షింపబడి లయమగుటచే బ్రహ్మముచే నియమింపబడి బ్రహ్మకు శరీరమగుటచే సర్వమునకును ఈ బ్రహ్మము ఆత్మ కనుక అది నీ ఆత్మయును.

ప్రత్యగాత్మ దేవమనుష్యాది శరీరములనుండు ఆత్మయగుటచే దానిని దేవో హం, మనుష్యో హం అని తలచుట యుక్తమైనట్లు ప్రత్యగాత్మకును పరమాత్మ ఆత్మ యగుటచే పరమాత్మను తలచునపుడు 'అహ'మని తలచుట యుక్తము. సర్వజ్ఞానములు బ్రహ్మైక నిష్ఠములగుటచే తద్వాచకములగు శబ్దములన్నియు బ్రహ్మమునే తెల్పుచున్నవి. ఈ శాస్త్రప్రతిపాదిత విషయము నంగీకరించి 'త్వం వా అహమస్మి భగవో దేవతే అహం వై త్వమసి భగవో దేవతే' అనుశాస్త్రమున ఓ దేవతా! నీవే నేను నేనే నీవను అవ్యతిరేకానుసన్ధానమును శాస్త్రకారులు చెప్పియున్నారు. ఇందుచే 'అథ యోऽన్యాం దేవతాముపాస్తే అన్యోऽసావన్యోऽహమస్మీతి న స వేద' అనుశ్రుతివాక్యము యెవడు తానుపాసనచేయు దేవత వేరు తానువేరను భావనతో ఉపాసించునో వాడు బ్రహ్మజ్ఞానము లేనివాడనియు 'అకృత్స్నోహ్యేష ఆత్మేత్యేవోపాసీత' అనువాక్యము ఈ ప్రత్యగాత్మ అసంపూర్ణుడు గాన, ఆత్మయను భావనతో పరమాత్మను ఉపాసింపవలెననియు, 'సర్వం తం పరాదోద్యోऽన్యత్ర ఆత్మనా సర్వం

వేద'అనువాక్యము ఎవడు సర్వము ఆత్మకంటె భిన్నమని భావించునో అతనిని సర్వము వేరుగ చేయునని ఇట్లు చెప్పుచు ఉపాసనమునుగూర్చి ఆత్మభావనతప్ప ఇతరభావనలన్నియు నిషేధింపబడుచున్నవి. 'పృథగాత్మానం ప్రేరితారం చ మత్వా'అనువాక్యమున చెప్పిన వేరని తలచుటయు విరుద్ధముగాదు. ఎట్లన, పరమాత్మ నుపాసింపునపుడు 'నేను' అను భావనతో నతనిని స్వాత్మనుగ అనుసంధించవలెనని చెప్పుటచే పరమాత్మను స్వభిన్నముగ అనుసంధింపరాదని తెల్పిరి. మరియు ఉపాసకుడు తన ప్రత్యగాత్మను తనశరీరముకన్న వేరుగతలచునట్లు పరమాత్మను తన ప్రత్యగాత్మకన్న వేరైనదిగ భావింపదగును. ఇందుచే పృథక్త్వాను సంధానమున్ను రక్షింపబడెను.

వేరైనదైను బ్రహ్మము ప్రత్యగాత్మయొక్క ఆత్మయగుటచే ప్రత్యగాత్మపరమాత్మకు శరీరమగుటచే ప్రత్యగాత్మ సంపూర్ణముగాదని చెప్పియుండిరి. కనుక పై హేతువులచే పరమాత్మను ఉపాసించునపుడు ఉపాసకుడు బ్రహ్మను తన ఆత్మయను భావనతో ఉపాసింపవలెనని సిద్ధము. (ఆత్మత్వోపాసనాధికరణము ముగిసెను-2)

126. ప్రతీకాధికరణమ్ 4-1-3

473. న ప్రతీకే నహి సః 4-1-4

టీ:- ప్రతీకే = ప్రతీకమునందు, న = ఆత్మత్వానుసంధానము చేయరాదు, ఏలనన, సః = ప్రతీకము, నహి = ఉపాసకుని ఆత్మకాదుకదా!

తా:-ప్రతీకముపాసకునికి ఆత్మగాదుగాన ప్రతీకమునందు ఆత్మత్వానుసంధానము చేయరాదు.

'మనో బ్రహ్మేత్యుపాసీత', 'స యో నామ బ్రహ్మేత్యుపాస్తే'ఇత్యాది ప్రతీకోపాసనేష్వప్యాత్మత్వానుసన్ధానం కార్యమ్, ఉత నేతి చిన్తాయామ్, 'మనో బ్రహ్మేత్యుపాసీతే'తి బ్రహ్మోపాసనత్వసామ్యాద్బ్రహ్మణశ్చోపాసితురాత్మత్వా దాత్మేత్యేవోపాసీతేతి.

ఏవం ప్రాప్తేఽభిధీయతే- న ప్రతీక ఇతి. ప్రతీకేనాత్మత్వానుసన్ధానం కార్యమ్। న హి సః- న హ్యుపాసితురాత్మా ప్రతీకః. ప్రతీకోపాసనేషు ప్రతీక ఏవోపాస్యః. న బ్రహ్మ- బ్రహ్మ తు తత్ర దృష్టివిశేషణమాత్రమ్. ప్రతీకోపాసనం హి నామ అబ్రహ్మణి బ్రహ్మదృష్ట్యాఽనుసన్ధానమ్. తత్రోపాస్యస్య ప్రతీకస్యోపాసితురాత్మత్వాభావాన్న తథాఽనుసన్ధేయమ్.4.

శ్రీ.భా:- 'మనో బ్రహ్మేత్యుపాసీత'(ఛా.3-18-1) అనియు 'స యో నామ బ్రహ్మేత్యుపాసీత' స్త(ఛా.7-1-5) అనియు ఈ వాక్యములు మనస్సును, నామమును బ్రహ్మముగ ఉపాసింపవలెనని ·యిట్లు ప్రతీకోపాసనమును విధించుచున్నవి.

సంశయము- ప్రతీకోపాసనమును అనుష్ఠించునపుడు మనస్సు, నామము మొదలగు ప్రతీకములే పరబ్రహ్మమని భావింపవలెనా? లేక భావింపకూడదా?

పూర్వపక్షము- 'మనో బ్రహ్మేత్యుపాసీత'అను శ్రుతివాక్యము విధించు ప్రతీకోపాసనము బ్రహ్మోపాసనమువంటి దగుటచే బ్రహ్మము ఉపాసకునిఆత్మయగుటచే మనస్సుమొదలుగాగల ప్రతీకమే ఆత్మయను భావనతో ప్రతీకోపాసనము అనుష్ఠింపవలెను.

సిద్ధాంతము- అట్లు చెప్పరాదు. మనస్సు మొదలగు ప్రతీకమే ఆత్మయను భావనతో ప్రతీకోపాసనములను అనుష్ఠింపరాదు. ఏలనన మనస్సుమొదలగు ప్రతీకములు ఉపాసకుని ఆత్మగావు. మరియు, ప్రతీకోపాసనమున ఉపాస్యవస్తువు బ్రహ్మముగాదు. ప్రతీకమే ఉపాస్య వస్తువు. ఐనను దానియందు బ్రహ్మదృష్టినుంచి ఉపాసింపవలెను. బ్రహ్మముకానిదానిని బ్రహ్మయనిభావించి ఉపాసించుటయే ప్రతీకోపాసనమనబడును. కనుక

ప్రస్తుతమున ఉపాస్యమగు ప్రతీకము ఉపాసకుని ఆత్మకానందువ ప్రతీకమే ఆత్మయను భావనతో ప్రతీకోపాసనము చేయరాదు.

నన్వత్రాపి బ్రహ్మైవోపాస్యమ్, బ్రహ్మణ ఉపాస్యత్వసంభవే మన ఆదీనామచేతనానామల్పశక్తీనాం చోపాస్యత్వాశ్రయణస్యాన్యాయ్యత్వాత్. అతో మన ఆదిదృష్ట్యా బ్రహ్మైవోపాస్యమితి. తత్రాహ --

అవ:- ఐనను ప్రకృతమున బ్రహ్మమే ఉపాస్యమగుచుండ అచేతనములును అల్పశక్తులుగల మనస్సు మొదలగునవి ఉపాస్యములని చెప్పుట తగదు. అందుచేనిట బ్రహ్మమే ఉపాస్యముగాన బ్రహ్మమే మనస్సు మొదలగు పదార్థములుగ భావించి ఉపాసించవలెను.

474. బ్రహ్మదృష్టిరుత్కర్షాత్ 4-1-5

టీ:- ఉత్కర్షాత్ = ఆధిక్యమువలన, బ్రహ్మదృష్టిః = మనస్సు మొదలగువానియందు బ్రహ్మభావన (కర్తవ్యా = చేయదగినది)

తా:- సర్వోత్కృష్టబ్రహ్మదృష్టి మనస్సు మొదలగువానియందు బ్రహ్మయనుదృష్టి చేయదగినది.

మన ఆదిషు బ్రహ్మదృష్టిరేవ యుక్తా, న బ్రహ్మణి మన ఆదిదృష్టిః, బ్రహ్మణో మన ఆదిభ్య ఉత్కర్షాత్, తేషాం చ విపర్యయాత్. ఉత్కృష్టే హి రాజని భృత్యదృష్టిః ప్రత్యవాయకరీ, భృత్యే తు రాజదృష్టిరభ్యుదయాయ.5.(ఇతి ప్రతీకాధికరణమ్, 3.)

శ్రీ.భా:-మనస్సుమొదలగువానిని బ్రహ్మముగ భావించుట యుక్తము. ఐతే బ్రహ్మమును మనస్సు మొదలగువానినిగా భావించుట అయుక్తము. ఏలనన మనస్సు మొదలగువానికంటె బ్రహ్మము ఉత్కృష్టము. మనస్సుమొదలగునవి నికృష్టములు. ఉన్నతుడగు రాజును భృత్యునిగ తలచుట నీచముగదా. కాని భృత్యుని రాజుగ భావించుట స్తుతి. (ప్రతీకాధికరణము ముగిసెను-3)

127. ఆదిత్యాదిమత్యధికరణమ్ 4-1-4

475. ఆదిత్యాదిమతయశ్చాఙ్గ ఉపపత్తేః 4-1-6

టీ:- అఙ్గే = కర్మాంగములగు ఉద్గీథాదులయందు, ఆదిత్యాదిమతయశ్చ = సూర్యాది బుద్ధులే, ఉపపత్తేః = ఉపపన్నములగుటవలన, (కార్యాః = చేయతగినవి.)

తా:- కర్మాంగములగు ఉద్గీథాదులయందు ఆదిత్యాది దృష్టులనుంచవలెను. ఏలనన, ఆదిత్యాది దేవతారాధన ద్వారా కర్మలు ఫలదాయకములగును. అట్లు ఆదిత్యాది దృష్టులనుంచుట వానికి ఆధిక్యమును కల్గజేయును.

'య ఏవాసౌ తపతి తముద్గీథముపాసీత'ేత్యాదిషు కర్మాఙ్గాశ్రయేషూపాసనేషు సంశయః-కిముద్గీథాదౌ కర్మాఙ్గే ఆదిత్యాదిదృష్టిః కర్తవ్యా, ఉతాదిత్యాదిషూద్గీథాదిదృష్టిరితి. ఉత్కృష్టదృష్టిర్నికృష్టే కర్తవ్యేతి న్యాయాత్, ఉద్గీథాదీనాం చ ఫలసాధనభూతకర్మాంగత్వేనాఫలేభ్య ఆదిత్యాదిభ్యః ఉత్కృష్టత్వాదాదిత్యాదిషూద్గీథాదిదృష్టిః ఇతి ప్రాప్తేకభిధీయతే- ఆదిత్యాది మతయశ్చాఙ్గ ఇతి. చశబ్దోకవధారణే. క్రత్వంగే ఉద్గీథాదావాదిత్యాదిదృష్టయ ఏవ కార్యాః. కుతః? ఉపపత్తేః. ఆదిత్యాదీనామేవోత్కృష్టత్వోపపత్తేః. ఆదిత్యాదిదేవతారాధనద్వారేణ హి కర్మణామపి ఫలసాధనత్వమ్. అతస్తద్దృష్టిరుద్గీథాద్యఙ్గే. 6. (ఇతి ఆదిత్యాదిమత్యధికరణమ్-4)

శ్రీ.భా:-'య ఏవా సౌ తపతి తముద్గీథముపాసీత'(ఛా.1-3-1) ఎవడు తాపమును కలుగజేయుచున్నాడో, యతనిని ఉద్గీథము [ఒక్కొక్క సామమునకు, ప్రస్తావమని, ఉద్గీథమనియు, ప్రతిహారమనియు, ఉపద్రవమనియు, నిధనమనియు నైదు విభాగములు కలవు. ఇవి భక్తులని గూడ పిలువబడుచున్నవి. ఈ ఐదు భక్తులలో ప్రస్తావము హిఙ్కారపురస్సరముగ గానము చేయబడుచున్నది. ఉద్గీథము ప్రణవపురస్సరముగ గానముచేయబడుచున్నది. అందు పంచవిధసామోపాసనమునుగూడ, 'లోకేషు పఞ్చవిధం సామోపాసీత' అనువాక్యము విధించుచున్నది.

ఒకచోట నీఐదుసామావయవములలో ఒక్కొక్కఅవయవమునుగూర్చి ప్రత్యేకముగఉపాసనము విధించుచున్నది. ఇచ్చట'ఓమిత్యేతదక్షర ముద్గీథ ముపాసీత'అను ఉద్గీథోపాసనమును విధించుచున్నది] గా నుపాసింపవలెను, ఇత్యాది శ్రుతులందు ఉద్గీథాది కర్మాంగములనుగూర్చి విధింపబడిన ఉపాసనలవిషయమై యొకసందియము గల్గుచున్నది.

శంక:- ఈ యుద్గీథాద్యుపాసనముల ననుష్ఠించునపుడు ఉద్గీథాదులను అనగా సామగానాదులనుఆదిత్యాదులనుగా భావించి ఉపాసింపవలెనా? లేక ఆదిత్యాదులను ఉద్గీథాదులనుగాభావించి యుపాసింపవలెనా?

పూర్వపక్షము- నికృష్టపదార్థముల నుత్కృష్టపదార్థములనుగా భావించుట న్యాయము. ఉద్గీథాదులన్ననో, ఫలసాధనభూతములగు కర్మాంగములగుటచే, ఫలసాధనభూతములుగాని యాదిత్యాదులకంటె నుత్కృష్టములు. కనుక ఆదిత్యాదులు నుద్గీథాదులుగా భావించి ఉపాసించుట యుక్తమనిన,

సిద్ధాన్తము- అట్లు చెప్పరాదు. కర్మాంగములగు నుద్గీథాదుల నాదిత్యాదులనుగా భావించి ఉపాసనము జేయవలెను. ఏలననగా, ఉద్గీథాదులకంటె ఆదిత్యాదులు ఉత్కృష్టములు. ఆదిత్యాదిదేవతలను సంతసింపజేయుటవలన కర్మలు ఫలసాధనములగుచున్నవి. గాన, ఉద్గీథాదుల నాదిత్యాదులుగ భావించుట యుక్తము. (ఆదిత్యాదిమత్యధికరణము ముగిసెను 4.)

128. ఆసీనాధికరణమ్ 4-1-5

476. ఆసీనస్సంభవాత్. 4-1-7.

టీ:- ఆసీనః = కూర్చున్నవాడై (ఉపాసీత = ఉపాసించవలెను) ఏలనన, సంభవాత్ = (అపుడు ఏకాగ్రచిత్తముగల్గియుండుట) సంభవముగాన.

తా:- కూర్చున్ననే ఏకాగ్రచిత్తముగలుగును గాన కూర్చొనియే ఉపాసించవలెను.

మోక్షసాధనతయా వేదాంతశాస్త్రైర్విహితం జ్ఞానం ధ్యానోపాసనాదిశబ్దవాచ్యమసకృదావృత్తం సన్తతస్మృతిరూపమిత్యుక్తమ్. తదనుతిష్ఠాన్నాసీనశ్శయానస్తిష్ఠన్ గచ్ఛంశ్చ విశేషాభావాదనియమేన అనుతిష్ఠేత్. ఇతి ప్రాప్త ఉచ్యతే ఆసీన ఇతి. ఆసీన ఉపాసనమనుధాతిష్ఠేత్. కుతః? సంభవాత్. ఆసీనస్యైవ హ్యేకాగ్రచిత్తతాసంభవః స్థితిగత్యోః ప్రయత్నసాపేక్షత్వాత్, శ(య)యానే చ నిద్రాసంభవాత్. పశ్చార్ధధారణప్రయత్ననివృత్తయే సాపాశ్రయే ఆసీనః కుర్యాత్.

శ్రీ.భా:- వేదాంతశాస్త్రమున మోక్షసాధనములుగ విధింపబడిన ధ్యానము, ఉపాసనములు బ్రహ్మజ్ఞానమును పలుమార్లు ఆచరింపవలసియున్నందున అది స్మృతిసంతతిరూపమనియుచెప్పబడెను.

శంక- అట్టి ఉపాసనరూపమగు బ్రహ్మజ్ఞానమును కూర్చొనియా? పరుండియా? నిలబడియా? నడచుచునా? అనుష్ఠింపవలసినది?

పూర్వపక్షము- అట్టి నియమములెవ్వియు కన్పించుటలేదుగాన యథేష్టముగ చేయవచ్చును.

సిద్ధాంతము- ఇట్లు చెప్పరాదు. కూర్చొనియే ఉపాసించవలెను. ఏలనన, కూర్చొన్నచో బుద్ధియందు ఏకాగ్రతగల్గుట సంభవము. పరున్న నిద్రవచ్చును. నిల్చున్నను నడుచుచున్నను సప్రయత్నుడు కావలసివచ్చును. కావున నిష్ప్రయోజనముగ తన శరీరము (ఉత్తరకాయము) నిల్పుటకు తగిన ఆశ్రయమునగూర్చుండి ఉపాసింపవలెను.

477. ధ్యానాచ్చ 4-1-8

టీ:- ధ్యానాత్ చ = ఉపాసనము ధ్యానరూపమగుటవల్లగూడ చిత్తైకాగ్రత అవశ్యకము.

తా:- ఉపాసనము ధ్యానరూపమగుటచేగూడ దాని ననుష్ఠించునపుడు చిత్తైకాగ్రత అవశ్యకము.

విదిధ్యాసితవ్య ఇతి ధ్యానరూపత్వాదుపాసనస్య ఏకాగ్రచిత్తతావశ్యంభావినీ. ధ్యానం హి విజాతీయప్రత్యయాన్తరా వ్యవహితమేకచిన్తనమిత్యుక్తమ్।

శ్రీ.భా:- ఉపాసనమనగా నిదిధ్యాసనమనబడు ధ్యానముగాన దానికి చిత్తైకాగ్రత ఆవశ్యకము. ఇతరచింతన ఏమాత్రము లేకుండ తదేకచింతనతో నుండుటయే ధ్యానమనబడును.

478. అచలత్వం చాపేక్ష్య 4-1-9

టీ:- చ = మరియు, అచలత్వమ్ = నిశ్చేష్టతను, అపేక్ష్య = పురస్కరించుకొని.

తా:- పృథివ్యాదులందలి నిశ్చేష్టతను పురస్కరించుకొని 'ధ్యాయతీవ పృథివీ'అనుశ్రుతి వాక్యము పృథివ్యాదులు ధ్యానించుచున్నట్లు కన్పడుచున్నవని చెప్పుచున్నది.

నిశ్చలత్వం చాపేక్ష్య పృథివ్యన్తరిక్షాదిషు ధ్యానవాచోయుక్తిర్దృశ్యతే 'ధ్యాయతీవ పృథివీ, ధ్యాతీవాన్తరిక్షం, ధ్యాతీవ ద్యౌః ధ్యాయన్తీ వాపః ద్యాయన్తీవ పర్వతా'ఇతి. అతః పృథీవీపర్వతాదివదేకాగ్రచిత్తతయా నిశ్చలత్వముపాసకస్యాసీనస్యైవ సంభవేత్.9.

శ్రీ.భా:-పృథివ్యాదులందలి నిశ్చేష్టతను పురస్కరించుకొని శ్రుతివాక్యము పృథివ్యంతరిక్షాదులు ధ్యానించు నట్లున్నవని చెప్పుచున్నది. ఎట్లన, 'ధ్యాయతీవ పృథివీ ధ్యాయతీవాంతరిక్షం ధ్యాయతీవ ద్యౌః, ధ్యాయన్తీవాపో, ధ్యాయన్తీవ పర్వతాః'(ఛా.7-6-1)అనుశ్రుతివాక్యము పృథివి, అంతరిక్షము, ద్యులోకము, ఉదకములు, పర్వతములు, ధ్యానించుచున్నట్లు తెల్పుచున్నది. కనుక, కూర్చున్నచో, ఉపాసకుని చిత్తము పృథివ్యంతరిక్షాదులవలె నిశ్చేష్టముగ నుండుట సంభవము.

479. స్మరన్తి చ. 4-1-10

టీ:- చ = మరియు, స్మరన్తి = శిష్టులిట్లు స్మరించుచున్నారు.

తా:- 'శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసనమాత్మనః'అను స్మృతివాక్యము, కూర్చుండియే ఉపాసించవలెనని చెప్పుచున్నది.

స్మరన్తి చాసీనస్యైవ ధ్యానం 'శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసనమాత్మనః। నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్।। తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేన్ద్రియక్రియః। ఉపవిశ్యాసనే యుఞ్జ్యాద్యోగమాత్మవిశుద్ధయ ఇతి ।।'10.

శ్రీ.భా:- 'శుచౌ దేశే ప్రతిష్ఠాప్యస్థిరమాసనమాత్మనః। నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్।। తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేంద్రియక్రియః। ఉపవిశ్యాసనే యుంజ్యాద్యోగమాత్మ విశుద్ధయే।।' (భ.గీ.6-11-12) పవిత్రమైనచోట మిక్కిలి ఎత్తును మిక్కిలిపొట్టిదికానిదియు, కుశలు అజినము వస్త్రములచేత కప్పబడిన యాసనముమీద కూర్చుని, నియమింపబడిన చిత్తేంద్రియములుగలవాడై మనోనిశ్చలతతో ఆత్మపరిశుద్ధికై ఇట్లు ధ్యానింపవలెను. ఇట్లు భగవద్గీతయందు చెప్పి యుండుటచే కూర్చునియే ధ్యానము, ననగా ఉపాసనమును చేయవలెనని తెలియుచున్నది.

480. యత్రైకాగ్రతా తత్రావిశేషాత్. 4-1-11.

టీ:- యత్ర = ఏదేశకాలములందు, ఏకాగ్రతా = చిత్తనైశ్చల్యముకల్గునో, తత్ర = అచ్చట, (ఉపాసీత = ధ్యానింపవలెను), అవిశేషాత్ = దేశకాలవిశేషములు శాస్త్రములందు నిర్దేశించమిచే.

తా:- శాస్త్రములందు ఉపాసనమునకు దేశకాలములు నియమించకపోవుటచే ఏదేశకాలములందు చిత్తైకాగ్రత కలుగునో ఆ దేశకాలములందు ఉపాసించునది.

ఏకాగ్రతాతిరిక్తదేశకాలవిశేషాశ్రవణాదేకాగ్రతానుకూలో యో దేశః కాలశ్చ, స ఏవోపాసనస్య దేశః కాలశ్చ, 'సమే శుచౌ శర్కరావహ్నివాలుకావివర్జిత'ఇతి వచనమేకాగ్రతైకాన్తదేశమాహ, న తు దేశం నియచ్ఛతి, 'మనోనుకూల'ఇతి వాక్యశేషాత్.11. (ఇతి ఆసీనాధికరణమ్)

శ్రీ.భా:- శాస్త్రములందెచ్చటను ఇట్టి దేశకాలములందు ధ్యానింపవలెనని విధింపబడకున్ననుచిత్తైకాగ్రతకు అనుకూలమగు దేశకాలములే ధ్యానమునకు అనుకూలములని గ్రహింపవలెను. 'సమే శుచౌ దేశే శర్కరా

వహ్నివాలుకా వివర్జితే' అను శాస్త్రవాక్యము సమమై పరిశుద్ధమై, శర్కరా అగ్ని వాలుకా(గులకరాళ్ళు)దులు లేనిచోట ధ్యానము చేయవలెననుటచే చిత్తైకాగ్రతకు అనుకూలమగు దేశమునే చెప్పుచున్నదిగాని ఇట్టిదని నిశ్చయించుటలేదు. 'మనోఽనుకూలః'అనువాక్యము మనస్సున కనుకూలదేశమునే చెప్పుచున్నది. (ఆసీనాధికరణము ముగిసెను-5)

129. ఆప్రయాణాధికరణమ్ 4-1-6

481. ఆప్రయాణాత్తత్రాపి హి దృష్టమ్ 4-1-12.

టీ:- ఆప్రయాణాత్ = మరణపర్యంతము (ఉపాసనం సంపాద్యమ్ = ఉపాసనమాచరింపదగినది.) తత్ర అపి హి = ఉపాసనారంభదినముమొదలు మరణపర్యంతము (ఉపాసనము) దృష్టమ్ = శ్రుతులయందు కన్పడుచున్నది.

తా:-ఉపాసనము ప్రారంభదినముమొదలుకొని మరణపర్యంత మనుష్ఠింపవలెనని శ్రుతులు చెప్పుచున్నవి.

తదిదమపవర్గసాధనముక్తలక్షణముపాసనమేకాహ ఏవ సంపాద్యమ్, ఉతాప్రయాణాత్ప్రత్యహమనువర్తనీయమితి విశయే ఏకస్మిన్నేవాహని శాస్త్రార్థస్య కృతత్వాత్తావతైవ పరిసమాపనీయమ్. ఇతి ప్రాప్త ఉచ్యతే- ఆప్రయాణాదితి. ఆమరణాదనువర్తనీయమ్. కుతః? తత్రాపి హి దృష్టమ్. ఉపాసనోద్యోగప్రభృత్యాప్రయాణాన్మధ్యే యః కాలః తత్ర సర్వత్రాపి దృష్టముపాసనమ్, 'స ఖల్వేవం వర్తయన్యావదాయుషం బ్రహ్మలోకమభిసంపద్యత' ఇతి.12. (ఇతి ఆప్రయాణాధికరణమ్ 6)

శంక- మోక్షసాధనమగు ఉపాసనము ఒక్కదినముమాత్రమనుష్ఠింపవలెనా? లేక మరణపర్యంతమా?

పూర్వపక్షము- ఒక్కదినము అనుష్ఠించినను శాస్త్రోక్తమగు ఉపాసనమును అనుష్ఠించినట్లే. కనుక ఒక్కదినము చాలును.

సిద్ధాంతము- అట్లు చెప్పరాదు. ఉపాసనము మరణపర్యంతము అనుష్ఠింపవలెను. 'స ఖల్వేవం వర్తయన్యావదాయుషం బ్రహ్మలోకమభిసంపద్యతే' (ఛా.8-15-1)అను శ్రుతి బ్రతికియున్నంతవరకు ఉపాసించిన వాడు బ్రహ్మలోకమును పొందుచున్నాడని తెల్పుచున్నది. (ఆప్రయాణాధికరణము ముగిసెను-6.)

130. తదధిగమాధికరణమ్ 4-1-7

482. తదధిగమ ఉత్తరపూర్వాఘయోరశ్లేషవినాశౌ తద్వ్యపదేశాత్ 4-1-13.

టీ:- తదధిగమే = బ్రహ్మవిద్యాప్రాప్తిగల్గినపుడు, ఉత్తరపూర్వాఘయోః = సంచితాగామిపాపకర్మలకు అశ్లేషవినాశౌ = అసంగత్వప్రణాశములు (భవతః = గల్గుచున్నవి) తద్వ్యపదేశాత్ = శ్రుతులందు ఉపదేశించుటవలన.

తా:- బ్రహ్మవిద్యాప్రాప్తిగల్గగనే ఉపాసకునియొక్క ఆగామిపాపకర్మలు అతనికి అంటవు. సంచితపాపకర్మలు నశించునని శ్రుతులుతెల్పుచున్నవి.

ఏవం విద్యాస్వరూపం విశోధ్య విద్యాఫలం చిన్తయితుమారభతే. బ్రహ్మవిద్యాప్రాప్తౌ పురుషస్యోత్తరపూర్వాఘయో రశ్లేషవినాశౌ శ్రూయేతే, 'తద్యథా పుష్కరపలాశ ఆపో న శ్లిష్యన్తే ఏవమేవం విది పాపం కర్మ న శ్లిష్యతే', 'తస్యైవాత్మా పదవిత్తం విదిత్వా న కర్మణా లిప్యతే పాపకేనే'త్యుత్తరాఘాశ్లేషః, 'తద్యథేషీకతూలమగ్నౌ ప్రోతం ప్రదూయేతైవం హాస్య సర్వే పాప్మానః ప్రదూయన్తే', 'క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్దృష్టే పరావర'ఇతి పూర్వాఘవినాశః, ఏతావశ్లేషవినాశౌ విద్యాఫలభూతావుపపద్యేతే, నేతి సంశయః. కిం యుక్తమ్?నోపపద్యేతే ఇతి. కుతః? 'నాభుక్తం క్షీయతే కర్మ కల్పకోటిశతైరపీ'త్యాదిశాస్త్రవిరోధాత్, అశ్లేషవినాశవ్యపదేశస్తు మోక్షసాధనభూతవిద్యావిధాయివాక్యశేషగతః కథంచిద్విద్యాస్తుతిప్రతిపాదనేనాప్యుపపద్యతే. న చ విద్యా పూర్వోత్తరాఘయోః ప్రాయశ్చిత్తతయా విధీయతే; యేన ప్రాయశ్చిత్తేనాఘవినాశ ఉచ్యతే. విద్యా హి 'బ్రహ్మవిదాప్నోతి పరమ్', 'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతీ'తి బ్రహ్మప్రాప్త్యుపాయతయా విధీయతే. అతో విద్యార్థవాదోఽయమఘవినాశాశ్లేషవ్యపదేశ ఇతి.

ఏవం ప్రాప్తేఽభిధీయతే తదధిగమ ఇతి. విద్యాప్రాప్తౌ పురుషస్య విద్యామాహాత్మ్యాదుత్తరపూర్వాఘయోరశ్లేష వినాశావుపపద్యేతే. కుతః? ఏవం విధం హి విద్యామాహాత్మ్యమవగమ్యతే. 'ఏవం విది పాపం కర్మ న శ్లిష్యతే'. 'ఏవం హాస్య సర్వే పాప్మానః ప్రదూయన్త'ఇత్యాదివ్యపదేశాత్. న చ 'నాభుక్తం క్షీయతే కర్మే'త్యనేన శాస్త్రేణాస్య విరోధః, భిన్నవిషయత్వాత్. తద్ధి

కర్మణాం ఫలజననసామర్థ్యప్రతిమవిషయమ్. ఏతత్సూత్రోక్తాయా విద్యాయాః ప్రాక్కృతానాం పాప్మనాం ఫలజననశక్తివినాశ సామర్థ్యముత్పత్స్యమానానాం చ ఫలజననశక్త్యుత్పత్తిప్రతిబన్ధకరణసామర్థ్యం చ ప్రతిపాదయ తీతి ద్వయోర్విషయో భిద్యతే. యథా అగ్నిజలయోరౌష్ణ్యతన్నివారణసామర్థ్యవిషయయోర్ద్వయోః ప్రమాణయోరపి విషయభేదాత్ప్రామాణ్యమ్. ఏవమత్రాపీతి న కశ్చిద్విరోధః. అఘస్యాశ్లేషకరణం-వైదికకర్మాయోగ్యతాపాసనాప్రత్యవాయహేతుకశక్త్యుత్పత్తిప్రతిబన్ధకరణమ్. అఘాని హి కృతాని పురుషస్య వైదికకర్మాయోగ్యతాం, సజాతీయకర్మాన్తరారమ్భరుచిమ్, ప్రత్యవాయం చ కుర్వన్తి. అఘస్య వినాశకరణమ్- ఉత్పన్నాయాస్తచ్ఛక్తేర్వినాశకరణమ్. శక్తిరపి పరమపురుషాప్రీతిరేవ. తదేవం విద్యా వేదితుర్వేద్యాకత్యర్థప్రియత్వేన స్వయమపి నిరతిశయప్రియా సతీ వేద్యభూతపరమపురుషారాధనస్వరూపా పూర్వకృతాఘసంచయ జనితపరమపురుషాప్రీతిం వినాశయతి; సైవ విద్యా స్వోత్పత్త్యుత్తరకాలభావ్యఘనిమిత్త పరమపురుషాప్రీత్యుత్పత్తిం చ ప్రతి బధ్నాతి. తదిదమశ్లేషవచనం ప్రామాదికవిషయం మన్తవ్యమ్. 'నావిరతో దుశ్చరితా'దిత్యాదిభిశ్శాస్త్రైరాప్రయాణాదహరహరుత్పద్యమానాయా ఉత్తరోత్తరాతిశయభాగిన్యా విద్యాయాః దుశ్చరితవిరతినిష్పాద్యత్వావగమాత్.13. (ఇతి తదధిగమాధికరణమ్ 7)

శ్రీ.భా:- ఇట్లు బ్రహ్మవిద్యాస్వరూపమును పరిశీలించి దానివలన గలుగు ఫలమునుగూర్చి విచారించుటకై మొదలిడుచున్నారు.

ఛందోగులు 'తద్యథా పుష్కరపలాశ ఆపో న శ్లిష్యన్తే. ఏవమేవం విది పాపం కర్మ న శ్లిష్యతే'(ఛా.4-14-3) తామరాకును నీరు అంటనట్లే బ్రహ్మమును ఇట్లు ఉపాసించువానిని పాపములు అంటవు అనియు, వాజసనేయులు తస్యైవస్యాత్పదవిత్తం విదిత్వానకర్మణా లిప్యతే పాపకేన (తస్యైవాత్మా పదవిత్తం) (బృ.6-4-23) పరమాత్మ స్వరూపమును తెల్సి కొన్నవాడు వానిని ధ్యానించి పాపకర్మముతో సంబంధింపడనియుండుటచే బ్రహ్మవిద్యగల వానిని ఆగామిపాపములు అంటవని తెల్పుచున్నారు.

ఛందోగులు 'తద్యథేషీక తూలమగ్నౌ ప్రోతం ప్రదూయేతైవం హాస్య సర్వే పాప్మానః ప్రదూయన్తే'(ఛా.5-24-3) జమ్ము దూది అగ్నియందు పడగనే ఎట్లు దగ్ధమగునో, యట్లే బ్రహ్మవిద్యావంతుని పాపములు నశించుచున్నవి. అనుటచేతను 'క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే' (ము.2-2-8) అనువాక్యము, పరావరుడగు సర్వేశ్వరుని సాక్షాత్కరించిన జ్ఞానియొక్క పాపములన్నియును నశించుచున్నవి. అట్లుటచే బ్రహ్మవిద్యావంతుని సంచిత పాపకర్మలు నశించుచున్నవని తెలియుచున్నది.

శంక- పైనజెప్పినట్లు ఆగామి పాపకర్మలు అంటకుండుటయు సంచితపాపకర్మలు నశించుటయు బ్రహ్మవిద్యావంతునికి విద్యాఫలములగుట సంభవమా? కాదా?

పూర్వపక్షము- 'నాభుక్తం క్షీయతే కర్మకల్పకోటిశతైరపి'అనేకకోట్ల కల్పములు జరిగినను చేసిన కర్మమనుభవింపక నశింపదు, అని యుండుటచే బ్రహ్మవేత్తకు తనవిద్యాబలముచే కర్మము నశింపదు. అగుచో, మోక్షసాధనమగు బ్రహ్మవిద్యనుపదేశించెడి వాక్యములనెల్ల ఆగామి పాపకర్మలు సంబంధింపవనియు, సంచిత పాపకర్మలు నశించునవియు ఏలచెప్పబడెనని శంకింప పనిలేదు. అట్లు చెప్పుట బ్రహ్మవిద్యను స్తుతించుటకు గావచ్చును.

బ్రహ్మవిద్య సంచితాగామి పాపకర్మలను బోగొట్టునని ప్రాయశ్చిత్తముగా వేదాన్తశాస్త్రమున విధింపలేదు. అట్లు విధింపబడుచో, దానిమూలముగా నాగామి సంచితములు బ్రహ్మవేత్తను అంటక నశించునని చెప్పవచ్చును. 'బ్రహ్మవిదాప్నోతి పరం'అనియు, 'బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి' అనియు నీమొదలగు వేదాన్తవాక్యములచే బ్రహ్మజ్ఞానము బ్రహ్మప్రాప్త్యు పాయముగా విధింపబడుచున్నది. కనుక ఆగామిసంచితకర్మములు బ్రహ్మవేత్తకు సంబంధింపవనుట వానిని స్తుతించుటకనియే చెప్పదగును.

సిద్ధాంతము- అట్లనరాదు.పురుషునికి బ్రహ్మవిద్యలభించినపుడు అట్టివిద్యకుగలమాహాత్మ్యము వలన వాని సంచితాగామికర్మలు అతనికి సంబంధింపవనుట సంభవమే. బ్రహ్మవిద్యకు అట్టి మాహాత్మ్యముకలదని 'ఏవంవిది

పాపం కర్మ నశ్లిష్యతే'అనియు 'ఏవం హాస్య సర్వే పాప్మానం ప్రదూయంతే' అని ఉపనిషద్వాక్యములు తెల్పుచున్నవి.

'నాభుక్తం క్షీయతే కర్మ' అనుశాస్త్రము ఈ ఉపనిషద్వాక్యముతో విరోధింపదు. ఎట్లన, కర్మలకు ఫలమునిచ్చుశక్తిగలదనుటను దృఢపరచుటయే 'నాభుక్తమ్'అనుశాస్త్రమునకు ప్రధానవిషయము. అందులకే ఆశాస్త్రముఏర్పడినది. పైవాక్యములకన్నన్నో విద్యోత్పత్తికి పూర్వమొనర్చిన పాపకర్మలయొక్క ఫలజననశక్తిని నశింపించుటకు విద్యోత్పత్తియనంతరము పుట్టబోవు పాపకర్మలయొక్క ఫలజనన శక్తి ఉత్పత్తిని అడ్డుటకు బ్రహ్మవిద్యకు సామర్థ్యము కలదని చెప్పుటయే ప్రధాన విషయము. అనగా నవి అందులకే ఏర్పడినవి. ఈ శాస్త్రములు పైన చెప్పినట్లు భిన్నములైనను పరస్పరము విరుద్ధములుగావు. ఉదా:- ఉష్ణమును గల్గజేయుసామర్థ్యము అగ్నియందుండుటచే ఔష్ణ్యము విషయమై అగ్నిప్రమాణముగను, అట్టిఉష్ణమును పోగొట్టుసామర్థ్యము ఉదకమునకుగలదుగాన తన్నివారణమువిషయమై ఉదకము ప్రమాణముగాను నెన్నబడుచున్నవి. అట్లే ఈరెండు శాస్త్రములును భిన్నభిన్నవిషయములను గూర్చి ప్రమాణములు కాదగును. కావుననవి పరస్పరవిరుద్ధములుకావు.

ఆగామిపాపకర్మలు బ్రహ్మవేత్తనంటవనుటకు తాత్పర్యము, మనుజునికి వైదికకర్మల యందు అయోగ్యతను గల్గించు అభిరుచిని పుట్టించు పాపకర్మలయందలి శక్తి పుట్టకుండ చేయుచున్నదనుటయే. పాపములవల్లనే మానవునికి వైదికరుచియందయోగ్యతయు అట్టివగు నితరపాపములందభిరుచియు, పాపమున్ను గల్గుచున్నవి. సంచితపాపకర్మలు నశించుచున్నవనుటకు తాత్పర్యము. పుట్టినట్టిదియు పాపములందలిశక్తి నశించుచున్న దనుటయే భగవన్నిగ్రహమే పాపములందుండు శక్తియనబడును.

విద్యచే తెల్పబడు సర్వేశ్వరుడు బ్రహ్మవేత్తకు మిక్కిలి ప్రియుడగుటవలన అట్టి సర్వేశ్వరుని తెల్సుకొనుటకు సాధనభూతమగు బ్రహ్మవిద్యకూడ అతనికి ప్రియమైనది. మరియు నిది సర్వేశ్వరుని కారాధనారూపమైనది. కావున ఈ బ్రహ్మవిద్య జ్ఞానియొక్క సంచితపాపకర్మలచే సర్వేశ్వరునికి గల్గిన నిగ్రహమును పోగొట్టును. అట్లే ఈ బ్రహ్మవిద్య జ్ఞానియొక్క భావిపాపకర్మలవలన సర్వేశ్వరునికి కల్గబోవు నిగ్రహమునుకూడ నిరోధించును ఇట్లు బ్రహ్మవిద్యామాహాత్మ్యమువల్ల పాపకర్మలు బ్రహ్మవేత్తకును సంబంధింపవని యెరుగదగును.'నావిరతో దుశ్చరితాన్నాశాన్తో నా సమాహితః నాశాన్తమనసో వాపి ప్రజ్ఞానేనైవమాప్నుయాత్' (కఠ.2-24) అనుశ్రుతి వాక్యము ఓ నచికేతుడా! చెడునడవడికను విడువక, ఇంద్రియచలనముడుగక, ఏకాగ్రచిత్తములేక, చంచలచిత్తుడు పరమాత్మను పొందడనుచు జ్ఞాని దుశ్చేష్టలను మానుటచే యావజ్జీవము వానిచే నాచరింపబడు ఉపాసనము ఉత్తరోత్తరాభివృద్ధిని పొందునట్లు తెల్పుచున్నది. (తదధిగమాధికరణము ముగిసెను-7.)

131. ఇతరాధికరణమ్ 4-1-8

483. ఇతరస్యాప్యేవమసంశ్లేషః పాతే తు 4-1-14.

టీ:- ఇతరస్యాపి = ఇతరమగు పుణ్యకర్మమునకుకూడ, ఏవమ్ = పాపమునకువలెనే, అసంశ్లేషః = అంటకుండుటను వినాశమును, (భవతః = గల్గుచున్నవి ఎప్పుడన్న) పాతే తు = మరణకాలముననే.

తా:- పాపముకంటె ఇతరమగు పుణ్యకర్మకుకూడ బ్రహ్మవిద్యా మాహాత్మ్యమువలన అశ్లేషవినాశములు ప్రాప్తించును. అది మరణానంతరమని తెలియదగును.

• ఉత్తరపూర్వాఘయోర్విద్యయా అశ్లేషవినాశావుక్తౌ. ఇతరస్య- పుణ్యస్యాపి ఏవముక్తేన న్యాయేన అశ్లేషవినాశౌ విద్యయా స్యాతామ్, విద్యాఫలవిరోధిత్వసామాన్యాద్వ్యపదేశాచ్చ. భవతి చ వ్యపదేశః ఉభే సుకృతదుష్కృతే నిర్దిశ్య 'సర్వే పాప్మానోకతో

నివర్తన్త'ఇతి, 'తత్సుకృతదుష్కృతే ధూనుత'ఇతి చ. ముముక్షోరనిష్టఫలత్వాత్సుకృతస్యాపి పాప్మశబ్దేన వ్యపదేశః. సుకృతస్యాపి శాస్త్రీయత్వాత్తత్ఫలస్య కేషాంచిదిష్టత్వదర్శనాచ్చ విద్యయా అవిరోధశఙ్కాం నివర్తయితుమతిదేశః. నను విదుషోఽపి సేతికర్తవ్యతాకోపాసననిర్వృత్తయే వృష్ట్యన్నాదిఫలానీష్టాన్యేవ, కథం తేషాం విరోధాద్వినాశ ఉచ్యతే. తత్రాహ పాతే త్వితి. శరీరపాతే తు తేషాం వినాశః. శరీరపాతాదూర్ధ్వం తు విద్యానుగుణదృష్టఫలాని సుకృతాని నశ్యన్తీత్యర్థః. 14. (ఇతి ఇతరాధికరణమ్ 8)

శ్రీ.భా:- బ్రహ్మవిద్యామాహాత్మ్యమువలన ఆగామిసంచితపాపకర్మలు బ్రహ్మవేత్తకు అంటవు. నశించునని చెప్పబడెను. ఇందు పుణ్యకర్మలును నట్లేయని చెప్పబడును. ఏలనన, పాపకర్మలవలెనే పుణ్యకర్మలును విద్యాఫలమగు మోక్షమునకు విరోధులేగాన, ఎట్లనగా ఛందోగులు పుణ్యపాపములు రెంటిని నిర్దేశించి 'సర్వే పాప్మానోఽతో నివర్తంతే' (ఛా.8-4-1)అనువాక్యమున అన్నిపాపములుననగ పుణ్యపాపములురెండును బ్రహ్మవేత్తకు అంటవని అర్థము. కౌషీతకులు 'తత్సుకృతదుష్కృతే ధూనుతే' అనువాక్యమున బ్రహ్మవేత్త పుణ్యపాపములను వదలుచున్నాడనుటచే పుణ్యపాపములు రెండును ముముక్షువుల కనిష్టమేగాన పుణ్యపాపములు రెండును పాపశబ్దముచే నిర్దేశింపబడినవి. పుణ్యము శాస్త్రవిహితమనుటచే కొందరిష్టపడుదురు. అందుచే అది బ్రహ్మవిద్యావిరోధికాదని శంకింపవచ్చును. ఆశంకను పోగొట్టుటకై పుణ్యమునకును అశ్లేషవినాశములు చెప్పబడెను.

బ్రహ్మవేత్త తన ఉపాసనమును యథావిధిగ ననుష్ఠించుటకై పుణ్యఫలములగు వృష్ట్యన్నాదుల నపేక్షించుచున్నాడుగదా. అట్లైన, విరోధులనబడు పుణ్యకర్మలెప్పుడు నశించుననగా బ్రహ్మవేత్తయొక్క బ్రహ్మవిద్యకనుగుణమగు దృష్టఫలములనిచ్చు పుణ్యకర్మలు అతని మరణ అనంతరము నశించును. (ఇతరాధికరణము ముగిసెను-8.)

132. అనారబ్ధకార్యాధికరణమ్ 4-1-9

484. అనారబ్ధకార్యే ఏవ తు పూర్వే తదవధేః 4-1-15.

టీ:- తు = పూర్వపక్షమయుక్తము, అనారబ్ధకార్యే = అప్రవృత్తఫలములగు, పూర్వ ఏవ = విద్యోత్పత్తికి పూర్వమాచరింపబడిన పుణ్యపాపకర్మలుమాత్రమే, (క్షీయంతే = క్షయించును. ఏలనన) తదవధేః = శ్రుత్యుక్తమగు శరీరపాతావధివలన.

తా:-విద్యోత్పత్తికి పూర్వము సంచితములైనట్టియు ఫలదానప్రవృత్తములుగాని సుకృతదుష్కృతకర్మలుమాత్రమే విద్యాధిగమమున క్షయించుచున్నవి. ప్రారబ్ధఫలములగు సుకృతదుష్కృత కర్మలు క్షయించుటకు శరీరపాతము నవధిగా శ్రుతులు చెప్పుచున్నవి.

బ్రహ్మవిద్యోత్పత్తేః పూర్వోత్తరభావినో సుకృతదుష్కృతయోరశ్లేషవినాశావుక్తౌ. తతః పూర్వభావినోః సుకృతదుష్కృతయోః కిమవిశేషేణ వినాశః, ఉతానారబ్ధకార్యయోరేవేతి విశయే, 'సర్వే పాప్మానః ప్రదూయన్త' ఇతి విద్యాఫలస్యావిశేషశ్రవణాద్విద్యోత్పత్త్యుత్తరకాలభావిన్యాశ్చ శరీరస్థితేః, కులాలచక్రభ్రమణాదివత్సంస్కారవశాదప్యుపపత్తేరవిశేషేణ. ఇతి ప్రాప్తే ఉచ్యతే అనారబ్ధకార్యే ఏవ తు పూర్వే ఇతి. విద్యోత్పత్తేః పూర్వే సుకృతదుష్కృతే అనారబ్ధకార్యే- అప్రవృత్తఫలే ఏవ విద్యయా వినశ్యతః. కుతః? తదవధేః. 'తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యే అథ సంపత్స్యే' ఇతి శరీరపాతవిలమ్బావధిశ్రుతేః. న చ పుణ్యాపుణ్యకర్మజన్యభగవత్ప్రీత్యప్రీతివ్యతిరేకేణ శరీరస్థితిహేతుభూతసంస్కారసద్భావే ప్రమాణమస్తి. 15. (ఇతి అనారబ్ధకార్యాధికరణమ్ 9)

శ్రీ.భా:- విద్యోత్పత్తికి పూర్వము, బ్రహ్మవేత్తచే నాచరింపబడిన పుణ్యపాపకర్మలు బ్రహ్మవిద్యామాహాత్మ్యమువలన నశించువనియు ఆగామికర్మలును వానికి అంటవనియును తెల్పబడెను.

శంక- విద్యోత్పత్తికి పూర్వమాచరింపబడిన పుణ్యపాపకర్మలన్నియును అనగా అరబ్ధ అనారబ్ధకార్యములు బ్రహ్మవిద్యామాహాత్మ్యముచే నశించుచున్నవా? లేక అరబ్ధకార్యములుమాత్రమే నశించుచున్నవా? (అరబ్ధము లనగా ఫలదానప్రవృత్తములు,అనారబ్ధములనగా ఫలదానప్రవృత్తములు కానివి.)

పూర్వపక్షము- ఛందోగులు 'సర్వే పాప్మానః ప్రదూయన్తే'(ఛా.5-24-3) అను వాక్యమునవిద్యామాహాత్మ్యముచే పాపపుణ్యములన్నియు నశించుచున్నవని సామాన్యముగా చెప్పుటచే ఆరబ్ధానారబ్ధకార్యములు నశించుచున్నవనుట యుక్తము. ఆరబ్ధకార్యములగు కర్మలు శరీర స్థితికిమూలములుగాన మానవునికి బ్రహ్మవిద్యకల్గగనే అవియు బ్రహ్మవిద్యామాహాత్మ్యము వలన నశించుచో ఆపై శరీరస్థితికి కారణమేది? అని శంకింపపనిలేదు. ఎట్లనగా, కులాలుడు ఒక్కసారి చక్రమును త్రిప్పివదలినచో, అది వేగమున్నంతవరకును తిరుగునట్లు విద్యోత్పత్తికి పూర్వమే కర్మలచే నేర్పడిన శరీరము, విద్యోత్పత్త్యనంతరము ఆ కర్మలు నశించినను సంస్కారవశమున విడువకయుండును. కావున సామాన్యముగ అన్నికర్మలును బ్రహ్మవిద్యా మాహాత్మ్యమువలన నశించుచున్నవనగా.

సిద్ధాంతము- అట్లు చెప్పరాదు. విద్యోత్పత్తికిముందు అనారబ్ధకార్యములగు పుణ్యపాపములుమాత్రమే విద్యోత్పత్త్య నంతరము నశించుచున్నవి. ఏలనన, 'తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యేऽథ సంపత్స్యే'(ఛా.6-14-2) అనుశ్రుతివాక్యము బ్రహ్మవేత్తయగువానికి ఈ శరీరమువిడువనంతవరకే ఆలస్యము. ఆపై నతడు బ్రహ్మమును పొందుచున్నాడనుచు బ్రహ్మ ప్రాప్తికి శరీరావసానమును విధించుచున్నది. పాపకర్మలచేగల్గు భగవన్నిగ్రహము కంటెను పుణ్యకర్మలచేగలుగు భగవదనుగ్రహముకంటెను వేరుగ సంస్కారమెద్దియును శరీరస్థితికి కారణము అనుటకు ప్రమాణమేదియును లేదు. (కావున ప్రారబ్ధకర్మము విద్యామాహాత్మ్యముచే నశింపక ఈ మధ్యకాలమున శరీరస్థితికి కారణముగానుండునని యెరుగుము.) (అనారబ్ధకార్యాధికరణము ముగిసెను-9.)

133. అగ్నిహోత్రాద్యధికరణమ్ 4-1-10

485. అగ్నిహోత్రాది తు తత్కార్యాయైవ తద్దర్శనాత్ 4-1-16.

టీ:-అగ్నిహోత్రాది తు = అగ్నిహోత్రాది నిత్యనైమిత్తిక కర్మము, తత్కార్యాయైవ = విద్యారూపమగు ఫలముకొరకేయని (ప్రభవతి = సిద్ధమగుచున్నది) ఏలనన, తద్దర్శనాత్ = శ్రుతిచెప్పుటచే.

తా:-అగ్నిహోత్రాదినిత్యనైమిత్తికకర్మలు ఇతరసుకృతకర్మలవలె నశింపక విద్యోత్పాదనమున వినియోగపడుచున్నవి.

'ఇతరస్యాప్యేవమసంశ్లేష'ఇతి విద్యాబలాత్సుకృతస్యాప్యసంశ్లేష ఉక్తః. అగ్నిహోత్రాదీనాం నిత్యనైమిత్తికానాం స్వాశ్రమధర్మాణామపి సుకృతత్వసామాన్యేన తత్ఫలస్యాశ్లేషాదనిచ్ఛతోऽననుష్ఠానే ప్రాప్త ఉచ్యతే అగ్నిహోత్రాది త్వితి. తుశబ్దస్సుకృతాన్తరేభ్యో విశేషణార్థః. అగ్నిహోత్రాద్యాశ్రమధర్మాః ఫలాశ్లేషాసంభవాదనుష్ఠేయా ఏవ. తదసంభవశ్చ తత్కార్యార్థత్వాత్తేషామ్. విద్యాఖ్యకార్యాయైవ హి విదుషో ऽగ్నిహోత్రాద్యను ష్ఠానమ్. కథమిదమవగమ్యతే? - తద్దర్శనాత్. దృశ్యతే హి 'తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసాऽనాశకేనే'త్యాదినాऽగ్నిహోత్రాదీనాం విద్యాసాధనత్వమ్. విద్యాయాశ్చాప్రయాణాదభ్యాసాధేయాతిశయాయా అహరహరుత్పాద్యత్వాత్తదుత్పత్త్యర్థమాశ్రమకర్మాప్యహరహరమనుష్ఠేయమేవ. అన్యథా ఆశ్రమకర్మలోపే దూషితాన్తఃకరణస్య విద్యోత్పత్తిరేవ న స్యాత్.

పూర్వపక్షము- 'ఇతరస్యాప్యేవమసంశ్లేషః'(బ్ర.సూ.4-1-14) అనుసూత్రమున బ్రహ్మవిద్యామాహాత్మ్యమువలన బ్రహ్మవేత్తకు పుణ్యసంబంధముకూడ లేదని చెప్పబడెను. అట్లగుచో,నిత్యనైమిత్తికాది స్వాశ్రమ కర్మలుగూడ సామాన్యముగ పుణ్య కర్మలుగ వ్యవహరింపబడుటచే వీనిఫలములతోగూడ బ్రహ్మవేత్తకు సంబంధముండనేరదుగాన నిష్కాముడగు బ్రహ్మవేత్తకు అగ్నిహోత్రాది కర్మానుష్ఠానమవసరములేదే? యన,

సిద్ధాంతము- బ్రహ్మవేత్తకు అగ్నిహోత్రాద్యాశ్రమకర్మలఫలముతో సంబంధము లేకుండుట అసంభవము. కావున అవి బ్రహ్మవేత్తచే అనుష్ఠింపవలసినవే.ఏలనన అవి బ్రహ్మవిద్యాప్రాప్తికి ఏర్పడినవే. అందుచే బ్రహ్మవేత్త తప్పక వాని

ననుష్ఠింపవలెను.శాస్త్రము అగ్నిహోత్రాద్యాశ్రమ కర్మలు విద్యోపకారకములుగ విధింపబడెను. 'తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషంతి యజ్ఞేన దానేన తపసా నాశకేన' (బృ.6-4-22) అనుశ్రుతివాక్యము బ్రాహ్మణులు వేదాధ్యయనముచేతను, యజ్ఞముచేతను దానముచేతను, ఫలాపేక్షలేకయే యొనర్చెడు తపముచేతను పరమాత్మను తెలుసుకొనుటకు కోరుచున్నారు. అనుటచే అగ్నిహోత్రాద్యాశ్రమకర్మలను బ్రహ్మ విద్యాసాధనములుగ తెలుపుచున్నది. బ్రహ్మవిద్య జీవుడు శరీరమును విడిచి పోవువఱకును అభ్యసించుటచే వృద్ధిచెందునదిగాన అట్లు ఉత్పన్నమొనర్చుటకై ఆశ్రమకర్మలు నిత్యము అనుష్ఠింపవలసినవే.అట్లుగాకున్న అపరిశుద్ధాంతఃకరణము గలవానికి బ్రహ్మవిద్య ఉత్పన్నమేగాదు.

యది అగ్నిహోత్రాదిసాధుకృత్యా విద్యోత్పత్త్యర్థాః, విద్యోత్పత్తేః ప్రాచీనం చ సుకృతం 'యావత్సంపాతముషిత్వా', 'ప్రాప్యాన్తం కర్మణ'ఇత్యనుభవేన వినష్టమ్; భుక్తశిష్టం చ ప్రారబ్ధఫలమ్; 'సుహృదస్సాధుకృత్యా'మిత్యస్య కో విషయః? తత్రాహ--

అవ:-అగ్నిహోత్రాది సత్కర్మలు విద్యోత్పత్త్యర్థము ఉపయోగింపబడుచున్నవనియును, అట్టి విద్యోత్పత్తికి పూర్వమాచరింపబడిన పుణ్యకర్మలు'యావత్సంపాతముషిత్వా', 'ప్రాప్యాంతరం కర్మణః' అను ఈ శ్రుతులందు చెప్పబడినట్లు అనుభవముచే నశించునవని ముందే చెప్పబడెను. ఇట్లనుభవించినతర్వాత ఇంకను మిగిలియుండునది ప్రారబ్ధకర్మఫలమేగాన కొన్ని వేదశాఖలందు 'సుహృదస్సాధుకృత్యామ్'ఇత్యాదివాక్యములు బ్రహ్మవేత్త మరణించునపుడు అతనిస్నేహితులతని సత్కర్మములను పొందుచుండిరనుటచే బ్రహ్మవేత్తయొక్క సత్కర్మములలో ఏ కర్మలను అతని స్నేహితులు పొందుచుండిరనుటకు సమాధానము ఈసూత్రముచే తెల్పుచున్నారు-

486. అతోऽన్యాపి హ్యేకేషాముభయోః 4-1-17

టీ:- అతః = అగ్నిహోత్రాది సత్కర్మముకంటే, అన్యాపి = ఇతరమగు పుణ్యకర్మముగూడ, (అస్తి = కలదు. అది) ఉభయోః = సంచితాగామిపుణ్యకర్మలలో చేరినది, ఏకేషామ్ = కొన్నిశాఖలవారి 'తస్య పుత్రా దాయముపయన్తి'వాక్యములకది విషయము.

తా:-అగ్నిహోత్రాదినిత్యకర్మలకంటే అన్యమగు పుణ్యకర్మముకలదు. అది సంచితాగామిపుణ్యకర్మలలో జేరినది. దానినే కొన్నిశాఖలవారు బ్రహ్మవేత్తలయొక్క మిత్రులు పొందుచుండిరని చెప్పుచున్నారు.

అత అగ్నిహోత్రాదిసాధుకృత్యాయాః విద్యోత్పత్త్యర్థాయాః అన్యాऽపి- విద్యాధిగమాత్పూర్వోత్తరయోరుభయోరపి పుణ్యకర్మణోః ప్రబలకర్మప్రతిబద్ధఫలా సాధుకృత్యానన్తా సంభవత్యేవ. తద్విషయమిదమేకేషాం శాఖినాం వచనమ్, 'తస్య పుత్రా దాయముపయన్తి సుహృదస్సాధుకృత్యా'మితి. విద్యయాశ్లేషవినాశశ్రుతిశ్చ తద్విషయా.17.

శ్రీ.భా:-'తస్య పుత్రాదాయముపయన్తి సుహృదస్సాధుకృత్యామ్'బ్రహ్మవేత్త మరణించునపుడు అతనిపుత్రులు అతని భాగలబ్ధమగు సొత్తును పొందుచున్నారు. అతని స్నేహితులు అతని పుణ్యమును పొందుచున్నారను శ్రుతియందుచెప్పిన పుణ్యకర్మలు జ్ఞానోత్పత్తిసాధనములగు అగ్నిహోత్రాదికర్మలకంటే భిన్నమైనవి. అనగా విద్యోత్పత్తికి ముందుగాని తర్వాతగాని చేయబడిన పుణ్యకర్మలలో చేరినవియు, బలవత్తరకర్మముచే విరుద్ధఫలములగు పుణ్యకర్మలు అనంతములుండుట సంభవము. వీనినే బ్రహ్మవేత్త మరణించునపుడు అతని స్నేహితులు పొందుటను శ్రుతిచెప్పుచున్నది. బ్రహ్మవిద్యామాహాత్మ్యముచే నశించునవిగను, అంటనివిగనువానికి సంబంధింపనివిగను శ్రుతియందు చెప్పబడిన సంచితాగామి పుణ్యకర్మ లివియే.

అనుష్ఠితస్యాపి కర్మణః ఫలప్రతిబద్ధసమ్భవం పూర్వోక్తం స్మారయతి-

అవ:-కర్మలనుష్ఠింపబడినను ప్రబలకర్మముచే ఫలమునకు ప్రతిబంధకములగుట సంభవమని పూర్వసూత్రమున చెప్పిన విషయము నీ సూత్రముచే స్మరింపజేయుచున్నారు.

487. యదేవ విద్యయేతి హి 4-1-18

టీ:- యదేవ విద్యయేతి = యదేవ విద్యయా అనుశ్రుతి, హి = విద్యతోకూడియున్నకర్మము ఎక్కువ వీర్యముగలదని చెప్పుచున్నది.

తా:-'యదేవ విద్యయా కరోతి'అనుశ్రుతి విద్యతోగూడినకర్మము ఫలమునిచ్చుటయందెక్కువ సమర్థమైనదగును, అనుటచే కర్మలొకప్పుడు ఫలమునీయకుండచేయు ప్రతిబంధకములు గల్గవచ్చునని సూచించుచున్నది.,

'యదేవ విద్యయా కరోతి...తదేవ వీర్యవత్తర'మిత్యుద్గీథవిద్యాయాః క్రతుఫలాప్రతిబన్ధఫలత్వవచనేనానుష్ఠితస్యాపి కర్మణః ఫలప్రతిబన్ధస్సూచ్యతే హి. అతో విదుషోऽనుష్ఠితప్రతిబద్ధఫలవిషయం 'సుహృదస్సాధుకృత్యా'మితి శాట్యాయనికమ్ ।। (ఇతి అగ్నిహోత్రాద్యధికరణమ్ 10)

శ్రీ.భా:-'యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి'అనుశ్రుతివాక్యము ఉద్గీథాది ఉపాసనలతో ఏ కర్మనొనర్చుచున్నదో ఆ కర్మ వీర్యవత్తరమగుచున్నది. అనగా ఫలమిచ్చుటలో ఎక్కువ సమర్థమగుచున్నదని చెప్పుచున్నది. ఇందువలన కర్మలనుష్ఠింపబడినను, ఫలమునకు ప్రతిబంధకములు గల్గవచ్చునని సూచితము. అట్లు ప్రతిబంధితఫలములగు కర్మలనే బ్రహ్మవేత్తయొక్క స్నేహితులు పొందుదురని సుహృదస్సాధుకృత్యామ్'అనువాక్యముచే శాట్యాయినులు చదువుచున్నారు. (అగ్నిహోత్రాద్యధికరణము ముగిసెను-10)

134. ఇతరక్షపణాధికరణమ్ 4-1-11

488. భోగేన త్వితరే క్షపయిత్వాऽథ సంపత్స్యతే 4-1-19

టీ:- ఇతరే = అనారబ్ధకార్యములకంటె ఇతరములగు ప్రారబ్ధ,సుకృత,దుష్కృతకర్మములను, భోగేన= అనుభవముచే, క్షపయిత్వా = క్షయింపజేసి, అథ = తర్వాత (విద్వాన్ = బ్రహ్మవిద్యావంతుడు) సంపత్స్యతే = బ్రహ్మమును పొందుచున్నాడు.

తా:- సంచితాగామి సుకృతదుష్కృత కర్మలకంటె ఇతరములగు ప్రారబ్ధ సుకృతదుష్కృతకర్మలను భోగమువలననే క్షయింపజేసి బ్రహ్మవేత్త బ్రహ్మప్రాప్తిరూపమగు పరమపదమును పొందుచున్నాడు.

యయోః పుణ్యపాపయోరశ్లేషవినాశావుక్తౌ, తాభ్యామితరే ఆరబ్ధకార్యే పుణ్యపాపే కిం విద్యా యోనిశరీరావసానే, ఉత తచ్ఛరీరావసానే, శరీరాన్తరావసానే వేత్యనియమ ఇతి సంశయే, 'తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్య'ఇతి తచ్ఛరీరవిమోక్షావసానత్వశ్రవణాత్తదవసానే, ఇతి ప్రాప్త ఉచ్యతే- భోగేన త్వితి. తుశబ్దః పక్షవ్యావృత్త్యర్థః. ఇతరే- ఆరబ్ధకార్యే పుణ్యపాపే స్వారబ్ధఫలభోగేన క్షపయిత్వా తత్ఫలభోగసమాప్త్యనన్తరం బ్రహ్మ సంపద్యతే. తే చ పుణ్యపాపే ఏకశరీరోపభోగ్యఫలే చేత్, తచ్ఛరీరావసానే సంపద్యతే; అనేకశరీరభోగ్యఫలే చేత్, తదవసానే సంపద్యతే; భోగేనైవ క్షపయితవ్యత్వాదారబ్ధఫలయోః కర్మణోః. 'తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యే' ఇతి చ భోగేన తయోః కర్మణోః విమోక్ష ఉచ్యతే, దేహావధినియమాశ్రవణాత్. తదేవం బ్రహ్మవిద్యాయాః ప్రాగనుష్ఠితమభుక్తఫలమనారబ్ధఫలం పుణ్యపాపరూపం కర్మ అనాదికాలసంచితమనన్తం విద్యామాహాత్మ్యద్వినశ్యతి; విద్యారమ్భోత్తరకాలమనుష్ఠితం చ న శ్లిష్యతి. తత్ర పుణ్యరూపం సర్వం విదుషస్సుహృదో గృహ్ణన్తి, పాపం చ ద్విషన్త ఇతి నిరవద్యమ్.19. (ఇతి ఇతరక్షపణాధికరణమ్ 11)

ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే చతుర్థస్యాధ్యాయస్య ప్రథమః పాదః ।।

శ్రీ.భా:-బ్రహ్మవేత్తయొక్క అనారబ్ధకార్యములగు ఆగామిపుణ్యపాపములతనికి సంబంధింపవని అట్టివగు సంచితపుణ్యపాపకర్మలు నశించుననియు ఇంతకుపూర్వము చెప్పబడెను.
శంక- ఐనచో తదితరములును ఆరబ్ధకార్యములునగు పుణ్యపాపకర్మలు, అనగా ప్రారబ్ధకర్మలు బ్రహ్మవేత్త యే శరీరముతోనుండగా అతనికి విద్యోత్పత్తిగల్గినదో, ఆశరీరావసానముననే నశించుచున్నవా? లేక వేరొక శరీరావసానమున నశించుచున్నవా?
పూర్వపక్షము- 'తస్య తావదేవ చిరం యావన్నవిమోక్ష్యే'(ఛా.6-14-2) అనుశ్రుతివాక్యము బ్రహ్మవేత్త శరీరవిముక్తివరకు బ్రహ్మమును పొందుటకు విళంబముగలదనుటచే, ఏశరీరముతో నుండగా బ్రహ్మవిద్యాప్రాప్తి గల్గుచున్నదో ఆశరీరావసానముననే ప్రారబ్ధకర్మలు నశించుచున్నవి అనుట యుక్తము అనిన-
సిద్ధాంతము- అట్లుచెప్పరాదు. బ్రహ్మవేత్త ఆరబ్ధకార్యములగు పుణ్యపాపములను (ప్రారబ్ధకర్మలను)ఫలభోగముచే నశింపచేసి, తత్ఫలభోగావసానమున బ్రహ్మమును పొందుచున్నాడు. అట్టి పుణ్యపాపములు ఏ శరీరభోగ్యఫలములైనచో ఆశరీరావసానముననే వానిని నశింపచేసి అతడు బ్రహ్మమును పొందుచున్నాడు. లేక, అవి అనేకశరీరభోగ్యఫలములైనచో, అనేకజన్మలెత్తి ఆ కర్మఫలములన్నిటిని అనుభవించి, ఆపై బ్రహ్మను పొందుచున్నాడు. ప్రారబ్ధకర్మలు ఫలానుభవముచే నశించును. 'తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యే' అను శ్రుతివాక్యము ప్రారబ్ధములగు పుణ్యపాపములకు అనుభవముచేతనే విముక్తిగల్గునని తెల్పుచున్నది. ఇవి ఈదేహావసానముననే నశించుచున్నవనెడి నియమమెచ్చటను చెప్పియుండలేదు.

ఇట్లు బ్రహ్మవిద్యాప్రాప్తికి పూర్వము బ్రహ్మవేత్తచే చేయబడినవియు, అభుక్తఫలములును, అనారబ్ధఫలములును, అనాదికాలసంచితములును, అనంతములునగు పుణ్యపాపరూపకర్మలు బ్రహ్మవిద్యా మాహాత్మ్యముచే నశించుచున్నవి. బ్రహ్మవిద్యాప్రాప్త్యనంతరము బ్రహ్మవేత్తచే చేయబడిన పుణ్యపాపరూపకర్మలు వానికి సంబంధింపవన్నచో వానిలో పుణ్యకర్మలను బ్రహ్మవేత్తయొక్క మిత్రులును పాపకర్మలను అతని శత్రువులును పొందుదురనుటలో దోషములేదు. (ఇతరక్షపణాధికరణము ముగిసెను-11)

చతుర్థాధ్యాయమున ప్రథమపాదము ముగిసెను.

చతుర్థాధ్యాయే ద్వితీయపాదః

135 . వాగధికరణమ్ 4-2-1

489. వాఙ్మనసి దర్శనాచ్ఛబ్దాచ్చ. 4-2-1.

టీ:- వాక్ = వాగింద్రియము, మనసి = మనస్సునందు, (సంపద్యతే = సంయుక్తమగుచున్నది. ఏలనన), దర్శనాత్ = అట్లుగానబడుటవలనను, శబ్దాత్ చ = శ్రుతి ప్రమాణములవలనను.
తా:- మ్రియమాణుని వాగింద్రియము మనస్సుతో సంయుక్తమగుచున్నది. అట్లు లోకమున గన్పడుచున్నది. శ్రుతియు నట్లే చెప్పుచున్నది.

ఇదానీం విదుషో గతిప్రకారం చిన్తయితుమారభతే. ప్రథమం తావదుత్క్రాన్తిశ్చిన్త్యతే. తత్రేద మామ్నాయతే- 'అస్య సోమ్య పురుషస్య ప్రయతో వాఙ్మనసి సంపద్యతే మనః ప్రాణే ప్రాణస్తేజసి, తేజః పరస్యాం దేవతాయా'మితి. అత్ర 'వాఙ్మనసి సంపద్యత:'ఇతి వాచో మనసి సంపత్తిశ్రుతిః కిం వాగ్వృత్తిమాత్రవిషయా, ఉత వాగ్విషయేతి విశయే, వృత్తిమాత్రవిషయేతి యుక్తమ్. కుతః? మనసో వాక్ప్రకృతిత్వాభావాత్తత్ర వాక్స్వరూపసంపత్త్యసంభవాత్. వాగాదివృత్తీనాం మనోఽధీనత్వేన వృత్తిసంపత్తిశ్రుతిః కథంచిదుపపద్యత ఇతి.

ప్రథమద్వితీయపాదములకు గల పూర్వాపర సంబంధము-

శ్రీ.భా:-బ్రహ్మవేత్త మోక్షమునుబొందు పద్ధతిని గూర్చి విచారించుటకై యీ పాదము ప్రారంభింపబడుచున్నది. అందులకై మొదట జీవుడు శరీరమును విడిచిపోవునట్టి విధమునుగూర్చి విచారించుచున్నారు. దీనిని ఛందోగులు 'అస్య సోమ్య పురుషస్య ప్రయతో వాఙ్మనసి, సంపద్యతే, మనఃప్రాణే, ప్రాణస్తేజసి, తేజః పరస్యాం దేవతాయామ్'(ఛా.6-8-6) అను వాక్యమున, ఈజీవుడు శరీరమును విడుచునప్పటి విధమునుగూర్చి విచారించుచున్నారు. దీనినిగూర్చిఛందోగులు'అస్య సోమ్య పురుషస్య ప్రయతో వాఙ్మనసి సంపద్యతే, మనఃప్రాణేః ప్రాణస్తేజసి తేజః పరస్యాం దేవతాయామ్' (ఛా.6-8-6)అనువాక్యమున, ఈజీవుడు శరీరమును విడుచునప్పుడు వాక్కు మనస్సుతో, కూడుచున్నది. మనస్సు ప్రాణముతో, ప్రాణము తేజస్సుతో, తేజస్సు పరదేవతతో గూడుచున్నవి. యని చదువుచున్నారు.ఇందొక సందియముగలదు.

సంశయము- ఈపైశ్రుతి ప్రకారము వాక్కు మనసుతో కూడుచున్నదనగా వాగ్వ్యాపారము మాత్రము మనస్సుతో గూడుచున్నదని గ్రహింపవలెనా? లేక వాగింద్రియము మనస్సుతో గూడుచున్నదని గ్రహింపవలెనా?

పూర్వపక్షము- వాగ్వ్యాపారము మాత్రమే మనస్సుతో, చేరునని గ్రహింపవలెను, ఏలనన, మనస్సు వాక్కునకు ఉపాదానకారణము కాదుగాన, వాక్స్వరూపము మనస్సుతో చేరనేరదు. అయితే వాగాదీంద్రియవ్యాపారములు మనస్సునకు లోబడినవగుటచే 'వాఙ్మనసి సంపద్యతే' అను శ్రుతివాక్యము వాగ్వ్యాపారముమాత్రము మనస్సుతో చేరుచున్నట్లు తెలియుచున్నదని గ్రహింపవచ్చును అనిన,

ఏవం ప్రాప్తేऽభిధీయతే వాఙ్మనసీతి. వాక్స్వరూపమేవ మనసి సంపద్యతే. కుతః? దర్శనాత్. దృశ్యతే హి వాగింద్రియ ఉపరతేऽపి మనఃప్రవృత్తిః. వృత్తిమాత్రసంపత్త్యాऽపి తదుపపద్యత ఇతి చేత్, తత్రాహ- శబ్దాచ్చేతి. 'వాఙ్మనసి సంపద్యత'ఇతి వాక్స్వరూపసంపత్తావేవ హి శబ్దః, న వృత్తిమాత్రసంపత్తౌ. న హి తదానీం వృత్త్యుపరమే వాగిన్ద్రియం ప్రమాణాన్తరేణోపలభ్యతే, యేన వృత్తిమాత్రమేవ సంపద్యత ఇత్యుచ్యేత. యదుక్తం మనసో వాక్ప్రకృతిత్వాభావాద్వాచో మనసి సంపత్తిర్నోపపద్యత ఇతి, తత్ 'వాఙ్మనసి సంపద్యత'ఇతి వచనాన్మనసా వాక్సంయుజ్యతే, న తు తత్ర లీయత ఇతి పరిహర్తవ్యమ్.i.

సిద్ధాన్తము- వాక్స్వరూపము మనస్సుతో కూడుచున్నదనుటతగదు. ఏలనన, వాగింద్రియము (మరణకాలమున వాగ్వ్యాపారమగు మాటలు పోయినను మనస్సు పనిచేయుచున్నట్లు చేతి సంజ్ఞలవలన తెలియుచున్నాము. వెనుదిరిగిన వాగింద్రియము పనిచేసిడి మనస్సుతో చేరుట ఉపపన్నము. నివృత్తవ్యాపారమైన అగ్ని ప్రవృత్తవ్యాపారమగు దారువుతో చేరుట చూచుచుంటిమిగదా.) నివృత్తవ్యాపారమైనను మనస్సు సవ్యాపారముగానుండుట మనముచూచుచున్నాము. కావున నది యుక్తమే. ఐన వాగ్వ్యాపారము మనస్సుతో కూడుచున్నదనుచోగూడ, మనస్సు సవ్యాపారముగ నుండవచ్చునని శంకింపరాదు. 'వాఙ్మనసి సంపద్యతే' అనుశ్రుతివాక్యము వాగింద్రియము మనస్సుతో కలియుచున్నదనుచున్నదేగాని, వాగ్వ్యాపారముఉపరమించినపుడు పూర్వపక్షి వాగ్వ్యాపారము మాత్రము మనస్సుతో చేరుచున్నదని చెప్పెను. వాక్స్వరూపము మనస్సుతో చేరుచున్నదని సిద్ధాంతి వాక్యము. అయితే పూర్వపక్షి చెప్పినట్లు వాగ్వ్యాపారము మాత్రము మనస్సుతో చేరుచున్నదన్నను, వాక్స్వరూపము మనస్సుతో చేరనట్టిదిగా మనకు కన్పించుచున్నదా? లేదు. కావున వాగింద్రియము మనస్సుతో చేరకయున్నట్లు కన్పించెనేని, వాగ్వ్యాపారముమాత్రమే మనస్సుతో కూడుచున్నదని చెప్పవచ్చును. వాగింద్రియము మనస్సులో చేరునట్లుమాత్రమే మనకు తెలియుచున్నదా? యనిన, వాగ్వ్యాపారము మాత్రమే మనస్సుతో కూడుచున్నదనియు వాక్స్వరూపము కూడుటలేదనియు నెట్లు చెప్పగలము.

వాగింద్రియమునకు మనస్సు ఉపాదానకారణముకాదు. కావున, వాగింద్రియము మనస్సునందు లీనమగుట అసంభవమని పూర్వపక్షి చెప్పినదియు సరికాదు. ఏలనన,'వాఙ్మనసి సంపద్యతే' అను శ్రుతివాక్యమునకు వాక్కు మనస్సుతో కలియుటను చెప్పుటలో తాత్పర్యమేగాని యది మనస్సున లీనమగుటను చెప్పుటయందు అభిప్రాయముగాదు.

490. అత ఏవ సర్వాణ్యను. 4-2-2.

టీ:- అతఏవ = పూర్వసూక్తము చెప్పిన హేతువులచే, సర్వాణిచ = సర్వేంద్రియములును అను = వాగింద్రియమువలె మనస్సుతో కూడుచున్నవి.

తా:- పూర్వసూత్రమునందు గన్పఱచిన హేతువులవలెనే వాగింద్రియేతరములగు అన్ని యింద్రియములును వాగింద్రియమువలెనే మనస్సుతో గూడుచున్నవి.

యతో వాచో మనసా సంయోగమాత్రం సంపత్తిః, న తు లయః అత ఏవ వాచమను సర్వేషామిన్ద్రియాణాం మనసి సంపత్తిశ్రుతిరుపపద్యతే- 'తస్మాదుపశాన్తతేజాః పునర్భవమిన్ద్రియైర్మనసి సంపద్యమానై'రితి.2. (ఇతి వాగధికరణమ్ 1)

శ్రీ.భా:-'వాఙ్మనసి సంపద్యతే'అనుశ్రుతివాక్యమున వాగింద్రియమునకు మనస్సుతో సంయోగము మాత్రము వివక్షితముగాని దానికి మనస్సునందు లయము చెప్పబడలేదని పూర్వసూత్రమున నిశ్చయింపబడెను. ఈ న్యాయమే 'తస్మాదుపశాంత తేజా అపునర్భవమింద్రియైర్మనసి సంపద్యమానైః'అను శ్రుతిగూడ అనుసరింప దగినది. వాగింద్రియేతరములగు అన్ని ఇంద్రియములును వాగింద్రియమునకు తర్వాత మనస్సుతో కూడుచున్నవని చెప్పు శ్రుతియందు పూర్వము జెప్పిన శ్రుతిప్రకారము వానికి మనస్సుతో సంయోగముమాత్రము వివక్షితముగాని లయము కాదని తెలియునది. (వాగాధికరణము ముగిసెను-1)

136. మనోఽధికరణమ్ 4-2-2

491. తన్మనః ప్రాణ ఉత్తరాత్. 4-2-3.

టీ:-ఉత్తరాత్ = ఉత్తరవాక్యమువలన, తత్ = ఇంద్రియసంయుక్తమగు, మనః = మనస్సు, ప్రాణే= ప్రాణమునందు, (సంపద్యతే = కూడుచున్నది.)

తా:- ఇంద్రియసంయుక్తమగు మనస్సు ప్రాణముతో గూడుచున్నదని ఉత్తరవాక్యమువలన తెలియుచున్నది.

తత్- సర్వేన్ద్రియసంయుక్తం మనః ప్రాణే సంపద్యతే- ప్రాణేన సంయుజ్యతే; న మనోవృత్తిమాత్రమ్. కుతః? ఉత్తరాత్ 'మనః ప్రాణ'ఇతి వాక్యాత్. అధికా శఙ్కా తు 'అన్నమయం హి సోమ్య మన'ఇతి వచనాన్మనసోఽన్నప్రకృతిత్వమవగమ్యతే. అన్నస్య చ 'తా అన్నమసృజన్త'త్యమ్మయత్వం సిద్ధమ్. 'ఆపోమయః ప్రాణ'ఇతి చాప్ప్రకృతిత్వం ప్రాణస్యావగమ్యతే. అతః 'మనః ప్రాణే సంపద్యత'ఇత్యత్ర ప్రాణశబ్దేన ప్రాణప్రకృతిభూతా అపో నిర్దిశ్య తాసు మనస్సంపత్తిప్రతిపాదనే పరమ్పరయా స్వకారణే లయ ఇతి సంపత్తివచనముపపన్నం భవతీతి. పరిహారస్తు 'అన్నమయం హి సోమ్య మనః, ఆపోమయః ప్రాణ'ఇతి మనః ప్రాణయోరన్నేనాద్భిశ్చాప్యాయనముచ్యతే, న తత్ప్రకృతిత్వమ్; అహఙ్కారికత్వాన్మనసః ఆకాశవికారత్వాచ్చ ప్రాణస్య. ప్రాణశబ్దేనాపాం లక్షణా చ స్యాదితి.3. (ఇతి మనోఽధికరణమ్ 2)

శ్రీ.భా:-చక్షురాది సర్వేంద్రియయుక్తమగు మనస్సు ప్రాణముతో సంయుక్తమగుచున్నదని ఉత్తరవాక్యమువలన తెలియుచున్నది. కావున, నిచట మనోవృత్తిమాత్రము ప్రాణముతో సంయుక్తమగుచున్నదని చెప్పరాదు. 'మనః ప్రాణే' మనస్సు ప్రాణమున చేరుచున్నది, అను ఉత్తరవాక్యమట్లు తెల్పుచున్నది.

ఆక్షేపము- 'అన్నమయంహి సోమ్యమనః'అను శ్రుతివాక్యము మనస్సు అన్న ప్రకృతికమైనది అనుటచే మనస్సునకు అన్నము ఉపాదానకారణమనియు, 'తా అన్నమసృజన్త'అనుశ్రుతివాక్యము ఉదకము లన్నమును సృజించెను అనుటచే అయుదకములు అన్నమున కుపాదానకారణమనియు, 'ఆపోమయః ప్రాణః'అనుశ్రుతివాక్యము

ప్రాణము ఉదకప్రకృతికమనుటచే ప్రాణమునకు ఉదకములుపాదానకారణమనియు తెల్పుచున్నది. అనగా నీ శ్రుతుల వలన మనస్సునకుపాదానకారణమన్నమనియు, అన్నమునకు ఉపాదానకారణము ఉదకమనియు, మరియు ప్రాణమునకుగూడ ఉపాదానకారణము ఉదకమని తెల్పుకొనుచున్నాము. ఉదకము అన్నమునకు, ప్రాణమునకును అన్నము మనస్సునకును ఉపాదానకారణములు. కనుక 'మనః ప్రాణే' అనువాక్యప్రకారము మనస్సు ప్రాణమునందు అనగా ప్రాణమునకు ఉపాదానకారణమగు ఉదకమునందు లీనమగుచున్నదని చెప్పుట యుక్తము. ఇట్లుచెప్పినచో, మనస్సునకు పరంపరగా స్వకారణమునందు అనగా ఉదకమునందు లయము ఈశ్రుతిచే బోధింపబడినట్లు చెప్పినట్లగును. కావున నిట్లు చెప్పుట యుక్తమనిన-

సమాధానము- 'అన్నమయం హి సోమ్య మనః', 'ఆపోమయః ప్రాణః' అను శ్రుతివాక్యములు మనస్సు అన్నముచేతను, ప్రాణము ఉదకములచేతను, పోషింపబడుచున్నవని చెప్పుచున్నవే గాని, మనస్సునకు అన్నము, ప్రాణమునకు ఉదకములు ఉపాదానకారణమని చెప్పుటలేదు. మనస్సునకు అహంకారము, ప్రాణమునకు ఆకాశము ఉపాదానకారణములు. కావుననే 'మనః ప్రాణే' అను శ్రుతియందలి ప్రాణశబ్దముయొక్క లక్షణార్థము నవలంబించి యది యుదకవాచకమనుటకును అవకాశము లేదు. (మనోऽధికరణము ముగిసెను-2.)

137. అధ్యక్షాధికరణమ్ 4-2-3

492. సోऽధ్యక్షే తదుపగమాదిభ్యః. 4-2-4.

టీ:- సః = ఆప్రాణము, అధ్యక్షే = కరణాధిపుడగు జీవునియందు సంపద్యతే = సంయుక్తమగుచున్నది. తదుపగమాదిభ్యః = (జీవునిగూర్చి ప్రాణములకు) సమీపప్రాప్త్యాదులు చెప్పబడుటవలన,

తా:- జీవునిగూర్చి ప్రాణములకు సమీపప్రాప్త్యాదులు శ్రుతియందు చెప్పబడుటవలన, ప్రాణము కరణాధిపుడగు జీవునితో సంయుక్తమగుచున్నది.

'యథా వాఙ్మనసి సంపద్యతే, మనః ప్రాణ'ఇతి వచనానురోధేన మనఃప్రాణయోరేవ వాఙ్మనసయోస్సంపత్తిః, తథా 'ప్రాణస్తేజసీతి వచనాత్తేజస్యేవ ప్రాణస్సంపద్యతే.' ఇతి ప్రాప్త ఉచ్యతే సోऽధ్యక్ష ఇతి. సః-ప్రాణః అధ్యక్షే-కరణాధిపే జీవే సంపద్యతే. కుతః? తదుపగమాదిభ్యః. ప్రాణస్య జీవోపగమస్తావచ్ఛ్రూయతే ఏవమేవేమమాత్మానమన్తకాలే సర్వే ప్రాణ అభిసమాయన్తీతి. తథా జీవేన సహ ప్రాణస్యోత్క్రాన్తిః శ్రూయతే-- తముత్క్రామన్తం ప్రాణోऽనూత్క్రామతీతి. ప్రతిష్ఠా చ జీవేన సహ శ్రూయతే 'కస్మిన్నుత్క్రాన్త ఉత్క్రాన్తో భవిష్యామి కస్మిన్వా ప్రతిష్ఠితే ప్రతిష్ఠాస్యామీతి.' ఏవం జీవేన సంయుజ్య తేన సహ తేజస్సంపత్తిరిహ 'ప్రాణస్తేజసీ'త్యుచ్యతే; యథా యమునాయాః గఙ్గయా సంయుజ్యసాగరగమనేऽపి యమునా సాగరం గచ్ఛతీతి వచో న విరుధ్యతే, తద్వత్. 4 .(ఇతి అధ్యక్షాధికరణమ్ 3)

పూర్వపక్షము- 'వాఙ్మనసి సంపద్యతే' అనియు, 'మనఃప్రాణే' అనియు, నీ శ్రుతివాక్యములందు చెప్పియున్నట్లు, వాఙ్మనస్సులు మనఃప్రాణములతో సంయుక్తములగుచున్నవని చెప్పినట్లు 'ప్రాణస్తేజసి'అను శ్రుతివాక్యమున చెప్పియున్నట్లు ప్రాణము తేజస్సునందు సంయుక్తమగుచున్నదని చెప్పవచ్చునే? యనిన,

సిద్ధాన్తము-అట్లు చెప్పరాదు. ప్రాణము చక్షురాదీంద్రియముల కధిపతియగు జీవునితోసంయుక్తమగుచున్నది. ఏలనన, 'ఏవమేవేమమాత్మానమంతకాలే సర్వేప్రాణా అభిసమాయంతి'అను శ్రుతివాక్యము, మరణసమయమున ప్రాణములన్నియు జీవునితో చేరుచున్నవనియు, 'తముత్క్రామంతం ప్రాణో నూత్క్రామతి'అను శ్రుతివాక్యము జీవుడు బయల్వెడలుచున్నప్పుడు ప్రాణము వానిని వెంబడించిపోవుచున్నదనియు, చెప్పుచుండుటచే ప్రాణము జీవునితో గూడ శరీరమునుండి బయల్వెడలుచున్నట్లు తెలియుచున్నాము. మరియు 'కస్మిన్నుత్క్రాంతఉత్క్రాంతో భవిష్యామి కస్మిన్ వా ప్రతిష్ఠితే ప్రతిష్ఠాస్యామి' (ప్రశ్న 6-3) అను వాక్యము ఎవడు బయల్వెడలినచో, నేనును

బయల్వెడలుచున్నాను, ఎవడు స్థిరముగ నుండిన నేనున్ను స్థిరముగ నుందుననియు, నిట్టి ప్రాణసంవాదముచే నీ శరీరమున జీవుడున్నంతవరకే ప్రాణముండునని తెలియుచున్నది.

ఈపై శ్రుతివాక్యములచే ప్రాణస్థితిగతులు జీవస్థితిగతుల ననుసరించియున్నట్లు, అనగా జీవుడీ శరీరములోనున్నంతవరకే ప్రాణముగూడ శరీరమున ఉండువనియు, జీవుడు ఈ శరీరమునుండి బయల్వెడలు నపుడు ప్రాణముగూడ బయల్వెడలునని తెలియుచున్నది. కావున ప్రాణము జీవునితో కూడుకొని జీవునితోగూడ తేజస్సుతో కలియుచున్నదని 'ప్రాణస్తేజసి'అనుశ్రుతివాక్యము తెల్పుచున్నది. యమునానది గంగతోకలిసి సముద్రమున కలియుచున్నను యమున సముద్రముతో కలియుచున్నదని చెప్పినట్లు ప్రాణముతేజస్సుతో కలియుచున్నదనుట పొసగును. (అధ్యక్షాధికరణము ముగిసెను-3.)

138. భూతాధికరణమ్ 4-2-4

493. భూతేషు తచ్ఛ్రుతేః 4-2-5.

టీ:- తచ్ఛ్రుతేః = జీవుడు సర్వభూతమయుడని తెలుపు శ్రుతివలన, భూతేషు = సర్వభూతములందు, (సః- అవతిష్ఠ తే=జీవునితోగూడిన ప్రాణముండును.)

తా:- జీవుడు సర్వభూతమయుడని శ్రుతివాక్యము చెప్పుచుండుటచే జీవునితో గూడిన ప్రాణము సర్వభూతముల తోను కూడుచున్నది.

ప్రాణస్తేజసీతి జీవసంయుక్తస్య ప్రాణస్య తేజసి సంపత్తిరుక్తా. సా సంపత్తిః కిం తేజోమాత్రే, ఉత సంహతేషు సర్వేషు భూతేష్వితి విశయే, తేజోమాత్రశ్రవణాత్తేజసి. ఇతి ప్రాప్త ఉచ్యతే భూతేష్వితి. భూతేషు సంపద్యతే కుతః? తచ్ఛ్రుతేః. 'పృథివీమయ ఆపోమయస్తేజోమయ' ఇతి జీవస్య సంచరతస్సర్వభూతమయత్వశ్రుతేః.

శ్రీ.భా:- 'ప్రాణస్తేజసి'అను శ్రుతివాక్యము ప్రాణము జీవునితో గూడినతరువాత తేజస్సుతో సంయుక్తమగుచున్నదని పూర్వసూత్రమున చెప్పబడెను. ఇందొక సందియము.

సంశయము- జీవునితో గూడిన ప్రాణము తేజస్సుతో మాత్రము సంయుక్తమగుచున్నదా? లేక తేజస్సు మొదలగు భూతములన్నిటితోను సంయుక్తమగుచున్నదా?

నిర్ణయము- 'పృథివీమయ ఆపోమయ తేజోమయః'అను శ్రుతివాక్యము జీవుడు పృథివీ, ఆపో, తేజోమయుడుగ, బోవుచున్నాడు అనుచు దేహమునువీడి సంచరించు జీవునికి పృథివ్యాది భూతములన్నిటితోను సంబంధముగలదని తెల్పుచుండుటచే అట్టి జీవునితో చేరియున్న ప్రాణ,తేజోభూతములన్నిటితోను కూడుచున్నట్లు తెల్సికొనుచున్నాము.

నను తేజఃప్రభృతిష్వేకైకస్మిన్ క్రమేణ సంపత్తావపి పృథివీమయ ఇత్యాదికా శ్రుతిరుపపద్యతే. అత ఆహ.-

అవ:-ఇట్లు జీవసంయుక్తమగు ప్రాణము క్రమముగ తేజస్సు మొదలగు భూతములతో నొక్కొక్కదానితో సంయుక్తమగుచున్నను, జీవుడు పృథివీమయుడనియు, ఆపోమయుడని నిట్లు శ్రుతియందు చెప్పియుండుట ఉపపన్నమగునే యనిన,

494. నైకస్మిన్ దర్శయతో హి. 4-2-6.

టీ:- ఏకస్మిన్ = ఒక్కొక్కదానియందుమాత్రము, న = జీవుడు సంయుక్తుడుగాడు, హి = ఏలయన, దర్శయతః = (శ్రుతి స్మృతులట్లు) చూపుచున్నవి.

తా:- జీవుడు ఒక్కొక్కభూతముతో మాత్రము సంయుక్తుడుకాడు. అతడు భూతములన్నిటితోను సంయుక్తుడగుచున్నాడని శ్రుతిస్మృతులవలన తెలియుచున్నది.

నైకస్మిన్ ఏకైకస్య కార్యాక్షమత్వాత్. దర్శయతో హ్యక్షమత్వం శ్రుతిస్మృతీ 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి తాసాం త్రివృతం త్రివృతమేకైకాం కరవాణీ'తి నామరూపవ్యాకరణయోగ్యత్వాయ త్రివృత్కరణముపదిశ్యతే, 'నానావీర్యాః పృథగ్భూతాః తతస్తే సంహతిం వినా। నాశక్నువన్ ప్రజాస్స్రష్టుమసమాగమ్య కృత్స్నశః॥ సమేత్యాన్యోన్యసంయోగం పరస్పరసమాశ్రయాః। మహదాద్యా విశేషాన్తా హ్యణ్డముత్పాదయన్తి తే॥'ఇతి. అతః 'ప్రాణస్తేజసీ'తి తేజశ్శబ్దేన భూతాన్తరసంసృష్టమేవ తేజోऽభిధీయత. అతో భూతేష్వేవ సంపత్తిః. (ఇతి భూతాధికరణమ్-4)

శ్రీ.భా:- భూతములలో నొక్కొక్కటి ప్రత్యేకముగా నెట్టి కార్యమును జేయసమర్థము కాదు. కావున నట్టి ప్రాణము భూతసమూహముతో కూడుచున్నదనుట యుక్తము. ఇట్లే శ్రుతిస్మృతులును తెల్పుచున్నవి. ఎట్లన, 'అనేన జీవేన ఆత్మనా అనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి తాసాం త్రివృతం తివృతమేకైకాం కరవాణి'అనుశ్రుతి సచ్ఛబ్ద వాచ్యమగు పరదేవత జీవశరీరుడుగా పృథివ్యప్తేజస్సులలో ప్రవేశించి నామరూపవిశిష్టమగు దేవమనుష్యాది విచిత్రసృష్టిని చేయుటకై యీ పృథివ్యప్తేజస్సులలో నొక్కొక్కదానిని త్రివృత్తుగా, ననగా నొక్కొక్క దానిని మూడుభూతముల భాగములు గలదానినిగా చేసెనని చెప్పుచు, నామరూప వైశద్యరూపమగు సృష్టియందు ఉపయుక్తములగుటకై పృథివ్యాదిభూతములకు త్రివృత్కరణము కలదని ఉపదేశించుచున్నది. స్మృతులును అట్లే తెలుపుచున్నవి. 'నానా వీర్యాః పృథగ్భూతాః తతస్తే సంహతిం వినా, నా శక్నువన్ ప్రజాస్స్రష్టుమ్ అసమాగమ్య కృత్స్నశః, సమేత్యాన్యోన్యసంయోగం పరస్పరసమాశ్రయాః మహదాద్యా విశేషాన్తా హ్యణ్డముత్పాదయంతి తే' (వి.పు.1-2-52/53) నానావిధశక్తియుక్తములైన పృథివ్యాదిభూతములు వేరువేరై పరస్పరము కలిసి యుండకపోవుటచే ప్రజాసృష్టియందు సమర్థములు గాకపోయెను. అపుడవి పరస్పరము కలుసుకొని సంబంధించినవై మహదాది స్తంబపర్యంతముండు పదార్థములను బ్రహ్మాండమునున్ను సృజించినవాడాయెను.

'ప్రాణస్తేజసి' (ఛా.6-8-9)అనుశ్రుతియందు తేజశ్శబ్దముచే భూతాంతరములలోని తేజస్సు చెప్పబడుచున్నది. కనుక జీవసంయుక్తమైన ప్రాణము పరస్పరసంబద్ధములైనట్టి పృథివ్యాది భూతము లన్నిటితోను సంయుక్తమగుచున్నది. (భూతాధికరణము ముగిసెను-4)

139. ఆసృత్యుపక్రమాధికరణమ్ 4-2-5

495. సమానా చాసృత్యుపక్రమాదమృతత్వం చానుపోష్య 4-2-7

టీ:- ఆసృత్యుపక్రమాత్ = నాడీప్రవేశపర్యంతము, సమానా = బ్రహ్మవేత్తకును, కానివానికిని ఉత్క్రాంతి సమానము. అమృతత్వం చ = ఇచ్చటి అమృతత్వము, అనుపోష్య = (శరీరేంద్రియాదిసంబంధమును) దహింపక, (ప్రాప్యమ్ = ప్రాప్తించునట్టి సంచితాగామి కర్మల వినాశాశ్లేషములే.)

తా:-బ్రహ్మవేత్తకును, కానివానికిని నాడీప్రవేశపర్యంతము ఉత్క్రాంతి సమానమే. ఇచ్చట కల్గునట్టి అమృతత్వము శరీరేంద్రియసంబంధముండునపుడే ప్రాప్తించునట్టి సంచితాగామికర్మల వినాశాశ్లేషరూపమైనది.

ఇయముత్క్రాన్తిః కిం విద్వదవిదుషోస్సమానా, ఉతావిదుష ఏవేతి చిన్తాయామ్, అవిదుష ఏవేతి ప్రాప్తమ్. కుతః? విదుషోऽత్రైవామృతత్వవచనాదుత్క్రాన్త్యభావాత్. విదుషో హ్యత్రైవామృతత్వం శ్రావ్యతే 'యదా సర్వే ప్రముచ్యన్తే కామా యేऽస్య హృది స్థితాః । అథ మర్త్యోऽమృతో భవత్యత్ర బ్రహ్మ సమశ్నుత'ఇతి. ఏవం ప్రాప్తేऽభిధీయతే సమానా చాసృత్యుపక్రమాదితి. విదుషోऽప్యాసృత్యుపక్రమాదుత్క్రాన్తిస్సమానా. ఆసృత్యుపక్రమాత్-ఆగత్యుపక్రమాత్. నాడీప్రవేశనాత్ప్రాగిత్యర్థః. విదుషో ऽపి హి నాడీవిశేషేణోత్క్రమ్య గతిః శ్రూయతే 'శతం చైకా చ హృదయస్య నాడ్యస్తాసాం మూర్ధానమభినిస్సృతైకా। తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి విష్వఙ్జన్యా ఉత్క్రమణే భవన్తీ'తి. ఏవం నాడీవిశేషేణ గతిశ్రవణాద్విదుషోऽప్యుత్క్రాన్తి రవర్జనీయా. సా చ నాడీప్రవేశాత్ప్రాగ్విశేషాశ్రవణాత్సమానా. తత్ప్రవేశదశాయాం చ విశేషః శ్రూయతే 'తేన ప్రద్యోతేనైష ఆత్మా నిష్క్రామతి చక్షుషో వా మూర్ధ్నో వా అన్యేభ్యో వా శరీరదేశేభ్య'ఇతి. 'శతం చైకా చ హృదయస్యే'త్యనయా శ్రుత్యైకార్థ్యాన్మూర్ధ్నో

నిష్క్రమణం విద్వద్విషయమ్. ఇతరదవిద్వద్విషయమ్. యదుక్తం విదుషోకత్రైవామృతత్వం శ్రావ్యత ఇతి, తత్రోచ్యతే అమృతత్వం చానుపోష్యేతి. చశబ్దోకవధారణే. అనుపోష్య- శరీరేన్ద్రియాదిసంబన్ధమదగ్ధ్వైవ యదమృతత్వమ్- ఉత్తరపూర్వాఘయోరశ్లేష వినాశరూపం ప్రాప్యతే, తదుచ్యతే 'యదా సర్వే ప్రముచ్యన్త'ఇత్యాదికయా శ్రుత్యేత్యర్థః. 'అత్ర బ్రహ్మ సమశ్నుత'ఇతి చ- ఉపాసనవేలాయాం యో బ్రహ్మానుభవః, తద్విషయమిత్యభిప్రాయః.7.

సంశయము- ఇట్లు బ్రహ్మవేత్తలును, కానివారును, ఉభయులును శరీరములోనుండి బయల్వెడలుచున్నారా? లేక బ్రహ్మవేత్తలుకాని జీవులుమాత్రమే బయల్వెడలుచున్నారా?

పూర్వపక్షము- బ్రహ్మవేత్తలుకాని జీవులుమాత్రమే శరీరమునుండి బయల్వెడలుచున్నారు. బ్రహ్మవేత్తయగు పురుషుడిచటనే మోక్షమునుపొందుచున్నాడని శ్రుతులు చెప్పుటచే అతడు బయల్వెడలడు. ఎట్లన, 'యదా సర్వే ప్రముచ్యంతే కామా యేకస్య హృది స్థితాః, అథ మర్త్యోకమృతో భవత్యత్ర బ్రహ్మసమశ్నుతే' (కఠ. 2-6-14) అనుశ్రుతివాక్యము ఓ నచికేతూ! ఈ పూర్వము చెప్పినట్లు బ్రహ్మవేత్తయగువాని హృదయమును జ్ఞానోత్పత్తికి పూర్వమాశ్రయించియుండు సకలకోర్కెలును ఎప్పుడు నాశమొందుచున్నవో అపుడా మనుజుడు జననమరణరూపమగు సంసారమునుండి విముక్తుడై ఇచటనే బ్రహ్మను పొందుచున్నాడని చెప్పుచున్నదిగదా! యనిన-

సిద్ధాంతము- నాడీ ప్రవేశమునకు పూర్వము వీరియుభయుల ఉత్క్రమణమును సమానమే. ఐతే నాడీప్రవేశ సమయమున బ్రహ్మవేత్తయగు జీవుడుమాత్రము నాడీవిశేషముద్వారా బయల్వెడలునని శాస్త్రము చెప్పుచున్నది. 'శతం చైకా చ హృదయస్య నాడ్యస్తాసాం మూర్ధానమభినిస్సృతైకా తయోర్ధ్వమాయన్నమృతత్వ మేతి విష్వఙ్ఞన్యా ఉత్క్రమణే భవంతి'(కఠ.2-6-16) అను శ్రుతివాక్యము బ్రహ్మవేత్తయగు పురుషుడు తన హృదయమునుండి బయల్వెడలిన నూటొక్కనాడులలో శిరస్సును భేదించుకొని బయల్వెడలిన సుషుమ్నయను నూటొకటవనాడిగుండా ఊర్ధ్వభాగమునుపొంది జన్మమరణరహితమగు మోక్షమును పొందుచున్నాడు, అజ్ఞానులితరనాడులద్వారా బయల్వెడలి మరల సంసారమును పొందుచున్నారనుటచే బ్రహ్మవేత్తయగువాని విషయమై సుషుమ్నానాడిగుండ బహిర్గమనమును తెలియజేయుచున్నది. బ్రహ్మవేత్తకుకూడ శరీరమునుండి బయల్వెడలక తప్పదు. కావున నాడీప్రవేశమునకు పూర్వము వీరు ఉభయుల ఉత్క్రమణము సమానమే. నాడీప్రవేశసమయమున బ్రహ్మవేత్తకు విశేషము.'తేన ప్రద్యోతే నైష ఆత్మా నిష్క్రామతి చక్షుషో వా మూర్ధ్నో వా అన్యేభ్యో వా శరీరదేశేభ్యః' అనుశ్రుతివాక్యము నాడీద్వారము ప్రకాశింపగా జీవుడు నేత్రము శిరస్సు ఇతరములగు శరీరప్రదేశములద్వారాగాని బయల్వెడలుచున్నాడనుటచే, 'శతం చైకా చ'అను కాఠకశ్రుతి ఈ శ్రుతితో ఏకార్థమైనందున శిరోద్వారముగుండ బయల్వెడలుట బ్రహ్మవేత్తనుగూర్చి చెప్పినదనియు నేత్రము మొదలగు శరీరప్రదేశములనుండి బయల్వెడలు ననుట బ్రహ్మవేత్త కానివానిని గూర్చి చెప్పినదనియు నిశ్చయింపబడుచున్నది.

'యదా సర్వే ప్రముచ్యంతే' అను కాఠకశ్రుతి బ్రహ్మవేత్తశరీరమునుండి బయల్వెడలనక్కఱలేకుండ అతని కచటనే అమృతస్వరూపమగు మోక్షము గల్గుచున్నదని చెప్పుటను శంకింపనక్కరలేదు. ఈ శ్రుతియందు చెప్పబడు అమృతస్వరూపము శరీరేంద్రియసంబంధము వదలకముందే పొందబడునుగాన నిది విద్యామాహాత్మ్యముచే బ్రహ్మవేత్తకు గల్గుసంచితాగామి పుణ్యపాపముల అశ్లేషవినాశరూపమని తెలియదగును. 'యదా సర్వే ప్రముచ్యంతే' అనుశ్రుతికూడ అట్లే చెప్పుచున్నది. అనగా ఇట్టి అమృతత్వమునే ఈ శ్రుతి చెప్పుచున్నది. 'అత్ర బ్రహ్మ సమశ్నుతే' అనుశ్రుతివాక్యము బ్రహ్మవేత్త ఇచటనే బ్రహ్మను పొందుచున్నాడని చెప్పుచున్నదే యనిన, ఉపాసనమువనుష్ఠించు సమయమునగల్గు బ్రహ్మానుభవమును పొందుచున్నాడనుట.

496. తదాపీతేస్సంసారవ్యపదేశాత్ 4-2-8.

టీ:- తత్ = ఆ అమృతత్వము (శరీరేంద్రియసంబంధముండునపుడు పొందబడునదే), ఆపీతేః = బ్రహ్మప్రాప్తి పర్యంతము, సంసారవ్యపదేశాత్ = (అంతవరకు) సంసారముండునని శ్రుతి చెప్పుటవలన.

తా:- బ్రహ్మప్రాప్తిపర్యంతము సంసారముండునని శ్రుతియుపదేశించుటచే అవశ్యముగ ఆ అమృతత్వము శరీరేంద్రియసంబంధముండునపుడు గల్గినదియే.

అవశ్యం చ తత్- అమృతత్వమదగ్ధదేహసంబన్ధస్యైవేతి విజ్ఞేయమ్. కుతః? ఆపీతేః సంసారవ్యపదేశాత్. ఆపీతిః- అప్యయః బ్రహ్మప్రాప్తిః. సా చార్చిరాదినా మార్గేణ దేశవిశేషం గత్వేతి వక్ష్యతే. ఆతదవస్థాప్రాప్తేః సంసారః- దేహసంబన్ధలక్షణో హి వ్యపదిశ్యతే. 'తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యేఽథ సంపత్స్యే'ఇతి., 'అశ్వ ఇవ రోమాణి విధూయ పాపం చన్ద్ర ఇవ రాహోర్ముఖాత్ప్రముచ్య, ధూత్వా శరీరమకృతం కృతాత్మా బ్రహ్మలోకమభిసంభవామి (మీ)'తి చ.8.

శ్రీ.భా:- శ్రుతివాక్యమున చెప్పబడిన అమృతత్వము శరీరసంబంధము విడిపోవుటకు ముందే కల్గునదని తప్పక తెలియునది. ఏలనన, బ్రహ్మప్రాప్తికలుగువరకును సంసారసంబంధముకలదు. బ్రహ్మప్రాప్తిరూపమగు మోక్షము ఈ జీవుడు అర్చిరాదిమార్గమున ప్రయాణించి లోకాంతరమును చేరిపొందునది. అంతవరకును దేహేంద్రియ సంబంధరూపమగు సంసారముండునని శ్రుతి చెప్పుచున్నది. 'తస్య తావదేవ చిరం యావన్నవిమోక్ష్యేఽథ సంపత్స్యే'(ఛా.6-14-2)అను శ్రుతివాక్యము బ్రహ్మవిద్యావంతుని యెంతవరకీ ప్రారబ్ధశరీరము విడువకుండునో అంతవరకు బ్రహ్మప్రాప్తికల్గుటకు ఆలస్యమగును. ఆపై ఇతడు బ్రహ్మను పొందుచున్నాడని చెప్పుచున్నది. మరియు 'అశ్వ ఇవ రోమాని విహాయ పాపం చంద్ర ఇవ రాహోర్ముఖాత్ప్రముచ్య ధూత్వా శరీరమకృతం కృతాత్మా బ్రహ్మలోకమభిసంభవాని' (ఛా.8-3-1) అనుశ్రుతివాక్యమున్ను అశ్వము భూ పరాగముచే మలినమైన రోమములను విదిల్చినట్లు పుణ్యపాపముల త్యజించి, చంద్రుడు రాహుముఖమునుండి విడివడునట్లు శరీరమునువీడి బ్రహ్మవేత్త నిత్యమగు బ్రహ్మలోకమును పొందుచున్నాడని తెల్పుచున్నది.

497. సూక్ష్మం ప్రమాణతశ్చ తథోపలబ్ధేః 4-2-9

టీ:-సూక్ష్మమ్ = సూక్ష్మశరీరము. అనువర్తతే = అనువర్తించుచున్నది. ప్రమాణతః = శ్రుతి ప్రమాణమువలన, తథా = అట్లు, ఉపలబ్ధేః = తెలియుచుండుటవలన.

తా:- జీవునితోగూడ సూక్ష్మశరీరము పోవుచున్నట్లు శ్రుతులవల్ల తెలియుటచే శరీరమునుండి విడివడిన మాత్రమున శరీరేంద్రియసంబంధము విడలేదు.

ఇతశ్చ విదుషో ऽపి బన్ధో నాత్ర దగ్ధః, యతస్సూక్ష్మం శరీరమనువర్తతే. కుత ఇదమవగమ్యతే? ప్రమాణతస్తథోపలబ్ధేః. ఉపలభ్యతే హి దేవయానేన పథా గచ్ఛతో విదుషః 'తం ప్రతిబ్రూయాత్ సత్యం బ్రూయా'దితి చన్ద్రమసా సంవాదవచనేన శరీరసద్భావః. అతస్సూక్ష్మశరీరమనువర్తతే. అతశ్చ బన్ధో న దగ్ధః. 9.

శ్రీ.భా:- జీవుడు శరీరమునుండి వెడలిన తర్వాతగూడ నితడు బంధవిముక్తుడుగాడు. ఇతనితో గూడ సూక్ష్మశరీరము పోవుచున్నట్లు శ్రుతితెల్పుచున్నది.'తం ప్రతిబ్రూయాత్ సత్యం బ్రూయాత్'అనువాక్యము సత్యము చెప్పవలెనని అతనికి చెప్పుమనుచు దేవయానమునపోవు బ్రహ్మవేత్తకు చంద్రునితో సంభాషణము జరుగును. అందుచే అతనికి శరీరమున్నట్లు తెలియుచున్నది. అందుచే సూక్ష్మశరీరము నితనితోగూడ పోవుచున్నట్లు సిద్ధము. కనుక శరీరము విడుచుటచే నితనికి బంధవిముక్తి గల్గుటలేదు.

498. నోపమర్దేనాతః 4-2-10

టీ:- అతః = అందువలన, ఉపమర్దేన = సంసారసంబంధము పోవుటచేకలుగు అమృతత్వమును న = ('యదా సర్వే' శ్రుతి) చెప్పుటలేదు.

తా:- 'యదా సర్వే ప్రముచ్యంతే' శ్రుతివాక్యము జీవునికి బంధనాశముచే గల్గు బ్రహ్మప్రాప్తిరూపమగు అమృతత్వమును చెప్పుటలేదు.

అతః 'యదా సర్వే ప్రముచ్యన్తే కామా యేఽస్య హృది స్థితాః । అథ మర్త్యోఽమృతో భవత్యత్ర బ్రహ్మ సమశ్నుత'ఇతి వచనం న బన్ధోపమర్దేనామృతత్వం వదతి.10.

శ్రీ.భా:-'యదా సర్వే ప్రముచ్యంతే కామాయేఽస్య హృది స్థితా అథ మర్త్యోఽమృతో భవత్యత్ర బ్రహ్మ సమశ్నుతే' అను శ్రుతివాక్యము సంసారబంధము పూర్తిగ పోవుటచే కల్గు అమృతత్వమును చెప్పుటలేదు.

499. అస్యైవ చోపపత్తేరూష్మా 4-2-11

టీ:-అస్య = ఈ సూక్ష్మశరీరము, ఉపపత్తేః = ఉన్నట్లు సంభవమగుటవలన, ఊష్మా = (ఈ స్థూలశరీరమునందుండు) వేడిమి, అస్య ఏవ చ = ఈ సూక్ష్మశరీరసంబంధమైనదే.

తా:- సూక్ష్మశరీరముండుట సంభవముగాన మరణకాలమున స్థూలశరీరమునందొక్కతావున తెలియవచ్చునట్టి వేడిమి సూక్ష్మశరీరసంబంధమైనదే.

అస్య- సూక్ష్మశరీరస్య క్వచిద్విద్యమానత్వోపపత్తేర్విదుషః ప్రక్రాన్తమరణస్య మరణాత్ప్రాగూష్మా స్థూలే శరీరే క్వాచిత్క ఉపలభ్యతే. న చ స్థూలస్యైవ శరీరస్యాయమూష్మా, అన్యత్రానుపలబ్ధేః. తతశ్చోష్మణః క్వచిదుపలబ్ధిర్విదుషస్సూక్ష్మ శరీరస్యోత్క్రాన్తివిబన్ధనేతి గమ్యతే. తస్మాద్విదుషోఽస్యాసృత్యుపక్రమాత్సమానోత్క్రాన్తిరితి సుష్ఠూక్తమ్. 11.

శ్రీ.భా:-మరణము సంభవించిన బ్రహ్మవేత్తకు మృతినొందుటకు పూర్వముస్థూలశరీరమునందు ఏదొక్కతావున ఉష్ణముగానుండును, ఈఉష్ణత స్థూలశరీరసంబంధమైనదిగాదు. అట్లగుచో ఇది స్థూలశరీరమందంతట నుండవలెను. కావున నిట్లుఉష్ణముగానుండుట బ్రహ్మవేత్తశరీరమును వదలిపోవునపుడు అతనితోగూడ పోవుసూక్ష్మశరీర సంబంధమైనదని తెలియవచ్చుచున్నది. దీని వలన నాడీప్రవేశమువరకు బ్రహ్మవేత్తలకును,కానివారికిని ఉత్క్రమణము (శరీరమునుండి బయల్వెడలుట) సమానమేయని సిద్ధమగుచున్నది.

పునరపి విదుష ఉత్క్రాన్తిర్న సంభవతీ త్యాశఙ్క్య పరిహ్రియతే-

అవ:-బ్రహ్మవేత్త శరీరమునుండి బయల్వెడలడని మరల శంకించి ఆశంకను పరిహరించుచున్నారు-

500. ప్రతిషేధాదితి చేన్న శరీరాత్స్పష్టో హ్యేకేషామ్ 4-2-12

టీ:- ప్రతిషేధాత్ = (బ్రహ్మవేత్తయొక్క ఉత్క్రమణము శ్రుతియందు) నిషేధించి యుండుటచే, ఇతిచేత్= అతనికి శరీరమునుండి ఉత్క్రమణము సంభవింపదనిన, న = అట్లుగాదు. (ఏలనన,) శరీరాత్ = జీవునినుండి ఉత్క్రమణమును అచట నిషేధించుటవలన, (ఏలననగ,) ఏకేషామ్ = కొన్నిశాఖలయందు (జీవునిఉత్క్రమణము నిషేధించుట) స్పష్టో హి = స్పష్టముగా చెప్పబడినది గదా!

తా:- 'న తస్య ప్రాణా ఉత్క్రామంతి' అనుచో, బ్రహ్మవేత్తయొక్క ఉత్క్రమణమును శ్రుతిప్రతిషేధించుటచే అతనికి శరీరమునుండి ఉత్క్రమణము సంభవింపదన్నచో అది యుక్తముగాదు. జీవాత్మనుండి ప్రాణముల ఉత్క్రమణము అచట శ్రుతి ప్రతిషేధించెనుగాని, జీవుని ఉత్క్రమణము శరీరమునుండి శ్రుతి ప్రతిషేధింపలేదు. ఈ విషయము మాధ్యందిన శాఖయందు స్పష్టముగ తెల్పబడినది.

యదుక్తం విదుషోఽప్యుత్క్రాన్తిస్సమానేతి, తన్నోపపద్యతే; విదుష ఉత్క్రాన్తిప్రతిషేధాత్. తథా హి 'స ఏతాస్తేజోమాత్రాస్సమభ్యాదదానో హృదయమేవాన్వవక్రామతీ'త్యుపక్రమ్య 'తేన ప్రద్యోతేనైష ఆత్మా నిష్క్రామతి తముత్క్రామన్తం ప్రాణోఽనూత్క్రామతీ'త్యవిదుష ఉత్క్రాన్తిప్రకారమభిధాయ, 'అన్యన్నవతరం కల్యాణతరం రూపం కురుత'ఇతి దేహాన్తరపరిగ్రహం చాభిధాయ, 'ప్రాప్యాన్తం కర్మణస్తస్య యత్కించేహ కరోత్యయమ్, తస్మాల్లోకాత్పునరేత్యస్మై లోకాయ కర్మణ'ఇతి తు కామయమాన ఇత్యవిద్వద్విషయం పరిసమాప్య, 'అథాకామయమానో యో కామో నిష్కామ ఆప్తకామ ఆత్మకామః న తస్య ప్రాణా

ఉత్క్రామన్తి బ్రహ్మైవ సన్ బ్రహ్మాప్యేతీ'తి విదుష ఉత్క్రాన్తిః ప్రతిషిధ్యతే. తథా పూర్వత్ర ఆర్తభాగప్రశ్నేఽపి విదుష ఉత్క్రాన్తిప్రతిషేధో దృశ్యతే. అప పునర్మృత్యుం జయతీతి విద్వాంసం ప్రస్తుత్య 'యాజ్ఞవల్క్యేతి హోవాచ యత్రాయం పురుషో మ్రియతే ఉదస్మాత్ప్రాణాః క్రామన్త్యాహో నేతి పృష్టః నేతి హోహచ యాజ్ఞవల్క్యోఽత్రైవ సమవలీ(నీ)యన్తే స ఉచ్ఛ్వయత్యా ధ్మాయత్యాధ్మాతో మృతశ్శేత'ఇతి. అతో విద్వానిహైవామృతత్వం ప్రాప్నోతీతి చేత్.

ఆక్షేపము- బ్రహ్మవేత్తయును శరీరమునుండి బయల్వెడలునని ముందుచెప్పబడెను. అది అసంభవము. బ్రహ్మవేత్తనుగూర్చిన ఉత్క్రమణము శ్రుతులచే విధింపబడుచున్నది. ఏలనన, వాజసనేయులు ఆరంభమున 'స ఏతాస్తేజోమాత్రాస్సమభ్యాదదానో హృదయమేవ అన్వవక్రామతి' (బృ.6-4-1) అనువాక్యముచే జీవుడు తేజస్సుమొదలగుభూతసూక్ష్మములను తన యందుంచుకొని హృదయప్రదేశమును చేరుచున్నాడని పఠించి 'తేన ప్రద్యోతేనైష ఆత్మా నిష్క్రామతి తముత్క్రామంతం ప్రాణో నూత్క్రామతి' అనువాక్యముచే అపుడు జీవనిర్గమస్థానమగు నాడీద్వారము ప్రకాశింపగా జీవుడు శరీరమునుండి బయల్వెడలుచున్నాడు. అట్లు బయల్వెడలునట్టి జీవుననుసరించి ప్రాణముగూడ బయల్వెడలుచున్నదనుటచే బ్రహ్మవేత్తగాని వాడు శరీరమునుండి బయల్వెడలు పద్ధతిని వర్ణించి తర్వాత 'అన్యన్నవతరం కల్యాణతరం రూపం కురుతే' అనువాక్యముచే పూర్వమున్న శరీరముకంటే భిన్నమును నూతనమును మంగళస్వరూపమునగు శరీరమును పొందుచున్నాడనుటచే బ్రహ్మవేత్తకానివాడు మరొక శరీరమును పొందునని చెప్పి, తుదకు 'ప్రాప్యాంతం కర్మణస్తస్య యత్కించేహ కరోత్యయం తస్మాల్లోకాత్పునరేత్యస్మై లోకాయ కర్మణే' తానీలోకమున నొనర్చిన కర్మఫలములననువించి కర్మను సంపాదించుకొనుటకై, మరల ఈలోకమునకు వచ్చుచున్నాడనుటచే వానినిగూర్చి పునరావృత్తినిచెప్పి అనంతరము'అథా కామయమానో యో కామో నిష్కామ ఆప్తకామ ఆత్మకామః న తస్య ప్రాణా ఉత్క్రామంతి బ్రహ్మైవ సన్ బ్రహ్మాప్యేతి'అనువాక్యముచే, ఎవడు కర్మఫలము కోరనివాడును, కోరికలేనివాడును తననుండి సమస్తములగుకోరికలుపోయినవాడును, పొందబడిన కోరికలు గలవాడునునై [అనగా నిశ్శేషముగ అన్నికోర్కెల ఫలములను పొందినవాడై] స్వస్వరూపమునుమాత్రము కోరువాడగుచున్నాడో, వానిప్రాణములు శరీరమునుండి బయల్వెడలవు. అట్టివాడిక్కడనే బ్రహ్మమై పరిపూర్ణమగు బ్రహ్మను పొందుచున్నాడనుటచే బ్రహ్మవేత్తనుగూర్చి శరీరోత్క్రమణమును నిషేధించుచున్నవి. మరియు పూర్వము జనకచక్రవర్తి యజ్ఞసభయందు ఆర్తభాగుడను మహర్షి ఈవిషయమునే యాజ్ఞ్యవల్క్యుని ప్రశ్నించగా యాజ్ఞవల్క్యుడును బ్రహ్మవేత్తయగువాడు శరీరమునుండి బయల్వెడలడని చెప్పియుండెను. 'అపపునర్మృత్యుం జయతి' అనువాక్యముచే ఆర్తభాగుడు జననమరణ రూపమగు మృత్యువును జయించుచున్నాడనుచు, బ్రహ్మవేత్తనుగూర్చి ప్రస్తావించి 'యాజ్ఞవల్క్యేతి హోవాచ యత్రాయం పురుషో మ్రియతే ఉదస్మాత్ప్రాణాః క్రామంత్యాహోనేతి'అనువాక్యమున, ఓ యాజ్ఞ్యవల్క్యుడా! బ్రహ్మవేత్తయగు పురుషుడు మరణించగా అతని శరీరమునుండి ప్రాణములు లేచిపోవుచున్నవా? లేదా?యని ప్రశ్నించగా యాజ్ఞ్యవల్క్యుడు 'నేతి హోవాచ యాజ్ఞవల్క్య అత్రైవ సమవలీయంతే స ఉచ్ఛ్వయత్యాధ్మాతో మృతశ్శేతే' అనువాక్యమున బ్రహ్మవేత్తయగువాని ప్రాణములు బయల్వెడలక ఇచ్చటనే పరబ్రహ్మమున లీనమగుచున్నవి. అపై ఈ పురుషుడు నిద్రాళువై బాహ్యావాయువుచేత పూరింపబడి మృతినొందుచున్నాడని సమాధానమిచ్చెను. కనుక బ్రహ్మవేత్త శరీరమునుండి బయల్వెడలక ఇచ్చటనే అమృతత్వమును పొందుచున్నాడనుట యుక్తము.

తన్న; శారీరాత్. ప్రత్యగాత్మనః ప్రాణానాముత్క్రాన్తిర్హ్యత్ర ప్రతిషిధ్యతే, న శరీరాత్. 'న తస్య ప్రాణా ఉత్క్రామన్తీ'త్యత్ర తచ్ఛశబ్దేన 'అథాకామయమాన'ఇతి ప్రకృతశ్శారీర ఏవ పరామృశ్యతే, నాశ్రుతం శరీరమ్. 'తస్యే'తి షష్ఠ్యాప్రాణానాం సంబన్ధిత్వేన శారీరో నిర్దిష్టః న తూత్క్రాన్త్యపాదానత్వేన. ఉత్క్రాన్త్యపాదానం తు శరీరమేవేతి చేత్, న; అపాదానాపేక్షాయామశ్రుతాచ్ఛరీరాత్

సంబన్ధితయా శ్రుతస్యాత్మన ఏవ సన్నిహితత్వేనాపాదానతయాఽపి గ్రాహ్యత్వాత్. కిఞ్చ- ప్రాణానాం జీవసంబన్ధితయైవ ప్రజ్ఞాతానాం తత్సంబన్ధకథనే ప్రయోజనాభావాత్సంబన్ధమాత్రవాచిన్యా షష్ఠ్యా అపాదానమేవ విశేష ఇతి నిశ్చీయతే, యథా నటస్య శృణోతీతి. న చాత్ర వివదితవ్యమ్; స్పష్టో హ్యేకేషామ్. మాధ్యన్దినానామామ్నాయే శారీరో జీవ ఏవాపాదానమితి 'యోఽకామో నిష్కామ ఆప్తకామ ఆత్మకామో న తస్మాత్ప్రాణా ఉత్క్రామన్తీ'తి. శారీరాత్ప్రాణానాముత్క్రాన్తిప్రసఙ్గాభావాత్తన్నిషేధో నోపపద్యత ఇతి చేత్, న; 'తస్య తావదేవ చిరమి'తి విదుషశ్శరీరవియోగకాలే బ్రహ్మసంపత్తివచనేన ప్రాణానామపి తస్మిన్కాలే శారీరాద్విదుషో వియోగః ప్రసజ్యతే. తతశ్చ దేవయానేన పథా బ్రహ్మసంపత్తిర్నోపపద్యత ఇతి 'న తస్య ప్రాణా ఉత్క్రామన్తి- దేవయానేన పథా బ్రహ్మప్రాప్తేః ప్రాగ్జీవాద్విదుషోఽపి ప్రాణా న విశ్లిష్యన్తీ'త్యుచ్యతే. ఆర్తభాగప్రశ్నేఽపి యదా విద్వద్విషయః, తదా అయమేవ పరిహారః. స త్వవిద్వద్విషయః, తత్ర ప్రశ్నప్రతివచనయోః బ్రహ్మవిద్యాప్రసఙ్గాదర్శనాత్. తత్ర హి గ్రహాతిగ్రహరూపేణేన్ద్రియేన్ద్రియార్థస్వభావః, అపామగ్న్యన్నత్వమ్, మ్రియమాణస్య జీవస్య ప్రాణాపరిత్యాగః మృతస్య నామవాచ్యకీర్త్యనువృత్తిః, తస్య చ పుణ్యాపాపానుగుణగతిప్రాప్తిరిత్యేతేఽర్థాః ప్రశ్నపూర్వకం ప్రత్యుక్తాః. తత్ర చ 'అప పునర్మృత్యుం జయతీ'తి అపామగ్న్యన్నత్వజ్ఞానాదగ్నిజయ ఏవ మృత్యుజయ ఉచ్యతే. అతో నాత్ర విదుషః ప్రసఙ్గః. అవిదుషస్తు ప్రాణానుత్క్రాన్తివచనం స్థూలదేహవత్ప్రాణా న ముఞ్చన్తి,అపి తు భూతసూక్ష్మవజ్జీవం పరిష్వజ్య గచ్ఛన్తీతి ప్రతిపాదయతీతి నిరవద్యమ్.12.

సమాధానము- అట్లనరాదు. ప్రత్యగాత్మనుండి ప్రాణములు విడిచిపోవుటలేదని ఈశ్రుతియందు చెప్పబడెను గాని శరీరమునుండి గాదు. 'న తస్య ప్రాణా ఉత్క్రామంతి'అను వాక్యమున 'తస్య' అను సర్వనామము 'అథాకామయమానః' అను పూర్వవాక్యమందు చెప్పబడిన బ్రహ్మవేత్తయగు పురుషుని పరామర్శించుచున్నదేగాని చెప్పబడిన శరీరము నిచ్చట చెప్పుటలేదు. 'తస్య'అనునది షష్ఠీవిభక్త్యంతపదముగాన నది 'తస్య ప్రాణాః' అనుచోట ప్రత్యగాత్మయొక్క ప్రాణములనెడి అర్థమునిచ్చునేగాని 'ప్రత్యగాత్మనుండి' అను పంచమీవిభక్తి అర్థమునెట్లు ఇచ్చును? కావున ప్రత్యగాత్మసంబంధములగు ప్రాణములు శరీరమునుండి బయల్వెడలవనుట శ్రుత్యర్థముగాని ప్రత్యగాత్మనుండిగావని శంకింపరాదు. పూర్వము శ్రుతియందు చెప్పబడిన ఆత్మను పరామర్శించు 'తస్య' అనుశబ్దముయొక్క షష్ఠీవిభక్తిని పంచమ్యర్థమునగొని ఆత్మనుండి ప్రాణములువేరుగ పోవనుటయే ఈశ్రుతి అర్థమనుట యుక్తము. ఇంతియెగాక సంబంధసామాన్యమును తెల్పు 'తస్య'అనుపదముయొక్క షష్ఠీవిభక్త్యర్థముతో ప్రకృతమున ప్రయోజనమెద్దియును కన్పించదు. ఇచట షష్ఠీవిభక్తిని పంచమీవిభక్త్యర్థమునగొనుట శాస్త్రవిరుద్ధము గాదు. ఉదా:-'నటస్య శృణోతి' నటునివలన వినుచున్నాడనునపుడు 'నటస్య' అనుపదము షష్ఠీవిభక్తియందున్నను 'నటుని వలన'అని పంచమీవిభక్త్యర్థమును గొనుటలేదా? అనిన, అచట షష్ఠీవిభక్త్యర్థమా? లేక పంచమీ విభక్త్యర్థమా? యని వివాదపడకుండగనే మాధ్యందినులు జీవపరామర్శియగు తచ్ఛబ్దమును 'యో కామో నిష్క్రామ ఆప్తకామ ఆత్మకామో న తస్మాత్ప్రాణా ఉత్క్రామంతి'అనుతావున 'తస్య' అనుటకు బదులుగ 'తస్మాత్' అని పంచమీవిభక్తియందే ప్రయోగించిరి.

బ్రహ్మవేత్తయగు ఆత్మనుండి ప్రాణములు వేరగునని పూర్వమెచ్చటైన ప్రాప్తమైనచో ఇచట నట్టియర్థమును గొనవచ్చును, గానీ ఆ విషయప్రసక్తియే లేకపోవుటచే నిషేధమేలనని శంకింప పనిలేదు. బ్రహ్మవేత్తయగు ఆత్మనుండి ప్రాణములకు ఉత్క్రాంతి ప్రసక్తమే. ఎట్లనిన 'తస్య తావదేవ చిరమ్'అనుశ్రుతివాక్యమున బ్రహ్మవేత్తయగు ఆత్మకు శరీరసంబంధము పోయినచో బ్రహ్మప్రాప్తిరూపమగు మోక్షము గల్గునని చెప్పుటచే బ్రహ్మప్రాప్తి సమయమున ఈ ఆత్మను శరీరము విడువట్లు ప్రాణములు గూడ విడుచునని ఏర్పడెను. అట్లు ప్రాణములు గూడ ఈ ఆత్మను విడుచునన్నచో ఈ ఆత్మ దేవయానపథమున ప్రయాణించి బ్రహ్మమును చేరుట అసంభవమగును. కనుక బ్రహ్మవేత్తయగువాడు దేవయానమార్గమున ప్రయాణించి బ్రహ్మమును పొందుటకుముందే ఇతనిని ప్రాణములు విడనాడవని 'న తస్య ప్రాణా ఉత్క్రామంతి'అను శ్రుతివాక్యము చెప్పుచున్నది. ఆర్తభాగుడు

అడిగిన ప్రశ్న బ్రహ్మవేత్తవిషయమగుపక్షమునను ఈపైనకన్పబిచినట్లే పరిహారమెఱుగునది. ఐతే ఆర్తభాగుని ప్రశ్న బ్రహ్మవేత్తకాని వాని విషయమైనది. ఆర్తభాగ,యాజ్ఞవల్క్యులప్రశ్నోత్తర సందర్భమున బ్రహ్మవిద్యయొక్క ప్రసక్తియే లేదు. అచట ఈ క్రిందనుదహరించబడిన విషయముమాత్రమే విచారింపబడెను.

1. గ్రహాతిగ్రహరూపములగు ఇంద్రియేంద్రియార్థముల స్వభావమును గూర్చిన విచారము.
2. ఉదకము లగ్ని కన్నములగుట.
3. మరణసమయమున ప్రాణము జీవుని విడనాడకపోవుట,
4. చనిపోయినవానిని నామమనబడు కీర్తి అనువర్తించుట.
5. మరణానంతరము జీవుడు పుణ్యపాపకర్మానుగుణమగు గతిని పొందుట.

ఈపైన నుదహరించిన విషయములే అచట ప్రశ్నోత్తరరూపములుగ విచారింపబడెను.

మరియు అచట 'అపపునః మృత్యుం జయతి' అనునపుడు ఉదకములగ్నికి అన్నమనెడి జ్ఞానముచే అగ్నిని జయించుట అనబడునది మృత్యువును జయించుటయని చెప్పబడుచున్నది.

కనుక ఈసందర్భమున బ్రహ్మవేత్తయొక్క ప్రసక్తియేలేదు. 'నేతి సహోవాచ యాజ్ఞవల్క్య'అనువాక్యముచే మరణమొందువానిని ప్రాణములువిడిచిపోవని యాజ్ఞవల్క్యుడిచ్చిన ఉత్తరము బ్రహ్మవేత్తకానివాని విషయమైనది.అనగా స్థూలశరీరమువలె ప్రాణములును అజ్ఞానినివదలవు. ఇవి భూతసూక్ష్మములవలె జీవునితోగూడి పోవుచున్నవని ప్రతిపాదింపబడెను గనుక నిచట దోషమేమియును లేదు.

501. స్మర్యతే చ 4-2-13

టీ:- స్మర్యతే చ = మరియు స్మరింపబడుచున్నది.

తా:-బ్రహ్మవేత్తకు గూడ మూర్ధన్యనాడి గుండా ఉత్క్రమణము స్మృతియందు చెప్పబడెను.

స్మర్యతే చ విదుషోపి మూర్ధన్యనాడ్యోత్క్రాన్తిః 'ఊర్ధ్వమేకః స్థితస్తేషాం యోభిత్త్వా సూర్యమణ్డలమ్, బ్రహ్మలోక మతిక్రమ్య తేన యాతి పరాం గతి'మితి. (ఇతిఆసృత్యుపక్రమాధికరణమ్ -5)

శ్రీ.భా:- 'ఊర్ధ్వమేకః స్థితస్తేషాం యో భిత్వా సూర్యమండలం బ్రహ్మలోకమతిక్రమ్య తేనయాతి పరాంగతిమ్' అను యాజ్ఞవల్క్యస్మృతిగూడ వానిలో నూర్ధ్వముగ పోవునట్టి ఒకనాడిద్వారా బయల్వెడలు జీవుడు సూర్యమండలమును భేదించుకొనిపోయి బ్రహ్మలోకమును అతిక్రమించి ఉత్కృష్టమైన గతినిపొందుచున్నాడనుటచే బ్రహ్మవేత్తయగు వాడు మూర్ధన్యనాడిగుండా శరీరమునుండి వెడలుచున్నాడని చెప్పుచున్నది. ఆసృత్యుపక్రమాధికరణము ముగిసెను-5.)

140. పరసంపత్త్యధికరణమ్ 4-2-6

502. తాని పరే తథాహ్యాహ 4-2-14

టీ:- తాని = భూతసూక్ష్మములు, పరే= పరబ్రహ్మమున, (సంపద్యంతే = సంయుక్తములగును.) తథా = అట్లు, ఆహ హి = శ్రుతి చెప్పుచున్నది.

తా:- భూతసూక్ష్మములు పరమాత్మతో సంయుక్తము లగుచున్నవని శ్రుతి చెప్పుచున్నది.

సకరణగ్రామః సప్రాణః కరణాధ్యక్షః ప్రత్యగాత్మా ఉత్క్రాన్తివేలాయాం తేజఃప్రభృతి భూతసూక్ష్మేషు సంపద్యత ఇత్యుక్తమ్. సైషా సంపత్తిర్విదుషో న విద్యత ఇత్యాశఙ్క్య పరిహృతమ్. తాని పునర్జీవపరిష్వక్తాని భూతసూక్ష్మాణి కిం యథాకర్మ యథా విద్యం చ స్వకార్యాయ గచ్ఛన్తి, ఉత పరమాత్మని సంపద్యన్త ఇతి విశయే మధ్యే పరమాత్మసంపత్తౌ సుఖదుఃఖోపభోగరూపకార్య(ర్యా) దర్శనాత్తదుపభోగానుగుణ్యేన యథాకర్మ యథావిద్యం చ గచ్ఛన్తి.

ఇతి ప్రాప్తఉచ్యతే- తాని పర ఇతి. తాని పరస్మిన్నాత్మని సంపద్యన్తే. కుతః? తథా హ్యాహ శ్రుతిః 'తేజః పరస్యాం దేవతాయామి'తి. యథాహ శ్రుతి స్తదనుగుణం కార్యం కల్ప్యమిత్యర్థః. సుషుప్తిప్రలయయోర్యథా పరమాత్మసంపత్త్యా సుఖదుఃఖోపభోగాయాసవిశ్రమః తద్వదిహాపి1.4. (ఇతి పరసమ్పత్త్యధికరణమ్-6)

శ్రీ.భా:- కరణాధ్యక్షుడగు ప్రత్యగాత్మ ఇంద్రియములతోను, ప్రాణములతోను గూడుకొని ఈశరీరమునుండి బయల్వెడలుసమయమున తేజస్సు మొదలగు భూతసూక్ష్మములతో కూడుచున్నాడని చెప్పి ఇట్టి సంయోగము బ్రహ్మోపాసకునిగూర్చినదికాదని శంకింపగానట్టి శంకనుగూడ పరిహరించిరి. ఇపుడు మరొక సంశయము గల్గుచున్నది.

సంశయము- జీవునితోగూడి పోయెడి భూతసూక్ష్మములు ఈ జీవుడు పరబ్రహ్మమును పొందునపుడు (మరొకజీవు నాశ్రయించివాని) కర్మ జ్ఞానానుగుణముగ సుఖదుఃఖ రూపమగు ఫలమును గల్గజేయుచున్నవా? లేక నివియును బ్రహ్మముతో కూడుచున్నవా?

పూర్వపక్షము- భూతసూక్ష్మములు పరబ్రహ్మముతో సంయుక్తములగుచో అప్పుడవి వానికార్యములగు సుఖదుఃఖములను కల్గజేయు చున్నట్లు తెలియ వచ్చుటలేదు. కావున ఆ భూతసూక్ష్మములు కర్మజ్ఞానానుగుణములగు సుఖదుఃఖరూప భోగములను కల్గజేయుటకు తగిన చోటునకు పోవుచున్నవనుట యుక్తమనిన,

సిద్ధాంతము - అది సరిగాదు. భూతసూక్ష్మములు పరమాత్మతో సంయుక్తములగుచున్నవి. ఏలనన 'తేజః పరస్యాం దేవతాయామ్'అనుశ్రుతి తేజస్సు మొదలగు భూతసూక్ష్మములు పరమాత్మతో సంయుక్తములగుచున్నవనిగదా చెప్పుచున్నవి. శ్రుతియందు చెప్పిన ప్రకారము ఈ భూతసూక్ష్మముల కార్యమును కల్పించుకొనుట యుక్తము. ప్రళయకాలముననను సుషుప్తి యందును పరమాత్మతో సంయోగము కల్గుచుండుటచే సుఖదుఃఖ భోగాయాసమునుండి విశ్రామము కన్పడుచున్నది. అట్లే ప్రకృతముననను తెలియునది. (పరసమ్పత్త్యధికరణము ముగిసెను-6.)

141. అవిభాగాధికరణమ్ 4-2-7

503. అవిభాగో వచనాత్ 4-2-15.

టీ:- అవిభాగః = (ఆత్మయు, భూతసూక్ష్మములును పరమాత్మను పొందుట యనబడునది) పృథగ్వ్యవహారానర్హ స్వరూపమగు సంసర్గము. ఏలనన, వచనాత్= 'సంపద్యతే' అనుక్రియాపదము ఉభయత్ర సంబంధించుచున్నందువలన.

తా:- ఆత్మయు భూతసూక్ష్మములున్ను, పరమాత్మను బొందుచున్నవనగా నవి పరమాత్మ నుండి వేఱుగా తెలియరానట్టివగు సంసర్గమును బొందు చున్నవి. 'వాఙ్మనసి సంపద్యతే'అనుచోట 'సంపద్యతే'అను క్రియాపదము 'తేజః పరస్యాం దేవతాయామ్'అను తావున గూడ నన్వయించుటవలన నిట్లు తెలియవచ్చుచున్నది.

సేయం పరమాత్మని సంపత్తిః కిం ప్రాకృతలయవత్కారణాపత్తిరూపా, ఉత 'వాఙ్మనసీ'త్యాది వదవిభాగరూపేతి చిన్తాయామ్ పరమాత్మనస్సర్వేషాం యోనిభూతత్వాత్కారణాపత్తిరూపా. ఇతి ప్రాప్త ఉచ్యతే అవిభాగ ఇతి. అపృథగ్భావః పృథగ్వ్యవహారానర్హసంసర్గ ఇత్యర్థః. కుతః? వచనాత్- 'తేజః పరస్యాం దేవతాయామి'త్యత్రాపి. 'వాఙ్మనసి సంపద్యత' ఇత్యతస్సంపద్యత ఇతి వచనస్యానుషఙ్గాత్తస్య చ సంసర్గవిశేషవాచిత్వాత్, అనుషక్తస్యాభిధానవైరూప్యే ప్రమాణాభావాత్, ఉత్క్రాన్తివేలాయాం కారణాపత్తిప్రయోజనాభావాత్, పునస్సృష్ట్యవ్యక్తాది సృష్ట్యవచనాచ్చ.15. (ఇతి అవిభాగాధికరణమ్- 7)

సంశయము- ఈ భూతసూక్ష్మములు పరమాత్మను బొందుననగా ఘటాది కార్యపదార్థములు మృత్తికాది కారణపదార్థములందు లయమై మృత్తికాది కారణ స్వరూపమును పొందునట్లు పరమాత్మ యందు లయమై

పరమాత్మ స్వరూపమును పొందుచున్నవా? లేక 'వాఙ్మనసి' అనుశ్రుతిప్రకారము వాగాదీంద్రియములు మనస్సుతో సంయుక్తములగుచున్నట్లు ఇవియును పరమాత్మను విడువకుండ నెప్పుడు అతనితో చేరినవగుచున్నవా?

పూర్వపక్షము- పరమాత్మ సర్వమునకు కారణమగుటవలన అతని కార్యములగు భూతసూక్ష్మములు సర్వకారణుడగు ఆ పరమాత్మయందు లీనములై కారణస్వరూపమును పొందుచున్నవనుట యుక్తమనిన,

సిద్ధాంతము- అట్లు చెప్పరాదు. భూతసూక్ష్మములు పరమాత్మతో అవిభాగమును పొందుచున్నవనగా పరమాత్మకంటె వేరుగ వ్యవహరింప నర్హములుగానట్లు వానితో సంబంధించి ఉండునవనుట. ఏలనన, 'వాఙ్మనసి సంపద్యతే' అనువాక్యమున అనువర్తించుచున్నది. ఈపదము ఆవాక్యమున సంబంధవిశేషమును తెల్పుచున్నది. వాక్యాంతరమునుండి అనువర్తించునట్టి పదము ఆ వాక్యాంతరమున బోధించిన అర్థమునకంటె భిన్నమగు అర్థమునుబోధించు ననుట. కెద్దియును ప్రమాణములేదు. ఇంతియెగాక ఉత్క్రమణసమయమున ఈ భూతసూక్ష్మములు పరమాత్మయందు లీనములై కారణస్వరూపమును పొందుటకు ప్రయోజనమేదియును గానబడదు. [ఇచ్చట కారణస్వరూపాపత్తి రూపమగు లయము చెప్పబడినదగుచో నిచటసృష్టిని గూర్చియును చెప్పియుండవలెను. అట్లు చెప్పియుండలేదు. అందుచే నిచ్చట లయము వివక్షితము గాదని తెలియదగును.] మరియు అచట అవ్య క్తాదుల సృష్టియును మరల చెప్పబడలేదు. (అవిభాగాధికరణము ముగిసెను-7.)

142. తదోకోऽధికరణము 4-2-8

504. తదోకోऽగ్రజ్వలనం తత్ప్రకాశితద్వారో విద్యాసామర్థ్యా త్తచ్ఛేషగత్యనుస్మృతియోగాచ్చ హార్దానుగృహీతశ్శతాధికయా 4-2-16

టీ:- (ఉపాసకుడు) విద్యాసామర్థ్యాత్ = బ్రహ్మవిద్యాప్రభావము వల్లను, తచ్ఛేషగత్యనుస్మృతియోగాచ్చ = అట్టి బ్రహ్మవిద్యకు అంగభూతమగు అర్చిరాదిగతియొక్క అను చింతనమువల్లను, హార్దానుగృహీతః = హృదయాంతర్వ ర్తియగు పరబ్రహ్మముచే అనుగ్రహింపబడిన వాడు (భవతి = అగుచున్నాడు అందుచే,) తత్ = ఆ జీవాత్మ యొక్క, ఓకః = స్థానమగు హృదయము అగ్రజ్వలనమ్ = చివర (నాడీముఖమున) ప్రకాశముగలది, (భవతి = అగుచున్నది. అపుడు జీవుడు) తత్ప్రకాశితద్వారః = పరమాత్మానుగ్రహముచే ప్రకాశింపచేయబడిన ద్వారముగలవాడు (జాయతే = అగుచున్నాడు, పిమ్మట అతడు) శతాధికయా = నూటయొకటవనాడిగుండా (నిష్క్రామతి = వెడలుచున్నాడు.)

తా:- బ్రహ్మవేత్త తాననుష్ఠించునట్టి బ్రహ్మవిద్య యొక్క మాహాత్మ్యము వల్లను అట్టి బ్రహ్మవిద్యకు శేషభూతమగు అర్చిరాదిమార్గ స్మరణము వల్లను పరమాత్మచే అనుగ్రహింపబడినవాడగును. అందుచే జీవునికి స్థానమగు హృదయాగ్రమున ఒక ప్రకాశము గల్గును. ఆపరమాత్మయొక్క అనుగ్రహముచే నిష్క్రమణద్వారముగూడ ప్రకాశించును. ఆ పై బ్రహ్మవేత్తనూటయొకటవదగు మూర్ధన్యనాడిగుండ శరీరమునుండి బయల్వెడలును.

ఏవం గత్యుపక్రమావధి విద్వదవిదుషోస్సమానాకార ఉత్క్రాన్తిప్రకార ఉక్తః. ఇదానీం విదుషో విశేష ఉచ్యతే. తత్రేదమామ్నాయతే 'శతం చైకా చ హృదయస్య నాడ్యస్తాసాం మూర్ధానమభినిస్సృతైకా, తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి విష్వఙ్ఙన్యా ఉత్క్రమణే భవన్తీ'తి. అనయా నాడీనాం శతాధికయా మూర్ధన్యనాడ్యైవ విదుషోగమనమ్, అన్యాభిరేవ చావిదుషో గమనమిత్యయం నియమ ఉపపద్యతే, నేతి సంశయః. కిం యుక్తమ్? నియమో నోపపద్యత ఇతి. కుతః? నాడీనాం భూయస్త్వాదతిసూక్ష్మత్వాచ్చ దుర్వివేచతయా పురుషేణోపాదాతుమశక్యత్వాత్. 'తయోర్ధ్వమాయ న్నమృతత్వమే'తి విష్వఙ్ఙన్యా ఉత్క్రమణే భవన్తీతి యాదృచ్ఛికీముత్క్రాన్తిమనువదతీతి యుక్తమితి. ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే శతాధికయేతి. విద్వాన్ శతాధికయా మూర్ధన్యయైవ నాడ్యోత్క్రామతి. న చాస్యాః విదుషో దుర్వివేచత్వమ్; విద్వాన్ హి పరమపురుషారాధనభూతాత్యర్థ

ప్రియవిద్యాసామర్థ్యాద్విద్యా శేషభూతతయా ఆత్మనః అత్యర్థప్రియగత్యనుస్మరణయోగాచ్చ ప్రసన్నేన హార్దేన పరమపురుషేణానుగృహీతో భవతి. తతశ్చ తదోకః- తస్య జీవస్య స్థానమ్ హృదయమగ్రజ్వలనం భవతి. అగ్రే జ్వలనం ప్రకాశనం యస్య తదిదమగ్రజ్వలనమ్. పరమపురుషప్రసాదాత్ప్రకాశితద్వారో విద్వాన్ తాం నాడీం విజానాతీతి తయా విదుషో గతిరుపపద్యతే.16. (ఇతి తదోకోధికరణమ్- 8)

శ్రీ.భా:- నాడీప్రవేశము వరకు బ్రహ్మవేత్తలకును కానివారికిని ఉత్క్రమణము సమానమని ముందు చెప్పబడెను. ఇకపై బ్రహ్మవేత్తయొక్క ఉత్క్రమణమునుగూర్చి విశేషముగ చెప్పబడుచున్నది.

'శతం చైకా చ హృదయస్య నాడ్యస్తాసాం మూర్ధానమభినిస్సృతైకా తయోర్ధ్వమాయన్న మమృతత్వమేతి విష్వఙ్న్యా ఉత్క్రమణే భవంతి' అనుశ్రుతివాక్యము బ్రహ్మవిద్యను అనుష్ఠించువాడు తన హృదయమునుండి బయల్వెడలిన నూటయొక్కనాడులలో శిరస్సును ఛేదించుకొని బయల్వెడలినదియు, ఒక్కటియగు సుషుమ్నానాడిగుండ ఊర్ధ్వభాగమును పొందినవాడై అమృతస్వరూపమగు మోక్షమును పొందుచున్నాడు. అట్టి విద్య ననుష్ఠింపనివారు ఇతర నాడులగుండ బయల్వెడలి మరల ఈ సంసారమును పొందుచున్నారని చెప్పబడెను. ఇందొక సంశయము కలదు.

సంశయము- ఇట్టి నియమముండుట సంభవమా? లేదా?

పూర్వపక్షము-ఇట్టి నియమము ఉండలేదు.ఏలనన, నాడులనేకములును, సూక్ష్మములును గనుక నవి జీవునిచే తెలియ బడవు. 'తయోర్ధ్వమాయన్న మమృతత్వ మేతి విష్వఙ్న్యా ఉత్క్రమణే భవంతి' అను శ్రుతివాక్యము యాదృచ్ఛికముగ జరిగిన ఉత్క్రమణము అనువదించుచున్నదేగాని బ్రహ్మవేత్తయగు వాడు సుషుమ్నానాడిగుండనే శరీరమునుండి బయల్వెడలుననియు ఇతరులు వేరుచోట్లనుండి బయల్వెడలుదురనియు ఇచట తెలియబఱచుచుండలేదనిన,

సిద్ధాంతము- అట్లు చెప్పరాదు. బ్రహ్మవిద్యానుష్ఠానపరుడు శిరస్సును ఛేదించుకొని బయల్వెడలుట సుషుమ్నానాడిగుండనే శరీరమునుండి బయల్వెడలును. అట్టి ఉపాసకునికి నాడులు తెలియుట సులభమే. అతడు పరమపురుషారాధనముచేతను బ్రహ్మవిద్యాసామర్థ్యముచేతను దానికంగమగు అర్చిరాదిగతిని నిరంతరము స్మరించుచుండుటచేతను పరమపురుషునిచే అనుగ్రహింపబడినవాడై జీవస్థానమగు హృదయాగ్రము ప్రకాశింప సుషుమ్నానాడిని తెల్సుకొని దానిగుండ బయల్వెడలుచున్నాడనుట యుక్తము. (తదోకోధికరణము ముగిసెను-8.)

143. రశ్మ్యనుసారాధికరణమ్ 4-2-9

505. రశ్మ్యనుసారీ 4-2-17

టీ:- రశ్మ్యనుసారీ = (బ్రహ్మవేత్త) సూర్యకిరణానుసారియై. (పైకిపోవుచున్నాడు)

తా:- బ్రహ్మవేత్త సూర్యకిరణములననుసరించియే పైకి పోవుచున్నాడు.

విదుషో హృదయాచ్ఛతాధికయా మూర్ధన్యనాడ్యా నిర్గతస్యాదిత్యరశ్మీననుసృత్యాదిత్యమణ్డల గతిః శ్రూయతే 'అథ యత్రైతదస్మాచ్ఛరీరాదుత్క్రామత్యథైతైరేవ రశ్మిభిరూర్ధ్వమాక్రమత'ఇతి. తత్ర రశ్మ్యనుసారేణైవేత్యయం గతినియమస్సంభవతి నేతి చిన్తాయాం, నిశి మృతస్య విదుషో రశ్మ్యనుసారాసంభవాదయనియమః. వచనం తు పక్షప్రాప్తవిషయమ్. ఇతి ప్రాప్తఉచ్యతే- రశ్మ్య నుసారీతి. రశ్మ్యనుసార్యేవ విద్వానూర్ధ్వం గచ్ఛతి. కుతః? అథైతైరేవ రశ్మిభిరిత్యవధారణాత్. పాక్షికత్వే హ్యేవకారోఽనర్థకస్స్యాత్. యదుక్తం నిశి మృతస్య రశ్మ్యసంభవా ద్రశ్మీననుసృత్య గమనం నోపపద్యత ఇతి, తన్న; నిశ్యపి సూర్యరశ్మ్యనుసారస్సంభవతి. లక్ష్యతే హి నిశ్యపి నిదాఘ సమయే ఊష్మోపలబ్ధ్యా రశ్మిసద్భావః. హేమన్తాదౌ తు హిమాభిభవాద్దుర్దిన ఇవోష్మానుపలమ్భః.శ్రూయతే చ నాడీరశ్మీనాం సర్వదా న్యోన్యాన్వయః 'తద్యథా మహాపథ ఆతత ఉభౌ గ్రామౌ గచ్ఛతీమం చాముం చ ఏవమేవైత ఆదిత్యస్య రశ్మయ ఉభౌ లోకౌ గచ్ఛన్తీమం చాముం చ అముష్మాదాదిత్యాత్ ప్రతాయన్తే తా

ఆసు నాడీషు సృప్తాః ఆభ్యో నాడీభ్యః ప్రతాయన్తే తే ము ష్మిన్నాదిత్యే సృప్తా'ఇతి. తస్మాన్నిశ్యపి రశ్మిసంభవాన్నిశి మృతానామపి విదుషాం రశ్మ్యను సారేణైవ బ్రహ్మప్రాప్తిరస్త్యేవ.17. (ఇతిరశ్మ్యనుసారాధికరణమ్-9)

శ్రీ.భా:- 'అథ యత్రైతదస్మాచ్ఛరీరాదుత్క్రామ త్యథైతైరేవ రశ్మిభి రూర్ధ్వమాక్రమతే' అని శ్రుతివాక్యము జీవుడీశరీరమునుండి బయల్వెడలి సూర్యరశ్మూలననుసరించి పైకి పోవుచున్నాడనుచు హృదయమునుండి మూర్ధన్యనాడిద్వారా బయల్వెడలిన జీవుడు సూర్యకిరణములననుసరించి పైకిపోయి సూర్యుని పొందుచున్నాడనుచున్నది. ఇందొక సంశయము.

సంశయము- మూర్ధన్యనాడిగుండ బయల్వెడలిన జీవుడు ఈశ్రుతిప్రకారము సూర్యరశ్మూలననుసరించియే పైకిపోవలెనని నియమమా? లేక అట్టి నియమమెద్దియునులేదా?

పూర్వపక్షము- అట్టి నియమమేదియును లేదనుటయే యుక్తము. ఏలనన, రాత్రియందు సూర్యకిరణము లుండవుగదా. అట్టి సమయమున మృతినొందిన బ్రహ్మోపాసకుడు సూర్యకిరణములద్వారా పైకిపోవుట యసంభవము. అందుచే బ్రహ్మోపాసకుడు సూర్యకిరణములననుసరించి పోవుటను చెప్పెడి శ్రుతివాక్యము కొందరిని గూర్చి మాత్రము చెప్పుచున్నదనగా,

సిద్ధాన్తము- అట్లు చెప్పరాదు. బ్రహ్మోపాసకుడు సూర్యరశ్మూలననుసరించి పైకిపోవుచున్నాడు. 'అథైతైరేవ రశ్మిభిః'అనుచోట 'ఏవ' శబ్దము ఈజీవుడు రశ్మూలనే యనుసరించి పైకిపోవుచున్నాడని నిర్ధారించుచున్నది. రశ్మూల ననుసరించి పైకిపోవుచున్నాడనుట కొందరినిగూర్చి మాత్రమైనచో 'అథైతైరేవ'అనుచోట 'ఏవ' కారము నిరర్థకమగును.

రాత్రియందైనను జీవుడు సూర్యరశ్మూల ననుసరించి పైకిపోవుట సంభవమే. రాత్రులందును సూర్యరశ్మూలు లేవనరాదు. వేసవియందు రాత్రులందును వేడిగ నుండుటచే సూర్యకిరణములున్నట్లు తెలియుచున్నది. అందుచే నౌష్ణ్యమనుభవింపబడుచున్నది. హేమంతసమయారంభమున మంచుగురియుటచే సూర్యరశ్మూలున్నను దుర్దినమువలె మనచే ననుభవింపబడుటలేదు. అంతమాత్రముచే పగలైనను సూర్యకిరణములు లేవనవచ్చునా? మరియు, 'తద్యథా మహాపథ ఆతత ఉభే గ్రామే గచ్ఛత ఇమం చాముం చ ఏవమేవైత ఆదిత్యస్య రశ్మయ ఉభౌ లోకే గచ్ఛంతీమం చాముం చాముష్మా దాదిత్యాత్ప్రతాయంతే త ఆసు నాడీషు సృప్తాః ఆభ్యో నాడీభ్యః ప్రతాయంతే తేఽముష్మిన్నాదిత్యే సృప్తాః'(ఛా.8-6-2) అను శ్రుతియందు ఈ లోకమున బహుదూరము వ్యాపించియుండెడి పెద్దరాజమార్గము సమీపమందలి గ్రామమును దూరపుగ్రామమును ఎట్లు పొందుచున్నదోఅట్లే ఆదిత్యకిరణములు ఈ లోకమును పరలోకమును వ్యాపించియున్నందుచే నవి ఈ లోకములోని పురుషశరీరమును పరలోకమునందలి ఆదిత్యమండలమును వ్యాపించి వర్తించుచున్నవి. అందుచే సూర్యరశ్మూలకును నాడులకును పరస్పరసంబంధము నిత్యమని తెల్పుచున్నది. ఈహేతువులచే రాత్రియందును సూర్యరశ్మూలుండుటచే రాత్రిసమయమున మృతుడైనను బ్రహ్మవేత్త సూర్యరశ్మూలద్వారా పైకి పోయి పరబ్రహ్మను పొందునమట యుక్తము. (రశ్మ్యనుసారాధికరణము ముగిసెను-9.)

144. నిశాధికరణమ్ 4-2-10

506. నిశి నేతి చేన్న సంబంధస్య యావద్దేహభావిత్వాద్దర్శయతి చ 4-2-18

టీ:- నిశి = రాత్రి యందు మృతినొందు వానికి, న = బ్రహ్మప్రాప్తి లేదు, ఇతిచేత్= ఇట్లన్నచో, సంబంధస్య = కర్మసంబంధము, యావద్దేహభావిత్వాత్ = శరీరముండువరకే ఉండున దగుటచే, న = అట్లు చెప్పుట సరిగాదు, చ = మరియు, దర్శయతి = ఈ అర్థమును శ్రుతి తెల్పుచున్నది.

తా:-దివామరణము ప్రశస్తమగుటచే రాత్రిసమయమున మృతినొందువానికి బ్రహ్మప్రాప్తి గల్గదని చెప్పరాదు. శరీరముండువరకే కర్మసంబంధముండునుగాన శరీరవియోగానంతరము మోక్షము వెంటనే సిద్ధించును. 'తస్య తావదేవ చిరమ్'అనుశ్రుతివాక్యమిట్లు తెల్పుచున్నది.

ఇదమిదానీం చిన్త్యతే, విదుషో నిశి మృతస్య బ్రహ్మప్రాప్తిరస్తి నేతి, యద్యపి నిశాయాం సూర్యరశ్మిసంభవాద్రశ్మ్యనుసారేణ గతిర్నిశాయామపి సంభవతి, తథాపి నిశామరణస్య శాస్త్రేషు గర్హితత్వాత్ పరమపురుషార్థలక్షణబ్రహ్మప్రాప్తిర్నిశామృతస్య న సంభవతి. శాస్త్రేషు దివా మరణం ప్రశస్తమ్, విపరీతం నిశామరణమ్, 'దివా చ శుక్లపక్షశ్చ ఉత్తరాయణమేవ చ। ముమూర్షతాం ప్రశస్తాని విపరీతం తు గర్హితమ్॥'ఇతి. దివామరణనిశామరణయోః ప్రశస్తత్వ విపరీతత్వే చోత్తమాధమగతిహేతుత్వేన స్యాతామ్. అతో నిశి మరణమధోగతిహేతుత్వాన్న బ్రహ్మప్రాప్తిహేతురితి చేత్, తన్న; విదుషః కర్మసంబన్ధస్య యావద్దేహభావిత్వాత్.

ఏతదుక్తం భవతి-అనారబ్ధకార్యాణామధోగతిహేతుభూతానాం కర్మణాం విద్యాసంబన్ధేనైవ వినాశాదుత్తరేషాం చాశ్లేషాత్ ప్రారబ్ధకార్యస్య చ చరమదేహావధిత్వాత్ బన్ధహేత్వభావాద్విదుషో నిశామృతస్యాపి బ్రహ్మప్రాప్తిః సిద్ధైవ. దర్శయతి చ శ్రుతిః- 'తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యే థ సమ్పత్స్యే'ఇతి, 'దివా చ శుక్లపక్షశ్చే'త్యాదివచనమవిద్వద్విషయమ్.18. (ఇతి నిశాధికరణమ్-10.)

సంశయము- రాత్రివేళ మృతినొందిన బ్రహ్మవేత్తకు బ్రహ్మప్రాప్తిరూపమోక్షము వచ్చునా? రాదా?

పూర్వపక్షము- రాత్రివేళ సూర్యరశ్మలుండుటచే వానిననుసరించి జీవుడు పైకిపోవుట సంభవమైనను నిశామరణము శాస్త్రగర్హితముగాన పరమపురుషార్థమగు బ్రహ్మప్రాప్తి రాత్రి మృతినొందిన బ్రహ్మవేత్త కైనను కల్గనేరదు. 'దివా చ శుక్లపక్షశ్చ ఉత్తరాయణమేవ చ। ముమూర్షతాం ప్రశస్తాని విపరీతం తు గర్హితమ్'అనుగీతావాక్యము పగలు, శుక్లపక్షము, ఉత్తరాయణము అనునవి మృతినొందువారలకు ప్రశస్తములనియు, ఇతరములు అనగా రాత్రి, కృష్ణపక్షము, దక్షిణాయనము ప్రశస్తములు గావనియు చెప్పుచున్నది. దివామరణము ఉత్తమగతికి, రాత్రిమరణము అధోగతికి హేతువులగుటయు చెప్పబడెను.కనుక అధోగతికి హేతువగు రాత్రిమరణము బ్రహ్మవేత్తకైనను బ్రహ్మప్రాప్తికి హేతువుగాదనిన,

సిద్ధాంతము- అట్లు చెప్పరాదు. బ్రహ్మవేత్తకు శరీరమున్నంతవరకే కర్మసంబంధముండును. అధోగతికిహేతువులగు అనారబ్ధకార్యములగు అతనిసంచితకర్మలు బ్రహ్మవిద్యాసంబంధముచే నశించును. ఆగామి కర్మలునట్లే అంటవు. ప్రారబ్ధకర్మలు చరమదేహపర్యంతముండునవే. ఇట్లు బంధహేతువులగు కర్మలతో బ్రహ్మవేత్తకు సంబంధములేదు. కావున బ్రహ్మవేత్త నిశా మృతుడైనను బ్రహ్మప్రాప్తి అతనికి సిద్ధమే. 'తస్య తావదేవ చిరం యావన్నవిమోక్ష్యేఽథ సంపత్స్యే' అనుశ్రుతియు, బ్రహ్మవేత్తకెంతవరకు శరీరము విడువదో అంతవరకే అతనికి బ్రహ్మమును పొందుటలో విలంబము. ఆపైనతడు బ్రహ్మమును పొందుచున్నాడని తెల్పుచున్నది. పగలు శుక్లపక్షము ఉత్తరాయణము మృతిపొందువానికి ప్రశస్తములు. తదితరములు గావను నియమము బ్రహ్మవేత్తకానివానిని గూర్చినదని యెరుగునది. (నిశాధికరణము ముగిసెను-10)

145. దక్షిణాయనాదికరణమ్ 4-2-11

507. అతశ్చాయనే పి దక్షిణే 4-2-19

టీ:-అతఃచ = పూర్వోక్తహేతువులవల్లనే, దక్షిణే అయనే పి = దక్షిణాయనమునందు మృతుడైనను బ్రహ్మవేత్త బ్రహ్మమును పొందును.

తా:-ముందు చెప్పిన కారణములచే దక్షిణాయమున మృతుడైనను బ్రహ్మవేత్త బ్రహ్మమును పొందును.

నిశి మృతస్యాపి బ్రహ్మప్రాప్తౌ యో హేతురుక్తః, తత ఏవ హేతోర్దక్షిణేఽప్యయనే మృతస్య బ్రహ్మ ప్రాప్తిస్సిద్ధా. అధికాశఙ్కా తు 'అథ యో దక్షిణే ప్రమీయతే పితౄణామేవ మహిమానం గత్వా చన్ద్రమసస్సాయుజ్యం గచ్ఛతీ'తి దక్షిణాయనే మృతస్య చన్ద్రప్రాప్తిశ్రవణాచ్చన్ద్రం ప్రాప్తానాం చ 'తేషాం యదా తత్పర్యవైతి', 'అథై తమేవాధ్వానం పునర్నివర్తన్త'ఇతి పునరావృత్తి శ్రవణాత్, భీష్మాదీనాం చ బ్రహ్మవిద్యానిష్ఠానాముత్తరాయణప్రతీక్షాదర్శనాద్దక్షిణాయనే మృతస్య బ్రహ్మ ప్రాప్తిర్న సంభవతీతి. పరిహారస్తు అవిదుషాం పితృయాణేన పథా చన్ద్రం ప్రాప్తానామేవ పున రావృత్తిః. విదుషస్తు చన్ద్రం ప్రాప్తస్యాపి 'తస్మాద్బ్రహ్మణో మహిమానమాప్నోతీ'తి వాక్యశేషాత్ తస్య దక్షిణాయనమృతస్య చన్ద్రప్రాప్తిః బ్రహ్మప్రేప్సతో విశ్రమహేతుమాత్రమితిగమ్యతే. వాక్యశేషాభావే పి పూర్వో క్తాదేవ బన్ధహేత్వభావాత్ విదుషశ్చన్ద్రం ప్రా ప్తస్యాపి బ్రహ్మప్రాప్తి రనివార్యా. భీష్మాదీనాం యోగప్రభావాత్ స్వచ్ఛన్దమరణానాం ధర్మప్రవర్తనాయోత్తరాయణ ప్రాశస్త్యప్రదర్శనార్థస్తథావిదాచారః.19.

శ్రీ.భా:- రాత్రియందు మృతుడైనను బ్రహ్మోపాసకుడు బ్రహ్మప్రాప్తిరూపమగు మోక్షమును పొందుననుటకు ఏహేతువులుకన్పించుచున్నవో వానినిబట్టియే దక్షిణాయనమున మృతుడైనను బ్రహ్మవేత్త బ్రహ్మప్రాప్తిరూప మోక్షమును పొందుచున్నాడనియు సిద్ధమగుచున్నది. దీనిపైవేరొక ఆక్షేపము వచ్చును.

ఆక్షేపము- 'అథ యో దక్షిణే ప్రమీయతే పితౄణామేవ మహిమానం గత్వా చంద్రమసస్సాయుజ్యం గచ్ఛతి'(తై.నా.52) అను శ్రుతివాక్యము దక్షిణాయనమున మృతినొందినవాడు పితృమహిమనుపొంది చంద్రునితో సాయుజ్యమును పొందుచున్నాడనియు, మరియు, నట్లుచంద్రునితో సాయుజ్యమును పొందినవాడు 'తేషాం యదా తత్పర్యవైతి అథై తమేవాధ్వానం పునర్నివర్తన్తే' (ఛా.5-10-5)అను శ్రుతివాక్యము చంద్రుని వదలునపుడు తామింతకుముందు పోయిన మార్గముననే తిరిగివచ్చి ఈ లోకమున జన్మించుచున్నారనియు చెప్పుటచే బ్రహ్మవేత్తలగు శ్రీభీష్మాచార్యులు మృతినొందుటకై ఉత్తరాయణమును ప్రతీక్షించియున్నట్లు చెప్పుటచే దక్షిణాయనమృతికి మోక్షముగల్గదనిన,

సమాధానము- బ్రహ్మవేత్తలు గానివారు మాత్రము పితృయానమునబోయి చంద్రునిపొంది మరల ఈ లోకమునకు వచ్చి ఇచట జన్మింతురు. బ్రహ్మవేత్త చంద్రుని పొందినను అతడు మరలి వచ్చి జన్మింపడు. ఏలనన 'తస్మాద్బ్రహ్మణో మహిమానమాప్నోతి'అను శ్రుతివాక్యము ఇతడు చంద్రలోకమునుండి బ్రహ్మమహిమను పొందుచున్నాడనుటచే, దక్షిణాయన మృతుడై బ్రహ్మమును పొందబోయెడి బ్రహ్మవేత్తకు చంద్రలోకము మార్గమధ్యమున విశ్రాంతి స్థానమాత్రమగును. ఈ వాక్యశేషమే ఆధారముగాకపోయినను పూర్వాధికరణమున ప్రతిపాదించినట్లు బ్రహ్మవేత్తయగు పురుషునికి బంధహేతువులగు సంచితప్రారబ్ధాగామి కర్మలు సమూలముగ నశించెనుగాన నతడు చంద్రునిపొందినను బ్రహ్మప్రాప్తిరూప మోక్షమతనికి తప్పక గల్గును. భీష్మాదులు యోగప్రభావముచే తమకిష్టమొచ్చినపుడు మరణమునొంద సమర్థులగుటచే ఉత్తరాయణ మరణ ప్రశస్తిని లోకమున ప్రచారముచేయుటకై తమ యాచారమును చూపిరి.

నను చ విదుషో ముమూర్షూన్ ప్రతి పునరావృత్త్యపునరావృత్తిహేతుత్వేన కాలవిశేషవిధిర్దృశ్యతే. 'యత్ర కాలే త్వనావృత్తిమావృత్తిం చైవ యోగినః। ప్రయాతా యాన్తి తం కాలం వక్ష్యామి భరతర్షభ ।। అగ్నిర్జ్యోతి రహశ్శుక్లః షణ్మాసా ఉత్తరాయణమ్ । తత్ర ప్రయాతా గచ్ఛన్తి బ్రహ్మ బ్రహ్మవిదో జనాః।। ధూమో రాత్రిస్తథా కృష్ణః షణ్మాసా దక్షిణాయనమ్। తత్ర చాన్ద్రమసం జ్యోతిర్యోగీ ప్రాప్య నివర్తతే।। శుక్లకృష్ణే గతీ హ్యేతే జగతః శాశ్వతే మతే। ఏకయా యాత్యనావృత్తిమన్యయా వర్తతే పునః ।।'ఇతి; తత్రాహ --

అవ:-'యత్ర కాలేత్వనావృత్తిం అవృత్తించైవ యోగినః। ప్రయాతా యాంతి తం కాలం వక్ష్యామి భరతర్షభ।।'ఓ! అర్జునా! యోగులు ఏ కాలమున ప్రయాణము చేసిన (శరీరమును వీడిన) మరల ఈ లోకమునకు వత్తురో లేక

రారో ఆయా కాలవిశేషములు చెప్పు చున్నాను. 'అగ్నిర్జ్యోతిరహశ్శుక్లః షణ్మాసా ఉత్తరాయణమ్। తత్ర ప్రయాతా గచ్ఛంతి బ్రహ్మబ్రహ్మవిదో జనాః॥'అనగా అగ్నియును, జ్యోతిస్సును, దినమును, శుక్లపక్షమును, ఉత్తరాయణమును వీనిలో శరీరమును వీడి ప్రయాణించిన బ్రహ్మవేత్త బ్రహ్మమును పొందుచున్నాడు. 'ధూమో రాత్రి స్తథా కృష్ణః షణ్మాసా దక్షిణాయనమ్। తత్ర చాంద్రమసం జ్యోతిర్యోగీ ప్రాప్య నివర్తతే॥'ధూమమును, రాత్రియు, కృష్ణపక్షమును, దక్షిణాయనమును వీనిలో ప్రయాణము చేయువారు చంద్రసంబంధియగు తేజస్సునుపొంది తిరిగి ఈ లోకమునకు వచ్చుచున్నారు.

'శుక్లకృష్ణే గతీ హ్యేతే జగత శ్శాశ్వతే మతే। ఏకయా యాత్యనావృత్తిమ్ అన్యయా వర్తతే పునః॥ 'ఓఅర్జునా! శుక్లపక్షసంబంధముగల అర్చిరాదియు కృష్ణపక్షసంబంధముగలధూమాదియు ఈరెండును బ్రహ్మవేత్తలకును, కర్మిష్ఠులకును శాశ్వతములుగనున్నవి. అందు మొదటిదగు అర్చిరాదినబోవు బ్రహ్మవేత్త తిరిగిరాడు. అనగా పునర్జన్మనొందడు. రెండవదగు ధూమాదిన పోవువాడు తిరిగి జన్మించును. ఇట్లు భగవద్గీత చెప్పియుండుటచేత బ్రహ్మవేత్తలకుగూడ మరణకాల విశేషమున్నట్లును, అట్టి కాలవిశేషము పునరావృత్త్యపునరావృత్తులకు హేతువగుచున్నట్లు కన్పించుటనుశంకింపగా నది పరిహరించుటకై-

508. యోగినః ప్రతిస్మర్యేతే స్మార్తేచైతే 4-2-20

టీ:- ఏతే = ఈ, స్మార్తే = స్మృతిప్రోక్తములగు దేవయానపితృయానములు, యోగినః ప్రతి = యోగులనుగూర్చి, స్మర్యేతే = స్మర్తవ్యములుగ చెప్పబడుచున్నవి. (కాని ఇచట మరణముపొందుటకు కాలవిశేషము చెప్పబడలేదు.)
తా:- యోగులచే స్మరణీయములుగ స్మృతిప్రోక్తములగు దేవయానపితృయానమార్గములుఇచట చెప్పబడుచున్నవే గాని మృతినొందుటకు కాలవిశేషము నియమింపబడలేదు.

నాత్ర ముమూర్షూన్ ప్రతి మరణకాలవిశేషోపాదానం స్మర్యతే, అపి తు యోగినః- యోగనిష్ఠాన్ ప్రతి స్మార్తే-స్మృతివిషయభూతే- స్మర్తవ్యే దేవయానపితృయాణాఖ్యే గతీ స్మర్యేతే, యోగాఙ్గతయానుదినం స్మర్తుమ్. తథా హ్యుపసంహారః 'నైతే సృతీ పార్థ జానన్యోగీ ముహ్యతి కశ్చన। తస్మాత్ సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున॥ ఇతి.అగ్నిర్జ్యోతిః''ధూమో రాత్రి'రితి చ దేవయాణపితృయాణే ప్రత్యభిజ్ఞాయేతే. ఉపక్రమే చ 'యత్ర కాలేత్వి'తి కాలశబ్దః కాలాభిమాని దేవతాతివాహికపరః, అగ్న్యాదేః కాలత్వాసంభవాత్. అతః 'తేఽర్చిషమభిసంభవన్తీ'తి విహితదేవయానానుస్మృతిరత్ర విద్యానిష్ఠాన్ ప్రతి విధీయతే; న ముమూర్షూన్ ప్రతి మరణకాల విశేషః.20. (ఇతి దక్షిణాయనాధికరణమ్-11.)

ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే చతుర్థాధ్యాయస్య ద్వితీయః పాదః ॥

శ్రీ.భా:-పై శ్లోకములచే మరణించువారిగూర్చి కాలవిశేషము చెప్పబడలేదు. కాని, యోగనిష్ఠులగువారిచే యోగాంగముగ నిత్యముస్మరింపదగిన దేవయాన పితృయాణములు చెప్పబడినవి. కనుకనే ఉపసంహారమునగూడ 'నైతే సృతీ పార్థ జానన్ యోగీ ముహ్యతి కశ్చన। తస్మాత్సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున'అనుచోట ఓ అర్జునా! ఈమార్గమును తెల్సుకొనిన యోగి పురుషుడెవ్వడును మోహముచెందడు.కనుక సర్వకాలములందును యోగముతో కూడినవాడవగుమని చెప్పబడెను. ఈరెండు మార్గములు నిచట యోగులచే తెల్సుకొనబడవలసినవిగ చెప్పబడినవి. కావున 'అగ్నిర్జ్యోతిః' అనియు, 'ధూమోరాత్రిః' అనియు, నీతావులగూడ దేవయాన పితృయాణములే చెప్పబడుచున్నవి. 'యత్రకాలే' అనుశ్లోకమున 'కాల' శబ్దము కాలాభిమానిదేవతాపరముగాని, కేవల కాలపరము గాదు. కాలపరమని చెప్పినచో పైశ్లోకమునందలి అగ్న్యాదిశబ్దములుగూడ కాలపరములని చెప్పవలెను. అది అసంభవము.

కనుక ఈ శ్లోకములచే యోగనిష్ఠులగువారినిగూర్చి దేవయానస్మరణము విధింపబడుచున్నదేగాని, మరణము నొందువానినిగూర్చి కాలవిశేషము నియమింపబడుటలేదు. (దక్షిణాయనాధికరణము ముగిసెను -11)

చతుర్థాధ్యాయమున ద్వితీయపాదము సమాప్తము.

చతుర్థాధ్యాయే - తృతీయపాదః

146 అర్చిరాద్యధికరణమ్ 4-3-1

509. అర్చిరాదినా తత్ప్రథితేః 4-3-1.

టీ:- అర్చిరాదినా = అర్చిరాదిమార్గమున, (విద్వాన్ = బ్రహ్మవిద్యావంతుడు గచ్ఛతి = పోవుచున్నాడు, ఏలనన) తత్ప్రథితేః = ఆ మార్గమునకు శ్రుతులందు ప్రసిద్ధియుండుటవలన.

తా:-బ్రహ్మవిద్యావంతులందరు అర్చిరాదిమార్గముననే పరమపదమునకు పోయెదరు.(విద్వాంసులందరికిని) ఆ మార్గము బ్రహ్మప్రాప్తి సాధనముగ శ్రుతులందు ప్రసిద్ధినొందెను.

విదుష ఉత్క్రాన్తస్య నాడీవిశేషేణ హార్దానుగ్రహోత్యుపక్రమ ఉక్తః. తస్య గచ్ఛతో మార్గ ఇదానీం నిర్ణీయతే. తత్ర శ్రుతిషు మార్గప్రకారాః బహుధా ఆమ్నాయన్తే.ఛాన్దోగ్యే తావత్ యథా పుష్కర ఫలాశ ఆపో న శ్లిష్యన్తే ఏవమేవంవిది పాపం కర్మ నశ్లిష్యతే ఇత్యుపక్రమ్య బ్రహ్మవిద్యాముపదిశ్యామ్నాయతే 'అథ యదుచాస్మిఞ్ చ్ఛవ్యం కుర్వన్తి యదు(ది)చ నార్చిషమేవాభిసంభవన్తి అర్చిషోऽహరహ్న ఆపూర్యమాణపక్షమాపూర్యమాణపక్షాద్యానషడుదఙ్ఙేతి మాసాంస్తాన్ మాసేభ్య స్సంవత్సరం సంవత్సరాదాదిత్యమాదిత్యాచ్చన్ద్రమసంచన్ద్రమసో విద్యుతం తత్పురుషోऽమానవస్స ఏనాన్ బ్రహ్మగమయత్యేష దేవపథో బ్రహ్మపథః ఏతేన ప్రతిపద్యమానా ఇమం మానవమావర్తం నావర్తన్తే నావర్తన్త'ఇతి. తథా తైత్రివాష్టమే 'అథైతైరేవ రశ్మిభిరూర్ధ్వమాక్రమత'ఇతి. కౌషీతకినశ్చ దేవయానమార్గమన్యథా ధీయతే సేతం దేవయానం పన్థానమాపద్యాగ్నిలోక మాగచ్ఛతి స వాయులోకం స వరుణలోకం స ఆదిత్యలోకం స ఇన్ద్రలోకం స ప్రజాపతిలోకం స బ్రహ్మలోకమితి. తథా బృహదారణ్యకే 'య ఏవమేతద్విదుర్యే చేమేऽరణ్యే శ్రద్ధాం సత్యముపాసతే తేऽర్చిషమభిసంభవన్తి అర్చిషోऽహరహ్న ఆపూర్యమాణపక్షమా పూర్యమాణపక్షాద్యాన్ షణ్మాసానుదఙ్జాదిత్య ఏతి మాసేభ్యో దేవలోకం దేవలోకాదాదిత్యమాదిత్యాద్వైద్యుతం వైద్యుతాత్పురుషోమాన (వ) స ఏత్య బ్రహ్మలోకాన్ గమయతీతి. తత్రైవ పునరన్యథా 'యదా వై పురుషోऽస్మాల్లోకాత్ప్రైతి స వాయుమాగచ్ఛతి తస్మైస తత్ర విజీహీతే యథా రథచక్రస్య ఖం తేన స ఊర్ధ్వ(మ్) ఆక్రమతే స ఆదిత్యమాగచ్ఛతి తస్మై స తత్ర విజహీతే యథా ఆడమ్బరస్య ఖం తేన స ఊర్ధ్వమాక్రమతే స చన్ద్రమాసమాగచ్ఛతి తస్మై స తత్ర విజహీతే యథా దున్దుభేః ఖమి'త్యాది. తత్ర సంశయః- కిమర్చిరాదిరేక ఏవ మార్గ ఆభిశ్శ్రుతిభిః ప్రతిపాద్యత ఇతి తేనైవ బ్రహ్మ గచ్ఛతి విద్వాన్, ఉత తస్మాదన్యే న్యత్ర మార్గా ఇతి తైర్వానేనవేత్యనియమ ఇతి. కిం యుక్తమ్ అనియమ ఇతి. కుతః? అనేకరూపత్వాన్నైరపేక్ష్యాచ్చేతి.

ఏవం ప్రాప్తేऽభిధీయతే అర్చిరాదినేతి. అర్చిరాదిరేక ఏవ మార్గస్సర్వత్ర ప్రతిపాద్యతే. అతోऽర్చిరాదినైవ గచ్ఛతి కుతః తత్ప్రథితేః. తస్యైవ సర్వత్ర ప్రథితేః ప్రథితిః- ప్రసిద్ధిః తస్యైవసర్వత్ర ప్రత్యభిజ్ఞానాదిత్యర్థః ప్రత్యభిజ్ఞానాత్సఏవ మార్గస్సర్వత్రన్యూనాధికభావేన ప్రతిపాద్యత ఇతి విద్యాగుణోపసంహారవదన్యత్రోక్తానామన్యత్రోపసంహారః క్రియతే. ఛాన్దోగ్యే తావదుపకోసల విద్యాయాం పఞ్చాగ్నివిద్యాయాం చైకరూప ఏవామ్నాయతే. వాజసనేయకే చ పఞ్చాగ్ని విద్యాయాం తథైవార్చిరాదిరల్పాన్తర ఆమ్నాయతే అతస్తత్రాపి స ఏవేతి ప్రతీయతే. అన్యత్రాపి సర్వత్రాగ్న్యాదిత్యాదయః ప్రత్యభిజ్ఞాయన్తే. 1.
(ఇతి అర్చిరాద్యధికరణమ్ 1)

ద్వితీయతృతీయపాదములకు గల సంబంధము

శ్రీ.భా:- మరణసమయమున హృదయమునుండి బయల్వెడలు బ్రహ్మవేత్తయగు జీవుడు హృత్పుండరీకము నందుండు పరమాత్మయొక్క అనుగ్రహముచే సుషుమ్నానాడిద్వారా శరీరమునుండీ బయల్వెడలుచున్నాడని ద్వితీయపాదమున ప్రతిపాదింపబడెను. అట్లు పోవుమార్గము ఈ పాదమున నిర్ణయింపబడెను.

జీవుడు పోవు మార్గములు శ్రుతులయందనేకవిధములుగ తెల్పబడెను.

ఛందోగులు 'యథా పుష్కర పలాశ ఆపో న శ్లిష్యంతే ఏవమేవం విది పాపం కర్మ న శ్లిష్యతే' (ఛా.4-14-3) అనువాక్యమున పద్మపత్రమును ఉదకములంటనట్లు ఈ బ్రహ్మవిద్యననుష్ఠించిన పురుషుని సుకృతదుష్కృతములు సంభవింపవని ఇట్లు చెప్పి మొదలిడి ఆపై, 'అథ యదుచాస్మిం చ్ఛవ్యం కుర్వన్తి యది చ నార్చిషమేవాభిసంభవన్త్యర్చిషోఽహరహ్న ఆపూర్యమాణపక్షమాపూర్యమాణపక్షాద్యాన్ షడుదఙ్జేతి మాసాంస్తాన్మాసేభ్యస్సంవత్సరం సంవత్సరాదాదిత్యం ఆదిత్యాచ్చంద్రమసం చంద్రమసో విద్యుతం తత్పురుషోఽమానవస్స ఏనాన్ బ్రహ్మగమయత్యేషదేవపథో బ్రహ్మపథః ఏతేన ప్రతిపద్యమానా ఇమం మానవమావర్తం నావర్తంతే నావర్తంతే' అనగా, ఇట్లుపదేశింపబడిన బ్రహ్మవిద్యనభ్యసించిన బ్రహ్మవేత్తలు మృతి నొందినతరువాత వారికి శాస్త్రోక్తములగు ఉత్తరక్రియలు జరిగినను, జరుగకపోయిననూ వారు అర్చిరాదిమార్గమునకు పోవుచున్నారు. అనగా వారు ముందు అర్చిస్సునుపొంది, ఆపై అహస్సును, ఆపూర్యమాణపక్షమును, ఉత్తరాయణమును, సంవత్సరమును, ఆదిత్యుని, చంద్రుని, విద్యుత్తును పొందుచున్నారు. ఆపై అమానవపురుషుడు వీరిని బ్రహ్మయొద్దకు గొనిపోవుచున్నాడు. ఆమార్గమును దేవపథమనియు, బ్రహ్మపథమనియందురు. ఆ మార్గమున పోయినవారెన్నటికిని తిరిగి రారు.

ఈఛందోగులే మరొకచోట, అనగా అష్టమప్రపాఠకమున 'అథ ఏతైరేవ రశ్మిభిరూర్ధ్వమాక్రమతే' (ఛా.8-6-5)అనువాక్యమున మరణసమయమున జీవుడు ఈ శరీరమునుండి బయల్వెడలి సూర్యరశ్మిలద్వారా ఊర్ధ్వలోకములను పొందుచున్నాడనిరి.

కౌషీతకులు ఈదేవయానమార్గమును వేరొకవిధముగ చెప్పుచున్నారు.అదెట్లనిన వారు 'స ఏతం దేవయానం పన్థానమాపద్య అగ్నిలోకమాగచ్ఛతి స వాయులోకం స వరుణలోకం, స ఆదిత్యలోకం స ఇంద్రలోకం, స ప్రజాపతిలోకం స బ్రహ్మలోకమ్' అనువాక్యమున, ఈ జీవుడు దేవయానమార్గమున పోవునపుడు అగ్ని, వాయు, వరుణ, ఆదిత్య, ఇంద్ర, ప్రజాపతి, బ్రహ్మలోకములను పొందుచున్నాడు అని చెప్పుచున్నారు.

వాజసనేయులు ఈ మార్గమును గూర్చి 'య ఏవమేతద్విదుర్యేచేమే రణ్యే శ్రద్ధాం సత్యముపాసతే తేఽర్చిషమభిసంభవన్తి అర్చిషోఽహరహ్న ఆపూర్యమాణపక్షమాపూర్యమాణపక్షాద్యాన్ షణ్మాసానుదఙ్జాదిత్య ఏతి మాసాన్మాసేభ్యో దేవలోకం దేవలోకాదాదిత్య మాదిత్యాద్వైద్యుతం వైద్యుతాత్పురుషో మానవస్స ఏత్య బ్రహ్మలోకాన్ గమయతి'(బృ.8-2-15)అనువాక్యమున ఇట్లు ద్యుపర్జన్యాద్యగ్నులందు శ్రద్ధాసోమాది సంగతుడుగ ప్రత్యగాత్మను బ్రహ్మాత్మకునిగ నుపాసించువారు అరణ్యమున శ్రద్ధాపురస్సరముగ సత్యమనబడు పరబ్రహ్మను ప్రత్యగాత్మకు ఆత్మభూతునిగ ఉపాసించువారు అర్చిస్సును పొందుచున్నారు. అర్చిస్సునుండి అహస్సును, ఆపూర్యమాణపక్షమును, ఉత్తరాయణమును, దేవలోకమును, ఆదిత్యుని, విద్యుత్తునుపొందగా నిచట అమానవపురుషుడు విద్యుల్లోకమునుండి బ్రహ్మలోకమునకు తీసుకొనిపోవుచున్నాడని పఠించుచున్నారు.

వీరే వేరొకతావున 'యదా వై పురుషోఽస్మాల్లోకాత్ప్రైతి స వాయుమాగచ్ఛతితస్మై స తత్ర విజిహీతే యథా రథచక్రస్య ఖం తేన స ఊర్ధ్వమాక్రమతే స ఆదిత్యమాగచ్ఛతి తస్మై స తత్ర విజిహీతే యథాడంబరస్య ఖం తేన స ఊర్ధ్వమాక్రమతే స చంద్రమసమాగచ్ఛతి తస్మై స తత్ర విజిహీతే యథాదున్దుభే' (బృ.7-10-1) అనువాక్యమున ఈ లోకమునుండి పోవు బ్రహ్మవేత్త వాయువునుపొంది దానియందు రథచక్రపు బెజ్జమంతఅవకాశమును పొందినవాడై వాయువుతోచేరి పైకిపోయి ఆదిత్యునిపొంది అందు మృదంగరంధ్రమంత

అవకాశమునుపొంది దానిగుండపైకిపోయి చంద్రునిపొంది అచట భేరీరంధ్రమంత అవకాశమునుపొంది దానిగుండ పైకిపోవుచున్నారని పఠించుచున్నారు.

ఇట్లు శ్రుతులు జీవుడు పోవుమార్గమును భిన్నభిన్నములుగ చెప్పుచుండుటచే ఇటనొక సంశయము గలదు.
సంశయము- ఈ శ్రుతులన్నియు అర్చిరాదిమార్గము నొక్కదానినే చెప్పుచు బ్రహ్మవేత్త ఆమార్గముననే పోవుచున్నాడని తెల్పుచున్నవా? లేక వేరుమార్గములదెల్పుచు బ్రహ్మవేత్త ఏ మార్గముద్వారా నైనను పోవచ్చునుగాన అర్చిరాదిమార్గముననే పోవలెనన్న నియమము లేదని తెల్పుచున్నవా?
పూర్వపక్షము- ఇట నుపదేశించిన మార్గములు పరస్పరం భిన్నములైయున్నవి కనుక బ్రహ్మవేత్త వీనిలో ఏమార్గముననైనను పోవచ్చును. అర్చిరాదిమార్గముననే పోవలెననెడి నియమమేదియు లేదని శ్రుతులు తెల్పుచున్నవనిన,
సిద్ధాంతము- అట్లు చెప్పరాదు.శ్రుతులందంతట అర్చిరాదిమార్గమే చెప్పబడినది.అంతట నిది అంగీకరింపబడుటవలన బ్రహ్మవేత్త అర్చిరాది మార్గముననే పోవలెనని చెప్పుచున్నవి. గాన అన్నిశాఖలందును హెచ్చుతగ్గులుగ చెప్పబడినది. ఉపకోసలాది బ్రహ్మోపాసనలు భిన్నభిన్నములుగ ఉపదేశింపబడినను బ్రహ్మవిద్య ఒక్కటియేయని గ్రహించినట్లే ఇచ్చటను అర్చిరాదిమార్గమొక్కటియేయని తెలియుట యుక్తము. ఛందోగులు ఉపకోసలవిద్యాసందర్భమున పంచాగ్ని విద్యాసందర్భమునను అర్చిరాది మార్గమును ఒకేవిధముగా చదువుచున్నారు. వాజసనేయులు పంచాగ్నివిద్యాసందర్భమున ఈ అర్చిరాదిమార్గమును స్వల్ప భేదముతో ఛందోగులవలెనే చదువుచున్నారు. కావున వీరిరువురును ఇతరశాఖలందు గూడ ఈ అర్చిరాదిని చెప్పియుండుటచే మార్గమొక్కటేయని సిద్ధమగుచున్నది. (అర్చిరాద్యధికరణము ముగిసెను-1)

147. వాయ్వధికరణమ్ 4-3-2

510. వాయుమబ్దాదవిశేషవిశేషాభ్యామ్ 4-3-2.

టీ:- అవిశేషవిశేషాభ్యామ్ = సామాన్యవిశేషాపదేశములవలన, (బ్రహ్మవేత్తలు)అబ్దాత్ = సంవత్సరమునుండి, వాయుమ్ = వాయువును, (అభిసంభవంతి = పొందుచున్నారు.)
తా:- 'మాసేభ్యో దేవలోకమ్'అనుతావున 'దేవలోక' శబ్దము సామాన్యనిర్దేశముచే వాయువును తెల్పుటచే 'స వాయుమభిగచ్ఛతి'అనుచోట వాయుశబ్దము విశేషనిర్దేశముచే వాయువునే తెల్పుటచే దేవలోక,వాయుశబ్దములు సామాన్యవిశేషనిర్దేశములచే వాయువునే చెప్పుచున్నవి. కనుక ముక్తపురుషుడు సంవత్సరమును పొందినతర్వాత వాయువును పొందుచున్నాడు.

అర్చిరాదినైవ గచ్ఛన్తి విద్వాంస ఇత్యుక్తమ్. తత్రార్చిరాదికే మార్గే ఛన్దోగాః మాసాదిత్యయోరన్తరాలే సంవత్సరమధీయతే 'మాసేభ్యస్సంవత్సరం సంవత్సరాదాదిత్య'మితి. వాజసనేయినస్తు తయోరేవాన్తరాలే దేవలోకమ్ 'మాసేభ్యో దేవలోకం దేవలోకాదాదిత్య'మితి ఉభయత్రాపి మార్గస్యైకత్వాదుభావుభయత్రోపసంహార్యౌ. తత్ర మాసాదూర్ధ్వమభిహితయోస్సంవత్సర దేవలోకయోః పఞ్చమ్యాభిహితస్య శ్రౌతక్రమస్య తుల్యత్వేఽపి 'అర్చషోఽహరహ్న ఆపూర్యమాణపక్ష మాపూర్యమాణపక్షాద్యాన్ షడుదఙ్ఙేతి మాసాంస్తా'నిత్యధికకాలానాం న్యూనకాలేభ్య ఉత్తరోత్తరత్వేన నివేశదర్శనాత్సంవత్సరస్యైవ మాసాదనంతరం బుద్ధౌ విపరివృత్తేస్సంవత్సరఏవ మాసాదూర్ధ్వం నివేశయితవ్య ఇతి తత ఊర్ధ్వం దేవలోక' ఇతి నిశ్చీయతే. అన్యత్ర వాజసనేయినః 'యదా వై పురుషో స్మాల్లోకాత్ప్రైతి స వాయుమాగచ్ఛతి తస్మై స తత్ర విజిహీతే యథా రథచక్రస్య ఖంతేన స ఊర్ధ్వమాక్రమతే స ఆదిత్యమాగచ్ఛతీ'త్యాదిత్యాత్పూర్వం వాయుమధీయతే. కౌషీతకినస్తు 'స ఏతం దేవయానం పన్థానమాపద్యాగ్నిలోకమాగచ్ఛతి స వాయులోకమి'త్యగ్నిలోకశబ్దనిర్దిష్టాదర్చిషః పరం వాయుమధీయతే. తత్ర కౌషీతకినాం పాఠక్రమేణార్చిషః పరత్వేన ప్రాప్తస్య వాయోర్వాజసనేయినాం తేన స ఊర్ధ్వమాక్రమతే స ఆదిత్యమాగచ్ఛతీత్యూర్ధ్వశబ్దనిర్దిష్టశ్రౌతక్రమేణ పాఠక్రమాద్బలీయసా

ఆదిత్యాత్పూర్వం ప్రవేశో నిశ్చీయతే. అత ఆదిత్యాత్పూర్వం సంవత్సరాదూర్ధ్వం దేవలోకో వాయుశ్చ ప్రాప్తౌ. తత్రేదం చిన్త్యతే-కిం దేవలోకో వాయుశ్చార్థాన్తరభూతౌ యథేష్టక్రమేణ విద్వానభిగచ్ఛేత్. ఉతానర్థాన్తరత్వేన సంవత్సరాదూర్ధ్వం దేవలోకం సన్తం వాయుమభిగచ్ఛేదితి. కిం యుక్తమ్ భిన్నార్థత్వమ్, ప్రసిద్ధేః. భిన్నార్థత్వేచోర్ధ్వశబ్దేన పఞ్చమ్యా చోభయోస్సంవత్సరాదిత్యాన్తరాలే శ్రుతిక్రమేణ ప్రాప్తత్వాత్ విశేషాభావాచ్చ యథేష్టమ్.

ఇతి ప్రాప్త ఉచ్యతే వాయుమబ్దాదితి. వాయుంసంవత్సరాదూర్ధ్వమభిగచ్ఛేత్. కుతః? అవిశేషవిశేషాభ్యాం వాయోరేవనిర్దిష్టత్వాత్. దేవలోకశబ్దోహ్యవిశేషేణ-సామాన్యేన దేవానాం లోక ఇత్యనేన రూపేణ వాయుమభిధత్తే. సవాయుమాగచ్ఛతి తస్మై స తత్రేతి వాయుశబ్దో విశేషేణ వాయుమభిధత్తే. అతో దేవలోకవాయుశబ్దాభ్యామవిశేషవిశేషాభ్యాం వాయురేవాభిధీయత ఇతి సంవత్సరాదూర్ధ్వం వాయుమేవాభిగచ్ఛేత్. కౌషీతకినాం వాయులోకశబ్దశ్చాగ్నిలోకశబ్దవత్, వాయుశ్చాసౌ లోకశ్చేతి వ్యుత్పత్త్యా వాయుమేవాభిధత్తే. వాయుశ్చ దేవానామావాసభూత ఇత్యన్యత్ర శ్రూయతే 'యో యం పవత ఏష దేవానాం గృహా'ఇతి. 2. (ఇతి వాయ్వధికరణమ్, 2.)

పూర్వాధికరణసంబంధము

శ్రీ.భా:- బ్రహ్మవేత్తలు అర్చిరాదిగతిన పోవుచున్నారని పూర్వాధికరణమున చెప్పబడెను. ఛందోగులు అర్చిరాదిమార్గమును వివరించినపుడు 'మాసేభ్యః సంవత్సరం సంవత్సరాదాదిత్యమ్'ఇత్యాదివాక్యమున మాసాదిత్యులకు మధ్యన సంవత్సరము చెప్పబడినది. వాజసనేయులిచ్చట 'మాసేభ్యో దేవలోకం దేవలోకాదాదిత్యమ్' అనుచోట మాసాదిత్యులకు మధ్యన దేవలోకమును చదువుచున్నారు. ఈరెండుశాఖలవారును అర్చిరాదిమార్గమొక్కటియే చదువుటచే పూర్వాధికరణమున చెప్పినట్లు వీనిలో నొకశాఖయందలి అర్చిరాదిమార్గమున పఠించిన సంవత్సర దేవలోకములను శాఖాంతరమునందలి అర్చిరాదిమార్గ క్రమమందును ఉపసంహరించు కొనవలెను. ఇందొక సందియము కలుగుచున్నది.

సంశయము- సంవత్సరదేవలోకములను శాఖాంతరమున ఉపసంహరించుకొను నపుడు, మొదట సంవత్సరమును, దాని తరువాత దేవలోకమును ఈక్రమమందు ఉపసంహరించుకొనవలెనా? లేక మొదట దేవలోకమును ఆపై సంవత్సరమును ఉపసంహరించుకొనవలెనా?

నిర్ణయము- ఉభయశాఖలందును సంవత్సర దేవలోకములు మాసానంతరము చెప్పబడుటచే నవి రెండును సమానమైనను,'అర్చిషోకహరహ్న ఆపూర్యమాణపక్షమాపూర్యమాణపక్షాద్యాన్ షడుదఙ్ఙేతిమాసాంస్తాన్'ఇత్యాది శ్రుతివాక్యములు బ్రహ్మవేత్తయగు పురుషుడు, అర్చిస్సునుండి అహస్సును పొందుననియు,అహస్సునుండి ఆపూర్యమాణపక్షమును ఉత్తరాయణమును ఇట్లు అర్చిరాదిమార్గమును చదువునపుడు న్యూనకాలములను ముందుగ చదివి, క్రమముగ అధికకాలములను చదువుటనుబట్టి ఇచ్చట న్యూనకాలమగు మాసము, దానికంటె నధికమగు సంవత్సరము నుపసంహరించుకొని ఆపై దేవలోకము నుపసంహరించుకొనుట యుక్తమని నిశ్చయింపబడుచున్నది.

వాజసనేయులు మరొకచోట, నీయర్చిరాదిని చెప్పుచు 'యదా వై పురుషోఽస్మాల్లోకాత్ప్రైతి స వాయుమాగచ్ఛతి తస్మై స తత్ర విజిహీతే యథా రథచక్రస్య ఖం తేన స ఊర్ధ్వమాక్రమతే స ఆదిత్యమాగచ్ఛతి'అనువాక్యమున ఈలోకమునుండి పైకిపోవునపుడు జీవుడు వాయువునుబొంది దానియందు రథచక్రముయొక్క బెజ్జమంత అవకాశమునుబొంది వాయువుతో జేరి పైకిపోయి ఆదిత్యుని బొందుచున్నాడనుటచే వాయువు ఆదిత్యునికి పూర్వమందుండునదిగ పఠించుచున్నారు.

కౌషీతకులు ఈసందర్భమున 'స ఏతం దేవయానం పంథాన మాపద్యాగ్నిలోకమాగచ్ఛతి స వాయులోకం'అనువాక్యమున, బ్రహ్మవేత్త దేవయానమార్గమున అగ్నిలోకమనబడు అర్చిస్సునుబొంది వాయువును పొందుచున్నాడని పఠించుచున్నారు. ఇందొక సందియము-

సంశయము- కౌషీతకశ్రుతియందు చెప్పినప్రకారము వాయువును అర్చిస్సునకు తరువాత నుండునదిగ తెలియవలెనా? లేక వాజసేయులుచెప్పినట్లు ఆదిత్యునికి పూర్వమున్నట్లు తెలియవలెనా?

ఆక్షేపము- కౌషీతకులు అర్చిస్సునకు తరువాత వాయువును చెప్పుటచే వాయువును అర్చిస్సునకు అనంతర ముండునదిగ తెలియ దగును:

నిర్ణయము- ఇట్లు తెలియుటకు ఇంతకంటె వేరొక కారణమెద్ధియును లేదు. ఇట్లు కేవలము పాఠక్రమమునుబట్టి వాయుస్థానమును నిశ్చయించుటకంటె బృహదారణ్యకమున ఈ జీవుడు వాయువును ఆధారముచేసుకొని పైకిపోయి ఆదిత్యుని పొందుచున్నాడనుటచే పైననుండు ఆదిత్యుని బొందుటకు వాయువు నీ పురుషునికి సాధనభూతమైనదనితెలియుటచే నీహేతువుచే వాయువు ఆదిత్యునికంటె పూర్వమున్నదిగ తెలియదగును. ఇంతకుముందు దేవలోకమును సంవత్సరమునకనంతరముండునదిగ తెలియవలెనని నిశ్చయింపబడినదిగాన దేవలోకమును,వాయువును సంవత్సరాదిత్యుల మధ్యను, అనగా సంవత్సరమునకనంతరమున ఆదిత్యునకు పూర్వమునను ఉండునని ఏర్పడుచున్నది. ఇందొక సందియము గలదు.

సంశయము- దేవలోకమును వాయువును భిన్నములా? అగుచో బ్రహ్మవేత్త తన యిష్టమొచ్చినట్లు దేవలోకమునుపొంది వాయువును, వాయువునుపొంది దేవలోకమును, తన యిష్టమొచ్చి నట్లు పొందవలెను. లేక దేవలోకమన్నను వాయువన్నను ఒక్కటియే అగుచో, నీ బ్రహ్మవేత్త సంవత్సరమునుపొంది అటనుండి వాయువును పొందవలెను.

పూర్వపక్షము- దేవలోకమును వాయువును భిన్నపదార్థములు. ఏలనన, దేవలోకమనియు వాయువనియు వేరుప్రసిద్ధి గలదు. 'తేన స ఊర్ధ్వమ్'(బృ.) జీవుడు వాయువుతోకూడ పైకి పోవుచున్నాడనుచోట పైకిపోవుటను చెప్పటచేతను 'దేవలోకాత్'(ఛా.)దేవలోకమునుండి అను పంచమీవిభక్తివల్లను, దేవలోకమనియు వాయువనియు, రెండు భిన్నపదార్థములు సంవత్సర ఆదిత్యులకు మధ్యనున్నట్లు శ్రుతివల్ల తెలియుచున్నది. మరియు జీవుడు ఊర్ధ్వముననుండు ఆదిత్యుని పొందుటకు వాయువు సాధనమగుచున్నదని ఇట్లు వాయువుయొక్క స్థానము ఆదిత్యునికి పూర్వముండుదానినిగ నిశ్చయించుచు వాజసనేయశ్రుతియందు తెలియుచున్నది. ప్రస్తుతమున జీవుడు దేవలోకమును వాయువునున్ను పొందునట్టి క్రమమును నిశ్చయించువిశేషము శ్రుతులయందు వినపడదు. కావున బ్రహ్మవేత్త తన యిష్టమొచ్చినట్లు దేవవాయులోకములను పొందుచున్నాడనగా,

సిద్ధాంతము- దేవలోకమనగా దేవతయొక్క లోకమని అర్థము. ఇది దేవతలోకమని నిర్దేశములేకుండుటచే సామాన్యనిర్దేశముచే నీదేవలోకశబ్దము వాయువునే తెల్పుచున్నది. మరియు 'స వాయుమభిగచ్ఛతి త స్మై స తత్రేతి'అనువాక్యమున వాజసనేయులట్టి వాయువునే విశేషనిర్దేశముచే తెల్పుచున్నారు. ఇందుచే దేవలోకశబ్దము సామాన్యనిర్దేశముచేత వాయుశబ్దము విశేషనిర్దేశముచేత వాయువునే తెల్పుటవలన దేవలోక వాయుశబ్దములచే వాయువొక్కటియే తెల్పబడినదని సిద్ధము. కనుక బ్రహ్మవేత్త సంవత్సరమునుండి వాయువును పొందుననుట యుక్తము. కౌషీతకులు అగ్నిని అగ్నిలోకమనెడు వాయువును వాయులోకమనిరి. వారి పాఠమున 'వాయుశ్చాసౌ లోకశ్చ' అనువ్యుత్పత్తినిబట్టి వాయులోకమనగా వాయువనియే అర్థము. మరియు ఈ వాయువు 'యో యం పవత ఏష దేవానాం గృహాః'అనుచోట్ల దేవగృహమని చెప్పబడెను. (వాయ్వధికరణము ముగిసెను-2)

148. వరుణాధికరణమ్ 4-3-3

511. తటితోऽధివరుణస్సంభవాత్ 4-3-3.

టీ:- తటితః = విద్యుత్తుకంటే, అధి = పైని, వరుణః = వరుణుడు, (సంబధ్యతే = సంబంధించును ఏలనన) సంభవాత్ = విద్యుద్వరుణులకు సంబంధముండుటవలన.

తా:- విద్యుత్తు మేఘోదయమునందుండునదగుటచే దానికి వరుణునితో సంబంధము గలదు. కావున విద్యుత్తునకు తర్వాత వరుణుడు అర్చిరాదిమార్గమున సంబంధించును.

కౌషీతకినాం 'స ఏతం దేవయానం పన్థానమాపద్యాగ్నిలోకమాగచ్ఛతి స వాయులోకం స వరుణ లోకం స ఆదిత్యలోకం స ఇన్ద్రలోకం స ప్రజాపతిలోకం స బ్రహ్మలోకమి'త్యత్రాగ్నిలోకశబ్దస్యార్చిః పర్యాయత్వేన ప్రాథమ్యమవిగీతమ్. వాయోశ్చ సంవత్సరాదూర్ధ్వం నివేశ ఉక్తః. ఆదిత్యస్యాప్యత్ర ప్రాప్తపాఠక్రమబాధేన 'దేవలోకాదాదిత్య మాదిత్యా ద్వైద్యుతమి'తి వాజసనేయకోక్తశ్రుతిక్రమా ద్దేవలోకశబ్దాభిహితాద్వాయోరుపరి నివేశసిద్ధిః. ఇదానీం వరుణేన్ద్రాదిషు చిన్తా. కిమేతే వరుణాదయో యథాపాఠం వాయోరూర్ధ్వం నివేశయితవ్యాః, ఆహోస్విద్విద్యుతోఽధీతి విశయే అర్చిః ప్రభృతిషు సర్వేషు 'అర్చిషోఽహరి'త్యాది శ్రుతిక్రమోపరోధాద్విద్యుతః పరస్తాచ్చ 'తత్పురుషోఽమానవస్స ఏనాన్ బ్రహ్మ గమయతీ'తి విద్యుత్పురుషస్య బ్రహ్మగమయితృత్వ శ్రవణాచ్చ సర్వత్రావకాశాభావేనాప్రాప్తౌ చ ఉపదేశావైయర్థ్యాయావశ్యం కస్యచిద్బాధ్యత్వే పాఠక్రమానురోధేన వాయోరనన్తరం వరుణో నివేశయితవ్యః. వాయ్వాదిత్యయోః క్రమస్య బాధితత్వేనేన్ద్రప్రజాపతీ అపి హ్యత్రైవ నివేశయితవ్యౌ.

ఇతి ప్రాప్త ఉచ్యతే తటితోఽధి వరుణ ఇతి. వరుణస్తావద్విద్యుత ఉపరిష్టాన్నివేశయితవ్యః కుతః? సంబన్ధాత్. మేఘోదరవర్తిత్వాద్విద్యుతో వరుణేన సంబన్ధో లోకవేదయోః ప్రసిద్ధః. ఏత దుక్తం భవతి- వరుణాదీనాముపదేశావైయర్థ్యాయ క్వచిన్నివేశయితవ్యత్వే సతి పాఠక్రమాదర్థక్రమస్య బలీయస్త్వాద్విద్యుతోఽధి వరుణో నివేశయితవ్యః. తతశ్చామానవస్య గమయితృత్వం వ్యవధానసహమిత్యవగమ్యతే. తస్య చ వ్యవధానసహత్వాదిన్ద్రాదే శ్చోపదిష్టస్యావశ్యనివేశయితవ్యస్య వరుణాదుపర్యుపదిష్టత్వాదాగన్తూనామన్తే నివేశయితవ్యత్వాచ్చ వరుణాదుపరీన్ద్రాదిర్నివేశయితవ్య ఇతి.3. (ఇతి వరుణాధికరణమ్-3)

శ్రీ.భా:- కౌషీతకులు ఈ అర్చిరాదిమార్గమును గూర్చి చెప్పునపుడు 'స ఏతం దేవయానం పంథానమాపద్యాగ్నిలోకమాగచ్ఛతి స వాయులోకం స వరుణలోకం స ఆదిత్యలోకం స ఇంద్రలోకం స ప్రజాపతిలోకం స బ్రహ్మలోకం'(కౌ1-3) అనువాక్యముచే ఆ బ్రహ్మవేత్త దేవయానమార్గము నవలంబించి అగ్నిలోకమును చేరుచున్నాడు. ఆపై నతడు వాయులోకమును, వరుణలోకమును, ఆదిత్యలోకమును ఇంద్రలోకమును, ప్రజాపతిలోకమును, మరియు బ్రహ్మలోకము చేరుచున్నాడు, అని చదువుచున్నారు.

అగ్నిలోకమనగా అర్చిస్సుగాన, ఈ శ్రుతి అగ్నిలోకమును అన్నిటికంటె ముందుగ చెప్పవచ్చును.సంవత్సరమునకు తరువాత వాయువున్నట్లు తెలియవలెనని ముందుగనే చెప్పబడెను. ఈ కౌషీతక శ్రుతియందు వాయులోకానంతరము వరుణలోకము చెప్పబడినను, ఈక్రమము బాధింపబడి 'దేవలోకాదాదిత్య మాదిత్యాచ్చంద్రమసమ్' (బృ.8-2-15)అను వాజసనేయశ్రుతియందు చెప్పబడిన క్రమమున దేవలోకమనబడు వాయువునకు అనంతరము ఆదిత్యుడున్నట్లు సిద్ధము. ఇట్లుండ, వరుణేంద్రాదిలోకములనుగూర్చి యొక సందియము.

సంశయము- కౌషీతకశ్రుతియందు చెప్పినట్లు వరుణాదిలోకములను వాయువునకు అనంతరముండువానినిగ తెలియుట యుక్తమా? లేక, వీనిని విద్యుత్తునకు అనంతరము ఉండునవిగా తెలియుట యుక్తమా?

పూర్వపక్షము- ఈ వరుణాదులను, కౌషీతకశ్రుతిప్రకారము వాయువునకు అనంతరముగ తెలిసికొనినచో, ఛందోగులు 'అర్చిషోఽహం'(ఛా. 4-15-5) ఇత్యాదివాక్యమున చెప్పినట్టి అర్చిరాదుల క్రమమునకు భంగమువచ్చును. మరియు వారు, 'తత్పురుషోఽమానవస్సఏనాన్ బ్రహ్మగమయతి'అనువాక్యమున విద్యుత్పురుషుడు బ్రహ్మవేత్తను పరబ్రహ్మయొద్దకు తీసికొనిపోవుచున్నాడు, అనుటచే అవి విద్యుత్తునకు అనంతరము ఉండునవి అగుటకు వ్యవధానములేదు. కావున ఈ వరుణాదులను అర్చిరాదిమార్గక్రమమున

ఉపసంహరించుకొనుటకు అవకాశము లేదు. ఇట్లవకాశములేదని వీనిని అర్చిరాదిమార్గమున ఉపసంహరించుకొనకుంటిమా, వీని నీ అర్చిరాదిమార్గమున పఠించునట్టి కౌషీతక(శ్రుతి నిరర్థకమగును. ఇట్లే రెండువిధములగు (శ్రుతులలో ఒకదానిననుసరించిన రెండవది బాధింపబడునుగాన కౌషీతకుల పాఠమునుబట్టి వాయువునకు తర్వాత వరుణుని ఉపసంహరించుకొందము. ఇట్లు ఉపసంహరించుకొనుటచే వాయ్వాదిత్యుల స్థానములనుగూర్చి ఛందోగులుచెప్పిన (క్రమము తప్పినదెట్లును తప్పినదేగాన, ఈవరుణుని కనంతరము ఇంద్రప్రజాపతులనుగూడ ఉపసంహరించుకొందమనిన,

సిద్ధాన్తము- వరుణుడు విద్యుత్తునకు తరువాత ఉండువాడని చెప్పదగును. ఏలనన, విద్యుత్తు మేఘగర్భమైనదిగాన, వరుణునికి విద్యుత్తుతో సంబంధముగలదు. ఈ విషయము లోకమున వేదములందును ప్రసిద్ధమైయున్నది. కౌషీతకులు దేవయానమార్గ(క్రమమునుగూర్చి చెప్పునపుడు వరుణేంద్రాదులనుగూడ చెప్పుచుండిరిగాన, వారి (శ్రుతివ్యర్థముకాకుండుటకై ఆ వరుణాదులను దేవయానమార్గమున యెచ్చటనైనను ఉపసంహరించుకొనుట అవసరము. ఇందులకై కౌషీతకుల కేవల పాఠ(క్రమమునుబట్టి వరుణుని వాయువునకు అనంతరము ఉండు వానినిగ ఉపసంహరించుకొనుటకంటె అర్థ(క్రమమునుబట్టి విద్యుల్లోకమునకు తరువాత ఉండు వానినిగ ఉపసంహరించుకొనుట యుక్తము. పాఠ(క్రమమునకంటె అర్థ(క్రమము ఎక్కువ బలమైనది గదా.

కావున అమానవపురుషుడు విద్యుత్తును పొందిన జీవుని పర(బ్రహ్మయొద్దకు గొనిపోవుటలో కొంత వ్యవధానమున్నట్లు తెలియుచున్నది. ఇందుచే కౌషీతకులచే అర్చిరాదిమార్గ(క్రమమున చెప్పబడినవగుటచే తప్పక అర్చిరాదిమార్గమున ఉపసంహరించుకొనవలసినవగుటచే అచ్చట వరుణుని తరువాత చెప్పబడినవగుటచేతను, ఆగంతుకులను చివరకు ఉంచుట సహజము కనుకను ఇంద్రప్రజాపతులను వరుణునికి తరువాతి వారుగ చెప్పుకొనవలెను. (వరుణాధికరణము ముగిసెను- 3.)

149. ఆతివాహికాధికరణమ్ 4-3-4

512. ఆతివాహికాస్తల్లిఙ్గాత్. 4-3-4.

టీ:- (ఏతే = ఈ అర్చిరాదులు ఆతివాహికాః = తీసికొనిపోవువారు, భవితుమర్హంతి = కాదగియున్నారు. ఏలననగా) తల్లింగాత్ = (శ్రుతియందు పొందించుట అను సూచన యుండుటచే.

తా:-ఈ అర్చిరాదులు దేవయానమార్గముననుండు గుర్తులా?లేక భోగభూములా?లేక (బ్రహ్మమును పొందించెడివారా?

ఇదమిదానీం చిన్త్యతే- కిమర్చిరాదయో మార్గచిహ్నభూతాః, ఉత భోగభూమయః, అథవా విదుషాం బ్రహ్మ ప్రేప్సతామతివోఢార ఇతి. కిం తావద్యుక్తమ్?మార్గచిహ్నభూతా ఇతి. కుతః? ఉపదేశస్య తథావిధత్వాత్. దృశ్యతే హి లోకే గ్రామాదీన్ ప్రతిగన్తౄణామేవం విధో(ద్రై)దేశికైరుపదేశః- ఇతో నిష్క్రమ్యాముకం వృక్షమముకాం నదీమముకం చ పర్వతపార్శ్వం గత్వాముకం గ్రామం గచ్ఛేతి. అథవా- భోగభూమయ ఏతాస్స్యుః, కాలవిశేషతయా ప్రసిద్ధానామహరాదీనాం మార్గచిహ్నత్వానుపపత్తేరన్యస్య చ మార్గచిహ్నభూతస్యైతేషామనభిధాయకత్వాత్. భోగభూమిత్వం చ 'ఏత ఏవ లోకా యదహోరాత్రాణ్యర్థమాసామాసా ఋతవస్సంవత్సరా'ఇత్యహరాదీనాం లోకత్వ వచనాదుపపద్యతే. అత ఏవ చ కౌషీతకినః 'అగ్నిలోకమాగచ్ఛతీ'త్యాదినా లోకశబ్దానువిధానేనార్చిరాదీన్ పఠన్తీతి. ఏవం ప్రాప్తే బ్రూమః- **ఆతివాహికా** ఇతి.విదుషామతివాహే పరమపురుషేణ నియుక్తా **ఆతివాహికాః** దేవతావిశేషా ఏతేఽర్చిరాదయః కుతః? తల్లింగాత్-**అతివహనలిఙ్గాత్**. **అతివహనం** హి గన్తౄణాం గమయితృత్వమ్. తచ్చ 'తత్పురుషోఽమానవస్స ఏనాన్ బ్రహ్మగమయతీ'త్యుపసంహారే శ్రూయమాణం పూర్వేషామప్య విశేషశ్రుతానాం స ఏవ సంబన్ధఇతి గమయతి. వదన్తి చార్చిరాదయశ్శబ్దాః అర్చిరాద్యాత్మభూతానభిమానిదేవతావిశేషాన్. 'తం పృథివ్యబ్రవీది'తివత్.4.

పూర్వపక్షము- అర్చిరాదులనగా, దేవయానమార్గమునందలి గుర్తులనుట యుక్తము. ఉపదేశవిధమునుబట్టిగూడ ఇట్లే తెలియుచున్నది. గ్రామాంతరమునకు పోవువారిని ఇట్లుపోయి ఈవృక్షసమీపమునకు పొమ్ము, ఆపై ఈ నదీతీరమునకు పొమ్ము, ఆపై ఈ కొండ ప్రక్కగ పొమ్ము అని గదా లోకమున చెప్పుచుందుము.

అట్లుగాక, అర్చిరాదులనగా భోగస్థానములైననుగావచ్చును. ఏలనన దినము పక్షము మొదలగునవి కాలవిశేషముగ లోకమున ప్రసిద్ధము, కావున అవి మార్గమునందలి గుర్తులు గాని వాని నామములుగాని కావు. అవి భోగభూములని చెప్పుట యుక్తము. కావుననే తైత్తిరీయులు 'ఏత ఏవ లోకా యదహోరాత్రాణ్యర్ధమాసా ఋతవస్సంవత్సరాః'అనువాక్యముచే అహోరాత్రములు పక్షములు మాసములు మొదలగువాని లోకములుగ చెప్పుచున్నారు. అట్లే కౌషీతకులు దేవయానమును 'అగ్నిలోకమాగచ్ఛతి'అనువాక్యమున అగ్న్యాదులను లోకములుగ, చెప్పియున్నారనిన,

సిద్ధాన్తము- అట్లు చెప్పరాదు. అర్చిరాదులనగా బ్రహ్మవేత్తలను పరబ్రహ్మమువద్దకు చేర్చుటకై భగవానునిచే నియమింపబడిన దేవతలు. ఆతివహనమనగా పోవువారిని తీసుకుపోవుటగదా. 'తత్పురుషోऽమానవస్స ఏనాన్బ్రహ్మగమయతి'అను శ్రుతివాక్యము విద్యుత్తుపురుషుడు ఈబ్రహ్మవేత్తలను బ్రహ్మమునుపొందించు చున్నాడని చివర చెప్పుటచేత ఇంతకుముందు చెప్పిన అర్చిరాదులును అట్టివారే. కనుక 'తం పృథివ్యబ్రవీత్' అనుచోట పృథివ్యాదిశబ్దములు అభిమానిదేవతలను తెల్పునట్లు 'అర్చిషోऽహః'ఇత్యాదుల అర్చిస్సుమొదలగు శబ్దములు అర్చిరాద్యభిమాని దేవతలను తెల్పును.

యద్యేవం 'తత్పురుషో మానవస్స ఏనాన్ బ్రహ్మ గమయతీ'తి వైద్యుతస్యైవ పురుషస్య బ్రహ్మగమయితృత్వశ్రుతేర్విద్యుతః పరేషాం వరుణాదీనాం కథమాతివాహికత్వేనాన్వయ ఇత్యత్రాహ-

అవ:- ఐనను, 'తత్పురుషోऽమానవస్స ఏనాన్ బ్రహ్మగమయతి'అను శ్రుతివాక్యము, విద్యుత్పురుషుడు మాత్రమే ఈ బ్రహ్మవేత్తలను పరబ్రహ్మమువద్దకు తీసికొనిపోవుచున్నాడనుటచే నిందువలన విద్యుత్తున కనంతరము చెప్పబడు వరుణాదులీబ్రహ్మవేత్తలను బ్రహ్మమువద్దకు తీసుకొనిపోవువారు కారే? యనెడి శంకను పరిహరించుటకై-

513. వైద్యుతేనైవ తతస్తచ్ఛ్రుతేః. 4-3-5.

టీ:-తతః = విద్యుత్ప్రాప్త్యనంతరము, వైద్యుతేనైవ = విద్యుల్లోకవర్తియగు అమానవ పురుషుని చేతనే, (బ్రహ్మవేత్త తీసికొనిపోబడుచున్నాడు) తచ్ఛ్రుతేః = అట్లు శ్రుతి చెప్పుటవలన.

తా:-విద్యుత్తును బొందిన తర్వాత తల్లోకవర్తియగు అమానవపురుషుని చేతనే బ్రహ్మవేత్తలు తీసుకొనిపోబడుచుండిరని శ్రుతివలన తెలియుచున్నది.

తతః- విద్యుత ఉపరి. వైద్యుతేన- అమానవేనైవాతివాహికేన విదుషామాబ్రహ్మప్రాప్తేర్గమనమ్ కుతః తచ్ఛ్రుతేః- 'స ఏనాన్ బ్రహ్మ గమయతీ'తి తస్యైవ గమయితృత్వశ్రుతేః. వరుణాదయస్త్వనుగ్రాహకా ఇతి తేషామప్యాతివాహికత్వేనాన్వయో విద్యుత ఏవ (ఇతి ఆతివాహికాధికరణమ్-4)

శ్రీ.భా:- 'స ఏనాన్ బ్రహ్మగమయతి'అను శ్రుతివాక్యము విద్యుత్పురుషుడు ఈబ్రహ్మవేత్తలను బ్రహ్మసమీపమునకు తీసుకొనిపోవుచున్నాడని చెప్పుటచే బ్రహ్మప్రాప్తివరకును విద్యుత్పురుషుడే బ్రహ్మవేత్తను తీసుకొనిపోవువాడని తెలియుచున్నది. ఐనను వరుణాదులునుతోడ్పడుచున్నారుగాన వీరలును విద్యుత్పురుషునిద్వారా బ్రహ్మవేత్తను బ్రహ్మమువద్దకుదోడ్కొనిపోవువారే. (ఆతివాహికాధి కరణము ముగిసెను-4.)

150. కార్యాధికరణమ్ 4-3-5

514. కార్యం బాదరిరస్య గత్యుపపత్తేః-4-3-6.

టీ:- కార్యం = హిరణ్యగర్భుని, (ఉపాసీనాన్ = ఉపాసించువారలను అర్చిరాదిః = అర్చిరాదిగణము నయతి = . తీసుకొనిపోవుచున్నది, ఇతి = అని) బాదరిః = బాదరిఆచార్యులు (మన్యతే = తలచుచున్నాడు, ఏలనన) అస్య = హిరణ్యగర్భుని ఉపాసించువానికి, గత్యుపపత్తేః = గమనము ఉపపన్నమగుటవలన.

తా:- అర్చిరాది గణము కార్యమగు హిరణ్యగర్భుని ఉపాసించువానిని తీసుకొనిపోవుచున్నదని బాదరి తలచుచున్నాడు. హిరణ్యగర్భుడు అపరిచ్ఛిన్నుడగుటచే వానిని ఉపాసించువానికి దేశాంతర గమనము తగినదే.

అర్చిరాదినైవ గచ్ఛతి విద్వాన్ అర్చిరాదిరమానవాన్తశ్చ గణ ఆతివాహికో విద్వాంసం బ్రహ్మ గమయతీత్యుక్తమ్. ఇదమిదానీం చిన్త్యతే-కిమయమర్చిరాదికో గణః కార్యం హిరణ్యగర్భముపాసీనాన్నయతి, ఉత పరమేవబ్రహ్మోపాసీనాన్, అథ పరంబ్రహ్మోపాసీనాన్, ప్రత్యగాత్మానం బ్రహ్మాత్మకతయోపాసీనాంశ్చేతి విశయే కార్యముపాసీనానేవ గమయతీతి బాదరిరాచార్యో మన్యతే. కుతః? అస్య- హిరణ్యగర్భముపాసీనస్యైవ గత్యుపపత్తేః న హి పరిపూర్ణం సర్వజ్ఞం సర్వగతం సర్వాత్మభూతం పరంబ్రహ్మోపాసీనస్య తత్ప్రాప్తయే దేశాన్తరగతిరుపపద్యతే, ప్రాప్తత్వాదేవ. నిత్యప్రాప్తపరబ్రహ్మవిషయా విద్యానివృత్తిమాత్రమేవ హి పరవిద్యాకార్యమ్. కార్యం తు హిరణ్యగర్భరూపం బ్రహ్మోపాసీనస్య పరిచ్ఛిన్నదేశవర్తిప్రాప్యప్రాప్త్యర్థం గమనముపపద్యతే. అతోఽర్చిరాదిరాతివాహికగణస్తమేవ నయతి.6.

-పూర్వాధికరణ సంబంధము-

శ్రీ.భా:-వేదవేత్తయగు పురుషుడు, అర్చిరాదిమార్గముననే పోవుచున్నాడనియు, అర్చిస్సు మొదలు అమానవునివరకును చెప్పబడిన అర్చిరాదిగణము జీవుని తీసుకొనిపోవువారనియు, వారు బ్రహ్మవేత్తను బ్రహ్మయొద్దకు తీసుకొనిపోవుచున్నారనియు చెప్పబడెను. ఇందొక విచారము గలదు.

సంశయము- ఈఅర్చిరాదిగణము పరబ్రహ్మచే సృజింపబడిన చతుర్ముఖబ్రహ్మను (హిరణ్యగర్భుని) ఉపాసించువారలను తీసుకొనిపోవుచున్నదా? లేక పరబ్రహ్మను నుపాసించువారిని తీసుకొనిపోవుచున్నదా? లేక ప్రత్యగాత్మను బ్రహ్మాత్మకముగ ఉపాసించువారలను తీసుకుపోవుచున్నదా?

పూర్వపక్షము- శ్రీబాదరాచార్యుని మతము- పరబ్రహ్మముచే సృజింపబడిన హిరణ్యగర్భుని (చతుర్ముఖబ్రహ్మను) ఉపాసించువారిని మాత్రమే ఈ అర్చిరాదిగణము తీసుకొనిపోవుచున్నదని బాదరాచార్యుని మతము. ఏలననగా, హిరణ్యగర్భుని ఉపాసించువాడు మాత్రమేదేశాంతరమునకుపోవుట సంభవముగాని, పరిపూర్ణుడును, సర్వజ్ఞుడును, సర్వగతుడును, సర్వాత్మభూతుడగు పరబ్రహ్మమును ఉపాసించువాడు దేశాంతరమునకు పోనక్కరలేదు. వాడున్నచోటనే పరబ్రహ్మమును పొందియున్నాడుగదా. నిత్యము పరబ్రహ్మను పొందునట్టి ఈ బ్రహ్మవేత్తయొక్క అవిద్యను పోగొట్టుటయే బ్రహ్మవిద్యవల్ల ప్రయోజనము. పరబ్రహ్మచే సృజించబడిన హిరణ్యగర్భుడు (చతుర్ముఖబ్రహ్మ) పరబ్రహ్మమువలె సర్వత్ర యుండక ఒకచోట మాత్రమే యుండువాడుగాన అట్టివాని నుపాసించువాడు వానిని పొందుటకై దేశాంతరమునకు పోవుటతగును. కనుక అర్చిరాదిగణమట్టిహిరణ్యగర్భుని ఉపాసించువారిని మాత్రమే తీసుకొనిపోవుచున్నదనుట యుక్తము.

515. విశేషితత్వాచ్చ4-3-7

టీ:- విశేషితత్వాత్- చ = (గంతవ్యబ్రహ్మము బహువచనాదులచే శ్రుతియందు) విశేషింపబడుటవలన (హిరణ్యగర్భుని ఉపాసించునట్టివారినే అమానవుడు తీసుకొనిపోవుచున్నాడు.)

తా:- 'బ్రహ్మలోకాన్ గమయతి'అనుశ్రుతివాక్యమున లోకాన్ అనుబహువచనముచే లోకశబ్దముచేతనున్న లోకవిశేషవర్తియగు హిరణ్యగర్భుని ఉపాసించువారినే అమానవుడు తీసుకొనిపోవుచున్నట్లు తెలియుచున్నది.

'పురుషోऽమానవ ఏత్య బ్రహ్మలోకాన్గమయతీ'తి లోకశబ్దేన బహువచనేన చ లోకవిశేషవర్తినం హిరణ్యగర్భముపాసీనమేవామానవో గమయతీతి విశేష్యతే. కిం చ, 'ప్రజాపతేస్సభావేశ్మ ప్రపద్య'ఇతి కార్యస్య హిరణ్యగర్భస్య సమీపగమనమర్చిరాదినా గతో భిసన్ధత్తే. 7.

శ్రీ.భా:- 'పురుషోऽమానవ ఏత్య బ్రహ్మలోకాన్ గమయతి' బ్రహ్మవేత్తలను అమానవుడు బ్రహ్మలోకమును పొందించుచున్నాడను శ్రుతియందు లోకశబ్దముచేతను, బ్రహ్మలోకాన్ అనుబహువచనముచేతను, లోకవిశేషముననుండు హిరణ్యగర్భుని ఉపాసించువారినిమాత్రమే అమానవుడు తీసుకొనిపోవుచున్నాడని సూచితము. మరియు 'ప్రజాపతేస్సభాం వేశ్మ ప్రపద్యే'ప్రజాపతియొక్క సభనున్ను, గృహమునున్ను పొందితిని, అను శ్రుతిచే అర్చిరాదిమార్గమున ప్రయాణించువాడు కార్యభూతుడగు హిరణ్యగర్భుని పొందినట్లు తలచుకొనుచున్నాడని తెలియుచున్నది.

నన్వేవం 'తత్పురుషోऽమానవస్స ఏనాన్ బ్రహ్మ గమయత'త్యయం నిర్దేశోనోపపద్యతే; హిరణ్యగర్భనయనే హి స ఏనాన్ బ్రహ్మాణం గమయతీతి నిర్దేష్టవ్యం స్యాత్. అత ఆహ-

అవ:- 'బ్రహ్మన్'శబ్దము పరబ్రహ్మవాచకమగునపుడు నపుంసకలింగమందును, హిరణ్యగర్భవాచకమగునపుడు పుంలింగమునందును ప్రయోగింపబడుచున్నది. ఇట్లుండ అర్చిరాదిగణము బ్రహ్మవేత్తను హిరణ్యగర్భునియొద్దకు తీసుకొనిపోవుచున్నదన్నచో 'తత్పురుషోऽమానవస్స ఏనాన్ బ్రహ్మ గమయతి'అనుశ్రుతివాక్యమున బ్రహ్మన్ శబ్దము పుంలింగమున ప్రయోగింపబడినదై 'బ్రహ్మగమయతి'అనుటకు బదులు 'బ్రహ్మాణం గమయతి'అనవలసి వచ్చునేయని శంకింపగా, దానిని పరిహరించుటకై-

516. సామీప్యాత్తు తద్వ్యపదేశః 4-3-8

టీ:- తు = శంక తగినదికాదు (ఏలననగా) సామీప్యాత్ = పరబ్రహ్మ సామీప్యమువలన, తద్వ్యపదేశః = (హిరణ్యగర్భుని తెల్పుటకై) నపుంసకలింగమగు బ్రహ్మన్ శబ్దము ప్రయోగించుట, (న విరుధ్యతే= విరోధింపదు.)

తా:- ఇట్లు శంకింపరాదు. హిరణ్యగర్భుడు పరబ్రహ్మముయొక్క సమీపముననుండుటచే వానిని తెల్పుటకై నపుంసకలింగ బ్రహ్మన్ శబ్దప్రయోగము విరోధింపదు.

'యో బ్రహ్మాణం విదధాతీ'తి హిరణ్యగర్భస్య ప్రథమజత్వేన బ్రహ్మసామీప్యాత్తస్య బ్రహ్మశబ్దేన వ్యపదేశ ఇతి గత్యనుపపత్తివిశేషణాదిభిరుక్తైర్హేతుభిర్నిశ్చీయతే ఇత్యర్థః.8.

శ్రీ.భా:-'యో బ్రహ్మాణం విదధాతి'అనుశ్రుతివాక్యము పరబ్రహ్మము హిరణ్యగర్భుని ముందు సృజించెనని తెల్పుచున్నది. కావున హిరణ్యగర్భుడు పరబ్రహ్మముయొక్క జ్యేష్ఠపుత్రుడగుటచే ఎల్లపుడు అతని సమీపమున ఉండువాడు. ఇట్టి పరబ్రహ్మ సాన్నిధ్యమునుబట్టి అతడు పరబ్రహ్మవాచకమగు నపుంసకలింగ బ్రహ్మన్ శబ్దముచే 'బ్రహ్మగమయతి'అనుశ్రుతివాక్యమున వ్యవహరింపబడినట్లు, పైన చెప్పిన గత్యనుపపత్తి మొదలగు కారణములచే నిశ్చయింపబడుచున్నది.

అథ స్యాత్- అర్చిరాదినా హిరణ్యగర్భప్రాప్తౌ 'ఏష దేవపథో బ్రహ్మపథ ఏతేన ప్రతిపద్యమానా ఇమం మానవమావర్తం నావర్తన్తే', 'తయోర్ధ్వమాయన్నమృతత్వమేతీ'త్యమృతత్వప్రాప్త్యపునరావృత్తివ్యపదేశోనోపపద్యతే, హిరణ్యగర్భస్య కార్యభూతస్య ద్విపరార్ధకాలావసానే వినాశశాస్త్రాత్, 'ఆబ్రహ్మ(భ)భువనాల్లోకాః పునరావర్తినోऽర్జునే'తి వచనాద్ధిరణ్యగర్భం ప్రాప్తస్య పునరావృత్తేరవర్జనీయత్వాత్- ఇతి; అత్రాహ-

అవ:- ఇట్లు దేవయానమున పోయినవాడు హిరణ్యగర్భుని పొందుచో 'ఏష దేవపథో బ్రహ్మపథ ఏతేన ప్రతిపద్యమానా ఇమం మానవమావర్తం నావర్తన్తే' అనుశ్రుతివాక్యము ఈమార్గము దేవపథమనియు, బ్రహ్మపథమనియు, చెప్పబడుచున్నది. ఈమార్గమున పోయినవారు మనుష్యలోకమునకు తిరిగిరారని

'తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి'అను శ్రుతివాక్య మీ సుషుమ్న నాడిగుండ పైకిపోయినవాడు అమృతత్వమును పొందుచున్నాడనియు, ఇట్లు అట్టివానికి అపునరావృత్తినిన్ని, అమృతత్వప్రాప్తినిన్ని చెప్పుట అసంభవమగునే? యన పరబ్రహ్మముచే సృజించబడిన ఈ హిరణ్యగర్భుడు ద్విపరార్థకాలావసానమున నశించుచున్నాడని శాస్త్రములు తెల్పుచున్నవి. మరియు, శ్రీభగవద్గీతయందు 'ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున'అను శ్లోకమున బ్రహ్మలోకపర్యంతముండునట్టి ఇతరలోకములకు పోయినవారికి పునరావృత్తికలుగునని చెప్పబడెను. ఇందుచే హిరణ్యగర్భుని పొందినవాడు తప్పక తిరిగి ఈ లోకమునకు వచ్చుచున్నాడని శంకింపగా దానిని పరిహరించుటకై-

517. కార్యాత్యయే తదధ్యక్షేణ సహాతః పరమభిధానాత్ 4-3-9

టీ:- కార్యాత్యయే = హిరణ్యగర్భుని లోకమునకు ప్రళయమువచ్చునపుడు, తదధ్యక్షేణ సహ = ఆ లోకాధ్యక్షుడగు హిరణ్యగర్భునితోగూడ బ్రహ్మవిద్యను సంపాదించుకొనిన(సః =ఉపాసకుడు), అతః పరమ్ = అంతకంటే విలక్షణమగు పరమపదమును, అభిధానాత్ = అనావృత్తి కథనము వలన,(ప్రాప్నోతి =. పొందుచున్నాడు)

తా:- హిరణ్యగర్భుని లోకమునకు ప్రళయము ఏర్పడునపుడు ఉపాసకుడు ఆ లోకాధ్యక్షుడగు హిరణ్యగర్భునితోగూడ బ్రహ్మవిద్యను సంపాదించి దానికంటే విలక్షణమగు పరమపదమును అనగా, పరబ్రహ్మమును పొందుచున్నాడు. ఇట్లు అనావృత్యాది శ్రుతివచనములచే తెలియుచున్నది.

కార్యస్య బ్రహ్మలోకస్యాత్యయే తదధ్యక్షేణ హిరణ్యగర్భేణాధికారికేణావసితాధికారేణ విదుషా సహ స్వయమపి తత్రాధిగతవిద్యః, అతః- కార్యాద్బ్రహ్మలోకాత్పరం బ్రహ్మప్రాప్నోతీత్యర్చిరాదినా గతస్యామృతత్వ ప్రాప్త్యపునరావృత్త్యభిధానాత్, 'తే బ్రహ్మలోకే తు పరాన్తకాలే పరామృతాత్పరి ముచ్యన్తి సర్వే।। ఇతి వచనాచ్చావగమ్యతే.9.

శ్రీ.భా:- కార్యభూతమగు బ్రహ్మలోకము ప్రళయమును పొందునపుడు హిరణ్యగర్భునితోగూడ బ్రహ్మవేత్తయు పరబ్రహ్మమును పొందును. దేవయానమున ప్రయాణించినవానికి పునరావృత్తి లేదనియు, అతడమృతత్వరూపమగు మోక్షమును పొందుచున్నాడని శ్రుతిచెప్పుటచే నిట్లు తెలియవచ్చుచున్నది. మరియు 'తే బ్రహ్మలోకే తు పరాన్తకాలే పరామృతాత్ పరిముచ్యన్తి సర్వే'(తై.నా.12) అనగా వారందరును ప్రళయమున ఉన్నతమగు అమృతత్వమును పొంది ముక్తులగుచున్నారని శ్రుతివాక్యములచే తెలియుచున్నది.

518. స్మృతేశ్చ 4-3-10

టీ:- స్మృతేశ్చ = స్మృతివలనను తెలియుచున్నది.

తా:- 'బ్రహ్మణా సహ తే సర్వే'ఉపాసకులు హిరణ్యగర్భునితోగూడ పరమపదము పొందుచున్నారని తెల్పుచున్నది

స్మృతేశ్చాయమర్థోఽవగమ్యతే. 'బ్రహ్మణా సహ తే సర్వే సంప్రాప్తే ప్రతిసంచరే, పరస్యాన్తే కృతాత్మానః ప్రవిశన్తి పరం పదమి'తి. అతః కార్యముపాసీనమేవార్చిరాదికో గణో నయతీతి బాదరేర్మతమ్.10.

శ్రీ.భా:- ఈ అర్థము స్మృతివలనను తెలియుచున్నది. ఎట్లన 'బ్రహ్మణా సహ తే సర్వే సంప్రాప్తే ప్రతిసఞ్చరే పరస్యాన్తే కృతాత్మానః ప్రవిశన్తి పరంపదమ్'అనుశ్రుతివాక్యము మహాప్రళయమున హిరణ్యగర్భ ఆయుర్దాయ అవసానమునవారు ఆత్మసాక్షాత్కారముగలవారై ఆహిరణ్యగర్భునితోగూడ పరమపదమును పొందుదురని చెప్పుచున్నది. కనుక హిరణ్యగర్భుని ఉపాసించువానిని మాత్రము అర్చిరాదిగణము తోడ్కొనిపోవుచున్నదని శ్రీబాదరి ఆచార్యులుతలంచిరి.

అత్ర జైమినిః పక్షాన్తరపరిగ్రహేణ ప్రత్యవతిష్ఠతే-

అవ:- ఇచ్చట జైమిని తమ మతమును తెల్పుచున్నాడు.

519. పరం జైమినిర్ముఖ్యత్వాత్ 4-3-11

టీ:- పరమ్ = పరబ్రహ్మమును (ఉపాసీనాన్ = ఉపాసించువారిని గమయతీతి = అర్చిరాదిగణము తీసుకొనిపోవుచున్నదని) జైమినిః = జైమిన్యాచార్యుడు (మన్యతే = తలచుచున్నాడు. ఏలననగా) ముఖ్యత్వాత్ = (బ్రహ్మశబ్దమునకు పరబ్రహ్మము)ముఖ్యార్థమగుటవలన.

తా:- 'స ఏనాన్ బ్రహ్మగమయతి'అనుచో 'బ్రహ్మ'శబ్దము ముఖ్యముగ పరబ్రహ్మను తెల్పునదగుటచే అర్చిరాదిగణము పరబ్రహ్మమును ఉపాసించువారినిమాత్రము తీసుకొనిపోవు చున్నదని జైమిని తలచుచున్నాడు.

పరం బ్రహ్మోపాసీనానర్చిరాదిర్నయతీతి జైమినిరాచార్యో మన్యతే. కుతః? ముఖ్యత్వాత్- 'తత్పురుషోऽమానవస్స ఏనాన్ బ్రహ్మ గమయతీ'తి బ్రహ్మశబ్దస్య పరస్మిన్నేవ బ్రహ్మణి ముఖ్యత్వాత్. ప్రమాణాన్తరేణ కార్యత్వనిశ్చయే సత్యేవ హి లాక్షణికత్వం యుక్తమ్. న చ గమనానుపపత్తిః ప్రమాణమ్, పరస్య బ్రహ్మణస్సర్వగతత్వేऽపి విదుషో విశిష్టదేశగతస్యైవావిద్యానివృత్తిశాస్త్రాత్. యథా హి విద్యోత్పత్తిర్వర్ణాశ్రమ ధర్మశౌచాచారదేశకాలాద్యపేక్షా 'తమేతం వేదానువచనేనే'త్యాది శాస్త్రాదవగమ్యతే. తథా నిశ్శేషావిద్యానివర్తన రూపవిద్యానిష్పత్తిరపి విశిష్టదేశగతిసాపేక్షేతి గతిశాస్త్రాదవగమ్యతే. విదుష ఉత్క్రాన్తిప్రతిషేధాది తు పూర్వమేవ పరిహృతమ్. యత్తు 'బ్రహ్మలోకాని'తి లోకశబ్దబహువచనాభ్యాం విశేషణాత్కార్యభూతహిరణ్యగర్భప్రతీతిరితి, తదయుక్తమ్; నిషాదస్థపతిన్యాయేన బ్రహ్మైవ లోకో బ్రహ్మలోక ఇతి కర్మధారయస్యైవ యుక్తత్వాత్; అర్థస్య చైకత్వే నిశ్చితే బహువచనస్య 'అదితిః పాశాని'తివదుపపత్తేః. పరస్య బ్రహ్మణః పరిపూర్ణస్య సర్వగతస్య సత్యసఙ్కల్పస్య స్వేచ్ఛాపరికల్పితాః స్వాసాధారణా అప్రాకృతాశ్చ లోకా నాత్యన్తాయ న సన్తి, శ్రుతిస్మృతీతిహాసపురాణప్రామాణ్యాత్11.

శ్రీ.భా:- **జైమినిమతము-** అర్చిరాదిగణము పరబ్రహ్మమును ఉపాసించువారిని తోడ్కొని పోవుచున్నదని జైమిన్యాచార్యులు తలచుచున్నారు. 'తత్పురుషో మానవస్స ఏనాన్ బ్రహ్మ గమయతి'అనుశ్రుతి వాక్యమున ముందు బ్రహ్మశబ్దమునకు పరబ్రహ్మము ముఖ్యార్థము. ఈ అమానవపురుషుడు బ్రహ్మవేత్తను హిరణ్యగర్భునియొద్దకు తీసుకొనిపోవుచున్నాడని ప్రమాణాంతరములచే తెలియుచున్నదిగదా! అనగా ప్రమాణాంతరముచే ముఖ్యార్థము బాధితమగుచోగదా, ఇట బ్రహ్మశబ్దముయొక్క ముఖ్యార్థమును త్యజించి లక్షణార్థమును గ్రహింపదగును. బ్రహ్మము సర్వగతముగాన అట్టి బ్రహ్మమును పొందుటకై బ్రహ్మోపాసకుడు అర్చిరాదిమార్గమున దేశాంతరమునకు పోవుట అసంభవమగుటయే అట్టి ప్రమాణము అనుటకు అవకాశములేదు. ఏలనన పరబ్రహ్మము సర్వగతమైనను ఏదైననొక విశేషమును పొందియే ఈబ్రహ్మవేత్త నిశ్శేషముగ అవిద్యను పోగొట్టుకొనుచున్నట్లు శాస్త్రములచే తెలియుచున్నది. ఎట్లనిన, 'తమేతం వేదానువచనేన'ఇత్యాది శాస్త్రవాక్యములవలన జ్ఞానోత్పత్తికిగ బ్రాహ్మణాది వర్ణధర్మములును, బ్రహ్మచర్యాది ఆశ్రమధర్మములును, శౌచమును, సదాచారమును, దేశకాలములును, ఆవశ్యకములని తెలియునట్లు, ఇతడు అర్చిరాదిమార్గమున దేశవిశేషమును పొందియే నిశ్శేషముగ అవిద్యారహితుడగుచున్నాడని అర్చిరాదిమార్గప్రయాణమును విధించు శాస్త్రములవలన తెలియుచున్నది. బ్రహ్మవేత్త శరీరమునుండి బయల్వెడలుట శాస్త్రనిషిద్ధమను శంక వెనుకనే పరిహరింపబడెను.

'బ్రహ్మలోకాన్'అనుచోట లోకశబ్దమువలన, బహువచనమువలనను దేవయానమున పోయిన జ్ఞాని హిరణ్యగర్భుని పొందుచున్నట్లు తెలియవచ్చునను వాదముగూడ అయుక్తము. ఏలనన 'నిషాదస్థపతి'అను న్యాయానుసారము, అనగా పూర్వమీమాంసయందు ['వాస్తుమయం రౌద్రం చరుం నిర్వపేత్'అనుశ్రుతివాక్యము రౌద్రయాగమును విధించి, ఆపై 'ఏతయా నిషాదస్థపతిం యాజయేత్' అనువాక్యమున నిషాదస్థపతిచే అట్టియాగమును చేయించునదని విధించుచున్నది. ఇచట నిషాదస్థపతి శబ్దము నిషాదానామ్ స్థపతి కొండయెరుకలవారిప్రభువను షష్ఠీతత్పురుషసమాసార్థమునుబట్టి నిషాదులకు ప్రభువగు ద్విజుని తెల్పుచున్నదా?లేక నిషాదశ్చాసౌ స్థపతిశ్చ నిషాదజాతివాడగు ప్రభువను కర్మధారయ సమాసమునుబట్టి

నిషాదజాతి వాడగు ప్రభువును తెల్పునదియా? అని విచారించి ద్విజులకే వేదాధ్యయనముద్వారా యాగము చేయుటకు అధికారముండుటచే ఇట షష్ఠీసమాసప్రకారము ఈశబ్దము నిషాదులకు ప్రభువగు ఒక ద్విజుని తెల్పునదని పూర్వపక్షముచేసి ఆపై కర్మధారయసమాసార్థమే ఇచట ముఖ్యమనియు, కాలవశమున ఆచార్యునిద్వారా జ్ఞానమును సంపాదించుకొనిన నిషాదుడును రౌద్రయాగము చేయనర్హుడనియు, అందుచే ఈ శబ్దమును కర్మధారయసమాసార్థముననే గ్రహించునదని పూర్వమీమాంసాశాస్త్రము నిశ్చయింపబడెను.] నిషాదస్థపతియను శబ్దమును నిషాదుడగు ప్రభువనెడి కర్మధారయసమాసార్థమున గొనినట్లు ఇచ్చట బ్రహ్మలోకాన్ అనుశబ్దమును బ్రహ్మైవ లోకః బ్రహ్మమే లోకము అనుకర్మధారయ అర్థమున గైకొనదగును. ఇట్టి పదార్థమొక్కటియే అని నిశ్చయముగానే బహువచనప్రయోగము బాధకముగాదు. ఎట్లన్న పూర్వ మీమాంసయందు 'అదితిః పాశాన్' [జ్యోతిష్టోమమున అగ్నిషోమీయపశువును కట్టుటకుగా త్రాటినిగూర్చి చెప్పునపుడు తైత్తిరీయులు 'అదితిః పాశాన్'అని చెప్పియున్నారు. ఇచట పశువును కట్టుటకుగానగు త్రాటినొక్కదానినే తెల్పు పాశశబ్దము పాశాన్ అని బహువచనమున ప్రయోగింపబడినది. శాఖాంతరములలో పాశమ్ అని ఏకవచనమును గలదు. కావున అర్థప్రాధాన్యమును బట్టి పూర్వమీమాంసమున ఏకవచనార్థమునే గ్రహించిరి. (మీ.సూ.2-3) వైదికభాషయందు ఏకవచనస్థానమున బహువచనముండవచ్చుననియు అందు అర్థమే ప్రధానమని శ్రీపతంజలిమహర్షి 'వ్యత్యయో బహులమ్' అను పాణిని సూత్రభాష్యమునఎంతయో విపులముగప్రతిపాదించిరి.] అనుచోట పశువునుకట్టు పాశమొకటేయైనను పాశశబ్దమును బహువచనమున ప్రయోగించుట తగియున్నట్లు ఇచటను బహువచనము తగినదే. ఐనను పరిపూర్ణుడును, సర్వగతుడును, సత్యసంకల్పుడునగు పరబ్రహ్మయొక్క స్వేచ్ఛచే కల్పింపబడినవగుటచే స్వాసాధారణలై అప్రాకృతములగు లోకములు అనంతములు గలవు. ఈ విషయము శ్రుతిస్మృతీతిహాసపురాణప్రసిద్ధము.

520. దర్శనాచ్చ 4-3-12

టీ:- దర్శనాత్ చ = పరబ్రహ్మప్రాప్తికిగాను దేవయానగమనము శ్రుతియందుకన్పడుటవలనను.

తా:- 'ఏష సంప్రసాదోऽస్మాచ్ఛరీరాత్'ఇత్యాదిశ్రుతివాక్యము ముక్తపురుషుడు శరీరములోనుండి బయల్వెడలి దేవయానమునపోయి పరబ్రహ్మమును పొందుచున్నాడని తెల్పుటవల్ల అమానవ పురుషుడు ఈ ముక్తపురుషుని పరబ్రహ్మమునే పొందించుచున్నాడని స్పష్టము.

దర్శయతి చ శ్రుతిః మూర్ధన్యనాడ్యా నిష్క్రమ్య దేవయానేన గతస్య పరబ్రహ్మప్రాప్తిమ్'ఏష సంప్రసాదోऽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యత'ఇతి.12.

శ్రీ.భా:- 'ఏష సంప్రసాదో స్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుపసమ్పద్య స్వేన రూపేణ అభినిష్పద్యతే' ఈ జీవుడు ఈ శరీరమునుండి బయల్వెడలి పరంజ్యోతిస్సును పొంది స్వస్వరూపావిర్భావమును కలవాడగుచున్నాడను శ్రుతివాక్యము శరీరములోనుండి మూర్ధన్యనాడిగుండా బయల్వెడలి దేవమార్గమున ప్రయాణించిన జీవునికి పరబ్రహ్మప్రాప్తి గలదని తెల్పినది.

యదుక్తం ప్రజాపతేస్సభాం వేశ్మ ప్రపద్య ఇత్యర్చిరాదినా గతస్య కార్యే ప్రత్యభిసన్ధిర్దృశ్యత ఇతి, తత్రోత్తరమ్-

అవ:- 'ప్రజాపతేః సభాం వేశ్మ ప్రపద్యే'అనుశ్రుతివాక్యము బ్రహ్మవేత్తయగు పురుషుడు తాను ప్రజాపతియొక్క సభను, గృహమును పొందితినని తలచుకొనుచున్నాడనుచు ఈ పురుషుడు హిరణ్యగర్భుని పొందుచున్నట్లు తెలియజేయుచున్నదే? అని శంకించగా, దానిని పరిహరించుటకై-

521. న చ కార్యే ప్రత్యభిసన్ధిః 4-3-13

టీ:- ప్రత్యభిసన్ధిః = ఈ ప్రత్యభిసన్ధానము, కార్యే = హిరణ్యగర్భుని విషయము, న చ = కాదు.
తా:- 'ప్రజాపతేః సభాం వేశ్మ'ఇత్యాది శ్రుతియందు చెప్పబడిన ప్రత్యభిసన్ధానము హిరణ్యగర్భుని గూర్చినది కాదని వాక్యశేషమువలన తెలియుచున్నది.

న చాయం ప్రత్యభిసన్ధిః కార్యే హిరణ్యగర్భే, అపి తు పరస్మిన్నేవ బ్రహ్మణి వాక్యశేషే'యశోఽహం భవామి బ్రాహ్మణానామి'తి తస్యాభిసన్ధాతుస్సర్వావిద్యావిమోకపూర్వకసర్వాత్మభావాభిసన్ధానాత్, 'అశ్వ ఇవ రోమాణి విధూయ పాపం చన్ద్ర ఇవ రాహోర్ముఖాత్ప్రముచ్య ధూత్వా శరీరమకృతం కృతాత్మా బ్రహ్మలోకమభిసంభవామీ'త్యభి సంభావ్యస్య బ్రహ్మలోకస్యాకృతత్వశ్రవణాత్, సర్వబన్ధవినిర్మోకస్య చ సాక్షాచ్ఛ్రవణాత్. అతః పరమేవ బ్రహ్మోపాసీనమర్చిరాదిరాతివాహికో గణో నయతీతి జైమినేర్మతమ్.13.

శ్రీ.భా:- ఇట్టి అనుసంధానము పరబ్రహ్మను గూర్చినదేగాని హిరణ్యగర్భునిది గాదు. ఏలనన, 'యశోఽహమ్ భవామి బ్రాహ్మణానామ్'(ఛా.8-3-4) బ్రాహ్మణులలో నేను యశోవంతుడను, అనువాక్యశేషము దేవయానమునబోయి పరబ్రహ్మను పొందిన బ్రహ్మవేత్త అవిద్యారహితుడై సర్వాత్మభావానుసంధానయుక్తుడగుచున్నట్లు తెల్పుచున్నది. మరియు 'అశ్వ ఇవ రోమాణి విధూయ పాపం చన్ద్ర ఇవ రాహోర్ముఖాత్ప్రముచ్య ధూత్వా శరీరమకృతం కృతాత్మా బ్రహ్మలోకమభి సంభవామి' అనుశ్రుతివాక్యము అశ్వము రోమములను విదిల్చివేయునట్లు పాపములను పోగొట్టుకొని చంద్రుడు రాహుముఖమునుండివలె శరీరమునుండి బయల్వెడలికృతార్థుడనై సృజింపబడని నిత్యమగు బ్రహ్మలోకమును పొందుచున్నానని చెప్పుటచే ఈ బ్రహ్మవేత్తచే పొందబడు బ్రహ్మలోకము నిత్యమని తెలియుచున్నది. మరియు ఈ పురుషుడు సర్వబంధవినిర్ముక్తుడగు చున్నాడనియు తెలియుచున్నది. ఈ కారణములచే అర్చిరాదిగణము పరబ్రహ్మోపాసకుని మాత్రము తీసుకొనిపోవుచున్నదని తెలియుచున్నది. ఇట్లు జైమిన్యాచార్యులుతలచిరి.

ఇదానీం బాదరాయణస్తు భగవాన్ స్వమతేన సిద్ధాన్తమాహ-
అవ:- శ్రీవేదవ్యాసులు స్వాభిప్రాయమును ఈ సూత్రముచే తెల్పుచున్నారు.

522. అప్రతీకాలమ్బనాన్నయతీతి బాదరాయణ ఉభయథా చ దోషాత్తత్క్రతుశ్చ 4-3-14

టీ:- అప్రతీకాలమ్బనాన్ = ప్రతీకోపాసకులు కానివారిని, నయతి = అర్చిరాదిగణము తీసుకొనిపోవుచున్నది, ఇతి = అని, బాదరాయణః = వ్యాసాచార్యులు, మన్యతే = తలచుచున్నాడు. (ఏలననగ) ఉభయథా చ = పైన చెప్పిన రెండుపక్షములను, అనగా . హిరణ్యగర్భుని ఉపాసించువారిని తీసుకొనిపోవుచున్నదనుచో పరబ్రహ్మమును ఉపాసించువారినిమాత్రము తీసుకొనిపోవుచున్నదన్నను, దోషాత్ = శ్రుతివిరోధరూపమగు దోషముండుటవలన, అదియెట్లనిన, తత్క్రతుశ్చ = ఉపాసకుడు తన ఉపాసనకు తగినట్లు ఫలమును పొందునుగదా.
తా:- ఈ అర్చిరాదిగణము హిరణ్యగర్భుని ఉపాసించువారిని తీసుకొనిపోవుచో, పరబ్రహ్మోపాసకునిమాత్రము తీసుకొనిపోవుచున్నదన్నను దోషమేర్పడుటచే అది ప్రతీకోపాసకులను తప్ప తక్కినవారిని తీసుకొనిపోవుచున్నదని శ్రీవ్యాసులు తలచుచున్నారు. ఉపాసనమునకు తగినఫలము కలుగునుగదా.

అప్రతీకాలమ్బనాన్- ప్రతీకాలమ్బనవ్యతిరిక్తాన్ నయత్యర్చిరాదిరాతివాహికో గణ ఇతి భగవాన్బాదరాయణో మన్యతే. ఏతదుక్తం భవతి- కార్యముపాసీనాన్ నయతీతి నాయం పక్షస్సంభవతి, పరమేవోపాసీనానిత్యయమపి నియమో నాస్తి. న చ ప్రతీకాలమ్బనానపి నయతి. అపి తు యే పరంబ్రహ్మోపాసతే. యే చాత్మానం ప్రకృతివియుక్తం బ్రహ్మాత్మకముపాసతే, తానుభయవిధాన్నయతి. యే తు బ్రహ్మకార్యాన్తర్భూతనామాదికం వస్తు దేవదత్తాదిషు సింహాదిదృష్టివత్ బ్రహ్మదృష్ట్యా కేవలం వా తత్తద్వస్తూపాసతే న తాన్నయతి. అతః పరం బ్రహ్మోపాసీనానాత్మానం చ ప్రకృతివియుక్తం బ్రహ్మాత్మకముపాసీనాన్నయతీతి. కుతః? ఉభయథా చ దోషాత్. కార్యముపాసీనాన్నయతీతి పక్షే 'అస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్యే'త్యాదికాః శ్రుతయః

ప్రకుప్యేయుః. పరమేవోపాసీనానితి నియమే 'తద్య ఇత్థం విదుర్యే చేమేऽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే తేऽర్చిషమభిసంభవన్తీ'తి పఞ్చాగ్నివిదోऽర్చిరాదిర్గణో నయతీతి శ్రుతిః ప్రకుప్యేత్. అతః ఉభయస్మిన్నపి పక్షే దోషస్స్యాత్. తస్మాదుభయవిధాన్నయతీతి. తదేతదాహ తత్క్రతుశ్చేతి. తత్క్రతుః- తథోపాసీనస్తథైవ ప్రాప్నోతీత్యర్థః 'యథా క్రతురస్మిన్లోకే పురుషో భవతి తథేతః ప్రేత్యభవతి', 'తం యథా యథోపాసత'ఇతి న్యాయాత్, పఞ్చాగ్నివిదోऽప్యర్చిరాదినా గతిశ్రవణాత్, అర్చిరాదినా గతస్య బ్రహ్మప్రాప్త్యపునరావృత్తిశ్రవణాచ్చ. అత ఏవ తత్క్రతున్యాయాత్ప్రకృతివినిర్ముక్తబ్రహ్మాత్మకాత్మానుసన్ధానం సిద్ధమ్. నామాది ప్రాణపర్యన్తప్రతీకాలమ్బనానాం తూభయవిధశ్రుతిసిద్ధోపాసనాభావాదచిన్మిశ్రోపాసనే తత్క్రతున్యాయాచ్చార్చిరాదినా గతిర్బ్రహ్మప్రాప్తిశ్చ న విద్యతే.14.

శ్రీ.భా:- శ్రీవేదవ్యాసునిమతము- ప్రతీకోపాసకులను తప్ప తక్కిన ఉపాసకులను అర్చిరాదిగణము తోడ్కొనిపోవుచున్నదని శ్రీవేదవ్యాసులు తలచుచున్నారు. ఈ అర్చిరాదిగణము హిరణ్యగర్భుని ఉపాసించువారిని తీసుకొని పోవుట అసంభవము. ఇది పరబ్రహ్మమును ఉపాసించువారిని మాత్రము తీసుకొనిపోవుచున్నదను నియమము లేదు.మరియు ఇది ప్రతీకోపాసకులనుగూడ తీసుకొనిపోదు. ఈఅర్చిరాదిగణము పరబ్రహ్మమును ఉపాసించువారిని ప్రకృతివియుక్తమై బ్రహ్మాత్మకముగ ప్రత్యగాత్మను ఉపాసించువారిని అనగా నీయుభయవిధోపాసకులను మాత్రము తీసుకొనిపోవుచున్నది. బ్రహ్మకార్యాంతర్భూతములగు నామము మొదలగు పదార్థములను దేవదత్తాదులను సింహాదులుగ భావించి ఉపాసించునట్లు బ్రహ్మభావనచే ఉపాసించువారినిగానిలేక కేవలము అట్టి పదార్థమును మాత్రము ఉపాసించువారినిగాని ఈ అర్చిరాదిగణము తీసుకుపోదు. కావున ఇది పరబ్రహ్మమును ఉపాసించువారినిన్ని, ప్రత్యగాత్మను ప్రకృతివియుక్తమై బ్రహ్మాత్మకముగ ఉపాసించువారినిన్ని తీసుకొనిపోవుచున్నదనుటసిద్ధము.ఏలనన, పైనచెప్పిన బాదరి, జైమినుల మతములు రెండును దోషమే. బాదరాచార్యులమతానుసారము కార్యభూతుడగు హిరణ్యగర్భుని ఉపాసించువారిని అర్చిరాదిగణము తీసుకుపోవుచున్నదన్నచో 'అస్మాత్ శరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య'(ఛా.8-3-4) ఈ మొదలగు శ్రుతివాక్యములు బ్రహ్మవేత్త ఈ శరీరమునుండి బయల్వెడలి పరంజ్యోతిస్సును అనగా పరబ్రహ్మమును పొందుచున్నాడని చెప్పుటచే అట్టి శ్రుతులతో విరోధించును. మరియు జైమినిమతానుసారము ఈ అర్చిరాదిగణము పరబ్రహ్మను ఉపాసించువారిని మాత్రము తీసుకొనిపోవుననెడి నియమము ఉండినచో 'తద్య ఇత్థం విదుర్యేచేమేऽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే తే ర్చిష మభిసమ్భవన్తి' (ఛా.5-10-1)ఎవరు ప్రత్యగాత్మను పంచాగ్నివిద్యయందు చెప్పినట్లు, అనగా ద్యుపర్జన్యాద్యగ్నులందు శ్రద్ధాసోమాది శరీరకముగాను దేహాదిప్రకృతివిలక్షణముగాను బ్రహ్మాత్మకముగ ఉపాసించుచున్నారో వారును, ఎవరు అరణ్యమున శ్రద్ధతో బ్రహ్మము (తపము)నుపాసింతురో, వారును అర్చిస్సును పొందుచున్నారను శ్రుతివాక్యము ప్రత్యగాత్మను ప్రకృతివియుక్తమైనదిగ బ్రహ్మాత్మకముగ నుపాసించుటయనెడి పంచాగ్నివిద్య ననుష్ఠించువానికిని అర్చిరాదిమార్గప్రయాణము కలదని తెల్పుటచే అట్టిశ్రుతితో విరోధమువచ్చును. కనుక ఈ పై కన్పరచిన శ్రుతివిరోధమునుబట్టి బాదరి, జైమినుల పక్షములు దోషయుక్తములు. అందుచే పైనచెప్పిన ఉభయవిధోపాసకులను మాత్రము అర్చిరాదిగణము తీసుకుపోవుచున్నదనుటయుక్తము.

ఇందుకు ఉపాసకులధ్యానమే కారణము. ఈవిషయమునే సూత్రకారులు 'తత్క్రతుశ్చ'అనుటచే తెల్పియున్నారు. అనగా ఎవ్వడేవిధముగ ధ్యానించునో వాడట్టి ఫలమునే పొందుచున్నాడు. 'యథా క్రతురస్మిన్ లోకే పురుషో భవతి తథేత ప్రే త్య భవతి'అనుశ్రుతివాక్యము పురుషుడీలోకమున ఎట్టి ధ్యానముతోనుండునో లోకాంతరమున అట్టి గతియేగలవాడగుననియు, 'తం యథా యథోపాసతే' వానిని యే యే విధముగ

ఉపాసించుచున్నారో, అని చెప్పుచు ఉపాసకులు తమతమ ఉపాసనలకు అనుగుణమగు ఫలమును పొందుదురను న్యాయమును తెల్పుచున్నవి. 'తద్య ఇత్థం విదుః' ఇత్యాదిశ్రుతియందు పంచాగ్ని విద్యానిష్ఠునికిని దేవయానమున పోవుట, దేవయానమున పోవువానికి పరబ్రహ్మప్రాప్తియు, పునరావృత్తి రాహిత్యమును చెప్పుటచేతను ఉపాసనకు అనుగుణమగు ఫలము కలుగుననెడి న్యాయముచేతను,ఈపంచాగ్ని విద్యాశ్రుతియందు ఉపదేశించిన ఉపాసనము ప్రకృతివియుక్తమై బ్రహ్మాత్మకమగు ఆత్మను గూర్చిన అనుసంధానమేయని సిద్ధమగుచున్నది. [కావున పంచాగ్నివిద్యానిష్ఠుడు బ్రహ్మోపాసకుడే అగునేని ఇచ్చట పంచాగ్నివిద్యానిష్ఠునిన్ని, బ్రహ్మోపాసకునిన్ని వేరుగ చెప్పుటచే ఫలమేమని అడుగవచ్చును. ఇట్టి విభాగమునకు వేరొక అవకాశము లేకపోవుటచే ఇచట'తద్య ఇత్థం విదుః' అనుతావున చెప్పబడిన స్వాత్మవిశిష్టబ్రహ్మోపాసనమనియు ఊహించునది. ఏలనన, పంచాగ్ని విద్యానిష్ఠులకు బ్రహ్మప్రాప్తి శ్రుతియందు చెప్పియున్నది. వారు బ్రహ్మోపాసకులైననే తప్ప వారికట్టి బ్రహ్మప్రాప్తిరూపమగు ఫలము కలుగనేరదు. మరియు ఈ పై విధముగ ఊహించుకొనిననేతప్ప శ్రుతియందు చెప్పిన విభాగము సార్థకముగాదు.]

[నామము, వాక్కు, మనస్సు, సంకల్పము, చిత్తము, ధ్యానము, విజ్ఞానము బలము, అన్నము, ఉదకము, తేజస్సు, ఆకాశము, స్మరణము,ఆశా, ప్రాణము అనువానిలో పూర్వపూర్వములకన్న ఉత్తరోత్తరములు ఉత్కృష్టములుగ తలచి వానియందు బ్రహ్మదృష్టి నుంచి ఉపాసించునదియని ఇట్టి ఉపాసనలు కొన్ని ఛాందోగ్యమున ఏడవ ప్రపాఠకమున చెప్పబడినవి. ఇవి ప్రతీకోపాసనలనబడును. బ్రహ్మము కానిదానిని బ్రహ్మముగ తలచి ఉపాసించుటకు ప్రతీకోపాసనమని పేరు. వీనికి పరిమితఫలములు అచ్చటనే చెప్పియున్నవి.] నామము మొదలు ప్రాణపర్యంతముగల ప్రతీకలను ఉపాసించువారు పైనుదహరించిన నుభయవిధశ్రుతులచే ప్రతిపాదింపబడిన ఉపాసనము నొ నర్చువారుకారు. వారు జడపదార్థ మిశ్రితమగు వస్తువునుపాసించినవారు. కావున అట్టివారికి తత్క్రతున్యాయానుగుణముగ అర్చిరాదిమార్గమున పోవుటయు బ్రహ్మప్రాప్తియును సంభవింపవు.

తమిమం విశేషం శ్రుతిరేవ దర్శయతీత్యాహ-

అవ:- శ్రుతివాక్యమే ఇట్టి భేదమును చెప్పుచున్నదనుటకై-

523. విశేషం చ దర్శయతి 4-3-15

టీ:- చ = మరియు, విశేషమ్ = (ప్రతీకోపాసకులకు) పరిమితఫలవిశేషమును, దర్శయతి = శ్రుతి చూపుచున్నది.

తా:- 'యావన్నామ్నో గతమ్' ఇత్యాది శ్రుతివాక్యము నామాది ప్రాణపర్యంతము చెప్పబడిన ప్రతీకములను ఉపాసించువారలకు పరిమితఫలవిశేషమును చెప్పుటచే వారిని అర్చిరాదిగణము తీసుకొనిపోదు.

'యావన్నామ్నో గతం తత్రాస్య యథాకామచారో భవతీ'త్యాదికా శ్రుతిర్నామాది ప్రాణపర్యన్తప్రతీకముపాసీనానాం గత్యనపేక్షం పరిమితఫలవిశేషం చ దర్శయతి. తస్మాదచిన్మిశ్రం కేవలం వాచిద్వస్తు బ్రహ్మదృష్ట్యా తద్వియోగేన చ య ఉపాసతే, న తాన్నయతి; అపి తు పరంబ్రహ్మోపాసీనానాత్మానం చ ప్రకృతివియుక్తం బ్రహ్మాత్మకముపాసీనానాతివాహికో గణో నయతీతి సిద్ధమ్ (ఇతి కార్యాధికరణమ్-5)

ఇతి శ్రీ భగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే చతుర్థస్యాధ్యాయస్య తృతీయఃపాదః

శ్రీ.భా:- 'యావన్నామ్నో గతమ్ తత్రాస్య యథా కామచారో భవతి'(ఛా.7-1-5) అనియు, నీ మొదలగు శ్రుతివాక్యములు ఎంతవరకు నామము వ్యాపించియుండునో అంతవరకు నామబ్రహ్మోపాసకునికి స్వేచ్ఛావిహారముగలదనియు ఇట్లు చెప్పుచు నామము మొదలుకొని ప్రాణపర్యంతము శ్రుతియందు చెప్పిన

ప్రతీకోపాసకులకుమరొకచోటికి పోనక్కరలేకనే పరిమితఫలవిశేషమును తెల్పుచున్నవి. కనుక జడపదార్థమిశ్రితమగు వస్తువునైనను లేక జడపదార్థమునైనను బ్రహ్మదృష్టితోగాని లేకుండగాని ఉపాసించువారిని అర్చిరాదిగణము తీసుకుపోదు. ఐనచో పరబ్రహ్మమును ఉపాసించువారిని ఆత్మను ప్రకృతివియుక్తమగు బ్రహ్మాత్మకముగ ఉపాసించువారినిన్ని ఈ అర్చిరాదిగణము తీసుకుపోవుచున్నదని సిద్ధమగుచున్నది. (కార్యాధికరణము ముగిసెను-5)

చతుర్థాధ్యాయము తృతీయపాదము సమాప్తము.

చతుర్థాధ్యాయే - చతుర్థపాదః

151. సంపద్యావిర్భావాధికరణమ్ 4-4-1

524. సంపద్యావిర్భావస్స్వేనశబ్దాత్ 4-4-1

టీ:- (అయం ప్రత్యగాత్మా = ఈ జీవుడు) సంపద్య = పరంజ్యోతిస్సును పొందినపిదప పొందునట్టి అవస్థావిశేషము, ఆవిర్భావః = స్వస్వరూపావిర్భావరూపమైనదని స్వేనశబ్దాత్ = శ్రుతియందలి స్వేనశబ్దమువలన (జ్ఞాయతే = తెలియుచున్నది)

తా:- 'స్వేన రూపేణాభినిష్పద్యతే' అనుశ్రుతియందు స్వేనశబ్దము ప్రయోగింపబడుటచే పరంజ్యోతిస్సునుపొందిన ముక్తపురుషుని స్థితి స్వస్వరూపావిర్భావరూపమైనదని తెలియును.

పరం బ్రహ్మోపాసీనానామాత్మానం చ ప్రకృతివియుక్తం బ్రహ్మాత్మకముపాసీనానామర్చిరాదినా మార్గేణాపునరావృత్తిలక్షణా గతిరుక్తా. ఇదానీం ముక్తానామైశ్వర్యప్రకారం చిన్తయితుమారభతే. ఇదమామ్నాయతే- 'ఏవమేవైష సంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యత'ఇతి. కిమస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుపసంపన్నస్య దేవాదిరూపవత్సాధ్యేన రూపేణ సంబన్ధోఽనేన వాక్యేన ప్రతిపాద్యతే, ఉత స్వాభావికస్య స్వరూపస్యావిర్భావ ఇతి సంశయే, సాధ్యేన రూపేణ సంబన్ధ ఇతి యుక్తమ్; అన్యథా హ్యపురుషార్థావబోధిత్వం మోక్షశాస్త్రస్య స్యాత్; స్వరూపస్య స్వతోఽపురుషార్థత్వదర్శనాత్. న హి సుషుప్తౌ దేహేన్ద్రియవ్యాపారేషూపరతేషు కేవలస్యాత్మస్వరూపస్య పురుషార్థసంబన్ధో దృశ్యతే. న చ దుఃఖనివృత్తిమాత్రం పరంజ్యోతిరుపసంపన్నస్య పురుషార్థః, యేన స్వరూపావిర్భావ ఏవ మోక్ష ఇత్యుచ్యేత; 'స ఏకో బ్రహ్మణ ఆనందః శ్రోత్రియస్య చా కామహతస్య', 'రసం హ్యేవాయం లబ్ధ్వాఽఽనందీ'త్యాదిభ్యో ముక్తస్య సుఖానన్త్యశ్రవణాత్. న చాపరిచ్ఛిన్నానన్ద రూపచైతన్యమేవాస్య స్వరూపమ్; తచ్చ సంసారదశాయామవిద్యయా తిరోహితం పరంజ్యోతిరుపసంపన్నస్యావిర్భవతీతి శక్యం వక్తుమ్. జ్ఞానస్వరూపస్య తిరోధానాసంభవాత్. ప్రకాశపర్యాయస్య జ్ఞానస్య తిరోధానం తద్వినాశ ఏవేతి హి పూర్వమేవోక్తమ్. న చ ప్రకాశమాత్రస్యానన్దతా సంభవతి, సుఖస్వరూపతా హ్యానన్దస్వరూపతా. సుఖస్వరూపత్వం చాత్మనోఽనుకూలత్వమ్. ప్రకాశమాత్రాత్మవాదినః కస్య ప్రకాశోఽనుకూలవేదనీయో భవేదితి ప్రకాశమాత్రాత్మవాదినః కథంచిదప్యానన్దస్వరూపతా దురుపపాదా. స్వరూపాపత్తిమాత్రే చ సాధ్యే, స్వరూపస్య నిత్యనిష్పన్నత్వాదుపసంపన్నస్య 'స్వేన రూపేణాభినిష్పద్యత'ఇతి వచనమనర్థకం స్యాత్. అతోఽపూర్వేణ సాధ్యేన రూపేణ సంబధ్యతే. ఏవం చ 'అభినిష్పద్యత'ఇతి వచనం ముఖ్యార్థమేవ భవతి. 'స్వేన రూపేణే'త్యప్యానన్యైకాన్తేన స్వాసాధారణే నాభినిష్పద్యత ఇతి సంగచ్ఛత ఇతి.

తృతీయ చతుర్థపాదములకు గల పరస్పర సంబంధము:-

శ్రీ.భా:-పరబ్రహ్మోపాసకులును ఆత్మను ప్రకృతివినిర్ముక్తమై బ్రహ్మాత్మకముగ ఉపాసించువారును, అర్చిరాదిమార్గమున పోవుచున్నారనియు వారు మరల ఈ లోకమునకు రారనియు తృతీయపాదమున చెప్పబడెను. ఈ పాదమున ముక్తపురుషులు పొందెడి ఐశ్వర్యమునుగూర్చి విచారింపబడుచున్నది.

దీనిని ఛందోగులు "ఏవమేవైష సంప్రసాదోऽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుప సంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే' (ఛా.8-12-2) అనువాక్యమున జీవుడీ శరీరమునుండి బయల్వెడలి పరంజ్యోతిస్సునుపొంది స్వకీయరూపముతో నుండును. అనగా నిజస్వరూపుడగుననుచున్నాడు. ఇట నొక సంశయము గలదు.

సంశయము-జీవుడీ శరీరమునుండి బయల్వెడలి పరంజ్యోతిస్సునుపొంది స్వస్వరూపముతో నుండునని ఈ శ్రుతివాక్యము చెప్పుచున్నదా? లేక స్వాభావికరూపముతో నుండునట్లు చెప్పుచున్నదా?

పూర్వపక్షము-ఈ శ్రుతి, ముక్తపురుషుడు స్వస్వరూపముతో అనగా దేవాదిస్వరూపమువంటి సంపాదించుకొనదగిన రూపముతో నుండుననుట యుక్తము. అట్లుకానిచో, అనగా స్వాభావికరూపముతో నుండునని చెప్పినచో, స్వాభావికస్వరూపము స్వయముగ నొకపురుషార్థము గానేరదుగాన, మోక్షశాస్త్రమెద్ధియును నొకపురుషార్థమును బోధింపలేదను మాటవచ్చును. మరియు సుషుప్తియందు ఇంద్రియవ్యాపారములు ఉపరమింపగా అపుడీపురుషుడు కేవలాత్మస్వరూపముతోననగా, స్వస్వరూపముతో నుండినను అట్టిస్థితి ఒకపురుషార్థముతో సంబంధించినదిగ కన్పడుటలేదు.

పరంజ్యోతిస్సును పొందిన ఈఆత్మకు దుఃఖ నివృత్తిగల్గుటమాత్రమే పురుషార్థమగుచో స్వస్వరూపావిర్భావమే మోక్షమనవచ్చును. ఇంతమాత్రమే మోక్షముగాదు. ఏలనన, 'స ఏకో బ్రహ్మణ ఆనందః శ్రోత్రియస్య చాకామహతస్య' అనుశ్రుతివాక్యము కామాదులచే బాధింపబడని ముక్తునియొక్క ఆనందమును, బ్రహ్మానందము నొక్కటియేయనియు,'రసం హ్యేవాయం లబ్ధ్వానందీ భవతి'అనుశ్రుతివాక్యము ఈ ముక్తాత్మ ఆనందమయుడగు పరబ్రహ్మమును పొంది ఆనందించుచున్నాడనియు చెప్పుచు, ఈముక్తాత్మ అనంత సుఖమును పొందుచున్నట్లు తెల్పుచున్నవి.

ఈ ఆత్మస్వరూపము అపరిచ్ఛిన్నమగు ఆనందమే స్వరూపముగాగల చైతన్యమేగాన అట్టి చైతన్యము సంసారావస్థయందవిద్యచే తిరోహితమై (మూయబడినదై) ఈ పురుషుడు పరంజ్యోతిస్సును పొందగనే అది ఆవిర్భవించుచున్నదనుట దోషములేదనుట యుక్తముగాదు. జ్ఞానస్వరూపమునకు తిరోధానము ఉండదు. అట్లగుచో దానికది వినాశమేయని ముందే చెప్పబడెను.

మరియు ప్రకాశమాత్రమే ఆనందమగుట అసంభవము. ఎట్లనగా, ఆనందస్వరూపమగుట యనగా. సుఖస్వరూమగుటగదా, అనగా ఆత్మకనుకూలమగుట. ప్రకాశమాత్రమే ఆత్మయనుచో ప్రకాశమును అనుకూలముగ అనుభవించువాడెవ్వడు? కావున ప్రకాశమాత్రమానందమనుచో అది ఆనందరూపమగుట అశక్యము.

మరియు ప్రకృతమున సాధించదగినది స్వస్వరూపప్రాప్తియన్నచో అట్టిస్వస్వరూపము ఈ ఆత్మకెప్పుడును సిద్ధముగ నుండునదియే. కావున'స్వేన రూపేణాభినిష్పద్యతే' అనుశ్రుతి పరంజ్యోతిస్సును పొందినవానినిగూర్చి అట్టి స్వరూపమును తెల్పుచో అందును, 'అభినిష్పద్యతే' (సాధింపబడుచున్నది) అనుశబ్దమునకర్థమే లేకపోవును. కావున పరంజ్యోతిస్సును పొందినవాడు, పొందునదింతకుముందు పొందియుండనిదియు, నిపుడు సాధింపదగినదియుననుటయే శ్రుత్యభిప్రాయమనిచెప్పుట యుక్తము. ఇట్లు చెప్పినచో, 'అభినిష్పద్యతే' అనుపదముగూడ ముఖ్యార్థముగలదగుచున్నది. ఈపక్షమున స్వేనరూపమనగా స్వాసాధారణమగు ఆనందైకరూపముతోనని అర్థముగాన నీ పక్షమున స్వేన రూపేణ అనునదిగూడ సంగతార్థమగుచున్నది.

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే- సంపద్యావిర్భావ ఇతి. అయం ప్రత్యగాత్మాऽర్చిరాదినా పరంజ్యోతిరుపసంపద్యయం దశావిశేషమాపద్యతే, స స్వరూపావిర్భావరూపః; నాపూర్వాకారోత్పత్తిరూపః. కుతః? స్వేనశబ్దాత్. 'స్వేన రూపేణే'తి

విశేషణోపాదానాదిత్యర్థః. ఆగన్తుకవిశేషపరిగ్రహే హి స్వేన రూపేణేతి విశేషణమనర్థకం స్యాత్, అవిశేషణేఽపి తస్య స్వకీయరూపత్వసిద్ధేః.1.

సిద్ధాంతము- అట్లు చెప్పరాదు. ఈఆత్మ అర్చిరాదిమార్గమున ప్రయాణించి పరంజ్యోతిస్సును పొంది యేస్థితిలోనుండునో, ఆస్థితి స్వస్వరూపావిర్భావరూపమైనదిగాని, నూతనరూపోత్పత్తిరూపమైనదిగాదు. అట్లగుచో,' పరంజ్యోతిరుపసంపద్య స్వేన' ఇత్యాది శ్రుతివాక్యమున 'స్వేన'అను విశేషణము నిరర్థకమగును. ఏలనన, యిట్టి విశేషణము లేకున్నను సంబంధమునుబట్టి అట్టి స్వరూపము స్వకీయమని సిద్ధించును.

యత్తూక్తం స్వరూపస్య నిత్యప్రాప్తత్వాత్ 'ఉపసంపద్యాభినిష్పద్యత'ఇతి వచనమనర్థకమితి, తత్రోత్తరమ్.

అవ:- ఆత్మకు స్వస్వరూపమెప్పుడును ఉండునదియేగాన 'సంపద్యాభినిష్పద్యతే' అనువచనము నిరర్థకమగునను శంకను పరిహరించుటకై-

525. ముక్తః ప్రతిజ్ఞానాత్ 4-4-2

టీ:-ప్రతిజ్ఞానాత్ = (శ్రుతియందు) ప్రతిజ్ఞచేయుటవలన, ముక్తః = సర్వబంధవినిర్ముక్తుడే (శ్రుతియందు చెప్పబడినవాడని తెలియుచున్నది.)

తా:- 'స్వేన రూపేణాభినిష్పద్యతే' అనుశ్రుతిచే చెప్పబడినవాడు సర్వబంధవినిర్ముక్తుడేయని శ్రుతియందలి ప్రతిజ్ఞవలన తెలియుచున్నది.

కర్మసంబన్ధతత్కృతదేహాదివినిర్ముక్తః స్వాభావికరూపేణావస్థితోఽత్ర'స్వేన రూపేణాభినిష్పద్యత' ఇత్యుచ్యతే. అతో నిత్యప్రాప్తస్యాపి స్వరూపస్య కర్మరూపావిద్యాతిరోహితస్య తిరోధాననివృత్తిరత్రాభినిష్పత్తిరుచ్యతే. కుతః? ప్రతిజ్ఞానాత్. సా హి ప్రతిపాద్యతయా ప్రతిజ్ఞాతా. కుత ఇదమవగమ్యతే? 'య ఆత్మే'తి ప్రకృతం ప్రత్యగాత్మనం జాగరితాద్యవస్థాత్రితయవినిర్ముక్తమ్, ప్రియాప్రియహేతుభూతకర్మారబ్ధశరీరవినిర్ముక్తం చ ప్రతిపాదయితుమ్ 'ఏతం త్వేవ తే భూయోఽనువ్యాఖ్యాస్యామీ'తి పునః పునరుక్త్వా 'ఏవమేవైష సంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరం జ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యత' ఇత్యభిధానాత్.అతః కర్మణా సంబద్ధస్య పరంజ్యోతిరుపసంపద్య బన్ధనివృత్తిరూపా ముక్తిః స్వేన రూపేణాభినిష్పత్తిరుచ్యతే. స్వరూపావిర్భావేఽప్యభినిష్పత్తిశబ్దో దృశ్యతే. యుక్త్యాఽయమర్థో నిష్పద్యత ఇత్యాదిషు.2.

శ్రీ.భా:-కర్మసంబంధమును, అందుచేగల్గిన శరీరాదులును లేనివాడై స్వాభావిక రూపముతో నుండువాడే 'స్వేన రూపేణాభినిష్పద్యతే' (ఈముక్తాత్మ తన స్వరూపముతో నుండువాడు) అనుశ్రుతిచేచెప్పబడినవాడు. ఆత్మకు స్వస్వరూపము నిత్యప్రాప్తమేయైనను బద్ధావస్థయందు కర్మరూపమగు అవిద్యచే తిరోహితమై, ముక్తావస్థయందు తిరోధానము లేనిదగుచున్నది. ఇదే శ్రుతియందు చెప్పబడిన అభినిష్పత్తి. ఛందోగులు ఉపక్రమమున, కర్మరహితమగు ఆత్మస్వరూప ప్రతిపాదనకై ప్రతిజ్ఞచేసి 'య ఆత్మా' ఇత్యాది వాక్యమున ప్రత్యగాత్మను జాగరితాద్యవస్థాత్రయవినిర్ముక్తునిగను, సుఖదుఃఖహేతువులగు కర్మవినిర్ముక్తునిగను ప్రతిపాదించుటకై 'ఏతం త్వేవతే భూయో నువ్యాఖ్యాస్యామి'(ఛా.8-9-3) (ఈఆత్మను గూర్చియే మరల నీకు ఉపదేశించెదను)అనిఇట్లు మరలమరల ఆత్మనుగూర్చి ఉపదేశించినపిదప 'ఏవ మేవైషసంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే' అనువాక్యముచే నీఆత్మ ఈశరీరమునుండి బయల్వెడలి పరంజ్యోతిస్సునుపొంది స్వస్వరూపముతో ఉండునని చెప్పుచున్నారు. కావున కర్మబద్ధుడగు నీ ఆత్మకు పరంజ్యోతిస్సును పొందుటచే కలుగు కర్మబంధనివృత్తిరూపమగు ముక్తియే స్వస్వరూపముతో అభినిష్పన్నమగుట, అనగా స్వస్వరూపావిర్భావమని శ్రుతి చెప్పుచున్నది. మరియు అభినిష్పత్తిశబ్దమునకు స్వస్వరూపావిర్భావముగ ప్రయోగముకలదు. 'యుక్త్యాఽయమర్థోఽభినిష్పద్యతే' అనగా యుక్తిచే నీఅర్థము సిద్ధించుచున్నది, ఇత్యాది తావుల చూచుకొనునది.

యచ్చోక్తమాత్మస్వరూపస్య సుషుప్తావపురుషార్థత్వదర్శనాత్ స్వరూపావిర్భావే మోక్షశాస్త్రస్యాపురుషార్థావబోధిత్వం స్యాదితి కృత్వా దేవాద్యవస్థావత్సుఖసంబన్ధ్యవస్థాన్తరప్రాప్తిరభినిష్పత్తిరితి, తత్రోత్తరమ్. -

అవ:-సుషుప్త్యవస్థయందుండు కేవలాత్మస్వరూపము పురుషార్థముగ కాదు గనుకను మరియు ముక్తునికి కలుగునది స్వస్వరూపావిర్భావమేయగుచో మోక్షశాస్త్రము పురుషార్థమును బోధింపలేదనెడి మాటవచ్చుటవలనను, 'స్వేన రూపేణాభినిష్పద్యతే' అను శ్రుతివాక్యమున చెప్పబడిన అభినిష్పత్తి దేవాద్యవస్థలవలె సుఖసంబంధమగు అవస్థావిశేషమనెడి శంకను పరిహరించుటకై-

526. ఆత్మా ప్రకరణాత్ 4-4-3

టీ:- ప్రకరణాత్ = ప్రకరణసంబంధమువలన, ఆత్మా = ప్రత్యగాత్మ (అపహతపాప్మత్వాదిస్వరూపుడుగ, అవగమ్యతే = తెలియబడుచున్నాడు)

తా:-ప్రకరణ సందర్భమును బట్టియు ప్రత్యగాత్మ అపహతపాప్మత్వాది స్వరూపుడుగ తెలియవచ్చుచున్నాడు.

స్వరూపేణైవాయమాత్మా అపహతపాప్మత్వాదిసత్యసఙ్కల్పత్వపర్యన్తగుణకః ప్రకరణాదవగమ్యతే. 'య ఆత్మాఽపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకో విజిఘత్సోఽపిపాసస్సత్యకామస్సత్యసఙ్కల్ప' ఇతి హి ప్రజాపతివాక్యప్రక్రమః. ఇదం చ ప్రకరణం ప్రత్యగాత్మవిషయమితి 'ఉత్తరాచ్చేదావిర్భూతస్వరూపస్త్వి'త్యత్ర ప్రతిపాదితమ్. అతోఽపహతపాప్మత్వాదిస్వరూప ఏవాయమాత్మా సంసారదశాయాం కర్మాఖ్యావిద్యయా తిరోహితస్వరూపః పరంజ్యోతిరుపసంపద్యావిర్భూతస్వరూపో భవతి. అతః ప్రత్యగాత్మనోఽపహతపాప్మత్వాదయస్స్వాభావికా గుణాః పరంజ్యోతిరుపసంపన్నస్యావిర్భవన్తి, నోత్పద్యన్తే. యథోక్తం భగవతా శౌనకేనాపి- 'యథా న క్రియతే జ్యోత్స్నామల ప్రక్షాలనాన్మణేః। దోషప్రహాణాన్నజ్ఞానమాత్మనః క్రియతే తథా।। యథోదపానకరణాత్క్రియతే న జలామ్బరమ్। సదేవ నీయతే వ్యక్తిమసతస్సంభవః కుతః।। తథా హేయగుణధ్వంసాదవబోధాదయో గుణాః। ప్రకాశ్యన్తే న జన్యన్తే నిత్యా ఏవాత్మనో హి తే।।' ఇతి. అతో జ్ఞానానన్దాదిగుణానాం కర్మణా ఆత్మని సఙ్కుచితానాం పరంజ్యోతిరుపసంపద్య కర్మరూపబన్ధక్షయే వికాసరూపావిర్భావో నానుపపన్న ఇతి సుష్ఠూక్తం సంపద్యావిర్భావ ఇతి. 3. (ఇతి సంపద్యావిర్భావాధికరణమ్-1)

శ్రీ.భా:- ఈ ప్రత్యగాత్మ స్వరూపమునుబట్టియే అపహతపాప్మత్వముమొదలు సత్యసంకల్పత్వము వరకును శ్రుతియందుచెప్పిన గుణములను గలవాడుగ తెలియుచున్నాడు. 'య ఆత్మా అపహతపాప్మా విజరో విమృత్యుర్విశోకో విజిఘత్సోఽపిపాస స్సత్యకామస్సత్యసంకల్పః' (ఛా.8-7-1) అనుప్రజాపతివాక్యము, ఆత్మ పాపరహితుడనియు, జరారహితుడనియు, మరణరహితుడనియు, దుఃఖరహితుడనియు, క్షుత్పిపాసా రహితుడనియు, సత్యకాముడనియు, సత్యసంకల్పుడనియు చెప్పుచున్నది. ఈ వాక్యము ప్రత్యగాత్మను గూర్చినదేనని 'ఉత్తరచ్చేదావిర్భూతస్వరూపస్తు'(బ్ర.సూ.1-3-18) అనుసూత్రమున చెప్పబడెను. ఇట్లు ప్రత్యగాత్మ అపహతపాప్మత్వాది గుణస్వరూపుడే యైనను సంసారదశయందు అవిద్యా తిరోహితగుణుడై పరంజ్యోతిస్సును పొందిన తర్వాత వానిని తిరిగి పొందినవాడగును.అపహతపాప్మత్వాది గుణములు సహజములుగాన అవి నూతనముగ సృజింపబడుటలేదు. ఈ విషయమై శౌనకమహర్షి ఇట్లు చెప్పెను. 'యథా న క్రియతే జ్యోత్స్నామలప్రక్షాళనాన్మణేః। దోషప్రహాణాన్న జ్ఞానమాత్మనః క్రియతే తథా।।'మణియందున్న మాలిన్యము తుడిచివేయగనే మణియందు కాంతిసృజింపబడనట్లు దోషములను పోగొట్టినంతమాత్రమున ఆత్మయొక్క జ్ఞానానందాదిస్వరూపము సృజింపబడదు, అనగా నది ఆత్మకు స్వాభావికమైనది. ఎట్లనగా, యథోదపాన కరణాత్క్రియతే న జలామ్బరమ్। సదేవ నీయతే వ్యక్తిమసతస్సమ్భవః కుతః।। కూపమును త్రవ్వుటచే ఉదకరాశి సృజింపబడదు, అందుండు కూపోదకము స్పష్టముగ బయల్పడుచున్నది. ఉన్నవస్తువు ప్రకటితమగుటయేగాని లేనిదెట్లు సంభవము? అట్లే, తథా హేయగుణధ్వంసాదవబోధాదయో గుణాః। ప్రకాశ్యన్తే న జన్యన్తే నిత్యా

ఏవాత్మనో హి తే॥' హేయగుణములు నశించుటచే జ్ఞానాదిగుణములు ప్రకాశించుచున్నవేగాని అవి సృజింపబడు చుండుటలేదు. జ్ఞానాదిగుణములు ఆత్మయందెల్లపుడు నుండునవిగదా.

కావున కర్మసంబంధముచే ఆత్మయొక్క జ్ఞానానందాదిగుణములు ప్రకాశింపక ఆత్మ పరంజ్యోతిస్సును పొందుటచే నట్టి కర్మసంబంధము నశింపగా అవి ప్రకాశరూపమగు ఆవిర్భావమును పొందుట సంభవమే. కావున 'సంపద్యావిర్భావః'పరంజ్యోతిస్సును పొందగా నాత్మయొక్క స్వస్వరూపము ప్రకటితమగునని సూత్రకారుడు చెప్పినది బాగుగనున్నది. (సంపద్యావిర్భావాధికరణము ముగిసెను-1)

152. అవిభాగేన దృష్టత్వాధికరణమ్ 4-4-2

527. అవిభాగేన దృష్టత్వాత్ 4-4-4

టీ:- దృష్టత్వాత్ = శ్రుతియందు చూడబడుటచే, అవిభాగేన = ముక్తుడు నేను బ్రహ్మమునుండి అవిభక్తుడనని భావించుకొనుచున్నాడు.

తా:- ముక్తుడు తనను పరబ్రహ్మమునుండి అవిభక్తునిగా భావించుకొనుచున్నాడని శ్రుతులనుండి తెలియుచున్నది.

కిమయం పరంజ్యోతిరుపసంపన్నః సర్వబన్ధవినిర్ముక్తః ప్రత్యగాత్మా స్వాత్మానం పరమాత్మనః పృథగ్భూతమనుభవతి, ఉత తత్ప్రకారతయా తదవిభక్తమితి విశయే, 'సో ऽశ్నుతే సర్వాన్కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా', 'యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తారమీశం పురుషం బ్రహ్మయోనిమ్।తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనః పరమం సామ్యముపైతి॥', 'ఇదం జ్ఞాన(మ)ముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః। సర్గేऽపి నోపజాయన్తే ప్రలయే న వ్యథన్తి చ॥'ఇత్యాదిశ్రుతిస్మృతిభ్యాం ముక్తస్య పరేణ సాహిత్యసామ్యసాధర్మ్యావగమాత్పృథగ్భూతమనుభవతి.

సంశయము- పరంజ్యోతిస్సును పొందుటచే సర్వబంధవినిర్ముక్తుడగుప్రత్యగాత్మ తాను పరమాత్మకంటె వేరని భావించునా? లేక పరమాత్మకు శరీరభూతుడగుటచే వానినుండి అవిభక్తుడని భావించునా?

పూర్వపక్షము- 'సోऽశ్నుతే సర్వాన్కామాన్ సహబ్రహ్మణా విపశ్చితా'(తై.ఆ.1-2) సర్వబంధవినిర్ముక్తుడగు బ్రహ్మవేత్త సర్వజ్ఞుడగు పరబ్రహ్మముతోగూడ సమస్తకల్యాణగుణములను అనుభవించుచున్నాడనియు, 'యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తారమీశం పురుషం బ్రహ్మయోనిం తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరంజనః పరమం సామ్యముపైతి'(ముం.3-1-3) బ్రహ్మస్వరూపమును చూచుచుండెడి విద్వాంసుడు పరంజ్యోతిస్వరూపుడును, జగత్కర్తయును, జగన్నియామకుడును, సృష్టికర్తయును, జగత్తునకు ఉపాదానకారణుడును, పరిపూర్ణుడునగు పరమాత్మను పైనజెప్పినట్లు సాక్షాత్కరించునో, అపుడావిద్వాంసుడు ప్రకృతిసంబంధములేనివాడై పరబ్రహ్మముతో పరమసామ్యము పొందుచున్నాడని శ్రుతులయందు చెప్పుటచే 'ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః। సర్గేऽపి నోపజాయన్తే ప్రళయే న వ్యథన్తిచ॥'ఈజ్ఞానమును ఆశ్రయించి నాయొక్క సాధర్మ్యమును పొందినవారు సృష్టియందు పుట్టరు, ప్రళయమున నశింపరు, అని భగవద్గీతయందు చెప్పియుండుటచే ముక్తపురుషుడు పరమాత్మతో సన్నిహితమును, సామ్యమును, సాధర్మ్యమును పొందుచున్నాడని తెలియుచున్నది. అందుచే ప్రత్యగాత్మ పరంజ్యోతిస్సునుపొంది సర్వబంధ వినిర్ముక్తుడగునపుడు తాను పరమాత్మకంటే వేరుగ భావించుట యుక్తమనిన,

ఇతి ప్రాప్త ఉచ్యతే- అవిభాగేనేతి. పరస్మాద్బ్రహ్మణః స్వాత్మానమవిభాగేనానుభవతి ముక్తః. కుతః? దృష్టత్వాత్ పరబ్రహ్మోపసంపత్త్యా నివృత్తావిద్యాతిరోధానస్య యాథాతథ్యేన స్వాత్మనో దృష్టత్వాత్ స్వాత్మనః స్వరూపం హి 'తత్త్వమసి', 'అయమాత్మా బ్రహ్మ', 'ఐతదాత్మ్యమిదం సర్వమ్', 'సర్వం ఖల్విదం బ్రహ్మే'త్యాది సామానాధికరణ్యనిర్దేశైః. 'య ఆత్మని తిష్ఠన్నాత్మనోऽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి స త ఆత్మా న్తర్యామ్యమృతః', 'అన్తఃప్రవిష్టశ్శాస్తా జనానాం సర్వాత్మే'త్యాదిభిశ్చ పరమాత్మాత్మకం తచ్ఛరీరతయా తత్ప్రకారభూతమితి ప్రతిపాదితమ్

'అవస్థితేరితి కాశకృత్స్న' ఇత్యత్ర. అతోऽవిభాగేనాహం బ్రహ్మాస్మీత్యేవానుభవతి. సామ్యసాధర్మ్యవ్యపదేశో బ్రహ్మప్రకారభూతస్యైవ ప్రత్యగాత్మనః స్వరూపం తత్సమమితి దేవాదిప్రాకృతరూపప్రహాణేన బ్రహ్మసమానశుద్ధిం ప్రతిపాదయతి. సహశ్రుతిస్త్వేవం భూతస్య ప్రత్యగాత్మనః ప్రకారిణా బ్రహ్మణా సహ తద్గుణానుభవం ప్రతిపాదయతీతి న కశ్చిద్విరోధః. బ్రహ్మప్రకారతయా తదవిభాగోక్తేర్హి 'సఙ్కల్పాదేవ తచ్ఛ్రుతే'రిత్యాది న విరుధ్యతే, 'అధికం తు భేదనిర్దేశాత్', 'అధికోపదేశాది'త్యాది చ.4.
(ఇతి అవిభాగేనదృష్టత్వాధికరణమ్ -2)

సిద్ధాంతము:-అట్లు చెప్పరాదు. ముక్తపురుషుడు తాను పరబ్రహ్మమునుండి అవిభక్తుడనని తెలియుచున్నాడు. ఎట్లన, పరబ్రహ్మమును పొందుటచే ఈ ప్రత్యగాత్మ అవిద్యాతిరోధానము లేనివాడై, తనస్వరూపమును యదార్థముగ తెలియ సమర్థుడగుచున్నాడు. మరియు, నట్టిప్రత్యగాత్మస్వరూపము నుపదేశించు కొన్ని శ్రుతులలో 'తత్త్వమసి'నీవు ఆ పరమాత్మ అనియు 'అయమాత్మా బ్రహ్మ' ఈ ప్రత్యగాత్మ బ్రహ్మము అనియు, 'ఐతదాత్మ్యమిదం సర్వమ్'(ఛా.6-8-7) ఇదంతయు పరమాత్మసంబంధమనియు 'సర్వం ఖల్విదం బ్రహ్మ'(ఛా.3-14-1) ఇదంతయు బ్రహ్మమనియు, నీతావుల నాత్మ పరమాత్మలను సామానాధికరణ్యముచే నిర్దేశించుటవలన మరికొన్ని శ్రుతులలో 'య ఆత్మనితిష్ఠన్నాత్మనో న్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం య ఆత్మానమంతరో యమయతి సత ఆత్మా న్తర్యామ్యమృతః' (బృ.5-7-22) ఏ పరమాత్మ ప్రత్యగాత్మయందున్నవాడై ప్రత్యగాత్మలోనుండి ప్రత్యగాత్మచే తెలియబడక ప్రత్యగాత్మను తన శరీరముగా గల్గి ప్రత్యగాత్మను నియమించుచున్నాడో, అట్టి పరమాత్మ ఈ ప్రత్యగాత్మకు ఆత్మయైయున్నాడు, అనియు 'అంతః ప్రవిష్ఠశ్శాస్తా జనానాం సర్వాత్మా'(అరణ.1-3-21) పరమాత్మ అందరిలోనుండి నియమించుచున్నాడు, అందరికి ఆత్మగానుండువాడు, అనియు చెప్పుటచే, ప్రత్యగాత్మ పరమాత్మనే ఆత్మగా గల్గి పరమాత్మకు శరీరమై శేషభూతమైనదని 'అవస్థితేరితి కాశకృత్స్నః'(బ్ర.సూ.1-4-22) అను సూత్రమున చెప్పబడెను. కావున ముక్తపురుషుడు 'నేను బ్రహ్మము'అనగా బ్రహ్మమునుండి విభక్తుడనుగానని తెలియుచున్నాడనుట యుక్తము.

ప్రత్యగాత్మకు బ్రహ్మముతో సామ్యధర్మములను చెప్పుశ్రుతులు బ్రహ్మమునకు శేషమగు ప్రత్యగాత్మయొక్క స్వరూపము బ్రహ్మసమము అనగా దేవాది ప్రాకృత రూపమువంటిది కానిదై బ్రహ్మముతో సమమగు పరిశుద్ధతనుబొందునని చెప్పుచున్నవి. 'సో శ్నుతేసర్వాన్కామాన్సహబ్రహ్మణా'అనుశ్రుతి పరిశుద్ధస్వరూపుడు, శేషభూతుడునగు ప్రత్యగాత్మ తనకు శేషియగు బ్రహ్మముతోగూడ అతని గుణములను అనుభవించుచున్నాడని మాత్రము చెప్పుచున్నది. గాన నీశ్రుతులు పైనచెప్పిన విషయముతో విరోధింపవు. ప్రత్యగాత్మ బ్రహ్మకు శేష మగుటచే బ్రహ్మముకన్న వేరుగాదని చెప్పబడెను. 'సంకల్పాదేవ తచ్ఛ్రుతేః'(బ్ర.సూ.4-4-8.) అని, 'అధికం తు భేదనిర్ధేశాత్'(బ్ర.సూ.2-1-22.) అని, 'అధికోపదేశాత్'(బ్ర.సూ. 3-4-8.) అనియు, నీ సూత్రములచేగూడ విరోధములేదు.(అవిభాగేన దృష్టత్వాధికరణము ముగిసెను. 2.)

153. బ్రాహ్మాధికరణమ్ 4-4-3

528. బ్రాహ్మేణ జైమినిరుపన్యాసాదిభ్యః.4-4-5.

టీ:-బ్రాహ్మేణ = అపహతపాప్మత్వాది బ్రహ్మధర్మముతో, (అభినిష్పద్యతఇతి = అభినిష్పన్నుడగునని), జైమినిః = జైమినిముని (మన్యతే = తలచుచున్నాడు, ఏలననగా), ఉపన్యాసాదిభ్యః = (బ్రహ్మధర్మములను ముక్తునియందు) ఉపన్యసించుట లోనగు హేతువులవలన,

తా:-అపహతపాప్మత్వాది బ్రహ్మధర్మముతో ముక్తుడు అభినిష్పన్నుడగునని ఉపన్యాసాదులను బట్టి జైమినిముని తలచుచున్నాడు.

ప్రత్యగాత్మనః పరంజ్యోతిరుపసంపద్య నివృత్తతిరోధానస్య స్వరూపావిర్భావ ఏవేత్యుక్తమ్. తత్ర యేన స్వరూపేణాయమావిర్భవతి, తత్స్వరూపం శ్రుతివైవిధ్యాద్విచార్యతే. కిమపహతపాప్మత్వాదికమేవాస్య స్వరూపమితి తేన రూపేణాయమావిర్భవతి, ఉత విజ్ఞానమాత్రమేవేతి తేన రూపేణ, అథోభయోరవిరోధ ఇత్యుభయరూపేణేతి. కిం తావత్ప్రాప్తమ్? బ్రాహ్మేణేతి జైమినిరాచార్యో మన్యతే. బ్రాహ్మేణ- అపహతపాప్మత్వాదినేత్యర్థః. అపహతపాప్మత్వాదయో హి దహరవాక్యే బ్రహ్మసమ్బన్ధితయా శ్రుతాః. బ్రాహ్మేణేతి కుతోఽవగమ్యతే? ఉపన్యాసాదిభ్యః ఉపన్యస్యన్తే హి బ్రహ్మగుణా అపహతపాప్మత్వాదయః ప్రత్యగాత్మనోఽపి ప్రజాపతివాక్యే 'య ఆత్మాఽపహతపాప్మే'త్యాదినా 'సత్యసఙ్కల్ప'ఇత్యన్తేన. ఆదిశబ్దేన సత్యసఙ్కల్పత్వాదిగుణాయత్తా జక్షణాదయః. 'జక్షత్క్రీడన్రమమాణ'ఇత్యాదివాక్యావగతా వ్యవహారా గృహ్యన్తే. అత ఏభ్య ఉపన్యాసాదిభ్యః ప్రత్యగాత్మనో విజ్ఞానమాత్రస్వరూపత్వం న సంభవతీతి జైమినేర్మతమ్.5.

శ్రీ.భా:-పరంజ్యోతిస్సునుబొంది అవిద్యాతిరోధాన రహితుడైన ప్రత్యగాత్మ పొందునట్టి అవస్థావిశేషము స్వస్వరూపావిర్భావమేయని ముందే చెప్పబడెను. అప్పుడు ప్రత్యగాత్మ ఏ స్వరూపముతో స్పష్టపడునో ఆ స్వరూపమునుగూర్చి శ్రుతులనేకవిధములుగచెప్పుటచే, ఆ విషయము ఈ అధికరణమున విచారింపబడుచున్నది. దీనినిగూర్చి ఒకసంశయము-

సంశయము- ప్రత్యగాత్మ అపహతపాప్మత్వాదులే స్వరూపముగా గలదగుటచే, అట్టి స్వరూపముతో నది ఆవిర్భూతమగుచున్నదా? విజ్ఞానముమాత్రమే స్వరూపముగా కలదగుటచే నదియట్టి విజ్ఞానమాత్రస్వరూపముగా ఆవిర్భూతమగుచున్నదా? లేక నీఉభయవిధ శ్రుతులకును విరోధము లేకుండునట్లు అపహతపాప్మత్వాది స్వరూపముగను విజ్ఞానమాత్ర స్వరూపము గను నీ యుభయ విధ స్వరూపముగను ఆవిర్భూతమగుచున్నదా?

(పూర్వపక్షము):-జైమినిమతము-బ్రహ్మసంబంధియగు స్వరూపము గలవాడుగ నావిర్భూతుడగునని శ్రీజైమిన్యాచార్యులు తలచుచున్నారు.బ్రహ్మసంబంధియగు రూపమనగా అపహతపాప్మత్వాది రూపమనుట. ఏలనన, అపహతపాప్మత్వాదులు బ్రహ్మసంబంధము గలవిగను దహరవిద్యావాక్యమున చెప్పబడుచున్నవి. ఐనను, ప్రత్యగాత్మ అపహతపాప్మత్వాదిరూపమగు నావిర్భావమెట్లు తెలియుచున్నదనిన, 'య ఆత్మా అపహతపాప్మా' అనునది మొదలు 'సత్యసంకల్పః'అను వరకును ప్రజాపతి వాక్యమున బ్రహ్మగుణములగు అపహతపాప్మత్వాదులు ప్రత్యగాత్మగుణములుగ చెప్పబడుచున్నవి. అందుచే ప్రత్యగాత్మ అపహతపాప్మత్వాది రూపముగ నావిర్భవించుచున్నట్లు తెలియుచున్నది. సూత్రమున 'ఉపన్యాసాదిభ్యః'అనుచోట ఆది శబ్దముచే 'జక్షన్ క్రీడన్ రమమాణః'అనుశ్రుతియందు జెప్పబడునవియునట్టి అపహతపాప్మత్వాదులకధీనములగు జక్షణాది వ్యవహారములుగూడ గ్రహింపబడుచున్నవి.కనుక ప్రత్యగాత్మ స్వరూపము విజ్ఞానమాత్రమేయగుట యసంభవమని శ్రీజైమిన్యాచార్యులు తలచుచున్నారు.

529. చితితన్మాత్రేణ తదాత్మకత్వాదిత్యౌడులోమిః.4-4-6.

టీ:-చితి = చిత్తునందు, తన్మాత్రేణ = చిన్మాత్రముతో, (అభినిష్పద్యతే = ప్రత్యాగాత్మ ఆవిర్భూతుడగును. ఏలనన) తదాత్మకత్వాత్ = వానికి చైతన్యమాత్రస్వరూపము గలదని శ్రుతి చెప్పుటచే ఇతి=అని, ఔడులోమిః = ఔడులోమ్యాచార్యుడు (మన్యతే = తలచుచున్నాడు).

తా:-ప్రత్యగాత్మ చైతన్యమాత్రస్వరూపుడని శ్రుతియందు చెప్పియున్నందున, వాడు చిన్మాత్రస్వరూపుడుగా ఆవిర్భవించునని ఔడులోమ్యాచార్యుడు తలచుచున్నాడు.

చైతన్యమాత్రమేవాత్మనః స్వరూపమితి తేన రూపేణావిర్భవతీత్యౌడులోమిరాచార్యో మన్యతే. కుతః? తదాత్మకత్వాత్. తావన్మాత్రాత్మకత్వాదస్య ప్రత్యగాత్మనః. 'స యథా సైన్ధవఘనోఽనన్తరో ఽబాహ్యః కృత్స్నో రసఘన ఏవ ఏవం వా అరేఽయమాత్మాఽనన్తరో ఽబాహ్యః కృత్స్నః ప్రజ్ఞానఘన ఏవ', 'విజ్ఞానఘన ఏవే'త్యవధారణాత్ విజ్ఞానమాత్రమేవాస్య

స్వరూపమిత్యవగమ్యతే. అతోఽస్యగుణాన్తరాభావాత్ 'అపహతపాప్మే'త్యాదయః శబ్దాః వికారసుఖదుఃఖాద్యవిద్యాత్మక ధర్మవ్యావృత్తిపరా ఇతి చితితన్మాత్రరూపేణావిర్భావ ఇత్యౌడులోమేర్మతమ్.6.

శ్రీభా:- (ఔడులోమిమతము)- ప్రత్యగాత్మయొక్క స్వరూపము చైతన్యమాత్రముగాన ముక్తావస్థ యందతడు చైతన్యమాత్రస్వరూపుడుగా నావిర్భవించునని ఔడులోమ్యాచార్యుడు తలచుచున్నాడు. ఎట్లన, 'స యథా సైన్ధవఘనో నంతరో బాహ్యః కృత్స్నో రసఘన ఏవ ఏవం వా రే యమాత్మా అనన్తరో ఽబాహ్యః కృత్స్నః ప్రజ్ఞానఘన ఏవ'(బృ. 6-5-13) అను శ్రుతివాక్యము, ఉప్పుగడ్డ బాహ్యాభ్యంతర భేదములేక పూర్తిగ నుప్పుదనమే యగునట్లు ప్రత్యాగాత్మయును బాహ్యాభ్యంతర భేదములులేనిదై సంపూర్ణముగ ప్రజ్ఞానముయొక్క గడ్డయే అనియు, 'విజ్ఞానఘనఏవ'(బృ.4-4-12) ప్రత్యగాత్మ విజ్ఞానముయొక్క గడ్డయే అనియు, నిట్లు నిర్ధారణగా జెప్పుటచే నతడు విజ్ఞానమాత్రస్వరూపుడేయని తెలియవచ్చుచున్నది. ఇట్లు పై శ్రుతివాక్యములు ప్రత్యగాత్మ విజ్ఞానమాత్రస్వరూపుడేయని చెప్పుచుండుటచే నితనియందితర గుణములేవియు నుండజాలవు. కావున ప్రజాపతివాక్యమునందలి 'అపహతపాప్మా'ఇత్యాది శబ్దములు, వికారము, సుఖము, దుఃఖము మొదలగు అవిద్యారూపములగుధర్మములీ ప్రత్యగాత్మయందులేవని మాత్రమే తెల్పుచున్నవి. కనుక స్వస్వరూప ఆవిర్భావమనగా, చైతన్యమాత్రస్వరూపముగా నావిర్భవించుటయని ఔడులోమ్యాచార్యుల యభిప్రాయము.

(ఔడులోమ్యాచార్యుని మతప్రకారము అపహతపాప్మేత్యాది శ్రుతియందలి పదముల కర్థము-

విజరః = వికారరహితుడు, విశోకః = దుఃఖము లేనివాడు, సత్యకామః = కాదాచిత్కముగాని సుఖముగలవాడు, సత్యసంకల్పః = ఉపేక్షారహితుడు, వ్యర్థమగు సంకల్పము లేనివాడనియును జెప్పవచ్చును.)

సంప్రతి భగవాన్బాదరాయణః స్వమతేన సిద్ధాన్తమాహ.-

అవ:-వేదవ్యాసులు, స్వమతప్రదర్శన పూర్వకముగ సిద్ధాన్తమును దెల్పుచున్నారు.

530. ఏవమప్యుపన్యాసాత్పూర్వభావాదవిరోధం బాదరాయణః.4-4-7.

టీ:-ఏవంఅపి = ప్రత్యగాత్మ చైతన్యమాత్రస్వరూపుడేయని శ్రుతులుజెప్పినను, ఉపన్యాసాత్ = ఉపన్యాసాది హేతువులచే, పూర్వభావాత్ = పూర్వము చెప్పబడిన అపహతపాప్మత్వాదులుండుటచే, అవిరోధం = విరోధములేదని, బాదరాయణః = వ్యాసాచార్యుడు (మన్యతే = తలచుచున్నాడు)

తా:-ప్రత్యగాత్మ చైతన్యమాత్రస్వరూపుడని శ్రుతులు చెప్పినను, ఉపన్యాసాదిహేతువులనుబట్టి పూర్వముజెప్పిన అపహతపాప్మత్వాదులును వానికి గలవు. కావున విరోధము లేదని వ్యాసాచార్యుడు తలచుచున్నాడు.

ఏవమపి విజ్ఞానమాత్రస్వరూపత్వప్రతిపాదనే సత్యపి సత్యకామత్వాదీనాం పూర్వోక్తానాం గుణానామవిరోధమ్- అబాధం బాదరాయణ ఆచార్యో మన్యతే. కుతః? ఉపన్యాసాత్పూర్వభావాత్. ఔపనిషదాత్ 'య ఆత్మాఽపహతపాప్మే' త్యాదుపన్యాసాత్ప్రమాణాత్, పూర్వేషామ్ అపహతపాప్మత్వసత్యకామత్వాదీనామపి భావాత్- విద్యమానత్వాత్. తుల్యప్రమాణకానా మితరేతరబాధో న యుజ్యత ఇత్యర్థః. న చ వస్తువిరోధాదపహతపాప్మత్వాదీనామవిద్యాపరికల్పితత్వం న్యాయ్యమ్, విశేషాభావాద్విపరీతం కస్మాన్న భవతీతి న్యాయాత్. తుల్యబలత్వే హ్యశక్యస్యావధారణస్యాన్యపరత్వమేవ న్యాయ్యమ్. ఏవమప్యవిరోధ ఇత్యభ్యుపగమ్య వదన్, జ్ఞానమాత్రమేవాస్య స్వరూపం నాన్యత్కించిదస్తీత్యయమర్థః. 'విజ్ఞానఘన ఏవే'త్యాదిభిర్న ప్రతిపాద్యత ఇతి మన్యతే. కస్తర్హి 'విజ్ఞానఘన ఏవే'త్యవధారణార్థః? కృత్స్నోఽప్యాత్మా జడవ్యావృత్తస్వప్రకాశః- నాన్యాయత్తప్రకాశః స్వల్పోఽపి ప్రదేశోఽస్తీత్యయమర్థో వాక్యాదేవ సువ్యక్తః, 'స యథా సైన్ధవఘనోఽనన్తరో ఽబాహ్యః కృత్స్నోరసఘన ఏవ, ఏవం వా అరేఽయమాత్మాఽనన్తరోఽబాహ్యః కృత్స్నః ప్రజ్ఞానఘన ఏవే'తి. న చైవం ప్రత్యగాత్మనో ధర్మిస్వరూపస్య కృత్స్నస్య విజ్ఞానఘనత్వేఽప్యపహతపాప్మత్వసత్యసఙ్కల్పత్వాదిధర్మసంబన్ధో వాక్యాన్తరావగతో విరుధ్యతే. యథా సైన్ధవఘనస్య కృత్స్నస్య రసఘనత్వే రసనేన్ద్రియావగతే చక్షురాద్యవగతాః రూపకాఠిన్యాదయో న విరుధ్యన్తే. ఇదమత్ర వాక్యతాత్పర్యమ్- యథా

రసవత్వాన్మ్రఫలాదిషు త్వగాదిప్రదేశభేదేన రసభేదే సత్యపి సైన్ధవఘనస్య సర్వత్రైకరసత్వమ్, తథాఽత్మనోఽపి సర్వత్ర విజ్ఞానస్వరూపత్వమ్; స్వప్రకాశస్వరూపత్వమిత్యర్థ.॥

(ఇతి బ్రాహ్మాధికరణమ్. 3)

సిద్ధాన్తము:-శ్రీ.భా:- వేదవ్యాసునిమతము-ప్రత్యగాత్మ విజ్ఞానమాత్ర స్వరూపుడని శ్రుతులు ప్రతిపాదించినను, పూర్వముజెప్పిన అపహతపాప్మత్వాదిగుణములుండుటకు విరోధమేమియు లేదని, శ్రీవేదవ్యాసులు తలచుచుండిరి. ఏలనన,'య ఆత్మా అపహతపాప్మా'ఇత్యాది శ్రుతి ప్రమాణమే అపహతపాప్మత్వము, సత్యసంకల్పత్వము మొదలగునవి ప్రత్యగాత్మకు కలవని చెప్పుచున్నది.అతడు విజ్ఞానస్వరూపుడని చెప్పునట్టి శ్రుతివాక్యములు ప్రమాణమైనట్లు అపహతపాప్మత్వాది గుణములనుజెప్పు శ్రుతివాక్యములును ప్రమాణములే. ఇట్లు ఉభయశ్రుతులును సమానబలముగలవగుటచే, వీనిలోనొకటి వేరొకదానిని బాధింపదు. విజ్ఞానమనబడున దొకగుణము. అపహతపాప్మత్వాదియు వేరొకగుణము. ఒక గుణమున వేరొక గుణముండుట లోకవిరుద్ధముగాన, విజ్ఞానమాత్రమున అపహతపాప్మత్వాదులు నుండతగదు.ఇట్లు వస్తు విరోధముండుటచే అపహతపాత్మత్వాదులు అవిద్యాకల్పితములనరాదు. ఏలనన,రెండుశ్రుతులును తుల్యబలములగునపుడు పరస్పరము విరుద్ధములగు అర్థములనిచ్చుతావులందువానిలో దేని యర్థమెక్కువ విరోధించునో అట్టివిరోధముగల్గకుండ దానిని వేరువిధముగ అర్థముచేసుకొనుట న్యాయము. ఇట్లంగీకరించినను 'విజ్ఞానఘన ఏవ'ఇత్యాది వాక్యములు, జ్ఞానముమాత్రమే ప్రత్యగాత్మ స్వరూపమనియు, వేరొకటికాదనియు ఇట్టియర్థమును ప్రతిపాదించుట లేదు. ఈపైవాక్యమున కర్థమేమనగా ఈ ప్రత్యగాత్మ జడమువలె ఇతరపదార్థములచే ప్రకాశింపబడక స్వయంప్రకాశమనియు దీనియందు కొంచెమైనను అన్యపదార్థముచే ప్రకాశింపబడు ప్రదేశము లేదనియు ఈపైవాక్యమున కర్థము.'స యథా సైంధవఘనోఽనన్తరోఽబాహ్యః కృత్స్నోరసఘన ఏవ ఏవం వా అరేఽయమాత్మాఽనన్తరోఽబాహ్యః కృత్స్నః విజ్ఞానఘన ఏవ'అనగా ఉప్పుగడ్డ బాహ్యాభ్యంతర భేదములులేక అంతటను ఉప్పుగనే ఉండునట్లు ఈప్రత్యగాత్మయు బాహ్యాభ్యంతరములులేనిదై సంపూర్ణవిజ్ఞానమై ఉండును, అనుటచే ఈ వాక్యము పైన తెల్పిన అర్థమునే విశదపఱచుచున్నది.మరియు, ద్రష్టయును, సంపూర్ణుడునగు ప్రత్యగాత్మ విజ్ఞానపుముద్దయేయైనను, శ్రుత్యంతర ప్రతిపాదితములగు అపహతపాప్మత్వాదులు గల్గియుండుట విరుద్ధముగాదు. అదెట్లనిన ఉప్పుగడ్డ పూర్తిగ ఉప్పదనముతోగూడినట్లు రసనేంద్రియముచే తెలియబడుచున్నునది చక్షురాది ఇంద్రియావగతములగు రూపకాఠిన్యాదులతో కూడియుండుట అవిరుద్ధము. ఈశ్రుతితాత్పర్యమేమన, పైదగుచర్మము (తొక్క)ననొక రుచియు, లోనవేరొక రుచియు గల ఆమ్రఫలాదులువలెగాక, ఉప్పుగడ్డ అంతట నొక్కటేయగు లవణరసమును గల్గి యున్నట్లు, ఈ ప్రత్యగాత్మ అంతటను విజ్ఞానమే అనగా స్వయంప్రకాశుడనుటయే యీ శ్రుతి అభిప్రాయము.

బ్రాహ్మాధికరణము ముగిసెను-3

154. సంకల్పాధికరణమ్ 4-4-4

531. సంకల్పాదేవ తచ్ఛ్రుతేః. 4-4-8.

టీ:-(పూర్వపక్షమయుక్తము) తచ్ఛ్రుతేః = సంకల్పాదేవ అను అవధారణ శ్రుతివలన, సంకల్పాదేవ = (ముక్తిని) సంకల్పమాత్రమున, (పిత్రాది సముద్ధానం = పిత్రాద్యావిర్భావము, భవతి = కలుగుచున్నది.)

తా:-పూర్వపక్ష మయుక్తము. ముక్తుని సంకల్పమాత్రమున పిత్రాదు లావిర్భవించుచున్నారు.

ముక్తః పరంబ్రహ్మోపసంపద్య జ్ఞానస్వరూపో ऽపహతపాప్మత్వాదిసత్యసఙ్కల్పత్వపర్యన్తగుణక ఆవిర్భవతీత్యుక్తమ్. తమధికృత్య తస్య సత్యసఙ్కల్పత్వప్రయుక్తా వ్యవహారాః శ్రూయన్తే. 'స తత్ర పర్యేతి జక్షత్క్రీడన్రమమాణః స్త్రీభిర్వా యానైర్వా జ్ఞాతిభిర్వే'తి. కిమస్య జ్ఞాత్యాదిప్రాప్తిః ప్రయత్నాన్తరసాపేక్షా, ఉత పరమపురుషస్యైవ సఙ్కల్పమాత్రాదేవ భవతీతి విశయే, లోకే రాజాదీనాం సత్యసఙ్కల్పత్వేన వ్యవహ్రియమాణానాం కార్యనిష్పాదనే ప్రయత్నాన్తరసాపేక్షత్వదర్శనాదస్యాపి తత్సాపేక్షా. ఇతి ప్రాప్త ఉచ్యతే- సఙ్కల్పాదేవేతి. కుతః? తచ్ఛ్రుతేః- 'స యది పితృలోకకామో భవతి సఙ్కల్పాదేవాస్య పితరస్సముత్తిష్ఠన్తీ'తి హి సఙ్కల్పాదేవ పిత్రాదీనాం సముత్థానం శ్రూయతే. న చ ప్రయత్నాన్తరసవ్యపేక్షత్వాభిధాయి శ్రుత్యన్తరం దృశ్యతే. యేనాస్య సఙ్కల్పాదేవేత్యవధారణస్య 'విజ్ఞానఘన ఏవే'తివద్వ్యవస్థాపనం క్రియతే।8

పూర్వాధికరణ సంబంధము:-

శ్రీ.భా:-ముక్తపురుషుడు పరబ్రహ్మమునుబొంది జ్ఞానస్వరూపుడుగాను, అపహతపాప్మత్వాదిగుణములు గలవాడుగను, ఆవిర్భవించునని చెప్పబడెను. 'సతత్ర పర్యేతి జక్షన్ క్రీడన్ రమమాణః స్త్రీభిర్వా యానైర్వా జ్ఞాతిభిర్వా'ముక్తపురుషుడు స్త్రీలతోగాని, రథములతోగాని, జ్ఞాతులతోగాని, భుజించుచు, క్రీడించుచు, ఆనందించుచు నంతట సంచరించుచున్నాడనియు, ముక్తులగు జ్ఞాతులు మొదలగువారి అనుభవముగలదని యీ శ్రుతిచే తెలియుచున్నది. ఇందొక సంశయముగలదు.

సంశయము- ఈముక్తపురుషుడు జ్ఞాతులు మొదలగువారిని పొందుటకై యత్నమొనర్పవలెనా? లేక సంకల్పమాత్రముచే పొందుచున్నాడా?

పూర్వపక్షము- లోకమున రాజులు మొదలగువారు సంకల్పమాత్రముచే అన్నికార్యములను సాధించుసమర్థులుగా వ్యవహరింపబడినను, ప్రయత్నముచేతనే అది అగునట్లు ముక్తపురుషుడును సత్యసంకల్పుడేయైనను జ్ఞాతులు మొదలగువారిని బొందుటకై యత్నింపవలసినదే యనిన,

సిద్ధాన్తము- ముక్తపురుషుడు తన సంకల్పమాత్రమున జ్ఞాతులు మొదలగువారినిపొందుచున్నాడు. ఏలననగా, 'స యది పితృలోకకామో భవతి సంకల్పాదేవ అస్య పితరస్సముత్తిష్ఠంతి'అను శ్రుతివాక్యము ముక్తపురుషుడు పితృలోకము కావలెనని సంకల్పించెనేని, పితృదేవతలు అతనియొద్దకువచ్చుచున్నారని తెలుపుచున్నది. దీనిచే సంకల్పమాత్రముచేతనే పితృదేవతలు ముక్తపురుషునికి స్వాధీనులగునట్లు తెలియుచున్నది. ఈతడు జ్ఞాతులు మొదలగువారిని పొందుటకై తగినయత్నములనొనర్చుచున్నట్లు శ్రుతులయందు ఎచటను చెప్పియుండలేదు. మరియు 'సంకల్పాదేవ' అనుచో, నిర్ధారణార్థమగు 'ఏవ' కారము ముక్తపురుషుడు ప్రయత్నాంతరాపేక్షలేకయే సంకల్పమాత్రమున జ్ఞాతులు మొదలగువారిని పొందుచున్నాడని తెలియుచున్నది.

532. అత ఏవ చానన్యాధిపతిః 4-4-9.

టీ:- అతఏవ చ = సత్యసంకల్పుడగుటచేతనే (ముక్తపురుషుడు), అనన్యాధిపతిః = విధినిషేధములకు అధీనుడుకాడు.

తా:- ముక్తపురుషుడు సత్యసంకల్పుడగుటచే విధినిషేధములకు అధీనములైన ప్రవృత్తినివృత్తులు కలవాడు కాడని ఏర్పడుచున్నది.

యతో ముక్తస్సత్యసఙ్కల్పః, అత ఏవానన్యాధిపతిశ్చ. అన్యాధిపతిత్వం హి విధినిషేధయోగ్యత్వమ్. విధినిషేధయోగ్యత్వే హి ప్రతిహతసఙ్కల్పత్వం భవేత్. అతస్సత్యసంకల్పత్వశ్రుత్యైవానన్యాధిపతిత్వం చ సిద్ధమ్. అత ఏవ 'సస్వరాడ్భవతీ'త్యుక్తమ్.9.

(ఇతిసఙ్కల్పాధికరణమ్- 4)

శ్రీ.భా:- ముక్తపురుషుడు సత్యసంకల్పుడగుటచేతనే, 'అనన్యాధిపతి'అనిపించుకొనుచున్నాడు. అన్యాధిపతియనగా, ఇది చేయుము ఇది చేయకుము అనెడి విధినిషేధములకు వశ్యుడగుట. అనన్యాధిపతియనగా అట్టివాడు కాకపోవుట.

అతడు విధినిషేధములకు వశ్యుడగునేని సత్యసంకల్పుడుకాకపోవును. సత్యసంకల్పుడని శ్రుతి చెప్పుటచే అతడు అనన్యాధిపతియని సిద్ధము. కనుకనే 'సస్వరాడ్భవతి'అను శ్రుతివాక్యము, ముక్తుడు కర్మవశ్యతలేనివాడగు చున్నాడని చెప్పుచున్నది.

సంకల్పాధికరణము ముగిసెను-4.

155. అభావాధికరణమ్ 4-4-5

533. అభావం బాదరిరాహ హ్యేవమ్. 4-4-10.

టీ:-అభావం = శరీరేంద్రియములు లేకపోవుటను, బాదరిః = బాదర్యాచార్యులు (మన్యతే = తలచుచున్నాడు ఏలననగా) ఏవం = ఇట్లు, ఆహ హి = శ్రుతి చెప్పుచున్నది.

తా:-ముక్తునికి శరీరేంద్రియములులేవని బాదర్యాచార్యుడు తలచుచున్నాడు. అట్లే శ్రుతులు తెల్పుచున్నవి.

కిం ముక్తస్య దేహేన్ద్రియాణి న సన్తి, ఉత సన్తి, అథవా యథా సఙ్కల్పం సన్తి న సన్తి చేతి విశయే, శరీరేన్ద్రియాణామభావం బాదరిరాచార్యో మన్యతే. కుతః? ఆహ హ్యేవం - 'న హ వై సశరీరస్య సతః ప్రియాప్రియయోరపహతిరస్తి అశరీరం వావసన్తం న ప్రియాప్రియే స్పృశత'ఇతి శరీరసమ్బన్ధే దుఃఖస్యావర్జనీయత్వమభిధాయ 'అస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యత' ఇతి ముక్తస్యాశరీరత్వం హ్యాహ శ్రుతిః.10.

సంశయము-శ్రీ.భా:- **ముక్తపురుషునికి దేహేంద్రియములున్నవా?** లేవా? కాక, సంకల్పానుగుణముగ దేహేంద్రియములు ఉండుటయును లేకపోవుటయును కలదా?

పూర్వపక్షము-బాదర్యాచార్యునిమతము:-ముక్తునికి దేహేంద్రియములు లేవని బాదర్యాచార్యులు తలచుచున్నారు. ఏలనన, శ్రుతులు 'స హవై శరీరస్య సతః ప్రియాప్రియోరపహతిరస్తి అశరీరం వా వసంతం న ప్రియాప్రియే స్పృశతః'అను వాక్యమున శరీరయుక్తుడగు వానిని సుఖదుఃఖములు ఎన్నడును ఎడబాయవు. శరీరములేనివానికి ఎన్నడును సుఖదుఃఖములు సంభవింపవు అని చెప్పుటచే శరీరసంబంధముండువరకును దుఃఖము అవర్జనీయమని తెల్పి, తరువాత 'అస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేనరూపేణాభి సంపద్యతే' అనుశ్రుతి వాక్యమున, ఈ జీవుడు శరీరమునుండి బయల్వెడలి పరంజ్యోతిస్సును బొంది స్వస్వరూపముతోనుండును, అనుటచే ముక్తపురుషుడు శరీరరహితుడని తెల్పుచున్నది.

534. భావం జైమినిర్వికల్పామననాత్. 4-4-11.

టీ:-వికల్పామననాత్ = (ముక్తునికి అనేకధాభావరూపమగు) వికల్పము శ్రుతియందు చెప్పుటవలన, భావం = శరీరేంద్రియసద్భావమును, జైమినిః = జైమిన్యాచార్యుడు (మన్యతే = తలచుచున్నాడు).

తా:- 'సఏకధా భవతి త్రిధా భవతి'ఇత్యాది శ్రుతివాక్యము ముక్తుడు అనేకముగా నగునని తెల్పుటచే వానికి శరీరేంద్రియములు కలవని జైమిని తలచుచున్నాడు.

ముక్తస్య శరీరేన్ద్రియభావం జైమినిరాచార్యో మన్యతే, కుతః? వికల్పామననాత్. వివిధః కల్పో వికల్పః, వైవిధ్యమిత్యర్థః. 'స ఏకధా భవతి త్రిధా భవతి పఞ్చధా సప్తధే'త్యాదిశ్రుతేః. ఆత్మన ఏకస్యాచ్ఛేద్యస్యానేకధాభావాసంభవాత్త్రిధాభావాదయః శరీరనిబన్ధనా ఇత్యవగమ్యతే. అశరీరత్వవచనం తు కర్మనిమిత్తశరీరాభావపరమ్. తదేవ హి శరీరం ప్రియాప్రియహేతుః.

జైమినిమతము:- ముక్తపురుషునికి శరీరేంద్రియములు కలవని శ్రీజైమిని తలచుచున్నాడు.ఏలననగా, ఛందోగులు'స ఏకధా భవతి త్రిధా భవతి పంచధా భవతి'(ఛా.8-12-1)అనువాక్యమున ముక్తపురుషుడు ఒకటిగానగును మూడుగానగును ఐదుగానగును అనుటచే, ఆత్మ ఒక్కటియు అవిభాజ్యమునుగాన నది అనేకమగుట అసంభవము.

అట్లు విభాజ్యమగు చున్నదనుటచే అది శరీరముగలదని తెలియుచున్నది. ముక్తునికి శరీరములేదని చెప్పువాక్యము కర్మానుభవమునకు కల్గిన శరీరము లేదని యర్థము. కర్మానుభవమునకు ఏర్పడినశరీరమేగదా సుఖదుఃఖములు కలుగజేయునది.

భగవాంస్తు బాదరాయణస్స్వమతేన సిద్ధాన్తమాహ-

అవ:-శ్రీవేదవ్యాసులు స్వమతమును తెల్పుచున్నారు.

535. ద్వాదశాహవదుభయవిధం బాదరాయణోऽతః. 4-4-12.

టీ:-అతః = సంకల్పమునుబట్టి, ద్వాదశాహవత్ = ద్వాదశాహక్రతువువలె, ఉభయవిధం = ముక్తుని శరీరవంతునిగాను, శరీరరహితునిగాను, బాదరాయణః = వ్యాసాచార్యులు(మన్యతే = తలచుచున్నారు)

తా:- ద్వాదశాహక్రతువు సంకల్పానుసారము సత్రమును అహీనము నగునట్లు ముక్తుడును శరీరవంతుడును శరీరరహితుడును అగునని వ్యాసాచార్యుడు తలచుచున్నారు.

సఙ్కల్పాదేవేత్యేతదతశ్శబ్దేన పరామృశ్యతే; అత ఏవ సఙ్కల్పాత్ ఉభయవిధం శరీరమశరీరం చ ముక్తం భగవాన్బాదరాయణో మన్యతే. ఏవం చోభయీ శ్రుతిరుపపద్యతే. ద్వాదశాహవత్ యథా 'ద్వాదశాహమృద్ధికామా ఉపేయుః', 'ద్వాదశాహేన ప్రజాకామం యాజయే'దిత్యుపైతి యజతి చోదనాభ్యాం సఙ్కల్పభేదేన సత్రమహీనం చ భవతి.12.

సిద్ధాన్తము- శ్రీ.భా:-ముక్తపురుషుడు సంకల్పానుగుణముగ శరీరయుక్తుడును శరీరరహితుడును కానగునని శ్రీవేదవ్యాసులుతలచుచున్నారు. వ్యాసులమతము ఉభయవిధ శ్రుతులకున్ను అనగా ముక్తపురుషునికి శరీరముకలదు లేదను రెండు శ్రుతులకున్ను అనుగుణమే. ఎట్లన, పూర్వమీమాంసాశాస్త్రమున ద్వాదశాహమనబడు క్రతువిశేషమొకటి విధింపబడెను. దానిని అనేకులగు యజమానులు సంకల్పించి యాచరించినచో నది సత్రమనబడును. ఒక్కడే యజమానుడు సంకల్పించి చేసెనేని అది అహీనమనబడును. ఇట్లు ఒక్కటేయగు ద్వాదశాహము సత్రమగుటకును అహీనమగుటకును సంకల్పభేదమే నియామకమని నిశ్చయము. అట్లే ప్రకృతమున ముక్తాత్మ శరీరయుక్తుడగుటకును, రహితుడగుటకును వాని సంకల్పమే నియామకమని ఎఱుగునది. కర్మకాండమున ద్వాదశాహమృద్ధికామా ఉపేయుః (సంపత్సమృద్ధికిగాను ద్వాదశాహము అనుష్ఠింపవలెను.) అనియు, 'ద్వాదశాహం ప్రజాకామం యాజయేత్'(సంతానముకోరువానిచే ద్వాదశాహము చేయదగినది) అనియు, ఇట్లు శ్రుతులచే విధింపబడినద్వాదశాహ కర్మవిశేషము 'ఉపేయుః యాజయేత్' అనెడి చోదనాభేదమునుబట్టియు సంకల్పభేదమునుబట్టియు, సత్రముగాను అహీనముగానును కాదగినట్లు ముక్తపురుషుడును సంకల్పభేదమునుబట్టి శరీరవంతుడుగాను రహితుడుగానును, కాదగునని యెఱుగునది.

యదా శరీరాద్యుపకరణవత్త్వం, తదా తాని శరీరాద్యుపకరణాని స్వేనైవ సృష్టానీతి నాస్తి నియమ ఇత్యాహ-

అవ:- ముక్తపురుషుడు దేహేంద్రియయుక్తుడగుచో, దేహేంద్రియాద్యుపకరణముల నతడే సృజించుకొనునన్న నియమము లేదని తెల్పుటకై -

536. తన్వభావే సంధ్యవదుపపత్తేః. 4-4-13.

టీ:- తన్వభావే = (ముక్తునికి తనచే సృజించబడిన) శరీరము లేకపోయినచో, సన్ధ్యవత్ = స్వప్నమునందు వలెనే, (ఈశ్వర సృష్టమగు శరీరముండుట వలన) ఉపపత్తేః = భోగోపపత్తి గల్గుచుండుటవలన.

తా:- ముక్తుడు తనచే నిర్మింపబడని శరీరేంద్రియములు లేనివాడగుచో స్వప్నము నందువలె ఈశ్వరనిర్మితమగు శరీరేంద్రియములు గలవాడై భోగములననుభవించుట ఉపపన్నము.

స్వేనైవ సృష్టతనుప్రభృత్యుపకరణాభావే పరమపురుషసృష్టైరుపకరణైర్భోగోపపత్తేః సత్యసఙ్కల్పోऽపి స్వయం న సృజతి. యథా స్వప్నే 'అథ రథాన్ రథయోగాన్ పథస్సృజతే' ఇత్యారభ్య 'అథ వేశన్తాన్ పుష్కరిణ్యః స్రవన్త్యస్సృజతే స హి కర్తే'తి, 'య

ఏషు సుప్తేషు జాగర్తి కామం కామం పురుషో నిర్మిమాణః। తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృతముచ్యతే।। తస్మిన్లోకాశ్శ్రితాస్సర్వే తదునాత్యేతి కశ్చనే'తి ఈశ్వరసృష్టైః రథాద్యుపకరణైర్జీవో భుజ్క్తే; తథా ముక్తోఽపి లీలాప్రవృత్తేనేశ్వరేణ సృష్టైః పితృలోకాదిభిర్లీలారసం భుఙ్క్తే.13.

శ్రీ.భా:- ముక్తపురుషుడు తనచే సృజింపబడిన దేహేంద్రియాద్యుప కరణములు లేనివాడగునపుడు సర్వేశ్వరునిచే సృజింపబడిన దేహేంద్రియాద్యుపరకణములతో భోగముననుభవించుట సంభవము. కావున నీతడు సత్యసంకల్పుడేయైనను, స్వయముగ వానిని సృజింపడు.

వాజసనేయులు 'అథ రథాన్రథయోగాన్పథః సృజతే' అనిమొదలిడి 'అథ వేశాన్ తాన్ పుష్కరిణ్యః స్రవన్త్యః సృజతే సహి కర్తా' అనువాక్యమునను 'య ఏషు సుప్తేషు జాగర్తి కామం కామం పురుషో నిర్మిమాణః తదేవం శుక్రం తద్బ్రహ్మ తదేవామృతముచ్యతే తస్మిన్ లోకాశ్శ్రితాస్సర్వే తదునాత్యేతి కశ్చన' అనువాక్యమునను చెప్పినట్లు బద్ధపురుషుడు స్వప్నావస్థయందు ఈశ్వరునిచే సృజింపబడిన రథపుష్కరిణ్యాదులతో భోగములననుభవించునట్లు ముక్తపురుషుడును క్రీడార్థము ప్రవృత్తుడైన సర్వేశ్వరునిచే సృజింపబడిన పితృలోకాదులతో విలాసము ననుభవించు చున్నాడు.

537. భావే జాగ్రద్వత్. 4-4-14

టీ:- భావే = (సంకల్పముచే సృజింపబడిన శరీరము, ఇంద్రియములు మొదలగు) ఉపకరణములను కల్గియున్నచో, జాగ్రద్వత్ = జాగ్రదవస్థయందువలెనే (లీలారసమనుభవతి = లీలారసము ననుభవించుచున్నాడు.)

తా:-ముక్తపురుషుడు స్వసంకల్పముచే సృజింపబడిన శరీరాద్యుపకరణములు కలవాడైనపుడు జాగ్రదవస్థయందు బద్ధపురుషునివలెనే లీలారసమనుభవించుచున్నాడు.

స్వసఙ్కల్పాదేవ సృష్టతనుప్రభృతిపితృలోకాద్యుపకరణభావే జాగ్రత్పురుషభోగవన్ముక్తో లీలా రసం భుఙ్క్తే. పరమపురుషోఽపి లీలార్థం దశరథవసుదేవాదిపితృలోకాదికమాత్మనః సృష్ట్వా తైర్మనుష్యధర్మలీలారసం యథా భుఙ్క్తే, తథా ముక్తానామపి స్వలీలాయై పితృలోకాదికం స్వయమేవ సృజతి కదాచిత్, కదాచిచ్చ ముక్తాః సత్యసఙ్కల్పత్వాత్పరమపురుషలీలాన్తర్గతస్వపితృలోకాదికం స్వయమేవ సృజన్తీతి సర్వముపపన్నమ్.

శ్రీ.భా:- ముక్తపురుషుడు తన సంకల్పముచేతనే సృజింపబడిన శరీరాద్యుపకరణములు కలవాడగునపుడు జాగ్రదవస్థయందు బద్ధుడు భోగములననుభవించునట్లు ఇతడును లీలారసమనుభవించుచున్నాడు. పరమపురుషుడును దశరథ, వసుదేవాది పితృలోకాదులను తనవిలాసమునకై స్వసంకల్పము వలన సృజించి వానితో మనుష్యధర్మముల లీలారసము ననుభవించినట్లు భగవానుడు ఒకప్పుడు ముక్తులకుగూడ వారి విలాసమునకై తనసంకల్పముచే శరీరాద్యుపకరణములను సృజించి ఇచ్చుచున్నాడు. మరొకప్పుడు ముక్తపురుషులే తాము స్వయముగ సత్యసంకల్పత్వాది గుణములు కలవారగుటచే పరమపురుషుని క్రీడతో చేరినదగు స్వపితృలోకాదికమును స్వయముగనే సృజించుకొనుచున్నారు.కావున ముక్తులకై శరీరాద్యుప కరణములను సర్వేశ్వరుడే సృజించి ఇచ్చుటయు, లేక వీరే సృజించుకొనుటయు నెట్లైనను చెప్పుటలో దోషములేదు.

నన్వాత్మాణుపరిమాణ ఇత్యుక్తమ్, కథమనేకశరీరేష్వేకస్యాణోరాత్మాభిమాన సంభవ ఇత్యత్రాహ-

అవ:-ఆత్మ అణుపరిమాణమైనదని చెప్పబడెనుగదా. ఇట్లొకటియేయై అణుపరిమాణమైన ఆత్మ అనేకశరీరములతో నెట్లు సంబంధించి యుండునని శంకింపగా నందులకు సమాధానము నీ సూత్రముచే చెప్పబడుచున్నది.

538. ప్రదీపవదావేశస్తథా హి దర్శయతి 4-4-15

టీ:- ప్రదీపవత్ = దీపమువలెనే, ఆవేశః = ముక్తపురుషునికి అనేక శరీరములలో ప్రవేశము, (సంభవతి = కలుగుచున్నది) తథా హి = అట్లేగదా, దర్శయతి = శ్రుతి కన్పించుచున్నది.

తా:-ఒకే దీపము ఒకే ప్రదేశమున నున్నను కాంతిచే అంతటను సంబంధించినట్లు, ఆత్మయొక్కటేయగు దేహమునందున్నను స్వప్రభారూపమగు చైతన్యముచే అన్ని దేహములతోను సంబంధించి యుండవచ్చును. 'వాలాగ్రశతభాగస్య'ఇత్యాదిశ్రుతియు ఇట్లే తెల్పుచున్నది.

యథా ప్రదీపస్యైకస్మిన్ దేశే వర్తమానస్య స్వప్రభయా దేశాన్తరావేశః, తథా ఆత్మనోऽప్యేకదేహస్థితస్యైవ స్వప్రభారూపేణ చైతన్యేన సర్వశరీరావేశో నానుపపన్నః. యథా చైకస్మిన్నపి దేహే హృదయాద్యేకప్రదేశవర్తినోऽపి చైతన్యవ్యాప్త్యా సర్వస్మిన్ దేహ ఆత్మాభిమానః తద్వత్. ఇయాన్విశేషః- అముక్తస్య కర్మణా సఙ్కుచితజ్ఞానస్య దేహాన్తరేషు ఆత్మాభిమానానుగుణా వ్యాప్తిర్న సంభవతి; ముక్తస్య త్వసఙ్కుచితజ్ఞానస్య యథాసఙ్కల్పమాత్మాభిమానానుగుణా వ్యాప్తిః ఇదమితి గ్రహణానుగుణా చ నానుపపన్నా. తథాహి దర్శయతి 'వాలాగ్రశతభాగస్య శతధా కల్పితస్య చ। భాగో జీవస్స విజ్ఞేయస్సచానన్త్యాయ కల్పత॥ ఇతి. అముక్తస్య కర్మ నియామకమ్; ముక్తస్య తు స్వేచ్ఛేతి విశేషః.15.

శ్రీ.భా:- దీపము ఇంటిలో ఏదో ఒకచోటనున్నను, కాంతిచే ఇంటిలోని అన్నిప్రదేశములందును వ్యాపించియున్నట్లు ఆత్మ దేహమునందొకేచోట ఉన్నను స్వప్రభారూపమగు చైతన్యముచే అది దేహమునందంతటను సంబంధించియుండుట సంభవమే. ఇట్లు ఆత్మ దేహమునందలి హృదయప్రదేశమున నున్నను తన చైతన్యవ్యాప్తిచే అంతట తనదనెడి అభిమానముగలదగును. అట్లే దేహాంతరములను గూర్చియు అట్టి అభిమానము గలదని తెలియును. ఇందు విశేషమేమన, కర్మబద్ధుని జ్ఞానము సంకుచితమగుటచే అతని ఆత్మ అట్టి అభిమానము కలది గానేరదు. ముక్తుని జ్ఞానము కర్మచే సంకుచితము గాకపోవుటచే ఈతని చైతన్యము సంకల్పానుగుణముగ వ్యాపించుటయు సర్వశరీరములందును నాదనెడి ఆత్మాభిమానము కలిగియుండుటయు నసంభవములుగావు. కనుకనే 'వాలాగ్రశతభాగస్య శతధా కల్పితస్య చ। భాగోజీవస్స విజ్ఞేయః స చానన్త్యాయ కల్పతే'అనుశ్రుతివాక్యము ఒక రోమముయొక్క కొననునూరుభాగములుచేసి అందులో నొకభాగము తిరిగి నూరుభాగములుగ భాగించినచో అందొక భాగమంత పరిమాణము జీవుడగుటచే అణుపరిమాణుడగు జీవుడు అనంతుడగుచున్నాడు. బద్ధపురుషుడు కర్మానుగుణముగను ముక్తపురుషుడు స్వేచ్ఛగను ప్రవర్తించుటచే నిదియే వీరికి గల భేదము.

నను పరంబ్రహ్మప్రాప్తస్యాన్తరబాహ్యజ్ఞానలోపం దర్శయతి శ్రుతిః 'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తో బాహ్యం కించన వేద నాన్తర'మితి. తత్కథం ముక్తస్య సార్వజ్ఞ్యముచ్యతే? తత్రోత్తరమ్-

అవ:-'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తో న బాహ్యం కిఞ్చన వేద నాన్తరమ్'అను శ్రుతివాక్యము ఈ ఆత్మ పరమాత్మతో కలుసుకొనినవాడై బాహ్యాంతర పదార్థములను తెలియడనుచు బ్రహ్మమును పొందినపిదప ముక్తపురుషునికి బాహ్యాభ్యంతర పదార్థములను గూర్చిన జ్ఞానము లేదని చెప్పుచుండ అతడు సర్వజ్ఞుడని ఎట్లు చెప్పవచ్చునని శంకింపగా, దానిని పరిహరించుటకై-

539. స్వాప్యయసంపత్త్యోరన్యతరాపేక్షమావిష్కృతం హి 4-4-16

టీ:-స్వాప్యయసంపత్త్యోః = సుషుప్తి మరణావస్థలలో, అన్యతరాపేక్షమ్ = ఏదైననొకదానిని గూర్చిచెప్పబడినది, ఆవిష్కృతమ్ హి = (ఈ విషయము) శ్రుతి ప్రకటితముగదా.

తా:-'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తః'ఇత్యాదిశ్రుతివాక్యము సుషుప్త్యవస్థయందుగాని మరణావస్థయందుగాని ఈ పురుషుడు బాహ్యాంతరజ్ఞానశూన్యుడగుచున్నాడని చెప్పుచున్నది. ఏలననగ, ఈ శ్రుతివాక్యమే ఈ విషయమును స్పష్టపఱచుచున్నది.

నేదం వచనం ముక్తవిషయమ్, అపి తు స్వాప్యయసంపత్త్యోరన్యరాపేక్షమ్ స్వాప్యయః సుషుప్తిః (ఇత్యుక్తమ్.) సంపత్తిశ్చ మరణమ్ 'వాఙ్మనసి సంపద్యత'ఇత్యారభ్య 'తేజః పరస్యాం దేవతాయామి'తి వచనాత్. తయోశ్చావస్థయోః ప్రాజ్ఞప్రాప్తిర్నిస్సంబోధత్వం చ విద్యేతే. అతస్త యోరన్యతరాపేక్షమిదం వచనమ్. సుషుప్తిమరణయోర్నిస్సంబోధత్వమ్, ముక్తస్య చ సర్వజ్ఞత్వమావిష్కృతం హి శ్రుత్యా- 'నాహ ఖల్వయమేవం సంప్రత్యాత్మానం జానాత్యయమహమస్మీతి నో ఏవేమాని భూతాని వినాశమేవాపీతో భవతి నాహమత్ర భోగ్యం పశ్యామీ'తి సుషుప్తివేలాయాం నిస్సంబోధత్వముక్త్వా తస్మిన్నేవ వాక్యే ముక్తమధికృత్య 'స వా ఏష దివ్యేన చక్షుషా మనసైతాన్ కామాన్ పశ్యన్ రమతే య ఏతే బ్రహ్మలోక'ఇతి సర్వజ్ఞత్వముచ్యతే. తథా 'సర్వం హ పశ్యః పశ్యతి సర్వమాప్నోతి సర్వశ'ఇతి చ స్పష్టమేవ సర్వజ్ఞత్వముచ్యతే. తథా మరణే చ నిస్సంబోధత్వమ్ 'ఏతేభ్యో భూతేభ్యస్సముత్థాయ తాన్యేవానువినశ్యతీ'త్యుక్తమ్. వినశ్యతి- న పశ్యతీత్యర్థః. అతః 'ప్రాజ్ఞేనాత్మనే'తి వచనం స్వాప్యయసంపత్త్యోరన్యతరాపేక్షమ్.15. (ఇతి అభావాధికరణమ్- 5)

శ్రీ.భా:-ఈ పైన చెప్పిన శ్రుతివాక్యము ముక్తపురుషునికి బాహ్యాభ్యంతర పదార్థములను గూర్చిన జ్ఞానములేదని చెప్పునదికాదు. సుషుప్తి మరణావస్థలలో ఏదైన నొకదానినిగూర్చి ఇట్లు చెప్పుచున్నది. ఏలనన ఛందోగులు 'వాఙ్మనసి సమ్పద్యతే' అనియారంభించి 'తేజః పరస్యాం దేవతాయామ్'అనువాక్యమువరకును మరణము నొందునపుడు ఈ పురుషునివాక్కు మనసుతోను, మనస్సు ప్రాణముతోను, ప్రాణము (జీవునిగూడి) తేజస్సు మొదలగు భూతసూక్ష్మములతోను కూడుచున్నదనియును, అట్లు జీవసంయుక్తములగు తేజస్సు మొదలగు భూతసూక్ష్మములు పరదేవతతో సంయుక్తములగుచున్నవనియును చెప్పియుండుటచే సుషుప్తిమరణావస్థలయందీ జీవుడు ప్రాజ్ఞుడగు పరమాత్ముని పొందుటయు అపుడు బాహ్యాభ్యంతరపదార్థజ్ఞానము లేకపోవుట కలదు. కావున ఈశ్రుతి సుషుప్తిమరణావస్థలయందలి పురుషుని దశలనుగూర్చి చెప్పుచున్నదని స్థిరమగుచున్నది.మరియు ఛందోగులే సుషుప్తిమరణావస్థలయందీ పురుషునికి జ్ఞానములేదనియు, ముక్తావస్థయందు ఇతడు సర్వజ్ఞుడగుననియు తెల్పియున్నారు. 'నాహం ఖల్వయం ఏవం సమ్ప్రత్యాత్మానం జ్ఞానాత్యయ మహమస్మీతి నో ఏవేమాని భూతాని వినాశమేవా పీతో భవతి నాహమత్ర భోగ్యం పశ్యామి'అనువాక్యమున సుషుప్త్యవస్థయందు జీవుడు నేనిట్టివాడనని తనను తెలియనేరడు. మరియు నీ పృథివ్యాదిభూతములనున్ను తెలియనేరడు.కావున ఈతడిప్పుడు వినాశమును పొందువానివలెనున్నాడు. కావున నిచ్చట నెట్టిసుఖమున్నట్లును తెలియరాదనుటచే సుషుప్తిఅవస్థయందు పురుషునికి బాహ్యాభ్యంతర పదార్థజ్ఞానము లేదని చెప్పి, అనంతరము అచటనే ముక్తినిగూర్చి చెప్పు నపుడు'స వా ఏష దివ్యేన చక్షుషా మనసైతాన్కామాన్పశ్య న్రమతే య ఏతే బ్రహ్మలోకే' అనగా నీ పురుషుడు బ్రహ్మలోకమునందుండు భోగ్యవస్తువులను దివ్యమగు జ్ఞానచక్షుస్సుతో చూచి వానిని అనుభవించుచున్నాడు అనుటచే, ముక్తపురుషుడు సర్వజ్ఞుడనిగదా చెప్పి యున్నారు. మరియు 'సర్వం హ పశ్యః పశ్యతి సర్వమాప్నోతి సర్వశః'బ్రహ్మమును సాక్షాత్కరించిన పురుషుడు సర్వమును చూచుచున్నాడు, సర్వమును సర్వత్ర పొందుచున్నాడనుటచే ముక్తపురుషుడు సర్వజ్ఞుడని యీ శ్రుతి స్పష్టపఱచుచున్నది. మరియు, 'ఏతేభ్యో భూతేభ్యః సముత్థాయ తాన్యేవానువినశ్యతి'అనుశ్రుతివాక్యము పురుషుడీ భూతములనుండి బయల్వెడలి వీనిని తెల్సుకొననేరడనుటచే, మరణావస్థయందు ఈపురుషునికి బాహ్యాంతర పదార్థములగూర్చిన జ్ఞానములేదని చెప్పుచున్నది. ఈ హేతువులచే 'ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తః న బాహ్యం కిఞ్చన వేద'అనగా ప్రాజ్ఞుడగు ఆత్మను

బొందిన పురుషుడు బాహ్యాంతర జ్ఞానశూన్యుడగుచున్నాడని చెప్పు శ్రుతివాక్యము మరణావస్థ సుషుప్త్యవస్థల యందలి పురుషుని గూర్చినదని స్పష్టము. (అభావాధికరణము ముగిసెను-5.)

156. జగద్వ్యాపారవర్జాధికరణమ్ 4-4-6

540 జగద్వ్యాపారవర్జం ప్రకరణాదసన్నిహితత్వాచ్చ 4-4-17.

టీ;-జగద్వ్యాపారవర్జమ్ = ముక్తైశ్వర్యము జగత్కర్తృత్వాది రహితము. ఏలనన, ప్రకరణాత్ = సృష్టివాక్యములయందు ఈశ్వరునకు ప్రకృతితత్వముండుటవలనను, అసన్నిహితత్వాచ్చ = (ముక్తునకు సృష్టిప్రసంగమున) సన్నిధానము లేకపోవుటవలనను.

తా;- సృష్టివాక్యములందీశ్వరునకు ప్రకృతత్వముండుటవలన ముక్తులకు సృష్టిప్రసంగమున సన్నిధానము లేకపోవుటవలనన్ను ముక్తైశ్వర్యము జగత్కర్తృత్వాది రహితమని తెలియుచున్నది.

కిం ముక్తస్యైశ్వర్యం జగత్సృష్ట్యాది పరమపురుషాసాధారణం సర్వేశ్వరత్వమపి, ఉత తద్రహితం కేవలపరమపురుషానుభవవిషయమితి సంశయః కిం యుక్తమ్ జగదీశ్వరత్వమపీతి. కుతః? 'నిరఞ్జనః పరమం సామ్యముపైతీ'తి పరమపురుషేణ పరమసామ్యాపత్తిశ్రుతేః సత్యసఙ్కల్పత్వ శ్రుతేశ్చ. న హి పరమసామ్యసత్యసఙ్కల్పత్వే సర్వేశ్వరాసాధారణజగన్నియమనేన వినోపపద్యేతే. అతస్సత్యసఙ్కల్పత్వపరమసామ్యోపపత్తయే సమస్తజగన్నియమనరూపమపి ముక్తస్యైశ్వర్యమితి.

శ్రీ.భా:- పరమపురుషప్రాప్తిచే ముక్తపురుషుడు పొందెడి ఐశ్వర్యమెట్టిదని సంశయము?

సంశయము- ముక్తపురుషుడు పరమపురుషునిచే మాత్రము చేయబడెడి జగత్సృష్ట్యాదుల నొనర్చుసామర్థ్యము పొందుటచే నితడును సర్వేశ్వరుడగుచున్నాడా? లేక అట్టిసామర్థ్యమును పొందక పరమపురుషానుభవమును మాత్రము పొందుచున్నాడా?

పూర్వపక్షము- ముక్తపురుషుడు జగత్సృష్ట్యాదులనొనర్చు సామర్థ్యమునుపొంది జగదీశ్వరుడును అగుచున్నాడనుట యుక్తము. ఏలనన 'నిరంజనః పరమం సామ్యముపైతి' ముక్తుడు పరమపురుషునితో పరమసామ్యమును పొందుచున్నాడనియు, 'సత్యసంకల్పః' సత్యసంకల్పుడగుచున్నాడనియు శ్రుతులు చెప్పుచున్నవి. సర్వేశ్వరునిచే మాత్రము చేయశక్యములగు జగత్సృష్ట్యాదులు చేయ సమర్థుడైననే తప్ప ఇతడు అట్టి సర్వేశ్వరునితో పరమసామ్యమును పొందుటయు సత్యసంకల్పుడగుటయును అసంభవములు, గాననిట్లు పరమసామ్యమును సత్యసంకల్పత్వమును పొందుటకు ఒకఉపపత్తిని కల్గజేయుటకు జగన్నియమనానురూపమగు ఐశ్వర్యమునుగూడ ముక్తపురుషుడు పొందుచున్నాడనుట యుక్తమనిన,

ఏవం ప్రాప్తే ప్రచక్ష్మహే- జగద్వ్యాపారవర్జమితి. జగద్వ్యాపారః- నిఖిలచేతనాచేతనస్వరూపస్థితిప్రవృత్తిభేదనియమనమ్. తద్వర్జం నిరస్తనిఖిలతిరోధానస్య నిర్వ్యాజబ్రహ్మానుభవరూపం ముక్తస్యైశ్వర్యమ్. కుతః? ప్రకరణాత్. నిఖిలజగన్నియమనం హి పరం బ్రహ్మ ప్రకృత్యామ్నాయతే 'యతో వా ఇమాని భూతాని జాయన్తే, యేన జాతాని జీవన్తి, యత్ప్రయన్త్యభిసంవిశన్తి తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మే'తి. యద్యేతన్నిఖిలజగన్నియమనం ముక్తానామపి సాధారణం స్యాత్; తతశ్చేదం జగదీశ్వరత్వరూపం బ్రహ్మలక్షణం న సంగచ్ఛతే. అసాధారణస్య హి లక్షణత్వమ్. తథా 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయమ్ తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజో஽సృజత', 'బ్రహ్మ వా ఇదమగ్ర ఆసీదేకమేవ తదేకం సన్నవ్యభవత్ తచ్ఛ్రేయోరూపమత్యసృజత క్షత్రం యాన్యేతాని దేవత్రాక్షత్రాణి ఇన్ద్రో వరుణస్సోమో రుద్రః పర్జన్యో యమో మృత్యురీశాన'ఇతి 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్ నాన్యత్ కిఞ్చన మిషత్ స ఈక్షత లోకాన్ను సృజా ఇతి స ఇమాన్ లోకానసృజత', 'ఏకో హ వై నారాయణ ఆసీన్న బ్రహ్మ నేశానో నేమే ద్యావాపృథివీ న నక్షత్రాణి నాపో నాగ్నిర్న సోమో న సూర్యః స ఏకాకీ న రమేత తస్య ధ్యానాన్తస్థస్యైకా కన్యా దశేన్ద్రియాణీ'త్యాదిషు, 'యః పృథివ్యాం తిష్ఠన్పృథివ్యా అన్తర'ఇత్యారభ్య 'య ఆత్మని తిష్ఠన్ని'త్యాదిషు చ నిఖిలజగన్నియమనం

పరమపురుషం ప్రకృత్యైవ శ్రూయతే. అసన్నిహితత్వాచ్చ. న చైతేషు నిఖిలజగన్నియమనప్రసఙ్గేషు ముక్తస్య సన్నిధానమస్తి, యేన జగద్వ్యాపారస్తస్యాపి స్యాత్.17.

సిద్ధాంతము- సూత్రమునందలి జగద్వ్యాపార శబ్దమునకు సమస్తములగు చేతనాచేతనపదార్థముల స్వరూప, స్థితి, ప్రవృత్తులను నియమించుటయని అర్థము. ముక్తైశ్వర్యము జగద్వ్యాపారరహితము. అనగా ముక్తుడట్టి అవస్థలయందు అవిద్యాతిరోధానమెంతమాత్రములేనివాడగుటచే నిర్వ్యాజముగ పరబ్రహ్మము ననుభవించుట యనెడి ఐశ్వర్యమును పొందుచున్నాడేగాని నిఖిలచేతనాచేతన స్వరూపస్థితిప్రవృత్తులను నియమించెడి జగద్వ్యాపారమునొనర్చు సమర్థుడుగాడు. సృష్టిప్రకరణము నందంతటను జగత్సృష్టి జగన్నియమనాదుల పరబ్రహ్మమే చేయుచున్నాడని చెప్పబడుయున్నది. తైత్తిరీయులు 'యతో వా ఇమాని భూతాని జాయంతే యేన జాతాని జీవంతి యత్ప్రయంత్యభిసంవిశయన్తి తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మేతి'అనువాక్యమున దేనినుండి ఈ భూతములు పుట్టుచున్నవో, దేనిచే నివి రక్షింపబడు చున్నవో, దేనియందంతమును పొందుచున్నవో అది బ్రహ్మమని తెలియుమని జగదీశ్వరుడుగ నుండుటను బ్రహ్మలక్షణముగ తెల్పియున్నారు. ఏ లక్షణము ఒకే వస్తువునందు తప్ప మరొక చోటనుండదో దానికి ఆ వస్తువుయొక్క అసాధారణలక్షణమని పేరు. ఇట్లైనచో జగన్నియమనరూపమగు జగదీశ్వరత్వము ముక్తపురుషులకును సమానమగునపుడు అది బ్రహ్మకు అసాధారణలక్షణమగుట కుదరదు.'సదేవ సోమ్యేదమగ్రఆసీత్ ఏకమేవాద్వితీయమ్, తదైక్షత బహు స్యాం ప్రజాయేయేతి తత్తేజోఽసృజత'సృష్టికి పూర్వము ఈ కన్పించెడి జగత్తు ద్వితీయరహితమగు సద్రూపముగ నుండెను. ఆబ్రహ్మము సృష్టించుటకై అనేకముగ నగుదునని ధ్యానించి తేజస్సును సృజించెననియు 'బ్రహ్మ వా ఇదమేకమేవాగ్ర ఆసీదేకమేవాద్వితీయమ్ తదేకం సన్నవ్యభవతు తచ్ఛ్రేయోరూపమత్యసృజతక్షత్రం యాన్యేతాని దేవక్షత్రాణి ఇన్ద్రో వరుణస్సోమో రుద్రః పర్జన్యో యమో మృత్యురీశానః'సృష్టికి పూర్వమిదంతయు అద్వితీయమగు బ్రహ్మగనే ఉండెను. అట్టి బ్రహ్మము విభుత్వమును పొందకపోయెను. ప్రశస్తమగు క్షత్రియజాతిని సృజించెను.ఆ క్షత్రియజాతియందు దేవతలలో క్షత్రియుడగు ఇంద్రుడు, చంద్రుడు, వరుణుడు, రుద్రుడు, పర్జన్యుడు, యముడు, మృత్యుడు, ఈశానుడు మొదలగువారిని సృజించెననియు, 'ఆత్మా వా ఇదమేక ఏవాగ్ర ఆసీత్ నాన్యత్కించనమిషత్ స ఈక్షత లోకాన్ను సృజా ఇతి స ఇమాన్ లోకానసృజత'సృష్టికి పూర్వము జగత్తంతయు నొక్కటి యగు ఆత్మగ నుండెను. మరేదియు లేకుండెను. ఆ ఆత్మ లోకములను సృజింపవలెనని ధ్యానించి సృజించెననియు, 'ఏకో హ వై నారాయణ ఆసీత్ న బ్రహ్మా నేశానః నేమే ద్యావాపృథివీ న నక్షత్రాణి నాపోనాగ్ని ర్నసోమో న సూర్యః స ఏకాకీ న రమేత తస్య ధ్యానాన్తస్థస్యైకాకన్యా దశేన్ద్రియాణి'సృష్టికి పూర్వము నారాయణుడొక్కడే యుండెను. హిరణ్యగర్భుడు, రుద్రుడు, ద్యావాపృథువులు, నక్షత్రములు, ఉదకము, అగ్ని, చంద్రుడు, సూర్యుడు వీరెవరును అపుడులేరు. ఒంటరిగా నుండుటచే నతడు సంతుష్టుడుగాక ధ్యానించి ఒక కన్యకను దశేంద్రియములను సృజించెను. అనియు నీ మొదలగు శ్రుతులందు జగత్సృష్టిని వర్ణించునపుడు వాజసనేయులు 'యః పృథివ్యాం తిష్ఠన్'అనువాక్యము మొదలు 'య ఆత్మని తిష్ఠన్'అనువాక్యము వరకును సర్వనియామకత్వము వర్ణించు సందర్భమున పరబ్రహ్మమునుగూర్చియే ప్రస్తావింపబడెను గాని ఎచ్చటను పురుషుని ప్రస్తావమే లేదు.

541. ప్రత్యక్షోపదేశాన్నేతి చేన్నాధికారికమణ్డలస్థోక్తేః 4-4-18

టీ:-ప్రత్యక్షోపదేశాత్ = ముక్తునికి జగద్వ్యాపారాద్యైశ్వర్యము గలదని శ్రుతులు ప్రత్యక్షముగా చెప్పుచున్నందున, నేతి చేత్ = ముక్తునిఐశ్వర్యము జగద్వ్యాపారరహితము కాదన్నచో, ఆధికారికమండలస్థోక్తేః = అధికారమునందు నియుక్తులగు హిరణ్యగర్భాదుల లోకములందుండుభోగముల చెప్పుచుండుటవలన, న = అట్లు చెప్పరాదు.

తా:- 'సస్వరాడ్భవతి'ఇత్యాది శ్రుతులు ముక్తునికి జగద్వ్యాపారాదులు గలవని సాక్షాత్తుగ చెప్పుచుండుటచే, అతని ఐశ్వర్యము జగద్వ్యాపారరహితమని చెప్పరాదన్నచో, అది యుక్తముగాదు. ఏలనన, అవి ముక్తపురుషుడు హిరణ్యగర్భాదుల లోకములందుండు భోగములననుభవించుచున్నాడని చెప్పుచున్నవి.

'స స్వరాడ్ భవతి తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి', 'ఇమాన్ లోకాన్ కామాన్నీ కామరూప్యనుసఞ్చరన్ని'తి ప్రత్యక్షేణ -శ్రుత్యా ముక్తస్య జగద్వ్యాపార ఉపదిశ్యతే; అతో న జగద్వ్యాపారవర్జమితి చేత్, తన్న; ఆధికారికమణ్డలస్థోక్తేః. ఆధికారికాః- అధికారేషు నియుక్తా హిరణ్యగర్భాదయః. మణ్డలాని- తేషాం లోకాః. తత్స్థాః- భోగాః, ముక్తస్యాకర్మవశ్యస్య భవన్తీ త్యయమర్థః 'తస్య సర్వేషు లోకేషు కామచారో భవతీ'త్యాదినోచ్యతే అకర్మప్రతిహతజ్ఞానో ముక్తో వికారలోకాన్ బ్రహ్మవిభూతిభూతాననుభూయ యథాకామం తృప్యతీత్యర్థః. తదేవం వికారాన్తర్వర్తినః ఆధికారికమణ్డలస్థాన్ సర్వాన్ భోగాన్ బ్రహ్మవిభూతిభూతాననుభవతీత్యనేన వాక్యేనోచ్యతే; న జగద్వ్యాపారః.18.

ఆక్షేపము:-'స స్వరాడ్భవతి తస్య సర్వేషు లోకేషు కామచారోభవతి'అను శ్రుతి వాక్యము, ఆ ముక్తపురుషుడు స్వతంత్రుడును, సర్వలోకములందును స్వేచ్ఛావిహారము గలవాడును, అగుచున్నాడు, అనియు 'ఇమాన్లోకాన్ కామాన్నీ కామరూప్యనుసఞ్చరన్'అను వాక్యము ముక్తుడీలోకమునందు సంచరించుచు, తనకిష్టమువచ్చిన రూపములనుపొంది భోగముల ననుభవించుచున్నాడనియు చెప్పుటచే, ముక్తపురుషుడు జగన్నియమనము మొదలగునవి యొనర్చుటయందు గూడ సమర్థుడని సాక్షాత్తుగ దెల్పుచున్నవి. కావున ముక్తునికి జగత్సృష్టి జగన్నియమనముల నొనర్చు సామర్థ్యము లేదనుట అసంభవ మనినచో,

సమాధానము-ఇట్లనరాదు.ఏలనన, పైశ్రుతులు ముక్తపురుషుడు కర్మవశ్యుడుకాడు గనుక జగత్సృష్ట్యాద్యధికారమున నియుక్తులగు హిరణ్యగర్భాదుల లోకములందలి భోగముల ననుభవించుచున్నాడని చెప్పుచున్నవి. అనగా ముక్తపురుషుడు అసంకుచిత జ్ఞానుడగుటచే బ్రహ్మవిభూతియు వికారభూతములునగు నీ లోకముల ఇష్టమువచ్చినట్లు అనుభవించి తృప్తుడగుచున్నాడు. కనుక వికారాంతర గతములై బ్రహ్మవిభూతులగు హిరణ్యగర్భాది లోకములందలి సకలభోగములను ముక్తపురుషుడు అనుభవించుచున్నాడని పై శ్రుతివాక్యములు తెలుపుచున్నవేగాని జగద్వ్యాపారమును తెలుపుటలేదు.

యది సంసారివన్ముక్తోపి వికారాన్తర్వర్తినో భోగాన్ భుఙ్క్తే, తర్హి బద్ధస్యేవ ముక్తస్యాప్యన్తవదేవ భోగ్యజాతమల్పం చ స్యాత్, తత్రాహ. --

అవ:-బద్ధునివలె ముక్తుడును వికారాంతర గతములగు భోగముల ననుభవించుచో నవియును అనిత్యములును అల్పములునని ఏర్పడునే యనుశంకను పరిహరించుటకై-

542. వికారావర్తి చ తథాహి స్థితిమాహ. 4-4-19.

టీ:-వికారావర్తి చ = జన్మాది వికారములు లేనట్టి బ్రహ్మమును (ముక్తః అనుభవతి = ముక్తుడనుభవించు చున్నాడు) తథాహి = అట్లేగదా, స్థితిం = (ముక్తుని) అనుభవస్థితిని, ఆహ = శ్రుతి చెప్పుచున్నది.

తా:-ముక్తుడు జన్మాదివికారములు లేనిదగు బ్రహ్మమును అనుభవించుచున్నాడని శ్రుతి చెప్పుచున్నది.

వికారే జన్మాదికే న వర్తత ఇతి వికారావర్తి. నిర్ధూతనిఖిలవికారం నిఖిలహేయప్రత్యనీకకల్యాణైకతానం నిరతిశయానన్దం పరం బ్రహ్మ సవిభూతికం సకలకల్యాణగుణమనుభవతి ముక్తః. తద్విభూత్యన్తర్గతత్వేన వికారవర్తినాం లోకానామపి ముక్తభోగ్యత్వమ్.

తథాహి పరస్మిన్ బ్రహ్మణి నిర్వికారేఽనవధికాశయానన్దే ముక్తస్యానుభవితృత్వేన స్థితిమాహ శ్రుతిః- 'యదా హ్యేవైష ఏతస్మిన్నదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేఽనిలయనేఽభయం ప్రతిష్ఠాం విన్దతే అథ సోఽభయం గతో భవతి', 'రసో వై సః రసం హ్యేవాయం లబ్ధ్వాఽఽనన్దీ భవతీ'త్యాదికా. తద్విభూతిభూతం చ జగత్తత్రైవ వర్తతే 'తస్మిన్ లోకాశ్శ్రితాస్సర్వే తదు నాత్యేతి కశ్చనే'తి శ్రుతేః. అతస్సవిభూతికం బ్రహ్మానుభవన్వికారాన్తర్వర్తిన ఆధికారికమణ్డలస్థానపి భోగాన్భుఙ్క్తే ఇతి సర్వేషు లోకేషు కామచార ఇత్యాదినోచ్యతే; న ముక్తస్య జగద్వ్యాపారః.19.

శ్రీ.భా:-సూత్రమునందలి 'వికారావర్తి'అను శబ్దమునకు జన్మాది వికారములు బొందనిది యని అర్థము. అనగా జన్మాది వికార రహితుడును హేయగుణ రహితుడును, కల్యాణగుణాకరుడును నిరతిశయానందయుక్తుడును నగు పరబ్రహ్మమును అతని విభూతితోను కల్యాణగుణములతోను ముక్తపురుషుడు ననుభవించు చున్నాడు. పరబ్రహ్మ యొక్క విభూతియనెడి భావనచే వికారయుక్తములగు లోకములను గూడ ఈ ముక్తపురుషుడు అనుభవించు చున్నాడు. మరియు తైత్తిరీయుల 'యదా హ్యేవైష ఏతస్మిన్నదృశ్యే నాత్మ్యే నిరుక్తేనిలయనే భయం ప్రతిష్ఠాం విన్దతే అథ సో భయంగతో భవతి'అను శ్రుతి వాక్యము, ఎప్పుడీ ముక్తపురుషుడు చక్షురాది ఇంద్రియ అగోచరుడును శరీరరహితుడును జాతిగుణాదులను తెల్పు దేవాది శబ్దములచే తెల్పబడనివాడునగు, సర్వేశ్వరునియెడల స్మృతిరూపమగు నిష్ఠను బొందుచున్నాడో, అప్పుడీతడు అభయమును బొందుచున్నాడనియు 'రసో వై సః రసం హ్యేవాయం లబ్ధ్వానందీ భవతి'అను శ్రుతివాక్యము పరబ్రహ్మ ఆనందమయుడు అట్టివానిని బొంది ముక్తపురుషుడు ఆనందము గలవాడగుచున్నాడనియును చెప్పుచు వికారరహితుడును నిరతిశయానందయుక్తుడునగు సర్వేశ్వరుని అనుభవించెడి స్థితి ముక్తపురుషునికి గలదని తెల్పుచున్నది. మరియు, 'తస్మిన్లోకాః శ్రితాస్సర్వే తదునాత్యేతికశ్చన'అను శ్రుతివాక్యము లోకములన్నియును ఆ సర్వేశ్వరునియందే యున్నవి. వానినతిక్రమించువాడెవ్వడును లేడనియును చెప్పుచు సర్వేశ్వరుని విభూతియగు నీ జగత్తుఅంతయును వానియందేయున్నట్లు తెల్పుచున్నవి కనుక ఈ ముక్తపురుషుడు పరబ్రహ్మయొక్క విభూతినిగూడ ననుభవించుచున్నట్లు స్పష్టము. కావున 'సర్వేషు లోకేషు కామచారో భవతి'అను శ్రుతివాక్యము ఈ ముక్తపురుషునికి సకలలోకములందును స్వేచ్ఛాసంచారము కలదు, అనుటచే నీతనికి బ్రహ్మాండములోగల భోగములున్ను గలవని తెల్పుచున్నది. ఇందుచే ఈ ముక్తపురుషునికి జగత్సృష్టి జగన్నియమన ముల నొనర్చుటయందు సామర్థ్యమున్నట్లు చెప్పబడుటలేదని స్పష్టము.

543. దర్శయతశ్చైవం ప్రత్యక్షానుమానే. 4-4-20.

టీ:- ప్రత్యక్షానుమానే = శ్రుతిస్మృతులు, ఏవం = ఇట్లు (జగత్సృష్టి జగన్నియమనముల నొనర్చుటకు తగిన సామర్థ్యము ముక్తునికి లేదని) దర్శయతః = కన్పించుచున్నవి.

తా:-జగన్నియమనాదుల నొనర్చుటకు తగిన సామర్థ్యము ముక్తునికి లేదని శ్రుతి స్మృతులు తెల్పుచున్నవి.

అస్య ప్రత్యగాత్మనో ముక్తస్య నియామ్యభూతస్య నియన్తృభూతపరమపురుషాసాధారణం జగద్వ్యాపారరూపం నియమనం న సంభవతీత్యుక్తమ్. నిఖిలజగన్నియమనరూపో వ్యాపారః పరమపురుషాసాధారణ ఇతి దర్శయతః శ్రుతిస్మృతీ, 'భీషాఽస్మాద్వాతః పవతే , భీషోదేతి సూర్యః భీషాఽస్మాదగ్నిశ్చేన్ద్రశ్చ, మృత్యుర్ధావతి పఞ్చమ'ఇతి, 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచన్ద్రమసౌ విధృతౌ తిష్ఠత ఇత్యాది. తథా- 'ఏష సర్వేశ్వర ఏష భూతాధిపతిరేషభూతపాల ఏష సేతుర్విధరణ ఏషాం లోకానామసంభేదాయే'తి చ శ్రుతిః. స్మృతిరపి 'మయాఽధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరమ్। హేతునాఽనేన కౌన్తేయ జగద్ధి పరివర్తత'ఇతి, 'విష్టభ్యాహమిదం కృత్స్నమేకాంశేన స్థితో జగది'తి చ. తథా ముక్తస్య సత్యసఙ్కల్పత్వాదిపూర్వకస్యాప్యానన్దస్య పరమపురుష ఏవ హేతురితి శ్రుతిస్మృతీ దర్శయతః. 'ఏష హ్యేవానన్దయాతి', 'మాం చ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే। స గుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే।। బ్రహ్మణో హి ప్రతిష్ఠాఽహమమృతస్యా వ్యయస్యచ। శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాన్తికస్య చే'తి. యద్యప్యపహతపాప్మత్వాదిస్సత్యసఙ్కల్పత్వపర్యన్తో గుణగణః ప్రత్యగాత్మనః స్వాభావిక ఏవావిర్భూతః,

తథాऽపి తస్య తథావిధత్వమేవ పరమపురుషాయత్తమ్; తస్య నిత్యస్థితిశ్చ తదాయత్తా. పరమపురుషస్యైతన్నిత్యతాయాః నిత్యేష్టత్వాన్నిత్యతయా వర్తత ఇతి న కశ్చిద్విరోధః. ఏవమేవ పరమపురుషభోగోపకరణస్య లీలోపకరణస్య చ నిత్యతయా శాస్త్రావగతస్య పరమపురుషస్య నిత్యేష్టత్వాదేవ తథాऽవస్థానమస్తీతి శాస్త్రాదవగమ్యతే. అతో ముక్తస్య సత్యసఙ్కల్పత్వం పరమపురుషసామ్యం చ జగద్వ్యాపారవర్జమ్.20.

శ్రీ.భా:-సర్వేశ్వరుని నియమనమున కధికుడును, ముక్తుడునగు ప్రత్యగాత్మ సర్వేశ్వరునిచే మాత్రమే జేయశక్యమును, జగన్నియమనాది రూపమునగు వ్యాపారము నొనర్చుటలో నసమర్థుడని యింతకుముందే చెప్పబడెను. శ్రుతిస్మృతులును నిఖిలజగన్నియమనాది వ్యాపారములొనర్ప సర్వేశ్వరుడే సమర్థుడని తెల్పుచున్నవి. ఎట్లన, 'భీషాస్మాద్వాతః పవతే భీషోదేతి సూర్యః భీషాస్మాదగ్నిశ్చేన్ద్రశ్చ మృత్యుర్ధావతి పఞ్చమః'(తై.ఆ.8-1) అను శ్రుతివాక్యము, ఈసర్వేశ్వరుని భయమువలన వాయువు వీచుచున్నది, సూర్యుడుదయించుచున్నాడు, ఈసర్వేశ్వరుని భయమువలననే అగ్నియును, చంద్రుడును అయిదవదగు మృత్యువును తమ తమ కార్యములందు ప్రవర్తించుచున్నారు, అనియు, 'ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచంద్రమసౌ విధృతౌ తిష్ఠతః'(బృ.5-8-9) అను శ్రుతివాక్యము ఓ గార్గీ, ఈ యక్షరస్వరూపుడగు పరబ్రహ్మముయొక్క శాసనముచే సూర్యుడును చంద్రుడును తమతమస్థానములను విడువకయున్నారు, అనియు తెల్పుచున్నవి. అట్లే, 'ఏష సర్వేశ్వర ఏషభూతాధిపతిరేష భూతపాల, ఏషసేతుర్విధరణ ఏషాం లోకానామసంభేదాయ'(బృ.6-4-22) అను శ్రుతివాక్యము ఈయక్షరస్వరూపుడే సమస్తమును నియమించువాడు, ఈతడే చేతనాచేతనముల కన్నిటికిని అధిపతి, ఈతడే భూతపాలకుడు,మరియు నీతడే లోకములు చెదరిపోకుండునట్లువానిని ధరించియున్నాడు, అనియును చెప్పుచున్నది. స్మృతులందును శ్లో.'మయాధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరం, హేతునానేన కౌన్తేయ జగద్ధిపరివర్తతే'(భ.గీ.9-10) ఓ! అర్జునా!ప్రకృతి అధ్యక్షుడనైననాచే నధిష్ఠింపబడినదై స్థావర జంగమములతోగూడిన జగత్తును కనుచున్నది. నేనిట్లు అధ్యక్షుడనైయుండుటచేతనే యీ జగత్తు ప్రవర్తించుచున్నది. 'శ్లో.విష్టభ్యాహ మిదం కృత్స్నం ఏకాంశేన స్థితోజగత్'(భ.గీ.10-52) ఓ! అర్జునా! ఈ జగత్తంతయు స్వరూపము సిద్ధించువిషయముననను ఉనికి విషయముననను ప్రవర్తించువిషయముననను, నాసంకల్పము నతిక్రమింపకుండునట్లు నామహిమలోని యతి స్వల్పభాగముచే దానినంతయును నిలిపియున్నాను.

మరియు నీ ముక్తపురుషుడు బొందునట్టి యానందము సత్యసంకల్పత్వాది పూర్వకమే యైనను, అందులకు సర్వేశ్వరుడే హేతువగుచున్నాడనియు, శ్రుతిస్మృతులు తెల్పుచున్నవి. ఎట్లన, 'ఏషహ్యేవా నన్దయాతి' (తై.ఆ.7-2-1) అను శ్రుతివాక్యము ఈ సర్వేశ్వరుడే ఆనందమును కల్గజేయుచున్నాడు, అని చెప్పుచున్నది. 'మాం చ యోऽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే, సగుణాన్సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే' (భ.గీ.14-26) ఓ! అర్జునా! అనాదికాలము నుండి ప్రవర్తించిన విపరీతవాసనచే నాతలంపును వదలక నన్నెప్పుడు ఎడతెగకుండ భజించువాడు తనచే స్వయముగ నతిక్రమింపరాని గుణములనన్నిటిని నతిక్రమించి బ్రహ్మమునకు తగినవాడగు చున్నాడు. శ్లో. బ్రహ్మణో హిప్రతిష్ఠాహ మమృతస్యావ్యయస్య చ, శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాన్తికస్య చ (భ.గీ. 14-27) బ్రహ్మమునకు అనగా జనన మరణములు లేని ప్రత్యగాత్మ స్వరూపమునకును, శాశ్వతధర్మమునకును అనగా మిక్కిలి అతిశయముగల్గిన నిత్యమగు నైశ్వర్యమునకును, సుఖమునకును అనగా జ్ఞానిపొందవలసిన యానందమునకును నేనే యాధారభూతుడను.

అపహతపాప్మత్వాది శ్రుతియందు జెప్పబడిన గుణములు ప్రత్యగాత్మకు స్వాభావికములుగ ప్రకటితములైయున్నను అవి యట్టివగుటచే పరమపురుషాధీనము. ప్రత్యగాత్మకట్టి గుణములు స్వాభావికముగా నుండుట సర్వేశ్వరాధీనము. ఆగుణము లీ ప్రత్మగాత్మయందు నిత్యమగుటయు నతని యధీనమే. ఇట్లు ఈ గుణములు ప్రత్యగాత్మయందు నిత్యముగనుండుటయే సర్వేశ్వరుని కిష్టము. అందుచే నివి ప్రత్యగాత్మయందట్లు నిత్యములు. కావున విరోధమేమియు లేదు. ఇట్లే నిత్యములుగ శాస్త్రమున తెలియవచ్చునట్టివియు, పరమపురుషునివగు భోగ లీలోపకరణములు నిత్యములుగ నుండుట యతని కెల్లప్పుడును యిష్టమగుటచేనవి నిత్యములని శాస్త్రముచే దెలియుచున్నది. కావున ముక్తపురుషుడు జగద్వ్యాపారమున దప్ప తక్కినవానియందు సత్యసంకల్పుడును పరపురుషసముడునని సిద్ధమగుచున్నది.

544.భోగమాత్రసామ్యలిఙ్గాచ్చ. 4-4-21.

టీ:- భోగమాత్రసామ్యలిఙ్గాత్-చ = ముక్తునకు ఈశ్వరునితో భోగమాత్రమున సామ్యముగలదని శ్రుతులు చెప్పుచున్నందునను (వానికి జగద్వ్యాపారాదుల నొనర్చుటకు తగినట్టి ఐశ్వర్యము కలుగదు.)

తా:-భోగమాత్రముననే ముక్తునకు ఈశ్వరునితో సామ్యముగలదని శ్రుతులు తెల్పుచుండుటచేతను వానికి జగద్వ్యాపారాదుల నొనర్చుటకు తగిన ఐశ్వర్యము లేదని సూచితము.

బ్రహ్మయాథాత్మ్యానుభవరూపభోగమాత్రే ముక్తస్య బ్రహ్మసామ్యప్రతిపాదనాచ్చ లిఙ్గాజ్జగద్వ్యాపారవర్జమిత్యవగమ్యతే. 'సోऽశ్నుతే సర్వాన్కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితే'తి. అతో ముక్తస్య పరమపురుషసామ్యం సత్యసంకల్పత్వం చ పరమపురుషాసాధారణనిఖిలజగన్నియమనశ్రుత్యానుగుణ్యేన వర్జనీయమితి జగద్వ్యాపారవర్జమేవ ముక్తైశ్వర్యమ్.21.

శ్రీ.భా:- బ్రహ్మ యాథాత్మ్యానుభవరూపమగు భోగమున మాత్రము, ఈ ముక్తపురుషుడు బ్రహ్మముతో సమానుడని చెప్పియుండుటచే నీతనికి జగద్వ్యాపారాదుల నొనర్చుటకు దగిన సామర్థ్యము లేనట్లు సూచితమగుచున్నది. ఏలనన, 'సో శ్నుతే సర్వాన్కామాన్సహ బ్రహ్మణా విపశ్చితా'అను శ్రుతి వాక్యము, ఆ ముక్త పురుషుడు సర్వజ్ఞుడగు బ్రహ్మముతో గూడ సర్వభోగములను అనుభవించుచున్నాడనిగదా చెప్పుచున్నది. కనుక జగత్సృష్టి మొదలగునవి పరపురుషునిచే మాత్రమొనర్పబడుచున్నవని చెప్పునట్టి శ్రుతివాక్యముల కనుగుణముగనే ముక్తపురుషుడు పొందునట్టి పరమపురుష సామ్యమును, సత్యసంకల్పమునున్ను వర్జించుట యుక్తము. ఇందుచే ముక్తపురుషుడు పొందునట్టి ఐశ్వర్యము జగద్వ్యాపార వర్జమని సిద్ధము.

యది పరమపురుషాయత్తం ముక్తైశ్వర్యం తర్హి తస్య స్వతన్త్రత్వేన తత్సఙ్కల్పాన్ముక్తస్య పునరావృత్తి సంభవాశఙ్కేత్యత్రాహ-

అవ:-ముక్తపురుషుని ఐశ్వర్యము పరమపురుషాధీనమని ముందుచెప్పబడెను. అగుచో పరమపురుషుడు స్వతంత్రుడగుటచే అతని సంకల్పమువలన ముక్తపురుషుడు మరల ఈలోకమున జన్మించుననవచ్చునే అనగా, అట్టి శంకను పరిహరించుటకై

545. అనావృత్తిశ్శబ్దాదనావృత్తిశ్శబ్దాత్. 4-4-22.

టీ:-శబ్దాత్ = శ్రుతివలన, అనావృత్తిః = తిరిగిరాకుండుట, (స్యాత్ = అగును. ఉత్తరార్థమునకును ఇదియే అర్థము).

తా:-ముక్తునికి పునరావృత్తిలేదని శ్రుతులవలన తెలియుచున్నది.

యథా నిఖిలహేయప్రత్యనీకకల్యాణైకతానో జగజ్జన్మాదికారణం సమస్తవస్తువిలక్షణస్సర్వజ్ఞస్సత్యసఙ్కల్పః ఆశ్రితవాత్సల్యైకజలధిః పరమకారుణికో నిరస్తసమాభ్యధికసంభావనః పరబ్రహ్మాభిధానః పరమపురుషోఽస్తీతి శబ్దాదవగమ్యతే. ఏవమహరహరనుష్ఠీయమానవర్ణాశ్రమధర్మానుగృహీతతదుపాసనరూపతత్సమారాధనప్రీతః ఉపాసీనానాదికాలప్రవృత్తానన్తదుస్తరకర్మసంచయరూపావిద్యాం వినివర్త్య స్వయాథాత్మ్యానుభవరూపానవధికాతిశయానందం ప్రాపయ్య పునర్నావర్తయతీత్యపి శబ్దాదేవావగమ్యతే. శబ్దశ్చ 'స ఖల్వేవం వర్తయన్ యావదాయుషం బ్రహ్మలోకమభిసంపద్యతే న చ పునరావర్తత' ఇత్యాదికః తథా చ భగవతా స్వయమేవోక్తమ్ ''మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయమశాశ్వతమ్ । నాప్నువంతి మహాత్మానః సంసిద్ధిం పరమాం గతాః ।। ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున । మాముపేత్య తు కౌంతేయ పునర్జన్మ న విద్యతే ।।'' ఇతి.

శ్రీభా. హేయగుణరహితుడును, కల్యాణగుణాకరుడును, జగజ్జన్మస్థిత్యాదికారణభూతుడును, సకలవస్తువిలక్షణుడును , సర్వజ్ఞుడును సత్యసంకల్పుడును, ఆశ్రితవాత్సల్యైకజలధియు, పరమకారుణికుడును, నిస్సమాభ్యధికుడును నగు పరబ్రహ్మమనబడు పరమపురుషుడొకడు కలడని వేదములందు ఎట్లు తెలియవచ్చుచున్నదో, అట్లే నతడు వర్ణాశ్రమధర్మానుష్ఠానముచే నుపకరించునదియు, ఉపాసనాత్మకమగు నారాధనచే సంతసించి, భక్తులయందత్యంతప్రియుడై, అనాదిగ వారిచే చేయబడిన అనంతపాపకర్మలనెడు అవిద్యను పోగొట్టి, వారికి స్వయాథాత్మ్యానుభవరూపమగు నిరతిశయానందమును కల్గజేసి, వారల నీజన్మమరణాదిరూపమగు సంసారమును మరల పొందనట్లు జేయుచున్నాడని వేదములనుండి తెలియుచున్నది. ''స ఖల్వేవం వర్తయన్ యావదాయుషం బ్రహ్మలోకమభిసంపద్యతే న చ పునరావర్తతే న చ పునరావర్తతే'' బ్రహ్మవేత్త తాను జీవించియున్నంతవరకు ఉపాసించుచు సర్వేశ్వరుని పొంది మరల నీలోకమున జన్మించడు, మొదలగు శ్రుతివాక్యములు అట్లు తెల్పుచున్నవి. ''మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయమశాశ్వతమ్ । నాప్నువంతి మహాత్మానః సంసిద్ధిం పరమాం గతాః ।।'' (భ.గీ. 8-15) ఓ అర్జునా! నన్ను పొంది సిద్ధిని పొందిన మహాత్ములు దుఃఖస్థానమును, అనిత్యమును నగు జన్మమును మరల పొందరు. ''ఆ బ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున । మాముపేత్య తు కౌంతేయ పునర్జన్మ న విద్యతే ।।'' (భ.గీ. 8-16) ఓ అర్జునా! చతుర్ముఖబ్రహ్మలోకపర్యంతముగల లోకములెల్ల పునరావృత్తికలవి. నన్ను పొందిన వానికి పునర్జన్మము లేదు.

న చోచ్ఛిన్నకర్మబంధస్యాసంకుచితజ్ఞానస్య పరబ్రహ్మానుభవైకస్వభావస్య తదేకప్రియస్యానవధికాతిశయానందం బ్రహ్మానుభవతోఽన్యాపేక్షాతదర్థారంభాద్యసంభవాత్ పునరావృత్తిశంకా. న చ పరమపురుషస్సత్యసంకల్పోఽత్యర్థప్రియం జ్ఞానినం లబ్ధ్వా కదాచిదావర్తయిష్యతి. య ఏవమాహ - ''ప్రియో హి జ్ఞానినోఽత్యర్థమహం స చ మమ ప్రియః । ఉదారాస్సర్వ ఏవైతే జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్ ।। ఆస్థితస్స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్ । బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే । వాసుదేవస్సర్వమితి స మహాత్మా సుదుర్లభః ।।'' ఇతి ।

కర్మబంధమంతయు నశించి, జ్ఞానసంకోచరహితుడై, నిత్యము పరబ్రహ్మమునే తలచుచు, నాతనికి మిక్కిలి ప్రీతుడై నిరతిశయానందరూపమగు నాపరబ్రహ్మముననుభవించునట్టి ముక్తపురుషునికి వేరొకదానియందపేక్ష కలుగనే కలుగదు. కావున నతడు వేరొక దానికై యత్నింపడు. అందుచే నతనికి పునర్జన్మ కలుగుననుశంకయే లేదు. మరియు, సత్యసంకల్పుడగు పరమపురుషుడు తనకత్యంతప్రియుడగు బ్రహ్మవేత్తను తన సాన్నిధ్యమునకు జేర్చుకొని మరలనతనికి జన్మను కలుగజేయడు. ఇట్లు భగవానుడే స్వయముగ నానతిచ్చి యున్నాడు. ''ప్రియో హి జ్ఞానినోఽత్యర్థమహం స చ మమ ప్రియః ।'' (భ.గీ. 7-17) ఓ అర్జునా! నేను జ్ఞానికి మిక్కిలి ప్రియుడను. వాడును నాకంతటి ప్రియుడే. 'ఉదారాస్సర్వ ఏవైతే జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్ । ఆస్థితస్స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్ ।।'' (భ.గీ. 7-18) ఎవరు నావలననే ఏదైన నొకటి గ్రహింతురో వారు నాకు

సర్వస్వమునిచ్చినవారు. జ్ఞాని నాకు ఆత్మయే. అనగా నేను జ్ఞానికి లోబడిన ఉనికి గలవాడనుగా తలచెదను. జ్ఞాని నన్ను విడిచి తానుండలేక నన్నే ప్రాప్యునిగా పొందుటచే నేనును వానిని వీడి యుండలేను. కావున నతడు నాకు ఆత్మ. అతడు నిత్యమును నన్నే ధ్యానించుచు, నన్నే ఉత్తమగతిగ నమ్మియుండువాడు.''బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే। వాసుదేవస్సర్వమితి స మహాత్మా సుదుర్లభః।।''(భ.గీ.7-19)ఓ అర్జునా! లెక్కలేని పుణ్యజన్మలు గడచినగానీ సర్వమును వాసుదేవుడే యనియు, తాను సర్వేశ్వరునకు శేషభూతుడననియు, తనస్వ రూపస్థితిప్రవృత్తులు భగవదధీనములనియు, భగవానుడు కల్యాణగుణములచే నుత్కృష్టుడనియును జ్ఞానము కల వాడై, ప్రాప్యప్రాపకములు సర్వేశ్వరుడే కావున తాను వానికన్న వేరెద్దియును కోరదగినది లేదని నన్నే ఉపాసించును. అట్టి మహాత్ముడు మిక్కిలి దుర్లభుడు.

సూత్రాభ్యాసశ్శాస్త్రపరిసమాప్తిం ద్యోతయతీతి సర్వం సమఞ్జసమ్ . 22.

(ఇతి జగద్వ్యాపారవర్జాధికరణమ్. 6.)

ఇతి శ్రీభగవద్రామానుజవిరచితే శారీరకమీమాంసాభాష్యే చతుర్థస్యాధ్యాయస్య చతుర్థః పాదః ।

సమాప్తశ్చాధ్యాయః । శాస్త్రం చ పరిసమాప్తమ్ ।।

శ్రీమతే రామానుజాయ నమః ।।

ఈ పై జెప్పిన విధముగ తనకత్యంతప్రియుడగు జ్ఞానిని పొంది, సత్యసంకల్పుడగు పరమపురుషుడు జ్ఞానినెన్నడును విడనాడడు.

సూత్రమున 'అనావృత్తిశ్శబ్దాత్' అను ద్విరుక్తి శాస్త్రసమాప్తిని తెలుపుచున్నది. కావున నంతయును సమంజసము.

జగద్వ్యాపారవర్జాధికరణము ముగిసెను. 6.

శ్రీభాష్యమున చతుర్థాధ్యాయమున చతుర్థపాదము సమాప్తము.

శ్రీభాష్యము అర్థ,తాత్పర్య,వ్యాఖ్యాన,అనువాదసహితము సంపూర్ణము.

కైంకర్యపరుల తిరునామములు

అనకాపల్లి

ఇరగవరపు రామానుజాచార్యులు లక్ష్మి

భద్రాచలం

శ్రీమాన్‌గుదిమెళ్ళమురళీకృష్ణమాచార్యులు నీళాదేవి

శ్రీమాన్‌కొమాండూరి ఇళైయవిల్లి స్థలశాయి రంగనాయకి

భీమవరం

శ్రీమత్తిరుమల కొండూరు అనే ఆసూరి రాఘవాచార్య

అయ్యవార్లంగారు ధర్మపత్ని తాయారమ్మగార్ల

జ్ఞాపకార్థం కుమార్దు విష్ణుచిత్తరామానుజాచార్యులు

అయ్యవార్లంగారు ధర్మపత్ని సీతాకళ్యాణి

శ్రీవైష్ణవసంఘం

శ్రీమత్తిరుమలకొండూరు తిరువేంగళాచార్యులు

అయ్యవార్లంగారి జ్ఞా. ధర్మపత్ని సీతాలక్ష్మితాయారు

S.T.P. వేంకటేశ్వర్లు అలివేలు

S.T.V. రాజగోపాలాచార్యులు రాధ

నూలి లక్ష్మినృసింహస్వామి నాగశ్రీహరి

గోకవరపు వేంకటేశ్వరరావు రంగనాయకమ్మ

పెరుమాళ్ళ రామకృష్ణఆంజనేయులు జ్ఞాపకార్థం

భార్య సావిత్రమ్మ - కుమార్లు

1. నారాయణకుమార్ లక్ష్మికుమారి
2. యతిరాజసంపత్కుమార్లు శ్యామల
3. శ్రీనివాసరావు నాగరత్నకుమారి
4. ఆనందకుమార్ మాధవీలత

నందమూరి సాయిజగన్నాధం సీతాకుమారి

తటవర్తి భారతీ వెంకటవిశ్వేశ్వరరావు

పెరుమాళ్ళ శ్రీరామచంద్రమూర్తి రాధాకుమారి

పెరుమాళ్ళ పరాంకుశదాసు వరలక్ష్మి

పెరుమాళ్ళ సూర్యనారాయణ లక్ష్మిసత్యవతి

పెరుమాళ్ళ మందేశ్వర్రావు భాగ్యవతి

కొత్త సీతారామయ్యా స్వరాజ్యలక్ష్మి

తటవర్తి మాణిక్యాలరావు రంగనాయకమ్మ

గమిని వెంకటరత్నం వెంకటలక్ష్మిపద్మావతి

D. వెంకటదాసు పంకజవల్లి

కట్రెడ్డి నాగేశ్వరరావు విజయలక్ష్మి

రాట్నాల మనోహర్ గోపాల్ విజయలక్ష్మి

అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం

బొబ్బిలి

శ్రీవేణుగోపాల మహిళామండలి

చిలకలూరిపేట

వాసుదేవ సత్సంగము

చిన్నగంజాం

ఆండాళ్ గోష్ఠి

చీరాల

నేరేళ్ళ రాఘవదాసు (సాంబశివరావు) జ్ఞాపకార్థం

మురళీకుమారి అండ్ సన్స్

నేరేళ్ళ జగన్నాధగుప్త సత్యవతమ్మల జ్ఞాపకార్థం

గాయత్రీరామప్రసాద్ కమలాదేవి

నేరేళ్ళ సుబ్బయ్యగుప్త లక్ష్మమ్మల జ్ఞాపకార్థం

దివ్యనారాయణమూర్తిశారదాదేవి

నేరేళ్ళ పీతాంబర గోపాలకృష్ణమూర్తి భూదేవి

పువ్వాడ వెంకటవరదయ్య లక్ష్మిసరోజిని

పువ్వాడ వెంకటకృష్ణయ్య మహాలక్ష్మి

చుండూరి శేషాంజమ్మ కుమార్దు సీతారామయ్య భా. అన్నపూర్ణ

చుండూరు శ్యామలాదేవి రాధాకృష్ణమూర్తి

శనగపల్లి వైష్ణవి శ్రీరంగనాయకులు (సాంబశివరావు)

మువ్వల పద్మావతి శివప్రసాదరావు

మువ్వల వేంకటరమణ ఝాన్సీలక్ష్మి

ఆళ్ళూరు రామకృష్ణరామానుజదాసు జ్ఞాపకార్థం

రాజగోపాలస్వామి నాగరత్నమ్మ

నూకల లక్ష్మినారాయణ మహాలక్ష్మి

మద్దాల కృష్ణమ్మ జ్ఞాపకార్థం భార్య ఆండాళ్మమ్మ

బొలిశెట్టి వేణుగోపాలరావు జ్ఞాపకార్థం తల్లిదండ్రులు

హైమవతి నాగేశ్వరరావు

ఇడుపులపాడు

మద్దాల వీరరాఘవయ్య రామమ్మగార్ల జ్ఞాపకార్థం

కుమార్లు కోడళ్ళు

కాకరపర్తి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం కుమార్లు కోడళ్ళు

మద్దాల మీనాక్షమ్మ జ్ఞాపకార్థం శివయ్య

ఏలూరు

వంకదారు వెంకటసీతారామఉదయేశ్వరరావు

అనసూయాఅన్నపూర్ణ

వంకదారు నాథముని మరకతవల్లీతాయారు

వంకదారు కులశేఖర్ రత్నకుమారి

మడుపల్లి సుబ్బారావు కరుణ

మద్దుల వెంకట కృష్ణారావు సుబ్బరాజు

వెచ్చా నాగమణి

మట్టుపల్లి వెంకట నాగేంద్ర అప్పారావు లక్ష్మి

కంతేటి జయప్రకాష్ నిర్మల

కొత్తగుండ్ల ప్రభావతి

గుంటూరు

యతిరాజ సేవామండలి (చౌత్రా)

తాటికొండ సుశీలాదేవి జ్ఞాపకార్థం రామవరప్రసాద్

శ్రీకరుణాదేవి

తాటికొండ భువనేశ్వరరావు నిర్మలాదేవి

తాటికొండ హరివరప్రసాద్ వెంకటభారతి

పబ్బిశెట్టి అచ్యుతరావు విమలావతి

రావూరి సుబ్బయ్య జ్ఞా. శివనాగేశ్వరరావు సరళాదేవి

K. గోవిందరెడ్డి అన్నపూర్ణమ్మ

పరుచూరి సత్యనారాయణ సరోజినీదేవి

పోలేపల్లి వేంకటరంగయ్య సూర్యనారాయణమ్మ

శ్రీజగన్నాథస్వామి దేవస్థానం- కొత్తపేట

మద్ది ప్రహ్లాదసుదర్శనం జ్ఞాపకార్థం భార్య సరస్వతి

మద్ది రాధాకృష్ణప్రసాద్ నాగపద్మిని

ఇమ్మిడిశెట్టి బాపాయమ్మ బుచ్చికృష్ణ (అనకాపల్లి)

చింతా హరిబాబు ఉమామహేశ్వరి

బయ్యపురెడ్డి రామమోహనరావు జ్ఞా. హనుమాయమ్మ

గుడివాడ హేమమాలినిరాణి రమేష్‌చంద్ర

మున్నంగి సరోజిని వెంకటపతిరావు

Dr. అనుమాలశెట్టి రాఘవరావు కమలాదేవి

గుళ్ళపల్లిరాధాకృష్ణమూర్తి సత్యవతి

గండికోట వెంకటేశ్వర్లు మంగమ్మ

మేడూరి మల్లికార్జునరావు భారతవెంకటలక్ష్మి

కోట జయశ్రీ శ్రీనివాసరావు

హన్మకొండ

చెఱుకుపల్లి శ్రీనివాసాచార్యులు రమణ

కందాడ వెంకటాచార్యుల జ్ఞా. వరదాచార్యులు పద్మ

శేషభట్టర్ ఆళ్వార్ స్వామి వసుంధర

శ్రీవైష్ణవయువజనసంఘం

హైదరాబాద్

మరింగంటి శ్రీరంగాచార్యస్వామి జ్ఞా. భార్య సుశీలమ్మ

శ్రీరంగం నల్లాన్‌చక్రవర్తుల వేంకటరఘునాధాచార్యులు

కమలమ్మ

తిరుమలకాండూరి గోపాలకృష్ణమాచార్యులు

వేంకటశేషమ్మల జ్ఞాపకార్థం జయంతి

శ్రీమాన్‌నల్లాన్‌చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు

జ్ఞాపకార్థం (G.స్వామిదాసు)

కందాడై రామానుజాచార్యులు యశోద

కిళాంబి విజయరంగాచార్యులు సువర్ణ

శ్రీమద్వ్యాఘ్రాల రమాకాంతాచార్యస్వామి అనంత సునంద

శేషం ఆండాళ్‌జ్ఞాపకార్థం భర్త శ్రీనివాసాచార్యస్వామి

తెలికచెర్ల కందాళం వాసుదేవాచార్యులు శ్రీవాణి

కిడాంబి నరసింహాచార్యులు పద్మావతి

సముద్రాల నరసింహాచార్యులు ప్రసన్నానురాధ

గోవర్ధనం భట్టాచార్యులు పద్మావతి

కంచికందాడై వేణుగోపాలస్వామి కళ్యాణి

నల్లవల్లి వంగిపురం శ్రీనివాసాచార్యులు హేమమాలిని

వట్టికోట రామానుజాచార్యులు రమాతాయారు

కొమాండూరి వెంకట చార్యులు సరోజిని

కందాడై లక్ష్మణాచార్యులు సావిత్రమ్మ

కచ్చికిడాంబి పరకాలన్ యతిరాజవల్లి

వింజమూరి విజయకుమారాచార్యులు సునంద

శ్రీమతి త్రిగుణాసార్వభౌమ

E.V. దీక్షితులు రత్నమాల

రావుల భారతీ సుధీర్‌రెడ్డి (యర్రజర్ల)

మాధవీ జయంత్‌రెడ్డి

గొట్టుముక్కల నరసింహరాజు రామావతి

చెప్యాల లలిత తిరుపతిరావు

తోట వసంత విజయకుమార్

తోట రమాగోవిందరాజు

తోట సునీత రమేష్‌కుమార్

పాశం సుజాత రమేష్
తేౖరెడ్డి అరుణ రాఘవరెడ్డి
కటికనేని నవనీతకిషన్‌రావు రమాదేవి
జూపల్లి శ్రీకుమారి రామేశ్వరరావు
కాసుల శారద పద్మారావు
అన్నమనేని అమృతమ్మ కమలాకరరావు
పొన్నాల సుచరిత రత్నాకరరావు
బర్మ కల్యాణి లక్ష్మీనరసయ్య
జాలిగామ జగన్నాధరావు శ్రీదేవి
డా. మైసూర్ శోభా జయంత్
జూపల్లి వనజా చలపతిరావు
చెన్నాడి రాజ్యలక్ష్మి మార్తాండరావు
చీకోటి రామలక్ష్మి నరసయ్య
బచ్చు పుష్పకళ జనార్ధన్
వెదిరె శ్రీలత భూపాలరెడ్డి
డా. తిరునగరి లక్ష్మి రామనాధం
గొర్ల గిరిధర్‌రెడ్డి రాధిక
సంతపూర్ భారతి నరసింహారావు
శిష్టా శకుంతల శైలపతి
గుండవరం వనజ భాస్కరరావు
తోట వాణి జగన్నాధం
దాడువై శోభ చంద్రమోహన్
మంచిరాజు సరళ కిషన్‌రావు
వాడపల్లి శారద మల్లిఖార్జునరావు
శ్రీమాన్ చలమచర్ల శేషాచార్యులు అండాళమ్మ
ఎస్.టి. రఘునాధాచార్యులు
కె. వేంకటాచార్యులవారి జ్ఞాపకార్థం రంగనాయకమ్మ
ఎమ్. శ్రీనివాసమూర్తి సత్యవతి
వి. సీత
కందాడై లక్ష్మణాచార్యులు సావిత్రి
కె. మధు సీతాదేవి
ఉడాలి రామనాధం కృష్ణవేణి (సికింద్రాబాద్)
కుప్పా బలరామకృష్ణమూర్తి సీతామహాలక్ష్మి
కె. యాదగిరాచార్యులు విజయ
జి. గోవిందరాజులు కృష్ణవేణి

కర్లపాలెం

మంతెన రాజ్యలక్ష్మి వెంకటరామరాజు
మంతెన బాలకృష్ణరాజు జ్ఞాపకార్థం భార్య శిరోమణెమ్మ
దెందుకూరి వెంకటకృష్ణంరాజు సుందరమ్మ
పెనుముచ్చసుబ్బరాజుజ్ఞాపకార్థంభార్యభారతమ్మ(గోదా)
పెనుముచ్చ జానకమ్మ కృష్ణంరాజు (ఆండాళ్)

ఖమ్మం

బూరుగుగడ్డ కందాడ గిరికుమారాచార్యులు సునీత
యాదా కృష్ణమూర్తి ప్రమీల
పుల్లఖండం కళావతి సూర్యప్రకాశరావు
కాళంగి ఉదయలక్ష్మి కృష్ణమూర్తి
వంగవీటి లక్ష్మీకాంతం వెంకన్న
నోముల వీరాధరి సుధాకర్
నోముల రాజ్యలక్ష్మి వెంకటేశ్వరరావు
నోముల ఉషాకన్య దుర్గారావు
వంగవీటి ప్రమీల ఠాగూర్‌కన్నయ్య
వంగవీటి పుష్పావతి సత్యనారాయణ
రాయపూడి గౌరీకుమారి ప్రభాకరరావు
కర్నాటి మహాలక్ష్మి భాస్కరరావు
అరవపల్లి సీత లక్ష్మీనారాయణ
మేళ్ళచెర్వు విజయలక్ష్మి విజయకుమార్
బొమ్మిడి సంపత్కుమారి వెంకటేశ్వరరావు
బూర్ల జనార్దనజ్ఞాపకార్థం భార్య లక్ష్మి

మచిలీపట్నం

కోట సత్యనారాయణ విజయకుమారి
చలవాది రామలక్ష్మిరామారావు
చలవాది ప్రభాకరరావు రత్నం
గెల్లి సత్యనారాయణ రత్నమాల
కంతేటి సరోజినిమాధవరావు
రెడ్రౌతు శ్రీహరి భాస్కరరావు
దోరెడ్ల చిట్టెమ్మ చినవెంకటరత్నం
గొడవర్తి జ్వాలాబ్రహ్మానందం జ్ఞాపకార్థం భార్య
నాగవసంతకుమారి
కూరపాటి సత్యనారాయణమూర్తి వెంకటలక్ష్మి
వేముల స్వరాజ్యలక్ష్మి
కంతేటి కేశవరావు జ్ఞాపకార్థం వీరరాఘవమ్మ
ఊరా నారాయణమూర్తి రాధ

పువ్వాడ బ్రదర్స్
పువ్వాడ సరస్వతి నాగేశ్వరరావు
దోరెడ్ల రాధాకృష్ణ జ్ఞాపకార్థం విజయలక్ష్మి
కొమ్మూరి పుష్పవల్లీతాయారమ్మ
తటవర్తి మధురకవిఆళ్వార్ కుమారినాగవరలక్ష్మి
తటవర్తి శ్రీకృష్ణ శైలజఅరుణకుమారి
పేర్ల గోవర్ధన వెంకటేశ్వరరావు
పెనుగొండ పద్మజ నారాయణ
అత్తలూరి వీరవెంకటసుబ్బారావు జ్ఞాపకార్థం భార్య సీతాధనలక్ష్మి
దేవత సరస్వతమ్మ జ్ఞాపకార్థం రాజగోపాలరావు
కుసుమకుమారి
కొల్లా లక్ష్మీకుమారి నాగవెంకటశ్రీనివాస్ (బంటుమిల్లి)
మోటమర్రి సుబ్బారావు జ్ఞాపకార్థం దమయంతి
మోటమర్రి రత్నం వేణుబాబు
కొప్పర్తి రంగనాయకమ్మ లక్ష్మీనరసింహారావు
మల్లాదిసూరిశాస్త్రి రుక్మిణి
మాచర్ల రామానుజమ్మ వేంకటేశ్వరరావు
కోట కృష్ణమూర్తి జ్ఞాపకార్థం లక్ష్మీజనార్దన

మంగళగిరి
మురికిపూడి మాధవరావు పుష్పవేణి
మత్స్యపురి
వేదాల రంగనాథ్ కృష్ణకుమారి
మద్రాసు
G. అనంతాళ్వార్ రామానుజదాసుడు
రాచపూడి కన్నయ్యగుప్త సూర్యకుమారి
K.V. శేషయ్యశెట్టి అండ్ కో
చంద్రగిరి రాధాకృష్ణశెట్టి సుకుమారి
శింగంశెట్టి యతీంద్రులుశెట్టీస్ చారిటీస్
శ్రీధర్మమూర్తిరావుబహదూర్ కలవలకన్నన్‌శెట్టీస్‌చారిటీస్
శ్రీనాదెళ్ళ సంపత్‌శెట్టిచారిటీస్
శ్రీఉప్పుటూర్ ఆల్వార్‌శెట్టీస్ చారిటీస్
కాకుమాను ఆదికేశవులుశెట్టీస్ చారిటీస్
కోట శ్రీదేవి నర్సింహస్వామి
ఉమ్మిడి లలిత సుధాకర్
మీనమల్లి మీరా శేఖర్
I.V.ఆనందకుమారి రవీంద్రకుమార్
కాళంగి కృష్ణమూర్తి మణెమ్మ
వేదాంతం కృష్ణమాచార్యులు లక్ష్మి
మార్కాపురం
గోళ్ళ వరలక్ష్మి వాసుదేవరావు
చాటకొండు సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థంభార్య చెంచులక్ష్మి
కోట్రిక వెంకటలక్ష్మీదేవి పుల్లయ్యశెట్టి
గొంట్ల శ్యామలాదేవి వెంకటేశ్వర్లు
సుగ్రీవు లక్ష్మీకాంతమ్మ వెంకటసత్యనారాయణ
మహబూబాబాద్
డా. వంగ మన్మోహన్‌రెడ్డి జ్ఞాపకార్థం వసుమతి
డా. క్షీరసాగర పండరీనాథ్ రుక్మిణిస్వరూప
కొండపల్లి కేశవరావు (అడ్వకేట్)
నూకల మాధవరెడ్డి పుష్ప (అయ్యగారిపల్లి)
నూకల దామోదరరెడ్డి వినత (యరజర్ల)
నూకల శ్రీనివాసరెడ్డి శ్రీదేవి (,,)
వద్దుల జోగారెడ్డి కమల
నాయని అరుణా రాఘవేంద్రరెడ్డి
నర్సారావుపేట
సూరె భాగ్యలక్ష్మి ఆనందకుమార్
నర్సాపురం
సంకా తాయారు
నడిగడ్డపాలెం
కవిరత్న గుదిమెళ్ళ రామానుజాచార్యస్వామి
శ్రీనివాసతాయారమ్మల జ్ఞాపకార్థంకుమార్తు శ్రీకూర్మనాథ్
నెల్లూరు
ఉ.వే.శ్రీమాన్ కిడాంబి శ్రీనివాసరామానుజాచార్యస్వామి వెంకటలక్ష్మమ్మగార్లు
రాయవరపు బాలగోపాల్ బాలసులోచన
బయ్యా శ్రీనివాసరామానుజదాసుడు సరస్వతి
కామిశెట్టి ఆదిశేషయ్య జ్ఞాపకార్థం భార్య హైమవతమ్మ

చీతిరాల వెంకటరత్నం సుజాతమ్మ
కనుమూరి శ్రీకృష్ణమూర్తి రాధమ్మ
మునగ వెంకటచలం స్వర్ణలతమ్మ

ఒంగోలు

శ్రీ.ఉ.వే.శ్రీమాన్ కిడాంబి భక్తవత్సలన్
అద్దంకి వెంకటదేశికాచార్యులు పద్మావతుల
జ్ఞాపకార్థం చుండూరు శ్రీరంగనాయకులు వసంత
శ్రీసంపత్కుమార ఆర్య వైశ్యరామానుజకూటం
కొణిజేటి పద్మావతి జ్ఞాపకార్థం భర్త వీరరాఘవులు
వెల్లంపల్లి వెంకటేశ్వర్లు కమలమ్మ అండ్ సన్స్
పోకూరి ఆండాళమ్మ నాగేశ్వరరావు
మద్దాళి బంగారుశెట్టి ఆదిలక్ష్మి

రాజమండ్రి

శృంగారంకృష్ణమాచార్యస్వామి జ్ఞా. పెదమల్లు ఆదిలక్ష్మి
మట్టపల్లి సత్యనారాయణ జ్ఞాపకార్థం భార్య పరిమళ
పెదమల్లు వీరరామసుందర దత్తాత్రేయులు లక్ష్మీఆండాళ్
గ్రంధి పిచ్చయ్య ధనలక్ష్మి
గ్రంధి గోపాలకృష్ణ జ్ఞాపకార్థం భార్య కాంతారత్నం
సంపత్కుమార్‌భంగ్ సరస్వతీదేవి భంగ్
ఉ.వే.శ్రీమాన్ సముద్రాల లక్ష్మణాచార్యస్వామివారి
స్మృత్యర్థం వెంకటరంగరామానుజాచార్యులు సూర్యకుమారి

శ్రీకాకుళం

S.T.P.V. కూర్మాచార్యులు రంగనాయకమ్మ
S.T.P.V.రామాచార్యులు జానకి
S.T.P. రామానుజం పద్మారోహిణి
S.T.P.కృష్ణమాచార్యులు సీత
S.T.P.V.సారధి సాహితి (హైద్రా-60)
S.T.P.శ్రీనివాసు గోదాదేవి (శ్రీకూర్మం)
ఆరవల్లి లక్ష్మీనారాయణాచార్యులు అన్నపూర్ణమ్మ
తిరుమల పల్లేర్లమూడి శ్రీనివాసరామానుజం
విజయలక్ష్మీఆండాళ్
మరువాడ రామకృష్ణమాచార్యులు ఆముక్తమాల్యద
శ్రీభాష్యం తిరుమల రామానుజాచార్యులు జగ్గమ్మ
S.T.P.రమాదేవి వెంకటాచార్యులు
K. లక్ష్మీ కూర్మనాధ్
K.K.శ్రీవాణి ప్రసాద్

న్యాయపతి జానకిరామ్ రంగనాయకమ్మ కణ్ణతల్లి

శ్రీకాళహస్తి

దామెర్ల సుశీల లక్ష్మణవర్మ

సూర్యాపేట

దేవులపల్లి సుగుణమ్మ రామానుజదాసి
యామా అరవయ్య విద్యావతిరామానుజదాసులు
తాటికొండ రామమూర్తి మంజుల
కందిమళ్ళ శంకర్ విజయలక్ష్మి
తుంగతూర్తి ఆండాళ్‌రామానుజదాసి
యామా రామమూర్తి సరళ రామానుజదాసి
మీలా సావిత్రమ్మ రామానుజదాసి

శ్రీవిల్లిపుత్తూరు

S. వెంకటేశన్‌అయ్యంగార్ గోదాదేవి

తిరుపతి

శ్రీమత్తిరుమల నిర్మలసంధ్య లక్ష్మీకుమార్‌తాతాచార్యులు
S.V.K.S. శ్రీనివాస్ శ్రీమతిశ్రీనివాస్
భట్టర్ ప్రహ్లాదాచార్య సుహాసిని
కావటూరి వెంకటశరత్కుమారాచార్యులు
లక్ష్మీనరసింహభట్టర్ అంబుజవల్లి
కందాడై వేంకట రామకృష్ణమాచార్యులు సామ్రాజ్యలక్ష్మి
వేదాంతం శ్రీవిష్ణుభట్టాచార్యులు అరుణ
తట్టా విజయరాఘవాచార్యులు రాజ్యలక్ష్మి
గుదిమెళ్ళ రామానుజాచార్యులు శేషతాయారమ్మల
జ్ఞాపకార్థం కుమార్లు

తెనాలి

తాడేపల్లి వెంకటశివరావు జ్ఞాపకార్థం భార్య శ్రీదాసి

వరగలి

వేమారెడ్డి సుదర్శనమ్మ కోదండరామరెడ్డి
వేమారెడ్డి సుజాతమ్మ శ్యామసుందరరెడ్డి
యరటిపల్లె శ్యామలమ్మ జానకిరామరెడ్డి

వరంగల్

ఠయ్యాల భాష్యకారాచార్యులు చూడామణి
కీ.శే. బచ్చు వనమాల జ్ఞాపకార్థం కుమార్లు
1.వెంకటేశ్వర్లు
2. వేణుగోపాల్ విజయలక్ష్మి

3. మురళీకృష్ణ మాధవి
4. రాధాకృష్ణ వీణ
ఆధ్యాత్మిక గ్రన్థాలయం
జైశ్రీమన్నారాయణ భక్తమండలి
యాదా మదన్‌రావు వసంత
యాదా శ్యాంసుందర్ విమల
యాదా శ్రీనివాస్ రాణి
యాదా వైకుంఠం జ్యోతిప్రభ
నోముల జ్వాలా నరసింహారావు విఠోబాయి
నోముల భారతమ్మ కుమార్లు
పూల గౌరీశంకర్ ధనలక్ష్మి
వోరుగంటి వెంకటేశ్వర్లు అనసూయ
వోరుగంటి లక్ష్మీనారాయణ పారుజాతం
కేశెట్టి వజ్రమ్మ కుమార్డు మురళీ భార్య రమాదేవి
వల్లభుజయలక్ష్మికుమార్డుసూర్యనారాయణభార్యవరలక్ష్మి
ఇమ్మడి ఉపేందర్ వెంకటలక్ష్మీనరసమ్మ
సూర్యదేవర రమణయ్య కమలాంబ
పులుమాటి వెంకటేశ్వర్లు
వేముల వైకుంఠం
అల్లం సుదర్శనం జయలక్ష్మి
యెనుముల పెల్లి వీరలక్ష్మి కుమార్లు

విజయవాడ

శ్రీశ్రీశ్రీ త్రిదణ్డిఅష్టాక్షరీ సంపత్కుమార్‌రామానుజజీయర్ స్వామివారు
చక్కా నాగేశ్వరావు విజయకుమారి
కారుమూరి వీరన్న నాగరత్నం
కూరపాటి కుముదవల్లి రాంప్రసాద్
సాధు వెంకటవిజయలక్ష్మి వెంకటసుబ్రహ్మణ్యం
కొండూరు నాగలక్ష్మీనర్శింహారావుజ్ఞా. భార్య మాధవి
గార్లపాటి నర్శింహారావు జ్ఞాపకార్థం విజయలక్ష్మి
నందిపాటి అంజనాసరస్వతీ శ్రీరామమోహనరావు
కొప్పురావూరి మౌళీన్దుమణి పానకాలరావు
పాలవాయి ప్రభావతి వేంకటేశ్వరరావు
పెరుమాళ్ళ నాగమణి హరిహరరావు
కుంచం సక్కుబాయీ వెంకటబాలకృష్ణారావు
ఓరుగంటి కౌసల్య సత్యనారాయణ
గోపు ఇందిరా మారుతీమోహనఆర్యా
బలభద్ర బేబీ రామకృష్ణారావు
వరదా వెంకటవేణుగోపాలరావు లక్ష్మీకాంతమ్మల జ్ఞాపకార్థం అంజనాదేవి సోమేశ్వరరావు
కాకుమాను చిన్న ప్రభావతి పూర్ణచంద్రరావు
కొప్పురావూరి రత్నావళీ కృష్ణమూర్తి
మద్ది సుబ్బాయమ్మ పూర్ణచంద్రరావు
కొత్తమాసు విజయలక్ష్మి లక్ష్మణస్వామి
మురికిపూడి జానకీ శ్రీరాం
కొత్తమాసు కామేశ్వరావు వసంతకుమారి
గోళ్ళ విజయకుమారి జగదీష్‌కుమార్
వక్కలగడ్డ వెంకటసుబ్బమ్మ వేంకటేశ్వర్లు
కొప్పురావూరి రత్నావళి మురళీకృష్ణమూర్తి
చలువాది పాండురంగయ్యశ్రేష్ఠు
తాటిపర్తి వెంకట్రావు కోటేశ్వరి
గుర్రం ఆదిశేషయ్యలక్ష్మీకాంతం జ్ఞాపకార్థం కుసుమ యతిరాజసంపత్కుమార్
ఆత్మకూరి వెంకటకుటుంబరావు జ్ఞాపకార్థం వెంకటరామ నర్శింహారావు (రాంబాబు) శ్రీదేవి
కంతేటి యరగాని శ్రీనివాసరావు ఇందిర
మందపాటి కృష్ణకుమారి సత్యనారాయణ
తాడేపల్లి రంగనాయకమ్మ నాగవెంకటప్రసాద్
కంతేటి విజయలక్ష్మి జ్ఞా. నారాయణ శ్రీకృష్ణకుమార్

విశాఖపట్నం

శ్రీభాష్యం అప్పలాచార్యస్వామి తిరువేంగళమ్మగార్లు
సాతులూరి శింగప్పిరాన్ భరద్వాజ జ్ఞా. గోపాలకృష్ణమాచార్యులు యాదగిరి లక్ష్మీతాయారు (సింహాచలం)
కరి సింగరాచార్యులు ఇందిరాదేవి (సింహాచలం)
పురాణం సీతారామాచార్యులు లక్ష్మీసీతమ్మ
మంచుకొండ వెంకటసుబ్రహ్మణ్యం గీతాదేవి
నాగులుకొండ శ్రీరాములు రంగనాయకమ్మ
కరాలపాటి నాథబాబు నాగమణి
మంచుకొండ వెంకటసత్యనారాయణ (ఆడిటర్) అమ్మాజీ
మంచుకొండ చినవెంకట సత్యనారాయణ నర్సయ్యమ్మ
రామానుజకూటం మణవాళయ్య రాజేశ్వరి
మట్టపల్లి రామజగన్నాధం ఆండాళమ్మ

మంచుకొండ సత్యనారాయణ శారద
మంచుకొండ పాండురంగ సీతాపిరాట్టి (సీతమ్మ)
మంగళగిరి కోమలి సుదర్శనస్వామి
మద్ది రామదాసు రంగనాయకమ్మ
దాసరి రాధాకృష్ణయ్య యతిరాజమ్మ
మంచుకొండ జగన్నాథం వరలక్ష్మి
మంచుకొండ వెంకటజగన్నాథం మణి
మంచుకొండ సీతారామస్వామి (శ్యామ్) తాయారమ్మ
మంచుకొండ సూర్యనారాయణ రంగమణి
మంగళగిరి వెంకటకోదండరామయ్య మణిమాల
కోట మదన్‌మోహన్ కల్పనతాయారు
నాగులకొండ వెంకటసూరిబాబు రమాదేవి
నాగులకొండ శ్రీరాములు సౌజన్య
కరాలపాటి నమ్మాళ్వార్లు లక్ష్మీనరసయ్యమ్మ
కరాలపాటి నరసింహులు రాజ్యలక్ష్మి
పూసపాటి సత్యజ్ఞానానందరాజు విశాలాక్షి

విజయనగరము

దాసరి కృష్ణాజీ విమలమ్మ
దాసరి సన్యాసిరాజు లక్ష్మీకాంతమ్మ
దాసరి వెంకటసీతారామపూర్ణానందస్వామి రమణకుమారి
దాసరి చిన్నసుబ్బారావు శోభ
దాసరి పాండురంగనాథం చూడికొడుత్త నాచ్చియారమ్మ
దాసరి శ్రీనివాస వెంకటరాయులు శ్రీలత
దాసరి యతిరాజసంపత్తు ఆండాళమ్మ
దాసరి సింగపెరుమాళ్ సీతమ్మ
దాసరి సన్యాశిరాజు నరసయ్యమ్మ
నాగులకొండ సత్తెయ్య సీతమ్మ
నాగులకొండ వెంకటమాధవకృష్ణ నరసయ్యమ్మ
నాగులకొండ వెంకటశింగరయ్య రాజయ్యమ్మ (తల్లెమ్మ)
నాగులకొండ వెంకట సత్తెయ్య (బాబు) రుక్మిణమ్మ
నాగులకొండ రంగనాయకమ్మ జ్ఞాపకార్థం భర్త
వెంకటరామానుజయ్య
నాగులకొండ వెంకటకృష్ణగణేష్ రేవతి
నాగులకొండ శ్రీమన్నారాయణ సీతమ్మ
నాగులకొండ గణపతిరావు ఆండమ్మ
నాగులకొండ వెంకట్రాయులు జ్ఞా. భార్య చినసుభద్రమ్మ
నాగులకొండ శ్రీనివాసరావు జ్ఞాపకార్థం భార్య
హేమలతా కోడలు రేణుక
బంగారు కామేశ్వరరావు రాజేశ్వరి
ముదునూరు సత్యనారాయణరాజు వెంకటలక్ష్మి
మంచుకొండ రామానుజం సుశీలమ్మ
మంచుకొండ బలరాం సావిత్రమ్మ
మంచుకొండ శ్రీనివాస నాథమ్మ
మంచుకొండ అప్పలరాజు లక్ష్మీకుమారి
దాచేపల్లి జోగిజగన్నాథం సుబ్బలక్ష్మి
చుండూరు ప్రభు కుముదవల్లి (కంచి)
బూర్లు నాగరాజు సుధ
ముదునూరు లక్ష్మీనరసరాజు జ్ఞాపకార్థం దంతులూరి
కొండమ్మ చిరంజీవిరాజు

యాదగిరిగుట్ట

దరూరి వెంకటాచార్యులు జ్ఞాపకార్థం
రామానుజాచార్యులు జయంతి
పరాశరం విమలాదేవి జ్ఞాపకార్థం భర్త కృష్ణమాచార్యులు
భట్టర్ సురేంద్రాచార్యులు గోదాదేవి
మేడూరి మల్లిఖార్జునరావు భారతివెంకటనాగలక్ష్మి
గండికోట వెంకటేశ్వర్లు మంగమ్మ

యద్దనపూడి

పెంట్యాల లక్ష్మీనరసమ్మ రంగారావు
ఆచంటి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం కుమార్తె మాధవిలత

వెంకటగిరి

గణదల కేశవాచార్యులు

కాకినాడ

శ్రీమాన్ కాండూరి గోపాలకృష్ణమాచార్యులు
యతిరాజవల్లీతాయారు
చక్రవర్తుల హేమాంబుజవల్లీతాయారమ్మ
వెత్సా సత్యానందహరప్రసాద్ (బాబు) లక్ష్మి

కోదుమూరు

గణదలం కేశవాచార్యులు పద్మావతమ్మ